గుచ్ఛం నుంచి పుష్పం

దేదో కోన్ ఐస్‌క్రీం అనుకుంటే పొర బడినట్లే. ఆహార పదార్థం అంత కంటే కాదు. ఇది అడవుల్లో సహజంగా పెరిగే అరుదైన ఔషధ మొక్క. జి.మాడుగుల మండలం నేరేడివలస అటవీ ప్రాంతంలో దర్శనమిచ్చింది. దీనిని రెడ్ కోన్ జింజర్‌గా పిలుస్తారు. కాస్టస్ జాతికి చెందినది. అడుగు భాగంలో ఎర్రని శంకువు లాంటి పుష్పగుచ్ఛాన్ని కలిగి ఉండగా.. అందు లోంచి తెల్లని పువ్వులు వికసించడం దీని ప్రత్యేకత. గిరిజన వైద్యంలో దీనికి విశేష ప్రాధాన్యం ఉంది. కీళ్ల నొప్పులు, శరీర వాపులు, జీర్ణ సమస్యలు, చర్మ వ్యాధులకు ఔషధంగా వినియోగిస్తారని స్థానిక గిరిజనులు తెలిపారు. – జి.మాడుగుల, న్యూస్‌టుడే

సంక్రాంతి.. సంబరాల కాంతి

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం సందడిగా నిర్వహించారు. ప్రిన్సిపల్ నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ నాయక్ చేతులమీదుగా భోగి మంటను వెలిగించారు. విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు. – అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

కొండలు కొట్టి.. రహదారులుగా మలిచి!

చింతపల్లి, న్యూస్‌టుడే: నరుడు తల చుకుంటే నల్లరాయి బద్దలవుతుంది. మన్యంలో 516-ఈ జాతీయ రహదారి నిర్మాణం చూస్తుంటే ఈ నానుడి నమ్మక తప్పదు. అసలు రహదారులే సరిగా లేని అల్లూరి జిల్లాలో ఏకంగా జాతీయ రహదారి నిర్మాణం జరగడంపై ఇప్పటికీ గిరిజనులు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు. చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్లే ప్రధాన మార్గంలో మడిగుంట వద్ద అతిపెద్ద నల్లరాతి కొండ ఉంది. రాష్ట్ర రహదారిగా ఉన్న సమయంలో మలుపులు తిరుగుతూ వాహనాలు రాకపోకలు సాగించేవి. ఈ నల్లరాతి కొండలను యంత్రాల సాయంతో తొలగించి జాతీయ రహదారిని నిర్మించారు. ఏకంగా రాతికొండను తొలగించి ఇక్కడ నిర్మించిన జాతీయ రహదారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



లంబసింగి సమీపాన మడిగుంట వద్ద నల్లరాయి కొండను తొలచి నిర్మించిన 516-ఈ జాతీయ రహదారి

ప్యాకేజీల వివరాలు..

▸ కొయ్యూరు, చాపరాతిపాలెం, లంబసింగి, పాడేరు వరకూ (133 కిలోమీటర్లు) ▸ అరకులోని బల్లుగుడ వరకూ (49 కిలోమీటర్లు) ▸ బల్లుగుడ నుంచి బౌడార వరకూ (43 కిలోమీటర్లు) ▸ బౌడార నుంచి విజయనగరం వరకూ (27 కిలోమీటర్లు) ▸ ప్రస్తుతం లంబసింగి నుంచి తాజంగి మీదుగా పాడేరు మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరగుతున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో 90 శాతం పనులు పూర్తయ్యాయి.

▸ రాజమహేంద్రవరం నుంచి రంపచోడవరం (44 కిలోమీటర్లు)

▸ రంపచోడవరం నుంచి కొయ్యూరు (74 కిలోమీటర్లు)

సత్వర స్పందన.. దక్కేను సాంత్వన

ఈనాడు డిజిటల్, పాడేరు

★ గతనెలలో నర్సీపట్నానికి చెందిన 71 ఏళ్ల విశ్రాంత ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి.. మీ ఖాతా ద్వారా భారీ కుంభకోణం జరిగినందున డిజిటల్ అరెస్టు చేస్తున్నాం. దీని నుంచి తప్పించుకోవాలంటే సొమ్ము చెల్లించాలని బెదిరించి ఆయన బ్యాంక్ ఖాతాలోని రూ. 1.4 కోట్లు కాజేశారు.

★ అనకాపల్లి పట్టణానికి చెందిన మహేంద్ర సూర్యకుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసేవారు. ప్రస్తుతం ఇంటిదగ్గరే ఖాళీగా ఉంటున్నారు. కొద్దిరోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు వాట్సప్ కాల్ చేసి వ్యాపారంలో పెట్టుబడి పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభం వస్తుందని ఆశచూపారు. నాలుగు లక్షలు పెట్టుబడి పెడితే.. రూ. 40 వేలు కలిపి ఆయన ఖాతాలో వేశారు. దీంతో మహేంద్ర.. రూ. 1.63 కోట్లు దఫదఫాలుగా పంపారు. తిరిగి ఒక్క రూపాయి కూడా రాలేదు.

గతంలో నగరాలు, పెద్ద పట్టణాల్లో సైబర్ నేరాలు ఎక్కువగా జరిగేవి. ప్రస్తుతం పల్లెల వరకు అవి విస్తరించాయి. సైబరాసురుల ఎత్తుగడలకు.. నిరక్షరాస్యులతోపాటు విద్యావంతులూ మోసపోతున్నారు. విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన లేని వారిని లక్ష్యంగా చేసి ఖాతాలను కొల్లగొడుతున్నారు.

★ జిల్లాలో గత రెండేళ్లలో 180 వరకు సైబర్ నేరాలు జరిగాయి. ఆన్‌లైన్ వ్యాపారంలో రూ.లక్షలు వస్తాయని నమ్మించడంతోపాటు డిజిటల్ అరెస్టు పేరుతో భయపెడుతూ ఖాతాలు కొల్లగొడుతున్నారు. జిల్లాలో రెండేళ్లగా సైబర్ నేరాలబారిన పడినవారి సంఖ్య పెరుగుతోంది.

ఇలా ఎరవేస్తూ..

« తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పార్ట్‌టైం ఉద్యోగం పేరిట వలవేస్తారు.

« నేరగాళ్లు తొలుత కొంత డబ్బు (ఎరవేస్తూ) ఖాతాల్లో జమచేస్తూ తరువాత ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు. « స్టాక్, షేర్‌మార్కెట్ పేరిట కుచ్చుటోపీ పెడుతున్నారు. ఇంటి నుంచే ఉద్యోగమంటూ గాలమేస్తున్నారు. రుణ యాప్‌ల ద్వారా ముంచుతున్నారు.

★ రోడ్డు ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటంలో మొదటి గంట చాలా కీలకం. సైబర్ నేరాల విషయంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది. బాధితులు పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందడానికి, నేరగాళ్లను సత్వరం గుర్తించడానికి 'గోల్డెన్ అవర్' అంతే ముఖ్యం. మోసపోయామని గుర్తించిన గంటలో పోలీసులకు ఫిర్యాదు చేయగలిగితే.. కోల్పోయిన డబ్బు తిరిగి రాబట్టగలిగే అవకాశాలున్నాయి.

★ భయంతోపాటు పరువు పోతుందనే భావనతో చాలా మంది బాధితులు నష్టపోయిన రెండు, మూడు రోజుల తరవాతే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ కారణంగా చాలా కేసుల్లో రికవరీ కష్టంగా మారుతోంది.

జాప్యం చేయొద్దు..

అత్యాశ, అమాయకత్వం మోసానికి దారితీస్తుంది. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు అడిగినా చెప్పొద్దు. మోసపోయినట్లు గ్రహిస్తే.. ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించండి. లేకుంటే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. – తుహిన్ సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

12న సింహగిరిపై శ్రీనృసింహ దీక్షల విరమణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిపై అపారమైన విశ్వాసంతో భక్తజనం చేపట్టిన శ్రీనృసింహ దీక్షల విరమణ కార్యక్రమం ఈ నెల 12న సింహగిరిపై సంప్రదాయబద్ధంగా జరగనుంది. ఈ సందర్భంగా దీక్షాపరులకు సింహాచలం దేవస్థానం తరఫున ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నట్లు ఈవో ఎన్.సుజాత తెలిపారు. ఆ రోజు ఉదయం 6.30 గంటల నుంచి దీక్షాపరులకు దర్శనాలు కల్పిస్తామన్నారు. మాలధారులు పడమర మాడవీధిలోని జోడుభద్రాల వద్ద నుంచి నృసింహమండపం గుండా సుపథ మండపం వద్దకు చేరుకోవాలని సూచించారు. అక్కడ నుంచి ప్రత్యేక క్యూలైను ద్వారా ఆలయ కల్యాణ మండపంలో నిర్వహించే శాంతి హోమాన్ని సందర్శిస్తూ ప్రధానాలయంలో స్వామిని దర్శించుకోవాలన్నారు. దక్షిణ గోపురం గుండా వెలుపలికి వచ్చి శ్రీగోకులం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద దీక్ష విరమించాన్నారు. అక్కడ భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తారని చెప్పారు.

థింసా.. కొత్త శోభ

చింతపల్లి, న్యూస్‌టుడే

థింసా.. ఈ పేరు చెబితేనే మన్యం గుర్తుకు వస్తుంది. ఇది గిరిపుత్రుల జీవనశైలికి ప్రతిరూపం. ఆనందం వచ్చినా.. ఆవేదన కలిగినా.. గ్రామదేవతల పండగైనా.. ఇంట్లో శుభకార్యమైనా.. విషాదం పలకరించినా.. థింసాతోనే గిరిజనులు వారి భావోద్వేగాలను వ్యక్తం చేస్తుండేవారు. గిరిపుత్రుల భిన్నమైన జీవన శైలి, అడ్డుకట్టు చీరతో సంప్రదాయ వాయిద్య పరికరాల శబ్దాలతో లయబద్ధంగా సాగే ఈ గిరిజన కళారూపానికి ఎంతో విశిష్టత ఉంది. చీకటిపడితే చాలు గిరిజనులంతా ఒకచోట చేరి చలిమంటలు వేసుకుంటూ సరదాగా థింసా నృత్యాలు చేసేవారు.

▼ ఇప్పుడు మళ్లీ పర్యాటకం కారణంగా మన్యంలో ఈ సంప్రదాయ నృత్యానికి ఆదరణ లభిస్తోంది. మన్యంలో అరకులోయ, మాడగడ, లంబసింగి, చెరువులవెనం, తాజంగి వంటి పర్యాటక ప్రాంతాలకు దూరప్రాంతాల నుంచి ఏటా చలికాలంలో వేలాది మంది పర్యాటకులు వస్తున్నారు. వారి దృష్టిని ఆకర్షించేందుకు గిరిజనులు థింసా నృత్యాన్ని ఒక ఉపాధి మార్గంగా ఎంచుకుంటున్నారు. గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేసేందుకు పర్యాటకులు ఉవ్విళ్లూరుతున్నారు. వారితో కలిసి లయబద్ధంగా అడుగులేస్తూ ఆటపాటలతో సందడి చేస్తున్నారు. ఇందుకుగాను పర్యాటకుల నుంచి థింసా నృత్యం చేసే గిరిజన కళాకారులు స్వల్ప మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు.

▼ మన్యంలోని గిరిజన మహిళలు దేశ ప్రధానుల నుంచి థింసాలో అవార్డులు అందుకున్న సందర్భాలూ ఉన్నాయి. ఈ కళారూపానికి కాలక్రమంలో ఆదరణ తగ్గింది. గిరిజనుల జీవనశైలిలో వచ్చిన అనూహ్యమైన మార్పులు, మారుతున్న కాలానికి అనుగుణంగా పాశ్చాత్య పోకడలు మన్యానికీ విస్తరించాయి. పెరిగిన సామాజిక మాధ్యమాలు, అత్యాధునిక డీజే సౌండ్స్ వంటి వాటి వల్ల క్రమంగా సంప్రదాయ నృత్యం మసకబారింది.

▼ వారాంతాలు, సెలవులు, పండగలు, ప్రత్యేక దినాల్లో దూరప్రాంతాల నుంచి మన్యానికి వచ్చి వెళ్లే పర్యాటకుల సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. దీనివల్ల ఇటు పర్యాటకులకు ఆనందంతోపాటు సంప్రదాయ గిరిజన నృత్యానికి గుర్తింపు లభిస్తోంది. మన్యంలో బహిరంగ సభలు, ప్రముఖుల పర్యటనల్లోనూ థింసా నృత్యాన్ని అప్పుడప్పుడు ప్రత్యేక ఆకర్షణగా గిరిజనులతో ఆడిస్తున్నారు.

భీమనాపల్లిలో గిరి మహిళలతో కలసి నృత్యం చేస్తున్న పర్యాటకులు

విజయ'యోగ'ం

ఆసనం వేస్తున్న ఉపాధ్యాయిని విజయనిర్మల

చింతపల్లి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలం ఆర్వీ నగర్‌కు చెందిన ఉపాధ్యాయిని విజయనిర్మల పుదుచ్చేరిలో జరిగిన అంతర్జాతీయ యోగా పోటీల్లో బంగారు పతకం సాధించారు. జనవరి 4 నుంచి 7 వరకు పుదుచ్చేరిలో 31వ అంతర్జాతీయ యోగా పోటీలు జరిగాయి. 40 ఏళ్ల మహిళా విభాగంలో విజయనిర్మల పాల్గొని సత్తా చాటారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రంగస్వామి, పర్యాటకశాఖ మంత్రి లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఆమె పతకం, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. విజయనిర్మల ప్రస్తుతం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారు. గతంలోనూ ఈమె జాతీయ, అంతర్జాతీయ యోగా పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. ఈమెను పలువురు అభినందించారు.

కరాటే శిక్షణ.. ఆత్మరక్షణ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: బాలికల భద్రతే లక్ష్యంగా ప్రతి పాఠశాల, కళాశాలలో ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రుద్రమదేవి ఆత్మరక్షణ జిల్లా ఇన్‌ఛార్జి ఎస్.రాజేశ్వరరావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మన్యంలోని అన్ని బాలికల పాఠశాలలు, కళాశాలల్లో ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జి.మాడుగుల మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు కరాటే శిక్షణ ప్రారంభించారు. బాలికలు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకొని ఆపద సమయంలో ఇతరులపై ఆధారపడకుండా తమను తామే రక్షించుకోవాలన్నారు.

జి.మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరాటే నేర్చుకుంటున్న బాలికలు

స్థానికంగానే భూసమస్యల పరిష్కారం!

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన పల్లెల్లో భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏళ్ల తరబడిగా అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్యల నుంచి మోక్షం కలిగించేందుకు తహసీల్దార్లకు ప్రత్యేక అధికారాలు అప్పగించింది. జిల్లాస్థాయి నుంచి మండల స్థాయి అధికారులకు అధికారాన్ని బదలాయించింది. దీంతో మండలాల్లో చాలాకాలం భూ సమస్యలకు విరుగుడు లభించే వీలు కలిగింది.

▮ బీంపోలు, గుమ్మకోట, గరుగుబిల్లి, రొంపల్లి, ఎన్.ఆర్.పురం పంచాయతీల్లో ఎక్కువగా 22ఏ సమస్యలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాత సుఖీభవ వంటి పథకాలు కొంతమంది రైతులకు అందలేదు. ఇతర పథకాలకూ ఏదో ఒక అడ్డంకి ఎదురవుతోంది. ఇలాంటి సమస్యలను తహసీల్దారు, డివిజన్ కేంద్రాల్లో పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుంది.

ఇప్పటివరకు సంయుక్త కలెక్టర్ వద్దనున్న 17 రకాల సమస్యల పరిష్కార అధికారాన్ని.. తహసీల్దార్లు, ఆర్డీవోలకు అప్పగించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయంతో అల్లూరి జిల్లాలో 22ఏ భూములు, ఒక భూమికి ఇద్దరు, అంతకు మించి రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు తదితర అంశాలపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి.

అధికారాల బదిలీ

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం.. జేసీ నుంచి తహసీల్దార్లకు పది అధికారాలు బదిలీ కానున్నాయి. కోర్టు ఆదేశాలతో చేయాల్సిన మార్పులు, అన్యాక్రాంత భూమి, భూసేకరణ, మాజీ సైనిక ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులకు భూమి ఇవ్వడం, ఆధార్ అనుసంధానం, భూ మార్పిడి వంటివి ఉన్నాయి. ఒక రైతుకు ఖాతాలు ఎక్కువ ఉంటే వాటిని కలపడం, నకిలీ సర్వే నంబర్లు తొలగింపు వంటి అధికారాలను కల్పించనున్నారు.

▮ డివిజనల్ రెవెన్యూ అధికారులకు సంయుక్త కలెక్టర్ నుంచి ఏడు అధికారాలు కేటాయిస్తున్నారు. భూ సర్వేలో తప్పులు సరిదిద్దే అధికారం, మ్యుటేషన్, ఆర్‌ఓఆర్, ఎల్‌పీఎంల సవరణ, కొత్త సర్వే నంబర్ల కేటాయింపు, భూమి స్వభావం మార్పిడి, భూ వివాదాల పరిష్కారంపై నిర్ణయం వంటి అధికారాలను అందించారు.

కలిసొచ్చాం జంటగా.. చుట్టేస్తాం చక్కగా!

ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని ఒనకఢిల్లీలో ప్రతి గురువారం జరిగే సంతకు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఈ గురువారం అమెరికా, డెన్మార్క్, జర్మనీ దేశాలకు చెందిన పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. జర్మనీకి చెందిన ప్యాట్రిక్, ఎన్నీ దంపతులు సైకిల్‌పై ఈ ప్రాంతానికి రావడం విశేషం. ఈ జంట డిసెంబరు 30 నుంచి ఒడిశాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సైకిల్‌పై సందర్శిస్తున్నారు.

● ఈ సందర్భంగా వారు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. సైకిల్‌పై ప్రయాణంతో పర్యావరణానికి మేలు చేయగలమని చెప్పారు. తమకు గ్రామీణ ప్రాంతాల్లో తిరగడం ఇష్టమని పేర్కొన్నారు. ఈ ప్రాంతం తమకు అమితంగా నచ్చిందన్నారు. ఇక్కడి గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏవోబీ పర్యటన విదేశీ పర్యాటకులకు వింత అనుభూతి మిగులుస్తుందన్నారు. ఇప్పటివరకు దాదాపు 500 కిలోమీటర్ల దూరం సైకిల్‌పై పర్యటించినట్లు తెలిపారు. మరిన్ని ప్రాంతాలను సందర్శిస్తామన్నారు. – ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే

ఒనకఢిల్లీలో ప్యాట్రిక్, ఎన్నీ దంపతులు

ఉత్తీర్ణతకు అర్హత.. నెగ్గాలి నైతికత

ఇంటర్ విద్యార్థులకు విలువలపై పరీక్షలు

నర్సీపట్నం, చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యార్థులకు నైతిక విలువలపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీటి ఫలితాలు తుది ఉత్తీర్ణతకు కీలకం కానున్నాయి. ఇందులో ఉత్తీర్ణత సాధిస్తేనే మిగతా పరీక్షలకు అర్హత సాధిస్తారు. ఈ విలువలకు తోడు పర్యావరణ పరిరక్షణలోనూ బాధ్యత పెంపొందించేందుకు ఈ పరీక్షలు తప్పని సరి చేశారు. ఇన్నాళ్లు పాస్ మార్కులు వేసి ఇవి అయిపోయిందనిపించే పరిస్థితి కొనసాగేది. ఇప్పుడు వీటిని కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

▮ సుప్రీంకోర్టు ఆదేశాలతో కొన్నేళ్లుగా ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ముందస్తుగా ఇవి నిర్వహిస్తున్నారు. పిల్లల్లో లోపిస్తున్న నైతిక విలువలు, మానవత్వం, పెద్దలపై గౌరవ, మర్యాదలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడం ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం. ఈ విషయాలపై పాఠ్యాంశాలతో బోధన అవసరమని కోరుతూ మానవహక్కుల సంఘాలు కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఇవి నిర్వహిస్తున్నారు. వీటిపై ప్రత్యేక సబ్జెక్టులు ముద్రితమయ్యాయి. ప్రస్తుతం విద్యార్థులకు ప్రధాన పరీక్షలు వచ్చే నెల ఫిబ్రవరి 23 నుంచి చేపట్టనున్నారు. వీటికి ముందుగా సంక్రాంతి పండగ అనంతరం మానవతా విలువలపై పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

▮ ఈ నెల 21న నైతిక విలువలు 23న పర్యావరణంపై ఇవి చేపట్టనున్నారు. ఆ రోజు ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు వీటిని చేపడతారు. జిల్లాలోని 149 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోని 13,148 విద్యార్థులు ఇవి తప్పని సరిగా రాయాల్సి ఉంది. పండగ సెలవు తరువాత వచ్చే వీటిని మరిచిపోయే అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటి నుంచే ప్రచారం చేస్తున్నారు. పబ్లిక్ పరీక్షలే అయినా ఇవి కళాశాలల్లోనే రాసే అవకాశంతో వీటిపై గట్టి పర్యవేక్షణ కొరవడుతోంది.

▮ ఇంటర్ నుంచి పై చదువులకు వెళ్లాల్సిన విద్యార్థులు వీటిలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలి. ఇవి రాస్తే ఉత్తీర్ణత సాధిస్తేనే మిగతా వాటికి సర్టిఫికెట్ చేకూరుతుంది. ఇదంతా ఎందుకొచ్చిందిలే అని పాస్ మార్కులతో వీటిని చాలా మంది గట్టెక్కిస్తున్నారు. ఇప్పుడు ఇవి కఠినతరం కానున్నాయి.

▮ వంద మార్కులకు ఉండే వీటిలో థియరీలో నాలుగు ప్రశ్నలకు 15 చొప్పున 60 మార్కులు, ప్రాక్టికల్‌కు 40 మార్కులు ఉంటాయని జిల్లా ఇంటర్ బోర్డు అధికారి వినోద్ బాబు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం తదితర వాటిపై ఫొటోలతో రూపొందించే చిన్న ప్రాజెక్టులకు ప్రాక్టికల్స్ కింద మార్కులు లభిస్తాయని చెప్పారు.

పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు

అనిశా వలలో పాడేరు ఎంఈఓ

పాడేరు, న్యూస్‌టుడే: విశ్రాంత ఉపాధ్యాయుడికి పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించడానికి లంచం తీసుకుంటూ మండల విద్యాశాఖ అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. పాడేరు మండలం గొందూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పి.శ్రీరాములుకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా పాడేరు ఎంఈఓ మోరి జాన్ లంచం డిమాండ్ చేశారని విశాఖపట్నం రేంజ్ అవినీతి నిరోధక విభాగం డీఎస్పీ బి.వి.ఎస్.ఎస్ రమణమూర్తి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గురువారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో మండల విద్యాశాఖ కార్యాలయంలో శ్రీరాములు రూ.40 వేల నగదు ఎంఈఓకు ఇస్తుండగా అనిశా అధికారులు పట్టుకున్నారు. నిందితుడిని విశాఖపట్నం అవినీతి నిరోధక శాఖ న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. నిందితుడి నివాసం, మండల విద్యాశాఖ కార్యాలయంలో సోదాలు కొనసాగుతున్నాయన్నారు. పింఛను ప్రతిపాదనను విజయవాడలోని ఏజీ కార్యాలయానికి పంపేందుకు రూ. 40 వేలు డిమాండ్ చేశారన్నారు. పాడేరు, హుకుంపేట మండలాల్లో ఆయన ఆస్తులపై ఆరా తీస్తున్నారు. జాన్ అరకులోయ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ.. ఐదు నెలల క్రితం ఎంఈఓ పోస్టుకు ఉన్నతాధికారులకు లంచం ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి కార్యాలయం అంతా అవినీతితో కూరుకుపోయిందని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఏసీబీ దాడుల్లో విశాఖపట్నం ఏసీబీ రేంజ్ సీఐలు లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్‌రావు, సుప్రియ, వెంకటరావు పాల్గొన్నారు.

పాడేరు మండల విద్యాశాఖాధికారి మోరి జాన్‌తో అనిశా విశాఖ రేంజ్ డీఎస్పీ రమణమూర్తి

గణతంత్ర దిన వేడుకలకు పక్కా ఏర్పాట్లు

పాడేరు, న్యూస్‌టుడే: అల్లూరి, పోలవరం జిల్లాల్లో గణతంత్ర దిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీన పాడేరులోని తలారిసింగి ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల, రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాల్లో వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఉండాలని పేర్కొన్నారు. శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

వైద్య వృత్తి అత్యున్నతమైంది

విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్.. చిత్రంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ హేమలతాదేవి, హెచ్‌ఓడీలు

పాడేరు, న్యూస్‌టుడే: వైద్య వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాదని.. ప్రాణాలను కాపాడే అత్యంత పవిత్రమైనదని.. వైద్యులు మానవీయ విలువలతో సేవలు అందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలతాదేవి అధ్యక్షతన గురువారం నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కలెక్టర్ మాట్లాడుతూ.. పాడేరులో వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం విద్యార్థుల అదృష్టమన్నారు. ఒక చిన్న గదిలో కార్యకలాపాలు మొదలుపెట్టి.. నేడు కొండల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో అద్భుతమైన భవన సముదాయాన్ని నిర్మించుకోవడం వెనుక అధికారుల నిరంతర శ్రమ ఉందని అభినందించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్/అదనపు డి.ఎం.ఇ డాక్టర్ హేమలతాదేవి మాట్లాడుతూ.. చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లో విద్యార్థులు చూపుతున్న ప్రతిభ అభినందనీయమన్నారు. పలువురు విద్యార్థులకు కలెక్టర్ చేతులమీదుగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్ పాపరత్నం, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహారావు, వివిధ విభాగాల అధిపతులు సర్వేశ్వర రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ అచ్చంనాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

చిలకడ దుంపల ధర ప్రియం

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో చిలకడ దుంపల ధర ఈవారం పెరిగింది. 70 కిలోల బరువున్న బస్తా ధర గత వారం రూ.1150 వరకూ ఉండగా.. ఈవారం రూ.1250కు పెరిగిందని రైతులు తెలిపారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల, పాడేరు మండలాల్లో గిరిజన రైతులు వాణిజ్యపరంగా వీటిని సాగు చేస్తున్నారు. వీటిని వ్యాపారులు కొనుగోలుచేసి ఒడిశాతోపాటు పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎగుమతులకు వీలుగా దుంపలు శుభ్రం చేస్తున్న గిరిజనులు

రైతులకు శాశ్వత భూహక్కు

హుకుంపేట, న్యూస్‌టుడే: రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి.. గిరిజన రైతాంగానికి శాశ్వత భూ హక్కులు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. సూకూరు పంచాయతీ బిరిసింగి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన మన భూమి- మన హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత ప్రభుత్వం అప్పటి సీఎం జగన్ ఫొటోలతో.. తప్పులతడకలుగా పాస్ పుస్తకాలు ముద్రించి పంపిణీ చేసిందన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో క్యూఆర్ కోడ్ క్రోడీకరించి పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తోందన్నారు. సర్పంచులు వెంకటరమణ రాజు, సత్యవతి, సత్యనారాయణ, పాండురంగస్వామి, బాలన్న, ఎంపీటీసీ సభ్యురాలు రమా, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి సుబ్బారావు, నాయకులు తిరుపతిరావు, రామలింగం, సత్యావతి తదితరులు పాల్గొన్నారు.



బిరిసింగిలో పాస్ పుస్తకం పంపిణీ చేస్తున్న జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

EENADU CLASSIFIEDS

వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక

లీగల్ ప్రకటనలు

జయంతి, వర్ధంతి

అంత్యక్రియలు

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖకు చెందిన ఎంతో మంది వివిధ దేశాల్లో స్థిరపడినా... జిల్లా అభివృద్ధికి, వివిధ సంస్థలకు తమ వంతుగా సాయం చేస్తూనే ఉన్నారు. శుక్రవారం 'ప్రవాస భారతీయుల దినోత్సవం'. ఈ నేపథ్యంలో ఏయూ పూర్వ విద్యార్థి దాతృత్వం.. ప్రయోజనం ఏమిటో తెలుసుకుందామా.

ఏయూ ఫార్మా విద్యార్థినులకు నిర్మించిన వసతి గృహం

చదువులమ్మ సేవలో తరిస్తూ..!

- ఏయూ అభివృద్ధికి పూర్వవిద్యార్థి దేవపురాణం చేయూత
- నేడు 'ప్రవాస భారతీయుల దినోత్సవం'

అమెరికాలో స్థిరపడినా.. తనకు జ్ఞానాన్ని అందించిన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మరువలేదు పూర్వ విద్యార్థి దేవ పురాణం. ఏటా మూడు, నాలుగు పర్యాయాలు ఏయూని సందర్శించి వర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. 2022 నుంచి ఇప్పటి వరకు వివిధ రూపాలలో రూ.12.9కోట్లు వితరణ అందించారు.

★ దేవ పురాణం అమలాపురం అగ్రహారంలో పుట్టి పెరిగారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, పీహెచ్‌డీ చేశారు. తర్వాత చెన్నైలో ఎంబీఏ పూర్తి చేశారు. అనంతరం ఉద్యోగాన్వేషణలో అమెరికా వెళ్లారు. అక్కడ పేరెన్నిక గన్న ఫార్మా కంపెనీల్లో ఉద్యోగాలు చేశారు. ప్రస్తుతం అమెరికా, యూకే, భారత్‌లో పలు ఫార్మా కంపెనీలకు కన్సల్టెంట్(సలహాదారు)గా పనిచేస్తున్నారు.

ఏయూకి అందించిన విరాళాలు: ఏయూ కెమిస్ట్రీ, ఫార్మసీ, సెంట్రల్ ల్యాబ్‌లకు సుమారు రూ.8కోట్ల విలువ చేసే పరికరాలు అందించారు. ఫార్మసీ కళాశాలలో లెక్చరర్ హాలు, ల్యాబ్ ఆధునికీకరణ, మహిళలకు శౌచాలయం, కెమిస్ట్రీ కళాశాలకు ల్యాబ్ పరికరాలు అందించారు. గత ఏడాది డిసెంబరు 13న జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని వర్సిటీకి ఏయూ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (ఎఎఎ)కు రూ.20లక్షల విరాళం అందించారు. తల్లిదండ్రులు లలితా దేవి పురాణం, కోటిలింగ పురాణం పేరిట ఏయూ ఫార్మా విద్యార్థినులకు వసతిగృహం నిర్మించారు.

తల్లి మాటల స్ఫూర్తితో: 'నీవు సంపాదించింది నీదికాదు.. ఇతరులకు ఇచ్చిందే నీది' అని మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. నేను దాన్ని పూర్తిగా నమ్ముతున్నా. అమెరికాలో బాగా స్థిరపడినా ఏటా తల్లిదండ్రులను చూడటానికి భారత్ వస్తుంటా. అలాగే ఏయూని సందర్శిస్తుంటా. ఏప్రిల్‌లో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నా. – దేవ పురాణం, ఏయూ పూర్వవిద్యార్థి

నౌకల దిక్సూచి.. దీపస్తంభం

నేటి నుంచి లైట్‌హౌస్ ఫెస్టివల్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నౌకాయానానికి దీపపు స్తంభం (లైట్‌హౌస్) దిక్సూచిగా నిలుస్తోంది. కేంద్ర నౌకాశ్రయాలు (పోర్టులు), నౌకాయానం, జలరవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేడు, రేపు విశాఖలో 'లైట్‌హౌస్ ఫెస్టివల్-3.0' నిర్వహించనున్నారు. భారతదేశపు సముద్ర వారసత్వాన్ని ప్రజల వద్దకు తీసుకొచ్చేలా ఇప్పటికే గోవా, పూరీ తీరాల్లో ఉత్సవాలు నిర్వహించారు.

★ బీచ్‌రోడ్డులోని ఎంజీఎం పార్కులో రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా రోజూ సాయంత్రం 6 గంటల నుంచి ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, దీపపు స్తంభం ప్రాధాన్యం, సముద్రయానంపై సందర్శకులకు వివరిస్తారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.


యారాడ సమీప డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్

సందర్శకులకు అనుమతి..

★ డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్‌ను 1957 జూన్ 15న ప్రారంభించారు. విశాఖ పోర్టుకు వచ్చే నౌకలకు 32 నాటికల్ మైళ్ల దూరం నుంచే దారి చూపుతుంది.

★ రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పిస్తారు. పెద్దలకు రూ.10, పిల్లలకు రూ.3 ప్రవేశ రుసుము ఉంటుంది.

★ ఏటా ఆగస్టు 15, జనవరి 26న ఉచిత ప్రవేశాలు కల్పిస్తారు. సందర్శకులు ఆధార్‌కార్డు తీసుకెళ్లాలి. ప్రస్తుతం మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో తాత్కాలికంగా సందర్శకులను అనుమతించడం లేదు.

అప్పట్లో 4.. ఇప్పుడు 1

★ విశాఖ పోర్టు ఏరియాలో ఒకప్పుడు నాలుగు లైట్‌హౌస్‌లు ఉండేవి. కాల క్రమంలో భీమిలి, ఎంజీఎం పార్కు, సెయింట్ అలోసిస్ పాఠశాల వద్ద ఉన్న లైట్‌హౌస్‌లు శిథిలమవడంతో మళ్లీ వాటిని పునరుద్ధరించలేదు.

★ సెయింట్ అలోసిస్ దీపపు స్తంభాన్ని మ్యూజియంగా మార్చారు. ప్రస్తుతం డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్ మాత్రమే సేవలు అందిస్తుంది.

జిల్లాస్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు 12న

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఈ నెల 12న ఉదయం 8 గంటలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సంప్రదాయ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి పూజారి శైలజ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడాట, తొక్కుడుబిళ్ల, కర్రసాము, ఏడు పెంకులాట, తాడు లాగుట, గాలిపటాలు ఎగురవేయడం తదితర పోటీలు మహిళలు, పురుషులకు నిర్వహిస్తున్నామన్నారు.

శాస్త్రవేత్త రామలింగస్వామి అవార్డుల ప్రదానోత్సవం 14న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కొణతాల రామలింగస్వామి అవార్డుల ప్రదానోత్సవం జనవరి 14న నిర్వహించనున్నట్లు రామలింగస్వామి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు కొణతాల లక్ష్మీపార్వతి గురువారం తెలిపారు. నిస్వార్థంగా సమాజానికి పలు రంగాల్లో సేవలు అందిస్తున్న ఆరుగురు సేవకులు తోటకూర సాయిరామకృష్ణ (ఉపాధ్యాయ రంగం), చందన వెంకట గంగాధరరావు, ఎర్రగుంట కృష్ణారెడ్డి, బోయిన నరేష్‌కుమార్, దాడి శ్రీను (సంఘసేవ), రుత్తల లీలాశ్రావణి (విద్యార్థి విభాగం)లను ఎంపిక చేశామన్నారు. ఉప్పల చంద్రశేఖరరావు కల్యాణ మండపంలో ఆ రోజున సాయంత్రం అయిదు గంటలకు అవార్డులను అందిస్తామన్నారు.

సంరక్షణకు అందరి సహకారం అవసరం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణకు అందరి సహకారం అవసరమని జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. ఈ నెల 11 వరకు ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో జరగనున్న శీతాకాలం శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

పేద విద్యార్థిని వైద్యానికి ఆర్థిక సాయం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న పేద విద్యార్థిని వైద్యానికి ఉదారంగా సాయం అందించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు అన్నారు. రాంబిల్లి మండలం మామిడివాడ కొత్తూరు గ్రామానికి చెందిన కొప్పోజు పావని కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈమెకు మెరుగైన వైద్యం అవసరమని కేజీహెచ్ వైద్యులు సూచించారు. ఆర్థిక స్థోమత లేని పావని కుటుంబానికి ఎలమంచిలికి చెందిన మనం ఛారిటబుల్ ట్రస్ట్ స్థానిక మున్సిపల్ కమిషనర్ చేతులమీదుగా గురువారం సాయం అందించింది. కర్రి వీరినాయుడు, మురుకుర్తి గోపీ, పి.సురేష్, శ్యామలరావు, దొడ్డి వెంకటేష్ పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న కమిషనర్, ట్రస్టు ప్రతినిధులు

నూకాలమ్మ హుండీ ఆదాయం రూ. 37 లక్షలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి నూకాలమ్మ ఆలయంలోని హుండీలను గురువారం లెక్కించారు. నగదు రూపంలో రూ. 37.24 లక్షలు, 5.500 గ్రాముల బంగారం, 1.246 కేజీల వెండి వచ్చిందని దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, కార్యనిర్వహణాధికారి యళ్ల శ్రీధర్ తెలిపారు. దేవాదాయశాఖ జిల్లా అధికారిణి సుధారాణి, ఇన్‌స్పెక్టరు వసంతకుమార్ పాల్గొన్నారు.

డబ్బులు లెక్కిస్తున్న భక్తులు

ఇంటర్ సూపరింటెండెంట్ నియామకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బండారు చిట్టి సుధాకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో సిబ్బందికి పదోన్నతులు ఇచ్చి సూపరింటెండెంట్ల నియామకాలు చేపట్టారు. దీంట్లో భాగంగా సుధాకర్‌ను జిల్లా కార్యాలయంలో నియమించారు. ఈయన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వినోద్ బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వినోదబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సూపరింటెండెంట్

వివేకానందుడి స్ఫూర్తితో విజయానికి బాటలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివేకానందుడి స్ఫూర్తితో యువత విజయానికి బాటలు వేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి ఎం.రమ్య ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌ఓ వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేశారు. వ్యాసరచన, పెయింటింగ్, వ్యక్తిగత పోటీల్లో సత్తాచాటిన వారికి ప్రశంసా పత్రం, షీల్డ్ అందించి అభినందించారు. రమ్య మాట్లాడుతూ విద్యార్థులు నవ సమాజ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. జిల్లా ఇంటర్ బోర్డు అధికారి ఎం.వినోద్‌బాబు మాట్లాడుతూ యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.

విద్యార్థినికి ప్రశంసా పత్రం, షీల్డ్ అందిస్తున్న డీఆర్వో సత్యనారాయణ

జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

విశాఖలీగల్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా కోర్టుకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు ఆదేశాలతో పోలీసులు డాగ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో కోర్టు ప్రాంగణంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలోని అన్ని న్యాయస్థానాలతోపాటు, కార్యాలయాలు, ఇతర భవనాలు, క్యాంటీన్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో పరిశీలించారు. ఎక్కడా బాంబు లేకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కోర్టు కార్యకలాపాలు కొనసాగాయి. ఈ ఘటనపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో పోలీసు కమిషనర్ దర్యాప్తునకు ఆదేశించారు.

అనకాపల్లి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ: కమిషనర్

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. స్థానిక జీవీఎంసీ భవనంలో గురువారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కార్పొరేటర్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. పట్టణంలో రాత్రి పారిశుద్ధ్య పనులు ప్రారంభిస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి సమగ్ర సర్వే నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జోనల్ కార్యాలయం ప్రాంతంలో నూతనంగా వాణిజ్య సముదాయం నిర్మించి, అందులో జోనల్ కార్యాలయంతోపాటు అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఏఎంసీ కాలనీ, అంజయ్య కాలనీలోని ఆస్తులకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి ఇంటి పన్నులు విధించాలన్నారు. జోనల్ కార్యాలయం ఆవరణలోని డంపింగ్ యార్డును తరలించాలన్నారు. కార్పొరేటర్ మందపాటి సునీత మాట్లాడుతూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలన్నారు. శాంతి, మహాత్మా గాంధీ ఉద్యానాలు, విజయరామరాజుపేట ఓపెన్ జిమ్‌ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. కార్పొరేటర్ మందపాటి నీలిమ మాట్లాడుతూ వల్లూరు, గొర్లివానిపాలెం, ఎరుకవానిపాలెం, తాడి, రాజుపాలెంలో కల్యాణ మండపాలు, మురుగుకాలువలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేటర్లు జాజుల ప్రసన్నలక్ష్మి, మాదంశెట్టి చిన్నతల్లి మాట్లాడుతూ తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అదనపు కమిషనర్ సత్యవేణి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, వైద్యాధికారి సురేష్ కుమార్, ప్రణాళికా విభాగం అధికారిణి మీనా కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

మహిళా మోర్చా జిల్లా కమిటీ నియామకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: భాజపా మహిళ మోర్చా అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులను గురువారం ప్రకటించారు. భాజపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా తేజస్విని, రజిని, ఉపాధ్యక్షులుగా సంతోషికుమారి, అర్జునమ్మ, బి.నాగమణి, అనూరాధ, కార్యదర్శులుగా దేవి, ధనలక్ష్మి, లక్ష్మి అంజులను నియమిస్తున్నట్లు ప్రకటించారు వీరికి నియామక పత్రాలను అందజేశారు. సభ్యులను భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అభినందించారు.

భాజపా మహిళా మోర్చా జిల్లా కమిటీ సభ్యులు

కుంగిన రోడ్డు సరిచేశారు!

స్పందనకు వందనం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకు- విశాఖ ప్రధాన రహదారిపై అరకులోయ ఎన్టీఆర్ గ్రౌండ్ సమీపంలో, యండపల్లివలస వంతెనల వద్ద రహదారి కోతకు గురైన ప్రాంతాల్లో మరమ్మతులకు జిల్లా కలెక్టరు రూ.20 లక్షల నిధులు మంజూరు చేశారు. పనులు చేపట్టిన నెల వ్యవధిలోనే మళ్లీ రోడ్డు కుంగి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గురువారం 'ఈనాడు'లో కలెక్టరు నిధులిస్తే.. కష్టం మిగిల్చారు.. శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. కుంగిన రహదారిని బాగుచేసే దంతోపాటు.. ఈ మార్గంలో పలుచోట్ల గుంతలను తారు, మెటల్‌తో పూడ్చి సమస్యను పరిష్కరించారు. అధికారుల సత్వర చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సెంటినరీ క్రికెట్ కప్ 'డి' జోన్ విజేత ఏఎంఏఎల్

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఆంధ్ర విశ్వ విద్యాలయ సెంటినరీ క్రికెట్ కప్ 'డి' జోన్ టోర్నమెంట్‌లో ఏఎంఏఎల్ కళాశాల విజయం సాధించింది. తొలి సెమీ ఫైనల్‌లో స్వెన్స్ డిగ్రీ కళాశాల జట్టుపై పాడేరు జట్టు విజయం సాధించింది. రెండో సెమీ ఫైనల్‌లో డాక్టర్ హిమశేఖర్ కళాశాల జట్టుపై ఏఎంఏఎల్ కళాశాల గెలుపొందింది. తుది పోరులో పాడేరు, ఏఎంఏఎల్ జట్లు తలపడ్డాయి. ప్రతిష్ఠాత్మకంగా గురువారం జరిగిన తుది పోరులో ఏఎంఏఎల్ జట్టు విజయం సాధించిందని ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లి జయబాబు ప్రకటించారు. విజేతలను కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, వెంకటేశ్ వెంకట రామారావు (శ్రీను), వైస్ ప్రిన్సిపల్ నిరంజన్‌కుమార్, యాజమాన్య కమిటీ సభ్యుడు వాసిరెడ్డి బాలకృష్ణ మెమెల్లి ప్రసాద్‌లు అభినందించారు.

విజేతల జట్టుతో ప్రతినిధులు

అండర్-19 జాతీయ హాకీ పోటీలకు ఆరుగురి ఎంపిక

నక్కపల్లి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్-19 జాతీయ హాకీ పోటీలకు నక్కపల్లికి చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా నిర్వహణ కార్యదర్శి పుష్పలత గురువారం తెలిపారు. ఎంపికైన వారిలో కె.సాయిరామ్, ఎం.మణికంఠ, ఎస్.ప్రణీత్, ఈశ్వర్‌నారాయణ, కె.రిషి, గణేశ్ ఉన్నారు. ఈ మేరకు వీరంతా ఈనెల 12నుంచి రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. క్రీడాకారులను డీఎస్‌డీఓ శైలజ, బీఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్ రాంబాబు, రజిత్ తదితరులు అభినందించారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రబీసాగుకు సమృద్ధిగా ఎరువులు

మునగపాక, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సాగుకు అవసరమైన ఎరువులు పుష్కలంగా ఉన్నాయని.. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి అన్నారు. మునగపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా నిల్వలను గురువారం ఆమె పరిశీలించారు. యూరియా కోసం సొసైటీ వద్దకు వచ్చిన రైతులతో మాట్లాడారు. జనవరి నెలలో 1,612 మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా ఇప్పటికే 1,250 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామన్నారు. సొసైటీ నుంచి మరో 350 మెట్రిక్ టన్నులు దిగుమతి అవుతుందన్నారు.

★ పంటలు సాగుచేస్తున్న ప్రతి రైతూ ఈ-పంట నమోదు చేయించుకోవాలని ఆదేవి సూచించారు. నాగులాపల్లిలో ఈ-పంట నమోదును పర్యవేక్షించారు. రబీలో జిల్లాలో 6,21,550 ల్యాండ్ పార్సిల్స్ (కమతాలు)లో ఈ-పంట నమోదు చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు 56 వేల కమతాల్లో నమోదు చేశామన్నారు. ఈమె వెంట అనకాపల్లి సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న మాధవి, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మునిసిరనాయుడు ఉన్నారు.

నాగులాపల్లిలో ఈ-క్రాప్ నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారిణి

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ఎస్.రాయవరం: అడ్డురోడ్డులో పలు ఎరువుల దుకాణాలను నర్సీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీదేవి గురువారం తనిఖీ చేశారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. వమ్మవరం రైతు సేవా కేంద్రంలో యూరియా నిల్వలు పరిశీలించి, విక్రయాలను పరిశీలించారు. ఆమెవెంట మండల వ్యవసాయాధికారిణి సౌజన్య ఉన్నారు.

ప్రణాళికతో శత శాతం ఉత్తీర్ణత

కశింకోట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడానికి వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు పేర్కొన్నారు. స్థానిక సెయింట్‌జాన్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో గురువారం జిల్లాలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించే రోజువారీ పరీక్ష ఫలితాలు, పరిశీలనను డీఈవో సమీక్షించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల్లో శాస్త్రీయత, వాణిజ్య భావాలు పెంపొందించాలని సూచించారు. సోషల్ ఆడిట్ డైరెక్టర్ శ్రీకాంత్, ఉపవిద్యాశాఖాధికారి పొన్నాడ అప్పారావు, రాష్ట్ర పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి

పాఠశాల భవనం ప్రారంభం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: సుంకరమెట్ట పంచాయతీ కె.బెడ్డగుడ గ్రామంలో దివీస్ లేబొరేటరీస్ సంస్థ రూ.22 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని అధికారులు శుక్రవారం ప్రారంభించారు. సంస్థ ప్రతినిధి రత్నం, జిల్లా విద్యాశాఖ అధికారి శంకరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గతంలో ప్రభుత్వ నిధులతో చేపట్టిన భవన నిర్మాణం సగంలో నిలిచిపోవడంతో దివీస్ సంస్థ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడంతో రూ.19.5 లక్షల నిధులతో భవన నిర్మాణాన్ని పూర్తిచేశారని సర్పంచి చిన్నబాబు తెలిపారు. మరో రూ.2.5 లక్షలు వెచ్చించి వంట గది నిర్మాణం పూర్తిచేయనున్నట్లు చెప్పారు. ఎంఈఓ త్రినాథరావు, ఉప సర్పంచి ఆశాలత, సీపీఎం నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో విద్యాశాఖ అధికారులు, సంస్థ ప్రతినిధులు

సంపద కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

చింతపల్లి, న్యూస్‌టుడే: పంచాయతీల్లో నిర్మిస్తున్న సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సీతామహాలక్ష్మి అన్నారు. అంజలీశనివారం పంచాయతీ కేంద్రంలో నిర్మించిన సంపద కేంద్రాన్ని గురువారం సర్పంచి పేట్ల రాజుబాబుతో కలసి ప్రారంభించారు. డిప్యూటీ ఎంపీడీఓ మూర్తి, మండల ఉపాధ్యక్షుడు వెంగళరావు, కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

ధారాలమ్మ ఆలయానికి దెందులూరు ఎమ్మెల్యే విరాళం

సీలేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలం ధారాలమ్మ అమ్మవారిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గురువారం ఉదయం దర్శించుకున్నారు. బుధవారం రాత్రికే ఆయన సీలేరు చేరుకున్నారు. తెదేపా నాయకులు పోతురాజు గోవింద, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు స్వాగతం పలికారు. భక్తులు బస చేయడానికి పెద్ద గదిని రహదారికి సమాంతరంగా నిర్మించి.. పైభాగంలో వాహనాలు పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు అయ్యే ఖర్చు తాను భరిస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగా తొలుత రూ.3 లక్షల చెక్కును అందించారు. సీహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. సీలేరులో కూటమి నాయకులు ఎమ్మెల్యేను కలిసి ఈ ప్రాంత సమస్యలు వివరించారు. బొర్రా కృష్ణ, చిటికెల రాము పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ప్రభాకర్

వైద్య రంగానికి ప్రాధాన్యం

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. చింతలవీధి గ్రామంలో ఆయుష్ ఆసుపత్రి భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బొర్రా విజయరాణి, పాడేరు మార్కెట్ కమిటీ సభ్యురాలు అల్లంగి సుబ్బలక్ష్మి, పాడేరు నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరమణ, వెంకటకుమారి, ఆయుష్ వైద్యులు వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తదితరులు

ప్రయాణంలో భద్రత నియమాలు తప్పనిసరి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రయాణంలో భద్రత నియమావళిని పాటించాలని జాతీయ రహదారుల ఇన్‌ఫ్రా ట్రస్టు మేనేజర్ బి.పైడిరాజు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ఎన్‌హెచ్‌ఐటీ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మర్రిపాలెం జాతీయ రహదారి వద్ద వాహన చోదకులు, స్థానికులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఆర్ మేనేజర్ నాగరాజు, ఏజెన్సీ మేనేజర్ సత్యనారాయణ, ఐఈ బసవరాజు, టోల్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం, కొత్తూరు (అనకాపల్లి): రహదారి భద్రతతో ప్రమాదాలను నివారించవచ్చని అనకాపల్లి జిల్లా రవాణాశాఖాధికారి మనోహర్, డీఎస్పీ శ్రావణి తెలిపారు. అనకాపల్లిలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వాహనదారులు శిరస్త్రాణం, సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దంటూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ, ఎస్సై శేఖరం, వాహన తనిఖీదారు ఇన్‌స్పెక్టర్ గోపీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

★ అనకాపల్లి ఆర్టీసీ డిపోలో జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి ప్రవీణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ముందుగా ఆర్టీసీలో ప్రమాదాలు జరిగిన సంఘటనలతో సంబంధం ఉన్న డ్రైవర్లను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వారి కుటుంబాలను పిలిపించి వారితో కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రైవర్లపై వారి కుటుంబం, ప్రయాణికుల సంక్షేమం ఆధారపడి ఉందని ప్రవీణ వివరించారు. విధి నిర్వహణలో సక్రమంగా ఉండాలన్నారు. సీఐ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

గోవుల అక్రమ రవాణా అడ్డగింత

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు వద్ద గురువారం సాయంత్రం పోలీసులు అడ్డుకున్నారు. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పాడేరు నుంచి రాజమహేంద్రవరం గోవులను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని ముందస్తు సమాచారంతో అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ వాహనంలో ఎనిమిది గోవులు ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయానికి తరలించారు. గోవులను ఉద్దండపురం వద్దనున్న గోశాలకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

పట్టుబడిన గోవులు

ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

ముగిసిన వైజాగ్ ఫార్మా ల్యాబ్ అండ్ ఎక్స్‌పో

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా అనుబంధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులతో పాటు సంబంధిత విద్యార్థులంతా ఫార్మా రంగంలో వస్తున్న తాజా ఆవిష్కరణలు, మార్పులపై దృష్టి సారించి...ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జేఎన్‌పీసీ ఎంఏ ప్రధాన కార్యదర్శి జెట్టి సుబ్బారావు, ఎంఏఎస్‌ఆర్‌ఎం అధ్యక్షుడు శివరామ్‌ప్రసాద్ అన్నారు. ఎగ్జివిజన్ మీడియా ఆధ్వర్యంలో జేఎన్‌పీసీఎంఏ, ఎంఏఎస్‌ఆర్‌ఎం, విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ సహకారంతో మూడు రోజులుగా పరవాడ ఫార్మాసిటీ క్రీడామైదానంలో నిర్వహిస్తున్న వైజాగ్ ఫార్మా ల్యాబ్ అండ్ ఎక్స్‌పో గురువారం సాయంత్రంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఫార్మా సంస్థల్లో పనిచేసేవారంతా ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని ఈ రంగంపై మరింత పట్టు సాధించాలన్నారు. భవిష్యత్తులో విశాఖపట్నం ఫార్మాహబ్‌గా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎక్స్‌పోను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులను సత్కరించారు. స్టాళ్లలో ఉపకరణాలు ప్రదర్శించిన వివిధ సంస్థల ప్రతినిధులను అభినందించి జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏఎస్‌ఆర్‌ఎం ఎగ్జివిజన్ మీడియా ఎండీ అజిత్‌కుమార్ శుక్లా, వివిధ ఫార్మా సంస్థల ఎండీలు, జీఎంలు పాల్గొన్నారు.

వివిధ సంస్థల ప్రతినిధులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేస్తున్న సుబ్బారావు, శివరామ్‌ప్రసాద్

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

సంతల్లో 'సంక్రాంతి' సందడి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మన్యం వారపు సంతల్లో సంక్రాంతి సందడి నెలకొంది. దుస్తులు, ఇతర సామగ్రి కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. పాడేరు మండలం గుత్తులపుట్టు వారపు సంతలో గురువారం దుస్తుల దుకాణాలు, తుడుం, సన్నాయిలు, డప్పు సామగ్రి, మట్టి కుండల వద్ద రద్దీ నెలకొంది.

గుత్తులపుట్టు సంతలో దుస్తుల దుకాణాల్లో రద్దీ

కోడి పుంజులకు గిరాకీ

చింతపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో నాటుకోడి పుంజులకు గిరాకీ ఏర్పడింది. గురువారం లంబసింగి వారపుసంతకు అధిక సంఖ్యలో ఇవి వచ్చాయి. మన్యంలో సంక్రాంతి నుంచే గ్రామదేవతల జాతరలు జరుగుతాయి. ఈ జాతర్లలో గిరిజనులు సంప్రదాయం పేరిట కోడిపందేలు నిర్వహిస్తుంటారు. దీంతో వీటికి గిరాకీ పెరిగింది. ధరలు అధికంగా ఉన్నాయని కొనుగోలుదారులు చెబుతున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్‌డ్	254	300
స్కిన్‌లెస్	289	310

(c) eenadu

రగ్గుల పంపిణీ

అరకులోయ పట్టణం: ఉపాధి హామీ పథకం రక్షణకు పోరాడదామని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు అన్నారు. పద్మాపురం పంచాయతీ దుమ్మగుడ గ్రామంలో గిరిజనులకు రగ్గులు పంపిణీ చేశారు. ఉమామహేశ్వరరావు, సురేంద్ర, జగతేరాం, రామారావు, దశరథ్ పాల్గొన్నారు.

మన్యంలో మంచు ముసుగు

ముంచంగిపుట్టు గ్రామీణం, పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యంలో మళ్లీ చలి తీవ్రత పెరిగింది. గత రెండు రోజులుగా అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. స్థానికులు చలిమంటలతో ఉపశమనం పొందుతున్నారు. గురువారం మాచ్‌ఖండ్‌లోని సుజనకోట క్యాంప్‌లోని పొలంలో గడ్డిపై మంచు బిందువులు కనిపించాయి. పెదబయలులో పొగమంచు ప్రభావంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

మాచ్‌ఖండ్ సమీపంలో పొలంలో మంచుగడ్డలు

ప్రాణాలు కాపాడేది రక్తదానం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడొచ్చని ఎంపీడీఓ ధర్మారావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం మెగారక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సీఆర్పీఎఫ్ బెటాలియన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శరవణకుమార్ దీన్ని ప్రారంభించారు. జవాన్లతోపాటు ఆయన రక్తదానం చేశారు. మండల ఇంజినీరు మురళీకృష్ణ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వీఆర్వో రమేష్, వివిధశాఖల్లోని ఉద్యోగులు, మహిళలు, వ్యాపారులు రక్తదానం చేశారు. రక్తదాతలకు గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి జగతాప్ పండ్ల రసాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ భాస్కర అప్పారావు, ఎంఈఓ కృష్ణమూర్తి, వెలుగు ఏపీఎం కాళాతి, సీహెచ్‌సీ వైద్యులు వివేక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న అధికారులు

ఆవిష్కరణలకు వేదికగా సైన్స్ ఎక్స్‌పో

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన ఆలోచనలు, ఆవిష్కరణలతో భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే మత్స్యలింగం అన్నారు. అరకులోయ శారదానికేతన్ పాఠశాలలో గురువారం జరిగిన సైన్స్‌ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆవిష్కరణలకు వేదికగా మారతాయన్నారు. ప్రిన్సిపల్ చిరంజీవి, అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రావిటీ పథకాలు గాడిలో పడేనా?

పెదబయలు, న్యూస్‌టుడే: మన్యంలో కొండవాగుల నీటితో జాలువారే జలపాతాల నుంచి వచ్చే నీటిని ట్యాంకుల్లోకి పంపించి.. పైపులైన్ల ద్వారా గ్రామాలకు సరఫరా చేసే గ్రావిటీ పథకాలు మూలకు చేరాయి. ప్రతి మండలంలో వందలాది ఉన్న ఈ పథకాలు కొన్నేళ్లుగా పట్టించుకునేవారు కరవయ్యారు. జలజీవన్ మిషన్ ద్వారా కొన్ని పథకాలకు మెరుగు కల్పించినా.. మరికొన్ని మినిలిపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రెండేళ్లుగా నిధులు మంజూరుకాకపోవడంతో ఇవన్నీ పడకేసి అలంకారప్రాయంగా మారాయి. వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా వీటిని బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు.

★ పెదబయలుతోపాటు సీకరి, గలగండ, గంపరాయి, రూడకోట, లక్ష్మీపేట, పర్రెడ, కొరవంగి, జామిగుడ, పెదకోడాపల్లి, కిముడుపల్లి తదితర పంచాయతీల్లోని పలు గ్రామాల్లో ఈ పథకాలున్నాయి. అరడకోట పంచాయతీ జొంగారి జలపాతం నుంచి వచ్చే నీటిని అరడకోట వద్ద నిల్వచేసేందుకు ట్యాంకులు, సోలార్ పలకలు అమర్చారు. నిర్వహణ లోపం కారణంగా సోలార్ పలకలు దాదాపుగా మూలపడ్డాయి. ట్యాంకుల్లోకి నీటిని శుభ్రంచేసే ఫిల్టర్లు లేకపోవడంతో తాగునీటికి వీటిని వినియోగించడం లేదు. సీకరి, గంపరాయిలో గ్రావిటీ పథకాల పనితీరు అంతంతమాత్రంగానే ఉంది. గలగండలో దాదాపుగా మూలకుచేరింది. ఇన్నోసేసి సంస్థ ఆధ్వర్యంలో అదనపు బోరు తవ్వించి.. గ్రామంలో నీటి సమస్యను తీర్చారు. లక్ష్మీపేట, పర్రెడ, రూడకోట, కొరవంగి, పెదకోడాపల్లి, కిముడుపల్లి తదితర పంచాయతీ కేంద్రాలతోపాటుపలు గ్రామాల్లో ఈ పథకాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. జామిగుడ పంచాయతీలోని పలు గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. ప్రత్యేకంగా నిధులు మంజూరుచేస్తేనే ఇవి వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించినా నిర్వహణ లోపం కారణంగానే ఇవన్నీ మూలకు చేరాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

అరడకోట సమీపంలో సోలార్ పలకలు ఇలా..

జామిగుడ పంచాయతీ కొత్తూరులో పనిచేయని ట్యాంకు

రెండేళ్లుగా నిధుల్లేవు

రెండేళ్లుగా గ్రావిటీ పథకాలకు నిధులు విడుదల కాలేదు. కొన్ని పథకాలను జలజీవన్ మిషన్ ద్వారా వినియోగంలోకి తీసుకొచ్చాం. మరికొన్నింటికి నిధులు విడుదల చేయాలని ప్రతిపాదనలు పంపాం. పెదబయలు గ్రావిటీ పథకానికి రూ.12 లక్షలు ఇటీవల మంజూరయ్యాయి. టెండర్ల ప్రక్రియ పూర్తయితే పనులు ప్రారంభించి ఇంటింటికీ కుళాయిల ద్వారా రక్షిత నీటిని సరఫరా చేస్తాం. అవకాశం ఉన్న వాటిని జలజీవన్ మిషన్‌లో పంచాయతీ నిధులతో బాగు చేయిస్తున్నాం. మిగిలిన వాటికి నిధులు మంజూరైతే యుద్ధప్రాతిపదికన పనులు చేయిస్తాం. - జగదీష్, గ్రామీణ నీటిపారుదల శాఖ, ఇంజినీర్, పెదబయలు

శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే మత్స్యలింగం

బ్లడ్ బ్యాంక్‌కు శంకుస్థాపన

అరకులోయ/పట్టణం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు అరకులోయలో బ్లడ్‌బ్యాంక్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్థానిక ప్రాంతీయ వైద్యకేంద్రం ఆవరణలో బ్లడ్‌బ్యాంక్ భవన నిర్మాణానికి గురువారం కలెక్టర్ దినేష్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు ఉపశమనం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో సికెల్‌సెల్ ఎనీమియాతో బాధపడుతున్న రోగులకు రక్తనిల్వలు అందుబాటులో ఉండేందుకు కూటమి ప్రభుత్వం రూ. 90 లక్షలతో దీన్ని ఏర్పాటు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూ.. గిరిజనుల్లో రక్తహీనత అధిగమించేందుకు బ్లడ్‌బ్యాంక్ ఉపయోగపడుతుందన్నారు. సూపరింటెండెంట్ రాము, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో క్రీడల పోటీలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి చింతపల్లి డిగ్రీ కళాశాలలో పురుషులకు వాలీబాల్, 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెం, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని ప్రిన్సిపల్ విజయభారతి గురువారం తెలిపారు. విద్యార్థులు, చింతపల్లి పరిసర ప్రాంతవాసులు పాల్గొనవచ్చున్నారు.

పాత భవనాలతో ప్రమాదం!

మన్యంలో పలు అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ముంచంగిపుట్టు మండలంలోని 237 కేంద్రాల్లో.. 51 భవనాలు శిథిలమయ్యాయి. మరో 99 కేంద్రాలకు భవనాలు సమకూరలేదు. దారెల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు మరో భవనం నిర్మించి.. శిథిల భవనాన్ని వదిలేశారు. దాని స్లాబు పెచ్చులూడి.. గోడలు బీటలువారి, కిటికీలు, తలుపులు పోయి ప్రమాదకరంగా ఉంది. గ్రామం మధ్యలో ఉన్న ఆ భవనాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. కొండపడ, నందిమెట్ట, చీవుకుచింత గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. - ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

దారెలలో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనం

వృక్షాలే విశ్రాంతి మందిరాలు

మన్యంలోని ప్రధాన కూడళ్ల వద్ద బస్సు షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పాడేరు నుంచి జోలాపుట్టు వరకు 70 కి.మీ.ల పొడవున్న రూటులోని చింతలవీధి, గుత్తులపుట్టు, సంతబయలు, మరం, కొత్తూరు, గంపరాయి, తురకలవలస, గలగండ, అరడకోట, చుట్టుమెట్ట, బంగారుమెట్ట, పన్నెడ, పెదబయలు, అడుగులపుట్టు, కుజబంగి, కిలగాడ, కొత్తూరు తదితర గ్రామాల ప్రజలు బస్సుల్లో ప్రయాణించేందుకు గ్రామ ముఖ ద్వారం వద్ద వేచి ఉంటున్నారు. అక్కడ షెల్టర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల కింద, ఎండలో ఉండాల్సి వస్తోంది. ఇరవై ఏళ్ల క్రితం రేకులతో నిర్మించిన షెల్టర్లు రేకులు పోయి శిథిలమయ్యాయి. కుజబంగి, కడుతుల, లుక్కూరు, లబ్బూరు, మాకవరం, కరిముఖిపుట్టు గ్రామాల వద్ద విశ్రాంతి భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. - ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

కడుతుల కూడలి వద్ద చెట్టు కింద కూర్చున్న ప్రయాణికులు

బండరాయి.. తొలగించరోయ్!

పెదబయలు నుంచి ముంచంగిపుట్టు వెళ్లే మార్గంలో అడుగులపుట్టు మలుపువద్ద ఓ పెద్ద బండరాయి రహదారికి ఆనుకుని ప్రమాదకరంగా ఉంది. అకస్మాత్తుగా వాహనాలు ఎదురెదురుగా వచ్చినా, ఇతర కారణాలతో అదుపుతప్పినా బండరాయిని ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి దీన్ని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. - పెదబయలు, న్యూస్‌టుడే

స్వచ్ఛ సంకల్పం

ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, స్వచ్ఛతే హీ సేవా వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా గ్రామాల్లో చెత్త తరలింపునకు పంచాయతీలకు ప్రభుత్వం ట్రాక్టర్లు మంజూరు చేసింది. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

డుంబ్రిగుడ చేరుకున్న ట్రాక్టర్

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ

పెదబయలు, న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధవహించాలని రాష్ట్ర గురుకులం అకడమిక్ మానిటరింగ్ అధికారి, గురుకులం ప్రత్యేకాధికారి జాన్సన్ దేవరాజ్ పేర్కొన్నారు. పెదబయలు, అరకులోయ, అనంతగిరి మండలాల్లో గురువారం ఆయన పర్యటించారు. ముందుగా పెదబయలు మండలంలోని మారుమూల గోమంగి మినీ గురుకులంను సందర్శించి.. విద్యార్థుల పఠనా సామర్థ్యాలను అంచనా వేశారు. అనంతరం అరకులోయలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. తర్వాత అనంతగిరి మండలంలోని గుమ్మకోట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలని పరిశీలించారు. పది పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రిన్సిపల్స్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గోమంగి మినీ గురుకులంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి దేవరాజ్

విద్యాలయాల్లో కరాటే శిక్షణ

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలులోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలల్లో గురువారం ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ ఇచ్చారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ జిల్లా ఇన్‌ఛార్జి రాజేష్ విద్యార్థినులకు అత్యవసర సమయాల్లో ఆత్మరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎస్సై మాట్లాడుతూ.. కరాటే శిక్షణతో ఆత్మరక్షణ ఉంటుందన్నారు. శిక్షకులు చంటి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో బాలికలు

ఎన్‌జీవో సంఘ ఎన్నికకు సహకరించండి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఏపీఎన్‌జీవో సంఘ జిల్లా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 9వ తేదీన నిర్వహించనున్నందున.. ఉద్యోగులకు మూడు గంటలపాటు అనుమతివ్వాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ఆర్డీవోను గురువారం కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా నాయకులు సంజీవరావు, సింహాద్రి, సుబ్రమహ్మణ్యం పాల్గొన్నారు.

మెనూ అమల్లో నిర్లక్ష్యం సహించం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో మెనూ అమలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్ హెచ్చరించారు. స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. కేజీబీవీలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసం ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. 90 శాతం మంది విద్యార్థినులు మెనూ అమలుపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. సివిల్ సప్లయ్ ఇన్‌ఛార్జి డీఎం, డీసీఎం మోహన్, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, సీడీపీవో ఎస్తేరురాణి తదితరులు పాల్గొన్నారు.

★ కృష్ణకిరణ్‌ను మాజీ ఎమ్మెల్యే ఫాల్గుణ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఉప ఎంపీపీ ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు పాపారావు, శ్రీరాములు, సింహాచలం, దాసు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో రికార్డులు పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్

సేద్య విధానాల్లో మార్పులు అవసరం

చింతపల్లి, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా.. గిరిజన రైతులు ఆచరిస్తున్న సేద్య విధానాల్లో మార్పులు రావాలని పాడేరు ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. గురువారం కొత్తపాలెంలో వరిలో పొలంబడి క్షేత్రప్రదర్శన జరిగింది. చింతపల్లి వ్యవసాయశాఖ ఏడీ తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు ఆచరించాల్సిన ప్రకృతి సేద్యం, నూతన విధానాలపై అవగాహన కల్పించారు. విత్తన ప్రదర్శన ఏర్పాటుచేశారు. పాడేరు ఏడీఏ ప్రభాకరరావు, వ్యవసాయాధికారులు మధుసూదనరావు, గిరిబాబు, శివరాంప్రసాద్, తెదేపా చింతపల్లి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, వీఏఏలు రవీంద్ర, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

విత్తన ప్రదర్శనలో అధికారులు

రహదారి సదుపాయం కల్పించరూ..

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోట పంచాయతీలోని తోటాపుట్టు గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మీ, గిరిజనులు కోరారు. గ్రామంలో 40 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, ఇప్పటికీ రోడ్డు సదుపాయం సమకూరలేదని అన్నారు. ఎంపీడీఓ ధర్మారావుకు వినతిపత్రం అందించారు. ఏనుగరాయి సర్పంచి నర్సింగరావు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడదాం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: వంతాలలో జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించిన తాగునీటి పథకాన్ని ఈఈ శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. కుళాయిలు ఏర్పాటు చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వతంగా తీరిందన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని పేర్కొన్నారు. సర్పంచి పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు కళ్యాణి, ఉప సర్పంచి తిరుపతమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ విజయ్‌కుమార్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అడవిలో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అటవీశాఖ సెక్షన్ అధికారి ఎరుకులమ్మ అన్నారు. తాజంగి గ్రామంలో గురువారం 'అడవిలో నిప్పు- నివారణకు చర్యలు' కార్యక్రమం నిర్వహించారు. గిరిజనులకు అవగాహన కల్పించారు. అడవుల్లో మంటలు వ్యాపించడం వల్ల జీవ సంపద నశించి పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. దీని వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. ఫారెస్టు బీట్ అధికారులు విశ్వనాథ్, హిమబిందు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు రేంజి అధికారి సుంకరి వెంకటరావు ఆధ్వర్యంలో ధారకొండ, తోకరాయి, కొండజర్త గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎవరైనా అడవికి నిప్పు పెడితే దాన్ని ఆర్పే ప్రయత్నం చేయాలని లేకపోతే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇన్‌ఛార్జి డీఆర్‌వో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తాజంగిలో అటవీశాఖ సిబ్బంది ర్యాలీ

రాయితీపై విత్తనాలు

సీలేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం గిరి రైతులకు 90 శాతం రాయితీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు బి.వి.తిరుమలరావు అన్నారు. దామనాపల్లిలో రైతులకు వేరుశెనగ విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గిరి రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు బి.వి.తిరుమలరావు, వ్యవసాయాధికారి గిరిబాబు, సర్పంచి రామకృష్ణ, కూటమి నాయకులు బాలరాజు, పల్లం నాయుడు, నాగరాజు, వ్యవసాయశాఖ సహాయకులు ఉషా తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు అందిస్తున్న వ్యవసాయశాఖ ఏడీ తిరుమలరావు, నేతలు

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

కొయ్యూరు, న్యూస్‌టుడే: బూదరాళ్ల పంచాయతీ పోకలపాలెంలో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు, పోకలపాలెం ✓: కొత్త విద్యుత్తు దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - ఎస్.ముత్యాలమ్మ, సర్పంచి

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలులో వీధికుక్కల సంచారం ఎక్కువైంది. గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. - అర్జునరావు, పెదబయలు, ✓: కుక్కలను పట్టుకునే వారు ఈ ప్రాంతంలో లేరు. పశువైద్యశాఖ సిబ్బందితో మాట్లాడి పిల్లలు పుట్టకుండా ఇంజక్షన్లు వేయిస్తాం. - లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి, పెదబయలు

పెదబయలు, న్యూస్‌టుడే: లక్ష్మీపేట జీసీసీ డిపో మరమ్మతులకు గురైంది. బాగు చేయించాలి. - అప్పారావు, లక్ష్మీపేట, ✓: మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. - అప్పన్న, జీసీసీ మేనేజర్, పెదబయలు

గిరిజన ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు

అనంతగిరి, న్యూస్‌టుడే: చిలకలగెడ్డ పంచాయతీ దోనెలోవ గ్రామానికి రహదారి నిర్మాణానికి ఎంపీపీ మితుల గురువారం శంకుస్థాపన చేశారు. రూ.8 లక్షలతో ఈ రహదారి నిర్మించనున్నట్లు తెలిపారు. తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, నరేంద్రలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు విడుదల చేస్తోందని పేర్కొన్నారు. జనసేన మండలాధ్యక్షుడు మురళి, సర్పంచి అప్పారావు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీపీ, కూటమి నేతలు

నిర్వాసితులందరికీ పరిహారం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు నిర్వాసితులందరికీ పరిహారం అందిస్తామని ఇన్‌ఛార్జి జేసీ, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ పేర్కొన్నారు. సీలేరు పంచాయతీ పార్వతీనగర్, దుప్పిలవాడ పంచాయతీ శాండికొర్రి, బూసుకొండ గ్రామాల్లో గిరిజనులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ.. నష్టపరిహారం చెల్లించాక భూసేకరణ జరుగుతుందన్నారు. భూమి కోల్పోయినవారికి ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్వాసిత గ్రామాల్లో సర్వే చేపట్టాలని తహసీల్దార్ హెచ్ అన్నాజీరావును ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తరువాత ఒప్పంద పద్ధతిలో నియామకాలు చేపడతామని, అంతవరకూ మెగా ఇంజినీరింగ్ కంపెనీలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ముఖ్య ఇంజినీరు కేవీ రాజారావు, ఎస్ఈ హనుమా, ఈఈ బాలకృష్ణ, డీఈఈ అప్పలనాయుడు, ఏఈఈ సురేష్, మెగా ఇంజినీరింగ్ కంపెనీ ఏజీఎం రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

శాండికొర్రిలో గిరిజనులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జేసీ తిరుమణి శ్రీపూజ

వంతెనలు నిర్మిస్తాం

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ పంచాయతీలో కొట్టుకుపోయిన వంతెనల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ తిరుమణి శ్రీపూజ హామీ ఇచ్చారు. గంగవరం, డి.అగ్రహారం వంతెనలను గురువారం ఆమె పరిశీలించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రదాని సొమరా, మండల కార్యదర్శి కవర్ల భగవాన్, గిరిజన సంఘ నాయకులు నాగేశ్వరరావు, పెసా అధ్యక్షుడు చిట్టినాయుడు, తెదేపా నాయకులు బలరాం పాల్గొన్నారు.

జీవో నం.3 రద్దుతో నష్టం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో ఈనెల 10న విజయవాడలో ఉపాధ్యాయ ఆత్మగౌరవ ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా డీటీఎఫ్ అధ్యక్షుడు గురుదొర, జిల్లా ప్రధాన కార్యదర్శి దేముడు పిలుపునిచ్చారు. స్థానిక గిరిజన భవనం వద్ద గురువారం గోడప్రతులు ఆవిష్కరించారు. జీవో నం.3 రద్దుతో గిరిజన ప్రాంతాల్లో విద్యావ్యవస్థ దెబ్బతింటోందన్నారు. ప్రత్యామ్నాయ జీవో తీసుకురావాలన్నారు. మాతృభాష మాధ్యమంలో బోధన కొనసాగించాలని, ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ నాయకులు

అధిక ధరలకు కాఫీ సేకరణ

సీలేరు, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ ద్వారా అధిక ధరలకు కాఫీ సేకరిస్తున్నామని చింతపల్లి జీసీసీ డివిజనల్ మేనేజర్ సింహాచలం పేర్కొన్నారు. మండలంలోని మారుమూల సిరిబాల, అరటిచెట్లవీధి, పనసలలొద్ది, వంచుల గ్రామాల్లో గిరిరైతుల వద్దనున్న సేంద్రీయ కాఫీ గింజలను డీఎం గురువారం పరిశీలించారు. సరైన పద్ధతుల్లో ఎండబెట్టాలని పేర్కొన్నారు. దళారులకు పంట విక్రయించి మోసపోవద్దన్నారు. జీసీసీ బీఎం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

వంచులలో ఆరబెట్టిన కాఫీ గింజలను పరిశీలిస్తున్న జీసీసీ డీఎం సింహాచలం

తుదిదశకు గర్భిణుల వసతిగృహం

కొయ్యూరు, న్యూస్‌టుడే: కంతారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గర్భిణుల వసతిగృహం (బర్త్ వెయిటింగ్ హాల్) నిర్మాణ పనులు చివరి దశకు చేరాయి. బర్త్ వెయిటింగ్ హాల్ లేకపోవడంతో ప్రసవాలకు వచ్చే గర్భిణులు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన భవన నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు

చింతపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయభారతి అన్నారు. జాతీయ సేవా పథం(ఎన్ఎస్ఎస్) శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం చవటపాడు, పెండ్లిమామిడి గ్రామాల్లో జరిగింది. అక్కడి పాఠశాల విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పీవోలు నాగేశ్వరరావు, పూర్ణారావు పాల్గొన్నారు.

చవటపాడు పాఠశాల విద్యార్థులతో ప్రిన్సిపల్ విజయభారతి, అధ్యాపకులు

(c) eenadu

నేడు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియపత్రిక 'ఈనాడు' దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. మీటీవీ.. 'ఈటీవీ'ని మూడు దశాబ్దాలుగా తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ● ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు గుంటూరు వేదిక కాబోతోంది. నేటి సాయంత్రం 6 గంటల నుంచి గుంటూరు స్తంభాలగరువులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. ● ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ వాయిద్య బృందంతో గుంటూరు వాసులను అలరించనున్నారు. ● యువ హీరో అక్కినేని అఖిల్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సందడి చేయనున్నారు. ఈ వేడుకల్లో ఆటపాటలతో పాటు సరదాగా నవ్వులు పూయించే కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు హాజరు కానున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రాంగణంలోకి ప్రజలను అనుమతిస్తారు. ● ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే.. పాస్‌లు తప్పనిసరి. గురువారం పాసుల పంపిణీ పూర్తయింది. వేడుకల్లో పాల్గొనేవారికి ఇచ్చే పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది.

వాహనాల పార్కింగ్ ప్రదేశం

ఈ కార్యక్రమానికి విచ్చేసేవారు వాహనాలను మహిళా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిలపాలి.

ప్రైవేటు బస్సుల్లో తనిఖీలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి రద్దీని ఆసరాగా చేసుకుని కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల నిర్వాహకులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ ఇన్‌ఛార్జి ఉప కమిషనర్ శ్రీహరి హెచ్చరించారు. కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అధిక ఛార్జీలు వసూలు చేస్తూ.. పట్టుబడితే అపరాధ రుసుం విధించి కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటి వరకు 355 కేసుల్లో రూ.26.66 లక్షలు వసూలు చేశామన్నారు.

రుచుల విందు... కళారూపాల పసందు

వైవిధ్య భారతంలో ఏకత్వ రూపం | సరస్‌లో ఆకట్టుకుంటున్న వివిధ రాష్ట్రాల స్టాల్స్

అండగా నేనుంటా...

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటారని, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని డ్వాక్రా సంఘాలను నాడు పెట్టా. మూడు దశాబ్దాల కాలంలో రూ.వేల కోట్ల పొదుపు సొమ్ముతో ఎంతో ప్రగతి సాధించారు. మరింతమంది పరిస్థితుల్లో ఒక్కో కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామికవేత్త ఎదిగేలా ప్రోత్సాహం అందిస్తా. మహిళలకు అండగా ముందడుగు వేయాలి. సంప్రదాయ ఉత్పత్తులు, హస్త కళలు, చేనేతలు, స్థానిక ఆహార ఉత్పత్తులకు బ్రాండింగ్ తీసుకురావడంతో పాటు మార్కెట్ అనుసంధానం సదుపాయాన్ని సరస్ కల్పిస్తుంది. - సరస్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

మహిళలతో క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం

ఇక్కడ ఏర్పాటు చేసిన మహిళా సంఘాల స్టాళ్లు అన్నీ ఓటమి నుంచి విజయం వైపు సాగినవే. 1980లో బంగ్లాదేశ్‌లో సూక్ష్మ ఆర్థిక విధానం అమల్లోకి రాగా.. 1995లో ఏపీలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. వీటిని 2014 నుంచి మోదీ దేశవ్యాప్తం తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబు అందించిన సహకారంతో మహిళల జీవితాలు మారిపోయాయి. జాతీయస్థాయిలో దిల్లీ వంటి నగరాల్లో జరిగే మేళాను తొలిసారిగా గుంటూరులో నిర్వహిస్తున్నాం. జిల్లాలో మహిళలతో ఒక్కొక్కటి రూ.5 కోట్లతో నాలుగు క్లస్టర్లు ఏర్పాటు చేసి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. - పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర సహాయ మంత్రి

రూ.లక్ష కోట్ల టర్నోవర్‌కు కారణం చంద్రబాబు

30 సంవత్సరాల కిందట మహిళలు ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యంతో ఉండేందుకు డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ఏర్పాటు చేశారు. సుమారు రూ.లక్ష కోట్ల టర్నోవర్‌ను తీసుకెళ్లటానికి సీఎం చంద్రబాబే కారణం. దీపం పథకం మొదలు.. స్త్రీ శక్తి వరకు వారిని ఎంతగానో ప్రోత్సహించారు. రాజకీయంగా అవకాశాలు కల్పించారు. - కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్.

ఈనాడు – అమరావతి

న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు, కొరిటెపాడు, గుంటూరు నగరం

భిన్నత్వంలో ఏకత్వం మెరిసింది. వేదికగా నిలిచిన గుంటూరు మురిసింది. కశ్మీర్ మొదలు కేరళ వరకు విభిన్న రుచుల సమ్మేళనం నోరూరిస్తోంది. హస్త కళా సౌరభం గుబాళిస్తోంది. గుంటూరు నగర శివారులో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజారు - సరస్-2026 గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఇది ఈ నెల 18 వరకు కొనసాగుతుంది. తొలిరోజే వేలాదిగా వచ్చిన సందర్శకులతో కిటకిటలాడింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డ్వాక్రా, మెప్మా మహిళల చేతుల్లో రూపుదిద్దుకున్న ఉత్పత్తులు, వివిధ రకాల సామగ్రి, ఆయా ప్రాంతాల్లో బహుళ ప్రాచుర్యం పొందిన వంటకాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయంత్రంవేళ వివిధ రాష్ట్రాల కళాకారుల సంప్రదాయ నృత్యాలు వైవిధ్య భారతాన్ని కళ్లకు కట్టినట్టు చూపించాయి. వందలాది దుకాణాలు.. ఎటు చూసినా జన సందోహంతో ప్రాంగణమంతా కళకళలాడుతోంది.

సరస్ మేళాలో.. కశ్మీరీ బిరియానీ, బొంగు చికెన్, మాడుగుల హల్వా, ఆత్రేయపురం పూతరేకులు, పంజాబీ చాట్, తడకనపల్లె పాలకోవా, అరకు కాఫీ ఘుమఘుమలు, నంద్యాల చిట్టిముత్యాలు, హరియాణా ఖాదీ, ఏటికొప్పాక బొమ్మలు, కొల్హాపూర్ పాదరక్షలు, మచిలీపట్నం గవ్వల కళాకృతులు, విజయనగరం మామిడితాండ్ర, ఒడిశా పట్ట కళాకృతులు, గుజరాతీ రిద్ధిసిద్ధి వర్ణచిత్రాలు, మదనపల్లె సంప్రదాయ వంటలు, అనకాపల్లి ఆయుర్వేద మూలికలు, త్రిపుర వెదురు కళారూపాలు, కశ్మీరీ మల్బరీ చీరలు, తదితరాలు.

వినోదాల హరివిల్లు

చేనేత స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు తదితరులు

ఒంటికెంతో హాయి: హరియాణా ఖాదీ

ఇలా.. ఒదిగిన వెదురు

వెదురు కళారూపాలతో త్రిపుర స్టాల్

సృజనాత్మకతతో ఆలోచిస్తే.. చీపురు పుల్లతోనూ కళాఖండాలు సృష్టించొచ్చు. వెదురుతో అందమైన కళాకృతులు తీర్చిదిద్ది ఔరా అనిపిస్తున్నారు త్రిపుర రాష్ట్రంలోని గోమతి సమీపంలో ఉన్న కాక్రబాన్‌కు చెందిన హస్త కళాకారులు. గృహాలంకరణ వస్తువులు, ఆలయాలు, ఆభరణాలు, కమలం, కప్పులు, ఫ్లవర్‌వాజ్‌లు, బుట్టలు, అందమైన చిత్రాలు.. ఇలా 40 రకాలు తయారు చేసి సరస్‌లో ప్రదర్శనగా ఉంచారు. వెదురు కళారూపాల తయారీలో వందకు పైగా కుటుంబాలు నిష్ణాతులని, ఇదే జీవనాధారమని హస్తకళాకారుడు పింకి మజుందార్ తెలిపారు.

ఒడిశా వస్తువుల వివరాలు తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

వేషం మార్చే.. వేడుక చేసే...

ఫుడ్ మేళాలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు

అసోం స్టాల్‌లో ఎండిన పూలతో అలంకరణ

డ్వాక్రాతో నిలదొక్కుకున్నా

నేను, నా భర్త కూలి పని చేసుకునేవాళ్లం. మేం చదువుకోలేదు. ఆదాయం సరిపోయేది కాదు. మాకు ఇద్దరు పిల్లలు. డ్వాక్రా గ్రూపులో చేరి రూ.లక్షన్నర రుణం తీసుకుని బిరియానీ పాయింట్ ప్రారంభించా. మరో ముగ్గురికి ఉపాధి కల్పించా. నెలకు రూ.30 వేల ఆదాయం వచ్చేది. సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటాం. మీరే రావాలి. మీరే కావాలి. మళ్లీ మళ్లీ రావాలి.

-షేక్ జహీబా, డ్వాక్రా మహిళ, లాం గ్రామం

మహిళలతో మాటామంతీ....

డ్వాక్రా మహిళల స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించి వారితో మాట్లాడారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మెప్మా డైరెక్టర్ కరుణ, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి పీడీ విజయలక్ష్మి, వివిధ రాష్ట్రాల డ్వాక్రా మహిళలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

స్టాళ్ల వివరాలు

పాల్గొన్న రాష్ట్రాలు	25
ఒక్కో రాష్ట్రానికి కేటాయించిన స్టాళ్లు	5
జాతీయ స్థాయిలో మొత్తం	125
మన రాష్ట్రంలోని వివిధ జిల్లాలవి	125
స్పాన్సర్లకు కేటాయించినవి	50
ప్రత్యక్ష ప్రదర్శనలు	5

ఆనందాల వెల్లువ.. కావలసినంతోయ్!

కృష్ణా తీరంలో ఆహ్లాద కెరటాలు.. ఆవకాయ్-అమరావతి ఉత్సవాలకు శ్రీకారం

ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి కందుల దుర్గేష్, ఈయూ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్ తదితరులు

కృష్ణా నదీ తీరంలో 'ఆవకాయ్-అమరావతి' వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యుత్తు దీపాల వెలుగులతో పున్నమిఘాట్ కొత్త శోభ సంతరించుకుంది. పిల్లలు, పెద్దలు కలిసి.. భారీగా తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. జామర్స్ లైవ్ బ్యాండ్ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. సినిమా పాటలతో వీక్షకులను ఉర్రూతలూగించారు. భారీ తోలుబొమ్మల సయ్యాట, డప్పు వాయిద్య కళాకారుల ప్రదర్శనలతో పండగ వాతావరణం నెలకొంది. ప్రారంభ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అతిథులకు పర్యాటక శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాజస్థాన్ నుంచి వచ్చిన కళాకారుల నగాడా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పున్నమిఘాట్‌లో ఏర్పాటు చేసిన కృష్ణా హారతిని ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజాప్రతినిధులంతా కలిసి తిలకించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను ముఖ్యమంత్రి పరిశీలించి హౌస్ బోట్‌లను ప్రారంభించారు.

- ఈనాడు, ఈనాడు డిజిటల్, అమరావతి

ఫ్లెమింగో.. తోలుబొమ్మలాట

అంబరమే మురిసేలా..

వెయ్.. చిందెయ్..

ప్రతి నగరంలోనూ పర్యాటక ఉత్సవాలు

అభివృద్ధి, సంక్షేమంతో పాటు సినిమా, సంస్కృతి, కళలను కూడా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సర్క్యూట్ ఆఫ్ మనీ ఉండాలంటే పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలోనే చెప్పారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకే 'ఆవకాయ్.. అమరావతి' వేడుకలు నిర్వహిస్తున్నాం. వైజాగ్‌లో బీచ్ ఫెస్టివల్, విజయవాడలో అమరావతి ఉత్సవ్ ఇప్పటికే నిర్వహించాం. రాష్ట్రంలోని ప్రతి నగరంలోనూ ఇలాంటి ఉత్సవాలు నిర్వహిస్తాం. కృష్ణమ్మకు జలహారతిని మళ్లీ 2019 తర్వాత ఇప్పుడు ఆరంభించాం.

-కేశినేని చిన్ని, విజయవాడ ఎంపీ

కృష్ణమ్మకు హారతులు

వచ్చి కలవండి.. ఇచ్చి వెళ్లండి!

- ఏఎన్‌యూ దూరవిద్య విభాగం నుంచి ఆదేశాలు
- పరీక్ష, స్టడీ కేంద్రాల నిర్వాహకులకు సందేశాలు

ఈనాడు – అమరావతి

వచ్చి కలవండి... ఇచ్చి వెళ్లండి... మేం చెప్పినట్టు చేయకపోతే చేయాల్సింది చేస్తాం....

- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య విభాగంలో కొందరు అధికారుల నుంచి పరీక్ష, స్టడీ సెంటర్ల నిర్వాహకులకు అందుతోన్న సందేశాలివి. పరీక్షల సీజన్ మొదలు కావడంతో ఫోన్‌కాల్స్, వాట్సప్ గ్రూపుల్లో అవి హల్‌చల్ చేస్తున్నాయి. దీనిపై కొంతమంది ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం, గతంలోనూ ఈ విభాగంపై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై ఉన్నతస్థాయి వర్గాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని కేంద్రాలపై దృష్టి పెట్టినట్టు చెబుతున్నారు.

ఏఎన్‌యూలోని దూరవిద్య విభాగం.. అవినీతి ఆరోపణలకు కేంద్రబిందువుగా మారింది. స్టడీ సెంటర్లకు అనుమతుల మంజూరు మొదలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు.. పరీక్షల నిర్వహణ వరకు అడుగడుగునా అక్రమాలే. ఈ నెల మూడోవారం నుంచి నెలరోజులపాటు సెమిస్టర్లు నిర్వహించనున్న నేపథ్యంలో 'వచ్చి కలవండి... ఇచ్చి వెళ్లండం'టూ కొంతమంది అధికారులు పరీక్ష కేంద్రాల నిర్వాహకులకు పంపుతున్న సందేశాలు.. చేస్తున్న ఫోన్‌కాల్స్ చర్చగా మారాయి. ప్రతీసారీ ఇదే పరిస్థితి పునరావృతమవుతున్న నేపథ్యంలో విసిగిపోయిన కొందరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

అసైన్‌మెంట్‌కు రూ.వెయ్యి

అసైన్‌మెంట్ల సబ్మిట్ విషయంలోనూ మరో రకం దోపిడీకి తెర తీశారు. గతంలో కళాశాలల ద్వారా వీటిని సేకరించి ఏఎన్‌యూకు తీసుకొచ్చేవారు. ప్రస్తుతం నేరుగా తెచ్చి ఇవ్వాలని చెప్పడంతో విద్యార్థులే అందజేస్తున్నారు. ఇక్కడా కొంతమంది సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ.వెయ్యి వసూలు చేస్తున్నారు. ఈ విషయంలో ఇద్దరు సిబ్బంది కీలకంగా ఉన్నారు.

నాకు.. కాదంటే నాకు..

ప్రశ్న, జవాబు పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించే విషయంలో ఇద్దరు ఉద్యోగుల మధ్య వివాదం నెలకొనడం మరో చర్చకు దారితీసింది. ఆ బాధ్యత తనకంటే తనకే ఇవ్వాలంటూ ఇద్దరూ పోటీపడగా.. చివరకు సర్దుబాటు జరిగినట్టు ఏఎన్‌యూవర్గాలు చెబుతున్నాయి.

★ ఉత్తరాంధ్ర, రాయలసీమతోపాటు కొన్ని పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ వ్యవహారంపై వాస్తవాలు నిగ్గు తేల్చే పనిలో నిఘా వర్గాలు నిమగ్నమయ్యాయి.

★ ఈ విభాగంలో వసూళ్ల వ్యవహారంపై దూరవిద్య విభాగం సంచాలకుడు వెంకటేశ్వర్లుతో 'ఈనాడు' మాట్లాడగా.. ఈ నెల 11న కేంద్రాల నిర్వాహకులతో నిబంధనల అమలుపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, అందుకోసమే పిలుస్తున్నట్టు చెప్పారు. అసైన్‌మెంట్లు కళాశాలల్లోనే ఇవ్వాలని ఏఎన్‌యూకు రప్పించడం లేదన్నారు. మొత్తం వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.

పౌష్టికాహారం సరే.. బిల్లుల మాటేమిటి?

- కలెక్టర్ ఆదేశాలతో పదో తరగతి విద్యార్థులకు అమలు
- గతేడాది అనుభవాలతో హెచ్‌ఎంలలో కలవరం

ఈనాడు – అమరావతి

పదో తరగతి విద్యార్థులకు పౌష్టికాహార పంపిణీ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలతో ప్రారంభించారు. గతంలో బిల్లుల కష్టాలతో ఇబ్బందిపడ్డ ప్రధానోపాధ్యాయులు ఈసారి ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవాలో అని తర్జనభర్జన పడుతున్నారు. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తోంది. ఇటీవల కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లినప్పుడు.. పిల్లలు అల్పాహారం గురించి ప్రస్తావించారు. స్పందించిన కలెక్టర్.. కొత్త ఏడాది ప్రారంభం నుంచి పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని.. ఒక్కో విద్యార్థిపై రూ.7.50 ఖర్చు చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారి.. జిల్లా పరిషత్తు సీఈవోకు ప్రతిపాదనలు పంపించారు. పరీక్షల రోజులతో కలిపి 78 రోజులకుగాను ఆమోదించాలని కోరారు.

జిల్లాలో పదో తరగతి విద్యార్థులు: సుమారు 23 వేలు
ఇందులో ప్రభుత్వ బడుల్లోనివారు: 10,384

ఇదీ పరిస్థితి..

వాస్తవానికి ఏటా 30 రోజులు మాత్రమే ప్రధానోపాధ్యాయులు అరటిపండ్లు, బిస్కట్లు, కోడిగుడ్లు, వేరుశనగ ఉండలు, గుగ్గిళ్లు తదితరాలు. పంపిణీ చేస్తుంటారు. ఆ మేరకే జిల్లా పరిషత్తు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు కలిపి నిధులు మంజూరు చేస్తుంది. గతేడాది రూ.54.32 లక్షల ఖర్చు చూపించగా.. ఈ మొత్తం గత సెప్టెంబరులో మంజూరైంది. అప్పట్లో సెక్టోరియల్ కాంట్రిబ్యూటర్.. ఎడ్యుకేషన్ పద్దు నుంచి భరిస్తామన్న జడ్పీవర్గాలు చాలా జాప్యం చేసింది.

ఈసారి ఏం చేస్తారో?.. గతంలో 30 రోజులకు చేసిన ఖర్చులే నెలల తరబడి పెండింగ్ పెట్టారని, ఈసారి ఏకంగా 78 రోజుల ఖర్చు ఎలా భరించాలన్నది ప్రధానోపాధ్యాయుల ప్రశ్న. మొత్తం సొమ్ము జడ్పీ భరిస్తుందా? లేదంటే కొద్దిరోజులకే ఇస్తుందా? ఒకవేళ ఇచ్చినా.. ఆ బిల్లులు ఎప్పటికి జమవుతాయని సందేహపడుతున్నారు. కొంతమంది.. దాతలను సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు.

వరి విరగబడి

- పెరిగిన సాగు విస్తీర్ణం
- దిగుబడులు ఘనం

ఈనాడు – అమరావతి

ఖరీఫ్ సీజన్లలో సాగు విస్తీర్ణం హెక్టార్లలో...
2024 - 56,789
2025 - 66,198

సాగునీటి లభ్యత కారణంగా కృష్ణా పశ్చిమ డెల్టాలో తాజా ఖరీఫ్‌లో వరి పూర్తిస్థాయి విస్తీర్ణంలో సాగైంది. గత ఖరీఫ్‌తో పోలిస్తే 9,409 హెక్టార్ల వరకు విస్తీర్ణం పెరిగింది. అధిక వర్షాలు, తుపాన్లు, వాతావరణ ప్రతికూలతల వల్ల దిగుబడులు తగ్గినా.. గత సీజన్‌తో పోలిస్తే మొత్తం దిగుబడి 63,950 టన్నులు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా.

● తాజా ఖరీఫ్‌లో అన్ని ప్రాంతాల్లోనూ వరి సాగవడంతో ధాన్యానికి డిమాండ్ తగ్గింది. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్లో కనీస మద్దతు ధర లభించకపోవడంతో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది.

గత ఖరీఫ్‌లో ధాన్యం దిగుబడులు 3,55,670 టన్నులు
ఈ ఖరీఫ్‌లో అంచనా 4,19,620 టన్నులు...

● ఏటా పదివేల టన్నులను కొనుగోలు చేయడానికి ఆపసోపాలు పడే పౌరసరఫరాల సంస్థ ఈసారి తొలివిడతలోనే 50 వేల టన్నుల లక్ష్యాన్ని అలవోకగా అధిగమించింది. ఇప్పటివరకు 64,880 టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది.

● ధాన్యం సేకరించిన గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేస్తుండడంతో అన్నదాతలు ప్రభుత్వానికి విక్రయించడానికే మొగ్గు చూపుతున్నారు.

కొరత లేకుండా ఉత్పాదకాలు

వరి సాగు విస్తీర్ణం పెరిగినా.. ఎరువులు, ఇతర సాగు ఉత్పాదకాలకు కొరత లేకుండా వ్యవసాయశాఖ చర్యలు చేపట్టింది. యూరియా కొరత వస్తుందన్న ఆందోళన నేపథ్యంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించింది. జిల్లాకు వచ్చిన ఎరువుల్లో 70 శాతం మార్క్‌ఫెడ్‌కు ఇచ్చింది. ప్రైవేటు వ్యాపారులకు 30 శాతమే సరఫరా చేశారు. ప్రభుత్వ కేంద్రాల్లో ఎక్కువ లభ్యత ఉండడంతో సాగుదారులకు యూరియా కొరత లేకుండా చేయగలిగారు. నల్లబజారులో అధిక ధరల ప్రభావం కనిపించలేదు. కొంతమంది ప్రైవేటు వ్యాపారులు మాత్రం గరిష్ఠ చిల్లర ధరకు మించి విక్రయించారు.

● 2024 ఖరీఫ్‌లో యూరియా 24,220 టన్నులు విక్రయించగా.. 2025లో 29,666 టన్నులు అమ్మారు.

ర్యాగింగ్.. వేధింపులు మా దృష్టికి వచ్చాయి

సమస్యలుంటే నిర్భయంగా తెలియజేయండి
జీఎంసీలో విద్యార్థులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు

ఈనాడు, అమరావతి: గుంటూరు వైద్య కళాశాలలో ర్యాగింగ్, వేధింపులు, వసతి గృహాల్లో ఇబ్బందులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా తెలియజేయండి. పరిష్కారానికి కృషి చేస్తామని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జటోతు హుస్సేన్ నాయక్ విద్యార్థులతో అన్నారు. గురువారం ఆయన గుంటూరు వైద్య కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణతో మాట్లాడారు. జీజీహెచ్‌లో ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్, స్టాఫ్‌ని నియమించాలని రమణ కోరగా.. వైద్య కళాశాల, పీహెచ్‌సీలు, పాఠశాలలు, వసతిగృహాలు సందర్శించి ప్రభుత్వానికి నివేదిస్తామని హుస్సేన్ హామీ ఇచ్చారు. వైద్య విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వినతులు స్వీకరించారు. వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ మాధవి, శ్రీధర్ పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో విద్యార్థులతో హుస్సేన్‌నాయక్

12న జిల్లా స్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్‌ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు తాడాట, తొక్కుడు బిళ్ల, పురుషులు, మహిళలకు కర్రసాము, తాడు లాగుడు, పురుషులకు ఏడు పెంకులాట, గాలి పటాలు ఎగురవేయడం తదితర అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న వారు బీఆర్ స్టేడియంలో 12న ఉదయం పాల్గొనవచ్చన్నారు.

(c) eenadu

ఆధునిక పరికరాలతో మెరుగైన వైద్యం

నగరంపాలెం, న్యూస్‌టుడే: జీజీహెచ్‌లోని ఈఎన్‌టీ విభాగంలో ఆధునిక పరికరాలు రోగుల చికిత్సలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వి.సుందరాచారి తెలిపారు. ఈఎన్‌టీ విభాగంలో ఆధునిక టెంపోరల్ బోన్ డిసెక్షన్ యూనిట్, డిజిటల్, స్మార్ట్ బోర్డును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుందరాచారి మాట్లాడుతూ ఈ పరికరాలు పీజీ వైద్య విద్యార్థుల శిక్షణకు, ఈఎన్‌టీ విభాగ సేవల నాణ్యత పెంచడంలో సహాయపడతాయన్నారు. ఈఎన్‌టీ విభాగాధిపతి సుధీర్‌బాబు మాట్లాడుతూ ప్రిన్సిపల్ సుందరాచారి చొరవతో దాదాపు రూ.పది లక్షల విలువైన పరికరాలు విభాగానికి అందాయన్నారు. సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ మాట్లాడుతూ పరికరాలు రోగుల చికిత్సకు మాత్రమే కాకుండా వైద్య విద్యార్థుల ప్రాక్టికల్ శిక్షణకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. పరికరాల ఏర్పాటుకు సుందరాచారిని కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఈఎన్‌టీ విభాగం ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈఎన్‌టీ విభాగంలో కొత్త పరికరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ సుందరాచారి, పక్కన సూపరింటెండెంట్ రమణ

పరిశ్రమల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

పట్నంబజారు (గుంటూరు), న్యూస్‌టుడే : పరిశ్రమల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుడివాడ జయకుమార్ గురువారం విజయవాడలో మంత్రి టి.జి.భరత్‌ను కలిసి పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని.. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కలగటంతో పాటు, యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు కొత్తగా విద్యుత్తు మీటర్లు ఏర్పాటు చేసే విధానం కొనసాగుతుందని, ఈ విధానం వల్ల పరిశ్రమల నిర్వాహకులకు అదనపు విద్యుత్తు భారం పడి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. దీనికి మంత్రి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో ప్లాస్టిక్ ట్రైనింగ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న కొత్త విద్యుత్తు మీటర్ల అదనపు ఛార్జీల సమస్యను రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్‌ను కలిసిన గుడివాడ జయకుమార్, కోటేశ్వరరావు

మిర్చి యార్డు సమాచారం (క్వింటా ధరలు)

వచ్చిన బస్తాలు:	60,531
అమ్మకాలు:	59,525
నిల్వలు:	15,743

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా ధర రూ.ల్లో)

334	13,500-19,000
నంబర్ 5	13,500-18,000
341	14,000-20,500
సూపర్ 10	13,500-19,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,500-15,000
బాడిగ	13,000-18,000
దేవనూరు డీలక్స్	13,500-20,500
ఆర్మూర్	12,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	12,000-18,000
నంబర్ 5	13,000-17,500
341	13,000-19,000
సూపర్ 10	13,000-18,200

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	12,000-17,500
తాలు	5,500-8,700

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

తెదేపా కార్యాలయంలో ముగ్గుల పోటీలు నేడు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పార్టీ నాయకురాలు డాక్టర్ పంచుమర్తి కల్పన తెలిపారు. గుంటూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ముగ్గుల పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటల్లోగా జిల్లా పార్టీ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలుగా నిలిచిన [illegible]రికి ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయన్నారు. పాల్గొనే ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేస్తామన్నారు. తెలుగు మహిళలు సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తెలుగు మహిళా నాయకురాళ్లు గంటా మౌలిక, శివజ్యోతి, సరస్వతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ పంచుమర్తి కల్పన

ఉత్సాహంగా పోలీసు క్రికెట్ పోటీలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నవులూరులోని ఏసీసీ స్టేడియంలో ఏపీ పోలీస్ స్టేట్ పోలీస్ టీ-20 క్రికెట్ పోటీలు నాలుగో రోజు గురువారం ఉత్సాహంగా జరిగాయి. ఈగల్స్-1, ఏపీఎస్పీ రేంజ్ మధ్య మొదటి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఈగల్స్-1 జట్టు 163 పరుగులు చేయగా, ఏపీఎస్పీ రేంజ్ 18 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. కర్నూలు రేంజ్, ఏపీ పోలీస్ మినిస్టీరియల్ జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన కర్నూలు రేంజ్ బృందం 19 ఓవర్లకు 147 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఏపీ పోలీస్ మినిస్టీరియల్ టీమ్ 12 ఓవర్లకు 91 పరుగులు మాత్రమే చేయడంతో ఓటమిని చవిచూసింది.

తలపడుతున్న క్రీడాకారులు

నూతన ఆవిష్కరణలకు చొరవ చూపండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: నేటి సమాజంలో ప్రజారోగ్యంతో పాటు పర్యావరణంలో పదార్థ రసాయన శాస్త్రం కీలకపాత్ర పోషిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు చొరవ చూపాలని వారు పిలుపునిచ్చారు. కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ శుద్ధ అనువర్తిత రసాయన శాస్త్ర సదస్సు(ఐకాన్‌ప్యాక్-2026) గురువారం ప్రారంభమైంది. సదస్సులో ఐఐటీ మద్రాసుకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రంగారావు, శాస్త్రవేత్త డాక్టర్ శ్వేత అగర్వాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభించారు. సదస్సు కన్వీనర్ నిరంజన్ పాత్ర, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వరరావు, వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, ప్రొ వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ రాజశేఖర్ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న ఆచార్యులు

డ్రోన్ టెక్నాలజీతో పంటల పర్యవేక్షణ

పొన్నూరు, న్యూస్‌టుడే: భవిష్యత్తులో ఏఐ, రిమోట్ సెన్సింగ్ డ్రోన్ ద్వారా పంటల పర్యవేక్షణ, పంట ఆరోగ్య విశ్లేషణ సమయానుకూల సలహాలు అందించే విధంగా వ్యవసాయ రంగం పూర్తిగా రూపాంతరం చెందుతుందని ఏపీ వ్యవసాయ కమిషనరేట్ ఉద్యాన, పట్టు పరిశ్రమల డైరెక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం వడ్లమూడి రైతు నేస్తం ఫౌండేషన్, విజ్ఞాన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సంక్రాంతి సందర్భంగా 250 మందికి అభ్యుదయ రైతుల పురస్కారాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. తక్కువ నీటితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే మామిడి, జామ, అరటి, వంటి పండ్ల తోటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీ అటవీ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఎం.మల్లికార్జున రావు మాట్లాడుతూ.. సామాజిక అడవుల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్‌ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. భవిష్యత్తు వ్యవసాయం ఉత్పత్తి మాత్రమే కాదు రైతుకు లాభం వచ్చే విధంగా ఉండాలని చెప్పారు. పావులూరి సుబ్బారావు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి ధనుంజయరావు, ఐసీఏఆర్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాసరావు, విజ్ఞాన్స్ ఉపకులపతి నాగభూషణ్, రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతును సన్మానిస్తున్న శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు

రాజధానిలో మానవ వనరుల అభివృద్ధికి ముందడుగు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో మానవ వనరుల అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. దీని కోసం ఏపీ సీఆర్డీఏ, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఏపీహెచ్ఆర్‌డీఐల మధ్య గురువారం మందడం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం మానవ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలనే లక్ష్యంతో త్వరలో ఐనవోలు, మందడం గ్రామాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఒప్పంద మేరకు రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అమరావతిలో మొత్తం 10 ఎకరాల భూమిని ఏపీహెచ్ఆర్‌డీఐకు సీఆర్డీఏ కేటాయించింది. అక్కడ నిర్మించే భవనాల్లో ఉద్యోగులకు శిక్షణ, సామర్థ్యాభివృద్ధి, ఈ గవర్నెన్స్ కార్యక్రమాలకు మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ఒప్పంద పత్రాలను ఏపీ సీఆర్డీఏ జాయింట్ డైరెక్టర్(ఎస్టేట్స్) వి.డేవిడ్‌రాజు, సబ్‌రిజిస్ట్రార్ సీహెచ్.రాంబాబు ఏపీహెచ్ఆర్‌డీఐ అధికారులకు అందజేశారు. ఏపీహెచ్ఆర్‌డీఐ డైరెక్టర్ జి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాజధాని అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు.

ఏపీహెచ్ఆర్‌డీఐ అధికారులకు ఒప్పంద పత్రాలు అందిస్తున్న సీఆర్డీఏ అధికారులు

సజీవ దహనంపై విచారణ

ఈమని(దుగ్గిరాల), : గండికోట గోపి సజీవదహనంపై గురువారం క్లూస్‌టీమ్ ఈమని వచ్చి కొన్ని నమూనాలు సేకరించింది. బుధవారం రాత్రి గోపి సజీవదహనమైన సంగతి తెలిసిందే. ఆయన లోపలే ఉండగా ఇల్లు ఎలా కాలింది? పూర్తిగా దహనమయ్యేంత వరకూ ఆయన బయటకు ఎందుకు రాలేకపోయారు? అనే విషయం తెలియడం లేదు. దానిపైనే పోలీసులు విచారిస్తున్నారు. ఎస్సై వెంకటరవి గురువారం క్లూస్‌టీమ్‌తో పాటు సంఘటనా స్థలానికి వచ్చారు. మరింత సమాచారం సేకరిస్తున్నారు. మృతదేహానికి గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. గోపి మృతితో భార్య తిరుపతమ్మ, ముగ్గురు పిల్లలు రోదన చూపరులను కంట తడి పెట్టిస్తోంది.

నమూనాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

హత్య కేసులో జీవితఖైదు, జరిమానా

గుంటూరు లీగల్ న్యూస్‌టుడే : మహిళ హత్య కేసులో యువకుడికి జీవితఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు రెండో అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. గుంటూరు నగరంలోని లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కార్మిక కాలనీలో శివరాత్రి శ్రీనివాసరావు (22) నివసించేవాడు. అతని ఇంటి ఎదురుగా షేక్ రంజాన్‌బీ (47) తన కూతురు నాగూర్‌బీతో కలిసి ఉండేది. నాగూర్‌బీకి భర్త చనిపోగా పిల్లలతో కలిసి వచ్చి తల్లి వద్ద ఉండేది. ఆమె వెంటపడి శ్రీనివాసరావు అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఈ మేరకు 2014 నవంబర్‌లో ఒకసారి గొడవపడగా.. డిసెంబర్ 17న మరోసారి అసభ్యంగా ప్రవర్తించటంతో రంజాన్‌బీ తన కుమార్తెతో కలిసి లాలాపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేశారు. ఇది మనసులో పెట్టుకుని డిసెంబర్, 20న రాత్రి 9 గంటల సమయంలో ఇంటి ముందు ఉన్న రంజాన్‌బీని శ్రీనివాసరావు కత్తితో పొడిచి.. తీవ్రంగా గాయపరచటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీనిపై లాలాపేట పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ నేరం రుజువు చేయటంతో నిందితుడికి జీవితఖైదు, రూ.500 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు.

నేడు ప్రిన్సిపల్ సెక్రటరీతో సమావేశం

ఈనాడు, అమరావతి: విజయవాడలోని ఎన్టీఆర్ వైద్య కళాశాలలో శుక్రవారం రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆసుపత్రుల అధికారులతో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణతో పాటు డిప్యూటీ కలెక్టర్ సుధారాణి తదితరులు హాజరవుతున్నారు. జీజీహెచ్‌కు సంబంధించిన అనేక కీలక అంశాలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.

ఉపాధి పథకం పేరు మార్చడం దుర్మార్గం

పట్నంబజారు: అమరావతి రాజధాని నిర్మాణానికి లక్ష ఎకరాల భూమి అవసరం లేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా మోహన్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చటం దుర్మార్గమని పేర్కొన్నారు. కోర్టుల్లో సామాజిక న్యాయంపై కేసుల విచారణ జరగటం లేదని, సామాజిక స్పృహతో జడ్జిలు పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. దళిత నాయకుడు అన్నవరపు కిషోర్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో /కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

ఫెడరల్ బ్యాంక్
మీ పరిపూర్ణ బ్యాంకింగ్ భాగస్వామి

LCRDHYD/BPD/AMBS/SN-82/2025-26 5 జనవరి 2026

అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.98,10,000/-; ఈఎండి: రూ.9,81,000/-

[illegible]

https://www.federalbank.co.in/web/guest/tender-notices

(అధీకృత అధికారి SARFAESI చట్టం క్రింద) ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

[illegible]

రిజర్వు ధర	రూ. 20,16,000
ధరావతు (ఈ.ఎం.డి)	రూ. 2,16,000/-
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 10,000/-
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేది	27.01.2026
బహిరంగ ఇ-వేలం తేది, సమయం	28.01.2026 11.00 గం. నుండి

[illegible]

తేది: 09.01.2026 స్థలం: గుంటూరు. సం/- అధీకృత అధికారి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

[illegible]

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/W Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.29,60,000/- ; ధరావతు: రూ.2,96,000/- ; బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

[illegible]

తేది: 08-01-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

91.9 FM Vijayawada – ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

THE GUNTUR DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD., TENALI.
Administrative Office, 2/13 Brodipet, Guntur.
NOTICE
The Guntur District Co-operative Central Bank ltd., Tenali invites sealed quotations for maintenance of Bank website. For details visit. https://www.gunturdccb.bank.in
Last Date: 16-01-2026
Sd/- Chief Executive Officer

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PERSONAL CLASSIFIEDS
BIRTHDAY GREETINGS
6th BIRTHDAY
[illegible]

REAL ESTATE
HOUSE FOR SALE
AMARAVATHI ROAD
[illegible]

PLOT FOR SALE
TENALI
[illegible]

GENERAL
[illegible]

JOBS
KFC Restaurant Hiring Part-Time Jobs in Mangalagiri. SSC Pass, Age 18 to 30 Yrs. Male / Female. Salary CTC 15740/- Cont: 8801439988, 08523017565.

[illegible]

SECURITY GUARDS
[illegible]

గమనిక
[illegible]

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

• తెనాలి • పొన్నూరు

విద్యార్థులకు ప్రేరణగా నాగార్జునుడి ఆలోచనలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: దేశ విజ్ఞాన సంపదాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఆచార్య నాగార్జునుడని ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ కొనియాడారు. రసాయన విభాగం, సెంటర్ ఫర్ ఏపీ స్టడీస్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జునుడి ఆల్కెమికల్ వారసత్వం-సంప్రదాయాలు, ఆధునిక దృక్పథం పేరుతో నిర్వహిస్తున్న జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ఆచార్య గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కెమికల్ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ రంగాల్లో ఆచార్య నాగార్జునుడి ఆలోచనలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. సదస్సుకు పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి ఆచార్య గంగాధర్, మంగళయాటన్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు, చాణక్య ఎమ్మెకేఎస్ హబ్ ప్రతినిధి డాక్టర్ వెంకట్ ధ్రువపత్రాలను అందజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, మాజీ రిజిస్ట్రార్ రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

30 మంది ఉద్యోగాలకు ఎంపిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి జేఎంజే మహిళా కళాశాలలో స్పార్క్, ఎడెక్స్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 30 మంది విద్యార్థినులు ఉద్యోగాలు సాధించినట్లు కరస్పాండెంట్ సిస్టర్ తెరెసమ్మ, ప్రిన్సిపల్ సిస్టర్ శాంత, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజలిన్ గురువారం తెలిపారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ. (క్వింటా)

అత్యధికం:2800
అత్యల్పం:1100
సగటు: 1900

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

అవకాశవాద రాజకీయాలు చేస్తున్న జగన్

పొన్నూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతిపై పార్లమెంటులో చట్టబద్ధ ప్రక్రియలు ముందుకు సాగుతున్న సమయంలో వైకాపా అధినేత జగన్ మరోసారి అబద్ధాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతం ఒక నగరం కాదని, దానికి సంబంధించిన ప్రతి అడ్డుయంగా సాక్ష్యమని జగన్‌కు తెలిసి కూడా పదే పదే అమరావతిపై కుట్రలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమరావతిని సంపూర్ణ రాజధానిగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుతో చెలగాటమాడే హక్కు ఏ ఒక్కరికీ లేదని, సహించే అంశం కాదని చెప్పారు. రాజధానిపై జగన్‌కు ఏ విధమైన స్థిరత్వం లేదని మరో సారి రుజువైందన్నారు.

డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

తెనాలి టౌన్: కళాశాలలు, పాఠశాలల బస్సులు నడిపే డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, రోజూ బస్సు తీరును పూర్తిగా పరిశీలించడంతో పాటు నిబంధనలు పక్కాగా పాటించాలని ఎమ్‌వీఐ రాఘవరావు స్పష్టం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన డ్రైవర్లతో మాట్లాడారు. ఆర్టీసీ సీఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి రానున్న ఆరోగ్య కేంద్రాలు

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

గ్రామీణ ప్రాంతాల్లో 'ఆయుష్మాన్' ఆరోగ్య మందిర్‌లు త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేయించేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. దీంతో నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. గత వైకాపా పాలనలో ప్రణాళికా రాహిత్యంగా, శిలాఫలకాలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడంతో పలు ప్రాంతాల్లో ప్రారంభించిన నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలాయి. అలా 2022లో తెనాలి మండలంలో పెదరావూరు, కఠెవరం, జగ్గడిగుంటపాలెం, బుర్రిపాలెం, మల్లెపాడు గ్రామాల్లో ఆరోగ్య కేంద్ర నిర్మాణాలకు శిలాఫలకాలు వేశారు. వీటిల్లో వైకాపా పాలన పూర్తయ్యేనాటికి కేవలం పెదరావూరు, కఠెవరం గ్రామాల్లోని కేంద్రాలు మాత్రమే స్లాబ్ దశలను అధిగమించాయి. మిగిలిన చోట్ల కేవలం పునాదులకే పరిమితమయ్యాయి. మొత్తం మీద ఏ ఒక్కటీ పూర్తి కాలేదు. ఈ నిర్మాణాలు ప్రజలకు వినియోగంలోకి రాలేదు కాని.. మందుబాబులకు, ఇతర పనులు చేసే వారికి కేంద్రాలుగా మారాయి. ఈ పరిస్థితి ఆయా ప్రాంతాల్లోని స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. సంవత్సరాలుగా కొనసాగిన ఈ సమస్యకు కొద్ది రోజుల్లో పరిష్కారం రానుంది.

పెదరావూరులో అసంపూర్తిగా..

నిలిచిన నిర్మాణాల పూర్తికి నిధుల మంజూరు

మంత్రి చొరవతో...

నియోజకవర్గ ప్రగతిలో భాగంగా అసంపూర్తి నిర్మాణాలపై దృష్టి పెట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్ తొలి దశలో స్లాబ్ దశ దాటిన కేంద్రాలను పూర్తి చేయించాలని నిర్ణయించారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేశారు. ఈ క్రమంలో పెదరావూరుకు రూ.11.35 లక్షలు, కఠెవరంకు రూ.6.50 లక్షలు మంజూరయ్యాయి. కొద్ది రోజుల్లో తుది దశ పనులు చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం తెనాలి అధికారులు తెలిపారు. వీటి తర్వాత మిగిలిన నిర్మాణాలనూ చేపట్టనున్నట్లు వివరించారు.

చదువు నేర్పిన గురువు పేరుతో భవన నిర్మాణం

సంగాపు సాంబశివరావు సైన్సు ల్యాబ్

కొల్లిపర, న్యూస్‌టుడే: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఉన్నతంగా ఎదిగారు. ఎంత ఎదిగినా సొంత ఊరును, చదువుకున్న పాఠశాలను మరువలేదు.

❖ సంగాపు సాంబశివరావు మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తూనే విద్యార్థులకు ఆంగ్లం, బయాలజీ పాఠాలు బోధించేవారు. పాఠశాలలో తొమ్మిది సంవత్సరాలు సేవలందించారు. పాఠశాల అభివృద్ధిలో చెరగని ముద్రవేశారు. ఆయన శిష్యుడే ఆళ్ల శ్రీనివాసరెడ్డి. విద్య నేర్పిన గురువు పేరుతో పాఠశాలలో భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. రూ.13.65 లక్షలతో 'సంగాపు సాంబశివరావు సైన్సు ల్యాబ్' నిర్మించారు. పాఠాలు చెప్పిన గురువుతోనే శుక్రవారం భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

'నో ప్లాస్టిక్ జోన్'గా పక్షుల సంరక్షణ కేంద్రం

అవగాహన కల్పిస్తున్న నజీనా బేగం

ఉప్పలపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే: విదేశీ పక్షుల సంరక్షణ కేంద్రాన్ని 'నో ప్లాస్టిక్ జోన్'గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్ నజీనా బేగం కోరారు. ఉప్పలపాడులోని విదేశీ పక్షుల కేంద్రంలో గురువారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కేంద్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా అటవీశాఖ అధికారికి ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. పక్షులను వీక్షించేందుకు వచ్చే వారు ఎలాంటి ప్లాస్టిక్ సామగ్రి తీసుకురాకుండా అవగాహన కల్పించాలన్నారు. సర్పంచి కర్నాటి శ్రీనివాసరావు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ కోర్సు ప్రారంభం



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నుంచి ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ కోర్సు ప్రారంభమైంది. ఈ కోర్సును ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ప్రారంభించి ప్రసంగించారు. ఈ తరహా కోర్సులు కేవలం ప్రభుత్వ ఉద్యోగుల కోసమే నిర్వహిస్తున్నామని చెప్పారు. మొత్తం 34 మంది ఈ కోర్సులో చేరారని... నాలుగు సెమిస్టర్లకు రూ.2.40 లక్షల ఫీజు ఉంటుందని తెలిపారు.

త్వరలోనే కొత్త సీటీ స్కాన్ పరికరాలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సీటీ స్కాన్ పరికరాలు టెండర్ నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదో పరిశీలించి నివేదిక సమర్పించాలని ఇటీవల జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌభాగ్యవాణికి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ నుంచి ఆదేశాలు అందాయి. ఆమె వృత్తి రీత్యా సీనియర్ రేడియాలజిస్ట్ కావడంతో రోగుల శరీర అంతర్గత పరీక్షలకు వాడే వైద్య పరికరాలపై మంచి పరిజ్ఞానం ఉంది. ఆమె టెండరు వేసిన కంపెనీలు ఉన్న రాష్ట్రాలకు వెళ్లి పరిశీలిస్తున్నారు. తెనాలి వంటి పలు జిల్లా ఆసుపత్రుల్లో రోగులకు సేవలందించేందుకు సమకూర్చిన సీటీ స్కాన్ పరికరాలు మొరాయించాయి. దీంతో ఈ ప్రభావం వైద్య సేవలపై పడింది. వీటి కోసం బాధితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. వారికి అది మోయలేని ఆర్థిక భారంగా మారింది. దీనిని నివారించేందుకు కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో జిల్లా ఆసుపత్రుల్లో సీటీ స్కాన్ సేవలందించాలని భావించింది. ఈ క్రమంలో వీటికి టెండర్లు ఆహ్వానించగా పలువురు గుత్తేదార్లు వేశారు.

ఎస్ఈఎం ప్రయోగశాల ప్రారంభం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఏఎన్‌యూలోని సెంట్రల్ ల్యాబ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ విత్ ఈడీఎస్ యంత్రాలను మంగళయాటన్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు ప్రారంభించారు. రూసా మొదటి విడతలో విడుదల చేసిన రూ.3.15 కోట్లతో ఫ్లోరోసెంట్ మైక్రోస్కోప్, లిక్విడ్ క్రోమటోగ్రఫీ పెట్రోస్కోపీ యంత్రాలను కొనుగోలు చేశారు. ఈ యంత్రాలు నాణ్యమైన పరిశోధనలు చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం పాల్గొన్నారు.

అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

వివరాలు సేకరిస్తున్న కిరణ్‌కుమార్

కొల్లిపర, న్యూస్‌టుడే: మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై మండల ప్రత్యేక అధికారి (జిల్లా మత్స్యశాఖ అధికారి) కిరణ్‌కుమార్ వివరాలు సేకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక, మండల పరిధిలో చేపట్టిన వివిధ శాఖల భవన, రహదారుల నిర్మాణాలు, సంక్షేమ పథకాల లబ్ధి కోరుతూ పెట్టుకున్న అర్జీల వివరాలను పరిశీలించారు. ఎంపీడీవో వి.విజయలక్ష్మి, తహసీల్దార్ సిద్ధార్థ, జీఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో దానయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కొల్లిపర, న్యూస్‌టుడే: సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యాన్నిచ్చే సంక్రాంతి పండుగ ప్రతి ఇంట సంతోషాలను నింపాలని ప్రధానోపాధ్యాయురాలు ఎం.ధనలక్ష్మి అన్నారు. మున్నంగి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. భోగి మంటలు వేసి విద్యార్థుల తల్లిదండ్రులకు పండగ విశేషాలను వివరించారు. అనంతరం నిర్వహించిన మ్యూజికల్ ఛైర్, రంగవల్లుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో సీపీఐది కీలక పాత్ర

మాట్లాడుతున్న మాల్యాద్రి

పొన్నూరు, న్యూస్‌టుడే: సీపీఐ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి పేర్కొన్నారు. గురువారం పట్టణ పరిధిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18న తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సీపీఐ శత వసంతాల ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నారని.. అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారాయణ, ఆరేటి రామారావు, కొల్లి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి అదనపు బస్సు సర్వీసులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో ఆర్టీసీ తరపున ప్రత్యేక, అదనపు సేవలకు ఏర్పాట్లు చేసినట్లు తెనాలి డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు హైదరాబాద్ నుంచి వచ్చే వారి కోసం తెనాలి, గుంటూరు, విజయవాడ మార్గాల్లో అదనపు బస్సులు కేటాయించామన్నారు. దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు.

పొదుపు లీడర్లు.. సిబ్బందిపై కేసు నమోదు చేయాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పొదుపు సభ్యులు చెల్లించిన రుణం సొమ్మును వాడుకున్న లీడర్లు, మెప్మా సిబ్బందిపై కేసు నమోదు చేయాలని ఇప్పటికే రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులను కోరినట్లు సభ్యులు పేర్కొన్నారు. వీరు గురువారం తెనాలిలో మాట్లాడారు. తమ సంతకాలను ఫోర్జరీ చేసి సీసీ రుణాలను తీసుకుని చెల్లించలేదని వాపోయారు. రుణం చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు పంపించినట్లు వారు చెప్పారు.

నేడు ప్రజావేదిక

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర మండల పరిషత్ ప్రాంగణంలో శుక్రవారం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.విజయలక్ష్మి గురువారం తెలిపారు. కొల్లిపర మండల పరిధిలో గత ఆర్థిక సంవత్సరం జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం.. చేపట్టిన వివరాలను వెల్లడిస్తారని పేర్కొన్నారు. స్థానిక నేతలు, అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

తుది దశలో ఫైకస్ పార్కు అభివృద్ధి పనులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని ఫైకస్ పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులు తుది దశకు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పేర్కొన్నారు.

12 మంది రెసిడెంట్ డాక్టర్ల నియామకం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పీజీ వైద్య విద్య పూర్తి చేసుకున్న 12 మంది తెనాలి జిల్లా ఆసుపత్రిలో రెసిడెంట్ వైద్యులుగా నియమితులయ్యారు. వీరిని ఆర్థో వంటి ప్రత్యేక విభాగాలకు వచ్చే ఓపీ రోగులకు వైద్య పరీక్షలు చేసేందుకు నియమించారు. ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగంలో సీనియర్ వైద్యులు ఉన్నా ఆపరేషన్లకు పరిమితమయ్యారు. వీరు ఓపీకి వచ్చే రోగులను చూడటం లేదని ఫిజియోథెరపిస్ట్ వైద్యులను పురమాయించారు ఆసుపత్రి సూపరింటెండెంట్. ఇలా కొన్ని విభాగాల్లో సంబంధిత విభాగానికి చెందిన వైద్యులు ఉండి కూడా ఓపీకి రావట్లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. రెసిడెంట్ డాక్టర్ల నియామకం రోగులకు ఊరటనిచ్చింది. వీరు ఒప్పందం ప్రకారం ఆరు నెలలు సేవలు అందించనున్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

బ్యాంకు ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

పొన్నూరు, న్యూస్‌టుడే: పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండవీటి చిన్నారావు డిమాండ్ చేశారు. పట్టణ పరిధిలో సమస్యల పరిష్కారం కోరుతూ చేస్తున్న నిరహార దీక్ష గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: అనుమతి పత్రాలు లేకుండా, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారిణి పద్మావతి హెచ్చరించారు. గురువారం నారాకోడూరులోని పలు ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. ఈ పోస్ యంత్రాలను, భౌతికంగా ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. అనంతరం ఈ పంట నమోదుపై రైతు సేవ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పొన్నూరు ఏడీఏ రామకోటేశ్వరి, చేబ్రోలు ఏవో ప్రియదర్శిని ఆమెతో పాటు ఉన్నారు.

నారాకోడూరులోని ఓ దుకాణంలో తనిఖీ చేస్తున్న పద్మావతి

గ్రామాల అభివృద్ధికి పాటు పడాలి

మాట్లాడుతున్న ఎంపీపీ సాహితి

చేబ్రోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ సాహితి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సభ్యుల దృష్టికి తీసుకు వచ్చారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎరువుల పంపిణీ సరిగ్గా ఉండటం లేదని.. రైతులు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. పంపిణీపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో ఊహారాణి, తహసీల్దార్ శ్రీనివాసశర్మ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

పొన్నూరు: విద్యార్థులు కష్టపడి విద్యను అభ్యసించవద్దని, ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ పేర్కొన్నారు. గురువారం పట్టణ పరిధిలోని నిడుబ్రోలు హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఆయన విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు.

వసతిగృహం మార్చాలని వినతి

ఏఎన్‌యూ: ఏఎన్‌యూలోని గౌతమి వసతి గృహంలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యార్థులు రిజిస్ట్రార్ సింహాచలానికి గురువారం వినతి పత్రం ఇచ్చారు. భవనం శిథిలంగా ఉందని.. వెంటనే తమను నూతనంగా నిర్మించిన వసతి గృహంలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు.

మహిళల క్రికెట్ పోటీల విజేత ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల

ఏఎన్‌యూ: ఏఎన్‌యూ అంతర కళాశాలల మహిళల క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. రేపల్లె సాధన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం ఆరు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల విజయం సాధించింది. డాక్టర్ సుజాత, సెయింట్ ఆన్స్ పీడీ బాలచౌదరి తదితరులు విద్యార్థినులను అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తెనాలి టౌన్: సబ్ స్టేషన్ మరమ్మతులు, నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం తెనాలి మండలం సంగంజాగర్లమూడిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ రాజశేఖర్ గురువారం తెలిపారు.

రూ.12 లక్షలతో అభివృద్ధి పనులు

తెనాలి(కొత్తపేట): పట్టణాభివృద్ధిలో భాగంగా కుమార్ కాలనీలో సుమారు రూ.12 లక్షలతో కాలువ పనులు చేపట్టినట్టు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. ఆమె గురువారం ఆ కాలనీలో నిర్వహించిన కాలువ శంకుస్థాపన పనుల్లో పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

తెనాలి టౌన్: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, ఆంధ్ర ప్యారిస్ రోటరీ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అంగలకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని 43 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు అందించారు. నల్లమోతు మృత్యుంజయప్రసాద్, సుచేత దంపతులు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు.

ఇంటి స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

పెదకాకాని, న్యూస్‌టుడే: సోదరుడు తన ఇంటి స్థలాన్ని ఆక్రమించి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని నంబూరుకు చెందిన జె.శ్రీరాములు అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన గురువారం ఫిర్యాదు చేశారు. తనకు రావాల్సిన భాగంలోకి వెళుతుంటే ఇబ్బందులు పెట్టి దౌర్జన్యం చేస్తున్నాడని.. పోలీసు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

నిందితుడు బాల నేరస్థుల హోమ్‌కు తరలింపు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలిక ఎలుకల మందు తిని ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితుడైన బాలుడిని పోలీసులు విజయవాడలోని బాల నేరస్థుల హోమ్‌కు తరలించారు. తనకు నగదు ఇవ్వాలని బాలుడు బాలికను వేధించిన నేపథ్యంలో కొద్ది రోజుల కిందట ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేసి చివరికి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. బాలుడిని అరెస్ట్ చేసిన త్రీ టౌన్ పోలీసులు గుంటూరులోని జువైనల్ న్యాయస్థానానికి తరలించి, న్యాయమూర్తి ఆదేశాలతో విజయవాడలోని హోమ్‌కు పంపారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

బెంజ్ సర్కిల్ శాఖ, విజయవాడ, డి.నెం.40-1-59, బందర్ రోడ్, మోడ్రన్ సూపర్‌మార్కెట్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-520002.
ఫోన్ నం.0866-2478237, బెంజ్ సర్కిల్.visakhpatnam@bankofindia.bank.in

బహిరంగ ప్రకటన

19.9.2025 తేదీనాటి 21 రోజుల షోకాజ్ నోటీస్‌ను జారీ చేస్తూ దిగువ తెలిపిన రుణగ్రహీతలను బుద్ధిపూర్వక ఎగవేతదార్లుగా ప్రకటించుటకు బ్యాంకు ప్రాసెస్‌ను ప్రారంభించినది. ఈ షోకాజ్ నోటీసు అందిన 21 రోజుల్లోగా బుద్ధిపూర్వక ఎగవేతదార్లుగా ప్రకటించుటకు వ్యతిరేకంగా తమ సంజాయిషీని దాఖలు చేయుటకు వారికి వీలుకల్పించుటకు బుద్ధిపూర్వక ఎగవేతదారు యొక్క ఆట్టి సందర్భాల వివరాలు సదరు షోకాజ్ నోటీసులో ఉన్నవి. రుణగ్రహీతలు ఇచ్చిన చిరునామాలకు ఈ నోటీసులు స్పీడ్ పోస్టు/రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి. రుణగ్రహీతలకు జారీచేయబడిన 19.9.2025 తేదీనాటి షోకాజ్ నోటీసు అందజేయబడక వాపసు వచ్చినది. సదరు చిరునామాదారు వివరాలు దిగువనీయబడినవి:

క్ర.సం.	పేరు	చిరునామా
1	మెసర్స్ శ్రీ కనకదుర్గ సీఎన్‌సి బ్యాంగిల్ వర్క్స్ (దీని ప్రొప్రైటర్ శ్రీమతి గుంటముక్కల వెంకట శివజ్యోతిచే ప్రాతినిధ్యం వహించబడుచున్నది)	C/o శ్రీమతి గుంటముక్కల వెంకట శివజ్యోతి, డి.నెం.27-14-36, రాజ గోపాలచారి రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా- 520002.
2	శ్రీమతి గుంటముక్కల వెంకట శివజ్యోతి	భర్త భాస్కర కామేశ్వర శర్మ, డి.నెం.18-4-40, మార్కండేయ వీధి, శాలిపేట్, తెనాలి, గుంటూరు జిల్లా- 522201.

ఈ ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా నోటీసును స్వీకరించి సమాధానం ఇవ్వడానికి మా బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ, విజయవాడవారిని వెంటనే సంప్రదించవల్సిందిగా పైనతెలిపిన రుణగ్రహీతలకు మేము ఈ ప్రకటన ప్రచురణ ద్వారా ఇప్పుడు మరోసారి సూచిస్తున్నాం. మాకు 21 రోజులలోగా ఎలాంటి సమాధానం అందనిచో, నోటీసు అందినట్లుగా మరియు సదరు విషయంలో సమాధానం ఇవ్వడానికి వారివద్ద ఏమీ లేదని పరిగణించబడును మరియు భావించబడును మరియు ఈ విషయంలో బ్యాంక్ ముందుకు సాగుతుంది.

బుద్ధిపూర్వక ఎగవేతదారుని గుర్తింపు కమిటీ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME బ్రాంచ్-63655, గ్రౌండ్ ఫ్లోర్, మధువాని అపార్ట్‌మెంట్, చిన్నరావూరు రోడ్డు, తెనాలి, గుంటూరు జిల్లా-522201

(రూల్ 8(1)) **స్వాధీనత ప్రకటన** (చర / స్థిరాస్తి కొరకు)

NPA: EB-MSME-CC A/c No: 42123912620, EB-MSME-WCDL A/c No: 44074708260

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.31.10.2025** నాటికి **రూ.1,31,19,677/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఒక్క లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం **తేది.31.10.2025** భవిష్యవడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను **ఋణగ్రహీత : యూనిట్ చిరునామా:** M/S కుబేర జ్యూయలర్స్, **మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ మిందాల రాంబాబు తండ్రి:** వెంకటేశ్వర్లు, **పార్ట్నర్: శ్రీ మాజేటి బాల బాబూరావు తండ్రి:** సుబ్బారావు, డి.నెం. 2-21-12, కొండ వినాయక టెంపుల్ వీధి, తెనాలి, గుంటూరు జిల్లా, పిన్ కోడ్: 522201, ఆంధ్రప్రదేశ్. **మేనేజింగ్ పార్ట్నర్ కమ్ హామీదారు చిరునామా: శ్రీ మిందాల రాంబాబు తండ్రి:** వెంకటేశ్వర్లు, **మేనేజింగ్ పార్ట్నర్:** M/S కుబేర జ్యూయలర్స్, డి.నెం: 20-21-18/1, కొండ వారి వీధి, చినరావూరు, తెనాలి, గుంటూరు జిల్లా, పిన్ కోడ్: 522201, ఆంధ్రప్రదేశ్. **పార్ట్నర్ కమ్ హామీదారు చిరునామా: శ్రీ మాజేటి బాల బాబూరావు తండ్రి:** సుబ్బారావు, **పార్ట్నర్:** M/S కుబేర జ్యూయలర్స్, డి.నెం. 16-26-40, మాజేటి నాగేశ్వరరావు వీధి, షరాఫ్ బజార్, తెనాలి, నేలపాడు, గుంటూరు జిల్లా, పిన్ కోడ్: 522202, ఆంధ్రప్రదేశ్ వారిని కోరుతూ **తేది.31.10.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **03.01.2026** న **లాంఛనాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/తనఖాదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది.31.10.2025 నాటికి రూ.1,31,19,677/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఒక్క లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥వవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** SME బ్రాంచ్, **తెనాలి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీత & హామీదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

చరాస్తి వివరములు: Hypothecation of Stocks and Receivables.

స్థిరాస్తి వివరములు: శ్రీ మాజేటి బాల బాబూరావు తండ్రి: సుబ్బారావు గారి పేరున ఆస్తి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1060/2018, తేది.07.05.2018 రిజిస్టర్డ్ ఎస్ఆర్ఓ చేబ్రోలు ప్రకారం. గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్ జిల్లా, చేబ్రోలు మండలం, నారాకోడూరు గ్రామ పంచాయతీ ఏరియా, నారాకోడూరు గ్రామం డి.నెం. 138/ఎ లో రెవెన్యూ రికార్డుల ప్రకారం ఎ. 3-47 సెంట్లు లో సబ్-డివిజన్ డి.నెం. 138/ఎ1 విస్తీర్ణంలో ఎ. 1-04 సెంట్లు విస్తీర్ణంలో ఎ. 0-24 సెంట్లు మెట్ట భూమి కలదు. **హద్దులు: తూర్పు:** జాలాది రాంబాబు గారికి చెందిన భూమి, **దక్షిణం:** ఉప్పల సాజన్యకు చెందిన భూమి కొంతవరకు; ఉప్పల తిలక్ చౌదరి గారికి చెందిన భూమి కొంతవరకు, **పడమర:** మహాలి శంకర రాజు గారికి చెందిన భూమి, **ఉత్తరం:** మహాలి శంకర రాజు గారికి చెందిన భూమి.

పై హద్దుల యందు విస్తీర్ణం ఎ. 1-04 సెంట్లు విస్తీర్ణంలో ఎ. 0-24 సెంట్లు మెట్ట భూమి మాత్రమే.

తేది : 03.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

రామయ్యకు చెక్కు అందజేస్తున్న డాక్టర్ దిబ్బలరావు

విరాళం అందజేత

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి నిమిత్తం ఆ పాఠశాల పూర్వవిద్యార్థి డాక్టర్ బి.దిబ్బలరావు (వరగాని) అప్న జడ్పీహెచ్ఎస్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సీకే రామయ్యకు రూ.1,11,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతను సత్కరించారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తాడికొండ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. గుంటూరు జేకేసీ రోడ్డులోని నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తంగా రూ.97,69,786 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ? చిలువూరు-తుమ్మపూడి మధ్య చెత్త, వ్యర్థాలను కాల్చడం వల్ల పొగ, దుర్వాసన వస్తున్నాయి. ఇబ్బందులు పడుతున్నాం. **-రామ్మోహనరావు** ✔ పంచాయతీ కార్మికులు చెత్తకు నిప్పుపెట్టారు. తుమ్మపూడి కార్యదర్శి ఇటీవల అక్కడి చెత్తను శుభ్రం చేయించారు. మరొకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. **-శరత్, కార్యదర్శి, చిలువూరు**

స్పందన: పెదనందిపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీ కాలనీలో మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్వేత పారిశుద్ధ్య కార్మికులను పంపి కాలువలో పూడిక తీయించారు.

దాత తోడ్పాటు.. పిల్లలకు ఉల్లాసం

మంచికలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంచికలపూడి ప్రాథమికోన్నత పాఠశాలకు నూతన రూపు వచ్చింది. దాత స్పందనతో విద్యార్థులకు ఆటవస్తువులు అమరాయి. ఒకటికాదు రెండు కాదు ఏకంగా నాలుగు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయడంతో బాలబాలికల్లో ఉత్సాహం నిండింది. జారుడుబల్ల, గిర్రున తిరుగుతూ ఆనందంగా గడిపేలా రంగుల రాట్నం, ఎటువైపు నుంచి అయినా ఎక్కి..దిగేలా ఇనుపచట్రం, అన్నింటినీ మించి ఊగుతూ ఉల్లాసంగా గడిపేలా ఊయల ఏర్పాటయ్యాయి.

ఈ క్రీడా పరికరాలను కొండపనేని విజయకృష్ణ అందజేశారు. ఒకటి నుంచి ఏడోతరగతి వరకు చదివే పిల్లలు ఇక బడి అంటే ఉత్సాహంగా తరలి వచ్చేలా క్రీడాపరికరాలు ఉన్నాయి. గతంలో ఆయన మంచికలపూడి, కంతంరాజుకొండూరు విద్యార్థులు 32 మందికి సైకిళ్లు పంపిణీ చేశారు. దీనివల్ల గ్రామం చివర ఉండే స్కూలుకు ఎటువంటి ఇబ్బందిల్లేకుండా పిల్లలు వస్తున్నారు. దాత విజయకృష్ణ తమ స్కూలు చిన్నారుల కోసం అందించిన తోడ్పాటుకు ప్రధానోపాధ్యాయుడు వి.రాంబాబు, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ యేమినేని శంకరబాబు, గ్రామ ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఊయల

కుర్చీలతో రంగులరాట్నం

గ్రామంలో మరింత అభివృద్ధి

తన స్వగ్రామమైన మంచికలపూడిలో పెద్దల జ్ఞాపకార్థం వివిధ దేవాలయాల అభివృద్ధికీ ఆయన వితరణ చేశారు. గ్రామంలో వేణుగోపాలస్వామి, శివాలయాలను ఆయన అభివృద్ధి చేశారు. ఇటీవల వేణుగోపాలస్వామి ఆలయం శిఖరం దెబ్బతింది. దీంతో రెండోసారి ఆ ఆలయం అభివృద్ధికి ముందుకు వచ్చారు. దీనికి ఆయన భాగస్వామ్యం రూ.3 లక్షలతో ప్రభుత్వం రూ.7 లక్షలు సమకూర్చింది. వెరసి రూ.10 లక్షలతో త్వరలో పనులు జరగనున్నాయి. గ్రామాభివృద్ధికి, విద్యాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని విజయకృష్ణ తెలిపారు.

విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించాలి

శిక్షణలో పాల్గొన్న స్కౌట్ ఉపాధ్యాయినులతో జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా

తాడికొండ, న్యూస్‌టుడే: స్కౌట్ ఉద్యమం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం పెంచాలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా తెలిపారు. జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో తాడికొండలోని రీజనల్ ట్రైనింగ్ సెంటర్‌లో 7 రోజుల బేసిక్, అడ్వాన్స్ కోర్సులపై శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. కోర్సు లీడర్ ఉమాదేవి, జాయింట్ సెక్రటరీ కామాక్షి, రిసోర్స్ పర్సన్స్ మహాదేవమ్మ, శకుంతల, గిరిజాకుమారి, ఎస్‌టీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధిద్దాం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్. సలీం బాషా తెలిపారు. గురువారం ఆయన రాయపూడిలోని ఎస్‌కెడీ, మందడం జిల్లా పరిషత్, పెదపరిమిలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను పరిశీలించారు.

రాజధానిలో ప్రమాదాలు నివారిద్దాం

తుళ్లూరు: సడక్ సురక్ష, జీవన్ రక్ష అనే నినాదానికి అనుగుణంగా అమరావతిలో ఏపీ సీఆర్డీఏ, ఈఎస్ఎంయూ బృందం ఆధ్వర్యంలో పీజీఎంసీ, పీఎంసీ, కాంట్రాక్టర్ల పర్యావరణ భద్రతా బృందాలతో కలిసి గురువారం ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ప్రమాదాలు నివారిద్దాం అంటూ కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ప్రతిపాదన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఈఎస్ఎంయూ, పర్యావరణ, సామాజిక భద్రతా బృందం సభ్యులు

12న ఉచిత కంటి వైద్య శిబిరం

ఫిరంగిపురం న్యూస్‌టుడే: చికాగో ఆంధ్ర ఫౌండేషన్, చికాగో ఆంధ్ర సంఘం, జిల్లా అంధత్వ నివారణ సంస్థలు సంయుక్తంగా ఈనెల 12న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శంకర కంటి ఆసుపత్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్‌లో (మండల పరిషత్ ఆఫీసు పక్కన) శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు జరుగుతుందని వెల్లడించారు. శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 9704131706, 9948288728 నంబర్లలో సంప్రదించాలని అన్నారు.

పీడీ చట్టం అమలు తగదు

తాడేపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి రైతుసంఘం నాయకులు అప్పలరాజుపై పెట్టిన పీడీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ తాడేపల్లి మండలం వడ్డేశ్వరం ఏపీ వ్యవసాయ కార్మికసంఘం, కౌలురైతు సంఘం నాయకులు గురువారం రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తుందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆరోపించారు. రైతులు, మత్స్యకారుల సమస్యలపై ప్రశ్నించిన అప్పలరాజుతోపాటు గిరిజనులపై 8 రకాల కేసులు ప్రభుత్వం పెట్టిందన్నారు. కౌలురైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల యాజమాన్యంపై ముగిసిన సదస్సు

వట్టిచెరుకూరు న్యూస్‌టుడే: గారపాడు గ్రామంలో ఆత్మ ద్వారా రెండురోజులుగా జరుగుతున్న పాడిపశువుల యాజమాన్యం, పునరుత్పత్తి అవగాహన సదస్సు గురువారం ముగిశాయి. పశుసంవర్ధకశాఖ డీఆర్‌సీ సునీత, ఏడీ శైలజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్స్ M/s. LIC Housing Finance Ltd., Vijayawada వారి సంజాయిషీ ప్రకారం ఇచ్చిన పబ్లిక్ నోటీసు...

శ్రీమతి ఉద్దంటి ఉషజ్యోతి గారు నా క్లయింట్స్ నుండి హౌసింగ్ లోన్ తీసుకుని వారి ఆస్తి అనగా 285 sq. yards in nearest Door No. 9-54, Plot No. 171, LP No. 10/2005, D.No. 266, KAZA village, Mangalagiri mandal, Guntur District ను తనఖా ఉంచి వారి Original ధ్రస్తావేజు అనగా Regd. Sale deed dt. 28-03-2018 (Doc. No. 1454/2018 of Peda Kakani SRO) మరియు రెండు original link documents Nos. 1243/2014 and 3637/2015. నా క్లయింట్స్ వద్ద డిపాజిట్ చేసినారు. సదరు లోన్ Close చేసిన దరిమిలా నా క్లయింట్స్ సదరు ఒరిజినల్ టైటిల్ డీడ్‌ను రిటర్న్ చేయుటకు ప్రయత్నించగా, సదరు ఒరిజినల్ ధ్రస్తావేజు కల docket file నా క్లయింట్ యొక్క "Stockholding Document Management Services, Vijayawada (SDMS)" వారి కస్టడీలో అనగా వారి ఆఫీస్‌ను కబేలా నుండి తాడేపల్లికు షిఫ్ట్ చేయు సమయంలో కనపడుట లేదు. సదరు విషయమును borrowerకు కూడా తెలుపట మైనది. సంగతి తెలుసుకుని ఒరిజినల్ దస్తావేజు కు బదులుగా certificate copyని, నా client custody నుండి దస్తావేజు కనపడుట లేదని certificate ను తీసుకొనుటకు, public notice ఇచ్చుటకు ఒప్పుకున్నారు. సదరు దస్తావేజు ఎవరికైననూ దొరికినచో 15 రోజుల లోగా నా క్లయింట్స్ కు అప్పచెప్పవలెను. సదరు దస్తావేజును ఎవరైననూ misuse చేసినచో అది నా క్లయింట్స్‌ను గానీ, సదరు శ్రీమతి ఉద్దంటి ఉషజ్యోతిని గానీ బైండ్ చేయవని తెలియచేయటమైనది.

P. Ramakrishna Paramahamsa
Advocate,
Durga Agraharam, Vijayawada-2
Cell: 9866335633.
Vijayawada Date: 07-01-2026

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

తాడేపల్లి: తాడేపల్లి పరిధిలోని సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో గురువారం ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు పెద్దసంఖ్యలో గోదాదేవికి సారె సమర్పించారు. జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సిబ్బంది అమ్మవారికి సారె అందజేశారు.

గోదాదేవికి సమర్పించిన సారె

మేడికొండూరు: మేడికొండూరు బొద్దులూరు కాలనీలోని మహాలక్ష్మి అమ్మవారి వార్షికోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ప్రత్యేక పూజలు చేశారు. భారీ అన్న సంతర్పణ జరిగింది.

సారె తీసుకొస్తున్న మహిళా భక్తులు

హుండీ కానుకల లెక్కింపు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరిలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో గురువారం హుండీ ఆదాయం లెక్కించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు, ఈవో గోపిల పర్యవేక్షణలో భక్తులు సంవత్సరకాలంగా చెల్లించిన కానుకలు, మొక్కుబడులు లెక్కించారు. రూ.10,15,395 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. అధికారులు హెచ్.వి శ్రీనివాసులు, కోగంటి సునీల్, విజయలక్ష్మి, అర్చకులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

వట్టిచెరుకూరు: వట్టిచెరుకూరు జడ్పీ హైస్కూల్‌లో మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వొద్దంటూ ఎస్సై బాబూరావు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. దీనివల్ల విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కూడా శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని శాంతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుస్తీ పోటీలకు ఎంపిక

తాడికొండ, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాడికొండలోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా స్థాయి అండర్-15, 17 కుస్తీ పోటీల ఎంపికలు గురువారం నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో చిత్తూరులో జరిగే రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఎంపీడీవో దురుసు ప్రవర్తనపై పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ప్రత్తిపాడు(కాకుమాను),న్యూస్‌టుడే : ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై ఎంపీడీఓ శివపార్వతి దురుసుగా, అవమానకరంగా మాట్లాడుతున్నారని పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు దిగారు. పారిశుద్ధ్య పనులకు వెళ్లకుండా ఆగిపోయారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చింతల శ్రీనివాసరావు ఎంపీడీఓతో మాట్లాడారు. ఆరు నెలల నుంచి కార్మికులకు జీతాలు చెల్లించకపోగా వారిని దుర్భాషలాడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. జీతం అడిగిన కార్మికులను రేపటి నుంచి పనులకు రావద్దని ఎంపీడీవో హెచ్చరించారన్నారు. అనంతరం పంచాయతీ సభ్యుడు కాకాని సురేష్‌బాబు జోక్యం చేసుకుని సోమవారం నాటికి జీతాలు చెల్లింపు ఏర్పాటు చేస్తామని చెప్పడంతో కార్మికులు సమ్మె విరమించారు. ఆయన వెంట సీఐటీయూ నాయకులు ధనలక్ష్మి, జ్యోతి, ఆదినారాయణ, కార్మికులు ఉన్నారు.

రైతు విజ్ఞాన యాత్ర

ఫిరంగిపురం న్యూస్‌టుడే: వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో గురువారం రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిరంగిపురం మండలం నుంచి కృష్ణా జిల్లా ఘంటసాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి 30 మంది వెళ్లగా.. అక్కడ శాస్త్రవేత్తలు జీవ ఎరువుల తయారీ, భూసార పరీక్షలు, విత్తనశుద్ధి, డ్రిప్ ద్వారా జీవ ఎరువులు పారించడం, మినుము, పెసర పైర్లలో తెగుళ్లు తట్టుకొనే వివిధ రకాల విత్తనాల గురించి తెలిపారు. నాటుకోళ్లు, మేకల పెంపకంలో ఆచరించాల్సిన మెలకువల గురించి వివరించారు అని యాత్రలో పాల్గొన్న రైతులు తెలిపారు.

అట్టలు అందజేత

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే : ప్రత్తిపాడులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ పరీక్షల అట్టలను గురువారం అందజేశారు.

తాడేపల్లిలో వివాహిత ఆత్మహత్య

తాడేపల్లి, న్యూస్‌టుడే: వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లి నవోదయ కాలనీలోని ఓబహుళ అంతస్తుల భవనంలో నివాసం ఉండే కల్యాణి(23) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. గురువారం కల్యాణి తల్లి ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రదీప్ కుటుంబ సభ్యుల వాంగ్మూలం నమోదు చేశారు. కల్యాణి గదిలోకి వెళ్లి ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన భర్త సతీష్ స్థానికుల సహకారంతో బలవంతంగా తలుపులు తెరచి చూడగా ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. స్థానికులు సహకారంతో ఆమెను వెంటనే తాడేపల్లిలోని మణిపాల్ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామానికి చెందిన సతీష్‌తో కిర్లంపూడి మండలం బూరగపూడి గ్రామానికి చెందిన కల్యాణికి 2022లో వివాహమైంది. వీరికి 18 నెలల బాబు ఉన్నాడు. సతీష్ రోజూ మద్యం తాగి ఇంటికి వస్తున్నాడు. మద్యం వద్దని మధుమేహంతో బాధపడుతున్న సతీష్‌కు చెప్పినప్పటికీ వినకపోవడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై ప్రదీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగ విరమణ వయసు 62కి పెంచాలి

ప్రత్తిపాడు, కాకుమాను, న్యూస్‌టుడే : వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రత్తిపాడు, కాకుమానులలో ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జీవో నంబరు 36ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని కోరారు.

అదృశ్యంపై కేసు నమోదు

తాడికొండ, న్యూస్‌టుడే: వివాహిత అదృశ్యంపై కేసు నమోదైంది. పొన్నెకల్లు గ్రామానికి చెందిన చుక్కా చంద్ర కుమారుడు క్రాంతికుమార్‌కు ఏడేళ్ల కిందట మనీషాతో వివాహమైంది. క్రాంతికుమార్ 16 నెలల క్రితం గుండె జబ్బుతో మరణించాడు. అనంతరం మనీషా పిల్లలతో సహా పుట్టింటికి వెళ్లిపోయింది. గత నెలలో క్రిస్మస్ సందర్భంగా పిల్లలతో పొన్నెకల్లులోని అత్తారింటికి వచ్చింది. ఈ నేపథ్యంలో మనీషా ఈనెల 7న పిల్లలను ఇంట్లోనే వదిలి ఓ కవర్‌తో బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో అత్త చంద్ర చుట్టుపక్కల గాలించి బంధువుల ఇళ్లలో ఆరా తీసింది. ఆచూకీ తెలియక గురువారం తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. మనీషా ఎరుపు రంగు టాప్, తెలుపు రంగు ప్యాంట్ వేసుకుని ఉంది. వివరాలు తెలిసిన వారు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై జిత్యానాయక్ కోరారు.

వట్టిచెరుకూరు: కిట్స్ కళాశాలలో భోగి మంటలు వెలిగిస్తున్న ఛైర్మన్ సుబ్బారావు, కార్యదర్శి శేఖర్

విద్యార్థినుల కోలాటం ప్రదర్శన

మంగళగిరి: వీటీజేయం అండ్ వీటీఆర్ డిగ్రీ, సీకే జూనియర్ కళాశాలలో..

వట్టిచెరుకూరు: వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి శేఖర్‌తోపాటు అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించారు. కళాశాల విద్యార్థులు వివిధ వేషధారణలు, తెలుగుదనం ఉట్టిపడేలా వస్త్రాలు ధరించారు. భోగి మంటలు వేశారు.

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మంగళగిరిలోని విటిజేయం అండ్ వీటీఆర్ డిగ్రీ కళాశాల, సికె జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మొదటి రోజు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

ఆలయం వద్ద 11 నుంచి..

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో దేవాదాయశాఖ సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు చేస్తుంది. శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం వద్ద ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ముగ్గులు, సాంస్కృతిక పోటీలతోపాటు 15వ తేదీ గోదా కల్యాణోత్సవం నిర్వహిస్తారు. దీంతోపాటు పిట్టలదొరల సందడి, గంగిరెద్దులు, సంక్రాంతి ప్రతిబింబించేలా కార్యక్రమాల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పల్లపాడు జడ్పీ పాఠశాలలో ..

ఆటలతో ఆరోగ్యం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆటలు ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ అన్నారు. మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్4 పోటీలు భోగి ఎస్టేట్స్‌లో 19 వరోజు గురువారం ఉత్సాహంగా జరిగాయి. గల్లీ ప్లేయర్స్, పెనుమూరి క్రికెటర్స్, మురళి లెవెన్ పార్క్ రోడ్డు, విక్కీ లెవెన్, బీమ్స్ ఆర్మీ జట్లు విజయం సాధించినట్లు వెల్లడించారు. మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చందు రూ. 3000 అందజేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు యన్.టి.ఆర్ జిల్లా, గాంధీనగరం, విజయవాడ అర్బన్, అయోధ్య నగర్, స్లెండర్ గార్డెన్స్ అపార్ట్మెంట్, లోటస్ ల్యాండ్ మార్క్, రోడ్ నెం.5, సెక్టర్-1, ఫ్లాట్ నెం.304, ప్రస్తుత నివాసం: డోర్ నెం. 1111 ఓల్డ్ బ్రేస్ రోడ్, యన్ డబ్ల్యూ, కాన్‌కర్డ్, నార్త్ కరోలినా, అమెరికా-28027-8776 కాపురస్తురాలు ఈడే రామకృష్ణగారి భార్య ఈడే నీలిమ గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:-

నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని యల్. నరసింహరాజు గారి కుమారుడు రాంప్రసాద్‌వర్మ యల్.వి.యస్. గారి నుండి కొనుగోలు చేయుటకు మూజువాణిగా విక్రయ ఒప్పందము చేసుకొనియున్నారు. సదరు రాంప్రసాద్‌వర్మ యల్.వి.యస్. గారు షెడ్యూలు దాఖలా ఆస్తిని (1) వీరపనేని రవిచంద్, (2) వీరపనేని పూర్ణచంద్ గార్ల తరుపున జిపిఎ ఏజెంట్ వీరపనేని నాగభూషణంగారి నుండి విక్రయ ద.నెం. 2280/2019, తేది. 24-04-2019, ఎస్.ఆర్.ఓ మందడం ద్వారా రిజిష్టరు పొందియున్నారు. సదరు ఆస్తులకు లింకు దస్తావేజులు (1) డిఎ జిపిఎ ద.నెం. 104/2018 (ఫారం 9.14 బి), (2) సవరణ ద.నెం.3608/2019, (3) అనుబంధ డిఎ జిపిఎ ద.నెం.120/2018 (ఫారం 9.14బి), (4) సవరణ ద.నెం. 3619/2019, అన్నీ యస్.ఆర్.ఒ., తుళ్ళూరు, విక్రయ ద.నెం.లు (5) 7328/2015, (6) 5101/2016, (7) 5102/2016, (8) 6067/2016, అన్నీ యస్.ఆర్.ఒ., మంగళగిరి, (9) జిపిఎ ద.నెం. 35/2018 యస్.ఆర్.ఒ., పటమట, (10) జిపిఎ ద.నెం.జి1/1-44/2016 డి.ఆర్.ఒ., కృష్ణా జిల్లా అయియున్నవి.

మొదటగా (1) వీరపనేని రవిచంద్, (2) వీరపనేని పూర్ణచంద్ గార్లు విక్రయ ద.నెం.లు 7328/2015, 5101/2016, 5102/2016, 6067/2016 ద్వారా సంక్రమించిన ఆస్తిని APCRDA వారికి ల్యాండు పూలింగుకు యిచ్చియున్నారు. సదరు APCRDA వారు డిఎ జిపిఎ ద.నెం. 104/2018 మరియు అనుబంధ డిఎ జిపిఎ ద.నెం.120/2018 ద్వారా షెడ్యూలు దాఖలా చ.గ. 90-0ల వాణిజ్య ప్లాట్ నెం. 5-68-315-3139-13-H2 సమస్త సంపూర్ణ హక్కులతో రవిచంద్, పూర్ణచంద్ గార్లకు చెందజేసినారు. వారు సదరు ఆస్తులకు దస్తావేజులు వ్రాసిన ఆస్తి పూర్వులు తప్ప వేరే వారసులు లేరని చెప్పి విక్రయ ద.నెం. 2280/2019 ద్వారా వాణిజ్య ప్లాటును రాంప్రసాద్‌వర్మ యల్.వి.యస్. గారికి విక్రయించియున్నారు. అవిధముగా సదరు ఆస్తి రాంప్రసాద్‌వర్మ యల్.వి.యస్.గారి సంపూర్ణ, స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నదని, పై విషయములు వాస్తవములని, సదరు ఆస్తి నిర్వివాద ఆస్తి అని, నాక్లయింటును నమ్మించియున్నారు.

సదరు విషయములను నమ్మి నాక్లయింటు సదరు ఆస్తి విక్రయం పొందుట మరియు విక్రయించుట, లేదా ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణసంస్థల నుండి గానీ, వ్యక్తుల నుండిగానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తుల విక్రయం, తనఖాపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈబహిరంగ ప్రకటన తేది నుంచి వారం రోజులలోగా నాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటును గానీ, సదరు ఋణ దాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, కార్పోరేట్/ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థలను గానీ, వ్యక్తులను గానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు రెవిన్యూ జిల్లా, అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, తుళ్ళూరు సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా తుళ్ళూరు మండలం, అబ్బరాజుపాలెం గ్రామపంచాయతీ, అబ్బరాజుపాలెం గ్రామం, డి.నెం.67రులో వాణిజ్య ప్లాట్ నెం. 5-68-315-3139-13-H2 గల చ.గ. 90లు స్థిరాస్తి ఖాళీ (వాణిజ్య) స్థలమునకు హద్దులు: తూర్పు:- 12.0 మీటర్లు వెడల్పు గల రోడ్డు హద్దు, దక్షిణం:-5-68-315-3139-12-H2, పడమర:- 5-68-315-3139-4-H2, ఉత్తరం:- 5-68-315-3139-14-H2, ప్లాటు పొడవు: 33.218లు. ప్లాటు వెడల్పు: 24.384లు

మంగళగిరి, డి.09-01-2026. ఇట్లు, వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి-522 503, సెల్ నెం: 98481 16475.

గుంటూరు తూర్పు

విద్యుత్తు తీగల సరిజేత

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : నెహ్రూనగర్ 2వ వీధిలో లారీ ఢీకొని వెళ్లడంతో విద్యుత్తు తీగలు తెగి కిందకు వేలాడటంతో స్థానికులు ఆందోళన చెందుతున్న వైనంపై 'ఈనాడు'లో ఈ నెల 8న 'వేలాడుతున్న విద్యుత్తు తీగలు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన స్థానిక ఏఈ రవికుమార్ గురువారం తమ సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు. వేలాడుతున్న తీగలకు ఆసరాగా కొత్త తీగ జతచేసి పైకి తీసుకువెళ్లి కట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... టమాట 30, వంగ 24, బెండ 34, పచ్చిమిర్చి 26, కాకర 37, క్యారెట్ 35, క్యాబేజీ 24, బీర 42, దొండ 40, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 35, దోస 34, పొట్ల 32, చామదుంప 24, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర రూ.5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 35, క్యాప్సికం 50, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 55, సొర 15, అరటి 8. -న్యూస్‌టుడే, పట్నంబజారు

రహదారులు లేక దశాబ్దాలుగా అవస్థలు

మురుగు కాలువ పక్కనే మట్టిరోడ్డు ● అడుగు తడబడితే కాలువలోకే..

నెహ్రూనగర్, న్యూస్‌టుడే

మారుమూల ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ఒకటైన నెహ్రూనగర్‌లోని పలు ప్రాంతాల్లో దశాబ్దాలుగా రహదారుల నిర్మాణానికి నోచుకోక స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సీతానగర్ రైల్వేగేటు సమీపంలో కొన్ని దశాబ్దాల కిందట నెహ్రూనగర్ 1వ వీధి నుంచి 9వ వీధి వరకు వెళ్లటానికి రహదారి ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాలకు సీతానగర్, మోతీలాల్‌నగర్, మంగళదాస్‌నగర్, ఆర్టీసీకాలనీ, ఎన్‌టీఆర్ కాలనీ, ఇస్రాయిల్‌పేట తదితర ప్రాంతాలవాసులు రాకపోకలు సాగిస్తుంటారు. న్యూ గుంటూరు రైల్వేస్టేషన్‌కు ఇటుగా సులువైన మార్గం కావడంతో ప్రయాణికులతో పాటు నగరవాసులు ఈ రహదారిని ఉపయోగిస్తుంటారు. అలాంటి మార్గంలో నేటికీ మట్టిరోడ్లు ఉండటంతో స్థానికులు పెదవి విరుస్తున్నారు.

☛ నెహ్రూనగర్ 1వ వీధి నుంచి 5వ వీధి వరకు తారురోడ్డు నిర్మాణం చేసి ఆపేశారు. అక్కడి నుంచి 6,7,8,9 వీధులకు వెళ్లటానికి మట్టిరోడ్డే దిక్కవడంతో స్థానికులు అల్లాడుతున్నారు. మట్టిరోడ్డు కూడా ఎత్తుపల్లాలు, గుంతలు ఉన్నాయి. అడుగు తడబడితే పక్కనే ఉన్న మురుగు కాలువలో పడిపోయేలా పరిస్థితి ఉంది. ఆ సన్నటి మట్టిరోడ్డుపై ద్విచక్ర వాహనం వెళుతుంటే ఎదురుగా మరో వాహనం వెళ్లలేదు. కనీసం పాదచారులు కూడా సాహసించలేరు.

☛ నెహ్రూనగర్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అధికంగా ఉండటంతో పక్కనే ఉన్న సీతానగర్ నుంచి ఇటుగా వెళ్లే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక వర్షాకాలంలో ఆ మట్టిరోడ్డు వాననీటితో నిండి పక్కనే ఉన్న మురుగు కాలువ పొంగి పొర్లడంతో అటుగా రాకపోకలకు నరకయాతన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఆయా ప్రాంతాల్లో నివాసాలకు ఈ మార్గం సరిగా లేకపోతే చుట్టూ తిరిగి నెహ్రూనగర్ ప్రధాన రహదారి మీదుగా ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు తారురోడ్డు నిర్మాణం చేయించాలని కోరుతున్నారు.

న్యూ గుంటూరుకు వెళ్లే రహదారి ఇలా

పలకరిస్తూ... సమస్యలు వింటూ...

సీఎం చంద్రబాబు సందడి

ఈనాడు - అమరావతి
న్యూస్‌టుడే - జిల్లాపరిషత్తు, కలెక్టరేట్, గుంటూరు నగరం

గుంటూరు నగర శివారులో గురువారం జాతీయ డ్వాక్రా, మెప్మా ఉత్పత్తుల ప్రదర్శన సరస్-2026 ఘనంగా ప్రారంభమైంది. అన్నమయ్య జిల్లా నుంచి వచ్చిన మట్టిపాత్రలు, కూజాల తయారీ కళాకారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆప్యాయంగా పలకరించారు. ఎంతోకాలంగా మీ సహకారంతోనే ఈ వృత్తి చేసుకుంటున్నామని, ఇంటాయన అనారోగ్యంతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రికి గోడు వినిపించగా వెంటనే స్పందించిన ఆయన రూ.6 లక్షల మొత్తాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయాలని ఆదేశించారు. అందుకు సంబంధించి అర్జీ ఎండార్స్ చేశారు.

☛ స్టాల్స్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాడుగుల హల్వా రుచి చూశారు. తన వ్యక్తిగత సిబ్బందిని పిలిచి స్టాల్‌లో రూ.5 వేలు ఇవ్వాలని సూచించారు. మిల్లెట్స్ స్టాల్‌లో అందుకున్న మిల్లెట్ బోకేకు నగదు చెల్లించాలని సూచించారు.

☛ వెంకటగిరి స్టాల్‌ను సందర్శించినప్పుడు.. తెదేపా వీరాభిమాని అయిన నిర్వాహకుల మామయ్య.. చంద్రబాబుకు ఇవ్వాలని ఓ చీరను పంపడంతో నేత యంత్రం వద్ద వారితో ఫొటో దిగారు. వారు కొత్తగా సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని సీఎంకు పట్టుపంచె, చొక్కాను బహూకరించారు. ☛ కుప్పం స్వయం సహాయక సంఘాల స్టాల్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడారు. తాము తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ లేకపోవడం వల్ల వ్యాపారం తక్కువగా ఉంటోందని వారు తెలిపారు. మార్కెటింగ్‌కు సహకారం కావాలని మహిళలు కోరారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లపై సమీక్షించాలని సెర్ప్ సీఈవో కరుణను సీఎం ఆదేశించారు. ☛ ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చి స్టాల్స్ ఏర్పాటు చేసిన మహిళా సభ్యులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. చేతితో తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు సీఎంతో సెల్ఫీ దిగారు. ☛ చేనేత స్టాల్ పెట్టిన మహిళలు సీఎంతో మాట్లాడుతూ.. డ్వాక్రా సభ్యులుగా ఉపాధి పొందుతున్నామని చెప్పారు. 26 సంవత్సరాల కిందట ఓ ప్రదర్శనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో దిగిన ఫొటోను ఆయనకు చూపించి తాజాగా మరో ఫొటో దిగారు.

స్వయం సహాయక సంఘ మహిళలతో సీఎం

సీఎంకు జ్ఞాపిక అందిస్తున్న పెమ్మసాని

వెదురుతో చేసిన కళాకృతులు

కొల్హాపూర్ చెప్పులు

సరస్ విశేషాలు...

☛ ముఖ్యమంత్రి చంద్రబాబు రాకతో ప్రాంగణమంతా మహిళలతో నిండిపోయింది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కుర్చీలన్నీ నిండిపోవడంతో చాలామంది బయట నిలబడాల్సి వచ్చింది.

☛ స్టాల్స్‌ను తిలకించేందుకు అతివలు సైతం పెద్ద సంఖ్యలో రావడం విశేషం.

☛ ప్రధాన రహదారితోపాటు ప్రవేశమార్గంలో అందమైన పూల మొక్కలు ఏర్పాటు చేయడంతో మహిళలు స్వీయ చిత్రాలు తీసుకునేందుకు పోటీపడ్డారు.

☛ గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన యువతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

* ముఖ్యమంత్రి స్టాల్స్‌ను పరిశీలించేటప్పుడు ఆయన్ను కలిసేందుకు మహిళలు పోటీ పడ్డారు.

అభినవ ఫులె చంద్రబాబు

మహిళలకు ఆర్థిక భద్రత, స్వేచ్ఛ, అభివృద్ధికి ఎంతో పాటుపడి అభినవ ఫులెగా అవతరించారు. డ్వాక్రా సంఘాలు గ్రామీణ భారత ఆత్మకు ప్రతిరూపం. మహిళలకు ఎన్టీఆర్ ఆస్తి హక్కు కల్పించారు. ఆ స్ఫూర్తిని అందుకుని చంద్రబాబు ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటు చేశారు. - పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి

ఒకేచోట దొరకడం బావుంది

పంజాబ్ పూరీ తింటున్నా. ఈ ఏర్పాటు చాలా బావుంది. దేశం మొత్తం తిరిగితే తప్ప తినలేని రుచులను ఇలా ఒకేచోట అందించడం మంచి ప్రయత్నం. చాలా రుచికరంగా ఉన్నాయి.
- రమేష్, గుంటూరు

అరకు స్పెషల్.. ఇక్కడే..:

బొంగు చికెన్ తింటున్నా. మామూలుగా అయితే, మారేడుమిల్లి, అరకు వెళితే తప్ప ఇది దొరకదు. ఇప్పుడు గుంటూరు సరస్ ప్రాంగణంలోనే రుచికరంగా అందిస్తున్నారు. చాలా బాగుంది.
- గోపి, గుంటూరు

కేరళ చికెన్ సూపర్

ఇక్కడ వెజ్, నాన్ వెజ్ వంటకాలు రెండూ చాలా బావున్నాయి. కేరళ చికెన్ బాగా నచ్చింది. ఇలా ఒకేచోట ఇన్ని రకాల రుచులు దొరుకుతుండటం చాలా బావుంది. ఆయా ప్రాంతాలకు వెళ్లి తినలేం. కానీ ఇక్కడా అవకాశం దొరికింది.
- జయరాణి, ఫిరంగిపురం

కశ్మీరీ బిర్యానీ తిన్నాం

నేను నా భార్యతో కలిసి జమ్మూ కశ్మీర్ బిర్యానీ తిన్నా. అక్కడికి ఎలాగూ వెళ్లలేం. వారి ఆహారం ఇక్కడే తింటున్నాం. ఈ ఏర్పాటు చాలా బావుంది.
- వల్లూరి, సదాశివరావు, వెంకటరత్నం దంపతులు

పాత గుంటూరుకు కొత్త రూపు తీసుకొస్తున్నాం

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే : పాత గుంటూరును అన్నివిధాలా అభివృద్ధి చేసి కొత్త రూపు తీసుకొస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. పాత గుంటూరులోని తిరుమలచారి కాలనీ, జున్ను రోడ్డు తదితర ప్రాంతాల్లో రూ.3.50 కోట్లతో డ్రెయిన్లు, పైపులైన్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం నియోజకవర్గాన్ని పూర్తిగా నాశనం చేసిందని, అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేసిందని చెప్పారు. యూజీడీ పనుల్ని గాలికి వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తూర్పు నియోజకవర్గంలో రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. 20 సంవత్సరాలుగా మొండిగేటు విస్తరణ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే అధికారులతో చర్చించి రూ.8 కోట్ల నిధులు విడుదల చేయించామని వివరించారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

సంస్కృతిని పిల్లల మనసుల్లో నాటే గొప్ప ప్రయత్నం

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే : విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు చేయడం.. భారతీయ సంస్కృతిని పిల్లల మనసులో నాటే గొప్ప ప్రయత్నమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. గురువారం అన్నపూర్ణనగర్‌లోని విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, నృత్యాలతో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. భోగిమంటలు, భోగిపండ్లు, పొంగళ్లు, గంగిరెద్దులు, హరిదాసులు, కోళ్ల పందేలు, రంగవల్లులు, బైక్ పోటీల వరకు ప్రతి అంశం చక్కగా చేశారన్నారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ సంస్కృతి- సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశం కార్యక్రమంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆమె తెలిపారు.

సంబరాల్లో పశ్చిమ ఎమ్మెల్యే మాధవి, నిర్వాహకులు

సీఎం పర్యటన బందోబస్తు పర్యవేక్షించిన ఐజీ, ఎస్పీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. నరసరావుపేటరోడ్డులో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్ (సరస్) ప్రదర్శన తిలకించటానికి సీఎం వచ్చిన సందర్భంగా చేపట్టిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వీయ పర్యవేక్షణ చేశారు. పోలీసు కవాతు మైదానం నుంచి సరస్ ప్రాంగణం వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రతా బలగాలకు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సభా వేదిక, వీవీఐపీల రాకపోకల మార్గాలు, స్టాల్స్ సందర్శించే సమయంలో కార్యక్రమం ముగిసి సీఎం తిరిగి పయనమయ్యే వరకు ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, అజీజ్, అరవింద్, భానోదయ, శ్రీనివాసులు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బందోబస్తు పరిశీలిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

✱ వినోబానగర్ మూడోలైన్‌లో చెత్తకుప్పలు రెండ్రోజులుగా తీయక పోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు తీయించి తరలించారు. ✱ ఆర్టీసీ కాలనీ ప్రధాన రోడ్డు పక్కా కాల్వల్లో పూడికలు చేరి మురుగు పారుదల కాక ఆటంకంగా ఉందని స్థానికులు ప్రస్తావించగా 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయగా కాల్వల్లో పూడికలు తీయించారు.
-నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే

మాకు నిబంధనలు పట్టవు..

నగరంలోని పలు పెట్రోల్ బంకుల్లో వాహనాలకు ఉచితంగా గాలి పెట్టాలనే నిబంధన అమలుకు నోచుకోవటం లేదు. గుంటూరు నగరంలో దాదాపు 60కు పైగా పెట్రోలు బంకులు ఉన్నాయి. కొన్ని బంకుల్లో గాలిమిషన్లు అలంకారప్రాయంగా మారాయి. వాహనాల టైర్లకు గాలి పెట్టించాలని బంకుల వద్దకు వెళ్లిన వాహన చోదకులకు మిషన్లు పని చేయటం లేదని సిబ్బంది సమాధానం ఇస్తున్నారు. దీంతో చేసేది లేక మెకానిక్ షాపుల్లో డబ్బులు చెల్లించి టైర్లకు గాలి పెట్టిస్తున్నారు. కొన్ని బంకుల్లో గాలి పెట్టే మిషన్లు చెడిపోయి నెలలు గడుస్తున్నా మరమ్మతులు చేయించటం లేదు. పెట్రోలు బంకులపై ఇటీవల కాలంలో తూనికలు, కొలతల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తనిఖీలు చేయలేదు. దీంతో కొందరు పెట్రోలు బంకుల నిర్వాహకులు నిబంధనల్ని గాలికి వదిలి బంకుల్లో వినియోగదారుల సౌకర్యాలపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. - పట్నంబజారు, న్యూస్‌టుడే

నగరంలోని ఓ పెట్రోలు బంకులో వృథాగా గాలిమిషన్

కల్వర్టు దాటాలంటే కష్టాలే

నిత్యం ప్రమాదాలకు గురవుతున్న చోదకులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ కొరవడి గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్మించిన కల్వర్టులు కొండలను తలపిస్తున్నాయి. వీటిని దాటి వెళ్లాలంటే పాదచారులు, వాహన చోదకులు వ్యయ, ప్రయాసలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు కల్వర్టు ఎక్కించాలంటే మహిళలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు.

అవస్థలు పడుతున్న వాహన చోదకులు

☛ ఆర్.అగ్రహారం నుంచి పట్నం బజారుకు వచ్చే రోడ్డులోని కల్వర్టు ప్రమాదకరంగా మారింది. రోడ్డు కంటే మూడు అడుగులు ఎత్తు ఉండటంతో వాహనాలు ఎక్కించే సమయంలో చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతి రోజు ఇక్కడ ఎవరో ఒకరి వాహనం అదుపు తప్పి కిందపడటంతో గాయపడుతున్నారని వ్యాపారులు అంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా నిర్మించిన కల్వర్టుల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవటం లేదు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూటమి నేతల స్వాగతం

పట్టాభిపురం, కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సరస్ ప్రదర్శనను ప్రారంభించేందుకు గుంటూరు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పలువురు కూటమి నేతలు స్వాగతం పలికారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు కూటమి నేతలు ముందుగానే చేరుకుని సీఎం చంద్రబాబు హెలికాప్టర్ దిగగానే కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, మహమ్మద్ నసీర్, కన్నా లక్ష్మీనారాయణ, తెనాలి శ్రావణ్ కుమార్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఏపీ ఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ క్రిస్టినా, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, నాబార్డు ఛైర్మన్ ఎం.జి.గోపాల్, సెర్ప్ సీఈవో కరుణ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, పీడీ విజయలక్ష్మి, తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, మన్నవ వంశీకృష్ణ, రాయపాటి సాయికృష్ణ, కసుకుర్తి హనుమంతరావు తదితరులు స్వాగతం పలికారు.

✦ హెలిపాడ్ వద్దకు జాబితాలో పేర్లు లేని కొందరు తెదేపా నాయకులు తమను లోపలకు పంపాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. సరస్ ప్రారంభోత్సవం అనంతరం తిరుగు పయనమయ్యేందుకు హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యేలు మాధవి, నసీర్, తదితరులు వీడ్కోలు పలికారు.

పట్నంబజారు, న్యూస్‌టుడే : సరస్ మేళా- 2026 కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆమె కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే : గుంటూరులో గురువారం ప్రారంభమైన సరస్- 2026కు హాజరయ్యేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పుష్పం అందించి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, కన్నా లక్ష్మీనారాయణ

ముందస్తు సంక్రాంతి సంబరాలు

బొమ్మలకొలువులో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోలాటం ఆడుతున్న విద్యార్థినులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : రాజీవ్ గాంధీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. సంక్రాంతికి సంబంధించిన జానపద గీతాలు ఆలపించారు. బొమ్మల కొలువు, సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినుల కోలాటం ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ బత్తిన మల్లికార్జునరావు సంక్రాంతి పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎంఏ ఫౌండేషన్‌లో విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) గురువారం విడుదల చేసిన సీఎంఏ ఫౌండేషన్ పరీక్ష ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు విద్యాసంస్థ ఛైర్మన్ అన్నా నందకిషోర్ పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ఆవరణలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ ఫలితాల్లో ఆలిండియా టాప్ మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫలితాల్లో విద్యార్థులు ఎ.నాగసాయి 400 మార్కులకు 338 సాధించగా కె.చంద్రశేఖర్ 332, టి.శౌర్య సాయి సాకేత్ 316, కె.జాహ్నవి 300 వంటి టాప్ మార్కులు సాధించారని తెలిపారు. సబ్జెక్టుల వారీగా బి.గీతా లా, కామర్స్‌లో 76 మార్కులు, ఎ.నాగసాయి ఏసీసీలో 96, బి.మణి మాథ్స్, స్టాట్‌లో 96, కె.చంద్రశేఖర్ ఈసీవో, ఎంజీఎన్‌టీలో 86 టాప్ మార్కులుగా సాధించారని చెప్పారు. వారిని ఛైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక బృందం అభినందించారు.



విద్యార్థులతో శ్రీమేధ ఛైర్మన్ నందకిషోర్

కుల ధ్రువపత్రాల జారీలో లోపాలు సరి చేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : ప్రభుత్వం సుమోటోగా జారీ చేసే కుల ధ్రువపత్రాలు సరిగా లేక విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్‌జీ అన్నారు. గురువారం కొత్తపేటలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపకార వేతనాలు, ప్రవేశాలు, ఉద్యోగాలకు కుల ధ్రువపత్రాలు తప్పనిసరి అని, ఈ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేస్తుంటే తప్పుల తడకగా జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. అదేమని అధికారులను అడిగితే ఆన్‌లైన్‌లో సైట్ సరిగా పని చేయడం లేదని సాకుగా చూపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్‌లో సాంకేతిక లోపాలను సరిచేసి సమస్య పరిష్కరించాలని కోరారు.

వైభవంగా మహాలక్ష్మి యాగం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : ఆయిశెట్టి సీతారామయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లో సంక్రాంతి సంబరాలు, ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం మహాలక్ష్మి యాగం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కోమలవల్లి తాయారు సమేత సారంగపాణి స్వామివార్లకు పూజలు నిర్వహించారు. ట్రస్టు వ్యవస్థాపకుడు, కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ భక్తులకు తీర్థప్రసాదం అందించారు. గురువారం రాత్రి భక్తుల కోలాటం ఆకట్టుకుంది.

యాగంలో పాల్గొన్న భక్తులు

వైద్యసేవలు ప్రశంసనీయం

పట్నంబజారు, న్యూస్‌టుడే : రోగుల పట్ల ఓర్పు, నేర్పు, సహనంతో వ్యవహరించిన డాక్టర్లు తప్పక రాణిస్తారని సీజీహెచ్ఎస్ (సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం) చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.సి.హెచ్.కోటేశ్వరరావు అన్నారు. గుంటూరు సీజీహెచ్ఎస్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విద్య అహ్మదాబాద్‌కు బదిలీపై వెళుతున్న సందర్భంగా గురువారం నగరంపాలెంలోని కార్యాలయంలో ఆమెకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు విద్య అందించిన వైద్యసేవలు సీజీహెచ్ఎస్‌కు గర్వకారణంగా నిలుస్తాయని కొనియాడారు. లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు గుమ్మడి సీతారామయ్య చౌదరి మాట్లాడుతూ విధి నిర్వహణలో డాక్టర్లు వ్యవహరించే తీరుపైనే రోగుల ఆరోగ్య పరిస్థితి ఆధారపడి ఉంటుందని డాక్టర్ విద్య నిరూపించారని చెప్పారు. కార్యక్రమంలో హేమాసుందరి, అయేషా బేగం, సునీల్, మురళీకృష్ణ, రామారావు, పేరేశ్వరరావు, మక్బుల్ పాల్గొన్నారు.

డాక్టర్ విద్యను సత్కరిస్తున్న కోటేశ్వరరావు

అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

కాలమానిని ఆవిష్కరించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రమణ తదితరులు

పట్నంబజారు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ అన్నారు. ప్రభుత్వ సమగ్ర వైద్యశాల, గుంటూరు జీజీహెచ్ మినిస్ట్రీయల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆయన నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. త్వరలో నూతన మినిస్ట్రీయల్ స్టాఫ్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీ ఎన్‌జీజీఓ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, సెక్రటరీ శ్యామసుందర శ్రీనివాసరావు, నగర సెక్రటరీ కల్యాణ్‌కుమార్, కోశాధికారి కోటేశ్వరరావు, డాక్టర్ ఎన్.ఉమాజ్యోతి, డాక్టర్ ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న త్యాగరాజ కీర్తనలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బ్రాడీపేట 2/14లో నాగార్జున సాంస్కృతిక కేంద్రం, నాగార్జున కల్చర్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రాత్రి త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం నిర్వహించారు. మాడభూషి నరసింహాచార్యులు త్యాగరాజ స్వామి కృతులను గానం చేశారు. తొలుత త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి విగ్రహాలకు పూజలు చేశారు. త్యాగరాజ స్వామి కృతులను కళాశాల విద్యార్థులు ఆలపించారు. కార్యక్రమం సంస్థ కార్యదర్శి డాక్టర్ కె.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. నాగార్జున మ్యూజిక్ కాలేజ్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి పి.ఎస్.ఎన్.మూర్తి, డాక్టర్ ఎం.శ్రీధర్ తదితరులు మాడభూషి నరసింహాచార్యులును సత్కరించారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

ప్రతిభ చాటారు.. బహుమతులు సాధించారు..

విజేతలకు బహుమతులు అందజేసిన పాటిబండ్ల విష్ణు, కృష్ణవేణి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్‌ఈ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏ ప్రశ్న అడిగినా చక్కని సమాధానాలు చెప్పారు. కార్తికేయ(తొమ్మిదో తరగతి) ప్రథమ, హిమంత్(ఎనిమిదో తరగతి) ద్వితీయ, జైరాయుడు(ఎనిమిదో తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ధరవరలు

కృష్ణనగర్ రైతుబజారులో నిన్నటి ధరలు(కిలో రూ.లో): టమాట 29, వంగ 27, బెండ 38, పచ్చిమిర్చి 29, కాకర 35, బీర 45, క్యాలీఫ్లవర్ 25, క్యాబేజి 24, క్యారెట్ 32, దొండ 40, బంగాళదుంప 24, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 38, దోస 37, సొర 20, పొట్ల 30, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 38, చామదుంప 24, బీట్‌రూట్ 23, కీరదోసకాయ 30, బీన్స్ 45, క్యాప్సికమ్ 55, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 75, వెల్లుల్లి 155.
-న్యూస్‌టుడే, పట్టాభిపురం

పలకరిస్తూ... సమస్యలు వింటూ... సీఎం చంద్రబాబు సందడి

ఈనాడు - అమరావతి
న్యూస్‌టుడే - జిల్లాపరిషత్తు, కలెక్టరేట్, గుంటూరు నగరం

స్వయం సహాయక సంఘ మహిళలతో సీఎం

సీఎంకు జ్ఞాపిక అందిస్తున్న పెమ్మసాని

గుంటూరు నగర శివారులో గురువారం జాతీయ డ్వాక్రా, మెప్మా ఉత్పత్తుల ప్రదర్శన సరస్-2026 ఘనంగా ప్రారంభమైంది. అన్నమయ్య జిల్లా నుంచి వచ్చిన మట్టిపాత్రలు, కూజాల తయారీ కళాకారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆప్యాయంగా పలకరించారు. ఎంతోకాలంగా మీ సహకారంతోనే ఈ వృత్తి చేసుకుంటున్నామని, ఇంటాయన అనారోగ్యంతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రికి గోడు వినిపించగా వెంటనే స్పందించిన ఆయన రూ.6 లక్షల మొత్తాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయాలని ఆదేశించారు. అందుకు సంబంధించి అర్జీ ఎండార్స్ చేశారు.

వెదురుతో చేసిన కళాకృతులు

☛ స్టాల్స్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాడుగుల హల్వా రుచి చూశారు. తన వ్యక్తిగత సిబ్బందిని పిలిచి స్టాల్‌లో రూ.5 వేలు ఇవ్వాలని సూచించారు. మిల్లెట్స్ స్టాల్‌లో అందుకున్న మిల్లెట్ బోకేకు నగదు చెల్లించాలని సూచించారు. ☛ వెంకటగిరి స్టాల్‌ను సందర్శించినప్పుడు.. తెదేపా వీరాభిమాని అయిన నిర్వాహకుల మామయ్య.. చంద్రబాబుకు ఇవ్వాలని ఓ చీరను పంపడంతో నేత యంత్రం వద్ద వారితో ఫొటో దిగారు. వారు కొత్తగా సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని సీఎంకు పట్టుపంచె, చొక్కాను బహూకరించారు. ☛ కుప్పం స్వయం సహాయక సంఘాల స్టాల్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడారు. తాము తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ లేకపోవడం వల్ల వ్యాపారం తక్కువగా ఉంటోందని వారు తెలిపారు. మార్కెటింగ్‌కు సహకారం కావాలని మహిళలు కోరారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లపై సమీక్షించాలని సెర్ప్ సీఈవో కరుణను సీఎం ఆదేశించారు. ☛ ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చి స్టాల్స్ ఏర్పాటు చేసిన మహిళా సభ్యులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. చేతితో తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు సీఎంతో సెల్ఫీ దిగారు. ☛ చేనేత స్టాల్ పెట్టిన మహిళలు సీఎంతో మాట్లాడుతూ.. డ్వాక్రా సభ్యులుగా ఉపాధి పొందుతున్నామని చెప్పారు. 26 సంవత్సరాల కిందట ఓ ప్రదర్శనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో దిగిన ఫొటోను ఆయనకు చూపించి తాజాగా మరో ఫొటో దిగారు.

కొల్హాపూర్ చెప్పులు

సరస్ విశేషాలు...

☛ ముఖ్యమంత్రి చంద్రబాబు రాకతో ప్రాంగణమంతా మహిళలతో నిండిపోయింది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కుర్చీలన్నీ నిండిపోవడంతో చాలామంది బయట నిలబడాల్సి వచ్చింది.

☛ స్టాల్స్‌ను తిలకించేందుకు అతివలు సైతం పెద్ద సంఖ్యలో రావడం విశేషం.

☛ ప్రధాన రహదారితోపాటు ప్రవేశమార్గంలో అందమైన పూల మొక్కలు ఏర్పాటు చేయడంతో మహిళలు స్వీయ చిత్రాలు తీసుకునేందుకు పోటీపడ్డారు.

☛ గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన యువతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

* ముఖ్యమంత్రి స్టాల్స్‌ను పరిశీలించేటప్పుడు ఆయన్ను కలిసేందుకు మహిళలు పోటీ పడ్డారు.

అభినవ ఫులె చంద్రబాబు

మహిళలకు ఆర్థిక భద్రత, స్వేచ్ఛ, అభివృద్ధికి ఎంతో పాటు పడి అభినవ ఫులెగా అవతరించారు. డ్వాక్రా సంఘాలు గ్రామీణ భారత ఆత్మకు ప్రతిరూపం. మహిళలకు ఎన్టీఆర్ ఆస్తి హక్కు కల్పించారు. ఆ స్ఫూర్తిని అందుకుని చంద్రబాబు ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటు చేశారు. **- పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి**

ఆకట్టుకున్న త్యాగరాజ కీర్తనలు

సత్కారం అందుకుంటున్న మాడభూషి నరసింహాచార్యులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బ్రాడీపేట 2/14లో నాగార్జున సాంస్కృతిక కేంద్రం, నాగార్జున కల్చర్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రాత్రి త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం నిర్వహించారు. మాడభూషి నరసింహాచార్యులు త్యాగరాజ స్వామి కృతులను గానం చేశారు. తొలుత త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి విగ్రహాలకు పూజలు చేశారు. త్యాగరాజ స్వామి కృతులను కళాశాల విద్యార్థులు ఆలపించారు. కార్యక్రమం సంస్థ కార్యదర్శి డాక్టర్ కె.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. నాగార్జున మ్యూజిక్ కాలేజ్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి పి.ఎస్.ఎన్.మూర్తి, డాక్టర్ ఎం.శ్రీధర్ తదితరులు మాడభూషి నరసింహాచార్యులును సత్కరించారు.

సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే మాధవి వినతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరులో సరస్ మేళాకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే గళ్లా మాధవి కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బీసీ భవన్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని, నగర ప్రజలకు ఇబ్బందిగా మారిన పీకలవాగును ప్రక్షాళన చేసి శాశ్వత పరిష్కారం అందించాలని, వీధి కుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఈ అంశాలపై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

కాలువలో పూడికతీత: కావేరి నగర్‌లో రహదారి పక్కనున్న కాలువలో మురుగు ముందుకు కదలడంలేదు. దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయించి మురుగు ముందుకు కదిలేలా చర్యలు తీసుకున్నారు.

వ్యర్థాల తొలగింపు: అంకమ్మనగర్ మసీదు రోడ్డులోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీవనీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన వెంటనే స్పందించి సిబ్బందిని పంపి కాలువలో వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

సీఎం పర్యటన బందోబస్తు పర్యవేక్షించిన ఐజీ, ఎస్పీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. నరసరావుపేటరోడ్డులో ఏర్పాటు చేసిన సరస్ ప్రదర్శన తిలకించటానికి సీఎం వచ్చిన సందర్భంగా చేపట్టిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వయం పర్యవేక్షణ చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా బలగాలను ఆదేశించారు.

రహదారి నిబంధనలు పాటించాల్సిందే

మాట్లాడుతున్న ఎంవీఐ బాలకృష్ణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఇన్‌ఛార్జి డీటీసీ శ్రీహరి పేర్కొన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు పలు ప్రాంతాల్లో రహదారి భద్రత నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు. శ్రీహరి మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం అందరికీ శ్రేయస్కరమన్నారు. కుటుంబంలోని ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడినా.. మృతి చెందినా.. ఆ ప్రభావం కుటుంబ సభ్యులందరిపై పడుతుందన్నారు. ఆర్థికంగా, మానసికంగా కుంగిపోవాల్సి వస్తోందన్నారు. వేగం కంటే ప్రాణం మిన్న అనే సూత్రం ప్రాధాన్యం ప్రతి ఒక్కరూ గమనించి మసలుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవీఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

సామూహిక పంచరత్న కీర్తన గానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: లక్ష్మీపురం త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిశోర్ ఆధ్వర్యంలో జరుగుతున్న త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు గురువారం రాత్రితో ముగిశాయి. తొలుత త్యాగరాజస్వామికి శ్రీకాంత్ బృందం నాదస్వరం, పంచామృతాభిషేకం, అలంకరణలు చేశారు. త్యాగరాజ స్వామిని పల్లకీలో ఊరేగించారు. పంచరత్న కీర్తనల గానంతో శోభాయాత్ర చేశారు. సాయంత్రం నాట్యాచార్య డాక్టర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యం శిష్య బృందం ప్రహ్లాద భక్తి విజయం నృత్య రూపకం ప్రదర్శించారు. చుండూరి సీతారామాంజనేయప్రసాద్, ఆధ్యాత్మికవేత్త వేదాంతం రాజగోపాలచక్రవర్తి త్యాగరాజ స్వామి విశిష్టతను వివరించారు. సంస్థ ఉపాధ్యక్షుడు ఎస్.గిరిజాశంకర్, కోశాధికారి రవీంద్రనాథ్, సలహాదారుడు నేతి విశ్వేశ్వరరావు అతిథులు, కళాకారులను సత్కరించారు.

అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

కాలమానిని ఆవిష్కరించిన సూపరింటెండెంట్ రమణ తదితరులు

పట్నంబజారు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ అన్నారు. ప్రభుత్వ సమగ్ర వైద్యశాల, గుంటూరు జీజీహెచ్ మినిస్ట్రీయల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆయన నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. త్వరలో నూతన మినిస్ట్రీయల్ స్టాఫ్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీ ఎన్‌జీజీఓ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, సెక్రటరీ శ్యామసుందర శ్రీనివాసరావు, నగర సెక్రటరీ కల్యాణ్‌కుమార్, కోశాధికారి కోటేశ్వరరావు, డాక్టర్ ఎన్.ఉమా జ్యోతి, డాక్టర్ ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వసతిగృహంలో తాగునీటి సమస్య

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏటీ అగ్రహారంలోని ఎస్టీ వసతి గృహాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు, గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ గురువారం పరిశీలించారు. వసతిగృహంలో ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ అమలు తీరును పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, ఆర్వో ప్లాంటు పనిచేయడం లేదని తెలిపారు. అధికారులు వసతిగృహంలో సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పాడైనా పట్టదు.. రంగులకు లక్షలు

ఎన్టీఆర్ స్టేడియంలో ఇదీ సంగతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే

షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలకు వెనుక వైపు రంగులు వేస్తున్నారిలా..

పురుషుల వ్యాయామశాలలో ఫ్లోరింగ్, సీలింగ్ దుస్థితి ఇలా...

విషయం: ఎన్టీఆర్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ వెనుక వైపు రంగులు వేయడం

ఎందుకు ఇప్పుడు: సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో..

ఎంత ఖర్చు పెడుతున్నారంటే: రూ.5 లక్షలు

వాకర్స్, ప్రజలు ఏమంటున్నారంటే: ఎన్టీఆర్ స్టేడియం వాణిజ్య సముదాయంలోని దుకాణాలకు వెనుక వైపు రంగులు వేయడానికి సంక్రాంతి సంబరాలకు సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పైగా ఆ దుకాణాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు గడువు ముగిసినా ఖాళీ చేయకుండా ఆక్షన్‌కు అడ్డుపుల్లలు వేస్తూ రోజులు వెళ్లబుచ్చుతున్నా ఈ పనులేమిటని అడుగుతున్నారు.

ప్రతిసారీ ఇంతే... గతేడాది సంక్రాంతి సంబరాలు నిర్వహించే సమయంలో పాత భవనానికి కనీసం పూర్తి స్థాయిలో మరమ్మతులు నిర్వహించకుండా రంగులకు రూ.లక్షలు ఖర్చు పెట్టారు. ప్రజల సొమ్మును మంచినీళ్ల ప్రాయంలా కొందరు అధికారులు, గుత్తేదారులతో కుమ్మక్కై కమీషన్ల కోసం అనవసర పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారని సభ్యులు విమర్శిస్తున్నారు. అదే పంథా నేడూ కొనసాగిస్తున్నారని, గత ప్రభుత్వం ఏవిధంగా రంగులకు ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసిందో నేడూ అధికారులు అదే బాటలో పయనిస్తున్నారని ప్రజలు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు.

చేయాల్సిన పనులు వదిలేసి..

★ ఎన్టీఆర్ స్టేడియంలో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయి. పాత భవనం శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకోవడం లేదు. వ్యాయామశాలలో సీలింగ్, ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇక పరికరాల సంగతి చెప్పనక్కర్లేదు. స్టీమ్ బాత్ మూలన పడి సంవత్సరాలు గడిచిపోతున్నాయి. ★ గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నూతన భవనం నిర్మించారు. అది దుమ్ము కొట్టుకుపోయి అధ్వానంగా ఉన్నా ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. ★ రంగులకు ఖర్చు పెడుతున్న రూ.5 లక్షలతో వ్యాయామశాలల్లో పరిస్థితి మెరుగుపర్చవచ్చని సభ్యులు గుర్తు చేస్తున్నారు. దుకాణాల నిర్వాహకులకు అధికారులకు మధ్య ఆక్షన్‌కు సంబంధించి వివాదం నడుస్తున్నా రంగులు వేయించడం ఏమిటో అంతు పట్టడం లేదని సభ్యులు వాపోతున్నారు. పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మును ఈవిధంగా అనవసర పనులకు ఖర్చు పెడుతున్నారని వాపోతున్నారు. ఈ విషయంపై డీఈ సతీష్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూటమి నేతల స్వాగతం

పట్టాభిపురం, కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే:

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పుష్పం అందించి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ

సరస్ ప్రదర్శనను ప్రారంభించేందుకు గుంటూరు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పలువురు కూటమి నేతలు స్వాగతం పలికారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలికాప్టర్ వద్దకు కూటమి నేతలు ముందుగానే చేరుకుని సీఎం చంద్రబాబు హెలికాప్టర్ దిగగానే కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, మహమ్మద్ నసీర్, కన్నా లక్ష్మీనారాయణ, తెనాలి శ్రావణ్ కుమార్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ క్రిస్టినా, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, నాబార్డు ఛైర్మన్ ఎం.జి.గోపాల్, సెర్ప్ సీఈవో కరుణ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి పీడీ విజయలక్ష్మి, తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, మన్నవ వంశీకృష్ణ, రాయపాటి సాయికృష్ణ, కసుకుర్తి హనుమంతరావు తదితరులు స్వాగతం పలికారు.

★ హెలిపాడ్ వద్దకు జాబితాలో పేర్లు లేని కొందరు తెదేపా నాయకులు తమను లోపలకు పంపాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. సరస్ ప్రదర్శన ప్రారంభించాక తిరుగు పయనమయ్యేందుకు హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యేలు మాధవి, నసీర్ వీడ్కోలు పలికారు.

సీఎంఏ ఫౌండేషన్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీమేధ ఛైర్మన్ నందకిషోర్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) గురువారం విడుదల చేసిన సీఎంఏ ఫౌండేషన్ పరీక్ష ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు విద్యాసంస్థ ఛైర్మన్ అన్నా నందకిషోర్ పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ఆవరణలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ ఫలితాల్లో ఆలిండియా టాప్ మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫలితాల్లో విద్యార్థులు ఎ.నాగసాయి 400 మార్కులకు 338 సాధించగా కె.చంద్రశేఖర్ 332, టి.శౌర్యసాయి సాకేత్ 316, కె.జాహ్నవి 300 వంటి టాప్ మార్కులు సాధించారని తెలిపారు. సబ్జెక్టుల వారీగా బి.గీతా లా, కామర్స్‌లో 76 మార్కులు, ఎ.నాగసాయి ఏసీసీలో 96, బి.మణి మాథ్స్, స్టాట్‌లో 96, కె.చంద్రశేఖర్ ఈసీవో, ఎంజీఎన్‌టీలో 86 టాప్ మార్కులు సాధించారని చెప్పారు. వారిని ఛైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక బృందం అభినందించారు.

ఉత్సాహంగా రంగోలి పోటీలు

రంగవల్లికలను పరిశీలిస్తున్న వాసిరెడ్డి శ్రీలక్ష్మి, గన్నమనేని సుమిత్రి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో గురవారం సంక్రాంతి రంగోలి పోటీలు నిర్వహించారు. మామ్ అండ్ మీ రంగోలి పోటీల్లో తల్లులు పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆకర్షణీయమైన ముగ్గుల్ని రంగులతో తీర్చిదిద్దారు. రంగురంగుల డిజైన్లతో పాఠశాల ప్రాంగణం కళాత్మకంగా తయారైంది. న్యాయనిర్ణేతలుగా వాసిరెడ్డి శ్రీలక్ష్మి, గన్నమనేని సుమిత్రి వ్యవహరించారు. విజేతలకు పాఠశాల కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి బహుమతులు అందజేశారు.

వ్యాపార నైపుణ్యాలు అవసరం

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో నిర్వాహకులు, అతిథులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానంతోనే కాకుండా వ్యాపార నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలు కలిగి ఉండాలని కిమ్స్ శిఖర హాస్పిటల్ యూనిట్ హెడ్ డాక్టర్ ఎస్వీ హరికుమార్ అన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ కాలేజీ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల, హిందూ పీజీ కళాశాలలు, కన్యకా గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సృజనాత్మకత, వ్యాపార దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు వ్యాపార ప్రణాళిక తయారుచేసే పోటీలు సృజన స్ఫూర్తి, మీలో ఎవరు ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమాన్ని రెండు రోజులుగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ రమణ అధ్యక్షత వహించారు. కార్యక్రమాలను కన్వీనర్ కల్యాణి, కోకన్వీనర్ చల్లా వైష్ణవి, ప్రియాంక వ్యవహరించారు. ఆత్మీయ అతిథిగా ముంబయికి చెందిన అకుమెంటిస్ హెల్త్ కేర్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ పరిశ్రమల నిర్వహణలో విజయ మార్గాలను విద్యార్థులకు వివరించారు. విభాగాధిపతులు డాక్టర్ చక్రవర్తి, రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ డైరెక్టర్ లలిత, సహాయాచార్యులు షేక్ షబానా పర్వీన్, బాజీబాబు, వేదవతి, అనిత, రాజేశ్వరిదేవి, ఉమాదేవి, వెంకట కల్యాణ్, శశికళ, గణేష్, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సంస్కృతిని పిల్లల మనసుల్లో నాటే గొప్ప ప్రయత్నం

సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే మాధవి

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే : విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు చేయడం.. భారతీయ సంస్కృతిని పిల్లల మనసులో నాటే గొప్ప ప్రయత్నమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. గురువారం అన్నపూర్ణనగర్‌లోని విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, నృత్యాలతో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. భోగిమంటలు, భోగిపండ్లు, పొంగళ్లు, గంగిరెద్దులు, హరిదాసులు, కోళ్ల పందేలు, రంగవల్లులు, బైక్ పోటీల వరకు ప్రతి అంశం చక్కగా చేశారన్నారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ సంస్కృతి- సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశం కార్యక్రమంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆమె తెలిపారు.

ఘనంగా వార్షికోత్సవం

మాట్లాడుతున్న లలిత, వేదిపై అతిథులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బ్రాడీపేట 2/17లోని బీహెచ్‌హెచ్ జూనియర్ కాలేజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. ఇంటర్ విద్యార్థినులు మహిళా సాధికారత అంశంపై సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. పాఠశాల చిన్నారులు ఆటపాటలతో అలరించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కె.లలిత, డాక్టర్ సుమిత్ర పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమాలను పాఠశాల కమిటీ కార్యదర్శి డి.సాయినాథ్, అధ్యక్షుడు కె.శాంతిభూషణ్, ప్రధానోపాధ్యాయిని పి.ఎల్.సుజాత, జరీనాబేగం, ఎ.ఉమాదేవి తదితరులు పర్యవేక్షించారు.

సుమేధలో ముందస్తు వేడుకలు

వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఏటీ అగ్రహారం: ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయవాది విజయ విశ్వనాథ్ భోగి మంటలను వెలిగించారు. పిల్లలందరికీ భోగి పండ్లు పోశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాంబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్వీఆర్ విద్య కళాశాలలో సంబరాలు

భోగి మంటల మధ్య కోలాటం ఆడుతున్న విద్యార్థులు

ఎస్వీఎన్‌కాలనీ: జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్వీఆర్ విద్య కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విశ్రాంత ఏఎన్‌యూ రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా భోగి మంటలు, కోలాటం, సంప్రదాయ వస్త్రధారణ, ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గద్దె మంగయ్య, ప్రిన్సిపల్ మోటూరి రవికుమార్, జేకేసీ కళాశాల ప్రిన్సిపల్ పి.గోపీచంద్, జేసీ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.సుధాకరబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే ఇసుక గుట్టలు.. రాకపోకలెలా?

రాకపోకలకు అడ్డుగా నిల్వ చేసిన ఇసుక

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: కొరిటెపాడు పరిధిలో సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారుడు ఇసుక, కంకర ప్రధాన రహదారిపైనే నిల్వ చేశారు. కొరిటెపాడు గాంధీబొమ్మ కూడలిలో అసలే రోడ్డు ఇరుకుగా ఉంటుంది. గుత్తేదారుడు ఇసుక, కంకర రోడ్డుపై నిల్వ చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై నిల్వలు తొలగించాలని స్థానికులు గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా నగరపాలక సంస్థ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై ఇసుక, కంకర తదితర నిర్మాణ సామగ్రి లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

దరఖాస్తు చేశారా?
ఎస్‌బీఐలో 1,146 స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్లు
చివరి తేదీ: 10.01.2026.
ఎయిమ్స్ పట్నాలో 117 సీనియర్ రెసిడెంట్ ఉద్యోగాలు
చివరి తేదీ: 10.01.2026.

కరెంట్ అఫైర్స్

◆ దేశంలో ఆవిష్కరణ, పరిశోధనల వ్యవస్థను విస్తరించడానికి రూ.లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ (ఆర్‌డీఐ) పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడు ప్రారంభించారు? (సూచన: దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2025 సందర్భంగా ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారు.)
జ: 2025, నవంబరు 3

మాదిరి ప్రశ్నలు

◆ బహ్రెయిన్‌లోని మనామాలో జరిగిన 2025 ఆసియన్ యూత్ గేమ్స్‌లో భారత్ మొత్తం ఎన్ని పతకాలు సాధించింది? జ: 48
(వీటిలో 13 స్వర్ణాలు, 18 రజతాలు, 17 కాంస్యాలు ఉన్నాయి. భారత్ పతకాల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. తొలి ఐదు స్థానాల్లో వరుసగా చైనా, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్, ఇరాన్, థాయిలాండ్‌లు నిలిచాయి.)

మరింత సమాచారం

◆ దేశంలో సాంకేతిక విద్యలో మార్పు తీసుకువచ్చే లక్ష్యంతో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) దిల్లీలోని తన ప్రధాన కార్యాలయంలో ఏ సంస్థ భాగస్వామ్యంతో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది?
జ: ఐబీఎం

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

గ్రామీణ భారతానికి ఆర్థిక భరోసా!

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో నాబార్డు పాత్ర

దేశంలో వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి ఆర్థిక సహాయం అందించే అత్యున్నత బ్యాంకింగ్ సంస్థ నాబార్డు. గ్రామీణ ప్రాంతాల్లో నీటిపారుదల, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడం, గ్రామీణ స్వయంశక్తి సంఘాలు, సూక్ష్మవిత్త సంస్థలు, చేతివృత్తులను ప్రోత్సహించడం, రైతుల శ్రేయస్సుకు తోడ్పాటు అందిస్తూ వ్యవసాయ ఉత్పాదకత పెంచడం దీని ముఖ్య ఆశయం.

ఏర్పాటు: గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో సంస్థాగత రుణం ప్రాముఖ్యతను భారత ప్రభుత్వం ప్రణాళికల ప్రారంభంలోనే గుర్తించింది. ఈ మేరకు కేంద్రం సూచనతో రిజర్వు బ్యాంకు 1979లో ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు బి.శివరామన్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. అది తన నివేదికలో గ్రామీణ, వ్యవసాయాభివృద్ధిలో ఒక శిఖరాగ్ర సంస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. ఫలితంగా 1982, జులై 12న జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) ప్రారంభమైంది.

వ్యవసాయాభివృద్ధి, పల్లె ప్రగతి లక్ష్యాలుగా ఏర్పాటైన శిఖరాగ్ర బ్యాంకుగా నాబార్డు దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలకు సంస్థాగతంగా ఆర్థిక మద్దతు ఇస్తూ, గ్రామీణ శ్రేయస్సును పెంపొందిస్తోంది. రైతులు, గ్రామీణ మహిళలకు రుణాలను సమకూరుస్తోంది. గ్రామాల పురోగతికి దోహదపడే ప్రాజెక్టులకు అండగా ఉంటోంది. ఈ విధంగా విస్తృత కార్యకలాపాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న నాబార్డు ఏర్పాటు, లక్ష్యాలు, విధులు, దాని ఆధ్వర్యంలో అమలయ్యే వివిధ పథకాల గురించి పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అవగాహన ఉండాలి. గ్రీన్ ఫైనాన్సింగ్ కోసం ఆ సంస్థ అనుసరిస్తున్న వ్యూహాన్నీ తెలుసుకోవాలి.

గ్రామీణ అవస్థాపనా అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్)



గ్రామీణ అవస్థాపనా సదుపాయాల ప్రాజెక్టులను పూర్తిచేయడానికి 1995-96లో నాబార్డులో ఆర్ఐడీఎఫ్ ఏర్పాటైంది. అవస్థాపనా సౌకర్యాల కొరతతో ఆగిపోయిన వివిధ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి ఆర్ఐడీఎఫ్ నుంచి రాష్ట్రాలకు నిధులు అందుతాయి. భారత ప్రభుత్వం 1995-96లో ఆర్ఐడీఎఫ్ కింద వాటా మూలధనంగా రూ.2000 కోట్లు అందించింది. 2015-16 బడ్జెట్‌లో ఇందుకు రూ.25,000 కోట్లు కేటాయించగా, 2023-24లో ఈ మొత్తం రూ.40,475 కోట్లకు పెరిగింది. ఈ విధంగా ఇప్పటి వరకు మొత్తం కేటాయింపులు రూ.4,98,411 కోట్లకు చేరాయి. ఐఆర్‌డీఎఫ్ కింద ప్రస్తుతం 3 విభాగాల్లో 39 కార్యకలాపాలు జరుగుతున్నాయి.

దీర్ఘకాల నీటిపారుదల నిధి (ఎల్‌టీఐఎఫ్)

2016-17 నుంచి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ప్రకారం 99 నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులను సమకూర్చడానికి నాబార్డు ఎల్‌టీఐఎఫ్‌నకు రూ.20,000 కోట్ల ప్రారంభ కార్పస్ ఫండ్‌ను ఇచ్చింది.

గిడ్డంగి మౌలిక సదుపాయాల నిధి (డబ్ల్యుఐఎఫ్)

దేశంలో వ్యవసాయ ఉత్పత్తులకు గిడ్డంగి సదుపాయాలను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం 2013-14లో నాబార్డుతో కలిసి రూ.5000 కోట్లతో గిడ్డంగి మౌలిక సదుపాయాల నిధిని ఏర్పాటు చేసింది.

కిసాన్ క్రెడిట్ కార్డు పథకం: రైతులకు స్వల్పకాల రుణాలను సంస్థాగతంగా అందించడం ఈ పథకం ఉద్దేశం. నాబార్డు నుంచి రీఫైనాన్స్ పొందే వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు ఈ పథకానికి నిధులను సమకూరుస్తున్నాయి. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం దేశంలో 7.75 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు ఉన్నాయి.

లక్ష్యాలు, విధులు: ◆ వ్యవసాయ రుణాలను సులభతరం చేయడం నాబార్డు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కార్యకలాపాలకు రుణాలందించే వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార సంఘాలు, ఇతర ఆర్థిక సంస్థలకు రీఫైనాన్స్ చేస్తుంది. ◆ నీటిపారుదల సౌకర్యాలు, గ్రామీణ రోడ్లు, మార్కెట్, ఇతర వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఉత్పాదకత పెరిగే విధంగా స్థిరమైన వ్యవసాయానికి మద్దతు ఇస్తుంది. ◆ రాష్ట్ర సహకార బ్యాంకులకు నాబార్డు స్వల్పకాలిక పరపతిని అందిస్తుంది. పంటల మార్కెటింగ్, సహకార చేనేత కార్యకలాపాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా చేతివృత్తుల వారికి రుణాలను సమకూరుస్తుంది. ◆ గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరణలను, వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. ◆ చిన్న రైతులు, గ్రామీణ మహిళలు, అణగారిన వర్గాలు సహా గ్రామీణ జనాభాలోని వెనుకబడిన వర్గాలకు బ్యాంకింగ్ సేవలు, క్రెడిట్, బీమా మొదలైన విషయాల్లో మద్దతు ఇస్తుంది. ◆ సహకార పరపతి సంస్థలకు వాటా మూలధనాన్ని సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. ◆ గ్రామీణ బ్యాంకులు, సహకార సంఘాల కార్యకలాపాలను పర్యవేక్షించడంతో పాటు, గ్రామీణ పరపతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరిస్తుంది. ◆ ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో నిర్వహించే ప్రాజెక్టుల పర్యవేక్షణ, మూల్యాంకనం చేస్తుంది. ◆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పరిశోధనలకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుంది.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

సహకార అభివృద్ధి నిధి: సహకార పరపతి సంస్థల్లో అభివృద్ధి వనరుల సమీకరణ, ఇచ్చిన రుణాల వసూళ్లు లాంటి అంశాలను బలోపేతం చేయడానికి 1993లో నాబార్డు ఆధ్వర్యంలో సహకార అభివృద్ధి నిధి ఏర్పాటైంది.

సూక్ష్మ విత్తం: గ్రామీణ పేదలు, స్వయంఉపాధి లబ్ధిదారులకు స్వల్ప మొత్తంలో విత్త సహాయం అందించడం సూక్ష్మ విత్తం లక్ష్యం. ఈ పథకం కింద 1986-87లో నాబార్డు స్వయంసహాయక బృందాలను (ఎస్‌హెచ్‌జీ) స్థాపించింది. వీటిని స్థానిక బ్యాంకులకు అనుసంధానించి వాటి ద్వారా రుణాలు అందేలా చూస్తుంది. 2024, మార్చి నాటికి 14.42 మిలియన్ల స్వయంసహాయక బృందాలకు సంబంధించి దాదాపు 17.75 కోట్ల గ్రామీణ కుటుంబాలకు రూ.2.09 లక్షల కోట్లకు పైగా రుణాలు అందాయి.

నాబార్డు వాతావరణ వ్యూహం (2030)

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా 2024, ఏప్రిల్ 22న నాబార్డు 'వాతావరణ వ్యూహం 2030' పత్రాన్ని ఆవిష్కరించింది. దేశంలో పెరుగుతున్న గ్రీన్ ఫైనాన్సింగ్ అవసరాన్ని తీర్చడమే ఈ వ్యూహం లక్ష్యమని ప్రకటించింది. ◆ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ మద్దతుతో దేశంలో వ్యవసాయంలో స్వచ్ఛంద కార్బన్ మార్కెట్ అమలుకు నాబార్డు శ్రీకారం చుట్టింది. ఇందుకు కేంద్ర వ్యవసాయ, మంత్రిత్వ శాఖ సహకరిస్తుంది. ఈ క్రమంలోనే గోవా ప్రభుత్వంతో నాబార్డు భాగస్వామ్యం కుదుర్చుకుంది. ◆ చిన్న, సన్నకారు రైతులకు మద్దతుగా, వ్యవసాయ, ఆహార వ్యవస్థల్లో డేటా ఆధారిత ఆవిష్కరణలు రూపొందించడానికి యూఎన్‌డీపీ ఇండియా, నాబార్డు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

రచయిత: వమరవల్లి రమణయ్య

పదో తరగతి
సాంఘిక శాస్త్రం

జల వనరులు



8 మార్కులు

1. బహుళార్థసాధక నీటి ప్రాజెక్టుల ప్రయోజనాలు, ప్రతికూలతలను రాయండి.

జ: ప్రయోజనాలు: ఎ) పంటలకు నీటి పారుదల సౌకర్యం బి) జల విద్యుత్తు ఉత్పత్తి సి) గృహ, పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా డి) వరదల నియంత్రణ ఇ) జల క్రీడల వినోదం ఎఫ్) అంతర్గత జల రవాణా జి) చేపల పెంపకం.

ప్రతికూలతలు: ఎ) అవక్షేపణ కారణంగా జలాశయాలు జలచరాలకు ఆవాసాలుగా మారతాయి. బి) జలచరాలు వలస వెళ్లడం, ముఖ్యంగా గుడ్లు పెట్టడం కష్టం. సి) ఇది వృక్ష సంపద, నేల ముంపునకు దారి తీస్తుంది. డి) స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో నిర్వాసితులవుతున్నారు. ఇ) ఆనకట్టలు ప్రజల మధ్య, రాష్ట్రాల మధ్య వివాదాలను సృష్టించాయి. ఎఫ్) రైతులు నీటి ఆధారిత, వాణిజ్య పంటల వైపు మళ్లారు. జి) నేల లవణీకరణ.

2. రాజస్థాన్‌లోని పాక్షిక శుష్క ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ ఎలా జరుగుతుందో చర్చించండి?

జ: ఎ) వ్యవసాయ క్షేత్రాలు వర్షాధార నిల్వ ప్రాంతాలుగా మారాయి. బి) ఇవి నీటి నిల్వకు, మట్టిని తేమగా ఉంచడానికి తోడ్పడతాయి. సి) తాగు నీటిని నిల్వ చేయడానికి 'పై కప్పు వర్షపు నీటి సంరక్షణ' సాధారణంగా చేపడతారు. డి) అన్ని ఇళ్లలో సాంప్రదాయకంగా తాగు నీటిని నిల్వ చేయడానికి భూగర్భ ట్యాంకులు లేదా టంకాలు ఉంటాయి. ఇ) ట్యాంకులను ప్రధాన ఇల్లు లేదా ప్రాంగణం లోపల నిర్మించారు. ఎఫ్) వాటిని పైపు ద్వారా ఇళ్ల వాలు పై కప్పులకు అనుసంధానం చేశారు. జి) వర్షం తొలకరిని సాధారణంగా సేకరించరు. హెచ్) తర్వాత వర్షాల నుంచి వర్షపు నీరు సేకరిస్తారు.

ఫైనల్ పరీక్షలు 2026
ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. నీటి కొరత అంటే ఏమిటి?

జ: నీటి కొరత అనేది ఒక ప్రాంతంలో డిమాండ్ కంటే మంచినీరు తక్కువగా ఉన్న పరిస్థితిని సూచిస్తుంది.

2. బహుళ ప్రయోజన నదుల ప్రాజెక్టులు అంటే ఏమిటి?

జ: నీటి పారుదల, జల విద్యుత్తు ఉత్పత్తి, వరద నియంత్రణ, నావిగేషన్, ఫిషింగ్, టూరిజం లాంటి విభిన్న ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ప్రాజెక్టులు.

3. రెయిన్ వాటర్, హార్వెస్టింగ్ రెండు పద్ధతులను పేర్కొనండి.

జ: ఎ) పై కప్పు వర్షపు నీటి సంరక్షణ. బి) వ్యవసాయ క్షేత్రాలను ఖాదీన్స్, జోహాడ్స్ లాంటి వర్షాధార నిల్వ నిర్మాణాలుగా మార్చడం.

4. నీటి వనరుల ప్రాముఖ్యత గురించి రెండు అంశాలను పేర్కొనండి.

జ: ఎ) నీరు సమస్త జీవరాశులకు జీవం పోస్తుంది. బి) వ్యవసాయానికి నీరు అవసరం.

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: కేఎస్‌వీ కృష్ణారెడ్డి

అంబులెన్స్ డ్రైవర్ల సేవలు అమూల్యం

సీతారాంపురం, న్యూస్‌టుడే : అత్యవసర స్పందన వ్యవస్థలో అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమైనదని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు పేర్కొన్నారు. ప్రపంచ అంబులెన్స్ దినోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రి వారు నగరంలోని అంబులెన్స్ డ్రైవర్లు, ఒకర్లను గౌరవిస్తూ సీపీ కార్యాలయం వద్ద అభినందన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అత్యవసర వైద్య సేవల్లో.. ప్రజల ప్రాణాలను కాపాడడంలో వారి పాత్ర అమూల్యమని కొనియాడారు. రోగులు, ఆసుపత్రుల మధ్య వారధిగా పని చేస్తారన్నారు. ట్రాఫిక్‌ను చాకచక్యంగా దాటడం, వేగంగా స్పందించడం, ఒత్తిడిలోనూ నిదానంగా వ్యవహరించడం వల్ల రోగుల ఆరోగ్య ఫలితాలు మెరుగవుతాయన్నారు. మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ డా.రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ కేర్.. హాస్పిటల్లో కాదు, అంబులెన్స్‌లోనే మొదలవుతుందన్నారు. కఠిన పరిస్థితుల్లోనూ అలసట లేకుండా పనిచేసే డ్రైవర్లు, ఒకర్లు నిజమైన ప్రాణరక్షకులని కొనియాడారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉత్తమ్ శర్మ, క్యాజువాలిటీ వైద్యాధికారి డాక్టర్ శ్రీచరణ్ మాట్లాడుతూ.. సమన్వయంతో కూడిన అత్యవసర సేవల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సీపీ రాజశేఖరబాబు జెండా ఊపి అంబులెన్స్‌ల ప్రదర్శన ప్రారంభించారు.

జెండా ఊపి అంబులెన్స్‌ల ప్రదర్శన ప్రారంభిస్తున్న సీపీ రాజశేఖరబాబు, పక్కన మణిపాల్ ఆసుపత్రి ప్రతినిధులు

10, 11 తేదీల్లో గుంటూరులో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : 'ఊరి బడిని కాపాడుకుందాం'.. నినాదంతో 10, 11 తేదీల్లో గుంటూరులో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం బ్రాడీపేట యూటీఎఫ్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాలకు సంబంధించిన పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెదేపా తాము అధికారంలోకి వస్తే డీఏలు మెరుగ్గా ఇస్తామని, పీఆర్సీ ఇస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడిచినా 12వ పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించకపోవడం ఏమిటని విమర్శించారు. 10న బహిరంగ సభ నిర్వహిస్తామని, అదే రోజు సాయంత్రం, మరుసటి రోజు గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్, జిల్లా సహాధ్యక్షులు షేక్ షకీలా బేగం, బి.ప్రసాద్, మాజీ జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు తదితరులు

కథల నేర్పరి.. మునిపల్లె రాజు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : పాఠకుల మనసులను సున్నితంగా స్పృశిస్తూ, వారిలోని మానవీయ విలువలను తట్టిలేపేవిధంగా కథలను సాధనంగా వాడుకున్న నేర్పరి.. మునిపల్లె రాజు అని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి కొనియాడారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా ఏడో రోజు గురువారం వీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై మొదటి కార్యక్రమంగా మునిపల్లె రాజు శత జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కథా రచన పరంగా మునిపల్లె రాజు సంప్రదాయ అభిమాని అయినప్పటికీ.. వారిలోని మూలాలను అర్థం చేసుకుని ముందుతరాలకు వచ్చేదిశగా అభ్యుదయవాది అని చెప్పారు. సభాధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మునిపల్లె రాజు తెలుగు సాహిత్యంపై తనదైన ముద్ర వేసిన రచయిత అని అన్నారు. సాహితీ సంపాదకులు కాట్రగడ్డ దయానంద్ మాట్లాడుతూ.. ఆధునిక తెలుగు పాఠకులకు మ్యాజిక్ రియలిజం కథన శైలిని పరిచయం చేశారని పేర్కొన్నారు. కొప్పర్తి రాంబాబు కథలు స్వాతంత్ర్యం అనంతర కాలంలోని సామాజిక పరిణామాలను ప్రతిబింబిస్తాయని చెప్పారు.

మాట్లాడుతున్న వీరలక్ష్మి

సినిమాల్లో విజయాలకే విలువ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా గురువారం వీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఆఖరి సభగా సినీ 'యండమూరి-కోదండరామిరెడ్డి సినీ ప్రయాణం' కార్యక్రమం నిర్వహించారు. ఎమెస్కో సంస్థ అధినేత విజయకుమార్ స్వాగతం పలికారు. క్లిష్టమైన అంశాలను సరళంగా, హృద్యంగా చెప్పగల కథాశిల్పం యండమూరి వీరేంద్రనాథ్ ప్రత్యేకత అన్నారు. పాపులర్ నవలలను హిట్ సినిమాలుగా మలిచిన దర్శకుడు కోదండరామిరెడ్డి అని ప్రశంసించారు. ఈ సందర్భంగా యండమూరి, కోదండరామిరెడ్డిలు.. 'అభిలాష' సహా తమ కలయికలో వచ్చిన చిత్రాల అనుభవాలను శ్రోతలతో పంచుకున్నారు. సినిమా విఫలమైతే కొంత బాధ కలిగినా.. త్వరగా తేరుకుంటామని కోదండరామిరెడ్డి తెలిపారు. 'వేట' సినిమా పరాజయం తనని ఉత్తేజపరిచిందన్నారు. 'అభిలాష'లోని 'సందెపొద్దుల కాడ సంపెంగ నవ్వింది' పాట ఆ తర్వాత సూపర్‌హిట్ అయిందన్నారు. యండమూరి మాట్లాడుతూ.. నవలని సినిమాగా మార్చాల్సిన దర్శకుడికి అప్పగించడమే మంచిదన్నారు. కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు వేర్వేరుగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. సినీ రంగంలో కేవలం విజయాలకే విలువ ఉంటుందని, వైఫల్యాల తర్వాత ఎదురయ్యే పరిస్థితులను కోదండరామిరెడ్డి ప్రస్తావించారు.

ప్రసంగిస్తున్న విజయకుమార్, వేదికపై కోదండరామిరెడ్డి, యండమూరి

జీజీహెచ్‌లో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల పరిశీలన

ఈనాడు, అమరావతి: గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాలను ప్రపంచబ్యాంకు ప్రతినిధుల బృందం గురువారం సందర్శించింది. కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు జాతీయ ఆరోగ్య మిషన్ సూచనల్లో భాగంగా ఈ బృందం రాష్ట్రంలో ఐదు ఆసుపత్రులను సందర్శిస్తోంది. జీజీహెచ్‌లో అత్యవసర వైద్య విభాగం పనితీరు ఎలా ఉంది? పాయిజన్, ఇతర అత్యవసర కేసుల నమోదు, చికిత్స ఏ విధంగా జరుగుతోంది అన్న దానిపై కూలంకషంగా పరిశీలించింది. అత్యవసర వైద్య విభాగానికి చెందిన అన్ని వార్డులను సందర్శించి.. సేవలపై రోగులను వివరాలు ఆరా తీసింది. స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రొటోకాల్ (ఎస్ఓపీ) అమలు ఎలా ఉంది.. ఎక్కడైనా విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారా అన్న విషయాలపైనా వివరాలు తెలుసుకుంది. బృందంలో తమిళనాడుకు చెందిన డాక్టర్ గణేష్‌తో పాటు మరో ఇద్దరు ఉన్నారు. వీరికి జీజీహెచ్‌లో పరిస్థితి, వైద్య సేవలను సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ వివరించారు.

ఆసుపత్రిలో వార్డులను పరిశీలిస్తున్న ప్రపంచబ్యాంకు ప్రతినిధుల బృందం

ఎస్ఆర్ఎంలో ఏఐ ఇన్‌స్టిట్యూట్, క్వాంటమ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం

తుళ్లూరు, న్యూస్‌టుడే: శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన పరిశోధనల దిశగా విద్యార్థులను కార్యోన్ముఖులను చేయాలన్న లక్ష్యంతో ఏపీ ఎస్ఆర్ఎం ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కార్నెగీమెలన్ యూనివర్సిటీతో భాగస్వామ్య ఒప్పందం చేసుకుందని వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ సీహెచ్ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. విజయవాడలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మీడియాకు పలు వివరాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధకు విశేష ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో ఎస్ఆర్ఎం వర్సిటీలో ఏఐ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని కోసం కార్నెగీమెలన్ వర్సిటీ సహకారం తీసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో త్వరలో క్వాంటమ్ రిఫరెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ సీవీ టామీ, రిసెర్చ్ డీన్ రంజిత్ థాపా, అడ్మిషన్స్ డైరెక్టర్ శివశంకర్, చీఫ్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ శంతన్ గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీసీ సతీష్‌కుమార్

బ్యాంకులో బంగారం చోరీ కేసులో నిందితులకు శిక్ష ఖరారు

గుంటూరు లీగల్ న్యూస్‌టుడే: సంచలనం సృష్టించిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు బంగారం చోరీ కేసులో నిందితులకు మూడేళ్ల జైలు శిక్షను ఖరారు చేస్తూ గుంటూరు రెండో అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ గురువారం తీర్పు చెప్పారు. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన పఠాన్ అబ్దుల్ వహాబ్‌కు స్థానికంగా బంగారం దుకాణం ఉంది. 30 ఏళ్లుగా స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పని చేసేవాడు. వహాబ్ ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ పనికి ఆయన కుమారుడు ఖాజాబాబు పనికెళ్లేవాడు. ఈ క్రమంలోనే 2006 డిసెంబరులో మరికొందరితో కలిసి బ్యాంకు లాకర్లలోని రూ.3.75 కోట్ల విలువైన బంగారం చోరీ చేశాడు. ఈ కేసులో నరసరావుపేట పోలీసులు ఖాజాబాబుతో పాటు మరో ఏడుగురిని అరెస్టు చేసి, కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. నిందితుల్లో ఖాజాబాబు, జానీబాషా, షేక్ సుభాని, అబ్దుల్ ఖాదర్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ నరసరావుపేట జూనియర్ సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. కానీ, చోరీ సొత్తు మొత్తం ఇచ్చేశామని, శిక్ష రద్దు చేయాలని నిందితులు గుంటూరు జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా కోర్టు.. జూనియర్ సివిల్ కోర్టు ఇచ్చిన తీర్పునే ఖరారు చేసింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారాన్ని బ్యాంకు అధికారులకు అప్పగించాలని ఆదేశించింది.

క్రీడలతో భవిష్యత్తు బంగారం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని ఏఎన్‌యూ విశ్వవిద్యాలయ పరిశీలకుడు డాక్టర్ దాసరి సూర్యనారాయణ అన్నారు. స్థానిక ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో నిర్వహిస్తున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరి రావు మాట్లాడుతూ క్రీడాకారుల్లో క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి అభినందనీయమన్నారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ మాట్లాడారు.

ఆర్‌వీఆర్ జట్టు విజేత: ఈ పోటీల్లో గురువారం నాలుగు జట్లు లీగ్ దశకు చేరాయి. తొలి మూడు స్థానాల్లో వరుసగా ఆర్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, నరసరావుపేట ఎంఏఎం ఫార్మసీ కళాశాలలు నిలిచాయి. ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావు, డాక్టర్ ఎం.ప్రసాద్, శంకర్, పి.శ్రీనివాస్, రాజా మేరీన్‌బాబు, ఆదిబాబు, గౌరీశంకర్ పాల్గొన్నారు.

విజేత ఆర్‌వీఆర్ కళాశాల జట్టుకు జ్ఞాపిక అందిస్తున్న అతిథులు

ఏఐ ఆధారిత ఆక్వాపల్స్ పరికరం విడుదల

మంగళగిరి: మంగళగిరిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో అడ్వాన్స్‌డ్ సెన్సర్ ఏఐ స్టార్టప్ సంస్థ ఆక్వాపల్స్ అనే పరికరాన్ని విడుదల చేసింది. సంస్థ వ్యవస్థాపకులు చంద్ర ఆదిత్య పరికరాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల ఆక్వారైతు నీటి నాణ్యత, చేపల ఆరోగ్యం, వాటి అభివృద్ధి వంటి కీలక అంశాలను నిరంతరం పర్యవేక్షించుకోవచ్చన్నారు. 16 ముఖ్యమైన పారామీటర్స్‌ను కొలిచే సామర్థ్యం కలిగిన పరికరం కావడంతో ఆక్వారైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్‌నాయక్, రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25 సవర్ల బంగారు ఆభరణాల చోరీపై కేసు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పటేల్‌నగర్‌లో ప్రవాసాంధ్రుల ఇంట్లో గోగన మానస ఆలియాస్ మైమున్నీసా 25 సవర్ల బంగారు ఆభరణాలు చోరీ చేసిందని సీఐ రాంబాబు తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ బ్యూటీ పార్లర్ నడుపుతున్న మానస ప్రవాసాంధ్రుల ఇంట్లో ఓణీల ఫంక్షన్ సమయంలో మేకప్ వేయడానికి వెళ్లి బంగారు ఆభరణాలు అపహరించినట్లు నంబూరి సుబ్బారావు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. సీసీ ఫుటేజీ పరిశీలించిన తర్వాత తగిన ఆధారాలు సేకరించి నిందితురాలిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారణ నిర్వహించామన్నారు. ఆభరణాలు చోరీ చేసినట్లు పోలీసుల వద్ద అంగీకరించిందన్నారు. విచారణ అనంతరం నోటీసు జారీ చేశామన్నారు. వాటిని తెచ్చి అప్పగిస్తానని చెప్పి వెళ్లిందన్నారు. తనపై పోలీసులు దాడి చేసినట్లు మానస చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు.

యువతికి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పరామర్శ

నగరంపాలెం: జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాపట్ల యువతిని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ గురువారం ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం శైలజ మీడియాతో మాట్లాడుతూ మహిళ అని చూడకుండా పోలీసులు పలుమార్లు స్టేషన్‌కు పిలిపించి ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. పోలీసుల వ్యవహార శైలిని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. విచారించి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు పేర్కొన్నారు.

భార్యను హతమార్చిన కేసులో జీవితఖైదు

గుంటూరు లీగల్ న్యూస్‌టుడే : అనుమానంతో భార్యను దారుణంగా హతమార్చిన భర్తకు జీవితఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు మూడో అదనపు జిల్లా జడ్జి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం. . పొన్నూరు మండలం వెల్లలూరుకు చెందిన కోటా వెంకట తిరుపతిరావు మెడికల్ కంపెనీ ప్రతినిధి. అతనికి గుంటూరు శ్రీనివాసరావుపేటకు చెందిన ఎలిశెట్టి ఈశ్వరి కుమార్తె శిరీషతో 2012లో వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. శిరీష మీద అనుమానంతో ఆమెను వివాహం జరిగినప్పటి నుంచి వేధింపులకు గురి చేసేవాడు. దీంతో ఆమె గుంటూరులోని తల్లి వద్దకు వచ్చి ఉంటూ విడాకుల కోసం కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు భార్యను హతమార్చాలని తిరుపతిరావు అవకాశం కోసం ఎదురుచూశాడు. 2021, మార్చి 26న ఉదయం 6 గంటలకు వేటకొడవలి తీసుకుని ఆమె ఇంటికి వచ్చాడు. ఇంటి బయట ఉన్న అతని అత్త, మరదలు భయంతో పక్క ఇంటి వైపు వెళ్లి.. ఇంట్లో ఉన్న శిరీషను తలుపులు వేసుకోమని కేకలు వేశారు. అప్పటికే బలవంతంగా ఇంటి లోపలికి వెళ్లిన నాగ శ్రీనివాసరావు నిద్రపోతున్న భార్య శిరీషను దారుణంగా కుమారుడి ముందు నరికి చంపి పారిపోయాడు. తల్లి ఈశ్వరి ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తిరుపతిరావుపై నేరం రుజువు చేయటంతో జీవితఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ జడ్జి శ్రీనివాసరావు తీర్పు చెప్పారు. మూడేళ్ల బాలుడి తల్లి హత్యకు గురికావటం, తండ్రికి జీవితఖైదు పడటంతో బాలుడికి న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని జడ్జి తీర్పులో పేర్కొన్నారు.

(c) eenadu

జ్యోతి వెలిగించి ఉత్సవాలను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు, ఈయూ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్, మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ చిన్ని, పొడపాటి తేజస్వి, నూకసాని బాలాజీ

తరలివచ్చిన ప్రజానీకం

ఆనందాల వెల్లువ.. కావలసినంతోయ్!

కృష్ణా తీరంలో ఆహ్లాద కెరటాలు..

ఆవకాయ్-అమరావతి ఉత్సవాలకు శ్రీకారం

కృష్ణమ్మకు హారతులు

వెయ్.. చిందెయ్..



అంబరమే మురిసేలా..

వీనుల విందు..

కృష్ణా నదీ తీరంలో 'ఆవకాయ్-అమరావతి' వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యుత్తు దీపాల వెలుగులతో పున్నమిఘాట్ కొత్త శోభ సంతరించుకుంది. పిల్లలు, పెద్దలు కలిసి.. భారీగా తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. జామర్స్ లైవ్ బ్యాండ్ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. సినిమా పాటలతో వీక్షకులను ఉర్రూతలూగించారు. భారీ తోలుబొమ్మల సయ్యాట, డప్పు వాయిద్య కళాకారుల ప్రదర్శనలతో పండగ వాతావరణం నెలకొంది. ప్రారంభ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అతిథులకు పర్యాటకశాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాజస్థాన్ నుంచి వచ్చిన కళాకారుల నగాడా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పున్నమిఘాట్‌లో ఏర్పాటు చేసిన కృష్ణా హారతిని ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజాప్రతినిధులంతా కలిసి తిలకించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను ముఖ్యమంత్రి పరిశీలించి హౌస్ బోట్‌లను ప్రారంభించారు. **- ఈనాడు, ఈనాడు డిజిటల్, అమరావతి - భవానీపురం, న్యూస్‌టుడే**

ప్రతి నగరంలోనూ పర్యాటక ఉత్సవాలు

అభివృద్ధి, సంక్షేమంతో పాటు సినిమా, సంస్కృతి, కళలను కూడా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సర్క్యూట్ ఆఫ్ మనీ ఉండాలంటే పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలోనే చెప్పారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకే 'ఆవకాయ్..అమరావతి' వేడుకలు నిర్వహిస్తున్నాం. వైజాగ్‌లో బీచ్ ఫెస్టివల్, విజయవాడలో అమరావతి ఉత్సవ్ ఇప్పటికే నిర్వహించాం. రాష్ట్రంలోని ప్రతి నగరంలోనూ ఇలాంటి ఉత్సవాలు నిర్వహిస్తాం. కృష్ణమ్మకు జలహారతిని మళ్లీ 2019 తర్వాత ఇప్పుడు ఆరంభించాం. **-కేశినేని శివనాథ్, ఎంపీ**

పర్యాటకంలో రూ.19వేల కోట్ల పెట్టుబడులు

పర్యాటక రంగంలో దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలపాలని ప్రయత్నిస్తున్నాం. టూరిజం పాలసీ తీసుకొచ్చాం. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఒక్క పర్యాటక రంగంలోనే రూ.19 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. ఇప్పటికే చాలా మంది పనులు ప్రారంభించారు. పర్యాటకశాఖ హోటళ్లు రూ.20కోట్ల లాభాల్లో నడుస్తున్నాయి. ఎక్కడ వీలైతే అక్కడ హౌస్ బోట్లు, ఫ్లోటింగ్ బోట్లు నడుపుతాం.

-నూకసాని బాలాజీ, ఏపీ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్

నేనొచ్చేశా.. నవ్వించేశా..

ఫ్లెమింగో.. తోలుబొమ్మలాట

ముచ్చటైన బొమ్మ.. మురిపించెనమ్మ..

ఆహార స్టాళ్ల వద్ద సందడే సందడి...

తాగునీటి ఎద్దడి రానీయొద్దు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో వచ్చే వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం గ్రామీణ మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తాగునీటి కొరత రాకుండా జిల్లాలో అన్ని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపారని, ఫలితంగా ఏప్రిల్ మొదటి వారం వరకూ నీటి ఇబ్బందులు రావన్నారు. పలు ప్రాంతాల్లో బోర్లు వేసే అవకాశాలపై దృష్టిపెట్టాలన్నారు. ఏలూరు కాల్వ పరిధిలోని ఎనికేపాడు వద్ద దిగువ సొరంగం మూసివేసే పరిస్థితి ఉన్నందున గన్నవరం, గుడ్లవల్లేరు మండలాల్లోని 31 సమ్మర్ స్టోరేజి ట్యాంకులను ముందే నింపామన్నారు. ఎంపీ ల్యాడ్స్, జలజీవన్ మిషన్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర అంశాలను చర్చించారు. ఎస్ఈ సోమశేఖర్, డీఈఈలు సుధాకర్, సత్యన్నారాయణ, ప్రసన్న, నారాయణరావు, పలువురు ఏఈలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల ప్రగతిపై అసహనం

పేదల గృహ నిర్మాణాల విషయంలో ప్రగతి లేకపోవడం సరికాదంటూ కలెక్టర్ బాలాజీ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో 24,133 గృహాల నిర్మాణం లక్ష్యంగా ఉండగా కేవలం 103 మాత్రమే పూర్తి చేయడం ఏమిటని నిగ్గదీశారు. మార్చి 31నాటికి గృహ నిర్మాణ పథకం గడువు ముగుస్తుందని, ఈ లోపే పనులు వేగవతం చేసి లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. పూర్తిచేయని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. సిమెంట్, ఇనుము ఇతర నిర్మాణ సామగ్రి విషయంలో అవకతవకలకు పాల్పడితే బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. జిల్లా అధికారి పోతురాజు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పురోగతిపై సమీక్షిస్తున్న కలెక్టర్ బాలాజీ

పెద్ద పండక్కి..

ప్రయాణం ప్రయాసే!

హైదరాబాద్‌కు అరకొరగా బస్సుల కేటాయింపు

ఈనాడు, అమరావతి

పెద్ద పండగ కోసం పొరుగు రాష్ట్రాల నుంచి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి ప్రయాణ కష్టాలు తప్పేలా లేవు. అధికారులు అరకొరగానే బస్సులు కేటాయిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, మచిలీపట్నం వచ్చే వారు అధికంగా ఉన్నా బస్సులు ఆ స్థాయిలో లేవు. దీంతో ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి ప్రయాణికులకు ఇక్కట్లు తప్పేలా లేవు.

35 బస్సులతో ఎలా..?

★ సంక్రాంతి అంటే హైదరాబాద్ నుంచి జనం పోటెత్తుతారు. కొన్నేళ్ల కిందట దాదాపు 150 ప్రత్యేక బస్సులు నడిపేవారు. ఇటీవల వరకు 18 బస్సులే కేటాయిస్తున్నట్లు అధికారులు చెప్పుకొచ్చారు. గురువారం ఆ సంఖ్య కొద్దిగా పెంచి 24 కేటాయిస్తున్నట్లు చెబుతున్నారు. చెన్నై, బెంగళూరుకు ఐదారు సర్వీసులే ఉన్నాయి. ★ హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వచ్చేవారి కోసం 11 కేటాయించారు. రెండేళ్ల కిందట వరకు 70 బస్సులు నడిపేవారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 35 బస్సులతో సంక్రాంతిని సర్దేయాలన్నది ఆర్టీసీ అధికారుల ఆలోచన. ★ టీఎస్ఆర్టీసీ నుంచి పెద్ద సంఖ్యలో బస్సులు కేటాయిస్తున్నారు. కానీ ఏపీఎస్ఆర్టీసీ కంటే టీఎస్ఆర్టీసీ టిక్కెట్ల రేటు 50శాతం అదనం. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఏపీఎస్ఆర్టీసీలో టికెట్ రేటు రూ.450 ఉంటే టీఎస్ఆర్టీసీలో రూ.675. ★ ఉన్న బస్సుల్లో ఎక్కువ హైదరాబాద్‌కు కేటాయిస్తే పండగకు వచ్చే అంతర్రాష్ట్ర ప్రయాణికులకు, స్త్రీ శక్తి పథకం లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పవన్న కోణంలో అధికారులు ఉన్న బస్సులు సర్దుబాటు చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర.. రాయలసీమ ఫుల్

★ జనవరి 9, 10 తేదీల నుంచి సెలవులు మొదలవుతున్న నేపథ్యంలో 9 నుంచి 12వ తేదీ వరకు వైజాగ్‌కు 37 బస్సులు, రాయలసీమకు 33 బస్సులు కేటాయించారు. ★ ఈ బస్సుల్లో గురువారానికే రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం ఆయా ప్రాంతాలకు వెళ్లేవారి కోసం మరిన్ని బస్సులు కావాల్సి ఉంది. రాయలసీమ, ఉత్తరాంధ్రకు చెందిన విద్యార్థులు, వివిధ పనుల కోసం వలస వచ్చిన వారు విజయవాడలో ఎక్కువగా ఉన్నారు. ★ 'డిమాండ్‌ను బట్టి స్థానిక సర్వీసులు పెంచుతాం. రాష్ట్రం నలుమూలలకు విజయవాడ నుంచి రిజర్వేషన్ లేకుండా తిరిగే బస్సులు కూడా ఉన్నాయి. హైదరాబాద్ బస్సుల విషయమై ఉన్నతాధికారులకు నివేదిస్తా' అని పీఎన్‌బీఎస్ డిప్యూటీ సీటీఎం సూర్యపవన్‌కుమార్ తెలిపారు.

అక్షర నిధి.. అపూర్వమది!

ఈనాడు డిజిటల్, అమరావతి: విజయవాడ పుస్తక మహోత్సవం.. ఏడో రోజైన గురువారం భారీగా తరలివచ్చిన పుస్తక ప్రేమికులతో సందడిగా సాగింది. జనవరి 2న ప్రారంభమైన పుస్తక ప్రదర్శన 12తో ముగియనుంది. ముగింపు సమయం దగ్గర పడుతుండటంతో పుస్తక ప్రియులు అధికంగా వస్తున్నారు. మిగిలిన అయిదు రోజుల్లో మరింత మంది వచ్చే వీలుంది. ప్రతి స్టాల్ వద్ద.. తమకు నచ్చిన పుస్తకం కోసం సందర్శకులు వెతుకుతున్నారు. అందుబాటులోని పుస్తకాల్లో పేజీలు తిరగేసి.. తమ అభిరుచికి తగిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో వృత్తాకారంలో 200కు పైగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో భక్తి, చరిత్ర, ఆరోగ్య తదితర అన్ని రకాల పుస్తకాలు ఒకే చోట ఉండటంతో ఆసక్తిగా తిలకించారు.

పుస్తకాలను పరిశీలిస్తున్న ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ తదితరులు

స్వచ్ఛంద సేవకుల పాత్ర ప్రశంసనీయం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ దర్శనానికి వస్తున్న భక్తులకు పలువురు లాభాపేక్ష లేకుండా సేవలు అందిస్తున్నారు. ఆన్‌లైన్ కౌంటర్లు, అన్నప్రసాద పంపిణీ, ఆలయ ప్రాంగణం, కానుకల లెక్కింపు, క్యూలైన్ల వద్ద సేవలు చేస్తున్నారు. క్యూలైన్లు, లిఫ్టుల వద్ద వారు భక్తులను క్రమ మార్గంలో పంపించడం, దేవస్థానం అందిస్తున్న సేవలపై అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం పని చేస్తున్న సేవకులకు సీవీ రెడ్డి ఛారిటీస్‌లో వసతి కల్పించడంతోపాటు వారు ఆలయ ప్రాంగణం చేరడానికి ప్రత్యేకంగా దేవస్థానం బస్సు సౌకర్యం ఉందన్నారు. స్వచ్ఛంద సేవ చేయడానికి వచ్చే భక్తులు ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని ఈవో శీనానాయక్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు https:///durgamalleswaraswamy.com వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ స్థలంలో.. అక్రమార్కుల పాగా!

న్యూస్‌టుడే, నున్న (అంబాపురం)

అంబాపురం గ్రామ పంచాయతీకి చెందిన రూ.2.50కోట్ల విలువైన 400 గజాల ప్రభుత్వ స్థలం కబ్జా కోరల్లో చిక్కుకుంది. పైపుల రోడ్డు సమీపంలోని ఆంధ్రప్రభకాలనీ వైజంక్షన్ వద్ద నవరంగ్ ఛాయ్ దుకాణం పక్కనే ఈ స్థలం ఉంది. గత ప్రభుత్వ హయాం నుంచి ఇప్పటివరకు చాలా మంది కబ్జా చేసేందుకు యత్నిస్తూనే ఉన్నారు. గతేడాది మార్చిలో దీనిని కబ్జా చేసేందుకు స్థానికంగా కొంత మంది షెడ్డు వేసి బోర్డు పెట్టడంతో స్థానికులు, తెదేపా నాయకులు కలిసి ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. అధికారులు వచ్చి తాత్కాలికంగా హడావుడి చేసి వెళ్లిపోయారు. మళ్లీ ఇటువైపు కన్నెత్తి చూసింది లేదు. దీంతో మళ్లీ ఇది ప్రైవేటు వ్యక్తుల హస్తగతమైంది.

తహసీల్దారు ఆదేశించినా..

గతేడాది మార్చి 20న విజయవాడ రూరల్ మండల తహసీల్దారు స్థలాన్ని పరిశీలించి పంచాయతీదేనని ధ్రువీకరించారు. ఆ స్థలంలో బోర్డు పాతాలని పంచాయతీ కార్యదర్శిని, రూరల్‌మండలం ఎంపీడీవోలను ఆదేశించారు. స్థలం చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని సూచించారు. అదే రోజు బోర్డు కూడా పాతారు. కానీ కంచె ఏర్పాటు చేయకుండా అక్కడితో తమ పని అయిపోయిందని వెళ్లిపోయారు. ఇటీవల నగరంలో కలిసిపోయిన అంబాపురం పరిధిలోని ఈ స్థలానికి రూ.కోట్లలో విలువ పెరిగింది. దీంతో అక్రమార్కులు కబ్జా ప్రయత్నాలు ప్రారంభించారు.

రూ.కోట్లు విలువైన భూమిలో రియల్ ఎస్టేట్ కార్యాలయం

ప్రైవేటు వ్యక్తులు వేసిన పాక

పాక వేసి.. కార్యాలయంగా మార్చి..

ప్రస్తుతం ఈ స్థలంలో కొంత మంది ఓ పాక వేసి కార్యాలయంగా మార్చుకున్నారు. గతేడాది పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు కూడా కనిపించకుండా రియల్ ఎస్టేట్ కార్యాలయం బోర్డు పెట్టారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కార్యకలాపాలు సాగిస్తున్నారు. బల్లలు ఏర్పాటు చేసుకుని రియల్ ఎస్టేట్ సమావేశాలను నిర్వహిస్తున్నారు. వెనుక ఉన్న స్తంభం నుంచి విద్యుత్తు కనెక్షన్ కూడా తీసుకున్నారు. ఇంత జరుగుతున్నా రూరల్ మండలంలోని అధికార యంత్రాంగం తమకు పట్టనట్లు వ్యవహరిస్తోంది. గ్రామ పంచాయతీ, రెవెన్యూ, అధికారులెవరూ కనీసం ఇటు వైపు కన్నెత్తి చూసింది లేదు. విద్యుత్తు కనెక్షన్ తీసుకుని దాని ద్వారా పన్ను వేసి ఆ స్థలాన్ని రిజిస్టర్ చేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

కంచికచర్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా కంచికచర్ల మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనాడు-ఈఎఫ్ఎం 91.9 ఆధ్వర్యంలో గురువారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. రంగురంగుల ముగ్గులతో కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నేటితరం విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ టి. వంశీ కిరణ్ అన్నారు. విద్యార్థినులు పి.జయశ్రీ- జి.దివ్యశ్రీ (మొదటి), ఆర్.సౌమ్య- ఎ.రీతిక (ద్వితీయ), బి.సింధు- వి.సులోచన (తృతీయ) బహుమతులు సాధించారు. విజేతలకు పద్మజ సుజుకీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.మీనాకేతన్, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ టి.వంశీకిరణ్‌లు బహుమతులు అందజేశారు. మిగిలిన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్‌గా డైమండ్ నెస్ట్, సపోర్ట్ స్పాన్సర్‌గా పద్మజా సుజుకీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించారు.

విజేతలతో ప్రిన్సిపల్ వంశీకిరణ్, పద్మజ సుజుకీ ఏవో మీనా కేతన్, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, అధ్యాపకులు

91.9 VIJAYAWADA

ముగ్గులకు రంగులు అద్దుతున్న విద్యార్థినులు

విలువలు లేని చదువు వ్యర్థం

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: విలువలు, మంచి వ్యక్తిత్వం లేకుండా ఎంత ఉన్నత చదువులు చదివినా వ్యర్థమేనని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య చెప్పారు. జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా కృష్ణా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత్తు పదార్థాల వాడకానికి దూరంగా ఉండాలని, వివిధ న్యాయపరమైన అంశాలు, చట్టాల గురించి వివరించారు. బందరు డీఎస్పీ రాజా మాట్లాడుతూ జీవితంలో ఎదురైన ఇబ్బందులు, కష్టాలను అధిగమించి తాను ఉన్నత ఉద్యోగం సాధించిన తీరును వివరించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాంజీ మాట్లాడుతూ దేశానికి గొప్ప శక్తి యువతేనని, చైనా అనూహ్యరీతిలో వృద్ధి చెందడంలో అక్కడి యువత పాత్రే కీలకం అన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగ సమన్వయకర్త ఎం.శ్రావణి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఉష, సీనియర్ న్యాయవాది మునలయ్య తదితరులు ప్రసంగించారు. తొలుత స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శేషారెడ్డి, శాంతికృప, రవి, గోపి, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య

10న సిద్ధార్థ స్వర్ణోత్సవాలకు సీఎం రాక

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవాలను ఈ నెల 10న మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేశ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

వ్యర్థాలను తొలగించాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణ సజావుగా నిర్వహించాలని, జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం జాతీయ హరిత ట్రైబ్యునల్ జిల్లా స్థాయి పర్యవేక్షణ సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో మొదటి దశ ఒప్పందం ప్రకారం 65,861 టన్నుల వ్యర్థాలకుగాను 61,107, గుడివాడలో 42,953కి 23,620 టన్నులు వేరు పర్చినట్టు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పెడన, ఉయ్యూరుల్లో ఇంకా పనులను ప్రారంభించకపోవడాన్ని ప్రశ్నిస్తూ వెంటనే ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ కమిషనర్లు మనోహర్, రామారావు, నజీర్, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

పురపాలికలో ఎఫ్1 మార్పు

గుడివాడ: గుడివాడ పురపాలక సంఘం ప్రజారోగ్యశాఖలో ఎఫ్1 కామేష్ బాబుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఈనాడు దినపత్రికలో 'బిల్లులు చెల్లించాలంటే.. చేయి తడపాల్సిందే' అన్న శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన కమిషనర్ సింహాద్రి మనోహర్ విచారణ చేపట్టారు. కొంతమంది ప్రజారోగ్య సిబ్బందిని వ్యక్తిగతంగా విచారించి ఎఫ్1 కామేష్ బాబును ఆ సీటునుంచి తప్పించి కె.చిన్న వెంకటేశ్వర్లును నియమించారు.

మహిళలకు రక్షణగా పోలీస్ వ్యవస్థ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మహిళలు భయపడవద్దని రక్షణగా పోలీస్ వ్యవస్థ ఉందని నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. వివిధ రూపాల్లో నేరాలు చేసే వారికి కఠిన శిక్షలుపడే వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు. తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మహిళా ఫెస్ట్ గురువారం ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలకే విద్యార్థినులు, మహిళలు తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. మహిళల కంటే పురుషుల్లో ఆత్మహత్యల శాతం ఎక్కువగా ఉందని, వీటికి ప్రధాన కారణం ఆర్థిక సమస్యలేనన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తరుణీ తరంగాలు ఉపాధ్యక్షురాలు విద్యావాన్న మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలతో పోలిస్తే మహిళల్లో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగిందని, అంతరిక్షంలో దూసుకుపోతున్నారని ఇది మహిళాభివృద్ధికి సంకేతమన్నారు. అమరావతి బాలోత్సవం అధ్యక్షుడు ఎస్పీ రామరాజు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత, తరుణీ తరంగాల అధ్యక్ష, కార్యదర్శులు రావి శారద, డి.రమాదేవి, వి.శ్రీదేవి, ఉషారాణి, ఉషారాణి, అనీషా, సరోజ, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు, బృందగానం, కోలాటం, బెస్ట్ ఫర్ వేస్ట్ పోటీల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినుల చెక్క భజన నృత్యం

హోటళ్లకు రేటింగ్ ఇస్తే డబ్బులు!

గృహిణికి సైబర్ నేరగాళ్ల టోకరా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : 'హోటళ్లకు రేటింగ్ ఇస్తే డబ్బులే డబ్బులు. ఇంట్లో కూర్చునే సంపాదించుకోవచ్చు...' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటనకు ఆకర్షితురాలైన ఓ మహిళ మోసపోయారు. పెట్టుబడుల రూపంలో రూ.4.27 లక్షలు పోగొట్టుకున్నారు. కొండపల్లికి చెందిన ఓ గృహిణి (32) గత నెల 29న ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా.. పార్ట్‌టైం ఉద్యోగం పేరిట ఉన్న ప్రకటన చూశారు. దాన్ని క్లిక్ చేయగానే ఒక టెలిగ్రామ్ గ్రూప్‌నకు అనుసంధానమయ్యారు. సభ్యులు పార్ట్‌టైం ఉద్యోగం ఉందని హోటళ్లకు రేటింగ్‌లు ఇస్తే డబ్బులు ఇస్తామనడంతో ఆసక్తి చూపారు. కొన్ని రివ్యూలు రాయగానే.. డబ్బులు రావడంతో ఆకర్షితులయ్యారు. తర్వాత ఎదురు పెట్టుబడులు పెడితే.. మరింత ఆదాయం అని చెప్పేసరికి ఆశపడి వారి మాటలు నమ్మారు. గత నెల 29 నుంచి 31వ తేదీ మధ్య విడతల వారీగా రూ.4.27 లక్షలు రెండు బ్యాంకు ఖాతాలకు, మరో రెండు యూపీఐ ఖాతాలకు డబ్బులు పంపించారు. వచ్చిన ఆదాయం వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నించగా.. అవి రాలేదు. మోసపోయినట్లు గుర్తించి గురువారం సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రెడిట్ కార్డులు హ్యాక్ చేసి లావాదేవీలు

రెండు రోజుల్లో రూ.2.37 లక్షలు మాయం

విజయవాడ నేరవార్తలు: ఒక ఉద్యోగికి తెలియకుండా అతని క్రెడిట్ కార్డుల ద్వారా రూ.2.37 లక్షల లావాదేవీలు నిర్వహించినట్లు విజయవాడ సైబర్ క్రైం పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. జగ్గయ్యపేటలో పని చేసే ఒక ప్రభుత్వ ఉద్యోగికి రెండు క్రెడిట్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా ఈ నెల 5, 6 తేదీల్లో ఆయనకు తెలియకుండానే లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీనిపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు. సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైల్ ద్వారా అతని చరవాణిని హ్యాక్ చేసి, క్రెడిట్ కార్డుల సమాచారం తస్కరించి లావాదేవీలు జరిపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

అలరించిన అష్టావధానం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెలుగు సంగీత ప్రాధాన్యమైన భాష అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి త్యాగరాజస్వామి అని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక త్యాగరాజ మందిరంలో సద్గురు త్యాగరాజస్వామి వర్ధంతి, మండలి వెంకటకృష్ణారావు శతజయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ లలిత కళా అష్టావధానం నిర్వహించారు. సంచాలకులు పాలపర్తి శ్యామలానందప్రసాద్ పర్యవేక్షణలో గుడిసేవ విష్ణుప్రసాద్, ఎం.కృష్ణకిషోర్, ఎ.పవన్, అన్నపరెడ్డి వీరకుమారి, జె.రమాకుమారి, సింహాద్రి పద్మ, దీవి జాన్సీ, పూషడపు సుబ్బారావు అవధానాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగించారు. వారిని ఎమ్మెల్యే సత్కరించారు. మత్తి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, కొండవీటి ఈశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

పంట కాలువ పూడ్చటంపై రైతుల అభ్యంతరం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో కనకదుర్గమ్మ కాలనీ వద్ద సుమారు 4 ఎకరాల్లో ప్రైవేట్ లేఔట్ వేశారు. దానిలోకి వెళ్లడానికి రహదారి వేసిన చోట తూములు వేస్తే సరిపోయేది. కానీ లేఔట్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా పంటకాలువ మొత్తం 2 అంగుళాల తూములు వేసి పూడ్చి వేయటం మొదలు పెట్టారు. భారీ వర్షాలు పడితే పంట పొలాల్లో నుంచి వర్షపు నీరు పోయేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ సమస్యపై తహసీల్దార్ కుసుమ కుమారిని వివరణ కోరగా పంట కాలువ పూడ్చి తూములు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని, వెంటనే పిలిపించి మాట్లాడతానని అన్నారు.

ప్రైవేటు లేఔట్ వద్ద తూములు వేసి పూడ్చిన పంట కాలువ

ప్రభాకర్ కిడ్నాప్ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు

రంగంలోకి 4 పోలీసు బృందాలు ★ తేలనున్న నిజానిజాలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, గుడివాడ

గుడివాడ పట్టణంలో తెదేపా సానుభూతిపరుడు దుగ్గిరాల ప్రభాకర్ కిడ్నాప్ హైడ్రామా వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బాధితుడు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్బంధించిన దోషులను పట్టుకునేందుకు నాలుగు పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం రాత్రి వరకూ ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్సైలు, పలువురు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రభాకర్‌ను కిడ్నాప్ చేశారని చెప్పిన ప్రాంతంలో పరిశీలించారు. బుధవారం గుడివాడలోని ఇంటి నుంచి ప్రభాకర్ బయటకు వెళ్లి ఎక్కడెక్కడ తిరిగారు. పెడన, నందమూరు, బొమ్ములూరు తదితర అన్ని ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పోలీసులు పరిశీస్తున్నారు. ఇప్పటికే కొంత మేర సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది.

రైతు బజార్‌కని.. మచిలీపట్నం వైపు..?

ప్రభాకర్ తనను నందమూరు పొలాల్లో నిర్బంధించారన్న ప్రాంతం నుంచి చాలా దూరం బంటుమిల్లి దారిలో ప్రయాణించినట్లు పోలీసుల పరిశీలనలో తేలినట్లు తెలిసింది. ఇంట్లో నుంచి రైతుబజార్‌కు అని చెప్పి బయటకు వచ్చిన ప్రభాకర్ అకస్మాత్తుగా నిర్ణయం మార్చుకొని మచిలీపట్నం వైపు వెళ్లినట్లు గుర్తించారని సమాచారం. ఉన్నట్టుండి మచిలీపట్నం వైపు బయలుదేరడానికి కారణమేంటో, మార్గమధ్యలో పెడన నుంచి బంటుమిల్లి వైపు వెళ్లడం వెనుక ఉన్న ఆంతర్యమేంటో పోలీసులు విచారిస్తున్నారు.

★ సీసీ కెమెరా ఫుటేజీలో కారు కనిపించకపోవడంతో పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ★ ఈ కిడ్నాప్ కథ వెనుక అసలు సూత్రధారులు ఎవరు? ప్రభాకర్‌ను నిర్బంధించాల్సిన అవరమేంటి? ఎవరికి ఎలాంటి లాభం చేకూరుతుంది. పాత గొడవలు, వైకాపా తదితర పార్టీల నేతలతో వ్యక్తిగత తగాదాలు వంటి అన్ని కోణాల్లోనూ విచారణ చేపట్టారు.

నిర్బంధం సీన్ రీక్రియేట్

ప్రభాకర్ ఫిర్యాదులో తెలిపిన ప్రకారం గుడివాడ 2వ పట్టణ సీఐ జేఆర్‌కే హనీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గుడివాడ, పెడన సమీపంలోని నందమూరు, బొమ్ములూరు తదితర ప్రాంతాల్లో కిడ్నాప్ సీన్ రీక్రియేట్ చేశారు. ప్రభాకర్ చెబుతున్న విషయాలకు సీసీ ఫుటేజీల పరిశీలనలో వ్యత్యాసాలు.. ఒక చోటకని మరోచోటకు వెళ్లడం తదితర విషయాలు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. వీలైనంత తర్వలో కిడ్నాప్ వ్యవహారంలో అసలు దోషులెవరో బయటకు రానుంది.

★ మరోవైపు ప్రభాకర్ స్వలాభం కోసం కిడ్నాప్ డ్రామాగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని గుడివాడలో పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. ★ పోలీసుల దర్యాప్తు పూర్తయితే అసలు నిజాలు బయటకు రానున్నాయి.

మూడు జరిమానాలు దాటితే వాహనం సీజ్

మాట్లాడుతున్న గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్ వినీల్

గుడివాడ, న్యూస్‌టుడే: మూడు జరిమానాలు దాటితే వాహనాల్ని సీజ్ చేస్తామని గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ హెచ్చరించారు. రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా నాగరప్పాడు సెంటర్లో ప్రజలకు నియమ నిబంధనలను వివరించారు. అతి వేగం, మద్యం సేవించి నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండు సెంటర్‌లో ఎంవీఐ సంగీతరావు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి అవగాహన కల్పించారు. వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ పూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

గుడివాడ, న్యూస్‌టుడే: మద్యం మత్తులో విచక్షణ కోల్పోయిన ఓ మహిళ చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఇది. గుడివాడ టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం రైలుపేటకు చెందిన మిరియాల దావీదు భార్య లక్ష్మి (41) బుధవారం రాత్రి మద్యం మత్తులో సీసా పెంకులతో చేతుల్ని కోసుకునే క్రమంలో కుటుంబీకులు నిలువరించారు. ఆపై రోజూలాగే ఇంట్లో నిద్రించింది. ఉదయం తలుపు తీయకపోవడంతో పగులగొట్టి చూడగా చున్నీతో ఫ్యానుకు ఉరి వేసుకుని చనిపోయి కనిపించింది. మృతురాలి కుమారుడు కనకరాజు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ జె.రత్నరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడికత్తులు.. తయారీ యంత్రాల స్వాధీనం

అయ్యంకి (కూచిపూడి), న్యూస్‌టుడే: కోడికత్తుల తయారీ కేంద్రంపై పోలీసులు దాడి చేసి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పామర్రు సీఐ సుభాకర్ కథనం ప్రకారం... అయ్యంకి శివారు ప్రాంతంలోని ఒక ఇంటిని అద్దెకు తీసుకుని కోడి కత్తులను తయారు చేస్తున్నారన్న సమాచారంతో కూచిపూడి ఎస్.ఐ శిరీష, సిబ్బందితో కలిసి దాడి చేశారు. చొరగుడి శివనాగరాజు, చొరగుడి రమేష్, మట్టా సురేంద్ర, పరంగి అయ్యప్పస్వామి, కొడాలి కిశోర్‌లను అదుపులోకి తీసుకున్నారు. 421 కోడి కత్తులతోపాటు తయారీకి ఉపయోగించే ఐదు మిషన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారు.

నిందితులతో పామర్రు సీఐ సుభాకర్, ఎస్.ఐ శిరీష

కత్తులు తయారు చేసేందుకు వాడే యంత్రాలు

ఆక్రమణల్ని తొలగించాలి

చల్లపల్లి రోడ్డులో దుకాణదారులతో మాట్లాడుతున్న పోలీసు అధికారి

పామర్రు: ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సహకరించాలని సీఐ సుభాకర్ అన్నారు. గురువారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో దుకాణ యజమానులు, డ్రైవర్లు, వాహన యజమానులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.. పామర్రు నాలుగు రోడ్లలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని చెప్పారు. ఆర్టీసీ బస్సులు ఆగే ప్రదేశాలను గుర్తించి యజమానులను పూర్వ స్థితికి తమ దుకాణాలు జరుపుకోవాలని ఆదేశించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరేష్, కార్యదర్శి సలీమ్, ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

వెనకబడిన తరగతులకు రక్షణ ఛత్రం కావాలి

విజయవాడ (విద్యాధరపురం), న్యూస్‌టుడే: బీసీ అట్రాసిటీ చట్టం వెనకబడిన తరగతులకు రక్షణ ఛత్రం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గురువారం నిర్వహించిన 20వ రాష్ట్ర మహాసభలో నూతన సంవత్సర డైరీ, కాలమానిని విడుదల చేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. వెనకబడిన తరగతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ అట్రాసిటీ చట్టం తెచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ జనాభాలో 56 శాతం ఉన్న వెనకబడిన తరగతులు కులాల వారిగా విడిపోవడం వల్ల డిమాండ్ల సాధనకు ఆటంకంగా మారిందన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన అవరోధాలను అధిగమించేందుకు చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ నాచియప్పన్ కమిటీ సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులు ఐకమత్యంగా సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ట్రేడ్ యూనియన్ల మాదిరిగా ఆన్ డ్యూటీ (ఓడి)ను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీధర్, రాజయ్య, మురళీమోహన్, పూర్ణచంద్రరావు, నాగరాజు, రామారావు, విశ్వరూపాచారి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

విభాగినిని దాటి ఆటోను ఢీకొట్టిన వ్యాను

హనుమాన్‌జంక్షన్: మల్లవల్లి పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మోపిదేవి ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది ఓ ఆటోలో మల్లవల్లి సమీపంలోని ఓ ప్రార్థన మందిరం నిర్వహిస్తున్న కూటాలకు వస్తున్నారు. కొత్త మల్లవల్లి సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న వ్యాను అదుపు తప్పి విభాగిని అవతల వైపు వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ మహిళ, ఓ యువకుడు సహా మొత్తం నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మరో నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని అత్యవసర వాహనంలో తొలుత హనుమాన్‌జంక్షన్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, తర్వాత విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ప్రమాదంలో ధ్వంసమైన ఆటో

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలోతాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 93969 99669

REAL ESTATE

PLOT FOR SALE

VJA, కంచికచర్ల, ఔటర్ రింగ్‌రోడ్డు DTCP & APCR-DA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ||గ|| 3,900/- నుండి 7,900/-. ✆ 93906 65999

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 92483 22545

JOBS

ఫీల్డ్‌ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్. HDFC/ AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆76599 88728

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

CALL FUSION BPO కాల్‌సెంటర్‌నందు ప్రముఖ బ్యాంకుకు ★ టెలీకాలర్స్, ★ టీమ్‌లీడర్లు ★ టీమ్‌మేనేజర్లు (విజయవాడ బ్రాంచికి) ★ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు విజయవాడ, విశాఖ, ఒంగోలు, కాకినాడ, చిత్తూరు, రాజమండ్రి బ్రాంచిలకు కావలెను. DRA సర్టిఫికెట్ వారికి ప్రాధాన్యత info@callfusionbs.com, ఇంటర్వ్యూ: 11-1-2026న ✆ 93905 00266.

Wanted Receptionist (F) Restaurant, VALET DRIVERS, Vijayawada. Contact: 73387 10254.

విజయవాడలో ప్రముఖ తన్మయి Inn, 3స్టార్ హోటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ మేనేజర్, వెయిటర్స్ & యువతీ,యువకులు కావలెను.✆ 91001 17227

SWEET MANTRA The Telugu House కానూరు, M.G రోడ్, విజయవాడ. WANTED ▸అకౌంటెంట్ (Male) ▸సూపర్‌వైజర్స్ ▸క్యాషియర్స్ బయోడేటాతో 11A.M to 3 P.M పై అడ్రస్సునందు సంప్రదించండి. Cell: 97051 50459

గుంటూరు సిటీ, మంగళగిరి రోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకొండ్రుపాడు, చిలకలూరిపేట బ్రాంచెస్ లో పనిచేయుటకు MS ఆఫీసులో మంచి నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటాఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్ & HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం. ఆసక్తిగల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15 రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ 81216 63834, 80191 51577.

కేర్ టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరాబందీ లేకుండా ఉన్న మగ వారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు: 12,000/- రూ||లు, సంవత్సరమునకు బోనస్: 40,000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. వివరములకు: 90102 99252.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

VJA ఏలూరు రోడ్డులోని ప్రముఖ ఫైనాన్స్ ఆఫీస్ నందు హోమ్‌లోన్ మరియు రికవరీ కాలింగ్ చేయుటకు ఫీమేల్ స్టాఫ్ కావలెను. PH -90309 56555

బ్యాంకు నందు పనిచేయుటకు Clerks Managers కావలెను. Rtd. VRS, టీచర్స్‌కు ప్రాముఖ్యత. SSC టు P.G. శాలరీ 30k. PF+ESI. ✆ 94935 75370

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్యూర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బులు వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

నిధుల్ని పారదర్శకంగా ఖర్చు చేయాలి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పీఎంశ్రీ పాఠశాలలకు మంజూరయ్యే నిధుల్ని మరింత నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఖర్చు చేయాలని ఎస్ఎస్ ఏపీసీ కమిదిన్ సింగ్ తెలిపారు. గురువారం ఎస్ ఎస్ ఎంఈవో ఆర్.శ్యామలదరరావుతో కలసి ప్రధానోపాధ్యాయులకు దూర దృశ్య శ్రవణ గోష్ఠి నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 27 ఉన్నత పాఠశాలలు, నాలుగు గురుకులాలు, ఒక ప్రాథమిక పాఠశాల పీఎంశ్రీ పథకం కింద ఎంపికయ్యాయని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ పథకంలో ఒక్కొక్క పాఠశాలకు రూ.25 వేలు, ఖట్టు, అట్లికలకు సంబంధించిన కార్యక్రమాలకు రూ.25 వేలు చొప్పున బుధవారం నిధులు జమ అయ్యాయని వివరించారు. ఇప్పటివరకు వ్యయం చేసిన నిధులకు సంబంధించి పీఎంశ్రీ యాప్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయాలని సూచించారు.

టమాట 31, వంగ 18, బెండ 34, పచ్చిమిర్చి 28, కాకర 45, క్యాబేజీ 22, క్యారట్ 37, దొండ 37, బంగాళదుంప 23, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 32, దోస 38, సొర 20.15, అరటికాయ 7, 8, చిక్కుళ్లు 35, బీర 30, చామదుంప 26, మునగ 12/10, కంద 44, బీట్‌రూట్ 30, కీర దోస 30, బీన్స్ 56, క్యాప్సికం 56, అల్లం 34, చిలకడదుంప 34, కొత్తిమీర 12/06, పుదీనా 15/5 శుక్రవారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరలు వర్తిస్తాయి. సమస్యలు, ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిజ శ్రవంతిని ఫోన్ నంబరు 91823 61295లో సంప్రదించొచ్చు.

సినిమాలు
రేవతి: ఈషా
మినీ రేవతి: శంబాల
సిరికృష్ణ: రాజాసాబ్
సిరివెంకట్: రాజాసాబ్
- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? తామర చెరువు పక్కగా రోడ్డుపై గుర్రపు డెక్క, డంప్ చేశారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. **- లోకనాథం, పెడన.**

✔ త్వరలో పరిష్కరిస్తాం. **- హరి కిశోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

◆ నగరంలోని జవ్వారుపేటలో రహదారి సమీపంలో ఉన్న చెత్తను తొలగించకపోవడంతో స్థానికులు, రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడు'గా ద్వారా అధికారుల దృష్టికి తీసుకురాగా వారు సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

◆ సుకర్లాబాద అంతర్గత డ్రెయిన్‌లో పూడిక తొలగించక మురుగుపొంగి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఈ ఫోరం ద్వారా అధికారులకు వివరించగా తక్షణం స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

వలస వెళ్లినా వేతనం!

న్యూస్‌టుడే, పెడన

పెడన మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగం పరిధిలో గాడి తప్పింది. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికులు లేక పారిశుద్ధ్య చర్యలు అరకొరగా మారాయి. ఒప్పంద కార్మికుల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఒకరికి బదులు మరొకరు విధులు నిర్వర్తించటం పరిపాటిగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ హయాంలో ప్రజారోగ్యంలో ఆరుగురు ఒప్పంద కార్మికులను చేర్చారు. వీరు ఏరోజూ విధులకు రాలేదు. అప్పట్లో జోగి అనుచరులుగా పట్టణంలో హల్‌చల్ చేశారు. ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఉద్యోగుల్లో ఒకరు మాత్రమే ప్రస్తుతం వాటర్ వర్క్స్‌లో బాధ్యతలు నిర్వర్తిస్తుండగా ముగ్గురు విధుల నుంచి తప్పుకున్నారు. ఇప్పటికీ ఇరువురు కొనసాగుతూ చిల్లిగవ్వ శ్రమించకుండా ఈ ఉద్యోగులు ఏరోజునా విధులకు రారని ఆ స్థానంలో మరొకర్ని పంపిస్తున్నారని అధికారులు వెల్లడిస్తున్నారు. మరికొందరు కాంట్రాక్ట్ కార్మికులు నగరంలో ఉంటూ పెడనలో వేతనాలు తీసుకుంటున్నారు. జీవిత గుంటూరు, విజయవాడ వంటి పురు కార్మికులు వలస వెళ్లినా వారికి పెడనలో నెల నెలా జీతాలు బ్యాంకుల్లో జమ కావటం చర్చనీయాంశమైంది. మరికొందరు కార్మికులు కూడా ఇతర హోటల్ మరొకర్ని పంపిస్తూ ఇతర వృత్తులు చేసుకుంటున్నారు. మొత్తం 150 మందికిగాను కేవలం 39 మంది కార్మికులతో పారిశుద్ధ్యం నిర్వహణతో ఇంటి ఇంటికి చెత్త సేకరణ దాదాపు నిల్చింది. దీంతో ప్రజలు రహదారుల్లపై చెత్తను వేస్తుండటంతో అవి మినీ డంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయి.

కార్మికుల హాజరు తీసుకుంటున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్

◆ మొత్తం వార్డులు: 23 ◆ అవసరమైన పారిశుద్ధ్య కార్మికులు: 150 మంది ◆ ప్రస్తుతం పనిచేస్తుంది: 51 మంది ◆ వీరిలో పారిశుద్ధ్య విధుల్లో లేనివారు: 12

కట్టుదిట్టం చేస్తాం

ఒప్పంద కార్మికులు విధులకు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. బదిలీ ఉద్యోగుల్ని అనుమతించం. ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కార్మికులకు నోటీసులు జారీచేస్తాం. స్పందించకుంటే తదుపరి చర్యలు తీసుకుంటాం. మాజీ మంత్రి జోగి రమేష్ హయాంలో నియామకం పొందిన కార్మికుల గైర్హాజరు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

-హరికిషోర్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్

కొత్త స్తంభాలు వేశారు

తపసిపూడి(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: తపసిపూడిలో ప్రమాదకరంగా, తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగల గురించి ఈనెల 3న 'వేలాడుతున్నాయ్.. ప్రమాదం కలిగిస్తాయ్' శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తపసిపూడి ఊర మలుపులో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి తీగలను నిర్దిష్ట ఎత్తులో ఏర్పాటు చేశారు. సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

స్పందనకు వందనం

చెత్త తొలగించారు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: బందరు, పెడన నియోజకవర్గాల్లో రహదారి పక్కన ఉన్న చెత్త కుప్పలు, అలంకారంగా ఉన్న చెత్త సంపద కేంద్రాలు, క్షేత్రస్థాయిలోని సమస్యలపై ఈ నెల 5న ఈనాడులో ప్రచురితమైన 'స్వచ్ఛత సాధించేనా' శీర్షిక ఇచ్చిన కథనంపై అధికారులు స్పందించారు. డీపీవో అరుణ, డీఎల్‌డీవో రమణ్యాల్లారావు ఆయా ప్రాంతాల పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి పక్కన చెత్త కుప్పలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈమేరకు ఎస్‌ఎన్‌గొల్లపాలెంలో రోడ్డు పక్కన వ్యర్థాలను సిబ్బంది యంత్రాల సాయంతో తొలగించి శుభ్రం చేశారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

మచిలీపట్నం(రూరల్), న్యూస్‌టుడే: సహకార సంఘ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ పీఏసీఎస్ సిబ్బంది చిన్నాపురం కేడీసీసీ బ్యాంకు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఉద్యోగులు మాట్లాడుతూ జీవో నెం.36ను వెంటనే అమలుపరచి, 2019, 2024లో పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు, గ్రాట్యుటీ, వయో పరిమితి పెంపు తదితర సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గూడూరు: సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పలువురు నాయకులు హెచ్చరించారు. పీఏసీఎస్ ఉద్యోగుల యూనియన్ల సమాఖ్య పిలుపు మేరకు గూడూరులో గురువారం చేపట్టిన నిరసనలో సంఘ నాయకులు చక్రవర్తి, గణేష్, భూషయ్య, వెంకటేశ్వరరావు, కల్యాణ్, భువనేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికి ప్రతీక సంక్రాంతి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: సంస్కృతికి ప్రతీక సంక్రాంతి అని డీవైఈవో శేఖర్ సింగ్ అన్నారు. నగరంలోని రుస్తుంబాద నగర పాలక సంస్థ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో మహిళలు, విద్యార్థినులు వివిధ రకాల రంగవల్లులు తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో డీవైఈవో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో పోటీలు నిర్వహించిన సంస్థ అధ్యక్షులు చందమామ బాబు తదితరులను ఆయన అభినందించారు. లయన్స్‌క్లబ్ మచిలీపట్నం అధ్యక్షురాలు పంచపర్వాల హిమబిందు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి కళ్లజోళ్లు అందించేందుకు కృషిచేస్తామన్నారు. ఎస్సై వి. చందన, హెచ్‌ఎం ఐందిందేవి, సంస్థ కార్యదర్శి కృష్ణమోహనరావు, ఉపాధ్యక్షులు వసంతరావు, రమాదేవి, హరిరామకృష్ణ, దుర్గాప్రసాద్, లక్ష్మి అరావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న డీవైఈవో, లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు, సంస్థ ప్రతినిధులు

న్యాయవాదుల విధుల బహిష్కరణ నేడు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన న్యాయవాదుల విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీ బార్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపును స్పందిస్తూ జిల్లాలోని 11 బార్ అసోసియేషన్లకు చెందిన 600 మంది న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరిస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి పాల్గొన్నారు.

తాబేళ్ల మృత్యువాత

పెదపట్నం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: పెదపట్నం శివారు గొల్లగూడెం బీచ్‌లో తాబేళ్ల మృత్యువాత పడి సముద్రపు ఒడ్డుకు కొట్టుకొస్తున్నాయి. గురువారం 100 మీటర్ల పరిధిలో ఐదు చనిపోయి కనిపించాయి. వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్ల ఇంజిన్లు తాకడం, సముద్రంలో కొట్టుకొచ్చే వ్యర్థాల్లో చిక్కుకోవటం వంటి కారణాలతో ఇవి మరణిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

సముద్రపు కోత ప్రాంతం పరిశీలన

చినగొల్లపాలెం(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: మండలంలోని చినగొల్లపాలెం పంచాయతీ ఏటిమొండి పల్లెపాలెం గ్రామంలో కోతకు గురవుతున్న ప్రాంతాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గురువారం బోటుపై వెళ్లి పరిశీలించారు. ఎంత కోతకు గురైందని, ఎక్కడెక్కడ కోత ఎక్కువగా ఉందని గ్రామస్థులనడిగి వివరాలు తెలుసుకున్నారు. శుక్రవారం దిల్లీ నుంచి శాస్త్రవేత్తలు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పర్యటించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, దేవస్థానం ఛైర్మన్ చేకూరి వెంకట్రావు, మండల తెదేపా అధ్యక్షుడు చెన్నకేశవరావు, బలరాముడు, వీర్రాజు, గ్రామతెదేపా నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం.. బంటుమిల్లి, న్యూస్‌టుడే : కూటమి పాలనలో రాష్ట్రం అని విధాలుగా అభివృద్ధి చెందుతోందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. బంటుమిల్లిలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ.36 లక్షలు, పెదతుమ్మిడి పంచాయతీ సుంకరపాలెంలో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తులసీరావు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్, తెదేపా మండల కన్వీనర్ వీరబాబు, లీలా కృష్ణ, శ్రీను, బ్రహ్మం, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

చెట్టు నరికివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఎస్.ఎన్.గొల్లపాలెం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్టును కొట్టివేసి, అమ్ముకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎస్.ఎన్.గొల్లపాలేనికి చెందిన తెదేపా నాయకుడు కొనకళ్ల గోపీ గురువారం కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. బీవీ తోటలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయం ముందు 50 సంవత్సరాల నుంచి ఈ చెట్టు ఉంది. ప్రభుత్వ భూమిలోని ఆ వృక్షాన్ని గురువారం కొంతమంది వ్యక్తులు నరికి అమ్ముకున్నారని ఫిర్యాదులో వివరించారు.

ప్రమాదకరంగా ప్రయాణం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: మచిలీపట్నం- విజయవాడ జాతీయ రహదారిలో నగరశివారు ఫ్లైఓవర్‌బ్రిడ్జి ప్రాంతంలో వాహనదారులు ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. రహదారి మధ్యలో ఉన్న డివైడర్ దాటడానికి చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని, చాలామంది రోడ్డు మధ్యలో డివైడర్‌పై నుంచి వాహనాలను మళ్లిస్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. పర్యవేక్షణ సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కొంతకాలంగా వాహనదారులు ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

గూడూరు, న్యూస్‌టుడే: రాజముద్రతో అందిస్తున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మద్దిపట్ల గ్రామంలో నిర్వహించారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తోట వేణు, తహసీల్దారు రాజ్యలక్ష్మి తదితరులు వీటిని రైతులకు అందజేశారు. రెవెన్యూక్లినిక్‌లపై అవగాహన కల్పించారు.

ఆరుతడికి అవస్థలు

తుమ్మలపాలెంలో నీరుపెడుతున్న రైతులు

గూడూరు, న్యూస్‌టుడే: రబీలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మినుము సాగు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎక్కువ విస్తీర్ణంలో దమ్ముచేసి విత్తనాలు చల్లారు. ప్రస్తుతం పొలాలు బీటలు వారిపోవడంతో పంటకు తడి అందించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంజిన్ల ద్వారా వేలాది మీటర్ల పొడవునా పైపులు ఏర్పాటు చేసి చేలకు నీళ్లు పెట్టేందుకు అవస్థలు పడుతున్నారు. అదనపు వ్యయం అవుతున్నా, మంచి దిగుబడులు వస్తాయన్న ఆశతో రైతులు ఇంజిన్లతో కాల్వల్లో నీరు తోడి పంటకు అందిస్తున్నారు. మండలంలోని గూడూరు, మల్లవోలు, తరకటూరు, తుమ్మలపాలెం ఇలా అన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

కేయూలో సంక్రాంతి వేడుకలు

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయంలో గురువారం రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు పంచెలు, విద్యార్థినులు చీరలు ధరించి వేడుకల్లో పాల్గొని పండగ శోభను ఉట్టిపడేలా చేశారు. విద్యార్థినులు రంగవల్లులు వేసి అలరించగా మరికొందరు సంక్రాంతి పాటలు, నృత్యాలు, హరిదాసు వేషధారణ తదితరాలతో ఆకట్టుకున్నారు. రెక్టార్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు, రసాయనశాస్త్ర విభాగాధిపతి సుజాత, సహాయ ఆచార్యులు అనిల్, పుష్పలత, హనుమంతరావు విద్యార్థులను అభినందించి వేడుకల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు.

వేడుకల్లో విద్యార్థులను అభినందిస్తున్న రెక్టార్ బసవేశ్వరరావు తదితరులు

ఉద్యోగులందరూ ఆర్టీసీ కుటుంబ సభ్యులే

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ఆర్టీసీలో పనిచేసే ప్రతి ఉద్యోగి సంస్థ కుటుంబ సభ్యుడేనని మచిలీపట్నం డిపో మేనేజర్ టి.పెద్దిరాజు అన్నారు. గురువారం డిపోలోని ఆయన ఛాంబర్‌లో పలువురు ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆర్టీసీలో డ్రైవర్‌లది కీలక పాత్ర అని, ఎలాంటి ఒత్తిళ్లు, ఇతర ఆలోచనలు లేకుండా వాహనం నడపాలంటే డ్రైవర్ ప్రశాంత మనసుతో ఉండాలన్నారు. దానికి కుటుంబ సహకారం అవసరమని సూచించారు. చెడు అలవాట్లకు గురైనా, ఎలాంటి సమస్యలు ఉన్నా కుటుంబ సభ్యులుగా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఒక ఇంక్రిమెంట్ పోయినా పదవీవిరమణ సమయంలో రూ.లక్షల్లో నష్టపోవాల్సి వస్తుందన్నారు. జీతం, ఖర్చులపై భార్యలు తమ భర్తలను ఆరా తీస్తుండాలని, కొంత మొత్తం పొదుపు చేయడం అలవరచుకోవాలని సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెద్దిరాజు, పక్కన జేమ్స్ తదితరులు

ప్రశాంతంగా డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

పెడన, న్యూస్‌టుడే: నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాల కేంద్రంలో ఏపీపీఎస్సీ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు గురువారం సజావుగా జరిగాయి. ఉమ్మడి కృష్ణాలోని పలు మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఈ కేంద్రంలో పరీక్షలు రాశారు. ఉదయం 10 నుంచి 12 గంటల మధ్య జరిగిన ఈ ఆన్‌లైన్ పరీక్షకు 180 మందిని కేటాయించగా 152 మంది హాజరైనట్లు కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డా. బీఆర్ఎస్ రెడ్డి చెప్పారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి

పెడన, న్యూస్‌టుడే: మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని మండల ఏవో సజ్జా జెన్నీ సూచించారు. స్థానిక భట్ట మోహనరావు, హైమావతి జిల్లా పరిషత్తు హైస్కూలు ప్రత్యేకాధికారిగా నియమితులైన ఏవో గురువారం ఆ హైస్కూల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్ని ఆమె పరిశీలించారు. ఈనెల 10 నుంచి సంక్రాంతి సెలవులు మొదలవుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు వాట్సాప్ ద్వారా విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. ఎంఈవోలు సలోమి, హరినాథ్ హెచ్‌ఎం చింతలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని పలు దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గురువారం బలరామునిపేట శ్రీ రామానుజాచార్య సంస్థాన్‌లో వేదపండితులు శ్రీకరాచార్యులు ఆధ్వర్యంలో 108 దేశాల ఆళ్వార్ స్వాములకు 108 హారతులు ఇచ్చారు. జగన్నాథపురం జగన్నాథస్వామి ఆలయంలో సుదర్శన హోమం, లక్షతులసీ పూజలు జరిపించారు. ఆలయ ఛైర్‌పర్సన్ గంపల దుర్గాభవాని, కృష్ణ దంపతులు వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. ధర్మకర్తలమండలి సభ్యులు, వివిధ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

పెడన శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో

పెడన, న్యూస్‌టుడే: స్థానిక గుడివాడ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం తిరుప్పావై ప్రవచనం, గోదాదేవి వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు. గోదాదేవి సంకీర్తనలతో ఆధ్యాత్మికత నెలకొంటోంది. ఆలయ అర్చకుడు అగ్నిహోత్రం హరికృష్ణ పర్యవేక్షించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

జగన్నాథస్వామి ఆలయంలో లక్ష తులసీ దళాల అర్చన అందుకున్న దేవతామూర్తులు

అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన గ్రామాలు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే: స్వామి అయ్యప్ప శరణు ఘోషతో పలు గ్రామాలు గురువారం మార్మోగాయి. దీక్ష విరమణకు శబరిమలై వెళ్లేందుకు వందలాది మంది అయ్యప్ప భక్తులు ఆయా గ్రామాల్లోని ఇరుముడులు ధరించారు. అయ్యప్పల కుటుంబసభ్యులు, బంధువులు వందలాది మంది ఇరుముడి ధారణకు హాజరుకావటంతో ఆలయాలు కిక్కిరిశాయి.

కన్నెస్వామికి ఇరుముడి ధారణ..

ప్రకృతి సేద్యం.. కాలుష్య రహితం

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి సేద్య విధానంతో కాలుష్య రహిత పంటల దిగుబడి సాధ్యమవుతుందని మండల ఏవో సజ్జా జెన్నీ అన్నారు. నందమూరులో గురువారం ప్రకృతి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగించకుండా చేపట్టే ఈ సాగులో ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. మినుములో తెగుళ్ల నియంత్రణకు వినియోగించాల్సిన కషాయాలు, మిశ్రమాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి సేద్య మండల కన్వీనర్ వినుకొండ, వాలంటీర్లు కీర్తి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

డీసీఎంఎస్ ఛైర్మన్‌తో ఎన్జీవో సంఘ నేతల భేటీ

మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే: ఏపీఎన్జీవోస్ నూతన జిల్లా కార్యవర్గ సభ్యులు గురువారం డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు, కోశాధికారి పి.శోభన్‌బాబు, సంయుక్త కార్యదర్శి ఎ.రమాదేవి, నాయకులు టి.నాగభూషణం, అరవింద్, రామ్మోహన్, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు రామకృష్ణను సత్కరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేలా ఉద్యోగులు కృషిచేయాలని రామకృష్ణ కోరారు.

రామకృష్ణను సత్కరించిన నాయకులు

డొంక దారిని అభివృద్ధి చేయరూ..

బంటుమిల్లి - రామన్నమోడి మట్టి రోడ్డు

బంటుమిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి కాలువ వెంబడి ముల్లపర్రు పంచాయతీ రామన్న మోడి వెళ్లే డొంక దారి ఇది. రైతులు వారి వ్యవసాయ అవసరాల రీత్యా రోజూ అధిక సంఖ్యలో ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో బురదమయంగా ఉండి రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి సీసీ లేదా బీటీ రోడ్డు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బంటుమిల్లి.**

త్రుటిలో తప్పిన ప్రమాదం

పంటకాలువలో పల్టీ కొట్టిన లారీ

సీతనపల్లి(కృత్తివెన్ను),న్యూస్‌టుడే: మండలంలోని సీతనపల్లి మెగా రక్షిత మంచినీటి చెరువు సమీపంలో 216 జాతీయ రహదారిపై రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు రసాయనాలతో వెళుతున్న మినీ లారీ పల్టీ కొట్టింది. గురువారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. గుర్రపుడెక్క, తూడు ఉన్న ఎక్కువగా ఉన్న చోట కాలువలో బోల్తాకొట్టడంతో కొద్దిపాటి గాయాలతో డ్రైవర్, క్లీనర్ బయటపడ్డారు. గాయపడిన వారిని భీమవరం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

జూద క్రీడలకు అనుమతులు లేవు

లక్ష్మీపురం(కృత్తివెన్ను): సంక్రాంతికి మండల వ్యాప్తంగా జూదక్రీడలకు ఎటువంటి అనుమతులు లేవని కృత్తివెన్ను ఎస్సై ఎ.పైడిబాబు తెలిపారు. గురువారం మండలంలోని లక్ష్మీపురం, గరిశపూడి, పల్లెపాలెం, చెరుకుమిల్లి తదితర గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఎస్సై మాట్లాడారు. కోడిపందేలు, పేకాట, గుండాట, కోసాటలు నిర్వహించకూడదని తెలిపారు. ఎవరైనా జూదక్రీడలు నిర్వహిస్తే 94407 96420 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరణ

ఆవిష్కరణలో పాల్గొన్న కమిషనర్, అసోసియేషన్ ప్రతినిధులు

పెడన, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్‌ను మున్సిపల్ కమిషనర్ డి.కొండయ్య గురువారం ఆవిష్కరించారు. ఉద్యోగులకు అవసరమైన సమాచారంతో రూపుదిద్దిన కాలమానిని ఉద్యోగులకు మార్గదర్శకంగా ఉంటుందని అభినందించారు. సంఘ సభ్యులు గంటా రామకృష్ణ, అబ్దుల్ సమాద్, గుంటూరు శివకుమార్, మల్లెల శ్రీనివాసరావు, వి.వెంకటేశ్, బత్తిన రమ్య తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖ ద్వారా అనేక పథకాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: తపాలా శాఖ ద్వారా అనేక పథకాలు అమలు చేస్తున్నామని మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు అన్నారు. పోస్టల్ సేవింగ్స్ ఖాతాల ప్రత్యేక మేళా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం మచిలీపట్నంలోని ప్రధాన తపాలా శాఖ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈనెల 24 వరకు ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామంటూ ఆయా పథకాలను వివరించారు. సిబ్బంది ఇంటికే వెళ్లి ఖాతాలు తెరవడంతోపాటు సేవలను కూడా ఇంటివద్దకే అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఉద్యోగులు

తీగల్ని తాకుతూ..

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరం నుంచి పోతేపల్లి వెళ్లే రహదారి పక్కన వివిధ ప్రాంతాల్లో ఉన్న ముళ్ల పొదలు రోడ్డుపైకి చొచ్చుకురావడంతో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఈ పొదలు ఆ ప్రాంతంలోని విద్యుత్ తీగలను తాకుతున్నాయి. పోతేపల్లితో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, జ్యూయలరీ పరిశ్రమల్లో పనిచేసే వేలాదిమంది కార్మికులు ఈరోడ్డులోనే రాకపోకలు సాగిస్తారు. చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నందున అధికారులు స్పందించి పొదలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యుత్తు తీగలను తాకుతున్న చెట్లకొమ్మలు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

సృజన చాటిన విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ దేవపాలన

యనమలకుదురు, న్యూస్‌టుడే : స్థానిక విజయ హైస్కూల్‌లో గురువారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జనలర్‌నాలెడ్జి, వర్తమాన వ్యవహారాల, స్పోర్ట్స్ పై నిర్వహించిన క్విజ్‌పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాజకుమారి, దేవీప్రియ, ఆర్షియ నిలిచారు. ప్రిన్సిపల్ కె.దేవపాలన, డైరెక్టర్ వెంకటేశ్వరరావులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

✦ స్థానిక గౌడపేటలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదంటూ స్థానికులు బుధవారం 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్యదర్శి ప్రకాష్‌నాథ్ 15 దీపాలను ఏర్పాటు చేశారు. ✦ పెనమలూరులోని కొన్ని ప్రధాన ప్రాంతాల్లో చెత్తకుప్పలు తరలించడం లేదంటూ స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా బుధవారం కార్యదర్శి అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో చెత్త కుప్పలు తొలగింపజేశారు. ✦ గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల రహదారిలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదంటూ స్థానికులు బుధవారం కార్యదర్శికి ఫిర్యాదు చేయగా.. స్పందించిన ఆయన 9 చోట్ల కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.

– న్యూస్‌టుడే, పెనమలూరు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పోరంకి : పోరంకి పరిధిలో శుక్రవారం బీజేఆర్‌నగర్, నిడమానూరురోడ్డు, మహాలక్ష్మీనగర్, వసంత్‌నగనర్, విష్ణుపురంకాలనీ, సాయినగర్, ఆర్టీసీకాలనీ, లక్ష్మీపురంకాలనీ, బ్రహ్మం గారి గుడి రోడ్డు, రంగాబొమ్మ ఏరియా, సీతాపురంకాలనీ, శ్రీనివాసనగర్, కృష్ణవేణిస్కూల్‌రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్తు కోతలు ఉంటాయని ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

10న మెగా ఉద్యోగ మేళా

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నర్సిరెడ్డి, పరమేశ్వరరావు తదితరులు

నున్న, న్యూస్‌టుడే: నున్న వికాస్ కళాశాలలో ఈనెల 10న మెగా ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నామని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థ ఛైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి అన్నారు. కళాశాలలో ఉద్యోగ మేళా గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. బెంగళూరు నుంచి 19 కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయన్నారు. డైరెక్టర్ కీర్తి, ప్రిన్సిపల్ పరమేశ్వరరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల దాహం కేకలు

పట్టించుకోని అధికారులు

కంకిపాడు, న్యూస్‌టుడే

ఏమండీ.. మంచినీటి కోసం విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దశాబ్దాల కిందట నిర్మించిన ట్యాంకులు పాడై పాకుడు పట్టాయి. పంచాయతీ కుళాయితో నింపుతున్న నీరు కలుషితమవుతోంది. ఎప్పుడు ఏ అవాంఛనీయ ఘటన జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాం. మీరైనా వీటిని బాగుచేయించండి.. ఇలా రెండుమూడేళ్లుగా కంకిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చిన ప్రముఖులను కోరుతూ వస్తున్నారు. అప్పుడు వారు సానుకూలంగా స్పందించడం.. ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైంది. ☛ ఇటీవల నిర్వహించిన మెగా పేరెంట్స్‌డే సమయంలోనూ మంచినీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులలేమిపై తల్లిదండ్రులు ధ్వజమెత్తారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సానుకూల స్పందన మాటలకే పరిమితమైంది. సుమారు 333 మంది విద్యార్థులు, 18మంది ఉపాధ్యాయుల దాహం కేకలు విద్యాశాఖ బేఖాతర్ చేస్తోందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కంకిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పాకుడు పట్టిన మంచినీటి ట్యాంకు

కోటా పద్ధతిలో... బయట వాటర్ ప్లాంట్ల నుంచి రోజుకి 20లీటర్ల డబ్బాలు ఒక ఆరు అందుబాటులో ఉంచుతారు. కొందరు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇంటి నుంచే తెచ్చుకోగా బడి జరుగుతున్న ఎనిమిది గంటల పాటు విద్యార్థులు కోటా పద్ధతిని అమలు చేయాల్సివస్తోందని వాపోతున్నారు. ఐదేళ్ల కిందట సేవాసంస్థ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ పూర్తిగా పాడైంది. కొందరు విద్యార్థులు అందుబాటులో ఉన్న ట్యాంకులోని కలుషిత నీటిని తాగి అనారోగ్యం పాలైన ఘటనలున్నాయి.

✦ మధ్యాహ్న భోజనం సిబ్బంది నిత్యం ఇబ్బంది పడుతున్నారు. పట్టుమని 10మంది కూడా లేని కొన్ని పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, ప్రహరీల నిర్మాణానికి రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. మరి తామేం పాపం చేసామంటున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

రోలర్ బాస్కెట్‌బాల్ టోర్నీలో ప్రతిభ

పతకాలతో ఫణీక్షా

వీరాంష్

పోరంకి, కంకిపాడు, న్యూస్‌టుడే : పోరంకి పరిధిలోని 'స్లేట్' విద్యా సంస్థకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి రోలర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపారని పాఠశాల శిక్షకుడు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్రలో ఇటీవల నిర్వహించిన టోర్నీలో 11 ఏళ్లలోపు బాలికల విభాగంలో ఫణీక్షా బంగారు పతకం, సాధారణ స్కేటింగ్‌లో కాంస్య పతకం సాధించగా, 14ఏళ్లలోపు బాలుర విభాగంలో వీరాంష్ మూడో స్థానంలో నిలచినట్లు పేర్కొన్నారు. వీరిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఛార్జీల తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే బోడేప్రసాద్ పేర్కొన్నారు. పోరంకి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయంలో విద్యుత్ సరఫరా తీరు కుప్పకూలిపోయి అనేక సార్లు ఛార్జీలు పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థ గాడిన పడిందన్నారు. జగన్ పాలనలో యూనిట్ విద్యుత్ ను రూ.5.19 లకు కొనుగోలు చేయగా కూటమి ప్రభుత్వం పాలన రాగానే దీన్ని రూ.4.70 లకు కుదించిందన్నారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లకు కేంద్రప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.20 వేలు జోడించి అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేరంటాలమ్మ జాతరకు ఆహ్వానం

యార్లగడ్డ దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఈవో ప్రియాంక, ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని శ్రీవెంకమ్మ పేరంటాలమ్మ సంక్రాంతి జాతర మహోత్సవాలు ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఆలయ ఈవో పి.ప్రియాంక, ఛైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులను ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేరంటాలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధర్మకర్తల మండలి సభ్యులు, రామవరప్పాడు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మోడల్ క్లస్టర్‌గా పెనమలూరు మహిళా సమాఖ్య

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ హరినాథ్‌బాబు

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు మండల మహిళా సమాఖ్య మోడల్ క్లస్టర్ లెవల్ ఫెడరేషన్‌గా ఎంపికైంది. దీనికి పొదుపు సంఘాల సభ్యులు, సిబ్బందికి నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాలు గురువారం పెనమలూరులో ప్రారంభమయ్యాయి. తొలిరోజు కార్యక్రమానికి డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరినాథ్‌బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. వీరిని ఈ దిశగా ప్రోత్సహించేందుకు డీఆర్‌డీఏ పెద్ద ఎత్తున ఆర్థిక వనరులు సమకూరుస్తుందన్నారు. స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్, లఖపతి దీదీ ద్వారా కూడా బ్యాంకుల నుంచి కూడా రుణాలు పొందవచ్చన్నారు. దీనికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో మహిళలు ముందుకు రావాలన్నారు. ఆక్వా యూనిట్, అరకు కాఫీ తదితర ప్రాజెక్టులపై పరిశీలన జరపాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజరు నర్రా సత్యనారాయణ, ఏపీఎం కృష్ణారావు, సీసీలు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

యోగా జీవనంలో భాగం కావాలి

కంకిపాడు : మాట్లాడుతున్న గొట్టిపాటి

కంకిపాడు, న్యూస్‌టుడే : వ్యక్తిగత, సామాజిక రుగ్మతలను దూరం చేసే 'యోగా' ప్రక్రియ ప్రతిఒక్కరి జీవనంలో భాగం కావాలని రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్త అవగాహన, శిక్షణలో భాగంగా గురువారం కంకిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు ప్రాథమిక ప్రక్రియలను నేర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణం, జీవనవిధానంలో మార్పులతో ఎదురవుతోన్న మానసిక, శారీరక సమస్యలకు సహజ సిద్ధమైన పరిష్కారం యోగా ద్వారా లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.సురేంద్రనాథ్‌బెనర్జీ, శ్రీవెంకటేశ్వరయోగ సేవాకేంద్రం ప్రతినిధులు తులసీకృష్ణ, వెంకటకృష్ణ, లక్ష్మి, హెచ్ఎం ఉమాదేవి, తెదేపా మండల ఉపాధ్యక్షుడు చలవాది రాజా తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీకగా తిరుకుటుంబం

ప్రసంగిస్తున్న ఫాదర్ రాజు, పక్కన రెక్టర్ పాలడుగు జోసెఫ్, తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మానవాళి జీవన సంస్కృతి, సంప్రదాయాలకు తిరుకుటుంబం ఆదర్శమని, పునీత జోజప్ప, పునీత మరియమ్మ, ఏసుక్రీస్తుల జీవన విధానం అనుసరణీయమని ఏలూరు మేత్రాసనం ఎంఎఫ్ సభ ప్రొవిన్షియల్ ఫాదర్ బి.రాజు అన్నారు. ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లిలో బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో భాగంగా గురువారం 'క్రైస్తవ కుటుంబ జీవితం' అనే అంశంపై ధ్యానిస్తూ.. ప్రత్యేక ప్రార్థనలు, దివ్య పూజబలి, జపమాల నిర్వహించారు. ఈసందర్భంగా తిరుకుటుంబ జీవితం ప్రాముఖ్యతను జోసఫ్ తంబి వివరించారు. ఏర్పాట్లను పుణ్యక్షేత్ర రెక్టర్ జోసఫ్, సిస్టర్లు, సంఘ పెద్దలు, యువత పర్యవేక్షించారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తూ..

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కళ్లేపల్లి నారాయణరావు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో గురువారం వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. సీనియర్స్ విభాగంలో జి.ధరణి, డి.తేజస్విని, జూనియర్స్ విభాగంలో పూర్ణలిఖిత, కె.నాగశ్రావ్య, సబ్ జూనియర్స్ విభాగంలో తన్మయిశ్రీ, మాన్విత విజేతలుగా నిలిచారు. నారాయణరావు 18 సంవత్సరాలుగా పోటీలు నిర్వహిస్తుండడంతో లయన్స్ క్లబ్ ప్రతినిధి తాడి రంగారావు, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అభినందించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అంబళ్ల రంగారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రీడింగ్ టేబుల్స్ పంపిణీ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం, ఉంగుటూరు మండలాల్లోని తేలప్రోలు, గొల్లనపల్లి సాంఘిక సంక్షేమ శాఖ.. బాలుర వసతి గృహలకు కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు గురువారం రీడింగ్ టేబుల్స్ పంపిణీ చేశారు. కృష్ణా సంకల్పంలో భాగంగా తేలప్రోలులో ఎంపీడీవో సత్యకుమార్, గొల్లనపల్లిలో వార్డెన్ దానియేలు వాటిని తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. తహసీల్దార్ విమలకుమారి, సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

11న గన్నవరంలో సంక్రాంతి రైతు సంబరాలు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ నరసింహారావు, సర్పంచి నాని, రాజా, కమిటీ సభ్యులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సంక్రాంతి రైతు సంబరాలు ఈ నెల 11న నిర్వహించనున్నట్లు గన్నవరం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గుడవల్లి నరసింహారావు తెలిపారు. మార్కెట్‌యార్డు ఆవరణలో సంబరాల్లో భాగంగా జాతీయ స్థాయి ఒంగోలు, పుంగనూరు, కపిల గోవుల అందాల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు, శ్రీలక్ష్మీనరసింహ నంది ట్రేడింగ్ బుల్స్ సెంటర్ సహకారంతో నిర్వహించే పోటీల రిజిస్ట్రేషన్ కరపత్రం ఆవిష్కరించారు. హరిదాసులు, గంగిరెద్దుల ప్రదర్శనలు ఉంటాయన్నారు. సంబరాలకు సంబంధించిన ప్రతులను మార్కెట్ కమిటీ సభ్యులు, సర్పంచి పాలడుగు నాని, పద్మజ క్షత్రియ కాన్వెన్స్ రాజాతో కలిసి ఛైర్మన్ నరసింహారావు గురువారం ఆవిష్కరించారు. పోటీలను రైతులు, ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

ఉల్లాసంగా జూనియర్ మాస్టర్ చెఫ్ పోటీలు

బహుమతులు అందజేస్తున్న క్లస్టర్ ప్రిన్సిపల్ ముత్తారెడ్డి

కానూరు, న్యూస్‌టుడే : నారాయణ పాఠశాలలో జూనియర్ మాస్టర్ చెఫ్ పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పోటీపడ్డారు. విజేతలకు క్లస్టర్ ప్రిన్సిపల్ ముత్తారెడ్డి, ఈఛాంప్స్ కోఆర్డినేటర్ పాతిమా బహుమతులు అందజేశారు.

ఉత్సాహంగా వంటల ప్రదర్శన

వంటకాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ నారాయణ పాఠశాలలో గురువారం మాస్టర్ చెఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సాహంగా నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు వివిధ ఆహార పదార్థాలతో స్టాళ్లు ఏర్పాటు చేశారు. వివిధ రకాల పోషకాలతో తయారు చేసిన వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మెడిప్లాస్ట్ ఆసుపత్రి అధినేత డాక్టర్ రమేష్ చక్రవర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నారాయణ విద్యాసంస్థల ఏజీఎం దాసరి సత్తిరెడ్డి, లియోని, ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో వాక్‌థాన్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: శిరస్త్రాణం, సీటు బెల్టు, లైసెన్సులు వినియోగించడం వాహనదారులు బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని ఉయ్యూరు పట్టణ సీఐ టీవీవీ రామారావు పేర్కొన్నారు. 37వ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాల, రవాణా శాఖల సంయుక్త నిర్వహణలో భద్రతా అంశాల అవగాహన ''వాక్‌థాన్'' కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో అతిథిగా సీఐ రామారావు మాట్లాడుతూ ఫోను మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం సరైంది కాదన్నారు. దీన్ని నివారించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, డైరెక్టర్ వినయ్‌కుమార్, రోటరీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, వాకర్స్ సంఘం ప్రతినిధులు సత్తార్, రామసత్యకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'స్థానికం'లో బీసీల ఐక్యతే ముఖ్యం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల ఐక్యతే ముఖ్యమని తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బీసీ సంఘాల నాయకులు కొండవీటి శివయ్య, పరసా మురళి, పామర్తి శివ, ఏడుకొండలు, పరసా సురేష్, సలీం, తదితరులు కలిసి మండలంలోని బీసీ సంక్షేమానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి గురుమూర్తి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

గోదాదేవికి ముత్యాల హారతి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గోదాదేవికి ముత్యాల హారతి ఇచ్చారు. తిరుప్పావై పారాయణం అనంతరం హారతి సమర్పించారు. స్వామివారికి నిత్య సేవా కార్యక్రమాలు, గోదారంగనాథుల ఆరాధన, విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు ప్రత్యేక పూజలు జరిపించారు. ధర్మకర్త కుటుంబం తరపున కాకాని అరుణ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డే నేడు

పెనమలూరు: పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక (గ్రీవెన్స్‌డే)ను నిర్వహించనున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు.

కృష్ణునికి ప్రత్యేక పూజలు

గన్నవరం గ్రామీణం: గన్నవరం పట్టణ శివారు దావాజీగూడెంలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో కొలువైన శ్రీకృష్ణునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు స్వామివారికి అభిషేకాలు చేసి దీపాలతో అలంకరించారు. అనంతరం ముత్యాలహారతి సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా ప్రధానార్చకులు రామాచార్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సంకల్పంతో సహకారం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: సత్సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం తహసీల్దార్ సునీల్‌కుమార్, ఎంపీడీవో శేషగిరిరావులు పాల్గొని రాత బల్లలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకటన

మా క్లయింటు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ కాపురస్తులు షేక్ ఇబ్రహీంగారి కుమారుడు షేక్ గాలిబ్ షహీద్‌గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా కృష్ణాజిల్లా, యనమలకుదురు గ్రామ కాపురస్తులు కొసిలింక కృష్ణగారి కుమారుడు కొసిలింక నాగబాబుగారు ది. 13-09-2024వ తేదీన పెదప్రోలు హనుమత్ సత్య వెంకట సుబ్బలక్ష్మీగారి తరపున అస్వాధీన విక్రయ అగ్రిమెంటు కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు అయిన వేమూరి జానకిరామ్ మరియు వగైరాల వలన క్రయం పొంది శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం. 22276/2024రుగా రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించి తదాది నేటి వరకు వారికి మాత్రమే సర్వ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులను మా క్లయింటు క్రయమును పొందుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించి త్వరలో మా క్లయింటు పేరగాని, వారు కోరిన వారి పేరున గాని రిజిస్టరు దస్తావేజును వ్రాసుకొనబోవుచున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికి ఎట్టి ఆక్షేపణలు, తనఖాలు, కోర్టు దావాలు, డబుల్ రిజిస్ట్రేషన్‌లు, క్లయిమ్‌లు, మైనరు హక్కులు, వారసత్వపు హక్కులు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు 10 రోజులలోపల చేరునట్లుగా ఎక్నాలెడ్జిమెంట్ గల రిజిస్టరు పోస్టుద్వారా మా చిరునామాకు తెలియపరచవలసినది. అట్లు గడువు తేదీలోపు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు రాని యెడల దిగువ షెడ్యూలు దాఖలాస్తి నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి మా క్లయింటు క్రయమును పొందుదురు. గడువు తేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిమ్‌లు, ఛార్జీలు, అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు మా క్లయింటును బద్ధులను చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కృష్ణాజిల్లా, తాడిగడప మున్సిపల్ ఏరియాలో చేరిన యలమలకుదురు రీ. సర్వే నెం. 78/1రు దాఖలా చ.గ. 120.16లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** చింతా నారాయణమూర్తి గారి ఆస్తి - అ. 25.9లు, **దక్షిణం:** ధనేకుల సీతాలక్ష్మీగారి ఆస్తి - అ. 42.0లు, **పడమర:** అ. 30లు వెడల్పు గల రోడ్డు - అ. 25.9లు, **ఉత్తరం:** వేమూరి జానకిరామ్ గారి ఆస్తి - అ. 42.0లు.

ఇట్లు

యలమంచిలి రామకృష్ణ, యలమంచిలి యశస్విని పద్మావతి

న్యాయవాదులు, షాపు నెం. 10, రాధాకృష్ణ రెసిడెన్సీ, న్యూ ఆర్.టి.సి. కాలనీ, పటమట, విజయవాడ–7. ఫోన్ నెం. 94946 23679, 99594 54322

విజయవాడ, తేదీ: 8-1-2026

'పోష్' చట్టంపై కార్యశాల

మాట్లాడుతున్న శైలజ

కానూరు, న్యూస్‌టుడే : పని చేసే చోట మహిళా ఉద్యోగుల గౌరవం, భద్రతకు ఆయా సంస్థలు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు. 'ఇండియన్ వుమన్ నెట్‌వర్క్' (ఐడబ్ల్యుఎన్), మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో వివిధ రంగాలకు చెందిన మహిళలతో కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టం, లింగ సమానత్వం అన్ని రంగాల్లోనూ అమలు కావాలన్నారు. ఐడబ్ల్యుఎన్ ఛైర్‌పర్సన్ చాందినీచందన మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక స్వావలంబనతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. నిర్వహణ సామర్థ్యం, వృత్తినైపుణ్యం, సమకాలీన అంశాలు, మార్కెటింగ్‌పై అవగాహ పెంచుకోవాలన్నారు. కార్యశాలలో ఆయా సంస్థల ప్రతినిధులు డాక్టర్ పి.ఉషా, రావూరి సూయిజ్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు బల్లలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రేమల్లె బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు చదువుకోవడానికి, రాయడానికి అనువుగా ఉండేలా బల్లలు సమకూర్చారు. కలెక్టర్ డీకే బాలాజీ ప్రత్యేక చొరవతో వీటిని అందజేశారు. గురువారం ఎంపీడీవో జోగేశ్వరరావు, నాయకులు కలపాల రాధాకృష్ణ, వడ్లమూడి వెంకటకృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

జూదాలకు దూరంగా పండగ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల పేరుతో గ్రామాల్లో జూదం, కోడి పందేలకు దూరంగా ఉండాలని వీరవల్లి ఎస్సై ఎం.శ్రీనివాస్ సూచించారు. వీరవల్లిలో జూదం శిబిరాలు పెట్టవద్దంటూ గురువారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వీటి ముసుగులో ఎవరూ డబ్బులు కోల్పోవద్దని, వీరవల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏ తరహా జూదాలు నిర్వహించినా నిర్వాహకులతో పాటు, స్థల యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వీఆర్వో సునీల్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంక్రాంతితో గంగూరుకు కొత్త కళ

ముళ్ల పొదలు తొలగిస్తున్న యంత్రం

పెనమలూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛసంక్రాంతి - స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమంతో గంగూరు కొత్తకళను సంతరించుకొంటోంది. గురువారం పంచాయతీ అధికారులు గ్రామంలో సూపర్‌శానిటేషన్ నిర్వహించారు. చెత్త, వ్యర్థాల గుట్టలను.. రహదార్ల వెంట పెరిగిన పిచ్చి చెట్లు, ప్రధాన జాతీయ రహదారిపై పెరిగిన ముళ్లపొదలు, చెట్లు తొలగించారు. మరో రెండ్రోజుల పాటు గ్రామంలో సూపర్ శానిటేషన్ నిర్వహించనున్నట్లు కార్యదర్శి ప్రకాష్‌నాథ్ తెలిపారు.

రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు

ఈడుపుగల్లు-గోసాల కూడలిలో జాతీయ రహదారిపై 'స్టాపర్లు'

కంకిపాడు, న్యూస్‌టుడే : జాతీయ రహదారి గంగూరు నుంచి ఆకునూరు మధ్యలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 10మంది మృతి చెందగా పలువురు క్షతగాత్రులవ్వడం విధితమే. దీని నివారణలో భాగంగా చలివేంద్రపాలెం-నెప్పల్లి, ఈడుపుగల్లు-గోసాల, గంగూరు తదితర కూడళ్లలో వేగ నియంత్రణకు ప్రమాద సంకేతాలు తెలిపే పీపాలను ఏర్పాటు చేశారు. అనధికారి మార్గాలను తొలగించి వాహనాల రాకపోకలను నిరోధించారు. హెచ్చరిక బోర్డ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలకు తప్పక పాటించాలంటూ అవగాహన కల్పిస్తున్నారు.

చెత్త తొలగించరూ..

యనమలకుదురు పరిధిలో కరకట్ట మీద ఇంద్రకీలాద్రినగర్-2 ప్రాంతంలో రోడ్డు వెంట చెత్త చెదారం గత కొన్ని రోజులుగా తీయడంలేదు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, యనమలకుదురు**

బెదిరింపులకు పాల్పడిన విలేకరిపై కేసు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: బెదిరించి నగదు ఇవ్వాలని డిమాండ్ చేసిన విలేకరిపై గన్నవరం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. గన్నవరం పట్టణానికి చెందిన కొల్లూరి రత్నమాలిక్ అలియాస్ శాండీ.. తాను ఓ న్యూస్ ఛానల్‌లో రాష్ట్ర ప్రతినిధిని అంటూ విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శ్రీరామా ట్రావెల్స్ యజమానికి పరిచయం అయ్యాడు. పండగ అంటూ ట్రావెల్స్ యజమాని తాడిశెట్టి నాగయ్యను నగదు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఇవ్వకపోతే విమానాశ్రయంలో వ్యాపారం చేయనివ్వనంటూ బెదిరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

లారీ ఢీకొని విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగికి గాయాలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై మండలంలోని కేసరపల్లి వద్ద గురువారం చోటుచేసుకుంది. విజయవాడ వైపు నుంచి గన్నవరం వస్తున్న ద్విచక్ర వాహనదారుడిని స్థానిక హెచ్‌సీఎల్ వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గన్నవరం రాయ్‌నగర్‌కు చెందిన విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి బొప్పన అమరనాథ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

SBI భారతీయ స్టేట్‌బ్యాంక్

పంటకాలువరోడ్డు బ్రాంచి, విజయవాడ. ఫోన్: 9652745745

బకాయిదారుల బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులకు తమ బంగారు ఆభరణాలు బ్యాంక్ నందు కుదవ బెట్టి తీసుకున్న అప్పులను మరియు ఇతర ఋణములను (రిజర్వ్ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా) తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం **ది.17-01-2026, శనివారం సాయంత్రం 4 గం॥ లకు** బ్యాంక్ ఆవరణ యందు బహిరంగ వేలము వేయబడును.

క్ర. సం.	ఖాతాదారుని పేరు	అకౌంట్ నెం.	స్థూల బరువు గ్రాములలో	నికర బరువు గ్రాములలో
1	కొనసం రత్నాకర్, తండ్రి: ప్రకాశరావు,	43430524389	51.8	46.5
2	7-22, అంబేడ్కర్ కాలనీ, పెనమలూరు	44074871522	37.8	35.0

ముఖ్య నియమ నిబంధనలు : 1) వేలం పాటలో పాల్గొనదలచినవారు రూ.10 వేలు ధరావత్తు చెల్లించవలెను. **2)** బంగారు నగల నాణ్యతకు, బరువుకు బ్యాంక్ వారి పూచీ ఏ మాత్రం ఉండదు. **3)** వేలం వాయిదా గాని, రద్దు చేయుటగాని, తిరస్కరించుటగాని బ్యాంక్ వారికి పూర్తి అధికారంకలదు. **4)** వేలంలో పాట పాడినవారు పాడిన మొత్తం చెల్లించి బంగారు నగలను తీసుకొనివెళ్ళవలెను. **5)** వేలంలో పాల్గొనువారు తప్పనిసరిగా ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డు మరియు జిరాక్స్ కాపీని సమర్పించవలెను. **6)** గతంలో ఋణగ్రహీతలకు జారీచేసిన నోటీసులకు (అవి ఏకారణం చేతనైననూ తిరిగి వచ్చిననూ) దీనినే అఖరి నోటీసుగా భావించవలసినది. **7)** పై ఖాతాదారులు ఏవరైనా మరణించినసూ వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించగలరు.

తేది: 08-01-2026, ప్రదేశం: విజయవాడ సం/- బ్రాంచి మేనేజర్, పంటకాలువరోడ్డు బ్రాంచి

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

విద్యార్థులకు పోషకాహారం పంపిణీ

పోషకాహారం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లి జడ్పీ పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ చల్లపల్లి ఎన్.ఆర్.కె.నగర్ ఆధ్వర్యంలో పోషకాహారాన్ని పంపిణీ చేశారు. గతంలో కంటి పరీక్షలు చేసిన విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని నాని, కార్యదర్శి వరదా హరిగోపాల్, కోశాధికారి నర్రా సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఆర్టీసీ కార్గో సేవలు

ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

గుడివాడ, న్యూస్‌టుడే: ఆర్టీసీలో కార్గో డోర్ డెలివరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ డిపో మేనేజర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక డిపోలో కార్గో డోర్ డెలివరీ సేవల ప్రచార మాసోత్సవాల సందర్భంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. ఏపీలోని 84 ప్రముఖ పట్టణాలలో ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సేవలు పొందవచ్చన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? గుడ్లవల్లేరు పనిమీద వెళ్లి వస్తుంటే ఆర్టీసీ వారు బస్సు ఆపలేదు. దీంతో 70 ఏళ్ల వయస్సు గల నేను పరుగులు పెట్టి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. దీనిపై ఆర్టీసీ డీఎంకు ఫిర్యాదు చేశాను. **- దేవేంద్రరావు, శ్రీరామపురం.** ✔ వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకుంటాము. - ఆర్టీసీ డిపో మేనేజర్ సునీల్ కుమార్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ? అవనిగడ్డ హెడ్ పోస్టాఫీసు వద్ద చెత్త పేరుకుపోయి దుర్వాసన కొడుతోంది. పందులు వాటిలో సంచరించడంతో మరింత సమస్యగా ఉంది. **- కె.ఎల్.రావు, అవనిగడ్డ.** ✔ సిబ్బందిని పంపించి చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తాం. **- తోట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, అవనిగడ్డ.**

హెడ్ పోస్టాఫీసు వద్ద దుర్వాసన కొడుతున్న చెత్తలో పందులు

స్పందనకు వందనం: ● అవనిగడ్డ 7వ వార్డు సోషల్ క్లబ్ ఎదుట చెత్త పేరుకుపోయి దుర్వాసన కొడుతోందని ఆ ప్రాంత ప్రజలు మేమున్నాం...మీకుతోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావుకు తెలియజేయగా గురువారం చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. ● అవనిగడ్డ 9వ వార్డులో ఆర్ఎస్‌కె వద్ద చెత్తను తొలగించారు.

జన్మభూమిపై మమకారం

ఘంటసాల, న్యూస్‌టుడే

విదేశంలో స్థిరపడినప్పటికీ కన్నతల్లి వంటి పుట్టిన ఊరును మరువకుండా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసే వారు అరుదుగా ఉంటారు. ఈ కోవకు చెందిన వారే ఘంటసాలకు చెందిన ప్రవాస భారతీయులు గొర్రెపాటి రంగనాథబాబు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఈయన పాత కాలంనాడే ఖరగ్‌పూర్ ఐఐటీలో ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేశారు. ఉద్యోగ అన్వేషణలో భాగంగా అమెరికా వెళ్లి కాలక్రమంలో పారిశ్రామికవేత్తగా అక్కడే స్థిర నివాసం ఉన్నారు. జన్మభూమి రుణం తీర్చుకోవడంలో భాగంగా తాను చదివిన జడ్పీ పాఠశాలకు 1990లో 8 గదులతో రెండంతస్థుల భవనాన్ని నిర్మించారు. తల్లిదండ్రులు గొర్రెపాటి వెంకట్రాయులు-ఉదయభాస్కరమ్మ పేరిట గొర్రెపాటి విద్యా ట్రస్టును ఏర్పాటు చేశారు. గత 37 ఏళ్లుగా ఘంటసాల, చల్లపల్లి మండలాల్లో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతిభగల పేద విద్యార్థులకు ప్రతి ఏటా రూ.6 లక్షలకు పైగా ఉపకార వేతనాలను అందజేస్తున్నారు. భార్య ఇందిరాదేవి, కుటుంబ సభ్యుల సహకారం, సమన్వయంతో ఘంటసాల, ఘంటసాలపాలెం, తదితర గ్రామాలలో పలు సామాజిక భవనాలు, పాఠశాలలు, పేదల ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేశారు. ఆయన చేసిన అభివృద్ధి పనులకు గత ఏడాది అమెరికాలో తానా వారు 'గుత్తికొండ రవీంద్రనాథ్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు'ను అందజేశారు.

ఘంటసాలలో నిర్మించిన చెక్ డ్యామ్

జన్మభూమికి అంతర్జాతీయ ఖ్యాతి

తాను జన్మించిన ఘంటసాల గ్రామానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చేలా తనకున్న పొలంలో రూ.కోటి విలువ చేసే 2 ఎకరాల భూమిని బుద్దవిహార్ ప్రాజెక్టు కోసం 2018లో పర్యాటక శాఖకు రాసి ఇచ్చారు. ప్రాచీన చరిత్రకు దర్పణం పట్టేలా నిలువెత్తు భారీ గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. గ్రామస్థుల సమష్టి కృషి, అందరి సమన్వయంతో గ్రామాభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని రంగనాథబాబు పేర్కొన్నారు.



గొర్రెపాటి రంగనాథబాబు - ఇందిరాదేవి

రూ.1.25 కోట్లతో చెక్‌డ్యామ్ నిర్మాణం

ఘంటసాల, చల్లపల్లి మండలాల్లోని పరిసర గ్రామాలకు సాగునీరు అందక రైతులు అనేక అష్టకష్టాలు పడేవారు. పలువురు రైతుల అభ్యర్థనతో సాగునీటి బాధలను తొలగించేందుకు గుండేరు ద్వారా వృథాగా సముద్రంలోకి పోయే నీటికి అడ్డుకట్ట వేసేందుకు ఎన్నారై రంగనాథబాబు రూ.50 లక్షల విరాళాన్ని అందజేశారు. అప్పటి ప్రభుత్వం రూ.67 లక్షలు, లక్ష్మీపురం కేసీపీ రూ.5 లక్షలు, రైతుల భాగస్వామ్యంతో 2007లో రూ.1.25 కోట్లతో 'గొర్రెపాటి రంగనాథబాబు బెడ్ రెగ్యులేటర్' (చెక్ డ్యామ్)ను నిర్మించారు. ఈ చెక్‌డ్యామ్‌ను అప్పట్లో కేంద్ర సహాయ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి ప్రారంభించారు. దీంతో ఈ రెండు మండలాల్లో 13 వేల ఎకరాల్లో సాగునీరు సకాలంలో అందడంతో వరి, మినుము పంటలతో రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

సమకాలీన జ్ఞానంపై పట్టు సాధించాలి

విజేతలతో అధ్యాపక సిబ్బంది

గుడివాడ, న్యూస్‌టుడే: సమకాలీన జ్ఞానంపై పట్టు సాధిస్తే అద్భుత ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏఎన్నార్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బీఎస్ఎస్ పద్మజ పేర్కొన్నారు. కళాశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా క్విజ్ పోటీలు గురువారం నిర్వహించారు. జి.కిరణ్ దత్తు ప్రథమ, కె.సిప్పోరా ద్వితీయ, బి.షెరీన్ రాయ్ తృతీయ స్థానాలను కైవశం చేసుకున్నారు. విజేతలకు వైస్ ప్రిన్సిపల్, అక్కినేని కళాపీఠం కన్వీనర్ డాక్టర్ డీఎస్.ప్రత్యూష, అధ్యాపకులు సీహెచ్.మల్లిక, సువర్ణలక్ష్మి బహుమతులు అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

గుడివాడ, న్యూస్‌టుడే: స్థానిక ప్రజావేదికలో 23 మంది అనారోగ్య బాధిత కుటుంబాలకు రూ.19 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో గుడివాడ నియోజకవర్గంలో 19 నెలల్లో రూ.4 కోట్ల సహాయనిధి అందజేశామన్నారు. జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, వాసే మురళీ, పాండ్రాజు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పేదల వైద్యానికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పంపిణీ చేశారు. 89 మంది లబ్ధిదారులకు రూ.63,15,456 చెక్కుల రూపేణా అందజేశారు.

వసతిగృహ విద్యార్థులకు రాతబల్లల అందజేత

కౌతవరం, దోకిపర్రు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరం ఎస్సీ సంక్షేమ బాలుర వసతిగృహంలో, దోకిపర్రు బాలికల ఎస్సీ వసతిగృహంలో గురువారం రాత్రి కలెక్టర్ సరఫరా చేసిన రాతబల్లలను విద్యార్థులకు పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి జి.రమేశ్, ఎంపీడీవో ఇమ్రాన్, తహసీల్దార్ లోకరాజు, అధికారులు శ్రీనివాసరావు, జరీనాబేగం పాల్గొన్నారు.

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో విద్యార్థినిలకు స్టడీ టేబుళ్లను తహసీల్దార్ డి.వనజాక్షి పంపిణీ చేశారు. సంకల్పం పేరుతో జిల్లా కలెక్టర్ నూతన సంవత్సరం సందర్భంగా వీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వసతిగృహ అధికారిణి కె.లక్ష్మి పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక వసతిగృహ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. సుల్తానా, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మరియదేవి, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

స్వతంత్రపురం(కోడూరు), న్యూస్‌టుడే: కోడూరు శివారు స్వతంత్రపురంలోని ఎస్సీ బాలికల, బీసీ బాలుర వసతి గృహాల విద్యార్థులకు స్టడీ టేబుళ్లను అందించారు. తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, డిప్యూటీ ఎంపీడీవో బి.కోటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘంటసాలలో రాత బల్లలతో విద్యార్థులు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవిలోని వసతిగృహ విద్యార్థులకు గురువారం స్టడీ టేబుళ్లు, ఇన్సినిడేటర్లు ప్రత్యేకాధికారి పెనుమూడి సాయిబాబు, తహసీల్దార్ హరనాథ్ పంపిణీ చేశారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు రీడింగ్ టేబుళ్లను పంపిణీ చేశారు. మత్స్యశాఖ ఏడీ ఆర్.ప్రతిభ, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కె.ఎం.చంద్రశేఖర్, తహసీల్దారు ఆంజనేయప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వనజా కుమారి పాల్గొన్నారు.

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ, కూచిపూడి ఎస్సీ వసతి గృహాలలోని విద్యార్థులకు అధ్యయన బల్లలు, ప్యాడ్‌లను తహసీల్దార్ మస్తాన్ అందించారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

చల్లపల్లి, న్యూస్‌టుడే: సమాజంలో నిరుపేదలను ఆదుకోవడమే కాకుండా విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతున్న సేవామూర్తి ఐవీఎం అధ్యక్షుడు డాక్టర్ వేములపల్లి సురేష్ అని ఎమ్మెల్యే డా.మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐవీఎం ఆధ్వర్యంలో వక్కలగడ్డ కమలానెహ్రూ మహిళా మండలికి చెందిన 30మంది మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజుల నిమిత్తం రూ.1.45 లక్షలు, పీజీ విద్యార్థినికి ల్యాప్‌టాప్‌ను అందించారు. కోడూరులో శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతున్న వ్యక్తి నిమిత్తం రూ.50వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి రోజా, విజయ, సోఫీ, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎన్నారై మండవ శేషగిరి, తెదేపా నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, ముమ్మనేని నాని, సీపీఐ నేతలు హనుమానుల సురేంద్రనాథ్‌బెనర్జీ, మహిళామండలి అధ్యక్షురాలు హనుమానుల రాణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్-రోజా దంపతులు

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

గుడివాడ, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీలో ఉత్తమ సేవలు అందించిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పార్టీలో ఉత్తమ సేవలు అందిస్తున్న 45 మంది కార్యకర్తలకు స్థానిక ప్రజా వేదికలో రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేశ్ అందించిన ప్రశంసా పత్రాలను ఇచ్చి సత్కరించారు. ప్రజల పక్షాన నిలబడి ఉండేది కార్యకర్తలే అన్నారు. తెదేపా నేతలు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, రవికుమార్, పొట్లూరి రవి, శాయన పుష్పావతి, గోకవరపు సునీల్, మజ్జాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కార్యకర్తలతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

సంక్రాంతికి కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

కోడూరు, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని నియోజకవర్గంలో ఎవరైనా కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ప్రత్యేకాధికారి సాయిబాబు అన్నారు. కోడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఈమేరకు సమావేశం నిర్వహించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను ఉపేక్షించేది లేదన్నారు. తహసీల్దార్ జె.సౌజన్య కిరణ్మయి, ఎస్సై కె.చాణక్య, పశువైద్యాధికారి రోహిత్, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై చాణక్య

అవనిగడ్డ, న్యూస్‌టుడే: సంక్రాంతికి జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీనివాసరావు హెచ్చరించారు. వివిధ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో కరపత్రాల్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో మరియాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరపత్రాల్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

విద్యాభివృద్ధికి విశేష కృషి

ఘంటసాల, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం ఘంటసాల ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో సమగ్రశిక్ష నిధులు రూ.53 లక్షలతో ఎంఈఓ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఘంటసాల అంబేడ్కర్ నగర్‌లో గోశాలను ప్రారంభించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు, కూటమి నాయకులు చౌదరి బాబు, సుభాష్‌చంద్రబోస్, వెంకటరామకృష్ణ, పరాత్పరరావు, అధికారులు పాల్గొన్నారు.

పంట నాశనం చేశారంటూ ఫిర్యాదు

నాగాయతిప్ప(మోపిదేవి), న్యూస్‌టుడే: నాగాయతిప్ప గ్రామంలోని 16 సెంట్లలో సాగుచేసిన టమాటా, జామ, పూల మొక్కల్ని గుర్తుతెలియని వ్యక్తులు నాశనం చేసి, మోటారు దొంగిలించారని రైతు గరికపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈమేరకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

గ్రామీణ ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

చల్లపల్లి, న్యూస్‌టుడే: అవనిగడ్డ నియోజకవర్గంలో గ్రామీణ ఆరోగ్యకేంద్రాలను పెద్దసంఖ్యలో నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. గురువారం చల్లపల్లి మండలం పాగోలులోని ఇందిరమ్మ కాలనీలో రూ.36లక్షలతో నూతన గ్రామీణ ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన, శిలాఫలకం ఆవిష్కరించారు. ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీ మేకా బంగారుబాబు, మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, గుత్తికొండ వంశీకృష్ణ, నేతలు నాని, అధికారులు పాల్గొన్నారు.

సత్వరమే పూర్తి చేసుకోవాలి

నాగాయలంక, న్యూస్‌టుడే: మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల లబ్ధిదారులు అందరూ మార్చి 31 నాటికి పూర్తి చేసుకోవాలని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ కోరారు. హౌసింగ్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తామని తెలిపారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

చల్లపల్లి, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ, రైతుసంఘం నేత హనుమానుల సురేంద్రనాథ్‌బెనర్జీ డిమాండ్ చేశారు. గురువారం సహకార ఉద్యోగుల రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

సీపీఎం సీనియర్ నాయకుడి మృతి

వేములమడ (కూచిపూడి), న్యూస్‌టుడే: సీపీఎం పార్టీ మొవ్వ మండల సీనియర్ నాయకులు చలాది వీరరాఘవయ్య(102) బుధవారం రాత్రి స్వగ్రామమైన మొవ్వపాలెంలో మరణించారు. ప్రజాసమస్యల కోసం నిరంతరం ఆయన పాటుపడ్డారు. మండల పార్టీ కార్యదర్శి నారాయణరావు, నాయకులు బసవయ్య, సుబ్రహ్మణ్యం, వెంకటాద్రి, బసవపూర్ణ, వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, సీఐటీయు నాయకురాలు అమ్మాజీ తదితరులు పాల్గొని భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.

వీరరాఘవయ్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

స్వామికి ముత్యాల హారతులు

మంటాడ (పమిడిముక్కల), న్యూస్‌టుడే: మంటాడలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా గురువారం స్వామివారికి ముత్యాల హారతి సమర్పించారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ముత్యాల హారతులతో మహిళలు

కనులపండువగా పుష్పదీపోత్సవం

స్థానిక సంతరోడ్డులోని శ్రీసత్యదేవుని ఆలయంలో గురువారం రాత్రి మహిళలు ముత్యాలహారతులను స్వామికి సమర్పించారు. వివిధ రకాల పువ్వులతో అలంకరించిన దీపాలను ఆలయానికి తెచ్చి స్వామివారి ఎదుట ఉంచి హారతులు ఇచ్చి తిరుప్పావై చదువుతూ నృత్యాలు చేశారు. అదే ఈ దృశ్యం.
- గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే

సూపరింటెండెంట్‌గా జయప్రద

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ జయప్రదను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత 6 సంవత్సరాలుగా ఇక్కడ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు.

ఆలయ సుందరీకరణ పనులకు భూమి పూజ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక రాజరాజేశ్వరీ సమేత రాజశేఖర స్వామి వారి దేవాలయం సుందరీకరణ పనుల్లో భాగంగా ధ్వజస్తంభం వద్ద కాంక్రీట్ పనులకు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు గురువారం భూమి పూజ చేశారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయడాన్ని ఆయన అభినందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కన్నయ్య, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: దక్షిణ చిరువోలులంక శివారు మేడిలంకలోని కోదండరామాలయం 5వ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ధర్మకర్త కమ్మిలి సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్న సంతర్పణ చేశారు.

మినుములో కలుపు యాజమాన్యంపై శిక్షణ

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞానకేంద్రం ఘంటశాల శాస్త్రవేత్తల బృందం చల్లపల్లి మండలం యార్లగడ్డలో వరి మాగాణి మినుములో కలుపు యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి మాట్లాడుతూ మినుములో రెండు లేదా మూడు ఆకు దశలోనే కలుపు నివారించాలని సూచించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి, శాస్త్రవేత్తలు డాక్టర్ కె.రేవతి, వీపీఏ సత్యదేవ్, రైతులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రికి ఉపకరణాల అందజేత

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి గుడివాడ ఐడీబీఐ బ్యాంకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రూ.2.80 లక్షల విలువైన 2 మార్చురీ ఫ్రీజర్ బాక్సులు, వాషింగ్ మిషన్ అందజేసినట్లు బ్యాంకు మేనేజర్లు ఆదిశేషు, అనుదీప్ తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి సమక్షంలో వాటిని గురువారం అందజేశారు.

ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితో ఐడీబీఐ బ్యాంకు అధికారులు

● ఎన్టీఆర్ కాలనీలోని ఎన్టీఆర్ మోడల్ ప్రాథమిక పాఠశాల, ఇందిరానగర్ కాలనీ పురపాలక మోడల్ ప్రాథమిక పాఠశాలలకు గుడివాడ ఐడీబీఐ బ్యాంకు బీరువాలు, కుర్చీలు అందించడం అభినందనీయమని గుడివాడ డీవైఈవో కొండా రవికుమార్ పేర్కొన్నారు. బ్యాంకు మేనేజర్లు, అధికారులు బాలాజీ, డేవిడ్ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పెదరెడ్డియ్యకు నివాళి

అయ్యంకి (కూచిపూడి), న్యూస్‌టుడే: అయ్యంకి పంచాయతీ పరిధిలోని కారకంపాడులో మాజీ ఎంపీ కొలుసు పెదరెడ్డియ్య 3వ వర్థంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఆయన సతీమణి కమలాలక్ష్మి, తల్లి సామ్రాజ్యం, సోదరులు వెంకట సుబ్బారావు, కృష్ణకాంత్ దంపతులు నివాళులర్పించారు.

పెదరెడ్డియ్య చిత్రపటం వద్ద మంత్రి పార్థసారథి, కుటుంబీకులు

ఓటర్ జాబితాలో తప్పుల సవరణ

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: 2002 ఏడాదికి చెందిన ఓటర్ లిస్ట్ 2025లో ఉన్న లిస్ట్ మ్యాపింగ్ చేసేటప్పుడు తప్పులు లేకుండా పరిశీలించి చేయాలని బీఎల్ఓలకు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీదేవి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని బీఎల్ఓలతో సమావేశమై వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. మృతిచెందిన వారిని, గ్రామాల్లో లేకపోయినా, ఇతర తప్పులు ఉన్నా సరి చేయాలని చెప్పారు. తహసీల్దార్ కుసుమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలతో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, తహసీల్దార్ కుసుమకుమారి

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని పామర్రు ఎంఈఓ-2 పద్మవాణి అన్నారు. గురువారం జమీగొల్వేపల్లి జడ్పీ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ పద్మవాణి

పెరటికోళ్ల పెంపకంపై శిక్షణ

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలోని మొవ్వలో కె.వి.కె.సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి అధ్యక్షతన పెరటికోళ్ల పెంపకంపై శిక్షణ నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ బి.నవీన్ జీరామ్‌జీ పథకంపై అవగాహన కల్పించారు.

పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక హితమ్ పాఠశాలలో గురువారం సంప్రదాయ సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. బొమ్మల కొలువు, గోదా కల్యాణం, చిన్నారులకు భోగి పండ్లు పోశారు. ప్రిన్సిపల్ హేమంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు తనూజ, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, పద్మజ, పల్లవి, దేవి, తదితరులు పాల్గొన్నారు.

జూద శిబిరంపై దాడి

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కురుమద్దాలిలో పోలీసులు దాడిచేసి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వచ్చిన సమాచారం మేరకు పామర్రు పోలీసులు స్థానిక పుల్లేరు గట్టుపై జరుగుతున్న జూద శిబిరంపై దాడిచేయగా నలుగురు జూదరులు పట్టుపడ్డారు. వారి నుంచి రూ.2,100ల నగదు, నాలుగు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

బాష్పాంజలి

పూజ్యులు, తరతమ భేదం లేక అందరినీ ఆదరించే సమున్నత వ్యక్తి, మాకు అత్యంత ఆత్మీయులు అయిన కీ॥శే॥ పిన్నమనేని విశ్వేశ్వరరావు గారి ఆకస్మిక మృతికి చింతిస్తూ.. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాం.

VIVAAN HOSPITALS

భవానీ కాంప్లెక్స్, పార్క్‌రోడ్, గుడివాడ.

యాజమాన్యం, సిబ్బంది

అంత్యక్రియలు

కీ॥శే॥ పిన్నమనేని విశ్వేశ్వరరావు గారు

శ్రీ పిన్నమనేని విశ్వేశ్వరరావు గారు జనవరి 6, 2026న స్వర్గస్తులైనారు. ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

అంతిమ సంస్కారాలు

తేదీ : జనవరి 9, 2026

సమయం : ఉ॥ 9.00 గం॥ల నుండి మ॥ 3.00ల వరకు

వేదిక: గాయత్రి నిలయం, 3వ లేన్, రాజేంద్ర నగర్, గుడివాడ, ఆంధ్రప్రదేశ్.

పిన్నమనేని రత్నకుమారి

- డాక్టర్ కృష్ణప్రసాద్ పిన్నమనేని
- డాక్టర్ అరతి పిన్నమనేని
- శశాంక్ పిన్నమనేని
- భవిన్ పిన్నమనేని
- ప్రశాంత్ పిన్నమనేని
- షాలిని పిన్నమనేని
- విహాన్ పిన్నమనేని
- యువాన్ పిన్నమనేని

సంప్రదించండి : 99494 38999

(c) eenadu

ఆవకాయ్ అదిరింది..!


సీఎం చంద్రబాబు, ఈయూ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్..

ఈనాడు, అమరావతి

విజయవాడలోని పున్నమిఘాట్‌లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆరంభమైన ఆవకాయ్-అమరావతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక, సినీ సంగీత విభావరి, తోలుబొమ్మలాట కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కృష్ణానది తీరంలో సాయంత్రం సమయంలో చల్లని గాలులు వీస్తుండగా.. అద్వితీయమైన సంగీతానికి ఆహూతులు తన్మయత్వానికి గురయ్యారు.

అలరించిన మ్యూజికల్ కన్సర్ట్..

తెలుగు సినీ ప్రపంచంలో లక్షల మందిని ఉర్రూత

అలరించిన సినీ గీతాలు.. తోలుబొమ్మల నృత్యాలు

లూగించిన పాత, కొత్త గీతాలను ఆలపించి శ్రోతలను అలరించారు. చెప్పవే చిరుగాలీ.. అంటూ జామర్స్ ఆలపించిన గీతానికి సంగీత ప్రియులంతా స్వరం కలిపారు. ఈ యువ లైవ్‌బ్యాండ్ పాడిన ప్రతి పాటకూ అద్భుతమైన స్పందన ఆహూతుల నుంచి వచ్చింది.

డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు.. ఆవకాయ్ అమరావతి వేడుకలు ప్రారంభోత్సవం సందర్భంగా.. డప్పు వాయిద్య కళాకారులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

దోశ స్టాల్ వద్ద..

సంగీత హోరు

వచ్చే ఆహూతులను ఆహ్వానిస్తూ.. డప్పు కళాకారులు చేసిన ప్రదర్శనలు ఔరా అనిపించాయి. ❖ కార్యక్రమం ఆరంభంలో.. తెలుగు సంప్రదాయ కోలాట నృత్యాన్ని మహిళలు ప్రదర్శించారు.

భారీ తోలుబొమ్మల సయ్యాట..

సాధారణంగా తోలుబొమ్మలంటే చిన్నగా ఉంటాయి. తాజాగా ఆవకాయ్ ఉత్సవాల్లో భాగంగా తీసుకొచ్చిన భారీ తోలుబొమ్మలు.. ఆహూతుల మధ్యలోనే ఉంటూ తమ ప్రదర్శన ఇచ్చాయి. అతిథులను సాదరంగా ఆహ్వానించాయి.

అలరించిన ప్రేమ కథ నాటకం

భవానీపురం, న్యూస్‌టుడే: పున్నమిఘాట్ వద్ద నిర్వహిస్తున్న ఆవకాయ్ అమరావతి కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంటుంది. దీనిలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. ప్రేమ కథ సంగీత నాటకంలో యువతి, యువకుడి ప్రేమ కథను నృత్య ప్రదర్శనగా ప్రదర్శించారు. తెలుగు, హిందీ సినిమా ల్లోని పాటలకు నృత్య కళాకారులు నృత్యాలు చేసి అలరించారు. ఆహుతులు చప్పట్లతో తమ స్పందనను తెలియజేశారు. దాండియా నృత్యం ఆకట్టుకుంది.

కృష్ణమ్మకు హారతి..

కృష్ణమ్మకు హారతి కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం పున్నమి ఘాట్ వద్ద నిర్వహించారు. విజయవాడ దుర్గగుడి ఈవో వి.కె.శీనానాయక్ ఆధ్వర్యంలో ఆలయ స్థానాచార్య శివప్రసాద్‌శర్మ, అర్చకులు శ్రీనివాసశాస్త్రి సహా పలువురు పండితులు ఈ నదీ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.


పున్నమి ఘాట్‌లో ప్రారంభించిన బోట్ హౌస్

మహిళల కోలాటం

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న అధికారులు అజయ్‌జైన్, ఆమ్రపాలి, లక్ష్మీశ

నేడు భవానీద్వీపంలో సందడి

ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆవకాయ్ అమరావతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి భవానీద్వీపంలో కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ద్వీపంలో వేడుకలను జరుపుకొనేందుకు వీలుగా ఏర్పాట్లు సిద్ధం చేశారు. ద్వీపంలో రెండు విధాలుగా కార్యక్రమాలు జరగనున్నాయి. ఒకవైపు సమావేశాలు మరో వైపు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని ఉచితంగా బోటులో ద్వీపంలోకి అనుమతించనున్నారు. పున్నమిఘాట్ వద్ద కార్యక్రమాలు కొనసాగనున్నాయి. - భవానీపురం, న్యూస్‌టుడే

ప్రముఖుల సంభాషణలు.. కథా కాలక్షేపాలు

★ ఉదయం11-11:50 గంటలకు: సినిమాల్లో ప్రతినాయకుడిగా నటించే బాలాజీ విట్టల్‌తో ఎస్.హుస్సేన్ జైదీ, యండమూరి వీరేంద్రనాథ్, సుధీర్ మిశ్రా సంభాషణ ★ మధ్యాహ్నం 12-12:50 గంటలకు: కథ చెప్పే విధానంలో పరిణామం: భారతీయ పురాణాల ప్రయాణం. ★ మధ్యాహ్నం 1-1:50: కథా కాలక్షేపం. సంగీతం, మాటలతో సార్వత్రిక కథలు ★ మధ్యాహ్నం 2:30-3:20: ఓటీటీ యుగంలో సినిమా ★ సాయంత్రం 3:30 నుంచి 4:20 వరకు: అభిలాష నవల నుంచి సినిమా వరకు వల్లి పద్మాంజలితో యండమూరి వీరేంద్రనాథ్, ఎ.కోదండరామిరెడ్డి సంభాషణ

మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ శిబిరం

★ ఉదయం 11:00-11:50- తుహోస్ ఆదిత్య రాయ్‌తో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ★ మధ్యాహ్నం 12-12:50: ప్రముఖ నగాడా వాయిద్యకారులు నాథూలాల్ సోలంకితో నగాడా శిక్షణ ★ మధ్యాహ్నం 1-1:50: ప్రముఖ తోలుబొమ్మలాట కళాకారుడు షమీమ్‌తో తోలుబొమ్మల తయారీలో శిక్షణ ★ మధ్యాహ్నం 2:30-3:20: ప్రఖ్యాత ఫ్రెంచ్ నృత్యకళాకారులు గిల్లెస్ చుయోన్‌తో నృత్య శిక్షణ శిబిరం

పున్నమిఘాట్‌లో సాంస్కృతిక ప్రదర్శనలు

★ సాయంత్రం 5-6గంటలకు: చందన బాల కల్యాణ్ కర్ణాటక, ఆధ్యాత్మిక సంగీత విభావరి ★ సాయంత్రం 6:15-6:45: నాటకీయ కథలు రస ఐక్యం, వనశ్రీరావు రచించిన కూచిపూడి నృత్యం ★ రాత్రి 7-7:50: కథల శబ్దం: సినిమాల్లో సంగీతం, కవిత్వం.. శ్యామ్ రక్షంద జలీల్‌తో ప్రియ సారయ్య, శేఖర్, కాసర్ల సంభాషణ. ★ రాత్రి 8-9:45: మెహ్ఫిల్-ఏ-సుకాన్: అనుభూతినిచ్చే ముషైరా అజర్ ఇక్బాల్, ఇక్బాల్ అష్హర్, ఖుష్బీర్ సింగ్ షాద్, డా. సుస్రత్ మెహదీ, పాయల మురళీకృష్ణ, పాపులర్ మెరుతి, సైఫ్ నిజామి, సర్దార్ సలీమ్ ★ రాత్రి 10-11:30: ఆజరంగ్ హై-ఏవిజి, నిజామీ బంధు(సంగీత విభావరి)

బిల్లులు ఇప్పించాలని గుత్తేదారుల ఆందోళన

ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గుత్తేదారులు, కార్మికులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇంటిగ్రేటెడ్ పనులు చేపడుతున్న ఎన్‌కేజీ సంస్థను పౌరవిమానయాన శాఖ టెర్మినేట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సదరు సంస్థ తమకు రూ.కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని, వాటిని ఇప్పించాలని టెర్మినల్ నిర్మాణ పనుల్లో భాగస్వాములైన చిన్న, మధ్య తరహా గుత్తేదారులు గురువారం ఆందోళన చేపట్టారు. విమానాశ్రయం ఆవరణలోని ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ఎదుట న్యాయం చేయాలని నినాదాలు చేశారు. పనులు చేపట్టిన తమకు మూడు నెలలుగా నగదు చెల్లించకపోవడంతో కార్మికులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. రావాల్సిన బిల్లులు చెల్లించకుండా కొత్త నిర్మాణ సంస్థకు మిగిలిన పనులు అప్పగించినా ముందుకు సాగనివ్వకుండా అడ్డుకుంటామన్నారు. బిల్లులు వెంటనే ఇప్పించాలని రవాణా, వడ్రంగి, రోడ్డు కటింగ్ తదితర గుత్తేదారులు డిమాండ్ చేశారు. స్పందించిన డైరెక్టర్ రామాచారి.. నిర్మాణ సంస్థతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గుత్తేదారులు నిరసన విరమించారు.

జోగి సోదరుల బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు

★ ఈనెల 20న తీర్పు వెలువరించనున్న ఎక్సైజ్ కోర్టు

★ ప్రసాద్ బెయిల్ పిటిషన్ తోసిపుచ్చిన న్యాయాధికారి

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో జోగి రమేష్, రాము, ధారబోయిన ప్రసాద్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విజయవాడ ఎక్సైజ్ కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును ఈనెల 20న ఇవ్వనున్నట్లు న్యాయాధికారి లెనిన్‌బాబు ప్రకటించారు. ★ హాజి, కట్టా రాజు, మిథున్ దాస్, అంత దాస్ బెయిల్ పిటిషన్లపై కౌంటర్లు దాఖలు చేయాలని ప్రాసిక్యూషన్‌ను ఆదేశిస్తూ తదుపరి వాదనలకు 12కు వాయిదా వేశారు. ★ ఇదేకేసులో జినేష్, శిబుల కస్టడీ కోసం సిట్ వేసిన పిటిషన్లపై కౌంటర్ల నిమిత్తం 12కు వాయిదా పడింది. ★ అద్దేపల్లి జనార్దనరావు, జగన్మోహన్‌రావు, తలారి రంగయ్య, సుదర్శన్, బాలాజీ, అల్లాబక్ష్ బెయిల్ పిటిషన్లపై విచారణ 19కి వాయిదా పడింది. ★ తన భార్య గర్భవతి అనీ.. ఈ దృష్ట్యా తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని సుదర్శన్ పిటిషన్ దాఖలు చేశాడు. విచారణ నిమిత్తం శుక్రవారానికి వాయిదా పడింది. ★ జినేష్, శిబు.. గురువారం బెయిల్ పిటిషన్లు ఫైల్ చేశారు. నోటీసుల నిమిత్తం 19కి వాయిదా వేశారు.

అంతర్జాతీయ యోగా క్రీడాకారుడికి అభినందన

ధీరజ్ శ్రీకృష్ణను అభినందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ క్రీడలు: రాంచీలో ఇటీవల జరిగిన 50వ జాతీయ సబ్ జూనియర్, జూనియర్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి, కాంస్య పతకాలు కైవసం చేసుకుని రాష్ట్ర ఖ్యాతి ఇనుమడింపజేసిన దేవరాజుగట్టు ధీరజ్ శ్రీకృష్ణను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. ధీరజ్ శ్రీకృష్ణ తన కుటుంబ సభ్యులతో గురువారం నగరంలోని మంత్రి విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. ధీరజ్ శ్రీకృష్ణకు శాలువాకప్పి అభినందించారు. భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతిభగల క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు.

కాలం మారినా.. కమ్యూనిజం, మార్క్సిజం సుస్థిరం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా ఏడో రోజు గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై మూడో సభగా విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన పుస్తకాల ఆవిష్కరణ నిర్వహించారు. ప్రపంచంలో పరిస్థితులు ఎంత మారినా కమ్యూనిజం, మార్క్సిజం చిరస్థాయిగా ఉంటాయని వక్తలు అభిప్రాయపడ్డారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆర్బీ రామారావు రచించిన 'శత వసంతాల అరుణ పథం', దేవరాజు మహారాజు రచించిన 'మానవ చరిత్ర ఎక్కడ ప్రారంభమైంది', నిశ్శంక రచించిన 'కార్ల్ మార్క్స్ జీవిత సంగ్రహం' పుస్తకాలను ఆవిష్కరించారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి.హరినాథరెడ్డి 'శతవసంతాల అరుణ పథం'ను పరిచయం చేస్తూ.. కమ్యూనిస్టులు దేశానికి చేసిన సేవలను సమగ్ర సమాచారం ఈ గ్రంథంలో ఉందన్నారు. ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ డా. దేవరాజు మహారాజు రచనను పరిచయం చేశారు. కార్పొరేట్ యుగంలో శాస్త్ర విజ్ఞానం వాణిజ్యీకరణగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచార్య సి.నరసింహారావు 'కార్ల్ మార్క్స్ జీవిత సంగ్రహం'ను పరిచయం చేస్తూ.. మార్క్సిజానికి వైఫల్యం లేదని, అమలులోనే లోపాలున్నాయని చెప్పారు. విశాలాంధ్ర డిప్యూటీ జనరల్ మేనేజర్ మనోహర్ నాయుడు వందన సమర్పణ చేశారు.

కార్ల్‌మార్క్స్ జీవిత సంగ్రహం పుస్తక ఆవిష్కరణ చేస్తున్న హరినాథరెడ్డి, శర్మ తదితరులు

ఏపీ ఐకాస రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేడు

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఈ నెల 9వ తేదీ శుక్రవారం ఉదయం నగరంలోని ఏపీ రెవెన్యూ భవన్‌లో నిర్వహించనున్నట్లు ఐకాస ఛైర్మన్, సెక్రటరీ జనరల్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఫిబ్రవరి 5న విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించనున్న ఏపీ ఐకాస నాలుగో రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ప్రచార పత్రాల ఆవిష్కరణ ఉంటుందని వారు పేర్కొన్నారు.

కథల నేర్పరి.. మునిపల్లె రాజు

మాట్లాడుతున్న వీరలక్ష్మి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాఠకుల మనసులను సున్నితంగా స్పృశిస్తూ, వారిలోని మానవీయ విలువలను తట్టి లేపేందుకు కథలను సాధనంగా వాడుకున్న నేర్పరి.. మునిపల్లె రాజు అని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి కొనియాడారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా ఏడో రోజు గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై మొదటి కార్యక్రమంగా మునిపల్లె రాజు శత జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కథా రచన పరంగా మునిపల్లె రాజు సంప్రదాయ అభిమాని అయినప్పటికీ.. వాటిలోని మూలాలను ఆధారం చేసుకుని మూఢాచారాలను వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని చెప్పారు. సభాధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మునిపల్లె రాజు తెలుగు సాహిత్యంపై తనదైన ముద్ర వేశారన్నారు. సాహితీ సంపాదకులు కట్టా వెంకట దయానంద్ మాట్లాడుతూ.. ఆధునిక తెలుగు పాఠకులకు మ్యాజిక్ రియలిజం కథల తీరును పరిచయం చేశారన్నారు. కొప్పర్తి రాంబాబు కథలు స్వాతంత్ర్యం అనంతర కాలంలోని సామాజిక పరిణామాలను ప్రతిబింబిస్తాయని చెప్పారు.

సినిమాల్లో విజయాలకే విలువ

ప్రసంగిస్తున్న విజయకుమార్, వేదికపై కోదండరామిరెడ్డి, యండమూరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఆరో సభగా 'యండమూరి-కోదండరామిరెడ్డి సినీ అనుభవాల జుగల్‌బందీ' కార్యక్రమం నిర్వహించారు. ఎమెస్కో సంస్థ అధినేత విజయకుమార్ స్వాగతం పలికారు. క్లిష్టమైన అంశాలను సరళంగా, హృద్యంగా చెప్పగల కథారచయిత యండమూరి వీరేంద్రనాథ్ ప్రత్యేకత అన్నారు. పాపులర్ నవలలను హిట్ సినిమాలుగా మలచిన దర్శకుడు కోదండరామిరెడ్డి అని ప్రశంసించారు. ఈ సందర్భంగా యండమూరి, కోదండరామిరెడ్డి.. 'అభిలాష' సహా తమ కలయికలో వచ్చిన చిత్రాల అనుభవాలను శ్రోతలతో పంచుకున్నారు. సినిమా విఫలమైతే కొంత బాధ కలిగినా.. త్వరగా తేరుకుంటామని కోదండరామిరెడ్డి తెలిపారు. 'వేట' సినిమా పరాజయం ముందే ఊహించామన్నారు. 'అభిలాష'లోని 'సందెపొద్దుల కాడ సంపెంగ నవ్వింది' పాట మొదట వద్దనుకున్నా.. ఆ తర్వాత సూపర్‌హిట్ అయిందన్నారు. యండమూరి మాట్లాడుతూ.. నవలను సినిమాగా మార్చడాన్ని దర్శకుడికే వదిలేయడమే మంచిదన్నారు. కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు వేర్వేరుగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. సినీ రంగంలో కేవలం విజయవాలకే విలువ ఉంటుందని, వైఫల్యాల తర్వాత ఎదురయ్యే పరిస్థితులను కోదండరామిరెడ్డి ప్రస్తావించారు.

విమర్శ లక్ష్యం.. దిశానిర్దేశం

మాట్లాడుతున్న చంద్రశేఖరరెడ్డి, వేదికపై ప్రతినిధులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పుస్తక మహోత్సవంలో భాగంగా గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై రెండో సభగా 'పాతికేళ్ల సాహిత్య విమర్శ'పై చర్చా గోష్ఠి నిర్వహించారు. ప్రముఖ విమర్శకుడు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ.. సమాజం, సాహిత్యం, సాహిత్య విమర్శలు పరస్పర ఆధారితమని పేర్కొన్నారు. విమర్శ కూడా విమర్శకు నిలబడే స్థాయిలో ఉండాలని స్పష్టం చేశారు. గత పాతికేళ్లలో తెలుగులో సుమారు 500 సాహిత్య విమర్శ గ్రంథాలు వెలువడ్డాయని, మార్క్సిస్టు, విప్లవాత్మక విమర్శ శైలి ఇంకా కొనసాగుతోందని తెలిపారు. పుస్తక మహోత్సవ సంఘం అధ్యక్షుడు టి.మనోహర్ నాయుడు సభకు స్వాగతం పలికారు. చినుకు పత్రిక సంపాదకుడు నండూరి రాజగోపాల్ అధ్యక్షత వహించారు. గుంటూరు లక్ష్మీ నరసయ్య ప్రాంతీయ, అస్తిత్వ స్పృహతో వచ్చిన విమర్శలు కొత్త కోణాలను ఆవిష్కరించాయని అన్నారు. తెలకపల్లి రవి విమర్శను అర్థం చేసుకోవడం సులభం కాదని, సృజనాత్మక ప్రక్రియను కొలతలతో మాపడం సాధ్యమా అన్నదే ప్రశ్న అని వ్యాఖ్యానించారు.

రచయితలకు చక్కటి అవకాశం వికీపీడియా

పుస్తకావిష్కరణలో నారాయణరావు, కళాసాగర్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: రచయితల రచన శైలిని పెంపొందించుకోవడానికి వికీపీడియా ఒక చక్కటి అవకాశమని జి.ఆర్.కె. పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు అన్నారు. గురువారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో 36వ విజయవాడ పుస్తక మహోత్సవంలో వికీపీడియా స్టాల్ నిర్వాహకుల ఆధ్వర్యంలో 'వికీపీడియా గురించి మీకు తెలుసా' అనే పుస్తక ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం నారాయణరావు మాట్లాడుతూ.. వికీపీడియా ద్వారా మనం రాయాలనుకున్న రచనలను రాయవచ్చని, దీనికి నిర్వాహకులు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. శిక్షణ తరగతులు పూర్తిగా ఉచితమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫెసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 90040 84875

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీమతి బిట్రా మార్గరెట్, భర్త: బి.విజయకుమార్, టి.ఎఫ్.3, శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ, డోర్ నెం.14-99, వెలగపూడివారి వీధి, యనమలకుదురు, విజయవాడ-520007, 2) శ్రీ బిట్రా విజయకుమార్, తండ్రి: బి.సాంబశివరావు, టి.ఎఫ్.3, శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ, డోర్ నెం.14-99, వెలగపూడివారి వీధి, యనమలకుదురు, విజయవాడ-520007. వారు డిమాండ్ నోటీసు తేది.05-07-2021 ప్రకారం తేది.05-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.47,76,187/- (అక్షరాల నలభై ఏడు లక్షల డెబ్బై ఆరు వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.06.07.2021 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది: 19-02-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ పరిధి, పెనమలూరు మండలం, యనమలకుదురు, తాడిగడప, డొంక రోడ్డు, సమీప డోర్ నెం.12-1, ఆర్‌యస్ నెం.104/3, 4లో 88.66 చ॥గ॥లు లేదా 74.131 చ॥మీ॥ల విస్తీర్ణంలో గల ఇల్లు శ్రీమతి బిట్ర మార్గరెట్, భర్త: బి.విజయ కుమార్ గారికి చెందినది. (రిజిస్ట్రర్డ్ డాక్యుమెంట్ నెం.6720/2015, తేది.19-10-2015, పటమట ఎస్ఆర్‌ఓ ప్రకారం). హద్దులు: తూర్పు: కండ్లగుంట వెంకటేశ్వర రెడ్డి గారి ఆస్తి-21.0 అ॥లు, దక్షిణం: సబిగారు, సీత గార్ల ఆస్తి-38.0 అ॥లు, పడమర: పంచాయితీ రోడ్డు-21.0 అ॥లు, ఉత్తరం: ఇతరుల ఆస్తి-38.0 అ॥లు.

రిజర్వు ధర : రూ.55,00,000/- ధరావత్తు : రూ.5,50,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 19-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

అస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:09-01-2026 నుండి 18-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 08-01-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కుటుంబ కథాచిత్రమ్..!

ఈనాడు - అమరావతి

పిల్లల విక్రయాలతోనే కుటుంబానికి ఆదాయం

★ ప్రియాంక కుటుంబం అందరిపై దిల్లీలో కేసులు

★ తప్పించుకుని ఉత్తరాఖండ్‌కు పరారైన నిందితురాలు

పిల్లల విక్రయాల ద్వారా వచ్చే సొమ్మే ఆ కుటుంబానికి ఆదాయం.. ఆ డబ్బుతో విలాస జీవితం.. ఒకరు.. ఇద్దరు కాదు.. యావత్ కుటుంబంలో అందరూ విక్రయాల కేసుల్లో నిందితులే.. ఒకరు మినహా అందరూ ప్రస్తుతం జైళ్లలోనే ఉన్నారు.. ఇదీ శిశు అమ్మకాల కేసులో దిల్లీ ముఠా కీలక సూత్రధారి ప్రియాంక కుటుంబ నేపథ్యం. ప్రియాంకను అదుపులోకి తీసుకునేందుకు విజయవాడ నుంచి దిల్లీ వెళ్లిన ప్రత్యేక బృందం.. ఆమె మూలాలు తెలుసుకుని వెళ్లే సరికే త్రుటిలో తప్పించుకుని పరారైంది. నిందితురాలిని పట్టుకునేందుకు నగరం నుంచి మరో బృందం కూడా వెళ్లనుంది.

కుటుంబమంతా జైలులోనే..

ప్రియాంకకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. ఆమె దిల్లీతోపాటు యూపీలోని మీరట్‌లోనూ నివాసం ఉంటున్నట్లు గుర్తించారు. దిల్లీ సబర్బన్, యూపీలోని శివారు గ్రామాల నుంచి పిల్లల్ని తీసుకుని వివిధ ప్రాంతాల్లోని ముఠాలకు విక్రయిస్తుంది. ఈమెపై దిల్లీలోని పశ్చిమ విహార పోలీసు స్టేషన్, హరియాణాలోని ఫరీదాబాద్ స్టేషన్లతోపాటు విజయవాడలో మూడు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఇది ఒక ఎత్తైతే.. ప్రియాంక తల్లి, సోదరి, తమ్ముడిపై దిల్లీలోని బేగంపూర్ స్టేషన్‌లో పిల్లల విక్రయాల కేసులు నమోదయ్యాయి. అక్కడి పోలీసులు వీరిని అరెస్టు చేశారు. తల్లి దేవకి, సోదరి ప్రియ దిల్లీలోని మండాలి జైలులో, సోదరుడు పీయూష్ తీహార్ కారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు.

దిల్లీ నుంచి ఉత్తరాఖండ్‌కు..

ఈ కేసులో దిల్లీకి చెందిన కిరణ్‌శర్మ అరెస్టు అయినప్పటి నుంచి ప్రియాంక తప్పించుకు తిరుగుతోంది. దిల్లీలో ఆమె ఇంటికి వెళ్లిన పోలీసులకు.. అక్కడి నుంచి మకాం మీరట్‌కు మార్చినట్లు గుర్తించారు. ఆపై మీరట్ వెళ్లేసరికి గంట ముందు ఆమె, భర్త బయటకు వెళ్లిపోయినట్లు తేలింది. దీంతో ఇంట్లో ఉన్న ఆమె అత్తమామలకు నోటీసులు ఇచ్చారు. నిందితురాలు మీరట్ నుంచి ఉత్తరాఖండ్ పారిపోయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అక్కడ బృందానికితోడు మరొకటి విజయవాడ నుంచి పంపనున్నట్లు తెలిసింది. పిల్లల అమ్మకాలతో వచ్చే ఆదాయంతో ప్రియాంక విలాస జీవితం గడుపుతోంది. కాలు బయటపెడితే కారు ఉండాల్సిందే. బాయ్‌ఫ్రెండ్స్‌నూ మార్చేస్తుందని దర్యాప్తులో తేలింది. నిందితురాలి బ్యాంకు ఖాతాలు, లావాదేవీలను విశ్లేషిస్తున్నారు.

దొరికిన నూరి ఆచూకీ...

ముంబయి ముఠా కింగ్‌పిన్ అయిన కవిత సహాయకురాలు నూరి ఆచూకీని పోలీసులు గుర్తించారు. ముంబయి శివారు థానేలో ఉన్నట్లు తేలింది. ఈమెను కూడా ఒకట్రెండు రోజుల్లో అదుపులోకి తీసుకునే వీలుంది. ఈమె రెండు సార్లు పిల్లల్ని తీసుకుని విజయవాడ వచ్చి సరోజినికి అప్పగించింది. కవిత తరఫున నూరి కొరియర్‌గా వ్యవహరించినట్లు తేలింది. ముంబయిలో అరెస్టు అయిన కవితను గురువారం విజయవాడకు తీసుకొచ్చి కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించారు.

అంతరాలయ దర్శనంపై నియంత్రణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భక్తుల రద్దీ దృష్ట్యా వారాంతపు సెలవు, ముఖ్య పర్వదినాల్లో అంతరాలయ దర్శనాన్ని నియంత్రిస్తున్నట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్ర, శని, ఆదివారాలు, పర్వదినాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు అంతరాలయం దర్శనం నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.500 అంతరాలయ దర్శనం టికెట్ల విక్రయాలు ఉండవని తెలిపారు. భక్తులు మార్పులను గమనించి సహకరించాలని కోరారు.

సత్యవర్ధన్‌పై దాడి కేసులో.. నిందితుల బెయిల్ పిటిషన్లపై 12న తీర్పు

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై తీర్పును 12న వెలువరించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రకటించింది. నిందితులు తేలప్రోలు రాము, రామాంజనేయులు, కొమ్మా కోట్లు, వజ్రకుమార్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై గురువారం వాదనలు ముగిశాయి. వీటిపై తీర్పు సోమవారం వెలువడనుంది. పటమట స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజిని కోర్టు ముందుంచాలని వేసిన పిటిషన్‌పై కూడా వాదనలు పూర్తి అయ్యాయి. దీనిపైనా ఉత్తర్వుల కోసం 12వ తేదీకి వాయిదా వేశారు. గత నెలలో కోర్టు వాయిదాకు హాజరుకాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిన వంశీని సోమవారం కోర్టు హాజరుకు తిరిగి సమన్లు జారీ అయ్యాయి.

ఆ ఇద్దరి ఆచూకీ దొరకలే

★ ఎండీఎంఏ కేసులో గ్రీష్మ, రాజేష్‌ల కోసం గాలింపు

ఈనాడు - అమరావతి: ఎండీఎంఏ కేసులో ఇంజినీరింగ్ విద్యార్థిని గ్రీష్మ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. గుడివాడకు చెందిన గ్రీష్మ దొరికితేనే అసలు సరఫరాదారులు ఎవరనే విషయం వెలుగులోకి వచ్చే వీలుంది. ఈమె నుంచే ఇటీవల అరెస్టు అయిన ఇంజినీరింగ్ విద్యార్థి మహేష్‌రెడ్డికి సరఫరా అయినట్లు దర్యాప్తులో బయటకు వచ్చింది. ఇద్దరూ బెంగళూరులో బీటెక్ చదువుతున్నారు. గ్రీష్మ నుంచి డ్రగ్స్ తీసుకుని యూపీఐ ద్వారా డబ్బులు చెల్లించేవాడని పోలీసులు గుర్తించారు. ఈమె ఫోన్‌పై పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల గుడివాడలో ఆతర్వాత హైదరాబాద్, బెంగళూరులో టవర్ లొకేషన్ చూపించింది. ఆతర్వాత నుంచి ఫోన్ స్విచాఫ్ చేసింది. ఈ కేసులో మాచవరం స్టేషన్ నుంచి పరారైన నిందితుడు రాజేష్ కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. ఇతని కోసం నెల్లూరు, హైదరాబాద్‌లో ప్రత్యేక బృందం గాలిస్తోంది.

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
శుక్రవారం జనవరి 9, 2026

జ్యోతి వెలిగించి ఉత్సవాలను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు, ఈయూ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్, మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ చిన్ని, పొడపాటి తేజస్వి, నూకసాని బాలాజీ

తరలివచ్చిన ప్రజానీకం

ఆనందాల వెల్లువ.. కావలసినంతోయ్!

కృష్ణా తీరంలో ఆహ్లాద కెరటాలు..

ఆవకాయ్-అమరావతి ఉత్సవాలకు శ్రీకారం

కృష్ణమ్మకు హారతులు



వెయ్.. చిందెయ్..



అంబరమే మురిసేలా..

వీనుల విందు..

కృష్ణా నదీ తీరంలో 'ఆవకాయ్-అమరావతి' వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యుత్తు దీపాల వెలుగులతో పున్నమిఘాట్ కొత్త శోభ సంతరించుకుంది. పిల్లలు, పెద్దలు కలిసి.. భారీగా తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. జామర్స్ లైవ్ బ్యాండ్ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. సినిమా పాటలతో వీక్షకులను ఉర్రూతలూగించారు. భారీ తోలుబొమ్మల సయ్యాట, డప్పు వాయిద్య కళాకారుల ప్రదర్శనలతో పండగ వాతావరణం నెలకొంది. ప్రారంభ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అతిథులకు పర్యాటకశాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాజస్థాన్ నుంచి వచ్చిన కళాకారుల నగాడా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పున్నమిఘాట్‌లో ఏర్పాటు చేసిన కృష్ణా హారతిని ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజాప్రతినిధులంతా కలిసి తిలకించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను ముఖ్యమంత్రి పరిశీలించి హౌస్ బోట్‌లను ప్రారంభించారు. **- ఈనాడు, ఈనాడు డిజిటల్, అమరావతి**
- భవానీపురం, న్యూస్‌టుడే

ప్రతి నగరంలోనూ పర్యాటక ఉత్సవాలు

అభివృద్ధి, సంక్షేమంతో పాటు సినిమా, సంస్కృతి, కళలను కూడా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సర్క్యులేషన్ ఆఫ్ మనీ ఉండాలంటే పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలోనే చెప్పారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకే 'ఆవకాయ్..అమరావతి' వేడుకలు నిర్వహిస్తున్నాం. వైజాగ్‌లో బీచ్ ఫెస్టివల్, విజయవాడలో అమరావతి ఉత్సవ్ ఇప్పటికే నిర్వహించాం. రాష్ట్రంలోని ప్రతి నగరంలోనూ ఇలాంటి ఉత్సవాలు నిర్వహిస్తాం. కృష్ణమ్మకు జలహారతిని మళ్లీ 2019 తర్వాత ఇప్పుడు ఆరంభించాం. **-కేశినేని శివనాథ్, ఎంపీ**

పర్యాటకంలో రూ.19వేల కోట్ల పెట్టుబడులు

పర్యాటక రంగంలో దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలపాలని ప్రయత్నిస్తున్నాం. టూరిజం పాలసీ తీసుకొచ్చాం. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఒక్క పర్యాటక రంగంలోనే రూ.19 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. ఇప్పటికే చాలా మంది పనులు ప్రారంభించారు. పర్యాటకశాఖ హోటళ్లు రూ.20కోట్ల లాభాల్లో నడుస్తున్నాయి. ఎక్కడ వీలైతే అక్కడ హౌస్ బోట్లు, ఫ్లోటింగ్ బోట్లు నడుపుతాం.

-నూకసాని బాలాజీ, ఏపీ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్

నేనొచ్చేశా.. నవ్వించేశా..

ఫ్లెమింగో.. తోలుబొమ్మలాట

ముచ్చటైన బొమ్మ.. మురిపించెనమ్మ..

ఆహార స్టాళ్ల వద్ద సందడే సందడి...

స్వచ్ఛంద సేవకుల పాత్ర ప్రశంసనీయం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గమ్మ దర్శనానికి వస్తున్న భక్తులకు పలువురు సేవకులు లాభాపేక్ష లేకుండా సేవలు అందిస్తున్నారు. ఆన్‌లైన్ కౌంటర్లు, అన్నప్రసాద పంపిణీ, ఆలయ ప్రాంగణం, కానుకల లెక్కింపు, క్యూలైన్ల వద్ద సేవలు చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. క్యూలైన్లు, లిఫ్టుల వద్ద వారు భక్తులను క్రమ మార్గంలో పంపించడం, దేవస్థానం అందిస్తున్న సేవలపై అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం పని చేస్తున్న సేవకులకు సీవీ రెడ్డి ఛారిటీస్‌లో వసతి కల్పించడంతోపాటు వారు ఆలయ ప్రాంగణం చేరడానికి ప్రత్యేకంగా దేవస్థానం బస్సు సౌకర్యం ఉందన్నారు. స్వచ్ఛంద సేవ చేయడానికి వచ్చే భక్తులు ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని దేవస్థానం ఈవో శీనానాయక్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్లో https:///durgamalleswaraswamy.com వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our VIJAYAWADA-1 TOWN BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT S	50	6,000	3,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000
TT C	30	30,000	9,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr. K.SRINIVASA RAO,** for further details.
Mobile Nos: 80085-38750, 85005-73881, Land Line: 0866 -2427171, 2421717

చేజారితే ప్రమాదం.. తిరిగొస్తుందా ప్రాణం..

కదులుతున్న బస్సులో ఫుట్‌బోర్డు ప్రయాణం ఎంతో ప్రమాదకరమైంది. కొందరు విద్యార్థులు, యువత ఏమాత్రం భయం లేకుండా వేలాడుతూ ప్రయాణిస్తున్నారు. రద్దీ సమయాల్లో ఆయా మార్గాల్లో సిటీ బస్సుల సంఖ్య పెంచాలని విద్యార్థులు కోరుతున్నారు.

-ఈనాడు, అమరావతి

అక్షర నిధి.. అపూర్వమది!

ఈనాడు డిజిటల్, అమరావతి: విజయవాడ పుస్తక మహోత్సవం.. ఏడో రోజైన గురువారం భారీగా తరలివచ్చిన పుస్తక ప్రేమికులతో సందడిగా సాగింది. జనవరి 2న ప్రారంభమైన పుస్తక ప్రదర్శన 12తో ముగియనుంది. ముగింపు సమయం దగ్గర పడుతుండటంతో పుస్తక ప్రియులు అధికంగా వస్తున్నారు. మిగిలిన అయిదు రోజుల్లో మరింత మంది వచ్చే వీలుంది. ప్రతి స్టాల్ వద్ద.. తమకు నచ్చిన పుస్తకం కోసం సందర్శకులు వెతుకుతున్నారు. అందుబాటులోని పుస్తకాల్లో పేజీలు తిరగేసి.. తమ అభిరుచికి తగిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో వృత్తాకారంలో 200కు పైగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో భక్తి, చరిత్ర, ఆరోగ్య తదితర అన్ని రకాల పుస్తకాలు ఒకే చోట ఉండటంతో ఆసక్తిగా తిలకించారు.



పుస్తకాలను పరిశీలిస్తున్న ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ తదితరులు

పెద్ద పండక్కి..

ప్రయాణం ప్రయాసే!

హైదరాబాద్‌కు అరకొరగా బస్సుల కేటాయింపు

ఈనాడు, అమరావతి

పెద్ద పండగ కోసం పొరుగు రాష్ట్రాల నుంచి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి ప్రయాణ కష్టాలు తప్పేలా లేవు. అధికారులు అరకొరగానే బస్సులు కేటాయిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, మచిలీపట్నం వచ్చే వారు అధికంగా ఉన్నా బస్సులు ఆ స్థాయిలో లేవు. దీంతో ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి ప్రయాణికులకు ఇక్కట్లు తప్పేలా లేవు.

35 బస్సులతో ఎలా..?

★ సంక్రాంతి అంటే హైదరాబాద్ నుంచి జనం పోటెత్తుతారు. కొన్నేళ్ల కిందట దాదాపు 150 ప్రత్యేక బస్సులు నడిపేవారు. ఇటీవల వరకు 18 బస్సులే కేటాయిస్తున్నట్లు అధికారులు చెప్పుకొచ్చారు. గురువారం ఆ సంఖ్య కొద్దిగా పెంచి 24 కేటాయిస్తున్నట్లు చెబుతున్నారు. చెన్నై, బెంగళూరుకు ఐదారు సర్వీసులే ఉన్నాయి. ★ హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వచ్చేవారి కోసం 11 కేటాయించారు. రెండేళ్ల కిందట వరకు 70 బస్సులు నడిపేవారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 35 బస్సులతో సంక్రాంతిని సర్దేయాలన్నది ఆర్టీసీ అధికారుల ఆలోచన. ★ టీఎస్‌ఆర్టీసీ నుంచి పెద్ద సంఖ్యలో బస్సులు కేటాయిస్తున్నారు. కానీ ఏపీఎస్‌ఆర్టీసీ కంటే టీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల రేటు 50శాతం అదనం. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఏపీఎస్‌ఆర్టీసీలో టికెట్ రేటు రూ.450 ఉంటే టీఎస్‌ఆర్టీసీలో రూ.675. ★ ఉన్న బస్సుల్లో ఎక్కువ హైదరాబాద్‌కు కేటాయిస్తే పండగకు వచ్చే అంతర్రాష్ట్ర ప్రయాణికులకు, స్త్రీ శక్తి పథకం లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పవన్న కోణంలో అధికారులు ఉన్న బస్సులు సర్దుబాటు చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర.. రాయలసీమ ఫుల్

★ జనవరి 9, 10 తేదీల నుంచి సెలవులు మొదలవుతున్న నేపథ్యంలో 9 నుంచి 12వ తేదీ వరకు వైజాగ్‌కు 37 బస్సులు, రాయలసీమకు 33 బస్సులు కేటాయించారు. ★ ఈ బస్సుల్లో గురువారానికే రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం ఆయా ప్రాంతాలకు వెళ్లేవారి కోసం మరిన్ని బస్సులు కావాల్సి ఉంది. రాయలసీమ, ఉత్తరాంధ్రకు చెందిన విద్యార్థులు, వివిధ పనుల కోసం వలస వచ్చిన వారు విజయవాడలో ఎక్కువగా ఉన్నారు. ★ 'డిమాండ్‌ను బట్టి స్థానిక సర్వీసులు పెంచుతాం. రాష్ట్రం నలుమూలలకు విజయవాడ నుంచి రిజర్వేషన్ లేకుండా తిరిగే బస్సులు కూడా ఉన్నాయి. హైదరాబాద్ బస్సుల విషయమై ఉన్నతాధికారులకు నివేదిస్తా' అని పీఎన్‌బీఎస్ డిప్యూటీ సీటీఎం సూర్యపవన్‌కుమార్ తెలిపారు.

10న సిద్ధార్థ స్వర్ణోత్సవాలకు సీఎం చంద్రబాబు రాక

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవాలను ఈ నెల 10న మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేశ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అధీకృత అధికారి, జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచి ఆఫీస్: **విజయవాడ-2** (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **07 జనవరి 2026**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. కోట విజయ బాబు, తండ్రి: ఆల్ఫ్రెడ్ కోట, నివాసం:హెచ్.నెం. 8-5-41, టి.ఎస్.పి వీధి, వించిపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా-520001. **2. కోట సంజయ్ బాబు,** తండ్రి: ఆల్ఫ్రెడ్ కోట, నివాసం: హెచ్.నెం. 9-128, వాటర్ ట్యాంక్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా - 521108. **3. తవ్వ మణికుమార్,** తండ్రి: కామేశ్వర రావు, నివాసం: హెచ్.నెం. 16-3-37 జి+3, కొత్త సుబ్బారావు వీధి, రైల్వే స్టేషన్, [illegible] విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా-520003.	ఋణ ఖాతా నెం. **VIJA9TF1803290017** ద్వారా **రూ. 36,43,396/-** (అక్షరాలా ముప్పై ఆరు లక్షల నలభై మూడు వేల మూడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేదీ: 09-10-2025**

[illegible]

తేది: 07.01.2026 ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

[illegible] బ్రాంచి ఆఫీస్: విజయవాడ-4 [illegible] 07 జనవరి 2026న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
[illegible]	ఋణ ఖాతా నెం. **VIJA4TF1603260001** ద్వారా **రూ. 33,02,747/-** [illegible] **డిమాండ్ నోటీసు తేదీ: 25-01-2023**

[illegible]

తేది: 07.01.2026 ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

[illegible] 07 జనవరి 2026న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
[illegible]	ఋణ ఖాతా నెం. **VIJA2TF1302280003** ద్వారా **రూ. 79,36,763/-** [illegible] **డిమాండ్ నోటీసు తేదీ: 09-10-2025**

[illegible]

తేది: 07.01.2026 ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

విజేతలతో ప్రిన్సిపల్ వంశీకిరణ్, పద్మజ సుజుకీ ఏవో మీనా కేతన్, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, అధ్యాపకులు

ముగ్గులకు రంగులు అద్దుతున్న విద్యార్థినులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా కంచికచర్ల మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనాడు-ఈఎఫ్ఎం 91.9 ఆధ్వర్యంలో గురువారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. రంగు రంగుల ముగ్గులతో కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నేటితరం విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ టి. వంశీ కిరణ్ అన్నారు. విద్యార్థినులు పి. జయశ్రీ- జి. దివ్యశ్రీ (మొదటి), ఆర్. సౌమ్య- ఎ. రీతిక (ద్వితీయ), బి. సింధు- వి. సులోచన (తృతీయ) బహుమతులు సాధించారు. విజేతలకు పద్మజ సుజుకీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. మీనాకేతన్, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ టి. వంశీకిరణ్‌లు బహుమతులు అందజేశారు. మిగిలిని విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్‌గా డైమండ్ నెస్ట్, సపోర్ట్ స్పాన్సర్‌గా పద్మజా సుజుకీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించారు.

91.9 FM Mee FM VIJAYAWADA

క్రెడిట్ కార్డులు హ్యాక్ చేసి లావాదేవీలు

రెండు రోజుల్లో రూ.2.37 లక్షలు మాయం

విజయవాడ నేరవార్తలు: ఒక ఉద్యోగికి తెలియకుండా అతని క్రెడిట్ కార్డుల ద్వారా రూ. 2.37 లక్షల లావాదేవీలు నిర్వహించినట్లు విజయవాడ సైబర్ క్రైం పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. జగ్గయ్యపేటలో పని చేసే ఒక ప్రభుత్వ ఉద్యోగికి రెండు క్రెడిట్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా ఈ నెల 5, 6 తేదీల్లో ఆయనకు తెలియకుండానే లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీనిపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు. సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైల్ ద్వారా అతని చరవాణిని హ్యాక్ చేసి, క్రెడిట్ కార్డుల సమాచారం తస్కరించి లావాదేవీలు జరిపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

APSRTC పల్లె వెలుగు

టెండరు ప్రకటన

జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి, విజయవాడ నందు ప్రతిరోజు తమ సొంత ఖర్చుతో క్యాంటీన్ నడుపుటకు అనుభవము, ఆసక్తి గల క్యాటరింగ్ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి, విద్యాధరపురం మరియు Dy. CPM/VJA జోన్ వారి కార్యాలయములలో తేది.09-01-2026 నుండి తేది.23-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.24-01-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి, విద్యాధరపురం వారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ https://www.apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఏ సమయములోనైనా, ఎట్టి కారణము చూపకుండా టెండర్లు [illegible] APSRTC [illegible]

నెం.P1/122(01)/2025-ZSTC/VJA, తేది:08-01-2026 [illegible]

ఇంటర్మీడియట్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను (ఐపీఈ)-2026 విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జి. లక్ష్మీశ ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు వొకేషనల్ ప్రయోగ పరీక్షలు, ఫిబ్రవరి ఒకటి నుంచి పదో తేదీ వరకు సాధారణ ప్రయోగ పరీక్షలు, ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు థియరీ పరీక్షలు ఉంటాయన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 36,734 మంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 39,534 మంది.. మొత్తం 76,268 మంది పరీక్షలకు హాజరుకానున్నట్టు వెల్లడించారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఇందుకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, స్టోరేజీ పాయింట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. పరీక్షా పత్రాల తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బందోబస్తు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.

'నో సెల్ ఫోన్ జోన్'గా పరీక్ష కేంద్రాలు :

అన్ని పరీక్షా కేంద్రాలు 'నో సెల్ ఫోన్ జోన్'గా ఉంటాయని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్తు ఉండేలా చూడాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని, పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. ప్రభాకరరావు, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, డీఈసీ సభ్యులు జి. ఝాన్సీ, ఎన్. వెంకటరావు, జి. వెంకటరమణ, కె. విష్ణుకాంత్, డీఈవో ఎల్. చంద్రకళ, డీఎంహెచ్‌వో ఎం. సుహాసిని, ఆర్టీసీ అధికారి టి. సాయిచరణ్‌తేజ, తపాలా, విద్యుత్తు, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

[illegible] బ్రాంచి ఆఫీస్: విజయవాడ-3 [illegible] 07 జనవరి 2026న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
[illegible]	ఋణ ఖాతా నెం. **VIJA9TF1403250001** ద్వారా **రూ. 48,61,522/-** [illegible] **డిమాండ్ నోటీసు తేదీ: 09-10-2025**

[illegible]

తేది: 07.01.2026 ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మహిళలకు రక్షణగా పోలీస్ వ్యవస్థ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినుల చెక్క భజన నృత్యం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మహిళలు భయపడవద్దని రక్షణగా పోలీస్ వ్యవస్థ ఉందని నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు అన్నారు. వివిధ రూపాల్లో నేరాలు చేసే వారికి కఠినమైన శిక్షలుపడే వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు. తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మహిళా ఫెస్ట్ గురువారం ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలకే విద్యార్థినులు, మహిళలు తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. మహిళల కంటే పురుషుల్లో ఆత్మహత్యల శాతం ఎక్కువగా ఉందని, వీటికి ప్రధాన కారణం ఆర్థిక సమస్యలేనన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తరుణీ తరంగాలు ఉపాధ్యక్షురాలు విద్యాకన్నా మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలతో పోలిస్తే మహిళల్లో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగిందని, అంతరిక్షంలో దూసుకుపోతున్నారని ఇది మహిళాభివృద్ధికి సంకేతమన్నారు. అమరావతి బాలోత్సవం అధ్యక్షుడు ఎస్పీ రామరాజు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత, తరుణీ తరంగాల అధ్యక్ష, కార్యదర్శులు రావి శారద, డి. రమాదేవి, వి. శ్రీదేవి, ఉషారాజా, ఉషారాణి, అనీషా, సరోజ, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు, బృందగానం, కోలాటం, బెస్ట్ ఫర్ వేస్ట్ పోటీల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

అంబులెన్స్ డ్రైవర్ల సేవలు అమూల్యం

జెండా ఊపి అంబులెన్స్‌ల ప్రదర్శన ప్రారంభిస్తున్న సీపీ రాజశేఖరబాబు. పక్కన ఆసుపత్రి ప్రతినిధులు

సీతారాంపురం, న్యూస్‌టుడే : అత్యవసర స్పందన వ్యవస్థలో అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమైనదని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖరబాబు పేర్కొన్నారు. ప్రపంచ అంబులెన్స్ దినోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రి వారు నగరంలోని అంబులెన్స్ డ్రైవర్లు, ఓనర్లను గౌరవిస్తూ సీపీ కార్యాలయం వద్ద అభినందన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అత్యవసర వైద్య సేవల్లో.. ప్రజల ప్రాణాలను కాపాడడంలో వారి పాత్ర అమూల్యమని కొనియాడారు. రోగులు, ఆసుపత్రుల మధ్య వారధిలా పని చేస్తారన్నారు. ట్రాఫిక్‌ను చాకచక్యంగా దాటడం, వేగంగా స్పందించడం, ఒత్తిడిలోనూ శాంతంగా ఉండడం వల్ల రోగుల ఆరోగ్య ఫలితాలు మెరుగవుతాయన్నారు. మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ జె. రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ కేర్.. హాస్పిటల్‌లో కాదు, అంబులెన్స్‌లోనే మొదలవుతుందన్నారు. కఠిన పరిస్థితుల్లోనూ అలసట లేకుండా పనిచేసే డ్రైవర్లు, ఓనర్లు నిజమైన ప్రాణరక్షకులని కొనియాడారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉత్తమ్ శర్మ, క్యాజువాలిటీ వైద్యాధికారి డాక్టర్ శ్రీచరణ్ మాట్లాడుతూ.. సమన్వయంతో కూడిన అత్యవసర సేవల ప్రాముఖ్యత వివరించారు. అనంతరం సీపీ రాజశేఖరబాబు జెండా ఊపి అంబులెన్స్‌ల ప్రదర్శన ప్రారంభించారు.

రైల్వే సిబ్బందిపై దాడులు చేస్తే కేసులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో ఉన్న రైల్వే సిబ్బందిపై దాడులకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల రైల్లో ఒక టీటీఈపై దాడి చేయడాన్ని తీవ్రం గా ఖండించారు. ప్రతి రోజూ లక్షల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చడమే రైల్వే శాఖ ముఖ్య లక్ష్యమని చెప్పారు. సిబ్బందిపై దాడి చేస్తే రెండేళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తారని హెచ్చరించారు. రైలు ప్రయాణంలో తనిఖీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ★ టికెట్ చెకింగ్ సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంప్లాయీస్ సంఘ్ విజయవాడ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాఘవేంద్ర, ఆమంచి వెంకటేశ్వరరావు డీఆర్ఎంకు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

వెనకబడిన తరగతులకు రక్షణ ఛత్రం కావాలి

కాలమానిని విడుదల చేస్తున్న ఎంపీ కృష్ణయ్య, బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

విజయవాడ (విద్యాధరపురం), న్యూస్‌టుడే: బీసీ అట్రాసిటీ చట్టం వెనకబడిన తరగతులకు రక్షణ ఛత్రం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గురువారం నిర్వహించిన 2026 రాష్ట్ర మహాసభలో నూతన సంవత్సర డైరీ, కాలమానిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. వెనకబడిన తరగతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ అట్రాసిటీ చట్టం తెచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ జనాభాలో 56 శాతం ఉన్న వెనకబడిన తరగతులు కులాల వారిగా విడిపోవడం వల్ల డిమాండ్ల సాధనకు ఆటంకంగా మారిందన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన అవరోధాలను అధిగమించేందుకు చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ నాచియప్పన్ కమిటీ సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీధర్, రాజయ్య, మురళీ మోహన్, పూర్ణచంద్రరావు, నాగరాజు, రామారావు, విశ్వరూపాచారి తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

వంకాయలు-18/20, టమాటా-30, బెండ-34, పచ్చిమిర్చి-28, కాకర-45, బీర-30/34, క్యాలీఫ్లవర్-25/30, క్యాబేజీ-22, క్యారెట్-36, దొండ-36, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-26, గోరుచిక్కుడు-32, దోస-30/38, సొర-15/20, పొట్ల-30, అరటికాయ-7/8, చామదుంప-24, అల్లం-74, మునగ-10/12, ఆకుకూరలు (కట్ట)-2.50, కంద-44, బీట్‌రూట్-30, కీరదోస-30, బీన్స్-56, క్యాప్సికమ్-56, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిమ్మ్మలు). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.లో) వర్తిస్తాయి. - ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

హోటళ్లకు రేటింగ్ ఇస్తే డబ్బులు!

గృహిణికి సైబర్ నేరగాళ్ల టోకరా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : 'హోటళ్లకు రేటింగ్ ఇస్తే డబ్బులిస్తాం.. ఇంట్లో కూర్చునే సంపాదించుకోవచ్చు..' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటన ఆకర్షించడంతో ఓ మహిళ మోసపోయారు. పెట్టుబడి రూపంలో రూ.4.27 లక్షలు పోగొట్టుకున్నారు. కొండపల్లికి చెందిన ఓ గృహిణి (32) గత నెల 29న ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా.. పార్ట్‌టైం ఉద్యోగం పేరిట ఉన్న ప్రకటన చూశారు. దాన్ని క్లిక్ చేయగానే ఒక టెలిగ్రామ్ గ్రూపునకు అనుసంధానమయ్యారు. సైబర్ నేరగాళ్లు పార్ట్‌టైం ఉద్యోగం ఉందని హోటళ్లకు రేటింగ్‌లు ఇస్తే డబ్బులు ఇస్తామని చెప్పడంతో ఆసక్తి చూపారు. కొన్ని రివ్యూలు రాయగానే.. డబ్బులు రావడంతో ఆకర్షితులయ్యారు. తర్వాత ఎదురు పెట్టుబడులు పెడితే.. మరింత ఆదాయం ఉంటుందని చెప్పడంతో ఆశపడి వారి మాటలు నమ్మారు. గత నెల 29 నుంచి 31వ తేదీ మధ్య విడతల వారీగా రూ.4.27 లక్షలు రెండు బ్యాంకు ఖాతాలకు, మరో రెండు యూపీఐ ఖాతాలకు డబ్బులు పంపించారు. తర్వాత ఆదాయం వెనక్కి తీసుకుందామని ప్రయత్నించారు.. అవి రాలేదు. మోసపోయినట్లు గుర్తించి గురువారం సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
పత్తాజాన్	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలోతాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్. ✆ 93969 99669

REAL ESTATE

PLOT FOR SALE

VJA, కంచికచర్ల, ఔటర్ రింగ్‌రోడ్డు DTCP & APCRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥గ॥ 3,900/- నుండి 7,900/-. ✆ 93906 65999

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 92483 22545

JOBS

ఫీల్డ్‌ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/ AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆76599 88728

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

CALL FUSION BPO కాల్‌సెంటర్‌నందు ప్రముఖ బ్యాంకుకు ★ టెలీకాలర్స్, ★ టీమ్‌లీడర్లు ★ టీమ్‌మేనేజర్లు (విజయవాడ బ్రాంచికి) ★ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు విజయవాడ, విశాఖ, ఒంగోలు, కాకినాడ, చిత్తూరు, రాజమండ్రి బ్రాంచిలకు కావలెను. DRA సర్టిఫికేట్ వారికి ప్రాధాన్యత info@callfusionbs.com, ఇంటర్వ్యూ: 11-1-2026న ✆ 93905 00266.

Wanted Receptionist (F) Restaurant, VALET DRIVERS, Vijayawada. Contact: 73387 10254.

విజయవాడలో ప్రముఖ తన్మయి Inn, 3స్టార్ హోటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ మేనేజర్, వెయిటర్స్ & యువతీ,యువకులు కావలెను. ✆ 91001 17227

SWEET MANTRA The Telugu House కానూరు, M.G రోడ్, విజయవాడ. WANTED ▸అకౌంటెంట్ (Male) ▸సూపర్‌వైజర్స్ ▸క్యాషియర్స్ బయోడేటాతో 11A.M to 3 P.M పై అడ్రస్సునందు సంప్రదించండి. Cell: 97051 50459

గుంటూరు సిటీ, మంగళగిరి రోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకొండ్రుపాడు, చిలకలూరిపేట బ్రాంచెస్ లో పనిచేయుటకు MS ఆఫీసులో మంచి నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటాఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్ & HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం. ఆసక్తిగల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15 రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ 81216 63834, 80191 51577.

కేర్ టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరాబందీ లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు: 12,000/- రూ॥లు, సంవత్సరమునకు బోనస్: 40,000/- రూ॥లు, మరియు భోజనం వసతి కల్పించబడును. వివరములకు: 90102 99252.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

VJA ఏలూరు రోడ్డులోని ప్రముఖ ఫైనాన్స్ ఆఫీస్ నందు హోమ్‌లోన్ మరియు రికవరీ కాలింగ్ చేయుటకు ఫిమేల్ స్టాఫ్ కావలెను. PH -90309 56555

బ్యాంకు నందు పనిచేయుటకు Clerks Managers కావలెను. Rtd. VRS, టీచర్స్‌కు ప్రాముఖ్యత. SSC టు P.G. శాలరీ 30k. PF+ESI. ✆ 94935 75370

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబందీ లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కొండపల్లిలో ప్రజాదర్బార్ నేడు

కొండపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నేడు కొండపల్లిలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, పురపాలక, మండల అధికారులు పాల్గొంటారని చెప్పారు. పుర ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

రెడ్డిగూడెం: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీపీ ఆర్.దేవి ప్రజ్ఞ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రభాకరరావు తెలిపారు. సమావేశానికి సభ్యులు హాజరు కావాలని కోరారు.

తిరువూరు
• తిరువూరు • మైలవరం

14,600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 14,600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నట్లు రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. గత ఏడాది ఖరీఫ్‌లో 11 వేల టన్నులు కొనగా ఇప్పటికే 3600 టన్నులు అధికంగా కొన్నట్లు పేర్కొన్నారు. రుద్రవరం, కుదప, ముచ్చనపల్లి గ్రామాల్లో రైతుల నుంచి కొంటున్నామని, మరో 8 వేల టన్నులు కొనే అవకాశం ఉందని తెలిపారు.

మిట్టగూడెం వద్ద ధాన్యం కాటాలు వేస్తున్న హమాలీలు

ముగిసిన ముగ్గురమ్మల జాతర

నిమ్మకాయలను సూదులతో శరీరానికి గుచ్చుకున్న యువకులు

కొక్కేలు వీపునకు గుచ్చుకుని కారు లాగుతున్న యువకుడు

ఇబ్రహీంపట్నం గ్రామీణం: కాచవరం శివారు దొనబండలో ముగ్గురమ్మల ఆలయ ప్రాంగణంలో బుధవారం అర్ధరాత్రి దాటాక అమ్మవార్ల జాతర ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి భక్తులు వారి ఆచారాల మేరకు పొంగళ్లు తీసుకుని ఆలయాలకు వచ్చి నివేదించడంతో జాతర మహోత్సవం ప్రారంభమైంది. మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త అప్పారావు వేర్వేరుగా కూటమి నాయకులతో కలిసి వచ్చారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పరిసర గ్రామాల నుంచి వచ్చిన క్వారీ కార్మికుల ఆధ్వర్యంలో మారెమ్మ, సత్తెమ్మ, కాశాయమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్వారీ కార్మికులు తెలుగు, తమిళ సంప్రదాయాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు నిప్పుల కుండలను తలపై ఉంచుకుని, శరీరానికి సూదులతో నిమ్మకాయలు గుచ్చుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. మరో యువకుడు కారుకు కట్టిన తాళ్ల కొక్కేలను వీపునకు గుచ్చుకుని కారును అమ్మవారి ఆలయం వద్దకు లాగుతూ వచ్చి మొక్కు తీర్చుకోవడం విశేషం. జాతర సందర్భంగా నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

పైపులైన్ లీకులు.. దాహం కేకలు

జి.కొండూరు, న్యూస్‌టుడే: వేసవి రాక మునుపే మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తింది. ప్రజలు మండిపడుతున్నారు. పైపులైన్ లీకులతో నీరు ఎగువ గ్రామాలకు వెళ్లడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలవ్యాప్తంగా కృష్ణా జలాల సరఫరా నిలిచి నీటి కోసం జనం వ్యయ, ప్రయాసలు పడుతున్నారు. చెవుటూరులో దాదాపు 15 రోజులుగా తాగునీరు సరఫరా కాక గ్రామానికి చెందిన వ్యక్తి యేలియ్య ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నారు.

చెవుటూరులో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్న యేలియ్య, బిందెలతో పట్టుకుంటున్న మహిళలు

వెలగలేరులో పైపులైన్ లీకై వృథాగా పోతున్న నీరు

అడుగడుగునా మరమ్మతులే..

జి.కొండూరు మండలంలోని చెరువు మాధవరం, మునగపాడు, సున్నంపాడు, తెల్లదేవరపాడు, గంగినేనిపాలెం, దుగ్గిరాలపాడు లోయ గ్రామాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో తాగునీటి కొనాల్సిన పరిస్థితి. సమీపంలో కేంద్రాలు లేక నీటి కోసం జనం అవస్థలు పడుతున్నారు. మండలంలోని కుదులపాడు, గంగినేనిపాలెం, ఎర్రపాలెం (కేడీపీ) ఆర్‌అండ్‌బీ రహదారి విస్తరణ పనులు చేపట్టడంతో నీటి సరఫరా నిలిచిందని అధికారులు చెబుతున్నారు. మరో వైపు పైపులైన్ లీకేజీలు ఎక్కువగా ఉండటంతో చెవుటూరు గ్రామానికి నీటి సరఫరా నిలిచిందని చెబుతున్నారు. వెలగలేరు నుంచి నూజివీడు వైపు వెళ్లే పైపులైన్ వెలగలేరు, కోటూరు తదితర గ్రామాల్లో ప్రధాన రహదారి వెంబడి లీకై నిరంతరం వృథాగా పోతుండటం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. దీంతో వెలగలేరు హైస్కూల్ పక్కనే ఉన్న కాలనీవాసులు తాగునీటి కోసం వెతలు పడుతున్నారు. సమస్యపై ఏఈ దయానంద్‌ను అడుగగా రూ.1.10 కోట్లు పైపులైన్ మరమ్మతులకు మంజూరయ్యాయని.. మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.

రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న ఏవో శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సాంబశివరావు తదితరులు

అందుబాటులో 110 మెట్రిక్ టన్నుల యూరియా

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మండల పరిధిలో గ్రామాల్లో 110 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పీఏసీఎస్ సిబ్బంది సమ్మెలో ఉండటంతో రైతులకు యూరియా పంపిణీ ఆగడంతో రుద్రవరం, కూనప రాజుపర్వ పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.సాంబశివరావు, ఆర్.వెంకటేశ్వరరావుతో మాట్లాడి గురువారం రైతులకు యూరియా పంపిణీ చేసినట్లు ఏవో చెప్పారు. వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లుకున్నాయ్.. అంతరాయం కలిగిస్తున్నాయ్

విద్యుత్తు స్తంభాలకు, తీగలకు పిచ్చి మొక్కలు తీగలు అల్లుకున్నా విద్యుత్తు శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. గుంటుపల్లి ఉప కేంద్రం నుంచి వ్యాగన్ వర్క్‌షాపునకు విద్యుత్తు సరఫరా చేస్తున్న స్తంభాలపై తీగలకు పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి. వీటి వల్ల సరఫరాకు ముప్పు పొంచి ఉంది. ఇప్పటికైనా పిచ్చి మొక్కలు తొలగించాలని వినియోగదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే
ఇబ్రహీంపట్నం గ్రామీణం

సెమీ ఫైనల్స్‌కు కబడ్డీ జట్లు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్‌లో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు గురువారం సెమీ ఫైనల్స్‌కు చేరాయి. పోటీలను తెదేపా నాయకుడు బొమ్మసాని సుబ్బారావు ప్రారంభించారు. విజయనగరం, ఇబ్రహీంపట్నం పురుష, మహిళా జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.

అసంపూర్తి నిర్మాణాలు.. ఆకతాయిలకు అడ్డాలు

అసంపూర్తి నిర్మాణ భవన ప్రాంతాలు ఆకతాయిలకు అడ్డాగా మారుతున్నాయి. మండలంలోని చంద్రగూడెంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో పంచాయతీ స్థలంలో రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలను ప్రారంభించి, శ్లాబ్ వేశారు. అనంతరం బిల్లులు రాక పనులు ఆపారు. అప్పటి నుంచి పిచ్చిచెట్ల మాటున ఉన్న భవన ప్రాంతాన్ని కొందరు అడ్డాగా మార్చుకుని అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు. అక్కడే మద్యం తాగి సీసాలు పగలగొడుతున్నారు. ప్లాస్టిక్ గ్లాసులు విసిరేస్తున్నారు. అధికారులు స్పందించి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మైలవరం

భవనాల వద్ద మద్యం సీసాలు, వ్యర్థాలు

కూటమి ప్రభుత్వ పాలనలో రహదారుల అభివృద్ధి

గంపలగూడెం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులు అభివృద్ధికి నోచుకున్నాయని శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు కూడా ప్రజలు సుఖంగా ప్రయాణించేందుకు వీలుగా రహదారుల నిర్మాణాలకు నిధులకు కేటాయించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. గంపలగూడెం మార్కెట్ యార్డు నుంచి గుళ్లపూడి వరకు 6.8 కి.మీ దూరం తారురోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేయగా.. పనులకు గురువారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. తిరువూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పలు రహదారుల మరమ్మతులు, నిర్మాణాలు చేశారని వివరించారు. ఆర్‌అండ్‌బీ డీఈ రోజాకుమారి, ఏఈ ఒ.అచ్చారావు, గుత్తేదారు పి.రవిచంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు. సంక్రాంతి తర్వాత తారురోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఏఈ తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులకు టెంకాయ కొట్టిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు

రహదారి నిర్మాణానికి భూమిపూజ.. తిరువూరు : పట్టణం నుంచి అక్కపాలెం గ్రామాన్ని కలిపే రహదారి పనులకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఈ రోడ్డు 6 కిలోమీటర్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

తిరువూరు న్యూస్‌టుడే : తిరువూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 21 విడతలుగా 25.23 కోట్ల విలువైన చెక్కులు అందజేసినట్లు చెప్పారు.

ప్రగతి కోసం సైన్స్ అనేదే నినాదం

కొండపల్లి, న్యూస్‌టుడే : ప్రగతి కోసం సైన్స్ అన్న నినాదంతో 37 ఏళ్లుగా జనవిజ్ఞాన వేదిక విస్తృతంగా విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహిస్తోందని జవివే జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్ అన్నారు. కొండపల్లి పట్టణ శాఖ జవివే సమావేశం స్థానిక మోహనరావు మెమోరియల్ ఆసుపత్రి ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢ నమ్మకాలను తరిమివేయాలన్న ఉద్దేశంతో మారుమూల గ్రామాల్లో విజ్ఞానపరమైన కార్యక్రమాలను జవివే నిర్వహిస్తోందని చెప్పారు. విద్యార్థులకు ఆధునిక సైన్స్ ఫలాల పట్ల అవగాహన కలిగించేందుకు పాఠశాలల్లో వైవిధ్యమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వైద్యుడు మామడి సీతారామయ్య మాట్లాడుతూ మూఢ నమ్మకాలు- ఆధునిక విజ్ఞానం పట్ల విద్యార్థుల్లో ఆలోచన కలగాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి అనేక కార్యక్రమాలు రూపొందించి జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జవివే 2026 కాలమానినిల ఆవిష్కరించారు. కార్యక్రమంలో కామేశ్వరరావు, నాగరాజు, ఎలమందయ్య, సర్దార్ సాహెబ్ పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న కొండపల్లి శాఖ సభ్యులు

కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

గొల్లపూడి, న్యూస్‌టుడే : ఇటీవల మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ చూపిందని నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ ఖాశింషా తెలిపారు. మహిళా విభాగం అండర్- 21లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ షాఫియా బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో విద్యార్థిని ప్రతిభ చూపడం సంతోషంగా ఉందని, ఆమె విజయం ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థినిని అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం.. కాలువల్లో పూడికతీత పనులు ✦ స్థానిక సప్తగిరి బ్యాంకు సమీపంలోని కాలువలో పూడిక ఏర్పడి మురుగు పారక అవస్థలు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వరరావు సిబ్బందితో కాలువలో పూడిక తొలగించి మురుగు పారేందుకు చర్యలు చేపట్టారు. –న్యూస్‌టుడే, జి.కొండూరు

బరి తెగిస్తున్నారు
కోడి పందేలకు రంగం సిద్ధం
తిరువూరు నియోజకవర్గంలో బరుల ఏర్పాటు

న్యూస్‌టుడే, తిరువూరు

తిరువూరు నియోజవర్గంలో కోడి పందేల నిర్వహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. పండగల సమయం దగ్గర పడగానే గ్రామాల సరిహద్దులు, పొలాలు, తోటలను కేంద్రంగా చేసుకుని కోడి పందేలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తెరపై నిర్వాహకులు ఒకరైతే.. తెర వెనుక సూత్రధారులు మరొకరన్న ఆరోపణలు ఉన్నాయి. ముందుగానే బరులకు స్థలాల ఎంపిక, బరి ఏర్పాటు పనులు కీలక వ్యక్తుల ఆధ్వర్యంలో కొన్ని నెలలకు ముందుగా చేస్తున్నారు. కోడి పందేల మాటున జూద క్రీడలకు తెర లేపుతున్నారు. వీటి చాటున పేకాట, గుండాట, మద్యం సరఫరా వంటివి ఉన్నాయి. ఒక్కో ప్రాంతాన్ని బట్టి రేటు మారుతుంది. తిరువూరు పట్టణంలో మూడు కోడి పందేల బరులు సిద్ధమయ్యాయి. తిరువూరు, కాకర్ల, మల్లేల, విస్సన్నపేట, తాతాకుంట్ల (కార్పొరేట్ రేంజ్) గ్రామాల్లో, ఎ.కొండూరు మండలంలో పెద్దబరులు ఏర్పాటు చేశారు. గంపలగూడెం మండలంలో నెమలి, ఊటుకూరు, కొణిజర్ల, వినగడప, గంపలగూడెం గ్రామాల్లో అన్ని చోట్లా ఇదే తరహాలో ఆధునిక హంగులతో బరులు సిద్ధం చేశారు. పగలు రాత్రి తేడా తెలియకుండా జనరేటర్లు, ఎల్ఈడీ తెరలు, తిరునాళ్లను మించి అన్ని హంగులతో ఏర్పాట్లు సిద్ధం చేశారు. అధికారులు మాత్రం ఇవన్నీ తమ దృష్టికి రాలేదని చెప్పడం గమనార్హం.

తిరువూరులో గురువారం సిద్ధం చేసిన ఓ బరి

కొనసాగుతున్న ఉద్యోగుల రిలే దీక్షలు

జి.కొండూరు, న్యూస్‌టుడే : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు తీర్చాలంటూ రాష్ట్ర సహకార యూనియన్ పిలుపు మేరకు జి.కొండూరు కేడీసీసీ బ్యాంకు ఆవరణలో మండల సహకార సంఘాల సిబ్బంది గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరాయి. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ దీక్షలో కూర్చున్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉద్ధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జి.కొండూరు సహకార సంఘ కార్యదర్శి నాగరాజు, కుంటముక్కల కార్యదర్శి సీహెచ్ కిషోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరులో దీక్షలో సంఘ నేతలు

ఇబ్రహీంపట్నం : సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు తీర్చాలంటూ ఇబ్రహీంపట్నంలో సంఘ సభ్యులు చేస్తున్న దీక్ష గురువారానికి నాలుగో రోజుకు చేరింది. దీక్షలో ఇబ్రహీంపట్నం, మూలపాడు, గుంటుపల్లి, మూలపాడు సహకార సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను తీర్చే వరకు దీక్షలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

గంపలగూడెం, ఎ.కొండూరు : గంపలగూడెం, ఎ.కొండూరు మండలం కంభంపాడు సహకార బ్యాంకుల వద్ద ఆందోళన చేశారు.

అమరావతి పనులు చూసి ఓర్వలేని జగన్

గొల్లపూడి, న్యూస్‌టుడే : అమరావతిలో చేస్తున్న పనులను చూసి వైకాపా అధినేత జగన్ ఓర్వలేక పోతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. అమరావతిపై ఐదేళ్ల పాటు సాగించిన విష ప్రచారానికి, చేసిన విధ్వంసకాండకు ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌లో మార్పు రాలేదన్నారు. ప్రస్తుతం తిరిగి మళ్లీ విష ప్రచారానికి తెర లేపారని .. ఆయన వ్యవహారశైలితో వైకాపా ప్రతిపక్ష స్థానానికి కూడా పనికి రాదని తేలిపోయిందని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మక సంస్థలు ఏర్పాటై యువకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా అమరావతిలో పనులను ఆపలేరని వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేయటానికి కూడా అభ్యర్థులు దొరకని దుస్థితికి వైకాపా చేరుతుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదని ఆయన పేర్కొన్నారు.

గురుకులంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

విస్సన్నపేట,: మండల కేంద్రం విస్సన్నపేట ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం కనుల పండువగా నిర్వహించారు. సంప్రదాయం ఉట్టిపడేలా పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారు చేసిన గాలిపటాలు ఎగురవేశారు. రంగవల్లులు తీర్చిదిద్దారు. గొబ్బెమ్మలు పెట్టి భోగి మంటలు, వేశారు. పండగ విశిష్టత తెలిపేలా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక నృత్య రూపకాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన తెదేపా నాయకుడు అనుమోలు శివ బాజీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కుటుంబానికి వితరణతో మిఠాయిలు, బూందీ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రా రత్నాకర్, పాఠశాల గురువులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ నేత్రాలు దానం

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో గురువారం కుందా కళావతి (55) మృతి చెందగా ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి జి.కృష్ణారెడ్డి చొరవతో నేత్రదానం ఆవశ్యకతను వివరించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన నిపుణులు ఆమె కళ్లలోని కార్నియా సేకరించి తీసుకెళ్లారు.

కె.కళావతి (పాత చిత్రం)

ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దని ఎమ్మెల్యేకి వినతి

తిరువూరు, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఉపాధి హామీ పథకం మౌలిక స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని సీపీఎం నేతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నేత సీహెచ్ వెంకటేశ్వరరావు, నేతలు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. తిరువూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా నాయకులు టి.కృష్ణయ్య, నాగుల్ మీరా, ఎం.ఉదయ్, సుభాని, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

సాధించిన బహుమతులతో విద్యార్థులు

విజేతలకు బహుమతులు

మైలవరం, న్యూస్‌టుడే : జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్మార్ట్ విలేజ్ రివల్యూషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చంద్రాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వక్తృత్వ, నృత్య, పాటల పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వరదా శ్రీనివాసరావు, కో- ఆర్డినేటర్లు సాయి విజయ్, సత్యనారాయణ, శివకృష్ణ, రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెలవు దరఖాస్తు పుస్తకాల పంపిణీ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు ఎస్టీయూ జిల్లా శాఖ క్యాలెండర్లు, మండల శాఖ తరఫున సెలవు దరఖాస్తు పుస్తకాలను ఉపాధ్యాయులకు గురువారం పంపిణీ చేసినట్లు రెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షుడు బి.అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వై.మోహన్ కృష్ణ, వై.పిచ్చియ్య, పి.ప్రేమ్‌కుమార్, శ్రీనివాసరావు, పవన్ కుమార్, వీరారెడ్డి, క్రాంతి, ప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పూర్ణయ్యకు ఎమ్మెల్యేల నివాళి

చింతలనర్వ (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని చింతలనర్వలో ఇటీవల మృతి చెందిన వృద్ధుడు యనమద్ది పూర్ణయ్య చిత్రపటానికి విజయవాడ తూర్పు, తిరువూరు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్‌రావు, కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు గురువారం నివాళి అర్పించారు. ఆయన కుమారులు మాజీ సర్పంచి నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నైపుణ్యాల పెంపునకు శిక్షణ కార్యక్రమాలు దోహదం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేట వికాస్ డిగ్రీ కళాశాలలో ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ సర్టిఫికెట్ కోర్సుపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో 65 మంది డిగ్రీ విద్యార్థులు పాల్గొని, సైబర్ భద్రతకు సంబంధించిన ఆధునిక అంశాలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా వికాస్ విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.నర్సిరెడ్డి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీకి ఉన్న ప్రాధాన్యం వివరించారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తు ఉద్యోగావకాశాలు ఉంటాయని తెలిపారు. ఐ.సి.టి. అకాడమీ ట్రైనర్ ఉమైర్ అహ్మద్ శిక్షణ ఇచ్చారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన ప్రాయోగిక అంశాలు, రియల్ టైమ్ ఉదాహరణలతో వివరించారు.

గోదా రంగనాథులకు ముత్యాల హారతి

గోదాదేవికి పూజలో మహిళలు

గంపలగూడెం, ఎ.కొండూరు: ధనుర్మాసం సందర్భంగా గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లోని వైష్ణవాలయాల్లో గోదా రంగనాయకులకు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం గంపలగూడెం శ్రీరామభజన మందిరంలో గోదాదేవికి ముత్యాలహారతి ఇచ్చారు. గోదా అష్టోత్తర శత నామావళి, తిరుప్పావై పాశురాలు పఠించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గోసవీడు, గంపలగూడెంలో భక్తులు నగర సంకీర్తన చేశారు.

గొల్లపూడి : గొల్లపూడి ల్యాంకో కాలనీలోని మహాలక్ష్మి నారాయణస్వామి, గోదాదేవి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముత్యాల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఎన్.బాలక్ష్మి నరసింహాచార్యులు పూజలు చేశారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం : ధనుర్మాసం 24వ రోజు ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గోదా రంగనాథులకు ప్రత్యేక హారతులిచ్చారు. వేకువజామున స్వామికి సుప్రభాత సేవ పూజలు నిర్వహించి 24వ పాశురం ఆలపించారు. అనంతరం భక్తులు తమ ఇళ్ల వద్ద నుంచి వివిధ రకాలుగా అలకరించి దేవాలయానికి తీసుకువచ్చి గోదా రంగనాథులకు హారతులు ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో లక్ష తులసి పూజ

రామచంద్రాపురం (ఎ.కొండూరు), న్యూస్‌టుడే : మండలంలోని రామచంద్రాపురంలో శివదత్త సాయి మందిరంలో గురువారం భక్తులు లక్ష తులసిపూజ వైభవంగా నిర్వహించారు.

గోసవీడు మాజీ సర్పంచి మృతికి సంతాపం

గోసవీడు (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని గోసవీడుకు చెందిన మాజీ సర్పంచి గద్దల సామేలు (74) గురువారం మృతి చెందారు. పాతికేళ్ల క్రితం ఆయన సర్పంచిగా బాధ్యతలు నిర్వహించారు. ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే ఎన్.స్వామిదాసు, మాజీ సర్పంచి కె.రజనీకాంత్ తదితరులు సామేలు మృతదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

జి.కొండూరు, న్యూస్‌టుడే : కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుమందు తాగి చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. వెలగలేరు గ్రామానికి చెందిన ఆరుమేకల సంజీవరావు (65) భార్య, వివాహమైన ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో గ్రామంలో కూలి పనులు చేసేవాడు. గ్రామంలో అప్పుగా ఇచ్చిన సొమ్ము తిరిగి రాకపోవడంతో భార్యభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో మనస్తాపానికి గురై సోమవారం పురుగుమందు తాగాడు. కుటుంబ సభ్యులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ గురువారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు గోపి ఫిర్యాదు మేరకు జి.కొండూరు ఎస్సై సతీష్‌కుమార్ కేసు నమోదు చేశారు.

జూదరులపై కేసు

జి.కొండూరు, న్యూస్‌టుడే : గంగినేని గ్రామ శివారులో గురువారం జూదమాడుతున్నారనే సమాచారంతో జి.కొండూరు ఎస్సై కె.సతీష్‌కుమార్ సిబ్బందితో దాడి చేసి పదిమంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 13 ద్విచక్ర వాహనాలు, రూ.18,390 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మద్దులపర్వ ఆదర్శ పాఠశాల తనిఖీ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మద్దులపర్వ ఆదర్శ పాఠశాలను రాష్ట్ర సెక్టోరియల్ అధికారి బి.కిశోర్‌బాబు, జిల్లా సమన్వయకర్త అశోక్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో పాల్ ల్యాబ్ సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంఈవో పి.రమేష్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ..

వేంసూరు, న్యూస్‌టుడే: వేంసూరు మండల పరిధిలోని మర్లపాడులో ఓ మద్యం దుకాణం సమీపంలో వ్యక్తి బుధవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం ఇనగడప గ్రామానికి చెందిన వేముల గోపి(25) అనే వ్యక్తి తనభార్య స్వగ్రామం వేంసూరు మండలం లింగపాలెంలో ఉంటూ తాపీపని చేస్తున్నాడు. బుధవారం రాత్రి మర్లపాడులో మద్యం దుకాణం వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు పోస్టు మార్టం అనంతరం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య

మహామనిషి.. లూయిస్ బ్రెయిలీ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మీశ, నారాయణస్వామి తదితరులు

గవర్నర్‌పేట: చేతి వేళ్లతో చుక్కలను స్పృశించి చదవగలిగే లిపిని ఆవిష్కరించి అంధులకు ఎంతో మేలు చేసిన లూయిస్ బ్రెయిలీ మహామనిషిగా నిలిచారని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రెయిలీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గత ఏడాది డిసెంబరు 3న నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. దివ్యాంగ ఉద్యోగులకు మెరిట్ అవార్డులు బహూకరించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్‌పర్సన్ జి.నారాయణస్వామి మాట్లాడుతూ. . రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించి చేయూత అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సహాయ సంచాలకులు కామరాజు, గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి పాల్గొన్నారు.

ఈత పోటీల్లో బంగారు పతకాలు

హెడ్ కానిస్టేబుల్ తులసి చైతన్యను అభినందిస్తున్న సీపీ రాజశేఖరబాబు

విజయవాడ నేరవార్తలు: సముద్ర స్విమథాన్ పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించిన ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ హెడ్ కానిస్టేబుల్ మోతుకూరి తులసి చైతన్యను సీపీ ఎస్.వి.రాజశేఖరబాబు గురువారం అభినందించారు. ఈ నెల 3, 4 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని అరేబియా మహా సముద్రంలో శ్రీరామ్ సీ స్విమ్మింగ్ క్లబ్ వారు 1 కి.మీ., 10 కి.మీ. సముద్ర స్విమథాన్ పోటీలు నిర్వహించారు. తులసి చైతన్య ఈ రెండింటిలోనూ ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించారు. 2012లో కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలో చేరిన ఆయన.. పలు జాతీయ, అంతర్జాతీయ ఈత పోటీల్లో ఏపీ పోలీస్‌శాఖ తరఫున పాల్గొన్నారు. ఇప్పటికి 24 బంగారు పతకాలు, 23 వెండి పతకాలు, 9 కాంస్య పతకాలు సాధించారు. ఆయన మరిన్ని పతకాలు సాధించి పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకురావాలని సీపీ ఆకాంక్షించారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం 32వ డివిజన్, రామలింగేశ్వరపేట మూడో లైన్లో పీ4 మార్గదర్శి గుణాదిత్య ఇంటిగ్రేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని యువతీ యువకులు తమకు నచ్చిన వృత్తుల్లో నైపుణ్యాలు పెంపొందించుకునేలా ప్రభుత్వం ఉచిత శిక్షణ అందిస్తుందని చెప్పారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ఎన్నారైలు ముందుకు వచ్చి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళలకు బ్యూటీషియన్ కోర్సులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విజయకృష్ణ సూపర్ బజార్ ఛైర్మన్ వెలగా సురేష్, రమేష్, ఆరాధ్యుల మురళి, సురేష్, పరశు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అందంగా.. ఆహ్లాదంగా..

రూ.93.53 లక్షలతో కూడళ్ల అభివృద్ధి



రామవరప్పాడు రింగ్

నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల అభివృద్ధిని నగర పాలకులు ఇటీవల వరకు పట్టించుకోలేదు. పలు ప్రాంతాల్లో కీలకమైన కూడళ్లను సైతం నిర్లక్ష్యం చేశారు. నగర పాలకులు సొంత పనులు, స్వప్రయోజనాల పైనే ఎక్కువగా దృష్టి సారించారు. పలు కూడళ్లు అయితే పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా మారాయి. కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలోని పలు కూడళ్ల(జంక్షన్ల) అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా అధికారులు ప్రాథమికంగా రూ.93.53 లక్షలు వ్యయంతో అంచనాలను తయారు చేసి పనులు సైతం పూర్తి చేశారు. ★ మూడు నియోజకవర్గాల్లో ఐదు కూడళ్లను అందంగా.. ఆహ్లాదకరంగా.. తీర్చిదిద్దారు. ఇవికాకుండా మరికొన్నింటిని అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అందుకు అదనంగా మరో రూ.9 లక్షలతో అంచనాలు తయారు చేశారు. వీటిలో కొన్ని పనులు ప్రారంభం అయ్యాయి.

పూర్తయిన పనులు.. ★ **తూర్పు నియోజకవర్గంలో** ఎన్టీఆర్ సర్కిల్ కూడలి అభివృద్ధికి రూ. 19,98,000, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు సైడ్ అభివృద్ధికి రూ.18,62,000, రామవరప్పాడు రింగ్ కూడలికి రూ.4,80,000 ★ **మధ్య నియోజకవర్గంలో** గిరిపురం రెడ్‌సర్కిల్ కూడలికి రూ.10,13,000, ★ **పశ్చిమలో** విద్యాధరపురం సితార జంక్షన్ అభివృద్ధికి రూ.40,00,000ల వ్యయంతో ప్రతిపాదనలు చేయగా.. పనులు పూర్తయ్యాయి. **మరికొన్ని చోట్ల ప్రతిపాదనలు :** పిన్నమనేని పాలీక్లినిక్ రహదారి మదర్‌థెరెసా విగ్రహం కూడలిని రూ.5 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు అంచనాలు రూపొందించారు. సిద్ధార్థ కళాశాల సమీప కూడలిని మరో రూ.4 లక్షలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే అక్కడ ప్రత్యేకంగా వాటర్ ఫౌంటెయిన్ అభివృద్ధి చేశారు.

– విజయవాడ నగరపాలక సంస్థ, సీతారాంపురం

అలరించిన సంగీత విభావరి

మాట్లాడుతున్న డేవిడ్ రాజు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై గురువారం సరిగమల సప్తస్వరాల సినిమా పాటల కార్యక్రమం నిర్వహించారు. కె.వి.ఆర్. బాబు గ్రాండ్ లెజెండ్ మ్యూజికల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాయకులు డేవిడ్ రాజు, బి.వి.వీరభద్రరావు పాల్గొని మాట్లాడారు. సంగీత ప్రియులను అలరించడం కళాకారుడిగా గర్వపడుతున్నామన్నారు. గాయకులు పలు సినీ గేయాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. చింతకాయల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసుల్లో ముద్దాయిలకు కఠిన శిక్షలు

మాట్లాడుతున్న డీసీపీ కృష్ణకాంత్ పటేల్. చిత్రంలో మురళీకృష్ణ, దైవప్రసాద్, లతా కుమారి, వాసవి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాలికలపై జరిగే లైంగిక దాడులు, అత్యాచారాలపై నమోదు చేసిన పోక్సో కేసుల్లో కఠినమైన శిక్షలు పడుతున్నాయని డీసీపీ కృష్ణకాంత్ పటేల్ వెల్లడించారు. పోలీసులు శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలు, సీసీ టీవీ ఫుటేజీ, సీడీఆర్ విశ్లేషణ, ఫోరెన్సిక్ రిపోర్ట్స్, డీఎన్ఏ సేకరణ వంటి అంశాలపై సకాలంలో తీసుకుంటున్న చర్యల వల్ల నిందితులపై నేరం రుజువవుతోందన్నారు. గురువారం మహిళా పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛార్జిషీటు దాఖలు చేయటం, ఒత్తిళ్లు, ప్రలోభాలకులోను కాకుండా సాక్షులతో న్యాయస్థానాల్లో సాక్ష్యం చెప్పించడం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ప్రత్యేకంగా పర్యవేక్షించడంతో నిందితులకు శిక్షలు పడ్డాయని తెలిపారు. భవానీపురం, మహిళా పోలీస్‌స్టేషన్, నున్న, అజిత్‌సింగ్‌నగర్ స్టేషన్లలో నమోదైన నాలుగు పోక్సో కేసుల్లోని ముద్దాయిలకు ఒక్కొక్కరికి 20 సంవత్సరాల కఠిన కారాగారవాసం, జరిమానాలు విధించినట్లు తెలిపారు. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ వారికి జైలుశిక్షలు పడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ వెల్లడించారు.

శిశువుల కిడ్నాప్, విక్రయంపై కేసుల నమోదు.. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాల బాలికల కిడ్నాప్, అక్రమ రవాణాపై జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. నాలుగు స్టేషన్ల పరిధిలో నాలుగు కేసులు నమోదు చేసి అయిదుగురు మగపిల్లలు, ఏడుగురు ఆడపిల్లలను కాపాడినట్లు తెలిపారు. నిందితులపై పోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా, జువైనల్ జస్టిస్ యాక్ట్ వంటి బలమైన సెక్షన్లతో కేసు నమోదు చేసి.. దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలిపారు. అహ్మదాబాద్, దిల్లీ, ముంబయి తదితర ప్రాంతాలకు చెందిన 30 మందిని అరెస్టు చేశామని, మరికొంత మందిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీసీపీ వెల్లడించారు. ఈ సమావేశంలో ఏడీసీపీ మురళీకృష్ణ, ఏసీపీలు దైవప్రసాద్, లతాకుమారి, సీఐ వాసవి తదితరులు పాల్గొన్నారు.

గణితం.. ఎంతో సులువు

పుస్తకావిష్కరణలో లక్ష్మణరావు, లెనిన్‌బాబు తదితరులు

విజయవాడ సాంస్కృతికం: ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో 36వ పుస్తక మహోత్సవంలో భాగంగా గురువారం జయంత్ విష్ణు నార్లికర్ ప్రతిభా వేదికపై జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫన్ విత్ మ్యాథ్స్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రముఖ శాస్త్రవేత్తలు గెలీలియో గెలీలీ వర్ధంతి, స్టీఫెన్ విలియం హాకింగ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఆచార్యులు లెనిన్ బాబు గణితం విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా వివరించారు. సాధనలో మెలకువలు తెలియజేశారు. స్వర్ణ ఆర్గనైజేషన్ వారు రూపొందించిన 'షేరింగ్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. డా.వి.ఎ.ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు లక్ష్మణరావు, రత్నకుమారి, గురిజాల కృష్ణబాబు, ఆరిపెల్లి మండల విద్యాశాఖ అధికారి కె.ఆనంద్ కుమార్, సమగ్ర శిక్షా సీఎంవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోస్టాండ్ ప్రారంభం

మధురానగర్, న్యూస్‌టుడే : ఆటో కార్మికుల కష్టాలు, ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వారిని ఆదుకోవాలనే సంకల్పంతో 'ఆటో డ్రైవర్ల సేవ' అనే అద్భుతమైన సంక్షేమ పథకాన్ని ఆటోడ్రైవర్లకు అమలు చేసిందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం 30వ డివిజన్ గద్దె వెంకట్రామయ్యనగర్‌లో రాధా రంగ మిత్రమండలి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటోస్టాండ్‌ను ఆయన ప్రారంభించారు. కార్మికులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. వారితో కలిసి మొక్కలు నాటారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

సీతారాంపురం, న్యూస్‌టుడే : చుట్టుగుంట సబ్ స్టేషన్ 11కేవీ సీతారాంపురం ఫీడర్ పరిధిలోని విద్యుత్తు లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. చుట్టుగుంటలోని విశాలాంధ్ర ప్రెస్, ప్రెస్ రోడ్డు, బోయపాటి వారి వీధి, శ్రీనివాసరావు వీధి, నేతాజీ వీధి, బారిష్టర్‌వారి వీధి, బంకుపల్లివారి వీధి, పొదుపు వీధి, స్వాతి ప్రెస్, కడియాలవారి వీధి, బెల్లపు కోటనాధి వీధి, చలసాని వెంకట కృష్ణయ్య వీధి, కోవెలమూడివారి వీధి, ఎంజీ నాయుడు ఉనుపత్రి, దాసరివారి వీధి, తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పండ్ల మొక్కల పంపిణీ

మధురానగర్, న్యూస్‌టుడే : ప్రతి కుటుంబం కోసం ఒక మొక్క పెంపొందించాలని 30వ డివిజన్ కార్పొరేటర్ బి.జానారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దేవీనగర్‌లో ఆయన ప్రజలకు మొక్కలు పంచారు.

సత్యనారాయణపురం(గాంధీనగర్) : స్థానిక జీవీఎస్‌ఆర్ నగరపాలక సంస్థ పార్కులో బుధవారం ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. 28వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత హాజరై ప్రజలకు అందజేశారు. వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

త్యాగరాజ కీర్తనలతో భక్తిపారవశ్యం

వేణుత్రయంతో ఆలపిస్తున్న కుమార్‌బాబు, వనమాలి, మాధవ్

విజయవాడ సాంస్కృతికం: సద్గురు శ్రీత్యాగరాజ స్వామి ఆరాధనా సంగీతోత్సవాలు ప్రేక్షకులను అలరించాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సంగీత సన్మండలి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో నాలుగో రోజు గురువారం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కె.కుమార్‌బాబు, కె.వనమాలి, కె.మాధవ్‌లు తమ వేణుత్రయంతో భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తారు. వయోలిన్‌తో కె.సుబ్రహ్మణ్యరాజు, మృదంగంతో కె.వి.రామకృష్ణ సహకరించారు. సంగీత ప్రియులు తరలివచ్చారు.

BOI Bank of India
బెంజ్ సర్కిల్ శాఖ, విజయవాడ, డి.నెం.40-1-59, బందర్ రోడ్, మొఘల్రాజపురం పోస్టాఫీసు ఎదురుగా, విజయవాడ, కృష్ణ జిల్లా, ఆం.ప్ర-520002.
ఫోన్ నెం.0866-2476237, ఇమెయిల్: Benz.visakhpatnam@bankofindia.bank.in

బహిరంగ ప్రకటన

[illegible]

క్ర.సం	పేరు	చిరునామా
1	[illegible]	[illegible]
2	[illegible]	[illegible]

[illegible]

సీఎంఏ ఫౌండేషన్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రతిభావంతులను అభినందిస్తున్న నందకిషోర్

గుంటూరు విద్య: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) గురువారం విడుదల చేసిన సీఎంఏ ఫౌండేషన్ పరీక్ష ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు విద్యాసంస్థ ఛైర్మన్ అన్నా నందకిషోర్ పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ఆవరణలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ ఫలితాల్లో ఆలిండియా టాప్ మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫలితాల్లో విద్యార్థులు ఎ.నాగసాయి 400 మార్కులకు 338 సాధించగా కె.చంద్రశేఖర్ 332, టి.శౌర్యసాయి సాకేత్ 316, కె.జాహ్నవి 300 వంటి టాప్ మార్కులు సాధించారని తెలిపారు. సబ్జెక్టుల వారీగా బి.గీతా లా, కామర్స్‌లో 76 మార్కులు, ఎ.నాగసాయి ఏసీసీలో 96, బి.మణి మాథ్స్, స్టాట్‌లో 96, కె.చంద్రశేఖర్ ఈసీవో, ఎంజీఎంటీలో 86 టాప్ మార్కులు సాధించారని చెప్పారు. వారిని ఛైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక బృందం అభినందించారు.

12న నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ధర్నాలు

మాట్లాడుతున్న శోభనాద్రీశ్వరరావు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో రైతు సంఘం నాయకుడు అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టడం చంద్రబాబు ప్రభుత్వ పనితీరు అద్దం పట్టిందన్నారు. అనకాపల్లిలో విట్టల్ ఐరన్ కంపెనీ, బల్క్ డ్రగ్ కంపెనీలకు రైతుల భూములు కట్టబెట్టడాన్ని తనతో పాటు అప్పలరాజు, పలు రైతు సంఘాలు వ్యతిరేకించాయని గుర్తుచేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై రౌడీషీట్లు పెట్టడం తగదన్నారు. 16న దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ఛైర్మన్ కామన ప్రభాకర్‌రావు మాట్లాడుతూ. . మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.కేశవరావు, కె.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని, 2025 విత్తన చట్టాన్ని, విద్యుత్తు చట్టాలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. 12న అన్ని జిల్లాల కేంద్రాల్లో ధర్నాలు, 14న చట్టాల ప్రతులను భోగి మంటల్లో దహనం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె.పోలారీ మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు యు.వీరబాబు, పి.జమలయ్య, సత్యనారాయణ, ప్రసాద్ బాబు, గణేష్ బాబు, లక్ష్మీనరసింహారావు, ఎ.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సమావేశాల విజయవంతానికి పిలుపు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న లలితశ్రీ, శ్రీనివాసరావు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గుంటూరు ఏసీ కళాశాలలో జనవరి 10, 11 తేదీల్లో జరిగే యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య పిలుపునిచ్చారు. గురువారం గవర్నర్‌పేటలోని రాష్ట్ర కార్యాలయంలో సమావేశాల గోడపత్రికలు ఆవిష్కరించారు. సుందరయ్య మాట్లాడుతూ.. సమావేశాల ప్రారంభ సభలో ప్రఖ్యాత బయాలజీ ప్రొఫెసర్ దేవరాజు మహారాజ్, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి, పూర్వ ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్‌లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యారంగ పరిణామాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు, పీఆర్‌సీ, ఐఆర్, బోధనేతర సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక జరుగుతుందని, జిల్లాలోని ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్, ఎస్.పి.మనోహర్‌కుమార్, ఎం.లలితశ్రీ, ఎ.భరత్, శ్రీరామచంద్రమూర్తి, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే అండ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ప్రకాశ్‌నగర్‌లో అగ్నిప్రమాదంలో నష్టపోయిన పేద మైనార్టీ కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తక్షణ సహాయంగా గురువారం రూ.20వేలు అందజేశారు. స్థానిక 62వ డివిజన్, ప్రకాశ్‌నగర్‌లోని షరీఫ్ ఇంట్లో బుధవారం అగ్నిప్రమాదం సంభవించగా.. సర్వం కోల్పోయారు. సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ విషయాన్ని డివిజన్ తెదేపా నాయకులు పైడి శ్రీను, ఎస్.కె.గౌస్ బాషాలు ఎమ్మెల్యే బొండా ఉమా దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందించారు. బాధిత కుటుంబానికి గురువారం అజిత్‌సింగ్‌నగర్‌లోని కార్యాలయంలో ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మైనార్టీలకు చేయూత

పాయకాపురం: కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉంటుందని మధ్య నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా అన్నారు. గురువారం ఆయన 64వ డివిజన్‌లోని కండ్రికలో పర్యటించారు. మైనార్టీల ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురికి నగదు, మందులు, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు దిల్‌ఫేకర్ అలి, బాబు, అఖిల్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

గాంధీనగర్, న్యూస్‌టుడే : రహదారులపై ప్రజలకు ఇబ్బంది కలిగించేలా తోపుడు బండ్లు, ఇతర వాహనాలు పెడితే చర్యలు తప్పవని మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు హెచ్చరించారు. బుధవారం కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్ వద్ద కార్మికులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ఎక్కపడితే అక్కడ బండ్లు నిలపడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటాయని చెప్పారు. రాంగ్ రూట్ ప్రయాణం చేయరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై జి.వి.ఎం.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

177 మందికి జరిమానా

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా 1, 6వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల అధికారులు.. మద్యం తాగి వాహనాలు నడిపిన 177 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని 7వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా.. ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ తీర్పు చెప్పారు.

భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు

విజయవాడ (పాయకాపురం), న్యూస్‌టుడే : భార్యను హత్య చేసిన భర్తకు విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టు జడ్జి జి.రాజేశ్వరి జీవితఖైదు, జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే.. మార్కాపురం జిల్లా దోర్నాలకు చెందిన నీరజకు అదే ప్రాంతానికి చెందిన కాశింశెట్టి బ్రహ్మానాయుడితో 2020 సంవత్సరంలో వివాహమైంది. పెళ్లి అయిన తొమ్మిది నెలలకే అనారోగ్యకారణాలతో భర్త మృతి చెందాడు. తర్వాత ఆమె.. విజయవాడ, పాయకాపురం ప్రాంతానికి చెందిన వడ్డాది దుర్గారావును రెండో పెళ్లి చేసుకున్నారు. అతడు చెడు వ్యసనాలకు బానిసై, భార్యను అనుమానిస్తూ ఉండేవాడు. 2021, మే అయిదో తేదీన పూటుగా మద్యం తాగి వచ్చి.. భార్యను కొట్టాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవ పెద్దదైంది. ఈ క్రమంలో అతడు.. ఇంట్లోని కత్తి తీసుకుని భార్యను పొడిచాడు. స్థానికులు ఈ విషయాన్ని నీరజ తల్లికి ఫోన్ చేసి చెప్పారు. ఆమె ఇంటికి వచ్చి చూడగా.. కుమార్తె విగతజీవిగా పడి ఉంది. ఘటనపై నున్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2021, మే 7వ తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టు జడ్జి గురువారం నిందితుడికి జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జ్ఞానాంబ, సీఎంఎస్ సీఐ జగదీశ్వరరావు, నున్న సీఐ కృష్ణమోహన్ తదితరుల పర్యవేక్షణలో 14 మంది సాక్షులను విచారించారు.

వేధింపుల భర్తపై కేసు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : రూ.లక్షల జీతం వచ్చే ఉద్యోగం వదిలేసి.. భార్య పేరిట ఉన్న స్థిరాస్తులు అమ్మి డబ్బులు తెమ్మని వేధిస్తున్న భర్తపై మహిళా పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అయ్యప్పనగర్‌కు చెందిన యువతి (35)కి 2017లో వివాహం అయింది. మొదటి భర్తతో విబేధాల కారణంగా అతని నుంచి విడాకులు తీసుకున్నారు. ఈ క్రమంలో ఒక యోగా సెంటరులో చేరారు. అక్కడ బత్తిన రాకేష్ గౌడ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. ఇరువైపులా పెద్దల అంగీకారంతో 2023లో వివాహం చేసుకున్నారు. హైదరాబాద్‌లో కాపురం పెట్టారు. ఈ క్రమంలో విజయవాడ గొల్లపూడి, లబ్బీపేటలో ఉన్న స్థిరాస్తుల పత్రాలను తీసుకురమ్మని భార్యను శారీరకంగా, మానసికంగా వేధించాడు. నెలకు రూ.1.25 లక్షల జీతం వచ్చే కొరియన్ కంపెనీ ఉద్యోగం వదిలేశాడు. భార్య పేరుపై ఉన్న ఆస్తులను అమ్మివేసి పెట్టుబడులు పెడదామని వేధించడం ప్రారంభించాడు. యువతి తండ్రి పలు విడతలుగా డబ్బులు ఇచ్చినా.. మరింత తెమ్మని వేధిస్తూ ఆమెను 2025, మార్చిలో విజయవాడలోని పుట్టింటికి పంపేశాడు. దీనిపై మహిళా పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేశారు. దీన్ని వెనక్కి తీసుకోవాలంటూ మళ్లీ వేధిస్తుండడంతో ఆమె మహిళా పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రామవరప్పాడు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 2942), డి.నెం.5-152/1, శుభమ్ కళ్యాణ మండపం, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521108. E-Mail : 2942retailmart@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

[illegible]

రిజర్వుధర: రూ.15,70,000/- ధరావత్తు ధర: రూ.1,57,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

[illegible]

రిజర్వుధర: రూ.15,70,000/- ధరావత్తు ధర: రూ.1,57,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

వేలం తేదీ మరియు సమయం: తేది.29-01-2026, ఉ॥ 11.00 గంటల నుండి 1.00 గంటల వరకు

https://baanknet.com

[illegible]

తేది : 08-01-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

విజయవాడ తూర్పు

ఐటీడీపీ లోగో టీషర్ట్ ఆవిష్కరణ

కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, నాగుల్‌మీరా, చైతన్య తదితరులు

పటమట: పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు ఎం.చైతన్య డిజైన్ చేయించిన ఐటీడీపీ లోగో టీ షర్టును ఎంపీ శివనాథ్, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరాలతో కలిసి గురువారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆ టీషర్ట్‌ను ప్రదర్శించి సంతకం చేశారు. పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి బోగవల్లి రమేష్, క్లస్టర్ ఇంఛార్జి ప్రభు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

◆ 8వ డివిజన్ కామినేనినగర్ చర్చి రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి బేగ్ మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పూడిక తీయించారు.

◆ నాలుగో డివిజన్ మహానాడు రోడ్డులో సైడు మురుగు కాలువలు దుర్గంధంగా ఉంటున్నాయని నివాసి కె.వెంకటేశ్వరరావు, మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయించారు.

◆ 11వ డివిజన్ ఏపీఐఐసీ కాలనీ 11-5/69 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడంలేదని స్థానిక నివాసి అన్నపూర్ణ ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

◆ 5వ డివిజన్ ఎల్ఐసీ కాలనీ జయప్రకాశ్‌నగర్ మూడో రోడ్డులో గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోందని స్థానిక నివాసి గణేష్ చౌదరి ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందితో చర్యలు తీసుకుంటామని అన్నారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

ఎంపీని కలిసిన నాయీ బ్రాహ్మణులు

పటమట, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన కేశఖండనశాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులు.. దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్ మీరా ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసి వారి సమస్యలను తెలిపారు. వారి సమస్యలపై ఎంపీ శివనాథ్ సానుకూలంగా స్పందించారు.

కొలువులకు ఎంపిక

లబ్బీపేట (విజయవాడ సిటీ): నలంద డిగ్రీ కళాశాలలో స్పెక్ట్రం గ్రో సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. 170 మంది విద్యార్థులు హాజరు కాగా.. వివిధ పరీక్షలు, ఇంటర్వ్యూల అనంతరం 101 మంది కొలువుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.అనూరాధ తెలిపారు.

అందంగా.. ఆహ్లాదంగా..

రామవరప్పాడు రింగ్ వద్ద..



రూ.93.53 లక్షలతో కూడళ్ల అభివృద్ధి

నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల అభివృద్ధిని నగర పాలకులు ఇటీవల వరకు పట్టించుకోలేదు. పలు ప్రాంతాల్లో కీలకమైన కూడళ్లను సైతం నిర్లక్ష్యం చేశారు. నగర పాలకులు సొంత పనులు, స్వప్రయోజనాల పైనే ఎక్కువగా దృష్టి సారించారు. పలు కూడళ్లు అయితే పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో అధ్వానంగా మారాయి. కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలోని పలు కూడళ్ల(జంక్షన్ల) అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా అధికారులు ప్రాధాన్యక్రమంలో రూ.93.53 లక్షల వ్యయంతో అంచనాలను తయారు చేసి పనులను సైతం పూర్తి చేశారు. ★ మూడు నియోజకవర్గాల్లో ఐదు కూడళ్లను అందంగా.. ఆహ్లాదకరంగా.. తీర్చిదిద్దారు. ఇవికాకుండా మరికొన్నింటిని అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అందుకు అదనంగా మరో రూ.9 లక్షలతో అంచనాలు తయారు చేశారు. వీటిలో కొన్ని పనులు ప్రారంభం అయ్యాయి.

పూర్తయిన పనులు.. ★ తూర్పు నియోజకవర్గంలో ఎన్టీఆర్ సర్కిల్ కూడలి అభివృద్ధికి రూ.19,98,000, చిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు సైడ్ అభివృద్ధికి రూ.18,62,000, రామవరప్పాడు రింగ్ కూడలికి రూ.4,80,000 ★ మధ్య నియోజకవర్గంలో గిరిపురం రెడ్‌సర్కిల్ కూడలికి రూ.10,13,000, ★ పశ్చిమలో విద్యాధరపురం సితార జంక్షన్ అభివృద్ధికి రూ.40,00,000 వ్యయంతో ప్రతిపాదనలు చేయగా.. పనులు పూర్తయ్యాయి. **మరికొన్ని చోట్ల ప్రతిపాదనలు:** చిన్నమనేని పాలిక్లినిక్ రహదారి మదర్‌థెరెసా విగ్రహం కూడలిని రూ.5 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు అంచనాలు రూపొందించారు. సిద్ధార్థ కళాశాల సమీప కూడలిని మరో రూ.4 లక్షలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే అక్కడ ప్రత్యేకంగా వాటర్ ఫౌంటెయిన్ అభివృద్ధి చేశారు.

– విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

పండగ వాతావరణంలో ఆవకాయ్ అమరావతి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో కృష్ణా నది ఒడ్డున నిర్వహిస్తున్న 'ఆవకాయ్ అమరావతి' మహోత్సవాలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నామని నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి కె.అర్జునరావు తెలిపారు. ఈనెల 10వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల ఏర్పాట్లను, పారిశుద్ధ్య పనులను గురువారం ఆయన పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ నిర్వహణ ప్రాంతంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కుమ్మరిపాలెం, పున్నమి ఘాట్, సమీప ప్రాంతాల్లో పారిశుద్ధ్య అధికారులు అన్నపూర్ణ, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జట్టు పయనం

ఎంపికైన క్రీడాకారిణులతో రవి, స్వామి, రమేష్, బాబూరావు, కృష్ణారెడ్డి

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: భోపాల్‌లోని 'ఎస్ఏజీఈ' యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే సౌత్-వెస్ట్ అంతర వర్సిటీ మహిళల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే కృష్ణా వర్సిటీ జట్టు గురువారం నగరం నుంచి పయనమైందని ఎంపిక కమిటీ ఛైర్మన్, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. జట్టులో ఒడ్డుపల్లి గాయత్రి, బోజంకి ఝాన్సీ, వి.రక్షిత(డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల, ఇబ్రహీం పట్నం)లు స్థానం సాధించారని పేర్కొన్నారు. వీరికి కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు స్పోర్ట్స్ కిట్ బహూకరించి అభినందించారు. కళాశాల క్రీడా విభాగాధిపతి టీవీబీ కృష్ణారెడ్డి, జట్టు కోచ్ కె.స్వామి (ఖేలో ఇండియా కోచ్, డీఎస్ఏ, విజయవాడ), జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి జి.రవి పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో దోమల బెడద

ఫైర్ స్టేషన్ రోడ్డులో ఇలా..

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్‌లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. అక్కడ పనిచేస్తున్న కార్మికులు దోమల బెడదతో వాపోతున్నారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకు పోయి మురుగు నిల్వ ఉండడంతో దోమల వ్యాప్తి అధికమైంది. దుకాణ యాజమానులు వాటిని మూసేసి వాటిపై నిర్మాణాలు చేపట్టారు. పూడిక తీసేందుకు ఇనుప గ్రిల్స్ కూడా ఏర్పాటు చేయలేదు. ప్లాస్టిక్ వినియోగంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్యను పరిష్కరించలేదని ప్రజలు వారు వాపోతున్నారు. ఇప్పటికైనా పూడిక తీయించి మురుగు పారేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

షాదీఖానాను అందుబాటులోకి తీసుకొస్తాం

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: లబ్బీపేటలో షాదీఖానా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి ముస్లింలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 19వ డివిజన్ లబ్బీపేటలోని షాదీఖానా నిర్మాణ పనులను గురువారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమ్మిశెట్టి వాసుతో కలిసి ఆయన పరిశీలించారు. పనుల నాణ్యత గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. డివిజన్ తెదేపా అధ్యక్షుడు భాగం సాయిప్రసాద్, డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు హరి ప్రసాద్, పిడతల కోటేశ్వరరావు, తోట యుగంధర్, ఎండీ హుస్సేన్, జహీర్, అష్రఫ్, కలాం, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఏ ఫౌండేషన్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీమేధ ఛైర్మన్ నందకిషోర్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) గురువారం విడుదల చేసిన సీఎంఏ ఫౌండేషన్ పరీక్ష ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు విద్యాసంస్థ ఛైర్మన్ అన్నా నందకిషోర్ పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ఆవరణలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ ఫలితాల్లో ఆలిండియా టాప్ మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫలితాల్లో విద్యార్థులు ఎ.నాగ సాయి 400 మార్కులకు 338 సాధించగా కె.చంద్రశేఖర్ 332, టి.శౌర్యసాయి సాకేత్ 316, కె.జాహ్నవి 300 వంటి టాప్ మార్కులు సాధించారని తెలిపారు. సబ్జెక్టుల వారీగా బి.గీతా లా, కామర్స్‌లో 76 మార్కులు, ఎ.నాగ సాయి ఏసీసీలో 96, బి.మణి మాథ్స్, స్టాట్‌లో 96, కె.చంద్రశేఖర్ ఈసీవో, ఎంజీఎన్‌టీలో 86 టాప్ మార్కులు సాధించారని చెప్పారు. వారిని ఛైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక బృందం అభినందించారు.

ఎట్టకేలకు ఇనుప చప్టా ఏర్పాటు

కరెన్సీనగర్: జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు నోవోటెల్ ఎదురుగా డ్రెయిన్‌పై ఇనుప గ్రిల్ ధ్వంసమైందని 'అసలే ఇరుకు.. వెళ్లాలంటే చిరాకు' శీర్షికన గత నెల 21వ తేదీన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ధ్వంసమైన ఇనుప గ్రిల్ స్థానంలో కొత్త చప్టా అమర్చారు. దీంతో రాకపోకలు సవ్యంగా సాగుతున్నాయి.

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం

పటమట, న్యూస్‌టుడే: విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పాఠశాలలోనే రూపుదిద్దుకుంటుందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భవకుమార్ అన్నారు. గురునానక్ కాలనీలోని డాన్ బాస్కో స్కూల్ 43వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బొప్పన భవకుమార్, ఏలూరు మాజీ ఛైర్మన్ దుర్గాప్రసాద్, ఆల్ క్లస్టర్ సీఎండీ అన్న శివనాగేశ్వరావు హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కరస్పాండెంట్ బీవీఎన్ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల కోలాటం

వ్యర్థాల గుట్టలు... రాకపోకలకు ఇక్కట్లు

ఎనిమిదో డివిజన్ కోనేరు లక్ష్మయ్య వీధి నుంచి పార్చ్యూన్ మురళి పార్క్ ఎదురుగా ఉన్న రహదారిలోకి వెళ్లే చోట భవన నిర్మాణ వ్యర్థాలు పడేశారు. ద్విచక్ర వాహనదారులు, పాదచారుల రాకపోకలకు అడ్డుగా మారాయి. వాటిని అక్కడ నుంచి తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

కదలని మురుగు

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి బయట సర్వీస్ రోడ్డు వెంబడి డ్రెయిన్ వ్యర్థాలతో నిండిపోయింది. మురుగు కదలడం లేదు. వేలాది మంది రాకపోకలు సాగించే ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తోంది. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు దృష్టి సారించి చెత్త తొలగించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

తాగునీరు వృథా.. పట్టించుకోరా?

కరెన్సీనగర్ బాయన బాబూజీ రహదారి శ్రీరామచంద్రనగర్‌కు వెళ్లే మలుపులో తాగునీటి పైపు లీకేజీతో నీరంతా వృథాగా పోతోంది. గత నెలలో మరమ్మతులు చేసినా తిరిగి లీకేజీ రావడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో నిరంతర తాగునీటి సరఫరా వాల్వ్ ఉండగా, అక్కడ నుంచే లీకేజీ వస్తోందని సిబ్బంది దాట వేస్తున్నారు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

పటమట: విద్యుత్తు తీగల మరమ్మతుల దృష్ట్యా స్క్యూబ్రిడ్జి ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఫకీరుగూడెం, ప్రగతినగర్, చంద్రమౌళిపురం, శ్రీరామ్‌నగర్, మొహిద్దీన్ ఎస్టేట్, బెంజ్‌సర్కిల్ ఏరియా, ఎంజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని విజయవాడ టౌన్ ఈఈ పి.రవీంద్ర బాబు తెలిపారు.

మొక్కల పెంపకంతో హరితాంధ్రప్రదేశ్ సాధ్యం

పటమట, న్యూస్‌టుడే: మొక్కల పెంపకంతో హరితాంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అన్నారు. గురువారం 15వ డివిజన్ పడవలరేవు సెంటర్‌లోని సచివాలయం వద్ద ఆమె ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, వీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నాలుగో డివిజన్‌లోని భారతీనగర్‌లో గురువారం నగరపాలక సంస్థ ఉద్యాన శాఖ కాలనీలోని కడియాల శివరామకృష్ణయ్య పార్కులో కాలనీ వాసులకు మామిడి, నిమ్మ, జామ, కొన్ని రకాల పూల మొక్కలను స్థానిక డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఉచితంగా అందజేశారు. ఉద్యాన శాఖ ఏడీహెచ్ చంద్రశేఖర్, సూపర్‌వైజర్ కె.బాబు, కాలనీ వాసులు ఎం.సాయి, పి.ప్రసాద్, రాజారావు, వి.సుబ్బారావు, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

డ్రెయిన్‌లో పడిన ఆవును రక్షించారు..

ఆవును తీస్తున్న పోలీసులు, వీఎంసీ సిబ్బంది

కృష్ణలంక, న్యూస్‌టుడే: కృష్ణలంక 20వ డివిజన్ గౌతమీ నగర్‌లో సుమారు నాలుగు అడుగుల లోతున్న డ్రెయిన్‌లో ఒక ఆవు గురువారం ప్రమాదవశాత్తు పడింది. ఆవు అరుస్తుండడంతో సమీప వాసులు అప్రమత్తమై అక్కడకు వద్దకు వెళ్లి వెలికితీసేందుకు యత్నించారు. సాధ్యం కాకపోవడంతో స్థానిక డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు, ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ సీఐ బాలమురళీకృష్ణ ఆవుకు తాడు కట్టి క్రేన్ సాయంతో వెలికి తీయవచ్చున్నారు. కాలువలపై చప్టాలు లేకపోవడంతో తరచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

తెదేపాతోనే దూదేకుల అభ్యున్నతి

కృష్ణలంక, న్యూస్‌టుడే: దూదేకుల అభివృద్ధి తెదేపా ద్వారానే సాధ్యమని దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మైలమూరి పీరుబాబు అన్నారు. రాణిగారితోట గురువారం ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గానికి రాజకీయంగా, చట్టసభల్లో అవకాశం కల్పిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పలువురికి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌గా అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరాలకు పీరుబాబు ధన్యవాదాలు తెలియజేశారు.

రాణిగారితోటలో అన్నదానం

కృష్ణలంక: తెదేపా నాయకుడు గోగుల రమేష్ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం రాణిగారితోటలో అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జనసేన తూర్పు నియోజకవర్గ బాధ్యుడు అమ్మిశెట్టి వాసు తదితరులు హాజరై రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు వంగవీటి రాధాకృష్ణ, బొప్పన భవకుమార్, గోగుల గోపీ, కొక్కెర తిరుపతయ్య, మైలమూరి పీరుబాబు, జానీ, కాళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగి స్థితి చెప్పరు.. అడిగినా స్పందించరు!

ఇదీ విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రి తీరు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

విజయవాడ శివారు నున్న నుంచి ఓ వృద్ధురాలు జనరల్ వార్డులో వైద్యం నిమిత్తం చేరారు. బంధువులు ఆమె ఆరోగ్య స్థితిపై వైద్యులను అడిగితే.. చెప్పడం లేదు. సరిగ్గా వైద్యం అందడం లేదని ప్రశ్నిస్తే.. మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అని సమాధానం ఇచ్చినట్లు బంధువులు వాపోయారు. ఇది విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, సహాయకుల పట్ల సిబ్బంది స్పందించే తీరు.

ఆసుపత్రికి నగరం, ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి రోగులు ఓపీకి వస్తారు. ఐపీగా చేరుతారు. శస్త్ర చికిత్సల నిమిత్తం కూడా వస్తుంటారు. రోగులు, వారి బంధువులకు సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు. రోగి ఆరోగ్య పరిస్థితి గురించి సహాయకులు విధుల్లోని సిబ్బందిని అడిగితే చెప్పడం లేదు. అత్యవసర సమయంలో రోగి పరిస్థితి చూసి.. డ్యూటీ వైద్యుడు, నర్సు వద్దకు వెళ్లి ఓ సారి పరిశీలించాలని అడిగినా.. స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సమాచారం చెప్పే వారే కరవు: అత్యవసర విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, లేబర్ రూమ్‌ల్లో రోగి ఆరోగ్య సమాచారం చెప్పే నాథుడే కరవయ్యారని సహాయకులు ఆవేదన చెందుతున్నారు. గతంలో 24 గంటలూ అందుబాటులో ఉండే ఫోన్ నంబర్లు ప్రదర్శించే వారని, ఇప్పుడవి మారాయని వాపోతున్నారు. ల్యాండ్‌లైన్ నంబరు కూడా 24 గంటలు అందుబాటులో ఉండడం లేదని చెబుతున్నారు. ఆసుపత్రిలోని కీలక విభాగాల ఫోన్ నంబర్లు పని చేయడం లేదని వాపోతున్నారు. ఆయా నంబర్లు అందుబాటులో ఉంచేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఓపీ వార్డుల వద్ద రోగులు కిక్కిరిసి ఉంటారు. ఆ సమయంలో వారికి సరైన సమాచారం ఇచ్చే వారు కరవయ్యారు. ఫలితంగా వైద్యం కోసం వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ఆసుపత్రికి రోజూ ఓపీ సుమారు వెయ్యి ఉంటుంది. నిత్యం దాదాపు 150 మంది ఐపీగా చేరుతారు. రోడ్డు ప్రమాదాల కేసులు సుమారు 20 వస్తాయి. ముఖ్యంగా జనరల్ మెడిసన్, ఆర్థో, న్యూరో, న్యూరో సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ విభాగాల నుంచి స్పందన కొరవడిందని అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు.

ఆధునిక సాంకేతికతతోనే ఆరోగ్య సంరక్షణ

పరిశోధనా పత్రాలు ఆవిష్కరిస్తున్న శ్రీధర్, ఫాదర్లు మిల్కీయోర్, రెక్స్ ఏంజిలో అధ్యాపకులు

కరెన్సీనగర్: క్యాన్సర్ ప్రారంభ దశలో ఆధునిక ఇమేజింగ్, ఔషధ సాంకేతికత ఆరోగ్య సంరక్షణలో కీలకమని అమెరికాలోని హాప్కిన్స్ విశ్వవిద్యాలయ ప్రొ. నిమ్మగడ్డ శ్రీధర్ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల భౌతిక, రసాయన, ఎలక్ట్రానిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం కళాశాలలో ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నైతిక విలువలు, ఆధునిక ప్రాజెక్టుల రూపకల్పనతో విజయాలు సాకారం అవుతాయన్నారు. కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కొత్త శాస్త్రీయ పరిణామాలకు అనుగుణంగా ఉండాల్సిన ఆవశ్యతకను వివరించారు. ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ మాట్లాడుతూ తక్కువ సమయంలో పరిశోధనలు పెంపొందించడానికి అధ్యాపకులు, పరిశోధకులు కృషి చేయాలన్నారు. మధ్యాహ్నం అమెరికా యూనివర్సిటీ ఆఫ్ అలబామాకు చెందిన ఎంఎన్‌వీ రవికుమార్, తిరువనంతపురం ఐఐఎస్ఈఆర్‌కు చెందిన రాజేంద్ర కూరపాటిలు మాట్లాడారు.

కరకట్ట సుందరీకరణ పనులు ప్రారంభం

గ్రీన్‌మ్యాట్ ఏర్పాటుకు మట్టి చదును చేస్తూ..

కృష్ణలంక, న్యూస్‌టుడే: కృష్ణా నది పరిధిలో భూపేష్‌గుప్తానగర్ కరకట్ట సుందరీకరణ పనులు మొదలయ్యాయి. కృష్ణలంక 16వ డివిజన్ నుంచి 22వ డివిజన్ వరకు సుమారు ఆరు కి.మీ మేర గతంలో కేఎల్‌రావు కరకట్టను నిర్మించారు. ఆయా డివిజన్ల పరిధిలో కరకట్ట అధిక భాగం ఆక్రమణలకు గురైంది. దీంతో 16వ డివిజన్‌లో ఉన్న కరకట్టకు 600 మీటర్ల మేర సుందరీకరణ, ప్రహరీ తదితర పనుల నిమిత్తం 15వ ఆర్థిక సంఘం 2022లో రూ.90లక్షల నిధులు కేటాయించింది. పనుల నిర్వహణకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో జాప్యం నెలకొంది. కరకట్ట నుంచి దిగువకు మెట్ల నిర్మాణం, రెయిలింగ్ ఇప్పటికే పూర్తయ్యాయి. దీంతో కరకట్ట ఆక్రమణలను అరికట్టేందుకు ఫెన్సింగ్, మట్టితో పటిష్ఠ పర్చి గ్రీన్‌మ్యాట్ వేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఉత్సవాల్లో ప్రిన్సిపల్ సీతారామయ్య, విద్యార్థులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): మొగల్రాజపురంలోని వీర మాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రాంగణంలో రంగవల్లులు వేసి తీర్చిదిద్దారు. భోగిమంటలు వేసి చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య పర్యవేక్షించారు.

నిత్య నూతనత్వంతో బోధించాలి

లబ్బీపేట(విజయవాడ సిటీ): బోధకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నిత్య నూతనత్వంలో విద్యార్థులకు బోధన చేయాలని ఆరో పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీవీబీ కృష్ణ అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను ఎలా బోధించాలి? అనే అంశంపై సదస్సు నిర్వహించారు. రెవరెండ్ బాలశౌరి, రెవరెండ్ రాయప్పరెడ్డి, ఆరో పబ్లికేషన్స్ డైరెక్టర్లు సురేశ్, సుబ్బారావు, సీనియర్ మేనేజర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ నుంచి మహానాడు జంక్షన్ వైపు వెళ్లే లారీలు సమయపాలన పాటించి ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సహకరించాలని ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం అన్నారు. గురువారం ఆటోనగర్‌లోని ఏటీఏ హాల్‌లో లారీ అసోసియేషన్, మెకానిక్ సంఘాలు, ఫౌండ్రీ నిర్వాహకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రద్దీ సమయాలైన ఉదయం 8 నుంచి 10 మధ్య, సాయంత్రం 4 నుంచి 7.30 మధ్య లారీలకు మహానాడు జంక్షన్ నుంచి అనుమతి లేదన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగించే సమయాల్లో మాత్రమే ఆంక్షలు పెట్టినట్లు తెలిపారు. ఆటోనగర్‌కు వచ్చేందుకు ఎలాంటి ఆంక్షలు లేవని.. ఆటోనగర్ నుంచి బయటకు వెళ్లే సమయంలో మాత్రమే ఆంక్షలు ఉన్నట్లు తెలిపారు. పచ్చి సరకు, అత్యవసర లారీలపై ఎలాంటి ఆంక్షలు లేవని పేర్కొన్నారు. ఈ ఆంక్షలు ఏడాది క్రితం నుంచి అమలవుతున్నాయని, ఇటీవల కొంత మంది నిబంధనలు ఉల్లంఘించడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పాడుతున్నాయన్నారు. ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్ గౌడ్, సీఐలు రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల భర్తపై కేసు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : రూ.లక్షల జీతం వచ్చే ఉద్యోగం వదిలేసి.. భార్య పేరిట ఉన్న స్థిరాస్తులు అమ్మి డబ్బులు తెమ్మని వేధిస్తున్న భర్తపై మహిళా పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అయ్యప్పనగర్‌కు చెందిన యువతి (35)కి 2017లో వివాహం అయింది. మొదటి భర్తతో విభేదాల కారణంగా అతని నుంచి విడాకులు తీసుకున్నారు. ఈ క్రమంలో ఒక యోగా సెంటరులో చేరారు. అక్కడ బత్తిన రాకేష్ గౌడ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. ఇరువైపులా పెద్దల అంగీకారంతో 2023లో వివాహం చేసుకున్నారు. హైదరాబాద్‌లో కాపురం పెట్టారు. ఈ క్రమంలో విజయవాడ గొల్లపూడి, లబ్బీపేటలో ఉన్న స్థిరాస్తుల పత్రాలను తీసుకురమ్మని భార్యను శారీరకంగా, మానసికంగా వేధించాడు. నెలకు రూ.1.25 లక్షల జీతం వచ్చే కొరియన్ కంపెనీ ఉద్యోగం వదిలేశాడు. భార్య పేరుపై ఉన్న ఆస్తులను అమ్మివేసి పెట్టుబడులు పెడదామని వేధించడం ప్రారంభించాడు. యువతి తండ్రి పలు విడతలుగా డబ్బులు ఇచ్చినా.. మరింత తెమ్మని వేధిస్తూ ఆమెను 2025, మార్చిలో విజయవాడలోని పుట్టింటికి పంపేశాడు. దీనిపై మహిళా పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేశారు. దీన్ని వెనక్కి తీసుకోవాలంటూ మళ్లీ వేధిస్తుండడంతో ఆమె మహిళా పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు.

SBI భారతీయ స్టేట్‌బ్యాంక్
పంటకాలువరోడ్డు బ్రాంచి, విజయవాడ. ఫోన్: 9652745745

బకాయిదారుల బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులకు తమ బంగారు ఆభరణాలు బ్యాంక్ నందు కుదవ బెట్టి తీసుకున్న అప్పులను మరియు ఇతర ఋణములను (రిజర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా) తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం ది.17-01-2026, శనివారం సాయంత్రం 4 గం॥ లకు బ్యాంక్ ఆవరణ యందు బహిరంగ వేలము వేయబడును.

క్ర. సం.	ఖాతాదారుని పేరు	అకౌంట్ నెం.	స్థూల బరువు గ్రాములలో	నికర బరువు గ్రాములలో
1	కొసనం రత్నాకర్, తండ్రి: ప్రకాశరావు, 7-22, అంబేడ్కర్ కాలనీ, పెనమలూరు	43430524389	51.8	46.5
2		44074871522	37.8	35.0

ముఖ్య నియమ నిబంధనలు : 1) వేలం పాటలో పాల్గొనదలచినవారు రూ.10 వేలు ధరావత్తు చెల్లించవలెను. 2) బంగారు నగల నాణ్యతకు, బరువుకు బ్యాంక్ వారి పూచీ ఏ మాత్రం ఉండదు. 3) వేలం వాయిదా గాని, రద్దు చేయుటగాని, తిరస్కరించుటగాని బ్యాంక్ వారికి పూర్తి అధికారంకలదు. 4) వేలంలో పాట పాడినవారు పాడిన మొత్తం చెల్లించి బంగారు నగలను తీసుకొనివెళ్ళవలెను. 5) వేలంలో పాల్గొనవారు తప్పనిసరిగా ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డు మరియు జిరాక్స్ కాపీని సమర్పించవలెను. 6) గతంలో ఋణగ్రహీతలకు జారీచేసిన నోటీసులకు (అవి ఏకారణం చేతనైననూ తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. 7) పై ఖాతాదారులు ఏవరైనా మరణించిననూ వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించగలరు.

తేది: 08-01-2026, ప్రదేశం: విజయవాడ సం/- బ్రాంచి మేనేజర్, పంటకాలువరోడ్డు బ్రాంచి

విజయవాడ పశ్చిమ

ఇగ్నో దూరవిద్య కోర్సులపై అవగాహన

మాట్లాడుతున్న సుమలత

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో గురువారం ఇగ్నో ప్రవేశాలు, వివిధ కోర్సులకు సంబంధించిన వివరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్తపేటలోని ప్రత్యేకించి మహిళలకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రీజనల్ కోఆర్డినేటర్ డా. కె.సుమలత మాట్లాడుతూ.. ఇగ్నో మహిళల కోసం ఎన్నో కోర్సులను అందిస్తోందని, ఈ విద్యాసంవత్సరం దాదాపు 300 కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రాంతీయ కేంద్రం పరిధిలో 226 కోర్సులు అందిస్తున్నట్లు వివరించారు. మహిళలతో పాటు యువత, ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న వారికి వివిధ కోర్సులను కూడా అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి.ప్రసాద్ బాబు, ఎమ్మెస్సార్ హైస్కూల్ ప్రిన్సిపల్ పి.శ్యామల, జిష్ణు రమాదేవి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? చిట్టినగర్ ప్రాంతంలో సరిపడా సమయంలో తాగునీటిని అధికారులు సరఫరా చేయడం లేదు. - రమణబాబు, స్థానికుడు.

✔ సరిపడా సమయంలో సరఫరా చేస్తున్నాం. మరోసారి పరిశీలిస్తాం. - రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ ? కృష్ణలంక వద్ద మురుగు కాలువలో పూడిక తీసి పది రోజులు అవుతుంది. - జ్యోతి, స్థానికురాలు. ✔ పూడిక తీయిస్తాం.- రంగారావు, స్థానిక శానిటరీ అధికారి - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

స్పందనకు వందనం: ✦ చిట్టినగర్ విమలాదేవి పక్క వీధిలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన మంచినీటి విభాగం అధికారులు ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలను నిర్వహించారు. ✦ కొత్తపేట చిట్టినగర్ గౌతమ్‌స్కూల్ వెనుక కొండ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు ఆ ప్రాంతంలో కుక్కలను పట్టారు.

అందంగా.. ఆహ్లాదంగా..

రామవరప్పాడు రింగ్



రూ.93.53 లక్షలతో కూడళ్ల అభివృద్ధి

నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల అభివృద్ధిని నగర పాలకులు ఇటీవల వరకు పట్టించుకోలేదు. పలు ప్రాంతాల్లో కీలకమైన కూడళ్లను సైతం నిర్లక్ష్యం చేశారు. నగర పాలకులు సొంత పనులు, స్వప్రయోజనాల పైనే ఎక్కువగా దృష్టి సారించారు. పలు కూడళ్లు అయితే పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా మారాయి. కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలోని పలు కూడళ్ల(జంక్షన్ల) అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా అధికారులు ప్రాధాన్యమిచ్చారు. రూ.93.53 లక్షల వ్యయంతో అంచనాలను తయారు చేసి పనులు సైతం పూర్తి చేశారు. ★ మూడు నియోజకవర్గాల్లో ఐదు కూడళ్లను అందంగా.. ఆహ్లాదకరంగా.. తీర్చిదిద్దారు. ఇవికాకుండా మరికొన్నింటిని అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అందుకు అదనంగా మరో రూ.9 లక్షలతో అంచనాలు తయారు చేశారు. వీటిలో కొన్ని పనులు ప్రారంభం అయ్యాయి.

పూర్తయిన పనులు.. ★ తూర్పు నియోజకవర్గంలో ఎన్టీఆర్ సర్కిల్ కూడలి అభివృద్ధికి రూ. 19,98,000, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు అభివృద్ధికి రూ. 18,62,000, రామవరప్పాడు రింగ్ కూడలికి రూ. 4,80,000 ★ మధ్య నియోజకవర్గంలో గిరిపురం రెడ్ సర్కిల్ కూడలికి రూ. 10,13,000, ★ పశ్చిమలో విద్యాధరపురం సితార జంక్షన్ అభివృద్ధికి రూ. 40,00,000ల వ్యయంతో ప్రతిపాదనలు చేయగా.. పనులు పూర్తయ్యాయి.

మరికొన్ని చోట్ల ప్రతిపాదనలు : పిన్నమనేని పాలీక్లినిక్ రహదారి మదర్‌థెరెసా విగ్రహం కూడలిని రూ.5 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు అంచనాలు రూపొందించారు. సిద్ధార్థ కళాశాల సమీప కూడలిని మరో రూ.4 లక్షలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే అక్కడ ప్రత్యేకంగా వాటర్ ఫౌంటెయిన్ అభివృద్ధి చేశారు.

- న్యూస్‌టుడే, చిట్టినగర్, విజయవాడ నగరపాలక సంస్థ

ఆధునిక సాంకేతికతతోనే ఆరోగ్య రక్షణ

పరిశోధనా పత్రాలు ఆవిష్కరిస్తున్న శ్రీధర్, ఫాదర్లు మిల్కియోర్, రెక్స్ ఏంజిలో అధ్యాపకులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: క్యాన్సర్ ప్రారంభ దశలో ఆధునిక ఇమేజింగ్, ఔషధ సాంకేతికత ఆరోగ్య సంరక్షణలో కీలకమని అమెరికాలోని హాప్కిన్స్ విశ్వవిద్యాలయ ప్రొ. నిమ్మగడ్డ శ్రీధర్ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల భౌతిక, రసాయన, ఎలక్ట్రానిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం కళాశాలలో ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నైతిక విలువలు, ఆధునిక ప్రాజెక్టు రూపకల్పనతో విజయాలు సాకారం అవుతాయన్నారు. కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కొత్త శాస్త్రీయ పరిణామాలకు అనుగుణంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్ మాట్లాడుతూ పరిశోధనలు పెంపొందించడానికి అధ్యాపకులు, పరిశోధకులు కృషి చేయాలన్నారు. అమెరికా యూనివర్సిటీ ఆఫ్ అలబామాకు చెందిన ఎంఎస్‌వీ రమేష్‌కుమార్, తిరువనంతపురం ఐఐఎస్ఈఆర్‌కు చెందిన రాజేంద్ర కురుపాటిలు మాట్లాడారు. మొదటి రోజు 12 మంది పరిశోధన పత్రాలు సమర్పించారు. సదస్సును డీన్ పరుచూరు వేణుగోపాలరావు, డీటీ కరణ కుమార్‌లు సమన్వయం చేయగా.. తుమ్మల శ్రీనివాస్, కె.రాయప్ప రెడ్డి, ఎల్.ఏకాంబరం, సహాయ ఉపాధ్యాయులు పరిశోధన పత్రాల సంపుటిని ఆవిష్కరించారు.

సముద్ర స్విమథాన్‌లో ప్రతిభ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సముద్ర స్విమథాన్ పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించిన ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ హెడ్ కానిస్టేబుల్ మోతుకూరి తులసి చైతన్యను సీపీ ఎస్.వి.రాజశేఖరబాబు గురువారం అభినందించారు. ఈ నెల 3, 4 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని అరేబియా మహా సముద్రంలో శ్రీరామ్ సీ స్విమ్మింగ్ క్లబ్ వారు 1 కి.మీ., 10 కి.మీ. సముద్ర స్విమథాన్ పోటీలు నిర్వహించారు. తులసి చైతన్య ఈ రెండింటిలోనూ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. 2012లో కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలో చేరిన ఆయన.. పలు జాతీయ, అంతర్జాతీయ ఈత పోటీల్లో ఏపీ పోలీస్‌శాఖ తరపున పాల్గొన్నారు. ఇప్పటికి 24 బంగారు పతకాలు, 23 వెండి పతకాలు, 9 కాంస్య పతకాలు సాధించారు. ఆయన మరిన్ని పతకాలు సాధించి పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకురావాలని సీపీ ఆకాంక్షించారు.

ఆహ్లాదకర వాతావరణంలో 'ఆవకాయ్ అమరావతి'

సిబ్బందికి సూచనలిస్తున్న చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కృష్ణా నది ఒడ్డున నిర్వహిస్తున్న 'ఆవకాయ్ అమరావతి' మహోత్సవం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి డా. కె.అర్జునరావు తెలిపారు. ఈనెల 10వ తేదీ వరకు జరిగే కార్యక్రమానికి ఆయా ప్రాంతాల్లో ఆయన గురువారం పరిశీలించి పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ నిర్వహణ ప్రాంతంలో ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు, సమస్యలు ఉత్పన్నం కాకుండా కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహించాలని సూచించారు. కుమ్మరిపాలెం, పున్నమి ఘాట్, భవానీ ఘాట్ సమీప ప్రాంతాల్లో పారిశుద్ధ్య అధికారులు పూర్ణ, శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో రూ.10.70 లక్షల జరిమానా

పరిశీలిస్తున్న వన్‌ట్రాఫిక్ పోలీసులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వన్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన 107 మందికి రూ.10.70 లక్షలు జరిమానా విధిస్తూ ఏడో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఆర్.వి.ఎస్. శర్మ గురువారం తీర్పు వెలువరించారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు. వివిధ ప్రదేశాల్లో 2023లో 2, 2024లో 24, 2025లో 70, 2026లో(ఇప్పటి వరకు) 11 మద్యం తాగిన కేసులను వన్ ట్రాఫిక్ పోలీసులు నమోదు చేసి వారిని కోర్టులో హాజరుపరిచారు. సీపీ రాజశేఖరబాబు, డీసీపీ షిరీన్ బేగం ఆదేశం మేరకు ప్రతి రోజు డ్రంక్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వన్ ఏసీపీ రామచంద్రరావు తెలిపారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మోటార్ వాహన చట్టాలకు అనుగుణంగా సురక్షితంగా ప్రయాణం చేయాలని వన్ ఏసీపీ రామచంద్రరావు తెలియజేశారు.

ఎంపీని కలిసిన నాయీబ్రాహ్మణులు

పటమట, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన కేశఖండనశాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులు.. దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసి వారి సమస్యలను తెలిపారు. వారి సమస్యలపై ఎంపీ శివనాథ్ సానుకూలంగా స్పందించారు.

దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

★ **ఉదయం..** 5 గంటల నుంచి భక్తులను క్యూలైన్లో అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర, 7.30 గంటలకు నవగ్రహ శాంతి, 8 గంటలకు మృత్యుంజయ, 8.30 గంటలకు చండీ తదితర హోమాలు నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలు నిర్వహిస్తారు.

★ **విరామం..** అమ్మవారికి ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచభోగ నివేదన చేస్తారు. అన్ని దర్శనం క్యూలైన్లు నిలిపి వేస్తారు. వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఈ సమయంలో ఉండవు.

★ **మధ్యాహ్నం..** ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

★ **సాయంత్రం..** 4 గంటలకు స్వర్ణపుష్పార్చన సేవ (గురువారం మాత్రమే), 6 గంటల నుంచి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచహారతులు నిర్వహిస్తారు. అన్ని దర్శనాలను ఈ సమయంలో నిలిపి వేస్తారు. రాత్రి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

★ ప్రతి రోజు రాహు కాలంలో నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు చేస్తారు. ఆర్జిత సేవలకు టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com, https:///www.aptemples.ap.gov.in వెబ్‌సైట్ల ద్వారా ఆర్జిత సేవా టికెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సాప్ నెంబర్ 95523 00009 ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు, విరాళాలను ఇచ్చేందుకు అవకాశం ఉంది.

★ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహా మండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

★ దర్శనానికి వచ్చే భక్తులు కనకదుర్గానగర్, ఘాట్ రోడ్డు మార్గంలోని ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవలు, విరాళాలకు సంబంధించిన సేవలను వినియోగించుకునేందుకు దేవస్థాన అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

సీఎంఏ ఫౌండేషన్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీమేధ ఛైర్మన్ నందకిషోర్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) గురువారం విడుదల చేసిన సీఎంఏ ఫౌండేషన్ పరీక్ష ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు విద్యాసంస్థ ఛైర్మన్ అన్నా నందకిషోర్ పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ఆవరణలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ ఫలితాల్లో ఆలిండియా టాప్ మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫలితాల్లో విద్యార్థులు ఎ.నాగసాయి 400 మార్కులకు 338 సాధించగా కె.చంద్రశేఖర్ 332, టి.శౌర్యసాయి సాకేత్ 316, కె.జాహ్నవి 300 వంటి టాప్ మార్కులు సాధించారని తెలిపారు. సబ్జెక్టుల వారీగా బి.గీతా లా, కామర్స్‌లో 76 మార్కులు, ఎ.నాగసాయి ఏసీసీలో 96, బి.మణి మాథ్స్, స్టాట్‌లో 96, కె.చంద్రశేఖర్ ఈసీవో, ఎంజీఎన్‌టీలో 86 టాప్ మార్కులు సాధించారని చెప్పారు. వారిని ఛైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక బృందం అభినందించారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జట్టు పయనం

ఎంపికైన క్రీడాకారిణులతో రవి, స్వామి, రమేష్, బాబూరావు, కృష్ణారెడ్డి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: భోపాల్‌లోని 'ఎస్ఏజీఈ' యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే సౌత్-వెస్ట్ అంతర్ వర్సిటీ మహిళల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే కృష్ణా వర్సిటీ జట్టు గురువారం నగరం నుంచి పయనమైందని ఎంపిక కమిటీ ఛైర్మన్, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. జట్టులో ఒడ్డుపల్లి గాయత్రి, బోజంకి ఝాన్సీ, వి.రక్షిత(డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల, ఇబ్రహీంపట్నం)లు స్థానం సాధించారని పేర్కొన్నారు. వీరికి కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు స్పోర్ట్స్ కిట్ బహూకరించి అభినందించారు. కళాశాల క్రీడా విభాగాధిపతి టీవీబీ కృష్ణారెడ్డి, జట్టు కోచ్ కె.స్వామి (ఖేలో ఇండియా కోచ్, డీఎస్ఏ, విజయవాడ), జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి జి.రవి పాల్గొన్నారు.

రోగి స్థితి చెప్పరు.. అడిగినా స్పందించరు!

ఇదీ విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రి తీరు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

విజయవాడ శివారు నున్న నుంచి ఓ వృద్ధురాలు జనరల్ వార్డులో వైద్యం నిమిత్తం చేరారు. బంధువులు ఆమె ఆరోగ్య స్థితిపై వైద్యులను అడిగితే.. చెప్పడం లేదు. సరిగ్గా వైద్యం అందడం లేదని ప్రశ్నిస్తే.. మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అని సమాధానం ఇచ్చినట్లు బంధువులు వాపోయారు. ఇది విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, సహాయకుల పట్ల సిబ్బంది స్పందించే తీరు.

ఆసుపత్రికి నగరం, ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి రోగులు ఓపీకి వస్తారు. ఐపీగా చేరుతారు. శస్త్ర చికిత్సల నిమిత్తం కూడా వస్తుంటారు. రోగులు, వారి బంధువులకు సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు. రోగి ఆరోగ్య పరిస్థితి గురించి సహాయకులు విధుల్లోని సిబ్బందిని అడిగితే చెప్పడం లేదు. అత్యవసర సమయంలో రోగి పరిస్థితి చూసి.. డ్యూటీ వైద్యుడు, నర్సు వద్దకు వెళ్లి ఓ సారి పరిశీలించాలని అడిగినా.. స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సమాచారం చెప్పే వారే కరవు: అత్యవసర విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, లేబర్ రూమ్‌ల్లో రోగి ఆరోగ్య సమాచారం చెప్పే నాథుడే కరవయ్యారని సహాయకులు ఆవేదన చెందుతున్నారు. గతంలో 24 గంటలూ అందుబాటులో ఉండే ఫోన్ నంబర్లు ప్రదర్శించే వారని, ఇప్పుడవి మారాయని వాపోతున్నారు. ల్యాండ్‌లైన్ నంబరు కూడా 24 గంటలు అందుబాటులో ఉండడం లేదని చెబుతున్నారు. ఆసుపత్రిలోని కీలక విభాగాల ఫోన్ నంబర్లు పని చేయడం లేదని వాపోతున్నారు. ఆయా నంబర్లు అందుబాటులో ఉంచేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఓపీ వార్డుల వద్ద రోగులు కిక్కిరిసి ఉంటారు. ఆ సమయంలో వారికి సరైన సమాచారం ఇచ్చే వారు కరవయ్యారు. ఫలితంగా వైద్యం కోసం వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ఆసుపత్రికి రోజూ ఓపీ సుమారు వెయ్యి ఉంటుంది. నిత్యం దాదాపు 150 మంది ఐపీగా చేరుతారు. రోడ్డు ప్రమాదాల కేసులు సుమారు 20 వస్తాయి. ముఖ్యంగా జనరల్ మెడిసన్, ఆర్థో, న్యూరో, న్యూరో సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ విభాగాల నుంచి స్పందన కొరవడిందని అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు.

పైపు లీకు.. తాగునీరు వృథా

తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైను జాయింట్ భాగంలో లీకై నీరు వృథాగా పోతుంది. దీంతో లంబాడీపేట, వీరమ్మ వీధి కొండ ప్రాంతంలో పైపు లీకుతో నీరు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ఆయా ప్రాంతాన్ని పరిశీలించి పైపులైనుకు మరమ్మతులు చేయించి నీరు అందే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చిట్టినగర్

అడ్డదిడ్డ పార్సిళ్లతో అస్తవ్యస్తం

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికులు బస్సులు దిగే స్థలం అరైవల్ బ్లాక్‌లో ప్లాట్‌ఫారాల వద్ద ఇష్టానుసారం పార్సిళ్లను వేయడంతో, మహిళలు, వృద్ధులు పిల్లలు బస్సు దిగి నడిచేందుకు దారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల వద్ద పార్సిళ్లు వేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనికి తోడు పార్సిళ్లు అడ్డదిడ్డంగా వేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని పలువురు వాహన చోదకులు చెబుతున్నారు.

పచ్చదనం పెంపునకు చర్యలు

మహిళకు మొక్క అందిస్తున్న శ్రీధర్, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పేర్కొన్నారు. భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మొక్కలు పెంచుదాం, కాలుష్యాన్ని తగ్గిద్దామనే నినాదంతో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి డివిజన్‌లో మొక్కలు నాటేందుకు వీలుగా పంపిణీ చేస్తున్నట్లుగా వెల్లడించారు. నాయకులు పెదబాబు, దుర్గారావు, అనూష, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

విజయవాడ సిటీ : మొగల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రాంగణంలో రంగవల్లులు వేసి తీర్చిదిద్దారు. భోగిమంటలు వేసి చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య పర్యవేక్షించారు.

నూతన సాంకేతికతపై అవగాహన

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ సీఈవో కె.వెంకటేశ్వర్లు, ఫ్లాష్‌షూట్స్ సంస్థ వ్యవస్థాపకుడు ఓలేటి కార్తీక్ పేర్కొన్నారు.

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి అంతర్ కళాశాలల స్పోర్ట్స్ ఫెస్ట్ పేరుతో రెండు రోజుల పాటు నిర్వహించిన వైబ్రేన్స్ 2కే26 గురువారం ముగిసింది. ఈ సందర్భంగా వారిద్దరు మాట్లాడుతూ.. నిరంతర అభ్యాసం, నూతన సాంకేతికతపై అవగాహన పెంచుకోవడం వల్ల గ్లోబల్ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని సూచించారు. కళాశాల కార్యదర్శి అమర్‌సుధీర్ మాట్లాడుతూ.. పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రాజెక్టు ఎక్స్‌పో వంటి పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఫ్లాష్‌మాబ్స్, సోలో డాన్స్, సంప్రదాయ నృత్యాలు, ఫేస్ ఆఫ్ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు మల్లికార్జునరావు, సహాయ కార్యదర్శి పవన్‌కుమార్, కోశాధికారి కె.రాఘవయ్య, ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, ఏవో వి.నారాయణరావు, ప్రత్యేక అతిథులుగా చిత్తా విజయశ్రీ, కౌజా శ్రీదేవి పాల్గొనగా సైన్స్ విభాగాధిపతి అక్బర్, ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి నవ్య పర్యవేక్షణలో పోటీలు జరిగాయి.

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సినిమాలు

ది రాజాసాబ్: జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), నవరంగ్, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

చిట్టీల మోసం కేసులో జైలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టీల పేరుతో మోసం చేసిన కేసులో ఓ మహిళకు న్యాయస్థానం జైలుశిక్ష విధించినట్లు కొత్తపేట సీఐ చిన కొండలరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పాతరాజరాజేశ్వరీపేటకు చెందిన కనుమర్ల వరలక్ష్మి అలియాస్ రెడ్డెమ్మ(62) వద్ద అదే ప్రాంతానికి చెందిన కొందరు మహిళలు చిట్టీలు వేశారు. అయితే గడువు తీరినా డబ్బులు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారు. దీంతో మోసపోయినట్లు గ్రహించి 2013 నవంబరులో కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఆమెను న్యాయస్థానంలో హాజరుపరిచారు. 18 మంది సాక్షులను విచారించగా.. ఆమెపై నేరం రుజువు కావడంతో 3 మూడేళ్ల జైలు, రూ. లక్ష జరిమానా విధిస్తున్నట్లు 8వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి డి.లక్ష్మి గురువారం తీర్పు ఇచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగదీష్, అప్పటి సీఐ వెంకటేశ్వర్లు ప్రస్తుత సీఐ చిన కొండలరావు, సీఎంఎస్ సీఐ జగదీశ్వరరావు, సిబ్బందిని సీపీ రాజశేఖరబాబు అభినందించారు.

కల్వర్టుపై ఐరన్ మెష్ ఏర్పాటు

పాతబస్తీ జెండా చెట్టు వీధిలోని కల్వర్టుపై ఐరన్ మెష్‌ను కార్పొరేషన్ అధికారులు బుధవారం ఏర్పాటు చేశారు. ఈనెల 8న 'కల్వర్టుపై ఐరన్ మెష్ చోరీ' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన చిత్ర వార్తపై సర్కిల్ వన్ ఏఈ మార్క్స్ స్పందించారు. సిబ్బందిని పంపించి మెష్ ఏర్పాటు చేయించారు. గుర్తు తెలియని వ్యక్తులు మెష్‌ను చోరీ చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఏమాత్రం ఏమరుపాటుగా వచ్చే వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకున్న కార్పొరేషన్ అధికారులను స్థానికులు అభినందించారు. - న్యూస్‌టుడే, విద్యాధరపురం

ఐటీడీపీ లోగో టీషర్ట్ ఆవిష్కరణ

పటమట, న్యూస్‌టుడే : పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు ఎం.చైతన్య డిజైన్ చేయించిన ఐటీడీపీ లోగో టీ షర్ట్‌ను ఎంపీ శివనాథ్.. దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరాతో కలిసి గురువారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆ టీషర్ట్‌పై సంతకం చేశారు. పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి భోగవల్లి రమేష్, క్లస్టర్ ఇంఛార్జి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సమావేశాల విజయవంతానికి పిలుపు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గుంటూరు ఏసీ కళాశాలలో జనవరి 10, 11 తేదీల్లో జరిగే యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య పిలుపునిచ్చారు. గురువారం గవర్నర్‌పేటలోని రాష్ట్ర కార్యాలయంలో సమావేశాల గోడపత్రికలు ఆవిష్కరించారు. సుందరయ్య మాట్లాడుతూ.. సమావేశాల ప్రారంభ సభలో ప్రఖ్యాత బయాలజీ ప్రొఫెసర్ దేవరాజు మహారాజ్, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి, పూర్వ ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్‌లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యారంగ పరిణామాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు, పీఆర్‌సీ, ఐఆర్, బోధనేతర సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక జరుగుతుందని, జిల్లాలోని ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్, ఎస్.పి.మనోహర్‌కుమార్, ఎం.లలితశ్రీ, ఎ.భరత్, శ్రీరామచంద్రమూర్తి, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

మహామనిషి.. లూయిస్ బ్రెయిలీ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : చేతి వేళ్లతో చుక్కలను స్పృశించి చదవగలిగే లిపిని ఆవిష్కరించి అంధులకు ఎంతో మేలు చేసిన లూయిస్ బ్రెయిలీ మహామనిషిగా నిలిచారని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రెయిలీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గత ఏడాది డిసెంబరు 3న నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. దివ్యాంగ ఉద్యోగులకు మెరిట్ అవార్డులు బహూకరించారు. విజయవాడ నగరంలో లూయిస్ బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా.. ఆ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్‌పర్సన్ జి.నారాయణస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించి చేయూత అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు, గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా నాయకులు తీరు మార్చుకోండి'

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: అమరావతి రాజధాని అంశంలో ఇప్పటికే వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి, ఆ పార్టీ నాయకులకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని తెదేపా జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సోలంకిరాజు జైన్ తెలిపారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అమరావతి రాజధాని దేవతల రాజధాని అని, ఒకప్పుడు రాజధాని నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి, అధికారం చేపట్టాక అమరావతి ప్రాంతాన్ని శ్మశానం అని చెప్పి వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో ఆ పార్టీని ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని ఎద్దేవా చేశారు.

పోక్సో కేసుల్లో ముద్దాయిలకు కఠిన శిక్షలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాలికలపై జరిగే లైంగిక దాడులు, అత్యాచారాలపై నమోదు చేసిన పోక్సో కేసుల్లో కఠినమైన శిక్షలు పడుతున్నాయని డీసీపీ కృష్ణకాంత్ పటేల్ వెల్లడించారు. పోలీసులు శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలు, సీసీ టీవీ ఫుటేజీ, సీడీఆర్ విశ్లేషణ, ఫోరెన్సిక్ రిపోర్ట్స్, డీఎన్ఏ సేకరణ వంటి అంశాలపై సకాలంలో తీసుకుంటున్న చర్యల వల్ల నిందితులపై నేరం రుజువవుతోందన్నారు. గురువారం మహిళా పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛార్జిషీటు దాఖలు చేయటం, ఒత్తిళ్లు, ప్రలోభాలకులోను కాకుండా సాక్షులతో న్యాయస్థానాల్లో సాక్ష్యం చెప్పించడం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ప్రత్యేకంగా పర్యవేక్షించడంతో నిందితులకు శిక్షలు పడ్డాయని తెలిపారు. భవానీపురం, మహిళా పోలీస్‌స్టేషన్, నున్న, అజిత్‌సింగ్‌నగర్ స్టేషన్లలో నమోదైన నాలుగు పోక్సో కేసుల్లోని ముద్దాయిలకు ఒక్కొక్కరికి 20 సంవత్సరాల కఠిన కారాగారవాసం, జరిమానాలు విధించినట్లు తెలిపారు. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ వారికి జైలుశిక్షలు పడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ వెల్లడించారు.

శిశువుల కిడ్నాప్, విక్రయంపై కేసుల నమోదు

ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాలబాలికల కిడ్నాప్, అక్రమ రవాణాపై జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. నాలుగు స్టేషన్ల పరిధిలో నాలుగు కేసులు నమోదు చేసి అయిదుగురు మగపిల్లలు, ఏడుగురు ఆడపిల్లలను కాపాడినట్లు తెలిపారు. నిందితులపై పోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా, జువైనల్ జస్టిస్ యాక్ట్ వంటి బలమైన సెక్షన్లతో కేసు నమోదు చేసి.. దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలిపారు. అహ్మదాబాద్, దిల్లీ, ముంబయి తదితర ప్రాంతాలకు చెందిన 30 మందిని అరెస్టు చేశామని, మరికొంత మందిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీసీపీ వెల్లడించారు. ఈ సమావేశంలో ఏడీసీపీ మురళీకృష్ణ, ఏసీపీలు దైవప్రసాద్, లతాకుమారి, సీఐ వాసవి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

10న సిద్ధార్థ స్వర్ణోత్సవాలకు సీఎం చంద్రబాబు రాక

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవాలను ఈ నెల 10న మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేశ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అధీకృత అధికారి, జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచి ఆఫీస్: **విజయవాడ-2** (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **07 జనవరి 2026**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. కోట విజయ బాబు, తండ్రి: ఆల్ఫ్రెడ్ కోట, నివాసం:హెచ్.నెం. 8-5-41, టి.ఎస్.పి వీధి, వించిపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా-520001. **2. కోట సంజయ్ బాబు,** తండ్రి: ఆల్ఫ్రెడ్ కోట, నివాసం: హెచ్.నెం. 9-128, వాటర్ ట్యాంక్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా - 521108. **3. తవ్వ మణికుమార్,** తండ్రి: కామేశ్వర రావు, నివాసం: హెచ్.నెం. 16-3-37 జి+3, కొత్త సుబ్బారావు వీధి, రైల్వే స్టేషన్, పూర్ణచంద్రం, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా - 520003.	ఋణ ఖాతా నెం. **VIJA9TF1803290017** ద్వారా రూ. **36,43,396/-** (అక్షరాలా ముప్పై ఆరు లక్షల నలభై మూడు వేల మూడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 09-10-2025**

శ్రీ కోట విజయ బాబు గారికి చెందిన ఆస్తి వివరము: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్. నెం. 376/2, ప్లాట్ నెం. 1, డోర్ నెం. 28-195 సమీపంలో ఉన్న మొత్తం 194.33 చ.గ.లు లేదా 162.48 చ.మీ.ల విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యొక్క కొలతలు మరియు హద్దులు: **తూర్పు:** 16.6 అ.ల వెడల్పు రోడ్డు-33 అ.లు, **దక్షిణం:** కాకర్లపూడి నరస రాజు గారికి చెందిన ఆస్తి-53 అ.లు, **పడమర:** తమ్మిన శివ గారికి చెందిన ఆస్తి-33 అ.లు, **ఉత్తరం:** రైల్వే ప్లాట్లు-53 అ.లు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్కఅధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 07.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

[illegible]

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. మహేశ్వర ట్రేడింగ్ కంపెనీ, [illegible] 2. నంబంగి శ్రీనివాసరావు, [illegible] 3. కుమార్ స్వామి నంబంగి, [illegible]	ఋణ ఖాతా నెం. **VIJA4TF1603260001,** ద్వారా రూ. **33,02,747/-** [illegible] **డిమాండ్ నోటీసు తేది: 25-01-2023**

[illegible]

తేది: 07.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

[illegible]

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. వేము సురేష్ కుమార్, [illegible] 2. వేము జానకీరామ, [illegible] 3. తక్కెళ్ళ కృష్ణ కుమారి, [illegible]	ఋణ ఖాతా నెం. **VIJA2TF1302280003,** ద్వారా రూ. **79,36,783/-** [illegible] **డిమాండ్ నోటీసు తేది: 09-10-2025**

[illegible]

తేది: 07.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

కంచికచర్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా కంచికచర్ల మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనాడు-ఈఎఫ్ఎం 91.9 ఆధ్వర్యంలో గురువారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. రంగు రంగుల ముగ్గులతో కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నేటితరం విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ టి. వంశీ కిరణ్ అన్నారు. విద్యార్థినులు పి. జయశ్రీ- జి.దివ్యశ్రీ (మొదటి), ఆర్.సౌమ్య- ఎ.రీతిక (ద్వితీయ), బి.సింధు- వి.సులోచన (తృతీయ) బహుమతులు సాధించారు. విజేతలకు పద్మజ సుజుకీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.మీనాకేతన్, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ టి.వంశీకిరణ్‌లు బహుమతులు అందజేశారు. మిగిలిన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్‌గా డైమండ్ నెస్ట్, సపోర్ట్ స్పాన్సర్‌గా పద్మజా సుజుకీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించారు.

విజేతలతో ప్రిన్సిపల్ వంశీకిరణ్, పద్మజ సుజుకీ ఏవో మీనా కేతన్, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, అధ్యాపకులు

ముగ్గులకు రంగులు అద్దుతున్న విద్యార్థినులు

91.9 ఈ FM Mee FM VIJAYAWADA

వేగం కన్నా భద్రత ముఖ్యం

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే: వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను నివారించవచ్చని గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కీసర స్వర్ణ టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు భద్రతపై నిర్వహించిన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలని అన్నారు. నందిగామ ఏసీపీ బాల గంగాధర్ తిలక్, సీఐలు డి.చవాన్, వైవీఎల్ నాయుడు, ఎస్సైలు, టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.రాజశేఖర్ అన్నారు. సాగులో పాటించాల్సిన పద్ధతులపై రైతులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమం కంచికచర్ల రైతు సేవా కేంద్రంలో గురువారం ప్రారంభించారు. రబీ పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ప్లే స్టోర్ నుంచి ఏపీ ఎమ్స్ 2.0 యాప్‌ను రైతుల చరవాణిలో ఇన్‌స్టాల్ చేసి ఉపయోగించే విధానాన్ని వివరించారు. జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకురాలు మోనీషా, నందిగామ డివిజన్ ఏడీఏ డా.ఐ.కె. శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి విజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రఘురాం తదితరులు

పాఠశాలలకు క్రీడా కిట్ల అందజేత

జగ్గయ్యపేట గ్రామీణం: పట్టణంలోని ఉక్కు కళా వేదికలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో నియోజకవర్గంలోని 25 జడ్పీ ఉన్నత పాఠశాలలకు క్రీడా వికాసం పేరుతో క్రీడా కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య, ఎం.ఎస్.రాజు, నక్కా ఆనందబాబు, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 154 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఎంపీ తన సొంత నిధులు వెచ్చించడం అభినందనీయని వారు ప్రశంసించారు. ఈ కిట్టులో 8 రకాల క్రీడలకు సంబంధించిన సామగ్రి పాఠశాలలకు ఉచితంగా అందజేశారు. కిట్లు అందుకున్న పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రామలక్ష్మి పాల్గొన్నారు.

'ఆర్భాటాలకే పరిమితమైన పాలన'

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ప్రయోజనం లేదని వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ విమర్శించారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో నూతనంగా నియమితులైన నియోజకవర్గ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రెండేళ్ల చంద్రబాబు పాలనలో ఆర్భాటాలకే పరిమితమైందన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నియోజకవర్గ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడిగా రామిరెడ్డి సీతయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలిగా నాయుడి ఉదయలక్ష్మి, బీసీ సెల్ అధ్యక్షుడిగా పెమ్మసాని నరసింహారావు, అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా బండారు విజయలక్ష్మి యూత్ విభాగం అధ్యక్షుడు పారుపల్లి హరిబాబు, లీగల్ సెల్ అధ్యక్షుడిగా షేక్ సైదా, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా చిలుకూరి బుచ్చిరెడ్డి, డాక్టర్స్ విభాగం అధ్యక్షుడిగా షేక్ జైలుద్దీన్‌తో పాటు ఇతర సంఘాలకు అధ్యక్షులను నియమించినట్లు ఎమ్మెల్సీ ప్రకటించారు.

రూ.5 కోట్లు మంజూరు

జగ్గయ్యపేట గ్రామీణం: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను వెలగపూడి సచివాలయంలో గురువారం జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను కలిసి జిల్లాలో పలు పంచాయతీల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందించారు. పవన్ స్పందించి సుమారు రూ.5 కోట్ల నిధులను పంచాయతీ శాఖ ద్వారా మంజూరు చేశారని ఉదయభాను తెలిపారు. ముక్త్యాలలో బీటీ రోడ్డుకు రూ.2 కోట్లు, వివిధ పంచాయతీల సీసీ రోడ్లకు రూ.2 కోట్లు, 33 గోకులం షెడ్లు, తిరువూరు నియోజకవర్గంలో గాదెవారి గూడెంలో సీసీ రోడ్డుకు రూ.75లక్షలు మంజూరు చేసినట్లు ఉదయభాను తెలిపారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కంచికచర్ల: తమ కళాశాలలో ఈసీఈ (ద్వితీయ సంవత్సరం) చదువుతున్న విద్యార్థి కేఎస్ఎన్ శ్రీనిశ్చయ్ జేఎన్‌టీయూ(కె) అథ్లెటిక్స్ జట్టుకు ఎంపికైనట్లు మిక్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. టి.వంశీకిరణ్ తెలిపారు. కళాశాలలో గురువారం శ్రీనిశ్చయ్‌ను అభినందించారు.

చెరువులో పడి కాపలాదారు మృతి

జగ్గయ్యపేట గ్రామీణం: కన్నెవీడుకు చెందిన కరిసే కుటుంబరావు(50) మండలంలోని షేర్‌మహ్మద్‌పేట చెరువులో పడి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం... కుటుంబరావు గ్రామ చెరువు వద్ద ఎనిమిదేళ్లుగా కాపలదారుగా పని చేస్తున్నారు. ఈ నెల 6 నుంచి ఆయన కనిపించలేదు. గురువారం ఉదయం చెరువులో అతని మృతదేహం కనిపించింది. అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రెడిట్ కార్డులు హ్యాక్ చేసి లావాదేవీలు

రెండు రోజుల్లో రూ.2.37 లక్షలు మాయం

విజయవాడ నేరవార్తలు: ఒక ఉద్యోగికి తెలియకుండా అతని క్రెడిట్ కార్డుల ద్వారా రూ. 2.37 లక్షల లావాదేవీలు నిర్వహించినట్లు విజయవాడ సైబర్ క్రైం పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. జగ్గయ్యపేటలో పని చేసే ఒక ప్రభుత్వ ఉద్యోగికి రెండు క్రెడిట్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా ఈ నెల 5, 6 తేదీల్లో ఆయనకు తెలియకుండానే లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీనిపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు. సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైల్ ద్వారా అతని చరవాణిని హ్యాక్ చేసి, క్రెడిట్ కార్డుల సమాచారం తస్కరించి లావాదేవీలు జరిపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

APS RTC పల్లె వెలుగు

టెండరు ప్రకటన

జోనల్ స్టాఫ్ ట్రెనింగ్ కాలేజీ, విజయవాడ నందు ప్రతిరోజు తమ సొంత ఖర్చుతో క్యాంటీన్ నడుపుటకు అనుభవము, ఆసక్తి గల క్యాటరింగ్ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు జోనల్ స్టాఫ్ ట్రెనింగ్ కాలేజీ, విద్యాధరపురం మరియు Dy. CPM/VJA జోన్ వారి కార్యాలయములలో తేది.09-01-2026 నుండి తేది.23-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.24-01-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జోనల్ స్టాఫ్ ట్రెనింగ్ కాలేజీ, విద్యాధరపురం వారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఏ సమయములోనైనా, ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. P1/122(01)/2025-ZSTC/VJA, తేది:08-01-2026 సం/- ప్రిన్సిపాల్, జోనల్ స్టాఫ్ ట్రెనింగ్ కాలేజీ, విజయవాడ

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అధీకృత అధికారి, జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచి ఆఫీస్: **విజయవాడ-3** (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **07 జనవరి 2026**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. ముంజి హరి బాబు, తండ్రి: ముంజి సంగమేశ్ నాయుడు, హెచ్.నెం: జిఎఫ్-3, గంటా టవర్స్, ఫిలిం కాలనీ, క్రీస్తురాజపురం మెయిన్ రోడ్డు సమీపంలో, ఆర్‌సిఎం చర్చి, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా - 520008. **2. భోగాది శ్రీ గణపతి,** తండ్రి: భోగాది వెంకటేశ్వర్లు, హెచ్.నెం. 27-20-30, జె.డి హాస్పిటల్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా - 520005.	ఋణ ఖాతా నెం. **VIJA9TF1403250001,** ద్వారా రూ. **48,61,522/-** (అక్షరాలా నలభై ఎనిమిది లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 09-10-2025**

శ్రీ ముంజి హరి బాబు గారికి చెందిన ఆస్తి వివరము: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, గుణదల సబ్-రిజిస్ట్రీ, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్.నెం. 84/2, డోర్ నెం. 10-60 కి సమీపంలో ఉన్న మొత్తం 145 చదరపు గజాలు లేదా 121.23 చ.మీ.ల విస్తీర్ణం కలిగిన ఆస్బెస్టాస్ సిమెంట్ షెడ్డుతో కూడిన నివాస స్థలం. **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** జువ్వలపూడి పుష్ప రాజ్యం గారి యొక్క ఆస్తి, **పడమర:** వెంకటప్పయ్య గారి యొక్క ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్కఅధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 07.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అంబులెన్స్ డ్రైవర్ల సేవలు అమూల్యం

సీతారాంపురం, న్యూస్‌టుడే : అత్యవసర స్పందన వ్యవస్థలో అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమైనదని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు పేర్కొన్నారు. [illegible]

జెండా ఊపి అంబులెన్స్‌ల ప్రదర్శన ప్రారంభిస్తున్న సీపీ రాజశేఖరబాబు, పక్కన ఆసుపత్రి ప్రతినిధులు

తెదేపా నాయకుడు దుగ్గినేనికి అభినందన

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ శివారు అనాసాగరానికి చెందిన తెదేపా నాయకుడు దుగ్గినేని గోపీకృష్ణను [illegible]

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: [illegible] 110 మంది విద్యార్థులకు [illegible]

నియంత్రికలో రాగి తీగ మాయం

ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

నందిగామ, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: [illegible] 70 కిలోల రాగి తీగ చోరీకి గురైంది. [illegible] ...దొంగలు వస్తారని కాపలా ఉన్నారు. దొంగలు రాగా పట్టుకునేలోపే ఎనిమిది మంది వరకు పరారయ్యారు. దీనివల్ల ఎత్తిపోతలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీనిపై చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవట్లేదని రైతులు వాపోతున్నారు. వెంటనే కేసు నమోదు చేసి దొంగలను పట్టుకోవాలని కోరుతున్నారు. నియంత్రికకు మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని ఎన్ఎస్పీ డీసీ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు.

బంగారం దుకాణంలో చోరీ

ముగ్గురు మహిళల అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే: [illegible] ...రాజుపల్లి గ్రామానికి చెందిన పొన్న పద్మ(45), బొజ్జగాని జ్ఞానమ్మ(55), బి.నాగమణి(50)లుగా గుర్తించి పట్టుకున్నారు. వీరిపై గతంలో ఈ తరహా 26 కేసులు ఉన్నాయని ఎస్ఐ సూచించారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. గాజువాక క్రైం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హోటళ్లకు రేటింగ్ ఇస్తే డబ్బులు!

గృహిణికి సైబర్ నేరగాళ్ల టోకరా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : 'హోటళ్లకు రేటింగ్ ఇస్తే డబ్బులే డబ్బులు. ఇంట్లో కూర్చునే సంపాదించుకోవచ్చు...' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటనకు ఆకర్షితురాలైన ఓ మహిళ మోసపోయారు. పెట్టుబడుల రూపంలో రూ. 4.27 లక్షలు పోగొట్టుకున్నారు. కొండపల్లికి చెందిన ఓ గృహిణి (32) గత నెల 29న ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా.. పార్ట్‌టైం ఉద్యోగం పేరిట ఉన్న ప్రకటన చూశారు. దాన్ని క్లిక్ చేయగానే ఒక టెలిగ్రామ్ గ్రూప్‌నకు అనుసంధానమయ్యారు. సభ్యులు పార్ట్‌టైం ఉద్యోగం ఉందని హోటళ్లకు రేటింగ్‌లు ఇస్తే డబ్బులు ఇస్తామనడంతో ఆసక్తి చూపారు. కొన్ని రివ్యూలు రాయగానే.. డబ్బులు రావడంతో ఆకర్షితులయ్యారు. తర్వాత ఎదురు పెట్టుబడులు పెడితే.. మరింత ఆదాయం అని చెప్పేసరికి ఆశపడి వారి మాటలు నమ్మారు. గత నెల 29 నుంచి 31వ తేదీ మధ్య విడతల వారీగా రూ. 4.27 లక్షలు రెండు బ్యాంకు ఖాతాలకు, మరో రెండు యూపీఐ ఖాతాలకు డబ్బులు పంపించారు. వచ్చిన ఆదాయం వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నించగా.. అవి రాలేదు. మోసపోయినట్లు గుర్తించి గురువారం సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

91.9FM Vijayawada ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలోతాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్. ✆ 93969 99669

REAL ESTATE

PLOT FOR SALE

VJA, కంచికచర్ల, ఔటర్ రింగ్‌రోడ్డు DTCP & APCR-DA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥గ॥ 3,900/- నుండి 7,900/-. ✆ 93906 65999

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 92483 22545

JOBS

ఫీల్డ్‌ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/ AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆76599 88728

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

CALL FUSION BPO కాల్‌సెంటర్‌నందు ప్రముఖ బ్యాంకుకు ★ టెలీకాలర్స్ ★ టీమ్‌లీడర్లు ★ టీమ్‌మేనేజర్లు (విజయవాడ బ్రాంచికి) ★ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు విజయవాడ, విశాఖ, ఒంగోలు, కాకినాడ, చిత్తూరు, రాజమండ్రి బ్రాంచిలకు కావలెను. DRA సర్టిఫికేట్ వారికి ప్రాధాన్యత info@callfusionbs.com, ఇంటర్వ్యూ: 11-1-2026న ✆ 93905 00266.

Wanted Receptionist (F) Restaurant, VALET DRIVERS, Vijayawada. Contact: 73387 10254.

విజయవాడలో ప్రముఖ తన్మయి Inn, 3స్టార్ హోటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ మేనేజర్, వెయిటర్స్ & యువతీ,యువకులు కావలెను. ✆ 91001 17227

SWEET MANTRA Telugu House కానూరు, M.G రోడ్, విజయవాడ. WANTED • అకౌంటెంట్ (Male) • సూపర్‌వైజర్స్ • క్యాషియర్స్ బయోడేటాతో 11A.M to 3 P.M పై అడ్రస్సునందు సంప్రదించండి. Cell: 97051 50459

గుంటూరు సిటీ, మంగళగిరి రోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకొండ్రుపాడు, చిలకలూరిపేట బ్రాంచెస్ లో పనిచేయుటకు MS ఆఫీసులో మంచి నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటాఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్ & HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం. ఆసక్తిగల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15 రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ 81216 63834, 80191 51577.

కేర్ టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరాబందీ లేకుండా ఉన్న మగ వారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు: 12,000/- రూ॥లు, సంవత్సరమునకు బోనస్: 40,000/- రూ॥లు, మరియు భోజనం వసతి కల్పించబడును. వివరములకు: 90102 99252.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

VJA ఏలూరు రోడ్డులోని ప్రముఖ ఫైనాన్స్ ఆఫీస్ నందు హోమ్‌లోన్ మరియు రికవరీ కాలింగ్ చేయుటకు ఫీమేల్ స్టాఫ్ కావలెను. PH -90309 56555

బ్యాంకు నందు పనిచేయుటకు Clerks Managers కావలెను. Rtd. VRS, టీచర్స్‌కు ప్రాముఖ్యత. SSC టు P.G. శాలరీ 30k. PF+ESI. ✆ 94935 75370

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు

రోడ్డును ప్రారంభిస్తున్న విప్ సౌమ్య, పక్కన కృష్ణకుమారి

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్య క్రమంలో నిధులు మంజూరు చేయిస్తున్నట్లు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక పదో వార్డులో సిమెంట్ రోడ్డు, కల్వర్టు, 13వ వార్డులో సిమెంట్ రోడ్డును మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారితో కలిసి ఆమె ప్రారంభించారు. సౌమ్య మాట్లాడుతూ ప్రతి వార్డులో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని చెప్పారు. రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఇప్పటికే సుమారు రూ.పది కోట్ల అభివృద్ధికి కేటాయించామన్నారు. మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఏఈ ఫణిశ్రీనివాసరావు, పట్టణ తెదేపా అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు యేచూరి రామకృష్ణ, కాసర్ల లక్ష్మీనారాయణ, నాయకులు పంగా సతీష్, కోటేశ్వరీ, దాసరి సత్యం, మండవ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: యువత డ్రగ్స్ బారిన పడకుండా స్వచ్ఛమైన జీవన మార్గాన్ని ఎంచుకోవాలని జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు సూచించారు. పట్టణంలోని జేఆర్సీ- విశ్వభారతి డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి హిమబిందు మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవస్థతో పాటు సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కె.ఎస్.రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరరావు, సెక్రెటరీ, ఆంజనేయులు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జె.తిరుపతిరావు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ డివిజన్ పరిధిలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కె.బాలకృష్ణ హెచ్చరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం డివిజన్ స్థాయి అధికారులతో ఈ అంశంపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దీనిపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముందుగానే ఆయా ప్రాంతాలను గుర్తించి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఏసీపీ తిలక్, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, తహసీల్దార్లు శాంతలక్ష్మి, సురేష్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

శివాలయ హుండీ ఆదాయం రూ.1.22 లక్షలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దాములూరు శివారు కూడలి పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి దేవాలయంలో గురువారం హుండీ కానుకలు లెక్కించారు. పది నెలలకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.1,22,226 ఆదాయం సమకూరింది. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పవన్‌కల్యాణ్, ఈవో నరసింహమూర్తి, ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు నుంచి రంగుల మహోత్సవం కోసం జగ్గయ్యపేట విచ్చేసిన శ్రీగోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ పరివార దేవతలను దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కమిటీవారు బారికేడ్లు ఏర్పాటు చేశారు. గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్వర్ణాంధ్ర మాసపత్రిక ఆవిష్కరణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన స్వర్ణాంధ్ర-2047 మాసపత్రికను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తన నివాసంలో గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర విజన్‌లో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే దిశగా రూపొందించారని పేర్కొన్నారు.

పంట కొనరు.. గోడు వినరు

★ ఫలితమివ్వని కొనుగోలు కేంద్రం ★ నైరాశ్యంలో పెసర రైతులు

కంచికచర్ల, చందర్లపాడు, న్యూస్‌టుడే: పెసర సాగు ప్రారంభం నుంచి రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పండించిన పంటను అమ్ముకోలేక నానా కష్టాలు పడుతున్నారు. ఈనెల 3వ తేదీన కంచికచర్లలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా నిబంధనల సాకు చూపి పంటను కొనడం లేదని రైతులు వాపోతున్నారు.

నందిగామ డివిజన్ పరిధిలోని కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో రైతులు గత ఖరీఫ్ సీజన్‌లో భారీగా పెసర సాగు చేపట్టారు. ఈ రెండు మండలాల్లో సుమారు 6500 ఎకరాల్లో సాగు చేశారు. సీజన్ ప్రారంభంలో వర్షాభావం, తరువాత అధిక వర్షాలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. అధిక వర్షాల ప్రభావం ముఖ్యంగా దిగుబడులపై గణనీయంగా పడింది. ఎకరాకు రెండు నుంచి 4 బస్తాల దిగుబడి మాత్రమే రావడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారు.

★ **పంట చేతికొచ్చినా.. :** గత ఆగస్టులో పంట చేతికొచ్చినప్పటికీ పంట కొనేవారే కరవయ్యారు. ప్రభుత్వం పెసర మద్దతు ధర రూ.8768లుగా ప్రకటించింది. కానీ మార్క్‌ఫెడ్ అధికారులు ఈ పంట కొనుగోలుకు ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడంతో కొంతమంది రైతులు బహిరంగ మార్కెట్లో రూ.4 వేలకు పెసలు అమ్ముకున్నారు. నాటి నుంచి తమ పంటను కొనుగోలు చేయాలని కర్షకులు.. ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో వారు నిరాశ చెందారు.

మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న బస్తాలు

★ **గుదిబండలా నిబంధనలు..:** పెసలు కొనుగోలుకు తేమ 12 శాతం, ఇతర వ్యర్థ పదార్థాలు 1, ఇతర పంట గింజలు 3, దెబ్బతిన్న గింజలు 3, రంగుమారిన గింజలు 4, పూర్తిగా తయారు కాని గింజలు 3 శాతం, పురుగు పట్టిన గింజలు 4 శాతం లోపు ఉండాలంటూ విధించిన నిబంధనలు తమకు ఇబ్బందికరంగా మారాయని రైతులు వాపోతున్నారు. పంట చేతికొచ్చి 5 నెలలు దాటడంతో గింజ రంగు మారడంతో పాటు, పురుగు పట్టిన గింజల శాతం నిబంధనల కన్నా ఎక్కువగా ఉండడంతో కొనుగోలుకు అధికారులు సుముఖంగా లేరని కర్షకులు ఆవేదన చెందుతున్నారు. రైతుల దుస్థితిని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ కోగంటి బాబులు.. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఎట్టకేలకు ఈ నెల 3వ తేదీన కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో పెసల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. అంతా సవ్యంగా ఉందనుకున్న దశలో మార్క్‌ఫెడ్ నిబంధనలు రైతులను మరోసారి నిరాశకు గురిచేస్తున్నాయి. కొనుగోలు కేంద్రం ప్రారంభించి ఐదు రోజులైనా ఇంతవరకు ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. నిబంధనలతో సంబంధం లేకుండా పంట కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మంచినీటి పథకానికి రూ.100 కోట్లు

ఏఎంసీ ఛైర్‌పర్సన్ సీతమ్మతో ఎంపీ శివనాథ్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రఘురాం, ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య, రాజు, ఆనందబాబు

జగ్గయ్యపేట గ్రామీణం: జగ్గయ్యపేట పట్టణంలో మంచినీటి సౌకర్యం కోసం కూటమి ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో జగ్గయ్యపేటలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకానుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం యార్డు ఛైర్‌పర్సన్ మల్లెల సీతమ్మ, సభ్యులకు ఏర్పాటుచేసిన అభినందన సభలో ఎంపీ శివనాథ్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య, ఎం.ఎస్.రాజు, నక్కా ఆనందబాబు, జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా అజయ్‌వర్మ, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ పట్టణానికి శాశ్వతంగా తాగునీటి సౌకర్యం ఏర్పడుతుందన్నారు. ఏఎంసీ సభ్యులకు ఎంపీ అభినందనలు తెలిపారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్లగా అభివృద్ధి చెందితే జగ్గయ్యపేట ప్రాంత అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్, డైరెక్టర్లు, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రి పంపిణీ

చందర్లపాడు: స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. శీలంనేని మౌళేశ్వరరావు, సులోచనాదేవి దంపతుల జ్ఞాపకార్థం కుమారులు గోపాలకృష్ణ, సుధాకర్‌లు వీటిని బహూకరించగా.. 140 మంది విద్యార్థులకు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని ఎన్.శ్రీలత, తెదేపా బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు విజయకృష్ణబాబు, అప్పారావు, స్టాఫ్ సెక్రటరీ శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

నందిగామ గ్రామీణం: మండలంలోని అంబారుపేటలో అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి గురువారం తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు రూ.5 వేలు నగదు, 20 కిలోల బియ్యం అందజేశారు. గతనెల 25న విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ వల్ల ఇల్లు కాలిపోయింది. రీసర్వే డిప్యూటీ తహసీల్దారు శ్రీరాములు పాల్గొన్నారు.

వేలం నోటీసు

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P. NO. 55/2025 in O.S.No. 425/2021

Between: భీమవరపు సుబ్బారావు ... DHR

VS

1. అనంత సత్యనారాయణ (Late), 2. అనంత వెంకట్రావమ్మ మరియు 2 ఇతరులు. ... JDR

DHR అయిన భీమవరపు సుబ్బారావు యొక్క డిక్రీ బాకీని చెల్లించి ఉండనందున సదరు బాకీ వసూలు నిమిత్తమై ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 23-1-2026 ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. కావలసిన వారు పాటలో పాల్గొని షెడ్యూలు ఆస్తిని పాడుకొనగలరని యావన్మందికీ ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా (ప్రస్తుతం NTR జిల్లా) పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా పెనుగంచిప్రోలులో గల తాలూకా సర్వే నెం. 303-1B2లో Ac. 1.66 Cents వ్యవసాయ భూమి ఆస్తికి **హద్దులు. తూర్పు:** Land of బరిగెల చినవెంకయ్య, **దక్షిణం:** Land of కడియాల సోములు, **పడమర:** Land of గొల్లపల్లి వెంకటేశ్వర్లు, **ఉత్తరం:** Land of బరిగెల చిన వెంకయ్య మరియు తాడపనేని గోపాలరావు గారి ఆస్తి.

DHR : 15,20,000/-, అమీన విలువ: 20,50,000/-

శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం

ఇట్లు: **M.ViJaya Kumari, A.V.Prasada Rao**

Advocates నందిగామ, జగ్గయ్యపేట

విద్యతో పాటు సంస్కృతి.. సంస్కారం అందించాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపేలా విద్యావిధానం ఉండాలని, ఈ దిశగా తల్లిదండ్రులు ఆలోచించాలని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. గురువారం రాత్రి జరిగిన నందిగామ కాకతీయ అపోలో విద్యా సంస్థల 40వ వార్షికోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి వెలిగించారు. 'ది క్లవర్ నెస్ట్ స్కూల్' లోగో ఆవిష్కరించారు. కేవీఆర్ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకుడు లగడపాటి సంగయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపీ మాట్లాడుతూ విద్య అంటే మార్కులు, పతకాలే కాదని అన్నారు. విద్యతో పాటు సంస్కారం, సంస్కృతిని అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా, స్టెమ్, రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం వంటి పథకాల ద్వారా పేద విద్యార్థుల్లో చదువును ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యలు ప్రసంగించారు. అనంతరం పురందేశ్వరిని పాఠశాల ఛైర్మన్ రవీంద్రనాథ్, వైస్ ఛైర్మన్ భారతి, డైరెక్టర్లు కార్తికేయ, సుష్మ, స్ఫూర్తి, సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. విద్యార్థుల సాంస్కృతిక వేడుకలు ఆకట్టుకున్నాయి. భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఏఎంసీ ఛైర్మన్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

✦ ఐతవరంలోని మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌ను ఎంపీ పురందేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. వసంత ఆమెకు మొక్క బహూకరించారు.

జ్యోతి వెలిగిస్తున్న పురందేశ్వరి, చిత్రంలో ఎమ్మెల్యేలు సౌమ్య, కృష్ణప్రసాద్ తదితరులు

ట్రాఫిక్ నిర్వహణపై సమీక్ష

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే : సంక్రాంతి పండగకు సొంత గ్రామాలకు వచ్చే వాహనదారులతో జాతీయ రహదారిపై ఏర్పడే ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై కీసర టోల్ ప్లాజా వద్ద గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండగకు వచ్చే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. రద్దీ ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. నందిగామ ఏసీపీ బాలగంగాధర్ తిలక్, సీఐలు డి.చవాన్, వైవీఎల్ నాయుడు, ఎస్సైలు, టోల్ ప్లాజా అధికారులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేటలో ఆర్డీవో కె.బాలకృష్ణ గురువారం రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. రీసర్వే పూర్తయిన ఈ గ్రామంలో 204 మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేశారు. తహసీల్దారు నూతక్కి సురేష్‌బాబు, రీసర్వే డిప్యూటీ తహసీల్దారు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ఆవకాయ్ అదిరింది..!


సీఎం చంద్రబాబు, ఈయూ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్..

ఈనాడు, అమరావతి

విజయవాడలోని పున్నమిఘాట్‌లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆరంభమైన ఆవకాయ్-అమరావతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక, సినీ సంగీత విభావరి, తోలుబొమ్మలాట కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కృష్ణానది తీరంలో సాయంత్రం సమయంలో చల్లని గాలులు వీస్తుండగా.. అద్వితీయమైన సంగీతానికి ఆహూతులు తన్మయత్వానికి గురయ్యారు.

అలరించిన మ్యూజికల్ కన్సర్ట్..

తెలుగు సినీ ప్రపంచంలో లక్షల మందిని ఉర్రూతలూగించిన పాత, కొత్త గీతాలను ఆలపించి శ్రోతలను అలరించారు. చెప్పవే చిరుగాలీ.. అంటూ జామర్స్ ఆలపించిన గీతానికి సంగీత ప్రియులంతా స్వరం కలిపారు. ఈ యువ లైవ్‌బ్యాండ్ పాడిన ప్రతి పాటకూ అద్భుతమైన స్పందన ఆహూతుల నుంచి వచ్చింది.

అలరించిన సినీ గీతాలు.. తోలుబొమ్మల నృత్యాలు

డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు.. ఆవకాయ్ అమరావతి వేడుకలు ప్రారంభోత్సవం సందర్భంగా.. డప్పు వాయిద్య కళాకారులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

దోశ స్టాల్ వద్ద..

సంగీత హోరు

వచ్చే ఆహూతులను ఆహ్వానిస్తూ.. డప్పు కళాకారులు చేసిన ప్రదర్శనలు ఔరా అనిపించాయి. ❖ కార్యక్రమం ఆరంభంలో.. తెలుగు సంప్రదాయ కోలాట నృత్యాన్ని మహిళలు ప్రదర్శించారు.

భారీ తోలుబొమ్మల సయ్యాట..

సాధారణంగా తోలుబొమ్మలంటే చిన్నగా ఉంటాయి. తాజాగా ఆవకాయ్ ఉత్సవాల్లో భాగంగా తీసుకొచ్చిన భారీ తోలుబొమ్మలు.. ఆహూతుల మధ్యలోనే ఉంటూ తమ ప్రదర్శన ఇచ్చాయి. అతిథులను సాదరంగా ఆహ్వానించాయి.

అలరించిన ప్రేమ కథ నాటకం

భవానీపురం, న్యూస్‌టుడే: పున్నమిఘాట్ వద్ద నిర్వహిస్తున్న ఆవకాయ్ అమరావతి కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంటుంది. దీనిలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. ప్రేమ కథ సంగీత నాటకంలో యువతి, యువకుడి ప్రేమ కథను నృత్య ప్రదర్శనగా ప్రదర్శించారు. తెలుగు, హిందీ సినిమాల్లోని పాటలకు నృత్య కళాకారులు నృత్యాలు చేసి అలరించారు. ఆహుతులు చప్పట్లతో తమ స్పందనను తెలియజేశారు. దాండియా నృత్యం ఆకట్టుకుంది.

కృష్ణమ్మకు హారతి..

కృష్ణమ్మకు హారతి కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం పున్నమి ఘాట్ వద్ద నిర్వహించారు. విజయవాడ దుర్గగుడి ఈవో వి.కె.శీనానాయక్ ఆధ్వర్యంలో ఆలయ స్థానాచార్య శివప్రసాద్‌శర్మ, అర్చకులు శ్రీనివాసశాస్త్రి సహా పలువురు పండితులు ఈ నదీ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.


పున్నమి ఘాట్‌లో ప్రారంభించిన బోట్ హౌస్

మహిళల కోలాటం

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న అధికారులు అజయ్‌జైన్, ఆమ్రపాలి, లక్ష్మీశ

నేడు భవానీద్వీపంలో సందడి

ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆవకాయ్ అమరావతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి భవానీద్వీపంలో కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ద్వీపంలో వేడుకలను జరుపుకొనేందుకు వీలుగా ఏర్పాట్లు సిద్ధం చేశారు. ద్వీపంలో రెండు విధాలుగా కార్యక్రమాలు జరగనున్నాయి. ఒకవైపు సమావేశాలు మరో వైపు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని ఉచితంగా బోటులో ద్వీపంలోకి అనుమతించనున్నారు. పున్నమిఘాట్ వద్ద కార్యక్రమాలు కొనసాగనున్నాయి. - భవానీపురం, న్యూస్‌టుడే

ప్రముఖుల సంభాషణలు.. కథా కాలక్షేపాలు

★ ఉదయం11-11:50 గంటలకు: సినిమాల్లో ప్రతినాయకుడిగా నటించే బాలాజీ విట్టల్‌తో ఎస్.హుస్సేన్ జైదీ, యండమూరి వీరేంద్రనాథ్, సుధీర్ మిశ్రా సంభాషణ ★ మధ్యాహ్నం 12-12:50 గంటలకు: కథ చెప్పే విధానంలో పరిణామం: భారతీయ పురాణాల ప్రయాణం. ★ మధ్యాహ్నం 1-1:50: కథా కాలక్షేపం. సంగీతం, మాటలతో సార్వత్రిక కథలు ★ మధ్యాహ్నం 2:30-3:20: ఓటీటీ యుగంలో సినిమా ★ సాయంత్రం 3:30 నుంచి 4:20 వరకు: అభిలాష నవల నుంచి సినిమా వరకు వల్లి పద్మాంజలితో యండమూరి వీరేంద్రనాథ్, ఎ.కోదండరామిరెడ్డి సంభాషణ

మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ శిబిరం

★ ఉదయం 11:00-11:50- తుహోస్ ఆదిత్య రాయ్‌తో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ★ మధ్యాహ్నం 12-12:50: ప్రముఖ నగాడా వాయిద్యకారులు నాథూలాల్ సోలంకితో నగాడా శిక్షణ ★ మధ్యాహ్నం 1-1:50: ప్రముఖ తోలుబొమ్మలాట కళాకారుడు షమీమ్‌తో తోలుబొమ్మల తయారీలో శిక్షణ ★ మధ్యాహ్నం 2:30-3:20: ప్రఖ్యాత ఫ్రెంచ్ నృత్యకళాకారులు గిల్లెస్ చయోన్‌తో నృత్య శిక్షణ శిబిరం

పున్నమిఘాట్‌లో సాంస్కృతిక ప్రదర్శనలు

★ సాయంత్రం 5-6గంటలకు: చందన బాల కల్యాణ్ కర్ణాటక, ఆధ్యాత్మిక సంగీత విభావరి ★ సాయంత్రం 6:15-6:45: నాటకీయ కథలు రస ఐక్యం, వనశ్రీరావు రచించిన కూచిపూడి నృత్యం ★ రాత్రి 7-7:50: కథల శబ్దం: సినిమాల్లో సంగీతం, కవిత్వం.. శ్యామ్ రక్షంద జలీల్‌తో ప్రియ సారయ్యా, శేఖర్, కాసర్ల సంభాషణ. ★ రాత్రి 8-9:45: మెహ్ఫిల్-ఏ-సుకూన్: అనుభూతినిచ్చే ముషైరా అజర్ ఇక్బాల్, ఇక్బాల్ అష్హర్, ఖుష్బీర్ సింగ్ షాద్, డా. సుస్రత్ మెహదీ, పాయల మురళీకృష్ణ, పాపులర్ మెరుతి, సైఫ్ నిజామి, సర్దార్ సలీమ్ ★ రాత్రి 10-11:30: అజ్‌రంగ్ హై-ఏవిజి, నిజామీ బంధు(సంగీత విభావరి)

బిల్లులు ఇప్పించాలని గుత్తేదారుల ఆందోళన

ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గుత్తేదారులు, కార్మికులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇంటిగ్రేటెడ్ పనులు చేపడుతున్న ఎన్‌కేజీ సంస్థను పౌరవిమానయాన శాఖ టెర్మినేట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సదరు సంస్థ తమకు రూ.కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని, వాటిని ఇప్పించాలని టెర్మినల్ నిర్మాణ పనుల్లో భాగస్వాములైన చిన్న, మధ్య తరహా గుత్తేదారులు గురువారం ఆందోళన చేపట్టారు. విమానాశ్రయం ఆవరణలోని ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ఎదుట న్యాయం చేయాలని నినాదాలు చేశారు. పనులు చేపట్టిన తమకు మూడు నెలలుగా నగదు చెల్లించకపోవడంతో కార్మికులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. రావాల్సిన బిల్లులు చెల్లించకుండా కొత్త నిర్మాణ సంస్థకు మిగిలిన పనులు అప్పగించినా ముందుకు సాగనివ్వకుండా అడ్డుకుంటామన్నారు. బిల్లులు వెంటనే ఇప్పించాలని రవాణా, వడ్రంగి, రోడ్డు కటింగ్ తదితర గుత్తేదారులు డిమాండ్ చేశారు. స్పందించిన డైరెక్టర్ రామాచారి.. నిర్మాణ సంస్థతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గుత్తేదారులు నిరసన విరమించారు.

జోగి సోదరుల బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు

★ ఈనెల 20న తీర్పు వెలువరించనున్న ఎక్సైజ్ కోర్టు

★ ప్రసాద్ బెయిల్ పిటిషన్ తోసిపుచ్చిన న్యాయాధికారి

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో జోగి రమేష్, రాము, ధారబోయిన ప్రసాద్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విజయవాడ ఎక్సైజ్ కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును ఈనెల 20న ఇవ్వనున్నట్లు న్యాయాధికారి లెనిన్‌బాబు ప్రకటించారు. ★ హాజీ, కట్టా రాజు, మిథున్ దాస్, అంత దాస్ బెయిల్ పిటిషన్లపై కౌంటర్లు దాఖలు చేయాలని ప్రాసిక్యూషన్‌ను ఆదేశిస్తూ తదుపరి వాదనలకు 12కు వాయిదా వేశారు. ★ ఇదేకేసులో జినేష్, శిబుల కస్టడీ కోసం సిట్ వేసిన పిటిషన్లపై కౌంటర్ల నిమిత్తం 12కు వాయిదా పడింది. ★ అద్దేపల్లి జనార్దనరావు, జగన్మోహన్‌రావు, తలారి రంగయ్య, సుదర్శన్, బాలాజీ, అల్లాబక్ష్ బెయిల్ పిటిషన్లపై విచారణ 19కి వాయిదా పడింది. ★ తన భార్య గర్భవతి అనీ.. ఈ దృష్ట్యా తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని సుదర్శన్ పిటిషన్ దాఖలు చేశాడు. విచారణ నిమిత్తం శుక్రవారానికి వాయిదా పడింది. ★ జినేష్, శిబు.. గురువారం బెయిల్ పిటిషన్లు ఫైల్ చేశారు. నోటీసుల నిమిత్తం 19కి వాయిదా వేశారు.

అంతర్జాతీయ యోగా క్రీడాకారుడికి అభినందన

ధీరజ్ శ్రీకృష్ణను అభినందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ క్రీడలు: రాంచీలో ఇటీవల జరిగిన 50వ జాతీయ సబ్ జూనియర్, జూనియర్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి, కాంస్య పతకాలు కైవసం చేసుకుని రాష్ట్ర ఖ్యాతి ఇనుమడింపజేసిన దేవరాజుగట్టు ధీరజ్ శ్రీకృష్ణను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. ధీరజ్ శ్రీకృష్ణ తన కుటుంబ సభ్యులతో గురువారం నగరంలోని మంత్రి విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. ధీరజ్ శ్రీకృష్ణకు శాలువాకప్పి అభినందించారు. భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతిభగల క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు.

కాలం మారినా.. కమ్యూనిజం, మార్క్సిజం సుస్థిరం

కార్ల్‌మార్క్స్ జీవిత సంగ్రహం పుస్తక ఆవిష్కరణ చేస్తున్న హరినాథరెడ్డి, శర్మ తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా ఏడో రోజు గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై మూడో సభగా విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన పుస్తకాల ఆవిష్కరణ నిర్వహించారు. ప్రపంచంలో పరిస్థితులు ఎంత మారినా కమ్యూనిజం, మార్క్సిజం చిరస్థాయిగా ఉంటాయని వక్తలు అభిప్రాయపడ్డారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆర్వీ రామారావు రచించిన 'శత వసంతాల అరుణ పథం', దేవరాజు మహారాజు రచించిన 'మానవ చరిత్ర ఎక్కడ ప్రారంభమైంది?', నికోలాయ్ ఇవనోవ్ రచించిన 'కార్ల్ మార్క్స్ జీవిత సంగ్రహం' పుస్తకాలను ఆవిష్కరించారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి.హరినాథరెడ్డి 'శతవసంతాల అరుణ పథం'ను పరిచయం చేస్తూ.. కమ్యూనిస్టులు దేశానికి చేసిన సేవలకు సమగ్ర సమాధానం ఈ గ్రంథంలో ఉందన్నారు. ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ డా.దేవరాజు మహారాజు రచనలను పరిచయం చేస్తూ.. కార్పొరేట్ యుగంలో శాస్త్ర విజ్ఞానం వాణిజ్యాత్మకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచార్య సి.నరసింహారావు 'కార్ల్ మార్క్స్ జీవిత సంగ్రహం'ను పరిచయం చేస్తూ.. మార్క్సిజానికి వైఫల్యం లేదని, అమలులోనే లోపాలున్నాయని చెప్పారు. విశాలాంధ్ర డిప్యూటీ జనరల్ మేనేజర్ మనోహర్ నాయుడు వందన సమర్పణ చేశారు.

ఏపీ ఐకాస రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేడు

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఈ నెల 9వ తేదీ శుక్రవారం ఉదయం నగరంలోని ఏపీ రెవెన్యూ భవన్‌లో నిర్వహించనున్నట్లు ఐకాస ఛైర్మన్, సెక్రటరీ జనరల్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఫిబ్రవరి 5న విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించనున్న ఏపీ ఐకాస నాలుగో రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ప్రచార పత్రాల ఆవిష్కరణ ఉంటుందని వారు పేర్కొన్నారు.

కథల నేర్పరి.. మునిపల్లె రాజు

మాట్లాడుతున్న వీరలక్ష్మి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : పాఠకుల మనసులను సున్నితంగా స్పృశిస్తూ, వారిలోని మానవీయ విలువలను తట్టి లేపేందుకు కథలను సాధనంగా వాడుకున్న నేర్పరి.. మునిపల్లె రాజు అని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి కొనియాడారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా ఏడో రోజు గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై మొదటి కార్యక్రమంగా మునిపల్లె రాజు శత జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కథా రచన పరంగా మునిపల్లె రాజు సంప్రదాయ అభిమాని అయినప్పటికీ.. వాటిలోని మూలాలను అర్థం చేసుకుని మూఢాచారాలకు వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని చెప్పారు. సభాధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మునిపల్లె రాజు తెలుగు సాహిత్యంపై తనదైన ముద్ర వేసిన రచయిత అని అన్నారు. సాహితీ సంపాదకులు కాట్రగడ్డ దయానంద్ మాట్లాడుతూ.. ఆధునిక తెలుగు పాఠకులకు మ్యాజిక్ రియలిజం కథన శైలిని పరిచయం చేశారని పేర్కొన్నారు. కొప్పర్తి రాంబాబు కథలు స్వాతంత్ర్యం అనంతర కాలంలోని సామాజిక పరిణామాలను ప్రతిబింబిస్తాయని చెప్పారు.

సినిమాల్లో విజయాలకే విలువ

ప్రసంగిస్తున్న విజయ్‌కుమార్. వేదికపై కోదండరామిరెడ్డి, యండమూరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఆఖరి సభగా 'యండమూరి-కోదండరామిరెడ్డి సినీ అనుభవాల జుగల్‌బందీ' కార్యక్రమం నిర్వహించారు. ఎమెస్కో సంస్థ అధినేత విజయ్‌కుమార్ స్వాగతం పలికారు. క్లిష్టమైన అంశాలను సరళంగా, హృద్యంగా చెప్పగల కథాశిల్పం యండమూరి వీరేంద్రనాథ్ ప్రత్యేకత అన్నారు. పాపులర్ నవలలను హిట్ సినిమాలుగా మలిచిన దర్శకుడు కోదండరామిరెడ్డి అని ప్రశంసించారు. ఈ సందర్భంగా యండమూరి, కోదండరామిరెడ్డిలు.. 'అభిలాష' సహా తమ కలయికలో వచ్చిన చిత్రాల అనుభవాలను శ్రోతలతో పంచుకున్నారు. సినిమా విఫలమైతే కొంత బాధ కలిగినా.. త్వరగా తేరుకుంటామని కోదండరామిరెడ్డి తెలిపారు. 'వేట' సినిమా ఫలితం ముందే ఊహించానన్నారు. 'అభిలాష'లోని 'సందెపొద్దుల కాడ సంపెంగ నవ్వింది' పాట మొదట వద్దనుకున్నా.. ఆ తర్వాత సూపర్‌హిట్ అయిందన్నారు. యండమూరి మాట్లాడుతూ.. నవలని సినిమాగా మార్చడాన్ని దర్శకులకు అప్పగించడమే మంచిదన్నారు. కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు వేర్వేరుగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. సినీ రంగంలో కేవలం విజయవాలకే విలువ ఉంటుందని, వైఫల్యాల తర్వాత ఎదురయ్యే పరిస్థితులను కోదండరామిరెడ్డి ప్రస్తావించారు.

విమర్శ లక్ష్యం.. దిశానిర్దేశం

మాట్లాడుతున్న చంద్రశేఖరరెడ్డి, వేదికపై ప్రతినిధులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : పుస్తక మహోత్సవంలో భాగంగా గురువారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై రెండో సభగా 'పాతికేళ్ల సాహిత్య విమర్శ'పై చర్చా గోష్ఠి నిర్వహించారు. ప్రముఖ విమర్శకుడు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ.. సమాజం, సాహిత్యం, సాహిత్య విమర్శలు పరస్పర ఆధారితమని పేర్కొన్నారు. విమర్శ కూడా విమర్శకు నిలబడే స్థాయిలో ఉండాలని స్పష్టం చేశారు. గత పాతికేళ్లలో తెలుగులో సుమారు 500 సాహిత్య విమర్శ గ్రంథాలు వెలువడ్డాయని, మార్క్సిస్టు, విప్లవాత్మక విమర్శ శైలి ఇంకా కొనసాగుతోందని తెలిపారు. పుస్తక మహోత్సవ సంఘం అధ్యక్షుడు టి.మనోహర్ నాయుడు సభకు స్వాగతం పలికారు. చినుకు పత్రిక సంపాదకులు నండూరి రాజగోపాల్ అధ్యక్షత వహించారు. గుంటూరు లక్ష్మీ నరసయ్య ప్రాంతీయ, అస్తిత్వ స్పృహతో వచ్చిన విమర్శలు కొత్త కోణాలను అందిస్తున్నాయని అన్నారు. తెలకపల్లి రవి విమర్శను అర్థం చేసుకోవడం సులభం కాదని, సృజనాత్మక ప్రక్రియను కొలతలతో మాపడం సాధ్యమా అన్నదే ప్రశ్న అని వ్యాఖ్యానించారు.

రచయితలకు చక్కటి అవకాశం వికీపీడియా


పుస్తకావిష్కరణలో నారాయణరావు, కళాసాగర్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : రచయితల రచనా శైలిని పెంపొందించుకోవడానికి వికీపీడియా ఒక చక్కటి అవకాశమని జి.ఆర్.కె. పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ళ నారాయణరావు అన్నారు. గురువారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో 36వ విజయవాడ పుస్తక మహోత్సవలో వికీపీడియా స్టాల్ నిర్వాహకుడు వై.కళాసాగర్ ఆధ్వర్యంలో 'వికీపీడియా గురించి మీకు తెలుసా?' అనే పుస్తక ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం నారాయణరావు మాట్లాడారు. వికీపీడియా ద్వారా మనం రాయాలనుకున్న రచనలను రాయవచ్చని, దీనికి నిర్వాహకులు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. శిక్షణ తరగతులు పూర్తిగా ఉచితమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 90040 84875

Appendix – IV – A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

[illegible]

రిజర్వు ధర : రూ.55,00,000/- | ధరావత్తు : రూ.5,50,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 19-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

[illegible]

తేదీ: 08-01-2026, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కుటుంబ కథాచిత్రమ్..!

పిల్లల విక్రయాలతోనే కుటుంబానికి ఆదాయం

★ ప్రియాంక కుటుంబం అందరిపై దిల్లీలో కేసులు

★ తప్పించుకుని ఉత్తరాఖండ్‌కు పరారైన నిందితురాలు

ఈనాడు - అమరావతి

పిల్లల విక్రయాల ద్వారా వచ్చే సొమ్మే ఆ కుటుంబానికి ఆదాయం.. ఆ డబ్బుతో విలాస జీవితం.. ఒకరు.. ఇద్దరు కాదు.. యావత్ కుటుంబంలో అందరూ విక్రయాల కేసుల్లో నిందితులే.. ఒకరు మినహా అందరూ ప్రస్తుతం జైళ్లలోనే ఉన్నారు.. ఇదీ శిశు అమ్మకాల కేసులో దిల్లీ ముఠా కీలక సూత్రధారి ప్రియాంక కుటుంబ నేపథ్యం. ప్రియాంకను అదుపులోకి తీసుకునేందుకు విజయవాడ నుంచి దిల్లీ వెళ్లిన ప్రత్యేక బృందం.. ఆమె మూలాలు తెలుసుకుని వెళ్లే సరికే త్రుటిలో తప్పించుకుని పరారైంది. నిందితురాలిని పట్టుకునేందుకు నగరం నుంచి మరో బృందం కూడా వెళ్లనుంది.

కుటుంబమంతా జైలులోనే..

ప్రియాంకకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. ఆమె దిల్లీతోపాటు యూపీలోని మీరట్‌లోనూ నివాసం ఉంటున్నట్లు గుర్తించారు. దిల్లీ సబర్బన్, యూపీలోని శివారు గ్రామాల నుంచి పిల్లల్ని తీసుకుని వివిధ ప్రాంతాల్లోని ముఠాలకు విక్రయిస్తుంది. ఈమెపై దిల్లీలోని పశ్చిమ విహార పోలీసు స్టేషన్, హరియాణాలోని ఫరీదాబాద్ స్టేషన్లతోపాటు విజయవాడలో మూడు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఇది ఒక ఎత్తైతే.. ప్రియాంక తల్లి, సోదరి, తమ్ముడిపై దిల్లీలోని బేగంపూర్ స్టేషన్‌లో పిల్లల విక్రయాల కేసులు నమోదయ్యాయి. అక్కడి పోలీసులు వీరిని అరెస్టు చేశారు. తల్లి దేవకి, సోదరి ప్రియ దిల్లీలోని మండాలి జైలులో, సోదరుడు పీయూష్ తీహార్ కారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు.

దిల్లీ నుంచి ఉత్తరాఖండ్‌కు..

ఈ కేసులో దిల్లీకి చెందిన కిరణ్‌శర్మ అరెస్టు అయినప్పటి నుంచి ప్రియాంక తప్పించుకు తిరుగుతోంది. దిల్లీలో ఆమె ఇంటికి వెళ్లిన పోలీసులకు.. అక్కడి నుంచి మకాం మీరట్‌కు మార్చినట్లు గుర్తించారు. ఆపై మీరట్ వెళ్లేసరికి గంట ముందు ఆమె, భర్త బయటకు వెళ్లిపోయినట్లు తేలింది. దీంతో ఇంట్లో ఉన్న ఆమె అత్తమామలకు నోటీసులు ఇచ్చారు. నిందితురాలు మీరట్ నుంచి ఉత్తరాఖండ్ పారిపోయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అక్కడ బృందానికితోడు మరొకటి విజయవాడ నుంచి పంపనున్నట్లు తెలిసింది. పిల్లల అమ్మకాలతో వచ్చే ఆదాయంతో ప్రియాంక విలాస జీవితం గడుపుతోంది. కాలు బయటపెడితే కారు ఉండాల్సిందే. బాయ్‌ఫ్రెండ్స్‌నూ మార్చేస్తుందని దర్యాప్తులో తేలింది. నిందితురాలి బ్యాంకు ఖాతాలు, లావాదేవీలను విశ్లేషిస్తున్నారు.

దొరికిన నూరి ఆచూకీ...

ముంబయి ముఠా కింగ్‌పిన్ అయిన కవిత సహాయకురాలు నూరి ఆచూకీని పోలీసులు గుర్తించారు. ముంబయి శివారు థానేలో ఉన్నట్లు తేలింది. ఈమెను కూడా ఒకట్రెండు రోజుల్లో అదుపులోకి తీసుకునే వీలుంది. ఈమె రెండు సార్లు పిల్లల్ని తీసుకుని విజయవాడ వచ్చి సరోజినికి అప్పగించింది. కవిత తరఫున నూరి కొరియర్‌గా వ్యవహరించినట్లు తేలింది. ముంబయిలో అరెస్టు అయిన కవితను గురువారం విజయవాడకు తీసుకొచ్చి కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించారు.

అంతరాలయ దర్శనంపై నియంత్రణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భక్తుల రద్దీ దృష్ట్యా వారాంతపు సెలవు, ముఖ్య పర్వదినాల్లో అంతరాలయ దర్శనాన్ని నియంత్రిస్తున్నట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్ర, శని, ఆదివారాలు, పర్వదినాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు అంతరాలయం దర్శనం నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.500 అంతరాలయ దర్శనం టికెట్ల విక్రయాలు ఉండవని తెలిపారు. భక్తులు మార్పులను గమనించి సహకరించాలని కోరారు.

సత్యవర్ధన్‌పై దాడి కేసులో.. నిందితుల బెయిల్ పిటిషన్లపై 12న తీర్పు

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై తీర్పును 12న వెలువరించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రకటించింది. నిందితులు తేలప్రోలు రాము, రామాంజనేయులు, కొమ్మా కోట్లు, వజ్రకుమార్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై గురువారం వాదనలు ముగిశాయి. వీటిపై తీర్పు సోమవారం వెలువడనుంది. పటమట స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజిని కోర్టు ముందుంచాలని వేసిన పిటిషన్‌పై కూడా వాదనులు పూర్తి అయ్యాయి. దీనిపైనా ఉత్తర్వుల కోసం 12వ తేదీకి వాయిదా వేశారు. గత నెలలో కోర్టు వాయిదాకు హాజరుకాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిన వంశీని సోమవారం కోర్టు హాజరుకు తిరిగి సమన్లు జారీ అయ్యాయి.

ఆ ఇద్దరి ఆచూకీ దొరకలే

★ ఎండీఎంఏ కేసులో గ్రీష్మ, రాజేష్‌ల కోసం గాలింపు

ఈనాడు - అమరావతి: ఎండీఎంఏ కేసులో ఇంజినీరింగ్ విద్యార్థిని గ్రీష్మ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. గుడివాడకు చెందిన గ్రీష్మ దొరికితేనే అసలు సరఫరాదారులు ఎవరనే విషయం వెలుగులోకి వచ్చే వీలుంది. ఈమె నుంచే ఇటీవల అరెస్టు అయిన ఇంజినీరింగ్ విద్యార్థి మహేష్‌రెడ్డికి సరఫరా అయినట్లు దర్యాప్తులో బయటకు వచ్చింది. ఇద్దరూ బెంగళూరులో బీటెక్ చదువుతున్నారు. గ్రీష్మ నుంచి డ్రగ్స్ తీసుకుని యూపీఐ ద్వారా డబ్బులు చెల్లించేవాడని పోలీసులు గుర్తించారు. ఈమె ఫోన్‌పై పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల గుడివాడలో ఆతర్వాత హైదరాబాద్, బెంగళూరులో టవర్ లొకేషన్ చూపించింది. ఆతర్వాత నుంచి ఫోన్ స్విచాఫ్ చేసింది. ఈ కేసులో మాచవరం స్టేషన్ నుంచి పరారైన నిందితుడు రాజేష్ కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. ఇతని కోసం నెల్లూరు, హైదరాబాద్‌లో ప్రత్యేక బృందం గాలిస్తోంది.

బైకులపై చలోచలో

'రైడ్ ఫర్ రోటరీ' పేరుతో రోటరీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపట్టిన బైకుయాత్ర గురువారం పాయకరావుపేట చేరుకుంది. విశాఖపట్నం నుంచి మైసూరు వరకు 28 మంది నార్వే, కెనడా, బెల్జియం, పోలాండ్, ఆస్ట్రియా తదితర దేశాలకు చెందినవారితో యాత్ర చేపట్టారు. వీరికి స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలు స్వాగతం పలికారు. విద్యార్థులతో వారంతా ముచ్చటించారు. డెయిరీ ఫాం, సేంద్రియ వ్యవసాయం, బయోగ్యాస్ తయారీని పరిశీలించారు. అనంతరం రైడర్స్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతగానో నచ్చాయన్నారు.
– పాయకరావుపేట, న్యూస్‌టుడే

ఆకలి చూపిన అపోహ

ఆకలి మనిషికే కాదు.. ఏ జీవినైనా తప్పుదోవ పట్టిస్తుంది. కళ్లముందు మెరుస్తూ గుండ్రంగా ఆకట్టుకునేలా కనిపిస్తున్న అల్లికాయను ఒక కాకి ఆహారంగా తీసుకోవడానికి పట్టుకుంది. దీనిని కొరకడానికి ఎంతగా ప్రయత్నించినా వీలుకాకపోవడంతో వదిలేసింది. పిల్లలు ఆడుకునే ఈ అల్లికాయ కొంత సమయం ఆకలితో ఉన్న కాకితో ఆడుకొంది. అచ్యుతాపురంలో గురువారం ఈ సన్నివేశం కనిపించింది.
– అచ్యుతాపురం, న్యూస్‌టుడే

సత్వర స్పందన.. దక్కేను సాంత్వన

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

★ గతనెలలో నర్సీపట్నానికి చెందిన 71 ఏళ్ల విశ్రాంత ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి.. మీ ఖాతా ద్వారా భారీ కుంభకోణం జరిగినందున డిజిటల్ అరెస్టు చేస్తున్నాం. దీని నుంచి తప్పించుకోవాలంటే సొమ్ము చెల్లించాలని బెదిరించి ఆయన బ్యాంక్ ఖాతాలోని రూ. 1.4 కోట్లు కాజేశారు.

★ అనకాపల్లి పట్టణానికి చెందిన మహేంద్ర సూర్యకుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసేవారు. ప్రస్తుతం ఇంటిదగ్గరే ఖాళీగా ఉంటున్నారు. కొన్ని రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు వాట్సప్ కాల్ చేసి వ్యాపారంలో పెట్టుబడి పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభం వస్తుందని ఆశచూపారు. నాలుగు లక్షలు పెట్టుబడి పెడితే.. రూ. 40 వేలు కలిపి ఆయన ఖాతాలో వేశారు. దీంతో మహేంద్ర.. రూ. 1.63 కోట్లు దఫదఫాలుగా పంపారు. తిరిగి ఒక్క రూపాయి కూడా రాలేదు.

గతంలో నగరాలు, పెద్ద పట్టణాల్లో సైబర్ నేరాలు ఎక్కువగా జరిగేవి. ప్రస్తుతం పల్లెల వరకు అవి విస్తరించాయి. సైబరాసురుల ఎత్తుగడలకు.. నిరక్షరాస్యులతోపాటు విద్యావంతులూ మోసపోతున్నారు. విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన లేనివారిని లక్ష్యంగా చేసి ఖాతాలను కొల్లగొడుతున్నారు. ఆన్‌లైన్ వ్యాపారంలో రూ.లక్షల ఆదాయం వస్తుందని నమ్మించి రూ. లక్షలు కాజేయటం, ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి దండుకోవడం, డిజిటల్ అరెస్టు పేరుతో ఖాతాలను కొల్లగొడుతున్నారు. జిల్లాలో రెండేళ్లగా ఈ బాధితుల సంఖ్య పెరుగుతోంది.

★ జిల్లాలో గత రెండేళ్లలో 180 వరకు సైబర్ నేరాలు జరిగాయి. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

★ రోడ్డు ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటంలో మొదటి గంట చాలా కీలకం. సైబర్ నేరాల విషయంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది. బాధితులు పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందడానికి, నేరగాళ్లను గుర్తించడానికి 'గోల్డెన్ అవర్' అంతే ముఖ్యం. మోసపోయామని గుర్తించిన గంటలో ఫిర్యాదు చేయగలిగితే.. కోల్పోయిన డబ్బు తిరిగి రాబట్టగలిగే అవకాశాలున్నాయి. భయంతోపాటు పరువు పోతుందనే భావనతో చాలామంది బాధితులు నష్టపోయిన రెండు, మూడు రోజుల తరవాతే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. రికవరీ కష్టంగా మారుతోంది.

ఇలా ఎరవేస్తూ..

« తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పార్ట్‌టైం ఉద్యోగం పేరిట వలవేస్తారు. « నేరగాళ్లు తొలుత ఎంతో కొంత డబ్బు (ఎరవేస్తూ) ఖాతాల్లో జమచేస్తూ తరువాత ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు. « స్టాక్, షేర్‌మార్కెట్ పేరిట కుచ్చుటోపీ పెడుతున్నారు. ఇంటినుంచే ఉద్యోగమంటూ గాలమేస్తున్నారు. « రుణయాప్‌లు ద్వారా ముంచుతున్నారు. జీఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలంటూ దండుతున్నారు. « అడిగినంత ఇవ్వకుంటే ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు.

జాప్యం చేయొద్దు..

అత్యాశ, అమాయకత్వం మోసానికి దారితీస్తుంది. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింక్‌లు క్లిక్ చేయకండి. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు అడిగినా చెప్పొద్దు. అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం, సద్వినియోగం చేసుకోండి. మోసపోయినట్లు గ్రహిస్తే.. ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించండి. లేకుంటే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.
– తుహిన్ సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

నాణ్యత తూగక.. మూలన చేరిక!

నక్కపల్లి ప్రాజెక్టు కార్యాలయంలో మూలనున్న తూనిక మిషన్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ముందు చూపు లేకుండా వైకాపా పాలనలో రూ. లక్షల ప్రజాధనంతో కొనుగోలు చేసిన వందలాది తూనిక యంత్రాలు దిష్టిబొమ్మలుగా మారాయి. మూడేళ్ల క్రితం జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి డిజిటల్ తూనిక పరికరాలు సరఫరా చేశారు. ఇలా జిల్లాలో సుమారు 1900కు పైగా అందించారు. కొద్ది నెలలకు వీటి పనితీరు మందగించింది. ముఖ్యంగా చాలా మిషన్ల బరువు చూపే డిస్‌ప్లేలు పాడైపోయాయి. మరికొన్ని బరువు సక్రమంగా చూపించలేకపోయేవి. కాంట్రాక్టర్లు అన్నిచోట్ల నుంచి వీటిపై ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు ఎక్కువ రావడంతో అప్పటి ఉన్నతాధికారులు నూతన తూనిక యంత్రాలను సరఫరా చేశారు. సిబ్బంది పనిచేయని డిజిటల్ మిషన్లను వెనక్కి అప్పగించి కొత్తవాటిని తీసుకున్నారు. మొత్తంమీద వచ్చిన యంత్రాల్లో మూడొంతులకు పైగా పనిచేయనివే ఉన్నాయి. వెనక్కి ఇచ్చిన యంత్రాలన్నీ ప్రస్తుతం సీడీపీఓ కార్యాలయాల్లో మూలన పెట్టారు. ఆదిలోనే ఇలాంటి వాటిని తీసుకునే ముందే అధికారులు ఆలోచించి ఉంటే ప్రజాధనం వృథాకు అవకాశం ఉండేది కాదని పలువురు పేర్కొంటున్నారు. అప్పట్లో యంత్రాలు పాడవడంతో పనిచేయని వాటిని వెనక్కి తీసుకున్నామని నక్కపల్లి సీడీపీఓ శ్రీవిద్య 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

తాగి నడిపితే జైలుకే...

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం తాగి వాహనాలు నడపడమేనని పోలీసులు గుర్తించారు. బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు చేసి మత్తులో వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకుంటున్నారు. ఇలా దొరికిన వారికి రూ. 10 వేలు జరిమానా విధిస్తున్నారు. పట్టణంలో రోజూ ముగ్గురు నుంచి నలుగురు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడుతున్నారు. భారీ జరిమానా విధిస్తున్నా మందుబాబుల్లో మార్పు రాకపోవడంతో తాగి వాహనాలు నడిపే వారికి జైలుశిక్ష పడేలా పోలీసులు చర్యలు చేపట్టారు.

వాహనదారుల వివరాలు

నెల	పట్టుబడిన వారు
సెప్టెంబరు	81
అక్టోబరు	70
నవంబరు	96
డిసెంబరు	95

ఈ ఏడాది మొదటివారంలోనే అనకాపల్లిలో ఇద్దరికి 10 రోజుల చొప్పున జైలుశిక్ష పడింది. జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేశారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో నిశితంగా పరిశీలిస్తున్నారు. జాతీయ రహదారిపైనా తనిఖీలు చేస్తున్నారు.

అనకాపల్లిలో వాహనదారులను తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రమాదాల నివారణకే...

మద్యం తాగి వాహనాలు నడిపే వారిని పట్టుకుని కోర్టులో హాజరుపరిస్తే రూ. 10 వేల జరిమానా పడుతుంది. జరిమానా కట్టని ఇద్దరికి ఈ నెలలో న్యాయమూర్తి జైలుశిక్ష విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటున్నాం. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి. – వెంకట నారాయణ, ట్రాఫిక్ సీఐ, అనకాపల్లి

పాత తప్పులు.. కొత్త తిప్పలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

జగన్ ఫొటో తొలగించారు. తప్పులు మాత్రం అలాగే ఉంచారు. పేర్లు, విస్తీర్ణం, సరిహద్దుల్లో తేడాలు ఉన్నాయి. తప్పులను సరిచేయాలని అధికారులను కోరినా పట్టించుకోలేదు. పాత తప్పులతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాన్ని అందించారు.
– అచ్యుతాపురం మండలం పెదపాడుకు చెందిన జనపరెడ్డి కృష్ణారావు రైతు ఆవేదన ఇది.



పాసుపుస్తకాల్లో లోపాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రభుత్వం కొత్తగా పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు చోటుచేసుకున్నాయి. గత వైకాపా ప్రభుత్వం హయాంలో చేపట్టిన రీసర్వేలో జరిగిన లోపాలను ఇప్పటికీ రైతులను వెంటాడుతున్నాయి. పేర్లు తప్పుగా నమోదు చేసి, భూమి విస్తీర్ణాల్లో తేడాలు, సరిహద్దుల గందరగోళం వంటి సమస్యలను పట్టించుకోకుండా అప్పట్లో రీసర్వేను మమ అనిపించేశారు. సర్వే చేయడానికి తగిన సమయం ఇవ్వకుండా ప్రచారం కోసం అన్నట్లు జగన్ ప్రభుత్వం నిర్దిష్ట గడువును విధించడంతో లోపాలు యథావిధిగా కొనసాగాయి. తాజాగా ఇప్పుడు ఇవే తప్పులతో ఉన్న పాసు పుస్తకాలను అందిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలో 24 మండలాల పరిధిలో 2,01,841 మంది రైతులకు కొత్త పాసుపుస్తకాలను అధికారులు పంపిణీ చేశారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధుల ద్వారా వీటిని పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. తప్పులు సరిచేసి పుస్తకాలు అందిస్తే రైతులు ఆనందించేవారు. తమ వద్ద ఉన్న భూమికి.. పుస్తకంలో ముద్రించిన భూమికి తేడాలు ఉన్నాయని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

★ తప్పులు సరిచేయకుండా పాత వివరాలతో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తే ఏం లాభమంటూ కొండకర్ల-అందలాపల్లిలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు నిలదీశారు. ఇనాం, అనాధీనం పేరుతో పడిన తప్పులను సరిచేయకుండా పుస్తకాలు అందివ్వడంపై ప్రశ్నించారు. జగన్ ఫొటో తొలగించడం తప్ప ఏమి చేయడం లేదన్నారు. కొండకర్లలో 200 ఎకరాల వివరాలను నమోదు చేయాలన్నారు.

★ తప్పులుంటే సరిచేస్తామని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చెబుతున్నా రైతుల్లో ఆనందం కనిపించడంలేదు. ఇప్పటికైనా తప్పులను సరిచేసి కొత్త పుస్తకాలను అందించాలని రైతులు కోరుతున్నారు.

విజయ 'యోగ'ం

చింతపల్లి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలం ఆర్‌వీ నగర్‌కు చెందిన ఉపాధ్యాయిని ప్రొద్దూకు విజయనిర్మల పుదుచ్చేరిలో జరిగిన అంతర్జాతీయ యోగా పోటీల్లో బంగారు పతకం సాధించారు. జనవరి 4 నుంచి 7 వరకూ పుదుచ్చేరిలో 31వ అంతర్జాతీయ యోగా పోటీలు జరిగాయి. 40 ఏళ్ల మహిళా విభాగంలో విజయనిర్మల పాల్గొని సత్తా చాటారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రంగస్వామి, పర్యాటకశాఖ మంత్రి లక్ష్మీనారాయణల చేతులమీదుగా ఆమె పతకం, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. విజయనిర్మల ప్రస్తుతం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారు.

ఆసనం వేస్తున్న ఉపాధ్యాయిని

కోనసీమకు దీటుగా..

జిల్లాలో కోడిపందేల శిబిరాలకు ఏర్పాట్లు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ వేళ గోదావరి జిల్లాల్లో ఏర్పాటు చేసే కోడి పందేల శిబిరాలు ఎంతో ప్రఖ్యాతిగాంచాయి. అక్కడి పందెం బరులను చూడటానికి ఎక్కడెక్కడి నుంచో తరలివెళ్తారు. గోదావరి జిల్లాలకు దీటుగా ఇప్పుడు జిల్లాలోనూ కోడి పందేల బరులు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. గతేడాది పాయకరావుపేట, ఎలమంచిలి, చోడవరం, పెందుర్తి, నర్సీపట్నంలో శిబిరాలు ఏర్పాటు చేశారు. భోగి నుంచి మూడు రోజులపాటు పగలు, రాత్రి తేడాలేకుండా పందాలు నిర్వహించారు.

▼ ఈసారి మరో అడుగు ముందుకేసి కోనసీమ తరహాలో బరులతోపాటు టెంట్లు, గ్రిల్స్ ఏర్పాటు చేసి పందేల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్ల పార్కింగ్‌కి ప్రత్యేకంగా స్థలాలు కేటాయిస్తున్నారు. గతేడాది ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం రామన్నపాలెం గ్రామంలో పందెం బరి ఏర్పాటు చేశారు. ఈ ఏడాది రాంబిల్లి మండలం వెంకటాపురంలో నిర్వహించాలని నిర్ణయించారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లిలో గత ఏడాది నిర్వహించగా.. ఈ ఏడాది దీన్ని ఎస్.రాయవరం మండలానికి మార్చారు. కొత్తగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటైన అడ్డరోడ్డులో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇదే తరహా ఏర్పాట్లు సాగుతుండటంతో పందేల ప్రేమికులు ఈ ఏడాది భీమవరం వెళ్లక్కర్లేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పదివేలకు పైగా సిద్ధం: గతేడాది పండగ సమయంలో పందేలకు సరిపడా కోళ్లు లభించలేదు. స్థానికంగా ఉన్నవి సరిపోకపోవడంతో కోనసీమ జిల్లాలకు వెళ్లి అధిక ధరలకు కొని తెచ్చుకోవాల్సి వచ్చింది. అక్కడ కూడా తగినన్ని దొరక్కపోవడంతో కనుమ పండగ రోజున శిబిరాల్లో జనాల సందడి కనిపించలేదు.

▼ దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది జిల్లాలో పదివేలకు పైగా పందెం పుంజులు పెంచి వాటికి శిక్షణ ఇచ్చి సిద్ధం చేశారని అంచనా. వారంరోజులుగా వీటి అమ్మకాలు జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. జాతి పుంజులు ఒక్కొక్కటి రూ. 10 వేల నుంచి నుంచి రూ. 15 వేల వరకూ విక్రయిస్తున్నారు.

ఉత్తీర్ణతకు అర్హత.. నెగ్గాలి నైతికత

ఇంటర్ విద్యార్థులకు విలువలపై పరీక్షలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ఇంటర్మీడియట్ విద్యార్థులకు నైతిక విలువలపై పరీక్షలకు సన్నాహాలు చేస్తున్నారు. వీరి భవితకు ఇవి ఎంతో కీలకం కానున్నాయి. ఇందులో ఉత్తీర్ణత సాధిస్తేనే మిగతా పరీక్షలకు అర్హత సాధిస్తారు. ఈ విలువలకు తోడు పర్యావరణ పరిరక్షణలోనూ బాధ్యత పెంపొందించేందుకు ఈ పరీక్షలు తప్పని సరి చేశారు. ఇన్నాళ్లు పాస్ మార్కులు వేసి ఇవి అయిపోయిందనిపించే పరిస్థితి అక్కడక్కడ కొనసాగేది. ఇప్పుడు వీటిని కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

★ సుప్రీంకోర్టు ఆదేశాలతో కొన్నేళ్లుగా ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ముందస్తుగా ఇవి నిర్వహిస్తున్నారు. పిల్లల్లో లోపిస్తున్న నైతిక విలువలు, మానవత్వం, పెద్దలపై గౌరవ, మర్యాదలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడం ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం. ఈ విషయాలపై పాఠ్యాంశాలతో బోధన అవసరమని కోరుతూ మానవహక్కుల సంఘాలు కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఇవి నిర్వహిస్తున్నారు. వీటిపై ప్రత్యేక సబ్జెక్టులు ముద్రితమయ్యాయి. ప్రస్తుతం విద్యార్థులకు ప్రధాన పరీక్షలు వచ్చే నెల ఫిబ్రవరి 23 నుంచి చేపట్టనున్నారు. వీటికి ముందుగా సంక్రాంతి పండగ అనంతరం మానవతా విలువలపై పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పరీక్షలకు సిద్ధమవుతున్న ఇంటర్ విద్యార్థులు

★ ఈ నెల 21వ, తేదీన ముందుగా నైతిక విలువలు 23న పర్యావరణంపైన ఇవి చేపట్టనున్నారు. ఆ రోజు ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు వీటిని చేపడతారు. జిల్లాలోని 149 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోని 13,148 విద్యార్థులు ఇవి తప్పని సరిగా రాయాల్సి ఉంది. పండగ సెలవు తరువాత వచ్చే వీటిని మరిచిపోయే అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటి నుంచే విస్తృత ప్రచారం చేస్తున్నారు. పబ్లిక్ పరీక్షలే అయినప్పటికీ ఇవి కళాశాలల్లోనే రాసే అవకాశంతో వీటిపై గట్టి పర్యవేక్షణ కొరవడుతోంది.

★ ఇంటర్ నుంచి పై చదువులకు వెళ్లాల్సిన విద్యార్థులు వీటిలో తప్పితే నిబంధనల ప్రకారం ముందుకు సాగలేని పరిస్థితి. ఎన్ని దఫాలైనా ఇవి రాసి ఉత్తీర్ణత సాధిస్తేనే మిగతా వాటికి సార్థకత చేకూరుతుంది. ఇదంతా ఎందుకొచ్చిందిలే అని పాస్ మార్కులతో వీటిని చాలా మంది గట్టెక్కిస్తున్నారు. ఇప్పుడు ఇవి కఠినతరం కానున్నాయి. పూర్తి అవగాహన పెంపొందించుకొని రాసేవారే ఉత్తీర్ణులు కానున్నారు. వంద మార్కులకు ఉండే వీటిలో థియరీలో నాలుగు ప్రశ్నలకు 15 చొప్పున 60 మార్కులు, ప్రాక్టికల్‌కు 40 మార్కులు ఉంటాయని జిల్లా ఇంటర్ బోర్డు అధికారి వినోద్‌బాబు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం తదితర వాటిపై ఫొటోలతో రూపొందించే చిన్న ప్రాజెక్టులకు ప్రాక్టికల్స్ కింద మార్కులు లభిస్తాయని చెప్పారు.

మొదలుకు ముందే ముగింపు

ఒక్క ఎకరాకూ దక్కని బీమా భరోసా

అనకాపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో రబీలో సాగు ఇంకా పూర్తిస్థాయిలో చేపట్టలేదు. ఖరీఫ్ పంట కోతదశలోనే ఉంది. ఇంతలోనే రబీ పంటలకు బీమా సమయం ముగిసిపోయింది. ఒక్క ఎకరాకు కూడా బీమా భరోసా లభించకముందే గడువు పూర్తయిపోయింది. దీంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను (పంటల బీమా పథకం) రబీలో వరి, పెసర, మినుము పంటలకు అమలు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఇంకా వరికోతలు కోస్తున్నారు. కోతల అనంతరం రబీ వరి, అపరాల సాగు చేపడతారు. ఇంతవరకు కేవలం 15 శాతం వరి, 38 శాతం అపరాలు సాగు చేశారు. ప్రభుత్వం వరి పంటకు బీమా చేసేందుకు డిసెంబరు నెలాఖరు వరకు, మినుము, పెసరకు డిసెంబరు 15 వరకు సమయం ఇచ్చింది. అప్పటికి వరి నాట్లే వేయలేదు. మినుము, పెసర కేవలం నాలుగు శాతమే సాగు చేశారు. వీరికి బీమాపై అవగాహన లేకపోవడంతో ఒక్కరూ చేయలేదు. వరి పంటకు ఎకరాకు రూ. 630, మినుము, పెసరకు రూ. 300 రైతులు ప్రీమియంగా చెల్లించాలి. పంట నష్టపోతే వరికి రూ. 30 వేలు, పెసర, మినుముకు రూ. 18 వేలు పరిహారంగా అందిస్తారు.

నాట్లకు సిద్ధం చేస్తున్న భూమి

బీమా ఉంటే ఎంతో మేలు

★ గతంలో ఉన్న పంటల బీమా పథకానికి ప్రస్తుతం ఉన్న పథకానికి ఎంతో తేడా ఉంది. వరి నాట్లు వేస్తేనే గతంలో బీమా చేయడానికి అర్హులు. ప్రస్తుతం నాట్లు వేయకపోయినా చేయవచ్చు. నారు వేస్తే చాలు. గతంలో కోతల అనంతరం పంటలు దెబ్బతింటే ఎటువంటి పరిహారం లభించేది కాదు.

★ ఈ పథకంలో కోతల అనంతరం 14 రోజుల వరకు నష్టం వచ్చినా పరిహారం అందిస్తారు. గతంలో పంట దెబ్బతింటేనే పరిహారం చెల్లించేవారు. ఇప్పుడు అలా కాదు. నారు పోయినా 25 శాతం వరకు బీమా ఇస్తారు.

★ బీమా చెల్లించే విధానంలో కూడా మార్పులొచ్చాయి. ఏడేళ్ల దిగుబడులు సరాసరి లెక్కించి పరిహారం అందించేవారు. వీటిలో కరవు వచ్చిన సంవత్సరం ఉంటే తగ్గిన దిగుబడి లెక్కించేవారు. ఇప్పుడు కరవు సంవత్సరం దిగుబడులను పరిగణనలోకి తీసుకోరు.

సమయం పొడిగించమని అడిగాం

జిల్లాలో రబీ సీజన్ ఆలస్యంగా ప్రారంభమవుతుంది. పంటల బీమా పథకంలో చేరితే రైతులకు ఎంతో ప్రయోజనం ఉంది. కేంద్ర ప్రభుత్వం బీమా ప్రీమియంలో కొంత రాయితీగా ఇస్తుంది. వరి నాట్లు వేయకపోయినా బీమా చేయవచ్చు. రైతులు నాట్లు వేశాకే బీమా కట్టడానికి ఇష్టపడుతున్నారు. అందువల్ల సమయం పొడిగించమని కోరాం.
– ఆశాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి

రథసప్తమి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాజుపాలెంలో రథసప్తమి వేడుకలు ఈనెల 25న నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు అనకాపల్లిలో గురువారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కమిటీ ప్రతినిధులతో కలిసి ఉత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కమిటీ ప్రతినిధులు రామకోటేశ్వరరావు, రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక క్యూలైన్లు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 80, 84వ వార్డు కార్పొరేటర్లు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొణతాల, ఆలయ కమిటీ ప్రతినిధులు

తదుపరి చర్యలు నిలిపివేస్తూ ఉత్తర్వులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీదేవిపై తదుపరి చర్యలు నిలిపివేస్తూ గురువారం ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమె శ్రీకాకుళంలో పనిచేస్తున్న సమయంలో (2022లో) అవినీతి నిరోధక శాఖ అధికారుల తనిఖీల్లో భాగంగా నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. దీనిపై శ్రీదేవి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారితో విచారణ చేయించారు. అభియోగాలు నిర్ధారణ కాకపోవడంతో శ్రీదేవిపై శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉత్తర్వులు జారీ చేశారు.

డీఆర్‌డీఓకు మరో 420 ఎకరాలు

లూలూరులో మళ్లీ భూసేకరణ

కొడవటిపూడి వద్ద స్థలాలు పరిశీలిస్తున్న అధికార బృందం

బుచ్చెయ్యపేట, కోటవురట్ల, న్యూస్‌టుడే: రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అవసరాల కోసం లూలూరు దగ్గర మరో 420 ఎకరాల భూమిని సేకరించడానికి సిద్ధమవుతున్నారు. బుచ్చెయ్యపేట మండల పరిధిలో లూలూరులో 300 ఎకరాలు, నిమ్మలోవలో 120 ఎకరాల భూమిని తీసుకోవడానికి డీఆర్‌డీఓ అధికారుల నుంచి జిల్లా అధికారులకు ప్రతిపాదనలు అందాయి. ఈ మేరకు సంబంధిత భూముల వివరాలను ఇప్పటికే రెవెన్యూ అధికారుల నుంచి తీసుకున్నారు. త్వరలో నోటిఫికేషన్ ఇచ్చి భూసేకరణ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. లూలూరు దగ్గర డీర్‌డీఓ కేంద్రం 2011లో ఏర్పాటు చేశారు. అప్పట్లో లూలూరు, లోపూడిలో కలిపి సుమారు 110 ఎకరాల భూములను సేకరించి నిర్మాణాలు పూర్తి చేశారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ కేంద్రాన్ని విస్తరించడానికి డీఆర్‌డీఓ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనిలో భాగంగా అవసరమైన భూమిని తీసుకోవాలని యోచిస్తున్నారు.

భూములిచ్చేందుకు రైతులు ససేమిరా

లూలూరు రెవెన్యూలో మరో 300 ఎకరాల భూములు ఇంకా మిగిలి ఉన్నాయి. ఇప్పుడు వాటిని పూర్తిగా తీసుకోవాలని భావిస్తున్నారు. వీటిని తీసుకుంటే ఈ రెవెన్యూ మొత్తం భూములన్నీ డీఆర్‌డీఓ కేంద్రంలో కలిసిపోయినట్లే. నిమ్మలోవ రెవెన్యూలోనూ 120 ఎకరాలు తీసుకోవడానికి గుర్తించారు. ఈమేరకు డీఆర్‌డీఓ అధికారుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని, భూములకు సంబంధించి వారు అడిగిన సమాచారం ఇచ్చామని తహసీల్దారు లక్ష్మి 'న్యూస్‌టుడేకి తెలిపారు. లూలూరులో భూములున్న రైతులు లింగభూపాలపుర అగ్రహారం పంచాయతీ కార్యాలయం దగ్గర సమావేశమయ్యారు. తమ భూములను ఇచ్చేది లేదంటూ తీర్మానం చేసుకున్నారు. ఈ తీర్మానాన్ని కలెక్టరుకు అందజేస్తామని లింగభూపాలపుర అగ్రహారం మాజీ సర్పంచి తమరాన దాసు తెలిపారు.

★ డీఆర్‌డీఓ అధికారుల బృందం కోటవురట్ల మండలంలో మండలంలో పర్యటించింది. ముందుగా చిన్నబొడ్డేపల్లి, తరవాత కొడవటిపూడిలో స్థలాలను పరిశీలించారు.

(c) eenadu

చదువులమ్మ సేవలో తరిస్తూ..!

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖకు చెందిన ఎంతో మంది వివిధ దేశాల్లో స్థిరపడినా... జిల్లా అభివృద్ధికి, వివిధ సంస్థలకు తమ వంతుగా సాయం చేస్తూనే ఉన్నారు. శుక్రవారం 'ప్రవాస భారతీయుల దినోత్సవం'. ఈ నేపథ్యంలో ఏయూ పూర్వ విద్యార్థి దాతృత్వం.. ప్రయోజనం ఏమిటో తెలుసుకుందామా.

ఏయూ ఫార్మా విద్యార్థినులకు నిర్మించిన వసతి గృహం

- ఏయూ అభివృద్ధికి పూర్వవిద్యార్థి దేవపురాణం చేయూత
- నేడు 'ప్రవాస భారతీయుల దినోత్సవం'

అమెరికాలో స్థిరపడినా.. తనకు జ్ఞానాన్ని అందించిన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మరువలేదు పూర్వ విద్యార్థి దేవ పురాణం. ఏటా మూడు, నాలుగు పర్యాయాలు ఏయూని సందర్శించి వర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. 2022 నుంచి ఇప్పటి వరకు వివిధ రూపాలలో రూ. 12.9కోట్లు వితరణ అందించారు.

★ దేవ పురాణం అమలాపురం అగ్రహారంలో పుట్టి పెరిగారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, పీహెచ్‌డీ చేశారు. తర్వాత చెన్నైలో ఎంబీఏ పూర్తి చేశారు. అనంతరం ఉద్యోగాన్వేషణలో అమెరికా వెళ్లారు. అక్కడ పేరెన్నిక గన్న ఫార్మా కంపెనీల్లో ఉద్యోగాలు చేశారు. ప్రస్తుతం అమెరికా, యూకే, భారత్‌లో పలు ఫార్మా కంపెనీలకు కన్సల్టెంట్(సలహాదారు)గా పనిచేస్తున్నారు.

ఏయూకి అందించిన విరాళాలు: ఏయూ కెమిస్ట్రీ, ఫార్మసీ, సెంట్రల్ ల్యాబ్‌లకు సుమారు రూ. 8కోట్ల విలువ చేసే పరికరాలు అందించారు. ఫార్మసీ కళాశాలలో లెక్చరర్ హాలు, ల్యాబ్ ఆధునికీకరణ, మహిళలకు శౌచాలయం, కెమిస్ట్రీ కళాశాలకు ల్యాబ్ పరికరాలు అందించారు. గత ఏడాది డిసెంబరు 13న జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని వర్సిటీకి ఏయూ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (ఏఏఏ)కు రూ. 20లక్షల విరాళం అందించారు. తల్లిదండ్రులు లలితా దేవి పురాణం, కోటిలింగ పురాణం పేరిట ఏయూ ఫార్మా విద్యార్థినులకు వసతిగృహం నిర్మించారు.

తల్లి మాటల స్ఫూర్తితో: 'నీవు సంపాదించింది నీదికాదు.. ఇతరులకు ఇచ్చిందే నీది' అని మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. నేను దాన్ని పూర్తిగా నమ్ముతున్నా. అమెరికాలో బాగా స్థిరపడినా ఏటా తల్లిదండ్రులను చూడటానికి భారత్ వస్తుంటా. అలాగే ఏయూని సందర్శిస్తుంటా. ఏప్రిల్‌లో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నా. - దేవ పురాణం, ఏయూ పూర్వవిద్యార్థి

నౌకల దిక్సూచి.. దీపస్తంభం

నేటి నుంచి లైట్‌హౌస్ ఫెస్టివల్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నౌకాయానానికి దీపపు స్తంభం (లైట్‌హౌస్) దిక్సూచిగా నిలుస్తోంది. కేంద్ర నౌకాశ్రయాలు (పోర్టులు), నౌకాయానం, జలరవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేడు, రేపు విశాఖలో 'లైట్‌హౌస్ ఫెస్టివల్-3.0' నిర్వహించనున్నారు. భారతదేశపు సముద్ర వారసత్వాన్ని ప్రజల వద్దకు తీసుకొచ్చేలా ఇప్పటికే గోవా, పూరీ తీరాల్లో ఉత్సవాలు నిర్వహించారు.

★ బీచ్‌రోడ్డులోని ఎంజీఎం పార్కులో రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా రోజూ సాయంత్రం 6 గంటల నుంచి ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, దీపపు స్తంభం ప్రాధాన్యం, సముద్ర యానంపై సందర్శకులకు వివరిస్తారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

యారాడ సమీప డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్

సందర్శకులకు అనుమతి..

★ డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్‌ను 1957 జూన్ 15న ప్రారంభించారు. విశాఖ పోర్టుకు వచ్చే నౌకలకు 32 నాటికల్ మైళ్ల దూరం నుంచే దారి చూపుతుంది.

★ రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పిస్తారు. పెద్దలకు రూ. 10, పిల్లలకు రూ. 3 ప్రవేశ రుసుము ఉంటుంది.

★ ఏటా ఆగస్టు 15, జనవరి 26న ఉచిత ప్రవేశాలు కల్పిస్తారు. సందర్శకులు ఆధార్‌కార్డు తీసుకెళ్లాలి. ప్రస్తుతం మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో తాత్కాలికంగా సందర్శకులను అనుమతించడం లేదు.

అప్పట్లో 4.. ఇప్పుడు 1

★ విశాఖ పోర్టు ఏరియాలో ఒకప్పుడు నాలుగు లైట్‌హౌస్‌లు ఉండేవి. కాల క్రమంలో భీమిలి, ఎంజీఎం పార్కు, సెయింట్ అలోసిస్ పాఠశాల వద్ద ఉన్న లైట్‌హౌస్‌లు శిథిలమవడంతో మళ్లీ వాటిని పునరుద్ధరించలేదు.

★ సెయింట్ అలోసిస్ దీపపు స్తంభాన్ని మ్యూజియంగా మార్చారు. ప్రస్తుతం డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్ మాత్రమే సేవలు అందిస్తుంది.

జిల్లాస్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు 12న

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఈ నెల 12న ఉదయం 8 గంటలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సంప్రదాయ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి పూజారి శైలజ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడాట, తొక్కుడుబిళ్ల, కర్రసాము, ఏడు పెంకులాట, తాడు లాగుట, గాలిపటాలు ఎగురవేయడం తదితర పోటీలు మహిళలు, పురుషులకు నిర్వహిస్తున్నామన్నారు.

శాస్త్రవేత్త రామలింగస్వామి అవార్డుల ప్రదానోత్సవం 14న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కొణతాల రామలింగస్వామి అవార్డుల ప్రదానోత్సవం జనవరి 14న నిర్వహించనున్నట్లు రామలింగస్వామి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు కొణతాల లక్ష్మీపార్వతి గురువారం తెలిపారు. నిస్వార్థంగా సమాజానికి పలు రంగాల్లో సేవలు అందిస్తున్న ఆరుగురు సేవకులు తోటకూర సాయిరామకృష్ణ (ఉపాధ్యాయ రంగం), చందన వెంకట గంగాధరరావు, ఎర్రగుంట కృష్ణారెడ్డి, బోయిన నరేష్‌కుమార్, దాడి శ్రీను (సంఘసేవ), రుత్తల లీలాశ్రావణి (విద్యార్థి విభాగం)లను ఎంపిక చేశామన్నారు. ఉప్పల చంద్రశేఖరరావు కల్యాణ మండపంలో ఆ రోజున సాయంత్రం అయిదు గంటలకు అవార్డులను అందిస్తామన్నారు.

సంరక్షణకు అందరి సహకారం అవసరం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణకు అందరి సహకారం అవసరమని జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. ఈ నెల 11 వరకు ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో జరగనున్న శీతాకాలం శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

పేద విద్యార్థి వైద్యానికి ఆర్థిక సాయం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న పేద విద్యార్థి వైద్యానికి ఉదారంగా సాయం అందించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు అన్నారు. రాంబిల్లి మండలం మామిడివాడ కొత్తూరు గ్రామానికి చెందిన కొప్పోజు పావని కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈమెకు మెరుగైన వైద్యం అవసరమని కేజీహెచ్ వైద్యులు సూచించారు. ఆర్థిక స్థోమత లేని పావని కుటుంబానికి ఎలమంచిలికి చెందిన మనం చారిటబుల్ ట్రస్ట్ స్థానిక మున్సిపల్ కమిషనర్ చేతులమీదుగా గురువారం సాయం అందించింది. కర్రి వీరినాయుడు, ముదుకర్ల గోపీ, పి.సురేష్, శ్యామలరావు, దొడ్డి వెంకటేష్ పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న కమిషనర్, ట్రస్టు ప్రతినిధులు

నూకాలమ్మ హుండీ ఆదాయం రూ. 37 లక్షలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి నూకాంబిక ఆలయంలోని హుండీలను గురువారం లెక్కించారు. నగదు రూపంలో రూ. 37.24 లక్షలు, 5.500 గ్రాముల బంగారం, 1.246 కేజీల వెండి వచ్చిందని దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, కార్యనిర్వహణాధికారి యళ్ల శ్రీధర్ తెలిపారు. దేవాదాయశాఖ జిల్లా అధికారిణి శిరీషరాణి, ఇన్‌స్పెక్టర్ వసంతకుమార్ పాల్గొన్నారు.

డబ్బులు లెక్కిస్తున్న భక్తులు

ఇంటర్ సూపరింటెండెంట్ నియామకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బండారు చిట్టి సుధాకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో సిబ్బందికి పదోన్నతులు ఇచ్చి సూపరింటెండెంట్ల నియామకాలు చేపట్టారు. దీంట్లో భాగంగా సుధాకర్‌ను జిల్లా కార్యాలయంలో నియమించారు. ఈయన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వినోద్ బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వినోదబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సూపరింటెండెంట్

వివేకానందుడి స్ఫూర్తితో విజయానికి బాటలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివేకానందుడి స్ఫూర్తితో యువత విజయానికి బాటలు వేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి ఎం.రమ్య ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేశారు. వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్, ఫొటోగ్రఫీ పోటీల్లో సత్తాచాటిన వారికి ప్రశంసా పత్రం, షీల్డ్ అందించి అభినందించారు. రమ్య మాట్లాడుతూ విద్యార్థులు నవ సమాజ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలన్నారు. జిల్లా ఇంటర్ బోర్డు అధికారి ఎం.వినోద్‌బాబు మాట్లాడుతూ యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.

విద్యార్థినికి ప్రశంసా పత్రం, షీల్డ్ అందిస్తున్న డీఆర్వో సత్యనారాయణ

జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

విశాఖలీగల్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా కోర్టుకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజా ఆదేశాలతో పోలీసులు డాగ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో కోర్టు ప్రాంగణంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలోని అన్ని న్యాయస్థానాలతోపాటు, కార్యాలయాలు, ఇతర భవనాలు, క్యాంటీన్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో పరిశీలించారు. ఎక్కడా బాంబు లేకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కోర్టు కార్యకలాపాలు కొనసాగాయి. ఈ ఘటనపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో పోలీసు కమిషనర్ దర్యాప్తునకు ఆదేశించారు.

అనకాపల్లి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ: కమిషనర్

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. స్థానిక జీవీఎంసీ భవనంలో గురువారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కార్పొరేటర్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. పట్టణంలో రాత్రి పారిశుద్ధ్య పనులు ప్రారంభిస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి సమగ్ర సర్వే నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జోనల్ కార్యాలయం ప్రాంతంలో నూతనంగా వాణిజ్య సముదాయం నిర్మించి, అందులో జోనల్ కార్యాలయంతోపాటు అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఏఎంసీ కాలనీ, అంజయ్య కాలనీలోని ఆస్తులకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఇంటి పన్నులు విధించాలన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

జోనల్ కార్యాలయం ఆవరణలోని డంపింగ్ యార్డును తరలించాలన్నారు. కార్పొరేటర్ మందపాటి సునీత మాట్లాడుతూ శృంగవాడలను అభివృద్ధి చేయాలన్నారు. శారద, మహాత్మా గాంధీ ఉద్యానవనం, విజయరామరాజుపేట ఓపెన్ జిమ్‌ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. కార్పొరేటర్ మందపాటి నీలిమ మాట్లాడుతూ వల్లూరు, గొబ్బూరిపాలెం, ఎరుకువానిపాలెం, తాడి, రాజుపాలెంలో కల్యాణ మండపాలు, మురుగుకాలువలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేటర్లు జాజుల ప్రసన్నలక్ష్మి, మాదంశెట్టి చిన్నతల్లి మాట్లాడుతూ పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. అదనపు కమిషనర్ సత్యవేణి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, వైద్యాధికారి సురేష్ కుమార్, ప్రణాళిక విభాగం అధికారిణి మీనా కుమారి పాల్గొన్నారు.

మహిళా మోర్చా జిల్లా కమిటీ నియామకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: భాజపా మహిళా మోర్చా అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులను గురువారం ప్రకటించారు. భాజపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా తేజస్విని, రజిని, ఉపాధ్యక్షులుగా సంతోషికుమారి, అర్జునమ్మ, బి.నాగమణి, అనూరాధ, కార్యదర్శులుగా దేవి, ధనలక్ష్మి, లక్ష్మి, అంజులను నియమిస్తున్నట్లు ప్రకటించారు వీరికి నియామక పత్రాలను అందజేశారు. సభ్యులను భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అభినందించారు.

భాజపా మహిళా మోర్చా జిల్లా కమిటీ సభ్యులు

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

E.P.585/2024 IN O.S.154/2017

Between:
RONGALA RAMBABU (Died) and ANOTHER ... Plaintiffs/D.Hrs
And:
A.RAMADEVI & OTHERS ... Defendants/J.Drs

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, వాది తనకు ప్రతివాది నుండి రావలసిన సొమ్ము రాబట్టు నిమిత్తం పై నెంబరు ఈ.పి దాఖలు చేసియున్నందున సదరు కోర్టువారు ప్రతివాదికి చెందిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు తే.27-01-2026 దీన నిర్ణయించినందున సదరు వేలం పాటలో పాల్గొనదలచినవారు ఉదయం 10:30 గం॥ల లగాయితూ సాయంత్రం 5:00 గం॥ల లోపు హాజరు అయ్యి పాడుకొనగలరు.

షెడ్యూలు: అనకాపల్లి జిల్లా, కోటవురట్ల సబురి, మాకవరపాలెం మండలం, కొండల అగ్రహారం గ్రామం తాలూకా సర్వే నెం. 31/2 కలిగిన య.0-88 సెంట్లు లేక 4259.2 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం అందలి చుట్టూ ప్రహరీ కలిగిన గ్రౌండు ఫ్లోరు 2362.9 చ॥అ॥ ఫస్టు ఫ్లోరు 2362.9 చ॥అ॥ విస్తీర్ణం గల స్థలములో నిర్మితమైన ఆర్.సి.సి డాబా ఇల్లు కలిగిన మొత్తం ఆస్తికి హద్దులు

తూర్పు: గవిరెడ్డి వెంకునాయుడు గారి ఆస్తి మరియు నడక దారి, దక్షిణం: గవిరెడ్డి వెంకునాయుడు గారి తాటి పెండి, పడమర: బొబ్బిలి అయ్యాలు మరియు ఇతరుల భూమి, ఉత్తరం: సూర్ల పెంటయ్య గారి మెట్టు భూమి.

DHR Value : Rs. 60,00,000/-; Amin value : Rs. 25,00,000/-; Sale Date : 27-01-2026; Further Hearing Date : 03-02-2026.

L.P NAIDU Advocate
D.No.47-3-10, 5th Lane, Dwarakanagar,
Visakhapatnam-530 013
Cell No. 9393127473
Visakhapatnam
Date:06-01-2026

సెంటినరీ క్రికెట్ కప్ 'డి' జోన్ విజేత ఏఎంఏఎల్

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటినరీ క్రికెట్ కప్ 'డి' జోన్ టోర్నమెంట్‌లో ఏఎంఏఎల్ కళాశాల విజయం సాధించింది. తొలి సెమీ ఫైనల్‌లో స్వేసెస్ డిగ్రీ కళాశాల జట్టుపై పాడేరు జట్టు విజయం సాధించింది. రెండో సెమీ ఫైనల్‌లో డాక్టర్ హిమశేఖర్ కళాశాల జట్టుపై ఏఎంఏఎల్ కళాశాల గెలుపొందింది. తుది పోరులో పాడేరు, ఏఎంఏఎల్ జట్లు తలపడ్డాయి. ప్రతిష్ఠాత్మకంగా గురువారం జరిగిన తుది పోరులో ఏఎంఏఎల్ జట్టు విజయం సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు ప్రకటించారు. విజేతలను కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, పెంటకోట వెంకట రామారావు (శ్రీను), వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్‌కుమార్, యాజమాన్య కమిటీ సభ్యుడు వాసిరెడ్డి బాలకృష్ణ మెడల్స్ ధ్రువపత్రాలు అందజేశారు

విజేతల జట్టుతో ప్రతినిధులు

అండర్-19 జాతీయ హాకీ పోటీలకు ఆరుగురి ఎంపిక

నక్కపల్లి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్-19 జాతీయ హాకీ పోటీలకు నక్కపల్లికి చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా నిర్వహణ కార్యదర్శి పుష్పలత గురువారం తెలిపారు. ఎంపికైన వారిలో కె.సాయిరామ్, ఎం.మణికంఠ, ఎస్.ప్రణీత్, ఈశ్వర్‌నారయణ, కె.రిషి, గణేష్ ఉన్నారు. ఈ మేరకు వీరంతా ఈనెల 12నుంచి రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. క్రీడాకారులను డీఎస్‌డీఓ శైలజ, బీఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్ రాంబాబు, రజిత్ తదితరులు అభినందించారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రబీసాగుకు సమృద్ధిగా ఎరువులు

మునగపాక, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సాగుకు అవసరమైన ఎరువులు పుష్కలంగా ఉన్నాయని.. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి అన్నారు. మునగపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా నిల్వలను గురువారం ఆమె పరిశీలించారు. యూరియా కోసం సొసైటీకి వచ్చిన రైతులతో మాట్లాడారు. జనవరి నెలలో 1,612 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా ఇప్పటికే 1,250 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామన్నారు. ఇఫ్కో నుంచి మరో 350 మెట్రిక్ టన్నులు దిగుమతి అవుతుందన్నారు.

★ పంటలు సాగుచేస్తున్న ప్రతి రైతూ ఈ-పంట నమోదు చేయించాలని ఆశాదేవి కోరారు. నాగులాపల్లిలో ఈ-పంట నమోదును పర్యవేక్షించారు. రబీలో జిల్లాలో 6,21,550 ల్యాండ్ పార్సిల్స్ (కమతాలు)లో ఈ-పంట నమోదు చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు 56 వేల కమతాల్లో నమోదు చేశామన్నారు. ఈమె వెంట అనకాపల్లి సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్నకుమారి, తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముసిలినాయుడు ఉన్నారు.

నాగులాపల్లిలో ఈ-క్రాప్ నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారిణి

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ఎస్.రాయవరం: అడ్డురోడ్డులో పలు ఎరువుల దుకాణాలను నర్సీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీదేవి గురువారం తనిఖీ చేశారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. వమ్మవరం రైతు సేవా కేంద్రంలో యూరియా నిల్వలు పరిశీలించి, విక్రయాలను పరిశీలించారు. ఆమెవెంట మండల వ్యవసాయాధికారిణి సౌజన్య ఉన్నారు.

ప్రణాళికతో శత శాతం ఉత్తీర్ణత

కశింకోట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడానికి వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు పేర్కొన్నారు. స్థానిక సెయింట్‌జాన్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో గురువారం జిల్లాలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించే రోజువారీ పరీక్షల ఫలితాలు, పనితీరును డీఈవో సమీక్షించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు శాస్త్రీయత, వాణిజ్య భావాలు పెంపొందించాలని సూచించారు. సోషల్ ఆడిట్ డైరెక్టరు శ్రీకాంత్, ఉపవిద్యాశాఖాధికారి పొన్నాడ అప్పారావు, రాష్ట్ర పరీక్షల నిర్వహణ సహాయ కమిషనరు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.7,500/sft 3BHK Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

HOUSE FOR SALE

MVP COLONY

3BHK, 1570 Sft. per Floor, 3 Floors + 500 SFt. Pent House in MVP Sector-7 on 200 Sq.Yards of Land 9390635870, 8333887888.

SUJATHANAGAR

సంక్రాంతి పండగఆఫర్ 60గ॥జా. ఇండిపెండెంట్‌ఇల్లు కేవలం 18లక్షలు వేపగుంట, పెందుర్తి BRTSరోడ్ 300mtrs 7075748999, 9948883937.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం గోవిందపురం రోడ్డు, హైవేకి ½km తార్రోడ్డుఫేసింగ్ 9 ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

చ॥గ॥ 2700/- మాత్రమే భోగాపురంకి 30 నిమిషాలు, రణస్థలం హైవేకి 8కి॥మీ॥ & 100 చ॥గ॥ 2లక్షల 69 వేలు మాత్రమే సంప్ర॥ 9100926640.

JOBS

Wanted telecallers & PRO for reputed school in visakhapatnam. contact : 7989269172, 8977432451.

Require Accountant Male Only Qlf- B.Com, M.Com., MBA(Finance) Salary: 15K-20K (Negotiable) Job Location: Dorathota, Bheemili Road. Job Role-Tally Prime, E-Invoicing, MS Office. ✆ 9985633327.

Require Sr. Admin Managers for Vizag Corporate Office. Any VRS/ Retd/ Insurance/ Working Candidates, M/F, Above 35 Years. Int On: 9th, 10th & 11th-Jan-26. ✆ 8885435455.

Wanted clerks cum typist for a reputed company Vizag- 530017. Contact no: 9246344483

JOB OPPORTUNITY
A well estd.org. with 3 decades successfully track in AP & TG Required following for upcoming branches @ VSKP.
❖Asst. Gen. Managers (M/F)
Min 5 years exp. in Banking, Insurance Sectors. PACKAGE: 1 lakh PM (Including allowances) & other benefits as per company norms. Decided after selection.
❖CHIEF MANAGERS (Only Sr. Citizens) - M/F
Retired Govt. officers
Monthly 80K Income
Con: P.N.V. SUBRAMANYAM, DGM
B.S. LAYOUT, VIZAG.
Cell: 9948441497

WANTED
DIPLOMA CIVIL ENGINEERS
with 3yrs experience
For an INTERIOR Design firm, Salary+ESI & PF.
2wheeler must.
NAQSHA
Lawson's bay colony,Vizag
Ph. 8096910470

WANTED
MARKETING EXECUTIVES with 2wheeler must
TATA ACE DRIVERS with Good experience
For International couriers
SVS COURIER & CARGO
Near Diamond Park, Vizag
9291901303

వైజాగ్‌లో ప్రముఖ రెస్టారెంట్లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్స్ / చెఫ్స్ కావలెను. జీతం 20-25K భోజనం మరియు వసతి సదుపాయం కలదు. ✆ 9866073366.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

రియల్‌ఎస్టేట్‌రంగంలో అనుభవం ఉండి సింగిల్‌గా లేదా టీంని కలిగిఉన్నవారికి ప్రాధాన్యత. రోజూ ఆఫీసుకి వచ్చేవారికి మరింతప్రాధాన్యత. మీ టీంలతో వచ్చి మావద్ద ఇంటర్వ్యూ తరువాత కమీషన్ బేసిస్‌లో జాబ్‌లో జాయిన్ అయిన అభ్యర్థులకు మంచి సేల్స్‌కమీషన్ ప్యాకేజీ. ఎడ్యుకేషన్‌తో పనిలేదు. ఏ వయస్సువారైనా సరే రిటైర్డ్, గవర్నమెంట్, ప్రైవేట్‌ఎంప్లాయిస్, బిజినెస్‌పీపుల్ ఫుల్/ పార్ట్‌టైం ఎవరైనా సరే. ఇంటర్వ్యూ & జాబ్ వివరాలకు ✆ 6302273234.

10th Age 18-40 మా NGO ద్వారా నిరుద్యోగులు వైజాగ్‌లో ఫ్రీగా ప్రభుత్వ సర్టిఫికేట్ & స్టైఫండ్‌తో &15k-18k జీతంతో మెడికల్ జాబ్స్ ✆7036571263.

సీతమ్మధార నందు ఇంటిపని చేయుటకు 35 సం॥లలోపు ఆడమనిషి కావలెను. Cont: 9355558899.

అనకాపల్లి ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు టెంపరరీ స్టాఫ్ కావలెను అనకాపల్లి ఏరియా వాళ్ళు మాత్రమే. ✆ 9912538189.

ప్రముఖ Intl. క్లస్టర్ పార్కింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రయాణంలో భద్రత నియమాలు తప్పనిసరి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రయాణంలో భద్రత నియమావళిని పాటించాలని జాతీయ రహదారుల ఇన్‌ఫ్రా ట్రస్టు మేనేజర్ బి.పైడిరాజు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ఎన్‌హెచ్‌ఐటీ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మర్రిపాలెం జాతీయ రహదారి వద్ద వాహన చోదకులు, స్థానికులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఆర్ మేనేజర్ నాగరాజు, ఏజెన్సీ మేనేజర్ సత్యనారాయణ, ఐఈ బసవరాజు, టోల్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం, కొత్తూరు (అనకాపల్లి): రహదారి భద్రతతో ప్రమాదాలను నివారించవచ్చని అనకాపల్లి జిల్లా రవాణాశాఖాధికారి మనోహర్, డీఎస్పీ శ్రావణి తెలిపారు. అనకాపల్లిలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వాహనదారులు శిరస్త్రాణం, సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దంటూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ, ఎస్సై శేఖరం, వాహన తనిఖీదారు ఇన్‌స్పెక్టర్ గోపీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

★ అనకాపల్లి ఆర్టీసీ డిపోలో జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి ప్రవీణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ముందుగా ఆర్టీసీలో ప్రమాదాలు జరిగిన సంఘటనలతో సంబంధం ఉన్న డ్రైవర్లను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వారి కుటుంబాలను పిలిపించి వారితో కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రైవర్లపై వారి కుటుంబం, ప్రయాణికుల సంక్షేమం ఆధారపడి ఉందని ప్రవీణ వివరించారు. విధి నిర్వహణలో సక్రమంగా ఉండాలన్నారు. సీఐ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణా అడ్డగింత

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు వద్ద గురువారం సాయంత్రం పోలీసులు అడ్డుకున్నారు. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పాడేరు నుంచి రాజమహేంద్రవరం గోవులను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని ముందస్తు సమాచారంతో అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ వాహనంలో ఎనిమిది గోవులు ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయానికి తరలించారు. గోవులను ఉద్దండపురం వద్దనున్న గోశాలకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



పట్టుబడిన గోవులు

ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

ముగిసిన వైజాగ్ ఫార్మా ల్యాబ్ అండ్ ఎక్స్‌పో

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా అనుబంధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులతో పాటు సంబంధిత విద్యార్థులంతా ఫార్మా రంగంలో వస్తున్న తాజా ఆవిష్కరణలు, మార్పులపై దృష్టి సారించి... ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జేఎన్‌పీసీ ఎంఏ ప్రధాన కార్యదర్శి జెట్టి సుబ్బారావు, ఎంఏఎస్‌ఆర్‌ఎం అధ్యక్షుడు శివరామ్‌ప్రసాద్ అన్నారు. ఎగ్జివిజన్ మీడియా ఆధ్వర్యంలో జేఎన్‌పీసీఎంఏ, ఎంఏఎస్‌ఆర్‌ఎం, విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ సహకారంతో మూడు రోజులుగా పరవాడ ఫార్మాసిటీ క్రీడామైదానంలో నిర్వహిస్తున్న వైజాగ్ ఫార్మా ల్యాబ్ అండ్ ఎక్స్‌పో గురువారం సాయంత్రంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఫార్మా సంస్థల్లో పనిచేసేవారంతా ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని ఈ రంగంపై మరింత పట్టు సాధించాలన్నారు. భవిష్యత్తులో విశాఖపట్నం ఫార్మాహబ్‌గా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎక్స్‌పోను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులను సత్కరించారు. స్టాళ్లలో ఉపకరణాలు ప్రదర్శించిన వివిధ సంస్థల ప్రతినిధులను అభినందించి జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏఎస్‌ఆర్‌ఎం ఎగ్జివిజన్ మీడియా ఎండీ అజిత్‌కుమార్ శుక్లా, వివిధ ఫార్మా సంస్థల ఎండీలు, జీఎంలు పాల్గొన్నారు.

వివిధ సంస్థల ప్రతినిధులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేస్తున్న సుబ్బారావు, శివరామ్‌ప్రసాద్

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్డ్	254	300
స్కిన్‌లెస్	289	310

తెరపై ఈనాడు

రాజా: రాజాసాబ్, రామచంద్ర: మారియో, వెంకటేశ్వర: రాజాసాబ్, సత్యనారాయణ (స్క్రీన్-1): రాజాసాబ్, (స్క్రీన్-2): రాజాసాబ్, పరిశ్రమ: రాజాసాబ్, పిల్లి పేయ: అఖండ2, అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1, స్క్రీన్-2: రాజాసాబ్

వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి

నెహ్రూచౌక్ (అనకాపల్లి): విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యులు కాండ్రేగుల విష్ణుమూర్తి తెలిపారు. జీవీఎంసీ ఉడ్‌పేట మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వివేకానంద చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం తొంభై మంది విద్యార్థులకు చిన్నపిల్లల వైద్యులు నాగేంద్రకుమార్, ఈఎన్‌టీ వైద్యులు విష్ణుమూర్తి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఎం. ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు నిరోషా, లలిత, నాయుడు, లావణ్య పాల్గొన్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

పొంచి ఉన్న ప్రమాదం

పట్టణంలోని శారదానది వంతెన కాలిబాట రహదారి మరమ్మతులకు గురైంది. నడవడానికి వీలులేకుండా ఉంది. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం

దర్పణం

అ వీ ఇ వీ

భద్రత లేని వాహనాలపై బాదుడు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: భద్రత లేని వాహనాలపై భారీగా అపరాధ రుసుము విధిస్తామని అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై సుధాకరరావు తెలిపారు. ఒక లారీ వచ్చింది... దారి లేనట్లే! శీర్షికన 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనానికి పోలీసులు స్పందించారు. ప్రత్యేక తనిఖీలు చేపట్టి అడవుల్లో బాడీలతో ఉన్న వాహనాలను, ఒక లారీని, గూడ్సు వాహనాలను పట్టుకొని భారీగా అపరాధ రుసుము విధించారు. పత్రాలులేని వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించాలన్నారు. ఇకపై నిరంతరం తనిఖీలు చేస్తామని పోలీసులు తెలిపారు.

సంక్రాంతి సంబరాలు 14న

మునగపాక, న్యూస్‌టుడే: పాటిపల్లి, మంగళవరపుపేటలో ఈనెల 14న నిర్వహించే సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని స్పందించే హృదయం సంస్థ అధ్యక్షుడు ఎస్. తమ్మిరాజు కోరారు. మంగళవరపుపేట రామాలయం వద్ద సంబరాల కరపత్రాలను ఆవిష్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు ఏవీఎస్ మూర్తి, దక్షిణామూర్తి, రాంబాబు, ఈశ్వరరావు, సంజీవరావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి గుర్రాల పరుగు పోటీలు 16న

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో కనుమ పండగ రోజున తపసమాల రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గుర్రాల పరుగు పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, గవర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ప్రసాద పాల్గొంటారన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి కృషి

కోటవురట్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెదేపా మండల శాఖ అధ్యక్షులు పెట్ల లింగన్నాయుడు అన్నారు. కె.వెంకటాపురం, కోటవురట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, ఏడో తరగతి విద్యార్థులకు తెదేపా నాయకులు లింగన్నాయుడు, జానకీ శ్రీను, ఎలమంచిలి ప్రకాశ్, తిరుమలరావు, సూర్యారావు సైకిళ్లు అందించారు. ప్రధానోపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్న నాయకులు

నేడు ప్రజాదర్బార్

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పీపీఎస్ ఛైర్మన్ ఉల్లారి నూకరవంశరావు తెలిపారు. తెదేపా కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు దాడి శివ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ప్రజాదర్బార్‌కు ఎంపీ పీవీ చలపతిరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, కార్పొరేషన్ కార్యదర్శి కర్రిసాయికృష్ణ తదితరులు పాల్గొంటారన్నారు.

మత్స్యకార జేఏసీ రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా అమ్మోరియ్య

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఏపీ మత్స్యకార జేఏసీ రాజకీయ వ్యవహారాల రాష్ట్ర కార్యదర్శిగా నక్కపల్లి మండలం దొండవాక చెందిన యువకుడు మైలపల్లి అమ్మోరియ్యను నియమించారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమ్మోరియ్యకు గురువారం నియామకపత్రం అందించి అభినందించారు. మత్స్యకార సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అమ్మోరియ్య వెల్లడించారు.

చిత్తులాట ఆడుతున్న ముగ్గురి అరెస్టు

నక్కపల్లి, న్యూస్‌టుడే: చినదొడ్డిగల్లు వద్ద చిత్తులాట (కాయిన్ గేమ్) ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై కె.సన్నిబాబు తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో గురువారం గ్రామ శివారులో తనిఖీ చేశామన్నారు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తుల నుంచి రూ. 4600 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

మద్యం తాగి వాహనం నడిపిన వారికి జరిమానా

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన ముగ్గురికి న్యాయమూర్తి రూ. 10 వేలు చొప్పున అపరాధ రుసుము విధించారని ఎస్సై సుధాకరరావు గురువారం తెలిపారు. అపరాధ రుసుం చెల్లించకుంటే మూడు రోజులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే శిక్ష తప్పదని చెప్పారు.

భూమి కోత.. తప్పని వ్యథ

పాయకరావుపేట, న్యూస్‌టుడే

తాండవ నది ప్రవాహ ధాటికి పంట భూములు కోతకు గురవుతున్నాయి. మాసాహెబ్‌పేట వద్ద కోత తీవ్రంగా ఉంది. కేశవరం, మాసాహెబ్‌పేట గ్రామాలకు చెందిన రైతుల భూములు ఏటి ఒడ్డున ఉన్నాయి. నదిలో వరద నీటి ఉద్ధృతి తరచూ భూములు కోతకు గురవుతూ నదిలో కలిసిపోతున్నాయి. ఏటా నది ప్రవాహ దిశ మారుతుండటంతో తమలపాకు, అరటి తోటల రైతులు నష్టపోతున్నారు. మాసాహెబ్‌పేట గ్రామానికి చెందిన భూములు ఎక్కువగా నదికి ఆవలి వైపున ఉన్నాయి. పొలాలకు వెళ్లాలంటే నదిని దాటాల్సి వస్తోంది. తాత్కాలికంగా సిమెంటు స్తంభాలపై వంతెన ఏర్పాటు చేసుకున్న రైతులు ఒక్కోసారి నదిలో దిగి రావాల్సి వస్తోంది. ఈ సమయంలో గోతుల్లో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. కోత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాతికట్ల నిర్మాణాలు చేపట్టాలని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

మురుగు ముప్పు: తాండవ నదిని మురుగు ముప్పు వెంటాడుతోంది. జంట పట్టణాలైన తుని, పాయకరావుపేటల నుంచి వచ్చే మురుగు తాండవలోకి చేరుతోంది. తుని మున్సిపాలిటీలోని డ్రైనేజీల నుంచి వచ్చే నీరంతా నదిలోకే చేరుతోంది. పట్టణంలోని మురుగు నేరుగా నదీజలాల్లో కలిసిపోతోంది. వాడిపారేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను నదిలోకి పారేస్తున్నారు. దీంతో సాగునీరు కలుషితంగా మారుతోంది. పంటభూములకు చేరే నీరంతా కలుషితమవుతోంది. వ్యర్థాలన్నీ ఆనకట్టల గేట్ల వద్ద చేరుతున్నాయి. నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. మురుగు కారణంగా దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి మురుగు చేరకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది.

మాసాహెబ్‌పేట వద్ద కోతకు గురైన భూమి

రూపుమారిన పంట కాలువ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పీఎల్‌పురం, నామవరం, గుంటపల్లి గ్రామాలకు సాగునీటిని సరఫరా చేసే భూమి కాలువ వ్యర్థాలతో నిండి రూపు కోల్పోయింది. కాలువలో సాగునీటికి బదులు మురుగు ప్రవహిస్తోంది. స్థానిక పోలీస్ నగర్ సమీపంలో కాలువకు గేట్ల వ్యవస్థ లేదు. మురుగు నీరంతా పంట పొలాలకు చేరుతుండటంతో తెగుళ్ల బెడద ఎక్కువగా ఉందని రైతులు వాపోతున్నారు. ఈ కాలువ కింద 300 ఎకరాల ఆయకట్టు ఉంది. అధికారులు సమస్యపై దృష్టిసారించి కాలువలో పూడిక తొలగించడంతోపాటు గేట్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

అడవిని తలపిస్తున్న భూమి కాలువ

ఉన్న భవనాన్ని గాలికొదిలేసి.. కొత్తది నిర్మించి

మునగపాక, న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుచేస్తే వినియోగంలోకి వచ్చే భవనాలను గాలికొదిలేసి నూతన భవనాలకు లక్షలాది రూపాయలు మంజూరు చేస్తున్నారు. మునగపాక పీహెచ్‌సీ ఆవరణలో రూ.38 లక్షలతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ భవనం నిర్మించారు. క్షయ వ్యాధి రోగులకు ప్రత్యేక వైద్యసేవలందించేందుకు గాను పదేళ్లక్రితం రూ.5 లక్షలతో ఈ పనులు చేపట్టి గోడలు నిర్మించారు. ఇది అసంపూర్తిగా మిగిలిపోయింది. ఇక్కడే ఆశా కార్యకర్తల సమావేశాలు నిర్వహించేవారు. తక్కువ నిధులు వ్యయం చేస్తే భవనం వినియోగంలోకి వచ్చేది. అసంపూర్తి భవనాన్ని అట్టే పెట్టి ప్రజలకు అత్యవసర వైద్యసేవల కోసం భవనం నిర్మాణానికి రూ.38 లక్షల నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో పీహెచ్‌సీ భవనం ఎదురుగా నూతనంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ నిర్మించారు. నూతన భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. పాత భవనానికి తక్కువ సొమ్ము ఖర్చుచేస్తే బ్లాక్ పబ్లిక్ హెల్త్‌సెంటర్‌గా వినియోగపడేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది,

ఇటీవల రూ.38లక్షలతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్

తారు రోడ్లు తవ్వేస్తున్నారు!

ఎలమంచిలి పట్టణంలో పక్కాగా ఉన్న తారు రోడ్లను కుళాయి కనెక్షన్లకు సంబంధించి పైపులైన్ల నిర్మాణం కోసం తవ్వేస్తున్నారు. దీంతో రూ. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన రోడ్లు దెబ్బతింటున్నాయి. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఆరెపు గుప్తా అధికారులతో పోరాడి పాత జాతీయ రహదారి నుంచి రైల్వే స్టేషన్ వరకూ తారు రోడ్డు వేయించారు. ఈ నిర్మాణంలో ప్రజల కష్టాలు తీరాయి. ఇంటి కుళాయి కనెక్షన్లకు ఈ రోడ్డును అడ్డంగా తవ్వేస్తున్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. – న్యూస్‌టుడే, ఎలమంచిలి

సోలార్ దీపాల నిర్వహణ అస్తవ్యస్తం

పాయకరావుపేటలో విద్యుత్తు ఆదా చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్ దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఆయా కాలనీల్లో వీటికి ఏర్పాటు చేసిన సెన్సార్‌లు, పలకలు ఇతర పరికరాలు మరమ్మతుకు గురికావడంతో మూలకు చేరాయి. ఈ కారణంగా రాత్రి వేళ సక్రమంగా వెలగడం లేదు. దీంతో పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 500 దీపాల వరకు పట్టణంలో రహదారికి ఇరువైపులతో పాటు ఎస్సీ, బీసీ కాలనీల్లో ఏర్పాటు చేశారు. ఒక్కో దీపానికి సుమారు రూ.25 వేల వరకు ఖర్చు చేశారు. ప్రారంభంలో వెలుగులు విరజిమ్మి కాంతి నిచ్చాయి. వీటిపై పంచాయతీ సిబ్బంది దృష్టిసారించకపోవడంతో పలుచోట్ల పలకలు తొలగించి స్తంభాలు ఎత్తుకెళ్లారు. ఉన్న వాటినైనా బాగుచేసి వెలిగేలా చూడాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.

– పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే

రహదారిపైనే మురుగు పరుగు

అచ్యుతాపురంలో మురుగునీటి వ్యవస్థ అధ్వానంగా తయారైంది. కాలువలో ప్రవహించాల్సిన మురుగు ఇలా రోడ్డుమీద ప్రవహిస్తోంది. నిత్యం పరిస్థితి ఇలాగే ఉన్నా పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు.

– అచ్యుతాపురం, న్యూస్‌టుడే

మౌలిక వసతులు కల్పించరా?

మారేడిపూడి జగనన్న కాలనీ వాసులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కాలనీలో 40 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. ప్రధానంగా మురుగునీటి సమస్యతో అవస్థలు పడుతున్నారు. ఇళ్లల్లోని వాడుక నీరు పోయేందుకు కాలువలు లేక రహదారులపై మురుగు ప్రవహిస్తుంది. ముక్కు మూసుకొని ఇళ్లల్లో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో తాగునీటి సరఫరా లేకపోవడంతో నీటి కోసం నిత్యం అవస్థలు పడుతున్నారు. కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను వేడుకున్నా పట్టించుకోలేదని కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, అనకాపల్లి గ్రామీణం

ఆకట్టుకున్న ముగ్గుల పోటీ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎరుకువానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో సంక్రాంతి పండగ పురస్కరించుకుని గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల తల్లులు, గ్రామ మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని సంక్రాంతి ఉట్టిపడేలా వివిధ రకాల ముగ్గులు వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణిభూషణ్ శ్రీధర్ వీటిని నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ ముగ్గులతో పాటు మరో ముగ్గురికి నగదు ప్రోత్సాహం అందించారు. పాఠశాలలో భోగి మంట వేశారు. విద్యార్థులు మంట చుట్టూ తిరుగుతూ సందడి చేసి గీతాలు పాడారు.

భోగి మంట వద్ద తల్లిదండ్రులు, విద్యార్థులు

పేదల సంక్షేమమే తెదేపా ధ్యేయం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే తెదేపా ధ్యేయమని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్ పేర్కొన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మండలంలోని వెంకటనగరానికి చెందిన గరికిన ధనరాజ్ శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.25 వేల చెక్కును గురువారం అందజేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, వెంకటనగరం సర్పంచి వంకా రమణ, నేతలు యాళ్ల వరహాలబాబు, పి. విలియంకేరీ పాల్గొన్నారు.

నర్సింగబిల్లిలో చెక్కు అందజేస్తున్న రామకృష్ణ

కశింకోట: కశింకోట మండలంలో తొమ్మిది మందికి రూ. 3.40 లక్షలు, అనకాపల్లి గవరపాలెంలో అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన దాడి త్రినాథ్ కుటుంబ సభ్యులకు రూ. 1.25 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ భీమరశెట్టి రామకృష్ణ ఇంటింటికి వెళ్లి అందజేశారు.

సామాజిక సేవతో పేదలకు చేయూత

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. పట్టణంలోని లింగాలతోట కాలనీ జాతీయ రహదారి కూడలిలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యాన బస్‌షెల్టర్ నిర్మించారు. దీనిని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పేదలకు చేయూతనీయాలని చెప్పారు. షెల్టర్ నిర్మాణంతో ప్రయాణికులకు ఇబ్బందులు తీరతాయని తెలిపారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరీ, వేములపూడి అప్పారావు, దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న ఇన్నర్‌వీల్ సభ్యులు

ఆండాళ్ అమ్మవారి తిరువీధోత్సవం

కశింకోట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆండాళ్ అమ్మవారిని గురువారం పురవీధుల్లో ఊరేగించారు. కశింకోటలోని రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలో రాష్ట్ర అర్చక ఎగ్జామినర్, దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త రేజేటి శ్రీరామాచార్యులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు తెల్లవారుజామున విశేషపూజలు, తిరుప్పావై పారాయణం, పాశురవిన్నపం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఊరేగింపు సాగింది. దారి పొడవునా భక్తులు గోదా దేవిని దర్శించుకుని పూజలు చేశారు. మారుతీ వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: ఉపమాక ఆలయంలో గోదాదేవికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు అమ్మవారి తరపున స్వామివారికి పాశురవిన్నపం సమర్పించారు. తర్వాత పల్లకీలో ఉంచి హారతిలిచ్చారు. అంతకుముందు స్వామివారిని సప్పర వాహనంలో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు.

కశింకోట గ్రామ పురవీధులలో ఊరేగుతున్న ఆండాళ్ అమ్మవారు

మహిళా రైతుల దీక్షకు సంఘీభావం

రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లి, ఎస్. రాయవరం మండలాల్లో ప్రత్యామ్నాయ నావికాస్థావరం(ఎన్ఏఓబీ) సమస్యలను భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని ఆ పార్టీ నాయకులు చెప్పారు. రక్షణశాఖకు అప్పగించిన అటవీభూముల చుట్టూ ప్రహరీ నిర్మాణంతో పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని పెదకలవలాపల్లిలో మహిళా రైతులు రెండున్నరేళ్లుగా దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షాశిబిరాన్ని గురువారం భాజపా మండల అధ్యక్షుడు కారె రాముడు, పార్టీ సీనియర్ నాయకులు ధర్మాల గోవిందరెడ్డి, ఉమ్మిడి వెంకటేశ్వర్లు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు రావి దేముళ్లు, భాజపా నాయకులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న భాజపా నాయకులు

సమగ్ర వివరాలతో పాస్ పుస్తకాలు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలతో అధిక ప్రయోజనం చేకూరనుందని ఎలమంచిలి ఎంపీపీ శేషు సూచించారు. కృష్ణాపురంలో జరిగిన మీ భూమి మీహక్కు కార్యక్రమంలో రైతులకు మంజూరైన పట్టాదారు పాస్ పుస్తకాలను గురువారం ఆయన పంపిణీ చేశారు. మునగపాక మండలం పాటిపల్లిలో తెదేపా క్లస్టర్ మాజీ ఇన్‌ఛార్జ్ మొల్లేటి సత్యనారాయణరైతులకు పాసుపుస్తకాలు అందజేశారు. గంటవానిపాలెంలో జనసేన నాయకుడు అరిగా శ్రీనివాసరావుపాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

కొత్తూరు (అనకాపల్లి), కశింకోట: కూండ్రంలో రైతులకు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ నూతన పాసు పుస్తకాలు అందజేశారు.. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, సర్పంచి నందారపు సూరిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు జెట్టి సత్యవతి పాల్గొన్నారు. వెదురుపర్తి, తేగాడ గ్రామాల్లో తహసీల్దారు తిరుమల రావు కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.

రాంబిల్లి : తహసీల్దారు ఎ.శ్రీనివాసరావు గొరపూడిలో పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. తెదేపా మండల మాజీ కార్యదర్శి తాతబాబు, ఆర్.ఐ రవి కుమార్ పాల్గొన్నారు.

ఆధార్ శిబిరానికి విద్యుత్తు అంతరాయం

నక్కపల్లి, న్యూస్‌టుడే: చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆధార్ శిబిరానికి విద్యుత్తు అంతరాయంతో ఇబ్బందులు తప్పడంలేదు. సచివాలయ సిబ్బంది గురువారం కిట్‌తో వచ్చారు. పలువురు విద్యార్థులకు ఉదయం నుంచి ఆధార్ నవీకరణ చేపట్టగా, మధ్యాహ్నం విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. సాయంత్రం వరకు విద్యార్థులు కేంద్రం వద్ద పడిగాపులు కాశారు. విద్యుత్తు ఉద్యోగులకు తెలిపినా పట్టించుకోలేదని ఉపాధ్యాయుడు వై. వి. రమణ ఆవేదన చెందారు.

కేంద్రం వద్ద విద్యార్థులు

ప్రమాదకరంగా విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గోకులపాడు సమీపంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ తుప్పల మధ్యలో ప్రమాదకరంగా ఉంది. గోకులపాడు - భీమవరం రహదారికి ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, ఫ్యూజ్ బాక్స్ చుట్టూ తుప్పలు అల్లుకున్నాయి. దీంతో ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నట్లు గుర్తించలేక పోతున్నారు. ఈ రహదారిపై గోకులపాడు, భీమవరం, దార్లపూడి గ్రామస్థులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు.



పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరం

మునగపాక, న్యూస్‌టుడే: పిల్లలతో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని, అప్పుడే వారు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలు అందుకోగలరని విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి పేర్కొన్నారు. తిమ్మరాజుపేట డావిన్సీ పాఠశాలలో గురువారం విద్యాప్రమాణాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు కృష్ణాజీ మాట్లాడుతూ విద్యార్థుల్లో అధిక ఒత్తిడి కారణంగా వారి ఆలోచనలు చెడుదారులు పడతాయన్నారు. మేనేజింగ్ డైరెక్టరు కర్రి సుందరయ్య అధ్యక్షతన జరిగిన డైరెక్టరు రమణాజీ, ప్రిన్సిపల్ సౌమ్యామిశ్రా, పాల్గొన్నారు.

విదేశీ యాత్రికులకు ఘనస్వాగతం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మోటర్ సైకిల్‌పై పర్యటిస్తున్న విదేశీయులు గురువారం అనకాపల్లి పట్టణానికి చేరుకున్నారు. జాతీయ రహదారికి చేరుకున్న వీరికి రోటరీ క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. విశాఖ నుంచి మైసూర్ వరకు సాగే యాత్రలో విదేశీ పౌరులతోపాటు రోటరీ గవర్నర్ కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. రోటరీ కార్యదర్శి ప్రకాశరావు, సభ్యులు సోమసుందరం, బుద్ధ రమణాజీ, కేవీ. గౌరీపతి, శ్యామ్, కె.ఎల్.ఎన్.కుమార్ పాల్గొన్నారు.

స్వాగతం పలుకుతున్న రోటరీక్లబ్ సభ్యులు

తిరుమలపై వైకాపా తప్పుడు ప్రచారం: బుద్ధ

అనకాపల్లి, న్యూస్‌టుడే: తిరుమలపై వైకాపా తప్పుడు ప్రచారం చేస్తూ అడ్డంగా దొరికిపోయిందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా హయంలో జరిగిన అవినీతి, అక్రమాలు బయటపడటంతో భక్తులను తప్పుదోవ పట్టించేందుకు కొండపై మద్యం సీసాలు, మాంసం అంటూ తప్పుడు ప్రచారం చేశాయని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి నూకాలమ్మ రహదారిలో మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. – ఎంఎల్‌పీ ప్రసాద్, అనకాపల్లి ✓: కాలువలు ఏర్పాటు చేస్తాం. – ఎస్.శేఖర్, ఈఈ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని తాండవ వంతెనపై దీపాలు వెలగడం లేదు. పాండురంగస్వామి దేవస్థానం నుంచి వంతెన సగభాగం వరకు దీపాలు వెలగడం లేదు. చీకటిలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. – జి.రాజు, స్థానికుడు ✓: వెలగని దీపాలను మార్పిస్తాం. కొత్తవి ఏర్పాటు చేస్తాం. – కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న పార్కులో సౌకర్యాలు కల్పించాలి. పిల్లలు ఆడుకునే వస్తువులు శిథిలమయ్యాయి. – ఐ.తేజ, స్థానికుడు ✓: పార్కులో ఆట వస్తువుల ఏర్పాటు చేస్తాం. పార్కు అభివృద్ధి చేయిస్తాం. – కె.డేవిడ్, ఈవో

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి రింగురోడ్డులో ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ వద్ద స్పీడ్‌బ్రేకర్లకు ఇండికేటర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. – ప్రసాద్. అనకాపల్లి ✓: ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం.– వెంకట నారాయణ, ట్రాఫిక్ సీఐ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఏటికొప్పాకలో రీసర్వేలో అన్ని తప్పులు జరిగాయి. ఇబ్బంది పడుతున్నాం. – వై.వనిత ఎలమంచిలి ✓: ఏటికొప్పాకలో ఎక్కువ పొరపాట్లు జరగడం వాస్తవమే. ఈ గ్రామంలో గ్రామ సభలు పెట్టి మళ్లీ వినతులు తీసుకుంటాం. – వరహాలు, తహసీల్దార్

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: స్థానిక దేమునిగుమ్మంలో చెత్త పేరుకుపోతుంది. – బి.శ్రీనివాసరావు, అనకాపల్లి. ✓: చెత్త తొలగిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్, అనకాపల్లి.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

కశింకోట, న్యూస్‌టుడే: విహారయాత్రలు విద్యార్థులలో విజ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు ఎన్.జె.వి.ప్రసాద్ అన్నారు. కశింకోట డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్, గైడ్ విద్యార్థులను గురువారం విహారయాత్రకు బొజ్జన్నకొండ తీసుకువెళ్లారు. స్థల ప్రాధాన్యం, చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. స్కౌట్స్, గైడ్ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఉపాధ్యాయులు ప్రభాకర్, పి.కమల, హరికృష్ణ, బోడ్డేడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ వేణుగోపాలరావు

మునగపాక, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని మండల విద్యాశాఖాధికారి వేణుగోపాలరావు సూచించారు. మునగపాక నెంబరు.1 ప్రాథమిక పాఠశాలలో గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. క్రీడాపోటీలను ఎంఈఓ వేణుగోపాలరావు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ శివనాయుడు, ఉన్నతపాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు పెంటకోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్రలో కశింకోట డీపీఎన్ పాఠశాలకు చెందిన స్కౌట్స్, గైడ్స్

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

భావితరాలను తీర్చిదిద్దేది గురువులే!

చోడవరం, న్యూస్‌టుడే: బాలకు వారికి చదువుతో పాటు మంచి నడవడికను నేర్పించే బాధ్యత గురువులపై ఉందని స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి ఎం.హరినారాయణ అన్నారు. స్థానిక చైతన్య కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పలుఅంశాలపై అవగాహన కల్పించారు. తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి హరినారాయణ మాట్లాడుతూ పిల్లలు అతిచిన్న వయసులోనే డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) కె.గౌరీశంకరరావు పర్యావరణం సమతుల్యత కాపాడాలని తెలిపారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.అప్పలరాజు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చీపురుపల్లి సూర్యనారాయణ, చైతన్య కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థ కరస్పాండెంట్ బొడ్డు లోవరాజు, న్యాయవాది ఎం.జ్యోతి, ఆర్.చిన్నమ్ములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి హరినారాయణ, సీనియర్ సివిల్ జడ్జి గౌరీశంకరరావు

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1, ఆడి2, ఆడి3: ఆడి4: రాజాసాబ్, రాజు: అఖండ-2, బంగార్రాజు: ఈషా, శంబాల
చోడవరం: సాయిలక్ష్మి: శంబాల, శ్రీ సాయిలక్ష్మి: రాజాసాబ్, పూర్ణా: అఖండ2

సంతకు పండగ కళ

చీడికాడ, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో వారపు సంతల్లో ఉండే కొనుగోళ్ల సందడి మరే ఇతర షాపింగ్ మాల్స్‌లోనూ ఉండదనే చెప్పాలి. సంక్రాంతి ముందువారం కోనాంలో గురువారం జరిగిన గిరిజన వారపు సంత కావడంతో జనం భారీగా తరలివచ్చారు.

★ చీడికాడ, పాడేరు, హుకుంపేట, అనంతగిరి మండలాలకు చెందిన వందలాది గిరిజన గ్రామాల్లో వస్తువుకొనుగోలు చేయాలన్నా ఈ సంతపైనే ఆధారపడుతుంటారు.

నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

దీంతో వారపుసంతలో కొనుగోళ్లు భారీగా జరిగాయి. పట్టణ, మైదాన ప్రాంతాలకు చెందిన వ్యాపారులు వస్త్రాలు, సరకులు, కాస్మెటిక్స్ అవసరమైన అన్నీ వస్తువులను ఇక్కడికి తీసుకొచ్చారు. ప్రధానంగా వస్త్ర, చెప్పులు, నిత్యావసర సరకులు దుకాణాలు కిటకిటలాడాయి.

పదింతల ఫలితానికి ప్రత్యేక పర్యవేక్షణ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతకు ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించడంతోపాటు ఏ విద్యార్థి పరీక్ష తప్పినా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. తద్వారా వారంతా చిత్తశుద్ధితో పిల్లల ఉత్తీర్ణతకు కృషి చేస్తారని భావిస్తున్నారు. ప్రత్యేకాధికారులు ఇప్పటికే బడుల్లో నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలవుతుందీ, లేనిదీ పరిశీలిస్తున్నారు. బోధన తీరు, పరీక్షలు తదితర అన్నింటినీ పర్యవేక్షిస్తున్నారు.

★ జిల్లాలోని 266 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ ఏడాది 18 వేల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఈసారి నూరుశాతం ఉత్తీర్ణత సాధించి తీరాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలకు ఒకరు చొప్పున ప్రత్యేకాధికారులు నియమితులయ్యారు. తహసీల్దార్లు, మండల విద్యా శాఖాధికారులతోపాటు ఇతర శాఖల అధికారులకు ఈ బాధ్యతలు అప్పగించారు. వీరు తమ పరిధిలోని పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను నిశితంగా పరిశీలిస్తారు. ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ వంద రోజుల ప్రణాళిక విజయవంతం చేసేలా చర్యలు తీసుకుంటారు.

బలిఘట్టంలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సత్యవతి

★ బడుల్లో రోజూ నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు సాధించే మార్కులను ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలి. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులు, ఇతర అంశాలను పరిశీలించడం, సబ్జెక్టుల వారీగా పిల్లల సామర్థ్యాల మదింపు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు కౌన్సెలింగ్, గైర్హాజరయ్యే వారి తల్లిదండ్రులతో మాట్లాడటం చేయాల్సి ఉంటుందని నర్సీపట్నం ప్రత్యేకాధికారి తలుపులు పేర్కొన్నారు.

ఐదుగురు ఉపాధ్యాయులకు నోటీసులు

గొలుగొండ, న్యూస్‌టుడే: విధులు నిర్వహించడంలో అలసత్వంగా వ్యవహరించిన ఐదుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు అందజేసినట్లు గొలుగొండ మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ తెలిపారు. చోద్యంలో ఒకరు.. పోలవరం, గొలుగొండలో ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులపై ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు నోటీసులు ఇచ్చామని ఎంఈఓ పేర్కొన్నారు.

వడ్డిప ప్రాంతంలో ‘స్వచ్ఛాంధ్ర మిషన్’ సర్వే

రోలుగుంట, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇప్పటికే నిర్మితమైన వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంలో భాగంగా ‘స్వచ్ఛాంధ్ర మిషన్’ ఆధ్వర్యంలో బెంగుళూరుకి చెందిన ఎఫెస్‌టీపీకి చెందిన సీడీడీ ప్రోగ్రాం ఇంజినీరు స్మితాపాటిల్ బృందం గురువారం మండలంలోని వడ్డిప పరిసరాల్లో ముమ్మరంగా సర్వే నిర్వహించారు. ప్రధానంగా వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంలో భాగంగా వ్యర్థాల ద్వారా ఎరువుల తయారీకి చెందిన ఓ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

సర్వేచేస్తున్న బృందం

రైతుల నిరసన

చోడవరం, న్యూస్‌టుడే: సంకిలికి గోవాడ చెరకును తరలించవద్దు, గోవాడ సుగర్స్‌ను నిలబెట్టాలంటూ చెరకు రైతులు, కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. గోవాడలో చక్కెర కర్మాగారం ముందు రైతులు, కార్మికుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగా గురువారం కళ్లకు గంతలు కట్టుకుని డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. కర్మాగారంపై ఆధారపడి ఉన్న కుటుంబాలను వీధిన పడేయొద్దని కోరారు. రెడ్డి పల్లి అప్పలరాజు, శరగడం రామునాయుడు, వివి.శ్రీనివాసు, ఎస్వీ.నాయుడు, నాగిరెడ్డి స్యనారాయణ, ఆర్.దేముడు నాయుడు, గండి నాయనిబాబు, మహాలక్ష్మినాయుడు, కిల్లి త్రినాథ్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న రైతులు, కార్మికులు

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపులు

కె.కోటపాడు: గ్రామాల్లో సీతారాముల ఉత్సవ విగ్రహాలతో రోజూ వేకువజామున మేలుకొలుపులు ఉత్సాహంగా జరుగుతున్నాయి. బోగి పండగ వరకు కొనసాగిస్తామని ఆయా గ్రామాల పెద్దలు చెబుతున్నారు. గురువారం ఈగ్రామాల్లో హడావుడి కనిపించింది. ఉత్సవ విగ్రహాలకు భక్తులు పూజలుచేసి నైవేద్యాలు సమర్పించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలోని తురువోలు, ఖండివరం విద్యుత్తు ఫీడర్ల పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నారు. గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదని ఆ పరిధిలోని ఈఈ అప్పారావు తెలిపారు.

తహసీల్దారు విచారణ

చోడవరం, న్యూస్‌టుడే: వెంకన్నపాలెంలో యథేచ్ఛగా కొనసాగుతున్న గ్రావెల్ తవ్వకాల ప్రాంతాన్ని స్థానిక తహసీల్దారు ఎ.రామారావు వెళ్లి విచారణ జరిపారు. స్థానిక వీఆర్వోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తవ్వకాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వీఆర్వోకి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. గ్రామంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలపై ఈనాడులో కొండలు బండకొట్టేస్తున్నారు ! అనే శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది.

వడ్డాదిలో తాగునీటి బోరు నిర్మాణం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది యాదవ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్తగా చేతిబోరు వేశారు. ఇందుకోసం బుధవారం రిగ్గుతో తవ్వకం పనులు ప్రారంభించారు. కొద్దిరోజుల నుంచి తాగునీటి సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై కూటమి నాయకులు ఎమ్మెల్యే రాజు, విశాఖ డెయిరీ డైరెక్టరు గేదెల సత్యనారాయణ స్పందించారు. వెంటనే స్పందించి బోరు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్తు డైరెక్టరు శిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, దొండా గిరిబాబు, దొండా సన్యాసిరావు, సింగంపల్లి రమేష్ పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రణాళికలు సిద్ధం

చోడవరం, న్యూస్‌టుడే: పంచాయతీలను చూడముచ్చటగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఇందుకుగాను ప్రతి మండలంలో అయిదు పంచాయతీలను ఎంపిక చేశారు. ఎంపికైన పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. ఎంపిక చేసిన పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రస్తుతం ఉండే రెగ్యులర్ కార్మికులకు అదనంగా మరికొంత మంది కార్మికులను నియమించారు. వీరు రోజుకు 40 నుంచి 50 ఇళ్లకు వెళ్లి పంచాయతీ అందించే మౌలిక సదుపాయాలు ఎలా అందుతున్నాయన్న అంశంపై ఆరా తీస్తారు. గణతంత్ర దినోత్సవం రోజున ప్రభుత్వ ఆశయమైన అభయంట బహిరంగ మల, మూత్ర విసర్జన పంచాయతీలుగా ప్రకటిస్తారు. ఈ నెల ఒకటిన తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ సీతారామస్వామి తెలిపారు.

రా.రా.పేటలో కాలువలో పూడికను తొలగిస్తున్న సర్పంచి రామునాయుడు, ఎంపీడీఓ స్వామి

ముందస్తు సంక్రాంతి సంబరాలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: తామరం అక్షర విద్యా నికేతన పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో భోగిమంటలు, రంగవల్లులు, పండగను ఆహ్వానిస్తున్న సంబరాలు చేసుకున్నారు.

ముగ్గులు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ మేరకు ముందుగానే గురువారం పాఠశాలలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా ముస్తాబు చేస్తున్నారు. తురువోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ముఖద్వారం, తరగతి గదులకు మామిడి తోరణాలతో చక్కగా అలంకరించారు.

ముగ్గుల పోటీలు నేడు

రోలుగుంట, న్యూస్‌టుడే: సంక్రాంతి ముందస్తు సంబరాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్తు ఆధ్వర్యంలో ఈనెల 9న ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండల స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని పంచాయతీల నుంచి మహిళలు ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గుండె శస్త్రచికిత్సకు చేయూత

రోలుగుంట, న్యూస్‌టుడే: కొంతకాలంగా గుండె వ్యాధితో బాధపడుతున్న మండలంలోని జగ్గంపేట శివారు జె.నాయుడిపాలెం గ్రామానికి చెంది చిన్ని షర్మిళకు శస్త్రచికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన షర్మిళ తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం విజయవాడ వలస వెళ్లి అక్కడే జీవనం సాగిస్తున్నారు. షర్మిళ పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో శస్త్రచికిత్స చేశారు. తదుపరి రెండో చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. వీరి చేతిలో అంత సొమ్ము లేకపోవడంతో గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బోదపాటి నరేష్, ఎంపీటీసీ సభ్యురాలు జగదీలను సంప్రదించారు. వీరు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే రాజు స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్‌లో లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.2లక్షలను మంజూరు చేయించి కుటుంబసభ్యులకు అందించారు. దీంతో రెండో వారంలోనే షర్మిళకు శస్త్రచికిత్స చేయనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు మల్లునాయుడు, గుమ్మలూరు చంద్రమౌళి, మండలపార్టీ అధ్యక్షులు పంచాద చంద్ర పాల్గొన్నారు.

నిధుల మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే రాజు

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. దేవరాపల్లి మండలంలో పాడిరైతుల కోసం 78 గోకులం షెడ్ల నిర్మాణానికి రూ. కోటి 52 లక్షలు మంజూరు చేశామన్నారు. దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశామన్నారు. ములకలాపల్లి, వేచలం గ్రామాల్లో నిర్మించిన గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సువర్ణ రాజు, ఉపాధి హామీ పథకం ఏపీడీ శ్రీనివాస్, ఏపీఓ రుక్మిణీదేవి, పశువైద్యాధికారి గాయత్రి, ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డి శ్రీలక్ష్మి, కూటమి నాయకులు బలరాం, రెడ్డి శ్రీను, మల్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బంగారుమెట్టలో కోడిపందేల శిబిరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. పందేలు ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2,600ల నగదు, రెండు కోడిపుంజులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

జూదరుల అరెస్టు

మాకవరపాలెం, న్యూస్‌టుడే : తూటిపాల శివారు పేకాట శిబిరంపై దాడిచేసిన ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై దామోదరనాయుడు తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారంతో గురువారం సాయంత్రం సిబ్బందితో వెళ్లి దాడిచేయగా ఆరుగురిని అరెస్టు చేసి రూ.40 వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

రావికమతం, న్యూస్‌టుడే: ఆటోలో ప్రయాణిస్తూ మహిళ బ్యాగులోని నగ చోరీకి పాల్పడిన ఇద్దరిని కొత్తకోట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. చోరీపై కేసు నమోదయిన కొన్ని గంటల్లోనే ఏఎన్‌పీఆర్ కెమేరా ద్వారా ఇద్దరిని గుర్తించి బంగారుహారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 5న జడ్.కొత్తపట్నానికి చెందిన పైల వెంకటలక్ష్మికి నర్సీపట్నం నుంచి కొత్తకోటకు ఆటోలో వస్తుండగా బ్యాగులోని మూడు తులాల హారం కనిపించలేదని ఆమె కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి బాధితురాలితో ఆటోలో ప్రయాణించిన వారిని పోలీసులు విచారించారు. కొత్తకోట నుంచి నర్సీపట్నం మార్గంలో సీసీకెమేరాల్లో నమోదయిన దృష్ట్యా ఆధారంగా అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి వి.మాడుగుల, కొత్తవలస ప్రాంతాలకు చెందిన ఇద్దరు చోరీకి పాల్పడినట్టు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని నగతోపాటు, ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గంటల వ్యవధిలో కేసు చేధించిన ఎస్.ఐ శ్రీనివాస్, హెచ్‌సీలు అర్జున్, భాస్కర్‌రావు, జల్లిబాబులను సీఐ అభినందించారు.

నిందితుడు, బైక్‌తో కొత్తకోట పోలీసులు

మహిళామార్టుపై రగడ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల మండల పరిషత్తు కార్యాలయంలో మండలాధ్యక్షుడు ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారామ్ ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది. మండల కేంద్రమైన మాడుతులలో వైకాపా ప్రభుత్వంలో డ్వాక్రా మహిళల నుంచి సుమారుగా రూ.31 లక్షలు వసూలు చేసి మహిళామార్టును ప్రారంభించారు. ఇది కొంతకాలం లాభాలు అందించినా క్రమంగా నష్టాల బాటపట్టడంపై గతంలో పలుమార్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆరాతీశారు. దీనిపై వెలుగు ఏపీఎం పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వలేదు. ✦ డ్వాక్రా సంఘాల మహిళ నుంచి సుమారు రూ. 31 లక్షలు వసూలు చేసి సామగ్రి తదితరాలకు రూ.15లక్షలు ఖర్చు చేశారు. మిగతా సొమ్ము ఏమైందన్న దానిపై సమగ్ర వివరాలు ఇవ్వాలని కోపరేటివ్ ఛైర్‌పర్సన్లు ఉందూరు దేముడు, నందారపు సన్యాసిరావు, నాయుడు ప్రశ్నించారు. మార్టుకు సంబంధించి విద్యుత్తు బిల్లు సుమారుగా రూ3.10 లక్షలు బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు. వీటిని ఎవరు చెల్లిస్తారని ఏపీఎంను నిలదీశారు. మార్కెట్‌కమిటీ ఛైర్మన్ అప్పలరాజు మాట్లాడుతూ మండలంలోని సుమారుగా రూ.95 లక్షలతో కోల్డ్‌స్టోరేజీలను నిర్మించారు. ఈ విషయంలో జరిగిన అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి రికవరీకి చర్యలు తీసుకుంటామని ఎంపీఎం రమణి పేర్కొన్నారు.

✦ వ్యవసాయాధికారిణి అనసూయ మాట్లాడుతుండగా ఎం.కోడూరు సర్పంచి గొల్లవిల్లి సంజీవిరావు, గంగాధర్ ఖరీఫ్‌లో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేసి, అన్ని విధాలుగా అవగాహన కల్పించట్లేదని, ఖరీఫ్ సీజన్ మండలంలోని చాలా వరకు ఈ-పంట నమోదు చేయక చాలా మంది రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. దళారులకు అమ్ముకోవాల్సి రావడంతో రైతులు టన్నుకు రూ.3500 నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. మిగతా శాఖ అధికారులు ఆయా శాఖల నుంచి మంజూరైన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ, వైస్ ఎంపీపీలు, ఎంపీడీవో కొంకి అప్పారావు, తహసీల్దారు కె.రమాదేవి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

ఏపీఎంను నిలదీస్తున్న కోఆపరేటివ్ ఛైర్‌పర్సన్లు

మెప్మా బజారులో ఆకట్టుకున్న అమ్మకాలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఇక్కడి సబ్‌కలెక్టరేట్ ఎదురుగా గురువారం మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళల ఉత్పత్తులతో బజారు ఏర్పాటైంది. ఇవి అందరిని ఆకట్టుకున్నాయి. ఇందులో ఒన్ గ్రామ్‌గోల్డ్, గాజులు, పిండివంటలు, వస్త్రాలు, మట్టిపాత్రలు, పప్పుధాన్యాలు, లక్క బొమ్మలు, మిల్లెట్స్ తదితర వస్తువులను విక్రయించారు. వీటి అమ్మకాల ద్వారా రూ.32 వేలు లభించినట్లు మెప్మా అధికారులు తెలిపారు.

అవయవదానం అత్యుత్తమం

చోడవరం: శరీరం దానం చేయాలన్నా, అవయవాలు అవసరమైన జీవన్దాన్ పోర్టర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షిణగం శివాజీ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల, ఉషోదయ విద్యా సంస్థలు, విజ్ఞాన్ విద్యా సంస్థల ఆవరణలోనూ అవయవదానంపై అవగాహన సదస్సులు జరిగాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచారుడు జి.గోవింద నాయుడు, వైస్ ప్రిన్సిపల్ మాల్యాద్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాధిక, జె.రమణాజీ, గోవిందరావు, బి.శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.

భవిత కేంద్రానికి నూతన భవనం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడులోని భవిత కేంద్రానికి సొంతభవనం సమకూరనుంది. స్థానిక ఉన్నత పాఠశాల ఎదుట రూ.33.95 లక్షలతో భవనాన్ని నిర్మిస్తున్నారు. తొలుత ఈ భవన నిర్మాణానికి రూ.29.30 లక్షలు మంజూరయ్యాయి. తర్వాత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.4.65 లక్షలు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు.

విద్యార్థులకు క్యాలెండర్ల అందజేత

నర్సీపట్నం అర్బన్: నవంబరులో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో పాల్గొని ప్రతిభ చూపిన 175 మంది విద్యార్థులకు శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డు, గోడ, టేబుల్ క్యాలండర్లను బహుమతిగా పంపించారు. ఆయా పాఠశాలలకు వీటిని పంపించి గురువారం విద్యార్థులకు అందజేయించారు. సభాపతి వీటిని పంపడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

చెరకు తరలింపునకు అధిక లారీలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రాజాం కాటా దగ్గర నుంచి ఎప్పుడు చెరకు అప్పుడు తరలించడానికి లారీల సంఖ్య పెంచుతామని సంకిలి ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు. ఈ కాటా దగ్గర రోడ్డుపై చెరకు ట్రాక్టర్లు బారులు తీరి ఉన్నాయి. వారం రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఈ క్రమంలో చెరకు అంతా ఎండకు ఎండుతూ బరువు తగ్గిపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. దీనిపై తగని వేదన..తరగని నిరీక్షణ శీర్షికన ఈనెల 6న ‘ఈనాడు’లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. రాజాం కాటాని సందర్శించి రైతులతో మాట్లాడారు. సకాలంలో చెరకు తూకం జరగడం లేదని, ఫ్యాక్టరీ నుంచి సరిగా లారీలు రావడం లేదని కాటా సిబ్బంది సమాధానం ఇస్తున్నారని రైతులు తెలిపారు. వారం రోజులుగా తిండితిప్పలు లేక చెరకు బళ్లతో పాటు రోడ్డుపైనే పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలను పెంచుతామని ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు.

రాజాం కాటాని సందర్శించి రైతులతో మాట్లాడుతున్న ఫ్యాక్టరీ అధికారులు

దరఖాస్తుల ఆహ్వానం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ప్రైవేటుగా ఐటీఐలో విద్యార్హత పొందదలచిన వారు పరీక్షలు రాయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని స్థానిక ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఎల్.గౌరమణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది జులైలో చేపట్టనున్న ఈ పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న 21ఏళ్లు నిండిన వారు అర్హులన్నారు. ఈనెల 28వ, తేదీలోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తుతో పాటు రూ.500 పరీక్ష రుసుం చెల్లించాలని మరిన్ని వివరాలకు సమీపంలోని ప్రభుత్వ ఐటీఐల్లో సంప్రదించాలని ఆమె కోరారు.

దాతల సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దాతల సహకారంతో మండలంలోని గరిశింగి శివారు రేగులబంద ప్రాథమిక పాఠశాలలో నూతనంగా మరుగుదొడ్లు నిర్మించారు. విశాఖకు చెందిన కాని స్టేబుల్ గ్రూపు అనుబంధ సంస్థ వరల్డ్‌వైడ్ డైమండ్ అండ్ జూవలరీ మార్టు రూ. 5 లక్షలు సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేసింది. ఈ సొమ్ముతో ప్రణవశక్తి బిల్డర్స్ వీటిని నిర్మించారు. ఈ మరుగుదొడ్లను దాతల తరపున ఆ సంస్థ జనరల్ మేనేజరు డి.సంజీవ్ కుమార్, ప్రొడక్షన్ మేనేజర్లు రమాదేవి, పవన్ కుమార్ తదితరులు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గూడెపు రాము, ఎంఈఓ-2 వి.ఉషారాణి, గర్రెడ్డి కొండలరావు, హెచ్ఎం కిల్లి సన్యాసినాయుడు, ఉపాధ్యాయులు చిరికి సింహాచలంనాయుడు, పెద్దాడ వెంకరమణ పాల్గొన్నారు.

రబీ సాగుకు యూరియా సిద్ధం

చీడికాడ, న్యూస్‌టుడే: రబీ సాగుదారులకు యూరియా నిల్వలను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. ఖండివరం రైతు సేవా కేంద్రంలో 12 టన్నులు, దండిసురవరం పీఏసీఎస్‌లో 12 టన్నుల యూరియా నిల్వలు సిద్ధం చేసినట్లు చీడికాడ మండల వ్యవసాయాధికారి చెప్పారు. ఈ మేరకు ఆమె గురువారం యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం 24 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని, అర్జునగిరిలోని రైతు సేవా కేంద్రానికి మరో 12 టన్నుల యూరియా కోసం ప్రతిపాదనలు పెట్టామన్నారు.

యూరియా నిల్వలను తనిఖీ చేస్తున్న ఏఓ కృష్ణవేణి

పాసు పుస్తకం కోసం పడిగాపులు!

యరకన్నపాలెం సచివాలయం వద్ద వేచి ఉన్న రైతులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రాజముద్రతో పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసు పుస్తకం తీసుకుందామని ఉత్సాహంతో సచివాలయానికి వెళ్లిన రైతులు ఎదురు చూపులు చూస్తూ గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన ఘటన యరకన్నపాలెంలో గురువారం చోటు చేసుకుంది. వీఆర్వో శ్రీనివాసరావుకు రోజూ కార్యాలయానికి వచ్చి హాజరు వేసుకోవడం కుదరట్లేదని బుధవారం అతని లాగిన్ పేరును తొలగించారు. దీంతో లాగిన్ నిలిచిపోయి ఈకేవైసీకి వీలుపడక రైతులకు పాసు పుస్తకాలు అందజేయడం సాధ్యం కాలేదు.

✦ సాంకేతిక ఇబ్బందిని పరిష్కరించే దిశగా సంబంధిత బాధ్యులు శ్రద్ధ చూపకపోవడంతో బుధవారం సచివాలయానికి వచ్చిన రైతులంతా నిరాశతో తిరుగుముఖం పట్టారు. మళ్లీ గురువారం ఉదయం దాదాపు 30 మంది రైతులు సచివాలయానికి వచ్చారు. లాగిన్ పనిచేయగానే ఇస్తామని చెప్పడంతో వారంతా మధ్యాహ్నం వరకు కార్యాలయంలోనే వేచి చూశారు. ఫలితం లేకపోవడంతో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అమలాపురం డిజిటల్ అసిస్టెంట్ ద్వారా వీఆర్వో పేరు మళ్లీ చేర్చడంతో లాగిన్ పనిచేసింది. దీంతో వీఆర్వో సమక్షంలో దాదాపు పదిమందికి మధ్యాహ్నం పాసు పుస్తకాలు ఇవ్వగలిగారు.

దేవరాపల్లి, చీడికాడ: ప్రభుత్వం అందిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకెంతో మేలు చేస్తాయని తహసీల్దారు పి.లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలంలోనా ములకలాపల్లిలో ఆమె గురువారం పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఆఖరి రోజు శుక్రవారం చీడికాడ మండలం జైతవరం, బి.సింగవరం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కిశోర్‌లింకన్ చెప్పారు.

స్వచ్ఛ గ్రామంగా మాడుగుల

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగులను స్వచ్ఛ గ్రామంగా తీర్చుదిద్దడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచి ఎడ్ల కళావతి అన్నారు. గ్రామంలో చెత్తను తరలించేందుకు పంచాయతీ పాలకవర్గం మూడు ట్రాక్టర్లను గురువారం ప్రారంభించారు. గతంలో ఒక ట్రాక్టర్ పూర్తిగా మరమ్మత్తుకు గురై మూలకు చేరిందని, మరో రెండు ట్రక్కులు పూర్తిగా శిథిలం అవడంతో,వాటిని పూర్తిస్థాయిలో తయారుచేయించి వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాయుడు, సానిటరీ ఇన్స్పెక్టర్ బి.నారాయణరావు వార్డు మెంబర్లు గ్రామపెద్దలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రారంభంలో పాల్గొన్న సర్పంచి, గ్రామపెద్దలు

గంజాయి కేసులో నిందితుడికి జైలు

చీడికాడ, న్యూస్‌టుడే: గంజాయి కట్టడికి పోలీస్‌శాఖ పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. కఠిన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గంజాయి రవాణా చేస్తూ పట్టుబడినవారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. చీడికాడ మండలం బైలపూడి గ్రామానికి చెందిన గోకాడ చెల్లుబాబుపై చీడికాడ, కశింకోట పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలుమార్లు గంజాయి రవాణా కేసులు నమోదయ్యాయి. నిందితుడు నిరంతరం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో ఎస్పీ తుహిన్‌సిన్హా సిఫార్సు మేరకు ప్రభుత్వం నుంచి పీఐటీ ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఏడాదిపాటు నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై గురువారం అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో కె.కోటపాడు సీఐ పైడపునాయుడు, చీడికాడ ఎస్సై సతీష్ సిబ్బంది కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకి తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి వ్యాపారం, రవాణా చేస్తున్న వారిపై నిఘా కొనసాగుతుందన్నారు. మళ్లీ ఇవే నేరాలకు పాల్పడే వారిపై ఇలాంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1: రాజాసాబ్
స్క్రీన్-2: రాజాసాబ్

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాంబాబు

పోతిన రాంబాబు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 8వ అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది పోతిన రాంబాబును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మూడు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న ఆయన గతంలోనూ ఏపీపీగా పనిచేశారు. ఈ సందర్భంగా గురువారం పలువురు బార్ సభ్యులు, న్యాయవాదులు రాంబాబును అభినందించారు.

ఆరోగ్య పరీక్షల తీరుపై ఆరా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పీహెచ్‌సీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరుగుతున్న తీరును స్టేట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రతినిధి శ్రీనివాస్, ఆర్‌బీఎస్‌కే మేనేజర్ సాహితీ ప్రియ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్తేరు రాణి తనిఖీ చేశారు. ఈ ప్రోగ్రాం అమలు జరుగుతున్న తీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఎంతమంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారనే వివరాలపై ఆరా తీశారు. డాక్టర్ జయశ్రీకరిష్మా, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

వేపగుంట, సబ్బవరం: ?: సబ్బవరం గంగిరెడ్డి కాలనీలో వర్షాలు పేరుకుపోయాయి. - కె.వెంకటేశ్వరరావు, సబ్బవరం. ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, (గ్రామ కార్యదర్శి).

?: సబ్బవరం గణేశ్ కాలనీలోని వీధి కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. -ఎం.సత్తిబాబు, గణేశ్ కాలనీ, సబ్బవరం. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం.

వేపగుంట, న్యూస్‌టుడే: ?: వేపగుంట బీసీకాలనీలోని కాలువల్లో మురుగు నీటి ప్రవాహం సక్రమంగా జరగక ఇబ్బందులు పడుతున్నాం. -రామకృష్ణ, స్థానికుడు. ✓: కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. త్వరలో మీ ప్రాంతంలోనూ కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. -దిలీప్‌కుమార్, వర్క్స్ విభాగం ఈఈ.

ప్రదర్శన సందర్శించి.. ప్రయోజనాలు తెలుసుకొని..

ఫార్మా ఎక్స్‌పోనకు విశేష స్పందన

విద్యార్థులకు ఉపకరణాల గురించి వివరిస్తున్న స్టాల్ నిర్వాహకుడు

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా సంబంధిత ఉద్యోగులకు ఫార్మా రంగంలో వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసి నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు పరవాడ జవహర్‌లాల్‌నెహ్రూ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో చేపట్టిన మూడు రోజుల వైజాగ్ ఫార్మా అండ్ ల్యాబ్ ఎక్స్‌పో గురువారంతో ముగిసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా కంపెనీల యాజమాన్య ప్రతినిధులు, ఉద్యోగులు వివిధ కళాశాలలకు చెందిన ఫార్మసీ ఇంజినీరింగ్ విద్యార్థులు చివరి రోజున పెద్దఎత్తున తరలి రావడంతో ఈ ప్రదర్శనకు చక్కటి స్పందన వచ్చింది. 170 స్టాళ్లలో ప్రదర్శించిన 2వేల ఉపకరణాలకు చెందిన ప్రత్యేకతలు, ప్రయోజనాలు, వాటి పనితీరును నిపుణులు, నిర్వాహకులు సందర్శకులకు వివరించారు. సుమారు 15వేల మంది ఎక్స్‌పోను సందర్శించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

★ రాష్ట్ర విభజన తర్వాత పరవాడ ఫార్మాసిటీలో ఎక్స్‌పో నిర్వహించడం ఇది మూడోది. దేశవిదేశాలకు చెందిన ఉపకరణాలు ఒకేచోట ప్రదర్శనలో ఉండడంతో చాలా మంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ ప్రదర్శనలో ఫార్మాస్యూటికల్స్ తయారీ, ల్యాబ్ పరికరాలు, ప్యాకేజింగ్ యంత్రాలు, రియాక్టర్లు, పంపులు, ప్రాథమిక ప్రోసెస్, వేయింగ్ మిషన్లు, ఎయిర్ కంప్రెషర్లు, గ్యాస్ జనరేటర్లు, బాయిలర్లు, వాక్యూమ్ పంపులు, కాలుష్య నియంత్రణ, అగ్నిమాపక, భద్రత పరికరాలు, తదితర ఎన్నో ఉపకరణాలపై సందర్శకులకు నిశితంగా వివరించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

★ మెట్రోపాలిటన్ నగరాలకు పరిమితమైన ఈ తరహా ఎక్స్‌పోను ఫార్మాసిటీలో నిర్వహించడం సంతోషకరం. సమాంక్ ఫార్మా సంస్థలో 15 ఏళ్లుగా వేర్‌హౌస్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా పని చేస్తున్నా. ఈ రంగంలో రోజురోజుకు టెక్నాలజీ మారుతుండడంతో ఎక్స్‌పోలో ఉంచిన ఉపకరణాలను స్వయంగా పరిశీలించడంతో ఎంతో అవగాహన కలిగింది. ముఖ్యంగా ఉత్పత్తుల నాణ్యత, ఆధునిక టెస్టింగ్ పరికరాలు, వాటి పనితీరు, ప్రయోజనాలు గురించి నిర్వాహకులు చక్కగా వివరించారు.
-ఎన్.కిరణ్‌కుమార్, ఫార్మా సంస్థ ఉద్యోగి

★ ఫార్మాలో ఆర్‌అండ్‌డీ ల్యాబ్‌కు చెందిన నూతన పరికరాలను ఎక్స్‌పోలో ఉంచడం అభినందనీయం. నేను ఆర్‌అండ్‌డీలో మేనేజర్‌గా పని చేస్తున్నా. ల్యాబ్, ప్లాంటుకు చెందిన గత పరికరాలతో పోల్చుకుంటే తాజా ఆవిష్కరణలు ఎంతో నవీకరణ చెందాయి. ఫార్మా పరికరాలన్నింటినీ ఒకేచోట ప్రదర్శించడం వల్ల పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకున్నా. అధునాతన పరికరాల వల్ల సమయం ఆదా అవడమే కాక ఉత్పత్తులు కూడా పెరుగుతాయి. ఎక్స్‌పో నిర్వాహకులకు కృతజ్ఞతలు.
-విజయ్, బయోఫోర్ ఫార్మా సంస్థ ఉద్యోగి

అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పనుల స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో శాఖాపరమైన, సాంకేతికపరమైన సమస్యలుంటే పరిష్కరించుకోవాలని సూచించారు. వేపగుంట-పినగాడి రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి టీడీఆర్‌ల మంజూరు వేగవంతం చేయాలన్నారు. తొలగించనున్న మందిరాలు, చర్చిలు, మసీదుల పునర్నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అడివివరం-శొంఠ్యాం రహదారి విస్తరణలో పెందుర్తి మండల పరిధిలో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు టీడీఆర్‌ల మంజూరు కోసం దస్త్రాల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. వేపగుంట - జుత్తాడ రహదారి నిర్మాణంలో వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, అటవీ, రెవెన్యూ, దేవాదాయశాఖల అధికారులు చర్చించుకుని సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి, అగనంపూడి జోనల్ కమిషనర్లు శంకరరావు, మనీషా త్రిపాఠి, పెందుర్తి తహసీల్దార్ ఇంటి వెంకట అప్పారావు, జీవీఎంసీ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల నూతన కార్యవర్గం

ప్రమాణ స్వీకారం చేస్తున్న పెందుర్తి యూనిట్ సభ్యులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం పెందుర్తి యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగింది. ఆర్.వి.నాగరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెందుర్తి యూనిట్ అధ్యక్షుడిగా ఎస్.త్రినాథ్, కార్యదర్శిగా కొల్లి వెంకటరావు, ఉపాధ్యక్షుడుగా కె.రమేశ్‌రాజు, సంయుక్త కార్యదర్శిగా జీబీకే శ్రీనివాస్, కోశాధికారిగా ఎం.రత్నం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎస్ఎస్ నాయుడు, బీవీఎస్ ఫణికుమార్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంతో ఏపీజీఈఏ నాయకుడు ఎస్.బాబూరావు, పించనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యు.కూర్మారావు, మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సత్తిబాబు, కార్యదర్శి డీవీ సీతారామరాజు, కె.కోటపాడు యూనిట్ అధ్యక్షుడు ఎస్.అప్పలరాజు ప్రమాణ స్వీకారం చేయించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. హరిదాసు తదితర వేషధారణలో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ సీతాలక్ష్మి భోగి, సంక్రాంతి, కనుమ పండగల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులను దీవించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

వెంకయ్యనాయుడికి ఘన స్వాగతం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నగరానికి వచ్చిన భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును గాజువాక భాజపా ప్రతినిధి బృందం గురువారం కలిసింది. భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు నేతృత్వంలో కమిటీ సభ్యులు విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందజేశారు. విశాఖ ఏయూ మైదానంలో మాజీ ఎంపీ జీవీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల్లో వెంకయ్య పాల్గొంటారని వీరు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన వి.సతీశ్‌కుమార్ గురువారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయనకు రమేశ్‌బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామారావు, ఆర్ఎస్ నాయుడు, కంచిపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సతీశ్‌కుమార్

పర్యావరణ పరిరక్షణకు కృషి

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా కాలుష్య నివారణకు ఫార్మాసంస్థల యాజమాన్యాలు పక్కా చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ముకుందరావు అన్నారు. పరవాడ ఫార్మాసిటీలోని వైజాగ్ ఫార్మా అండ్ ల్యాబ్ ఎక్స్‌పో కార్యక్రమంలో భాగంగా పర్యావరణం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కాలుష్య నియంత్రణమండలి, పర్యావరణ నిబంధనలు అందరూ తప్పకుండా పాటించాలన్నారు. ఫార్మా వ్యర్థజలాలు, బొగ్గువ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లోకి రాకుండా రాంకీ ఫార్మా యాజమాన్యాలు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. పరవాడ ఊరచెరువు, పెద్దచెరువు, మొల్లోడు గెడ్డ వాగులు కాలుష్యం కాకుండా పరిరక్షించాలని సూచించారు. వ్యర్థజలాలు చెరువుల్లోకి వెళ్లకుండా రాంకీ యాజమాన్యం సంపు నిర్మిస్తుందన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చట్టాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముకుందరావును నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌పీసీఎంఏ ప్రధాన కార్యదర్శి జెట్టి సుబ్బారావు, ఎంఏఎస్ఆర్ఎం అధ్యక్షుడు శివరామ్‌ప్రసాద్, ఎగ్జివిజన్ మీడియా డైరెక్టర్ అజిత్‌కుమార్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న పీసీబీ ఈఈ ముకుందరావు, హాజరైన ఫార్మాకంపెనీల ప్రతినిధులు

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సన్యాసిరాజు, అప్పలనాయుడు, తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర అంధుల సమాఖ్య ఉమ్మడి విశాఖ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మరిడిమాంబ కల్యాణమండపంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీసభ్యుడు పైలా శ్రీనివాసరావు తదితరులు చేరుకుని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రెయిలీ అంధుల పాలిట ఆరాధ్యదైవమన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని సమాఖ్య ప్రతినిధులు స్థానిక నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రినాథుడికి ఘనంగా సంకీర్తనార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని శారదా సంగీత నిలయం భక్త బృందం సభ్యులు గురువారం సంకీర్తనార్చన సేవ చేశారు. సంగీతాచార్యులు భవరాజు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శిష్య బృందం సింహగిరి మాడవీధుల్లో భక్తిగీతాలు ఆలపించి స్వామిని సేవించారు.

సంకీర్తన సేవలో పాల్గొన్న శారదా సంగీత నిలయం బృందం

పదోన్నతి పొందిన ఉద్యోగికి సత్కారం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న బండారు చిట్టి సుధాకర్‌కు అనకాపల్లి జిల్లా ఇంటర్మీడియట్ డీవీఈవో కార్యాలయ సూపరింటెండెంట్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ లలితకుమారి ఆధ్వర్యంలో గురువారం సిబ్బంది చిట్టి సుధాకర్ దంపతులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాదారు పుస్తకాలతో భూములకు భద్రత

సబ్బవరం, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాలతో రైతుల భూములకు భద్రత ఏర్పడుతుందని సబ్బవరం మండలం మొగలిపురం సర్పంచి గండి అరుణ అన్నారు. మొగలిపురం సచివాలయంలో గురువారం కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను ఆమె రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన విధంగా కాకుండా నాయకుల ఫొటోలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పుస్తకాలను కూటమి సర్కారు అందిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో తమరాన బంగారు నాయుడు, వార్డు సభ్యులు అంగటి నానాజీ, తమరాన సత్యనారాయణ, మేడపాటి రాము, వెన్నెల శంకరరావు, కొటాన దేముడు, గండి సత్యం, బైలపూడి రాంబాబు, వీఆర్వో శేఖర్, గ్రామ కార్యదర్శి రజని, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచి గండి అరుణ

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ ఎన్నిక గురువారం జరిగింది. పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ పెద్దినాయుడు, రాష్ట్ర కార్యదర్శి సత్యంనాయుడు ఎన్నికల నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ ప్రక్రియలో అధ్యక్షులుగా వనం భాస్కరరావు, గౌరవ అధ్యక్షుడుగా బి.గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా పిల్లల వెంకట ఆనంద్, అసోసియేట్ అధ్యక్షులుగా పి.సుధాకర్, వై.రాజేంద్రప్రసాద్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎ.గోవింద, టి.రాజకిరణ్, మహిళా ఉపాధ్యక్షులుగా పి.అమలావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.దేముడు, కార్యదర్శులుగా కె.అశోక్‌కుమార్, ఎం.ఉమామహేశ్వరరావు, మహిళా కార్యదర్శులుగా టి.శాంతి, సీహెచ్ సరిత, జిల్లా కార్యదర్శులుగా ఎన్.అప్పలనాయుడు, కొటాన కనకం, ఆర్.కృష్ణ, వై.గోవింద్, కె.ఫణీంద్ర ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి పెద్దినాయుడు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

తేజోమూర్తికి దివ్య హారతుల నీరాజనం

పూజలందుకుంటున్న స్వామివారు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై తేజోమూర్తిగా వెలుగొందుతున్న శ్రీనివాసుడికి అశేష భక్తజనం దివ్య హారతులతో నీరాజనాలు పలికారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం హారతి పాశురాన్ని పురస్కరించుకుని విశేష హారతులు సమర్పించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేంకటేశ్వర స్వామి, ఆండాళ్ అమ్మవారికి ధూపదీప సేవలు సమర్పించారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 24వ పాశురాన్ని విన్నపం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు, భక్తులు దేవదేవుడికి హారతులిచ్చి ఆరాధించారు. అనంతరం తీర్థగోష్ఠి, ప్రసాద వితరణ చేపట్టారు.

శ్రీనివాసుడికి హారతులిస్తున్న భక్తజనం

హరిహర క్షేత్రంలో..

రాజాధిరాజు అలంకరణలో స్వామివారు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి గురువారం రాజాధిరాజు అలంకరణలో భక్తుల పూజలందుకున్నారు. ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని అర్చకులు శ్రీవారిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో మహారాజుగా అలంకరించారు. ధూపదీప సేవలు చేసి తిరుప్పావై 24వ పాశురాన్ని విన్నపం చేశారు. పాశుర విశేషాన్ని అనుసరించి భక్తులు శ్రీనివాసుడికి హారతులు సమర్పించి మంగళ నీరాజనాలు సమర్పించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

రవినగర్‌లో..

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదాదేవికి ఇష్టమైన పొన్నాకులతో దీపాల హారతి కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో భక్తులు పొన్నాకుల్లో దీపాలు వెలిగించి గోదా రంగనాథులకు హారతులిచ్చారు. ఈనెల 11వ తేదీన కూడారై ఉత్సవం జరుగుతుందని అర్చకులు పేర్కొన్నారు.

అలరించిన నామసంకీర్తన

లక్ష్మీపురం(వేపగుంట), న్యూస్‌టుడే: లక్ష్మీపురం పోర్టు కాలనీలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో చేపట్టిన నామసంకీర్తనలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రాట ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం కృష్ణాలయంలో గోదారంగనాథుల కల్యాణోత్సవ పసుపురాట వేడుక గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఆళ్ల తాతారావు ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 14న జరిగే కల్యాణోత్సవ సన్నద్ధత కార్యక్రమాల్లో భాగంగా ఈ వేడుక చేపట్టినట్లు ధర్మకర్త పేర్కొన్నారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

పూజలందుకున్న స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామికి ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారి సేవ, తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు. ఇస్కాన్ ఆలయానికి చెందిన భక్త బృందం సభ్యులు స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

అప్పన్న స్వామిని దర్శించుకున్న ఇస్కాన్ భక్త బృందం

850 గ్రాముల గంజాయి స్వాధీనం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తాడి గ్రామ కాలనీలోని ఓ ఇంట్లో 850 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు సబ్బవరం ఎక్సైజ్ సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. తాడికాలనీలోని ఓ ఇంట్లో గంజాయి ఉందని అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం సిబ్బందితో కలిసి సోదాలు చేపట్టారు. ఇంటి ప్రాంగణంలో భూమిలో పాతిపెట్టిన గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడు సుశాంత్ బెబర్తా(42)ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చామన్నారు. నిందితుడు ఒడిశాలోని బ్రహ్మపుర నుంచి గంజాయి తీసుకొచ్చి ఇక్కడ ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఇల్లు అద్దెకిస్తే.. జాగ్రత్తలు తప్పనిసరి

పెందుర్తి, న్యూస్‌టుడే: అపరిచితులు, స్థానికేతరులకు ఇల్లు అద్దెకిచ్చేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని పెందుర్తి ఎస్ఐ షేక్ జిలానీ సూచించారు. ఈ మేరకు పెందుర్తి జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనుమానాస్పద వ్యక్తులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు ప్రజల దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు, గంజాయి పీల్చడం, నిల్వ చేయడం, రవాణా చేసేవారికి ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. కాలనీవాసులు అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలన్నారు.

జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ షేక్ జిలానీ

చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాలనీవాసులకు సూచనలిస్తున్న ఎస్ఐ సూరిబాబు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఇంటి దొంగతనాలు, గొలుసు దొంగతనాలు, ఇతర నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి నేర విభాగం ఎస్ఐ డి.సూరిబాబు సూచించారు. పురుషోత్తపురం కాలనీలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పండగల నేపథ్యంలో ప్రజలు ఇళ్లలో నగదు, బంగారు, వెండి ఆభరణాలు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో దాచుకోవడం మేలని పేర్కొన్నారు. ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను నియంత్రించడంతో పాటు దుండగులను పట్టుకునేందుకు అవి కీలకంగా మారతాయని సూచించారు.

సైనికుల సంక్షేమ కేంద్రం ప్రారంభం

సభలో మాట్లాడుతున్న వి.వి.రెడ్డి , కొత్తగా నిర్మించిన సైనిక్ వెల్ఫేర్ సెంటర్

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ గ్రామంలో సైనిక్ వెల్ఫేర్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. జిల్లా సైనిక్ వెల్ఫేర్ బోర్డు నిధులు సుమారు రూ.17లక్షలతో నిర్మించిన ఈ భవనాన్ని రాష్ట్రీయ సైనిక్ బోర్డు అధికారి బ్రిగేడియర్ వి.వి.రెడ్డి, జిల్లా సైనిక్ బోర్డు అధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సైనికోద్యోగులకు కేంద్రం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. నరవ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 12న పెండింగ్ సమస్యలపై ధర్నా

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈనెల 12న ప్రధాన పరిపాలన భవనం కూడలిలో ఉదయం 7.45 నుంచి 8.45 వరకూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించాలని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు తీర్మానించారు. గుర్తింపు సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.రావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. జీతాలను ఉత్పత్తితో ముడిపెట్టి గత ఏడాది నవంబరు 15న ఏకపక్షంగా ఇచ్చిన ఉత్తర్వులను నూతన ఇన్‌ఛార్జి సీఎండీ ఉపసంహరించాలని, పెండింగ్ జీతాలు మొత్తం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ నాయకుల వినతి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు కర్మాగారం అంతటా పనిచేస్తున్న ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విభాగం నూతన హెచ్‌ఓడీగా బాధ్యతలు స్వీకరించిన కె.రమేష్‌ను ఏఐటీయూసీ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం ఆయనను ఛాంబర్‌లో కలిసి ఘనంగా సత్కరించారు.

ఆర్థిక సంఘం నిధులతో రహదారుల నిర్మాణం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం నారపాడు శివారు బల్జిపాలెం గ్రామంలో రెండు రోడ్ల నిర్మాణానికి మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆర్‌అండ్‌బి రహదారి నుంచి తాసుబిల్లి కనకరాజు ఇంటి వరకు రూ.2.50 లక్షలతో, కర్రి సూరిబాబు ఇంటి నుంచి గంగిరెడ్లలోవ కనకరాజు ఇంటి వరకు మరో రూ.2.50 లక్షలతో సీసీ రోడ్ల పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారపాడు సర్పంచి మామిడి శంకరరావు, వైస్ ఎంపీపీ మామిడి లక్ష్మి, మామిడి కొండాజీ, మండల కో-ఆప్షన్ సభ్యుడు గొర్లె నూకరాజు, జెట్టి అప్పలరాజు, మామిడి ప్రసాద్, పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నేను అనగా సూరి రామారావు, S/o సూరి మోహనరావు అను నేను హౌస్ నెం. 1-109, బల్లిపుట్టుగ గ్రామం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ నివాసిని. తేది. 06-01-2026న నేను సరిపల్లి నుండి పెందుర్తికి నా బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో నాయొక్క పాస్‌పోర్ట్ (పాస్‌పోర్ట్ నెం. P9977253) పోయినది. ఈ విషయమై పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడమైనది. కావున నాయొక్క పాస్‌పోర్ట్ ఎవ్వరికైనా దొరికినయెడల ఈక్రింది నెంబర్లకు తెలియజేసి తిరిగి ఇవ్వవలసినదిగా కోరడమైనది.
✆9618043440, 7032832849

(c) eenadu

వేదిక నమూనాలకు ఆకృతులను దిద్దుతున్న శిల్పులు

పుణ్యక్షేత్రం: ప్రసిద్ధి చెందిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.

కోవెల.. కొత్త కళ



పనులు ఎలా?: ప్రకాశం జిల్లా బల్లికురవ గ్రామం కొండలో 327 అడుగుల లోతులో ఉన్న గ్రానైట్ కృష్ణ శిలలను తెప్పించారు. దేవస్థానంలో గర్భాలయం, విమాన గోపురం, అర్ధమండపం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గర్భాలయానికి మొదటి భాగంలో ఉంచే ఉపపీఠం, అధిష్ఠానం నమూనాల ఆకృతుల పూర్తయ్యాయి. వేదికను తీర్చి దిద్దుతున్నారు.

దాతలు : నవోదయ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ రాయచూరుకు చెందిన ఎస్.రాజేంద్రరెడ్డి రూ.5 కోట్లు సమకూర్చారు. మహామండపం నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన చల్లా అంజనప్రసాద్ రూ.4 కోట్లు అందించారని ఈవో తెలిపారు.

ఎప్పటికి పూర్తి?: దాతల విరాళాలతో దేవాదాయశాఖ కమిషనర్ అనుమతితో పనులు జరుగుతున్నాయి. మొత్తం పనులను 6 నెలల్లో పూర్తిచేయడానికి సంకల్పంతో ఉన్నాం.

- ఎం.విజయరాజు, డిప్యూటీ కమిషనర్, కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం.

శిల్పులు ఎవరు?:

తమిళనాడు నుంచి 22 మంది శిల్పకళాకారులు వచ్చి శిలలకు ఆకృతులు చేస్తున్నారు. సంక్రాంతి తరువాత మరో 50 మంది శిల్పులు వస్తున్నారు. విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సుబ్రమణి (స్థపతి) పనుల్ని పర్యవేక్షిస్తున్నారు.

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

బాంబు బెదిరింపు.. అప్రమత్తం!

గుర్తుతెలియని వ్యక్తుల ఈ-మెయిల్ నుంచి కోర్టు మెయిల్‌కు బాంబు దాడులు చేయనున్నట్లు మెసేజ్ రావడంతో ఉమ్మడి జిల్లా కోర్టులో అప్రమత్తమయ్యారు. పోలీసులు కోర్టు లోపల, ప్రాంగణం అంతా బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో గాలించారు.

- న్యూస్‌టుడే, అనంత నేరవార్తలు

డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

మాతృ, శిశు మరణాలను నివారించాలి

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: మాతృ, శిశు మరణాల నివారణకు వైద్యులు, వైద్యసిబ్బంది కృషిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో మాతా, శిశు మరణాలపై జరిగిన సమీక్షలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఏవైనా అనారోగ్య సమస్యలు గుర్తిస్తే వైద్యుల వద్దకు పంపాలన్నారు.

మరల్లో మన సత్తా

■ పవన విద్యుత్తు ఇతర ప్రాంతాలకు సరఫరా!

న్యూస్‌టుడే, ఉరవకొండ

అనంతపురం జిల్లా అంటే కరవు గుర్తుకు వస్తుంది. ఆ మాట చెరిగిపోయి ఇపుడు పవన విద్యుత్తుకు కేరాఫ్‌గా నిలుస్తోంది. ఉరవకొండ పవన విద్యుదుత్పత్తికి కేంద్రంగా మారింది. గాలి మరలు ఉత్పత్తి చేసే విద్యుత్తును స్వీకరించి ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడానికే ఉరవకొండ మండలం పెద్దముష్టూరు వద్ద 105 ఎకరాల్లో ట్రాన్స్‌కో 14 ఫీడర్లతో 1630 మెగా వోల్ట్- ఆంపియర్ (ఎంవీఏ) సామర్థ్యంతో 220 కేవీ ఉప కేంద్రాన్ని నిర్మించింది. దీనిని 2016లో అందుబాటులోకి తీసుకొచ్చారు.



603 గాలిమరలు : నింబగల్లు, ఆమిద్యాల, ఇప్పేరు, వజ్రకరూరు, బెళుగుప్ప ప్రాంతాల్లో

1500 మెగావాట్లు: గాలి మరల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తు మొత్తం సామర్థ్యం

1467ఎంవీ: గరిష్ఠంగా ఒక రోజులో స్వీకరించిన విద్యుత్తు

3.2 కోట్ల యూనిట్లు: ఒకరోజులో గాలి మరలు సంపూర్ణంగా తిరిగిన సమయంలో రికార్డైన విద్యుత్తు

2.8 కోట్ల యూనిట్లు: ఈ ఏడాది గరిష్ఠంగా ఒక రోజులో సరఫరా చేసింది.

ఇక్కడి నుంచి ఎక్కడికి

ఉత్పత్తి అయిన పవన విద్యుత్తును ఇక్కడి నుంచి తాడిపత్రి సమీపంలో తలారి చెరువు, హిందూపురం, తెలంగాణలోని వెల్గటూరులోని విద్యుత్తు ఉపకేంద్రాలకు 400 కేవీ ఫీడర్లతో సరఫరా చేస్తారు. ఇక్కడ తక్కువ వచ్చినా అక్కడి నుంచి తీసుకొనే సామర్థ్యం ఉంది.

ఘనత: విద్యుత్తు సామర్థ్యం కలిగినదిగా పెద్ద ముష్టూరు కేంద్రానికి గుర్తింపు దక్కింది. కార్యకలాపాలన్నీ బెంగళూరు కేంద్రంగా నడుస్తాయి. సబ్‌స్టేషన్ ఆటోమేషన్ సిస్టమ్ (ఎస్ఏఎస్)ను కలిగి ఉంది. అధిక ఓల్టేజ్‌ను నియంత్రించడానికి రెండు రియాక్టర్లను ఏర్పాటు చేశారు. ఈ ఉపకేంద్రం నిర్వహణలో అధికారులు ఉత్తమ అవార్డును అందుకోవడం విశేషం. పవన, సౌర విద్యుత్తు ఉత్పత్తికి పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ముందు ముందు ఈ కేంద్రానికి మరిన్ని ఘనతలు దక్కే అవకాశం ఉందని ఈఈ రమణమూర్తి చెబుతున్నారు.

తూకమేసి.. మోసం చేసి!

● పక్కదారి పడుతున్న చౌకబియ్యం
● కొందరు డీలర్ల దందా

ఈనాడు, అనంతపురం, పుట్టపర్తి

పేదల బియ్యం పంపిణీలో అక్రమాలను అరికట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతున్నా మార్పు రావడం లేదు. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల సహకారంతో డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడుతూ బియ్యాన్ని నొక్కేస్తున్నారు. తర్వాత వాటిని వ్యాపారులకు విక్రయించి జేబులు నింపుకొంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

కార్డులు	: 12.50 లక్షలు
దుకాణాలు	: 3,012
ఎంఎల్ఎస్ పాయింట్లు	: 24
ప్రతినెలా బియ్యం	: 18వేల టన్నులు

ఒక్కో కార్డుపై మూడు కిలోలు..

● రేషన్ షాపుల్లో బియ్యాన్ని తూచేందుకు ఒకటిన్నర కిలోల బరువున్న డబ్బా వినియోగిస్తున్నారు. ఒక్కసారికి 20 కిలోలు తూస్తున్నారు. జిల్లాలో ఒక్కో రేషన్ కార్డుకు సంబంధించి సగటున నలుగురు నుంచి ఆరుగురు ఉంటున్నారు. ఒక్కో కార్డుకు రెండు లేదా మూడుసార్లు బియ్యం కొలిచి ఇవ్వాల్సి వస్తుంది. ఇలా ఒక్కో కార్డుపై 3 కిలోల నుంచి 5 కిలోలు నొక్కేస్తున్నారు.

● అంత్యోదయ, అన్నపూర్ణ కార్డుదారుల్లో ఒక్కరు ఉన్నా 35 కిలోలు ఇవ్వాలి. చాలామందికి అవగాహన లేకపోవడంతో వారికి 5 కిలోలు ఇచ్చి పంపుతున్నారు.

● ఉమ్మడి జిల్లాలో ప్రతినెలా 9వేల క్వింటాళ్ల నుంచి 10 వేల క్వింటాళ్ల బియ్యం పక్కదారి పడుతోంది. తూకాల్లో మోసాలపై కార్డుదారులపై ఫిర్యాదు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

● కార్డుదారులు అడిగితే తప్ప చక్కెర ఇవ్వడం లేదు. కిలో రూ.17 గాను రూ.20 వసూలు చేస్తున్నారు.

నిల్వ కేంద్రాల్లో..

మండల నిల్వ కేంద్రాల్లో (ఎంఎల్ఎస్ పాయింట్లు) సంచి బరువుతో కలిపి 50 కిలోలుగా తూకం వేస్తున్నారు. ఒక్కో సంచికి కిలో బియ్యాన్ని అక్కడే నొక్కేస్తున్నారు. 50 బస్తాలకు ఒకటి పక్కన పెట్టేస్తున్నారు. ఇలా ఇరు జిల్లాలకు కలిపి ప్రతినెలా 18 వేల టన్నుల బియ్యం వస్తోంది. ఈ లెక్కన ఎంఎల్ఎస్ పాయింట్ల వద్దే ప్రతి నెలా 3600 క్వింటాళ్ల బియ్యం పక్కదారి పడుతోంది. ఇలా ఎంఎల్ఎస్ పాయింట్లు, చౌకదుకాణాల్లో నొక్కేసిన బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారు.

బుకాయింపు

రాయదుర్గం పట్టణం, ఉరవకొండ మండలంలోని కొన్ని గ్రామాల్లో బియ్యాన్ని డబ్బాలతో కొలుస్తూ ఒక్కో కార్డుకు కనీసం 3 కిలోలు నొక్కేస్తున్నారు. కార్డుదారులు ప్రశ్నిస్తే తమకు గోదాముల నుంచే తక్కువగా వస్తుందని బుకాయిస్తున్నారు. రాయదుర్గంలో చక్కెరకు అదనంగా వసూలు చేస్తున్నారు.

ఆవిష్కరిస్తాం.. రైతుల కన్నీరు తుడుస్తాం

ప్రయోగం
ఆధునిక వ్యవసాయం - వాణిజ్యం విభాగం కింద తేనెటీగల పరాగ సంపర్కం అనే అంశంలో.

ఎంపిక
రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీల్లో హర్షిణి, అనుష్క, అజయ్ కుమార్, ఆదర్శ మొదటి స్థానం సాధించి జాతీయ స్థాయి నైపుణ్య పోటీలకు ఎంపికయ్యారు. మారుమూల మండలం నుంచి జాతీయ స్థాయి నైపుణ్య పోటీలకు అర్హత సాధించడం విశేషం.

నేపథ్యం : 2025 డిసెంబరు 27న విజయవాడలో నిర్వహించిన నైపుణ్య పోటీల్లో రొద్దం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచి, రూ.25 వేల నగదు బహుమతితోపాటు, ప్రశంసాపత్రం అందుకున్నారని హెచ్ఎం లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. మారుమూల మండలం నుంచి జాతీయస్థాయి నైపుణ్య పోటీలకు అర్హత సాధించడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

సన్నద్ధం బయోచార్, ఏరోఫోనిక్స్, హైడ్రోఫోనిక్స్ లాంటి నూతన ఆవిష్కరణల ద్వారా జాతీయస్థాయిలో సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నాం. భవిష్యత్తులో ఉన్నత విద్యనభ్యసించి శాస్త్రవేత్తలవుతాం.. వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలతో లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తాం. అన్నదాతల సంతోషమే లక్ష్యంగా ముందుకు వెళ్తాం.

- విద్యార్థులు హర్షిణి, అనుష్క, అజయ్‌కుమార్, ఆదర్శ పదోతరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, రొద్దం

– న్యూస్‌టుడే, పెనుకొండ, రొద్దం

పండగొచ్చింది..

సంప్రదాయానికి చిహ్నమైన సంక్రాంతి పండుగకు కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందరూ ఉత్సాహంగా భోగి మంటలు వెలిగించారు.

- న్యూస్‌టుడే, ఎస్కేయూ

రండి, రండి.. ఎంఎస్ఎంఈ ప్లాట్లు తీసుకోండి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లాలోని నెలకొల్పిన ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఏర్పాటు చేసిన ప్లాట్ల కోసం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఏపీఐఐసీ జెడ్ఎం నాగకుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ తరహా పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోందన్నారు.

ఎక్కడెక్కడ ఏర్పాటు?

కూడేరు, కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం, తాడిపత్రి మండలం ఊరిచింతల గ్రామాల్లో 31.49 ఎకరాల్లో 293 ప్లాట్లు సిద్ధం అయ్యాయి. కూడేరులో 7.23 ఎకరాల్లో 93 ప్లాట్లు, కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రంలో 12.30 ఎకరాల్లో 88 ప్లాట్లు, తాడిపత్రి మండలం ఊరిచింతలలో 10.86 ఎకరాల్లో 112 ప్లాట్లను పరిశ్రమల స్థాపనకు సిద్ధం చేశారు.

అనుమతులిలా

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమకు నచ్చిన పరిశ్రమ స్థాపనకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏకగవాక్ష పద్ధతిలో అన్ని రకాల అనుమతులు ఇస్తారు. సందేహాలు, అదనపు సమాచారం కోసం 91542 19850, 96663 30666 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

రెవెన్యూ పదోన్నతుల్లో మతలబు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ శాఖలో తరచూ అక్రమ వ్యవహారం వెలుగు చూస్తూనే ఉంది. తాజాగా వీఆర్‌ఓ/జూనియర్ సహాయకులకు సీనియర్ సహాయకులుగా(ఎస్ఏ) పదోన్నతి ప్రక్రియ నడుస్తోంది. అర్హత కలిగిన సీనియార్టీ జాబితా ప్రకారం పదోన్నతి కల్పిస్తున్నారు. ఇందుకు సంబంధించి ధ్రువీకరణ పత్రాల పరిశీలన ముగిసింది. జేసీ ఆమోదం కోసం ఈ-దస్త్రం వెళ్లింది. ఇక్కడే అసలైన బాగోతం తెరపైకి వచ్చింది. 40:60 నిష్పత్తి ప్రకారం వీఆర్‌ఓ, జేఏ/టైపిస్టులకు ఎస్ఏలుగా పదోన్నతి కల్పిస్తారు. తాజాగా 21 మందికి పదోన్నతి దస్త్రం సిద్ధం చేశారు.

● 2022 సంవత్సరంలో 34 మంది వీఆర్‌ఓ/జేఏలకు ఎస్ఏలుగా పదోన్నతి కల్పించారు. చాలా మందికి డిగ్రీ లేకపోయినా షరతుతో పదోన్నతి ఇచ్చారు. మరోవైపు 2021, జులై5న జారీ చేసిన జీవో 154 ప్రకారం ఎస్ఏలుగా పదోన్నతి పొందిన వీఆర్‌ఓ/జేఏలు రెవెన్యూ శాఖకు చెందిన పరీక్షల్లో ఉత్తీర్ణత పొందాలి. పదోన్నతి పొందిన నాటి నుంచి రెండేళ్లలోపు పరీక్షలన్నీ తప్పనిసరిగా పాస్ కావాల్సి ఉంది. లేదంటే పాత పోస్టులోకి రివర్షన్ ఇస్తామని జీవోలోనే పేర్కొన్నారు. గడువు తీరిపోయినా 8 మంది మాత్రమే సదరు పరీక్షల్లో ఉత్తీర్ణత పొందినట్లు తెలుస్తోంది. మూడేళ్లు దాటినా ఇప్పటికీ రివర్షన్ ఇవ్వలేదు. ఈ వ్యవహారాన్ని బయటకు పొక్కనీయకుండా 21 మంది పదోన్నతి జాబితా సిద్ధం చేశారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

- శివనారాయణ శర్మ, ఇన్‌ఛార్జి కలెక్టర్

ఎస్ఏల పదోన్నతి జాబితా పరిశీలిస్తాం. నిబంధనల ప్రకారమే పదోన్నతులు కల్పిస్తాం. ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుతాం.

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు..సాధారణ ఛార్జీలు!

అశోక్‌నగర్(అనంతపురం): సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. సాధారణ ఛార్జీలతోనే ప్రత్యేక బస్సులను నడిపేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాలను రద్దీని అంచనా వేశారు. అందుకు అనుగుణంగా సర్వీసులను నడపనున్నారు. సంక్రాంతికి ముందు 39.. పండగ తర్వాత 38 బస్సులు అందుబాటులో ఉంచనున్నారు. ఈనెల 9 నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు ఆయా ప్రాంతాల మీదుగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చనున్నాయి. హైదరాబాదు, బెంగళూరు, చెన్నై, విజయవాడ తదితర దూరప్రాంతాలు అయినా సాధారణ ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించడంతో ప్రయాణికులకు కొంత ఉపశమనం లభించనుంది.



శిథిలం.. అన్నగారి అతిథిగృహం

హిందూపురం నియోజకవర్గం నుంచి 1985, 89, 94లో శాసనసభ్యుడిగా గెలుపొంది ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన నందమూరి తారకరామారావు నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడల్లా ఈ ప్రభుత్వ అతిథిగృహం ఆశ్రయం ఇచ్చింది. ఆంగ్లేయుల పాలనలో నిర్మించిన ఈ భవనం ఎన్టీఆర్ ఉన్నంతవరకు బాగున్నప్పటికీ తర్వాత ఎవరూ పట్టించుకోక శిథిలావస్థకు చేరింది. ఆధునికంగా నిర్మిస్తే అన్నగారి స్మృతులు భావితరాల వారికి అందించే అవకాశం కలుగుతుంది. **- న్యూస్‌టుడే, హిందూపురం**

అదృశ్యం.. ఆందోళన

ధైర్యంగా నిలబడితేనే పరిష్కారం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సాధారణంగా వివాహితులు, యువతులు తమ సమస్యలను పరిష్కరించలేక ఒత్తిడికి గురవుతుంటారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో సంబంధాలు పెట్టుకోవడం వల్ల కుటుంబ సభ్యులకు, భాగస్వాములకు తెలియడం వల్ల సమస్యలు, వేధింపులు మరింత ఎక్కువ అవుతాయి. అత్తా కోడళ్లు, తల్లీకూతుళ్ల మధ్య గొడవలు జరుగుతుంటాయి. ఇవి మనస్తాపానికి గురి చేస్తుంటాయి. ఇలాంటి అదృశ్యం కేసులను నివారించడానికి కుటుంబ సభ్యుల మధ్య అవగాహన అవసరం. సమస్యల పరిష్కారానికి ఇంట్లోని వారే ప్రయత్నం చేయాలి.

సమస్యాత్మకం : అనంతపురం జిల్లాలో ఇటీవల కాలంలో అదృశ్యం కేసులు పెరుగుతున్నాయి.
కారణాలు: ప్రేమ, వ్యక్తిగత, ఆర్థిక కారణాలు, కుటుంబ కలహాలు, అపహరణ తదితరాలు
836 : 2025 సంవత్సరంలో మొత్తం అదృశ్యం ఘటనలు
500 మంది: ఆచూకీ లభ్యం
123: ఇప్పటివరకు ఆచూకీ తెలియని వారి సంఖ్య

అవగాహన లోపం

- శాంతామణి, అడ్మినిస్ట్రేటర్, సఖి కేంద్రం, అనంతపురం

భార్యాభర్తల మధ్య సరైన సమన్వయం, చొరవ లేకపోవడం గొడవలు జరిగి ఇద్దరి మధ్య పూడ్చుకోలేని స్థాయిలో అంతరాలు ఏర్పడుతాయి. ఇద్దరి మధ్య అవగాహన లోపం వల్ల ఇలా జరుగుతాయి. తన కష్టాన్ని, సమస్యను భర్త అర్థం చేసుకోలేదని ఒత్తిడికి గురవుతుంటారు. తెలిసీ తెలియని వయసులో యువతులు, బాలికలు ప్రేమ పేరుతో గడప దాటి వెళ్తుంటారు. అలాంటి వారికి ఓదార్పు అవసరం. ఇంట్లో కూర్చుని సమస్యలు చర్చించుకుంటే చాలావరకు పరిష్కారం అవుతాయి.

ప్రదర్శనలో కనువిందుగా చిరుధాన్యాలు

హెచ్చరిక.. మెచ్చరిక!

● రసాయన ఎరువులు, మందుల వాడకంలో అతి వద్దు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ సాగును ఏటేటా విస్తరించడానికి రైతులు నడుం బిగించాలని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పిలుపునిచ్చారు. రసాయన ఎరువులు అతిగా వినియోగించిన పంటలతో ఆరోగ్యాలు పాడు కావడమే కాకుండా భూమి కూడా సారవంతం తగ్గిపోతుందని హెచ్చరించారు. గురువారం చిరుధాన్యాల మేళా, సుస్థిర వ్యవసాయ విధానాలపై అవగాహన కార్యక్రమం పోలీసు కల్యాణ మండపంలో జరిగింది. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు జిల్లా వ్యవసాయ శాఖ జేడీ రవి, ఏపీ రైస్ చీఫ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ అధికారి లక్ష్మానాయక్, ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవీ మల్లారెడ్డి, టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకులు బబ్లూ గంగూలీ ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా నుంచి వెయ్యి మంది రైతులు, రైతు కూలీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం భోజనాలు కూడా చిరుధాన్యాల వంటలనే వడ్డించారు. చిరుధాన్యాలు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ప్రదర్శించారు.

మాట్లాడుతున్న లక్ష్మానాయక్

> వాణిజ్య పంటల సాగుతో రసాయనాల పిచికారీ వల్ల భూములన్నీ నిస్సారంగా మారుతున్నాయి. రాబోయే రోజుల్లో ఆహారం కొరత ఏర్పడి అనేక అనర్థాలకు దారితీస్తుంది. చిరుధాన్యాల సాగును విస్తరించాలి. సహజ వ్యవసాయ విధానాలు పాటిస్తే ఆహార కొరత తీరడమే కాకుండా వ్యాధులు దూరమవుతాయి.

124 చక్రాల బండి.. తరలింపు కష్టమండీ!

గార్లదిన్నె వద్ద జాతీయ రహదారి పక్కగా 124 చక్రాలతో ఓ భారీ వాహనం నిలబడి ఉంది. ఆరా తీస్తే అది క్రాంప్టన్ గ్రీవ్స్ బల్బులు తయారు చేసే కంపెనీకి చెందినదని, దీన్ని భోపాల్ నుంచి బెంగళూరుకు తరలిస్తున్నారని తెలిపారు. రాత్రిపూటే నిదానంగా తరలిస్తామని, పగటి పూట ప్రయాణం సాగించడం కష్టమని బెంగళూరు చేర్చడానికి నెల రోజులు పడుతుందని వారు తెలిపారు. **- ఈనాడు, అనంతపురం**

(c) eenadu

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బాధ్యతలు స్వీకరిస్తున్న బల్లా పల్లవి, చిత్రంలో ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వం ప్రథమ లక్ష్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, అహుడా ఛైర్మన్ వరుణ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఛైర్‌పర్సన్ బల్లాపల్లవి, ఉపాధ్యక్షుడు అర్షదుల్లా, ఇతర డైరెక్టర్లంతా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఛైర్‌పర్సన్ బల్లాపల్లవి దస్త్రంపై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఏడీఎం రాఘవేంద్ర కుమార్, యార్డు గ్రేడ్-2 కార్యదర్శి రూప్‌కుమార్, పార్టీ పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, భాజపా అధ్యక్షుడు రాజేశ్, బల్లా సురేశ్, కొనంకి గంగారం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

52 ఏళ్ల తర్వాత తొలిసారి మహిళకు అవకాశం

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు 1973లో ఏర్పాటైంది. తొలి ఛైర్మన్‌గా వై.సత్యనారాయణ గుప్తా, తర్వాత మేడా రామయ్య శెట్టి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇప్పటికి సరిగ్గా 52 ఏళ్లు పూర్తి అయింది. తాజాగా తొలి మహిళా ఛైర్‌పర్సన్‌గా అవకాశం దక్కడంతో బల్లాపల్లవి హర్షం వ్యక్తంచేశారు.

నీరు పొంగింది.. చీనీ తోటలను ముంచింది!

● ఆందోళనలో అన్నదాతలు

దక్షిణ కాలువ గట్టు నుంచి ప్రవహిస్తున్న నీరు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి చీనీ పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. దిగుబడి వచ్చే సమయంలో హెచ్చెల్సీ నీరు అధికమై...

తోటలో నీటిని చూపుతున్న బాధిత రైతులు

దక్షిణ కాలువ గట్టు డ్రాప్‌పై నుంచి ప్రవహిస్తూ చీనీ తోటల్లోకి చేరుతోంది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీఆర్ జలాశయం గేటు సక్రమంగా పని చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. హెచ్చెల్సీ కాలువకు నీరు అధికంగా విడుదల చేయడంతో పూర్తిగా నిండి పారుతుండడంతో పెనకచెర్ల గ్రామ పరిధిలోని 22 ఎకరాల్లో 2,800 చీనీ చెట్లు దెబ్బతింటున్నాయి. ఇలాగే కొనసాగితే అవి నిలబడే పరిస్థితి ఉండదని రైతులు చెబుతున్నారు. మరోవైపు సమీప పొలాల్లో సాగు చేసిన వరి కోత రావడంతో రైతులు పంటను కోశారు. పొలాల్లోనే గడ్డి కట్టలు ఉంచడంతో తడిసి కొట్టుకుపోయాయి. నీటి ప్రవాహం ఇలాగే కొనసాగితే తోటలను వదులుకోవాల్సిందేనని అన్నదాతలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా పెనకచెర్ల నుంచి డ్యామ్ గ్రామానికి వెళ్లే రహదారిపైనా హెచ్చెల్సీ నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.

మూడు రోజులుగా ఇదే పరిస్థితి

నాకు 5 ఎకరాల్లో 800 చీనీ చెట్లు ఉన్నాయి. అవి కాపునకు వచ్చాయి. దిగుబడులు బాగా అందుతాయని ఆశతో పెట్టుబడి పెట్టాను. తీరా ఇప్పుడు హెచ్చెల్సీ నీటి ప్రవాహంతో ఆశలు ఆవిరయ్యాయి. ఇప్పటికే మూడు రోజులుగా నీరు చెట్లలో పారుతోంది. అధికారులు స్పందించాలి.

-శివారెడ్డి, పెనకచెర్ల

నష్టం తప్పేలా లేదు

నేను 8 ఎకరాల్లో 850 చీనీ చెట్లు పెంచుతున్నాను. నీరు పారుతుండటంతో పంటలు నాశనం అవుతున్నాయి. ఈసారి రూ.లక్షల్లో తీవ్ర నష్టం తప్పేలా లేదు. ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలి.

- నాగభూషణగౌడ్, పెనకచెర్ల

సమస్యను పరిష్కరిస్తాం

ఎంపీఆర్ ప్రాజెక్టు గేటు నుంచి నీరు ఉద్ధృతంగా వస్తోంది. దీంతో హెచ్చెల్సీ కాలువ నీరు పారుతుండడంతో సమస్య తలెత్తింది. త్వరలోనే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

- సురేందర్‌రెడ్డి, హెచ్చెల్సీ ఏఈ.

ఉపాధి కోసం ఉష పథకం

గుంతకల్లు: శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాన్ని వృథా చేయకుండా స్వయం ఉపాధి కోసం వినియోగించాలని తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి అన్నారు. స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉష పథకం కింద భూసార పరీక్షలు, డ్రోన్ల వినియోగంపై అయిదు రోజుల పాటు కొనసాగిన శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన వారందరూ వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారే. వ్యవసాయానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానాచార్యుడు లక్ష్మయ్య, ఉషా పథకం కోఆర్డినేటర్ రవి శంకర్‌శర్మ, ఎయిరీస్ ఆగ్రో సంస్థ అధికారులు రాజశేఖర్, అధ్యాపకులు భీమలింగయ్య, రాఘవేంద్రప్రసాద్, తెదేపా నాయకులు కృష్ణారెడ్డి, హిమబిందు, మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందుకున్న మహిళలు, అధ్యాపకులు

రాయలసీమ నీటి ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం: జేసీ

మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: మేమంతా రాయలసీమలో పుట్టినవాళ్లమే. పౌరుషం ఏంటో చూపిస్తామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, తెదేపా నేత జేసీ దివాకర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాడిపత్రి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వెంకట్రామిరెడ్డి తీరుపై మండిపడ్డారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఈడ్చికొడతారన్నారు. రాయలసీమ నీటి ప్రాజెక్టులపై దమ్ముంటే చర్చకు రండి. చంద్రబాబు.. జగన్ ఏమి చేశారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. ఇక్కడి నుంచే పులివెందులకు నీళ్లు ఇస్తున్నారు. యల్లనూరు, పుట్లూరు మండలాలకు ఇప్పటికీ రాలేదు. దీనిపై మాజీ మంత్రి శైలజానాథ్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. వైకాపా పాలనలో ఎమ్పీఆర్ ప్రాజెక్టు గేట్లకు కనీసం గ్రీజు పెట్టలేదని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మేమంతా విన్నవిస్తే రూ. 5.50 కోట్లు మంజూరు చేశారు. టెండర్ల వరకు వచ్చిందన్నారు. గతంలో రైఫిళ్లను పట్టుకుని తిరిగేవాళ్లం.. ఈరోజు నాకు గన్‌మెన్ కూడా లేరు. పెద్దారెడ్డి, వెంకట్రామిరెడ్డికే గన్‌మెన్‌లు కావాలన్నారు. మూడేళ్ల తర్వాతే మీ సంగతి చూస్తాం అంటూ వైకాపా నాయకులు ప్రస్తుతం బెదిరిస్తుంటే.. పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

3 సెంట్లలో తూర్పు ముఖముగల రెండు అంతస్తుల ఇల్లు (ఇంటి నెం.5/45) శివాలయము దగ్గర చిన్మయనగర్, ATP నందు అమ్మకమునకు కలదు. ✆ 8790830754

TO LET

Single bedroom near RDT Hospital Anantapur. 1st floor. Professionals preference. ✆ 9916033589

COMMERCIAL

షాపురూములు మేడానర్సింగ్ హోమ్ ఎడమప్రక్కన 2 షాపులు & గోడౌన్ బాడుగకు గుత్తిరోడ్ యూనియన్ బ్యాంక్‌కి ఎదురుగా గోడౌన్ 1250 Sqft ✆ 9866383155

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K ✆ 89776 39662, 89776 39663

మయూరిటైల్స్&శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారిరోడ్, సాయిబాబాగుడి దగ్గర, ATP. ✆ : 9848189744.

Mypatta కంపెనీలో కస్టమర్ సపోర్ట్ పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ పూర్తిచేసినవారు, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటేచాలు. ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చేవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. ✆ 9052888636.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

Wanted Experience Medical Marketing Sales Executive for a Medical Company. Qualification: Degree/ MBA. Cell: 9888499941.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

11న జిల్లాస్థాయి ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

అనంతపురం క్రీడలు: జిల్లా స్థాయి ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 11న నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కార్తీక్, గణేష్‌లు తెలిపారు. నగరంలోని స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ పోటీలు నిర్వహించి విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతులు అందజేస్తామని వారు వివరించారు. పురుషుల డబుల్స్ విభాగంలో మాత్రమే ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేత జోడీకి రూ. 5 వేల నగదు, రెండో బహుమతికి రూ.3 వేలు, మూడో స్థానానికి రూ. 2 వేలు, ట్రోఫీలు అందజేస్తామన్నారు. ఆసక్తిగల జిల్లా క్రీడాకారులు చరవాణి నంబరు 90140-16845లో సంప్రదించాలన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

● నడిపించుకుంటూ తీసుకెళ్లిన పోలీసులు

నిందితులను నడిపిస్తూ తీసుకెళుతున్న పోలీసులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తనకల్లు పోలీస్‌స్టేషన్ ఎదుట ఈనెల 5న జరిగిన వ్యక్తి హత్య కేసులో నలుగురు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారిని కదిరి పట్టణంలోని ప్రధాన రహదారిపై నడిపించుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. వివరాలు.. తనకల్లు మండలం రాగినేపల్లికి చెందిన ఎర్రి హరి తన అన్న చిన్నప్పతో కలిసి మార్వారి వాండ్లపల్లికి చెందిన ఈశ్వరప్పను 5న వేకువజామున 3.30 గంటలకు పోలీస్‌స్టేషన్ ముందు నరికి చంపిన విషయం తెలిసిందే. తన భార్యను ఈశ్వరప్ప తీసుకెళ్లాడన్న కోపంతో ఎర్రి హరి తన అన్న చిన్నప్పతో కలిసి ఘాతుకానికి పాల్పడ్డారు. మరో ఇద్దరు నిందితులు గంగులప్ప, శంకరప్ప ఎవరూ అడ్డురాకుండా చూశారు. హెడ్‌కానిస్టేబుల్ రామాంజనేయులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు మార్వారివాండ్లపల్లి క్రాస్ వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు వేటకొడవళ్లు, కారు, నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కదిరి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి అంబేడ్కర్ కూడలి మీదుగా గ్రామీణ పోలీస్‌స్టేషన్ వరకు నడిపించారు. అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట నిందితులను హాజరుపరిచారు. ఆయన 14 రోజులు రిమాండ్ విధించడంతో సబ్‌జైల్‌కు తరలించారు.

వీఆర్‌కు తనకల్లు ఎస్సై గోపి

తనకల్లు: తనకల్లు ఎస్సై గోపిని వీఆర్‌కు పంపుతూ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈశ్వరప్ప అనే వ్యక్తిని అన్నదమ్ములు ఎర్రి హరి, చిన్నప్ప, గంగులప్ప, శంకరప్ప కలిసి పోలీస్‌స్టేషన్ ఎదుట వేటకొడవళ్లతో నరికి చంపిన విషయం తెలిసిందే. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విధి నిర్వహణలో ఎస్సై గోపి విఫలమయ్యారని నిర్ధారించిన ఎస్పీ అతడిని వీఆర్‌కు పంపినట్లు డీఎస్పీ శివనారాయణ తెలిపారు.

విజృంభించిన నమ్రత... అనంత జట్టు భారీ విజయం

తలపడుతున్న క్రీడాకారులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నమ్రత....ఇన్‌స్పైర్ కప్ అండర్-17 బాలికల జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో ప్రత్యర్థులకు సింహస్వప్నంలా నిలుస్తోంది. అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తోంది. ఆర్డీటీ అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ బాలిక గురువారం జరిగిన పోటీలో ఏకంగా 13 గోల్స్ చేసి జట్టును అవలీలగా గెలిపించింది. ఆర్డీటీ మైదానంలో గురువారం జరిగిన పోటీలో అకాడమీ జట్టు నాంది ఫౌండేషన్ జట్టును 20-0 గోల్స్ తేడాతో చిత్తుగా ఓడించింది. అనంతపురం జట్టుకు వరుసగా ఇది మూడో విజయం కావడం విశేషం. నమ్రత 13 గోల్స్ చేయగా, వర్ష, మానస, మణీషా, దియా, ప్రణతిలు మిగత ఏడు గోల్స్ చేసి జట్టుకు భారీ విజయాన్ని అందించారు. రెండో పోటీలో నర్మదా వ్యాలీ జట్టు 6-0 గోల్స్ తేడాతో యువ ఫౌండేషన్ జట్టుపై ఘన విజయం సాధించింది. మూడో పోటీలో చెన్నై తడం ఫౌండేషన్ జట్టు కెంప్ జట్టును 2-0 గోల్స్‌తో మట్టికరిపించింది. మరో పోటీలో ఎంఎస్ఆర్ క్లబ్ జట్టు పాల్కన్ జట్టుపై 7-1 గోల్స్ తేడాతో అవలీలగా నెగ్గింది. పోటీలు శనివారం ముగుస్తాయి.

ఇంజిన్‌తో విడిపోయిన గూడ్స్ బోగీలు!

కప్లింగ్ విరగడంతో ఘటన

పట్టాలపై ఆగిపోయిన గూడ్సు బోగీలు

విరిగిపోయిన కప్లింగ్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: వేగంగా వెళ్తున్న గూడ్సు రైలు ఇంజిన్‌కు, బోగీలకు లింకు తెగిపోయిన ఘటన రాయదుర్గం పట్టణ శివారులో గురువారం ఉదయం చోటుచేసుకుంది. రైల్వే సిబ్బంది కథనం ప్రకారం... చిక్‌జాజూర్ నుంచి జిందాల్ పరిశ్రమకు ముడి ఇనుప ఖనిజాన్ని తీసుకొస్తున్న గూడ్సు బోగీల కప్లింగ్ కణేకల్లు రోడ్డు 35వ లింక్ సమీపంలో విరిగిపోవడంతో ఇంజిన్‌తోపాటు ఆరు బోగీలు ముందుకెళ్లగా.. వెనకాల 53 బోగీలు అక్కడే నిలిచిపోయాయి. రైలు సుమారు కిలో మీటర్ దూరం వెళ్లాక చోదకులు గుర్తించి నిలిపివేశారు. హుబ్లీ-మైసూర్ డివిజన్లు లింకులు కలిసే చోట ఎత్తు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విరిగిపోవడంతో ఉదయం 5.40 గంటల సమయంలో ఆగిపోయిన బోగీలకు రైల్వే సిబ్బంది మరమ్మతులు చేసి రెండు గంటల తర్వాత జిందాల్ పరిశ్రమకు తరలించారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

శింగనమల, న్యూస్‌టుడే: శింగనమల పరిధిలో కల్లుమడి గ్రామంలో **నరేశ్** (37) గురువారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నరేశ్ తన ఇంటి పక్కన ఉన్న విద్యుత్తు స్తంభం నుంచి తీగను పశువుల షెడ్డు రేకులపై నుంచి తీసుకున్నాడు. గురువారం ఉదయం ఆవులకు గడ్డి వేసేందుకు వెళ్లగా ఆవు విద్యుదాఘాతానికి గురైంది. దాన్ని తప్పించే క్రమంలో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నరేశ్‌కు నాలుగేళ్ల కిందటే పెళ్లయింది. ఇంటి యజమాని మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘటనా స్థలాన్ని విద్యుత్తు అధికారి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. శింగనమల పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎస్వీ, ఎస్ఎస్‌బీఎన్, ఆర్ట్స్ కళాశాల, ఎస్ఎస్‌జీఎస్ విజయపథం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఎస్వీ డిగ్రీ కళాశాల ఆతిథ్యంలో జరుగుతున్న ఎస్కేయూ అనుబంధ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీల్లో అనేక జట్లు విజయపరంపర కొనసాగిస్తున్నాయి. గురువారం అనంత క్రీడాగ్రామంలో జరిగిన పోటీల్లో అద్వితీయ ఆటతీరును ప్రదర్శించి సెమీఫైనల్ దిశగా పయనిస్తున్నాయి. ఉదయం జరిగిన పోటీలో ఎస్వీ డిగ్రీ కళాశాల జట్టు రాయదుర్గం జట్టుపై 53 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. భువనేశ్వర్ (36), ప్రశాంత్ (29)లు అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలిపించారు. ఇంకో పోటీలో కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాల జట్టు 4 పరుగుల తేడాతో పీవీకేకే డిగ్రీ కళాశాల జట్టుపై సంచలన విజయం సాధించింది. మరో పోటీలో ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు శ్రీవాణి డిగ్రీ కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. ఎస్ఎస్‌బీఎన్ బ్యాటర్లు ప్రశాంత్ (44), దినకర్ (31)లు వీరోచితంగా పోరాడి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఇంకో పోటీలో ఆర్ట్స్ కళాశాల జట్టు ధర్మవరం శ్రీసాయి డిగ్రీ కళాశాల జట్టుపై 43 పరుగుల తేడాతో నెగ్గింది. బ్యాటరు తిరుమల (55) అసాధారణ బ్యాటింగ్‌తో జట్టును గెలిపించాడు. ఇంకో పోటీలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు ఎస్కేయూ కళాశాల జట్టుపై 43 పరుగుల తేడాతో నెగ్గింది. బ్యాటరు షాహిద్ రజాక్ (93) బ్యాటింగ్‌లో కదం తొక్కడంతో విజయం సులువైంది. ఈ పోటీలను ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఏఓ శ్రీనాథ్, పీడీలు శ్రీనివాసనాయక్, రామమోహన్, ఆనంద్, జయరాంలు ప్రారంభించారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్,తిరుపతి. ఫోన్ నెం.0877-2221464

అద్దెకు / లీజుకు భవనము కావలెను

మా నూతన శాఖ **గూటీ(అనంతపురం జిల్లా)**ను ప్రారంభించుటకుగాను అద్దె/లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన **1500 చ.అ.ల** వరకు కార్పెట్ ఏరియా గల భవనం కావలెను. **ఆసక్తి గల వారు తేది. 17.01.2026న మ॥ 3 గం.ల లోపు** దరఖాస్తు ఫారములు పంపవలెను. పూర్తి వివరములకు బ్యాంకు యొక్క వెబ్‌సైట్ **www.iob.in** లేదా మా **తాడిపత్రి శాఖ** - బ్రాంచి మేనేజర్: **8925953684**ను సంప్రదించగలరు.

చీఫ్ రీజనల్ మేనేజర్

జేఎన్‌టీయూ బోధన ఉద్యోగుల బదిలీ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పలువురు బోధన ఉద్యోగులను బదిలీ చేశారు. ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. అడ్మిషన్స్ డైరెక్టర్‌గా ఉన్న సురేష్ బాబును పారిన్, అల్యుమినీ అఫైర్స్ డైరెక్టర్‌గా నియమించారు. ట్రిబుల్‌ఈ విభాగం ఆచార్యురాలు సుజాత ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా ఆచార్య ప్రశాంతిని మహిళా సాధికారిత డైరెక్టర్‌గా నియమించారు. ఫ్యూచర్ స్కిల్స్, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్న శోభాబిందును స్కిల్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్‌గా నియమించారు. వైస్ ప్రిన్సిపల్ వసుంధరని ఇండస్ట్రియర్ రిలేషన్స్, ప్లేస్‌మెంట్ అండ్ స్పాన్సర్డ్ రీసెర్చ్ డైరెక్టర్‌గా నియమించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శారద అదనపు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా నియమితులయ్యారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్-1 గా ఉన్న శంకరశేఖర్‌రాజు పులివెందుల జేఎన్‌టీయూకి బదిలీ చేశారు. ఈసీఈ విభాగంలోని డాక్టర్ మమతని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా నియమించారు. పీఆర్‌వో ఓంప్రకాష్‌ను అదనంగా ఎన్ఐఆర్ఎఫ్ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. ఈసీఈ విభాగం చంద్రమోహన్‌రెడ్డిని సీఈపీ-ఈసీఈ విభాగాధిపతిగా నియమించారు. జె. శ్రీనివాసులు ట్రిబుల్‌ఈ విభాగాధిపతిగా నియమితులయ్యారు. డాక్టర్ అరుణ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతిగా నియమించారు. ఆచార్య దిలీప్‌కుమార్‌ని వైస్ ప్రిన్సిపల్‌గా నియమించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం మాధవిని ఇన్‌ఛార్జి ఎక్స్ కమినేషన్‌గా నియమించారు. అరుణ మస్తాని ఈసీఈ విభాగాధిపతిగా, జయలక్ష్మి గణితశాస్త్ర విభాగాధిపతిగా జెస్సీక సరిత సీఎస్ఈ విభాగాధిపతిగా, రామేశ్వరరెడ్డిని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఇన్‌ఛార్జి విభాగాధిపతిగా నియమితులయ్యారు. స్వరూపరాణి ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి నుంచి ఓటీపీఆర్ఐ ఆచార్యురాలిగా నియమించారు. కంప్యూటర్‌సైన్స్ విభాగం ఆచార్యురాలు లలిత అకడమిక్, ప్లానింగ్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to rule 8(6) R/w rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) వారు డిమాండ్ నోటీసు తేది 02-07-2024 ప్రకారం తేది.30-06-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.96,69,115/- (అక్షరాల తొంభై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల నూట పదిహేను రూపాయలు మాత్రమే) + తేది.01.07.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది:28-01-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకములనకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించటమైనది. ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ ఎమ్‌టిడి డిస్ట్రిబ్యూటర్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి దేవరశెట్టి మైథిలి, భర్త : దేవరశెట్టి శ్రీహరి, డి.నెం.10/419, ఆదిమూర్తి నగర్, అనంతపురం - 515001, ఆంధ్రప్రదేశ్. హామీదారులు : 1. శ్రీమతి దేవరశెట్టి మైథిలి, భర్త : దేవరశెట్టి శ్రీహరి, డి.నెం. 12-997, 6వ క్రాస్, సాయి నగర్, అనంతపురం-515001, ఆంధ్రప్రదేశ్. వేరొక చిరునామా: శ్రీమతి దేవరశెట్టి మైథిలి, భర్త : దేవరశెట్టి శ్రీహరి, డి.నెం.10/419, ఆదిమూర్తి నగర్, అనంతపురం - 515001, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీ దేవరశెట్టి శ్రీహరి, తండ్రి : దేవరశెట్టి మద్దులేటి, డి.నెం. 12-997, 6వ క్రాస్, సాయి నగర్, అనంతపురం-515001, ఆంధ్రప్రదేశ్. వేరొక చిరునామా: శ్రీ దేవరశెట్టి శ్రీహరి, తండ్రి : దేవరశెట్టి మద్దులేటి, డి.నెం.10/419, ఆదిమూర్తి నగర్, అనంతపురం - 515001, ఆంధ్రప్రదేశ్.

ఇ-వేలం తేదీ : 28-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:09-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

షెడ్యూల్ ఆస్తి వివరములు: డాక్యుమెంట్ నెం.7008/2009, తేది.14.09.2009 ప్రకారం శ్రీమతి దేవరశెట్టి మైథిలి గారి పేరున గల ఆస్తి: అనంతపురం ఆర్.డి. మరియు ఎస్.ఆర్.డి పరిధిలో, నారాయణపురం పంచాయితీ మరియు పరంపేట పొలం వద్ద సర్వే నెం.37లో గల కమర్షియల్ ప్లాట్ నెం.ఇ5 యొక్క ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.ఇ6, పడమర : ప్రత్యేక ప్లాట్, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : ఇతరుల భూమి. కొలతలు: తూర్పు - పడమర : 37 అ॥లు, ఉత్తరం - దక్షిణం : 118 అ॥లు., మొత్తం విస్తీర్ణం: 485.11 చ॥గ॥లు., గమనిక : విశాఖపట్నం లోని డిఆర్‌టి నందు SA No.473/2025 పెండింగ్ లో ఉన్నది.

రిజర్వు ధర : రూ.42,80,000/- ధరావత్తు : రూ.4,28,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి. 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 08-01-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మల్బరీ రైతుకు సంక్రాంతి పురస్కారం

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలంలోని నిజవళ్లికి చెందిన రైతు బాలవర్ధిరాజుకు ఉత్తమ మల్బరీ రైతు, సంక్రాంతి పురస్కారం అవార్డును గుంటూరు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గురువారం ప్రదానం చేశారు. గుంటూరు 'విజ్ఞాన్ డీమ్డ్ యూనివర్సిటీ'లో 'యడ్లపల్లి వేంకటేశ్వరావురావు రైతు నేస్తం ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఆయన గతంలో రాష్ట్రపతి అవార్డు అందుకోగా, 2017లో జాతీయ ఉత్తమ మల్బరీ రైతు అవార్డును లభించింది.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మల్లికార్జున వర్మ, డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్

ఇండియా పోస్ట్ సేవలు సద్వినియోగం చేసుకోండి

అరవిందనగర్(అనంతపురం): తపాలాశాఖ అమలు చేస్తున్న ఇండియా పోస్ట్ ప్రొడక్ట్స్, సేవలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి విశ్రాంత అదనపు ఎస్పీ, పీటీసీ కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ ప్రజలకు సూచించారు. స్థానిక పోలీసు కన్వెన్షన్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్న మిల్లెట్స్ మేళా శిబిరంలో తపాలాశాఖ అధికారులు ఇండియా పోస్ట్ సేవల ప్రదర్శనను ఆయన ఆవిష్కరించారు. తపాలాశాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ మాట్లాడుతూ మూడు రోజులు నిర్వహిస్తున్న ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. సీఐ ప్రతాప రెడ్డి, తపాలాశాఖ ఏఎస్పీ నూరుల్లా, వాణిజ్య విభాగం అధికారి రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ కబ్జాలపై ఆరా

బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో దేవరకొండ ఆక్రమణకు గురవుతోందని ఈనాడులో గురువారం 'దేవరా..కొండ పిండవుతోందయ్యా' అనే శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో తహసీల్దారు శ్రీధరమూర్తి ఆదేశాల మేరకు ఆర్ఐ ప్రశాంత్‌బాబు, వీఆర్వోలు ఓబులేసు, స్వరూప్ దేవరకొండను పరిశీలించారు. ఎంతమేర ఆక్రమణకు గురైంది ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ విషయాన్ని తహసీల్దారుకు నివేదించి, తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలి

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టరు శివనారాయణ శర్మ, అహుడా ఛైర్మన్ వరుణ్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అహుడా పరిధిలో ఉన్న ఏ సమస్యలైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ పేర్కొన్నారు. గురువారం అహుడా కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని అనధికారిక లేఅవుట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరిస్తామన్నారు. లేఅవుట్లు, ఎల్ఆర్ఎస్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు.

ఇంటికెళ్తూ యువకుడి విషాదాంతం

పురుషోత్తం

కొత్తచెరువు: విధులు ముగించుకుని బస్సు కోసం వేగంగా వెళుతూ గాండ్ల పురుషోత్తం(33) అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు.. నల్లమాడ మండలం రెడ్డిపల్లికి చెందిన పురుషోత్తం పుట్టపర్తిలోని ఓ ఏటీఎం సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. రోజూ స్వగ్రామం నుంచి వచ్చి వెళుతుంటాడు. ఈక్రమంలో విధులు ముగించుకుని పుట్టపర్తి నుంచి బస్సులో గురువారం ఉదయం 10.30 గంటలకు కొత్తచెరువు చేరుకున్నాడు. నల్లమాడకు వెళ్లే బస్సులో లగేజీ పెట్టాడు. రోడ్డుపక్కన మరికొంత సామగ్రి ఉంది. దాన్ని తీసుకోవడానికి బస్సు దిగాడు. ఈలోపు బస్సు కొంత దూరం వెళ్లింది. కేకలు వేసుకుంటూ బస్సు వెంటపడిన ఆయన గాంధీనగర్ పాఠశాల దగ్గర అదుపుతప్పి కింద పడిపోయాడు. స్పందించిన స్థానికులు అతడిని లేపడానికి యత్నించగా మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న మృతుడి బంధువులు అక్కడికి చేరుకొని వాహనంలో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. గుండెపోటుతోనే యువకుడు మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

రాయదుర్గం

●రాయదుర్గం ●కళ్యాణదుర్గం ●ఉరవకొండ

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

మాట్లాడుతున్న ఎస్‌ఈ సురేష్

వజ్రకరూరు, న్యూస్‌టుడే: జిల్లాలో 798 గ్రామాల్లో 'జల్ జీవన్ మిషన్' అమలుకు శ్రీకారం చుట్టగా ఇప్పటికే 425 గ్రామాల్లో పనులు పూర్తయ్యాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సురేష్ పేర్కొన్నారు. వజ్రకరూరు మండలం గంజిగుంటలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. వేసవిలో నీటి సమస్య ఎక్కువగా ఎదురయ్యే 37 గ్రామాల్లో నివారణకు రూ.2.6 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ అంజుమన్‌సద్రిన్, ఏఈ మంజునాథ్, ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఎంఈఓ తిమ్మప్ప, కార్యదర్శి లలితమ్మ, సర్పంచి జయేంద్రరెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల సభ

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ ముల్లంగి నాగమణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ భాస్కర్ గురువారం తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సమాచారంతో హాజరుకావాలని కోరారు.

ఉరవకొండలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అధికారులు

గిట్టుబాటు ధరతో కందుల కొనుగోళ్లు

ఉరవకొండ, వజ్రకరూరు, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని ఏడీ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఏపీఐడీసీ రాష్ట్ర మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, కూటమి నాయకులు పాల్గొన్నారు. ● వజ్రకరూరులో రూ.8 వేల మద్దతు ధరలో కందులు కొనుగోలు చేసినట్లు ఏడీఏ సత్యనారాయణ పేర్కొన్నారు. ఏఈఓ భరత్, తెదేపా నాయకులు నాగేంద్ర, నాగభూషణం, మోహన్‌రావ్, నాగన్న, శ్రీరాములు, ఎర్రిస్వామి పాల్గొన్నారు. ● విడపనకల్లు మండలంలో ఈనెల 12న మార్క్‌ఫెడ్ ద్వారా కొట్టాలపల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోళ్ల కేంద్రం ప్రారంభించనున్నట్లు ఏవో పెన్నయ్య పేర్కొన్నారు.

కళ్యాణదుర్గంలో పరిశీలన: పట్టణంలోని దొడగట్ట రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటునకు గోదాములను అధికారులు పరిశీలించారు. గురువారం మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, భూమిక రైతుమిత్ర సహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డితోపాటు పలువురు అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: చెరువుదొడ్డిలోని ఆర్డీటీ పాఠశాల ఆవరణలో మురుగు నిలబడింది. దీంతో దోమల బెడద తీవ్రమవుతోంది. అధికారులు సమస్యను పరిష్కరించాలి. **-ఓబన్న, చెరువుదొడ్డి**

సమాధానం: మురుగు తొలగించేందుకు చర్యలతోపాటు దోమల బెడద లేకుండా మందు పిచికారీ చేయిస్తాం. **- జయరాములు, ఎంపీడీఓ**

సమస్య: గోనబావి ఎస్సీకాలనీ నుంచి రాయదుర్గం రోడ్డు వరకు గుంతలు అధికం అయ్యాయి. సంబంధిత అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయాలి. **-పాపారాయుడు**

సమాధానం: ఇప్పటికే ఈ సమస్యను ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు రాగానే మరమ్మతులు చేయిస్తాం. **- రాజేష్, సర్పంచి, గోనబావి**

– న్యూస్‌టుడే, గుమ్మఘట్ట

సమస్య: రాళ్లఅనంతపురానికి వెళ్లే దారిలో కంకర తేలి ద్విచక్రవాహనాలు కూడా వెళ్లడానికి వీలు లేకుండా మారింది. వెంటనే మరమ్మతులు చేయాలి. **-త్రిప్పన్న**

సమస్య: మండల పరిధిలోని జెల్లిపల్లి, ఒంటారెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే దారుల్లో కంకర తేలి గుంతలేర్పడ్డాయి. **- జయప్ప**

సమస్య: కోటంగురం వీధుల్లో అపరిశుభ్రత నెలకొంది. వెంటనే శుభ్రం చేయించాలి. **- లింగప్ప**

సమాధానం: సమస్యలు పరిశీలించి ఉన్నతాధికారుల సాయంతో త్వరితగతిన పరిష్కరిస్తాం. **- మహేష్, ఇన్‌ఛార్జి కార్యదర్శి**

– న్యూస్‌టుడే, కంబదూరు

రైతు బిడ్డలు.. హాకీలో మెరికలు

■ జాతీయ స్థాయికి ఎంపికైన పాల్తూరు విద్యార్థులు

న్యూస్‌టుడే, ఉరవకొండ, విడపనకల్లు: గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు వారు. అయితేనేం.. క్రీడల్లో ఎవ్వరికీ తీసిపోమని సత్తా చాటుతున్నారు. చుట్టూ అనుకూలమైన పరిస్థితులు లేకపోయినా క్రీడా ఉపాధ్యాయులు ఇస్తున్న శిక్షణతో దూసుకుపోతున్నారు. వారే విడపనకల్లు మండలం పాల్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బెస్త అశోక్, ఆర్.ప్రియాంక, ఉదయ్‌కుమార్‌లు. ఎక్కడ హాకీ పోటీలు జరిగినా వీరు పాల్గొని రాణిస్తున్నారు.

రాష్ట్రస్థాయిలో ఆరుసార్లు..

పాల్తూరుకు చెందిన బెస్త లక్ష్మి-సుంకన్నల కుమారుడు అశోక్ స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రుల కష్టాలు చూసి

పెరిగిన ఈ విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్నాడు. పదేళ్ల నుంచే హాకీలో శిక్షణ పొందుతూ ఇప్పటివరకు మూడుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాడు. తాజాగా కిందటి నెలలో పులివెందులలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమంగా రాణించి జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యాడు. భవిష్యత్తులో పీఈటీ కావాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు అశోక్ పేర్కొన్నాడు.

దేశం తరఫున ఆడాలనేదే లక్ష్యం

కవిత-చెన్నబసవ కుమార్తె ఆర్.ప్రియాంక రెండేళ్లుగా హాకీలో సాధన చేస్తోంది. వ్యాయామ ఉపాధ్యాయులు నేర్పుతున్న మెళకువలతో ఎస్‌జీఎఫ్ అండర్-14విభాగంలో ఇటీవల చిత్తూరు జిల్లా చంద్రగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. హాకీ స్టిక్‌తో గోల్స్

సాధనతో ముందడుగులు వేసి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. జనవరి 2 నుంచి మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో కొనసాగుతున్న జాతీయ పోటీల్లో పాల్గొంటోంది. భవిష్యత్తులో భారతదేశ హాకీ జట్టులో స్థానం సంపాదించి రాణించాలన్నదే తన లక్ష్యమని ఆమె పేర్కొంది. **- ఆర్.ప్రియాంక**

మొదటి ప్రయత్నంలోనే గోల్

ఉదయ్‌కుమార్ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు లక్ష్మి, నాగరాజుస్వామి వ్యవసాయం చేస్తారు. రెండేళ్లుగా హాకీక్రీడ సాధన చేస్తూ ఇటీవల చంద్రగిరిలో జరిగిన అండర్-14 ఎస్‌జీఎఫ్ రాష్ట్ర పోటీల్లో పాల్గొని ఉత్తమ ఆట తీరుతో మొదటి ప్రయత్నంలోనే జాతీయ స్థాయి పోటీలకు



ఎంపికయ్యాడు. తాజాగా వారం కిందట మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన హాకీ టోర్నీలో పాల్గొని ప్రతిభ చూపారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

మూడేళ్లలో అన్ని గ్రామాలకు దారులు: అమిలినేని

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఐదేళ్లలో రాయలసీమ రైతులను మోసం చేసింది మాజీ సీఎం జగన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆరోపించారు. గురువారం ప్రజా ప్రవేదికలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. అభివృద్ధి చేయడం, ప్రజలకు అందుబాటులో ఉండడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించి తాగునీటి సమస్యలు పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. రూ.22 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ప్రజాదర్బార్‌లో పలు సమస్యలు స్వీకరించి అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించారు. ఆర్డీవో వసంతబాబు, డీఎంఅండ్‌హెచ్‌వో ఇ.బి.దేవి, డీఎస్పీ రవిబాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మల్లికార్జున, మండల పార్టీ కన్వీనర్ వెంకటేశులు పాల్గొన్నారు. ● గతంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ప్రజా సమస్యలు లేవనెత్తిన విద్యార్థిని అభిజ్ఞను ఎమ్మెల్యే సత్కరించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆర్డీవో వసంతబాబు తదితరులు

కళ్యాణదుర్గం: మారుమూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చక్కగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలు పొందాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం దొడగట్ట రోడ్డులోని జ్ఞానభారతి విద్యాసంస్థ 35వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, కమిషనర్ వంశీకృష్ణభార్గవ, తెదేపా నేత మల్లికార్జున, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.రమేష్, వెంకటేశులు, పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

సాఫీగా సర్వసభ్య సమావేశాలు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పవిత్ర అధ్యక్షతన ఎంపీడీవో దాసనాయక్ ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు హాజరై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ హనుమంత రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ, తహసీల్దారు శ్రీనివాసులు, ఎంఈవో-1, 2 వేణుగోపాల్, సనోవర్‌బాషా, వైస్ ఎంపీపీ చి.నింగప్ప తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో దాసనాయక్

ఊకొట్టారు.. ఊరుకుండిపోరు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎంపీపీ మారుతమ్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో వినడం.. ఊకొట్టడం.. తప్పా ఎలాంటి హామీలు కనిపించలేదు. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సమావేశంలో ప్రశ్నించేవారే లేక పోయారు. అధికారులు మాత్రం ప్రభుత్వం నుంచి వచ్చిన రాయితీలు, పథకాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనురాధ, ఉప ఎంపీడీవో శారద, ఏవో శివశంకర్, ఈవోఆర్డీ రంగనాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఉరవకొండలో మాట్లాడుతున్న ఎంపీపీ నరసింహులు

సమస్యలు పరిష్కరించండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యులు అధికారులను కోరారు. ఎంపీపీ నరసింహులు అధ్యక్షతన నిర్వహించిన మండల సభలో పలువురు మాట్లాడారు. పట్టణంలో కోతుల బెడద అధికంగా ఉందని, వాటిని దూర ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సభ్యుడు వన్నూర్‌సాహెబ్ కోరారు. మద్యం గొలుసు దుకాణాలను కట్టడి చేయాలని వైస్ ఎంపీపీ ప్రసాద్ అబ్కారీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను వివరించారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నామని ఎంపీడీవో రవిప్రసాద్ తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత

కళ్యాణదుర్గం, కుందుర్పి: ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను గురువారం కళ్యాణదుర్గం బాలికోన్నత పాఠశాల, బెస్తరపల్లి, నిజవళ్లి ఉన్నత పాఠశాల్లోని పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, హెచ్‌ఎంలు వనజ, శోభన్‌బాబు, ఎస్టీయూ నాయకులు ఆనందరెడ్డి, కిషోర్, శివన్న, మల్లికార్జున, పీడీ శరత్‌చంద్ర, నాగరాజు, రేవణ్ణ, తిప్పేస్వామి పాల్గొన్నారు.

కత్తితో గొంతు కోశాడు!

విడపనకల్లు, న్యూస్‌టుడే: పాత కక్షలు మనసులో పెట్టుకుని మంగలి కత్తితో ఓ వ్యక్తి గొంతు కోసిన ఘటన విడపనకల్లు మండలం హావళిగిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. హావళిగికి చెందిన జంబులింగ తన షెడ్డులో ఉన్నప్పుడు వడ్డే దేవేంద్ర అనే వ్యక్తి వచ్చి పాత కక్షలను మనసులో పెట్టుకుని దూషించాడు. జంబులింగ షెడ్డును మూయకుండానే ఇంటికి వెళ్లిపోయాడు. వడ్డే దేవేంద్ర మరణంతో మంగలి కత్తిని తీసుకుని జంబులింగ ఇంటికి వెళ్లి ఆయన గొంతును పాక్షికంగా కోశాడు. గాయపడిన జంబులింగను కుటుంబ సభ్యులు ఉరవకొండ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వడ్డే దేవేంద్రపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురహరి తెలిపారు.

వేలాడుతున్న విద్యుత్తు తీగలు

ఉరవకొండ మండలం బూదగవి వద్ద చీకలగురి గ్రామానికి వెళ్లే దారిలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. పెద్ద వాహనాలు వెళ్తున్నప్పుడు, పంటల దిగుబడుల తరలించేప్పుడు తీగలు తగులుతుండటంతో నిప్పు రవ్వలు వస్తున్నాయి. తీగలు ఎత్తులో ఏర్పాటు చేయాలని గ్రామస్థులు విద్యుత్తు అధికారులను కొన్నాళ్లుగా కోరుతున్నా.. పట్టించుకోవడం లేదు. తీగల వద్ద వాహనాలకు అగ్ని ప్రమాదాలు జరుగుతాయోనని చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తీగలను మార్చాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

శిథిల దారి.. రాకపోకలకు కష్టాలు

విడపనకల్లు మండలం పాల్తూరు నుంచి హావళిగి మీదుగా బళ్లారికి వెళ్లే దారి శిథిలమైంది. తారు రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడింది. వాహన చోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల కంకర తేలడంతో మరింత ఇబ్బందిగా మారింది. రాత్రి పూట ఈ దారిలో కొత్తవారు వెళ్తున్నప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి కొన్నేళ్లుగా ఆధునీకరణకు నోచుకోని దారికి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

ఏళ్లు గడిచినా.. పూర్తవదే!

కణేకల్లు రాంనగర్ కాలనీ పాత గురుకుల పాఠశాల ఆవరణలో నిర్మించిన 3వ గ్రామ సచివాలయం భవన నిర్మాణం ఏళ్లు గడచినా అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. తుది దశ పనులు నిలిచిపోయాయి. దీంతో ఆ నిర్మాణం నిరుపయోగంగా మారింది. దీంతో కొన్నాళ్లుగా 2వ సచివాలయ భవనంలో 3వ సచివాలయం కొనసాగుతోంది. జనం రద్దీతో పౌరసేవలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు కాసింత చొరవ చూపి తుది దశ పనులు పూర్తిచేసి సచివాలయ భవనం అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కణేకల్లు**

అంతటా పిచ్చిమొక్కలే.. నీరు నిల్వ ఎలా?

వజ్రకరూరు మండలం రూపానాయక్‌తండా చెరువులో భారీగా కంప పెరిగింది. పైనుంచి నీరు వచ్చినా అక్కడ నిలవడానికి అవకాశం లేని విధంగా మారింది. జీవాలకు తాగునీటి సౌకర్యం కల్పించే నిమిత్తం గతంలో ఈ చెరువుకు ఆర్డీటీ సంస్థ మరమ్మతులు చేయించింది. తరువాత అధికారులు పట్టించుకోకపోవడంతో కంప, పిచ్చిమొక్కలతో అధ్వాన్నంగా మారింది. ఇప్పటికైనా మండల అధికారులు గుర్తించి ఉపాధి హామీ పథకంలోనైనా చెరువును ఆధునీకరించాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

గోదాదేవికి ప్రత్యేక పూజలు

అలంకరణలో అమ్మవారు

గుంతకల్లు పట్టణం : గుంతకల్లులోని రాజేంద్రనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం 24వ రోజు సందర్భంగా గోదాదేవికి మహిళలు విశేష హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా విశేష అలంకరణ, దీపాలతో వచ్చిన శైలజ, అనురాధ, గీతారాణిలకు ఆలయ కమిటీ వారు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

'మన ప్రయాణం.. మన జాగ్రత్త'

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు వాహనాలు నడిపే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎంవీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆర్డీటీ ఆస్పత్రి వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వాహన డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

వజ్రకరూరు: వజ్రకరూరు మండలం వజ్రకరూరులో రోడ్డు భద్రత మాసోత్సవాలు గురువారం గుంతకల్ ఎంవీఐ రాజబాబు, ఎస్సై నాగస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మెరుగైన సమాజం కోసం జాగ్రత్తగా వాహనాలు నడపాలని, తప్పని సరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు.

కళ్యాణదుర్గంలో అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీనివాసులు

పల్లెల్లో పడకేసిన సమస్యలు

న్యూస్‌టుడే, ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పలు గ్రామాల్లో నేటికీ మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉరవకొండ పట్టణంతోపాటు సుమారు 95 వరకు గ్రామాల్లోని పలు మెజార్టీ ప్రాంతాల్లో నేటికీ సిమెంటు దారులు, సైడ్ కాలువలు లేవు. వజ్రకూరు, బెళుగుప్ప, కూడేరు, విడపనకల్లుతోపాటు కొనకొండ్ల, చాబాల, పాల్తూరు, ఆమిద్యాల, హావళిగి, పెద్ద కొట్టాలపల్లి, గడేకల్లు, గంగవరం, జల్లిపల్లి, నింబగల్లు లాంటి పెద్ద గ్రామాల్లోని ప్రజలు సైతం వసతుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూర్తిస్థాయిలో విద్యుత్తు లైన్లు, తాగునీరు, ఇతర సదుపాయాలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

పెద్దకొట్టాపల్లి బీసీ కాలనీలో నేటికి ఇలాంటి మట్టిదారే దిక్కు

అధికార యంత్రాంగం స్పందిస్తే...

మండలాల అధికార యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకు సాగితే వసతులు సమకూరే అవకాశం ఉంది. ఈ దిశగా వారు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మౌలిక వసతుల కల్పించి, తాము పడుతున్న ఇబ్బందులు తీర్చాలని విన్నవిస్తున్నారు. దీనిపై ఉరవకొండ ఎంపీడీవో రవిప్రసాద్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ గ్రామాల వారీగా అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపామని, నిధులు రాగానే తగిన పనులు చేయిస్తామని పేర్కొన్నారు.

కాలమానినిల విడుదల

డి.హీరేహాళ్: ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో-1, 2, వేణుగోపాల్, సనోవర్ భాష, హెచ్‌ఎం అబ్దుల్ మునఫ్ ఏపీటీఎఫ్ డైరీ, కాలమానినిలను ఆవిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని మోహన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు, అధ్యక్షులు కేఎన్ పద్మశ్రీ, ప్రధాన కార్యదర్శి జాఫర్ పాల్గొన్నారు.

రాయదుర్గం గ్రామీణం: పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో రాయదుర్గం డివిజన్ గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ జె.జయనాయక్, డివిజన్ జీవీఎస్‌ఎస్ అధ్యక్షుడు హరినాయక్, నాయకుడు విజయ్‌కుమార్‌తో కలిసి సీఐ జయనాయక్, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, కుందుర్పి: లింగదహాళ్, కొలగానహళ్లి గ్రామాల్లో తహసీల్దార్ మునివేలు రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌వో కిరణ్ పాల్గొన్నారు. ● డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామసభలో రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, తెదేపా మండల కన్వీనరు పాటిల్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. వీఆర్‌వో వినయ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు మొండి మల్లికార్జున పాల్గొన్నారు. ● కుందుర్పి మండలంలో మొదటి విడతలో భూ రీసర్వే చేసిన ఎస్.మల్లాపురం రెవెన్యూ గ్రామం పరిధిలోని 105 మంది రైతులకు పాసుపుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామి, రీసర్వే ఉప తహసీల్దార్ గణేష్ బాబు, తెదేపా నాయకులు గంగాధర, ప్రసాద్, రాజునాయక్, వీఆర్‌ఓలు రాకేష్, అశోక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వీధిదీపాల ఏర్పాటు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: మండలంలోని కాలువపల్లి పంచాయతీ అధికారులు కొత్తగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ శివనారాయణ సూచించారు. హనిమిరెడ్డి, కాలువపల్లి గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో గురువారం కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి పర్యటించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రాయుడు, బాలనాయక్, వీఎచ్‌ఏ మల్లేశ్వరి పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

బాలికల రక్షణకే పోక్సో చట్టం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: అమ్మాయిల రక్షణకే పోక్సో చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని యూపీఎస్ సీఐ జయనాయక్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై సురేశ్, ఐసీడీఎస్ పర్యవేక్షకులు నాగరత్న, జ్యోతిలక్ష్మి, న్యాయవాదులు రమ్యశ్రీ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు సునీల్, బాలనరసింహులు, నారాయణ, దొడ్డనాగప్ప, విజయ్‌కుమార్ పాల్గొన్నారు

తప్పుల్లేని ఓటరు జాబితానే లక్ష్యం

కణేకల్లు, న్యూస్‌టుడే: తప్పుల్లేని ఓటరు జాబితా తయారీకి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకేచోట ఉండేలా మ్యాపింగ్ చేయాలని తహసీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. గురువారం తహసీల్దారు కార్యాలయంలో బీఎల్వోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఘనంగా త్యాగరాజు జయంతి

ఉరవకొండ, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన త్యాగరాజ స్వామి జయంతిని గురువారం ఉరవకొండలో ఘనంగా నిర్వహించారు. త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని వాహనంపై ఉంచి పట్టణంలో ఊరేగించారు. తెదేపా నాయీబ్రాహ్మణుల సాధికారిత కమిటీ జిల్లా అధ్యక్షుడు రామలింగ, నాయకులు ఛాయాపురం హరి, నాగరాజు, భాస్కర్, నాగార్జున, మల్లికార్జున, విశ్వనాథ్, కడవకల్లు భీమలింగ పాల్గొన్నారు.

రేపటి నుంచి చౌడేశ్వరి మహోత్సవాలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: నేసేపేటలో వెలసిన చౌడేశ్వరీ దేవి వార్షికోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.

'వైకల్యం అవరోధం కారాదు'

కంబదూరు, న్యూస్‌టుడే: వైకల్యం మానసిక

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

అభివృద్ధికి అవరోధం కాదని అఖండమైన దీక్షతో కృషిచేస్తే అన్ని సాధ్యమేనని హెచ్‌ఎం అమర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు. అనంతరం డైరీ, కాలమానినిలను ఆవిష్కరించారు.

తల్లిదండ్రుల చెంతకు చేరిన చిన్నారి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కర్ణాటకలోని బెలగంకు చెందిన ఓ కుటుంబం మూడు రోజుల కిందట ఆత్మకూరు మండలం ముష్టూరులో జరిగిన జాతరకు వచ్చి.. వెళ్తుండగా వారి కూతురు అనుశ్రీ(6) అనుకోకుండా బస్సు ఎక్కలేకపోయింది. బస్సు కొంత దూరం వెళ్లాక తల్లిదండ్రులు గమనించి ఆత్మకూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు చిన్నారిని గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. పోలీసు ఉన్నతాధికారులు కానిస్టేబుళ్లను అభినందించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఆత్మకూరు: వెలుగు కార్యాలయంలో మహిళలకు రాయితీపై నాటు కోళ్లను పశుసంవర్ధక శాఖ జేడీ ప్రేమ్‌చంద్ గురువారం అందించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.6 వేల విలువ చేసే 16 నాటు కోళ్లను రూ.3600 రాయితీతో రూ.2400కు అందిస్తోందన్నారు.

వేడుకగా విగ్రహావిష్కరణ

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహ ఆవిష్కరణ వార్షికోత్సవం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఎంఈవో ఎర్రిస్వామి, డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లకు భూమి పూజ

రాయదుర్గం, న్యూస్‌టుడే: తెదేపాతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పట్టణ ఇన్‌ఛార్జి టంకశాల హనుమంతు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తిలు పేర్కొన్నారు. గురువారం 16వ వార్డులో రిక్రియేషన్ క్లబ్ వెనుక సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఈ సురేష్, ఏఈ నరసింహులు, తెదేపా వార్డుల ఇన్‌ఛార్జులు సంపత్‌కుమార్, కొండాపురం శ్రీనివాసులు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పురుషోత్తం, వెంకటేశులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

చిత్రపటాన్ని ఊరేగిస్తున్న నాయీబ్రాహ్మణులు

త్యాగరాజ స్వామి గ్రామోత్సవం

యాడికి, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన త్యాగరాజ స్వామి ఉత్సవాన్ని యాడికిలో ఘనంగా నిర్వహించారు. గురువారం త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాహనంలో పటాన్ని ఉంచి మేళతాళాల నడుమ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో విశ్వనాథ్, సుబ్బయ్య, చందు, రమేశ్, రంగనాయకులు, అశోక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు చేస్తున్న మహిళలు

గోదాదేవికి ప్రత్యేక పూజలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని రాజేంద్రనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం 24వ రోజు సందర్భంగా గోదాదేవికి మహిళలు విశేష హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా విశేష అలంకరణ, దీపాలతో వచ్చిన శైలజ, అనురాధ, గీతారాణిలకు ఆలయ కమిటీ వారు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

మేమున్నాం....మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో ఆలూరు రోడ్డులో రామిరెడ్డి కాలనీ వద్ద గుంతలు పడ్డాయి. రాత్రి సమయంలో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు -**కృష్ణ, స్థానికుడు**
సమాధానం: సమస్యను ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం -**హరికృష్ణ, ఏఈ**
-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్యకు పరిష్కారం

స్పందనకు వందనం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి పట్టణంలోని గుంతకల్లు రోడ్డు రెండేళ్లుగా శిథిలమై అలానే ఉంది. గుంతల రోడ్డుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో 'ఈనాడు'లో డిసెంబర్ 30న 'అసంపూర్తి దారిలో అవస్థల ప్రయాణం' కథనం ప్రచురితం అయింది. దీనికి అధికారులు స్పందించి రెండో వైపు రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిభ చాటి.. పతకాలు సాధించి

బహుమతులు, ప్రశంసాపత్రాలతో రైల్వే ఉన్నత పాఠశాల వాలంటీర్లు

గుంతకల్లు: గుంతకల్లు రైల్వే ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాల వాలంటీర్లు (స్కౌట్స్ అండ్ గైడ్స్) రాష్ట్ర, జాతీయ స్థాయి సంబరాలు(జాంబోరీలు) ఎప్పుడు జరిగినా ప్రతిభ చాటుతూ గుంతకల్లు రైల్వే డివిజన్‌కు పతకాలను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన 19వ డైమండ్ జూబ్లీ జాతీయ జాంబోరీలో 25 మంది బాలబాలికలు పాల్గొని దేశంలో అత్యధిక ప్రథమ బహుమతులు సాధించారు. పాఠశాలలో 700 మంది బాలబాలికలుంటే అందరూ వాలంటీర్లుగా కొనసాగుతున్నారు.

పోటీపడి..

లక్నోలో జాతీయ జాంబోరీ గతనెల 23 నుంచి 29 వరకు జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాలంటీర్లతో వివిధ అంశాల్లో పోటీపడ్డారు. బాలికలు, బాలురు విభాగాల్లో మార్చ్‌ఫాస్టు, బాలురు విభాగంలో వివిధ నిర్మాణాల నమూనాల తయారీ, బాలురు, బాలికల విభాగాల్లో ప్రధాన గేటు నిర్మాణం, బాలురు విభాగంలో బ్యాండ్ పార్టీ, బాలబాలికలు కలిసి రంగుల నిర్మాణాల నమూనాలు లాంటి అంశాల్లో దేశంలోనే అత్యధికంగా ప్రథమ బహుమతులు ఏడు సాధించి జయకేతనం ఎగరేశారు. తిరిగొచ్చిన వారిని డీఆర్ఎం చంద్రశేఖర్, ఏడీఆర్ఎం సుధాకర్, సీనియర్ డిప్యూటీ సీపీఓ బాలమురళీధర్‌తో పాటు ఇతర విభాగాల అధికారులు వలంటీర్లను, వారికి శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు. వాలంటీర్లకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జోనల్ స్కౌట్ శిక్షకురాలు విజయకళ నాయకత్వం వహించారు.

ప్రతి జాంబోరీలో ప్రతిభ కనబరుస్తున్నారు

పాఠశాల స్కౌట్స్ (బాలురు), గైడ్స్ (బాలికలు) ప్రతి జాంబోరీలో ప్రతిభ కనబరుస్తున్నారు. శిక్షకులు విజయకళ, హనుమేశ్, ఉపాధ్యాయులు మంచి శిక్షణనిచ్చి వాలంటీర్లను తీర్చిదిద్దుతున్నారు. వివిధ నిర్మాణాలు ఏవిధంగా చేయాలి, నృత్య ప్రదర్శన, జానపద నృత్యాలపై శిక్షణనిస్తున్నారు. పాఠశాల వాలంటీర్లు ఏడు ప్రథమ బహుమతులను సాధించడం పాఠశాలకు గర్వకారణం.

- మధుసూదన్ రావు, ప్రధానాచార్యుడు

ఉరుసుకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

దర్గా ముజావర్లతో సమావేశం ఏర్పాటు చేసిన అధికారులు

శింగనమల, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో ఈనెల 16నుంచి జరిగే హజరత్ సయ్యద్ మసుద్ గాజి ఉరుసు మహోత్సవానికి ఎంపీడీవో భాస్కర్, సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో దర్గా ముజావర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇక్కడికి వచ్చే భక్తులకు కావాల్సిన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, తెదేపా నాయకులు, గ్రామ పెద్దలు, దర్గా ముజావర్లు పాల్గొన్నారు.

'హిందూ సమాజ ఐక్యతను చాటుదాం'

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: సమాజంలో హిందూ ఐక్యతను ప్రతి ఒక్కరూ చాటేలా చేయాలని దత్తాత్రేయ మహాప్రస్థానం నిర్వాహకుడు విద్యానృసింహభారతిస్వామి, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకుడు నరేశ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. హిందూ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా మండలంలోని క్రిష్టిపాడులో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో హిందూ సంప్రదాయాలను మరిచిపోకుండా ఉండేలా గుర్తు చేస్తూ సమ్మేళనం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కోలాటం కార్యక్రమం ఆకట్టుకున్నాయి.

బాలికలకు సైకిళ్ల పంపిణీ

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పది మంది బాలికలకు ఎస్‌బీఐ అధికారులు సైకిళ్లను పంపిణీ చేశారని ప్రధానోపాధ్యాయురాలు సుంకన్న తెలిపారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల నుంచి వస్తున్న తల్లిదండ్రులులేని విద్యార్థినులకు మేనేజర్ సైకిళ్లను ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో రవి నాయక్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

శివానిని సత్కరిస్తున్న రోటరాక్ట్, రోటరీక్లబ్ సభ్యులు

క్రీడాకారిణికి సత్కారం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని మాంటిస్సోరి స్కూల్లో గురువారం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ గ్రహీత శివానిని సికింద్రాబాద్, రోటరాక్ట్ క్లబ్ సౌత్‌జోన్ డైరెక్టర్ నాగార్జున, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. శివానికి యూత్ వికాస్ ఆఫ్ ఆంధ్ర-2026 అవార్డును ప్రదానం చేశారు. సత్రసాల సురేశ్ గుప్తా రూ.10,116 ఆర్థిక సాయం అందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో శివాని సాధించిన విజయాలు క్రీడాకారులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు అనిల్‌కుమార్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

నిరుపయోగంగా మరుగుదొడ్డి

గుంతకల్లు పట్టణం విద్యానగర్‌లో ఆదోని రహదారి పక్కన మహిళల కోసం మున్సిపల్ అధికారులు నిర్మించిన సామూహిక మరుగుదొడ్డి నిరుపయోగంగా మారింది. కొందరు మరుగుదొడ్డికి వెళ్లే దారిని పూర్తిగా ఆక్రమించారు. దీంతో వీటిని కాలనీ మహిళలు వినియోగించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై సంబంధిత ప్రజారోగ్య విభాగానికి చెందిన సహాయ సిటీ ప్లానర్‌ను వివరణ కోరగా సమస్యను పరిశీలించి ఆక్రమణలను తొలగించి వినియోగంలోకి తెస్తామని తెలిపారు.

–న్యూస్‌టుడే, గుంతకల్లు

రాకపోకలు సాగించేదెలా..?

బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలోని మరువ వంక దగ్గర తాడిపత్రి వెళ్లే రోడ్డు గోతులు పడి అధ్వానంగా మారింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. తహసీల్దారు కార్యాలయం ఎదుట మరువ వంకలో రోడ్డుపై తారులేచిపోవడంతో గోతులు పడింది. రాత్రి వేళల్లో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేయాలని వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

సారూ.. వీధిలైట్లు ఏర్పాటు చేయండి

మండల పరిధిలోని చక్రాయునిపేట పంచాయితీలోని పోతురాజు కాలువ గ్రామంలో విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి కానీ లైట్లు లేవు. మరికొన్ని చోట్ల ఉన్నా వెలగటం లేదు. రాత్రి వేళల్లో విష పురుగులు బయటకు వస్తుండటంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెలగనిచోట మరమ్మతులు చేయించి, లేనిచోట్ల కొత్త వాటిని ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, శింగనమల

ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

శ్రీధర్‌మూర్తి

నార్పల: నార్పల మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా శ్రీధర్ మూర్తి బాధ్యతలు స్వీకరించారు. గురువారం బుక్కరాయసముద్రం మండల తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీధర్ మూర్తిని ఇక్కడి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చింది. స్వీకరించిన అనంతరం పలు మండల రికార్డులను పరిశీలించి కార్యాలయ సిబ్బందితో స్థానిక సమస్యలపై చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని ఆయన కార్యాలయ సిబ్బందికి సూచించారు.

గనుల తవ్వకాల పరిశీలన

పెద్దవడుగూరు: మండలంలోని కొండుపల్లి సమీపంలో సర్వే నంబరు 319/2, 1బీలో లీజుకు తీసుకుని నిర్వహిస్తున్న భూగర్భగనుల డోలమైట్ పరిశ్రమను గురువారం భూగర్భగనులశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. భూగర్భగనుల సాంకేతిక సహాయకుడు వరప్రసాద్‌రెడ్డితోపాటు రెవెన్యూ అధికారులు సుదర్శన్‌రెడ్డి, రామాంజనేయులు పాల్గొని గనులు నిర్వహిస్తున్న ప్రాంతాన్ని, డోలమైట్, స్టీటైట్ రాయిని పరిశీలించారు. నవంబరు 3వ తేదీన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో పరిశీలించేందుకు వచ్చినట్లు చెప్పారు.

రక్తదానం చేయండి

రక్తదాతకు ప్రశంశాపత్రాన్ని అందజేస్తున్న తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి

యాడికి, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలు నిలిపిన వారవుతారని, ఇందుకు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం యాడికిలో మే ఐ హెల్ప్‌యూ స్వచ్ఛంద సంస్థ ఏడవ వార్షికోత్సవం పురస్కరించుకుని చెన్నకేశవస్వామి ఆలయం వద్ద రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 79 మంది పాల్గొని రక్తదానం చేశారు. సంస్థ నిర్వాహకులు బాలకృష్ణ, చంద్రశేఖర్, ధ్రువనారాయణ, సేవా రక్త కేంద్రం వైద్యుడు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసులు నమోదు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో బుధవారం దాడులకు పాల్పడిన రెండు వర్గాలపై పోలీసులు ఎట్టకేలకు కేసులు నమోదు చేశారు. తన స్థలంలో నిర్మాణాలను తొలగించి, రౌడీషీటర్ ఓంప్రకాశ్, గోవర్ధన్, అశోక్, జీవన్, చిరంజీవితో పాటు మరో ఇద్దరు తనపై దాడి చేసినట్లు ఏఆర్ కానిస్టేబుల్ వాసు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే గోవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదుపై వాసు, గౌసియా, రామకృష్ణ, రాములపై కేసు నమోదు చేశారు.

హత్యాయత్నం కేసులో భర్త అరెస్టు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: అనుమానంతో భార్యను హతమార్చాలనుకున్న భర్త కటకటాలు పాలైన ఘటన పెద్దవడుగూరు మండలం భీమునిపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై ఆంజనేయులు గురువారం స్టేషన్‌లో వివరాలు తెలిపారు. గ్రామానికి చెందిన మాధవి, చిన్నఈశ్వరరెడ్డిలకు పదేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి నలుగురు సంతానం. భార్యమీద అనుమానంతో ఈనెల 4న భార్యపై కత్తితో దాడిచేయగా ఆమె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పరారీలో ఉన్న చిన్నఈశ్వరరెడ్డిని గ్రామంలో అతని ఇంటి వద్ద గురువారం అరెస్టు చేశారు. కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

జూదరులు..

తాడిపత్రి: తాడిపత్రి పట్టణంలోని పలు కాలనీలలో జూదం ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ ఆరోహనరావు తెలిపారు. ఓంశాంతినగర్, పాత కోట కాలనీలో జూదం ఆడుతున్న ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఆయా కాలనీలలో మట్కా నిర్వహిస్తున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.80వేలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సిమెంట్ ట్యాంకర్ ఢీకొని వృద్ధుడి మృతి

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి దాటుతున్న వృద్ధుడిని సిమెంట్ ట్యాంకర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని అనంతపురం జిల్లా గుంతకల్ మండలానికి చెందిన కురబ తిప్పయ్య(60) అబ్దుల్లాపూర్‌మెట్ కనకదుర్గానగర్‌లో ఓ గదిలో ఉంటూ ఆర్గానిక్ ఉత్పత్తుల కంపెనీలో సేల్స్ ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రోజూ మాదిరిగానే భోజనం తెచ్చుకోవడానికి బుధవారం రాత్రి పెద్దఅంబర్‌పేట్ అవుటర్ రింగ్ రోడ్డు ప్రాంతానికి నడిచి వెళ్లి తిరిగి వస్తూ.. గడ్డిమైసమ్మ ఆలయ సమీపంలో ఎన్‌హెచ్ 65 దాటుతుండగా, విజయవాడవైపు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతిచెందారు. ఆయన కుమారుడు ప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాసుపుస్తకాల పంపిణీ

రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న మండల తహసీల్దారు షర్మిల

పామిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సొరకాయలపేట గ్రామంలో తహసీల్దారు షర్మిల గురువారం రాజు ముద్రతో కూడిన పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాసుపుస్తకాల్లో తప్పులు వచ్చిన రైతులు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. మండల పరిధిలో రీసర్వే పూర్తైన ఆరు గ్రామాల్లో పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నాలుగో విడత భూరీసర్వేలో వంకరాజుకాలువ, ఎదురూరు, కండ్లపల్లి, ఖాదర్‌పేట, నీలూరు గ్రామాల్లో రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నాగేశ్వరరెడ్డి, నాయకులు, సర్వేయర్లు, ఆర్ఐ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ముద్దనూరులో ఆగనున్న ధర్మవరం-మచిలీపట్నం రైలు

గుంతకల్లు: గుత్తి, తాడిపత్రి మీదుగా ధర్మవరం - మచిలీపట్నం మధ్య ప్రయాణించే ఎక్స్‌ప్రెస్ రైలును ముద్దనూరు రైల్వేస్టేషన్‌లో ఈ నెల 11 నుంచి నిలపనున్నట్లు డివిజన్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక పద్ధతిలో నిలుపుతూ ప్రయాణికుల రద్దీని పరిశీలించి శాశ్వత పద్ధతిలో రైళ్లను నిలుపుతామని అధికారులు తెలిపారు. రైలు మచిలీపట్నం వెళ్లే సమయంలో ముద్దనూరుకు రాత్రి 8.14 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఉదయం 6.14 గంటలకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన

మాట్లాడుతున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్

నార్పల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని శ్రీనేతాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో రోడ్డు భద్రతపై గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తాడిపత్రి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం నేరపూరితం తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, పలు డ్రైవర్లు, క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే త్వరలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

పది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్

స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసిన ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

పామిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎద్దులపల్లి, ఖాదర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఆయా పాఠశాలల్లోని 120 మంది విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆగులూరప్ప, జిల్లా కౌన్సిలర్ చంద్రశేఖర్, నాయకులు నాగభూషణం, సుధాకర్, రాజశేఖర్, వీరాంజనేయులు, వాసు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్పల: నార్పల మండలంలోని బి.పప్పూరు గ్రామంలో బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. జాన్ డానియల్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ ప్రభాకర్ 74 మంది విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు పూర్తి చేయాలి

వివరాలను పరిశీలిస్తున్న డీఏవో రవి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను త్వరితగతిన ఈ-పంట నమోదు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి రవి రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. గురువారం గార్లదిన్నెలో రైతుల సాగు చేసిన పంటలను ఆయన సందర్శించారు. రబీ సీజన్ నుండి రైతు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగా వెంటనే తాను సాగులో ఉన్న పంటల వివరాలను తానే స్వయంగా తెలుసుకోవడానికి వీలు కల్పించిందని వివరించారు. ఈ-పంట నమోదు వల్ల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో సోమశేఖర్, టెక్నికల్ ఏవో బాలునాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

యాడికి: మండలంలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ ఉమాదేవి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ధ్రువపత్రాల జారీలో జాప్యం చేయడం, అలాగే రీసర్వే జరిగే ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు సర్వే సిబ్బందికి సహకరించాలని తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డి కోరారు. ఎంపీడీవో వీరరాజు, సీఐ కె.శ్రీనివాసులు, వైద్యుడు పరమేశ్వర్ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ నాయకుల నిరసన

గార్లదిన్నె గ్రామీణం: భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గార్లదిన్నెలో గురువారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలను వ్యతిరేకిస్తూ గార్లదిన్నె డ్యామ్ రోడ్డు కూడలిలో నాయకులు నిరసన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా కమిటీ సభ్యులు దావీద్, రాజశేఖర్ శెట్టి, లక్ష్మీనారాయణ, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

కోతులు, కుక్కల నియంత్రణకు చర్యలు

నార్పల న్యూస్‌టుడే: స్థానిక మేజర్ పంచాయతీతో పాటు గ్రామాల్లో కోతులు, కుక్కల నియంత్రణకు సర్పంచులు, కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మమతాదేవి సూచించారు. గురువారం మండల పరిషత్ అధ్యక్షుడు బూసి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.

గుంతల రోడ్లు.. తప్పని పాట్లు

ఆచారమ్మ కొట్టాల కాలనీలో ఓ వీధిలో శిథిలావస్థకు చేరిన సీసీరోడ్డు

మున్సిపాలిటీ	:	గుంతకల్లు
కాలనీలు	:	4
జనాభా	:	8వేలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని కాలనీల్లో సీసీరోడ్లు శిథిలావస్థకు చేరాయి. చాలా ఏళ్ల కిందట వేసి, మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. కొత్త సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

● ఆచారమ్మ కొట్టాల నుంచి ట్రావెల్స్ బంగ్లాకు వెళ్లే రోడ్డులో సీసీరోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. మున్సిపల్ పార్కులో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో పిల్లలు ఆడుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. పీఎన్‌టీ కాలనీలోని మురుగు కాలవల సిమెంటు లైనింగ్‌లు దెబ్బతినడంతో మురుగు ప్రవాహానికి ఆటంకం కలుగుతోంది.

● పోర్టర్‌లైన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో అభయాంజనేయస్వామి ఆలయం నుంచి ఆది ఆంధ్రా పాఠశాల వరకు సీసీ రోడ్డు గుంతలపడి మరమ్మతుకు నోచుకోవడంలేదు. దర్గా ఏరియాలో కొన్ని వీధుల్లోనూ సీసీరోడ్లు శిథిలమయ్యాయి. విద్యానగర్-1లోని సీసీరోడ్ల పరిస్థితి కూడా ఇలాగే ఉంది.

త్వరలో పనులు చేపడతాం

సీసీ రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదల అయిన వెంటనే పనులు చేపడతాం.

- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం

ఉద్యానం నిరుపయోగం..

బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రం పంచాయతీలో ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు ఆడుకునేందుకు వీలుగా నిర్మించిన ఉద్యానం, నిర్వహణ లేక వృథాగా మారింది. మేజర్ పంచాయతీలో 25 వేల మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. ప్రజలు సేద తీరడానికి, చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.8.13లక్షల వ్యయంతో సిద్ధరాంపురం రహదారి పక్కన ఉద్యానం ఏర్పాటు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటి నిర్వహణ గాలికి వదిలేయడంతో బల్లలు, చిన్నారులు ఆడుకునే సామగ్రి ధ్వంసం అయ్యాయి. దీనికితోడు సాయంత్రం పార్కులో మందుబాబులు మద్యం తాగటం, మల, మూత్ర విసర్జన చేస్తున్నారు. అధికారులు స్పందించి పార్కుని వాడుకలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కళావిహీనంగా మారిన ఉద్యానం

ఫిజియోథెరపి సద్వినియోగం చేసుకోండి

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నంబరు-4లో ప్రతి గురువారం విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించే ఫిజియోథెరపిని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-1 కాశెప్ప కోరారు. ఫిజియోథెరపి కేంద్రాన్ని విద్యాధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దివ్యాంగులు ఫిజియోథెరపితో మానసికంగా, ఆరోగ్యంగా ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగుల పిల్లలు ఉన్నవారు ఉచితంగా ఉపయోగించుకోచ్చని తెలిపారు. ఐఈఆర్పీలు రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పంపింగ్ గది నిర్మాణంలో జాప్యం

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వే కాలనీలు, కార్యాలయాలకు తాగునీటిని అందించడానికి అధికారులు కృష్ణ జలాలను, కొత్తగా నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకుకు నింపారు. అయితే ఇక్కడి నుంచి నీటిని పంపింగ్ చేయడానికి అధికారులు పంపింగ్ గదిని నిర్మించడంలో జాప్యం చేస్తున్నారు. అధికారులు రూ.8కోట్ల వరకు ఖర్చుపెట్టి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఆలూరు ఉపకాలువ సమీపంలో కొత్తగా అదనపు ఎస్ఎస్ ట్యాంకును నిర్మించి, దాన్ని నీటితో నింపారు. అయితే గుత్తేదారుకు అధికారులు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతోనే పనుల్లో జాప్యం జరుగుతున్నట్లు తెలిసింది. ఇప్పుడున్న ట్యాంకులు సిబ్బంది, అధికారులు, ప్రయాణికులుల అవసరాలు తీర్చలేకపోతోంది. దీంతో వెంటనే పంపింగ్ గదిని నిర్మించి నీటిని సరఫరా చేయాలని కార్మికులు, స్థానికులు కోరుతున్నారు.

ప్రాథమిక దశలోనే ఉన్న పంపింగ్ గది నిర్మాణ పనులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా మా కక్షీదారుడు అయిన సి.రవి, తండ్రి సి.పెద్దరంగన్న, డి.నెం. 18/795 E 33, 60 అడుగుల రోడ్డు, 9వ క్రాస్ గుంతకల్లు టౌన్ గార్లకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 981/1980, తేది 24-07-1980, బెస్త జెజప్ప, తండ్రి: బెస్త ఈర్ల ప్రకాశప్ప, మద్దికెర గ్రామం, పత్తికొండ తాలూకా మరియు లింక్ డాక్యుమెంట్ నెంబర్ 1298/1981, తేది: 24-10-1981, జి.లక్ష్మమ్మ, భర్త గాజుల తిరుపాలప్ప, గుంతకల్లు గ్రామం గార్ల పేరుతో ఉన్న ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్లు అనంతపురం నుండి కళ్యాణదుర్గంనకు మోటార్ సైకిల్‌లో పోవుచుండగా సీబాయి గ్రామం మరియు బోరంపల్లి గ్రామం దగ్గర పోగొట్టుకొన్నారు. కావున తమ వద్ద ఒరిజినల్ లింక్ పత్రము నకలు మాత్రమే ఉన్నవని తెలిపియున్నారు. ఈ విషయం గురించి కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొందివున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రముల గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపల మాకు తెలుపగోరుచున్నాము.

షెడ్యూలు

అనంతపురం రి.డి., గుంతకల్లు సబ్.రి.డి. చేరిన గుంతకల్లు మండలం, గుంతకల్లు గ్రామ పొలం, గుంతకల్లు మునిసిపాలిటి కోయవారివీధి ఏరియాలోని ఆస్తి వివరము.

బాబు: సర్కారు పుంజి, సర్వే నెం: 454 ఎ.

కొలతలు: తూర్పు - పడమర: 18 అడుగులు లేక 5.48 మీటర్లు, **ఉత్తరం - దక్షిణం:** 45 అడుగులు లేక 13.71 మీటర్లు వెరసి : 90 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము.

హద్దులు: తూర్పు: నీలకంఠరెడ్డి గారి ఇళ్లు, **పడమర:** కథల లింగన్న గారి స్థలము, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** 60 అడుగల రోడ్డు, R.C.C. హౌస్ బిల్డింగ్ కొలతలు 810 చ॥ అడుగులు.

పెరవలి శరత్‌బాబు, అడ్వకేట్, అనంతపురం.
సెల్: 9440508551, 8639444475

(c) eenadu

అనంతపురం

●అనంతపురం ●రాప్తాడు

నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ దివ్యారెడ్డి, ఎండీ వెన్నపూస చంటిరెడ్డి హాజరయ్యారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి 30 వరకు రోడ్డు భద్రతపై మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. డైరెక్టర్ అనూషరెడ్డి, ప్రిన్సిపల్ అంబికారెడ్డి, హర్షవర్ధిని పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: ఎన్టీఆర్ మార్గ్ నుంచి భాగ్యనగర్‌కు వెళ్లే దారిలో భారత్ వెల్డింగ్ వద్ద మురుగు కదలక దుర్వాసన వస్తోంది. **- హుస్సేన్ పీరా**
సమాధానం: వెంటనే మురుగు నిలవకుండా చర్యలు చేపడతాం.
సమస్య: పాతూరు బసవన్నకట్ట వద్ద ఆవులు రోడ్డుకు అడ్డంగా నిలబడటంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. **- నాగప్ప**
సమాధానం: ఆవులు రోడ్లపైకి రాకుండా యజమానులకు నోటీసులు ఇస్తాం.
- అంజయ్య, నగరపాలక ఇన్‌ఛార్జి ఎంహెచ్‌ఓ – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని మారుతినగర్ శివారు గుడ్‌చిల్డ్రన్ పాఠశాల సమీపంలో వీధి దీపాలు వెలగక పోవడంపై మేమున్నాం.. మీకు తోడుగాలో ప్రచురితమైన సమస్యకు అధికారులు స్పందించారు. నగరపాలక డీఈ ద్రాక్షాయిణి స్పందించి సిబ్బందిని పంపి వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టారు. చీకట్లు తొలగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నగరంలో నేడు

కమలానగర్, న్యూస్‌టుడే : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నేడు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టనున్న అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాలు.

తెరపై నేడు

అనంతపురం(కమలానగర్): గౌరి, గాయత్రి, గౌతమి, నీలిమ, త్రివేణి, తేజశ్విని, తరంగిణి, ఎస్వీ సినిమా, శాంతి, సుధ: **రాజా సాబ్**

నిధులున్నాయ్.. స్థలమే లేదు

గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు బాలారిష్టాలు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి పల్లెల్లో పీఎం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాలకు కేంద్రం నిధులు విడుదల చేసింది. ఈ నిధుల సాయంతో కొత్త భవనాలు నిర్మించాలంటే స్థల సేకరణ చేయాలి. అనంతపురం, రాప్తాడు మండలాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది.

ఆకుతోటపల్లిలో అర్ధాంతరంగా ఆగిన భవనం

కొత్తగా నాలుగు మంజూరు

అనంతపురం గ్రామీణ మండలంలోని కక్కలపల్లికాలనీ-3, ఎ.నారాయణపురం-1, రాప్తాడు మండలంలోని గొల్లపల్లి, ప్రసన్నాయపల్లి గ్రామాలకు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయి. వీటి అంచనా విలువ రూ.42 లక్షలు. ఒక్కో భవనం మొత్తం 1189 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలి. ఇందుకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. అయితే స్థలసేకరణలో అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. రాప్తాడు మండలం గొల్లపల్లిలో స్థలం సేకరించినా స్థానిక నాయకులు అడ్డు తగులుతుండటంతో పనులు ప్రారంభం కాలేదు. ప్రసన్నాయపల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నా జాప్యం జరుగుతోంది. ఎ.నారాయణపురం గ్రామంలో స్థలసేకరణ, టెండరు పనులు పూర్తయినా అధికార పార్టీ నాయకులు గుత్తేదారుడిని అడ్డుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులకు తెలియకుండా టెండరు దక్కించుకున్న గుత్తేదారుడికి చుక్కలు చూపిస్తున్నారు. కక్కలపల్లి కాలనీ-3లో కూడా ఇదే పరిస్థితి. భవనాలను శీఘ్రగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా స్థలసేకరణ సాకు చూపి నిర్మాణాలు మొదలెట్టలేదు. స్థలసేకరణలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడంతోనే పనులు ప్రారంభం కాలేదని పంచాయతీరాజ్ ఇంజినీర్లు వివరిస్తున్నారు.

పూర్తి చేయడానికి కృషి

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల భవనాలు వేగవంతంగా పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. గత ప్రభుత్వంలో ప్రారంభమై ఆగిపోయిన భవనాలను కూడా పునఃప్రారంభిస్తాం. **- లక్ష్మీనారాయణ, డీఈఈ, అనంతపురం**

ఈ-పంట నమోదు పూర్తి చేయాలి

వివరాలను పరిశీలిస్తున్న డీఏవో రవి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను త్వరితగతిన ఈ-పంట నమోదు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి రవి రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. గురువారం గార్లదిన్నెలో రైతుల సాగు చేసిన పంటలను ఆయన సందర్శించారు. రబీ సీజన్ నుండి రైతు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగా వెంటనే తాను సాగులో ఉన్న పంటల వివరాలను తానే స్వయంగా తెలుసుకోవడానికి వీలు కల్పించిందని వివరించారు. ఈ-పంట నమోదు వల్ల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో సోమశేఖర్, టెక్నికల్ ఏవో బాలునాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

రాప్తాడు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసిన తల్లిదండ్రులకు కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ అరుణకుమారి తెలిపారు. గురువారం రాప్తాడు మండల కేంద్రంలో బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై పోస్టర్లు విడుదల చేశారు. బాల్య వివాహాలు చేసిన వారికి రెండేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఉమా శంకరమ్మ, సూపర్‌వైజర్ నాగరత్న, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న ఐసీడీఎస్ పీడీ, అధికారులు

సంక్రాంతిలోగా గ్రామాల్లో చెత్త తీసేయాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగలోపు గ్రామాల్లో చెత్తను ఖాళీ చేయాలని ఎంపీడీవో లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. బి.యాలేరు, సనప గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని ప్రారంభించిందని, దాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ వలి, పంచాయతీ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

అందుబాటులోకి కందుల కొనుగోలు కేంద్రం

రామగిరి, న్యూస్‌టుడే: రైతులు పండించిన కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకే కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. గురువారం రామగిరి వ్యవసాయ కార్యాలయ ఆవరణలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు శ్రేయస్సే లక్ష్యంగా చేయూతనందిస్తున్నారన్నారు. ప్రత్యామ్నాయ పంటగా జిల్లాలో పెద్ద ఎత్తున కందిపంట సాగు చేశారన్నారు. రైతులు వ్యాపారులు, దళారుల చేతిలో మోసపోకుండా గిట్టుబాటు ధర కల్పించేదుకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో 8,044 ఎకరాల్లో కంది పంట సాగు చేయగా, ఇప్పటివరకు 298 మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వీరి వద్ద నుంచి ఎకరాకు గరిష్ఠంగా నాలుగు క్వింటాళ్లు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 8,044తో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు సూచించిన విధంగా కందిని సిద్ధం చేసుకుని తీసుకురావాలన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు తెలిపారు. ఇప్పటికే అనేక రకాల పంటలకు మద్దతు ధర కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ అధికారిణి గీత, తెదేపా మండల కన్వీనర్ సుధాకర్, జిల్లా నాయకులు పరందామయాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు ముత్యాలప్ప, సొసైటీ డైరెక్టర్లు నాగరాజు, పోతన్న, మారుతి, విశ్వనాథ్, సురేష్ పాల్గొన్నారు.

రామగిరిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. పోటీల్లో అనూష, బ్రాహ్మణి, అమృత విజేతలుగా నిలిచారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ షఫీ, లక్ష్మీరంగయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

రంగవల్లులు తీర్చిదిద్దుతున్న విద్యార్థినులు

తెదేపా నగర కమిటీ నియామకం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: తెదేపా నగర కమిటీల నియామకాలు చేపట్టింది. పది మందితో అనంతపురం నగరం నూతన కమిటీని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఫిరోజ్ అహమ్మద్, ఉపాధ్యక్షుడిగా పావురాల చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బలుసుబ్రహ్మణ్యం, నాగేంద్ర, కార్యదర్శులుగా హరికృష్ణ, పద్మావతి, దుర్గాప్రసాద్, కోశాధికారిగా విక్రమ్‌సింగ్‌ను నియమించారు.

సుధాకర్ యాదవ్

మంచితనానికి నిదర్శనం

కమలానగర్, న్యూస్‌టుడే: పాత్రికేయ వృత్తిలో ఉంటూ మంచితనానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన సీనియర్ జర్నలిస్టులు దేవప్రసాద్, కాలవ రమణ జీవన విధానాలు స్ఫూర్తిదాయకమని జిల్లా జర్నలిస్టులు గుర్తు చేసుకున్నారు. అనంత ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టులు దేవప్రసాద్, కాలవ రమణ చిత్ర పటాలకు వారు నివాళులర్పించి మాట్లాడారు. నేటితరం జర్నలిస్టులకు వారి సేవలు ఆదర్శమన్నారు.

నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

అనంత సాంస్కృతికం: నగరంలో వైష్ణవ దేవాలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం అశోక్‌నగర్ సత్యదేవాలయంలో తెల్లవారుజామునే మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం జరిపి ప్రత్యేక అలంకరణలు చేశారు. గోదాదేవి ఉత్సవ మూర్తిని ప్రత్యేక అలంకరణ చేసి దీపోత్సవాన్ని జరిపారు. అనంతరం 'తిరుప్పావై' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నాట్య గురువు సంధ్యామూర్తి, నాగమ్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహికంగా 24వ పాశురం పారాయణం చేశారు.

యువతి అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజీవ్‌కాలనీ పంచాయతీలోని ఓ కాలనీకి చెందిన యువతి రెండు రోజుల క్రితం అదృశ్యమైంది. రాత్రి సమయంలో చెత్తను బయటకు వేసి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. తర్వాత ఇంటికి తిరిగి రాకపోవడంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు కాలనీ పరిసరాల్లో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బహుజనుల అభ్యున్నతే లక్ష్యం

కమలానగర్, న్యూస్‌టుడే: వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అఖిల భారత బహుజనుల సంక్షేమ సంఘం పని చేస్తుందని జాతీయ అధ్యక్షుడు మనవల ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్ అండ్ బి భవనంలో ఆయన నూతన కమిటీని ఎంపిక చేశారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శాంతిరాణి, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజు, జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

రోడ్డు దాటాలంటే విభాగినే అడ్డు

కళ్యాణదుర్గం రోడ్డులో జాతీయ రహదారి పైవంతెన నుంచి నడిమివంక కూడలి వరకు ఎక్కడా బండిని యూటర్న్ తీసుకోవడానికి అవకాశం లేకుండా మధ్య విభాగిని ఉంది. యూటర్న్ తీసుకోవాలంటే సుమారు అర కి.మీ వెళ్లాలి. దీంతో మధ్యలో ఓ చోట విభాగినిని కొంత భాగాన్ని తొలగించి ఇలా అడ్డదారిలో వాహనాలను అవతలి వైపు వెళ్తున్నారు. **- ఈనాడు అనంతపురం**

శివారులో మట్టిరోడ్డే



నగర శివారులోని శ్రీసత్యసాయి విశ్వవిద్యాలయానికి ఎదురుగా ఉన్న వీధి శారదనగర్‌కు వెళ్లే మట్టి రోడ్డు అధ్వానంగా ఉంది. కాలనీ అభివృద్ధి చెందినా రోడ్డు నిర్మాణం చేయలేదని, నిత్యం రాకపోకలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిస్తే దారి మొత్తం బురదమయంగా మారుతోందని, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వారు వాపోయారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

రైతు సేవా కేంద్రం..చుట్టూ ముళ్ల పొదలు

రాప్తాడు మండలం బోమ్మేపర్తి గ్రామంలో గత వైకాపా ప్రభుత్వంలో రైతు సేవా కేంద్రాన్ని నిర్మించారు. నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాక బిల్లులు మంజూరు కాలేదు. దాంతో గుత్తేదారుడు పనులు ఆపేశారు. రూ. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన భవనం నిరుపయోగంగా మారి చుట్టూ..ఇలా ముళ్ల కంపలతో అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి భవనాన్ని వినియోగంలోని తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాప్తాడు**

జెండా కట్టలు తొలగించాలి

అనంత నగరపాలక: నగరంలో ఎక్కడ పడితే అక్కడ రోడ్డును ఆక్రమించి జెండా కట్టలు కడుతున్నారని వాటిని తక్షణమే తొలగించాలని హిందూ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. నగర కమిషనర్ బాలస్వామికి విన్నవించారు.

కోడిపందేలు ఆడితే కఠిన చర్యలు

రాప్తాడు: మండలంలో ఎక్కడైనా కోడిపందేలు, జూదమాడితే కఠిన చర్యలు తప్పవని రాప్తాడు సీఐ శ్రీహర్ష తెలిపారు. గురువారం పుల్లలరేవు గ్రామంలో కోళ్లతో పారిపోతున్న ముగ్గురిని పట్టుకొని అరెస్టు చేశారు.

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

ఆత్మకూరు: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళలకు రాయితీపై నాటు కోళ్లను పశుసంవర్ధక శాఖ జేడీ ప్రేమ్‌చంద్ గురువారం అందించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.6 వేల విలువ చేసే 16 నాటు కోళ్లను రూ. 3600 రాయితీతో రూ.2400కు అందిస్తోందన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

రాప్తాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టింది. పల్లె పండగ 2.0 లో భాగంగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మండల వ్యాప్తంగా సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం గాండ్లపర్తి, కొత్తపల్లి, అయ్యవారిపల్లి గ్రామాల్లో రూ.31 లక్షల నిధులతో భూమిపూజ చేశారు. ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో అచ్యుతానంద, ఏపీవో సావిత్రి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అయ్యవారిపల్లిలో భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

అత్యవసర పనులకే ప్రాధాన్యం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలో అత్యవసర పనులకే ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ బాలస్వామి సూచించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఆయన ఇంజినీరింగ్, రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం రెండు నెలల్లో ముగుస్తున్నా ఇప్పటి దాకా 35.53 శాతం పన్నులు మాత్రమే వసూలు అయిందని చెప్పారు. డిప్యూటీ కమిషనర్ అంజయ్య, ఎస్ఈ రాజశేఖర్, ఈఈలు షాకీర్, చంద్రశేఖర్, నగరపాలక కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ అంజయ్య, ఎస్ఈ రాజశేఖర్

జనసేన శ్రేణుల ద్విచక్ర వాహన ప్రదర్శన

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అనంతపురం మార్కెట్ యార్డు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జనసేన ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ప్రదర్శన భారీగా జరిగింది. అంబేడ్కర్ వంతెన నుంచి ప్రారంభమైన ప్రదర్శన గుత్తిరోడ్డులో ఉన్న మార్కెట్‌యార్డు వరకు కొనసాగింది. అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ జెండా ఊపి ప్రదర్శనను ప్రారంభించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బైకు ర్యాలీలో జనసేన నాయకులు, కార్యకర్తలు

రాకపోకలు సాగించేదెలా..?

బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలోని మరువ వంక దగ్గర తాడిపత్రి వెళ్లే రోడ్డు గోతులు పడి అధ్వానంగా మారింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. తహసీల్దారు కార్యాలయం ఎదుట మరువ వంకలో రోడ్డుపై తారులేచిపోవడంతో గోతులు పడింది. రాత్రి వేళల్లో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేయాలని వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

'అప్పలరాజుపై పీడీ యాక్ట్ ఎత్తేయాలి'

రుద్రంపేట, న్యూస్‌టుడే: రైతు సంఘం రాష్ట్ర నాయకులు సీపీఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం పెట్టిన పీడీ యాక్ట్‌ను ఉపసంహరించుకొని తక్షణమే విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండ్ చేశారు. అప్పలరాజును విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయుడు అధ్యక్షతన గురువారం ఎన్జీఓ హోమ్‌లో నిర్వహించారు. జిల్లా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లప్ప, సూరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాయగూరల ధరలు

అరవిందనగర్: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 25, రెండోరకం 15, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 35, మిరపకాయలు 25, బెండకాయలు 15, వంకాయలు 10, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 35, చౌళేకాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, క్యారెట్ 40, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 60, నిమ్మకాయలు (వంద)250, అల్లం 75.

జాతీయ సమైక్యత శిబిరానికి ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

విద్యార్థులతో ప్రిన్సిపల్ పద్మశ్రీ, అధ్యాపకులు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: బెంగళూరులో జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. అజయ్‌కుమార్ (బీబీఏ ద్వితీయ సంవత్సరం), నందిని (బీకాం తృతీయ సంవత్సరం) ఎన్ఎస్ఎస్ శిబిరానికి వెళ్లనున్నారు. రేవా విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు జాతీయ సమైక్యత శిబిరం జరగనుంది. విద్యార్థులను ప్రిన్సిపల్ పద్మశ్రీ అభినందించారు.

ఎస్కేయూలో తక్షణ ప్రవేశాలు నిర్వహించాలి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బీఈడీ, లా, ఎంబీఏ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లను తక్షణ ప్రవేశాలతో భర్తీ చేయాలని ఐక్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఎస్కేయూ ముఖద్వారం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేశారు. నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో విశ్వవిద్యాలయం వెలవెలబోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ వీసీని నియమించాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ విద్యార్థి సంఘం హేమంత్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ శాంతరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ప్రయోగాత్మక కేంద్రం.. ఆరంభ శూరత్వం!

అటకెక్కిన కామన్ సర్వీసు సెంటర్

అనంతపురం /అశోక్‌నగర్/, న్యూస్‌టుడే: ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీసు కేంద్రం మూత పడింది. సీఎం చంద్రబాబు మహిళలను లక్షాధికారులు చేయాలన్న సంకల్పంతో డిజి-లక్ష్మి కామన్ సర్వీసు సెంటర్ ద్వారా డిజిటల్ సేవల ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలని తలిచారు. పట్టణంలోని అశోక్‌నగర్ హరిహర దేవాలయం సమీపంలో సచివాలయం 39 ముందు ఖాళీ ప్రదేశంలో కియోస్క్‌ను ఏర్పాటు చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కమిషనర్ బాలస్వామి, మెప్మా పీడీ విశ్వజ్యోతి 24 నవంబరు 2025లో ప్రారంభించారు. ఇది కేవలం ప్రారంభానికే పరిమితమైంది. ఆన్‌లైన్ సేవలు అందించిన దాఖలాలు లేవు.

మూసిన తలుపులు మూసినట్లే

మూతపడిన ప్రయోగాత్మక డిజి-లక్ష్మి కేంద్రం

ప్రయోగాత్మక కేంద్రం ద్వారా ఆశించిన ఫలితాలు వస్తే మరికొందరు మహిళలకు కామన్ సర్వీసు సెంటర్లు ఏర్పాటు చేయాలన్నది ఆలోచన. ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన కేంద్రమే మూసివేయడంతో మహిళలను డిజి-లక్ష్మిలుగా ఎలా మార్చుతారన్నది ప్రశ్నార్థకంగా మారింది. మొత్తం 250 సర్వీసులు అందించి తక్కువ రుసుము వసూలు చేసి ఉపాధి పొందొచ్చు. నిత్యం పలువురు పలురకాల సేవల కోసం వచ్చి వెనుతిరుగుతున్నారు. ఇక్కడ డిజిలక్ష్మిగా ఎంపిక చేసిన మహిళ నగరపాలక మెప్మా కార్యాలయంలో శిక్షణ పేరుతో సేవలు అందిస్తుండటంతో లక్ష్యం నెరవేరడం లేదు. జిల్లాలోని అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, తాడిపత్రి పురపాలికల్లో మొత్తం 338 కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిగ్రీ చదివిన మహిళలను ఎంపిక చేశారు. ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన కేంద్రమే ఆరంభ శూరత్వంగా మారిపోవడంతో మిగతా ప్రాంతాల్లో డిజి-లక్ష్మి కామన్ సర్వీసు సెంటర్లు ఏర్పాటు చేయడానికి మహిళలు ఎలా ముందుకు వస్తారన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.

లారీతో పోటీ.. చరవాణిలో పిచ్చాపాటి

అనంతపురం చెన్నై వెళ్లే జాతీయ రహదారిలో ఇటుకలపల్లి గ్రామం వద్ద ఓ భారీ వాహనం వేగంగా వెళ్తుండగా ఓ ద్విచక్ర వాహనదారుడు చరవాణిలో మాట్లాడుతూ లారీతో పోటీ పడ్డాడు. పక్కకు చూసుకుంటూ బండిని నడిపిస్తుండగా తీసిన చిత్రం చరవాణిలో మాట్లాడితే లారీ కిందకు వెళ్లడం ఖాయం. **- ఈనాడు, అనంతపురం**

(c) eenadu

ఈనాడు అన్నమయ్య

మదనపల్లె గుండెల్లో మన్రో

చరితం

మదనపల్లెలోని జలవనరులశాఖ భవనమే నాటి మన్రో నివాసం

సర్ థామస్ మన్రో... పాలెగాళ్లను అణచి, రైత్వారీ విధానంతో రాయలసీమను ఆదుకున్న దత్త మండలాల మొదటి కలెక్టర్. మదనపల్లెతో ఆయనది విడదీయరాని అనుబంధం. 1800లో రాయలసీమ తొలి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన 1801లో మదనపల్లెను సందర్శించారు. ఆ సమయంలో మదనపల్లె వాతావరణం ఆయనను ముగ్ధుడిని చేసింది. దీంతో ఇక్కడే ఇల్లు కట్టుకున్నారు. ఆయన 1807లో ఇంగ్లాండుకు తిరిగి వెళ్లే వరకు మదనపల్లెకు వచ్చి వెళ్లేవారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని తర్వాత వచ్చిన అధికారులు కూడా అక్కడ ఒక్కొక్కరుగా చేరడంతో అప్పట్లో అది యూరోపియన్ కాలనీగా మారింది. ప్రస్తుతం జలవనరులశాఖ భవనమే థామస్ మన్రో నివాసం. పాలెగాళ్లను అణిచివేయడంతో మదనపల్లె పరిసరాలు ప్రశాంతంగా మారి పట్టణం విస్తరించింది. రెవెన్యూ పరంగానూ అతిపెద్ద డివిజన్‌గా రూపాంతరం చెందడం వెనుక ఆయన కృషి చరిత్రకారుల మన్ననలు అందుకుంది. - న్యూస్‌టుడే, మదనపల్లె విద్య

నవోదయలో ప్రవేశానికి పరీక్ష

మదనపల్లె విద్య: మదనపల్లె జవహర్ నవోదయ విద్యాలయంలో 11, 9వ తరగతిలో ప్రవేశానికి ఎంపిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ గీత తెలిపారు. ఫిబ్రవరి 7న ఉ.11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు 11వ తరగతి ప్రవేశానికి జిల్లా ఉన్నత పాఠశాలల్లో, 9వ తరగతిలో ప్రవేశానికి అదే రోజు 11.15 నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు మదనపల్లెలోని హోప్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, జవహర్ నవోదయ విద్యాలయంలో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 11 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. హెల్ప్‌డెస్క్: 89199 56395, 80743 05048

అమ్మో.. బాంబా!

కోర్టులో బాంబులు పెట్టారని గురువారం మధ్యాహ్నం సమాచారం రావడంతో మదనపల్లె ఉలిక్కిపడింది. మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు కోర్టులను పోలీసులు జల్లెడ పట్టారు. సిబ్బందిని మోహరించి బాంబు, డాగ్‌స్క్వాడ్ సాయంతో తనిఖీలు చేపట్టారు. మదనపల్లె కోర్టులో తనిఖీల చిత్రమిది. - న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు

సీటీఎం రైలు నిలయానికి 120 ఏళ్లు

మీకు తెలుసా?

మదనపల్లె పరిసర ప్రాంతాలు కరవు కోరల్లో చిక్కుకుంటే అప్పటి బ్రిటిష్ పాలకులు కరవు పనులను చేపట్టారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో పాకాల - ధర్మవరం రైలు మార్గం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికి మదనపల్లె ప్రధాన కార్యాలయంగా ఉండేది. మొదట ఇది విల్లుపురం- ధర్మవరం లైనుగా మొదలైంది. నెల్లూరు స్టేట్ రైల్వే పనులను 1888లో చేపట్టింది. తర్వాత భారత ప్రభుత్వం ఈ పనులను సౌత్ ఇండియా రైల్వేకి అప్పగించింది. 1892లో పాక్షికంగా రైల్వే లైను పూర్తయింది. 1905లో చిన్నతిప్పసముద్రం రైల్వే స్టేషన్‌గా నామకరణం చేశారు. అప్పటి నుంచి ఈ రైలు నిలయం ప్రజలకు సేవలందిస్తోంది. - న్యూస్‌టుడే, మదనపల్లె వైద్యం

పడ కోడి ధర రూ.50 వేలు

పడ కోడి దీని ధర రూ.50 వేలు పలికింది. తమిళనాడుకు చెందిన ఈ జాతి కోళ్లను సంక్రాంతి పండుగ సందర్భంగా పందెం కోసం వినియోగిస్తారు. వీటిపై లక్షలు పందెం కాస్తారని చెబుతున్నారు. వీటిని పుంగనూరు మండలం గూడూరుపల్లె సమీపంలో పెంచుతున్నారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

అమ్మినోడికి లాటరీ.. కొన్నోడు బికారి!

అక్రమంగా డబ్బు ఎలా సంపాదించొచ్చో.. అమాయకులను ఎలా దోచుకోవచ్చో.. పేదల కష్టాన్ని ఎలా జుర్రుకోవచ్చో వారికి కరతలామలకం.. రూ.లక్షలు సంపాదించవచ్చని నిరుపేద, మధ్య తరగతి వర్గాలకు ఆశ చూపి లాటరీ టికెట్ల పేరుతో వేలకు వేలు దోచుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లాటరీలపై నిషేధం ఉన్నా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాత్రం ఈ వ్యవహారం యథేచ్ఛగా నడుస్తోంది. వైకాపా పాలనలో విస్తరించి కూటమి పాలనలో కూడా కొనసాగుతోంది. - న్యూస్‌టుడే, పుంగనూరు, పీలేరు

అధోగతి పాలవుతున్న అమాయకులు

జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతున్న దందా

పుంగనూరులో లాటరీ టికెట్ల విక్రయాలు జరిగే పోస్టాఫీసు కూడలి

● 'రాత్రికి రాత్రే కోటీశ్వరుడైన ఆటో డ్రైవర్, హమాలీ... అదృష్టమంటే అతనిదే. కానీ అతన్ని కోటీశ్వరుని చేసింది ఒక్క లాటరీ. రూ.500 పెట్టి టికెట్టు కొన్నాడు. రూ.కోటి సంపాదించాడు.. ఎన్నాళ్లని పేదలా బతుకుతారు.. రండి మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి' ఇదీ లాటరీ నిర్వాహకుల ప్రచారం.

● వీరి మాటలు నమ్మి మోసపోయే మధ్య తరగతి కుటుంబాలు తాము కోటీశ్వరులు కావాలని అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తాము సంపాదించిందంతా ఇందులో పెడుతున్నారు. ఏళ్ల తరబడి ఇలా కొనుగోలు చేసి లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వారు ఎందరో. అలా రోజువారీ కూలీలు, కార్మికులు లాటరీ టికెట్ల కొనుగోలుకు అలవాటుపడి కష్టార్జితాన్ని అక్రమార్కుల పాలు చేస్తున్నారు.

వారి పాలనలోనే బీజం

● గత వైకాపా పాలనలో పుంగనూరు, మదనపల్లె, పీలేరు నియోజకవర్గ కేంద్రాలతో పాటు వ్యాపార రంగా పేరొందిన మండల కేంద్రాల్లోనూ విచ్చలవిడిగా లాటరీ టికెట్ల విక్రయాలు జోరందుకున్నాయి.

● టికెట్లు ఇప్పటి బయటపడకుండా విక్రయదారులు చిత్తు కాగితంలో లాటరీ టికెట్టు నంబరు రాయించి ఇచ్చేవారు. ఈ విధానం లాటరీ టికెట్టు క్రయ, విక్రయదారులకే తెలుస్తోంది. మరికొందరు వాట్సప్, ఫోన్‌పే ద్వారా కూడా క్రయ, విక్రయాలు సాగిస్తున్నారు. ఏకంగా లాటరీ టిక్కెట్లు తెచ్చి విక్రయిస్తున్నారు.

● పగలంతా కష్టపడి సంపాదించిన మొత్తాన్ని లాటరీ టికెట్లకు వెచ్చించి సర్వం పోగొట్టుకుంటున్నారు. ఏ రోజు ఎక్కడికి వస్తే ఆ టికెట్లు విక్రయిస్తామనేదీ ముందే ప్రణాళిక రూపొందించుకుని కొందరు గంపగుత్తగా లాటరీ టికెట్లు తీసుకుని వాటిని మరికొందరి చేత అక్కడక్కడ విక్రయించేలా చేస్తున్నారు.

విక్రయాలు సాగుతున్న ప్రాంతాలివే..

● పుంగనూరులో తూర్పుమొగశాల, సెంటర్ లాడ్జి, ఎన్‌ఎస్ పేట, కొత్తపేట, గోకుల్ సర్కిల్, పురపాలక బస్టాండు, ప్యాలెస్ కాంపౌండు ప్రాంతాల్లో లాటరీ టికెట్ల విక్రయాలు సాగుతున్నాయి. గోప్యంగా సాగుతున్న ఈ వ్యాపారంలో ఇటీవల డుప్లికేట్ లాటరీ టికెట్లను సైతం విక్రయించి అమాయకుల నుంచి డబ్బు దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

● మదనపల్లె పట్టణంలో చిత్తూరు బస్టాండు, బెంగళూరు బస్టాండు, చెంబకూరు రోడ్డు, గొల్లపల్లె కూడలి, అమ్మచెరువు మిట్ట ప్రాంతాల్లో తమిళనాడు నుంచి తెప్పించి సీరియల్ నంబర్ల, జిరాక్సు చరవాణి ద్వారా విక్రయిస్తున్నారు. పట్టణంలోని పలుచోట్ల ఈ వ్యవహారం నడుస్తోంది.

● పీలేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, ఎలిప్‌బీఎస్ రోడ్డు, నాలుగు రోడ్లు, అంబేడ్కర్ కూడలి ప్రాంతాల్లో విచ్చలవిడిగా లాటరీ టికెట్ల విక్రయాలు సాగుతున్నాయి. ఏడాదిలో రెండు కేసుల్లో 14 మందిని అరెస్టు చేసి రూ.22,740లు స్వాధీనం చేసుకున్నారు. లక్షల విలువైన టికెట్ల విక్రయాలు సాగుతున్నాయి.

మదనపల్లె మండలం వలసపల్లె లేఅవుట్‌లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు

వైకాపా పాపాలు.. వెంటాడుతున్న శాపాలు

సిమెంట్, స్టీలు సరఫరాకు మంగళం

- ఈనాడు, అన్నమయ్య

వైకాపా హయాంలో జరిగిన పాపాలు ఇప్పుడు పక్కా గృహాల లబ్ధిదారులను వెంటాడుతున్నాయి. ఈ పార్టీ హయాంలో నిధుల మళ్లింపు, అవినీతి అక్రమాలను గుర్తించి ప్రక్షాళనలో భాగంగా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో నగదు రూపంలోనే చెల్లింపులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గృహ నిర్మాణ సంస్థ మార్పులకు సిద్ధమైంది. ఇది వరకు లబ్ధిదారులకు సిమెంటు, స్టీలు రాయితీపై రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసింది. ఆ రెండు రకాల వాటికి చెల్లించాల్సిన మొత్తాన్ని బిల్లుల నుంచి మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారులకు నగదు రూపంలో వారి ఖాతాకు చెల్లించే విధానం ఉండేది. వైకాపా హయాంలో నిధుల మళ్లింపు, అవినీతి అక్రమాలతో పలురకాల వస్తువుల కొనుగోలు చేసి లబ్ధిదారులకు బలవంతంగా అంటగట్టారు. అనర్హులకు ఇళ్లు కేటాయింపులు, బినామీ పేర్లతో మంజూరు, పాత ఇళ్లకు బిల్లులు ఇవ్వడం తదితర అక్రమాలను కేంద్రం గుర్తించింది. ఈ నేపథ్యంలో తాజాగా పలుమార్పులు అనివార్యమయ్యాయి.

అన్నీ ప్రత్యేక యాప్ ద్వారానే..!

గృహ నిర్మాణ సంస్థలో అక్రమాలను నివారించడానికి కేంద్రం పలు చర్యలు చేపట్టింది. లబ్ధిదారుల ఎంపిక దగ్గర నుంచి బిల్లులు చెల్లింపు వరకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత కోసం పలు విధానాలను ప్రవేశపెట్టింది. ఇకపై సిమెంటు, స్టీలు ఇవ్వకుండా గృహ నిర్మాణం దశను బట్టి నగదు రూపంలోనే బిల్లులు చెల్లించనుంది. ఈ మేరకు పీఎంఏవై 2.0 (పట్టణ)తో పాటు ఇది వరకే నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సైతం సిమెంటు, స్టీలు సరఫరా ఆపేయాలనే నిర్ణయం తీసుకున్నారు. గోదాముల్లో అందుబాటులో ఉన్న సిమెంటు, స్టీలు లబ్ధిదారులకు అందచేసి వాటిని మూసి వేయాలనే ఉత్తర్వులొచ్చాయి. దీంతో గోదాములకు అద్దె చెల్లింపుల భారం తగ్గిపోనుంది. ప్రస్తుతం గోదాముల్లో వైకాపా హయాంలో కొనుగోలు చేసిన వస్తువులతో నిండిపోయి ఉన్నాయి. వీటిని లబ్ధిదారులు తీసుకోవడం లేదు. త్వరలో జిల్లాలోని గోదాములన్నీ మూసివేస్తామని గృహ నిర్మాణ సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయంతో పలుమార్పులు చోటు చేసుకుంటాయని వివరించారు.

టోలు వసూళ్లకు సై.. సౌకర్యాలు నై

దుర్గంవారిపల్లె టోల్‌ప్లాజా వద్ద వృథాగా ఇలా..

■ నిర్వహణ లేక నిరుపయోగం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల వెంట ఏర్పాటు చేసి టోల్‌ప్లాజాల నిర్వాహకులు వాహనదారుల నుంచి ముక్కు పిండి టోల్ వసూలు చేస్తున్నారు. కానీ ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో అంతులేని నిర్లక్ష్యం నెలకొంది.

● జిల్లాలో మదనపల్లె- రాయచోటి మార్గంలో ముదివేడు, బళ్లారి- నాయుడుపేట జాతీయ రహదారిపై గండబోయనపల్లె, చెన్నై- హైదరాబాదు జాతీయ రహదారిపై పీలేరు మండలం దుర్గంవారిపల్లె, చెన్నై- ముంబయి ఎన్‌హెచ్‌ఏఐ-పై ములకలచెరువు సమీపం తుమ్మనగుంట వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. ఈ మార్గాల్లో ప్రతి నిమిషానికి 10కి మించి వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

తెరుచుకోని మరుగుదొడ్లు

ప్రతి టోల్‌ప్లాజా సమీపంలో రహదారిని ఆనుకుని మరుగుదొడ్లు నిర్మించారు. ప్రయాణికులు మల, మూత్ర విసర్జనకు ఇక్కడికి వెళ్లాల్సి ఉంటుంది. టోల్‌ప్లాజా నిర్వాహకులు వీటిని శుభ్రం చేయకుండా వదిలేశారు. నిర్వహణ లేక అవన్నీ నిరుపయోగంగా మారాయి. మూసిన తలుపులు మూసినట్లే ఉన్నాయి. కొన్నిచోట్ల పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చీకటి కార్యకలాపాలకు నిలయంగా మారాయి. ఫలితంగా ప్రయాణికులు ఒకటికి, రెంటికీ చెట్టు, గుట్టలను ఆశ్రయించాల్సి వస్తోంది. మహిళా ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. రాత్రిళ్లు విష సర్పాలు, ప్రమాదాల బారిన పడుతున్నారు. జాతీయ రహదారులశాఖ అధికారులు వినియోగంలోకి తెస్తే ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుతుంది.

చిత్ర విన్యాసం

చౌడేపల్లె మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో గురువారం పిల్లలు గీసిన సుమారు 6 వేల చిత్రాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా సందడి నెలకొంది.

- న్యూస్‌టుడే, చౌడేపల్లె

పెద్ది ప్లానే ఇది!

కూటమి చొరవతో త్వరలో తప్పనున్న 22ఏ అవస్థలు

గత వైకాపా ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగాన్ని రాజకీయ వేధింపులు, అక్రమాలకు అస్త్రంలా వాడుకుంది. ప్రత్యర్థుల భూములను నిషేధిత (22ఏ) జాబితాలో చేర్చి కక్ష సాధింపు చర్యలకు దిగింది. వీటిపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ యజమానులను పదేపదే తిప్పించుకోకూడదని, పదిరకాల పత్రాల్లో ఒక్కటి ఉన్నా నిషేధిత జాబితా నుంచి తొలగించాలని స్పష్టం చేస్తూ ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది.

– ఈనాడు, చిత్తూరు, తిరుపతి

ఇక్కడే అధికం

● ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రధానంగా తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, పుంగనూరు నియోజకవర్గాల్లోని భూములు అధికంగా నిషేధిత జాబితాలో ఉన్నాయి. శ్రీకాళహస్తి, పుంగనూరులో జగన్ పాలనలో రాజకీయ ప్రత్యర్థుల స్థలాలను ఇలా చేర్చి రాక్షసానందం పొందారు.

● పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కలిపి దాదాపు 300- 400 ఎకరాలను అనవసరంగా వివాదాస్పద జాబితాలో ఉంచారు. 'పెద్దాయన' ఆదేశాలతో తహసీల్దార్లు, ఆర్డీవోలు.. తెలుగుదేశం నాయకుల ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టారు.

● సోమల మండలం ఇరికిపెంట గ్రామానికి చెందిన శ్రీనివాసులు నాయుడు.. తెలుగుదేశంలో క్రియాశీలకంగా ఉండటంతో 2021లో ఆయన ఏడు ఎకరాల భూమిని 'పెద్దాయన' ఆదేశాలతో నిషేధిత జాబితాలో చేర్చారు. అప్పట్లో ఆయన ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది.

మూడు నెలల్లో పరిష్కారం

ఈనెల 2న నిషేధిత జాబితా నుంచి తొలగింపులపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చారు. ప్రజల నుంచి అర్జీ వచ్చిన మూడునెలల్లో పరిష్కరించాలని ఆదేశించారు. తిరస్కరిస్తే కారణం వెల్లడించాలని స్పష్టం చేశారు.

క్లస్టర్లు మాయం

జిల్లాలో నీటి యాజమాన్య సంస్థ పరిధిలో గతంలో క్లస్టర్లు ఉండేవి. కూటమి ప్రభుత్వం క్లస్టర్లను తొలగించి డివిజన్లను ఏర్పాటు చేసింది. జిల్లాలో మదనపల్లె, రాయచోటి, పీలేరు డివిజన్లు ఏపీడీల కింద 'వీబీ-జీ రామ్-జీ పథకం' ద్వారా ఉపాధి పనులు చేపట్టనున్నారు. గతంలో 30 మండలాలకు ఒక్కో ఏపీఎం ఉండగా కొత్త జిల్లాలో వీటి సంఖ్య 25కు చేరింది. జిల్లాలో మదనపల్లె, పీలేరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, పుంగనూరులో ఉన్నాయి. వన్‌స్టాప్ సెంటరు (జిల్లా స్థాయి మహిళల సమస్యల పరిష్కార వేదిక) ఏర్పాటు చేయాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

అంగ్రూ.. ఆవిష్కరణల గురు

ఆలోచనలతో అదరగొట్టిన ఔత్సాహికులు

వర్సిటీ విస్తృత శిక్షణకు ఎంపిక

కష్టాల కొలిమిలా కనిపించే వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు వారి ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోశారు. నయా ఉత్పత్తులకు ఊపిరిలూదిన ఇలాంటి ఔత్సాహికులను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (అంగ్రూ) ప్రోత్సహిస్తోంది. వారి ఆలోచనలను విస్తరించేందుకు తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శిక్షణ ఇస్తోంది. వీటితో వ్యవసాయరంగంలో పలు సవాళ్లు, సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని పరిశోధన స్థానం ఏడీఆర్ వి.సుమతి, సీఈవో కదిరి మోహన్ అంటున్నారు. అలాంటి ఆవిష్కరణల్లో కొన్నింటిని పరికిస్తే.. – న్యూస్‌టుడే, తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం)

సరిపడినంత నీటి తడి

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం గట్టుకు చెందిన **వెంకటేష్ ప్రసాద్** బీఎస్సీ హార్టికల్చర్ కోర్సు చేశారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన స్నేహితుడు దుర్గాప్రసాద్‌తో కలిసి ఇరిగేషన్ ఆటోమేషన్ విధానానికి రూపకల్పన చేశారు. భూమిలోని తేమ, వాతావరణంలో మార్పులు, పంటలను బట్టి అందించాల్సిన తడులను పూర్తిగా సెన్సార్ల ఆధారంగా నమోదు చేసి బోరు మోటర్ పనిచేస్తుంది. బోరు మోటారు పరిసరాల్లోని 1.50 కి.మీ. పరిధిలోని గేట్ వాల్వులు కూడా సెన్సార్ ఆధారంగా పని చేస్తాయి. ఈ ప్రాజెక్టును రైతులకు చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరుతూ అగ్రి ఇంక్యుబేషన్‌లో శిక్షణకు ఎంపికయ్యారు.

మోటార్‌కు అమర్చిన ఆటోమేషన్ పరికరం

పట్టుగూళ్లు సులువుగా విడగొట్టేలా..

నేత్రికల నుంచి పట్టుగూళ్లు విడదీసే యంత్రం

చిత్తూరు జిల్లా గంగవరం మండలం ఏడూరుకు చెందిన **గురుమూర్తిశెట్టి** కుటుంబం 75 ఏళ్లుగా పట్టుసాగు చేస్తోంది. నేత్రికల నుంచి పట్టుగూళ్లను వేరు చేసేందుకు కూలీల అవసరం అధికంగా ఉండటంతో ఆ సమస్యను పరిష్కరించేందుకు పట్టుగూళ్లను విడదీసే యంత్రాన్ని తయారు చేసుకున్నారు. గతంలో రోజుకు 30 మంది కూలీలకు రూ.9 వేలు చెల్లించినా వచ్చే పట్టుగూళ్లు మార్కెట్‌కు తరలించలేని స్థితిలో ఉండేవి. ఈ యంత్రంతో రోజుకు రూ.2,100 వ్యయంతో ఏడుగురు కూలీలతో 600 కిలోల పట్టుగూళ్లను విడదీయగలుగుతున్నారు. విద్యుత్తు, మోటార్ సైకిల్, చేతితో తిప్పుతూ యంత్రాన్ని పనిచేయించవచ్చు. ఎక్కడికైనా సులువుగా తరలించొచ్చు. దీని ఆవిష్కరణకు తిరుపతి అగ్రి ఇంక్యుబేషన్ నుంచి రూ.1.80 లక్షల నిధులు పొందిన గురుమూర్తిశెట్టి.. రైతులకు ఇలాంటి వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు రూ.25 లక్షల గ్రాంటు కోసం శిక్షణ పొందుతున్నారు.

పుట్టగొడుగులతో శుభాకాంక్షలు

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలానికి చెందిన బి.శశివర్ధన్‌రెడ్డి బి.ఫార్మసీ చేశాడు. పోషక విలువలు ఎక్కువగా ఉన్న పుట్టగొడుగులకు భవిష్యతులో ఆదరణ ఉంటుందని గుర్తించారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్‌లో శిక్షణ పొంది తంబళ్లపల్లె సమీపంలో అయిస్టర్ రకం పెంపకం యూనిట్ ఏర్పాటు చేశారు. పుట్టిన రోజులు, పండుగలు, ఇతర ప్రత్యేక రోజుల్లో శుభాకాంక్షలు తెలిపేందుకు పూల స్థానంలో రంగు రంగుల పుట్టగొడుగుల్ని బొకేలుగా ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. తెల్లరంగుతోపాటు పలు రంగుల పుట్టగొడుగుల్ని ఉత్పత్తి చేస్తున్నారు. తన ఉత్పత్తులను విస్తరించేందుకు అగ్రి ఇంక్యుబేషన్‌లో శిక్షణ పొందుతున్నారు.

ఎరుపు రంగులో పుట్టగొడుగు

దేవులపల్లెలో పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

క్యూఆర్ కోడ్‌తో భూ సమాచారం

కలకడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకంలోని క్యూఆర్ కోడ్‌తో భూ యజమాని, భూమి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. మండలంలోని దేవులపల్లెలో గురువారం నిర్వహించిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ గ్రామసభల్లో రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అధునాతన సాంకేతికతతో రీసర్వే చేసి భూసమస్యలు, వివాదాలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. పాసు పుస్తకాల్లో నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయా? లేదా? అని లబ్ధిదారులను ఆరా తీశారు. తహసీల్దారు మహేశ్వరీబాయి మాట్లాడుతూ లబ్ధిదారులు పాత పాసుపుస్తకాలను వెనక్కు ఇచ్చి కొత్తవి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ భార్గవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నడవడం ఉత్తమం.. నడపడం దుర్లభం

పట్టణాల్లో నడిరోడ్డే పార్కింగ్ స్థలాలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ప్రతి ఇంట్లో కనీసం రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా పట్టణాల్లో రోడ్ల విస్తరణ జరగక పోగా, ఉన్న వీధులు కూడా నిలిపిన వాహనాలతో రద్దీగా మారుతున్నాయి. పార్కింగ్ స్థలాలు ఏర్పాటు కాకపోవడంతో బండి నడపడం దుర్లభంగా మారుతోంది. నడకే నయమనిపించేలా మారుతోంది. ట్రాఫిక్ చిక్కులతో ఇక్కట్లు తప్పడం లేదు. జిల్లా కేంద్రం మదనపల్లె మొదలుకుని, పుంగనూరు, రాయచోటిల్లో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి.

● ఎప్పుడో పంచాయతీ ఏర్పడినప్పుడు వేసిన రోడ్లే పట్టణాల్లో నేటికీ వినియోగిస్తున్నారు. అదే రోడ్డుపై ద్విచక్ర వాహనాలతో పాటు ప్రజలు నడుచుకుంటూ వెళ్లాలి. పట్టణాలు భవిష్యత్తులో విస్తరిస్తాయన్న ముందాలోచన లేకపోవడంతో నాడు వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాలు కేటాయించలేదు. పదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వాహనాల సంఖ్య పెరిగిందే కానీ పార్కింగ్ స్థలాలు లేక రోడ్లే పార్కింగ్ స్థలాలయ్యాయి.

మదనపల్లె ఆర్.ఆర్.వీధిలో రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు

● మదనపల్లెలో ఆర్.ఆర్. వీధిలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ప్రజలు నడిచి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. కమ్మవీధి కూడలిలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అలాగే నెహ్రూబజార్, అప్పారావువీధి, సీటీఎం రోడ్డు, సొసైటీ కాలనీ ప్రధాన రహదారి, ఆర్టీసీ బస్టాండు, బెంగళూరు బస్టాండు ప్రాంతాల్లో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు.

పురపాలికల్లో పరిస్థితి ఇలా..

పట్టణం	జనాభా	ద్విచక్ర వాహనాలు	ఆటోలు
మదనపల్లె	1,80,000	1,28,308	9,570
రాయచోటి	1,20,000	90,000	3,764
పుంగనూరు	63,532	30,000	2,000

ఇవి కాకుండా బయట ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు కూడా ఉన్నాయి.

● పుంగనూరు పురపాలికలో ఆర్టీసీ బస్టాండు, గోకుల్, చౌడేపల్లె నాలుగు రోడ్లలో వాహనాలు ఎక్కడి పడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు. రాయచోటిలో గాంధీబజార్, తానాకూడలి, బంగ్లా కూడలి, బస్టాండు, గాలివీడురోడ్డు, మార్కెట్, మదనపల్లె రోడ్డులో అడ్డదిడ్డంగా వాహనాలు ఆపడంతో రాకపోకలకు ఇక్కట్లు తప్పడం లేదు.

● మదనపల్లె పట్టణంలో పార్కింగ్ ఏర్పాటు చేయడానికి కొన్ని ప్రాంతాలను ఎంపిక చేశారు. బుగ్గ కాలువపై స్లాబ్ వేసి పార్కింగ్ ఏర్పాటు చేయాలని, సీటీఎం రోడ్డు వెనుక వైపు, ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఖాళీస్థలాలను అధికారులు ప్రతిపాదించారు. ఎమ్మెల్యే, అధికారులు ఈ స్థలాలను పరిశీలించారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్

లీగల్ ప్రకటనలు

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

జన్మదిన శుభాకాంక్షలు

అంత్యక్రియలు, పెద్దకర్మ, వర్ధంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

టమాట.. కాపాడింది రెండో పంట!

చిన్నమండెం: కలిబండ దగ్గర తోటలో కాయల గ్రేడింగ్

చిన్నమండెం, న్యూస్‌టుడే: జిల్లాలో సీజన్‌తో సంబంధం లేకుండా టమాట పంటను మదనపల్లె, పుంగనూరు, పీలేరు, రాయచోటి, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో విస్తారంగా సాగు చేస్తారు. రాయచోటి నియోజకవర్గంలోని చిన్నమండెం, సంబేపల్లె మండలాల్లోనే పంట దిగుబడులు వెయ్యి ఎకరాల్లో ఉంది. ప్రస్తుతం మరో వెయ్యి ఎకరాల్లో పలు దశల్లో పంట ఉంది. మదనపల్లె మార్కెట్‌లో 30 కిలోల పెట్టె రూ.200 - 400 పలకడం, కాయలకు మచ్చలు రావడంతో సగానికి పైగా దిగుబడులను బయట పడేయడంతో రైతులకు పెట్టుబడులే సగం కూడా రాలేదు. రెండో కాపు మొదలైన రోజు నుంచి ధరలు పెరగడం, కాయలు నాణ్యంగా ఉండటంతో పెట్టుబడులతో పాటు ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు లాభాలు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం దిగుబడులు తగ్గుతుండటంతో ధరలు పెరుగుతాయని రైతులు భావిస్తున్నారు. పంట పొలాల్లో తోటలను పరిశీలించి కావాల్సిన సస్యరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. రూ.800 తగ్గకుండా 30 కిలోల పెట్టె ధరలు పలికాయి.

30 కిలోల పెట్టె ధర (రూ.ల్లో) ఇలా..

తేదీ	ధర
1	970
2	920
3	850
4	890

డిసెంబరులో అత్యధిక ధర

అత్యధిక ధర డిసెంబరు 27న రూ.1170 పలికింది. ఈ నెల 8న తోటల వద్ద ధర రూ.520 మాత్రమే నిర్ణయించారు. వ్యాపారులు వచ్చి తోటల వద్ద, లేకపోతే గుర్రంకొండ, మదనపల్లె, కలకడ, కలికిరి, ప్రొద్దుటూరు మార్కెట్లకు రైతులు తరలిస్తున్నారు. వేసవి టమాట సాగుకు రైతులు పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఫిబ్రవరిలో సాగు మొదలవుతుందని చెబుతున్నారు.

రాయచోటి సమగ్రాభివృద్ధికి సీఎం భరోసా

సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అమరావతిలో సీఎం చంద్రబాబుకు గురువారం వినతిపత్రం అందజేశారు. రాయచోటి అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. - న్యూస్‌టుడే, రాయచోటి

పాడికి అండ.. రైతుకు భరోసా

19 నుంచి పశువైద్య శిబిరాలు

పశు యాజమాన్య పద్ధతులు, పశువిజ్ఞానంపై పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: దేశంలో వ్యవసాయం తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న రంగం పాడి పరిశ్రమ. గ్రామీణ ప్రాంతాల్లో అధిక భాగం దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి కీలక పాడిపరిశ్రమ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పశువులు రోగాలతో మృత్యువాత పడుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడంతోపాటు రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఒక వైపు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తూనే.. మరోవైపు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనుంది. ఈ నెల 19 నుంచి 31 వరకు జిల్లాలో ప్రతి మండలంలో రెండు బృందాలుగా రోజుకు రెండు గ్రామాల్లో పశువైద్య సిబ్బంది శిబిరాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

జిల్లాలో పశు సంపద వివరాలు

ఆవులు	2,87,713
గేదెలు	21,440
మేకలు	2,24,068
గొర్రెలు	14,59,985
కోళ్లు	71,77,148
పందులు	1,038

అందించే సేవలివి..

● వైద్యులు పశువులను పరీక్షించి వైద్యసేవలు అందిస్తారు. ● అవసరమైతే తేలికపాటి శస్త్రచికిత్సలు చేస్తారు. ● ఎదకురాని, కట్టి కట్టని ఆవుల గర్భకోశ వ్యాధులకు చికిత్స అందిస్తారు. ● కృత్రిమ గర్భధారణ, చూడి పరీక్షలు చేసి సూచనలు చేస్తారు. ● దూడలు, సన్నజీవాలకు నట్టల నివారణ మందులు తాపిస్తారు. ● వ్యాధి నివారణ టీకాలు వేస్తారు. ● పోషణకు పశు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. శిబిరాల్లో పశుపోషకులు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా వైద్యులు పరిష్కరించి వైద్యసేవలు అందిస్తారు. ఏ గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించేది ఒక రోజు ముందుగానే పశువైద్య సిబ్బంది గ్రామస్థులకు తెలియజేస్తారు. - గుణశేఖర్ పిళ్లై, జేడీ, పశుసంవర్ధక శాఖ

మురిపించిన ముగ్గులు

మదనపల్లె పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ముత్యాల ముగ్గులు, మెహందీ పోటీలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీవాసులు పర్యవేక్షణలో విద్యార్థినులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. వివిధ రకాల ముగ్గులను వేసి ఆకట్టుకున్నారు. గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. - న్యూస్‌టుడే, మదనపల్లె విద్య

రథసప్తమిని విజయవంతం చేద్దాం

తిరుమల, న్యూస్‌టుడే: వైకుంఠ ద్వార దర్శనాలను అన్నివిభాగాల సమన్వయంతో విజయవంతంగా పూర్తిచేసిన స్ఫూర్తితో ఈనెల 25న తిరుమలలో జరగనున్న రథసప్తమి పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. గురువారం గోకులం విశ్రాంతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రథసప్తమి ఏర్పాట్లపై తితిదే జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ ఇతర అధికారులతో భద్రత, రద్దీ నిర్వహణపై సమీక్షించారు. తితిదే అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులతో సమన్వయం చేసుకుని ముందస్తుగా భక్తుల రద్దీని అంచనా వేసుకుని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

నీటి కాలుష్యమా.. కనిపెట్టేద్దాం

■ **నాణ్యతపై 24 గంటల్లో ఫలితం**

టెస్టు కిట్

గుర్రంకొండ, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి వాడే నీరు పరిశుభ్రమైనదా కాదా అన్నది తెలుసుకోవడానికి ఉపాధ్యాయులు గతంలో ఇబ్బంది పడేవారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాఠశాలలకు వచ్చి నిర్ధరించే వరకు తెలిసేది కాదు. కూటమి ప్రభుత్వం పాత విధానానికి స్వస్తి పలికింది. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల్లో వినియోగించే నీటి నాణ్యతను సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు 24 గంటల్లో తెలుసుకోవడానికి వీలుగా కూటమి ప్రభుత్వం హెచ్2ఎస్ టెస్టు కిట్లను పంపిణీ చేసింది.

ఎలా ఉపయోగించాలంటే

హెచ్2ఎస్ టెస్టు కిట్లలో పాఠశాల, కళాశాల, వసతిగృహాల్లోని కుళాయిల వద్ద 20 ఎంఎల్ నీటిని నింపాలి. తర్వాత పిల్లలకు దూరంగా ఎత్తయిన ప్రదేశంలో పెట్టాలి. అధిక వేడి, చలిలో కాని ఉంచకూడదు. నీటితో నింపిన బాటిళ్లను 24 గంటలు పరిశీలించాలి. నీరు నల్లగా మారితే కలుషితమైనట్లు, తెల్లగానే ఉంటే పరిశుభ్రంగా ఉన్నట్లు నిర్ధరిస్తారు. ఆపై ఆ బాటిళ్లను బయట పారవేయకుండా గుంతతీసి పూడ్చాలి. 15 రోజులకోసారి ఇలా పరీక్షించి ఫలితం ఆధారంగా ఆ నీటిని ఉపయోగించుకోవాలి.

ఎవరికి ఫిర్యాదు చేయాలంటే

నీటి కాలుష్యంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేస్తే.. కుళాయి, బోరుబావి, ట్యాంకులు, గొట్టాల్లో నీరు ఎక్కడ కలుషితం అవుతుందో గుర్తించి చర్యలు చేపడతారు.

సులభంగా పరీక్షించుకోవచ్చు

నీటి కాలుష్యం నియంత్రణకు హెచ్2ఎస్. టెస్టు కిట్‌లతో సులభంగా పరీక్షించుకోవచ్చు. ఈ కిట్లను విద్యార్థులకు దూరంగా పెట్టాలి. పరీక్ష అయిన వెంటనే గోయి తీసి పూడ్చిపెట్టాలి.

- సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఆర్‌వో

లక్ష్యాలు సాధించేలా విధులు

మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో పీఏర్ ఇంజినీరింగ్, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతులు, గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖల అధికారులు సమీక్షించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, సచివాలయాల పనితీరు మెరుగయ్యేలా చూడాలన్నారు. పంచాయతీల్లో అందిస్తున్న సేవలతో పాటు రిజిస్ట్రేషన్లు, పింఛన్ల పంపిణీ, ఆర్జీలు సేవలపై ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాల సేకరిస్తున్నట్లు చెప్పారు. ఈ సేవల్లో ప్రజల నుంచి సంతృప్తికర సమాధానాలు వచ్చేలా చూడాలన్నారు.

ఆసుపత్రికి రూ.2.85 లక్షల సామగ్రి వితరణ

వీల్‌ఛైర్లు, సామగ్రి అందజేస్తున్న ఐడీబీఐ మేనేజర్ సురేష్

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి ఐడీబీఐ ప్రతినిధులు రూ.2.85 లక్షల విలువైన సామగ్రి గురువారం అందజేశారు. పది వీల్‌ఛైర్లు, ఐదు చొప్పున స్ట్రెచర్లు, మూడు సీట్ల కుర్చీలు, పది పంకాలు, నాలుగు ఇన్వర్టర్ బ్యాటరీలు అందజేసినట్లు బ్యాంకు మేనేజర్ సురేష్ జొన్నలగడ్డ తెలిపారు. బ్యాంకు యాజమాన్యాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఆర్ఎంవో సుకూర్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు అభినందించారు.

జాతీయ స్థాయి ఆర్ట్ పోటీలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులు, ఆర్ట్ ఉపాధ్యాయుడు ఆనంద్‌రాజును అభినందిస్తున్న ప్రిన్సిపల్ రామకృష్ణ

రామాపురం, న్యూస్‌టుడే: రామాపురం మండలంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి ఆర్ట్ పోటీలో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముంబయిలో గతేడాది సెప్టెంబరులో జరిగిన జాతీయస్థాయి రంగోళీ పోటీల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు 50 మంది పాల్గొనగా పది మంది పసిడి, మరో పది మంది రజత పతకాలు కైవసం చేసుకున్నారని వివరించారు. ఆర్ట్ ఉపాధ్యాయుడు ఆనంద్‌రాజుకు ఎక్సలెన్స్ పురస్కారం దక్కిందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఆర్ట్ ఉపాధ్యాయుడిని ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

‘ఈనాడు’ కాపాడిన స్థలమే క్రీడా మైదానం

● **రూ.7.50 కోట్లతో మల్టీ స్పోర్ట్స్ సముదాయం** ● **డీపీఆర్ పరిశీలించిన మంత్రి మండిపల్లి**

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని నడింపల్లె రస్తాల గుట్ట వద్ద ఉన్న 3.5 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కూటమి ప్రభుత్వం మల్టీ స్పోర్ట్స్ క్రీడా సముదాయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. రూ.7.50 కోట్లతో సిద్ధం చేసిన డీపీఆర్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం అమరావతిలో పరిశీలించారు. డీపీఆర్ ఆమోదానికి ప్రభుత్వానికి నివేదించారు. త్వరలోనే క్రీడా సముదాయం ఏర్పాటు కానుందని ఆయన తెలిపారు. ఇందులో కబడ్డీ, క్రికెట్, ఈత, హాకీ, ఫుట్‌బాల్, బాడ్మింటన్, యోగా, క్యారమ్స్, జుంబా, మార్షల్ ఆర్ట్స్ వంటి పలు క్రీడల నిర్వహణకు మైదానం సిద్ధం చేయనున్నారు. తక్కువ కాల వ్యవధిలో నూతన నిర్మాణ శైలితో ఆధునిక సౌకర్యాలతో స్టేడియం నిర్మాణాన్ని చేపడతామన్నారు. ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా వసతులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఒకేసారి వంద మంది క్రీడాకారులు శిక్షణ పొందేలా స్టేడియం నిర్మిస్తున్నట్లు వివరించారు. అదనంగా మరో 800 మీటర్ల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. 2023లో నాటి వైకాపా హయాంలో ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించి నిర్మాణాలు కూడా చేపట్టారు. అప్పట్లో ఈనాడు-ఈటీవీలో వరుస కథనాలు రావడంతో స్పందించిన అధికారులు నిర్మాణాలను కూల్చివేసి స్థలాన్ని రక్షించారు. ప్రస్తుతం అదే స్థలంలోనే మల్టీ స్పోర్ట్స్ క్రీడా సముదాయం నిర్మాణానికి అడుగులు పడటంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హుండీ ఆదాయం రూ.49.14 లక్షలు

నగదు లెక్కిస్తున్న సిబ్బంది

బోయకొండ (చౌడేపల్లె), న్యూస్‌టుడే: ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానానికి హుండీ ఆదాయం రూ.49.14 లక్షలు సమకూరినట్లు ఈవో ఏకాంబరం తెలిపారు. 31 రోజుల కానుకలను గురువారం ఆలయ ఆవరణలో లెక్కించారు. ప్రధానాలయం హుండీ ద్వారా రూ.48,85,165, 19 గ్రాముల బంగారం, 292 గ్రాముల వెండి, కొండపై ఉన్న రణబేరిగంగమ్మ ఆలయంలో రూ.28,943 ఆదాయం వచ్చినట్లు ఈవో వివరించారు. దేవాదాయ శాఖ చిత్తూరు జిల్లా సహాయ కమిషనర్ చిట్టెమ్మ, గ్రామీణ బ్యాంకు అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు.

శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం

గండి క్షేత్రము, మారెళ్ళమడక (గ్రా॥), చక్రాయపేట (మం), వై.యస్.ఆర్. కడప జిల్లా.

ఫోన్ : 9676661801, e-mail : aceosrigandiveeranjaneyaswamy@gmail.com

సీల్డ్ టెండరు ప్రకటన

శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము, గండి క్షేత్రం నందు శ్రీ స్వామి వారి అలంకరణకు పూలు సప్లయ్ చేయు హక్కునకు కాలపరిమితి 01.02.2026 నుండి 31.01.2027 వరకు గల హక్కునకు సంబంధించి సీల్డ్ టెండర్ల ద్వారా లీజు ఇచ్చుటకు 19.01.2026వ తేదీన సోమవారం ఉదయం 10.00 గంటలకు దేవస్థానము కార్యాలయము నందు టెండర్లు నిర్వహింపబడును. సదరు సీల్డ్ టెండర్ల యందు పాల్గొనుటకు ఆసక్తి గల టెండరుదారులు సదరు హక్కునకు సంబంధించిన టెండరు షెడ్యూలు దేవస్థానము కార్యాలయము పనివేళల యందు 18.01.2026 సాయంత్రం 5.00 గంటలలోపు తీసుకొని, 19.01.2026వ తేదీన ఉదయం 10.00 గంటలకు దేవస్థానము కార్యాలయము నందు ఉంచిన టెండరు బాక్స్ నందు సీల్డ్ టెండర్లు వేయవలెను. మిగతా వివరములకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించవలెను.

చైర్మెన్ మరియు పాలకమండలి సభ్యులు — సహాయ కమిషనరు & కార్యనిర్వహణాధికారి

సైబర్ నేరాల నియంత్రణకు కృషి

అధ్యాపకులతో గెలుపొందిన విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: సైబర్ నేరాల నియంత్రణకు విద్యార్థులు కృషి చేయాలని మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ రామనాథన్ అన్నారు. గురువారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్‌సెక్యూరిటీ) విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నల్ హ్యాక్‌థాన్ 2026ను కళాశాలలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. డేటా, నెట్‌వర్క్‌లు, కంప్యూటర్ సిస్టం, ఆన్‌లైన్ సమాచారాన్ని హ్యాకింగ్, సైబర్ దాడులు మాల్వేర్ వంటి ప్రమాదాల నుంచి భద్రపర్చాలిన అవసరం ఉందన్నారు. పోటీల్లో గెలిచిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు ఇచ్చారు. స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ డాక్టర్ చంద్రప్రకాశ్ గుప్త, విభాగాధిపతి డాక్టర్ ఎస్.వి.ఎస్.గంగాదేవి, సమన్వయకర్త లక్ష్మీప్రీతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సకాలంలో సస్యరక్షణతో అధిక దిగుబడులు

మామిడితోటలో పూత దశ గురించి రైతులకు వివరిస్తున్న శాస్త్రవేత్త పీరూసాహెబ్

చిన్నమండెం, న్యూస్‌టుడే: మామిడి పంటలో పూత దశ నుంచి కాయ దశ వరకు సకాలంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపడితేనే అధిక దిగుబడులు సాధించవచ్చని కలికిరి కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పీరూ సాహెబ్ తెలిపారు. మండల పరిధిలోని బోడిరెడ్డిగారిపల్లె, చాకిబండ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో గురువారం మామిడి రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. పూత రాక ముందు, పచ్చిపూత, నల్లపూత దశలో సస్యరక్షణ, గోలీ కాయ దశ నుంచి నిమ్మకాయ దశ వరకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మందులు పిచికారీ చేసిన 15 రోజుల వరకు కోత పెట్టరాదన్నారు. ఉద్యానాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ కాయలు కోడిగుడ్డు పరిమాణంలో ఉన్నప్పుడు కవర్లు తొడిగితే నాణ్యమైన దిగుబడులతో మార్కెట్‌లో మంచి ధరలు పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యానాధికారులు ఉషారాణి, బాలాజి, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం 1951 యొక్క LXIII చేర్చబడినది)

కడప బ్రాంచ్, ప్లాట్ నెం. ఇ-1, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-2, డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఆఫీస్ నుండి రిమ్స్ రోడ్డు

కడప - 516004. (ఫోన్: 08562-295765, ఇ-మెయిల్: kadapa@apsfc.com

ఈ-వేలం అమ్మకం ప్రకటన - SFC ల చట్టం 1951 సెక్షన్ 29 క్రింద అమ్మకం కొరకు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (APSFC), రాష్ట్ర ఆర్థిక సంస్థల చట్టం 1951 సెక్షన్ 29 క్రింద లభ్యమైన అధికారాలను వినియోగిస్తూ తనఖాదారుల యొక్క దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనతానుసారం ప్రజానీకానికి మరియు సంబంధిత ఋణగ్రహీత, హామీదారు, వారి వారసులు/ ప్రతినిధులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఆస్తుల అమ్మకం **“ఎక్కడ ఏది ఉన్నదో అది”, “ఎలా ఉన్నది అలా”, “ఉన్నది ఉన్నట్లుగా”** మరియు **“తిరిగి పొందడానికి అవకాశం లేకుండా”** ప్రాతిపదికన దిగువన ఉన్న ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఋణగ్రహీతల నుండి రాబట్టుకొనేందుకు బ్రాంచ్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, కడప బ్రాంచ్ వారిచే తేది: 11-03-2026 న ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

సెక్యూర్డు ఆస్తుల యొక్క రిజర్వు ధర, ధరావత్తు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

వ. నెం. 1 — పారిశ్రామిక సంస్థ పేరు : మెస్సర్స్ ఆక్వా సురక్ష మినరల్ బాటిలింగ్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్: శ్రీ జి. ఓబులరెడ్డి, తండ్రి: జి.ఓబులరెడ్డి, కొత్త మాధవరం గ్రామం, ఒంటిమిట్ట మండలం, వై.యస్.ఆర్. కడప జిల్లా.
బకాయి: తేది.31-12-2025 నాటికి రూ.1,69,28,539/- మరియు తదుపరి వడ్డీ తేది.01-01-2026 నుండి ఖర్చులు ఏదైనా ఉన్నట్లయితే కలిపి.
డిమాండ్ నోటీసు తేది: 17-01-2022 — స్వాధీనత తేది : 08-03-2022

ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
భూమి: వైయస్.ఆర్ కడప జిల్లా, ఒంటిమిట్ట గ్రామం మరియు మండలం, ముకుంద ఆశ్రమం దగ్గర, శ్రీ శివసాయి కాలనీ వద్ద సర్వే నెం.లు 118/1 & 118/2 లలోని 5.578 సెంట్లు లేదా 269.99 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 1&2. భవనము: 309.30 చ॥మీ॥ల ప్లింత్ ఏరియాతో ఎలక్ట్రిఫికేషన్‌తో నిర్మించబడినది. మిషనరీ: నీటిశుద్ధి కర్మాగారం, ఆర్.ఓ. సిస్టమ్, యస్.యస్.ట్యాంక్, ఆటోమేటిక్ బాటిల్ మెషిన్, పౌచ్ ప్యాకింగ్ మెషిన్, కోడింగ్ మెషిన్, బ్లో మోల్డింగ్ మెషిన్, అచ్చులు, కంప్రెసర్, ష్రింక్ ప్యాకింగ్ మెషిన్, డ్రయ్యర్ & చిల్లర్, ల్యాబ్ పరికరాలు & రసాయనాలు మొదలైనవి. నిర్వహించే కార్యకలాపాలు: మినరల్ వాటర్ ప్లాంట్	ఎ) మొత్తం ఆస్తి 39.28 లక్షలు బి) యంత్రములు మాత్రమే 12.90 లక్షలు	ఎ) మొత్తం ఆస్తి 5.00 లక్షలు బి) యంత్రములు మాత్రమే 2.00 లక్షలు	రూ. 0.20 లక్షలు రూ. 0.10 లక్షలు

వ. నెం. 2 — పారిశ్రామిక సంస్థ పేరు : మెస్సర్స్ ఈశ్వర్ బయోటెక్, ప్రొప్రయిటర్: శ్రీ పి. ఉపేంద్రకుమార్, సర్వే నెం. 655/1ఎ, పక్కీర రెడ్డి గారిపల్లి, గాలివేడు గ్రామం & మండలం, అన్నమయ్య జిల్లా.
బకాయి: తేది.31-12-2025 నాటికి రూ.52,14,676/- మరియు తదుపరి వడ్డీ తేది.01-01-2026 నుండి ఖర్చులు ఏదైనా ఉన్నట్లయితే కలిపి.
డిమాండ్ నోటీసు తేది: 17-01-2022 — స్వాధీనత తేది : 13-06-2022

ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
భూమి: అన్నమయ్య జిల్లా, గాలివేడు మండలం, పక్కీర రెడ్డిగారి పల్లి వద్ద సర్వే నెం.లు 655/1ఎ, 656/1 మరియు 656/3బి లో మొత్తం విస్తీర్ణం ఎ.3.02 సెంట్లలో ఎ.2.87 సెంట్ల విస్తీర్ణం. (సర్వే నెం.655/1ఎలో ఎ.2.13 సెంట్లు మరియు సర్వే నెం. 656/1 మరియు 656/3బిలో ఎ.0.74 సెంట్లు) (సర్వే నెం.లు 655/1ఎ, 656/1 మరియు 656/3బి లో ఎ.3.02 సెంట్లలో రోడ్డు విస్తరణ కొరకు విడిచి పెట్టబడిన ఎ.0.09 సెంట్లు & ఎ.0.06 సెంట్లు.) భవనము: 796.22 చ॥మీ॥ల ప్లింత్ ఏరియాతో ఎలక్ట్రిఫికేషన్ & శానిటేషన్ మరియు వాటర్ సప్లయిలతో నిర్మించబడినది. మిషనరీ: మాన్యువల్ ఆటోక్లేవ్, పి.హెచ్.మీటర్, వేయింగ్ బ్యాలెన్స్, ఎయిర్ కండీషనర్లు, లామినార్ ఎయిర్ ఫ్లో క్యాబినెట్ జి.ఐ. డక్టింగ్, ఆర్.ఓ.ప్లాంట్, డి.యం. ప్లాంట్, యం.యస్ ర్యాకులు, యం.యస్ ట్రేలు, గ్లాస్ బాటిల్స్ & ప్లాస్టిక్ క్యాప్స్-ఎల్.యస్. నిర్వహించే కార్యకలాపాలు: టిష్యూ కల్చర్ లేబొరేటరీ	ఎ) మొత్తం ఆస్తి 78.65 లక్షలు బి) యంత్రములు మాత్రమే 10.54 లక్షలు	ఎ) మొత్తం ఆస్తి 6.05 లక్షలు బి) యంత్రములు మాత్రమే 1.60 లక్షలు	రూ. 0.20 లక్షలు రూ. 0.10 లక్షలు

వ. నెం. 3 — పారిశ్రామిక సంస్థ పేరు: మెస్సర్స్ డ్రీమ్ గార్మెంట్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీమతి బి.మేరీ ప్రియాంక, భర్త శ్రీ బి.ఆనంద్ కుమార్, డి.నెం.8/265, షెడ్డు నెం.ఇ-6, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కడప-516002 (ప్రస్తుతం మిషనరీ APSFC, కడప బ్రాంచ్ ఆఫీస్ ప్రాంగణంలో ఉంచబడినవి.)
బకాయి : తేది.31-12-2025 నాటికి రూ.76,47,241/- మరియు తదుపరి వడ్డీ తేది.01-01-2026 నుండి ఖర్చులు ఏదైనా ఉన్నట్లయితే కలిపి
డిమాండ్ నోటీసు తేది: 19-07-2023 — స్వాధీనత తేది : 28-08-2023

ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
మిషనరీ: (1) Machines HGS -DIR 6PS Thunder without print head - 1 No. (2) Print head Konica Minolta 1024i -.8 Nos. (3) UPS - 01 No (4) Batteries - 16 Nos (5) HSW Embroidery Machinary - 01 No (6) Monitor - 02 Nos (7) Desktop - 01 No (8) Compressor - 01 No (9) Electrical Items etc నిర్వహించే కార్యకలాపాలు: టెక్స్‌టైల్ ప్రింటింగ్	బి) యంత్రములు మాత్రమే 25.88 లక్షలు	బి) యంత్రములు మాత్రమే 3.50 లక్షలు	రూ. 0.20 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.11.03.2026న మ.03.00 నుండి సా.05.00 గంటల వరకు 5 నిమిషాల కాలవ్యవధితో అపరిమితంగా పొడిగింపుతో జరుగుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు వారి బిడ్స్ సమర్పించుటకు ఇ-వేలం నందు పాల్గొనుటకు ముందు మరిన్ని వివరములు, నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in ద్వారా తెలుసుకొనవచ్చును. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమ నిబంధనలను అంగీకరించి బద్ధుడై ఉంటారని భావించడమైనది. ధరావత్తు (EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను బెనిఫిషయరీ పేరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, బ్యాంక్ పేరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాంచ్ పేరు: యర్రముక్కపల్లి బ్రాంచ్, కడప, ఖాతా నెంబర్: 153611100001158 (IFSC Code: UBIN0815632).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేది: 10.03.2026, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును. తదుపరి ఏదేని వివరములు/ సందేహాలు ఉన్నచో ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 99599 88306 నందు సంప్రదించవచ్చును.

తేది: 09.01.2026, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, APSFC, కడప బ్రాంచ్

108 ఉద్యోగుల సమ్మె పిలుపు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 12 నుంచి 108 ఉద్యోగులు సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆ సంఘం గౌరవాధ్యక్షుడు రామాంజులు తెలిపారు. గురువారం మదనపల్లె కలెక్టరేట్ ఎదుట సిబ్బందితో కలిసి నిరసన చేపట్టారు. డీఆర్వో మధుసూదన్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. వారు మాట్లాడుతూ రూ.4 వేలు వేతనం పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 49ను ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. రూ.2 వేలు మాత్రమే ఇవ్వడంతో కుటుంబ పోషణ సక్రమంగా జరగడం లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు రమణయాదవ్, ప్రధాన కార్యదర్శి చలపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రవక్త బోధనలు.. శాంతికి ప్రతిరూపాలు

మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి సందేశాన్ని ముస్లిం సోదరులు పాటించి శాంతి, అహింసను పాటించాలని మత గురువులు సూచించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రత, సోదర భావానికి ప్రతీకలుగా నిలవాలన్నారు. రామసముద్రంలో గురువారం రాత్రి జరిగిన దువా (ప్రత్యేక ప్రార్థనలు)తో ఇస్తిమా ముగిసింది. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ మొదలైన రాష్ట్రాలకు చెందిన ముస్లింలు ఇస్తిమాకు హాజరయ్యారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొని పర్యవేక్షించారు. - న్యూస్‌టుడే, రామసముద్రం

జాతీయ స్థాయి పోటీల్లో పతకాల పంట

పతకాలు సాధించిన విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సైకె మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో మదనపల్లె విద్యార్థులు సత్తా చాటినట్లు సైకె ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఛైర్మన్ ఇస్మాయిల్, కార్యదర్శి ఇబ్రహీం, మదనపల్లె మాస్టర్ ఖాదర్ బాషా తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన 26వ జాతీయ స్థాయి పోటీల్లో 15 స్వర్ణాలు, 6 రజతాలు, 16 కాంస్య పతకాలు గెలిచారన్నారు. షణ్ముక, నితీష్, కుషల్‌సాయి, సాత్విక, సాయిహర్షిత, శైలజ, హర్షిత యశశ్విని, జ్ఞానేష్, రెడ్డి కావ్య, అయాన్, చరిత్‌సాయి, రంజిత్, లిఖిత్, గాయత్రి, భాగ్యశ్రీ, జుబేర్, మజహర్‌ను అభినందించారు.

జనార్దన్‌రావు ఆదేశాలతో నకిలీ లేబుళ్లు, సీసాల సరఫరా

వాంగ్మూలం ఇచ్చిన నిందితులు

ఈనాడు, అన్నమయ్య, ములకలచెరువు, న్యూస్‌టుడే: నకిలీ మద్యం తయారీ అని తెలిసే నకిలీ లేబుళ్లు, ప్లాస్టిక్ సీసాలు సరఫరా చేసినట్లు ఎక్సైజ్ అధికారులకు నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. గురువారం రెండో రోజు మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో నిందితులను ఉన్నతాధికారులు విచారించారు. జనార్దన్‌రావు ఆదేశాలతో నకిలీ లేబుళ్లను ఇబ్రహీంపట్నం, ములకలచెరువు కేంద్రాలకు సరఫరా చేశామని ఏ16 నక్కిరేకంటి రవి, ప్లాస్టిక్ సీసాలు అందజేసినట్లు ఏ23గా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి వాంగ్మూలం ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో జనార్దన్‌రావు ఆదుకున్నట్లు రవి తెలిపారు. కస్టడీ అనంతరం నిందితులను మదనపల్లె ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేసి తంబళ్లపల్లె కోర్టులో హాజరుపరిచారు. అక్కడి నుంచి మదనపల్లె సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 27 మందిని ఎక్సైజ్ పోలీసులు కస్టడీకి తీసుకుని విచారించారు. జయచంద్రారెడ్డి, ఆయన బావమరిది గిరిధర్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

● 41 గ్రామాల్లో చెత్తసేకరణపై అసంతృప్తి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు చేపడతామని డీపీవో రాధమ్మ హెచ్చరించారు. గురువారం డీడీవో కార్యాలయంలో జిల్లా స్థాయి పంచాయతీ అధికారులతో సమీక్షించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలోని బొనమాల, రామనాయక్‌తండా, తిమ్మాపురం, నల్లగుట్టపల్లెతాండ, రెడ్డివారిపల్లెల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదని సర్వేలో తెలిసిందన్నారు. మరో 36 గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని, ఇక్కడ సిబ్బందికి కలకడలో శిక్షణ ఇస్తామన్నారు. పన్ను వసూళ్లలో రాయచోటి డివిజన్ వెనుక బడిందన్నారు. సచివాలయాల పర్యవేక్షణాధికారి లక్ష్మీపతి, డీడీవో అమర్‌నాథ్‌రెడ్డి, డీఎల్‌పీవో నాగరాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

LAND FOR SALE

Factory Land with Shed, 50,000 Sq.Ft. (220x230 Ft) NH-440, Yerraguntla-Proddatur link Road, Hanumanguti. Price: Rs.350/Sq.Ft. Ct: 9444191414.

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE

WALK-IN INTERVIEW

SALES OFFICER

Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry

Location: Cuddapah
#42-362-5, 2nd Floor, Sainath Square, Bhagyanagar COlony, Chinnachowk, Kadapa - 516002 AP
Subramanyam Narra 9866577754

Location: Madanapalli
Door No: 15-6-1, CTM Road, Revenue Ward No.15, Madanapally - 517325
Jeripothula Gangaraju 9177937204

Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాయచోటి
• రాయచోటి • పీలేరు

నాలుగేళ్లు.. రైతు ఆశలపై నీళ్లు

నిలిచిన అగ్రి ల్యాబ్ నిర్మాణం

ఏఎంసీలో అసంపూర్తిగా అగ్రి ల్యాబ్

పీలేరు, న్యూస్‌టుడే: రైతులకు ఉపయుక్తంగా పీలేరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నాలుగేళ్ల కిందట ప్రారంభించిన అగ్రి ల్యాబ్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. దీంతో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. వైకాపా హయాంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించాలని అగ్రి ల్యాబ్‌ను మంజూరు చేశారు. స్థానిక వ్యవసాయ కార్యాలయానికి అనుబంధంగా కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో మార్కెట్‌లో విక్రయిస్తున్న ఎరువులు, విత్తనాల నాణ్యత పరీక్షిస్తారు. రైతులను డీలర్లు మోసం చేసే పరిస్థితి ఉండదు. ఇన్ని ప్రయోజనాలున్న ల్యాబ్ నిర్మాణం పూర్తి చేయడంలో జాప్యం జరుగుతోంది. పీలేరులో ల్యాబ్ లేనందున విజిలెన్స్ దాడుల్లో పట్టుబడ్డ ఎరువులు, విత్తనాలను సైతం ఇతర ప్రాంతాల్లోని ల్యాబ్‌లకు తీసుకెళ్తున్నారు. దీనిపై వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు రమణారావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తంబళ్లపల్లె, మదనపల్లె, రాయచోటి ప్రాంతాల్లో ల్యాబ్‌లు పూర్తయి.. రైతులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయశాఖ సమీక్షల్లో పీలేరు ల్యాబ్ విషయం ప్రస్తావిస్తున్నా పూర్తి కావడంలేదని తెలిపారు.

సహకార ఉద్యోగుల దీక్షకు సంఘీభావం

రిలే దీక్షలకు మద్దతు ప్రకటిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేత

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: నాలుగు రోజులుగా రిలే దీక్షలు చేపడుతున్న సహకార సంఘాల ఉద్యోగులకు పలువురు సంఘీభావం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు మండెం సుధీర్ కుమార్ మద్దతు పలికారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘాల యూనియన్ రాష్ట్ర నాయకులు సాబ్జాన్, ఆంజనేయులు, రెడ్డెప్పరెడ్డి, సహకార సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

సహజ వనరులు వినియోగించుకోవాలి

డ్రమ్ సీడ్ విధానాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: ఎరువుల తయారీకి రైతులు అందుబాటులో ఉన్న సహజ వనరులు వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వగళ్లలో వర్మీ కంపోస్టు యూనిట్, తిమ్మాపురంలో డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనాలు వేయడాన్ని ఆయన పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఆవుపేడ, వానపాములతో ఎరువు తయారు చేసుకోవాలని సూచించారు. డ్రమ్ సీడర్‌తో వరి విత్తనాలు వేస్తే ఖర్చు తగ్గుతుందని తెలిపారు. 12 కిలోల వరి విత్తనాలతో ఎకరా సాగు చేయవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి మాధవి, వ్యవసాయ విస్తరణాధికారిణి అనిత, రైతులు పాల్గొన్నారు.

నేడు భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి రాక

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, నోడల్ అధికారి బాలమురుగన్ శుక్రవారం పీలేరు మండలాన్ని సందర్శిస్తారని పీలేరు ఏడీఏ వైవీ రమణరావు గురువారం తెలిపారు. గూడరేవుపల్లెలోని ఉద్యాన, వ్యవసాయ క్షేత్రాలు పరిశీలించి రైతులతో మాట్లాడతారన్నారు.

పేరుకే పర్యాటకం.. మౌలిక వసతులు కనం

అసహనం వ్యక్తం చేస్తున్న సందర్శకులు

వెలిగల్లు ఉద్యానంలో పర్యాటకుల సందడి

గాలివీడు, న్యూస్‌టుడే: రాయచోటి-కదిరి ప్రధాన మార్గం గాలివీడు మండల కేంద్రానికి సమీపంలోని వెలిగల్లు జలాశయం పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందింది. జలకళ, ఉద్యానవనం, గండిమడుగు క్షేత్రం మరో రెండు కి.మీ. దూరంలోని సౌర విద్యుత్తు ప్లాంటు, పరిసర ప్రకృతి అందాలు తిలకించేందుకు ఇదే అనువైన ప్రదేశం. ఏడాది పొడవునా నీళ్లుండే జలాశయం కావడంతో సందర్శకుల తాకిడి అధికంగానే ఉంటోంది. జలాశయం కట్టపై కదిరి రోడ్డు వెళ్లడంతో రవాణాకు అనుకూలం. నేరుగా సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు, సందర్శకులు, పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. ఇటీవల విజ్ఞాన యాత్రల కోసం విద్యార్థులు వచ్చి సందడి చేస్తున్నారు.

ఇవీ సమస్యలు: పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన ప్రదేశాల్లో సందర్శకులకు కనీస సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత జలాశయం అధికారులది. ఏటా గుత్తేదారుకు బాధ్యతలు అప్పజెబుతున్నారు. ఆదాయం ఏటా రూ.లక్షల్లో వస్తోంది. కానీ ఇక్కడ ఒక్కటంటే ఒక్క సదుపాయం కూడా లేదు. చీకటి పడితే దీపాలు వెలగవు. మంచినీరు ఏర్పాటు చేయడం లేదు. వృద్ధులు, మహిళలు కూర్చునేందుకు అనువైన వసతి లేదు. చినుకు పడితే నిలువునా తడిసి పోవాల్సిందే. ఉద్యానవనంలో ఒక మరుగుదొడ్డి నిర్మించారు. వేసవి సెలవులు, పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం లేదు.

ఇలా చేస్తే ప్రయోజనం

ఉద్యానవనం, పరిసర ప్రాంతాల్లో సేదతీరేందుకు అనువుగా నిర్మాణాలు ఉండాలి. వర్షానికి తడవకుండా షెడ్లు సిద్ధం చేయాలి. సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలి. తాగునీటివసతి కల్పించాలి. పార్కులో సౌర విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలి. వీటి పర్యవేక్షణకు సిబ్బందిని కేటాయించాలి. జలాశయంలో బోటు షికారు ఏర్పాటు చేయాలి. అల్పాహారం, భోజనం లభించే ఏర్పాట్లు చేపట్టాలి. పర్యాటక అభివృద్ధికి పంపిన దస్త్రం ప్రభుత్వ పరిశీలనలో ఉందని వెలిగల్లు జలాశయం ఇంజినీర్లు తెలిపారు.

నిర్మాణాలు అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

స్పందనకు వందనం

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడులోని చక్కావాండ్లపల్లె ఎంపీపీ పాఠశాల ఆవరణలో ప్రైవేటు వ్యక్తులు చేపడుతున్న నిర్మాణాలను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. 'ఈనాడు'లో గురువారం 'సంజాయిషీతో సరి.. కానరాని దారి' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో ఎంఈవో పిల్లి నాగరాజు, హెచ్ఎం మహమ్మద్ గౌస్ నిర్మాణదారులపై తహసీల్దారు భాగ్యలతకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పాఠశాల వద్ద జరుగుతున్న కట్టడాలను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. భూ పత్రాలు తేవాలని, అప్పటి వరకు నిర్మాణాలు తలపెట్టకూడదని హెచ్చరించారు.

త్యాగరాజస్వామి జయంత్యుత్సవాల్లో నాయీబ్రాహ్మణులు

వైభవంగా త్యాగరాజస్వామి జయంత్యుత్సవాలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: స్థానిక మర్రిపాడు రోడ్డులోని త్యాగరాజస్వామి ఆలయంలో గురువారం నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి విశేష పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన వాయిద్య, నాదస్వర పోటీలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కుమారస్వామి, వైస్‌ప్రెసిడెంట్ రాజగోపాల్, కార్యదర్శి మురళి, సభ్యులు రామాంజులు, సుబ్రహ్మణ్యం, నవీన్, చిన్ని, శంకర, వేణుగోపాల్, నాగరాజు, ఆదినారాయణ, శ్రీనివాసులు, గౌతమ్, రమణ, గణేష్, రెడ్డెప్ప, భక్తులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులపై ప్రభుత్వ రాజముద్ర

పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, న్యూస్‌టుడే: రైతులకు వారి భూములపై భరోసా కల్పించేలా ప్రభుత్వ రాజముద్ర క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను కూటమి ప్రభుత్వం ఇస్తోందని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం కలికిరి మండలం టి.చండ్రావారిపల్లెలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరిట చీకటి చట్టం అమలు చేసి పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపై వారి ఫొటోలు ముద్రించి, ప్రభుత్వ కార్యాలయాలపై వైకాపా రంగులు వేసుకుని ఇష్టానుసారం రూ.వందల కోట్ల ప్రభుత్వ ధనం కొల్లగొట్టారని తెలిపారు. దీనివల్ల రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జంగమ సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు షాబుద్దీన్, సర్పంచి జాఫర్, ఎంపీడీవో సహ్యరాం పాషా, తహసీల్దార్ హరికుమార్, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్, మార్కెట్ ఛైర్మన్ మాలతి, మండల మాజీ అధ్యక్షుడు నిజాముద్దీన్, వీఆర్వోలు వెంకట్రమణ, శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ● **గుర్రంకొండ:** రామాపురంలో తహసీల్దార్ పజీకుమార్, **చిన్నమండెం:** బోనమలలో తహసీల్దార్ నరసింహులు, తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డెప్ప; **గాలివీడు:** ప్యారంపల్లెలో తహసీల్దారు భాగ్యలత పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ: పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు సింగిల్ విండో అధ్యక్షుడు యల్లెల రెడ్డెప్పరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వైద్యసేవలు పొందుతున్న ఆయన్ను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి గురువారం పరామర్శించారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు.

కలగా మారిన వంతెన

వంతెనకు నోచుకోని హంద్రీ-నీవా కాలువ

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మేడికుర్తి క్రాస్ నుంచి సొరకాయలపేటకు వెళ్లే మార్గంలో హంద్రీ-నీవా కాలువపై వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోయింది. వాల్మీకిపురం మండలం మార్కెట్ యార్డు నుంచి జర్రావారిపల్లె, అయ్యవారిపల్లె, పారేరేవుపల్లె, కలికిరి మండలం మేడికుర్తి, మేడికుర్తి క్రాస్, కోటాల, మూరేవాండ్లపల్లె, మున్సోళ్లపల్లె తదితర ప్రాంతాల మీదుగా కేవీపల్లె మండలానికి వెళ్లేందుకు ఈ రహదారి కీలకం. రెండు దశాబ్దాల క్రితం రహదారి నిర్మాణం చేపట్టారు. ఇదే మార్గంలో అడవిపల్లె ప్రాజెక్టు నుంచి వచ్చే హంద్రీ-నీవా కాలువను తవ్వారు. దీనిపై వంతెన నిర్మించకపోవడంతో వాహనాల రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పంచాయతీ భవనాలకు నిధుల మంజూరు

మాట్లాడుతున్న నాగేశ్వర్‌నాయుడు

సంబేపల్లె, న్యూస్‌టుడే: సంబేపల్లె మండలంలోని మూడు పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ కుదురి నాగేశ్వర్ నాయుడు తెలిపారు. గురువారం ఆయన సంబేపల్లెలో మాట్లాడుతూ పీఎన్ కాలనీ, ఆదవి కమ్మపల్లె, సదిపిరివాండ్లపల్లె పంచాయతీలకు రూ.32 లక్షలు చొప్పున రూ.96 లక్షలు నిధులు కేటాయించారన్నారు. ఈ గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి స్థలాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్థలం కేటాయించిన వెంటనే నిర్మాణాలు చేపడతామన్నారు.

సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు

సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకుందాం

ప్యారంపల్లె (వాల్మీకిపురం), న్యూస్‌టుడే: అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రధానోపాధ్యాయుడు బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని ప్యారంపల్లె ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కార్యక్రమంతో పాటు విద్యార్థులకు ముగ్గులు, సంప్రదాయ దుస్తుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకట్రామయ్య, పాఠశాల ఛైర్మన్ అనిల్, వైస్ ఛైర్మన్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనం నడిపిన బాలుడు
తండ్రి లైసెన్సు రద్దు చేసిన రవాణా శాఖ

రాయచోటి: బాలుడు ద్విచక్ర వాహనం నడపడంతో అతని తండ్రి లైసెన్సును రవాణా శాఖ అధికారులు రద్దు చేసినట్లు పట్టణ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. నవంబరు 30న 16 ఏళ్ల బాలుడు మరో ఇద్దరిని ద్విచక్ర వాహనంలో కూర్చోబెట్టుకుని నడుపుతూ పోలీసులకు పట్టుపడ్డారన్నారు. అప్పట్లో కేసు నమోదు చేసి రవాణాశాఖ అధికారులకు కేసు వివరాలు పంపామన్నారు. బాలుడికి వాహనం ఇచ్చిన తండ్రి లైసెన్సును రద్దు చేశారన్నారు. ఆరు నెలల పాటు సస్పెన్షన్ పీరియడ్ విధించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల బారిన పడి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

14 మండలాలతో జిల్లా ఏర్పాటు చేయాలి

నిరసన దీక్షల్లో పాల్గొన్న ప్రజలు

రాయచోటి గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: చుట్టుపక్కల ఉన్న 14 మండలాలతో రాయచోటి కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ మన్సూర్ అలీఖాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్ష గురువారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వెనకబడిన రాయచోటి అభివృద్ధి చెందాలంటే జిల్లా కేంద్రం చేయాలన్నారు. ● బంగ్లా సర్కిల్, అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద ఏర్పాటు చేసిన నిరసన శిబిరాలకు ప్రజలు, ప్రజాసంఘాల నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద శిబిరంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం, న్యాయవాది నాగముని మాట్లాడుతూ నాలుగేళ్ల కిందట అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేసి అభివృద్ధి చెందుతున్న క్రమంలో జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు తరలించి రాయచోటికి తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

సాహసం చేస్తేనే చదువు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల వద్ద విద్యార్థులు ప్రమాదకర రీతిలో ఆటోపైకి ఎక్కి తమ స్కూల్ బ్యాగులను తీసుకుంటున్నారు. నలుగురు పట్టే ఈ ఆటోలో సుమారు 12 మంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చారు. డ్రైవరు సీటుకు ఇరువైపులా, కడ్డీలపైన కూర్చోవాల్సి వస్తోంది. వీరి పుస్తకాల సంచులను డ్రైవరు ఆటో పైభాగంలో ఉంచి.. పాఠశాల వద్దకు వచ్చిన తర్వాత విద్యార్థులతోనే వాటిని తీయిస్తున్నాడు. జారిపడితే ఏమిటనే విషయాన్ని పట్టించుకోవడం లేదు. పోలీసులు, రవాణా శాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

కుక్కలున్నాయ్.. పిక్కలు జాగ్రత్త!

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు పట్టణ పరిధిలో వీధి కుక్కల బెడద పెరిగిపోతోంది. ఎటు చూసినా గుంపులుగా చేరి కనిపించడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి 9 గంటలు దాటితే వీధుల్లో శునకాలు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులను తరుముతూ, పాదచారులపై దాడికి తెగబడుతున్నాయి. పంచాయతీ అధికార, పాలక వర్గాలు వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సూచిక పనిచేయక.. నీటి వృథా

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలో ఎస్ఎన్ కాలనీలోని ఓవర్ హెడ్ ట్యాంకు నీటి పరిమితిని సూచించే సూచిక పనిచేయడం లేదు. దీంతో ట్యాంకు నిండినా తెలియకపోవడంతో వేల లీటర్ల నీరు వృథా అవుతోంది. సిబ్బంది ఈ సూచికను కట్టెతో జరుపుతూ అవస్థలు పడుతున్నారు. తుప్పుపట్టడంతో సూచిక పనిచేయడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి సూచికకు మరమ్మతు చేసి నీటి వృథా అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యానం.. ఆహ్లాదం మాయం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రజలకు ఆహ్లాదం పంచాల్సిన ఉద్యానం మూతపడింది. నాటిన మొక్కలు ఎండిపోయాయి. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ప్రధాన ద్వారానికి తాళం వేశారు. 2019లో ఉపాధి హామీ నిధులు రూ.4.51 లక్షలతో లక్కిరెడ్డిపల్లెలోని మండల కార్యాలయాల ఎదురుగా దీన్ని నిర్మించారు. విశాల మైదానంలో పూలచెట్లు పెంచారు. ప్రజలు కూర్చొనే సౌకర్యం కల్పించారు. కొద్దిరోజుల తర్వాత మూతవేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించి ఉద్యానాన్ని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రెడ్డెయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా గ్రామ పంచాయతీ అధికారితో మాట్లాడి ఉద్యానంలో సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

పేదల సేవలో భాగస్వాములు కావాలి

మణికంఠగిరి (రాయచోటి), న్యూస్‌టుడే: దాతలు పేదల సేవలో భాగస్వాములు కావాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. పట్టణంలోని సుద్దలోళ్లపల్లి రోడ్డులో మణికంఠగిరి కొండపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. సేవా దృక్పథంతో పేదలు, చిన్నారులను ఆదుకోవడమే నిజమైన భక్తి అని తెలిపారు. పోలీసుశాఖ ప్రజల భద్రతతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వామి అవుతుందని వివరించారు. కార్యక్రమంలో గురుస్వాములు వి.బయారెడ్డి, బసిరెడ్డి, సురేష్, సొసైటీ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, పట్టణ సీఐ బి.వి.చలపతి, ట్రాఫిక్ సీఐ కుళాయప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోడ పత్రిక వద్ద పోలీసు అధికారులు

నో హెల్మెట్.. నో పెట్రోల్

ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణకు హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ సీఐ కుళాయప్ప తెలిపారు. గురువారం పట్టణంలోని పెట్రోల్ స్టేషన్ల వద్ద నో హెల్మెట్.. నో పెట్రోల్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. రహదారి ప్రమాదాల్లో 70 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు పెట్రోల్ బంకుల యజమానులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. **- న్యూస్‌టుడే, రాయచోటి**

గుంతలతో గుభేల్.. ప్రయాణమంటే పరేషాన్

అధ్వాన రహదారులతో అగచాట్లు

కలికిరి, న్యూస్‌టుడే: కలికిరి- కలకడ మార్గం పలు చోట్ల గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. గుంతలతో పెద్ద వాహనాల కమాన్ కట్టలు విరిగిపోతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడినా.. మరమ్మతులకు నోచుకోలేదు. ఈ విషయాన్ని మండల పరిషత్తు సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకపోయింది. ● కలికిరి-కలకడ ప్రధాన రహదారి మహల్ బస్టాపు, పోస్టాఫీసు ప్రాంతాల్లో లోతైన గుంతలు పడి ఇబ్బందికరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. ● గుండ్లూరు కాలనీ బస్టాపు సమీపంలోని వేగనిరోధకాల వద్ద గుంతలు పడటంతో వాహనాలు అదుపుతప్పుతున్నాయి. ● కలికిరి క్రాస్ రోడ్డు నుంచి బస్టాండుకు వెళ్లే మార్గంలో లోతైన గోతులతో పాదచారులు కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. తరచూ బస్సులు ఈ మార్గం నుంచే బస్టాండుకు వెళ్లి తిరిగి రావాల్సి ఉంది. కమాన్ కట్టలు విరిగిపోతాయనే భయంతో బస్సు చోదకులు క్రాస్ నుంచే వెనుతిరుగుతున్నారు. ● కలికిరి మండల కార్యాలయం ఎదురుగా లోతైన గుంత ఏర్పడి ఇబ్బందికరంగా వాహనదారులు ప్రయాణం సాగిస్తున్నారు. ● కలికిరి ఆర్టీసీ బస్టాండు ప్రధాన ద్వారం ముందున్న ప్రధాన రహదారిపై అడుక్కో గుంత పడటంతో పలువురు ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు ఉన్నాయి.

ప్రభుత్వానికి నివేదించాం : కలకడ-కలికిరి ప్రధాన రహదారి మార్గంలో మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం.
- సురేష్‌నాయక్, ఆర్అండ్‌బీ, డీఈ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: చౌటపల్లె పంచాయతీ రాయచోటి- వేంపల్లె రహదారిలోని రవీంద్రనగర్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లా వెంకటరమణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. నాగేంద్ర అనే వ్యక్తి పని నిమిత్తం లక్కిరెడ్డిపల్లెకు వచ్చి పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తుండగా రవీంద్రనగర్ వద్ద రోడ్డు పక్కన నడుస్తూ వెళ్తున్న జిల్లా వెంకటరమణను ఢీకొన్నాడు. ఈ ఘటనలో గాయపడిన వెంకటరమణను స్థానికులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కడప సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎస్సై శోభ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని ఆర్టీసీ డ్రైవర్‌కు..

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణం మదనపల్లె రింగ్ రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రవీంద్రారెడ్డి అనే ఆర్టీసీ డ్రైవరు తీవ్రంగా గాయపడ్డారు. విధులు ముగించుకొని చిన్నమండెం మండలం మల్లూరుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రింగ్ రోడ్ కూడలిలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొందని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన రవీంద్రారెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామని వారు తెలిపారు.

డైట్ అధ్యాపకుడిగా పదోన్నతి

పీలేరు, పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు మండలం ఎనుములవారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డికి ఉపాధ్యాయ విద్య(డైట్) కళాశాల అధ్యాపకుడిగా పదోన్నతి లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయనకు పాఠశాల బోధన సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. ఉపాధ్యాయులు రమేష్, శ్రీధర్‌బాబు, ఉదయశ్రీ, పుష్పలత, సెల్వి, నుసరత్ పాల్గొన్నారు.

నాటుకోళ్లు పంపిణీ చేస్తున్న తెదేపా నేతలు, అధికారులు

మహిళా సమాఖ్యలకు నాటుకోళ్లు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: నాటుకోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని మండల తెదేపా అధ్యక్షుడు నాయిని జగదీష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని 28 మహిళా సమాఖ్యలకు వంద యూనిట్ల నాటుకోడి పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రజని, వెలుగు సమాఖ్య సీసీలు, సంఘమిత్రలు, తెదేపా నేతలు తారక, రంజిత్, నౌషాద్, మురళి, తారక, తన్వీర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ గెలిచి చరిత్ర తిరగరాయాలి

మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికల్లో మళ్లీ తెదేపా గెలిచి చరిత్ర సృష్టించేలా పార్టీ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృషి చేయాలని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచించారని రాజంపేట పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అమరావతిలో జరిగిన పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో లోకేశ్ దిశానిర్దేశం చేశారన్నారు. పార్టీలో అందరికీ ఒకే అజెండా కావాలన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి నామినేటెడ్ పదవులు కట్టబెట్టామని లోకేశ్ తెలియజేశారన్నారు. జిల్లాలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు వర్గ వైషమ్యాలు పక్కన పెట్టి ఒకే గొడుగు కింద పని చేసి పార్టీని ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

వెంకటేశ్వర్ (పాతచిత్రం)

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు పీలేరు ఎస్ఐ లోకేశ్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. పీలేరు మండలం ముడుపులవేముల పంచాయతీ ఠాణా వడ్డిపల్లెకు చెందిన వెంకటేశ్వర్(25) ద్విచక్ర వాహనంలో బుధవారం రాత్రి ఠాణా వడ్డిపల్లె సమీపం యల్లంపల్లె మలుపు వద్ద స్వగ్రామానికి వెళ్తుండగా ఎదురుగా మట్టి లోడుతో వచ్చిన టిప్పర్ ఢీకొని వెళ్లిపోయింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన వెంకటేశ్వర్‌ను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. ఆయనకు భార్య, పదేళ్లలోపు ముగ్గురు కుమారులు న్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

(c) eenadu

క్యాలెండర్లు చూపుతున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

కాలమానిని ఆవిష్కరణ

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను పుంగనూరులోని బసవ రాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈవోలు నటరాజ రెడ్డి, రెడ్డెన్నశెట్టి గురువారం ఆవిష్కరించారు. గౌరవాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై న్యాయమైన పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. నాయకులు శ్రీరాములురెడ్డి, లక్ష్మణకుమార్‌రెడ్డి, దేవకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
మదనపల్లె పట్టణం: 80085 74611
పీలేరు గ్రామీణం: 80085 74958
పుంగనూరు: 80085 74622

? పురపాలక పరిధిలోని నక్కబండలో వీధి దీపాలు వెలగడం లేదు. ప్రధాన వీధులు సైతం చీకట్లో ఉంటున్నాయి. **- రమేష్** ✦ దీపాలు బాగు చేస్తాం. అవసరమైతే కొత్తవి వేస్తాం. **- మహేష్, డీఈఈ - న్యూస్‌టుడే, పుంగనూరు**

? పెద్దఉప్పరపల్లె మసీదు వీధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- స్థానికులు** ✦ కాలువలు శుభ్రం చేయిస్తాం. **- జగదీష్, కార్యదర్శి - సోమల**

? చిప్పిలేపల్లెలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగలేదు. సంక్రాంతికైనా వెలిగేలా చూడాలి. **- గ్రామస్థులు** ✦ రెండు రోజుల్లో దీపాలు ఏర్పాటు చేస్తాం. **- లోకేశ్, కార్యదర్శి - చౌడేపల్లె**

ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని పర్యవేక్షకులను డిపో మేనేజరు ఎం.వి.రమణారెడ్డి ఆదేశించారు. గురువారం పర్యవేక్షకులతో సమావేశమయ్యారు. దత్తత తీసుకున్న బస్సుల ఆదాయం పెంచడంలో పర్యవేక్షకుల పాత్ర కీలకమన్నారు. రోజూ ఆయా మార్గాల్లో ఆదాయ పరిస్థితులు పరిశీలించాలన్నారు. బస్సులు కండీషన్‌లో ఉండేలా చూడాలని ఇంజినీరు రవిని ఆదేశించారు. బస్సులు సక్రమంగా నిలపడం లేదని ఫిర్యాదులు వస్తున్నట్లు చెప్పారు. పర్యవేక్షకులు వాలేనాయక్, రమణ, విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలపై నిఘా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో ఇళ్ల మధ్య, రహదారులపై గాలి పటాలు ఎగురవేయొద్దని బి.కొత్తకోట సీఐ గోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. గాలిపటాలకు ప్రమాదకరమైన దారాలను వినియోగించొద్దని కోరారు. పెద్దల సమక్షంలోచిన్నారులు భోగి మంటలు వేసుకోవాలన్నారు. కోడి పందేలు, జూదం మొదలైన అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టామన్నారు.

స్వచ్ఛత పాటిద్దాం.. ర్యాంకులు సాధిద్దాం

రామారావు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లెను స్వచ్ఛ పురపాలికగా మార్చేందుకు అధికారులు వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వచ్ఛ కార్పొరేషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని అంశాల్లో లక్ష్యాలు చేరుకునేలా కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు.

చెత్త సేకరణ, నిర్వహణపై దృష్టి..

మదనపల్లె పట్టణాన్ని చెత్తరహితంగా మార్చడమే లక్ష్యంగా అధికారులు ముందుకు వెళ్తున్నారు. చెత్త సేకరణతో పాటు నిర్వహణను చేపట్టి సంపదను సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి యార్డుకు తరలించడంతో పాటు సెగ్రిగేషన్ చేస్తున్నారు. తడి చెత్త నుంచి ఎరువును తయారు చేస్తున్నారు. పురపాలికలో 80 శాతం పైగా ఇంటింటి చెత్త సేకరణ పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోజుకు 65 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు.

బహిరంగ మలవిసర్జన నిర్మూలన..

బహిరంగ మలవిసర్జనపైనా అధికారులు దృష్టి పెట్టారు. పట్టణంలో ప్రస్తుతం 6 సామూహిక మరుగుదొడ్లు ఉన్నాయి. తాజాగా మరో ఆరు నిర్మాణాలకు ప్రతిపాదించారు. పట్టణంలో 135 మైక్రో ప్యాకెట్లు ఏర్పాటు చేసి ఒక్కో దాని పరిధిలో 300 నుంచి 350 ఇళ్లను కేటాయించి చెత్త సేకరిస్తున్నారు. ప్లాస్టిక్ సంచులు సేకరించి రెడ్యూస్ రీసైక్లింగ్, రీయూజ్ (ఆర్‌ఆర్‌ఆర్) కేంద్రానికి తరలిస్తున్నారు. మెటల్ రికవరీ సెంటర్‌కు ప్లాస్టిక్ వ్యర్థాలు తరలిస్తున్నారు. కిచెన్ గార్డెన్స్ నిర్వహణ, లెగసీ వేస్ట్ ట్రీట్‌మెంటు మొదలైన కార్యక్రమాలు చేస్తున్నారు.

పట్టణం సుందరీకరణ..

పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రధాన కూడళ్లలో స్వచ్ఛతాహీ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ హితం, జాతీయ నాయకులు, జంతువులు, చెత్త నిర్వహణ అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ బొమ్మలు వేయించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం, అంబేడ్కర్ కూడలి, పురపాలకసంఘం కార్యాలయం, బెంగళూరు బస్టాండు, బీటీ కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలను అందంగా తీర్చిదిద్దారు. ఈసారి ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల జాబితాలో మదనపల్లె సత్తా చాటేలా చూస్తున్నట్లు కమిషనర్ ప్రమీల తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలకు ఆదేశం

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేసి నకిలీ విక్రయాలపై చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆదేశించారు. గురువారం ఎంపీపీ రెడ్డెమ్మ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులు చంద్ర, కొందరు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ.. కొందరు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే స్పందించి మాట్లాడారు. రెవెన్యూకు సంబంధించి 1బీ, మ్యుటేషన్ చేసేందుకు వీఆర్వోలు ఇబ్బంది పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ప్రక్షాళన చేయాలన్నారు. పాశం వారిపల్లె, కొండామర్రిపల్లె, సీటీఎంలో శ్మశాన వాటికలు పరిశీలించి స్థలం కేటాయించాలన్నారు. రీ సర్వేలో తప్పులు లేకుండా చూడాలన్నారు. పోలీసు శాఖ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎంపీడీవో తాజ్‌మస్రూర్, డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్‌నాయక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ ఆదాయం రూ.6.37 లక్షలు

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కల్యాణ వెంకటరమణ ఆలయంలో గురువారం హుండీ ఆదాయం లెక్కించారు. రూ.6,37,059 కానుకల రూపంలో సమకూరాయని ఆలయ ఇన్‌స్పెక్టరు కృష్ణమూర్తి తెలిపారు. గోవిందరాజస్వామి అనుబంధ ఆలయాల సూపరింటెండెంట్ నాగేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు వారాలుగా నీటి కష్టాలు

సదుం ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న తాగునీటి శుద్ధి కేంద్రం మూతపడింది. రెండు వారాలుగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు ప్లాంట్‌లకు వెళ్లి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. పాడైన కేంద్రాన్ని బాగు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. విషయం పంచాయతీ కార్యదర్శి చలపతి వద్ద ప్రస్తావించగా.. పరికరాలు పాడవడంతో సమస్య తలెత్తిందని, రెండు రోజుల్లో పునరుద్ధరణ చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, సదుం

ఇది యూరియా.. వరుస

చౌడేపల్లె మండలంలోని లద్దిగం ఆర్‌ఎస్‌కేలో కొండయ్యగారిపల్లె, 29ఏ.చింతమాకులపల్లె, పుదిపట్ల, లద్దిగం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఒకేచోట నాలుగు పంచాయతీలకు పంపిణీ చేయడంతో రైతులు భారీగా తరలివచ్చారు. వరుసలు కట్టి ఎదురుచూశారు. మండలంలో 182 టన్నుల యూరియా అందజేసినట్లు వ్యవసాయాధికారి మోహన్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, చౌడేపల్లె

సేవలు.. మందులు అక్కడే!

పుంగనూరు మండలంలోని ముడిపాపనపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులో ఓ వైపు రోగులు, మరో వైపు మందుల నిల్వలు ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ గదిలోనే సమావేశాలు సైతం నిర్వహిస్తున్నారు. దీనికి తోడు ఓ వైద్యుడు ఇక్కడే అవుట్ పేషెంట్లకు చికిత్స అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో రెండు భవనాలు నిర్మించాలని రోగులు, బంధువులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

సర్వేలేనా.. సమస్యలు వినరా?

చౌడేపల్లె మండలంలోని కాగతి సచివాలయంలో గురువారం ఉదయం 11.50 గంటలకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. రేషన్ కార్డుల్లో మార్పులు, విద్యుత్తు మీటరు కోసం వచ్చిన లబ్ధిదారులు నిరాశగా వెళ్లిపోయారు. అయిదు మంది ఉండాల్సిన చోట ఒక్కరూ లేరని వాపోయారు. కార్యదర్శి మొగిలిరెడ్డి వద్ద ప్రస్తావించగా.. ఒకరు కమిషనర్ మీటింగ్, మిగిలిన వారు సర్వేలకు వెళ్లారన్నారు. – న్యూస్‌టుడే, చౌడేపల్లె

మట్టి దిబ్బలతో అవస్థలు

పుంగనూరు పట్టణ పరిధిలోని తోపుమఠం వద్ద రోడ్డుపై మట్టి వేస్తున్నారు. ముంబయి- చెన్నై జాతీయ రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలు భారీగా ఉంటున్నాయి. మట్టి దిబ్బలతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో మరింత సమస్యగా మారిందని వాహన చోదకులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

ప్రజల రక్షణకు ప్రాధాన్యం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు చర్యలు చేపట్టాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర ఆదేశించారు. పెద్దతిప్పసముద్రం ఠాణాను గురువారం తనిఖీ చేశారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించాలన్నారు. బొమ్మకపల్లె, నవాబుకోట ప్రాంతాలను డ్రోన్ కెమెరాలతో పరిశీలించారు. సీఐ వెంకటేశులు, ఎస్సై పరమేశునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో అబ్దుల్ షకూర్, ఎంపీపీ రాధ

కొత్త భవనాలకు రూ.48 లక్షల మంజూరు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని బి.కొత్తకోట ఎంపీడీవో అబ్దుల్ షకూర్ పేర్కొన్నారు. ఎంపీపీ రాధమ్మ అధ్యక్షతన గురువారం మండల సమావేశం నిర్వహించారు. రీసర్వేలో తప్పులు సరిదిద్దుతామని, ఆక్రమణలపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆర్ఐ వీరాంజనేయులు తెలిపారు. శిథిలమైన కొత్త వుడియం, శెట్టిపల్లె, రెడ్డివారిపల్లె పాఠశాలల భవనాలు కూల్చేసి కొత్తవి నిర్మించడానికి రూ.48 లక్షలు మంజూరైనట్లు ఎంఈవో ఆర్.శేఖర్ తెలిపారు. విద్యుత్తు సమస్యల పరిష్కారానికి రూ.15 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని ఏఈ శ్రీనివాసులురెడ్డి చెప్పారు. వైద్యుడు మహమ్మద్ ఎజ్దానీ, ఏవో చంద్రశేఖర్, ఏపీవో వెంకటేష్, ఉపఎంపీపీ ఖాదర్‌వలీ, సింగిల్‌విండో అధ్యక్షుడు నారాయణ, సీడీపీవో భాగ్యమ్మ, జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర పాల్గొన్నారు.

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాళెం గ్రామ పంచాయతీ కోటపల్లె గ్రామ సమీపంలో పంట పొలాలపై బుధవారం రాత్రి ఒంటరి ఏనుగు దాడి చేసి విధ్వంసం సృష్టించింది. రైతులు మురళి, మహేష్, నరేష్‌కు చెందిన తోటల్లోని మామిడి చెట్ల కొమ్మలను విరిచేసింది. రైతు మురళి సాగు చేస్తున్న పశుగ్రాసంను పూర్తిగా తినేసింది. ఒంటరి ఏనుగును దూరంగా తరలించాలని రైతులు కోరుతున్నారు.

రైతుకు కన్నీళ్లు.. దళారులకు కాసులు

పుంగనూరు, న్యూస్‌టుడే: పంట పండించేందుకు రైతన్న రూ.వేలల్లో పెట్టుబడులు పెడుతున్నారు. కానీ గిట్టుబాటు ధర లేక వ్యాపారులు, దళారుల ముందు చేతులు జోడించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. తక్కువ ధరకే వారు దోచేసున్నారు. ఆదాయం రాకపోగా పెట్టుబడులు కూడా చేతికి అందని దుస్థితి. దీనికి తోడు రైతు బజార్లు లేకపోవడంతో రైతులు వ్యాపారులు, దళారులను ఆశ్రయించక తప్పని పరిస్థితి.

కమీషన్ సొమ్ము పక్కనపెడితే ధరల విషయంలో తేడాలు వస్తున్నాయి. దీంతో రైతన్న ఆవేదన వర్ణణాతీతం. నష్టాల్లో మునిగిపోతున్నారు. ధర పలికినప్పుడే కాదు లేని సమయాల్లోనూ దళారుల్లో మార్పు రావడం లేదు. పచ్చి మిర్చి, టమాట, క్యారెట్ ధరలు ఓ మాదిరగా ఉన్నాయి. మిగిలిన కూరగాయల ధరలు భారీగా తగ్గిపోయాయి. పొరుగు జిల్లాలు, రాష్ట్రాల్లో ఉత్పత్తులు రావడంతో పాటు అధిక విస్తీర్ణంలో సాగు చేయడంతో వినియోగం కంటే దిగుబడులు అధికంగా వస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు.

ఇవీ ధరల వివరాలు..

ప్రస్తుతం పుంగనూరు, మదనపల్లె, బి.కొత్తకోట మార్కెట్లలో పచ్చిమిర్చి కిలో రూ.35 నుంచి రూ.40 ఉంది. టమాట కిలో రూ.30- 40. క్యారెట్ రూ.35 నుంచి రూ.40 వరకు పలుకుతోంది. రైతుల వద్ద కిలో బీర రూ.30, వంగ రూ.20, బీన్స్ రూ.20, బంగాళాదుంప రూ.20, ముల్లంగి రూ.10, కాకర రూ.30 పలుకుతున్నాయి. దీంతో రైతన్నలు గగ్గోలు పెడుతున్నారు. నెల రోజుల క్రితం ధరలకు ప్రస్తుత ధరలకు కిలోపై రూ.10నుంచి రూ.20 వరకు తగ్గాయని దిగులు పడుతున్నారు. వరి, వేరుసెనగ వంటి పంటలు గిట్టుబాటు కావడంలేదని కూరగాయలు సాగు చేస్తున్నా.. నష్టాలు వస్తున్నాయని వాపోతున్నారు. కోతకు వచ్చిన సమయంలో ధరలు లేక అప్పులు మిగులుతున్నాయని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

సీజనల్ కూరగాయలు రావడంతో

సాధారణంగా ఖరీఫ్‌లో మెట్ట ప్రాంతాల్లో వేరుసెనగ సాగుచేసే పొలంలో కంది, ఆనప, అలసంద, పెసర్లు విత్తడం పరిపాటి. ఈ ఏడాది పంట పూర్తయిన టమాట తోటల్లో కూడా వీటిని సాగు చేశారు. వినియోగదారులు సైతం సీజనల్ కూరగాయలైన ఆనప, అలసందపై దృష్టి మరల్చారు. ఈ కూరగాయలు పల్లెల్లో ఎక్కువగా లభిస్తుండడంతో ఇతర కూరగాయలపై మొగ్గు చూపడం లేదు. మరో 20రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటోందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

దుకాణాల వద్ద మట్టి తొలగింపు

స్పందనకు వందనం

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె బస్టాండు దారి ఇరుకుగా మారడంతో అధికారులు మట్టి తొలగించారు. ఈనెల 6న 'ఈనాడు'లో 'కుయ్ కుయ్.. దారిలేదోయ్' శీర్షికతో వచ్చిన వార్తపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.

రామదాసుకు పురస్కారం ఇస్తున్న నాయకులు

ఉత్తమ సేవలకు ప్రశంసలు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిన శ్రీ సరస్వతి పాఠశాల కరస్పాండెంట్ రామదాసు సేవలను గుర్తించి కామధేను పురస్కారం అందజేశారు. తిరుపతిలో విశ్వగురు వరల్డ్ రికార్డు వారు అందించే అవార్డును తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం, జనసేన డైరెక్టర్ హరిప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయాదవ్ పాల్గొని పురస్కారం ప్రదానం చేశారు.

చేపల చెరువుల వేలం

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలంలోని గోపిదిన్నె పంచాయతీలో చేపల పెంపకానికి వేలం పాటల ద్వారా రూ.2.17 లక్షల ఆదాయం సమకూరినట్లు కార్యదర్శి నాగపద్మజ తెలిపారు. సర్పంచి సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మారుతికుమార్, కూటమి నాయకుల ఆధ్వర్యంలో 4 చెరువుల వేలం నిర్వహించారు.

కొండామారిపల్లెలో 104 సేవలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ప్రజలు 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని రీజనల్ మేనేజర్ ఎన్.ఎస్.ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని కొండామారిపల్లెలో శిబిరం నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. డీఎం ప్రవీణ్‌కుమార్, సీహెచ్‌సీ వైద్యురాలు ఝాన్సీలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

పుంగనూరు: ప్రభుత్వ ఆర్థిక సాయం గురించి లబ్ధిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా గృహ నిర్మాణశాఖ పీడీ రమేష్‌రెడ్డి అన్నారు. పుంగనూరు డీఈ కార్యాలయంలో డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. పనులు జరిగిన వెంటనే బిల్లులు మంజూరయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో 24 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీఈ దీనదయాల్‌రాజు, ఏఈలు ఉన్నారు.

సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ

వివరాలు ఆరా తీస్తున్న కమిషనర్ ప్రమీల

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలోని నెహ్రూబజార్‌లో తాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం నిర్వహణపై కమిషనర్ ప్రమీల క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలువలు శుభ్రం చేయించాలని పారిశుద్ధ్య విభాగం అధికారులకు సూచించారు. డీఈఈ శ్రావణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఏఈ రవీంద్రనాయక్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో రియల్టర్ మృతి

రెడ్డెప్ప (పాతచిత్రం)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో రియల్టర్ మృతి చెందిన ఘటన కురబలకోట మండలంలో గురువారం చోటు చేసుకుంది. సీటీఎం గ్రామానికి చెందిన రెడ్డెప్ప (52) టైల్స్ కొనుగోలు చేసేందుకు మదనపల్లె వెళ్లారు. తిరిగి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా మదనపల్లె నుంచి అంగళ్లు వైపు వేగంగా వెళ్తున్న బొలేరో ఢీకొంది. తీవ్రగాయాలైన ఆయనను స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేశారు. రెడ్డెప్పకు భార్య ప్రభావతి, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. మదనపల్లె పట్టణానికి చెందిన మహబూబ్‌బాషా 2రోజుల క్రితం మక్కా యాత్ర నుంచి వచ్చారు. సంబంధిత ప్రసాదం ఇచ్చేందుకు కురబలకోట మండలంలోని అంగళ్లులో ఉన్న బంధువుల ఇంటికి బయలుదేరారు. ఇదే సమయంలో మాలేపాడుకు చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి పనిమీద వెళ్తుండగా వారి వాహనాలు ఢీకొని ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాషా పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రిఫర్ చేశారు.

గోదాంలో చోరీకి యత్నం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోటలోని పీటీఎం రోడ్డులో ఉన్న హార్సిలీహిల్స్ రైతు ఉత్పత్తిదారుల సంఘం గోదాంలో బుధవారం రాత్రి కొందరు చోరీకి యత్నించారు. భవనం పైనున్న రేకులను తొలగించి లోపలికి ప్రవేశించారు. ఎరువుల బస్తాలు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. కానీ వీలు లేకపోవడంతో వెళ్లిపోయారు. ఘటనపై ఎఫ్‌పీవో సీఈవో కవిత, డైరెక్టర్లు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు.

బైపాస్ రోడ్డులో కారు బోల్తా

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: రేణిగుంట మండలం గాజులమండ్యానికి చెందిన సాయికృష్ణ, శశికుమార్, చరణ్, జగదీష్ అనంతపురం కారులో వెళ్లారు. తిరిగి వస్తుండగా గురువారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో మదనపల్లె బైపాస్‌రోడ్డులో బోల్తా పడింది. ఎవరికీ గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.

రూ.29 లక్షలతో హెల్త్‌కేర్ భవన నిర్మాణం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. నియోజకవర్గంలోని సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మదనపల్లె మండలం టేకులపాళెంకు చెందిన మంగమ్మకు చికిత్స కోసం స్విమ్స్‌లో రూ.6 లక్షలు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు విన్నవించగా, ముఖ్యమంత్రికి లేఖ రాసి బాధితురాలికి ప్రభుత్వం నుంచి ఎల్‌ఓసీ అందేలా కృషి చేశారు. రూ.29 లక్షల అంచనా వ్యయంతో ఇసుకనూతిపల్లెలో మంజూరైన హెల్త్‌కేర్ సెంటర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.

మదనపల్లె బస్టాండును విస్తరించాలి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆర్టీసీని మరింత పటిష్ఠం చేసేందుకు యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్‌వలీ కృషి చేయాలని ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సి.ఎ.బాబు, పి.శ్రీనివాసులు, ఎన్.వి.కుమార్, ఈశ్వరయ్య, సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆయనను గురువారం కలిసి సమస్యలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీశక్తి పథకం అమలు చేశాక రద్దీ పెరిగి, బస్సులు, సిబ్బంది కొరత ఏర్పడిందని తెలిపారు. మదనపల్లె బస్టాండు విస్తరణ గురించి ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

12న సార్వత్రిక సమ్మె

మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. గురువారం కార్మికులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, నాలుగు లేబరు కోడ్‌ల ఉపసంహరణ, రైతుల సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ చట్టం పేరు పునరుద్ధరణపై సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. ఏఐటీయూసీ కార్యదర్శులు సురేష్‌కుమార్, ముబారక్, తిరుమల, జిల్లా సమితి సభ్యులు దేవా, గంగాధర్, హరి తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో మండలాభివృద్ధి

సోమల, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, పీఏసీసీ ఛైర్మన్ శివశంకర్ పేర్కొన్నారు. గురువారం సోమలలో మండల సమావేశం నిర్వహించారు. మండలానికి వచ్చిన నిధులు, వినియోగం గురించి ఎంపీడీవో ప్రసాద్ వివరించారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణరెడ్డి తెలిపారు. ఉప ఎంపీపీలు ప్రభాకర్, సయ్యద్ బాషా, ఏవో సుధాకర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరయ్య

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న కోఆపరేటివ్ బ్యాంకు సంఘం నాయకులు

సదుం, న్యూస్‌టుడే: ప్రాథమిక సహకార సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బ్యాంకు ఎదుట సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పే వరకు పోరాటం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు రమణయ్య, శ్రీధర్, పట్టాభి, చిన్నరెడ్డప్ప, మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో నష్టాలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా బాలికలు అనారోగ్యం బారిన పడతారని ముదివేడు ఎస్సై మధురామచంద్రుడు అన్నారు. గురువారం కురబలకోట మండలం అంగళ్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, శక్తి యాప్, సైబర్ నేరాల గురించి వివరించారు. సభ్యులు మునికుమార్‌నాయక్, వీణాకుమారి, మణికంఠ, సుబ్బమ్మ, హెచ్ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై దృష్టి

రామసముద్రం: గ్రామీణ ఉపాధిహామీ పథకంలో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని డ్వామా పీడీ వెంకటరత్నం సూచించారు. రామసముద్రం మండలంలోని మానేవారిపల్లె, అరికెల, రామసముద్రంలో గురువారం పర్యటించారు. జీరామ్‌జీ పనులను పరిశీలించారు. కూలీల బకాయిలు, సామగ్రి బిల్లులు చెల్లించనున్నట్లు తెలిపారు. అపోహలకు గురికాకుండా పనుల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో మాధవి, జేఈ రెడ్డీశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge
O.S.No.231/2019

Plaintiff: O.V.Srinivasulu
Defendants: E.Srinivasulu and Others
To
D16: Muthakana Chinnappa Reddy, S/o Sidda Reddy, Dubbigani Palle, H/o Kothavari Palle, Madanapalle Mandal
D17: Muthakana Sidda Reddy, S/o Muthakana Vema Reddy, Dubbigani Palle, H/o Kothavari Palle, Madanapalle Mandal
D18: Gowni Ganga Raju, S/o Gowni Krishnappa, Goudasani vari Palle, H/o Dubbigani Palle, Kothavari Palle, Madanapalle Mandal

పై దావాలో మీరు హాజరు అయి మీ అభ్యంతరములు తెలుపుకొనుటకుగాను 21.01.2026 వాయిదా ఉన్నది. కావున సదరు వాయిదాకు మీరు రాజశ్రీ హైకోర్టు నందు మీ సమక్షంలోగానీ మీ పరం వకీలు ద్వారా గాని అభ్యంతరములు 10.30 గంటలకు హాజరు అయి తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షంగా తీర్మానించబడును. అని ఇందుమూలముగా తెలుపుచున్నాము.

"By Order of the Court"
S.VIJAYA KUMAR, B.Com., LL.B
RADHIKA S. M.Sc., LL.B
Advocates, Madanapalle

(c) eenadu

ఎడ్ల బండి నడుపుతున్న విద్యార్థినులు

సంక్రాంతి వచ్చె.. సంబరాలు తెచ్చె

బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఎడ్ల బండ్లు నడిపి, భోగి మంటలు వేసి విద్యార్థినులు సందడి చేశారు. నృత్యాలతో హోరెత్తించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండగ ప్రతీకగా నిలుస్తుందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాస రావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బాపట్ల

యువతుల నృత్యం

ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక

నిజాంపట్నం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా నిజాంపట్నం పోర్టులో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు పోర్టు కన్జర్వేటర్ మూర్తి తెలిపారు. జాలర్లు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఆయన ఆదేశించారు.

కదలని దస్త్రం.. తరగని రుణం

ఎఫ్‌డీఆర్ పనులు చేసి బిల్లులకు ఎదురుచూపు

బాపట్ల, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావానికి భారీ వర్షాలు కురిసి వరద పోటెత్తింది. సాగు, మురుగు కాలువల కట్టలు కొట్టుకుపోయాయి. జలవనరుల శాఖాధికారులు అత్యవసరంగా వరద నష్ట పునరుద్ధరణ(ఎఫ్‌డీఆర్) పనులు చేపట్టి కాలువలకు మరమ్మతులు చేయించారు. అప్పులు చేసి పనులు చేపట్టిన నీటి సంఘాలు, డీసీల అధ్యక్షులు బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు.

కొట్టుకుపోయిన కాలువల గట్లు.. గత అక్టోబరు 27 నుంచి 30వ తేదీ వరకు మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. వరద తీవ్రతకు పర్చూరు, ఆలేరు, మొండి, సాకి, నల్లమడ వాగులకు గండ్లుపడ్డాయి. కొమ్మమూరు, ఇతర కాలువల గట్లు కొట్టుకు పోయాయి. పొలాల్లో ఆరడుగుల మేర నీరు నిలిచి వరి పైరు కుళ్లిపోయింది. సుమారు 35 వేల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లింది. కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి జలవనరుల రంగానికి జరిగిన నష్టాన్ని పరిశీలించింది. జల వనరుల విధ్వంసంతో సంభవించిన నష్టం వివరాల నివేదికను అధికారులు ఆ బృందానికి అందజేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం అందాల్సి ఉంది.

కొమ్మమూరు కాలువ గండిని ఇసుక బస్తాలతో పూడ్చారిలా..

రూ.8 కోట్లతో పనులు

తుపాను అనంతరం మిగిలిన పంటల్ని కాపాడుకోవడానికి, కొత్త పంటల సాగుకు వీలుగా కాలువలకు ఎఫ్‌డీఆర్ కింద రూ.8 కోట్ల విలువైన 123 పనులు చేపట్టారు. కొమ్మమూరు కాలువకు పడిన వందకు పైగా గండ్లను పూడ్చించారు. నల్లమడ వాగు కట్టలను బలోపేతం చేశారు. ఇందుకు నీటి సంఘాల వారు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు. వడ్డీలు పెరుగు తుండటంతో ఆందోళన చెందుతున్నారు.

❖ ఎఫ్‌డీఆర్ పనుల తాలూకా వివరాలతో నివేదిక రూపొందించి ఎస్ఈ ద్వారా ఈఎన్‌సీకి పంపించారు. ఈఎన్‌సీ నుంచి దస్త్రం ప్రభుత్వానికి చేరడంలో జాప్యం చోటుచేసుకుంటోంది. ప్రభుత్వం నుంచి అనుమతి వస్తేనే నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంది. నీటి సంఘాలకు బిల్లుల నగదు అందుతుంది. ఈ విషయమై జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం దృష్టికి తీసుకెళ్లగా ఎఫ్‌డీఆర్ పనుల అనుమతి దస్త్రం ప్రభుత్వానికి చేరిందన్నారు. త్వరలో బిల్లుల చెల్లింపు ప్రక్రియ చేపడతామని తెలిపారు.

ఈ-పంట నమోదు ఇక పక్కా!

రైతుల సమ్మతితో పారదర్శకంగా ప్రక్రియ

రైతుల సమక్షంలో వారి సమ్మతితోనే రబీలో ఈ-పంట నమోదు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ-పంట యాప్‌ను అన్నదాతలకు ప్రయోజనకరంగా ఉండేలా నవీకరించింది. గతంలో ఈ-పంట నమోదు పక్కాగా జరిగేది కాదు. లక్ష్యం ఎక్కువ ఉంటే రైతు సేవా కేంద్రాల్లో కూర్చొనే సాగు వివరాల్ని సిబ్బంది నమోదు చేసేవారు. ఫలితంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఉండేది.

యాప్‌లో పంట వివరాలు నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

బాపట్ల, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

రైతు చరవాణికి ఏ రోజు సాగు వివరాలు నమోదు చేస్తారనే సందేశాన్ని పంపిస్తున్నారు. నమోదుకు నిర్దేశించిన రోజు మరో సందేశం వెళ్తుంది. ఈ-పంట నమోదు పూర్తయ్యాక.. ప్రక్రియ పూర్తయినట్లు ఎస్ఎంఎస్ వస్తుంది. ఈ-పంట వెబ్‌లింక్ లేదా క్యూఆర్ కోడ్‌తో వ్యవసాయ, ఉద్యాన శాఖల సిబ్బంది ఏ పంటలు సాగవుతున్నట్లు నమోదు చేశారో రైతులు సులువుగా తెలుసుకోవచ్చు.

❖ పంట ఉత్పత్తుల విక్రయంతో పాటు బీమా వర్తింపు, విపత్తులు, వర్షాలు, వరదల వేళ ఈ-పంట వివరాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రామాణికంగా తీసుకుంటున్నాయి.

❖ రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది పొలాలకు వెళ్లి ఈ-పంట నమోదు చేస్తున్నారు. వారు పొలాలకు రాని పరిస్థితి ఉంటే ఆర్ఎస్‌కేలో వివరాల్ని తెలియజేస్తే నేరుగా సిబ్బంది అన్నదాతల వద్దకు వచ్చేలా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.

❖ జిల్లాలో రబీలో సాధారణ సాగు **విస్తీర్ణం:** 2.38 లక్షల ఎకరాలు

❖ ఇప్పటి వరకు సాగులోకి **వచ్చింది:** 1.88 లక్షల ఎకరాలు

❖ ఈ-పంట నమోదుకు గుర్తించిన **ల్యాండ్ పార్శిల్స్:** 7,94,017

❖ ఇప్పటి వరకు నమోదైన **ల్యాండ్ పార్శిల్స్:** 37,630

❖ జిల్లాలో రబీలో మొక్కజొన్న, జొన్న, వరి, మినుములు, పెసర, శనగ, వేరుశనగ తదితర పంటలు సాగు చేస్తున్నారు. రైతులంతా ఈ-పంటలో సాగు వివరాలు నమోదు చేయించుకోవాలని ఇన్‌ఛార్జి డీఏవో అన్నపూర్ణ సూచించారు.

వంద లింకుల్లో సగమే మిగిలాయ్!

చినగంజాం, న్యూస్‌టుడే: రహదారిని ఆక్రమించి రొయ్యల చెరువులు తవ్వేశారు. పిల్లలమడ్డు నుంచి పల్లెపాలెం వెళ్లే తారురోడ్డు వరకు వంద లింకుల మట్టి దారి ఉంది. ఇది సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల పొడవు ఉంటుంది. దాదాపు 20 ఏళ్ల కిందట మట్టి రోడ్డు వేశారు. దీనికి రెండువైపులా గతంలో ఉప్పు కొఠారులుండేవి. ప్రస్తుతం వీటిని రొయ్యల చెరువులుగా మార్చుస్తున్నారు. ఈ నేపథ్యంలో రహదారిని ఆక్రమించి చెరువులు తవ్వి పెద్ద కట్టలు వేస్తున్నారు. ఆక్రమణలతో వంద లింకుల దారి సగమే మిగిలింది. గతంలో వంద లింకులు ఉన్నపుడు రెండు పెద్ద వాహనాలు (ఉప్పు లారీలు) ఒక సారి వెళ్లేవి. ప్రస్తుతం ఒకటి వెళ్లడమూ కష్టం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిని ఆక్రమించి చెరువులు తవ్వుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని కర్షకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్ జె.ప్రభాకరరావును వివరణ కోరగా.. పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

అడగలేడని.. అడ్డుకోలేడని..

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, అమరావతి

ఆలయ బ్యాంకు ఖాతాల నుంచి అక్రమంగా నగదు డ్రా

అమరేశ్వరాలయం

పంచారామ క్షేత్రం అమరావతిలో వివిధ రూపాల్లో వచ్చే ఆదాయాన్ని కొందరు అధికారులు స్వాహా చేస్తున్నారు. జమాఖర్చుల పేరిట ఆలయ బ్యాంకు ఖాతాల్లోని నిధుల్ని వాడేస్తున్నారు. ఇప్పుడు ఏకంగా ఆలయ ఖాతాల నుంచి అక్రమంగా నగదు డ్రా చేస్తున్నారనే ఆరోపణ గుప్పుమంటోంది. ధర్మకర్తల మండలి సమావేశంలో సభ్యులు ప్రశ్నిస్తే.. మీకు ఆ అధికారం లేదని దాటవేస్తున్నారు. కార్తిక మాసం సందర్భంగా ఆలయంలో వివిధ పనుల నిమిత్తం చేపట్టిన టెండర్లలో గోల్‌మాల్ జరిగినట్లు తెలిసింది. పాలు, పూలదండల సరఫరా, టెంట్లు, క్యూలైన్ల నిర్వహణ, లైటింగ్ వంటి టెండర్లలో అవకతవకలు చోటు చేసుకున్నాయి. టెండరు ఇచ్చిన దానికంటే అదనంగా నిధులు డ్రా చేశారు. క్యూలైన్ల నిర్వహణకు సంబంధించి రూ.60 వేలకు టెండరు దాఖలు కాగా.. గుత్తేదారు ఖాతాకు ఆలయ సొమ్మును రూ.5,13,335 బదిలీ చేశారు. ఇలా వివిధ పనులకు సంబంధించి రూ.10 లక్షల వరకు పక్కదారి పట్టించినట్లు ఆలయ ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. లడ్డూ తయారీలోనూ అక్రమం వెలుగు చూసింది. లడ్డూ పరిమాణం కూడా తగ్గింది.

● ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా.. రికార్డుల్లో నమోదు చేయకుండా ఆలయంలో ప్రవేట హుండీలు ఏర్పాటు చేసి.. వాటిలోని నగదు కాజేస్తున్నారని తెలుస్తోంది.

పాలనలో మూడో వ్యక్తి ప్రమేయం.. వైకాపా హయాంలో ఆలయంలో పనిచేసిన ఓ సీనియర్ ఉద్యోగి ప్రస్తుతం ఆలయ వ్యవహారాలను చక్కబెడుతున్నారు. విజయవాడకు చెందిన ఆయన వద్దే అధికారులు ఆలయ రికార్డులు ఉంచి జమాఖర్చులు నమోదు చేయిస్తున్నారని తెలుస్తోంది. ఆలయంలో జరగాల్సిన పాలన వ్యవహారాల్ని విజయవాడ కేంద్రంగా ఆ ఉద్యోగి నిర్వహిస్తున్నారు. ఇందుకు ఆలయ అధికారికి చెందిన బంధువు సహకరిస్తున్నారని తెలుస్తోంది.

చీరాలలో మంగళగిరి చీరలు

జాండ్రపేట, రామకృష్ణాపురం, ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే

చీర నేస్తున్న కార్మికుడు

చేనేతకు నిలయమైన చీరాల ప్రాంతంలో మంగళగిరి చీరలు జీవం పోసుకుంటున్నాయి. నేయడం సులభంగా ఉండటంతో పాటు మార్కెటింగ్ అవకాశాలు లభిస్తుండటంతో వ్యాపారులు వీటివైపే మొగ్గు చూపుతున్నారు. కరోనా కాలంలో ఇవి చీరాల ప్రాంతానికి పరిచయం కాగా.. ప్రస్తుతం జాండ్రపేట, రామకృష్ణాపురం, ఈపూరుపాలెం, దేశాయిపేట, పందిళ్లపల్లి తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నారు. మంగళగిరి చీరలకు భౌగోళిక గుర్తింపు ఉంది. చీరాల కుప్పడం, సిల్క్ చీరలతో పోలిస్తే వీటిని నేయడం చాలా సులభం. పైగా ఆకర్షణీయంగా ఉండటంతో ఇక్కడి వ్యాపారులు వీటిపై దృష్టి పెట్టి కార్మికులతో నేయిస్తున్నారు. మంగళగిరి చీరల్లో కాటన్, కోన్, పట్టు అని మూడు రకాలుంటాయి. పది రోజుల్లో ఒక బారు (అయిదు చీరలు) నేస్తే రూ.4 వేల వరకు మజూరీ ఇస్తున్నారు. మార్కెట్లో వీటి ధర రూ.1800 నుంచి రూ.మూడు వేలవరకు పలుకుతుంది. అదే చీరాల కుప్పడం, సిల్క్ చీరలు నేయాలంటే కొంత శ్రమతో కూడుకుని ఉంటుంది. మంచి నైపుణ్యం అవసరం. మార్కెట్లో వీటి ధర రూ.5 వేల నుంచి రూ.పది వేలకు పైగా ఉంటుంది. ఈ కారణంగా ఇటీవల వ్యాపారులు వీటి ఉత్పత్తి వైపే మొగ్గు చూపుతున్నారు. కొందరు దరఖాస్తు పెట్టి కోన్ పట్టు సొంతంగా కొని.. నేస్తూ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు లభిస్తుండటంతో మధ్యతరగతి మహిళలు వీటిని కొనుగోలుచేస్తున్నారు. కొంత కాలంగా మంగళగిరి చీరలు నేస్తున్నానని, వీటితో పని దొరుకుతుందని ఈపూరుపాలెంకి చెందిన కార్మికుడు సాయిబాబా తెలిపారు.

రుచుల విందు... కళారూపాల పసందు

ఒడిశా హస్తకళ వస్తువుల వివరాలు తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఈనాడు, అమరావతి: భిన్నత్వంలో ఏకత్వం మెరిసింది. వేదికగా నిలిచిన గుంటూరు మురిసింది. కశ్మీరు మొదలు కేరళ వరకు విభిన్న రుచుల సమ్మేళనం నోరూరిస్తోంది.. హస్తకళా సౌరభం గుబాళిస్తోంది.. గుంటూరు నగర శివారులో ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజారు- సరస్-2026 గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 18 వరకు కొనసాగుతుంది. తొలిరోజే వేలాదిగా వచ్చిన సందర్శకులతో కిటకిటలాడింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డ్వాక్రా, మెప్మా మహిళల చేతుల్లో రూపుదిద్దుకున్న ఉత్పత్తులు, వివిధ రకాల సామగ్రి, ఆయా ప్రాంతాల్లో బహుళ ప్రాచుర్యం పొందిన వంటకాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. సాయంత్రం వేళ వివిధ రాష్ట్రాల కళాకారుల సంప్రదాయ నృత్యాలు వైవిధ్య భారతాన్ని కళ్లకు కట్టినట్టు చూపించాయి. వందలాది దుకాణాలు.. ఎటు చూసినా జన సందోహంతో ప్రాంగణమంతా కళకళలాడుతోంది. వివిధ భాషల వారితో మాట్లాడుతూ. అక్కడ వారి ఆహారపు అలవాట్లు, సంస్కృతులను అడిగి తెలుసుకుంటున్నారు. నచ్చిన వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.

ఆకట్టుకుంటున్న సరస్

వెదురుతో చేసిన కళారూపం

● డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించారు. ప్రతి స్టాల్ వద్దకెళ్లి వారు తయారు చేసిన ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి విక్రయానికి అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహమేమిటో అడిగారు. మహిళలు సంతోషంగా ఇచ్చిన బహుమతులు స్వీకరించారు. స్టాళ్ల నిర్వాహకుల వినతి మేరకు వారితో ఫొటోలు దిగారు.

ఫుడ్ మేళాను తిలకిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు

శూన్య ఖాతాలు

ఏం చేద్దాం?

భూ రికార్డుల దిద్దుబాటుకు రెవెన్యూ శాఖ కసరత్తు

నరసరావుపేట, న్యూస్‌టుడే

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని ఓ గ్రామంలో వెయ్యి ఎకరాలకు పైబడి భూమి ఉంటే రైతు ఖాతాలు 700 ఎకరాలకే ఉన్నాయి. మిగిలిన 300 ఎకరాలకు పైబడి భూమికి పట్టాదారులు ఎవరనే ప్రశ్న ఉదయించింది. అందులో ప్రభుత్వ భూములతోపాటు నిషేధిత భూములు ఉన్నాయి. పట్టా భూముల వరకు గుర్తించి.. వాటికి ఖాతాలు ఇవ్వాలని గతంలో పనిచేసిన ఉన్నతాధికారులు ఆదేశిస్తే క్షేత్రస్థాయి సిబ్బంది ఒకే రైతుకు నాలుగైదు ఖాతా నంబర్లు ఇచ్చారు. తీరా ఆ ఖాతాల్లో భూమి ఉందా అని చూస్తే సెంటు కూడా లేదు. ఇలాగే ఖాతా ఇవ్వకుండా శూన్య నంబరుపై భూముల వివరాలు నమోదుచేశారు. ఇలాంటి వాటిని ప్రస్తుతం నిశితంగా పరిశీలిస్తున్నారు.

రెవెన్యూ శాఖలో ఏళ్ల తరబడిగా పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో రికార్డుల నిర్వహణపరంగా ఉన్న లోటుపాట్లను సరిదిద్దుతోంది. ఖాతాలున్నా భూములు లేనివి.. భూములు ఉండి ఖాతాల సంఖ్యలు లేని వాటిని పరిశీలిస్తోంది. అధికారాల బదలాయింపులో భాగంగా తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలోనే ఖాతాల సమస్యలను పరిష్కరించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. తద్వారా పల్నాడు, బాపట్ల జిల్లాల్లో గ్రామాల వారీగా అలాంటి ఖాతాల వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారులు సేకరిస్తున్నారు. బినామీ ఖాతాలు తెరిచి ప్రభుత్వ భూములకు పాసు పుస్తకాలు సృష్టించి వాటిని బ్యాంకులు, సహకార సంఘాల్లో తనఖా పెట్టి రుణాలు తీసుకున్నవి కూడా తనిఖీలతో బహిర్గతమయ్యే అవకాశం ఉంది.

బాపట్ల జిల్లాలో ఇలా.. ఖాతా ఉండి భూమి లేనివి 103 గ్రామాల్లో 1,480 ఎకరాలు.. భూమి ఉండి ఖాతా సరైన విధంగా లేనివి 3,702 ప్రైవేటు సర్వే నంబర్లు, మొత్తం 3,232.15 ఎకరాలు ఉన్నాయి.

కూలిన అంచు..

ఆదమరిస్తే ముంచు

మండలంలోని వెదుళ్లపల్లి కూడలి నుంచి కావూరివారిపాలెం వెళ్లే రోడ్డులో కుందేరు వంతెన శిథిలమైంది. అంచు కూలిపోయింది. చోదకులు ఆదమరిచి వాహనం నడిపితే కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. ఇటువైపు రొయ్యల కంపెనీ, హెచరీస్‌లు ఉండటంతో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. శిథిల వంతెనను తొలగించి కొత్తది నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఈఈ నళిని మాట్లాడుతూ కొత్త వంతెన నిర్మాణానికి రూ.4.77 కోట్లు మంజూరయ్యాయని, సర్వే చేసి పనులు చేపడతామని తెలిపారు. - **న్యూస్‌టుడే, బాపట్ల టౌన్**

సత్తెనపల్లి, చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే

ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా!

జన్మభూమి రుణం తీర్చుకుంటున్న ఎన్నారైలు

ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా.. నడియాడిన నేల.. ఓనమాలు దిద్దిన బడి.. జీవిత పాఠాలు నేర్పిన గ్రామాల్ని వారు మరువ లేదు. వేల మైళ్ల దూరంలో ఉంటూ ఉద్యోగాలు చేస్తూనే కాస్తంత సమయం దొరికితే పల్లెలకు వచ్చేస్తున్నారు. ఊరికి ఊపకారులుగా విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల్ని ప్రజలకు చేరువ చేస్తున్నారు. పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎన్నారైల చొరవతో ఎన్నో గ్రామాల రూపురేఖలు మారాయి. ఒకరి నుంచి మరొకరు స్ఫూర్తి పొంది ప్రవాస భారతీయ కుటుంబాలు గ్రామాల్ని అభివృద్ధి చేస్తున్నాయి. నేడు ప్రవాస భారతీయ దినోత్సవం సందర్భంగా ఎన్నారైల సేవలను పరికిస్తే..

చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో ప్రవాస భారతీయ దంపతులు మొరసా సుబ్బారావు, సునీత తమ సొంత నిధులు రూ.40 లక్షలు వెచ్చించి కళ్యాణ మండపం నిర్మించారు. ఇక్కడ ఉచితంగా వివాహాలు, శుభకార్యాలు చేసుకోచ్చు. గ్రామంలో రూ.10 లక్షలతో పోలేరమ్మతల్లి ఆలయం నిర్మించారు. ఇదే మండలంలోని గోపాలంవారిపాలెం, ఈవూరివారిపాలెం, దండమూడి, నాగభైరువారిపాలెం, గోరంట్లవారిపాలెం గ్రామాల అభివృద్ధిలో ఎన్నారైలు భాగస్వాములు అయ్యారు.

ప్రవాసాంధ్రులు (ప్రభుత్వ లెక్కల ప్రకారం)	
పల్నాడు	4,054
బాపట్ల	5,248

లింగంగుంట్లలో ప్రవాస భారతీయ దంపతులు సుబ్బారావు, సునీత నిర్మించిన కల్యాణ మండపం

❖ సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని పణిదం, కండ్లగుంట, తురకపాలెం, మాదల, ఇనిమెట్ల గ్రామాల అభివృద్ధిలో ఎన్నారైలు కీలక భూమిక పోషించారు. పెదకూరపాడు, వినుకొండ, మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాల్లోని 150కి పైబడి గ్రామాలు ప్రవాస భారతీయుల సహకారంతో అభివృద్ధి చెందాయి. ప్రధానంగా పాఠశాలలకు అదనపు తరగతి గదులు, డిజిటల్ విద్య, ఆరోగ్య కేంద్రాలు, సామాజిక భవనాలు, ఆర్వో ప్లాంట్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

మ్యాచింగ్ గ్రాంట్‌తో పనులు చేపడితే..

ఎన్నారైలు 50 శాతం నిధులు సమకూరిస్తే.. మరో 50 శాతం జిల్లా పరిషత్తు నిధులు జోడించి గతంలో జన్మభూమి కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆ కార్యక్రమాన్ని అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం ఎన్నారైలను పల్లెల అభివృద్ధిలో భాగస్వామ్యుల్ని చేసేందుకు జడ్పీ మ్యాచింగ్ గ్రాంట్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.

బాపట్ల, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

అనుసరిద్దాం.. ఆసక్తి పెంచుదాం

పఠనా నైపుణ్యం.. ప్రగతికి సోపానం

బాగా చదివే పిల్లలు అన్ని విషయాల్లో ముందంజలో ఉంటారు. విజ్ఞాన సముపార్జనకు దోహదం చేసేది పఠనమే. అయిదో తరగతి చదివే విద్యార్థి రెండో తరగతి పాఠ్యాంశాల్ని చదవలేకపోతున్నాడని అసర్‌తో పాటు విద్యాశాఖ నిర్వహించిన వివిధ సర్వేల్లో వెల్లడైంది. పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు వివిధ రాష్ట్రాలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాయి. వాటిని మనమూ అందిపుచ్చుకుంటే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది.

❖ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు పాఠశాలల్లో వార్తాపత్రికల పఠనాన్ని తప్పనిసరి చేశాయి. గత నెల నుంచి అమల్లోకి కూడా వచ్చింది. ప్రతిరోజు ఉదయం పాఠశాల అసెంబ్లీలో కనీసం 10 నిమిషాల పాటు విద్యార్థులతో వార్తాపత్రికలు చదివిస్తున్నారు. తరగతుల వారీగా విద్యార్థులను విభజించి సంపాదకీయం, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, క్రీడలపై అవగాహన కల్పిస్తున్నారు. తద్వారా పఠనాసక్తితోపాటు విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు.

❖ పాఠశాలల్లో పఠనానికి ప్రాధాన్యమిచ్చేలా కేరళ ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, వార్తా పత్రికలు చదివే విద్యార్థులకు ఈ ఏడాది నుంచి గ్రేస్ మార్కులు ఇవ్వబోతోంది. ఇందుకు పాఠశాలల్లో ప్రత్యేక పీరియడ్ కేటాయించారు.

వార్తాపత్రికలు, పుస్తకాలు చదువుతున్న విద్యార్థినులు

జిల్లాలో
మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు: 1744
ఒకటి నుంచి పది తరగతుల విద్యార్థుల సంఖ్య: 1,66,511
పఠనా నైపుణ్యం ఉన్నవారు: 42 నుంచి 52 శాతం మంది

❖ తెలంగాణలో పఠనా నైపుణ్యాల పెంపునకు రోజూ అరగంట సమయం పిల్లలతో పాఠ్య, ఇతర పుస్తకాలు చదివిస్తున్నారు. పాఠ్య, కథల పుస్తకాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచారు. నా పుస్తకం.. నా కథ అనే గోడ పత్రికను విద్యార్థులతో సిద్ధం చేయిస్తున్నారు. పిల్లలు చెప్పే కథలను ప్రసారం చేసేందుకు రికార్డు చేస్తున్నారు.

మనమూ విభిన్నంగా చేద్దామా

పిల్లల్లో పఠనాసక్తిని పెంచేందుకు మన రాష్ట్రంలోనూ విభిన్న కార్యక్రమాల్ని చేపట్టాల్సిన అవసరముంది. విద్యార్థుల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలంటే పఠనా నైపుణ్యాల్ని పెంపొందించడం ఒక్కటే మార్గం. చదవడం అలవాటుగా మారితే పదో తరగతి, ఇంటర్మీడియట్‌తోపాటు అన్నిరకాల పరీక్షల్లో సులువుగా ఉత్తీర్ణులయ్యే అవకాశం ఉంటుంది.

(c) eenadu

ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు అందాలి

చీరాల అర్బన్: ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు సజావుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కొత్తపేట బైపాస్ రోడ్డులోని చీరాల మోటారు వాహనాల తనిఖీ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహన పోర్టల్, సారథి పోర్టల్ ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యాలయంలో అన్ని రకాల రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవల వివరాలు తెలిపే బోర్డు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 378 వాహనాల లైసెన్సుల పునరుద్ధరణకు ఆన్‌లైన్‌లో అర్జీలు వచ్చినా ఇంకా పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. డ్రైవింగ్ పరీక్షల కోసం ట్రాక్, సొంత భవనం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఎంవీఐ రవిశంకర్ విన్నవించారు. కార్యక్రమంలో ఆర్టీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ గోపికృష్ణ ఉన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

స్వర్ణాంధ్ర లక్ష్యాలు సాధించాలి

బాపట్ల: స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాల సాధన దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి నీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు 43 శాతం కుళాయిలు మాత్రమే ఇవ్వటంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రాధాన్యమైన తాగునీటిని అందించాలన్నారు. రహదారుల నిర్మాణ పనులు నాణ్యంగా చేపట్టాలని పేర్కొన్నారు. పీఎంశ్రీ కింద జిల్లాకు రూ. ఐదు కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు. మొత్తం 87 పనులకు గాను 28 పనులు ఎందుకు చేయలేదని అధికారులను ప్రశ్నించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. సీపీవో షాలెంరాజు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, పీడీ వెంకటేశ్వర్లు, డీఈ అరుణకుమారి పాల్గొన్నారు.

పదిలో ఆ రెండే కీలకం

పర్చూరు, కారంచేడు, యద్దనపూడి, మార్టూరు, న్యూస్‌టుడే: విద్యార్థి భవిష్యత్తుకు పది పరీక్షలు కీలకం. ఉన్నత విద్యకు దీనిలో సాధించిన మార్కులే ప్రామాణికం. పది గట్టెక్కాలంటే ఆ రెండు సబ్జెక్టులు కీలకంగా మారడంతో గతేడాది గణాంకాలు కలవరపెడుతున్నట్లుగా ఉన్నాయి. గణితం, సైన్స్ సబ్జెక్టులు.. చదివే విద్యార్థులకు సులభతరం కాగా... తరగతిలో వెనుకబడిన వారు కాస్త తడబడుతున్నారు. గతేడాది విద్యా సంవత్సరంలోని ఫలితాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో గణితం వారానికి ఎనిమిది పీరియడ్లు, సైన్సులో భౌతికశాస్త్రం ఆరు, జీవశాస్త్రం 4 పీరియడ్లు బోధిస్తున్నారు. గ్రామీణా బోధనకే ఆ సమయంలో సరిపోతోంది. రోజువారీగా 8 పీరియడ్లు కాగా 7 సబ్జెక్టుల్లో ఒక్కొక్క సబ్జెక్టుకు 45నిమిషాల కేటాయింపుతో మరో పీరియడ్‌ను ఫిజికల్ ఎడ్యుకేషన్, లైబ్రరీ, కెరీర్ గైడెన్స్ కేటాయించారు.

100 రోజుల ప్రణాళికతో మేలు

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా గతేడాది డిసెంబర్ 6వ తేదీ నుంచి 100 రోజుల ప్రణాళికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీంతో ప్రతి సబ్జెక్టుకు రెండు పీరియడ్లు కేటాయించింది. ఉదయం 8నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 4నుంచి 5గంటల వరకు మాదిరి పరీక్షలు రాస్తున్నారు. ప్రత్యేకించి గణితం, సైన్సు సబ్జెక్టులపై తరగతుల్లో బోధించిన పాఠ్యాంశాలపై సాధన చేసేలా ప్రత్యేక దృష్టి సారించారు. 100 రోజుల ప్రణాళికలో విద్యార్థులకు ఆ సమయంలో ఆ పాఠ్యాంశాలు సాధన చేయించాలనే సూచికతో కూడిన షెడ్యూలును సర్కారు అందజేసింది. దీంతో వెనుకబడిన విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదపడనుంది.

ప్రత్యేక తరగతుల్లో చదువుకుంటున్న విద్యార్థులు

2024-25 విద్యాసంవత్సరంలో

పరీక్షలకు హాజరైన విద్యార్థులు	16812
ఉత్తీర్ణులు	13586
ఉత్తీర్ణత సాధించని వారు	2595
గణితంలో అనుత్తీర్ణులు	1797
సైన్సులో "	1311
గతేడాది రాష్ట్ర పది ఫలితాల్లో జిల్లా స్థానం	12
2025-26లో పది పరీక్షలు రాసే విద్యార్థులు	15780
గతేడాది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించకుండా ఈ ఏడాది హాజరయ్యే వారు	164

ప్రత్యేక దృష్టి సారించాం: డి.శ్రీనివాస్, డీఈవో, బాపట్ల

గణితం, సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రత్యేక తరగతుల ద్వారా రోజువారీ పరీక్షలు చేపడుతున్నాం. లీప్ యాప్‌లో రోజువారీ స్లిప్ టెస్ట్‌ల్లో సాధించిన మార్కులు పొందుపరుస్తున్నాం. ఎప్పటికప్పుడు ఆ మార్కుల ఆధారంగా ఆయా పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. దీంతో గతేడాది కంటే ఈ విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తున్నాం.

క్రీడలతో ఆరోగ్యం

బాపట్ల, న్యూస్‌టుడే: క్రీడలు నూతన ఉత్తేజాన్ని కలిగించటంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి పతకాలు గెలిచారు. కలెక్టరేట్‌కు గురువారం వచ్చిన వారిని కలెక్టర్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ మాస్టర్ అథ్లెట్లు యువత స్ఫూర్తిగా తీసుకుని సాధన చేసి విజేతలుగా నిలవాలన్నారు. జాతీయ పోటీల్లో పతకాలు గెలిచిన నాగయ్య, సాంబశివరావు, శివనారాయణ, నాగరాజు, నాగారాజరెడ్డి, ప్రదీప్, మాధవరావు, శ్రీనివాసరెడ్డిలు భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి జిల్లా ప్రతిష్ఠ ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. మాస్టర్ అథ్లెట్ల సంఘం నేతలు శ్రీనివాసరెడ్డి, రామ్‌ప్రసాద్, రఘుప్రసాద్, డీఎస్డీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిహారం

బాపట్ల: రోడ్డు ప్రమాదాల్లో హిట్ అండ్ రన్ బాధితులకు పరిహారాన్ని వేగంగా అందించాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తు తెలియని వాహనాలు ఢీకొట్టిన ఘటనల్లో గాయపడ్డ బాధితులకు హిట్ అండ్ రన్ పరిహారం వర్తింపచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు పరిశీలించి పరిహారం చెల్లింపులకు జాప్యాన్ని నివారించాలని పేర్కొన్నారు. రవాణా శాఖ ద్వారా అమలవుతున్న వాహన్, సారథి సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డీటీవో పరంధామరెడ్డి, ఆర్టీవో గ్లోరియా, ఏవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

14న ఎడ్ల పందేల పోటీలు

బాపట్ల: సంక్రాంతి వేడుకల్లో భాగంగా భీమావారిపాలెం కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఎడ్ల బల ప్రదర్శన, నాటు బండి ఆకురాయి పద్ధతిలో జూనియర్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. విజేతలతో పాటు మొదటి ఎనిమిది స్థానాల్లో నిలిచిన ఎడ్ల యజమానులకు నగదు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. పాల్గొనేవారు ఈ నెల 13లోగా పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

10 నుంచి జిల్లా స్థాయి క్రికెట్..

చీరాల గ్రామీణం: ఈనెల 10వ తేదీ నుంచి 18 వరకు సంక్రాంతి సందర్భంగా ఎవ్రిడే క్రికెట్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెడ్ టెన్నిస్ క్రికెట్ పోటీలు చీరాల రామాపురం రహదారిలోని వాన్‌పిక్ కార్యాలయం పక్కనున్న మైదానంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సుజ్ఞానరావు, రవి, జోయల్, మహేంద్ర తెలిపారు.

THE GUNTUR DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD., TENALI.
Administrative Office, 2/13 Brodipet, Guntur.

NOTICE

The Guntur District Co-operative Central Bank ltd., Tenali invites sealed quotations for maintenance of Bank website. For details visit. https://www.gunturdccb.bank.in
Last Date: 16-01-2026
Sd/- Chief Executive Officer

దీపం-2 పథకాన్ని అమలు చేయండి

బాపట్ల, న్యూస్‌టుడే: దీపం-2 పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు పంపిణీని సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. అమరావతి నుంచి సీఎస్ విజయానంద్ నిర్వహించిన వీసీలతో కలెక్టరేట్లో ఆయన, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాలు, డీఆర్డీఏ, ఆర్టీసీ సేవలు మెరుగుపరచాలన్నారు. పీడీ లవన్న, డీఎస్‌వో జమీర్‌బాషా, ఆర్ఎం విమల, పరిశ్రమల శాఖ జీఎం రామకృష్ణ, డీఎల్డీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్స్‌డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ చిట్టినేని రామాంజనేయులు, తండ్రి : అమ్మయ్య, డి.నెం.7-51, సుడివారిపాలెం, నాగండ్ల గ్రామం, ఇంకొల్లు మండలం, బాపట్ల జిల్లా - 523190. వారు డిమాండ్ నోటీసు తేది.29-01-2025 ప్రకారం తేది.29-01-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.25,81,421/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.30.01.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.28-01-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు
బాపట్ల జిల్లా, ఇంకొల్లు ఎస్ఆర్ఓ, ఇంకొల్లు మండలం, సుడివారిపాలెం గ్రామ పంచాయితీ, నాగండ్ల గ్రామం శివారు, వార్డు నెం.7, సమీప డోర్ నెం.52, అసెస్మెంట్ నెం.185, సర్వే నెం.73/4లో ఉన్న 437 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ యావత్తు ఆస్తినకు హద్దులు: తూర్పు : పంచాయితీ బజారు, దక్షిణం : మండూరి వెంకటేశ్వర్లు మరియు రాఘవులు గారి ఇల్లు మరియు స్థలం, పడమర : చిట్టినేని రామాంజనేయులు గారి స్థలం, ఉత్తరం : మండూరి వెంకట్రావు గారి స్థలం మరియు ఇల్లు. పై హద్దుల మధ్య 437 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ భవనము ఉన్నది.

రిజర్వు ధర : రూ.20,50,000/- ధరావత్తు : రూ.2,05,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:09-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది: 08-01-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గైర్హాజరు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించాలని, వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలని విద్యాశాఖ ఆర్జేడీ కె.లింగేశ్వరరెడ్డి తెలిపారు. మార్టూరు ఎమ్మెస్సెన్ ఉన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో సౌకర్యాలు మెరుగుపరచాలని, తక్కువ మార్కులు సాధిస్తున్న బాలలపై ప్రత్యేక దృష్టితో బోధన సాగించాలన్నారు. నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయుల బోధించాలన్నారు. 145 మంది విద్యార్థుల గైర్హాజరుపై ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చేలా శ్రద్ధ కనబర్చాలన్నారు. పదితో పాటు 9వ తరగతి బాలల్లోనూ నైపుణ్యాలు వెలికితీయాలన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యాకానుకకు సంబంధించిన బూట్ల కొలతలను ఈనెల 9కి పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల ప్రగతి దస్త్రాలు తనకు పంపాలన్నారు. ఎంఈవో వస్రాం నాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న ఆర్జేడి లింగేశ్వరరెడ్డి, పక్కన ఎంఈవో వస్రాం నాయక్

పాఠశాల నిర్వహణపై డీఈవో మండిపాటు

ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండలం ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాల నిర్వహణపై డీఈవో శ్రీనివాసరావు మండిపడ్డారు. గురువారం ఆయన ఇతర అధికారులతో కలిసి బడిలో ఏర్పాటు చేయనున్న ఆటిజం (ప్రత్యేక అవసరాల పిల్లల విద్య వైద్య కేంద్రం) గదులను పరిశీలించారు. ముందుగా పదో తరగతి విద్యార్థులను కలిసి సమస్యలు అడిగారు. తమకు కీలకమైన ఆంగ్లం, పీఎస్ సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంతో చదువులో వెనుకబడుతున్నట్లు విద్యార్థులు వివరించారు. వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉప విద్యాశాఖాధికారి గంగాధర్‌ను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరీ అధికంగా ఉన్నట్లు ఆయన గుర్తించారు. ఈఏడాది కొందరు విద్యార్థులు ఎందుకు బడి మానుకున్నారని ప్రధానోపాధ్యాయిని హనోరాను ప్రశ్నించారు. అలాగే మధ్యాహ్న భోజనంపై అక్షింతలు వేశారు. త్వరలో విద్యాలయం నిర్వహణ మెరుగుపడేలా తగిన చర్యలు చేపడతామన్నారు. ఆటిజం గదులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఐఈఆర్టీ జిల్లా సమన్వయకర్త జ్యోతి, చీరాల ఎంఈవోలు టి.రమాదేవి, సుధారాణి, భవిత కేంద్రం సమన్వయకర్త రాజశేఖర్, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

విహార యాత్రలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారమివ్వాలి

బాపట్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల్లో విహార యాత్రలు, స్వగ్రామాలకు వెళ్లేవారు ముందుగా పోలీసులకు సమాచారమివ్వాలని కలెక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పటిష్ఠ నిఘా ఉంచుతామన్నారు. చోరీలు జరగకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. విలువైన నగదు, ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఇంటి బయట, లోపల రాత్రులు లైట్లు వేసి ఉంచాలన్నారు. పొరుగు వారికి చెప్పి వెళ్లాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఒక్క క్షణం ఏమరుపాటు కూడా తీవ్ర విషాదానికి దారితీయవచ్చని తెలిపారు.

జన్యు సవరణల సాంకేతికతతో వరి వంగడం

★ ప్రపంచంలో మొదటిసారి అభివృద్ధి

★ నెల్లూరు ఆర్ఏఆర్ఎస్‌లో ఫండింగ్ సెంటర్

వినుకొండ, న్యూస్‌టుడే: జన్యుసవరణల సాంకేతికతను వినియోగించి ప్రపంచంలో తొలిసారి వాతావరణ మార్పులను తట్టుకుని, అధిక దిగుబడులు ఇచ్చే వరి వంగడం ధాన్100 (కమల)ను ఐసీఏఆర్- ఐఐఆర్ఆర్ హైదరాబాద్‌లోని భారతీయ వరి పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిందని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు తెలిపారు. దేశంలో విస్తృతంగా సాగులో ఉన్న బీపీటీ 5204 (సాంబమసూరి) నాణ్యత తగ్గకుండా 15-25శాతం అధిక దిగుబడులతో పాటు 15-20 రోజులు ముందుస్తు పక్వానికి వస్తుందని తెలిపారు. కేంద్ర వరి రకాల విడుదల కమిటీ (సీవీఆర్‌సీ), గెజిట్ నోటిఫికేషన్ అనంతరం విత్తనాలు రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వినుకొండ వచ్చిన ఆయన గురువారం వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో విలేకర్లతో మాట్లాడారు. తమ సంస్థ ఇప్పటి వరకు 100 రకాల వరి వంగడాలు, 15 హైబ్రిడ్ రకాలను అందించిందన్నారు. ఇందులో ధాన్48 రకం మధుమేహులకు మేలు చేస్తుందని జింక్ ధాతువు 24పీపీఎం, గ్లైసెమిక్ ఇండెక్స్(జీఐ)51 ఉంటుందని చెప్పారు. డీఆర్ఆర్ ధాన్75 రకం ఎకరానికి 3-4 టన్నులు దిగుబడి వస్తుందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మార్టేరు వరిపరిశోధన కేంద్రం ఒక్కటే ఉన్నందున నెల్లూరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో తమ సంస్థ ఫండింగ్ సెంటర్ నెలకొల్పేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు ప్రసాద్‌బాబు తెలిపారు.



ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబీబీ ప్రసాద్‌బాబు

బడి బస్సులు జాగ్రత్తగా నడపాలి

బాపట్ల, న్యూస్‌టుడే: బడి బస్సులను డ్రైవర్లు జాగ్రత్తగా నడిపి విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చాలని డీఎస్పీ రామాంజనేయులు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం పాఠశాలల బస్సుల డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రహదారి భద్రతా నిబంధనల కరపత్రాలు ఆవిష్కరించారు. డీటీవో పరంధామరెడ్డి మాట్లాడుతూ మంచి ఆహార అలవాట్లు కలిగి ఉండాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని ఔషధాలు తీసుకోవాలని చెప్పారు. డీఎంహెచ్‌వో విజయమ్మ మాట్లాడుతూ డ్రైవర్లు మనసును ప్రశాంతంగా ఉంచుకుని ఏకాగ్రతతో వాహనాలు నడపాలన్నారు. ఎంవీఐ రంగారావు, వైద్యాధికారులు, పోలీసు, రవాణా శాఖాధికారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు, డీటీవో పరంధామరెడ్డి, డీఎంహెచ్‌వో విజయమ్మ

పరిశోధనలు చేసేలా ప్రోత్సాహం

బాపట్ల,న్యూస్‌టుడే: పరిశోధనలు చేసేలా అటల్ టింకరింగ్ ప్రయోగశాలల్లో విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని బీఈసీ ఐఏసీ ఉపాధ్యక్షుడు లెనిన్‌బాబు అన్నారు. విద్యారంగంలో సృజనాత్మక ఆలోచనలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలపై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఐఏసీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

ఐఏసీ కన్వీనర్ మధుకుమార్ మాట్లాడుతూ సృజనాత్మక ఆలోచనలను స్వాగతించి పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలు సాధించాలన్నారు. ఐఏసీ సమన్వయకర్త నజీర్, జిల్లా సైన్స్ అధికారి సాధిక్, బీఈఎస్ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల అపహరణలో నిందితుడి అరెస్టు

పర్చూరు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాల చోరీ కేసులో నిందితుడ్ని పర్చూరు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పర్చూరు శిక్షణ ఎస్సై పులి గోపి వివరించారు. పర్చూరు గ్రామానికి చెందిన రెండు మోటారు వాహనాలు చోరీకి గురికాగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాపట్ల డీఎస్పీ, సీఐల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేస్తుండగా బాపట్ల మండలం కొండుభొట్లవారిపాలేనికి చెందిన మార్పు ప్రేమకుమార్‌ను నిందితుడిగా గుర్తించి, గురువారం మార్కెట్ యార్డు వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. అతడి నుంచి పర్చూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల్లోని రెండు, చెరుకుపల్లి, బాపట్ల మండల పోలీస్‌స్టేషన్ల పరిధిలోని మరో రెండు కేసుల్లో రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీటి విలువ రూ.6 లక్షల ఉంటుందని, నిందితుడ్ని కోర్టుకు హాజరుపరిచామన్నారు. కేసును ఛేదించిన పర్చూరు పోలీసు సిబ్బందిని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

జిల్లా మలేరియా అధికారిగా నాగార్జున

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా మలేరియా అధికారిగా నాగార్జున నియమితులయ్యారు. మలేరియా నివారణ కార్యాలయంలో ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. డీఎంహెచ్‌వో విజయమ్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ దోమల నిర్మూలన, ప్రజారోగ్య పరిరక్షణకు అంకితభావంతో పని చేస్తానని పేర్కొన్నారు.

భార్యను హత్య చేసిన భర్తకు జీవితఖైదు

బాపట్ల, నిజాంపట్నం, (నగరం), న్యూస్‌టుడే: నిజాంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని భార్యను అతికిరాతకంగా హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ తెనాలి కోర్టు గురువారం తీర్పు ఇచ్చింది. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. నిజాంపట్నం మండలం ఆముదాలపల్లికి చెందిన నర్రా రమాదేవికి అదే గ్రామానికి చెందిన నాగరాజుతో వివాహమైంది. నాగరాజు తరచూ మద్యం తాగి భార్యతో గొడవపడేవాడు. 2022 డిసెంబరు 3న రమాదేవిని నాగరాజు కొట్టడంతో పుట్టింటికి వెళ్లింది. అదే రోజు రాత్రి భర్త కత్తితో వెళ్లి ఇంటికి తిరిగి రావాలంటూ భార్యను బలవంతం చేశాడు. ఆమె రానని చెప్పటంతో కత్తితో నరికి హత్య చేశాడు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడు నాగరాజుపై నిజాంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి అదే ఏడాది అరెస్టు చేశారు. తెనాలి 11వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో నేరం రుజువు కావడంతో నాగరాజుకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి డి.శ్రీనివాసులు తీర్పు వెలువరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు డీఎస్పీ శ్రీనివాసరావు, రేపల్లె గ్రామీణ సీఐ సురేష్‌బాబు, నిజాంపట్నం ఎస్సై తిరుపతిరావు, సిబ్బందిని ఎస్పీ ఉమామహేశ్వరరావు గురువారం అభినందించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

25 సవర్ల బంగారు ఆభరణాల చోరీపై కేసు

బాపట్ల: పట్టణంలోని పటేల్‌నగర్‌లో గోగన మానస అలియాస్ మైమున్నీసా 25 సవర్ల బంగారు ఆభరణాలు చోరీ చేసిందని సీఐ రాంబాబు తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ బ్యూటీ పార్లర్ నడుపుతున్న మానస ప్రవాసాంధ్రుల ఇంట్లో ఓణీల ఫంక్షన్ సమయంలో మేకప్ వేయడానికి వెళ్లి బంగారు ఆభరణాలు అపహరించినట్లు నంబూరి సుబ్బారావు ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. సీసీ ఫుటేజీ పరిశీలించిన తర్వాత తగిన ఆధారాలు సేకరించి నిందితురాలిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారించామన్నారు. ఆభరణాలు చోరీ చేసినట్లు అంగీకరించిందన్నారు. అనంతరం నోటీసు జారీ చేశామన్నారు. వాటిని తెచ్చి అప్పగిస్తానని చెప్పి వెళ్లిందన్నారు. తనపై పోలీసులు దాడి చేసినట్లు మానస చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మానసను రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ గురువారం పరామర్శించారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PERSONAL CLASSIFIEDS
BIRTHDAY GREETINGS
6th BIRTHDAY

చి॥ కీర్తిజ్ఞ అత్తలూరు
మా ఇంటి మహాలక్ష్మీ మా గారాలపట్టికి జన్మదిన శుభాకాంక్షలు
తాతయ్య : ఉప్పుటూరి భాస్కరరావు L.I.C ఏజెంట్ & ఛైర్మన్ క్లబ్ మెంబర్
నాయనమ్మ : హైమవతి
తండ్రి : డాక్టర్ రవికాంత్ DNB (Ortho)
తల్లి : డాక్టర్ జ్యోత్స్న M.S (OBG)
అక్క : భావజ్ఞ
పెదనాన్న : శ్రీకాంత్ (సాఫ్ట్‌వేర్)
పెద్దమ్మ : అన్నపూర్ణ M.C.A
అన్న : విఘ్నేష్, అక్క: జోషిత
మేనత్త : గ్రంధి రాధిక
మామయ్య: సాయిరామ్ B.Sc
వదిన- బావ: రుచిత- షణ్ముఖ
అమ్మమ్మ : తాడికొండ జయలక్ష్మి
తాతయ్య: కాశీవిశ్వనాథరావు, (లేటు)
మేనమామ: కూనల పానకాలు B.E
అత్త : గాయత్రి M.A

REAL ESTATE
HOUSE FOR SALE
AMARAVATHI ROAD
గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లాం అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రావారి Luxurio. 105 ప్రీమియం 4 BHK విల్లాలు, 4 వైవిధ్య భరితమైనపార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్‌ఎంట్రన్స్ ఆర్చ్ 40 అ॥ CCరోడ్స్ కాంపౌండ్‌వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్, బ్యాంక్‌లోన్ కలదు. 9866833383, 8142223456.

PLOT FOR SALE
TENALI
తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL
గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ X రోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

JOBS
KFC Restaurant Hiring Part-Time Jobs in Mangalagiri. SSC Pass, Age 18 to 30 Yrs. Male / Female. Salary CTC 15740/- Cont: 8801439988, 08523017565.

గుంటూరు, మంగళగిరిరోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకోండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

పొన్నూరు లక్ష్మీశ్రీనివాస మోటార్స్ నందు పనిచేయుటకు రికవరీ ఏజెంట్స్ మరియు సేల్స్‌మెన్స్ కావలెను. లోకల్ వాళ్ళు మాత్రమే. 98660 92416, 95051 44724.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. ✆ 89776 39662, 89776 39663.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★డెలివరి బాయ్స్ ★ లొకేషన్: సత్తెనపల్లి, గుంటూరు, నరసరావుపేట. Age 18-45Yrs. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 97051 23436, 95812 34542, 9581234411.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (కమ్మవారు) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

7 Hills ఆఫీస్‌నందు కంప్యూటర్ ఆపరేటర్ -1, Tally అకౌంటెంట్-1, స్టాఫ్ (Female) కావలెను. 35సం॥ లోపు. భారత్‌పేట, గుంటూరు. ✆ 7288877785.

SECURITY GUARDS
గుంటూరు, చేబ్రోలు, ఆటోనగర్‌లలో 12 గంటల డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ సూపర్వైజర్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్, సెక్యూరిటీ అనుభవం గల ఫీల్డ్ ఆఫీసర్లు వెంటనే కావలెను. 9059591762.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

బాపట్ల
• బాపట్ల • రేపల్లె • వేమూరు

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం అంతర్జాతీయ లైవ్ డిస్కవర్స్ సందర్భంగా లైవ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకుల ఆధ్వర్యంలో 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ల్యాపీస్, కంప్యూటర్లపై స్కిల్ లైవ్ వేయాలంటే లైవ్ లైబ్రరీపై లైవ్ నేర్చుకోవాలని ప్రిన్సిపల్ చంద్రశేఖర్ విద్యార్థులకు సూచించారు. లైవ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ సీవీ మోహనరావు, రాంబాబు, భవానీశంకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు అవకతవకలపై విచారణ

వేమూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చావలి ఆర్ఎస్‌కే పరిధిలో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్టు స్థానికుడు గోపాల కృష్ణమూర్తి ఈ నెల 5న పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు రేపల్లె వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు లక్ష్మీ ఆధ్వర్యంలోని బృందం గురువారం చావలి ఆర్ఎస్‌కేకు వచ్చి విచారణ చేపట్టారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నామని ఆమె తెలిపారు.

పశువులకు వైద్య పరీక్షలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మండలంలోని నల్లూరుపాలెంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా గోపాలమిత్ర సత్యసాయి ట్రస్ట్ సహకారంతో గర్భకోశ సంబంధిత వ్యాధులపై పశువైద్య శిబిరం నిర్వహించారు. 133 పశువులకు గైనిక్ నిపుణుడు సుధాకర్ పరీక్షలు నిర్వహించారు. ట్రస్టు ఆధ్వర్యంలో 50 కేజీల మినరల్ మిక్చర్, 10 లీటర్ల కాల్షియం, లివర్ టానిక్, ఎదకు వచ్చేందుకు మందులు, 70 జాతి మొక్కలు పంపిణీ చేశారు.

మత్తు పదార్థాలతో కుటుంబాలు నాశనం

వెదుళ్లపల్లి (బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: మత్తు పదార్థాలతో కుటుంబాలు నాశనం అవుతున్నాయని అడ్వకేట్ డి.కిరణ్‌కుమార్ అన్నారు. వెదుళ్లపల్లిలోని ఉన్నత పాఠశాలలో ఆరో అదనపు జిల్లా కోర్టు జడ్జి జస్టిస్ కె.శ్యామ్‌బాబు ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

మందులు పిచికారీ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: రైతులు పైర్లకు పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించకపోతే ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్ తెలిపారు. గురువారం బలుసులపాలెంలో నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో ఆయన రైతులకు సూచనలు చేశారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

ఉల్లిపాలెం (నగరం), న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేక సిబ్బందిని, వాహనాలను ఏర్పాటు చేసి చెత్త తొలగిస్తున్నారు. యంత్రాలతో ప్రధాన, అంతర్గత, అనుసంధాన రహదారులకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, చెత్త తొలగించి రహదారిని విస్తరిస్తున్నారు. ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి నాటికి అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టామని తెలిపారు.

మీసాలవారిపాలెంలో రోడ్డు పక్కన పిచ్చిమొక్కలు తొలగిస్తున్న యంత్రం

12న మండల పరిషత్తు సమావేశం

వేమూరు, న్యూస్‌టుడే: ఈనెల 12న మధ్యాహ్నం 2.30 గంటలకు వేమూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కర్లపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆ శాఖ మండల నాయకులు గురువారం పంపిణీ చేశారు. మత్స్య శాఖ ఏడీ క్రిష్ణ కిషోర్, ఎఫ్‌డీవో రవీంద్ర, ఎంపీడీవో శ్రీనివాసరావు, సార్డ్స్ డీపీఎం సుజని పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేత

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సాయిబాబా, శివాలయం ఆలయాల సమీపంలో ఉన్న 30 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కె.శ్రీహరిరావు, పీసీ సాయిబాబు, వి.కృష్ణారావు, వి.వెంకటేశ్వర్లు, జీవీ బ్రహ్మం పాల్గొన్నారు.

పురపాలిక ఖజానా ఖాళీ!

ఎన్నికలు నిర్వహించక కేంద్రం నిధులు నిలిపివేత

ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల (బాపట్ల), న్యూస్‌టుడే

బాపట్ల పట్టణం

పాలకుల అనాలోచిత నిర్ణయాలకు బాపట్ల పురపాలక సంఘం నానాటికి అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. ఐదేళ్లుగా పురపాలిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నిలిపివేసింది. 2019 డిసెంబరు 31న ఆరు శివారు గ్రామాలు పూర్తిగా, ఎనిమిది పంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలు, పిన్నిబోయినవారిపాలెం పరిధిలోని ఓ గ్రామాన్ని పురపాలక సంఘంలో విలీనం చేస్తూ అప్పటి ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. వార్డుల పునర్వ్యవస్థీకరణ చేసి ఎన్నికల నిర్వహణకు సిద్ధమైంది. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ కొందరు స్థానికులు హైకోర్టులో వ్యాజ్యాలు వేశారు. గ్రామాల విలీనం, ఎన్నికల నిర్వహణపై కోర్టు స్టే ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వుల కారణంగా పురపాలక సంఘంతో పాటు ఎనిమిది గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదు. 2019 నుంచి ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గత పాలకులు అడ్డదిడ్డంగా పనులు చేసిన కారణంగా పురపాలక సంఘం ఆర్థిక పరిస్థితి బాగా లేదు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.16 కోట్లు పేరుకుపోయాయి.

పురపాలిక జనాభా: లక్ష
మొత్తం వార్డులు: 34

ఆయా గ్రామాలు కూడా ప్రగతికి దూరంగా ఉన్నాయి. ఆర్థిక లోటుతో ఓ వైపు పురపాలిక సతమతమవుతుండగా ఎన్నికలు నిర్వహించే పాలకవర్గం లేదని పదిహేనో ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నిలిపివేసింది. మూడేళ్లుగా రావాల్సిన రూ.9 కోట్ల నిధులు ఆగిపోయాయి. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల లభ్యత లేక పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి వచ్చింది.

ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ

పురపాలక సంఘంలో ప్రతిపాదిత విలీన గ్రామాలు మొత్తం తొలగించి ప్రస్తుతం 34 వార్డులతో యథాతథంగా ఉన్న పురపాలికకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కోరారు. ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ లోగానే సాంకేతికపరమైన అడ్డంకులను తొలగించాల్సి ఉంది. శివారు గ్రామాల విలీన ప్రతిపాదనలను ఉపసంహరిస్తూ హైకోర్టులో పిటిషన్ వేయాల్సి ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు. కొత్త ఏడాదిలో ఎన్నికలు జరిగి పాలకవర్గాలు బాధ్యతలు చేపడితే కేంద్రం నుంచి పదిహేనో ఆర్థిక సంఘం నిధులు విడుదలై మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం ఉంటుంది.

చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడే ప్రధాన లక్ష్యం

గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసు అధికారులు

అమృతలూరు, న్యూస్‌టుడే: ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రేపల్లె సబ్ డివిజన్ పోలీసు అధికారులు అమృతలూరు మండలం పెదపూడిలో గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో పోలీస్ అధికారులు వాహనాల తనిఖీ చేసి సరైన ధ్రువపత్రాలు లేని 29 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గంజాయి, మత్తు పదార్థాలను ముట్టమని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డీఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడే కార్డెన్ సెర్చ్ నిర్వహణ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు వినియోగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం తెలిస్తే సంబంధిత పోలీసులకు తెలపాలన్నారు. చుండూరు, రేపల్లె టౌన్, రేపల్లె రూరల్, వేమూరు సీఐలు ఆనంద్‌బాబు, మల్లికార్జునరావు, సురేష్‌బాబు, ఆంజనేయులు, పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపకరణాలకు 160 మంది ఎంపిక

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 160 మంది ఉపకరణాలకు అర్హులుగా గుర్తించారు. ఎంపిక చేసిన వారికి త్వరలో ఉపకరణాలు అందిస్తామని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ బాపట్ల జిల్లా సహాయ సంచాలకురాలు సువార్త తెలిపారు. అలింకో సంస్థ ప్రతినిధులు, అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం ప్రతినిధులు మురళీకృష్ణ, ఖాదర్‌వలి, గోపి, మధుసూదనరావు పాల్గొన్నారు.

రంగవల్లులు సంక్రాంతిలో భాగం

బాపట్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి వేడుకల్లో రంగవల్లులు ఓ భాగమని బీఈఎస్ ఛైర్మన్ ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి రంగవల్లుల పోటీలు గురువారం నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. పోటీల్లో విజేతలకు సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్య చౌదరితో కలిసి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. డీన్ నిరంజన్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

బాపట్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా అందమైన రంగవల్లులు వేశారు. విజేతలకు పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో న్యాయవాదులకు షార్ట్‌పుట్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. రంగవల్లులు, పతంగుల పోటీలు శుక్రవారం నిర్వహించనున్నారు. గంగిరెద్దుల ఆట, హరిదారుల పాట కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ముగ్గులు పరిశీలిస్తున్న పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి

11న కుడారై ఉత్సవ్

వేణుగోపాలస్వామికి సామూహిక హారతి ఇస్తున్న మహిళలు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: చెరుకుపల్లి రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం కుడారై ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామికి నూరు పాత్రల్లో పొంగలి నైవేద్యం సమర్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని వైష్ణవాలయాల్లో జరుగుతున్న ధనుర్మాస పూజలు 24వ రోజుకు చేరాయి. 14న నిర్వహించనున్న గోదారంగనాథుల కల్యాణానికి నాందిగా సంప్రదాయాన్ని అనుసరించి మహిళలు గురువారం వేణుగోపాల స్వామి దేవాలయ ఆవరణలో రోటిలో పసుపు దంచి పెండ్లి పనులు ప్రారంభించారు. స్వామికి సామూహిక హారతి ఇచ్చారు. అనంతరం ప్రధానార్చకుడు శ్రీధర్ దేశిక్ అయ్యంగార్ దంపతులకు పాదపూజ చేశారు.

హరినామంతోనే ముక్తి

ఐలవరం(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: కలియుగంలో హరినామ సంకీర్తనతోనే ముక్తి పొందుతామని ఇస్కాన్ ప్రభూజీ కీర్తి రాజ్ దాస్ అన్నారు. ఐలవరం గ్రామంలో ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నగర సంకీర్తనలో గురువారం ఆయన పాల్గొన్నారు. పురవీధుల్లో భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి భావాలతో నడుచుకుంటే భగవంతుని కటాక్షం పొందుతారని అన్నారు. అనంతరం వేణుగోపాల స్వామి దేవస్థానంలో స్వామికి పూజలు చేశారు.

108 కలశాలతో ప్రదర్శన

అద్దేపల్లి(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: అద్దేపల్లిలో జరుగుతున్న శ్రీరామనామ స్మరణ కోటి మహోత్సవాల్లో భాగంగా గురువారం 108 కలశాలతో గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. స్వామికి నదీ జలాలతో అభిషేకం చేశారు. తొలుత శ్రీరామయజ్ఞం నిర్వహించారు. మహిళలతో భజన భక్తి గీతాలు ఆలపించారు. విజయవాడ వారితో బుర్రకథ గానం, చిన్నారులు చేసిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు భాస్కరరావు, కార్యదర్శి కాగిత దుర్గాప్రసాద్, డైరెక్టర్లు వంగర చలమయ్య, ఆంజనేయులు, శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

నగర సంకీర్తనలో ప్రభూజీ కీర్తిరాజ్ దాస్, భక్తులు

ప్రదర్శనలో భక్తులు

అడ్డుకట్ట వేసి.. చేపల చెరువుకు నీరు తరలించి

వేమూరు, న్యూస్‌టుడే: జంపనిలో పంచాయతీ పరిధిలోని రావులమ్మ చెరువును నింపేందుకు చేపల పెంపకం లీజుదారుడు పెదరావూరు నుంచి జంపని వచ్చే కాలువకు అడ్డుకట్ట వేశాడు. దీంతో ఆ ప్రాంతంలోని తెల్ల జొన్న సాగు చేసే పంట పొలాల్లో పెద్ద ఎత్తున నీరు చేరుతోంది. బాధిత రైతులు జొన్న మొక్కలు పనికిరాకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు లీజుకు తీసుకున్న వ్యక్తి ఇష్టానుసారం వ్యవహరించడంతో పచ్చటి పైరు కుళ్లి పోయే దశకు చేరుతుందని బాధిత రైతులు చెబుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కాలువకు వేసిన అడ్డు కట్ట తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి, రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జంపని వద్ద కాలువకు వేసిన అడ్డుకట్ట

ఇరుగు పొరుగు వారికి అవస్థలే..

ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలాలు చిట్టడవులను తలపిస్తున్నాయి. నగరంలోని పలు కాలనీల్లో దీర్ఘకాలం నుంచి పదుల సంఖ్యలో నివాస స్థలాలు ఖాళీగానే ఉంటున్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు స్థలాలు కొని అలా వదిలేశారు. స్థల యజమానులు, సచివాలయ ఉద్యోగులు శ్రద్ధ చూపక పోవడంతో ముళ్ల పొదలు పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. వాటిని తొలగించకపోవడంతో ఇరుగు పొరుగు నివాసాలు ఉంటున్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఖాళీ స్థలాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నగరం

మురుగు పారేదెలా?

పట్టణంలోని ఉప్పరపాలెం సమీపంలో త్రవ్వ కాలువ రూపం కోల్పోయింది. కాలువలో జమ్ము, పిచ్చిచెట్లు మొలిచి మురుగు ప్రవహించడం లేదు. దోమలు వృద్ధి చెంది స్థానికులకు అనారోగ్యాన్ని కలిగిస్తున్నాయి. పూడిక తీయడంతో పాటు జమ్ము, ఇతర చెట్లు తొలగించాలని పుర ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నజీర్ మాట్లాడుతూ కాలువను పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, రైలుపేట (బాపట్ల టౌన్)

పొంచి ఉన్న ప్రమాదం

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని కొండలరావు వీధిలో సిమెంటు రోడ్డు ధ్వంసమై వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. రోడ్డు మధ్యలో నుంచి వెళ్తున్న సిమెంటు కాలువ మూత తొలగించి పురపాలక సిబ్బంది పూడిక తీశారు. సిమెంటు మూత తిరిగి వేయలేదు. గొయ్యిలాగా ఏర్పడింది. వేగంగా వచ్చే వాహనాలు గోతిలో పడి అదుపు తప్పి వాహనదారులు కింద పడితే ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. పురపాలక ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పూడిక తీసేందుకు పగులగొట్టిన మురుగుకాలువ

క్రీడలతో బంగారు భవిష్యత్తు

ముగిసిన ఏఎన్‌యూ అంతర్ కళాశాల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

ద్వితీయ స్థానం సాధించిన బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల జట్టు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని ఏఎన్‌యూ విశ్వవిద్యాలయ పరిశీలకుడు డాక్టర్ దాసరి సూర్యనారాయణ అన్నారు. స్థానిక ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో నిర్వహిస్తున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయస్థానంలో నిలిచింది.

ఆంగ్ల సాహిత్యంపై పరిశోధనలకు పీహెచ్‌డీ

బాపట్ల, న్యూస్‌టుడే: మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకురాలు కొమ్మినేని కృష్ణకుమారి ఆంగ్ల సాహిత్యంపై చేసిన పరిశోధనలకు ద్రవిడ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు నుంచి పీహెచ్‌డీ పట్టాను ఆమె గురువారం అందుకున్నారు.

వ్యక్తిపై గాజు ముక్కతో దాడి

వలివేరు (చుండూరు), న్యూస్‌టుడే: వ్యక్తిపై మరో వ్యక్తి బీరు సీసా గాజు ముక్కతో దాడిచేసి గాయపరిచిన ఘటన వలివేరులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వలివేరుకు చెందిన నాగబాబు తన భార్యతో చుండూరుకు చెందిన నాగరాజు వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న కారణంతో కక్ష పెంచుకుని బీరు సీసా గాజు ముక్కతో పొడిచాడు. గాయపడిన నాగరాజు వైద్యసేవల నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చేరాడు. అక్కడ అతని పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చుండూరు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

జూదరుల అరెస్టు

కొల్లూరు, న్యూస్‌టుడే: కొల్లూరులోని బ్రహ్మం గారి దేవస్థానం వద్ద జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో గురువారం ఎస్సై తులసి శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి దాడిచేశారు. అయిదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.18,423 నగదు, ఐదు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు.

కాలువ కట్ట.. ఆక్రమణల పుట్ట

పేరలి డ్రెయిన్‌పై యథేచ్ఛగా తోటల సాగు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే

మండల పరిధిలోని పేరలి డ్రెయిన్ కాలువ కట్ట మరుప్రోలువారిపాలెం సమీపంలో ఆక్రమణకు గురవుతోంది. కట్ట చాలా విశాలంగా సుమారు 20 నుంచి 30 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. ఈ నేపథ్యంలో దీని పరిధిలో ఉన్న గ్రామాల వారు తమ అవసరాలకు అనుగుణంగా ఆక్రమిస్తున్నారు. మరుప్రోలువారిపాలెం, వెదుళ్లపల్లి, మద్దిబోయినవారిపాలెం, మరుప్రోలువారిపాలెం గ్రామాల్లో డ్రెయిన్ రెండు వైపులా ఆక్రమించేశారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. సమీప పొలాల వారు కట్ట కింది భాగంలో కట్ట ఇసుక తరలించడం, కట్ట పై భాగంలో చెట్లు తొలగించి బెండ, గోంగూర, కాకర, బీర ఇతర కూరగాయల తోటలు సాగుచేస్తున్నారు. కాలువలో నుంచి తీపి నీళ్లు వచ్చే సమయంలో రైతులు మోటార్లతో తోటలకు నీరు పెడతారు.

భవిష్యత్తులో ముప్పు.. కాలువ కట్టలు ఎత్తు పల్లాలుగా తుమ్మ ఇతర చెట్లు మొలిచి అధ్వానంగా ఉంటుంది. అలా ఉంటేనే కట్ట పటిష్ఠంగా ఉంటుంది. పెద్ద చెట్ల వల్ల వర్షాలకు ఇసుక కొట్టుకు పోకుండా ఉంటుంది. ఈనేపథ్యంలో రైతులు కట్ట మీద ఉన్న చెట్లను తొలగించడం, కూరగాయల సాగు చేయడంతో టం వల్ల వర్షాలకు ఇసుక కాలువలో కలుస్తోంది. కాలువ పూడిపోవడంతో పాటు పెద్ద కట్టలు వర్షాలకు కరిగిపోతున్నాయి. ఇదే అదనుగా కొందరు కట్ట ఆక్రమించడమే కాక కట్ట తమదే అన్నట్లు ట్రాక్టర్లపై ఇసుక తరలిస్తున్నారు. ఇలా కట్టలు కరిగిపోవటం వల్ల భవిష్యత్తులో ముప్పు ఉంటుందని పర్యావరణ హితులు హెచ్చరిస్తున్నారు. వరదల సమయంలో కట్ట తెగితే కొన్ని ఊర్లకే ప్రమాదం. ఈ కాలువ సముద్రానికి అనుబంధంగా ఉండటం వల్ల ప్రమాదం జరిగితే నష్టం అంచనా వేయటం కష్టం. పేరలి డ్రెయిన్ కట్టను సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా అధికారులపై ఉంది. ఈ విషయమై డ్రైనేజీ శాఖ ఈఈ మురళీకృష్ణ మాట్లాడుతూ కాలువ కట్ట ఆక్రమించి సాగు చేయడం, గృహాలు నిర్మించడం నేరమని ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాలువ కట్ట మీద గోంగూర సాగు

పాఠశాల వార్షికోత్సవం

అనంతవరం(కొల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని అనంతవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్నారై కనకమేడల శివశంకర్ మాట్లాడుతూ బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

గృహోపకరణాల వితరణ

కర్లపాలెం, న్యూస్‌టుడే: తీర ప్రాంతంలోని రొయ్యల కంపెనీల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల పరిషత్తు కార్యాలయం వద్ద గృహోపకరణాలు పంపిణీ చేశారు. మత్స్యశాఖ ఏడీ క్రిష్ణ కిషోర్, ఎఫ్‌డీవో రవీంద్ర, ఎంపీడీవో శ్రీనివాసరావు, సార్డ్స్ డీపీఎం సుజని తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజమే ధ్యేయం

అమృతలూరు: బాల్య వివాహ రహిత సమాజం కోసం అందరి కృషి అవసరమని అమృతలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మీదేవి అన్నారు. అమృతలూరులో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలకు జరిగిన సమావేశంలో ఆమె బాల్య వివాహాలతో కలిగే నష్టాలు వివరించారు. వీటిని సమాజంలోని ప్రతి మహిళకు తెలియజేయాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులతో ప్రదర్శన నిర్వహించారు.

ప్రదర్శనలో సీడీపీవో లక్ష్మీదేవి

ఎట్టకేలకు వంతెన నిర్మాణ పనులు ప్రారంభం

ఈనాడు కథనాలకు స్పందన

అప్పికట్ల (బాపట్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని అప్పికట్ల రైల్వేస్టేషన్ సమీపంలో భర్తిపూడి రైల్వే గేటు వద్ద రూ.ఐదు కోట్లతో చేపట్టిన రోడ్డు కింది వంతెన (ఆర్‌యూబీ) నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఆర్‌యూబీ నిర్మాణం పేరుతో రైల్వే గేటును రెండున్నరేళ్ల క్రితం మూసివేశారు. రాకపోకలు నిలిచి భర్తిపూడి వాసులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దుస్థితిపై ఈనాడులో గత నెల 28న కథనం ప్రచురితమైంది. రైల్వే ఉన్నతాధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

చెట్ల తీగలు తొలగింపు

రైలుపేట(బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని ఉప్పరపాలెం రమేశ్ చెరువు రోడ్డులో విద్యుత్తు తీగలకు చెట్ల తీగలు అల్లుకున్నాయి. ఈనాడు దినపత్రికలో అల్లుకున్న నిర్లక్ష్యం అనే శీర్షికన కథనం ఈనెల 7న ప్రచురితమైంది. స్పందించిన ఆ శాఖ అధికారులు విద్యుత్తు తీగలకు అల్లుకున్న చెట్ల తీగలను గురువారం తొలగించారు.

రిలే నిరాహార దీక్షలు

కొల్లూరు, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరపతి సంఘాల ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు మండలంలోని సంబంధిత ఉద్యోగులు స్థానికంగా గురువారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఉద్యోగుల వయోపరిమితిని 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, నిబంధనల మేరకు రెండు పీఆర్‌సీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు సొసైటీల సీఈవోలు శ్రీనివాస్, నరేష్, రామకృష్ణారావు, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామ కాపురస్థుడు కొత్తమాసు లోకనాథరావు గారి కుమారుడు పవన్‌సాయికుమార్ తరుపున ఇచ్చుచున్న

బహిరంగ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి వెలగపూడి సత్యనారాయణ గారు స్వార్జితముగా సంపాదించబడిన ఆస్తిలో భాగమై ఉండి సదరు సత్యనారాయణ గారి మరణానంతరము వారి భార్య, నలుగురు కుమారులు, ఇరువురు కుమార్తెలు మరియు వారి మరణించిన కుమారుడైన వెలగపూడి రామారావు గారి భార్య, కుమారులు మరియు కుమార్తెలకు సంక్రమించి, తదుపరి సదరు వారలు ది.18-03-2015 తేదీన వ్రాసుకొని రిజిష్టర్ చేసుకున్న భాగ పంపిణీ దస్తావేజు (దస్తావేజు నెం.325/2015 సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, భట్టిప్రోలు) ప్రకారము సదరు వెలగపూడి సత్యనారాయణ గారి కుమారులైన వెలగపూడి అప్పారావు మరియు వెలగపూడి సాంబశివరావు గారలకు సంక్రమించి వారి స్వాధీనములో ఉండి ఉన్నది. తదుపరి సదరు వెలగపూడి అప్పారావు మరియు వెలగపూడి సాంబశివరావు గారలు షెడ్యూలు ఆస్తిని వెల్లటూరు గ్రామ కాపుగ్రస్తుడు మండవ నాగేశ్వరరావు గారి కుమారుడు శ్రీనివాసరావుకు ది.29-04-2025వ తేదీన విక్రయించి భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెంబర్లు 511/2015 మరియు 512/2015గా రిజిష్టరు చేసి ఉన్నారు. సదరు దస్తావేజులలో లింక్ దస్తావేజు నెంబరు పొరపాటుగా వేసినందున ది.28-06-2018వ తేదీన భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెంబర్లు 1381/2018 & 1382/2018గా వ్రాసి రిజిష్టారు చేసి ఉన్నారు. దరిమిలా సదరు మండవ శ్రీనివాసరావు గారు షెడ్యూలు ఆస్తిలో డాబా ఇంటిని నిర్మించుకొని స్వాధీనానుభవములో ఉండి ఉన్నారు. దరిమిలా సదరు మండవ శ్రీనివాసరావు గారు షెడ్యూలు ఆస్తిని పై తెలిపిన కొత్తమాసు పవన్‌సాయి కుమార్ గారికి ది.27-09-2024 తేదీన విక్రయించి విక్రయ దస్తావేజును భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ గారి ఆఫీసులో 7200/2024 నెంబరుగా రిజిష్టరు చేసి ఉన్నారు. దరిమిలా షెడ్యూలు ఆస్తి సదరు కొత్తమాసు పవన్‌సాయి కుమార్ గారి స్వాధీనానుభవములో ఉండి ఉన్నది.
షెడ్యూలు ఆస్తికి మొట్టమొదటి యజమాని అయిన వెలగపూడి సత్యనారాయణ గారి మరియు వారి కుమారుడైన వెలగపూడి రామారావు గార్ల మరణ సర్టిఫికెట్లు మరియు కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లు కొత్తమాసు పవన్‌సాయికుమార్ గారి వద్ద అందుబాటులో లేవు. సదరు వెలగపూడి సత్యనారాయణ గారి భార్య, కుమారులు మరియు కుమార్తెలు మరియు మండవ శ్రీనివాసరావు గారు ప్రస్తుతము వెల్లటూరులో నివసించక, ఎక్కడ నివసించుచున్నది తెలియనందున సదరు సర్టిఫికేట్లను కొత్తమాసు పవన్‌సాయికుమార్ గారు పొందలేకుండా ఉండి ఉన్నారు.
షెడ్యూలు ఆస్తికి సంబంధించి యాజమాన్యత్వములో గాని, స్వాధీనానుభవములో గాని, పైతెలిపిన విషయములకు భిన్నముగా ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నను, ఈ క్రింది వారలకు, వారము రోజులలోగా, లిఖితపూర్వకముగా మరియు ఆధార సహితముగా తెలిపరచవలెను. లేనిచో షెడ్యూలు ఆస్తి నిష్పేచీ ఆస్తి అని, సదరు కొత్తమాసు పవన్‌సాయికుమార్ గారికి సర్వ సంపూర్ణ హక్కు భుక్తములుగల ఆస్తి అని భావించబడును. తదుపరి అభ్యంతరములు సదరు కొత్తమాసు పవన్‌సాయికుమార్ గారిని బద్ధపరచవు అని ఈ బహిరంగ ప్రకటన ద్వారా యావత్ ప్రజానీకమునకు తెలియపరచటమైనది.
షెడ్యూలు: బాపట్ల డి.భట్టిప్రోలు సబ్.డి. భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామ డి.నెం.93/7, డోర్ నెం.9-220కు సమీపమున గల 161 1/3 చ.గజముల స్థలమునకు హద్దులు. తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: వెలగపూడి మధుసూదనరావు గారి స్థలం, పడమర: మోటూరు యేసుబాబు గారి వారసుల స్థలం, ఉత్తరం: మోటూరు వెంకట రామయ్య గారి స్థలం.
పై హద్దుల మధ్య డోర్ నెం.7-75A, అస్సెస్‌మెంట్ నెం. 1717 గల డాబా ఇల్లు, లెట్రిన్, బాత్‌రూమ్ వగైరా అనుబంధములతో.

రేపల్లె
ది.09-01-2026

P.N.B.శర్మ,
పాతూరి రాజీవ్ సాయి
న్యాయవాదులు, రేపల్లె-522265
Cell No. 98494 33803

(c) eenadu

చీరాల

•చీరాల •పర్చూరు

వేటపాలెంలో విద్యుత్తు దాడులు

వేటపాలెం, న్యూస్‌టుడే: వేటపాలెం గ్రామీణ సెక్షన్‌లో జిల్లా విద్యుత్తు ఎస్‌ఈ జి.ఆంజనేయులు, చీరాల ఈఈ జాన్ థామస్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది 42 బృందాలుగా ఏర్పడి 2540 సర్వీసులను తనిఖీ చేసి, రూ.8,84,300 అపరాధ రుసుం వసూలు చేశారు. వేటపాలెం, చీరాల, పర్చూరు డీఈఈలు పెరుగు శ్రీనివాసరావు, బి.హరిప్రసాద్, జె.శ్రీనివాసులు, ఏఈ భాస్కరరావు పాల్గొన్నారు.

పుస్తకాలతో విజ్ఞానం

కొలలపూడి(మార్టూరు), న్యూస్‌టుడే: బాలల్లో విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను ఉదారత చాటడం అభినందనీయమని ఎంఈవో వస్రాం నాయక్ అన్నారు. మండలంలోని కొలలపూడి ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం కెట్స్ సంస్థ ప్రతినిధి సీఏ ప్రసాద్ గురువారం 350 పుస్తకాలు అందజేశారు. ఛైర్మన్ కృష్ణమోహన్, సీఆర్పీ శ్రీనివాసరావు, గ్రామస్థుడు ప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో హాజరు శాతం పెంచండి

పర్చూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని డీఈవో డి.శ్రీనివాస్ చెప్పారు. గురువారం పర్చూరు జడ్పీ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రాన్ని, మండల విద్యావనరుల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వెంట ఎంఈవోలు ఎ.శివకోటేశ్వరరావు, పి.వెంకట్రామయ్య ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

యద్దనపూడి, న్యూస్‌టుడే: యద్దనపూడి మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటిస్తారని ఆయన క్యాంపు కార్యాలయ ప్రతినిధులు గురువారం తెలిపారు. ఉదయం 10:30 గంటలకు తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే పాసు పుస్తకాల పంపిణీలో ఏలూరి పాల్గొంటారని చెప్పారు.

కీలక వంతెన.. చోదకుల యాతన

చీరాల - బాపట్ల మధ్య 15 కి.మీ పరిధిలో రెండు కీలక వంతెనలున్నాయి. మొదటిది చీరాల మండలం ఈపూరుపాలెం కాలువపై ఉన్నది కాగా.. రెండోది వెదుళ్లపల్లి వద్ద రొంపేరుపై ఉంది. వీటిలో ఒకటో వంతెన పిట్టగోడలు బాగా దెబ్బతిన్నా.. ఆర్‌అండ్‌బీ శాఖకు చీమకుట్టినట్లు ఉండటం లేదు. ఈ రహదారిలో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. చోదకులు ఏ క్షణం ఏమవుతుందోననే ఆందోళనలో ప్రయాణం సాగించాల్సి వస్తోంది. రాత్రి పూట ఈ పరిసరాలలో దీపాలు వెలగకపోవడంతో మరింత ప్రమాదం పొంచి ఉంది. 216ఏ రహదారి నిర్మించక ముందు ఈ రోడ్డు ఎన్‌హెచ్ కింద ఉండేది. జాతీయ రహదారి ఏర్పాటు చేసిన అనంతరం ఆర్‌అండ్‌బీ కిందకు చేర్చారు. కానీ దీనికి సంబంధించిన ఉత్తర్వులు తమకు అందలేదని ఈ శాఖాధికారులు చెబుతూ.. వంతెన వద్ద మరమ్మతులు చేయడం లేదు. కీలకమైన రహదారి అయినా.. కొత్త వంతెన నిర్మాణ దిశగా ప్రణాళికలు రూపొందించడం లేదు. దీంతో చాలా కాలంగా ప్రయాణికులు బిక్కు బిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇకనైనా.. అధికారులు ఎన్‌హెచ్ అథారిటీతో మాట్లాడి రహదారి బదిలీ అంశం తేల్చి, సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం)**

నేలపై ప్రత్యేక బృందాలు.. గాలిలో డ్రోన్లు

సంక్రాంతి వచ్చిందంటే గ్రామాల్లో రూ.లక్షలాది నగదు కోడి పందేల రూపంలో చేతులు మారుతున్నాయి. కొన్ని గ్రామాలు, శివార్లు, పొలాలు, కాల్వగట్ల వద్ద గుట్టుగా వీటిని నిర్వహించి, సొమ్ము చేసుకునే వారు ఉన్నారు. వీటికి తోడుగా.. జూద శిబిరాలు జోరుగా సాగుతున్నాయి. వీటి నియంత్రణపై గ్రామీణ పోలీసులు దృష్టి సారించారు. అందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నేలపై గాలింపునకు బృందాలు, ఆకాశం నుంచి గాలింపునకు డ్రోన్ల సేవలు ఉపయోగించుకుంటున్నారు. చీరాల మండల పరిధిలో అధికంగా వాడరేవు, గవినివారిపాలెం, బోయినవారిపాలెం, ఈపూరుపాలెం, కావూరివారిపాలెం, కీర్తివారిపాలెం అడవి పరిసరాలు ఈ అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా పేరుంది. పోలీసులు వీటిపై అధికంగా దృష్టి సారించారు. జిల్లా అధికారుల సూచనలు మేరకు ఈసారి పూర్తి స్థాయిలో వీటిని కట్టడి చేస్తామని డీఎస్పీ మొయిన్, రూరల్ సీఐ, ఎస్సై శేషగిరిరావు, చంద్రశేఖర్ తెలిపారు.

డ్రోన్ ద్వారా పోలీసులు తీసిన చిత్రం

- న్యూస్‌టుడే ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం),

శివారు గ్రామాలకు వెళ్లేదెలా?

ఇంకొల్లు శివారు గ్రామాలైన హనుమోజిపాలెం-గొల్లపాలెం గ్రామాల మధ్య రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ రెండు గ్రామాలకు కలిపి గొల్లపాలెంలో సచివాలయం ఏర్పాటు చేశారు. రెండు గ్రామాల మధ్య 2.4 కిలోమీటర్ల పీఆర్ రహదారి ఉంది. గ్రావెల్ రోడ్డు కావడంతో వర్షాకాలంలో ప్రయాణాలకు అనువుగా లేదు. ద్విచక్ర వాహనం తిరిగే పరిస్థితి లేదు. హనుమోజిపాలెం గ్రామస్థులు సచివాలయానికి రావాలంటే ఇంకొల్లు మీదుగా ఏడు కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాలి. గొల్లపాలెం నుంచి భీమవరం వెళ్లాలన్నా రహదారి సౌకర్యం లేదు. 3.2 కిలోమీటర్ల పీఆర్ రహదారి ఉన్నా గోతులమయంగా ఉండటంతో ఇంకొల్లు మీదుగా తొమ్మిది కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. గొల్లపాలెం గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవటం విశేషం. మూడు గ్రామాల మధ్య బీటీ రహదారుల నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావుకు రెండు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. **- న్యూస్‌టుడే, ఇంకొల్లు**

బాల్య వివాహాలతో బాలికల జీవితాలు బుగ్గి

మాట్లాడుతున్న సీడీపీవో జాన్సీ, ఇతర అధికారులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: కొందరు తల్లిదండ్రులు తమ బరువు బాధ్యతలు వదిలించుకోవడానికి బాల్య వివాహాలు చేస్తూ వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నారని వేటపాలెం ఐసీడీఎస్ సీడీపీవో జి.జాన్సీ పేర్కొన్నారు. చీరాల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పలు శాఖాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు చేసే వివాహాలను పూర్తి స్థాయిలో కట్టడి చేయాలన్నారు. దీనికి చెందిన చట్టాలు, శిక్షలు, ఫిర్యాదు చేసే పద్ధతులు వివరించారు. ఎంపీడీవో విజయ, డాక్టర్ జ్యోతిర్మయి, ఓఎస్సీ జిల్లా లీగల్ కౌన్సిలర్ మౌనిక, ఎంఈవో భగవాన్‌దాస్, ఎఎస్ఐ ఈపూరుపాలెం, జాండ్రపేట, వాడరేవు సూపర్‌వైజర్లు ప్రసన్న, అన్నపూర్ణ, శేషమ్మ, మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణ శిబిరం పరిశీలన

శిబిరాన్ని సందర్శించిన కమాండర్ సుదర్శన్ దూబే

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ (సీఏటీసీ-6) శిబిరాన్ని గురువారం గుంటూరు గ్రూపు కమాండర్ కల్నల్ సుదర్శన్ దూబే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శిబిరంలో జరుగుతున్న శిక్షణ, ఫైరింగ్, క్యాడెట్లకు కల్పిస్తున్న వసతిని పరిశీలించారు. శిబిరం కమాండెంట్ కల్నల్ గోపాల్ త్రిపాఠి, కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.ఎస్.పర్మర్, మేజరు బీఎస్ఆర్‌కే రాజు, సుబేదార్ మేజర్ నజీర్ అహ్మద్, ఏఎన్‌వోలు వేదమని, అంకరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయం.. శిథిలం

న్యూస్‌టుడే, దేశాయిపేట (వేటపాలెం)

ఇదే భవనం

దేశాయిపేట పంచాయతీ కార్యాలయంలో 1986లో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈప్రాంతంలో ఉండే అనేక మంది అప్పటి వరకు వివిధ పుస్తకాలు, పత్రికల కోసం వేటపాలెం గ్రంథాలయానికి వచ్చేవారు. ఇది ఏర్పాటుతో ఆ శ్రమ తప్పింది. ఇక్కడ దాదాపు ఆరు వేల పైబడి చరిత్ర, వైద్యం, పోటీ పరీక్షల సంబంధించిన వివిధ రకాల పుస్తకాలు ఉన్నాయి. వీటితో పాటు దినపత్రికలు వస్తాయి. దీంతో నిత్యం పలువురు వీటి కోసం వస్తుంటారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత వచ్చిన తమకు అవసరమైన పుస్తకాలు పరిశీలిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన శాఖ గ్రంథాలయం ప్రస్తుతం ఒక్క గదిలోనే కొనసాగుతోంది. ఇక్కడే గ్రంథపాలకుడు ఉంటారు. మరో గదిలో పుస్తకాలు, దినపత్రికలు ఉంచుతారు. ప్రస్తుతం తక్కువ సంఖ్యలో పాఠకులు వస్తున్నందున సమస్య లేదు. అదే ఎక్కువ మంది వస్తే కూర్చోవడానికి ఇబ్బంది తప్పదు. దీనికితోడు వర్షం పడితే లోపల కురుస్తోంది. ఈ సమయంలో విలువైన పుస్తకాలు దెబ్బతినే అవకాశం ఉంది.

కొత్త భవనం కోసం ప్రతిపాదనలు

ప్రస్తుతం గ్రంథాలయానికి పది సెంట్ల భూమి ఉంది. ఇందులో ఉన్న రెండు భవనాల స్థానంలో కొత్తది నిర్మించేందుకు జడ్పీలో ఇంజినీరింగ్ అధికారులు వచ్చి, కొలతలు తీసుకుని వెళ్లినట్లు గ్రంథపాలకుడు జి.ప్రసాద్ తెలిపారు. ఒకే భవనంలో పాఠకుల కోసం పెద్ద హాలు ఉండేలా నిర్మించాలనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 8919838695 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

స్పందనకు వందనం.. ముళ్లచెట్ల తొలగింపు

పర్చూరు, న్యూస్‌టుడే: మండల పరిధి వీరన్నపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ముళ్ల చెట్లు పెరగడం, డ్రైనేజీలో మురుగు తొలగించకపోవడంపై ఈనెల 6న స్థానికుల సమస్యను 'మేమున్నాం...మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు గురువారం అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ముళ్ల చెట్లు తొలగించి, డ్రైనేజీని శుభ్రపరిచి చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

? పెదగంజాం పరిధిలోని కోడూరివారిపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుల ఇబ్బందిగా ఉంది. సమస్య పరిష్కరించండి. - **వెంకటేశ్వర్లు, స్థానికుడు**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. - **కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం - న్యూస్‌టుడే, చినగంజాం**

విద్యార్థులకు అధ్యయన సామగ్రి

పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

చీరాల, న్యూస్‌టుడే: అధ్యయన సామగ్రిని ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ అన్నారు. గురువారం పేరాల ఆంధ్ర రత్న పురపాలక ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అధ్యయన సామగ్రి అందజేశారు. ఈసందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్య కుమార్ ఆర్థిక సాయంతో వీటిని పంపిణీ చేశామన్నారు. ఉపాధ్యాయులు ప్రభాకరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో కుటుంబాలు నాశనం

వెదుళ్లపల్లి (బాపట్ల టౌన్): మత్తు పదార్థాలతో కుటుంబాలు నాశనమవుతున్నాయని న్యాయవాది డి.కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని వెదుళ్లపల్లి ఉన్నత పాఠశాలలో ఆరో అదనపు జిల్లా కోర్టు జడ్జి జస్టిస్ కె.శ్యామ్‌బాబు ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

పక్కకు వెళితే.. జారి పడతారు

చీరాల మండలం ఈపూరుపాలెం - పేరాల మధ్య ప్రధాన రహదారిపై నిర్మించిన విభాజకానికి ఇరుపక్కలా ఇసుక మేటలు పెరుగుతున్నాయి. ట్రాక్టర్లతో ఇసుక తరలించే సమయంలో వాహనంపై పట్టాలు కట్టకుండా నిర్లక్ష్యంగా తరలించడంతో ఇసుక కిందకు జారి రహదారిపై పడుతోంది. ఈపూరుపాలెం ప్రధాన రహదారిపై సైతం ఇదే పరిస్థితి ఉంది. కొన్నిసార్లు సిబ్బందితో తొలగిస్తున్నా.. అనతికాలంలోనే మళ్లీ చేరుతోంది. ద్విచక్ర వాహన చోదకులు తరచూ జారి పడుతున్నారు. ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం)**

రామ్‌నగర్ కాలనీలో రహదారులేవీ?

న్యూస్‌టుడే, ఇంకొల్లు

ఇంకొల్లు-కడవకుదురు రహదారి పక్కన రామ్‌నగర్ కాలనీ ఏర్పడి నాలుగు దశాబ్దాలు గడిచినా రహదారుల నిర్మాణం లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన కాలనీలో పూర్తిస్థాయి వసతుల కల్పనలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కడవకుదురు రోడ్డు నుంచి కాలనీకి వెళ్లే సీసీ రహదారి మినహా మిగిలిన వీధులు మురుగుతో నిండి ఉన్నాయి. మొత్తం చిన్నా చితకా 18 వీధులకు రెండు మాత్రమే సీసీ రోడ్లుగా రూపుదిద్దుకున్నాయి. కాలనీలో ప్రాథమిక పాఠశాల ఉన్నా దారి లేక పిల్లలు బురదలోనే విద్యాలయాలకు వెళుతున్నారు. సీసీ రహదారులకు ఐదేళ్ల కాలంలో మూడుసార్లు భూమి పూజ జరిగినా నిర్మాణానికి నోచుకోలేదు. ఇటీవల 20 మంది మహిళలు రహదారులు, కాలువలు నిర్మించాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. పంచాయతీ, మండల పరిషత్‌లలో నిధులు సమకూరాక రహదారులు నిర్మిస్తామన్నారని కాలనీకి చెందిన సలాం తెలిపారు.

దుస్థితిలో వీధి కాలువలు

అమెరికా చర్యలను నిరసిస్తూ ప్రదర్శన

ప్రదర్శనలో సీపీఎం నాయకులు

చీరాల, న్యూస్‌టుడే: ప్రపంచ దేశాలపై అమెరికా ప్రదర్శిస్తున్న దుందుడుకు విధానాన్ని అన్ని దేశాలు ఖండించాలని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. వెనెజువెలపై అమెరికా దురాక్రమణను నిరసిస్తూ గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో గడియారస్తంభం కూడలి వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్.బాబురావు మాట్లాడారు. వసంతరావు, ఆశీర్వాదం, కాలేషా, శామ్యూల్, ఏసురత్నం, వెంకటేశ్వర్లు, శేషయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి

వేటపాలెం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై అన్నదాతలు దృష్టి సారించాలని ఏవో సరిత, మాస్టర్ ట్రైనీ భారతి అన్నారు. దేశాయిపేట, రామన్నపేటలో గురువారం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ గ్రామసభలో వారు మాట్లాడారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి ఎన్‌ఎంఎంఎఫ్ వార్షిక ప్రణాళిక తయారు చేశారు. ఏఈవోలు జస్వంత్ ఇశ్రా, గోపి, పలువురు రైతులను సత్కరించారు.

రాయితీ రుణాలు

చినగంజాం: సంతరావూరులో పీఎంఈజీపీ పథకం కింద రూ.15 లక్షల రాయితీ బ్యాంక్ రుణంతో కె.వీరమ్మ ఏర్పాటు చేసిన టెంటు హౌస్‌ను యూనియన్ బ్యాంక్ మేనేజర్ అశ్వనీకుమార్, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం జి.పెదసుబ్బారావు మాట్లాడుతూ ఈ పథకంలో లబ్ధిదారుడికి రూ.5.25 లక్షల రాయితీ ఉందన్నారు. సీసీ మాధవి, వీఏవోలు ఝాన్సీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

కారంచేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న రుణాలను స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని పీఎంఎఫ్ఎంఈ పథకం ఏపీఎం రవి చెప్పారు. గురువారం స్థానిక మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకంపై సీసీలు, వీవోఏలకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. పథకాల్లో మహిళలకు అందజేస్తున్న రుణాలను, రాయితీలను వివరించారు. ఏపీఎం మోహనరావు, సీసీలు పాల్గొన్నారు.

13 నుంచి బ్రహ్మోత్సవాలు

చీరాల, న్యూస్‌టుడే: పేరాలలోని భద్రావతి సమేత భావనారుషి స్వామి శత వసంతోత్సవ బ్రహ్మోత్సవాలు ఈనెల 13వ తేదీ నుంచి 22వ రకు జరుగుతాయని అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీనివాస్, జి.వెంకట సుబ్బారావు తెలిపారు. అత్యంత ముఖ్యమైన రథోత్సవం 18న జరుగుతుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తిరునాళ్ల భక్తులకు ఇబ్బంది లేకుండా చూడండి

క్రాస్ బేరియల్స్‌ను హుస్సేన్‌తో కలిసి పరిశీలిస్తున్న ఆంజనేయులు

చినగంజాం, న్యూస్‌టుడే: సోపిరాల శివాలయం ప్రాంగణాన్ని రైల్వే శాఖ ఒంగోలు సీనియర్ సెక్షన్ ఇంజినీర్ షేక్ హుస్సేన్ గురువారం సందర్శించారు. ఫిబ్రవరి 15న జరిగే మహాశివరాత్రి తిరునాళ్లకు భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తారని, రద్దీ ఎక్కువగా ఉంటుందని అందువల్ల గుడి పడమర వైపు రైల్వేట్రాక్ వద్ద ఏర్పాటు చేసిన క్రాస్ బేరియల్ (ఫెన్సింగ్)ను తొలగించి, సహకారం అందించాలని శివాలయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు సమస్యను హుస్సేన్‌కు వివరించారు. అలాగే దక్షిణంగా ఎస్టీ కాలనీ ఎదురుగా ఉన్న క్రాస్ బేరియల్‌ను తొలగించి భక్తులు వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. తిరునాళ్లను దృష్టిలో పెట్టుకొని ఆలయ పెద్దలకు రైల్వేశాఖ తరఫున సహకరిస్తానని హుస్సేన్ తెలిపారు. అదే విధంగా గుడి వద్ద ఫిబ్రవరి 14 ఉదయం నుంచి 16వ తేదీ ఉదయం వరకు రైళ్లు 15 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ఎప్పటిలాగే అనుమతులు ఇచ్చి సహకరించాలని ఆంజనేయులు కోరగా అందుకు అనుమతులు ఇస్తామని హుస్సేన్ వివరించారు. ఇంజినీర్‌కు ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు చేయించి, శాలువాతో ఛైర్మన్ సత్కరించారు.

ఎంపీడీవోకు వినతిపత్రం.. మహాశివరాత్రి తిరునాళ్ల నేపథ్యంలో కడవకుదురు పరిధిలోని రాష్ట్రీయ రహదారిని, చినగంజాంలోని మిల్లు రోడ్డును బాగు చేసి, భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని శివాలయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, ఎంపీడీవో కార్యాలయంలో చినగంజాం ఎంపీడీవో కె.ధనలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. తమ వంతు సహకారం అందిస్తామని ఎంపీడీవో ఆలయ కమిటీకి హామీ ఇచ్చారు. ఎంపీడీవోని శాలువాతో సన్మానించారు. ఏవో పూర్ణచంద్రరావు, గ్రామ కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, సుధీర్ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యానికే సీఎంఆర్ఎఫ్

మంజూరైన వైద్యసేవల పత్రం అందుకుంటున్న లబ్ధిదారు

ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యసేవలు చేరువ చేసేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో సీఎం సహాయ నిధిని మంజూరు చేయిస్తున్నారని తెదేపా సీనియర్ నేత కామేపల్లి హరిబాబు తెలిపారు. గురువారం వివిధ మండలాల్లోని రోగులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాలను పంపిణీ చేశారు. తనుబొడ్డివారిపాలేనికి చెందిన అంజమ్మకు రూ.84 వేలు, కొమర్నేనివారిపాలేనికి చెందిన కుమారికి రూ.62 వేలు, పెదగంజాం వాసి విజయకు రూ.42 వేలు, మున్నంగివారిపాలేనికి చెందిన శ్రీనివాసరెడ్డికి రూ.1.96 లక్షల చెక్కులు, పత్రాలను వారి కుటుంబీకులకు అందజేశారు. నాయకులు పెంటేల శ్రీనివాసరావు, సుబ్బారావు, నాగబాబు, అఖిల్, మహేశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో రోటరీ సేవలు విస్తృతం

ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులతో ప్రసాద్, సభ్యులు

పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లోనూ రోటరీ క్లబ్ సేవలను విస్తృతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు రోటరీ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రాంప్రసాద్ తెలిపారు. గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ కార్యాలయాన్ని సందర్శించారు. స్థానిక జూనియర్ కళాశాల, ఉప్పుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల, శాతవాహన పాఠశాలల్లో పండ్లు, మొక్కలు పంపిణీ చేశారు. విద్యలో రాణిస్తున్న ఎనిమిది మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 2028-29 ఏడాదికి జిల్లా గవర్నర్‌గా ఎన్నికైన కె.ఎస్.ఆర్.కె ప్రసాద్‌ను అభినందించి, సత్కరించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తోకల కృష్ణమోహన్, కె.ఆంజనేయులు, అసిస్టెంట్ గవర్నర్ ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచారయత్నం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: వివాహితపై ఒక వ్యక్తి అత్యాచారయత్నం చేసిన ఘటన చీరాల మండలంలో చోటుచేసుకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఓ గ్రామంలో వివాహిత బుధవారం సాయంత్రం పొలం పనికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన అశోక్ ఆమెపై అత్యాచారానికి తెగించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రూ.60.87 కోట్లకు ఐపీ

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ప్రముఖ ద్విచక్ర వాహన డీలర్లు యర్రంశెట్టి రాము, బాబ్జి (యర్రంశెట్టి సోదరులు) స్థానిక సబ్ కోర్టులో ఐపీ దాఖలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 302 మందికి రూ.60.87 కోట్లు ఇవ్వాల్సి ఉన్నట్లు ఐపీలో దాఖలు పరిచారు. యర్రంశెట్టి సోదరుల ఐపీ దాఖలు విషయం గురువారం పట్టణంలో సంచలనం కలిగించింది.

ద్విచక్ర వాహనం చోరీపై ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. ఈ ఘటన ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. పాపరాజుతోటకు చెందిన పి.సురేష్ గత నెల 21న ఎన్ఆర్ అండ్ పీఎం ఉన్నత పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతూ తన హీరో గ్లామర్ వాహనాన్ని పక్కన నిలిపి వెళ్లాడు. తిరిగి వచ్చి చూసేసరికి లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహిళా ఎస్సై వాణిశ్రీ తెలిపారు.

కేసు నమోదు

మార్టూరు, న్యూస్‌టుడే: మండల పరిధి కోలలపూడి గ్రామానికి చెందిన తాతా సుబ్బారావు తన పొలంలో ఏర్పాటు చేసుకున్న కంచె రాళ్లను జంపని సురేష్, అతని తల్లి వెంకటేశ్వరమ్మలు పడేశారని గురువారం మార్టూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ పులి ఆంజనేయులు తెలిపారు. గతేడాది డిసెంబర్ 24న కంచె రాళ్లను ట్రాక్టర్‌తో పడేసి నష్టం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు, చినగంజాం, పర్చూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాజ ముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతుల చెంతకు చేరుతున్నాయి. గురువారం మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు, చినగంజాం, పర్చూరు మండలాల్లోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధుల చేతులమీదుగా వీటిని అందజేశారు. తహసీల్దార్‌లు ప్రశాంతి, రవికుమార్, శ్రీనివాస్, జె.ప్రభాకరరావు, పి.బ్రహ్మయ్యల పర్యవేక్షణలో అన్ని గ్రామాల్లోనూ పంపిణీని వేగవంతం చేశారు. సీఎం చంద్రబాబు హాజరవుతారనే సమాచారంతో రెవెన్యూ ఉన్నతాధికారులు తాత్కాలికంగా పంపిణీని వాయిదా వేశారు. సీఎం పర్యటన లేకపోవడంతో గ్రామాల్లో యథావిధిగా అందజేస్తున్నారు. ఉప తహసీల్దార్ సుజాత, నాగండ్ల సర్పంచి కె.పద్మ, ఏఎంసీ ఛైర్మన్ జి.వెంకట్రావు, తెదేపా నేత హనుమంతరావు, వీఆర్వోలు నాగేశ్వరరావు, దానియేలు, నాగరాజు, కల్యాణి, మునీర్, రాధిక పాల్గొన్నారు.

ఇంకొల్లు: రైతుకు పాసు పుస్తకం అందజేస్తున్న శ్రీనివాస్, వెంకట్రావు

విజేతలకు నగదు బహుమతులు అందజేత

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 5వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని 131 మంది పరీక్ష రాశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎ.నాగకౌషిత (కొత్తగొల్లపాలెం)కు రూ.1,500 నగదుతో పాటు షీల్డ్, ప్రతిభ ధ్రువపత్రం అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన పి.శివ సంజన (అడవీధిపాలెం) రూ.1,200, తృతీయ స్థానంలో నిలిచిన నలుగురు ఎ.జగదీష్, కె.బాబు, కె.కరుణారెడ్డి, ఒ.మోహన్‌శ్రీలు ఒక్కొక్కరికి రూ.1,000, నగదుతో పాటు షీల్డ్, ప్రతిభ ధ్రువపత్రం అందజేశారు. ఎంఈవో-1 బి.అజయ్‌బాబు, తహసీల్దార్ జె.ప్రభాకరావు, ఎంపీడీవో కె.ధనలక్ష్మి, కడవకుదురు, పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు కుర్రా రామారావు, ఎల్.వెంకటేశ్వర్లుతోపాటు వై.రామాంజనేయులు, నంగు శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వరరావు, ఎస్.కోటయ్య, పి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులతో అధికారులు

(c) eenadu

శుద్ధి.. నీటి రాతే

- నకిలీ బ్రాండ్లతో మినరల్ వాటర్ విక్రయాలు

ప్రైవేటు నీటి శుద్ధి కేంద్రాల నిర్వాహకులు ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి కాసుల వేట సాగిస్తున్నారు. కనీస ప్రమాణాలు, నిబంధనలు పాటించకుండా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ మినరల్ వాటర్ పేరుతో విక్రయిస్తున్నారు.

న్యూస్‌టుడే, పుత్తూరు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు రెస్టారెంట్లు, బస్టాండ్లు, బేకరీల్లో నకిలీ బ్రాండ్లే కనిపిస్తున్నాయి. ఈ నకిలీ దందా విజిలెన్స్ అధికారుల తనిఖీల్లోనూ బయటపడినా.. ఇంకా అడ్డుకట్ట మాత్రం పడలేదు. ప్రధాన నగరాలు, పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో ప్రముఖ కంపెనీల పేర్ల లోని అక్షరాలు మార్చి వాటిలో నీటిని నింపి విక్రయిస్తున్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలు ఎక్కువగా ఉండటంతో జిల్లాలో ఈ నీళ్ల సీసాల విక్రయాలు నిత్యం వేల సంఖ్యలోనే ఉంటోంది. శుభకార్యాలు, సమావేశాలు జరిగితే నకిలీ బ్రాండ్ల ప్యాకేజ్డ్ అర లీటరు సీసాలు పెడుతున్నారు. బ్రాండెడ్ కంపెనీ అయితే అర లీటరు రూ.10, లోకల్ అయితే రూ. 5 నుంచి రూ.6కే వస్తోంది. ప్లాంట్లలో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకనే బాటిళ్లు నింపి విక్రయాలు చేపడుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదు.

ఆటోలో తీసుకెళ్తున్న నకిలీ బ్రాండ్ల నీటి సీసాలు

అక్షరాలు మార్చి మోసం..

- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం తదితర ఆలయాలు ఉన్నాయి. ఇక్కడకు నిత్యం వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఈ నేపథ్యంలో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఈ ప్రాంతాలను తమకు అడ్డాగా మార్చుకుని మాయచేసి మినరల్ వాటర్ పేరిట సాధారణ నీటిని అంటగడుతున్నారు.

ప్రమాణాలు ఏవీ..

- నీటిశుద్ధి ప్లాంటులో ఏసీతో పాటు కెమికల్, బయాలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది తప్పనిసరి.
- బీఐఎస్ నిబంధనల మేరకు ప్లాంట్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఉండాలి.
- అధికారులు మూడు నెలలకోసారి నమూనాలు పరీక్షించాలి. సంతృప్తికరంగా ఉంటేనే అనుమతులు కొనసాగించాలి.
- ప్యాకెట్లు, బాటిళ్లలో నింపి విక్రయించడానికి ప్రత్యేక అనుమతులు అవసరం.
- క్లోరినేషన్ ఎంతో కీలకం. నీటిని ట్యాంకులోకి పంపించాకే ఈ ప్రక్రియ చేయాలి. తర్వాత పలు ఫిల్టర్లలో నీటిని శుభ్రం చేసి రివర్స్ అస్మాసిస్ చేయాలి.
- మినరల్స్‌ను జతచేసి ఓజోనైజేషన్ చేశాకే క్యాన్లలో నింపాలి.

తరచూ తనిఖీలు చేస్తున్నాం..

జిల్లాలో తరచూ తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలు, ప్రమాణాలు పాటించని నిర్వాహకులపై కేసులు పెడుతున్నాం. ఇకపై తనిఖీలు ముమ్మరం చేసి కఠినచర్యలు తీసుకుంటాం. –జగదీశ్, ఆహార నియంత్రణ అధికారి, తిరుపతి జిల్లా

డామిట్.. కథ అడ్డం తిరిగింది

- ఇష్టానుసారంగా ఉద్యోగోన్నతులు
- ఆపై నిలిపేస్తూ ఉత్తర్వులు
- కాసుల వసూలు.. భయంతో వాపస్

ఆ జిల్లా ఉన్నతాధికారి కొద్ది రోజుల్లో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈలోగా అందినకాడికి దండుకోవాలనుకున్నారు. ఆ అధికారి ఆశకు.. కింది స్థాయి అధికారుల అత్యాశ తోడైంది. కానీ చివరకు కథ అడ్డం తిరిగింది. జిల్లా వ్యవసాయ శాఖలో గ్రామ వ్యవసాయ సహాయకుల(వీఏఏ)కు మండల వ్యవసాయ విస్తరణాధికారులుగా ఉద్యోగోన్నతి కల్పిస్తారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ కమిషనర్ అనుమతులు లేకుండా జిల్లా వ్యవసాయ శాఖలో ఉమ్మడి జిల్లాకు సంబంధించి 16మంది గ్రామ వ్యవసాయ సహాయలకు మండల వ్యవసాయ విస్తరణాధికారు(ఏఈవో)లుగా ఉద్యోగోన్నతుల దస్త్రాన్ని ఆ శాఖ విభాగం అధికారి సిద్ధం చేశారు. గతేడాది డిసెంబరు 31న ఉద్యోగ విరమణ పొందనున్న జిల్లా అధికారికి డబ్బుల ఆశ చూపి ఆఘమేఘాల నడుమ కలెక్టర్ ఆమోదం పొందారు. ఆపై ఉద్యోగ విరమణకు రెండ్రోజుల ముందు 16 మందికి ఉద్యోగోన్నతి, నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్‌లో అన్నమయ్య, తిరుపతి జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు సైతం ఉన్నారు. ఈ అధికారులు కూడా ఉద్యోగోన్నతులకు ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయా..? లేదా అనే అంశంపై దృష్టిసారించకపోవడం గమనార్హం. వీరు కూడా కాసులకు కక్కుర్తి పడ్డారనడానికి ఈ ఘటనే బలం చేకూర్చింది. ఉద్యోగోన్నతి పొందిన 16 మంది నుంచి రూ.1.30 లక్షల చొప్పున నగదు వసూలు చేసినట్లు సమాచారం.

ఉన్నతాధికారుల చీవాట్లు..

ఉద్యోగోన్నతుల వ్యవహారం రాష్ట్ర అధికారుల దృష్టికి చేరడంతో ఇబ్బందులు వస్తాయని భయపడి సర్వీస్ నిబంధనలు, సాంకేతిక సమస్యలు ఉన్నాయని సాకు చూపారు. తుదిగా ఉద్యోగోన్నతుల ఉత్తర్వులను రద్దు చేశారు. ఆపై అభ్యర్థులకు మరో కాపీ అందజేశారు. వసూలు చేసిన నగదును సదరు ఉన్నతాధికారే అభ్యర్థులకు వాపసు చేసినట్లు ఆ శాఖ అధికారులే పేర్కొంటుండటం గమనార్హం.

న్యూస్‌టుడే, చిత్తూరు(వ్యవసాయం)

ఉలిక్కి పడిన ఉమ్మడి జిల్లా

కోర్టులకు బాంబు బెదిరింపు ● ఏమీలేదని తెలిసి ఊపిరిపీల్చుకున్న వర్గాలు

నగరి కోర్టులో తనిఖీలు చేస్తున్న బాంబు స్క్వాడ్

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే బృందం: చిత్తూరులోని జిల్లా కోర్టుతోపాటు తిరుపతి న్యాయస్థానాల సముదాయం సహా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పుత్తూరు, నగరి, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, శ్రీకాళహస్తి, పాకాలలోని న్యాయస్థానాలకు గురువారం బాంబు బెదిరింపు మెయిళ్లు రావడంతో ఒక్కసారి జిల్లా ఉలిక్కిపడింది. కోర్టు అధికారుల సమాచారంతో తక్షణమే పోలీసు అధికారులు ఎక్కడికక్కడ కోర్టు భవనాల సముదాయాన్ని బాంబు స్క్వాడ్ బృందాలతో చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఇప్పటివరకు దేశంలోని విమానాశ్రయాలు, ప్రముఖ దేవాలయాలు, పెద్ద నగరాల్లోని ప్రాంతాల్లో పేల్చుతామంటూ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చేవి. తాజాగా న్యాయస్థానాలను పేల్చేస్తామంటూ బెదిరింపులు రావడంతో ఒక్కసారిగా ప్రజలు ఉలిక్కిపడ్డారు. జిల్లాలో ఎటు చూసినా ఇదే చర్చ సాగింది.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం..

- స్థానిక ఎన్నికల్లో విజయాన్ని అందిస్తాం
- తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ ప్రమాణస్వీకారం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: జిల్లాలో పార్టీని నడిపించగలమని మాపై అధిష్ఠానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి స్పష్టం చేశారు. చిత్తూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం వారు నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. షణ్ముగరెడ్డి మాట్లాడుతూ మంత్రి లోకేశ్ ఆశీస్సులతో, జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీకి ఘన విజయాన్ని అందిస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, శ్రేణులను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు జగన్మోహన్, భానుప్రకాష్, మురళీమోహన్, ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడారు. నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కడా ఛైర్మన్ సురేష్, మాజీ ఎమ్మెల్సీలు రాజసింహులు, గౌనివారి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం పాల్గొన్నారు.

షణ్ముగరెడ్డి, సునీల్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు జగన్మోహన్, భానుప్రకాష్

పరిపాలన అనుమతులు

కుప్పం పట్టణం: కుప్పంలోని ఎన్టీఆర్ మైదానం మల్టీ పర్పస్ ఇండోర్ బ్లాక్, హాల్ నిర్మాణానికి రూ.14 కోట్లు ప్రతిపాదనా అనుమతులు ఇచ్చారు.

పడ కోడి @ రూ.50 వేలు

పడ కోడి.. దీని ధర రూ.50 వేలు పలికింది. తమిళనాడుకు చెందిన ఈ జాతి కోళ్లను సంక్రాంతి పండుగ సందర్భంగా పందెం కోసం వినియోగిస్తారు. వీటిపై రూ.లక్షలు పందెం కాస్తారని చెబుతున్నారు. వీటిని పుంగనూరు మండలం గూడూరుపల్లె సమీపంలో పెంచుతున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

విన్నపాలు వినలేదు..

ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు వెల్లువలా వస్తున్నాయి. అర్జీలకు పరిష్కారం చూపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నా.. మళ్లీమళ్లీ అవే సమస్యలపై అర్జీదారులు ఫిర్యాదులు ఇస్తున్నారు. అర్జీల పరిష్కారంపై నిర్వహించిన ఆడిట్‌లో 24.28 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు.

అర్జీల పరిష్కారంపై 24.28 శాతం అసంతృప్తి

శాఖల వారీగా పరిశీలిస్తే..

రెవెన్యూ శాఖలో 16,168 అర్జీలకు పరిష్కారం చూపగా, 14,603 అర్జీలు ఆడిట్ చేశారు. 10,044 మంది సంతృప్తి వ్యక్తం చేయగా 4,559 మంది అసంతృప్తి తెలియజేశారు. రెవెన్యూ శాఖలో అత్యధికంగా 1,593 మంది అధికారులు మెమోలు అందుకున్నారు.

- సర్వే శాఖలో 10,104 అర్జీలకు పరిష్కారం చూపగా, 9,006 అర్జీలు ఆడిట్ జరిగాయి. 7,247 మంది సంతృప్తి చెందగా, 1,579 మంది సంతృప్తి చెందలేదు. 651 మంది అధికారులు మెమోలు అందుకున్నారు.

- పీజీఆర్ఎస్ అర్జీల ఆడిట్ గణాంకాలు (1-3-2025 నుంచి 8-1-2026 వరకు)
- పరిష్కారం చూపిన అర్జీలు: 34,543
- ఆడిట్ జరిపినవి: 30,312
- సంతృప్తి వ్యక్తం చేసినవారు: 22,953 మంది
- అసంతృప్తి వ్యక్తం చేసినవారు: 7,359
- సరైన పరిష్కారం చూపకపోవడంతో అధికారులకు జారీచేసిన మెమోలు: 2,598
- ఇంకా ఇవ్వాల్సిన మెమోలు: 781
- రీఓపెన్ అర్జీలు: 3,379

- న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

చారిత్రకం.. కొండచుట్టు ఉత్సవం

● కనుమరుగు కానున్న మండపం

నగరి, న్యూస్‌టుడే: చరిత్రకు చిహ్నాలుగా నిలిచే అతి కొద్ది ఉత్సవాల్లో నగరి కొండచుట్టు ప్రధానమైంది. కాలం మారినా, రాజరికాలు అంతరించినా, నేటికీ ఆనాటి సంప్రదాయాలు కొనసాగుతూనే ఉన్నాయి.. దీనిలో భాగంగా ఆరు శతాబ్దాల నుంచి నగరిలో ఉత్సవం జరుగుతోంది.

● సంక్రాంతి పండగ ముగిశాక, కనుమ తర్వాత నిర్వహించే, జానపద సంస్కృతికి అద్దం పట్టే ఉత్సవం కొండచుట్టు. 21 గ్రామాల నుంచి దేవుళ్లు తరలివచ్చి కొలువుదీరి(అసెంబ్లీ తరహాలో) చర్చించే ఘట్టం అరుదైన దృశ్యం. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా నారాయణవనం మండలం నుంచి కల్యాణ వెంకటేశ్వరస్వామి కైలాస కొండను చుట్టుకుని తరలి రావడంతో ఈ ఉత్సవానికి

ఆ పేరు. కార్వేటినగరాన్ని పాలించిన పాలేగారు రాజులు అప్పట్లో ఈ సంప్రదాయానికి నాంది పలికారు. అప్పటి నుంచి నగరిలో పాలేగారు వంశస్థులే ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. నగరి, నారాయణవనం, నింద్ర, విజయపురం, తమిళనాడు నుంచి గ్రామాల దేవుళ్లు వేడుకగా ఈ ఉత్సవానికి తరలివస్తారు. దేవుళ్ల కొలువుకు ఒకవైపు నగరిలోని శ్రీకరకంఠేశ్వరస్వామి, మరోవైపు నారాయణవనం నుంచి వచ్చిన కల్యాణ వెంకటేశ్వరస్వామి కలిసి ఈ దేవుళ్లతో మంతనాలు, చర్చలు జరుపుతారనేది ప్రతీతి.

● **17న ఉత్సవం..** చరిత్రకు సాక్ష్యంగా నిలిచే ఈ ఉత్సవం ఈ నెల 17న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జాతీయ రహదారి విస్తరణలో ఈ మండపాన్ని తొలగించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ మండపాన్ని తొలగించకుండా ప్రత్యామ్నాయం చూపితే బాగుండేదని స్థానికులు.. అధికారులకు విన్నవించారు. ఒకవేళ మండపం తొలగిస్తే ఈ ఏడాది జరిగే ఉత్సవమే చివరిది కావచ్చు.

తితిదే ఉద్యోగులకు శుభవార్త

● పలు పోస్టుల భర్తీ, ఉద్యోగోన్నతులకు పచ్చజెండా

● పాలకమండలి ఆమోదంతో ప్రభుత్వానికి తాజా ప్రతిపాదనలు

ఈనాడు డిజిటల్, తిరుపతి: తితిదేలో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నియామకాలు, సర్వీసు నిబంధనల సవరణలు, ఉద్యోగోన్నతుల వ్యవహారానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. బర్డ్ ఆసుపత్రి, ఎస్వీ గోశాల, వైద్యవిభాగం, ఆలయ కైంకర్యాల విధుల్లో కీలక మార్పులు చేస్తూ పాలకమండలి ఆమోదముద్ర వేసింది. పలు ప్రతిపాదనలకు డిసెంబర్ 16న జరిగిన సమావేశంలో తితిదే బోర్డు ఆమోదం తెలిపింది. తుది ఉత్తర్వుల కోసం తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు.

ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో ఛైర్మన్, ఈవో, సభ్యులు

గోశాలలో కొత్త కొలువులు

● ఎస్వీ గోసంరక్షణ శాలలో అసిస్టెంట్ డైరెక్టర్(2), గోశాల మేనేజర్(2), డైరీ సూపర్ వైజర్(6), డైరీ అసిస్టెంట్(2) చొప్పున మొత్తం 12 పోస్టులను సృష్టించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

● ఈ పోస్టులకు పాలిటెక్నిక్(అనిమల్ హస్బెండరీ) లేదా తత్సమాన అర్హతతో పాటు వెటర్నరీ అసిస్టెంట్‌గా 5 ఏళ్ల అనుభవం తప్పనిసరి చేశారు.

● ఈ కొత్త పోస్టుల వల్ల ఏటా రూ.1.05 కోట్ల అదనపు భారం పడుతుందని, దీన్ని తితిదేనే భరిస్తుందని స్పష్టం చేశారు.

వైద్య విభాగంలో 30 ఏళ్ల నిరీక్షణకు తెర

● తితిదే వైద్య విభాగంలో 30 ఏళ్లుగా ఒకే హోదాలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందింది. ప్రమోషన్ ఛానల్ లేక స్తబ్దుగా ఉన్న పలు పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

● ఆధునిక ఎంఆర్ఐ, డిజిటల్ మమోగ్రఫీ వంటి పరికరాల నిర్వహణ కోసం ఉన్న ‘రేడియోగ్రాఫర్’ పోస్టును ‘చీఫ్ రేడియోగ్రాఫర్’గా పెంచారు. ఫిజియోథెరపిస్ట్ పోస్టు కూడా అప్‌గ్రేడ్ చేశారు.

తాళ్లపాక, మణ్యందార్ల పోస్టుకు అర్హతలివే..

తాళ్లపాక కైంకర్యపరుడు, మణ్యందార్ పోస్టుల నియామక నిబంధనలను ఖరారు చేశారు. ఈ పోస్టులకు తమకు వంశపారంపర్య హక్కు కల్పించాలంటూ సంబంధిత కుటుంబాలు చేసిన విజ్ఞప్తులను బోర్డు తిరస్కరించింది. 1987 చట్టం ప్రకారం ఈ అభ్యంతరాలు చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. ● తాళ్లపాక కైంకర్యపరుడి పోస్టుకు తాళ్లపాక సంకీర్తనల్లో ప్రావీణ్యం సర్టిఫికెట్ ఉండాలి. 40 ఏళ్లు మించకూడదు. ● మణ్యం దార్ పోస్టుకు 8వ తరగతి పాసై, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి.

బర్డ్, ఆయుర్వేద ఫార్మసీలో..

● బర్డ్ ఆసుపత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఆర్థోపెడిక్స్ లేదా అనస్థీషియాలో పీజీ డిగ్రీ లేదా డిప్లొమా అర్హతను నిర్ణయించారు.

● శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో ప్రొడక్షన్ సూపర్‌వైజర్ పోస్టుకు బీఏఎంఎస్ లేదా బి.ఫార్మసీ (ఆయుర్వేద) డిగ్రీతో పాటు రెండేళ్ల అనుభవం ఉండాలని సవరణ చేశారు.

2.67 లక్షల మందికి పింఛన్ల పంపిణీ

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 2,67,481 మంది పింఛనర్లకు సామాజిక భద్రత పింఛన్ల ద్వారా రూ.115.17 కోట్లు పంపిణీ చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులతో సమీక్షించారు. వివిధ అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ అర్జీలు నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని డీఆర్వో మోహన్‌కుమార్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పీజీఆర్ఎస్ అర్జీలపై జిల్లా శాఖల అధికారులు ప్రీ ఆడిట్ చేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ త్వరగా పూర్తిచేయాలని కోరారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో గతేడాది నవంబరులో నిర్వహించిన బీటెక్ సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల కార్యాలయం అధికారులు గురువారం తెలిపారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ పరిశీలించాలని సూచించారు.

హైవే, విద్యుత్తు శాఖ ఇంజినీర్లతో సమీక్షిస్తున్న ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్

చిత్తూరు-తచ్చూరు ఎక్స్‌ప్రెస్ వేలో..

విద్యుత్తు పనులు పూర్తిచేయాలి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: చిత్తూరు-తచ్చూరు ఎక్స్‌ప్రెస్ వేలో విద్యుత్తు పనులు రెండు వారాల్లో పూర్తి చేయాలని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ ఆదేశించారు. విద్యుత్తు పనుల నిర్వహణపై గురువారం స్థానిక ఎస్ఈ కార్యాలయంలో జాతీయ రహదారి, విద్యుత్తు శాఖ ఇంజినీర్లతో సమీక్షించారు. ఎస్ఈ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేస్తున్న చిత్తూరు-తచ్చూరు ఎక్స్‌ప్రెస్ వేలో 42 పాయింట్లలో పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 20 పాయింట్లు పూర్తయ్యాయన్నారు. ఇంకా 22 పాయింట్లలో చేపట్టాల్సి ఉందన్నారు. లైన్ల మార్పు, కొత్త లైన్ల ఏర్పాటు, రహదారి మార్గంలో లైటింగ్‌కు విద్యుత్తు సరఫరా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర, హైవే, విద్యుత్తు శాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

● **వేగంగా వ్యవసాయ సర్వీసుల జారీ..** నూతన వ్యవసాయ సర్వీసుల జారీ వేగవంతం చేయాలని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ ఆదేశించారు. జిల్లాలో 2,247 వ్యవసాయ సర్వీసుల జారీ పెండింగ్‌లో ఉందన్నారు. ఇందులో పుంగనూరు డివిజన్‌లోనే 1,287 సర్వీసులు ఉన్నాయన్నారు. ఫిబ్రవరి 15లోగా వంద శాతం సర్వీసులు జారీ చేయాలని సూచించారు.

లైంగిక దాడుల నివారణకు కృషి

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: పిల్లలపై లైంగిక దాడుల నివారణ కోసం కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి తెలిపారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో ఆర్‌బీఎస్‌కే-డీఈఐసీ ఆధ్వర్యంలో గురువారం లైంగిక దాడుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి అందరూ సహకరించాలన్నారు. పిల్లల హక్కుల గురించి వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి.. పిల్లలకు సురక్షితమైన బాల్యాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు. పోక్సో చట్టం, కేసు నమోదు విధానం, బాధిత పిల్లలకు అందించాల్సిన వైద్య సేవలు, మానసిక, చట్టపరమైన సహాయంపై అవగాహన కల్పించారు. సైకాలజిస్టు హారిప్రియ, ఆర్‌బీఎస్‌కే పీవో నిరి, సీడీపీవో నిర్మల, డీఈఐసీ చిన్నపిల్లల వైద్య నిపుణులు దుర్గాప్రసాద్ నాయుడు, డీఈఐసీ మేనేజర్ స్వామిదాస్, సోషల్ వర్కర్ రజిత్ పాల్గొన్నారు.

వేగంగా ఉద్యాన పథకాల అమలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: వేగంగా ఉద్యాన పథకాల అమలుకు దృష్టి సారించాలని ఉద్యాన శాఖ కమిషనరేట్ కార్యాలయ జేడీ దేవమునిరెడ్డి ఆదేశించారు. ఉద్యానశాఖ డీడీ రామాంజనేయులుతో పథకాల అమలుపై గురువారం ఆయన సమీక్షించారు. అనంతరం జిల్లాలో ఉద్యాన అభివృద్ధి పథకాలు పరిశీలించారు. గంగవరంలోని శీతల గిడ్డంగి, బంగారుపాళ్యంలో శ్రీనివాసులు నాయుడికి చెందిన డీహైడ్రేషన్ యూనిట్, మత్యంలో మోహన్‌రెడ్డి పచ్చళ్ల తయారీ యూనిట్, కొండ్రాజుకాల్వలో లవకుమార్ నాయుడు, ప్రవీణ్‌కుమార్‌కు చెందిన మ్యాంగో కవర్ తయారీ యూనిట్లు పరిశీలించారు. రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు ప్రాంతాల్లో మామిడి తోటల్లో పూత పరిశీలించారు. ఏడీ కోటేశ్వరరావు, ఉద్యాన అధికారి సాగరిక, రైతులు పాల్గొన్నారు.

రామకుప్పంలో 108 ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ

ఈనాడు- తిరుపతి: చిత్తూరు జిల్లా శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని ప్రతిపాదిత విమానాశ్రయానికి సమీపంలో రూ.159 కోట్ల పెట్టుబడితో 600 మందికి ఉద్యోగావకాశాలు కల్పించే పయనీర్ క్లీన్ సంస్థకు రామకుప్పం మండలం మణీంద్రంలో 55.47 ఎకరాల భూమి కేటాయింపునకు కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఇక్కడ 108 ఎయిర్‌క్రాఫ్ట్‌లు తయారుచేస్తామని డీపీఆర్‌లో పేర్కొన్నారు. విమానాల తయారీ, మరమ్మతు, నిర్వహణ, శిక్షణకు ఈ సంస్థ పనిచేయనుంది. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో సంగం డెయిరీకి 25.14 ఎకరాలు కేటాయించారు. రూ.200 కోట్లు ఆ సంస్థ పెట్టుబడి పెట్టనుంది. నాయుడుపేట సెజ్‌లో నోవా పరిశ్రమకు ప్రోత్సాహకాలకు అనుమతి ఇచ్చింది. రౌతుసూరమాలలో ఏదెయిల్ ఎక్స్‌ప్లోరేషన్ సంస్థ రూ.578 కోట్లతో 382 మందికి ఉపాధి కల్పిస్తామని ముందుకొచ్చింది.

వైకాపా తప్పిదాన్ని సరిదిద్దాలి

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: జిల్లాల విభజన విషయంలో అవగాహనలేమితో నియోజకవర్గ పోకడతో వైకాపా వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల విషయంలో చేసిన ఘోర తప్పిదాన్ని కూటమి సర్కారు సరిదిద్దాలని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి, ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ డిమాండ్ చేశారు. వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాలని కోరుతూ వెదురుకుప్పంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష గురువారం ముగిసింది. యుగంధర్ మాట్లాడుతూ గతంలో వైకాపా నేతలు స్వామిభక్తితో స్థానిక ప్రజల మనోభావాలు దెబ్బతీశారు, ఈ కారణంగా తాము ప్రజల పక్షాన నిలబడి ఈ పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్వేటినగరం మండలాల ప్రజలు కోరుతున్నట్లు తిరుపతి జిల్లాలో చేర్చాలన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం చర్యలు చేపట్టే వరకు ప్రజల తరఫున ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. పలువురు నాయకులు, రైతు సూచనలతో దీక్ష విరమించారు.

ముక్కుపుటాలదిరే దుర్వాసన భరించలేక మాస్కు వేసుకుని.. బెంగళూరు నుంచి వచ్చి, చిత్తూరులో రైలు దిగేందుకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

అమ్మో.. శేషాద్రి ఎక్స్‌ప్రెస్సా..!

అడుగు పెట్టలేం.. దుర్వాసన భరించలేం.!

సంక్రాంతి పండగ మరికొన్ని రోజులు ఉండగానే ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఉద్యోగులు, బంధువులు, వివిధ పనుల నిమిత్తం ముందుగానే ఆయా ప్రాంతాలకు చేరుకుంటున్నారు. ప్రధానంగా విజయవాడ, గుంటూరు, కాకినాడ తదితర ప్రాంతాలకు బెంగళూరు నుంచి చిత్తూరు మీదుగా శేషాద్రి ఎక్స్‌ప్రెస్ నిత్యం రాకపోకలు సాగిస్తుంది. గత మూడ్రోజులుగా ఈ రైలు కిక్కిరిసి వెళ్తోందని రైల్వే అధికారులు చెబుతున్నారు. సంక్రాంతికి తమ ప్రాంతాలకు వెళ్లేందుకు వచ్చిన ప్రయాణికులతో బోగీలు కిక్కిరిశాయి. ఇక జనరల్ బోగీ ముందు ఒకటి, వెనక ఒకటి మాత్రమే ఉండటంతో రెండు బోగీల్లోనూ కనీసం కాలు మోపేందుకు స్థలం లేక ఇరుక్కుని ప్రయాణిస్తున్నారు. మరికొందరు మరుగుదొడ్ల వద్ద దుర్వాసన వస్తున్నా భరిస్తూ మాస్కులు వేసుకుని నిల్చున్నారు. చిత్తూరు స్టేషన్‌లో కొందరు కిందకు దిగుతుండగా మరికొందరు తోసుకుంటూ ఎక్కేశారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు కొందరికి ఎక్కే అవకాశం లేక రిజర్వేషన్ బోగీల వద్దకు పరుగులు తీసుకుంటు వెళ్లి ఎక్కారు. **-ఈనాడు, చిత్తూరు**

కాలు పెట్టేందుకు చోటులేకుండా కిక్కిరిసిన ప్రయాణికులు

‘అదృశ్యం కేసులో పోలీసుల నిర్లక్ష్యం లేదు’

మాట్లాడుతున్న డీఎస్పీ సాయినాథ్

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరులో గత డిసెంబరు 31న అదృశ్యమై.. ఈ నెల 5న తేలిన గంగాధరనెల్లూరు మండలానికి చెందిన మహిళ హత్యకు గురైన కేసులో పోలీసుల పరంగా నిర్లక్ష్యం లేదని డీఎస్పీ సాయినాథ్ తెలిపారు. చిత్తూరు టూటౌన్ స్టేషన్‌లో గురువారం రాత్రి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగురాలు కవిత అదృశ్యమైనట్లు అందిన ఫిర్యాదుతో వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. సదరు మహిళ తన సోదరుడి వాట్సప్‌నకు వాయిస్ మెసేజ్ పంపిందని, అందులో గణేష్ అనే వ్యక్తి తనను వివాహం చేసుకునేందుకు వస్త్రాల కొనుగోలుకు రమ్మన్నాడని చెప్పడంతో వచ్చానని, కొద్దిసేపటి తరవాత మరో మెసేజ్‌లో తనకు ఏమైనా జరిగితే గణేష్ కారణమని, వదిలి పెట్టొద్దని ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మెసేజ్‌ను స్వయంగా కవిత పంపలేదని... కవిత సోదరుడు.. ఈ నెల రెండో తేదీన ఫిర్యాదు చేయగా వెంటనే దర్యాప్తు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం గంగాధరనెల్లూరులో కవిత శవమై తేలిన వెంటనే సీఐ, ఎస్సైని పంపి పరిశీలించి అదృశ్యం కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఇందులో వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ● చిత్తూరు ప్రభుత్వాసుపత్రి ఎదుట గురువారం దివ్యాంగ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్యదర్శి సరెండర్

పూతలపట్టు : విధులకు గైర్హాజరు, సకాలంలో నివేదికలు అందజేయడంలో జాప్యం తదితర అంశాలను కారణాలుగా చూపుతూ మండలంలోని పేటమిట్ట పంచాయతీ కార్యదర్శి బీబీజాను జిల్లా పంచాయతీ కార్యాలయానికి గురువారం సరెండర్ చేశారు. ఎంపీడీవో నాగరాజు.. డీపీవో సుధాకరరావుకు నివేదిక పంపారని సమాచారం.

బ్యూటీ కోర్సుల్లో శిక్షణ

చంద్రగిరి : యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో మహిళలకు ఉచితంగా ‘జూనియర్ బ్యూటీ ప్రాక్టీషనర్’పై ఈనెల 19 నుంచి 31 రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తామని సంస్థ డైరెక్టర్ పి.సురేష్‌బాబు తెలిపారు.

104FM Tirupati

ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉదయరాగం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వూనేను	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

బకాయిలు చెల్లించని సింగిల్‌విండోలపై డీసీవో ఆరా

ఈనాడు కథనానికి స్పందన

సహకారశాఖ కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసిన రెండు సహకార పరపతి సంఘాల(సింగిల్ విండో)పై జిల్లా సహకార శాఖ అధికారి లక్ష్మి గురువారం ఆరా తీశారు. ‘బకాయిలు చెల్లించక.. ఎరువులు తెప్పించలేక’ శీర్షికన ‘ఈనాడు’లో బుధవారం కథనం ప్రచురితమైంది. దీనిపై డీసీవో స్పందించారు. రైతులకు విక్రయించిన ఎరువుల నగదును మార్క్‌ఫెడ్ ఖాతాకు జమ చేయక గుడిపాల, ఐరాల సహకార పరపతి సంఘాలు బకాయిపడ్డాయి. బకాయిలు ఎంత..? ఎందుకు చెల్లించలేదు..? తదితర అంశాలపై సమగ్రంగా వివరణ ఇవ్వాలని సహకార పరపతి సంఘాలకు డీసీవో ఆదేశించారు. **-న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)**

సీఎం ఆదేశాలతో రాష్ట్రంలో ఐదువేల ఆలయాల నిర్మాణం

పూతలపట్టు : రాష్ట్రంలో ప్రాచీన దేవాలయాల జీర్ణోద్ధరణ చేపడుతున్నామని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. ప్రాచీన దేవాలయాల జీర్ణోద్ధరణ ప్రక్రియలో భాగంగా శిథిలావస్థలో ఉన్న వావిల్‌తోట, తేనేపల్లెలోని ఈశ్వరాలయాలను ఆయన ఎమ్మెల్యే మురళీమోహన్, మాజీ ఎమ్మెల్యే సీకేబాబు సతీమణి లావణ్యతో కలిసి గురువారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల దేవాలయాలు నిర్మించాలని, వాటితోపాటు పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని, దీనిలో భాగంగా మొదటగా పూతలపట్టు మండలంలోని ఆలయాలు పరిశీలించామని చెప్పారు. ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ కాణిపాకం వినాయకస్వామి ఆలయానికి రూ.25 కోట్లు తితిదే మంజూరు చేసిందని, అర్ధగిరి ఆంజనేయస్వామి ఆలయానికి త్వరలో పూర్వ వైభవం తెస్తామన్నారు. పేటమిట్ట సర్పంచి గల్లా రాధాకృష్ణ నాయుడు, తెదేపా మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, తెదేపా నాయకులు గోపి, చంద్రమౌళి, గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ ఈశ్వరాలయ విశిష్టతను భానుప్రకాష్‌రెడ్డికి వివరిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, శ్రీ టవర్స్, నెం.30-22-79, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: ‘త్రిషూల్’, 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువవర్ణించబడిన స్థిరాస్తి రుణ రిఫరెన్స్ నెం. 6808లో మెసర్స్ శ్రీ గోపాల్ ఆటో సర్వీసెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ పార్ట్‌నర్: టి.ఉదయ్ కుమార్ మరియు శ్రీమతి టంకశాల హరిప్రియ నుండి సెక్యూర్ క్రెడిటార్‌కు 30.12.2025 నాటికి రావల్సిన బకాయిలు రూ.2,00,52,910/- (రెండు కోట్ల యాభై రెండు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే) (30.12.2025 వరకు వర్తించిన వడ్డీ ఈ మొత్తంలో కలిసి ఉంటుంది)లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టు కొనుటకు “ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక” 12.02.2026న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	రూ.5,75,00,000/- (ఐదు కోట్ల డెబ్బై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ.57,50,000/- (యాభై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) విజయవాడ వద్ద చెల్లుబాటయ్యేలా ‘యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్’ పేరున డిడి/ పిఓ ద్వారా.
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేది, సమయం మరియు ప్రదేశం	11.02.2026 సా.5.00 గం.లోగా. శ్రీ బొర్ర సుధీర్ కుమార్‌ను ఉద్దేశించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, శ్రీ టవర్స్, నెం.30-22-79, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002 వద్ద.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	12.02.2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం. మధ్య ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైనతెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

స్థిరాస్తి షెడ్యూలు

ఆస్తి 1: ఐటమ్-1: ఎస్ఆర్ఒ కర్నూలు, డాక్యుమెంట్ నెం.5234/2013, తేది: 18.02.2013, శ్రీ టంకశాల ఉదయ్ కుమార్ తండ్రి టి. జానకి రామన్ పేరున గల, ఆంధ్రప్రదేశ్-518006, కర్నూలు జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, స్టాంటన్‌పురం గ్రామ పంచాయతీ, మామిడాలపాడు గ్రామం, సర్వే నెం.133/3బి (పాత సర్వే నెం.133)లోని ఎక.0.30 సెంట్ల విస్తీర్ణ వాణిజ్య భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** కెసి కెనాల్ పోరంబోకు, **పడమర:** జాతీయ రహదారి రోడ్ నెం.7, **ఉత్తరం:** టి. ఉదయ్ కుమార్ వ్యవసాయేతర భూమి, **దక్షిణం:** టి.ఉదయ్ కుమార్ వ్యవసాయేతర భూమి. **ఐటమ్-2:** ఎస్ఆర్ఒ కర్నూలు, డాక్యుమెంట్ నెం.5235/2013, తేది: 18.02.2013, శ్రీ టంకశాల ఉదయ్ కుమార్ తండ్రి టి. జానకి రామన్ పేరున గల, ఆంధ్రప్రదేశ్-518006, కర్నూలు జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, స్టాంటన్‌పురం గ్రామ పంచాయతీ, మామిడాలపాడు గ్రామం, సర్వే నెం.133/3బి (పాత సర్వే నెం.133)లోని ఎక.0.30 సెంట్ల విస్తీర్ణ వాణిజ్య భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** కెసి కెనాల్ పోరంబోకు, **పడమర:** జాతీయ రహదారి రోడ్ నెం.7, **ఉత్తరం:** ఇల్లూరి వెంకట రమణ భూమి, **దక్షిణం:** టి.ఉదయ్ కుమార్ వ్యవసాయేతర భూమి. **ఆస్తి 2:** తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రేణిగుంట సబ్-రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో తిరుచానూరు గ్రూపు, నెం.11, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలో తిరుచానూరు గ్రామ అకౌంట్స్, నెం.36, వి.వి నగర్ రెసిడెన్షియల్ ఏరియా సమీపాన, 10వ వార్డులోని తిరుచానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా, సర్వే నెం.309/2లోని 332.50 చ.గజాలు లేదా ఎక.0.06.87 సెంట్లు విస్తీర్ణపు భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రోడ్, **పడమర:** అరుగోళం లక్ష్మీ ప్రసన్న భూమి, **ఉత్తరం:** టంకశాల ఉదయ్ కుమార్ భూమి, **దక్షిణం:** బుట్లూరు మహబూబ్ బాషా భూమి.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail నందు ఇవ్వబడిన లింక్‌ను మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.comను చూడండి.

వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును. ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు **శ్రీ బొర్రా సుధీర్ కుమార్ 8885191821 & శ్రీ కార్తీక్ ఆర్ 9080589635 వారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం. నుండి సా. 4.00 గం. మధ్య సంప్రదించవచ్చును.**

ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను.

తేది: 09-01-2026
ప్రదేశం: కర్నూలు & తిరుపతి

సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

గంజాయి రవాణా కేసులో ముగ్గురి అరెస్టు

నిందితులను చూపుతున్న డీఎస్పీ ప్రభాకర్, సీఐ పరశురాముడు, ఎస్సై చందనప్రియ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని చప్పిడిపల్లెలో గంజాయి రవాణా చేస్తూ విక్రయాలు చేస్తున్న ముగ్గురు నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలను ఆయన వెల్లడించారు. పలమనేరుకు చెందిన షేక్ సలీంబాషా, చప్పిడిపల్లెకు చెందిన ఎన్.బాలకృష్ణ, నెల్లూరు జిల్లా గోనిపల్లెకు చెందిన అల్లయ్య... తెలంగాణలోని ఖమ్మం నుంచి నెల్లూరుకు గంజాయి తీసుకొచ్చి అక్కడ్నుంచి పలమనేరు, బైరెడ్డిపల్లె, వి.కోట, గంగవరం ప్రాంతాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. చప్పిడిపల్లెలో బాలకృష్ణ ఇంట్లో నిల్వ ఉంచి విక్రయాలు చేస్తున్న 16 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. నిందితులను పట్టుకున్న పలమనేరు గ్రామీణ సీఐ పరశురాముడు, ఎస్సై చందనప్రియలను అభినందించారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

వి.కోట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకొంది. పోలీసుల వివరాల మేరకు.. మండల పరిధిలోని చింతమాకులపల్లెకు చెందిన రామకృష్ణప్ప(65) ద్విచక్ర వాహనంపై పట్టణం నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా... బస్సు ఢీకొంది. ప్రమాదంలో రామకృష్ణప్ప అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కడుపునొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: ముక్కళత్తూరు ఎస్సీకాలనీలో గురువారం ఉదయం నాగరాజు కుమారుడు **మోనీష్** (25) ఇంటిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సీఐ నిత్యబాబు కేసు నమోదు చేసి, శవపరీక్ష చేయించారు. ఆపై మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

EENADU e Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

తిరుపతి టౌన్‌లో 80 అడుగుల రేణిగుంట మెయిన్ రోడ్డుకు 40 అంకణాలు గల మంచి కమర్షియల్ (కార్నర్) స్థలం అమ్మబడును. బ్రోకర్లు వద్దు నేరుగా ఓనర్‌నే సంప్రదించండి: 9000899811.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

Tele Callers Female Qua: Any Degree & Basic system knowledge. N Sreenatha Reddy Recovery Agency, Bairagapattida, TPT ✆ 9032801545

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 97039 71968

WANTED STAFF @ Tirupati EV Auto Showroom: Sales Staff Salary 12K + inc, Receptionist 12K/M, Mechanic 10K + inc Send Profiles to WhatsApp 89194 31296, Email:gev.tpt@gmail.com

Urgently Required Service Advisors ★ Floor Incharge ★ Technicians ★ Contact: 77022 13222, 99085 42222.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE

WALK-IN INTERVIEW

SALES OFFICER

Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry

Location: Chittoor
Flat No : 10-196, 2nd Floor, Krishna Complex, UCO Bank Up Stairs, Chittoor, Andhra Pradesh - 517001
Gurunadha 9000688690

Location: Tirupathi
#19-12-10, 2nd Floor, Near Bairagipatteda Arch, Bairagipatteda, Tirupathi - 517501.
Chiranjeevi 9789816476

Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

TOURS AND TRAVELS

టూర్స్ & ట్రావెల్స్ 10 రోజుల యాత్ర: అహమ్మదాబాద్, రన్‌ఆఫ్‌కచ్, గిర్ అడవులు, డియు, సోమనాథ్ మరియు ద్వారక 10 రోజుల యాత్ర. జైపూర్, ఉదయ్ పూర్, మౌంట్‌అబూ, జైసల్మేర్, బికనేర్, పుష్కర్. 10 రోజుల యాత్ర: గ్యాలియర్, కజురహో, మార్బల్ రాక్స్, భోపాల్, మహేశ్వర్, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ మరియు ఇండోర్. 7 రోజుల యాత్ర: కోల్‌కత్త, పూరి, కోణార్క్, భువనేశ్వర్ మరియు శక్తిపీఠాలు. 7 రోజుల యాత్ర: కాశీ, గయ, అయోధ్య & ప్రయాగ్‌రాజ్ భోజనము మరియు వసతితో కలుపుకొని ప్రయాణం తేదీలు: మార్చి మరియు ఏప్రిల్ నెలలో మరిన్ని వివరాలకు ✆: 080-26508925/ 9980993631 శ్రీ చైతన్య ట్రావెల్స్, బెంగళూరు.

THE EENADU CLASSIFIEDS WAY

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చిత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలో 11కేవీ లైన్ల ఏర్పాటు కారణంగా శుక్రవారం సరఫరా నిలిపివేయనున్నామని ఈఈ మునిచంద్ర గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని దొడ్డిపల్లి పరిసర ప్రాంతాలు, మురకంబట్టు, అగ్రహారం ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చెత్త సేకరణ వాహనాల పంపిణీ

తవణంపల్లె: 11 పంచాయతీలకు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం చెత్త సేకరణ వాహనాల పంపిణీ చేశారు. ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లచౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రవీణ్, దిలీప్ పాల్గొన్నారు.

రాయితీపై ప్లాస్టిక్ క్రేట్లు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మామిడి రైతులకు ఒక్కో ప్లాస్టిక్ క్రేట్ రూ.120 రాయితీతో అందుబాటులో ఉందని మండల ఉద్యానశాఖ అధికారిణి సాగరిక తెలిపారు. ఒకరికి గరిష్ఠంగా 250 క్రేట్లు అందజేస్తామని, వివరాలకు రైతులు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంచాలి: కలెక్టర్

తూగుండ్రంలో పర్యటిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంచాలని, రక్షితమంచి నీటి ట్యాంకుల క్లోరినేషన్ తరచూ చేయించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్.. గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. తూగుండ్రం గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది చేపడుతున్న కుటుంబ సర్వేపై సమీక్షించారు. అనంతరం గ్రామంలో పర్యటించి అపరిశుభ్రంగా ఉన్న మురుగునీటి కాల్వల నిర్మాణాన్ని పరిశీలించి పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు ఎంపీడీవో మనోహర్‌గౌడ్, సర్పంచి శ్రీబాబు, ఎంపీటీసీ సభ్యురాలు వాణిశ్రీ, తెదేపా నేతలు నియాజ్‌అలీ, జీవా, నిరీక్షణ్‌రెడ్డి, శాంతకుమార్, పంచాయతీ కార్యదర్శి శిరీష ఉన్నారు.

దేశమ్మ ఆలయ కాలమానిని ఆవిష్కరణ

కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, న్యూస్‌టుడే: శ్రీ దేశమ్మ దేవస్థానం నూతన కాలమానిని.. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ గురువారం ఆవిష్కరించారు. ఈవో వెంకటేశ్వర్లు, ట్రస్ట్ బోర్డు సభ్యులు మదన్ కుమార్, సోమసుందరం, లక్ష్మి, అర్చకులు నీలకంఠం, శ్రీసూర్య, దనశేఖర్, వడివేలు, మోహనకృష్ణ, సుబ్బులురాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు ఉపేక్షించం

- చెరువులు, కాలువల్లో తొలగిస్తాం
- జలవనరులు, రెవెన్యూ శాఖ సంయుక్త సర్వే
- 'న్యూస్‌టుడే'తో జలవనరుల శాఖ ఈఈ మురళీకుమార్‌రాజు

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

గంగినేని చెరువు ఆక్రమణలు పరిశీలిస్తున్న రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులు

బ్రిటిష్ కాలం నాటి చెరువులు కనుమరుగవుతున్నాయి.. కొన్ని చెరువులు ఆక్రమణల చెరలో పడి రూపురేఖలే మారిపోతున్నాయి.. నగర, మండల కేంద్రాల్లో భూముల ధరలు పెరిగి అక్కడి చెరువులు, దురాక్రమణకు గురై ప్లాట్లు, పెద్దపెద్ద భవంతులు దర్శనమిస్తున్నాయి.. వీటిని ఇలానే వదిలేస్తే భవిష్యత్తులో జలవనరుల ఆనవాళ్లే కనుమరుగయ్యే పరిస్థితి ఉందని జలవనరుల శాఖ ఈఈ మురళీకుమార్‌రాజు పేర్కొన్నారు.. ఈ తరుణంలో చెరువుల పరిరక్షణకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన ఆదేశాలతో ఇప్పటికే సర్వే చేపట్టి కొన్ని ఆక్రమణలు గుర్తించామని, సర్వే ఇంకా కొనసాగుతోందన్నారు.. చిత్తూరు, పూతలపట్టు, గంగాధరనెల్లూరు, నగరి నియోజకవర్గాల్లోని చెరువుల ఆక్రమణల తొలగింపు తదితర అంశాలపై ఆయన 'న్యూస్‌టుడే'కు వివరించారు.

మురళీకుమార్‌రాజు

భూముల విలువ పెరగడంతోనే..

ముఖ్యంగా నగర, పట్టణ, మండల కేంద్రాల్లో ఇటీవల భూముల విలువలు అనూహ్యంగా పెరిగాయి. తద్వారా చెరువులు, కాలువలు ఆక్రమించి దర్జాగా నిర్మిస్తున్నారు. జలవనరుల ఆస్తులపై ఇళ్ల నిర్మిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నగరపాలక, పురపాలక, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా పొజిషన్ పత్రాలు, అనుమతులు ఇస్తున్నారు. ఈ అక్రమాలకు మొదట్లోనే అడ్డుకట్ట వేస్తే చెరువులు, కాలువలను రక్షించుకోవచ్చు. ప్రజలు, రైతులు చెరువుల ఆక్రమణలను తమ దృష్టికి తీసుకురండి. తక్షణమే స్పందించి పరిరక్షిస్తాం. ప్రతి ఆక్రమణా తొలగిస్తాం.

తక్షణ చర్యలు..

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, తమ దృష్టికి వచ్చే ఆక్రమణలపై ఎప్పటికప్పుడు సర్వే చేసి నివేదించాలని రెవెన్యూ శాఖకు లేఖలు రాస్తున్నాం. రెవెన్యూ, జలవనరుల శాఖ సంయుక్త సర్వే చేపట్టాయి. త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతోంది. చెరువులు, కాలువల ఆక్రమణలకు గురవుతున్నట్లు తమ దృష్టికి రాగానే తక్షణమే సర్వే చేసి తమకు నివేదించాలని రెవెన్యూ అధికారులకు నివేదిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. రెవెన్యూ శాఖ జాప్యంతోనే ఆక్రమణల గుర్తింపు, తొలగింపులో ఆలస్యమవుతోంది. రెండు శాఖల సంయుక్త సర్వేతో ఆక్రమణలు తొలగిస్తాం.

చెరువులు, ఆయకట్టు వివరాలిలా..

నియోజకవర్గం	చెరువుల సంఖ్య	ఆయకట్టు (ఎకరాల్లో)
చిత్తూరు	173	7,516
గంగాధరనెల్లూరు	599	24,093
పూతలపట్టు	470	16,592
నగరి	121	10,645

కఠిన చర్యలు తప్పవు..

చిత్తూరు నగర పరిధిలో గంగినేని చెరువు, కట్టమంచి చెరువులతో పాటు మురకంబట్టు ప్రాంతంలోని పలు కాలువలు ఆక్రమణలకు గురైనట్లు తమ దృష్టికి వచ్చింది. వీటన్నింటినీ సర్వే చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖను కోరాం. సర్వే ఆధారంగా రెవెన్యూ, జల వనరుల శాఖ సంయుక్తంగా ఆక్రమణలు తొలగిస్తాం. ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు. ఈ విషయంలో రాజీపడేది లేదు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: మురకంబట్టులోని మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించాలి. -స్థానికులు
సమాధానం: కాలువల్లో పూడిక తొలగింపజేస్తాం. -లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ

న్యూస్‌టుడే, యాదమరి: సమస్య: గ్రానైట్ పాలిషింగ్ పరిశ్రమలు రహదారి పక్కనే వ్యర్థాలు పడేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. -సాయి
సమాధానం: వ్యర్థాలను రోడ్డు పక్కన వేయకుండా పరిశ్రమలకు ఆదేశాలు ఇస్తాం. -పార్థసారథి, తహసీల్దార్

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: క్రిష్ణసముద్రంపురం పంచాయతీ కొండం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి చీకటిగా మారి గ్రామానికి చేరుకోవాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. -మణి, గ్రామస్థుడు
సమాధానం: గ్రామానికి వెళ్లే రహదారిలోని స్తంభాలకు ఇప్పటికే దీపాలు అమర్చాం. మరమ్మతులు చేసి వెలిగింపజేస్తాం. -జయశంకర్, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, పుత్తూరు: సమస్య: మహాలక్ష్మీపురం దళితవాడలోని వాణిజ్య పన్నులశాఖ కార్యాలయ సమీపంలో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. -వెంకటరమణ, స్థానికులు
సమాధానం: మహాలక్ష్మీపురంలో ఎప్పటికప్పుడు చెత్తకుప్పలు తొలగింపజేస్తాం.-మోహన్‌కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

తీగలకు మరమ్మతు

నాగిరెడ్డిపల్లె పరిసరాల్లో విద్యుత్తు తీగలు వేలాడుతున్న సమస్యపై ట్రాన్స్‌కో అధికారులు స్పందించి మరమ్మతులు చేసి వాటిని సరిచేశారు.
- న్యూస్‌టుడే, పూతలపట్టు

తాగునీటి పైపులైనుకు..

జీడీనెల్లూరు-ఆవలకొండ మార్గంలో రక్షిత మంచినీటి సరఫరా పైపు దెబ్బతిని నీరు వృథా అవుతున్న సమస్యపై ఎంపీడీవో మనోహర్‌గౌడ్ స్పందించారు. పంచాయతీ సిబ్బందిచే దెబ్బతిన్న పైపులైనుకు మరమ్మతు చేయించి నీటి వృథా అరికట్టారు. -న్యూస్‌టుడే, జీడీనెల్లూరు

సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

కళాశాల ఆవరణలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

పుత్తూరు, న్యూస్‌టుడే: సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులకు మెహందీ పోటీలు నిర్వహించగా అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, జన్నర్ శ్రీదేవి, అధ్యాపకులు సుజన, వాణిశ్రీ, గాయత్రి, వరలక్ష్మి, పద్మావతి, నరసింహులు, వెంకటలక్ష్మయ్య, వాసవి, సావిత్రి పాల్గొన్నారు.

మెహందీ పోటీల్లో భాగంగా గోరింటాకు చూపుతున్న అధ్యాపకులు

రోగులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ పద్మాంజలి

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

నగరి, న్యూస్‌టుడే: రోగులకు అవసరమైన సేవలు అందించడంలో వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సమయ పాలన తప్పక పాటించాలని డీసీహెచ్ఎస్ కె.పద్మాంజలి ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్లడ్‌బ్యాంకు, వైద్య పరీక్షల రికార్డుల, మందుల నిల్వలను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించే పథకాలు తప్పక అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభావతి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వారపుసంత అందరికీ ప్రయోజనం

సంతలో వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పూతలపట్టు, న్యూస్‌టుడే: రైతులు తమ పంట ఉత్పత్తులు విక్రయించుకోవడానికి పి.కొత్తకోటలో ప్రతి గురువారం నిర్వహించే వారపుసంత ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. పి.కొత్తకోటలో వారపు సంతను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి గోపి మాట్లాడుతూ.. అభివృద్ధి బాగా జరుగుతోందని, అదే సమయంలో గత ఐదేళ్లలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకూ అండగా ఉండాలని, సమస్యలు పరిష్కరించాలన్నారు. తెదేపా నేత బాబురావు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పి.కొత్తకోటలో సంత ఏర్పాటు కలగా ఉందని, ఇప్పుడు నెరవేరడం ఆనందంగా ఉందన్నారు. పి.కొత్తకోట, పేటమిట్ట, వేనూతనపల్లె సర్పంచులు పద్మజ రాణి, రాధాకృష్ణనాయుడు, ప్రవీణ్, తెదేపా మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, నాయకులు మురళీనాయుడు, గోపి, బాబురావు, గుంటూరు మురళి, సురేంద్ర నాయుడు, హరి, మునిరత్నం, చంద్రమౌళి, వైకాపా నాయకుడు రాజరత్నంరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

నగరంపై మంచు దుప్పటి

మంచు ప్రభావం రోజురోజుకు ఎక్కువవుతోంది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు సక్రమంగా కనిపించడం లేదు. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని రామ్‌నగర్‌కాలనీలో గురువారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. చలితీవ్రత ఎక్కువ కావడంతో.. ప్రజలు స్వెటర్లు ధరించి బయటకు వస్తున్నారు.
-న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

విద్యార్థులు చక్కగా చదవాలి

ఐరాల, న్యూస్‌టుడే: ముదిగోళం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 40 మందికి.. చిత్తూరుకు చెందిన కృష్ణమనాయుడు, రూపవతిల కుమారుడు ఎన్నారై గడ్డం విశ్వనాథం ఒకొక్కరికి రూ.4 వేలు విలువజేసే రూ.80 వేల విద్యా సామగ్రిని గురువారం విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయులు వేముల రవి, సునీత, జ్యోతి, మంజుల, షర్మిల, విద్యార్థులు పాల్గొన్నారు.

దాబాపై పోలీసుల ఆకస్మిక దాడి

పెనుమూరు: కొత్తరోడ్డు వద్ద ఉన్న హర్షిత్ డాబాపై శుక్రవారం దాడి చేసి అక్రమంగా ఉంచిన 37 బీరు సీసాలు స్వాధీనం చేసుకున్నామని, దాబా యజమాని చంద్రబాబుపై కేసు నమోదు చేశామని ఎస్సై వెంకట నరసింహం తెలిపారు.

సరిహద్దులో సారా స్థావరాలపై దాడి

కార్వేటినగరం: తమిళనాడు సరిహద్దులోని కొటార్వేడు హరిజనవాడ సమీప సారా తయారీ స్థావరాలపై గురువారం దాడిచేసి ఊట సారా ధ్వంసం చేశామని ఎస్సై తేజస్విని తెలిపారు.

నదిలో కాలుష్య కారకాలు

నగరంలో ప్రవహించే నీవా నదిలో కాలుష్యానికి మచ్చుతునక ఈ చిత్రం. నగర శివారుల్లోని రిక్షా కాలనీలో ప్రవహిస్తున్న నదిలో నీరు కాలుష్యంతో నిండిపోయింది. నల్లని రంగులో నుంచి తెల్లటి బురుగుతో ఇక్కడకు చేరుతోంది. రంగు మారడంతో పాటు.. దుర్వాసన ఎక్కువ కావడంతో..కాలనీ వాసులు ముక్కు మూసుకుని జీవించాల్సిన దుస్థితి. -న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

ఇదంతే.. మూలకు చేరిందంతే..!



గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు తాగునీటి శుద్ధి యంత్రాలు కొనుగోలు చేసి ఆయా పాఠశాలలకు పంపారు. దీనిలో భాగంగా పుత్తూరు ఎస్ఆర్ఎస్ జడ్పీ ఉన్నత పాఠశాలకు తాగునీటి శుద్ధి యంత్రం అందించారు. దాన్ని ఏర్పాటు చేయకుండానే మూలన పడేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఈ యంత్రాన్ని అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది.
-న్యూస్‌టుడే, పుత్తూరు

బకాయిల చెల్లింపులో జాప్యం తగదు.. వెదురుకుప్పం: ఉపాధ్యాయులకు బకాయిలు సకాలంలో చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు హేమచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వెదురుకుప్పం ఉన్నత పాఠశాలలో మండల ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు యువరాజ్, పరదేశి, జిల్లా నాయకులు చంద్రశేఖర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు సుభాష్, న్యామతుల్లా పాల్గొన్నారు.

క్రీడలు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయి.. పెనుమూరు: ఆటల పోటీలు యువకుల్లో స్నేహ బాంధవ్యాలు పెంపొందిస్తాయని గుంటిపల్లి సర్పంచి మునిరత్నం రెడ్డి అన్నారు. పులిగుండు వద్ద మహాసముద్రం ఫౌండేషన్, ఎం.దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీల నిర్వాహకులు దీపురెడ్డి, హేమచంద్ర, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని అలవర్చుకోవాలి.. పెనుమూరు, న్యూస్‌టుడే: ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి లక్ష్మీప్రసన్న కోరారు. పులికల్లు రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఏవో సుహర్లత, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేఎస్ఎస్ డైరెక్టర్ మోహన్

చేతివృత్తుల మెలకువలతో ఆర్థికాభివృద్ధి

పుత్తూరు: మహిళలు చేతివృత్తుల్లో మెలకువలు నేర్చుకుంటే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జేఎస్ఎస్ డైరెక్టర్ మోహన్ పేర్కొన్నారు. స్థానిక రాస్ కార్యాలయంలో రాస్, జనశిక్షణ సంస్థాన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్, ఆర్యవర్క్ శిక్షణ గురువారం ప్రారంభించారు. 75 మందికి ఉచితంగా మెటీరియల్ అందజేశారు. రాస్ ప్రతినిధులు హరి, పద్మనాభం, వెంకటేశ్వర్లు, సిబ్బంది వేదాచలం, ఉష, కనకవల్లి, ధనలక్ష్మి, జయలక్ష్మి పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నింద్ర, న్యూస్‌టుడే: స్థానిక ఆర్వేల బాలసుబ్రహ్మణ్యం ట్రస్టు నిర్వాహకులు, చెన్నైకి చెందిన శంకర నేత్రాలయ వైద్యశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ మేనేజర్ డాక్టర్ అర్పిత కోరారు. శిబిరాన్ని ఆమె గురువారం పరిశీలించారు. పారిశ్రామిక వేత్త ఆర్వేల రమేష్‌నాయుడు, నగరి రూరల్ సీఐ భాస్కర్, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

నియామకం

మణి

శ్రీరంగరాజపురం: ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని కటికపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కె.మణి నియమితులయ్యారు. గురువారం వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మునస్వామి నియామక పత్రాన్ని మణికి అందజేశారు. ఆపై ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల ఐక్యతకు కృషి చేస్తానన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి.. నగరి: విద్యార్థులను క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత వాహనం నడిపే వారిదేనని, వారు రోడ్డు భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా ఉండాలని ఎంవీఐ వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలో పాఠశాలలు, కళాశాలల బస్సుల నడిపే డ్రైవర్లు, సహాయకులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎంవీఐ హిమశేఖర్, కళాశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా నాయకులకు సత్కారం.. కార్వేటినగరం: తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా, అధికార ప్రతినిధిగా గురువారం చిత్తూరులో ప్రమాణ స్వీకారం చేసిన రవియాదవ్, మురళిని సింగిల్ విండో అధ్యక్షుడు జనార్దన్‌రాజు, మండల తెదేపా నాయకులు ఘనంగా సత్కరించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు.

ప్రాంగణంలో 366 మంది ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రముఖ కంపెనీలు ఆన్‌లైన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించగా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 366 మంది ఎంపికయ్యారని విజ్ఞాన సుధ డిగ్రీ కళాశాల ఛైర్మన్ శ్రీధర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 446 మంది విద్యార్థులు వివిధ పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభ చూపారన్నారు. ఎంపికైన వారిని అధ్యాపకులు అభినందించారు.

తవ్వేయ్.. అమ్మేయ్

- జోరుగా గ్రావెల్ తరలింపు
- పట్టా భూముల్లోనూ తవ్వకాలు
- అధికారుల మౌనంపై గ్రామస్థుల ఆవేదన

న్యూస్‌టుడే, పుత్తూరు

భారీ యంత్ర సామగ్రి సాయంతో సహజసిద్ధ కొండలను తవ్వేస్తున్నారు.. టిప్పర్లు వరుస కట్టి రేయింబవళ్లు వాహనాలతో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారు.. తమ సంపద కొల్లగొడుతున్నారంటూ అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.. తరచూ అడ్డుకుంటున్నా రాత్రివేళ గుట్టుచప్పుడు కాకుండా గ్రావెల్ తరలిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఆనక పట్టా భూములపైనా అక్రమార్కుల కన్ను పడిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పుత్తూరు మున్సిపాలిటీ నందిమంగళం రెవెన్యూ పరిధిలోని సహజ సిద్ధమైన గ్రావెల్ కొండలు అక్రమార్కులకు కల్పవృక్షాలుగా మారాయి. ఆయా గ్రామాలకు చెందాల్సిన ఆదాయ వనరులు స్వార్థపరుల జేబుల్లోకి తరలిపోతోంది. కొండల నుంచి గ్రావెల్‌ను నిత్యం జేసీబీలతో తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్లలో దర్జాగా తరలిస్తున్నారు. పగలూ రాత్రీ తేడా లేకుండా ఈ అక్రమం జరుగుతున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని పరిసర ప్రాంతాల్లోని గ్రామస్థులు వాపోతున్నారు.

నందిమగళం కొండల్లో తవ్వేస్తున్న జేసీబీ యంత్రం

నందిమంగళం దళితవాడకు చెందిన ఓ రైతుకు ఇక్కడ రెండెకరాల డీకేటీ భూమి ఉంది. ఆ భూమిలో రాత్రివేళ ఇటుకల తయారీకి మట్టి తరలిస్తున్నారని అతడు వాపోయాడు. ఇదే విషయాన్ని పీజీఆర్ఎస్‌తో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని, అయితే నేటివరకు ఎవరూ పట్టించుకోలేదన్నారు.

సెలవు రోజులు.. రాత్రివేళ..

అక్రమార్కులు గ్రావెల్ తరలింపు సెలవు రోజులు, రాత్రి వేళల్లోనే చేస్తున్నారు. ఆ సమయంలో అయితే ఎవరూ ఆపే ప్రయత్నం చేయరు కనుక. దీంతో వారు ఈ మార్గాన్ని ఎంచుకుని దర్జాగా తవ్వేసి తరలిస్తుండటం గమనార్హం. పగటివేళ బేరాలు మాట్లాడుకుని రాత్రివేళ ఎంచక్కా గ్రావెల్ తరలిస్తున్నారు. ఇదంతా స్థానికంగా ఉన్న రెవెన్యూ సిబ్బందికి తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

పోలీసుల దాడుల సమయంలో..

రాత్రి వేళ గస్తీ నిర్వహించే పోలీసులు అప్పుడప్పుడు గ్రావెల్ టిప్పర్లు సీజ్ చేస్తున్నారు. ఆ సమయంలో మాత్రం కొద్దిరోజులు మిన్నకుంటున్నారు. ఆపై షరా మామూలే. ప్రస్తుతం గ్రావెల్‌కు మంచి డిమాండ్ ఉండటంతో అక్రమార్కులకు వరంగా మారింది. సమీప తమిళనాడు సహా జిల్లాలోని పలు ప్రాంతాలకు గ్రావెల్ దొడ్డిదారిన తరలిపోతోంది.

కఠిన చర్యలు తప్పవు..

గ్రావెల్ అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. గనులశాఖ అధికారులు సైతం తరచూ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. ఇకపై రెవెన్యూ అధికారులు సైతం తనిఖీ నిర్వహించి వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేయాలి.
-రామ్మోహన్, ఆర్డీవో, తిరుపతి

అధికారులను నిలదీస్తున్న బైటపల్లె సర్పంచి రామతులసి

'నిరక్షరాస్యులం అనుకుంటున్నారా?'

పూతలపట్టు, న్యూస్‌టుడే: గ్రామాల్లో కార్యక్రమాలు తమకు ఎందుకు తెలియజేయడం లేదు.. వేలిముద్ర వేసే వాళ్లం అనుకుంటున్నారా అని బైటపల్లె సర్పంచి రామతులసి ప్రశ్నించారు. ఎంపీపీ కుమారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఆర్‌డబ్ల్యూఎస్‌పై చర్చ జరుగుతున్న సమయంలో సర్పంచి మాట్లాడుతూ పీపీజీపై కింద పంచాయతీకి రూ.20 లక్షలు మంజూరయ్యాయని, వాటిని ఏ పనులకు వినియోగిస్తున్నారో చెప్పలేదన్నారు. ఆమెకు మద్దతుగా తలుపునేనివారిపల్లె, ఆకణాంబట్టు, చిటిపిరాళ్ల సర్పంచులు గల్లా రాధాకృష్ణనాయుడు, మణి, జయచంద్రారెడ్డి మాట్లాడారు. సర్పంచుల పదవీ కాలం పూర్తికావస్తోంది కదా.. ఎందుకులే చెప్పడం అని అనుకున్నారా అని ధ్వజమెత్తారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్.. ఆదేశించడంతో ఆ పనిలో ఉన్నామని ఎంపీడీవో నాగరాజు వివరించారు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇస్తామని, ఇకపై అలా జరగకుండా వ్యవహరించాలన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు దేవిక, తహసీల్దార్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

టెంకాయ కొట్టేది ఎప్పుడో..?

✦ నిరుపయోగంగా దుకాణాల సముదాయం

మార్కెట్‌యార్డులోని దుకాణాల సముదాయం

న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

చిత్తూరు, పలమనేరు జాతీయ రహదారి పక్కనే ఉన్న మామిడికాయల మార్కెట్‌యార్డు ఆదాయం పెంచుకునేందుకు వైకాపా ప్రభుత్వం హయాంలో రూ.50 లక్షలతో తొమ్మిది దుకాణాల నిర్మాణం చేపట్టారు.. పనులు చేపట్టిన గుత్తేదారుకు బిల్లు సక్రమంగా అందకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి.. గదులు నిర్మించి ఫ్లోరింగ్, ప్లాస్టింగ్ అసంపూర్తిగా వదిలేశారు.. ఫలితంగా దుకాణ సముదాయం నిరుపయోగంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసంపూర్తిగా ఉన్న పనులు చేపట్టారు. ఈ దుకాణాల సముదాయానికి ఫ్లోరింగ్, ప్లాస్టింగ్ పనులు పూర్తిచేసి గదులకు షట్టర్లు అమర్చారు. విద్యుత్తు, పెయింటింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. మామిడికాయల సీజన్ మరో ఐదు నెలల్లో ప్రారంభం కానుంది. ఈలోగా పనులు పూర్తి చేసి దుకాణాల్లో వ్యాపారం ప్రారంభమైతే పలమనేరు, చిత్తూరు, పూతలపట్టు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల నుంచి మామిడి కాయలు తీసుకొచ్చే రైతులకు ఈ సముదాయంలో అల్పాహారం, తినుబండారాలు, అవసరమైన వస్తువుల కొనుగోలుకు అందుబాటులో ఉంటాయి. త్వరగా పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

సీజన్‌లోగా పూర్తిచేస్తాం..

మామిడికాయల సీజన్ ప్రారంభం లోగా పనులు పూర్తిచేస్తాం. ఈ మేరకు త్వరలోనే టెండర్లు ఆహ్వానిస్తాం.
- గంగయ్య, కార్యదర్శి, మార్కెట్ కమిటీ

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

గ్రామాభివృద్ధే లక్ష్యం

రామకుప్పం, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే తెదేపా లక్ష్యమని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఆనం దరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బీరుగుండ్లపల్లిలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్లాంటును పునః ప్రారంభించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి రవిరెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి మునిరెడ్డి, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, పెరుమాళ్, సతీశ్, మురళీమోహన్ పాల్గొన్నారు.

ప్లాంటును ప్రారంభిస్తున్న నాయకులు

సచివాలయాల తనిఖీ

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని కోగిలేరు, రాయలపేట సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు.

హుండీ ఆదాయం రూ.6.37 లక్షలు

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కల్యాణ వెంకటరమణ ఆలయంలో గురువారం హుండీ ఆదాయం లెక్కించారు. రూ.6,37,059 కానుకల రూపంలో సమకూరాయని ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. గోవిందరాజస్వామి అనుబంధ ఆలయాల సూపరింటెండెంట్ నాగేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల రక్షణ అందరి బాధ్యత

బాలిక, మహిళల రక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య పథకాలను అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పని చేయాలని ఆర్డీవో శ్రీనివాసరాజు, మహిళ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి వెంకటేశ్వరి అన్నారు. స్థానిక కడా కార్యాలయంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి, వాత్సల్య పథకాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వైద్యాధికారులు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణంలో 366మంది ఎంపిక.. చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రముఖ కంపెనీలు ఆన్‌లైన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించగా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 366 మంది ఎంపికయ్యారని విజ్ఞానసుధ డిగ్రీ కళాశాల ఛైర్మన్ శ్రీధర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 446 మంది విద్యార్థులు వివిధ పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభ చూపారన్నారు. ఎంపికైన వారిని అధ్యాపకులు అభినందించారు.

అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు!

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో అటు సిబ్బంది.. ఇటు సేవల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అద్దె భవనాలతో కాలం గడుపుతున్న కార్యాలయాల్లో ఎక్కువ శాతం ఉన్నాయి. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల పరిధిలో ఈ పరిస్థితి కనిపిస్తోంది. అద్దె భవనాల్లో కనీస వసతులు లేకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు.

పలమనేరులో అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్‌ట్రెజరీ కార్యాలయం

పలమనేరులో..

పలమనేరులో సబ్ ట్రెజరీ కార్యాలయం ఓ చిన్నపాటి భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయానికి వెళ్లడానికి మొదటి అంతస్తుకు విశ్రాంత ఉద్యోగులు మెట్లు ఎక్కలేక దిగలేక నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. వీరికి గతంలో తెదేపా ప్రభుత్వం మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద స్థలం కేటాయించింది. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో సొంత భవనం శిలాఫలకానికే పరిమితమైంది. ❖ ఇక పట్టణంలోని బీసీ బాలికల విద్యార్థుల హాస్టలు పాడుబడిన పాతకాలం నాటి అద్దె భవనంలో కొనసాగుతుంది. చాలీచాలని గదిలో అక్కడే భోజనాలు, అక్కడే పడుకోవాల్సిన పరిస్థితి విద్యార్థినులు పడుతున్న దీన వృత్తం చేస్తున్నారు. ❖ జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయాన్ని పట్టుపరిశ్రమ శాఖకు చెందిన చిన్న గదిలో నిర్వహిస్తున్నారు. ❖ ఆర్‌అండ్‌బీ కార్యాలయానిదీ అదే పరిస్థితి.

వివరాలిలా.. పలమనేరు: 12 సచివాలయాలు ఉంటే అందులో ఎనిమిది అద్దె భవనాల్లో ఉన్నాయి. కుప్పం: 12 సచివాలయాలు ఉంటే అందులో మూడు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.

కుప్పంలో ఎక్సైజ్ కార్యాలయం..

కుప్పంలో ఎక్సైజ్ కార్యాలయం కూడా అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. గతంలో స్థలం కేటాయించినా కొన్ని కారణాలతో పనులు ప్రారంభించలేదు. డీఎస్పీ కార్యాలయానికి కూడా సొంత భవనం లేక పాత కడా కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.

ప్రతిపాదనలు పంపాం

పలమనేరులో సబ్‌ట్రెజరీ కార్యాలయానికి సొంత భవనం కోసం ప్రతిపాదనలు పంపాం. పరిశీలనలో ఉన్నాయి. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. - కిరణ్ కుమార్, సబ్‌ట్రెజరీ అధికారి, పలమనేరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని పల్లెవీధిలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - పుల్లయ్య, పలమనేరు
సమాధానం: పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

మురుగు తొలగింపు

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కాకతోపు ఎర్రు లచెరువు సమీపంలో మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధుల్లో చెత్త వ్యర్థాలను తొలగించి కాలువల్లో మురుగు తొలగించారు.

సాయి మందిరంలో అన్నదానం

పలమనేరు, గంగవరం: సాయి మందిరంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి అన్నదానం చేశారు. తన కుమారుడు ప్రసేన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం ఆలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పచ్చని బడి.. చల్లని ఒడి

కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె మండలం గుడికొత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నెలకొన్న పచ్చదనం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను చల్లటి ఒడిలో ఆహ్లాదాన్ని కలిగిస్తోంది. ఇక్కడ 164 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల భవనం గోడలు, ఆవరణలో తీగజాతి మొక్కలు, చెట్లను పెంచడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విద్యార్థుల సమిష్టి కృషితో పచ్చదనం పరిరక్షణతో పాటు వృథా సామగ్రిని కుండీలుగా మలచి పెంచుతున్న తీగలు అలంకరణగా చూపరులను కట్టిపడేస్తున్నాయి. - న్యూస్‌టుడే, కుప్పం

కొబ్బరి చెట్ల పండగ

కంగుంది బోల్డరింగ్ ఫెస్టివల్‌లో భాగంగా కుప్పం మండలం పెద్దవంకలో గురువారం పర్యాటకులు తాళ్ల సాయంతో కొబ్బరిచెట్లు ఎక్కి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ పండుగను తిలకించేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. - న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ

పతకాల వైపు.. చిన్నారుల చూపు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం కంగుంది బోల్డరింగ్ ఫెస్టివల్‌కు వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన చిన్నారులు బోల్డరింగ్‌లో తమ సత్తా చాటుకునేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. తదేకం ఫౌండేషన్

✦ కంగుందిలో పిల్లల సందడి

ఏర్పాటు చేసిన బోల్డరింగ్ వ్యాయామశాలలో చిన్నారులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న కొందరు విద్యార్థులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

కంగుందిలో బోల్డరింగ్ చేస్తున్న చిన్నారులు

మూడేళ్లుగా శిక్షణ..

నేను మూడేళ్లుగా బోల్డరింగ్‌లో శిక్షణ పొందుతున్నా. ఇప్పటికి మూడు పతకాలు సాధించా. కంగుందిలోనూ పతకం సాధించాలని కృషి చేస్తున్నా. - జేతినం, ఆరో తరగతి, బెంగళూరు

మొదటిసారి పోటీలకు..

నేను ఆరో తరగతి చదువుతున్నా.. బోల్డరింగ్‌పై శిక్షణ తీసుకుని మొదటిసారి కంగుంది బోల్డరింగ్ ఫెస్టివల్‌కు వచ్చా. ఇక్కడ పతకాన్ని సొంతం చేసుకోవడమే ధ్యేయంగా కృషి చేస్తున్నా. - నమితాజీ, ఆరో తరగతి, కర్ణాటక

పుణె నుంచి వచ్చా..

నా వయసు 11 ఏళ్లు. నేను ఏడేళ్ల నుంచే బోల్డరింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. జార్ఖండ్, కలకత్తా, బెంగళూరు ఇలా అనేక ప్రాంతాల్లో పాల్గొంటూ ప్రతిభ కనబరిచాను. ఇప్పటివరకు 14 పతకాలు సొంతం చేసుకున్నా. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించడమే లక్ష్యంగా కష్టపడుతున్నా. - అనై, ఆరో తరగతి, పుణె

కల్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదన

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని యోగి వేమారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలో కల్యాణ మండప నిర్మాణం చేపట్టనున్నామని.. అందుకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు చెంగారెడ్డి తెలిపారు. గురువారం సంఘ కార్యాలయంలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ నాయకుడు సోమచంద్రారెడ్డి, నాయకులు సోమచంద్రారెడ్డి, గోవిందరెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి పాల్గొన్నారు.

కాలమానిని విడుదల చేస్తున్న నాయకులు

చెరువు గండి పూడ్చివేత

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని కోగిలేరు పెద్దచెరువుకు గురువారం ఉదయం స్వల్పంగా గండి పడింది. స్థానికులు గండిని గుర్తించి అప్రమత్తమై ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీవో బాలాజీకి సమాచారం అందించారు. వారు వెంటనే చెరువును సందర్శించి గండి పూడ్చివేతకు చర్యలు చేపట్టారు.

కోగిలేరు పెద్దచెరువు గండి పరిశీలిస్తున్న జలవనరుల శాఖ అధికారులు

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

పుంగనూరు: ప్రభుత్వ ఆర్థిక సాయం గురించి లబ్ధిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా గృహ నిర్మాణశాఖ పీడీ రమేశ్‌రెడ్డి అన్నారు. పుంగనూరు డీఈ కార్యాలయంలో డిఈఇ, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. పనులు జరిగిన వెంటనే బిల్లులు మంజూరయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో 24 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీఈ దీనదయాల్‌రాజు, ఏఈలు ఉన్నారు.

పోలీసులపై దాడులు, దూషణలు సరికాదు

రామకుప్పం, న్యూస్‌టుడే: వైకాపా శ్రేణులు పోలీసులపై దాడులు, దూషణలు సరికావని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గోనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం తెదేపా మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పోలీసోళ్ల ఎలా బిహేవ్ చేయాలో కూడా తెలియదా, హే తప్పుకోవయ్యా' అంటూ జిల్లా వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిరెడ్డి పోలీసులపై అన్న మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న పోలీసులపై దూషణలు, దాడులు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.

సమష్టి కృషితో మండలాభివృద్ధి

సోమల, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేస్తున్నారని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ శివశంకర్ పేర్కొన్నారు. గురువారం సోమలలో మండల సమావేశం నిర్వహించారు. మండలానికి వచ్చిన నిధులు, వినియోగం గురించి ఎంపీడీవో ప్రసాద్ వివరించారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణరెడ్డి తెలిపారు. ఏవో సుధాకర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సదుం, న్యూస్‌టుడే: ప్రాథమిక సహకార సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బ్యాంకు ఎదుట సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వం నిర్లయం చెప్పే వరకు పోరాటం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు రమణయ్య, శ్రీధర్, పట్టాభి, చిన్నరెడ్డప్ప, మునిరాజ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని పర్యవేక్షకులు డిపో మేనేజరు ఎం.వి.రమణారెడ్డి ఆదేశించారు. గురువారం పర్యవేక్షకులతో సమావేశమయ్యారు. దక్షతతో తీసుకున్న బస్సుల ఆదాయం పెంచడంలో పర్యవేక్షకుల పాత్ర కీలకమన్నారు. రోజూ ఆయా మార్గాల్లో ఆదాయ పరిస్థితులు పరిశీలించాలన్నారు. బస్సుల కండిషన్‌లో ఉండేలా చూడాలని ఇంజినీరు రవిని ఆదేశించారు. బస్సులు సక్రమంగా నిలపడం లేదని ఫిర్యాదులు వస్తున్నట్లు చెప్పారు. పర్యవేక్షకులు వాలేనాయక్, రమణ, విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'అదనపు పరిహారం ఇప్పించండి'

రామకుప్పం, న్యూస్‌టుడే: విమానాశ్రయానికి భూములు అందించిన రైతులకు పునఃపరిశీలించి అదనపు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కడిసనకుప్పం రెవెన్యూ పరిధిలోని పలువురు రైతులు గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో ఎకరాకు రూ.6లక్షలు ఇస్తున్నట్లు చెప్పి ప్రస్తుతం రూ.9.5లక్షలు మొత్తం నగదు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. కొన్ని పొలాల్లో పండ్ల, ఆకు తోటలు, పట్టు పురుగుల షెడ్లు, ఎత్తువ ల్లులను చదును చేయడంతో అదనంగా భర్తీ అయినట్లు తెలిపారు. వాటిని పునఃపరిశీలించి పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆస్తులను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను అందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఉట్టి కొడుతున్న రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలోని ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ద్రావిడ మాత ఆలయ ఆవరణలో గురువారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్, అకడమిక్ డీన్ శ్యామల, స్కూల్ డీన్ శ్రీనివాసకుమార్ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో తనిఖీలు

కుప్పంలో..

పలమనేరు, న్యూస్‌టుడే: జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపుల రావడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం పట్టణంలోని కోర్టు ఆవరణలో ప్రత్యేక పోలీసు బృందాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. సిబ్బంది వెలుపలికి పంపి పరిశీలించారు.

తనిఖీలు చేస్తున్న పోలీసులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: బాంబు బెదిరింపుల నేపథ్యంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కోర్టుల్లో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా కుప్పం జూనియర్ సివిల్ కోర్టులో పోలీసులు న్యాయవాదులు, సిబ్బందిని బయటకు పంపి ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. అర్బన్ సీఐ శంకరయ్య, ఎస్సై బాబు పాల్గొన్నారు.

జిల్లా అధికార ప్రతినిధికి సత్కారం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పర్తిచేనుకు చెందిన మాజీ ఎంపీపీ సాంబశివం పార్టీ అధిష్ఠానం తెదేపా జిల్లా స్పోక్స్‌పర్సన్‌గా నియమించింది. చిత్తూరులో గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తోపాటు తెదేపా మండల అధ్యక్షుడు రాజగోపాల్, నాయకులు రామచంద్రన్, విజయ్, ఈశ్వర్, రాజా పూలమాలలతో సత్కరించారు.

సాంబశివంను సత్కరిస్తున్న నాయకులు

సమకూరిన అదనపు భవనం

శాంతిపురం మండలం చిన్నారిదొడ్డి పంచాయతీ కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల కొరత వల్ల చెట్ల నీడన విద్యార్థులు చదువులు సాగించాల్సిన పరిస్థితి దశాబ్దం కాలం పాటు కొనసాగింది. వైకాపా పాలనలో నాడు-నేడు ద్వారా మెరుగులు దిద్దినా.. అదనపు భవన వసతిని విస్మరించారు. దీంతో పాఠశాల ఆవరణలో చెట్ల నీడన తరగతులను నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం పాలనలో అదనపు భవన వసతికి రూ.44 లక్షలు అంచనాతో నిధులు కేటాయించడంతో.. నిర్మాణాన్ని చకచకా చేపడుతున్నారు. ఎట్టకేలకు విద్యార్థుల సమస్యకు పరిష్కారం చేకూరడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, శాంతిపురం

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

తెదేపా బలోపేతమే లక్ష్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా తెదేపా బలోపేతమే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానని జిల్లా ఉపాధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానికంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల తెదేపా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగభూషణరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలన్నారు. మాజీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు, వన్నెకుల క్షత్రియ అధ్యక్షుడు గోవిందరాజులు, నాయకులు మణి, జయరామిరెడ్డి, కేశవులు, లోకేశ్ పాల్గొన్నారు.

గోదాంలో చోరీకి యత్నం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట లోని బీసీఎం రోడ్డులో ఉన్న హార్టికల్చర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం గోదాంలో బుధవారం రాత్రి కొందరు చోరీకి యత్నించారు. దీనిని పసిగట్టిన సెక్యూరిటీ సిబ్బంది తాళాలను తొలగించి లోపలికి ప్రవేశించారు. ఏయే వస్తువులు పోయాయో తెలుసుకునే ప్రయత్నం చేశారు. కానీ వీలు లేక పోవడంతో వెళ్లిపోయారు. మటన్‌పై పీవో సీతాలో కవిత, డైరెక్టర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉత్తమ సేవలకు ప్రశంస

ములకలచెరువు, న్యూస్‌టుడే: ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిన శ్రీ సరస్వతి పాఠశాల కరస్పాండెంట్ రామదాసు సేవలను గుర్తించి కామధేను పురస్కారం అందజేశారు. తిరుపతిలో విశ్వగురు వరల్డ్ రికార్డు వారు అందించిన అవార్డును తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం, జనసేన డైరెక్టర్ హరిప్రసాద్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయాదవ్ పాల్గొని పురస్కారం ప్రదానం చేశారు.

కాలమానిని ఆవిష్కరణ

క్యాలెండర్లు చూపుతున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన క్యాలెండర్లను పుంగనూరులోని బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈవోలు నటరాజారెడ్డి, రెడ్డెప్పశెట్టి గురువారం ఆవిష్కరించారు. గౌరవాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పై న్యాయమైన పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. నాయకులు శ్రీరాములురెడ్డి, లక్ష్మణకుమార్‌రెడ్డి, దేవకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే ఆరా

పలమనేరు, న్యూస్‌టుడే: గంగవరం మండలం పొన్నమాకులపల్లె వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆరా తీశారు. గురువారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ఓ ట్రస్టుకు చెందిన వ్యాన్‌ను లారీ ఢీకొనడంతో అందులోని ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స అనంతరం వారిని పాఠశాలకు తరలించారు.

బాల్య వివాహాలతో నష్టాలు

మదనపల్లె విద్య: బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా బాలికలు అనారోగ్యం బారిన పడతారని మదనపల్లె ఎస్సై మధుసూదన ప్రసాదు అన్నారు. గురువారం కురబలకోట మండలం అంగళ్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, శక్తి యాప్, సైబర్ నేరాల గురించి వివరించారు.

కోడిపందేలపై నిఘా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో ఇళ్ల మధ్య, ప్రజాస్థలాల్లో గాలి పటాలు ఎగురవేయవద్దని బి.కొత్తకోట సీఐ గోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. గాలిపటాలకు ప్రమాదకరమైన దారాలను వినియోగించొద్దని కోరారు. పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే పెద్దల సమక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టామన్నారు.

మహిళామణులు.. ప్రగతికి అడుగులు

❖ బ్యాంకు రుణాలు అందిపుచ్చుకుని చిరు వ్యాపారాల్లో రాణింపు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మహిళామణులు ఆర్థిక ప్రగతి దిశగా అడుగులు వేస్తున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరిన మహిళలు ప్రతినెలా పొదుపు చేసుకుంటూ రుణాలు తీసుకుంటున్నారు. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు తీసుకుని పలువురు మహిళలు దుకాణాలు, పాడి ఆవులు కొనుగోలు చేసి వాటి ద్వారా ఆదాయం పొందుతూ నిలుస్తున్నారు.

ఆర్థికంగా ముందడుగు

పెద్దపంజాణికి చెందిన కుప్పమ్మ జయ స్వయం సహాయక సంఘం సభ్యురాలు. స్వయం సహాయక సంఘం ద్వారా రుణం తీసుకుని చిల్లర దుకాణం నిర్వహిస్తూ కుటుంబ ఆదాయం పెంచుకుంటూ.. కుటుంబ సభ్యులకు సహాయంగా ఉంటున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారు.

ఆదాయం పొందుతూ

బసవరాజుకండ్రిగకు చెందిన ఉమ శ్రీమాత స్వయం సహాయక సంఘం సభ్యురాలు. సంఘం ద్వారా రుణాలు, స్త్రీనిధి రుణాలు తీసుకుంటూ వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఫ్యాన్సీ దుకాణం నిర్వహిస్తూ ఆదాయం పొందుతున్నారు. కుటుంబ పోషణలో కీలకంగా మారి ముగ్గురు కుమారులను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. వారికి మంచి భవిష్యత్తు భరోసా కల్పిస్తున్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని పెద్దపంజాణి ఎస్సై మారెప్ప పేర్కొన్నారు. మండలంలోని రాయలపేట చెక్‌పోస్టు వద్ద వాహన చోదకులకు శిరస్త్రాణంపై గురువారం అవగాహన కల్పించారు. శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. రోడ్డు నియమాలను అందరూ విధిగా పాటించాలని సూచించారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై మారెప్ప

దివ్యాంగుల వాహనాన్ని ఢీకొన్న లారీ

గంగవరం, న్యూస్‌టుడే: బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో పొన్నమాకులపల్లె వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. పలమనేరులోని ఓ ట్రస్టు ఉపశ్రమకు చెందిన దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బెంగళూరులో వైద్య పరీక్షలు చేయించుకుని వాహనంలో తిరిగి వస్తుండగా పొన్నమాకులపల్లె వద్ద లారీ ఢీకొంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.

(c) eenadu

స్ట్రాంగ్.. ముక్కు

స్ట్రా లాంటి పొడవైన ముక్కున్న ఈ పక్షి పేరు యురేషియన్ కర్ల్యూ. పక్షుల గణన సందర్భంగా ఇటీవల కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలో చిత్తడి నేలలు, సముద్రతీరంలో పర్యటించిన సిబ్బందికి ఇది కనిపించింది. ఏటా సైబీరియా ప్రాంతం నుంచి శీతాకాలంలో వలస వస్తుంది. చిత్తడి నేలల్లో వానపాములు, నత్తలు, ఇతర కీటకాలను గట్టి ముక్కుతో వేటాడి తింటుంది. ఆహారపు అలవాట్లను బట్టి ఈ జాతి పక్షుల్లో ముక్కు పొడవు 15 సెంటీర్ల వరకు ఉంటుంది.

-న్యూస్‌టుడే, తాళ్లరేవు

అదిరే స్టెప్పులు.. అలరించే పాటలు

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రజాఉత్సవాల్లో నేపథ్యగాయకులు శ్రీకృష్ణ, శ్రీలేఖ, జయంత్, మమన్, సింధూరి, సింధుజ, మనీషా బృందం.. ఆలపించిన గీతాలు సంగీత సాగరంలో ఓలలాడించాయి. కళాకారుల నృత్యాలు అలరించాయి.

3 రోజులు.. మురిసేలా వేడుకలు

పిఠాపురం: 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' పిఠాపురంలో 9, 10, 11 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ తెలిపారు. 9న హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపద గీతాలాపనలు, వీరనాట్యాలు, ఉరుముల నృత్యాలు, తప్పెట గుళ్లు, గరగ నృత్యాలు, బంజారా నృత్యం, డప్పులు, గిరిజన సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, కోలాటం. రెండో రోజు.. కేరళ సంప్రదాయ యుద్ధ విద్యల ప్రదర్శనలు, జబర్దస్త్ కళాకారుల ప్రదర్శన. మూడో రోజు గ్రామీణ జానపద పాటలు, సినీ మ్యూజికల్ నైట్ ఉంటాయని తెలిపారు. శుక్రవారం పవన్ కల్యాణ్ పిఠాపురం రానున్నారు.

ఆగని దందా.. మారని పంథా

న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు

వశిష్ఠ గోదావరి నదీపాయ నుంచి అనధికారికంగా ఇసుకను తవ్వి యథేచ్ఛగా తరలించడంలో అక్రమార్కులు ఎక్కడా తగ్గకపోవడమే కాకుండా అదనంగా మరో రీచ్‌లో కూడా బరితెగింపులకు దిగారు. అధికారుల అండ పూర్తిగా ఉండటంతో నిరంతరాయంగా తోడేస్తూ ఎవరికి వారే సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నా వారిని నిరోధించే దిశగా చర్యలు ఎందుకు చేపట్టడం లేదన్నది ప్రశ్నార్థకంగా మారింది.

సోంపల్లి రీచ్ నుంచి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇసుక

సత్వర చర్యలు చేపడతాం

వశిష్ఠ నదీ తీరంలో అక్రమంగా ఇసుక తీసి ట్రాక్టర్ల ద్వారా చేస్తున్న తరలింపులను పూర్తిగా అడ్డుకుంటాం. అక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం. వారిపై కేసులు నమోదు చేస్తాం. ట్రాక్టర్లను కూడా స్వాధీనం చేసుకుంటాం.

- అశోక్‌కుమార్, ఏడీ, గనులశాఖ

నిత్యం 70-80 లోడ్ల వరకు..

జిల్లాలోని సోంపల్లి, సఖినేటిపల్లి, దిండి రీచ్‌లకు తోడు కొత్తగా రాజోలులోనూ ఇసుక అక్రమ తరలింపులు జరుగుతున్నాయి. ప్రతిరోజూ వేకువజామున పడవల్లో తెచ్చి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ట్రాక్టర్లకు ఎగుమతి చేస్తూ అక్రమార్జన చేస్తున్నారు. ఆయా రీచ్‌ల్లో నిత్యం 70 నుంచి 80 వరకు ట్రాక్టర్ల మేర తరలిపోతోంది. లోడుకు రూ.1,400 చొప్పున వసూలు చేస్తున్న అక్రమార్కులు ఆ మొత్తంలో ఇసుక తీసే కార్మికులకు రూ.1,050 ఇవ్వగా మిగతా రూ.350 స్వాహా చేస్తున్నారు. ఆ విధంగా లెక్కగడితే గత నెల రోజుల వ్యవధిలో సోంపల్లి రీచ్‌లో సుమారు రూ.8.40 లక్షలు, దిండిలో రూ.7.35 లక్షలు, సఖినేటిపల్లిలో రూ.4.20 లక్షలు, రాజోలులో పది రోజుల్లో రూ.30 వేలు ఇసుకాసురుల పరమయ్యాయి. నాలుగు రీచ్‌ల్లో నెల రోజుల వ్యవధిలో అదనంగా వసూలు చేసిన సుమారు రూ.20 లక్షల సొమ్ములో ఎవరెవరికి ఎంతెంత ముట్టజెప్పారన్నది అత్యంత గోప్యంగానే ఉంది.

రెవెన్యూ సమస్యలా.. రండి..!

కలెక్టరేట్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే జాయింట్ కలెక్టర్(జేసీ) నుంచి కొన్ని అధికారాలను ఆర్డీవో, తహసీల్దార్లకు బదిలీ చేశారు. మరో వైపు జిల్లా స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అనుసంధానంగా రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ పేరుతో నూతన కార్యక్రమానికి శ్రీకారానికి చుట్టారు.

ఎక్కువ సమస్యలు అవే..

ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో వస్తున్న ఫిర్యాదుల్లో సగానికి పైగా రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయి. వీటిలో సర్వేకు అధికారులు సహకరించడం లేదని, వైకాపా ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలో తప్పులు వచ్చాయని, మ్యుటేషన్లు, ఇతర సమస్యలు ఉన్నాయని ఎక్కువ అర్జీలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అర్జీల పరిష్కారంలో అధికారులకు రెవెన్యూ సమస్యలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. వీటిని శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో రెవెన్యూ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు శాశ్వతంగా పరిష్కారం చూపడమే ధ్యేయంగా ఈ నూతన విధానం ప్రారంభించినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు.

రెవెన్యూ క్లినిక్ విభాగాన్ని పరిశీలిస్తున్న జేసీ

మూడు కౌంటర్లు..

1. కొత్తగా డి.పట్టాల మంజూరు, పట్టా భూముల ఆన్‌లైన్, 1బీ సమస్యలు, ఆక్రమణలు
2. నిషేధిత జాబితా 22ఏ నుంచి తొలగింపు, అనధికారిక చెరువుల నిర్వహణ, ఇతర సమస్యలు
3. వెబ్ ల్యాండ్ సమస్యలు, మ్యుటేషన్లు, హెచ్ఆర్‌వో, సర్వేలో విస్తీర్ణంలో మార్పులు, ఇతర సమస్యలు.

వీటిపై ఫిర్యాదులు ఇవ్వొచ్చు

- అడంగల్‌లో తప్పుల సవరణ (భూ వ్యత్యాసాలు, భూ వర్గీకరణ, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, సర్వే నంబరులో తప్పిదాలపై)
- ఎఫ్‌లైన్‌లో అర్జీలు, రీసర్వే సమస్యలు, జాయింట్ ఎల్పీఎం సమస్యలు
- ఆర్వోఆర్ అప్పీలు చేసుకోవడం
- 22ఏ నిషేధిత భూముల రిజిస్టరు నుంచి పట్టా భూములు తొలగించడం
- ఆక్రమణల తొలగింపు, ఆర్వోఎఫ్ఆర్ పట్టా. డీ పట్టా భూముల సమస్యలు, ఇళ్ల పట్టాల సమస్యలు
- భూసేకరణ సమస్యలు
- ఇతర రెవెన్యూ సంబంధింత అంశాలపై ఫిర్యాదు చేయవచ్చు.

తిరగాల్సిన పనిలేకుండా..

రెవెన్యూ క్లినిక్‌లలో భూ సంబంధిత అన్ని సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. తహసీల్దార్లు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేశాం. అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా చేయడమే దీని లక్ష్యం.

-టి.నిశాంతి, జేసీ

ఇంకా భయపెడుతూనే..

కొనసాగుతున్న బ్లోఅవుట్ నియంత్రణ చర్యలు

న్యూస్‌టుడే, మలికిపురం, మామిడికుదురు

మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి-5 ఓఎన్జీసీ బావిలో జరిగిన బ్లోఅవుట్ పీడన స్థాయి తగ్గినా ఇంకా చెలరేగుతున్న మంటలు స్థానిక గ్రామాల ప్రజలను భయపెడుతూనే ఉన్నాయి. నాలుగో రోజు గురువారం కూడా డ్రిల్లింగ్ సైటులో కాలిన సామగ్రి, ఇతర పరికరాలను బయటకు తరలించే ప్రక్రియ కొనసాగింది. కాలిపోయిన డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిగ్ శకలలాను భారీక్రేన్ సాయంతో దూరంగా తొలగించారు. దాని చుట్టూ శీతలీకరణ కోసం నీటిని ఏకబిగిన విరజిమ్మే పనులు జరుగుతూనే ఉన్నాయి. ఆవరణంతా పూర్తిస్థాయిలో చక్కదిద్దాక మంటల నియంత్రణ చర్యలకు ఉపక్రమించేందుకు ఓఎన్జీసీ నిపుణుల బృందం సన్నద్ధమవుతోంది.

పీడన స్థాయికి అనుగుణంగా..

బావి నుంచి రోజుకు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మేర గ్యాస్ బయటకు పోవడం వల్ల ప్రభావం 80 శాతం తగ్గిపోవడంతో దానిని పూర్తిగా నివారించేందుకు అంతా అనుకూలంగా ఉందని సంబంధిత నిపుణులు చెబుతున్నారు. కాలిపోయిన సామగ్రిని తొలగించడానికే ఎక్కువ సమయం పడుతుందని, అది అయ్యాకే అసలైన కార్యాచరణ మొదలవుతుందని చెబుతున్నారు. నేషనల్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ ప్రతినిధి శ్రీహరి, ఇతర నిపుణులు అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. బావి ముఖద్వారం వద్ద పరిస్థితి స్పష్టమయ్యాక తొలి చర్యల్లో భాగంగా అధిక ఒత్తిడితో మడ్ పంపింగ్‌తో నియంత్రణ చేసేందుకు చర్యలు చేపట్టే ఆలోచనలో ఉన్నారు. రెండో దశలో కటింగ్ ఆపరేషన్‌కు సంబంధించి నరసాపురంలో సిద్ధం చేయిస్తున్న ప్రత్యేక పరికరాన్ని ఇక్కడికి తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

కాలిపోయి కుప్పకూలిన రిగ్గు పక్కకు తొలగింపు

డ్రిల్లింగ్ సైటులో యంత్ర పరికరాల శకలాల తొలగింపు చర్యలు

గ్రామాల్లో సాధారణ పరిస్థితులు

బాధిత కుటుంబాలు ఇళ్లకు చేరుకోవడంతో క్రమేణా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రతి కుటుంబానికి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని, ప్రభావం పడిన అన్ని కుటుంబాలను నమోదు చేయాలన్న డిమాండ్‌తో స్థానికులు నిరసనకు దిగారు. ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెంలోని వసంతకాలనీలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించడానికి చేపట్టిన సర్వేను ప్రస్తుతం నిలిపివేసినట్లు మలికిపురం తహసీల్దార్ టి.శ్రీనివాసరావు చెప్పారు.

ప్లాస్టిక్‌తో ఆరోగ్యానికి ముప్పు

అమలాపురం కలెక్టరేట్: ప్లాస్టిక్ వినియోగం రోజువారీ జీవితంలో సౌకర్యవంతంగా ఉన్నా దీర్ఘకాలంలో పెను ప్రమాదాలకు కారణంగా నిలుస్తుందని జేసీ నిశాంతి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి వ్యతిరేకంగా ఉద్యోగులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు స్టీల్ సీసాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్లాస్టిక్ భూమి, నీటిని కాలుష్యమయంగా మారుస్తుందన్నారు. పర్యావరణ హిత వస్తువులను మాత్రమే వినియోగించాలని సూచించారు. డీఆర్వో కె.మాధవి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం పర్యావరణ పరిరక్షణకు ముందడుగు అన్నారు.

సిబ్బందికి మంచి నీళ్ల సీసాలను అందజేస్తున్న జేసీ నిశాంతి



జై గురుదేవ్
శ్రీ మహర్షి బ్రహ్మానంద వేద భూమి
ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం.
ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య,
మహర్షి వేదిక్ యూనివర్శిటీ, నెదర్లాండ్స్ సంయుక్త నిర్వహణలో
డైరెక్టర్: శ్రీ పి.చంద్రశేఖర్‌రెడ్డి, హైదరాబాద్ సెల్: 98111 23293
ఇన్‌చార్జ్ మేనేజర్: కడిమిళ్ళ శ్రీ విరించి సెల్: 85238 62635
తెలుగు వేదపండితుల మరియు అనుష్ఠాన పండితుల నియామకం
ఇంటర్వ్యూ తేదీలు: 11-01-2026 ఆదివారం మరియు 12-01-2026 సోమవారం
ఉదయం 9 గంటల నుండి ఆనంద ఫంక్షన్ హాలు, జువ్వలపాలెం రోడ్, భీమవరం. యామిజాల నరశింహమూర్తి సెల్: 99126 26900
సాయంత్రం 4 గంటల నుండి శ్రీ భూసమేత కేశవస్వామి దేవస్థానం, ఇందుపల్లి అమలాపురం దగ్గర. ఆకెళ్ళ నారాయణమూర్తి (బుజ్జి) సెల్: 98664 74198
● అన్ని వేదముల వారికి అవకాశం.
నెలవారి పారితోషకం: వేద ఘనాపాఠీలు: రూ. 30,000
వేద క్రమపాఠీలు: రూ. 25,000
● సంహిత పఠనం: శ్రీ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహేష్టి, ఆయుష్య మంత్రాలు, అష్టదిక్పాలక మంత్రాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చండీ సుస్వరంగా తెలిసినవారికి రూ. 21,000
వసతి, భోజన సదుపాయములు కలదు.
ఆధ్యాత్మిక సేవలో.. ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం

ఏకాదశరుద్రుల వేడుక.. సంక్రాంతి కానుక

- రాష్ట్ర పండగగా 'జగ్గన్నతోట' ప్రభల ఉత్సవం
- నెరవేరిన కోనసీమ వాసుల ఆకాంక్ష

న్యూస్‌టుడే, అంబాజీపేట

భారతదేశం మొత్తం మీద ఏకాదశ రుద్రులు కొలువైన కోనసీమలో నిర్వహించే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండగగా గుర్తించడంతో ఈ ప్రాంత వాసుల ఆకాంక్షలు నెరవేర్చినట్లయింది. దాదాపు 476 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఉత్సవాన్ని రాష్ట్రోత్సవంగా గుర్తించాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. ఏటా సంక్రాంతి వెళ్లిన కనుమ రోజున దీన్ని నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ నిర్ణయంతో మరింత ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి వైపు అడుగులు వేసే అవకాశాలు ఉన్నాయి. ఈ ఉత్సవం ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా గంగలకుర్రుఅగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ సభ్యులు కృషి చేశారు.

కోనసీమలోని జగ్గన్నతోట ప్రభల తీర్థం

ముఖ్యమంత్రి దూరదృష్టితోనే..

మన సంస్కృతీ సంప్రదాయాలను తరువాత తరాలకు అందించాలనే ఉన్నత లక్ష్యంతో కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు కృతజ్ఞతలు.

- తేజశ్వి , ఛైర్‌పర్సన్, రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్

చరిత్ర ఎంతో ఘనం

- ఉత్సవ విశిష్టతను స్థానిక శివకేశవ యూత్ సభ్యులు రాసిన లేఖల ద్వారా తెలుసుకున్న ప్రధాని నరేంద్రమోదీ 2020లో తన సందేశాన్ని పంపారు.
- 2023లో దిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ప్రత్యేక శకటాన్ని ప్రదర్శించారు.
- 2024లో కంచికామకోటి పీఠాధిపతులు ఈ ఉత్సవంపై తమ సందేశాన్ని పంపించారు.
- 2025లో పర్యాటకశాఖ ఈవెంట్స్ అండ్ ఫెస్టివల్ వెబ్‌సైట్‌లో చోటు కల్పించింది.
- 2025 పదోతరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో పాఠాన్ని పొందుపరిచారు.

ఆ అధికారిపై ఎంత ప్రేమో!

కాకినాడ: విద్యాశాఖలో అతనో వివాదస్పద అధికారి. రెండుసార్లు సస్పెండైనా సరే అధికారులకు ఆయనంటే వల్లమాని అభిమానం. కాకినాడ జిల్లాలోనే హెచ్ఎంగా ఉన్నప్పుడు సహచర ఉపాధ్యాయినితో అసభ్యంగా ప్రవర్తించి సస్పెండ్ య్యారు. ఎంఈవోగా కింది ఉపాధ్యాయులపై వేధింపులకు దిగారు. అనుచిత ప్రవర్తన, ఇంక్రిమెంట్లు, డబ్బులు వసూలు చేశారు. రెండేళ్ల క్రితం సస్పెండ్ చేసి విచారణ చేపట్టారు. ఇటీవల కోనసీమలో ఎంఈవోగా ఇచ్చారు. కాకినాడకు సమీప మండలానికి తీసుకువచ్చేందుకు పావులు కదుపుతున్నారు.

ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక వసతులు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణంపై సమీక్షించారు. జిల్లాలో ద్రాక్షారామలో రెండు ఎకరాలు, ఉప్పలగుప్తంలో 6.83 ఎకరాలు, కొత్తపేట పరిధి దేవరపల్లిలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో అవసరమైన భూ సేకరణకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. తొలుత ద్రాక్షారామ, ఉప్పలగుప్తం గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అరుణ, డీఎస్‌వో ఉదయ్ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ మహేష్‌కుమార్

బరి.. ఆదాయంపై గురి

నిర్వహణ బాధ్యతల కోసం పైరవీలు

న్యూస్‌టుడే, అల్లవరం

సంక్రాంతి.. వారం రోజులు ఉండగానే కోడి పుంజులే కాదు.. పందెం రాయుళ్లు సైతం కాలు దువ్వుతున్నారు. జిల్లాలో సకల హంగులతో సుమారు వంద బరులు ఏర్పాటు చేయడానికి నిర్వాహకులు సన్నాహాలు ప్రారంభించారు. ఇప్పటికే గ్రామాల వారీగా తమకే బరుల నిర్వహణ అప్పగించాలని కొందరు, మరి కొందరైతే వచ్చినదానిలో తలా కొంత ఇస్తాం, పందేలు మాత్రం మేమే నిర్వహించుకుంటామని ప్రజాప్రతినిధుల వద్ద పైరవీలు చేస్తున్నారు. గతంలో బరుల ఆధారంగా రేట్లు నిర్ణయించేవారు.

గత ఏడాది బరిలో తలపడిన పుంజులు

అందరూ ఒకే మాటపై..

ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోనే ఏటా భారీ స్థాయిలో పందేలు జరుగుతాయి. ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాల్లో భారీ ఏర్పాట్లు చేస్తారు. అల్లవరం, మలికిపురం, ఉప్పలగుప్తం, అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోనూ భారీ పందేలను నిర్వహిస్తున్నారు. గత ఏడాది పట్టింపులకు పోయి పోటాపోటీగా బరులు ఏర్పాటు చేయడం వల్ల నష్టపోయామని, ఈ ఏడాది సమన్వయంతో జూదాలు, బరులు నిర్వహించుకోవాలని నిర్వాహకులు నిర్ణయించారు.

మంతనాలు సాగిస్తున్నారు..

స్థానిక పుంజులకే గిరాకీ ఏక రంగుగా పిలిచే కాకి నెమలి, కోడి డేగ, కోడి కాకి రంగులతో ఉన్న పందెం పుంజులకు మంచి ధర పలుకుంది. ఒక్కో రకం పుంజు ధర రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటుంది. ఇతర ప్రాంతాలైన పెరూ, బర్మా పుంజులు కన్నా స్థానికంగా ఉన్న వాటికి పౌరుషం ఎక్కువగా ఉండటంతో పందెంలో పాల్గొనేవారు వీటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. తొలి నుంచి ప్రత్యేక ఆహారం పెట్టడంతో పాటు పందెంలో పాల్గొనేలా తర్ఫీదు సైతం ఇస్తారు. అందుకే స్థానిక పుంజులకు డిమాండ్ ఉందని చెబుతున్నారు.

రాబడి ఇలా..

గత ఏడాది ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలో ఓ పందెం బరి వద్ద గుండాట నిర్వాహకు పోటీ నెలకొనగా ఓ నిర్వాహకుడు రూ.కోటి చెల్లించాడు. ఈ మొత్తం పందెం బరులు నిర్వాహకులే తీసుకుంటారు. బరుల వద్ద నిర్వహించే గుండాట, ఇతర జూద క్రీడల నిర్వహణకు రూ.8 లక్షల నుంచి రూ.కోటి వరకు వసూలు చేస్తున్నారు. ప్రతి పందేనికి జూదం సొమ్ములో 10 నుంచి 15 శాతం వరకు నిర్వహణ ఖర్చుల పేరుతో తీసుకుంటారు. ఇలా స్థాయిని బట్టి బరుల నిర్వాహకులు రూ.15 లక్షల నుంచి రూ.కోట్లలో గడిస్తారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

గ్రామసభలో రగడ

సర్పంచి అరుణకుమారి, ఆమె భర్తకు గాయాలు

కామనగరువు గ్రామసభలో ఘర్షణ

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కామనగరువు గ్రామంలోని కొంత భాగాన్ని అమలాపురం పురపాలక సంఘంలో విలీనం చేయడంపై సర్పంచి నక్కా అరుణకుమారి అధ్యక్షతన రెండోసారి నిర్వహించిన గ్రామసభ ఉద్రిక్తంగా మారింది. గురువారం ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు విలీనంపై ఎవరి వాదనలు వారు వినిపించారు. ఎంపీటీసీ సభ్యురాలు గుత్తుల అనిత మాట్లాడుతూ అబ్బిరెడ్డివారికాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందన్నారు. దీనిపై మాజీ సర్పంచి రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు) కల్పించుకుని ఎంపీటీసీ అనిత రూ.6 లక్షల గ్రాంటు అమ్మేసుకున్నారని ఆరోపించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి అదుపుతప్పి కుర్చీలతో కొట్టుకోవడంతో సర్పంచి అరుణకుమారి, ఆమె భర్త చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. వారిని అమలాపురంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

వేడుక చేసుకుందాం
నిత్యనూతనమైన మన సంప్రదాయం - సాంస్కృతిక గొప్పదనంతో
రాజమహేంద్రవరంలో

షోరూమ్ ప్రారంభోత్సవం
తేదీ : 09.01.2026 శుక్రవారం
సమయం : ఉదయం 10 గం||30 ని||లకు
వేదిక : 76-1-10, ప్రకాష్ నగర్, రెవెన్యూ వార్డు నెం 31, గాంధీపురం -2, సచివాలయం దగ్గర 14-15, రాజమహేంద్రవరం - 533 103.
షోరూము ప్రారంభోత్సవం చేయువారు
శ్రీ వై. మేఘ స్వరూప్ గారు IAS.,
జాయింట్ కలెక్టర్ - అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, రాజమహేంద్రవరం.
దీప ప్రజ్వలనం చేయువారు
శ్రీ చల్లా శంకర రావు గారు
ఛైర్మన్, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్
&
శ్రీ అక్కిన ముని కోటేశ్వర రావు గారు
(T.T.D) తిరుమల తిరుపతి దేవస్థానం, పాలకమండలి సభ్యులు
&
శ్రీ తవ్వా రాజా గారు
అధ్యక్షులు, రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ లిమిటెడ్
మొదటి కొనుగోలును స్వీకరించువారు
శ్రీ బోజంకి వెంకట ఉమామహేశ్వర్ గారు
&
కుటుంబ సభ్యులు
మేనేజింగ్ డైరెక్టర్, ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్
మీ ఆగమనం... మాకెంతో గర్వకారణం రామ్‌రాజ్ గ్రూప్
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి
నెం.76-1-10, ప్రకాష్ నగర్, రెవెన్యూ వార్డు నెం 31, గాంధీపురం -2, సచివాలయం దగ్గర 14-15, రాజమహేంద్రవరం - 533 103. Cell - 63810 12147.
STORE LOCATION
KAKINADA : Opp. Super Bazar, Main Road ● AMALAPURAM : 3-1-127, A.G. Road.
RAJAHMUNDRY : 7-30-2/1 & 7-30-2/5. Main Road, (Opp to LIC Office)

(c) eenadu

మర్రిమాను.. తాటిచెట్టు తలదన్నేను!

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓ మర్రిచెట్టు మధ్యలో తాటిచెట్టు పొడవుగా ఎదిగి చూపరులను ఆకర్షిస్తోంది. మర్రి మొక్క ఎదుగుతున్నప్పుడు దానిని చుట్టుకుని అండగా నిలిచింది తాటిచెట్టు. కాలక్రమేణా పెద్ద వృక్షంలా ఎదిగినా మధ్యలోని తాటిచెట్టు మాత్రం ఎక్కడా ఒరగకుండా నిటారుగా నిలవడం విశేషం.

- న్యూస్‌టుడే, మామిడికుదురు, మలికిపురం

ఆస్వాదిస్తూ.. ఆనందిస్తూ..

యానంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహిస్తున్న 24వ ఫల, పుష్ప ప్రదర్శనను తిలకించేందుకు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు గురువారం అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు తెలిపారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన పూల ఏర్పాట్ల వద్ద సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. సందర్శకుల్ని అదుపుచేయడానికి ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో సీఐ షణ్ముగసుందరం, ఎస్సైలు పునీత్‌రాజ్, సుబ్బరాజు బృందం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫల, పుష్ప ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. 15 విభాగాల్లో పోటీపడిన మెట్టకూరు వార్డు నివాసి సమ్మె వీరవెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులకు 11 బహుమతులు లభించాయి.

- న్యూస్‌టుడే, యానాం

ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థినులు

విద్యుత్తు కాంతుల్లో ఫల, పుష్ప ప్రదర్శన (డ్రోన్ చిత్రం)

భలే బొప్పాయి..!

అమలాపురం మాచిరాజు వీధికి చెందిన కాజులూరి కృష్ణారావు గురువారం బజార్‌లో ఓ బొప్పాయి పండు కొనుగోలు చేశారు. ఇంటికి తీసుకెళ్లి కోసి చూడగా లోపల అరటి పండు లాంటి నిర్మాణాలు వివిధ పరిమాణాల్లో నాలుగు కనిపించాయి. అవన్నీ కలిసి గణపతి రూపంలో ఆకట్టుకున్నాయి. ఉద్యాన శాఖాధికారి దిలీప్‌ను వివరణ కోరగా.. పుష్పం పండుగా మారే క్రమంలో అండాశయం లోపల కణజాలం విత్తనాలుగా మారుతుందన్నారు. కొన్నిసార్లు ఆ కణజాలం అసాధారణంగా పెరిగి ఇలా తెల్లటి కండ కలిగిన ఆకారాలుగా ఏర్పడతాయన్నారు. నేలలో జింక్, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలు లోపించడం వల్ల ఇలా జరుగుతుందన్నారు.

- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

గ్యాస్ సిలిండర్‌కు ఓటీపీ తప్పనిసరి

మీ కోసం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ పక్కాగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటీపీ విధానం ప్రవేశపెట్టినా అంతంత మాత్రంగానే అమలవుతోంది. సిలిండర్ల సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ విధానాన్ని ఇకపై 100 శాతం అమలు చేయనున్నారు. దీనిపై కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది.

జిల్లాలో 40 శాతమే అమలు..

తూర్పు గోదావరి జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల పరిధిలో సుమారు 5 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 40 శాతం మందే ఓటీపీ విధానంలో గ్యాస్ సిలిండర్లు తీసుకుంటున్నారు. మిగిలిన వారు ఆ విధానాన్ని పాటించట్లేదు. ఇదే అదనుగా మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు.

పంపిణీ ఇలా..

- వినియోగదారులు గ్యాస్ బుక్ చేసి నగదు చెల్లించి సిలిండర్లు తీసుకుంటున్నారు.
- ఏడాదిగా ఓటీపీ పద్ధతి లోనూ సరఫరా అవుతున్నాయి.
- వినియోగదారుడు గ్యాస్ కంపెనీ కోడ్ నంబరుకు ఫోన్ చేసి బుక్ చేస్తే సిలిండర్ నమోదు చేసుకుంటున్నారు.
- రిజిస్టర్ మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది.
- ఇంటికొచ్చిన గ్యాస్ డెలివరీ సిబ్బందికి ఓటీపీ చెప్తే సరిపోతుంది. సిబ్బంది తమ మొబైల్ యాప్‌లో ఓటీపీ నమోదు చేసుకొని అందిస్తారు.
- స్మార్ట్‌ఫోన్లతో పాటు బేసిక్ ఫోన్ నుంచి కూడా బుక్ చేసుకోవచ్చు.

కళాత్మకం.. వైవిధ్యం

● వస్త్రాలపై రంగుల మేళవింపు

న్యూస్‌టుడే, మామిడికుదురు

నేత పనిలో అధునాతన యంత్రాలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా చేతితో రూపొందించిన ఆకృతులు ఇప్పటికీ వన్నె తగ్గకుండా కళాత్మకంగా, వైవిధ్యంగా ఆకట్టుకుంటున్నాయి. ఒకే నూలుపై విభిన్నమైన రంగులు అద్దే 'టై అండ్ డై'(ముడులు పెట్టి రంగులు వేయడం) ద్వారా చేనేతకారులు తమ నైపుణ్యాలను మరింత సానబెడుతూ ఈ తరం వారు మెచ్చే రీతిలో చూడముచ్చటగా రంగరిస్తున్నారు. పలు రకాల చీరలు, పంజాబీ డ్రెస్‌లు, చేతి మణికట్టుకు కట్టుకునే రంగురంగుల తాళ్ల తయారీలో మామిడికుదురు మండలం అప్పనపల్లికి చెందిన పలువురు చేనేతకారులు తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ తరహా రంగుల అద్దకం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇక్కడే ఉండడం విశేషం.

రంగులు అద్దిన నూలుకు ఉన్న ముడులు తొలగిస్తున్న నేత కార్మికులు

తెల్లని నూలుకు.. రంగుల కళ

వివిధ చీరల అంచులు, పవిట చెంగులు, పలు రకాల దుస్తులకు ఉపయోగించేందుకుగాను తెల్లని నూలు పోగులను పలు దశల్లో శుభ్రం చేసి నాణ్యంగా తయారయ్యాక వాటికి రంగుల మేళవింపు చేస్తారు. ఎంపిక చేసిన ఒక రంగును అద్దాల్సిన భాగాన్ని వదిలి మిగతా అన్నింటినీ రబ్బర్లతో గట్టిగా కట్టి ముడులు వేస్తారు. వాటిని నిర్దేశించిన రంగులో ముంచి ఆరబెట్టాక అక్కడ రబ్బర్లు కట్టి మరో భాగానికి ఉన్న ముడులను తొలగించి వేరొక రంగులో ముంచి ఆరబెడతారు. ఇలా అనుకున్న రంగులన్నీ వాటికి అద్దాక కట్టలుగా కట్టి ఉభయ గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు చెన్నై, నెల్లూరు, చీరాల, పెడన, బుచ్చిరెడ్డిపాలెం, వెంకటగిరి తదితర చేనేత సొసైటీలకు పంపిస్తారు. వీటిలో కొన్ని రంగు తాళ్లను రాష్ట్రంలోని పలు ఆలయాల వద్ద భక్తులు చేతికి కట్టుకునే విధంగా తయారు చేసి పంపిస్తున్నారు.

రంగులు అద్దిన నూలుతో తయారైన చీరలు

ఒడిశా కళ.. ఇక్కడ భళా

ఒడిశాకు చెందిన ఈ కళను గతంలో అప్పనపల్లికి చెందిన పిచ్చుక పోలేశ్వరరావు నేర్చుకుని స్థానికంగా పలువురుకి శిక్షణ ఇవ్వడంతో క్రమేణా దాదాపు 125 కుటుంబాల వరకు విస్తరించింది. ఆయా కుటుంబాల్లో ఎక్కువ మంది మహిళలు కూడా ఇందులో శ్రమిస్తున్నారు. రంగుల అద్దకం కాయకష్టంతో కూడుకున్నది కావడం వల్ల ఇబ్బందికరంగా ఉన్నా, ఈ తరహా రంగుల నూలుకు మంచి డిమాండు ఉందని స్థానికులు పిచ్చుక శివనాగసత్యనారాయణ తెలిపారు. ప్రతి కుటుంబం రోజుకు రూ.400 వరకు ఆదాయం పొందుతోందని, ఇక్కడ్నించి ప్రతి నెలా రూ.10 లక్షల వరకు రంగులు అద్దిన నూలు ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నామన్నారు. ఇక్కడి పరిశ్రమకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్నివిధాల ప్రోత్సహించాలని చేనేతకారులు కోరుతున్నారు.

కీర్తనలు ఆలపిస్తున్న లలితామాధవ్

అలరించిన గాత్రసంగీతం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ముంగండ గ్రామంలో రెండో రోజు గురువారం రాత్రి ఏర్పాటు చేసిన గాత్రసంగీత సభ సంగీతప్రియులను ఓలలాడించింది. పలు రాగాలపై హైదరాబాద్‌కు చెందిన భమిడి లలితామాధవ్ ఆలపించిన కీర్తనలు అలరించాయి. స్థానిక శ్రీత్యాగరాజ ఆరాధన సమితి ఆధ్వర్యంలో చింతామణి గణపతి మందిరంలో త్యాగరాజస్వామి స్వర్ణోత్సవ గాత్రసంగీత సభలు నిర్వహిస్తున్నారు.

డీప్ ఇండస్ట్రీస్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

మలికిపురం, న్యూస్‌టుడే: ఇరుసుమండ బ్లోఅవుట్‌కు కారణమైన డీప్ ఇండస్ట్రీస్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని లక్కవరం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్, కొడవటి తాతారావు మలికిపురం పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. 1993లో మూసివేసిన మోరి-5 బావిని ఓఎన్‌జీసీ సంస్థ డీప్ ఇండస్ట్రీస్ కంపెనీకి లీజుకు ఇచ్చిందని, ఆ కంపెనీ తప్పిదంతోనే బ్లోఅవుట్ అయ్యిందని ఆరోపించారు. ఫలితంగా లక్కవరం, ఇరుసుమండ గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోయామని, ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితులు ఏర్పడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై మలికిపురం ఎస్సై పి.సురేష్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందిందని చెప్పారు. ఘటన జరిగిన తర్వాత యాక్సిడెంటల్ కేసు నమోదు చేసినట్లు వివరించారు.

వైకాపా జిల్లా అధ్యక్షుడిపై ఫిర్యాదు

ఫిర్యాదు పత్రం ఇస్తున్న కాపు సంఘం నాయకులు

రాజోలు, న్యూస్‌టుడే: రావులపాలెంలో ఇటీవల శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాన్ని అవమానపరచిన మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిపై కాపు సంఘ నాయకులు గురువారం రాజోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వ్యవహరించిన తీరుతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. వైకాపా అధినాయకత్వం వెంటనే స్పందించి జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంపట్ల చిన్నారి, పోతు కాశి, పామర్తి రమణ, దూది స్వామి, ఇంటిపల్లి ఆనందరాజు, రావి మురళి, కోళ్ల బాబి తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి ఆలయ అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఈవో నల్లం సూర్యచక్రధరరావు సూచించారు. గురువారం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అధ్యక్షతన జరిగిన పాలకమండలి తొలి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ నెల 11న కూడారై ఉత్సవం, 14న గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహిస్తామన్నారు. వేలాది మంది వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

తొలి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్, సభ్యులు, ఈవో

సభ్యులు చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి, కాసా చాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం కుమారి, పెండ్యాల భవాని, సలాది నాగేశ్వరరావు, సరెళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేది ఆలయ దర్శిని

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము 4.30 గంటలకు మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, అలంకారోత్సవం. ▲ ఉదయం 10 గంటలకు సుదర్శన నరసింహ హోమం. ▲ మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు ఆలయం మూసివేత. ▲ రాత్రి 7.30 గంటలకు పవళింపు సేవ. ▲ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్నప్రసాద పంపిణీ.

- న్యూస్‌టుడే, అంతర్వేది

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వినతి

డీఈవో నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ముమ్మిడివరం: ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) పి.నాగేశ్వరరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు నమోదుకు ఉత్తర్వులు ఇవ్వాలని, జడ్పీ భవిష్య నిధికి జయ చేయాల్సిన సొమ్మును పంపడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. 2025 జూన్‌లో జరిగిన బదిలీల్లో రిలీవర్ లేని కారణంగా అదే పాఠశాలల్లో కొనసాగుతున్న ఉపాధ్యాయుల కోసం సర్దుబాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దీపాటి సురేష్‌బాబు, ఎం.అమృతరావు, ఎన్.శ్రీనివాసరావు, కంకటాల చంద్రశేఖర్, కోరుకొండ సువర్ణరాజు, భీమశంకరం, సుబ్రహ్మణ్యం, నీలారావు, గుబ్బల దుర్గాప్రసాద్, పంపన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవా.. కనవా..!

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం వ్రత పురోహితులకు చెల్లించే పారితోషికం పక్కదారి పట్టింది. అధికారులు చేయాల్సిన పని ఓ పురోహితుడికి అప్పగించడం.. దాన్ని అవకాశంగా తీసుకుని ఎంతో కాలంగా సొమ్ము దారి మళ్లించినా పసిగట్టలేకపోయారు. పారిశుద్ధ్య కార్మికులకు భవిష్యనిధి (ఈపీఎఫ్) చెల్లింపులో గుత్తేదారు గతంలో మోసానికి పాల్పడ్డాడు. ఇలా అన్నవరంలో పలు లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. గత ఈవో హయాంలో ఆలయంలో పరిస్థితులు గాడితప్పాయి.

పకడ్బందీ ఆడిట్ ఉందా..!

దేవస్థానం నికర ఆదాయంలో 1.5 శాతం ఆడిట్ రుసుము కింద ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ఆలయంలో విభాగాల లెక్కలు తనిఖీ చేసి, ఖాతాలు పరిశీలించి, ఆర్థిక లావాదేవీలను స్వతంత్రంగా పరిశీలించి కచ్చితత్వాన్ని నిర్ధారించాలి. లెక్కల పరిశీలన సక్రమంగా జరగకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని విభాగాల్లో అధికారులు కిందస్థాయి సిబ్బందిపై ఆధారపడుతుండటంతో డొల్లతనం బయటపడింది. కొందరు ఏళ్లుగా ఆ సీట్లలోనే కొనసాగుతున్నారు. అన్నదాన విభాగంలో లెక్కలన్నీ చూసే ఓ ఆపరేటర్ ఏళ్లుగా అదే విభాగంలో కొనసాగుతున్నారు. సీఆర్వోలో ఓ కిందస్థాయి ఉద్యోగిని విభాగం మార్చినా కొద్దిరోజుల్లోనే మళ్లీ అదే విభాగానికి వచ్చేశారు. భూతాది, ఇతర విభాగాల్లోనూ ఇదే పరిస్థితి. దర్శనాలు, వ్రతాలు, ఇతర సేవల టికెట్లు సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా, స్కానింగ్ జరుగుతుందా లేదా అనే పర్యవేక్షణ సరిగ్గా లేదు. కొద్ది నెలల కిందటి వరకు అన్ని విభాగాల కంప్యూటర్ల పర్యవేక్షణ చేస్తూ ఓ పొరుగు సేవల ఉద్యోగి హవా కొనసాగించారు. గతంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఓ ప్రైవేటు వ్యక్తి చేతిలోకి వెళ్లింది. సరకుల స్టోర్స్ నుంచి వినియోగం వరకు పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలి. 15 కిలోల బరువు ఉన్న మూడు నెయ్యి డబ్బాలను ఇద్దరు వైదిక ఉద్యోగులు పక్కదారి పట్టిస్తుండగా గతంలో దొరికారు. నిబంధనల ప్రకారం అంతర్గత బదిలీలు జరగట్లేదు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పన విషయంలో అసంతృప్తి శాతం ఎక్కువే.

బీపీఎస్‌ను వినియోగించుకోవాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అనధికార భవనాల క్రమబద్ధీకరణకు (బీపీఎస్) ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ ఓ ప్రకటనలో కోరారు. 31 ఆగస్టు, 2025కు ముందు అనుమతి లేకుండా నిర్మించిన భవనాలను బీపీఎస్‌లో క్రమబద్ధీకరించుకోవాలన్నారు. మార్చి 10 వరకు సమయం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2025 ఆగస్టు 31 తర్వాత అనుమతులు పొందకుండా, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన అనధికార కట్టడాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నట్లు చెప్పారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate సిండికేట్

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 12.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేదీ & సమయం: 12.02.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 11.02.2026, సాయంత్రం 6.00 గం॥ల లోపు

క్ర. నెం	ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	1. M/s. ఇండ్‌ల్యాండ్ మెరైన్ అండ్ ఆఫ్‌షోర్ కాంప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2. శ్రీ రుత్తల దుర్గా ప్రసాద్, C/o ఆర్. వెంకట రమణ, 3. శ్రీమతి రుత్తల లక్ష్మి దుర్గా, C/o ఆర్. దుర్గా ప్రసాద్, 4. శ్రీ పోతుల శరత్ కుమార్, C/o పి. కృష్ణ బాబు లేట్, 5. శ్రీమతి సాయిప్రియాంక చెన్నకేశవుల, C/o పి. శరత్ కుమార్, 6. శ్రీ పితాని గోపీనాథ్, తండ్రి : పితాని వెంకట పద్మారావు, 7. శ్రీ. పితాని కమలాకర్. తేది 31.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 203.40 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్‌పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.15 నందు విస్తీర్ణం 334.64 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 63.25 లక్షలు	రూ. 6.33 లక్షలు
		సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్‌పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.16 నందు విస్తీర్ణం 333.62 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 63.05 లక్షలు	రూ. 6.31 లక్షలు
		సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్‌పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.17 నందు విస్తీర్ణం 331.73 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 62.70 లక్షలు	రూ. 6.27 లక్షలు
		సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్‌పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.18 నందు విస్తీర్ణం 331.40 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 62.63 లక్షలు	రూ. 6.27 లక్షలు
2	M/s సూర్య ఎంటర్‌ప్రైజెస్, శ్రీ చక్కా శ్రీ వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: నాగేశ్వరరావు మరియు శ్రీమతి చక్కా వెంకట నాగ సూర్యకళ, భర్త: పిహెచ్. శ్రీ వీర వెంకట సత్యనారాయణ, శ్రీ మెహర్ ప్రసాద్ యరమటి, తండ్రి: జానకయ్య, శ్రీమతి వాకచర్ల వాసంతి, భర్త: వీర వెంకట సత్యనారాయణ తేది 31.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 53.72 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	సెర్సాయ్ ఐడి: 400053280603: ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, మండపేట సబ్-రిజిస్ట్రీ, మండపేట మండలం, మండపేట, మండపేట మున్సిపల్ ఏరియా, మున్సిపల్ వార్డు నెం.1, రెవెన్యూ వార్డు నెం.2, బ్లాక్ నెం. 4, సమీప డోర్ నెం. 4-19-59, ఆర్.ఎస్.నెం.లు. 419/3, 419/4, 419/5, 419/6, డి.టి.సి.పి అప్రూవల్ లే అవుట్ ప్లాన్ నెం.33/2007 ప్రకారం ప్లాట్ నెం. 6 లోని 220 చ॥గ॥లు లేదా 183.96 చ॥మీ॥ల స్థలంలో డోర్ నెం.4-19-56/38 తో ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం. (మండపేట యస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1912/2011, తేదీ 11.07.2011 ప్రకారం మరియు మండపేట యస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 273/2014, తేదీ 01.02.2014 ప్రకారం).	రూ. 78.54 లక్షలు	రూ. 7.86 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 05.02.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 11.02.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com.
హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 05.01.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్. ✆ 9396999669

HEALTH & CARE

మా పేషెంట్లకు గమనిక
డిసెంబర్ 2020 వరకు ఉన్న రోగి రికార్డులను మా కార్యాలయం నుండి తొలగిస్తున్నాము. మా రోగులలో ఎవరికైనా అవి అవసరమైతే దయచేసి 09-02-2026 నాటికి మీ ఐపీ రిజిస్ట్రేషన్ నంబర్ మరియు గుర్తింపు రుజువుతో మమ్మల్ని సంప్రదించండి.
సాయిసుధ హాస్పిటల్
జవహర్ వీధి, సాలిపేట, కాకినాడ
ఫోన్ : 0884-2361155, 2376634, 35
సెల్ : 95533 18888
saisudhahospital@gmail.com

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పెద్దాపురం—జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470

PLOT FOR SALE

GENERAL

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్కు చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్. 9248322545

TO LET

COMMERCIAL

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గోడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్-9959538568, 9666430366

JOBS

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact: 82472 55119

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్ర: 9866143740

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 8099191919

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

మంచి అవకాశం. 100% జెన్యూన్, మ్యాగి స్టార్ట్ చేయబడిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్‌చేస్తూ వీక్లీ 5K to 10K. Q: ఇంటర్/డిగ్రీ. ✆ 63025 23677

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీస్‌సెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- to 29000. వ: 18-35. ✆ 77309 58410.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ: 15000/- 9440396004, 9492433897

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Kakinada
12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001
Murali Krishna
9030411112
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలి

ఆత్రేయపురం: ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న సర్ ఆర్థర్ కాటన్ ట్రోఫీ సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. గురువారం ఆర్డీవో పి.శ్రీకర్‌తో కలిసి లొల్లలాకులు, ఆత్రేయపురం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వేలాది మంది వచ్చే అకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఫుడ్ ఫెస్టివల్ జరిగే లాకుల ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ టి.ఆర్.రాజేశ్వరరావు, తహసీల్దార్ రామచంద్రమూర్తి, ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంకటరామన్, జిల్లా టూరిజం అధికారి అన్వర్, ఫెస్టివల్ కమిటీ కార్యదర్శి వెత్సా అనిల్ పాల్గొన్నారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

నానో యూరియాతో ఎంతో మేలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పంట పొలాలకు నానో యూరియా మేలు చేయడమే కాకుండా రైతులకు డబ్బు కూడా ఆదా అవుతుందని మండల వ్యవసాయాధికారి జె.పట్టాభిరామయ్య అన్నారు. గురువారం ఉచ్చిలి, ఆత్రేయపురం గ్రామంలో ఆత్మ సౌజన్యంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ ఛైర్మన్ జక్కంపూడి సీతారామకృష్ణ బాలాజీ మాట్లాడుతూ అధికారుల సూచనలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ వ్యవసాయంలో అధునాతన పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయన్నారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షుడు తోటకూర సుబ్బరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మట్ట లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

స్పందనకు వందనం

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం ఆదిలక్ష్మీనగర్‌లో డ్రెయిన్ పూడిపోవడంతో మురుగునీరు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

వ్యర్థాల తొలగింపు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాడులో రహదారుల చెంత వ్యర్థాలు పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి వీరమాత దృష్టికి తీసుకుని వెళ్లగా పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో వ్యర్థాలను తొలగించి దూరంగా తరలించారు.

వీధి దీపాలు వెలిగాయి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: నార్కెడుమిల్లిలో వీధి దీపాలు వెలగక గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి పాలా నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా స్పందించి దీపాలు వేయించారు.

పైపులైన్‌కు మరమ్మతులు

మామిడికుదురు: ఆదుర్రు పరిధి గుడ్లగుమ్మిమెరకలో తాగునీటిని సరఫరా చేసే పైపు దెబ్బతిని నీరు వృథాగా పోవడంతో సమస్యను సర్పంచి బళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బీవీ సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా స్పందించారు. వెంటనే మరమ్మతులు చేయించారు.

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈతకోటలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు రాత్రి సమయంలో వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యను పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

పాదులు తొలగించారు

ఈనాడు కథనానికి స్పందన

అయినవిల్లి, న్యూస్‌టుడే: వెలువలపల్లి పంచాయతీ పరిధి ప్రధాన రహదారి కూడలిలో విద్యుత్తు స్తంభానికి పచ్చని పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారింది. దీనిపై గత నెల 30న 'ప్రమాదకరంగా అల్లుకున్న తీగలు' శీర్షికన ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టారు.

బ్లోఅవుట్ అదుపులో.. కాలువ జలాలే కీలకం

– న్యూస్‌టుడే, పి.గన్నవరం, మలికిపురం, రాజోలు

ఇరుసుమండ బ్లోఅవుట్‌ను అదుపు చేయడంలో కాలువ జలాలే ఉపయోగపడ్డాయి. ఘటన జరిగిన తర్వాత ఎగసిపడుతున్న మంటల తీవ్రత, ఉష్ణోగ్రతలను తగ్గించడానికి నీటిని విరజిమ్మే ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోంది. దానికి చాలా ఎక్కువ మొత్తంలో నీరు అవసరం ఉంటుంది. చింతలపల్లి ప్రధాన పంటకాలువ నుంచి విస్తరించిన గూడపల్లి నంబర్-1 పంటకాలువ ద్వారా దీన్ని సమకూర్చుకుంటున్నారు. సెకనుకు 8 నుంచి 10 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నట్లు పి.గన్నవరం సబ్‌డివిజన్ డీఈఈ భూపతిరాజు ప్రసాదరాజు చెప్పారు. ఈ నెల 5 నుంచి ఇదేవిధంగా సరఫరా చేస్తున్నారు. దీనికోసం చింతలపల్లి ప్రధాన పంటకాలువ, గూడపల్లి నంబర్-1 కాలువల్లో ఎటువంటి గుర్రపుడెక్క, తూడు వంటి అడ్డంకులు లేకుండా శుభ్రం చేసినట్లు ఆయన తెలిపారు. వీటిల్లో నీటిమట్టం ఎక్కువగా ఉండటం కోసం దిగువన అడ్డుగట్లు కూడా వేశారు. గూడపల్లి నంబర్-1 పంటకాలువ నుంచి డ్రిల్లింగ్ సైటును ఆనుకొని ఉన్న ఓ రైతుకు చెందిన వరి చేసుకు చుట్టూ ఎత్తుగా గట్లు ఉండటంతో దాన్ని చెరువుగా మార్చుకొని అందులోకి మళ్లిస్తున్నారు. ఇక్కడ అత్యంత ఎక్కువ సామర్థ్యం కలిగిన పంపు ద్వారా విరజిమ్ముతున్నారు. ఇక్కడ కాలువ లేకపోతే చాలా కష్టపడాల్సి వచ్చేదని ఓఎన్జీసీ సిబ్బంది ఒకరు అభిప్రాయపడ్డారు.

సీబీఐ దర్యాప్తునకు డిమాండ్

మలికిపురం: ఇరుసుమండ బ్లోఅవుట్ ఘటనపై సీబీఐ దర్యాప్తు చేయాలని విదసం(విస్తృత దళిత సంఘాలు) ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట్రావు డిమాండ్ చేశారు. గురువారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. నాసిరకం యంత్రాలతో పనులు నిర్వహించడంతోనే దుర్ఘటన చోటు చేసుకుందని, దీనికి డీప్ ఇండస్ట్రీస్ నిర్లక్ష్యం, భద్రతా వైఫల్యాలు కారణమన్నారు. సీబీఐ, ఆయిల్ సేఫ్టీ డైరెక్టరేట్‌లు సంయుక్త దర్యాప్తు జరపాలని కోరారు. రేవు తిరుపతిరావు, మంద సత్యనారాయణ, గుబ్బల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాలిపోయిన కంట్రోల్ యూనిట్

డ్రిల్లింగు సైటు వద్ద భారీ నీటి పంపింగ్ యంత్రం

గూడపల్లి నంబర్-1 పంటకాలువ నుంచి చేలో నిల్వచేస్తున్న నీరు

ఘటనా స్థలంలో కాలిపోయిన మడ్‌పంపింగ్ మిషన్లు

స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్‌గా శంకర్

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలుకు చెందిన న్యాయవాది నల్లి శంకర్ నరసాపురం కోర్టు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు హైకోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చాయని గురువారం ఆయన స్థానిక విలేకర్లకు తెలిపారు. గతంలో అమలాపురం కోర్టులో ఇదే పదవిలో పనిచేశారు. 28 ఏళ్లుగా న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్నారు. రాజోలు బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఫిషింగ్ హార్బర్‌లో నిఘా నేత్రాలు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్‌లో మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో నిఘానేత్రాలు ఏర్పాటు చేశారు. గతంలో వేసిన సీసీ కెమెరాలు కొన్ని పాడైపోగా మరికొన్ని పనిచేయడం లేదు. పాడైనవాటి స్థానంలో కొత్తవి, మరికొన్ని మరమ్మతులు చేపట్టారు. వీటితో హార్బర్‌లో వలలు, బోట్లకు భద్రత ఉంటుందని గంగపుత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి గురువారం పామర్రు మండలం కుందూరు గ్రామానికి చెందిన పామర్తి శ్రీహరి, హేమలత దంపతులు రూ.61,420, భీమవరానికి చెందిన ప్రసాద్, సుజాత రూ.40 వేలు విరాళం అందజేశారు.

తపాలా సిబ్బంది బదిలీతో ఇక్కట్లు

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి తపాలాశాఖ కార్యాలయంలో బదిలీతో గ్రామస్థులు ఇక్కట్లు పడుతున్నారు. ఆధార్, పాన్ తదితర పత్రాల పంపిణీకి ఇబ్బందులు కలుగుతున్నాయి. మండల కేంద్రమైన అయినవిల్లిలో ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, ఆలయాలకు పలు సేవలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి సిబ్బందిని నియమించాలనికోరుతున్నారు.

రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

రాజోలు, న్యూస్‌టుడే: రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. పొన్నమండ నుంచి కాట్రేనిపాడు వరకు రూ.1.29 కోట్లతో నిర్మించిన ప్రాజెక్ట్ రహదారిని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. రాజోలు నియోజకవర్గంలో గుంతలమయంగా ఉన్న చాలారోడ్లు నిర్మించామని, రానున్న రోజుల్లో మిగిలినవన్నీ పూర్తి చేస్తామన్నారు. రూ.5 లక్షల ఎన్ఆర్‌జీఎస్ నిధులతో నిర్మించనున్న రహదారికి భూమిపూజ చేశారు. విద్యుత్తు ఉపకేంద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పరివర్తకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతి రాజు ఈశ్వరరాజువర్మ, ఎంపీపీ శ్రీదుర్గ, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, చాగంటి స్వామి పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

పల్లెల్లో వైద్య సేవల పెంపునకు కృషి

ఆలమూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో వైద్యఆరోగ్య సేవల పెంపుదలకు, మౌలిక సదుపాయాల కల్పనకు విశేషంగా కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. గురువారం నర్సిపూడి, కలవచర్ల, పెనికేరు, పినపళ్ల, చింతలూరు గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి కొత్తపేట జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఒక్కొక్క కేంద్రాన్ని రూ.36 లక్షలతో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం

అమలాపురం పట్టణం: ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ సంఘం కృషి చేస్తోందని అమలాపురం, ఉప్పలగుప్తం తహసీల్దార్, ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు వాసాల దివాకర్ పేర్కొన్నారు. అమలాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఏపీఆర్ఎస్ఏ నూతన కార్యవర్గ సభ్యులు 16 మందిని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా దివాకర్, సహ అధ్యక్షులుగా రామచంద్రపురం తహసీల్దార్ వి.మృత్యుంజయరావు, ఉపాధ్యక్షులుగా అల్లవరం డిప్యూటీ తహసీల్దార్ సుబ్రహ్మణేశ్వరరావు, వై.రాంబాబు, ఆర్‌డీసీహెచ్.మూర్తి, జి.లలిత, ప్రధాన కార్యదర్శిగా డి.శ్రీనివాస్, నిర్వహణ కార్యదర్శిగా ఇబ్రహీం, పీబీవీఎస్ కిషోర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

హైందవ ధర్మం మహోన్నతమైనది

పి.గన్నవరం, న్యూస్‌టుడే: హైందవ ధర్మం మహోన్నతమైనదని ప్రవచనకర్త రాధామనోహర్ దాస్ అన్నారు. సమాజ శ్రేయస్సు, మానవ సంబంధాలను పెంపొందించే హైందవ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పి.గన్నవరంలో గురువారం రాత్రి వైనతేయ గోదావరి నది చెంతన పేరిచర్ల సత్యవాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రవచనం చేశారు. మహిళలు కోలాట ప్రదర్శన, తులసి కోటకు పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న రాధామనోహర్‌దాస్

ప్రమాదకరంగా గుంత

కొత్తపేట- ముక్తేశ్వరం ప్రధాన మార్గం మడుపల్లిలో ఏడాది కిందట నిర్మించిన తారురోడ్డుపై కొన్ని చోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. రాత్రి సమయంలో ఇవి కనిపించక వాహనదారులు, గ్రామస్థులు ప్రమాదాలకు గురవుతున్నారు. ర.భ. శాఖ అధికారులు పరిశీలించి తక్షణం వీటికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

మూలకు చేరిన జనరేటర్

ఆత్రేయపురం తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి జనరేటర్ పాత కార్యాలయం వద్ద మూలన పడి ఉంది. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తుంది. మరమ్మతులు చేయించి వినియోగించుకునే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు. అధికారులు మారుతున్నా దీని వంక చూడటం లేదు. ఈ విషయాన్ని తహసీల్దార్ రామచంద్రమూర్తి వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కాలువ ఇలాగైతే.. సాగుకు కష్టమే

మామిడికుదురు నుంచి మాకనపాలెం వరకు ఉన్న పంట కాలువపై సుమారు 850 ఎకరాల వరి ఆయకట్టు ఆధారపడి ఉంది. శివారులో కుంచించుకుపోవడం, ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడంతో పారుదల అస్తవ్యస్తంగా మారింది. దీంతో రైతులు సాగునీటి కోసం యాతన పడుతున్నారు. ఈ విషయాన్ని ఇన్‌ఛార్జి ఏఈఈ రమేష్‌బాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పరిశీలన చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

అనుసంధాన రోడ్డు పూర్తి

లక్కవరం పంచాయతీ కార్యాలయానికి సమీపంలో చింతలపల్లి పంటకాలువపై వంతెనకు ఇరువైపులా అనుసంధాన రహదారుల నిర్మాణం పూర్తయ్యింది. ఇక్కడి గుంతల్లో పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేవారు. గ్రామస్థుల విజ్ఞప్తుల మేరకు సర్పంచి కోట పుష్పకుమారి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. దీంతో ప్రయాణ సౌకర్యం మెరుగుపడిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించి లక్షణాలను ముందస్తుగా గుర్తించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు అమెరికా నుంచి వచ్చిన వైద్యురాలు లోపాముద్ర దాస్ అన్నారు. కొమరాడలో గురువారం నిర్వహించిన వైద్యశిబిరంలో ఆమె అందరికీ అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. ఆ దిశగా ఏమైనా మార్పులు కనిపిస్తే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఊపిరితిత్తుల వ్యాధి నిపుణుడు బి.అనిరుధ్‌కుమార్, లత పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

విగ్రహాల వద్ద సర్పంచి పార్వతి, శివరామన్

మహనీయుల విగ్రహాలు ఏర్పాటు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: దొమ్మేటి వెంకటరఘునాథం, సత్యవతి కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఆర్.ఏనుగుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద బి.ఆర్.అంబేడ్కర్, జ్యోతిరావు ఫులె, సావిత్రీబాయి ఫులె విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటిని గురువారం సర్పంచి దొమ్మేటి పార్వతి, శివరామన్ దంపతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫులె చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నైనాల కృష్ణారావు, మట్టపర్తి పద్మరాజు, పుల్లెల వెంకటలక్ష్మి, కొమ్మన మంజుశ్రీ పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొత్తపేట: కష్టపడి చదివితే జాతీయ స్థాయి విజయాలు సాధించవచ్చని కొత్తపేట శ్రీచైతన్య టెక్నో స్కూల్ రీజనల్ ఇంఛార్జి నరేష్ అన్నారు. గురువారం జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు శివరామ్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక ఆలిండియా క్యాట్ ఒలింపియాడ్ లెవెల్-2 చివరి పోటీల్లో తమ విద్యార్థులు విజయం సాధించారని తెలిపారు. 9 మంది నగదుతో పాటు ప్రత్యేక బహుమతులు గెలుచుకున్నారని, 35 మంది ప్రశంసాపత్రాలు పొందారని తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, డీన్ సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పది'లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను సమర్థంగా అమలు చేసి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని సమగ్రశిక్షా ఏపీసీ జి.మమ్మి సూచించారు. గంగలకుర్రుఅగ్రహారం ఉన్నత పాఠశాలను ఆమె గురువారం సందర్శించారు. విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంవో బి.వి.వి.సుబ్రహ్మణ్యం, హెచ్ఎం అక్కిరాజు శేషసాయి పాల్గొన్నారు.

బాలబాలాజీకి భక్తిపూర్వక నివేదన

మామిడికుదురు, రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయంలో గురువారం ఉదయం అన్నకూటోత్సవ సేవ నిర్వహించారు. గర్భాలయంలో మూలవిరాట్టు ఎదుట అన్నప్రసాదాన్ని రాశిగా పోసి దానిని ఏడు కొండలు ఆకారంలో మలిచి అందులో స్వామివారి రూపాన్ని అలంకరించి అష్టోత్తర నామార్చన చేశారు. గోదాదేవి అమ్మవారికి వైనతేయ నది నుంచి కలశాలతో తెచ్చిన జలాలతో అభిషేకం చేశాక తిరుప్పావై పాశురాలను గానం చేశారు. ఆలయ ఏసీ ముదునూరి సత్యనారాయణ రాజు, వంశ పారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ, అర్చకులు పాల్గొన్నారు.



గోదాదేవికి సారె సమర్పించిన భక్తులు

అన్నకూటోత్సవ సేవ చేస్తున్న అర్చకులు

గోదాదేవికి ప్రత్యేక పూజలు

రావులపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గోదాదేవి అమ్మవారి జన్మనక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు.

జగ్గన్నతోట ఉత్సవానికి రాష్ట్ర పండగగా గుర్తింపుపై హర్షం

అంబాజీపేట, న్యూస్‌టుడే: జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండగగా గుర్తింపు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటిలకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తాను కూడా ఈ ఉత్సవంపై వారి దృష్టికి తీసుకెళ్లినట్లు గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, గంగలకుర్రుఅగ్రహారినికి చెందిన శివకేశవ యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

బాబులు సేవలు చిరస్మరణీయం

అంబాజీపేట, న్యూస్‌టుడే: కోనసీమ కొబ్బరినూనె మిల్లుల యజమానుల సంఘం మాజీ అధ్యక్షుడు, అంబాజీపేట ఏఎంసీ మాజీ ఛైర్మన్ గణపతిబాబులు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆ సంఘ అధ్యక్షుడు పేరాబత్తుల సాయికృష్ణ, ఉమ్మడి తూగో జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. బాబులు 73వ జయంతిని స్థానిక వెంకట్రాజు ఆయిల్‌మిల్లు ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిక్కిన వీరన్న, బండారు దుర్గారావు, గునిశెట్టి శ్రీను, తిక్కిరెడ్డి నాగు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

మాజీ ఎమ్మెల్యేపై చర్యలకు డిమాండ్

అంబాజీపేట, న్యూస్‌టుడే: రావులపాలెంలో గత నెల 31న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు విషయంలో తలెత్తిన వివాదంలో కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ప్రవర్తించిన తీరుతో తమ మనసు తీవ్రంగా గాయపడిందని అంబాజీపేట కాపు ఐకాస ప్రతినిధి పత్తి దత్తుడు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సంఘ నాయకుడు మహిపాల తాతాజీ ఆధ్వర్యంలో అంబాజీపేటలో ద్విచక్రవాహన ప్రదర్శనగా వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగ్గిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రా గణపతిరావు, సుంకర బాలాజీ, సూదాబత్తుల రవి, రమేష్, నూకల గౌరీష్, నందెపు శ్రీను, గొలకోటి నరేష్, రంకిరెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. వీరికి ఎస్సీ, బీసీ నాయకులు సంఘీభావం తెలిపారు.

ప్రభలపై సినీ, రాజకీయ ఫ్లెక్సీలు వద్దు

• పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు

– న్యూస్‌టుడే, అంబాజీపేట

ముఖాముఖి

సంక్రాంతి సమయంలో పట్టణాలు, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయనున్నట్లు పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు తెలిపారు. కోడిపందేలు, జూదం, గుండాటలతో పాటు అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అంబాజీపేటలోని సీఐ కార్యాలయంలో ఆయన గురువారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. కనుమ రోజున నిర్వహించే ప్రభల ఉత్సవాల్లో ప్రభలపై సినీ, రాజకీయ నాయకుల చిత్రాలు పెడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కోడిపందేలపై నిఘా..

పి.గన్నవరం సర్కిల్ పరిధిలోని అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం, మామిడికుదురు మండలాల్లో సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, గుండాటలు, జూదం నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తాం. ఈ మేరకు ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్ ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. కోడిపందేలు నిర్వహించే వారిని బైండోవర్ చేస్తాం. అక్రమ మద్యం విక్రయదారులపై కేసులు పెడతాం.

మద్యం దుకాణాల బంద్..

సర్కిల్ పరిధిలో నాలుగు మండలాల్లో ప్రభల ఉత్సవాలు జరుగుతాయి. ఆకతాయిలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నాం. ఉత్సవాలకు వచ్చే భక్తులను ఇబ్బంది పెడితే అరెస్టు చేస్తాం. ప్రభల తీర్థం రోజున స్థానిక మద్యం దుకాణాలను మూసి వేయిస్తాం.

జగ్గన్నతోటకు భారీ బందోబస్తు..

జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి ప్రాధాన్యం దృష్ట్యా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. 300 మందికి పైగా పోలీసులు ఉంటారు. ఉత్సవ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేశాం. ప్రభలపై రాజకీయ, సినీ ప్రముఖుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దని చెప్పాం. ఒక్కొక్క ప్రభ వద్ద అయిదుగురు పోలీసులు ఉంటారు.

ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా..

ప్రభల ఉత్సవాల్లో జగ్గన్నతోటకు వచ్చే వాహనాలు ఆపేందుకు ఖాళీ ప్రదేశాలు గుర్తిస్తున్నాం. ముక్కామల, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, వక్కలంక నుంచి వచ్చే వాహనాలను ఇరుసుమండలో ఆపేలా చర్యలు తీసుకుంటాం. అంబాజీపేట, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం నుంచి వచ్చే వాహనాలను గంగలకుర్రు పెదగరువు పాఠశాల ఆవరణలో నిలిపేలా చూస్తున్నాం.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

లోకేశ్‌తో పళ్లంరాజు, గుత్తుల సాయి

లోకేశ్‌ను కలిసిన తెదేపా నేతలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ను జిల్లా పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తుల సాయి, గంధం పళ్లంరాజు గురువారం కలిశారు. ఉండవిల్లిలోని నివాసంలో ఆయనను కలిసి జిల్లాలో పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కోసం సైనికుల్లా పనిచేద్దామని లోకేష్ సూచించారని పేర్కొన్నారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం: టమాట - 34, వంకాయలు నలుపు - 30, వంకాయలు తెలుపు - 26, బెండకాయలు - 45, పచ్చిమిర్చి - 38, కాకరకాయ - 46, బీరకాయలు - 44, కాలీఫ్లవర్ - 26, క్యాబేజీ - 32, క్యారెట్ - 38, దొండకాయలు - 38, బంగాళదుంపలు - 18, ఉల్లిపాయలు - 20, 30, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 24, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 28, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 65, చిలకడదుంపలు - 40, గుమ్మడి -34, ఉసిరి- 80, ముల్లంగి - 45, కరివేపాకు -55, నిమ్మకాయలు - 30, మామిడికాయ - 70. **ఒక్కొక్కటి చొప్పున:** ఆనబకాయ - 28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -20, ఆకుకూరలు కట్ట -10, 15, కొత్తిమీర కట్ట - 25, కొబ్బరికాయ - 25.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

స్పందనకు వందనం

సమస్య: అమలాపురం మంచినీటి చెరువు రోడ్డులో మురుగుకాలువలో పూడిక, వ్యర్థాలు తొలగించడం లేదు. దుర్వాసన వస్తోంది.
-కిరణ్, స్థానికుడు

సమస్య: ప్రభాకర్‌నగర్‌లో దోమలు పెరిగిపోయాయి. విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది.
-చంటి, స్థానికుడు

సమస్య: చంద్రబాబు ఉద్యానంలో చెరువు వద్ద కంచె సరిగాలేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. పార్కుకు వచ్చే చిన్నపిల్లలు, వృద్ధులకు ఇబ్బందిగా ఉంది.
-శివరావు, వ్యాపారి

పరిష్కారం: మంచినీటిచెరువు రోడ్డు, ప్రభాకర్‌నగర్, చంద్రబాబు ఉద్యానం సమస్యలపై సచివాలయ కార్యదర్శులు స్పందించారు. మున్సిపల్ సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. దోమల మందు చల్లించారు.
-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సమస్య: రామచంద్రపురం అయిదో వార్డు వైఎస్సార్ నగర్ 16, 18 వీధుల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలి.
- సీహెచ్.యేసు, రామచంద్రపురం.

సమాధానం: సమస్యను వెంటనే పరిష్కరిస్తాం.
-సునీల్, మున్సిపల్ ఏఈ.

సమస్య: నగర పంచాయతీ పరిధిలోని గొల్లలవీధిలో డ్రెయిన్ పూడిపోవడంతో నీరు దిగక దుర్వాసన వస్తోంది. డ్రెయిన్‌లో పూడిక తీతకు చర్యలు తీసుకోవాలి.
-ఎం.సత్యనారాయణ, స్థానికుడు

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఆసుపత్రి వీధిలో డ్రెయిన్ పూడిపోవడంతో నీరు ముందుకు సాగక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.
-ఎం.ఈశ్వరరావు, స్థానికుడు

సమాధానం: నగర పంచాయతీ పరిధిలోని ఆసుపత్రి వీధి, గొల్లల వీధి ప్రాంతాల్లో డ్రెయిన్ పూడిపోయిన పరిస్థితిపై కమిషనర్ రవివర్మ దృష్టికి తీసుకెళ్లగా పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

విద్యాలయాల్లో సంక్రాంతి సంబరాలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం నిర్వహించారు. ఈ నెల 9న కృత్తివెంటి పేర్రాజుపంతులు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోకో కోలా కంపెనీ, కృత్తివెంటి విద్యాట్రస్టు, రామచంద్రపురం పాన్‌షాపు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల నుంచి 63 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఎంఈవో టి.వీరరాఘవరెడ్డి, ప్రిన్సిపల్ నాగశ్రీనివాస్, ట్రస్టు ఛైర్మన్ సలాది నాయుడు మాస్టారు, పాన్‌షాప్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పడాల సూరిబాబు, శిరిగినీడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రామచంద్రపురం: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సన్‌షైన్ స్కూల్ ఆవరణలో భోగిమంట

ముమ్మిడివరం విశ్వాస్ ఒకేషనల్ కళాశాల వద్ద..

భీమనపల్లిలో చిన్నారులకు భోగిపళ్లు పోస్తూ..

★ రామచంద్రపురం జగద్గురు జయేంద్ర సరస్వతి సన్‌షైన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో గురువారం ముగ్గుల పోటీలు, సంక్రాంతి వేడుకలు ఏర్పాటు చేశారు. సంప్రదాయ దుస్తులతో చిన్నారులు అలరించారు.

★ చింతపల్లి సూరన్న నగర్ ఇందిరాగాంధీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సీహెచ్‌వీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని విశ్వాస్ ఒకేషనల్ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు రంగవల్లులు వేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ ఎ.బుజ్జిదొర, ప్రిన్సిపల్ నక్కా వీరవెంకటసత్యనారాయణ, పి.కృష్ణ, చిన్నం శ్రీనివాస్, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: భీమనపల్లి పంచాయతీ పరిధి సింగరాయపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగిపండ్లు పోసి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హరిదాసు, చిన్ని కృష్ణుడు వంటి వేషాధారణల్లో చిన్నారులు అలరించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ సంఘం కృషి చేస్తోందని అమలాపురం, ఉప్పలగుప్తం తహసీల్దార్, ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు వాసాల దివాకర్ పేర్కొన్నారు. అమలాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఏపీఆర్ఎస్ఏ నూతన కార్యవర్గ సభ్యులు 16 మందిని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా దివాకర్, సహ అధ్యక్షులుగా రామచంద్రపురం తహసీల్దార్ వి.మృత్యుంజయరావు, ఉపాధ్యక్షులుగా అల్లవరం డిప్యూటీ తహసీల్దార్ సుబ్రహ్మణేశ్వరరావు, వై.రాంబాబు, ఆర్‌డీసీ హెచ్.మూర్తి, జి.లలిత, ప్రధాన కార్యదర్శిగా డి.శ్రీనివాస్, నిర్వహణ కార్యదర్శిగా ఇబ్రహీం, పీబీవీఎస్ కిషోర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న ఏపీఆర్ఎస్ఏ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు

పంచలోహ పాత్ర బహూకరణ

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయానికి పంచలోహ ధారా పాత్రను దాతలు బహూకరించారు. హైదరాబాద్‌కు చెందిన కప్పగంతల వినయ్ దంపతులు రూ.80వేలు విలువచేసే 10కిలోల పంచలోహ ధారా పాత్రను ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణకు గురువారం అందజేశారు. మురమళ్లలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి ఉత్సవ మూర్తుల విగ్రహాలను దాతలు బహూకరించారు. మురమళ్లకు చెందిన గోకవరపు రామకృష్ణ దంపతులు రూ.26వేలు విలువచేసే ఇత్తడి గోదారంగనాథస్వామి ఉత్సవ మూర్తుల విగ్రహాలను ఆలయ అర్చకులు పాణంగపల్లి సూర్యనారాయణాచార్యులకు అందించారు.

పంచలోహ పాత్రను అందజేస్తున్న భక్తులు

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు, ఆర్డీవో మాధవి

సంబరాలను విజయవంతం చేయాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: సూరసేన యానాంలోని ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో ప్రభుత్వపరంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావులు తెలిపారు. అమలాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో మాధవి ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులతో సంక్రాంతి పండగ నిర్వహణపై గురువారం ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ 14, 15, 16వ తేదీలలో సంక్రాంతి వేడుకలు చేస్తున్నామన్నారు. ప్రజలకు రవాణా సౌకర్యం ఉండేలా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయాలని సూచించారు.

సందడిగా జాతీయ యువజనోత్సవాలు

కాట్రేనికోన: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన సర్వీసుల శాఖ సెట్రాజ్, వివేకానంద కేంద్రం ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి పోటీలను చెయ్యేరులోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ సురేష్‌బాబు మాట్లాడుతూ వివేకం, విజ్ఞానం నిరంతరశ్రమతో సాధ్యమన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ప్రసంగం వంటి పోటీలను నిర్వహించారు. ప్రతిభచూపిన వారికి బహుమతులు అందించారు. డీవీఎన్ఎస్ వర్మ, కాశి విశ్వేశ్వరరావు, కార్తిక్, స్రవంతి, సుపర్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

'తప్పులుంటే సరి చేయించుకుందాం..'

పామర్రు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న కొత్త పట్టాదారు పాసు పుస్తకాల్లో ఏవైనా తప్పులుంటే దరఖాస్తు రూపంలో సరిచేయించుకుందామని స్వచ్ఛాంధ్ర కమిటీ రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్ సూచించారు. కె.గంగవరం మండలం కుందూరులో గురువారం ఆయన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు. ఎంపీపీ పంపన నాగమణి, తహసీల్దార్ శ్రీరామప్రసాద్, సర్పంచి పి.సత్యానందం, సొసైటీ ఛైర్మన్ జగతా వెంకటరమణ, కూటమి నాయకులు మేడిశెట్టి బాబి, చిర్రా సురేష్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులకు అడ్డుకట్ట

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో మలేరియా, డెంగీ వంటి వ్యాధుల బారిన పడకుండా అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. ముమ్మిడివరంలోని డా.బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. పాఠశాల వాతావరణం పరిశీలించి.. పలు సూచనలు చేశారు. నీరు నిల్వ లేకుండా చేయడం వల్ల దోమల వ్యాప్తి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి రాజ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ మీరాసాహెబ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

యుద్ధ నివారణకు బౌద్ధమే మార్గం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: హేతుబద్ధత, శాస్త్రీయత, ప్రశ్నించే తత్వం, ఆధునిక టెక్నాలజీని బోధించే బౌద్ధం ప్రపంచ దేశాల మేధావులను ఆకర్షిస్తోందని డీబీ లోక్ అన్నారు. అమలాపురం త్రిరత్నబుద్ధవిహార్‌లో లోక్ ఆధ్వర్యంలో బౌద్ధ దమ్మ పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ శాంతికి, యుద్ధ నివారణకు బౌద్ధం ఆచరించడం ఒక్కటే శరణ్యమన్నారు. ఇసుకపట్ల రఘుబాబు, జంగా బాబురావు, పెయ్యల చిట్టిబాబు, సుభాషిణి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మొండిపోరలో పశువైద్యశిబిరం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం కాట్రేనికోనలోని మొండిపోరలో పశువైద్యశిబిరం నిర్వహించారు. కృత్రిమ గర్భధారణ, గర్భకోశ వ్యాధుల నివారణకు ఉప్పలగుప్తం ఏడీ బి.నాగేశ్వరరావు రైతులకు వివరించారు. పశువులను పరీక్షించారు. రైతుల జీవనోపాధి పెంపొందించేందుకు ఏపీ ప్రభుత్వం చేపట్టిన పెయ్యి దూడలు పుట్టే వీర్యనాళికలను పశువైద్యశాలలకు సరఫరా చేశారు. దీనిని పాడిరైతులు వినియోగించుకోవాలన్నారు. 90 పాడి పశువులకు గర్భ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

యానాం: ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేసిన బాలయోగి స్టేడియం వద్ద మొక్కల్ని ఎవరూ దొంగిలిస్తే గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ తెలిపారు. ప్రదర్శన ముగిశాక గుంపులుగా చొరబడి పూలమొక్కల్ని పట్టుకుపోవడం ఏటా యానాంలో పరిపాటిగా మారింది.. మీడియా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. మొక్కలు విక్రయించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. వ్యవసాయశాఖ అధికారులు కోరితే శుక్రవారం రాత్రి నుంచి గట్టి భద్రత ఏర్పాటు చేస్తామని ఎస్పీ వరదరాజన్ చెప్పారు.

జూదం, కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎవరైనా కోడి పందేలు, జూద శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఉప్పలగుప్తం ఎస్సై సీహెచ్.రాజేష్ హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సంప్రదాయ క్రీడలతో పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు.

ఉప్పలగుప్తంలో ఫ్లెక్సీ ఏర్పాటు

పునాదుల్లోనే సంపద కేంద్రం

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణం కొన్ని చోట్ల పునాదుల్లోనే ఆగిపోయింది. సన్నవిల్లిలోని కేంద్ర నిర్మాణ పనులు పునాదుల్లో నిలిచిపోవడంతో గ్రామంలో తడి, పొడి చెత్తను వేరుచేసే ఎరువు తయారు చేసే ప్రక్రియ నిలిచిపోయింది. ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

రహదారులపైనే మురుగు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణం ఈదరపల్లివంతెన రోడ్లలో సరైన మురుగుకాలువ వ్యవస్థ లేక మురుగు ప్రధాన రహదారులపైనే నిలిచిపోతోంది. సంక్రాంతి సీజన్ ప్రారంభమవ్వడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పట్టణానికి తరలివస్తున్నారు. పట్టణానికి వచ్చే ఈదరపల్లిరోడ్డు మురుగుకాలువ, పురపాలక సంఘ కార్యాలయం ఎదురుగా మురుగు కాలువలు పొంగి పొర్లడంతో దుర్వాసన భరించలేక అటుగా వస్తున్న వారు ముక్కుమూసుకుని వెళ్తున్నారు. మురుగు వెళ్లేలా రూ.8 లక్షలతో కల్వర్టు నిర్మించడానికి గతంలో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపినా పనులు జరగలేదు. కల్వర్టు నిర్మించి సమస్య వెంటనే పరిష్కరించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అమలాపురం ఈదరపల్లివంతెన రోడ్డు మురుగుకాలువ పరిస్థితి

స్టడీ మెటీరియల్ అందిస్తున్న సర్పంచి, ఎంపీడీవో తదితరులు

అధ్యయన సామగ్రి అందజేత

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు గంటి సుధాకర్ ఆర్థిక సహాయంతో స్టడీ మెటీరియల్‌ను పాఠశాల ఆవరణలో గురువారం అందించారు. చెయ్యేరు, పి.లక్ష్మివాడ జడ్పీఉన్నత పాఠశాలలకు సంబంధించి నడిపల్లి సూరిబాబు, నడిపల్లి సందీప్ వర్మ ఆర్థిక సహాయంతో పిల్లలకు స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఎంపీడీవో రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, నరసింహమూర్తి, రాజు, ఏవీఆర్ వర్మ విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీరు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో బి.రాజేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సంక్షేమ, అభివృద్ధి పనులపై ఆరా తీశారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించాలన్నారు. సూర్యనారాయణ, శంకరనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుక రూ.5వేలు ఇవ్వాలి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ప్రజలకు సంక్రాంతి కానుకగా రూ.5వేలు నగదు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎన్.రంగసామిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వీపీ రామలింగం గురువారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పీకరు ఏంబళం సెల్వం, హోంమంత్రి నమశ్శివాయం, ప్రధాన కార్యదర్శి మోహన్‌కుమార్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు.

ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న రామలింగం

ముగిసిన ప్రజా ఉత్సవాలు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 22వ యానాం ప్రజాఉత్సవాలు గురువారం రాత్రితో ముగిశాయి. జాతీయ, అంతర్జాతీయ కళాకారులతో నిర్వహించిన సంప్రదాయ, ఆధునిక, ప్రాశ్చాత్య నృత్య ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు, సినీ నృత్యాలతో మూడు రోజులు పాటు బాలయోగి స్టేడియం హోరెత్తింది. వినోద కార్యక్రమాలు చూసేందుకు భారీ ఎత్తున జనం తరలిరావడంతో యానాం వీధులన్నీ జనసందోహంగా మారాయి. దిల్లీకి చెందిన అంతర్జాతీయ కళాకారుడు ఈజిప్షియన్ తనోరా ఏక్ట్ నిర్వహించారు. జబర్దస్త్ శాంతారామ్ హాస్య వల్లరి, బెంగళూరు కళాకారిణి శోభ ప్రదర్శించిన రింగ్ అండ్ రిబ్బన్ డాన్స్ ఆకట్టుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన రాజు ఆధ్వర్యంలో సినీనేపథ్య గాయకుల ఆర్కెస్ట్రా, కోల్‌కతా కళాకారుల పాపియం తారా నృత్యం, సైకిల్ లాంటెర్న్ షో అలరించాయి. ఉత్సవ ఏర్పాట్లను పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పర్యవేక్షించారు. పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు విధులు నిర్వహించారు.

ఫల, పుష్ప ప్రదర్శనలో బహుమతి గెలుచున్న డాక్టర్ భవానీ

రక్తదానం చేస్తున్న యువకుల

యువకుల సేవలు ఆదర్శనీయం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: రక్తదానం చేసి ప్రాణాలు నిలబెడుతున్న యువకుల సేవలు పలువురికి ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. కూనవరం జనసేన నాయకుడు సాపిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరావు పుట్టినరోజు వేడుకల్లో గురువారం 70 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలతో పాటు మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.

వైకాపా లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శిగా కోన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరానికి చెందిన కోన శ్రీనివాసరావు వైకాపా రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో ముమ్మిడివరం నియోజకవర్గ వైకాపా లీగల్ సెల్ అధ్యక్షుడిగా, అమలాపురం పార్లమెంటరీ జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

యానాం: అబ్దుల్‌కలాం నగర్‌లో రూ.1.20 కోట్లు ఓఎన్జీసీ సీఎస్సార్ నిధులతో జరుగుతున్న రహదారి, కాలువ నిర్మాణ పనుల్ని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రజాపనులశాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ప్రజాపనులశాఖ కార్యనిర్వాహక ఇంజినీరు సుందరితో రూ.1.90 కోట్లు వ్యయంతో చేపట్టాల్సిన పనుల గురించి చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీర్లు జ్యోతిరాజు, వేణు, ప్రసాద్ బృందం పాల్గొన్నారు. పోలీసుశాఖలో కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం పుదుచ్చేరి వెళ్లిన 105 మంది యానాం యువకులకు గొల్లపల్లి వసతి సదుపాయం కల్పించారు.

నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్

అమలాపురం గ్రామీణం: కామనగరువు గ్రామసభలో దళిత సర్పంచి నక్కా అరుణకుమారి, ఆమె భర్త చంద్రశేఖర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని కామనగరువు కిమ్స్ వైద్య కళాశాల ప్రధాన రహదారిపై దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాత్రి ధర్నా నిర్వహించారు. నిందితులను అరెస్టు చేసే వరకు ఆందోళన విరమించేదిలేదంటూ బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ ఘటనపై మానే గౌరి శంకర్, రాజులపూడి చినస్వామి మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

కామనగరువులో ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నాయకులు

నడకదారి పునరుద్ధరణకు అడుగులు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

రూ.కోటి సీఎస్ఆర్ నిధులతో కార్యాచరణ

ముమ్మిడివరం నగర పంచాయతీలో వ్యాహ్యాళికి (నడక) వెళ్లేందుకు ప్రజలకు సరైన సౌకర్యాలు లేక ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పోలమ్మచెరువు తాగునీటి ప్రాజెక్టు చుట్టూ వాకింగ్ ట్రాక్, సుందరీకరణ పనులకు స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు చొరవతో రూ.కోటి సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయించారు. చెరువు చుట్టూ ట్రాక్ నిర్మాణంతో పాటు.. పార్కు ఏర్పాటు చేయనున్నారు.

ప్రస్తుతం వాకింగ్ ట్రాక్ ఇలా..

గతంలో ఇలా..

ఇక్కడి పోలమ్మచెరువు తాగునీటి ప్రాజెక్టు చుట్టూ 1100 మీటర్ల వాకింగ్ ట్రాక్‌ను 15 ఏళ్ల క్రితం తాగునీటి ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఏర్పాటు చేశారు. చెరువు చుట్టూ కంచె వేసి ప్రజలకు నడకమార్గంగా ఏర్పాటు చేశారు. అప్పట్లో ముమ్మిడివరం పట్టణంలోని ప్రజలు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం నడకకు దీనిని వినియోగించుకునేవారు. గట్టు మూడేళ్లకే దిగబడిపోవడంతో నడకదారి అనతికాలంలోనే ధ్వంసమైంది. తర్వాత దాని పునరుద్ధరణకు చర్యలు చేపట్టలేదు. 2018లో తెదేపా హయాంలో రూ.18 లక్షలతో పునరుద్ధరించడానికి నిధులు విడుదలైనా.. తర్వాత వచ్చిన పాలకులు దీని మాటే మరిచారు.

మార్కెట్ ప్రాంతంలో అయ్యవారిచెరువు సుందరీకరణ చేపట్టినా.. అరకొర పనులు, మార్కెట్ ప్రాంతం కావడంతో ప్రజలు ఆసక్తి చూపడం లేదు. పోలమ్మచెరువు చుట్టూ సుందరీకరణ పనులు పూర్తయితే ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. వాకింగ్ ట్రాక్, సుందరీకరణ పనులకు రూ.కోటి సీఎస్ఆర్ నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ తెలిపారు.

వ్యక్తిగత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి డిగ్రీతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలు పెంచుకోవాలని సర్.డా.రావు బహద్దూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గంధం శ్రీరామమూర్తి సూచించారు. ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిష్ 30 రోజుల శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గణేశుల బ్రహ్మానందం, డైరెక్టర్ జగతా సురేష్, గణేశుల సత్యనారాయణ, కుసుమ నాగేంద్ర, చోడపనీడి సతీష్ పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలతో విద్యార్థులు

(c) eenadu

స్వాగతం.. సీఎం సార్..!



రాయవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి రాయవరం పర్యటనను స్వాగతిస్తూ సానిక సాయితేజా విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు గురువారం 'వెల్‌కమ్ సీఎం సార్' ఆంగ్ల అక్షరాల్లో ఒదిగిన తీరు ఆకట్టుకుంది. విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శనలో పాల్గొన్నారని అకడమిక్ డైరెక్టర్ కర్రి భానురేఖ, డైరెక్టర్లు కె.సందీప్ రెడ్డి, కె.పద్మావతి తెలిపారు.

సంప్రదాయ శోభ..!

రాజమహేంద్రవరం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో ఉద్భవ్ స్టూడెంట్ ఫెస్ట్ పేరుతో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. ఉన్నత కళాశాలల ఆర్‌జేడీ డాక్టర్ పీవీ కృష్ణాజీ వేడుకలు ప్రారంభించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి.

-న్యూస్‌టుడే, టి.నగర్



పై వంతెన కల.. సాకారం ఇలా

విస్తరిస్తున్న రహదారి

రాజానగరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై దివాన్‌చెరువు వద్ద పై వంతెన పనులు బాలారిష్టాలు దాటి చురుకుగా సాగుతున్నాయి. నిత్యం రద్దీతో పాటు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న దివాన్‌చెరువు వద్ద పై వంతెన నిర్మాణానికి కేంద్ర పచ్చజెండా ఊపింది. ఇందుకుగాను రూ.326.61 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో దివాన్‌చెరువు పండ్లమార్కెట్ సమీపం నుంచి గామన్ వంతెన రహదారిని కలుపుతూ 2.55 కిలోమీటర్ల మేర స్తంభాల పైవంతెన నిర్మాణం జరగనున్నది.

పరిష్కారమైన భూ సేకరణ సమస్య..

పై వంతెన నిర్మాణానికి భూ సేకరణకు రెండు విధాలుగా మార్కింగ్ ఇచ్చారు. భూములు, భవనాలు కోల్పోతున్న యజమానులు మొదటి మార్కింగ్ వరకే తమకు పరిహారం ఇచ్చారని, అక్కడి నుండి వెనుకకు మరో మూడు మీటర్లు వెనక్కి మార్కింగ్ ఇచ్చినప్పటికీ దానికి సంబంధించి ఎటువంటి పరిహారం ఇవ్వలేదని ఆందోళన చేశారు. రెండు, మూడు పర్యాయాలు సబ్‌కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలను అందజేశారు. వారి విజ్ఞప్తి మేరకు సబ్‌కలెక్టర్ రెండు, మూడు పర్యాయాలు సర్వేయర్లతో కొలిపించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఎట్టకేలకు సీనియర్ సర్వేయర్ జి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారికి సంబంధించిన సర్వేయర్లతో కలిసి బృందాన్ని ఏర్పాటు చేసి పక్కాగా సర్వే చేయించారు. వీరు చేసిన సర్వే పట్ల భూములు కోల్పోతున్న యజమానులు సంతృప్తి వ్యక్తం చేయడంతో భూ సేకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి.

"దివాన్‌చెరువు వద్ద నిర్మించనున్న పై వంతెనకు 38 స్తంభాలు ఏర్పాటు చేయనున్నాం. పుష్కరాల కంటే ముందుగానే వంతెన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురానున్నాం." అని వీడీ కృష్ణమూర్తి అన్నారు.

మేజర్ డ్రెయిన్ నిర్మాణం ప్రారంభం

పై వంతెన నిర్మాణానికి సేకరించిన భూమి శివారున తిరిగి ఎలాంటి ఆక్రమణలు జరగకుండా సీసీ డ్రెయిన్ ను వెంట వెంటనే నిర్మిస్తున్నారు. వంతెన నిర్మాణానికి అవసరమైన భూమిని మొత్తం ఆక్రమణలు స్వాధీనం చేసుకుని ఇంకా అక్కడక్కడ ఉన్న భవనాలను, దుకాణాలను యంత్రసాయంతో తొలగించి ఇరువైపులా రహదారికి అనుకూలంగా గ్రావెల్‌తో నింపి చదును చేస్తున్నారు.

మండపేట.. ఆకాంక్షల కోట

■ సమస్యల పరిష్కారంపై కొండంత ఆశ ■ నేడు రాయవరంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, మండపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తూర్పుగోదావరిలో మండపేట నియోజకవర్గాన్ని విలీనం చేశారు. శుక్రవారం రాయవరం వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరిన్ని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తారని స్థానిక ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. రైతులకు పట్టాల పంపిణీ, ముఖాముఖితోపాటు ప్రజావేదిక బహిరంగ సభలో పాల్గొననున్న ఆయన కార్యకర్తలతోనూ మమేకంకానున్నారు. వైద్యం ఉన్నతీకరణ, రహదారుల నిర్మాణానికి భరోసా ఇస్తారని భావిస్తున్నారు.

◆ మండపేట పట్టణంలో 1999 ఏప్రిల్ 4న ఏడిదలో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన ఆర్టీసీ బస్టాండ్‌ను దాతల సాయంతో నిర్మించారు. అప్పటి సీఎం వైఎస్సార్ ప్రారంభించినా వినియోగంలోకి రాలేదు.

◆ మండపేట నుంచి ద్వారపూడి వెళ్లే మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. సమస్య శాశ్వత పరిష్కారానికి గతంలో రూ. తాపేశ్వరం బైపాస్ రోడ్డు నిర్మాణానికి స్థల సేకరణ చేశారు. 2018 ఏప్రిల్ 24న భూమి పూజ చేసినా.. ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఆ పనులు పట్టాలెక్కలేదు. ◆ మండపేట, ద్వారపూడి ప్రధాన మార్గాన్ని నిర్మించినా ఆర ప్రాంతాల్లో కల్వర్టులు నిర్మించలేదు.

మండపేటలో నిరుపయోగంగా బస్టాండ్

పరిష్కార 'మార్గం' చూపాలి

◆ రాయవరం గ్రామానికి శ్మశాన వాటిక లేక తుల్యభాగ డ్రైనేజీ కాలువ పక్కన అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. కపిలేశ్వరపురం మండలంలోనూ ఇటువంటి పరిస్థితి ఉంది.

మెరుగైన వైద్యం అందాలి

◆ మండపేటలోని సామాజిక ఆసుపత్రిలో సరైన చికిత్స అందుబాటులో లేదు. గత ప్రభుత్వ హయాంలో మూడెకరాలు సేకరించి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రతిపాదించినా అంచనాలు కాగితాలు దాటలేదు. 2021 అక్టోబరు 5న 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు నిధులు విడుదల కాకపోవడంతో నిలిచిపోయాయి. ◆ రాయవరంలో పీహెచ్‌సీ అద్దె భవనంలో అరకొర వసతులతో సేవలందిస్తోంది. ◆ గోదావరి నదీ తీరంలో ఉన్న కపిలేశ్వరపురం మండలంలోని అద్దంకివారి లంక, కేదార్లంక, నారాయణ లంక వంటి లంకల గ్రామాలు గోదావరి నదీ కోతకు గురవుతున్నాయి. దీని వల్ల లంకల్లో వ్యవసాయం చేసుకునే బడుగు బలహీన వర్గాలు ఉపాధి కోల్పోతున్నాయి.

తడారుతున్న గొంతులు

◆ అమృత్‌లో భాగంగా మండపేటకు గోదావరి జలాలు తరలించి ప్రజలకు తాగునీరు అందించాలన్న ప్రతిపాదనలు బుట్టదాఖలయ్యాయి. దీనికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (డీపీఆర్) పంపినా ఇప్పటికీ మోక్షం లేదు. ◆ మండపేట మండలం, రాయవరం మండలం, కపిలేశ్వరపురం మండలాల్లో జల్‌జీవన్ మిషన్ పనులు నిలిచిపోయాయి.

రైతులతో సమావేశం.. కార్యకర్తలకు దిశానిర్దేశం



మండపేట: రాయవరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని ఎస్ఈసీ ఛైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు కోరారు. ◆ ఉదయం 10.20కి ఉండవల్లి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ◆ 11 గంటలకు రాయవరం రాక. ◆ 11.15కు అధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు ◆ 11.20కు పంట పొలాల వద్ద రైతులను కలిసి మాట్లాడతారు ◆ 11.20 నుంచి 12 గంటల వరకు రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ. ◆ 12 గంటలకు రోడ్డు మార్గం ద్వారా పంటపొలాలు సందర్శిస్తారు ◆ 12.05కు ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు ◆ 12.05 నుంచి 1.30 గంటల వరకు ప్రజా వేదిక వద్ద సమావేశం ◆ 1.30 నుంచి 2 గంటల వరకు విశ్రాంతి ◆ 2.05 నుంచి 3.35 వరకు కార్యకర్తలతో సమావేశం ◆ 3.40 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ◆ 3.45 గంటలకు హెలికాప్టర్ పై తిరుగు ప్రయాణమవుతారు ◆ 4.45 గంటలకు ఉండవల్లి చేరుకుంటారు.

రాజమహేంద్రవరంలో బహుళ క్రీడా వేదిక

ఎంపీ పురందేశ్వరి చొరవతో సాకారం కానున్న ఇండోర్ స్టేడియం

శ్యామలా సెంటర్: రాజమహేంద్రవరానికి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని కేటాయిస్తూ యువజన వ్యవహారాలు, క్రీడలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి రూ.13.76 కోట్లు మంజూరు చేయనున్నారు. జిల్లాల విభజన తర్వాత తూర్పుగోదావరి జిల్లా క్రీడా వికాసానికి దూరమైంది. గత ప్రభుత్వం రాజమహేంద్రవరంలో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసి వదిలేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించాలన్నా.. కాకినాడ వెళ్లాల్సిన పరిస్థితి. ★ క్రీడా సంఘాల సభ్యులు, క్రీడాకారులు సమస్యను ఎంపీ పురందేశ్వరికి విన్నవించారు. దీంతో ఆమె స్పందించి, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలమంత్రి మన్సుఖ్ మండవియాను కలిసి రాజమహేంద్రవరం వీఎల్‌పురంలో మల్టీపర్పస్ స్టేడియం నిర్మాణానికి సహకరించాలని కోరారు. 60×40 మీటర్ల విస్తీర్ణంతో స్టేడియాన్ని నిర్మించనున్నారు.

రాజముద్రతో భరోసా.. తప్పులతో నిరాశ

కడియం, ధవళేశ్వరం: గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. రైతుల వినతుల నేపథ్యంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి సర్కారు మంజూరు చేసింది. జిల్లాలో కొత్తగా మండపేట నియోజకవర్గం కలవడంతో మండలాల సంఖ్య 22కు చేరింది. వీటిలో 12 మండలాల్లో రీసర్వే పూర్తయింది. ఆయా పాస్ పుస్తకాలు పంపిణీ ప్రారంభించారు.

తప్పులు కూడానా..!

✦ కొత్త పాస్ పుస్తకాల్లో అచ్చు పొరపాట్లతో పాటు, వివరాల నమోదులో కూడా తప్పులు కనిపిస్తున్నాయి. ✦ రైతు చిరునామా ముద్రించలేదు. ✦



అసంపూర్తి వివరాలతో ముద్రితమైన పాస్ పుస్తకం

కొందరి కులం వివరాలు, పరవాణి సంఖ్య తప్పుగా పడ్డాయి.

16,101 పాస్ పుస్తకాలు వెనక్కి..

రీసర్వే పూర్తి చేసుకున్న మండలాలకు సంబంధించి నూతనంగా 1,04,618 పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరయ్యాయి. తప్పులతో ముద్రితమైన సుమారు 16,101 పుస్తకాలను పంపిణీకి ముందే గుర్తించి వెనక్కి పంపించారు. వీటిని సరిచేసి, మరోసారి ముద్రించి, పంపిణీ చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

తనఖాపెట్టిన వాటి మాటేమిటి..?

చాలామంది రైతులు వారి పట్టాదారు పుస్తకాలను జాతీయ లేదా సహకార సంఘాల బ్యాంకులలో తనఖా పెట్టి రుణాలు తీసుకున్నారు. ఇప్పుడు కొత్తవి తీసుకోవాలంటే పాతవి ఇవ్వాలనే నిబంధన పెట్టడంతో ఆందోళన చెందుతున్నారు. 'పాస్ పుస్తకాలను వారికి ఇచ్చి, వాటి బదులు కొత్తవి తీసుకోవాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచనలు చేశారు. పుస్తకాల్లో తప్పులు ఉంటే సవరించేందుకు వెనక్కి పంపించాం.' అని డీఆర్వో సీతారామమూర్తి అన్నారు.

నేటి నుంచి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

వి.ఎల్.పురం: సంక్రాంతి పండగకు హైదరాబాద్ నుంచి జిల్లాలోని సొంతూర్లు, బంధువుల ఇళ్లకు వచ్చే ప్రయాణికుల కోసం జిల్లా ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసింది. రాజమహేంద్రవరం డిపో నుంచి నాలుగు, కొవ్వూరు డిపో నుంచి రెండు, నిడదవోలు డిపో నుంచి ఒకటి చొప్పున ప్రత్యేక బస్సులను గురువారం హైదరాబాద్‌కు పంపించింది. ఇవి శుక్రవారం హైదరాబాద్‌లో ప్రయాణికులను ఎక్కించుకుని ఆయా డిపోలకు చేరుకుంటాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని నాలుగు డిపోల నుంచి మొత్తం తొమ్మిది హైదరాబాద్ షెడ్యూల్ సర్వీసులు నడుస్తుండగా అదనంగా ఏడు బస్సులు ప్రత్యేక సర్వీసులుగా నడుస్తాయని, సాధారణ టికెట్ ఛార్జీతోనే ప్రయాణికులను అక్కడి నుంచి జిల్లాకు తీసుకొస్తాయని తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం నగరాలకు కూడా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు.

గోదావరిలో రూ.272.75 కోట్లతో డ్రెడ్జింగ్

ఈనాడు, రాజమహేంద్రవరం: గోదావరిలో డ్రెడ్జింగ్ చేపట్టేందుకు టెండర్లు పిలవనున్నారు. రూ.272 కోట్లతో పనులకు ఆమోదం తెలుపుతూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరి ఎడమ గట్టు 3వ కి.మీ నుంచి 12.150 కి.మీ వరకు డ్రెడ్జింగ్‌కు రూ.144.43 కోట్లు, కుడి ఏటిగట్టు వైపు 3వ కి.మీ నుంచి 12.150 కి.మీ వరకు రూ.128.32 కోట్లతో పనులు చేపట్టనున్నారు. ❖ గతంలో ఈ పనులను 18 నెలల్లో పూర్తి చేయాలన్న నిబంధనతో హైదరాబాద్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ టెండరు ఖరారు చేసుకుని ఒప్పందం చేసుకుంది. అయినా క్షేత్రంలో ఎటువంటి పనులు చేయలేదు. డ్రెడ్జింగ్ ముసుగులో గత ప్రభుత్వ హయాంలో కొందరు అక్రమార్కులు పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా తవ్వి తరలిస్తే నాటి జిల్లా అధికారులకు పట్టలేదు. దీనిపై ఆ సంస్థకు నోటీసులిచ్చినా స్పందన లేకపోవడంతో పాటు ఒప్పందాన్ని ఉల్లంఘించినందున రద్దు చేయాలని డీఎల్ఎస్‌ఏ ఛైర్మన్ గతంలో సిఫార్సు చేశారు. ఈ మేరకు ఆ ఒప్పందాన్ని రద్దు చేస్తూ కొత్తగా టెండర్లు పిలిచేందుకు అనుమతులిచ్చింది.

కొనసాగుతున్న బ్లోఅవుట్ నియంత్రణ చర్యలు

డ్రిల్లింగ్ సైటులో యంత్ర పరికరాల శకలాల తొలగింపు చర్యలు

న్యూస్‌టుడే, మలికిపురం, మామిడికుదురు: మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి-5 ఓఎన్‌జీసీ బావిలో జరిగిన బ్లోఅవుట్ పీడన స్థాయి తగ్గినా ఇంకా చెలరేగుతున్న మంటలు స్థానిక గ్రామాల ప్రజలను భయపెడుతూనే ఉన్నాయి. నాలుగో రోజు గురువారం కూడా డ్రిల్లింగ్ సైటులో కాలిన సామగ్రి, ఇతర పరికరాలను బయటకు తరలించే ప్రక్రియ కొనసాగింది. బావి నుంచి వస్తున్న పీడన స్థాయిలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ దానికి అనుగుణంగా కార్యాచరణకు అవసరమైన యంత్రాలను మోహరిస్తున్నారు. బావి నుంచి రోజుకు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మేర గ్యాస్ బయటకు పోవడం వల్ల ప్రభావం 80 శాతం తగ్గిపోవడంతో దానిని పూర్తిగా నివారించేందుకు అంతా అనుకూలంగా ఉందని సంబంధిత నిపుణులు చెబుతున్నారు. కాలిపోయిన సామగ్రిని తొలగించడానికే ఎక్కువ సమయం పడుతుందని, అది అయ్యాకే అసలైన కార్యాచరణ మొదలవుతుందని అంటున్నారు. నేషనల్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ ప్రతినిధి శ్రీహరి, ఇతర నిపుణులు అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. బావి ముఖద్వారం వద్ద పరిస్థితి స్పష్టమయ్యాక అధిక ఒత్తిడితో మడ్ పంపింగ్‌తో నియంత్రణ చేయాలన్న ఆలోచనలో ఉన్నారు.

బ్యాట్ పట్టి.. ఉత్సాహ పరిచి..!

పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీ పురందేశ్వరి

వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరం జిల్లా భాజపా క్రియాశీలక సభ్యుల క్రికెట్ టోర్నమెంట్ ఓఎన్‌జీసీ బేస్ కాంప్లెక్స్ క్రికెట్ క్రీడామైదానంలో గురువారం ప్రారంభమైంది. ఎంపీ పురందేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు పోటీలు ప్రారంభించారు. తొలిరోజు అనపర్తి, గోపాలపురం, రాజమహేంద్రవరం నగరం జట్లు విజయం సాధించాయి.

-న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం

ఫోరెన్సిక్‌కు పంపేందుకు సేకరించిన కాలిన దుప్పట్లు, ఇతర నమూనాలు

రాజమహేంద్రవరం (వి.ఎల్.పురం), తుని పట్టణం: ఒడిశాలోని పూరి నుంచి తిరుపతి వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలులో గురువారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే మంటలను ఆర్పేయడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రయాణికులు, రైల్వే అధికారుల వివరాల ప్రకారం.. ఉదయం 5 గంటలకు రైలు కాకినాడ జిల్లా తుని దాటి హంసపాడు సమీపం నుంచి వెళ్తోంది. ఆ సమయంలో బీ-5 ఏసీ బోగీ ద్వారం నుంచి పొగ రావడాన్ని ప్రయాణికుడు ఆర్.వెంకట్రావు గమనించారు. దుప్పట్లు అంటుకోవడంతో మంటలు లేచాయని గుర్తించి, ఆర్పేందుకు యత్నించారు. మరుగుదొడ్లలో నీళ్లు రాకపోవడంతో సిబ్బందిని, తోటి ప్రయాణికులను అప్రమత్తం చేశారు. చివరికి అందరూ కలిసి దుప్పట్లు తొలగించి, అగ్నిమాపక పరికరంతో మంటలను ఆర్పారు. ఉదయం 8.16 గంటలకు రైలు రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ చేరుకున్నాక అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయించారు. కాలిన దుప్పట్లు, ఇతర నమూనాలు సేకరించారు. తనిఖీల వల్ల రైలును గంటన్నర పాటు నిలివేశారు. కాల్చి పడేసిన సిగరెట్ లేదా బీడీ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ప్రమాదం జరిగినప్పుడు బోగీలో 50 మంది ప్రయాణికులు ఉన్నారు.

కొత్త రుచి..!

మారేడుమిల్లిలో కాఫీ తోటలకు జవసత్వాలు

తోటలో కొత్తగా నాటిన మొక్క

మారేడుమిల్లి: కాఫీ మొక్కలకూ కాలపరిమితి ఉందండోయ్.. విత్తన రకాలను బట్టి వీటికి దిగుబడి కాలం కాస్త అటుఇటుగా ఉంటుంది. నిరంతరాయంగా దిగుబడి వచ్చేలా తోటల్ని ఎలా నిర్వహిస్తారు? కొత్త వాటిని ఎలా నాటుతారు? ఆ వివరాలు తెలుసుకోవాలంటే మన మారేడుమిల్లి కాఫీ తోటల దాకా వెళ్లి రావల్సిందే. ఎందుకంటే ప్రస్తుతం అక్కడ కొత్త మొక్కలు నాటే పనిలో సిబ్బంది ఉన్నారు. ■ ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో 1961లోనే ఇక్కడ కాఫీ తోటల సాగు ప్రారంభించారు. సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో రొబస్టా రకం నాటారు. ■ 'రొబస్టా' మొక్కలకు కాలం చెల్లిపోవడంతో 1998 నుంచి 2000 మధ్యలో వాటి స్థానంలో 'కావేరీ' రకం దశలవారీగా నాటే చర్యలు చేపట్టారు. ■ ప్రస్తుతం 'కావేరీ' రకం మొక్కల మధ్యలో మేలురకాలైన చంద్రగిరి, ఎస్5బి నాటుతున్నారు.

ఆశయం పడక

పత్తాలేని ఆస్పత్రి భవన నిర్మాణం

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం: ఉభయ గోదావరి జిల్లాలతోపాటు మన్యంవాసుల ఆరోగ్య ప్రదాయిని రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం 1800కు పైగా ఓపీ, 300 ఐపీతో ఎంతో మందికి ఆయుష్ పోస్తోంది. 2022లో ఇక్కడి వైద్యశాలను బోధనాసుపత్రిగా మార్చి వైద్య కళాశాల కేటాయించారు. కళాశాల తాత్కాలిక భవనం పూర్తి చేసి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రధాన భవన నిర్మాణ పనులు సైతం పూర్తవుతున్నాయి. వైద్య కళాశాల కేటాయింపుతో వివిధ విభాగాల వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఈ నేపథ్యంలో రోగుల తాకిడి పెరిగింది. కొత్త ఆసుపత్రి భవనాలు, ప్రత్యేక పడకలు, ఇతర సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీజీహెచ్ ఆవరణలో ప్రధాన రహదారికి చేర్చి ఏడంతస్తుల భవనాన్ని(జీప్లస్-6) నిర్మించాలని గతేడాది మార్చిలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా పనులు పట్టాలెక్కలేదు. రూ.100 కోట్లతో 500 పడకల సామర్థ్యంతో పుష్కరాల నాటికి భవనాన్ని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నా.. ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు.

రాజమహేంద్రవరం జీజీహెచ్ ఆవరణలో ఆసుపత్రి నిర్మించనున్న ప్రాంతం

తప్పని వెతలు

రాజమహేంద్రవరం జీజీహెచ్ ప్రస్తుతం 450 పడకలతో సేవలందిస్తోంది. కేంద్ర నిధులతో నిర్మాణమవుతున్న క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయితే మరో 70 పడకలు అందుబాటులోకి వస్తాయి. జనరల్ మెడిసిన్, గైనిక్ పడకల కొరత వేధిస్తోంది. వార్డులు లేక న్యూరాలజీ, న్యూరో సర్జరీ, క్యాన్సర్ రోగులకు అయిదేసి పడకలు కేటాయించి ఒకే వార్డులో ఉంచుతున్నారు.

అందుబాటులోకి వస్తే..

పాత ఆసుపత్రి ప్రధాన భవనాన్ని కేవలం ఓపీ విభాగాలకు వినియోగిస్తూ కొత్త భవనంలోకి ఇన్‌పేషెంట్ల విభాగాలు, ఏడు ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలతోపాటు 120 పడకలతో సూపర్ స్పెషాలిటీ విభాగాన్ని చేర్చేలా ప్రణాళిక చేశారు. అరుదైన శస్త్రచికిత్సలు, సూపర్‌స్పెషాలిటీ సేవలకు కాకినాడ జీజీహెచ్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వేడుక చేసుకుందాం
నిత్యనూతనమైన మన
సంప్రదాయం - సాంస్కృతిక గొప్పదనంతో
రాజమహేంద్రవరంలో

షోరూమ్ ప్రారంభోత్సవం
తేదీ : 09.01.2026 శుక్రవారం
సమయం : ఉదయం 10 గం॥30 ని॥లకు
వేదిక : 76-1-10, ప్రకాష్ నగర్, రెవెన్యూ వార్డు నెం 31, గాంధీపురం -2, సచివాలయం దగ్గర 14-15, రాజమహేంద్రవరం - 533 103.
షోరూము ప్రారంభోత్సవం చేయువారు
శ్రీ వై. మేఘ స్వరూప్ గారు IAS.,
జాయింట్ కలెక్టర్ - అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, రాజమహేంద్రవరం.
దీప ప్రజ్వలనం చేయువారు
శ్రీ చల్లా శంకర రావు గారు
ఛైర్మన్, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్
&
శ్రీ అక్కిన ముని కోటేశ్వర రావు గారు
(T.T.D) తిరుమల తిరుపతి దేవస్థానం, పాలకమండలి సభ్యులు
&
శ్రీ తవ్వా రాజా గారు
అధ్యక్షులు, రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ లిమిటెడ్
మొదటి కొనుగోలును స్వీకరించువారు
శ్రీ బోజంకి వెంకట ఉమామహేశ్వర్ గారు
&
కుటుంబ సభ్యులు
మేనేజింగ్ డైరెక్టర్, ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్
మీ ఆగమనం... మాకెంతో గర్వకారణం రామ్‌రాజ్ గ్రూప్
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి
నెం.76-1-10, ప్రకాష్ నగర్, రెవెన్యూ వార్డు నెం 31, గాంధీపురం -2, సచివాలయం దగ్గర 14-15, రాజమహేంద్రవరం - 533 103. Cell - 63810 12147.
STORE LOCATION
KAKINADA : Opp. Super Bazar, Main Road • AMALAPURAM : 3-1-127, A.G. Road.
RAJAHMUNDRY : 7-30-2/1 & 7-30-2/5. Main Road, (Opp to LIC Office)

(c) eenadu

మర్రిమాను.. తాటిచెట్టు తలదన్నేను!

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం జిరుసుమండలో ఓ మర్రిచెట్టు మధ్యలో తాటిచెట్టు పొడుపుగా ఎదిగి చూపరులను ఆకర్షిస్తోంది. మర్రి మొక్క ఎదుగుతున్నప్పుడు దానిని చుట్టుకుని అందంగా నిలిచిన తాటిచెట్టు. కాలక్రమేణా పెద్ద వృక్షంలా ఎదిగిన మధ్యలోని తాటిచెట్టు మాత్రం ఎత్తుగా ఒరగకుండా నిటారుగా నిలవడం విశేషం.

- న్యూస్‌టుడే, మామిడికుదురు, మలికిపురం

ఆస్వాదిస్తూ.. ఆనందిస్తూ..

యానాంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహిస్తున్న 24వ ఫల, పుష్ప ప్రదర్శనను తిలకించేందుకు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు గురువారం అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు తెలిపారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన పూల ఏర్పాట్ల వద్ద సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. సందర్శకుల్ని అదుపుచేయడానికి ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో సీఐ షణ్ముగసుందరం, ఎస్సైలు పునీత్‌రాజ్, సుబ్బరాజు బృందం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫల, పుష్ప ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. 15 విభాగాల్లో పోటీ పడిన మెట్టకూరు వార్డు నివాసి సమ్మె వీరవెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులకు 11 బహుమతులు లభించాయి. - న్యూస్‌టుడే, యానాం

ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థినులు

విద్యుత్తు కాంతుల్లో ఫల, పుష్ప ప్రదర్శన (డ్రోన్ చిత్రం)

భలే బొప్పాయి..!

అమలాపురం మాలిపాలెం వీధికి చెందిన కాజులూరి కృష్ణ రావు గురువారం బజారులో ఓ బొప్పాయి పండు కొనుగోలు చేశారు. ఇంటికి తీసుకెళ్లి కోసి చూడగా లోపల అరటి పండు లాంటి నిర్మాణాలు వివిధ పరిమాణాల్లో నాలుగు కనిపించాయి. అవన్నీ కలిసి గణపతి రూపంలో ఆకట్టుకున్నాయి. ఉద్యాన శాఖాధికారి దీపిక వివరణ కోరగా.. పుష్పం పండుగా మారే క్రమంలో అండాశయం లోపల కణజాలం విభజనలు మారుతుంటాయని.. కొన్నిసార్లు ఆ కణజాలం అసాధారణంగా పెరిగి ఇలా తెల్లటి కండ కలిగిన ఆకారాలు ఏర్పడతాయన్నారు. నేలలో జింక్, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాల లోపించడం వల్ల ఇలా జరుగుతుందన్నారు. - న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

గ్యాస్ సిలిండర్‌కు ఓటీపీ తప్పనిసరి

మీ కోసం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ ప్రక్రియ నిర్వహించడంలో పారదర్శకత కోసం రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటీపీ విధానం ప్రవేశపెట్టినా అంతంత మాత్రంగానే అమలవుతోంది. సిలిండర్ సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ విధానాన్ని ఇకపై 100 శాతం అమలు చేయనున్నారు. దీనిపై కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది.

జిల్లాలో 40 శాతమే అమలు..

తూర్పుగోదావరి జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల పరిధిలో సుమారు 5 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 40 శాతం మందే ఓటీపీ విధానంలో గ్యాస్ సిలిండర్లు తీసుకుంటున్నారు. మిగిలిన వారు ఆ విధానాన్ని పాటించట్లేదు. అదే అవకాశంగా మార్గమధ్యలో ఎక్కువ ధరకు విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు.

పంపిణీ ఇలా..

● వినియోగదారులు గ్యాస్ బుక్ చేసే నగదు చెల్లించి సిలిండర్లు తీసుకుంటున్నారు. ● ఏదైనా ఓటీపీ పద్ధతిలోనే సరఫరా అవుతున్నాయి. ● వినియోగదారుడు గ్యాస్ కంపెనీ కోడ్ నంబరు పోస్ చేసి బుక్ చేస్తే సిలిండర్ నమోదు చేయబడుతున్నాయి. ● రిజిస్టర్ మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. ● ఇంటికొచ్చిన గ్యాస్ డెలివరీ సిబ్బందికి ఓటీపీ చెప్తే సరిపోతుంది. సిబ్బంది తమ మొబైల్ యాప్‌లో ఓటీపీ నమోదు చేసి అందిస్తారు. ● స్మార్ట్‌ఫోన్ లేని వారు ఫోన్ పాస్ ద్వారా బుక్ చేసుకోవచ్చు.

కళాత్మకం.. వైవిధ్యం

● వస్త్రాలపై రంగుల మేళవింపు

న్యూస్‌టుడే, మామిడికుదురు

నేత పనిలో అధునాతన యంత్రాలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా చేతితో రూపొందించిన ఆకృతులు ఇప్పటికీ వన్నె తగ్గకుండా కళాత్మకంగా, వైవిధ్యంగా ఆకట్టుకుంటున్నాయి. ఒకే నూలుపై విభిన్నమైన రంగులు అద్దే 'టై అండ్ డై'(ముడులు పెట్టి రంగులు వేయడం) ద్వారా చేనేతకారులు తమ నైపుణ్యాలను మరింత సానబెడుతూ ఈ తరం వారు మెచ్చే రీతిలో చూడముచ్చటగా రంగరిస్తున్నారు. పలు రకాల చీరలు, పంజాబీ డ్రెస్‌లు, చేతి మణికట్టుకు కట్టుకునే రంగురంగుల తాళ్ల తయారీలో మామిడికుదురు మండలం అప్పనపల్లికి చెందిన పలువురు చేనేతకారులు తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ తరహా రంగుల అద్దకం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇక్కడే ఉండడం విశేషం.

రంగులు అద్దిన నూలుకు ఉన్న ముడులు తొలగిస్తున్న నేత కార్మికులు

తెల్లని నూలుకు.. రంగుల కళ

వివిధ చీరల అంచులు, పవిట చెంగులు, పలు రకాల దుస్తులకు ఉపయోగించేందుకుగాను తెల్లని నూలు పోగులను పలు దశల్లో శుభ్రం చేసి నాణ్యంగా తయారయ్యాక వాటికి రంగుల మేళవింపు చేస్తారు. ఎంపిక చేసిన ఒక రంగును అద్దాల్సిన భాగాన్ని వదిలి మిగతా అన్నింటినీ రబ్బర్లతో గట్టిగా కట్టి ముడులు వేస్తారు. వాటిని నిర్దేశించిన రంగులో ముంచి ఆరబెట్టాక అక్కడ రబ్బర్లు కట్టి మరో భాగానికి ఉన్న ముడులను తొలగించి వేరొక రంగులో ముంచి ఆరబెడతారు. ఇలా అనుకున్న రంగులన్నీ వాటికి అద్దాక కట్టలుగా కట్టి ఉభయ గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు చెన్నై, నెల్లూరు, చీరాల, పెడన, బుచ్చిరెడ్డిపాలెం, వెంకటగిరి తదితర చేనేత సొసైటీలకు పంపిస్తారు. వీటిలో కొన్ని రంగు తాళ్లను రాష్ట్రంలోని పలు ఆలయాల వద్ద భక్తులు చేతికి కట్టుకునే విధంగా తయారు చేసి పంపిస్తున్నారు.

రంగులు అద్దిన నూలుతో తయారైన చీరలు

ఒడిశా కళ.. ఇక్కడ భళా

ఒడిశాకు చెందిన ఈ కళను గతంలో అప్పనపల్లికి చెందిన పిచ్చుక పోలేశ్వరరావు నేర్చుకుని స్థానికంగా పలువురుకి శిక్షణ ఇవ్వడంతో క్రమేణా దాదాపు 125 కుటుంబాల వరకు విస్తరించింది. ఆయా కుటుంబాల్లో ఎక్కువ మంది మహిళలు కూడా ఇందులో శ్రమిస్తున్నారు. రంగుల అద్దకం కాయకష్టంతో కూడుకున్నది కావడం వల్ల ఇబ్బందికరంగా ఉన్నా, ఈ తరహా రంగుల నూలుకు మంచి డిమాండు ఉందని స్థానికులు పిచ్చుక శివనాగసత్యనారాయణ తెలిపారు. ప్రతి కుటుంబం రోజుకు రూ. 400 వరకు ఆదాయం పొందుతోందని, ఇక్కడ్నించి ప్రతి నెలా రూ. 10 లక్షల వరకు రంగులు అద్దిన నూలు ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నామన్నారు. ఇక్కడి పరిశ్రమకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్నివిధాల ప్రోత్సహించాలని చేనేతకారులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేల క్రికెట్ పోటీలు రేపు

గోపాలపురం, న్యూస్‌టుడే: గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెంలో ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యేలకు టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు జరుగుతాయని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం తెలిపారు. ఆర్‌అండ్ఎం ఫౌండేషన్, స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగే పోటీల్లో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పోలవరం, చింతలపూడి, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి నగరం, గ్రామీణం, రాజానగరం, అనపర్తి, గోపాలపురం నియోజకవర్గాలు పాల్గొంటాయన్నారు. ఆయా ఎమ్మెల్యేలు జట్టుకు సారథ్యం వహించి బరిలోకి దిగుతుండగా.. గోపాలపురం నియోజకవర్గ కెప్టెన్‌గా ఆర్‌అండ్ఎం ఫౌండేషన్ ఛైర్మన్ ఘంటా మధుకృష్ణ వ్యవహరిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఉదయం 9గంటల నుంచి జరగనున్న ఈ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొంటారన్నారు.

జిల్లాకు 88 వేల స్టాంపు పేపర్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: జిల్లాకు కొత్త 88 వేల ఫిజికల్ స్టాంప్ పేపర్లు వచ్చాయి. రూ. 10 స్టాంపు 40 వేలు, రూ. 20 స్టాంపు పేపర్లు 48 వేలు ఉన్నాయి. శుక్రవారం వీటిని రాజమహేంద్రవరంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి జిల్లాలోని ఆయా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపించనున్నారు. జిల్లాల్లోని 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాయాలు ఉండగా, అవసరాన్ని బట్టి ఆయా కార్యాలయాలకు కొత్తగా వచ్చిన రూ. 10, రూ. 20ల స్టాంపు పేపర్లను పంపిణీ చేయనున్నట్లు జిల్లా రిజిస్ట్రార్(డీఆర్) ఆర్. సత్యనారాయణ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, నా క్లయింట్ ఆరుమిల్లి అన్నపూర్ణాదేవి, W/o ఆరుమిల్లి అచ్యుత రామయ్య చౌదరి డోర్ నెంబర్ 39/257A, పోయస్ గార్డెన్ రోడ్, రాజా అన్నామలైపురం, చెన్నై-PIN 600028 అను వారు గౌరవ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల సివిల్ ఆర్డర్ 613/99 - 2025 ప్రకారము దిగువ పేర్కొన్న మా క్లయింట్‌కు అత్యంత ఆత్మీయులు అయిన

1. తంగేటి సత్యనారాయణమూర్తి, S/o నరసింహారావు.
2. తంగేటి వీరజ్యోతి, D/o తంగేటి సత్యనారాయణమూర్తి.
3. తంగేటి పవ్ని తేజ, S/o తంగేటి సత్యనారాయణమూర్తి.
4. కొమరం రామకృష్ణ దొర, S/o కొమరం పాపారావు,
5. సుంకర నాగబాబు, S/o ఈశ్వరుడు గార్లకు మా క్లయింట్ మరియు వారి కుటుంబ సభ్యుల అందరూ ఏక వాక్య తీర్మానంతో చట్ట ప్రకారము గిఫ్ట్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ గావించిన స్థిర చర ఆస్తులను గౌరవ సుప్రీంకోర్టు వారు నియమించిన కోర్టు రిసీవర్ గారి సమక్షంలో చట్ట ప్రకారము ది.19-1-2026 నుండి 27-1-2026 నాటికి పైన పేర్కొన్న లబ్ధిదారులకు చట్టప్రకారము రిజిస్ట్రేషన్ గావించిన స్థిర, చర ఆస్తులను చట్ట ప్రకారము హ్యాండ్ ఓవర్ చేయుచున్నారు తెలియపరుచుచున్నాను.

ఇట్లు
M.NAVANATH RAMACHANDRA, M.Sc, MBA,ML
Regd No.1321, Advocate,
Dt: 08-1-2026 AMARAVATHI-533 205, Guntur Dist., A.P.,

సీఎం చంద్రబాబు సభకు సర్వం సిద్ధం..

● ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు
● అడుగడుగునా పోలీసులు, డాగ్ స్క్వాడ్ తనిఖీలు

రైతులతో సీఎం సమావేశం కానున్న వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలిస్తున్న డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ మీనా, ఎమ్మెల్యే వేగుళ్ల

రాయవరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో శుక్రవారం పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మహేంద్రవాడ రహదారిలోని రామ్‌నారాయణ లే అవుట్‌లో ప్రజావేదిక, కార్యకర్తల సమావేశ మందిరం, హెలిప్యాడ్ నిర్మాణాలు పూర్తిచేశారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాథుర్, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరిలు సభా ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘాస్వరూప్, సీఎం సెక్యూరిటీ ప్రోటోకాల్ అధికారి రవి, ఏలూరు రేంజ్ డీఐజీ జీజీఏ అశోక్‌కుమార్ వాహన శ్రేణి ట్రయల్ రన్‌ను పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, ఎస్‌జీపీ కమాండోలు, ఇంటెలిజెన్స్ బృందాలు సభాప్రాంగణం, మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి విగ్రహావిష్కరణ కూడలి, రైతులతో సమావేశం కానున్న వ్యవసాయ క్షేత్ర ప్రాంతాలను అడుగడుగునా తనిఖీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసులతో రాయవరం గ్రామమంతా సందడిగా మారింది.

రెండేళ్లలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తిచేస్తాం

రేఖాచిత్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారిణి గాయత్రిదేవి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత నీటిని అందించడానికి ప్రారంభించిన అమరజీవి జలధార (వాటర్ గ్రిడ్) ప్రాజెక్టు రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యశాఖ(ఆర్‌డబ్ల్యూఎస్) ఇంజినీర్ ఇన్ చీఫ్ గాయత్రిదేవి తెలిపారు. పనుల పురోగతిపై గురువారం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు సమావేశమందిరంలో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు, ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు, నీటి పరీక్ష ప్రయోగశాలల సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ✦ ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో రూ. 3,050 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ పనులు చేపట్టే ప్రదేశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. కాకినాడ జిల్లాకు తాగునీటి సరఫరా కోసం ధవళేశ్వరం బోట్ ఆఫీసు వద్ద ఇంటేక్‌వెల్, అక్కడి అగ్రహారం రోడ్డు వద్ద నిర్మిస్తున్న హెడ్ వర్క్స్ పనులపై ఆరా తీశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు తాగునీటి సరఫరాకు నిడదవోలు బంగారమ్మపేట ఘాట్ వద్ద నిర్మించే ఇంటేక్‌వెల్‌తోపాటు కొవ్వూరు మండలం మద్దూరు వద్ద చేపడుతున్న హెడ్‌వర్క్స్, కోనసీమ జిల్లాకు నీటి సరఫరాకు బొబ్బర్లంక-పిచ్చుకలంక వద్ద ఏర్పాటు చేయనున్న ఇంటేక్‌వెల్, ఆత్రేయపురం మండలం వసంతవాడ గ్రామంలోని హెడ్‌వర్క్స్‌ను పరిశీలించారు. ఎస్ఈలు విజయలాజరస్ (ఈఎన్‌సీ కార్యాలయం, విజయవాడ), బి.వి.గిరి(రాజమహేంద్రవరం), అబ్దుల్ మతీన్(కాకినాడ), ఈఈ రాజన్ (అమలాపురం), నాలుగు జిల్లాల డీఈఈలు, ఏఈఈలు, మేఘీ ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా రవాణాశాఖ అధికారి సురేష్‌కుమార్

రహదారి భద్రతపై అవగాహన

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని రాజమహేంద్రవరంలోని తిరుమల విద్యాసంస్థల్లో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా రవాణాశాఖ అధికారి ఆర్.సురేష్‌కుమార్ రహదారి భద్రత నియమాలను వివరించారు. రోడ్డు భద్రత ప్రాధాన్యం, పాదచారులు, వాహనదారులు పాటించాల్సిన నిబంధనలు, ప్రమాద నివారణ చర్యలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు. విద్యార్థులకు ఈ కార్యక్రమంపై ఆసక్తి పెంచేలా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎంవీఐలు సీహెచ్ సంపత్‌కుమార్, బి.ఉమామహేశ్వరరావు, జి.ప్రణీత్‌కుమార్, తిరుమల విద్యాసంస్థల ప్రిన్సిపల్ శ్రీహరి, ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జీఎస్ నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, 300 మంది తిరుమల విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

108 ఉద్యోగుల నిరసన నోటీసులు

ధవళేశ్వరం, మోరంపూడి: 108 వ్యవస్థలో సమస్యలు పరిష్కరించకపోతే 12వ తేదీ నుంచి విధులు బహిష్కరిస్తామని డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం సమ్మె నోటీసును ఇచ్చారు. 18 రకాల సమస్యలను అప్పట్లోగా పరిష్కరించకుంటే వాహనాలను నిలిపేసి, విధులు బహిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 4వేలల్లో రూ. 2వేలు మాత్రమే ఇస్తున్నారని, మినిట్స్ ఆర్ఎఫ్‌పీ ప్రకారం ఉద్యోగి ఈపీఎఫ్‌వో యాజమాన్య వాటాను యాజమాన్యమే చెల్లించాలని అన్నారు. చిన్న కారణాలను చూపిస్తూ ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం సరికాదన్నారు. ఈఎంటీలను శిక్షణ పేరిట భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సమ్మె నోటీసును కలెక్టర్, డీఎంహెచ్‌వో, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కార్యాలయాల్లో ఇచ్చినట్లు చెప్పారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate సిండికేట్

ఎ ఆర్ ఎమ్ (బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020.
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 12.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 12.02.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 11.02.2026, సాయంత్రం 6.00 గం॥ల లోపు

వ. నెం	ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	1. M/s. ఇండ్ల్యాండ్ మెరైన్ అండ్ ఆఫ్‌షోర్ కాంప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2. శ్రీ రుత్తల దుర్గా ప్రసాద్, C/o ఆర్. వెంకట రమణ, 3. శ్రీమతి రుత్తల లక్ష్మి దుర్గా, C/o ఆర్. దుర్గా ప్రసాద్, 4. శ్రీ పోతుల శరత్ కుమార్, C/o పి. కృష్ణ బాబు లేట్, 5. శ్రీమతి సాయిప్రియాంక చెన్నకేశవుల, C/o పి. శరత్ కుమార్, 6. శ్రీ పితాని గోపీనాథ్, తండ్రి : పితాని వెంకట పద్మారావు, 7. శ్రీ. పితాని కమలాకర్. తేది 31.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 203.40 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	సెక్యూర్డ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.15 నందు విస్తీర్ణం 334.64 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 63.25 లక్షలు	రూ. 6.33 లక్షలు
		సెక్యూర్డ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి. అందులోని ప్లాట్ నెం.16 నందు విస్తీర్ణం 333.62 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 63.05 లక్షలు	రూ. 6.31 లక్షలు
		సెక్యూర్డ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి. అందులోని ప్లాట్ నెం.17 నందు విస్తీర్ణం 331.73 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 62.70 లక్షలు	రూ. 6.27 లక్షలు
		సెక్యూర్డ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి. అందులోని ప్లాట్ నెం.18 నందు విస్తీర్ణం 331.40 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 62.63 లక్షలు	రూ. 6.27 లక్షలు
2	M/s సూర్య ఎంటర్‌ప్రైజెస్, శ్రీ చక్కా శ్రీ వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: నాగేశ్వరరావు మరియు శ్రీమతి చక్కా వెంకట నాగ సూర్యకళ, భర్త: సిహెచ్. శ్రీ వీర వెంకట సత్యనారాయణ, శ్రీ మెహర్ ప్రసాద్ యరమటి, తండ్రి: జానకయ్య, శ్రీమతి వాకచర్ల వాసంతి, భర్త: వీర వెంకట సత్యనారాయణ తేది 31.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 53.72 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	సెక్యూర్డ్ ఐడి: 400053280603: ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, మండపేట సబ్-రిజిస్ట్రీ, మండపేట మండలం, మండపేట, మండపేట మున్సిపల్ ఏరియా, మున్సిపల్ వార్డు నెం.1, రెవెన్యూ వార్డు నెం.2, బ్లాక్ నెం. 4, సమీప డోర్ నెం. 4-19-59, ఆర్.ఎస్.నెం.లు. 419/3, 419/4, 419/5, 419/6, డి.టి.సి.పి అప్రూవల్ లే అవుట్ ప్లాన్ నెం.33/2007 ప్రకారం ప్లాట్ నెం. 6 లోని 220 చ॥గ॥లు లేదా 183.96 చ॥మీ॥ల స్థలంలో డోర్ నెం.4-19-56/38 తో ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం. (మండపేట యస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1912/2011, తేదీ 11.07.2011 ప్రకారం మరియు మండపేట యస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 273/2014, తేదీ 01.02.2014 ప్రకారం).	రూ. 78.54 లక్షలు	రూ. 7.86 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 05.02.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 11.02.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్సులు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com. హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 05.01.2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్. ✆ 9396999669

HEALTH & CARE

మా పేషెంట్లకు గమనిక
డిసెంబర్ 2020 వరకు ఉన్న రోగి రికార్డులను మా కార్యాలయం నుండి తొలగిస్తున్నాము. మా రోగులలో ఎవరికైనా అవి అవసరమైతే దయచేసి 09-02-2026 నాటికి మీ ఐపీ రిజిస్ట్రేషన్ నంబర్ మరియు గుర్తింపు రుజువుతో మమ్మల్ని సంప్రదించండి.
సాయిసుధ హాస్పిటల్
జవహర్ వీధి, సాలిపేట, కాకినాడ
ఫోన్ : 0884-2361155, 2376634, 35
సెల్ : 95533 18888
saisudhahospital@gmail.com

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పెద్దాపురం—జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470

PLOT FOR SALE

GENERAL

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్. 9248322545

TO LET

COMMERCIAL

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీదు దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్-9959538568, 9666430366

JOBS

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact: 82472 55119

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్ర: 9866143740

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 8099191919

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

మంచి అవకాశం. 100% జెన్యున్, న్యూగా స్టార్ట్ చేయబడిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్‌చేస్తూ వీక్లీ 5K to 10K. Q: ఇంటర్/డిగ్రీ. ✆ 63025 23677

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ: 15000/- 9440396004, 9492433897

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Kakinada
12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001
Murali Krishna
9030411112
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

జూపార్కుతో మరింత అభివృద్ధి

రాజానగరం : దివాన్‌చెరువు తూర్పు రిజర్వ్‌ఫారెస్ట్ పరిధిలో జూపార్కు ఏర్పాటుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. 311 ఎకరాల అటవీ భూమి ఎగుడు దిగుడు లేకుండా సమాంతరమైన నేల కావడంతో జూపార్కు ఏర్పాటుకు అనుకూలంగా ఉందన్నారు. ఎంపీ పురందేశ్వరికి విషయం చెప్పగా కేంద్ర అటవీ శాఖ మంత్రితో మాట్లాడతానని చెప్పారు. కేంద్ర అధికారుల బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించిందన్నారు. త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వినియోగించుకోవాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలను నివారించడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ప్రజలు వినియోగించుకోవాలని ఎస్పీ డి.నరసింహకిశోర్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారమిచ్చి ఎల్‌హెచ్‌ఎంఎస్‌కు దరఖాస్తు చేసుకుంటే పర్యవేక్షణ చేస్తామన్నారు.

అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లాలో సంక్రాంతి పండగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని ఎస్పీ డి.నరసింహకిశోర్ పేర్కొన్నారు. గ్రామ, వార్డు సందర్శనలు చేసి ప్రజా సమస్యలు తెలుసుకోవడం, నేర నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం వంటి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా కోడి పందేలకు ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేయడం, కోడి కత్తులు తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

అవగాహన కల్పిస్తున్న రెండోపట్టణ పోలీసులు

నిరాశ్రయులకు ఆసరా..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులను గుర్తించేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు నిరాశ్రయులను గుర్తించి వారికి సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేశారు. గతం కంటే మెరుగ్గా నిరాశ్రయుల పరిస్థితులను అర్థం చేసుకుని అవసరాలను గుర్తించే విధంగా యాప్ రూపొందించారు. రాజమహేంద్రవరంలో గోదావరిఘాట్లను ఆధారం చేసుకుని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఇక్కడికి వస్తుంటారు. ఈ నేపథ్యంలో మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

వివరాలు సేకరించి..

నిరాశ్రయులను గుర్తించేందుకు మూడు ప్రత్యేక బృందాలను నియమించారు. ఒక్కొక్క బృందంలో ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్లు,

సర్వే చేస్తున్న బృందాలు

ఇద్దరు ఎస్‌ఎల్‌ఎఫ్ సభ్యులు, పోలీసులు కలిసి రాత్రి సమయాల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో పర్యటిస్తారు. ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న నగరంలో దాతృత్వం ఎక్కువగా ఉండడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి నిరాశ్రయులు ఇక్కడికి చేరుతున్నారు. నగరంలో 200 మందికి పైగా నిరాశ్రయులు ఉన్నట్లు నిర్ధారించారు. వారి వివరాలను నివాసం పేరుతో రూపొందించిన యాప్‌లో పొందుపరుస్తారు.

ప్రత్యేక యాప్‌తో గుర్తింపు

దేశవ్యాప్తంగా ఒక్కటే యాప్ అందుబాటులో ఉండటంతో ఎక్కడ సంచరించినా నిరాశ్రయులను గుర్తించవచ్చు. వారి వ్యక్తిగత వివరాలు సేకరించి నిరాశ్రయ కేంద్రానికి తరలిస్తారు. దీనికి అవసరమైతే స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకుంటారు.

మహిళల కోసం ప్రత్యేకంగా

నగరంలోని కంబాలచెరువు మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో నిరాశ్రయుల కేంద్రం నిర్వహిస్తున్నారు. అందులో 50 మంది వరకు మాత్రమే ఆశ్రయం పొందుతున్నారు. వంద మందికి సరిపోయే విధంగా మరో శిబిరం ఏర్పాటు చేస్తామని మెప్మా అధికారులు చెబుతున్నారు. మహిళల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి

యువత చేతుల్లోనే దేశ భవిత

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జాతీయ యువ దినోత్సవాలు రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి హాజరై మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత తమ విలువైన జీవితాన్ని మత్తు పదార్థాల వైపు కాకుండా జీవిత లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనపై దృష్టి : ఎంపీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 12 తరగతి గదుల నిర్మాణానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ పేద, గ్రామీణ విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలే ఆధారమన్నారు. కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం, జి.శరత్‌బాబు, వై.స్వర్ణశ్రీ, పి.వి.బి.సంజీవరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి

భోగి మంట వెలిగిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

డీఎ జి.దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో..

ఎస్‌కేవీటీ కళాశాలలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

మొదలైన సంక్రాంతి సంబరాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, టి.నగర్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే : ఆంధ్రకేసరి సెంటినరీ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. కళాశాల పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గొబ్బెమ్మలు, గంగిరెద్దు విన్యాసాలు, భోగిమంటలతో సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థినులు కళాశాల ఆవరణలో అందమైన రంగవల్లులు వేశారు. ● ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో గురువారం మధ్యాహ్నం నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ ఆడారు. అధ్యాపకులతో కలిసి ఆడుతూ సందడి చేశారు. అధ్యక్షులు చేతికి విద్యార్థినులు గోరింటాకు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ● సంస్కృతి, సాంప్రదాయాలకు తెలుగు పండగలు ఆనవాళ్లుగా నిలుస్తాయని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గురువారం 3, 4, 5, 6, 7, 8 డివిజన్లలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ● స్థానిక 44వ వార్డులోని జైల్‌వార్డర్‌లేన్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. డీఐ బి.దిలీప్‌కుమార్ వేడుకలు ప్రారంభించారు.

ఏకేసీ జూనియర్ కళాశాలలో..

పనులు వేగవంతం చేయాలి

టి.నగర్ : పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పుష్కరఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనుల వేగవంతం చేయాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. గురువారం ఆయా ప్రాంతాల్లో చేపట్టిన పనులను పరిశీలించారు. శివరాత్రి నాటికి వీటిని పూర్తి చేయాల్సి ఉందన్నారు. సుమారు రూ 28.43 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. టూరిజం జిల్లా అధికారి వెంకటచలం, ఈఈ టూరిజం విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ఈ రీటా, ఈఈ మదర్సా ఆలీ తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

ఓబీసీ మోర్చా కార్యనిర్వాహక సభ్యుడిగా శివ

రాజానగరం, న్యూస్‌టుడే: భాజపా జిల్లా ఓబీసీ మోర్చా కార్యనిర్వాహక సభ్యుడిగా దివాన్‌చెరువుకు చెందిన **రాపాక శివ**ను నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్‌కుమార్ యాదవ్ గురువారం ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. శివ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తానన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలని వినతి

దేవరపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తాజాగా సిగరెట్లపై పెంచిన జీఎస్టీ వల్ల పొగాకు రైతులకు నష్టాలు వచ్చే అవకాశముందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజును దేవరపల్లి, గోపాలపురం పొగాకు రైతులు వినతిపత్రం అందజేశారు. ఎంపీ పురందేశ్వరి స్పందించి 7 రోజుల లోపు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో చర్చలు జరుపుతామన్నారు. రైతులు, భాజాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళా నేడు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రాజమహేంద్రవరంలోని మోడల్ కెరీర్ సెంటర్(ఎంసీసీ) ప్రాంగణంలో ఈ మేళా జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి కె.హరీష్ చంద్రప్రసాద్ తెలిపారు. కిసాన్ మార్ట్, అదిత్య ఆగ్రోస్, అపోలో ఫార్మసీ, నవతా, పేటీఎం సంస్థల్లో వివిధ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ విద్యార్హత ఉండి, 19-35 లోపు వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్సు కాపీలతో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 95332 21189 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలతో ఎంతో మేలు

కడియం, న్యూస్‌టుడే: పూర్తి వివరాలతో కూటమి ప్రభుత్వం అందించే పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు అధిక ప్రయోజనం చేకూరుతుందని ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ పేర్కొన్నారు. కడియపులంకలో గురువారం ఉదయం మీ భూమి-మీ హక్కులో భాగంగా రైతులకు పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొని తహసీల్దార్ మరపట్ల సునీల్‌కుమార్ మాట్లాడుతూ నర్సరీ రైతులకు సకాలంలో రుణాలు ఇచ్చేందుకు ఈ పుస్తకాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆన్‌లైన్‌లో ఉన్న రైతుల వివరాలను డిజిటలైజేషన్ చేసి పుస్తకాల్లో అందించామన్నారు. స్థానిక రైతులకు వాటిని పంపిణీ చేశారు. మార్గాని ఏడుకొండలు, భాజపా మండల అధ్యక్షుడు బొరుసు సుబ్రహ్మణ్యం, సర్పంచి మారిశెట్టి పద్మావతి, సోడసాని దుర్గారావు, బోడపాటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పాసుపుస్తకం అందిస్తున్న ఏపీఐఐసీ డైరెక్టర్ సత్యనారాయణ

ప్రమాదకరంగా కల్వర్టు

రాజమహేంద్రవరం నగరంలోని నందంగనిరాజు జంక్షన్ నుంచి కంబాలచెరువు మీదుగా దేవిచౌక్ వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టుపై పలకలు తొలగాయి. గుంతలతో ప్రమాదకరంగా మారింది. కల్వర్టు అధ్వానంగా ఉండటంతో నిత్యం రద్దీగా ఉండే కంబాలచెరువు సిగ్నల్ వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ ప్రాంతంలో వీధి దీపాలు లేక చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. –న్యూస్‌టుడే, కోటగుమ్మం

మంచినీరు వృథా

రాజమహేంద్రవరం నగరంలోని కంబాలచెరువు ఎస్.బి.ఐ. కూడలిలో మంచినీటి పైపు పగిలి నీరు వృథా అవుతోంది. రహదారి మొత్తం ఛిద్రంగా మారుతోంది. దీంతో శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో మంచినీరు సరఫరా కావడం లేదు. గత నెలలోనే ఈ పైపు పగలడంతో పైపైన మరమ్మతులు చేసి వదిలేశారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కోటగుమ్మం

ఉద్యానం..అధ్వానం..

రాజమహేంద్రవరం నగరంలోని ఉద్యాన వనాలు అధ్వానంగా మారాయి. పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి. ఆర్యాపురం ఎ.బి.నాగేశ్వరరావు ఉద్యాన వనంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇక్కడ చెరువులో చెత్త మేట వేసింది. సంబంధిత అధికారులు స్పందించి ఉద్యానవనాలను అభివృద్ధి చేయాలని నగరవాసులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కోటగుమ్మం

నిధులు లేక.. పట్టించుకోక

బొమ్మూరులోని జిల్లా మహిళా ప్రాంగణం పరిస్థితి దారుణంగా ఉంది. కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రాంగణంలో దట్టమైన చెట్లు, పనికిరాని మొక్కలు ఏళ్ల తరబడి ఉన్నాయి. భవనం రంగులు వెలిసిపోయి పాడుబడిన భవంతిని తలపిస్తుంది. సిబ్బంది లేకపోవడం, కనీస నిధులు లేకపోవడంతో నిర్వహణ తలకు మించిన భారంగా మారింది. మహిళలకు శిక్షణలకు నోచుకోవట్లేదు. కనీసం మొక్కలు తొలగించి రంగులు వేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి

యూటీఎఫ్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా క్యాలెండర్‌ను పీడీఎఫ్ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి గురువారం యూటీఎఫ్ హోంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనకంటే బోధనేతర పనులు, ఇతర కార్యక్రమాలు పెరుగుతున్నాయని ఇది భవిష్యత్‌లో ప్రభుత్వ విద్యారంగానికి నష్టమన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, గౌరవాధ్యక్షులు వీవీ రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈవీఆర్ ప్రసాద్, ఎ.షరీఫ్, కోశాధికారి పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగ బోస్ మృతికి సంతాపం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : సహాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరికి ఉపకారం చేసిన మహనీయుడు అర్లపల్లి నాగ బోస్ అని నగర ప్రముఖులు ప్రశంసించారు. గురువారం వీరేశలింగం పురమందిరంలో టౌన్‌హాల్ సహాయ కార్యదర్శి అర్లపల్లి నాగ బోస్ మృతికి సంతాప సభ నగర కాపు సంఘీయులు నిర్వహించారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు, తెదేపా నాయకుడు యర్రా వేణుగోపాల రాయుడు నిర్వహణలో జరిగిన సభలో బోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

నల్లమందుసందు వేంకటేశ్వరస్వామి తిరువీధి ఉత్సవంలో స్వామివారు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : గోదావరి తీరంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం సీతంపేట రామాలయంలో స్వామివారికి హారతి పాశురం భక్తితో నిర్వహించారు. ఆలయ ఆవరణలో శంకుచక్రాల ఆకారంలో ప్రమిదలు ఉంచి భక్తులు దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు స్వామివారికి హారతి అందించారు. ● దేవాదాయశాఖ పరిధిలోని దేవీచౌక్ రోడ్డులో కొలువైన వేంకటేశ్వర మఠంలో అర్చకులు ఖండవల్లి పవన్ కుమార్ ఆచార్యులు స్వామివారి మూలవిరాట్‌కు విశేష అభిషేకం, పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో స్వామివారిని సింహాసనంపై ఆస్థానం చేసి సేవా కాలం, పాశుర హారతి విన్నపం చేశారు. భక్త మహిళలు పళ్లెంలో హారతి పట్టుకుని తిరుప్పావై పఠించారు. ● గౌతమఘాట్‌లోని శ్రీరంగధామంలో దేవేరీ సమేత స్వామివార్లకు పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో అలంకరించి హారతి పాశురం సమర్పించారు. భక్తులు హాజరై దర్శించుకున్నారు. ● నల్లమందుసందు వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా విశేష పూజలు జరిగాయి. తిరువీధి ఉత్సవంలో భాగంగా స్వామివారిని పల్లకీలో ఊరేగింపుగా పుష్కరఘాట్‌కు చేరుకుని చక్రస్నానం జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ● వంకాయలవారి వీధిలోని అష్టలక్ష్మీ ఆలయంలో లక్ష్మీనారాయణులకు విశేష అలంకారం, పూజలు జరిగాయి. భక్తులు ఆయా ఆలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు.

వేంకటేశ్వర మఠంలో సింహాసనంపై..

అష్టలక్ష్మీ ఆలయంలో..

సీతంపేట రామాలయంలో స్వామివారికి శంఖుచక్రాలతో దీపాలంకరణ సేవ

దేవీచౌక్ వేంకటేశ్వర మఠంలో హారతి పాశురం సమర్పిస్తున్న భక్తులు

మేడూరి జయంతి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : వీటీ విద్యాసంస్థలకు పునాది వేసిన మేడూరి సత్యనారాయణ ప్రతి ఇంట్లో విద్యా దీపాలు వెలిగించారని పలువురు కొనియాడారు. వీటీ సంస్థల వ్యవస్థాపకులు మేడూరి జయంతి వేడుక గురువారం ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ఆవరణలోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. మేడూరి ఫౌండేషన్ నిర్వాహకురాలు, మేడూరి కుమార్తె మారిశెట్టి కృష్ణకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు, కళాశాల సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆర్యాపురం బ్యాంక్ ఛైర్మన్ చల్లా శంకరరావు, సానబోయిన రామారావు, మేడిశెట్టి తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద బోధనలు ఆచరించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం ప్రిన్సిపల్ పి.త్రినాథ రాజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ డాక్టర్ కె.వి.రమణ, కోశాధికారి జి.మహాలక్ష్మీ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వివేకానంద బోధనలు అనుసరణీయమని, విద్యార్థులు వాటిని ఆచరించాలన్నారు. వివేకానంద ఉపన్యాసాల ద్వారా విశ్వవ్యాప్తంగా చైతన్యం తెచ్చారన్నారు. యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శివరామకృష్ణ, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు బళ్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

పరుగుల పోటీ కాదు..
బస్సు ఎక్కేందుకు పాట్లు

బస్సు ఎక్కేందుకు జాతీయ రహదారిపై విద్యార్థుల పరుగు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం పరిధిలో జాతీయ రహదారిపై నన్నయ నన్నయ విశ్వవిద్యాలయం, జీజీయూ, గైట్, డెంటల్ కళాశాలల ఉన్నాయి. ఇందులో వేలమంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తారు. సాయంత్రం కళాశాల ముగిసాక ఇళ్లకు చేరుకునేందుకు అధిక సంఖ్యలో విద్యార్థులు బస్సుల కోసం జాతీయ రహదారిపై పడిగాపులు కాస్తున్నారు. గంట లేదా అరగంటకు ఓ బస్సు వస్తుంది. దానికోసం వీరంతా పరుగులు పెడుతున్నారు.

ఇదీ సమస్య..

రాజమహేంద్రవరం, కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల నుంచి ఈ వాహనాలు వస్తాయి. ఉదయం, సాయంత్రం ఈ సర్వీసులకు డిమాండ్ ఎక్కువ. దీంతో రాజానగరం వచ్చేసరికి ప్రయాణికులతో కిక్కిరిసిపోతాయి. దీంతో కొన్ని బస్సులు ఇక్కడ ఆపట్లేదు. ఆపినా కూడా విద్యార్థులు ఎదురుచూసే ప్రదేశానికి దూరంగా ఆపుతున్నారు. దాన్ని అందుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఒకవేళ అందినా ఫుట్‌పాత్‌పై వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణించాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో పలువురు పడిపోయిన ఘటనలు సైతం ఉన్నాయి.

ప్రమాదకరంగా వేలాడుతూ..

ఇలా చేస్తే మేలు..

జాతీయ రహదారిపై రాజమహేంద్రవరం నుంచి దివాన్‌చెరువు, రాజానగరం వరకు, అలాగే రాజానగరం నుంచి రాజమహేంద్రవరం వరకు ఉదయం, సాయంత్రం ఆర్టీసీ షటిల్ సర్వీసులు నడిపితే ప్రయోజనకరంగా ఉంటుంది. బస్సు ఎక్కేందుకు హైరానా పడక్కర్లేదు. ఈ దిశగా ఆలోచించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరుతున్నారు.

చాలా ఆలస్యమైంది..

మాది కాకినాడలోని జగన్నాథపురం. రాజానగరంలోని ఓ కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నా. ఓరోజు కళాశాలలో ల్యాబ్ పూర్తయిన తర్వాత 5 గంటలకు రోడ్డుపైకి వచ్చి నిలబడ్డా. సీట్లు దొరికే బస్సు కోసం దాదాపు గంటన్నర ఎదురుచూశాను. అప్పటికే చీకటి పడటంతో చివరికి రద్దీగా ఉన్నా ప్రయాసపడి ఎక్కా. అందుకే చాలామంది విద్యార్థులు రోజూ ఫుట్‌పాత్‌పైనే నిల్చుని ప్రయాణించాల్సిన పరిస్థితి.
- పావని, విద్యార్థిని

సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని సంజీవ్‌నగర్‌కు చెందిన ఎడ్ల సంజీవ్ మార్కెట్ యార్డ్ సమీపంలో సారా విక్రయిస్తుండగా మూడో పట్టణ పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. అతని నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఎస్సై జుబేర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

జూపార్కుతో మరింత అభివృద్ధి

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువు తూర్పు రిజర్వ్‌ఫారెస్ట్ పరిధిలో జూపార్కు ఏర్పాటుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. 311 ఎకరాల అటవీ భూమి ఎగుడు దిగుడు లేకుండా సమాంతరమైన నేల కావడంతో జూపార్కు ఏర్పాటుకు అనుకూలంగా ఉందన్నారు. గతంలో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎంపీ పురందేశ్వరికి విషయం చెప్పగా కేంద్ర అటవీ శాఖ మంత్రితో మాట్లాడారని చెప్పారు. దీంతో కేంద్ర అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించిందన్నారు. త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

బూరుగుపూడిలో తెదేపా శ్రేణుల సమావేశం నేడు

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు వద్ద తెదేపా కార్యాలయంలో శుక్రవారం రాజానగరం నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ మేరకు ఆ పార్టీ నాయకుడు మాతా ప్రభు గురువారం వివరాలు వెల్లడించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పార్టీ నియోజకవర్గ గ్రీవెన్స్, క్యాడర్ సమావేశం జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణులు విధిగా హాజరుకావాలని కోరారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: గోదావరి తీరంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం సీతంపేట రామాలయంలో స్వామివారికి హారతి పాశురం భక్తితో నిర్వహించారు. ఆలయ ఆవరణలో శంఖ చక్రాల ఆకారంలో ప్రమిదలు ఉంచి భక్తులు దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు స్వామివారికి హారతి అందించారు. ● నల్లమందుసందు వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా విశేష పూజలు జరిగాయి. తిరుచ్చి ఉత్సవంలో భాగంగా స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా పుష్కరఘాట్‌కు చేరుకుని చక్రస్నానం జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ● వంకాయలవారి వీధిలోని అష్టలక్ష్మి ఆలయంలో లక్ష్మీనారాయణులకు విశేష అలంకారం, పూజలు జరిగాయి. భక్తులు ఆయా ఆలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు.

నల్లమందుసందులోని ఆలయంలో స్వామివారు

దివాన్‌చెరువులో 11న సంక్రాంతి సంబరాలు

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువులోని హరిత లేఅవుట్‌లో ఈనెల 11న తేదీన (ఆదివారం) సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు పెడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, గ్రైండర్ బహుమతులుగా అందజేయనున్నట్లు చెప్పారు.

వివేకానంద బోధనలు ఆచరించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం ప్రిన్సిపల్ పి.శ్రీనాథ్ రాజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ డాక్టర్ కె.వి.రమణ, కోశాధికారి జి.మహాలక్ష్మీ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వివేకానంద బోధనలు అనుసరణీయమని, విద్యార్థులు వాటిని ఆచరించాలన్నారు. వివేకానంద ఉపన్యాసాల ద్వారా విశ్వవ్యాప్తంగా చైతన్యం తెచ్చారన్నారు.

పరుగుల పోటీ కాదు..
బస్సు ఎక్కేందుకు పాట్లు

బస్సు ఎక్కేందుకు జాతీయ రహదారిపై విద్యార్థుల పరుగు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం పరిధిలో జాతీయ రహదారిపై నన్నయ విశ్వవిద్యాలయం, జీఎస్ఎల్, జీఐఈటీ, డెంటల్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో వేలాది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తారు. సాయంత్రం కళాశాల ముగిసాక ఇళ్లకు చేరుకునేందుకు అధిక సంఖ్యలో విద్యార్థులు బస్సుల కోసం జాతీయ రహదారిపై పడిగాపులు కాస్తున్నారు. గంట లేదా అరగంటకు ఓ బస్సు వస్తుంది. దానికోసం వీరంతా పరుగులు పెడుతున్నారు.

ఇదీ సమస్య..

రాజమహేంద్రవరం, కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల నుంచి ఈ వాహనాలు వస్తాయి. ఉదయం, సాయంత్రం ఈ సర్వీసులకు డిమాండ్ ఎక్కువ. దీంతో రాజానగరం వచ్చేసరికి ప్రయాణికులతో కిక్కిరిసిపోతాయి. దీంతో కొన్ని బస్సులు ఇక్కడ ఆపట్లేదు. ఆపినా కూడా విద్యార్థులు ఎదురుచూసే ప్రదేశానికి దూరంగా ఆపుతున్నారు. దాన్ని అందుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఒకవేళ అందినా ఫుట్‌పాత్‌పై వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణించాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో పలువురు పడిపోయిన ఘటనలు సైతం ఉన్నాయి.

ప్రమాదకరంగా వేలాడుతూ..

ఇలా చేస్తే మేలు..

జాతీయ రహదారిపై రాజమహేంద్రవరం నుంచి దివాన్‌చెరువు, రాజానగరం వరకు, అలాగే రాజానగరం నుంచి రాజమహేంద్రవరం వరకు ఉదయం, సాయంత్రం ఆర్టీసీ షటిల్ సర్వీసులు నడిపితే ప్రయోజనకరంగా ఉంటుంది. బస్సు ఎక్కేందుకు హైరానా పడక్కర్లేదు. ఈ దిశగా ఆలోచించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరుతున్నారు.

చాలా ఆలస్యమైంది..

మాది కాకినాడలోని జగన్నాథపురం. రాజానగరంలోని ఓ కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నా. ఓరోజు కళాశాలలో ల్యాబ్ పూర్తయిన తర్వాత 5 గంటలకు రోడ్డుపైకి వచ్చి నిలబడ్డా. సీటు దొరికే బస్సు కోసం దాదాపు గంటన్నర ఎదురుచూశాను. అప్పటికే చీకటి పడటంతో చివరికి రద్దీగా ఉన్నా ప్రయాసపడి ఎక్కా. అందుకే చాలామంది విద్యార్థులు రోజూ ఫుట్‌పాత్‌పైనే నిల్చుని ప్రయాణించాల్సిన పరిస్థితి.

- పావని, విద్యార్థిని

కూటమి సర్కారుతోనే సుపరిపాలన

కోరుకొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. పల్లె పండుగ 2.0 వారోత్సవాల్లో భాగంగా గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. రూ.50 లక్షలతో నిర్మించిన కోరుకొండ- పశ్చిమ గోనగూడెం సీసీ రహదారి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ అభివృద్ధి, రంగనాథస్వామివారి ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. కోరుకొండ భూముల వ్యవహారం చివరి దశలో ఉందన్నారు. నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూలేని విధంగా కొత్త రహదారులను నిర్మాణం చేపట్టామన్నారు. నిడిగట్లలో రూ.23 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రహదారి, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, తాగునీటి కుళాయిలు, పైపు లైనును తన సతీమణి బత్తుల వెంకటలక్ష్మితో కలిసి ప్రారంభించారు. గాడాలలో రూ.10 లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు.

సీసీ రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

పట్టాదారు పాస్ పుస్తకాలతో ఎంతో మేలు

కడియం, న్యూస్‌టుడే: పూర్తి వివరాలతో కూటమి ప్రభుత్వం అందించే పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు అధిక ప్రయోజనం చేకూరుతుందని ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ పేర్కొన్నారు. కడియపులంకలో గురువారం ఉదయం మీ భూమి- మీ హక్కులో భాగంగా రైతులకు పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మరపట్ల సునీల్‌కుమార్ మాట్లాడుతూ నర్సరీ రైతులకు సకాలంలో రుణాలు ఇచ్చేందుకు ఈ పుస్తకాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆన్‌లైన్‌లో ఉన్న రైతుల వివరాలను డిజిటలైజేషన్ చేసి పుస్తకాల్లో అందించామన్నారు. స్థానిక రైతులకు వాటిని పంపిణీ చేశారు. మార్గాని ఏడుకొండలు, భాజపా మండల అధ్యక్షుడు బొరుసు సుబ్రహ్మణ్యం, సర్పంచి మారిశెట్టి పద్మావతి, సోడసాని దుర్గారావు, బోడపాటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అందిస్తున్న ఏపీఐఐసీ డైరెక్టర్ సత్యనారాయణ

భవనం శిథిలమయం

కడియంలో శిథిలస్థితికి చేరిన పోలీసుక్వార్టర్స్

కడియం, న్యూస్‌టుడే: నిత్యం ప్రజారక్షణకు పాటుపడే పోలీసుల సౌలభ్యానికి నిర్మించిన ఇళ్లు శిథిలంగా మారాయి. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గంలో కడియం పోలీసుస్టేషన్ పరిధిలో ఓ భవన సముదాయాన్ని 20 ఏళ్ల క్రితం నిర్మించారు. వీటిని కానిస్టేబుల్స్‌కు కేటాయించారు. మొదట్లో బాగుండేవి. కాలక్రమేణా సకాలంలో మరమ్మతులు చేయించక దెబ్బతిన్నాయి. నేడు సర్పాలు, విష కీటకాలకు నిలయంగా మారింది.

మూడుస్టేషన్ల పరిధిలో..

గ్రామీణ నియోజకవర్గంలో కడియం, ధవళేశ్వరం, బొమ్మూరు పోలీసుస్టేషన్లు ఉన్నాయి. వీటిలో సుమారు 160 మంది సిబ్బంది ఉన్నారు. వీరంతా ఉద్యోగ నిమిత్తం బయట అద్దె భవనాల్లో జీవిస్తున్నారు. నగరాల్లో అధిక అద్దెలు చెల్లించాల్సిన పరిస్థితి. కడియంలో సుమారు మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. రెండు దశాబ్దాల క్రితం కట్టిన ఈ భవనం ప్రస్తుతం నిర్మానుష్యంగా తయారైంది. ఈ ఆవరణలో ద్విచక్రవాహనాలు, సీజ్ చేసిన లారీలు, ఇతర వాహనాలను పార్కింగ్ చేసేందుకు వినియోగిస్తున్నారు. కడియం నుంచి కాకినాడ చేరే ప్రధాన రహదారి సమీపంలో ఉన్న రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి వృథాగా మారింది. వ్యర్థాలతో నిండిపోవడంతో సామాన్యులు ఎవరూ అటువైపు చూడట్లేదు. మరోవైపు దీనికి సమీపంలో నిర్మించిన సీఐ భవనమూ అదే రీతిలో ఉంది.

నివేదిక పంపించాం..

పాడైపోయిన పోలీసు క్వార్టర్స్‌పై జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. మరమ్మతులకు ఏమాత్రం సహకరించని వాటిని పూర్తిగా కూల్చేయాలి. సిబ్బందికి అనుగుణంగా కొత్త వాటిని నిర్మించాలి.

- అల్లు వెంకటేశ్వరరావు, సీఐ, కడియం

అడుగేయాలంటే పాముల భయం

తాగునీటి ట్యాంకు చుట్టూ తుప్పలు

మోరంపూడి, న్యూస్‌టుడే: శాటిలైట్ సిటీ బి-బ్లాక్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న తాగునీటి ట్యాంక్ కింద తుప్పలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇటీవల కాలంలో పాముల సంచారం పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా దోమలు విజృంభిస్తున్నాయని, ప్రస్తుతం వాటర్ ట్యాంక్ వినియోగంలో లేక పోవడంతో పూర్తిగా వదిలేశారని చెబుతున్నారు. ట్యాంకు దగ్గర దిగువకు నీటిని విడుదల చేసే నియంత్రణ వాల్ ఉంటుందని, తుప్పలను తప్పించుకుంటూ వెళ్తారే తప్ప వాటిని తొలగించడంపై ఏమాత్రం శ్రద్ధ పెట్టరని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు స్పందించి పరిసరాలు శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

అధికారులకు చెప్పినా..

ఈ సమస్యపై పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేశాం. అయినా ఎలాంటి మార్పు లేదు. తాగునీరు పట్టుకునేందుకు వెళ్లినప్పుడు పాములు కనిపిస్తున్నాయి. మహిళలు భయాందోళనలు చెందుతున్నారు. ఏళ్లుగా ఈ సమస్య ఉన్నా ఎవరూ పట్టించుకోవట్లేదు. ఇప్పటికైనా దీనిపై దృష్టి పెట్టాలి.

- పగడాల లక్ష్మణ్, స్థానికుడు

తొలగిస్తాం..

గోదావరి నీటిని నింపడానికి గతంలో ఆ ట్యాంకును వినియోగించేవాళ్లం. ప్రస్తుతానికి వినియోగించడం లేదు. ఉపాధి హామీ (వీబీ జీ రామ్ జీ) పథకంలో పెట్టాం. తుప్పలను తొలగించి సమస్య పరిష్కరిస్తాం. స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- టి.కృష్ణ, పంచాయతీ కార్యదర్శి

నిధులు లేక.. పట్టించుకోక

బొమ్మూరులోని జిల్లా మహిళా ప్రాంగణం పరిస్థితి దారుణంగా ఉంది. కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రాంగణంలో దట్టమైన చెట్లు, పనికిరాని మొక్కలు ఏళ్ల తరబడి ఉన్నాయి. భవనం రంగులు వెలిసిపోయి పాడుబడిన భవంతిని తలపిస్తుంది. సిబ్బంది లేకపోవడం, కనీస నిధులు లేకపోవడంతో నిర్వహణ తలకు మించిన భారంగా మారింది. మహిళలకు శిక్షణలకు నోచుకోవట్లేదు. కనీసం మొక్కలు తొలగించి రంగులు వేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

బెర్మెలు లేక ఇబ్బందే..

దివాన్‌చెరువు నుంచి శ్రీరాంపురం వెళ్లే బీటీ రహదారి అంచులకు బెర్మెలు నిర్మించకపోవడంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దాదపు పదేళ్ల క్రితం నిర్మించిన ఈ రహదారికి బెర్మెలు లేకపోవడంతో రహదారి అంచులు సక్రమంగా లేవు. రోడ్డు నుంచి దిగే, ఎక్కే సమయాల్లో వాహనాలు జారిపోతున్నాయి. పలువురు పడిపోతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి సదరు రహదారి అంచుల్లో బెర్మెలు నిర్మించాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రాజానగరం

రహదారా.. డంపింగ్ యార్డా..?

కోరుకొండ గ్రంథాలయం ఎదురుగా ఉన్న సిమెంటు రహదారి డంపింగ్ యార్డును తలపిస్తుంది. ఇక్కడ ఖాళీ స్థలంతో పాటు రహదారిపైనా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి చెత్తాచెదారం ఇక్కడే వేస్తున్నారు. ఈ ప్రాంతం అంతా అపరిశుభ్రంగా మారుతోంది. ఇటుగా వెళ్లేవారు చెత్తతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ వారు స్పందించి చెత్త వేయకుండా తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతాన్ని శుభ్రం చేసి, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోరుకొండ

కాలువలో పేరుకున్న వ్యర్థాలు

ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగు ముందుకు సాగక ఆ ప్రాంతమంతా దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలతో వ్యాధులపాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ధవళేశ్వరం(మోరంపూడి)

పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ

సీతానగరం, కోరుకొండ: మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు నష్టం చేస్తుందని జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటరు చల్లా వెంకట నరసింహారావు అన్నారు. కోరుకొండ, సీతానగరం మండలాల్లోని రాఘవాపురం, చినకొండేపూడి గ్రామాల పరిధిలో గురువారం ఆయన పర్యటించారు. రబీ సీజనులో కాండం తొలుచు పురుగు, కాండం కుళ్లు తెగులు, తొలుచు పురుగు నష్టం చేకూరుస్తాయని అన్నారు. పురుగు నివారణకు చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో మానుకొండ శ్రీనివాస్, ఏడీఏ శశి బిందు, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ ఎస్.జయరామలక్ష్మి, ఎస్.సొసైటీ అధ్యక్షుడు ఏవోలు గౌరీదేవి, రామతులసి తదితరులు పాల్గొన్నారు.

రాఘవాపురంలో మొక్కజొన్న పరిశీలిస్తున్న నరసింహారావు తదితరులు

ఓబీసీ మోర్చా కార్యనిర్వాహక సభ్యుడిగా శివ

రాజానగరం, న్యూస్‌టుడే: భాజపా జిల్లా ఓబీసీ మోర్చా కార్యనిర్వాహక సభ్యుడిగా దివాన్‌చెరువుకు చెందిన **రాపాక శివ**ను నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్‌కుమార్ యాదవ్ గురువారం ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. శివ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. నాయకులు ఆళ్ల శివ నాగరాజు, పేపకాయల కాశీ, అడబాల గణపతిరావు తదితరులు అభినందించారు.

తాడేపల్లిలో వివాహిత ఆత్మహత్య

గుంటూరు(తాడేపల్లి), న్యూస్‌టుడే: సీతానగరం మండలానికి చెందిన మహిళ గుంటూరు జిల్లా తాడేపల్లిలో బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. తాడేపల్లిలో నవోదయ కాలనీలోని ఓ బహుళ అంతస్తుల భవనంలో నివాసం ఉండే కల్యాణి(23) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గురువారం కల్యాణి తల్లి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రదీప్ కుటుంబ సభ్యుల వాంగ్మూలం నమోదు చేశారు. కల్యాణి గదిలోకి వెళ్లి ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన భర్త సతీష్ స్థానికుల సహకారంతో బలవంతంగా తలుపులు తెరచి చూడగా ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. స్థానికులు సహకారంతో ఆమెను వెంటనే తాడేపల్లిలోని ఓ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామానికి చెందిన సతీష్‌తో కిర్లంపూడి మండలం బూరగపూడికి చెందిన కల్యాణికి 2022లో వివాహమైంది. వీరికి 18 నెలల బాబు ఉన్నాడు. సతీష్ రోజూ మద్యం తాగి ఇంటికి వస్తున్నాడు. మద్యం వద్దని మధుమేహంతో బాధపడుతున్న సతీష్‌కు చెప్పినప్పటికీ వినకపోవడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

చెత్త ఇచ్చేయ్.. కిరాణా తీసుకో..

హుకుంపేట, బొమ్మూరు, న్యూస్‌టుడే: గృహాల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడే పడేయడంతో స్వచ్ఛ లక్ష్యం నెరవేరట్లేదు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పక్కన, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం స్వచ్ఛ రథాలను తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా బొమ్మూరులో గతంలో ప్రారంభించారు. దీనికి ఆదరణ లభించడంతో జిల్లాలోని కొత్తగా అయిదు మండలాల్లో ప్రారంభించనున్నారు. కడియం, రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి, కొవ్వూరు మండలాలకు కేటాయించారు. వీటి నిర్వహణ బాధ్యతలు ఆయా పంచాయతీలు చూస్తాయి. మండల పరిషత్తు నిధుల నుంచి డ్రైవర్‌కు ప్రతినెలా రూ.25 వేలు ఇస్తారు. ఈనెల 17 తర్వాత ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు.

సరకులు ఇచ్చే స్వచ్ఛ రథం ఇదే..

అట్టపెట్టెలు, ఇతర వస్తువులు ఇచ్చినా బరువుకు తగిన కిరాణా తీసుకోవచ్చు. ఉదయం నుంచి సాయంత్రం నిర్దేశిత ప్రాంతంలో ఇంటింటా తిరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మోసాలకు తావు లేకుండా..

చాలామంది పాత సామగ్రిని విక్రయించేందుకు ఆసక్తి చూపుతారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తప్పుగా తూచి, తక్కువ మొత్తం ఇస్తారు. కొన్నిరకాల సామగ్రిని తీసుకోరు. కేవలం లాభాలు వచ్చే వాటిని మాత్రమే తీసుకుంటారు. అలాంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛరథాల్లో డిజిటల్ తూకాలు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్, గాజు, స్టీలు,

ఏం తీసుకోవచ్చు అంటే..

పాత సామగ్రిని ఇచ్చి వివిధ రకాల కిరాణా సామగ్రి తీసుకోవచ్చు. కొబ్బరి నూనె సీసాలు, సర్ఫ్, కంఫర్ట్ ప్యాకెట్లు, బట్టల సబ్బులు, టీ, కాఫీ, పేస్ట్, షాంపు, ఉల్లిపాయలు, టూత్‌బ్రష్‌లు, పెన్నులు, పెన్సిల్ వంటివి ఖరీదు బట్టి పొందచ్చు. గోధుమపిండి, వేరుశెనగ గుళ్లు, మినపగుళ్లు, కంది పప్పులను కిలో ధర బట్టి తీసుకోవచ్చు.

వస్తువును బట్టి ఖరీదు ఇలా..

రకం (కిలో)	ధర (రూ.ల్లో)
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	20
గాజుసీసాలు	2
స్టీల్ వస్తువులు	40
అల్యూమినియం	120

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం: 91212 29057 కడియం: 91212 29062
బొమ్మూరు: 91549 78039 మోరంపూడి: 94935 92696
రాజానగరం: 98492 36167 కోరుకొండ: 80085 74213

చెత్తతో ఇక్కట్లు..

సమస్య: హుకుంపేట జాతీయ రహదారి సమీపంలో రోడ్డు పక్కన చెత్త మూడు రోజులుగా నిలిచిపోయింది. దుర్వాసనతో రోడ్డుపై ఉండలేకపోతున్నాం. కాలువలో పూడికలు తీయాలి. **- జాన్, స్థానికుడు**

సమాధానం: పూడికలు, చెత్త తీయమని సిబ్బందిని ఆదేశిస్తాం. **- కాశీ, గ్రామకార్యదర్శి, హుకుంపేట**

– న్యూస్‌టుడే, బొమ్మూరు

విద్యుత్తు వృథా పట్టదా..

ధవళేశ్వరం బ్యారేజీకి వెళ్లే ప్రధాన రహదారిలో వీధి దీపాలు పగలే వెలుగుతున్నాయి. కొన్ని చోట్ల దీపాలు లేక ఇబ్బందులు పడుతుంటే ఉన్న చోట విద్యుత్తు వృథా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, ధవళేశ్వరం(మోరంపూడి)

రహదారికి మరమ్మతులు..

స్పందనకు వందనం

కడియం, న్యూస్‌టుడే: మాధవరాయుడపాలెం నుంచి దుళ్ల రహదారిలో భారీ గుంతలు పడ్డాయి. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ర.భ. శాఖ అధికారులు స్పందించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వాటిని పూడ్చారు.

వేదపండిత సన్మానసభ

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండలో అర్చక, పురోహిత, వేదపండిత సన్మాన సభ గురువారం ఘనంగా జరిగింది. స్థానిక లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఆకివీడు బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో కంభంపాటి వెంకట లక్ష్మీనరసింహమూర్తి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సభలో 32 మంది అర్చక, పురోహిత, వేద పండితులకు ఘనాపాటీలు, అవధానుల సమక్షంలో సన్మానించారు. కార్యక్రమంలో చంటిబాబు, గిరిధర్, నాగు, తిరుమలాచార్యులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు సంక్రాంతి సంబరాలు

కడియం, న్యూస్‌టుడే: కడియంలోని శ్రీషిర్డీ సాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం ఉదయం చిన్నారులతో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. బొమ్మలకొలువు, చెంచు లక్ష్మి, సోదెమ్మ, హరిదాసు వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు భాష సహాయక ప్రొఫెసర్ డాక్టర్ టి.వాసు మాట్లాడుతూ బాల్యదశ నుంచే తెలుగు సంస్కృతీ సంప్రదాయాలపై పిల్లలకు వివరించాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల గౌరవ వ్యవస్థాపకురాలు తంబాబత్తుల నాగమణి, డైరెక్టర్ శ్రీవిద్య తదితరులు పర్యవేక్షించారు.

భోగిపండ్లు వేసే కార్యక్రమంలో చిన్నారుల సందడి

వైకాపా జిల్లా సభ నేడు

రాజానగరం: వైకాపా జిల్లా స్థాయి సంస్థాగత నిర్మాణ సభ శుక్రవారం దివాన్‌చెరువులో నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దివాన్‌చెరువులోని డీబీవీ రాజు టౌన్‌షిప్‌లోని రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో జరుగుతుందన్నారు.

బహిరంగ వేలం

తేది: 9-1-2026 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP30AG6907	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2017
AP05DJ0001	CRETA 1.6 CRDISX BS IV	2015

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి, 0883-2465088, 98499 81384

(c) eenadu

కొవ్వూరు

● కొవ్వూరు ● నిడదవోలు ● గోపాలపురం

నైపుణ్యాలతో కూడిన విద్యాబోధనపై శ్రద్ధ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : ఉజ్వల భవితకు నైపుణ్యాలతో కూడిన విద్యాబోధన.. సౌకర్యాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అవంతి సంస్థల అధినేత, ఏబీఎన్ పీఆర్ఆర్ కళాశాల ఛైర్మన్ అల్లూరి ఇంద్ర కుమార్ అన్నారు. కొవ్వూరులోని ఏబీఎన్ కళాశాలలో కొత్తగా చేరే విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. విద్యార్థిని దనుకొండ లిఖిత కూచిపూడి నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్, వైస్ ప్రిన్సిపల్ వై.రమేష్, పీజీ డైరెక్టర్ సీహెచ్ చలపతిరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలని వినతి

దేవరపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తాజాగా సిగరెట్లపై పెంచిన జీఎస్టీ వల్ల పొగాకు రైతులకు నష్టాలు వచ్చే అవకాశముందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజును దేవరపల్లి, గోపాలపురం పొగాకు రైతులు వినతి పత్రం అందజేశారు. ఎంపీ పురందేశ్వరి స్పందించి 7 రోజుల లోపు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో చర్చలు జరుపుతామన్నారు. రైతులు, భాజపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు వినతిపత్రం అందజేస్తున్న పొగాకు రైతులు

ముగ్గుల పోటీలు

సంక్రాంతి సంబరాల్లో భాగంగా దేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. తెదేపా మండలాధ్యక్షుడు తంగేళ్ల మునేశ్వరరావు, గన్నమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, ఉప్పులూరి రామారావు, తెదేపా, జనసేన, భాజాపా నాయకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

జీడిమామిడికి మంచు దెబ్బ

● పూత, పిందె వేళలో అప్రమత్తం ● సస్యరక్షణతో మేలైన ఫలాలు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ఆరుగాలం శ్రమించే రైతన్నను ఓవైపు ప్రకృతి వైపరీత్యాలు.. మరోవైపు చీడ పీడల బెడద భయపెడుతున్నాయి. ఏటా కర్షకుడి కష్టాలు వర్ణనాతీతంగా మారుతున్నాయి. వాణిజ్య విలువ అత్యధికంగాగల జీడి మామిడి సాగుకు అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు. మూడు, నాలుగేళ్ల కాలంలో పూతకు వచ్చే ఈ పంటకు డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలలు ఎంతో కీలకం. ఈ కాలంలోనే పలు రకాల చీడ పీడలు ఆశించి పంటకు నష్టం కలిగిస్తున్నాయి. పొగ మంచు, ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసాలు పూత దశపై ప్రభావం చూపుతున్నాయి. కొవ్వూరు డివిజన్ పరిధిలో 13,060 ఎకరాల్లో జీడిమామిడి సాగు చేస్తున్నారు. ప్రస్తుత పూత, పిందె దశలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సోకే తెగుళ్ల, సస్యరక్షణ, నివారణ చర్యలపై దృష్టి సారించాలని కొవ్వూరు ఉద్యాన అధికారి డి.సుధీర్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

● డివిజన్ పరిధిలో పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో మినహా మిగిలిన 7 మండలాల్లోనూ జీడిమామిడి సాగుకు రైతులు ప్రాధాన్యమిస్తున్నారు. గతేడాది కంటే 300 ఎకరాల్లో కొత్తగా సాగు విస్తీర్ణం పెరిగింది.

తేయాకు దోమ ప్రభావమిలా..

తేయాకు (టీ) దోమ ఆశించిన చెట్లలో లేత ఆకులు, పూత మాడిపోతాయి. పక్వానికి రాని జీడి గింజలు రాలిపోతాయి. ఇప్పటికే తయారైన గింజలపై మచ్చలు, చారలు పడి నాణ్యత కోల్పోతాయి. లేత కొమ్మలు, పూత రెమ్మలను ఆశించి రసం పీల్చడం వల్ల ఎర్రని జిగురు కారుతూ పూత రెమ్మలపై నల్లని పొడవు గల మచ్చలు పడతాయి. ఈ కారణాలతో 30 నుంచి 40 శాతం దిగుబడులు తగ్గుతాయి.

గూడు కట్టుకునే పురుగు..

ఆకు, పుష్పగుచ్ఛం గూడు కట్టుకునే పురుగు వల్ల లేత మొక్కలకు నష్టం చేకూరుస్తుంది. ఆకులు నిర్జీవమై ఎండి పూలు వికసించవు. కొమ్మల చివర బూజు గూళ్ల వల్ల ఈ కీటకం ఉనికిని గుర్తించవచ్చు. లేత ఆకులు, పుష్పగుచ్ఛాలను తినడంతో పూత పూయక ఫలసాయం తగ్గుతుంది.

ప్రణాళిక..

తేయాకు దోమ, ఆకులు, కాయలు తినే పురుగుల నివారణకు మూడు దఫాలుగా సస్య రక్షణ చేపట్టాల్సి ఉంది. కొత్త చిగురు వచ్చే వేళ డైమిథోయేట్ మందును ఒక లీటరు నీటికి 2 మిల్లీ లీటర్ల నీటిలో కలిపి పూత వచ్చేటపుడు లాంబ్డా సైహాలోత్రిన్ మందును లీటరు నీటికి 0.6 మిల్లీ లీటర్లు లేదా క్లోరిపైరిఫాస్ 2.0 మిల్లీ లీటర్ల నీటిలో కలిపి, గింజ బఠాని పరిమాణంలో ఉన్న దశలో ప్రొఫెనోఫాస్ మందును ఒక లీటరు నీటికి 1 మిల్లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నిడదవోలు, న్యూస్‌టుడే: తాడిమళ్ల 11కేవీ వ్యవసాయ ఫీడర్ నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటులో భాగంగా ఈనెల 9, 10వ తేదీల్లో తాడిమళ్ల గ్రామంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని డివిజన్ ఈఈ ఎన్.నారాయణ అప్పారావు గురువారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

నల్లజర్ల : సింగరాజుపాలెంలో చెట్టు కొమ్మలు తొలగింపు దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు నిలిపివేయనున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

డైట్ కళాశాలలో పోటీలు

నల్లజర్ల, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో రంగోత్సవ్ పోటీలు దూబచర్ల డైట్ కళాశాల్లో ఈ నెల 21వ తేదీన జరుగుతాయని ప్రిన్సిపల్ ఎం.కమలకుమారి తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్తు, మున్సిపాలిటీ, ప్రైవేట్, ఎయిడెడ్ సంస్థల్లో 6 నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. స్వతంత్ర్య సమరయోధుల చిత్రాలు, చేతిరాత, రంగోలి, పంజాబీ జానపద నృత్యంతోపాటు పోటీలు ఉంటాయన్నారు. ఈ నెల 19లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు 9494245797కు సంప్రదించాలన్నారు.

విద్య అందుబాటులోకి తెచ్చేలా చర్యలు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తాళ్లపూడిలోని అపోలో పాఠశాల వార్షికోత్సవం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరయ్యారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి పరమేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యుడు సుబ్బారాయుడు, నాయకులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: నృత్యాలు చేస్తున్న చిన్నారులు

వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చాగల్లు, న్యూస్‌టుడే: ఉన్నత విలువలతో కూడిన విద్య, ఉత్తమ వైద్యం ప్రజలకు అందిస్తూ, భూమి యజమానులకు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చాగల్లు, మార్కొండపాడులో ఆయన గురువారం పర్యటించారు. చాగల్లులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.1.44 కోట్లతో ల్యాబ్‌లు, క్రీడా ప్రాంగణం, తదితర సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. మార్కొండపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల హరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

మార్కొండపాడులో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, అధికారులు, నాయకులు

ఆర్థిక, సామాజిక వృద్ధికి తోడ్పాటు

కొవ్వూరు పట్టణం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలతో మహిళా సంఘాలు బలోపేతమవుతాయని డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజరు సంపత్‌కుమార్ అన్నారు. వ్యాపార అభివృద్ధి ప్రణాళికపై కొవ్వూరు మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంపత్‌కుమార్ మాట్లాడుతూ కుటుంబానికి ఆసరాగా నిలిచిన మహిళా సమాజంలో ఆదర్శంగా నిలువాలన్నారు. కొవ్వూరు, పెరవలి, నల్లజర్ల, దేవరపల్లి, సీతానగరం, రాయవరం సమాఖ్యల ఏపీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, సీసీలు, అకౌంటెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్డీఏ డీపీఎం సంపత్‌కుమార్

నిడదవోలు, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఐకేపీ నిడదవోలు మండల ఏపీఎం ఈదూరి మహాలక్ష్మి అన్నారు. నిడదవోలు మండల పరిషత్(సమిశ్రగూడెం) కార్యాలయంలో నిర్వహిస్తున్న విజన్ బిల్డింగ్-2 శిక్షణ తరగతులకు పాల్గొని మాట్లాడారు. వీవో అధ్యక్షులు, వీవోఏలు, సీసీలు, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

కూటమి పాలనలోనే అభివృద్ధి

నల్లజర్ల, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. నల్లజర్ల తెదేపా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా నుంచి గొల్లగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు భీమడోలు మౌనిక, ఉప సర్పంచి చీకట్ల శ్యామలతో మరికొందరు తెదేపాలోకి చేరారు. ఎమ్మెల్యే మాట్లాడారు. ద్వారకాతిరుమల తెదేపా మండలశాఖ అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు వీరాస్వామి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయంగా సంక్రాంతి పండగ

తాళ్లపూడి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను సంప్రదాయంగా నిర్వహించుకోవాలని తహసీల్దార్ లక్ష్మీలావణ్య తెలిపారు. తమ కార్యాలయంలో గురువారం మండలస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. కోడిపందేలు, గుండాట, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంఈవో బాలామణి, నెప్రూ, పోలీసు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: కొబ్బరి, పామాయిల్, కోకో తదితర తోటల్లో అంతర పంటలు సాగు చేయడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాస్త్రవేత్త విజయ్‌ప్రసాద్ అన్నారు. మండలంలోని చివటం తదితర గ్రామాల్లో గురువారం పర్యటించి ఉద్యాన పంటలు, ప్రస్తుత రాయితీలపై రైతులకు అవగాహన కల్పించారు. ● చిలకపాడులో డ్వాక్రా పరిశోధన సలహాలపై ఏవో బి.రాజారావు రైతులకు అవగాహన కల్పించారు.

చివటంలో వివరిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్త విజయ్‌ప్రసాద్

దేవరపల్లి, న్యూస్‌టుడే: కృష్ణంపాలెంలో పొగాకు యాజమాన్య పద్ధతులు, పంట నియంత్రణపై రైతులకు శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. దేవరపల్లి టుబాకో బోర్డు వేలం నిర్వహణాధికారి హేమస్మిత మాట్లాడుతూ పొగాకు పంట పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెల్ల దోమ వల్ల వ్యాపించే తెగుళ్లు, రసం పీల్చు పురుగులను ఎలా నివారించాలో అవగాహన కల్పించారు.

ప్రశాంత వాతావరణంలో విధులకు పంపాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : బోదకుల మానసిక స్థితి బాగుంటే రహదారి భద్రత నిబంధనలు సక్రమంగా అమలవుతాయని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజరు ఎస్.ఎ.నాయక్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాయక్ మాట్లాడుతూ ఇంటి యజమాని విధులకు వెళ్లేటపుడు ప్రశాంత వాతావరణం ఉండాలని, ఆ రోజంతా సంతోషంగా ఉండేలా భార్య, కుటుంబ సభ్యులు శ్రద్ధ చూపాలన్నారు.

నిడదవోలు, న్యూస్‌టుడే: సిబ్బంది ప్రశాంతంగా పని చేయాలంటే కుటుంబ వాతావరణం ఎంతో ఉపయోగపడుతుందని నిడదవోలు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.ధనుంజయ అన్నారు. నిడదవోలులో కుటుంబ సభ్యుల మధ్య సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

వేదపండిత సన్మానసభ

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండలో అర్చక, పురోహిత, వేదపండిత సన్మాన సభ గురువారం ఘనంగా జరిగింది. స్థానిక లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఆకివీడు బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో కంభంపాటి వెంకట లక్ష్మీనరసింహమూర్తి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సభలో 32 మంది అర్చక, పురోహిత, వేదపండితులకు ఘనాపాటీలు, అవధానుల సమక్షంలో సన్మానించారు. కార్యక్రమంలో చంటిబాబు, గిరిధర్, నాగు, తిరుమలాచార్యులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలకు అడ్డాగా పాఠశాల ఆవరణ

దేవరపల్లి మండలం యాదవోలు జడ్పీ ఉన్నత పాఠశాలకు రక్షణ గోడ లేదు. దీంతో రాత్రి సమయాల్లో ఆకతాయిలకు అడ్డాగా మారుతోంది. తాగిపడేసిన సీసాలు, గ్లాసులు, కాగితాలు అక్కడే పడేస్తున్నారు. విద్యార్థులు ఆటలు ఆడేటప్పుడు పగిలిన సీసాలు కాలుకు గుచ్చుకుంటున్నాయి. ఎంఈవో భరత్‌రాజును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

ఒరిగిన స్తంభం...ఎప్పుడైనా ప్రమాదమే..

నిడదవోలు నుంచి యర్నగూడెం ర.భ.శాఖ ప్రధాన రహదారిలో తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయం ఎదురుగా టెలిఫోన్ స్తంభం వివిధ రకాల తీగలతో పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. ప్రధానమైన రహదారి కావడంతో నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అది కింద పడి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి సరిచేయాలని కోరుతున్నారు. జేటీవో రవికుమార్ స్తంభాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

అక్కరకు రాని సచివాలయం

రూ.లక్షలు ఖర్చు పెట్టి నిర్మాణం చేసిన సచివాలయ భవనాలు కొన్ని చోట్ల నిరుపయోగంగా ఉన్నాయి. రాజంపాలెంలో నిర్మాణం పూర్తయ్యి చిన్న చిన్న పనులు చేయాల్సి ఉంది. అధికారులు పట్టించుకోకపోవడంతో రాత్రి సమయంలో మందు బాబులకు అడ్డాగా మారుతోంది. ఈ విషయం ఎంపీడీవో రాజ్‌మనోహర్ వద్ద ప్రస్తావించగా త్వరలో భవనం వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. - న్యూస్‌టుడే, గోపాలపురం

జారిపడుతున్నా జాలి చూపరా..!

మండల కేంద్రమైన ఉండ్రాజవరం, పాలంగి నుంచి తణుకు వెళ్లే రహదారికి ఇరుపక్కల పలు చోట్ల గ్రావెల్ లేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి అంచుల్లో కంకర ఏర్పాటు చేయాలని పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు. పరిశీలించి అభివృద్ధి చేస్తామని ఆర్అండ్‌బీ ఏఈ శ్రీనివాసు తెలిపారు. -న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

చెత్త తొలగించారు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంలోని క్యాంటీన్ చుట్టూ ఉన్న మురుగుకాలువల్లో చెత్త పేరుకుపోయిందని ఈనెల 8న ఈనాడులో 'చుట్టూ దుర్వాసన.. అన్నం తినేదెలా..?' అనే శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన పురపాలక అధికారులు చెత్తాచెదారాన్ని తొలగించారు.

30 మంది బైండోవర్

చాగల్లు: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, జూదాలు నిర్వహించకుండా చాగల్లు మండల పరిధిలో 30 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కె.నరేంద్ర తెలిపారు. సంక్రాంతి సంబరాలపై అవగాహన కార్యక్రమాన్ని నెలటూరులో గురువారం నిర్వహించారు. సంప్రదాయ క్రీడలతో పండగ నిర్వహించుకోవాలన్నారు.

కోకో గింజల చోరీ

ఉండ్రాజవరం: మండలంలోని వెలగదుర్రులో రైతు వి.వెంకట్రావుకు చెందిన పొలంలో సుమారు 2 క్వింటాళ్ల కోకో గింజలు చోరీకి గురయ్యాయని ఆయన గురువారం తెలిపారు. కష్టపడి ఒబ్బిడి చేసిన సుమారు రూ.80 వేలు విలువైన గింజలు ఇలా దోచుకుపోయారని వాపోయారు.

లోడు లారీ బోల్తా

గోపాలపురం: మధ్యప్రదేశ్ నుంచి గోధుమల లోడుతో కొవ్వూరు వస్తున్న లారీ గోపాలపురం శివారులో ప్రమాదవశాత్తు గురువారం తెల్లవారు జామున బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. హైవే పోలీసులు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ప్రమాదానికి నిద్ర మత్తే కారణమని హైవే పోలీసులు భావిస్తున్నారు.

జూద స్థావరంపై దాడి

నల్లజర్ల: ప్రకాశరావుపాలెంలో గురువారం జూద స్థావరంపై దాడి చేసినట్లు నల్లజర్ల ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.950 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామాల్లో కోడి పందేలు, గుండాట, జూదాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి.రవికుమార్ అన్నారు. దమ్మెన్ను, ఉండ్రాజవరం తదితర గ్రామాల్లో సమావేశాలను గురువారం నిర్వహించారు. సర్పంచి గురజర్ల సత్యనారాయణ, తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాదు, ఎంపీడీవో మడిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘ పదవులకు నియామకాలు

నిడదవోలు, న్యూస్‌టుడే: ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి సంబంధించిన పదవుల్లో పలువురిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గంగుల గోపియాదవ్ గురువారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణప్రష్టభవాని ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిపినట్లు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా పాల సత్యవీరాస్వామి, మహిళా అధ్యక్షురాలిగా కొల్లి వెంకటలక్ష్మి, యూత్ అధ్యక్షుడిగా పుల్లేటికుర్తి వెంకటేష్, జిల్లా గౌరవాధ్యక్షుడిగా మన్యం సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడిగా మోర్త ప్రమోద్ కుమార్, కార్యదర్శిగా బల్లి నారాయణరావు, నిడదవోలు పట్టణ యూత్ అధ్యక్షుడిగా కొనగళ్ల సతీష్, పట్టణ అధ్యక్షుడిగా నానాపరపు మార్కండేయులు, పట్టణ ఉపాధ్యక్షులుగా దేవగాళ్ల సాయి, చామంతి భీమేశ్వరరావు, కార్యదర్శిగా రాళ్లపాటి వెంకటేష్‌లను నియమించినట్లు తెలిపారు.

కొల్లి వెంకటలక్ష్మి

వీరాస్వామి

భాజపా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా అచ్చయ్య

నిడదవోలు: నిడదవోలుకు చెందిన కట్టుంగ అచ్చయ్యను భాజపా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేష్‌కుమార్ యాదవ్ నియామకపత్రాన్ని గురువారం అందించారు. అచ్చయ్య విలేకరులతో మాట్లాడుతూ భాజపాను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

సామాజిక తనిఖీ

పెరవలి: పెరవలి మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గురువారం నిర్వహించారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన 927 పనులకు ఎంపీడీవో పద్మజ అధ్యక్షతన తనిఖీలు చేశారు. వీటిలో 30 పనులకు విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఉపాధిహామీ ఏపీడీ రామ్‌ప్రసద్ మాట్లాడారు. జిల్లావిజిలెన్సు అధికారి రత్నకుమారి, ఉపాధిహామీ ఎస్టీఎం గౌరి శంకర్, ఖాదర్‌భాషా, పి.రామారావు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దేవరపల్లిలో నూతనంగా ఎన్నికైన సభ్యులు

ఆర్ఆర్ యూత్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

దేవరపల్లి: దేవరపల్లి ఆర్ఆర్ యూత్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం జరిగాయి. గౌరవ అధ్యక్షుడిగా ఓరుగంటి సోమవర ప్రసాదరాజు, అధ్యక్షుడిగా నడింపల్లి విజయకుమార్‌రాజు, ఉపాధ్యక్షులుగా గుంటి కృష్ణంరాజు, నడింపల్లి శివనాగరాజులతో పాటు ప్రధాన, కార్యనిర్వహణ కార్యదర్శులను ఎన్నుకున్నారు.

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

నల్లజర్ల: యువత పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని జిల్లా పారిశ్రామిక అధికారి వాణిధర్‌రామన్ సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఆర్ఏఎంపీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూబచర్లలోని ఎలైట్ డిగ్రీ కళాశాల్లో జరుగుతున్న ఆర్ఏఎంపీ శిక్షణ తరగతులను గురువారం ఆయన పరిశీలించారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అహ్మద్ ఉన్నిషా తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

నిడదవోలు: తాడేపల్లిగూడెం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు మద్దూరు వంతెన- సీతంపేటల మధ్య ఉన్న పెట్రోల్ బంకు వద్ద పెద్ద ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం వెళ్తుండగా రాంగ్ రూట్లో వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో పక్కన ఉన్న స్తంభాన్ని, ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. బస్సు డ్రైవర్ అదుపు చేయడంతో పశ్చిమడెల్టా ప్రధాన కాలువ అంచుకు వెళ్లి ఆగింది. ఏ మాత్రం ముందుకు వెళ్లినా బస్సు సరాసరి కాలువలో పడేపోయేదని ప్రయాణికులు హడలెత్తిపోయారు. ఈ సమయంలో బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నారు. ఏ విధమైన ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఇష్టపడి చదివితే మంచి భవిత

కొవ్వూరు పట్టణం: ఉజ్వల భవితకు పదో తరగతి పునాది వంటిదని.. ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెనుమాక జయరాజు అన్నారు. 'హంగర్ సేవ వారం' సందర్భంగా క్లబ్ ప్రతినిధి నాళం శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గురువారం సాయంత్రం అల్పాహారం అందించారు. క్లబ్ పూర్వాధ్యక్షుడు బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SABBELLA DORA REDDY S/o Sabbella Satyanarayana Reddy, D.No. 2-40, Reddy Street, Peravali mandal, Ajjaram, E.G.Dt, A.P.534331. I have changed my Name from SABBALLA DORA REDDY (Old Name) to SABBELLA DORA REDDY (New Name). Henceforth I am being called as SABBELLA DORA REDDY S/o Sabbella Satyanarayana Reddy, for all purposes.

CHANGE OF NAME

I SABBELLA ANANTHALAKSHMI W/o Sabbella Dora Reddy, D.No. 2-40, Reddy Street, Peravali mandal, Ajjaram, E.G.Dt, A.P.534331. I have changed my Name from SABBALLA ANANTHA LAXMI (Old Name) to SABBELLA ANANTHALAKSHMI (New Name). Henceforth I am being called as SABBELLA ANANTHALAKSHMI W/o Sabbella Dora Reddy, for all purposes.

వివాహిత అదృశ్యం

నిడదవోలు: నిడదవోలు పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన వివాహిత అదృశ్యంపై గురువారం కేసు నమోదు చేసినట్లు నిడదవోలు ఎస్సై జగన్ మోహనరావు తెలిపారు. ఈనెల 7వ తేదీన సాయంత్రం అయిదు గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదన్నారు. భర్త చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దూసుకెళ్తూ.. దడ పుట్టిస్తూ..

లోడు లారీలతో భయాందోళనకు గురవుతున్న ప్రజలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: రహదారులపై క్వారీ టిప్పర్లు, లోడు లారీలు మృత్యువులా దూసుకొస్తున్నాయి. పరిమితికి మించిన లోడుతో, వేగ నియంత్రణ లేకుండా పరుగులు తీస్తూ ప్రజల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా చోదకులకు మాత్రం కనువిప్పు కలగడం లేదు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు దేవరపల్లి, కొవ్వూరు మండలాల నుంచి నిత్యం 1000 నుంచి 1200 లారీలు వరకు కంకర లోడుతో ప్రయాణాలు చేస్తుంటాయి. కళ్ల ముందే ప్రమాదకరంగా, నిర్లక్ష్యంగా, అధిక లోడుతో ప్రయాణిస్తున్నా.. అధికారుల్లో చలనం ఉండటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

దేవరపల్లిలో అధిక లోడుతో రక్షణలేకుండా కంకర తీసుకెళ్తున్న టిప్పర్

గతంలో జరిగిన సంఘటనలు..

● 2025 ఆగస్టు 23న దేవరపల్లి మండలం రామన్నపాలెం సర్పంచి కూచిపూడి బుల్లారావు ద్విచక్రవాహనంపై వెలుతుండగా అతివేగంగా వచ్చిన టిప్పర్ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. వాహనం టిప్పర్ చక్రాల కింద ఇరుక్కుపోవడంతో 50 మీటర్లు వరకు ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో సర్పంచి అక్కడిక్కడే మృతి చెందారు.

● దేవరపల్లి మండలం దుద్దుకూరు సొసైటీ బంకు సమీపంలో డిసెంబరు 27వ తేదీన టిప్పర్ లారీకు ఉన్న లాకులు వదిలేయడంతో భారీగా కంకర రాళ్లు రోడ్డుపై పడిపోయాయి. ఆ సమయంలో ద్విచక్రవాహనంపై అటుగా వెలుతున్న ఇద్దరు జారి గాయపడ్డారు.

ఈ ప్రాంతాల్లో వేగాన్ని తగ్గించాలి..

దేవరపల్లి మండలంలోని దుద్దుకూరు, గౌరీపట్నం, లక్ష్మీపురం, గ్రామాల పరిధిలో 60 క్రషర్లు, 20 క్వారీలు వినియోగంలో ఉన్నాయి. సుమారు 1200 లారీల లోడులను తీసుకొని వెళ్తుంటాయి. దీంతో దేవరపల్లి మండలంలోని రద్దీగా ఉండే ప్రాంతాలైన గౌరీపట్నం మేరీమాత పుణ్యక్షేత్రం, జడ్పీపాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి మార్గం, దుద్దుకూరులోని చెరుకుమెల్లి రోడ్డు, బంధపురంలోని రంగరాయ కాలనీ, పెట్రోల్ బంకులు దగ్గర లారీలు అతివేగంతో దూసుకెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నల్లజర్ల, గోపాలపురం, కొవ్వూరు మండలాలకు చేరుకోవాలంటే ప్రధాన రహదారులు కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

క్వారీ, క్రషర్స్, లారీ యజమానుల సంఘాలతో సమావేశాలు పెడతాం. పరిమితికి మించిన లోడు తీసుకొని వెళ్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం.

- బి.నాగేశ్వర్ నాయక్, సీఐ, దేవరపల్లి

(c) eenadu

మండపేట

•మండపేట •అనపర్తి

10న విశ్రాంత ఉపాధ్యాయుల సమావేశం

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈ నెల 10న మధ్యాహ్నం 3 గంటలకు విశ్రాంత ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు దేవళ్ల సత్యనారాయణ, కార్యదర్శి పెంకే గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా లైఫ్, ఆదాయ, ఆరోగ్య ధ్రువపత్రాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, కొత్తగా యూనియన్‌లో చేరిన సభ్యుల వివరాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

స్వచ్ఛ రథం.. పారిశుద్ధ్య పథం..

బిక్కవోలు, న్యూస్‌టుడే: గృహాల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడే పడేయడంతో స్వచ్ఛ లక్ష్యం నెరవేరట్లేదు. రహదారుల పక్కన, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం స్వచ్ఛ రథాలను తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా బొమ్మూరులో గతంలో ప్రారంభించారు. దీనికి ఆదరణ లభించడంతో జిల్లాలోని కొత్తగా ఐదు మండలాల్లో ప్రారంభించనున్నారు. కడియం, రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి, కొవ్వూరు మండలాలకు కేటాయించారు. వీటి నిర్వహణ బాధ్యతలు ఆయా పంచాయతీలు చూస్తాయి. మండల పరిషత్తు నిధుల నుంచి డ్రైవర్‌కు ప్రతినెలా రూ.25 వేలు ఇస్తారు. ఈనెల 17 తర్వాత ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు.

కిరాణా సరకులు ఇచ్చే రథం

మోసాలకు తావు లేకుండా..

చాలామంది పాత వస్తువులు విక్రయించేందుకు ఆసక్తి చూపుతారు. చాలామంది ప్రైవేటు వ్యక్తులు తప్పుగా తూచి, తక్కువ మొత్తం ఇస్తారు. కొన్నిరకాల సామగ్రిని తీసుకోరు. కేవలం లాభాలు వచ్చే వాటిని మాత్రమే తీసుకుంటారు. అలాంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛరథాల్లో డిజిటల్ తూకాలు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్, గాజు, స్టీలు, అట్టపెట్టెలు, ఇతర వస్తువులు ఇచ్చినా బరువుకు తగిన కిరాణా తీసుకోవచ్చు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్దేశిత ప్రాంతంలో ఇంటింటా తిరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వస్తువును బట్టి ఖరీదు ఇలా..

రకం (కిలో)	ధర (రూ.ల్లో)
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	20
గాజుసీసాలు	2
స్టీల్ వస్తువులు	40
అల్యూమినియం	120

ఏం తీసుకోవచ్చు అంటే..

పాత సామగ్రిని ఇచ్చి వివిధ రకాల కిరాణా సరకులు తీసుకోవచ్చు. కొబ్బరి నూనె, సర్ఫ్, కంఫర్ట్ ప్యాకెట్లు, సబ్బులు, టీ, కాఫీ, పేస్ట్, షాంపూ, ఉల్లిపాయలు, టూత్ బ్రష్‌లు, పెన్నులు, పెన్సిల్లు వంటివి పొందవచ్చు. గోధుమపిండి, వేరుశెనగ గుళ్లు, మినపగుళ్లు, కందిపప్పులను కిలో ధర ప్రకారం తీసుకోవచ్చు.

ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

రాయవరం, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో విలీనమైన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారి రాయవరంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ముందస్తు సంక్రాంతి వాతావరణం నెలకొంది. రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. దీనికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

సీఎం ప్రయాణించే బస్సు ట్రయల్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం

సుందరంగా ప్రజావేదిక..

సుమారు 9 ఎకరాల సువిశాల స్థలంలో ఆరు వేల మంది కూర్చునేలా ఏర్పాటుచేశారు. ప్రజావేదిక వెనకగా వెయ్యి మంది కార్యకర్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించే కార్యక్రమానికి తాత్కాలిక శీతల సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు.

కార్యకర్తల సమావేశ మందిరం

బందోబస్తుకు బలగాల మోహరింపు..

ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని ఉదయం 6 గంటల నుంచి బిక్కవోలు మండలంలోని బలభద్రపురం, రాయవరం మండలంలోని మాచవరం కూడలి, అనపర్తి పరిసరాల్లో మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఇప్పటికే ఆ స్థలాన్ని తమ నిఘాలో ఉంచింది. పరిసర ప్రాంతాల్లో నివాసితుల వివరాలు సేకరించారు. ఏపీఎస్పీ ప్రత్యేక దళాలలతో పాటు డీఎస్పీ, సీఐ, ఎస్సైలను భారీగా మోహరించారు. ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీఏ అశోక్‌కుమార్, సీఎం సెక్యూరిటీ ప్రొటోకాల్ అధికారి రవి, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ పర్యవేక్షిస్తున్నారు. ఆరుగురు డీఎస్పీల పర్యవేక్షణలో 10 మంది సీఐలు, 30 మంది ఎస్సైలు, 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీదేవిలక్ష్మి

వేగం కన్నా ప్రాణమే ముఖ్యం

మండపేట, న్యూస్‌టుడే: ప్రాణాలకంటే వేగం ముఖ్యం కాదని తమ రాకకోసం కుటుంబమంతా ఎదురుచూస్తున్న విషయాన్ని వాహనదారులందరూ గ్రహించాలని మండపేట ఎంవీఐ శ్రీదేవిలక్ష్మి అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక శశి పాఠశాల ప్రాంగణంలో పాఠశాల బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు తమ కుటుంబ సభ్యుల ఫొటోలను కేబిన్‌లో అతికించుకోవాలని అనుక్షణం వారు గుర్తుకొస్తే సక్రమంగా వాహనం నడపగలరన్నారు. ఎప్పటికప్పుడు బస్సుల ఫిట్‌నెస్ తనిఖీ చేయించుకోవాలని తెలిపారు. బ్రేకులు సక్రమంగా పనిచేస్తున్నాయో, లేదో చూసుకుని రోడ్డుపైకి రావాలన్నారు. బస్సు ఎక్కే చిన్నారులతో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత తమపై ఉందన్న నిబద్ధతతో మెలగాలన్నారు.

(c) eenadu

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో 1,146 స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్లు
చివరి తేదీ: 10.01.2026.

☛ ఎయిమ్స్ పట్నాలో 117 సీనియర్ రెసిడెంట్ ఉద్యోగాలు
చివరి తేదీ: 10.01.2026.

కరెంట్ అఫైర్స్

◆ దేశంలో ఆవిష్కరణ, పరిశోధనల వ్యవస్థను విస్తరించడానికి రూ.లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ (ఆర్‌డీఐ) పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడు ప్రారంభించారు? (న్యూదిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్క్లేవ్ 2025 సందర్భంగా ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారు.)

మాదిరి ప్రశ్నలు

జ: 2025, నవంబరు 3

◆ బహ్రెయిన్‌లోని మనామాలో జరిగిన 2025 ఆసియా యూత్ గేమ్స్‌లో భారత్ మొత్తం ఎన్ని పతకాలు సాధించింది? జ: 48
(వీటిలో 13 స్వర్ణాలు, 18 రజతాలు, 17 కాంస్యాలు ఉన్నాయి. భారత్ పతకాల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. తొలి ఐదు స్థానాల్లో వరుసగా చైనా, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్, ఇరాన్, థాయ్‌లాండ్‌లు నిలిచాయి.)

మరింత సమాచారం

◆ దేశంలో సాంకేతిక విద్యలో మార్పు తీసుకువచ్చే లక్ష్యంతో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) దిల్లీలోని తన ప్రధాన కార్యాలయంలో ఏ సంస్థ భాగస్వామ్యంతో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది? జ: ఐబీఎం

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

గ్రామీణ భారతానికి ఆర్థిక భరోసా!

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో నాబార్డు పాత్ర

జనరల్ స్టడీస్ – ఇండియన్ ఎకానమీ

వ్యవసాయాభివృద్ధి, పల్లె ప్రగతి లక్ష్యాలుగా ఏర్పాటైన శిఖరాగ్ర బ్యాంకుగా నాబార్డు దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలకు సంస్థాగతంగా ఆర్థిక మద్దతు ఇస్తూ, గ్రామీణ శ్రేయస్సును పెంపొందిస్తోంది. రైతులు, గ్రామీణ మహిళలకు రుణాలను సమకూరుస్తోంది. గ్రామాల పురోగతికి దోహదపడే ప్రాజెక్టులకు అండగా ఉంటోంది. ఈ విధంగా విస్తృత కార్యకలాపాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న నాబార్డు ఏర్పాటు, లక్ష్యాలు, విధులు, దాని ఆధ్వర్యంలో అమలయ్యే వివిధ పథకాల గురించి పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు అవగాహన ఉండాలి. గ్రీన్ ఫైనాన్సింగ్ కోసం ఆ సంస్థ అనుసరిస్తున్న వ్యూహాన్నీ తెలుసుకోవాలి.

దేశంలో వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి ఆర్థిక సహాయం అందించే అత్యున్నత బ్యాంకింగ్ సంస్థ నాబార్డు. గ్రామీణ ప్రాంతాల్లో నీటిపారుదల, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడం, గ్రామీణ స్వయంశక్తి సంఘాలు, సూక్ష్మవిత్త సంస్థలు, చేతివృత్తులను ప్రోత్సహించడం, రైతుల శ్రేయస్సుకు తోడ్పాటు అందిస్తూ వ్యవసాయ ఉత్పాదకత పెంచడం దీని ముఖ్య ఆశయం.

ఏర్పాటు: గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో సంస్థాగత రుణం ప్రాముఖ్యతను భారత ప్రభుత్వం ప్రణాళికల ప్రారంభంలోనే గుర్తించింది. ఈ మేరకు కేంద్రం సూచనతో రిజర్వు బ్యాంకు 1979లో ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు బి.శివరామన్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. అది తన నివేదికలో గ్రామీణ, వ్యవసాయాభివృద్ధిలో ఒక శిఖరాగ్ర సంస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. ఫలితంగా 1982, జులై 12న జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) ప్రారంభమైంది.

గ్రామీణ అవస్థాపనా అభివృద్ధి నిధి (ఆర్‌ఐడీఎఫ్)



గ్రామీణ అవస్థాపనా సదుపాయాల ప్రాజెక్టులను పూర్తిచేయడానికి 1995-96లో నాబార్డులో ఆర్‌ఐడీఎఫ్ ఏర్పాటైంది. అవస్థాపనా సౌకర్యాల కొరతతో ఆగిపోయిన వివిధ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి ఆర్‌ఐడీఎఫ్ నుంచి రాష్ట్రాలకు నిధులు అందుతాయి. భారత ప్రభుత్వం 1995-96లో ఆర్‌ఐడీఎఫ్ కింద వాటా మూలధనంగా రూ.2000 కోట్లు అందించింది. 2015-16 బడ్జెట్‌లో ఇందుకు రూ.25,000 కోట్లు కేటాయించగా, 2023-24లో ఈ మొత్తం రూ.40,475 కోట్లకు పెరిగింది. ఈ విధంగా ఇప్పటి వరకు మొత్తం కేటాయింపులు రూ.4,98,411 కోట్లకు చేరాయి. ఐఆర్‌డీఎఫ్ కింద ప్రస్తుతం 3 విభాగాల్లో 39 కార్యకలాపాలు జరుగుతున్నాయి.

దీర్ఘకాల నీటిపారుదల నిధి (ఎల్‌టీఐఎఫ్)

2016-17 నుంచి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ప్రకారం 99 నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులను సమకూర్చడానికి నాబార్డు ఎల్‌టీఐఎఫ్‌నకు రూ.20,000 కోట్ల ప్రారంభ కార్పస్ ఫండ్‌ను ఇచ్చింది.

గిడ్డంగి మౌలిక సదుపాయాల నిధి (డబ్ల్యూఐఎఫ్)

దేశంలో వ్యవసాయ ఉత్పత్తులకు గిడ్డంగి సదుపాయాలను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం 2013-14లో నాబార్డుతో కలిసి రూ.5000 కోట్లతో గిడ్డంగి మౌలిక సదుపాయాల నిధిని ఏర్పాటు చేసింది.

లక్ష్యాలు, విధులు: ◆ వ్యవసాయ రుణాలను సులభతరం చేయడం నాబార్డు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కార్యకలాపాలకు రుణాలందించే వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార సంఘాలు, ఇతర ఆర్థిక సంస్థలకు రీఫైనాన్స్ చేస్తుంది. ◆ నీటిపారుదల సౌకర్యాలు, గ్రామీణ రోడ్లు, మార్కెట్, ఇతర వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఉత్పాదకత పెరిగే విధంగా స్థిరమైన వ్యవసాయానికి మద్దతు ఇస్తుంది. ◆ రాష్ట్ర సహకార బ్యాంకులకు నాబార్డు స్వల్పకాలిక పరపతిని అందిస్తుంది. పంటల మార్కెటింగ్, సహకార చేనేత కార్యకలాపాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా చేపట్టే వారి రుణాలను సమకూరుస్తుంది. ◆ గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరణలను, వ్యవసాయేతర కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది. ◆ చిన్న రైతులు, గ్రామీణ మహిళలు, అణగారిన వర్గాల సహా గ్రామీణ జనాభాలోని వెనుకబడిన వర్గాలకు బ్యాంకింగ్ సేవలు, క్రెడిట్, బీమా మొదలైన విషయాల్లో మద్దతు ఇస్తుంది. ◆ సహకార పరపతి సంస్థలకు వాటా మూలధనాన్ని సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. ◆ గ్రామీణ బ్యాంకులు, సహకార సంఘాల కార్యకలాపాలను పర్యవేక్షించడంతో పాటు, గ్రామీణ పరపతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరిస్తుంది. ◆ ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో నిర్వహించే ప్రాజెక్టుల పర్యవేక్షణ, మూల్యాంకనం చేస్తుంది. ◆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పరిశోధనల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుంది.

సహకార అభివృద్ధి నిధి: సహకార పరపతి సంస్థల్లో అభివృద్ధి వనరుల సమీకరణ, ఇచ్చిన రుణాల వసూళ్లు లాంటి అంశాలను బలోపేతం చేయడానికి 1993లో నాబార్డు ఆధ్వర్యంలో సహకార అభివృద్ధి నిధి ఏర్పాటైంది.

కిసాన్ క్రెడిట్ కార్డు పథకం: రైతులకు స్వల్పకాల రుణాలను సంస్థాగతంగా అందించడం ఈ పథకం ఉద్దేశం. నాబార్డు నుంచి రీఫైనాన్స్ పొందే వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు ఈ పథకానికి నిధులను సమకూరుస్తున్నాయి. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం దేశంలో 7.75 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు ఉన్నాయి.

సూక్ష్మ విత్తం: గ్రామీణ పేదలు, స్వయంఉపాధి లబ్ధిదారులకు స్వల్ప మొత్తంలో విత్త సహాయం అందించడం సూక్ష్మ విత్తం లక్ష్యం. ఈ పథకం కింద 1986-87లో నాబార్డు స్వయంసహాయక బృందాలను (ఎస్‌హెచ్‌జీ) స్థాపించింది. వీటిని స్థానిక బ్యాంకులకు అనుసంధానించి వాటి ద్వారా రుణాలు అందేలా చూస్తుంది. 2024, మార్చి నాటికి 14.42 మిలియన్ల స్వయంసహాయక బృందాలకు సంబంధించి దాదాపు 17.75 కోట్ల గ్రామీణ కుటుంబాలకు రూ.2.09 లక్షల కోట్లకు పైగా రుణాలు అందాయి.

నాబార్డు వాతావరణ వ్యూహం (2030)

ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా 2024, ఏప్రిల్ 22న నాబార్డు 'వాతావరణ వ్యూహం 2030' పత్రాన్ని ఆవిష్కరించింది. దేశంలో పెరుగుతున్న గ్రీన్ ఫైనాన్సింగ్ అవసరాన్ని తీర్చడమే ఈ వ్యూహం లక్ష్యమని ప్రకటించింది. ◆ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ మద్దతుతో దేశంలో వ్యవసాయంలో స్వచ్ఛంద కార్బన్ మార్కెట్ అమలుకు నాబార్డు శ్రీకారం చుట్టింది. ఇందుకు కేంద్ర వ్యవసాయ, మంత్రిత్వ శాఖ సహకరిస్తుంది. ఈ క్రమంలోనే గోవా ప్రభుత్వంతో నాబార్డు భాగస్వామ్యం కుదుర్చుకుంది. ◆ చిన్న, సన్నకారు రైతులకు మద్దతుగా, వ్యవసాయ, ఆహార వ్యవస్థల్లో డేటా ఆధారిత ఆవిష్కరణలు రూపొందించడానికి యూఎన్‌డీపీ ఇండియా, నాబార్డు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

రచయిత: వమరవల్లి రమణయ్య

పదో తరగతి – సాంఘిక శాస్త్రం: జల వనరులు

8 మార్కులు

1. బహుళార్థసాధక నీటి ప్రాజెక్టుల ప్రయోజనాలు, ప్రతికూలతలను రాయండి.

జ: **ప్రయోజనాలు:** ఎ) పంటలకు నీటి పారుదల సౌకర్యం బి) జల విద్యుత్తు ఉత్పత్తి సి) గృహ, పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా డి) వరదల నియంత్రణ ఇ) జల క్రీడల వినోదం ఎఫ్) అంతర్గత జల రవాణా జి) చేపల పెంపకం.
ప్రతికూలతలు: ఎ) అవక్షేపణ కారణంగా జలాశయాలు జలచరాలకు ఆవాసాలుగా మారతాయి. బి) జలచరాలు వలస వెళ్లడం, ముఖ్యంగా గుడ్లు పెట్టడం కష్టం. సి) ఇది వృక్ష సంపద, నేల ముంపునకు దారి తీస్తుంది. డి) స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో నిర్వాసితులవుతున్నారు. ఇ) ఆనకట్టలు ప్రజల మధ్య, రాష్ట్రాల మధ్య వివాదాలను సృష్టించాయి. ఎఫ్) రైతులు నీటి ఆధారిత, వాణిజ్య పంటల వైపు మళ్లారు. జి) నేల లవణీకరణ.

2. రాజస్థాన్‌లోని పాక్షిక శుష్క ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ ఎలా జరుగుతుందో చర్చించండి?

జ: ఎ) వ్యవసాయ క్షేత్రాలు వర్షాధార నిల్వ ప్రాంతాలుగా మారాయి. బి) ఇవి నీటి నిల్వకు, మట్టిని తేమగా ఉంచడానికి తోడ్పడతాయి. సి) తాగు నీటిని నిల్వ చేయడానికి 'పై కప్పు వర్షపు నీటి సంరక్షణ' సాధారణంగా చేపడతారు. డి) అన్ని ఇళ్లలో సాంప్రదాయకంగా తాగు నీటిని నిల్వ చేయడానికి భూగర్భ ట్యాంకులు లేదా టంకాలు ఉంటాయి. ఇ) ట్యాంకులను ప్రధాన ఇల్లు లేదా ప్రాంగణం లోపల నిర్మించారు. ఎఫ్) వాటిని పైపు ద్వారా ఇళ్ల వాలు పై కప్పులకు అనుసంధానం చేశారు. జి) వర్షం తొలకరిని సాధారణంగా సేకరించరు. హెచ్) తర్వాత వర్షాల నుంచి వర్షపు నీరు సేకరిస్తారు.

ఫైనల్ పరీక్షలు 2026 – ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. నీటి కొరత అంటే ఏమిటి?

జ: నీటి కొరత అనేది ఒక ప్రాంతంలో డిమాండ్ కంటే మంచినీరు తక్కువగా ఉన్న పరిస్థితిని సూచిస్తుంది.

2. బహుళ ప్రయోజన నదుల ప్రాజెక్టులు అంటే ఏమిటి?

జ: నీటి పారుదల, జల విద్యుత్తు ఉత్పత్తి, వరద నియంత్రణ, నావిగేషన్, ఫిషింగ్, టూరిజం లాంటి విభిన్న ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ప్రాజెక్టులు.

3. రెయిన్ వాటర్, హార్వెస్టింగ్ రెండు పద్ధతులను పేర్కొనండి.

జ: ఎ) పై కప్పు వర్షపు నీటి సంరక్షణ. బి) వ్యవసాయ క్షేత్రాలను ఖాదీన్స్, జోహాడ్స్ లాంటి వర్షాధార నిల్వ నిర్మాణాలుగా మార్చడం.

4. నీటి వనరుల ప్రాముఖ్యత గురించి రెండు అంశాలను పేర్కొనండి.

జ: ఎ) నీరు సమస్త జీవరాశులకు జీవం పోస్తుంది. బి) వ్యవసాయానికి నీరు అవసరం.

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: కేఎస్‌వీ కృష్ణారెడ్డి

శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి

రంగంపేట, న్యూస్‌టుడే: శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మద్దతు ధరకే కొనుగోలు చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రంగంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. శనగలు మద్దతు ధరకంటే తక్కువ ధరకు కొనుగోలు జరుగుతున్నాయనే చర్చరావడంపై ఎమ్మెల్యే స్పందించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు చెల్లింపులు సక్రమంగా సాగుతున్నాయన్నారు. గతం కంటే రెండున్నర రెట్లు అధికంగా రైతులు ధాన్యం విక్రయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి, జడ్పీటీసీ పేపకాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

రంగంపేట, న్యూస్‌టుడే: మండలంలోని చంద్రేడు, పెదరాయవరం, రంగంపేట తదితర గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి, గోశాలల నిర్మాణానికి ఆయన శ్రీకారం చుట్టారు. సర్పంచి బి. లక్ష్మి, కూటమి నాయకులు ఆళ్ల గోవిందు, ఎలుగుబంట్ల సత్తిబాబు, ఉద్దండ్రావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో పాటు సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న సర్పంచి దంపతులు

రాజముద్రతో భరోసా

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను గ్రామాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించి అందజేస్తుంది. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన పంపిణీ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉత్సాహంగా సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో ముద్రించిన పుస్తకాలపై రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాల దృష్ట్యా ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన కొత్తపుస్తకాలను సిద్ధం చేసి అందజేస్తుంది. ఇప్పటికే రీసర్వే పూర్తయిన గ్రామాల్లో వీటిని పంపిణీ చేస్తున్నారు.

పంపిణీ చేసే పాసుపుస్తకాలు	
అనపర్తి	7,004
బిక్కవోలు	10,645
రంగంపేట	11,116

నేడు రెవెన్యూ సదుస్సులు

ఈ రోజు కూడా నియోజకవర్గంలోని రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. గతంలో జగన్ చిత్రపటం ముద్రించిన పాసుపుస్తకాలను వెనక్కి తీసుకొని, అందులోని తప్పిదాలను సవరించి ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్‌కోడ్స్‌తో కూడిన పుస్తకాలను అందజేస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని అనపర్తి, సింగంపల్లి, ఈలకొలను నిర్వహించనున్నారు.

రెవెన్యూ సదస్సులో పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు

1,865 ఉపాధి పనుల గుర్తింపు

బిక్కవోలు, న్యూస్‌టుడే: మండలంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీలో 1856 పనులు చేపట్టనున్నట్లు ఏపీయం అగస్టిన్ కుమార్ తెలిపారు. 13 గ్రామాల్లో గ్రామ సభలు పూర్తి చేసి పనులు గుర్తించామని వెల్లడించారు. ఇందుకు రూ.13 కోట్ల ఖర్చవుతుందని అంచనా వేశామన్నారు. దాదాపు 10,000 మంది కూలీలకు పని కల్పిస్తామన్నారు. ఈ పనులకు పరిపాలనా అనుమతులు తీసుకుని ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తామన్నారు. గుర్తించిన పనుల్లో పంటకాలువలు, చెరువుల్లో పూడిక తీత, కంపోస్టు, ఎరువులు, ఇంకుడు గుంతలు తదితర పనులు చేపడతారన్నారు. గతంలో వందరోజుల పనులే కల్పించేవారని, నూతన చట్టం ప్రకారం కుటుంబానికి 125 రోజులు పని కల్పిస్తారన్నారు.

యూనివర్సిటీ పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి జీబీఆర్ విద్యాసంస్థల మైదానంలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు గురువారం ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన డిగ్రీ, పీజీ చదువుతున్న 80 మంది క్రీడాకారులు హాజరయ్యారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 16మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపిక ప్రక్రియను యూనివర్సిటీ పర్యవేక్షకుడిగా, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.బి.రామగోపాల్ పర్యవేక్షించగా సెలక్షన్ కమిటీ సభ్యులుగా గోపన్నపాలెం కళాశాల ప్రిన్సిపాల్ పోలిరెడ్డి, యూనివర్సిటీ కోచ్ సీహెచ్‌వీ సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.ఎన్.పి.అబ్బాయిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

తరగతి గదుల నిర్మాణ పనులు ప్రారంభం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 12 తరగతి గదుల నిర్మాణానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ పేద, గ్రామీణ విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలే ఆధారమన్నారు. కళశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం, జి.శరత్‌బాబు, వై.స్వర్ణశ్రీ, పి.వి.బి. సంజీవరావు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు ఉంటాయని తెలిపారు.

★ గొల్లపుంత టిడ్కో కాలనీలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అక్కడ నివాసం ఉండే మహిళలకు ముగ్గులు, మ్యూజికల్ ఛైర్స్ వంటి పోటీలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు మత్సా నాగు, మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు, టిడ్కో ఈఈ వివేక్, సీఎల్‌టీసీ బిందుమాధవి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గు వేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

గాలిపటాలతో చిన్నారులు

పాఠశాలల్లో: జవహర్‌లాల్ మున్సిపల్ పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా హరిదాసు వేషధారణ, సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు అలరించారు. ఎంఈవో రామచంద్రరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఇందిర తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు హెచ్.ఎం ముంగర వెంకట్రాజు ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు.

అంగర: కపిలేశ్వరపురం మండలం వల్లూరులోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. భోగి మంటలు వేసి, హరిదాసు వేషధారణలో విద్యార్థులు సందడి చేశారు. ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకట శ్రీధర్ బొమ్మల కొలువును ప్రారంభించారు.

విద్యార్థులు వివేకానంద బోధనలు ఆచరించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం ప్రిన్సిపల్ పి.త్రినాథ రాజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ డాక్టర్ కె.వి.రమణ, కోశాధికారి జి.మహాలక్ష్మీ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వివేకానంద బోధనలు అనుసరణీయమని, విద్యార్థులు వాటిని ఆచరించాలన్నారు. వివేకానంద ఉపన్యాసాల ద్వారా విశ్వవ్యాప్తంగా చైతన్యం తెచ్చారన్నారు. యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శివరామకృష్ణ, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు బళ్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

బిక్కవోలు: స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. అర్చకులు రాఘవ హర్షవర్ధన్, రాఘవ రామ్, వంశీల ఆధ్వర్యంలో లక్ష తులసి, కల్యాణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం ఈవో ఆకెళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బాబా మందిరంలో ప్రత్యేక పూజలు..

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జడ్.మేడపాడు వంతెన వద్ద ప్రసిద్ధి చెందిన శ్రీ శిర్డీ సాయి బాబా మందిరంలో గురువారం ఆలయ అర్చకుడు నండూరి నాగబాబు ఆధ్వర్యంలో బాబా వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



(c) eenadu

ఈనాడు కర్ణాటక

అమెరికా దాష్టీకం ఇంకెన్నాళ్లు?

వెనెజువెలాపై అమెరికా తక్షణమే దాడులు ఆపాలని సీపీఎం దాని అనుబంధ సంఘాల కార్యకర్తలు నిరసన స్వరం పెంచారు. బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో గురువారం వారంతా బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ అమెరికా దాష్టీకాన్ని ప్రపంచం సహించబోదని హెచ్చరించారు. -న్యూస్‌టుడే, బెంగళూరు

డీకేతో చర్చలు: భారతీయ వైమానిక విభాగ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణస్వామినాథన్ గురువారం బెంగళూరులోని విధానసౌధలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమారను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మంత్రులు మునియప్ప, బోసురాజు, వెంకటేశ్, బీడీఏ కమిషనర్ మణివణ్ణన్ తదితరులు పాల్గొన్నారు. **(న్యూస్‌టుడే, యశ్వంతపుర)**

సక్రమ భాగ్యం.. విస్తరణ పథం

● వీబీజీ రామ్ జీ చట్టంపై పోరాటం ● మంత్రివర్గ సమావేశంలో తీర్మానాలు

ఈనాడు, బెంగళూరు : నగర ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం మరో 'భాగ్య'ను అందించనుంది. తెలిసో తెలియకో కర్ణాటక పట్టణ ప్రణాళిక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన అక్రమ కట్టడాలు ఇకపై చట్టపరంగా సక్రమ కట్టడాలుగా మారతాయి. బెంగళూరు నగర ప్రజలకు ఒకప్పుడు ఈ సదుపాయం కల్పించగా పెద్ద ఎత్తున ఆక్షేపణ, ఆరోపణలు వెల్లువెత్తినా కోర్టుల్లో ఈ ఫిర్యాదులేవీ నిలబడలేదు. తప్పు చేసిన వారి నుంచి జరిమానా విధిస్తే అది చట్టపరంగా సరైనట్లేనని సమర్థించుకున్న సర్కారు.. ఈసారి అదే తరహా సదుపాయాన్ని కల్పించాలని నిర్ణయించింది. గురువారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు తీసుకున్న నిర్ణయాలిలా ఉన్నాయి.

నగర ప్రాంతాల్లోనూ ఇక అక్రమ కట్టడాల సక్రమానికి చర్యలు

ఆస్తులకు 'ఏ'ఖాతా

కర్ణాటకలోని నగర స్థానిక సంస్థల పరిధిలో పది లక్షల 'బి' ఖాతా ఆస్తులుండగా, వీటికి 'ఏ' ఖాతా భాగ్యాన్ని కల్పిస్తారు. 'బీ' ఖాతా పొందిన స్థలాలు, లేఅవుట్‌లు, ప్లాట్‌లకు నిబంధనలకు అనుగుణంగా వంద రోజుల వ్యవధిలో 'ఏ' ఖాతా ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తారు. ఇందులో నగర, గ్రామీణ ప్రణాళిక, కర్ణాటక పురసభ, నగర ప్రణాళిక చట్టాల నిబంధనలు వర్తించగా, ఈ చట్టాల ప్రకారం ఉల్లంఘించి 2024 సెప్టెంబరు 10లోగా విక్రయించిన, లేదా నిర్మించిన కట్టడాలకు మాత్రమే ఖాతా భాగ్యం షరతులు వర్తిస్తాయి. బెంగళూరుతో పాటు మైసూరు, మంగళూరు, బెళగావి నగరాల స్థానిక సంస్థలు కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిధిలో 2025 నవంబరు 1నుంచి అమలయ్యేలా నిర్ణీత రుసుము చెల్లించి 'ఏ' ఖాతాలు పొందే వీలుంది. అక్రమ, అనధికారిక అభివృద్ధి, పౌర స్నేహి సంస్కరణల అమలుతో పాటు నగర స్థానిక సంస్థల్లోనూ లేఅవుట్ల అభివృద్ధికి అవకాశం కల్పించటం, ఆర్థిక వనరుల సృష్టికి ఈ సదుపాయం ఉపయోగపడనుందని సర్కారు ప్రకటించింది.

కేరళ తీరు.. దారుణం

ఈనాడు, బెంగళూరు: కేరళ ప్రభుత్వం పాఠశాలల్లో మాతృభాషను తప్పనిసరి చేస్తూ మలయాళాన్ని ప్రథమ భాషగా బోధించే చట్టాన్ని తేవటంపై కర్ణాటక సర్కారు మండిపడింది. ఈ మేరకు కేరళ ముఖ్యమంత్రి పిణరయి విజయన్‌కు లేఖ రాయాలని ముఖ్యమంత్రి తీర్మానించారు. కేరళ, కర్ణాటక సరిహద్దులోని కాసరగోడుతో పాటు అక్కడి కన్నడ పాఠశాలల్లో చదివే కన్నడిగులకు ఈ చట్టం పిడుగులా మారనుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. భౌగోళికంగా కాసరగోడు కేరళలో ఉన్నా మానసికంగా, విద్య, సామాజిక, సంస్కృతుల ప్రకారం వీరంతా కర్ణాటకవాసులే. ప్రాంతీయ భాషలను పరిరక్షించాల్సిన బాధ్యత రాజ్యాంగం ప్రకారం ప్రతి ప్రభుత్వంపై ఉంది. అల్ప సంఖ్యాక భాషలను రక్షించాల్సిన రాష్ట్రాలు వీటిని ఉల్లంఘించటం సరికాదంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మంత్రివర్గ సమావేశంలోనూ కేరళ చట్టంపై ఖండిస్తూ తీర్మానం చేశారు.

ఉపాధికి పోరాటం

స్థానిక సంస్థలకు ఆర్థిక వనరుల సృష్టి, పేదలకు ఇంటి వద్దనే ఉపాధి, దేశవ్యాప్తంగా 28 కోట్ల దళితులు, 15 కోట్ల కార్మికులకు వంద రోజుల ఉపాధిని కల్పించే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునఃప్రతిష్ఠాపన చేసేందుకు సుప్రీంకోర్టులో న్యాయపోరాటానికి సిద్ధమని సర్కారు ప్రకటించింది. కొన్ని స్థానిక సంస్థలు కోర్టులో ఫిర్యాదు చేసేందుకు సిద్ధం కాగా రాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి రాష్ట్రం తరఫున వాదించేందుకు సిద్ధంగా ఉండాలని సర్కారు తీర్మానించింది. వీబీజీ రామ్ జీ చట్టం వల్ల ఎదురయ్యే నష్టాలపై త్వరలో ప్రత్యేక విధానసభ సమావేశాలను కూడా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. గురువారం నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలోనూ ఈ చట్టంపై చర్చించి ఇదే తరహా తీర్మానం చేశారు.

మరిన్ని తీర్మానాలు

● కల్యాణ కర్ణాటకలో పాల వ్యాపారం, పశు సంవర్ధక వ్యాపారాన్ని వృద్ధి చేసేందుకు రూ.50 కోట్లతో కలబురగిలో కొత్త మెగా పాలడెయిరీ ఏర్పాటు చేస్తారు. రూ.10 కోట్లతో ఇదే ప్రాంతంలో ప్రాంతీయ సహకార సంఘం భవనం, కలబురగి విశ్వవిద్యాలయంలో జీటీటీసీ కేంద్రాన్ని మల్టీపర్పస్ స్కిల్ డెవలప్‌మెంట్ ఉన్నతీకరణకు రూ.66 కోట్లు కేటాయిస్తారు. ఈ పనులకు కల్యాణ కర్ణాటక ప్రాంతీయ మండలి నిధులను వినియోగించాలని తీర్మానించారు. ● పీఎం ఏబీహెచ్ఐఎం పథకంలో భాగంగా రూ.127.40 కోట్లతో గ్రామీణ ఆరోగ్య శ్వాస్థ్య కేంద్రాల స్థాపనకు ఆమోదం తెలిపారు.● రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగారశిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో సత్ప్రవర్తన కారణంగా 33 మందికి విడుదల భాగ్యం కల్పిస్తారు.● మైసూరులో పట్టు పరిశ్రమకు అనుకూలంగా నాబార్డ్ నిధులతో పట్టు గూళ్ల మార్కెట్, కర్ణాటక హోంగార్డ్ సంక్షేమ బిల్లు, చామరాజనగర, దక్షిణ కన్నడ బంట్వాళ, హళియాళ పట్టణాల్లో తాగునీటి వ్యవస్థల కోసం రూ.37కోట్ల నిధులు మంజూరు చేయాలని సర్కారు తీర్మానించింది.

శిరూరు మఠం (ఎడమ), వేదవర్ధన తీర్థ (కుడి)

కృష్ణ మఠానికి వేదవర్ధన ఆగమనం

ఉడుపి, న్యూస్‌టుడే : ఉడుపి శ్రీకృష్ణ మఠం నిర్వహణ బాధ్యత రానున్న రెండేళ్ల పాటు శిరూరు మఠం నిర్వహించనుంది. మఠాధిపతి వేదవర్ధన తీర్థ ఈ నెల 18న మఠాధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటికే దేశ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం మధ్యాహ్నం కడియాళి మార్గంలో ఉడుపికి చేరుకుంటారని పర్యాయ స్వాగత సమితి అధ్యక్షుడు యశపాల్ సువర్ణ తెలిపారు. పురప్రవేశం అనంతరం శోభాయాత్ర నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. శోభాయాత్రలో దర్శనీయ శకటాలు, వేద ప్రదర్శనలతో పాటు, స్థానిక భక్తులు ఐదు వేల మంది పాల్గొంటారని చెప్పారు. నేటి నుంచి ఈ నెల 17 వరకు నిత్యం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి ప్రసంగ కార్యక్రమాలు ఉంటాయని ఆయన వివరించారు. మఠంలో వేడుకలకు సర్కారు తరఫున అన్ని రకాల సహకారం అందిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ వెల్లడించారు. పర్యాయ ఉత్సవాల నేపథ్యంలో రూ.6 కోట్లతో కనీస సౌకర్యాలను మెరుగుపరుస్తామని హామీనిచ్చారు. ఈ అంశంపై జిల్లాధికారికి ఆమె స్పష్టమైన సూచనలు చేశారు. ఉడుపి స్థాయికి తగినట్లు వేడుకలు చక్కగా నిర్వహించాలనేది సర్కారు ఆలోచనగా అధికారులు వివరించారు. సమయం తక్కువగా ఉండటంతో రాత్రింబగళ్లు పనులు చేపట్టాలన్నారు. కదలివచ్చే పర్యాటకులకు ఏ కొరతా రాకుండా వసతులు కల్పించాలని మంత్రి ఆదేశించారు.

చక్కెర పరిశ్రమలో మరణమృదంగం

ఏడుకు చేరిన మృతుల సంఖ్య

బెళగావి, న్యూస్‌టుడే : బైలహొంగల శివార్లలోని మరకుంబి గ్రామంలోని ఇనాందార్ చక్కెర పరిశ్రమలో బుధవారం సంభవించిన ప్రమాదంలో గాయపడిన మరో నలుగురు చికిత్స పొందుతూ గురువారం మరణించారు. దీంతో మృతుల సంఖ్య ఏడుకు చేరుకుంది. పేలుడు సంభవించినప్పుడు వేడి మొలాసిస్ మీద పడి అక్షయ్ తోపడె, దీపక్ మునవళ్లి, సుదర్శన్ బనోశి అనే వారు మరణించారు. చికిత్స పొందుతూ అరవళ్లి నివాసులు మంజునాథ మడివాళ్లప్ప కాజగార, గోకాక తాలూకా గోడచినమల్కి నివాసి భరతేశ్ సారవాడి, అథణి తాలూకా తెరదాళ నివాసి మంజునాథ తెరదాళ, బాగలకోటె జిల్లా మరెగుద్ది గ్రామానికి చెందిన గురుపాదప్ప తమ్మన్నవర్ అనే శ్రమజీవులు గురువారం సాయంత్రం మరణించారు. పరిశ్రమ యజమాని విక్రం ఇనాందార్, ఇతర యాజమాన్య ప్రతినిధులపై బైలహొంగల ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బండిగెరెలో సామాజిక బహిష్కారం?

చామరాజనగర, న్యూస్‌టుడే : తన కుమార్తె మరో కులానికి చెందిన యువకుడ్ని వివాహం చేసుకుందని తమ గ్రామ పెద్దలను తమకు సామాజిక బహిష్కార శిక్షను విధించారని బండిగెరె గ్రామానికి చెందిన కృష్ణరాజ అనే వ్యక్తి ఆక్రోశించారు. తన కుమార్తె 2023లో దళిత కుటుంబానికి చెందిన ఒక యువకుడ్ని ప్రేమించి వివాహం చేసుకుంది. మూడు నెలలకే అతను చనిపోయాడు. కుమార్తె ఒంటరిదైందని, ఇటీవలే ఆమెను ఇంటికి తీసుకువచ్చారు. గ్రామానికి రూ.5 లక్షలు పరిహారాన్ని చెల్లించాలని లేకపోతే కుటుంబం మొత్తాన్ని సామాజికంగా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఆయన ఫిర్యాదుతో జిల్లా పాలన యంత్రాంగం బండిగెరె గ్రామంలో పరిస్థితులను సమీక్షిస్తామని ప్రకటించింది.

కోడలి వేధింపులతో అత్త ఆత్మహత్య

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కోడలు పెట్టే వేధింపులు తట్టుకోలేక తుమకూరు జిల్లా గుబ్బి తాలూకా కారెకుర్చి గ్రామానికి చెందిన భ్రమరాంబిక (60) అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అత్త తనను వేధిస్తోందని, వేరు కాపురం పెట్టుకుంటామని కోడలు కావ్యశ్రీ చుట్టుపక్కల వారికి చెబుతూ వస్తోంది. ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ రెండు పొయ్యిలు వెలిగేవి. తన కుమారుడ్ని ఆమె బెంగళూరుకు తీసుకువెళ్లి కాపురం పెడితే ఒంటరిని అవుతానన్న భయంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని అనుమానిస్తున్నారు. చేళూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కలబురగిలో బాంబు భయం

కలబురగి, న్యూస్‌టుడే : గుర్తు తెలియని వ్యక్తులు ఆయా ప్రదేశాల్లో బాంబులు పెట్టామని బెదిరించడంతో కలబురగి నగరంలో అప్రమత్తత ప్రకటించారు. విమానాశ్రయం, బుద్ధ విహార, హైకోర్టు పీఠం, జిల్లా కోర్టు ఆవరణ, ప్రధాన బస్టాండ్, రైల్వేస్టేషన్లలో సోదాలు నిర్వహించారు. బాంబు నిష్క్రియ దళం, శ్వానదళం సిబ్బందితో సోదాలు చేపట్టారు. ధార్వాడ హైకోర్టు పీఠం, బాగలకోటె న్యాయస్థానంతో పాటు, ఇతర పీఠాలు, కోర్టులకు ఆత్మాహుతి దళాలు ఆర్‌డీఎక్స్‌తో వస్తున్నాయని వచ్చిన ఈ-మెయిల్స్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ సోదాలు నిర్వహించామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

దావణగెరె బరిలో అల్పసంఖ్యాక అభ్యర్థి?

దావణగెరె, న్యూస్‌టుడే : సీనియరు నేత శామనూరు శివశంకరప్ప మృతితో ఖాళీ అయిన దావణగెరె దక్షిణ నియోజకవర్గం, ఎంవై మేటి మరణంతో ఖాళీ అయిన బాగలకోటె నియోజకవర్గాలకు ఏప్రిల్‌లో ఉప ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. దావణగెరె టికెట్‌ను ఓ ముస్లిం నాయకుడికి ఇచ్చే దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం యోచిస్తోంది. గత ఎన్నికల్లో శివశంకరప్ప కాకుండా మరో ఐదుగురు టికెట్ కోసం పోటీపడ్డారు. ఈ నియోజకవర్గంలో 80 వేల ముస్లిం ఓట్లు ఉన్నాయి. తమ సముదాయం అభ్యర్థికే టికెట్ ఇవ్వాలని పార్టీ నేతలపై ఇప్పటి నుంచే ముస్లిం నేతలు ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించారు.

కమల-దళ విలీనం తథ్యం: డీకే

జనతాదళ్ నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న డీకే శివకుమార్..

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి నేతృత్వంలో ఉన్న జనతాదళ్ త్వరలో భాజపాలో విలీనమయ్యే అవకాశాలున్నాయని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ జోస్యం చెప్పారు. బెంగళూరులోని కాంగ్రెస్‌భవన్‌లో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో చామరాజపేట నియోజకవర్గం దళ్ నేత గోవిందరాజ్, ఆయన అనుచరులను ఆయన కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి కుమారస్వామి మాటతీరు గమనిస్తే త్వరలో ఆ పార్టీ కమలదళంలో మిళితమై పోయినట్లేనన్నారు. అదే జరిగితే కాంగ్రెస్‌కు ఎంతో మేలన్నారు. రెండు పార్టీల మధ్య పోరాటానికే కర్ణాటక వేదికగా మారుతుందన్నారు. విలీన ప్రక్రియ క్రమంలో దళ్‌లోని చాలామంది సొంత నిర్ణయాలు తీసుకుంటారని అభిప్రాయపడ్డారు. బెంగళూరు పరిధిలోని ఐదు నగర పాలికెల్లో కాంగ్రెస్ తరఫున ఎన్నికల్లో పోటీ చేసేందుకు 779 మంది దరఖాస్తులు చేసుకున్నారని, మరో రెండు రోజులు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పీయూష్ వ్యాఖ్యలపై మండిపాటు

బెంగళూరు (గ్రామీణం): దక్షిణాది రాష్ట్రాలు, అందులోనూ కన్నడిగులు తక్కువ స్థాయి ఆలోచనలు చేస్తున్నారని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ వ్యాఖ్యలు చేయడం వివాదాన్ని రేపింది. 'మా పన్ను.. మా హక్కు' పేరిట కన్నడిగులు ప్రారంభించిన ఆందోళన సరికాదని ట్వీట్‌లో వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం నుంచి వెళుతున్న పన్ను మొత్తంలో తక్కువ శాతాన్ని మాత్రమే కేంద్రం కేటాయిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. దీనిపై కర్ణాటక కాంగ్రెస్ సామాజిక మాధ్యమంలో ప్రారంభించిన జాగృతికి కన్నడిగుల నుంచి చక్కని స్పందన లభిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పియూష్ గోయల్ పై వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలను అధికార పార్టీ నేతలు, కన్నడ సంఘాల ప్రతినిధులు ఖండించారు.

ఠాణాలోనే కడతేరిన రక్షకుడు

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గ పశ్చిమ ట్రాఫిక్ ఠాణాలో పని చేస్తున్న మహ్మద్ జక్రియా (55) ఠాణాలోనే బుధవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రైవేటు బస్టాండ్ సమీపంలోని ఠాణాలో ఆయన బుధవారం రాత్రి విధులు నిర్వహించారు. నెల రోజులుగా సెలవులో ఉన్న జక్రియా సోమవారమే విధులకు హాజరయ్యారు. సహ సిబ్బంది నాసిర్ అహ్మద్ తనను అవమానిస్తున్నారని ఆరోపిస్తూ అతను రాసిన లేఖను జప్తు చేసుకున్నారు. దొడ్డపేట ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

మండ్య, న్యూస్‌టుడే : మద్దూరు న్యాయస్థానంలో విధులు నిర్వహిస్తున్న రమేశ్ అనే కానిస్టేబుల్ విశ్రాంతి గృహంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గత రెండు రోజులుగా తన భర్త ఇంటికి రావడం లేదని రమేశ్ భార్య పుష్పలత ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టగా మృతదేహం లభించింది. తాము ఉంటున్న వసతి గృహాల వద్ద మహేశ్ అనే కానిస్టేబుల్ తమను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసినా, పోలీసులు స్పందించలేని బాధితుడు రాసిపెట్టిన లేఖను మద్దూరు ఠాణా పోలీసులు జప్తు చేసుకున్నారు.

హుబ్బళ్లి పోలీసులకు సంకటం

బాధితురాలికి మద్దతుగా భాజపా కార్యకర్తల ఆందోళన

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : భాజపా మహిళా కార్యకర్తను వివస్త్రను చేసి కొట్టిన కేసులో కాంగ్రెస్ కార్పొరేటర్ సువర్ణ కలకుంట్ల, డేవిడ్ అనే కార్యకర్తతో కలిసి తొమ్మిది మందిపై కేశవాపుర ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరి ఫిర్యాదుతోనే తన సోదరిని పోలీసులు ఠాణాకు తీసుకువెళ్లి, వివస్త్రను చేసి కొట్టారని ఒక బాధితుని ఫిర్యాదుతో వీరిపై కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి జాతీయ మహిళా కమిషన్ స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుంది. ఆమెను వివస్త్రను చేసి దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీంకు కమిషన్ అధ్యక్షురాలు విజయ రహాత్కర్ లేఖ రాశారు. వీడియో సాక్ష్యాలు, బాధితురాలి వాంగ్మూలం, ఘటన పూర్వాపరాల విచారణతో పాటు ఆమెకు మానసికంగా ధైర్యం చెబుతూ, వైద్య చికిత్స చేయిస్తున్న వివరాలను తమకు ఐదు రోజుల్లోగా తెలియజేయాలని ఆ లేఖలో ఆమె సూచించారు. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు తాము పోరాటం చేస్తామని భాజపా నాయకులు ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

సువర్ణ ఆసుపత్రిపాలు

భాజపా మహిళా కార్యకర్త సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుతో కాంగ్రెస్ కార్పొరేటర్ సువర్ణ కల్లకుంట్లను అరెస్టు చేసేందుకు కేశవాపుర ఠాణా పోలీసులు గురువారం సాయంత్రం ప్రయత్నించారు. హుబ్బళ్లి శివార్లలోని నివాసంలో ఆమెను అదుపులోకి తీసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. వెంటనే చికిత్స కోసం కిమ్స్‌లో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆమె కోలుకున్నారు. పూర్తిగా కోలుకున్న అనంతరం సువర్ణను అదుపునకు తీసుకుని విచారిస్తామని నగర పోలీసు కమిషనర్ శశికుమార్ తెలిపారు.

సామాజిక వేదికపై అడ్డగోలు ప్రచారం

మంగళూరు, న్యూస్‌టుడే : ఆయన పేరున్న మంచి నాయకుడు. ప్రజలకు బాగానే సేవ చేస్తున్న క్రమంలో.. దళిత సముదాయానికి చెందిన భాజపా ఎమ్మెల్యే భాగీరథి మురుళ్య మరణించారని, సామాజిక మాధ్యమంలో నకిలీ, శ్రద్ధాంజలి చిత్రాలు పోస్టు చేసిన సందేశ్ అలియాస్ సీతారామపై బంట్వాళ గ్రామీణ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. భాజపాను బ్లూజేపీ అంటూ తన పోస్టులో సందేశ్ అక్కసు వెళ్లగక్కాడు. దళితులు, అణగారిన వర్గాల సమస్యలను పరిష్కరించకుండానే ఎమ్మెల్యే కన్నుమూశారని నిందితుడు పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. పరారీలో ఉన్న నిందితుని కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

విమానమెక్కేశాం.. హస్తిన చుట్టొస్తాం

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: విమాన ప్రయాణం చేయాలని ఆశించే కోట్ల మంది ప్రజల జీవిత కాలంలో ఆ ఆశ నెరవేరడం సులభమైన విషయమేమి కాదు. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేదలు, వెనుకబడిన వర్గాలు, దిగువ మధ్యతరగతి పిల్లలకు ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు వెళ్లి రావడమే ఎంతో సంభ్రమాన్ని కలిగిస్తుంది. అలాంటిది ఒక కుగ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కొత్త దిల్లీని చూడటానికి విమాన ప్రయాణం చేయడం, కేంద్ర మంత్రిని కలవడం, వారి ఇంట్లో ఉపాహారం తీసుకోవడం, పార్లమెంటు, సుప్రీం కోర్టు తదితరాలను చూసి రావడం జీవితాంతం గుర్తుంచుకునే అనుభవమే. ఈ ఆశ నెరవేరింది చెళ్లకెర తాలూకా గొర్లత్తు గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకే. చెళ్లకెర తాలూకా గొర్లత్తు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిజలింగప్ప చొరవతో ఆ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు కొత్త దిల్లీకి పర్యటనకు విమానంలో బయలుదేరారు. బుధవారం బెంగళూరు నుంచి విమానం ఎక్కిన విద్యార్థులు సాయంత్రం కొత్త దిల్లీ చేరుకొన్నారు. ఐఏఎస్ అధికారి కృపాకర్ చొరవతో అక్కడ కొత్త దిల్లీ కర్ణాటక సంఘం ప్రాంగణంలో రెండు రోజుల వసతికి ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల పాటు దిల్లీ నగరంలో పర్యటించడానికి దర్శనీయ స్థలాలను తిలకించడానికి కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి బస్సు సదుపాయం కల్పించారు. గురువారం ఉదయం పిల్లలందరూ మంత్రి కుమారస్వామి నివాసానికి చేరుకొని అక్కడే అల్పాహారం తీసుకొన్నారు. విద్యార్థులను కుమార అభినందించారు. అనంతరం పార్లమెంటు, సుప్రీంకోర్టు, రాష్ట్రపతి భవనం, జంతర్‌మంతర్, అక్షరధామ, ఇండియాగేటు, కుతుబ్‌మీనార్ తదితర ప్రసిద్ధి చెందిన పర్యాటక స్థలాలను చూసేందుకు బయలుదేరారు. వీరికి స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తాలూకా జేడీఎస్ నేత రవీశ్‌కుమార్ తదితరులు సహకరించారు. శుక్రవారం వారందరూ విమానంలో తిరిగి ప్రయాణమై సొంతూళ్లకు చేరుకొంటారు.

విద్యార్థినికి ప్రశస్తి పత్రాన్ని అందజేస్తున్న కేంద్ర మంత్రి కుమారస్వామి

కొత్త దిల్లీకి బయలుదేరే ముందు విమానం వద్ద విద్యార్థులు

జూనియర్ వీరప్పన్‌కు కటకటాలు

గోవింద

చామరాజనగర, న్యూస్‌టుడే : మలెమహదేశ్వర బెట్ట పరిధి పచ్చెదొడ్డి గ్రామ సమీపంలో గత ఏడాది అక్టోబరు 3న పులిని హత్య చేసి, పరారీలో ఉన్న ప్రముఖ నిందితుడు గోవింద అలియాస్ మరి వీరప్పన్ అలియాస్ జూనియర్ వీరప్పన్‌ను పోలీసుల సహకారంతో అటవీశాఖ అధికారులు బంధించారు. ఘటన అనంతరం నిందితుడు పోలీసులకు దొరక్కుండా పరారయ్యాడు. మైసూరులోని న్యాయస్థానం ముందు లొంగిపోయేందుకు వస్తున్నాడని తెలుసుకుని సిబ్బంది కాపుకాశారు. వారిని చూసి కాలికి బుద్ధి చెప్పిన గోవింద రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. కదులుతున్న రైలు ఎక్కి పరారయ్యేందుకు ప్రయత్నిస్తున్న అతన్ని గురువారం చాకచక్యంగా బంధించారు.

అక్రమ వలసదారుల ఆటకట్టు

రామనగర, న్యూస్‌టుడే : కనకపుర మెయిన్ రోడ్డు పరిధి కగ్గలిపుర ఠాణా సమీపంలో అక్రమంగా ఉంటున్న 18 మందిని పోలీసులు పట్టుకున్నారు. వీరిలో నలుగురు పురుషులు, నలుగురు మహిళలు. మిగిలిన వారంతా బాలలు. దళారులకు తలా రూ.25 వేలు చెల్లించి బంగ్లాదేశ్ నుంచి దేశంలోకి చొరబడిన వీరు కొద్ది రోజులు జమ్ములో ఉన్నారు. రెండేళ్ల కిందట బెంగళూరుకు వచ్చారని దర్యాప్తులో గుర్తించారు.

12న పీఎస్ఎల్‌వీ- సీ62 ప్రయోగం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ఈ నెల 12న పీఎస్ఎల్‌వీ-సీ62ను ప్రయోగిస్తున్నామని ఇస్రో అధికారులు వెల్లడించారు. ఈ మిషన్ ప్రాథమిక పేలోడ్ ఈఓఎస్-ఎన్1 కాగా, ఇది రక్షణ శాఖ పరిశోధన, అభివృద్ధి (డీఆర్‌డీఓ) అవసరాల కోసం నిర్మించిన ఒక ఇమేజింగ్ ఉపగ్రహమని అధికారులు వెల్లడించారు. ఆ రోజు ఉదయం 1.17కు సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగిస్తున్నామని ఇస్రో తన ఎక్స్‌కార్ట్ ఖాతాలో ట్వీట్ చేసింది. స్పానిష్ ఆధారిత అంకుర పరిశ్రమ అభివృద్ధి చేసిన కెస్ట్రెల్ ఇనీషియల్ డెమాన్‌స్ట్రేటర్ అనే చిన్న ప్రోబ్ పరికరాన్ని వాహకనౌక తీసుకువెళుతుంది. ఇది పీఎస్-4 దశకు అనుసంధానమై ఉంటుందని అధికారులు తెలిపారు. భారత్, మారిషస్, లక్సెంబర్గ్, యూఏఈ, సింగపూర్, ఐరోపా, అమెరికాకు చెందిన అంకుర పరిశ్రమలు, పరిశోధన సంస్థల నుంచి వచ్చిన మరో 17 వాణిజ్య పేలోడ్‌లను కూడా ఈ ప్రయోగంలో పంపిస్తున్నామని ఇస్రో పేర్కొంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

గనినాడు గుండెల్లో వైషమ్యాల అలజడి

☛ పాత రిపబ్లిక్ రోజులు తలపించే ఉద్రిక్తతలు ☛ పెరిగిన ప్రైవేట్ అంగరక్షకుల సంస్కృతి

ఘర్షణ, అల్లర్ల నియంత్రణ కోసం గాల్లోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు

బళ్లారి, న్యూస్‌టుడే: సమృద్ధిగా లోహాలు లభ్యమయ్యే ప్రాంతం బళ్లారి.. 'గనినాడు'గా పేరొంది ఆర్థికంగా, ఇటు రాజకీయంగా జాతీయ స్థాయిని ఆకర్షించిన బళ్లారి నగరంలో ఇటీవల పరిస్థితులు అదుపు తప్పుతున్నాయని కొన్ని ఘటనలు చెబుతున్నాయి.. గతంలో చోటుచేసుకున్న దౌర్జన్యాలు, భయాందోళనలు జనవరి 1న చెలరేగిన ఆకస్మిక హింసతో ఒక యువ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రాణాలు కోల్పోవడంతో ఒక్కసారిగా గుర్తుకొచ్చాయి. ఈ ఘటన 18 ఏళ్ల నాటి 'రిపబ్లిక్ ఆఫ్ బళ్లారి' అనే చీకటి చరిత్రకు ఒక మచ్చ లాంటిదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మహర్షి వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్లు కట్టే అంశంపై ప్రారంభమైన వివాదం కొద్దిసేపటికే హింసాత్మకంగా మారింది. రాళ్ల దాడి, కాల్పులు శాంతిభద్రతలకు విచ్ఛిన్నానికి దారితీశాయి. ప్రస్తుతం సంఘటన రాజకీయ అధికారం, అక్రమార్జన, అక్రమ సంపద ప్రదర్శన కలిసి బళ్లారిని రిపబ్లిక్‌గా మార్చాలనే కుట్రకోణం దాగుందనే అభిప్రాయం సామాన్యుల్లో వ్యక్తమవుతోంది.

పోలీసుల వైఫల్యాలు

ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, బళ్లారి నగర కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్‌రెడ్డి మధ్య జరిగిన ఘర్షణ అదుపు తప్పింది. ఇది నిఘా వర్గాలు, పోలీసు శాఖ వైఫల్యంపై ప్రజల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ ఘటనకు కొన్ని గంటల ముందే ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పవన్ నెజ్జూర్ సస్పెన్షన్‌కు గురవడం విస్మయానికి గురిచేసింది. పోలీస్ అధికారి ఘర్షణ ప్రారంభంలోనే అడ్డుకునే అవకాశం ఉన్నా ఆలస్యం చేశారనే విమర్శలూ లేకపోలేదు. ఎస్పీతో పాటు ఉన్నతాధికారి ఐజీపీ వర్తికా కటియార్ యంత్రాంగాన్ని సమన్వయపరచడంలో విఫలమయ్యారనే నివేదిక ఆధారంగానే రాత్రిరాత్రే ఐజీపీపైనా ప్రభుత్వం బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్థానికంగా ప్రజాప్రతినిధులు సలహాలు తీసుకోకుండా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జిల్లాలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి నూతన ఐజీపీ, ఎస్పీలను నియమించారు.

మైనింగ్‌తో చోటా నేతల హల్‌చల్

బళ్లారి జిల్లాలో 2004 నుంచి మైనింగ్‌కు దేశ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ రావడంతో ఏమీలేని చోటామోటా నాయకులు నేడు ఆర్థికంగా బలపడ్డారు. అనంతరం భద్రత కంటే వ్యక్తిగత ప్రతిష్ఠ కోసం ప్రైవేట్ అంగరక్షకుల సంస్కృతి పుట్టుకొచ్చింది. కొంత మంది గనుల యజమానులు, స్థిరాస్తి వ్యాపారులు, ప్రజాప్రతినిధులు సైతం అంగరక్షకులు, బౌన్సర్లను పెట్టుకుంటున్నారు. 2004 నుంచి 2011కు ఈ సంస్కృతి ఎక్కువగా ఉండేది. నేడు కొద్దిగా తగ్గినా...మద్దతుదారులు కూడా దీన్ని అనుసరిస్తున్నారు. జనవరి 1న ఇరుపార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ సందర్భంగా ప్రైవేట్ అంగరక్షకుడు జరిపిన కాల్పులు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో ప్రైవేట్ వ్యక్తులు కలిగి ఉన్న తుపాకీ లైసెన్స్‌లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే వారి వద్ద ఉన్న తుపాకులను స్వాధీనం చేసుకుని అనుమతులను తనిఖీ చేస్తున్నారు.

కాల్పులను తప్పించుకునేందుకు పరుగు తీస్తున్న రాజశేఖర్

అక్కడే వివాదానికి ఆజ్యం

ఇనుప గనుల లీజుదారుడు, గంగావతి భాజపా ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి నివాసం ముందు బ్యానర్లు ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ప్రయత్నానికి ఎమ్మెల్యే మద్దతుదారుల నుంచి వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత ఘర్షణకు దారితీసింది. వాల్మీకి విగ్రహం ఆవిష్కరణ వెనుక ఎలాంటి ప్రాముఖ్యత లేదనేది పలువురి అభిప్రాయం. కల్యాణ కర్ణాటకలో అత్యధిక ఓటు బ్యాంకు ఉన్న వాల్మీకి సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని విగ్రహ రాజకీయాలు నడుస్తున్నాయనేది రాజకీయ పండితుల మదింపు. ఈ కోవలోనే బ్యానర్లు, ఫ్లెక్సీలతో తమ రాజకీయ ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నారనేది బహిరంగ రహస్యం.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఐజీపీ

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష

బళ్లారి, న్యూస్‌టుడే: జనవరి 1న కాంగ్రెస్ - భాజపా కార్యకర్తల మధ్య ఘర్షణ, అల్లర్లు, కాల్పుల్లో కాంగ్రెస్ కార్యకర్త మృతిచెందిన నేపథ్యంలో నగరంలో శాంతిభద్రతలు లోపించాయి. ఈ నేపథ్యంలో ఐజీపీగా బాధ్యతలు స్వీకరించిన డా.పి.ఎస్.హర్ష బాధ్య ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు, నగర డీఎస్పీ చంద్రకాంత్ నందారెడ్డితో కలిసి గురువారం గొడవ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఘర్షణకు గల కారణాలు, నేపథ్యం, తదితర అంశాలపై వివరాలు సేకరించారు. బ్యానర్ తొలగించిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు.

హాప్‌కామ్స్‌కు గడ్డురోజులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : సిబ్బంది కొరత, వినియోగదారుల నుంచి ఆదరణ లేకపోవడం, ఉపరితల వంతెనలు, మెట్రో రైలు వచ్చిన అనంతరం తమ దుకాణాల వద్దకు వినియోగదారులు రాకపోవడం తదితర కారణాలతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఉద్యానవన- వ్యవసాయోత్పత్తుల విక్రయ 'హాప్‌కామ్స్' దుకాణాలు మూతపడుతున్నాయి. నగర పరిధిలో 250 హాప్‌కామ్స్‌లో 1500 మంది సిబ్బంది ఉన్నారు. ఇప్పుడు ఈ సంఖ్య 300కు పడిపోయింది. ఉద్యానవనశాఖ నిర్వహణలోని హాప్‌కామ్స్ ప్రస్తుతం 134 దుకాణాలను మాత్రమే నిర్వహిస్తోంది. దళారులతో సంబంధం లేకుండా రైతుల నుంచి నేరుగా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి, వినియోగదారులకు తాజా కూరగాయలు, పండ్లు అందించే దిశలో హాప్‌కామ్స్ పని చేస్తున్నాయి. బెంగళూరు, బెంగళూరు గ్రామీణం, రామనగర (బెంగళూరు దక్షిణ)తో పాటు, కోలారు, చిక్కబళ్లాపుర జిల్లాలలోనూ హాప్‌కామ్స్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని చోట్ల తమ దుకాణాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉద్యానశాఖ అధికారులు తెలిపారు.

ఓర్నీ.. వేషాలు.. చేసేవి మోసాలు

నకిలీ క్లినిక్‌లను జప్తు చేసిన అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వైద్యవిద్య అభ్యసించకుండా రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై అధికారులు కొరడా ఝుళిపించారు. వారు నడుపుతున్న క్లినిక్‌లను జప్తు చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డా. యల్లా రమేష్‌బాబు తెలిపారు. ముందుగా అందిన సమాచారంతో డీసీ ఆదేశాలతో బళ్లారి నగరంలోని ముల్లంగి సంజీవప్ప వీధి, కోల్మిచౌక్ సమీపంలో బిశ్వాస్ అనే వ్యక్తి ఎలాంటి వైద్య డిగ్రీ లేకుండా తాను మొలల వ్యాధి వైద్యుడు అని చెప్పుకొని చికిత్స చేస్తున్నాడు. పలువురి ఫిర్యాదుల మేరకు దాడి చేసి క్లినిక్‌ను సీజ్ చేసినట్లు అధికారులు చెప్పారు. కుడతిని గ్రామంలో ఎం.డి.గౌస్ వైద్యుడిగా చెప్పుకొంటూ ప్రజలకు చికిత్స చేస్తున్నాడు. తమ సిబ్బంది దాడి చేసి క్లినిక్‌లో పత్రాలను పరిశీలించగా, ఎం.డి.గౌస్ కేవలం 10వ తరగతి చదువుకున్నట్లు గుర్తించామన్నారు. క్లినిక్‌లోని ఔషధాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. తాలూకా సిరివార గ్రామంలో డా.ప్రకాశ్ అనే వ్యక్తి బి.ఎ.ఎం.ఎస్. విద్యార్హత సాధించి కేపీఎంఈ నిబంధనలు ఉల్లంఘించడంతో క్లినిక్‌ను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నకిలీ వైద్యులతో చికిత్స చేయించుకోకుండా..సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుకుని చికిత్సతో పాటు ఔషధాలను పొందాలన్నారు. దాడుల్లో ఆరోగ్యశాఖాధికారులు డా.ఆర్.అబ్దుల్, ఆర్.సి.హెచ్.అధికారి డా.హనుమంతప్ప, ఆరోగ్యశాఖాధికారి గోపాల్, మనోహర్ పాల్గొన్నారు.

సిరివార గ్రామంలో నిర్వహిస్తున్న క్లినిక్ సీజ్ చేసిన వైద్యాధికారులు

మరో క్లినిక్‌ను సీజ్ చేసిన అధికారులు

ఫిబ్రవరి 4న మైలారీ భవిష్యవాణి

హొసపేటె, న్యూస్‌టుడే: ఉత్తర కర్ణాటక ప్రముఖ ధార్మిక క్షేత్రం హడగలి తాలూకా మైలారలో భవిష్యవాణి కార్యక్రమం ఫిబ్రవరి 4న జరుగుతుందని జిల్లా పాలనాధికారి కవితా ఎస్.మన్నికేరి తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. హడగలిలో ఏర్పాటు చేసిన జాతర మహోత్సవం సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 25 నుంచి మైలార లింగేశ్వర జాతర మహోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే భక్తులు మైలారా బాటపడతారని వివరించారు. తాలూకా యంత్రాంగం, జిల్లా పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. హడగలి ఎమ్మెల్యే కృష్ణానాయక్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

భయపెడుతున్న చలిపులి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో చలి పులి పౌరులకు వణుకు పుట్టిస్తోంది. బెంగళూరు, బెంగళూరు గ్రామీణం, బళ్లారి, చిక్కబళ్లాపుర, చిక్కమగళూరు, హాసన, రామనగర, చిత్రదుర్గ, దావణగెరె, కోలారు, విజయనగర, తుమకూరు, శివమొగ్గ జిల్లాల్లో ఈ వారం ప్రారంభం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

నూతన ఎస్పీ బాధ్యతల స్వీకరణ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లా నూతన పోలీస్ అధికారిగా డా. సుమన్ పెన్నేకర్ గురువారం ఉదయం ఇన్‌ఛార్జి ఎస్పీ రంజిత్ కుమార్ బండారు నుంచి బాధ్యతలు స్వీకరించారు. జనవరి 1న బళ్లారిలో జరిగిన ఘర్షణ, కాల్పుల్లో ఓ కాంగ్రెస్ కార్యకర్త మృతిచెందడంతో, శాంతిభద్రతల లోపం, ఘటనా స్థలానికి ఆలస్యంగా రావడం, విధి నిర్వహణలో లోపాలను గుర్తించి ఎస్పీ పవన్ నెజ్జూర్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 2వ తేదీ నుంచి చిత్రదుర్గం ఎస్పీ రంజిత్ కుమార్ బండారు బాధ్య ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎస్పీ ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా నేరుగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎస్పీగా డా. సుమన్ పెన్నేకర్‌ను నియమిస్తూ బుధవారం చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం బళ్లారికి చేరుకున్న డా.సుమన్ పెన్నేకర్‌కు మొదట బాధ్య ఎస్పీ రంజిత్ కుమార్ బండారు, ఏఎస్పీలు రవికుమార్, నవీన్‌కుమార్, డీఎస్పీలు చంద్రకాంత్ నందారెడ్డి, తిప్పేస్వామి, ప్రసాద్ గోఖులె, మహంతేష్, సీఐలు, ఎస్ఐలు స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి నేరుగా తన ఛాంబర్‌కు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఆలస్యం చేయకుండా బళ్లారి నగరంలో జనవరి 1న జరిగిన ఘటనపై పోలీస్ అధికారులతో సమాచారం తెలుసుకున్నారు. అనంతరం బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష, బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని గట్టిగా సూచించారు.

ఉత్తర్వులపై సంతకాలు చేస్తున్న ఎస్పీ డా.సుమన్ పెన్నేకం

నూతన ఎస్పీ డా.సుమన్ పెన్నేకర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న రంజిత్‌కుమార్ బండారు

ఆర్టీసీ బస్సు ఢీకొని తండ్రీ కుమార్తెల దుర్మరణం

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: గంగావతి - శ్రీరామనగర్ మార్గంలోని ఢణాపుర కూడలి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని తండ్రీ కుమార్తెలు దుర్మరణం చెందిన ఘటన గురువారం సాయంత్రం జరిగింది. ద్విచక్ర వాహనంపై ఖాజా సాబ్ (50) ఆయన కుమార్తె హసీనా (15) ఢణాపుర వెళ్తుండగా మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రీ కుమార్తెలు ఘటనా స్థలంలోనే అసువులు బాశారు. గంగావతి గ్రామీణ ఠాణాలో కేసు నమోదైంది.

బస్సు కిందే మృతి చెందిన బాలిక

ఖాజా సాబ్ మృతదేహం

వికసించేనా విజయనగర ప్రాభవం?

◆ హంపీ అభివృద్ధిపై చిగురిస్తున్న ఆశలు ◆ 15 రోజుల్లో ఇద్దరు కేంద్ర మంత్రుల పర్యటన


హంపీలో అధికారులతో చర్చలు జరుపుతున్న కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్

హొసపేటె, న్యూస్‌టుడే: పదిహేను రోజుల్లో కేంద్ర మంత్రులైన నిర్మలా సీతారామన్, గజేంద్రసింగ్ షెకావత్ హంపీలో పర్యటించడంతో విజయనగర అభివృద్ధిపై స్థానికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ డిసెంబరు మూడో వారంలో, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ జనవరి మొదటివారంలో హంపీలో పర్యటించారు. ఆర్థిక శాఖ మంత్రి సుమారు 120 మంది అధికారులను వెంటబెట్టుకుని కలియదిరగడంతో ఆరుబయలు పర్యాటక క్షేత్రం హంపీ అభివృద్ధికి పెద్దఎత్తున ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు అవగతమవుతోంది. తమ పర్యటనలో భాగంగా ఆమె రెండు సార్లు అధికారులతో విజయనగర అభివృద్ధిపై చర్చలు జరిపారు. అనంతరం పది రోజుల్లోనే కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హంపీ పర్యటనకు రావడం విశేషం. ఆయన కూడా విజయనగర వీధుల్లో కలియదిరిగి అభివృద్ధిపై సమాచారం సేకరించారు. హంపీలో ఉంటున్న పర్యాటక గైడ్లను కలిసి అభివృద్ధిపై వినతిపత్రాలు అందుకున్నారు. రెండుసార్లు కేంద్ర పురావస్తుశాఖ, హంపీ అభివృద్ధి ప్రాధికార అధికారులతో చర్చలు జరిపారు. ఇద్దరు మంత్రులూ ఒకే ఉద్దేశంతో హంపీ వచ్చినట్లు తెలుస్తోంది. రాబోయే కేంద్ర బడ్జెట్‌లో హంపీకి పెద్దఎత్తున నిధులు విడుదల చేసే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. అధికారులతో సమావేశమైన కేంద్ర పర్యాటకశాఖ మంత్రి సమగ్రక్రియా ప్రణాళిక సిద్ధంచేయాలని సూచించినట్లు సమాచారం.

☛ **15 ఏళ్ల క్రితమే బృహత్తర ప్రణాళిక:** హంపీ అభివృద్ధికి ప్రాధికార అధికారులు 15 ఏళ్ల కిందటే బృహత్తర ప్రణాళికను సిద్ధం చేశారు. హంపీని కోర్, బఫర్, పెరిఫరల్ జోన్లుగా విభజించి అభివృద్ధి పరచాలని బృహత్తర ప్రణాళికను తయారు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హంపీ బృహత్తర ప్రణాళికను అంతగా పట్టించుకోలేదు. నాలుగేళ్ల కిందట కేంద్ర పర్యాటక శాఖ అధికారులు హంపీలో పర్యటించి, పబ్లిక్ ప్రైవేటు పార్టీసిపేషన్ (పీపీపీ) పద్ధతిలో హంపీని అభివృద్ధి చేయాలని స్థానిక పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. వారెవరూ ముందుకురాలేదు. తాజాగా కేంద్ర మంత్రులిద్దరూ హంపీలో పర్యటించడంతో 42 చదరపు కిలోమీటర్లలో విస్తరించి, ఆరుబయలు పర్యాటక క్షేత్రంగా ఖ్యాతిపొందిన హంపీ రాబోయే రోజుల్లో సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నారు.


ఆరుబయలు పర్యాటక క్షేత్రం హంపీ

EENADU Classifieds

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K ✆ 89776 39662, 89776 39663

మంచి అవకాశం 100% జెన్యున్, న్యూగా స్టార్ట్ చేసిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్‌చేస్తూ వీక్లీ 5Kto10k సంపాదన. Q: ఇంటర్/డిగ్రీ. ✆ 96668 25999

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. 7799797801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కులకర్ణి బెయిల్ పిటిషన్ వాయిదా

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : తనకు బెయిలు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే వినయ్ కులకర్ణి వేసుకున్న అర్జీ విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి (శుక్ర) వాయిదా వేసింది. సీబీఐ తరఫున ప్రభుత్వ న్యాయవాది పి. ప్రసన్న కుమార్ వాదనలు వినిపించారు. ఇద్దరు సాక్షుల విచారణ పూర్తయ్యే వరకు బెయిలు ఇవ్వవద్దని ఆయన వాదనలు వినిపించారు. గతంలో ఇచ్చిన బెయిలు షరతులను ఆయన ఉల్లంఘించారని ఆరోపించారు. షరతులు ఉల్లంఘించారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని కులకర్ణి తరపు న్యాయవాది సీవీ నాగేశ్ వాదించారు. ఇరు వర్గాల వాదనలను ఆలకించిన జస్టిస్ సునీల్ యాదవ్ తదుపరి విచారణను నేటికి వాయిదా వేశారు.

సత్కార దండ

ఉత్తమ సేవలు అందిస్తున్న బెంగళూరులోని హలసూరు గేట్ ట్రాఫిక్ ఠాణా సబ్‌ఇన్‌స్పెక్టర్ మరిస్వామిని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ గురువారం అభినందించారు. ట్రాఫిక్ విభాగం జాయింటు పోలీసు కమిషనర్ కార్తిక్ రెడ్డి, డీసీపీ అనూప్‌శెట్టి సమక్షంలో ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. **(న్యూస్‌టుడే, హలసూరు)**

సతాయింపులు తాళలేక విద్యార్థిని బలవన్మరణం

మైసూరు, న్యూస్‌టుడే : తనను ప్రేమించాలని వేధిస్తున్న ఆదిత్య అనే యువకుడి ఒత్తిడి తట్టుకోలేక దివ్య (17) అనే విద్యార్థిని ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. నంజనగూడు నీలకంఠనగరకు చెందిన ఆమె స్థానిక ప్రభుత్వ కళాశాలలో మొదటి ఏడాది మాధ్యమిక విద్యార్థిని. దేబూరు గ్రామానికి చెందిన ఆదిత్య వేధింపులకు ఆమె మానసికంగా కుంగిపోయింది. దివ్య తల్లిదండ్రులు అతన్ని పిలిపించి బుద్ధి చెప్పినా తీరు మార్చుకోలేదు. లేఖ రాసి పెట్టి ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదుతో నంజనగూడు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉత్తర కన్నడలోనూ 'మంకీ ఫీవర్'

కార్వార, న్యూస్‌టుడే : సిద్ధాపుర తాలూకా ముళగుంద గ్రామంలో ఈ ఏడాది మొదటి మంకీ ఫీవర్ కేసు నమోదైంది. ఓ 80 ఏళ్ల వృద్ధునికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో అతనికి ఈ వ్యాధి సోకిందని గుర్తించారు. బాధితుడ్ని క్వారంటైన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బంది ముళగుంద, చుట్టుపక్కల గ్రామాల్లో ఈ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

అయ్యో పాపం.. ఇంట్లోనే మృతదేహం

మండ్య, న్యూస్‌టుడే : ఆరు నెలల కిందట కనిపించకుండా పోయిన మహదేవ స్వామి అలియాస్ బోటి మహదేవ (45) మృతదేహం దొడ్డ అరసినకెరె గ్రామంలోని ఆయన నివాసంలోనే గురువారం లభించింది. మద్దూరు, చుట్టుపక్కల ప్రాంతాల్లో తెలిసిన వారి వద్ద పెద్ద మొత్తంలో అప్పులు చేసుకుని కనిపించకుండా పోయాడు. అతని నివాసంలో అస్థిపంజరంగా మారిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతని తీరు నచ్చక చాన్నాళ్ల కిందటే భార్య, బిడ్డలు దూరం అయ్యారు. బయట నుంచి తలుపు గడియ బిగించి, వెనుక వాకిలి నుంచి లోపలకు వెళ్లి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని మద్దూరు గ్రామీణ ఠాణా పోలీసులు గుర్తించారు.

చురుకుగా అంబేడ్కర్ సౌధ పనులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని విధానసౌధ సమీపంలో అంబేడ్కర్ స్ఫూర్తి సౌధ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. విధానసౌధ, వికాససౌధ, ఉద్యోగ సౌధలకు సమీపంలో, గతంలో ప్రభుత్వ ప్రెస్ ఉన్న ప్రాంతంలో నిర్మాణ అవసరాలకు సంబంధించిన తవ్వకాలను ప్రారంభించారు. ఈ నిర్మాణం పూర్తయితే సచివాలయంలోని పలు కార్యాలయాలు ఇందులోకి తీసుకు రావాలని ప్రభుత్వం యోచిస్తోంది.

విధానసౌధ సమీపంలో జరుగుతున్న పనులు

తల్లి దూషించిందనే బిడ్డను కడతేర్చాడట..

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : కోల్‌కతాకు చెందిన ఆరేళ్ల బాలిక షాజహాన్ కతూన్ (6) గొంతు నులిమి హత్య చేసిన యూసుఫ్ అనే కార్మికుడిని వైట్‌ఫీల్డ్ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. బాలిక తల్లి తనను దూషించి, గొడవ పెట్టుకున్నందుకు అక్కసుతోనే బాలికను అపహరించి హత్య చేశానని నిందితుడు అంగీకరించాడు. నల్లూరహళ్లిలో వలస కార్మికులు షెడ్లు వేసుకుని ఉంటున్నారు. బాలిక నివాసం సమీపంలోనే నిందితుడు కూడా ఉండేవాడని పోలీసులు తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితుడ్ని గుర్తించి అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

బనశంకరి సన్నిధిలో తులాభార సేవలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : బనశంకరి అమ్మవారి జాతర మహోత్సవాలు పూర్తయిన అనంతరం భక్తులు గురువారం పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు రాహుకాల పూజలు చేసుకున్నారు. భక్తులు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అన్నసంతర్పణ చేశారు. మొక్కులు ఉన్న భక్తులు తులాభార సేవలో నిత్యావసరాలు, బెల్లం, బియ్యం తదితరాలను ఆలయానికి అందించారు.


బనశంకరి అమ్మవారు

వీనుల విందుగా త్యాగరాజ స్వరలయలు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : సంస్కృతి, సంబరాలకు నెలవైన బెంగళూరులో త్యాగరాజ ఆరాధనోత్సవాలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. శ్రీ సద్గురు త్యాగబ్రహ్మ ఆరాధన కైంకర్య ట్రస్ట్ ఆధ్వర్యంలో చామరాజపేటలోని శృంగేరి శంకరమఠంలో 179వ ఆరాధనోత్సవాలకు సంగీత కళాకారులు విడతలవారీ కదలివస్తున్నారు. ఈ స్వరార్చన వేదిక ఆదివారం వరకు సాయంత్రవేళల్లో నిర్వహిస్తారు. బుధవారం రాత్రి, గురువారం సాయత్రం కార్యక్రమాల్లో కళాకారులు ఏక కంఠ ధ్వనితో త్యాగరాజ పంచరత్న కృతుల కీర్తనలు ఆలపించారు. ఈ వీనుల విందు మరపురానిదని సంగీత ప్రియులు తన్మయం చెందారు.

మహిళామణుల స్వర నీరాజనం

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో లక్ష్మీసుదర్శన హోమం

నీర్‌మాన్వి రామనాథ్ క్యాంపులో సీతారామాలయం ప్రాంగణంలో లక్ష్మీసుదర్శన హోమం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో దేవతా, ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. వేద పండితులు జి.వి.వి.సత్యనారాయణశర్మ, భాగవతుల దుర్గాప్రసాద్ శర్మ, వంగల మణికంఠశర్మ, కృష్ణమాచార్యులు, ఫణీంద్ర శర్మ, సాయిరామ్ ఆచార్యులు, జి.రవికిరణ్‌శర్మ, సాత్విక్‌శర్మ, మహేష్‌శర్మ సాన్నిధ్యంలో హోమ పూజలు చేశారు.

- న్యూస్‌టుడే, మాన్వి

ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: అల్పసంఖ్యాక కల్యాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొరార్జీదేశాయి వసతి (ఆంగ్ల మాధ్యమ) వసతి శాలలు, డా.ఎ.పి.జె.అబ్దుల్ కలాం వసతి (సి.బి.ఎస్.) శాలలు 2026-27 ఏడాదికి ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు సేవాసింధు పోర్టల్ లింకు ద్వారా దరఖాస్తులను ఫిబ్రవరి 10వ తేదీలోపు సమర్పించాలన్నారు. మరింత సమాచారం కోసం స్థానిక స్టేడియం రహదారిలోని డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరం ఎదురుగా ఉన్న మౌలానా అబుల్‌కలాం అజాద్ భవనం అల్పసంఖ్యాక కల్యాణ శాఖ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర జెస్కాం ఉపవిభాగం-1 వ్యాప్తిలోని 110/11 కె.వి. సౌత్ విద్యుత్తు సరఫరా కేంద్రంలో మరమ్మతులు జరుగుతుండటంతో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం వ్యాప్తిలోకి వచ్చే రైస్ మిల్లు రహదారి, బాపూజీనగర, రాణితోట, కణేకల్లు బస్సు ప్రాంగణం, మార్కెట్, మఠ్రిస్వామి మఠం, పారిశ్రామిక ప్రాంతం-1, మారెమ్మగుడి అంద్రాళు రహదారి, కొలిమి చౌక్, మిల్లర్‌పేటె, తదితర చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.

రేపు అల్లీపురం కేంద్రంలో..

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర ఉపవిభాగం-1 వ్యాప్తిలోని 220/11 కె.వి. అల్లీపురం విద్యుత్తు సరఫరా కేంద్రంలో మరమ్మతులు జరుగుతుండటం వల్ల ఈ నెల 10న ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. దీని వ్యాప్తిలోకి వచ్చే కె.హెచ్.బి.కాలనీ, నేతాజీనగర, ఇన్నారెడ్డి, ఇన్‌ఫ్యాంట్రీ రహదారి, వాసవీ స్కూల్, కౌగల్లు రహదారి, విద్యానగర, కల్యాణ కాలనీ, భత్రి రహదారి, గురు కాలనీ, సత్యనారాయణ కాలనీ, రైల్వే మొదటి గేటు, తదితర చుట్టుపక్కల ప్రాంతాలు, బండిహట్టి తదితర చుట్టుపక్కల కాలనీ, సుధాకర్ క్రాస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

కారటగిలోనూ..: కారటగి: కారటగి 110 కేవీ విద్యుత్తు ఉప కేంద్రంలో నిర్వహణ పనులతో శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. బసవణ్ణ క్యాంపు, బేవినాళ, పన్నాపుర, నాగనకల్, గూడూరు, సోమనాళ క్యాంపు, రాఘవేంద్ర క్యాంపు తదితర గ్రామాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదు. వినియోగదారులు సహకరించాలని జెస్కాం అధికారులు కోరారు.

10న హడగలిలో ఉచిత ప్రకృతి చికిత్సా శిబిరం

హొసపేటె, న్యూస్‌టుడే: హరపనహళ్లి ప్రకృతి చికిత్స, యోగా పరిశోధన కేంద్రం, పరిపూర్ణ విద్యాసంస్థలు సంయుక్తంగా ఈనెల 10వ తేదీన విజయనగర జిల్లా హడగలిలో ఉచిత ప్రకృతి చికిత్సా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పలువ్యాధులు నయం కావడానికి ప్రకృతి ద్వారా ఎలా చికిత్స తీసుకోవాలో ఈ శిబిరంలో నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తారు. యోగా, ధ్యానం, ఆక్యుపంక్చర్ లాంటి ప్రకృతి చికిత్సలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు.

శతాయుషి శాంతవీరమ్మ ఇక లేరు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం కురహట్టికి చెందిన శతాయుషి హంచినహళు **శాంతవీరమ్మ** (103) అనారోగ్యంతో గురువారం సాయంత్రం కన్నుమూశారు. శాంతవీరమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం వీర శైవలింగాయత సంప్రదాయంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుమారుడు మహేంద్రకుమార్ తెలిపారు. మృతురాలికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

14న సిద్ధరామేశ్వర జయంతి

సిరుగుప్ప, న్యూస్‌టుడే: జనవరి 14వ తేదీన సిద్ధరామేశ్వర జయంతిని నిర్వహిస్తామని ఉప తహసీల్దార్ మంజునాథ పేర్కొన్నారు. పట్టణంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ సభాభవనంలో తాలూకా స్థాయి, అధికారులు, సంఘ, సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు ఉదయం సిద్ధరామేశ్వర చిత్రపటంతో పట్టణ, ప్రధాన రహదారులు, కూడళ్ల మీదుగా ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక వేదిక వద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జయంతి విజయవంతం అయ్యేందుకు సంఘ, సంస్థల ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందించాలని పేర్కొన్నారు. బోవి సంఘం అధ్యక్షుడు గాళెప్ప, సభ్యులు దొడ్డ హులగప్ప, నటరాజ్, హులగప్ప, ఇతర సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రైళ్ల పొడిగింపుతో ప్రయాణికులకు ఊరట

రాయచూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ నేపథ్యంలో బెంగళూరు-బీదర్ మధ్య ప్రయాణికుల రాకపోకలు అధికమయ్యాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే శాఖ ఊరట ఇచ్చే నిర్ణయం తీసుకుంది. ఈ మార్గం మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లను ఫిబ్రవరి చివరి వరకు పొడగించింది. బెంగళూరు ఎస్ఎంవీటీ-బీదర్ మధ్య రైలు (06539), బీదర్-బెంగళూరు నడుమ (06540) కొంతకాలంగా వారానికి ఒకే రోజు సంచరించేది. శుక్రవారం రాత్రి 9.15 గంటలకు బెంగళూరులో బయలుదేరే ఈ ట్రయిన్ రాయచూరు స్టేషన్‌కు తెల్లవారుజామున 3.43కు వస్తుంది. యాదగిరి, సేడం మీదుగా బీదర్‌కు మధ్యాహ్నం 11.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో బీదర్‌లో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు వదలి.. రాయచూరులో రాత్రి 6.28 గంటలకు ఆగుతుంది. రాజధానికి సాయంత్రం 4 గంటలకు వెళ్తోంది. ఇక నుంచి బెంగళూరులో ఆదివారం, బీదర్‌లో శనివారం బయలుదేరుతుంది. అదనంగా మరో రోజు తిరగడం వల్ల నాందేడ్-బెంగళూరు (లింక్ ఎక్స్‌ప్రెస్), ముంబయి-బెంగళూరు (ఉద్యాన ఎక్స్‌ప్రెస్)లో రాకపోకలకు బెర్తులు లభించే అవకాశాలు మెరుగుపడుతాయి. బీదర్-యశ్వంతపుర వయా యాదగిరి, రాయచూరు మీదుగా ప్రతి రోజు రైలు ఉంది. యశ్వంతపురకు వరకు మాత్రమే ఉన్నందున ఎక్కువ మంది ఇందులో వెళ్లేందుకు ఆసక్తి చూపరు. బెంగళూరు-బీదర్ మధ్య రైళ్ల పొడిగింపు వల్ల లింక్, ఉద్యాన్‌పై భారం తప్పనుంది.

ఆకట్టుకున్న బాలల విజ్ఞాన ప్రదర్శన

రాయచూరు, న్యూస్‌టుడే : నగరం పరిధి లింగసూగూరు రహదారి దగ్గర్లోని ఎస్‌బీఐ కార్యాలయంపై అంతస్తులో గురువారం బాలల విజ్ఞాన ప్రదర్శన జరిగింది. చిన్నారులు స్వయంగా రూపొందించిన విజ్ఞాన పరికరాల ప్రదర్శన ఆకట్టుకుంది. రత్న మోడరన్ స్కూల్ సంస్థాపకురాలు నాగరత్న కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రత్యేక పాఠశాలలు రాయచూరులో తెరవడం అభినందనీయమన్నారు. విశేష ప్రతిభావంత విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని, సానుకూల వాతావరణంలో చదువుకునే పరిస్థితిని కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. లర్నింగ్ స్కూల్ సంస్థాపకురాలు హిమబిందు మాట్లాడుతూ బాలల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది రాఘవేంద్ర, పారిశ్రామికవేత్త దేవేంద్రప్ప పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

08-01-2026 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1606.58	1624.72
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	9,089	8,270
నీటి నిల్వ (టి.ఎం.సి)	31.318	75.580

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

పథకాలపై అవగాహన.. రంగోలితో ప్రదర్శన

రంగోలి వేయడానికి విచ్చేసిన మహిళలు, అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ జీ రామ్ జీ, వందేమాతరం జాతీయ గీతం 150వ వార్షికోత్సవం, కేంద్ర ప్రాయోజిత పథకాలపై అవగాహన ప్రచారం, ప్రదర్శనలో భాగంగా గురువారం జిల్లా పంచాయతీ అబ్దుల్ నజీర్ సభాభవనంలో రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార శాఖాధికారి శృతి మాట్లాడుతూ జిల్లాలోని పోషణ్ అభియాన్ 'బేటీ బచావో బేటీ పడావో' మాతృవందన పథకం వంటి పథకాలను అవగాహన కల్పించడానికి రంగోలి పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశం విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించడం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి రంగోలి పోటీలు ఉపయోగపడినట్లు వివరించారు. రంగోలి పోటీల నిర్వాహకురాలు మహేశ్వరి రంగోలి పోటీల ద్వారా వివిధశాఖలు ప్రవేశపెట్టిన పథకాలు, తదితర వాటిని వివరించినట్లు తెలిపారు. 9న పోషకాహార ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు వివిధ రంగులు, చిరుధాన్యాలు, పండ్లను ఉపయోగించి ఆకర్షణీయమైన ముగ్గులను వేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భిణులు, నవజాత శిశువులకు పౌష్టికాహారంపై రంగోలి

రంగోలి వేస్తున్న మహిళలు

ముగ్గులు వేస్తున్న మహిళలు

ఓయూ కన్నడ విభాగం డీన్‌గా లింగప్ప

ప్రొ.లింగప్పను సన్మానిస్తున్న సంఘం అధ్యక్షుడు, సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం కన్నడ విభాగం డీన్‌గా ప్రొ.లింగప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం కన్నడిగర కల్యాణ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో దద్దోద్ద పూజారి నేతృత్వంలో డీన్ ప్రొ.లింగప్పను సన్మానించారు. ప్రొ.లింగప్ప కలబురగి జిల్లా సురపుర తాలూకా దేవరగోనాల గ్రామానికి చెందిన వారు. ఆయన కన్నడ భాష అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి విశ్వవిద్యాలయం కన్నడ విభాగం డీన్‌గా నియమించారు.

మంత్రి బోసురాజు జిల్లా పర్యటన

మాన్వి, న్యూస్‌టుడే: రాష్ట్ర చిన్ననీటి, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు మూడు రోజులు జిల్లాలో పర్యటించనున్నారు. గురువారం రాత్రి బెంగళూరు నుంచి రైల్లో రాయచూరుకు చేరుకుంటారు. శుక్రవారం మాన్వి సర్వోదయ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత అధికారులతో సమావేశమవుతారు. ఏపీఎంసీ యార్డులో హక్కు పత్రాల పంపిణీ చేస్తారు. రాయచూరులో బస చేస్తారు. శనివారం రాయచూరు పట్టణంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం మస్కి సితాజ శిక్షణ సంస్థ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆదివారం సింధనూరు, మస్కి, లింగసుగూరు తాలూకాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ మేరకు మంత్రి ఆప్త సహాయకుడు వీరభద్ర హంచినాళ్ వివరాలు వెల్లడించారు.

జూదరులపై ఉక్కుపాదం

● జిల్లా బహిష్కరణకు అధికారుల నిర్ణయం

బళ్లారి, న్యూస్‌టుడే: మట్కా జూదంలో పాల్గొంటూ. . పేదలను దోపిడీ చేశారనే ఆరోపణలపై బళ్లారి జిల్లాకు చెందిన 13 మందిని జిల్లా నుంచి బహిష్కరించి రాష్ట్రంలోని వివిధ జిల్లాల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు తరలించారు. గతేడాది బళ్లారి జిల్లా పోలీస్ అధికారి కార్యాలయానికి సమర్పించిన ప్రతిపాదనను ఆమోదించిన జిల్లా యంత్రాంగం దీనికి ఆమోదం తెలిపింది. బళ్లారి ఉప విభాగం అసిస్టెంట్ కమిషనర్ హెచ్.డి. రాజేష్ జనవరి 2న బహిష్కరణ ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లా నుంచి బహిష్కరణకు గురైన వారిలో కురుగోడు తాలూకా గెణికెహాళ్ గ్రామానికి చెందిన కొట్రప్ప, బళ్లారి నగరం రాజ్యోత్సవ నగరకు చెందిన సోము, శ్రీరామరంగాపురం కాలనీకి చెందిన పాండురంగ, మిల్లర్‌పేటెకు చెందిన దాదు, సిరుగుప్ప తాలూకా హొన్నాళ్లి సణ్ణ ఈరణ్ణ, కౌల్‌బజార్ ఇమ్రాన్, కంప్లి కి చెందిన జంబణ్ణ, బి.మౌలప్ప, రాజవలి, ఎస్.వి.నారాయణ, కుడతిని నివాసి చెందిన డి.మల్లికార్జున, కురుగోడుకు చెందిన సంగమేశ్, బళ్లారి ఇందిరానగరకు చెందిన రామచంద్ర సరిహద్దు బహిష్కరణకు గురయ్యారు. బహిష్కరణకు గురైన వారిని దక్షిణ కన్నడ, చిత్రదుర్గం, ఉత్తర కన్నడ, చామరాజనగర, కలబురిగి, బెళగావి, రామనగర జిల్లాలకు తరలించారు.

అయినా మారలేదు: జిల్లా బహిష్కరణకు గురైన వారు మట్కా, జూదం నిర్వహిస్తున్నారు. ఎక్కువ లాభం కోసం ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారు. వ్యవసాయ కార్మికులు, కూలీ కార్మికులు, హమాలీలు, ఆటోచోదకులు, దిన కూలీలు ఇతర వాహనచోదకులు కొందరు జూదం ఆడుతున్నారు. నిత్యం సంపాదిస్తున్న కూలి డబ్బును మట్కాలో పెడుతున్నారు. ఫలితంగా నిత్యం కుటుంబంలో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. పలు కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. వారందరిపై మట్కా జూదంలో సంబంధం ఉన్న పలు కేసులు నమోదయ్యాయి. అభియోగాలు నిరూపితమవడంతో జరిమానాలు విధించారు. ప్రవర్తనను మార్చుకోవాలని వారికి సూచించినప్పటికీ ఫలితం శూన్యం. ఈ నేపథ్యంలో కర్ణాటక పోలీస్ చట్టం 1963లోని సెక్షన్ 56 (జి) కింద వారిని బహిష్కరించాలని పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగాన్ని అభ్యర్థించింది. బహిష్కరణకు సంబంధించి నిందితులకు నోటీసులు జారీ చేసి ఇప్పటికే విచారణ కూడా నిర్వహించారు.

జొన్న కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించరూ

తహసీల్దారు అరుణ్‌దేశాయ్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం కార్యకర్తలు

సింధనూరు, న్యూస్‌టుడే: జనవరి ఒకటి నుంచి జొన్న నూర్పిళ్లు ఆరంభమై.. వేగంగా సాగుతున్నాయి.. ప్రభుత్వం మాత్రం ఇంతవరకూ జొన్న కొనుగోలు నమోదు, కేంద్రాలు తెరిచే చర్యలేవీ చేపట్టకుండా నిర్లక్ష్యం చూపుతోందని రాష్ట్ర రైతు సంఘం-హసిరు సేనే నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ప్రభుత్వ తాత్సారాన్ని ఖండిస్తూ గురువారం నిరసనకు దిగారు. రాష్ట్రంలో జొన్న పంటను అత్యధికంగా పండించింది రాయచూరు జిల్లాలోనే అని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజ గోడిహాళ తెలిపారు. అధికారులు జొన్న రైతులకు కిందటేడాది చూపించిన కష్టాలు ఈ ఏడాది కూడా చూపిస్తే ఊరుకోమని హెచ్చరించారు. గత సంవత్సరం రైతుల నుంచి నమోదులు మాత్రం చేసుకుని నెలల తరబడి జొన్నలను కొనలేదు..దీంతో అవి మా వద్ద పురుగులు పట్టాయని, అనంతరం పురుగుపట్టిన జొన్నను తీసుకోమని మరో సమస్య తెచ్చిపెట్టారు. ఈసారి అలాంటివి చేయకుండా రైతుల నుంచి సకాలంలో నమోదులు ప్రారంభించి, కేంద్రాల ద్వారా కొనుగోలు మొదలెట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. పోరాటంలో సీనియర్ నాయకులు నాగరాజ బంగి, నిరుపాదప్ప అడ్డి, రాము నాయక్ పులదిన్ని, రవి బసాపూరు పాల్గొన్నారు.

దంత సమస్యలపై జాగ్రత్తలు తప్పనిసరి

విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు. సమస్యలు వచ్చిన వెంటనే మూఢ నమ్మకాలతో చికిత్స చేయించుకోకుండా దంత వైద్యులను సంప్రదించాలని డాక్టర్ పూర్ణిమ సూచించారు. బళ్లారి ప్రభుత్వ దంత వైద్య కళాశాల, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 17వ వార్డు బి.గోనాళ్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో గురువారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ దంత వైద్య కళాశాల ప్రధానా ఆచార్యులు డా. భారతి, డా.పూర్ణిమ ప్రారంభించి మాట్లాడారు. దంతాలపై నగర, పట్టణ ప్రజలకు అవగాహన ఉంది. గ్రామీణ ప్రజలకు అవగాహన లేక నాటు వైద్యం చేయించుకుంటున్నారు. ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో నిత్యం 50మందికిపైగా దంతాలను తొలగిస్తున్నాం. ఎలాంటి సమస్య లేకుండా ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. దంత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదిస్తే పరిష్కారం చూపుతారన్నారు. విద్యార్థులు ఉదయం, రాత్రి దంతాలను శుభ్రంగా తోముకోవాలన్నారు. వైద్యులు, దంత వైద్య విద్యార్థులు, బి.గోనాళ్ వాసులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నియంత్రణకు గట్టి చర్యలు

రహదారి భద్రతపై అధికారులకు సూచనలు చేస్తున్న డీసీ కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నియంత్రణకు పోలీస్, ఆర్టీవో శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని డీసీ కవితా మన్నికేరి సూచించారు. గురువారం జిల్లాస్థాయి అధికారులతో రహదారి భద్రతపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కీలక ప్రాంతాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రద్దీ ఉన్న రహదారుల్లో తప్పనిసరిగా వేగ నియంత్రకాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆటోలను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా, గుర్తించిన స్టాండ్లలో ఆపేందుకు పోలీస్‌శాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలోకి వస్తే, రహదారి ప్రమాదాలు అవంతట అవే తగ్గుతాయని స్పష్టంచేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ మంజునాథ్, ఆర్టీవో దామోదర్, ప్రజాపనుల శాఖ అధికారి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

సిఫార్సులతో పింఛనుదారులకు న్యాయం

రాయచూరు, న్యూస్‌టుడే : ఎనిమిదో వేతన సంఘం సిఫార్సులతో పింఛనుదారులకు న్యాయం జరుగుతుందని అఖిల భారత రైల్వే మెన్స్ పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ గుంతకల్లు విభాగం కార్యదర్శి మస్తాన్‌వలీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు జీతాలు పెరిగినట్లే విశ్రాంత అధికారులు, సిబ్బందికి పెంపు ఉంటుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించినందున అపోహ వీడాలని కోరారు. రైల్వేలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు (58 లక్షలు) కంటే పింఛనుదారులు (65 లక్షల మంది) ఎక్కువగా ఉన్నందున కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందన్నారు. స్థానిక రైల్వే యూనియన్ కార్యాలయంలో గురువారం పింఛనుదారుల దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మస్తాన్‌వలీ ప్రసంగిస్తూ 33 ఏళ్లకు పైగా అందించిన సేవలకు పింఛనుదారులకు మేలు చేయడం సర్కారు బాధ్యతగా గుర్తు చేశారు. సంఘాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో వెల్ఫేర్ ఫెడరేషన్ ఒక్కటే మిగులుతుందని చెప్పారు. యాదగిరిలో రెఫరల్ ఆసుపత్రిని ప్రారంభిస్తారని వెల్లడించారు. సహాయ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడారు.

అధికారులకు వివరిస్తున్న ఆరోగ్య అధికారి భీమరాజ్

కుష్టు నివారణకు సమష్టి కృషి

సిరుగుప్ప, న్యూస్‌టుడే: కుష్టు నివారణకు అందరూ కలిసి రావాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ఆరోగ్య అధికారి భీమరాజ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సభాభవనంలో తాలూకా స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయం కుష్టులేని దేశమని, ఇందుకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలన్నారు. ఆయన ఆశయం మేరకు జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలకు తరలివచ్చి కుష్టు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చిన వారికి చికిత్స విధానం వంటి విషయాలు వివరిస్తారన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు, తాలూకా స్థాయి అధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రీడాకూట ప్రారంభం

క్రీడాజ్యోతి అందజేస్తున్న ప్రముఖులు

హాజరైన క్రీడాకారులు

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగులకు రెండు రోజులు నిర్వహించే క్రీడా పోటీలు నగరంలోని మహాత్మాగాంధీ మైదానంలో గురువారం అట్టహాసంగా మొదలయ్యాయి. జిల్లా అదనపు పాలనాధికారి శివానంద మొక్కకు నీళ్లు పోసి ప్రారంభించారు. ఆటగాళ్లలో ప్రతిజ్ఞ చేయించిన తర్వాత క్రీడాజ్యోతిని అందజేశారు. అనంతరం శివానంద మాట్లాడుతూ పనుల ఒత్తిళ్లతో సతమతమయ్యే ఉద్యోగుల్లో ఉపశమనం కోసం ఏర్పాటు చేసిన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని కల్గించే క్రీడలను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఏడు తాలూకాల నుంచి ఆటగాళ్లు తరలివచ్చారు. జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కృష్ణ శావంతగేరా, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శంకరగౌడ పాటిల్, నగరపాలక సంస్థ ఉప కమిషనర్ సంతోషిరాణి, ఉద్యోగ సంఘం ప్రతినిధులు హాజిబాబు, దొడ్డ నింగప్ప, భీమరాజ్ హవల్దార్ పాల్గొన్నారు. రెండు రోజులు ఆటల్లో పాల్గొనేందుకు 1266 మంది పేర్లను నమోదు చేసుకున్నారు. పురుషులకు ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, బాస్కెట్‌బాల్, గుంపు ఆటలు, చదరంగం, పరుగు పందెం, ఈత, గుండురాయి విసిరే పోటీలు, మహిళలకు కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, చెస్, పరుగు, ఈత, గుండురాయి విసిరే పోటీలు నిర్వహిస్తారు.

బాలల హక్కుల సంరక్షణా కమిషన్ అధ్యక్షుడి పర్యటన

హొసపేటె, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ అధ్యక్షుడు శశిధర్ కోసంబె 13న విజయనగర జిల్లాలో పర్యటిస్తున్నారు. ఉదయం జిల్లా పంచాయతీ సభాభవనంలో జిల్లాస్థాయి అధికారులతో సమావేశమవుతారు. సాయంత్రం పలు వసతి పాఠశాలల విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొని, సాయంత్రం కూడ్లిగిలో పర్యటిస్తారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం దుర్గమ్మ గుడి రైల్వే వంతెనపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యక్తి కొన్ని అవయవాలు భూగర్భ వంతెన కింద పడిపోవడంతో గంటపైగా తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. గురువారం సాయంత్రం బళ్లారి నగరం నుంచి అజ్మీర్ వైపు రైలు వెళ్తోంది. సుమారు 45 ఏళ్ల వ్యక్తి దుర్గమ్మ దేవస్థానం సమీపంలోని రైల్వే వంతెనపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. రైలు రావడాన్ని గుర్తించక పోవడంతో రైలు బలంగా ఢీకొనడంతో వ్యక్తి కాలు భూగర్భ వంతెన కిందకు పడిపోయింది. శరీరం నుజ్జునుజ్జు అయ్యి దూరంగా ఎగిరిపడింది. రోడ్డుపై కాలు పడిపోవడంతో వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించారు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పడిపోయిన కాలును తీసుకెళ్లడంతో వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించారు. మృతదేహాన్ని బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. వ్యక్తి వివరాలు తెలియరాలేదని రైల్వే పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్తుకు అంతరాయం

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు నగరం ఉప విభాగం-2 పరిధిలోని ఎన్‌జీవో కాలనీ, జములమ్మ గుడి, చుట్టుపక్కల ప్రదేశాల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తారు. 11 కేవీ ఉప కేంద్రం వద్ద అదనపు ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి పనులు చేయాల్సినందున కరెంట్‌ను నిలిపివేస్తున్నట్లు జెస్కాం అధికారులు వివరించారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు. వివరాల కోసం వినియోగదారుల సేవా కేంద్రానికి ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

సింధనూరు జిల్లా సాధనకు పోరాడదాం

సింధనూరు, న్యూస్‌టుడే: జిల్లా హోదాకు అన్ని అర్హతలు ఉన్న సింధనూరును జిల్లా కేంద్రం చేసుకునేందుకు ఎన్నాళ్లయినా ప్రయత్నం చేద్దాం..ఎట్టి పరిస్థితిల్లోనూ సింధనూరును జిల్లా చేసుకుందామని ప్రజలు తీర్మానించారు. సింధనూరు జిల్లా పోరాటంలో భాగంగా స్థానిక టౌన్‌హాల్లో గురువారం ఏర్పాటు చేసిన బృహత్ సమావేశానికి పెద్దసంఖ్యలో జనం విచ్చేశారు. వైద్యులు, న్యాయవాదులు, సంఘసంస్థలు, వ్యాపార సంస్థల ప్రముఖులు కార్యక్రమానికి హాజరై మద్దతు పలికారు. ప్రముఖ వైద్యుడు బీఎన్.పాటిల్ మాట్లాడుతూ వైద్య, ఇంజినీరింగ్ కళాశాలలు తప్ప సింధనూరులో జిల్లా కేంద్రానికి అవసరమైన అన్ని కార్యాలయాలు ఉన్నాయన్నారు. నగరాభివృద్ధి ప్రాధికార సభ్యుడు వై.నరేంద్రనాథ్ మాట్లాడుతూ తొలుత మస్కి, లింగసూగూరు, సిరివార తాలూకాలతో సింధనూరును జిల్లా చేయమని కోరదామన్నారు. అక్కడున్న సంఘాలు, ఇతర వర్గాల ప్రజలను ఈ విషయమై సంప్రదించి వాళ్ల మద్దతు కోరాలని పేర్కొన్నారు. అనంతరం సమీపంలోని బళ్లారి జిల్లా సిరుగుప్ప, కొప్పళ జిల్లా కారటగి వాసుల మద్దతు కోరి ఆపై ప్రభుత్వం వద్ద పోరాటానికి దిగుదామని నిర్ణయించారు.

తన అభిప్రాయాన్ని వెల్లడిస్తున్న రాష్ట్ర ఏపీఎంసీల మహామండలి మాజీ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ పాటిల్

సింధనూరు జిల్లా అంశంపై చర్చలో పాల్గొన్న వివిధ వర్గాల ప్రముఖులు

(c) eenadu

హాప్‌కామ్స్‌కు గడ్డురోజులు

వెంటాడే కష్టాలు.. బెంగళూరులోని ఓ హాప్‌కామ్స్ దుకాణం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : సిబ్బంది కొరత, వినియోగదారుల నుంచి ఆదరణ లేకపోవడం, ఉపరితల వంతెనలు, మెట్రో రైలు వచ్చిన అనంతరం తమ దుకాణాల వద్దకు వినియోగదారులు రాకపోవడం తదితర కారణాలతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఉద్యానవన- వ్యవసాయోత్పత్తుల విక్రయ 'హాప్‌కామ్స్' దుకాణాలు మూతపడుతున్నాయి. నగర పరిధిలో 250 హాప్‌కామ్స్‌లో 1500 మంది సిబ్బంది ఉన్నారు. ఇప్పుడు ఈ సంఖ్య 300కు పడిపోయింది. ఉద్యానవనశాఖ నిర్వహణలోని హాప్‌కామ్స్ ప్రస్తుతం 134 దుకాణాలను మాత్రమే నిర్వహిస్తోంది. దళారులతో సంబంధం లేకుండా రైతుల నుంచి నేరుగా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి, వినియోగదారులకు తాజా కూరగాయలు, పండ్లు అందించే దిశలో హాప్‌కామ్స్ పని చేస్తున్నాయి. బెంగళూరు, బెంగళూరు గ్రామీణం, రామనగర (బెంగళూరు దక్షిణ)తో పాటు, కోలారు, చిక్కబళ్లాపుర జిల్లాలలోనూ హాప్‌కామ్స్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని చోట్ల తమ దుకాణాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉద్యానశాఖ అధికారులు తెలిపారు.

మంత్రిమాల్ మార్గం మూసివేత

మల్లేశ్వరం, న్యూస్‌టుడే : మెజెస్టిక్ నుంచి మల్లేశ్వరం మంత్రిమాల్ కూడలి వరకు వైట్ ట్యాపింగ్ పనులు ప్రారంభమయ్యాయి. బెంగళూరు స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (బి-స్మైల్) ఈ పనులు ప్రారంభించింది. మల్లేశ్వరం నుంచి మెజెస్టిక్ వెళ్లే వాహనాలు శేషాద్రిపురం పోలీసు ఠాణా, ఆనందరావు కూడలి, కేజీ రోడ్డు మార్గంలో వెళ్లవలసి ఉంటుంది. మెజెస్టిక్ నుంచి మల్లేశ్వరానికి వెళ్లవలసిన వాహనాలు ఖోడేస్ కూడలి, ఓకలిపురం, శ్రీరాంపుర లేదా లింకు రోడ్డు మార్గాల్లో కదలాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

వనరాణికి గాజు వంతెన!

రాణిఝురి కొండ శిఖరం వద్దకు పర్యాటకుల సాహసయాత్ర

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కోస్తా తీరం- పడమటి కనుమల పర్యాటక కారిడార్‌లో భాగంగా రాణిఝురి కొండ శిఖరాన్ని పర్యాటకులు తిలకించేందుకు గాజు వంతెన నిర్మించేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేసింది. త్వరలోనే నిపుణులు ఈ పనులు ప్రారంభించనున్నారు. శిఖరం వరకు గాజువంతెన నిర్మిస్తే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరగవచ్చునే అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం శిఖరం వద్దకు వెళ్లేందుకు పర్యాటకులు వెనుకంజ వేస్తున్నారు. దట్టమైన మేఘాలు శిఖరాన్ని కప్పివేసిన దృశ్యాలను తిలకించేందుకు సాహస యాత్ర చేసే టెకీలు నడక మార్గంలో అక్కడికి చేరుకుంటారు. చిక్కమగళూరు జిల్లా మూడిగెరె తాలూకా సుంకసాలె గ్రామం పరిధిలో ఈ శిఖరం విస్తరించింది. సముద్ర మట్టానికి 15 వందల మీటర్ల ఎత్తులోని ఆ ప్రాంతం ప్రకృతి అందాల పుట్టిల్లు. ఉదయం- సాయంత్రం మేఘాలు శిఖరం చుట్టూ కిలోమీటర్ల వరకు వ్యాపించి ఉంటాయి. పైనుంచి ప్రకృతి అందాలను తిలకించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతారు. కొండ శిఖరం చిక్కమగళూరు జిల్లాలో ఉంటే. . పాదప్రాంతం దక్షిణ కన్నడ జిల్లాలో చేరింది. అరేబియా సముద్రతీరం కరావళి నుంచి వచ్చే మేఘాలు మొదట శిఖరాన్ని తాకి ముందుకు సాగుతాయి. ఉషోదయం సమయంలో మేఘాల మధ్య సూర్యుడు ఉదయించే వేళ.. ఓ వేడుకలా మారుతోంటుంది. శిఖరం సమీపంలోనే అలనాటి బల్లారాయనదుర్గ కోట చూడొచ్చు. అక్కడికి పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. రాణిఝురి కొండ శిఖరాన్ని పర్యాటకులు తిలకించేలా గాజు వంతెన నిర్మించనున్నారు. గాజు వంతెన ఏర్పడితే చిక్కమగళూరు జిల్లాలో ఇదొక అద్భుతంగా మారనునంది. ఇప్పటికే కొడగు జిల్లా మడికెరెలో ప్రైవేట్ సంస్థలు గాజు వంతెన నిర్మించాయి. ప్రభుత్వం తొలిసారిగా రాణిఝురి శిఖరాగ్రాన అలాంటి నిర్మాణానికి ముందడుగు వేసింది. అధికారులు ఆ ప్రదేశాన్ని పరిశీలించి నమూనాలు, అంచనాల వ్యయంతో కూడిన పథకాన్ని సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదించడంతో పనులకు పచ్చజెండా ఊపారు.

శిఖరంపై నిర్మించే గాజువంతెన రూపమిలా.. (నమూనా చిత్రం)

ఆకాశయానం.. ఆశల పయనం!

విమానంలో విద్యార్థుల సందడి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : మూడిగెరె తాలూకా ముత్తిగెపుర ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థులు విమానంలో బెంగళూరుకు చేరుకుని సందడి చేశారు. రెండు రోజులు నగరంలోని వేర్వేరు పర్యాటక కేంద్రాలకు వెళ్లి, మళ్లీ బస్సులో ఇల్లు చేరుకున్నారు. ఈ పాఠశాలలో 5, 6, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు, శ్రీమంతులు, దాతల సహకారంతో విమానం టికెట్లు కొనుగోలు చేశారు. తమ ఊరి నుంచి శివమొగ్గ వరకు బస్సులో ప్రయాణించి.. అక్కడి నుంచి విమానంలో బెంగళూరుకు పయనమై వచ్చారు. వీరంతా బెంగళూరుకు మొదటి సారే రావడం మరో విశేషం. ఎప్పుడన్నా ఆకాశంలో విమానాన్ని చూసే తాము విమానం ఎక్కడ, బెంగళూరుకు రావడం ఓ కలగా ఉందని విద్యార్థులు హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఓర్నీ.. వేషాలు.. చేసేవి మోసాలు

నకిలీ క్లినిక్‌లను జప్తు చేసిన అధికారులు

సిరివార గ్రామంలో నిర్వహిస్తున్న క్లినిక్ సీజ్ చేసిన వైద్యాధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వైద్యవిద్య అభ్యసించకుండా రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై అధికారులు కొరడా ఝుళిపించారు. వారు నడుపుతున్న క్లినిక్‌లను జప్తు చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డా. యల్లా రమేష్‌బాబు తెలిపారు. ముందుగా అందిన సమాచారంతో డీసీ ఆదేశాలతో బళ్లారి నగరంలోని ముల్లంగి సంజీవప్ప వీధి, కోల్మిచౌక్ సమీపంలో బిశ్వాస్ అనే వ్యక్తి ఎలాంటి వైద్య డిగ్రీ లేకుండా తాను మొలల వ్యాధి వైద్యుడు అని చెప్పుకొని చికిత్స చేస్తున్నాడు. పలువురి ఫిర్యాదుల మేరకు దాడి చేసి క్లినిక్‌ను సీజ్ చేసినట్లు అధికారులు చెప్పారు. కుడతిని గ్రామంలో ఎం.డి.గౌస్ వైద్యుడిగా చెప్పుకుంటూ ప్రజలకు చికిత్స చేస్తున్నాడు. తమ సిబ్బంది దాడి చేసి క్లినిక్‌లో పత్రాలను పరిశీలించగా, ఎం.డి.గౌస్ కేవలం 10వ తరగతి చదువుకున్నట్లు గుర్తించామన్నారు. క్లినిక్‌లోని ఔషధాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. తాలూకా సిరివార గ్రామంలో డా. ప్రకాశ్ అనే వ్యక్తి బి.ఎ.ఎం.ఎస్. విద్యార్హత సాధించి కేపీఎంఈ నిబంధనలు ఉల్లంఘించడంతో క్లినిక్‌ను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నకిలీ వైద్యులతో చికిత్స చేయించుకోకుండా.. సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుకుని చికిత్సతో పాటు ఔషధాలను పొందాలన్నారు. దాడుల్లో ఆరోగ్యశాఖాధికారులు డా. ఆర్. అబ్దుల్, ఆర్.సి.హెచ్. అధికారి డా. హనుమంతప్ప, ఆరోగ్యశాఖాధికారి గోపాల్, మనోహర్ పాల్గొన్నారు.

మరో క్లినిక్‌ను సీజ్ చేసిన అధికారులు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	50
క్యారెట్-	55
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	75
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	70
టమాటా(సాధారణ)-	55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

గనినాడు గుండెల్లో వైషమ్యాల అలజడి

పెరిగిన ప్రైవేట్ అంగరక్షకుల సంస్కృతి

ఇటీవల అల్లర్ల నియంత్రణ కోసం గాల్లోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు

బళ్లారి, న్యూస్‌టుడే: సమృద్ధిగా లోహాలు లభ్యమయ్యే ప్రాంతం బళ్లారి.. 'గనినాడు'గా పేరొంది ఆర్థికంగా, ఇటు రాజకీయంగా జాతీయ స్థాయిని ఆకర్షించిన బళ్లారి నగరంలో ఇటీవల పరిస్థితులు అదుపు తప్పుతున్నాయని కొన్ని ఘటనలు చెబుతున్నాయి.. గతంలో చోటుచేసుకున్న దౌర్జన్యాలు, భయాందోళనలు జనవరి 1న చెలరేగిన ఆకస్మిక హింసతో ఒక యువ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రాణాలు కోల్పోవడంతో ఒక్కసారిగా గుర్తుకొచ్చాయి. ఈ ఘటన 18 ఏళ్ల క్రితం 'రిప్లబిక్ ఆఫ్ బళ్లారి' అనే చీకటి చరిత్రకు ఒక మచ్చు లాంటిదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మహర్షి వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్ల కట్టే అంశంపై ప్రారంభమైన వివాదం కొద్దిసేపటికే హింసాత్మకంగా మారింది. రాళ్ల దాడి, కాల్పులు శాంతిభద్రతలకు విఘ్నానికి దారితీశాయి. ప్రస్తుతం సంఘటన రాజకీయ అధికారం, అక్రమార్జన, అక్రమ సంపద ప్రదర్శన కలిసి బళ్లారిని రిపబ్లిక్‌గా మార్చాలనే కుట్ర కోణం దాగుందనే అభిప్రాయం సామాన్యుల్లో వ్యక్తమవుతోంది.

అక్కడే వివాదానికి ఆజ్యం: ఇనుప గనుల లీజుదారుడు, గంగావతి భాజపా ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి నివాసం ముందు బ్యానర్లు ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ప్రయత్నానికి ఎమ్మెల్యే మద్దతుదారుల నుంచి వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత ఘర్షణకు దారితీసింది. వాల్మీకి విగ్రహం ఆవిష్కరణ వెనుక ఎలాంటి సాంస్కృతిక ప్రాముఖ్యత లేదనేది పలువురి అభిప్రాయం. కల్యాణ కర్ణాటకలో అత్యధిక ఓటు బ్యాంకు ఉన్న వాల్మీకి సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని విగ్రహ రాజకీయాలు నడుస్తున్నాయనేది రాజకీయ పండితుల మదింపు. ఈ కోవలోనే బ్యానర్లు, ఫ్లెక్సీలతో తమ రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నారనేది బహిరంగ రహస్యం.

పోలీసులు వైఫల్యాలు

ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, బళ్లారి నగర కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్‌రెడ్డి మధ్య జరిగిన ఘర్షణ అదుపు తప్పింది. ఇది నిఘా వర్గాలు, పోలీసుల శాఖ వైఫల్యంపై ప్రజల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పవన్ నెజ్జూర్ సస్పెన్షన్ గురవడం విస్మయానికి గురిచేసింది. వేటు వెనుక పోలీస్ అధికారి తక్షణమే ఘర్షణ ప్రారంభంలోనే అడ్డుకునే అవకాశం ఉన్నా ఆలస్యం చేయడమేనని విమర్శలూ లేకపోలేదు. ఎస్పీతో పాటు ఉన్నతాధికారి ఐజీపీ వర్తికా కటియార్ యంత్రాంగాన్ని సమన్వయపరచడంలో విఫలమయ్యారనే నివేదిక ఆధారంగానే రాత్రికి రాత్రే ఐజీపీపైనా ప్రభుత్వం బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్థానికంగా ప్రజాప్రతినిధులు సలహాలు తీసుకోకుండా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జిల్లాలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి నూతన ఐజీపీ, ఎస్పీలను నియమించారు.

ప్రైవేట్ అంగరక్షకుల కాల్పులతో పరుగు తీస్తున్న రాజశేఖర్

బనశంకరి సన్నిధిలో తులాభార సేవలు

బనశంకరి అమ్మవారు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : బనశంకరి అమ్మవారి జాతర మహోత్సవాలు పూర్తయిన అనంతరం భక్తులు గురువారం పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు రాహుకాల పూజలు చేసుకున్నారు. భక్తులు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అన్నసంతర్పణ చేశారు. మొక్కులు ఉన్న భక్తులు తులాభార సేవలో నిత్యావసరాలు, బెల్లం, బియ్యం తదితరాలను ఆలయానికి అందించారు.

సతాయింపులు తాళలేక విద్యార్థిని బలవన్మరణం

మైసూరు, న్యూస్‌టుడే : తనను ప్రేమించాలని వేధిస్తున్న ఆదిత్య అనే యువకుడి ఒత్తిడి తట్టుకోలేక దివ్య (17) అనే విద్యార్థిని ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. నంజనగూడు నీలకంఠనగరకు చెందిన ఆమె స్థానిక ప్రభుత్వ కళాశాలలో మొదటి ఏడాది మాధ్యమిక విద్యార్థిని. దేబూరు గ్రామానికి చెందిన ఆదిత్య వేధింపులకు ఆమె మానసికంగా కుంగిపోయింది. దివ్య తల్లిదండ్రులు అతన్ని పిలిపించి బుద్ధి చెప్పినా తీరు మార్చుకోలేదు. లేఖ రాసి పెట్టి ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదుతో నంజనగూడు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉత్తర కన్నడలోనూ 'మంకీ ఫీవర్'

కార్వార, న్యూస్‌టుడే : సిద్ధాపుర తాలూకా ముళగుంద గ్రామంలో ఈ ఏడాది మొదటి మంకీ ఫీవర్ కేసు నమోదైంది. ఓ 80 ఏళ్ల వృద్ధునికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో అతనికి ఈ వ్యాధి సోకిందని గుర్తించారు. బాధితుడ్ని క్వారంటైన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బంది ముళగుంద, చుట్టుపక్కల గ్రామాల్లో ఈ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

తల్లి దూషించిందనే బిడ్డను కడతేర్చాడట..

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : కోల్‌కతాకు చెందిన ఆరేళ్ల బాలిక షాజహాన్ కతూన్ (6) గొంతు నులిమి హత్య చేసిన యూసుఫ్ అనే కార్మికుడిని వైట్‌ఫీల్డ్ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. బాలిక తల్లి తనను దూషించి, గొడవ పెట్టుకున్నందుకు అక్కసుతోనే బాలికను అపహరించి హత్య చేశానని నిందితుడు అంగీకరించాడు. నల్లూరహళ్లిలో వలస కార్మికులు షెడ్లు వేసుకుని ఉంటున్నారు. బాలిక నివాసం సమీపంలోనే నిందితుడు కూడా ఉండేవాడని పోలీసులు తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితుడ్ని గుర్తించి అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

అయ్యో పాపం..ఇంట్లోనే మృతదేహం

మండ్య, న్యూస్‌టుడే : ఆరు నెలల కిందట కనిపించకుండా పోయిన మహదేవస్వామి అలియాస్ బోటి మహదేవ (45) మృతదేహం దొడ్డ అరసినకెరె గ్రామంలోని ఆయన నివాసంలోనే గురువారం లభించింది. మద్దూరు, చుట్టుపక్కల ప్రాంతాల్లో తెలిసిన వారి వద్ద పెద్ద మొత్తంలో అప్పులు చేసుకుని కనిపించకుండా పోయాడు. అతని నివాసంలో అస్థిపంజరంగా మారిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతని తీరు నచ్చక చాన్నాళ్ల కిందటే భార్య, బిడ్డలు దూరం అయ్యారు. బయట నుంచి తలుపు గడియ బిగించి, వెనుక వాకిలి నుంచి లోపలకు వెళ్లి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని మద్దూరు గ్రామీణ ఠాణా పోలీసులు గుర్తించారు.

సత్కార దండ

ఉత్తమ సేవలు అందిస్తున్న బెంగళూరులోని హలసూరు గేట్ ట్రాఫిక్ ఠాణా సబ్‌ఇన్‌స్పెక్టర్ మరిస్వామిని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్‌సింగ్ గురువారం అభినందించారు. ట్రాఫిక్ విభాగం జాయింట్ పోలీసు కమిషనర్ కార్తిక్‌రెడ్డి, డీసీపీ అనూప్‌శెట్టి సమక్షంలో ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. (న్యూస్‌టుడే, హలసూరు)

EENADU Classifieds JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K ✆ 89776 39662, 89776 39663

మంచి అవకాశం 100% జెన్యున్, న్యూగా స్టార్ట్ చేసిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్‌చేస్తూ వీక్లీ 5Kto10k సంపాదన. Q: ఇంటర్/డిగ్రీ. ✆ 96668 25999

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. 7799797801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కృతికారెడ్డి హత్య కేసు.. అభియోగపత్రం సిద్ధం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : వైద్యురాలు కృతికారెడ్డి హత్య కేసు దర్యాప్తును పూర్తి చేసిన మారతహళ్లి పోలీసులు 1200 పుటల అభియోగపత్రాన్ని సిద్ధం చేశారు. శుక్రవారమే ఈ అభియోగపత్రాన్ని ఏసీజేఎం న్యాయస్థానంలో దాఖలు చేస్తామని ప్రత్యేక ప్రాసిక్యూటర్ ప్రసన్న కుమార్ తెలిపారు. మరో యువతిని వివాహం చేసుకునేందుకు ఆమె భర్త మహేంద్ర రెడ్డి దశల వారీగా మత్తు మందు ఇస్తూ హత్య చేశాడని దర్యాప్తు చేసిన అధికారులు గుర్తించారు. హత్యకు సంబంధించి కొందరితో చాటింగ్ చేయడంతో పాటు 72కు పైగా సాక్ష్యాలను సేకరించారు.

పాలికె విభజన చట్టంపై హైకోర్టులో వ్యాజ్యం

బెంగళూరు (రాజాజీనగర) : గ్రేటర్ బెంగళూరు పాలన చట్టాన్ని ప్రశ్నిస్తూ ఇచ్చిన అన్ని అర్జీలను ఒకటిగా పరిగణించి విచారణ చేపడతామని ఉన్నత న్యాయస్థానం ప్రకటించింది. మార్చి 11 నుంచి విచారణ కొనసాగిస్తామని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చల పీఠం తెలిపింది. గ్రేటర్ బెంగళూరు పాలన చట్టాన్ని ప్రశ్నిస్తూ దర్శకుడు టీఎస్ నాగాభరణ, నటుడు ప్రకాశ్ బెళవాడి, సిటిజన్ యాక్షన్ ఫోరం, కాత్యాయని చామరాజ తదితరులు అర్జీలు వేసుకున్నారు. ఈ నాలుగు అర్జీలను కలిపి ఒకే అర్జీగా విచారణ చేస్తామనిధర్మాసనం ప్రకటించింది.

కులకర్ణి బెయిల్ పిటిషన్ వాయిదా

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : తనకు బెయిలు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే వినయ్ కులకర్ణి వేసుకున్న అర్జీ విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి (శుక్ర) వాయిదా వేసింది. సీబీఐ తరఫున ప్రభుత్వ న్యాయవాది పి.ప్రసన్న కుమార్ వాదనలు వినిపించారు. ఇద్దరు సాక్షుల విచారణ పూర్తయ్యే వరకు బెయిలు ఇవ్వవద్దని ఆయన వాదనలు వినిపించారు. గతంలో ఇచ్చిన బెయిలు షరతులను ఆయన ఉల్లంఘించారని ఆరోపించారు. షరతులు ఉల్లంఘించారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని కులకర్ణి తరఫు న్యాయవాది సీవీ నాగేశ్ వాదించారు. ఇరు వర్గాల వాదనలను ఆలకించిన జస్టిస్ సునీల్ యాదవ్ తదుపరి విచారణను నేటికి వాయిదా వేశారు.

భయపెడుతున్న చలిపులి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో చలి పులి పౌరులకు వణుకు పుట్టిస్తోంది. బెంగళూరు, బెంగళూరు గ్రామీణం, బళ్లారి, చిక్కబళ్లాపుర, చిక్కమగళూరు, హాసన, రామనగర, చిత్రదుర్గ, దావణగెరె, కోలారు, విజయనగర, తుమకూరు, శివమొగ్గ జిల్లాల్లో ఈ వారం ప్రారంభం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ వారాంతం నుంచి రెండు రోజుల పాటు ఆయా జిల్లాల్లో చెదురుమదురు జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. వర్షం కురిసిన అనంతరం కొద్ది రోజుల పాటు చలిగాలుల తీవ్రత ఉంటుందని అధికారులు తెలిపారు.

వీనుల విందుగా త్యాగరాజ స్వరలయలు

మహిళామణుల స్వర నీరాజనం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : సంస్కృతి, సంబరాలకు నెలవైన బెంగళూరులో త్యాగరాజ ఆరాధనోత్సవాలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. శ్రీ సద్గురు త్యాగబ్రహ్మ ఆరాధన కైంకర్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛామరాజపేటలోని శృంగేరి శంకరమఠంలో 179వ ఆరాధనోత్సవాలకు సంగీత కళాకారులు విడతలవారీ కదలివస్తున్నారు. ఈ స్వరార్చన వేదిక ఆదివారం వరకు సాయంత్రవేళల్లో నిర్వహిస్తారు. బుధవారం రాత్రి, గురువారం సాయత్రం కార్యక్రమాల్లో కళాకారులు ఏక కంఠ ధ్వనితో త్యాగరాజ పంచరత్న కృతుల కీర్తనలు ఆలపింపారు. ఈ వీనుల విందు మరపురానిదని సంగీత ప్రియులు తన్మయం చెందారు.

చురుకుగా అంబేడ్కర్ సౌధ పనులు

విధానసౌధ సమీపంలో జరుగుతున్న పనులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని విధానసౌధ సమీపంలో అంబేడ్కర్ స్ఫూర్తి సౌధ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. విధానసౌధ, వికాససౌధ, ఉద్యోగ సౌధలకు సమీపంలో, గతంలో ప్రభుత్వ ప్రెస్ ఉన్న ప్రాంతంలో నిర్మాణ అవసరాలకు సంబంధించిన తవ్వకాలను ప్రారంభించారు. ఈ నిర్మాణం పూర్తయితే సచివాలయంలోని పలు కార్యాలయాలు ఇందులోకి తీసుకు రావాలని ప్రభుత్వం యోచిస్తోంది.

నిత్యాన్నదానానికి విరాళం అందజేత


బీఆర్ నాయుడుకు డీడీ అందిస్తున్న ఎమ్మెల్యే, ప్రవాసాంధ్రులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : తిరుమల తిరుపతిలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి ప్రవాసాంధ్రుల బృందం రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించింది. విరాళం డీడీని బెంగళూరు దక్షిణ ఎమ్మెల్యే ఎం.కృష్ణప్ప నేతృత్వంలో జీఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ఈశ్వర నాయుడు, తెలుగు విజ్ఞాన సమితి ఉపాధ్యక్షుడు ఆర్.ఆదికేశవులు నాయుడు, వ్యాపారవేత్త వరప్రసాద్, తితిదే పాలక మండలి సభ్యుడు తిరుమలలో ఆలయం ఛైర్మన్ బీఆర్ నాయుడుకు బుధవారం అందజేశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని తండ్రీ కుమార్తెల దుర్మరణం

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: గంగావతి - శ్రీరామనగర్ మార్గంలోని ఢణాపుర కూడలి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని తండ్రీ కుమార్తెలు దుర్మరణం చెందిన ఘటన గురువారం సాయంత్రం జరిగింది. ద్విచక్ర వాహనంపై ఖాజా సాబ్ (50) ఆయన కుమార్తె హసీనా (15) ఢణాపుర వెళ్తుండగా మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రీ కుమార్తెలు ఘటనా స్థలంలోనే అసువులు బాశారు. గంగావతి గ్రామీణ ఠాణాలో కేసు నమోదైంది.

ఖాజాసాబ్ మృతదేహం

బస్సు కిందే మృతి చెందిన బాలిక

రూ.10 లక్షల విలువైన ఆభరణాల స్వాధీనం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దినకరన్ (40), రఘురామన్ (35) అనే నిందితులను రామమూర్తినగర ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి 85 గ్రాముల ఆభరణాలు, 1.515 కిలోల వెండి వస్తువులను జప్తు చేసుకున్నారు. చోరీ సొత్తు విలువను రూ.10 లక్షలుగా అంచనా వేశారు. కస్తూరినగర డాక్టర్ లేఅవుట్‌లోని ఒక ఇంట్లో వాటిని దొంగిలించారని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

పేలిన బస్సు టైరు

శివమొగ్గ, న్యూస్‌టుడే : వేగంగా వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు ఒక్కసారిగా పేలడంతో శకలాలు పక్కనే వెళుతున్న బైకుపై పడ్డాయి. ఈ హఠాత్ పరిణామానికి బీరు (42), లక్ష్మి అనే మహిళ బైకు నుంచి కిందకు పడిపోయారు. తీవ్రంగా గాయపడిన వీరిని చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బీరు మరణించగా, లక్ష్మి కోలుకుంటోందని వైద్యులు తెలిపారు. భద్రావతి తాలూకా బీఆర్‌పీ హెచ్ కూడలి వద్ద గురువారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది. భద్రావతి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రయాణికులకు గాయాలు

కార్వార, న్యూస్‌టుడే : హళియాళ తాలూకా బానసగేరి గ్రామం వద్ద గురువారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సీమంత్ మహంతేశ కమ్మార (10) అనే విద్యార్థి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఎదురుగా వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే ప్రయత్నంలో డ్రైవరు బస్సును రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. బస్సును వెనక్కు తీసేందుకు అగ్నిమాపకదళ సిబ్బంది కట్టర్‌లను ఉపయోగించారు. ప్రమాదంలో గాయపడిన బాధితులను చికిత్స కోసం హళియాళ తాలూకా ఆసుపత్రిలో చేర్పించారు.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆలయంలో ఆండాళ్ తిరుకల్యాణం

ఆలయంలోని మూల విగ్రహాలు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : వివేకనగర వణ్ణార్‌పేట బస్టాండ్ సమీపంలోని అరంగనాథర్ ఆండాళ్ ఆలయంలో ఆదివారం ఆండాళ్ తిరుకల్యాణాన్ని నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 5.30 నుంచి 7 వరకు తిరుప్పావై పారాయణం, తిరువారాధన, మహామంగళ హారతి, తీర్థ ప్రసాదాల పంపిణీ ఉంటుంది. ఉదయం 10 నుంచి 12 వరకు తిరు ఆండాళ్ తిరు కల్యాణం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 నుంచి అన్నసంతర్పణ ఉంటుందని ఆలయ ప్రతినిధి ఎం.శేషగిరి తెలిపారు. తిరు కల్యాణంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

గవర్నర్‌కు ప్రత్యేక ఆహ్వానం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : తుమకూరులో ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు జరిగే కర్ణాటక క్రీడా పోటీ-2025-26లను ప్రారంభించేందుకు రావాలని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్‌ను హోంశాఖమంత్రి డాక్టర్ పరమేశ్వర్ ఆహ్వానించారు. గురువారం ఇక్కడ లోక్ భవన్‌కు ఆయన, కర్ణాటక ఒలంపిక్ సంస్థ అధ్యక్షుడు గోవిందరాజుతో కలిసి వెళ్లి గవర్నర్‌ను కలిశారు. కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందించి తుమకూరుకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి పరమేశ్వర్, గోవిందరాజు

హోసూరు కబుర్లు

వినియోగదారులకు సంక్రాంతి కానుకల పంపిణీ

కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

హోసూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశం మేరకు గురువారం కృష్ణగిరి జిల్లాలోని రేషను దుల వినియోగదారులకు రూ.3000 విలువైన పొంగల్ కానుకలను రేషన్ దారులకు పంపిణీ చేశారు. డెంకణీకోట తాలూకా పూనపల్లిలో డీఎంకే నాయకుడు మంజునాథప్ప నేతృత్వంలో వినియోగదారులకు కానుకల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మధురెడ్డి, చెన్నవీరారెడ్డి, చంద్రప్ప, చేతన్, మధు, ఆదినారాయణ స్వామి పాల్గొన్నారు. 37వ వార్డు టీవీఎస్ నగర్ రేషన్ దుకాణం వద్ద కార్పొరేటర్ చెన్నప్ప తాగనీరు, కుర్చీలు ఏర్పాటు చేయించారు. ఎమ్మెల్యే వై.ప్రకాష్, మేయర్ ఎస్.ఎ. సత్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎ.మనోహరన్ ప్రచురించిన తిరువళ్లువర్ రచించిన తిరుక్కురళ్ పుస్తకాలను ఐ.ఎన్.టీ.యు.సి. జిల్లా అధ్యక్షుడు మునిరాజ్ ఉచితంగా గ్రంథాలయానికి అందించారు. కార్యక్రమంలో ప్రముఖులు సుమన్, సరోజ, లలిత, చంద్రప్ప, రాజా, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పొంగల్ కానుకలు

కెలమంగలం (డెంకణీకోట), న్యూస్‌టుడే : కెలమంగలం ప్రభుత్వ చౌకదుకాణంలో కార్డుల లబ్ధిదారులకు పొంగల్ కానుకలను ఎమ్మెల్యే రామచంద్రన్ పంపిణీ చేశారు. బియ్యం, చెక్కెర, పంచె, చీర, కొంత నగదు నగదు అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధికారి జగన్నాథన్, మాజీ కౌన్సిలర్ జయరాం, సి.పి.ఐ నగర కార్యదర్శి మధుకుమార్, డీఎంకే నగర కార్యదర్శి దస్తగిరి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

వ్యాపారి దారుణ హత్య

గురుప్రసాద్

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు కుందుమారనపల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గురుప్రసాద్ (31) దారుణ హత్యకు దురయ్యారు. బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా డెంకణీకోట శివారు మేకలగౌనూరు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు వచ్చి పిలిచారు. గురుప్రసాద్ తల్లి మునిరత్నమ్మ వాకిలి తీసింది. బయటికి వచ్చిన గురుప్రసాద్‌తో వారు గొడవపెట్టుకొని కత్తులతో పొడిచి పరారయ్యారు. గురుప్రసాద్ అక్కడే కుప్ప కూలి చనిపోయాడు. డెంకణీకోట డీఎస్పీ ఆనందకుమార్, ఇన్‌స్పెక్టర్ శంకర్, కెలమంగలం పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని డెంకణీకోట ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పొంగల్‌ను సంతోషంగా జరుపుకోవాలి

బేరికె, (న్యూస్‌టుడే) : బేరికెలోని సహకార బ్యాంక్ వద్ద గురువారం వినియోగదారులకు సంక్రాంతి కానుకలను నాయకులు బ్యాంక్ ప్రతినిధి కాళియప్పన్, కార్యదర్శి నాగేశ్ పంపిణీ చేశారు. మూడు వేల రూపాయల విలువైన సరుకులు, దుస్తులు ఇస్తున్నట్లు తెలిపారు. వీటితో పొంగల్‌ను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బేరికె మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, డీఎంకే ప్రముఖుడు వి.ఎస్.ఆర్.మణి, నాయకులు వెంకటేశ్, అశోక్, బాబు, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కానుకలు అందజేస్తున్న కాళియప్పన్, నాగేశ్

అశ్లేష బలి సేవలో సినీనటుడు సుమన్

మంగళూరు, న్యూస్‌టుడే : బహుభాషా నటుడు సుమన్ తల్వార్ తన భార్య శిరీష, కుమార్తె అఖిళ్వతో కలిసి కుక్కె సుబ్రహ్మణ్యలో అశ్లేష బలి సేవలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 1400 మంది బలి సేవలు చేయించుకున్నారని ఆలయం ప్రతినిధులు ప్రకటించారు. ప్రతి మంగళవారం ఆలయంలో అశ్లేష బలి సేవలు నిర్వహిస్తారు. ప్రతి వారం నాలుగు బ్యాచ్‌లు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకుని, రుసుము చెల్లిస్తే ఈ సేవల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది.

ఆలయ ఆవరణలో నటుడు సుమన్, కుటుంబ సభ్యులు

లిటిల్ సౌత్ ఇండియా విజేత అనీశ్వర్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : తెలుగు బిగ్‌బాస సీజన్-2 విజేత కౌశల్‌మందా నిర్వహించిన లిటిల్ మిస్-మిస్టర్ సౌత్ ఇండియా పోటీల్లో బెంగళూరు బాలుడు అనీశ్వర్ రెండో రన్నరప్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. పోటీలకు దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది ప్రతిభవంతులు హాజరయ్యారు. అనీశ్వర్ న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. బలమైన కమ్యూనికేషన్ నైపుణ్యం క్రమశిక్షణతో తయారు కావడంతో పోటీదారుల్లో ప్రత్యేకంగా నిలిచి గుర్తింపు పొందాడు.

విజేతకు టైటిల్ అందిస్తున్న నిర్వాహకులు

రాజకాలువల్లో పూడిక తొలగింపు షురూ

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బెంగళూరు నగరంలో వర్షాలు పూర్తిగా నిలిచి పోవడంతో ముంపు ప్రాంతాల్లో ఉన్న రాజకాలువల్లో పూడక తొలగింపు పనులకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) శ్రీకారం చుట్టింది. వాననీరు సాఫీగా ప్రవహించే విధంగా పూడిక తొలగిస్తున్నారు. పెద్ద కాలువల్లో పనులకు యంత్రాలను ఉపయోగిస్తున్నారు. లోతు కలిగిన కాలువలో రోబోటిక్ యంత్రాలను వినియోగిస్తున్నారు. రాజకాలువల ఉపకాలువల్లో పూడిక తొలగిస్తే వాననీటి ముంపును నియంత్రించవచ్చనే ఉద్దేశంతో వాటిల్లో పూడిక తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హెబ్బాళ్, కోరమంగల, చల్లఘట్ట, వృషభావతి రాజకాలువల పొడవు 280 కిలోమీటర్లు. ప్రస్తుతం వంద కిలోమీటర్ల పూడిక తొలగించేందుకు కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. వాటితో పాటు రాజకాలువలకు అనుబంధం ఉన్న ఉప రాజకాలువల్లో పూడిక తొలగిస్తున్నారు. ఉప రాజకాలువల్లో పూడిక తొలగింపుపై దృష్టి సారించారు. తద్వారా ముంపు నుంచి సంరక్షించుకోవచ్చనే అభిప్రాయం అధికారుల్లో ఉంది. తొలగించిన పూడికను వాహనాల ద్వారా బయటకు పంపిస్తున్నారు. భారీ వర్షాలకు రాజకాలువలు పొంగి ప్రవహిస్తున్న విషయం తెలిసిందే. నీరు సాఫీగా దిగువ ప్రాంతాలకు ప్రవహించే విధంగా చర్యలు చేపట్టారు. లోతైన కాలువల్లో ఆధునిక యంత్రాలను ఉపయోగిస్తున్నారు. నీరు సాఫీగా ప్రవహిస్తే ఇళ్లలోకి నీరు చేరదు లోతట్టు ప్రదేశాలు ముంపునకు గురి కావు. ముంపు ప్రాంతాల్లో ఉన్న రాజకాలువలు, ఉపరాజకాలువల్లో ఉన్న పూడిక తొలగిస్తున్నారు.

కైగుండనహళ్లిలో పూడిక తొలగిస్తున్న కార్మికులు

చెత్త విభజన కేంద్రం ప్రారంభం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద చెత్త విభజన కేంద్రం ప్రారంభమైంది. బెంగళూరు చెత్త నిర్వహణ ప్రాధికార, గ్రేటర్ బెంగళూరు ప్రాధికార, బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాధికార సంయుక్తంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశాయి. విమానాశ్రయంలో నిత్యం 24 నుంచి 26 టన్నులు చెత్త పోగవుతోంది. చెత్తను సేకరించడం పెద్ద కష్టంగా మారడంతో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎండు, పచ్చి చెత్తను విభజిస్తారు. పచ్చి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చుతారు. ఎండు చెత్తను సిమెంట్ కంపెనీలు, బిడదిలో ఉన్న చెత్త ఆధారిత విద్యుత్తు కేంద్రానికి తరలిస్తారు. కేంద్రం ప్రారంభం వల్ల విమానాశ్రయం ఎదుర్కొంటున్న చెత్త సమస్యకు పరిష్కారం దొరికిందని అధికారులు తెలిపారు.

విమానాశ్రయం వద్ద చెత్త నిర్వహణ కేంద్రం

ఉపాధి హామీ పథకానికి మెరుగులు

తుమకూరు, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని లోపాలను చక్కదిద్ది మెరుగులు దిద్దడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి సి.అశ్వత్థనారాయణ అగ్రహం వ్యక్తం చేశారు. తుమకూరు జిల్లా భాజపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనుసంధానంతో ఈపథకం కింద కేంద్రం 60:40 శాతం నిధులతో కొనసాగుతుందన్నారు. 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదాలో ఏడాదికి 100 రోజులను 125 రోజులకు పెంచినట్లు గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మౌళిక సౌకర్యాల కల్పనపై కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకత వ్యక్తం చేయడంపై అశ్వత్థనారాయణ ఆక్షేపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జ్యోతిగణేష్, సురేష్‌గౌడ, భాజపా జిల్లా అధ్యక్షుడు రవిశంకర్, నాయకులు హుచ్చయ్య, గంగరాజు, సందీప్‌గౌడ, రవీశయ్య, ధనుస్, సదాశివయ్య, గణేశ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

విలేకరులతో మాట్లాడుతున్న అశ్వత్థనారాయణ, తదితరులు

రహదారిని పరిశీలించిన తహసీల్దార్

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని నాగలమడక హోబళి తిమ్మాపురం గ్రామం నుంచి శ్రీరంగపురకు వెళ్లే రహదారి ఆక్రమణకు గురైందనే ఫిర్యాదు నేపథ్యంలో తహసీల్దార్ వై.రవి గురువారం రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన నాయకుడు రామాంజినప్ప, రైతులు తమకు ఫిర్యాదు చేశారని, పరిశీలించిన తర్వాత ఆక్రమణకు గురైనట్లు గుర్తించామన్నారు. రహదారిని సర్వే చేయించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తిమ్మాపురం గ్రామ రైతులు పొలాలకు వెళ్లే దారిని ఒక ప్రైవేటు కంపెనీ నిర్వాహకులు ఆక్రమించి ప్రహరీ నిర్మించి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆక్రమించుకొన్న వారికి నోటీసులు జారీ చేసి రహదారిని వదిలేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో తహసీల్దార్ రవికి ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజినప్ప కృతజ్ఞతలు తెలిపారు. తాలూకా సర్వే అధికారి చంద్రశేఖర్, ఆర్ఐ నారాయణప్ప, వి.ఎ. మధు, తిప్పేస్వామి, ఈరప్ప, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోడ్డు మ్యాపును పరిశీలిస్తున్న తహసీల్దార్ రవి తదితరులు

సైన్స్ ఎగ్జిబిషన్‌లో రాణించిన హృతిక్

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని అరసికెరె ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి హృతిక్ ధార్వాడలోని రాయపూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో వ్యక్తిగత విభాగంలో రాణించి విజేతగా నిలిచి దక్షిణ భారత డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు తెలంగాణ హైదరాబాద్‌లో దక్షిణ భారత డివిజనల్ స్థాయి పోటీలు జరునున్నాయి. పాఠశాల, ఆసుపత్రి సిగ్నలింగ్ వ్యవస్థ, అగ్నిమాపక యంత్రం నమూనాను పోటీలో ప్రదర్శించడం ద్వారా హృతిక్ విజేతగా నిలిచినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. హృతిక్‌ను పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జి.హెచ్.రేణుకారాజ్, ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు కవితమ్మ, సభ్యులు, ఉపాధ్యాయులు ఎన్.హనుమేష్, జి.కె.మోహన్ కుమార్, ఎస్.కుమార్, ఎం.వి.అభిషేక్, ఆర్.విమల, సి.ఎస్.రష్మి, మానస, శ్రీలక్ష్మి, తల్లిదండ్రులు అభినందించారు.

జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకుంటున్న హృతిక్

కాలమానిని విడుదల చేసి ప్రదర్శిస్తున్న ప్రముఖులు

తెలుగు సమాఖ్య కాలమానిని విడుదల

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటక తెలుగు సమాఖ్య 2026 ఏడాది కాలమానిని గుంటూరులో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆవిష్కరించింది. ఏటా సమాఖ్య కాలమానిని ముద్రించి, సభ్యులు, తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న క్యాంపుల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు సాదినేని రంగారావు తెలిపారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, కళాకారుడు గజల్ శ్రీనివాస్ సంయుక్తంగా కాలమానిని ఆవిష్కరించారని గారపాటి రామకృష్ణ పేర్కొన్నారు.

ఘనంగా ఫుట్‌బాల్ పురస్కారాల ప్రదానం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో తొలి సారి క్రీడాకారులను అభినందిస్తూ సత్కరించారు. బుధవారం రాత్రి ఆస్టిన్‌టౌన్ ఫుట్‌బాల్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత మాజీ క్రీడాకారుడు ఆరుమైనాయగంకు జీవసాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఫుట్‌బాల్ క్రీడకు తన వంతు సేవలందించిన చిక్కచెన్నయ్య, బి.వెంకటే, కార్తీక్ గోవిందస్వామి, తన్వీనాయర్, మృత్యుంజయలను సత్కరించారు. భారత ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్‌ఛెత్రి, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు కల్యాణ్‌చౌబే, కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు ఎన్.ఎ.హ్యారీస్, ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ్, కర్ణాటక ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు కె.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

అరుమైనాయగంను సత్కరిస్తున్న హ్యారీస్ తదితరులు

దుస్తుల ప్రదర్శన ప్రారంభం

బెంగళూరు (యశ్వంతపుర) : వివిధ నమూనాలతో కూడిన దుస్తుల ప్రదర్శన గురువారం ఇక్కడ నగరంలోని రాజప్రస్థానం మైదానం అనంత కన్వెన్షన్ హాల్లో ప్రారంభమైంది. ప్రదర్శనను బెంగళూరు కేంద్ర లోక్‌సభ సభ్యుడు పీసీమోహన్, నగర మాజీ పోలీసు కమిషనర్ భాస్కర్ రావు ప్రారంభించారు. వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక సెమినార్లను నిర్వహిస్తారు. అన్ని రకాల దుస్తుల నాణ్యత తదితర వాటిని వినియోగదారులు తెలుసుకునేందుకు ప్రదర్శన ఉపయోగపడుతుందని ఎంపీ పీసీ మోహన్ తెలిపారు. వ్యాపారులు, వినియోగదారుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు బెంగళూరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ప్రకాశ్ పిర్గల్ వెల్లడించారు. కొత్త ఉత్పత్తులను ఆవిష్కరిస్తామన్నారు. ప్రదర్శన ఉదయం పది గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు వారం పాటు కొనసాగుతుందని వివరించారు.

ధణిసంద్రలో నివాసాల కూల్చివేత

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : ధణిసంద్రలోని ఎస్ఆర్‌కె లేఅవుట్‌లో అక్రమంగా తలెత్తిన నివాస గృహాలను గట్టి పోలీసు బందోబస్తు మధ్య గురువారం ఉదయం బీడీఏ అధికారులు కూల్చివేశారు. నివాసదారులు నిరసనలు వ్యక్తం చేసినా అధికారులు పట్టించుకోలేదు. రెండు వందలకు పైగా ఇళ్లను కూల్చారు. తమ ఇళ్లకు రెవెన్యూ దాఖలాలు ఉన్నప్పటికీ అధికారులు లెక్క చేయకుండా తొలగించారని, ఇళ్లలో ఉండే వస్తువులను బయటకు తీసుకొచ్చేందుకు అవకాశం ఇవ్వలేదని బాధితులు ఆరోపించారు. అక్కడ ఉన్న ఇళ్లను పూర్తిగా తొలగించి రూ.10 కోట్లు విలువ చేసే భూస్వాధీనం చేసుకుంటామని అధికారులు తెలిపారు.

ఈనెల 10న మకర సంక్రాంతి మహాసత్సంగ్

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ గురూజి నేతృత్వంలో ఈనెల 10న బొమ్మనహళ్లి వాజ్‌పేయీ మైదానంలో మకర సంక్రాంతి మహా సత్సంగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఇక్కడ జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోజు సాయంత్రం ఆరు గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రజలకు మంచి ఆరోగ్యం, శాంతి, మాదక ద్రవ్యాల రహిత సమాజం తదితర వాటి కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు, మహిళలు, గార్మెంట్ కార్మికులు భారీ సంఖ్యలో హాజరవుతారని వెల్లడించారు.

ప్రచార పత్రికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డి, తదితరులు

శాస్త్ర సాంకేతిక అంశాలపై ఆసక్తి

బెంగళూరు (యలహంక): శాస్త్ర సాంకేతిక రంగాలపై వస్తున్న ఆసక్తికరమైన విషయాలతో కూడిన పుస్తకాలపై ప్రజల్లో అభిరుచి పెరుగుతుండటం శుభ సంకేతమని డీఆర్‌డీఓ సీనియర్ శాస్త్రవేత్త జి.దేవానంద గోపాల్ తెలిపారు. ఇక్కడ పబ్లిక్ రిలేషన్స్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ వి.లక్ష్మణ్ రాసిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డాక్టర్ లక్ష్మణ్ తన మూడు దశాబ్దాల ప్రజా జీవితంలో మధుర స్మృతులను ఈ పుస్తకంలో చక్కగా గుర్తుకు తెచ్చారన్నారు. యువత పుస్తక పఠనంపై అభిరుచి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఛైర్మన్ ఎం.బి.జయరాం తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని విడుదల చేసున్న శాస్త్రవేత్త దేవానంద గోపాల్ తదితరులు

'ఆధునిక సాంకేతికత విస్తరించాలి'

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : తరగతి గదిలో పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా పరిశోధనలకు కేంద్రంగా మారాలని విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎస్.విద్యాశంకర్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక గీతం విశ్వవిద్యాలయంలో జరిగిన జదస్సులో ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యా సూచికలో అమెరికా, జపాన్ వంటి దేశాలు 85.5 పాయింట్లను సాధించగా భారత్.. 9పాయింట్లను మాత్రమే సాధించినట్లు గుర్తు చేశారు. ఇంజినీరింగ్ విద్యలో ఆధునిక సాంకేతికత వినియోగం మరింత పెరగాలన్నారు. ఏటేటా విశ్వవిద్యాలయాల పాఠ్యాంశాలు మారాల్సి ఉందన్నారు. సదస్సులో మొత్తం 15దేశాలకు చెందిన 500మంది విద్యారంగ ప్రతినిధులు పాల్గొనగా, 76పరిశోధన పత్రాలను సమర్పించినట్లు గీతం విశ్వవిద్యాలయం ప్రొచాన్స్‌లర్ ఆచార్య బసవరాజ్ గుండప్ప తెలిపారు. ఈనెల 10 వరకు సదస్సు నిర్వహిస్తారు.

కరదీపికను ఆవిష్కరిస్తున్న విద్యాశంకర్ తదితరులు

విద్యా సంస్థపై దాడులు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పన్ను వంచనలకు పాల్పడిన ఆరోపణలపై జీవన బీమానగర సమీపంలోని గ్లోబల్ సిటీ ఇంటర్నేషనల్ పాఠశాలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు దాడి చేశారు. పాఠశాల గదులు, యాజమాన్య ప్రతినిధుల నివాసాల్లోనూ బుధవారం రాత్రి పొద్దుపోయేంత వరకు సోదాలు చేశారు. పలు దస్త్రాలను జప్తు చేసుకుని వెళ్లారు.

మహిళా కండెక్టర్‌పై దాడి

గదగ, న్యూస్‌టుడే : గదగ తాలూకా అడవి సోమాపుర గ్రామంలో ఆర్టీసీ బస్సు కండెక్టర్ నేత్రావతిపై ఇద్దరు దాడి చేశారు. ఆమె ఫిర్యాదుతో ప్రకాశ సంకణ్ణనవర, నీలప్ప జంత్లి అనే వ్యక్తులను గదగ గ్రామీణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. స్టాపులో బస్సు నిలపకుండా వెళుతుందని ఆరోపించి, వీరిద్దరూ బైకులో బస్సును వెంబడించారు. టోల్‌గేటు వద్ద నిలిచిన బస్సులోకి ఎక్కి, ఆమెతో గొడవ పెట్టుకుని కొట్టారు. ఆమె పోలీసు ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేయడంతో వారిద్దరినీ అరెస్టు చేశారు.

నలుగురి అరెస్టు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఐ ఫోన్లను లక్ష్యంగా చేసుకుని దొంగిలిస్తున్న ఇద్దరిని మహదేవపుర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.14.25 లక్షల విలువైన 28 ఐఫోన్లను జప్తు చేసుకున్నారు. నిందితులిద్దరూ తమిళనాడుకు చెందిన వారు కాగా, వారి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది కేంద్ర కారాగారంలోని ఖైదీలకు గంజాయి సరఫరా చేసేందుకు వచ్చిన అహ్మద్ అక్బర్ అలియాస్ కణ్ణప్ప (22), మదరిపాళ్య అలియాస్ అజ్గర్ అలి (21)లను తుంగానగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. కొందరు ఖైదీలను భేటీ అయ్యేందుకు ములాఖాత్ చీటీని వారు తీసుకున్నారు. సోదాల్లో వారి వద్ద గంజాయి దొరకడంతో తుంగానగర పోలీసులకు అప్పగించారు. నిందితుల నుంచి వివరాలు రాబట్టేందుకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఇన్‌స్పెక్టర్‌పై కేసు నమోదు

హాసన, న్యూస్‌టుడే : ఆర్థిక లావాదేవీల్లో జరిగిన గొడవ, వ్యక్తిగత కక్షతో శివకుమార్ అనే ఇన్‌స్పెక్టర్ తనపై దాడి చేశాడని శశిధర్ అనే వ్యక్తి గోరూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. పదేళ్ల క్రితం హాసనలోని ఠాణాలో పని చేసిన శివకుమార్, ప్రస్తుతం బెంగళూరులో పని చేస్తున్నారు. దాడిలో గాయపడిన శశిధర్‌ను చికిత్స కోసం హిమ్స్‌లో చేర్పించారు. ఆస్తి కొనుగోలుకు తాను శివకుమార్ నుంచి నగదు తీసుకున్నానని, కొనుగోలు కుదరకపోవడంతో కొంత నగదును వెనక్కు ఇచ్చానని శశిధర్ చెప్పాడు. రూ.10 లక్షలు ఇవ్వాల్సి ఉండగా, రూ.26.5 లక్షలు ఇవ్వాలని కేసు వేయడంతో తమ ఇద్దరి మధ్య గొడవ ప్రారంభమైందన్నారు.

నగర విశ్వవిద్యాలయంలో పారిశ్రామిక సదస్సు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బెంగళూరు నగర విశ్వవిద్యాలయంలో నెక్సస్ ఎడ్డ్-2026 పేరిట ఏర్పాటు చేసిన పారిశ్రామిక సదస్సును విశ్వవిద్యాలయం ఉపకులపతి బి.రమేశ్, పరశురామ్ తదితర ముఖ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ డిజిటలీకరణ అందుబాటులోకి రావడంతో వాటికి తగ్గట్టుగా శిక్షణా వ్యవస్థ మార్పు చెందాల్సిన అవసరముందన్నారు. ఉద్యోగ కౌశల్య అభివృద్ధి, పరీక్షా పూర్వ శిక్షణ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో కర్ణాటక అభివృద్ధి మండలి అధ్యక్షుడు టి.ఆర్.పరశురామ్, బిజినెస్ స్టడీస్ అధ్యక్షుడు జైప్రకాశ్ జోహూా డైరెక్టర్ రాజలక్ష్మీ శ్రీనివాసన్, డైరెక్టర్ ఎం.నిర్మల, రిజిస్ట్రార్ బి.రమేశ్‌కుడేనట్టి, ఆర్థికాధికారి ఎం.విజయలక్ష్మీ, ప్రిన్సిపల్ త్రిపుర జగ్గయ్య, రితికా సిన్హా తదితరులు పాల్గొన్నారు.

వేదికపై నిర్మల, రమేశ్, జైప్రకాశ్ తదితరులు

'వాహనదారులు శరస్త్రాణాలు ధరించాలి'

ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా శిరస్త్రాణాలు ధరించాలని లోక్‌సభ సభ్యుడు డాక్టర్ సుధాకర్ పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త హరినాథ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక వాహనదారులకు ఆయన శిరస్త్రాణాలు అందజేసి మాట్లాడారు. జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర రహదారులు వెళుతున్నాయని, వాహన రద్దీ పెరిగిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మోటారు వాహన చట్టాలను పాటించాలని సూచించారు. హరినాథరెడ్డి ఛారిటబుల్ ట్రస్టును ఆదర్శంగా తీసుకుని మరికొందరు దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకుడు రామలింగప్ప, పీఎల్‌డీ బ్యాంకు అధ్యక్షుడు అశ్వత్థరెడ్డి, డీసీసీ బ్యాంకు డైరెక్టర్ మంజునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, చిక్కబళ్లాపుర**

అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రామచంద్రపురలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు తెలుగు ప్రముఖులు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. దాతలు పద్మనాభరెడ్డి, చక్రపాణి, ఆంజనేయులు, జి.బాలు తదితరులు బాలలకు బుధవారం దుస్తులు కొనుగోలు చేశారు. వాటిని కుట్టించిన తరువాత బాలలకు అందజేశారు. బీఈఎల్ ఆంధ్ర మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తెలుగు పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఏటా పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు. చుట్టు పక్కల అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న బాలలకు దుస్తులు, రాత పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

దుస్తులు అందజేస్తున్న దాతలు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో లక్ష్మీసుదర్శన హోమం

నీర్మాన్వి రామనాథ్ క్యాంపులో సీతారామాలయం ప్రాంగణంలో లక్ష్మీసుదర్శన హోమం వైభవంగా నిర్వహించారు. అర్చకులు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. క్యాంపుల భక్తులు హాజరయ్యారు. వేద పండితులు జి.వి.వి.సత్యనారాయణశర్మ, భాగవతుల దుర్గాప్రసాద్ శర్మ, మణికంఠశర్మ, కృష్ణమాచార్యులు, ఫణీంద్రశర్మ, సాయిరామ్ ఆచార్యులు, జి.రవి కిరణ్‌శర్మ, సాత్విక్‌శర్మ, మహేష్‌శర్మ సాన్నిధ్యంలో హోమ పూజలు చేశారు. - న్యూస్‌టుడే, మాన్వి

అట్టహాసంగా క్రీడాకూట ప్రారంభం

క్రీడాజ్యోతి అందజేస్తున్న ప్రముఖులు

హాజరైన క్రీడాకారులు

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగులకు రెండు రోజులు నిర్వహించే క్రీడా పోటీలు నగరంలోని మహాత్మాగాంధీ మైదానంలో గురువారం అట్టహాసంగా మొదలయ్యాయి. జిల్లా అదనపు పాలనాధికారి శివానంద మొక్కకు నీళ్లు పోసి ప్రారంభించారు. ఆటగాళ్లలో ప్రతిజ్ఞ చేయించిన తర్వాత క్రీడాజ్యోతిని అందజేశారు. అనంతరం శివానంద మాట్లాడుతూ పనుల ఒత్తిళ్లతో సతమతమయ్యే ఉద్యోగుల్లో ఉపశమనం కోసం ఏర్పాటు చేసిన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని కల్పించే క్రీడలను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఏడు తాలూకాల నుంచి ఆటగాళ్లు తరలివచ్చారు. జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కృష్ణ శావంతగేరా, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శంకరగౌడ పాటిల్, నగరపాలక సంస్థ ఉప కమిషనర్ సంతోషిరాణి, ఉద్యోగ సంఘం ప్రతినిధులు హాజిబాబు, దొడ్డ నింగప్ప, భీమరాజ్ హవల్దార్ పాల్గొన్నారు. రెండు రోజులు ఆటల్లో పాల్గొనేందుకు 1266 మంది పేర్లను నమోదు చేసుకున్నారు. పురుషులకు ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, బాస్కెట్‌బాల్, గుంపు ఆటలు, చదరంగం, పరుగు పందెం, ఈత, గుండురాయి విసిరే పోటీలు, మహిళలకు కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, చెస్, పరుగు, ఈత, గుండురాయి విసిరే పోటీలు నిర్వహిస్తారు.

విమానంలో విద్యార్థుల సందడి

ఆకాశయానం.. ఆశల పయనం!

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : మూడిగెరె తాలూకా ముత్తిగెపుర ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థులు విమానంలో బెంగళూరుకు చేరుకుని సందడి చేశారు. రెండు రోజులు నగరంలోని వేర్వేరు పర్యాటక కేంద్రాలకు వెళ్లి, మళ్లీ బస్సులో ఇల్లు చేరుకున్నారు. ఈ పాఠశాలలో 5, 6, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు, శ్రీమంతులు, దాతల సహకారంతో విమానం టికెట్లు కొనుగోలు చేశారు. తమ ఊరి నుంచి శివమొగ్గ వరకు బస్సులో ప్రయాణించి.. అక్కడి నుంచి విమానంలో బెంగళూరుకు పయనమై వచ్చారు. వీరంతా బెంగళూరుకు మొదటిసారే రావడం మరో విశేషం. ఎప్పుడన్నా ఆకాశంలో విమానాన్ని చూసే తాము విమానం ఎక్కడ, బెంగళూరుకు రావడం ఒకలగా ఉందని విద్యార్థులు హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఉత్సవం విజయవంతానికి సమష్టి కృషి

వేదిక మీద ఉన్నతాధికారులు

హాజరైన ప్రముఖులు, నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే : 'రాయచూరు ఉత్సవ్‌ను నిర్వహించేందుకు సిద్ధం కావటాన్ని గర్వంగా భావిస్తున్నాం. సుదీర్ఘకాలంగా నిరీక్షిస్తున్న ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తున్న జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాం. విజయవంతానికి సంపూర్ణ సహకారం అందిస్తామని' వివిధ వర్గాల ప్రముఖులు హామీ ఇచ్చారు. ఈ నెల చివరి మూడు రోజులు జరిగే ఉత్సవ్ నిర్వహణపై అభిప్రాయాలను సేకరించేందుకు గురువారం జిల్లా పంచాయతీ సభా భవనంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సంఘాల, సంస్థల ప్రముఖులు, సాహితీవేత్తలు, మేధావులు, వ్యాపారులు, పాత్రికేయులు, పార్టీల నాయకులు, పోరాట సంఘాల ప్రతినిధులు హాజరై పలు సలహాలు ఇచ్చారు. కరవే జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ జైన్ మాట్లాడుతూ చిరకాలం గుర్తిండి పోయేలా ఉత్సవాన్ని జరపాలని, తమ ఇంటి ఉత్సవంలా భావించి ప్రజలు మమేకం కావాలని కోరారు. కర్ణాటక సంఘం అధ్యక్షుడు కె.శాంతప్ప ప్రసంగిస్తూ హంపి, కరావళి, లక్కుండి, బనవాసి ఉత్సవాల మాదిరి ఏటా రాయచూరు ఉత్సవ్‌ను నిర్వహించాలని సలహా ఇచ్చారు. కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కర్ణాటక సంఘం భవనం నుంచి ఊరేగింపును ఆరంభించాలన్నారు. జిల్లాకు కీర్తి తెచ్చిన మహనీయుల భావ చిత్రాలను ప్రదర్శనలో ఉంచాలని, స్థానిక కళాకారులకు పెద్దపీట వేయాలని కోరారు. జిల్లా విలేకరుల సంఘం అధ్యక్షుడు ఆర్.గురునాథ్ ఉపన్యసిస్తూ జిల్లా పత్రికల చారిత్రక నేపథ్యంపై విచార గోష్ఠులు నిర్వహించాలన్నారు. దాస, వచన, విప్లవ సాహిత్యంపై చర్చకు అవకాశం కల్పించాలని సాహితీవేత్త బాబు బండారిగల్ కోరారు. పాత్రికేయులు సత్యనారాయణ, అరవింద కులకర్ణి, మేటిగౌడ, సవిత సామాజిక వర్గం ముఖ్యుడు గోవిందు, ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు శరణబసవ, భారత జ్ఞాన వేదిక సంచాలకుడు హఫీజుల్లా, మహిళా కాంగ్రెస్ ప్రతినిధి శశికళ తదితరులు అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లా పాలనాధికారి నితీశ్ మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన సలహాలు, సూచనలు ఇచ్చారని హర్షం వెలిబుచ్చారు. ప్రతి తాలూకాలో ఇలాంటి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. జిల్లా అదనపు పాలనాధికారి శివానంద, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, ఏఎస్పీ కుమారస్వామి, రాయచూరు విభాగం సహాయ కమిషనర్ పంపణ్ణ, తహసీల్దార్ సురేష్‌వర్మ పాల్గొన్నారు.

హుబ్బళ్లి పోలీసులపై మహిళా కమిషన్ ఆగ్రహం

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : భాజపా మహిళా కార్యకర్తను వివస్త్రను చేసి కొట్టిన కేసులో కాంగ్రెస్ కార్పొరేటర్ సువర్ణ కలకుంట్ల, డేవిడ్ అనే కార్యకర్తతో కలిసి తొమ్మిది మందిపై కేశవాపుర ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరి ఫిర్యాదుతోనే తన సోదరిని పోలీసులు ఠాణాకు తీసుకువెళ్లి, వివస్త్రను చేసి కొట్టారని ఒక బాధితుని ఫిర్యాదుతో వీరిపై కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి జాతీయ మహిళా కమిషన్ స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుంది. ఆమెను వివస్త్రను చేసి దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీంకు కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ లేఖ రాశారు. వీడియో సాక్ష్యాలు, బాధితురాలి వాంగ్మూలం, ఘటన పూర్వాపరాల విచారణతో పాటు ఆమెకు మానసికంగా ధైర్యం చెబుతూ, వైద్య చికిత్స చేయిస్తున్న వివరాలను తమకు ఐదు రోజుల్లోగా తెలియజేయాలని ఆ లేఖలో ఆమె సూచించారు. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు తాము పోరాటం చేస్తామని భాజపా నాయకులు ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

జొన్న కొనుగోలు ప్రక్రియ ప్రారంభించరూ

తహసీల్దారు అరుణ్‌దేశాయ్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం కార్యకర్తలు

సింధనూరు, న్యూస్‌టుడే: జనవరి ఒకటి నుంచి జొన్న నూర్పిళ్లు ఆరంభమై.. వేగంగా సాగుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఇంతవరకూ జొన్న కొనుగోలు నమోదు, కేంద్రాలు తెరవడం వంటి చర్యలేవీ చేపట్టకుండా నిర్లక్ష్యం చూపుతోందని రాష్ట్ర రైతు సంఘం-హసిరు సేన నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ప్రభుత్వ తాత్సారాన్ని ఖండిస్తూ గురువారం నిరసనకు దిగారు. రాష్ట్రంలో జొన్న పంటను అత్యధికంగా పండించింది రాయచూరు జిల్లాలోనే అని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజ గోడిహాళ తెలిపారు. అధికారులు జొన్న రైతులకు కిందటేడాది చూపించిన కష్టాలు ఈ ఏడాది కూడా చూపిస్తే ఊరుకోమని హెచ్చరించారు. గత సంవత్సరం రైతుల నుంచి నమోదులు మాత్రం చేసుకుని నెలల తరబడి జొన్నలను కొనలేదు. దీంతో అవి మా వద్ద పురుగులు పట్టాయని, అనంతరం పురుగుపట్టిన జొన్నను తీసుకోమని మరో సమస్య తెచ్చిపెట్టారు. ఈసారి అలా టివి చేయకుండా రైతుల నుంచి సకాలంలో నమోదులు ప్రారంభించి, కేంద్రాల ద్వారా కొనుగోలు మొదలెట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. పోరాటంలో సీనియర్ నాయకులు నాగరాజ బంగి, నిరుపాదప్ప అడ్డి, రాము నాయక్ పులదిన్ని, రవి బసాపూరు పాల్గొన్నారు.

సిఫార్సులతో పింఛనుదారులకు న్యాయం

విశ్రాంత ఉద్యోగి శ్యామలీను సత్కరిస్తున్న నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే : ఎనిమిదో వేతన సంఘం సిఫార్సులతో పింఛనుదారులకు న్యాయం జరుగుతుందని అఖిల భారత రైల్వే మెన్స్ పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ గుంతకల్లు విభాగం కార్యదర్శి మస్తానవలీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు జీతాలు పెరిగినట్లే విశ్రాంత అధికారులు, సిబ్బందికి పెంపు ఉంటుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించినందున అపోహ వీడాలని కోరారు. రైల్వేలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు (58 లక్షలు) కంటే పింఛనుదారులు (65 లక్షల మంది) ఎక్కువగా ఉన్నందున కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందన్నారు. స్థానిక రైల్వే యూనియన్ కార్యాలయంలో గురువారం పింఛనుదారుల దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మస్తానవలీ ప్రసంగిస్తూ 33 ఏళ్లకు పైగా అందించిన సేవలకు పింఛనుదారులకు మేలు చేయడం సర్కారు బాధ్యతగా గుర్తు చేశారు. సంఘాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో వెల్ఫేర్ ఫెడరేషన్ ఒక్కటే మిగులుతుందని చెప్పారు. యాదగిరిలో రెఫరెల్ ఆసుపత్రిని ప్రారంభిస్తారని వెల్లడించారు. సహాయ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ 1979కు ముందు, తర్వాత పదవీ విరమణ చేసిన వారికి వేర్వేరు పింఛన్లు ఇచ్చే వారని తెలిపారు. మాజీ సైనికాధికారి నకడ సర్వోన్నత న్యాయస్థానంలో విజయం సాధించడంతో అందరికీ సమానంగా పింఛను లభిస్తున్నట్లు వివరించారు. కారుణ్య నియామకాల్లో ఉద్యోగం పొందిన వారు తండ్రిని లేక తల్లి బాగోగులను పట్టించుకోవడం లేదని ఫిర్యాదు అందితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటారన్నారు. విభాగం కార్యదర్శి సాయి శేఖర్, పింఛను ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు (రాయచూరు) సుదర్శన్, కార్యదర్శి పి.రామకృష్ణ, యూనియన్ కార్యదర్శి జంబణ్ణ తదితరులు పాల్గొన్నారు.

కలబురగిలో 'బాంబు' భయం

కలబురగి: గుర్తు తెలియని వ్యక్తులు ఆయా ప్రదేశాల్లో బాంబులు పెట్టామని బెదిరించడంతో కలబురగి నగరంలో అప్రమత్తత ప్రకటించారు. విమానాశ్రయం, బుద్ధ విహార, హైకోర్టు పీఠం, జిల్లా కోర్టు ఆవరణ, ప్రధాన బస్టాండ్, రైల్వేస్టేషన్లలో సోదాలు నిర్వహించారు. బాంబు నిష్క్రియ దళం, శ్వానదళం సిబ్బందితో సోదాలు చేపట్టారు. ధార్వాడ హైకోర్టు పీఠం, బాగల్‌కోట న్యాయస్థానంతో పాటు, ఇతర పీఠాలు, కోర్టులకు ఆత్మాహుతి దళాలు ఆర్‌డీఎక్స్‌తో వస్తున్నాయని వచ్చిన ఈ-మెయిల్స్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ సోదాలు నిర్వహించామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

కుమారుడ్ని కడతేర్చిన తండ్రి అరెస్టు

బెళగావి, న్యూస్‌టుడే : మద్యం తాగి వచ్చి నిత్యం ఇంట్లో గొడవపడుతున్నాడని కిరణ్ ఆలూర్ (31) అనే యువకుడిని అతని తండ్రి నిజగుణి హత్య చేశాడని పోలీసులు గుర్తించారు. హత్యకు సహకరించిన ఉస్మాన్ ముల్లాను, నిజగుణిని చిక్కోడి ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఇందిరానగరలోని ఉస్మాన్ ముల్లా నిర్వహించే హోటల్‌లో నిజగుణి పని చేసేవాడు. నిత్యం మద్యం తాగి వేధిస్తున్నాడని హోటల్‌కు పిలిపించి, వైరుతో ఉరి బిగించి హత్య చేశారు. మృతదేహాన్ని కారులో ఉంచుకుని దాన్ని ఖననం చేసేందుకు ప్రయత్నించారు. సాధ్యం కాకపోవడంతో అతను గుండెపోటుతో మరణించాడని అందరినీ నమ్మించి, అంత్యక్రియలు పూర్తి చేయించాడు. సంప్రదాయానికి అనుగుణంగా అంత్యక్రియలు చేయలేదని గుర్తించిన కిరణ్ స్నేహితులు పోలీసులకు ఉప్పందించారు. నిజగుణిని అదుపులోనికి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. నిందితులు ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రాయచూరు : రాయచూరు నగరం ఉప విభాగం-2 పరిధిలోని ఎన్‌జీవో కాలనీ, జములమ్మ గుడి, చుట్టు పక్కల ప్రదేశాల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తారు. 11 కేవీ ఉప కేంద్రం వద్ద అదనపు ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి పనులు చేయాల్సినందున కరెంట్‌ను స్తంభింప చేస్తున్నట్లు జెస్కాం అధికారులు వివరించారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు. వివరాల కోసం వినియోగదారుల సేవా కేంద్రానికి ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

మంత్రి బోసురాజు జిల్లా పర్యటన

మాన్వి, న్యూస్‌టుడే : రాష్ట్ర చిన్ననీటి, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు మూడు రోజులు జిల్లాలో పర్యటించనున్నారు. గురువారం రాత్రి బెంగళూరు నుంచి రైల్లో రాయచూరుకు చేరుకుంటారు. శుక్రవారం మాన్వి సర్వోదయ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత అధికారులతో సమావేశమవుతారు. ఏపీఎంసీ యార్డులో హక్కు పత్రాలు పంపిణీ చేస్తారు. రాయచూరులో బస చేస్తారు. శనివారం రాయచూరు పట్టణంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం మాన్వి నేతాజీ శిక్షణ సంస్థ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆదివారం సింధనూరు, మస్కి, లింగసుగూరు తాలూకాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ మేరకు మంత్రి ఆప్త సహాయకుడు వీరభద్ర హంచినాళ్ వివరాలు వెల్లడించారు.

రైతు నేతలతో గౌడ చర్చలు

బెంగళూరు (యశ్వంతపుర) : మాజీ ప్రధాన మంత్రి హెచ్.డి.దేవేగౌడ గురువారం బెంగళూరు పద్మనాభనగరలోని తన నివాసంలో పలువురు రైతు నేతలతో సమావేశమయ్యారు. బెంగళూరు గ్రామీణ ఎంపీ డాక్టర్ సి.ఎన్.మంజునాథ్ నేతృత్వంలో రైతు ప్రతినిధులు ఆయన ఇంటికి చేరుకున్నారు. ఉపనగర వలయ వర్తుల మార్గం (ఎస్‌టీఆర్‌ఆర్) పథకం కోసం వ్యవసాయ భూముల స్వాధీన ప్రక్రియ విషయంలో అక్రమాలపై వారు చర్చించారు. భూములకు సరైన పరిహారం అందించలేదని రైతులు వాపోయారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని గౌడ హామీనిచ్చారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం		
పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు		
08-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1606.58	1624.72
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	9,089	8,270
నీటి నిల్వ (టి.ఎం.సి)	31.318	75.580
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు		

సింధనూరు జిల్లా సాధనకు పోరాడదాం

సింధనూరు జిల్లా అంశంపై చర్చలో పాల్గొన్న వివిధ వర్గాల ప్రముఖులు

సింధనూరు, న్యూస్‌టుడే: జిల్లా హోదాకు అన్ని అర్హతలు ఉన్న సింధనూరును జిల్లా కేంద్రం చేసుకునేందుకు ఎన్నాళ్లయినా ప్రయత్నం చేద్దాం.. ఎట్టి పరిస్థితిల్లోనూ సింధనూరును జిల్లా చేసుకుందామని ప్రజలు తీర్మానించారు. సింధనూరు జిల్లా పోరాటంలో భాగంగా స్థానిక టౌన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన బృహత్ సమావేశానికి పెద్దసంఖ్యలో జనం విచ్చేశారు. వైద్యులు, న్యాయవాదులు, సంఘసంస్థలు, వ్యాపార సంస్థలు ఇలా అనేక రంగాల ప్రముఖులు కార్యక్రమానికి హాజరై మద్దతు పలికారు. ప్రముఖ వైద్యుడు బీఎన్. పాటిల్ మాట్లాడుతూ వైద్య, ఇంజినీరింగ్ కళాశాలలు తప్ప సింధనూరులో జిల్లా కేంద్రానికి అవసరమైన అన్ని కార్యాలయాలు ఉన్నాయన్నారు. నగరాభివృద్ధి ప్రాధికార సభ్యుడు వై. నరేంద్రనాథ్ మాట్లాడుతూ తొలుత మస్కి, లింగసూగూరు, సిరివార తాలూకాలతో సింధనూరును జిల్లా చేయమని కోరదామన్నారు. అక్కడున్న సంఘాలు, ఇతర వర్గాల ప్రజలను ఈ విషయమై సంప్రదించి వాళ్ల మద్దతు కోరాలని పేర్కొన్నారు. అనంతరం సమీపంలోని బళ్లారి జిల్లా సిరుగుప్ప, కొప్పళ జిల్లా కారటగి వాసుల మద్దతు కోరి ఆపై ప్రభుత్వం వద్ద పోరాటానికి దిగుదామని నిర్ణయించారు.

ఆకట్టుకున్న బాలల విజ్ఞాన ప్రదర్శన

ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు

రాయచూరు, న్యూస్‌టుడే : నగరం పరిధి లింగసూగూరు రహదారి దగ్గర్లోని ఎస్‌బీఐ కార్యాలయంపై అంతస్తులో గురువారం బాలల విజ్ఞాన ప్రదర్శన జరిగింది. చిన్నారులు స్వతహాగా రూపొందించిన సైన్స్‌కు సంబంధించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రత్న మోడరన్ స్కూల్ సంస్థాపకురాలు నాగరత్న కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రత్యేక పాఠశాలలు రాయచూరులో తెరవడం అభినందనీయమన్నారు. విశేష ప్రతిభావంత విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని, సానుకూల వాతావరణంలో చదువుకునే పరిస్థితిని కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. లర్నింగ్ స్కూల్ సంస్థాపకురాలు హిమబిందు మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. న్యాయవాది రాఘవేంద్ర, పారిశ్రామికవేత్త దేవేంద్రప్ప పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

మండ్య, న్యూస్‌టుడే : మద్దూరు న్యాయస్థానంలో విధులు నిర్వహిస్తున్న రమేశ్ అనే కానిస్టేబుల్ విశ్రాంతి గృహంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గత రెండు రోజులుగా తన భర్త ఇంటికి రావడం లేదని రమేశ్ భార్య పుష్పలత ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టగా మృతదేహం లభించింది. తాము ఉంటున్న వసతి గృహాల వద్ద మహేశ్ అనే కానిస్టేబుల్ తమను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసినా, పోలీసులు స్పందించలేని బాధితుడు రాసిపెట్టిన లేఖను మద్దూరు ఠాణా పోలీసులు జప్తు చేసుకున్నారు.

రూ.10 లక్షల విలువైన ఆభరణాల స్వాధీనం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దినకరన్ (40), రఘురామన్ (35) అనే నిందితులను రామమూర్తినగర ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి 85 గ్రాముల ఆభరణాలు, 1.515 కిలోల వెండి వస్తువులను జప్తు చేసుకున్నారు. చోరీ సొత్తు విలువను రూ.10 లక్షలుగా అంచనా వేశారు. కస్తూరినగర డాక్టర్ లేఅవుట్‌లోని ఒక ఇంట్లో వాటిని దొంగిలించారని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

విమానమెక్కేశాం.. హస్తిన చుట్టొస్తాం..!

కొత్త దిల్లీకి బయలుదేరిన విద్యార్థులు

కేంద్ర మంత్రి కుమారస్వామి నివాసంలో అల్పాహారం తీసుకొంటున్న విద్యార్థులు

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: విమాన ప్రయాణం చేయాలని ఆశించే కోట్ల మంది ప్రజల జీవిత కాలంలో ఆ ఆశ నెరవేరడం సులభమైన విషయమేమి కాదు. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేదలు, వెనుకబడిన, శోషిత వర్గాలు, దిగువ మధ్యతరగతి పిల్లలకు ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు వెళ్లి రావడమే ఎంతో సంభ్రమాన్ని కలిగిస్తుంది. అలాంటిది ఒక కుగ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కొత్త దిల్లీని చూడటానికి విమాన ప్రయాణం చేయడం, కేంద్ర మంత్రిని కలవడం, వారి ఇంట్లో ఉపాహారం తీసుకోవడం, పార్లమెంటు, సుప్రీం కోర్టు తదితరాలను చూసిరావడం జీవితాంతం గుర్తుంచుకునే అనుభవమే. ఈ ఆశ నెరవేరింది చెళ్లకెర తాలూకా గొర్లత్తు గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకే. చెళ్లకెర తాలూకా గొర్లత్తు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిజలింగప్ప చొరవతో ఆ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు కొత్త దిల్లీకి పర్యటనకు విమానంలో బయలుదేరారు. బుధవారం బెంగళూరు నుంచి విమానం ఎక్కిన విద్యార్థులు సాయంత్రం కొత్త దిల్లీ చేరుకొన్నారు. ఐఏఎస్ అధికారి కృపాకర్ చొరవతో అక్కడ కొత్త దిల్లీ కర్ణాటక సంఘం ప్రాంగణంలో రెండు రోజుల వసతికి ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల పాటు దిల్లీ నగరంలో పర్యటించడానికి దర్శనీయ స్థలాలను తిలకించడానికి కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి బస్సు సదుపాయం కల్పించారు. గురువారం ఉదయం పిల్లలందరూ మంత్రి కుమారస్వామి నివాసానికి చేరుకొని అక్కడే అల్పాహారం తీసుకొన్నారు. విద్యార్థులను కుమార అభినందించారు. అనంతరం పార్లమెంటు, సుప్రీంకోర్టు, రాష్ట్రపతి భవనం, జంతర్‌మంతర్, అక్షరధామ, ఇండియా గేటు, కుతుబ్‌మీనార్ తదితర ప్రసిద్ధి చెందిన పర్యాటక స్థలాలను చూసేందుకు బయలుదేరారు. వీరికి స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తాలూకా జేడీఎస్ నేత రవీశ్‌కుమార్ తదితరులు సహకరించారు. శుక్రవారం వారందరూ విమానంలో తిరిగి ప్రయాణమై సొంతూళ్లకు చేరుకొంటారు.

రైళ్ల పొడిగింపుతో ప్రయాణికులకు ఊరట

యాదగిరి రైల్వేస్టేషన్

రాయచూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ నేపథ్యంలో బెంగళూరు-బీదర్ మధ్య ప్రయాణికుల రాకపోకలు అధికమయ్యాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే శాఖ ఊరట ఇచ్చే నిర్ణయం తీసుకుంది. ఈ మార్గం మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లను ఫిబ్రవరి చివరి వరకు పొడగించింది. బెంగళూరు ఎస్ఎంవీటీ-బీదర్ మధ్య రైలు (06539), బీదర్-బెంగళూరు నడుమ (06540) కొంతకాలంగా వారానికి ఒకే రోజు సంచరించేది. శుక్రవారం రాత్రి 9.15 గంటలకు బెంగళూరులో బయలుదేరే ఈ ట్రయిన్ రాయచూరు స్టేషన్‌కు తెల్లవారుజామున 3.43కు వస్తుంది. యాదగిరి, సేడం మీదుగా బీదర్‌కు మధ్యాహ్నం 11.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో బీదర్‌లో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు వదలి.. రాయచూరులో రాత్రి 6.28 గంటలకు ఆగుతుంది. రాజధానికి సాయంత్రం 4 గంటలకు వెళ్తోంది. ఇక నుంచి బెంగళూరులో ఆదివారం, బీదర్‌లో శనివారం బయలుదేరుతుంది. అదనంగా మరో రోజు తిరగడం వల్ల నాందేడ్-బెంగళూరు (లింక్ ఎక్స్‌ప్రెస్), ముంబయి-బెంగళూరు (ఉద్యాన ఎక్స్‌ప్రెస్)లో రాకపోకలకు బెర్తులు లభించే అవకాశాలు మెరుగుపడుతాయి. బీదర్-యశ్వంతపుర వయా యాదగిరి, రాయచూరు మీదుగా ప్రతి రోజు రైలు ఉంది. యశ్వంతపురకు వరకు మాత్రమే ఉన్నందున ఎక్కువ మంది ఇందులో వెళ్లేందుకు ఆసక్తి చూపరు. లింక్ రైలు యాదగిరి, రాయచూరు స్టేషన్లకు అనుకూలమైన వేళకు వస్తున్నందున, బెంగళూరుకు ఉదయమే చేరుకుంటున్నందున బెర్తు అంత సులువుగా దొరకదు. ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌లో ఇదే పరిస్థితి. బెంగళూరు-బీదర్ మధ్య రైళ్ల పొడిగింపు వల్ల లింక్, ఉద్యాన్‌పై భారం తప్పనుంది.

చక్కెర పరిశ్రమలో మరణమృదంగం

ఏడుకు చేరిన మృతుల సంఖ్య

బెళగావి, న్యూస్‌టుడే : బైలహొంగల శివార్లలోని మరకుంబి గ్రామంలోని ఇనాందార్ చక్కెర పరిశ్రమలో బుధవారం సంభవించిన ప్రమాదంలో గాయపడిన మరో నలుగురు చికిత్స పొందుతూ గురువారం మరణించారు. దీనితో మృతుల సంఖ్య ఏడుకు చేరుకుంది. పేలుడు సంభవించినప్పుడు వేడి మొలాసిస్ మీద పడి అక్షయ్ తోపడె, దీపక్ మునవళ్లి, సుదర్శన్ బనోశి అనే వారు మరణించారు. చికిత్స పొందుతూ అరవళ్లి నివాసులు మంజునాథ మడివాళ్లప్ప కాజగార, గోకాక తాలూకా గోడచినమల్కి నివాసి భరతేశ్ సారవాడి, అథణి తాలూకా తెరదాళ నివాసి మంజునాథ తెరదాళ, బాగలకోటె జిల్లా మరెగుద్ది గ్రామానికి చెందిన గురుపాదప్ప తమ్మన్నవర్ అనే శ్రమజీవులు గురువారం సాయంత్రం మరణించారు. పరిశ్రమ యజమాని విక్రం ఇనాందార్, ఇతర యాజమాన్య ప్రతినిధులపై బైలహొంగల ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పెద్దన్న దాష్టీకం ఎన్నాళ్లు?

వెనెజువెలాపై అమెరికా తక్షణమే దాడులు ఆపాలని సీపీఎం దాని అనుబంధ సంఘాల కార్యకర్తలు నిరసన స్వరం పెంచారు. బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో గురువారం వారంతా బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ అమెరికా దాష్టీకాలను ప్రపంచం సహించబోదని హెచ్చరించారు. – న్యూస్‌టుడే, బెంగళూరు

కమల-దళ విలీనం తథ్యం : డీకే

జనతాదళ్ నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న డీకే శివకుమార్..

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి నేతృత్వంలో ఉన్న జనతాదళ్ త్వరలో భాజపాలో విలీనమయ్యే అవకాశాలున్నాయని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ జోస్యం చెప్పారు. బెంగళూరులోని కాంగ్రెస్‌భవన్‌లో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో చామరాజపేట నియోజకవర్గం దళ్ నేత గోవిందరాజ్, ఆయన అనుచరులను ఆయన కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి కుమారస్వామి మాటతీరు గమనిస్తే త్వరలో ఆ పార్టీ కమలదళంలో మిళితమైపోయినట్లేనన్నారు. అదే జరిగితే కాంగ్రెస్‌కు ఎంతో మేలన్నారు. రెండు పార్టీల మధ్య పోరాటానికే కర్ణాటక వేదికగా మారుతుందన్నారు. విలీన ప్రక్రియ క్రమంలో దళ్‌లోని చాలా మంది సొంత నిర్ణయాలు తీసుకుంటారని అభిప్రాయపడ్డారు. బెంగళూరు పరిధిలోని ఐదు నగర పాలికెల్లో కాంగ్రెస్ తరఫున ఎన్నికల్లో పోటీ చేసేందుకు 779 మంది దరఖాస్తులు చేసుకున్నారని, మరో రెండు రోజులు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. రాజధానిలో అభివృద్ధి పనులను ప్రతిపక్షాలతోపాటు నగర ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు. త్వరలో ఐదు పాలికెలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
ఒడిశా
శుక్రవారం జనవరి 9, 2026

సమ్మె విరమించిన ఓమ్సా

ముఖేష్ మహాలింగ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్యుల సంఘం (ఓమ్సా) గత నెల 26 నుంచి చేపట్టిన సమ్మె విరమించింది. భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ ఓమ్సా ప్రతినిధులతో సమావేశమయ్యారు. వైద్యుల 10 డిమాండ్లలో రెండు కోర్కెలు వెంటనే నెరవేరుస్తామని చెప్పారు. మిగతావాటిపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఉన్నత స్థాయి సంఘం (హైలెవెల్ కమిటీ) ఏర్పాటు చేసిందని, కొద్ది రోజుల్లో అది నివేదిక సమర్పిస్తుందని, వైద్యుల డిమాండ్లన్నీ నెరవేరుస్తామన్నారు. దీంతో ఓమ్సా సమ్మె విరమించుకుంది. సమ్మె అనంతరం మంత్రి మహాలింగ విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నుంచి అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో ఓపీడీ సేవలకు అంతరాయం ఉండదని, రోగుల సేవలు ప్రభావితం కావని చెప్పారు. ఓమ్సా డిమాండ్లు నెరవేర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధి కనబరుస్తున్నట్లు తెలిపారు. ఓమ్సా అధ్యక్షుడు డాక్టర్ విశాల్‌చంద్ర మిశ్ర మాట్లాడుతూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి సమ్మె విరమించినట్లు పేర్కొన్నారు.

గణతంత్ర వేడుకల అతిథిగా గవర్నరు

● సమాచార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హేమంతశర్మ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ గాంధీమార్గ్ వేదికగా ఈ నెల 26న ఏర్పాటయ్యే రాష్ట్రస్థాయి గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా గవర్నరు కంభంపాటి హరిబాబు పాల్గొంటారని సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హేమంతశర్మ చెప్పారు. ఈ వేడుకలకు సంబంధించి గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ఆయా శాఖల అధికారుల సమీక్షా సమావేశం శర్మ అధ్యక్షతన జరిగింది. భువనేశ్వర్‌లోని విద్యాసంస్థల బాలబాలికలకు, ఇతర కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అసెంబ్లీ, లోక్‌భవన్, లోక్ సేవాభవన్, కృషి భవన్ ఇతర పార్కులన్నింటికీ విద్యుత్తు దీపాలంకరణ చేసి భద్రత కల్పిస్తారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వశాఖలు సమన్వయంతో వేడుకలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో సమాచార శాఖ సంచాలకుడు అనూజ్‌కుమార్ దాస్ పట్నాయక్, ప్రభుత్వ సహాయ ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్ బెహూరియా తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో హేమంతశర్మ, ఇతర అధికారులు

ఈ వారంలో సుభద్ర సొమ్ము

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ వారంలో 4,57,681 మంది మహిళలకు సుభద్ర సొమ్ము చెల్లింపులు జరుగుతాయని ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. గురువారం భువనేశ్వర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇది వరకు ఈకేవైసీ, ఇతర ఇబ్బందుల వల్ల సొమ్ము పొందనివారికి, ఇటీవల 21 ఏళ్లు నిండిన వారికి సుభద్ర సొమ్ము కేటాయిస్తామన్నారు. తొలి వాయిదా అందుకుని రెండు, మూడు వాయిదాలు పొందలేకపోయిన వారి వివరాలు పరిశీలన జరిగిందని, వారికి ఈ వారంలో చెల్లింపులు జరుగుతాయని చెప్పారు.

భారతీయ సంస్కృతి ప్రపంచానికి గర్వకారణం

జగన్నాథుని విగ్రహం వద్ద దీపం వెలిగిస్తున్న హరిబాబు. పక్కన వెంకయ్య, సూర్యవంశీ సూరజ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి ప్రపంచానికి గర్వకారణమని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా గౌరవం అందుకుంటోందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చెప్పారు. భువనేశ్వర్‌లోని ఉత్కళ సంస్కృతి విశ్వవిద్యాలయం 27వ ఆవిర్భావ ఉత్సవం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకయ్య మాట్లాడుతూ పుణ్యభూమి ఒడిశా సభ్యత, సంస్కారం, సత్సంప్రదాయాలకు నెలవుగా కళలకు నిలయంగా కీర్తి ప్రతిష్ఠలు అందుకుంటోందన్నారు. ఉత్కళ రాష్ట్రం సాహిత్య, సంగీత, నృత్య, వైద్యుత్య, శిల్ప కళలకు ప్రతీక అని, ప్రజలు శాంతి కాముకులన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గవర్నరు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ కళింగ యుద్ధం గురించి వివరించారు. క్రూర అశోకుడ్ని ధర్మమార్గంవైపు నడిపిన నేల ఉత్కళ అని కొనియాడారు. కార్యక్రమంలో ఉన్నతవిద్య, సాంస్కృతిక శాఖల మంత్రి సూర్యవంశీ సూరజ్, ప్రముఖ కవయిత్రి, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ ప్రతిభా నాయక్, వర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసన్నకుమార్ స్వెయిన్, రిజిస్ట్రార్ అనామిక అధికారి, ఇతర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థులు

భారతరత్న వాజ్‌పేయీతో నా బంధం దృఢమైనది

● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీతో తన బంధం దృఢమైనదని, ఆ మహనీయుడు దేశానికి అందించిన సేవలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చెప్పారు. భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లో కొత్తగా నిర్మించిన అటల్ వనంను బుధవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అంకితభావంతో సేవలు చేసిన ప్రధానుల్లో అటల్ ఒకరని, ఆయనను జాతి మరవబోదన్నారు. మాలిన్యం అంటని రాజకీయ నాయకునిగా విపక్షాల మన్ననలు అందుకున్నారని, ఆయన మంత్రివర్గంలో తాను పని చేయడం తీపిగుర్తుగా అభివర్ణించారు. గవర్నరు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ అటల్‌జీ పాలనలో దేశంలో నిర్మాణ రంగం విస్తరించిందని, రహదారులు నిర్మాణమయ్యాయని చెప్పారు. పోఖ్రాన్ అణు పరీక్ష ఆయన సాహసోపేత పాలనకు నిలువుటద్దమన్నారు. కార్యక్రమంలో గవర్నరు భార్య జయశ్రీ, ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, శాసన సభాపతి సురమాపాడి, ఉపసభాపతి భవానీశంకర్ భుయ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యుద్ధ ట్యాంకు నమూనా తిలకిస్తున్న వెంకయ్య, హరిబాబు తదితరులు

అటల్ వనం ప్రారంభిస్తున్న వెంకయ్య, గవర్నరు తదితరులు

నేడు మహానగర్ మహోత్సవాలు ప్రారంభం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్ పట్నాయక్. చిత్రంలో ఇతర ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మహానగర సాంస్కృతిక పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి 'బ్రహ్మపుర మహానగర్ మహోత్సవాలు' ప్రారంభమవుతాయి. టౌన్ హాలు రోడ్డులోని స్టీఫెన్స్ చర్చి మైదానంలో ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగుతాయని మహోత్సవాల కమిటీ అధ్యక్షుడు గోపాల్ పట్నాయక్ చెప్పారు. గురువారం సాయంత్రం మహోత్సవాలు జరిగే ప్రాంగణంలో విలేకరుల సమావేశం జరిగింది. ఇందులో ఆయనతోపాటు ఇతర ప్రతినిధులు నారాయణ మహంకుడొ, అనిల్ కుమార్ పాత్ర, గౌరీ శంకర మిశ్ర, శిబనారాయణ పండా, సుదీప్ కుమార్ సాహు తదితరులు పాల్గొని మాట్లాడారు. పది రోజులపాటు జరిగే మహోత్సవాల్లో ఒడిశా కళలు, సంస్కృతి, సాహిత్యం ప్రతిబింబించేలా కార్యక్రమాలుంటాయని వారు చెప్పారు. ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాహితీ సమావేశాలు జరుగుతాయని, సాయంత్రం నుంచి రాత్రి వరకు సమావేశాలు, సాంస్కృతిక ప్రదర్శనలుంటాయన్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అయిదు నృత్య సంస్థలు, జిల్లా శాఖ ఆధ్వర్యంలో పది జానపద కళారూపాల ప్రదర్శనలతోపాటు స్థానిక కళాకారుల ప్రదర్శనలు జరుగుతాయని వారు పేర్కొన్నారు. ప్రదర్శనా మైదానంలో 120 వరకూ వివిధ రకాల స్టాళ్లు ఏర్పాటవుతున్నాయని, రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల చేనేత, కుటీర పరిశ్రమలు, ఇతరత్రా ఉత్పత్తుల అమ్మకాలు జరుగుతాయని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

తీర సంబరాలు మధురస్మృతులు కావాలి

సమావేశంలో మంత్రి బిభూతి, ఉన్నతాధికారులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: గోపాల్‌పూర్ తీర సంబరాలు సందర్శకులకు మధుర స్మృతులు కావాలని, భారతీయ సంస్కృతికి అద్దం పట్టే కార్యక్రమాలు ప్రదర్శితమవుతాయని గోపాలపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వాణిజ్య, రవాణా, ఉక్కుగనుల శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా చెప్పారు. బుధవారం రాత్రి స్థానిక ప్రభుత్వ సర్క్యూట్ అతిథి భవనంలో సంబరాల నిర్వాహక సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బిభూతి మాట్లాడుతూ గంజాం జిల్లాలోని తరాతరిణి, సిద్ధభైరవి, కాలుకా సింఘాసిని, బాలుంకేశ్వరి తదితర శక్తి పీఠాల నుంచి జ్యోతులు ఊరేగింపుగా సంబరాలు వేదిక వద్దకు తెచ్చి కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. ఒడియా, తెలుగు, హిందీ భాషల కళాకారులు గాన నృత్యాలు, కళింగ వైభవాన్ని అద్దం పట్టే అలనాటి సమర విన్యాసాలు, యువత మెచ్చే స్టార్‌నైట్ కార్యక్రమాలు ప్రదర్శితమవుతాయన్నారు. పల్లెశ్రీమేళా హస్తకళల, సైకతశిల్ప ప్రదర్శనలు, పిండివంటకాలు, ముగ్గులు, బీచ్ వాలీబాల్ బాల్ పోటీలు చేపడతామన్నారు. వేడుకల్లో గవర్నరు కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పాల్గొంటారని అఖిలపక్ష నాయకులందర్నీ ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. సౌకర్యాలు, భద్రత, వాహనాలు పార్కింగ్‌కు జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాలనాధికారి వి.కీర్తివాసన్, బ్రహ్మపుర సబ్ కలెక్టరు అవినాష్ కుమార్, బ్రహ్మపుర నగర కమిషనర్ అరవింద రాజషిర్కే, ఇతర అధికారులు, గోపాల్‌పూర్ పట్టణ ప్రముఖులు పాల్గొని ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ నెల 22 నుంచి 26 వరకు తీర సంబరాలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

నిర్లక్ష్యం నీడలో ఎకోటవర్

● పూర్వ వైభవం కోల్పోతున్న లక్ష్మీపూర్
● మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు


రక్షణ కరవైన ఘాట్ రోడ్డు

కళ తప్పిన టవర్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్-రాయగడ మార్గంలోని లక్ష్మీపూర్ సమీపంలో పర్యాటక శాఖకు సంబంధించిన ఎకోటవర్ పూర్వ వైభవం కోల్పోతోంది. కొరాపుట్ సబ్‌డివిజన్ పరిధి లక్ష్మీపూర్ సమీపంలో అప్పటి కలెక్టర్ బాలకృష్ణ సాహు ఎకోటవర్ 2005లో ఏర్పాటు చేసేలా కృషి చేశారు. టవర్‌పై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం సందర్శకులను కట్టిపడేస్తుంది. ఎంతో ప్రాధాన్యం గల టవర్ గతకొద్ది రోజులుగా వైభవం కోల్పోతోంది. పర్యాటకులకు ఇబ్బంది కలిగించే విధంగా మందుబాబుల ఆగడాలు మితిమీరుతున్నాయి. కకిరిగుమ్మ నుంచి లక్ష్మీపూర్ ఘాట్ రోడ్డు ప్రమాదకర స్థితికి చేరుకుంది. ఆ ప్రాంతంలో అధికంగా మలుపులు తిరుగుతూ ప్రయాణించాల్సి ఉండగా కనీసం సూచిక బోర్డులు సైతం లేకపోవడం ప్రమాదాలకు పిలుపుగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ఘాట్‌రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నివారణ మార్గాలు, టవర్‌కు పూర్వవైభవం కల్పించాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

పోలీసు సేవలు విస్తృతం కావాలి: డీజీపీ

కార్యక్రమంలో డీజీపీ ఖురానియా, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పోలీసు సేవలు విస్తృతం కావాలని, నేర పరిశోధనలో మరింత ముందంజ వేయాలని, శాంతిభద్రతల విషయంలో రాజీ పడరాదని డీజీపీ యోగేష్ బహుదూర్ ఖురానియా పేర్కొన్నారు. కటక్‌లోని బిజుపట్నాయక్ పోలీస్ అకాడమీ ఆవరణలో రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ, ట్రాఫిక్, శిక్షణ, బిజు పోలీస్ అకాడమీల ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో కేసులు దర్యాప్తునకు సంబంధించి సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ వివిధ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ సంచాలకురాలు సంతోష్ బాల, శిక్షణ విభాగం ఐజీ అనూప్ సాహు, ఆపరేషన్ విభాగం సంచాలకుడు ప్రపుల్ల కుమార్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇక్కడ ఒక్కో బ్యాచ్‌కు ఆరువారాలు శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం బ్యాచ్‌లో 74 మంది పాల్గొంటున్నారు.

46 ఏళ్ల నాల్కోతో కనిపించని అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పవిత్ర

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడిలో నాల్కో కర్మాగారం ఏర్పాటై 46 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ఈ ప్రాంతంలో అభివృద్ధి శూన్యమే అని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత ఆరోపించారు. దమన్‌జోడీలో నాల్కో అతిథి భవనంలో బుధవారం రాత్రి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి నాల్కో యాజమాన్యం పనితీరుపై చర్చించారు. సీఎస్ఆర్ నిధులు సక్రమంగా వినియోగం కావడం లేదన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నాల్కో రూ.55 కోట్ల నిధులు సీఎస్ఆర్ పథకం కింద వినియోగించినట్లు ప్రకటించినా కొరాపుట్ జిల్లాలో పైసా కూడా ఖర్చు చేయకపోవడం విచారకరమన్నారు. డెంగజానీగుడ గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. నారాయణ పట్టణం, సిమిలిగుడ, దశమంత్ పూర్, కొరాపుట్ సమితుల అభివృద్ధికి నాల్కో దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ సభ్యులు మహీర్ కుల్‌దీప్, పొట్టంగి ఎమ్మెల్యే ప్రతినిధి దివ్యదత్ కుల్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

సంబల్‌పూర్ - ఝూర్సుగుడ మధ్య హైవే నిర్మించండి

● గడ్కరీకి విన్నవించిన ధర్మేంద్ర ప్రధాన్

నితిన్ గడ్కరీతో సమావేశమైన ధర్మేంద్ర

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సంబల్‌పూర్ - ఝూర్సుగుడ మధ్య ప్రత్యామ్నాయ హైవే నిర్మించాలని కేంద్రమంత్రి, సంబల్‌పూర్ ఎంపీ ధర్మేంద్ర ప్రధాన్ కేంద్రానికి విన్నవించారు. కేంద్రరోడ్డు రవాణా, హైవే శాఖల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈమేరకు ప్రస్తావించారు. పశ్చిమ ఒడిశా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇది దోహదపడనున్నట్లు ధర్మేంద్ర వివరించారు. దీనికి 'ఎక్స్' వేదికగా ప్రధాన్ పోస్ట్ చేస్తూ ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారన్నారు. సంబల్‌పూర్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టేందుకు రూ.374 కోట్ల వ్యయంతో 3.5 కి.మీ. మేర ఆరు వరుసల ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు.

నితిన్ నబీన్‌తో సామల్ చర్చ

నితిన్‌కు చిత్రపటం అందజేస్తున్న సామల్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్ బుధవారం రాత్రి హస్తినలోని ఆ పార్టీ కార్యాలయంలో కేంద్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో ఏకాంతంగా చర్చించారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీని బలోపేతం చేయడానికి చేపడుతున్న కార్యక్రమాలు గురించి సామల్ వివరించారు. భువనేశ్వర్ రావాలని ఆయనను ఆహ్వానించారు.

పన్నగ శయనుడికి పొన్నాకుల్లో హారతి

రాయగడ, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బాలాజీ నగర్ శ్రీ కల్యాణ వేంకటేశ్వర దేవస్థానంలో గురువారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం గోదావ్రతంలో భాగంగా తిరుప్పావై గానం చేసి 24వ పాశురం విన్నవించారు.

రాయగడలో పుష్పాలంకరణలో వేంకటేశ్వరుడు

ధాన్యం రాశులను ధ్వంసం చేసిన అడవి పందులు

పందులు తినగా మిగిలిన ధాన్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితిలోని పులి పంచాయతీలో అడవి పందుల బెడదతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కాకపోవడంతో నిలువ ఉంచాల్సి వస్తోందని, అవి అడవి పందులు తినేస్తుండటంతో తీవ్ర నష్టానికి గురవుతున్నామని వాపోతున్నారు. బుధవారం రాత్రి బోడోగుసాని పంచాయతీ కైటడా గ్రామానికి చెందిన కొందరు రైతులు సుమారు 40 ఎకరాలకు పైగా ధాన్యాన్ని నిల్వ చేయగా వాటిని అడవి పందులు తినేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిబ్రవరిలో మాల్యవంత మహోత్సవం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: జిల్లాలో మాల్యవంత మహోత్సవం కోసం తేదీ ఖరారు చేశారు. గురువారం పాలనాధికారి సోమేశ్‌కుమార్ ఉపాధ్యాయ నేతృత్వంలో జిల్లా పరిషత్ సమావేశ గృహంలో సమావేశం ఏర్పాటుచేసి వచ్చే నెల(ఫిబ్రవరి) 1 నుంచి 5 వరకు మల్యవంత మహోత్సవం జరపడానికి తేదీ ఖరారు చేశారు. అదనపు పాలనాధికారి సోమనాథ్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు, గిరిజన సంఘాల అధ్యక్షులు

విద్యుత్తు సంస్థల ప్రతినిధులతో సింగ్‌దేవ్ భేటీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న కనకవర్ధన్ సింగ్‌దేవ్ గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో టాటా విద్యుత్తు సరఫరా సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో టీపీఎన్ ఓడీఎల్, టీపీడబ్ల్యూ ఓడీఎల్, టీడీ ఎన్ఓడీఎల్, టీపీసీ ఓడీఎల్ సీఈఓలతో చర్చలు జరిపిన సింగ్‌దేవ్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

టాటా పవర్ డిస్ట్రిబ్యూషన్ సీఈఓలతో సింగ్‌దేవ్

ధాన్యం సేకరణ పునఃప్రారంభం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మండీల్లో గురువారం నుంచి ధాన్యం సేకరణ పునఃప్రారంభమైంది. దీంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రంలోని 19 జిల్లాల్లో ధాన్యం సేకరణ ఇటీవల ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇంతలో మిల్లర్ల సంఘం ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చాలని సోమవారం నుంచి ఆందోళన చేపట్టారు. మూడు రోజులు మండీల్లో కార్యకలాపాలు స్తంభించాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కృష్ణచంద్రపాత్ర్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఇవి ఫలప్రదం కాగా, గురువారం నుంచి ఆయా చోట్ల ధాన్యం సేకరణ ప్రారంభమైంది.

డైమండ్ నగల చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: కోరమాండల్ రైలులో విశాఖపట్నం నుంచి ఖరగ్‌పూర్ వస్తున్న ఒక ప్రయాణికురాలి రూ.5 లక్షల విలువచేసే డైమండ్ నగలు చోరీ జరిగాయి. ఈ కేసులో రైల్వే పోలీసులు ముగ్గురుని అరెస్టు చేసి, నగలు స్వాధీనం చేసుకున్నారు. ఖరగ్‌పూర్ జీఆర్‌పీ పోలీస్ స్టేషన్ అధికారి అభిజిత్ చక్రవర్తి గురువారం అందించిన వివరాల మేరకు.. చోరీ డిసెంబర్ 26న జరిగింది. సుల్తాన్‌పూర్ (న్యూఢిల్లీ) నుంచి ముఖేష్, అజ్మీర్, రణవీర్ సింగ్ అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. నిందితులను కోర్టు ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

1500 దగ్గుమందు సీసాలు స్వాధీనం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: దగ్గుమందు స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠాను ఫోన్‌పూర్ ఆబ్కారీ అధికారులు బుధవారం సాయంత్రం అరెస్టు చేశారు. ఆబ్కారీ సూపరింటెండెంట్ ప్రబీర్ కుమార్ సామల్ తెలిపిన వివరాల ప్రకారం... ఎన్‌హెచ్- 57పై ఆబ్కారీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో తనిఖీ చేయగా అందులో 1500 దగ్గుమందు సీసాలు ఉన్నట్లు గుర్తించారు.

(c) eenadu

కేలూచరణ్ అమరజీవి: మోహన్

గురు కేలూ చరణ్ విగ్రహం వద్ద సీఎం శ్రద్ధాంజలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడిస్సీ నృత్య రంగంలో రాష్ట్ర గౌరవం అంతర్జాతీయంగా పెంచి ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్దిన పద్మవిభూషణ్ కేలూ చరణ్ మహాపాత్ర భౌతికంగా లేకపోయినా, కళాప్రియుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ప్రస్తుతించారు. గురువారం భువనేశ్వర్‌లోని రవీంద్ర మండపంలో గురు కేలూచరణ్ శతజయంతి వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం దివంగత కళాకారుని విగ్రహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఆయన సేవలు ప్రస్తావించారు. కార్యక్రమంలో సాంస్కృతిక, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, కేలూచరణ్ వద్ద నాట్యం నేర్చుకున్న తారలు, అధికారులు పాల్గొన్నారు. కేలూచరణ్ ఫౌండేషన్ ముద్రించిన ఆయన జీవిత చరిత్ర సంచిక సీఎం, అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలూ జరిగాయి.

సీఎం ట్రోఫీ ఫుట్‌బాల్ ప్రతిభాన్వేషణ శిబిరం

ఎంపిక చేసిన క్రీడాకారులతో మాట్లాడుతున్న మంత్రి సూర్యవంశీ. చిత్రంలో క్రీడా శాఖ అధికారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో సీఎం ట్రోఫీ పోటీలకు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ ప్రతిభాన్వేషణ ప్రక్రియ శిబిరం బుధవారం జరిగింది. భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో నిర్వహించిన ఇందులో రాష్ట్ర క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరంలో పాల్గొన్న బాలురకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున సమకూరుతున్న క్రీడా సౌకర్యాలను వివరించారు. శిబిరంలో ఎంపికైన బాలురను ఫిఫా అకాడమీ, క్రీడల వసతి గృహాలు, సంబల్‌పూర్ ఫుట్‌బాల్ అకాడమీలలో చేర్చి వారికి శిక్షణ, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సీఎం ట్రోఫీ కోసం 'ప్రతిభా అనేకం.. లక్ష్యం ఒకటే'అన్న సందేశంతో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో వివిధ జిల్లాల నుంచి 284 జట్లకు చెందిన ఆరువేలమందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో క్రీడా శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, సంచాలకుడు విజయ్ ఎద్దుల, సహకార్యదర్శి బిజయకుమార్ స్వయిన్ ఇతర అధికారులు, ఒడిశా ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు, కోచ్‌లు పాల్గొన్నారు.

10 నుంచి పైవంతెన మీదుగా రాకపోకలు బంద్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం రాయగడలోని పైవంతెన (ఆర్‌ఓబీ) మీదుగా జనవరి 10 నుంచి రాకపోకలు బంద్ కానున్నాయి. వంతెన మరమ్మతు పనుల్లో భాగంగా తాత్కాలికంగా వాహన రాకపోకలను నిలిపివేస్తున్నట్లు జిల్లా యంత్రాంగం గురువారం మీడియాకు వెల్లడించింది. ఎన్.హెచ్-326లో భాగంగా రాయగడ మీదుగా ఉన్న ఈ ఆర్‌ఓబీ గత కొన్నేళ్లుగా పాడైపోయి అధ్వానస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. దీంతో రూ.4 కోట్ల వ్యయంతో దీని మరమ్మతులకు ఎన్‌హెచ్ శాఖ శ్రీకారం చుట్టింది. కొద్ది రోజుల కిందట వంతెనకు ఓవైపు రక్షణగోడ నిర్మాణం చేపట్టగా మిగతా పనులు పూర్తికావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతో వాహన రాకపోకలను రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారీ వాహనాలు సెరిగూడ కూడలి నుంచి రైతుకాలనీ మీదుగా సాయి ఇంటర్నేషనల్ కూడలి రహదారి వినియోగించాలని పేర్కొంది.

ఎమ్మెసీజీలో బ్యాటరీ వాహనాలు ప్రారంభం

బ్యాటరీ వాహనాల వద్ద పూజల్లో పాల్గొన్న అనిల్ కుమార్, చిత్రంలో ఎమ్మెసీజీ అధికారులు, ఇతరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెసీజీ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోగుల సేవలకు బ్యాటరీతో నడిచే నాలుగు వాహనాల సేవలు ప్రారంభం జరిగింది. బుధవారం సాయంత్రం ఎమ్మెసీజీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ పాల్గొని, వాహనాలకు పూజలు జరిపి వాటిని సేవలకు అంకితం చేశారు. అత్యవసర విభాగంలో చేరిన రోగుల్ని, రోగ నిర్ధారణ పరీక్షలకు తరలించడంతోపాటు లోపలి వార్డులకు వారిని తరలించేందుకు ఈ వాహనాలు సేవలు అందిస్తాయని ఎమ్మెసీజీ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెసీజీ రిజిస్ట్రార్ సంగ్రాం పండా ఇతరులు పాల్గొన్నారు.

'ఆరామ ద్రావిడ సంఘం' ఒడిశా శాఖ నూతన కార్యవర్గం

సంఘం ఒడిశా శాఖకు ఎంపికైన ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'ఆరామ ద్రావిడ సంఘం' కేంద్ర, జిల్లాల నూతన కార్యవర్గాల ఎంపిక, ప్రమాణ స్వీకారోత్సవాలు ఇటీవల విశాఖపట్నంలోని మధురవాడ చంద్రపాలెం దుర్గ (డియోటర్) కన్వెన్షన్ సెంటర్‌లో జరిగాయి. కేంద్ర కమిటీ అధ్యక్షుడు శ్రీకాకుళం సూర్యనారాయణ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శంకర శర్మ అధ్యక్షతన జరిగిన సభలో ఉత్తరాంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతోపాటు ఒడిశా రాష్ట్ర నూతన కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. సంఘం ఒడిశా శాఖ నూతన కార్యదర్శిగా దర్భపురి రమేష్ శర్మ (బ్రహ్మపుర), సమన్వయ కర్తలుగా భాస్కరభట్ల బాలకృష్ణ శర్మ (బ్రహ్మపుర), శ్రీభద్రం శ్రీనివాసాచార్యులు (ఉప్పలపుట్టి), భాస్కరభట్ల రవి ప్రసాద్ శర్మ (పర్లాఖిముండి), కోశాధికారిగా వడమాని విశ్వేశ్వర శర్మ (బ్రహ్మపుర)లు ఎన్నికయ్యారు.

ఉర్దూ అకాడమీ ఆవిర్భావ వేడుక

వేదికపై దేవప్రసాద్, దేవయాని, జనాబ్ ఖలీద్ రహీమ్ తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉర్దూ అకాడమీ 40వ ఆవిర్భావ వేడుకలు బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని సాంస్కృతిక భవన్‌లో జరిగింది. రాష్ట్ర భాష, సాహిత్య సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవప్రసాద్ దాస్, సహాయ సంచాలకులు దేవయాని భుయాన్, ఉర్దూ అకాడమీ జనాబ్ ఖలీద్ రహీమ్, ఉపాధ్యక్షుడు సయ్యద్ నసీర్ మజర్ హుస్సేన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఉర్దూ భాష, సాహిత్యం విస్తృతం చేయడానికి జరిపిన కార్యక్రమాలు, రచనలు అనువాదం గురించి నిర్వాహకులు వివరించారు. 86 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నామని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగుల జీతాలు నిలిపివేత

జయపురం, న్యూస్‌టుడే: విధి నిర్వహణ సరిగా చేయకపోవడంతో రాష్ట్ర రవాణాశాఖ(ఓఎస్ఆర్‌టీసీ) ముగ్గురు ఉద్యోగుల జీతాలను నిలిపివేస్తున్నట్టు గురువారం ప్రకటించింది. వీరిలో ఇద్దరు జయపురానికి, ఒకరు సుందర్‌గఢ్ చెందినవారు. ఉద్యోగుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం ఇతరత్ర కారణాల వల్ల జీతాలు నిలిపివేస్తున్నట్టు శాఖాధికారులు తెలిపారు.

ఉదయగిరి @ 2.5 డిగ్రీలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కందమాల్ జిల్లా జి.ఉదయగిరిలో గురువారం అత్యల్ప ఉష్ణోగ్రత 2.5 డిగ్రీలుగా నమోదైందని గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఎంఐడీ) అధికారి ఉమాశంకర్ దాస్ సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. కందమాల్ జిల్లా కేంద్రం ఫుల్బాణిలో 4, దారింగిబాడిలో 4.5, ఝార్సుగుడలో 5, రఘ్కెలాలో 5.8, సుందర్‌గఢ్‌లో 5.9 డిగ్రీలుగా నమోదుకాగా రాష్ట్రంలోని మరికొన్ని కేంద్రాల్లో 10 డిగ్రీలలోపుగా ఉందన్నారు. ఉత్తరకోస్తా, దక్షిణ జిల్లాల్లో మంచుకురిసిందని, శుక్రవారం మంచు, (9న) చలి తీవ్రత కొనసాగుతుందన్నారు. మరో రెండు వారాల వరకు రాష్ట్రంలో చలిగాలులు వీస్తాయని, ఉష్ణోగ్రతలు పెరిగే సూచనలు లేవన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం రాష్ట్రంపై ఉండదని చెప్పారు.

అంతర్ పరిశ్రమల క్రికెట్ పోటీలు

రాయగడ, న్యూస్‌టుడే: జేకే పేపర్ మిల్లు ఆధ్వర్యంలో గురువారం అంతర పరిశ్రమ టీ-20 క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. పరిశ్రమ ఉపాధ్యక్షుడు వినయ్ ద్వివేది ముఖ్య అతిథిగా హాజరై క్రీడా స్ఫూర్తితో ఆడాలని పిలుపునిచ్చారు. ఆదివారం వరకు పోటీలు జరగనున్నాయి.

ఉపాధ్యాయులను నియమించండి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లా లాల్‌ఘడ్ పరిధిలోని నితాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల బోధన సవ్యంగా సాగడం లేదని, కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్లకార్డులతో ప్రదర్శన జరిపారు.

రాష్ట్ర స్థాయి నాటికోత్సవాలు ప్రారంభం

'ఘంటా బరగస్తా' నాటికలో ఓ సన్నివేశం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా మంచ్ కళాకారుల సమ్మేళని (బ్రహ్మపుర) ఆధ్వర్యంలో '9వ రాష్ట్ర స్థాయి, 35వ దక్షిణ ఒడిశా నాటికోత్సవాలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. స్థానిక గుసానినువాగాంలోని గోపాలకృష్ణ రంగమంచ్‌లో ఇవి మొదలయ్యాయి. రంగస్థల ప్రముఖుడు డాక్టర్ తిరుపతి సాహు ఉత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు జామినీకాంత్ దాస్, బలరామ్ దాస్, రమేష్ మహారణా, సుభాష్ మహారణా తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. తొలిరోజు 'ఘంటా బరగస్తా', 'బసుధ' నాటికల్ని ప్రదర్శించారు. ఈ నాటికోత్సవాలు ఈ నెల 10వ తేదీ వరకు జరుగుతాయి.

జాతీయ విలువిద్య పోటీల్లో పతకాలు

చిత్రంలో రేష్మ, రోహిత్ కుమార్

బ్రహ్మపుర క్రీడలు, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాంచీ (ఝార్ఖండ్)లో ఈ నెల 5 నుంచి 10 వరకు జరుగుతున్న 69వ ఎస్జీఎఫ్ఐ అండర్-17 జాతీయ పాఠశాలల విలువిద్య పోటీల్లో రాష్ట్రానికి చెందిన ఇద్దరు బాలలు ప్రతిభ చాటారు. ఇందులో బుధవారం నిర్వహించిన బాలుర 30 మీటర్ల దూరం, ఒలింపిక్స్ ఎలిమినేషన్ రౌండ్ అంశాల్లో బరిపద యూజీసీ ఉన్నత పాఠశాల (మయూర్‌భంజ్ జిల్లా) విద్యార్థి రోహిత్ కుమార్ మరండి మొదటిస్థానంలో నిలిచి రెండు పసిడి పతకాలు గెలుచుకున్నారు. మిక్స్‌డ్ బాలబాలికల విభాగంలో రోహిత్, రేష్మ మల్లిక్‌ల జోడీ ఎలిమినేషన్ రౌండ్‌లో పోటీపడి మొదటిస్థానం పొంది పసిడి పతకం కైవసం చేసుకున్నారు. రాష్ట్ర క్రీడా విభాగం ఆ విజేతలను తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఒడిశా పాఠశాలల క్రీడా సంఘం ప్రతినిధులు విజేతలను అభినందనలు తెలిపారు.

దిల్లీ కవాతుకు ఆరుగురి ఎంపిక

ఎంపికైన విద్యార్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిల్లీలో జరగనున్న పరేడ్‌కు నవరంగపూర్‌కు చెందిన ఆరుగురు ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆదర్శ్ ప్రత్యూష్ కర్షక్, మారుతి పాదాన్, పౌలోమా, కృష్ణజాని, జోగేశ్వర్ మాఝి, లక్ష్మణ్ గౌలకులు ఎంపిక అయినట్లు కళాశాల అధ్యక్షుడు డా.గోవింద్ దారు తెలిపారు.

'ఒడిశా స్కిల్-2025' శిక్షణ కార్యక్రమం ప్రారంభం

ఒడిశా స్కిల్ శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్న మంత్రి సంపద్, పక్కన అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ప్రపంచ నైపుణ్య కేంద్రం (వరల్డ్ స్కిల్ సెంటర్) వేదికగా 3 రోజుల నైపుణ్య పోటీలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పరిశ్రమల శాఖ మంత్రి సంపద్ స్వయిన్ పాల్గొని మాట్లాడారు. విజేతలే ఒడిశాలో యువతీ యువకుల నైపుణ్యాభివృద్ధి సాధించాలన్న ధ్యేయంతో ప్రభుత్వం తొలిసారిగా ఇక్కడ పోటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దశలవారీగా రాష్ట్రంలోని ఏరో 10 నగరాలు, పట్టణాల్లో స్కిల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఏరో వారం ముగింపు ఉత్సవంలో విజేతలకు బహుమతులందజేస్తామని తెలిపారు.

ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆహ్వానించిన సుమన్ చక్రవర్తి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఐఐటీ ఖరగ్‌పూర్ డైరెక్టర్ ఆచార్య సుమన్ చక్రవర్తి బుధవారం న్యూదిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి, గౌరవ సూచకంగా సత్కరించారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌కు రమ్మని ధర్మేంద్రను ఆహ్వానించారు.

ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన సుమన్ చక్రవర్తి

న్యాయ అవగాహన శిబిరం

ర్యాలీలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడకు చెందిన సీఎస్ ఎన్‌జీఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టి.పుంగర్ గ్రామంలో గురువారం న్యాయ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. సంస్థ కోఆర్డినేటర్ సహదేవ్‌ఖారా మాట్లాడుతూ గిరిజనులకు న్యాయపరమైన అవగాహన లేక మోసపోతున్నారని, గిరిజనులకు చైతన్యం కలిగించడం ఈ శిబిరం లక్ష్యమన్నారు.

పాలనాధికారులకు ఐటీ ప్రిన్సిపల్ కార్యదర్శి లేఖలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి విశాల్‌దేవ్ గురువారం అన్ని జిల్లాల పాలనాధికారులకు లేఖలు రాశారు. మొబైల్ టవర్ల ఏర్పాటులో ఆయా పట్టణాల్లో అధికారులు కంపెనీలకు సహకరించనందున పనులు నిలిచిపోతున్నాయి. దీనివల్ల నెట్‌వర్క్ సమస్యలు తలెత్తుతున్నాయని, అంతర్జాలం సౌకర్యాలకు అంతరాయం కలుగుతున్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖల్లో పేర్కొన్నారు.

పంటలను నాశనం చేసిన ఏనుగులు

బ్రహ్మపుర నగరం: గంజాం జిల్లా అంబగావ్ పంచాయతీలో బుధవారం నాలుగు ఏనుగుల గుంపు విధ్వంసానికి పాల్పడ్డాయి. అంబగావ్‌లోని ఓ రైతు ఇంటి పెరట్లో భద్రపరిచిన ఇరవై బస్తాల ధాన్యం తిన్న ఏనుగులు మిగిలిన బస్తాల్ని నాశనం చేశాయి. గ్రామంలోని పలువురు రైతుల కాయగూరల పంటలు ధ్వంసం చేశాయి. అరటి తోటలపై పడ్డ ఏనుగులు వాటిని తిని, మిగిలిన చెట్లను నాశనం చేశాయని రైతులు వాపోయారు. సమాచారం అందుకున్న దిగపాహండి అటవీ రేంజ్ అధికారులు గురువారం గ్రామానికి చేరుకుని పంట నష్టాలు పరిశీలించి, బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు.

ఉపాధిహామీ డబ్బులు ఇప్పించాలని వినతి

రాణా అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

జయపురం: కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితి బడిగావ్ పంచాయతీలో ఉపాధి హామీ కింద పనిచేసిన కార్మికుల కూలి డబ్బులు దోచుకున్నారని బుధవారం రాత్రి ఠాణాధికారికి కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. సెమ్లా, మాండియాబంద, గరుమాయిగూడ గ్రామాలకు చెందిన 250 మంది కార్మికులు రెండేళ్లుగా ఆవాస్ యోజన కింది ఇళ్ల నిర్మాణంలో పనిచేశామన్నారు. జీతాలు వారి ఖాతాలో జమచేస్తామని చెప్పి పలువురు అధికారులు తమ జేబులు నింపుకొన్నారని చర్యలు తీసుకోవాలని కోరారు.

రహదారి నిర్మించాలని ఆందోళన

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్‌లోని డాబుగావ్ ఠాణా పరిధిలో బారిగావ్-మెంటు రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం భారతమాల రహదారిపై స్థానికులు రాస్తారాకో చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రెండు గ్రామాల మధ్య రహదారి తొలగించడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రంధారి, తహసీల్దారు గీతముర్మ, ఎస్సై చందన్ సాహు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పగా శాంతించి వెనుతిరిగారు.

ఆందోళన చేస్తున్న గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నందపూర్ పర్యాటక స్థలాల అభివృద్ధిపై దృష్టి

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ పర్యాటక స్థలాల అభివృద్ధిపై దృష్టి సారిస్తామని పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్రకడం హామీఇచ్చారు. నందపూర్ పర్యాటక వికాస్ పరిషత్ ప్రత్యేక సమావేశం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే కడం పాల్గొని అన్ని పర్యాటక స్థలాలు అభివృద్ధి జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. వికాస్ పరిషత్ కార్యదర్శి తుషార్ మహంతి అధ్యక్షతన అదనపు తహసీల్దార్ మాధవ్ పంగి, సమితి అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ దొర, ఠాణాధికారిని మమతాపండా, తదితరులు పాల్గొన్నారు.

రూ.1000తో ఎలా జీవించాలి..?

రాయగడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అనుబంధ సంస్థల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులకు నెలకు రూ.1000 పింఛను ఇస్తోందని, ఈ రోజుల్లో దీంతో ఎలా జీవించాలని అఖిల ఒడిశా ఈపీఎఫ్ పెన్షనర్ల సంఘం సభ్యులు వాపోయారు. గురువారం ప్రధాన వీధుల్లో ర్యాలీచేస్తూ కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కనీస పింఛను రూ.9 వేలు చెయ్యాలని, ఆయోగ్య భీమా కల్పించాలన్న డిమాండ్లతో ప్రధానమంత్రి పేరిట రాసిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ నవీన్‌చంద్రనాయక్‌కు అందించారు.

అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ప్రతినిధి

పొలంలో వానర కళేబరం

వరికోతలు చేసిన ఓ పొలంలో అమానుషంగా ఓ కర్రకు కట్టి ఉన్న కొండముచ్చు కళేబరం చిత్రాలు గురువారం సాయంత్రం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇది గంజాం జిల్లా కవిసూర్యనగర్ ఠాణా పరిధిలోని గోబింద పూర్ గ్రామంలోనిదిగా వార్తలు వచ్చాయి. బహుశా గుర్తు తెలియని వారు వానరాన్ని చంపి పొలంలో ఇలా కర్రకు కట్టి వేలాడదీశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. -న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

ఇదెక్కడి న్యాయం..?

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రం యంత్రాంగం పార్కింగ్ ఛార్జీల పేరిట పర్యాటకులు, భక్తుల నుంచి వసూళ్లు చేయడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇదెక్కడి న్యాయమని నిలదీస్తున్నారు. పూరీలో నాలుగు భక్తనివాస్‌లున్నాయి. ఆయాచోట్ల నాలుగు చక్రాల వాహనాలు పార్కింగ్ చేస్తే 24 గంటలకు రూ.500లు ఛార్జీతోపాటు జీఎస్టీ చెల్లించాలని శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాఢి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు వాహనాల పార్కింగ్‌కు ఎలాంటి ఛార్జీలు లేవు. భక్తనివాస్‌లో ఉంటున్న వారి నుంచి యంత్రాంగం రోజుకు రూ.2 వేలు అద్దె వసూలు చేస్తోంది. ఇంత మొత్తం చెల్లిస్తున్నా వారు వాహనాల పార్కింగ్‌కి అదనంగా ఇవ్వాల్సి రావడం తగదని భక్తులంటున్నారు. పూరీలోని ఇతర హోటళ్లు, అతిథి భవనాల్లో గదుల అద్దె మినహాయిస్తే పార్కింగ్ ఛార్జీలు లేవు. ఈ నేపథ్యంలో శ్రీక్షేత్ర యంత్రాంగం ఏకపక్షంగా భారీ మొత్తం వసూలు నిర్ణయం తీసుకోవడం తగదని అన్నివర్గాల ప్రజలంటున్నారు

అందరినీ కలుపుకొని పనిచేస్తా

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా **సుశాంత్‌పాఢి** నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. అందరినీ కలుపుకొని పనిచేస్తానని, రానున్న పంచాయతీ, పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి తిరుగులేని ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నరేంద్రకు ఘన సత్కారం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సామాజిక సేవలో గుర్తింపు తెచ్చుకుంటున్న నరేంద్ర గరడాను బాలేశ్వర్‌లో బుధవారం రాత్రి ఘనంగా సత్కరించారు. ఈశ్వర్ టెలివిజన్ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణించిన ప్రతిభావంతులను సత్కరించారు. బాలేశ్వర్ ఎమ్మెల్యే గోవింద చంద్రబెహరా చేతుల మీదుగా నరేంద్ర పురస్కారాన్ని అందుకున్నారు.

ఆదర్శ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తదితరులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం, కొలియాగావ్ ప్రాంతంలో దబరీష్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథులుగా బీఈఓ చందన్ కుమార్‌నాయ్, సమితి అధ్యక్షురాలు తిలోత్తమ ముదులి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు తిరుపతి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కళింగ మైదానం పరిశీలన

కళింగ మైదానంలో రాష్ట్ర క్రీడాశాఖ అధికారులతో ట్రైనీ కోచ్‌లు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్ర క్రీడల అథారిటీ (బీఎస్ఎస్ఏ)కు చెందిన పీజీడీఎస్‌సీ ట్రైనీ కోచ్‌లు భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. బుధవారం వారంతా క్రీడామైదానం, వివిధ శిక్షణ కేంద్రాలు, స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్ హెచ్‌పీసీ కేంద్రం ఇతరత్రాలను సందర్శించి ఆయాచోట్ల శిక్షణ సౌకర్యాలు, క్రీడాకారుల ఆట తీరు తదితరాలపై కోచ్‌లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర క్రీడా శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, ఇతర అధికారులు వారి వెంట ఉన్నారు.

నవరంగపూర్ వ్యవసాయ యంత్రాల మేళా

వేదికపై కూర్చున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: వ్యవసాయంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యవసాయ యంత్రాల మేళాలో ముఖ్య అతిథులుగా హాజరైన రాజ్యసభ ఎంపీ మున్నా ఖాన్ అన్నారు. పాలనాధికారి మహేశ్వర్ స్వయి, ఎమ్మెల్యే మిశ్ర, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధీర్ రంజన్ బెహరా తదితరులు హాజరయ్యారు.

ధాన్యం కొనుగోలు చేసేది ఇంకెప్పుడు?

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలో మండీల వద్ద మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మిల్లర్లు గత రెండు రోజులుగా ఆందోళన చేస్తుండడంతో లక్షల్లో క్వింటాళ్ల ధాన్యం బస్తాలు మండీల వద్ద మగ్గుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు.

EENADU Classifieds

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ పార్కింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

త్యాగరాజు కీర్తనల అలరింత

వేదికపై కళాకారులు. పక్కన ఏపీఏ ప్రతినిధులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఆంధ్ర సాంస్కృతిక సమితి ప్రాంగణంలో పుష్య బహుళ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి త్యాగరాజు పంచరత్న కీర్తనలు ఆలాపన కార్యక్రమం జరిగింది. సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈమని కృష్ణప్రసాద్, కార్యదర్శి రాయప్రోలు సత్యసాయి పూజా కార్యక్రమం చేపట్టారు. తర్వాత జరిగిన కీర్తనల ఆలాపనతో సుధ, అమృత, సంగీత, పి.రామానుజ స్వామి పాల్గొని కీర్తనలతో అలరించారు. నగరంలో ఉన్న తెలుగు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

అలరించిన ఇంటర్ డివిజన్ సంగీత పోటీలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్ ఆధ్వర్యంలో ఇంటర్ డివిజన్ సంగీత పోటీలు స్థానిక ఎండిజడ్.టి.ఐ ఆడిటోరియంలో బుధవారం జరిగాయి. ఈ పోటీల్లో నాలుగు డివిజన్లకు చెందిన 40 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న లలిత్ మోహన్‌పాండే

చెట్టును ఢీకొన్న కారు: ఒకరి మృతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఉమ్మర్‌కోట్ నుంచి కొండగావ్ వెళ్తున్న కారు బిర్సడి నర్సరీ వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఘటనా స్థలంలో ఒక వ్యక్తి మృతిచెందగా ఇద్దరు మహిళలు గాయపడ్డారు. మృతుడు ఉమ్మర్‌కోట్‌కు చెందిన గణేష్ దాస్(36)గా గుర్తించారు. గాయపడిన వారిని స్థానికులు ఉమ్మర్‌కోట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కారును సీజ్ చేసి దర్యాప్తు ప్రారంభించారు.

నిధుల దుర్వినియోగం కేసులో ఇద్దరి అరెస్టు

అద్వైత ప్రసాద్ మల్లిక్

బద్రీనారాయణ రే

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జాజ్‌పూర్‌లో ఓ డిగ్రీ కళాశాలకు చెందిన రూ.32 లక్షలకు పైగా నిధులను దుర్వినియోగం చేసిన కేసులో విజిలెన్స్ అధికారులు ఇద్దరిని అరెస్టు చేశారు. విజిలెన్స్ వర్గాల సమాచారం మేరకు.. చితాలో డిగ్రీ కళాశాలలో అద్వైత ప్రసాద్ మల్లిక్ ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించేవారు. కళాశాలకు చెందిన విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ ప్రోగ్రాం కింది మంజూరైన రూ.32,07,620 నిధుల దుర్వినియోగానికి పాల్పడటంతో మల్లిక్‌తో పాటు కళాశాల మాజీ అధ్యక్షుడు బద్రీనారాయణ రేను అరెస్టు చేశారు. నిధులు కాజేసిన నేరారోపణలు రుజువుకావడంతో వీరిద్దరినీ అరెస్టు చేసినట్లు విజిలెన్స్ వర్గాలు వెల్లడించారు.

ఇసుక తవ్వకాలపై అధికారుల దాడులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం వంశధార నదీ పరీవాహక ప్రాంతంలో అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు సాగిస్తున్న వారిపై పోలీసులు, మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించారు. గురువారం జరిపిన ఈ దాడుల్లో ఒక జేసీబీ, ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ఒడిశా వాసి శ్రీకాకుళంలో అదృశ్యం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఒడిశాలోని గుణుపురం సమితి విక్రంపూర్ గ్రామానికి చెందిన లోక్‌నాథ్ మిశ్ర కుటుంబ సభ్యులను వైద్య పరీక్షలకు ఈ నెల 7న శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అద్దె కారులో వచ్చారు. వైద్య పరీక్షల అనంతరం హోటల్‌లో భోజనానికి వెళ్లి ఆసుపత్రికి వచ్చారు. వైద్యులను సంప్రదించిన తర్వాత డ్రైవర్ సుశాంత్‌కుమార్ జెన్నా కనిపించలేదు. ఆసుపత్రి ఎదురుగా పార్కింగ్‌లో కారు, అందులోనే సెల్‌ఫోన్ గుర్తించారు. విషయం తెలుసుకున్న జెన్నా సోదరుడు జితేంద్ర గురువారం రెండో పట్టణ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు సీఐ పి.ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరకుతోటలో అగ్ని ప్రమాదం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: జిల్లాలోని కోరుకొండ సమితి ఎంవీ.31 గ్రామంలో ఓ చెరకు తోటలో అగ్నిప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రస్తుతం ధాన్యం పంటలు పూర్తయిన తర్వాత పొలంలో నిప్పు పెట్టి గడ్డి మొత్తాన్ని శుభ్రపరుస్తారు. ఈ క్రమంలో పక్క పంటకు పెట్టిన మంట ఈయన పొలానికి వ్యాపించి పంటంతా కాలిపోయింది. విషయం తెలుసుకొన్న ప్రతాప్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందచేసినా లాభం లేకపోయింది. ఈ సంఘటనపై ప్రతాప్ మాట్లాడుతూ చెరకు పంట కోసం మొత్తం రూ.1.10 లక్షలు ఖర్చు చేశానని ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

(c) eenadu

ప్రమాదకర మలుపుతో ఇబ్బందులు

సీమూరు నుంచి కవిటికి వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డులో సీమూరు దాటిన తర్వాత ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. అక్కడ ఎలాంటి నియంత్రికలు, ప్రమాద సూచికలు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వేగ నియంత్రికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ విక్రమ్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పెచ్చులూడుతున్నాయి.. కూలితే ప్రమాదం

బారువ మేజర్ పంచాయతీలో నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన మంచినీటి ట్యాంకు నేడో, రేపో కూలేందుకు సిద్ధంగా ఉంది. దాని పక్కనే మరో ట్యాంకు నిర్మించి నీటిసరఫరాకు వినియోగిస్తున్నారు. ప్రమాదం జరగకముందే పాత ట్యాంకు కూల్చాలని, లేకుంటే కొత్తట్యాంకుతోపాటు సమీప నివాసితులకు ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఈవో లక్ష్మణరావు దృష్టికి తీసుకెళ్లగా గ్రామీణ నీటిసరఫరా అధికారులతో మాట్లాడి ట్యాంకును తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

అభివృద్ధికి దూరంగా..

ఇచ్ఛాపురం పుర పరిధి కోమటి చెరువు ప్రాంతంలో నివాసం ఉంటున్నవారు రోడ్డు సౌకర్యానికి నోచుకోక ఇబ్బంది పడుతున్నారు. జీఐసీ కాలనీ వాసులు, స్వదేశీ మత్స్యకారులు కూడా ఈ మార్గాన్ని వినియోగిస్తుంటారు. రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పుర కమిషనర్ నల్లి రమేష్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇదేం దుస్థితి

పలాస మండలం కేదారిపురంలోని శివాజీ కాలనీలో కాలువలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మురుగు నీరు రోడ్డు మీదే ప్రవహిస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఆశ దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే కాలువలు నిర్మిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

శిథిలావస్థలో సామాజిక భవనం

కవిటి మండలం బొరివంకలో సామాజిక భవనం శిథిలావస్థకు చేరింది. అక్కడే అంగన్‌వాడీ భవనం ఉంది. నిత్యం చిన్నారులు ఆ భవనం చుట్టూ తిరుగుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే శిథిల భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో [illegible] వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. –న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కూడళ్లు కళావిహీనం..

– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘాల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద సుందరంగా ఉండేందుకు నిర్మించిన ఫౌంటెయిన్లు నిర్వహణ లేక వినియోగానికి నోచుకోవడం లేదు. వీటి నిర్మాణాలకు లక్షల్లో ఖర్చుపెట్టిన అధికార యంత్రాంగం వాటి నిర్వహణకు వందల్లో నిధులు తీయకపోవడంతో వృథాగా ఉంటున్నాయి.

పలాసలో మూడు..

పలాస-కాశీబుగ్గ పురపాలికలో ప్రధాన రహదారిలోని కేటీ రోడ్డులో రెండు చోట్ల, పాత జాతీయ రహదారి అక్కుపల్లి కూడలి వద్ద ఒకటి చొప్పున ఫౌంటెయిన్లు ఏర్పాటు చేశారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడలి మధ్యలో ఫౌంటెయిన్ ఏర్పాటు చేసి అందులో పలాస ప్రాశస్త్యంనకు గుర్తుగా జీడి పండు బొమ్మ పెట్టి విద్యుత్తు దీపాలు, నీటితో చిమ్మేవిధంగా తయారు చేశారు. ఇదే మాదిరిగా కాశీబుగ్గ బస్టాండ్ ఎదురుగా ఒకటి ఏర్పాటు చేశారు. కాశీబుగ్గ అక్కుపల్లి కూడలి వద్ద ఐ లవ్ పలాస పేరిట బోర్డుతోపాటు చిన్నపాటి ఫౌంటెయిన్‌ను ఏర్పాటు చేశారు.

నిర్వహణ లేక వృథాగానే ఫౌంటెయిన్లు

కాశీబుగ్గలో వినియోగంలో లేని ఫౌంటెయిన్

★ వీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నీరు నాచుపట్టి పైపులు తుప్పుపట్టిపోతున్నాయి. చుట్టూ వేసిన కంచె విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో గోడప్రతులు, ఫ్లెక్సీలు కట్టేందుకు వినియోగించుకుంటున్నారు. కాశీబుగ్గ-అక్కుపల్లి కూడలి వద్ద నిర్మించిన ఫౌంటెయిన్ వినియోగించే పరిస్థితి లేకపోవడంతో వృథాగా ఉండిపోతోంది. సంక్రాంతి పండగ వస్తున్న తరుణంలో వీటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని జంట పట్టణవాసులు కోరుతున్నారు.

జంట పట్టణాల్లో డివైడర్లు, విద్యుత్తు స్తంభాల మరమ్మతు పనులు చేపడుతున్నామని ఫౌంటెయిన్లను వినియోగంలోకి తెస్తామని పలాస-కాశీబుగ్గ పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు తెలిపారు.

ఇచ్ఛాపురంలో లేవాయే..

ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో ఫౌంటెయిన్లు లేకపోవడంతో పట్టణవాసులకు ఆహ్లాదం లేకుండా పోతోంది. పట్టణంలోకి ప్రవేశించే ప్రాంతంలో విద్యుత్తు ఉపకేంద్రం నుంచి పురపాలక కార్యాలయం, రైల్వేస్టేషన్ రోడ్డు కూడళ్లు ఉన్నా ఫౌంటెయిన్ల ఏర్పాటుకు స్థలం లేదు. సుడా ఆధ్వర్యంలో సుందరీకరణ పనులు చేపడుతున్నారు. ప్రధాన రోడ్డులో సెంటర్ డివైడర్ మాత్రమే ఉండటంతో విద్యుత్తుదీపాలు ఏర్పాటు చేస్తున్నారు. పురపాలక సంఘం సుందరంగా కనిపించేలా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇచ్ఛాపురం పుర కమిషనర్ ఎన్.రమేష్ తెలిపారు.

జర్మనీ జంట సైకిల్‌యాత్ర

ఒకవద్దిలో ప్యాట్రిక్, ఎన్నీ దంపతులు

మందసంపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని ఒకవద్దిలో ప్రతి గురువారం జరిగే సంతకు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఈ గురువారం అమెరికా, డెన్మార్క్, జర్మనీ తదితర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. జర్మనీకి చెందిన ప్యాట్రిక్, ఎన్నీ దంపతులు సైకిల్‌పై ఈ ప్రాంతానికి రావడం విశేషం. ఈ జంట డిసెంబరు 30 నుంచి ఒడిశాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సైకిల్‌పై సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా వారు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. సైకిల్‌పై ప్రయాణంతో పర్యావరణానికి మేలు చేసిన వారవుతామన్నారు. తమకు గ్రామీణ ప్రాంతాల్లో తిరగడం ఇష్టమని పేర్కొన్నారు. ఈ ప్రాంతం తమకు అమితంగా నచ్చిందన్నారు. ఇక్కడి గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏవోబీ పర్యటన విదేశీ పర్యాటకులకు వింత అనుభూతి మిగులుస్తోందన్నారు. ఇప్పటివరకు దాదాపు 500 కిలోమీటర్ల దూరం సైకిల్‌పై పర్యటించినట్లు తెలిపారు. మరిన్ని ప్రాంతాలను సందర్శిస్తామన్నారు.

విపత్తుల నిర్వహణపై అవగాహన

పలాస డిగ్రీ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సున్నాడలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆరో రోజు అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, ముంపునకు గురైన ఇళ్లలో నుంచి పేరుకుపోయిన బురదను తొలగించడం, భూకంపాలు, రోడ్డు, అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో బాధితులను రక్షించడం వంటి అంశాలు వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

వేట పరికరాలు, ఆభరణాలు

మ్యూజియం.. మన్యం చరితకు దర్పణం

ప్రపంచవ్యాప్తంగా గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం వివరాలు తెలిపేలా చిత్రాలు.. దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గిరిజన సమర యోధుల చరిత్ర.. నాటి కాలంలో వినియోగించిన వంట పాత్రలు, అలంకరణ-ఆయుధ సామగ్రి, వ్యవసాయ పనిముట్లు, వాయిద్య పరికరాలు.. ముచ్చట గొల్పుతున్నాయి. సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో స్థానిక శిల్పారామం సమీపంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం అబ్బుర పరుస్తోంది. రాష్ట్ర మంత్రి జి.సంధ్యారాణి ఈ నెల 6న దీన్ని ప్రారంభించారు. నాలుగు విభాగాలు.. విశాల సమాహారంగా భవనాన్ని తీర్చిదిద్దారు. – న్యూస్‌టుడే, సీతంపేట

ఆంధ్రప్రదేశ్ గిరిజన తెగల చిత్రాలతో కూడిన గది

మంచుకొస్తోంది.. మేల్కొందాం..!

ఓ వైపు చలి.. మరో వైపు పొగమంచు.. సిక్కోలు వాసులను వణికిస్తున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గిపోతున్నాయి. వైరస్‌ల వ్యాప్తితో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉదయం 9 గంటలైనా చలి తీవ్రత తగ్గట్లేదు. మళ్లీ సాయంత్రం 4 గంటల నుంచి శీతల గాలులు వీస్తున్నాయి. తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, అన్ని విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం), ఇచ్ఛాపురం

చూసుకుని 'తిందాం'..

సాధారణ రోజుల మాదిరిగా కాకుండా శీతాకాలంలో ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. తీపి పదార్థాల వినియోగం తగ్గించాలి. బయట తిళ్లకు వీలైనంత దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీళ్లు తాగాలి. త్వరగా జీర్ణమయ్యే తేలిక పాటి ఆహారం తీసుకోవడం ఉత్తమం. పదార్థాలపై ఈగలు వాలితే న్యుమోనియా, హెపటైటిస్-బి వంటి వ్యాధులు ఈ సీజన్‌లో వేగంగా ప్రబలే అవకాశం ఉంది.

జంతువులకు దూరంగా..

పెంపుడు జంతువులున్నవారు వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండటం మంచిది. వంట, పడక గదుల్లోకి రాకుండా చూడాలి. ఈ కాలంలో వివిధ రకాలు వైరస్‌లు సోకి.. వాటి ద్వారా ఇంట్లో ఉన్నవారికి వ్యాప్తి చెందుతాయి. వేకువజామున వ్యాయామాలు చేసేవారు సమయాల్లో మార్పులు చేసుకోవాలి.

నగరంలోని ఓ మైదానంలో ఉదయం 7.25 గంటలకు పొగ మంచులోనే సాధన చేస్తున్న క్రీడాకారులు

పిల్లలు జాగ్రత్త..

పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు.. త్వరగా రోగాలబారిన పడతారు. శ్వాస సంబంధ సమస్యలూ తలెత్తుతాయి. చలి గాలి తగలకుండా ఉన్ని దుస్తులు వేసి బయటకు పంపాలి. 'చిన్నారుల, వృద్ధులు మంచుకురిసే సమయాల్లో బయటకు వెళ్లకపోవడమే మంచిది. రక్తపోటు, గుండెపోటు, పక్షవాతం సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి' అని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సనపల నరసింహమూర్తి తెలిపారు.

తేదీ	కనిష్ఠ	గరిష్ఠ
01	18	27
02	18	27
03	18	28
04	18	27
05	18	26
06	18	26
07	15	25

శుభ్రతే శ్రీరామరక్ష..

ఇంటి పరిశుభ్రత అత్యవసరం. పనికిరాని వస్తువులు ఎప్పటికప్పుడు తీసేస్తుండాలి. ఎలుకలు, తేళ్లు, ఇతర విషపురుగులు చలికాలంలో ఆక్సిజన్ ఎక్కువగా తీసుకుంటాయి. అవి ఇంటి కన్నాల్లో తిష్ఠవేస్తాయి. నీళ్లు పోయే రంధ్రాలు లాంటి వాటిని పూడ్చి పెట్టుకోవాలి. డబ్బాలు, ప్లాస్టిక్ సంచుల్లో బ్లీచింగ్ పెట్టి ఉంచితే క్రిమికీటకాలు రాకుండా అడ్డుకోవచ్చు. వంట గదిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని కుళ్లిపోయే కూరగాయలు లాంటివి లేకుండా చూసుకోవాలి.

రూ. 100.28 కోట్లు.. 212 కి.మీ.లు..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

వైకాపా హయాంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. పంచాయతీరాజ్‌శాఖ రహదారులను కనీసం పట్టించుకోకపోవడంతో బాగా దెబ్బతిన్నాయి. గ్రామాలను అనుసంధానం చేసే దారుల నిర్వహణను గాలికొదిలేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పలేదు. కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ పథకాలతో పల్లె దారుల అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. రాష్ట్ర మూలధన పెట్టుబడులపై సహాయం పథకం(సాస్కీ) ద్వారా రూ.100.28 కోట్లతో జిల్లాలోని 212 కి.మీ.ల మేర రోడ్లను అభివృద్ధి చేయనుంది.

సాస్కీలో భాగంగా 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 68 పనులు చేపట్టనున్నారు. పలు గ్రామాల్లోని బీటీ, సీసీ, గ్రావెల్, డబ్ల్యూబీఎం రోడ్ల అభివృద్ధితో పాటు కొత్తవి కూడా నిర్మించేందుకు జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ దాదాపు కొలిక్కి వచ్చింది.

ఎచ్చెర్ల మండలం ముద్దాడ పంచాయతీ జరజాం వెళ్లే మట్టి రహదారి దుస్థితి

● శ్రీకాకుళం నియోజకవర్గంలో అత్యధికంగా 14, టెక్కలి 12, ఎచ్చెర్ల, ఇచ్ఛాపురం 9, నరసన్నపేట 7, ఆమదాలవలస, పాతపట్నం 6, పలాస 4 చొప్పున పనులు మంజూరయ్యాయి.

● జిల్లాలో ప్రభుత్వం సాస్కి పథకం ద్వారా మంజూరు చేసిన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తాం' అని పీఆర్ ఎస్ఈ కె.వీరన్నాయుడు తెలిపారు.

నియోజకవర్గం	కి.మీ.	పనుల అంచనా (రూ.కోట్లలో..)
ఆమదాలవలస	15.82	06.69
ఎచ్చెర్ల	52.65	17.18
ఇచ్ఛాపురం	28.71	08.96
నరసన్నపేట	18.44	10.28
పలాస	17.21	11.48
పాతపట్నం	18.64	10.32
శ్రీకాకుళం	23.46	10.88
టెక్కలి	37.43	24.49

కరవు లేకుండా.. ఎరువు వివరం తెలిసేలా..

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఓపక్క అవసరం మేర ఎరువు ఉన్నట్లు అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో రైతులు బారులు తీరి.. అవస్థలు పడుతున్నారు. అర, ఒక బస్తా తెచ్చుకుని సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి. లేదంటే ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారు. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎరువుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించింది. విక్రయ కేంద్రాల్లో పారదర్శకంగా జరిగేలా వివరాలతో కూడిన బోర్డు వేలాడ దీయాలని, రైతులకు అన్నీ తెలియాలని ఆదేశాలు జారీ చేసింది.

జిల్లాలో 281 రైతు సేవా కేంద్రాలున్నాయి. 15 మండలాల పరిధిలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 75,510 ఎకరాలు. ఇప్పటి వరకు 30 వేలకుపైగా సాగు చేపట్టారు. మొక్కజొన్న, పెసలు, మినుములు, ఉలవలు ఎక్కువగా వేశారు. ఈ మేరకు యూరియా సరఫరా నిరంతరంగా సాగేలా ఏర్పాట్లు చేశారు. డిసెంబరు నెలాఖరు వరకు 6,028 మెట్రిక్ టన్నులు అవసరమని అంచనా వేయగా.. ఇప్పటివరకు 7,224 టన్నులు(అవసరానికి మించి) సరఫరా జరిగింది. ఇందులో 5,134 టన్నులు రైతులు కొనుగోలు చేయగా.. ఇంకా 2,090 టన్నులు అందుబాటులో ఉందని దస్త్రాలు చెబుతున్నాయి. ఒక్క డిసెంబరు నెలకు సంబంధించి 1,692 టన్నులు విక్రయాలు చేశారు.

కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శన

ఎప్పటికప్పుడు నమోదు

కొనుగోలు కేంద్రాల వద్ద విధిగా ఓ పట్టికతో కూడిన ప్రదర్శన బోర్డును వేలాడదీయాలి. దానిపై బస్తా ధరతోపాటు.. గత 14 రోజుల్లో వచ్చిన యూరియా, రైతులకు అందించింది.. ప్రస్తుతం దుకాణంలో ఉన్నది, రెండు రోజుల్లో రానున్న యూరియా వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.

అంతా పారదర్శకంగా..: అవసరం కంటే ఎక్కువగానే యూరియా వచ్చింది. సరఫరా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకున్నాం.
- రెడ్డి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయాధికారిణి

పరీక్షలు రాయాలా.. ఆటలు ఆడాలా?

అధికారుల నిర్ణయంతో విద్యార్థుల సతమతం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: అటు ప్రభుత్వం సీల్డ్ కవర్స్‌లో ప్రశ్నాపత్రాలు పంపించింది. కచ్చితంగా పరీక్షలు రాయించాలని చెప్పింది. ఇటు చూస్తే జిల్లా అధికారులు డ్యాన్స్ పోటీలకు రమ్మంటున్నారు. నృత్య పోటీలకు వెళ్తే పరీక్ష రాయలేరు, పరీక్షకు ఉంటే పోటీల్లో పాల్గొనలేరు.. ఇటువంటి పరిస్థితి లేకుండా జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తే బాగుండేది.

విద్యార్థులకు ఎఫ్ఏ 3 పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ బిజీలో నిమగ్నమయ్యారు. ఈ తరుణంలో జిల్లా విద్యాశాఖ సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాఠశాల, మండల, జిల్లాస్థాయి నృత్య పోటీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. రెండు రోజుల క్రితం పాఠశాల స్థాయి నృత్య పోటీలు జరిగాయి. ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ప్రతిభ చూపిన వారికి బుధవారం మండలస్థాయికి హాజరు కావాలని ఎంఈవోలు వాట్సప్ సందేశాలు పెట్టారు. పరీక్షల సమయంలో ఎలా హాజరు కాగలరని ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు.

ఇలాగైతే ఎలా సార్?

ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు ఎఫ్ఏ3 పరీక్షలు ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం పరీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం పూట ఆంగ్లం, మధ్యాహ్నం సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ టైం టేబుల్ ఇచ్చింది. జిల్లాలో మండల స్థాయి నృత్య పోటీలు మండల కేంద్రాల్లో జరుగుతాయని, మధ్యాహ్నం ఒంటి గంటకు హాజరు కావాలని ఎంఈవోలు సందేశాలు పంపించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులను పోటీలకు పంపించకుండా పరీక్షలు రాయించారు. డీఈవో బ్రహ్మాజీరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పోటీలు నిర్వహించేలా చూడాలని ఎంఈవోలకు సూచించామన్నారు.

ఉద్దానం తీరంలో యాత్రికుల సందడి

ఉద్దానం బీచ్‌లను పశ్చిమబెంగాల్ యాత్రికులు బుధవారం సందర్శించారు. పలాస వరకు రైలులో వచ్చిన యువ యాత్రికులు వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి బీచ్ నుంచి పాదయాత్ర ద్వారా ఉద్దానం బీచ్‌లన్నీ సందర్శించారు. ఒడిశా గోపాల్‌పూర్ వరకు తీరం మీదుగా పాదయాత్ర చేస్తూ అన్ని బీచ్‌లు సందర్శిస్తామని వారు పేర్కొన్నారు. ఎర్రముక్కాం బీచ్‌లో స్థానికులు వారికి మంచినీరు, ఆహారపదార్థాలు అందజేసి ఉద్దానం విశిష్టత వివరించారు. – న్యూస్‌టుడే, సోంపేట

నాటు సారా పట్టివేత.. అయిదుగురి అరెస్టు

కంచిలి, న్యూస్‌టుడే: సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 59 లీటర్లు స్వాధీనం చేసుకోవడంతోపాటు అయిదుగురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జీవీ రమణ తెలిపారు. మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. బుధవారం సోంపేట ఎక్సైజ్ అధికారులు, శ్రీకాకుళం ఎన్‌ఫోర్స్‌మెంట్, పలాస టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో కంచిలి, మందస మండలాల పరిధిలో నాటుసారా అమ్మకందారులపై దాడులు నిర్వహించారు. కంచిలి మండలం ఎం.ఎస్.పల్లిలో పడాల నర్సమ్మ, జలంత్రకోటలో రత్నాల అర్జున, గొల్లకంచిలిలో దుబ్బ భీమయ్య, మందస మండలం శ్రీరాంపురానికి చెందిన కొమర రాజులమ్మ, కొండలోగాంకు చెందిన సవర కుమారిలను అరెస్టు చేశారు. నాటుసారా సరఫరా చేస్తున్న బొండాడ మోహనరావు, నాయక్, బుయా గొమాంగోలపై కేసులు నమోదు చేశారు. అరెస్టు చేసిన వ్యక్తులను సోంపేట మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా వారిని 14 రోజులపాటు రిమాండ్‌కు పంపించారు. సీఐ మధుకుమార్, ఎస్సైలు జాన్ ప్రసాద్, కల్యాణి, సుజాత, సిబ్బంది కృష్ణ, మార్కారావు, ఉమాపతి, భాను, అరుణ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పాత్ర కీలకం..

కవిటి గ్రామీణం: విద్యార్థులు సత్ప్రవర్తనతో చదివి, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే తల్లిదండ్రుల పాత్ర కీలకమని ఏవో రాణి, ప్రిన్సిపల్ బిందుమాధవి అన్నారు. బుధవారం కవిటి కల్యాణి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

సమస్యలు బోలెడు.. తీరేదెప్పుడు..

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పలాస మండలం లొద్దభద్ర పంచాయతీ సున్నాడలోని సమస్యలు తాండవిస్తున్నాయి. గ్రామంలో సరైన సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైకాపా హయాంలో కొన్ని పనులు మొదలు పెట్టినా అవి పూర్తికాలేదు. ముఖ్యంగా ఈ పంచాయతీకి ఎన్నిక జరగకపోవడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు.

★ గ్రామానికి వెళ్లే దారిలోని కల్వర్టు నిర్మించి 30 ఏళ్లు దాటుతోంది. అది శిథిలావస్థకు చేరింది. దానికి అప్పుడప్పుడూ మరమ్మతులు చేస్తున్నారే తప్ప కొత్తది నిర్మించడం లేదు. వైకాపా హయాంలో కల్వర్టు నిర్మాణానికి అప్పటి మంత్రి సీదిరి అప్పలరాజు శంకుస్థాపన చేసినా పనులు మాత్రం మొదలు పెట్టలేదు. ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టి సారించి కల్వర్టుతోపాటు కేటీ రోడ్డు నుంచి కల్వర్టు వరకు సీసీ రోడ్డునూ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పాఠశాల మధ్యలో ప్రవహిస్తున్న మురుగు కాలువ

★ గ్రామంలోని పెద్ద వీధిలో ఇళ్లు ఓ వైపు ఎత్తుగా మరోవైపు లోతట్టుగా ఉన్నాయి. లోతట్టుగా ఉన్న వైపు మాత్రమే కాలువ ఉండటంతో ఎత్తుగా ఉన్న వారి వాడుకనీరు రోడ్డు పైనే ప్రవహిస్తోంది. కొండి వీధి, ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు లేక ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. కొండి వీధిలో దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నా అధికారులకు పట్టడం లేదు. జగనన్న కాలనీలో రోడ్లు, కాలువలు లేవు. స్థానిక పాఠశాల మధ్య నుంచి కాలువ ఉండటంతో విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు.

★ 'లొద్దభద్ర పంచాయతీకి ఎన్నిక జరగకపోవడం అభివృద్ధికి పెద్ద సమస్యగా మారింది. డబ్బులు లేకపోవడంతో పారిశుద్ధ్య పనులకు కూడా ఇబ్బంది అవుతోంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామ'ని ఎంపీడీవో వసంతకుమార్ తెలిపారు.

గంజాయితో ఒకరి అరెస్టు

నిందితుడితో సోంపేట సీఐ, బారువ ఎస్సై

సోంపేట, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం కొర్లాం కూడలి వద్ద గంజాయితో ఒకరిని అరెస్టు చేసినట్లు సోంపేట సీఐ బి.మంగరాజు చెప్పారు. గురువారం బారువ ఎస్సై హరిబాబునాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించిన ఒడిశా గజపతి జిల్లా గులాభ పంచాయతీ ముతగుడ గ్రామానికి చెందిన సుశాంత్ గొమాంగోను అరెస్టు చేసి 8.650 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా మోహనా నుంచి మహారాష్ట్ర తానేకు సరకు తీసుకెళ్తున్నట్లు సీఐ తెలిపారు.

జవాన్ కుటుంబానికి చేయూత

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్న నీలావతికి చెందిన ఆర్మీ జవాన్ సొర్ర సంతోష్ అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందగా.. ఆయన కుటుంబానికి రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం తరఫున బుధవారం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సైనికుల సంఘం డైరెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి శైలజ, మన్మథరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
ప్రకటనలపై ఇప్పుడు 5% తగ్గింపు
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

(c) eenadu

ఈనాడు తమిళనాడు
శుక్రవారం జనవరి 9, 2026

కిడ్నీ రాకెట్‌కు తిరుచ్చితో లింకు

తీసుకుంది రూ.లక్ష అప్పు. వడ్డీలన్నీ కలిపి రూ.74 లక్షలకు పెరిగింది. 'అప్పు కడతావా? కిడ్నీ ఇస్తావా?' అంటూ ముఠా డిమాండ్. తీరా ఇచ్చాక.. అప్పులో వడ్డీనే తీరలేదని బుకాయింపు. మహారాష్ట్రలో పలు రైతుల నుంచి ఇలా బెదిరించి కిడ్నీలు తొలగించినట్లు ఆరోపణలు. ఇంతకీ ఆ కిడ్నీలు తొలగించింది తిరుచ్చిలోనే!

- మహారాష్ట్రలో దుమారం రేపుతున్న వ్యవహారం
- వడ్డీ వ్యాపారులతో చేతులు కలిపి వైద్యుల చెలగాటం
- రెండు రాష్ట్ర ప్రభుత్వాల ముమ్మర దర్యాప్తు

ఈనాడు-చెన్నై

రైతు రోషన్

మహారాష్ట్రలో తాజాగా వెలుగుచూసిన కిడ్నీ రాకెట్ అక్కడి యంత్రాంగం ఉలిక్కిపడేలా చేసింది. హుటాహుటిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటుచేసి సూత్రధారులెవరో తేల్చాలని ఆదేశించింది. తిరుచ్చిలోని ఓ ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రిలో ఈ రాకెట్‌కు సంబంధాలు ఉండటంతో అక్కడి పోలీసులు ఇటీవలే రాష్ట్రానికొచ్చి దర్యాప్తు చేపట్టారు. కీలక ఆధారాలు సేకరిస్తున్నారు.

వీడియో బయటపెట్టింది

చంద్రపూర్‌కు చెందిన పాడిరైతు రోషన్ కూలె ఈ మధ్యే వీడియో విడుదల చేశారు. దాంతో ముఠా కుట్రలు బయటపడ్డాయి. ఆయనేం చెప్పారంటే.. 2021లో రూ.లక్ష అప్పు తీసుకున్నారు. ఇది అధిక వడ్డీతో రూ.74 లక్షలైంది. ఒత్తిళ్లు తట్టుకోలేక ఇందుకోసం 2 ఎకరాల భూమి అమ్ముకున్నారు. వేధింపులు తగ్గలేదు. ముఠా డిమాండ్ మేరకు వారితో కలిసి తిరుచ్చి వచ్చారు. ఇక్కడి ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన శస్త్రచికిత్సలో అతని కిడ్నీ తీసుకున్నారు. ఆ తర్వాతా అప్పుల వారు వేధింపులు ఆపలేదు. ఆయన తన బాధను వీడియో రూపంలో మహారాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

కొలంబియాలో ముఠా

రోషన్ ఒక్కరే కాదని, అతనిలా అప్పులు తీసుకున్న రైతులు చంద్రపూర్ పరిసర ప్రాంతాల్లో చాలామంది ఉన్నట్లు మహారాష్ట్ర పోలీసుల దర్యాప్తులో తేలింది. వారు కూడా తిరుచ్చి వచ్చి కిడ్నీలు ఇచ్చారనేది ప్రధాన ఆరోపణ. వారికి అప్పులిచ్చిన వడ్డీ వ్యాపారులు కొలంబియాలో ఉన్నారని, అక్కడి నుంచి ఇక్కడి దళారులతో కథ మొత్తం నడిపిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. తిరుచ్చిలోని ప్రముఖ ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్‌తో సంబంధాలున్న డైరెక్టర్ హోదా వైద్యుడు, మరో వైద్యుడికి ఈ కేసుతో సంబంధాలున్నాయని చెబుతున్నారు. వారు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

సమాచారం ఇచ్చేందుకు నిరాకరణ

తిరుచ్చిలోని కార్పొరేట్ ఆసుపత్రిలో ఆధారాల సేకరణకు వెళ్లిన మహారాష్ట్ర పోలీసులకు అక్కడి వర్గాలు ఎలాంటి సహకారం అందించలేదనేది వారు స్పష్టత ఇచ్చారు. కీలక పత్రాలు ఇచ్చేందుకూ ముందుకు రావడంలేదని చెబుతున్నారు. తమ దర్యాప్తులో బయటపడ్డ విషయాల్ని తమిళనాడు ప్రభుత్వంతోనూ వారు పంచుకున్నారు. దీంతో ఇక్కడి ఆరోగ్యశాఖ, పోలీసు విభాగాలు అప్రమత్తమయ్యాయి. ముగ్గురితో కూడిన దర్యాప్తు బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇరురాష్ట్రాల యంత్రాంగాలు ఇప్పుడు లోతుగా దర్యాప్తు చేపడుతున్నాయి. ఆసుపత్రివర్గాలు సహకరించకపోతే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరికలూ పంపారు.

ఇప్పటికే చెడ్డపేరు

- ఇదివరకు తిరుచ్చిలోని మరో ప్రముఖ ఆసుపత్రి పేరు కూడా కిడ్నీ రాకెట్‌లో వినిపించింది. ఈ ఆసుపత్రి లైసెన్స్‌ను గతేడాది ఆగస్టులో రద్దుచేశారు. దీనిపై ఆ ఆసుపత్రివర్గాలు హైకోర్టును ఆశ్రయించినా ఉపశమనం దక్కలేదు. ఈ ఆసుపత్రితో పాటు కిడ్నీల్ని అక్రమంగా తొలగించిన పెరంబలూర్‌లోని మరో ఆసుపత్రి లైసెన్సునూ రద్దు చేశారు. ఈ కేసులో ఇద్దరు దళారుల్ని అరెస్టుచేశారు.
- నామక్కల్‌లోని పలువురు బాధితులు గతేడాది మరో కిడ్నీ రాకెట్‌ను వెలుగులోకి తెచ్చారు. కొందరు దళారులు డబ్బులు ఆశచూపి నామక్కల్ నుంచి పేదల్ని హైదరాబాద్‌కు తరలించి కిడ్నీలు తీసుకున్నారు. ఇది తెలంగాణలో బయటపడటంతో ఇక్కడి బాధితులూ స్పందించారు. ఇస్తామన్న డబ్బులు పూర్తిగా ఇవ్వలేదని ఆరోపించారు. ఈ రాకెట్‌పై ఇరురాష్ట్రాల ప్రభుత్వాలు దర్యాప్తు చేస్తున్నాయి. కేసు హైకోర్టులో నడుస్తోంది.

నెలాఖరులోపు డబుల్ డెక్కర్ బస్సు పరుగులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నైలో డబుల్ డెక్కర్ బస్సు పరుగులు తీసేందుకు సిద్ధమైంది. మొదటి విడతగా చెన్నై అడయారు నుంచి మామల్లపురం వరకు నడపనున్నారు. ఎరుపు రంగుతో కూడిన బస్సు ట్రయల్ రన్ చెన్నై అడయారు నుంచి మామల్లపురం వరకు ఈస్ట్ కోస్ట్ రోడ్డు మీదుగా జరిగింది. ఈ ఏసీ బస్సును అమెరికాలోని తమిళులు పర్యాటకశాఖకు విరాళంగా ఇచ్చారు. ఈ నెలాఖరులో ప్రజలకు అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు.

6 నెలలు.. 18 వేల కి.మీ

పాదయాత్ర చేస్తున్న పశ్చిమబెంగాల్ యువకుడు

అభిజిత్‌దాస్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్ రాష్ట్రం పుర్బా మెదినీపూర్ జిల్లా హల్దియా ప్రాంతానికి చెందిన అభిజిత్‌దాస్ (25) జాతీయ జెండాతో పాదయాత్ర చేస్తున్నారు. 6 నెలలపాటు 18 వేల కి.మీ పయనించనున్నారు. బుధవారం రామేశ్వరానికి చేరుకున్న అభిజిత్‌దాస్‌కు స్థానికులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమది రైతు కుటుంబమని, 12 జ్యోతిర్లింగాలను దర్శనం చేసుకోవాలని చిన్నప్పటి నుంచి కల ఉండేదన్నారు. తల్లిదండ్రులు, బంధువుల సహకారంతో గతేడాది జూన్ 18న నేపాల్ పశుపతినాథ్ ఆలయంలో పాదయాత్రను ప్రారంభించానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, తిరుపతి, తమిళనాడులోని తిరుచ్చి రంగనాథ ఆలయం, మలైకోట్టై వెళ్లానని చెప్పారు. రామేశ్వరం తర్వాత మదురై మీనాక్షి అమ్మవారి ఆలయం, కోయంబత్తూరు ఆదియోగి శివుడి ఆలయానికి వెళతానన్నారు. ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ బద్రినాథ్ ఆలయంలో పాదయాత్ర ముగించనున్నట్లు పేర్కొన్నారు. వెళ్లే మార్గంలో ప్రజలకు సనాతన ధర్మం, జాతీయవాదం, దైవశక్తిని వివరిస్తూ ముందుకు సాగుతున్నానని వివరించారు.

రూ.3వేల నగదు చూపుతున్న లబ్ధిదారులు

పొంగల్ కానుక పంపిణీ ప్రారంభం

పొంగల్ కానుక అందిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: పొంగల్ కానుక ప్యాకేజీ, నగదు అందజేతను ముఖ్యమంత్రి స్టాలిన్ గురువారం ఆలందూర్ బట్‌రోడ్డులోని చౌకదుకాణంలో ప్రారంభించారు. కిలో పచ్చి బియ్యం, పంచదార, చెరకు గడ, నగదు కానుకగా రూ.3వేలును, లబ్ధిదారులకు చీరలు, ధోవతులు అందిస్తున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2,22,91,710 రేషన్ కార్డుదారులు, పునరావాస శిబిరాల్లోని శ్రీలంక తమిళుల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. ఇందుకోసం రూ.7,604.29 కోట్లను వెచ్చించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జన నాయగన్‌కు అభయహస్తం

- విజయ్‌కు కాంగ్రెస్ మద్దతు గళం
- కేంద్రంపై విరుచుకుపడుతున్న నేతలు

చెన్నై, న్యూస్‌టుడే: సెన్సార్ బోర్డును కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు భాజపా సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ కథానాయకుడిగా నటించిన 'జన నాయగన్' శుక్రవారం విడుదల కావాల్సి ఉండగా సెన్సార్ సర్టిఫికెట్ అందకపోవడంతో వాయిదా పడిన విషయం తెలిసిందే. రాజకీయాల్లోకి వచ్చిన విజయ్‌కు ఇది ఆఖరి చిత్రమంటూ ప్రచారం జరగడం, దానిని స్వయంగా ఆయన ధ్రువీకరించడంవంటి కారణాలతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో విడుదల వాయిదా పడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. టీఎన్‌సీసీ తన అధికారిక 'ఎక్స్' పేజీలో మోదీని ఉద్దేశించి ట్వీట్ చేసింది. అందులో.. సినిమా చుట్టూ ఉన్న వివాదం రాజకీయ అధికార దుర్వినియోగం గురించి ఆందోళన కలిగిస్తోందని తెలిపింది. ఓ కళాకారుడి సృజనను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆమోదించలేమని పేర్కొంది. రాజకీయ లబ్ధికోసం సినిమాలకు సెన్సార్ చేయడం రాష్ట్ర ప్రజలు సహించబోరని తెలిపింది. కళను, వినోదాన్ని రాజకీయ కదనంలో పావులుగా ఉపయోగించకుండా ఉండటాన్ని ధ్రువీకరించాలని కోరింది. అధికారులకు మోదీ ఇచ్చిన ఒత్తిళ్ల కారణంగానే విడుదలకు 'జన నాయగన్' ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆరోపించింది. నటుడు విజయ్‌ను కాకుండా రాజకీయ నాయకుడు విజయ్‌ను ఎదుర్కొని సత్తా నిరూపించుకోవాలని పేర్కొంది. బెదిరింపు రాజకీయాలు రాష్ట్రంలో ఫలించవనే విషయాన్ని మోదీ గుర్తుంచుకోవాలని సూచించింది.

- ఎంపీ మాణిక్కం తాగూర్ తన 'ఎక్స్' పేజీలో... సినిమాకు రాజకీయ అనుమతి అవసరం లేదన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వరుసలో ప్రస్తుతం సెన్సార్ బోర్డునూ కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. అధికారం ఎదుట కళను మోకరిల్లేలా చేస్తే ప్రజాస్వామ్యం సుస్థిరంగా ఉండదన్నారు. వాక్, భావ స్వేచ్ఛను రాజ్యాంగం ధ్రువీకరిస్తుందని తెలిపారు.
- ప్రొఫెషనల్స్ కాంగ్రెస్, డేటా అనలిటిక్స్ విభాగం ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి తన 'ఎక్స్' పేజీలో... తమిళ సినిమాను తాకట్టు పెట్టడం ద్వారా తమిళ సంస్కృతి, ఔన్నత్యాన్ని అవమానించవద్దంటూ ప్రధాని మోదీకి తొమ్మిదేళ్ల కిందటే రాహుల్‌గాంధీ హెచ్చరించారని పేర్కొంటూ ఆనాటి ట్వీట్‌ను ఉటంకించారు. 'జన నాయగన్' విడుదలను అడ్డుకుంటూ మోదీ మరోసారి అలాగే వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు.

డీఎంకే కూటమి పార్టీలు వ్యతిరేకించలేదు

ఆర్కేనగర్: 'జననాయగన్' విడుదలను డీఎంకే కూటమి పార్టీలు వ్యతిరేకించలేదని ఎండీఎంకే ప్రధానకార్యదర్శి వైగో తెలిపారు. మదురై జిల్లా కొట్టంబట్టిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శాంతి ఉద్యానవనమైన తమిళనాడులో హిందుత్వ శక్తులు వేర్పాటువాదాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని, దానిని తాము అడ్డుకుంటామన్నారు. కావాలనే అడ్డుకుంటున్నారు..

ఆర్కేనగర్: 'జన నాయగన్' చిత్రానికి భాజపా కావాలనే సెన్సార్ సర్టిఫికెట్ నిలిపివేసి విడుదలను అడ్డుకొంటోందని ఎంపీ విజయ్ వసంత్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. తమిళుల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు.

బలహీనపడిన డీఎంకే, కాంగ్రెస్ కూటమి

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: డీఎంకే, కాంగ్రెస్ కూటమి బలహీనపడిందని భాజపా సీనియర్ నేత తమిళిసై సౌందరరాజన్ అన్నారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. పీఎంకే చేరడం ఎన్డీయే కూటమికి బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి బలం పెరుగుతుండటంతో స్టాలిన్ ఆందోళన చెందుతున్నారని, అందుకే అమిత్‌షాపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.

తమిళిసై సౌందరరాజన్

ప్రజలను తప్పుదారి పట్టించొద్దు..

సైదాపేట: 'జన నాయగన్' సినిమా సెన్సార్ వ్యవహారంలో ప్రధానిని నిందించి ప్రజలను తప్పుదారి పట్టించొద్దని భాజపా సీనియర్ నేత తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. గురువారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో.. కళల నుంచి రాజకీయాలు వేరు చేద్దామని కాంగ్రెస్ చెబుతోందని, సినిమాలను ప్రత్యక్షంగా నిషేధించిన చరిత్ర ఆ పార్టీదేనన్నారు. జన నాయగన్ రిలీజ్ కోసం తాము కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని తెలిపారు.

ఖాళీ మద్యం సీసా తీసుకుని రూ.10 ఇచ్చే పథకం అదనపు పనిభారం మోపుతుందని, దాన్ని వెనక్కి తీసుకోవాలని గురువారం చెన్నైలో టాస్మాక్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున పుదుపేట్టై వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం -ఆర్కేనగర్, న్యూస్‌టుడే

పొత్తు గురించి మాట్లాడే అర్హత అన్బుమణికి లేదు

విలేకర్లతో మాట్లాడుతున్న రామదాస్

సైదాపేట, న్యూస్‌టుడే: పీఎంకే తరఫున పొత్తు గురించి మాట్లాడే అర్హత అన్బుమణికి లేదని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ తెలిపారు. అన్నాడీఎంకేతో కూటమి ఒప్పందంపై బుధవారం అన్బుమణి సంతకం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విళుప్పురం జిల్లా తైలాపురం తోటలో గురువారం రామదాస్ విలేకర్లతో మాట్లాడుతూ... పీఎంకే తరఫున కూటమి ఏర్పాటు చేసేందుకు అన్బుమణికి అర్హత లేదన్నారు. అన్బుమణి ఎవరితో చేరినా వారికి పీఎంకే వారు ఓటు వేయరని తెలిపారు. తండ్రిని మోసం చేసి, పార్టీని కైవసం చేస్తుకోవాలనుకున్న అన్బుమణిని ప్రజలు నమ్మరన్నారు. ఆయన కూటమి ఏర్పాటు చేయడం కోర్టు ధిక్కరణ అవుతుందన్నారు. తన నేతృత్వంలోనే కూటమి చర్చలు జరుగుతాయన్నారు. తాను ఏర్పాటు చేసే కూటమే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అన్నాడీఎంకే అధికారంలోకి వచ్చినా నియంత్రించేది భాజపానే

కార్తిచిదంబరం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే అధికారంలోకి వచ్చినా భాజపానే నియంత్రిస్తుందని ఎంపీ కార్తిచిదంబరం ఆరోపించారు. ఆయన తిరుచ్చి విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. తమిళనాట డీఎంకే నేతృత్వంలో ఇండియా కూటమి బలంగా ఉందన్నారు. పాలనలో భాగస్వామ్యం కోరడం కొత్త అభ్యర్థనేమీ కాదన్నారు. ప్రస్తుతం అందరి దృష్టి ఎన్నికల్లో విజయంపైనే ఉందన్నారు. అన్నాడీఎంకే తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయిందన్నారు. సీజన్లో పక్షులు వచ్చి వెళ్తున్నట్లే ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో ప్రధాని, కేంద్రమంత్రి తరచూ తమిళనాడు వచ్చి వెళ్తున్నారని చెప్పారు. 'జన నాయగన్' చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ గురించి తనకేమీ తెలియదని చెప్పారు.

సాంకేతికత సామాజిక అభివృద్ధి సాధనం

ప్రదర్శనలోని స్టాల్‌ను తిలకిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రం నేడు సాధించిన సాంకేతిక అభివృద్ధికి దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి వేసిన పునాది కారణమని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. అప్పట్లో పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, టైడల్ పార్కు ఆయనే ఆరంభించారని గుర్తు చేశారు. ఐటీ, డిజిటల్ సేవలశాఖ తరఫున నందంబాక్కంలోని ట్రేడ్ సెంటర్‌లో గురువారం జరిగిన రెండు రోజుల 'యుమాజిన్‌టీఎన్-2026' ఐటీ శిఖరాగ్ర సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సాంకేతిక పురోగతి ప్రస్థానంలో రెండు రోజులు సదస్సు కీలక తరుణంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ హెల్త్‌కేర్ ద్వారా చివరి ప్రాంతాన్ని చేరుకోవడం, గేమింగ్ రంగంలో రాష్ట్రాన్ని ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చేయడం, వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం, ధర్మం, దయ, ఏఐ, సాంకేతిక విప్లవాన్ని మహిళలు దిశానిర్దేశం చేయడం వంటి పలు అంశాలపై సదస్సులో చర్చిస్తారని తెలిపారు. సాంకేతికతను సామాజిక అభివృద్ధి సాధనంగా చూడటమే ద్రావిడ మోడల్ విధానమన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి తిలకించి వివిధ పరికరాల గురించి తెలుసుకున్నారు. మంత్రులు అన్బరసన్, పి.టి.ఆర్.పళనివేల్ త్యాగరాజన్, ఎంపీ టి.ఆర్.బాలు, మెటా ఇండియా భారత్ ఛైర్మన్ అరుణ్ శ్రీనివాస్, సీఐఐ తమిళనాడు ఛైర్మన్ ఉన్ని కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఔషధాల కేసులో అప్పీల్ చేస్తాం

పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణసామి

పొంగల్ కానుక అందిస్తున్న నారాయణసామి, వైద్యలింగం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నకిలీ ఔషధాల కేసులో అప్పీల్ చేస్తామని పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణసామి అన్నారు. మణవెలి నియోజకవర్గంలో పార్టీ తరఫున గురువారం పొంగల్ కానుక అందించారు. నారాయణసామితోపాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైద్యలింగం, ఉపాధ్యక్షుడు ఆనందరామన్ పాల్గొన్నారు. అనంతరం నారాయణసామి విలేకరులతో మాట్లాడుతూ.. నకిలీ ఔషధాల తయారీతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని, పెద్దమొత్తంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం ఈ కేసును దాచేయాలని చూస్తోందన్నారు. కోర్టుకు వెళ్లి అప్పీల్ చేసి న్యాయం కోరుతామని తెలిపారు.

కోవైలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

డోలా సేన్

ట్రిప్లికేన్: కోయంబత్తూర్‌లోని వస్త్ర, పారిశ్రామిక రంగాల్లో సమస్యలు తెలుసుకోనున్నట్లు రాజ్యసభ సభ్యురాలు డోలా సేన్ పేర్కొన్నారు. అమెరికా సుంకాలతో తలెత్తిన సమస్యలకు పరిష్కారం కనుగొనాలని ముఖ్యమంత్రి స్టాలిన్, ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ మేరకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తమిళనాడును సందర్శించింది. డోలా సేన్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం అభిప్రాయాలు తెలుసుకుంటోంది. బ్యాంకు, తమిళనాడు ప్రభుత్వ అధికారులతోనూ మాట్లాడనున్నామని డోలా సేన్ పేర్కొన్నారు.

తిరువణ్ణామలై ఆలయంలో మహాదీప కాటుక విక్రయం

కాటుక కొనుగోలు చేస్తున్న భక్తులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై ఆలయంలో మహాదీప కాటుక విక్రయిస్తున్నారు. గతనెల కార్తిక మహాదీపం వెలిగించిన లోహపాత్ర నుంచి కాటుక సేకరించి ఆలయంలో భద్రపరిచారు. ఈనెల 3న ఆరుద్ర దర్శన ఉత్సవ సమయంలో వెయ్యి కాళ్ల మండపంలో కాటుకను నటరాజస్వామి నుదుటిపై పెట్టారు. అనంతరం అరుణాచలేశ్వర ఆలయం ఐదో ప్రాకారంలో ఉన్న తిరుమంజన గోపురం వద్ద దీపకాటుక విక్రయ కౌంటర్ గురువారం ప్రారంభించారు. డబ్బా రూ.10 చొప్పున ఒక్కొక్కరికి 20 డబ్బాల వరకు ఇస్తారు. కౌంటర్‌ను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు పనిచేస్తుందని ఆలయ అధికారులు తెలిపారు.

బరువులు ఎత్తేస్తాం.. పతకాలు పట్టేస్తాం

'ఇలవట్టక్కల్' పోటీల్లో రాణిస్తున్న మహిళలు

గుండు ఎత్తుతున్న మహిళలు

టీనగర్, న్యూస్‌టుడే: సాధారణంగా బరువులు ఎత్తడం అంటే పోటీల్లో చూసే వెయిట్ లిఫ్టింగ్ గుర్తుకొస్తుంది. ఇక్కడ కథ వేరు. ఎలాంటి పట్టులేని వంద కిలోల గుండ్రటి రాయిని ఛాతీ వరకు ఎత్తి భుజాల మీదుగా వెనక్కి వేయాలి. తిరునెల్వేలి జిల్లాలో సంప్రదాయ క్రీడల్లో ఒకటైన ఇలవట్టక్కల్(గుండురాయిని ఎత్తడం) పోటీల్లో మహిళలు ప్రతిభ చాటుతున్నారు. వడలివిలై గ్రామానికి చెందిన మహిళలు గతేడాది ఆంధ్రప్రదేశ్‌లోని తాడిపత్రిలో నిర్వహించిన పోటీల్లో మొదటి మూడు బహుమతులు గెలుచుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు.

కనుమరుగవుతున్న సంప్రదాయానికి..

చాలా ఏళ్ల కిందట రాష్ట్రంలో పురుషుల శారీరక బలాన్ని పరీక్షించేందుకు ఇలవట్టక్కల్ పోటీలు నిర్వహించేవారు. అప్పట్లో వివాహం చేసుకోవాలనుకునే యువకుడు తన బలాన్ని నిరూపించుకోవడానికి వంద కిలోల బరువున్న నునుపైన రాయిని భుజాల మీదకు ఎత్తుకోవాల్సి ఉండేది. కాలక్రమేణా కనుమరుగవుతున్న ఈ సంప్రదాయాన్ని క్రీడ రూపంలో వడలివిలై గ్రామస్థులు 29 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. ఐదేళ్ల నుంచి ఈ పోటీల్లో మహిళలకు కూడా అవకాశం కల్పిస్తున్నారు.

తీవ్ర సాధన..

పొంగల్ సందర్భంగా ఏటా వడలివిలైలో పోటీలు నిర్వహిస్తుంటారు. ఇందుకోసం తీవ్రంగా సాధన చేస్తున్నారు. కళాశాల విద్యార్థిని లెజిన్ మాట్లాడుతూ మొదట్లో అమ్మాయిలు బరువులు ఎత్తడం ఏమిటని ఊళ్లో వింతగా చూసేవారన్నారు. కఠిన శిక్షణ తర్వాత తామూ విజయాలు సాధిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు మరికొందరు అమ్మాయిలు ముందుకొస్తున్నారని చెప్పారు. మరో మహిళ రాజకుమారి మాట్లాడుతూ రాబోయే పొంగల్ పోటీలకు 115 కిలోల బరువును ఎత్తేలా తర్ఫీదు పొందుతున్నట్లు తెలిపారు. ఊరి మైదానంలో 45 నుంచి 115 కిలోల వరకు రకరకాల సైజుల్లో ఉన్న రాళ్లతో యువత తీవ్రంగా శ్రమిస్తున్నారు.

ఓపీఎస్, శశికళను పార్టీలోకి తీసుకోం

ఎడప్పాడి పళనిసామి

సైదాపేట, న్యూస్‌టుడే: ఓపీఎస్, శశికళను అన్నాడీఎంకే పార్టీకిలోకి తీసుకునే ప్రసక్తే లేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి మరోసారి స్పష్టం చేశారు. వారు లేకుండానే అన్నాడీఎంకే బలంగా ఉందని తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో భాజపా జోక్యం చేసుకోదని చెప్పారు. కూటమి పూర్తిగా ఏర్పాటైన తర్వాత నియోజకవర్గాల కేటాయింపు ప్రకటిస్తామని తెలిపారు. తమిళనాడులో ఎన్డీయే కూటమికి అన్నాడీఎంకేనే నేతృత్వం వహిస్తుందని చెప్పారు. బుధవారం రాత్రి దిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిసి మాట్లాడారు. గురువారం ఉదయం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... అమిత్‌షాతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించానన్నారు. డీఎంకేను ఓడించాలనే లక్ష్యంతో బలమైన కూటమి ఏర్పాటు చేశామని, అన్నాడీఎంకే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డీఎంకే ప్రభుత్వం ప్రకటించిన కొత్త పింఛను పథకంలో ఉద్యోగుల భాగస్వామ్యం ఉందని తెలిపారు. అది పాత పింఛను పథకంలో లేదన్నారు. రాష్ట్ర అప్పులు పెరిగాయని ఆరోపించారు.

పాడి పరిశ్రమశాఖకు కేంద్ర పురస్కారాలు

దిల్లీలో అవార్డు అందుకుంటున్న మంత్రి మనో తంగరాజ్

టీనగర్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ పాడిపరిశ్రమల అభివృద్ధి సదస్సు న్యూదిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పాడి రైతుల సంక్షేమం, స్థిరమైన అభివృద్ధికి కృషి చేసిందుకుగాను రాష్ట్ర మంత్రి మనో తంగరాజ్ 'డైరీ టైటాన్ అవార్డు-2026' అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పాల ఉత్పత్తుల విక్రయ సంస్థ 'ఆవిన్'కు 2026 ఏడాదికిగాను ఉత్తమ రాష్ట్ర సహకార సంస్థగా 'డైరీ టైటాన్' పురస్కారం లభించింది. పాడిపరిశ్రమలో అత్యాధునిక సాంకేతికతను అమలు చేసినందుకుగాను భారత వాణిజ్య మండలి ఈ గుర్తింపునిచ్చినట్లు శాఖ తరఫున గురువారం ఓ ప్రకటన విడుదలైంది.

(c) eenadu

ఎగ్మూర్ రైల్వే స్టేషన్‌కు కామరాజర్ పేరు పెట్టాలి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మూర్ రైల్వే స్టేషన్‌కు దివంగత మాజీ ముఖ్యమంత్రి కామరాజర్ పేరు పెట్టాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు పంపిన లేఖ స్వీకరించినట్లు టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్ తెలిపారు. ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో.. ఎగ్మూర్ స్టేషన్‌లో రూ. 734.91కోట్ల వ్యయంతో 2022 నుంచి పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. స్టేషన్ ప్రధాన ద్వారాన్ని గాంధీ ఇర్విన్ రోడ్డులో, వెనుక ద్వారం పూనమల్లి హైవేలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్త భవనాన్ని 1,35,406 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నారు, మొదటి, రెండో ప్రవేశ మార్గాల్లో 3 అంతస్తుల భవనాలను నిర్మించనున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌కు మహా నాయకుడు కామరాజర్ పేరు పెట్టాలని అమిత్ షాకు రాసిన లేఖను ఆయన స్వీకరించారని తెలిపారు.

నేడు కడలూర్‌లో డీఎండీకే మహానాడు

సభా ప్రాంగణం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా వేపూర్ సమీపం పాశార్ గ్రామంలో జాతీయ రహదారి పక్కన శుక్రవారం సాయంత్రం డీఎండీకే మహానాడు నిర్వహించనున్నారు. ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో పొత్తుపై ప్రకటన చేసే అవకాశం ఉంది. సుమారు 150 ఎకరాల్లో ఏర్పాట్లు చేశారు. పార్టీ జెండాలు, బ్యానర్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. పనులను పార్టీ కోశాధికారి ఎల్‌కే సుధీష్ గురువారం పరిశీలించారు.

వరదల నియంత్రణకు సరికొత్త ప్రాజెక్టు

■ క్రీడా మైదానాల కింద వాననీటి నిల్వ ■ పనులు చేపట్టిన ‘జీసీసీ’

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై నగరంలో వరదల నియంత్రణ, భూగర్భ జలాల మట్టం పెంచేందుకు చెన్నై మహానగర పాలక సంస్థ (జీసీసీ) సరికొత్త ప్రాజెక్టుతో ముందుకొచ్చింది. కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో ఉన్న క్రీడా మైదానాల కింద వాననీటి నిల్వకు ట్యాంకులను ఏర్పాటు చేస్తోంది. జర్మనీ ఎకో బ్లాక్ సాంకేతికత ఆధారంగా ప్రారంభించిన ఈ చొరవతో 8, 9, 10 జోన్లలోని తొమ్మిది పాఠశాలల క్రీడా మైదానాల్లో పనులు జరుగుతున్నాయి. పలవాయల్ మార్కెట్ వీధి, పుల్లా అవెన్యూ, అమింజికర్రై, రాయపేట బేగం వీధి, నుంగంబాక్కం, ఎంజీఆర్ నగర్, సీఐటీ నగర్, పులియూర్, నెసపాక్కంలోని కార్పొరేషన్ పాఠశాలల్లోని మైదానాల్లో ఏర్పాటు చేయనున్నారు. దీంతో తుపాను నీటి బఫర్‌ల వికేంద్రీకృత వ్యవస్థను సృష్టించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

పలవాయల్ మార్కెట్ వీధిలోని పాఠశాల మైదానంలో జరుగుతున్న పనులు

నిర్వహణ అవసరం లేదు

కార్పొరేషన్ చేపట్టిన సరికొత్త వ్యవస్థతో 75శాతం వర్షపు నీటిని ఒకే చోట ఇంకేలా చేయవచ్చని, కాలక్రమేణా భూగర్భ జలాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని, ట్యాంకులు పూర్తిగా గురుత్వాకర్షణ శక్తి ద్వారా పని చేస్తాయని, కావున వాటికి విద్యుత్తు, కనీస నిర్వహణ అవసరం ఉండదని ‘స్టోన్స్ హ్యాండ్స్ ప్రాజెక్ట్స్’, కన్సల్టెన్సీ ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఆర్ఆర్ శివరామన్ పేర్కొన్నారు.

2 లక్షల లీటర్లు నిల్వ

ప్రతి పాఠశాలలోని ఆట స్థలంలో 250 క్యూబిక్ మీటర్లు (2.5 లక్షల లీటర్లు) నిల్వ చేసే సామర్థ్యం కలిగిన ట్యాంక్ ఉంటుంది. భారీవర్షాల సమయంలో వర్షపు నీటిని సేకరించి, తాత్కాలికంగా నిల్వ చేయడానికి, క్రమంగా భూమిలోకి ఇంకేలా రూపొందించిన ఈ వ్యవస్థ చుట్టుపక్కల ప్రాంతాలలో ఉపరితల ప్రవాహాన్ని, ముంపును తగ్గించేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. అమింజికర్రై, షెనాయ్‌నగర్‌లోని పుల్లా అవెన్యూ, సీజీహెచ్ఎస్ఎస్ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో దాదాపు 90శాతం మేరకు పనులు పూర్తయ్యాయి. ఎంజీఆర్ నగర్, సీఐటీ నగర్, నెసపాక్కంలో పనులు ఇంకా ప్రారంభం కాలేదని, ఇతర పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయని కార్పొరేషన్ ఉన్నతాధికారి ఒకరన్నారు. ఈ ప్రాజెక్టు ‘స్పాంజ్ సిటీ’ విధానాన్ని కలిగి ఉంటుందని, వాననీరు మరో చోటికి వెళ్లకుండా ఇక్కడే ఇంకిపోతుందన్నారు. స్పాంజ్ పార్కులతో భూగర్భ జలాల రీఛార్జింగ్‌కు బాగా ఉపయోగకరంగా ఉంటుందని జీసీసీ పనుల విభాగ డిప్యూటీ కమిషనర్ వి. శివకృష్ణమూర్తి పేర్కొన్నారు.

బస్సులో వృద్ధురాలికి గుండెపోటు

కాపాడిన డ్రైవర్, కండక్టర్‌కు ప్రశంసలు

డ్రైవర్, కండక్టర్లను సత్కరించిన అధికారులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు నుంచి అన్నూర్ వైపు మంగళవారం ఓ ప్రభుత్వ బస్సు బయల్దేరింది. అత్తిపాళయం దాటుతుండగా అందులోని ఓ వృద్ధురాలు ఉన్నట్టుండి స్పృహతప్పి కుప్పకూలింది. వెంటనే డ్రైవర్ మణికంఠన్, కండక్టర్ దినేష్‌కుమార్ బస్సును పక్కకు ఆపి ఆమెకు ప్రథమ చికిత్స చేశారు. తర్వాత బస్సును ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. సమయానికి తీసుకురావడంతో ప్రాణాలు దక్కాయని వైద్యులు తెలిపారు. ఆమె కోయంబత్తూరు విశ్వనాథపురానికి చెందిన 78ఏళ్ల మేరీ అని తెలిసింది. ఈ నేపథ్యంలో అన్నూర్ డిపో మేనేజర్ డ్రైవర్, కండక్టర్లను సత్కరించి అభినందించారు.

‘శ్రీ కళాసుధ’ సంక్రాంతి సంబరాలు 11న

టీనగర్, న్యూస్‌టుడే: శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నారు. సాలిగ్రామం అరుణాచలం రోడ్‌లోని ప్రసాద్ ల్యాబ్ ప్రాంగణంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేడుకలు జరుగనున్నాయి. ముగ్గులు, సాంప్రదాయ వస్త్రధారణ, వంటల పోటీలు ఉంటాయి. వంటల పోటీలలో పాల్గొనాలనుకునేవారు తమ ఇళ్లలో శాకాహారాన్ని మాత్రమే తయారు చేసి తీసుకురావాల్సి ఉంటుంది. ఢిల్లీకి చెందిన లలిత కళా వాహిని బృందం ‘మై నేమ్ ఈజ్ సీతాలు’ అనే నాటకం ప్రదర్శించనుంది. చిన్నపిల్లల కోసం పలు ఆటల పోటీలు నిర్వహిస్తారు. వేడుకల్లో పాల్గొనాలనుకునే వారు http:///forms.gle/QNmE9PbemFdCTYzk6 అనే లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలి. లేదా 98843 54555, 97893 57516 నంబర్లను సంప్రదించాల్సిందిగా సంస్థ అధ్యక్షుడు బేతిరెడ్డి శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

హిందీ వద్దన్నందుకే ఆగిన కేంద్రం నిధులు

మంత్రి నాజర్

ల్యాప్‌టాప్‌లు అందుకున్న విద్యార్థులతో మంత్రి నాజర్, కలెక్టర్ ప్రతాప్ తదితరులు

గిండి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో హిందీ వద్దన్నందుకే కేంద్ర నిధులను నిలిపేసిందని మంత్రి నాజర్ ఆరోపించారు. చెన్నై ఆవడి సమీపంలోని పట్టాభిరాం హిందూ కళాశాలలో ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి నాజర్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమిళనాడులో హిందీ భాష వద్దని చెప్పినందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల్ని ఆపేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతాప్, కళాశాల ప్రధానోపాధ్యాయిని జి.కల్విక్కరసి తదితరులు పాల్గొన్నారు.

అన్నాడీఎంకే-పీఎంకే కూటమిదే గెలుపు

ప్రసంగిస్తున్న అన్బుమణి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే-పీఎంకే మహా కూటమి డీఎంకే ప్రభుత్వాన్ని అంతం చేస్తుందని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి పేర్కొన్నారు. కడలూర్ జిల్లా తిరుప్పాదిరి పులియూర్‌లో బుధవారం రాత్రి పీఎంకే బహిరంగ సభ జరిగింది. పాల్గొన్న అన్బుమణి ప్రసంగిస్తూ.. పీఎంకే.. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకోవడం చాలా మందికి సంతోషం కలిగించిందన్నారు. త్వరలో అన్నాడీఎంకే మహా కూటమిలో అనేక పార్టీలు చేరనున్నాయని తెలిపారు. డీఎంకే ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. కొత్త పింఛను పథకం పెద్ద మోసమని, ఎన్నికల సమయంలో కళాశాలల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు.

గ్రామంలో రెండు ఏనుగుల సంచారం

ఆహారం కోసం తిరుగుతున్న ఏనుగు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పాలక్కోడు సమీపం ఎర్రన్‌హళ్లి, అణ్ణామలైహళ్లి అడవి ప్రాంతాల నుంచి బుధవారం రెండు ఏనుగులు ఆహారం కోసం పంజప్పళ్లి సమీపంలోని చూడానూర్ గ్రామ సరిహద్దులో మకాం వేశాయి. గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏనుగులు అక్కడి ఓ తోటలోకి ప్రవేశించాయి. సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని వాటిని తరిమేందుకు చర్యలు చేపట్టారు.

అధికారంలో భాగస్వామ్యం ఇచ్చే పార్టీతోనే పొత్తు

కృష్ణస్వామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అధికారంలో భాగస్వామ్యం ఇచ్చే పార్టీతోనే తమ పొత్తు ఉంటుందని పుదియ తమిళగం కట్చి అధ్యక్షుడు కృష్ణస్వామి తెలిపారు. మదురైలో బుధవారం రాత్రి జరిగిన పార్టీ మహానాడులో ఆయన మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న పాలకులకు వ్యతిరేకంగా అందరూ ఏకమై ఓడించాలన్నారు. కరుణానిధి, జయలలితతో తాను సన్నిహితంగా ఉండేవాడినని, కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న స్టాలిన్ అహంకారంతో పట్టించుకోవడం లేదన్నారు. అక్షరాస్యులకు ఉద్యోగావకాశాల్లేక తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. పులి, చిరుత పేర్లు పెట్టుకున్న పార్టీ అసెంబ్లీలో గొంతెత్తట్లేదని విమర్శించారు. అంబేడ్కర్ పేరుని ఉపయోగించి డీఎంకే కూటమి ప్రజలకు ద్రోహం తలపెడుతోందన్నారు. తమ పార్టీ ఉండే కూటమే విజయం సాధిస్తుందన్నారు.

రైళ్లకు అదనపు బోగీలు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నుంచి నడిచే రెండు ‘ఎల్‌హెచ్‌బీ’ బోగీలతో కూడిన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బోగీలు మార్పు చేసినట్టు దక్షిణ రైల్వే ప్రకటనలో తెలిపింది. ● **22157/22158** ముంబై సీఎస్ఎంటీ-చెన్నై ఎగ్మూరు- ముంబై సీఎస్ఎంటీ రైలు రెండు ఏసీ టూ టైర్, 3 ఏసీ త్రీ టైర్, 5 స్లీపర్, నాలుగు జనరల్ రెండో తరగతి, దివ్యాంగులకు ఒక బోగీతో నడుస్తుంది. ముంబైలో 14, చెన్నైలో 17వ తేదీ నుంచి బయలుదేరే రైలుకు వర్తిస్తుంది. ● **ప్రత్యేక రైలుకు.. 06106** రామేశ్వరం-తాంబరం రైలు 13 నుంచి 3 ఏసీ త్రీ టైర్, 9 స్లీపరు బోగీలు, 6 జనరల్ రెండో తరగతి, దివ్యాంగులకు ఒక బోగీతో నడుస్తుంది. ● **06105** తాంబరం-రామేశ్వరం 14 నుంచి 3 ఏసీ త్రీ టైర్, 9 స్లీపరు బోగీలు, 6 జనరల్ రెండో తరగతి, దివ్యాంగులకు ఒక బోగీతో నడుస్తుంది.

ఇన్‌స్పెక్టర్, టీవీకే నిర్వాహకుల వద్ద సీబీఐ దర్యాప్తు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట దుర్ఘటన వ్యవహారంలో జిల్లా ఎస్పీ కార్యాలయ ప్రత్యేక విభాగ ఇన్‌స్పెక్టర్ పొన్‌రాజ్, 8 మంది కానిస్టేబుళ్లు, టీవీకే నిర్వాహకుల వద్ద బుధవారం సీబీఐ అధికారులు దర్యాప్తు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విచారించారు. అదేవిధంగా కరూర్ జిల్లా టీవీకే నిర్వాహకులను కూడా సాయంత్రం 3 గంటల నుంచి గంటన్నరపాటు దర్యాప్తు చేశారు.

రాధానగర్ సబ్ వే ప్రారంభం

మామాల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా క్రోంపేట-రాధానగర్ రైల్వే లెవల్ క్రాసింగ్ నెంబర్ 27 వద్ద రైల్వే గేటు తరచూ పడుతుండటంతో రాధానగర్, నెమిలిచ్చేరి ప్రాంతాలవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి కోరిక మేరకు 2007లో పల్లావరం పురపాలక సమావేశంలో సబ్‌వే నిర్మాణానికి తీర్మానాన్ని ఆమోదించారు. తరువాత రహదార్ల శాఖ సహకారంతో 250 మీటర్ల పొడవు, 7 మీటర్ల వెడల్పుతో రూ. 31.62 కోట్ల వ్యయంతో చేపట్టిన రైల్వే సబ్ వే నిర్మాణం పూర్తయింది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సబ్‌వేను ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి టీఎం అన్బరసన్, పల్లావరం ఎమ్మెల్యే కరుణానిధి, తాంబరం ఎమ్మెల్యే ఎస్ఆర్ రాజా సహా అనేక మంది అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సబ్ వేను ప్రారంభిస్తున్న ఉదయనిధి స్టాలిన్

మార్గాన్ని ప్రారంభిస్తున్న పాఠశాల విద్యార్థినులు

మెట్రో స్టేషనుకు అదనపు ప్రవేశద్వారం

వడపళని, న్యూస్‌టుడే: మెట్రో ప్రయాణికుల సౌకర్యార్థం వింకోనగర్ డిపో మెట్రో స్టేషనుకు తిరువొట్రియూర్ హైరోడ్ నుంచి ప్రత్యేక ప్రవేశ, బయటికొచ్చే మార్గాలతో పాటు లిఫ్టులు, ఎస్కలేటర్లను సీఎంఆర్ఎల్ బుధవారం అందుబాటులోకి తీసుకొచ్చింది. సమీపంలో ఉన్న పాఠశాల విద్యార్థులతో కొత్త మార్గాన్ని ప్రారంభించామని సీఎంఆర్ఎల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

20 పైసలు తగ్గిన కోడిగుడ్డు ధర

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జోన్‌లో కోడిగుడ్డు ధర మరో 20 పైసలు తగ్గించి రూ. 5.80గా నిర్ణయించారు. నామక్కల్ జిల్లాలో నిర్వహించిన ఎన్ఈసీసీ సమావేశంలో గుడ్డు ధరపై కోళ్ల ఫారాల యజమానుల అభిప్రాయాలను సేకరించారు. అప్పుడు అన్ని జోన్‌లలో ధరల్లో మార్పులు ఉండటం, సంక్రాంతికి వినియోగం తగ్గడంతో ధర మార్చాలని సూచించారు. ఆ మేరకు మరో 20 పైసలు తగ్గించి రూ. 5.80గా నిర్ణయించారు. పల్లడంలో జరిగిన సమావేశంలో మాంసం కోడి ధర రూ. 142, గుడ్లకోడి ధర రూ. 90గా నిర్ణయించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వలసరవాక్కం, పోరూర్ ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుందని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

కోయంబేడు మార్కెట్‌లో పొంగల్ ప్రత్యేక సంత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై కోయంబేడు మార్కెట్‌లో పొంగల్ ప్రత్యేక సంత గురువారం ప్రారంభమైంది. ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతుందని మంత్రి పీకే శేఖర్‌బాబు తెలిపారు. సంతకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. అదే సమయంలో నిర్వాహక కమిటీ సిబ్బంది, కాపలాదారులను షిఫ్టులవారీగా నియమించనున్నట్టు మార్కెట్ కమిటీ తెలిపింది.

‘రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న అన్బుమణి’

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: ప్రతి ఎన్నికల సమయంలో కూటములు మారుతూ పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారని మంత్రి రఘుపతి గురువారం ఓ ప్రకటనలో విమర్శించారు. అన్బుమణి 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భాజపా కూటమిలో చేరినప్పుడు ఎడప్పాడి పళనిసామి.. అన్బుమణి వేడంతాంగల్‌లోని పక్షులలాగా గూడు మారుతున్నారని విమర్శించడాన్ని గుర్తు చేశారు. మరి ఇప్పుడు అన్బుమణి అన్నాడీఎంకే కూటమిలో చేరడం చారిత్రాత్మక ఘట్టమని కొనియాడడం హాస్యాస్పదమన్నారు. ఎప్పుడూ కూటములు మారుతుంటే ప్రజల విశ్వాసం కోల్పోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కొత్త పింఛను పథక ప్రకటన పునఃపరిశీలించాలి

సైదాపేట, న్యూస్‌టుడే: కొత్త పింఛను పథక ప్రకటన పునఃపరిశీలించాలని ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... కొత్తగా ప్రకటించిన తమిళనాడు అస్యూర్డ్ పెన్షన్ స్కీమ్‌లో తమ డిమాండ్లు చాలా వరకు లేవని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. పలు లోపాలు ఉన్నట్లు ఆరోపిస్తున్నారని చెప్పారు. కావున పథక ప్రకటన పునఃపరిశీలించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల డిమాండ్లు పూర్తిగా నెరవేర్చే విధంగా పాత పింఛను పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పిటిషన్‌దారునికి రూ.లక్ష జరిమానా

చెన్నై, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే మాజీ మంత్రి కె.సి.వీరమణి సంబంధించిన వ్యవహారమై పిటిషన్ దాఖలు చేసిన పిటిషన్‌దారునికి మద్రాసు హైకోర్టు రూ.లక్ష జరిమానా విధించింది. 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో జోలార్‌పేట్టై నియోజకవర్గం నుంచి అన్నాడీఎంకే మాజీ మంత్రి కె.సి.వీరమణి పోటీ చేసి ఓడారు. ఆయన సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తి వివరాలను దాచి తప్పుడు సమాచారం వెల్లడించినట్లు వేలూర్‌కు చెందిన రామమూర్తి ఎన్నికల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఆదాయపన్నుశాఖ దర్యాప్తు జరిపి అఫిడవిట్‌కు, ఆయన ఆస్తులకు రూ.14కోట్ల మేరకు తేడా ఉన్నట్లు నివేదిక సమర్పించింది. దీని ఆధారంగా వీరమణిపై తిరుపత్తూర్ కోర్టులో కేసు జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆదాయపన్ను శాఖ సమగ్ర దర్యాప్తు జరపలేదని హైకోర్టులో రామమూర్తి పిటిషన్ వేశారు. ఇది ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్‌లతో కూడిన ధర్మాసనం సమక్షంలో గురువారం విచారణకు వచ్చింది. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం తెలిపినందుకు ఎన్నికల కమిషన్ కేసు పెట్టిందని, సమగ్ర దర్యాప్తు జరపడంపై ఆదాయపన్నుశాఖ నిర్ణయిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఈ విషయంలో పిటిషన్‌దారునికి ఏం నష్టమని ప్రశ్నించింది. ఎన్నికల సమయంలో రాజకీయ కారణాల కోసం కోర్టును ఉపయోగించడాన్ని అనుమతించలేమని పేర్కొంది. రూ.లక్ష జరిమానా విధిస్తూ పిటిషన్ కొట్టివేసింది.

EENADU Classifieds JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

అరుణాచలేశ్వరుని దర్శించుకున్న ధరుమపురం ఆధీనం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయానికి మైలాడుతురై జిల్లాలోని ధరుమపురం ఆధీనం శ్రీ మాశిలామణి దేశిక జ్ఞాన సంబంధ పరమాచార్య గురువారం విచ్చేశారు. వేదపండితులు ఆయనకు స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించారు. తర్వాత ఆలయ ప్రసాదాలను అందజేశారు.

ఆధీనానికి ఆలయ ప్రసాదాలు అందిస్తున్న వేదపండితులు

12న చేపల వేటకు నిషేధం

పొన్నేరి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈనెల 12న రాకెట్ ప్రయోగించనున్నారు. దీంతో ఆరోజు పొన్నేరి, పళవేర్కాడు తదితర ప్రాంతాలకు చెందిన జాలర్లు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని తిరువళ్లూర్ జిల్లా మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ అజయ్ ఆనంద్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పెరుమాల్‌కు తిరుప్పావై పాశురాల మాల

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై జార్జిటౌన్ వరదాముత్తియప్పన్ వీధిలోని శ్రీ వేంకటేశ్వర సుప్రభాత గోష్ఠి నిర్వహణలోని శ్రీ వేంకటేశ్వర మందిరంలో ధనుర్మాస ఉత్సవాలు గత నెల 16 నుంచి జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వామివారికి తిరుప్పావై పాశురాలు లిఖించిన పలకలతో రూపొందించిన మాలతో అలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కాంచీపురం వాస్తవ్యులు ఉభయ వేదాంత భట్టరుస్వామి తిరుప్పావై పాశురాల గురించి తెలుగులో ఉపన్యసించారు.


పాశురాల పలకల మాలతో స్వామివారికి అలంకరణ ● ఉపన్యసిస్తున్న భట్టరుస్వామి

తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో సుప్రీంకోర్టులో కెవియట్ పిటిషన్

చెన్నై, న్యూస్‌టుడే: మదురై జిల్లా తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో సుప్రీంకోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలైంది. కొండపై ఉన్న దీపస్తంభంలో కార్తిక దీపం వెలిగించడానికి అనుమతి కోరుతూ హిందూ తమిళర్ పార్టీ అధ్యక్షుడు రామ రవికుమార్ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసి సానుకూల తీర్పు పొందిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ చేయగా సింగిల్ జడ్జి తీర్పును ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం సమర్థించింది. దీన్ని కూడా సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు మంత్రి రఘుపతి వెల్లడించారు. రాష్ట్రప్రభుత్వం అప్పీల్ చేస్తే తమ తరపు అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకూడదని కోరుతూ రామ రవికుమార్ తరపున సుప్రీంకోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలైంది.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

కట్టడాలు కూల్చివేస్తున్న దృశ్యం

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లాలోని తిరుత్తణి రైల్వేస్టేషన్ సమీపంలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు రైల్వేశాఖ చర్యలు చేపట్టింది. స్టేషన్ సమీపంలో ఏళ్ల తరబడి నిరుపయోగంగా, శిథిలావస్థలో ఉన్న 10 రైల్వే క్వార్టర్లను గురువారం యంత్రాల సాయంతో కూల్చివేసి తొలిగించింది. ఈ కట్టడాలు నేరగాళ్లకు, గంజాయి ముఠాలకు స్థావరాలుగా మారాయి. కొద్దిరోజుల కిందట గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు ఓ వలస కార్మికుడిపై కత్తులతో దాడి చేసి, ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో దక్షిణ రైల్వే డీఐజీ ఇబ్రహీం షరీఫ్, ఎస్పీ ఈశ్వరన్‌ల సూచనలతో గురువారం ఆ కట్టడాలను పూర్తిగా నేలమట్టం చేశారు.

పత్రాల పరిశీలనతో అనుమతి ఆలస్యం

కోర్టుకు ప్రభుత్వ అధికారుల వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: ఇద్దరు ఐఏఎస్ అధికారులకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందడాన్ని ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయలేదని, సుమారు 1.30లక్షల పత్రాలను పరిశీలించడానికి సమయం అవసరమైందని మద్రాసు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. అన్నాడీఎంకే హయాంలో చెన్నై, కోయంబత్తూర్ కార్పొరేషన్లలో పలు పనులకు బిడ్లను కోరడంలో రూ. 98.25 కోట్ల మేరకు అవినీతి జరిగినట్లు తమిళనాడు డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి ఎస్.పి.వేలుమణి, ఐఏఎస్ అధికారులు కందసామి, విజయకార్తికేయన్‌లపై అభియోగాలు వినిపించాయి. ఇద్దరు ఐఏఎస్ అధికారులపై క్రిమినల్ కేసు విచారణకు కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందడటంలో ఏర్పడిన జాప్యానికి నివేదిక సమర్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. ఈ పిటిషన్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.ఆనంద్ వెంకటేశ్ సమక్షంలో విచారణకు రాగా ప్రభుత్వరంగ కార్యదర్శి రీటా హరిశ్, విజిలెన్స్ కమిషనరు మణివాసన్, డీవీఏసీ సంచాలకులు అభయ్‌కుమార్ సింగ్ తరపున సమాధాన పిటిషన్ దాఖలైంది. న్యాయమూర్తి తదుపరి విచారణను 20కి వాయిదా వేశారు.

డీఎంకే కూటమి విజయం ఖాయం

మాట్లాడుతున్న తిరుమా

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ ధీమా వ్యక్తం చేశారు. తిరువళ్లూర్ జిల్లా పూండి యూనియన్ వీసీకే కార్యదర్శి ఏకాంబరం తల్లి ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్రపటానికి బుధవారం రాత్రి తిరుమావళవన్ అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎంకే ఇదివరకు ఎన్డీయేలో ఉండేదని, ప్రస్తుతం అన్బుమణి అదే కూటమిలో చేరడాన్ని రాజకీయాల్లో ఓ మలుపు అని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తిరుప్పరంకుండ్రంలో దీపం వెలిగించే వ్యవహారంలో మదురై ధర్మాసం ఇచ్చిన తీర్పు ఆవేదన కలిగిస్తోందన్నారు. తీర్పు ఏదో ఒక వర్గానికి సంతృప్తిపరిచే విధంగా ఉండకూడదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి కావాలన్న టీవీకే అధ్యక్షుడు విజయ్ కలలు ఫలించవన్నారు.

సీఎం కారు టైరు పేలడానికి మురుగన్ శక్తే కారణం

విలేకరులతో మాట్లాడుతున్న సెల్లూర్‌రాజు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కారు టైరు పేలడానికి మురుగన్ శక్తే కారణమని అన్నాడీఎంకే మాజీ మంత్రి సెల్లూర్‌రాజు తెలిపారు. మదురై కూడల్‌నగర్ కల్వాయ్‌పాళెం, కరిసల్‌కులం ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రెండో అంతస్తును గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదకద్రవ్యాల విక్రయాలు అధికంగా ఉన్నాయన్నారు. శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. ‘జన నాయగన్’ విడుదలకు కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందనడం అవాస్తవమన్నారు. తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో కోర్టు తీర్పుని ప్రభుత్వ గౌరవించాలన్నారు.

నౌకాశ్రయానికి తుపాను హెచ్చరిక

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా బలపడే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధన కేంద్రం పేర్కొంది. దీంతో తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం కాట్టుపళ్లిలోని కామరాజర్ నౌకాశ్రయంలో గురువారం ఒకటో నంబరు తుపాను హెచ్చరిక జారీ చేశారు.

విచ్ఛిన్నం కానున్న డీఎంకే కూటమి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమి విచ్ఛిన్నమయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నాడీఎంకే మాజీ మంత్రి రాజేంద్రబాలాజీ విమర్శించారు. విరుదునగర్ జిల్లా పుల్లకోట్టై గ్రామంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రానున్న ఎన్నికలకు బలమైన కూటమి ఏర్పాటు చేసి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ విజయకాంత్ నిర్ణయాన్ని పాటిస్తూ డీఎండీకే అన్నాడీఎంకే వైపే వస్తుందన్నారు. ప్రేమలత తన భర్త విధానాలు, ఆలోచనలకు విరుద్ధంగా నడుచుకోరన్నారు. కరూర్‌లో డీఎంకే, కాంగ్రెస్‌కు అభిప్రాయభేదాలు ఉన్నాయన్నారు.

అవార్డు అందుకొంటున్న ముకుందన్

హ్యుందాయ్ మోటార్స్‌కు భద్రతా అవార్డు

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: శ్రీపెరుంబుదూర్‌లోని హ్యుందాయ్ మోటార్స్ లిమిటెడ్‌కు గురువారం చెన్నైలో రాష్ట్రస్థాయి కార్మిక భద్రతా అవార్డును రాష్ట్ర కార్మిక సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి సివి గణేశన్ అందించారు. హ్యుందాయ్ మోటార్స్ ఉత్పత్తి భద్రతా విభాగం వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ ముకుందన్ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పిటిషన్లో దోషాలు

సవరించి మళ్లీ సమర్పించిన ఎంపీ

చెన్నై, న్యూస్‌టుడే: మున్సిపల్ నిర్వహణశాఖ మంత్రిపై కేసు నమోదుకు డీవీఏసీని ఆదేశించాలంటూ అన్నాడీఎంకే రాజ్యసభ ఎంపీ ఇన్బదురై సమర్పించిన పిటిషన్‌లో దోషాలు ఉండటంతో వాటిని సవరించి గురువారం మళ్లీ కోర్టుకు పిటిషన్ సమర్పించారు. మున్సిపల్ నిర్వహణ మంత్రి కె.ఎన్.నెహ్రూ తన శాఖలో అక్రమంగా ఉద్యోగ నియామకాలు చేసిన ఆరోపణలతో గత ఏప్రిల్‌లో ఈడీ సోదాలు నిర్వహించి రూ. 1,020 కోట్ల వరకు అక్రమాలకు జరిగి ఉండొచ్చని వెల్లడించింది. ఇందుకు సంబంధించి సేకరించిన ఆధారాలతో మంత్రిపై కేసు నమోదు చేయాలంటూ డీజీపీకి లేఖ రాసింది. లేఖ ఆధారంగా దర్యాప్తు జరపాలని, మంత్రిపై కేసు నమోదుకు చర్యలు చేపట్టాలని కోరుతూ డీవీఏసీకి అన్నాడీఎంకే రాజ్యసభ ఎంపీ ఇన్బదురై ఫిర్యాదు చేశారు. దానిపై చర్యలు చేపట్టకపోవడంతో మద్రాసు హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. పలు దోషాలు ఉండటంతో దానిని జాబితాలో చేర్చలేమని, సవరించి మళ్లీ సమర్పించాలని కోర్టు రిజిస్ట్రేషన్ విభాగం సూచిస్తూ పిటిషన్‌ను వెనక్కి పంపింది.

భాగ్యరాజ్ సినిమాలన్నీ చూశా: స్టాలిన్

భాగ్యరాజ్‌ను సత్కరిస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: దర్శకనటుడు భాగ్యరాజ్ సినీ రంగంలోకి అడుగు పెట్టి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా కలైవాణర్ అరంగంలో వేడుక నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ... భాగ్యరాజ్ చిత్రాలు కుటుంబ సమేతంగా చూడదగినవిగా ఉంటాయని, వాటిని తానూ చూశానని తెలిపారు. ఆయన సినిమాలను ఏదీ చూడకుండా లేనని పేర్కొన్నారు. విజయవంతమైన చిత్రాలతో ఆయన విజయవంతమైన హీరోగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. 1995లో దివంగత ముఖ్యమంత్రి జయలలితతో ఏర్పడిన విభేదాల గురించి రజనీకాంత్ గుర్తు చేసుకున్నారు. ఆమె అభిమానుల నుంచి తనకు వ్యతిరేకత వచ్చినప్పుడు బహిరంగ ప్రదేశం నుంచి తనను భాగ్యరాజ్ సురక్షితంగా ఇంటికి చేర్చారని తెలిపారు. కార్యక్రమంలో నటులు కమల్‌హాసన్, శరత్‌కుమార్, రాధిక, పార్తిబన్ తదితరులు పాల్గొన్నారు.

జన నాయగన్ ప్రేక్షకులకు రిఫండ్

చెన్నై: హెచ్. వినోద్ దర్శకత్వంలో విజయ్ కథానాయకుడిగా నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదల సెన్సార్ బోర్డు ధ్రువపత్రం అందకపోవడంతో వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా హాళ్లలో టికెట్లను బుకింగ్ చేసుకున్న ప్రేక్షకులకు పూర్తి నగదును వెనక్కు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ బుకింగ్‌ల నగదు ఆటోమెటిక్‌గా రిఫండ్ కానుందని ప్రకటించారు.

పరాశక్తికీ సెన్సార్ కష్టాలు?

చెన్నై: విజయ్ నటించిన 'జన నాయగన్' విడుదల వాయిదా పడిన నేపథ్యంలో శివకార్తికేయన్ నటించిన 'పరాశక్తి'కి కూడా విడుదల కష్టాలు మొదలయ్యాయని ప్రచారం జరుగుతోంది. సుధా కొంగర దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 'జన నాయగన్' తరహాలో ఈ చిత్రానికి కూడా సెన్సార్ బోర్డు ధ్రువపత్రం ఇంకా అందలేదు. చిత్రంలోని 23 సన్నివేశాలను తొలగించాలని సెన్సార్ బోర్డు సిఫారసు చేసిందనే ప్రచారం ప్రస్తుతం జరుగుతోంది. హిందీ వ్యతిరేక ఉద్యమానికి సంబంధించిన సన్నివేశాలపై బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని, వాటిని తొలగించాలని లేదా మార్చాలని సూచించిందని సమాచారం. ఆ సన్నివేశాలను తొలగిస్తే సినిమా కథ దెబ్బ తింటుందని భావించిన దర్శకురాలు చిత్రాన్ని ముంబయిలోని సెన్సార్ బోర్డు రివ్యూ కమిటీకి పంపినట్లు కోలివుడ్ సమాచారం. శనివారం విడుదల తేదీ కావడంతో ఈ చిత్రం విడుదలపైన సందిగ్ధత చోటుచేసుకుంది.

ఆలందూర్‌లో డీఎంకే తరఫున ఏర్పాటు చేసిన పొంగల్ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొని ఆటో డ్రైవర్లు వెయ్యి మందికి సంక్షేమ సాయం అందజేశారు. - న్యూస్‌టుడే, చెన్నై

అన్నాడీఎంకే మేనిఫెస్టో కమిటీ సమావేశం

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే మేనిఫెస్టో కమిటీ అభిప్రాయ సేకరణ సమావేశం విళుప్పురంలో గురువారం జరిగింది. కమిటీలోని సభ్యులైన మాజీ మంత్రులు పొన్నయ్యన్, నత్తం విశ్వనాథన్, సీవీ షణ్ముగం, వళర్మతి, ఓఎస్ మణియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విళుప్పురం, కడలూరు, కళ్లకురిచ్చి జిల్లాలకు చెందిన ప్రజలు, వ్యాపారులు, విద్యా సంస్థల యజమానులు, పారిశ్రామికవేత్తల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

సైదాపేట: కానుక అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ● తిరునెల్వేలి: సభాపతి అప్పావు ● తిరువణ్ణామలై: ఉపసభాపతి కె.పిచ్చాండి ● చెన్నై: చెన్నైలో మంత్రి పి.కె.శేఖర్‌బాబు, మేయర్ ప్రియ తదితరులు

పొంగల్ కానుకల పంపిణీ

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా కీల్‌పెన్నాత్తూరు శాసనసభ నియోజకవర్గంలో పొంగల్ కానుకల పంపిణీ గురువారం జరిగింది. అసెంబ్లీ ఉప సభాపతి కె.పిచ్చాండి అధ్యక్షత వహించి లబ్ధిదారులకు వస్తువులు కిట్లు, నగదు అందజేశారు. కార్యక్రమంలో డీఎంకే యూనియన్ కార్యదర్శి ఆరుముగం తదితరులు పాల్గొన్నారు. ■ కాంచీపురం: కాంచీపురం సమీపం ముత్తువక్కం పంచాయతీలో గురువారం జిల్లా కలెక్టర్ కలైసెల్వి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి ఆర్.గాంధీ పాల్గొన్నారు. లబ్ధిదారులకు పొంగల్ కానుకలను పంపిణీ ప్రారంభించారు. ■ కోయంబత్తూరు: కోయంబత్తూరులోని చింతామణి సహకార సంఘ రేషన్ దుకాణంలో పొంగల్ కానుక పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. జిల్లా కలెక్టర్ పవన్‌కుమార్ అధ్యక్షత వహించి ఎంపీ గణపతి రాజ్‌కుమార్, కార్పొరేషన్ కమిషనర్, మేయర్, డిప్యూటీ మేయర్ పాల్గొని లబ్ధిదారులకు కానుకలు అందజేశారు. ■ సైదాపేట: చెన్నై చేపాక్కం-ట్రిప్లికేన్ నియోజకవర్గ పరిధిలోని రేషన్ దుకాణాల్లో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ లబ్ధిదారులకు పొంగల్ కానుకలు అందజేశారు. వెంట ఎంపీ దయానిధి మారన్ తదితరులు ఉన్నారు. ■ తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి మున్సిపాలిటీ 18వ వార్డు శరవణ పొయిగై తిరుక్కుళం సమీపంలోని చౌక దుకాణంలో కార్యక్రమం జరిగింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సరస్వతి భూపతి కానుకలు పంపిణీ చేశారు. ■ తిరునెల్వేలి: తిరునెల్వేలి జిల్లా వన్నార్‌పేట ప్రాంతంలోని సహకార శాఖ రేషన్ దుకాణంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ అప్పావు కానుకలు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ సుకుమార్, ఎమ్మెల్యే అబ్దుల్ వహాబ్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో రద్దీ

గిండీ: పొంగల్ కానుకల పంపిణీ ప్రారంభం కావడంతో గురువారం అన్ని రేషన్ దుకాణాల్లో రద్దీ నెలకొంది. టోకెన్ల విధానం ప్రవేశపెట్టినా లబ్ధిదారులు వరుస కడుతున్నారు. కొన్నిచోట్ల సర్వర్లు మొరాయించడం సమస్య తలెత్తుతోందని దుకాణాల సిబ్బంది చెబుతున్నారు. టోకెన్లపై ఉన్న తేదీ ప్రకారం రావాలని రేషన్‌కార్డుదారులకు సూచిస్తున్నారు. పంపిణీ సాయంత్రం 6 గంటలకు ముగియాల్సి ఉండగా 7 గంటల వరకు కూడా అందజేస్తున్నారు.

విల్లివాక్కం: చెన్నై అడయారు జోన్ కామరాజపురంలో మంత్రి మా.సుబ్రమణియన్, ఎంపీ తమిళచ్చి తంగపాండియన్ ● కాంచీపురం: మంత్రి ఆర్.గాంధీ ● కోయంబత్తూరు: ఎంపీ గణపతి రాజ్‌కుమార్ ● తిరుత్తణి: మున్సిపల్ ఛైర్‌పర్సన్ సరస్వతి

ఫిబ్రవరిలో చెంగల్పట్టు బస్టాండు ప్రారంభం

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టులో రూ.100 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బస్ టెర్మినస్ ఫిబ్రవరిలో అందుబాటులోకి వస్తుందని మంత్రి, సీఎండీఏ ఛైర్మన్ పీకే శేఖర్‌బాబు తెలిపారు. ఆయన బస్ టెర్మినస్ నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. ఇక్కడి నుంచి బెంగళూర్, తిరుపతికి కనెక్టింగ్ బస్సులను నడపడానికి ప్రణాళికలు ఉన్నాయని, 56 బస్సులను ఒకేసారి నిలిపే సౌకర్యం ఉందని తెలిపారు. ప్రతిరోజు 25వేల మంది ప్రయాణం చేయవచ్చని అన్నారు. ప్రయాణికులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు.

బస్సు వసతి కల్పించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం కచ్చూరు, శ్రీరామకుప్పం, ఎడలబేడు, ఆలపాక్కం, కలవై గ్రామాల్లో సుమారు 20 వేల మంది నివసిస్తున్నారు. వీరు ప్రతీ అవసరానికి కాలినడకన 6 కి.మీ. దూరంలోని కచ్చూరు మెయిన్ రోడ్డుకు వెళ్లి అక్కడి నుంచి బస్సుల్లో ఊత్తుకోట లేదా తిరువళ్లూరు చేరుకోవాలి. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు సైతం బస్సు వసతి లేక అవస్థలు పడుతున్నారు. ఊత్తుకోట డిపోకు చెందిన బస్సులు కచ్చూరు మీదుగా కలవై గ్రామం వరకు నడపాలని 5 గ్రామాలకు చెందినవారు జిల్లా కలెక్టర్, పూండి బీడీవో కార్యాలయాల్లో 40 ఏళ్లుగా వినతులు సమర్పిస్తున్నా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతాప్ బస్సు వసతి కల్పించాలని కోరుతున్నారు.

ప్రమాదానికి గురైన కారులో మంటలు

కార్ల షోరూం ఉద్యోగి సజీవదహనం

విమల్‌రాజ్ (పాతచిత్రం), ప్రమాదానికి గురైన కారు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు నగరంలోని సాయిబాబా కాలనీలో ప్రముఖ సంస్థకు చెందిన కార్ల విక్రయ షోరూం ఉంది. ఇందులో విమల్‌రాజ్, ఆకాశ్, మురళి అనే ముగ్గురు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా సంస్థ తరఫున ఎట్టిమడైలో బుధవారం కార్ల విక్రయ శిబిరం జరిగింది. ముగిసిన తర్వాత రాత్రి టెస్ట్ డ్రైవ్ కోసం ఉంచిన కారును కోయంబత్తూరు తీసుకెళ్తున్నారు. ఆకాశ్ కారు నడిపాడు. పక్కన విమల్‌రాజ్, వెనుక సీట్లో మురళి కూర్చున్నారు. కారు ఎట్టిమడై జంక్షన్ వద్ద వెళ్తుండగా ఉన్నట్టుండి అడ్డుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. అయినా ఆకాశ్ కారు ఆపకుండా మరో మార్గంలో కారు నడపడానికి యత్నించాడు. అదుపుతప్పి నేలలో వేయడానికి రోడ్డు పక్కన ఉంచిన భారీ ఇనుప పైపును ఢీకొన్నాడు. ఇనుప పైపు ముందు అద్దంలోంచి కారులోకి దూసుకెళ్లింది. వెంటనే కారులో మంటలు చెలరేగాయి. విమల్‌రాజ్ మంటల్లో చిక్కుకుని సజీవదహనమయ్యాడు. సమాచారం మేరకు కందేకౌండన్‌చావడి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పారు. కేసు దర్యాప్తులో ఉంది.

యువకుడి దారుణహత్య

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు నగరం కెంపట్టి కాలనీకి చెందిన ప్రవీణ్‌కుమార్(24) కూలీ. ఇతను కొంతకాలంగా మైసూరులోని కొబ్బరి పీచు కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి కోయంబత్తూరుకి వచ్చిన అతను స్నేహితులతో కలిసి మద్యం తాగాడు. అప్పుడు అక్కడికొచ్చిన నలుగురు దుండగులు ప్రవీణ్‌కుమార్‌పై మారణాయుధాలతో దాడిచేసి హతమార్చి పారిపోయారు. సమాచారం మేరకు సెల్వపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో.. 2024లో సెల్వపురంలో నిర్వహించిన వినాయకచవితి ఉత్సవాల్లో ఏర్పడిన ఘర్షణలో గోకుల్‌కృష్ణ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ కేసులో అరెస్టయ్యి బెయిల్‌పై బయటకు వచ్చిన ప్రవీణ్‌కుమార్‌ను పాతకక్షల కారణంగానే హత్య చేసినట్లు తెలిసింది. దర్యాప్తు కొనసాగుతోంది.

నగదు, నగల చోరీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీపం అలమాదికి చెందిన సురేష్ తినుబండారాల దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయన కుటుంబంతో చెన్నై వెళ్లి గురువారం ఉదయం ఇంటికి చేరుకోగా తాళం పగులగొట్టి ఉంది. లోపలికెళ్లి చూడగా బీరువాలోని 5 సవర్ల బంగారు నగలు, రూ.10 వేల నగదు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు చోళవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని జాలరి మృతి

గుమ్మిడిపూండి: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం ఆరంబాక్కం బాటకుప్పానికి చెందిన దేవేంద్రన్ (45) జాలరి. ఈయన ఆరంబాక్కంలో చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిని గురువారం దాటుతుండగా లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో విశ్రాంత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి..

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ మున్సిపాలిటీ దేవీ నగర్‌కు చెందిన బెంజమిన్(81) విశ్రాంత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. ఈయన గురువారం ద్విచక్ర వాహనంపై జేఎన్ రోడ్డులో వెళ్తుండగా లారీ ఢీకొంది. తీవ్రంగా గాయపడగా స్థానికులు పోరూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. తిరువళ్లూర్ పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అదుపుతప్పి చలి మంటలో పడి వృద్ధురాలు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం రెట్టంబేడు పంచాయతీ కురువియగం గ్రామానికి చెందిన ఎల్లమ్మాళ్(75) బుధవారం రాత్రి ఇంటి ముందు చలిమంట వద్ద కూర్చుని ఉండగా అదుపుతప్పి మంటల్లో పడింది. తీవ్రంగా గాయపడటంతో కుటుంబీకులు చెన్నై కీల్పాక్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. గుమ్మిడిపూండి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హాస్టల్‌లో అనుమానాస్పదంగా వైద్య విద్యార్థిని...

వర్షిణి (పాతచిత్రం)

సేలం: తిరునెల్వేలి జిల్లాకు చెందిన చేనేత కార్మికుడి కుమార్తె వర్షిణి(22) సేలం ఇళంపిళ్లై రోడ్‌లోని ఓ ప్రైవేటు వైద్య కళాశాలలో హోమియోపతి కోర్సు చివరి ఏడాది చదువుతోంది. కళాశాల సమీపంలోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉంటోంది. బుధవారం ఉదయం వర్షిణి మరణించినట్లు తోటి విద్యార్థినులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో.. చివరిగా ఆమె తండ్రి వరదరాజన్ ఆమె గదికి వచ్చాడని, తర్వాత నుంచి ఆయన కనిపించట్లేదని గుర్తించారు. వర్షిణి తిరునెల్వేలికి చెందిన ఓ సిద్ధ వైద్యుడిని ప్రేమించిందని, అయితే అతనికి అప్పటికే వివాహం కావడంతో తండ్రి మందలించినట్లు తేలింది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

క్రైం కార్నర్

విజయ్ బ్యానర్ మీదపడి విశ్రాంత ఉద్యోగికి తీవ్రగాయాలు

ముగ్గురు టీవీకే నిర్వాహకుల అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి అరియాంగుప్పం ప్రాంతానికి చెందిన ధనశేఖరన్(64) తమిళనాడు ప్రభుత్వ రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగి. ఈయన బుధవారం ద్విచక్ర వాహనంపై తపాల్‌కారర్ వీధిలో వెళ్తున్నారు. ఈ క్రమంలో విజయ్ నటించిన 'జన నాయగన్' చిత్ర బ్యానరు ఊడి ఆయనపై పడింది. దీంతో ధనశేఖరన్ వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలోకి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అరియాంగుప్పం పోలీసులు కేసు నమోదు చేసి బ్యానర్ ఏర్పాటు చేసిన టీవీకే నిర్వాహకులు గిల్లి సెల్వ, కార్తిక్, అరుణ్‌రాజ్‌ని అరెస్ట్ చేశారు. మరో ఏడుగురి కోసం గాలిస్తున్నారు.

గంజాయి విక్రేతలు ఇద్దరు అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి కోరిమేడు పోలీసులు పుదుచ్చేరి తూర్పు తీరం రోడ్డులో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు అటుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరిని ఆపి సోదా చేశారు. గంజాయి పొట్లాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పాండిచ్చేరి వర్సిటీలో ఎంబీఏ చదువుతున్న విద్యార్థి, సూపర్ మార్కెట్‌లో పనిచేసే యువకుడిని అరెస్టు చేశారు. విళుపురంలో కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు తెలిసింది.

100 అడుగుల లోతులో పడిన మినీ బస్సు

32 మందికి గాయాలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా ఊటీ నుంచి తంగాడు గ్రామానికి 32 మంది ప్రయాణికులతో ఓ మినీ బస్సు బుధవారం మధ్యాహ్నం బయలుదేరింది. మణలాడా ప్రాంతంలో మరమ్మతుకు గురై 100 అడుగుల ఎత్తు నుంచి కిందపడింది. కింద వ్యవసాయ భూమి కావడంతో పెను ప్రమాదం తప్పింది. అందులో ఉన్న బాలమ్మ(62), షీలా(50), విశ్వనాథన్(68), సుష్మిత(7), డ్రైవర్ పన్నీర్‌సెల్వం సహా 32 మంది గాయపడ్డారు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ఊటీ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు.

15 కిలోల గంజాయి స్వాధీనం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీపం మొండిఅమ్మన్ నగర్ వద్ద పోలీసులు గురువారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని సోదా చేసి 15 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చెన్నై అయపాక్కానికి చెందిన అభినేష్, సింగముత్తుగా గుర్తించారు.

కారు డ్రైవింగ్ శిక్షణ కేంద్ర యజమాని కిడ్నాప్

దాడి చేసి నగదు, నగల దోపిడీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా కడవూర్ సమీపం ఇ-అయ్యంపాలయానికి చెందిన సెల్వరాజ్(55) దిండిగల్ జిల్లా గుజిలియంపారైలో కారు డ్రైవింగ్ శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి కారులో వెళ్లియణై సమీపంలో వెళ్తుండగా రెండు కార్లలో వచ్చిన 6 మంది సెల్వరాజ్ కారును అడ్డగించి ఆయన్ను కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. నామక్కల్ జిల్లా తిరుచెంగోడు అటవీ ప్రాంతంలోని ఓ ఇంట్లో బంధించి ఆయన ధరించిన ఐదు సవర్ల బంగారు ఆభరణాలను లాక్కొని రూ.10 లక్షలు ఇస్తే వదులుతామని బెదిరించారు. దీంతో సెల్వరాజ్ కృష్ణగిరిలోని తన స్నేహితుడికి ఫోన్ చేసి రూ.5లక్షలు దుండగుల ఖాతాకు బదిలీ చేయించారు. మరో రూ.5 లక్షలు ఇస్తేనే వదిలి పెడతామని చెప్పి రాత్రంతా దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మూత్ర విసర్జన చేయడానికి బయటకు వచ్చి తప్పించుకున్నారు. తిరుచెంగోడుకు చేరుకుని ఓ వ్యక్తి సెల్‌ఫోన్ ద్వారా భార్యను సంప్రదించారు. ఆమె కారు పంపడంతో కరూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చేరారు. ఆయన భార్య కలైసెల్వి తమ న్యాయవాది, బంధువులతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేశారు. కరూర్ వెళ్లియణై పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలిస్తున్నారు.

ఏకాంబరనాథర్ ఆలయ ఉత్సవ విగ్రహాల్లో బంగారం లేదు

ఐఐటీఎం నివేదిక

ఉత్సవమూర్తులు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురంలో ప్రసిద్ధి చెందిన ఏకాంబరనాథర్ ఆలయ ఉత్సవ విగ్రహాల్లో బంగారం లేదని ఐఐటీ మద్రాస్ నిపుణులు తేల్చారు. ఉత్సవాల సమయంలో ఉపయోగించడానికి వీలుగా ఏళవార్ కుళలి సమేత ఏకాంబరనాథర్ మూర్తులను తయారు చేయాలని దేవాదాయశాఖ నిర్ణయించింది. ఆ మేరకు 2015లో బంగారంతో కలిపి 55 కిలోల బరువున్న రెండు విగ్రహాలను సిద్ధం చేశారు. ఉత్సవమూర్తులను బంగారం కలపకుండా తయారు చేశారని ఆరోపిస్తూ కాంచీపురానికి చెందిన అన్నామలై అదే ఏడాది శివకంచి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు అప్పటి ఆలయ ఈఓ మురుగేశన్, స్తపతి మాసిలామణి, దేవాదాయశాఖ మాజీ కమిషనర్ వీరషణ్ముగం, అదనపు కమిషనర్ కవిత, ఆలయ పూజారులు సహా 11 మందిపై కేసులు నమోదు చేశారు. అనంతరం కేసును విగ్రహ స్మగ్లింగ్ నియంత్రణ విభాగానికి బదిలీ చేశారు. ఉత్సవ విగ్రహాలను ఐఐటీఎం నిపుణులు పరిశీలించగా వాటిలో బంగారం ఉపయోగించలేదని తేలింది. ప్రస్తుతం ఈ కేసును కాంచీపురం నేర పరిశోధన విభాగం దర్యాప్తు చేస్తోంది. కేసుకు సంబంధించిన ప్రతులను గత డిసెంబరు 30న అన్నామలైకు అందించారు. ఉత్సవమూర్తుల తయారీలో ఉపయోగించేందుకు 312.5 సవర్ల బంగారం సేకరించారని, విగ్రహాల్లో బంగారం లేదని ప్రతుల ద్వారా వెల్లడైంది. భక్తుల నుంచి 8.7 కిలోల బంగారం సేకరించినట్లు చెబుతున్నారు. దాని విలువ రూ.3.12 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసు ఫిబ్రవరి 2న కాంచీపురం కోర్టులో విచారణకు రానుంది. బంగారాన్ని దానంగా ఇచ్చిన భక్తులకు రశీదులు ఇవ్వలేదు. విగ్రహాల తయారీ సమయంలో వీడియో రికార్డింగ్ చేయలేదు.

ఘనంగా చంద్రశేఖరస్వామి ఊరేగింపు

అలంకరణలో ఉన్నాములై సమేత స్వామివారు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయంలో జరుగుతున్న ఉత్తరాయణ పుణ్యకాల ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన గురువారం ఉదయం అరుణాచలేశ్వరుడు, ఉన్నాములై అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. తర్వాత ఉత్సవమూర్తులైన ఉన్నాములై సమేత చంద్రశేఖర స్వామిని అలంకరించి మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం ఆండార్‌కుప్పంలో దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ స్మారక టీ-20 క్రికెట్ పోటీలు ఈనెల 1న ప్రారంభమై గురువారం ముగిశాయి. మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. తుది పోరులో ఆండార్‌కుప్పం, పొన్నేరి జట్లు తలపడగా ఆండార్‌కుప్పం జట్టు విజయం సాధించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే దురై చంద్రశేఖర్ విజేత జట్టుకు రూ.2 లక్షలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్ష నగదు, క్రీడా కిట్లు అందజేశారు. టీఎన్‌సీసీ ఉపాధ్యక్షుడు సదాశివలింగం, ప్రధాన కార్యదర్శి శివలింగం తదితరులు పాల్గొన్నారు.

అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యేలు సుబ్బురత్నం, బాలగంగాధరన్ గురువారం అన్నా అరివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరి సభ్యత్వ నమోదు పత్రం స్వీకరిస్తున్న దృశ్యం - న్యూస్‌టుడే, చెన్నై

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

అనగనగా చెరువుంది! అది ఇప్పుడెక్కడుంది!!

పరిశీలన

- చిక్కాయ్ కబ్జా కోరల్లో
- విలువ రూ.కోట్లలో

◆ విస్తీర్ణం: 30 ఎకరాలు ➡ ఆక్రమణ: 15 ఎకరాలు

● కొవ్వూరు-గుండుగొలను జాతీయ రహదారి వెంబడే ఉంటుంది నారాయణపురం జమ్మి చెరువు. ఇక్కడ ఎకరా మార్కెట్ విలువ రూ.కోటికి పైగా ఉంది.

పంటల సాగు: ఆక్రమణదారులు రెండు పంటలు పండించుకుని సగటున ఎకరాకు రూ.50 వేల వరకు నికర ఆదాయం పొందుతున్నారు.

చర్యలు: చెరువులో కొందరు రైతులు సాగు చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. పంచాయతీ కార్యదర్శితో నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని అనుకున్నారంతే.

ఈనాడు-ఏలూరు: ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రజల తాగునీటి అవసరాలు.. సాగుకు ఉపయోగపడేవి చెరువులు. భూగర్భ జలాల పెంపునకు దోహదం చేస్తాయి. సహజ సిద్ధమైన ఈ జల వనరులు జిల్లాలో అత్యధికంగా ద్వారకాతిరుమల మండలంలో ఉండగా... అవి కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. వాటి విలువ రూ.30-40 కోట్లకు పైగానే ఉంటుంది.

చాలా చెరువులు ఆక్రమించి పంటలు సాగుచేసుకుంటున్నారు. నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో గుక్కెడు నీళ్లకు నోచుకోవడం లేదనే స్థానికుల ఫిర్యాదులపై అధికారుల చర్యలు శూన్యం. ఆక్రమణల తొలగింపు విషయంలో ఇటు జల వనరులు, అటు జిల్లా పంచాయతీ అధికారులు ఎవరికి వారే మీదంటే.. మీదంటూ తప్పించుకుంటున్నారు.

◆ 49 ఎకరాలు ➡ 25 ఎకరాలు

గుణ్ణంపల్లి-తక్కెళ్లపాడులో లక్ష్మీపురం చెరువు గర్భంలో కొంత భూమిని సాగు చేసుకుంటుండగా మరికొందరు కొందరు ఇళ్లు నిర్మించుకుని నివాసాలు ఉంటున్నారు.

● ఇక్కడ ఎకరా ధర రూ.40-50 లక్షలు ఉంది. సగటున ఎకరాకు రూ.40 లక్షలు అనుకున్నా రూ.10 కోట్లకు పైగానే ఉంటుంది.

చర్యలు: ఇళ్ల నిర్మాణాల తొలగింపునకు కలెక్టర్, పోలీసులకు అధికారులు బందోబస్తు కోరుతూ లేఖ రాసి మిన్నకుండిపోయారు.

◆ 32 ఎకరాలు ➡ 16 ఎకరాలు

సత్తాల చెరువును ఆక్రమించి వరి పంటతో పాటు ఆయిల్‌ఫాం తోటలు సాగు చేశారు.

● ఇక్కడ ఎకరా ధర రూ.40 లక్షలు. ఈ ప్రకారం చూస్తే కబ్జాకు గురైన భూమి విలువ రూ.6.40 కోట్లు.

చర్యలు: ఆక్రమణల తొలగింపునకు కలెక్టర్, పోలీసు, పంచాయతీ అధికారుల సహకారం కోరుతూ గతేడాది జూన్, జులైలో జల వనరుల శాఖ రాసిన లేఖకు ఇప్పటికీ స్పందన లేదు.

సీఎస్ఆర్ నిధులతో పరిరక్షిస్తాం

ద్వారకాతిరుమల మండలంలో కొన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయని గుర్తించాం. వాటి తొలగింపునకు నిధులతో పాటు పోలీసు బందోబస్తు అవసరం. మా శాఖ వద్ద బడ్జెట్ లేదు. సీఎస్ఆర్ నిధుల భాగస్వామ్యంతో అన్ని చెరువుల్లో ఆక్రమణలు తొలగించి వాటి పరిరక్షణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

– పి.సతీష్, ఏఈ, చిన్న నీటి పారుదల శాఖ

రికార్డు స్థాయిలో శ్రీవారి హుండీ ఆదాయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి హుండీల ఆదాయం రికార్డు స్థాయిలో వచ్చింది. దేవస్థానం కల్యాణ మండపంలో గురువారం హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 16 రోజులకు రూ.2,09,40,260, బంగారం 79 గ్రాములు, వెండి 3.552 కిలోలు లభించినట్లు ఈవో భద్రాజీ తెలిపారు. విదేశీ కరెన్సీలతో పాటు చెల్లని పాతనోట్లు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శ్రీవారి క్షేత్రంలో జరిగిన గిరి ప్రదక్షిణకు, ముక్కోటి పర్వదినంతో పాటు కొత్త సంవత్సరం మొదటి రోజు భక్తులు భారీఎత్తున తరలిరావడంతో ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ఈవో తెలిపారు.

మమ్మేలు మారెమ్మా.. మదిలో నీవమ్మా!



ఉగ్రరూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు

పవరుపేటలో సారె తీసుకొస్తున్న మహిళలు

ఏలూరులో గంగానమ్మ జాతర కనులపండువగా సాగుతోంది. పడమర వీధిలోని మేడలో నల్ల మారెమ్మను గురువారం కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యాస్తమయం వేళ అమ్మవారిని డప్పువాయిద్యాలు, మేళ తాళాలు, విచిత్ర వేషధారణల నడుమ నగర వీధుల్లో ఊరేగించారు. అనంతరం పొలిమేర్లకు సాగనంపారు. పవరుపేటలో అమ్మవారిని అశ్వరథంపై కొలువుదీర్చి నగరోత్సవం నిర్వహించారు. మహిళలు నగర వీధుల మీదుగా సారె ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. – న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

చేద్దాం అందరం.. ఏర్పాటయ్యేలా చూద్దాం

ఆయుధాగార డిపోకు కొలిక్కి రాని భూసేకరణ

రెవెన్యూ అధికారులు చేతుల్లోనే అంతా..

ఈనాడు–ఏలూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తోంది. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.2500 కోట్లతో ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేయలనుకున్న నౌకాదళ ఆయుధాగార డిపో జిల్లా అధికారుల తీరుతో ముందుకు కదలడం లేదు. దాని స్థాపనకు నేవీ అధికారులు సంసిద్ధం వ్యక్తం చేసి ఆరేడు మాసాలైనా ఇప్పటికీ భూసేకరణ ప్రక్రియే కొలిక్కిరాలేదు. దీనిపై నేవీ వర్గాలు ఇంకెన్నాళ్లు నాన్చుతారు.. వేరే జిల్లాకు వెళ్లిపోతామని అన్నట్లు తెలిసింది.

తొలుత జీలుగుమిల్లిలోనే నేవీ డిపోను ప్రతిపాదించగా ఆమోదం తెలిపారు. 1500 ఎకరాల భూమి కావాలని చెప్పగా సేకరించి ఇస్తామని తెలిపారు. అయితే ఆ మండలంలో భూసేకరణకు గిరిజనులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ భూమిని కోల్పోతే బతుకులు ఎలా అని ప్రశ్నించారు. దీంతో ప్రత్యామ్నాయంగా కొయ్యలగూడెంలో భూమి సేకరించి ఇస్తామని నేవీ అధికారులను సంప్రదించగా వారు సమ్మతించారు. జీలుగుమిల్లిలో ఎదురైన అభ్యంతరాలు, అనుభవాల దృష్ట్యా రెవెన్యూ అధికారులు కొయ్యలగూడెంలో పక్కా కార్యాచరణతో వ్యవహరిస్తారనుకుంటే ఆ పనిచేయలేదు. ఇక్కడి రైతులకు తెలియకుండా భూమి సేకరించాలనుకున్న గ్రామాల్లో ప్రభుత్వ, జిరాయితీ ఎంత అని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆ సమాచారం రైతులు తెలుసుకుని ఇంత గోప్యంగా ఎందుకు చేస్తున్నారు? పరిహారం ఎంతిస్తారో చెప్పకుండా ఎలా భూములు తీసుకుంటారని నాలుగైదు రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌కు వచ్చి జేసీని కలిసి భూములు ఇవ్వమని చెప్పారు. ఆదివారం పోలవరం ఎమ్మెల్యే బాలరాజును అంతకుముందు ఆర్డీవో, తహసీల్దార్‌ను కలిసి ఇదే విషయం చెప్పారు.

పంటలు పండే భూములే కావాలా?

'కొయ్యలగూడెం మండలంలో ఏదైనా పోడవుగా పంటలు పండుతాయి. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఇది సస్యశ్యామలం కానుంది. పంటలు పండే భూములను తీసుకోవాలనుకోవడం ఏమిటి? నిరుపయోగ భూములు చింతలపూడి ప్రాంతంలో ఉన్నాయి అవి తీసుకోవచ్చు కదా' అని ఇక్కడి రైతులు సూచిస్తున్నారు. ఆర్డీవో, తహసీల్దార్ పిలిచి మంచి ప్రాజెక్టు, భూసేకరణకు సహకరించాలని చెప్పారే తప్ప ఎంత పరిహారమిచ్చేది చెప్పలేదని బోదిగూడేనికి చెందిన సన్నకారు రైతు కిశోర్ అన్నారు. బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.40 లక్షల వరకు ఉందని, తక్కువ పరిహారమిస్తే వేరే ప్రాంతంలో తమకు భూమి రాదని అందుకే అభ్యంతరం చెబుతున్నామన్నారు. అధికారులను సంప్రదించగా భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తిస్తుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.

వీరు ఏకగ్రీవమై.. వారు మరిచారు ఏకమై

పంచాయతీలకు అందని ప్రోత్సాహకాలు

ఉంగుటూరు, తాడేపల్లి గూడెం పట్టణం- న్యూస్‌టుడే: పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం మరో మూడు నెలల్లో ముగియనుంది. ఏకగ్రీవ పంచాయతీలకు మాత్రం నేటికీ ప్రోత్సాహక నిధులు మంజూరు కాలేదు. పంచాయతీలను ఏకగ్రీవం చేసుకుంటే గ్రామాల్ని అభివృద్ధి చేసుకోవచ్చని పలుచోట్ల రాజకీయాలకతీతంగా నాయకులంతా ఏకతాటిపైకి వచ్చారు. కానీ, గత వైకాపా ప్రభుత్వం పైసా విదల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ప్రోత్సాహక నిధులు ఊసెత్తలేదు. ఫలితంగా ఏకగ్రీవ పంచాయతీలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది.

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంగుటూరు మండలం కాగుపాడు పంచాయతీ ఏకగ్రీవమైంది. ఈ పంచాయతీకి ఏకగ్రీవ నిధులు రూ.5 లక్షలు విడుదల కావాల్సి ఉండగా.. గత వైకాపా ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ నిధులు విడుదలైతే గ్రామస్థులు పుంత దారిని అభివృద్ధి చేయించుకోవాలని భావించారు. కానీ, వారి ఆశలు అడియాసలయ్యాయి.

ఎదురుచూపులే మిగిలాయి..

కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు జమ చేస్తోంది. దీంతో ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు విడుదల చేస్తుందని ఆయా గ్రామాల సర్పంచులు ఆశలు పెట్టుకున్నారు. మరోసారి ఎదురుచూపులే మిగిలాయి. ఏప్రిల్ మొదటి వారంలో పాలకవర్గాల పదవీ కాలం ముగియనుంది. అప్పటికైనా ప్రోత్సాహక నిధులు విడుదల చేస్తారో లేదోనని ఏకగ్రీవ పంచాయతీల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 99..

ఉమ్మడి జిల్లాలో 2021 ఫిబ్రవరిలో 892 పంచాయతీలు, 9,660 వార్డు స్థానాలకు నాలుగు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవమైతే జనాభా ఆధారంగా ప్రోత్సాహకం అందిస్తామని అప్పటి వైకాపా ప్రభుత్వం ప్రకటించింది. 99 పంచాయతీల్లో ప్రజలు ప్రథమ పౌరుడిని ఏకగ్రీవం చేసుకున్నారు. వీటికి ప్రభుత్వం సుమారు రూ.6 కోట్లు మంజూరు చేయాల్సి ఉంది. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసిన వైకాపా ప్రభుత్వం.. చివరికి రిక్తహస్తం అందించింది.

డివిజన్ల వారీగా ఏకగ్రీవమైనవి	ఏలూరు	జంగారెడ్డిగూడెం	నరసాపురం	కొవ్వూరు
	29	14	41	15

పండగన్నారు.. పబ్బం గడుపుతున్నారు!

పేరుకుపోయిన రూ.40 కోట్ల బకాయిలు

☛ ఉంగుటూరు మండలం కైకరం పంచాయతీ అక్కుపల్లి గోకవరంలో సుమారు రూ.60 లక్షలతో డబ్ల్యూబీఎం రహదారి నిర్మించారు. రూ.50 లక్షలు చెల్లించగా.. ఇంకా రూ.10 లక్షల మేర బకాయిలున్నాయి.

☛ పెదపాడు మండలం తోటగూడెంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు. పది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారు నిరీక్షించాల్సి వస్తోంది.

ఏలూరు వన్‌టౌన్, ఉంగుటూరు, పెదపాడు- న్యూస్‌టుడే

గత వైకాపా సర్కారు పల్లె ప్రగతిని పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టింది. 'పల్లె పండగ'లో భాగంగా ప్రతి ఊళ్లో సీసీ, బీటీ రోడ్లు, ఇంకుడు గుంతలు, పాడి రైతులకు ఉపయుక్తమైన గోకులం షెడ్లు తదితరాలు నిర్మించింది. గ్రామీణాభివృద్ధిపై ప్రజలు సంతృప్తిగా ఉన్నా.. బకాయి చెల్లింపుల్లో మాత్రం తీవ్ర జాప్యం నెలకొంది.

◄ నిడమర్రు మండలం మందలపర్రు నుంచి క్రొవ్విడి మధ్య రూ.1.10 కోట్ల అంచనా వ్యయంతో.. పది నెలల కిందట మూడున్నర కిలోమీటర్ల మేర డబ్ల్యూబీఎం రోడ్డు నిర్మించారు. గుత్తేదారుకు కేవలం రూ.20 లక్షలు మాత్రమే చెల్లించగా.. ఇంకా రూ.90 లక్షలు ఇవ్వాల్సి ఉంది.

7 నియోజకవర్గాలు.. 1,580 పనులు

పల్లె పండగలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏడు నియోజకవర్గాల్లో 1,580 పనులు మంజూరు చేశారు. తదనుగుణంగా రూ.180.58 కోట్ల అంచనాలు రూపొందించారు. 356 కి.మీ. మేర సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉండగా.. 212 కి.మీ. మేర పూర్తి చేశారు. ఇప్పటి వరకు రూ.50 కోట్ల బకాయిలు చెల్లించారు. మరో రూ.40 కోట్ల బకాయిలున్నాయి.

తాజాగా రూ.110 కోట్లతో..

తాజాగా మరో రూ.110 కోట్లతో పనులు చేపట్టిందుకు అధికారులు టెండర్లు పిలిచేందుకు చర్యలు చేపడుతున్నారు. పాత బిల్లులొచ్చాకే కొత్తవి చేద్దామన్న ఆలోచనలో గుత్తేదారులున్నారు. 'ఇప్పటికే కొన్ని బకాయిలు చెల్లించాం. నిధులు విడుదలైన వెంటనే మిగతా వాటిని చెల్లిస్తాం' అని పీఆర్ ఎస్ఈ జడ్.రమేశ్ తెలిపారు.

ఏఐ నైపుణ్యాలతో ఉజ్వల భవిష్యత్తు: ఎంపీ

కంప్యూటర్లను పరిశీలిస్తున్న మహేశ్ కుమార్, చిత్రంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏఐ నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీ మహేశ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలలో సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ప్రయోగశాలలను కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు, డీఈవో వెంకటలక్ష్మమ్మ తదితరులతో కలిసి గురువారం ప్రారంభించి మాట్లాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా కృత్రిమ మేధ నైపుణ్యాలు పెంపొందించనున్నట్లు చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గంలోని 7 డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు జి.గిరిబాబు, ఓఆర్ఆర్‌సీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

తడందని చేలు.. తడారని కళ్లు!

పెదవాగులో గుంతలో నిల్వ చేసిన నీరు తోడుతున్న ట్రాక్టర్

మిరప తోటకు నీటిని మళ్లిస్తున్న రైతు

వేలేరుపాడు మండలంలోని పెదవాగు పరీవాహకంలో ఈ ఏడాది వేలాది ఎకరాల్లో సాగు చేసిన మిరప, మొక్కజొన్న, సెనగ, పొగాకు తోటలను బతికించుకునేందుకు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. రెండేళ్ల కిందట కురిసిన భారీ వర్షాలకు ఎగువనున్న పెదవాగు ప్రాజెక్టుకు గండి పడటంతో దిగువనున్న పెదవాగులో గతంలో ఎన్నడూ లేని విధంగా జనవరిలోనే నీరింకిపోయింది. దీంతో పుట్టిన చోటల్లా అప్పులు చేసి సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. వాగులో పొక్లెయిన్‌తో సుమారు 20 అడుగుల మేర గుంతలు తవ్వి ఊట నీటితో కి.మీ మేర పైపులు ఏర్పాటు చేసి పంటలకు నీరందిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజిన్లను వినియోగిస్తున్నారు. రేపాకగొమ్ము, వసంతవాడ, వేలేరుపాడు గ్రామాల సమీపంలోని పెదవాగులో కనిపించిన ఈ దృశ్యాలను 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. - న్యూస్‌టుడే, వేలేరుపాడు,

రండి.. అధనం లేదండి

సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో.. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. జిల్లాకు చెందిన వారు ఎక్కువగా హైదరాబాద్‌లో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్నారు. వారితో పాటు మిగిలిన ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం ప్రత్యేక బస్సులు తిప్పనున్నారు.

పండగకు ముందు.. ఈ నెల 9, 10, 11, 12, 13 తేదీల్లో విజయవాడ నుంచి నూజివీడు, ఏలూరు, జంగారెడ్డిగూడెం డిపోలకు ప్రత్యేకంగా 42 బస్సులు నడపనున్నారు. రోజువారీగా విజయవాడ నుంచి జిల్లాకొచ్చే 45 బస్సులకు ఇవి అదనం. ఇవే తేదీల్లో హైదరాబాద్ నుంచి జిల్లాలోని మూడు డిపోలకు ప్రత్యేకంగా 60 బస్సులు తిప్పనున్నారు. రోజువారీగా హైదరాబాద్ నుంచి వచ్చే 25 బస్సులకు ఇవి అదనం.

ముగిశాక..

సంక్రాంతి తర్వాత మూడు డిపోల నుంచి విజయవాడకు ఈ నెల 16, 17, 18, 19, 20 తేదీల్లో 40 ప్రత్యేక బస్సులు నడపనున్నారు. 17, 18, 19, 20 తేదీల్లో మూడు డిపోల నుంచి హైదరాబాద్‌కు 60 ప్రత్యేక బస్సులు తిప్పనున్నారు.

ప్రత్యేక ఛార్జీలుండవు..

ప్రత్యేక బస్సుల్లో పయనించేందుకు అదనపు ఛార్జీలు ఉండవని జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం తెలిపారు. సాధారణ ఛార్జీ మాత్రమే వసూలు చేస్తామని, హైదరాబాద్ ప్రత్యేక బస్సుల్లో ప్రయాణానికి టికెట్లు రిజర్వేషన్ చేయించుకోవచ్చని చెప్పారు. 15 ప్రత్యేక బస్సుల్లో ఇప్పటికే టికెట్లన్నీ రిజర్వేషన్ అయ్యాయని.. పండగ రోజుల్లో రద్దీకి అనుగుణంగా మరికొన్ని బస్సులు నడపనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

'సంకల్ప్'మస్తు

మెరుగవుతున్న పిల్లల ప్రగతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఇంటర్ విద్యామండలి ప్రత్యేక దృష్టి సారించింది. 'సంకల్ప్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. గతేడాది నవంబరు 24న ప్రారంభం కాగా, ఫిబ్రవరి 20 వరకు కొనసాగనుంది. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణనివ్వడమే కార్యక్రమ ప్రధానోద్దేశం. జిల్లాలో శిక్షణ మొదలై సుమారు 45 రోజులు పూర్తయింది. ఇప్పటి వరకు నిర్వహించిన ప్రత్యేక తరగతులు సత్ఫలితాలనిస్తున్నాయి.

తరగతి గదిలో ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మూడు విభాగాలుగా..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులను మూడు విభాగాలుగా విభజించారు. బాగా చదివే వారిని ఏ, సగటు విద్యార్థులను బీ, వెనుకబడిన వారిని సీ గ్రేడ్లుగా చేశారు. ప్రత్యేక తరగతుల నిర్వహణకు 220 మంది కేర్ టేకర్ల(అధ్యాపకుల)ను నియమించారు. ఆయా విభాగాల వారీగా విద్యార్థులను దత్తత ఇచ్చి శిక్షణనిస్తుండటంతో సత్ఫలితాలు వస్తున్నాయి.

సామర్థ్యం అంచనా వేస్తూ..

ఇంటర్ వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేకంగా ముద్రించిన అభ్యసన సామగ్రిని అందజేశారు. గతేడాది డిసెంబరులో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. తర్వాత విద్యార్థుల ప్రగతి మెరుగుపడింది. వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా సంకల్ప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

గ్రేడులు	శిక్షణకు ముందు	తర్వాత
ఏ	706	818
బీ	1,215	1,184
సీ	1,936	1,855

జిల్లా వివరాలిలా..	కళాశాలలు: 19	విద్యార్థులు: 3,857

కంకుల గెల.. కనువిందు ఇలా..

సాధారణంగా మొక్కజొన్న మొక్కకు ఒకటి లేదా రెండు పొత్తులు మనం చూస్తుంటాం.. అయితే తెల్లపల్లి గ్రామంలో రైతు కట్టం నాగేశ్వరరావు సాగు చేస్తున్న ఆరు ఎకరాల మొక్కజొన్న తోటలో ఒక మొక్కకు డజనుకు పైగా పొత్తులు కాశాయి. ఒకే కంకిలో నుంచి చొచ్చుకొచ్చి అరటి గెలలా కాసి చూపరులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. - **న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, 2025 భాగస్వామ్య సదస్సు ఎంవోయూలపై చర్యలు, ప్రభుత్వ సేవలపై సంతృప్తిస్థాయి తదితరాలపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి హాజరై మాట్లాడారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు భూమి సేకరిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ ప్రయాణికులు, పింఛనుదారులు, రేషన్ లబ్ధిదారులకు సంతృప్తికర సేవలందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా

పొంగలి వండుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

హరిదాసుకు బియ్యం పోస్తున్న విద్యార్థినులు

ఏలూరులోని సీఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, ఇంజినీరింగ్ కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. రంగవల్లులు వేసి.. అందులో గొబ్బెమ్మలు ఉంచి విద్యార్థినులు మురిసిపోయారు. భోగి మంటలు వేసి.. పొంగలి వండి.. హరిదాసులకు బియ్యం పోసి. ఆటపాటలతో రోజంతా సందడి చేశారు. చివరిగా నిర్వహించిన అందాల పోటీలు ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, ఏలూరు విద్యావిభాగం

(c) eenadu

ముగిసిన ఉరుసు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక కుండీ కూడలిలోని హజరత్ మౌలా అలీ ముష్కిల్ కుషా మహాత్ముల వారి(గొలుసుల పంజా) ఉరుసు మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు మహాత్ములవారిని పెద్ద సంఖ్యలో ముస్లింలు దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి మహాన్న ప్రసాద వితరణ చేపట్టారు. పంజా వంశపారంపర్య ముజావర్లు ఎం.డి.వజీర్ అలీ, గాలిబ్ అలీ పర్యవేక్షించారు.

ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రాంచీ రాకెట్లు!

జాతీయస్థాయిలో రాణిస్తున్న బాలికలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

జాతీయ స్థాయి క్రీడల పోటీల్లో రాణించిన బాలికలు గ్రామీణ విద్యార్థినుల్లో సరికొత్త ఆత్మ విశ్వాసం నింపారు. బయ్యనగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు టెన్నిస్ వాలీబాల్ క్రీడలో సాధన చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాల నేపథ్యం కలిగిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు కె.రవికుమార్ ప్రోత్సహించారు. వ్యాయామ అధ్యాపకుడు డి.రవికుమార్ శిక్షణలో బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో ఇటీవల ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన ఛాంపియన్ షిప్ పోటీల్లో రాకెట్లుగా దూకుడు కనబర్చి కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు.

వాలీబాల్ అంటే ఇష్టం.. వాలీబాల్ ఆడటం ఇష్టం. టెన్నిస్ వాలీబాల్‌కు అది కలిసొచ్చింది. జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించడం నమ్మకం పెంచింది. నాన్న టైలర్‌గా పని చేస్తారు. ఇకపై కూడా క్రీడలను సాధన చేయాలని కోరిక. బాగా చదివి లాయర్‌గా చేయాలని ఆకాంక్ష. **- డి.సంజన, 8వ తరగతి**

ఆటలో మెలకువలు తెలిశాయి..

జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడటం వల్ల మెలకువలు తెలిశాయి. నాన్న లేరు. కుటుంబ పోషణ కోసం అమ్మ వ్యవసాయ కూలీ పనులకు వెళ్తుంది. బాగా చదివి మంచి ఉద్యోగం సాధించాలన్నదే కోరిక. ఆటల్లో ప్రోత్సాహం అందిస్తే సాధన చేస్తా. అమ్మకు కష్టం రాకుండా చూసుకుంటా. **-ఎన్.వరలక్ష్మి, 8వ తరగతి**

పోలీస్ అధికారిని అవుతా..

ఆటలంటే ఇష్టం. రాంచీలో కాంస్య పతకం దక్కడం ఆనందంగా ఉంది. నాన్న లేరు. అమ్మ కూలీ పనులు చేస్తూ నన్ను చదివిస్తోంది. బాగా చూసుకోవాలని ఉంది. ఆటల్లోనే రాణించి క్రీడల కోటాలో పోలీస్ అధికారిగా ఉద్యోగం సాధించాలన్నదే నా కోరిక. **- ఎన్.ఇవాంజిలిన్, 8వ తరగతి**

ఫుట్‌బాల్‌లో రాణించాలని..

మాది రైతు కుటుంబం. ఫుట్‌బాల్ పోటీల్లో ఆడటం ఇష్టం. రాష్ట్రస్థాయి పోటీల్లో మా జట్టుకు మూడో స్థానం దక్కడం సంతోషంగా ఉంది. ఆ పోటీలో నాకు వచ్చిన ప్రశంస నాలో విశ్వాసాన్ని పెంచింది. ఫుట్‌బాల్ పోటీల్లో జాతీయస్థాయిలో రాణించాలని కోరిక. అందుకోసం సాధన కొనసాగిస్తా. **- జి.వెంకటలక్ష్మి, 9వ తరగతి**

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు



ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
8న రాత్రి 10గంటల సమయానికి	9న	10న
ధర్మప్పారాయ నిలయం	101	97
తితిదే సత్రం	11	16
రాణి చిన్నమ్మారావు సత్రం	31	31
కాటేజీలు	29	28
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు: డీటీసీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: వాహనాల తాత్కాలిక నమోదు(టీఆర్)కు అధిక ఛార్జీలు వసూలు చేసే డీలర్లపై చర్యలు తప్పవని రవాణా శాఖ ఉప కమిషనర్ కేఎస్ఎంవీ కృష్ణారావు హెచ్చరించారు. స్థానిక డీటీసీ కార్యాలయంలో టీఆర్ ఛార్జీలపై డీలర్లకు గురువారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. వాహనాల తాత్కాలిక నమోదు సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీలు మాత్రమే వసూలు చేయాలన్నారు. అదనపు లేదా అనధికార వసూళ్లకు తావివ్వొద్దని స్పష్టం చేశారు. ప్రతి షోరూంలో టీఆర్ ఛార్జీలు, రుసుముల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జి ఆర్టీవో ఎస్‌బీ శేఖర్, ఎంవీఐలు బి.భీమారావు, జి.ప్రసాదరావు, జి.ప్రసాదరావు, పి.రమేశ్‌బాబు, ఏవోలు ఎం.రాము, ఎం.ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓర్పు, సహనంతోనే సాధించగలం: గరికిపాటి



భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జీవితంలో ఏదైనా సాధించాలంటే ఎవరి ప్రయత్నం వారే చేయాలని.. ఒకరిపై ఆధారపడకూడదని శ్రీరామచంద్రుడు ఆనాడే హితవు పలికారని సహస్రావధాని గరికిపాటి నరసింహారావు అన్నారు. త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో భీమవరంలో నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో ఐదో రోజైన గురువారం ఆయన ప్రసంగించారు. రామనామ జపానికి మించినది మరొకటి లేదన్నారు. అందుకే త్యాగరాజస్వామి రామనామ జపంతో తన జీవితం సార్థకత చేసుకున్నారన్నారు. ప్రతి ఒకరికీ ఓర్పు, సహనం ఉండాలని అప్పుడే జీవితంలో ఏదైనా సాధించొచ్చన్నారు. రావణుడు నుంచి సీతాదేవిని కాపాడుకునేందు రాముడు చేసిన పోరాటంలో ఓర్పు, సహనం మనందరి జీవితాలకు మార్గదర్శకమైందన్నారు. సభ ముగింపు సందర్భంగా నిర్వాహకులను ఆయనను ఘనంగా సత్కరించారు. అకాడమీ గౌరవాధ్యక్షుడు జి.విశ్వేశ్వరరావు, అధ్యక్షుడు యు.కాశీవిశ్వనాథరాజు, ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.ఆదిత్య, సీహెచ్.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటించండి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వాహనదారులు, ప్రయాణికులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం అన్నారు. జాతీయ రహదారి భద్రత, కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా గురువారం నగరంలో ప్రదర్శన చేపట్టారు. అంతకుముందు షబ్నం మాట్లాడుతూ.. మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ చోదకులకు ప్రత్యేక శిక్షణనిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. బస్సుల నిర్వహణపై గ్యారేజీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 19 వరకు కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం కొనసాగుతుందన్నారు. కార్గో ద్వారా రాష్ట్రంలోని 84 పట్టణాలకు 24 గంటల్లోపు వస్తువులు చేరవేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ గ్యారేజీ నుంచి అగ్నిమాపక కూడలి వరకు ప్రదర్శన సాగింది. డిపో మేనేజరు బి.వాణి, ఏటీఎం సుబ్బారావు, గణాంకాధికారి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం

● నూతన సంవత్సరం సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో బిర్యానీ తిన్న యువకుడికి వాంతులు మొదలయ్యాయి. కుటుంబసభ్యులు అతడిని వైద్యుని వద్దకు తీసుకెళ్తే ఫుడ్ పాయిజన్ అయిందని చెప్పి మందులివ్వగా కోలుకున్నాడు.

● ఏలూరులోని ఓ ఫుడ్ కోర్టులో సెప్టెంబర్ నెలలో అధికారులు దాడి చేసి నాణ్యత లోపం ఉన్న వంట నూనెలు గుర్తించి పలు సెక్షన్ల కింద కేసుల నమోదు చేశారు.

తింటే.. అనారోగ్యం మీవెంటే..

నాణ్యత పట్టించుకోని దుకాణాలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో హోటళ్లు, న్యూడిల్స్, చిప్స్ తదితర కేంద్రాలు వందల సంఖ్యలో పుట్టుకొస్తున్నాయి. వాటిలో ఎక్కువ శాతం నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. పెద్ద హోటళ్ల మొదలు చిన్న చిరుతిండ్ల తయారీ కేంద్రాల వరకూ నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు. వంట నూనెలను రీసైక్లింగ్ చేయడం, కలుషిత నీటి వినియోగం, ఫుడ్ కలర్స్‌ను అధిక మోతాదులో వాడటంతో వాటిని తిన్నవారు అస్వస్థతకు గురవుతున్నారు.

ఓ రెస్టారెంట్లో తనిఖీ చేస్తున్న అధికారులు

కొరవడిన నియంత్రణ.. జిల్లాలో ప్రధాన పట్టణాలైన జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడులలోని రెస్టారెంట్లలో మూడు నాలుగు రోజులు ఫ్రిడ్జ్‌లలో నిల్వ ఉంచిన మాంసంతో వండుతున్నారు. ముఖ్యంగా జంగారెడ్డిగూడెంలో పట్టణంలోని పలు రెస్టారెంట్లలో గత ఏడాది అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేశారు. అప్పట్లో దాడులు అరకొరగా జరగడంతో పరిస్థితి మారలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో తక్కువ నాణ్యత కలిగిన కోళ్ల మాంసం విరివిగా విక్రయిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై నిర్వాహకులు వాగ్వాదానికి దిగుతున్నారని ప్రజలు వాపోతున్నారు. పురపాలక అధికారులు సైతం పట్టణంలో ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న ఆహార దుకాణాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

'ప్రజారోగ్యంతో చెలగాటం సహించం. నాణ్యత లేకుండా ఆహార ఉత్పత్తులు అందించే హోటళ్లు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు తదితరాలపై తనిఖీలు నిర్వహించి కఠినంగా వ్యవహరిస్తాం..' అని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కె.వెంకటరత్నం తెలిపారు.

పాడి రైతుకు రాయితీ దన్ను

పశుగ్రాస విత్తనాలు, దాణా పంపిణీతో ఊతం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వం పాడి రైతులను పూర్తిగా విస్మరించగా.. కూటమి సర్కారు పశుపోషకులకు అండగా నిలుస్తోంది. వివిధ పథకాల ద్వారా రాయితీలను అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తోంది. పెయ్య దూడల ఉత్పత్తి, దాణా, పశుగ్రాస విత్తనాల కొనుగోలుకు సహాయ పడుతోంది. వాటన్నింటినీ రాయితీతో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. జిల్లాలో పాడి రైతులు 1.52 లక్షల మంది ఉండగా.. అయిదు లక్షలకుపైగా గేదెలు, ఆవులు పెంచుతున్నారు. ప్రభుత్వం ప్రోత్సాహంగా అందిస్తున్న రాయితీతో పాడి రైతులకు ఊరట లభిస్తోంది.

రైతులకు దాణా అందిస్తున్న అధికారులు

పెట్టుబడి సాయం పశువులకు బలం కోసం పెట్టే దాణా 50 కిలోల బస్తాపై 50 శాతం రాయితీ ఇస్తున్నారు. దీంతో రూ.1,100 విలువైన దీన్ని రూ.550కే రైతులకు ఇస్తున్నారు. జిల్లాకు 400 టన్నుల దాణా చేరగా ప్రస్తుతం పంపిణీ చేస్తున్నారు. రూ.460 విలువైన 5 కిలోల హైబ్రీడ్ రకం పశుగ్రాసం విత్తనాల సంచి రూ.115కే అందిస్తున్నారు. ఒకసారి పశుగ్రాస విత్తనాలు వేస్తే చాలాకాలంపాటు గడ్డి సమస్య ఉండదు. బయట కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. జిల్లాలో 95 టన్నుల సరఫరా చేశారు.

పెయ్య దూడలతో పాల దిగుబడి వృద్ధి పెయ్య దూడల ఉత్పత్తికి రూ.300 విలువైన ట్రిపుల్ ఎస్ వీర్య నాళికలు 50 శాతం రాయితీతో రూ.150కే మేలు జాతి వీర్యాన్ని రాయితీపై పంపిణీ చేస్తున్నారు. దీనివల్ల పెయ్య దూడ పుట్టిందంటే రూ.10 వేల ఆస్తి ఉన్నట్లే.. దీని ద్వారా పాడి రైతులకు ఆర్థిక భారం తగ్గించడంతోపాటు పాల ఉత్పత్తి పెంచడానికి అవకాశం ఏర్పడింది. ఈ మేరకు జిల్లాలో 5 వేలు లక్ష్యం కాగా ఇప్పటికే దాదాపు 3 వేలకుపైగా వీర్య నాళికలు పంపిణీ చేశారు.

పశువులకు గూడు కల్పిస్తూ మినీ గోకులాలు నిర్మించి పశువులకు గూడు కల్పిస్తున్నారు. యూనిట్ విలువ 2 పశువులకు రూ.1.15 లక్షలు, నాలుగైతే రూ.1.85 లక్షలు, 6 పశువులైతే రూ.2 లక్షలు కాగా 10 శాతం చెల్లిస్తే చాలు ఏకంగా 90 శాతం రాయితీ ఇస్తున్నారు. మినీ గోకులాలు జిల్లాలో 750 మంజూరు కాగా ఇప్పటి వరకు 675 పూర్తి చేశారు. ఇలా పాడి రైతుకు ప్రభుత్వం అనేక రకాలుగా రాయితీ రూపేణా పెట్టుబడి సాయం అందిస్తూనే రాబడి వచ్చే మార్గాలు చూపిస్తోంది. ఏటా ఇదే విధంగా రాయితీలు అమలవుతాయని డిప్యూటీ డైరెక్టర్ టి.గోవిందరాజు తెలిపారు.

10లోపు ధ్రువపత్రాలు సమర్పించాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముంపునకు గురవుతున్న గ్రామాల ప్రజలు ఈ నెల 10లోపు స్ట్రక్చర్ విలువ ధ్రువపత్రాలు సమర్పించాలని కుడి ప్రధాన కాలువ యూనిట్-2 ఇన్‌ఛార్జి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.ముక్కంటి తెలిపారు. స్ట్రక్చర్ విలువల నష్టపరిహారాన్ని అవార్డులో పేర్కొన్న భూ యజమానులకు ఇప్పటికే చెల్లించినట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే నిర్ణీత గడువులోపు ధ్రువపత్రాలు అందజేయాలన్నారు. వేలేరుపాడు మండలంలో 145, కుక్కునూరులో 46 మంది వివరాలు సమర్పించాల్సి ఉందని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వేధింపులు.. ప్రశ్నించినందుకు పెద్దలపై కేసులు

కుమార్తెపై వృద్ధ దంపతుల ఆరోపణ

కుక్కునూరు, న్యూస్‌టుడే: తమ కుమార్తె తమను వేధిస్తోందని, ఇదే విషయమై కుల పెద్దలు పంచాయతీ చేసి, అన్యాయం అన్నందుకు వాళ్లపై కేసులు పెట్టిందని గుండంబోరు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు కరేటి ముత్తయ్య, చిట్టెమ్మలు ఆరోపించారు. ఈ మేరకు లిఖిత పూర్వకంగా పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. మూడు నెలలుగా ఈ వ్యవహారం జరుగుతుండటంతో తాము కులపెద్దలను ఆశ్రయించామన్నారు. పోలవరం పరిహారంగా వచ్చిన సొమ్ము కొంత సొంత అవసరాలకు వాడుకుందని, తమకున్న 30 గొర్రెలను తిరిగి తమకు అప్పగించాలని కులపెద్దలు కరేటి అప్పారావు తదితరులు తీర్పుచెబితే, వారిపై పోలీసుస్టేషన్‌లో కులం నుంచి బహిష్కరించారంటూ తప్పుడు ఫిర్యాదు చేసిందని వివరించారు. ఇందులో న్యాయం చెప్పిన పెద్దలపై కేసు పెట్టటం అన్యాయమని, అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

తమ బాధను తెలియజేస్తున్న వృద్ధ దంపతులు ముత్తయ్య, చిట్టెమ్మ

ఇరు పక్షాలపై కేసులు.. ఈ వ్యవహారానికి సంబంధించి కుక్కునూరు పోలీసుస్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు నమోదయ్యాయి. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుండంబోరు గ్రామానికి చెందిన చిమడబోయిన మంగమ్మ ఆమె కుటుంబ సభ్యులు మేకల లావణ్య, వెంకట్, మేకల రేఖశ్వేతలు తమపై దౌర్జన్యం, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆమె తల్లిదండ్రులు ముత్తయ్య, చిట్టెమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

● ఇదే వ్యవహారంలో చిమడబోయిన మంగమ్మ అనే మహిళ తనపై కులపెద్దలు దాడిచేసి, సామాజిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుపై కరేటి అప్పారావు, కరేటి సతీశ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పరిహారం పొందండి.. లేదా వెనక్కే..

నిర్వాసితులకు నోటీసులు జారీ చేసిన అధికారులు

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస ప్యాకేజీ చెల్లింపులలో ఇప్పటికీ సరైన ధ్రువపత్రాలు అందజేసి, పరిహారం పొందని నిర్వాసితులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 10వ తేదీలోగా సరైన ధ్రువపత్రాలు (ఆధార్, ఇంటి పన్ను, బ్యాంక్ ఖాతా, మరణ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నోటరీ అఫిడవిట్, స్ట్రక్చర్ ఆధారాలు) తీసుకొని, భూసేకరణ అధికారి, ఏలూరు కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు. ఆ తేదీలోగా హాజరై, ధ్రువీకరణలు అందించని వారి పరిహారం 77(2) నిబంధనల మేరకు ప్రాజెక్టు అథార్టీకి జమ చేయటం జరుగుతుందని తెలిపారు. నవంబరు నెలలో నిర్వాసితులకు రూ.వెయ్యి కోట్లు జమైన విషయం తెలిసిందే. ఇందులో కొందరు పరిహారం అందే సమయానికి మరణించారు. వారికి సంబంధించిన కుటుంబసభ్యులు ఆధారాలు చూపించి, పరిహారం పొందాల్సి ఉంది. కానీ కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఈ తరహా పరిహారం అందాల్సిన కుటుంబాలు 191 ఉన్నాయి. ఇప్పటివరకూ వీరు ధ్రువీకరణలు సమర్పించకపోవటంతో వారి ఖాతాల్లో జమకాలేదు. పరిహారం మొదటి దశ పూర్తిచేయాలనే లక్ష్యంతో ఉన్న అధికారులు, ముందుగా ఈ పెండింగ్ బిల్లులను క్లియర్ చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. నిర్వాసితుల నుంచి స్పందన కొరవడటంతో తుది ప్రయత్నంగా నోటీసులు జారీ చేసినట్లు భూసేకరణ అధికారి ముక్కంటి తెలిపారు. ఈ నెల 10 తర్వాత దీనిపై ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించరని ఆయన స్పష్టం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

మారుమూల గ్రామాలకూ స్వచ్ఛ జలాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలకూ స్వచ్ఛమైన జలాలు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ గాయత్రి దేవి ఆదేశించారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో గ్రామీణ స్థాయి నీటి సరఫరా, శానిటేషన్‌పై ఆ శాఖ ఇంజినీర్లతో గురువారం సమీక్షించి మాట్లాడారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికి మార్చి 31లోపు మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలన్నారు. అపరిష్కృత పనులు పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలు అధిగమించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఎస్ఈ జి.విజయలాజరస్, ఎస్ఈ త్రినాథ్‌బాబు, కడియాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గాయత్రిదేవి

నేడు ఏలూరుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ శుక్రవారం ఏలూరు రానున్నారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. అక్కడ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అనంతరం ఎస్సీల సమస్యలపై కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సమీక్షిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు వై.విశ్వమోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427, సెల్: +91 9948693999
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru@gov.in
NIT No.EE/13/2025-26, Dt:08/01/2026
1. శ్రీ వకుళ మాత అన్నప్రసాద భవనము పై పడు వర్షపు నీరు సేకరించుటకు Rain Water Harvesting System ఏర్పాటు రూ.32,46,887/- 2. జంట గోపురములకు దక్షిణము వైపు గల ఖాళీ స్థలము నందు లేడీస్ మరియు జెంట్స్ టాయిలెట్లు ఏర్పాటు రూ.28,60,663/- 3. శ్రీ సంతాన వేణుగోపాల ... రూ.4,02,762/- 4. ... Pedestal ... రూ.7,03,150/- 5. ... SS మరియు Acrylic ... (Sign Boards) ...
For Further details please visit e-procurement market place at www.apeprocurement.gov.in.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
https://www.axisbank.com/auction-retail https://www.bankeauctions.com
తేది: 09.01.2026 ప్రదేశం: పశ్చిమగోదావరి

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
జేవియర్ (Xavier) నగర్ బ్రాంచ్ (కోడ్ నెం.1547), ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 534007. ఫోన్: 08812-231009. Email id: iob1547@iob.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన
రిజర్వుడు ధర: రూ.34.80 లక్షలు ధరావత్తు ధర: రూ.3.48 లక్షలు
https://baanknet.com
తేది: 05-01-2026, ప్రదేశం: ఏలూరు

EENADU Classifieds
BUSINESS SERVICES · JOBS · HEALTH & CARE · AYURVEDIC · REAL ESTATE · PLOT FOR SALE
సాయిసుధ హాస్పిటల్ ఫోన్: 0884-2361155, 2376634, 35 సెల్: 95533 18888 saisudhahospital@gmail.com
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

పేదలకు మెరుగైన వైద్యం

దస్త్రాలు పరిశీలిస్తున్న ప్రసాద్

గణపవరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారి వి.ప్రసాద్ అన్నారు. సరిపల్లెలోని ఆరోగ్య, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆయన సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న సంచార చికిత్స శిబిరాన్ని పరిశీలించారు. వైద్యాధికారి ఓంకారనాథ్‌తో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల నమోదు, క్షయ బాధితుల గుర్తింపు, యుక్త వయసు ఆడ పిల్లల్లో సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట సీహెచ్‌ఓ విల్సన్ బాబు, సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి: డీఎస్పీ

మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డీఎస్పీ శ్రావణ్‌కుమార్ సూచించారు. నగరంలోని ఓ హాలులో వివిధ వ్యాపార సంస్థల యజమానులతో గురువారం సమావేశమై మాట్లాడారు. ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకొని.. పబ్లిక్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్-2013 ప్రకారం వ్యాపార సముదాయాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. లాడ్జిలో వసతి పొందేందుకు వచ్చే వారి నుంచి ఆధార్ వివరాలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించండి

ఎంపీకి అర్జీ ఇస్తున్న నాయకులు

ఏలూరు అర్బన్, గ్రామీణ-న్యూస్‌టుడే: కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించాలని ఏపీ కోకో రైతుల సంఘ నాయకులు కె.శ్రీనివాస్, సుబ్రహ్మణ్యేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. నగరంలోని తన కార్యాలయంలో ఎంపీ మహేశ్‌కుమార్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కోకో పంట పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. విదేశీ కోకో దిగుమతులపై సుంకాలు పెంచాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలు అనుసంధానిస్తూ కోకో గింజలు కొనుగోలు చేయాలని వారు కోరారు. ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

డిగ్రీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాలలో 2025-26 డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్, తృతీయ సంవత్సరం ఐదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కరస్పాండెంట్ విష్ణుమోహన్ గురువారం విడుదల చేశారు. https://results.sircrreddycollege.ac.in/ వెబ్‌సైట్‌లో ఫలితాలు చూడొచ్చన్నారు. సమాధాన పత్రాల పునఃమూల్యాంకనానికి ఈ నెల 21 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరిస్తాం: బడేటి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని క్రైస్తవుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. నగరంలో గురువారం నిర్వహించిన పాస్టర్ల సమావేశానికి ఎంపీ మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. క్రైస్తవుల శ్మశానవాటికల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాస్టర్ల అభ్యున్నతికి తమవంతు తోడ్పాటునందిస్తామని వారు పేర్కొన్నారు.

సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీక

భోగి పళ్లు పోస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండగ ప్రతీక అని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. చేబ్రోలులోని ఓ పాఠశాలలో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భోగి నుంచి కనుమ వరకు విద్యార్థులు పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలపై భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు.

వంతెనల వంతెప్పుడు?

★ ఏలూరు శివారు కొత్తూరు రోడ్డు కనకదుర్గమ్మ ఆలయ సమీప మలుపు వద్ద వంతెన కుచించుకుపోయిన దృశ్యమిది. ఇక్కడ వారధిని విస్తరించకుండా వదిలేయడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

★ పెదపాడు మండలం [illegible] చెరువు సమీపంలోని వంతెన శిథిలావస్థకు చేరింది. దీన్ని తొలగించి కొత్తది నిర్మించాల్సి ఉండగా.. కేవలం పనులు ప్రారంభించి వదిలేశారు.

దృష్టి సారించని గుత్తేదారులు

దెందులూరు, ఏలూరు (గ్రామీణ)- న్యూస్‌టుడే: రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. రోడ్ల విస్తరణ, పునర్నిర్మాణానికి రూ.కోట్లు కేటాయిస్తున్నాయి. ప్రధాన వంతెనలు, కల్వర్టుల నిర్మాణాల్లో మాత్రం గుత్తేదారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా వాహనదారులు, ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వంగాయగూడెం- పెరికీడు రహదారిని రూ.52 కోట్ల ఎన్‌డీబీ నిధులతో విస్తరిస్తున్నారు. గ్రామాల మధ్య సిమెంటు, వెలుపల బీటీ రోడ్లు నిర్మిస్తున్నారు.

అయిదేళ్లుగా కొనసా..గుతూ..

ఈ రోడ్డు పనులు అయిదేళ్లుగా నత్తనడకన కొనసా..గుతున్నాయి. ఈ మార్గంలో పలుచోట్ల 23 శ్లాబు, 9 చోట్ల పైపు కల్వర్టులున్నాయి. ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన వంతెనలు శిథిలమై ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. తొలుత వంతెనలు నిర్మించి.. ఆ తర్వాత రోడ్డు నిర్మించాల్సి ఉండగా.. ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. చెరువు, కొత్తూరు సమీపంలో ప్రమాదకర కల్వర్టులు తొలగించకుండా పనులు చేస్తున్నారు. కొత్తూరు కనకదుర్గమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల వద్ద వంతెన; జమ్ముల కోడు, పెదపాడు సమీపంలోని జూలాకులు వాగు శ్లాబు వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఈ మార్గంలో నిత్యం చేపలు, మేత లారీలు పరిమితికి మించి లోడుతో రాకపోకలు సాగిస్తుంటాయి. ఏమాత్రం అలసత్వం వహించినా, మూల్యం చెల్లించుకోవాల్సిందే.

ఒకేసారి చేపట్టాలని..

వంగాయగూడెం- పెరికీడు రోడ్డును అభివృద్ధి చేయడంతో పాటు.. దానికి అనుసంధానంగా కల్వర్టులు, వంతెనలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. అప్పుడే పనులు సకాలంలో పూర్తవుతాయని అభిప్రాయపడుతున్నారు. 'రహదారి నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. వేసవిలో కల్వర్టులు నిర్మిస్తాం. సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం' అని ర.భ.శా. ఏఈ శేషుకుమార్ తెలిపారు.

నిర్మించాల్సినవి ఇలా.. • పైపు కల్వర్టులు 9 • పూర్తయినవి 5 • శ్లాబున్నవి 23 • పూర్తయినవి 19

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? దొండపాడు వీవర్స్ కాలనీకి వెళ్లే మార్గంలో వీధి దీపం వెలగడం లేదు. రాత్రివేళ పురుగులు, విష సర్పాలు సంచరిస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తోంది. **- రామకృష్ణ, స్థానికుడు**

✔ సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్త దీపం ఏర్పాటు వేయిస్తాం. **- పవన్, విద్యుత్తు ఏఈ**

? చాటపర్రులో దోమల బెడద ఎక్కువగా ఉంది. రాత్రివేళ ప్రశాంతంగా నిద్రించలేని పరిస్థితి నెలకొంది. **- సుబ్బారావు, స్థానికుడు**

✔ గ్రామంలోని కాలువల్లో పూడిక తీయిస్తాం. దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. **- వర్మ, పంచాయతీ కార్యదర్శి**

పెదపాడు, న్యూస్‌టుడే: ?వసంతవాడలోని పశుగణన ఉప కేంద్రం ఆవరణలో కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఆకతాయిలు జూదం ఆడుతూ, మద్యం తాగుతున్నారు. బాటిళ్లు అక్కడే పడేస్తుండటంతో ఇబ్బంది పడుతున్నాం. **- నరేశ్, గ్రామస్థుడు**

✔గ్రామంలో గస్తీ ఏర్పాటు చేస్తాం. ఆకతాయిలను గుర్తించి వారి ఆగడాలను అరికడతాం. **- కె.శారదా సతీశ్, ఎస్సై**

చెత్త తొలగింపు

రాయన్నపాలెం(పెదవేగి), న్యూస్‌టుడే: రాయన్నపాలెం(చింతలవారిగూడెం)లోని అంగన్‌వాడీ కేంద్రం సమీప రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం ఎట్టకేలకు తొలగించారు. 'చెత్త.. తొలగక చింత' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.మేరీ, సచివాలయ కార్యదర్శి శ్రీనివాస్ స్పందించారు. పొక్లెయిన్‌తో చెత్త తొలగించి, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లించారు.

ధారాలమ్మ ఆలయానికి చింతమనేని రూ.3 లక్షల విరాళం

అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ప్రభాకర్

సీలేరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం ధారాలమ్మ అమ్మవారిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గురువారం ఉదయం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం రాత్రికే ఆయన సీలేరు చేరుకున్నారు. తెదేపా నాయకులు పోతురాజు గోవిందు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు స్వాగతం పలికారు. స్థానిక తెదేపా నాయకులతో ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే చర్చించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖాధికారులతో మాట్లాడి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భక్తులు బస చేయడానికి పెద్ద గదిని రహదారికి సమాంతరంగా నిర్మించి.. పైభాగంలో వాహనాలు పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు అయ్యే ఖర్చు తాను భరిస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగా తొలుత రూ.3 లక్షల చెక్కును అందించారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

దెందులూరు: బాలుడికి భోజనం వడ్డిస్తున్న సుమతి

పెదపాడు, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తహసీల్దారు ఎ.కృష్ణజ్యోతి సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. పది విద్యార్థులకు అమలవుతున్న వంద రోజుల ప్రణాళికపై ఉపాధ్యాయులను ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. వారికి రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఆమె వెంట ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులున్నారు.

దెందులూరు: అక్కిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలను తహసీల్దార్ సుమతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం అమలుపై ఆరా తీశారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెడుతున్నారా.. లేదానని తనిఖీ చేశారు. అనంతరం భోజనం రుచి చూశారు.

మహిళల రక్షణకు చట్టాలు

2కే పరుగులో అధ్యాపకులు, విద్యార్థులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: అతివల రక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయని, వాటిపై అవగాహన పొందాలని మహిళా పోలీసుస్టేషన్ డీఎస్పీ రవిచంద్ర అన్నారు. స్థానిక రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 'సేవ్ గర్ల్' పేరిట గురువారం నగరంలో 2కే పరుగు నిర్వహించారు. కార్యక్రమాన్ని డీఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. బాలికలపై లైంగిక దాడికి పాల్పడే వారికి పోక్సోను అనుసరించి శిక్షలు విధిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నంబర్లు 112, 181కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఇండోర్ మైదానం నుంచి అగ్నిమాపక కూడలి మీదుగా 2కే పరుగు సాగింది. ప్రధానాచార్యుడు మురళీధరరావు, ఎస్సై కె.నాగరాణి, ఐసీడీఎస్ పీడీ పి.శారద, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు చేయూత

భీమడోలు: బాలికలకు పరుపులు, దుప్పట్లు ఇస్తున్న ట్రస్టు ప్రతినిధులు

భీమడోలు, న్యూస్‌టుడే: పూళ్లలోని బాలికల వసతి గృహం విద్యార్థినులకు ఆమెన్ ట్రస్టు ప్రతినిధులు గురువారం పరుపులు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.వి.ప్రదీప్ మాట్లాడుతూ.. శీతాకాలంలో విద్యార్థినులు ఇబ్బంది పడకుండా చేయూతనివ్వడం అభినందనీయమని కొనియాడారు. ఆరోగ్య విస్తరణాధికారి వై.వి.లక్ష్మణరావు, సహాయ సంక్షేమాధికారి ఎన్.నాగసాయి, ట్రస్టు ఫౌండర్ సిస్టర్ ఎవాన్జిలినే, మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నిడమర్రు: పెదనింద్రకొలను ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సోడాబత్తుల రమ్య, ఉదయగిరి సాయిబాబా గురువారం బోధనాభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు డి.సత్యేంద్రకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బరాజు, భీమేశ్వరరావు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు

పెదపాడు నుంచి వీరమ్మకుంటకు వెళ్లే దారిలో బాగినీడుపాకలు వద్ద పైపులైన్ వాల్వ్ దెబ్బతింది. ఫలితంగా తాగునీరు వృథాగా పోతోంది. మండలంలోని 13 గ్రామాలకు నీరందించే వాల్వ్ మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. లీకేజీలకు వెంటనే అడ్డుకట్ట వేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.శ్రీనివాస్ తెలిపారు. **- న్యూస్‌టుడే, పెదపాడు**

పడితే బేజారు

నిడమర్రు మండలం పెదనింద్రకొలను ఉన్నత పాఠశాల నుంచి దేవరగోపవరం కాలిబాట వంతెన వరకున్న రహదారి దెబ్బతింది. ఈ రోడ్డు గుంతలమయమై.. చిన్నపాటి వర్షానికే నీరు నిలుస్తుండటంతో విద్యార్థులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పందికోడు వంతెన మీదుగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. **- న్యూస్‌టుడే, నిడమర్రు, న్యూస్‌టుడే**

చిట్టడవిలా శివారు

ఏలూరు శివారు తాపీ మేస్త్రి కాలనీలో ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు, జమ్ము దట్టంగా పెరిగిపోయి అడవిని తలపిస్తోంది. ఖాళీ స్థలాలు దోమలకు ఆవాసాలుగా మారడంతో.. స్థానికులకు రాత్రివేళ కంటి మీద కునుకు కరవైంది. దీనికితోడు ఖాళీ జాగాల్లో మురుగునీరు నిలవడంతో దుర్వాసన వస్తోందని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు**

నిప్పు ఆర్పరూ!

ఏలూరు సత్రంపాడు నుంచి వట్లూరు సీఆర్‌ఆర్ మహిళా కళాశాలకు వెళ్లే రోడ్డు పక్కన చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దానికి కొందరు ఆకతాయిలు నిప్పు పెడుతుండటంతో పొగ కమ్మేస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

మార్చడం మరిచారు

ఏలూరు సత్రంపాడులోని ప్రధాన రహదారిపై వంతెనకిరువైపులా పాదచారుల బాట దెబ్బతింది. ప్రధానంగా సిమెంటు పలకలు పగిలిపోవడంతో.. వాటిపై నడిచేందుకు బాటసారులు అవస్థలు పడుతున్నారు. విధి పరిస్థితుల్లో రోడ్డుపై నడుస్తూ.. ప్రమాదాల బారిన పడుతున్నారు. పలకలు మార్పించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

21న జిల్లా స్థాయి రంగోత్సవ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా దూబచర్లలోని డైట్‌లో ఈ నెల 21న ఉమ్మడి జిల్లా స్థాయి రంగోత్సవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యురాలు ఎం.కమలకుమారి తెలిపారు. ప్రభుత్వ, జడ్పీ, పురపాలక, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో 6, 7, 8 తరగతులు చదువుతున్న విద్యార్థులకు చిత్రలేఖనం, చేతిరాత, రంగోలి, నృత్యం, రోల్‌ప్లేలో పోటీలుంటాయని చెప్పారు. ఆయా విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులవుతారన్నారు. మరిన్ని వివరాలకు 99123 08303 నంబరును సంప్రదించాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కోడి పందేల జోలికెళ్లొద్దు

పెదపాడు: సంప్రదాయం పేరిట జూదాలు, కోడి పందేలాడితే చర్యలు తప్పవని తహసీల్దారు ఎ.కృష్ణజ్యోతి హెచ్చరించారు. వసంతవాడ, గోగుంట గ్రామాల్లో గురువారం రెవెన్యూ, పంచాయతీ అధికారులు, గ్రామస్థులతో కలిసి అవగాహన ప్రదర్శన చేపట్టారు.

నిడమర్రు గ్రామీణం: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఉప తహసీల్దార్ రంగలక్ష్మి హెచ్చరించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందితో సమావేశమై సూచనలు చేశారు. ఎంపీడీవో విజయకుమారి, ఆర్ఐ జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

బాలలం.. భావి మెరుపులం!

వివిధ క్రీడాంశాల్లో రాణిస్తున్న చిన్నారులు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆ బాలికలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. విద్యతో పాటు క్రీడా, కళా రంగాల్లో రాణిస్తున్నారు. బాల్యం నుంచే కలల సాకారం దిశగా అడుగులేస్తున్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడి.. అమ్మానాన్నలను కంటికి రెప్పలా చూసుకోవాలన్న సంకల్పంతో ముందడుగు వేస్తున్నారు. తల్లిదండ్రుల సహకారం.. ప్రధానోపాధ్యాయిని ఆర్.రాజేశ్వరి ప్రోత్సాహం.. ఉపాధ్యాయుల తోడ్పాటుతో దినదినాభివృద్ధి చెందుతున్న ఏలూరు రామచంద్రరావుపేట లోని వెంకట్రావుపేట నగరపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థినులపై కథనం.

విద్యతోనే ఉన్నతి

నా పేరు బంగారు శ్రావణి. అమ్మ సునీత, నాన్న ప్రసాద్. అయిదో తరగతి చదువుతున్నా. అటు చదువు, ఇటు క్రీడా, కళా రంగాల్లోనూ రాణిస్తున్నా. ఇటీవల నిర్వహించిన అంతర్రాష్ట్ర కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించా. హేలాపురి బాలోత్సవంలో జానపద నృత్యాంశంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నా. భవిష్యత్తులో న్యాయవాదిగా స్థిరపడటమే లక్ష్యంగా ముందు కెళుతున్నా.

పోలీసు అవుతా

నా పేరు గుర్రాని నాగ గాయత్రి దేవి. అమ్మ నగీనా, నాన్న జగదీశ్. నాలుగో తరగతి చదువుతున్నా. ఇటీవల ఏలూరు వేదికగా నిర్వహించిన బడేటి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో స్వర్ణ పతకం సొంతం చేసుకున్నా. అంతర్రాష్ట్ర కరాటే పోటీలోనూ పతకాలు సాధించా. బాలోత్సవంలో జానపద నృత్యంలో బహుమతి అందుకున్నా. పోలీసు అధికారిణిగా స్థిరపడి ప్రజలకు సేవలందిస్తా.

జాతీయ స్థాయిలో..



నా పేరు కొత్తపల్లి అమూల్య. అమ్మ దివ్య, నాన్న రాజు. నాలుగో తరగతి చదువుతున్నా. హేలాపురి బాలోత్సవంలో చిత్రలేఖనం, జానపద నృత్యాల్లో ఉత్తమ ప్రదర్శనలిచ్చి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నా. ఆయా విభాగాల్లో జాతీయ స్థాయిలో రాణించాలన్నది లక్ష్యం. భవిష్యత్తులో ఉపాధ్యాయిని కొలువు సాధిస్తా.

స్వర్ణం సాధించా..



నా పేరు దుగ్గిశెట్టి జ్యోత్స్న. అమ్మ లావణ్య, నాన్న ప్రసాద్. నాలుగో తరగతి చదువుకుంటున్నా. గతేడాది ఆఖరులో నిర్వహించిన అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో స్వర్ణ బంగారు పతకం సాధించా. బడేటి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రజతం పొందాను. హేలాపురి బాలోత్సవంలో జానపద నృత్యంలో ప్రథమ స్థానం సొంతం చేసుకున్నా. భవిష్యత్తులో న్యాయవాదిగా స్థిరపడతా.

కర్షకులకు ప్రభుత్వం అండ

పెదపాడు: రైతుకు పాసుపుస్తకం ఇస్తున్న కృష్ణజ్యోతి

గోగుంట(పెదపాడు), న్యూస్‌టుడే: కర్షకులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటోందని ఎ.కృష్ణజ్యోతి అన్నారు. గోగుంట పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఏలూరు గ్రామీణ: గాలాయిగూడెం గ్రామ సచివాలయంలో అక్కిరెడ్డిగూడెం రైతులకు తహసీల్దార్ సుమతి గురువారం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. పుస్తకాల్లో ఏవైనా అభ్యంతరాలుంటే రెవెన్యూ సిబ్బంది దృష్టికి తేవాలని కోరారు.

ఇద్దరికి 20 రోజుల జైలు

భీమడోలు, న్యూస్‌టుడే: గుండుగొలనులో బుధవారం రాత్రి పూటుగా మద్యం తాగి గలాట చేసిన ఇద్దరు యువకులకు 20 రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై మదీనాబాషా తెలిపారు. ఆయన కథనం మేరకు.. గ్రామానికి చెందిన బోడ అర్జున్, బోడ విశ్వవర్ధన్ మద్యం తాగి గొడవ పడుతూ ప్రజలకు అసౌకర్యం కలిగించారు. కొందరు డయల్ 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో.. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని ఏలూరు జిల్లా న్యాయస్థానంలో హాజరుపరచగా.. న్యాయమూర్తి కె.వి.మహేశ్వరి ఒక్కొక్కరికి 20 రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై పేర్కొన్నారు.

మత్స్యశాఖ ఎఫ్‌డీవోపై చర్యలు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల మత్స్యశాఖాధికారి రవికుమార్(ఇన్‌ఛార్జి)పై ఆ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖరరెడ్డి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. అడవికొలను పంచాయతీ నాగన్నమిల్లికి చెందిన రైతు గంగుల వెంకట కృష్ణారావు తన 2.45 సెంట్ల పొలాన్ని చేపల చెరువుగా తవ్వకుండగా.. ఎఫ్‌డీవో అడ్డుకున్నారు. తవ్వకానికి ఎలాంటి అనుమతుల్లేవని రైతుకు నోటీసు ఇచ్చారు. దీనిపై కృష్ణారావు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం కైకలూరు ల్యాబ్ అధికారి బి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టగా.. అభియోగాలు వాస్తవమేనని తేలాయి. దాంతో రవికుమార్‌పై శాఖాపరంగా చర్యలు తీసుకున్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఈషా
అంబిక మినీ	వృషభ
సాయి బాలాజీ	రాజాసాబ్
బాలాజీ	రాజాసాబ్
సత్యనారాయణ 1	మార్క్
సత్యనారాయణ 2	45
సత్యనారాయణ 3	పతంగ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	దండోర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సైక్ సిద్ధార్థ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	మదం
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఛాంపియన్
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	వనవీర
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	శంబాల

రాంబాబు సేవలు ఎనలేనివి

భీమడోలు, న్యూస్‌టుడే: సమాజ హితానికి పారిశ్రామికవేత్త, మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా శాంతిరథాల ఛైర్మన్ అప్పక రాంబాబు ఎనలేని సేవలందించారని పలువురు కొనియాడారు. భీమడోలులో ఇటీవల మృతి చెందిన రాంబాబు దశ దిన కర్మ, సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద పలువురు నాయకులు, మానవత సంస్థ ప్రతినిధులు పుష్పాంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే కొండ్రెడ్డి విశ్వనాథం, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.రామచంద్రారెడ్డి, ప్రతినిధులు నాగేశ్వరరావు, గంగాధరరావు, వెంకట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మానవత ప్రతినిధులు

గంగానమ్మకు సారె సమర్పణ

అమ్మవారిని దర్శించుకుంటున్న నూర్జహాన్

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నగరంలో గంగానమ్మ జాతర కనులపండువగా కొనసాగుతోంది. ఆయా కొలుపుల కమిటీల ఆధ్వర్యంలో.. మేడలను విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఏలూరు పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో గురువారం తూర్పువీధి గంగానమ్మకు సారె సమర్పించారు. మేడలోని అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి మేయర్ షేక్ నూర్జహాన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

అలంకరణలో స్వామివారు

గుండుగొలను(భీమడోలు): గుండుగొలను సీతారామస్వామి ఆలయంలో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం సీతారాములు, త్యాగరాజస్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. సీతారామస్వామి కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. భక్తులు త్యాగరాజస్వామి సంకీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు.

గణపవరం: సరిపల్లె త్యాగరాజ కళాక్షేత్రంలో గురువారం సంగీత ఆరాధనోత్సవం నిర్వహించారు. కేశిరాజు శారదాదేవి(గాత్రం), వీరా శివప్రసాద్(వయోలిన్), కోటిపల్లి సూరిబాబు(మృదంగం) స్వామివారి కీర్తనలతో భక్తులను రంజింపజేశారు.

పేదలని.. ఏం చేస్తారని!

ఆకతాయిల అడ్డాగా కాలనీలు

పోణంగి కాలనీలో ఇళ్లు పూర్తయిన చోట రోడ్డు ఇలా.. (అంతర్ చిత్రంలో) గదిలో తాగి పడేసిన మద్యం సీసాలు

ఏలూరు గ్రామీణ మండలం పోణంగిలోని పేదల కాలనీలో వసతులు మృగ్యమయ్యాయి. ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. అక్కడ గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాలనీలకు వెళ్లేందుకు సరైన రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ, నీటి సౌకర్యం లేకపోవడంతో.. ఎలా నివాసం ఉండాలని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఆయా కాలనీల్లోని పూర్తయిన ఇళ్లు మందుబాబులకు అడ్డాగా మారాయి. ఎటుచూసినా తాగి పడేసిన మద్యం సీసాలే దర్శనమిస్తున్నాయి. అధికారులు పరిశీలించి పేదల కాలనీల్లో సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. **- ఈనాడు, ఏలూరు**

(c) eenadu

పోలవరం
•పోలవరం •చింతలపూడి

పారిజాతగిరిలో దీపోత్సవం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం గోకులతిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం దీపోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రతంలో స్వామిని కీర్తిస్తూ.. ఒక్కో అవతారం విశిష్టతను ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు భక్తులకు వివరించారు. అనంతరం స్వామికి ఆవు నెయ్యితో మంగళ హారతులు సమర్పించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ అల్లూరి రామకృష్ణ, వికాస తరంగిణి కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీలకు పారిశుద్ధ్య సామగ్రి సరఫరా

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరు పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణకు వీలుగా సామగ్రిని గురువారం సరఫరా చేశారు. పరింపూడి, బయ్యనగూడెం, కన్నాపురం, రాజవరం, యర్రంపేట, దిప్పకాయలపాడు పంచాయతీలకు సంబంధించి ఒక్కో పంచాయతీకి ఒక ట్రాలీ, నాలుగు రంగుల ప్లాస్టిక్ డబ్బాలను అందజేసినట్లు ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ తెలిపారు.

కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించండి

ఏలూరు అర్బన్, గ్రామీణ- న్యూస్‌టుడే: కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించాలని ఏపీ కోకో రైతుల సంఘ నాయకులు కె.శ్రీనివాస్, సుబ్రహ్మణ్యేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. నగరంలోని తన కార్యాలయంలో ఎంపీ మహేశ్ కుమార్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కోకో పంట పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. విదేశీ కోకో దిగుమతులపై సుంకాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై వీరప్రసాద్ అన్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు బ్లాక్ స్పాట్స్ వద్ద రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రమ్ములను గురువారం పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది యువతే ఉంటున్నారని చెప్పారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు విధిగా శిరస్త్రాణం ధరించాలని..తద్వారా ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని సూచించారు. 'తల్లాడ-దేవరపల్లి' జాతీయ రహదారిపై వేగవరం, తాడువాయి, ఎస్సార్ బంకు కూడలి, కాకర్ల జంక్షన్ తదితర చోట్ల డ్రమ్ములుంచామని ఎస్సై వెల్లడించారు. ఏఎస్సై రాజేంద్ర, సిబ్బంది ఉన్నారు.

శివయ్యా.. కదలరేమయ్యా..!

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏటా వేలేరుపాడు మండలంలోని కట్కూరు గుట్టపై ఉన్న శ్రీఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. పలు జిల్లాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు ఇక్కడున్న పురాతన స్ఫటిక శివలింగాన్ని దర్శించుకోవటానికి వస్తుంటారు. ఏటా భక్తులు అసౌకర్యాల మధ్య శివయ్యను దర్శనం చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. పండగకు నాలుగు రోజుల ముందు అధికారులు వచ్చి హడావుడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో సంవత్సరాలు గడిచినా ఆలయం వద్ద సమస్యలు తీరట్లేదని భక్తులు వాపోతున్నారు. ఆలయం సమీపంలోని గోదావరి ఒడ్డున పుష్కర స్నానాల కోసం 2015 సంవత్సరంలో తెదేపా ప్రభుత్వం మెట్లు ఏర్పాటు చేసింది. ఐదేళ్ల వైకాపా పాలనలో స్నానఘట్టాలను గాలికొదిలేయటంతో నామరూపాలు లేకుండా పోయాయి. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి పడవలపై వచ్చే భక్తులు పంట పొలాల్లో దిగి నడిచి రావాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ పురాతన దేవాలయానికి ఇంతవరకూ మరుగుదొడ్లు కూడా లేవు. ఈ ఆలయ ప్రాంగణంలో గుట్ట నుంచి వచ్చే జల దారను ఒడిసి పట్టే నీటి తొట్టేలు పగుళ్లు తీశాయి. ఆలయ మెట్లు సైతం అధ్వానంగా ఉన్నాయి.

ఆలయం వద్ద మెట్లు పగిలిపోయి ఇలా

ముందుగానే మరమ్మతులు చేపట్టాలి..

రానున్న పుష్కరాల ఏర్పాట్లకు ఇటీవల అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. కట్కూరు వద్ద స్నాన ఘట్టాన్ని ఏర్పాటు చేయాలని గుర్తించారు. శివరాత్రి సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో శివాలయాల వద్ద ఉన్న స్నానఘట్టాల మెట్లు, మరుగుదొడ్ల నిర్మాణాలతోపాటు కొన్ని మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? రాజవరం హిందూ శ్మశానవాటికలో తుప్పలు పెరిగి అంత్యక్రియలు చేపట్టడానికి వీలు లేకుండా ఉంది. - **వి.వి.రమణమూర్తి**

✔ శ్మశానభూముల సర్వేకు సంబంధిత అధికారులకు లేఖ రాస్తాం. - **రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి**

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెంలోని ఇందిరానగర్ కాలనీలో డ్రెయిన్లు వ్యర్థాలతో నిండి మురుగు పారుదలకు వీలులేకుండా ఉన్నాయి. దోమలు బెడద ఎక్కువయ్యింది. - **శ్రీను, జంగారెడ్డిగూడెం**

✔ పూడిక తీయిస్తాం.- **కేవీ రమణ, మున్సిపల్ కమిషనర్**

విద్యార్థులకు రామాయణం పోటీ పరీక్షలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యావికాస సేవా సమితి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలోని విద్యావికాస్ విద్యాసంస్థల్లో రామాయణంపై పోటీ పరీక్షలను గురువారం నిర్వహించారు. వీహెచ్‌పీ ప్రాంత సేవా సభ్యులు బీకే విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో సుమారు 300 మంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.

ఓబీసీ మోర్చా తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా నాగేశ్వరరావు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: భాజపా ఓబీసీ మోర్చా తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడుకు చెందిన మిడతా నాగేశ్వరరావు నియమితులయ్యారు. రామమహేంద్రవరం భాజపా కార్యాలయంలో భాజపా గోదావరి జోనల్ ఇన్‌ఛార్జి వనం బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఇందులో తాను నియామక పత్రం అందుకున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.

రాంపండును సత్కరిస్తున్న సభ్యులు

ఆర్యవైశ్య కల్యాణ మండపం ట్రస్ట్ ఛైర్మన్‌గా బొండాడ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల క్షేత్ర శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపం ట్రస్ట్ ఛైర్మన్‌గా బొండాడ రామమోహనరావు(రాంపండు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నామినేషన్ల ప్రక్రియ గురువారం జరిగింది. ఛైర్మన్ పదవికి రాంపండు నామినేషన్ దాఖలు చేశారు. పోటీగా ఎవరూ రాకపోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జయవరపు శ్రీరామ్మూర్తి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.

పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం కృషి: ఎంపీ

లింగపాలెం (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ అన్నారు. లింగపాలెం మండలం వేములపల్లిలో 'మన పల్లెకి - మన ఎంపీ' కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌తో కలిసి గురువారం ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే ప్రత్యేక కార్యాచరణతో 'మనపల్లెకి - మన ఎంపీ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గ్రామంలో శ్మశానవాటిక, మంచినీటి సమస్యలు, పాసుపుస్తకాలు, పొలాలకు వెళ్లే రోడ్లు, భూముల రీ-సర్వేలో ఇబ్బందులు, పింఛన్లు తదితర సమస్యలను గ్రామస్థులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై స్పందించిన ఎంపీ పలు సమస్యలను అక్కడికక్కడే ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌తో చర్చించారు. అనంతరం పరిష్కారం దిశగా అధికారులను ఆదేశించారు.

వేములపల్లిలో మాట్లాడుతున్న మహేశ్‌కుమార్

సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం

చింతలపూడి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన 'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

మహిళల ఆదాయం పెంచేందుకు కృషి.. మహిళల ఆదాయం పెంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. డ్వాక్రా మహిళలకు 'పెరటి కోళ్ల' పంపిణీ కార్యక్రమం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు వివిధగా రుణాలు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 800 యూనిట్లు డ్వాక్రా మహిళలకు మంజూరయ్యాయని చెప్పారు.

ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఐటీవింగ్ ప్రకటించిన ఉత్తమ కార్యకర్తల అవార్డు జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన నాయుడు శ్రీనివాస్, గెడా సుబ్రహ్మణ్యం, బొబ్బరావిపాలేకుమార్, నంగులూరి జగత్, నిట్టా రాంకుమార్, జవ్వాజి సత్యనారాయణ, యాదగిరి లక్ష్మికి దక్కింది. బుధవారం జంగారెడ్డిగూడెం వచ్చిన ఎంపీ పుట్టామహేశ్ యాదవ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి, ఎమ్మెల్యే రోషన్‌కుమార్ చేతుల మీదుగా పురస్కారాలను అందించారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: యువత, చిన్నారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు సూచించారు. గురుగుమిల్లిలో పాఠశాల, స్థానికుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో దొరమామిడికి చెందిన కె.వెంకటమోహనరావు పాఠశాల వద్ద నిర్మించిన వేదిక, షెడ్డును ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విశ్రాంత ప్రత్యేక ఉప కలెక్టర్ గవరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి రూ.1.56 లక్షలు అందజేత

పోలవరం, న్యూస్‌టుడే: గూటాల గ్రామానికి చెందిన గొర్లె రమణ అనారోగ్యంతో ఇబ్బంది పడటంతో వైద్య సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించిన రూ.1.56 లక్షల చెక్కును గురువారం ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు అందజేశారు. పేద కుటుంబాలకు వైద్యపరంగా ఆదుకోవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

పోలీసుల సహకారంతో క్రికెట్ పోటీలు

పోలవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా యువతను జూదాల పందేల వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరం చేయాలన్న సంకల్పంతో పోలీసుల సహకారంతో పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నాలుగు రోజులు పాటు నిర్వహించే పోటీలను శుక్రవారం ప్రారంభించి మంగళవారంతో ముగిస్తామని ఎస్సై పవన్‌కుమార్ చెప్పారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. తెలంగాణ రాష్ట్రం జగిత్యాలకు చెందిన సప్ప శ్రీనివాసరావు ఈ విరాళాన్ని ఆలయ అధికారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఈవో భద్రాజీ దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, చిత్రపటాన్ని ప్రదానం చేశారు. ఆలయ ఏఈవో నటరాజారావు ఉన్నారు.

వైభవంగా తిరుప్పావై

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ధనుర్మాస సందర్భంగా కొయ్యలగూడెం మదనగోపాలస్వామి ఆలయం వద్ద స్వామివారికి తిరుప్పావై సేవలు వైభవంగా జరుగుతున్నాయి. పంచామృతాలతో అభిషేకం అనంతరం 24వ రోజున గురువారం గోదాదేవి సమేత శ్రీ రంగనాథుడికి 24 మంది మహిళలు ఏకకాలంలో సామూహిక మంగళ హారతులను సమర్పించారు.

రాళ్లు తేలి.. ప్రమాదకరంగా మారి!

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలోని కొయిదా - యడవల్లి గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారి రాళ్లు తేలి కనీసం నడవడానికి వీల్లేకుండా తయారైంది. 30 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన సుమారు 8 కి.మీ. దూరంలోని ఈ రహదారి ఏటా కురుస్తున్న భారీ వర్షాలు, గోదావరి వరదల కారణంగా తారు లేచిపోయి రాళ్లు తేలాయి. దీంతో వాహనచోదకులు, పాదచారులు పడుతూ లేస్తూ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై జంగారెడ్డిగూడెం ఆర్‌అండ్‌బీ డీఈఈ హరికృష్ణ మాట్లాడుతూ.. త్వరలో ప్రతిపాదనలు సిద్ధం చేసి బాగు చేయిస్తామన్నారు.

అయిదేళ్లు గడవక ముందే..

పోలవరం, న్యూస్‌టుడే: దొండపూడి నుంచి పోలవరం మండలం కుంకాల వరకు వేసిన తారు రోడ్డు అయిదేళ్లు గడవకుండానే రాళ్లు తేలింది. సుమారు రూ.3 కోట్లు ఖర్చు చేసి 9 కి.మీ. పొడవునా నిర్మించిన ఈ దారిపై అప్పుడప్పుడూ తిరిగే లారీలు, నిత్యం తిరిగే ఆటోలు, ట్రాక్టర్లు మినహా పెద్దగా రద్దీ లేదు. ఆయనా అప్పుడే కంకర లేచిపోవడంతో రోడ్డు నాణ్యతపై స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పారిశుద్ధ్యం ఇలా.. ఆరోగ్యం ఎలా..?

తాడువాయి (జంగారెడ్డిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. 20 గ్రామ పంచాయతీల్లో సరైన మౌలిక వసతులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మేజర్ పంచాయతీలైన తాడువాయి, లక్కవరం గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. మురుగు కాలువలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో పాటు చెత్త తరలింపులో తీవ్ర జాప్యం నెలకొంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జగనన్న కాలనీ, మసీదు సెంటర్ తదితర ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా మారింది. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లలోని వాడకం నీరు ఖాళీ స్థలాలు, రహదారులపైకి చేరుతోంది. ఆయా కాలనీల్లో అక్కడక్కడా కచ్చా డ్రెయిన్లు ఉన్నా వాటిలో పూడికతీయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఎక్కడికక్కడే మురుగు పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని కాలనీ వాసులు వాపోతున్నారు. పందులు, కుక్కల సంచారం అధికం కావడంతో పాటు దోమల సమస్య వేధిస్తోందని చెబుతున్నారు. లక్కవరంలోని పోలీస్‌స్టేషన్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి, పంగిడిగూడెం రోడ్డు, ఎస్టీ కాలనీ నుంచి బీసీ కాలనీకి వెళ్లే రహదారితోపాటు తదితర ప్రాంతాల్లో చెత్త తరలింపులో జాప్యం జరుగుతోందని చెబుతున్నారు.

అపరిశుభ్రంగా తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి

☛ 'మురుగు కాలువల్లో పూడిక తీయించడంతో పాటు సకాలంలో చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.' అని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.

నూతన వస్త్రాల వితరణ

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామ తెదేపా సీనియర్ నాయకులు కొఠారి దొరబాబు ఆర్థిక సాయంతో సంక్రాంతి పండగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలకు నూతన వస్త్రాలు, చీరలను స్థానిక తెదేపా నాయకులు గురువారం అందించారు.

'ప్రజాక్షేమం కోసమే పోరాటం'

కుక్కునూరు, న్యూస్‌టుడే: తాము చేస్తున్న పోరాటాలు ప్రజల సంక్షేమం కోసమని వైకాపా జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు అన్నారు. గురువారం కుక్కునూరులో జరిగిన ఆ పార్టీ సంస్థాగత సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థాగతంగా పదవులు పొందిన నాయకులు ప్రజల్లోకి వెళ్లి, వారి యోగక్షేమాలు కాంక్షించినపుడే నిజమైన నాయకుడిగా ఎదగగలమన్నారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలను ఎండగట్టడంలో వెనుకడుగు వేయొద్దని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైకాపా జిల్లా ఇన్‌ఛార్జి వంకా రవీంద్ర, పార్లమెంటు ఇన్‌ఛార్జి సునీల్, నియోజకవర్గ బాధ్యుడు తెల్లం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతంలో రహదారులను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం మరింత కృషి చేస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లి నుంచి జంగారెడ్డిగూడెం బైపాస్ వరకు ఉపాధి హామీ పథకం నిధులు రూ.4.50 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో నిర్మించిన తారు రోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే తన పుట్టినరోజును పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం నుంచి రెడ్డిగణపవరం, బుట్టాయగూడెం మీదుగా కొయ్యలగూడెంలో ఏర్పాటు చేసిన వేడుక వేదిక వద్దకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.

ఎమ్మెల్యే బాలరాజు జన్మదిన వేడుకలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదిన వేడుకలు కొయ్యలగూడెంలోని వ్యవసాయ మార్కెటు యార్డు వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కేక్ కోశారు. ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, వత్సవట్ల ధర్మరాజు, మాజీ మంత్రి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఏఎంసీ ఛైర్మన్ పొట్టా రామారావు, మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జాబ్‌మేళా, ముగ్గుల పోటీలను నిర్వహించారు. కొయ్యలగూడెం మండలానికి అంబులెన్స్‌ను అందజేశారు. రేపల్లెవాడ మేధా పాఠశాల వద్ద బాలల మధ్య ఎమ్మెల్యే కేక్ కోశారు.

కొయ్యలగూడెం మండలానికి ఇచ్చిన అంబులెన్సు వద్ద ఎమ్మెల్యే

సత్తిరాజుకు అభ్యుదయ రైతు పురస్కారం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే క్రమంలో గోఆధారిత సేద్యంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న బయ్యనగూడెం గ్రామానికి చెందిన సేంద్రియ రైతు సుంకర సత్తిరాజుకు అభ్యుదయ రైతు పురస్కారం దక్కింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుంటూరు జిల్లా వడ్లమూడిలో విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన రాష్ట్రస్థాయి వ్యవసాయ సదస్సులో ఎంపీ లావు కృష్ణదేవరాయలు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు సత్తిరాజు గురువారం తెలిపారు. గ్రామంలోనే గోఆధారిత సేద్యం చేస్తున్న సత్తిరాజు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యతను రైతులకు వివరిస్తుంటారు. కషాయాలు, ద్రావణాలు, వర్మీ కంపోస్టు తయారీ విధానాలపై జిల్లాలో సుమారు వెయ్యిమంది రైతులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు.

తెదేపా, జనసేనల్లో చేరికలు

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు మండలానికి చెందిన పలువురు వైకాపా నాయకులు గురువారం జరిగిన వేర్వేరు కార్యక్రమాల్లో తెదేపా, జనసేనల్లో చేరారు. కొయ్యలగూడెంలో జరిగిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదిన వేడుకల్లో వేలేరు గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు సర్పా శ్రీహరి దంపతులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఆయన భార్య శ్రీదేవి వైకాపా హయాంలో గాండ్ల/తెలికల కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేశారు. వీరికి ఎమ్మెల్యే బాలరాజు, ఆ పార్టీ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ★ బుట్టాయగూడెంలో జరిగిన తెదేపా కార్యక్రమంలో కుక్కునూరు సహకార సంఘం మాజీ అధ్యక్షులు రావు శ్రీనివాసరావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు ఊటుకురు రాజారావు, గడ్డికొప్పుల సీతయ్యలు ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరుతున్న సర్పా శ్రీహరి దంపతులు

ఎక్సైజ్ దాడులు

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం పతంగులగూడెం, యర్రగుంటపల్లి గ్రామాల్లో దాడులు నిర్వహించి దేశావతు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 50 లీటర్ల బెల్లపు ఊట, 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. నాగిరెడ్డిగూడెంలో దాడులు నిర్వహించి 200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను గుర్తించి అక్కడే ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో ఈఎస్‌టీఎఫ్ పాండు రంగారావు, ఏఈఎస్ అజయ్ కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న యంత్రాల స్వాధీనం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: చెరువులు, కాలువల నుంచి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న రెండు యంత్రాలు, ఆరు ట్రాక్టర్లను గురువారం స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ సత్యసాయిబాబా తెలిపారు.

ఎనిమిది మంది బైండోవర్

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: లింగపాలెం మండలానికి చెందిన ఎనిమిది మంది నాటుసారా నిందితులను తహసీల్దార్ నజీముల్లాషా ఎదుట గురవారం హాజరుపరచగా బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.

కాల్వలోకి దూసుకెళ్లిన కారు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలం రేపల్లెవాడ సుఖాల తూము వద్ద పంట కాల్వలోకి కారు దూసుకెళ్లి బోల్తా పడిన ఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి ఒకరే ఉన్నారు. కాల్వలో నీళ్లు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన వెంటనే సదరు వ్యక్తి స్వల్ప గాయాలతో వెళ్లిపోయినట్లు చెబుతున్నారు.

సందడిగా ముగ్గుల పోటీలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా బయ్యనగూడెం సరిపల్లి మార్గంలోని ఎంవీఆర్ పాఠశాలలో ముగ్గుల పోటీలు గురువారం సందడిగా జరిగాయి. విద్యార్థినులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ముగ్గులు వేశారు. న్యాయనిర్ణేతల పరిశీలన అనంతరం విజేతలను ప్రకటించనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

సంక్రాంతి సంబరాలు

కుక్కునూరు, న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. వేలేరు పాఠశాలలో జరిగిన ఈ వేడుకలకు అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పంకజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థినులు భోగిమంటలు వేసి ఆడిపాడారు. పాఠశాల ఆవరణలో గొబ్బెమ్మలు పెట్టి, వాటి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సంబరాలు జరిపారు. ఆయన విద్యార్థినులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కళాశాల, గ్రంథాలయ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను పరిశీలించారు.

21న జిల్లా స్థాయి రంగోత్సవ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా దూబచర్లలోని డైట్‌లో ఈ నెల 21న ఉమ్మడి జిల్లా స్థాయి రంగోత్సవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యురాలు ఎం.కమలకుమారి తెలిపారు. ప్రభుత్వ, జడ్పీ, పురపాలక, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో 6, 7, 8 తరగతులు చదువుతున్న విద్యార్థులకు చిత్రలేఖనం, చేతిరాత, రంగోలి, నృత్యం, రోల్‌ప్లేలో పోటీలుంటాయని చెప్పారు. ఆయా విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులవుతారన్నారు. వివరాలకు 99123 08303 నంబరును సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాత పట్టిసీమలో దొంగతనం

పోలవరం, న్యూస్‌టుడే: బంధువుల ఇంట్లో పెండ్లికి వెళ్లి తిరిగి రాత్రి వచ్చేసరికి ఇంట్లో బంగారం, వెండి ఎత్తుకుపోయిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పట్టిసీమ గ్రామానికి చెందిన రాపాక శ్రీను కుటుంబ సభ్యులు బుధవారం సాయంత్రం దగ్గరలోని బంధువుల ఇంటి వద్ద జరుగుతున్న వివాహ వేడుకలకు వెళ్లారు. రాత్రి 10 గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం, లోపల బీరువా తాళం పగలకొట్టి దొంగలు పదిన్నర కాసుల బంగారం, పది తులాల వెండి ఎత్తుకుపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. శ్రీను ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ చెప్పారు.

డిగ్రీ పరీక్ష ఫలితాల విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ అటానమస్ కళాశాలలో 2025-26 డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్, తృతీయ సంవత్సరం అయిదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కరస్పాండెంట్ విష్ణుమోహన్ గురువారం విడుదల చేశారు. https://results.sircrreddycollege.ac.in/ వెబ్‌సైట్‌లో ఫలితాలు చూడొచ్చన్నారు. సమాధాన పత్రాల పునఃమూల్యాంకనానికి ఈ నెల 21 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ప్రతి రైతూ ప్రకృతి వ్యవసాయం చేయాలి

మాట్లాడుతున్న ఏవో శివశంకర్

చాట్రాయి, న్యూస్‌టుడే: ప్రతి రైతూ తనకున్న భూమిలో ఆకెరలో ప్రకృతి వ్యవసాయం చేస్తే తన కుటుంబాన్ని ఆరోగ్యంగా చూసుకోవచ్చని, ఇది పది మందికి ఆదర్శంగా నిలుస్తుందని మండల వ్యవసాయ అధికారి బండారి శివశంకర్ సూచించారు. ప్రకృతి వ్యవసాయంతో జాలికి నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ లాభాలను గడించవచ్చన్నారు. ఎన్ఎఫ్ఏ రియాజ్, వీఏఏం వెంకటరత్నం, మండల తెదేపా అధ్యక్షుడు ఇజ్జగాని వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు ముల్గుగలపల్లి సుబ్రహ్మణ్యం, ఆదిమూలం శర్మ, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రూ.13 లక్షలతో మంచినీటి పైపులైను

అమరావతి(కలిదిండి), న్యూస్‌టుడే: తాగునీటి ఎద్దడితో పాలికేళ్లుగా పడుతున్న కష్టాలకు తెరపడనున్నట్లు సర్పంచి పెరుమాళ్ల భోగేశ్వరరావు తెలిపారు. అమరావతి పంచాయతీలో రూ.13 లక్షలతో మంచినీటి పైపులైను పనులు పెద్దలతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. గ్రామంలో రెండు చోట్ల మంచినీటి చెరువులు ఉన్నాయని, వీటిలో ఊరి శివారున ఇటీవల ఐదు ఎకరాలు కొత్తగా తవ్వినట్లు చెప్పారు. దీనికి ట్యాంకు సదుపాయం లేకపోవడంతో వినియోగంలోకి రావడం లేదన్నారు. ఈ కొత్త చెరువు నుంచి పాత చెరువు వద్దనున్న ఓవర్ హెడ్ ట్యాంకు వరకు కిలోమీటరు మేర పైపులైను ఏర్పాటు చేస్తుండంతో తాగునీరు పుష్కలంగా అందుబాటులోకి వస్తుందని వివరించారు. గ్రామ పెద్దలు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు: 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు: 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి: 90594 84862	ముదినేపల్లి: 8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వరహాపట్నం శ్మశాన వాటిక సమీపంలో చెత్త, వ్యర్థాలను డంప్ చేయడంతో తీవ్ర దుర్గంధం వచ్చి స్థానికులు అవస్థలు పడుతున్నారు. దీనిపై గ్రామస్థుడు వెంకటరమణ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో శ్రీవిద్య దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె చెత్త, వ్యర్థాలను పూర్తిగా తొలగింపజేసి సమస్య పరిష్కరించారు.

మంచు దుప్పటి.. పగలే చీకటి

● వేకువజాము ప్రయాణం ప్రమాదకరం

● వేగ నియంత్రణ పాటించాలంటున్న నిపుణులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: శీతాకాలం చలి తీవ్రత కాస్త తగ్గుముఖం పట్టింది.. అదే సమయంలో పొగ మంచు విపరీతంగా కురుస్తోంది. ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉదయం పొగ మంచు దుప్పటి కప్పేస్తోంది. ఉదయం పది గంటలు దాటినా మంచు తెరలు తొలగక పోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఎదురుగా వస్తున్న వాహనం కనిపించక రాత్రి పూట వెళ్లినట్లు హెడ్ లైట్లు వేసుకుని వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొంటోంది. మితిమీరిన వేగం, నిద్ర మత్తు ప్రమాదాలకు కారణమవుతోందని, వాహన దారులు రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

నూజివీడు-విజయవాడ ప్రధాన రహదారిలో ఇలా..

దృశ్యం కనిపించేలా చేస్తాయి..

● చోదకులు తమ వాహనాలకు (సేఫ్ డిస్టెన్స్) దూరం పాటించాలి. ఇలా పాటిస్తే ఒక్కసారిగా బ్రేక్ వేయాల్సి వచ్చినా ప్రమాదం జరగదు.

● వాహన కండిషన్‌తో పాటు ఇంజిన్, టైర్లు, అద్దాలు చూసుకోవాలి.

● మధ్యమధ్యలో విండ్ షీల్డ్ వైపర్‌ను వినియోగిస్తే.. అద్దం శుభ్రమై దృశ్యం సరిగా కనిపిస్తుంది.

● ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి.

● సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలి.

జాగ్రత్తలు తప్పనిసరి..

➤ అత్యవసర సమయంలో మాత్రమే దూర ప్రయాణాలు చేయాలి.

➤ మంచు, పొగ మంచు కురుస్తుంటే వాహనాన్ని పక్కకు తీసుకుని కొద్దిసేపు వేచి ఉండటం మంచిది.

➤ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తే తక్కువ వేగంతో నడపాలి.

➤ వాహనాల హెడ్‌లైట్ల కంటే ఫాగ్ లైట్లు వాడటం మంచిది. ఇవి పొగ మంచులో నుంచి చొచ్చుకు పోయి మెరుగైన కాంతిని ఇస్తాయి.

- కె.ఎస్.ఎం.కృష్ణారావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

రహదారి భద్రతపై అవగాహన అవసరం

మహోత్సవ ఫ్లెక్సీతో ఎంవీఐ కృష్ణవేణి, కిశోర్‌బాబు తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన అవసరమని నూజివీడు ఎంవీఐ టీవీ కృష్ణవేణి తెలిపారు. గురువారం నూజివీడులోని సెయింట్ థామస్ పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రహదారి భద్రత పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, సైన్ బోర్డులను గమనించి రోడ్డును క్రాస్ చేయాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ పెట్టుకోవడం, సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. ఈ విషయాలను మీ తల్లిదండ్రులకు తెలిపి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పాఠశాల బస్సు డ్రైవర్లు మద్యపానానికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. వాహనాల ధ్రువపత్రాలు, పొల్యూషన్ సర్టిఫికెట్, లైసెన్స్ క్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ రెవ.బ్రదర్ కిశోర్ బాబు, స్పెషల్ డైరెక్టర్ జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని శోభనాచలుడి కొండపై ఉన్న దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం పుష్య మాసం బహుళ పంచమి సందర్భంగా పంచామృత, ఫలామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చన, ప్రత్యేక పూజలను అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఈవో సీహెచ్ సాయి పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మాట్లాడుతున్న ఉదయ్‌శంకర్

కైకలూరు, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధిలో విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయ్‌శంకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రిన్సిపల్ వై.శ్రీలత అధ్యక్షతన వైవీఎన్నార్ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ చట్టాలు, రాజ్యాంగ హక్కులను అవగతం చేసుకుని వివేకానందుడి స్ఫూర్తితో సమాజానికి చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇందులో న్యాయవాదులు ఎ.రాంబాబు, దేవరపల్లి శివప్రసాద్, ప్రసన్నకుమార్, వైస్ ప్రిన్సిపల్ అడపా కేదారి, అధ్యాపకులు ఎం.హరిప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసులు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు సంత మార్కెట్ సమీపంలో జాతీయ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కైకలూరు పట్టణ ఎస్సై ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఇసుక, కంకర మిశ్రమాన్ని స్వయంగా తయారు చేసి స్వచ్ఛందంగా గుంతలు పూడ్చారు. ప్రమాదాలకు నిలయంగా మారిన గుంతలను పూడ్చటంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాలతో సీఐ రామకృష్ణ సూచనలతో పట్టణ పరిధిలో ప్రమాదకర గుంతలను గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

లంక దారుల మెరుగుకు చర్యలు: ఎమ్మెల్యే

మూలలంక - పెదలంక రోడ్డుకు భూమిపూజ చేస్తున్న కామినేని

కలిదిండి, న్యూస్‌టుడే : ఉప్పుటేరు లంక గ్రామాల రహదారుల అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. రూ.2 కోట్లతో నిర్మించనున్న మూలలంక - పెదలంక రోడ్డు పనులకు కూటమి నేతలతో కలిసి గురువారం భూమి పూజ చేశారు. నాలుగు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమైనా వైకాపా హయాంలో కనీస మరమ్మతులు చేయించలేదన్నారు. పెదలంక ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి అమరావతి మీదుగా కొండంగి వరకు 3.5 కిలోమీటర్లకు రూ.1.90 కోట్లు, చినపుట్లపూడిలో 2.5 కి.మీ. అప్రోచ్ రోడ్డుకు రూ.1.28 కోట్లు వెచ్చించి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం కొండంగిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించారు. తెదేపా మండలాధ్యక్షుడు పోకల జోగిరాజు, కూటమి నేతలు వల్లభనేని శ్రీనివాసచౌదరి, ముద్దం భోగేశ్వరరావు, అంద్రాజు శ్రీనివాసరావు, బండి లక్ష్మీ తులసీరావు, చిట్టూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పదవులు కాదు..మంచి పనులే శాశ్వతం.. కైకలూరు, న్యూస్‌టుడే: రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు చేసిన మంచి పనులు చరిత్రలో శాశ్వతంగా ఉంటాయని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ అడవి కృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో నాలుగు మండలాల్లో 13 కిలోమీటర్లు సీసీ రోడ్లు వేస్తే.. తాము ఏడాదిన్నరలోనే రూ.33 కోట్ల నిధులతో 40 కిలోమీటర్ల సిమెంటు రోడ్లు వేసినట్లు తెలిపారు. రూ.10.36 కోట్లతో గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధి పరుస్తున్నామని పేర్కొన్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకు ముందు గోపవరం ఎంపీపీ పాఠశాలలో 8వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయాలని సర్పంచి వసంతకుమారి కోరారు. అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాలను పూర్తి చేసేలా పంచాయతీ రాజ్ అధికారులు చొరవ చూపాలని ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, వైస్ ఎంపీపీలు రామకృష్ణ, వెంకట నరస్సమ్మ, ఎంపీడీవో అప్పారావు, సీఐ రామకృష్ణ తెదేపా మండల అధ్యక్షుడు త్రినాథరాజు, డీసీ ఛైర్మన్ కొత్తురి వాసురాజు పలువురు అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రాథమిక సహకార బ్యాంకుల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా సహకరించాలని పీఏసీఎస్ ఉద్యోగులు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌ను కోరారు. మండల వ్యాప్తంగా సహకార బ్యాంకుల సీఈవోలు, ఇతర ఉద్యోగులు గురువారం వరహాపట్నంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. మూడు రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నామన్నారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, వేతన సవరింపు వంటి సమస్యలు విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో పాటు సంబంధిత మంత్రి, అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి

రేవంత్‌కు బహుమతి అందిస్తున్న ప్రిన్సిపల్ ఫా.జోజిబాబు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థి పి.రేవంత్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఫా.జోజిబాబు తెలిపారు. జట్టు కెప్టెన్‌గా ఝార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని అభినందిస్తూ క్రీడా కిట్‌ను అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరచి జట్టును విజయ పథంలో నడపాలని ఆకాంక్షించారు.

సాయిబాబాకు సహస్ర నామార్చన

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు దీపక్ పాండ్యే బాబాకు గణపతి హోమం, సహస్ర నామార్చన, క్షీరాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో బాబాను అలంకరించారు. దీప ధూప నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు, అభిషేకాలు చేశారు. ఛైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు

నేడు ముసునూరులో ప్రజా దర్బార్

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రజా దర్బార్ నిర్వహిస్తారని, మంత్రి పార్థసారథి పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరిస్తారని ఎంపీడీవో ఏసుబాబు, తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు, గ్రామ అధ్యక్షుడు గార్లపాటి నరసింహారావు గురువారం ప్రకటనల్లో తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రూరల్ డీఈఈగా బాలాజీ నాయక్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ నూజివీడు రూరల్ డీఈఈగా జె.బాలాజీ నాయక్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. విజయవాడ హెచ్‌టీ మీటర్స్ విభాగం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎం.పోతురాజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పలువురు ఏఈలు, ఇతర సిబ్బంది డీఈఈని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించాలంటూ వస్తున్న ఒత్తిళ్లు తాళలేక స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్న ఎం.సుబ్బారావు ఆత్మహత్యకు యత్నించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం కార్యాలయానికి వెళ్లని ఆయన మధ్యాహ్నం అన్నవరం రహదారిలో చెరువుల్లో వినియోగించే మందును తాగి ఇంటికి వస్తూ వాంతులు చేసుకున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న వారు ఏమిటని ప్రశ్నించి.. స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి గుడివాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కుటుంబ ఆర్థిక స్థితుల కారణంగా అధిక వడ్డీలకు రుణం తీసుకోగా మండవల్లికి చెందిన మహిళా వ్యాపారి, గురజకు చెందిన పలువురు వెంటనే అప్పు చెల్లించాలని అడుగుతూ, పరువు తీస్తామని బెదిరిస్తున్నారని, అందువల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇక ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు కుదరవు

అనుమతులు తప్పనిసరి

నూజివీడులో రాజీవ్ సర్కిల్ వద్ద అనుమతి లేకుండా ఇలా..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులో ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు పెడతామంటే కుదరదు. ఏ విధమైన అనుమతులు లేకుండా పట్టణ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లకు రుసుములు వసూలు చేస్తారు. పురపాలక సంస్థలకు ఏ విధమైన ఫీజులు చెల్లించకుండా ఏర్పాటు చేస్తే తొలగిస్తారు. కచ్చితంగా ముందుగా పట్టణ ప్రణాళిక విభాగం నుంచి అనుమతి పొంది షరాబు వద్ద నగదు రూపేణా రుసుం చెల్లించాలి. ★ కొత్త ఉత్తర్వుల ప్రకారం అనుమతి పొందిన అనంతరమే హోర్డింగ్‌లు, డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఎలా పడితే అలా .. ప్రమాదకర ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తే నిరభ్యంతరంగా తొలగించే అధికారం పురపాలక సంఘానికి ఉంది.

ప్రచారానికి ఫీజు నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ డిస్‌ప్లే డివైజెస్ 2025 రుసుం పేరుతో గతంలో ఉన్న నిబంధనలు మార్పు చేయడంతో రుసుములు ఎగ్గొట్టడానికి వీలుండదు. ప్రతి మూడేళ్లకు ఒకసారి సంబంధిత ఏజెన్సీలు లైసెన్సులను రెన్యువల్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. లైసెన్సు రుసుం హోర్డింగ్‌కు రూ.4వేలు, ఆటోల్లో ప్రచారానికి రూ.1500, తాత్కాలిక బోర్డు రూ.300, దుకాణాలకు రూ.800, తాత్కాలిక ఏర్పాటుకు రూ.150 చెల్లించాలి.

● సబ్‌కలెక్టరు కార్యాలయం వద్ద, చిన్న గాంధీ బొమ్మ, పెద్దగాంధీ బొమ్మ, రాజీవ్ సర్కిల్, ఆర్ఆర్ పేట తదితర ప్రదేశాల్లో అనుమతి లేకుండానే హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలైతే స్తంభానికి ఒకటి చొప్పున ఉంది.

త్వరలో డిమాండ్ ఫిక్స్ చేస్తాం

త్వరలోనే డిమాండ్ ఫిక్స్ చేసి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. పురపాలక సంఘంలో గతంలో స్వేర్ మీటరుకు రూ.270 నిర్ణయించారు. ప్రస్తుతం వచ్చిన రేట్లను పరిశీలించి ధరలను నిర్ణయిస్తాం.

-కె.వెంకటేశ్వరరావు, టీపీవో, నూజివీడు పురపాలక సంఘం

పోలవరంతో రాష్ట్రం సస్యశ్యామలం

కైకలూరు, న్యూస్‌టుడే: పోలవరం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుండటంతో రాష్ట్రం సస్యశ్యామలం కానుందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం కైకలూరులో మండల పరిషత్తు సమావేశానికి హాజరైన ఆయన పోలవరం ప్రాజెక్టు గురించి పలు అంశాలు ప్రస్తావించారు. 2027 మార్చి నాటికి అందుబాటులోకి రానున్న తరుణంలో రెండు పంటలకు సాగు నీరు సమృద్ధిగా అందడంతో పాటు తాగునీటి సమస్యలు ఉండవన్నారు. మిగులు జలాలను పోలవరం కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతానికి అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమన్నారు. దీంతో కొల్లేరులో నిరంతరం మంచి నీరు నిల్వ ఉండి ఆక్వాసాగు అభివృద్ధికి దోహదపడుతుందని, రైతులు సుభిక్షంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కైకలూరు సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

ఇ.పి.నెం. 01/2024 ఇన్ ఒ.యస్.నెం. 222/2018

బిట్‌విన్:

జయమంగళ వెంకటలక్ష్మి ... డిహెచ్.ఆర్./వాది

మరియు

జల్లూరి రాంబాబు ... జె.డి.ఆర్./ప్రతివాది

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కైకలూరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో ది. 28-01-2026వ తేదీన ఉదయం 10.30 ని॥ల లగాయితూ శ్రీ కోర్టు వేళలలో వేలం వేయబడును. ఆసక్తి గల వారు పాడుకొనవచ్చును. షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రన్స్ లేని నిష్పేచీ ఆస్తి అయివున్నది. వేలం షరతులు శ్రీ కోర్టువారి నుండి తెలుసుకొనవలెను.

షెడ్యూలు: పూర్వం కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, కైకలూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామ పంచాయతీ ఏరియాలోని కొల్లేటికోట గ్రామములోని రి.స.నెం. 90/1రులో పూరా య. 1.69ట్ల లో య. 1.47 ట్లు భూమికి హద్దులు: **తూర్పు:** జల్లూరి పెంటమ్మ గారి భూమి, **దక్షిణం:** జల్లూరి మహంకాళమ్మ గారి భూమి, **పడమర:** ఇరిగేషన్ కెనాల్, **ఉత్తరం:** జల్లూరి సత్తెమ్మ గారి భూమి

డి.హెచ్.ఆర్. విలువ: రూ. 10,00,000/-లు

అమీనా విలువ: రూ. 14,70,000/-లు

కైకలూరు సం/- జి.యు.శంకర్,
తేది. 07-01-2026 పి.పవన్‌కాంత్, CH.శంకరశాస్త్రి
అడ్వకేట్స్, కైకలూరు, ఫోన్: 94903 39161

సహకార ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

నూజివీడు: మద్దతు తెలుపుతున్న చలసాని రామారావు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సహకార సంఘం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని వెంకటరామారావు తెలిపారు. గురువారం నూజివీడు బ్యాంకు ఆవరణలో ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరసన దీక్షకు మద్దతు ప్రకటించారు. ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62కు పెంచాలన్నారు. ఏపీ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కినేని ఆంజనేయప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు జీవో నం.36అమలు చేయాలన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎన్.నరసింహ ఉద్యోగులకు రైతు సంఘం తరఫున మద్దతు తెలిపారు. కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ ఎన్.ప్రభాకర్, సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి కేడీసీసీ బ్యాంక్ వద్ద సహకార సంఘాల సిబ్బంది రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజూ కొనసాగాయి. ఈ దీక్షకు మండవల్లి బ్రాంచి మేనేజరు సత్యనారాయణ, వెంకటరత్నం సంఘీభావాన్ని తెలిపారు.

ఇందులో సీఈవోలు సాంబశివరావు, నరసింహారావు, శ్రీరామ్ శ్రీనివాసరావు, కంచర్ల రాజేశ్, మాధురి, సుబ్బారావు, గుబిలి బాలాజీ పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: తమ డిమాండ్లు పరిష్కరించేవరకు ఆందోళన వీడేది లేదని పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పళ్లెం శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కేడీసీసీ బ్యాంక్ వద్ద గురువారం నిరసన కొనసాగించారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని తొమ్మిది పీఏసీఎస్‌ల ఉద్యోగులు నిర్వహిస్తున్న రిలే దీక్షలు గురువారం కొనసాగాయి. బ్రాంచి చీఫ్ మేనేజరు సీహెచ్ స్వాతి, మేనేజరు సుగుణ, సిబ్బంది వారికి సంఘీభావం తెలిపారు.

రైతుల ఇళ్లకు వెళ్లి పాసు పుస్తకాలు ఇవ్వాలి

ఆర్డీవో అచ్యుత అంబరీశ్

సమీక్షలో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది

కలిదిండి, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వేగవంతంగా జరగాలని, అవసరమైతే రైతుల ఇళ్లకు వెళ్లి వాటిని అందించాలని ఆర్డీవో అచ్యుత అంబరీశ్ రెవెన్యూ అధికారులకు సూచించారు. గుర్వాయిపాలెంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసీల్దారు రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో తొమ్మిది వేల పట్టాదారు పాసు పుస్తకాలకు గాను ఇంకా ఏడు వేలు పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి ఆర్డీవో స్పందిస్తూ కేవలం గ్రామ సభల్లో పంపిణీ చేస్తే సకాలంలో పూర్తి చేయడం సాధ్యం కాదని, పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్న సచివాలయ ఉద్యోగుల సాయం తీసుకోవాలని సూచించారు. రెండ్రోజుల్లో ప్రతి రైతుకూ పాసు పుస్తకం చేరాలని ఆదేశించారు. ఆర్ఐ శ్యామల, వీఆర్వోలు పాల్గొన్నారు.

పనితీరు మెరుగుపర్చుకోవాలి.. చాట్రాయి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు పనితీరు మరింత మెరుగుపర్చుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వద్దని, సమయాన్ని విధిగా పాటించాలని నూజివీడు ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి తెలిపారు. చనుబండ, పర్వతాపురం. నరసింహారావుపాలేల్లో కేంద్రాలను ఆమె గురువారం పరిశీలించారు. చనుబండలో చిన్నారుల బరువును నమోదు తీరుతో పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ముస్తాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. సూపర్‌వైజర్ గాయత్రి పాల్గొన్నారు.

కోడిపందేల నిర్వహణ శిక్షార్హం.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ పేరుతో కోడి పందేలు, జూదాలు నిర్వహించవద్దంటూ గురువారం ఎస్సై వీరభద్రరావు పెదపాలపర్రు, కోడూరులో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. జంతువుల పట్ల క్రూరత్వాన్ని నివారించే చట్టం ప్రకారం కోడి పందేలు నిర్వహించడం శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. మరో పక్క ముదినేపల్లి, పెదపాలపర్రు, పెయ్యేరు, దేవపూడి, బొమ్మినంపాడులో బరులు ఏర్పాటు మాత్రం జోరుగానే సాగుతున్నాయి. ఇనుప కంచెలు, టెంట్లు వంటివి ఏర్పాటు చేస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై వీరభద్రరావు

అవి ఇవి అన్నీ

జూదాలతో భవిత చిత్తు.. కైకలూరు, న్యూస్‌టుడే: యువత కోడి పందేలు, జూద క్రీడల్లో పాల్గొని కేసులు నమోదైతే భవిష్యత్తు నాశనం అవుతుందని కైకలూరు గ్రామీణ ఠాణా ఎస్సై వి.రాంబాబు అన్నారు. జూదాలు వద్దు.. సంప్రదాయ క్రీడల ముద్దు అనే నినాదంతో మండలంలోని భుజబలపట్నంలో గురువారం గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట.. ముసునూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని నూజివీడు ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. గురువారం ముసునూరు మండలం వలసపల్లిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. చెక్కపల్లికి చెందిన తాళం మహేశ్వరావును గతంలో బైండోవర్ చేసినా మళ్లీ నేరానికి పాల్పడినందున అతన్ని తహసీల్దార్ ప్రశాంతి ఎదుట హాజరు పరచగా రూ. 5 వేలు జరిమానా విధించారని తెలిపారు.

ముగ్గుల పోటీలు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా పాఠశాలలో గురువారం నూజివీడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల రంగవల్లులు వేశారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మాడ వెంకటేశ్వరరావు, జిల్లా ఇన్‌ఛార్జి చిన్నం శ్రీనివాసరావు, డైరెక్టర్ అత్తులూరి నళినీ మోహన్, వనిత క్లబ్ జిల్లా నాయకురాలు దార లలిత ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మనిషిని తీర్చిదిద్దే ఆలయం పాఠశాల.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పాఠశాల అనేది కేవలం పాఠాలు నేర్పే స్థలం కాదు.. మనిషిని మానవత్వంతో తీర్చి దిద్దే పవిత్ర ఆలయమని సీబీఎస్ఈ ప్రాంతీయ అధికారి పి.రమేశ్ తెలిపారు. ఇక్కడ మనం క్రమశిక్షణ, నిజాయతీ, పరస్పర గౌరవం, బాధ్యత వంటి విలువలను నేర్చుకుంటామన్నారు. గురువారం సాయంత్రం పీవీ కృష్టారావు మెమోరియల్ కుమార్ ఇంగ్లిష్ మీడియం సీబీఎస్ఈ పాఠశాల అధినేత పిన్నమనేని వెంకట కుమార్ ఆధ్వర్యంలో మొదటి వార్షిక వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథి రమేశ్ మాట్లాడుతూ విజయం మార్కులలో కాదు.. మంచి మనసులో ఉంటుందని తెలిపారు. తెలివితో పాటు సద్గుణాలు ఉన్నప్పుడు విద్య సంపూర్ణమవుతుందన్నారు. ఎంవీఐ ఎస్‌బీ శేఖర్, ఏఎంవీఐ టీవీ కృష్ణవేణి, నాయకులు కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణు, అక్కినేని చందు సీపీఎం రాజు తదితరులు హాజరయ్యారు. విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో అహో అనిపించారు. నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

జ్యోతి వెలిగిస్తున్న రమేశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (దేవదాయ - ధర్మదాయ శాఖ)
గ్రూపు దేవాలయములు - శింగరాయపాలెం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
చేపల చెరువులు లైసెన్సు నిమిత్తం టెండర్ (కం) బహిరంగ వేలం పాట ప్రకటన

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, శింగరాయపాలెం గ్రామంలో గల శ్రీ భావాజీ మఠం చేవూరు, చెన్నూరు గ్రామాలలో సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్న చేపల చెరువులు ఈ క్రింది పేర్కొన్న విధముగా ది. 20-1-2026వ తేదీ మంగళవారం ఉదయం దేవదాయ-ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే ఈ దిగువ షెడ్యూలు ప్రకారం మరియు షరతులకు లోబడి కౌలుకు టెండరు (కం) బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

షెడ్యూలు

వ. నెం.	దేవాలయం పేరు గ్రామము, మండలం, జిల్లా	చెరువులు ఉన్న గ్రామం	రీ.సర్వే నెం.	భూ స్థితి	విస్తీర్ణం య. ట్లు	కౌలు కాలపరిమితి	ధరావతు రూ.	బహిరంగ వేలం నిర్వహించు తేదీ, ప్రదేశం మరియు, సమయం
1	శ్రీ భావాజీ మఠం, శింగరాయపాలెం గ్రామం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా	చెన్నూరు	5/B	చెరువు	9-80	01.04.2026 నుండి 31.3.2029 3 సం॥రములు	50,000/-	ది. 20-1-2026వ తేదీ మంగళవారం ఉదయం గం. 11.00 లకు భావాజీ మఠం దేవస్థానం కార్యాలయం వద్ద
		చేవూరు	152/2	చెరువు	2-70	01.02.2026 నుండి 31.01.2029 3 సం॥రములు	25,000/-	ది. 20-1-2026వ తేదీ మంగళవారం మధ్యాహ్నం గం.12.00లకు భావాజీ మఠం దేవస్థానం కార్యాలయం వద్ద

మిగతా వివరములకు కార్యనిర్వహణాధికారి, శ్రీ భావాజీ మఠం, శింగరాయపాలెం గ్రామం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా నందు లేదా కార్యనిర్వహణాధికారి వారి సెల్ నెంబర్ 94935 14777 కు సంప్రదించగలరు.

శింగరాయపాలెం, ది: 5-1-2026 సం/- ఎ.కొండలరావు, కార్యనిర్వహణాధికారి, సెల్: 99084 50979

(c) eenadu



మూడు రోజులు.. మురిసేలా వేడుకలు

పాల్గొననున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రజలంతా వేడుకలు వీక్షించేందుకు ప్రత్యేక వేదిక, గ్యాలరీలను ఇప్పటికే సిద్ధం చేశారు.

శని, ఆదివారాలు.. గతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రముఖులు, మంత్రులు, సినీ కళాకారులు, దర్శకులు తదితరులు హాజరవుతారు.

క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన ముఖ ద్వారం

ఏర్పాట్ల పరిశీలన

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ గురువారం పాడా కార్యాలయంలో ఉత్సవాల నిర్వహణపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం వేదిక వద్ద ఏర్పాట్లను, ర.భ. అతిథి గృహం నుంచి క్రీడా మైదానం వరకు కాలినడకన ఏర్పాట్లు పరిశీలించారు. డీఆర్వో వెంకటరావు, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి, ర.భ. శాఖ ఎస్ఈ కాంతు, పాడా పీడీ శ్రీనివాసరావు తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి శుక్రవారం రూ.186 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, రూ.26 కోట్ల నిధులతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేస్తారు. కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటారు.

ప్రత్యేక కార్యక్రమాలు..

శుక్రవారం: సంక్రాంతి పేరు చెప్పగానే గుర్తుకొచ్చే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపద గీతాలాపనలు, వీరనాట్యాలు, ఉరుముల నృత్యాలు, తప్పెట గుళ్లు, గరగ నృత్యాలు, బంజారా నృత్యం, డప్పులు, గిరిజన సంప్రదాయ నృత్యరీతిలో థింసా, కూచిపూడి, భరతనాట్యం, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, కోలాటం.

● శనివారం: కేరళ సంప్రదాయ యుద్ధ విద్యల ప్రదర్శనలు, జబర్దస్త్ కళాకారుల ప్రదర్శన.

● ఆదివారం: గ్రామీణ జానపద గీతాలు, సినీ మ్యూజికల్ నైట్, హీరోలు, దర్శకుల సందడి ఉంటుంది.

పర్యటనలో మార్పు

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కాకినాడ జిల్లా పర్యటనలో స్వల్ప మార్పు జరిగింది. గురువారం రాత్రి ఆయన పిఠాపురం చేరుకోవాల్సి ఉండగా అనివార్య కారణాలతో వాయిదా పడింది. శుక్రవారం ఉదయం ఆయన గన్నవరం నుంచి హెలికాప్టర్‌లో కాకినాడ పోలీసు పరేడ్ మైదానానికి వస్తారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 9.45కి పిఠాపురం చేరుకుంటారు. 10వ తేదీన ఉదయం 10 గంటలకు గొల్లప్రోలులో ఇళ్ల స్థలాలు పరిశీలించి, తర్వాత రోడ్డు మార్గంలో కాకినాడ వెళ్తారు.

స్ట్రాంగ్.. ముక్కు

స్ట్రా లాంటి పొడవైన ముక్కున్న ఈ పక్షి పేరు యురేషియన్ కర్ల్యూ. పక్షుల గణన సందర్భంగా ఇటీవల కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలో చిత్తడి నేలలు, సముద్రతీరంలో పర్యటించిన సిబ్బందికి ఇది కనిపించింది. ఏటా సైబీరియా నుంచి శీతాకాలంలో వలస వస్తుంది. చిత్తడి నేలల్లో వానపాములు, నత్తలు, ఇతర కీటకాలను గట్టి ముక్కుతో వేటాడి తింటుంది. రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి 30 రకాల పక్షులు వచ్చినట్లు ఇటీవల సర్వేలో గుర్తించినటుల అటవీశాఖ అధికారులు తెలిపారు. పక్షుల గణన వివరాలు వెల్లడించేందుకు మరో పది రోజులు పడుతుందని వన్యప్రాణి విభాగ శాస్త్రవేత్త డి.మహేష్ తెలిపారు.

– న్యూస్‌టుడే, తాళ్లరేవు

తరుగుతో నొక్కేసి.. బియ్యం బొక్కేసి..

కార్డుకు గరిష్ఠంగా 2 కిలోల వరకు చేతివాటం

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ప్రతి నెలా చౌక దుకాణాల వద్ద పంపిణీ చేస్తున్న బియ్యంలో కొందరు డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. తూనికలు, కొలతల శాఖ చేపట్టిన తనిఖీల్లో ఇది తేటతెల్లమైంది. కార్డుకు కిలో నుంచి రెండు కిలోల వరకు తరుగు పెడుతున్నట్లు గుర్తించారు. గత ఆరునెలల్లో తరుగుకు సంబంధించి 8 కేసులు నమోదు చేయడం గమనార్హం.

● ఇలా దోచేస్తున్నారు.. చౌక దుకాణాల్లో 5, 10 కిలోల సామర్థ్యం ఉన్న డబ్బాలను బియ్యంతో నింపి పక్కన పెడుతున్నారు. డబ్బా బరువే కిలో నుంచి 2 కిలోలు ఉంటోంది. పంపిణీ చేసే క్రమంలో ముందుగా ఖాళీ డబ్బా కాటాలపై పెట్టి, ఆ తర్వాత సరకు నింపాలి. ఇలా చేయకుండా బియ్యంతో కలిపి తూకం వేసి.. వాటి బరువు మేరకు తరుగుకు పాల్పడుతున్నారు.

కాకినాడ గ్రామీణ మండలం స్వామినగర్‌లోని ఒక దుకాణంలో 10 కిలోలకు 9.77 కిలోలు మాత్రమే ఇచ్చిన బియ్యం

రూ.3 కోట్ల వరకు దోపిడీ?

కిలో రేషన్ బియ్యానికి ప్రభుత్వం రూ.46 వెచ్చిస్తోంది. జిల్లాలో 6.36 లక్షల రేషన్‌కార్డులున్నాయి. వీటికి ప్రతినెలా 9,300 టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. నెలకు 600 నుంచి 800 టన్నుల వరకు తూకంలో మోసం చేసి నొక్కేస్తున్నారు. దీని విలువ రూ.3 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

ఇక్కడే ఎక్కువ..

అవకతవకలకు సంబంధించి తూనికలు, కొలతల శాఖ ఎనిమిది కేసులు నమోదు చేయగా, అవన్నీ కాకినాడ అర్బన్, గొల్లప్రోలు, కాకినాడ గ్రామీణ మండలాల్లోనే ఉన్నాయి. అన్ని మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నా తనిఖీలు సరిగా లేకపోవడంతో వెలుగులోకి రావడం లేదు.

ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచే మొదలు

జిల్లాలో ఏడు ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి బియ్యం చౌక దుకాణాలకు తరలిస్తారు. ఆయాచోట్ల వేబ్రిడ్జిలు సక్రమంగా లేవు. తక్కువ తూకంతో డీలర్లకు సరకులిస్తున్నారు. సరకు రవాణాలో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీంతో డీలర్లు కార్డుదారులపై పడుతున్నారు. కాకినాడ అర్బన్ పాయింట్‌లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.

నిఘా ఎక్కడ?

రేషన్ పంపిణీకి సంబంధించి 21 మండలాలకు 8 మంది పౌర సరఫరాల డీటీలు ఉన్నారు. వీరు పర్యవేక్షించడం లేదనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో 1,060 దుకాణాలు ఉండగా.. తూనికలు, కొలతల శాఖ అధికారులు ఏడాదిలో 121 చోట్ల మాత్రమే తనిఖీలు చేశారు. ఇక రెవెన్యూ అధికారులు పట్టించుకోరు. విజిలెన్స్ విభాగం అప్పుడప్పుడు తనిఖీ చేస్తోంది.

ఫిర్యాదు చేస్తే చర్యలు

రేషన్ బియ్యం పంపిణీలో తరుగు ఉన్నట్లు అనుమానం వస్తే 93981 59015 నంబరుకు ఫిర్యాదు చేయాలి. కాటాపై ఖాళీ డబ్బా పెట్టి, తీసిన తర్వాత యంత్రంలో జీరో ఆప్షన్ నొక్కాలని డీలర్లను డిమాండ్ చేయాలి. ప్రతినెలా తనిఖీలను ముమ్మరం చేస్తాం.

- ఎన్.జనార్దనరావు, డిప్యూటీ కంట్రోలర్, తూనికలు, కొలతల శాఖ

నోటీసులిస్తే.. కాసులిస్తారు!

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

ప్రభుత్వ స్థలాలు, కాలువ గట్లు, రోడ్ల చెంతన రూ.కోట్ల విలువైన స్థలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు నోటీసులతో సరిపెడుతున్నారు. నాయకుల అండదండలతో అనుమతుల్లేకుండానే నిర్మాణాలు చేసేస్తున్నారు. దీని వెనుక సొమ్ము చేతులు మారుతున్నాయనే ఆరోపణలున్నాయి. పంచాయతీ, కుడా(కాకినాడ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ) నుంచి నిర్మాణాలు ఆపాలంటూ నోటీసులిచ్చినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జగ్గంపేట మండలం జగనన్న కాలనీ, రాజపూడి ప్రధాన రహదారిని ఆనుకుని షాపుల నిర్మాణాలు సాగుతున్నాయి.

రాజపూడిలో పంచాయతీ అనుమతి లేకుండా నిర్మిస్తున్న దుకాణాలు

ఆదేశాలు బేఖాతరు

మండలంలోని రాజపూడి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఇంటి నెం. 8-97 స్థలంలో అనుమతుల్లేకుండా వాణిజ్య దుకాణాలు నిర్మిస్తున్నారు. పంచాయతీ అనుమతి, ర.భ అధికారుల నుంచి స్థల నిర్ధారణ పత్రం తీసుకోకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణాలను నిలుపుదల చేయాలంటూ ఆ యజమానికి గతేడాది అక్టోబరు 13న, 24న రెండుసార్లు పంచాయతీ నుంచి నోటీసులు ఇచ్చినా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. దీనిపై కుడా అధికారులు 17.10.2025న నోటీసులు జారీ చేశారు. అయినా నిర్మాణాలు కొనసాగిస్తుండడంతో గతేడాది నవంబరు 13న పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ అధికారులు చెబుతున్నారు.

పెద్ద పండగ.. సందడే దండిగా..

సంక్రాంతికి సెలవులు ఇచ్చే ముందుగానే చాలాచోట్ల పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. అప్పుడే పండగ వచ్చేసిందా అనేలా సందడి చేస్తున్నారు. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో అలరిస్తున్నారు. నృత్యాలు, కోలాటాలతో మురిపిస్తున్నారు. గొల్లప్రోలులోని మాధురీ విద్యాలయంలో గురువారం వేడుకల కనుల విందీ చిత్రం.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఆ విద్యాశాఖ అధికారిపై ఎందుకో అంత ప్రేమ..!

ఈనాడు, కాకినాడ: విద్యాశాఖలో ఆ అధికారి రెండుసార్లు సస్పెండ్ అయినా జిల్లా, ప్రాంతీయస్థాయి అధికారులకు ఆయనంటే ఎనలేని అభిమానం. ఇటువంటి వారికి చర్యల తర్వాత దూర ప్రాంతంలో నాన్ ఫోకల్ పోస్టు ఇస్తారు. అతనికి మాత్రం కోనసీమలో ఓ మండలాన్ని అప్పగించారు. ఇదివరకు కాకినాడ జిల్లాలోనే ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్నపుడు సహచర ఉపాధ్యాయినితో అసభ్యంగా ప్రవర్తించి సస్పెండయ్యారు. తర్వాత ఎంఈవోగా కింది ఉపాధ్యాయులపై వేధింపులకు దిగారు. ఇంక్రిమెంట్లు, ఇతర పనుల కోసం డబ్బులు వసూలు చేశారు. ఫిర్యాదుల మేరకు రెండేళ్ల క్రితం సస్పెండ్ చేశారు. తర్వాత ఓ తాఖీదు జారీచేసి ఇటీవల కోనసీమ జిల్లాలో ఎంఈవోగా పోస్టింగ్ ఇచ్చారు. ఇప్పుడు కాకినాడకు సమీప మండలానికి తీసుకువచ్చేందుకు పావులు కదుపుతున్నారు. దీంతో పలువురు విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదుచేసే యోచనలో ఉన్నట్లు తెలిపారు.

మీరు పట్టుకెళితే.. వీరు పట్టుకుంటారు!

పంచాయతీల నిధుల వినియోగంలో అక్రమాలకు చెక్

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

సర్పంచుల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ఆ లోపు పంచాయతీ ఖాతాల్లోని నిధులను ఖాళీ చేసేందుకు కొందరు ఎత్తుగడ వేశారు. ఏదో ఒక పని చేసినట్లు చూపి నిధులను అడ్డగోలుగా డ్రా చేసేందుకు వారు చేస్తోన్న ప్రయత్నాలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. నిధుల వినియోగానికి ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

ఇవీ మార్గదర్శకాలు..

● ఆర్థిక సంఘం నిధుల వ్యయానికి సంబంధించి మండల స్థాయిలో ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షణ చేయాలి. వాటికి సంబంధించిన బిల్లులను పరిశీలించాలి. ● రోజువారీ పంచాయతీల వారీగా చేపట్టిన పనులు, ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. ● నిబంధనలకు విరుద్ధమైన ఖర్చులకు సంబంధించిన బిల్లులను తక్షణమే నిలుపుదల చేయాలి. ● గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులను అనుమతించకూడదు.

గతంలో పైసా లేక...

గత పంచాయతీ ఎన్నికల్లో వైకాపా నాయకులు అధికారాన్ని అడ్డంపెట్టుకుని తెదేపా మద్దతుదారులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. దాంతో 90 శాతం సర్పంచి పదవులు వారే దక్కించుకున్నారు. అయితే ఆ పార్టీ పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా నిధులు కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. ఆర్థిక సంఘం నిధులను విద్యుత్తుబిల్లులు, ఇతర అవసరాలకు మళ్లించేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కల్యాణ్ బాధ్యతలు తీసుకున్నాక పంచాయతీల దశ తిరిగింది. ఆర్థిక సంఘం నిధులను దఫదఫాలుగా పంచాయతీల ఖాతాలకే నేరుగా జమ చేశారు. ఇటీవల కాలంలో కూడా రూ.40 కోట్ల మేర జిల్లాకు విడుదల అయ్యాయి. వీటిపై వైకాపా సర్పంచుల కన్నుపడింది.

నిర్దేశిత పనులకు మాత్రమే

ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించేందుకు, గ్రీన్ అంబాసిడర్ల వేతనాల చెల్లింపులకు, వీధి దీపాల విద్యుత్తు బిల్లులు చెల్లించడానికి వినియోగించాలి. తాగునీటి పథకాల నిర్వహణ ఖర్చులకు, లింకు రోడ్ల నిర్మాణానికి తదితర అంశాలకు సంబంధించిన వాటికి మాత్రమే అనుమతించారు.

నిబంధనా?.. ఉల్లంఘనే

ఈ చలానాలు పడ్డ వాహనదారులు 93వేలు

ఈనాడు, కాకినాడ

● తాళ్లరేవు సమీపంలో ఇటీవల ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు మృతిచెందారు. శిరస్త్రాణం ధరించి ఉంటే వారు ప్రాణాలతో బయటపడేవారన్న అభిప్రాయం వ్యక్తమైంది.

● గతనెలలో గొల్లప్రోలు కూడలి వద్ద చరవాణి మాట్లాడుతూ రోడ్డును దాటేందుకు ఓ ద్విచక్రవాహనదారు ప్రయత్నించాడు. అవతలి రోడ్డుపై వాహనాలను గమనించకుండా వెళ్లడంతో కారు ఢీకొని దుర్మరణం చెందాడు.

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ భాగం వాహనచోదకుల నిర్లక్ష్యమే కనిపిస్తోంది. గతేడాది ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా నియమాలు ఉల్లంఘించినవారు 93వేల మందికి పైనే. వీరిలో సింహభాగం ద్విచక్ర వాహనచోదకులేనని గణాంకాలు చెబుతున్నాయి. శిరస్త్రాణం ధరించకుండా రయ్ మంటూ దూసుకుపోతున్నారు. మద్యం మత్తులోనూ నడిపేస్తున్నారు. మైనర్లు బండి తీయడం సాధారణమైపోయింది. ఈ క్రమంలోనే ప్రమాదాలకు గురవుతూ కుటుంబాల్లో విషాదం నింపుతున్నారు. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పోలీస్, రవాణాశాఖ అధికారులు సూచిస్తున్నారు.

ట్రాఫిక్, రహదారి భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారిపై ఇటు పోలీసులు, అటు రవాణాశాఖ అధికారులు అపరాధ రుసుములు విధిస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా భారీగా ఈ రుసుము పెంచారు. గతేడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు కాకినాడ జిల్లాలో అన్ని రకాల జరిమానా రూ.10.09 కోట్లు. అందులో రూ.1.41 కోట్లు వసూలైంది. మిగతా చలానాలు పెండింగ్‌లో ఉన్నాయి.

రూ.1.41 కోట్లు వసూలు

కాకినాడలో ఓ వాహనదారుడికి శిరస్త్రాణం లేదు.. ఆ పక్కన పిల్లలూ బండి నడిపేస్తున్న వైనం

తనిఖీల సమయంలో బయటపడుతూ..

హెల్మెట్ పెట్టుకోకుండా వెళ్తూ ఎవరూ అడ్డుకోవడం లేదని అనుకుంటున్నారు తప్ప వెనుక నుంచి ట్రాఫిక్ పోలీస్ ఫొటో తీసి చలానా వేస్తున్నారని గమనించడం లేదు. ఎప్పుడైనా రోడ్లపై తనిఖీల సమయంలో ఇటువంటివన్నీ బయటపడి అవాక్కవుతున్నారు. రవాణాశాఖ ఉప కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై కళాశాలల్లో అవగాహన కల్పిస్తున్నామని, ఉల్లంఘించిన వారిపై ఎంత జరిమానా పడుతుందో వివరిస్తున్నామన్నారు.

కేసుల వివరాలిలా..	
మద్యం తాగి వాహనం నడిపినవారు	7,578
శిరస్త్రాణం లేకుండా..	12,369
బండి నడిపిన మైనర్లు	350
అతివేగంతో దూసుకెళ్లిన వారు	10,737
ఈ-చలానాలు	93,853
అపరాధ రుసుము విధింపు	రూ.10,09,66,900
వసూలైన మొత్తం	రూ.1,41,65,990

కోడి @ రూ.3.50 లక్షలు

పెద్దాపురం మండలంలోని ఓ కోళ్లఫారంలో కనిపించిన ఈ కోడి కొక్కిరాయి రకానికి చెందింది. దీని బరువు 5 కిలోలు.. వయస్సు మూడేళ్ల 4 నెలలు. ఇటీవల దీని ధర రూ.3.50 లక్షల వరకు పలికినా యజమాని అమ్మలేదు. పందెం కోళ్లల్లో మేలైన జాతికి చెందినది కావడంతో సంతానోత్పత్తి కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు.

– ఈనాడు, కాకినాడ



రేస్.. రయ్ రయ్

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో గురువారం ప్రోకార్ట్ రేసింగ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. మన రాష్ట్రంతో పాటు, వివిధ రాష్ట్రాలకు చెందిన కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో పోటీపడ్డారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

- న్యూస్‌టుడే, గండేపల్లి

ఇంకా భయపెడుతూనే..

కొనసాగుతున్న బ్లోఅవుట్ నియంత్రణ చర్యలు

న్యూస్‌టుడే, మలికిపురం, మామిడికుదురు

మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి-5 ఓఎన్‌జీసీ బావిలో జరిగిన బ్లోఅవుట్ పీడన స్థాయి తగ్గినా ఇంకా చెలరేగుతున్న మంటలు స్థానిక గ్రామాల ప్రజలను భయపెడుతూనే ఉన్నాయి. నాలుగో రోజు గురువారం కూడా డ్రిల్లింగ్ సైటులో కాలిన సామగ్రి, ఇతర పరికరాలను బయటకు తరలించే ప్రక్రియ కొనసాగింది. కాలిపోయిన డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిగ్ శకలాలను భారీ క్రేన్ సాయంతో దూరంగా తొలగించారు. దాని చుట్టూ శీతలీకరణ కోసం నీటిని ఏకబిగిన విరజిమ్మే పనులు జరుగుతూనే ఉన్నాయి. ఆవరణంతా పూర్తిస్థాయిలో చక్కదిద్దాక మంటల నియంత్రణ చర్యలకు ఉపక్రమించేందుకు ఓఎన్జీసీ నిపుణుల బృందం సన్నద్ధమవుతోంది.

పీడన స్థాయికి అనుగుణంగా..

బావి నుంచి రోజుకు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మేర గ్యాస్ బయటకు పోవడం వల్ల ప్రభావం 80 శాతం తగ్గిపోవడంతో దానిని పూర్తిగా నివారించేందుకు అంతా అనుకూలంగా ఉందని సంబంధిత నిపుణులు చెబుతున్నారు. కాలిపోయిన సామగ్రిని తొలగించడానికే ఎక్కువ

కాలిపోయి కుప్పకూలిన రిగ్గు పక్కకు తొలగింపు

సమయం పడుతుందని, అది అయ్యాకే అసలైన కార్యాచరణ మొదలవుతుందని చెబుతున్నారు. నేషనల్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ ప్రతినిధి శ్రీహరి, ఇతర నిపుణులు అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. బావి ముఖద్వారం వద్ద పరిస్థితి స్పష్టమయ్యాక తొలి చర్యల్లో భాగంగా అధిక ఒత్తిడితో మడ్ పంపింగ్‌తో నియంత్రణ చేసేందుకు చర్యలు చేపట్టే ఆలోచనలో ఉన్నారు. రెండో దశలో కటింగ్ ఆపరేషన్‌కు సంబంధించి నరసాపురంలో సిద్ధం చేయిస్తున్న ప్రత్యేక పరికరాన్ని ఇక్కడికి తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

గ్రామాల్లో సాధారణ పరిస్థితులు

బాధిత కుటుంబాలు ఇళ్లకు చేరుకోవడంతో క్రమేణా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రతి కుటుంబానికి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని, ప్రభావం పడిన అన్ని కుటుంబాలను నమోదు చేయాలన్న డిమాండ్‌తో స్థానికులు నిరసనకు దిగారు. ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెంలోని వసంతకాలనీలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించడానికి చేపట్టిన సర్వేను ప్రస్తుతం నిలిపివేసినట్లు మలికిపురం తహసీల్దార్ టి.శ్రీనివాసరావు చెప్పారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం

రాజమహేంద్రవరం (వి.ఎల్.పురం), తుని పట్టణం, న్యూస్‌టుడే: పూరి నుంచి తిరుపతి వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలులో గురువారం స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే మంటలను ఆర్పేయడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రయాణికులు, రైల్వే అధికారుల వివరాల ప్రకారం.. ఉదయం 5 గంటలకు రైలు కాకినాడ జిల్లా తుని దాటి హంసపాడు సమీపం నుంచి వెళ్తోంది. ఆ సమయంలో బీ-5 ఏసీ బోగీ ద్వారం నుంచి పొగ రావడాన్ని ప్రయాణికుడు ఆర్.వెంకట్రావు గమనించారు. దుప్పట్లు అంటుకోవడంతో మంటలు లేచాయని గుర్తించి, ఆర్పేందుకు యత్నించారు. మరుగుదొడ్లలో నీళ్లు రాకపోవడంతో సిబ్బందిని, తోటి ప్రయాణికులను అప్రమత్తం చేశారు. చివరికి అందరూ కలిసి దుప్పట్లు తొలగించి, అగ్నిమాపక పరికరంతో మంటలను ఆర్పారు. ఉదయం 8.16 గంటలకు రైలు రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ చేరుకున్నాక అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయించారు. కాలిన దుప్పట్లు, ఇతర నమూనాలు సేకరించారు. తనిఖీల వల్ల రైలును గంటన్నరపాటు నిలివేశారు. కాల్చి పడేసిన సిగరెట్ లేదా బీడీ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ప్రమాదం జరిగినప్పుడు బోగీలో 50 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఫోరెన్సిక్‌కు పంపేందుకు సేకరించిన కాలిన దుప్పట్లు, ఇతర నమూనాలు



(c) eenadu

ప్రముఖులకు ప్రత్యేక వైద్యం

వీఐపీలకు వైద్య సేవలు అందించేందుకు సీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో అన్ని వసతులతో ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని జిల్లా వైద్యాధికారి నరసింహనాయక్ తెలిపారు. గొల్లప్రోలులోని యూపీహెచ్‌సీని గురువారం ఆయన తనిఖీ చేశారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో సమీక్షించారు. ఈ నెల 9, 10వ తేదీల్లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జిల్లా పర్యటన నేపథ్యంలో ఈ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పిఠాపురంలోని కార్తికేయ సూపర్‌స్పెషాలిటీ, కాకినాడలోని అపోలో ఆసుపత్రుల్లోనూ ఏర్పాట్లు చేశామన్నారు. పవన్‌కల్యాణ్ కాన్వాయ్‌లో ప్రత్యేక వాహనం వైద్యసేవలకు ఉంటుందన్నారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఫలాల విందు.. పుష్పాల కనువిందు

యానంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహిస్తున్న 24వ ఫల, పుష్ప ప్రదర్శనను తిలకించేందుకు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు గురువారం అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు తెలిపారు. ప్రత్యేకంగా తీర్చిద్దిన పూల ఏర్పాట్ల వద్ద సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. సందర్శకుల్ని అదుపుచేయడానికి ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో సీఐ షణ్ముగసుందరం, ఎస్సైలు పునీత్‌రాజ్, సుబ్బరాజు బృందం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫల, పుష్ప ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. 15 విభాగాల్లో పోటీ పడిన మెట్టకూరు వార్డు నివాసి సమ్మె వీరవెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులకు 11 బహుమతులు లభించాయి. - న్యూస్‌టుడే, యానాం

ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థినులు

విద్యుత్తు కాంతుల్లో ఫల, పుష్ప ప్రదర్శన (డ్రోన్ చిత్రం)

పల్లె పాలన.. ప్రత్యక్ష పరిచయం

క్షేత్ర స్థాయి పర్యటనలను పంచాయతీ రాజ్ అధికారులు సద్వినియోగం చేసుకుని శాఖాపరంగా ప్రజలకు మెరుగైన సేవలందించాలని సామర్లకోటలోని ఈటీసీ ప్రిన్సిపల్ ప్రసాదరావు అన్నారు. ఇక్కడి కేంద్రంలో తర్ఫీదు పొందుతున్న 12 జిల్లాల డిప్యూటీ ఎంపీడీవోలు, పరిపాలన అధికారుల బృందాన్ని గురువారం స్థానిక వేట్లపాలెం, జి.రాగంపేట, కొవ్వాడ, రామవరం పంచాయతీలకు తీసుకువెళ్లి పరిపాలన తీరును పరిచయం చేశారు. ఉప ప్రిన్సిపల్ రమణ, డీడీవో శర్మ, ఎంపీడీవోలు శేషుబాబు, సుశీల పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సామర్లకోట

ఓవరాల్ ఛాంపియన్‌గా మహారాష్ట్ర జట్టుకు నగదు, ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

ప్రో-కార్ట్ రేసింగ్ విజేత పీవీపీఐటీ కళాశాల

గండేపల్లి, న్యూస్‌టుడే: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన ప్రో-కార్ట్ రేసింగ్ పోటీల్లో మహారాష్ట్రకు చెందిన పీవీపీఐటీ కళాశాల విజేతగా నిలిచింది. ఆదిత్య డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రో-కార్ట్ రేసింగ్ సీజన్-6లో 14 జట్లు పాల్గొన్నాయి. విజేతగా నిలిచిన పీవీపీఐటీ కళాశాల విద్యార్థులకు రూ.80 వేల నగదు, ట్రోఫీని అందజేసినట్లు తెలిపారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విశాఖపట్నం రఘు ఇంజినీరింగ్ కళాశాల జట్టుకు రూ.5 వేల నగదు, ట్రోఫీని అందజేశారు. బ్రేక్, ఇంజిన్, డిజైన్ స్పీడ్ తదితర విభాగాల్లో నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

రేసింగ్‌లో తలపడుతున్న విద్యార్థులు

మాట్లాడుతున్న సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వి.రమణారావు

విశ్రాంత రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: విశ్రాంత రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. సంఘ కాకినాడ బ్రాంచి సర్వసభ్య సమావేశాన్ని గురువారం రైల్వే కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంఘ విజయవాడ డివిజనల్ కార్యదర్శి జీవన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ 8వ పీఆర్సీని అందరు పెన్షనర్లకు వర్తింపజేయాలన్నారు. సంఘ కాకినాడ బ్రాంచి వ్యవస్థాపకుడు కె.వి.రమణారావు మాట్లాడుతూ ఫిక్స్‌డ్ మెడికల్ అలవెన్స్‌ను రూ.1000 నుంచి రూ.3000కు పెంచాలని కోరారు. జిలానీ పాషా, జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు బుద్ధరాజు సత్యనారాయణరాజు, ఏ.కామేశ్వరరావు, బి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

కళాత్మకం.. వైవిధ్యం

• వస్త్రాలపై రంగుల మేళవింపు

న్యూస్‌టుడే, మామిడికుదురు

నేత పనిలో అధునాతన యంత్రాలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా చేతితో రూపొందించిన ఉత్పత్తులు ఇప్పటికీ వన్నె తగ్గకుండా కళకళలాడుతూ, వైవిధ్యంగా ఆకట్టుకుంటున్నాయి. ఒకే నూలుపై విభిన్నమైన రంగులు అద్దే టై అండ్ డై(ముడులు వేసి రంగులు వేయడం) విధానాన్ని చేనేతకారులు తమ నైపుణ్యంతో మరింత సొబగులద్దుతూ ఈ తరం వారు మెచ్చే రీతిలో రూపొందిస్తున్నారు. పలు రకాల చీరలు, పంజాబీ డ్రెస్‌లు, చేతి మణికట్టుకు కట్టుకునే రంగురంగుల తాళ్లు తయారీలో మామిడికుదురు మండలం అప్పనపల్లికి చెందిన పలువురు చేనేతకారులు తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ తరహా రంగుల అద్దకం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇక్కడే ఉండడం విశేషం.

రంగులు అద్దిన నూలుకు ఉన్న ముడులు తొలగిస్తున్న నేత కార్మికులు

తెల్లని నూలుకు.. రంగుల కళ

వివిధ చీరల అంచులు, పవిట చెంగులు, పలు రకాల దుస్తులకు ఉపయోగించేందుకుగాను తెల్లని నూలు పోగులను పలు దశల్లో శుభ్రం చేసి నాణ్యంగా తయారయ్యాక వాటికి రంగుల మేళవింపు చేస్తారు. ఎంపిక చేసిన ఒక రంగును అద్దాల్సిన భాగాన్ని వదిలి మిగతా అన్నింటినీ రబ్బర్‌తో గట్టిగా కట్టి ముడులు వేస్తారు. వాటిని నిర్దేశించిన రంగులో ముంచి ఆరబెట్టాక అక్కడ రబ్బర్లు కట్టి మరో భాగానికి ఉన్న ముడులను తొలగించి వేరొక రంగులో ముంచి ఆరబెడతారు. ఇలా అనుకున్న రంగులన్నీ వాటికి అద్దాక కట్టలుగా కట్టి ఉభయగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు చెన్నై, నెల్లూరు, చీరాల, పెడన, బుచ్చిరెడ్డి పాలెం, వెంకటగిరి తదితర చేనేత సొసైటీలకు పంపిస్తారు. వీటిలో కొన్ని రంగు తాళ్లను రాష్ట్రంలోని పలు ఆలయాల వద్ద భక్తులు చేతికి కట్టుకునే విధంగా తయారు చేసి పంపిస్తున్నారు.

రంగులు అద్దిన నూలుతో తయారైన చీరలు

ఒడిశా కళ.. ఇక్కడ భళా

ఒడిశాకు చెందిన ఈ కళను గతంలో అప్పనపల్లికి చెందిన పిచ్చుక పోలేశ్వరరావు నేర్చుకుని స్థానికంగా పలువురుకి శిక్షణ ఇవ్వడంతో క్రమేణా దాదాపు 125 కుటుంబాల వరకు విస్తరించింది. ఆయా కుటుంబాల్లో ఎక్కువ మంది మహిళలు కూడా ఇందులో శ్రమిస్తున్నారు. రంగుల అద్దకం కాయకష్టంతో కూడుకున్నది కావడం వల్ల ఇబ్బందిగా ఉన్నా, ఈ తరహా రంగుల నూలుకు మంచి డిమాండ్ ఉందని స్థానికుడు పిచ్చుక శివనాగసత్యనారాయణ తెలిపారు. ప్రతి కుటుంబం రోజుకు రూ.400 వరకు ఆదాయం పొందుతోందని, ఇక్కడి నుంచి ప్రతి నెలా రూ.10 లక్షల వరకు రంగులు అద్దిన నూలు ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నామన్నారు. ఇక్కడి పరిశ్రమకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్నివిధాల ప్రోత్సహించాలని చేనేతకారులు కోరుతున్నారు.

ఏలేశ్వరంలో 112 కోడి కత్తులు స్వాధీనం

ఏలేశ్వరం: ఏలేశ్వరంలో గురువారం నిర్వహించిన తనిఖీల్లో 112 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నామన్నామని సీఐ సూర్యఅప్పారావు తెలిపారు. సంమింగి రాంబాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. [illegible] ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో జూదం నిర్వహణ సమాచారం ఉంటే 112 నంబరు, సీఐ 9440796590, ఎస్సై 9440904835 నంబర్లకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

సంక్రాంతికి తండ్రి పిలవలేదని కుమార్తె బలవన్మరణ యత్నం

• చికిత్సపొందుతూ మృతి.. సెల్‌ఫోన్ ఇవ్వొద్దన్న సలహా కూడా కారణం

కరప, న్యూస్‌టుడే: గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత చికిత్సపొందుతూ మృతి చెందినట్లు కరప ఎస్సై సునీత తెలిపారు. ఆమె వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లాలోని కరప మండలం కొంగోడుకు చెందిన సుమిత్రాదేవి(25)కు శ్రీనివాసరావుతో ఆరున్నరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు సంతానం. మూడు వారాల క్రితం సుమిత్రాదేవి తండ్రి కె.గంగాధర్‌కు చెందిన భీమారావు తన అల్లుడు శ్రీనివాసరావుకు ఫోన్‌చేసి బయట పరిస్థితులు బాలేవని, తన కూతురు, పిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వవద్దని చెప్పారు. దాంతో అతను భార్య నుంచి ఫోన్ తీసుకోగా సుమిత్రాదేవి తన తండ్రి భీమారావుతో మాట్లాడడం మానేసింది. ఈ నెల 4న కొంగోడు వచ్చిన భీమారావు కూతురు ఎలాగూ తనతో మాట్లాడటం లేదని, అల్లుడు శ్రీనివాసరావును సంక్రాంతి పండగకు రమ్మని పిలిచి వెళ్లిపోయారు. తండ్రి తనను పండగకు పిలవలేదని మనస్తాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. వెంటనే కాకినాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్సపొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీత తెలిపారు.

రెండేళ్లలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తిచేస్తాం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత నీటిని అందించడానికి ప్రారంభించిన అమరజీవి జలధార (వాటర్ గ్రిడ్) ప్రాజెక్టు రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యశాఖ(ఆర్‌డబ్ల్యూఎస్) ఇంజినీర్ ఇన్ చీఫ్ గాయత్రిదేవి తెలిపారు. పనుల పురోగతిపై గురువారం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు సమావేశమందిరంలో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు, ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు, నీటి పరీక్ష ప్రయోగశాలల సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ● ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ పనులు చేపట్టే ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కాకినాడ జిల్లాకు తాగునీటి సరఫరా కోసం ధవళేశ్వరం బోట్ ఆఫీసు వద్ద ఇంటేక్‌వెల్, అక్కడి అగ్రహారం రోడ్డు వద్ద నిర్మిస్తున్న హెడ్ వర్క్స్ పనులపై ఆరా తీశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు తాగునీటి సరఫరాకు నిడదవోలు బంగారమ్మపేట ఘాట్ వద్ద నిర్మించే ఇంటేక్‌వెల్‌తోపాటు కొవ్వూరు మండలం మద్దూరు వద్ద చేపడుతున్న హెడ్‌వర్క్స్, కోనసీమ జిల్లాకు నీటి సరఫరాకు బొబ్బర్లంక-పిచ్చుకల్లంక వద్ద ఏర్పాటు చేయనున్న ఇంటేక్‌వెల్, ఆత్రేయపురం మండలం వసంతవాడ గ్రామంలోని హెడ్‌వర్క్స్‌ను పరిశీలించారు. ఎస్ఈలు విజయలాజరస్ (ఈఎస్‌సీ కార్యాలయం, విజయవాడ), బి.వి.గిరి(రాజమహేంద్రవరం), అబ్దుల్ మతీన్(కాకినాడ), ఈఈ రాజన్ (అమలాపురం), నాలుగు జిల్లాల డీఈఈలు, ఏఈఈలు, మేఘా ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేఖాచిత్రాన్ని పరిశీలిస్తున్న ఉన్నతాధికారిణి గాయత్రిదేవి

రహదారి భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: రహదారి భద్రత.. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడమే ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని రవాణా శాఖ ఉప కమిషనర్ కె.శ్రీధర్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో, ఐటీఐ ట్రాక్ వద్ద గురువారం విద్యార్థులకు, బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీటీసీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స విధానాలు, బాధితులకు సహాయం చేసే వారిని చట్టపరంగా ఎలా రక్షిస్తారో వివరించారు. విద్యార్థులు రహదారి భద్రతకు సంబంధించిన ప్ల కార్డులు ప్రదర్శించారు. మెడికోవర్ ఆసుపత్రి విభాగాధిపతి డా.జయప్రకాష్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎం.హరినాథ్‌రెడ్డి, ఎన్.సబిత, ఏఎంవీఐలు గౌరీశంకర్, డి.కాశీవిశ్వేశ్వరరావు, రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప రవాణా కమిషనర్ శ్రీధర్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటారుకు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన [illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 12.02.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేదీ: 11.02.2026, సాయంత్రం 6.00 గం.ల లోపు

క్ర.సం.	ఋణగ్రహీత / హామీదారులు	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి
1	[illegible]	ప్రాపర్టీ ఐడి: 400087363670 : [illegible]	రూ. 63.25 లక్షలు	రూ. 6.33 లక్షలు
		ప్రాపర్టీ ఐడి: 400087363670 : [illegible]	రూ. 63.05 లక్షలు	రూ. 6.31 లక్షలు
		ప్రాపర్టీ ఐడి: 400087363670 : [illegible]	రూ. 62.70 లక్షలు	రూ. 6.27 లక్షలు
		ప్రాపర్టీ ఐడి: 400087363670 : [illegible]	రూ. 62.63 లక్షలు	రూ. 6.27 లక్షలు
2	[illegible]	[illegible]	రూ. 78.54 లక్షలు	రూ. 7.86 లక్షలు

ఆస్తి తనిఖీ తేదీ & సమయం: 05.02.2026, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥4.00 గం.ల వరకు.
[illegible] https://baanknet.com [illegible]
ఫోన్: 8332956773, 7095199455.
హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
తేదీ: 05.01.2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సత్యదేవా.. కనవా..!

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం వ్రత పురోహితులకు చెల్లించే పారితోషికం పక్కదారి పట్టింది. అధికారులు చేయాల్సిన పని ఓ పురోహితుడికి అప్పగించడం.. దాన్ని అవకాశంగా తీసుకుని ఎంతో కాలంగా సొమ్ము దారి మళ్లించినా పసిగట్టలేకపోయారు. పారిశుద్ధ్య కార్మికులకు భవిష్యనిధి (ఈపీఎఫ్) చెల్లింపులో గుత్తేదారు గతంలో మోసానికి పాల్పడ్డాడు. ఇలా అన్నవరంలో పలు లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. గత ఈవో హయాంలో ఆలయంలో పరిస్థితులు గాడితప్పాయి.

పకడ్బందీ ఆడిట్ ఉందా..!

దేవస్థానం నికర ఆదాయంలో 1.5 శాతం ఆడిట్ రుసుము కింద ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ఆలయంలో విభాగాల లెక్కలు తనిఖీ చేసి, ఖాతాలు పరిశీలించి, ఆర్థిక లావాదేవీలను స్వతంత్రంగా పరిశీలించి కచ్చితత్వాన్ని నిర్ధారించాలి. లెక్కల పరిశీలన సక్రమంగా జరగకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని విభాగాల్లో అధికారులు కిందస్థాయి సిబ్బందిపై ఆధారపడుతుండటంతో డొల్లతనం బయటపడింది. కొందరు ఏళ్లుగా ఆ సీట్లలోనే కొనసాగుతున్నారు. అన్నదాన విభాగంలో లెక్కలన్నీ చూసే ఓ ఆపరేటర్ ఏళ్లుగా అదే విభాగంలో కొనసాగుతున్నారు. సీఆర్వోలో ఓ కిందస్థాయి ఉద్యోగిని విభాగం మార్చినా కొద్దిరోజుల్లోనే మళ్లీ అదే విభాగానికి వచ్చేశారు. భూతాది, ఇతర విభాగాల్లోనూ ఇదే పరిస్థితి. దర్శనాలు, వ్రతాలు, ఇతర సేవల టికెట్లు సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా, స్కానింగ్ జరుగుతుందా లేదా అనే పర్యవేక్షణ సరిగ్గా లేదు. కొద్ది నెలల కిందటి వరకు అన్ని విభాగాల కంప్యూటర్ల పర్యవేక్షణ చేస్తూ ఓ పొరుగు సేవల ఉద్యోగి హవా కొనసాగించారు. గతంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఓ ప్రైవేటు వ్యక్తి చేతిలోకి వెళ్లింది. సరకుల స్టోర్స్ నుంచి వినియోగం వరకు పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలి. 15 కిలోల బరువు ఉన్న మూడు నెయ్యి డబ్బాలను ఇద్దరు వైదిక ఉద్యోగులు పక్కదారి పట్టిస్తుండగా గతంలో దొరికారు. నిబంధనల ప్రకారం అంతర్గత బదిలీలు జరగట్లేదు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పన విషయంలో అసంతృప్తి శాతం ఎక్కువే.

ఆప్కాఫ్ వైస్ ఛైర్మన్‌గా రంగారావు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కాకినాడకు చెందిన బలసాడి రంగారావు ఎన్నికయ్యారు. బుధవారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఎన్నుకున్నారు. రంగారావు గత 25 ఏళ్లుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్యకార సహకార సంఘ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం కాకినాడలో మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, అభ్యున్నతికి పాటుపడతానన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. ఆయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669

HEALTH & CARE
మా పేషెంట్లకు గమనిక
డిసెంబర్ 2020 వరకు ఉన్న రోగి రికార్డులను మా కార్యాలయం నుండి తొలగిస్తున్నాము. మా రోగులలో ఎవరికైనా అవి అవసరమైతే దయచేసి 09-02-2026 నాటికి మీ ఐపీ రిజిస్ట్రేషన్ నంబర్ మరియు గుర్తింపు రుజువుతో మమ్మల్ని సంప్రదించండి.
సాయిసుధ హాస్పిటల్
జవహర్ వీధి, సాలిపేట, కాకినాడ
ఫోన్ : 0884-2361155, 2376634, 35
సెల్ : 95533 18888
saisudhahospital@gmail.com

AYURVEDIC
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
పెద్దాపురం—జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470

PLOT FOR SALE
GENERAL
అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్కీను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్. 9248322545

TO LET
COMMERCIAL
కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్-9959538568, 9666430366

JOBS
Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact: 82472 55119

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్ర: 9866143740

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 8099191919

ఒమేగా హాస్పిటల్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

మంచి అవకాశం. 100% జెన్యూన్, న్యూగా స్టార్ట్ చేయబడిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్‌చేస్తూ వీక్లీ 5K to 10K. Q: ఇంటర్/ డిగ్రీ. ✆ 63025 23677

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ: 15000/- 9440396004, 9492433897

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబందీ లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES
HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Kakinada
12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001
Murali Krishna 9030411112
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై॥ అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాట- 26, 26, వంకాయలు- 24, 34, 38, బెండకాయలు- 56, పచ్చిమిర్చి- 40, 44, 50, కాకరకాయ- 50, బీర- 25, 50, క్యాప్సికమ్- 25, 30, క్యాబేజీ- 20, క్యారెట్- 30, దొండకాయలు- 44, బంగాళాదుంపలు- 20, 24, ఉల్లి- 25, 32, దోసకాయలు- 36, చిక్కుడు- 18, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 26, కీరదోస- 30, బీన్స్- 60, అల్లం- 68, క్యాలీఫ్లవర్- 64 బొబ్బర్లు- 20, బీరకాయలు- 38, ఒకటి పొట్లకాయ ఆనపకాయ- 30, 35, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 7, మునగకాడ- 12, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 18, 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్స్- ది రాజాసాబ్, దేవి మల్టీప్లెక్స్ 4స్క్రీన్స్- ది రాజాసాబ్, లక్ష్మి- ది రాజాసాబ్, సత్యగౌరి- ది రాజాసాబ్, తిరుమల- ది రాజాసాబ్, సీఅండ్ సీ 1- ది రాజాసాబ్, సీఅండ్‌సీ 2- ది రాజాసాబ్, శ్రీప్రియ - ది రాజాసాబ్, పద్మప్రియ- ది రాజాసాబ్, సూర్య1(వాకలపూడి) - ది రాజాసాబ్, సూర్య 2- ది రాజాసాబ్.

వేతనాలు తక్షణమే చెల్లించాలి

గాంధీనగర్: నగరపాలక సంస్థ పరిధిలోని పార్కుల్లో పనిచేస్తున్న కూలీలకు వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని గాంధీనగర్, రాజాట్యాంకు పార్కులోని కార్మికులతో ఆయన మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ. 10 - మ. 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 16210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

ప్రమాదాన్ని తప్పించారు

స్పందనకు సలాం

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ గోడారిగుంటలోని ఓ వీధిలో విద్యుత్తు స్తంభం నుంచి ఓ భవనానికి వేసిన విద్యుత్తు తీగ రహదారి కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉంది. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించి తీగను సరిచేశారు.

పారిశుద్ధ్యం.. అధ్వానం

మసీదుసెంటర్: కాకినాడ 36వ వార్డులోని జీజీహెచ్ వెనుక అవసరాలవారి వీధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఈ ప్రాంతం జీజీహెచ్ వెనుక భాగంలో ఉండటంతో మార్చురీ నుంచి కాలువలోకి చేరుతున్నాయి. దాంతో బ్యాక్టీరియా చేరి, దుర్వాసన వ్యాప్తిచెందుతూ స్థానికులు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఆ వీధిలో పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టిసారించాలని 36వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి నల్లూరి శ్రీనివాస్, తదితరులు గురువారం కాకినాడ మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు.

సంక్రాంతి సంబరం

కాకినాడ నగరం: సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీకగా నిలుస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ అన్నారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయ ఆవరణలో గురువారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఎస్‌హెచ్‌వో పృథ్వీచరణ్, ఎస్‌ఈ వెంకటరావు తదితరులు హాజరయ్యారు. భోగి మంటను వెలిగించారు. మహిళా ఉద్యోగినులు అందమైన ముగ్గులు వేశారు. గాలిపటాలను ఎగురవేశారు. కమిషనర్ సహచర ఉద్యోగులతో కోలాటం ఆడి సందడి చేశారు.

సంప్రదాయం.. సందడి

సాంబమూర్తినగర్: పోటీలు విద్యార్థినుల్లో నూతనోత్సాహన్ని కలిగిస్తాయని జగన్నాథపురంలోని గల అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.అరుణ తల్లక్ష్మి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, జానపద నృత్య పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా ఎం.వసంతలక్ష్మి, డా.జి. అనిత, డా.వై.సీతామహాలక్ష్మి, డా.ఎం.సువర్చల, డా.పి.సంజోత వ్యవహరించారు. విజేతలను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు అభినందించారు.

ఉత్సవం.. ఉత్సాహం



కాకినాడ నగరం స్థానిక విద్యుత్ నగర్ ఐడియల్ ఐడియల్ డిగ్రీ కళాశాలలో గురువారం 'యువశక్తి' ఉత్సవాలను కరస్పాండెంట్ పీఎస్‌ఎస్ కిరణ్, అకడమిక్ డైరెక్టర్ ఎ. రంజిత్, ఏడీ కేవీఎస్ వాసు, ప్రిన్సిపల్ డా.టి.సత్యనారాయణ తదితరులు ప్రారంభించారు. నాయకులు వనమాడి మోహనవర్మ, పంతం సందీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సృజనాత్మక, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ వి.కామరాజు, సత్యజ్యోతి, శశిరేఖ, దీక్షిత, ప్రసూన, తులసి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పనులు.. పునాదులే ఆనవాళ్లు!

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు హడావుడిగా తలపెట్టిన పనులు ఇప్పటికీ పూర్తికాకుండా అలంకారప్రాయంగా మిగిలాయి. ఎటువంటి నిధులు మంజూరు కాకుండానే రాజకీయ లబ్ధి కోసం అప్పట్లో వీటిని చేపట్టారు. దీంతో అవి పునాదులకు, శిలాఫలకాలకే పరిమితమయ్యాయి.

● నగరంలోని 13వ డివిజన్ రెవెన్యూ కాలనీలో శెట్టిబలిజ సామాజిక భవన నిర్మాణానికి 2024 మార్చి 14న అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి హడావుడిగా భూమిపూజ చేశారు.

శెట్టిబలిజ సామాజిక భవనం.. శిలాఫలకానికే పరిమితం

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున ఆ సామాజిక వర్గీయులను సమీకరించి ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేశారు. వాస్తవానికి నిధులు మంజూరయ్యాయో లేదో తెలియకుండానే భూమిపూజ చేయడంపై అప్పట్లోనే అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. అనుకున్నట్లుగానే అక్కడి స్థలంలో కనీసం పునాది కూడా పడలేదు. శిలాఫలకం మాత్రం అలంకారప్రాయంగా కనిపిస్తోంది.

● 12వ డివిజన్ పరిధిలో ఏఎంజీ పాఠశాల ఎదురుగా వాటర్ ట్యాంకు పక్కన రజక సామాజిక భవన నిర్మాణానికి రూ.40 లక్షల అంచనాతో 2024 మార్చి 10న భూమి పూజ చేశారు. ప్రస్తుతం అక్కడ పునాది తప్ప ఎటువంటి ప్రగతి లేదు. ఇలాగే నగరంలో అనేక చోట్ల ఎన్నికల ముందు తలపెట్టిన పనులు ఎటూ కదలక అలాగే ఉండిపోయాయి. వీటిపై ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

పునాదులకే పరిమితమైన రజక సామాజిక భవనం

మంత్రి లోకేశ్‌ను కలిసిన జ్యోతుల నవీన్‌కుమార్, పెంకే శ్రీనివాస్‌బాబా

తెదేపాను మరింత బలోపేతం చేయండి

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబాలు గురువారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌తో ఉండవల్లిలో సమావేశమయ్యారు. వారిని అభినందించి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేయాలని సూచించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. బులుసు సాంబమూర్తి దివ్యాంగుల పాఠశాలలో చిన్నారుల నడుమ కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు తెదేపా పార్టీ బూత్ ఇన్‌ఛార్జి తంగెళ్ల గణేష్, 4వ డివిజన్ ఇన్‌ఛార్జి మల్లిపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీఎన్‌జీజీవో జిల్లా ప్రతినిధులు

ఏపీఎన్‌జీజీవో క్యాలెండర్ ఆవిష్కరణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీఎన్‌జీజీవో అసోసియేషన్ కాకినాడ యూనిట్ కార్యవర్గం రూపొందించిన క్యాలెండర్-2026ను గురువారం సంఘ జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు, కార్యదర్శి పాలపర్తి మూర్తిబాబు క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కాకినాడ యూనిట్ అధ్యక్షుడు అరదాడి సత్తిరాజు, జిల్లా సహ అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి వై.పద్మమీనాక్షి, కె. సూర్యచంద్రరావు, డి.రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో..

గాంధీనగర్: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘ కాకినాడ జిల్లా కమిటీ ముద్రించిన క్యాలెండర్‌ను జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వి.రాజబాబు, వి.చంద్రరావు, యు.సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవితాల్లో 'ఉజ్వల'తో వెలుగులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లు అందిస్తోందని భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక మల్లయ్య అగ్రహారంలో భాజపా మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి ఆధ్వర్యంలో పది మంది పేదలకు ఉజ్వల పథకం ద్వారా మంజూరు చేసిన వంట గ్యాస్ పరికరాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వై.మాలకొండయ్య, భాజపా జిల్లా కార్యదర్శి సాహితీవర్మ, కుండల సాయికుమార్, గోడి వెంకట్, శంకర్ సింగ్, రమేశ్, జంపన రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు గ్యాస్ స్టౌ అందిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరావు

తెలుగు కళాసమితి ఛైర్మన్ శివకుమార్‌కు పురస్కారం

కాకినాడ కలెక్టరేట్: బహ్రెయిన్‌లో తెలుగు ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా అక్కడి తెలుగు కళా సమితి ఛైర్మన్, కాకినాడ వాసి డీవీ శివకుమార్‌కు ఆ దేశ ప్రభుత్వం కార్మిక బంధు పురస్కారాన్ని అందజేసింది. ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ వాలంటీర్ డే సందర్భంగా బహ్రెయిన్ సామాజిక మంత్రిత్వ శాఖ, వాలంటీర్స్ అసోసియేషన్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా శివకుమార్ పురస్కారం అందుకున్నారు.

పురస్కారాన్ని అందుకుంటున్న డీవీ శివకుమార్

అధ్వాన రహదారితో అవస్థలు

కాకినాడ మెయిన్‌రోడ్డు జెమినీప్లాజా నుంచి రాఘవేంద్రస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా దర్శనమిస్తోంది. గుంతలతో రాకపోకలకు ప్రయాణికులు ఇక్కట్లు పాలవుతున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

కాలువ కప్పేశారు

స్థానిక 41వ డివిజన్, పూళ్లవారి వీధిలో ప్రధాన మురుగుకాల్వను భవన నిర్మాణ సామాగ్రితో కప్పేశారు. కొన్ని రోజులుగా వీటిని కాల్వలో వేయడంతో మురుగుపారడంలేదు. దోమల విజృంభన, దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా.. పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఈ సామాగ్రిని తొలగించి, కాల్వను శుభ్రం చేయాలని వేడుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, బాలాజీచెరువు



విద్యుత్తు పెట్టెకు మూత అమర్చరూ..

కాకినాడ కొమ్మిరెడ్డివారివీధిలో స్తంభానికి ఏర్పాటు చేసిన విద్యుత్తు పెట్టె మూత లేకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. చేతికి అందే ఎత్తులో ఉండడంతో పాటు, తీగలు వేలాడుతున్నాయి. పిల్లలు పొరపాటున తాకితే పెనుప్రమాదం తప్పదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు పెట్టెకు మూతను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

పొంచి ఉన్న ప్రమాదం..

కాకినాడ సాంబమూర్తినగర్, అయోధ్యనగర్ ప్రధాన రహదారులను కలిపే నాలుగు రోడ్ల కూడలి వద్ద మ్యాన్‌హోల్‌పై ఏర్పాటు చేసిన స్లాబు రాళ్లు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది.

పెద్ద రంధ్రం ఏర్పడటంతో మలుపులో ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లినా ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

హాకీ పోటీల్లో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఈ నెల 13 నుంచి చెన్నైలో జరిగే సౌత్‌జోన్ అంతర్ యూనివర్సిటీ హాకీ పోటీలకు కాకినాడ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు బంధం రూప్‌తేజ్, చామంద్రి కృష్ణచైతన్య ఎంపికైనట్లు ప్రిన్సిపల్ టి.శ్రీకాంత్ తెలిపారు. వారిని కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ పి.యస్.యస్.కిరణ్, డైరెక్టర్ జి.వి.కృష్ణంరాజు, ఏవో జీవీకే వర్మ, పీడీ జి.కాసియ్య అభినందించారు.

రిలయన్స్ ఫౌండేషన్ ఉపకారవేతనాలకు ఎంపిక

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో బీసీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు జి.హరినాగచంద్రిక, జే.చాందినిలు రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ డి.బ్యూలా మాట్లాడుతూ వీరికి మూడేళ్లపాటు ఏటా రూ.50 వేలు ఇస్తారని చెప్పారు. అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, కార్యదర్శి ఎన్.సుగుణారెడ్డి, విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి తదితరులు వారిని అభినందించారు.

ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న బ్యూలా తదితరులు

పరిశ్రమలకు స్థలాలు గుర్తించండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులకు స్థల సేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. గురువారం ఆయన అమరావతి నుంచి జిల్లా అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి డీఆర్వో వెంకటరావు, అధికారులు హాజరయ్యారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు తీసుకున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో కాకినాడ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 8 మంది పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు చేసుకున్నారని, వీటికి స్థలాలు గుర్తించాలని ఆయన సూచించారు. దీనిపై డీఆర్వో వెంకటరావు సమాధానమిస్తూ.. జిల్లాలో ఇప్పటికే నాలుగు ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించారని, శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో పార్కును ప్రారంభిస్తారని తెలిపారు. మరో రెండు నియోజకవర్గాల్లో స్థలాల అన్వేషణ చేస్తున్నామని చెప్పారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు గణపతి, సీఈవో త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ ఆస్పత్రిని వినియోగంలోకి తెస్తాం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: స్థానిక బాలికల పాలిటెక్నిక్ (జీపీటీ) ఆవరణలో రూ.15కోట్లతో నిర్మించిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆస్పత్రిని త్వరలోనే వినియోగంలోకి తెస్తామని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. ఏపీఎంఐడీసీ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో నిర్మాణం పూర్తయిన భవనాలను గురువారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తెదేపా హయాంలో 2016లో ఈ ఆస్పత్రిని మంజూరు చేసినట్లు తెలిపారు. గత వైకాపా పాలనలో ఆస్పత్రి భవన నిర్మాణ పనులు ఎటూ కదల్లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులను పూర్తి చేశామన్నారు. అనంతరం అక్కడే ఉన్న బాలికల పాలిటెక్నిక్ వసతిగృహాన్ని ఎమ్మెల్యే సందర్శించి, సమస్యలడిగి తెలుసుకున్నారు. వసతి గృహం వైపు ఉన్న ఆస్పత్రి ద్వారాన్ని మూసివేయించాలని విద్యార్థినులు కోరగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయుష్ ఆస్పత్రి వైద్యాధికారి సహజద్ అలీ, జీపీటీ ప్రిన్సిపల్ సుజాత, తెదేపా నాయకులు మమతా శ్రీనివాస్, గుమ్మళ్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కాకినాడ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. గురువారం ఏపీఎన్‌జీజీవో కాకినాడ యూనిట్ అధ్యక్షుడు అరదాడి సత్తిరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఉద్యోగులు మరింత చేరువ చేయాలన్నారు. కాకినాడ యూనిట్ కార్యదర్శి డి.రామమూర్తి, కోశాధికారి కె.సతీశ్, కార్యవర్గ ప్రతినిధులు ఎన్వీ నాగేశ్వరరావు, బి.వెంకటలక్ష్మి, ఎం.శ్రీరాములు, వీఎం సంపత్, ఎల్వీ రమణ, పద్మరాజు, సత్య ప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

రామాయణ కావ్యంపై పోటీలు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట మోహన్ విద్యాసంస్థల్లో గురువారం ఏపీ విద్యా వికాస్ సేవాసమితి అధ్యక్షుడు రవిశంకర్ పట్నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రామాయణ కావ్యంపై పోటీలు నిర్వహించారు. కొర్ల పవిత్ర, వి.గీతామాధురి, ఎం.దాత్విశ్రీ, బుర్రా రమ్య తొలి మూడు స్థానాల్లో నిలవగా కరస్పాండెంట్ మోహన్‌రావు బహుమతులిచ్చారు. కార్యక్రమంలో ఉదయ్‌భానోజీరావు, రాజా పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ బందోబస్తు

మసీదు సెంటర్ (కాకినాడ), పిఠాపురం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేయాలని ఎస్పీ బిందుమాధవ్ ఆదేశించారు. పిఠాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పోలీసు అధికారులు, సిబ్బందికి గురువారం ఆయన పలుసూచనలు చేశారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వర్తించాలన్నారు. అనుమానస్పద వ్యక్తులు, వస్తువులపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. ఎస్డీపీవో మనిష్ దేవరాజ్ పాటిల్, ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ బిందుమాధవ్

బీసీలు రాజకీయంగా రాణించాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: బీసీలు అందివచ్చిన పదవులను సద్వినియోగం చేసుకుని రాజకీయంగా రాణించాలని ఏపీఎంఐడీసీ మాజీ ఛైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి అన్నారు. మంత్రిప్రగడ వారి సత్రం ఛైర్మన్‌గా నియమితులైన మేడిశెట్టి ఈశ్వరరావు (చిన్న)ను గురువారం ఘనంగా సత్కరించారు. పెంకే రాజు, కొప్పిశెట్టి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా దుస్తులు, కళ్లజోళ్లు పంపిణీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: బాదం బాలకృష్ణ క్లాత్, ఐ గ్లాస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం రామారావుపేటలోని లయన్స్‌క్లబ్ హాల్లో గురువారం 85 మంది పేదలకు ఉచితంగా కళ్లజోళ్లు, దుస్తులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా వైఎంవీఏ ప్రెసిడెంట్ చక్కా ప్రకాష్ హాజరై మాట్లాడుతూ ఈప్రాజెక్టు ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రాజెక్టు ఫౌండర్ బాదం బాలకృష్ణ, లయన్స్‌క్లబ్ కాకినాడ ప్రెసిడెంట్ ఎస్.పాపారావు, జగన్నాధరావు, పి.కుమార్, సీతారామమూర్తి, మాధవరావు, బాదం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా రైల్వే క్రీడా పోటీలు

సాంబమూర్తినగర్ (కాకినాడ): రిపబ్లిక్ డే పురస్కరించుకుని సౌత్ సెంట్రల్ రైల్వే ఇనిస్టిట్యూట్, కాకినాడ టౌన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. గురువారం జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో బి.నాయుడుబాబు విన్నర్‌గా, యు.రాజేష్ రన్నర్‌గా నిలిచారు. డబుల్స్‌లో సీహెచ్‌ఎన్ ప్రేమ్ సాగర్, కె.వెంకటేష్‌ల జోడి ప్రథమ, యు.అర్జున్, సిహెచ్.వెంకటేశ్వర్లు ద్వితీయ స్థానం సాధించారు. రైల్వే ఇనిస్టిట్యూట్ కార్యదర్శి పీబీ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుంచి క్యారమ్స్, చెస్ తదితర పోటీలు ప్రారంభమవుతాయన్నారు. జాయింట్ సెక్రటరీ సిహెచ్.రవిచంద్ర, కోశాధికారి వీరాంజనేయులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

భక్తిశ్రద్ధలతో అన్నకూటోత్సవం

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ అర్బన్ ఒకటో డివిజన్ రమణయ్యపేట ఆర్టీసీకాలనీ ఆలయ సముదాయంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్నకూటోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే పంతం నానాజీ, అరుణ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. నందిబాబు, రాజబాబు తదితరులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

వారాహి మాతకు పూజలు

పెదపూడి: జి.మామిడాడ మణికంఠ ఆలయంలో కొలువైన వారాహి మాతకు శుక్లపంచమి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు మోహిత్ శుక్లా ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. అనంతరం కంద, ఏక, పంచ, నక్షత్ర హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

పర్యావరణ సేవకు సలాం

పిఠాపురం: పిఠాపురం మండలం చిత్రాడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం 112 మొక్కలు నాటారు. వాటికి నీరందించేందుకు 400 మీటర్ల వాటర్ ట్యూబ్‌ను కూడా అందించారు. హెచ్ఎం వసంతకుమారి, ట్రస్టు సభ్యులు అల్లవరపు నగేష్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని చదువుకు ఊతం

పిఠాపురం: ఆర్థిక ఇబ్బందులతో ఎవరూ చదువుకు దూరం కాకూడదని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. గురువారం పిఠాపురంలో విద్యార్థిని మౌనికకు రూ.74 వేల చెక్కును ఆయన అందజేశారు. వర్మ మాట్లాడుతూ రాజానగరంలోని వైద్య కళాశాలలో పిఠాపురం ఇందిరానగర్‌కు చెందిన మౌనిక ఎంబీబీఎస్ చదువుతోందన్నారు. కలెక్టర్ సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి సాయం వచ్చేలా చేశారన్నారు. సతీష్, శ్రీను, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

చట్టం.. తెలుసుకుంటే చుట్టం

సామర్లకోట: సైబర్ నేరాలపై యువత అవగాహన కలిగిఉండాలని సీఐ కృష్ణభగవాన్ అన్నారు. గురువారం సామర్లకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాలు తెలుసుకుంటే.. ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. యువత సైబర్ మోసాలకు గురికాకుండా అందరినీ జాగ్రత్తం చేయాలన్నారు.

కూతపెడితే.. పతకం ఖాయం

సామర్లకోట: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సామర్లకోట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం విజయలక్ష్మి గురువారం తెలిపారు. వీరవాసరంలో ఇటీవల నిర్వహించిన అంతర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ పోటీల్లో ఆరుణ్య, గీతామాధురి, శృతి ప్రతిభ కనబరిచారు. వారిని ఉపాధ్యాయులు హనుమంతరావు, లక్ష్మీదేవి, వరలక్ష్మి, హరిలీ, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు.

వనితల వరించే విజయం

పిఠాపురం: పిఠాపురం పురపాలిక కమిషనర్ కనకారావు ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి వేడుకల్లో భాగంగా పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. భోగిమంట వేసి, సంబరాలు జరిపారు. అంతకు ముందు లెమన్ అండ్ స్పూన్, రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

హామీల అమలు.. అందరికీ సేవలు

ఉపముఖ్యమంత్రి చొరవతో ప్రగతి ఫలాలు

పిఠాపురం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన సొంత నియోజకవర్గంలో నిర్వహించే 'పిఠాపురం సంక్రాంతి మహోత్సవాలు' ప్రారంభానికి నేడు వస్తున్నారు. మూడు రోజులపాటు ఇక్కడ జరిగే కార్యక్రమాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

బీఎంఆర్ పాఠశాలలోని ల్యాబ్

ప్రారంభోత్సవాలు..

పిఠాపురం పురపాలికలో రూ.4.03 కోట్లతో, గొల్లప్రోలు నగర పంచాయతీలో రూ.80.02 కోట్లతో చేసిన రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలను ప్రారంభిస్తారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో నిర్మించిన 41 రోడ్లు, టిడ్కో గృహాల వద్ద రూ.1.35 కోట్లతో ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉపకేంద్రం, అగ్రహారంలో రూ.1.35 కోట్లతో నిర్మించిన పశువుల సంత మార్కెట్, గొల్లప్రోలు హౌసింగ్‌కాలనీ వద్ద సుద్దగెడ్డపై రూ.3.05 కోట్లతో నిర్మించిన వంతెన, రూ.27 కోట్లతో చేపట్టిన గొల్లప్రోలు సూరంపేట వంతెన నిర్మాణం, పిఠాపురం బీఎంఆర్ బాలికోన్నత, గొల్లప్రోలు జడ్పీ పాఠశాలల్లో రూ.1.16 కోట్లతో నిర్మించిన పీఎంశ్రీ ల్యాబ్‌లను ప్రారంభిస్తారు.

శంకుస్థాపనలు ఇలా..

పిఠాపురం అగ్రహారంలో నిర్మించే ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్(రూ.9.60 కోట్లు), కొత్తపల్లి మండలం కోనపాపపేట వద్ద నిర్మించే కోస్టల్ రీసైలెన్స్ పథకానికి(రూ.2 కోట్లు), పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లో ఉపాధి హామీ పథకంలో 178 పశువుల షెడ్లు(రూ.31.22 కోట్లు), నియోజకవర్గంలో 12 హెల్త్‌క్లినిక్‌లు, రెండు పంచాయతీ భవనాలు(రూ.5.53 కోట్లు), పురపాలికలో సీసీ డ్రెయిన్‌లు(రూ.6.05 కోట్లు), గొల్లప్రోలు పరిధిలో రూ.3 కోట్లతో చేపట్టే సీసీ డ్రెయిన్లకు శంకుస్థాపనలు చేస్తారు. నియోజకవర్గంలో సీజీఎఫ్ నిధులు రూ.14.05 కోట్లతో నిర్మించే ఆలయ అభివృద్ధి పనులకు, పీఆర్, డ్వామా ఆధ్వర్యంలో సాస్కీ నిధులు రూ.92.34 కోట్లతో చేపట్టే రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు.

కాలనీల్లో పర్యటన..

సంబరాల్లో స్టాళ్లు, సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న తరువాత ఇటీవల ముంపునకుగురైన ఇందిరానగర్ కాలనీ, ఆర్‌వోబీ నిర్మాణానికి స్థల పరిశీలన, మోహన్‌నగర్ ప్రాంతాలకు నేరుగా వెళ్లి అక్కడి సమస్యలు తెలుసుకుంటారు. శనివారం గొల్లప్రోలులో ఇళ్ల స్థలాల భూమిని పరిశీలిస్తారు. అనంతరం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుని శాంతి భద్రతలపై సమీక్ష, రంగరాయ వైద్య కళాశాలలో రూ.10.11 కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తారని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ ప్రకటించారు.

పర్యటించి ఏడాది.. ప్రగతికి దారిది..

✦ పవన్‌కల్యాణ్ చొరవపై ప్రజల హర్షం

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గతేడాది సెప్టెంబరులో వరద ప్రాంతంలో పడవలో వెళ్తున్న ఉపముఖ్యమంత్రి

ఇచ్చిన హామీలు అయిదేళ్ల పదవీకాలం పూర్తయినా అమలుకాని పరిస్థితి తొలగింది. ఈ ప్రాంతంలో పర్యటించిన ఏడాదిలోనే అధిక నిధులు ఖర్చయినా వంతెన నిర్మించి ప్రజల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్. గొల్లప్రోలులోని కొత్తకాలనీ(జగనన్నకాలనీ)కి వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణం పూర్తికావడంతో ప్రస్తుతం ఇక్కడి ప్రజలకు దారి సమస్య తప్పింది. గత వైకాపా ప్రభుత్వంలో గొల్లప్రోలు శివారున 38.50 ఎకరాల పంట పొలాలు సేకరించి 2,100 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. 600 కుటుంబాల వారు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. కాలనీకి వెళ్లే మార్గం పల్లంగా ఉండడంతోపాటు సుద్దగెడ్డ కాలువపై వంతెనలేక తరచూ వరద ముంపుతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఏడాదికి ఆరేడు సార్లు వరదలు సంభవించి దారి ఉండేదికాదు. వరదలకు పడవపై రాకపోకలు సాగించేవారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు రూ.3 కోట్లతో పనులు ప్రారంభించి వంతెన నిర్మాణం, అప్రోచ్ రోడ్డు పూర్తి చేశారు. ఈ నెల 10న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటించి ఇక్కడి ప్రజలతో మాట్లాడనున్నారు.

ప్రస్తుతం వంతెనపై రాకపోకలు సాగిస్తున్న కొత్తకాలనీవాసులు

పండగొచ్చేసింది.. సంబరం తెచ్చేసింది..

పెద్దాపురం: దివిలిలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 8 నుంచి 9వ తేదీవరకు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం సందడి ప్రారంభమైంది. కళాశాలలో పల్లె సంస్కృతి ఉట్టిపడేలా ఎండు గడ్డితో గుడిసెలు వేశారు. విద్యార్థినులు నూతన వస్త్రాలు ధరించి సంబరాల్లో పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో ముగ్గులు వేశారు. ఛైర్మన్ బీజేపీ శ్రీనివాసరావు, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ✦ తాళ్లరేవు: సుంకరపాలెం రవి జడ్పీ కళాశాల ఆవరణలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీలు జరిగాయి. విజేతలకు కరస్పాండెంట్ రవికుమార్, తెదేపా నేత వెంకటరమణ, సూరిబాబు బహుమతులు అందజేశారు. సామర్లకోట: సామర్లకోటలోని జగ్గమ్మగారిపేట టిడ్కో గృహాల వద్ద ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గురువారం పురపాలిక కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఆటలు, భోగి మంటలు ఏర్పాటు చేశారు. మహిళలు, మెప్మా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

పెద్దాపురం: వేషధారణలో విద్యార్థినులు

సామర్లకోట: బహుమతులిస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

సుంకరపాలెంలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

కోడి పందేలపై చర్యలు తప్పవు

తాళ్లరేవు: గోపులంక, ఇంజరం, సుంకరపాలెం, కోరింగ, జి.వేమవరం, పటవల, చొల్లంగిల్లో పోలీసు, రెవెన్యూశాఖ అధికారులు గురువారం పర్యటించారు. కోడి పందేల బరుల వద్ద ఎస్సై సత్యనారాయణ, ఆర్ఐ రామకృష్ణ హెచ్చరిక బోర్డులు పెట్టించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

తాళ్లరేవు: రబీ సాగుకు సంబంధించి సాగునీరు, ఎరువులు సకాలంలో అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా మండల అధ్యక్షుడు దూళిపూడి వెంకటరమణ అన్నారు. పి.మల్లవరం, పత్తిగొందిలో రైతులకు యూరియా, డీఏపీ బస్తాలను గురువారం అందించారు.

స్థానికులకు పని కల్పించాలని డిమాండ్

తాళ్లరేవు: గాడిమొగ గ్రామస్థులు ఎల్ఎన్‌జీ లేబర్ కాలనీ గేటు వద్ద గురువారం నిరసన తెలిపారు. స్థానికులు 100 మందికి పని కల్పించాలంటూ నినాదాలు చేశారు. స్థానికేతరులను పనులకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఎస్సై సత్యనారాయణ వారితో చర్చించారు.

వేదిక వద్ద జనసైనికులతో చర్చిస్తున్న డీసీసీబీ ఛైర్మన్ బాబు

ఏర్పాట్లపై ఎమ్మెల్సీ సమీక్ష

పిఠాపురం: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన, సంక్రాంతి సంబరాల నిర్వహణ ఏర్పాట్లను ఎమ్మెల్సీ హరిప్రసాద్ పరిశీలించారు. గురువారం వేదిక ప్రాంతం వద్ద ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి సూచనలిచ్చారు. డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ● గొల్లప్రోలు: గొల్లప్రోలు శివారు కొత్తకాలనీలో ఈ నెల 10న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్నారు. పనులను కాకినాడ ఆర్డీవో మల్లిబాబు గురువారం పరిశీలించారు. తహసీల్దార్ రామ్‌కుమార్, నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు, ఏఈ ఆలీషా, ఎస్సై రామకృష్ణ వెంట ఉన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలు గుర్తించండి

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులకు స్థల సేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. గురువారం ఆయన అమరావతి నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి డీఆర్వో వెంకట్రావు, అధికారులు హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గంలో ఒక్కో పార్కు ఏర్పాటుకు తీసుకున్న చర్యలపై ఆయన ఆరా తీశారు.

అదుపుతప్పితే.. అపాయమే..

యు.కొత్తపల్లి మండలంలోని కుతుకుడుమిల్లి పంచాయతీ నిదానందొడ్డి దారిలో ఓ వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేకుండా ప్రమాదకరంగా ఉంది. ప్రయాణికులు ఏమాత్రం అదుపుతప్పినా లోతైన పంటకాలువలో పడి ప్రాణాపాయం తప్పదు. ఒకే దారి కావడంతో నిత్యం రాకపోకలు అధికంగా ఉంటాయి. ఏఈ శ్రీనివాసరావు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

నిలుపుతున్నారా.. నిలిపేస్తున్నారా..

పిఠాపురంలో ట్రాఫిక్ నిబంధనలు బేఖాతరు అవుతున్నాయి. దాంతో సాయిబాబా గుడి, చర్చి, మార్కెట్, ఉప్పాడ సెంటర్‌లలో వాహనాలు ఎక్కడికక్కడే ఇష్టానుసారం నిలుపుతుండడంతో వాహనదారులు రాకపోకలకు అవస్థపడుతున్నారు. సీఐ శ్రీనివాస్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎక్కడికక్కడే పోలీసులు ఉన్నారని, ఇబ్బందులు తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

బాల్యమేనండి.. బండిలో బందీ..

ఒక్కో ఆటోలో 12 నుంచి 16 మంది ప్రయాణించే పరిస్థితి భయం గొల్పుతోంది. ఆటోడ్రైవర్ పక్కన రెండువైపులా, వెనుకభాగంలో వేలాడుతూ ఉంటున్నారు. చెందుర్తి నుంచి అధికంగా విద్యార్థులతో ఆటోలు నిత్యం గొల్లప్రోలులోని పాఠశాలలకు వస్తున్నాయి. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఉద్యానం.. ఉల్లాసానికి దూరం..

పట్టణంలోని జగ్గంపేట దారిలో ఉన్న చంద్రబాబు శతాబ్ది పార్కు మెట్ల ప్రాంతం అపరిశుభ్రంగా ఉంది. ఇక్కడ చెత్త వేయడానికి డబ్బాలు లేకపోవడంతో సందర్శకులు ఇష్టానుసారం పడేస్తున్నారు. ఈ ప్రాంతంలో పురపాలిక అధికారులు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని చుట్టుపక్కలవారు కోరుతున్నారు. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

కాలువలో నీరు.. కదలలేని తీరు

కరప మండలం యండమూరులోని సాగునీటి డ్రెయిన్‌లో గుర్రపు డెక్క, తూటికాడ పేరుకుపోవడంతో నీరు సక్రమంగా లాగక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాయకులు, అధికారులు స్పందించి శుభ్రం చేయించాలని రైతులు కోరుతున్నారు. ఏఈ సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లగా గుర్రపుడెక్క, తూటికాడ తొలగించేలా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

నీటి వృథా ఆపారు..

ఈనాడు కథనానికి స్పందన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు పాపయ్య చావిడివీధి, రంగప్పచెరువు ప్రాంతాల్లో వీధి కుళాయిలకు మూతలు ఏర్పాటుచేసి రక్షితనీటి వృథాను అరికట్టేలా నగర పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 4న 'ఈనాడు'లో వచ్చిన కథనానికి స్పందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 ఫోన్ చేయండి: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: కాకినాడ అర్బన్ 3వ డివిజన్ గోదారిగుంట శాస్త్రినగర్‌లోని మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. - రాగసంధ్య

పరిష్కారం: పారిశుద్ధ్య బాధ్యుడు జగన్‌కు చెప్పగా సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: వేళంగి గుణ్ణంవారి దిబ్బ కాలనీలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. - శ్రీను

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరికి చెప్పగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

– న్యూస్‌టుడే, కరప

సమస్య: పిఠాపురంలోని రథాలపేట సెంటర్ నుంచి గోర్స వెళ్లే మార్గంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. - రాంబాబు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా ఆ ప్రాంతంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: గొల్లప్రోలు కరణంగారి తోట వీధిలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. - స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: ఉప్పాడ రహదారి వెంట ప్రధాన కాలువ పూడికతో మూసుకుపోయి నీటి ప్రవాహం నిలిచిపోయింది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగన్నదొరకు చెప్పగా సిబ్బందిని పంపి పూడిక తీత పనులు చేపట్టారు.

సమస్య: అమినాబాదు మార్కెట్ సెంటర్‌లో వాహనాలు అడ్డంగా నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. - ప్రయాణికులు

పరిష్కారం: కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ సిబ్బందిని పంపి వాహనాలను నియంత్రించేలా చేశారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: పట్టణంలోని గంధంవారిబీడులో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. - సత్యనారాయణ

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

అధ్యక్షుడు సాయిబాబు, ఇతర కమిటీ సభ్యులు

సప్లయర్ల సంఘం ఎన్నిక

సామర్లకోట: సామర్లకోట సప్లయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మంచెం సాయిబాబు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా పిల్లాడి రంగారావు, కోశాధికారిగా తిరుమలశెట్టి బాబ్జీ, 9 మంది కార్యవర్గ సభ్యులు కొలువుదీరారు. ఆధునిక విధానాలతో ప్రజలకు సామగ్రి అందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం క్షతగాత్రుడు రాజు కుటుంబానికి రూ.25 వేలు, నిత్యావసరాలందించారు.

నిత్యావసరాల పంపిణీ

తాళ్లరేవు: పరదేశమ్మపేట క్రీమ్ కాంపౌండ్ సేవాసంస్థ డైరెక్టర్ దొమ్మేటి వసంతరావు ఆధ్వర్యంలో నిరుపేదలకు సంక్రాంతిని పురస్కరించుకుని గురువారం నిత్యావసరాల కిట్లు పంపిణీ చేశారు. నాయకులు సామ్యూల్‌సాగర్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'గత ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం'

కాజులూరు: గత ప్రభుత్వ పాలనలో ప్రజాధనం ఎలా వృథా అయిందనే దానికి పాస్ పుస్తకాల వ్యవహారమే నిదర్శనమని తెదేపా మండల అధ్యక్షుడు నారాయణమూర్తి అన్నారు. కుయ్యేరులో తహసీల్దార్ రవీంద్రనాథ్‌తో కలిసి గురువారం రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు.

రామాయణ కావ్యంపై పోటీలు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట మోహన్ విద్యాసంస్థల్లో గురువారం ఏపీ విద్యావికాస్ సేవాసమితి అధ్యక్షుడు రవిశంకర్ పట్నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రామాయణ కావ్యంపై పోటీలు నిర్వహించారు. కొర్ల పవిత్ర, వి.గీతామాధురి, ఎం.దాత్విశ్రీ, బుర్రా రమ్య తొలి మూడు స్థానాల్లో నిలవగా కరస్పాండెంట్ మోహన్‌రావు బహుమతులిచ్చారు. కార్యక్రమంలో ఉదయ్ భానోజీరావు, రెడ్నం రాజా తదితరులు పాల్గొన్నారు.

రమణయ్యపేటలో విజేతలతో నిర్వాహకులు

వీబీ యంగ్ లీడర్స్ డైలాగ్-2026లో వెంకటేష్



సర్పవరం, న్యూస్‌టుడే: భారత ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నేటి నుంచి 12వ తేదీ వరకు దిల్లీలో జరుగుతున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2026 నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు కాకినాడ గ్రామీణం తిమ్మాపురానికి చెందిన కర్రి తిరుమల వెంకటేష్ ఎంపికయ్యాడు. కర్రి వెంకట్రాజు కుమారుడు వెంకటేష్ నాగపూర్‌లోని ఐఐటీలో ఇంజినీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. గత నెలలో గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో ఏపీ తరపున ఫైనల్స్‌లో 45 మంది ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది మొదటి లెవెల్‌లో పాల్గొనగా 10 ట్రాక్స్‌లో మూడవ లెవెల్‌కి 3000 మందిని ఎంపిక చేశారు. ఏపీ నుంచి ఎంపికైన 45 మందిలో తిరుమల వెంకటష్ ఉన్నారు.

పైపులైన్ పనులు నిలుపుదల

తాళ్లరేవు: కేశవస్వామికాలనీ రెండో వీధిలోంచి ఓ చర్చికు వేస్తున్న తాగునీటి పైపులైన్ పనులను స్థానికులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా పైపులైన్ వేస్తున్నారంటూ గురువారం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దానివల్ల తమకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. దీనిపై అడగ్గా అనుమతులేమీ ఇవ్వలేదని జేఈ సుకీర్తి తెలిపారు.

విద్యార్థినులకు అవగాహన సదస్సు

పెద్దాపురం: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మౌనిక అన్నారు. గురువారం పట్టణంలోని పద్మనాభకాలనీలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గొల్లప్రోలు: తాటిపర్తి వద్ద హైవేపై నడిచి వెళ్తున్న గొంచాలకు చెందిన కర్రి రమణను గురువారం ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో అతనితోపాటు వాహన చోదకుడైన గొల్లప్రోలుకు చెందిన ఇంజమూరు దుర్గాప్రసాద్‌కూ గాయాలయ్యాయి. హైవే మొబైల్ పోలీస్ సిబ్బంది వారిని పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ్నుంచి రమణను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

పాఠశాలల్లో సమస్యలపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

గొల్లప్రోలు: పాఠశాలల్లో తరగతి గదుల భవనాలు అసంపూర్తిగా నిలిచాయని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని, ఆర్వో ప్లాంట్లు పనిచేయక రక్షిత నీటిని విద్యార్థులు తాగలేకున్నారని జడ్పీటీసీ సభ్యుడు లోవరాజు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లప్రోలు మండల పరిషత్ బడ్జెట్ సమావేశం ఎంపీపీ అచ్చియమ్మ అధ్యక్షతన గురువారం జరిగింది. చేబ్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల ఎదుట ప్రధాన రహదారిని విద్యార్థులు దాటే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారనగా ఎంఈవో శ్రీనివాసరావు చర్యలు చేపడతామన్నారు. ఎ.పి.మల్లవరం, ఎ.కె.మల్లవరం గ్రామాలకు లైన్‌మెన్‌లేరని తదితర సమస్యలను ఎంపీపీతోపాటు ఉప సర్పంచి మణిబాబు ప్రస్తావించారు. దుర్గాడ కొత్తకాలనీలో విద్యుత్తు స్తంభాలు, లైన్లు వేయలేదని ఉప సర్పంచి సూర్యచంద్ర చెప్పారు. 30 నెలలుగా ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనాలు అందించలేదని కొడవలి ఎంపీటీసీ సభ్యుడు భగవాన్ ఎంపీడీవో సలాట్‌రాజుకు వివరించారు. అనంతరం మండల పరిషత్‌కు రూ.56 వేల మిగులుతో ప్రవేశపెట్టిన 2026-27 సంవత్సర అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఎంఈవో శ్రీనివాసరావును ప్రశ్నిస్తున్న లోవరాజు

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి గోపీనాథ్

క్రమశిక్షణతోనే జీవితంలో రాణింపు

ప్రత్తిపాడు: క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నతంగా రాణించగలమని జూనియర్ సివిల్ జడ్జి గోపీనాథ్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. యువజన వారోత్సవాల్లో భాగంగా వైష్ణవి డిగ్రీ కళాశాలలో న్యాయసేవాధికార సంస్థ అవగాహన సదస్సు నిర్వహించింది. డిగ్రీ పూర్తి చేశాక తీసుకునే నిర్ణయాలే కీలకమన్నారు. ఎస్సై లక్ష్మీకాంతం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిబాబు, ప్యానల్ న్యాయవాదులు, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్య ప్రదర్శనకు స్ట్రైడ్స్ చక్కటి వేదిక

గండేపల్లి: ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం స్ట్రైడ్స్ నిర్వహించారు. హైదరాబాద్ జేఎన్‌టీయూ(కె) మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రసాదరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలు ఇటువంటి కార్యక్రమాల్లోనే వెలుగుచూస్తాయన్నారు. విద్యార్థుల ప్రాజెక్టులు, వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాశాల ఛైర్మన్ పి.కృష్ణారావు, వైస్ ఛైర్మన్ సతీష్, విభాగాధిపతి హరినాథబాబు, ప్రిన్సిపల్ నరేష్ పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న పూర్వ ఉపకులపతి ప్రసాదరాజు

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలు తెలియజేయాల్సిన ఫోన్ నంబరు: తుని: 9100020946, ఉ. 10 - మ. 1 ప్రత్తిపాడు: 9066962946 జగ్గంపేట: 8008622066

తాగునీటి కష్టాలు తీర్చరూ..!

సమస్య: సుబ్రహ్మణ్యమ్మపేటలో తాగునీటి ట్యాంకు సంబంధించిన మోటారు పాడైపోవడంతో పలు వీధులకు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నాం.

– సుబ్బారావు, సుబ్రహ్మణ్యమ్మపేట

సమాధానం: పరిస్థితిని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తెలియజేసి సమస్యను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

– మరిడయ్య, డిప్యూటీ ఎంపీడీవో, తుని మండలం. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

వంతెనల అభివృద్ధి ఎప్పటికో..!

– న్యూస్‌టుడే, రౌతులపూడి, తొండంగి

గ్రామాలను కలుపుతూ ఏళ్ల కిందట నిర్మించిన వంతెనలు శిథిలస్థితికి చేరుకున్నాయి. వారధులు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. కత్తిపూడి-కొట్టాం ర.భ. రహదారిపై ఉన్న వంతెనల అభివృద్ధి జరగకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఆందోళనకరంగా ప్రయాణం

రోజూ వందల భారీ వాహనాలు తిరిగే ఈ మార్గంలో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో అనే ఆందోళనతోనే ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఉంది. రౌతులపూడి, బంగారయ్యపేట, శృంగవరం గ్రామాలకు చేరుకునే మార్గంలో ఉన్న వంతెనలు అభివృద్ధి పరచాలి. అసలే ఇరుకు ఆపై మలుపుల్లో ఉండే ఈ వారధులకు రెయిలింగులు లేవు. ప్రమాద తీవ్రతను సూచించే విధంగా హెచ్చరిక బోర్డులు లేవు. ఈ మార్గంలో కొత్తగా వచ్చే వారికి విషయం తెలియక ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. గతంలో బంగారయ్యపేట సమీపంలోని వంతెన వద్ద రక్షణ గోడలు లేకపోవడంతో పలు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా రహదారి విస్తరణ చేసి వంతెనలను పునర్నిర్మిస్తేనే మేలు జరుగుతుంది. యంత్రాంగం తాత్కాలిక మరమ్మతులతో కాకుండా పూర్తిస్థాయి పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. తొండంగి మండలం కృష్ణాపురం వంతెన శిథిలమై ఉంది. రోజూ వందలాది మంది ప్రయాణించే తొండంగి, ఒంటిమామిడి, తుని ప్రధాన మార్గంలో ఈ వంతెన ఉంది. రౌతులపూడి-శంఖవరం-కత్తిపూడి మార్గం అభివృద్ధికి సుమారు రూ.4.5 కోట్లు నిధులు విడుదలయ్యాయని ఆ పనులు ప్రారంభిస్తామని ర.భ. శాఖ అధికారులు తెలిపారు. వంతెనల అభివృద్ధి విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు.

రౌతులపూడి సమీపంలో రక్షణ గోడ లేని వంతెన

కొత్త ఆలోచనలు.. విద్యార్థుల ఆవిష్కరణలు

గండేపల్లి, న్యూస్‌టుడే: స్వశక్తిని పదును పెడితే నేటి సమాజానికి దోహదం చేసే ఎన్నో ప్రాజెక్టులు వెలుగు చూస్తాయి. ఇంజినీరింగ్ విద్యలో విజ్ఞానంతో ఆలోచించి దాన్ని ప్రయోగాత్మకంగా ఆచరణలో చూపి డిజైన్ విద్యార్థి జీవితానికి సార్థకత. సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో స్ట్రైడ్స్ పేరిట విద్యార్థులు నూతన ప్రాజెక్టులతో అలరించారు.

పెర్వియస్ కాంక్రీట్ రోడ్లతో నీటి నిల్వల పెంపు

ప్రస్తుతం భూమిలో ఉన్న నీటి నిల్వలు అంతరించిపోతున్నాయని, నీటి నిల్వలను పెంచి భవిష్యత్తు తరాల అవసరాలకు వాటిని అందజేసేందుకు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు అనుశ్రీ, హేమ, హర్ష, రాహుల్‌లు తయారుచేసిన ప్రాజెక్టే పెర్వియస్ కాంక్రీట్ రోడ్లు. వర్షాలకు రోడ్లపై నిరుపయోగంగా నిల్వఉండే నీటిని భూమిలోకి చేరే విధంగా మట్టిపొర, గులకరాళ్లు, సిమెంట్, కంకర మిశ్రమంతో నీరు ఇంకే విధంగా తయారు చేశారు. ఇలా వృథా నీరు భూమిలోకి చేరి ప్రస్తుత తరాలకు, రాబోయే తరాలకు నీరు అందుతోంది. పర్యావరణం పచ్చగానూ ఉంటోందని తెలిపారు.

రోడ్డు ప్రాజెక్టుతో అనుశ్రీ, హేమ, హర్ష, రాహుల్

వ్యయం స్వల్పం.. ప్రయోజనం అధికం

ఎక్కడ చూసినా బస్‌షెల్టర్ల కొరత. కాంక్రీట్ షెల్టర్లు ఇతరరకాలు నిర్మించాలంటే ఖర్చు ఎక్కువ. తక్కువ ఖర్చుతో మనకి అందుబాటులో ఉన్న కర్రలతో బస్‌షెల్టర్లను నిర్మించవచ్చని సివిల్ విద్యార్థులు ఊర్మిళ, దీపిక, వేమసాయి, దీపిక, శుభశ్రీలు తయారు చేసిన ప్రయోగమే గ్రీన్ బస్‌షెల్టర్ ప్రాజెక్టు. అందుబాటులో ఉన్న వెదురు కర్రలతో షెల్టర్లు నిర్మించి దానికి పైన సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవచ్చు. దీంతో ప్రయాణికులకు ఉపయోగపడే షెల్టర్లు, సోలార్ ప్లేట్లతో వెలుగులు లభిస్తాయంటున్నారు.

ప్రయోగంతో ఊర్మిళ, సాయి, దీపిక, శుభశ్రీ, దీపిక

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

చదువుతోపాటు సంస్కారం నేర్పించాలి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: భారతీయ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఉన్న విజ్ఞానభారతి ఉన్నత పాఠశాలను దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. చదువుతోపాటు సంస్కారం తప్పనిసరిగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. బీవీకే కార్యదర్శి వేదన బట్ల రమాసత్యనారాయణ, ఈవో ఏవియస్ ఆచార్యులు, సమితి ప్రముఖ్ వి.నారాయణరావు, ప్రధానాచార్యులు జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గిరిజనులతో వినోద్‌మిశ్రా కార్యకర్తలు

వంతాడని అభివృద్ధి చేయాలి

ప్రత్తిపాడు: వంతాడ గ్రామంలోని సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేయాలని అటవీ హక్కుల కమిటీ నాయకులు కొసిరెడ్డి గణేశ్వరరావు, కుడే రాఘవ, తాతారావులు కోరారు. ఏళ్ల తరబడిగా లేటరైట్ గనులను ఈ గ్రామ పరిధిలో తవ్వుకోవడం తప్ప కనీస వసతులు కల్పించలేదన్నారు. గ్రామంలో పక్కా ఇళ్లు, సీసీ రోడ్లు నిర్మించాలని, కొండపోడు పట్టాలు ఇవ్వాలని కోరారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

శంఖవరం, తుని గ్రామీణం, తుని, రౌతులపూడి, న్యూస్‌టుడే: కత్తిపూడి మాధురి విద్యాలయం, వి.కొత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, త రౌతులపూడి శ్రీవేద పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పూలు, రంగవల్లులతో సుందరంగా అలంకరించారు. చిన్నారులంతా సాంప్రదాయ వేషధారణలు ధరించి నృత్యాలు చేశారు. హరిదాసులు సందడి, బొమ్మల కొలువు, గాలిపటాల ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, యజమాన్యాలు పాల్గొన్నారు. తుని షేంపోర్టు స్కూల్లో జరిగిన వేడుకల్లో పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి చిన్నారులపై బోగిపండ్లు పోశారు.

తొండంగి: ప్రస్తుతం ద్విచక్ర వాహనంపై ఓ మైకుతో హరిదాసులు ఇంటింటికీ తిరుగుతున్నారు. గురువారం అనకాపల్లి నుంచి తొండంగి ద్విచక్ర వాహనంపై వచ్చిన హరిదాసు గ్రామంలో సందడి చేశారు.

భోగి మంటచుట్టు బాలికల నృత్యం

రౌతులపూడిలో ఆకట్టుకున్న చిన్నారులు

తొండంగిలో ద్విచక్ర వాహనంపై..

ఆలయాభివృద్ధి ప్రదాతకు సత్కారం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఏలేశ్వరం లింగవరం కాలనీలో గురువారం ఆధ్యాత్మిక సమావేశం జరిగింది. కాలనీలో ఉన్న శిర్డీ సాయిబాబా ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేసిన వాగు రాముని కమిటీ సభ్యులు, భక్త బృందం సన్మానించింది.

ఏలేశ్వరంలో రాముని సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

నెహ్రూకు పుష్పగుచ్ఛం ఇస్తున్న మహిళాశక్తి కమిటీ

పల్లెల్లో ప్రజల అవసరాలను గుర్తించాలి

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో తిరుగుతూ వారి అవసరాలను గుర్తించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రావులమ్మనగర్‌లో తెదేపా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను గుర్తించి తన దృష్టికి తెస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

సంబరాల్లో పాల్గొనాలి

ఈనెల 12న జగ్గంపేటలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. మహిళలు, పురుషులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి హాజరుకావాలన్నారు. సంక్రాంతి ఉట్టిపడేలా ముగ్గులపోటీలు, గంగిరెద్దు, హరిదాసు వేషదారణలు ఉంటాయన్నారు. ఈనెల 31న తితిదే ఆధ్వర్యంలో ఇర్రిపాక శివకేశవుల ఆలయం వద్ద శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహిస్తామన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే

ధర్మవరం: రోడ్డు శంకుస్థాపన ఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరం, పోతులూరు గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గురువారం ప్రారంభించారు. ధర్మవరంలో ఆర్థిక సంఘం నిధులతో రూ.15 లక్షలతో నిర్మించిన డ్రెయిన్‌ను ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులు, పోతులూరులో రూ.10లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ గ్రామ సభలకు హాజరయ్యారు. రైతులకు పాసుపుస్తకాలు అందజేశారు. ఎంపీపీ కాంతి సుధాకర్, కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు, బొల్లు కొండబాబు, సత్యంశెట్టి సీతారామం, పంచాది వీరబాబు, సర్పంచులు పాల్గొన్నారు.

రాజపూడి సొసైటీ ద్వారా యూరియా సరఫరా

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: యూరియాను రైతులు అందరికి సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. రాజపూడి సొసైటీ ద్వారా రైతులకు యూరియా ఎరువులు అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, సీఈవో అప్పారావు, సర్పంచి బూసాల విష్ణుమూర్తి, రేకా బులిరాజు, డైరెక్టర్లు చింతల కాన్నారావు తదితరులు పాల్గొన్నారు.సీఎం సహాయనిధి చెక్కులు అందజేత: పేద కుటుంబాల వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి సీఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటుందని జ్యోతుల నవీన్ అన్నారు. రావులమ్మనగర్ క్యాంపు కార్యాలయంలో గురువారం 50 కుటుంబాలకు రూ.38 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. నాయకులు ఎస్‌వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న జ్యోతుల నవీన్

కలామ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న సభ్యులు

ఇన్నర్‌వీల్ సేవా కార్యక్రమాలు

తుని, న్యూస్‌టుడే: ఇన్నర్‌వీల్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ జి.అరుణశ్రీ అన్నారు. క్లబ్ స్థాపించి 25 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా పట్టణ పరిసరాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దివంగత అబ్దుల్ కలామ్ విగ్రహం ఆవిష్కరించారు. రూ.3 లక్షల వ్యయంతో ట్రైసైకిళ్లు, ఆర్వోప్లాంట్లు, రగ్గులు, చీరలు వంటివి పేదలకు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో తుని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వరలక్ష్మీ, ఎం.రజిత, ఎం.విజయలక్ష్మీ, మానస, రాణి తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్లు పంపిణీ చేస్తున్న 'అరబిందో' ప్రతినిధులు

బాలికలకు సైకిళ్ల అందజేత

తొండంగి: తీరప్రాంత గ్రామాల్లో బాలికా విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు 'అరబిందో' సంస్థ ప్రతినిధులు తెలిపారు. కేపీపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న 54 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులకు గురువారం లైఫియస్ ఫార్మా సంస్థ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ వీటిని అందించారు. హెచ్ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షలు.. దుప్పట్లు అందజేత

రౌతులపూడి: గిడజాం గ్రామంలో కేరింగ్ హార్ట్స్ ఫర్ లైఫ్ అనే సంస్థ ద్వారా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. పేదలకు, వృద్ధులకు దుప్పట్లను సంస్థ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్, వైస్ ప్రెసిడెంట్ పండు జాషువా, కోశాధికారి సత్యానందం, గ్రామపెద్దలు కలిసి అందించారు.

మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆరా

కోటనందూరు, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజనం శుచి, శుభ్రతతో అందించాలని ఎంఈవో శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. కాకరపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఆహారంలో నాణ్యత తగ్గితే చర్యలుంటాయన్నారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యం, పాఠశాల నిర్వహణ, దస్త్రాలు తదితర అంశాలపై చర్చించారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

నిరుపయోగంగా పశువుల తొట్టె

గుర్రంపాలెంలో పశువుల తొట్టెలపై పర్యవేక్షణ కొరవడి నిరుపయోగంగా ఉన్నాయి. శివాలయం సమీపంలో ఉన్న ఊర చెరువు గట్టును ఆనుకుని ఏర్పాటు చేసిన ఈ నీటి తొట్టెకు నీటి సదుపాయం లేకపోవడంతో పశువులు ఇబ్బందులు పడుతున్నాయి. చెరువులో నీరు అడుగంటడంతో రానున్న వేసవిలో నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని నీటితొట్టెలను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం.

తప్పుతోంది అదుపు.. ప్రమాదానికి పిలుపు

హైవేపై రోజూ వేల సంఖ్యలో వాహనాలు వెళ్తూ వస్తుంటాయి. ప్రమాదకరంగా లారీలు, ఆటోలపై ప్రయాణిస్తున్నప్పటికి ప్రమాదం పొంచి ఉందని గమనించాలని పోలీసులు తెలియజేస్తున్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రాణాపాయం తప్పదు. ఎక్కువగా ట్రక్కు ఆటోలు, పాసింజర్ల ఆటోల డ్రైవర్లు పరిమితికి మించి పాసింజర్లతో ప్రయాణించరాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

తుని పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో జగ్గంపేట ఈఈ బి.వీరభద్రరావు తెలిపారు. తుని పట్టణంలోని దివాణంవీధి, యాదవులపేట, బాడవవీధి పరిసర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

రైడర్లతో రోటరాక్ట్‌క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు

'రైడ్ ఫర్ రోటరీ' మైత్రి యాత్ర

తుని, న్యూస్‌టుడే: విశాఖ నుంచి మైసూర్ వరకు చేపట్టి 'రైడ్ ఫర్ రోటరీ' మైత్రి యాత్ర సభ్యులను శ్రీప్రకాష్ రోటరాక్ట్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. రోటరీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నార్వే, జర్మనీ, కెనడా తదితర దేశాలకు చెందిన విదేశీయులు పలువురు బైక్‌లపై ఈ యాత్ర చేపట్టారు. వీరు శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో కొద్దిసేపు ఆగి విద్యార్థులతో ముచ్చటించి, దేశ సంస్కృతి, సాంప్రదాయలు తమకు ఎంతో నచ్చాయన్నారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ రైడర్లను సన్మానించారు.

కేపీపురం డిగ్రీ కళాశాలలో వెబినార్

తొండంగి, న్యూస్‌టుడే: కేపీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సమకాలీన సాహిత్య సమాజంపై హిందీ ప్రభావం అనే అంశంపై జాతీయస్థాయి వెబినార్ జరిగింది. మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం హిందీ మాజీ విభాగాధిపతి రత్నాకర్ హాజరై ప్రాచీన సమాజం నుంచి హిందీ సాహిత్యం సమాజానికి స్పృశించిన వివిధ అంశాలను, ప్రభావాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెహర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

పామాయిల్ తోటలతో రైతులకు అధిక లాభాలు

శంఖవరం, రౌతులపూడి: పామాయిల్ తోటలతో రైతులకు అధిక లాభాలు ఉంటాయని ఉద్యానశాఖాధికారిణి దివ్యశ్రీ అన్నారు. శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని వజ్రకూటం, ఎస్.అగ్రహారం గ్రామాల్లో గురువారం ఉద్యానశాఖ-పతంజలి సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం 100శాతం రాయితీపై మొక్కలు అందిస్తుందన్నారు. వీటిని సాగు చేసే రైతులకు హెక్టార్‌కు రూ.21000, అంతర పంటల సాగు మరో రూ.21000 ఎరువుల నిమిత్తం ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు.

అవీ ఇవీ అన్నీ

నేడు ప్రజాదర్బార్

జగ్గంపేట గ్రామీణం: ఈనెల 9న జగ్గంపేట మండలం గొల్లలగుంట, కిర్లంపూడి మండలం గెద్దనాపల్లిలో ప్రజాదర్బార్, పల్లె పండుగ, రైతులకు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎవిఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొంటారని నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

మండల ఫొటోగ్రాఫర్ అధ్యక్షుడిగా..

గండేపల్లి: కిర్లంపూడి మండల ఫొటోగ్రాఫర్ నూతన అధ్యక్షుడిగా అడ్డాల చక్రధర్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు తోట సూరి సుబ్బారావు అన్నారు. గురువారం మురారి గ్రామంలో దుర్గమ్మ తోటలో కమిటీని నియమించారు. ఆయన మాట్లాడుతూ.. గౌరవ అధ్యక్షుడిగా జట్ల చిన్న, కార్యదర్శిగా దాడి ఉమాశంకర్ తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు.

దుకాణాల్లో తనిఖీలు.. అనధికార ఎరువుల సీజ్

గండేపల్లి, కిర్లంపూడి, న్యూస్‌టుడే: అనధికార ఎరువులను కలిగి ఉన్నా, అమ్మకాలు చేసినా కేసులు తప్పవని పెద్దాపురం డీఆర్సీ ఏడీఏ మాలకొండయ్య అన్నారు. గండేపల్లిలోని శ్రీలక్ష్మి గణపతి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణాన్ని వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. దుకాణంలో రూ.1.14 లక్షల విలువైన అనధికార ఎరువులు గుర్తించి విక్రయించకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం, రామకృష్ణాపురం, కిర్లంపూడి గ్రామాల్లో ఎరువుల దుకాణాలను అధికారులు గురువారం తనిఖీ చేశారు. ఫామ్ వ్యవసాయ అధికారిణి జ్యోతి, గండేపల్లి వ్యవసాయ అధికారిణి లక్ష్మి, కిర్లంపూడి వ్యవసాయాధికారిణి సుధామాధురి పాల్గొన్నారు.

అనధికార ఎరువులను గుర్తించిన అధికారులు

జూదం వద్దు బ్రో.. క్రీడలే ముద్దు

న్యూస్‌టుడే– జగ్గంపేట గ్రామీణం:

యువత జూదాలు, అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా క్రీడలవైపు ఆకర్షించేందుకు గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను నిర్వహించేందుకు పలువురు ముందుకొస్తున్నారు. గ్రామంలో స్నేహితులతో సందడి చేస్తూ వాలీబాల్, ముగ్గులపోటీలు, స్లోసైక్లింగ్, లెమెన్ స్పూన్, మ్యూజికల్ ఛైర్స్ వంటి క్రీడలను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు.

యువతకోసం వాలీబాల్ కోర్టు

మల్లిసాల గ్రామానికి చెందిన వ్యాపారి ఇంజరపు దుర్గ గ్రామంలోని యువత కోసం హంగులతో వాలీబాల్ కోర్టు సిద్ధం చేశారు. యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, ఖాళీగా ఉండకుండా క్రీడలవైపు ఆకర్షించేందుకు ఆలోచన చేశారు. ఆడుకునేందుకు సరైన మైదానం లేక పొలాల్లో, ఆడుకుంటున్న యువకులను ప్రోత్సహించేందుకు ముందుకొచ్చారు. ప్రధాన రహదారిని ఆనుకుని తనకు ఉన్న ఖాళీస్థలంలో ఐరన్‌పోల్స్ ఏర్పాటు చేసి చుట్టూ నెట్, విద్యుత్తు వెలుగులు సమకూర్చి రాత్రిపూట సైతం ఆడుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటివరకు రూ.2.5 లక్షలు ఖర్చుచేసి సౌకర్యాలు సమకూర్చారు. పండగ రోజుల్లోనే కాకుండా ఏడాది పొడవునా ఇక్కడ ఆడుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో..

మల్లిసాలకి చెందిన పలువురు యువకులు భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా సంప్రదాయ క్రీడలను నిర్వహిస్తున్నారు. సంక్రాంతికి స్వగ్రామానికి వచ్చే ఆడపడుచులు, అల్లుళ్లు, స్నేహితులను ఆప్యాయంగా పలకరించే వేదికగా మారుస్తున్నారు. చిన్నారులు, మహిళలు, యువతకు ప్రత్యేకంగా పోటీలను ఏర్పాటు చేసి సందడి చేస్తున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించి ప్రోత్సహిస్తున్నారు. ● ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన రైతు దాడిశెట్టి అనంతబాబ్జి గ్రామీణ క్రీడలను ఆడంబరంగా నిర్వహిస్తారు. తనకున్న ఎకరం పొలంలో ఎటువంటి పంట వేయకుండా సంక్రాంతికి నెలరోజుల ముందు నుంచే క్రీడా ఏర్పాట్లు చేస్తున్నారు. యువతకు, మహిళలకు ప్రత్యేకంగా క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ● జగ్గంపేట మండలం జె.కొత్తూరులో గత పదేళ్లుగా మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్నారు. ● ఏలేశ్వరం మండలం సిరిపురం, తిరుమాలి గ్రామాల్లో ఏటా సంక్రాంతిని పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం, బహుమతులు అందజేయడం ఆనవాయితీగా వస్తోంది.

మల్లిసాలలో ఏర్పాటైన వాలీబాల్ కోర్టు

పోలవరం కాలువలో మృతదేహం గుర్తింపు

జగ్గంపేట గ్రామీణం: స్థానిక గుర్రంపాలెం రోడ్డులోని పోలవరం కాలువలో గురువారం వ్యక్తి మృతదేహం లభ్యమైంది. వివరాలివీ.. జగ్గంపేట గోపాల్‌నగర్ కాలనీకి చెందిన **నైనపు వెంకన్న**(38) గత కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. నాలుగు రోజులుగా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు అన్నిప్రాంతాల్లో వెతికారు. గురువారం ఉదయం కాలువలో మృతదేహం లభ్యం కాగా సమీపంలో మెట్ల వద్ద అతని చెప్పులు ఉండడంతో బహిర్భూమికి వెళ్లి కాలుజారి పడిపోయినట్లుగా చెబుతున్నారు. మృతుడు అవివాహితుడు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకు వెళ్లారు. ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రఘునాథరావు తెలిపారు.

జూదరుల అరెస్టు

తుని గ్రామీణం: తలుపులమ్మ దేవస్థానం సమీపంలోని ప్రైవేట్ కాటేజీల్లో జూదం ఆడుతున్న 18 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై కృష్ణమాచారి తెలిపారు. గురువారం నిర్వహించిన దాడుల్లో 18 మందిని అరెస్టు చేసి రూ.30 వేలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

జగ్గంపేట గ్రామీణం: జె.కొత్తూరు శివారు రహస్యంగా నిర్వహిస్తున్న జూద శిబిరంపై దాడిచేసి నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. రూ.11,100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

(c) eenadu

ఈనాడు కర్నూలు
శుక్రవారం జనవరి 9, 2026

జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి తరలివచ్చిన మహిళా అభ్యర్థులు

ఈనెల 11 వరకు గడువు

పోస్టులకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 11 చివరి తేదీ కాగా.. ఇప్పటికే వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కో పోస్టుకు నాలుగైదు వేల సంఖ్యలో చేరడం ఖాయం. అన్ని పోస్టులకు మహిళలు మాత్రమే అర్హులు. ప్రతిభ ఆధారంగా 1:1 నిష్పత్తిలో ముఖాముఖిలకు పిలవనున్నారు. ప్రొవిజనల్ ఎంపిక జాబితాను ఈనెల 19న తేదీన ప్రకటించనున్నారు. 28న తుది ఎంపిక నిర్వహించనున్నారు.

కొలువు ధరఖాస్తులు

■ కేజీబీవీల్లో పోస్టుల భర్తీ ■ సిఫార్సు లేఖలకు అభ్యర్థుల యత్నం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయా(కేజీబీవీ)ల్లో 'పెద్ద' త్తున బోధనేతర సిబ్బంది భర్తీ కొందరికి 'పండగ' లా మారింది. నెల వేతనం రూ.15 వేల నుంచి రూ.21 వేల వరకు ఉండటంతో వేలాది మంది దరఖాస్తులు చేస్తున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ అర్హత కలిగిన పోస్టులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. వీటిని దక్కించుకునేందుకు నేతల చుట్టూ తిరుగుతున్నారు. నంద్యాల జిల్లాలో ఓ నాయకుడు సిఫార్సు లేఖల కోసం తాకిడి ఎక్కువ కావడంతో ఇటీవల కొంతమందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇన్ సర్వీసు సిబ్బందికి మొండిచేయి

కేజీబీవీల్లో ఇప్పటికే స్వీపరు, కుక్‌లు, హెడ్ కుక్‌లు, నైట్, డే వాచ్‌మెన్లు, అటెండరు, స్కావెంజరు పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ.7,500 వేతనం చెల్లిస్తున్నారు. వీరు పనిచేస్తున్న స్థానాలకే నోటిఫికేషన్ విడుదలైంది. వీరు దరఖాస్తు చేసుకోవడానికి మాత్రమే అర్హులు. వీరికి సర్వీసు సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆదేశాలు జారీ అయ్యాయి. మూడేళ్లుగా పనిచేస్తున్న తమ స్థానాల్లో వేరేవారికి అవకాశం కల్పించడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 111 పోస్టులు

▸ ఉమ్మడి జిల్లాలోని కేజీబీవీల్లో 111 పోస్టుల భర్తీకి సమగ్ర శిక్షా అభియాన్ ఇటీవల ప్రకటన విడుదల చేసింది. కర్నూలు జిల్లాలో 55 పోస్టుల్లో కేజీబీవీ టైప్-3 అటెండరు మూడు పోస్టులు, హెడ్ కుక్ నాలుగు, అసిస్టెంట్ కుక్ 10, డే, నైట్ వాచ్‌మెన్ 11, స్కావెంజర్ మూడు, స్వీపరు ఒక పోస్టుతో మొత్తం 32 పోస్టులున్నాయి. ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ మూడు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ 12, ఏఎన్ఎం పోస్టులు ఎనిమిది ఉన్నాయి.

▸ నంద్యాల జిల్లాలో ప్రకటించిన 56 పోస్టుల్లో కేజీబీవీ టైప్-4లో ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు ఐదు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు తొమ్మిది, ఏఎన్ఎంలు 9, అకౌంటెంట్ ఒకటి, హెడ్ కుక్ రెండు, అసిస్టెంట్ కుక్ ఐదు, డే వాచ్‌మెన్లు ఒకటి, నైట్ వాచ్‌మెన్లు నాలుగు, అటెండర్ ఒకటి, స్వీపర్ మూడు, స్కావెంజర్ ఒకటి, కేజీబీవీ టైప్-4లో వార్డెన్లు నాలుగు, పార్ట్‌టైం టీచర్లు ఐదు, హెడ్‌కుక్ రెండు, అసిస్టెంట్ కుక్‌లు రెండు, చౌకీదార్ రెండు పోస్టులున్నాయి.

▸ టైప్-3 కేజీబీవీ అంటే అక్కడ రెసిడెన్షియల్ తరహాలో బోధన జరుగుతుంది. టైప్-4 కేజీబీవీల్లో విద్యార్థులకు వసతి గృహం ఉంటుంది. బోధన సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో జరుగుతుంది. వసతి గృహాల్లోని వంట చేయడానికి సరిపడా సిబ్బందిని నియమించనున్నారు.

చువ్వల అంచున గువ్వల ప్రాణాలు

హొళగుంద మండలం బొమ్మనగుండనహళ్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం భవనాల మధ్య ప్రహరీ నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వం పనులు చేపట్టింది. గుత్తేదారులు ఇనుప చువ్వలు వేసి, పనులు మధ్యలోనే వదిలేశారు. ఇనుప చువ్వలు అలాగే ఉండటంతో విద్యార్థులకు ఆటంకంగా మారింది. – న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణం

నిధులు దండుకుంటున్నారు

■ ఎస్ఎస్ ట్యాంకుల నిర్వహణలో అక్రమాలు ■ నీటి నిల్వలు తగ్గినా పూర్తిగా చెల్లింపులు

విహంగ నేత్రం

కర్నూలు జడ్పీ, మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో వేసవికుంటలు వాటికి అనుసంధానంగా ఏర్పాటైన సీపీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణలో భారీ అక్రమాలు జరుగుతున్నాయి. కొందరు గుత్తేదారులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి దశాబ్దాలుగా పథకాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. తక్కువకు టెండర్లు దక్కించుకొని.. పథకాలను సక్రమంగా నిర్వహించకుండా.. నిబంధనల మేరకు నీటిని శుద్ధి చేయకుండా రూ.కోట్లు స్వాహా చేస్తున్నారు. వేసవి కుంటల్లో కనీస నీటినిల్వలు లేకపోయినా.. శుద్ధి చేయకుండా నీటిని విడుదల చేస్తూ.. ప్రభుత్వం కళ్లు కప్పి పూర్తిస్థాయిలో బిల్లులు జేబుల్లో వేసుకుంటున్నా అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు మాముళ్ల మత్తులో వారికి సహకరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

నమ్మబుద్ధికాని నీటిశుద్ధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 39 వేసవికుంటలు (ఎస్ఎస్ ట్యాంకులు) ఉన్నాయి. వీటి ద్వారా 342 గ్రామాల పరిధిలోని 9.99 లక్షల మంది ప్రజలు శుద్ధిచేసిన నీరు సరఫరా చేయాల్సి ఉంది. వీటి నిర్వహణకు ప్రభుత్వం ఏటా రూ.25.89 కోట్లు కేటాయిస్తుంది. వీటి నుంచి సీపీడబ్ల్యూఎస్‌ల నీటిని పంపింగ్ చేసిన తర్వాత అక్కడ శుద్ధిచేసి గ్రామాలకు సరఫరా చేయాల్సి ఉంది. నిబంధనల మేరకు నీటిశుద్ధి జరగడం లేదు. కొన్నిచోట్ల చెరువుల నుంచి వచ్చే నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారు.

నిర్వహణకు నీళ్లొదిలారు

30- 35 ఏళ్ల కిందట నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకుల నీటి నిల్వ సామర్థ్యం ఏటా తగ్గిపోతోంది. పూడిక పేరుకుపోయింది. నాడు పిచ్చిమొక్కలు పెరిగినా తొలగించడం లేదు. కన్స్ట్రక్షన్ నిర్వహణ పనులు చేపట్టిన దాఖలాల్లేవు. వేసవిలో నీటి నిల్వ తగ్గిపోవడంతో అన్ని గ్రామాలకు నీరివ్వలేని పరిస్థితి నెలకొంది. కొందరు గుత్తేదారులు మాత్రం అన్ని గ్రామాలకు నీరు ఇస్తున్నట్లు ఎం.బుక్‌లో నమోదు చేస్తూ యథేచ్ఛగా బిల్లులు డ్రా చేస్తున్నారు. కొందరు ఉద్యోగులు వారికి సహకరిస్తూ నిధులు దోచిపెడుతున్నారు.

'తక్కువ'కు దక్కించుకుని

సీపీడబ్ల్యూఎస్ పథకాలను దక్కించుకునేందుకు గుత్తేదారులు పోటీపడ్డారు. కొందరు ఏకంగా 40 శాతం వరకు తక్కువ (లెస్)కు టెండరు వేసి దక్కించుకున్నారు. 20- 25 శాతం తక్కువకు టెండర్లు వేసినవి చెల్లుబాటు ఉంది. పోటీ పెరగడంతో కొందరు అతి తక్కువ మొత్తానికి నీటి పథకాలు నిర్వహిస్తామని ముందుకొచ్చారు. ఆదోని డివిజన్ పరిధిలోని పలు పథకాలను 30- 40 శాతం తక్కువకే దక్కించుకున్నారు. అన్ని గ్రామాలకు నీరు సరఫరా చేయకున్నా చేసినట్లు చూపుతున్నారు.

కౌతాళం మండలంలోని హాల్వి ఎస్ఎస్ ట్యాంకు పరిస్థితి ఇది. 16 గ్రామాల్లో నివసిస్తున్న 19,490 మందికి నీరు సరఫరా చేయాల్సి ఉంది. 12.96 ఎంసీఎఫ్‌టీ సామర్థ్యం కలిగిన ఈ ట్యాంకులో ప్రస్తుతం సగం నీరే ఉంది. పిచ్చిమొక్కలు, పూడిక పెరిగి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. దీని నిర్వహణకు ప్రభుత్వం ఏటా రూ.73 లక్షలు కేటాయిస్తోంది. 40 శాతం లెస్‌కు టెండర్ దక్కించుకున్న గుత్తేదారు సగం గ్రామాలకు మాత్రమే రోజు విడిచి రోజు నీరు ఇస్తున్నారు. వల్లూరు, హాల్వి, గోతులదొడ్డి, గుడికంబాలి, మరళి, నదిచాగి, కంబలనూరు గ్రామాలకు నీరు అందడం లేదని గ్రామీణులు చెబుతున్నారు.

మంత్రి లోకేశ్‌తో గుడిసె కృష్ణమ్మ, పూల నాగరాజు యాదవ్

గెలుపే ధ్యేయంగా పనిచేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచించారు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, పార్టీ ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు యాదవ్ గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ పటిష్ఠతకు అమలుచేయాల్సిన కార్యాచరణపై ఆయన దిశానిర్దేశం చేశారని వారు తెలిపారు.

పాలకూట విషం

■ ఉమ్మడి జిల్లాలో పడిపోయిన ఉత్పత్తి
■ పెంచేందుకు నిషేధిత ఆక్సిటోసిన్ వినియోగం

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. పాలకు డిమాండ్ పెరిగింది. దీన్ని సొమ్ము చేసుకునేందుకు ప్రైవేటు డెయిరీల నిర్వాహకులు, పాల వ్యాపారులు అడ్డదారులు తొక్కుతున్నారు. కృత్రిమంగా పాల ఉత్పత్తి పెంచేందుకు పాడిపశువులకు నిషేధిత ఆక్సిటోసిన్ సూదిమందు ఇస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికెళ్లింది. ఈ ఇజెక్షన్ ఇచ్చిన ఆవులు, గేదెల పాలు తాగితే ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని తెలిసినా.. అటు ఔషధ దుకాణదారులు, పశు సంవర్ధకశాఖ అధికారులు ప్రోత్సహిస్తూ.. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.

ప్రైవేటు డెయిరీల నిర్వాకం

▸ ఉమ్మడి జిల్లాలో 2.55 లక్షల పాడిపశువులు ఉండగా.. ప్రస్తుతం వీటిలో 2 లక్షల్లోపు పశువులు పాలు ఇస్తున్నాయి. వర్షాకాలంలో రోజుకు సగటున 5- 6 లీటర్ల చొప్పున పాల ఉత్పత్తి ఉంటుంది. ప్రస్తుత చలికాలంలో పాల దిగుబడి కొంత మేర తగ్గింది. రానున్న వేసవిలో మరింత తగ్గే ఆస్కారముంది. ఏటా వేసవిలో 20- 30 శాతం మేర పాల ఉత్పత్తి తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

▸ పాల కొరతను అధిగమించేందుకు ప్రైవేటు డెయిరీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. పాల పొడితో పాలు తయారు చేసి ప్రజలకు విక్రయిస్తున్నాయి. పాలు ఉత్పత్తి చేసే రైతులకు లీటరుకు రూ.2, రూ.3 ఆదాయం మాత్రమే వస్తుండగా.. కొందరు వ్యాపారులు కల్తీ చేయడం ద్వారా లీటరుపై రూ.10కు పైగా లాభం పొందుతున్నారు.

ఊసేలేని తనిఖీలు

▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పశువుల ఔషధ దుకాణాలు, పాల డెయిరీలు, పాల ఉత్పత్తిదారులపై పశు సంవర్ధక శాఖ అధికారుల నిఘా పూర్తిగా కొరవడింది. ఆకస్మిక తనిఖీల ఊసే లేకుండాపోయింది.

▸ పశువైద్యశాలలకు వచ్చే మందులను కూడా కొందరు పశువైద్యులు, పశువైద్యాధికారులు ప్రైవేటు క్లినిక్‌లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

▸ ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను వినియోగించరాదని పాడి రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులే పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ సూది మందుతో పాల ఉత్పత్తి పెరుగుతుందన్నది అపోహ మాత్రమేనని అధికారులు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వాడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

నిషేధించినా.. ప్రోత్సహిస్తున్నారు

▸ గతంలో ప్రత్యేక పరిస్థితుల్లో పశువుల్లో హార్మోన్ల అసమతుల్యతను నివారించేందుకు, పాల ఉత్పత్తి పెంచేందుకు వైద్యుల సూచన మేరకు ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు చేసేవారు. తర్వాత అది ప్రమాదకరమని గుర్తించి ప్రభుత్వాలు నిషేధించాయి. అయినాసరే పట్టణాల్లోని కొన్ని మందుల దుకాణాల వారు ఆక్సిటోసిన్ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారు. 100 ఎంఎల్ సూదిమందును రూ.300 వరకు విక్రయిస్తున్నారు.

▸ వైద్యుల సలహా తీసుకోకుండానే కొందరు గేదెలకు వేస్తున్నారు. దీని వల్ల పశువుల్లో హార్మోన్లు అధికంగా ఉత్పత్తయ్యి చేపు పెరుగుతుంది. ఆ తర్వాత పశువులు ఎదకొచ్చినా చూలు కట్టవు.

▸ పశువుల్లో హార్మోన్ల సమతుల్యత దెబ్బతిని రోగాల బారినపడి చనిపోయే ప్రమాదం ఉంది. ఈ సూదిమందు వేసిన పశువుల పాలు తాగితే గర్భిణులు అనారోగ్యానికి గురవుతారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది.

మొత్తం కుటుంబాలు: 13.57 లక్షలు | వీరికి కావాల్సిన పాలు(నిత్యం): 13.32 లక్షల లీటర్లు | ప్రస్తుతం అవుతున్న ఉత్పత్తి: 8- 8.50 లక్షల లీటర్లు

హరిత కుమారి.. విజయభేరి

ఆదోని పట్టణానికి చెందిన హరితకుమారి మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాపోటీల్లో విజయభేరి మోగిస్తున్నారు. ఆదోని ఆర్ట్స్ కళాశాలలోని కార్యాలయ పరిపాలన విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. ఓ వైపు ఉద్యోగం, ఇంటి పనులతో పాటు నిత్యం గంటన్నర పాట మైదానంలో జాగింగ్, యోగా సాధన అలవాటుగా మార్చుకున్నారు. పాఠశాల స్థాయిలో త్రో బాల్ క్రీడాకారిణి కావడంతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి అవార్డులు అందుకున్నారు. అదే ఆసక్తితో నేటికీ క్రీడా రంగంలో కొనసాగుతున్నారు. ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లో వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళా విభాగం 40 ప్లస్‌లో హరితకుమారి పాల్గొని.. షాట్‌పుట్, 100 మీటర్ల పరుగు, 50 మీటర్ల స్ప్రింటర్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఈ ఏడాది థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. గత 15 ఏళ్లుగా అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. ఇప్పటి వరకు 12 రాష్ట్ర స్థాయి, ఐదు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తలపడ్డారు. షాట్‌పుట్, జావెలిన్, డిస్కస్ త్రో, పరుగు పందెం తదితర పోటీల్లో పట్టు సాధించారు. ఇప్పటి వరకు 15 స్వర్ణాలు, పది రజతం, 15 కాంస్య పతకాలు సాధించింది. "ఎప్పటికైనా అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అవార్డు అందుకోవాలనేది తన లక్ష్యమని, అందుకు తగ్గట్లు సాధన చేస్తున్నట్లు" ఆమె పేర్కొన్నారు.

–న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

జిల్లా పరిషత్ విభజనకు కసరత్తు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం ఈ ఏడాది సెప్టెంబరు 24 నాటికి పూర్తవుతుంది. ఆలోపే నంద్యాల జిల్లాలో జడ్పీ తాత్కాలిక కార్యాలయం ఏర్పాటుచేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈమేరకు నంద్యాలలో జడ్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా జడ్పీ అధికారులు కసరత్తు ప్రారంభించారు. నూతన భవనానికి స్థలం కేటాయించాలని నంద్యాల కలెక్టర్‌కు లేఖ పంపుతున్నామని జడ్పీ సీఈవో నాసరరెడ్డి గురువారం తెలిపారు. కార్యాలయానికి అవసరమైన భవనం, ఉద్యోగులు తదితర అంశాలపై నివేదిక పంపాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈమేరకు వివరాలతో నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

అక్షర ఆంధ్ర.. ఆర్థిక కాంతులు

చదువుకుంటున్న పొదుపు మహిళలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పొదుపు సంఘాల్లోని మహిళలు వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తున్నారు. వీరిలో చాలామందికి చదువు రానికారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2022లో ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ప్రారంభంలో ఈ కార్యక్రమానికి ఆదరణ దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉల్లాస్ కార్యక్రమాన్ని 'అక్షర ఆంధ్ర'గా మార్చి పకబ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది.

ఆర్థిక భద్రతకు భరోసా

చదువు రాని కారణంగా ఎంతోమంది మోసపోతున్నారు. మహిళలు అక్షరాస్యులైతే ఆర్థిక భద్రతకు భరోసా లభిస్తుంది. అక్షరాలు గుర్తించడం, సొంతంగా సంతకం చేయడంతో పాటు చిన్న చిన్న లేఖలను చదవడాన్ని వాలంటీర్లు వారికి నేర్పిస్తున్నారు. నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించడంతో పాటు అక్షర ఆంధ్ర కింద అక్షరాలు నేర్పిస్తున్నారు.

ఎఫ్ఎల్ఎన్ఏ ద్వారా పరీక్ష

అక్షర ఆంధ్ర కింద మహిళలకు చదువు నేర్పడంతో పాటు వారికి ఫండమెంటల్ లిటరసీ న్యూమరికల్ అసెస్మెంట్ (ఎఫ్ఎల్ఎన్ఏ) పరీక్ష నిర్వహిస్తారు. వీరితో అక్షరాలు దిద్దించడంతో బ్యాంకు లావాదేవీలు, చరవాణుల్లో సంక్షిప్త సందేశాలు, సమాచారం చూసుకోవడం, సంఖ్యలు గుర్తించడం వంటివి నేర్పిస్తారు. అక్షరాలు రాయడం, అంకెలు గుర్తించడం వచ్చిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తారు.

స్వచ్ఛతకు తుప్పు

● మూలకు చేరిన శుభ్రత పరికరాలు

పరిశీలన

ఆదోనిలో దుమ్ముపట్టిన రహదారి స్వీపింగ్ వాహనాలు

ఆదోని, నంద్యాల పురపాలికలు, ఎమ్మిగనూరు, డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పురపాలికల్లో చెత్త తరలింపు వాహనాలకు 'దుమ్ము'లో కూరుకుపోయినా సిబ్బందిలో చలనం లేదు. తక్కువ సమయంలో వేగంగా స్వచ్ఛత సేవలందించాలనే సంకల్పంతో 2014-19 మధ్య కాలంలో పురపాలికలకు ఆధునిక యంత్రాలు అందించారు. గత వైకాపా హయాంలో వీటిని మూలకు చేర్చారు.

ఎక్కడా ఎలా ఉందంటే..

▸ ఆదోని పట్టణంలో నిత్యం 80-90 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. రెండు స్వీపింగ్ యంత్రాలు పదేళ్లుగా వృథాగా పెట్టేశారు. ఒక పెద్ద కంప్యాక్టరు మరమ్మతుల కోసం పంపించి ఏడాది అవుతోంది. మూడు మినీ లోడర్లలో ఒకటే సేవలందిస్తోంది. మిగిలినవి మూలకు చేరాయి. ఫాగింగ్ వాహనం పరిస్థితే అంతే. ఓ ట్రాక్టరు తుక్కుగా మార్చేసి మూలకు నెట్టారు.

▸ ఎమ్మిగనూరులో నిత్యం 56 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతుంది. నాలుగు కంప్యాక్టర్ల నిర్వహణ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రెండు రహదారి స్వీపింగ్ వాహనాలు తెచ్చినప్పటి నుంచి బయటకు తీస్తే ఒట్టు.

▸ నంద్యాలలో నిత్యం 110 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. తోపుడు బండ్లు 157, ట్రైసైకిళ్లు 12, ట్రాక్టర్లు 12, టిప్పర్లు 2, పెద్ద కంప్యాక్టర్లు 2, చిన్నవి 5 ఉన్నా.. వీటిలో కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. స్వీపింగ్ యంత్రాలున్నా వినియోగించడం లేదు.

రూ.లక్షలు వెచ్చించారు

▸ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పురపాలక సంఘాలకు కంప్యాక్టర్లు, మినీ కంప్యాక్టర్లు, లోడర్లు, పొక్లెయిన్‌లు, స్వీపింగ్ వాహనాలు తదితరాలు అందజేశారు.

▸ ఒక్క కంప్యాక్టరు రూ.45 లక్షలు, చిన్న కంప్యాక్టరు రూ.25 లక్షలు, స్వీపింగ్ వాహనాలు రూ.15 లక్షలు, మినీ లోడర్లు రూ.16 లక్షలు, పొక్లెయిన్ రూ.35-40 లక్షల ధరలు పలుకుతున్నాయి. ఇలా ప్రతి వాహనం రూ.లక్షలు విలువ చేసేవి.. వీటితో స్వచ్ఛత పనులు క్షణాల్లో చేసే సామర్థ్యం ఉన్నవి.

▸ ట్రాక్టరు సామర్థ్యం 3-4 టన్నులు, కార్మికులు చేతులతో చెత్తాచెదారం ఎత్తాల్సి ఉంటుంది. కార్మికుల అవసరం లేకుండా కేవలం ఒకే ఒక్క సాంకేతిక సహాయకుడితో డంపర్‌బిన్లలో పోగైన చెత్తను నిమిషంలో ఖాళీ చేయగలదు. పెద్ద కంప్యాక్టరు ఏకకాలంలో ఐదారు ట్రాక్టర్ల చెత్తను మోసుకెళ్తుంది. చిన్న కంప్యాక్టరు మూడు ట్రాక్టర్ల చెత్త ఎత్తుకెళ్తుంది. ఇంతటి సామర్థ్యం ఉన్న వాహనాలను వృథాగా వదిలేశారు.

12న డోన్‌లో అప్రెంటిస్‌షిప్ మేళా

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 12వ తేదీన ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీఐ కళాశాలల జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ ఎస్.ప్రసాదరెడ్డి తెలిపారు.

గెర్కిన్ దోస.. మార్చెను దశ

పొట్టి దోస.. రైతులకు గట్టిమేల్ తలపెడుతోంది. వారి దశ మార్చి.. లాభాల దిశగా నడిపిస్తోంది. నాడు పగలతో చీకట్లు కమ్ముకున్న దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామస్థులు సేద్యంతో ఉషోదయం వైపు అడుగులేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతు రంగస్వామి 16 ఏళ్ల కిందట మొదటిసారిగా గెర్కిన్ సాగుకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్‌లో గెర్కిన్ దోస సాగుకు సంబంధించిన విషయాలు తెలుసుకొన్నారు. అక్కడ ఓ కంపెనీ వారు గెర్కిన్ విత్తనాలు ఇవ్వడంతో దేవనకొండకు తెచ్చారు. తక్కువ కాలంలో అధిక ఆదాయం రావడంతో ప్రస్తుతం పల్లెదొడ్డి, బుర్రకుంట, పి.కోటకొండ, తెర్నేకల్, గుండ్లకొండ, జిల్లడబుడకల, కరివేముల, కప్పట్రాళ్ల తదితర గ్రామాల రైతులు దృష్టి సారించారు. ప్రస్తుతం నాలుగు వందల ఎకరాల్లో సాగైంది. ఎకరాకు 50 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. దోస కాయ పరిమాణం బట్టి ధర కేటాయిస్తారు. కంపెనీదారులే నేరుగా రైతు వద్దకు వచ్చి కొనుగోలు చేస్తారు. "45 రోజుల్లోనే పంట చేతికి వస్తోంది. మూడు రోజులకు ఒక కోత వస్తుంది.. ఇప్పటి వరకు 12 కోతలొచ్చాయి. రెండెకరాలకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టా.. రూ.3 లక్షల వరకు ఆదాయం వచ్చింది.. మరో ఆరు కోతలకు అవకాశం ఉందని" రైతు ఖాసీం తెలిపారు.

– న్యూస్‌టుడే, దేవనకొండ

ఆయుష్ పోస్తున్నారు

■ కేంద్రాలకు మందుల పంపిణీ
■ సిబ్బంది నియామకానికి చర్యలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: 'ఆయుష్' వైద్య సేవలపై 'కూటమి' ప్రభుత్వం దృష్టి సారించింది.. నిధుల్లేక గత కొన్నేళ్లుగా ఆయా కేంద్రాల నిర్వహణ అటకెక్కింది.. అదేవిధంగా ఔషధాల పంపిణీ లేదు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు రూ.కోటి విలువైన మందులను సరఫరా చేసింది. రాయలసీమలోనే 10 పడకల ఆసుపత్రిగా ఉన్న బనగానపల్లి ఆసుపత్రి మరమ్మతులకు రూ.16 లక్షలు మంజూరు చేసింది. జిల్లా కేంద్రమైన నంద్యాల దవాఖానాకు రూ.50 లక్షలు, పాణ్యానికి రూ.30 లక్షలు, శిరివెళ్ల, దొర్నిపాడు, జిల్లెల్లకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి.

బనగానపల్లి కేంద్రానికి ఇటీవల వచ్చిన ఔషధాలు

ఖాళీల భర్తీకి ఒప్పందం

▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి ఆస్పత్రులు 14, ఆయుర్వేదిక్ 42 యునానీ వైద్యశాలలు 11, నాచురోపతి 2 వరకు ఉన్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ కింద 2014-19లో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు.

▸ ప్రతి ఆసుపత్రిలో ఓ వైద్యుడు, ఫార్మసిస్ట్, అటెండర్, స్వీపర్, ఏఎన్ఎం ఉండాలి. యునానీ మినహా మిగిలిన వైద్యాలయాల్లో ఏళ్ల తరబడి వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

▸ గతంలో ఆయా కేంద్రాల్లో పక్షవాతం, కీళ్లు, కండరాల నొప్పులు తదితరాలకు చికిత్స అందించేవారు. సిబ్బంది లేకపోవడంతో మంచాలు, ఇతర వైద్య పరికరాలు ఎందుకు పనికి రాకుండా పోయాయి. ''ఒప్పంద ప్రాతిపదికన సిబ్బంది నియామకానికి ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయి.. త్వరలో భర్తీ చేయనున్నట్లు'' ఆర్‌జేడీ డా.శేఖర్‌బాబు తెలిపారు.

వీటిపై దృష్టి పెట్టాలి

▸ కర్నూలు నగరంలోని ఆయుర్వేద ఆసుపత్రిలో ఇన్‌ఛార్జి వైద్యుడే సేవలందిస్తున్నారు. ఇద్దరు సిబ్బందితో నెట్టుకొస్తున్నారు. దొర్నిపాడులోని యునాని వైద్యశాల వైద్యురాలు బదిలీ కావడంతో ఆస్పత్రి మూతపడింది. అలాగే సంజామల మండలం ఆకుమళ్లలో వైద్యులు, సిబ్బంది లేక ఆయుర్వేద ఆస్పత్రికి తాళం వేశారు.

▸ ఆళ్లగడ్డలో వైద్యుడు బదిలీపై వెళ్లడం, సిబ్బంది లేక ఆయుర్వేద ఆసుపత్రిలో మూతపడే దశకు చేరుకుంది. కృష్ణగిరిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో హోమియో వైద్యశాల నిరుపయోగంగా మారింది. రుద్రవరం మండలం ఆలమూరులో ఆయుర్వేద ఆస్పత్రిలో సిబ్బంది లేక దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది.

▸ డోన్ ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్యాధికారిణి, అటెండరే విధులు నిర్వహిస్తున్నారు. అవుకు మండలం గుండ్లశింగవరంలో ఉన్న ఒకే ఒక ఫార్మసిస్ట్ బదిలీ కావడంతో ఆసుపత్రి అలంకారప్రాయంగా మారింది. రుద్రవరంలో వైద్యుడు లేక ఏళ్లయింది. ఫార్మసిస్టే సేవలు అందిస్తున్నారు.

(c) eenadu

మిర్చి గరిష్ఠ ధర రూ.16,899

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం సూపర్‌-10 రకం మిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.16,899 పలికింది. తేజ రకం రూ.15,689, ఆర్మూర్ రకం మిర్చి రూ.14,169తో అమ్ముడుపోయాయి. కందులు క్వింటా రూ.3 వేలు, మధ్యస్థం రూ.7,089, గరిష్ఠ ధర రూ.7,239 ధర పలికాయి. వేరుసెనగకాయలు రూ.8,720, ఆముదాలు రూ.6,116, మొక్కజొన్నలు రూ.1,750, కందుల పడలు రూ.5,575, శనగలు రూ.2,501, ఉల్లి రూ.1,817, కొర్రలు రూ.2,401, మినుములు రూ.7,820, సజ్జలు రూ.2,169తో వ్యాపారులు ఈ-నామ్ పద్ధతిలో కొనుగోలు చేశారు.

కళాశాలలకు 10 నుంచి సంక్రాంతి సెలవులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కళాశాలలకు ఈనెల 10 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఇస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసినట్లు ఆర్‌ఐవో లాలెప్ప గురువారం తెలిపారు. సెలవు రోజుల్లో ఎవరైనా తరగతులు నిర్వహించినట్లు తమకు ఫిర్యాదులు అందితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవుల అనంతరం ఈనెల 21, 22, 23 తేదీల్లో జరుగనున్న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, ఎన్విరాన్‌మెంట్ పరీక్షకు ప్రతి విద్యార్థి హాజరయ్యేలా ప్రిన్సిపాళ్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం-ఆర్.కొత్తపల్లె గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై కేసీ తిరుపాల్ తెలిపిన వివరాల మేరకు.. డోన్ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నరేష్‌ఆచారి (39) అనే వ్యక్తి బనగానపల్లె పట్టణంలో నివాసం ఉంటూ స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. పని నిమిత్తం స్వగ్రామానికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వచ్చే క్రమంలో ఆర్‌ఎస్ రంగాపురం-ఆర్‌కొత్తపల్లె గ్రామాల సమీపంలో జాతీయ రహదారి పక్కన నిలిచి ఉన్న ట్రాక్టరును ప్రమాదవశాత్తు ఢీకొట్టాడు. ప్రమాదంలో నరేష్ ఆచారి తీవ్రంగా గాయపడగా బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

AGRICULTURAL MARKET COMMITTEE, KURNOOL

Roc.No.83/2024 & 122/2022 Dt.08.01.2026

e-Procurement Auction Notice

Auctions are invited for allotment of vacant shops and space blocks through www.konugolu.ap.gov.in. For further details visit Agricultural Market Committee, Kurnool during the office hours on all working days

Sd/- R.JAYALAKSHMI, Selection Grade Secretary

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

రీజనల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ నెం.0877-2221464

అద్దెకు / లీజుకు భవనము కావలెను

మా కర్నూలు శాఖ (కర్నూలు జిల్లా)ను తరలించుటకుగాను అద్దె/లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన 1500 చ.అ.ల వరకు కార్పెట్ ఏరియా గల భవనం కావలెను. ఆసక్తి గల వారు తేది. 17.01.2026న మ॥ 3 గం.ల లోపు దరఖాస్తు ఫారములు పంపవలెను. పూర్తి వివరములకు బ్యాంకు యొక్క వెబ్‌సైట్ www.iob.in లేదా మా కర్నూలు శాఖ - బ్రాంచి మేనేజర్: 8925950392ను సంప్రదించగలరు.

చీఫ్ రీజనల్ మేనేజర్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్, 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003, ఆంధ్రప్రదేశ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 5వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పీసీ-1, టీటీసీ ఇండస్ట్రియల్ ఏరియా, ముగస్లాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిశూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

తెల్పిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవైనా ఉంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 5,17,000/- [illegible]
ధరావతు (రూ.లలో)	రూ. 5,11,700/- [illegible]
బిడ్ పెంపుదల సొమ్ము:	రూ. 10,000/- [illegible]
ధరావతుతో బిడ్/ టెండర్లు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం:	27-1-2026 సా.5.00 గం. [illegible]
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం:	28-1-2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం. [illegible] https://www.bankeauctions.com [illegible]

[illegible]

తేది: 9-1-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కర్నూలు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ [illegible]

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

తెల్పిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవైనా ఉంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	రూ.5,75,00,000/- [illegible]
ధరావతు (రూ.లలో)	రూ.57,50,000/- [illegible]
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- [illegible]
ధరావతుతో బిడ్/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	11.02.2026 సా.5.00 గం.లోగా [illegible]
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం	12.02.2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం. [illegible] https://www.bankeauctions.com [illegible]

[illegible]

తేది: 09-01-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కర్నూలు & తిరుపతి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఆటేదైనా.. గెలుపు బాటే

- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక
- ప్రత్యేకంగా నిలుస్తున్న ఆదర్శ విద్యార్థులు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులు.. ప్రతిభ, ఆసక్తి ఉంది. ప్రోత్సహించే వారుంటే దూసుకెళ్తామని నిరూపించారు. క్రీడల్లో తమ సత్తా చాటుతున్నారు. ఆలూరు నియోజకవర్గంలోని పుటకలమర్రి ఆదర్శ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు విద్యతో పాటు అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్‌లో హ్యామర్‌త్రోలో ఒకరు, పోల్‌వాల్ట్‌లో ఒకరు, నెట్‌బాల్‌లో ఇద్దరు, హర్డిల్స్ ఇద్దరు విద్యార్థులు క్రీడల్లో సత్తాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

భానుశ్రీ.. పతకాల సిరి

ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామానికి చెందిన భారతి, అంజనయ్య రైతు దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె భానుశ్రీ పదో తరగతి చదువుతోంది. గతంలో ఈత పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణించింది. గత నెలలో కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో వంద మీటర్ల హర్డిల్స్ పరుగు పందెంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. క్రీడల్లో సత్తాచాటి పాఠశాలకు, గ్రామానికి పేరు తెస్తానని, సైన్యంలో చేరి దేశ సేవ చేస్తానని చెబుతోంది భానుశ్రీ.

శభాష్ శిరీష

ఎనిమిదో తరగతి విద్యార్థిని శిరీష స్వగ్రామం చెన్నంపల్లి. ప్రశాంతి, చిన్నరంగన్న దంపతులకు మొదటి సంతానం. గతంలో నెట్‌బాల్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంది. క్రీడలపై ఆసక్తితో నిత్యం సాధన చేస్తూ పట్టు సాధిస్తోంది. ఇటీవల జరిగిన పోటీల్లో అండర్-17 విభాగంలో హ్యామర్‌త్రో ఆటలో మొదట స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర, జాతీయ క్రీడల్లో సత్తాచాటుతానని ధీమా వ్యక్తం చేస్తోంది శిరీష. క్రీడా కోటాలో ఎస్సై ఉద్యోగం పొందుతానని చెబుతోంది.

మన శివశంకర్

శివశంకర్ స్వగ్రామం ముత్తుకూరు. ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అమ్మానాన్న మల్లమ్మ, రాష్ట్రకృష్ణ వ్యవసాయం చేస్తూ.. కుమారుడిని చదివిస్తున్నారు. రెండు నెలల కిందట లాంగ్ జంప్‌లో రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని నాలుగో స్థానంలో నిలిచాడు. గత నెలలో జరిగిన అండర్-14 విభాగంలో నెట్‌బాల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్సై ఉద్యోగం సాధించి ప్రజలకు సేవచేస్తానని చెబుతున్నాడు శివశంకర్.

పార్శ్వనాథుని సేవలో అదాని కుటుంబ సభ్యులు

ఆలయం వద్ద అదాని కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతున్న తహసీల్దార్ శేషఫణి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో వెలసిన పార్శ్వనాథ్ స్వామిని అదాని గ్రూపునకు చెందిన రాజేశ్ అదాని, వినోద్ అదాని కుటుంబ సభ్యులు గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గుజరాత్ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మంత్రాలయం చేరుకున్నారు. రోడ్డు మార్గంలో పెద్దతుంబళం చేరుకున్నారు. జైన్ దేవాలయ నిర్వాహకులు, ఆదోని తహసీల్దార్ శేషఫణి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆదోని తాలూకా సీఐ నల్లప్ప, పెద్దతుంబళం ఎస్సై విద్యుత్, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. [illegible]

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: ADONITF1607290018

[illegible]

అడ్డంగా 10.05 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణాలు 61 అడుగులు లేదా 18.59 మీటర్లు కలిగి, మొత్తం 2013 చదరపు అడుగులు లేదా 223.66 చదరపు గజాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సదరు స్థలంలో తూర్పు-పడమరలు 32 అడుగులు x 57.75 అడుగులు = 1848 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం, దానికి సంబంధించిన అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా.

తేది: 06-01-2026 అధీకృత అధికారి
ప్రదేశం: ఆదోని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాయలసీమ ఎత్తిపోతలపేరుతో రూ.882 కోట్లు కొట్టేశారు

బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఈనాడు, కర్నూలు : రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో వైకాపా నాయకులు రూ.882 కోట్లు కొట్టేశారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆరోపించారు. కర్నూలు నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.3,825 కోట్ల వ్యయంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టు చేపట్టడంతో తెలంగాణకు చెందిన జి.శ్రీనివాస్ అనే వ్యక్తి జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో ఎన్జీటీ స్టే విధించడంతో పాటు నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను రూ.2.63 కోట్ల అపరాధ రుసుము విధిస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. మట్టి పనులు 17.7 శాతం పూర్తయ్యాయని.. ఇందుకుగాను రూ.882 కోట్లు ఖర్చయినట్లు చూపి భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. తాజాగా రెండు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నాయకులు మంగళవారం ఎస్‌ఆర్‌ఎంసీ కాలువ దగ్గర ఫొటోలు దిగి.. చంద్రబాబునాయుడు కక్షసాధింపు ధోరణితో నిర్మాణాన్ని ఆపేశారంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తోందని, దానికి తాను వ్యతిరేకమని రెండుమూడు రోజులు కొంగ దీక్ష చేసిన జగన్.. తర్వాత ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి కూడా వెళ్లిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కర్నూలు జిల్లాలో గుండ్రేవులు, ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుడితే... జగన్‌మోహన్‌రెడ్డి జీవోలు తెచ్చిమరీ ఆ మూడు ప్రాజెక్టులను ఆపేశారని విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును కొనసాగించాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు గతేడాది జులైలో రూ.130 కోట్లు మంజూరు చేశారన్నారు. అయినాసరే చంద్రబాబునాయుడు ఆ ప్రాజెక్టును ఆపేశారంటూ వైకాపా వారు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరయాదవ్, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ విక్రమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు సత్వరం పరిష్కరించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా రెవెన్యూ సమస్యలకు సత్వరం నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని కలెక్టర్ డా.ఎ.సిరి తహసీల్దార్లను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం ఆమె కర్నూలు రెవెన్యూ డివిజన్‌లో రెవెన్యూ క్లినిక్‌లు, రెవెన్యూ స్పెషల్ క్యాంప్‌ల ద్వారా స్వీకరించిన అర్జీల పరిష్కారం, ఇనాం, చుక్కల భూములు, రీసర్వే ప్రక్రియపై ఆర్డీవో, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మిగిలిన శాఖలతో పోలిస్తే రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు. భూ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల రైతులు పిల్లల చదువులు, వివాహాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇది ప్రజల్లో అసంతృప్తి దారితీస్తోందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నెల రోజుల వ్యవధిలో ఈ అర్జీలను పరిష్కరించి ప్రజల్లో సంతృప్త స్థాయి పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జేసీ నూరుల్ ఖమర్ అర్జీల పరిశీలనపై తహసీల్దార్లతో సమీక్షించారు.

తల్లి మందలించిందని.. ఆత్మహత్య

గోనెగండ్ల, న్యూస్‌టుడే: యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఘటన గోనెగండ్లలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వై.దేవి, చిన్నరంగముని దంపతులకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె ఉన్నారు. భర్త మృతి చెందటంతో కుటుంబ భారమంతా ఆమెపై పడింది. చిన్న కుమారుడు వీరేంద్ర మద్యం తాగుతూ.. అల్లరిగా తిరిగేవాడు. దాంతో తల్లి పని చేయకుండా మద్యం తాగుతూ తిరిగి బంధువుల్లో పరువు తీయొద్దని మందలించింది. ఆవేశానికి గురైన వీరేంద్ర(19) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 50-760-114ఎ, 2వ అంతస్తు, శామ్‌సంగ్ స్మార్ట్ ప్లాజా మెట్లపైన, గాయత్రీ ఎస్టేట్, కర్నూలు, పిన్‌కోడ్-518002.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: KURN4TF1703170004

[illegible]

తేది: 06-01-2026 అధీకృత అధికారి
ప్రదేశం: కర్నూలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కందనాతిలో 12 మంది అరెస్టు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కందనాతిలో అన్నదమ్ములు పరమేష్, వెంకటేశ్‌లపై దాడికి పాల్పడి హత్య చేసిన కేసులో 12 మందిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎన్.భార్గవి మంత్రివాడ తెలిపారు. వెంకటగిరి గ్రామ శివారులో ఇటుకల బట్టీల వద్ద గురువారం సాయంత్రం గ్రామీణ సీఐ చిరంజీవి, ఎస్సై కె.శ్రీనివాసులు, హెడ్‌కానిస్టేబుళ్లు విక్టర్‌బాబు, బీరప్ప, కృష్ణచంద్ర కానిస్టేబుళ్లు కె.తిప్పన్న, ఫయాజ్, సర్వేశ్వరరెడ్డి, అశోక్‌కుమార్, మల్లయ్య, జి.తిప్పన్నలు కలిసి నిందితులను అరెస్టు చేశారు.

■ నిందితులంతా బిక్కి సీతారాముడు, బి. రాముడు, బి.వెంకటేశ్, బి. కేశవ, బి.నరసింహులు , బి.శంకరన్న , బి.శ్రీహరి, బి.విష్ణువర్ధన్, బి.హరిబాబు, బి.అశోక్, బి. బి.మల్లేష్, బి.అంజినప్పలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి ట్రాక్టరు ఇంజన్, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు వేటకొడవళ్ళు, రెండు గడ్డపారలు, ఐదు కట్టెలు, ఒక గొడ్డలి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గ్రామంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ చెప్పారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడైన నంద్యాల జిల్లా పాణ్యంకు చెందిన పఠాన్ రహంతుల్లాకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ కర్నూలు పోక్సో కోర్టు న్యాయమూర్తి ఇ.రాజేంద్రబాబు గురువారం తీర్పు ఇచ్చారు. పాణ్యంలో ఓ కుటుంబం హోటల్ పెట్టుకొని జీవనం సాగించేది. అదే ప్రాంతానికి చెందిన రహంతుల్లా తరచూ హోటల్‌కు వెళ్తూ నిర్వాహకుల కుటుంబ సభ్యులతో పరిచయం పెంచుకున్నాడు. ఓ బాలికతో చనువుగా ఉంటూ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం ఎవరికీ చెప్పవద్దని భయపెట్టాడు. 2020 నవంబరు 2న బాధితురాలు తాను గర్భం దాల్చినట్లు చెప్పడంతో పెళ్లి చేసుకుందామని చెప్పి ఆమెను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని నెల్లూరుకు తీసుకెళ్లాడు. కొన్ని రోజుల తర్వాత ఇంట్లో వాళ్లను ఒప్పించి పెళ్లి చేసుకుందామని చెప్పి బాలికను పాణ్యానికి తీసుకొచ్చి వదిలేసి వెళ్లాడు. జరిగిన అన్యాయంపై బాధితురాలి తల్లి పాణ్యం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితుడిపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

EDUCATION

COACHING CENTRES

DDU - GKY, Sunskills ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత హాస్టల్ వసతితో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ & GDA నందు శిక్షణ ఇవ్వబడును. అర్హత: ఇంటర్, Age:30 సం||లోపు. ✆ 93478 38576, 94940 71664.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, GODHA LAKSHMIDEVI, W/o GODHA CHINNA MADDILETY, R/o H.No.2-83, Jutur Village, Pamulapadu Mandal, Nandyal District, Andhra Pradesh-518401, hereby declare that my name has been wrongly recorded as GODA LAKSHMIDEVI in the school and passport records of my son GODHA MADHU SHEKHAR YADAV. Both names refer to one and the same person. My correct name is GODHA LAKSHMIDEVI.

I, GODHA CHINNA MADDILETY, S/o GODHA PULLAIAH, R/o H.No.2-83, Jutur Village, Pamulapadu Mandal, Nandyal District, Andhra Pradesh-518401, hereby declare that my name has been wrongly recorded as GODA MADDILETY in the school and passport records of my son GODHA MADHU SHEKHAR YADAV. Both names refer to one and the same person. My correct name is GODHA CHINNA MADDILETY.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్:99853 43829.

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్‌డ్ సాలరీ, నో టార్గెట్, సంప్ర: 63055 97809.

పురుగుమందు (కీటక నియంత్రణ) పిచికారి చేసే వ్యక్తులు కావలెను. అనుభవం ఉన్నవారు & లేనివారు. Q: SSC. అడ్డకల్ ప్రాంతం. ✆ 9652702424.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

కర్నూలులో శ్రీ మల్లికార్జున ఫర్నిచర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ 3సం|| అనుభవం, ఇంగ్లీషు మాట్లాడటం రావాలి. ✆98493 50328.

కర్నూలులో ఇంట్లో వంట పనిచేయుటకు బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఉదయం 7 గం|| నుండి రాత్రి 7 గం|| వరకు ✆ 98493 50328.

THE EENADU WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

పెరుగుతున్న పత్తి ధర

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. గురువారం 1048 క్వింటాళ్ల పత్తి అమ్మకానికి వచ్చింది. క్వింటాలు కనిష్ఠంగా రూ.4,279, గరిష్ఠంగా రూ.8,149, మధ్య ధర రూ.7,469 పలికింది. సీసీఐ అందించే మద్దతు ధర మార్కు అందుకోవడం విశేషం. దీంతో పోటీ మార్కెట్లో నాణ్యమైన పత్తికి విపరీతమైన డిమాండ్ ఏర్పడేలా చేసింది. విపణిలో ఇలాంటి రైతులకు ప్రస్తుతం మేలైన ధర అందుతోంది.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది అన్నారు. ఆదోనిలో గురువారం ఆర్పిఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఆదోని డివిజన్ అధ్యక్షుడిగా రోషన్, కార్యదర్శిగా జయమూర్తి, సభ్యులుగా చరణ్, లక్ష్మన్న, నవీన్, భాషా ఎంపికయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలోని బస్టాండ్ ఆవరణలో రహదారిపై చెత్తాచెదారం పేరుకుపోయి, దుర్వాసన వస్తోంది. పరిసరాలు శుభ్రం చేయించాలి. **గోపాల్ రావు, చిప్పగిరి** ✔: పారిశుద్ధ్య సిబ్బందితో పరిసరాలు శుభ్రం చేయిస్తా. వాసన రాకుండా బ్లీచింగ్ పొడి చల్లిస్తా.
- దాసరి గోవిందరాజులు, సర్పంచి చిప్పగిరి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని ఖాజీపుర ప్రాంతంలో కుక్కల సమస్య అధికంగా ఉంది. పిల్లలు, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. సమస్య పరిష్కరించాలి. **- రాజు, ఆదోని** ✔: త్వరలో కుక్కల పట్టివేత పనులు చేపట్టి, సమస్య పరిష్కరిస్తాం.
- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర, న్యూస్‌టుడే: ?:మద్దికెరలోని జెండా కట్ట నుంచి పేట ప్రాథమిక పాఠశాల మధ్యలో మురుగంతా దారిపైనే పారుతోంది. **- విజయ్, మద్దికెర**
✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో, మద్దికెర

రూ.48.93 లక్షలతో ల్యాబ్ నిర్మాణం

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర ప్రాథమిక వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ల్యాబ్ అసంపూర్తిగా ఉందని, దాని స్థలంలో కొత్తది నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వైద్యులు శ్రీలక్ష్మి, రాగిణి తెలిపారు. స్థానిక ఆసుపత్రి ఆవరణలో ఇందు కోసం స్థలం కేటాయించినట్లు చెప్పారు. రూ.48.93 లక్షలతో గుత్తేదారులు ఈ పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

కష్టపడి చదవి ఉత్తీర్ణత సాధించండి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల, మున్సిపల్, ఆర్ఆర్ లేబర్ కాలనీ, కేజీబీవీ జనరల్, మైనార్టీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అమరావనతినగర్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 550 మంది పదో తరగతి విద్యార్థులకు ఎస్టీయూ రాష్ట్ర అకాడమిక్ కమిటీ రూపొందించిన పదో తరగతి అభ్యసన సామగ్రిని దాతలు వేదవ్యాసచార్ నాగరాజు, నిరంజన్ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రమేశ్‌నాయుడు, వీరచంద్రయాదవ్, లోక్యనాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

తప్పనున్న ముంపు ముప్పు

★ ఆదోని మార్కెట్ యార్డులో ప్రగతి పనులు
★ రూ.74 లక్షలతో రహదారులు, కాల్వల నిర్మాణం

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్లలో రెండోది ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు. ఇక్కడికి వచ్చే రైతులకు ముంపు సమస్యల ముప్పు తప్పించే పనులు శరవేగంగా సాగుతున్నాయి.

పత్తి, వేరుసెనగ, ఆముదాలు, పూలవిత్తనాలు, కందులు, శనగలు, తదితర పంట దిగుబడుల విక్రయాలు సాగుతాయి. వర్షం వస్తే యార్డులో ముంపు సమస్యలతో రైతులు ఇబ్బంది పడేవారు. గత వైకాపా ప్రభుత్వంలో సమస్య పరిష్కరించాలని పలుమార్లు నివేదించినా.. ఆదాయం తీసుకోవడం తప్ప పైసా విదల్చకపోవడం గమనార్హం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, ఇక్కడి వరుణ సమస్యలు దూరం చేసే దానిపై దృష్టి సారించి.. పనులకు శ్రీకారం చుట్టింది.

యార్డులో మురుగు కాల్వల నిర్మాణ పనులు

నిధులు.. పనులు

యార్డులో పలు పనుల కోసం రూ.74 లక్షలు మంజూరు చేసింది. 330 మీటర్ల మేర కొత్తగా మురుగు కాల్వల నిర్మాణాలతో పాటు 8 కల్వర్టులు నిర్మించనున్నారు. పడిన వర్షం నీరు బయటకు వెళ్లేలా అనుసంధాన పనులు చేపట్టింది. దీని వల్ల వర్షాకాలంలో పడిన ప్రతి చినుకు దిగుబడుల వైపు మళ్లకుండా సాఫీగా వెళ్లేలా పనులు చేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి పనులు పూర్తిచేయాలని మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ విభాగాధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

వేరుసెనగ యార్డులోనే..

యార్డులో పత్తి మార్కెట్లో షెడ్లు ఏర్పాటు చేయడంతో వర్షం సమస్యలు లేవు. ఎటొచ్చి వేరుశనగ యార్డులోనే సమస్యలు. వేరుసెనగ యార్డులో ప్లాట్ ఫారాల ఎత్తు పెంచాల్సి ఉంది. రహదారి ఎత్తు పెరగడం, ప్లాట్‌ఫారాలు లోతట్టులో ఉండటం రైతులకు ఇబ్బందిగా మారుతోంది. ప్లాట్‌ఫారాల ఎత్తు పెంచితే, సమస్య పూర్తిగా పరిష్కారం కానుంది. ఎప్పుడో దశాబ్దాల కిందట నిర్మించిన ప్లాట్‌ఫారాలే నేటికీ అందుబాటులో ఉన్నాయి. ఏటా రహదారులు వేస్తూపోవడంతో యార్డులో వ్యాపారాలు నిర్వహించే చోటు లోతట్టుగా మారింది. దీంతో వర్షం నీరు దిగుబడులను ముంచేస్తోంది. దీనిపై కూడా దృష్టిసారిస్తే.. వీటికి సైతం శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు
పూర్తి విస్తీర్ణం: 60 ఎకరాలు
ఏటా వ్యాపారం: రూ.1800 కోట్లు
వ్యాపారుల సంఖ్య: 130
కమీషన్ ఏజెంట్లు: 350 మంది
ఏటా వచ్చే రైతుల సంఖ్య: 70 వేలు

షెడ్లకు మరమ్మతులు

వేరుసెనగ యార్డులో షెడ్ల మరమ్మతులు చేపడుతున్నారు. కారుతున్న రేకులను తొలగింపు పనులు చేపట్టారు. దుకాణాల ముందు నీరు చేరకుండా దోనులు ఏర్పాటు చేస్తున్నారు. ఇక పత్తి యార్డులో సైతం అసంపూర్తిగా ఉన్న షెడ్డు పనులు సైతం పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ కాలంలో షెడ్డు పనులు చేపట్టారు. పిల్లర్లు నిర్మించారు. పైకప్పు వేస్తే సమస్య తీరిపోతుంది.

మురుగు పారేందుకు చేపట్టిన పనులు

మురుగు తొలగింది.. రూపుమారింది

స్పందనకు వందనం

కృష్ణగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కృష్ణగిరిలో కస్తూర్బా గాంధీ పాఠశాల పక్కన ఉన్న రహదారిపై మురుగు తొలగించే పనులు చేపట్టారు. ఆ దారిలో నిత్యం మురుగు నిలుస్తుండటంతో స్థానికుల ఇబ్బందులపై ఈ నెల 8న 'ఈనాడు'లో ప్రచురితమైన 'వరదా లేదు.. వంకా కాదు' అనే చిత్ర కథనానికి స్పందించారు. సర్పంచి వరలక్ష్మి, గ్రామ కార్యదర్శి లచ్చప్ప, తెదేపా మండల అధ్యక్షుడు దామోదర్‌నాయుడు ఆధ్వర్యంలో పొక్లెయిన్ ఏర్పాటు చేసి మురుగు తొలగించి, రహదారిని శుభ్రం చేయించారు. రూ.10వేలు వెచ్చించడంతో సుమారు 300 మందికి ప్రయోజనం చేకూరింది. త్వరలోనే ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు దృష్టికి సమస్య తీసుకెళ్లి ఇక్కడ సీసీ రహదారి వేయించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

యువత శ్రమదానం.. చెంతచేరిన జలం

మండల కేంద్రమైన ఆస్పరిలోని ఊరిమధ్యలో ఉన్న పెద్ద బావి జలకళను సంతరించుకుంది. వర్షాకాలంలో స్థానికంగా ఉన్న చెరువుల నీరు చేరింది. దీంతో ఊరిలోని బావికి ఊటనీరు చేరింది. ఇటీవల స్థానిక యువకులు, అయ్యప్పస్వాములు బావిలోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ వేయడంతో నీరు స్వచ్ఛంగా మారింది. నాడు ఒట్టిపోయిన బావి నేడు నిండు కుండను తలపిస్తోంది. – న్యూస్‌టుడే, ఆస్పరి

నాడు అడుగంటిన బావి

నేడు జలకళ

కాలచక్రం ఆగిపోతుంది

ఆదోని పట్టణంలోని రైల్వేస్టేషన్ రహదారిలో వెళ్తే.. వాహనాల చక్రాలు ఆగిపోతాయి. మర్చంట్ క్లబ్ ఎదుట మురుగు వంక మార్గంలో గ్రిల్ ఏర్పాటు చేశారు. గ్రిల్ మట్టు సిమెంట్ చెదిరిపోయి, రంధ్రాలు ఏర్పడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో వాహన చక్రాలు రంధ్రాల్లో ఇరుక్కుని, గాయపడుతున్నారు. ఇప్పటికైనా పురపాలక అధికారులు స్పందించి రంధ్రాలు పూడ్చివేయించి, ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

ఇలా తవ్వి.. అలా వేస్తున్నారు

ఆలూరు నుంచి హొళగుందకు వెళ్లే దారిలో దెబ్బతిన్న చోట ప్యాచ్‌వర్కు పనులు చేపట్టారు. చాలా చోట్ల రోడ్డు ఎత్తుగా చేశారు. రహదారికి ఇరువైపులా సమంతరంగా మట్టి వేయాలి. గుత్తేదారు దారి పక్కనే ఉన్న మట్టిని పొక్లెయిన్‌తో తవ్వి రోడ్డుపక్కన వేస్తున్నారు. ఎర్ర మట్టి వేసి దాన్ని రోలింగ్ చేయాల్సి ఉంది. గుత్తేదారు అవేమీ పట్టించుకోకుండా మట్టిని ఇలా తవ్వి అలా వేస్తున్నారు. మట్టి కొట్టుకుపోయి రోడ్డు కోతకు గురయ్యే ప్రమాదం ఉంది. అధికారులు ఈ పనులపై కొంత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణం

క్షయ బాధితులను ఆదుకోవాలి

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని డివిజన్ పరిధిలో క్షయ బాధితుల సహాయార్థం దాతలు ముందుకొచ్చి నిత్యావసర సరుకుల కిట్లు అందించాలని టీబీ నివారణ కేంద్రం వైద్యాధికారి షేక్‌హుస్సేన్, సుధాకర్ తెలిపారు. దాతల సహకారంతో క్షయ బాధితులకు ఉచితంగా నిత్యావసర సరుకుల కిట్లను గురువారం అందించారు. కార్యక్రమంలో సిబ్బంది చంద్రశేఖర్, రామాంజనేయులు, పద్మావతి, బాబూరావు, వెంకటలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు పత్తికొండలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, విజయ దంపతులు, మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నమ్మ ఎస్.రామచంద్రారెడ్డి దంపతులు ఇతర కుటుంబ సభ్యులు, అభిమానులు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రైళ్లు నిలపాలని డీఆర్ఎంకు వినతి

తుగ్గలి, న్యూస్‌టుడే: గుంతకల్ నంద్యాల మార్గంలో కొత్తగా పట్టాలు ఎక్కనున్న రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్‌లో నిలపాలని గుంతకల్ డీఆర్ఎమ్‌కు గురువారం వినతి పత్రం అందజేసినట్లు కూటమి నాయకులు వెంకటేష్, కృష్ణయ్య, లక్ష్మన్న, రంగయ్య, లక్ష్మనస్వామి తదితరులు తెలిపారు. స్థానికులే కాకుండా పెరవలి, పత్తికొండ, జొన్నగిరి తదితర పెద్ద గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

ఎస్టీయూ దైనందిని ఆవిష్కరణ

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరులోని ఎంఆర్సీ భవనం వద్ద నూతన డైరీ, కాలమాన పట్టికలను ఎస్టీయూ సంఘం నాయకులు, సీనియర్ ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు, సీనియర్ ప్రిన్సిపల్ రేఖామణి, సుహాసిని, ఉపాధ్యాయులు ఈరన్న రావు, సుధాకర్, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి తాఖీదులు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర మండలంలోని 9 సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 11 మంది సిబ్బందికి తాఖీదులు జారీ చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ తెలిపారు. గురువారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టగా పలువురు విధులకు సకాలంలో రాకపోవడంతో వారికి తాఖీదులు ఇచ్చామన్నారు.

రైతులకు గోకులం షెడ్లు మంజూరు

మద్దికెర, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో అర్హులైన 60 పాడి రైతులకు గోకులం షెడ్లు మంజూరు చేసినట్లు ఏపీవో నర్సిరెడ్డి తెలిపారు. వీబీ జీ రామ్ జీ నిధులతో వీటిని రైతులు నిర్మించుకుంటున్నారని చెప్పారు.

ఘనంగా పెనుగొండ బాబయ్య ఉరుసు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక వీరన్నగట్టు కొండపై వెలసిన పెనుగొండ బాబయ్య ఉరుసు గురువారం ఘనంగా నిర్వహించారు. కొలం బావి వీధిలోని పెనుగొండ బాబయ్య చావిడి నుంచి నిర్వాహకులు హుసేన్ స్వామివారి గంధాన్ని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో అమీర్, మాబు, సోహెల్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి

ఆలంకొండ, (కృష్ణగిరి), న్యూస్‌టుడే: వీహెచ్‌సీ నిర్మాణంలో మంచి నాణ్యత పాటించాలని పంచాయతీరాజ్ డీఈ శేషయ్య అన్నారు. కృష్ణగిరి మండలంలోని ఆలంకొండ గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మిస్తున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రం పనులు ఆయన గురువారం పరిశీలించారు. ఆయన వెంట మండల పీఆర్ ఏఈ జాకీర్ హుసేన్ తదితరులు ఉన్నారు.

ఉపాధి కోల్పోయి.. రోడ్డున పడ్డాం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని, తమకు రావాల్సిన వేతన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని ఇంటింటి చెత్త సేకరణ ఆటోడ్రైవర్లు గురువారం ఆదోని పురపాలక సంఘం కమిషనర్ కృష్ణకు విన్నవించారు. గత వైకాపా ప్రభుత్వంలో తాము చెత్త సేకరణ ఆటోలకు డ్రైవర్లుగా పనిచేశామన్నారు. గుత్తేదారు ఆటోలు తీసుకెళ్లిపోయారని, తమకు వేతనాలు మాత్రం చెల్లించలేదన్నారు. మొత్తం 26 మంది డ్రైవర్లకు ఏడాదికి పైగా వేతనాలు చెల్లించాలన్నారు. లేదంటే ప్రజారోగ్య విభాగంలోనైనా తమకు ఉపాధి చూపాలని కోరారు. కార్మికులు కరెప్ప, వీరేష్, రాజేష్, సురేష్, హరి, బజారి తదితరులున్నారు.

కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న ఆటోడ్రైవర్లు

ఉపాధ్యాయులు వృత్తిధర్మం పాటించాలి

హొళగుంద, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైందని, ప్రతి ఒక్కరు వృత్తిధర్మం పాటించాలని ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్, విశ్రాంత ఉపాధ్యాయులు సిద్దప్ప, రమేష్ పేర్కొన్నారు. హొళగుందలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నూతన కన్నడ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కన్నడ యువక సంఘం హొళగుంద వారి ఆధ్వర్యంలో, సంఘం గౌరవ అధ్యక్షుడు ఉలూరు కాడ సిద్దప్ప, అధ్యక్షుడు శివ శంకర గౌడ్, కార్యదర్శి గవి సిద్దన గౌడ, ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతరాజు, శాంతమూర్తి, చిరంజీవి, దొడ్డబసప్ప, ఈరన్న, పాండురంగ, శరణప్ప, శేఖరప్ప, గురురాజ శెట్టి, విజయమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

వసతిగృహానికి స్థలం కేటాయిస్తాం

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, తహసీల్దారు, ప్రిన్సిపల్ తదితరులు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని కస్తూర్బా విద్యార్థుల వసతి గృహానికి కోసం స్థలాన్ని వెంటనే కేటాయిస్తామని పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, తహసీల్దారు గుండాల నాయక్ పేర్కొన్నారు. గురువారం వారు పాఠశాల ముందున్న ప్రభుత్వ స్థలాన్ని ప్రిన్సిపల్ జ్యోతితో కలిసి పరిశీలించారు. త్వరలోనే ఇక్కడ రూ.1.30 కోట్లతో వసతి గృహం నిర్మించనున్నట్లు చెప్పారు. వెంటనే సర్వే చేయించి అవసరమైన స్థలం అప్పగిస్తామన్నారు.

మంత్రులను కలిసిన పెద్దహరివాణం గ్రామస్థులు

అమరావతిలో మంత్రి సవితను కలిసిన నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి నాయకులు, కురవ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప తదితరులు గురువారం అమరావతిలో మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్‌ను కలిసి విన్నవించారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం నేరమని, వాటిని అరికట్టేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జోనాతన్ విక్లిఫ్, ప్రధానపాధ్యాయులు చంద్రపాల్, సునీత అన్నారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం అవగాహన ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మానవహారం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

కంటి సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: లారీలు, బస్సు డ్రైవర్లు కంటి ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని ఆదోని ట్రాఫిక్ సీఐ అబ్దుల్ గౌస్, మోటర్ వెహికల్ అధికారిణి శిశిరదీప్తి అన్నారు. రహదారి ప్రమాదాల నివారణ వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆదోని ఆర్టీవో కార్యాలయంలో చోదకులకు పట్టణంలోని అనిత కంటి వైద్య ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వాహన చోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే.. జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఉపాధ్యాయులకు ఆదర్శం అమీనా పర్వీన్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: హిందీ ఉపాధ్యాయిని అమీనా పర్వీన్ దక్షిణ భారత ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకొని, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని పత్తికొండ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం శ్రీదేవి అన్నారు. విజయవాడలో ఇటీవల జరిగిన సావిత్రిబా పులే జయంతి సందర్భంగా గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆమెకు ఈ అవార్డు ప్రదానం చేసిందన్నారు. అవార్డు గ్రహీతను గురువారం పాఠశాలలో సన్మానించారు. హిందీ భాష అభివృద్ధికి పర్వీన్ చేసిన కృషికి ఈ అవార్డు వరించిందన్నారు. కార్యక్రమంలో పూర్వ హెచ్ఎం భ్రమరాంబ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

అమీనా పర్వీన్‌ను సన్మానించిన ఉపాధ్యాయినులు

బ్యాంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: బ్యాంకుల్లో డబ్బులు తీసుకునేందుకు, జమచేసేందుకు వెళ్లే ఖాతాదారులు, ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య సూచించారు. పత్తికొండ పోలీసు స్టేషన్లో సీఐ జయన్నతో కలిసి గురువారం గోడపత్రాలు విడుదల చేశారు. మాయ మాటలు చెప్పి నగదును ఎత్తుకెళ్లే ప్రమాదం ఉందని, అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులపై పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న డీఎస్పీ వెంకట్రామయ్య, తదితరులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

గుండ్లకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

దేవనకొండ, న్యూస్‌టుడే: ప్రకృతి ఎరువులతో పంటలు అధిక దిగుబడి వస్తుందని ప్రకృతి వ్యవసాయ అధికారులు సుధాకర్, మురళి అన్నారు. మండలంలోని గుండ్లకొండ గ్రామంలో ఎన్ఎమ్ఎన్ఎఫ్ ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు, మహిళా సంఘాలతో ర్యాలీ చేపట్టారు. గ్రామంలోని రైతులను సన్మానించారు.

హోటల్ నిర్వాహకుడి కుచ్చుటోపీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఓ హటల్ నిర్వాహకుడు రూ.2 కోట్లకు పైగా ప్రజలకు కుచ్చుటోపి పెట్టి ఉడాయించినట్లు విశ్వసనీయ సమాచారం. గత కొన్నేళ్లుగా హోటల్ నిర్వహిస్తున్న ఈయన అప్పుల పాలైనట్లు తెలిసింది. దీంతో ఆ అప్పులు ఎలా చెల్లించాలనే అయోమయంలో ఎవరికీ చెప్పకుండా హోటల్ మూసివేసి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న అప్పులిచ్చిన వారు హోటల్‌కు వచ్చి చూసి వెళ్లిపోతున్నారు.

చిన్నారులకు తప్పని చిక్కులు

పరిశీలన

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని ప్రభుత్వ మాతా శిశు ఆస్పత్రిలో ప్రతి నెల 400 ప్రసవాలు అవుతున్నాయి. రోజూ చిన్నారుల ఓపీ 60 నమోదవుతోంది. చిన్నారులకు వైద్య నిపుణులు ఆరు గురికి గాను నలుగురు ఉన్నారు. ఆరు నెబులైజర్లలో మూడు పాతవి పనిచేయడం లేదు. ఇన్‌క్యుబేటర్లు రెండు ఉన్నాయి. సిబ్బంది లేక కొన్ని పనిచేయడం లేదు.

ఆదోని ప్రభుత్వ మాతా, శిశు ఆస్పత్రిలో 500 (ఎల్‌పీఎం-లీటర్ పర్ మినిట్) ఆక్సిజన్ ప్లాంట్ మరమ్మతుకు గురై నాలుగేళ్లవుతోంది. ఇంతవరకు నిపుణులను నియమించి, వినియోగంలోకి తీసుకురాలేకపోతున్నారు. ఆస్పత్రికి అనుబంధంగా ఎస్ఎన్‌సీయు(నవజాత శిశు సంరక్షణ కేంద్రం) 10 పడకలతో సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడా నెలకు 120 దాకా చిన్నారులు సేవలు పొందుతున్నారు. ఆక్సిజన్ ప్లాంట్ లేకపోవడం వల్ల సిలిండర్ల ద్వారా వాయువును అందిస్తున్నారు. ఒక్కో సిలిండర్ బరువు 425 కిలోలు ఉంటుంది. దీని ధర రూ.700. వారానికి ఐదు సిలిండర్లు వినియోగిస్తున్నారు. ఇక రూ.25-30 లక్షలతో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ అందుబాటులో ఉంటే వెంటిలేటర్ల సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశముంది. ప్లాంట్ మరమ్మతుకు గురవడం, బిగించిన వాయు గొట్టాల నిర్మాణంలో లోపాలుండటంతో ఆక్సిజన్ లీకవుతోంది. దీంతో చిన్నారులకు అత్యాధునిక వైద్య సేవ లందించలేదని పరిస్థితి.

సిబ్బందిలేక ఇబ్బంది

పత్తికొండ సీహెచ్‌సీ కేంద్రం
ప్రతినెలా ప్రసవాలు: 25-30
రోజువారీ ఓపీ: 80-100

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ సీహెచ్‌సీ కేంద్రంలో ఐదు ఫొటోథెరపీ గాను ఒక్కటే ఉంది. ఇక్కడ ఇంక్యుబేటర్లు, ఫొటో థెరపీ ఉపయోగించుకోలేని పరిస్థితుల్లో కర్నూలు లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో పసిపిల్లల ఆరోగ్య అత్యవసర పరిస్థితిని బట్టి రూ.5 వేల నుంచి రూ.50 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. రోజుకు సుమారు 150పౌండ్లు వినియోగిస్తున్నారు. నెబులైజర్లు రెండు ఉన్నాయి. రోజుకు కనీసం 80 నుంచి 100 మంది ఓపీ ఉన్నా ఆసుపత్రిలో నెబులైజర్లు రెండే ఉండటం వల్ల ఎక్కువ మందికి చికిత్స అందించేందుకు వీలు కలగటంలేదు. క్షయ, ఇతర ఉబ్బస వ్యాధిగ్రస్థులకు అందుబాటులో ఉన్న ఈ రెండింటినే వినియోగించాలంటే చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

రసవత్తరంగా కబడ్డీ పోటీలు

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: శ్రీనీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర బాలికల కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. బెంగళూరు, హరియాణా, చెన్నై, హైదరాబాద్, ఇతర రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు.

నిత్యం సాధన చేస్తున్నా

సుబ్బు, రైడర్

మాది హరియాణా రాష్ట్రంలోని పానిపట్టు పట్టణం. తల్లిదండ్రులు విజయనా రాయణ్, మాధిరి. నాన్న ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. బీపీఈడీ కోర్సు పూర్తి చేసి శిక్షణ తీసుకుంటున్నా. కబడ్డీలో రైడర్‌గా రాణిస్తున్నా. హరియాణా జట్టు తరఫున ప్రొ కబడ్డీ ఆడాను. ఐదు సార్లు ప్రత్యర్థులతో మా జట్టు పోటీ తలపడగా రెండుసార్లు కప్పు సాధించింది. ఎమ్మిగనూరు కబడ్డీ పోటీలకు భూమి రెస్టారెంట్ టీం తరఫున ఇక్కడ ఆడేందుకు వచ్చాం. రాబోయే రోజుల్లో మరిన్ని పోటీల్లో పాల్గొనేందుకు నేను సాధన చేస్తున్నా. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాణించాలన్నదే లక్ష్యం.

చేనేతపురిని జిల్లా చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంత అభివృద్ధి ఎమ్మిగనూరు జిల్లాతోనే సాధ్యమని పీడీఎస్‌యూ నాయకుడు రాజేష్ పేర్కొన్నారు. సోమప్ప కూడలిలో గురువారం ఎమ్మిగనూరును జిల్లా చేయాలంటూ ప్రజా సంఘాల నాయకులు దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రసాద్, పేటయ్య, గోవిందమ్మ, రఘు, ఓబులేష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో విశేష పూజలు

కంబదహాల్(సి.బెళగల్), న్యూస్‌టుడే: కంబదహాల్‌లో సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబాకు సాయంత్రం పల్లకి సేవా నిర్వహించారు. పోలకల్‌లో సద్గురు శింగరయ్య ఆలయంలో నాగదోషనివారణ పూజలు జరిపారు. కొత్తకోటలో రాఘవేంద్రస్వామి మఠంలో అభిషేక పూజలు చేశారు. గుండ్రేవులలో సుబేంద్ర స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

పెద్దకడబూరు: ?: మండలంలోని బసలదొడ్డిలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. - గ్రామస్థులు

✓: సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి పనులు. - ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగిలోని కొత్తపేట కాలనీలో డ్రైనేజీ కాల్వల్లో మురుగు నిండి రోడ్డుపై ప్రవహిస్తోంది. - నాగరాజు, స్థానికుడు ✓: కార్మికులను పంపించి డ్రైనేజీ శుభ్రం చేయిస్తాం. - రంగాస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి.

ప్రజాధనం నిరుపయోగం

★ మరమ్మతులు చేస్తే లాభం

పరిశీలన

గూడూరులో నిరుపయోగంగా మినీ జేసీబీ

ఎమ్మిగనూరు, గూడూరు, న్యూస్‌టుడే: మున్సిపాలిటీల్లో పలు రకాల పారిశుద్ధ్య యంత్రాలను వృథాగా వదిలేశారు. నిర్వహణ లేక పరికరాలు అధ్వానంగా మారాయి. కొన్ని వాహనాలు, పరికరాలు పని చేయడం లేదు. దాంతో వాటిని మూలన పడేశారు. మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తాయి. కానీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు నిరుపయోగంగా ఉన్న యంత్రాలను వినియోగంలోకి తీసురావాల్సి ఉంది.

యంత్రం పేరు ❁ | కొనుగోలు సమయం ❑ | వినియోగం ◆ | వినియోగించని సమయం ● | ఖర్చు ❖

❁ మినీ జేసీబీ
- ❑ గత తెదేపా పాలనలో రూ.17 లక్షలు పెట్టి కొనుగోలు చేశారు.
- ◆ మురుగు కాలువల్లో పూడిక, దారుల్లో మట్టి చదును, పిచ్చి మొక్కల తొలగింపు, వ్యర్థాలు లోడింగ్‌కు ఉపయోగపడుతోంది.
- ● ఐదేళ్లుగా వినియోగించడం లేదు.
- ❖ సుమారు రూ.2 లక్షలు ఖర్చు చేస్తే వినియోగంలోకి తీసుకురావొచ్చు.

❁ ఆటో
- ❑ రూ.3.50 లక్షలపైగానే ఖర్చు పెట్టారు
- ◆ చెత్త తరలించేందుకు ఉపయోగపడుతోంది.
- ● దాదాపు మూడేళ్లుగా మూలన పడేశారు.
- ❖ వీటికి టైర్లు, ఆయిల్, చిన్న చిన్న మరమ్మతులకు రూ.50 వేలు ఖర్చు చేస్తే వినియోగంలోకి వస్తోంది.

ఎమ్మిగనూరులో మూలన పడిన ఆటో

❁ కంప్యాక్టర్
- ❑ ఏడేళ్ల కిందట రూ.24లక్షల పెట్టి కొనుగోలు చేశారు.
- ◆ చెత్త తరలించేందుకు వినియోగిస్తున్నారు. చెత్త నిర్వహణకు వాహనాల కొరత ఉంది. దాంతో స్టీరింగ్, లైట్లు, ఇతర సామగ్రి సరిగా లేకున్నా వాహనాన్ని నడుపుతున్నారు.
- ❖ స్టీరింగ్, లైట్లు, ఇతర మరమ్మతులకు కనీసం రూ. వేలు ఖర్చు చేస్తే బాగా పని చేస్తోంది.

❁ స్వీపింగ్ యంత్రాలు- 2
- ❑ 2018లో రూ.60లక్షలతో కొనుగోలు చేశారు.
- ◆ రోడ్లను శుభ్రం చేసేందుకు ఉపయోగపడుతోంది
- ● రెండేళ్లుగా మూలన పడేశారు.
- ❖ టైర్లు, లోపల కొన్ని బేరింగ్, ఇతర సామగ్రిని సమకూర్చాలి. దాదాపు రూ.1 లక్షపైగానే ఖర్చు అవుతోంది.

❁ చెత్తకుండీలు
- ❑ పట్టణంలో 2019లో 70 చోట్ల ఏర్పాటు చేసేందుకు రూ.7లక్షలు ఖర్చు పెట్టారు.
- ◆ కూడలిలో చెత్త పారబోయకుండా కుండీలో వేస్తారు.
- ● ఏడాది నుంచి అన్నింటిని పాత కార్యాలయంలో పారబోశారు
- ❖ వాటిని పట్టణంలో పలు చోట్ల అమర్చేందుకు ఇద్దరు కూలీలను డబ్బు చెల్లిస్తే చాలు.

జిప్సన్‌స్త్రీ ఇళ్లకు మౌలిక వసతులు కల్పిస్తాం

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేదలకు ఇళ్ల పంపిణీ చేయాలని లక్ష్యంతో గతంలో ఉన్న జిప్సన్‌స్త్రీ ఇళ్లను పంపిణీ చేస్తున్నట్లు పురపాలక కమిషనర్ గంగిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం శివన్ననగర్‌లో పర్యటించి కాలనీలో జిప్సన్‌స్త్రీ ఇళ్ల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కాలనీలో ఉన్న డ్రైనేజీ, తాగునీటి కోసం పైపులైన్లు భూగర్భ మురుగు కాల్వలు ఇతర సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. సంక్రాంతి పండగకు కొత్త ఇళ్ల పంపిణీ చేసే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గుంతల దారి.. అధ్వానంగా మారి

కోడుమూరు మండల పరిధిలోని గోరంట్ల నుంచి కే.నాగలపురానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. ఆ దారిలో నిత్యం గోరంట్ల మాధవ స్వామి ఆలయానికి భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. ఆ మార్గం చిల్లబండ, అమడగుంట్ల గ్రామాల మీదుగా మొత్తం 16 కీ.మీ.అధ్వానంగా ఉంది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

వరండాలో వంటలు.. విద్యార్థులకు తిప్పలు

మండలంలోని ముడుమాల గ్రామంలో రెగ్యులర్ ప్రాథమిక పాఠశాలలో 180 మంది విద్యార్థులు ఉన్నారు. అక్కడ ఉన్న వంట గది పైకప్పు రేకులు కుంగిపోయాయి. దాంతో వంట నిర్వాహకులు పాఠశాల వరండాలో వంట చేస్తున్నారు. ఫలితంగా పక్కనే ఉన్న మూడో తరగతి విద్యార్థులు పొగతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రేకులు కుంగిన వంట గదికి మరమ్మతులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ముడుమాల(సి.బెళగల్)

దీపం అమర్చారు .. విద్యుత్తు మరిచారు

కోడుమూరు కొత్త బస్టాండులోని విద్యుత్ స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదు. దాంతో రాత్రి పూట ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కొన్ని వారాల క్రితం ఆ స్తంభానికి విద్యుత్ దీపం ఏర్పాటు చేశారు. కానీ విద్యుత్ సరఫరా అందించడం మరిచారు. ఫలితంగా ఆ ప్రాంతం చీకటిగా మారిందని ప్రయాణికులు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి దీపానికి విద్యుత్ సరఫరా అందించాల్సి ఉంది. – న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

నూర్పిడి యంత్రం.. ఉపాధి మార్గం

తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గణేష్ ఇంటర్ వరకు చదువుకున్నాడు. పసుపు కొమ్ములను నూర్పిడి చేసే యంత్రాన్ని రూ.80 వేలు పెట్టి కొనుగోలు చేసి ఓ వాహనానికి అమర్చాడు. పసుపు కొమ్ములను నిజామాబాద్ జిల్లాలోని రైతుల నుంచి నేరుగా పెద్ద మొత్తంలో కొని.. వాటిని వాహనంలో వేసుకొని వీధుల్లో తిరుగుతూ ప్రజల కళ్లెదుటే నూర్పిడి చేస్తాడు. ఈ కొమ్ములను రూ.250 గ్రాములు రూ.100 విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నాడు. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

బిల్లులు చెల్లించాలని వినతి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు ఇతర పనులు పూర్తయిన వాటికి బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని గుత్తేదారుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి ఆరోపించారు. పురపాలక కమిషనర్ గంగిరెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పనులు పూర్తయి రెండేళ్లు గడిచినా బిల్లులు మంజూరు కాలేదన్నారు. సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధుల కింద దాదాపు రూ.6.కోట్లు బిల్లులు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. బిల్లులు మంజూరు చేయకపోతే ఉద్యమాలు మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు తిమ్మరాజు, నాగరాజు, సీతారామిరెడ్డి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర వాలీబాల్ విజేత చెన్నై జట్టు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: శ్రీనీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీలు గురువారం ముగిశాయి. దేశంలోని 8 రాష్ట్రాలకు చెందిన 30 జట్లు పైగానే పాల్గొన్నాయి. తుది పోరులో తమిళనాడు(చెన్నై), కర్ణాటక(ధర్మస్థలం) జట్లు పోటీ పడగా.. తమిళనాడు జట్టు విజయకేతనం ఎగురవేసింది. ఎమ్మిగనూరు బ్లాక్‌స్పాట్ జట్టు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. విజేత జట్లకు తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బందేనవాజ్, నరసన్నగౌడ్, రంగస్వామిగౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు బ్లాక్‌స్పాట్ జట్టు

సంక్షిప్త సమాచారం

కోడుమూరు గ్రామీణం: కోడుమూరు కొండపై వెలిసిన హజరత్ జలాలోద్దీన్ ఖాద్రి ఔలియా ఉరుసు ఉత్సవాలలో భాగంగా కిస్తీలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పీఠాధిపతి తాహెరా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు దర్గాను దర్శించుకుని మొక్కులు సమర్పించారు.

కోడుమూరు గ్రామీణం: ప్యాలకుర్తి సచివాలయాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. విధులను అంకిత భావంతో నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు దగ్గర అనవసరమైన వసూళ్లు చేయరాదని, ఐవీఆర్ఎస్ కాల్స్‌ను చేపట్టాలని, అవగాహన కల్పించాలన్నారు.

కోడుమూరు పట్టణం: ఈ నెల 10వ తేదీన కర్నూల్‌లో నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ కార్మిక సదస్సును జయప్రదం చేయాలని కోడుమూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి డి.శేషకుమార్ పిలుపునిచ్చారు.

కోడుమూరు గ్రామీణం, కృష్ణాపురంలోని ప్రాథమిక పాఠశాల సమీప వీధిలో పగటిపూట వీధి దీపాలు వెలుగుతగున్నాయని ప్రజల సొమ్ము వృథా అవుతుందని గ్రామస్థులు వాపోతున్నారు.

సి.బెళగల్: బురాన్‌దొడ్డిలో సచివాలయానికి సి.బెళగల్, కృష్ణదొడ్డి, బ్యాతోళి గ్రామాల నుంచి రైతులు నూతన పాస్ బుక్ కోసం వెళ్లారు. అక్కడ వీఆర్వో ఫరూక్ లేక పడిగాపులు కాశామని రైతులు వాపోయారు. చాలా సేపు నిరీక్షించిన రాలేదని వెనుతిరిగారు.

కొత్తకోట (సి.బెళగల్): మండలంలోని కొత్తకోట గ్రామంలో సీడీఎఫ్ స్వచ్ఛాంధ్ర సంస్థ ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో బస్టాండు ఆవరణలో నీటిశుద్ధి యంత్రం భవన నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక తెదేపా నాయకుడు హరి పోత్సాహంతో కమ్యూనిటీ ఫౌండేషన్ డెవలప్‌మెంట్ స్వచ్ఛాంధ్ర సంస్థ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ఎమ్మిగనూరు: విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేదుకు ప్రణాళికలు రూపొందించినట్లు ఎర్రకోట సెయింట్‌జాన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ పేర్కొన్నారు. ఐబీఎంతో కలిసి ఒప్పందం చేసుకున్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరు చౌడేశ్వరీ దేవి జాతరకు ఏర్పాట్లకు తిరుణాల క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ సభ్యులు దేవాలయంలో గురువారం పలు కార్యక్రమాలపై చర్చించారు.

హెచ్.మురవణి(పెద్దకడబూరు) మండలంలోని హెచ్.మురవణి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు గురువారం ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు.

పెద్దకడబూరు: స్థానిక ఉన్నత పాఠశాలలో జానవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన స్టీఫెన్ హకింగ్ జయంతిని నిర్వహించారు. చిత్ర పటానికి పూల మాలు వేసి నివాళి అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాజేశ్వరి, జానవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు శంకరయ్య మాట్లాడుతూ.. స్టీఫెన్ హకింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

గోనెగండ్లలో మరో డెంగీ కేసు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలోని 9వ వార్డులో డెంగీ కేసు నమోదైనట్లు మలేరియా సబ్‌యూనిట్ అధికారి కృష్ణుడు గురువారం తెలిపారు. వార్డులోని తొమ్మిదేళ్ల బాలుడు డెంగీ జ్వరంతో బాధపడుతున్నట్లు చెప్పారు. రోగి ఇంటి పరిసరాలతో పాటు కాలనీలోని మురుగు కాల్వలను మలేరియా అధికారి సమక్షంలో వైద్య సిబ్బంది పరిశీలించారు. పంచాయతీ సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. కాలనీలో వైద్య శిబిరం నిర్వహించి జ్వర బాధితులకు రక్త నమూన పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో హనుమంతు, ఎంఎల్‌హెచ్‌పీ బేబీ, ఆరోగ్యకార్యకర్త రాజమ్మ, ఆశా కార్యకర్త మైమూన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న రామకృష్ణ

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కురువ సంఘం డైరెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. గాజులదిన్నె గ్రామంలో గురువారం కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం రైతులకు పాసు పుస్తకాలను అందజేశారు. వీఆర్వో రంగస్వామి, పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెదేపా రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని హనుమాపురంలో గురువారం పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. తెదేపా అధికారంలోకి వచ్చిన తక్షణమే వైకాపా ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పరిపాలనాధికారి విక్రమ్‌రెడ్డి, రంగన్న, లోక్‌దాస్ రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కొన్ని నెలల కిందట పిడుగు పడి మృతి చెందిన యాక్సిస్ బ్యాంకు సిబ్బంది ఈరన్న కుటుంబానికి గురువారం యాక్సిస్ బ్యాంకు మేనేజర్ రంజిత్‌కుమార్ రూ.13 లక్షల (ఇన్సూరెన్స్) చెక్కును అందజేశారు. ఆయన మృతి పట్ల బ్యాంకు సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడుతూ ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనీఫ్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న యాక్సిస్ బ్యాంకు మేనేజర్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ డిమాండు చేశారు. ఎమ్మిగనూరులో గురువారం ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. కృష్ణ మాట్లాడుతూ.. పాఠశాల విద్యను తెలుగు భాషలోనే బోధించాలన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. ఈనెల 10వ తేదీన విజయవాడలో జరిగే చలో డీటీఎఫ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు పాటిల్ ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, విశ్వనాథ్‌రెడ్డి, చిన్న వీరేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న డీటీఎఫ్ నాయకులు

కూలీలకు ఉపాధి హామీ పనులు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మండలంలోని కల్లుదేవకుంటలో ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామస్థులు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. అధికారులు స్పందించి గురువారం కల్లుదేవకుంట గ్రామంలో ఉపాధి పనులను కల్పించగా.. సుమారు 100 మంది వచ్చినట్లు ఏపీవో భక్తవత్సలం తెలిపారు. కూలీల డిమాండు మేరకు క్షేత్ర సహాయకుడు, సాంకేతిక సహాయకుడు ఆధ్వర్యంలో మస్టర్లను అందజేశారు.

రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

రాఘవేంద్రస్వామి మూల బృందావనం

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీగురురాఘవేంద్రస్వామి, గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకునేందుకు గురువారం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వామివారి మూల బృందావనానికి పంచామృతాభిషేకం, అలంకరణ తదితర పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్

కోసిగి, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ ఆదేశించారు. అలా చేయకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. కోసిగి మండల కేంద్రంలో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ఎస్‌డబ్ల్యూ పాఠశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పది పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బాలయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్తను ఆశ్రయించిన గూడూరు ప్రజలు

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు నగర పంచాయతీలోని సామూహిక శౌచాలయం నుంచి వచ్చే మలినాలు ఇళ్ల ముందున్న మురుగు కాలువలో ప్రవహిస్తున్నాయంటూ మూడో వార్డు కొత్తగేరి ప్రజలు లోకాయుక్తను ఆశ్రయించారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతోనే లోకాయుక్తలో ఫిర్యాదు చేశామన్నారు. ఈ మలినాలు చెరువులో కలుస్తుండటంతో నీరు కలుషితమైందన్నారు. పశువులు కూడా ఆ చెరువు నీళ్లను తాగడం లేదన్నారు. చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: నీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా పట్టణంలోని చేనేత మైదానంలో బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. గురువారం న్యూ కేటగిరీ విభాగంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలుకు చెందిన వృషభాలు మొదటి స్థానం, వనపర్తి జిల్లా కొప్పనూరుకు చెందిన బరకంమీద దర్శన్‌రెడ్డి వృషభాలు ద్వితీయ స్థానం, అనంతపురం జిల్లా ఎ.నారాయణపురానికి చెందిన షేక్‌మహమ్మద్‌ఫరీద్ వృషభాలు తృతీయ స్థానం, నంద్యాల జిల్లా కొత్తకోటకు చెందిన డాక్టర్ గురునాథ్ వృషభాలు నాలుగో స్థానం, కడపజిల్లా పాలూరుకు చెందిన రాచమల్లుసాన్వికరెడ్డి వృషభాలు ఐదో స్థానంలో నిలిచాయి. నిర్వాహకులు భాస్కర్, మహేంద్ర, రామదాసుగౌడ్, విరుపాక్షిరెడ్డి, సీనియర్ యాంకర్ వేమారెడ్డి, సాయినాథ్‌రెడ్డి, సాల్మన్ మిమిక్రీ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలు శుక్రవారంతో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

బండలాగుతున్న వృషభాలు

మహిళా రుణాలు.. ఉపాధి వెలుగులు

■ వ్యాపారాల్లో రాణిస్తున్న అతివలు

గూడూరు, గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: జీవితంలో ఎదగాలనే ఆకాంక్షతో ఆర్థికంగా వృద్ధి చెందాలనే తపనతో స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొంది పొదుపు మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. వ్యాపారాలు నిర్వహిస్తూ లక్ష్యాలను అధిగమించి కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. వారే గూడూరు నగర పంచాయతీలోని జిలాని, వరలక్ష్మి పొదుపు మహిళ సంఘం సభ్యులు.

వడ్డీల బాధ తప్పింది

– కామాక్షి, వరలక్ష్మి గ్రూపు సభ్యురాలు

గతంలో అప్పులు చేసి వ్యాపారాలు చేసేవాళ్లం. వచ్చే సంపాదన వడ్డీలకే సరిపోయేది. వ్యాపారం జరగని రోజుల్లో చెల్లింపులు భారంగా ఉండేది. పొదుపు సంఘంలో చేరి ఎనిమిదేళ్లు కావస్తోంది. బ్యాంకు లింకేజీ ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నాను. ఇంటి దగ్గరే భక్షాలు తయారు చేస్తూ..సక్రమంగా రుణాలు చెల్లించాను. ఇటీవల రూ.2 లక్షలు రుణం తీసుకున్నాను. ఆ డబ్బుతో కూడలిలో రూ.4 వేలకు దుకాణం అద్దెకు తీసుకుని వ్యాపారం మొదలు పెట్టాను. రూ.15 భక్షం, రూ.5 ఖర్జికాయ, రూ.10 జొన్న రొట్టె విక్రయిస్తున్నాను. శుభకార్యాలకు ఆర్డర్ల ద్వారా డెలివరీ చేస్తున్నాం. వినియోగదారుల సలహాలతో ఉదయం టీ, రాత్రి కర్రీస్ విక్రయిస్తున్నాం. ప్రస్తుతం అన్ని ఖర్చులు పోగా ఆదాయం పొందుతున్నాం.

నెలకు రూ.25 వేలు చెల్లిస్తున్నా – హలీమా, జిలాని సంఘం సభ్యురాలు

మాకు పొలం లేదు. పొదుపు సంఘం ద్వారా రుణాలు తీసుకుని ఇంట్లో చీరల వ్యాపారం మొదలు పెట్టాను. ఇద్దరు పిల్లలను చదివిస్తున్నాను. ఖర్చులు ఎక్కువై పోషణ భారమైంది. సొంత వ్యాపారాన్ని విస్తరించాలని బ్యాంకు లింకేజీ ద్వారా రూ.2 లక్షలు, సంఘంలో వ్యక్తిగత రుణం మరో రూ.2 లక్షలు తీసుకున్నాను. హైదరాబాదు, కర్నూలు పట్టణాల నుంచి సరుకు తీసుకొచ్చి గూడూరులో ప్రధాన దారి వ్యాపారం మొదలు పెట్టాను. భర్త గ్రామాలకు వెళ్లి చీరలు విక్రయిస్తారు. వచ్చిన ఆదాయంలో నెలకు రూ.25 వేలు రుణాలు చెల్లించి సరుకు తీసుకునేందుకు రూ.2 లక్షలు పోగా.. మిగిలిన డబ్బుతో ఇల్లు కట్టుకుంటున్నాం.

పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు

మాట్లాడుతున్న నాగరాజు

గూడూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవని ఆర్డీ నాగరాజు హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. అనంతరం సిబ్బంది, వార్డు సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డుల్లో పారిశుద్ధ్యం, ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలన్నారు. అన్న క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడి వారితో మాట్లాడారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. కార్యక్రమంలో కమిషనర్ రమేష్‌బాబు, ఏఈ కృపాకర్, ఎస్ఐ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జి.రాజశేఖర్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ హజీమలాంగ్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థిని కళాశాల అధ్యాపకులు అభినందించారు. తిరుచురాపల్లిలో ఈనెల 14న జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. కళాశాల అధ్యాపకులు కృష్ణయ్య, రంగస్వామి, వీరేష్, యూనుస్, మక్బూల్, మన్సూర్, శాంతి, హసీనా, జిలాని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

రాఘవేంద్ర స్వామి సన్నిధిలో తితిదే మాజీ డైరెక్టర్ సీతారామిరెడ్డి

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రాఘవేంద్ర స్వామి, గ్రామ దేవత మంచాలమ్మను తితిదే మాజీ డైరెక్టర్ సీతారామిరెడ్డి గురువారం దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు స్వామిజీకి ఈనెల 16న మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో రామలింగేశ్వర స్వామి జాతర, రథోత్సవం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతిని శాలువాతో సన్మానించారు.

ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సీతారామిరెడ్డి

(c) eenadu

కర్నూలు

•కర్నూలు • పాణ్యం

విద్యతోనే బాల్య వివాహాలకు అడ్డుకట్ట

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

కర్నూలు సంక్షేమం, గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : అందరూ చదువుకున్నప్పుడే బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి పేర్కొన్నారు. బి.క్యాంపులోని ప్రభుత్వ బాలికల వసతిగృహంలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు బానిసలవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వసతిగృహ పర్యవేక్షణాధికారిణులు రజిని, బెన్నమ్మ పాల్గొన్నారు.

నూతన దైనందిని ఆవిష్కరణ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్: రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సంఘం నూతన దైనందినిని స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి గురువారం ఆవిష్కరించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సరళాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కోర్టు పీపీ రంగారవికుమార్, పీపీలు యువీ లక్ష్మి, శ్రీనివాసభట్, సీవీ శ్రీనివాసులు, శ్రీహరి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: నంద్యాల చెక్‌పోస్టుకు వెళ్లే దారిలో శకుంతల కల్యాణ మండపం సమీపంలో వీధిదీపాలు వెలగడం లేదు. - స్థానికులు, ?: జొహరాపురంలో దోమల బెడద అధికంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - రాఘవేంద్ర

✔:సమస్యలు పరిష్కరిస్తాం. - నగరపాలక అధికారులు

ప్రతిభా పోటీలతో మేధో వికాసం

పోటీల్లో కేవీఆర్ కళాశాల విద్యార్థినులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొనడం ద్వారా మేధాశక్తి పెంపొందుతుందని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రభు పేర్కొన్నారు. నగరంలోని కేవీఆర్ మహిళా జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. అనిత, భవ్యశ్రీ, హసిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేసి అభినందించారు.

బహుమతులు అందుకున్న విజేతలతో అధ్యాపకులు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని శ్రీబాలశివ జూనియర్ కళాశాలలో గురువారం క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శరత్‌కుమార్, అక్మల్, జమీల్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రాజేశ్వరి, అధ్యాపకులు గాయత్రి, కాంతమ్మ, రామయ్య, బాలాజీ బహుమతులు అందజేశారు.

విజేతలతో శ్రీబాలశివ కళాశాల అధ్యాపకులు

అవినీతి బాటలు.. అడుగడుగునా బీటలు

☛ పగుళ్లుబారి భయపెడుతున్న సీసీరోడ్లు ☛ మరమ్మతులపై దృష్టిపెట్టని అధికారులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో అంతర్గత రహదారులు ప్రమాదకరంగా మారాయి. రూ.కోట్లు వ్యయం చేసి నిర్మించిన సీసీ రహదారులు.. నాణ్యతా లోపంతో నిలువునా చీలిపోయాయి. దశాబ్దాల పాటు మన్నాల్సిన సీసీ దారులు రెండుమూడేళ్లకే ప్రయాణానికి పనికిరాకుండాపోయాయి. గుత్తేదారుల అవినీతి.. అధికారుల ముడుపుల కక్కుర్తి కారణంగానే రోడ్లు ఇంత దారుణంగా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు. కనుచూపు మేర నెర్రెలతో ప్రమాదకరంగా మారిన రోడ్లపై రాకపోకలు సాగించేందుకు నరకయాతన అనుభవిస్తున్నామని వాపోతున్నారు. భారీ పగుళ్లలో ద్విచక్ర వాహనాల టైర్లు ఇరుక్కుపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మొక్కుబడి మరమ్మతులు

నగరపాలక సంస్థ పరిధిలోని 52 వార్డుల్లో 750 కి.మీ మేర రహదారులు ఉన్నాయి. వీటిలో సీసీ రోడ్లు 500 కి.మీ మేర నిర్మించారు. నాసిరకం పనుల వల్ల వీటిలో చాలా రోడ్లు ప్రస్తుతం దారుణంగా దెబ్బతిన్నాయి.

● నగర పరిధిలో గుంతల రోడ్ల మరమ్మతుల కోసం ఏడాది కాలంలో రూ.2 కోట్ల వరకు ఖర్చు చేశారు. సీసీరోడ్లపై ఏర్పడిన గుంతలను మొక్కుబడిగా కాంక్రీటు మిశ్రమంతో పూడ్చి వదిలేశారు. క్యూరింగ్ చేయకపోవడంతో కొన్నాళ్లకే పరిస్థితి మొదటికొచ్చింది. మీటర్లకొద్దీ ఏర్పడిన పగుళ్లను మాత్రం పూడ్చకుండా వదిలేశారు.

పరిశీలన

సంతోష్‌నగర్ పరిధిలోని టీజీవీనగర్‌లో

ఆటోనగర్‌కు వెళ్లే రోడ్డుపై పగుళ్లు

రాత్రిళ్లు ప్రయాణించలేం

● సంతోష్‌నగర్ పరిధిలో సుమారు 12 కాలనీలు ఉన్నాయి. వీటిలో చాలా చోట్ల సీసీరోడ్లు దెబ్బతిన్నాయి. విజయలక్ష్మీనగర్‌లోని పలు వీధుల్లో నాణ్యత లోపం కారణంగా రోడ్ల పొడవునా చీలికలు ఏర్పడ్డాయి. టీజీవీకాలనీలో, ఆటోనగర్‌కు వెళ్లే మార్గంలో వేసిన సీసీ రోడ్డు పగుళ్లతో ప్రమాదకరంగా మారాయి.

విజయలక్ష్మి నగర్‌లో సీసీరోడ్డు దుస్థితి

● అశోక్‌నగర్, ప్రకాశ్‌నగర్, ముజఫర్ నగర్, శరీన్‌నగర్, కృష్ణానగర్, వీకర్ సెక్షన్ కాలనీ, పాతబస్టాండు, బాలాజీనగర్, సీతారాంనగర్, మాధవనగర్, నాగిరెడ్డి రెవెన్యూకాలనీ, విష్ణుటౌన్‌షిప్, ఎల్కూరు బంగ్లా, పాతబస్తీలోని వీధుల్లో సీసీరోడ్లు పగుళ్లుబారాయి. రాత్రిళ్లు వీధి దీపాలు కూడా పూర్తిస్థాయిలో వెలగకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు.

తలసీమియా బాధితులకు ప్రత్యేక కేంద్రం

బ్లడ్ ట్రాన్సిషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ గోవిందరెడ్డి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రెడ్‌క్రాస్ కార్యాలయంలో టీజీవీ గ్రూపు ఆధ్వర్యంలో తలసీమియా బాధితుల కోసం త్వరలో రూ.కోటి వ్యయంతో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తామని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ హామీ ఇచ్చారు. స్థానిక రెడ్‌క్రాస్ కార్యాలయంలో బ్లడ్ ట్రాన్సిషన్ సెంటర్‌ను గురువారం డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ కె.జి.గోవిందరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. తలసీమియా బాధితులు రక్తం ఎక్కించుకునేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని కె.జి.గోవిందరెడ్డి చెప్పారు. కేంద్రం వైద్యాధికారి రామచంద్రరావు, రెడ్‌క్రాస్ సభ్యుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రచనలు సమాజానికి మార్గదర్శకాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : మహిళల రచనలు సమాజానికి మార్గదర్శకాల్లాంటివని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం '21వ శతాబ్ది మహిళా సాహిత్యం సమాలోచన' అన్న అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ వెంకటేష్‌తో పాటు క్లస్టర్ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ వెంకటబసవరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఇందిరాశాంతి, తానా పూర్వ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాల నివారణకు కృషి చేయండి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : హైరిస్కు గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా మాతృ మరణాల నివారణకు కృషిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌రాజు సిబ్బందికి ఆదేశించారు. నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం ఆయన మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సింగవరం గ్రామంలో డిసెంబరులో మాతృ మరణం చోటుచేసుకోవడానికి గల కారణాలపై పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందిని విచారించారు. ప్రతి గర్భిణికి 12 వారాల్లోపు అన్నిరకాల పరీక్షలు చేసి వైద్య సేవలు అందించాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఉమ, డీపీఎంవో డాక్టర్ శైలేష్‌కుమార్, గైనిక్ ప్రొఫెసర్ డాక్టర్ వరలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రావణి, జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్ శ్రీనివాసులు, అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ మురళీప్రభాకర్, బ్లడ్ బ్యాంకు నుంచి డాక్టర్ షెహనాజ్, డీపీహెచ్‌ఎన్‌వో శారదామణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో సమీక్షిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌రాజు

బ్యాడ్మింటన్ విజేత ఉస్మానియా జట్టు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఉస్మానియా డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాలల పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు గురువారం ముగిశాయి. తుది పోరులో ఉస్మానియా డిగ్రీ కళాశాల జట్టు సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాలపై 45- 20 పాయింట్లతో విజయం సాధించింది. విజేతల జట్టుకు ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌ముజమ్మిల్, రాయలసీమ విశ్వవిద్యాలయం క్రీడల సమన్వయకర్త శివకిషోర్, కళాశాల వ్యాయామ అధ్యాపకులు ప్రకాశం, పట్టాభి బహుమతులు అందజేశారు.

ట్రోఫీ అందుకుంటున్న ఉస్మానియా కళాశాల జట్టు

నూతన కాలమానిని ఆవిష్కరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సరం కాలమానిని, దైనందినులను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గురువారం ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురారి శంకరప్ప, నాయకులు జయన్న, తదితరులు పాల్గొన్నారు.


ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం దైనందిని ఆవిష్కరిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : బి.క్యాంపులోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయంలో గురువారం ఏపీటీఎస్‌ఏ నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఖజానాశాఖ అధికారి బి.రామచంద్రరావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎస్‌ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రవికుమార్, టి.గురుమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు ఎం.కె.రఘునందన్, జెడ్ కరుణాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీఆర్‌వీ మురళీధర్‌నాయుడు పాల్గొన్నారు.

నేడు ఏపీ ఎన్జీజీవో సంఘం ఎన్నికలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీజీవో సంఘం కర్నూలు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు ఈనెల 9వ తేదీన జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల అధికారిగా వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా కడప జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య, పరిశీలకులుగా ఎన్జీజీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్‌యాదవ్ వ్యవహరించనున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా కోర్టు సమీపంలోని ఏపీ ఎన్జీజీవో హోంలో నామినేషన్ల ప్రక్రియ జరగనుంది. జిల్లాలోని అన్ని తాలూకాల అధ్యక్షులు, కార్యదర్శులు, వారి కార్యవర్గాలు హాజరై ఎన్నికలను విజయవంతం చేయాలని ఎన్నికల అధికారి కోరారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

తూనిక యంత్రాలను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్లు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో పంట ఉత్పత్తుల తూకాల్లో మోసాలకు పాల్పడితే వ్యాపారులపై చర్యలు తప్పవని మార్కెట్ కమిటీ సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు శివన్న, నగేష్, కేశవరెడ్డి, క్రిష్టఫర్ హెచ్చరించారు. మార్కెట్‌యార్డుకు పంట ఉత్పత్తుల రాక క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ ఆర్.జయలక్ష్మి ఆదేశాల మేరకు గురువారం వారు మార్కెట్‌లోని వివిధ షెడ్లలో పంట ఉత్పత్తుల తూకాల సమయంలో కాటాలను పరిశీలించారు. తూకం సరిగా వేయాలని.. రైతులను మోసం చేస్తే బాధ్యులైన చర్యలు తప్పవని కాటాదారులు, కమిషన్ ఏజెంట్లు, వ్యాపారులకు స్పష్టం చేశారు.

రహదారుల శుభ్రతకు చర్యలు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని ప్రధాన రహదారులను శుభ్రం చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నిర్వహణ లోపం కారణంగా కొన్ని నెలలుగా రహదారులపైకి రాని స్వచ్ఛ యంత్రాలను పునః ప్రారంభించినట్లు వెల్లడించారు. గురువారం కొండారెడ్డి బురుజు వద్ద రోడ్లను శుభ్రం చేస్తున్న యంత్రాలను ఆయన పరిశీలించారు. వాటి పనితీరుపై అధికారులతో ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సిబ్బందికి క్రీడా పోటీలు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సచివాలయాల సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ఇండోర్ స్టేడియం, ఎగ్జిబిషన్ మైదానాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఆటలకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీరు, మరుగుదొడ్లు, లైటింగ్ వంటి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సెలవు దినాలైన శని, ఆదివారాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పురుషులకు క్రికెట్, షటిల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్, మహిళలకు టెన్నికాయిట్, త్రోబాల్, 100 మీటర్ల పరుగు పందెం, మ్యూజికల్ ఛైర్స్, టగ్ ఆఫ్ వార్, షటిల్, రంగోలి పోటీలు ఉంటాయన్నారు.

చట్ట సభలపై అవగాహన కల్పించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : చట్ట సభలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ చోరీ అనే అంశంపై గురువారం మాక్ పార్లమెంటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. ఓట్ చోరీ అంటూ ప్రతిపక్ష నేతలు ఎన్డీఏ కూటమిపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి, పాణ్యం అసెంబ్లీ కన్వీనర్ మద్దిలేటిరెడ్డి, భాజపా నాయకుడు ప్రవీణ్, యువ మోర్చా నాయకులు కావ్య, సుమలత, మాధవీలత, ఎస్సీ మోర్చా నాయకుడు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి మాక్ పార్లమెంటును ప్రారంభిస్తున్న అతిథులు

విజయాల ఉషూదయం

◆ ఆత్మరక్షణ క్రీడలో రాణిస్తున్న యువతులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఉషూ క్రీడలో రాణిస్తున్నారు. ఆత్మరక్షణ కోసం నేర్చుకున్న ఆటను గెలుపు బాటగా మార్చుకున్నారు. పోటీల్లో సత్తా చాటుతూ పతకాలు, ప్రశంసలు అందుకుంటున్నారు నందిని, లక్ష్మి. కొన్నేళ్లుగా క్రీడలో శిక్షణ తీసుకుని సాధన చేస్తూ నైపుణ్యం సాధించిన వీరు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపారు. జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించడమే తమ లక్ష్యమని వీరు చెబుతున్నారు.

తిరుగులేని నందిని

డిగ్రీలో జనరల్ కామర్స్ మూడో సంవత్సరం చదువుతున్న చాకలి నందిని రెండేళ్లుగా ఉషూ క్రీడలో శిక్షణ తీసుకుంటోంది. ◆ 2023 డిసెంబరులో కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో రజత పతకాలు సాధించింది. ◆ 2024 జులై 24వ తేదీన రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణం అందుకుంది. ◆ 2025 ఆగస్టు 1న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం గెలుపొందింది. ◆ 2025 డిసెంబరులో కేవీఆర్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి కరాటే పోటీల్లో రాణించి బ్లాక్ బెల్ట్ సాధించింది. ◆ ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగే జాతీయస్థాయి ఉషూ పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యంగా సాధన చేస్తోంది.

బరిలో బంగారు 'లక్ష్మి'

బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ అకౌంటింగ్ మూడో సంవత్సరం చదువుతున్న బి.లక్ష్మి ఉషూలో పోటీల్లో రాణించి పలు పతకాలు సాధించింది. ◆ 2023 డిసెంబరులో కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో 48 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించింది. ◆ 2024 జులై 24న రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకం అందుకుంది. ◆ 2025 మే 14వ తేదీన కర్నూలు నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం గెలుచుకుంది. ◆ 2025 ఆగస్టు 1వ తేదీన కర్నూలు నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించింది. ◆ 2025 డిసెంబరు 19వ తేదీన కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ అందుకుంది. ◆ 2026 ఫిబ్రవరి మూడో వారంలో జరిగే జాతీయస్థాయి ఉషూ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణ పతకం అందివ్వడమే తన లక్ష్యమని చెబుతోంది లక్ష్మి.

ఎంఎస్ఎంఈ పార్కులకు స్థలాల సేకరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అవసరమైన స్థలాల సేకరణకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ డా.ఎ.సిరి వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు అంశంపై ఏపీ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ సిరి, జేసీ నూరుల్ ఖమర్, ఇతర అధికారులతో సమీక్షించారు. ఎంఎస్ఎంఈల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్థలాల సేకరణలో పురోగతిని కలెక్టర్ ఆయనకు వివరించారు. వీడియో కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, సీపీవో భారతి, పరిశ్రమలశాఖ జీఎం జవహర్‌బాబు, ఏపీఐఐసీ జెడ్ఎం మధుసూదన్‌రెడ్డి, డీపీవో భాస్కర్, డీఎస్‌వో రాజారఘువీర్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ డా.సిరి, జేసీ నూరుల్ ఖమర్, జిల్లా అధికారులు

సంక్రాంతి వస్తున్నా.. స్వచ్ఛత కలేనా

■ పల్లెలను వేధిస్తున్న పారిశుద్ధ్య లోపం ■ మురుగు, చెత్త నిల్వతో ప్రజల అవస్థలు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి సంక్రాంతి నాటికి గ్రామీణ ప్రాంతాలను శుభ్రంగా చేయాలని.. పండగకు స్వగ్రామాలకు వచ్చే వారికి స్వాగతం పలికేలా అందంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఇటీవల జిల్లా అధికారులను ఆదేశించారు. పండగ సమీపిస్తున్నా సరే అధికారులు మాత్రం పనులు చేపట్టడం లేదు. దీంతో ఓర్వకల్లు మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర పారిశుద్ధ్యం లోపం వేధిస్తోంది. పట్టించుకునే వారు కరవవ్వడంతో పల్లె పరిసరాల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. ఎటుచూసినా చెత్తకుప్పలు, మురుగు నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి.

భయపెడుతున్న విష జ్వరాలు

మండలంలోని ఓర్వకల్లు, గుట్టపాడు, కన్నమడకల, హుసేనాపురం తదితర గ్రామాల్లో జనావాసాల్లో మురుగు నిల్వ చేరి దోమల బెడద పెరిగింది. రోడ్లకు ఇరువైపులా, గ్రామ శివార్లలో చెత్త, వ్యర్థాలు పెద్దఎత్తున పేరుకుపోయాయి. కొంతకాలంగా ఈ గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఇప్పటికే పలువురు జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

● ఓర్వకల్లులోని జీవేశ్వరస్వామి ఆలయం వద్ద కుందూనదిలో మురుగు మడుగులా ఏర్పడింది. దీన్నుంచి వచ్చే దుర్వాసనతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శివమాల ధరించిన భక్తులు నిత్యం ఆలయంలో పూజలు, భజనలు చేస్తున్నారు. వారంతా దుర్గంధం, దోమల బెడదతో అవస్థలు పడుతున్నారు.

ఓర్వకల్లు గ్రామంలోని వంకలో మురుగు నిల్వ

దుర్వాసన భరించలేకపోతున్నాం

- తిరుమలేశ్, ఓర్వకల్లు

గ్రామంలో 40 మందికి పైగా భక్తులం అయ్యప్ప, శివ మాలలు ధరించాం. రోజూ ఉదయం, సాయంత్రం జీవేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేసుకుంటాం. ఆలయానికి చేరుకోవాలంటే కుందూ నది వంతెన మీదుగా వెళ్లాలి. కుందూలోని మురుగునీటి వల్ల ఆ ప్రాంతంలో వ్యాపిస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నాం.

రోగాల బారినపడుతున్నాం

- పుల్లన్న, గుట్టపాడు

గ్రామాల్లో మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లలో వాడిన నీరంతా రోడ్లపైనే నిల్వ ఉంటోంది. దీంతో దోమలు అధికమయ్యాయి. వాటి కారణంగా జ్వరాల బారినపడుతున్నాం. పలువురు జ్వరం, ఒళ్లనొప్పులతో బాధపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సంక్రాంతి నాటికైనా చెత్త, మురుగు లేకుండా పనులు చేపట్టాలి.

విద్యా బోధనలో ప్రణాళిక ముఖ్యం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యా బోధనలో ప్రణాళిక ఎంతో ముఖ్యమని ఆర్ఐవో లాలెప్ప పేర్కొన్నారు. నగరంలోని టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో గురువారం 'ఇంటర్ విద్య- సంస్కరణలు' అన్న అంశంపై జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. మొదటి ఏడాది సిలబస్‌లో మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రిన్సిపల్స్‌పై ఉందన్నారు.

మెనూ ప్రకారం ఆహారం అందించాలి

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : వసతిగృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాధిక వసతిగృహ అధికారులను ఆదేశించారు. నగరంలోని సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో గురువారం ఆమె కర్నూలు డివిజనల్ వసతిగృహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించడంతో పాటు విద్యార్థులతో ఎఫ్ఆర్ఎస్ కచ్చితంగా వేయించాలని స్పష్టం చేశారు. హాస్టళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని చెప్పారు. సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూవో మద్దిలేటి, వసతిగృహ అధికారులు సులోచన, రజిని, బెన్నమ్మ, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ అమలు చేయాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియను వెంటనే చేపట్టాలని బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రామరాజు, ఏఐబీఎస్ఎన్ఎల్ పీడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి వెంకటరమణ, ఎస్ఎన్ఈఏ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎన్ఎఫ్‌టీఈ జిల్లా కార్యదర్శి ఆదినారాయణ డిమాండ్ చేశారు. వేతన సవరణ నిర్వహించాలని కోరుతూ స్థానిక బీఎస్ఎన్ఎల్ జీఎం కార్యాలయం ముందు గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు.

ఉద్యోగికి మెమో జారీ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఒప్పంద ఉద్యోగిపై అధికారులు చర్యలు చేపట్టారు. 'కొలువు పేరుతో కుచ్చుటోపీ' శీర్షికతో 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. సదరు ఉద్యోగికి మెమో జారీ చేసినట్లు వీసీ వెంకటబసవరావు తెలిపారు. దీనిపై రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆయన్ను కోరినట్లు చెప్పారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

స్పందనకు వందనం

మందుబాబులకు జరిమానా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని వివిధ కూడళ్లలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన 25 మంది నిందితులను గురువారం ట్రాఫిక్ పోలీసులు స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరిచారు. ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

(c) eenadu

లబ్ధిదారుల గుర్తింపునకు చర్యలు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణ శివారులోని చెన్నరాయునిపల్లె, నరసింహాపురం పరిధిలోని ఇందిరమ్మ కాలనీల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తహసీల్దారు కె.చిరంజీవి తెలిపారు. ఇక్కడ జరుగుతున్న ఆక్రమణలపై ఈనాడులో 'పేదల ఇళ్లు.. పెద్దల కళ్లు' శీర్షికన ప్రచురితమైన కథనంపై ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు తహసీల్దారు, సర్వేయర్లు, వీఆర్వోలతో కూడిన బృందం వారం రోజుల పాటు ఇందిరమ్మ కాలనీల్లో పర్యటించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనుంది.

దేశభక్తి ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలు: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, పక్కన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ రోణంకి గోపాలకృష్ణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశభక్తి ఉట్టిపడేలా ప్రకాశం, మార్కాపురం జిల్లా కేంద్రాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ రోణంకి గోపాలకృష్ణతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. వేడుకల ప్రాంగణంలో స్టాల్స్ వైవిధ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రతిబింబించేలా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలంకరణ చేయాలన్నారు. శాఖల వారీగా శకటాల ఏర్పాటు ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఓబులేసు, ఆర్డీవోలు ప్రసన్నలక్ష్మి, కేశవర్ధన్‌రెడ్డి, శివరామిరెడ్డితోపాటు, అధికారులు పాల్గొన్నారు.

ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం తాత్కాలికంగా నిలిపివేత

మార్కాపురం, న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతంలోని నెక్కంటి అటవీ క్షేత్ర పరిధిలోని ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మార్కాపురం అటవీశాఖ డీడీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ గురువారం తెలిపారు. నెక్కంటి రేంజ్ పరిధిలోని ఇష్టకామేశ్వరి దేవాలయానికి వెళ్లే రహదారికి మరమ్మతులు చేపడుతుండడంతో ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అమ్మవారి దర్శనం తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

ఈనాడు మార్కాపురం
శుక్రవారం 9 జనవరి 2026

సంక్రాంతి పండగ వచ్చిందంటే ఎంత దూరంలో ఉన్నా సొంతూరిలో గడపాలని ప్రతిఒక్కరూ తాపత్రయపడతారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు దోచుకుంటున్నారు. మూడు, నాలుగింతలు ఛార్జీలు గుంజేయడం గమనార్హం. దీనిపై పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం చేతులు కట్టుకుంది. -ఈనాడు, ఒంగోలు

- సంక్రాంతి రద్దీతో ప్రయాణికులపై ఛార్జీల బాదుడు
- మూడు, నాలుగింతలు పెంచేసిన ప్రైవేటు ట్రావెల్స్

పండగ వేళ అదనపు వడ్డన!

స్థానికంగా గ్రానైట్ పరిశ్రమలో పని చేసేందుకు వచ్చిన విశాఖపట్నం వాసి సత్యనారాయణ పండగ నిమిత్తం సొంతూరికి వెళ్లేందుకు రైళ్లల్లో సీట్లు లేకపోవడంతో బస్టాండుకు వెళ్లినా ఖాళీల్లేవన్నారు. చేసేదేమిలేక పక్కనే ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల గురించి ఆరా తీస్తే కుటుంబంలో ఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పున రూ.12 వేలు అడిగారు. ఆర్టీసీ బస్సు రూ.838 కాగా ఇప్పటికే సీట్లన్నీ రిజర్వు అయ్యాయి. ట్రావెల్స్ బస్సులో వెళ్లాలంటే వచ్చిన నెల జీతం టిక్కెట్లకే పెడితే పండగ చేసుకునేదెలాగని నిట్టూరుస్తున్నారు. ఒక్క సత్యనారాయణ కాదు.. పొట్ట చేతపట్టుకుని ఉపాధి కోసం సొంతూరిని వదిలి వచ్చిన వారు ఊర్లో అడుగుపెట్టేదెలాగని ఆవేదన చెందుతున్నారు.

జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు, ఆక్వా చెరువుల వద్ద పనిచేసేవారు ఎక్కువగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారే ఉంటున్నారు. ఇప్పుడు అంత ధరలు వెచ్చించలేక రైలు జనరల్ బోగీల్లో పిల్లాపాపలతో అష్టకష్టాలు పడుతూ ప్రయాణిస్తున్నారు. కొంతమంది ప్రమాదకరంగా లారీలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రాంతానికి సాధారణ రోజుల్లో రూ.500కే వెళ్తుంటారు. ఇప్పుడు రూ.1,700 నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. అనంతపురం, కర్నూలు, కడప ప్రాంతాలకు ట్రావెల్స్ బస్సులు అదనంగా నడుపుతూ రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలోనూ అదే దారి ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు రూ.500 వెళ్లొచ్చు. ఈ నెల 17వ తేదీ నుంచి టిక్కెట్ ధరలు రూ.1,500 నుంచి రూ.4 వేలు పలుకుతున్నాయి. పండగ అనంతరం బెంగళూరు వెళ్లాలంటే రూ.2 వేలు నుంచి రూ.4 వేలు వెచ్చిస్తేనే గానీ సీటు దొరకని పరిస్థితి. మరోవైపు ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్లతో ఆయా మార్గాల్లో సీట్లు అన్నీ ఫుల్ అయ్యాయి. సామాన్య ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. పండగ పేరు చెప్పి ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు ప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్నా అధికారులు పట్టించుకోని తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

← మార్కాపురం చెరువు

నాటి పెద్దలు ముందు చూపుతో మనకు అందించిన జలవనరును సంరక్షించే వారు లేకుండా పోయారు. ప్రజల అవసరాలకు తప్పిన జిల్లా కేంద్రం మార్కాపురంలోని చెరువు విషయంలో నిర్లక్ష్యం వహించడంతో ఆక్రమణలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. మరోవైపు చెరువులో నీటి నిల్వలు తగ్గిపోయి ఉపయోగం లేకుండాపోతోంది. - ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం

జలవనరులో కబ్జా జలగలు!

- చిక్కిపోతున్న మార్కాపురం చెరువు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

మార్కాపురం ప్రాంతంలో 1,100పైగా ఎకరాలకు సాగునీరందించేందుకు 584 ఎకరాల విస్తీర్ణంలో చెరువును తవ్వారు. ఇందులో 0.2 టీఎంసీల నీటిని నింపే అవకాశం ఉంది. చెరువుకు నీటిని తీసుకొచ్చే సప్లయి ఛానల్ ఆక్రమణలతో కుదించుకునిపోవడంతో నానాటికి నీటి లభ్యత తగ్గి పోతోంది. ప్రధానంగా మాల్యవంతెనపాడు నుంచి గుండ్లకమ్మ నీరు చెరువులోకి రావాల్సి ఉండగా 8 మీటర్ల మేర ఉండాల్సిన కాలువ చిన్నదిగా మారి నీరు పారక చెరువు నిండడంలేదు. ఈ ఏడాది మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు అలుగు పారుతుంది. లేకపోతే భారీ చెరువు ఏటా కుంటను తలపిస్తుంటుంది. చెరువు చుట్టుపక్కల స్థిరాస్తి వ్యాపారుల వెంచర్లు భారీగా పెరిగిపోవడం, ప్రధానంగా చెరువు అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో ఆక్రమణలు అంతకంతకూ పెరిగిపోయి చెరువు కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి నెలకొంది. నాటి పాలకులు దూరదృష్టితో ప్రజలకు మేలు చేయాలని ఆలోచిస్తే నేటి పెద్దలు మాత్రం చెరువును నీటితో నింపితే వెంచర్లు మునిగిపోతాయని నీటిని నింపే ప్రయత్నం కూడా చేయకపోవడం గమనార్హం.

ఆక్రమణలతో సప్లయి ఛానల్ ఇలా..

నిధులొచ్చినా.. పట్టించుకోలేదు

చెరువు కట్టను ట్యాంకు బండ్ మాదిరి అభివృద్ధి చేస్తామని నాయకులు గొప్పగా చెబుతున్నారు. ఆచరణలో మాత్రం అడుగు ముందుకు పడడం లేదు. నాటి ప్రభుత్వ హయాంలో చెరువు కట్ట రెండు కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.10 కోట్ల మేర నిధులు కేటాయించారు. నాటి పెద్దలు శ్రద్ధ చూపకపోవడంతో పనులు మొదలుకాలేదు. తాజాగా తిరిగి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. వీటిని ఎంత వరకు ముందుకు తీసుకెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కేవలం సాగునీటి అవసరాలకే చెరువు నీటిని వినియోగిస్తున్నారు. అదే చెరువును శుద్ధపరిస్తే మార్కా పురం పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చవచ్చు. చెరువు నీటిని రక్షిత తాగునీటి పథకం ద్వారా క్లోరినేషన్ చేసి ప్రజలకు అందించవచ్చు. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాల్సి ఉంది.

ట్రిపుల్‌ఐటీతో స్టార్టప్ కంపెనీల ఒప్పందం

వేంపల్లె, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ ప్రాంగణంలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల విద్యార్థులకు ఉద్యోగాల సాధన, స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు అవసరమైన ఉచిత శిక్షణ ఇచ్చేందుకు రెండు కంపెనీలు ముందుకొచ్చాయి. ఈ మేరకు ఆయా కంపెనీల సీఈవోలు గురువారం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామిగుప్తాతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. రెండు ట్రిపుల్ ఐటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 8 వేల మంది విద్యార్థులు సాంకేతిక విద్యనభ్యసిస్తున్నారు. ఏటా ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసిన 2 వేల మంది విద్యార్థులు బయటకు వెళ్తుంటారు. కొందరికే ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు వస్తుండగా, మిగతా వారు హైదరాబాద్, బెంగళూరు, ఇతర ప్రాంతాలకు ఉద్యోగాన్వేషణ చేస్తుంటారు. ఈ విషయాన్ని గుర్తించిన ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థులైన హైదరాబాద్ స్టడీ క్యాంప్ ప్రైవేట్ లిమిటెడ్, నీయాంటి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్టార్టప్ కంపెనీల సీఈవోలు జానీబాషా, నవీన్‌లు తాము చదువుకున్న చోట గ్రామీణ విద్యార్థులకు సాయమందించాలని ముందుకొచ్చారు. విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన స్థలాన్ని ఇస్తే మూడేళ్లపాటు తమ సిబ్బంది విద్యార్థులకు ఉద్యోగాలు, స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు అవసరమైన సూచనలిస్తారన్నారు. ఈ మేరకు డైరెక్టర్ అంగీకరించడంతో ఆయా కంపెనీల సీఈవోలతో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

అనధికార లోడు... ఆదాయం బోలెడు

- క్రమబద్ధీకరణతో రూ.10.45 కోట్ల రాబడి

విద్యుత్తుశాఖ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనకు చక్కటి స్పందన లభించింది. గతేడాది మార్చి 1వ తేదీ నుంచి డిసెంబరు నెలాఖరు వరకు దరఖాస్తులు స్వీకరించారు. ప్రస్తుతం ఇంట్లో పెరిగిన ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకానికి అనుగుణంగా అదనపు లోడు చెల్లించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 50,909 విద్యుత్తు సర్వీసులకు సంబంధించి క్రమబద్ధీకరణ దరఖాస్తు నిమిత్తం 84,977 కిలోవాట్ల అదనపు లోడుకు రూ.10,45,91,460 మేర నగదు జమ చేశారు. ఇంట్లోని విద్యుత్తు పరికరాల వినియోగం ఆధారంగా లోడ్ అంచనా వేశారు. ఒక్కో కిలో వాట్‌కు రూ.1,250 చొప్పున ఎంత అదనపు లోడు ఉన్నా క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇచ్చారు. దీంతో ఎక్కువ మంది వినియోగదారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్


పెరిగిన విద్యుత్తు వినియోగం

కొత్తగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు నిమిత్తం గ్రామాల్లో ప్రస్తుతం కనీసం కిలో వాట్, పట్టణాల్లో రెండు కిలోవాట్ చొప్పున దరఖాస్తు చేస్తున్నారు. పదేళ్ల కిందట గృహాల్లో ఉండే ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం ఆధారంగా 0.5 కిలోవాట్ లోడ్‌కు మాత్రమే రుసుం చెల్లించేవారు. కాలక్రమేణా రైస్ కుక్కర్ నుంచి వాషింగ్ మిషన్, ఏసీ, రిఫ్రిజిరేటర్..ఇలా ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరిగింది. ప్రత్యేకించి వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్ట్యా రేకుల ఇంట్లో నివాసిస్తున్న వారు కూడా ఏసీ వినియోగిస్తుండటంతో లోడ్ సమస్య పెరిగింది. దానికి అనుగుణంగా అవసరమైన చోట పరివర్తకాలు ఏర్పాటు చేయడంలో అధికారులు జాప్యం చేశారు. జిల్లావ్యాప్తంగా విద్యుత్తు అధికారుల బృందాలు తనిఖీలు నిర్వహించి అదనపు లోడు రుసుం విధిస్తున్నారు. మా ఇంట్లో అన్ని వస్తువులు లేవు...రుసుం తగ్గించాలంటూ..పునఃపరిశీలనకు కొందరు అర్జీ పెట్టడం... మరికొందరు రుసుం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారు. దీంతో అదనపు లోడు నియంత్రికలు ఏర్పాటుకు నిధుల సమస్య వెంటాడుతోంది. తాజాగా ఖజానాకు నిధులు సమకూరడంతో నాణ్యమైన విద్యుత్తును అందించే దిశగా అవసరమైన చోట పరివర్తకాలు ఏర్పాటు చేయనున్నారు.

డివిజన్ల వారీగా అదనపు లోడు క్రమబద్ధీకరణ

డివిజన్	సర్వీసులు	ఆదాయం (రూ.కోట్లల్లో)
దర్శి	11,468	2.04
కందుకూరు	5,111	1.28
కనిగిరి	4,223	0.78
మార్కాపురం	12,104	2.05
ఒంగోలు	18,003	4.29

పీజీలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ఆధారిత కోర్సులు

- ఏకేయూ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశంలో ప్రతిపాదన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అధారిత కోర్సులు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో గురువారం డీన్ జి.రాజమోహన్ అధ్యక్షత మూడో వార్షిక బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ నిర్వహించారు. పీజీ, ప్రొఫెనల్ కోర్సులకు సంబంధించి మొత్తం 19 బోర్డులు ఏర్పాటు చేశారు. వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి 128 మంది సభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఉపకులపతి మాట్లాడుతూ విజయవాడలో జరిగిన ఉపకులపతుల సమావేశంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన సూచనల ప్రకారం జాబ్ ఓరియంటెడ్ కరిక్యులంను పీజీ కోర్సుల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ విద్యావిధానాన్ని అనుసరించి అన్ని పీజీ, వృత్తివిద్య కోర్సుల్లో రెండు, మూడు, నాలుగు సెమిస్టర్లలో మార్పులు చేయాలని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ హరిబాబు మాట్లాడుతూ హ్యూమన్ వాల్యూస్ ప్రొఫెషనల్ ఎథిక్స్, స్కిల్ డెవలప్‌మెంట్, మూక్స్ కోర్సులను సిలబస్‌లో తప్పనిసరిగా చేర్చాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ ఎన్.నిర్మలమణి, పరీక్షల విభాగం అధికారి సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.

మరుగున పడేశారు

పట్టణాల్లో పెరుగుతున్న రద్దీ దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్‌తో పాటు వివిధ పథకాల కింద మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాయి. వీటి నిర్వహణను ఆయా ప్రాంతాల్లోని పురపాలక సంఘం లేక గ్రామపంచాయతీ చూసుకోవాల్సి ఉంటుంది. మార్కాపురం పట్టణంలోని కోనేటి వీధి, ఆర్టీసీ బస్టాండు వెనుక బజారు, చెన్నకేశవనగర్ తదితర ప్రాంతాల్లో సుమారు రూ.20 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. వీటి నిర్వహణ నిత్యం పర్యవేక్షించాల్సిన పురపాలక సిబ్బంది గాలికొదిలేశారు. దీంతో మరుగుదొడ్లలో చెత్తాచెదారంతో నిండిపోయి పిచ్చిమొక్కలు మొలిచి అస్తవ్యస్తంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకునేందుకు నీరు కూడా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. మార్కాపురం జిల్లా కావడంతో పట్టణంలోకి వచ్చే జనాభా రోజురోజుకు పెరుగుతోంది. నిత్యం వేలాది మంది వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చి వెళుతుంటారు. దీంతో పట్టణంలోని నాలుగు సామాజిక మరుగుదొడ్లు సరిపోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండు, కళాశాల రోడ్డు ప్రాంతాల్లోని మూత్రవిసర్జన గదులు మరీ అధ్వానంగా ఉన్నాయి. అక్కడ నీళ్లు లేకపోవడంతో దుర్వాసన వస్తోంది. అత్యవసరంగా మూత్రవిసర్జన వస్తున్నా బిగపట్టుకోవాల్సివస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి వచ్చే జనాభాను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతున్నారు. మార్కాపురం పట్టణ పరిధిలోని కోనేరు సమీపంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను చిత్రంలో చూడొచ్చు. -న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

ఆనాటి నిర్మాణం.. నేటికీ సాక్ష్యం

గుండ్లకమ్మ నది నుంచి మార్కాపురం చెరువుకు నీరందించే సప్లై ఛానల్‌పై మాల్యవంతునిపాడు వద్ద నిర్మించిన పురాతన రాళ్ల వంతెన ఆకట్టుకుంటోంది. బ్రిటిష్ కాలంలో 1908లో నిర్మించిన ఈ వంతెన వందేళ్లకు పైగా దాటినా నేటికీ చెక్కుచెదరలేదు. మాల్యవంతునిపాడు నుంచి కొండేపల్లి గ్రామానికి చేరుకోవాలంటే ఈ వంతెనే ఆధారం. ఆకర్షణ, కళాత్మకత ఉట్టిపడే ఇటువంటి కట్టడాలు జిల్లాలో అక్కడక్కడా చరిత్రకు ఆనవాళ్లుగా దర్శనమిస్తున్నాయి. -న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

మొక్కజొన్న సాగు.. మూడింతలు పెరిగే!

సాగులో ఉన్న మొక్కజొన్న పంట

జిల్లాలో ఈ ఏడాది మొక్కజొన్న సాగు విస్తీర్ణం మూడింతలు పెరిగింది. గతేడాది శనగ, మిరప, పొగాకు పంటలు ఎక్కువగా సాగయ్యాయి. వీటికి తెగుళ్లు ఆశించడం, గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెద్దగా పెట్టుబడి లేకపోవడం, శ్రమ తక్కువగా ఉండడం, సుమారు వంద రోజుల్లోనే పైరు చేతికొస్తుండడంతో మొక్కజొన్న సాగు వైపు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపారు. విత్తన కంపెనీలు రైతులతో ఒప్పందాలు చేసుకుని ముందుగానే ఎకరాకు రూ.20 వేలు చొప్పున అందిస్తుండడం కూడా సాగు విస్తీర్ణం పెరిగేందుకు దోహదపడింది. మొంథా తుపాను ప్రభావంతో భూగర్భ జలాలు బాగా పెరిగి బోర్లలో పుష్కలంగా నీరుండడంతో ఎక్కువ మంది సాగు చేశారు. ఎకరాకు 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుండడంతో మంచి లాభాలు సాధిస్తున్నారు. గిద్దలూరు, మార్కాపురం సబ్ డివిజన్ ప్రాంతంలో సాధారణ సాగు 3,782 ఎకరాలు కాగా, 32 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్‌తో పోలిస్తే రబీలో ఎక్కువగా మొక్కజొన్న పంట సాగు చేశారు. బాగా లాభాలు వస్తుండడంతో ఏటికేడు సాగు విస్తీర్ణం పెరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు చెబుతున్నారు. -న్యూస్‌టుడే, కంభం

మండలం	సాధారణం	సాగైంది (హెక్టార్లలో)
గిద్దలూరు	1,111	3,362
బేస్తవారపేట	668	1,564
కొమరోలు	607	1,452
రాచర్ల	605	2,352
మార్కాపురం	29	420
తర్లుపాడు	32	374
పెద్దారవీడు	16	376
కంభం	59	369
అర్ధవీడు	772	12,068

పరివర్తకాలందక పడరాని పాట్లు

రాచర్ల మండలం ఒద్దులవాగుపల్లికి చెందిన రైతు రామసుబ్బారెడ్డి తన పొలంలో బోరు వేయించారు. పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేశారు. విద్యుత్తు పరివర్తకం (ట్రాన్స్‌ఫార్మర్) కోసం డీడీ కట్టి ఆరు నెలలైనా ఇంతవరకు ఇవ్వకపోవడంతో ఎదురుచూస్తున్నారు. ఇలా చాలా మంది రైతులు డీడీలు కట్టి పరివర్తకాలకు నిరీక్షిస్తున్నారు. కొత్త పరివర్తకాల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పంటల సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంభం సబ్ డివిజన్ పరిధిలోని బేస్తవారపేట, కంభం, అర్ధవీడు మండలాల్లో గతేడాది నవంబరు నుంచి అందజేయలేదు. డీడీలు చెల్లించిన రైతులు విద్యుత్తు శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొత్తగా బోర్లు వేయించుకుని పరివర్తకాల కోసం గిద్దలూరు నియోజకవర్గంలో 521 మంది రైతులు ఎదురుచూస్తున్నారు. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు కంభం డీఈఈ శ్రీనివాసులు తెలిపారు. అవి వచ్చిన వెంటనే సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. -న్యూస్‌టుడే, కంభం

వెబ్‌సైట్‌లో నవోదయ అర్హత పరీక్ష ప్రవేశ పత్రాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 9, 11 తరగతుల్లో ప్రవేశం పొందేందుకు ఫిబ్రవరి 7న అర్హత పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపల్ సి.శివరామ్ తెలిపారు. దీనికి సంబంధించి దరఖాస్తు చేసినవారికి ప్రవేశ పత్రాలను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. వీటిని ఉచితంగా పొందవచ్చునన్నారు. పరీక్ష రోజు గంట ముందు కేంద్రాలకు హాజరు రావాలని ఆయన సూచించారు.

అన్నింటా కనిగిరే ప్రథమం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మార్కాపురం కేంద్రంగా మార్కాపురం, యర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలతో కూటమి ప్రభుత్వం నూతనంగా జిల్లా ఏర్పాటు చేసింది. దీని పరిధిలో 21 మండలాలు, 508 రెవెన్యూ గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల పరిధిలో 14,82,757.24 ఎకరాల్లో ప్రభుత్వ భూములున్నాయి. కనిగిరి మండలంలో అత్యధికంగా 1,26,911.79 ఎకరాలు, అత్యల్పంగా కంభం మండలంలో 32,069.72 ఎకరాలున్నాయి. కనిగిరి మండలంలో అత్యధికంగా 40 రెవెన్యూ గ్రామాలుండగా, అర్ధవీడు మండల పరిధిలో అత్యల్పంగా 13 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.

జిల్లా కేంద్రం మార్కాపురం ప్రాంతంలో గంజాయి గుప్పుమంటోంది. చిన్న, పెద్ద తేడా లేకుండా గంజాయి మత్తుకు అలవాటు పడి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం బయట పడినప్పుడు దాడులు చేసి హడావుడి చేయడం తప్ప వాటి మూలాల్లోకి వెళ్లి అరికట్టడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. జిల్లా పరిధిలోని యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల్లో కంది, పత్తి, మిరప పంటల్లో అంతర పంటగా సాగు చేయడం గమనార్హం. -న్యూస్‌టుడే, మార్కాపురం

గంజాయి మొక్కలను పరిశీలిస్తున్న రెవెన్యూ, ఎక్సైజ్‌శాఖల అధికారులు

పేరుకే పంట చేను.. అంతా గంజాయేను!

- వ్యవసాయ పొలాల్లో అంతర పంటగా సాగు

స్వాధీనం చేసుకున్న మొక్కలు

మార్కాపురం జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్‌శాఖ పరిధిలో 2024-25 మధ్య 9 కేసుల్లో 20 మందిని అరెస్టు చేసి 607 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. దీని ద్వారా 4.46 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఈ విషయమై సహాయ సూపరింటెండెంట్ బాలయ్య మాట్లాడుతూ గంజాయి సాగు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా గంజాయిని సాగు చేయడం, రవాణా చేయడం, విక్రయించడం వంటివి పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీసుస్టేషన్	కేసులు	అరెస్టులు	మొక్కలు
మార్కాపురం	01	01	310
గిద్దలూరు	02	04	915
కంభం	03	09	127
వైపాలెం	03	06	287

- గత నెలలో యర్రగొండపాలెం మండలం గంజరపల్లి సమీపంలోని గాంధీనగర్ చెంచుగూడెంలోని ఓ రైతు తన పొలంలో గంజాయి మొక్కలు సాగు చేస్తుండగా గుర్తించిన స్థానికులు ఎక్సైజ్‌శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే దాడులు చేసి పొలంలోని గంజాయి మొక్కలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. రైతును అరెస్టు చేసి రిమాండు విధించారు.
- యర్రగొండపాలెం మండలం గురిజేపల్లిలో ఆరు నెలల కిందట రైతు తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నారన్న సమాచారంతో అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని రైతును అరెస్టు చేశారు. ఇదే మండలం పాలుట్లలో గంజాయిని సాగు చేస్తున్నట్లు గుర్తించి మొక్కల తొలగించారు.
- అర్ధవీడు మండలం మాగుటూరులో ఓ రైతు తన పొగాకు పంటలో గంజాయి అంతర పంటగా సాగు చేశారు. విషయాన్ని వ్యవసాయ కూలీల ద్వారా తెలుసుకున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు రైతును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.
- దోర్నాల మండలం జమ్మిదోర్నాలలో ఓ రైతు తన కంది పంటలో గంజాయిని అంతర పంటగా సాగు చేస్తుండడంతో ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు చేసి రైతును అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

అన్నదాతలకు తోడుగా ఏపీఏఐఎంఎస్ యాప్

న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

అన్నదాతలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించి అమల్లోకి తెచ్చింది. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా కాలానుగుణంగా పంటల సాగు పద్ధతులు యాప్‌లో రూపొందించారు. దీంతోపాటు అధికారుల సమాచారం అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యాప్ విధి విధానాలపై వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. ● రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఏఐఎంఎస్ 2.0) పేరుతో యాప్ రూపొందించారు. పంటల యాజమాన్య సమాచారం అందించడమే యాప్ ప్రధాన ఉద్దేశం. ఏ సమయంలో ఎలాంటి పంటలు సాగు చేయాలి?, తెగుళ్లు ఆశించినప్పుడు ఏ మందు పిచికారీ చేయాలి?, ధరలు, ప్రభుత్వ పథకాలు?, పంట నష్టం అంచనా?, యంత్ర పరికరాల వివరాలు తెలుసుకునేందుకు వీలుంది. గ్రామం నుంచి జిల్లా స్థాయి అధికారుల ఫోన్ నంబర్లు పొందుపరిచారు. సమస్యలపై అధికారులకు తెలియజేసే అవకాశం ఉంది. రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి వీఏఏల ద్వారా యాప్ డౌన్‌లోడు చేయించుకుని లాగిన్ అయి ఐడీ, పాస్‌వర్డ్ రూపొందించుకోవాలి. ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా పంటల సమాచారాన్ని పొందే అవకాశం ఉందని, రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు జేడీఏ శ్రీనివాసరావు తెలిపారు.

(c) eenadu

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కృషి

మాట్లాడుతున్న విద్యుత్తుశాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు

ఒంగోలు గ్రామీణం, న్యూస్టుడే: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. విద్యుత్తు శాఖ పురోగతిపై స్థానిక రామనగర్‌లోని జిల్లా కార్యాలయంలో గురువారం డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఎక్కడా సాంకేతిక సమస్యలు జరగకుండా పరివర్తకాలను వెంటనే మార్చడం ద్వారా వాటిని పనితీరును మెరుగుపరచాలని సూచించారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పరివర్తకాలు చోరీ కాకుండా స్థానిక పోలీసులు, గ్రామస్థుల సాయంతో గస్తీ నిర్వహిస్తూ చోరీలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఈఈలు పీవీ.ఉషారాణి, పి.శ్రీనివాసులు, విజిలెన్స్ సీఐ బీటీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫారం నెం.I

ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా), ఒంగోలు
కనిగిరి పురపాలక సంఘం జిఐఎస్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన అభ్యంతరాలు మరియు సూచనలు కోరడమైనది.

ఆర్.ఓ.సి.నెం. 249/ONUDA/MP/2022, **తేది:08.01.2026**

ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్-2016 లోని సెక్షన్ 12, సబ్-సెక్షన్ (1) మరియు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్-2018లోని రూలు 16, సబ్-రూలు (3) క్రింద జారీ చేయబడిన నోటీసు

1. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా) పరిధిలోని కనిగిరి పురపాలక సంఘం యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా) దిగువ కనబరచిన షెడ్యూలు లోని విస్తీర్ణమునకు తయారు చేసి ఈ నోటీసును జతపరస్తూ ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్-2018లోని రూలు 16, సబ్-రూల్ (3) క్రింద ప్రచురించడమైనది.
2. శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, మార్కాపురం జిల్లా మార్కాపురం మరియు ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా), డోర్‌నెం. 25-36-462, ఆచార్య రంగా భవన్ ఎదురుగా, నెహ్రూ వీధి, ఒంగోలు మరియు కనిగిరి పురపాలక సంఘం కార్యాలయములలో మరియు శ్రీయుత తహసీల్దార్, కనిగిరి మరియు శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయములలో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రతిపాదనలకు చెందిన మ్యాపును ఎటువంటి రుసుము చెల్లించకుండా సందర్శించవచ్చును. ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును అన్ని పనిదినములలో కార్యాలయపు పనివేళలలో **30 రోజుల** వరకు అనగా **09.01.2026 నుండి 07.02.2026 వరకు** పరిశీలనార్థము ఉంచడమైనది.
3. మాస్టర్ ప్లాను ప్రతిపాదనలయందు ఆసక్తిగలవారు ఎవరైననూ, **తమ అభ్యంతరాలను మరియు సూచనలను** శ్రీయుత కమిషనర్, కనిగిరి పురపాలక సంఘం లేదా శ్రీయుత ఉపాధ్యక్షులు, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా), ఒంగోలు వారికి వ్రాతపూర్వకముగా గాని లేదా ఇ-మెయిల్ npkanigiri@gmail.com (లేదా) vconuda@gmail.com ద్వారా గాని **30 రోజులలోగా అనగా తేది:07.01.2026** లోపు పంపవచ్చును.

షెడ్యూలు: ప్రతిపాదిత జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాను, కనిగిరి సంఘం
I) ప్రస్తుత భూవినియోగ మ్యాపు
II) ప్రతిపాదిత భూవినియోగ మ్యాపు

ప్లానింగ్ ఏరియా సరిహద్దులు. **తూర్పు:** పేరంగుడిపల్లి రెవెన్యూ గ్రామం, P.P కండ్రిగ రెవెన్యూ గ్రామం, పునుగోడు రెవెన్యూ గ్రామం, సోమునపల్లి రెవెన్యూ గ్రామం. **పడమర:** చాకిరాల రెవెన్యూ గ్రామం, తుమ్మగుంట రెవెన్యూ గ్రామం. **ఉత్తరము:** చల్లగిరిగల రెవెన్యూ గ్రామం. **దక్షిణము:** పోలవరం రెవెన్యూ గ్రామం మనమడుగు రెవెన్యూ గ్రామం.

తేది: 08- 01-2026 **Sd/- ఉపాధ్యక్షులు** (FAC)
స్థలము: ఒంగోలు **ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ.**

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: హెచ్.నెం.4-1468, 1వ అంతస్తు, పొదిలి రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ పై అంతస్తులో, దర్శి, ప్రకాశం జిల్లా-523247.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

తేది: 05.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : దర్శి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



కుగ్రామంలో క్రికెట్ సంగ్రామం

❖ నేటి నుంచి రావినూతలలో టోర్నమెంట్

ఆర్ఎస్‌సీఏ పెవిలియన్ భవనం

క్రికెట్ పోటీలు ప్రారంభించాలనే ఆలోచన వచ్చినా ఆడేందుకు సరైన క్రీడా మైదానం లేదు. ఈ సమయంలో ఊరి చివర ఉన్న ముళ్లచెట్లలోని బీడు భూములు స్నేహితుల కంటపడ్డాయి. వెంటనే ఆ భూమిని బాగు చేసి 1990లో రూ.1116 ప్రైజ్ మనీతో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే 1992లో 'రావినూతల స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్' పురుడుపోసుకుంది. తర్వాతి ఏడాది నాలుగు జిల్లాల స్థాయి పోటీలు ప్రారంభించారు. 1993లో మైదానానికి రెండువైపులా సైట్ స్క్రీన్లు ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి పోటీలకు మైదానాన్ని సిద్ధం చేశారు. టోర్నీ ప్రథమ బహుమతిని రూ10 వేలకు పెంచారు. క్రీడాకారులకు భోజన, వసతి సదుపాయాలు కల్పించారు.

నూతనాధ్యాయం మొదలైన వేళ...

క్రీడా మైదానం సమస్యను అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ సునీల్‌శర్మ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ రూ.లక్ష నిధులతో పాటు ఆరు ఎకరాల భూమిని కేటాయించారు. అప్పటి ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య సహకారంతో వాటర్‌షెడ్ పనుల్లో భాగంగా చెరువు మట్టిని తవ్వి మైదానంలోని గుంతలను పూడ్చి చదును చేశారు. 1999లో అప్పటి వాణిజ్య శాఖ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి చేతుల మీదుగా మైదానాన్ని ప్రారంభించారు. 2003లో నాటి ఎంపీ రామానాయుడు మైదానాన్ని సందర్శించి పెవిలియన్ ఏర్పాటుకు కంభంపాటి రామ్మోహన్‌రావుతో కలిసి రూ.10 లక్షలు మంజూరు చేశారు. 2005లో కలెక్టర్ కృష్ణబాబు టర్ఫ్ పిచ్ ఏర్పాటుకు రూ.1.90 లక్షలు మంజూరు చేశారు. 2006-07 నుంచి దక్షిణ భారతస్థాయి పోటీలకు శ్రీకారం చుట్టారు. 2008లో రావినూతల గ్రామస్థుడైన చప్పిడి హనుమంతరావు రూ 7.5 లక్షల వ్యయంతో మైదానం చుట్టూ ప్రహరీ నిర్మించారు. 2011లో గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఎంపీ పనబాక లక్ష్మి, రాజ్యసభ సభ్యులు జేడీ శీలం రూ.9 లక్షలు మంజూరు చేయగా 2012లో పెవిలియన్ పూర్తి చేసి ఇండోర్ గేమ్స్‌కు సిద్ధంచేశారు. ఆదే ఏడాది పెవిలియన్ భవనం రెండో అంతస్తు పనులు చేపట్టారు. అందుకు మాజీ ఎంపీ శ్రీరామ్ మాల్యాద్రి రూ.25 లక్షలు, ఎంపీ సుజనాచౌదరి రూ.40 లక్షలు, ఏపీ మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు రూ.10 లక్షలు, గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణానికి అయిన ఖర్చు రూ.19 లక్షలు, ఇతర ఖర్చులతో కలిపి రూ.1 కోటి వెచ్చిం భవనాన్ని 2024కు సిద్ధం చేశారు.

పోటీలకు సిద్ధం చేసిన క్రీడా మైదానం

దేశానికి ప్రాతినిధ్యం ..

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వెంకటపతిరాజు, నోయల్ డేవిడ్, టీం ఇండియా మాజీ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్, వేణుగోపాలరావు ఈ టోర్నమెంట్‌లో ఆడినవారే ఈ గ్రౌండ్‌లో ప్రతిభ చూపిన వారిలో ఏజీ ప్రవీణ్ రంజీ జట్టుకు సారథిగా వ్యవహరించారు. ఐపీఎల్ ఆటగాళ్లు కళ్యాణ కృష్ణ, మనోజ్‌సాయి, వంశీకృష్ణ బ్యాటింగ్ బౌలింగ్ విన్యాసాలతో కనువిందు చేస్తుంటారు.

పోటీలకు సినీ గ్లామర్ తోడు..

ప్రముఖ సినీ నటుడు గిరిబాబు స్వగ్రామం రావినూతలే. ప్రతి ఏడాది సంక్రాంతి వచ్చిందంటే ఆయన రావినూతల వస్తారు. ఈ క్రమంలోనే మ్యాచ్‌ల ప్రారంభోత్సవం, ముగింపు వేడుకలకు సినీనటులు రావడం అనవాయితీగా మారింది. గిరిబాబు తనయుడు ప్రముఖ హాస్యనటుడు రఘుబాబు చేసే సందడితో క్రీడామైదానం నవ్వులతో నిండిపోతుంది. శుక్రవారం నుంచి పోటీలకు శ్రీకారం చుడుతున్నారు. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, భారత్ బ్యాడ్మింటన్ సమాఖ్య మాజీ కార్యదర్శి చెంచు పున్నయ్య తదితరులు హాజరు కానున్నారు.

11న అండర్-14 బాలుర క్రికెట్ టాలెంట్ స్పాటింగ్

ఒంగోలు క్రీడావిభాగం: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ఆధ్వర్యంలో అండర్-14 బాలుర క్రికెట్ టాలెంట్ స్పాటింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 11న ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు పీడీసీఏ జిల్లా అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. అసోసియేషన్ జిల్లా జట్టులో చోటు దక్కని క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించేందుకు ఏసీఏ ప్రత్యేకంగా టాలెంట్ స్పాటింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తామన్నారు. స్థానిక మంగమూరురోడ్డులోని అసోసియేషన్ నెట్స్‌లో 11వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, జిల్లాలోని అండర్-14 క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 2011 అక్టోబర్ ఒకటి, ఆ తర్వాత జన్మించిన క్రీడాకారులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. సంబంధిత క్రీడాకారుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా(ఆధార్ కార్డు ప్రామాణికంగా) వాసి అయి ఉండాలని నాగేశ్వరరావు సూచించారు.

నేటి నుంచి డిగ్రీ అయిదో సెమిస్టర్ మూల్యాంకనం

ఒంగోలు నగరం: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ అయిదో సెమిస్టర్ మూల్యాంకనం ఈ నెల 9 ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.కళ్యాణి పేర్కొన్నారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్, జువాలజీ, బాటని, తెలుగు, ఇంగ్లీషు, ఫిజిక్స్, మాథ్స్, సోషల్, అడ్మినిస్ట్రేటివ్ స్కిల్స్, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సబ్జెక్టు పేపర్లు కేటాయించారన్నారు. యూనివర్శిటీ ఇచ్చిన ఐడీ కార్డుతో సంబంధిత ప్రిన్సిపల్స్ రిలీవింగ్ లెటర్‌తో హాజరు కావాలన్నారు.

నైపుణ్యా పోటీల్లో సత్తా

❖ జాతీయ స్థాయికి ముండ్లపాడు విద్యార్థుల ప్రాజెక్టు ఎంపిక

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

ప్రాజెక్టు నమూనాతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

గిద్దలూరు మండలం ముండ్లపాడులోని గంజి భద్రయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నైపుణ్యా పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. సైబర్ నేరాలు, ఏటీఎం కేంద్రాల్లో చోరీలకు అడ్డుకట్ట వేసేలా రూపొందించిన ప్రాజెక్టుతో ఈ ఘనత సాధించారు. కేంద్రం అమలు చేస్తున్న పీఎంశ్రీ పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులు అందుబాటులోకి తెచ్చారు. ఈ విద్యాలయాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వృత్తి నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలో బ్యాంకింగ్, ఫైనాన్స్ కోర్సులో శిక్షణ పొందుతున్న ముండ్లపాడు పదో తరగతి విద్యార్థులు జి.ప్రవీణ్‌కుమార్, ఈ.సద్గురు సాయిరాం, ఎస్.మణికంఠ రాయల్... 'సైబర్ నేరాలు, ఏటీఎం కేంద్రాల్లో చోరీ నిరోధక వ్యవస్థ' ప్రాజెక్టు తయారు చేశారు. ప్రధానోపాధ్యాయిని కె.లక్ష్మీదేవి, వృత్తి విద్య శిక్షకుడు యు.బ్రహ్మయ్య, ఇతర ఉపాధ్యాయులు వీరికి సహకరించారు. గత ఏడాది నవంబరులో జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో ఈ నమూనా ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. డిసెంబరు 29న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానంలో నిలవడంతో జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా రూ.25 వేల నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

కబడ్డీ పోటీలకు రిఫరీలుగా అవకాశం

బసవయ్య

నరసింహారావు

కనిగిరి, పామూరు: ఈ నెల 19 నుంచి 23 వరకు కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ మైదానంలో జరిగే అండర్ -14 జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు రిఫరీలుగా ఎంపికయ్యారు. వీరిలో కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జడ్పీ, పామూరు మండలం వగ్గంపల్లి ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పొట్టేండ్ల బసవయ్య, మీనుగ నరసింహారావు ఉన్నారు. వీరిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

కనిగిరి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం ఖాజీపేటలో ఈ నెల 11 నుంచి 15 వరకు జరగనున్న జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు వెళ్లే రాష్ట్ర మహిళా జట్టులో... కనిగిరి ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థినులు డి.శివనాగలక్ష్మి, ఎస్.పావని, ఎం.సఖియా, జి.భవాని చోటు సాధించారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో గత నెలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి ఈ అవకాశం దక్కించుకున్నట్లు పీడీ బి.కాశీవిశ్వనాథరెడ్డి తెలిపారు.

శివనాగలక్ష్మి

భవాని

సఖియా

పావని

చెల్లని చెక్కు కేసులో జైలు

ఒంగోలు న్యాయవిభాగం: తీసుకున్న బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితుడు ఒంగోలుకు చెందిన ఎస్.రాజశేఖర్‌కు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు గురువారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు తన అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన ఎ.సీతామహలక్ష్మి వద్ద రూ. 7 లక్షలు అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం రూ. 6 లక్షలకు బ్యాంకు చెక్కు ఇచ్చారు. నగదుగా మార్చుకునేందుకు ప్రయత్నించగా చెక్కు చెల్లలేదు. విషయాన్ని ఆమె లాయరు నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీ నిందితుని నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఆమె కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి.. నిందితునిపై నేరం రుజువైనందున రెండేళ్ల జైలుశిక్ష విధించారు. రూ.10,10,000 జరిమానా వేశారు. జరిమానాలోని రూ.10 లక్షలు ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 157, రిటైల్ లైవ్ - 184, చికెన్ విత్ స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్- 304

రుణాల మంజూరుతోనే వ్యవసాయ రంగం ముందంజ

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించేలా రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు పీడీసీసీ బ్యాంకు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో గురువారం జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఉద్యాన పంటల విస్తీర్ణంతోపాటు, సూక్ష్మ సాగు విధానాన్ని ప్రోత్సహించేలా అవసరమైన రుణాలను మంజూరు చేయాలన్నారు. రైతులకు సకాలంలో రుణం అందేలా చూడాలని ఆదేశించారు. 2026-27 ఖరీఫ్, రబీ సీజన్‌కు సహకార బ్యాంకుల ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ఉత్పత్తులకు రుణ మంజూరు లక్ష్యాలపై సమీక్షించారు. పీడీసీసీ బ్యాంకు సీఈవో పీడీవీ.శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఉద్యాన అధికారి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

ఒంగోలు నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి

ఒంగోలు నగరం, మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి రోజూ బడికి వచ్చేలా ఉపాధ్యాయులు, పర్యవేక్షకులు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్, జిల్లా నోడల్ అధికారి ఎ.సుబ్బారెడ్డి ఆదేశించారు. గురువారం జిల్లాకు వచ్చిన సందర్భంగా మద్దిపాడు ఉన్నత పాఠశాల, నగరంలోని బండ్లమిట్ట లోగల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక, 5 నుంచి 9 తరగతుల వారికి 75 రోజుల ప్రణాళిక అమలు గురించి ఆరా తీశారు. మద్దిపాడులో పదోతరగతి విద్యార్థులను మూడుకు బదులు రెండు సెక్షన్లు చేయడంపై మండిపడ్డారు. సబ్జెక్టు టీచర్లు ఉన్నా... ఎందుకు మూడు సెక్షన్లు చేయలేదని హెచ్‌ఎంను ప్రశ్నించారు. విద్యార్థులు ఎక్కువ మంది స్టడీ అవర్‌కు గైర్హాజరు కావడం చూసి ఉపాధ్యాయుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరంలోని బాలికోన్నత పాఠశాలలో హాజరుతోపాటు, బోధన సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత ప్రకాశం భవన్ స్పందన హాలులో ఒంగోలు డివిజన్‌లోని ఉన్నతపాఠశాల హెచ్‌ఎంలు, ఎంఈవోలతో సమావేశం నిర్వహించి కొన్ని ఆదేశాలిచ్చారు. వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్న ఎంఈవోలు, హెచ్‌ఎంలను సత్కరించారు. ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు, సంతనూతలపాడు ఎంఈవో వెంకారెడ్డి, చీమకుర్తి ఎంఈవో శివాజి తదితరులు సత్కారం పొందినవారులో ఉన్నారు. సమావేశంలో ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో తెదేపా నాయకుడి మృతి

చెన్నకేశవులు (పాత చిత్రం)

పీసీపల్లి, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పీసీపల్లి మండలం చినవరిమడుగుకు చెదిన తెదేపా సీనియర్ నాయకుడు వీరపనేని చెన్నకేశవులు(55) మృతి చెందారు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధి నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన ఆయన రెండేళ్లుగా గౌలిదొడ్డిలో ఉంటున్నారు. గురువారం ఉదయం... భార్య సరస్వతితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా... గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ కూడలిలో ముందు వెళ్తున్న నీళ్ల ట్యాంకర్ ఒక్కసారిగా ఆగడంతో వెనుకగా ఢీకొన్నారు. తీవ్ర గాయాలు కావడంతో చెన్నకేశవులు అక్కడికక్కడే మృతి చెందారు. భార్యకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. వీరికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. చెన్నకేశవులు తెదేపా నాయకుడు. హైదరాబాద్‌లో ఉంటున్నా స్థానికంగా జరిగే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆయన మృతి బాధాకరమని పార్టీ ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు పేర్కొన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా: హెచ్.నెం.7/308, కృష్ణ ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి స్కూల్ ఎదురుగా, పెరం బజారు, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

ఉద్దేశిత అమ్మకం ప్రకటన.
(రూల్ 8(6)) (స్థిరాస్తి కొరకు)

విషయం: లోన్ ఖాతా నెం. MRKPRTF2002170002

[illegible]

... పల్లి, డోర్ నెంబరు 2-32 మరియు అసెస్‌మెంట్ నెంబరు 696. ఇందులో ఉన్న అన్ని రకాల ఫిక్చర్లు, యంత్ర సామాగ్రి మరియు దానికి అనుబంధంగా ఉన్న 1240 చదరపు అడుగుల ఏసీసీ భవనంతో కలిపి.

ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు చేయరాదని హెచ్చరించడమైనది. ఈ ఆస్తిపై జరిపే ఎటువంటి లావాదేవీలైనా పైన పేర్కొన్న బకాయిల నిమిత్తం మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు లోబడి ఉంటాయి.

తేది: 05.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం: మార్కాపురం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ONGOLE MUNICIPAL CORPORATION
'E' Procurement Tender

Notice No. 1571 to 1637/ 2025-26 Dt.08.1.2026

		1571 to 1578/2025-26	1579 to1637/2025-26
1 Number of Works	:	8	59
2 Total value of works	:	Rs.47.95 Lakhs	Rs. 1118.45 Lakhs
3 Download Start Time	:	09-01-2026 @ 5.00 PM	12-01-2026 @ 5.00 PM
4 Download End Time	:	12-01-2026@ 5.00 PM	19-01-2026 @ 5.00 PM

For Details - **www.apeprocurement.gov.in**, Ph : 98499 06600
Sd/- **Executive Engineer,** Ongole Municipal Corporation.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

సుమన్ T.Vలో పనిచేయుటకు లింగసముద్రం, వలేటివారిపాలెం, కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, J.పంగులూరు, అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, కొరిశపాడు, ఒంగోలు, కొత్తపట్నం మండలాలకు రిపోర్టర్స్ కావలెను. ✆ 9059020707

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

REAL ESTATE

పొదిలి మున్సిపాలిటి పరిధిలో 25 సెంట్లలో 100 ఎర్రచందనం మొక్కలతో మా ఫామ్‌ల్యాండ్ మిమ్మల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. సంప్ర: 99088 22077.

PLOT FOR SALE

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ Xరోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Cherala
14-161, Ground Floor, Beside Khaja, Subramanyam Library, Chirala Prakasam, Andhra Pradesh - 523155
Vasudeva Reddy 9177041404
Location: Ongole
Dno.8, Gupthas Square, 3rd Floor, 60 Feet Road, Beside Satyam Theater, Ongole, Prakasam Dist, AP - 523001
Rakindhi Ravibabu 9010184144
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

JOBS

REQUIRED CA Inter Articales Having 3-5years Experience and Age between 25-30 years to work in our office. Salary 25k to 40k based on the experience interested candidates please send your cv to mailtocaamarkumar@gmail.com ✆ 96669 46767

గుంటూరు సిటీ, మంగళగిరి రోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చిసకోండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ఒంగోలు గుంటూరురోడ్డు A1 కల్యాణ మండపంలో సూపర్ వైజరుగా పనిచేయుటకు చదువుకున్న ఒక మహిళ, ఒక పురుషుడు కావలెను. సం|| ఉ||10 to12, సా||5 to7.

BMRఆభరణ్ జ్యూవెలరీ కర్నూల్ రోడ్డు, ఒంగోలు నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) క్యాషియర్& అకౌంటెంట్ కావలెను. ఇంటర్వ్యూ 10-01-26 శనివారం. ✆ 9293346333

SECURITY GUARDS

సెక్యూర్ సెక్యూరిటీ సర్వీసెస్ టంగుటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ SOలు. సెక్యూరిటీ ASOలు మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆9959598279

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తూము కాలువ కింద నారుమళ్లు వద్దు

కంభం, న్యూస్‌టుడే: కంభం చెరువులో భాగంగా చిన్న కంభం తూము కాలువ కింద ఎవరూ నారుమళ్లు సాగు చేయవద్దని నీటి సంఘం ఛైర్మన్ పార్శ ఆదినారాయణ, జేఈ శ్రీనునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ కాలువకు మరమ్మతులు చేయాల్సి ఉన్నందున జలాలు విడుదల చేసే అవకాశం ఉండదన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంట కోతలు పూర్తయ్యాక పనులు ప్రారంభిస్తామన్నారు.

రేపు రంగనాయకుని కల్యాణోత్సవం

రాచర్ల, న్యూస్‌టుడే: ఈ నెల 10న నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయంలో నిర్వహించనున్న స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు... నిర్దేశిత రుసుము చెల్లించి రసీదు పొందాలని ఆలయ ఈవో ఎం.నాగయ్య తెలిపారు. ఉత్సవంలో పాల్గొనే దంపతులు సంప్రదాయ దుస్తుల్లో రావాలని పేర్కొన్నారు.

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

నేడు హెచ్.ఎం.పాడు మండల సమావేశం

హనుమంతునిపాడు: ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన శుక్రవారం ఉదయం 11 గంటలకు హెచ్.ఎం.పాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం.రంగసుబ్బారాయుడు తెలిపారు. స్థానిక సంస్థల ప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు తగిన సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

బదిలీపై వెళ్తున్న కార్యదర్శులకు సత్కారం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: పలు పంచాయతీల్లో పని చేస్తూ ఉద్యోగోన్నతిపై ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న పలువురు పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ వేగినాటి ఓసూరరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు వెంకటరాజు, ఇతర ప్రజా ప్రతినిధులు మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో రంగనాయకులు, డీటీ భారతీబాయి తదితరులు పాల్గొన్నారు.

లీకేజీ... ఆపై కలుషితం

గిద్దలూరు పట్టణం నంద్యాల రహదారిలోని సీసీ పాఠశాల ఎదురుగా ఉన్న డీప్ బోరు ఇది. గత కొద్ది రోజులుగా పైపులైను లీకవుతూ... ఆ నీరంతా బోరు కోసం తవ్విన గుంతలోనే నిలిచిపోతున్నాయి. మోటారు ఆపాక ఆ మురుగంతా పైపులైనులోకి చేరి... కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే లీకేజీని అరికట్టి, గుంతను పూడ్చివేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

నమ్మండి... ఇది కాలువేనండి

కంభంలోంచి వెళ్లే పెద్ద కంభం తూము కాలువ పరిస్థితి ఇది. వ్యర్థాలు, గుర్రపుడెక్కతో నిండిపోయింది. దీనికి తోడు బస్టాండ్ సమీప హోటళ్లు, దుకాణదారులు చెత్తంతా తెచ్చి ఇందులోనే పారబోస్తున్నారు. చాన్నాళ్లుగా శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుండడంతో పాటు దోమల బెడదా పెరిగింది. సమస్యపై నీటి పారుదల శాఖ జేఈ శ్రీనునాయక్ మాట్లాడుతూ పంటలకు నీరు విడుదల చేసే ముందు కాలువలను బాగు చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంభం

గుంత... ప్రమాదాల చింత

కంభం అర్బన్ కాలనీ ప్రధాన రహదారిలోని పైపులైను దెబ్బతినడంతో బాగుచేసేందుకు నెల రోజుల క్రితం గుంత తవ్వారు. మరమ్మతులు పూర్తయ్యాక తిరిగి పూడ్చలేదు. దీంతో ఇటుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళ ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాలకు గురవుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు స్పందిస్తూ... సిబ్బందిని పంపి గుంతను పూడ్చిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కంభం

సదా వృథా... నిత్యం వ్యధ

అర్ధవీడు మండలం బొమ్మిలింగం ప్రాథమిక పాఠశాల సమీపంలోని బోరు వద్ద పరిస్థితి ఇది. ఎవరికి వారు మోటారు వేసుకుని నీరు పట్టుకుంటున్నా తిరిగి ఆపడం లేదు. దీంతో రోజంతా నీరు వృథాగా పోతోంది. ఇక్కడ చిన్న వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి.. వృథాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, అర్ధవీడు

సీసీ రోడ్డు బాగుచేయరూ...!

కనిగిరి పట్టణంలోని వేంకటేశ్వస్వామి దేవస్థానం వద్ద సీసీ రోడ్డు దెబ్బతిని కొంతమేర కుంగిపోయింది. దీంతో ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, భక్తులు, పట్టణవాసులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళ ద్విచక్ర వాహనాలు అదుపుతప్పుతున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

వాహన చోదకులు, పట్టణవాసులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసు అధికారులు

కనిగిరిలో కార్డన్ సెర్చ్

కనిగిరి, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. గురువారం తెల్లవారు జామున పట్టణంలోని కాలిరెడ్డినగర్, మాస్కూల్, బృందావన్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, పామూరు బస్టాండ్ తదితర ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని యాభై ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చెక్‌పోస్ట్ నుంచి పామూరు బస్టాండ్ వరకు డ్రగ్స్ వద్దు బ్రో అన్న నినాదంతో పట్టణవాసులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్తే జీవితం అంధకారమవుతుందని తెలిపారు. ప్రతిజ్ఞ చేయించారు. కనిగిరి, పామూరు సీఐలు ఖాజా శ్రీనివాసులు, మహేని శ్రీనివాసరావు, ఎస్సైలు, మాధవరావు, కోటయ్య, కృష్ణపావని అంకమ్మరావు, సాంబశివరావు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాయామ బాట... ఒత్తిడికి టాటా

☛ గృహిణుల్లోనూ పెరిగిన స్పృహ

కనిగిరిలోని ఓ జిమ్‌లో సాధన చేస్తున్న మహిళలు

న్యూస్‌టుడే - కనిగిరి: పెద్ద నగరాల్లో మహిళలు జిమ్‌కు వెళ్లడం సాధారణమే. కనిగిరి, గిద్దలూరు తదితర చిన్న పట్టణాలు; పామూరు, కంభం, బేస్తవారపేట వంటి సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం వేళ నడకకు వెళ్లడం పరిపాటి. ప్రస్తుత ఆరోగ్య స్పృహ పెరగడంతో ఈ ప్రాంతాల్లోనూ అత్యాధునిక వ్యాయామ శాలలకు వెళ్లడంపై ట్రెండ్ మారింది. ఊబకాయం, ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందేందుకు ఎక్కువగా వీటిని ఆశ్రయిస్తున్నారు. వైద్యుల సూచన మేరకు పలువురు గృహిణులు ఈ బాట పడుతున్నారు.

అందుబాటులోకి అత్యాధునిక కేంద్రాలు...

కనిగిరి పురపాలక పార్కులో ఓపెన్ జిమ్‌తో పాటు పట్టణంలో అత్యాధునిక పరికరాలతో కూడిన మూడు జిమ్‌లు అందుబాటులో ఉండడం విశేషం. వీటికి రోజూ 150 మందికి పైగా మహిళలు సాధనకు వెళ్లడం విశేషం. గిద్దలూరులోనూ రెండు అత్యాధునిక వ్యాయామ శాలలు ఉన్నాయి. కండరాల బలోపేతం, బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం, మానసిక స్థితి మెరుగు పరుచుకునేందుకు ఎక్కువ మంది వస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. వారి అవసరాలను బట్టి అవసరమైన వ్యాయామాలు చేయిస్తున్నట్లు వివరించారు. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంచుకునేందుకు పలువురు నడకను ఆశ్రయిస్తున్నారు.

ఫలితాలు బాగున్నాయి...

'నేను విధుల్లో ఒత్తిడి ఎక్కువ. శరీర శ్రమ లేక పలు రుగ్మతలకు గురయ్యా. మిత్రుల సూచనతో రోజూ ఉదయం అర గంటసేపు జిమ్‌కు వెళ్తున్నా. ఈ సమస్య తగ్గడంలో శిక్షకులు పలు వ్యాయామాల సాధన చేయిస్తున్నారు. ప్రస్తుతం హుషారుగా విధులు నిర్వహించగలుగుతున్నాన'ని కనిగిరికి చెందిన శివనాగలక్ష్మి చెప్పారు. సమయానికి ఆకలి వేస్తుందని తెలిపారు. 'అధిక బరువు కారణంగా త్వరగా అలసటకు గురయ్యేదాన్ని. తరచూ మాత్రలు వేసుకోవాల్సి వచ్చేది. మా సోదరుడి సూచనతో ఫిట్‌నెస్ సెంటర్‌లో చేరాను. శిక్షకుల సూచనల వ్యాయామాలను రోజూ ఉదయం ఓ గంట పాటు సాధన చేస్తున్నా. ప్రస్తుతం బరువు తగ్గాను. ఉద్యోగ విధులు సంతోషంగా నిర్వహించగలుగుతున్నా'నని కనిగిరికి చెందిన శశికళ తెలిపారు.

ఎన్ఎస్ఎస్‌తో సేవాభావం పెంపు

కంభం, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థులకు సమాజంపై అవగాహనతో పాటు సేవా భావం పెంపొందుతుందని గౌతమి డిగ్రీ కళాశాల ఛైర్మన్ చేగిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఔరంగాబాద్, లింగోజిపల్లి గ్రామాల్లో ఈ నెల 2 నుంచి నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఆయా గ్రామాల్లో పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. నీటి పొదుపుపై స్థానికులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే అనర్థాలను వివరించారు. ప్రిన్సిపల్ మహేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి దుర్గారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

లింగోజిపల్లిలో అవగాహన ప్రదర్శన నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఆర్యవైశ్యులకు అండగా నిలవాలి

కమిటీలకు ఎంపికైన ప్రతినిధులు

కనిగిరి, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య మహాసభ, జిల్లా, మండల కమిటీలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు, వాసవీ సత్ర సముదాయాల ఛైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కనిగిరి ఆర్యవైశ్య కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా, మండల కమిటీలను ఎంపిక చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచపూటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా చక్కా బసవేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్షుడిగా కొలిపాకుల రమేష్, కార్యదర్శిగా బచ్చు వెంగళరావు, కోశాధికారిగా గోనుగుంట అనిల్‌కుమార్ ఎంపికయ్యారు. ఆర్యవైశ్యుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దేవకి శ్రీనివాసులు, వెలుగూరి చంద్ర, బచ్చు రమేష్, కొలిపర్తి వెంకటస్వామి, అన్నా రంగనాయకులు, గర్రె శ్రీను, తాళ్లూరి చెంగలరావు, జగదీష్, జయరాం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వీఆర్వోల వినతి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: తమపై పని భారం తగ్గించాలని వీఆర్వోలు కోరారు. తహసీల్దారు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఒక్కొక్కరికి నాలుగు పంచాయతీలు అప్పగించడంతో... సకాలంలో పనులు పూర్తి చేయలేకపోతున్నామని తెలిపారు. వెంటనే ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్ జేమ్స్ కోరారు. సెలవు, పండగ రోజుల్లోనూ పనులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ఒక్క రోజు విధులకు హాజరుకాకపోయినా షోకాజ్ నోటీసులు ఇవ్వడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారు నాగుల్‌మీరాకు వినతి పత్రం అందజేశారు. వీఆర్వోలు కాశయ్య, నాసర్‌వలి, షబ్బీర్ పాల్గొన్నారు.

ఎంఈవో కొండారెడ్డికి సత్కారం

కొండారెడ్డిని సత్కరిస్తున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ఉత్తమంగా ఫలితాల సాధనకు కృషి చేస్తున్న సి.ఎస్.పురం ఎంఈవో రాజాల కొండారెడ్డిని పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకుడు ఎ.సుబ్బారెడ్డి, ఉన్నతాధికారులు అభినందించారు. ఒంగోలు కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో సుబ్బారెడ్డి, ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి, డీఈవో రేణుక ఆయనను సత్కరించారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక అమలు, చదువులో వెనుకబడిన పిల్లల సామర్థ్యాలు పెంపు తదితర అంశాల్లో మంచి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

కేజీబీవీకి విశ్రాంత ఉపాధ్యాయుల చేయూత

పీసీపల్లి, న్యూస్‌టుడే: విశ్రాంత ఉపాధ్యాయులు గల్లా చెన్నయ్య, గోగుల రత్నయ్య... పీసీపల్లిలోని కస్తూర్బా విద్యాలయానికి రూ.30 వేల విలువైన బీరువా, బెంచీ, కుర్చీలను సమకూర్చారు. ఎస్‌వో సుజాతకు గురువారం వీటిని అందజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా చూడాలని కోరారు. ఎంఈవో శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాస రాజు, రామ్మోహనరావు పాల్గొన్నారు.

విద్యుత్తు అధికారుల విస్తృత తనిఖీలు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలో అనధికార విద్యుత్తు వినియోగంపై ఆ శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. అధికారులు, సిబ్బంది 26 బృందాలుగా వీడి తనిఖీలు చేపట్టారు. అధిక వినియోగం, అవకతవకలకు పాల్పడుతున్న వారిపై మొత్తం 31 కేసులు నమోదు చేసి... రూ.3.20 లక్షల అపరాధ రుసుము విధించినట్లు విజిలెన్స్ అధికారులు టి.హైమావతి, ఈఈ ఆర్.ఉమాకాంత్ తెలిపారు.

మార్పు మంచికే...!

◗ కొత్త ఉపాధి పథకంలో పనిదినాల పెంపు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కనిగిరి నియోజకవర్గం వలసలకు పెట్టింది పేరు. ఖరీఫ్, రబీ సీజన్ ముగిశాక స్థానికంగా పనుల్లేక కుటుంబాలతో సహా వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్తుంటారు. వీరికి ఉపాధి హామీ పథకం అమలుతో కొంత ఊరట లభించింది. తాజాగా పథకం పేరును వీబీ జీ రామ్‌జీగా మారుస్తూ కేంద్రం చర్యలు తీసుకుంది. పథకంలోనూ పలు మార్పులు చేసింది. ఇప్పటివరకు ఏడాదిలో వంద రోజులు పని కల్పించారు. కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు రూ.307 లభించేది. తాజాగా జాబ్‌కార్డులకు 125 పనిదినాలు కల్పిస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. దీంతో ఆయా కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూరనుంది.

నీటి కుంటల తవ్వకం, చెక్ డ్యాంల్లో పూడిక తీత, పంట కాలువలు శుభ్రత, భవనాలు, రహదారులు, కాలువలు, గోకులం షెడ్ల నిర్మాణం తదితర పనులను ప్రాధాన్యం ఇచ్చారు. ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త పథకం అమల్లోకి రానుందని డ్వామా పీడీ నిర్మలాదేవి తెలిపారు.

కనిగిరి నియోజకవర్గంలో శ్రామికుల వివరాలు...

మండలం	జాబ్‌కార్డులు	శ్రామికులు
సి.ఎస్.పురం	7,668	13,259
హెచ్.ఎం.పాడు	6,343	11,555
కనిగిరి	9,731	16,538
పీసీపల్లి	8,797	15,391
పామూరు	8,689	13,650
వెలిగండ్ల	7,342	12,747

భూముల ఆన్‌లైన్ అవకతవకలపై నిరసన

కనిగిరి, న్యూస్‌టుడే: తమ భూములను అధికారుల అండతో కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ చల్లగిరగల రైతులు.. . తహసీల్దారు కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం ఆందోళన చేశారు. మూడు సర్వే నంబర్లలోని భూములపై తమకు అన్ని హక్కులున్నా... కొందరు వ్యక్తులు అడ్డగోలుగా ఆన్‌లైన్ చేయించుకుని అసలు హక్కుదారులమైన తమకు తిరిగి నోటీసులు పంపారని తెలిపారు. గత తహసీల్దార్ హయాంలో అక్రమం చోటుచేసుకుందని... ప్రస్తుత తహసీల్దార్ నోటీసులు ఇవ్వడంతో వచ్చామని తెలిపారు. న్యాయం చేయాలని కోరారు. తహసీల్దార్ జయలక్ష్మి, పోలీసులు వారితో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

అంతర్జాతీయ పోటీలకు రజనీష్

మార్కాపురం పట్టణం: కమలా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తోన్న ఎస్.రజనీష్ హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పరుగు పందెంలో సత్తా చాటారు. ఏప్రిల్‌లో థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.

చురుగ్గా ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సి.ఎస్.పురంలోని తహసీల్దార్, ఉపాధి పథకం, మండల పరిషత్తు కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ఒక్కో కార్యాలయానికి రూ.3 లక్షలు చొప్పున రూ.12 లక్షలు విడుదల చేసింది. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా; ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో భక్తులు, సందర్శకుల సౌకర్యార్థం... ఒక్కోచోట మహిళలకు ఆరు, పురుషులకు ఆరు చొప్పున వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించేందుకు మొత్తం రూ.36 లక్షలు కేటాయించింది. ప్రస్తుతం ఆయా పనులను చురుగ్గా సాగుతున్నాయని పంచాయతీరాజ్ ఏఈఈ బి.బ్రహ్మయ్య తెలిపారు.

మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

పామూరు, న్యూస్‌టుడే: ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పామూరులో ఏర్పాటు చేసిన మెగా క్రికెట్ టోర్నీని తెదేపా మాజీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు... గురువారం ప్రారంభించారు. క్రీడా స్ఫూర్తిని చాటుతూ అందరూ పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లు రసవత్తరంగా సాగాయి. వేడుకలో సీఐ మాకినేని శ్రీనివాసరావు, తెదేపా మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, హరిబాబు, హరీష్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు, నాయకులు

కొనసాగుతున్న బేస్తవారపేట హవా

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకుంటున్న సిద్ధార్థ్

కంభం, న్యూస్‌టుడే: కంభంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీలో బేస్తవారపేట జట్టు హవా కొనసాగుతోంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఒంగోలుతో గురువారం జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి 4 వికెట్ల నష్టానికి 233 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆనంద్ 39 బంతుల్లో 65, వంశీకృష్ణ 30 బంతుల్లో 49, లేఖజ్ 21 బంతుల్లో 42 పరుగులతో రాణించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఒంగోలు 71 పరుగులకే కుప్పకూలింది. అయిదు వికెట్లు తీసిన సిద్ధార్థ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

11 నుంచి సి.ఎస్.పురంలో...

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా ఈ నెల 11 నుంచి సి.ఎస్.పురంలో కేవీస్ రాయల్, ఎస్వీ ప్రసాద్ మెగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు సదరు ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల స్థాయిలో పోటీలు ఉంటాయని... తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు నగదు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి గల జట్లు పదో తేదీలోగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

రాచర్ల, న్యూస్‌టుడే: అనుమలవీడులో 11 నుంచి క్రికెట్ పోటీలు ప్రారంభమవుతాయని... ఆసక్తిగల జట్లు పదో తేదీలోగా వివరాలు నమోదు చేసుకోవాలని ప్రతినిధులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **పామూరు:** తూర్పువీధి రెండో లైన్‌లోని కాలువ వ్యర్థాలతో పూడిపోయి దుర్వాసన వెలువడుతోంది. దోమల సమస్యా పెరిగింది.
– వీరాస్వామి

✓: సిబ్బందిని పంపి కాలువను శుభ్రం చేయిస్తాం. – అరవిందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి

?: **హనుమంతునిపాడు:** దాసరిపల్లి రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి... మలుపుల్లో ఎదురెదురు వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. – ఎర్రయ్య

✓: గ్రామ సర్పంచి, కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. – బ్రహ్మయ్య, పీఆర్ ఏఈ

?: **కంభం:** అర్బన్ కాలనీ ప్రధాన బాజారు చివర్లో పైపులైను దెబ్బతిని తాగు నీరు వృథాగా పోతోంది. – శ్రీను

✓: మరమ్మతులు చేయించి వృథాను అరికడతాం. – ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

?: **అర్ధవీడు:** నాగులవరం ఎస్సీ కాలనీలో కాలువలు లేక... చిన్నపాటి వర్షం పడినా ఇళ్లలోకి నీరు చేరుతోంది. – ప్రసాద్, నాగులవరం

✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.
– కాశింపీరా, ఎంపీడీవో

?: **అర్ధవీడు:** మాగుటూరు సమీప పొలాల్లో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పశువుల తొట్టెలో నీరు నింపక నిరుపయోగంగా మారింది. – లింగయ్య

✓: సిబ్బందికి చెప్పి నీటితో నింపుతాం.
– శ్రీనివాసరెడ్డి, ఏపీవో

అగ్రిమెంట్ లేకుండా విత్తనాలు అంటగడుతున్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఓసూరరెడ్డి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: పలు విత్తన కంపెనీ ప్రతినిధులు అగ్రిమెంట్ ఇవ్వకుండానే రైతులకు నకిలీ విత్తనాలు అంటగడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వ్యవసాయ శాఖ అధికారులను ఎంపీపీ వేగినాటి ఓసూరరెడ్డి ప్రశ్నించారు. గురువారం నిర్వహించిన బేస్తవారపేట మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరికీ యూరియా అందడం లేదన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాక రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సి వస్తోందని పిటికాయగుళ్ల ఎంపీటీసీ సభ్యుడు శేఖర్‌రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. మోక్షగుండం వైద్యశాల ఆవరణలో శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించాలని, ఎంపీచెరువులో అసంపూర్తి జేజేఎం పనులతో తలెత్తుతున్న సమస్యలు, బసినేపల్లిలో కలుషిత నీరు సరఫరా అవుతోందని.. . ఆయా ప్రాంతాల సభ్యులు తెలియజేశారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటరాజు, ఎంపీడీవో రంగనాయకులు, డీటీ భారతీబాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు

● అండర్-12 క్రికెట్ జట్టుకు ఇద్దరి ఎంపిక

గిద్దలూరు పట్టణంలో ప్రభుత్వ పరంగా క్రికెట్ మైదానం లేదు. ఔత్సాహిక క్రీడాకారులు ఎక్కువగా ఉండడంతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చొరవ చూపి... ఏఎంసీ ఆవరణలోని ఖాళీ స్థలంలో మైదానం ఏర్పాటు చేశారు. రాచర్ల మండలం ఎడవల్లి గ్రామానికి చెందిన రైజ్ క్రికెట్ అకాడమీ నిర్వాహకుడు రెడ్డం కేశవరెడ్డి ఆధ్వర్యంలో రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని.. గిద్దలూరుకు చెందిన ఇద్దరు విద్యార్థులు అండర్-12 విభాగంలో జిల్లా జట్టులో స్థానం సాధించారు. ఒంగోలులో నిర్వహించిన ఎంపిక పోటీల్లో మొత్తం 66 మంది పాల్గొనగా ప్రతిభ చాటి వీరు ఈ అవకాశం దక్కించుకున్నారు. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

కీపర్, బ్యాటర్‌గా రాణింపు...

పత్తిపాటి ప్రణీత్... నారాయణ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. ఏఎంసీ ఆవరణలోని మైదానంలో రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నాలుగు గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌లో రాణిస్తున్నాడు. ఎంపిక పోటీల్లోనూ ఇవే అంశాల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. వీరి స్వస్థలం కొమరోలు మండలం అయ్యవారిపల్లె. తండ్రి శ్రీనివాసులు మోటారు మెకానిక్‌గా పనిచేస్తూ గిద్దలూరులో ఉంటున్నారు. 'కీపర్, బ్యాటర్‌గా ఉన్నత స్థాయిలో రాణించడమే తన లక్ష్యమ'ని ప్రణీత్ తెలిపాడు.

బౌలర్‌గా గుర్తింపు...

సూర్యా విద్యానికేతన్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న గురుచరణ్ ఏడాదిన్నరగా క్రికెట్‌లో తర్ఫీదు పొందుతున్నాడు. ఆసక్తి కొద్దీ బౌలింగ్‌లో రాణిస్తున్నాడు. ఆ విభాగంలోనే సత్తాచాటి జిల్లా జట్టులో స్థానం సాధించాడు. వీరి సొంతూరు ఉయ్యాలవాడ కాగా ఉపాధి రీత్యా తల్లిదండ్రులు గిద్దలూరులో ఉంటున్నారు. 'మంచి బౌలర్‌గా గుర్తింపు పొందడమే ధ్యేయమ'ని గురుచరణ్ చెప్పాడు.

(c) eenadu

మార్కాపురం
●మార్కాపురం ● యర్రగొండపాలెం

ట్రాఫిక్ నియంత్రణపై పోలీసుల దృష్టి

కొత్తూరు కూడలిలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పట్టణంలోని ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు బారికేడ్లు అమర్చారు. కొత్తూరులోని కళాశాల రోడ్డు వద్ద ఉదయం, సాయంత్రం వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. ఆ ప్రాంతంలో రోడ్డు మధ్యలో బారికేడ్లు పెట్టడం వల్ల రాకపోకలకు సులభంగా మారింది. పాతూరులోని వన్‌వేలో మాయబజార్‌వీధి, చిన్న బస్టాండ్ కూడలిలోని రోడ్డును రెండు భాగాలు చేస్తూ బారికేడ్లు పెట్టారు. ట్రాఫిక్ రద్దీగా ఉన్న సమయాల్లో పోలీసులు కూడళ్లలో ఉండి ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరిస్తున్నారని పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: లైన్ల మరమ్మతుల కారణంగా కొనకనమిట్ల మండలం గొట్లగట్టు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇన్‌ఛార్జి ఏఈ రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వ్యవసాయ బోర్లకు సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని 4వ వార్డులో ప్రధాన కాలువ చెట్లతో నిండిపోయింది. దీంతో మురుగు పారడం లేదు. దోమల బెడద నెలకొంది. జ్వరాలు ప్రబలుతున్నాయి.
–ఎస్కే అజ్మతుల్లా, స్థానికుడు
✓: వెంటనే సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. –డీవీఎస్ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: గొట్లగట్టు అంగన్‌వాడీ కేంద్రం భవనం నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయింది. అద్దె భవనంలో వసతులు చాలక చిన్నారులు అవస్థలు పడుతున్నారు.
–చెన్నయ్య, స్థానికుడు
✓: పనుల పూర్తికి ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం.
–శ్రీనివాసరెడ్డి, పీఆర్ ఏఈ

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ మొదటి వీధిలో కొన్నిచోట్ల వీధిదీపాలు వెలగటంలేదు. సమస్యను పరిష్కరించాలి. – రామయ్య, స్థానికుడు
✓: మరమ్మతులు చేయిస్తాం. రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని అంబేడ్కర్‌నగర్ చర్చి కూడలిలో వ్యర్థాలతో అపరిశుభ్రంగా మారింది. శుభ్రం చేయించాలి. టి.చిన్న, స్థానికుడు
✓: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే:

?: చిన్నగుడిపాడులో ఓవర్‌హెడ్ ట్యాంకు నిరుపయోగంగా మారింది. దానిని మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలి.
– నాగేశ్వరరావు, చిన్నగుడిపాడు.
✓: ట్యాంకు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం.
– భ్రమరాంబికదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

పొదిలిలో రైతుకు పాసు పుస్తకం అందజేస్తున్న అధికారులు, నాయకులు

పొదిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణారెడ్డి చెప్పారు. గురువారం మాదాలవారిపాలెంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలుంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు, ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, తెదేపా నాయకులు విఘ్నేష్ రెడ్డి, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

● త్రిపురాంతకం గ్రామీణం: మండలంలోని మిరియంపల్లి, ఒడ్డుపాలెం గ్రామాల్లో రాజముద్రతో ముద్రించిన పాసుపుస్తకాలను తహసీల్దారు సీహెచ్ కృష్ణమోహన్ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలసర్పంచులు ఆర్.సుధాకర్‌రావు, ఎం.పిచ్చయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు.. క్రీడల్లో మెరికలు..
కబడ్డీ, ఖోఖో పోటీల్లో సత్తా

న్యూస్‌టుడే, పెద్దారవీడు

బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. పెద్దారవీడు మండలం వైడిపాడు ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఇప్పటికే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఆడి ప్రతిభ కనబరిచారు. భవిష్యత్తులో జరిగే పోటీల్లో పాల్గొని సత్తా చూపేందుకు సాధన చేస్తున్నారు. వారి వివరాలిలా..

జాతీయ స్థాయికి ఎంపిక కావడమే లక్ష్యం

జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రాలను అందుకోవడం ఆనందంగా ఉంది. సాధనలో వెనుకంజ వేయకుండా ఆడుతున్నాం. జాతీయ స్థాయిలో ఎంపిక కావడమే లక్ష్యం.
-చెంకెల చిన్నగాలెమ్మ, 9వ తరగతి

క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తా

రాష్ట్రస్థాయిలో ఐదుసార్లు కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాను. త్వరలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు సాధన చేస్తున్నా. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం. -వలపర్ల రూతు, 9వ తరగతి

నిరంతర సాధనతో పట్టు సాధించాం

కబడ్డీ క్లిష్టమైన ఆట. ఆరంభంలో ఇబ్బందులు పడ్డాం. నిరంతర సాధనతో క్రమేపీ పట్టు సాధించి రాష్ట్రస్థాయిలో విజయాలు సాధించాం. - ఇండ్లచెరువు శిరీష

పోలీసు ఉద్యోగమే లక్ష్యం

రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీల్లో ఐదుసార్లు ఆడి ప్రతిభ కనబరిచాను. హర్యానా రాష్ట్రం సోనిపట్‌లో జరిగిన కబడ్డీ పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. పోలీసు ఉద్యోగం సాధించడమే లక్ష్యం.
- దేవెండ్ల జ్యోత్స్నప్రియ, 9వ తరగతి

తల్లిదండ్రులను ఒప్పించి ప్రోత్సహిస్తున్నాం

ఖోఖో, కబడ్డీ పోటీల శిక్షణకు తల్లిదండ్రులను ఒప్పించి ప్రోత్సహిస్తున్నాం. క్రీడలతో లభించే ఉద్యోగ అవకాశాలను వివరించాం. పోటీ ఏదైనా విద్యార్థినులు ప్రతిభతో పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకుంటున్నారు. పాఠశాలకు మంచి గుర్తింపు రావడం సంతోషంగా ఉంది.
- షేక్.అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు, వైడిపాడు ఉన్నత పాఠశాల

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

పొదిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు విఘ్నేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. పొదిలి ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, మర్రిపూడి ఎంపీపీ వాక వెంకటరెడ్డి, ఓబులరెడ్డి, ఈశ్వరరెడ్డి, మౌలాలి, శ్రీనివాసులు, రత్నాని, నిరంజన్ పాల్గొన్నారు.

పోటీల ప్రారంభ కార్యక్రమంలో తెదేపా నాయకులు

వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయించిన ఇస్మాయిల్

శభాష్ ఇస్మాయిల్

యర్రగొండపాలెం పట్టణం: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి యర్రగొండపాలెం పట్టణంలో కాలు బాగా కాలి వాచి చీము పట్టి దుర్వాసన వస్తూ నడవ లేని స్థితిలో రహదారి మధ్యలో ఉండే డివైడర్‌పై అన్నం లేక నడవ లేక మూడు రోజులుగా నరక యాతన అనుభవిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ముస్లిమ్ యూత్ అధ్యక్షుడు ఇస్మాయిల్ గురువారం అతని వద్దకు వచ్చి పరిస్థితి గమనించి అతన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేర్పారు. వైద్యులు చికిత్స నిర్వహించారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు. ఇస్మాయిల్ చూపిన మానవత్వానికి అందరూ శభాష్ అంటూ పలువురు అభినందించారు.

అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు రజనీష్

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని కమలా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తోన్న ఎస్. రజనీష్ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటారు. ఈనెల 6,7న తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన ఈ పోటీల్లో 35 ప్లస్ వయస్సు కేటగిరి విభాగంలో 100, 50మీటర్ల హైజంప్, 4x100 రిలే విభాగంలో ఇలా మొత్తం 4విభాగాల్లో 4బంగారు పతకాలు సాధించి జోరు అనిపించారు. ఈ సందర్భంగా ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ పి.శివశంకర్, కమలా పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప్‌రంజన్, కరస్పాండెంట్ పి.పవన్‌కుమార్ తదితరులు ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. దీంతో ఏప్రిల్‌లో థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.

బంగారు పతకాలు సాధించిన రజనీష్ అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప్‌రంజన్

మార్కాపురంలో 24 ద్విచక్ర వాహనాల స్వాధీనం

పట్టణ వాసులతో నేరాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

మార్కాపురం, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం తెల్లవారుజామున ఎస్సైలు, పోలీసు సిబ్బంది అన్ని ప్రాంతాల్లో జల్లెడ పట్టారు. బృందాలుగా విడిపోయిన ఎస్సైలు, సిబ్బంది అన్ని వార్డుల్లో అనుమానాస్పదంగా ఉన్న వారి నుంచి వివరాలు సేకరించారు. సరైన వివరాలు చెప్పని వారి పేర్లు నమోదు చేసుకున్నారు. అనంతరం పట్టణం మొత్తం కార్డన్ సెర్చ్ నిర్వహించిన సమయంలో సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవద్దని, నేర నియంత్రణకు ప్రజలు సహకరించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. సీఐ సుబ్బారావు, ఎస్సైలు సైదుబాబు, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి అన్నారు. గురువారం కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 3,25,476 విలువైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బాషాపతి నాయుడు, సర్పంచి సుఖ్‌దేవ్, తెదేపా కన్వీనర్ బాబూరావు, కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి వసంతలక్ష్మి

రాయితీ గ్యాస్ కనెక్షన్లు సద్వినియోగం చేసుకోండి

పెద్దదోర్నాల: ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా అందించే గ్యాస్ కనెక్షన్ పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన అర్హులైన 250 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లను గురువారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని దిగువ వర్గాల పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా వాణిజ్య విభాగం కార్యదర్శి సుబ్బరత్నం, భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు లక్ష్మీ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

● త్రిపురాంతకం: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఉజ్వల యోజన గ్యాస్ సిలిండర్లతో ప్రతీ పేద ఇంటికీ వెలుగు వస్తోందని భాజాపా మండల అధ్యక్షురాలు మునీకుమారి తెలిపారు. స్థానిక త్రిపుర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఉజ్వల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. నాయకులు పిచ్చయ్య, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఉచిత సిలిండర్లు పంపిణీ చేస్తున్న భాజాపా నాయకులు

ప్రమాదకరంగా చప్టాపై మట్టి!

కొనకనమిట్లలో 565 జాతీయ రహదారి చప్టాపై మట్టి చేరింది. ఆ ప్రాంతంలో వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. పడిపోయే ప్రమాదం నెలకొంది. రహదారిపైకి సగం వరకు మట్టి చేరినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైవే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొనకనమిట్ల

కలెక్టరేట్ చెంత పరివర్తకంతో ముప్పు

మార్కాపురంలోని కలెక్టర్ కార్యాలయం గేటు వద్ద విద్యుత్తు పరివర్తకం ప్రమాదకరంగా ఉంది. కొత్త జిల్లా ఆవిర్భావంతో ఇటీవల కార్యాలయ ఆవరణలో అధికారులు వసతులు సమకూర్చారు. అయితే కార్యాలయంలోని వచ్చే వాహనాలు పరివర్తకం పక్కనుంచే పరుగులు తీస్తున్నాయి. తీగలు తగిలి ముప్పు వాటిల్లే అవకాశముందని వెంటనే మరో ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

ముందస్తు సంక్రాంతి సంబరాలు

మండలంలోని ఓబులక్కపల్లి శ్రీకంచి కామకోటి శంకర విద్యాలయంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు వేశారు. గంగిరెద్దులు, పండుగ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. పండుగ ప్రాధాన్యం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. మూడురోజులపాటు సంక్రాంతి వేడుకలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రతినిధులు తెలిపారు. - న్యూస్‌టుడే, పొదిలి

ధ్యానంతో ప్రశాంత జీవనం

ధ్యాన సాధన ద్వారా మనిషి ప్రశాంత జీవనం గడపాలని ధ్యాన గురువు టి.వీరరాఘవరావు అన్నారు. కొత్తూరు సాయిధ్యాన మందిరంలో పొదిలి పీఎస్ఎస్ఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ధ్యాన-ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధ్యానం చేసే విధానం, పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ధ్యాన గురువు టి.రాజ్యలక్ష్మి, ధ్యాన సాధకులు, నిర్వాహకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పొదిలి

చిరుధాన్యాల సాగుతో రైతులకు లాభాలు

మార్కాపురం, న్యూస్‌టుడే: రైతులు రూ.లక్షలు పెట్టుబడి పెట్టి వాణిజ్య పంటలు సాగు చేసి నష్టపోయే కంటే చిరుధాన్యాలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించవచ్చుని మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్ సూచించారు. తర్లుపాడు మండలంలోని మీర్జాపేటలో గురువారం జాతీయ ఆహార భద్రత మిషన్- చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఏడీఏ మాట్లాడుతూ.. వరి పంట సాగు చేసిన రైతులు కోతకు వారం రోజుల ముందు వెద పద్ధతిలో రాగి పంటను సాగు చేసుకోవచ్చన్నారు. దుక్కి, సేద్యం ఖర్చులను తగ్గించుకొని పంటలను సాగు చేసుకోవాలన్నారు. రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరాకు అయిదు నుంచి పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పి.జోష్టదేవి, ఏఈవో దేవేంద్రగౌడ్, వ్యవసాయ సహాయకులు గణేష్‌సాగర్, రైతులు పాల్గొన్నారు.

మీర్జాపేటలో చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ బాలాజీనాయక్, అధికారులు

వాహనచోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

పెద్దదోర్నాలలో మాట్లాడుతున్న ఎంవీఐ మాధవరావు, ఎస్సై వెంకటరమణయ్య

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) ఎం.మాధవరావు కోరారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వాహన చోదకులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారి మాట్లాడుతూ... ఘాట్ రహదారుల్లో పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, చోదకులు శిరస్త్రాణం, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని తక్షణమే వైద్యశాలలకు తరలించిన వారికి ప్రభుత్వం రూ.ఐదు వేలు పోత్సాహకాలు అందిస్తుందన్నారు.

● త్రిపురాంతకం: ప్రతీ ఒక్కరు రహదారి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని రవాణా శాఖా అధికారి మాధవరావు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లో వాహన చోదకులు, స్థానికులకు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ అస్సాన్, ఎస్సై శివ బసవరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా లక్ష తులసి అర్చన

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మార్కాపురం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో గురువారం స్వామి వారికి లక్ష తులసి అర్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి.. పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

ప్రసన్న వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు..

ధనుర్మాసం సందర్భంగా గురువారం పట్టణంలోని కంభం రోడ్డులోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. సంక్రాంతి ముగ్గు వేసి ఆకట్టుకున్నారు. దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గు వద్ద మహిళలు

భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు

విజయవాడ (పాయకాపురం), న్యూస్‌టుడే : భార్యను హత్య చేసిన భర్తకు విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టు జడ్జి జి.రాజేశ్వరి జీవితఖైదు, జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే.. మార్కాపురం జిల్లా దోర్నాలకు చెందిన నీరజకు అదే ప్రాంతానికి చెందిన కాశింశెట్టి బ్రహ్మనాయుడితో 2020 సంవత్సరంలో వివాహమైంది. పెళ్లి అయిన తొమ్మిది నెలలకే అనారోగ్యకారణాలతో భర్త మృతి చెందాడు. తర్వాత ఆమె.. విజయవాడ, పాయకాపురం ప్రాంతానికి చెందిన వడ్డాది దుర్గారావును రెండో పెళ్లి చేసుకున్నారు. అతడు చెడు వ్యసనాలకు బానిసై, భార్యను అనుమానిస్తూ ఉండేవాడు. 2021, మే అయిదో తేదీన పూటుగా మద్యం తాగి వచ్చి. . భార్యను కొట్టాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవ పెద్దదైంది. ఈ క్రమంలో అతడు.. ఇంట్లోని కత్తి తీసుకుని భార్యను పొడిచాడు. స్థానికులు ఈ విషయాన్ని నీరజ తల్లికి ఫోన్ చేసి చెప్పారు. ఆమె ఇంటికి వచ్చి చూడగా.. కుమార్తె విగతజీవిగా పడి ఉంది. ఘటనపై నున్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2021, మే 7వ తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టు జడ్జి గురువారం నిందితుడికి జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జ్ఞానాంబ, సీఎంఎస్ సీఐ జగదీశ్వరరావు, నున్న సీఐ కృష్ణమోహన్ తదితరుల పర్యవేక్షణలో 14 మంది సాక్షులను విచారించారు.

ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం

పెద్దదోర్నాల: ఇంటర్ విద్యతోనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఎంఈవో బి.మస్తాన్‌నాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వి.మహాలక్ష్మమ్మ ఆధ్వర్యంలో గురువారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక పథకాలు అందిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరు, పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అధిక ధరకు యూరియా విక్రయాలు!

కొనకనమిట్ల, మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

మార్కాపురం జిల్లాలో రసాయన ఎరువులకు కొరత లేదు. అదనపు ధర చెల్లించాల్సిన పనిలేదు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అదనపు వసూళ్లకు పాల్పడితే.. ఫిర్యాదు చేయండి. తగిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలోని పలు సహకార సంఘాల పరిధిలో 8వేల మంది రైతులు ఉన్నారు.

● కొందరు డీలర్లు చెప్పిన సొమ్ము అంతా డిజిటల్ పే చేస్తేనే ఎమ్మార్పీకి బిల్లు రాసిస్తారు. ఇతర బయో మందులు కొంటేనే యూరియా ఇస్తామంటూ మెలికపెడుతున్నారు. రైతుల నుంచి ఎక్కువ మొత్తం వసూళ్లకు పాల్పడుతున్నారు. కొనకనమిట్ల మండలం, మార్కాపురం, పొదిలి పట్టణాల్లోని పలు దుకాణదారులు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.

● కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా యూరియా, ఇతర ఎరువులు కేటాయింపులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్క్‌ఫెడ్ కేంద్రాలు, డీసీఎంఎస్ సహకార సంఘాలకు కాకుండా ఎక్కువగా డీలర్లకు ఇచ్చారన్న విమర్శలు ఉన్నాయి.

కొనకనమిట్ల ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

విధిగా రసీదు తీసుకోవాలి

ప్రతి డీలరు ఈపోస్ యంత్రం ద్వారానే యూరియా విక్రయించాలి. బస్తా రూ.266.50 విక్రయిస్తున్నట్లు నోటీసు బోర్డులో రాసి ఉంచాలి. బస్తాపై ముద్రించిన ధరకే రైతులు కొనుగోలు చేయాలి. అందుకు డీలరు నుంచి విధిగా రసీదు తీసుకోవాలి.
–బాలాజీనాయక్, ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయాధికారి

10న గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం

పెద్దదోర్నాల: గుంటూరులో ఈ నెల 10న గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.బాలరాజు తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల పాత్రపై సమావేశం జరుగుతుందని పీఎంపీ, ఆర్ఎంపీలు పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో మేలు

కొనకనమిట్ల: పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, తీగజాతి పంటలు వేసుకోవడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందవచ్చని మార్కాపురం ఇన్‌ఛార్జి జిల్లా ఉద్యాన అధికారి రమేష్ తెలిపారు. గురువారం వింజవర్తిపాడులో ఆయన పర్యటించి రైతులకు సూచనలిచ్చారు. రాయితీల సద్వినియోగంతో పాటు సాగులో ఆధునిక సాంకేతికత వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు
(ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంకు)
ప్రాంతీయ కార్యాలయం మార్కాపురం. పొదిలి శాఖ

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద తెలియజేసిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును నిర్ణీతసమయంలో చెల్లించపోవుట వలన మొండి బాకీ కింద మారటం జరిగినది. కావున తేది: 23–01–2026 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు పొదిలి బ్రాంచి నందు బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చులు ఖాతాదారుల ఖాతా నుండి వసూలు చేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.10,000/– ధరావత్తు సొమ్ము ముందస్తుగా చెల్లించవలెను. ఎటువంటి కారణములు తెలుపకనే వేలము వాయిదా వేయుటకు నిలుపుదల చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.

క్రమ సంఖ్య	అకౌంట్ నెం	ఖాతా దారుని పేరు, చిరునామా	తూకం గ్రా॥
1	91153559319	గుమ్మపనేని రాములమ్మ, భర్త చిన్నకోటయ్య, దొండ్లేరు గ్రామం, పొదిలి (మం), మార్కాపురం జిల్లా	37.900
2	91153558258	గుమ్మపనేని రాములమ్మ, భర్త చిన్నకోటయ్య, దొండ్లేరు గ్రామం, పొదిలి (మం), మార్కాపురం జిల్లా	23.800
3	91154124966	బత్తిన పెద బ్రహ్మయ్య తండ్రి చిన్ననరసింహం, పోతవరం గ్రామం, పొదిలి (మం), మార్కాపురం జిల్లా	23.800

తేది: 08-01-2026
మార్కాపురం

సం/- రీజనల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, మార్కాపురం

(c) eenadu

నంద్యాల బొమ్మలసత్రం: జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్షా కార్యాలయం వద్ద రద్దీ

ఈనెల 11 వరకు గడువు

పోస్టులకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 11 చివరి తేదీ కాగా.. ఇప్పటికే వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. గడువు నాటికల్లా వేల సంఖ్యలో చేరడం ఖాయం. అన్ని పోస్టులకు మహిళలు మాత్రమే అర్హులు. ప్రతిభ ఆధారంగా 1:1 నిష్పత్తిలో ముఖాముఖికి పిలవనున్నారు. ప్రొవిజనల్ ఎంపిక జాబితాను ఈనెల 19న తేదీన ప్రకటించనున్నారు. 28న తుది ఎంపిక నిర్వహించనున్నారు.

కొలువు ధరఖాస్తులు

■ కేజీబీవీల్లో పోస్టుల భర్తీ ■ సిఫార్సు లేఖలకు అభ్యర్థుల యత్నం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయా(కేజీబీవీ)ల్లో పెద్ద ఎత్తున బోధనేతర సిబ్బంది భర్తీ కోలాహలంగా మారింది. నెల వేతనం రూ.15 వేల నుంచి రూ.21 వేల వరకు ఉండటంతో వేలాది మంది దరఖాస్తులు చేస్తున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ అర్హత కలిగిన పోస్టులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. వీటిని దక్కించుకోవడానికి నేతల చుట్టూ తిరుగుతున్నారు. నంద్యాల జిల్లాలో ఓ నాయకుడు సిఫార్సు లేఖల తాకిడి ఎక్కువగా కావడంతో కొంతమందికి ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇన్ సర్వీసు సిబ్బందికి మొండిచేయి

కేజీబీవీల్లో ఇప్పటికే స్వీపర్, కుక్‌లు, హెడ్ కుక్‌లు, నైట్, డే వాచ్‌మెన్లు, అటెండర్, స్కావెంజర్లు పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ.7,500 వేతనం చెల్లిస్తున్నారు. వీరు పనిచేసే స్థానాలకే నోటిఫికేషన్ విడుదలైంది. వీరు దరఖాస్తు చేసుకోవడానికి మాత్రమే అర్హులు. వీరికి సర్వీసు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని అధికారులు జారీ అయ్యాయి. మూడేళ్లుగా పనిచేస్తున్న తమ స్థానాల్లో వేరేవారికి అవకాశం కల్పించడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో III పోస్టులు

ఉమ్మడి జిల్లాలోని కేజీబీవీల్లో 111 పోస్టుల భర్తీకి సమగ్ర శిక్షా అభియాన్ జిల్లాల ప్రకటన విడుదల చేసింది. కర్నూలు జిల్లాలో 55 పోస్టుల్లో కేజీబీవీ టైప్-3 అటెండర్ మూడు పోస్టులు, హెడ్ కుక్ నాలుగు, అసిస్టెంట్ కుక్ 10, డే, నైట్ వాచ్ మెన్ 11, స్కావెంజర్ మూడు, స్వీపరు ఒక పోస్టుతో మొత్తం 32 పోస్టులున్నాయి. ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ మూడు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ 12, ఏఎన్ఎం పోస్టులు ఎనిమిది ఉన్నాయి.

▶ నంద్యాల జిల్లాలో ప్రకటించిన 56 పోస్టుల్లో కేజీబీవీ టైప్-3లో ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు ఐదు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ తొమ్మిది, ఏఎన్ఎంలు 9, అకౌంటెంట్ ఒకటి, హెడ్ కుక్ రెండు, అసిస్టెంట్ కుక్ ఐదు, డే వాచ్‌మెన్ ఒకటి, నైట్ వాచ్‌మెన్ నాలుగు, అటెండర్ ఒకటి, స్వీపర్ మూడు, స్కావెంజర్ ఒకటి, కేజీబీవీ టైప్-4లో వార్డెన్లు నాలుగు, పార్ట్‌టైమ్ టీచర్లు ఐదు, హెడ్‌కుక్ రెండు, అసిస్టెంట్ కుక్‌లు రెండు, చౌకీదార్ రెండు పోస్టులున్నాయి.

▶ టైప్-3 కేజీబీవీ అంటే అక్కడ రెసిడెన్షియల్ తరహాలో బోధన జరుగుతుంది. టైప్-4 కేజీబీవీల్లో విద్యార్థులకు వసతి గృహం ఉంటుంది. బోధన సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో జరుగుతుంది. వసతి గృహాల్లోని వంట చేయడానికి సరిపడా సిబ్బందిని నియమించనున్నారు.

కాలనీదారిలో కాలు పెట్టలేరు

బేతంచెర్ల పట్టణంలోని అల్లాబకాష్ దర్గా వెనుక కాలనీలో సరైన రోడ్డు సౌకర్యం లేక పోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం దారిలో నడవటానికి వీలులేకుండా మారిందని ప్రజలు వాపోతున్నారు. కనీసం మట్టిదారైనా వేయమని పలుమార్లు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. విద్యుత్తు స్తంభాలు వేసినా వీధి దీపాలు లేకపోవడంతో అంధకారంలో వెళ్లాల్సి వస్తోందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

జొన్నకు పురుగు.. ఖజానాకు చిల్లు

■ గోదాముల్లో గుట్టలుగా నిల్వ ■ కానరాని నిర్వహణ

నంద్యాల పట్టణం, పాణ్యం, న్యూస్‌టుడే: పౌర సరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో జొన్నలకు పురుగులు ఆశిస్తున్నాయి. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో పెద్దఎత్తున జొన్న సాగైంది. వీటికి బహిరంగ విపణిలో గిట్టుబాటు ధర లేకపోవడంతో కొనుగోలుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. 4,180 మంది రైతుల నుంచి 27,097.100 మెట్రిక్ టన్నులు సేకరించారు. క్వింటాకు మద్దతు ధర రూ.3,371 చెల్లించారు. వాటిని నంద్యాల కేంద్ర గిడ్డంగుల సంస్థలో నిల్వ చేయాల్సి ఉంది. అక్కడ పెద్దఎత్తున పత్తి నిల్వ ఉండటంతో నంద్యాల, నందికొట్కూరు సీడబ్ల్యూసీ, ఏపీడబ్ల్యూసీ గోదాములతోపాటు గడిగరేవుల, దీబగుంట్ల, ఆళ్లగడ్డలోని ప్రైవేట్ గోదాముల్లో నిల్వ ఉంచారు. వీటి గడువు గతేడాది ఏప్రిల్ నాటికి ముగిసింది. అప్పటి వరకు అధికారులు అటువైపు తొంగి చూడకపోవడం గమనార్హం.

సంచికి రూ.4 చెల్లించారు

▶ గోదాముల్లో నిల్వ చేసిన సరుకు గాలి ఆడేలా ఏర్పాట్లు ఉండాలి. పురుగు పట్టకుండా రసాయనాలు వినియోగించాలి. ఇవేమీ పాటించకపోవడంతో పెద్ద ఎత్తున 'పురుగు' పట్టింది.

▶ ఆరు వేల మెట్రిక్ టన్నులు నిల్వ ఉంచిన దీబగుంట్ల గోదాము, 3,600 టన్నులు నిల్వ ఉంచిన గడిగరేవుల గోదాములు, 5,600 మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న ఆళ్లగడ్డ గోదాముల్లో పురుగులు తినేస్తున్నాయి.

▶ సీడబ్ల్యూసీలో నిల్వ చేసే జొన్నల సంచికి రూ.5 చెల్లిస్తుండగా.. ప్రైవేట్ గోదాముల్లో నిల్వ చేసే సంచికి రూ.4 ధరకే యజమానులు ఒప్పుకొన్నారు. జిల్లాలోని మూడు గోదాముల్లో నిల్వ, నిర్వహణ బాధ్యతలు వారికే అప్పగించారు. కొంతకాలంగా ఇదే విధంగా 'పనులు' పొందుతున్న అనధికార గుత్తేదారుడే వీటిని దక్కించుకొన్నారు. ప్రైవేట్ గోదాములను లీజుకు తీసుకుని సదరకు వ్యక్తి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేస్తున్నారు.

గడిగరేవుల గోదాములో ఉన్న జొన్న దిగుబడులు

రేషన్ దుకాణాలకు తరలింపు

▶ గోదాముల్లో నిల్వ ఉంచిన జొన్నల్లో 17,400 మెట్రిక్ టన్నులను రేషన్ దుకాణాలకు తరలించారు. ప్రత్యేకించి జొన్నలు వినియోగించే నంద్యాల, కర్నూలు, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప, పల్నాడు, ఒంగోలు, గుంటూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు తీసుకెళ్లారు.

▶ రేషన్ దుకాణాల ద్వారా ఈనెల ఒకటో తేదీ నుంచే పంపిణీ కూడా ప్రారంభమైంది. కొన్నిచోట్ల జొన్నలు పుచ్చిపట్టడంతో కార్డుదారులు తీసుకోవడానికి విముఖత చూపినట్లు సమాచారం. మరోవైపు గోదాముల నుంచి తరలించిన జొన్నలు కొన్ని జిల్లాల్లో పౌరసరఫరాల గోదాముల్లో నిల్వ ఉంచారు. జొన్నలు నాణ్యతగా లేకపోవడంతో పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.

జిల్లా పరిషత్ విభజనకు కసరత్తు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం ఈ ఏడాది సెప్టెంబరు 24 నాటికి పూర్తవుతుంది. ఆలోపే నంద్యాల జిల్లాలో జడ్పీ తాత్కాలిక కార్యాలయం ఏర్పాటుచేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈమేరకు నంద్యాలలో జడ్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా జడ్పీ అధికారులు కసరత్తు ప్రారంభించారు. నూతన భవనానికి స్థలం కేటాయించాలని నంద్యాల కలెక్టర్‌కు లేఖ పంపుతున్నామని జడ్పీ సీఈవో నాసరరెడ్డి గురువారం తెలిపారు. కార్యాలయానికి అవసరమైన భవనం, ఉద్యోగులు తదితర అంశాలపై నివేదిక పంపాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈమేరకు వివరాలతో నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. నంద్యాల మండల పరిషత్ కార్యాలయ భవనాలను పరిశీలించామన్నారు.

12న డోన్‌లో అప్రెంటిస్‌షిప్ మేళా

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 12వ తేదీన ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీఐ కళాశాలల జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ ఎస్.ప్రసాదరెడ్డి తెలిపారు. ఈ మేళాకు కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నాయని పేర్కొన్నారు. ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ హాజరు కావచ్చన్నారు.

కళాశాలలకు 10 నుంచి సంక్రాంతి సెలవులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కళాశాలలకు ఈనెల 10 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఇస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసినట్లు ఆర్ఐవో లాలెప్ప గురువారం తెలిపారు. సెలవు రోజుల్లో ఎవరైనా తరగతులు నిర్వహించినట్లు తమకు ఫిర్యాదులు అందితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవుల అనంతరం ఈనెల 21, 22, 23 తేదీల్లో జరగనున్న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, ఎన్విరాన్‌మెంట్ పరీక్షకు ప్రతి విద్యార్థి హాజరయ్యేలా ప్రిన్సిపాళ్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పాలకూటవిషం

■ ఉమ్మడి జిల్లాలో పడిపోయిన ఉత్పత్తి
■ పెంచేందుకు నిషేధిత ఆక్సిటోసిన్ వినియోగం

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. పాలకు డిమాండ్ పెరిగింది. దీన్ని సొమ్ము చేసుకునేందుకు ప్రైవేటు డెయిరీల నిర్వాహకులు, పాల వ్యాపారులు అడ్డదారులు తొక్కుతున్నారు. కృత్రిమంగా పాల ఉత్పత్తి పెంచేందుకు పాడిపశువులకు నిషేధిత ఆక్సిటోసిన్ సూదిమందు ఇస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికెళ్లింది. ఈ ఇజెక్షన్ ఇచ్చిన ఆవులు, గేదెల పాలు తాగితే ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని తెలిసినా.. అటు ఔషధ దుకాణదారులు, పశు సంవర్ధకశాఖ అధికారులు ప్రోత్సహిస్తూ.. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.

ప్రైవేటు డెయిరీల నిర్వాకం

▶ ఉమ్మడి జిల్లాలో 2.55 లక్షల పాడిపశువులు ఉండగా.. ప్రస్తుతం వీటిలో 2 లక్షల్లోపు పశువులు పాలు ఇస్తున్నాయి. వర్షాకాలంలో రోజుకు సగటున 5- 6 లీటర్ల చొప్పున పాల ఉత్పత్తి ఉంటుంది. ప్రస్తుత చలికాలంలో పాల దిగుబడి కొంత మేర తగ్గింది. రానున్న వేసవిలో మరింత తగ్గే ఆస్కారముంది. ఏటా వేసవిలో 20- 30 శాతం మేర పాల ఉత్పత్తి తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

▶ పాల కొరతను అధిగమించేందుకు ప్రైవేటు డెయిరీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. పాల పొడితో పాలు తయారు చేసి ప్రజలకు విక్రయిస్తున్నాయి. పాలు ఉత్పత్తి చేసే రైతులకు లీటరుకు రూ.2, రూ.3 ఆదాయం మాత్రమే వస్తుండగా.. కొందరు వ్యాపారులు కల్తీ చేయడం ద్వారా లీటరుపై రూ.10కు పైగా లాభం పొందుతున్నారు.

ఊసేలేని తనిఖీలు

▶ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పశువుల ఔషధ దుకాణాలు, పాల డెయిరీలు, పాల ఉత్పత్తిదారులపై పశు సంవర్ధక శాఖ అధికారుల నిఘా పూర్తిగా కొరవడింది. ఆకస్మిక తనిఖీల ఊసే లేకుండాపోయింది.

▶ పశువైద్యశాలలకు వచ్చే మందులను కూడా కొందరు పశు వైద్యులు, పశువైద్యాధికారులు ప్రైవేటు క్లినిక్‌లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

▶ ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను వినియోగించరాదని పాడి రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులే పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ సూది మందుతో పాల ఉత్పత్తి పెరుగుతుందన్నది అపోహ మాత్రమేనని అధికారులు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వాడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

నిషేధించినా.. ప్రోత్సహిస్తున్నారు

▶ గతంలో ప్రత్యేక పరిస్థితుల్లో పశువుల్లో హార్మోన్ల అసమతుల్యతను నివారించేందుకు, పాల ఉత్పత్తి పెంచేందుకు వైద్యుల సూచన మేరకు ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు చేసేవారు. తర్వాత అది ప్రమాదకరమని గుర్తించి ప్రభుత్వాలు నిషేధించాయి. అయినాసరే పట్టణాల్లోని కొన్ని మందుల దుకాణాల వారు ఆక్సిటోసిన్ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారు. 100 ఎంఎల్ సూదిమందును రూ.300 వరకు విక్రయిస్తున్నారు.

▶ వైద్యుల సలహా తీసుకోకుండానే కొందరు గేదెలకు వేస్తున్నారు. దీని వల్ల పశువుల్లో హార్మోన్లు అధికంగా ఉత్పత్తయ్యే చేపు పెరుగుతుంది. ఆ తర్వాత పశువులు ఎదకొచ్చినా చూలు కట్టవు.

▶ పశువుల్లో హార్మోన్ల సమతుల్యత దెబ్బతిని రోగాల బారినపడి చనిపోయే ప్రమాదం ఉంది. ఈ సూదిమందు వేసిన పశువుల పాలు తాగితే గర్భిణులు అనారోగ్యానికి గురవుతారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది.

మొత్తం కుటుంబాలు: 13.57 లక్షలు | వీరికి కావాల్సిన పాలు(నిత్యం): 13.32 లక్షల లీటర్లు | ప్రస్తుతం అవుతున్న ఉత్పత్తి: 8- 8.50 లక్షల లీటర్లు

హరిత కుమారి.. విజయభేరి

ఆదోని పట్టణానికి చెందిన హరితకుమారి మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాపోటీల్లో విజయభేరి మోగిస్తున్నారు. ఆదోని ఆర్ట్స్ కళాశాలలోని కార్యాలయ పరిపాలన విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. ఓ వైపు ఉద్యోగం, ఇంటి పనులతో పాటు నిత్యం గంటన్నర పాట మైదానంలో జాగింగ్, యోగా సాధన అలవాటుగా మార్చుకున్నారు. పాఠశాల స్థాయిలో త్రో బాల్ క్రీడాకారిణి కావడంతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి అవార్డులు అందుకున్నారు. అదే ఆసక్తితో నేటికీ క్రీడా రంగంలో కొనసాగుతున్నారు. ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లో వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళా విభాగం 40 ప్లస్‌లో హరితకుమారి పాల్గొని.. షాట్‌పుట్, 100 మీటర్ల పరుగు, 50 మీటర్ల స్ప్రింటర్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఈ ఏడాది థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. గత 15 ఏళ్లుగా అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. ఇప్పటి వరకు 12 రాష్ట్ర స్థాయి, ఐదు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తలపడ్డారు. షాట్‌పుట్, జావెలిన్, డిస్కస్ త్రో, పరుగు పందెం తదితర పోటీల్లో పట్టు సాధించారు. ఇప్పటి వరకు 15 స్వర్ణాలు, పది రజతం, 15 కాంస్య పతకాలు సాధించింది. "ఎప్పటికైనా అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అవార్డు అందుకోవాలనేది తన లక్ష్యమని, అందుకు తగ్గట్లు సాధన చేస్తున్నట్లు" ఆమె పేర్కొన్నారు.

–న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

అక్షర ఆంధ్ర.. ఆర్థిక కాంతులు

చదువుకుంటున్న పొదుపు మహిళలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పొదుపు సంఘాల్లోని మహిళలు వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తున్నారు. వీరిలో చాలామందికి చదువు రానికారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2022లో ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ప్రారంభంలో ఈ కార్యక్రమానికి ఆదరణ దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉల్లాస్ కార్యక్రమాన్ని 'అక్షర ఆంధ్ర'గా మార్చి పకబ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది.

ఆర్థిక భద్రతకు భరోసా

చదువు రాని కారణంగా ఎంతోమంది మోసపోతున్నారు. మహిళలు అక్షరాస్యులైతే ఆర్థిక భద్రతకు భరోసా లభిస్తుంది. అక్షరాలు గుర్తించడం, సొంతంగా సంతకం చేయడంతో పాటు చిన్న చిన్న లేఖలను చదవడాన్ని వాలంటీర్లు వారికి నేర్పిస్తున్నారు. నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించడంతో పాటు అక్షర ఆంధ్ర కింద అక్షరాలు నేర్పిస్తున్నారు.

ఎఫ్ఎల్ఎన్ఏ ద్వారా పరీక్ష

అక్షర ఆంధ్ర కింద మహిళలకు చదువు నేర్పడంతో పాటు వారికి ఫండమెంటల్ లిట్రసీ న్యూమరికల్ అసిస్మెంట్ (ఎఫ్ఎల్ఎన్ఏ) పరీక్ష నిర్వహిస్తారు. వీరితో అక్షరాలు దిద్దించడంతో బ్యాంకు లావాదేవీలు, చరవాణుల్లో సంక్షిప్త సందేశాలు, సమాచారం చూసుకోవడం, సంఖ్యలు గుర్తించడం వంటివి నేర్పిస్తారు. అక్షరాలు రాయడం, అంకెలు గుర్తించడం వచ్చిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తారు.

స్వచ్ఛతకు తుప్పు

● మూలకు చేరిన శుభ్రత పరికరాలు

ఆదోని, నంద్యాల పురపాలికలు, ఎమ్మిగనూరు, డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పురపాలికల్లో చెత్త తరలింపు వాహనాలకు 'దుమ్ము'లో కూరుకుపోయినా సిబ్బందిలో చలనం లేదు. తక్కువ సమయంలో వేగంగా స్వచ్ఛత సేవలందించాలనే సంకల్పంతో 2014-19 మధ్య కాలంలో పురపాలికలకు ఆధునిక యంత్రాలు అందించారు. గత వైకాపా హయాంలో వీటిని మూలకు చేర్చారు.

నంద్యాలలో వృథాగా చిన్న కంప్యాక్టర్

ఎక్కడా ఎలా ఉందంటే..

▶ ఆదోని పట్టణంలో నిత్యం 80-90 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. రెండు స్వీపింగ్ యంత్రాలు పదేళ్లుగా వృథాగా పెట్టేశారు. ఒక పెద్ద కంప్యాక్టరు మరమ్మతుల కోసం పంపించి ఏడాది అవుతోంది. మూడు మినీ లోడర్లలో ఒకటే సేవలందిస్తోంది. మిగిలినవి మూలకు చేరాయి. ఫాగింగ్ వాహనం పరిస్థితే అంతే. ఓ ట్రాక్టరు తుక్కుగా మార్చేసి మూలకు నెట్టారు.

▶ ఎమ్మిగనూరులో నిత్యం 56 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతుంది. నాలుగు కంప్యాక్టర్ల నిర్వహణ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రెండు రహదారి స్వీపింగ్ వాహనాలు తెచ్చినప్పటి నుంచి బయటకు తీస్తే ఒట్టు.

▶ నంద్యాలలో నిత్యం 110 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. తోపుడు బండ్లు 157, ట్రైసైకిళ్లు 12, ట్రాక్టర్లు 12, టిప్పర్లు 2, పెద్ద కంప్యాక్టర్లు 2, చిన్నవి 5 ఉన్నా.. వీటిలో కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. స్వీపింగ్ యంత్రాలున్నా వినియోగించడం లేదు.

రూ.లక్షలు వెచ్చించారు

▶ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పురపాలక సంఘాలకు కంప్యాక్టర్లు, మినీ కంప్యాక్టర్లు, లోడర్లు, పొక్లెయిన్‌లు, స్వీపింగ్ వాహనాలు తదితరాలు అందజేశారు.

▶ ఒక్క కంప్యాక్టరు రూ.45 లక్షలు, చిన్న కంప్యాక్టరు రూ.25 లక్షలు, స్వీపింగ్ వాహనాలు రూ.15 లక్షలు, మినీ లోడర్లు రూ.16 లక్షలు, పొక్లెయిన్ రూ.35-40 లక్షల ధరలు పలుకుతున్నాయి. ఇలా ప్రతి వాహనం రూ.లక్షలు విలువ చేసేవి.. వీటితో స్వచ్ఛత పనులు క్షణాల్లో చేసే సామర్థ్యం ఉన్నవి.

▶ ట్రాక్టరు సామర్థ్యం 3-4 టన్నులు, కార్మికులు చేతులతో చెత్తాచెదారం ఎత్తాల్సి ఉంటుంది. కార్మికుల అవసరం లేకుండా కేవలం ఒకే ఒక్క సాంకేతిక సహాయకుడితో డంపర్‌బిన్లలో పోగైన చెత్తను నిమిషంలో ఖాళీ చేయగలదు. పెద్ద కంప్యాక్టరు ఏకకాలంలో ఐదారు ట్రాక్టర్ల చెత్తను మోసుకెళ్తుంది. చిన్న కంప్యాక్టరు మూడు ట్రాక్టర్ల చెత్త ఎత్తుకెళ్తుంది. ఇంతటి సామర్థ్యం ఉన్న వాహనాలను వృథాగా వదిలేశారు.

గెర్కిన్ దోస.. మార్చేను దశ

పొట్టి దోస.. రైతులకు గట్టి మేల్ తలపెడుతోంది. వారి దశ మార్చి.. లాభాల దిశగా నడిపిస్తోంది. నాడు పగలతో చీకట్లు కమ్ముకున్న దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామస్థులు సేద్యంతో ఉషోదయం వైపు అడుగులేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతు రంగస్వామి 16 ఏళ్ల కిందట మొదటిసారిగా గెర్కిన్ సాగుకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్‌లో గెర్కిన్ దోస సాగుకు సంబంధించిన విషయాలు తెలుసుకొన్నారు. అక్కడ ఓ కంపెనీ వారు గెర్కిన్ విత్తనాలు ఇవ్వడంతో దేవనకొండకు తెచ్చారు. తక్కువ కాలంలో అధిక ఆదాయం రావడంతో ప్రస్తుతం పల్లెదొడ్డి, బుర్రకుంట, పి.కోటకొండ, తెర్నేకల్, గుండ్లకొండ, జిల్లడబుడకల, కరివేముల, కప్పట్రాళ్ల తదితర గ్రామాల రైతులు దృష్టి సారించారు. ప్రస్తుతం నాలుగు వందల ఎకరాల్లో సాగైంది. ఎకరాకు 50 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. దోసకాయ పరిమాణం బట్టి ధర కేటాయిస్తారు. కంపెనీదారులే నేరుగా రైతు వద్దకు వచ్చి కొనుగోలు చేస్తారు. "45 రోజుల్లోనే పంట చేతికి వస్తోంది. కంపెనీ వారే కోత, జల్లెడ తదితర పనులు చేస్తారు.. మూడు రోజులకు ఒక కోత వస్తుంది.. ఇప్పటి వరకు 12 కోత లొచ్చాయి. రెండెకరాలకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టా.. రూ.3 లక్షల వరకు ఆదాయం వచ్చింది.. మరో ఆరు కోతలకు అవకాశం ఉందని" రైతు ఖాసీం తెలిపారు. – న్యూస్‌టుడే, దేవనకొండ

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై నేడు సమీక్ష

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశం జరగనుంది. దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూంలో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తారు. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు పాల్గొని ఏర్పాట్ల వివరాలు వివరించనున్నారు.

● ఇంజినీరింగ్ పనులను ఈనెల 25 నాటికి పూర్తి చేయాలని ఈవో ఎం.శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.

ఆయుష్ పోస్తున్నారు

■ కేంద్రాలకు మందుల పంపిణీ
■ సిబ్బంది నియామకానికి చర్యలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: 'ఆయుష్' వైద్య సేవలపై 'కూటమి' ప్రభుత్వం దృష్టి సారించింది.. నిధుల్లేక గత కొన్నేళ్లుగా ఆయా కేంద్రాల నిర్వహణ అటకెక్కింది.. అదేవిధంగా ఔషధాల పంపిణీ లేదు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు రూ.కోటి విలువైన మందులను సరఫరా చేసింది. రాయలసీమలోనే 10 పడకల ఆసుపత్రిగా ఉన్న బనగానపల్లి ఆసుపత్రి మరమ్మతులకు రూ.16 లక్షలు మంజూరు చేసింది. జిల్లా కేంద్రమైన నంద్యాల దవాఖానాకు రూ.50 లక్షలు, పాణ్యానికి రూ.30 లక్షలు, శిరివెళ్ల, దొర్నిపాడు, జిల్లెల్లకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి.

బనగానపల్లి కేంద్రానికి ఇటీవల వచ్చిన ఔషధాలు

ఖాళీల భర్తీకి ఒప్పందం

▶ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి ఆస్పత్రులు 14, ఆయుర్వేదిక్ 42 యునానీ వైద్యశాలలు 11, నాచురోపతి 2 వరకు ఉన్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ కింద 2014-19లో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు.

▶ ప్రతి ఆసుపత్రిలో ఓ వైద్యుడు, ఫార్మసిస్ట్, అటెండర్, స్వీపర్, ఏఎన్ఎం ఉండాలి. యునానీ మినహా మిగిలిన వైద్యాలయాల్లో ఏళ్ల తరబడి వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

▶ గతంలో ఆయా కేంద్రాల్లో పక్షవాతం, కీళ్లు, కండరాల నొప్పులు తదితరాలకు చికిత్స అందించేవారు. సిబ్బంది లేకపోవడంతో మంచాలు, ఇతర వైద్య పరికరాలు ఎందుకు పనికి రాకుండా పోయాయి. 'ఒప్పంద ప్రాతిపదికన సిబ్బంది నియామకానికి ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయి.. త్వరలో భర్తీ చేయనున్నట్లు' ఆర్‌జేడీ డా. శేఖర్‌బాబు తెలిపారు.

వీటిపై దృష్టి పెట్టాలి

▶ కర్నూలు నగరంలోని ఆయుర్వేద ఆసుపత్రిలో ఇన్‌ఛార్జి వైద్యుడే సేవలందిస్తున్నారు. ఇద్దరు సిబ్బందితో నెట్టుకొస్తున్నారు. దొర్నిపాడులోని యునాని వైద్యశాల వైద్యురాలు బదిలీ కావడంతో ఆస్పత్రి మూతపడింది. అలాగే సంజామల మండలం ఆకుమళ్లలో వైద్యులు, సిబ్బంది లేక ఆయుర్వేద ఆస్పత్రికి తాళం వేశారు.

▶ ఆళ్లగడ్డలో వైద్యుడు బదిలీపై వెళ్లడం, సిబ్బంది లేక ఆయుర్వేద ఆసుపత్రిలో మూత పడే దశకు చేరుకుంది. కృష్ణగిరిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో హోమియో వైద్యశాల నిరుపయోగంగా మారింది. రుద్రవరం మండలం ఆలమూరులో ఆయుర్వేద ఆస్పత్రిలో సిబ్బంది లేక దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది.

▶ డోన్ ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్యాధికారిణి, అటెండరే విధులు నిర్వహిస్తున్నారు. అవుకు మండలం గుండ్లశింగవరంలో ఉన్న ఒకే ఒక ఫార్మసిస్ట్ బదిలీ కావడంతో ఆసుపత్రి అలంకారప్రాయంగా మారింది. రుద్రవరంలో వైద్యుడు లేక ఏళ్లయింది. ఫార్మసిస్టే సేవలు అందిస్తున్నారు.

నిధుల గోల్‌మాల్

సూత్రధారి అరెస్టు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సంచలనం రేపిన అహోబిలం, నరసాపురం పీహెచ్‌సీల్లో నిధుల గోల్‌మాల్ వ్యవహారంలో కీలక పాత్రధారిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ రెండు పీహెచ్‌సీల్లో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న పి.ఇంతియాజ్ అలీఖాన్ 2020 నుంచి 2024 మధ్య కాలంలో 93 నకిలీ బిల్లుల ద్వారా ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయం నుంచి రూ.1,09,45,339 ఖాతాలకు(తన చెల్లి, సొంత ఖాతా) మళ్లించాడు. దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఆళ్లగడ్డ గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని ఇంతియాజ్‌ను అరెస్టు చేశారు.

● ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. సులభంగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ఇంతియాజ్ రెగ్యులర్, కాంట్రాక్ట్ సిబ్బంది జీతం, ప్రసూతి సెలవులు, ప్రయాణ భత్యాలు బిల్లులపై పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లతో సంతకాలు చేయించుకున్న చేసిన తర్వాత వాటిని పక్కన పెట్టి ఉన్న వారి కంటే అధికంగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నట్లు వారి పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి వాటిపై మెడికల్ ఆఫీసర్ల సంతకాలను ఫోర్జరీ చేసి ఉప ఖజానా కార్యాలయంలో సమర్పించేవాడు.

● 93 నకిలీ బిల్లుల సాయంతో రూ.కోటికిపైగా పక్కదారి పట్టించాడు. పక్కదారి పట్టించిన సొమ్ములోంచి రూ.77 లక్షలతో ప్రొద్దుటూరులో ఒక ప్లాట్ కొనుగోలు చేయగా, రూ.11,85,609 నిందితుడి ఖాతాలోనే ఉన్నట్లు గుర్తించామన్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభ్యున్నతికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోగలం మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

అవుకు జలాశయంలో సమస్య గుర్తింపు

అవుకు, న్యూస్‌టుడే: అవుకు జలాశయంలో పరిధిలో ఏళ్లుగా కొనసాగుతున్న సింక్ హోల్ సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుంది. ఈ మేరకు జలవనరుల శాఖకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు గురువారం వివరాలు వెల్లడించారు. తిమ్మరాజు చెరువు వద్ద సింక్‌హోల్ సమస్యను జిల్లా ప్రధాన ఇంజినీర్ కబీర్ ఆధ్వర్యంలో సీఈ సీడీవో కార్యాలయానికి చెందిన పలువురు నిపుణులు పరిశీలించారు. కర్ణాటకకు చెందిన భూగర్భ పరిశోధన బృందం రెండు వారాల పాటు సర్వే నిర్వహించి సమస్యను గుర్తించారని సీఈ తెలిపారు. వారం రోజుల్లో మరమ్మతులను చేపట్టేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. గతంలో పాత తూమునకు సరైన మరమ్మతులు చేపట్టక పోవడంతో సమస్య వచ్చిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కాంక్రీట్ పనులు చేపడతారన్నారు. ఇంజినీరింగ్ నిపుణులు శివకుమార్‌రెడ్డి, కేదారేశ్వరనాథ్, కృష్ణారావు, ఈఈ శుభకుమార్, డీఈ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో ముగ్గుల పోటీలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సామూహిక భోగి పండ్లు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు గురువారం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 14న ఉదయం ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో ఉచిత సామూహిక భోగి పండ్ల కార్యక్రమం జరుగుతుందన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులను అర్చక పండితులు భోగి పండ్లు వేసి దీవించనున్నారు. 15న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఒకరోజు ముందు ప్రజాసంబంధాల అధికారి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా: డి.నెం.25/586, 1వ అంతస్తు, శ్రీనివాస నగర్, నంద్యాల, పిన్‌కోడ్-518501.
2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.
[legal notice text]
లోన్ అకౌంట్ నెంబర్: NADY1TF0603004
తేదీ: 06.01.2026 ప్రదేశం: నంద్యాల
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిలిచిన బస్సు.. స్తంభించిన ట్రాఫిక్

నంద్యాల ఆర్టీసీ బస్టాండు నుంచి ఆత్మకూరుకు వెళ్తున్న బస్సు గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సంజీవనగర్ గేట్ వద్ద గేర్ పనిచేయక పోవడంతో నిలిచిపోయింది. దీంతో మూడు రహదారుల వద్ద ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో సంజీవ నగర్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు రెండువైపులా దాదాపు 20 నిమిషాలపాటు ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. పట్టణంలోని ప్రధాన రహదారి కావడం, నిత్యం రద్దీగా ఉండడం, రాకపోకలు స్తంభించిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో జిల్లా ముందుండాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని 20 సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గురువారం వికసిత్ భారత్- స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంపై కలెక్టర్ రాజకుమారి, డీఆర్వో రాయూనాయక్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వీబీ-జీ రామ్‌జీ, వైద్య-ఆరోగ్యం, విద్య, జలజీవన్ మిషన్, అమృత్ 1.0, 2.0, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో జిల్లా ముందుండాలని స్పష్టం చేశారు. 2019-24 మధ్య ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ ఖర్చుకు వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. వీబీ-జీ రామ్‌జీ ద్వారా జిల్లాకు అధిక నిధులు రాబట్టేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం అమలులో వేగం పెంచాలని సూచించారు. పీఎంశ్రీ పథకం కింద రూ.6.47 కోట్లు మంజూరవగా.. రూ.3.2 కోట్ల పనులు పూర్తి కాగా మిగితా పనులు మార్చి ఆఖరు నాటికి పూర్తి కానున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ లంకా దినకర్, పక్కన కలెక్టర్ రాజకుమారి

యాగంటి అభివృద్ధికి సహకరించాలని వినతి

బనగానపల్లి, న్యూస్‌టుడే: యాగంటి ఆలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆలయ ఛైర్మన్ బండి మౌళీశ్వరరెడ్డి కోరారు. గురువారం అమరావతి సచివాలయంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో కలిసి ఆయన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిశారు. అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. యాగంటి ఆలయం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉన్నందున అభివృద్ధి చేసేందుకు ఆటంకాలు వస్తున్నాయని మౌళీశ్వరరెడ్డి చెప్పారు. ఆలయంలో భక్తుల సంఖ్య పెరిగిందని సదుపాయాలు పెంచాల్సిన అవసరాన్ని మంత్రికి వివరించారు. ఆలయంలో నెలకొన్న కొన్ని సమస్యలను వెల్లడించారు. అక్కడే ఉన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆనంతో మాట్లాడి ఆలయం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఈవో పాండురంగారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆనంను సన్మానిస్తున్న యాగంటి ఆలయ ఛైర్మన్, పక్కన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

మాట్లాడుతున్న జడ్జి తంగమణి

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి యువతలో మాదకద్రవ్యాల వ్యసనం పెరగడం ఆందోళనకరమని నంద్యాల సీనియర్ సివిల్ జడ్జి తంగమణి అభిప్రాయపడ్డారు. మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ మధుసూదన్‌శెట్టి ఆధ్వర్యంలో గురువారం 'డ్రగ్ అవేర్‌నెస్ వెల్‌నెస్ నావిగేషన్ ఫర్ ఏ డ్రగ్ ఫ్రీ ఇండియా' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, గంజాయి సరఫరాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రైతుల త్యాగం మరువలేనిది

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఎస్ఏఈఎల్ సంస్థకు భూములు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనిదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. భూమా నాగిరెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం గోవిందపల్లెలో రైతులతో ఏర్పాటైన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. గోవిందపల్లెలో 600 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్ల ఖర్చుతో సోలార్ ప్లాంట్ నిర్మాణంతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలు కలిగిందన్నారు. సోలార్ కంపెనీకి భూములు ఇచ్చిన రైతులను ప్రోత్సహిస్తూ ఎకరాకు రూ.2 లక్షల ప్రకారం 45 మంది రైతులకు రూ.5 కోట్లు వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వటం పట్ల కంపెనీ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం తెదేపా నాయకులు భార్గవ్‌రామ్‌నాయుడు, భూమా విఖ్యాత్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖరరెడ్డి, మండల నాయకులు మారెంరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, కూడాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.
[legal notice text]
తేదీ: 06-01-2026 ప్రదేశం: కర్నూలు
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా: డి.నెం.25/586, 1వ అంతస్తు, శ్రీనివాస నగర్, నంద్యాల, పిన్‌కోడ్-518501.
2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.
[legal notice text]
లోన్ అకౌంట్ నెంబర్: NADY1TF1608260002
తేదీ: 06.01.2026 ప్రదేశం: నంద్యాల
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం- ఆర్.కొత్తపల్లె గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై కేసీ తిరుపాల్ తెలిపిన వివరాల మేరకు.. దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నరేష్‌ఆచారి (39) అనే వ్యక్తి బనగానపల్లి పట్టణంలో నివాసం ఉంటూ స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. పని నిమిత్తం స్వగ్రామానికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వచ్చే క్రమంలో ఆర్ఎస్ రంగాపురం-ఆర్‌కొత్తపల్లె గ్రామాల సమీపంలో జాతీయ రహదారి పక్కన నిలిచి ఉన్న ట్రాక్టరును ప్రమాదవశాత్తు ఢీకొట్టాడు. ప్రమాదంలో నరేష్ ఆచారి తీవ్రంగా గాయపడగా బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రితో చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నరేష్ ఆచారి (దాచిన చిత్రం)

ట్రాక్టర్‌పై నుంచి పడి యువకుడి దుర్మరణం

పలుకూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ట్రాక్టరుపై నుంచి కిందపడటంతో నాపరాళ్లు గుచ్చుకుని లక్ష్మన్న(26) అనే వ్యకి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బేతంచెర్ల మండలం హనుమాన్‌నగర్‌కు చెందిన లక్ష్మన్న పలుకూరులోని నాపరాయి ట్రాక్టరులో రాళ్ల తరలింపు పనికి వెళ్లాడు. ప్రయాణ సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ అసస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ప్రమాదవశాత్తు లక్ష్మన్న కింద పడి, రాళ్లు గుచ్చుకున్నాయి. గాయపడిన వ్యక్తిని బనగానపల్లి వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందాడు. నందివర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని పెద్దకొట్టాల గ్రామానికి చెందిన రాజు(59) గురువారం విష గుళికలు తిని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపారు. కుటుంబసభ్యులు అతన్ని చికిత్స కోసం పట్టణంలోని సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్లడించారు. ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్, 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003, ఆంధ్రప్రదేశ్
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగస్లాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708.
నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8(6)మరియు 9(1)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
[legal notice text]
తేదీ: 9-1-2026 ప్రదేశం: కర్నూలు
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
[legal notice text]
https://www.bankeauctions.comను చూడండి.
వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును. ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ బొర్రా సుధీర్ కుమార్ 8885191821 & శ్రీ కార్తిక్ ఆర్ 9080589635 వారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం. నుండి సా. 4.00 గం. మధ్య సంప్రదించవచ్చును.
ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను.
తేది: 09-01-2026 ప్రదేశం: కర్నూలు & తిరుపతి
సం/- అధీకృత అధికారి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

EDUCATION

COACHING CENTRES

DDU - GKY, Sunskills ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత హాస్టల్ వసతితో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ & GDA నందు శిక్షణ ఇవ్వబడును. అర్హత: ఇంటర్, Age:30 సం||లోపు. ✆ 93478 38576, 94940 71664.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, GODHA LAKSHMIDEVI, W/o GODHA CHINNA MADDILETY, R/o H.No.2-83, Jutur Village, Pamulapadu Mandal, Nandyal District, Andhra Pradesh-518401, hereby declare that my name has been wrongly recorded as GODA LAKSHMIDEVI in the school and passport records of my son GODHA MADHU SHEKHAR YADAV. Both names refer to one and the same person. My correct name is GODHA LAKSHMIDEVI.

I, GODHA CHINNA MADDILETY, S/o GODHA PULLAIAH, R/o H.No.2-83, Jutur Village, Pamulapadu Mandal, Nandyal District, Andhra Pradesh-518401, hereby declare that my name has been wrongly recorded as GODA MADDILETY in the school and passport records of my son GODHA MADHU SHEKHAR YADAV. Both names refer to one and the same person. My correct name is GODHA CHINNA MADDILETY.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్కీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామ పరిదిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్:99853 43829.

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్ డ్ సాలరీ, నో టార్గెట్, సంప్ర: 63055 97809.

పురుగుమందు (కీటక నియంత్రణ) పిచికారి చేసే వ్యక్తులు కావలెను. అనుభవం ఉన్నవారు & లేనివారు. Q: SSC. అడ్డకల్ ప్రాంతం. ✆ 9652702424.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

కర్నూలులో శ్రీ మల్లికార్జున ఫర్నిచర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ 3సం|| అనుభవం, ఇంగ్లీషు మాట్లాడటం రావాలి. ✆98493 50328.

కర్నూలులో ఇంట్లో వంట పనిచేయుటకు బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఉదయం 7 గం|| నుండి రాత్రి 7 గం|| వరకు ✆ 98493 50328.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

• నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

సీఎస్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజకుమారి పాల్గొన్నారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం ఆయన ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్‌లోడ్ ఫర్ ఏజెంట్ స్సేస్, ఎంఎస్ఎంఈ స్థాపన, డీఐఈపీసీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు. డీఆర్వో రామునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పులుల గణనకు భక్తులు సహకరించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వులో ప్రస్తుతం అఖిల భారత పులుల గణన-2026కు శ్రీశైలానికి నడిచి వెళ్లే పాదచారులు, భక్తులు సహకరించాలని ఆత్మకూరు అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్‌అపావ్ తెలిపారు. అటవీ శాఖ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. పాదచారులకు ఫిబ్రవరి 8నుంచి 15వ తేదీ వరకు మాత్రమే అనుమతిస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729, ఆత్మకూరు: 90149 09024, నంద్యాల: 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఎన్జీవో కాలనీలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - రంగయ్య ?: పట్టణ రంగనాయకులవీధిలో వీధికుక్కలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. - గురుప్రసాద్ ✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: వీరభద్ర థియేటరు రెండవ వరుసలో మలుపు వద్ద ఉన్న వీధి దీపం వెలగటం లేదు. - సాయి, స్థానికుడు. ✔: వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్ బాషా, పురపాలక ఏఈ. ?: వెంకటేశ్వరస్వామి దేవాలయం మార్గంలో ఉన్న మురుగు కాల్వలో వ్యర్థపు నీళ్లు నిలిచి ఉన్నాయి. దుర్వాసన వస్తుంది. - గోపాల్, స్థానికుడు. ✔: మురుగు కాల్వలో పూడిక తొలగిస్తాం. - జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని బైరాపురం జగనన్న కాలనీలో వీధి దీపాలు పగటిపూట సైతం వెలగడం వల్ల విద్యుత్ ప్రజాధనం వృథా అవుతోంది. - చంద్ర, గ్రామస్థుడు, బైరాపురం. ✔: పగటి పూట వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. - శివలక్ష్మి, గ్రామ కార్యదర్శి, బైరాపురం ?: మండల కేంద్రంలోని బొడ్డాయి వద్ద ఉన్న మినీ ట్యాంకు దగ్గర పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. - పుల్లన్న, గ్రామస్థుడు, మిడుతూరు. ✔: గ్రామంలో మినీట్యాంకు వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించి, ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి సమస్యను పరిష్కరిస్తాం. - కళ్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.

గడివేముల, న్యూస్‌టుడే : ?: గడివేములలోని ప్రధాన రహదారిలో పశువుల ఆస్పత్రి వద్ద మురుగు పారుతోంది. దుర్వాసన వ్యాపిస్తోంది. - పెద్దన్న ?: మురుగు పారకుండా చర్యలు తీసుకుంటాం. - మహీధర్‌రెడ్డి, ఈవోఆర్డీ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని భూపనపాడు గ్రామంలో దోమల బెడద ఎక్కువైంది. - కుమార్, ✔: దోమల నివారణకు మందును పిచికారీ చేయిస్తాం. - ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో, పాణ్యం

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నందికొట్కూరు గ్రామీణం, పగిడ్యాల, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

లక్ష్మాపురం బాలికల గురుకుల పాఠశాలలో పప్పును పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి

ఆయన గురువారం కొణిదేల గ్రామంలో ఒకటి, రెండవ అంగన్వాడీ కేంద్రాలను, పగిడ్యాల మండలంలోని ముచ్చుమర్రి జడ్పీ పాఠశాలను తనిఖీ చేశారు. ముచ్చుమర్రి పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో గుడ్డుకూరలో పప్పుల పొడి అధికంగా వేయడంతో రుచి పోయిందన్నారు. విజిటేబుల్ రైస్‌లో సరిపడా నూనె వేయలేదని వంట సిబ్బందిపై మండిపడ్డారు. 32 గుడ్లు తేడా ఉండటం, నాలుగో వారం ఇవ్వాల్సిన బ్రౌన్ కలర్ గుడ్లను గుర్తించి, రెండో వారంలో ఇవ్వాల్సిన గుడ్లను ఇప్పుడు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. బాధ్యులైన వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను సూచించారు. అనంతరం లక్ష్మాపురం బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించారు. రెండు రోజులుగా మెనూ పాటించకపోవడంతో వార్డెన్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టోర్ గదిలో నాణ్యత లేని వేరుశనగ బుడ్డలను గుర్తించి, సరఫరా చేస్తున్న ఏజెన్సీకి ఫోన్ చేసి వాటిని వెంటనే వెనక్కి తీసుకెళ్లి నాణ్యమైనవి పంపిణీ చేయాలని ఆదేశించారు. డీబీసీడబ్ల్యూ జగ్గయ్య, డీడీ చింతామణి, డీఎస్‌వో రవిబాబు, ఆహార భద్రతాధికారి వెంకటరాముడు, తూనికల కొలతల అధికారి అంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైలు కూస్తే.. రాకపోకలకు అవస్థే

◆ రైల్వే గేట్లతో ప్రజల ఇబ్బందులు

పరిశీలన

మూలసాగరం వద్ద రైల్వే గేటు వేయడంతో నిలిచిన వాహనాలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో రైల్వే గేట్లతో ప్రజలకు పాట్లు తప్పడం లేదు. ప్రతి పది నిమిషాలకోసారి గేట్లు వేస్తుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళ్లలో ఉద్యోగులు, విద్యార్థులు చాలాసేపు నిరీక్షించాల్సి వస్తోంది. గేటు తీసిన తర్వాత ట్రాఫిక్ స్తంభించడంతో ఆఫీసులు, పాఠశాలలు, కళాశాలలకు ఆలస్యంగా వెళ్లాల్సి వస్తోందని, వేగంగా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నామని వాపోతున్నారు.

ఓవర్ బ్రిడ్జిలు.. అండర్ పాస్ వంతెనలకు ప్రతిపాదనలు

● నంద్యాల రైల్వే స్టేషన్‌కు రోజూ 40కి పైగా రైళ్లు వచ్చి వెళ్తుంటాయి. పట్టణంలో పొన్నాపురం, మూలసాగరం, కర్నూలు రోడ్డు, ఊడుమాల్పురం ప్రాంతాల్లో రైల్వే గేట్లు ఉన్నాయి. ఈ దారుల్లో రోజూ సుమారు 50 వేల మంది ప్రయాణిస్తుంటారు. రైళ్లు వెళ్లే సమయంలో ఈ మార్గాల్లోని గేట్లు మూసేస్తున్నారు. దీంతో ఈ దారుల్లో ప్రయాణించేవారు ఇబ్బందులు పడుతున్నారు.

● ఈ సమస్య పరిష్కరించడానికి ఈ ప్రాంతాల్లో 4 ఓవర్ బ్రిడ్జిలు, 2 అండర్ పాస్ వంతెనల నిర్మాణానికి నంద్యాల రైల్వే అధికారులు గుంటూరు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. నిధులు రాగానే పనులు చేపట్టనున్నారు. ఈ వంతెనలు నిర్మిస్తే ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు ఉండవు. అధికారులు మరింత చొరవ తీసుకోవాలి.

ఎక్కడెక్కడంటే..

● మూలసాగరం గేటు గుండా రోజూ 20వేల మందికి పైగా రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వే గేటు వేయడంతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రత్యామ్నాయంగా రైల్వే అండర్ పాస్ లేదా ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరారు. ఇక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు.

నూనెపల్లెలో ప్రమాదకరంగా రైల్వే పట్టాలు దాటుతున్న ప్రజలు

● నంద్యాల నుంచి కర్నూలు వెళ్లేదారిలో రైల్వే గేటు వేయడంతో దూరప్రాంతాలకు వెళ్లేవారికి ఆలస్యం అవుతోంది. ఇక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి ప్రతిపాదనలు పంపారు.

● నంద్యాల పొన్నాపురంలో అండర్ పాస్ వంతెన నిర్మించనున్నారు. విజయపాల డెయిరీ ఎదురుగా ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు.

● ఊడుమాల్పురం వెళ్లే దారిలో రైల్వే గేటు పడితే వెంకటేశ్వరపురం, నంద్యాల, ఆటోనగర్, పోలూరు ప్రాంతాలకు రాకపోకలు సాగించేవారు అరగంట వేచి ఉండాల్సి వస్తోంది. ఊడుమాల్పురంలో రైల్వే గేటును తొలగించి ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. స్థల సేకరణ పనులు జరుగుతున్నాయి.

● నూనెపల్లె వంతెన కింద రాకపోకలు సాగకుండా రోడ్డుకు ఇరువైపులా గేట్లు వేశారు. వంతెనపై నుంచి చుట్టూ తిరిగి వెళ్తే 15 నిమిషాల సమయం పడుతుంది. దీంతో ప్రజలు ప్రమాదకరంగా రైల్వే కమ్మీలు దాటి వెళ్తున్నారు. ఇక్కడ అండర్ పాస్ వంతెనను ఏర్పాటు చేయనున్నారు.

నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21, 22వ తేదీల్లో ఎస్‌బీఐ కాలనీలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ సంఘం ఛైర్మన్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. రామకృష్ణ కళాశాలలో గురువారం టోర్నమెంట్‌కు సంబంధించిన గోడపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ రూ.20వేలు, తృతీయ రూ.15వేలు నగదుతోపాటు వివిధ విభాగాల్లో మొత్తం రూ.3లక్షల నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. సంఘం అధ్యక్షుడు డా.రవికృష్ణ, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా క్రీడా భారతి అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

రాజముద్రతో పాసుపుస్తకాల పంపిణీ

మిడుతూరు, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్ తన ఫొటోతో పాసుపుస్తకాన్ని పంపిణీ చేస్తే కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాసుపుస్తకాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. తిమ్మాపురంలో పలువురు రైతులకు గురువారం ఆమె పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

గత ఐదేళ్ల వైకాపా పాలనలో నాయకుల తప్పిదాలతో సంభవించిన అనేక తప్పులను, పాపాలను ప్రజలు అనుభవించారన్నారు. తహసీల్దారు శ్రీనివాసులు, తెదేపా నాయకులు నాయబ్, మహబూబ్ బాషా, నాయుడు, ఖాజా, చంద్ర, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎంపీ బైరెడ్డి శబరి కోరారు. అల్వాలసత్రంలో గురువారం ఆంధ్ర విద్యార్థి సంఘం, ఎన్ టైమ్స్ ఆధ్వర్యంలో 'లీవ్ డ్రగ్స్-సేవ్ లైఫ్' నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆరేళ్లుగా.. అలంకారప్రాయంగా

నందికొట్కూరు పురపాలకలో మినీ జేసీబీ గత ఆరేళ్లుగా మూలన పడింది. రూ.15లక్షలతో 2018లో కొనుగోలు చేశారు. దీన్ని నడిపేందుకు ఆపరేటరు లేకపోవడంతో మొదటి ఏడాది ట్రాక్టర్ డ్రైవర్‌తో నడిపించారు. 2019లో మరమ్మతులకు గురవ్వడంతో అప్పటి నుంచి నేటి వరకు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ తుప్పుపడుతోంది. సుమారు రూ.1.5లక్షల నుంచి రూ.2లక్షల వరకు వ్యయంతో మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తుంది. - న్యూస్‌టుడే, నందికొట్కూరు

ముక్కు మూసుకోవాల్సిందే

నంద్యాల పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయం ఎదుట మురుగు నీరు నిలుస్తోంది. నెల రోజులుగా కార్యాలయ మూత్రశాలల వైపు నుంచి మురుగు లీకై బయటికి పారుతోంది. పక్కనే ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సైతం ఈ దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. మురుగు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఉద్యోగులు, సిబ్బంది కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

కాల్వను తెరిచిన కేసీ కెనాల్ అధికారులు

స్పందనకు వందనం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం నూనెపల్లె సప్లయి ఛానల్‌లోని మూసివేసిన 2ఎల్ స్లూయిస్ ఫీడర్ ఛానల్‌ను కేసీ కెనాల్ అధికారులు తిరిగి తెరిపించారు. స్థిరాస్తి వ్యాపారం కోసం సర్వే నంబరు 203ఏ1బీ, 208ఏ1సీ, 203ఏ3 బీలో మట్టితో పూడ్చి వేసిన కాల్వను కేసీ కెనాల్ డీఈ రవికుమార్, ఏఈ మునాఫ్ ఆధ్వర్యంలో గురువారం తెరిపించారు. 'ఈనాడు'లో ఈనెల 3వ తేదీన 'కన్నేసి.. కాల్వలో మన్నేసి' శీర్షికన 100 మీటర్ల పొడవునా పూడ్చివేసిన కాల్వ గురించి కథనం ప్రచురితమైంది. స్పందించిన కేసీ కెనాల్ అధికారులు పొక్లెయిన్‌తో పూడ్చి వేసిన కాల్వను తెరిచారు. స్థలం యజమానికి తాఖీదులు జారీ చేసి వివరణ కోరారు.

సంక్షిప్త సమాచారం

ఆత్మకూరు పట్టణం: స్త్రీశక్తి పథకంతో బస్సుల నిర్వహణ భారమవుతుండటంతో ఈనెల 12వ తేదీ నుంచి బస్సులు నిరవధికంగా నిలిపివేస్తున్నామంటూ అద్దె బస్సు యజమానులు గురువారం ఆత్మకూరు డిపో మేనేజరుకు సమ్మె నోటీసు అందజేశారు. అద్దె బస్సు యజమానుల సంఘం ఆత్మకూరు, నందికొట్కూరు అధ్యక్షులు టపాల్ షేక్షావలి, మీర్ మహబూబ్‌బాషా మాట్లాడారు.

మహానంది: మహానంది దేవస్థానంలో దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టారు. గురువారం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో మనోజ్ ఆధ్వర్యాన క్షేత్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలు, మండపాలతోపాటు దుకాణాలు, వీధుల్లో ఫాగింగ్ చేయించారు.

బుక్కాపురం(మహానంది): సమాజ వికాసమే ఎన్ఎస్ఎస్ ధ్యేయమని రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ గడ్డం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుక్కాపురంలో గురువారం సర్పంచి కందుల వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నాగేంద్రనాయక్ ఆధ్వర్యంలో నంద్యాల రామకృష్ణా విద్యాసంస్థలకు చెందిన 50మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో 7 రోజులపాటు పలుర కాల సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

బండిఆత్మకూరు: ఎరువుల దుకాణాల్లో అనుమతులు లేని, కాలంచెల్లిన ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏవో పవన్‌కుమార్ హెచ్చరించారు. బండిఆత్మకూరు, సంతజూటూరు గ్రామాల్లో ఉన్న గ్రోమోర్, తిరుమల ఆగ్రో ఏజెన్సీ, ఓంకారేశ్వర ఎరువుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు.

నంద్యాల పట్టణం: పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాసియ విద్యాలయ బుడగ జంగాల వసతి గృహానికి ప్రభుత్వ స్థలం లేదా భవనం కేటాయించాలని బేడ బుడగ జంగం రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు మనోహర్, జిల్లా అధ్యక్షుడు జమ్మన్నలు కోరారు. కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు.

నంద్యాల పట్టణం: నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డా.ఎన్.శశికళ తెలిపారు.

నంద్యాల పురపాలకం: పట్టణంలో కొన్నేళ్లుగా చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తేదారులు పురపాలక కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సుమారు రూ.35 కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందని గుత్తేదారులు వాపోయారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యంలోని ఎంపీపీ ప్రధాన పాఠశాలకు సీసీ కెమెరాలను విరాళంగా అందించినట్లు ఎంఈవోలు కోటయ్య, సుబ్రహ్మణ్యం తెలిపారు. నంద్యాలకు చెందిన శ్యామల మల్టీ స్పెషాలిటీ వైద్యశాల వైద్యులు సంజీవ్, శ్యామల దంపతులు పాల్గొని ఆరు సీసీ కెమెరాలు అందజేశారు.

నంద్యాల వ్యవసాయం: ఎరువుల దుకాణాల్లో యూరియా నిల్వ వివరాలను ప్రదర్శనగా ఉంచాలని తహసీల్దారు శ్రీనివాసులు, వ్యవసాయాధికారి ప్రసాదరావు ఆదేశించారు. నంద్యాల పట్టణంలో పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు.

సర్వజన ఆసుపత్రిలో అన్నదానం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : మాజీ ఎంపీ నేత భూమా నాగిరెడ్డి జయంతి సందర్భంగా సర్వజన ఆసుపత్రిలో గురువారం అన్నదానం చేపట్టారు. భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పాల్గొని భోజనం వడ్డించారు. సాయిబాబానగర్ నుంచి గాంధీచౌక్ వరకు రహదారి విస్తరణ

భోజనం వడ్డిస్తున్న భూమా విఖ్యాత్‌రెడ్డి

పనులు భూమా నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టినట్లు, ఆ దారికి భూమానాగిరెడ్డి అని నామకరణం చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.

జైన్ పరిశ్రమకు నీరు, విద్యుత్తు సరఫరాకు కసరత్తు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: జైన్ ఇరిగేషన్ సంస్థకు నీరు, విద్యుత్తు అందించేందుకు వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతితో వివిధ శాఖల అధికార బృందం గురువారం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని, జైన్‌కు సమీపాన ఉన్న కర్నూలు-కడప కాల్వను సందర్శించింది. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు వెళ్తున్న పైపులైన్ ద్వారా నీరు ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులు ప్రతిపాదన చేశారు. దీనిపై చర్చించారు.

ఆదర్శవంతమైన సమాజంలో భాగస్వామ్యం కావాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప పేర్కొన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ-సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, మేధా ప్రతిభా పోటీలు రామకృష్ణ పీజీ కళాశాలలో గురువారం నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు బహుకరించారు. రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, సెట్కూరు సీఈవో డా.వేణుగోపాల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి, క్రీడా అభివృద్ధి అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రి, మంత్రి రాజీనామా చేయాలి'

జూపాడుబంగ్లా(నందికొట్కూరు), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి రామనాయుడు రాజీనామా చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సమీపాన వైకాపా పాలనలో చేపట్టి నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని గురువారం సీపీఐ బృందం సందర్శించింది. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటనలకు చంద్రబాబునాయుడు, రామనాయుడు స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా, తాలుకా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నంద్యాలను అత్యున్నత స్థానంలో నిలబెట్టాలి

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న పురపాలక అధికారులు

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. కార్యాలయంలో గురువారం ఆయన గోడపత్రికలు ఆవిష్కరించి, మాట్లాడుతూ.. నంద్యాల పట్టణాన్ని అత్యున్నత స్థానంలో నిలబెట్టేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అధికారులు మురళీధర్, లక్ష్మీనారాయణశర్మ, మెప్మా సీఎంఎం విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

బయో వ్యర్థాలను వేరు చేయాలి

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: బయో వ్యర్థాలను వేరు చేయాలని కమిషనర్ బండి శేషన్న సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను గురువారం ఆయన పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఆసుపత్రి సిబ్బంది భాగస్వాములు కావాలన్నారు. అన్న క్యాంటీన్‌లో ఆహార శుభ్రత, నాణ్యతపై ఆరా తీశారు. బాలాజీ కాంప్లెక్స్, చెరువుకట్ట తదితర ప్రాంత్రాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ

మిడుతూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 2.0 అనే కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్ద పీట వేసినట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండల కేంద్రం మిడుతూరులో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల

సీసీ రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

నిర్మాణానికి ఎమ్మెల్యే గురువారం భూమిపూజ చేశారు. అనంతరం వెల్‌నెస్ కేంద్రాన్ని పరిశీలించారు. నూతన భవనాన్ని మంజూరు చేయించాలని వైద్య సిబ్బంది, గ్రామస్థులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు కాతా రమేష్‌రెడ్డి, నాయకులు కాతా రామచంద్రారెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

ఆత్మకూరు, మహానంది, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరంలాంటిదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు తెదేపా కార్యాలయంలో నియోజకవర్గంలోని 79 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల విలువగల చెక్కులు గురువారం పంపిణీ చేశారు. అనంతరం మహానంది మండలంలోని గాజులపల్లె, మసీదుపురం, గాజులపల్లె ఆర్.ఎస్. గ్రామాల్లోని ఏడుగురు వైద్యం పొందిన లబ్ధిదారుల ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కింద రూ. 7,37,056 విలువ చేసే చెక్కులను ఆత్మకూరులోని తెదేపా కార్యాలయంలో అందజేశారు. సర్పంచి అస్లాంబాషా, మండల తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులు పాశం శ్రీనివాసులు, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

మౌలిక వసతులు కల్పించండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల శివారులోని వైఎస్సార్‌నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని వైఎస్సార్‌నగర్‌లో నూతన శాఖను గురువారం ప్రారంభించి, మాట్లాడుతూ.. వైఎస్సార్‌నగర్ రెండవ ట్యాంకు ప్రాంతంలో మట్టి రోడ్డు గుంతలమయంగా మారి నీరు నిలుస్తోందన్నారు. అధికారులు చర్యలు చేపట్టి రోడ్లు, కాల్వలు నిర్మించాలని కోరారు. నూతన శాఖ అధ్యక్షురాలిగా ఈశ్వరమ్మ, కార్యదర్శిగా శివరాజు, సహాయ కార్యదర్శులుగా జగదీష్, విజయకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించి, 12వ వేతన సవరణ సంఘం పునరుద్ధరించి మధ్యంతర భృతి ప్రకటించాలని ఎస్టీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జవహర్ నాయక్ అన్నారు. స్థానిక

మాట్లాడుతున్న జవహర్ నాయక్

కార్యాలయంలో గురువారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు నగదు రూపేనా చెల్లించాల్సిన డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గోర్ల సుధాకర్, ఉపాధ్యక్షుడు ఉపేంద్ర, కార్యదర్శి మాతృనాయక్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి విజయ్ తలకు ఇనుప చువ్వ గుచ్చుకొని తీవ్ర గాయం కావడాన్ని రాష్ట్ర షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ సభ్యుడు పి.వెంకటప్ప పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, జిల్లా అధ్యక్షుడు నాగసరి సుంకన్న, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళలు.. జీవితాల్లో వెలుగులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పొదుపు సంఘాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. ఇంటి వద్దే జీవనోపాధి మార్గాలు సృష్టించుకుని కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. తమకిష్టమైన వ్యాపారాలు చేస్తూ.. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. స్వయం ఉపాధితో ఎదుగుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఫినాయిల్ తయారీతో ఆర్థిక అండ

ఆత్మకూరు తోటగేరికి చెందిన వివేకానంద, అమ్మ పొదుపులక్ష్మి సంఘాలకు చెందిన రాజమ్మ, స్వప్న, మహేశ్వరి, కల్యాణి ఇంటి వద్ద ఫినాయిల్ వ్యాపారం చేస్తున్నారు. ఈ నలుగురు మహిళలు పొలం పనులు, కూలీ పనులతోపాటు ఇంటి వద్ద ఫినాయిల్ తయారు చేస్తున్నారు. వ్యాపారం ప్రారంభంలో ఒక్కొక్క సంఘం రూ. పది వేలు రుణం తీసుకోగా ప్రస్తుతం రూ.10 లక్షలు రుణం తీసుకున్నారు. మెప్మా ఆధ్వర్యంలో సిండికేట్ బ్యాంకు ఉచిత శిక్షణలో ఫినాయిల్ తయారీ నేర్చుకున్నారు. కర్నూలు నుంచి ముడిసరకు కొనుగోలు చేస్తున్నారు. ఫినాయిల్ తయారు చేసి, చుట్టుపక్కల ఇళ్లకు, శుభకార్యాలకు విక్రయిస్తున్నారు. లీటరు ధర రూ.30గా నిర్ణయించారు.

ఫినాయిల్ తయారీలో మహిళలు

☛ స్వయం ఉపాధితో రాణిస్తున్న అతివలు

గేదెల నుంచి డెయిరీ దాకా..

ఈ చిత్రంలో పాలు సేకరిస్తున్న మహిళ పిన్నాపురం గ్రామానికి చెందిన విజయలక్ష్మి. పొదుపు లక్ష్మి సభ్యురాలిగా ప్రారంభంలో రూ.10 వేలు బ్యాంకు లింకేజీ రుణం తీసుకుని రెండు గేదెలు కొనుగోలు చేసి చుట్టుపక్కల ఇళ్లకు పాల విక్రయం ప్రారంభించింది. పశువుల పెంపకంతో వచ్చే ఆదాయాన్ని సక్రమంగా వినియోగించుకుని ఒక గేదె నుంచి అయిదు గేదెలు కొనుగోలు చేసింది. గేదెల సంఖ్య పెరగటంతో పాల ఉత్పత్తి రెట్టింపైంది. పాలను ఇతరులకు విక్రయించకుండా ఇంట్లోనే పాల డెయిరీ ఏర్పాటు చేసుకుని చుట్టుపక్కల పాడి పెంపకందారుల నుంచి పాలు కొనుగోలు చేస్తుంది. డెయిరీలో ఉదయం, సాయంత్రం వేళల్లో పాలు సేకరించటం ద్వారా నెలకు రూ.12వేల వరకు ఆదాయం సమకూరుతుందని వివరిస్తోంది. కుమారుడి ఉన్నత చదువులతో పాటు కుటుంబానికి ఆసరాగా నిలుస్తుంది విజయలక్ష్మి.

పాలు సేకరిస్తున్న విజయలక్ష్మి

కేసీ కాల్వలో వృద్ధురాలి మృతదేహం లభ్యం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పాములపాడు మండలంలోని రుద్రవరం గ్రామ సమీపంలో కేసీ కాల్వలో గురువారం ఓ వృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. ఆత్మకూరు మండలంలోని కరివేనకు చెందిన నిరంజనమ్మ(70) కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేది. ఈనెల 6న ఆస్పత్రికి వెళ్తానని చెప్పి వెళ్లి, నొప్పులు భరించలేక జీవితంపై విరక్తితో జూపాడుబంగ్లా సమీపంలోని కేసీ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. రుద్రవరం సమీపంలో గురువారం మృతదేహం లభ్యమైంది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపాలు వివరించారు.

ముమ్మరంగా గాలింపు చర్యలు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పాములపాడు మండలంలోని కోల్స్ ఆనందాపురం గ్రామ సమీపంలో కేసీ కాల్వలో వంశీ అనే యువకుడు మంగళవారం రాత్రి దూకాడు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో గురువారం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి.

పాణ్యం, పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: గడివేములలో అదృశ్యమై హత్యకు గురైనట్లు అనుమానిస్తున్న యువకుడి మృతదేహం కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. వినోద్‌కుమార్ ఆగస్టు 31న అదృశ్యమయ్యారు. ఒక మహిళతో పాటు ముగ్గురు యువకులతో సన్నిహితంగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్లు నిర్ధారించినట్లు తెలిసింది. దీంతో గాలేరు నగరిలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు.

ఇరువురికి రిమాండు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: వెలుగోడు మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, శ్రీనును గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. చిన్నదేవళాపురానికి చెందిన రామసుబ్బయ్య, ఖాజా హుసేన్‌కు చెందిన ట్రాక్టర్ల బ్యాటరీలను ఇటీవల చోరీ చేసినట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై వివరించారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఘనంగా భూమా నాగిరెడ్డి జయంతి

ఆళ్లగడ్డ, దొర్నిపాడు, చాగలమర్రి, న్యూస్‌టుడే: నంద్యాల మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి జయంతిని అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని శోభా ఘాట్ వద్ద ఆయన సమాధి వద్ద ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్‌నాయుడు, భూమా విఖ్యాత్‌రెడ్డి భూమా చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దసంఖ్యలో అభిమానులు తరలివచ్చి భూమా నాగిరెడ్డికి నివాళి అర్పించారు. సంబరాలు చేసుకున్నారు.

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్‌నాయుడు, భూమా విఖ్యాత్

ఆళ్లగడ్డ అభివృద్ధే ధ్యేయం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు. గురువారం ఆమె నాయీ బ్రాహ్మణ కాలనీ, ఎల్ఐసీ కాంపౌండ్‌లో పర్యటించారు. రూ.33 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. మరో రూ.30 లక్షల విలువైన రహదారులకు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ శివారు కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి.కిశోర్, కౌన్సిలర్ హుస్సేన్‌బాషా, శంకర్, హకీం, షరీఫ్ పాల్గొన్నారు.

శత శాతం ఫలితాల సాధనకు కృషి

ఉపాధ్యాయులతో ఎంపీ బైరెడ్డి శబరి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో పాటు మార్చిలో జరిగే పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో నూరుశాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గొరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న ఎంజేపీ గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థుల స్థితిగతులపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులతో జాగ్రత్తగా మలచుకోవాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని జలదుర్గం సబ్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపురం 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చిన్న యేసుకుమార్ తెలిపారు. మాధవరం, రామకృష్ణాపురం, గార్లదిన్నె గ్రామాల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

రంగాపురంలో కందుల కొనుగోలు కేంద్రం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఏవో అధికారి విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 24 వేల ఎకరాల్లో కంది పంట సాగైందన్నారు. ఒక క్వింటా కందికి మద్దతు ధర రూ.8 వేలుగా ప్రభుత్వం ధర ప్రకటించిందని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల నుంచి బనగానపల్లెకు వెళ్లే దారిపై మురుగు పారుతోంది. - నాగేశ్వరరావు, స్థానికుడు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

చాకరాజువేముల (దొర్నిపాడు), న్యూస్‌టుడే: ?: చాకరాజువేముల గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాల్వలో చెత్త చేరి అధ్వానంగా మారింది. - బాషా, చాకరాజువేముల. ✓: సిబ్బందితో చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. -నాగార్జున, పంచాయతీ కార్యదర్శి, చాకరాజువేముల.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: శెట్టివీడు గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. గ్రామంలో కాల్వలు లేకపోవడంతో రహదారిపైనే మురుగు నీరు ప్రవహిస్తోంది. - రాజు, శెట్టివీడు. ✓: పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడతాం. - ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలో శిరివెళ్ల- రుద్రవరం గ్రామాల రహదారి దెబ్బతింది. - రామయ్య. ✓: నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. - సాంబన్న, సర్పంచి, శిరివెళ్ల.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: నంద్యాల క్రాస్ రోడ్డు పక్కన ఉన్న పెద్దకాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. - మధు, బేతంచెర్ల. ✓: కార్మికులతో కాల్వలో వ్యర్థాలు తొలగిస్తాం. - మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: బలపాలపల్లె గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డును తవ్వడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. -కాలనీవాసులు, బేతంచెర్ల. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -మధుకుమార్, మున్సిపల్ ఏఈ

సౌకర్యాల కల్పనకు రూ.69 కోట్లతో ప్రతిపాదనలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలో మౌలిక సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం 15వ సచివాలయం పరిధి, ఆర్టీసీ కాలనీలో 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ వీధుల్లో కమిషనర్‌తో పాటు పారిశుద్ధ్య విభాగాల సిబ్బందితో పర్యటించారు. వీధుల్లో సందర్శిస్తూ పరిసరాలను పరిశీలిస్తూ పలు సమస్యలపై ఆయన ఆరా తీశారు. ఇళ్ల పక్కన ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు పెరగడంతో స్థలాల యజమానులకు తెలియజేసి పరిశుభ్రం చేయించాలని సిబ్బందికి ఆదేశించారు.

కాలనీలో సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్ ప్రసాద్‌గౌడ్

?: ఆర్టీసీ కాలనీలో ప్రధాన రహదారితో పాటు బైపాస్‌ను కలిసే రహదారి అధ్వానంగా ఉంది. బాగుచేయాలి. - నాగలక్ష్మి, గృహిణి.

?: ఆర్టీసీ కాలనీలో మురుగు కాల్వలు, రోడ్లు దెబ్బతిన్నాయి. మరమ్మతులు చేపట్టాలి. - హరిప్రియ, స్థానికురాలు.

?: 15వ సచివాలయం పరిధిలో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. -చిన్న ముండ (విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి), మధుసూదనరెడ్డి, కాలనీవాసి.

?: కాలనీలో ఇళ్లకు సమీపంలోని ఖాళీ స్థలంలో వ్యర్థాలు వేస్తున్నారు. పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. - లక్ష్మిరెడ్డి, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి.

?: వీధుల్లో సీసీ రహదారులు, సీసీ కాల్వల నిర్మాణాలు పూర్తికావడం లేదు. - లక్ష్మయ్య, ఆర్టీసీ కాలనీ వాసి.

?: చెత్త సేకరణకు చెత్త బండి రావడం లేదు. ఇంటి వద్ద చెత్త పోగవుతుండటంతో ఎక్కడ వేయాలో దిక్కుతోచని పరిస్థితి. - ఎస్.గాయత్రి, లక్ష్మీదేవి.

?: ప్రధాన రహదారుల ఇరువైపులా ముళ్లకంపలు పెరిగి రహదారులపైకి వస్తున్నాయి. విషపురుగులు సంచరించే ప్రమాదం ఉంది. - నాగేంద్ర, కాలనీవాసి.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు -ప్రసాద్‌గౌడ్, కమిషనర్

ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నాం. పట్టణంలో కనీస సౌకర్యాల కల్పన కోసం రూ.69 కోట్లకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే పట్టణంలోని కాలనీలతో పాటు ఆర్టీసీ కాలనీలోని వీధుల్లోనూ సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, తాగునీటి పైపులు నిర్మాణాలు చేపడతాం. వీధుల్లో వెలగని వీధి దీపాలను తొలగించి వాటి స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేస్తాం. కంబాలపాడు రహదారి నుంచి కాలనీలోకి వచ్చే ప్రధాన రహదారితో పాటు బైపాస్‌ను కలిసే మరో రహదారిని బాగు చేయిస్తాం. చెత్తాచెదారం తొలగించేలా సిబ్బందిని ఆదేశిస్తాం.

క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తు

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: యువత దేశానికి బలమని జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్ అన్నారు. ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని గురువారం పట్టణంలోని వైపీపీఎం జూనియర్ కళాశాలలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. యువత క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శి ఎ.గోపాల్‌రెడ్డి, న్యాయవాదులు తాజ్, షామీనా బేగం, సుబ్బయ్య పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

బేతంచెర్ల, న్యూస్‌టుడే: తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పాటును అందించడం అభినందనీయమని పాఠశాల అధ్యక్షుడు ఈవీ మారుతీకృష్ణ, మల్లికేశ్వరుడు పేర్కొన్నారు. బేతంచెర్ల పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు సుజిత్‌కుమార్, సునీల్‌కుమార్, ఉపేంద్ర, మహేష్‌బాబు, వెంకటేశ్ తదితరులు పాఠశాలకు 16 బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంగ గోపాల్, మండ్ల మదుమోహన్‌రెడ్డి, సురేష్, ప్రధానోపాధ్యాయుడు ప్రతాపలింగారెడ్డి పాల్గొన్నారు.

వివేకానందుడి అడుగుజాడల్లో నడుద్దాం

విద్యార్థినికి పుస్తకం అందిస్తున్న నాగభూషణంరెడ్డి

డోన్, న్యూస్‌టుడే: విద్యార్థులు వివేకానంద స్ఫూర్తితో మంచిమార్గంలో వెళ్లాలని వివేకానంద సేవాసమితి అధ్యక్షులు నాగభూషణంరెడ్డి అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాలలో వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు వివేకానందుని చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జగన్‌మోహన్, కుళ్లాయప్ప, డా.సురేష్‌బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మురుగు.. రహదారిపై పరుగు

బనగానపల్లి మండలం చెర్లొకొత్తూరు గ్రామంలోని ప్రధాన రహదారిపై మురుగు నిత్యం ప్రవహిస్తోంది. గ్రామంలోని మురుగు నీటిని ఊరి బయటకు వదిలారు. అయితే మురుగు కాల్వ లేకపోవడంతో ఇలా ప్రధాన రహదారిపై పారుతుంది. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడటమే కాకుండా దారి దెబ్బతింటోంది. పంచాయతీ సిబ్బందికి విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. –న్యూస్‌టుడే, చెర్లొకొత్తూరు(బనగానపల్లి గ్రామీణం),

శిథిల భవనం.. సేవలకు కష్టం

కొలిమిగుండ్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం శిథిలావస్థకు చేరింది. 1988లో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం రైతులకు ఏమాత్రం ఉపయోగపడటంలేదు. కొత్తగా ఎన్నికైన ఛైర్మన్, సభ్యులకు కూర్చోవడానికి స్థలమూ లేదు. పెట్నికోట, నాయునిపల్లె, బెలుం, మీర్జాపురం, ఇటిక్యాల, కనకాద్రిపల్లె, కొలిమిగుండ్ల తదితర గ్రామాలకు చెందిన అన్నదాతలకు ఉపయోగకరంగా ఈ భవనం నిర్మించారు. కొత్త కార్యాలయాన్ని నిర్మించాలని కర్షకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొలిమిగుండ్ల

కాలువ అధ్వానం.. కర్షకుల కలవరం

కోవెలకుంట్లలోని గుంజలపాడు రోడ్డులో సాయిబాబా ఆలయం సమీపంలో ఉన్న ఎస్సార్బీసీ 14వ ఎడమ కాలువ మురుగు కాలువను తలపిస్తోంది. పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి అధ్వానంగా మారింది. ఫలితంగా నీటి ప్రవాహానికి అడ్డుగా మారింది. ఇరిగేషన్ శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

ప్రమాదాల నివారణకు మార్గం

డోన్ పట్టణ శివారులోని జాతీయ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు అతి వేగంతో వెళ్తుంటాయి. బైపాస్ దారి లేకపోవడంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కేజీబీవీ, ఆదర్శ పాఠశాలకు వెళ్లేందుకు హైవేపై అపసవ్య దిశలో వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లోనే పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు హైవే పక్కనే పట్టణంలో నుంచి సాయిబాబా గుడి సమీపం నుంచి నేరుగా వెళ్లేలా రూ.3 లక్షల వరకు ఖర్చు చేసి మట్టి రహదారిని వేయించారు డోన్ డీఎస్పీ శ్రీనివాసులు. – న్యూస్‌టుడే, డోన్

కమనీయంగా సీతారాముల కల్యాణం

అమ్మవారికి హారతులిస్తున్న మహిళలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని తెదేపా కార్యాలయం ఆవరణలో హనుమాన్ సుందరకాండ పారాయణం కార్యక్రమం ముగింపు రోజైన గురువారం సీతారాముల కల్యాణోత్సవాన్ని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై క్రతువును వీక్షించారు. అంతకుముందు ఉత్సవమూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భాగంగా స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గోదాదేవి అమ్మవారికి మహిళలు ప్రత్యేకంగా హారతులు ఇచ్చారు. ధనుర్మాస పూజల్లో భాగంగా గురువారం అమ్మవారికి అలంకరించి పూజలు చేశారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉత్సవం జరిపిస్తున్న ఎమ్మెల్యే కోట్ల దంపతులు

వీరారెడ్డిపల్లెలో వైద్య శిబిరం

మహిళలకు కరపత్రాలను అందజేస్తున్న వైద్యాధికారులు

వీరారెడ్డిపల్లె(శిరివెళ్ల), న్యూస్‌టుడే: గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన మహిళలందరూ తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఎన్‌సీడీసీడీ, ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డా.కాంతారావునాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వీరారెడ్డిపల్లెలో శిరివెళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు ముఖేశ్‌కుమార్, ఆంజనేయులు నాయక్ బృందం ప్రత్యేక వైద్యశిబిరం గురువారం ఏర్పాటు చేశారు. వైద్యశిబిరానికి హాజరైన మహిళలందరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు.

క్రీడల అభివృద్ధికి సహకారం

బనగానపల్లి, న్యూస్‌టుడే: క్రీడల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. బనగానపల్లి డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయుల నూతన క్యాలెండర్‌ను ఆమె గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఆసక్తి ఉన్న విద్యార్థులను గమనించి వారికి ఇష్టమైన క్రీడల్లో శిక్షణ ఇవ్వాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కరరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చేయడం నేరమని, ఎవరైనా అలాంటి వివాహాలు చేస్తే శిక్షార్హులని ఎంపీడీవో వరప్రసాదరావు అన్నారు. కోవెలకుంట్లలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ జిల్లా సమన్వయకర్త సుదర్శన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, న్యాయవాది రాజశేఖర్ పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయండి

డోన్, న్యూస్‌టుడే: వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును కర్నూలులో ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నారని వేలాదిగా కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు పనులు లేక కుటుంబాలను పోషించుకోవటం కష్టతరమైందన్నారు. వలసలను ఆపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, విజయుడు, నాగరాజు, రామ్మోహన్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాభివృద్ధి

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో నాగరాజు పేర్కొన్నారు. స్థానిక పొదుపు భవనంలో గురువారం నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులకు ఈ-గవర్నెన్స్ అప్లికేషన్స్‌పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో తిరుమలేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

శిక్షణకు హాజరైన పంచాయతీ కార్యదర్శులు

ప్రవాసి.. పరోపకారి

■ నేడు ప్రవాస భారతీయ దివస్

వారు ఎంతో కష్టపడి చదువుకొని ఉన్నత ఉద్యోగం కోసం మాతృభూమికి దూరంగా విదేశాల్లో స్థిరపడ్డారు. అయినా పుట్టిన గ్రామంపై మమకారంతో పలు రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. శుక్రవారం (జనవరి 9న) ప్రవాస భారతీయ దివస్ సందర్భంగా పలువురి దాతృత్వంపై ప్రత్యేక కథనాలు.

అనాథల జీవితాల్లో వెలుగులు నింపుతూ..

కోవెలకుంట్లకు చెందిన ఫాదర్ చుక్క ప్రకాష్ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఆయన చిన్నతనంలో ఎన్నో కష్టాలు పడి చక్కగా చదువుకొని క్రైస్తవ మతగురువుగా మారి స్పెయిన్ దేశంలోని బార్సిలోనియా ప్రాంతంలో చర్చి ఫాదర్‌గా సేవలందిస్తున్నారు. సొంతూరుకు సహాయ సహకారాలు అందించాలనుకొని స్పెయిన్ దేశీయుల సహకారంతో 2002లో స్థానికంగా హరిబాల ట్రస్టును ఏర్పాటు చేశారు. మొదట్లో పేద కుటుంబాల పిల్లలను గుర్తించి వారిని బడికి పంపి ఫీజులు చెల్లిస్తూ, విద్యా సామగ్రి అందించారు. మరింత సేవలను విస్తృతం చేస్తూ తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి వారిని ఆదరించి ప్రత్యేకంగా వసతి కల్పించారు. ఇలా 50మందితో ప్రారంభమై.. ప్రస్తుతం మొత్తం 230మంది పేద పిల్లలను చదివిస్తున్నారు. వీరిలో 20మంది తల్లిదండ్రులు లేని పిల్లలను దత్తత తీసుకొని కోవెలకుంట్లలోని ట్రస్టు భవనంలో వసతి కల్పించి అన్నీ తామై సంరక్షిస్తూ చదివిస్తున్నారు. ట్రస్టు సహకారంతో ఎంతోమంది డిగ్రీ, పీజీ వంటి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

విద్యార్థులతో ఫాదర్ చుక్క ప్రకాష్

చదువులమ్మ గుడికి చేయూత

బనగానపల్లి పట్టణానికి చెందిన డా.గాధంశెట్టి రామకృష్ణయ్య అమెరికాలోని ఫ్లోరిడాలో వైద్యుడిగా స్థిర పడి సొంత ప్రాంతానికి పలు సేవలు అందిస్తున్నారు. యాగంటిపల్లి, ఇల్లూరుకొత్తపేట, బనగానపల్లి కొండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వర్చువల్ తరగతుల నిర్వహణకు ఒక్కో పాఠశాలకు రూ.లక్ష విరాళం అందించారు. ఇటీవల కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.7 లక్షలు విరాళం అందించి భోజనశాలను నిర్మించారు. ఇవే కాకుండా పలు సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రశంసలు పొందుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

సంక్షిప్త సమాచారం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు ఎస్సై మల్లికార్జున పేర్కొన్నారు. ప్యాపిలి ఎస్సైగా ఉన్న మధుసూదన్ ఇక్కడి వచ్చి నూతన ఎస్సైగా గురువారం బాధ్యతలు చేపట్టారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో నరసింహులు తెలిపారు. ఎన్నికలు, ఓటర్ల జాబితాలపై సమావేశం ఉంటుందన్నారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆటోనగర్ కాలనీలోని 28వ వార్డులో తాగునీటి కుళాయిల్లో కలుషిత నీరు వస్తోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కార్యాలయంలోని ఏఈ సురేష్‌ను వారు కలిసి విన్నవించారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకులో గురువారం ట్రాక్టరు ఢీకొన్న ఘటనలో పుల్లయ్య అనే వ్యక్తి గాయపడ్డారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కోవెలకుంట్ల మండల శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లు ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎంఈవో వెంకటసుబ్బయ్య, కృష్ణవేణి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం 2026 కాలమానిని ఏవో సుమతి అవిష్కరించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండల విద్యుత్తు ఏఈగా వెంకటకృష్ణయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఏపీ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు ఆళ్లగడ్డలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదుల రక్షణ బిల్లు, జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ ఇవ్వాలని తమ డిమాండ్లపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.

శిరివెళ్ల, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: శిరివెళ్ల, కోవెలకుంట్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనదారులు, ట్రాక్టర్ల డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని సీఐ రమేష్‌బాబు చెప్పారు. ప్రధాన కూడళ్లలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

శిరివెళ్లలో పోలీసు వాహనంపై రాళ్లదాడి

ఈనాడు, కర్నూలు: శిరివెళ్ల పోలీసులు ఓ కేసు విషయంలో ప్రేమ జంటకు సంబంధించిన ఓ అమ్మాయిని నంద్యాలకు కారులో తరలిస్తున్న క్రమంలో రాళ్లదాడి ఘటన చోటుచేసుకోవడంతో పోలీసులే కంగుతినాల్సి వచ్చింది. స్థానికుల వివరాల ప్రకారం శిరివెళ్లకు చెందిన ఇద్దరు యువతీయువకుడు ప్రేమించుకున్నారు. వివాహానికి పెద్దలు అంగీకరించపోవడంతో రెండురోజుల క్రితం ఇంటి నుంచి పారిపోయారు. వారు శిరివెళ్ల పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆశ్రయించారు. పోలీసులు ఇరు కుటుంబాల వారిని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరిళ్లకు వారు వెళ్లేందుకు అంగీకరించకపోవడంతో వారం తర్వాత మరోమారు స్టేషన్‌కు రావాలని పోలీసులు యువతీయువకుడికి సూచించారు. యువతిని నంద్యాలలోని వన్‌స్టాప్ సెంటర్‌కు తరలించేందుకు వాహనంలో తీసుకెళ్తుండగా కొందరు రాళ్లతో దాడి చేయడంతో కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఓ ఏఆర్ కానిస్టేబుల్‌కు గాయాలుకాగా సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

వన్యజీవులను వేటాడితే కఠిన చర్యలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: అడవి జంతువులను వేటాడి చంపినా, విద్యుత్తు తీగల ఏర్పాటు చేసి చంపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. కొందరు వేటగాళ్లు అడవి పందులను వేటాడటానికి తీగలను ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరా చేశారు. గమనించని రహిమాన్‌పురం గ్రామానికి చెందిన బద్దెల పెద్దయ్య (48) ఈనెల 3న ప్రమాదవశాత్తు తీగలు తగిలి మృతి చెందాడు. మృతిపై కేసు విచారణలో బేతంచెర్లకు చెందిన తాలూరి లింగేశ్వరుడు, రామళ్లకోట సీరన్న, జింక రామాంజనేయులు, మండ్ల సంజన్నలు అడవి పందుల కోసం విద్యుత్తు తీగలు అమర్చారని వెల్లడైంది. గురువారం నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసును ఛేదించడానికి సహకరించిన సిబ్బంది సురేష్, గురుబాబు, దస్తగిరి, రాజునాయక్, బాలహుస్సేన్, సూర్యలను డీఎస్పీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

కోరుమానుపల్లెలో చిరుతపులి సంచారం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కోరుమానుపల్లె, ఉమ్మాయిపల్లె, అబ్దుల్లాపురం గ్రామస్థులను చిరుతపులి సంచారం కలవర పెడుతోంది. కోరుమానుపల్లె శివారు సిమెంట్ కర్మాగారానికి సమీపంలో బుధవారం రాత్రి కొండల్లో చిరుత కనిపించినట్లు కార్మికులు తెలిపారు. రహదారికి సమీపంలో చిరుతపులి వెళ్లినట్లు వారు తెలిపారు. రాత్రి వేళల్లో బయటకు వెళ్లవద్దని అటవీ శాఖ అధికారులు సూచించారు.

అదుపు తప్పిన ప్రైవేటు బస్సు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పరిధిలోని చింతకొమ్మదిన్నె వద్ద ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి రహదారి నుంచి పక్కకు దిగింది. హైదరాబాదు నుంచి తిరుపతికి వెళ్తుండగా రెడ్డి ట్రావెల్స్ బస్సు అతి వేగం కారణంగా అదుపు తప్పింది. రోడ్డు దిగి పక్కనున్న పొలాల సమీపంలో వెళ్లి ఆగింది. డ్రైవర్లు రాజు, మద్దిలేటి స్వల్పంగా గాయపడ్డారు. ప్రయాణికులు క్షేమంగా బయట పడ్డారు. గ్రామీణ సీఐ రమణ, ఎస్సై వరప్రసాదు, హైవే గస్తీ సిబ్బంది రవి అక్కడికి చేరుకుని డ్రైవర్లను ఆళ్లగడ్డ సీహెచ్‌సీకి తరలించారు.

పొలం దారి కుదింపుపై వాగ్వాదం

గోవిందపల్లె(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: పంట పొలాలకు వెళ్లేందుకు వీలుగా రస్తాలకు వెడల్పు పెంచాలని స్థానిక రైతులు గురువారం ఎస్ఏఈఎల్ సంస్థ ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. సంస్థ నుంచి కారులో వెళుతున్న ప్రతినిధులను నరేంద్ర చౌదరి, మాధవరెడ్డిని గోవిందపల్లె గ్రామానికి చెందిన రైతులు గడ్డం దస్తగిరిరెడ్డి, దక్షేశ్వరరెడ్డి, రామలక్ష్మిరెడ్డి, విష్ణుమహేశ్వరరెడ్డి, చామల వెంకటకొండారెడ్డి అడ్డుకున్నారు. తమ గ్రామం నుంచి మాయలూరు, రూపనగుడి, తుడుమలదిన్నె గ్రామాలకు వెళ్లే ప్రధాన పొలం రస్తాలకు 40 అడుగులు, ఉప రస్తాలకు 30 అడుగులు వెడల్పు ఇస్తామని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ సమక్షంలో నిర్వహించిన గ్రామ సభలో ఒప్పందం చేసుకొని.. ప్రస్తుతం 27 అడుగుల వెడల్పు ఇస్తామనటం ఎంత వరకు సమంజసమని ప్రతినిధులను రైతులు ప్రశ్నించారు. సమస్యను ఈ నెల 12వ తేదీ లోగా పరిష్కరించాలని, లేకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కంపెనీ ప్రతినిధులతో వాగ్వాదానికి దిగిన రైతులు

(c) eenadu

ఈనాడు పల్నాడు
శుక్రవారం జనవరి 9, 2026

అడగలేడని.. అడ్డుకోలేడని..

ఆలయ బ్యాంకు ఖాతాల నుంచి అక్రమంగా నగదు డ్రా

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, అమరావతి

పంచారామ క్షేత్రం అమరావతికి వివిధ రూపాల్లో వచ్చే ఆదాయాన్ని కొందరు అధికారులు స్వాహా చేస్తున్నారు. జమాఖర్చుల పేరిట ఆలయ బ్యాంకు ఖాతాల్లోని నిధుల్ని వాడేస్తున్నారు. ఇప్పుడు ఏకంగా ఆలయ ఖాతాల నుంచి అక్రమంగా నగదు డ్రా చేస్తున్నారనే ఆరోపణ గుప్పుమంటోంది. ధర్మకర్తల మండలి సమావేశంలో సభ్యులు ప్రశ్నిస్తే.. మీకు ఆ అధికారం లేదని దాటవేస్తున్నారు. కార్తిక మాసం సందర్భంగా ఆలయంలో వివిధ పనుల నిమిత్తం చేపట్టిన టెండర్లలో గోల్‌మాల్ జరిగినట్లు తెలిసింది. పాలు, పూలదండల సరఫరా, టెంట్లు, క్యూలైన్ల నిర్వహణ, లైటింగ్ వంటి టెండర్లలో అవకతవకలు చోటు చేసుకున్నాయి. టెండరు ఇచ్చిన దానికంటే అదనంగా నిధులు డ్రా చేశారు. క్యూలైన్ల నిర్వహణకు సంబంధించి రూ. 60 వేలకు టెండరు దాఖలు కాగా.. గుత్తేదారు ఖాతాకు ఆలయ సొమ్మును రూ. 5,13,335 బదిలీ చేశారు. ఇలా వివిధ పనులకు సంబంధించి రూ. 10 లక్షల వరకు పక్కదారి పట్టించినట్లు ఆలయ ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. లడ్డూ తయారీలోనూ అక్రమం వెలుగు చూసింది. లడ్డూ పరిమాణం కూడా తగ్గింది. ● ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా.. రికార్డులో నమోదు చేయకుండా ఆలయంలో ప్రైవేటు హుండీలు ఏర్పాటు చేసి.. వాటిలోని నగదు కాజేస్తున్నారని తెలుస్తోంది.

అమరేశ్వరాలయం

పాలనలో మూడో వ్యక్తి ప్రమేయం: వైకాపా హయాంలో ఆలయంలో పనిచేసిన ఓ సీనియర్ అసిస్టెంట్ ప్రస్తుతం ఆలయ వ్యవహారాలను చక్కబెడుతున్నారు. విజయవాడకు చెందిన ఆయన వద్దే అధికారులు ఆలయ రికార్డులు ఉంచి జమాఖర్చులు నమోదు చేయించి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. ఆలయంలో జరగాల్సిన పాలన వ్యవహారాల్ని విజయవాడ కేంద్రంగా ఆ ఉద్యోగి నిర్వహిస్తున్నారు. ఇందుకు ఆలయ అధికారికి చెందిన బంధువు సహకరిస్తున్నారని తెలుస్తోంది.

జగన్‌కు నదీగర్భం, ఒడ్డుకు తేడా తెలియదు

అమరావతి, న్యూస్‌టుడే: రెండో విడత భూసమీకరణకు రైతుల నుంచి వస్తున్న స్పందన చూసి వైకాపా అధినేత జగన్ నదీగర్భంలో రాజధాని నిర్మిస్తున్నారని అంటున్నారని, గతంలో మూడు ముక్కలాట ఆడిన ఆయనకు నదీగర్భానికి.. ఒడ్డుకు తేడా తెలియదని, ముందు అది తెలుసుకోవాలని మంత్రి నారాయణ హితవు పలికారు. గురువారం అమరావతి మండలం పెదమద్దూరులో జరిగిన సభలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని రైతుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామంలో 1018 ఎకరాలు పట్టాభూమి ఉండగా గంట వ్యవధిలోనే రైతులు 303 ఎకరాలు ఇచ్చారన్నారు. మార్చి నాటికి ప్రభుత్వ అధికారులకు సంబంధించిన 4026 ఇళ్లను పూర్తి చేసి అప్పగిస్తామన్నారు. అమరావతి నిర్మాణం ఎంతో వేగవంతంగా జరుగుతోందని వివరించారు.

మంత్రి నారాయణకు అంగీకార పత్రాలు అందజేస్తున్న రైతులు

ఈ-పంట నమోదు ఇక పక్కా!

రైతుల సమ్మతితో పారదర్శకంగా ప్రక్రియ

రైతుల సమక్షంలో వారి సమ్మతితోనే రబీలో ఈ-పంట నమోదు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ-పంట యాప్‌ను అన్నదాతలకు ప్రయోజనకరంగా ఉండేలా నవీకరించింది. గతంలో ఈ-పంట నమోదు పక్కాగా జరిగేది కాదు. లక్ష్యం ఎక్కువ ఉంటే రైతు సేవా కేంద్రాల్లో కూర్చొనే సాగు వివరాల్ని సిబ్బంది నమోదు చేసేవారు. ఫలితంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఉండేది.

నరసరావుపేట, న్యూస్‌టుడే

రైతు చరవాణికి ఏ రోజు సాగు వివరాలు నమోదు చేస్తారనే సందేశాన్ని పంపిస్తున్నారు. నమోదుకు నిర్దేశించిన రోజు మరో సందేశం వెళ్తుంది. ఈ-పంట నమోదు పూర్తయ్యాక.. ప్రక్రియ పూర్తయ్యినట్టు ఎస్ఎంఎస్ వస్తుంది. ఈ-పంట వెబ్‌లింక్ లేదా క్యూఆర్ కోడ్‌తో వ్యవసాయ, ఉద్యాన శాఖల సిబ్బంది ఏ పంటలు సాగవుతున్నట్టు నమోదు చేశారో రైతులు సులువుగా తెలుసుకోవచ్చు.
● పంట ఉత్పత్తుల విక్రయంతో పాటు బీమా వర్తింపు, విపత్తులు, వర్షాలు, వరదల వేళ ఈ-పంట వివరాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. ● రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది పొలాలకు వెళ్లి ఈ-పంట నమోదు చేస్తున్నారు. వారు పొలాలకు రాని పరిస్థితి ఉంటే ఆర్ఎస్‌కేలో వివరాల్ని తెలియజేస్తే నేరుగా సిబ్బంది అన్నదాతల వద్దకు వచ్చేలా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ● జిల్లాలో రబీలో మొక్కజొన్న, వరి, శనగ, మినుము తదితర పంటలు సాగు చేస్తున్నారు. పంటల వివరాలు అన్నింటినీ ఈ-పంటలో నమోదుచేస్తే భరోసా ఉంటుంది. రైతులందరూ ఈ-పంటలో సాగు వివరాలు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు సూచించారు.

యాప్‌లో పంట వివరాలు నమోదు చేస్తున్న ఉద్యోగిని

- జిల్లాలో రబీలో సాధారణ సాగు విస్తీర్ణం : 55,310 హెక్టార్లు
- ఇప్పటివరకు సాగులోకి వచ్చింది : 40,656 హెక్టార్లు (73.5 శాతం)
- ఈ-పంట నమోదుకు గుర్తించిన ల్యాండ్ పార్శిళ్లు : 6,80,146
- ఇప్పటివరకు నమోదైన ల్యాండ్ పార్శిళ్లు : 10,547

కుస్తీలో మెరిసిన మల్లికార్జున

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆర్.శివ మల్లికార్జున ఈ నెల 3, 4, 5 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన అండర్-17 జాతీయ స్థాయి మట్టి కుస్తీ పోటీల్లో విజేతగా నిలిచి రజత పతకం సాధించాడు. మార్చిలో థాయ్‌లాండ్ దేశంలో జరిగే అంతర్జాతీయ మట్టి కుస్తీ పోటీలకు అర్హత సాధించాడు. విద్యార్థిని ప్రిన్సిపల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

రుచుల విందు... కళారూపాల పసందు

ఒడిశా హస్తకళ వస్తువుల వివరాలు తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు

ఈనాడు, అమరావతి: భిన్నత్వంలో ఏకత్వం మెరిసింది. వేదికగా నిలిచిన గుంటూరు మురిసింది. కశ్మీరు మొదలు కేరళ వరకు విభిన్న రుచుల సమ్మేళనం నోరూరిస్తోంది.. హస్తకళా సౌరభం గుబాళిస్తోంది.. గుంటూరు నగర శివారులో ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజారు- సరస్-2026 గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 18 వరకు కొనసాగుతుంది. తొలిరోజే వేలాదిగా వచ్చిన సందర్శకులతో కిటకిటలాడింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డ్వాక్రా, మెప్మా మహిళల చేతుల్లో రూపుదిద్దుకున్న ఉత్పత్తులు, వివిధ రకాల సామగ్రి, ఆయా ప్రాంతాల్లో బహుళ ప్రాచుర్యం పొందిన వంటకాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. సాయంత్రం వేళ వివిధ రాష్ట్రాల కళాకారుల సంప్రదాయ నృత్యాలు వైవిధ్య భారతాన్ని కళ్లకు కట్టినట్టు చూపించాయి. వందలాది దుకాణాలు.. ఎటు చూసినా జన సందోహంతో ప్రాంగణమంతా కళకళలాడుతోంది. వివిధ భాషల వారితో మాట్లాడుతూ. అక్కడ వారి ఆహారపు అలవాట్లు, సంస్కృతులను అడిగి తెలుసుకుంటున్నారు. నచ్చిన వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.

ఆకట్టుకుంటున్న సరస్

వెదురుతో చేసిన కళారూపం

● డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించారు. ప్రతి స్టాల్ వద్దకెళ్లి వారు తయారు చేసిన ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి విక్రయానికి అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహమేమిటో అడిగారు. మహిళలు సంతోషంగా ఇచ్చిన బహుమతులు స్వీకరించారు. స్టాళ్ల నిర్వాహకుల వినతి మేరకు వారితో ఫొటోలు దిగారు.

ఫుడ్ మేళాను తిలకిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు

ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా!

జన్మభూమి రుణం తీర్చుకుంటున్న ఎన్నారైలు

సత్తెనపల్లి, చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే

ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా.. నడియాడిన నేల.. ఓనమాలు దిద్దిన బడి.. జీవిత పాఠాలు నేర్పిన గ్రామాల్ని వారు మరువలేదు. వేల మైళ్ల దూరంలో ఉంటూ ఉద్యోగాలు చేస్తూనే కాస్తంత సమయం దొరికితే పల్లెలకు వచ్చేస్తున్నారు. ఊరికి ఉపకారులుగా విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల్ని ప్రజలకు చేరువ చేస్తున్నారు. పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎన్నారైల చొరవతో ఎన్నో గ్రామాల రూపురేఖలు మారాయి. ఒకరి నుంచి మరొకరు స్ఫూర్తి పొంది ప్రవాస భారతీయ కుటుంబాలు గ్రామాల్ని అభివృద్ధి చేస్తున్నాయి. నేడు ప్రవాస భారతీయ దినోత్సవం సందర్భంగా ఎన్నారైల సేవలను పరికిస్తే..

చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో ప్రవాస భారతీయ దంపతులు మొరసా సుబ్బారావు, సునీత తమ సొంత నిధులు రూ. 40 లక్షలు వెచ్చించి కల్యాణ మండపం నిర్మించారు. ఇక్కడ ఉచితంగా వివాహాలు, శుభకార్యాలు చేసుకోచ్చు. గ్రామంలో రూ. 10 లక్షలతో పోలేరమ్మతల్లి ఆలయం నిర్మించారు. ఇదే మండలంలోని గోపాలంవారిపాలెం, ఈవూరివారిపాలెం, దండమూడి, నాగభైరువారిపాలెం, గోరంట్ల వారిపాలెం గ్రామాల అభివృద్ధిలో ఎన్నారైలు భాగస్వాములు అయ్యారు.

ప్రవాసాంధ్రులు (ప్రభుత్వ లెక్కల ప్రకారం)	
పల్నాడు	4,054
బాపట్ల	5,248

లింగంగుంట్లలో ప్రవాస భారతీయ దంపతులు సుబ్బారావు, సునీత నిర్మించిన కల్యాణ మండపం

❖ సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఫణిదం, కండ్లగుంట, తురకపాలెం, మాదల, ఇనిమెట్ల గ్రామాల అభివృద్ధిలో ఎన్నారైలు కీలక భూమిక పోషించారు. పెదకూరపాడు, వినుకొండ, మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాల్లోని 150కి పైబడి గ్రామాలు ఎన్నారైల సహకారంతో అభివృద్ధి చెందాయి. ప్రధానంగా పాఠశాలలకు అదనపు తరగతి గదులు, డిజిటల్ విద్య, ఆరోగ్య కేంద్రాలు, సామాజిక భవనాలు, ఆర్వో ప్లాంట్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

మ్యాచింగ్ గ్రాంట్‌తో పనులు చేపడితే..

ఎన్నారైలు 50 శాతం నిధులు సమకూరిస్తే.. మరో 50 శాతం జిల్లా పరిషత్తు నిధులు జోడించి గతంలో జన్మభూమి కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆ కార్యక్రమాన్ని అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం ఎన్నారైలను పల్లెల అభివృద్ధిలో భాగస్వామ్యుల్ని చేసేందుకు జడ్పీ మ్యాచింగ్ గ్రాంట్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.

శ్రీవారికి తిరుప్పావడ సేవ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని వడ్డవల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం శ్రీవారికి తిరుప్పావడ సేవ కనులపండువగా జరిగింది. గోదాదేవి దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

శూన్య ఖాతాలు ఏం చేద్దాం?

భూ రికార్డుల దిద్దుబాటుకు రెవెన్యూ శాఖ కసరత్తు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని ఓ గ్రామంలో వెయ్యి ఎకరాలకు పైబడి భూమి ఉంటే రైతు ఖాతాలు 700 ఎకరాలకే ఉన్నాయి. మిగిలిన 300 ఎకరాలకు పైబడి భూమికి పట్టాదారులు ఎవరనే ప్రశ్న ఉదయించింది. అందులో ప్రభుత్వ భూములతోపాటు నిషేధిత భూములు ఉన్నాయి. పట్టా భూముల వరకు గుర్తించి.. వాటికి ఖాతాలు ఇవ్వాలని గతంలో పనిచేసిన ఉన్నతాధికారులు ఆదేశిస్తే క్షేత్రస్థాయి సిబ్బంది ఒకే రైతుకు నాలుగైదు ఖాతా నంబర్లు ఇచ్చారు. తీరా ఆ ఖాతాల్లో భూమి ఉందా అని చూస్తే సెంటు కూడా లేదు. ఇలాగే ఖాతా ఇవ్వకుండా శూన్య నంబరుపై భూముల వివరాలు నమోదుచేశారు. ఇలాంటి వాటిని ప్రస్తుతం నిశితంగా పరిశీలిస్తున్నారు.

రెవెన్యూ శాఖలో ఏళ్ల తరబడిగా పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో రికార్డుల నిర్వహణపరంగా ఉన్న లోటుపాట్లను సరిదిద్దుతోంది. ఖాతాలున్నా భూములు లేనివి.. భూములు ఉండి ఖాతాల సంఖ్యలు లేని వాటిని పరిశీలిస్తోంది. అధికారాల బదలాయింపులో భాగంగా తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలోనే ఖాతాల సమస్యలను పరిష్కరించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. తద్వారా పల్నాడు, బాపట్ల జిల్లాల్లో గ్రామాల వారీగా అలాంటి ఖాతాల వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారులు సేకరిస్తున్నారు. బినామీ ఖాతాలు తెరిచి ప్రభుత్వ భూములకు పాసు పుస్తకాలు సృష్టించి వాటిని బ్యాంకులు, సహకార సంఘాల్లో తనఖాపెట్టి రుణాలు తీసుకున్నవి కూడా తనిఖీలతో బహిర్గతమయ్యే అవకాశం ఉంది.

● పల్నాడు జిల్లాలో ఖాతా ఉండి భూమి లేనివి 175 గ్రామాల్లో 2879 ఎకరాలు.. భూమి ఉండి ఖాతా సరైన విధంగా లేనివి 174 ప్రైవేటు సర్వే నంబర్లు, మొత్తం 142.47 ఎకరాలు ఉన్నాయి.

వైద్య సేవలు భేష్

పెదకూరపాడు సీహెచ్‌సీకి ప్రత్యేక గుర్తింపు

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, పెదకూరపాడు

మెరుగైన వైద్య సేవలందించడంలో రాష్ట్రంలోని మొదటి పది సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మన జిల్లాకు చోటు లభించింది. పెదకూరపాడు సీహెచ్‌సీ జిల్లాలో మొదటిస్థానంలో నిలవడమే కాదు రాష్ట్రంలో గుర్తింపు పొందింది. ప్రభుత్వం నిర్వహించే ఐవీఆర్ సర్వే ద్వారా ప్రజలు వెల్లడించిన అభిప్రాయాల మేరకు వీటిని ప్రకటించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు వెళ్లేవారు ఓపీ రాయించుకునేటప్పుడు ఆన్‌లైన్లో ఫోన్ నంబర్లు నమోదు చేస్తారు. ఆ నంబర్ల ద్వారా వివరాలు సేకరించారు.

రోజువారీ ఓపీ: సుమారు 150 మంది
వైద్య సిబ్బంది: మొత్తం 46 మంది

ఒక గైనకాలజిస్టు, ఎన్‌సీడీ వైద్యుడు, ఇద్దరు క్యాజువాలిటీ డాక్టర్ల అవసరం ఉన్నా.. ఉన్న సిబ్బందే 24 గంటలూ వంతుల వారీ విధులు నిర్వర్తిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు.

నాలుగు అంశాల్లో సంతృప్తి.. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంపై నాలుగు అంశాల్లో రోగులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఐవీఆర్ సర్వేలో వెల్లడైంది. ఆసుపత్రి ఆవరణతో పాటు వార్డుల్లో శుభ్రత బాగుందని పది మందిలో ఏడుగురు చెప్పారు. చికిత్స అందివ్వడానికి లంచం అడుగుతున్నారా? అనే ప్రశ్నకు పదికి పది మంది లేదనే సమాధానం ఇచ్చారు. వైద్యుల చికిత్సపై ఎనిమిది మంది సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారా? అన్న ప్రశ్నకు అందరూ లేదనే సమాధానం ఇచ్చారు.

జేఎన్‌టీయూకు మంచి రోజులు

రూ.9.68 కోట్ల పనులకు ఈసీ ఆమోదం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే

నరసరావుపేట జేఎన్‌టీయూ కళాశాలలో వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో చేపట్టిన నిర్మాణాలు నత్తనడకన సాగడంతో పాటు నిధుల లేమితో పనులు నిలిచిపోయాయి. దీనిపై కళాశాల యంత్రాంగం చేసిన ప్రతిపాదనలపై విశ్వవిద్యాలయ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా నిర్మాణాల బాధ్యతల్ని ఏపీ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ(ఏపీఈడబ్ల్యూఐడీసీ)కు అప్పగించింది. కళాశాల అభివృద్ధికి సంబంధించి రూ. 9.68 కోట్ల మంజూరుకు ఈసీ నిర్ణయం తీసుకుంది.

అసంపూర్తిగా అకడమిక్ బ్లాక్

చేపట్టేవి ఇవే..

విశ్వవిద్యాలయం మంజూరు చేసిన నిధులతో కళాశాల ప్రాంగణంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనున్నారు. కళాశాల అకడమిక్ బ్లాక్ నుంచి వసతిగృహాలకు, అలాగే క్రీడా సముదాయం వరకు సీసీ రోడ్లతోపాటు డ్రెయిన్లు నిర్మిస్తారు. ఇందుకు రూ. 8.55 కోట్లు ఖర్చు చేయనున్నారు. బాలికల వసతి గృహాలకు ప్రహరీ నిర్మాణం చేపడతారు. ఇందుకు రూ. 1.13 కోట్లు కేటాయించారు. బాలికల భద్రతను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేశారు.

నిలిచిన పనులపై స్పష్టత

ఇప్పటికే నిలిచిన వసతిగృహాల నిర్మాణాలకు అదనపు నిధుల ప్రతిపాదన అంశంపై ప్రభుత్వ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులు పరిశీలన చేశారు. వసతి గృహాల నిర్మాణాలను ఆరు నెలల్లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నివేదిక పంపారు. దీనిపై సత్వర చర్యలు తీసుకుని వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి స్థాయిలో వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు తెలిపారు.

వచ్చి కలవండి.. ఇచ్చి వెళ్లండి!

ఈనాడు - అమరావతి

వచ్చి కలవండి... ఇచ్చి వెళ్లండి.. మేం చెప్పినట్టు చేయకపోతే చేయాల్సింది చేస్తాం. - ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య విభాగంలో కొందరు అధికారుల నుంచి పరీక్ష, స్టడీ సెంటర్ల నిర్వాహకులకు అందుతోన్న సందేశాలివి. పరీక్షల సీజన్ మొదలు కావడంతో ఫోన్‌కాల్స్, వాట్సప్ గ్రూపుల్లో అవి హల్‌చల్ చేస్తున్నాయి. దీనిపై కొంతమంది ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం, గతంలోనూ ఈ విభాగంపై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై ఉన్నతస్థాయి వర్గాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది.

అసైన్‌మెంట్లకు రూ.వెయ్యి: అసైన్‌మెంట్ల సబ్మిట్ విషయంలోనూ మరోరకం దోపిడీకి తెర తీశారు. గతంలో కళాశాలల ద్వారా వీటిని సేకరించి ఏఎన్‌యూకు తీసుకొచ్చేవారు. ప్రస్తుతం నేరుగా తెచ్చి ఇవ్వాలని చెప్పడంతో విద్యార్థులే అందజేస్తున్నారు. ఇక్కడా కొంతమంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ. వెయ్యి వసూలు చేస్తున్నారు.

ఏఎన్‌యూ దూరవిద్య విభాగం నుంచి ఆదేశాలు

ఏఎన్‌యూలోని దూరవిద్య విభాగం.. అవినీతి ఆరోపణలకు కేంద్రబిందువుగా మారింది. స్టడీ సెంటర్లకు అనుమతుల మంజూరు మొదలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు.. పరీక్షల నిర్వహణ వరకు అడుగడుగునా అక్రమాలే. ఈ నెల మూడోవారం నుంచి నెలరోజులపాటు సెమిస్టర్లు నిర్వహించనున్న నేపథ్యంలో 'వచ్చి కలవండి.. ఇచ్చి వెళ్లండం'టూ కొంతమంది అధికారులు పరీక్ష కేంద్రాల నిర్వాహకులకు పంపుతున్న సందేశాలు.. చేస్తున్న ఫోన్‌కాల్స్ చర్చగా మారాయి. ప్రతీసారీ ఇదే పరిస్థితి పునరావృతమవుతున్న నేపథ్యంలో విసిగిపోయిన కొందరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

నాకు.. కాదంటే నాకు.. ప్రశ్న, జవాబుపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించే విషయంలో ఇద్దరు ఉద్యోగుల మధ్య వివాదం నెలకొనడం చర్చకు దారితీసింది. ఆ బాధ్యత తనకంటే తనకే ఇవ్వాలంటూ ఇద్దరూ పోటీపడగా.. చివరకు సర్దుబాటు జరిగినట్టు ఏఎన్‌యూ వర్గాలు చెబుతున్నాయి. ● ఉత్తరాంధ్ర, రాయలసీమతో పాటు కొన్ని పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ వ్యవహారంపై వాస్తవాలు నిగ్గు తేల్చే పనిలో నిఘా వర్గాలు నిమగ్నమయ్యాయి. ● ఈ విభాగంలో వసూళ్ల వ్యవహారంపై దూరవిద్య విభాగం సంచాలకుడు వెంకటేశ్వర్లుతో 'ఈనాడు' మాట్లాడగా.. ఆ అంశం తన దృష్టికి రాలేదని, విచారించి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

అనుసరిద్దాం.. ఆసక్తి పెంచుదాం

పఠనా నైపుణ్యం.. ప్రగతికి సోపానం

నరసరావుపేట, న్యూస్‌టుడే

బాగా చదివే పిల్లలు అన్ని విషయాల్లో ముందంజలో ఉంటారు. విజ్ఞాన సముపార్జనకు దోహదం చేసేది పఠనమే. అయిదో తరగతి చదివే విద్యార్థి రెండో తరగతి పాఠ్యాంశాల్ని చదవలేకపోతున్నాడని అసర్‌తో పాటు విద్యాశాఖ నిర్వహించిన వివిధ సర్వేల్లో వెల్లడైంది. పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు వివిధ రాష్ట్రాలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాయి. వాటిని మనమూ అందిపుచ్చుకుంటే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది.

❖ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు పాఠశాలల్లో వార్తాపత్రికల పఠనాన్ని తప్పనిసరి చేశాయి. గత నెల నుంచి అమల్లోకి కూడా వచ్చింది. ప్రతిరోజు ఉదయం పాఠశాల అసెంబ్లీలో కనీసం 10 నిమిషాల పాటు విద్యార్థులతో వార్తాపత్రికలు చదివిస్తున్నారు. తరగతుల వారీగా విద్యార్థులను విభజించి సంపాదకీయం, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, క్రీడలపై అవగాహన కల్పిస్తున్నారు. తద్వారా పఠనాసక్తితోపాటు విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు.

వార్తాపత్రికలు, పుస్తకాలు చదువుతున్న విద్యార్థినులు

జిల్లాలో
మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు: 2021
ఒకటి నుంచి పది తరగతుల విద్యార్థుల సంఖ్య: 2,98,903
పఠనా నైపుణ్యం ఉన్నవారు: 35 నుంచి 45 శాతం మంది

❖ పాఠశాలల్లో పఠనానికి ప్రాధాన్యం ఇచ్చేలా కేరళ ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, వార్తా పత్రికలు చదివే విద్యార్థులకు ఈ సంవత్సరం నుంచి గ్రేస్ మార్కులు ఇవ్వబోతోంది. ఇందుకు పాఠశాలల్లో ప్రత్యేక పీరియడ్ కేటాయించారు.

❖ తెలంగాణలో పఠనా నైపుణ్యాల పెంపునకు రోజూ అరగంట సమయం పిల్లలతో పాఠ్య, ఇతర పుస్తకాలు చదివిస్తున్నారు. పాఠ్య, కథల పుస్తకాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచారు. నా పుస్తకం.. నా కథ అనే గోడ పత్రికను విద్యార్థులతో సిద్ధం చేయిస్తున్నారు. పిల్లలు చెప్పే కథలను ప్రసారం చేసేందుకు రికార్డు చేస్తున్నారు.

మనమూ విభిన్నంగా చేద్దామా..

పిల్లల్లో పఠనాసక్తిని పెంచేందుకు మన రాష్ట్రంలోనూ విభిన్న కార్యక్రమాల్ని చేపట్టాల్సిన అవసరముంది. విద్యార్థుల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలంటే పఠనా నైపుణ్యాల్ని పెంపొందించడం ఒక్కటే మార్గం. చదవడం అలవాటుగా మారితే పదో తరగతి, ఇంటర్మీడియట్‌తోపాటు అన్నిరకాల పరీక్షల్లో సులువుగా ఉత్తీర్ణులయ్యే అవకాశం ఉంటుంది.

కొండవీడు ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడు ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ ఆధ్వర్యంలో త్వరలో సమీక్ష నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని ఆర్డీవో మధులత అన్నారు. ఫిబ్రవరి 7, 8 తేదీల్లో ప్రభుత్వం కొండవీడు ఉత్సవాలు నిర్వహించతలపెట్టిన నేపథ్యంలో మధులత గురువారం కొండవీడును సందర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాళ్ల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. చెరువుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బోటింగ్, హార్స్ రైడింగ్, ట్రెక్కింగ్, వ్యూపాయింట్ డెక్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. సుందరీకరణపై సూచనలు చేశారు. డీఎఫ్‌వో కృష్ణప్రియ, తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలత, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో మధులత

(c) eenadu

THE GUNTUR DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD., TENALI.
Administrative Office, 2/13 Brodipet, Guntur.

NOTICE

The Guntur District Co-operative Central Bank ltd., Tenali invites sealed quotations for maintenance of Bank website. For details visit. https://www.gunturdccb.bank.in

Last Date: 16-01-2026

Sd/- Chief Executive Officer

కొన్నది రూ. 12.. విక్రయం రూ. 24

1,669 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న బియ్యం కేజీ రూ.12కు గ్రామాల నుంచి కొనుగోలు చేసి అదే బియ్యాన్ని రూ.24కు విక్రయిస్తున్నారు. మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో బత్తుల రాంబాబు ఇంటికి ఆనుకుని ఉన్న స్టోర్‌లో 33 ప్లాస్టిక్ బస్తాల్లో దాచిన 1,669 కేజీల బియ్యాన్ని గురువారం ఆకస్మిక తనిఖీల్లో పట్టుకున్నట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. కొనుగోలు చేసి కోళ్లఫారాలకు అమ్ముతున్నారని, బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

స్వాధీనం చేసుకున్న బియ్యంతో ఎస్సై అనిల్‌కుమార్, సిబ్బంది

ఈ నెలాఖరుకు ఆదర్శ సోలార్ గ్రామాలు!

నేటి నుంచి ప్రజలను చైతన్యం చేయనున్న అధికారులు, సిబ్బంది

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంలో భాగంగా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఒక్కో గ్రామం చొప్పున వంద శాతం గృహ విద్యుత్తు సర్వీసులకు సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ ఏర్పాటుచేసి ఆదర్శ సోలార్ గ్రామంగా తయారుచేసేలా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, ఏపీ సీపీడీసీఎల్ ఎస్‌ఈ డాక్టర్ టి.విజయ్‌కుమార్, సీఆర్‌డీఏ ఎస్‌ఈ ఎం.శ్రీనివాసరావు, ఈఈలు, ఎల్‌డీఎం, బ్యాంక్ సమన్వయకర్తలతో సమావేశం నిర్వహించి ఈనెల 31 కల్లా ఆదర్శ సోలార్ గ్రామాలు రూపొందించాలని నిర్ణయించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో దండమూడి (చిలకలూరిపేట), నాగేశ్వరపురం తండా (గురజాల), అప్పమ్మకుంట తండా (మాచర్ల), చాకలికుంటతండా (నరసరావుపేట), గింజుపల్లితండా (పెదకూరపాడు), శివాపురం తండా (సత్తెనపల్లి), గంగపల్లి తండా (వినుకొండ) గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో శుక్రవారం నుంచి విద్యుత్తు అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక మహిళలు ప్రజలను చైతన్యపరిచి నూరు శాతం సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా చేస్తారు. రాయితీతో ఏర్పాటు చేసుకునే ప్యానెల్స్‌కు ఒక్కసారి పెట్టుబడి పెడితే 25 ఏళ్ల పాటు ఇంటికి ఉచిత విద్యుత్తు పొందవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. అదనంగా వచ్చే విద్యుత్తు సంస్థకు విక్రయించి ఆదాయం కూడా పొందవచ్చంటున్నారు. కిలోవాట్ల వారీగా గృహ వినియోగదారులకు చేకూరే ప్రయోజనాల వివరాలు ఇలా ఉన్నాయి..

సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసిన నమూనా ఇల్లు

సోలార్ రూఫ్‌టాప్ సామర్థ్యం	ఉత్పత్తి అయ్యే యూనిట్లు	ప్రస్తుత వినియోగదారు బిల్లు	సోలార్ ఏర్పాటు తర్వాత వచ్చే బిల్లు	ఏడాదికి ఆదా	ప్రభుత్వ రాయితీ
1కిలో వాట్	120	రూ.1000	రూ.338 (సుమారు)	రూ.8వేలు	రూ.30వేలు
2కిలో వాట్లు	240	రూ.2వేలు	రూ.333 "	రూ.20వేలు	రూ.60వేలు
3కిలో వాట్లు	360	రూ.3వేలు	రూ.293 "	రూ.32,400	రూ.78వేలు

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : అమరావతి
24-2-87, 2వ అంతస్తు, పల్నాడు ఆటో స్టాండ్ దగ్గర, హిందూ కాలేజ్ వెనుక, చెన్నై ట్రంక్ రోడ్డు, గుంటూరు-522003, ఆం.ప్ర

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలువబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీతలు : M/s సంతోష్ ఆటోమోటివ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : మర్రిపూడి కోమలి,** ప్లాట్ నెం.53, గ్రౌండ్ ఫ్లోర్, యస్‌యస్‌ఎన్ కాలేజీ ఎదురుగా, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522601. **సహ-ఋణగ్రహీత : శ్రీమతి మర్రిపూడి కోమలి, భర్త: శ్రీనివాసరావు,** ప్లాట్ నెం. 506, 1వ లైన్, NGOS కాలనీ, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. **హామీదారు/తనఖాదారు : శ్రీ మర్రిపూడి శ్రీనివాసరావు, తండ్రి: నాగేశ్వరరావు,** ప్లాట్ నెం.506, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్, NGOS కాలనీ, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601 వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.10,22,498.81/- (అక్షరాల పది లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల తొంభై ఎనిమిది రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే)** మొత్తమును నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.28.10.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తిని **06.01.2026 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఈ నోటీసు ద్వారా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, నరసరావుపేట-I (8696) బ్రాంచ్** వారికి **తేది.31.12.2025** నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.5,35,842.81/- (అక్షరాల ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల నలభై రెండు రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

నరసరావుపేట (ఆర్‌డి), మాచెర్ల (యస్‌ఆర్‌ఒ), మాచెర్ల మున్సిపల్ ఏరియా, గుంటూరు రోడ్, మార్కెట్ యార్డ్ దగ్గర, మాచెర్ల మున్సిపల్ బ్లాక్ నెం. 15, మాచెర్ల గ్రామం, డి.నెం. 604/1-1 మరియు డి.నెం. 604/1-2, డోర్ నెం. 15-2-16 ఉత్తరం వైపు మరియు డోర్ నెం. 15-2-18 తూర్పు వైపు నందు 726.02 చ॥గ॥ల లేదా 606.95 చ॥మీ॥ (కొలత తర్వాత ఖచ్చితమైన విస్తీర్ణం) ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** దొండేటి నారాయణ రెడ్డి యొక్క స్థలం మరియు ఇతరులు - 250 లింకులు, **దక్షిణం:** దొండేటి నారాయణ రెడ్డి మరియు ఇతరులు యొక్క స్థలం - 59 లింకులు, **పడమర:** మండలపు వెంకట నర్సిరెడ్డి యొక్క స్థలం - 246 లింకులు, **ఉత్తరం:** గుంటూరు నుండి మాచెర్ల రోడ్డు - 62 లింకులు. **సెర్సాయ్ ఐడి: 400058584580.**

తేది : 06.01.2026
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మద్యం అక్రమ తరలింపుపై నిఘా

ఈపూరు, న్యూస్‌టుడే: రానున్న పండగ రోజుల్లో ఇతర ప్రాంతాల నుంచి మద్యం జిల్లాలోకి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కె.మణికంఠ అన్నారు. ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. మద్యం అక్రమ తరలింపు కేసుల్లో దొరికిన రెండు ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించారు. పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేశారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలో 54 మద్యం బార్లకు గాను ఇప్పటికే 32బార్లు కొనసాగుతున్నాయని, మిగిలిన 22 బార్లకు ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ డి.వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలిస్తున్న జిల్లా ఎక్సైజ్ అధికారి మణికంఠ

నేడు కలెక్టరేట్‌లో అరకు కాఫీ స్టాల్ ప్రారంభం

శావల్యాపురం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యులను మహిళా పారిశ్రామికవేత్తలుగా చేయాలనే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తున్నట్లు వెలుగు ఏపీఎం అబ్బూరి రామారావు తెలిపారు. దీనిలో భాగంగా నేటివ్ అరకు కాఫీ కంపెనీ- నెస్ట్ ఒప్పందంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద కాఫీ స్టాల్‌ను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో గోనుగుంట్ల భారతికి ఎస్బీఐ శావల్యాపురం శాఖ ద్వారా రూ.12 లక్షల రుణం అందజేశామని, ఈ మొత్తంతో స్టాల్ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కృతికాశుక్లాతో పాటు వెలుగు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

10న సంప్రదాయ క్రీడా పోటీలు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ప్రజల్లో సాంస్కృతిక వారసత్వం, శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈనెల 10వ తేదీన డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో వీటిని నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి గురువారం తెలిపారు. తొక్కుడు బిళ్ల, తాడాట (మహిళలకు), కర్రసాము, టగ్‌ఆఫ్‌వార్ (పురుషులు, మహిళలకు), గాలిపటాలు, [illegible] (పురుషులు) విభాగాల్లో పోటీలు ఉంటాయని, ఆసక్తి గల క్రీడాకారులు, ప్రజలు, డ్వాక్రా మహిళలు, ప్రజాప్రతినిధులు ఈ పోటీల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

దుర్గి: మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో చిరుమామిళ్ల సుబ్రహ్మణ్య గురుస్వామి తిరునాళ్ల పురస్కరించుకుని గురువారం నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. [illegible] పోటీల్లో కృష్ణ, రైల్వే, నాగార్జునసాగర్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, తిరుపతి, పోలీసుల సంబంధించిన జట్లు పాల్గొననున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

నరసరావుపేట అర్బన్: రహదారి భద్రత నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను [illegible] ఏఎంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రత నియమాల ప్రాధాన్యం, ట్రాఫిక్ చట్టాలు పాటించాల్సిన అవసరం, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్‌తో కలిగే భద్రత తదితర అంశాలను వివరించారు. లైసెన్స్‌లు, వేగనియంత్రణ, మద్యం తాగి వాహనాలు నడిపితే కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఎంవీఐ శివనాగేశ్వరరావు, సహాయ అధికారి పవన్‌కుమార్, కళాశాల ఛైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులు భేష్

బెల్లంకొండలో పర్యటించిన దిల్లీ బృందం

బెల్లంకొండ, రాజుపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ (ఏపీసీఎన్‌ఎఫ్) కార్యక్రమాలు దేశ స్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని వేవేర్ స్ట్రీట్ ఫౌండేషన్ (డబ్ల్యూఎస్‌ఎఫ్) దిల్లీ బృందం ప్రశంసలు కురిపించింది. బృంద సభ్యులు జర్నల్ సింగ్, రోహిణి, చతుర్వేది, రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయ్‌కుమార్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారితో పాటు బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం బయోఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్‌ను గురువారం సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు బయో ఇన్‌పుట్ సరఫరా చేస్తున్న ప్రకృతి వ్యవసాయ రైతులు నరసింహారావు, సావిత్రిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో 9 సార్వత్రిక సూత్రాలను వివరించారు. అక్కడ అమలవుతున్న ఎనీటైం మనీ మోడల్, న్యూట్రీ గార్డెన్ సూర్యమండలం మోడల్, కమ్యూనిటీ న్యూట్రీ గార్డెన్ల గురించి తెలియజేశారు. అనంతరం బెల్లంకొండ రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి రైతులతోపాటు ఏపీ సీఎన్‌ఎఫ్ సిబ్బందితో చర్చించారు. అనంతరం రాజుపాలెం, ధూళిపాళ్ల పంచాయతీల్లోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులను దిల్లీ బృందానికి వివరిస్తున్న అమలకుమారి

జన్యు సవరణల సాంకేతికతతో వరి వంగడం

★ ప్రపంచంలో మొదటిసారి అభివృద్ధి
★ నెల్లూరు ఆర్ఏఆర్ఎస్‌లో ఫండింగ్ సెంటర్

ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్‌బాబు

వినుకొండ, న్యూస్‌టుడే: జన్యుసవరణల సాంకేతికతను వినియోగించి ప్రపంచంలో తొలిసారి వాతావరణ మార్పులను తట్టుకుని, అధిక దిగుబడులు ఇచ్చే వరి వంగడం ధాన్100 (కమల)ను ఐసీఏఆర్- ఐఆర్ఆర్ హైదరాబాద్‌లోని భారతీయ వరి పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిందని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబీబీ ప్రసాద్‌బాబు తెలిపారు. దేశంలో విస్తృతంగా సాగులో ఉన్న బీపీటీ 5204 (సాంబమసూరి) నాణ్యత తగ్గకుండా 15-25శాతం అధిక దిగుబడులతో పాటు 15-20 రోజులు ముందుస్తు పక్వానికి వస్తుందని తెలిపారు. కేంద్ర వరి రకాల విడుదల కమిటీ (సీవీఆర్‌సీ), గెజిట్ నోటిఫికేషన్ అనంతరం విత్తనాలు రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వినుకొండ వచ్చిన ఆయన గురువారం వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో విలేకర్లతో మాట్లాడారు. తమ సంస్థ ఇప్పటి వరకు 100 రకాల వరి వంగడాలు, 15 హైబ్రిడ్ రకాలను అందించిందన్నారు. ఇందులో ధాన్48 రకం మధుమేహులకు మేలు చేస్తుందని జింక్ ధాతువు 24పీపీఎం, గ్లైసెమిక్ ఇండెక్స్(జీఐ)51 ఉంటుందని చెప్పారు. డీఆర్ఆర్ ధాన్75 రకం ఎకరానికి 3-4 టన్నులు దిగుబడి వస్తుందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మార్టేరు వరిపరిశోధన కేంద్రం ఒక్కటే ఉన్నందున నెల్లూరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో తమ సంస్థ ఫండింగ్ సెంటర్ నెలకొల్పేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు ప్రసాద్‌బాబు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ప్రభుత్వ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం : నరసరావుపేట, పల్నాడు జిల్లా. ఫోన్: 8639750431.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు యొక్క దిగువ తెలిపిన శాఖల ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినప్పటికీ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారునగలను **ది.28-01-2026, బుధవారం మధ్యాహ్నం గం॥ 3-00 లకు** ఈ దిగువ తెలిపిన ఆయా శాఖల ఆవరణములో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.28-01-2026 మధ్యాహ్నం 2-00 గం॥లలోపు రూ.5,000/-** ధరావత్తుగా చెల్లించవలయును. వేలము యొక్క ఇతర నియమనిబంధనలను సంబంధిత శాఖాధికారి నుండి పొందగలరు. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ సంఖ్య	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
	మోర్జంపాడు బ్రాంచి (7015): ఫోన్ : 9100910471		
1	701530034256176	గుండ హనుమంతరావు, తండ్రి: సుబ్బారావు, మోర్జంపాడు-522413.	20.00
	చర్లగుడిపాడు బ్రాంచి(7085) : ఫోన్ : 9100910485		
1	708530100131635	పంచాల మల్లేశ్వరి, భర్త: శివబ్రహ్మం, చర్లగుడిపాడు-522415.	19.5
	బెల్లంకొండ బ్రాంచి(7098) : ఫోన్ : 9100910457		
1	709830100156281	బిట్రగుంట వెంకటరమణ, తండ్రి: సుబ్బారావు, పాపయ్యపాలెం, బెల్లంకొండ మండలం-522411.	16.00
	ఐనవోలు బ్రాంచి(7722) : ఫోన్ : 9121107059		
1	772230100082579	సోమవరపు శాంతమ్మ, భర్త: చిన్న తెల్లయ్య, దేకనకొండ, ప్రకాశం-523304.	10.6
	జానపాడు బ్రాంచి(7077) : ఫోన్ : 9391795762		
1	707730100103234	గోసాని కోటేశ్వరమ్మ, భర్త: చిన్న పిచ్చయ్య, జానపాడు -522413.	17.3

(1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. (2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి, మొత్తంపై 3% జి.యస్.టి అనదంగా చెల్లించి నగలను స్వంత భాద్యత వహించి పొందవలెను. (3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యతవహించజాలదు. (4) వేలం పాటలో పాల్గొనే వారు తప్పనిసరిగా వారి కె.వై.సి ఒరిజినల్ చూపించుటతో పాటు జిరాక్స్ కాపీ, సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలుచేయుట తప్పనిసరి.
గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంక్‌వారు బాధ్యులు కాదు.

తేది : 08-01-2026,
ప్రదేశం : నరసరావుపేట
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

బాధ్యతగా పనిచేయకనే ఇబ్బందులు

పిడుగురాళ్ల, రాజుపాలెం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విద్యుత్తుశాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయకపోవడం వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. గురువారం కొండమోడులోని పిడుగురాళ్ల సబ్ డివిజన్ విద్యుత్తు కార్యాలయంలో కన్జ్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసల్ ఫోరం విజయవాడ ఆధ్వర్యంలో విద్యుత్తు అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని చెప్పారు. వినియోగదారులు విద్యుత్తుశాఖ నిబంధనలు తెలుసుకొని అవగాహన పెంచుకోవాలన్నారు. కేటగిరి-2, కేటగిరి-3 వినియోగదారులు స్మార్ట్‌మీటర్లకు కేపాసిటర్లు బిగించుకోవాలన్నారు. మాచర్ల డివిజన్ పరిధిలో 12 మంది వినియోగదారులు అర్జీలు అందించటంతో వెంటనే వారి సమస్యలను అధికారులు పరిష్కరించారు. ఎస్ఈ పి.విజయ్‌కుమార్, బి.వెంకటేశ్వరరావు, సింగయ్య, లక్ష్మానాయక్, సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విక్టర్ ఇమ్మాన్యుయేల్‌కు అర్జీ అందజేసిన వినియోగదారుడు

విద్యుత్తు అధికారుల తనిఖీలు

117 సర్వీసులకు రూ.6.30లక్షల అపరాధ రుసుం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : సీఆర్‌డీఏ సర్కిల్ పరిధిలోని చిలకలూరిపేట టౌన్-2 సెక్షన్‌లో విద్యుత్తుశాఖ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.శ్రీనివాస్, గుంటూరు టౌన్-2 ఈఈ వై.ఏడుకొండలు, డీపీఈ విజిలెన్స్ ఈఈ ఎస్‌ఏ కరీం ఆధ్వర్యంలో 30 బృందాలుగా ఏర్పడి గురువారం తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తు వినియోగిస్తున్న 117 సర్వీసులకు రూ.6.30లక్షల అపరాధ రుసుం విధించారు. అనధికారికంగా విద్యుత్తు వినియోగిస్తున్న 5 సర్వీసులకు రూ.53వేలు, విద్యుత్తు కనెక్షన్ లేకుండా నేరుగా లైన్ నుంచి వాడుతున్న 2 సర్వీసులకు రూ.2వేలు, గృహ వినియోగానికి విద్యుత్తు కనెక్షన్ తీసుకుని వాణిజ్య అవసరాలకు వాడుతున్న ఏడు సర్వీసులకు రూ.70వేలు, రీడింగ్‌లో తేడా గమనించిన ఒక సర్వీస్‌కు రూ.25వేలు, అదనపు లోడు వినియోగించుకుంటున్న 102 సర్వీసులకు రూ.4.80లక్షలు అపరాధ రుసుం విధించారు. 11 మంది ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న విద్యుత్తుశాఖ అధికారులు

బ్యాంకులో బంగారం చోరీ కేసులో నిందితులకు శిక్ష ఖరారు

గుంటూరు లీగల్ న్యూస్‌టుడే: సంచలనం సృష్టించిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు బంగారం చోరీ కేసులో నిందితులకు మూడేళ్ల జైలు శిక్షను ఖరారు చేస్తూ గుంటూరు రెండో అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ గురువారం తీర్పు చెప్పారు. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన పఠాన్ అబ్దుల్ వహాబ్‌కు స్థానికంగా బంగారం దుకాణం ఉంది. 30 ఏళ్లుగా స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పని చేసేవాడు. వాహాబ్ ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ పనికి ఆయన కుమారుడు ఖాజాబాబు పనికెళ్లేవాడు. ఈ క్రమంలోనే 2006 డిసెంబరులో మరికొందరితో కలిసి బ్యాంకు లాకర్లలోని రూ.3.75 కోట్ల విలువైన బంగారం చోరీ చేశాడు. ఈ కేసులో నరసరావుపేట పోలీసులు ఖాజాబాబుతో పాటు మరో ఏడుగురిని అరెస్టు చేసి, కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. నిందితుల్లో ఖాజాబాబు, జానీబాషా, షేక్ సుభాని, అబ్దుల్ ఖాదర్‌కు మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ నరసరావుపేట జూనియర్ సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. కానీ, చోరీ సొత్తు మొత్తం ఇచ్చేశామని, శిక్ష రద్దు చేయాలని నిందితులు గుంటూరు జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా కోర్టు.. జూనియర్ సివిల్ కోర్టు ఇచ్చిన తీర్పునే ఖరారు చేసింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారాన్ని బ్యాంకు అధికారులకు అప్పగించాలని ఆదేశించింది.

అదుపు తప్పిన ద్విచక్రవాహనం

యువకుడి దుర్మరణం, ఇద్దరికి స్వల్పగాయాలు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో బీటెక్ పూర్తి చేసిన యువకుడు దుర్మరణం చెందగా.. మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడిన ఘటన రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డు సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలో గోగులపాడు ఎస్సీ కాలనీకి చెందిన డక్కుమడుగుల రాజేష్ (23) సుధాకర్, దేవకాంతయ్య ద్విచక్రవాహనంపై వ్యక్తిగత పనుల మీద సంతమాగులూరు అడ్డరోడ్డు వెళ్లారు. పనులు ముగించుకొని తిరిగి గోగులపాడు వస్తుండగా అద్దంకి- నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి నుంచి మార్కెట్ యార్డు వద్ద రొంపిచర్ల వెళ్లే రోడ్డు వైపు దిగే క్రమంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి పల్టీ కొట్టడంతో వాహనం నడుపుతున్న రాజేష్ కింద పడి తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక ఉన్న సుధాకర్, దేవ కాంతయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రాజేష్ బీటెక్ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఇతని మృతదేహంపై పడి క్షతగాత్రుడు రోదించిన తీరు చూపరులను కదిలించింది. సమాచారం తెలుసుకున్న అదనపు ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రాజేష్ (పాతచిత్రం)

ఒంటరితనం ఊపిరి తీసింది

మనస్తాపంతో కార్మికుడి బలవన్మరణం

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), యడ్లపాడు, న్యూస్‌టుడే : తాను ఒంటరినని మనస్తాపానికి గురైన కార్మికుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నాదెండ్ల మండలం గణపవరం సమీపంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి నాదెండ్ల, యడ్లపాడు ఎస్సైలు వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ గురువారం తెలిపిన వివరాలు ఇలా.. ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా దమనగర్ తాలుకా కన్పడ గ్రామానికి చెందిన దేవదత్త మాలిక్ (24) మూడు నెలల క్రితం జీవనోపాధి కోసం నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి వలస వచ్చాడు. అక్కడే ఓ స్పిన్నింగ్ మిల్లులో కూలీగా పనిచేసేవాడు. సహచరులు ఎవరూ తనతో మాట్లాడటం లేదనే ఆవేదనతో ఆవేదన చెంది ఈనెల 7న యడ్లపాడు మండలం తిమ్మాపురం పరిధిలో రోడ్డు పక్కన వేపచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి ముందు అతను 'నా ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని' ఓ లేఖలో పేర్కొన్నాడు. మృతుడి అన్న షీబా ప్రసాద్ మాలిక్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైలు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో | కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

రూ.60.87 కోట్లకు యర్రంశెట్టి సోదరుల ఐపీ

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ప్రముఖ ద్విచక్ర వాహన డీలర్లు యర్రంశెట్టి రాము, బాబ్జి (యర్రంశెట్టి సోదరులు) స్థానిక సబ్ కోర్టులో ఐపీ దాఖలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 302 మందికి రూ.60.87 కోట్లు ఇవ్వాల్సి ఉన్నట్లు ఐపీలో దాఖలు పరిచారు. యర్రంశెట్టి సోదరుల ఐపీ దాఖలు విషయం గురువారం పట్టణంలో సంచలనం కలిగించింది. అయితే వీరిద్దరు కొంతకాలం నుంచి అజ్ఞాతంలో ఉంటున్నారు. ఐపీ దాఖలు చేశారన్న విషయం బయటకు రావడంతో వారికి డబ్బులిచ్చిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. సాయి సాధన చిట్‌ఫండ్ మోసం మరిచిపోకముందే యర్రంశెట్టి సోదరుల ఐపీ విషయం బట్టబయలు కావడంతో పట్టణంలో పలువురు ఆందోళన చెందుతున్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

6th BIRTHDAY

చి॥ కీర్తిజ్ఞ అత్తలూరు

మా ఇంటి మహాలక్ష్మీ మా గారాలపట్టికి జన్మదిన శుభాకాంక్షలు
తాతయ్య : ఉప్పుటూరి భాస్కరరావు L.I.C ఏజంట్ & ఛైర్మన్ క్లబ్ మెంబర్
నాయనమ్మ : హైమవతి
తండ్రి : డాక్టర్ రవికాంత్ DNB (Ortho)
తల్లి : డాక్టర్ జ్యోత్స్న M.S (OBG)
అక్క : భావజ్ఞ
పెదనాన్న : శ్రీకాంత్ (సాఫ్ట్‌వేర్)
పెద్దమ్మ : అన్నపూర్ణ M.C.A
అన్న : విఘ్నేష్, అక్క: జోషిత
మేనత్త : గ్రంధి రాధిక
మామయ్య: సాయిరామ్ B.Sc
వదిన- బావ: రుచిత- షణ్ముఖ
అమ్మమ్మ : తాడికొండ జయలక్ష్మి
తాతయ్య: కాశీవిశ్వనాధరావు, (రిటైర్డ్)
మేనమామ: కూనల పావనకాలు B.E
అత్త : గాయత్రి M.A

REAL ESTATE

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రావారి Luxurio. 105 ప్రీమియం 4 BHK విల్లాలు, 4 వైవిధ్య భరితమైనపార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్ఎంట్రన్స్ ఆర్చ్ 40 అ॥ ccరోడ్స్ కాంపౌండ్‌వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్, బ్యాంక్‌లోన్ కలదు. 9866833383, 8142223456.

PLOT FOR SALE

TENALI

తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ x రోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

JOBS

KFC Restaurant Hiring Part-Time Jobs in Mangalagiri. SSC Pass, Age 18 to 30 Yrs. Male / Female. Salary CTC 15740/- Cont: 8801439988, 08523017565.

గుంటూరు, మంగళగిరిరోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకొండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

పొన్నూరు లక్ష్మీశ్రీనివాస మోటార్స్ నందు పనిచేయుటకు రికవరీ ఏజెంట్స్ మరియు సేల్స్‌మెన్స్ కావలెను. లోకల్ వాళ్ళు మాత్రమే. 98660 92416, 95051 44724.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. ✆ 89776 39662, 89776 39663.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★డెలివరి బాయ్స్ ★ లొకేషన్: సత్తెనపల్లి, గుంటూరు, నరసరావుపేట. Age 18-45Yrs. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 97051 23436, 95812 34542, 9581234411.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (కమ్మవారు) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారి నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

7 Hills ఆఫీస్‌నందు కంప్యూటర్ ఆపరేటర్ -1, Tally అకౌంటెంట్-1, స్టాఫ్ (Female) కావలెను. 35సం|| లోపు. భారత్‌పేట, గుంటూరు. ✆ 7288877785.

SECURITY GUARDS

గుంటూరు, చేబ్రోలు, ఆటోనగర్‌లలో 12 గంటల డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ సూపర్వైజర్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్, సెక్యూరిటీ అనుభవం గల ఫీల్డ్ ఆఫీసర్లు వెంటనే కావలెను. 9059591762.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

నరసరావుపేట రంగస్థలి నూతన కార్యవర్గం ఎన్నిక

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నాటక రంగానికి విశేష సేవలందిస్తున్న నరసరావుపేట రంగస్థలి (నటీనట ప్రేక్షక సమాఖ్య) నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. విజయ్ రెసిడెన్సీలో ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడిగా నల్లపాటి విజయ రామచంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా అవ్వల అనంత మధుకుమార్, కోశాధికారిగా కనపర్తి సూరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026-27, 2027-28 ఆర్థిక సంవత్సరాలకు నూతన కార్యవర్గం బాధ్యతలు నిర్వహిస్తుంది. ఎన్నిక ప్రక్రియను కులశేఖర్ విజయ్‌కుమార్, ఆరోగ్యం చౌదరి, కిలారు వెంకట్రావు, ఎండీ పాషా పర్యవేక్షించారు.

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం నియోజకవర్గంలో కొత్తగా వైద్యశాలల నిర్మాణాలకు అనుమతించింది. అందులో భాగంగా 14 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, రెండు బ్లాక్ ప్రజారోగ్య కేంద్రాలు, ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనాల నిర్మాణాలను చేపట్టనున్నారు. ఆరోగ్య సేవలను విస్తరించేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ వైద్యశాలలో 75 పడకల అత్యవసర సేవల విభాగం నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. రూ.36.35 కోట్లు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. కొత్త ఏడాదిలో సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని పల్నాడు రోడ్డులో పాత చెక్‌పోస్టు వద్ద ప్రతి రోజూ కళాశాలలు, పాఠశాలలు ప్రారంభ, ముగింపు (ఉదయం, సాయంత్రం) సమయాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వాహనాలు ఎదురెదురుగా వస్తుండటంతో ఈ సమస్య ఉంది. **- ఉమామహేశ్వరరావు, స్థానికుడు** ✔ ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి అక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. **- లోకనాథం, ట్రాఫిక్ సీఐ** – న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

? చిలకలూరిపేట పట్టణం సీఆర్ కాలనీ రోడ్డులోని ఏఎంజీ బాలుర వసతిగృహం సమీపంలో రహదారిని ఆక్రమించుకుని దుకాణాలు, ఇంటి పరికరాలు అడ్డుగా పెడుతున్నారు. దీంతో వాహనాలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా మారింది. **- భాస్కరరావు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డుపై ఆక్రమణలు ఉంటే తొలగిస్తాం. **- వెంకటేశ్వరరావు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీ ఏకగ్రీవం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : తెదేపా సంస్థాగత ఎన్నికల్లో భాగంగా చిలకలూరిపేట తెదేపా కార్యాలయంలో గురువారం టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ నసీరుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కుర్రేటి అజయ్, ఉపాధ్యక్షులుగా పెనుమల పిచ్చియ్య, కూరాకుల సునీల్, మాదల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

లక్ష్యం దిశగా ఆడేస్తున్నారు!

సాఫ్ట్‌బాల్ క్రీడలో రొంపిచర్ల విద్యార్థులు భళా

రొంపిచర్ల, నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే

కఠోర సాధన, పట్టుదల, కృషి ఉంటే ఏరంగంలోనైనా విజయం సాధించవచ్చని నిరూపిస్తున్నారు రొంపిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. సాఫ్ట్‌బాల్‌లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి పతకాలు పంట పండిస్తున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల, జన్మనిచ్చిన గ్రామానికి, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయునికి పేరు తెస్తున్నారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సబ్ జూనియర్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటి ఐదుగురు విద్యార్థులు జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. నేటి నుంచి హరియాణాలో జరిగే పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నారు. ఎంపికైన క్రీడాకారుల భవిష్యత్తు లక్ష్యాలను ఇలా వివరించారు.

క్యాచర్‌గా రాణించి డాక్టర్ కావాలని..

రొంపిచర్లకు చెందిన పి.చంద్రిక సాఫ్ట్‌బాల్‌లో క్యాచర్‌గా చక్కటి ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటి వరకు నాలుగు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడి జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరించింది. గత నెల కర్నూలులో నిర్వహించిన అండర్-14 సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ జట్టుకు ఎంపికైంది. క్రీడా కోటాలో డాక్టర్ సీటు సాధించాలన్న లక్ష్యంతో ఆటలకు ప్రాధాన్యం ఇస్తుంది.

వరుసగా రెండేళ్లుగా..

రొంపిచర్లకు చెందిన జె.రుషి రెండేళ్లుగా జాతీయ, రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికవుతున్నాడు. తాజాగా సబ్ జూనియర్ విభాగంలో రెండో సారి జాతీయస్థాయి జట్టుకు ఆడనున్నాడు. పిచ్చర్‌గా, బ్యాటర్‌గా ప్రతిభ చూపి జట్టు విజయంలో కీలక ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. భవిష్యత్తులో క్రీడా కోటాలో మంచి ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నాడు.

ఆల్‌రౌండర్ ప్రతిభ

రొంపిచర్లకు చెందిన బి.శ్రీలక్ష్మి సాఫ్ట్‌బాల్, ఖోఖో ఆటల్లో దిట్ట. సాఫ్ట్‌బాల్‌లో ఆల్‌రౌండర్‌గా చక్కటి ప్రతిభ కనబరిచి ఇప్పటికే రెండు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంది. గత ఏడాది రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. హరియాణాలో జరిగే జాతీయ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడనుంది. క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యమని తెలిపింది.

తొలిసారి ఎంపిక

సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సబ్ జూనియర్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో బ్యాటర్‌గా, పిచ్చర్‌గా ప్రతిభ చూపి జాతీయ జట్టుకు తొలిసారి ఎంపికైనట్లు రొంపిచర్లకు చెందిన సిహెచ్ అపర్ణ తెలిపింది. ఇప్పటికైనా క్రీడలతో పాటు చదువులోనూ రాణించి మంచి పేరు తెచ్చుకోవడమే ధ్యేయమని పేర్కొంది.

రైతుల హక్కులు కాపాడుతాం

రైతుకు పాసుపుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: రైతుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. మండలంలోని పెట్లూరివారిపాలెంలో గురువారం పాసుపుస్తకాల పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజముద్రతోనే మీ భూమిపై మీకు సంపూర్ణ హక్కు ఉంటుందన్నారు. గ్రామంలో 1017 మంది రైతులకు పాసు పుస్తకాలు వచ్చాయని, అందరికీ అందిస్తామన్నారు. స్వర్ణ సంక్రాంతి- స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎంపీడీవో కృష్ణకుమారి, ఆర్‌ఐ నరసింహారావు, కూటమి నాయకులు గట్టుపల్లి సత్యనారాయణ, పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం అభివృద్ధికి కృషి.. నరసరావుపేట క్రీడలు: పట్టణంలో కోడెల శివప్రసాదరావు స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. స్థానిక స్టేడియంలో అభివృద్ధి పనులను గురువారం పరిశీలించి పురోగతి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు అనువుగా స్టేడియాన్ని ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రవికుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'పది'లో సత్తా చాటితే రూ.లక్ష ప్రోత్సాహకం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు, పక్కన డీఈవో రామారావు

చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే : 'పది' తరగతి ఫలితాల్లో నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచే విద్యార్థికి రూ.లక్ష నగదు ప్రోత్సాహకం అందిస్తామని ఆ పాఠశాల హెచ్‌ఎంను ఘనంగా సత్కరిస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పది ఫలితాల్లో నూరుశాతం లక్ష్యాలను సాధించే విషయమై అన్ని హైస్కూల్ హెచ్‌ఎంలు, ఎంఈవోలతో చిలకలూరిపేట శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో డీఈవో పీవీజే రామారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉండటం విద్యార్థులు, ఉపాధ్యాయులకు వరం అన్నారు. విద్యార్థుల ఆలోచన, అభిరుచులు పసిగట్టి వారిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. పదిలో మంచి ఫలితాలు సాధించేందుకు డీఈవో కృషిని అభినందించారు. డీఈవో పీవీజే రామారావు మాట్లాడుతూ పది ఫలితాల్లో జిల్లా ప్రథమంగా నిలిచేలా హెచ్‌ఎంలు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం 10 విద్యార్థుల 100 రోజుల ప్రణాళిక, మార్కుల ఎంట్రీ, జీఎఫ్‌ఎఎస్ ప్రోగ్రెస్, గ్రాంట్ బిల్లుల అప్‌లోడ్ స్టేటస్, అటెండెన్స్, పరీక్షాపే చర్చ, ఐగాట్ కర్మయోగి, టీఐఎస్, కేజీబీవీ, ఏపీఎంఎస్ ప్రగతి అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఏఎంవో పూర్ణచంద్రరావు, సీఎంవో పరిమి పద్మారావు, ఎంఈవో సత్యనారాయణ సింగ్, శారదా హెచ్‌ఎం రత్నజ్యోతి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పల్లె పండగతో మహర్దశ

చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండగతో గ్రామాల రూపురేఖలు మారిపోతున్నాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారు. చిలకలూరిపేట మండలం గోవిందాపురం పంచాయతీ పరిధిలోని ఈపూరివారిపాలెం, గోరంట్లవారిపాలెం, నాగభైరవారిపాలెం గ్రామాల్లో రూ.7.32 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించి మాట్లాడారు. మండల తెదేపా అధ్యక్షుడు జవ్వాజి మదన్, తెదేపా నాయకులు నాగభైరు ఆంజనేయులు, ఈపూరి బ్రహ్మనాయుడు, ఎంపీడీవో శ్రీనివాసరావు, పశు వైద్యాధికారి డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి.. దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పుల్లారావు అన్నారు. నాదెండ్ల మండలం తూబాడులోని చేస్నాపాలెం ఇండో స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 650 మంది రోగులను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. జీడీసీసీబీ మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, మండల తెదేపా అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, తెదేపా నాయకులు నల్లమోతు హరిబాబు, దగ్గుమల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ ఛైర్మన్‌గా జగ్గారావు ప్రమాణం

జగ్గారావుకు జ్ఞాపిక ఇస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పాళ్లకు చెందిన రావూరి జగ్గారావు (జగ్గారావు) రాష్ట్ర ఎంఎస్ఎంఈ బోర్డు డైరెక్టరుగా బుధవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రముఖులు అభినందించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ మాబ్జాని ఇంకా పలువురు అభినందించిన వారిలో ఉన్నారు.

శీతల గిడ్డంగి నిర్మించరూ!.. వినుకొండ: వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో శీతల గిడ్డంగి ఏర్పాటు చేయాలని పాలకవర్గ అధ్యక్ష ఉపాధ్యక్షులు మురళీకృష్ణయాదవ్, కె.శ్రీనివాసరావు కోరారు. ఈమేరకు గురువారం యార్డును సందర్శించిన ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులును కలిసి వినతిపత్రం అందజేశారు. యార్డులో నాలుగు ఎకరాల ఖాళీ స్థలం ఉన్నందున శీతల గిడ్డంగి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే.. పట్టణంలోని నరసరావుపేట మార్గంలో జాతీయ రహదారి డివైడర్‌పై ఎమ్మెల్యే జీవీ మొక్కలు నాటారు. సుందరీకరణలో భాగంగా సుమారు రూ.30లక్షలతో ప్రధాన రహదారుల్లో పచ్చదనం పెంచేందుకు పురపాలక సంఘం పనులు చేపట్టిందని మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు.

డిమాండ్ ఆధారిత పంటల సాగు మేలు

వినుకొండ: పంట సాగులో రైతుల ఆలోచనలు మారాలని మార్కెట్ డిమాండ్‌ను గుర్తించి పైర్లు వేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచించారు. షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక పథకం కింద ఐసీఏఆర్- భారత వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌యార్డులో దళిత రైతులకు పెట్టుబడి సాయం పంపిణీ కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొన్నారు. యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు మాట్లాడుతూ పంటల సాగులో సాంకేతికతను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. భారత వరి పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబీబీ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవీ అభ్యర్థన మేరకు వినుకొండలో 450 మందికి బ్యాటరీ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు, ర్యాపిడ్ మట్టి పరీక్ష కిట్లు, లింగాకర్షక బుట్టలు, వరి, మొక్కజొన్న విత్తనాలను(ఫౌండేషన్ సీడ్) ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూరగాయలు సాగు చేసి ఆదాయం సాధించిన నూజండ్ల రైతు మోషేను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ జయకుమార్, డాక్టర్ బ్రజేంద్ర, కీటక శాస్త్రవేత్త నగేష్, ఏడీఏ రవికుమార్, ఐడీసీ డైరెక్టర్ పి.నాగేశ్వరరావు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో భవిష్యత్తు బంగారం

ముగిసిన ఏఎన్‌యూ అంతర్ కళాశాల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

మూడో స్థానంలో నిలిచిన ఫార్మసీ కళాశాల జట్టు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని ఏఎన్‌యూ విశ్వవిద్యాలయ పరిశీలకుడు డాక్టర్ దాసరి సూర్యనారాయణ అన్నారు. స్థానిక ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో నిర్వహిస్తున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ క్రీడాకారుల్లో క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి అభినందనీయమన్నారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ మాట్లాడారు.

ఆర్‌వీఆర్ జట్టు విజేత

ఈ పోటీల్లో గురువారం నాలుగు జట్లు లీగ్ దశకు చేరాయి. తొలి మూడు స్థానాల్లో వరుసగా ఆర్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, నరసరావుపేట ఎంఏఎం ఫార్మసీ కళాశాలలు నిలిచాయి. ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావు, డాక్టర్ ఎం.ప్రసాద్, శంకర్, పి.శ్రీనివాస్, రాజా మేరీన్‌బాబు, ఆదిబాబు, గౌరీశంకర్ పాల్గొన్నారు.

అట్టహాసంగా సంప్రదాయ వేడుక

రొంపిచర్ల, వినుకొండ, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేసేలా, సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించటానికి పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ప్రత్యేక అధికారిణి బాలశౌరీలు, ఎంఈవో బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు. బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు పొంగళ్లు చేశారు. వినుకొండ కారంపూడి రోడ్డులోని విద్యావికాస్‌లో బాల, బాలికలు కోలాటమాడి అలరించారు. రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలు పెట్టి ఆడి పాడారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హాజరై పిల్లలతో ముచ్చటించారు. తిమ్మాయిపాలెం రోడ్డులోని భాష్యం ఆంగ్లమాధ్యమ పాఠశాలలో చిన్నారులు గంగిరెద్దుల ఊరేగింపు, హరిదాసు వేషధారణలతో అలరించారు.

రొంపిచర్ల: ముగ్గుల పోటీల్లో బాలికలు

వినుకొండ: భాష్యం పాఠశాలలో..

ప్రమాదానికి కారణమైన వ్యక్తి అరెస్టు

మాట్లాడుతున్న రూరల్ సీఐ బ్రహ్మయ్య, పక్కనే ఎస్సై వెంకటేష్‌బాబు

శావల్యాపురం, న్యూస్‌టుడే: కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిపై కిష్టాపురం సమీపంలో మంగళవారం ద్విచక్రవాహనదారుడి మృతికి కారణమైన ఆటోడ్రైవరును అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ బి.బ్రహ్మయ్య, ఎస్సై మోర్ల వెంకటేష్‌బాబు బుధవారం తెలిపారు. ఈపూరు మండలం కొచ్చెర్లకు చెందిన నాగినీడి తిరుపతయ్య టీవీఎస్ వాహనంపై ఇంటికి వెళ్తుండగా వినుకొండకు చెందిన రాయపాటి అయ్యప్ప వెనుక నుంచి వేగంగా ఆటో నడుపుతూ ఢీకొట్టాడు. గాయాలైన తిరుపతయ్య చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో నిందితుడిని అరెస్టు చేసి వినుకొండ జడ్జి ఎదుట హాజరు పర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

శిరస్త్రాణం ధరించక పోతే జరిమానా.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని, లేకుంటే అపరాధ రుసుం విధిస్తామని వారు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని తెలిపారు. విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయంతో చీడపీడలు దూరం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలవుతున్న జాతీయ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్) పథకం కింద వినుకొండ మండలాన్ని 8 క్లస్టర్లుగా విభజించి ఈ ఏడాది 1000 ఎకరాల్లో పురుగు మందుల అవశేషాలు లేని పంటల సాగు చేపట్టనున్నట్లు ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకుడు సైదయ్య అన్నారు. వినుకొండ మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో భూమిలో కర్బన శాతం పెరిగి నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మెరుగవుతుందన్నారు. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే శక్తి లభిస్తుందన్నారు. ఏపీఎం రామాంజనేయులు, యూనిట్ ఇన్‌ఛార్జి శివలక్ష్మి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు చెందిన రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. 30 రకాల విత్తనాలు భూమిలో చల్లి 45 రోజుల తరువాత కలియదున్నాలని దీని వలన పంటలకు కావాల్సిన అన్ని రకాల పోషకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు తిరుపతిరావు, హనుమంతరావు, నాగరాజు, మండల, గ్రామ సమాఖ్యల సభ్యులు పాల్గొన్నారు.

కొండపై అన్నదానానికి నిర్ణయం

కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న జ్ఞానప్రసన్న బాబా తదితరులు

వినుకొండ: వినుకొండపై అన్నదానం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు గురువారం ఏనుగుపాలెం రోడ్డులోని కాశినాయన అన్నదాన ఆశ్రమంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, గుంటూరు అమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు జ్ఞానప్రసన్నబాబా, కాశినాయన ఆశ్రమాల ప్రధాన నిర్వాహకుడు రామచంద్రనాయన తదితరులు హాజరయ్యారు. కొండపై తాత్కాలికంగా షెల్టర్ ఏర్పాటు చేసి నిత్యాన్నదానం చేయాలని అందుకు అవసరమైన వాటిని సమకూర్చేందుకు దాతలు ముందుకు రావాలని సూచించారు. స్థలం కేటాయింపునకు తాను చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం 11 మందికి మూడేళ్ల పాటు అన్నదానానికి అయ్యే ఖర్చు తాను ఇస్తానని తెలిపారు. వ్యాపారవేత్త చీతిరాల రామారావు కంటైనర్ ఇస్తానని ప్రకటించారు. వీరితో పాటు మరికొందరు కూరగాయలు, వస్తు సామగ్రిని సమకూర్చుతామని హామీ ఇచ్చారు. అనంతరం జ్ఞానప్రసన్న బాబా భక్తులతో కలిసి కొండపైన గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించారు. సమావేశంలో ఆలయ పాలక మండలి అధ్యక్షుడు అచ్యుత కోటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి సుధాకర రెడ్డి, పట్టణ పురోహితుడు శ్రీనివాసశర్మ, లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదాన ప్రధాన సేవకులు మాల్యాద్రి, కాంతారావు పాల్గొన్నారు.

నమ్మాళ్వార్ మోక్షోత్సవం

ఉత్సవ విగ్రహం ఊరేగింపు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో వీణమ్మగుడి భక్త కమిటీ నమ్మాళ్వార్ మోక్షోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దబజారులోని ఆలయ నుంచి పల్లకీలో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. నమ్మాళ్వార్ భక్తితో రచించిన పాశురాల ద్వారా సామాన్యులకు జ్ఞానాన్ని కలిగించారని భక్త కమిటీ సభ్యుడు రెడ్డి కరుణ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గర్రె శ్రీనివాసరావు, రెడ్డి శంకర్, పానుగంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం సమృద్ధి రంగాలకు చేయూత

చెక్కు అందిస్తున్న ప్రాంతీయ మేనేజరు సుభాష్

ఈపూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడి అవసరాన్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు బ్యాంకు పల్నాడు ప్రాంతీయ మేనేజరు పి.సుభాష్ తెలిపారు. బ్యాంకు ఈపూరు శాఖ ఆధ్వర్యంలో గురువారం రుణ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 56మంది లబ్ధిదారులకు రూ.1.25కోట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకుల్లో పదేళ్లుగా లావాదేవాలు జరపని ఖాతాల్లో రూ.8కోట్లు ఉన్నట్లు గుర్తించామని, వీటిని ఖాతాదారులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఈపూరు, వినుకొండ, కొచ్చెర్ల బ్యాంకు శాఖల మేనేజర్లు ఎ.వసంత కుమార్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రమాదం వేలాడుతోంది!

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), నరసరావుపేట టౌన్, న్యూస్‌టుడే

తక్కువ ఎత్తులో నియంత్రిక

విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యధోరణి ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతోంది. జిల్లా కేంద్రం నరసరావుపేటలోని పలు వార్డుల్లో విద్యుత్తు నియంత్రికలు తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదకరంగా మారాయి. అంతేకాక విద్యుత్తు తీగల చుట్టూ చెట్ల కొమ్మలు అల్లుకుని గాలి వీచినప్పుడు నిప్పు రవ్వలు వస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

★ పట్టణంలో బరంపేట నుండి శివుడి బొమ్మకు వెళ్లే దారిలో డ్రెయినేజీ కాలువపై నూతనంగా వంతెన నిర్మించారు. దీనిలో భాగంగా కాలువ పక్కనున్న విద్యుత్తు నియంత్రికను అధికారులు తొలగించి సమీప ఇంటి పక్కనే తక్కువ ఎత్తులో ఉంచారు. వంతెన పూర్తయి నెలలు గడుస్తున్నా నియంత్రికను సరైన స్థలంలో అమర్చలేదు. దీంతో చిన్నారులు ఆటలాడుకునే క్రమంలో నియంత్రిక వద్దకు వెళ్లి ప్రమాదం బారిన పడతారని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నియంత్రికకు దిమ్మె ఏర్పాటు చేసి సక్రమంగా అమర్చాలని కోరుతున్నారు. ★ అరండల్‌పేట మాలక్ష్మీ చెట్టు వద్ద విద్యుత్తు తీగలకు చెట్ల కొమ్మలు తగిలి నిప్పురవ్వలు వస్తున్నాయని స్థానికులు తెలిపారు. ఎక్కువ విద్యుత్తు తీగలు ఉండటంతో ప్రమాదం సంభవించవచ్చని తెలిపారు. అంతేకాక పలు వార్డుల్లో ఇనుప స్తంభాలకు విద్యుత్తు సరఫరా అవుతోందని అధికారులు గమనించి వాటిని తొలగించాలని కోరుతున్నారు. ★ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఓ స్తంభంపై ఫ్యూజ్ పెట్టెలకు తలుపులు లేవు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నరసరావుపేట విద్యుత్తు డీఈ రాంభొట్లు, ఏఈ రఫీని వివరణ అడగ్గా ఆయా ప్రాంతాలకు సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.

చెట్ల కొమ్మల్లో విద్యుత్తు తీగలు

సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి

వినుకొండ రూరల్: న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి తప్పులు లేని కచ్చితమైన సర్వేను సకాలంలో పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో గూడూరి బాల కోటేశ్వరరావు అన్నారు. ఉప్పరపాలెం, బ్రాహ్మణపల్లి, చీకటీగలపాలెం గ్రామ సచివాలయాలను గురువారం తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. సిటిజన్ ఈకేవైసీ సర్వేను పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఇప్పటి వరకు ఎంత శాతం పూర్తి చేశారని ఆరా తీశారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మండలం ముందుండేలా చూడాలని కోరారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సక్రమంగా హాజరు కావాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టి తొలిసారి సచివాలయాల పర్యటనకు వచ్చిన డిప్యూటీ ఎంపీడీవోను సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు చెన్నారావు, శ్రీనివాసరావు, జిలానీ, ఎంసీవో ప్రభాకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల - చిరుమామిళ్ల గ్రామాల మధ్య రహదారిపై ప్రయాణిస్తున్న ట్రాక్టర్ గురువారం అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్‌పైనే విద్యుత్తు స్తంభం పడిపోయింది. ఆ సమయంలో సరఫరా నిలిచిపోవడంతో త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పిపోయింది. ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

గ్యాస్ సిలిండర్ల చోరీ

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో 32వ వార్డు విష్ణుకుండినగర్‌లోని రామాలయం వద్ద ఓ ఉపాధ్యాయుడి ఇంట్లో మెట్ల కింద పెట్టిన రెండు సిలిండర్లు బుధవారం రాత్రి చోరీకి గురయ్యాయి. వారం క్రితం ఇదే వార్డులో మరో వ్యాపారి ఇంట్లో మొదటి అంతస్తులో ఉంచిన సిలిండర్ తీసుకెళ్లారు. గతంలో ఇలాగే పలు ఇళ్లలో గ్యాస్ బండలు చోరీ అయ్యాయి. చలికాలం కావడంతో జన సంచారం తగ్గి దొంగలు రెచ్చిపోతున్నారని పోలీసులు రాత్రివేళ నిఘా పెంచి చోరీలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రకటన

నా క్లయింటు పల్నాడు జిల్లా, నూజండ్ల మండలం, తిమ్మాపురం గ్రామ కాపురస్తురాలు మందపాటి గురవయ్య గారి భార్య ధనలక్ష్మీ అందించిన సమాచారము ప్రకారము యావన్మందికి తెలియజేయునది ఏమనగా... ది. 18-05-2010న నా క్లయింటు వినుకొండ మునిసిపాలిటీ, వినుకొండ డి.నెం. 277/ఎ1లో చ.గ. 121-0లు (ప్లాటు నెం. 52, 53 తాలూకా య. 0-10టలో) ఖాళీ స్థలమును జడ్డా రామయ్య వగైరాల వలన విక్రయ పొంది వినుకొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 3737/2010గా రిజిష్టరు పొందియున్నారు. ది. 07-01-2026న నా క్లయింటు షుమారు సాయంత్రం 4 గంIIల సమయంలో వినుకొండ టౌన్, లాయర్స్ స్ట్రీట్ నందు ఫోటోస్టాట్ సెంటర్‌కు వెళ్ళిన సమయంలో నా క్లయింటుకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 3737/2010 గల కవరు పోయినది. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై ఒరిజినల్ దస్తావేజు నెం. 3737/2010 ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేయగలరు.

స్థలం: వినుకొండ, తేదీ: 08-01-2026

సం/- యలవర్తి శ్రీనివాసరావు

న్యాయవాది & నోటరి, సురేష్ మహల్ రోడ్డు, వినుకొండ – 522 647

సెల్ నెం. 94408 35056

(c) eenadu

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

అందుబాటులోకి కంటి వైద్య సేవలు

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో కంటి వైద్యసేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రం గత ఏడాది మూత పడింది. ఆ తర్వాత ఇక్కడ పనిచేస్తున్న కంటి వైద్య నిపుణురాలు వేరేచోటుకు బదిలీ అయ్యారు. దీంతో చాలాకాలంగా కంటి వైద్య సేవలు ఆసుపత్రిలో నిలిచిపోయాయి. ఇటీవలే కంటి డాక్టర్‌ను నియమించడంతో కంటి సంబంధ పరీక్షలు, చికిత్సలు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మాట్లాడుతున్న మేనేజర్ భరత్‌కుమార్

మోర్జంపాడు(మాచవరం), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం మోర్జంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవార్డు కళా బృంద సభ్యులు, సైబర్‌క్రైమ్, బ్యాంకింగ్ రంగంలో సాంకేతికత, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ భరత్‌కుమార్, పాఠశాల కమిటీ ఛైర్మన్ పాపయ్య, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మౌనిక, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని నాగార్జుననగర్ నందిగామ డొంక రోడ్డులోని స్వీట్స్ తయారీ కార్ఖానా వద్ద రోడ్డుపై చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. వాటిని తొలగించి రోడ్డు, పరిసరాలను పరిశుభ్రంగా మార్చాలి. - **స్థానికులు, నాగార్జుననగర్.** ✔ రోడ్డుపై చెత్త, వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకుంటాం. - **విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్.** – సత్తెనపల్లి, న్యూస్‌టుడే
? పట్లవీడులోని ముస్లిం బజారులో వీధిలైట్లు వెలగడంలేదు. - **స్థానికులు, పట్లవీడు గ్రామం.** ✔ కొత్తవి ఏర్పాటుచేయిస్తాం. - **చంద్రం, పంచాయతీకార్యదర్శి** ? గ్రామంలోని ప్రధానవీధిలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. - **బుడ్డానాయక్, కొత్తపుల్లారెడ్డిగూడెం.** ✔ సిబ్బందిని పంపించి పూడికలు తీయిస్తాం. - **రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి.** – న్యూస్‌టుడే, వెల్దుర్తి.

నిఘా పెట్టారు.. కళ్లెం వేశారు..!

- జాతీయ రహదారిలో సీసీ కెమెరాల ఏర్పాటు
- రెండు నెలల్లో 60 శాతం తగ్గిన ప్రమాదాలు

రఘురామ్‌నగర్ (సత్తెనపల్లి), న్యూస్‌టుడే

రోడ్డు ప్రమాదాలకు కళ్లెం వేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసుశాఖ సద్వినియోగం చేసుకుంటోంది. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్ని గుర్తించి బ్లాక్ స్పాట్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది. నిఘా నీడలో ప్రమాదాలకు కారణాలను పరిశీలించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో నిత్యం ప్రమాదాలతో రక్తమోడే పేరేచర్ల- కొండమోడు 167 ఏజీ రహదారి మార్గంలో ప్రమాదాల్ని నిలువరించేందుకు ప్రభుత్వశాఖలు సమన్వయంతో తీసుకుంటున్న నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి.

బ్లాక్‌స్పాట్‌లు ఇవీ

జాతీయ రహదారిపై సత్తెనపల్లి పట్టణ పరిధిలో ఎన్నెస్పీ పెదకాల్వ, ఐదులాంతర్ల సెంటర్, నరసరావుపేట రోడ్డు మలుపు, నందిగామ అడ్డరోడ్డు, ధూళిపాళ్ల క్రాస్‌రోడ్డు, కంటెపూడి, కొండమోడు అడ్డరోడ్డు, అనుపాలెం చప్టా, రెడ్డిగూడెం చప్టా,

పేరేచర్ల- కొండమోడు జాతీయ రహదారిపై సీసీ కెమెరాల ఏర్పాటును పర్యవేక్షిస్తున్న సీఐ హైమారావు

బెల్లంకొండ అడ్డరోడ్డులను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సత్తెనపల్లి పట్టణం, మండలం, రాజుపాలెం, బెల్లంకొండ మండలాల పరిధిలో ఉన్న జాతీయ రహదారిలో ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డుల్ని గుత్తేదారుతో ఏర్పాటు చేయిస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో గుంతలు పూడ్చడం, రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. సైన్‌బోర్డులు, రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించే బోర్డులు కూడా ఏర్పాటు చేయనున్నారు.

ముందస్తు చర్యలతో మేలు

సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల పరిధిలోని జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రోడ్లలో 25 బ్లాక్‌స్పాట్‌లను అధికారులు గుర్తించారు. తొమ్మిది పోలీసు స్టేషన్‌ల పరిధిలో 149 సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి వాటితో రోడ్డు ప్రమాదాలను విశ్లేషిస్తున్నారు. పోలీసు, రవాణా, ఎన్‌హెచ్‌ఏఐ, రెవెన్యూ, మున్సిపల్‌శాఖలు సమన్వయంతో రోడ్డు ప్రమాదాలకు కళ్లెం వేసే చర్యలు తీసుకుంటున్నాయి. జాతీయ రహదారి వెంట తీసుకున్న భద్రతా చర్యలతో రెండు నెలల్లో ప్రమాదాలు 60 శాతం వరకు తగ్గాయి. బ్లాక్‌స్పాట్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి రోడ్డు ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ హనుమంతరావు చెప్పారు. పేరేచర్ల-కొండమోడు జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.

తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు

మ్యాప్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి, అధికారులు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రతి ఇంటికి తాగునీరందించే జలజీవన్ మిషన్ పథకానికి సంబంధించిన ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి గురువారం వెల్దుర్తిలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి భూమిపూజ చేశారు. మండలంలో 45 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే మండాది, ఉప్పలపాడు, పట్లవీడు మరికొన్ని గ్రామాలలో ట్యాంకుల నిర్మాణం మెదలైందని, మిగిలిన గ్రామాల్లో మెదలుపెడతామని తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా అందించే తాగునీటి పైపులైను రోడ్‌మ్యాప్‌ను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు.

రైతులు ఉద్యాన పంటలు సాగుచేయాలి: సంప్రదాయ పంటలైన ప్రత్తి, మిర్చి తదితర పంటల సాగులో మండలంలోని రైతులు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారిని ఉద్యాన పంటల సాగువైపు మళ్లించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వెల్దుర్తిలో అధికారులతో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సమావేశం నిర్వహించారు. మండల ఉద్యానశాఖాధికారి మెహన్, పాల్గొన్నారు.

మెడికల్ సీట్లు కేటాయింపుపై హర్షం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాలకు ఈ విద్యా సంవత్సరంలోనే వంద సీట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలకు వందసీట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాలకు రూ.195 కోట్లు మంజూరు చేయగా గత వైకాపా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికారులతో కలిసి మెడికల్ కళాశాలను సందర్శించి నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించి పనులు వేగవంతంగా చేయాలని సూచించినట్లు తెలిపారు. జాతీయ వైద్య మండలి సిఫార్సు మేరకు ఈ విద్యాసంవత్సరంలోనే మెడికల్ కళాశాలలో వంద సీట్లు కేటాయింపు, వైద్య కళాశాలకు 237 మంది వైద్యులు, బోధనాసుపత్రికి 600 మంది సిబ్బందిని సమకూర్చేందుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణతో మెలగాలి

సమష్టి దివ్య పూజాబలి నిర్వహిస్తున్న విచారణ గురువులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ముగ్గురు రాజుల మహోత్సవంతో పెదకూరపాడు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. విచారణ గురువులు జై శ్యామ్, రాజారెడ్డి, పుట్టి సుందరరాజు, గోవింద రాయన్న, మర్రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని గురువారం మహోత్సవ సమష్టి దివ్య పూజాబలి నిర్వహించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ క్షమ, దయ కలిగి ఇతరులను ప్రేమించాలని, ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని, ఎదుటివారికి సాయపడాలని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాయంత్రం కొవ్వొత్తుల సమర్పణ నిర్వహించారు. తేరు ప్రదర్శనతో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

గొడవలతో జీవితం నాశనం చేసుకోవద్దు

మాట్లాడుతున్న మాచర్ల గ్రామీణ సీఐ నఫీజ్ బాషా

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన

వెల్దుర్తి, న్యూస్‌టుడే: చిన్నప్పటి నుంచి ఒకే ఊరిలో అన్నదమ్ములుగా కలిసి మెలిసి పెరిగి, చిన్నపాటి పొరపాట్లతో ఘర్షణల్లో తలదూర్చి జీవితాలు నాశనం చేసుకోవద్దని మాచర్ల గ్రామీణ సీఐ నఫీజ్‌బాషా అన్నారు. మండలపరిధిలోని గుండ్లపాడు గ్రామంలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఫ్యాక్షన్ గొడవలపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో సీఐ నఫీజ్‌బాషాతో పాటు తహసీల్దారు రాజశేఖర్ నాయక్, ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు. సీఐ మాట్లాడుతూ చట్టాలు కఠినంగా ఉంటాయని, ఒకసారి గొడవలు జరిగి కేసులు నమోదు అయితే ప్రభుత్వం తరపునుంచి సంక్షేమ పథకాలు రావని చెప్పారు. ఎవరైతే గ్రామాల్లో గొడవలకు కారణమవుతారో వారిమీద రౌడీషీట్లు నమోదు చేస్తామన్నారు. రౌడీషీటు తెరిస్తే గ్రామంలో జరిగే ప్రతిగొడవకు అనుమానించాల్సి వస్తుందన్నారు. క్షణికావేశంలో దాడికి పాల్పడిన, ఇతరుల మాటలు విని పచ్చగా వున్న పల్లెల్లో చిచ్చు రాజేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో పోలీస్‌పికెట్ నడుస్తుందని, సమస్య ఏదైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం తహసీల్దారు రాజశేఖర్‌నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఒక్క గుండ్లపాడు గ్రామంలోనే సచివాలయ ఉద్యోగులు 18మంది ఉండటం గర్వకారణమని, పిల్లలు చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్తున్నారన్నారు. పెద్దలు మాత్రం పంతాలు, పగలు వీడకుండా దాడులు చేసుకుంటున్నారని, ఇప్పటికైనా గ్రామాన్ని ప్రశాంతంగా ఉంచాలన్నారు. ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతోనే ఫ్యాక్షన్ ముద్రను చెరపగలమన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో చిన్న గొడవలే హత్యలకు దారితీస్తున్నాయన్నారు. ప్రశాంతంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు.. అలరించిన రంగవల్లులు

ముగ్గులు తిలకిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సత్తెనపల్లి, ముప్పాళ్ల : సంక్రాంతి సంబరాలు షురూ అయ్యాయి. పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన సంక్రాంతి రంగవల్లుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు కమిషనర్ ఆనంద్ కుమార్, డీఈ మధుసూదనరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ విజయసారథి, ఆర్వో అప్పారావు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ముప్పాళ్ల మండలంలోని మాదల జ్యోతిబా పులె బీసీ బాలికల గురుకుల పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన 20 మంది చిన్నారులకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి ప్రాముఖ్యతను వైద్యులు శివరామకృష్ణ, తేజస్విని విద్యార్థినులకు వివరించారు. ప్రిన్సిపల్ లక్ష్మీసునీత, సేవాసంస్థ బాధ్యుడు బుల్లిబాబు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయ ఈవోగా సైదయ్య

మాచర్ల (కారంపూడి): మాచర్ల చెన్నకేశవస్వామి ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా పూజల సైదయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈవోగా ఉన్న పూర్ణచంద్రరావు గురజాలకు బదిలీ అయ్యారు. సైదయ్యకు బాధ్యతలను పూర్ణచంద్రరావు అప్పగించటంతో పాటు ఆయన్ను సన్మానించారు. ఈసందర్భంగా సైదారావు మాట్లాడుతూ ఆలయ భూముల పరిరక్షణతో పాటు దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలి

గ్రామపెద్దలకు సూచనలు ఇస్తున్న గురజాల డీఎస్పీ జగదీష్

దుర్గి, న్యూస్‌టుడే: ప్రశాంత వాతావరణంలో దుర్గి వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్ల జరుపుకోవాలని, ఆమేరకు గ్రామ పెద్దలు ముందుకు రావాలని గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. గురువారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌లో గ్రామపెద్దలు, జాతర కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాతర రోజున గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల పర్యవేక్షణ ఉంటుందని, గ్రామస్థులు సహకరించాలని కోరారు. పార్టీలకు అతీతంగా తిరునాళ్లను నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సుధీర్‌కుమార్, గ్రామపెద్దలు శెట్టిపల్లి నరసింహారావు, శింగు నాగేశ్వరరావు, సూరె వెంకటేశ్వర్లు, బీమా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభలు విజయవంతానికి వినతి

వెల్దుర్తి, దాచేపల్లి, న్యూస్‌టుడే: 51వ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని శిరిగిరిపాడు గిరిజన ఆశ్రమపాఠశాలలో రాష్ట్ర కౌన్సిల్‌సభ ఆహ్వాన పత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ నెల 10, 11 తేదీల్లో గుంటూరు ఏసీ కళాశాలలో యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి వి. నాగేశ్వరరావు తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలే.. పశువులకు మేత

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలోని వడ్డవల్లి పోలేరమ్మతల్లి ఆలయం ముందు చెత్త, వ్యర్థాలతో అపరిశుభ్రంగా మారింది. నాలుగు రోడ్ల కూడలిలో మినీ డంపింగ్ యార్డును తలపించేలా వ్యర్థాలు పడేస్తున్నారు. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల మధ్య చెత్త, వ్యర్థాలతో మూగజీవాలు అక్కడకు చేరుతున్నాయి. ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లను తిని అనారోగ్యం పాలవుతున్నాయి. చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధికి నిధులు ఇవ్వండి

ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: గుంటూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎంతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి వివిధ నిధులు కేటాయించాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

గురజాల: గురజాల ప్రభుత్వ కళాశాల 51వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచిపేరు తీసుకు రావాలని ఆర్‌జేడీ పద్మ అన్నారు. ప్రిన్సిపల్ ఉప్పల రవి, ఎంఈవోలు ఆకుల సత్యన్నారాయణ, సాంబశివరావు, ప్రధానోపాధ్యాయుడు రఘురామమూర్తి, బీవీఎల్ పద్మావతి, టి. భానుకిషోర్, ఇ. పునీతకుమారి, పూర్వ విద్యార్థులు బడిదెల శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు.

ఆకట్టుకున్న ఎగ్జిబిషన్

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

దుర్గి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దుర్గి ఆదర్శపాఠశాలలో గురువారం నిర్వహించిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈసందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతోపాటు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముందుకొచ్చారు.. ముళ్లపొదలు తొలగించారు

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ మండలంలోని ప్రధాన రహదారులకు ఇరువైపుల ఉన్న ముళ్ల పొదలను స్థానిక ఎస్సై పి.గోపి ఆయా గ్రామాల నాయకులతో మాట్లాడి తొలగింపు చర్యలు చేపట్టారు. గురువారం మండలంలోని చండ్రాజుపాలెం, వన్నాయపాలెం గ్రామాల ప్రధాన రహదారులకు ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్లను జేసీబీతో తొలగించారు. చండ్రాజుపాలెం గ్రామానికి చెందిన పెదకూరపాడు నియోజకవర్గం టీడీపీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు, వన్నాయపాలెం గ్రామ నాయకుడు మేకల సాంబశివరావు సహాయ సహకారాలతో ముళ్ల చెట్లను తొలగించినట్లు ఆయన తెలిపారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ

బహుమతులందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు బహుమతులు సొంతం చేసుకున్నారు. గురువారం ఈనాడు ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని ఓక్ బ్రిడ్జి పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. శ్రీకళాజ్యోతి, హరీష్‌రెడ్డి, శ్రీలక్ష్మీలు వరుసగా తొలి మూడు స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయులు దరియావలి, రాజేశ్వరి, లక్ష్మీదేవి బహుమతులు ప్రదానం చేశారు.

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడేందుకు పాతకేసుల్లో నిందితులు, రౌడీషీటర్లపై పోలీసు నిఘా ఉంచిందని మాచర్ల గ్రామీణ సీఐ నఫీజ్ బాషా అన్నారు. గురువారం మాచర్ల మండలంలోని జమ్మలమడక గ్రామంలో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని 41 ద్విచక్ర వాహనాలు, 21 కొడవళ్లు, 5 ఇనుపరాడ్లు, 6 గడ్డపారలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు, వివాదాలు, ఘర్షణలకు ఎంతటి వారు పాల్పడినా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐ వెంకటరమణ, ఎస్సైలు సత్యనారాయణ, వినోద్, అశోక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి పట్టణంలోని ఎర్రకుంట కాలనీలో నివసిస్తున్న పేదలకు వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఎర్రగుంట కాలనీలో 15 ఏళ్లుగా నివసిస్తున్నామని ఇంటి పట్టాల కోసం పలుమార్లు అర్జీలు పెట్టినా ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోయారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకట్రావు, వెంకటరెడ్డి, రామయ్య, సైదా నాయక్, మహబూబ్ సుభాని, కొండలు తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబుకు తొత్తులుగా ఆర్యవైశ్య సంఘాలు'

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులపై విపరీతంగా దాడులు పెరిగాయని మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ విమర్శించారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో గురువారం జరిగిన కోటి దీపోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. విజయవాడ, పొదిలి, దర్శి, పిడుగురాళ్లతోపాటు వివిధ ప్రాంతాల్లో ఆర్యవైశ్యులపై దాడులు జరిగాయన్నారు.

అవీ ఇవీ

పిల్లల ప్రవర్తనను గమనించాలి

బలిజేపల్లి(రాజుపాలెం), న్యూస్‌టుడే: కళాశాలకు వెళ్లే పిల్లలు చెడు అలవాట్లకు లోను కాకుండా తల్లిదండ్రులు గమనించాలని సత్తెనపల్లి డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామమైన బలిజేపల్లిలో పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 31 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, నాలుగు గొడ్డళ్లు, రెండు కత్తులు, ఒక బరిసెను స్వాధీనం చేసుకొన్నారు.

నకరికల్లు, న్యూస్‌టుడే: సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతురావు, నకరికల్లు ఎస్సై సతీష్ నకరికల్లు మండలంలోని ప్రధాన రహదారులను గురువారం తనిఖీ చేశారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, అప్రాంతంలో సిగ్నల్ లైట్లు, సీసీ కెమెరాలు, బారికేడ్ల ఏర్పాటును పరిశీలించారు.

కుట్టు శిక్షణతో మహిళలకు జీవనోపాధి

దాచేపల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ మహిళలకు మెరుగైన జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆంధ్ర సిమెంట్స్ లిమిటెడ్(సాగర్ గ్రూప్) అధ్వర్యంలో దాచేపల్లి మండల పరిధిలోని గామాలపాడు, రామాపురం గ్రామ కేంద్రాల్లో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాలను గురువారం ప్రారంభించినట్లు ప్లాంట్ హెడ్ సుబ్బారావు తెలిపారు. మూడు నెలల పాటు జరిగే ఈ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రామకృష్ణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, సర్పంచులు సురేష్, రామకోటయ్య, గ్రామ పెద్దలు వినోద్‌రెడ్డి, వీరా రామిరెడ్డి, జానకీరామయ్య, శ్రీనివాసరావు, సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

దుర్గి: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఇంటర్‌విద్య ఆర్జేడీ పద్మ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 24వ వార్షికోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకురాలిగా ఎంపికై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ నుంచి పురస్కారం అందుకున్న కళాశాల అధ్యాపకురాలు పగడాల లక్ష్మీదేవి దంపతులను పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పూలదండలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

విద్యార్థులకు అవగాహన

దాచేపల్లి, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 కార్యక్రమంలో భాగంగా దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వి. శివపార్వతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు

గురజాల: గురజాల మండల పరిధిలోని పలు గ్రామాల్లోని దుకాణాల్లో సత్తెనపల్లి తూనికలు కొలతల అధికారి జాన్ సైదా తనిఖీ చేశారు. ఓ దుకాణంలో 10 బస్తాల బియ్యం సీజ్ చేశారు. మరో దుకాణంలో కాటాలో ముద్రణ లేకపోవడంతో కేసు నమోదు చేశారు. చర్లగుడిపాడులో తూకాల్లో వ్యత్యాసాలు ఉండటంతో రెండు కేసులు నమోదు చేశారు.

తెదేపా కార్యకర్తల మృతికి సంతాపం

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: క్రోసూరులోని మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి సోదరుడు దశరథరామిరెడ్డి (65), బీసీ మహిళా కార్యకర్త పుట్లమ్మ(68) మృతిపట్ల ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గురువారం సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించారు. మండల తెదేపానేతలు కాశయ్య, నలజాల కోటేశ్వరరావు, మన్నెం శ్రీను, యోహాను చిలకా రవి, సతీష్‌లు నివాళులర్పించారు.

పుస్తకాల పంపిణీ

మాచవరం: పదో తరగతి విద్యార్థులకు అందజేసే విద్యా జ్యోతి పుస్తకాలను గురువారం మాచవరం ఉన్నత పాఠశాలలో పంపిణీ చేశారు. తహసీల్దారు నాగమల్లేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి-2 శ్రీధర్ అందజేశారు. పదో తరగతి తుది పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియంత్రికల చోరీ కేసులో ఏడుగురి అరెస్టు

మాచర్ల (కారంపూడి): పంట పొలాల్లో విద్యుత్తు నియంత్రికలు పగలగొట్టి రాగి తీగలు చోరీ చేస్తున్న ఏడుగురిని మాచర్ల పోలీసులు అరెస్టు చేశారు. మాచర్ల పట్టణ సీఐ వెంకటరమణ గురువారం వివరాలు వెల్లడించారు. గత నెల 31న మాచర్ల శివారుల్లోని మక్కెన బంగారయ్య పొలంలో నియంత్రికలో రాగి తీగ చోరీ చేసినట్లు విజయపురిసౌత్ ఏఈఈ ఫిర్యాదు చేశారు. పోలీసులు రెండు బృందాలుగా విడిపోయి విచారణ చేపట్టడంతో పాటు పాత సామగ్రి కొనే దుకాణాలపై నిఘా పెట్టారు. బుధవారం రాత్రి పట్టణానికి చెందిన కోటేశ్వరరావు దుకాణంలో రాగితీగల అమ్మకానికి కొంతమంది వచ్చినట్లు సమాచారం రావటంతో ఎస్సై రమేష్ తన సిబ్బందితో కలిసి దుకాణం వద్ద తచ్చాడుతున్న మరియదాసు, కమల్, అనీల్, జయవెంకటస్వామి, వెంకట నాగార్జున, మల్లయ్య, కోటేశ్వరరావులను అదుపులోకి తీసుకున్నారు. వీరు 21 నియంత్రికలను ధ్వంసం చేసి 105 కిలోల రాగి తీగలను అమ్మినట్లు ఒప్పుకున్నారు. వీరిని గురువారం కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

ఇద్దరు విద్యార్థులకు గాయాలు

నకరికల్లు: చల్లగుండ్ల గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రొంపిచర్ల మండలం చాకలికుంట తండాకు చెందిన విద్యార్థులు దుర్గా ప్రసాద్, శామ్యూల్ గాయపడారు. ద్విచక్ర వాహనంపై నకరికల్లుకు వచ్చి తిరుగు ప్రయాణంలో లారీ ఢీకొంది. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉయ్యాలే ఉరితాడై.. బాలిక మృతి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఉయ్యాలే ఉరితాడైంది. బాలిక నిండు ప్రాణం తీసింది. సరదాగా ఆడుకుంటున్న కుమార్తె విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. క్రోసూరుకు చెందిన అంకాల్ల రక్షిత(14) స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. గుంటూరు నుంచి వచ్చిన పిన్ని ఎనిమిది నెలల కుమార్తె కోసం ఇంటిపై గదిలో చీరతో ఉయ్యాల కట్టారు. బంధువు వచ్చినప్పుడు మళ్లీ కట్టే పని లేకుండా చీర అలాగే ఉంచారు. గురువారం సోదరుడితో కలిసి రక్షిత స్కూలుకి వెళ్లి వచ్చింది. ఇంటికి వచ్చిన తర్వాత రాత్రి సమయంలో ఉయ్యాల ఊగేందుకెళ్లి చీర గొంతు బిగుసుకుంది. బాలిక తల్లి బూలక్ష్మి వెళ్లి చూడగా చలనం లేకుండా పడుంది. వెంటనే ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు.

➡ పట్టణంలోని రంగారెడ్డికాలనీకి చెందిన భారతి, మహతిపాఠశాల నుంచి ఇంటికి ఆటోలో వస్తుండగా ఆటో పడి ఇద్దరికి గాయాలయ్యాయి.

గుప్త నిధుల తవ్వకాలకు యత్నం.. ఆరుగురి అరెస్టు

మాచవరం, న్యూస్‌టుడే : గుప్త నిధులు తవ్వేందుకు యత్నించిన పలువురిపై గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సింగరాయపాలెం తండా సమీపంలోని సింగరుట్ల శ్రీలక్ష్మీనరసింహా స్వామి కొలువుదీరిన కొండపై గుప్త నిధుల తవ్వకాలు చేపట్టేందుకు తెల్లవారు జామున పలువురు నాలుగు ద్విచక్ర వాహనాలపై కొండ దిగువకు వచ్చారు. పొలంలో కాపలా వెళ్లిన రైతులు చూసి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెళ్లి తవ్వకాలు చేపట్టేందుకు వచ్చిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని పలుగు, పారలు, ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు.

దుకాణంలో రూ.30 వేలు చోరీ

అమరావతి, న్యూస్‌టుడే: గుంటూరు రహదారిలో బస్టాండ్ సమీపంలో ఉన్న ఫ్లైఉడ్ దుకాణంలో చోరీ జరిగింది. దుకాణం యజమాని బిల్లూరి శ్రీనివాసరావు బుధవారం రాత్రి దుకాణానికి తాళాలు వేసి వెళ్లిన తరువాత అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. సీసీ కెమెరాలో దృశ్యాలు గుర్తించి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రూ. 30 వేలు నగదు అపహరణకు గురైనట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అచ్చయ్య తెలిపారు.

తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

సత్తెనపల్లి: మద్యం తాగి వాహనాలు నడిపిన ఎనిమిది మందికి రూ.10 వేలు చొప్పున, పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 10 మందికి ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున రెండో ఏసీజే కోర్టు జడ్జి జె.సుజన్‌కుమార్ జరిమానాలు విధించారు. వివరాలను పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు గురువారం తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన యువతి మృతి

రాజుపాలెం, న్యూస్‌టుడే: ప్రేమించి పెళ్లి చేసుకొంటానని నమ్మించి మోసం చేయడంతో ఓ యువతి బలవన్మరణానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. పెదనెమలిపురిలో ఒకే సామాజిక వర్గానికి చెందిన యువతి, యువకుడు ప్రేమించుకొన్నారు. కొన్ని రోజుల తరువాత యువకుడు పెళ్లికి ఒప్పుకోకపోవడంతో యువతి గత నెల 28న ఎలుకల మందు తిని ఆత్మహత్యకు యత్నించింది. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది.

రోడ్డుప్రమాదంలో ఒకరు

దుర్గి: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. దుర్గి గ్రామానికి చెందిన మారాసు వెంకటగోపాల కృష్ణ, వల్లెబోయిన నాసరయ్య (52) ద్విచక్రవాహనంపై దుర్గి నుంచి నరసరావుపేట వెళుతుండగా అడిగొప్పల గ్రామం సమీపంలో మూలమలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పింది. వెనుక ఉన్న నాసరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం నడుపుతున్న వెంకటగోపాల కృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి.

చికిత్స పొందుతూ మహిళ..

పిడుగురాళ్ల: గతనెల చలిమంట దగ్గర చీరకు నిప్పంటుకొని గాయాలైన మహిళ జూపూడి మల్లేశ్వరి(32) గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం చనిపోయినట్లు ఎస్సై డి. శివనాగరాజు తెలిపారు.

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం
శుక్రవారం జనవరి 9, 2026

ప్రమాణాలు నీట్లో.. ప్రాణాలు గాల్లో!

24.10.25
తెల్లవారుజామున కర్నూలు జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై 19 మంది మృత్యువాత పడ్డారు.

07.01.26
వేకువజామున తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పైవంతెనపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. ప్రమాదాన్ని డ్రైవరు గుర్తించడంతో అంతా సురక్షితంగా బయటపడ్డారు.

ఈనాడు, పార్వతీపురం

ప్రైవేటు బస్సుల ప్రమాదాలు భయాందోళన కలిగిస్తున్నాయి. కొందరు ట్రావెలర్స్ కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా వాహనాలు రోడ్డెక్కిస్తున్నారు. దీంతో ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నిరంతరం పర్యవేక్షించాల్సిన రవాణా శాఖాధికారులు నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు. ఎక్కడైనా ఘటన జరిగితే కొన్ని రోజులు హడావుడి.. ఆ తర్వాత మళ్లీ మామూలే. సంక్రాంతి పండగ వేళ ప్రయాణికులు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. ఈ నేపథ్యంలో యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

భద్రత పట్టని ప్రైవేటు బస్సులు

పండగ వేళా నామమాత్రపు తనిఖీలే

అక్కడ రిజిస్ట్రేషన్.. ఇక్కడ ఆపరేషన్

ఉమ్మడి జిల్లా మీదుగా తిరిగే ప్రైవేటు బస్సుల్లో 95 శాతానికి పైగా మన రాష్ట్ర రిజిస్ట్రేషన్లు లేవు. వాటిని నాగాలాండ్, పుదుచ్చేరి, సిక్కిం రాష్ట్రాల్లోని తప్పుడు చిరునామాలతో రిజిస్ట్రేషన్లు చేసి మన రాష్ట్రంలో దూర ప్రాంతాలకు నడుపుతున్నారు. టూరిస్ట్ బస్సుల పేరుతో ప్రయాణికుల సర్వీసుల మాదిరి నిర్వహిస్తున్నారు.

స్లీపర్‌లో మారని సీను

పలు స్లీపర్ బస్సులు అదనంగా రెండు బెర్తులు ఏర్పాటు చేసుకుని తిరుగుతున్నాయి. కర్నూలు ప్రమాదం తర్వాత తనిఖీలు చేపట్టడంతో చాలామంది యజమానులు వాటిలో అదనపు బెర్తులు తొలగించారు. బీఎస్-6 వాహనాలు అందుబాటులోకి వచ్చినా భద్రత ప్రమాణాలు పాటించడంలో ప్రైవేటు సంస్థల యజమానులు గాలికొదిలేస్తున్నారు. ఆకస్మికంగా అగ్ని ప్రమాదం జరిగితే నియంత్రించలేని పరిస్థితి ఎదురవుతోంది.

★ పార్వతీపురం, పాలకొండ, రాజాం, విజయనగరం నుంచి రోజూ ప్రైవేటు బస్సులు దూరప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి.

★ పార్వతీపురం, శ్రీకాకుళం నుంచి బయలుదేరే కొన్ని సర్వీసులు విజయనగరం మీదుగా వెళ్తున్నాయి. ఎక్కువగా హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, రేపల్లె, చీరాలకు నడుస్తున్నాయి.

★ చాలావరకు వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకుపోతున్నాయి.

★ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ప్రధాన పట్టణాలకు ఆయా రాష్ట్రాల బస్సులు ఉమ్మడి జిల్లా మీదుగా 150కి పైగా తిరుగుతున్నాయి.

★ ఎక్కువ సర్వీసులు రాత్రి పూట ప్రయాణించడం, మితిమీరిన వేగం, డ్రైవర్లకు సరైన నిద్ర లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

★ అగ్నిమాపక రక్షణ ప్రమాణాలు చాలామంది పాటించడం లేదు.

★ రవాణా శాఖాధికారులు ఎవరినైనా పట్టుకుని జరిమానా విధించేందుకు సిద్ధపడితే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో వారిపై ఒత్తిడి తెస్తున్నారు.

అయిదు బస్సులను సీజ్ చేశాం

కర్నూలు బస్సు ప్రమాదం తర్వాత జిల్లా మీదుగా రాకపోకలు సాగించే 27 ప్రైవేటు బస్సులను గుర్తించి గత మూడు నెలల్లో తనిఖీలు చేపట్టామని, వాటిలో అయిదు బస్సులను సీజ్ చేశామని విజయనగరం జిల్లా రవాణాశాఖాధికారి మణికుమార్ 'ఈనాడు'కు తెలిపారు. వాటి ఫిట్‌నెస్ రద్దు చేశామన్నారు. పొరుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ జరిగిన వాటిని ఆయా రాష్ట్రాలకు వెనక్కి పంపించామన్నారు. ప్రైవేటు బస్సుల్లో అత్యవసర తలుపులకు అడ్డంగా ఉన్న పడకలను తొలగించామన్నారు. నిబంధనల గీత దాటితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పరంధాముడికి పొన్నాకుల హారతి



ధనుర్మాస పూజ కార్యక్రమాల్లో భాగంగా గురువారం సాలూరు పెదకోమటిపేట సీతారామ దేవస్థానం, శ్రీనివాసనగర్ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో గోదారంగనాథ స్వామికి పొన్నాకుల హారతి పూజ నిర్వహించారు. గోదాదేవికి పల్లకి సేవ చేశారు. లక్ష్మీనారాయణుడికి మంగళ హారతులిచ్చి, విష్ణు పారాయణం చేశారు. - న్యూస్‌టుడే, సాలూరు

33 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 18 నుంచి నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఒక సాంఘిక సంక్షేమ, ఆరు గిరిజన సంక్షేమ, 11 ప్రైవేటు కళాశాలల్లో పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. 5,446 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ఎటువంటి అవకతవకలకు చోటివ్వకుండా, పటిష్ఠంగా పరీక్షలు జరిపించాలన్నారు. కేంద్రాల వద్ద 144వ సెక్షను అమలు చేయాలన్నారు. పోలీసు బందోబస్తు తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరేందుకు వీలుగా రవాణా ఏర్పాట్లపై చర్చించారు. ఈనెల 21న నైతిక విలువలపై, 23న పర్యావరణంపై పరీక్ష నిర్వహించనున్నట్లు డీఐఈవో వై.నాగేశ్వరరావు చెప్పారు.

ఆహార్యం.. అభినయం.. అదుర్స్

గరివిడి కళాశాల విద్యార్థినుల కూచిపూడి ప్రదర్శన.. ప్రొద్దుటూరు యువతుల అష్టలక్ష్మి నృత్య రూపకం.. గన్నవరం, తిరుపతి విద్యార్థినుల సంప్రదాయ నృత్యాల్తో ఆ వేదిక ఆనంద వీచికగా మారింది. మరోవైపు క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) గరివిడి పశువైద్య కళాశాలలో నిర్వహిస్తున్న క్రీడా, సాంస్కృతిక పోటీలు గురువారం ఉత్సాహంగా కొనసాగాయి. సుమారు 530 మంది విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో సత్తా చాటుతున్నారు. - న్యూస్‌టుడే, గరివిడి

అష్టలక్ష్మి అవతారం ప్రదర్శిస్తున్న ప్రొద్దుటూరు కళాశాల విద్యార్థినులు

గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థినుల కూచిపూడి నృత్య ప్రదర్శన

గొర్రెకు రూ.100.. పశువుకు రూ.300

పార్వతీపురం మార్కెట్ యార్డు సిబ్బంది అక్రమ మార్గంలో వసూళ్లు దండి.. ప్రభుత్వ ఖజానాకు సున్నం రాస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ తంతు యథేచ్ఛగా సాగుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. మార్కెట్ యార్డు సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా సర్వీసు ఫీజు వసూలు చేసి.. నగదు దోచుకుంటున్నారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

చెప్పిందే రుసుము.. ఇచ్చిందే రసీదు!

మార్కెట్ యార్డులో ఇష్టారీతిన వసూళ్లు

మార్కెట్ యార్డులో సంత రోజు పశువులు, గొర్రెలు, కోళ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సంక్రాంతి నేపథ్యంలో గురువారం జరిగిన సంతకు అయిదు వేలకుపైగా గొర్రెలు, మేకలు వచ్చాయి. 1,000 వరకు కోళ్లు, 800 నుంచి 1,000 వరకు పశువులను బేరానికి పెట్టారు. వీటి నుంచి మార్కెట్ కమిటీ సిబ్బంది సేవా రుసుం వసూలు చేసి.. రసీదులు మాత్రం ఇవ్వలేదు. నలుగురు, అయిదుగురు సిబ్బంది గుంపులో చేరి.. నగదు తీసుకుంటూ ముందుకెళ్లిపోవడం కనిపించింది. ఇలా ప్రతి వారం సంత ఆదాయానికి రూ.లక్షల్లో కన్నం వేస్తూ.. కొంత లెక్కల్లో చూపుతున్నారు.

జరుగుతోందిలా..

సంతకు వచ్చే పశువులు, గొర్రెలకు వాటి ఖరీదులో ఒక శాతం ఫీజు వసూలు చేయాలి. అదేమీ లేకుండా.. నచ్చినట్లు వసూలు చేస్తున్నారు. ధరతో సంబంధం లేకుండా.. చిన్న, పెద్ద గొర్రెలకు రూ.50-రూ.100 వరకు వసూలు చేశారు. రూ.50 వేలు విలువైన పశువుకు రూ.500 తీసుకోవాల్సి ఉండగా.. రూ.300-రూ.400తో సరిపెట్టి.. రసీదు ఇవ్వడం లేదు. వంద తగ్గిందిలే అని విక్రయదారులు కూడా మౌనంగా ఉంటున్నారు.

నగదు వసూలు చేస్తున్న సిబ్బంది

అక్రమాలకు తావివ్వకుండా..

సంత రోజుల్లో వసూళ్లు పారదర్శకంగా జరిగేలా.. అక్రమాలకు తావివ్వకుండా చూస్తాం. రైతులు, పెంపకందారుల రద్దీతో ఇబ్బందికర పరిస్థితి ఉంటోంది. మరింత పక్కాగా రసీదులు ఇచ్చేలా చూస్తున్నాం.

-శ్రీనివాసరావు, కార్యదర్శి, మార్కెట్ కమిటీ

రూ.కోట్ల ఆదాయానికి గండి

సాధారణ రోజుల్లో సంతకు వేయి నుంచి 2 వేలకు పైబడి.. పండగ రోజుల్లో అయిదు వేలకుపైబడి గొర్రెలు, మేకలు వస్తున్నాయి. ప్రతి వారం పెద్దసంఖ్యలో పశువుల రవాణా జరుగుతోంది. అంటే ఏడాదికి రూ.కోట్లలో ఆదాయం సమకూరే అవకాశం ఉన్నా.. సిబ్బంది అక్రమాలు, చేతి వాటంతో రూ.లక్షల్లోనే చూపుతున్నారు. సంత పూర్తయ్యాక అంతా కూర్చొని కొన్ని రసీదులు కట్ చేసి.. ఆదాయం చూపుతున్నట్లు ఆరోపణలున్నాయి. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు సుమారు రూ.70 లక్షలు ఆదాయం వచ్చినట్లు దస్త్రాలు చూపారు. అదే నిబంధనల మేరకు చేపడితే రూ.కోట్లు సమకూరేది. అభివృద్ధి పనులు చేయడానికి ఆస్కారం ఉండేది.

సంక్రాంతికి 700 ప్రత్యేక బస్సులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని విజయనగరం జోన్-1 ఈడీ విజయగీత చెప్పారు. గురువారం పార్వతీపురం డిపోను పరిశీలించిన ఆమె గ్యారేజీలో లోపాలపై సిబ్బందితో సమీక్షించారు. డీపీటీవో వెంకటేశ్వరరావు, డీఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఏం మాట్లాడారంటే..

సిబ్బందికి సూచనలిస్తున్న ఈడీ విజయగీత

★ సంక్రాంతి సందర్భంగా 700 ప్రత్యేక బస్సులను నడుపుతున్నాం ఈసారి హైదరాబాద్ వరకు కాకుండా విజయవాడ వరకు మాత్రమే సర్వీసులు తిరిగేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. హైదరాబాద్ నుంచి విజయవాడ, విజయవాడ నుంచి విశాఖ, విశాఖ నుంచి తదితర డిపోలకు బస్సులు చేరేలా చేస్తాం. ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

★ 'జోన్ పరిధిలోని ఆరు జిల్లాల్లో(పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, పాడేరు) 19 డిపోల పరిధిలో గాజువాక, సింహపురి డిపోలకు 100 ఎలక్ట్రికల్ బస్సులు వస్తాయి. స్త్రీ శక్తి పథకానికి సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

★ 15 ఏళ్లు తిరిగిన బస్సులను నిలిపివేస్తాం. కొత్త ఎలక్ట్రికల్ బస్సులు వచ్చిన తర్వాత అక్కడ ఉన్న పాతవాటిని వివిధ డిపోలకు పంపే ఏర్పాట్లు చేస్తున్నాం. అలా బస్సుల కొరత తీరుతుంది.

★ ఆన్ కాల్ డ్రైవర్లతో సర్వీసులను పూర్తిస్థాయిలో నడిపిస్తున్నాం. ఇకపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి రాయితీలు వర్తిస్తాయో.. ఆర్టీసీ ఉద్యోగులకు కూడా అవే వర్తిస్తాయి. ఉద్యోగుల ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

మలేరియా రహితంగా మారుద్దాం

పార్వతీపురం: జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాకుండా ప్రభావశీలంగా వ్యవస్థ పనిచేయాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖ, కీటకజనిత వ్యాధుల నివారణ విభాగం, గ్రామ పంచాయతీ విభాగం, ఉప ఎంపీడీవోలతో దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించి, మాట్లాడారు. గ్రామాల్లో మలేరియా వ్యాప్తి కారక దోమల ఉత్పత్తి కేంద్రాలపై దృష్టి కేంద్రీకరించి, వాటిని అంతం చేయాలన్నారు. ఏడాది పొడవునా దీన్ని అనుసరించాలనే లక్ష్యాన్ని కలెక్టరు నిర్దేశించారని పేర్కొన్నారు. ఎక్కడైనా కేసులు నమోదైతే బాధ్యులపై చర్యలు తప్పవన్నారు.

రుణస్థాయి 8 శాతం పెరగాలి

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి పంటకు ఎకరానికి ఇచ్చే రుణంపై ఈ ఏడాది 8 శాతం పెరిగేలా ప్రతిపాదనలు రూపొందించి కమిటీకి సమర్పించాలని కలెక్టర్ కె.ప్రభాకరరెడ్డి ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయిలో వ్యవసాయ రుణ స్థాయి నిర్ణయ సాంకేతిక కమిటీ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో రైతులు పండించే ఉద్యాన, వ్యవసాయ పంటలపై మంజూరు చేయాల్సిన రుణ మొత్తాన్ని సహేతుక రీతిలో ప్రతిపాదించాలన్నారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ సీఈవో, కమిటీ కన్వీనరు ఉమామహేశ్వరరావు, జనరల్ మేనేజర్ సత్యనారాయణ, వ్యవసాయ, సీఈవో వాణీశైలజ, బ్యాంకుల ప్రతినిధులు, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధకశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆట విడుపు!

నిరంతరం రోగులు.. వైద్యసేవలు.. శస్త్రచికిత్సలతో ఖాళీ సమయం లేకుండా ఉండే వైద్యులు, సిబ్బంది గురువారం సందడి చేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాలకొండ ప్రాంతీయాసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. వైద్యులు, సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. సూపరింటెండెంటు కె.చిరంజీవి, ఆర్ఎంవో రవికుమార్, ప్రసూతి వైద్య నిపుణులు భారతి ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

– న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

ఏం మారింది.. బొమ్మ తప్ప..!

ఈనాడు, పార్వతీపురం మన్యం

కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పాసు పుస్తకాల్లో అచ్చు తప్పులు కనిపిస్తున్నాయి. ఫొటోలతో పాటు పలు రకాల నంబర్లు కూడా మారిపోయాయి. విస్తీర్ణంలో సైతం లోపాలు కనిపిస్తున్నాయి. దీంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. రీసర్వేలో లోపాలే ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. జగన్ ఫొటో స్థానంలో రాజముద్ర మారిందే తప్పా.. తప్పులు అలానే ఉన్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పుస్తకం కొత్తదే.. సమాచారమే పాతది

పాలకొండ, గ్రామీణం: గోపాలపురంలో గురువారం పరిశీలిస్తే చాలా పాస్ పుస్తకాల్లో ఆధార్, ఫోన్ నెంబర్లు, తండ్రి పేరు వివరాలు లేవు. ఫొటోలు స్పష్టంగా కనిపించలేదు.

పాసు పుస్తకాల్లో అచ్చుతప్పులు

వందేళ్ల తర్వాత భూ వివాదాల పరిష్కారానికి రీసర్వే చేపడుతున్నామని గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాటి సీఎం జగన్ ఊదరగొట్టారు. తన బొమ్మతో ముద్రించిన పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశారు. చాలా తప్పులతో పాటు జగన్ బొమ్మపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. కూటమి వచ్చాక లోపాల్లేకుండా అందిస్తామని చెప్పినా.. ఇప్పుడూ అదే పరిస్థితి కనిపిస్తోంది.

రీసర్వేలో లోపాలే ప్రధాన కారణం

★ సర్వే ముందు పాత దస్త్రాలు పరిశీలించి సమాచార విలీనం చేయాలి. ముందుగానే ఈ ప్రక్రియ జరగాలి.

★ సరైన లైసెన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ లేదు. అవసరమైన సాంకేతిక పరికరాలు సరఫరా చేయలేదు.

★ భూ యజమానులకు అవగాహన కల్పించలేదు. గత ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన పుస్తకాల్లో తప్పులు దొర్లినా సవరించలేదు.

★ సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

నోటీసులు ఇవ్వకుండా..

సర్వే చేస్తామని చెప్పి.. నోటీసులు ఇవ్వకుండా, యజమానులు లేకుండా సర్వేయర్లు భూములు కొలిచారు. మమ అనిపించి కొత్త సమస్యలు సృష్టించారు. ఈ క్రమంలో మార్పులు, చేర్పులు జరిగాయి. దీంతో విస్తీర్ణంలోనూ తేడాలొచ్చాయి. మరోవైపు మ్యుటేషన్ల దరఖాస్తులను అధికారులు తిరస్కరించడంతోనూ ఇబ్బందులు ఎదురయ్యాయి.

ఈ ఫొటో నాదికాదు..!

కొమరాడ : సచివాలయం పరిధిలో నాలుగు గ్రామాలకు సంబంధించి 600 మంది రైతులకు పుస్తకాలు అందజేస్తే 200 వరకు తప్పులు దొర్లాయి. పేర్లు, ఫొటోలు, ఆధార్ నంబర్లు, చరవాణి నంబర్లు మారిపోయాయి. తన ఫొటోకు బదులు వేరేవారిది వచ్చిందని రైతు గొర్లి నాగభూషణరావు వాపోయారు.

● గ్రామాలు: 965 ● రీసర్వే పూర్తి: 363 ● ప్రక్రియ సాగుతోంది: 126 ● జరగాల్సింది: 476 ● సిద్ధం చేసిన పాసు పుస్తకాలు: 76,973 ● ఈనెల 8 వరకు పంపిణీ: 43,592

బకెట్ వేడినీళ్లు రూ.40

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరంలోని ఘోషాసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణులు, బాలింతలు చలి తీవ్రతకు వణికిపోతున్నారు. వేడి నీళ్లు లేక అవస్థలు పడుతున్నారు. శిశువులకూ ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ప్రస్తుతం సాధారణ నీళ్లే లభిస్తున్నాయి. అవి కూడా చల్లగా అయిపోతున్నాయి. దీంతో రోగుల సహాయకులు బయట కొనుగోలు చేస్తున్నారు.

తప్పనిసరి అయినా..

ప్రసూతి ఆసుపత్రిలో వేడి నీళ్లు తప్పనిసరి. ప్రసవం తరువాత వాటితోనే స్నానం చేయాలి. పిల్లలకు కాపాలన్నా అవే ఉండాలి. ఈ మేరకు గీజర్లు పెట్టాల్సి ఉన్నా చర్యల్లేవు. సాధారణంగా ప్రసవిస్తే మూడు రోజులు, శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు వారం పాటు ఉండాలి. అంతవరకు కొందరు చన్నీళ్లకు దూరంగా ఉండాలని వైద్యులు చెబుతున్నా.. సేవలు మాత్రం కొరవడుతున్నాయి.

ఆసుపత్రి సమీపంలోని ఓ దుకాణం వద్ద వేడి నీళ్లు పట్టుకుంటున్న రోగుల బంధువులు

అల్పాహారం కొంటేనే జలం

ఆసుపత్రిలో లోపాలను బయట దుకాణదారులు సొమ్ము చేసుకుంటున్నారు. బకెట్ వేడి నీళ్లను రూ.30 నుంచి రూ.40 వరకు అమ్ముతున్నారు. బాటిళ్లను అయితే రూ.10 వరకు విక్రయిస్తున్నారు. కొందరు హోటళ్ల నిర్వాహకులు అల్పాహారం తమవద్ద కొంటేనే నీళ్లు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బకెట్లు, సీసాలను సైతం కొనుగోలు చేయిస్తున్నారు.

చర్యలేవీ..: ఆసుపత్రిలో రోజూ 150 నుంచి 200 వరకు ఓపీ ఉంటోంది. 10 నుంచి 15 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. వార్డుల్లో ప్రస్తుతం 250 మంది వరకు బాలింతలు, గర్భిణులు ఉన్నారు. వీరిలో అందరికీ వేడినీళ్లు అవసరం. కానీ సదుపాయం లేక బయటకే వెళ్తున్నారు. కొందరు త్వరితగతిన డిశ్ఛార్జి తీసుకుని, ఇళ్లకు వెళ్లిపోతున్నారు.

బోర్డుకే పరిమితం..: పదేళ్ల కిందట వేడి నీటి సౌకర్యానికి సోలార్ కనెక్షన్లతో కూడిన గీజర్లు ఏర్పాటు చేశారు. నిర్వహణ లేక అవన్నీ మూలకు చేరాయి. ప్రస్తుతం వీటికి సంబంధించిన బోర్డు ఉన్నా.. సేవలు మాత్రం అందడం లేదు.

మూడు షోకాజ్‌లు.. రెండు మెమోలు అయినా ఉలకడు.. పలకడు!

న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ఎరువుల సొమ్ము తినేసిన ఉద్యోగి

రైతులకు తప్పని అవస్థ

సచివాలయ ఉద్యోగి చేసిన తప్పు.. రైతులకు శాపంగా మారింది. ఎరువుల ద్వారా వచ్చిన సొమ్మును ప్రభుత్వానికి చెల్లించకున్నా సంబంధిత ఉద్యోగిపై చర్యల్లో జాప్యం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ కారణంగా ప్రస్తుత సీజన్‌కు ఎరువులు పొందేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

యూరియా కోసం మరిపల్లి వచ్చిన మునక్కాయవలసకు చెందిన రైతు

సాలూరు మండలంలోని సారిక పంచాయతీ రైతు సేవా కేంద్రానికి గతేడాది జులైలో 12 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. అక్కడ పని చేస్తున్న వ్యవసాయ సహాయకుడు రైతులకు దాన్ని విక్రయించగా రూ.1.55 లక్షలు వచ్చింది. ఆ మొత్తం ప్రభుత్వానికి కట్టాల్సి ఉంది. కానీ నేటికీ చెల్లించలేదు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయనకు మూడు షోకాజ్‌లు, రెండు మెమోలు ఇచ్చారు. అయినా స్పందించలేదు. దీంతో నవంబరు, డిసెంబరు నెలల జీతాలు ఆపేసినా ఇంకా విధులకు హాజరవుతున్నాడు.

ప్రస్తుత ఇబ్బంది ఇలా..

ఈ ఘటన జరగడంతో తాజాగా సారిక సచివాలయానికి వచ్చిన 12 మెట్రిక్ టన్నుల యూరియాను మరిపల్లి సచివాలయంలో దించారు. ఇది సారిక పంచాయతీకి చెందిన గ్రామాలకు 7 నుంచి 14 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో రైతులు అక్కడికి వెళ్లి ఎరువు తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణను వివరణ కోరగా, విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట..
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది..
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..



ప్రకటనలపై ఇంచుమించు 5% అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

(c) eenadu

ఎన్‌ఆర్‌ఐ.. సేవకు సై

ఉమ్మడి జిల్లాలో పుట్టి.. ఉన్నత విద్యావంతులుగా విదేశాల్లో స్థిరపడ్డ పలువురు మాతృభూమి సేవలో ముందుంటున్నారు. తాము చదువుకున్న బడి.. పెరిగిన ఊరికి తమవంత సాయం అందిస్తున్నారు. నేడు ప్రవాసాంధ్రుల దినోత్సవం సందర్భంగా పలువురి స్ఫూర్తిబాటపై 'న్యూస్‌టుడే' కథనమిది.

– న్యూస్‌టుడే, పాచిపెంట, విజయనగరం పట్టణం, రామభద్రపురం, బొబ్బిలి, కొత్తవలస

సభావేదిక నిర్మాణం

పాచిపెంట మండలం పాంచాలి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సభావేదిక నిర్మాణానికి ఆర్థిక సాయం అందించారు. మోసూరు గ్రామానికి చెందిన మహిచర్ల రుద్ర ప్రసాద్, అతని సోదరులు ఈ విద్యాలయంలోనే చదివి ఫ్రాన్స్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. తమ తాత విశ్వనాథం జ్ఞాపకార్థం రూ.లక్ష విలువ చేసే సభా వేదిక నిర్మించినట్లు హెచ్‌ఎం ప్రభాకరరావు తెలిపారు.

భోజనం చేస్తున్న విద్యార్థులు

వంట గది ఏర్పాటు..

రామభద్రపురం మండల కేంద్రానికి చెందిన పెద్దింటి రామారావు అమెరికాలో స్థిరపడ్డారు. ఇక్కడ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆయన సుమారు రూ.4 లక్షల అంచనా వ్యయంతో వంట శాల నిర్మించారు. గతంలో చెట్ల కింద వంటలు, విద్యార్థుల భోజనాలు సాగేవి. ఇప్పుడు విశాలమైన గదిలో తింటున్నారు.

రూ.1.10 కోట్లతో ధ్యాన మందిరం

బూసాయివలసకు చెందిన ఎన్‌ఆర్‌ఐ రవిశంకర్, ఆయన సోదరుడు గంటా సత్యనారాయణ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. గ్రామంలో రూ.1.10 కోట్లతో షిర్డీసాయి జ్ఞాన మందిరాన్ని నిర్మించారు.

విదేశాల్లో ఉంటూనే..

❈ జర్మనీలో స్థిరపడిన విజయనగరానికి చెందిన శాస్త్రవేత్త వేపా నారాయణమూర్తి కస్పా పాఠశాలలో రూ.12 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ❈ అమెరికాలో ఉంటున్న కంచర్ల కృష్ణకుమార్ ప్రధాన గేటు, నీళ్ల ట్యాంకు, ఉద్యానం అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ❈ కొణిసివీధిలోని కంచర్లవారి పాఠశాలలో చదువుకున్న కంచర్ల, కరిమేటి, కనుమూరి కుటుంబాల వారు ఏటా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు, సైకిళ్లు ఇస్తున్నారు.

కంచర్లవారి పాఠశాలలో విద్యార్థికి సైకిల్ అందజేస్తున్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆసుపత్రికి రూ.కోట్ల సాయం

క్యాన్సర్ ఆసుపత్రిలో మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యేలతో వెంకటపతిరాజు

జామి మండలం అలమండ గ్రామానికి చెందిన ఉప్పలపాటి వెంకటపతి రాజు 1990లో అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. ఇంటిపేరుతో ఫౌండేషన్‌ను స్థాపించి విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లోని పలు పాఠశాలల విద్యార్థులకు 20 ఏళ్లుగా ఉపకార వేతనాలు అందిస్తున్నారు. ఈయన భార్య విజయశ్రీ గైనకాలజిస్ట్. క్యాన్సర్ వ్యాధితో 2023లో మృతిచెందారు. ఈ ఘటనతో తీవ్రంగా కలత చెందిన ఆయన ఆ వ్యాధితో ఎవరూ మరణించకూడదని భావించారు. ఇందులో భాగంగా కొత్తవలస మండలం మంగళపాలెంలో శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు జగదీష్ కుమార్ క్యాన్సర్ ఆసుపత్రి నెలకొల్పుతున్నట్లు తెలుసుకున్నారు. 2024లో మార్చిలో రూ.2.50 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలా ట్రస్ట్‌తో కలిసి డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రి రూపుదిద్దుకొంది. రెండో విడతగా మరో రూ.2 కోట్లు ఇచ్చారు.

సీఎంఏ ఫలితాల్లో ప్రతిభ

మనోహర్ కీర్తి ప్రీతమ్ కె.సౌమ్య

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీఎంఏ(కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంట్స్) ఫౌండేషన్ పరీక్షల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చూపారు. పూర్వ ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి విశాఖ కేంద్రంగా డిసెంబరులో జరిగిన పరీక్షకు సుమారు 600 మంది హాజరయ్యారు. విజయనగరానికి చెందిన కె.మణిదీప్ మనోహర్- 296, ఎన్.కీర్తి- 266, ఆర్.వి.ప్రీతమ్- 248, కె.సౌమ్య- 240 మార్కులు సాధించారు. వీరంతా సీఎంఏ ఇంటర్, ఫైనల్ పరీక్షలు రాయనున్నారు. కొందరు సీఎంఏ ఇంటర్‌తో సీఏ ఫౌండేషన్‌కు కూడా సిద్ధమవుతున్నారు. కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్లు పెట్టుబడి, ప్రణాళిక, లాభాలు, ప్రాజెక్టుల నిర్వహణ.. తదితర అంశాల్లో సేవలందిస్తారు.

మన్యం కళావేదిక లోగో ఆవిష్కరణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో సాంస్కృతిక, సాహిత్య వికాసానికి దోహదపడేలా 'మన్యం కళావేదిక'ను ఏర్పాటు చేసినట్లు కలెక్టరు ప్రభాకరరెడ్డి వెల్లడించారు. గురువారం పార్వతీపురంలోని కలెక్టరేట్‌లో 'మన్యం కళావేదిక' లోగోను ఆవిష్కరించారు. కళాకారులను గుర్తించి వారు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేలా ఇది దోహదం చేస్తుందని చెప్పారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో హేమలత, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, రచయితలు గంటేడ గౌరునాయుడు, బెలగాం భీమేశ్వరరావు, డీఐఈవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖాలు వెనక్కి తీసుకోండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పీఈటీలు, పీడీలకు ఆ శాఖ అధికారులు జారీ చేసిన శ్రీముఖాలను వెంటనే ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు డిమాండు చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించే ప్రణాళిక రూపకల్పన కింద కలెక్టరు పాలకొండలో ఉదయం 10 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈసమావేశానికి వెళ్లిన పీడీలు, పీఈటీలకు గిరిజనసంక్షేమ అధికారులు నోటీసులు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

మొన్న అన్న.. నిన్న తమ్ముడు

రాజాంలో సోదరుల మృతితో తీవ్ర విషాదం

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార కుటుంబాల్లో ఒకటైన కొత్తా వారి సొంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వ్యాపారవేత్త కొత్తా అనంతరావు(84) వయోభారం సమస్యలతో బుధవారం శ్రీకాకుళంలోని ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి గురువారం అంత్యక్రియలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఎక్కడెక్కడో ఉన్న బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు వచ్చారు. ఇంతలోనే ఆయన సోదరుడు, వ్యాపారవేత్త కొత్తా మోహనరావు(77) సైతం తుదిశ్వాస విడిచారు. కొన్నాళ్లుగా ఈయనను అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వీరి మరో సోదరుడు సీతారామమూర్తి కుమారుడు సూర్యప్రకాష్ డిసెంబరు 24న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. 16 రోజుల్లో ముగ్గురు మృత్యువాత పడడంతో కన్నీరుమున్నీరవుతున్నారు.

అనంతరావు, మోహనరావు (పాతచిత్రాలు)

విద్యుదాఘాతంతో కల్లుగీత కార్మికుడి దుర్మరణం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: కొబ్బరికాయలు తీసేందుకు చెట్టెక్కిన గీత కార్మికుడు విద్యుదాఘాతానికి గురై దుర్మరణం చెందిన ఘటన శృంగవరపుకోట మండలంలో చోటుచేసుకుంది. సీఐ నారాయణమూర్తి వివరాల ప్రకారం.. రాజీపేట గ్రామానికి చెందిన ఆర్.రాము(59) గురువారం పెదఖండేపల్లిలో కొబ్బరికాయలు తీసేందుకు మోకు కట్టుకొని చెట్టు ఎక్కుతుండగా పక్కనున్న విద్యుత్తు తీగ తగిలి షాక్‌కు గురయ్యాడు. మంటలు చెలరేగి మోకుకు అంటుకోవడంతో కాలిపోయి కన్నుమూశారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ప్రాంతీయాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై గోవిందరావు చెప్పారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఈపీడీసీఎల్ ఏడీ వెంకటరావు బీమా కోసం ప్రతిపాదనలు పంపుతామన్నారు.

ఆర్.రాము (పాతచిత్రం)

మెరుగుపడితేనే విజ్ఞానం అందేది

గ్రంథాలయాల్లో కానరాని సౌకర్యాలు

పేరుకుపోతున్న సెస్ బకాయిలు

– న్యూస్‌టుడే, మయూరికూడలి

ఉమ్మడి జిల్లాలోని పలు గ్రంథాలయాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. కనీస నిధులు లేకపోవడంతో సౌకర్యాలు కూడా కానరావడం లేదు. దీంతో పాఠకులు ఇబ్బంది పడుతున్నారు. సెస్ బకాయిలు పేరుకుపోవడం, ప్రభుత్వం నుంచి సొమ్ము రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాదాపు 18 నెలల తరువాత గ్రంథాలయ సమితికి ఛైర్మన్ రావడంతో.. సమస్యలపై దృష్టిసారించాలని అంతా కోరుతున్నారు.

స్థలాలు కేటాయిస్తేనే..

రెండు జిల్లాల్లో 41 కేంద్రాలున్నాయి. 25 చోట్ల సొంత భవనాలున్నాయి. అద్దె గదుల్లో ఎనిమిది, దాతల సాయంతో మరో ఎనిమిది నడుస్తున్నాయి. ఎస్.కోట, దేవుపల్లి, కుమిలి, సీతానగరం, గంట్యాడలో కొత్త కార్యాలయాల ఏర్పాటుకు రూ.కోటితో ప్రతిపాదనలు చేశారు. త్వరలో పనులు జరిగే అవకాశం ఉంది. సాలూరు, పార్వతీపురం, బలిజిపేట, గరివిడి, గరుగుబిల్లి, చీపురుపల్లి, కొత్తవలస, జరజాపుపేట, కెల్ల, రెల్లివలస, బొబ్బిలి తదితర ప్రాంతాల్లో స్థలాలేక పాత భవనాల్లోనే సాగుతున్నాయి.

ప్రతిపాదనలు చేసినా..

మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలంలో నేటికీ పక్కా భవనం లేదు. కొత్త కార్యాలయ నిర్మాణానికి ఇప్పటికే రూ.22 లక్షలతో ప్రతిపాదనలు చేసినా పనులు ప్రారంభం కాలేదు. మరో వైపు ఇతర శాఖల్లో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఫర్నిచర్, మరుగుదొడ్లు, తాగునీటి సేవలు కానరావడం లేదు.

కేంద్ర గ్రంథాలయంలో దెబ్బతిన్న సీలింగ్

రూ.2.25 కోట్లు రావాలి..

2016- 17 ఆర్థిక ఏడాది నుంచి ఇప్పటివరకు రూ.4.55 కోట్ల సెస్ బకాయిలు పేరుకుపోయాయి. కూటమి రాకతో రూ.2.30 కోట్ల మేర వసూలు చేశారు. విజయనగరం నగరపాలిక, బొబ్బిలి పురపాలిక, నెల్లిమర్ల నగర పంచాయతీతో పాటు పలు గ్రామాల నుంచి నగదు అందింది. పార్వతీపురం, సాలూరు పురపాలికలు, ఉమ్మడి జిల్లాలోని పలు పంచాయతీల నుంచి మరో రూ.2.25 కోట్లు రావాలి.

ఆ సేవలేవీ..

విజయనగరంలోని కేంద్ర గ్రంథాలయానికి రోజుకు 800 మంది వరకు పాఠకులు వస్తారు. వీరికి కేవలం ఆరు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. దీంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. గదుల్లో ఏళ్ల నాటి సీలింగ్ దెబ్బతింది. 8 కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీ పెట్టినా.. సేవలు అంతంతే. ఇటీవల కొత్త పుస్తకాల కొనుగోలుకు రూ.3 లక్షలతో ప్రతిపాదనలు చేశారు. నిధుల్లేక ఇంతవరకు సమకూర్చలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రంథాలయ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సమితి ఛైర్మన్ రామకృష్ణ చెప్పారు.

గోనె సంచుల్లో గంజాయి

బొడ్డవలస కూడలిలో 76 కిలోలు స్వాధీనం

విజయనగరం అయ్యన్నపేట, భోగాపురం(డెంకాడ), న్యూస్‌టుడే: ఒడిశా నుంచి అక్రమంగా కేరళకు తరలిస్తున్న గంజాయిని డెంకాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను గురువారం విజయనగరంలో ఎస్పీ దామోదర్ వెల్లడించారు. కేరళకు చెందిన మొయిద్దీన్ నవాజ్(39), సయ్యద్ జంషీద్(30) ఒడిశా రాష్ట్రం సిమిలిగుడలో సరకు కొన్నారు. అయిదు గోనె సంచుల్లో నింపి.. కారులో తరలిస్తున్నారు. ముందుగానే అందిన సమాచారం మేరకు పోలీసులు డెంకాడ మండలం బొడ్డవలస కూడలిలో తనిఖీలు చేశారు. గంజాయి కనిపించడంతో స్వాధీనం చేసుకున్నారు. కారు, రెండు చరవాణులను సీజ్ చేశారు. సీఐ జి.రామకృష్ణ, ఎస్సై ఎ.సన్యాసినాయుడు, ఈగల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్బీ సీఐ ఏవీ.లీలారావు తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన నిందితులు, సరకుతో ఎస్పీ దామోదర్ తదితరులు

పవనన్నా.. మీరే మమ్మల్ని కాపాడాలన్నా

ఉరితాళ్లతో గిరిజనుల నిరసన

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: 'పవనన్నా.. ఆదివాసీ, గిరిజనులకు అండగా ఉంటానన్నారు.. విద్యుత్తు, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు.. మా గ్రామాలు ఏళ్లుగా కనీస సౌకర్యాలకు నోచుకోలేదు.. వెంటనే ఆదుకోండి.. మాకు మీరే దిక్కు.. లేకుంటే మరణమే శరణ్యం' అంటూ బొబ్బిలి మండలంలోని అయిదు గిరిజన గ్రామాల ప్రజలు ఉరితాళ్లు కట్టుకుని గురువారం వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇరవై ఏళ్ల కిందట సాలూరు(ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా) నుంచి గోపాలరాయుడుపేట పంచాయతీలోని కృపావలస, రమణవలస, దీవెనవలస, సీయోనువలస, చిన్నాకినవలస గ్రామాలకు 100 కుటుంబాలు వచ్చాయన్నారు. అప్పటి నుంచి ఇక్కడి పోడు భూములు సాగుచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. తమకు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు గోపాలరాయుడుపేట పంచాయతీ పరిధిలో ఉన్నాయన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఓటరు జాబితాలో కార్డులు లేవంటూ పంచాయతీ అధికారులు తిరిగిచ్చేశారన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని పలుమార్లు వేడుకున్నా స్పందన లేదని వాపోయారు. ఈ నెల 5న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినా, మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు.

తాళ్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న గిరిజనులు

పాఠశాలల్లో మెనూ అమలు తప్పనిసరి

సీతంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల్లో నాణ్యత తప్పనిసరి అని, మెనూ అమల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు అన్నారు. సీతంపేట మండలంలో పలుచోట్ల ఆయన గురువారం తనిఖీలు నిర్వహించారు. బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన పదార్థాలను పరిశీలించారు. అన్నం ఉడక లేదని సరిగ్గా వండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే కోడిగుడ్లు బరువు విషయంలో హెచ్చుతగ్గులు ఉన్న కారణంగా గుత్తేదారుతో మాట్లాడి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. దస్త్రాల్లో తప్పులు ఉన్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హడ్డుబంగి డిపోలో సరైన దస్త్రాలు లేకపోవడంపై అసంతృప్తి చెందారు. పౌరసరఫరాల సంస్థ అసిస్టెంట్ మేనేజర్ చిన్నికృష్ణ, సీఎస్ డీటీలు రమేష్, సన్యాసిరావు, స్వర్ణలత, అసిస్టెంట్ డైరెక్టర్ రామజ్యోతి, జీసీడీవో భారతి, ఎంఈవోలు ఎం.ఆనందరావు, సూర్యచంద్రరావు, ఫుడ్ సేఫ్టీ అధికారి వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ డిపోలో దస్త్రాలు పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	300	310

EENADU Classifieds

EDUCATION

SPOKEN ENGLISH

Grammar +Spoken English training project at Schools, Colleges, Hotels & Corporate Offices Convo English Institute, VZM C:7286066661.

REAL ESTATE

FLAT FOR SALE

2&3 BHK Flats PVP కొత్తవలస, నాయుడు వీధిలో కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, SFT@ ₹2490/- మాత్రమే. సెల్: 9490945839, 8985388669

PLOT FOR SALE

1000S/ds Farm Land Plot Subhadrapuram ½km from Ranasthalam H/Way. Tall Teakwood Trees @₹3000/- Sltly Negiotable 8121732419

చ॥గ॥ 2700/- మాత్రమే భోగాపురంకి 30 నిమిషాలు, రణస్థలం హైవేకి 8కి॥మీ॥ & 100 చ॥గ॥ 2లక్షల 69 వేలు మాత్రమే సంప్ర॥ 9100926640.

SECOND SALE

డి.సి.యం.యస్ లి॥ విజయనగరం నందు 1000లీటర్ల LPH సామర్థ్యము గల RO వాటర్‌ప్లాంట్ అమ్మకమునకు కలదు. వివరములకు ✆+91 9440891007.

JOBS

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE

WALK-IN INTERVIEW

SALES OFFICER
Experience: 0-3 Years
Qualification:
12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive:
Best in the Industry

Location: Vizag

48-6-14/1, 1st Floor, Sitarama Enclave, Srinagar, Rama Talkies Road, Visakhaptanam, AP- 530016

Poosarla Arun Kumar
9666552227

Walk in on:
08th, 09th & 10th, January 2026
between 10am-5pm

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609

మతసామరస్యానికి ప్రతీక విజయనగరం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: మతసామరస్యానికి విజయనగరం ప్రతీకగా నిలుస్తుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. నగరపాలిక పరిధిలోని కోట వద్ద ఉన్న హజరత్ సయ్యద్ డంఖేషావలి బాబా దర్గాలో గురువారం జరిగిన సూఫీ సుగంధ మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 309 సంవత్సరాల నుంచి నగరంలో ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. దీంతో స్థానిక ప్రజలు ఆయురారోగ్యాలతో ఉన్నారన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్రోతు నరసింగరావు, నాయకులు అనురాధా బేగం, బొద్దుల నరసింగరావు, మతపెద్దలు చోటూ, ఎస్కే ఎం.భాషా, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

సుగంధ మహోత్సవాల్లో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కర్రోతు తదితరులు

12న జేఎన్‌టీయూలో 'మీట్ అండ్ గ్రీట్'

విద్యావిభాగం: విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో ఈ నెల 12న మీట్ అండ్ గ్రీట్(పూర్వవిద్యార్థుల సమావేశం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య వి.వి.సుబ్బారావు తెలిపారు. గురువారం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ జి.జయసుమ, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఉప కులపతి తదితరులు

రెండు నెలలవుతున్నా ఇంకా రాలే!

డెఫ్ పథకంలో ముందుకొచ్చింది 562 మందే

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు(పాతచిత్రం)

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్, రాజాం

బ్యాంకుల్లో ఉండిపోయిన తమ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు ఖాతాదారులు ముందుకురాని పరిస్థితి నెలకొంది. విజయనగరం జిల్లాలో వేల ఖాతాల్లో రూ.కోట్లలో నగదు ఉన్నా స్పందన లేదు. బ్యాంకుల ప్రచారంతో ఇప్పటివరకు 562 మందే ముందుకొచ్చారు.

డెఫ్(డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ఫండ్) పథకంలో గడిచిన నవంబరులో వీటిని క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పిస్తూ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ 'మీ డబ్బు.. మీహక్కు' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించడంతో జిల్లాలోనూ అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లారు. రెండు నెలలవుతున్నా ఇప్పటివరకు క్లెయిమ్ చేసింది రూ.6.52 కోట్లు మాత్రమే. ఇందులో లక్షలోపు మొత్తాలు గల 507 మంది రూ.82.31 లక్షలను, లక్షపైబడి ఉన్నవారు 55 మంది రూ.5.70 కోట్ల మొత్తాన్ని క్లెయిమ్ చేశారు. దీంతో క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున ప్రచారానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు ఇలా..

క్లెయిమ్ చేసిన ఖాతాలు(రూ.లలో)

బ్యాంకు	లక్షలోపు	చెల్లించినది	లక్షపైబడి	చెల్లించినది
ఎస్‌బీఐ	494	78,75,691	53	1,51,84,969
బీవోబీ	01	141	02	4,18,62,978
పీఎన్‌బీ	05	58,250	-	-
ఏపీజీబీ	07	2,97,000	-	-

22 బ్యాంకు శాఖల్లో..

జిల్లాలో 25 గుర్తింపు పొందిన బ్యాంకులు, 302 శాఖలు ఉన్నాయి. ఇందులో 22 బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తాలున్నట్లు అధికారులు తెలిపారు. 3,35,081 రిటైల్ ఖాతాల్లో రూ.52.34 కోట్లు, 8,411 ఇన్‌స్టిట్యూషనల్ ఖాతాల్లో రూ.7.19 కోట్లు, 4,340 ప్రభుత్వశాఖల ఖాతాల్లో రూ.9.98 కోట్లు డిపాజిట్లు ఉన్నాయి.

సింహభాగం పొదుపు ఖాతాల్లోనే ఉంది. ఆధార్, పాన్ అందజేసి, బ్యాంకుకు దరఖాస్తు పెట్టుకోవాలని లీడ్ బ్యాంకు ప్రబంధకుడు రమణమూర్తి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ప్రస్తుతం నాలుగు శాఖల్లోనే కొంతవరకు క్లెయిమ్ జరిగిందని తెలిపారు. త్వరితగతిన బ్యాంకులకు వెళ్లాలన్నారు.

ఎరువు దరువు!

అమాంతం పెరిగిన ధరలు

అన్నదాతలపై ఆర్థిక భారం

బొబ్బిలిలోని ఓ దుకాణంలో ఎరువు బస్తాలు

– న్యూస్‌టుడే, బొబ్బిలి

ఓ వైపు సాగు ఖర్చులు పెరిగి.. ఆశించిన దిగుబడుల్లేక.. గిట్టుబాటు ధరరాక విలవిల్లాడుతున్న అన్నదాతలపై ఎరువుల ధరలు మరింత కుంగదీస్తున్నాయి. గడిచిన ఖరీఫ్‌తో పోల్చితే ఒక్కసారిగా పెరిగిపోయాయి. అనుకున్న మేరకు యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతుంటే మరో వైపు కాంప్లెక్సు రకాల ధరలను వ్యాపారులు అమాంతంగా పెంచేశారని ఆందోళన చెందుతున్నారు.

భారీగా వినియోగం..

జిల్లాలో ప్రస్తుత రబీలో 57 వేల హెక్టార్లలో వివిధ రకాల పంటల సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత వరకు 20 వేల హెక్టార్లలో పంటలు వేశారు. ఆ మేరకు 26 వేల మెట్రిక్ టన్నుల ఎరువు అవసరం కాగా, ఇంత వరకు 16 వేల టన్నులే గోదాంలకు చేరింది. గడిచిన ఖరీఫ్‌లో 1.15 లక్షల హెక్టార్లలో సాగుకు గానూ.. 1.25 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. 57 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 40 శాతం వరకు కాంప్లెక్సు రకాలనే వినియోగించారు. రబీలో ఎక్కువగా వరి, అపరాలు, మొక్కజొన్న, కూరగాయలు, మామిడితోటలు, పామాయిల్ వేశారు. వీటికి ఎక్కువగా కాంప్లెక్సు ఎరువులే వినియోగిస్తున్నారు. ఎకరాకు వరికి 7, మొక్కజొన్నకు 6, అపరాలకు 2, శనగకు 2, మామిడికి 4, పామాయిల్‌కు 3 బస్తాలు అవసరం. ఆ మేరకు మూడు ఎకరాల వద్ద రైతుపై రూ.1000 నుంచి రూ.1500 వరకు అదనపు భారం పడుతోంది.

ఇవీ తేడాలు (బస్తా ధర.. రూ.లలో)

రకం	ఖరీఫ్	రబీ
14.35.14	1800	1950
2020.0.13	1400	1450
28.28.0	1800	1900
పొటాష్	1700	1800
16.16.16	1450	1600
10.26.26	1720	1950

వ్యాపారుల దోపిడీ..

ఎరువుల కంపెనీలు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచేస్తున్నాయి. దీంతో తక్కువ ధర పలికే యూరియాను వినియోగిద్దామంటే అదీ దొరకని పరిస్థితి. ఒక వేళ దొరికినా వ్యాపారులు యూరియాతో కాంప్లెక్సు ఎరువులకు లింకు పెట్టి విక్రయిస్తున్నారు. పొటాష్ మొదలు ఎక్కువగా వినియోగించే 28.28.0, 16.16.16 తదితరాలను అందకుండా చేస్తున్నారు. గత ఖరీఫ్‌తో చూస్తే రబీలో బస్తాపై రూ.100 నుంచి రూ.150 వరకు పెరిగింది. 10.26.26 రకం ధర గరిష్ఠంగా రూ.230 వరకు చేరింది.

రబీలో కొరత లేకుండా చర్యలు.. పెరిగిన కాంప్లెక్సు ఎరువుల ధరల సమాచారం మాకు రావాల్సి ఉంది. వాటి పెరుగుల మా చేతుల్లో ఉండదు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందుబాటులో ఉంచాం. రబీలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం.

– వీటీ రామారావు, విజయనగరం జిల్లా వ్యవసాయాధికారి

(c) eenadu

తాగునీటి ఇక్కట్లు తీర్చరూ..

మండలంలోని రావాడ రామభద్రాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన శుద్ధజలప్లాంటు మూణ్నాళ్లకే మూలకు చేరింది. 200 మంది విద్యార్థులు, 22 మంది సిబ్బందికి తాగునీటి కష్టాలు తప్పడం లేదు. చేసేది లేక స్థానిక కుళాయి నీటిని పట్టుకుని.. తాగుతున్నారు. ఇప్పటికే ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆశ్రమ పాఠశాల సంరక్షకుడు ఎన్.చిరంజీవి తెలిపారు. - న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

శిథిలావస్థలో ట్యాంకు

తుమరాడ గ్రామంలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన రక్షిత తాగునీటి పథకం ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పుపై జువ్వి మొక్కలు పెరిగాయి. దీనిస్థానంలో అదనపు ట్యాంకు నిర్మించాలని ఎంతో కాలంగా కోరుతున్నా.. కార్యరూపం దాల్చలేదు. ఈ విషయం గురించి నీటి సరఫరా విభాగం జేఈ రవికుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, బలిజిపేట

మూలకు చేరిన పరికరాలు

రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కియోస్కో యంత్రాలు వినియోగం లేక మూలకు చేరాయి. మండలంలో పక్కా భవనాలున్న ప్రతి రైతు సేవా కేంద్రానికి రూ.కోట్లు వెచ్చించి.. వీటిని అందించారు. పెద బొండపల్లి, చినబొండపల్లి తదితర కేంద్రాల్లో ప్రస్తుతం అలంకారప్రాయంగా మారాయి. ఏవో అశోక్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

నిలిచిన పనులు.. తీరని అవస్థలు

మండలంలోని మరిపల్లి పంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో రూ.21 లక్షలతో రైతు సేవా కేంద్రం నిర్మాణం ప్రారంభించారు. స్లాబ్ దశకు వచ్చాక నిధులు రాకపోవడంతో అర్ధాంతరంగా పనులు నిలిపేశారు. తలుపులు, కిటికీలు లేకపోవడంతో ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ప్రస్తుతం పంచాయతీ భవనంలోనే.. సచివాలయం, రైతు సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ వరలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

16 ఏళ్ల తర్వాత పనిముట్లు వచ్చాయి

పట్టణానికి పారిశ్రామిక శిక్షణ కేంద్రం మంజూరై 16 ఏళ్లు గడిచింది. ఎట్టకేలకు రేడియో టెలివిజన్ ట్రేడుకి సంబంధించి ప్రాక్టికల్ చేసేందుకు విద్యార్థులకు యంత్రాలను కేంద్రం సరఫరా చేసింది. సుమారు రూ.6 లక్షలు విలువ చేసే పనిముట్లు, యంత్రాలు వచ్చాయని ప్రిన్సిపల్ కె.శ్రీనివాసాచారి, ట్రైనింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. సొంత భవన నిర్మాణానికి స్థలం కేటాయించిన వెంటనే పూర్తిస్థాయిలో యంత్రాలు, వాహనాలు వస్తాయన్నారు. ఐటీఐ ఉన్నతీకరణకు రూ.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పాలకొండ నుంచి భామినికి బస్సు సౌకర్యం కల్పించాలి. - **రమేష్, ఉద్యోగి**
● పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **పి.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రజారవాణా అధికారి** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? పట్టణంలోని దాసరి వీధి కాలువలో మురుగు నిలిచి దుర్వాసన వ్యాపిస్తోంది. - **సూర్యనారాయణ, స్థానికుడు** ● సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **బాలకృష్ణ, పారిశుద్ధ్య అధికారి** - న్యూస్‌టుడే, సాలూరు

? బూర్జ కొత్త ఊరు నీలాటి రేవు కోతకు గురవ్వడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **వెంకటరమణ** ● చర్యలు తీసుకుంటాం. - **జి.దాసు, సర్పంచి** - న్యూస్‌టుడే, సీతానగరం

? గంగాడ గ్రామం కోమటి వీధిలో గృహాల వాడుక నీరు ఏడాది పొడవునా రోడ్డుపై నిల్వ ఉంటోంది. - **స్థానికులు** ● పరిశీలించి తదుపరి చర్యలు చేపడతాను. - **ఎ.అంబేడ్కర్, జేఈ** - న్యూస్‌టుడే, బలిజిపేట

● వెలగవలస పాఠశాల ప్రాంగణంలో పాడుబడిన పాఠశాల భవనాన్ని వెంటనే తొలగించాలి. - **ఎర్రయ్య, వెలగవలస** ● తొలగింపు చర్యలు చేపడతాం. - **ప్రసాదు, ఎంఈవో-2** - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

కాలువల్లో పూడికతీత

స్పందనకు వందనం

సీతానగరం, న్యూస్‌టుడే: కామందొరవలసలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కాలువల్లో పూడిక తీశారు. ఇక్కడ సమస్యపై 'ఈనాడు'లో గత నెల 24న వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. సర్పంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ● పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అడ్డపుశీల ఎస్సీ బీసీ కాలనీల్లోని కాలువల్లో మురుగు తొలగించారు. ఇక్కడ సమస్యపై 'ఈనాడు'లో ఇటీవల వచ్చిన వార్తకు ఎంపీడీవో సత్యం, సర్పంచి పోలమ్మ స్పందించారు. కాలువలను శుభ్రం చేయించారు.

అడుగు పెట్టలేం.. అడవి దాటలేం

మన్యం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం ఎక్కువ. కొండలపై గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించలేక.. డోలీ మోత తప్పని పరిస్థితి. ప్రభుత్వం ప్రజల కష్టాలు తీర్చేందుకు వీలుగా రహదారులు వేసేందుకు ఎన్ని నిధులు కేటాయించినా, అడవి మార్గంలో దారులు వేయాలంటే అటవీశాఖ అనుమతులు తప్పనిసరి. అలా కాదని పనులు చేస్తే ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులు కేసులను ఎదుర్కోవాల్సి వస్తుంది. జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖ చేపడుతున్న నాలుగు రహదారులు ఏళ్ల తరబడి అటవీ అనుమతుల కోసం నిరీక్షిస్తున్నాయి. కొన్ని నిధులు మురిగిపోయి, వెనక్కి వెళ్లిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. - న్యూస్‌టుడే, పార్వతీపురం

ఏళ్లుగా అటవీశాఖ అనుమతులకు నిరీక్షణ

కొమరాడ మండలం కొండ కూనేరు గ్రామానికి వెళ్లే మార్గం దుస్థితి ఇది. రూ.12.86 కోట్లు మంజూరు చేశారు. అటవీ భూమి అవసరం కాగా అనుమతులు కోరుతూ దస్త్రాలు పంపినా కదలిక లేదు.

మార్చిలోగా పూర్తి కాకుంటే..

కొమరాడ మండలం సరాయిపాడు నుంచి కొండకూనేరుకు 19.81 కిలోమీటర్ల బీటీ రహదారికి పంచాయతీరాజ్‌శాఖకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులు రూ.12.86 కోట్లు మంజూరు చేశారు. ఈ మొత్తం వచ్చి.. ఏళ్లు గడుస్తున్నా అటవీశాఖ అనుమతులు రాలేదు. ఈ ఏడాది మార్చి 31లోగా పూర్తికాని పక్షంలో నిధులు వెనక్కి వెళ్లిపోయే ప్రమాదం ఉంది.

పీఎం జన్‌మన్‌కు అడ్డంకులే

గిరిజన ప్రాంతాల్లో వసతుల కల్పనకు పీఎం జన్‌మన్ పథకం కింద మొదటి విడతలో రెండు రహదారులకు అటవీశాఖ అనుమతులు అవసరం ఉంది. కురుపాం మండలం రామిడిగూడ-బొడ్డగూడిగూడ రోడ్డుకు రూ.2.95 కోట్లు, ఎగువపులిపుట్టి-గుమ్మిడిగూడకు రూ.2.50 కోట్లు మంజూరు చేశారు. నిర్మాణానికి ముందు సర్వేకు అటవీశాఖ అధికారుల అనుమతి కావాలి. అనుమతులు కోరుతూ విజ్ఞప్తి చేసినా స్పందన లేదు.

ప్రయత్నిస్తున్నాం

అటవీ అనుమతుల కోసం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే సానుకూల ఫలితాలు వచ్చే వీలుంది. కొండకూనేరు రహదారిని మార్చిలోగా పూర్తి చేయాలి. దీనికి గడువు పెంచే వీలుంది. నిధులు మురిగిపోకుండా పనులు జరిగేలా చర్యలు చేపడుతున్నాం. - వీఎస్ నగేష్‌బాబు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగు అధికారి

రిట్లపాడు రోడ్డు.. కదిలేదెన్నడు?

పంచాయతీరాజ్, అటవీ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చిన రహదారిగా పాచిపెంట మండలం ఆలూరు నుంచి రిట్లపాడుకు రూ.4 కోట్లతో నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు పనులు ప్రారంభించారు. కొంత అటవీ భూభాగం వినియోగించాల్సి ఉంది. దీనికోసం అనుమతులు కోరుతూ జిల్లాస్థాయి కమిటీలో అనుమతులు తీసుకోవాలని డీఎఫ్‌వోకు వినతి పత్రం సమర్పించారు. ఇంకా పూర్తిస్థాయి అనుమతులు రాలేదు.

అక్రమ డిప్యుటేషన్‌పై దర్యాప్తునకు ఆదేశం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అక్రమ డిప్యుటేషన్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. గిరిజన సంక్షేమ సంఘ నాయకుడు పి.రంజిత్‌కుమార్ గత అక్టోబరులో.. అధికారి డిప్యుటేషన్ అక్రమంగా వేశారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సదరు ఉద్యోగిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నివేదిక పంపించాలని అదనపు డైరెక్టరు ఎ.సుబ్బారెడ్డి జిల్లా విద్యాశాఖను ఆదేశించారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు

చోదకుడి కళ్లను పరీక్షిస్తున్న వైద్యుడు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని ఆర్టీవో దుర్గప్రసాద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం పార్వతీపురం ఆర్టీసీ డిపోలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చోదకులు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బందికి కంటి తదితర ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ.. ప్రజలు సురక్షితంగా గమ్యానికి చేరాలంటే చోదకులు ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. డ్రైవర్లు వయసును బట్టి 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంవీఐ కాశీరాంనాయక్, సుమన్, డీఎం లక్ష్మణరావు, జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గోపాలుడికి పూలంగి సేవ

సీతానగరం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సీతానగరం వేణుగోపాలుడు, లక్ష్మీనరసింహుడికి పూలంగి సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యుల ఆధ్వర్యంలో మూల విరాట్లు, ఆలయాలను ప్రత్యేక పూలతో అలంకరించారు. ఏఎస్సై మనీ షా రెడ్డి, ఎస్సై హేమంత స్వామిని దర్శించుకున్నారు.

బలిజిపేట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి పొన్నాగ ఆకులపై కర్పూర హారతులిచ్చారు. ఆలయ ధర్మకర్త శ్రీధర్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, బలిజిపేట

దుర్గాదేవి నమోస్తుతే

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పుష్య పంచమి సందర్భంగా పాలకొండ మండలం బుంబూరు గ్రామంలోని దుర్గాదేవి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



నేడు విద్యుత్తు సమస్యల పరిష్కార వేదిక

సీతానగరం, పార్వతీపురం పురపాలక: సీతానగరం మండలం అప్పయ్యపేటలోని విద్యుత్తు ఉపకేంద్రం వద్ద శుక్రవారం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు ఏఈ శశిభూషణరావు తెలిపారు. సీజీఆర్‌ఎఫ్ ఛైర్మన్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు సుబ్బారావు హాజరు కానున్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

పాలకొండ: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పాలకొండ జూనియర్ సివిల్ జడ్జి చంద్రకళ హెచ్చరించారు. స్థానిక బాలికల వసతిగృహంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఎస్సై ప్రయోగమూర్తి, న్యాయవాదులు వెంకటేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, బి.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిప్పు పెట్టి.. వెళ్లిపోయారు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓ కాలనీలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి వెళ్లిపోయారు. మంటలు వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని ఆర్పివేశారు.

కుటుంబీకుల చెంతకు అదృశ్యమైన వ్యక్తి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: అదృశ్యం కేసులో సదరు వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై ఎన్.ప్రశాంత్ కుమార్ గురువారం తెలిపారు. శిఖబడి గ్రామానికి చెందిన జక్కు ప్రసాద్ ఈనెల 3 నుంచి కనిపించకుండా పోయాడు. భార్య శకుంతల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా.. నెల్లూరులో ఉన్నట్లు గుర్తించి తీసుకొచ్చారు. కుటుంబీకులకు అప్పగించారు.

యువత క్రీడలపై దృష్టిసారించాలి

జెర్సీలను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ తదితరులు

పాలకొండ గ్రామీణం: యువత క్రీడలపై దృష్టిసారించాలని డీఎస్పీ రాంబాబు అన్నారు. పీసీఎల్ సీజన్-2 క్రికెట్ పోటీలకు సంబంధించి జెర్సీలను గురువారం ఆవిష్కరించారు. మాజీ ఏజీపీ ఎస్.కృష్ణారావు, నిర్వాహక యువత పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఐ

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ మండలం ఎ.వెంకంపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జన్ని ముత్యాలు జ్ఞాపకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గురువారం సీఐ పి.రామకృష్ణ, గుళ్ల వేణుగోపాలనాయుడు ఈ పోటీలను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాల నుంచి 45 బృందాలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 11 నుంచి ఎద్దుల పందేలు నిర్వహించనున్నామని, గెలుపొందిన వారికి నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై వెంకటరమణ, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రీసర్వేపై అవగాహన కల్పించండి

వీరఘట్టం, న్యూస్‌టుడే: భూముల రీసర్వేపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సబ్‌కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. మండలంలోని నడుకూరు గ్రామంలో రీసర్వే విధానాన్ని గురువారం పరిశీలించారు. పలు విషయాలపై ఉద్యోగులకు సూచనలు చేశారు. తహసీల్దార్ సాయికామేశ్వరరావు ఉన్నారు.

దస్త్రాలను చూస్తున్న సబ్‌కలెక్టర్

ప్రకృతి వ్యవసాయమే మేలు

ద్రావణాల తయారీని పరిశీలిస్తున్న అన్నపూర్ణ

సీతానగరం, న్యూస్‌టుడే: కోట సీతారాంపురంలో జిల్లా వ్యవసాయ అధికారిణి బి.అన్నపూర్ణ గురువారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనివల్ల అనేక ఉపయోగాలు, లాభాలు చేకూరుతాయన్నారు. పలు కషాయాల తయారీ గురించి వివరించారు. రైతు కె.రామారావుకు దేశీ వరి మైసూరు మల్లిక విత్తనాలను పంపిణీ చేశారు. రీజినల్ సాంకేతిక అధికారి కె.ప్రకాష్, శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీఐకి స్థలం కేటాయించాలి

నిరసన తెలుపుతున్న విద్యార్థులు

సాలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఐటీఐ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థులు సాలూరు పట్టణ రహదారిపై నిరసన తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ మంజూరై 15 ఏళ్లు గడిచినా స్థలం కేటాయించడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ అన్నారు. తక్షణమే స్థలం కేటాయించాలని, లేకపోతే జిల్లా కేంద్రంలో ఆందోళన చేపడతామన్నారు. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల ఆందోళన

పాలకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సకాలంలో ధాన్యం విక్రయాలు జరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు. చింతాడ గ్రామంలో రైతులతో కలిసి గురువారం ఆందోళన చేపట్టారు. అధికారులు తక్షణమే స్పందించి కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మినీ డిపో ప్రారంభం

పాచిపెంట: కొటికిపెంటలో ఖాళీగా ఉన్న పాత అంగన్‌వాడీ భవనంలో మినీ డిపోను గురువారం ప్రారంభించారు. గ్రామస్థులు అవస్థలు పడుతున్న నేపథ్యంలో దీన్ని ఏర్పాటు చేసినట్లు ఉప తహసీల్దారు రంగారావు తెలిపారు. సర్పంచి అప్పలనాయుడు, బలరాము, సీఎస్‌డీటీ హేమలత పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారం

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చిన 50 మంది గర్భిణులు, వారి సహాయకులకు పోషకాహారాన్ని అందజేశారు. శ్రీకాకుళం గురజాడ విద్యా సంస్థల అధినేత జీవీ స్వామినాయుడు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత నిధులు అందించగా.. చిట్టపుడివలస నిత్య అన్నపూర్ణ సేవా సంస్థ వారు పంపిణీ చేశారు. వైద్యాధికారి సాయికుమార్, సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా శాఖ రూపొందించిన క్యాలెండర్‌ను కలెక్టరు ప్రభాకరరెడ్డి గురువారం తన ఛాంబరులో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ఎస్ కిశోర్, కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ★ పాలకొండ గ్రామీణం: అంబేడ్కర్ ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను పాలకొండ ఉపకారాగార సూపరింటెండెంటు బి.జోగులు ఆవిష్కరించారు. ఆ సంఘ అరకు పార్లమెంట్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వరరావు, న్యాయవాది ఎం.జగన్‌మోహన్‌రావు, హెచ్‌సీ జీపీటీ నాయుడు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాట్లాడుతున్న విప్ జగదీశ్వరి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని శిఖబడి గ్రామంలో రైతులకు రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం 303 పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ డొంకాడ రామకృష్ణ, ఎంపీపీ బొంగు సురేష్, తెదేపా నేత డి.రామారావు నాయుడు, ఎంపీడీవో కె.ధర్మారావు, గ్రామస్థులు ఉన్నారు. ★ జియ్యమ్మవలస: జియ్యమ్మవలసలో నూతన ఎంఈవో భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. నాయకులు ఉన్నారు.

రెవెన్యూ సదస్సులో రైతుల ఆవేదన

పార్వతీపురం గ్రామీణం: అడారు, తాడంగివలస, టొంకి, బుదురువాడ రెవెన్యూల పరిధిలో ఆర్ఐ నాగరాజు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ నాయుడు, సర్పంచి దిబ్బన్న స్థానిక సమస్యలను విన్నవించారు. డీకే పట్నం సచివాలయం పరిధిలో ఎక్కువగా డి.పట్టా భూములే ఉన్నాయని, 1బి రాకపోవడంతో పథకాలు అందడం లేదని కె.మల్లేష్ వాపోయారు. ★ సీతానగరం: మరిపివలస రెవెన్యూలో 409 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయగా.. 100 మందికి చెందిన పుస్తకాల్లో ఫొటో లేకుండా ముద్రించారు. ★ జియ్యమ్మవలస: డంగబద్ర రెవెన్యూలో ఫొటో తప్పులు 32, ఆధార్ నమోదు కానివి 34 గుర్తించారు.

ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం: పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు యత్నించిన ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కొప్పరవలసకు చెందిన టి.సింహాచలం ఉపాధి కోసం భార్య, పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. దంపతుల మధ్య కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో స్వగ్రామానికి వచ్చిన సింహాచలం పురుగుల మందు తాగి తండ్రికి సమాచారం ఇచ్చాడు. కుటుంబీకులు చేరుకుని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం కస్పా వీధికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయిని మేరమ్మ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే జయకృష్ణ పరామర్శించారు. నాయకులు ఉదయభాస్కర్, లక్ష్మీనారాయణ, బల్లహరి, ఎన్.రాజు, దయానంద్ తదితరులు ఉన్నారు.

పోషకాల గార్డెన్‌తో ఎంతో ఉపయోగం

అంగన్‌వాడీ కార్యకర్తలకు విత్తనాల పంపిణీ

సీతంపేట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోషకాల గార్డెన్‌లతో తాజా కూరగాయలు పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందించేందుకు వీలు కలుగుతుందని సీడీపీవో శిమ్మాలమ్మ అన్నారు. సీతంపేట వెలుగు కార్యాలయంలో గురువారం జన కల్యాణ సమాఖ్య, రిలయన్స్ ఫౌండేషన్(జేకేఎస్-ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయిలో డైవర్సిఫైడ్ ఫుడ్ బాస్కెట్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి, విత్తనాల కిట్లను అందజేశారు. ఏపీఎం కమలకుమారి, సంస్థ ఆపరేషన్ మేనేజర్ కృష్ణవేణి, క్షేత్ర సమన్వయకర్త పి.ధనరాజు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు కె.ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

నీటి తీరువా వసూలుకు కృషి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జియ్యమ్మవలసలో నీటి సంఘాల నాయకులతో వట్టిగెడ్డ ఛైర్మన్ మూడడ్ల సత్యంనాయుడు, ఏఈ శంకరరావు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీటి తీరువా వసూళ్లకు నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు కృషి చేయాలన్నారు. రైతులతో మాట్లాడి, ఆ మేరకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ ద్వారా చెరువులు, కాలువల అభివృద్ధికి ప్రతిపాదనలు అందించాలన్నారు. ఇందులో నీటి సంఘాల సభ్యులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వట్టిగెడ్డ ఏఈ శంకరరావు

తిరుమలకు దివ్యాంగుడి సైకిల్ యాత్ర

ట్రై సైకిల్‌పై సీతంపేట చేరుకున్న ప్రసాద్

సీతంపేట, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నుంచి తిరుమల వరకు సైకిల్ యాత్రకు పూనుకున్నాడు శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన దివ్యాంగుడు నెయ్యిల ప్రసాద్. స్వామి దర్శనానికి తిరుమల వస్తానని మొక్కుకున్నానని, అందుకే ఈ యాత్ర చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత నెల 20న యాత్ర ప్రారంభించానని, తిరుమల చేరడానికి సుమారు మరో 2 నెలలు పడుతుందన్నారు. జిల్లాలోని సబ్ కలెక్టర్లను కలిసి సహాయం కోరుతున్నానని, పాలకొండ సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవోను కలిసేందుకు గాను సీతంపేట వచ్చానని తెలిపారు.

స్వచ్ఛ పురస్కారమే లక్ష్యంగా..

సాలూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతి జిల్లాకు ఓ స్వచ్ఛ పురస్కారం లక్ష్యంగా ప్రభుత్వం పురపాలికలకు మార్గదర్శకాలు జారీ చేసింది. కేంద్రం ఏటా అందించే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను మెరుగుపర్చడమే కాకుండా, అవార్డులు అందుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు పట్టణాల్లోని వార్డుల్లో ఇప్పటికే 'మన వీధి - మన బాధ్యత' కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇంటితో పాటు వీధులను పరిశుభ్రంగా ఉంచేలా మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా రోడ్లు, కాలువలు శుభ్రం చేస్తున్నారు. ప్రతి ఇంట్లో, హోటల్స్, దుకాణాల్లో చెత్తబుట్టలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. సాలూరు, పాలకొండ పట్టణాల్లో జనాభా 50 వేలు, పార్వతీపురంలో 50 వేలు ఉంది. గతంలో సాలూరు రాష్ట్ర, జాతీయస్థాయిలో మెరిసి అవార్డులు అందుకుంది.

సాలూరులో అధికారుల అవగాహన ర్యాలీ

శుభ్రతలో ఆయా అంశాల ప్రాతిపదికన మార్కులు కేటాయిస్తారు.

నిబంధనలు మీరితే చర్యలు

పాలిథిన్ కవర్ల వినియోగం తగ్గించాలని అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలు అతిక్రమించిన వారికి అపరాధ రుసుం విధించడం, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం చేపడుతున్నారు.

(c) eenadu

ఇదీ స్వరూపం

మొత్తం వ్యయం	: రూ.205 కోట్లు
నీటి సామర్థ్యం	: 1.6 టీఎంసీలు
ప్రతిపాదిత ఆయకట్టు	: 27 వేల ఎకరాలు
లబ్ధి పొందే మండలాలు	: రంపచోడవరం, దేవీపట్నం, గోకవరం, కోరుకొండ

జలాశయం హెడ్‌వర్క్స్ పనులకు తీసుకొచ్చిన నిర్మాణ సామగ్రి

‘ముసురుమిల్లి’.. ఆశలు చిగురించే మళ్లీ

● వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరందించే చర్యలు

రంపచోడవరం, న్యూస్‌టుడే

నీటి పుట్టుక, ప్రవాహం తమ లోగిళ్లలో మొదలైనా కొండ ప్రాంత రైతులు సాగునీటికి అల్లాడుతుంటారు.. కళ్లముందు నుంచే నీటి గలగలలు దిగువకు జారిపోతున్నా ఒడిసిపట్టుకోలేని నిస్సహాయక స్థితి వారిది. అలాంటి ఏజెన్సీ వాసులకు వరదాయినిగా మారే జలాశయ నిర్మాణంపై గత వైకాపా ప్రభుత్వం శీతకన్ను వేసింది. ఒక్క గేటు, హెడ్‌వర్క్స్ నిర్మిస్తే చాలు, సాగుజలాలు నేరుగా పంట పొలాల్లోకి వచ్చిపడతాయి. అయినా రూపాయి విదిల్చకపోవటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. కూటమి ప్రభుత్వం ‘ముసురుమిల్లి’ జలాశయం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు నడుం బిగించటంతో మళ్లీ ఆశలు చిగురించాయి. ఖరీఫ్ సీజన్ నాటికి ప్రాజెక్టును అందుబాటులోకి తెచ్చేలా వేగంగా పనులు కొనసాగుతున్నాయి.

ఇదీ విషయం..

రంపచోడవరం మండలం ముసురుమిల్లి గ్రామంలో సీతపల్లి వాగుపై 2004లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం జలాశయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. 2006లో ‘ముసురుమిల్లి జలాశయం’ పేరుతో పనులు ప్రారంభించారు. కాలువ నిర్మాణం వేగంగా పూర్తయినా మిగిలినవి పడుతూలేస్తూ సాగాయి. ఎట్టకేలకు 2016 నాటికి హెడ్‌వర్క్స్, జలాశయంలోని ఒక్క గేటు మినహా మిగిలినవన్నీ పూర్తి చేశారు. నాటినుంచి నిధుల సమస్యతో దాదాపు దశాబ్దం కాలంపాటు పనులు పడకేశాయి. కాల్వ నిర్మాణం ఏళ్ల క్రితమే పూర్తవటంతో వర్షాకాలంలో ఆనకట్ట నుంచి దిగువకు వచ్చే ప్రవాహం పంట పొలాలకు చేరుతూ రైతుల అవసరాలను కొద్దిమేర తీరుస్తోంది.

పనులు చకచకా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తి పనులపై దృష్టి సారించారు. కొద్ది నెలల క్రితం గత గుత్తేదారుకే బాధ్యత అప్పగించారు. మిగిలిపోయిన గేటు బిగింపు పూర్తయింది. పది శాతం మినహా హెడ్‌వర్క్స్ నిర్మాణం కొలిక్కి వచ్చింది. రివిట్‌మెంట్ పనులు పూర్తి కావస్తున్నాయి. వచ్చే ఖరీఫ్‌నకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ఆదేశించటంతో మే నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసేలా ఏర్పాట్లు సాగుతున్నాయి.

‘ఏళ్లుగా నిలిచిపోయిన జలాశయం పనులను పునఃప్రారంభించాం. హెడ్‌వర్క్స్ పనులకు రూ.18 కోట్లు ఖర్చవుతుంది. రూ.205 కోట్లలో మిగులు బడ్జెట్ రూ.10 కోట్లు ఉండటంతో దాంతో పనులను ప్రారంభించాం. మిగిలిన రూ.8కోట్లకు ప్రతిపాదనలను పంపాం.’

-ప్రవీణ్, జేఈ.



నేడు రాయవరానికి ముఖ్యమంత్రి రాక

మండపేట: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా మండపేట మండలం రాయవరం గ్రామంలో శుక్రవారం ఉదయం పర్యటించనున్నట్లు, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఓ ప్రకటనలో కోరారు.

పర్యటన ఇలా: ◆ ఉదయం 11 గంటలకు రాయవరం చేరుకుంటారు ◆ 11.20 గంటలకు సమీపంలోని పంట పొలాల వద్ద రైతులను కలిసి మాట్లాడతారు ◆ 11.20 గంటల నుంచి 12 గంటల వరకు రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తారు ◆ 12 గంటలకు రోడ్డు మార్గం ద్వారా పంటపొలాలు సందర్శిస్తారు ◆ 12.05 నుంచి 1.30 గంటల వరకు ప్రజా వేదిక వద్ద సమావేశం ◆ 1.30 గంటల నుంచి 2 గంటల వరకు విశ్రాంతి ◆ 2.05 గంటల నుంచి 3.35 వరకు ప్రజా వేదిక వద్ద కార్యకర్తలతో సమావేశం ◆ 3.45 గంటలకు తిరుగు ప్రయాణం.

రక్తహీనత.. పోషకలేమి

రాజవొమ్మంగి, రంపచోడవరం, న్యూస్‌టుడే

దశాబ్దాలు గడుస్తున్నా ఏజెన్సీ చిన్నారుల ఆరోగ్య ప్రమాణాల్లో ఆశించిన పురోగతి కనిపించటం లేదు. ఎన్ని ఆరోగ్య, సంక్షేమ పథకాలు తెరపైకి తెస్తున్నా నేటికీ గిరి బిడ్డలను రక్తహీనత సమస్య వేధిస్తోంది. పోషకాహార లోపంతో బాధపడే వారి సంఖ్యా ప్రమాదకరంగా ఉంటోంది. జిల్లాలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్(ఆర్‌బీఎస్‌కే)లో వెలువడిన గణాంకాలే ఇందుకు నిదర్శనం. అయిదేళ్లలోపు చిన్నారులకంటే పాఠశాల విద్య చదువుతున్న వారిలోనే అనారోగ్య సమస్యలు అధికంగా ఉండటం గమనార్హం. స్కూల్ దశలోని 70శాతం మంది ఏదో ఇబ్బందితో బాధపడుతున్నవారే. అంగన్‌వాడీ చిన్నారుల్లో 50శాతం మందికి సమస్యలున్నట్లు గుర్తించారు. వీరందరినీ సాధారణ స్థితికి చేరుకునే వరకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వైద్యాధికారులు చెబుతున్నా దీన్నో బృహత్తర క్రతువుగా భావిస్తేనే మన్యం పిల్లలను మామూలు పిల్లల్లా ఆడిపాడేలా చేయగలం.

● జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 30,443 మంది (18 ఏళ్లలోపు) ఏదో ఓ సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీరిలో 21 మందిని టీఈఐసీ కేంద్రానికి తరలించారు. 80శాతం సర్వే పూర్తయింది.

ఆ రెండు సమస్యలే అధికం..

18 ఏళ్లలోపు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకొచ్చిన పథకమే రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్(ఆర్‌బీఎస్‌కే). 4డీ (డిఫెక్ట్ బర్త్, డెఫిషియన్సీ, డిసీజెస్, డెవలప్‌మెంటు డిలేస్) పేరిట గతేడాది జులై నెలలో సర్వే ప్రారంభించారు. పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లేమి, వ్యాధులు, పెరుగుదల మందగించడం తదితర సమస్యలను ఆరోగ్య సిబ్బంది గుర్తిస్తున్నారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లోకి వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నారు. రక్తహీనత, వినికిడి, చెవి, ముక్కు, గొంతు, పరీక్షలు చేస్తున్నారు. వివరాలను విద్యార్థి పేరుతో యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో జిల్లాలో రక్తహీనత, పోషకాహార లోపం ఉన్నవారు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు.

జిల్లాలో ఇలా.. (అంగన్‌వాడీ కేంద్రాల్లో)

చిన్నారులు: 24,189 సమస్యలున్నవారు: 11,538
పరీక్షలు చేయించుకున్న వారు: 23,478

స్కూల్ దశలో..

పాఠశాలలు: 898 చిన్నారులు: 46,493
పరీక్షలు చేయించుకున్న వారు: 27,052
ఆరోగ్య సమస్యలు ఉన్నవారు: 18,905.

విద్యార్థినికి ఆరోగ్య పరీక్ష చేస్తున్న వైద్యారోగ్య శాఖ సిబ్బంది

అవసరమైతే టైస్‌కు పంపిస్తున్నాం..: - డా.సరిత, డీఎంహెచ్‌వో

4డీలో భాగంగా అనారోగ్య సమస్యలతో బాధపడే పిల్లలను గుర్తిస్తున్నాం. ప్రాథమిక పరీక్షల్లో లోపాలున్న పిల్లలకు వైద్యాధికారే చికిత్స అందిస్తున్నారు. తీవ్ర ఇబ్బందులుంటే సీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రులకు, అవసరమైతే టైస్ (ట్రైబల్ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్)కు రిఫర్ చేస్తున్నాం. ఉత్తమ వైద్యం అందించి సాధారణ స్థితికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం.’

కాఫీ తోటలకు జవజీవాలు..

● మారేడుమిల్లిలో కొత్త రకాలు నాటుతున్న సిబ్బంది

మారేడుమిల్లి, న్యూస్‌టుడే

కాఫీ మొక్కలకూ కాలపరిమితి ఉందండోయ్.. విత్తన రకాలను బట్టి వీటికి దిగుబడి కాలం కాస్త అటుఇటుగా ఉంటుంది. ఏ రకం మొక్క అయినా ఎదిగి, ఫలసాయం అందించాలంటే కనీసం రెండుమూడేళ్ల సమయం పడుతుంది. మరి నిరంతరాయం దిగుబడి వచ్చేలా తోటల్ని ఎలా నిర్వహిస్తారు? కొత్త వాటిని ఎలా నాటుతారు? ఆ వివరాలు తెలుసుకోవాలంటే మన మారేడుమిల్లి కాఫీ తోటల దాకా వెళ్లి రావల్సిందే. ఎందుకంటే ప్రస్తుతం అక్కడ కొత్త మొక్కలు నాటే పనిలో సిబ్బంది ఉన్నారు.

● సాధారణంగా కాఫీ మొక్కలు 40 ఏళ్ల పాటు దిగుబడులిస్తాయి. తర్వాత అవి చనిపోయే ఆస్కారం ఉంటుంది..

● కొన్నేళ్ల ముందే పాత వాటి మధ్యలో కొత్తవి నాటుతుంటారు. ఇవి దిగుబడి వచ్చే సమయానికి పాతవి తొలగిస్తారు

1. రొబస్టాతో మొదలు..

మారేడుమిల్లి కాఫీ తోటల పెంపకానికి ప్రసిద్ధమన్న విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో 1961లోనే ఇక్కడ కాఫీ తోటల సాగు ప్రారంభించారు. సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో రొబస్టా రకం నాటారు. ఇవి చాలా ఎత్తుగా పెరగడంతోపాటు, నాటిన ఏడేళ్ల తర్వాత దిగుబడి ఇచ్చాయి.

2. రొబస్టా పోయి కావేరి వచ్చే..

‘రొబస్టా’ మొక్కలకు కాలం చెల్లిపోవడంతో 1998 నుంచి 2000 మధ్యలో వాటి స్థానంలో ‘కావేరీ’ రకం దశలవారీగా నాటే చర్యలు చేపట్టారు. తక్కువ ఎత్తులో ఉంటూ, కేవలం రెండేళ్లకే దిగుబడులిచ్చాయి. అవి ఫలసాయం అందించే క్రమంలో రొబస్టాకు స్వస్తివాచకం పలికారు. ‘కావేరీ’ సాగూ పాతికేళ్లు గడిచిపోవడంతో దిగుబడులపై ప్రభావం పడకుండా అధికారులు ముందుగానే ప్రణాళికలు రూపొందించారు.

3. తాజాగా చంద్రగిరి, ఎస్5బి

తోటలో కొత్తగా నాటిన మొక్క

మారేడుమిల్లి తోటల్లో ప్రస్తుతం కొత్త కాఫీ మొక్కలు నాటే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ‘కావేరీ’ రకం మొక్కల మధ్యలో మేలురకాలైన చంద్రగిరి, ఎస్5బి నాటుతున్నారు. పాడేరు మినుములూరు కాఫీ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిశోధన కేంద్రంలో వీటిని అభివృద్ధి చేశారు. తక్కువ ఎత్తులో ఉంటూ, తక్కువ వయసులోనే దిగుబడులు ఇవ్వడం వీటి ప్రత్యేకత.

మొక్కల పరంగా దిగుబడి సాధనకు ప్రయత్నాలు కొనసాగుతున్నా మారేడుమిల్లిలో తోటల విసీర్ణం పెంపునకు ప్రయత్నాలు అంతగా లేవు. గతంలో ప్రైవేటుగా ప్లాంట్లను నిర్వహించిన వ్యక్తులు నిర్వహణ భారంతో పాటు నష్టాలు రావటంతో చేతులెత్తేశారు.

భవిష్యత్తులో మారేడుమిల్లిలోని తోటలను మరింతగా విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం, గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నూతన రకం దిగుబడికి వచ్చిన తర్వాత పాత రకం మొక్కలను దశలవారీగా తొలగిస్తాం.

- ప్రసాద్, ఎస్టేట్ అసిస్టెంట్ మేనేజరు (మారేడుమిల్లి).

ముస్తాబవుతున్న ‘అన్న క్యాంటీన్’..!

పోలవరం జిల్లా ప్రధాన కేంద్రమైన రంపచోడవరంలో ‘అన్న క్యాంటీన్’ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే శిరీషాదేవి ఆధ్వర్యంలో సంక్రాంతికి దీన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్, యూనియన్ బ్యాంకు, వెలుగు మహిళా మార్టలకు సమీపంలో దీన్ని ఏర్పాటు చేస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

– న్యూస్‌టుడే, రంపచోడవరం

కుక్కేశారు.. పైకి నెట్టేశారు..!



సంక్రాంతి పండుగ సమీపిస్తోంది. పాఠశాలలకు ఈ నెల 10 నుంచి 18 వరకు ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. మన్యంలోని కొన్నిచోట్ల విద్యార్థులు ముందుగానే తమ స్వగ్రామాలకు బయలుదేరి వెళ్తున్నారు. ఇంకోపక్క కిరాణ సామగ్రి కోసం పట్టణాలకు వెళ్లేవారితోపాటు బంధుమిత్రుల ఇళ్లకు పయనమవుతున్న వారితో రద్దీ పెరిగింది. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సు సదుపాయం లేనివారు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా జీపులు, వ్యాన్లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటూ, ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నాయి. మారేడుమిల్లిలో గురువారం ఈ దృశ్యం ‘న్యూస్‌టుడే’ కెమెరాకు చిక్కింది.

– న్యూస్‌టుడే , మారేడుమిల్లి

పల్లె అందాలు రంగరించారు..!



సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని పోలవరం జిల్లా చింతూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఇందులో పల్లె వాతావరణం ఉట్టిపడేలా ఓ విద్యార్థిని వేసిన ముగ్గు ఆకట్టుకుంది. పోటీల్లో ఈ ముగ్గుకే ప్రథమ బహుమతి లభించింది.

– న్యూస్‌టుడే, చింతూరు

దారి పక్కనే నిరీక్షణ..

● జిల్లాలో బస్టాండ్లు లేని మండలాలే అధికం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే

రంపచోడవరం కేంద్రంగా జనవరి నుంచి నూతన జిల్లా పోలవరం అందుబాటులోకి వచ్చింది. రంపచోడవరం నియోజకవర్గంలోని 12 మండలాలు ఇందులో భాగం. కేవలం అయిదు మండల కేంద్రాల్లో మాత్రమే బస్టాండు సదుపాయం ఉంది. మిగిలిన ఏడుచోట్ల ప్రయాణికులు రహదారుల పక్కన ప్రధాన కూడళ్లలోనే బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, కొత్త జిల్లాలో అయినా ఈ సదుపాయం అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

విషయమిదీ..

మన్యంలోని లోతట్టు గ్రామాల ప్రజలకూ ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుతుంది. వందలాది గిరిజన గ్రామాల నుంచి మండల కేంద్రాలకు వచ్చి, అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. ఈ క్రమంలో వేచిఉండే వేదిక లేక ఇబ్బంది పడుతున్నారు. అన్ని చోట్లా బస్టాండ్లు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినా, ఇందుకు అవసరమైన స్థలాలను చూపించడంలో అధికారులు విఫలం అయ్యారు. దీంతో పీటముడి పడింది.

మారేడుమిల్లిలో రహదారి పక్కనే నిలుపుతున్న వాహనాలు

మొత్తం మండలాలు: 12
బస్టాండ్ సదుపాయం ఉన్న మండల కేంద్రాలు: 05 (రంపచోడవరం, అడ్డతీగల, చింతూరు, కూనవరం, వై.రామవరం).
బస్టాండ్లు లేని కేంద్రాలు: 07 (మారేడుమిల్లి, గుర్తేడు, దేవీపట్నం, గంగవరం, రాజవొమ్మంగి, ఎటపాక, వరరామచంద్రాపురం)

ఇబ్బందులు ఇలా..

1. బస్సులు వచ్చేదాకా కనీసం కూర్చునే సదుపాయం ఉండటం లేదు. వర్షాలు కురిసేటప్పుడు, ఎండలు తీవ్రమైనప్పుడు అల్లాడి పోతున్నారు.
2. శౌచాలయాలు లేక వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవటం కష్టమవుతోంది.
3. బస్సులను రోడ్లపైనే నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి.
4. తమ దుకాణ సముదాయాల ఎదుట నిల్చునేందుకు కొందరు వ్యాపారులు నిరాకరిస్తున్నారు.

మారేడుమిల్లిలో అత్యవసరం..!

పర్యాటకంగా అభివృద్ధి చెందిన మారేడుమిల్లిలో రెండున్నర దశాబ్దాల క్రితమే బస్టాండు నిర్మించారు. అందుబాటులోకి వచ్చిన ఏడాది తర్వాత దీని ఎదుట పోలీస్ స్టేషన్ నిర్మించారు. ఓ ఆర్టీసీ బస్సును అపహరించిన మావోయిస్టులు అందులోనే వచ్చి స్టేషన్‌పై దాడికి విఫలయత్నం చేశారు. ఈ క్రమంలో బస్సును ప్రస్తుత గుర్తేడు మండలంలోని ఇర్లవాడ వద్ద వదిలేసిపోయారు. బస్సును వెదికే క్రమంలో అయిదుగురు సీఆర్పీఎఫ్ జవాన్లు హతమయ్యారు. దీంతో పోలీసు శాఖ బస్టాండును మూయించారు. ప్రస్తుతం ఇది వారు పట్టుకున్న వాహనాలను నిలుపుకొనే పార్కింగు స్థలంగా మారిపోయింది. భద్రాచలం, ఎగువ సీలేరు, జగదల్‌పూర్, రాజమహేంద్రవరం, కాకినాడ తదితర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులతో ట్రాఫిక్ పెరిగిన నేపథ్యంలో ఇక్కడ బస్టాండ్ అత్యవసరం.

గోదావరిలో రూ.272.7 కోట్లతో డ్రెడ్జింగ్

ఈనాడు, రాజమహేంద్రవరం: గోదావరిలో డ్రెడ్జింగ్ చేపట్టేందుకు టెండర్లు పిలవనున్నారు. ఈ మేరకు రూ.272 కోట్లతో పనులకు పరిపాలనా ఆమోదం తెలుపుతూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అఖండ గోదావరి ఎడమ గట్టు 3వ కి.మీ నుంచి 12.150 కి.మీ వరకు డ్రెడ్జింగ్‌కు రూ.144.43 కోట్లు, కుడి ఏటిగట్టు వైపు 3వ కి.మీ నుంచి 12.150 కి.మీ. వరకు రూ.128.32 కోట్లతో ఈ పనులు చేపట్టనున్నారు. ❖ గతంలో ఈ పనులను 18 నెలల్లో పూర్తి చేయాలన్న నిబంధనతో హైదరాబాద్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ టెండరు ఖరారు చేసుకుని ఒప్పందం చేసుకుంది. అయినా క్షేత్రంలో ఎటువంటి పనులు చేయలేదు. డ్రెడ్జింగ్ ముసుగులో గత ప్రభుత్వ హయాంలో కొందరు అక్రమార్కులు పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా తవ్వి తరలిస్తే నాటి జిల్లా అధికారులకు పట్టలేదు. ఈ క్రమంలో బిల్లులు పెట్టుకునేందుకు ఆ సంస్థ యత్నించగా ప్రభుత్వం అడ్డుకుంది. పనుల విషయమై పలుమార్లు ఆ సంస్థకు నోటీసులిచ్చినా స్పందన లేకపోవడంతో పాటు ఒప్పందాన్ని ఉల్లంఘించినందున రద్దు చేయాలని డీఎల్ఎస్‌పీ ఛైర్మన్ గతంలో సిఫార్సు చేశారు. ఈ మేరకు ఆ ఒప్పందాన్ని రద్దు చేస్తూ కొత్తగా టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది.

జేసీని మర్యాదపూర్వకంగా కలిసిన జెన్‌కో సీఈ

మోతుగూడెం, న్యూస్‌టుడే: జిల్లా ఇన్‌ఛార్జి జేసీ తిరుమణి శ్రీపూజను సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ కేవీ రాజారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆమె అల్లూరి జిల్లా సీలేరులోని పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్వాసితులను కలిసేందుకు వెళ్తూ మోతుగూడెం ఏపీ జెన్‌కో అతిథి గృహంలో అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఈ కేవీ రాజారావు, ప్లాంట్ మేనేజర్ బీమవరపు బాలకృష్ణలు, జేసీని కలుసుకుని కొద్దిసేపు మాట్లాడారు.

పశు గ్రాసానికి పాట్లు..

ఎటపాక, న్యూస్‌టుడే

చింతూరు డివిజన్‌లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అన్ని మండలాల్లోనూ ఖరీఫ్‌లో రైతులు కోత యంత్రాలనే ఉపయోగిస్తున్నారు. హార్వెస్టర్ల సాయంతో కోతలు పూర్తి చేస్తుండటంతో పశువుల మేతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ● చింతూరు డివిజన్‌లో ఎటపాక, వరరామచంద్రాపురం, కూనవరం, చింతూరు మండలాలున్నాయి. వర్షాకాలంలో సుమారు 9830.78 హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారు. ● హార్వెస్టర్ల సాయంతో కోత పనులు చేస్తుండటంతో ముక్కలు ముక్కలుగా గడ్డి మిగులుతోంది. వీటిని బేళ్లుగా మార్చే యంత్ర వినియోగం స్థానికంగా రాలేదు. ● ముక్కలుగా మారిన గడ్డి పశువులకు వేసినా వాటి నుంచి ఇంధనపు వాసన వస్తుండటంతో తినటం లేదు. ● ప్రత్యామ్నాయంగా ఇతర పోషకాలైన దాణా ఇద్దామనుకుంటే వాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ● తెలంగాణలోని చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు తదితర ప్రాంతాల నుంచి పశుగ్రాసం కొనుగోలు చేస్తున్నారు. వీటి ధరలూ గణనీయంగా పెంచారు. కొన్నేళ్ల క్రితం వరకూ ట్రక్కు ధర రూ.6-7వేలు ఉండగా ప్రస్తుతం రూ.15 వేల వరకూ వెచ్చించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేరే ప్రాంతం నుంచి కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో తీసుకొస్తున్న గడ్డి



(c) eenadu

మర్రిమాను.. తాటిచెట్టు తలదన్నేను!

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం శంకరగుప్తంలో ఓ మర్రిచెట్టు మధ్యలో తాటిచెట్టు పెరుగుతోంది. ఇది చూపరులను ఆకర్షిస్తోంది. మర్రి మొక్క ఎదుగుతున్నపుడు దానిని చుట్టుకుని అండగా నిలిచింది తాటిచెట్టు. కాలక్రమేణా పెద్ద వృక్షంగా ఎదిగిన మర్రి మధ్యలోని తాటిచెట్టు మాత్రం ఎత్తుగా ఒరిగిపోకుండా నిటారుగా నిలవడం విశేషం. - న్యూస్‌టుడే, మామిడికుదురు, మలికిపురం

ఆస్వాదిస్తూ.. ఆనందిస్తూ..

యానాంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన నిర్వహిస్తున్న 24వ ఫల, పుష్ప ప్రదర్శనను తిలకించి ఉంటుందని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగేశ్వరరావు తెలిపారు. వేడుకకు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు గురువారం అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన పూల ఏర్పాట్ల వద్ద శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. సందర్శకుల్లో [illegible] నికి ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో సీఐ షణ్ముగసుందరం, ఎస్సైలు పునీత్‌రాజ్, సుబ్బరాజు బృందం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫల, పుష్ప ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. 15 విభాగాల్లో పోటీ పడిన మెట్టకూరు వార్డు నివాసి సమ్మె వీరవెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులకు 11 బహుమతులు లభించాయి. - న్యూస్‌టుడే, యానాం

ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థినులు

విద్యుత్తు కాంతుల్లో ఫల, పుష్ప ప్రదర్శన (డ్రోన్ చిత్రం)

భలే బొప్పాయి..!

అమలాపురం మారిరాజు వీధికి చెందిన కాజులూరి కృష్ణారావు గురువారం బజారులో ఓ బొప్పాయి పండు కొనుగోలు చేశారు. ఇంటికి తీసుకెళ్లి కోసి చూడగా లోపల అరటి పండు లాంటి నిర్మాణాలు వివిధ పరిమాణాల్లో కనిపించాయి. అవన్నీ కలిసి గణపతి రూపంలో ఆకట్టుకున్నాయి. ఉద్యాన శాఖాధికారి దిలీప్‌ను వివరణ కోరగా... పుష్పం ఏర్పడిన సమయంలో అండాశయం లోపల కణజాలం విభజనలో మార్పులు వస్తాయన్నారు. కొన్ని సార్లు ఆ కణజాలం అసాధారణంగా పెరిగి ఇలా జెల్లీ కండ కలిగిన ఆకారాలుగా ఏర్పడతాయన్నారు. నేలలో జింక్, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలు లోపించడం వల్ల ఇలా జరుగుతుందన్నారు. - న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

గ్యాస్ సిలిండర్‌కు ఓటీపీ తప్పనిసరి

మీ కోసం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ పక్కాగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటీపీ విధానం పలుచోట్ల అమలవుతోంది. సిలిండర్ల సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ విధానాన్ని జిల్లాలో 100 శాతం అమలు చేయనున్నారు. దీనిపై కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది.

జిల్లాలో 40 శాతమే అమలు..

తూర్పుగోదావరి జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల పరిధిలో సుమారు 5 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 40 శాతం మందే ఓటీపీ విధానంలో గ్యాస్ సిలిండర్లు తీసుకుంటున్నారు. మిగిలిన వారు ఆ విధానాన్ని పాటించట్లేదు. ఇదే అదనుగా మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

పంపిణీ ఇలా..

- వినియోగదారులు గ్యాస్ బుక్ చేసి నగదు చెల్లించి సిలిండర్లు తీసుకుంటున్నారు.
- ఏదైనా ఓటీపీ పద్ధతిలోనూ సరఫరా అవుతున్నాయి.
- వినియోగదారుడు గ్యాస్ కంపెనీ కోడ్ నంబరుకు ఫోన్ చేసి బుక్ చేస్తే సిలిండర్ నమోదు చేసుకుంటున్నారు.
- రిజిస్టర్ మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది.
- ఇంటికొచ్చిన గ్యాస్ డెలివరీ సిబ్బందికి ఓటీపీ చెప్పే సదుపాయం ఉంది. సిబ్బంది వద్ద మొబైల్ యాప్‌లో ఓటీపీ నమోదు చేసుకుని అందిస్తారు.
- స్మార్ట్‌ఫోన్‌తో పాటు జెనిక్ ఫోన్ నుంచి కూడా బుక్ చేసుకోవచ్చు.

కళాత్మకం.. వైవిధ్యం

- వస్త్రాలపై రంగుల మేళవింపు

న్యూస్‌టుడే, మామిడికుదురు

నేత పనిలో అధునాతన యంత్రాలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా చేతితో రూపొందించిన ఆకృతులు ఇప్పటికీ వన్నె తగ్గకుండా కళాత్మకంగా, వైవిధ్యంగా ఆకట్టుకుంటున్నాయి. ఒకే నూలుపై విభిన్నమైన రంగులు అద్దే 'టై అండ్ డై'(ముడులు పెట్టి రంగులు వేయడం) ద్వారా చేనేత కారులు తమ నైపుణ్యాలను మరింత సానబెడుతూ ఈ తరం వారు మెచ్చే రీతిలో చూడముచ్చటగా రంగరిస్తున్నారు. పలు రకాల చీరలు, పంజాబీ డ్రెస్‌లు, చేతి మణికట్టుకు కట్టుకునే రంగురంగుల తాళ్ల తయారీలో మామిడికుదురు మండలం అప్పనపల్లికి చెందిన పలువురు చేనేత కారులు తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ తరహా రంగుల అద్దకం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇక్కడే ఉండడం విశేషం.

రంగులు అద్దిన నూలుకు ఉన్న ముడులు తొలగిస్తున్న నేత కార్మికులు

తెల్లని నూలుకు.. రంగుల కళ

వివిధ చీరల అంచులు, పవిట చెంగులు, పలు రకాల దుస్తులకు ఉపయోగించేందుకుగాను తెల్లని నూలు పోగులను పలు దశల్లో శుభ్రం చేసి నాణ్యంగా తయారయ్యాక వాటికి రంగుల మేళవింపు చేస్తారు. ఎంపిక చేసిన ఒక రంగును అద్దాల్సిన భాగాన్ని వదిలి మిగతా అన్నింటినీ రబ్బర్లతో గట్టిగా కట్టి ముడులు వేస్తారు. వాటిని నిర్దేశించిన రంగులో ముంచి ఆరబెట్టాక అక్కడ రబ్బర్లు కట్టి మరో భాగానికి ఉన్న ముడులను తొలగించి వేరొక రంగులో ముంచి ఆరబెడతారు. ఇలా అనుకున్న రంగులన్నీ వాటికి అద్దాక కట్టలుగా కట్టి ఉభయ గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు చెన్నై, నెల్లూరు, చీరాల, పెడన, బుచ్చిరెడ్డిపాలెం, వెంకటగిరి తదితర చేనేత సొసైటీలకు పంపిస్తారు. వీటిలో కొన్ని రంగు తాళ్లను రాష్ట్రంలోని పలు ఆలయాల వద్ద భక్తులు చేతికి కట్టుకునే విధంగా తయారు చేసి పంపిస్తున్నారు.

రంగులు అద్దిన నూలుతో తయారైన చీరలు

ఒడిశా కళ.. ఇక్కడ భళా

ఒడిశాకు చెందిన ఈ కళను గతంలో అప్పనపల్లికి చెందిన పిచ్చుక పోతేశ్వరరావు నేర్చుకుని స్థానికంగా పలువురికి శిక్షణ ఇవ్వడంతో ప్రస్తుతం దాదాపు 125 కుటుంబాల వరకు ఉపాధి పొందుతున్నాయి. ఒక్కో కుటుంబంలో ఎక్కువ మంది మహిళలు కూడా ఇందులో శ్రమిస్తున్నారు. రంగుల అద్దకం కాయకష్టంతో కూడుకున్నది కావడం వల్ల ఇబ్బందికరంగా ఉన్నా, ఈ తరహా రంగుల నూలుకు మంచి డిమాండు ఉందని స్థానికుడు పిచ్చుక శివనాగసత్యనారాయణ తెలిపారు. ప్రతి కుటుంబం రోజుకు రూ.400 వరకు ఆదాయం పొందుతోందని, ఇక్కడి నుంచి ప్రతి నెలా రూ.10 లక్షల వరకు రంగులు అద్దిన నూలు ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నామన్నారు. ఇక్కడి పరిశ్రమకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్నివిధాలా ప్రోత్సహించాలని చేనేతకారులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేల క్రికెట్ పోటీలు రేపు

గోపాలపురం, న్యూస్‌టుడే: గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెంలో ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యేలకు టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు జరుగుతాయని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం తెలిపారు. ఆరేఎంసీ ఫౌండేషన్, స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగే పోటీల్లో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పోలవరం, చింతలపూడి, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి నగరం, గ్రామీణం, రాజానగరం, అనపర్తి, గోపాలపురం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారు. ఆయా ఎమ్మెల్యేలు జట్లకు సారథ్యం వహించి బరిలోకి దిగుతుండగా... గోపాలపురం నియోజకవర్గ కెప్టెన్‌గా ఆరేఎంసీ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన మధుకర్ వ్యవహరిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఉదయం 9గంటల నుంచి జరగనున్న ఈ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్ హాజరవుతారన్నారు.

జిల్లాకు 88 వేల స్టాంపు పేపర్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: జిల్లాకు కొత్త 88 వేల జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లు వచ్చాయి. రూ.10 స్టాంపు 40 వేలు, రూ.20 స్టాంపు పేపర్లు 48 వేలు వచ్చాయి. శుక్రవారం వీటిని రాజమహేంద్రవరంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి జిల్లాలోని ఆయా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపిస్తున్నారు. జిల్లాలోని 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు అవసరాన్ని బట్టి ఆయా కార్యాలయాలకు కొత్తగా వచ్చిన రూ.10, రూ.20ల స్టాంపు పేపర్లను పంపిణీ చేయనున్నట్లు జిల్లా రిజిస్ట్రార్(డీఆర్) ఆర్.సత్యనారాయణ తెలిపారు.

సీపీఐ ఎల్లప్పుడూ ప్రజల పక్షమే

✦ శత వార్షికోత్సవ సభలో పార్టీ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ఎటపాక, న్యూస్‌టుడే: సీపీఐ ఎల్లప్పుడూ ప్రజల తరఫున పోరాడుతుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుకూరి సత్య, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రామ అధ్యక్షతన గన్నవరం గ్రామంలో సీపీఐ శత వార్షికోత్సవ సభను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామకృష్ణతో పాటు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర విభజన జరిగి ఏళ్లు గడుస్తున్నా పోలవరం నిర్వాసితుల సమస్యలు మాత్రం పరిష్కారం దొరకడం లేదన్నారు. నిర్వాసితుల గోడు పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకే సిద్ధమయ్యాయని విమర్శించారు. ఏలూరు జిల్లా కుక్కునూరు మండల గ్రామాలకు పరిహారం ఇచ్చి ఇవతల ఉన్న పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని గ్రామాలను ఎందుకు ముంపు జాబితాలో చేర్చలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో ఈ నెల 18న శత వార్షికోత్సవ ముగింపు సభ జరుగుతుందన్నారు. ఈ సభ అనంతరం జాతీయ సమితి సమావేశంలో పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై తీర్మానం చేస్తామని తెలిపారు. జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, ఏపీ గిరిజన సంఘం కార్యదర్శి దారయ్య, రాష్ట్ర కమిటి సభ్యులు మునీర్, ఏలూరు, అల్లూరి జిల్లా కార్యదర్శులు కృష్ణచైతన్య, సత్యనారాయణ, డివిజన్, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

సీఎం చంద్రబాబు సభకు సర్వం సిద్ధం..

- ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు
- అడుగడుగునా పోలీసులు, డాగ్ స్క్వాడ్ తనిఖీలు

రాయవరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో శుక్రవారం జరగనున్న పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహేంద్రవాడ రహదారిలోని రామ్‌నారాయణ లే అవుట్‌లో ప్రజావేదిక, కార్యకర్తల సమావేశ మందిరం, హెలిప్యాడ్ నిర్మాణాలు పూర్తిచేశారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరిలు సభా ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘాస్వరూప్, ఏపీ సెక్యూరిటీ ప్రోటోకాల్ అధికారి రవి, ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్‌లు వాహన శ్రేణి ట్రయల్ రన్‌ను పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, ఎస్‌పీజీ కమాండోలు, ఇంటెలిజెన్స్ బృందాలు సభాప్రాంగణం, హెలిప్యాడ్, మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి విగ్రహావిష్కరణ కూడలి, రైతులతో సమావేశం కానున్న వ్యవసాయ క్షేత్ర ప్రాంతాలను అడుగడుగునా తనిఖీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసులతో రాయవరం గ్రామమంతా సందడిగా మారింది.



రైతులతో సీఎం సమావేశం కానున్న వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ మీనా, ఎమ్మెల్యే వేగుళ్ల

రెండేళ్లలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తిచేస్తాం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత నీటిని అందించడానికి ప్రారంభించిన అమరజీవి జలధార (వాటర్ గ్రిడ్) ప్రాజెక్టు రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం (ఆర్‌డబ్ల్యూఎస్) ఇంజినీర్ ఇన్ చీఫ్ గాయత్రీదేవి తెలిపారు. పనుల పురోగతిపై గురువారం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు సమావేశమందిరంలో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు, ఈఈలు, డీఈలు, ఏఈలు, నీటి పరీక్ష ప్రయోగశాలల సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ✦ ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ పనులు చేపట్టిన ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కాకినాడ జిల్లాకు తాగునీటి సరఫరా కోసం ధవళేశ్వరం బ్యారేజీ ఆఫీస్ వద్ద ఇంటెక్‌వెల్, ఆక్విడ్ అగ్రహారం రోడ్డు వద్ద నిర్మిస్తున్న 'హెడ్ వర్క్స్' పనులను పరిశీలించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు తాగు నీటి సరఫరాకు నిడదవోలు బంగారమ్మపేట ఘాట్ వద్ద నిర్మించే ఇంటెక్‌వెల్‌తోపాటు కొవ్వూరు మండలం మద్దూరు వద్ద చేపడుతున్న హెడ్‌వర్క్స్, కోనసీమ జిల్లాకు నీటి సరఫరాకు బొబ్బర్లంక-పిచ్చుకల్లంక వద్ద ఏర్పాటు చేయనున్న ఇంటెక్‌వెల్, ఆత్రేయపురం మండలం వసంతవాడ గ్రామంలోని హెడ్‌వర్క్స్‌ను పరిశీలించారు. ఎస్‌ఈలు విజయలాజరస్ (ఈఎన్‌సీ కార్యాలయం, విజయవాడ), బి.వి.గిరి(రాజమహేంద్రవరం), అబ్దుల్ మతీన్(కాకినాడ), ఈఈ రాజన్ (అమలాపురం), నాలుగు జిల్లాల డీఈఈలు, ఏఈఈలు, మేఘ ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో పనులను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ గాయత్రీదేవి

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate సిండికేట్

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020.
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 12.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 12.02.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 11.02.2026, సాయంత్రం 6.00 గం॥ల లోపు**

వ. నెం	ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	1. M/s. ఇండ్‌ల్యాండ్ మెరైన్ అండ్ ఆఫ్‌షోర్ కాంప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2. శ్రీ రుత్తల దుర్గా ప్రసాద్, C/o ఆర్. వెంకట రమణ, 3. శ్రీమతి రుత్తల లక్ష్మి దుర్గా, C/o ఆర్. దుర్గా ప్రసాద్, 4. శ్రీ పోతుల శరత్ కుమార్, C/o పి. కృష్ణ బాబు లేట్, 5. శ్రీమతి సాయిప్రియాంక చెన్నకేశవుల, C/o పి. శరత్ కుమార్, 6. శ్రీ పితాని గోపీనాథ్, తండ్రి : పితాని వెంకట పద్మారావు, 7. శ్రీ. పితాని కమలాకర్. తేది 31.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 203.40 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.15 నందు విస్తీర్ణం 334.64 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 63.25 లక్షలు	రూ. 6.33 లక్షలు
	సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.16 నందు విస్తీర్ణం 333.62 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.		రూ. 63.05 లక్షలు	రూ. 6.31 లక్షలు
	సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.17 నందు విస్తీర్ణం 331.73 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.		రూ. 62.70 లక్షలు	రూ. 6.27 లక్షలు
	సెర్సాయ్ ఐడి: 400087363670 : ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 129/6, 129/4, 129/5 నందు విస్తీర్ణం ఎకరా 1.64 సెంట్లు మరియు సర్వే నెం.130/1 (సబ్-డివిజన్ సర్వే నెం. 130-1-A), 130/2 నందు విస్తీర్ణం ఎకరా 1.17 సెంట్లు మరియు సర్వే నెం.129/10 నందు విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు మరియు సర్వే నెం.129/1, 129/6 నందు విస్తీర్ణం 191.11 చ॥గ॥లు మరియు సర్వే నెం.130/2 నందు విస్తీర్ణం 54.11 చ॥గ॥లు కలిపి మొత్తం విస్తీర్ణంలోని ఎల్.పి నెం. 11/2022 ప్రకారం కాకినాడ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులోని ప్లాట్ నెం.18 నందు విస్తీర్ణం 331.40 చ॥గ॥లు. హద్దులు డీడ్ ప్రకారం.		రూ. 62.63 లక్షలు	రూ. 6.27 లక్షలు
2	M/s సూర్య ఎంటర్‌ప్రైజెస్, శ్రీ చక్కా శ్రీ వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: నాగేశ్వరరావు మరియు శ్రీమతి చక్కా వెంకట నాగ సూర్యకళ, భర్త: సిహెచ్. శ్రీ వీర వెంకట సత్యనారాయణ, శ్రీ మెహర్ ప్రసాద్ యరమటి, తండ్రి: జానకయ్య, శ్రీమతి వాకచర్ల వాసంతి, భర్త: వీర వెంకట సత్యనారాయణ తేది 31.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 53.72 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	సెర్సాయ్ ఐడి: 400053280603: ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, మండపేట సబ్-రిజిస్ట్రీ, మండపేట మండలం, మండపేట, మండపేట మున్సిపల్ ఏరియా, మున్సిపల్ వార్డు నెం.1, రెవెన్యూ వార్డు నెం.2, బ్లాక్ నెం. 4, సమీప డోర్ నెం. 4-19-59, ఆర్.ఎస్.నెం.లు. 419/3, 419/4, 419/5, 419/6, డి.టి.సి.పి అప్రూవల్ లే అవుట్ ప్లాన్ నెం.33/2007 ప్రకారం ప్లాట్ నెం. 6 లోని 220 చ॥గ॥లు లేదా 183.96 చ॥మీ॥ల స్థలంలో డోర్ నెం.4-19-56/38 తో ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం. (మండపేట యస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1912/2011, తేదీ 11.07.2011 ప్రకారం మరియు మండపేట యస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 273/2014, తేదీ 01.02.2014 ప్రకారం).	రూ. 78.54 లక్షలు	రూ. 7.86 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 05.02.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 11.02.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్సులు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com.
హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 05.01.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

జ్ఞాపిక అందుకుంటున్న శ్రీనివాసులు జయంత్

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్నీకి ఎంపిక

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీదేవిపేటలోని డాక్టర్ పాల్‌రాజ్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ (సీఎస్‌సీ) మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీనివాసులు జయంత్ కాకినాడలోని జేఎన్‌టీయూకే తరఫున సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో చెన్నైలో ఈ టోర్నీ నిర్వహిస్తారు. ఇక్కడ ప్రతిభ కనబరిస్తే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ (జాతీయస్థాయి) పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల ఛైర్మన్ వరలక్ష్మీ, సెక్రటరీ జకరయ్య, కరస్పాండెంట్ రాజశేఖర్ విద్యార్థి జయంత్‌ను అభినందించి జ్ఞాపిక అందజేసి సన్మానించారు. కళాశాల తరఫున విద్యార్థి ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ హథిరామ్, పీఈడీ ప్రభాకర్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

108 ఉద్యోగుల నిరసన నోటీసులు

ధవళేశ్వరం, మోరంపూడి: 108 వ్యవస్థలో సమస్యలు పరిష్కరించకపోతే 12వ తేదీ నుంచి విధులు బహిష్కరిస్తామని డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం సమ్మె నోటీసును ఇచ్చారు. 18 రకాల సమస్యలను అప్పట్లోగా పరిష్కరించకుంటే వాహనాలను నిలిపేసి, విధులు బహిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 4వేలల్లో రూ. 2వేలు మాత్రమే ఇస్తున్నారని, మినిట్స్ ఆర్‌ఎఫ్‌పీ ప్రకారం ఉద్యోగి ఈపీఎఫ్‌వో యాజమాన్య వాటాను యాజమాన్యమే చెల్లించాలని అన్నారు. చిన్న కారణాలను చూపిస్తూ ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం సరికాదన్నారు. ఈఎంటీలను శిక్షణ పేరిట భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సమ్మె నోటీసును కలెక్టర్, డీఎంహెచ్‌వో, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కార్యాలయాల్లో ఇచ్చినట్లు చెప్పారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		18,000
పాతకాయ:	గండేరా	27,000
	గటగట	25,000
కొత్తకాయ:	గండేరా	26,000
	గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		16,000-17,000
కొత్త (పచ్చి) కాయ		15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో	
ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669

HEALTH & CARE

మా పేషెంట్లకు గమనిక
డిసెంబర్ 2020 వరకు ఉన్న రోగి రికార్డులను మా కార్యాలయం నుండి తొలగిస్తున్నాము. మా రోగులలో ఎవరికైనా అవి అవసరమైతే దయచేసి 09-02-2026 నాటికి మీ ఐపీ రిజిస్ట్రేషన్ నంబర్ మరియు గుర్తింపు రుజువుతో మమ్మల్ని సంప్రదించండి.
సాయిసుధ హాస్పిటల్
జవహర్ వీధి, సాలిపేట, కాకినాడ
ఫోన్ : 0884-2361155, 2376634, 35
సెల్ : 95533 18888
saisudhahospital@gmail.com

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పెద్దాపురం—జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470

PLOT FOR SALE

GENERAL

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి. మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్. 9248322545

TO LET

COMMERCIAL

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్- 9959538568, 9666430366

JOBS

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact: 82472 55119

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్ర: 9866143740

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 8099191919

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

మంచి అవకాశం. 100% జెన్యూన్, న్యూగా స్టార్ట్ చేయబడిన ఇండియన్ కంపెనీలో P/F టైమ్‌చేస్తూ వీక్లీ 5K to 10K. Q: ఇంటర్/డిగ్రీ. ✆ 63025 23677

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ: 15000/- 9440396004, 9492433897

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబందీ లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Kakinada
12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001
Murali Krishna
9030411112
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045 దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

మారేడుమిల్లి, న్యూస్‌టుడే:
సమస్య: మారేడుమిల్లిలోని ప్రధాన రహదారుల్లో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. మురుగు ముందుకు పారకుండా ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతుంది. తీవ్ర దుర్వాసన వస్తోంది. భరించలేకపోతున్నాం.
– గణేశ్, మారేడుమిల్లి
సమాధానం: చర్యలు చేపడతాం.
– శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే:
సమస్య: రాజవొమ్మంగిలో బాలికల ఆశ్రమ, గురుకుల పాఠశాలలకు వెళ్లే రహదారి రాళ్లు తేలి అధ్వానంగా ఉంది. మరమ్మతులు చేపట్టాలి. – మోహన్‌కుమార్, రాజవొమ్మంగి
సమాధానం: సంబంధిత శాఖాధికారులతో చర్చిస్తాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.
– యాదగిరీశ్వరరావు, ఎంపీడీవో, రాజవొమ్మంగి

‘చెక్’డ్యాం చేయరూ..?

మరమ్మతులు చేపట్టక ఏడేళ్లుగా అధ్వానం

మోతుగూడెం, న్యూస్‌టుడే: సహజసిద్ధంగా ఏర్పడిన ఊటలతో పుష్కలంగా నీరు ఉంటున్నప్పటికీ జలవనరుల శాఖ అధికారుల చిన్నచూపుతో ఆ నీరు వృథాగా పోతుంది. ఏడేళ్లుగా జలవనరుల శాఖ చెక్‌డ్యాం మరమ్మతులకు గురైనా పట్టించుకునే వారే లేకపోయారు. కాలువపై కాంక్రీటు కట్టడాల నుంచి భారీగా నీరు లీకవుతూ గిరిజన (కొండరెడ్ల) భూములకు సాగు నీరు అందని పరిస్థితి. చెక్ డ్యాం ఉన్నప్పటికీ రైతులు సేద్యం చేయలేకపోతున్నారు.

కాలువపై కాంక్రీటు కట్టడాల నుంచి భారీగా లీకవుతున్న నీరు

ఇదీ పరిస్థితి..

చింతూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సుకుమామిడి సమీపంలో అభయారణ్యం నుంచి వస్తున్న నీటిని వృథాగా పోకుండా అడ్డుకట్ట వేసి గిరిజనుల భూములకు సాగు నీరు అందించాలన్న ఉద్దేశంతో 23 ఏళ్ల క్రితం రూ.40 లక్షల నిధులతో జలవనరుల శాఖ చెక్‌డ్యాం నిర్మించారు. ఎడమ వైపు అక్కడక్కడ కాంక్రీటు తూములతో రెండు కిలోమీటర్ల మేర కాలువ ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో రెండొందలు, వేసవిలో 120 ఎకరాలకు సాగునీటిని అందించేలా దీనిని ఏర్పాటు చేశారు. కాని ఇప్పుడు అది నిర్లక్ష్యానికి గురైంది. ఏడేళ్ల క్రితం వచ్చిన వరదల కారణంగా చెక్‌డ్యాం అడుగు భాగంలోని కాంక్రీట్ కొట్టుకుపోయింది. దీంతో అప్పటి నుంచి నీరు లీకవుతూ వృథాగా పోతోంది. తూముల జాయింట్ల నుంచి కూడా నీరు లీకవుతుంది. దీంతో నీరు నిల్వ ఉండడం లేదు. ● ఏళ్ల గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాలువ పిచ్చి మొక్కలతో పూడుకుపోయిందని... ప్రస్తుతం ఐదు శాతం ఆయకట్టు భూములకు కూడా సాగునీరు అందని పరిస్థితి నెలకొందని గిరిజనులు వాపోతున్నారు.

వర్షమే ఆధారం

ఎవరూ పట్టించుకోవడం లేదు. నీరు వృథాగా వాగులోకి పోతోంది. వర్షంపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నాం. వేసవిలో కూడా ప్రయోజనం లేకుండా పోతోంది. దీనిపై అధికారులు దృష్టి సారించాలి.
– కుండ్ల లింగారెడ్డి, ఆయకట్టు రైతు, సుకుమామిడి

చర్యలు తీసుకోండి

ఫిర్యాదు చేస్తున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరంలో అక్రమ కట్టడాలకు వత్తాసు పలుకుతూ అనుమతులిస్తున్న పంచాయతీ కార్యదర్శి కామరాజుపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను కోరారు. గురువారం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలకు విద్యుత్తు మీటర్ల ఏర్పాటుకు అనుమతులివ్వడం దారుణమన్నారు.

పీవో స్పందన హర్షణీయం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం, టేకులబోరు పోలవరం నిర్వాసితుల ఖాతాల్లో నగదు జమ కాకపోవడంతో తెదేపా మండల అధ్యక్షుడు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నిర్వాసితులు పీవో శుభం నొఖ్వాల్‌ను కలిసి సమస్యను వివరించారు. వెంటనే ఆయన స్పందించి సంబంధిత బ్యాంకు, పోలవరం ఇరిగేషన్ కార్యాలయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించినట్లు భాస్కర్‌రావు తెలిపారు. పీవో స్పందించిన తీరుపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పొడియం అప్పారావు, రసూల్, ఇంటి భాస్కర్‌రావు పాల్గొన్నారు.

స్పందించారు.. పనులు చేపట్టారు

సున్నంపాడు వద్ద వాగుపై వంతెన నిర్మాణానికి చేపడుతున్న పనులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి మండలం సున్నంపాడు నుంచి నూరుపూడి రహదారిలోని కొండవాగుపై వంతెన నిర్మాణానికి అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. సున్నంపాడు నుంచి నూరుపూడి మీదుగా తాడేపల్లి, డి.వెలమలకోట, దొరచింతలపాలెం గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు కొండవాగు దాటలేక ఇబ్బంది పడేవారు. వాహనాలు వెళ్లలేని పరిస్థితి. అంబులెన్సులు గ్రామాల్లోకి రాక పలువురు మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. వర్షాల సమయంలో విద్యార్థులు ప్రమాదకరంగా వాగుదాటి పాఠశాలకు వెళ్తుంటారు. కొండవాగుతో ఆయా గ్రామాల ప్రజల ఇక్కట్లపై గతంలో ‘ఈనాడు’ లో అనేక కథనాలు ప్రచురితమవడంతో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్పందించారు. పనులు ప్రారంభించారు.

ఈనాడు కథనాలకు స్పందన

ప్రమాదకరంగా తుప్పలు

మారేడుమిల్లి నుంచి గుర్తేడు, వేటుకూరు మీదుగా పందిరిమామిడికోట, చింతలపూడి వెళ్లే రహదారిలో ఇరువైపులా తుప్పలు భారీగా పెరిగిపోయాయి. సన్నగా ఉండే రహదారులు, తుప్పలు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించడానికి కూడా ఆస్కారం లేకుండా పోతుంది. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మారేడుమిల్లి మండలంలో ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన ‘గుడిస’, చావడికోట, దుంపవలసకు వచ్చే ప్రైవేటు వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

చురుగ్గా వంతెన పనులు

ఆంధ్రా-ఒడిశా రాష్ట్రాల మధ్య సీలేరు నదిపై పొల్లూరు పడవ రేవు వద్ద నిర్మిస్తున్న సరిహద్దు వంతెన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. నాలుగేళ్లుగా నత్తనడకన సాగిన పనులు ఈ ఏడాది ఊపందుకున్నాయి. వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా మొత్తం తొమ్మిది స్తంభాలకు గాను ఏడు స్తంభాలను పూర్తిచేసి వాటిపై స్లాబ్‌లు వేస్తున్నారు. 2027 ఫిబ్రవరి నెలలో నిర్వహించే ‘మన్యంకొండ జాతర’ సమయానికి వంతెన నిర్మాణ పనులు పూర్తయి అందుబాటులోకి వస్తుందని సంబంధిత గుత్తేదారు తెలిపారు. ఈ వంతెన వినియోగంలోకి వస్తే ఒడిశాలోని పలు పట్టణాలకు తక్కువ సమయంలో ప్రయాణించవచ్చు. సరిహద్దు గ్రామస్థులకు వాణిజ్య సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం ఇరు రాష్ట్రాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు పడవలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి. నిర్మాణం పూర్తయితే వాహనాల్లో రాకపోకలు సాగించవచ్చు.
– న్యూస్‌టుడే, మోతుగూడెం

శిలాఫలకానికే పరిమితం

మండలంలోని వి.రామన్నపాలెం, సీతపల్లి వాగుపై వంతెన నిర్మాణానికి 2019లో అప్పటి ప్రభుత్వం రూ.రెండు కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసింది. అనంతరం పనులు ప్రారంభించలేదు. వంతెన నిర్మాణం శిలాఫలకానికే పరిమితమయింది. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇదే వాగుపై తాళ్లతో వంతెన నిర్మించింది. ప్రస్తుతం ఈ వంతెన నుంచే లక్ష్మీపురం, గుంపెనపల్లి గ్రామాల గిరిజనులు రాకపోకలు సాగిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని పరిస్థితి. వంతెనను నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తే మేలు జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, దేవీపట్నం

గణతంత్ర దిన వేడుకలకు పక్కా ఏర్పాట్లు

పాడేరు, న్యూస్‌టుడే: అల్లూరి, పోలవరం జిల్లాల్లో గణతంత్ర దిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీన పాడేరులోని తలారిసింగి ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల, రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాల్లో వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఉండాలని పేర్కొన్నారు. శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి అంబేడ్కర్, పాడేరు ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, పాడేరు డీఎస్పీ అభిషేక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక లాభం

కార్యక్రమంలో పాల్గొన్న అనిల్‌కుమార్, తదితరులు

రంపచోడవరం, గంగవరం, న్యూస్‌టుడే: ఆక్వాకల్చర్‌లో యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడి, ఆదాయం సాధించవచ్చని మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఎ.అనిల్‌కుమార్ అన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎన్ఏసీఎస్ఏ, ఎంపీఈడీఏ సహకారంతో గంగవరం మండలం దోనెలపల్లి గ్రామంలో రైతులకు మూడు రోజుల పాటు ఇవ్వనున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆక్వాకల్చర్ సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించడం, మెలకువలు తెలుసుకోవాలని సూచించారు. ఆక్వాకల్చర్ పద్ధతులు, మేలైన జాతులు, నైపుణ్యతపై ఈ నెల పదో తేదీ వరకు శిక్షణ ఉంటుందని రైతులు దీనిని సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఏసీఎస్ఏ, ఎంపీఈడీఏ అధికారులు, వీఎఫ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

కినపర్తిలో నిరసన చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

విద్యుత్తు సౌకర్యం కల్పించాలని డిమాండ్

అడ్డతీగల, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి కినపర్తిలో శివారులో నివాసం ఉంటున్న కోందుజాతి గిరిజనులకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలని రంపచోడవరం డివిజన్ సీపీఐ(ఎంఎల్) గిరిజన సంఘం అధ్యక్షుడు సోమల కుశల డిమాండ్ చేశారు. గురువారం కినపర్తిలో ఆ సంఘం సభ్యులు పర్యటించారు. పలుమార్లు ఐటీడీఏ అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని.. సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు చిన్నబాబు, రాంబాబు, సీతమ్మ, సన్యాసిరావు, లక్ష్మి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

పోతవరం వారపుసంతలో అవగాహన కల్పిస్తున్న గుర్తేడు ఎస్సై రాజ్‌కోటి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: లోతట్టు గ్రామాల గిరిజనులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గుర్తేడు ఎస్సై ఎన్.రాజ్‌కోటి సూచించారు. గురువారం గుర్తేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుర్తేడు, జి.వట్టిగడ్డ గ్రామాల్లో, పోతవరం వార సంతలో గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయించడం, పండించడం వంటి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పిల్లలను చదివించి విద్యావంతులను చెయ్యాలన్నారు. బాలికలపై జరుగుతున్న అరాచకాలను అడ్డుకునేందుకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార సంతల్లో అధికంగా ధరలు లేకుండా నాణ్యమైన సరకులు విక్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై..

అడ్డతీగల, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను వ్యతిరేకించాలని అడ్డతీగల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పారాలీగల్ వాలంటీరు బాబూరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలు చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యాహక్కు, ర్యాగింగ్ నిరోధక చట్టం, బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

సూచనలు ఇస్తున్న వైద్య సిబ్బంది

ఎటపాక, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వైద్యాధికారి శ్రీదేవి అన్నారు. మండలంలోని గౌరిదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. ఎత్తు, బరువు, రక్తశాతం, బీపీ, షుగర్ ఇతర వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. వైద్యాధికారి దేవినాగ్, వైద్య సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

స్థలం కేటాయించాలంటూ వినతి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలంటూ స్థానిక సీతారామరాజు ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కార్మికులు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిని కోరారు. వట్టిగెడ్డలో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. దశాబ్దాలుగా సంఘంలోని దాదాపు వంద మంది కార్మికులు రోజువారి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. నెలవారీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం లేక ఇబ్బంది పడుతున్నారని సీఐటీయూ జిల్లా నాయకుడు రామరాజు తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి స్థలం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాంబాబు, నాగేంద్ర, భద్రం, కామరాజు పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని యూటీఎఫ్ మహిళా కమిటీ కార్యదర్శి టి.విజయకుమారి అన్నారు. రేఖపల్లిలోని మిని గురుకులం పాఠశాలలో గురువారం పులె జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థినులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. తొలుత పులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.శారద, అమృత, లక్ష్మి, నాగమణి, పోశమ్మ, కుమారి, రామలక్ష్మి, ఉమాదేవి, దివ్య, యూటీఎఫ్ మండల ప్రధాన కమిటీ నాయకులు పాల్గొన్నారు.

రేఖపల్లిలో సావిత్రీబాయి ఫులెచిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మోతుగూడెంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం

ఉచితంగా వర్మి కంపోస్ట్

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీకి చెందిన రైతులు, మొక్కల పెంపకందారులు పశువుల పేడను సేకరించి సంపద తయారీ కేంద్రంలో అందిస్తే వర్మికంపోస్ట్ తయారు చేసి ఉచితంగా అందిస్తామని పంచాయతీ అభివృద్ధి అధికారి గుంపెనపల్లి మోహన్‌రావు గురువారం తెలిపారు. వర్మికంపోస్ట్ ద్వారా నేలకు సరైన పోషకాలు అందుతాయన్నారు. ఇక్కడ తయారైన ఎరువును కిలో రూ.4 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లల్లో, పాఠశాలల్లో, వసతి గృహాల్లో, కార్యాలయాల్లో మొక్కలు పెంచేవారు ఎరువు కావాలంటే పంచాయతీ అధికారులను సంప్రందించాలని కోరారు.

సమయానికి బస్సులు లేక అవస్థలు

మాట్లాడుతున్న జడ్పీటీసీ మాజీ సభ్యురాలు కన్యకాపరమేశ్వరి

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం, వరరామచంద్రాపురం మండలాలకు చెందిన విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు అందుబాటులో ఉండడం లేదని.. దీంతో వారికి ప్రయాణం భారంగా మారుతుందని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు ఎడవల్లి కన్యకాపరమేశ్వరి అన్నారు. గురువారం టేకులబోరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలలు, కార్యాలయాలు మొదలయ్యే సమయాలకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. విలీన మండలాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనుకూల సమయాల్లో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఘాటి మార్గంలో ఆర్టీసీ బస్సులు ప్రయాణించేందుకు అనుమతి ఇవ్వాలన్నారు.

జూపార్కుతో మరింత అభివృద్ధి

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువు తూర్పు రిజర్వ్‌ఫారెస్ట్ పరిధిలో జూపార్కు ఏర్పాటుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మాట్లాడారు. 311 ఎకరాల అటవీ భూమి ఎగుడు దిగుడు లేకుండా సమాంతరమైన నేల కావడంతో జూపార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉందన్నారు. గతంలో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎంపీ పురందేశ్వరికి విషయం చెప్పగా కేంద్ర అటవీ శాఖ మంత్రితో మాట్లాడారని చెప్పారు. దీంతో కేంద్ర అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించిందన్నారు. త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ

రాఘవాపురంలో మొక్కజొన్న పరిశీలిస్తున్న నరసింహారావు తదితరులు

సీతానగరం, కోరుకొండ: మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు నష్టం చేస్తుందని జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటరు చల్లా వెంకట నరసింహారావు అన్నారు. కోరుకొండ, సీతానగరం మండలాల్లోని రాఘవాపురం, చినకొండేపూడి గ్రామాల పరిధిలో గురువారం ఆయన పర్యటించారు. రబీ సీజనులో కాండం తొలుచు పురుగు, కాండం కుళ్లు తెగులు, తొలుచు పురుగు నష్టం చేకూరుస్తాయని అన్నారు. పురుగు నివారణకు చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో మానుకొండ శ్రీనివాస్, ఏడీఏ శశిబిందు, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ ఎస్.జయరామలక్ష్మి, ఎస్.సొసైటీ అధ్యక్షుడు ఏవోలు గౌరీదేవి, రామతులసి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

పోటీలు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు, తెదేపా నాయకులు

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలోని చలంపాలెం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు పెనుబల్లి సాయిబాబు తండ్రి సుబ్బయ్య, ఎడ్లవల్లి ప్రసాద్ తండ్రి సోమయ్యల జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఇటువంటి పోటీలు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. శాంతియుత వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని సూచించారు. విజేత జట్టుకు రూ.20,116 పెనుబల్లి సాయిబాబు, రన్నరప్ జట్టుకు రూ.12,116 ఎడ్లవల్లి ప్రసాద్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. పోటీల ప్రారంభానికి తెదేపా మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ ఛైర్మన్ రాజేశ్, తెదేపా నాయకులు రఘు, క్రీడాకారులు హాజరయ్యారు.

కొండలు కొట్టి.. రహదారులుగా మలిచి!

చింతపల్లి, న్యూస్‌టుడే: నరుడు తలచుకుంటే నల్లరాయి బద్దలవుతుంది. మన్యంలో 516-ఈ జాతీయ రహదారి నిర్మాణం చూస్తుంటే ఈ నానుడి నమ్మక తప్పదు. అసలు రహదారులే సరిగా లేని అల్లూరి జిల్లాలో ఏకంగా జాతీయ రహదారి నిర్మాణం జరగడం పట్ల ఇప్పటికీ గిరిజనులు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు. చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్లే ప్రధాన మార్గంలో మడిగుంట వద్ద అతిపెద్ద నల్లరాతి కొండ ఉంది. రాష్ట్ర రహదారిగా ఉన్న సమయంలో మలుపులు తిరుగుతూ వాహనాలు రాకపోకలు సాగించేవి. ఈ నల్లరాతి కొండలను యంత్రాల సాయంతో తొలగించి జాతీయ రహదారిని నిర్మించారు. ఏకంగా రాతికొండను తొలగించి ఇక్కడ నిర్మించిన జాతీయ రహదారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



లంబసింగి సమీపాన మడిగుంట వద్ద నల్లరాయి కొండను తొలచి నిర్మించిన 516-ఈ జాతీయ రహదారి

ప్యాకేజీల వివరాలు..

- కొయ్యూరు, చాపరాతిపాలెం, లంబసింగి, పాడేరు వరకూ (133 కిలోమీటర్లు)
- అరకులోని బల్లుగుడ వరకూ (49 కిలోమీటర్లు)
- బల్లుగుడ నుంచి బౌడార వరకూ (43 కిలోమీటర్లు)
- బౌడార నుంచి విజయనగరం వరకూ (27 కిలోమీటర్లు)
- ప్రస్తుతం లంబసింగి నుంచి తాజంగి మీదుగా పాడేరు మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరగుతున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో 90 శాతం పనులు పూర్తయ్యాయి.
- రాజమహేంద్రవరం నుంచి రంపచోడవరం (44 కిలోమీటర్లు)
- రంపచోడవరం నుంచి కొయ్యూరు (74 కిలోమీటర్లు)

ముగ్గులు వేస్తున్న మహిళలు

తులసిపాకలో ముగ్గుల పోటీలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం చదలవాడ పంచాయతీలోని తులసిపాక గ్రామంలో గురువారం ఐద్వా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో, కుర్చీ, చెమ్మా వంటి ఆటల్లో మహిళలు చురుగ్గా పాల్గొన్నారు. విజేతలకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మడిమి శ్రీదేవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పద్మ, మాజీ జడ్పీటీసీ ముర్రం రంగమ్మ, మల్లం సుబ్బమ్మ, చిన్నమ్మ, రమాదేవి, శాంతమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

వై.రామవరం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న సహాయ కలెక్టర్ సాహిత్

వై.రామవరం, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సహాయ కలెక్టర్ సాహిత్ అన్నారు. గురువారం సాయంత్రం వై.రామవరం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆయన పలు సూచనలు చేశారు. డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరి ఆలోచన, అభివృద్ధి వైపు నడవాలన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. నిలిచిపోయిన గృహాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. గ్రామ సమస్యలపై గ్రామసభ నిర్వహించి నివేదిక ఇవ్వాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్సై పృథ్వీయాదవ్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, పంచాయతీ అభివృద్ధి అధికారి సతీష్, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

(c) eenadu

ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం తాత్కాలికంగా నిలిపివేత

మార్కాపురం, న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతంలోని నెక్కంటి అటవీ క్షేత్ర పరిధిలోని ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మార్కాపురం అటవీ శాఖ డీడీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ గురువారం తెలిపారు. నెక్కంటి రేంజ్ పరిధిలోని ఇష్టకామేశ్వరి దేవాలయానికి వెళ్లే రహదారికి మరమ్మతులు చేపడుతుండడంతో ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అమ్మవారి దర్శనం తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

దేశభక్తి ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలు: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, పక్కన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ రోణంకి గోపాలకృష్ణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశభక్తి ఉట్టిపడేలా ప్రకాశం, మార్కాపురం జిల్లా కేంద్రాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై స్థానిక ప్రకాశం భవన్‌లో గురు వారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ రోణంకి గోపాలకృష్ణతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. వేడుకల ప్రాంగణంలో స్టాల్స్ వైవిధ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రతిబింబించేలా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలంకరణ చేయాలన్నారు. శాఖల వారీగా శకటాల ఏర్పాటు ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఓబులేసు, ఆర్డీవోలు ప్రసన్నలక్ష్మి, కేశవర్ధన్‌రెడ్డి, శివరామిరెడ్డితోపాటు, అధికారులు పాల్గొన్నారు.

11న సంప్రదాయ క్రీడోత్సవం

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని డాక్టర్ పి.ఆనంద్ మినీస్టేడియంలో ఈ నెల 11వ తేదీన సంప్రదాయ క్రీడోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుంటి రాజరాజేశ్వరి తెలిపారు. మహిళల కోసం తాడాట, తొక్కుడు బిళ్ల, పురుషులకు ఏడు పెంకులాట, గాలిపటాలు, స్త్రీ, పురుషులకు వేర్వేరుగా కర్రసాము, తాగులాగుడు(టగ్-ఆఫ్-వార్) పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో జిల్లా ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని ఆమె సూచించారు.

పండగ వేళ అదనపు వడ్డన!

* సంక్రాంతి రద్దీతో ప్రయాణికులపై ఛార్జీల బాదుడు
* మూడు, నాలుగింతలు పెంచేసిన ప్రైవేటు ట్రావెల్స్

సంక్రాంతి పండగ వచ్చిందంటే ఎంత దూరంలో ఉన్నా సొంతూరిలో గడపాలని ప్రతిఒక్కరూ తాపత్రయపడతారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు దోచుకుంటున్నారు. మూడు, నాలుగింతలు ఛార్జీలు గుంజేయడం గమనార్హం. దీనిపై పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం చేతులు కట్టుకుంది. -ఈనాడు, ఒంగోలు

స్థానికంగా గ్రానైట్ పరిశ్రమలో పని చేసేందుకు వచ్చిన విశాఖపట్నం వాసి సత్యనారాయణ పండగ నిమిత్తం సొంతూరికి వెళ్లేందుకు రైళ్లల్లో సీట్లు లేకపోవడంతో బస్టాండుకు వెళ్లినా ఖాళీల్లేవన్నారు. చేసేదేమిలేక పక్కనే ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల గురించి ఆరా తీస్తే కుటుంబంలోఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పున రూ.12 వేలు అడిగారు. ఆర్టీసీ బస్సు రూ.838 కాగా ఇప్పటికే సీట్లన్నీ రిజర్వు అయ్యాయి. ట్రావెల్స్ బస్సుల్లో వెళ్లాలంటే వచ్చిన నెల జీతం టిక్కెట్లకే పెడితే పండగ చేసుకునేదెలాగని నిట్టూరుస్తున్నారు. ఒక్క సత్యనారాయణ కాదు.. పొట్ట చేతపట్టుకుని ఉపాధి కోసం సొంతూరిని వదిలి వచ్చిన వారు ఊర్లో అడుగుపెట్టేదెలాగని ఆవేదన చెందుతున్నారు.

జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు, ఆక్వా చెరువుల వద్ద పనిచేసేవారు ఎక్కువగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారే ఉంటున్నారు. ఇప్పుడు అంత ధరలు వెచ్చించలేక రైలు జనరల్ బోగీల్లో పిల్లాపాపలతో అష్టకష్టాలు పడుతూ ప్రయాణిస్తున్నారు. కొంతమంది ప్రమాదకరంగా లారీలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రాంతానికి సాధారణ రోజుల్లో రూ.500కే వెళ్తుంటారు. ఇప్పుడు రూ.1,700 నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. అనంతపురం, కర్నూలు, కడప ప్రాంతాలకు ట్రావెల్స్ బస్సులు అదనంగా నడుపుతూ రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలోనూ అదే దారి ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు రూ.500 వెళ్లొచ్చు. ఈ నెల 17వ తేదీ నుంచి టిక్కెట్ ధరలు రూ.1,500 నుంచి రూ.4 వేలు పలుకుతున్నాయి. పండగ అనంతరం బెంగళూరు వెళ్లాలంటే రూ.2 వేలు నుంచి రూ.4 వేలు వెచ్చిస్తేనే గానీ సీటు దొరకని పరిస్థితి. మరోవైపు ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్లతో ఆయా మార్గాల్లో సీట్లు అన్ని ఫుల్ అయ్యాయి. సామాన్య ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. పండగ పేరు చెప్పి ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు ప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్నా అధికారులు పట్టించుకోని తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అనధికార లోడు... ఆదాయం బోలెడు

* క్రమబద్ధీకరణతో రూ.10.45 కోట్ల రాబడి



విద్యుత్తుశాఖ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనకు చక్కటి స్పందన లభించింది. గతేడాది మార్చి 1వ తేదీ నుంచి డిసెంబరు నెలాఖరు వరకు దరఖాస్తులు స్వీకరించారు. ప్రస్తుతం ఇంట్లో పెరిగిన ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకానికి అనుగుణంగా అదనపు లోడు చెల్లించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని 50,909 విద్యుత్తు సర్వీసులకు సంబంధించి క్రమబద్ధీకరణ దరఖాస్తు నిమిత్తం 84,977 కిలోవాట్ల అదనపు లోడుకు రూ.10,45,91,460 మేర నగదు జమ చేశారు. ఇంట్లోని విద్యుత్తు పరికరాల వినియోగం ఆధారంగా లోడు అంచనా వేశారు. ఒక్కో కిలో వాట్‌కు రూ.1,250 చొప్పున ఎంత అదనపు లోడు ఉన్నా క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇచ్చారు. దీంతో ఎక్కువ మంది వినియోగదారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్

కొత్తగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు నిమిత్తం గ్రామాల్లో ప్రస్తుతం కనీసం కిలో వాట్, పట్టణాల్లో రెండు కిలోవాట్ చొప్పున దరఖాస్తు చేయిస్తున్నారు. పదేళ్ల కిందట గృహాల్లో ఉండే ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం ఆధారంగా 0.5 కిలోవాట్ లోడ్‌కు మాత్రమే రుసుం చెల్లించేవారు. కాలక్రమేణా రైస్ కుక్కర్ నుంచి వాషింగ్ మిషన్, ఏసీ, రిఫ్రిజిరేటర్..ఇలా ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరిగింది. ప్రత్యేకించి వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్ట్యా రేకుల ఇంట్లో నివాసిస్తున్న వారు కూడా ఏసీ వినియోగిస్తుండడంతో లో ఓల్టేజీ సమస్య పెరిగింది. దానికి అనుగుణంగా అవసరమైన చోట పరివర్తకాలు ఏర్పాటు చేయడంలో అధికారులు జాప్యం చేశారు. జిల్లావ్యాప్తంగా విద్యుత్తు అధికారుల బృందాలు తనిఖీలు నిర్వహించి అదనపు లోడు రుసుం విధిస్తున్నారు. మా ఇంట్లో అన్ని వస్తువులు లేవు...రుసుం తగ్గించాలంటూ..పునఃపరిశీలనకు కొందరు అర్జీ పెట్టడం... మరికొందరు రుసుం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారు. దీంతో అదనపు లోడు నియంత్రికలు ఏర్పాటుకు నిధుల సమస్య వెంటాడుతోంది. తాజాగా ఖజానాకు నిధులు సమకూరడంతో నాణ్యమైన విద్యుత్తును అందించే దిశగా అవసరమైన చోట పరివర్తకాలు ఏర్పాటు చేయనున్నారు.

డివిజన్ వారీగా అదనపు లోడు క్రమబద్ధీకరణ

డివిజన్	సర్వీసులు	ఆదాయం (రూ.కోట్లల్లో)
దర్శి	11,468	2.04
కందుకూరు	5,111	1.28
కనిగిరి	4,223	0.78
మార్కాపురం	12,104	2.05
ఒంగోలు	18,003	4.29

వెబ్‌సైట్‌లో నవోదయ అర్హత పరీక్ష ప్రవేశ పత్రాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యాసంవత్సరానికి 9, 11 తరగతుల్లో ప్రవేశం పొందేందుకు ఫిబ్రవరి 7న అర్హత పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపల్ సి.శివరామ్ తెలిపారు. దీనికి సంబంధించి దరఖాస్తు చేసినవారికి ప్రవేశ పత్రాలను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. వీటిని ఉచితంగా పొందవచ్చునన్నారు. పరీక్ష రోజు గంట ముందు కేంద్రాలకు హాజరు రావాలని ఆయన సూచించారు.

చర్చి సెంటర్‌లో నిర్వహించిన మానవహారం

రహదారి భద్రత.. అందరి బాధ్యత

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ఒంగోలు నగరంలో గురువారం జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన అవగాహన ర్యాలీని కలెక్టరేట్ వద్ద ఉప రవాణా కమిషనర్ సుశీల ప్రారంభించారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా ప్రమాదాల నియంత్రణలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంవీఐలు కె.రామచంద్రరావు, ఎల్.సురేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కలెక్టరేట్

ప్రజాధనానికి తుప్పు!

దర్శి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బ్యాటరీ ఆటోలు తుప్పు పట్టిన స్థితిలో పడి ఉండడం ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులతో గ్రామాల్లో చెత్తను తరలించడానికి బ్యాటరీతో నడిసే ఆటోలను కొనుగోలు చేశారు. తడి, పొడి చెత్తను విడవిడిగా సేకరించి తరలించే ఈ వాహనాలతో గ్రామ వీధులను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ఒక్కొక్కదాన్ని రూ.1.75 లక్షలు వెచ్చించారు. అనంతరం. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వాటి వినియోగంపై పట్టించుకోకపోవటంతో ఇలా మట్టి దిబ్బల మధ్య నిరుపయోగంగా పడి ఉన్నాయి. ప్రజాధనమంటే ఇంత నిర్లక్ష్యమా అని ప్రజలు విమర్శిస్తున్నారు. - న్యూస్‌టుడే, దర్శి

ఎత్తిపోయిన పథకం!

నాబార్డు నిధులు రూ.15.56 కోట్ల అంచనాతో నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఉప్పలపాడు ఎత్తిపోతల పథకం గత ఏడేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2019, ఫిబ్రవరి 14వ తేదీన శంకుస్థాపన చేశారు. అందుబాటులోని గుండ్లకమ్మ నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉప్పలపాడు, మైలవరం, వెంపరాల, ఏలేశ్వరపాలెం గ్రామాల్లోని 2,575 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలన్నదే లక్ష్యం. అనంతరం వైకాపా అధికారంలోకి రావడంతో ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదు. దీని నిర్మాణం కోసం తెచ్చిన పైపులు రహదారి వెంబడి దర్శనమిస్తున్నాయి. గుండ్లకమ్మ నదిలో పంపుహౌస్, ఊటబావి నిర్మాణం కూడా జరిగాయి. ఏళ్లుగా రైతులు ఈ పథకం కోసం ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఈ ప్రాజెక్టుకు తిరిగి పట్టాలెక్కించగలిగితే పథకం పరిధిలోని ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుంది. -న్యూస్‌టుడే, మైలవరం(అద్దంకి)

పథకం నిర్మాణానికి సిద్ధం చేసిన పైపులు

పథకం	: ఉప్పలపాడు ఎత్తిపోతలు
లబ్ధి పొందే గ్రామాలు	: ఉప్పలపాడు, మైలవరం, వెంపరాల, ఏలేశ్వరపాలెం
కేటాయించిన నిధులు	: రూ.15.56 కోట్లు
ఆయకట్టు భూములు	: 2,575 ఎకరాలు
నీటి వనరు	: గుండ్లకమ్మ నది

వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు

ఒంగోలు నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి

ఒంగోలు నగరం, మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి రోజూ బడికి వచ్చేలా ఉపాధ్యాయులు, పర్యవేక్షకులు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్, జిల్లా నోడల్ అధికారి ఎ.సుబ్బారెడ్డి ఆదేశించారు. గురువారం జిల్లాకు వచ్చిన సందర్భంగా మద్దిపాడు ఉన్నత పాఠశాల, నగరంలోని బండ్లమిట్టలోగల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక, 5 నుంచి 9 తరగతుల వారికి 75 రోజుల ప్రణాళిక అమలు గురించి ఆరా తీశారు. మద్దిపాడులో పదోతరగతి విద్యార్థులను మూడుకు బదులు రెండు సెక్షన్లు చేయడంపై మండిపడ్డారు. సబ్జెక్టు టీచర్లు ఉన్నా... ఎందుకు మూడు సెక్షన్లు చేయలేదని హెచ్‌ఎంను ప్రశ్నించారు. విద్యార్థులు ఎక్కువ మంది స్టడీ అవర్‌కు గైర్హాజరు కావడం చూసి ఉపాధ్యాయుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరంలోని బాలికోన్నత పాఠశాలలో హాజరుతోపాటు, బోధన సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత ప్రకాశం భవన్ స్పందన హాలులో ఒంగోలు డివిజన్‌లోని ఉన్నతపాఠశాల హెచ్‌ఎంలు, ఎంఈవోలతో సమావేశం నిర్వహించి కొన్ని ఆదేశాలిచ్చారు. వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్న ఎంఈవోలు, హెచ్‌ఎంలను సత్కరించారు. ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు, సంతనూతలపాడు ఎంఈవో వెంకారెడ్డి, చీమకుర్తి ఎంఈవో శివాజి తదితరులు సత్కారం పొందినవారిలో ఉన్నారు. సమావేశంలో ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ పాల్గొన్నారు.

పీజీలో ఉపాధి ఆధారిత కోర్సులు

* ఏకేయూ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశంలో ప్రతిపాదన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో గురువారం డీన్ జి.రాజమోహన్ అధ్యక్షత మూడో వార్షిక బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ నిర్వహించారు. పీజీ, ప్రొఫెనల్ కోర్సులకు సంబంధించి మొత్తం 19 బోర్డులు ఏర్పాటు చేశారు. వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి 128 మంది సభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఉపకులపతి మాట్లాడుతూ విజయవాడలో జరిగిన ఉపకులపతుల సమావేశంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన సూచనల ప్రకారం జాబ్ ఓరియంటెడ్ కరిక్యులంను పీజీ కోర్సుల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ విద్యావిధానాన్ని అనుసరించి అన్ని పీజీ, వృత్తివిద్య కోర్సుల్లో రెండు, మూడు, నాలుగు సెమిస్టర్లలో మార్పులు చేయాలని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ హరిబాబు మాట్లాడుతూ హ్యూమన్ వాల్యూస్ ప్రొఫెషనల్ ఎథిక్స్, స్కిల్ డెవలప్‌మెంట్, మూక్స్ కోర్సులను సిలబస్‌లో తప్పనిసరిగా చేర్చాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ ఎన్.నిర్మలమణి, పరీక్షల విభాగం అధికారి సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అద్దంకి, కందుకూరు నియోజకవర్గాల పరిధిలోని పోలీసు అధికారులు

నూతన చట్టాలతో సత్వర న్యాయం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నూతన క్రిమినల్ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. ఇటీవల జరిగిన జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా బాపట్ల, నెల్లూరు జిల్లాల నుంచి తిరిగి ప్రకాశం జిల్లాలోకి వచ్చిన అద్దంకి, కందుకూరు నియోజకవర్గాల్లోని పోలీసుస్టేషన్ల అధికారులతో ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో నూతన క్రిమినల్ చట్టాలను రూపొందించారన్నారు. జీరో ఎఫ్ఐఆర్, ఇన్వెస్టిగేషన్ రిజిస్టర్, ఈ-కంప్లైంట్స్ విధానాల గురించి వివరించారు. ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో వలస కార్మికులకు సంబంధించిన సమగ్ర సమాచారం ఉండాలన్నారు. గ్రామ/వార్డు ప్రొఫైల్ మ్యాపింగ్‌ను పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నేర నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని చెప్పారు. ఈ సమావేశంలో కందుకూరు డీఎస్పీ సి.హెచ్.వి.బాలసుబ్రమణ్యం, డీసీఆర్బీ సీఐ పి.దేవప్రభాకర్, సీఐలు షేక్ అన్వర్ బాషా, సీఐ జి.మంగారావు, డి.మల్లికార్జునరావు, సుబ్బరాజు, కె.వెంకట్రావు, ఎస్సైలు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీతో స్టార్టప్ కంపెనీల ఒప్పందం

వేంపల్లె, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ ప్రాంగణంలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల విద్యార్థులకు ఉద్యోగాల సాధన, స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు అవసరమైన ఉచిత శిక్షణ ఇచ్చేందుకు రెండు కంపెనీలు ముందుకొచ్చాయి. ఈ మేరకు ఆయా కంపెనీల సీఈవోలు గురువారం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామిగుప్తాతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. రెండు ట్రిపుల్ ఐటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 8 వేల మంది విద్యార్థులు సాంకేతిక విద్యనభ్యసిస్తున్నారు. ఏటా ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసిన 2 వేల మంది విద్యార్థులు బయటకు వెళ్తుంటారు. కొందరికే ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు వస్తుండగా, మిగతా వారు హైదరాబాద్, బెంగళూరు, ఇతర ప్రాంతాలకు ఉద్యోగన్వేషణ చేస్తుంటారు. ఈ విషయాన్ని గుర్తించిన ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థులైన హైదరాబాద్ స్టడీ కామ్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్, సీయాంటె టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్టార్టప్ కంపెనీల సీఈవోలు జానీబాషా, నవీన్‌లు తాము చదువుకున్న చోట గ్రామీణ విద్యార్థులకు సాయమందించాలని ముందుకొచ్చారు. విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన స్థలాన్ని ఇస్తే మూడేళ్లపాటు తమ సిబ్బంది విద్యార్థులకు ఉద్యోగాలు, స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు అవసరమైన సూచనలిస్తారన్నారు. ఈ మేరకు డైరెక్టర్ అంగీకరించడంతో ఆయా కంపెనీల సీఈవోలతో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

చదువుల ఒడి... సంక్రాంతి సందడి!

సంప్రదాయ దుస్తులతో ర్యాంప్‌వాక్ చేస్తున్న విద్యార్థినులు

ఒంగోలు నగరంలోని శ్రీహర్షిణి డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం ఎథిక్స్ డే పేరిట సంక్రాంతి ముందస్తు వేడుకలు వైభవంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, కేరింతలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. డీజేఆర్ ట్రస్ట్ ప్రతినిధిగా దామచర్ల నాగసత్యలత పాల్గొని భోగి మంటను వెలిగించి కళాశాల విద్యార్థులతో కలిసి సందడి చేశారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో ర్యాంపు వాక్ నిర్వహించారు. బుధవారం జరిగిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వేడుకల్లో కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, వైస్ ఛైర్మన్ కవిత, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

అన్నదాతలకు తోడుగా ఏపీఏఐఎంఎస్ యాప్

న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

అన్నదాతలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించి అమల్లోకి తెచ్చింది. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా కాలానుగుణంగా పంటల సాగు పద్ధతులు యాప్‌లో రూపొందించారు. దీంతోపాటు అధికారుల సమాచారం అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యాప్ విధి విధానాలపై వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. ● రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఏఐఎంఎస్ 2.0) పేరుతో యాప్ రూపొందించారు. పంటల యాజమాన్య సమాచారం అందించడమే యాప్ ప్రధాన ఉద్దేశం. ఏ సమయంలో ఎలాంటి పంటలు సాగు చేయాలి?, తెగుళ్లు ఆశించినప్పుడు ఏ మందు పిచికారీ చేయాలి?, ధరలు, ప్రభుత్వ పథకాలు?, పంట నష్టం అంచనా?, యంత్ర పరికరాల వివరాలు తెలుసుకునేందుకు వీలుంది. గ్రామం నుంచి జిల్లా స్థాయి అధికారుల ఫోన్ నంబర్లు పొందుపరిచారు. సమస్యలపై అధికారులకు తెలియజేసే అవకాశం ఉంది. రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి వీఏఏల ద్వారా యాప్ డౌన్‌లోడు చేయించుకుని లాగిన్ అయి ఐడీ, పాస్‌వర్డ్ రూపొందించుకోవాలి. ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా పంటల సమాచారాన్ని పొందే అవకాశం ఉందని, రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు జేడీఏ శ్రీనివాసరావు తెలిపారు.

ప్రమాదమని తెలిసినా... ఈ ప్రయాణం తగునా?

చిన్నపాటి ద్విచక్రవాహనంపై నలుగురు యువకులు అత్యంత ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఈ దృశ్యం ఒంగోలు నగరంలోని పాత బైపాస్‌లోనిది. రహదారి భద్రత నియమాలు కనీసం పాటించకుండా ఈ తరహాలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే. - న్యూస్‌టుడే, ఒంగోలు

పేరుకే పంట చేను.. అంతా గంజాయేను!

* వ్యవసాయ పొలాల్లో అంతర పంటగా సాగు

జిల్లా కేంద్రం మార్కాపురం ప్రాంతంలో గంజాయి గుప్పుమంటోంది. చిన్న, పెద్ద తేడా లేకుండా గంజాయి మత్తుకు అలవాటు పడి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం బయట పడినప్పుడు దాడులు చేసి హడావుడి చేయడం తప్ప వాటి మూలాల్లోకి వెళ్లి అరికట్టడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. జిల్లా పరిధిలోని యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల్లో కంది, పత్తి, మిరప పంటల్లో అంతర పంటగా సాగు చేయడం గమనార్హం. -న్యూస్‌టుడే, మార్కాపురం

గంజాయి మొక్కలను పరిశీలిస్తున్న రెవెన్యూ, ఎక్సైజ్‌శాఖల అధికారులు

స్వాధీనం చేసుకున్న మొక్కలు

మార్కాపురం జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్‌శాఖ పరిధిలో 2024-25 మధ్య 9 కేసుల్లో 20 మందిని అరెస్టు చేసి 607 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. దీని ద్వారా 4.46 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఈ విషయమై సహాయ సూపరింటెండెంట్ బాలయ్య మాట్లాడుతూ గంజాయి సాగు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా గంజాయిని సాగు చేయడం, రవాణా చేయడం, విక్రయించడం వంటివి పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీసుస్టేషన్	కేసులు	అరెస్టులు	మొక్కలు
మార్కాపురం	01	01	310
గిద్దలూరు	02	04	915
కంభం	03	09	127
పైపాలెం	03	06	287

* గత నెలలో యర్రగొండపాలెం మండలం గంజరపల్లి సమీపంలోని గాంధీనగర్ చెంచుగూడెంలోని ఓ రైతు తన పొలంలో గంజాయి మొక్కలు సాగు చేస్తుండగా గుర్తించిన స్థానికులు ఎక్సైజ్‌శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే దాడులు చేసి పొలంలోని గంజాయి మొక్కలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. రైతును అరెస్టు చేసి రిమాండు విధించారు.
* యర్రగొండపాలెం మండలం గురిజేపల్లిలో ఆరు నెలల కిందట రైతు తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నారన్న సమాచారంతో అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని రైతును అరెస్టు చేశారు. ఇదే మండలం పాలుట్లలో గంజాయిని సాగు చేస్తున్నట్లు గుర్తించి మొక్కల తొలగించారు.
* అర్ధవీడు మండలం మాగుటూరులో ఓ రైతు తన పొగాకు పంటలో గంజాయి అంతర పంటగా సాగు చేశారు. విషయాన్ని వ్యవసాయ కూలీల ద్వారా తెలుసుకున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు రైతును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.
* దోర్నాల మండలం జమ్మిదోర్నాలలో ఓ రైతు తన కంది పంటలో గంజాయిని అంతర పంటగా సాగు చేస్తుండడంతో ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు చేసి రైతును అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

(c) eenadu

అదో చిన్న కుగ్రామం. సంక్రాంతి వచ్చిందంటే చాలు ఆ ఊరి పేరు దక్షిణ భారతదేశంలో మార్మోగుతుంది. పేరొందిన క్రికెటర్లు సైతం ఇక్కడి పోటీల్లో సత్తా చూపేందుకు ఉత్సాహం చూపుతారు. మూడు దశాబ్దాల నుంచి ఈ ఆనవాయితీకి నాందిపోసింది రావినూతల ! నలుగురు స్నేహితుల ఆలోచనతో దీనికి నాందిపడింది. వారే కారుసాల నాగేశ్వరరావు, ప్రతాప్, పుట్టా వెంకట్రావు, వీరాంజనేయులు. వారికి వచ్చిన ఆలోచనను గ్రామంలోని స్నేహితులతో పంచుకున్నారు. అందరినీ ఒకతాటి మీదకు తెచ్చేందుకు..గ్రామంలో సందడి వాతావరణం నెలకొనేందుకు ఎంతగానో దోహద పడింది. – న్యూస్‌టుడే, రావినూతల (మేదరమెట్ల)

కుగ్రామంలో క్రికెట్ సంగ్రామం

❖ నేటి నుంచి రావినూతలలో టోర్నమెంట్

క్రికెట్ పోటీలు ప్రారంభించాలనే ఆలోచన వచ్చినా ఆడేందుకు సరైన క్రీడా మైదానం లేదు. ఈ సమయంలో ఊరి చివర ఉన్న ముళ్లచెట్లలోని బీడు భూములు స్నేహితుల కంటపడ్డాయి. వెంటనే ఆ భూమిని బాగు చేసి 1990లో రూ.1116 ప్రైజ్ మనీతో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే 1992లో 'రావినూతల స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్' పురుడుపోసుకుంది. తర్వాతి ఏడాది నాలుగు జిల్లాల స్థాయి పోటీలు ప్రారంభించారు. 1993లో మైదానానికి రెండువైపులా సైట్ స్క్రీన్లు ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి పోటీలకు మైదానాన్ని సిద్ధం చేశారు. టోర్నీ ప్రథమ బహుమతిని రూ10 వేలకు పెంచారు. క్రీడాకారులకు భోజన, వసతి సదుపాయాలు కల్పించారు.

పోటీలకు సిద్ధం చేసిన క్రీడా మైదానం

నూతనాధ్యాయం మొదలైన వేళ...

క్రీడా మైదానం సమస్యను అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ సునీల్‌శర్మ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ రూ.లక్ష నిధులతో పాటు ఆరు ఎకరాల భూమిని కేటాయించారు. అప్పటి ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య సహకారంతో వాటర్‌షెడ్ పనుల్లో భాగంగా చెరువు మట్టిని తవ్వి మైదానంలోని గుంతలను పూడ్చి చదును చేశారు. 1999లో అప్పటి వాణిజ్య శాఖ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి చేతుల మీదుగా మైదానాన్ని ప్రారంభించారు. 2003లో నాటి ఎంపీ రామానాయుడు మైదానాన్ని సందర్శించి పెవిలియన్ ఏర్పాటుకు కంభంపాటి రామ్మోహన్‌రావుతో కలిసి రూ.10 లక్షలు మంజూరు చేశారు. 2005లో కలెక్టర్ కృష్ణబాబు టర్ఫ్ పిచ్ ఏర్పాటుకు రూ.1.90 లక్షలు మంజూరు చేశారు. 2006-07 నుంచి దక్షిణ భారతస్థాయి పోటీలకు శ్రీకారం చుట్టారు. 2008లో రావినూతల గ్రామస్థుడైన చప్పిడి హనుమంతరావు రూ7.5 లక్షల వ్యయంతో మైదానం చుట్టూ ప్రహరీ నిర్మించారు. 2011లో గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఎంపీ పనబాక లక్ష్మి, రాజ్యసభ సభ్యులు జేడీ శీలం రూ.9 లక్షలు మంజూరు చేయగా 2012లో పెవిలియన్ పూర్తి చేసి ఇండోర్ గేమ్స్‌కు సిద్ధంచేశారు. అదే ఏడాది పెవిలియన్ భవనం రెండో అంతస్థు పనులు చేపట్టారు. అందుకు మాజీ ఎంపీ శ్రీరామ్ మాల్యాద్రి రూ.25 లక్షలు, ఎంపీ సుజనాచౌదరి రూ.40 లక్షలు, ఏపీ మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు రూ.10 లక్షలు, గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణానికి అయిన ఖర్చు రూ.19 లక్షలు, ఇతర ఖర్చులతో కలిపి రూ.1 కోటి వెచ్చిం భవనాన్ని 2024కు సిద్ధం చేశారు.

ఆర్ఎస్‌సీఏ పెవిలియన్ భవనం

దేశానికి ప్రాతినిధ్యం ..

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వెంకటపతిరాజు, నోయల్ డేవిడ్, టీం ఇండియా మాజీ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్, వేణుగోపాలరావు ఈ టోర్నమెంట్‌లో ఆడినవారే ఈ గ్రౌండ్‌లో ప్రతిభ చూపిన వారిలో ఏజీ ప్రవీణ్ రంజీ జట్టుకు సారథిగా వ్యవహరించారు. ఐపీఎల్ ఆటగాళ్లు కళ్యాణ కృష్ణ, మనోజ్‌సాయి, వంశీకృష్ణ బ్యాటింగ్ బౌలింగ్ విన్యాసాలతో కనువిందు చేస్తుంటారు.

పోటీలకు సినీ గ్లామర్ తోడు..

ప్రముఖ సినీ నటుడు గిరిబాబు స్వగ్రామం రావినూతలే. ప్రతి ఏడాది సంక్రాంతి వచ్చిందంటే ఆయన రావినూతల వస్తారు. ఈ క్రమంలోనే మ్యాచ్‌ల ప్రారంభోత్సవం, ముగింపు వేడుకలకు సినీనటులు రావడం అనవాయితీగా మారింది. గిరిబాబు తనయుడు ప్రముఖ హాస్య నటుడు రఘుబాబు చేసే సందడితో క్రీడామైదానం నవ్వులతో నిండిపోతుంది. శుక్రవారం నుంచి పోటీలకు శ్రీకారం చుడుతున్నారు. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, భారత్ బ్యాడ్మింటన్ సమాఖ్య మాజీ కార్యదర్శి చెంచు పున్నయ్య తదితరులు హాజరు కానున్నారు.

1.15 ఎకరాలు పక్క రైతుకు రాసేశారు!

❖ రెవెన్యూ సిబ్బంది తప్పుతో మహిళా రైతు వారసులకు తిప్పలు

ఒంగోలు నగరం, సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఒక మహిళా రైతుకు చెందిన పొలాన్ని సంతనూతలపాడు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పక్క రైతుకు రాసేశారు. ఆమె మరణానంతరం కుమార్తె కుటుంబ సభ్యులు సాగు చేసుకుంటున్నారు. సమాచార ఆర్వో తరువాత విషయాన్ని గుర్తించిన బాధితురాలి కుటుంబ సభ్యులు భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రం, పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా కనీసం తమ గోడు ఆలకించకుండా గ్రామ సభల్లో అర్జీ పెట్టుకోమన్నారు. సమాధానం ఇవ్వడంతో బాధితులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకెళ్తే.. మండలంలోని గంగవరం శివారు కామేపల్లివారిపాలెంలో తుమ్మల సుబ్బమ్మకు సర్వే నంబరు 757లో వారసత్వంగా వచ్చిన 1.95 ఎకరాల భూమి ఉంది. దానిని ఆమె కుటుంబీకులు దీర్ఘకాలంగా సాగు చేస్తున్నారు. భూములు ఆన్‌లైన్ చేసే సమయంలో 80 సెంట్లు మాత్రమే నమోదు చేసి మిగిలిన 1.15 ఎకరాల భూమిని పక్కనే ఉన్న జాగర్లమూడి బ్రహ్మయ్య పేరుతో నమోదు చేశారు. ఇది తెలుసుకున్న సుబ్బమ్మ బంధువులు సదరు బ్రహ్మయ్యను కలవగా తనకు కేవలం 1.15 ఎకరాలు మాత్రమే ఉందని, పొరపాటున తనకు 3.36 ఎకరాలు ఉన్నట్లు ఆన్‌లైన్ చేశారని తెలియజేశారు. దానిని సవరించి హక్కుదారులకు బదలాయించాలని రెవెన్యూ అధికారులను కోరుతూ ఆయన లిఖిత పూర్వకంగా అఫిడవిట్ ఇచ్చారు. అయినా అధికారుల్లో స్పందన లేదు. రెవెన్యూ క్లినిక్‌ల్లో పెట్టినా కార్యాలయంలో చేస్తున్న తప్పులు ఒక పట్టున సవరణకు నోచుకోవడం లేదు. తమ వద్ద ఉన్న పొలం పత్రాలు పరిశీలించి ఆన్‌లైన్‌లో సవరణ చేయాలని సుబ్బమ్మ మనవడు కామని వెంకట్రావు కోరుతున్నారు. గ్రామానికి వచ్చి చుట్టుపక్కల వారిని విచారించి చట్ట ప్రకారం హక్కుదారులు ఎవరైతే వారి పేరుతోనే ఆన్‌లైన్ చేయాలని వేడుకుంటున్నారు. అయినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంతనూతలపాడు తహసీల్దార్ నారాయణరెడ్డిని వివరణ కోరగా.. వారసత్వంగా సంక్రమించిన ఆస్తి కనుక దస్త్రాలు సమర్పిస్తే పరిశీలిస్తామని తెలిపారు.

తమ భూమికి సంబంధించిన పాసుపుస్తకం, పక్క రైతు ఇచ్చిన అఫిడవిట్ చూపుతున్న వెంకట్రావు

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కృషి

మాట్లాడుతున్న విద్యుత్తుశాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. విద్యుత్తు శాఖ పురోగతిపై స్థానిక రామనగర్‌లోని జిల్లా కార్యాలయంలో గురువారం డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా సాంకేతిక నష్టాలు జరగకుండా పరివర్తకాలను వెంటనే మార్చడం ద్వారా వాటిని పనితీరును మెరుగుపరచాలని సూచించారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పరివర్తకాలు చోరీ కాకుండా స్థానిక పోలీసులు, గ్రామస్థుల సాయంతో గస్తీ నిర్వహిస్తూ చోరీలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఈఈలు పీవీ.ఉషారాణి, పి.శ్రీనివాసులు, విజిలెన్స్ సీఐ బీటీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా పాటిబండ్ల

వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా ఒంగోలు నగరానికి చెందిన పాటిబండ్ల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. నెల్లూరురోడ్డులోని కమ్మ సేవాసంఘం భవనంలో నిర్వహించిన సమావేశానికి ప్రెసిడెంట్ సోమిశెట్టి సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును ఎన్నుకుని సత్కరించారు. ఛైర్మన్ మాట్లాడుతూ.. జిల్లాలో బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు జె.ధనుంజయరావు, టి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీఆర్ఎస్ఏ, ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జేసీ రోణంకి గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు పిన్నిక మధుసూదనరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధ్యక్షుడు సత్య శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ప్రశాంత్‌నాయుడు, వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులను దోచుకుంటే కఠిన చర్యలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ కారణంగా ప్రైవేట్ ట్రావెల్స్(కాంట్రాక్టు క్యారియర్లు) ప్రజలను దోచుకునే విధంగా అధిక ఛార్జీలు వసూలుచేస్తే సహించేది లేదని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఉపరవాణా కమిషనర్ (డీటీసీ) ఆర్.సుశీల స్పష్టం చేశారు. ఒంగోలులోని డీటీసీ కార్యాలయంలో ట్రావెల్స్ యజమానులు, ప్రతినిధులతో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. డీటీసీ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సమయంతో పాటు తిరుగు ప్రయాణాల సమయంలో అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎడాపెడా టిక్కెట్ల ధరలు పెంచటం సమంజసం కాదనీ, ఇది నిబంధనలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఎమర్జెన్సీ డోర్లు, ఫైర్ అలారం సిస్టమ్, ఫైర్ డిటెక్టివ్ సిస్టమ్‌లను రోజూ తనిఖీ చేసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా ఏమైనా తేడాలుంటే వాటిని వెంటనే సరిచేసుకోవాలన్నారు. ప్రతి బస్సుకు ఫిట్‌నెస్, పర్మిట్, బీమా, పొల్యూషన్ సర్టిఫికెట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, డ్రైవర్‌కు లైసెన్సు తప్పనిసరి అని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి బస్సులు నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశానికి వి.కావేరి, శ్రీకృష్ణ, తులసి, సునీత, దావులూరి, విహారి, వి.వి.వినాయక, కె.కావేరి, కామాక్షి, శ్రీ శ్రీనివాస ట్రావెల్స్ సంస్థల యజమానులు, వారి ప్రతినిధులు హాజరయ్యారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కె.రామచంద్రరావు, ఎల్.సురేంద్రప్రసాద్, ఏఎంవీఐలు ధర్మేంద్ర, జయప్రకాష్; బి.భానుప్రకాష్; డి.జస్వంత్ పాల్గొన్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ యాజమానులు, ప్రతినిధులతో మాట్లాడుతున్న ఉప రవాణా కమిషనర్ సుశీల

11న అండర్-14 బాలుర క్రికెట్ టాలెంట్ స్పాటింగ్

ఒంగోలు క్రీడావిభాగం: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ఆధ్వర్యంలో అండర్-14 బాలుర క్రికెట్ టాలెంట్ స్పాటింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 11న ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు పీడీసీఏ జిల్లా అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. అసోసియేషన్ జిల్లా జట్లలో చోటు దక్కని క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకు ఏసీఏ ప్రత్యేకంగా టాలెంట్ స్పాటింగ్ టీమ్‌ను నియమించినట్లు తెలిపారు. స్థానిక మంగమూరురోడ్డులోని అసోసియేషన్ నెట్స్‌లో 11వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, జిల్లాలోని అండర్-14 క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 2011 అక్టోబర్ ఒకటి, ఆ తర్వాత జన్మించిన క్రీడాకారులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. సంబంధిత క్రీడాకారుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా(ఆధార్ కార్డు ప్రామాణికంగా) వాసి అయి ఉండాలని నాగేశ్వరరావు సూచించారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 157, రిటైల్ లైవ్ - 184, చికెన్ విత్ స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్- 304

రవాణా శాఖ సేవల్లో జాప్యం తగదు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రవాణా శాఖపై ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడేలా చూడాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. రవాణా శాఖ సేవలపై స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సేవల్లో జరుగుతున్న జాప్యంతోపాటు, ఐవీఆర్ఎస్ సర్వేలో వ్యక్తం అవుతున్న ప్రజల అభిప్రాయాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రవర్తన ముఖ్యమన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా వివిధ పత్రాల జారీలో జాప్యం జరుగుతున్నట్లు డీటీసీ సుశీల కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

ఫారం నెం.1

ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా), ఒంగోలు
కనిగిరి పురపాలక సంఘం జిఐఎస్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన అభ్యంతరాలు మరియు సూచనలు కోరడమైనది.

ఆర్.ఓ.సి.నెం. 249/ONUDA/MP/2022, తేది:08.01.2026

ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్-2016 లోని సెక్షన్ 12, సబ్-సెక్షన్ (1) మరియు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్-2018లోని రూలు 16, సబ్-రూలు (3) క్రింద జారీ చేయబడిన నోటీసు

1. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా) పరిధిలోని కనిగిరి పురపాలక సంఘం యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా) దిగువ కనబరచిన షెడ్యూలు లోని విస్తీర్ణమునకు తయారు చేసి ఈ నోటీసును జతపరుస్తూ ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్-2018లోని రూలు 16, సబ్-రూల్ (3) క్రింద ప్రచురించడమైనది.

2. శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, మార్కాపురం జిల్లా మార్కాపురం మరియు ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా), డోర్‌నెం. 25-36-462, ఆచార్య రంగా భవన్ ఎదురుగా, నెహ్రూ వీధి, ఒంగోలు మరియు కనిగిరి పురపాలక సంఘం కార్యాలయములలో మరియు శ్రీయుత తహసీల్దార్, కనిగిరి మరియు శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయములలో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రతిపాదనలకు చెందిన మ్యాపును ఎటువంటి రుసుము చెల్లించకుండా సందర్శించవచ్చును. ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును అన్ని పనిదినములలో కార్యాలయపు పనివేళలలో **30 రోజుల** వరకు అనగా **09.01.2026 నుండి 07.02.2026 వరకు** పరిశీలనార్థము ఉంచడమైనది.

3. మాస్టర్ ప్లాను ప్రతిపాదనలయందు ఆసక్తిగలవారు ఎవరైననూ, **తమ అభ్యంతరాలను మరియు సూచనలను** శ్రీయుత కమిషనర్, కనిగిరి పురపాలక సంఘం లేదా శ్రీయుత ఉపాధ్యక్షులు, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒనుడా), ఒంగోలు వారికి వ్రాతపూర్వకముగా గాని లేదా ఇ-మెయిల్ npkanigiri@gmail.com (లేదా) vconuda@gmail.com ద్వారా గాని **30 రోజులలోగా అనగా తేది:07.01.2026** లోపు పంపవచ్చును.

షెడ్యూలు: ప్రతిపాదిత జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాను, కనిగిరి సంఘం
I) ప్రస్తుత భూవినియోగ మ్యాపు
II) ప్రతిపాదిత భూవినియోగ మ్యాపు

ప్లానింగ్ ఏరియా సరిహద్దులు. **తూర్పు:** పేరంగుడిపల్లి రెవెన్యూ గ్రామం, P.P కంద్రిగ రెవెన్యూ గ్రామం, పునుగోడు రెవెన్యూ గ్రామం, సోమునపల్లి రెవెన్యూ గ్రామం. **పడమర:** చాకిరాల రెవెన్యూ గ్రామం, తుమ్మగుంట రెవెన్యూ గ్రామం. **ఉత్తరము:** చల్లగిరిగల రెవెన్యూ గ్రామం. **దక్షిణము:** పోలవరం రెవెన్యూ గ్రామం మనమడుగు రెవెన్యూ గ్రామం.

తేది: 08- 01-2026 Sd/- **ఉపాధ్యక్షులు** (FAC)
స్థలము: ఒంగోలు **ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ.**

ONGOLE MUNICIPAL CORPORATION
'E' Procurement Tender

Notice No. 1571 to 1637/ 2025-26 Dt.08.1.2026

		1571 to 1578/2025-26	1579 to1637/2025-26
1 Number of Works	:	8	59
2 Total value of works	:	Rs.47.95 Lakhs	Rs. 1118.45 Lakhs
3 Download Start Time	:	09-01-2026 @ 5.00 PM	12-01-2026 @ 5.00 PM
4 Download End Time	:	12-01-2026 @ 5.00 PM	19-01-2026 @ 5.00 PM

For Details - **www.apeprocurement.gov.in**, Ph : 98499 06600
Sd/- **Executive Engineer,** Ongole Municipal Corporation.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, లేబర్ బోర్డు డైరెక్టర్ శివారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాసు తదితరులు

10న శనగ రైతుల సదస్సు

ఒంగోలు, న్యూస్‌టుడే: విదేశాల నుంచి శనగల దిగుమతికి అడ్డుకట్ట వేసి దేశీయ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 10న ఒంగోలులోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో శనగ రైతుల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు తెలిపారు. భాజపా కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, కూటమి రైతు విభాగం నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను ఒంగోలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు గురువారం ఆవిష్కరించారు. భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కావూరి వాసు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దండు శ్రీనివాసరావు, పి.వి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ టీచర్లను సర్దుబాటు చేయాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఎయిడెడ్ పాఠశాలల్లో మిగులు టీచర్లను ప్రభుత్వ పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం టీచర్స్ గిల్డ్ యూనియన్ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ప్రకాశంలోని 138 పాఠశాలల్లో 596 మంది బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. వాటిలోని 15 పాఠశాలల్లో మూడేళ్లుగా ఒక్క విద్యార్థికూడా లేకుండా 40 మంది టీచర్లు కొనసాగుతున్నారన్నారు. వారిని రోజు కూలీల తరహాలో రోజుకో పాఠశాలకు పంపుతున్నారని తెలిపారు. శాశ్వత స్థానాలు కల్పించేందుకు కౌన్సెలింగ్ జరిపి సర్దుబాటు చేయాలని కోరారు.

గ్రానైట్ వ్యాపారికి రూ.1.43 కోట్లకు టోకరా

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ వ్యాపారం లావాదేవీల్లో గ్రానైట్ వ్యాపారి ఒకరికి సైబర్ మోసగాళ్లు భారీగా టోకరా వేశారు. రూ.1.43 కోట్ల మేరకు ఆయన ఖాతా నుంచి కొల్లగొట్టారు. తాను మోసపోయానని గ్రహించిన ఆ వ్యాపారి గురువారం ఒంగోలు తాలుకా పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్ కృష్ణ తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: తీసుకున్న బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితుడు ఒంగోలుకు చెందిన ఎన్.రాజశేఖర్‌కు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు గురువారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు తన అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన ఎ.సీతామహాలక్ష్మి వద్ద రూ. 7 లక్షలు అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం రూ. 6 లక్షలకు బ్యాంకు చెక్కు ఇచ్చారు. నగదుగా మార్చుకునేందుకు ప్రయత్నించగా చెక్కు చెల్లలేదు. విషయాన్ని ఆమె లాయరు నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీ నిందితుని నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఆమె కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి.. నిందితునిపై నేరం రుజువైనందున రెండేళ్ల జైలుశిక్ష విధించారు. రూ.10,10,000 జరిమానా వేశారు. జరిమానాలోని రూ.10 లక్షలు ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

రుణాల మంజూరుతోనే వ్యవసాయ రంగం ముందంజ

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించేలా రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు పీడీసీసీ బ్యాంకు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో గురువారం జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఉద్యాన పంటల విస్తీర్ణంతోపాటు, సూక్ష్మ సాగు విధానాన్ని ప్రోత్సహించేలా అవసరమైన రుణాలను మంజూరు చేయాలన్నారు. రైతులకు సకాలంలో రుణం అందేలా చూడాలని ఆదేశించారు. 2026-27 ఖరీఫ్, రబీ సీజన్‌కు సహకార బ్యాంకుల ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ఉత్పత్తులకు రుణ మంజూరు లక్ష్యాలపై సమీక్షించారు. పీడీసీసీ బ్యాంకు సీఈవో పీడీవీ.శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఉద్యాన అధికారి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ పార్కులకు స్థలాలు గుర్తించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎంఎస్ఎంఈ పార్కులకు త్వరగా స్థలాలు గుర్తిస్తున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పురోగతిని కలెక్టర్ రాజాబాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ సేవల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమలు స్థాపించే యువతకు చేయూత

మాట్లాడుతున్న ఎల్‌డీఎం రమేష్, పక్కన వివిధ బ్యాంకుల ప్రతినిధులు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: యువత ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ రాజేష్ కే మహాన సూచించారు. ఆర్బీఐ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గురువారం కొత్తపట్నంలోని నల్లూరి గ్రార్డెన్‌లో పొదుపు మహిళలు, రైతులు, బిజినెస్ పీపుల్, యువకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన (అప్‌లిఫ్ట్) కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ.. అన్ క్లైమ్డ్ డిపాజిట్స్, ఇతర అంశాలను వివరించారు. ఎల్‌డీఎం రమేష్ మాట్లాడుతూ.. ప్రజలు సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. యువత, మహిళలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకులు రుణాలు ఇస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ మేనేజర్ గిరిధర్, యూనియన్ బ్యాంక్ డీజీఎం రవికుమార్, రీజనల్ హెడ్ రాఘవేంద్రరావు, ఏపీజీబీ రీజనల్ మేనేజర్ యూసఫ్ ఆలీ, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ మేనేజర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ అయిదో సెమిస్టర్ మూల్యాంకనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ అయిదో సెమిస్టర్ మూల్యాంకనం ఈ నెల 9 ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.కళ్యాణి పేర్కొన్నారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్, జువాలజీ, బాటని, తెలుగు, ఇంగ్లీషు, ఫిజిక్స్, మాథ్స్, సోషల్, అడ్మినిస్ట్రేటివ్ స్కిల్స్, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సబ్జెక్టు పేపర్లు కేటాయించారన్నారు. యూనివర్శిటి ఇచ్చిన ఐడీ కార్డుతో సంబంధిత ప్రిన్సిపల్స్ రిలీవింగ్ లెటర్‌తో హాజరు కావాలన్నారు.

రుణాల సద్వినియోగంతోనే ప్రయోజనం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేస్తున్న స్వయం ఉపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సూచించారు. సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగులకు ఎన్ఎస్‌కెఎఫ్‌డీసీ పథకం కింద సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ వాహనాలు మంజూరు నిమిత్తం జేసీ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. వాహన మంజూరు కోరుతూ నాగులుప్పలపాడు నుంచి మూడు దరఖాస్తులు వచ్చాయి. ఈ మేరకు వారికి వాహనాలు కేటాయించారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్.లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్, డీటీసీ ఆర్.సుశీల పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

REAL ESTATE

PLOT FOR SALE

JOBS

REQUIRED CA Inter Articles Having 3-years Experience and Age between 25-30 years to work in our office. Salary 25k to 40k based on the experience interested candidates please send your cv to mallocasmankumar@gmail.com ✆ 96669 46767

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Cherala
14-161, Ground Floor, Beside Khaja, Subramanyam Library, Chirala Prakasam, Andhra Pradesh - 523155
Vasudeva Reddy 9177041404
Location: Ongole
Dno.8, Gupthas Square, 3rd Floor, 60 Feet Road, Beside Satyam Theater, Ongole, Prakasam Dist, AP - 523001
Rakindhi Ravibabu 9010184144
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

SECURITY GUARDS

గమనిక

ఎస్టీ కాలనీ.. సమస్యలే అన్నీ!

కాలనీ కష్టాలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

పట్టణంలో ఒకటో వార్డు పరిధిలోని కాలనీల ప్రజలను దశాబ్దాలుగా మౌలిక వసతుల సమస్య వేధిస్తోంది. ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అదిగో.. ఇదిగో అని చెప్తున్నారే తప్ప.. పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క పని చేసిన దాఖలాల్లేవు. దీంతో సమస్యలు ఎక్కడికక్కడ తిష్ఠ వేశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిష్కారంపై దృష్టి సారించినా.. పూర్తి స్థాయిలో ఉపశమనం కలగక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఎస్టీ కాలనీలో సుమారు 120 కుటుంబాలు ఉంటున్నాయి. అనేక మందికి నేటికీ రేషన్‌కార్డులు లేవు. ఆధార్ సమస్యలతో కార్డులు ఇవ్వడం లేదని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు విద్యుత్తు, మున్సిపల్ అధికారులకు చెప్పినా ఫలితం లేకుండా పోయిందని చెబుతున్నారు. అంతర్గత రహదారులకు ఇరువైపులా మురుగు కాలువలు లేవు. వర్షాకాలంలో నీరు పారుదల కాక అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఇంకుడు గుంతలు తీసుకున్నా.. అవి నిండి పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది. శ్మశానంలో కర్మకాండలు, మహిళల సంప్రదాయాలు చేసుకునేందుకు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. నివాసాలకు ఇంటి పన్నులు లేకపోవడంతో కుళాయి కనెక్షన్లు మంజూరు కావడం లేదు.

వేలాడుతున్న విద్యుత్తు తీగలు

వార్డు: 1
కాలనీలు: ఎర్రగుంటపాలెం, ఎస్టీకాలనీ, పుట్ట, ఏకలవ్యనగర్, గడ్డంవారికొష్టాలు
నివాసాలు: 550
జనాభా: 2400

◗ పుట్ట ప్రాంతంలో రోడ్లు, కాలువల్లేవు. వర్షాకాలంలో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. దాదాపు 30 ఏళ్ల నుంచి ఉంటున్నా మౌలిక వసతులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ◗ గడ్డంవారికొష్టాలు, ఎర్రగుంటపాలెం కాలనీల్లోనూ రోడ్లు, కాలువల సమస్య ఉంది. కూటమి ప్రభుత్వం స్పందించి మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

కందుకూరు

• కందుకూరు • కొండపి

చెత్త తొలగింపు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి పంచాయతీ పరిధిలోని అగ్నిమాపకం కేంద్రం పక్కన ఉన్న కలే వాగు ఆక్రమణకు గురికావడంతో పాటు చెత్తాచెదారంతో నిండిపోయిన వైనంపై ఈ నెల 7న 'ఈనాడు'లో 'రూపు మారి.. అపరిశుభ్రంగా మారి' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. సర్పంచి ఆధ్వర్యంలో వాగు వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624
కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

గుడ్లూరు, జరుగుమల్లి, లింగసముద్రం, వలేటివారిపాలెం, ఉలవపాడు, మర్రిపూడి, టంగుటూరు, న్యూస్‌టుడే

?: స్థానిక ప్రధాన వీధిలోని పిండిమిల్లు ఎదురుగా తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. –జి.అంజన్‌యాదవ్, స్థానికుడు
✓: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి

?: జరుగుమల్లిలో రోజుల తరబడి పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోయింది. –హరి, స్థానికుడు
✓: పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం.–విద్యుల్లత, పంచాయతీ కార్యదర్శి

?: లింగ సముద్రంలో కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. తగిన చర్యలు తీసుకోవాలి. –మురళి, స్థానికుడు
✓: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. –మాధవరావు, పంచాయతీ కార్యదర్శి

?: నూకవరం గ్రామంలో పలువీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం.– కోటయ్య, స్థానికుడు
✓: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. -శారద, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

?: ఉలవపాడు పాత రైల్వే రోడ్డు పక్క వీధుల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. –ఉలవపాడు
✓: రెండ్రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. –వీరయ్య, పంచాయతీ కార్యదర్శి

?: టంగుటూరు-పొదిలి ప్రధాన రహదారిలో మర్రిపూడి చెరువుకట్ట సమీపంలో రహదారి అంచులో చెత్త వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. –వెంకటేశ్వర్లు, స్థానికుడు
✓: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. –నాయుడు, పంచాయతీ కార్యదర్శి

?: ఎం.నిడమానూరు ముసి రోడ్డులో మురుగు కాలువలు లేవు. గడ్డి మొలిచి దోమలు విజృంభిస్తున్నాయి. -గ్రామస్థుడు
✓: సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. –సుబ్బాయమ్మ, పంచాయతీ కార్యదర్శి

వేట లేక.. జీవనం సాగక..!

ఉలవపాడు, న్యూస్‌టుడే

రామాయపట్నం పంచాయతీ పల్లెపాలెం గ్రామం పోర్టుకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి ప్రజలంతా చేపల వేట చేసి జీవనం సాగిస్తుంటారు. పోర్టు నిర్మాణం చేయక ముందు తీరంలో ఎప్పుడూ పర్యాటకుల సందడి ఉండేది. ప్రస్తుతం లోతు ఎక్కువగా ఉండటంతో వారి రాక తగ్గింది. ఇటీవల సముద్ర తీరం కోత పెరుగుతుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే దాదాపు 50 మీటర్లకు పైగా కోతపడి గ్రామం వైపు చొచ్చుకొస్తోందని చెబుతున్నారు.

◗ 2023లో వైకాపా ప్రభుత్వం రామాయపట్నం సమీపంలోని గుడ్లూరు మండలం చేవూరు పంచాయతీ వద్ద పోర్టు నిర్మాణం చేపట్టింది. అనంతరం ఉలవపాడు మండలం కరేడు వరకు తీరం కొంచెంకొంచెంగా కోతకు గురవుతూ వస్తోంది. తుపాన్ల సమయంలో తీవ్రత ఎక్కువగా ఉంటుంది. రామాయపట్నం వద్ద అనధికారికంగా సాగులో ఉన్న రొయ్యల చెరువుల్లో రెండింటిని ఇప్పటికే సముద్రం కలిపేసుకుంది.

పల్లెపాలెం వద్ద కోతకు గురవుతున్న తీరం

వేటకు వెళ్లేందుకు వెనుకంజ

చేపల వేటకు వెళ్లాలంటే గతంలో ఇబ్బందులు ఉండేవి కావు. సముద్ర అలలు కూడా అనుకూలించేవి. ప్రస్తుతం తీరంలో లోతు ఎక్కువగా ఉండటంతో లోపలికి వెళ్లాలన్నా భయం వేస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. ఒక్కోసారి పడవ తిరగబడే పరిస్థితి వస్తుందని వాపోతున్నారు.

పునరావాసం కల్పించాలి

ఏటికేటికి సముద్రం చొచ్చుకొస్తుండటంతో పల్లెపాలెం గ్రామస్థులకు మరో ప్రాంతంలో పునరావాసం కల్పించాలని కోరుతున్నారు. వేట లేకపోవడంతో జీవనానికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదని నాగలక్ష్మితో పాటు గ్రామస్థులు వాపోతున్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే అనుమతుల రద్దు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ డివిజన్ పరిధిలో ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాల అనుమతులు రద్దు చేస్తామని ఏడీఏ నిర్మలా కుమారి హెచ్చరించారు. గురువారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని సూచించారు. ధరలు, నిల్వల వివరాలతో కూడిన పట్టికలను దుకాణాల వద్ద బహిరంగంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవోలు, పొన్నలూరు, కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాల దుకాణదారులు పాల్గొన్నారు.

◗ లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని పెదపవని, చినపవనిల్లోని ఎరువుల దుకాణాలను ఏవో దుర్గ గురువారం తనిఖీ చేశారు. ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలన్నారు.

విచక్షణా రహితంగా ఎరువుల వినియోగం తగదు

టంగుటూరు, న్యూస్‌టుడే: పంటలపై విచక్షణ రహితంగా ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేయకూడదని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సహాయ సంచాలకుడు రామ్మోహనరావు అన్నారు. రైతుకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం గురువారం టంగుటూరు మండలం కాకుటూరివారిపాలెంలో ఏవో యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవ సంబంధిత ఎరువులను వినియోగించాలని సూచించారు. అనంతరం రైతులకు పంటల సాగులో సాంకేతిక సమాచారంతో కూడిన కరపత్రాలను అందజేశారు. జీవన ఎరువులను పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు.

తాగునీరందించేందుకు చర్యలు

మర్రిపూడి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం నుంచి మండలంలోని గ్రామాలకు తాగునీరందించే పైపులైన్లు మరమ్మతులకు గురవడంతో సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో మర్రిపూడిలో తాగునీటి సమస్య తీర్చేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై అధికారులు దృష్టి సారించారు. గురువారం స్థానిక చెరువు కట్ట వద్ద ఎర్రగంగయ్య బావిని ఎంపీడీవో నాగార్జున, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జైపాల్, పంచాయతీ కార్యదర్శి నాయుడు పరిశీలించారు. అక్కడి పరిసరాలను శుభ్రం చేయించారు. బావిలో నీటిని మోటార్‌తో తోడించి, పూడికతీత పనులు ప్రారంభించారు. శనివారం నుంచి బావి నీటిని అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ అవసరం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వసతి గృహ విద్యార్థులపై సంక్షేమాధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ ఎన్.లక్ష్మానాయక్ అన్నారు. పట్టణంలోని ఎస్సీ-1 ప్రభుత్వ వసతి గృహాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గది, స్టోర్‌రూమ్, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్ల పనితీరును పరిశీలించారు. వసతుల గురించి విద్యార్థులతో ఆరా తీశారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, కళలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సంక్షేమాధికారి ఎం. రమేష్ పాల్గొన్నారు. ◗ లింగసముద్రం: వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో మాల్యాద్రి సూచించారు. గురువారం రాత్రి లింగసముద్రం, తిమ్మారెడ్డిపాలెంలోని వసతి గృహాలను అధికారులు తనిఖీ చేశారు. భోజనం నాణ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

వసతి గృహ మరుగుదొడ్లను పరిశీలిస్తున్న డీడీ లక్ష్మానాయక్

శుద్ధిజల కేంద్రం ప్రారంభం

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పొట్లూరు ఎస్సీ కాలనీలో నిరుపయోగంగా మారిన శుద్ధజల కేంద్రాన్ని గ్రామానికి చెందిన దాత పూసపాటి వెంకటేశ్వరరాజు రూ.70 వేలు ఖర్చు చేసి వినియోగంలోకి తెచ్చారు. గురువారం దాన్ని ప్రారంభించారు. కాలనీ వాసులకు ఉచితంగా నీటిని అందిస్తామని దాత చెప్పారు. కార్యక్రమంలో కె.రామరాజు, రహంతుల్లా, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరాజు

కోడి పందేల స్థావరంపై దాడి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని చుండి, కాకర్లపాలెం మధ్య పొలాల్లో నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ. 1205, కోడిపుంజును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మరిది నాయుడు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పంట కుంట.. తీర్చింది నీటి చింత..

రైతులు వారు సాగు చేసిన పంటలకు నీరు అందించేందుకు భారీ ఇంజిన్లు, యంత్రాలు, ట్రాక్టర్లు వంటివి ఏర్పాటు చేస్తుంటారు. కానీ టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామానికి చెందిన పమిడి కృష్ణయ్య అనే రైతు.. అయిదేళ్ల కిందట వాటర్ షెడ్ పథకంలో తనకున్న పొలంలో నాలుగు కుంటలు తీయించారు. ప్రస్తుతం అవి నీటితో కళకళలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తేలికపాటి మోటార్‌ను అమర్చి అతి తక్కువ ఖర్చుతో సులువుగా పొగాకు మొక్కలకు నీటిని అందిస్తున్నారు. ముందు చూపుతో వ్యవహరించడంతో పాటు ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకుంటే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని ఆయన చెబుతున్నారు. **ఈనాడు, ఒంగోలు, టంగుటూరు, న్యూస్‌టుడే**

గుంత తీశారు.. పూడ్చటం మరిచారు

పట్టణంలోని పామూరురోడ్డు కూడలి నుంచి ఎన్టీఆర్ విగ్రహం వైపు వెళ్లే ప్రధాన రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు గుంత తీయించారు. స్థలం వివాదాస్పదంగా మారడంతో ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం నిలిపివేశారు. అయితే ఎలాంటి రక్షణ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంతంలో వాహనదారులు ఏ మాత్రం ఆదమరిచినా గుంతలో పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే**

రహదారి సరే.. సూచికలు ఏవీ?

డివిజన్ కేంద్రం కందుకూరు నుంచి విక్కిరాలపేట మీదుగా కొండపికి వెళ్లే రహదారిని నిర్మించిన అధికారులు.. కల్వర్టులు, మలుపులు, కూడళ్ల వద్ద ఎటువంటి సూచికలు ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారులు, భవనాల శాఖ అధికారులు స్పందించి.. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. **కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే**

మామిడి రైతులకు జీవన ఎరువుల పంపిణీ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడిలో తక్కువ పెట్టుబడి, అధిక దిగుబడులకు పచ్చి రొట్టె, జీవన ఎరువులు వినియోగించాలని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం అధికారిణి శైలజారాణి తెలిపారు. మండలంలోని శానంపూడి గ్రామ రైతు సేవా కేంద్రంలో మామిడి రైతులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం గురువారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంటకు తగిన మోతాదులో మాత్రమే ఎరువులు ఉపయోగించాలన్నారు. మంచు కారణంగా ఆశించే తెగులుకు జీవన రసాయనాలు పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం 30 మంది రైతులకు ఉచితంగా 4 కిలోల జీవన ఎరువు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ నిర్మలాకుమారి, వీఏఏ గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

గుడ్లూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో చేసిన మార్పులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వీబీజీ రామ్‌జీగా పేరు మార్చడం సరికాదన్నారు. ఇందులో చేసిన మార్పుల కారణంగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి తగ్గుతుందన్నారు. ఇప్పటికే పనులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని, కూలీ రూ.600 చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణయ్య, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

గుడ్లూరు, న్యూస్‌టుడే: కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తెదేపా మండల నాయకులు గురువారం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక బస్టాండ్ కూడలిలో తెదేపా వాణిజ్య విభాగం మండల, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, జె.రమణమ్మ, చెంచమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా నాయకులు

శిరస్త్రాణం లేకుంటే జరిమానా

పొన్నలూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలు కాపాడే లక్ష్యంతో శిరస్త్రాణం నిబంధన అమలుపై పోలీసులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గురువారం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, కేవలం జరిమానాల భయంతో కాకుండా తమ కుటుంబ భవిష్యత్తు కోసం జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

◗ సింగరాయకొండ గ్రామీణం: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై మహేంద్ర అన్నారు. స్థానిక ప్రధాన రహదారిపై గురువారం సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేటాయించిన స్థలంలోనే వాహనాలు నిలుపుదల చేయాలన్నారు. అనంతరం సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.

వాహనదారులకు సూచనలిస్తున్న ఎస్సై సత్యనారాయణ

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ



జరుగుమల్లి: జాతీయ స్థాయి మాస్టర్స్ స్పోర్ట్స్ మీట్‌లో స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్టీ ప్రసాద్ సత్తా చాటారు. హైదరాబాద్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకున్నాడు. 45 ప్లస్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించిన ప్రసాద్.. షాట్‌పుట్, డిస్క్‌త్రో, జావెలిన్‌త్రో విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. వచ్చే ఏప్రిల్‌లో థాయిలాండ్‌లో నిర్వహించే వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ మీట్‌లో దేశం తరపున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధుల దూరం

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని ఎంపీడీవో వై.శంకరరావు అన్నారు. గురువారం మండలంలోని కలవళ్ల గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు, వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. పలువురికి పీహెచ్‌సీ వైద్యుడు శివ సిద్ధప్ప వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామంలోని ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయడంతో పాటు నీటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తెదేపా నాయకులు మోదేపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పశువుల మేతలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన

టంగుటూరు: రబీ శిక్షణలో భాగంగా రెండో రోజు గురువారం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి సహకారంతో టంగుటూరు మండలం ఎం.నిడమానూరు గ్రామంలోని డెయిరీ ఫాంకు పశుపోషకులను తీసుకెళ్లి.. గడ్డి కత్తిరించే యంత్రాన్ని చూపించారు. ఈ సందర్భంగా పశువుల మేతల్లోని రకాలు, యాజమాన్య పద్ధతులను వివరించారు. అనంతరం ఆదర్శ పశుపోషకులకు డిప్యూటీ డైరెక్టర్ ఎం.రజనీకుమారి ప్రశంసాపత్రాలు అందజేశారు. బలవర్ధక మందులు కాల్షియం, లివర్ టానిక్‌లను నిడమానూరు పశువైద్యాధికారిణి వై.ధనలక్ష్మి పంపిణీ చేశారు.

గంజాయి నియంత్రణ తక్షణ కర్తవ్యం కావాలి

గుడ్లూరు, న్యూస్‌టుడే: గంజాయిని అరికట్టి యువత భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఐద్వా నాయకురాలు విజయలక్ష్మి అన్నారు. గురువారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గంజాయి మాఫియా నియంత్రణ తక్షణ కర్తవ్యంగా భావించాలన్నారు. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 12 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐక్యత కోసం ఆటల్లో భాగంగా ఈ నెల 15న గుడ్లూరులో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మల్లీశ్వరి, కల్యాణి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

774 మందికి రూ.6.20 కోట్ల రుణాలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి మండలంలో 774 మందికి రూ.6.20 కోట్ల రుణాలు అందజేసినట్లు శ్రీనిధి జోనల్ డీజీఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం కొండపి వెలుగు కార్యాలయంలో వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి రూ.6 కోట్లు రుణ లక్ష్యం కాగా వంద శాతానికి మించి అందించామన్నారు. మరో మూడు నెలల్లో అదనంగా రుణాలు అందించేందుకు వీవోఏలు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో శ్రీనిధి ఏజీఎం ఉదయ్‌కుమార్, మేనేజరు శ్రీనివాసరావు, ఏపీఎం గోపీనాథ్, వీవోఏలు, సీసీలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

మురుగు.. రహదారిపై పరుగు!

మండలంలోని శామీరపాలెం గ్రామ స్వర్ణ కార్యాలయానికి వెళ్లే రహదారిపై మురుగు ప్రవహిస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. నిత్యం పలువురు స్వర్ణ కార్యాలయానికి వివిధ పనులపై వెళుతుంటారు. ఈ దారిలోనే అధికారులు రాకపోకలు చేస్తున్నా.. మురుగు సమస్యను పట్టించుకోవడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. **వలేటివారిపాలెం, న్యూస్‌టుడే**

ప్రమాదకరంగా అంచులు

లింగసముద్రంలో పెట్రోలు బంకు నుంచి తాతా హోటల్ వరకు సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా అంచులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఈ మార్గంలో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఎదురెదురుగా వచ్చినప్పుడు పక్కకు తప్పుకొనే మార్గం ఉండటం లేదు. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి రహదారి అంచులను పటిష్ఠం చేయాలని పలువురు కోరుతున్నారు. **లింగసముద్రం, న్యూస్‌టుడే**

పేద విద్యార్థులకు దుస్తుల వితరణ

జరుగుమల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని జరుగుమల్లి ప్రాంతంలోని విద్యార్థులకు విద్యాశాఖ సీఆర్పీ ఎంవీఎన్ రజని, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన దాత ముప్పూరి విజయలక్ష్మి గురువారం దుస్తులు పంపిణీ చేశారు. పండగ వేళ పేద విద్యార్థులకు దుస్తులు అందించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో భవిత కేంద్రం రిసోర్స్‌పర్సన్ సంజీవరావు, విద్యాశాఖ ఎంఐఎస్ కోఆర్డినేటర్ షరీఫ్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న దాతలు రజని, విజయలక్ష్మి

(c) eenadu

అద్దంకి

•అద్దంకి •దర్శి

నేడు మంత్రుల పర్యటన

బల్లికురవ, న్యూస్‌టుడే: బల్లికురవ మండలంలో మంత్రులు బీసీ.జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. బల్లికురవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

గ్రామీణ ఆరోగ్యకేంద్రాలకు నిధులు

దర్శి: దర్శి నియోజకవర్గంలో 23 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి రూ.7 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌ను కలిసిన దర్శి నియోజకవర్గ బాధ్యురాలు గొట్టిపాటి లక్ష్మి వైద్య సేవల పరిస్థితిని ఆయనకు వివరించారు. ఈ మేరకు నిధులు మంజూరు చేయడంపై సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి పట్టణంలో శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ దామోదరం తెలిపారు. విద్యుత్తు టవర్లకు తీగలు అమర్చే పనులు జరుగుతున్న కారణంగా ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోతురాజుగండి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డుకు తూర్పువైపు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అలాగే సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు భవానీకూడలి, పోతురాజుగండి, ఆర్టీసీ గ్యారేజీ, బస్టాండ్ ఏరియా, పోలీస్‌స్టేషన్‌రోడ్డు, కోర్టు, తహసీల్దార్ కార్యాలయం, బంగ్లారోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తారన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

విద్యార్థులందరికీ ఆల్‌ఇన్ వన్ పుస్తకాలు

అద్దంకి, న్యూస్‌టుడే: వసతిగృహంలో ఉండి పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందిస్తామని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి ఎన్.లక్ష్మానాయక్ అన్నారు. అద్దంకి పట్టణంలోని రామ్‌నగర్ వద్దగల ఎస్సీ-2 వసతిగృహాన్ని గురువారం రాత్రి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిసిన నేపథ్యంలో ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్టడీఅవర్‌లో వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట సహాయ సాంఘిక సంక్షేమాధికారిణి యువ స్వరూప, వసతి గృహం సంక్షేమాధికారి వీరాస్వామి ఉన్నారు.

విద్యార్థులతో భోజనం చేస్తున్న జిల్లా సాంఘిక సంక్షేమాధికారి లక్ష్మానాయక్

రెప్పపాటులో తప్పిన ముప్పు

సంతమాగులూరు: రెప్పపాటులో ముప్పు తప్పింది. వేగంగా వెళుతున్న లారీ చక్రాల కిందకి ద్విచక్ర వాహన చోదకుడు దూసుకొని పడిపోయాడు. లారీ చోదకుడు వెంటనే బ్రేక్ వేయడంతో అతనికి ప్రాణాపాయం తప్పింది. పుట్టావారిపాలెం కూడలిలో గురువారం సాయంత్రం ఓ లారీ వేగంగా వెళుతోంది. అదే సమయంలో వినుకొండకు చెందిన ఓ ద్విచక్ర వాహన చోదకుడు అదే మార్గంలో వస్తూ అదుపు తప్పి లారీ వెనుక చక్రాల కిందకు వెళ్లిపోయాడు. అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు లారీ చోదకుణ్ని అప్రమత్తం చేయడంతో ఆయన వెంటనే బ్రేక్ వేశాడు. స్థానికులు వచ్చి అతన్ని రక్షించడంతో ప్రాణాపాయం తప్పింది.

లారీ చక్రాల కింద నుంచి చోదకుడిని రక్షిస్తున్న స్థానికులు

వాహనం అదుపుతప్పి: కురిచేడు, న్యూస్‌టుడే: అదుపు తప్పిన వ్యక్తిని తప్పించే క్రమంలో వాహనం అదుపుతప్పి రహదారిపై పడటంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం కురిచేడులోని భారత్ పెట్రోల్ బంకు వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..పడమర నాయుడు పాలెంకి చెందిన ఒంటేరు వలరాజు కుమారుడిని దర్శిలోని పాఠశాల నుంచి ఇంటికి తీసుకొస్తున్నారు. మార్గమధ్యలో వాహనం అదుపుతప్పి వలరాజుకి తీవ్ర గాయాలయ్యాయి.

బొప్పుడివారిపాలెంలో పొట్టేళ్ల చోరీ: ముండ్లమూరు, న్యూస్‌టుడే: బొప్పుడివారిపాలెంలో పొట్టేళ్లు అపహరణకు గురయ్యాయి. బాధితుడి కథనం మేరకు..గ్రామానికి చెందిన మువ్వా తిరుపతిరావుకు చెందిన దొడ్డిలో ఉన్న నాలుగు పొట్టేళ్లను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం తెల్లవారుజామున అపహరించుకువెళ్లారు. వాటి విలువ రూ.1.50లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

ఉత్తమ ప్రిన్సిపల్‌గా పూర్ణచంద్రరావు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ముండ్లమూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావును విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో రేణుక సన్మానించారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన్ను ఉన్నతాధికారులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న ఉన్నతాధికారులు

విద్యా దీప్తి.. సేవా మూర్తి

● నేడు ప్రవాస భారతీయ దినోత్సవం

న్యూస్‌టుడే, మేదరమెట్ల

తాను చిన్నప్పుడు చదువు కోసం పడిన అవస్థలు నేటి తరం చిన్నారుల పడరాదన్న సదాశయంతో ఆయన ఎన్నో సమాజహిత కార్యక్రమాలు చేపట్టారు. పుస్తకాలు ఇతర వాటి కోసం రూ.4కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఆయనే కొరిశపాడు మండలం రావినూతలకు చెందిన ఎన్నారై కొడవళ్ల హనుమంతరావు. శుక్రవారం ప్రవాస భారతీయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

రావినూతలకు చెందిన కొడవళ్ల వెంకటేశ్వర్లు, సుబ్బరావమ్మ దంపతులకు హనుమంతరావు సంతానం. తల్లిదండ్రులు ఆర్థిక స్థితి అంతంతమాత్రమే. దీంతో అష్టకష్టాలు పడి చదివి..అమెరికాలోని మైక్రోసాఫ్ట్‌లో ఇంజినీరుగా చేరారు. అనతికాలంలోనే ఉన్నతస్థాయికి చేరుకున్నారు. నేటి తరం బాలలకు కష్టాలు దూరం చేయాలన్న ఉద్దేశంతో 2006లో 'గౌతం రూరల్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ'ని స్థాపించారు. విద్యనేర్పిన గురువు మోపర్తి వెంకట్రావుకు ట్రస్ట్ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారు. 2009లో రూ.50 లక్షలతో గ్రంథాలయ భవనం నిర్మించారు. నిర్వహణకు రూ.18 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేశారు. సిబ్బంది జీత భత్యాలకు రూ.ఏటా రూ. 2 లక్షలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు కొరిశపాడు, జె.పంగులూరు, అద్దంకి, ముండ్లమూరు, నాగులుప్పలపాడు, పర్చూరు, మద్దిపాడు, ఇంకొల్లు మండలాల్లోని పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

కొడవళ్ల హనుమంతరావు దంపతులు

రావినూతలలో నిర్మించిన గ్రంథాలయం

విద్యా సామగ్రి అందజేస్తూ

రావినూతలలో తండ్రి స్మారకార్థం ఏర్పాటుచేసిన గ్రంథాలయంలో వార్తాపత్రికలు మొదలు..గ్రూప్‌-1 మెటీరియల్ వరకు అన్నీ అందుబాటులో ఉంచారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలతో పాటు సాహిత్య విలువలు పెంపొందించేలా ఏర్పాటు చేయించారు. ఇది విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఎంతగానో ఉపకరిస్తోంది.

అవీ.. ఇవీ.. అన్నీ..

చోదకులకు వైద్య పరీక్షలు

దర్శి: జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం దర్శి ఎంవీఐ ఆధ్వర్యంలో 115 మంది వాహనచోదకులకు కంటి, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఎంవీఐ రవికుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ సహకారంతో జరిగిన కార్యక్రమంలో కంటి వైద్యులు డా.గీతాపద్మ, సంస్థ సభ్యులు హనుమంతరావు, స్వాములు, విద్యాసాగర్, మధు, సత్యం, గుప్తా, సిబ్బంది పాల్గొన్నారు.

10న విద్యా సదస్సు

జె.పంగులూరు: ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 10న నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాలపాడులో విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ జంపని వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు వెంకట్రావు, రఘు తుల్లా ఓ ప్రకటనలో కోరారు.

కుండీల్లో చెత్త తొలగింపు

మేదరమెట్ల: మేదరమెట్లలోని మిద్దెలదొక రోడ్డులో చెత్త తొలగించకపోవడంపై గురువారం 'మేమున్నాం..మీకు తోడుగా' లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ వెంటనే అక్కడి చెత్తను తొలగింపజేశారు.

విజ్ఞాన యాత్రలో చినమల్లవరం రైతులు

ఇథనాల్ పరిశ్రమతో రైతులకు మేలు

మేదరమెట్ల, జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఇథనాల్ పరిశ్రమను వినియోగించుకుని మొక్కజొన్న రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఆత్మ అధికారి కోట రామిరెడ్డి అన్నారు. ఆత్మ ప్రకాశం వారి ఆధ్వర్యంలో చినమల్లవరానికి చెందిన రైతులు తమ్మవరం వద్ద ఏర్పాటు చేసిన ఇథనాల్ పరిశ్రమ ను గురువారం పరిశీలించారు. విజ్ఞాన యాత్రలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

సహకార లావాదేవీలపై అధికారుల విచారణ

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి సహకార బ్యాంకులో జరిగిన లావాదేవీలపై ఉన్నతాధికారులు గురువారం విచారణ చేపట్టారు. 'ఈనాడు'లో 'అదుపు తప్పిన పొదుపు' శీర్షిక కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. అద్దంకి సహకార బ్యాంక్ పరిధిలో మెప్మా ద్వారా రుణాలు పొందిన ఉన్నత స్వయం సహాయక సంఘాల చిరునామాలు కనిపించడం లేదని, దీనిపట్ల రూ.1.07 కోట్ల రుణాలు రికవరీ లేకుండాపోయినట్లు సహకార అధికారులు మెప్మా అధికారులకు లేఖ రాసినట్లు కథనంలో పేర్కొన్నారు. ఈ మేరకు 1999 నుంచి 2024 మధ్యకాలంలో సహకార బ్యాంక్ ద్వారా తీసుకున్న తొమ్మిది రకాల బ్యాంక్ రుణాలపై క్షేత్రస్థాయి విచారణ జరుపుతున్నట్లు సీనియర్ ఇన్‌స్పెక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు వెల్లడించారు. మెప్మా, వెలుగు, సీహెచ్‌సీ కేంద్రాలు, జగనన్న తోడు-సున్నావడ్డీ, జగనన్న పాలవెల్లువ తదితర రుణాలు పొందిన వారి దరఖాస్తుల్ని పరిశీలిస్తామన్నారు. నివేదికను విచారణాధికారిగా నియమితులైన గుంటూరు సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ వి.గౌరీశంకర్‌కు అందిస్తామన్నారు. తనతోపాటు సీనియర్ ఇన్‌స్పెక్టర్లు శ్రీదేవి, సుజాతను నియమించినట్లు చెప్పారు. ముగ్గురు కలిపి అద్దంకి శాఖలో 246 ఖాతాలను పరిశీలించనున్నట్లు చెప్పారు.

వివరాలు తెలుసుకుంటున్న సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, బ్రాంచి మేనేజరు సుబ్బయ్య

అందరి కృషితో బాల్య వివాహాలకు అడ్డుకట్ట

తాళ్లూరు, న్యూస్‌టుడే : బాల్య వివాహాలతో బాలల భవిష్యత్తు నాశనం అవుతుందని, అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిదని జిల్లా జువైనల్ లీగల్ అడ్వైజర్ కె.ధర్మప్రసాద్ పేర్కొన్నారు. దళిత బహుజన రిసోర్సు కేంద్రం జిల్లా సమన్వయకర్త దార కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తాళ్లూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం 'బాల్య వివాహ చట్టరీత్యా నేరం' అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నీతి ఆయోగ్ ప్రాజెక్టు ఆఫీసర్ పి.సిద్దిక్, వైద్యులు డాక్టర్ ప్రదీప్ మాట్లాడారు.

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు, సిబ్బంది, తదితరులు

భావి పౌరులకు ముళ్లబాట

తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం పంచాయతీ రెడ్డి సాగరులోని ప్రాథమిక పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

పాఠశాలకు వచ్చే మార్గం రాళ్లు, రప్పలతో నిండి ఉంది. దీంతో వారు ఆపసోపాలు పడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి పక్కా రహదారిని ఏర్పాటుచేసి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.
– తాళ్లూరు, న్యూస్‌టుడే

బస్ షెల్టరు ఏర్పాటుచేయరూ !

తాళ్లూరులో బస్టాండుగానీ, కనీసం బస్ షెల్టరు కూడా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం తాళ్లూరు, ముండ్లమూరు, మద్దిపాడు, అద్దంకి, ఒంగోలు, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాండు సెంటరులో రహదారి పక్కనే ఎదురుచూస్తున్నారు. అయితే అక్కడి కెనరా బ్యాంకుకు వచ్చిపోయే వారితో రద్దీగా ఉంటోంది. బస్ షెల్టరునైనా నిర్మింపజేయాలని పలు గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు. – **తాళ్లూరు, న్యూస్‌టుడే:**

ఎన్నడో స్వచ్ఛ సంబరం !

గ్రామాల్లో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఏ మార్పు కన్పించడం లేదు. మైలవరంలో మురుగు సమస్యపై ఎప్పటినుంచో మొత్తుకుంటున్నా పరిష్కారం కాలేదు. శింగరకొండపాలెం విద్యుత్తు ఉపకేంద్ర ప్రాంతమంతా పేడదిబ్బలతో అధ్వానంగా ఉంది. దీనిపై ఎంపీడీవో వరూధినిని వివరణ కోరగా అన్ని గ్రామాల్లో ఈ నెల 10 నాటికి స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలు జరిపిస్తామన్నారు. – **అద్దంకి, న్యూస్‌టుడే**

రైతు వేణుగోపాల్‌కు సంక్రాంతి పురస్కారం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఆధునిక సాగు విధానాలతో వ్యవసాయ రంగంలో రాణిస్తున్న నల్లబోతు వేణుగోపాల్ సంక్రాంతి పురస్కారానికి ఎంపికయ్యారు. విజ్ఞాన్ డీమ్డ్ యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గుంటూరు యూనివర్సిటీలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముండ్లమూరుకు చెందిన రైతు నల్లబోతు వేణగోపాల్‌ను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఛైర్మన్ లావు రత్తయ్య తదితరులు శాలువాతో సత్కరించి పురస్కారం అందజేశారు.



వేణుగోపాల్‌ను సత్కరించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, అధికారులు

ప్రదర్శనలో మాట్లాడుతున్న సీఐటీయూ నేత తంగిరాల

మదురోను నిర్బంధించడం దారుణం

అద్దంకి, న్యూస్‌టుడే :వెనెజువెలా అధ్యక్షులు మదురోను అమెరికా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ అద్దంకి పట్టణంలో గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. సీఐటీయూ నేత తంగిరాల వెంకటేశ్వర్లు నేతృత్వం వహించారు. అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ కావూరి రఘుచంద్, విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి తాళ్లూరి బాబూరావు, పురపాలక కార్మిక నాయకులు పెనుబాక ఆదాం, ఉసురుపాటి ఇస్రాయిల్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై ఏఐవైఎఫ్ పోరాటం

దర్శి, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా, గంజాయి, మద్యం వంటి వాటిపై పోరాడేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి 'హలో యువతా మేలుకో.. వ్యసనాల నుంచి కాపాడుకో' కార్యక్రమం రూపొందించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన గోడపత్రాలను గురువారం సీఐ రామారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు కరుణానిధి, నాయకులు ప్రభాకర్, కళ్యాణ్, స్టాలిన్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐ రామారావు

శ్రీలక్ష్మి మృతి బాధాకరం

రామ్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే : దక్షిణ అద్దంకికి చెందిన శ్రీలక్ష్మి అకాల మరణం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మధురానగర్ వద్ద శ్రీలక్ష్మి దశదిన ఖర్మకు ఆయన హాజరై చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అద్దంకి సాహితీ, సాంస్కృతిక సేవాసంస్థల ఆధ్వర్యంలో సంతాపసభ జరిగింది. మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, ధూళిపాళ్ల రామచంద్రప్రసాద్, జాగర్లమూడి యల్లమందరావు, నర్రా గోపాల్, సందిరెడ్డి శ్రీనివాసరావు, మన్నే రామారావు, అడుసుమల్లి కిషోర్‌బాబు, అనంత కోటేశ్వరరావు, ధూళిపాళ్ల వీరనారాయణ, డాక్టర్ యు.దేవపాలన, బాచిన శివధర పూర్ణచంద్రరావు, న్యాయవాది ఇంటూరి హనుమంతరావు, ముద్దన విష్ణుప్రసాద్, హరిబాబు తదితరులు ఉన్నారు.

శ్రీలక్ష్మి చిత్రపటం వద్ద కరణం బలరాం, తదితరుల నివాళి

పుట్టంరాజు దంపతుల్ని సత్కరిస్తున్న దృశ్యం

పుట్టంరాజుకు 'విశిష్ట' సత్కారం

అద్దంకి, న్యూస్‌టుడే : విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి నరసరావుపేట శృంగేరి శంకరమఠం వద్ద 'విశిష్ట వ్యక్తి' పురస్కారం అందించారు. గాయత్రీ పరివారక సత్సంగ్, సద్గురు కళాసమితి సంయక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో అద్దంకి పట్టణానికి చెందిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి ఈ పురస్కారంతో సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

దొనకొండ, న్యూస్‌టుడే:

?: దొనకొండలోని పొదిలి రోడ్డులోని కాలనీలో చెత్త పేరుకుపోయింది. దీంతో దుర్వాసన వ్యాపిస్తోంది. – **గురుమూర్తి, దొనకొండ**

✓: పంచాయతీ సిబ్బంది తక్కువగా ఉన్నారు. రెండు రోజుల్లో శుభ్రం చేయిస్తా.
–కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి

దారిచూపిన దేవత.. దూరమైన కలత

నారీలోకం

వారంతా పట్టుదలతో కష్టాలు దాటారు..కన్నీళ్లు దూరం చేసుకున్నారు. పథకాలను పొందుతూ..రాయితీలు సద్వినియోగం చేసుకుంటూ ముందడుగు వేశారు కురిచేడు ప్రాంత మహిళలు. ఇప్పటికే రూ.మూడు కోట్ల మేర రుణాలు తీసుకుని వ్యాపారాభివృద్ధి చేసుకున్నారు. త్వరలో మరో రూ.మూడు కోట్లు అందజేస్తామని స్త్రీనిధి మేనేజరు పవన్ కల్యాణ్ చెబుతున్నారు. వారి ఉపాధి మార్గం ఎందరికో స్ఫూర్తిదాయకం.

● చుక్కానిలా పొదుపు మహిళలు

-న్యూస్‌టుడే, తాళ్లూరు, కురిచేడు

కుట్టుతో ఆదాయం పెంపు

కురిచేడు పట్టణంలో పద్మాంబికా స్వయం సహాయక సంఘ సభ్యురాలు. స్త్రీనిధి ద్వారా రూ.లక్ష రుణం తీసుకుని దుస్తుల దుకాణాన్ని మరింత విస్తృతం చేశారు. డిజైనింగ్ జాకెట్లు, మ్యాచింగ్ సామగ్రి, తదితరాలు కొనుగోలు చేశారు. స్థానికంగా మంచి డిమాండ్ పెరగడంతో ఆదాయం వృద్ధి చెందింది. దీంతో కుటుంబ పోషణ సాఫీగా సాగుతోందని ఆమె చెబుతున్నారు.

కష్టాలన్నీ దూరమయ్యాయి

కురిచేడు మండలం ఎన్నెస్పీ అగ్రహారంలోని శ్రీలక్ష్మి కనకదుర్గ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉంటూ ఇటీవల స్త్రీనిధి ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నారు. గ్రామంలో కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకుని స్వయంగా నిర్వహిస్తుండటంతో నెలకు రూ.పదివేల వరకూ సమకూరుతోంది. సకాలంలో రుణ వాయిదాలు చెల్లిస్తున్నారు. తన కష్టాలు గట్టెక్కాయని ఆమె ఆనందం వ్యక్తం చేస్తున్నారు

షామియానాల ఏర్పాటుతో..

కురిచేడు మండలం ఎన్నెస్పీ అగ్రహారంలో గంగోత్రి స్వయం సహాయక సంఘ సభ్యురాలుగా ఉన్నారు. వ్యాపారాభివృద్ధి కోసం అత్యవసరంగా రుణం తీసుకున్నారు. షామియానాల దుకాణంలో అదనపు సామగ్రి కొనుగోలు చేశారు. గ్రామాల్లోనూ వేడుకల సంస్కృతి పెరగడంతో ఏడాది మొత్తం ఆదాయం లభిస్తోందని ఆమె చెబుతున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

దర్శి, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ తమ లక్ష్యమని డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. ఎస్పీ ఆదేశాలతో గురువారం దర్శి పట్టణ శివారులోని శివరాజ్ నగర్‌లో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఆయన ఆధ్వర్యంలో సీఐ రామారావు, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, 50 మంది సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని 67 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. యువత, చోదకులు, వ్యాపారులతో గంజాయిని పారదోలుదాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. లేకుంటే అనారోగ్య సమస్యలు వెంటాడుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు మురళి, కమలాకర్, శివ, త్యాగరాజు, బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి : ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు ప్రకాశంజిల్లా ప్రస్తుతం బాపట్ల జిల్లా, మార్టూరు గ్రామం, నాగరాజుపల్లి రోడ్డు, డోర్.నెం.5-69బి కాపురస్తులు 1)పచ్చ దిలీప్ కుమార్ మరియు 2)పచ్చ వెంకట నారాయణ గారి భార్య అరుణ కుమారి గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమగా, నాక్లయింట్లు 1వ వారు అయిన పచ్చ దిలీప్ కుమార్ ఈ దిగువ షెడ్యూలు దాఖలా 1వ అయిటం ఆస్తిని విక్రయ దస్తావేజు నెం.16034/2018 నరసరావుపేట(ఆర్.ఓ)ద్వారా తంగేడుమల్లి గ్రామం తాలూకు డి.నెం. 160లో య.0-65సెంట్లు భూమిని మరియు 2వ వారు అయిన పచ్చ వెంకట నారాయణ గారి భార్య అరుణ కుమారి గారు దిగువ షెడ్యూలు దాఖలా 2వ అయిటం ఆస్తిని విక్రయ దస్తావేజు నెం.16035/2018 నరసరావుపేట ఆర్.ఓ.ద్వారా తంగేడుమల్లి గ్రామం తాలూకు డి.నెం. 160లో య.0.73శెంట్లు భూమిని నా క్లయింట్లు ఇరువురు పై చెప్పబడిన డి.నెంబర్‌లోని జొన్నలగడ్డ సుధాకర్ గారి భార్య శ్రీదేవిగారి వద్ద నుండి కొనుగోలుచేసి సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు, ఇతర అగ్రిమెంట్లు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 15 రోజుల లోగా నాకు గాని, నాక్లయింట్లకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేయగలరు. గడువులోగా షెడ్యూలు దాఖలా ఆస్తులపై ఏవిధమైన క్లయిములు వగైరా రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు : అయిటం నెం.1: నరసరావుపేట రిజిష్ట్రేషన్ & సబ్.డి.లోని సంతమాగులూరు(మం), తంగేడుమల్లి శివారు, మిన్నేకల్లు గ్రామ పంచాయితీ ఏరియాలోని తంగేడుమల్లి గ్రామ డి.నెం. 160లో య.0.65 శెంట్ల భూమికి హద్దులు.**తూర్పు:**జొన్నలగడ్డ శ్రీదేవి భూమిహద్దు, **దక్షిణం:** గూడూరు సూర్యనారాయణ భూమిహద్దు, **పడమర:** పచ్చ అరుణకుమారి భూమిహద్దు,**ఉత్తరం:** బండివారి పాలెం పోవు రోడ్డు హద్దు.

అయిటం నెం.2 :డిటోగ్రామ డి.నెం.160లో య.0.73శెంట్ల భూమికి **హద్దులు.తూర్పు:**పచ్చ దిలీప్‌కుమార్ భూమిహద్దు,(65శెంట్ల భూమి హద్దు), **దక్షిణం:** గూడూరు సూర్యనారాయణ భూమిహద్దు, **పడమర:** కోట ప్రసాద్ భూమిహద్దు, **ఉత్తరం:** బండివారిపాలెం పోవు రోడ్డు హద్దు.

నందిగల ప్రసాద రెడ్డి, M.A., M.L., అడ్వకేట్, ఆఫీసు: గోకుల్ కోర్టు కాంప్లెక్స్, 1వ ఫ్లోరు, జిన్నాటవర్ సెంటర్, చందనబ్రదర్స్ ప్రక్కన, గుంటూరు సిటీ & జిల్లా

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, ఫుడ్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలం రంగాయపాలెంలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వ్యవసాయ, ఇంటి విద్యుత్తును నిలిపివేస్తున్నట్లు ఏఈ చంద్రకాంత్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యం

మద్దిపాడు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యమని జిల్లా న్యాయ అధికార రత్నసాగర్ తెలిపారు. గురువారం మద్దిపాడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షతన ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో కిశోర బాలికా వికాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

? కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో పైపు లైన్లు లీకేజీవల్ల తాగేందుకు మంచినీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
-సుశీల, గ్రామస్థురాలు

✓ జలజీవన్ మిషన్ రెండో విడత కింద పైపు లైను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ మంచి నీళ్లు అందిస్తాం. **-నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

? నాగులుప్పలపాడు మండలంలో నిడమానూరులో అంకమ్మ దేవాలయం సమీపంలో చెత్త వేస్తున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేయడం లేదు. దుర్వాసన రావడంతో పాటు పందులు స్వైర విహారం చేస్తున్నాయి.
-శరత్ చంద్ర, గ్రామస్థుడు

✓ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- రవికుమార్, ఎంపీడీవో**
–న్యూస్‌టుడే, కొత్తపట్నం, నాగులుప్పలపాడు

విద్యార్థినులకు విడతల వారీగా సైకిళ్లు

పాఠశాల ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: డీజేఆర్ ట్రస్టు ద్వారా త్వరలోనే విద్యార్థినులకు సైకిళ్లు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. ఒంగోలు మండలం ఉలిచి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ముఖ ద్వారం, శుద్ధ జలకేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పక్క గ్రామాల నుంచి ఉలిచి పాఠశాలకు వస్తున్న విద్యార్థినిలకు విడతల వారీగా సైకిళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధితోపాటు, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండువ మురళీకృష్ణ, ఎంపీడీవో రాజశేఖర్, మాజీ సర్పంచి చుంచు శేషయ్య తదితరులు పాల్గొన్నారు. ముఖద్వారం నిర్మాణానికి శేషయ్య రూ.3.60 లక్షలు, చల్లా సత్య సతీష్ శుద్ధ జల కేంద్రానికి రూ.80 వేలు ఆర్థికసాయం చేశారు.

సాగుకు సాయం.. సొంతూరికి ఊతం!

ప్రవాస భారతీయుడి సేవలు స్ఫూర్తిదాయకం

న్యూస్‌టుడే, చీమకుర్తి

జీవితంలో మనం ఎంత ఉన్నత స్థితికి ఎదిగినా.. కన్నతల్లిని, సొంత ఊరిని మరిచిపోకూడదంటారు. ఇతర దేశంలో బాగా స్థిరపడినా.. పుట్టి పెరిగిన ప్రాంతాన్ని ఆయన ఏ రోజూ మరిచిపోలేదు. తాను సంపాదించిన దానిలో కొంత మొత్తం తమ స్వగ్రామం అభివృద్ధికి ముఖ్యంగా రైతులకు సాగునీరు అందించేందుకు ఖర్చు చేస్తున్నారు. నేడు ప్రవాస భారతీయుల దినోత్సవం సందర్భంగా ఆయన చేస్తున్న కృషి ఎందరికో స్ఫూర్తిదాయకం.

కారుమంచి మేజర్ కాలువలో పూడికతీత

సొంత నిధులతో కాలువలకు మరమ్మతులు..

అందరికీ అన్నం పెట్టే అన్నదాతలకు ఆసరా అందించే దిశగా చీమకుర్తి మండలం కె.వి.పాలేనికి చెందిన ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకటశేషయ్య పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన ఆయన ప్రస్తుతం రైతన్నలకు భరోసా కల్పించే దిశగా మరికొన్ని పనులకు శ్రీకారం చుట్టారు. గతంలో ప్రభుత్వం నుంచి మంజూరైన నీరు-చెట్టు నిధులకు తోడు ఆయన సొంత నిధులు రూ. 25 లక్షల వరకు వెచ్చించి తమ గ్రామంలోని చెరువులో పూడిక తీయించారు. రెండు సంవత్సరాలుగా సాగర్ కాలువలకు మరమ్మతులు చేయిస్తూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు.

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి..

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి నేడు దుబాయ్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేతగా ఉన్న ఆయన తాను ఎంత ఎదిగినా.. మూలాలను మాత్రం మర్చిపోకుండా రైతులకు ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఒంగోలు బ్రాంచి కెనాల్‌లో కారుమంచి మేజర్ కాలువ ప్రారంభం ప్రాంతంలోని తలుపులు దెబ్బతిని పోవడంతో సుమారు రూ.3 లక్షలు వెచ్చించి వీటికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించారు. గత ఫిబ్రవరి నుంచి అక్టోబర్ వరకు కారుమంచి మేజర్‌తోపాటు, దీని పరిధిలోని పలు మైనర్ కాలువలను శుభ్రం చేయించారు. దీనివల్ల ఈ సంవత్సరం చివరి ఆయకట్టుకూ నీరు అందింది. ఈ కాలువ కట్టపై కుప్పలుగా పోసిన గ్రానైట్ వ్యర్థాలను తొలగింపజేయించారు. రామతీర్థం జలాశయం కట్టపై దశాబ్ద కాలంగా పెరిగిన పొదలను చెట్లను పొక్లెయిన్ సహాయంతో తీయించారు. ఆయా పనుల కోసం సొంత నిధులు రూ.20 లక్షలకు పైగానే వెచ్చించారు. సాగర్ మేజర్, మైనర్ కాలువల్లో తలుపులు, తూముల మరమ్మతుల కోసం మరో రూ.10 లక్షలు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జీవీఎల్ తనను కలిసిన జలవనరుల శాఖ అధికారులతో శేషయ్య చెప్పారు. మరో వైపు కోతకు గురైన కారు మంచి మేజర్ కాలువ కట్ట పునర్నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తున్నారు. ఎంతో మందికి తాను సహాయం చేసినా. . అన్నదాతలకు చేసిన మేలే అనుభూతి కలిగిస్తుందని చెబుతున్న తెలిపారు. రానున్న ఏప్రిల్‌లో సాగర్ కాలువలకు సొంతంగా మరమ్మతులు చేపట్టే దిశగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.

నల్లూరి వెంకట శేషయ్య

విద్యా సదస్సు జయప్రదానికి వినతి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాగులుప్పలపాడు మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10న మద్దిరాలపాడులో జరిగే విద్యా సదస్సును జయప్రదం చేయాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, మౌలాలిలు కోరారు. గురువారం మద్దిరాలపాడులో సదస్సు ఏర్పాట్లు పరిశీలించారు. ఏపీటీఎఫ్ నాయకులు బషీరున్నీసా, రామారావు, జేవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారం ఫ్లెక్సీలు పెడితే చర్యలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో ఇష్టానుసారం ఫ్లెక్సీలు వేస్తే కుదరదని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ప్రింటర్లను హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలో ప్రింటర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. నగరాన్ని విజువల్ క్లీన్ సిటీగా ఉంచడానికి సహకరించాలన్నారు. అద్దె షాపుల్లో నిర్వహించే వారు తప్పనిసరిగా రెంట్ అగ్రిమెంట్ కలిగి ఉండాలన్నారు. లేబర్ లైసెన్స్, కార్పొరేషన్ ఇచ్చే ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు కట్టడంపై కలెక్టర్ రాజాబాబు హెచ్చరికలు చేసినట్లు పేర్కొన్నారు. డివైడర్ల మధ్యలో, విగ్రహాల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడం నిషిద్ధమని స్పష్టం చేశారు. ఈ నెల 19 నుంచి ఫ్లెక్సీలు కట్టేవారు ముందుగా కార్పొరేషన్‌లో చలానా కట్టి అనుమతి తీసుకోవాలన్నారు. ప్రదర్శించిన ఫ్లెక్సీని మూడు రోజులకు మించి ఉంచకూడదని తెలిపారు. నాలుగోరోజు వాటిని తొలగించి ఫ్రేమ్‌లను స్వాధీనం చేసుకుంటామన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే దుకాణం సీజ్ చేస్తామని హెచ్చరించారు. గురువారం ఉదయం శానిటరీ సెక్రటరీలతో కార్యాలయం ఆరుబయట సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సంక్రాంతి కోసం నగరంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రహదారులు శుభ్రంగా ఉంచాలని, ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా జరగాలని ఆదేశించారు. ఈ కార్యాచరణ అమలు జరిగే వరకు ఎవరూ ముందస్తు అనుమతి లేకుండా సెలవులు పెట్టవద్దని తెలిపారు. సమావేశంలో సహాయ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఎంఈ ఏసయ్య, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛతలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. ఒంగోలు మండలం వలేటివారిపాలెం పంచాయతీ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. తడి, పొడి చెత్త సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్యం నిర్వహణ నిమిత్తం 'స్వచ్ఛ సంక్రాంతి' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. పాలనాపరమైన సమస్యలు ఏమైనా ఉంటే పాలకవర్గ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకుని, తద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు ఉన్నారు.

నగరాభివృద్ధికి సహకరించాలని వినతి

పురపాలకశాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్‌తో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట, మేయర్ సుజాత

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరాభివృద్ధికి సంబంధించిన వివిధ పనులపై గురువారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేయర్ గంగాడ సుజాత పురపాలకశాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్‌ను కలిశారు. అంతకు ముందు మేయర్, కార్పొరేటర్ శాండిల్య పురపాలకశాఖ మంత్రి పి.నారాయణను అమరావతిలో కలిసి వినతి పత్రం అందజేశారు. నగరపాలక సంస్థ నూతన భవన నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి ఎంపీ మాగుంట కొంత నిధులు, మినరల్ డెవలప్ మెంట్ ఫండ్ కొంత ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఐడీఎస్ఎంటీ ప్లాట్లలో ఇంకా మిగిలివున్న వాటికి వేలం నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని కోరగా వారంలో పాలనా పరమైన ఉత్తర్వులిస్తామని సీడీఎంఏ మేయర్‌కు తెలియజేశారు.

'ఓర్వలేకే వైకాపా చౌకబారు రాజకీయాలు'

పేర్నమిట్ట(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: వైకాపా నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మన్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్‌కుమార్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుకూరి బాబు విమర్శించారు. గురువారం పేర్నమిట్టలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాగులుప్పలపాడు మండలం మాచవరంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన కొద్దిపాటి ఆర్థిక వివాదాన్ని వైకాపా నాయకులు కావాలని డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వివాదాన్ని సాకుగా చూపి సోషల్ మీడియాలో వైకాపా నాయకులు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైకాపా చౌకబారు రాజకీయాలకు పూనుకుందన్నారు. కార్యక్రమంలో జనసేన నగర ప్రధాన కార్యదర్శి కందుకూరి వాసు, ఏఎంసీ డైరెక్టర్లు ధనుష్, కామేపల్లి శ్రీనివాసరావు, నాయకులు సుబ్రహ్మణ్యం, రాము, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

21న డైట్‌లో రంగోత్సవ్

మైనంపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: మైనంపాడులోని డైట్ కళాశాలలో ఈ నెల 21న రంగోత్సవ్ జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సామా సుబ్బారావు తెలిపారు. 2025-26కు సంబంధించి విద్యార్థులకు చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్, రంగోలి, జానపద నృత్యం, రోల్ ప్లే-వికసిత్ భారత్ అంశంపై పోటీలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన వారు జనవరి 23న రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు డైట్ అధ్యాపకులు 99632 44468, 94908 35684 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

13, 14న సంక్రాంతి సంబరాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో స్థానిక దక్షిణ బైపాస్‌లోని మినీ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. 13న ముగ్గులు, ఇతర పోటీలు; 14న తెల్లవారుజామున భోగి మంటలు, కోలాటం, పొంగళ్లతో పాటు, సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు, సింగర్ గీతా మాధురితో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంతపేటలోని సాంఘిక సంక్షేమ వసతిగృహంలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. . మత్తు పదార్థాల వినియోగాన్ని ఆదిలోనే ఆరికట్టడం ద్వారా భవిష్యత్తులో ఆర్థిక పరమైన ఇబ్బందులకు దూరంగా ఉండవచ్చని వివరించారు. వివేకానంద సూచించిన మంచి మాటలను ఆచరణలో పెట్టి, తద్వారా బలమైన దేశాన్ని రూపొందించుకోవాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాల కారణంగా జరిగే ప్రతికూల ఫలితాలను వివరించారు. సదస్సులో వసతిగృహ నిర్వాహకుడు అంకబాబు పాల్గొన్నారు.

వసతిగృహ నిర్మాణానికి మోక్షం!

సంతనూతలపాడులో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. ఏడాదిన్నర క్రితమే డీఎంఎఫ్ నుంచి రూ.2 కోట్ల నిధులు కేటాయించారు. టెండర్ల ప్రక్రియ ముగిసినా పనులు ప్రారంభించలేదు. పాత వసతిగృహాన్ని కూల్చివేసిన తర్వాత నిర్మాణ పనులను ప్రారంభించలేదు. ఎట్టకేలకు తాజాగా నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇంజినీర్ సహాయంతో కొలతలు తీశారు. **- న్యూస్‌టుడే, సంతనూతలపాడు**

శనగరైతుల భగీరథ ప్రయత్నం

ఒక వైపు ప్రతికూల పరిస్థితులు, మరో వైపు దిగజారిన ధరలు.. శనగ రైతులను వెంటాడుతున్నాయి. ఈ ఏడాది పంట సాగుకు ముందు అధిక వర్షపాతం నమోదైనప్పటికీ పంట సాగు చేసిన తరువాత వర్షాలు పడలేదు. దీంతో ఎండు తెగులు వచ్చి పంట నిలువునా ఎండిపోతుంది. కనీసం పెట్టిన పెట్టుబడులు దక్కించుకొనేందుకు శనగ రైతులు భగీరథయత్నం చేస్తున్నారు. ఎకరాకు రూ.6 వేలు చెల్లించి ఇంజిన్ల సాయంతో పంటను తడుపుతున్నారు. **-న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు**

ముగ్గుల పోటీలకు ముస్తాబు

ఒంగోలులోని జిల్లా పోలీసు కవాతు మైదానం జిల్లా స్థాయి ముగ్గుల పోటీలకు ముస్తాబైంది. ప్రకాశం, మార్కాపురం జిల్లాల స్థాయిలో పోలీసు కుటుంబాలకు చెందిన మహిళల కోసం ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. మైదానం సాంతం రంగురంగుల జెండాల ఏర్పాటుతో జిల్లా పోలీసు కార్యాలయానికి కాసింత ముందుగానే సంక్రాంతి శోభ వచ్చింది. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ముగ్గుల పోటీలను ప్రారంభించనున్నారు. **-న్యూస్‌టుడే, ఒంగోలు**

విభాగినిపై బోరు.. పచ్చదనం జోరు!

నగర సుందరీకరణ పనుల్లో భాగంగా బుల్లెట్ షోరూమ్ సమీపం నుంచి వెంగముక్కపాలెం కూడలి దాకా ఇటీవల నూతనంగా డివైడర్ నిర్మించారు. దాన్ని ఎర్రమట్టితో నింపి రెండ్రోజుల క్రితం మొక్కలు నాటారు. ఇప్పటికే నగరంలోని డివైడర్లలో ఉన్న మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. తాజాగా పాత బైపాస్‌లో మాత్రం ఏకంగా డివైడర్‌పైనే బోర్లు వేస్తున్నారు. తద్వారా నీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఒంగోలు**

రంగవల్లులు.. హరివిల్లులు

నగరంలోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకొన్నారు. కళాశాల డైరెక్టర్ వై.సత్యన్నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. అనంతరం డైరెక్టర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. **-న్యూస్‌టుడే, ఒంగోలు నగరం**

మైనంపాడులో క్రికెట్ పోటీలు ప్రారంభం

మైనంపాడు(సంతనూతలపాడు): మైనంపాడులోని డైట్ కళాశాల ఆవరణలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ నెల 18న ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మైనంపాడు తెలుగు యువత ఆధ్వర్యంలో ఈ పోటీలను డైట్ ప్రిన్సిపల్ సామా సుబ్బారావు, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో సురేష్‌బాబు, ఎస్సై అజయ్‌బాబు, తెదేపా మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబులు ప్రారంభించారు. 18న విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బోరు నీటిని తాగొద్దు

చీమకుర్తి: గ్రామాల్లోని ప్రజలు బోరు నీటిని తాగకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని మాత్రమే వినియోగించాలని ఎంపీడీవో కె.రాఘవేంద్ర సూచించారు. మండలంలోని గాడిపర్తివారిపాలెంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛ సంక్రాంతి, జలమాసం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గాడిపర్తివారిపాలెంలోని బోర్ల నీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా ఉన్నందున పంచాయతీ ద్వారా సరఫరా చేస్తున్న కొళాయి నీటిని మాత్రమే తాగాలన్నారు. గ్రామంలో ఉన్న శుద్ధ జల కేంద్రాల వారు నీటి నాణ్యత పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శాంతి ప్రియ, సర్పంచి సీహెచ్.అయ్యవారయ్య, కార్యదర్శి ఎం.శ్యామ్ కుమార్, ఉపసర్పంచి యోగిరెడ్డి, గమిని ప్రసాద్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆటో చోదకుడి నిజాయతీ

గౌస్‌బాషా చేతులమీదుగా మహిళకు ఆభరణాలు అప్పగిస్తున్న సీఐ నాగరాజు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆటోలో ప్రయాణిస్తూ ఒక మహిళ మరిచిపోయిన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగును పోలీసులకు అప్పగించి నిజాయతీని చాటుకున్నారో ఆటోడ్రైవర్. ఈ సంఘటన ఒంగోలులో గురువారం జరిగింది. స్థానిక గోపాల్‌నగర్‌కు చెందిన దివ్య గురువారం తమ నివాసప్రాంతంలో ఆటోఎక్కి ఆర్టీసీ బస్టాండు వద్ద దిగారు. ఆ క్రమంలో తన బ్యాగ్‌ను ఆటోలోనే మరిచిపోయారు. కొద్దిసేపటికి ఈ విషయాన్ని గుర్తించి ఫోన్ ద్వారా పోలీస్ కమాండ్ కంట్రోల్‌కు సమాచారం ఇచ్చారు. ఒకటో పట్టణ పోలీసులు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అదే సమయంలో గౌస్‌బాషా అనే ఆటోడ్రైవర్ ఒకటో పట్టణ స్టేషన్‌కు వెళ్లారు. తన ఆటోలో ప్రయాణికులు బ్యాగ్ మరిచిపోయారని చెప్పి పోలీసులకు అప్పగించారు. దానిలో ఆరు సవర్ల బంగారు ఆభరణాలు, రూ.20 వేల నగదు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ బ్యాగ్ దివ్యదిగా గుర్తించి ఆమెను స్టేషన్‌కు పిలిపించిన ఒకటో పట్టణ సీఐ వై.నాగరాజు దాన్ని ఆటోడ్రైవర్ చేతులమీదుగా ఆమెకు అప్పగించారు. ఆటోడ్రైవర్ నిజాయతీని పోలీసులు, బాధితురాలు అభినందించారు.

తిరుప్పావై ప్రవచనాలు

సంతపేట సాయిబాబా మందిరంలో భక్తులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: భగవంతుని పాదాలకు శరణాగతి సమర్పించి మంగళ నీరాజనాలు అర్పించడమే భక్తుల నిజమైన ప్రేమకు నిదర్శనమని తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గాంధీ రోడ్డులోని గీతా మందిరం, సంతపేట సాయిబాబా మందిరంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో తిరుప్పావై ప్రవచనాల్లో భాగంగా మహిళలు జ్యోతులతో స్వామివారికి స్వాగతం పలికారు. పాశురాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గీతా మందిర మహిళా భక్త బృందం రాధాకృష్ణుడు, గోదాదేవి వేషధారణలతో ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుడి విగ్రహం ముందు పూలతో చిట్టి పాదాలను ఏర్పాటు చేసి వాటి చుట్టూ జ్యోతులు వెలిగించి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా ఆరాధనోత్సవాలు..

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీ కంచి పరమాచార్య ధార్మిక సేవా సమితి సత్సంగ మందిరంలో కంచి కామకోటి 68వ పీఠాధిపతి జగద్గురువు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి ఆరాధన ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహావచనతో, ప్రారంభమై మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోపూజ, ఇతర విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు సాయిచంద్, చిన్న మధుసూదన్‌రావు, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆకాంక్షలకు అనుగుణంగానే పాసుపుస్తకాలు

రైతుకు పాసు పుస్తకం అందజేస్తున్న జయంత్‌బాబు, చిత్రంలో తహసీల్దార్ ఆదిలక్ష్మి తదితరులు

మద్దిపాడు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ విధానాలతో రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని ఏపీ పొగాకు పెంపకందారుల సమాఖ్య ఛైర్మన్ మండవ జయంత్‌బాబు విమర్శించారు. మండలంలోని నందిపాడులో గురువారం తహసీల్దార్ ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన పాసు పుస్తకాల పంపిణీలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ ఉప్పుగుండూరి నాగేశ్వరావు, సొసైటీ సభ్యుడు తుమ్మల వీరాంజనేయులు పాల్గొన్నారు.

☛ **ఎనికపాడు(సంతనూతలపాడు):** రాజముద్రతో రైతులకు అందజేస్తున్న పట్టాదారు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎనికపాడులో ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో 425 పుస్తకాలకు 180 పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు సాంబశివరావు, గోపి, రామారావు పాల్గొన్నారు.

జూద శిబిరంపై పోలీసుల దాడి

ఒంగోలు నేరంవిభాగం: ఒంగోలు పాత గుంటూరు రోడ్డులో నిర్వహిస్తున్న జూద శిబిరంపై తాలూకా పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. స్థానికంగా జూదం ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.22,400 స్వాధీనం చేసుకున్నారు.

ఫిబ్రవరిలో క్విస్ ఫెస్ట్

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యార్థులు, కళాశాల ప్రతినిధులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏటా నిర్వహించే ఫెస్ట్‌ను ఈ సారి ఫిబ్రవరిలో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను గురువారం విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కళాశాల ఛైర్మన్ ఎన్.కళ్యాణచక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రిదేవి మాట్లాడుతూ.. ఈ ఏడాది ఫెస్ట్ నాలుగురోజులు పాటు జరుగుతుందన్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ అండ్ ఫార్మసీ థీమ్‌తో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా విద్యార్థులు పాల్గొంటారన్నారు. కల్చరల్, టెక్నికల్ ఎక్స్‌పో, పేపర్ ప్రజంటేషన్, స్పోర్ట్స్ పోటీలు జరుగుతాయన్నారు. విజేతలందరికీ కలిపి రూ.10 లక్షలు విలువగల బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఫెస్ట్ కన్వీనర్ సమీర్‌కుమార్, కో కన్వీనర్లు అరుణ్‌నంబీ, లక్ష్మీవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరి

మైనంపాడు (సంతనూతలపాడు): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంపీడీవో సురేష్ బాబు, ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు సూచించారు. గురువారం మైనంపాడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పాఠశాలలోనే భోజనం చేసేలా చూడాలని తెలిపారు. 37 మంది పదో తరగతి చదువుతుండగా వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతుల్లో ఆకలి చదువులు!

న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు

ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తుంది. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం వేళ అల్పాహారం అందించకపోవడంతో నీరసించి చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్నారు.

మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్‌లో పదోతరగతి విద్యార్థులు

సాయంత్రం 5.15 గంటల వరకు తరగతులు..

సంతనూతలపాడు నియోజకవర్గంలోని సంతనూలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లో 41 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో ఈ ఏడాది 1609 మంది పదో తరగతి చదువుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఫలితాలను సాధించాలనే లక్ష్యంతో డిసెంబరు 6 నుంచి మార్చి 15 వరకు వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటలకు పాఠశాలలకు వస్తున్నారు. సాయంత్రం 5.15 గంటల వరకు తరగతులు కొనసాగుతున్నాయి.

గతంలో జడ్పీ నుంచి నిధులు..

గతంలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదో తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్తు నుంచి నిధులు కేటాయించేవారు. స్టడీ మెటీరియల్ కూడా అందించేవారు. ఉదయం ఇంటి వద్ద ఆహారం తిని వచ్చేవారికి మధ్యాహ్నం భోజనం తప్ప, ఇతర ఆహారం అందడం లేదు. దీంతో ఖాళీ కడుపుతోనే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. పలు పాఠశాలల్లో దూర ప్రాంతాలు, వసతి గృహాలు నుంచి వచ్చే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ప్రత్యేక తరగతులు ముగించుకుని ఇంటికి వెళ్లే సరికి చీకటి పడిపోవడంతో విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్నీ కావు. ఆకలి వేయడంతో ఏకాగ్రత కోల్పోయి చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్నామని బాలబాలికలు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి సాయంత్రం వేళ అల్పాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ద్విచక్ర వాహనదారుడికి శిరస్త్రాణం ధరిస్తున్న ఎస్సై రజియా సుల్తానా

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడులో గురువారం ఎస్సై రజియా సుల్తానా ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం సురక్షితం కాదని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సరైన ధ్రువపత్రాలతో వాహనాలు నడపాలని హెచ్చరించారు. సిబ్బంది పరమేశ్వరి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈఎస్ఎల్ విజేతలు

సీనియర్స్ విభాగం.. జూనియర్స్ విభాగం..

రావూస్, ప్రకాశం పాలిటెక్నిక్

ధనిక్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' (ఈఎస్ఎల్- 2025) క్రికెట్ టోర్నీ గురువారం కోలాహలంగా ముగిసింది. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలోని గ్రౌండ్-1, గ్రౌండ్-2లో కొన్ని రోజులుగా జరుగుతున్న మెగా టోర్నీలో.. సీనియర్స్ విభాగంలో రావూస్ డిగ్రీ, పీజీ కళాశాల (నెల్లూరు), జూనియర్స్ విభాగంలో ప్రకాశం పాలిటెక్నిక్ కళాశాల (కందుకూరు) జట్లు విజేతలుగా నిలిచాయి. కలెక్టర్ హిమాన్షు శుక్లా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.పాండురంగారావు, రావూస్ విద్యా సంస్థల ఛైర్మన్ కోటేశ్వరరావు, డైరెక్టర్ శివ సంకేత్, జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ధనిక్ భారత్ ప్రతినిధి రమేశ్, 'ఈనాడు' నెల్లూరు యూనిట్ ఇన్‌ఛార్జి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

మత్స్య సంపద యోజనకు 560 మంది ఎంపిక

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వివిధ పథకాలను అమలు చేసేందుకు 560 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పథకాన్ని అమలు చేసి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. మత్స్యశాఖ అధికారిణి కె.శాంతి, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి.. ప్రవాసుల పల్లకి

ఏ దేశంలో ఎందరంటే... (సుమారుగా)
గల్ఫ్ : 27,189
అమెరికా : 8,138
బ్రిటన్ : 2,987
ఆస్ట్రేలియా : 1,789
సింగపూర్ : 1,258
జర్మనీ : 658
కెనడా : 499
మారిషస్ : 358
ఫ్రాన్స్ : 377
న్యూజిలాండ్ : 201
దక్షిణాఫ్రికా : 78

ఎక్కడో మారుమూల పల్లెల్లో పుట్టి.. చదువు, ఉపాధి, ఉద్యోగాల వేటలో ఖండాంతరాలు దాటి వెళ్లిన ప్రవాసాంధ్రులు... ఏళ్లు గడిచినా మూలాలు మరువక.. పుట్టిన ఊరికి, అక్కడి యువతకు తమవంతు తోడ్పాటు అందిస్తున్నారు. సొంత లాభం కొంత మానుకుని.. కష్టార్జితంలో ఎంతో కొంత తమ ప్రాంత అభివృద్ధికి వెచ్చిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు వారు చేస్తున్న సాయం వెలకట్టలేనిది. చేయూతనివ్వడమే కాదు.. అవసరాలపై ఆరా తీస్తూ.. సాయం కొనసాగిస్తున్నారు. నేడు ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, వింజమూరు, కొండాపురం, వెంకటాచలం, నెల్లూరు (జడ్పీ)

బడికి.. ఊరికి..

వెంకటాచలం మండలం నిడిగుంటపాళేనికి చెందిన ననమాల ప్రేమసాగర్‌రెడ్డి నాలుగు దశాబ్దాల కిందట అమెరికాకు వెళ్లారు. అక్కడ వైద్యుడిగా స్థిరపడ్డారు. ఓనమాలు దిద్దిన పాఠశాల అభివృద్ధికి రూ. కోట్లు వెచ్చించడంతో పాటు గ్రామాభివృద్ధికి 20 ఏళ్లుగా సహకారం అందిస్తున్నారు. రూ. 3 కోట్లతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు, పక్కా గృహాలు నిర్మించుకున్న వారికి ఆర్థిక చేయూత అందించారు. విద్యార్థినులకు వసతిగృహం, పాఠశాలలో అదనపు గదులు, బెంచీలు, విద్యా సామగ్రి అందించారు. ప్రాంగణాన్ని చదును చేయడంతో పాటు, ప్రధాన రోడ్డు నుంచి పాఠశాలకు ప్రత్యేకంగా సీసీరోడ్డు వేయించారు. ఇటీవల సుమారు రూ. 1.5 కోట్లతో స్థలాన్ని కొనుగోలు చేసి.. మరో రూ. కోటితో ఆధునిక వసతులతో భవనం, వసతిగృహం నిర్మించారు. గ్రామస్థులకు రెండు దశాబ్దాలుగా ఉచితంగా శుద్ధ జలం అందిస్తున్నారు.

వన్ ఇండియా- వన్ విలేజ్ పేరుతో...

వింజమూరులోని కొత్తూరుకు చెందిన తిప్పిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి లండన్‌లో 44 ఏళ్లుగా ఈఎన్‌టీ కాస్మోటిక్ సర్జన్‌గా ఉన్నారు. ఈయన తమ్ముడు నారపరెడ్డి కుమారులు భరత్, శరత్ అమెరికాలోని కాలిఫోర్నియాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. అక్కడ ఉన్నా.. జన్మభూమిపై మమకారంతో వన్ ఇండియా- వన్ విలేజ్ పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి.. గ్రామాభివృద్ధికి తమవంతు తోడ్పాటు అందిస్తున్నారు. జడ్పీ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 16 ఏళ్లుగా సాయంత్రం వేళ నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం అందిస్తున్నారు. తాగునీటి కుళాయిలు పెట్టించారు. రూ. పది లక్షలతో డైనింగ్ హాల్, మీటింగ్ హాల్, ఉపాధ్యాయులకు మరో హాల్, కొత్తూరులో రూ. 40 లక్షలతో చిన్నపిల్లల పార్కు ఏర్పాటు చేస్తున్నారు.

వైద్య చికిత్సలకు తోడ్పాటు

కొండాపురం మండలం సత్యవోలు అగ్రహారానికి చెందిన ప్రవాస భారతీయుడు గద్దే రామకృష్ణ విద్యకు పెద్దపీట వేస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్య ఉపకరణాలు, పాఠశాలలకు పరికరాలు అందిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల వేళ.. బాధితులకు అండగా నిలుస్తున్నారు. అనారోగ్య పీడితుల వైద్య చికిత్సలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఈయన... ఎస్ఆర్‌కే ఫౌండేషన్ ఏర్పాటు చేసి.. ఇప్పటి వరకు రూ. పది లక్షల విలువైన సేవలు అందించారు. గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో తాగునీటి సమస్యలు తీర్చుతున్నారు.

'సాఫ్ట్'గా సేవలు

నెల్లూరు నగరంలోని చిన్నపిల్లల పార్కు ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. గౌతమ్ సాయి డెన్మార్క్‌లో పలు రాష్ట్రాలను టీసీఎస్ కంపెనీ ప్రతినిధిగా పనిచేస్తున్నారు. జన్మభూమిలో సేవల కోసం ఏటా ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తున్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్, బీటెక్ చదువుతున్న పేద విద్యార్థులను ఎంపిక చేసుకొని వారికి ఫీజులు చెల్లిస్తున్నారు. రాజధాని అమరావతి నిర్మాణంలో తనవంతు ఆర్థిక సాయం చేశారు. ఇంజినీరింగ్ చదివే రోజుల్లో స్నేహితులతో కలిసి హెల్పింగ్ హ్యాండ్స్ అనే చిన్న సంస్థను ప్రారంభించి చెన్నైలో వచ్చిన వరదలు, కరోనా సమయంలో సేవలు అందించారు. సేవలకు ఇప్పటి వరకు రూ.25 లక్షలకు పైగా సొంత నిధులు ఖర్చు చేశారు.

వినయ్.. విజయాక్షరం

టేబుల్ టెన్నిస్.. జిల్లాలో అంతగా ప్రాచుర్యంలో లేని క్రీడ. అయితేనేం.. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి బి.వినయ్ ఇందులో చక్కటి ప్రతిభ కనబరుస్తున్నాడు. ఉదయగిరి మండలం గుడినరవకు చెందిన ఈ యువకుడు.. ఈసీఈ విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇటు చదువు, అటు క్రీడల్లో ముందుండే వినయ్.. డిసెంబరు 21, 22 తేదీల్లో గూడూరులో నిర్వహించిన ఐపీజీఎస్ఎం క్రీడల్లో మొదటి స్థానంలో నిలిచి.. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇప్పటి వరకు మూడు సార్లు ఐపీజీఎస్ఎం జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని.. రెండుసార్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాడు. రెండు సార్లు రాష్ట్ర పోటీలకు ఎంపికై సెమీ ఫైనల్స్ వరకు వచ్చాడు. ఇప్పుడు మరోసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. టేబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయి క్రీడాకారుడిగా రాణించడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

– న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఇరిగేషన్‌లో.. పరేషాన్!

పనుల్లో వాటాలు.. ఒకరిపై ఒకరు ఫిర్యాదులతో అప్రతిష్ఠ

విచారణ చేస్తున్న జాయింట్ డైరెక్టర్ శైలజా

ఈనాడు, నెల్లూరు: పద్మావతి సెంటర్, న్యూస్‌టుడే: వ్యవసాయాధారిత జిల్లాలో సాగునీటి వనరులశాఖ అభాసుపాలవుతోంది. చివరి ఆయకట్టు వరకు రైతులకు నీరందించాల్సిన బాధ్యతను విస్మరించి.. దోపిడీనే ధ్యేయంగా వ్యవహరిస్తుండటం వివాదాస్పదమవుతోంది. వైకాపా ప్రభుత్వంలో ఎఫ్‌డీఆర్, ఓఅండ్ఎం పనుల పేరుతో అడ్డంగా దోచేసిన కొందరు అధికారులు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే పంథాలో సాగుతుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రతి పనికి వసూళ్లకు పాల్పడుతుండటం విస్మయపరుస్తోంది. తాజాగా ఓ అధికారిపై వచ్చిన ఆరోపణలపై జేడీ స్థాయి అధికారి విచారణకు రాగా.. టెండర్ల వ్యవహారంలోనూ ఆరోపణలు వినిపించడం శాఖ తీరుకు అద్దం పడుతోంది.

ఎఫ్‌డీఆర్ పనుల్లోనూ..

గత ప్రభుత్వంలో ఎఫ్‌డీఆర్ పనుల్లో జరిగిన అవినీతికి భయపడిన కలెక్టర్లు.. నాలుగేళ్లగా నిధులు ఇవ్వడమే మానేశారు. దాంతో సాగునీటి వనరులు ధ్వంసమయ్యాయి. మొంథా తుపాను ప్రభావంతో మరింత నష్టం జరగడంతో.. ప్రస్తుత కలెక్టర్ రూ. 93 కోట్ల విడుదల చేశారు. అంతే.. కరకట్టల పనులకు సింగిల్ టెండర్లు వచ్చేలా చక్రం తిప్పడంతో పాటు.. టెండరు వేసే వారిని అక్కడ పనులు చేయలేరంటూ బెదిరించారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్నిచోట్ల వేసినా.. వాటిని తెరవకుండా అలాగే ఉంచడం చర్చనీయాంశమైంది.

చేయి తడపాల్సిందే..

ఓ ఉద్యోగి.. కాంట్రాక్టర్ల నుంచి ఫోన్‌పే ద్వారా పెద్దమొత్తంలో నగదు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వాటికి సంబంధించిన ఆధారాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. చివరకు సీఎంవోకూ ఫిర్యాదులు వెళ్లాయి. కాకుంటే.. ఇదంతా ఒక్క అధికారికి సంబంధించిన వ్యవహారంలా కనిపించడం లేదు. కొందరు అధికారులు దోచుకోవడమే విధిగా విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. కోట్ల విలువైన పనులపై పెత్తనం, కమీషన్ల కోసం ఏకంగా డివిజన్ల పరిధినే మారుస్తున్న ఉదంతాలు సర్వసాధారణమయ్యాయి.

అంతా మంచేనట

ఓ అధికారిపై వచ్చిన ఆరోపణలపై గురువారం జేడీ కె.శైలజా నెల్లూరులోని కార్యాలయంలో విచారణ జరిపారు. ఆయనతో పని చేసిన వారిని ప్రశ్నించారు. అబ్బే.. అలాంటిది ఏమీలేదని చెప్పినట్లు సమాచారం. ఫోన్‌పేలో నగదు చెల్లింపులకు సంబంధించి కొందరు కాంట్రాక్టర్లతోమాట్లాడగా.. వారు అసలు ఆ అధికారే తమకు తెలియదని చెప్పినట్లు తెలిసింది. మరికొందరిని విచారించాల్సి ఉండగా.. పూర్తయిన తర్వాత సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు.

ఉన్నతి.. ప్రగతికి పెన్నిధి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘాల్లోని ఎస్సీ మహిళల ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎస్సీ కార్పొరేషన్, డీఆర్‌డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధికి ఉన్నతి, పీఎం అజయ్ పథకాల ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తోంది.

56 రకాల ఉపాధి యూనిట్లు

జిల్లాలోని 37 మండలాల్లో ఎస్సీ జనాభాకు అనుగుణంగా లబ్ధిదారుల సంఖ్యను ఖరారు చేశారు. ఉన్నతి పథకం కింద 2,134 యూనిట్లకు రూ. 29.21 కోట్లు, పీఎం అజయ్ కింద 104 యూనిట్లకు రూ. 1.82 కోట్లు విడుదల చేశారు. 'ఉన్నతి' ద్వారా 56 ఉపాధి యూనిట్లను గుర్తించగా- ఇందులో కిరాణ, దుస్తుల దుకాణాలు, మొబైల్ షాపు, టిఫిన్ సెంటర్, పుట్‌వేర్ వ్యాపారం, ఆర్గానిక్ ఉత్పత్తులు, బిస్కెట్ల తయారీ వంటివి ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

మాదరాజుగూడూరులో లబ్ధిదారు	ఉన్నతి పథకం	పీఎం అజయ్
యూనిట్ల లక్ష్యం	2,134	104
నిధుల మంజూరు (రూ. కోట్లలో)	29.1	1.82
సాధించిన ప్రగతి	820	104
ఇచ్చిన రుణాలు (రూ. కోట్లలో)	5.3	1.82

అమలు ఇలా..

యూనిట్ విలువ రూ. లక్ష నుంచి రూ. 3 లక్షల వరకు ఉండాలి. రూ. 50వేలు రాయితీ కల్పిస్తారు. యూనిట్ విలువలో పది శాతం లబ్ధిదారుడి వాటాగా నిర్ణయించారు. బీమాకు అవకాశం కల్పించారు. యూనిట్ విలువ ఆధారంగా 36 నుంచి 48 నెలల్లో రుణం చెల్లించవచ్చు. గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘాల్లోని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి సూచించారు.

ఒక గోరు.. రెండు హత్యలు

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం): మృతదేహం వద్ద దొరికిన వేలిగోరు ఆధారంగా ఈ నెలలో జరిగిన.. మూడేళ్ల కిందట జరిగిన హత్యల కేసుల్లోని నిందితుడిని పోలీసులు చాకచక్యంగా నిర్ధారించారు. ఆ వివరాలను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అజిత వేజెండ్ల వెల్లడించారు.

5వతేదీ వృద్ధురాలు...

కొడవలూరు మండలం కొత్త వంగల్లుకు చెందిన పేట కోటేశ్వరమ్మ(68) ఒంటరిగా నివాసం ఉంటుండగా- కుమారుడు శ్రీనివాసులు ఉద్యోగరీత్యా నగరంలో ఉంటున్నారు. ఈ నెల అయిదో తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని దుండగులు కోటేశ్వరమ్మను హత్య చేసి.. ఆమె మెడలోని బంగారు సరుడును దోచుకెళ్లారు. కొడవలూరు పోలీసులు హత్య కేసు నమోదు చేయగా.. సీఐ సురేంద్రబాబు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి.. దర్యాప్తు చేపట్టారు.

మరొకటి ఇలా..

ఇదే గ్రామంలో 2022, జూన్ 2న జరిగిన మరో హత్య వెలుగులోకి వచ్చింది. స్థానికంగా ఉండే గోలి సుశీలమ్మ మృతి చెందగా, ఘటనపై కుటుంబ సభ్యులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. దాంతో విషయం మరుగున పడింది. రంజిత్ కుమారే.. ఓ మహిళ(సుశీలమ్మ సమీప బంధువు)తో కలిసి హత్య చేసినట్లు తాజా విచారణలో వెల్లడి కావడంతో అందరూ విస్తుపోయారు.

దొరికాడు ఇలా..

హత్యా ప్రాంతంలో సీసీ కెమెరాలు లేవు. మృతదేహం మెడ వద్ద పొడవైన వేలిగోరు లభించింది. దాన్ని సేకరించిన పోలీసులు... కొత్తవంగల్లులో పొడవాటి గోర్లు ఎవరికి ఉంటాయో ఆరా తీశారు. స్థానికంగా ఉంటున్న రంజిత్‌ను గుర్తించి.. అనుమానంతో విచారించారు. అతడి ఎడమ చేతి బొటన వేలి గోరు పెద్దగా ఉండగా.. చిటికిన వేలి గోరు విరిగినట్లు గుర్తించారు. మృతదేహం వద్ద దొరికిన దానితో సరిపోల్చగా.. హత్య చేసింది అతడేనని నిర్ధారణ అయింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, జల్సాలతో అప్పులపాలై. . ఎలాగైనా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న అతడు.. కోటేశ్వరమ్మను రాయితో హత్య మార్చినట్లు తేల్చారు.

ఇక్కడ.. తహసీల్దారే మాస్టారు

దగదర్తి తహసీల్దారు కృష్ణ.. 'మాస్టారు'గా మారారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. గతంలో సూళ్లూరుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఈయన- తన బోధనా అనుభవాలను వీరికి అందిస్తున్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థులకు. పది రోజులుగా పాఠాలు బోధిస్తున్నారు. దాతల తోడ్పాటుతో సాయంత్రం వేళల్లో పౌష్టికాహారం సమకూర్చడంతో పాటు.. రోజువారీ పరీక్షలు నిర్వహించి.. సొంత డబ్బుతో బహుమతులు అందిస్తున్నారు. తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్నా.. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ద్వారా కలిగే సంతృప్తి ఎనలేనిదని చెబుతున్నారు. – న్యూస్‌టుడే, దగదర్తి

ఆహ్లాద వనం.. చిట్టడవే నయం

పొదలకూరు-నెల్లూరు ప్రధాన రహదారి సమీపంలోని శ్రీనివాసనగర్‌లో మూడు ఎకరాల్లో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన పార్కు దుస్థితి ఇది. ప్రజలకు ఆహ్లాదమేమోగానీ.. చిట్టడివిని తలపిస్తూ సమస్యలకు చిరునామాగా మారింది. అధికారులు, పాలకులు దృష్టి సారించాల్సి ఉంది. – న్యూస్‌టుడే, పొదలకూరు

చేపను చూపేలా.. చేటు తెలిపేలా!

ఏర్పాటు చేయనున్న సాంకేతిక పరికరం

తొలిదశలో 300 'ట్రాన్స్‌పాండర్ల' ఏర్పాటు

చిల్లకూరు, కావలి, న్యూస్‌టుడే: మత్స్యకారులు సముద్రంలో వేట సాగించే సమయంలో అనుకోని ప్రమాదం సంభవించినా.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఇబ్బందులు ఎదురైనా.. ఎవరూ అందుబాటులో ఉండరు. ఎన్నాళ్లుగానో ఉన్న ఈ విపత్కర పరిస్థితులకు చెక్ పెట్టడంతో పాటు మత్స్యకారులకు భరోసాలా ప్రతి పడవకు ట్రాన్స్‌పాండర్ పరికరాన్ని ఉచితంగా అమర్చాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. శాటిలైట్ సాయంతో పని చేసే ఈ పరికరం ద్వారా... పడవ ఎక్కడుంది? దాని స్థితిగతులేమిటన్నది ప్రభుత్వం, కోస్టుగార్డుతో పాటు కుటుంబ సభ్యులకు సులువుగా తెలుస్తుంది. మొదటి విడతగా సుమారు 300 పరికరాలు అమర్చేందుకు అధికారులు సమాయత్తమయ్యారు.

ఇదీ ప్రత్యేకత..

మానిటరింగ్, కంట్రోల్ సర్వైలెన్స్ సిస్టం ద్వారా పడవ ఎక్కడ ఉంది? ఎలా ప్రయాణిస్తోంది? అనేది నిరంతరం తెలుసుకోవచ్చు. ఏదైనా ప్రమాదం, అనుమానాస్పద పరిస్థితిని వెంటనే గుర్తించవచ్చు. సముద్రంలో పడవ తప్పిపోతే వెంటనే జీపీఎస్‌తో నిర్ధారించవచ్చు. పడవ నుంచి అధికారులకు సందేశాలు పంపడం.. తిరిగి సమాచారం ఇవ్వడం దీని ప్రత్యేకత. ఈ పరికరం సాయంతో సముద్రంలో మత్స్యసంపద ఎక్కడ లభిస్తుందో కూడా సులువుగా తెలుసుకోవచ్చు. తద్వారా ఇంధనం ఆదాకు వెసులుబాటు కలుగుతుంది.

> "దేశ సరిహద్దు దగ్గరకు పడవ వెళితే.. అప్రమత్తం చేస్తుంది. విదేశీ జలాల్లోకి వెళ్లకుండా నివారిస్తుంది. విపత్తులు వచ్చినా, పెద్ద గాలులు వీచినా.. అత్యవసర వాతావరణ హెచ్చరికల సమాచారాన్ని తెలుపుతుంది. మత్స్యకార నాభ్ మిత్ర యాప్‌ను చరవాణిలో ఇన్‌స్టాల్ చేసుకుని.. పరికరానికి వైఫై ద్వారా అనుసంధానం చేసుకున్నా ప్రయోజనకరమే"

ఇదీ సంగతి	తీర ప్రాంత మండలాలు: కావలి, ముత్తుకూరు, టీపీ గూడూరు, ఇందుకూరుపేట, విడవలూరు, అల్లూరు, బోగోలు, చిల్లకూరు, కోట	మత్స్యకారులు : 40 వేలు	వేట సాగించే జాలర్లు : 20,136	సముద్రంలోకి వెళ్లే పడవలు : 3,356

సెనగ.. సాగుకు దూరంగా!

న్యూస్‌టుడే, దుత్తలూరు: జిల్లాలో రైతులు సెనగ సాగు చేయాలంటేనే హడలిపోతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు.. గిట్టుబాటు ధరలు రాకపోవడం.. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోవడం.. ఇలా కారణాలు ఏవైనా సాగు విస్తీర్ణం సగానికి తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.

గోదాముల్లోనే నిల్వలు

దుత్తలూరు, వరికుంటపాడు, కొండాపురం, కలిగిరి, వింజమూరు, చేజర్ల, అనంతసాగరం, పొదలకూరు తదితర మండలాల్లో రైతులు విస్తారంగా సెనగ సాగు చేస్తారు. గతంలో ఏటా 40వేల ఎకరాలకు పైగానే సాగు జరగ్గా.. ఈ ఏడాది 12వేల ఎకరాలకు పడిపోయింది. ఎకరాకు రూ. 25వేల నుంచి రూ. 30వేల వరకు పెట్టుబడి ఖర్చులు అవుతుండగా- గత కొన్నేళ్లుగా సరైన ధరలు లేవు. ప్రభుత్వం క్వింటాకు రూ. 5,750 గిట్టుబాటు ధర ప్రకటించినా.. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కావడం లేదు. దాంతో కొందరు శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచుకుంటుండగా- మరికొందరు ఇళ్లలో ఉంచుకోలేక.. ధర తక్కువైనా దళారులు, ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం 70వేల మెట్రిక్ టన్నుల సెనగలు గోదాముల్లో మగ్గుతున్నట్లు అంచనా. క్వింటాకు రూ. 6వేలకుపైగా గిట్టుబాటు ధర కల్పించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

మానుకున్నా..

ఏటా 20 ఎకరాల్లో సెనగ సాగు చేసేవాణ్ని. వాతావరణ మార్పులు, తెగుళ్ల బెడద, గిట్టుబాటు ధర లేకపోవడం తదితరాలతో ఏటా నష్టాలు తప్పలేదు. దాంతో సెనగ పంటకు బదులు.. పొగాకు సాగు చేస్తున్నా.

– యనమల ప్రసాద్, రైతు

పొగ మంచు.. మించి తిరగొద్దు!

పొగమంచులో రహదారి పక్కన ప్రమాదకరంగా నిలిపిన వాహనాలు

ఈనాడు, నెల్లూరు: గతంలో ఎన్నడూ లేనంతగా జిల్లాలో కొన్నిరోజులుగా చలి తీవ్రత పెరిగింది. అర్ధరాత్రి దాటిన తర్వాత.. తెల్లవారుజామున రహదారులపై ఎవరూ కనిపించనంతగా పొగమంచు కమ్మేస్తోంది. మంచి నిద్ర సమయం కావడం.. రహదారులపై వచ్చి వెళ్లే వాహనాలు సరిగా కనిపించక పోవడం.. కొందరు వాహనదారులు ఇష్టానుసారం రోడ్డు పక్కన పార్కింగ్ చేయడం తదితరాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. 2024 డిసెంబరు, 2025 జనవరి నెలలో జిల్లాలో మొత్తం 124 రోడ్డు ప్రమాదాలు జరగ్గా.. 68 మంది మృత్యువాత పడ్డారు. మరో 120 మంది గాయపడ్డారు. 2025 డిసెంబరు(గత నెలలో) 67 ప్రమాదాలు జరగ్గా.. 33 మంది చనిపోయారు. 53 మంది క్షతగాత్రులయ్యారు. సంక్రాంతి పండగ సమీపిస్తోంది. దూర ప్రాంతాల నుంచి నెల్లూరు వచ్చే వారితో పాటు.. నెల్లూరు వెళ్లేవారూ తగు జాగ్రత్తలు పాటిస్తే.. క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు అవసరం!

- జిల్లాలో జాతీయ రహదారులు 16, 67లో దాదాపు 51కిపైగా ప్రమాదక ప్రాంతాలు ఉన్నాయి. మంచు కురిసే సమయాల్లో అత్యవసరం కాని ప్రయాణాలకు విరామం ప్రకటించడమే మేలు.
- రోడ్డు పక్కన వాహనాలు నిలపకపోవడం.. ఎన్‌హెచ్-16లోని పార్కింగ్ ప్రదేశాలను వినియోగించుకోవడం.. వాహనాల మధ్య కనీసం 20 మీటర్ల దూరం పాటించడం.. ముందు వెళుతున్న వాహనాన్ని అధిగమించే(ఓవర్‌టేక్) ప్రయత్నం చేయకపోవడం ఉత్తమం.

ప్రమాదాల తీరు

రహదారులు	2024 డిసెంబరు		2025 జనవరి		2025 డిసెంబరు	
	ప్రమాదాలు	మరణాలు	ప్రమాదాలు	మరణాలు	ప్రమాదాలు	మరణాలు
ఎన్‌హెచ్-16 (ఉలవపాడు-మనుబోలు)	11	7	17	9	19	8
ఎన్‌హెచ్-67 (మర్రిపాడు-నెల్లూరు)	10	2	8	8	11	9
ఇతర రహదారులు	24	15	54	27	37	16

(c) eenadu

EENADU SPORTS LEAGUE 2025

క్రమశిక్షణతో క్రీడాకారుల రాణింపు

బహుమతి ప్రదానోత్సవంలో కలెక్టర్ ● ముగిసిన 'ఈఎస్ఎల్-2025'

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడ విభాగం)

క్రీడాకారులకు గెలుపోటములు ముఖ్యం కాదని.. క్రమశిక్షణ అవసరమని కలెక్టరు హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో గురువారం ఈఎస్ఎల్-2025 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలంటే ఏడెనిమిది సంవత్సరాలు పడుతుందని, అనంతరం ప్రతిభతో రాణించవచ్చని తెలిపారు. ప్రణాళిక ప్రకారం క్రీడాకారులు శిక్షణ తీసుకోవాలని, ఏదైనా గాయాలైతే రెండేళ్ల పాటు క్రీడకు దూరంగా ఉండాల్సి వస్తుందన్నారు. క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు కొన్ని సంవత్సరాలుగా 'ఈనాడు' క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కేవలం క్రికెట్ కాకుండా ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రావూస్ విద్యాసంస్థల ఛైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పోటీల్లో గెలవడం కంటే.. పాల్గొనడమే పెద్ద విజయమన్నారు. 'ఈనాడు' ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభపరిణామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో ఉపయుక్తమని అన్నారు.

క్రీడాకారుల విజయోత్సవం

నారాయణ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ చింతారెడ్డిపాళెం, నెల్లూరు.

సీనియర్స్‌లో రావూస్ విజయకేతనం

సీనియర్స్ ఫైనల్స్‌లో నారాయణ ఇంజినీరింగ్ కళాశాల (నెల్లూరు), రావూస్ డిగ్రీ, పీజీ కళాశాల (నెల్లూరు) జట్లు తలపడ్డాయి. టాస్ గెలుచుకున్న నారాయణ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన రావూస్ కళాశాల జట్టు కేవలం 4.4 ఓవర్లలోనే ఒక్క వికెట్టు నష్టపోకుండా 76 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. బ్యాటర్ షేక్ కమల్ కేవలం 19 బంతుల్లో రెండు సిక్సులు, ఆరు ఫోర్లు కొట్టి 44 పరుగులు చేశారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

కమల్

జూనియర్స్ విజేత ప్రకాశం పాలిటెక్నిక్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

అభి

జూనియర్స్ ఫైనల్స్‌లో ప్రకాశం పాలిటెక్నిక్ కళాశాల (కందుకూరు), ఏపీ మోడల్ స్కూలు, కళాశాల (ఏఎస్ పేట) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన ఏపీ మోడల్ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం పాలిటెక్నిక్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 94 పరుగులు చేసింది. అభి రెండు ఓవర్లలో నాలుగు వికెట్లు తీసి కేవలం ఏడు పరుగులు ఇచ్చారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఏపీ మోడల్ కళాశాల జట్టు 9.3 ఓవర్లలో ఆలౌట్ అయి కేవలం 49 పరుగులే చేయగలిగింది. దీంతో ప్రకాశం పాలిటెక్నిక్ కళాశాల విజేతగా నిలిచింది.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
District Sponsor
RAO'S EDUCATIONAL INSTITUTIONS NELLORE
Organised by ఈనాడు స్పోర్ట్స్ క్లబ్

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 13,020
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,04,160
వెండి గ్రాము :	రూ. 247.80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	172
లేయర్	95
బ్రాయిలర్స్	298
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	328
లేయర్ మాంసం	162

లోకేశ్‌ను కలిసిన బీద రవిచంద్ర

లోకేశ్‌తో బీద రవిచంద్ర

నెల్లూరు (టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మంత్రి లోకేశ్‌ను కలిశారు. గురువారం ఉండవల్లిలో కలిసి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రాజకీయ అంశాలపై మాట్లాడుకున్నారు.

హెచ్చరిక నోటీసు

నా క్లయింటు అయిన శ్రీమతి అన్నంరెడ్డి సునీత భర్త వెంకురెడ్డి, త్యాగరాజనగర్, వేదాయపాళెం, నెల్లూరు సిటి గారి వివరముల మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సర్వ సంపూర్ణ హక్కుదారులై ఉన్నారు. తనను యజమానిగా డిక్లేర్ చేయమని, ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనపరచమని మరియు పర్మినెంటు ఇంజక్షన్ కోరుతూ 1. పేటేటి శ్రీనివాసరావు తండ్రి లేట్ వెంకట రమణయ్య 2. రావూరు పద్మనాభనాయుడు తండ్రి లేట్ రామనాథంనాయుడు మరియు 3. ఉప్పలపాటి నిరంజన్ తండ్రి రామసుబ్బానాయుడు అనువారలపై నెల్లూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో O.S.No. 1327/2025 అను డిక్లరేషన్ దావాను దాఖలు చేసి, సదరు దావాలో క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో ఆక్రమించిన 62-1/3 అంకణముల స్థలాన్ని పై తెలిపిన రెస్పాండెంట్లు / ప్రతివాదులు ఇతరులకు పరాధీనములు చేయకుండా ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుతూ I.A. No. 732/2025 అను పిటిషన్ దాఖలు చేయగా, సదరు కోర్టు వారు ఇంటిరిమ్ ఇంజక్షన్ ఉత్తర్వులు జారీచేసివున్నారు. పై విషయములను మభ్యపరిచి సదరు 1. పేటేటి శ్రీనివాసరావు 2. రావూరు పద్మనాభనాయుడు మరియు 3. ఉప్పలపాటి నిరంజన్ అనువారలు క్రింది షెడ్యూలు ఆస్తిని ఇతరులకు అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచున్నట్లు రూఢిగా తెలియచున్నది. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎవ్వరైనను కొనుగోలు చేసిన యెడల వారికి ఎలాంటి హక్కులు సంక్రమించవనియు వారి హక్కులు అన్నియు సదరు O.S.No. 1327/2025 తీర్పునకు లోబడి ఉండునని హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూలు

గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ఇలాకా, బుజబుజనెల్లూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన వెంకటాచలం మండలంలో చేరిన కాకుటూరు గ్రామ పంచాయతిలో చేరిన చెముడుగుంట మజరా కాకుటూరు గ్రామంలోని సర్వే నెం. 21/ఎ2రు య. 0.69ట్లు భూమిని కొలతలు వేయగా కొలతల ప్రకారం తేలిన య. 0.58ట్లు, సర్వే నెం. 68/2ఎ రు య0.22ట్లు వెరశి య0.85ట్లు ఇందుకు సరియగు 484 అంకణములు స్థలములో దక్షిణం వైపు 84 అంకణములున్నూ, సర్వే నెం. 68/2ఎ రులో 133.1 అంకణములున్నూ, సర్వే నెం. 21/ఎ రు భూమి లేఅవుట్ చేయబడిన ప్లాను దాఖలా ప్లాట్లులో నెం. 1194రు ప్లాటు విస్తీర్ణం 59 అంకణములున్నూ వెరశి ఏక ప్రదేశముగా గల 276.1 అంకణములు స్థలములో మాలో 4వ వారు కొనుగోలు చేసిన 25 అంకణములు స్థలం పోను మాకు హక్కు కలిగి మీకు విక్రయించినది 251.1 అంకణములు లేక 1679.607 చదరపు మీటర్ల స్థలమునకు హద్దులు. తూర్పు: 30 అడుగులు వెడల్పు గల లేఅవుట్ రోడ్డు, దక్షిణం: మాలో 4వ వారి స్థలం కొంత వరకు, బుడే సాహెబ్ కోనేరు కొంత వరకు. పడమర: జి.యన్.టి రోడ్డు, ఉత్తరం: శ్రీరెడ్డి గాయత్రి గారి స్థలం. ఈ హద్దులలోని 251.1 అంకణములు స్థలం, ఇందుకు సంబంధించిన యావత్తు ఈజ్‌మెంటు హక్కులతోటి.

కొండా రమేష్, B.Com., L.L.B., అడ్వకేట్,
D.No: 16-2-71, S2 Complex Road, పొగతోట, నెల్లూరు-1. సెల్: 70753 33000

ప్రయోగం.. వసతులు నామమాత్రం

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, పొదలకూరు, విడవలూరు, పొదలకూరు రూరల్

విద్యార్థుల భవిష్యత్తు లక్ష్య సాధనకు బాటలు పడేది.. ఇంటర్ విద్యలోనే.. అందుకే ఎక్కువ మార్కులు సాధించేందుకు శ్రమిస్తుంటారు.. నెలాఖరు నుంచి విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పలుచోట్ల వసతుల లేమి ఒక కారణమైతే.. అధ్యాపకుల కొరత వేధిస్తోంది. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ, కస్తూర్బా విద్యాలయాల్లో ప్రయోగశాలలే లేవు. థియరీలో మంచి మార్కులు తెచ్చుకున్నా ఇక్కడ వెనుకబడుతున్నారు.

తోటపల్లిగూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రయోగశాల

● ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్, ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు జనరల్ (ఎంపీసీ, బైపీసీ) విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఉన్నాయి. ఎక్కువ చోట్ల లేకపోవడంతో సాధన చేసేందుకు సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రతి సబ్జెక్టులో నూరు శాతం మార్కులే లక్ష్యంగా చదివే విద్యార్థుల్లో ఒకింత నిరాశ నెలకొంది. ఈ ప్రభావం ఇంటర్ ఫలితాలతో పాటు ప్రవేశాలపై ప్రభావం చూపుతుందని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో వివరాలు...

జిల్లాలో ప్రభుత్వ కళాశాలలు	: 23
ప్రైవేట్ కళాశాలలు	: 139
విద్యార్థులు	: 40 వేలు

● జిల్లాలో నెల్లూరు, గూడూరు, కావలి, కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో పలు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఎక్కడా పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు గురుకుల పాఠశాల, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 140 మంది ప్రయోగ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇక్కడ అవసరమైన సౌకర్యాలు లేవు. యాసిడ్‌తో పాటు ఇతర రసాయనాలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. విద్యార్థుల సంఖ్యకు అనువుగా లేవు. ఉన్నవాటితోనే నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. విడవలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగశాలలో మొత్తం 176 మంది, కోవూరు టీఎన్‌సీ కళాశాలలో విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు హాజరుకానున్నారు.

● పొదలకూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మూడు ప్రైవేట్ కళాశాలలున్నాయి. వాటిలో ప్రథమ సంవత్సరం 500, ద్వితీయ సంవత్సరం 550 మంది పరీక్షలు రాయాల్సి ఉంది. ప్రభుత్వ కళాశాలలో 23 మంది ఎంపీసీ, 19 మంది బైపీసీ, 11 మంది వృత్తి విద్యాకోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరవుతారని కళాశాల అధ్యాపకులు తెలిపారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, అధికారులు

కోడి పందాలు జరగకుండా చర్యలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో కోడి పందాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జిల్లా జంతు హింస నివారణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో కోడి, ఎడ్ల పందాలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో రెవెన్యూ, పోలీసు బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కోడి పందాలు అరికట్టేందుకు అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. డీఆర్వో విజయకుమార్, ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, పశుసంవర్ధకశాఖ జేడీ రమేష్ నాయక్, నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్, జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జిల్లాలో వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ ఆయూబ్ ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

నెల్లూరు(రవాణా), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి ఉప రవాణా కమిషనర్ మహ్మద్ మదని హెచ్చరించారు. నెల్లూరు నగరం భక్తవత్సల నగర్‌లోని జిల్లా ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో గురువారం ప్రైవేటు బస్సుల యాజమాన్యాలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాదాలు చోటు చేసుకోకుండా డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడిపేలా చూడాలని యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సుల యజమానులతో సమావేశమైన ఇన్‌ఛార్జి ఉప రవాణా కమిషనర్ మహ్మద్ మదని

అంతర్జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ

నెల్లూరు(క్రీడ విభాగం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయి యోగా పోటీల్లో మరోసారి నెల్లూరుకు పతకం వచ్చింది. ఈ నెల 4నుంచి 7వ తేదీ వరకు పుదుచ్చేరిలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా పోటీలు నిర్వహించారు. 19 నుంచి 27 ఏళ్ల మహిళల కేటగిరిలో నెల్లూరుకు చెందిన సజ్జ లీనా పాల్గొనగా తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా పుదుచ్చేరి పర్యాటక శాఖ మంత్రి లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. యోగా మాస్టర్లు, సంఘాలు ఆమెకు అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న సజ్జ లీనా

EENADU e Classifieds

REAL ESTATE

శ్రీగంధం ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో పెట్టుబడి పెట్టడానికి ఆపోహలు ఉంటే, మా వెంచర్‌ను మీ కంటితో చూచి, మా ఆఫీసులో డాక్యుమెంట్స్ పరిశీలించి నిర్ణయం తీసుకోండి. 99088 22077.

ధనలక్ష్మీపురం, కాకుపల్లి ఎంట్రన్స్‌లో పార్చున్ హైట్స్ లేఅవుట్ నందు 21.5 అం||లలో అద్భుతమైన డూప్లెక్స్ విల్లా & G+1 విల్లా అమ్మబడును. & ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 93469 48665

PLOT FOR SALE

Buchi: 2 E/F Plots for sale. Each Plot 30 Ankanas in Pallam reddy Layout. Near Seshadri Nagar. Call: 9100317010

JOBS

Wanted Proficiency in Advanced Excel should have prior experience in making Excel Based MIS reports / Daily Business Trackers. Making Business dash boards for Data visualisation tools like tableau, Power BI etc. 8885423099

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డి పేట (డేవిస్ పేట) నెల్లూరు. ✆ 9100574129, 76759 74297

ప్రముఖ వెజిటేరియన్ హోటల్ స్టోన్‌హౌస్‌పేటలో పనిచేయుటకు సప్లయర్స్, ప్యాకింగ్ స్టాఫ్, హెల్పర్స్ కావలెను. (M/F). Cont: 8885423099

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

నెల్లూరు ముత్తుకూరు రోడ్ నందు ఉన్న పెట్రోల్‌బంక్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. cell: 7013059017

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

కంప్యూటర్ / జెరాక్స్ ఆపరేటర్స్ కావలెను. అనుభవం అవసరం లేదు. యువతీ, యువకులు సంప్ర: యూనివర్సిటీ జెరాక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు. ✆ 98481 54861

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

MARKETING/ SALES
HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Nellore
Old Door No.1961, New Door No.16/2/462 & 16/2/462/B, Ward No.16, Srinivasa Agraharam, Nellore Town, Nellore-524002.
Shaik Shakeer Basha 7013233633
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

రైల్వే టీటీఈపై ప్రయాణికుడి దాడి

కావలి, న్యూస్‌టుడే: సాధారణ టిక్కెట్‌తో రిజర్వేషన్ బోగీలో ప్రయాణిస్తుండడంపై అభ్యంతరం తెలిపిన టీటీఈ ఆశిష్‌కుమార్‌పై నెల్లూరుకు చెందిన సయ్యద్ నజీబ్‌అహ్మద్ దాడికి పాల్పడ్డాడు. గురువారం ఈమేరకు జీఆర్పీ కావలి ఎస్సై వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బిలాస్‌పూర్- తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో బంధువులతో కలసి సాధారణ టిక్కెట్‌తో రిజర్వేషన్ బోగీలో సయ్యద్ నజీబ్‌అహ్మద్ ప్రయాణిస్తున్నాడు. కావలి- బిట్రగుంట స్టేషన్ల మధ్య టీటీఈ తనిఖీకి రాగా అతను వాగ్వాదానికి దిగాడు. బిట్రగుంటలో దిగి సాధారణ బోగీలోకి వెళ్లాలన్నందుకు ఆగ్రహించి అతనిపై దాడి చేశాడు. దీనిపై జీఆర్పీ నెల్లూరు సీఐ సుధాకర్ కావలికి వచ్చి విచారణ చేశారు.

వరకట్న వేధింపులు నిరోధించాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఎవరైనా వరకట్న వేధింపులకు పాల్పడటం, తీవ్ర ఇబ్బందులు పెట్టడం వంటివి సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే.. పోలీసు సూపరింటెండెంట్‌తో చర్చించి పరిష్కరించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో వరకట్న నిరోధక చట్టం అమలుపై జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్, వైద్యఆరోగ్య శాఖ సమన్వయంతో పని చేయాలన్నారు. ఎక్కడైనా బలవంతపు వివాహాలు, వరకట్న వేధింపులు జరుగుతున్నట్లు సభ్యుల దృష్టికి వస్తే నిరోధించాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దొంగల బీభత్సం.. రెండిళ్లలో చోరీ

మనుబోలు, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన మనుబోలులో బుధవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. బీసీకాలనీకి చెందిన కొమరాల శ్రీకాంత్ నివాసంలో దొంగలు ప్రవేశించి బీరువా ధ్వంసం చేసి రూ.50వేల నగదుతో పాటు అయిదు ఉంగరాలు, వెండి సామగ్రిని అపహరించారు. అదే కాలనీకి చెందిన పెంచలయ్య వస్త్ర వ్యాపారం నిమిత్తం వైఎస్సార్ కూడలి వద్ద ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నిల్వ చేశారు. గుర్తు తెలియని దుండగులు కిటికీని తొలగించి ఇంట్లోకి ప్రవేశించారు. సుమారు రూ.లక్ష విలువైన దుస్తులు చోరీచేశారు. పోలీసులు, క్లూస్ టీం సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని వేలిముద్రలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిటికీని తొలగించిన దుండగులు

పోలీసు కస్టడీకి సరకుల స్వాహా నిందితులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని పౌరసరఫరాల గోదాముల్లో సరకుల స్వాహా కేసులో నిందితులను గురువారం పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఆత్మకూరు సబ్‌జైలులో ఖైదీలుగా ఉన్న వారిని విచారించేందుకు రెండు రోజుల కస్టడీకి న్యాయస్థానం అనుమతివ్వడంతో తీసుకున్నారు.

సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్ ఎంపిక

మాట్లాడుతున్న వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు

వెంకటాచలం, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో కేవలం విద్యాభ్యాసం సరిపోదని సరైన మార్గదర్శకత్వం కూడా అవసరమని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. విద్యార్థులు తమ ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్‌ను ఎంచుకోవాలన్నారు. వీఎస్‌యూలో టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 'సర్టిఫికెట్ కోర్స్ ఇన్ కౌన్సెలింగ్ అండ్ కెరీర్ గైడెన్స్' కార్యక్రమం గురువారం వీసీ ప్రారంభించి మాట్లాడారు. ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ, పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

20న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు ఈనెల 20న నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అనంతరం 3 నుంచి 4 గంటల వరకు జరుగుతాయి. ఏడు కమిటీలకు సంబంధించి ఒకే రోజు నిర్వహించనున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కావలి, న్యూస్‌టుడే: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలు గురువారం కోలాహలంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని జవహర్‌భారతి కళాశాలలో జరిగిన పోటీలకు ప్రిన్సిపల్ పి.సుబ్రహ్మణ్యంనాయుడు అధ్యక్షత వహించగా, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొన్ని జట్లకు జవహర్‌భారతి మైదానం, మరికొన్నింటికి వీఎస్‌యూ పీజీ కళాశాల గ్రౌండ్‌లో పోటీలు నిర్వహించారు. పీడీలు ప్రసాద్‌రెడ్డి, మణికంఠ, తదితరులు పోటీలను పర్యవేక్షించారు.

అంతర్జాతీయ కుస్తీ పోటీలకు ఎంపిక

కోట, న్యూస్‌టుడే: ఎస్సీ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న నాగసాయికుమార్ అంతర్జాతీయ కుస్తీ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, పీడీలు రాజ్‌కుమార్, రమణయ్య తెలిపారు. వైజాగ్‌లో ఈ నెల 3, 4, 5 తేదీల్లో జరిగిన 37 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారని, త్వరలో జరిగే అంతర్జాతీయ కుస్తీ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఏడో తరగతి చదివే సాయినికేశ్ మూడో స్థానంలో నిలవగా గురువారం పాఠశాలలో విజేతలను అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రౌడీయిజం చేస్తే సహించమని, రౌడీషీట్ ఉన్న వారిని కౌన్సెలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ అజిత వేజెండ్ల తెలిపారు. గూడూరులోని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ గురువారం డీఎస్పీ గీతాకుమారితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మత్తుపదార్థాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై రాత్రి సమయాల్లో తనిఖీలు విస్తృతం చేస్తామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా దృష్టి పెడతామని, వ్యాపారులు దుకాణాల వద్ద నిఘానేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లో పలు రికార్డులు పరిశీలించి, కేసుల విచారణపై ఆరా తీశారు. సీఐలు శేఖర్‌బాబు, కిశోర్‌బాబు, ఎస్సై మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ అజిత వేజెండ్ల

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం వెంకటేశ్వరపురం రైలు పట్టాలపై చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న నెల్లూరు రైల్వే ఎస్సై ఎన్.హరిచందన సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 55 ఏళ్ల వయసు కలిగి ఉండి తెలుపు రంగు ఫుల్ హ్యాండ్స్ చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు.

వరద కాలువలో మృతదేహం గుర్తింపు

కలువాయి, న్యూస్‌టుడే: మండలంలోని దాసరపల్లి సమీపంలో సోమశిల, కండలేరు వరద ప్రవాహ కాలువలో గురువారం యువకుడి మృతదేహం లభ్యమైంది. కాలువ చుట్టుపక్కల పని కోసం వెళ్లిన స్థానికులు నీటిలో తేలిన మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై కోటయ్య సంఘటన స్థలానికి చేరుకొని కాలువలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. పలువురిని ఆరాతీయగా కలువాయి బీవీఎన్ఆర్ జడ్పీ ప్లస్ పాఠశాలలో అటెండర్‌గా పని చేస్తున్న అల్లాబక్షు(42)గా గుర్తించారు. రాపూరు మండలానికి చెందిన అల్లాబక్షు సోమవారం నుంచి కనిపించడం లేదు. భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఎస్సై మాట్లాడుతూ కేసునమోదు చేసి విచారిస్తున్నామన్నారు. మృతదేహాన్ని పంచనామాకు తరలించారు.

(c) eenadu

కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

పోటీల్లో దివ్యాంగులు

దివ్యాంగుల్ని ప్రోత్సహిస్తాం: ఆర్డీవో

కావలి, న్యూస్‌టుడే: దివ్యాంగుల్ని ప్రోత్సహించడంలో ముందుంటామని కావలి ఆర్డీవో ఎం. సన్నీవంశీకృష్ణ తెలిపారు. గురువారం దివ్యాంగుల సంఘం నాయకులు మండవ వెంకట్రావు నేతృత్వంలో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు సద్వినియోగమయ్యేలా కృషి చేస్తామని వివరించారు.

సర్వరాబాదులో గ్రామసభ

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని నేలటూరు పంచాయతీ సర్వరాబాదులో గురువారం సర్పంచి పెండ్యాల పద్మ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి హీనా గ్రామసభ నిర్వహించారు. తమ పంచాయతీని విభజించాలని ఒక వ్యక్తి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఉన్నతాధికారులకు విన్నవించడంతో ఈసభ ఏర్పాటుచేశారు. విభజించకుండా అలాగే కొనసాగించాలని పాలకవర్గం, గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: ముసునూరులో ట్రంకురోడ్డు దెబ్బతింది. గుంతలుండడంతో ఇబ్బంది పడుతున్నాం. **- జి.శ్రీనివాసులు, కావలి**

సమాధానం: త్వరలో రహదారికి మరమ్మతులు చేయిస్తాం. **- జి.భరత్‌కుమార్‌రెడ్డి, ఏఈ, ర.భ - కావలి, న్యూస్‌టుడే**

? అనంతసాగరం మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- హరిబాబు, గ్రామస్థుడు**

✓ మురుగుకాలువల నిర్మాణాల కోసం ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. **- రమణరావు, పంచాయతీ కార్యదర్శి, అనంతసాగరం**

? సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో అపరిశుభ్రత నెలకొనడంతో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వెంటనే చర్యలు తీసుకోవాలి. **- కృష్ణ, జండాదిబ్బ**

✓ వెంటనే అక్కడ పరిశుభ్రం చేయించి, పందుల బెడద లేకుండా చర్యలు చేపడతాం. **- షాలెట్, ఎంపిడీవో, సంగం**

? మర్రిపాడు మండలం, పి.ఎస్.పల్లి పంచాయతీ అనంతపురం గ్రామంలో శ్మశాన వాటిక వద్ద చేతిపంపు ఏర్పాటు చేయాలి. **- పవన్**

✓ చేతి పంపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. **- నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో -మర్రిపాడు, న్యూస్‌టుడే**

చదువులమ్మ సేవలో..

ఏదేశమేగినా.. ఎందు కాలిడినా.. పొగడరా నీ తల్లి నిండు భారతిని అన్నట్లుగా విదేశాల్లో స్థిరపడిన వారు స్వగ్రామాలపై మమకారాన్ని చూపుతున్నారు. ఎక్కడ ఉన్నా పుట్టిన ప్రాంతాన్ని మరువలేదని చాటుతున్నారు. పుట్టి పెరిగిన ప్రాంతాల్లో ఆపన్నులకు అండగా నిలుస్తున్నారు. విద్య, వైద్యం, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. గ్రామస్థుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతున్నారు ప్రవాస భారతీయులు. **- బిట్రగుంట, న్యూస్‌టుడే**

నార్తుమూలూరులో నిర్మించిన భవనం. (అంతరచిత్రంలో) కృష్ణకుమార్ దంపతులు

బోగోలుకు చెందిన బచ్చు కృష్ణకుమార్ కుటుంబీకులు అమెరికాలో స్థిరపడ్డారు. ఆదేశంలో స్థిరపడిన ఇతని సోదరి అమరా బచ్చు రెండు దశాబ్దాల క్రితం పుట్టిన గడ్డపై మమకారంతో సేవలు ప్రారంభించారు. ఆమె మరణానంతరం ట్రస్టు ఏర్పాటుచేసిన కృష్ణకుమార్ సేవలను కొనసాగిస్తున్నారు. 2010 నుంచి వివిధ సేవలు చేస్తున్నారు. విద్యతోనే మెరుగైన సమాజం ఏర్పడుతుందని వీరు భావించారు. ఇందుకు తోడ్పాటు అందిస్తున్నారు. ఈ క్రమంలో నిరుపేద ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో భవనాలు నిర్మిస్తున్నారు. అల్లూరు మండలంలోని నార్తుమూలూరులో వైద్య ఆరోగ్య పాఠశాలకు రూ.1.18 కోట్లతో 12 గదుల భవన సముదాయాన్ని నిర్మించారు. అక్కడ విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించారు. కప్పరాళ్లతిప్పలో బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.27 లక్షలతో రెండు గదుల భవనం, సాంస్కృతిక వేదిక నిర్మించారు. విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.6 లక్షలతో ఆరు గదులు బాగు చేయించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్‌లో రూ.27 లక్షలతో భవనం, సాంస్కృతిక కళావేదిక ఏర్పాటు చేశారు. బోగోలు, విశ్వనాథరావుపేటలో పాఠశాలలకు రూ.5 కోట్లతో సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సంగసానిపల్లిలో వీపీఆర్ నేత్ర

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం పంచాయతీ సంగసానిపల్లిలో వీపీఆర్ నేత్ర వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. దీన్ని తెదేపా నాయకులు వి.వెంకటేశ్వర్లు, జ్యోతి, వికాస్‌బాబు, చంద్రారెడ్డి, ప్రవీణ్ తదితరులు పరిశీలించారు. **దుత్తలూరు :** మండలంలో శుక్రవారం నుంచి నేత్ర వైద్య శిబిరాలు ప్రారంభమవుతాయని వీపీఆర్ ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ శంకర్ పేర్కొన్నారు. దుత్తలూరులో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సోమలరేగడలో ప్రారంభించి అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ ఛైర్మన్ వెంగళరెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భారీ వాహనాలు.. రహదారులకు చిల్లులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

రహదారులు మెరుగుపడ్డాయి. వీటిపై ప్రయాణం సాఫీగా సాగుతుందని ప్రజలు ఆశించారు. కానీ అధిక బరువుతో భారీ వాహనాలు పరుగులు తీస్తున్నాయి. వీటితో ఈదారులన్నీ ఛిద్రమవుతున్నాయి. గుంతలమయంగా మారడంతో వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదీ ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన జాతీయరహదారుల పరిస్థితి.

ఉదయగిరి నియోజకవర్గంలో కావలి నుంచి సీతారామపురం వరకు 167 బీజీ, వరికుంటపాడు నుంచి దుత్తలూరు మీదుగా 565 జాతీయ రహదారులు వెళుతున్నాయి. వీటిపై అధిక బరువుతో వెళుతున్న వాహనాలను అధికారులు నియంత్రించడం లేదు. దీంతో రూ. కోట్లాది రూపాయలతో నిర్మించిన జాతీయ రహదారులు ధ్వంసమవుతున్నాయి. జిల్లా కేంద్రమైన నెల్లూరు నుంచి నిత్యం పదుల సంఖ్యలో ఇసుక లారీలు ఈ రహదారులపై రాకపోకలు సాగిస్తున్నాయి. పైన పట్టాలు కప్పకుని అధిక లోడుతో వెళుతున్నా అధికారులకు కనిపించడం లేదు. వీటితో పాటు నిత్యం కంకర, గ్రావెల్ తరలించే లారీలు పదుల సంఖ్యలో వెళుతున్నాయి.

అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీ

లారీలు, టిప్పర్లలో టైర్ల సంఖ్యను బట్టి సామర్థ్యాన్ని నిర్ణయిస్తారు. ఈమేరకు లోడుతో వెళ్లాల్సి ఉన్నా పరిమితికి మించి తరలిస్తున్నారు. 14 చక్రాల లారీకి 30 టన్నులకు మాత్రమే అనుమతి ఉన్నా 40 టన్నులకుపైగా తరలిస్తున్నారు. 12 చక్రాల లారీకి 25 టన్నులైతే 35 టన్నులతో వెళుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోని తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.

పరిమితికి మించి తరలింపు...

అధిక లోడుతో వెళ్లే వాహనాల కారణంగా రోడ్లు ధ్వంసమవడమే కాకుండా పలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైగా వీటిని ఎక్కువడికే అక్కడ నిలుపుతుండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ డీఈ నాగిరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారులపై నిర్ణీత లోడు కంటే వాహనాలు వెళ్లరాదన్నారు. అధిక లోడుతో వాహనాలు వెళ్లడంతో రహదారులు కొద్ది రోజులకే దెబ్బతినే అవకాశం ఉంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామని వివరించారు.

సోమశిలకు 4,834 క్యూసెక్కుల నీరు

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో గురువారానికి ఎగువ ప్రాంతాల నుంచి 4,834 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 73.106 టీఎంసీల నీరు ఉండగా 327.795 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. 17, 18 రివర్స్ స్లూయిస్‌ల ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీల ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టా లైన కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 600 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 271 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

నూతన ఉపాధి చట్టం కూలీలకు వరం: భాజపా

దుత్తలూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంత రైతులు, కూలీలకు వరమని భాజపా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రినాయుడు తెలిపారు. మండలంలోని నర్రవాడలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన చట్టం ద్వారా ప్రతి కుటుంబానికి 125 రోజుల పాటు పని దక్కుతుందన్నారు. పనులు చేసిన 15 రోజులకే వేతనాలు చెల్లించేలా నిబంధనలను కేంద్రం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. స్థానిక అధికారులు గ్రామసభల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.

ప్రత్యేక బస్సుల ఏర్పాటు

ఉదయగిరి, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజరు రమేష్‌బాబు గురువారం తెలిపారు. బెంగళూరు, హైదరాబాద్ మార్గాల్లో ప్రస్తుతం నడుస్తున్న వాటితోపాటు అదనంగా ఒక్కో సర్వీసును ఏర్పాటుచేశామన్నారు. త్వరలో చెన్నైకి కూడా నడుపుతామన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పెంచుతామన్నారు. వీటిలో సాధారణ ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తామని వివరించారు.

కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

మర్రిపాడు, న్యూస్‌టుడే : కోళ్ల పెంపకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏఎంసీ ఛైర్మన్ అరికట్ల జనార్దన్‌నాయుడు అన్నారు. గురువారం మర్రిపాడు వెలుగు కార్యాలయం వద్ద పొదుపు మహిళలకు కోళ్ల పంపిణీ చేశారు. రూ.3300ల విలువైన 11 కోళ్ల ఒక యూనిట్‌గా అందజేశారు. మండల వ్యాప్తంగా 100 యూనిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం బుజ్జమ్మ, సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలు.. నిర్లక్ష్యానికి చిహ్నాలు

మండలంలోని పాతదేవరాయపల్లిలో అసంపూర్తిగా ఉన్న సచివాలయం, రైతు సేవా కేంద్రాల భవనాలు అధికారుల నిర్లక్ష్యానికి చిహ్నాలుగా నిలుస్తున్నాయి. ఆరేళ్లుగా ఇవి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. **- అనంతసాగరం, న్యూస్‌టుడే**

దగ్గరకొస్తే కాటేస్తా!

పట్టణంలోని ఉదయగిరికి వెళ్లే హైవేలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం పక్కన సుజాతనగర్ రోడ్డులో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. రక్షణ కంచె లేకుండా నేలపైనే ఉంది. ఈమార్గంలో చిన్న పిల్లలు, విద్యార్థులు వెళుతుంటారు. పొరపాటున తగిలితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ విషయమై డిస్కం ఏఈ నాగూర్‌వలి స్పందిస్తూ పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- వింజమూరు, న్యూస్‌టుడే**

నరుడా.. అడుగుపెట్టగలవా!

పట్టణంలోని యాదవ వీధిలో పశు వైద్యశాలకు ఎదురు అంతర్గత రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఇళ్లలో నుంచి వచ్చే వృథా నీరంతా రోడ్డుపై నిల్వ కావడంతో అడుగు వేయలేకపోతున్నారు. మరోవైపు రాళ్లు దేలడంతో గాయాలవుతున్నాయని వాపోతున్నారు. **- ఉదయగిరి, న్యూస్‌టుడే**

భవనం శిథిలం.. పాఠకులకు కష్టం

గ్రామంలోని శాఖా గ్రంథాలయం భవనం శిథిలమైంది. తలుపులు లేక, శ్లాబు పెచ్చులూడి దర్శనమిస్తోంది. దీంతో ఇందులోకి రావడానికి పాఠకులు భయపడుతున్నారు. ఈవిషయమై జిల్లా గ్రంథాలయ అధికారి కుమార్‌రాజాను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. **- దుత్తలూరు, న్యూస్‌టుడే**

ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు టిడ్కో ఆవరణలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కమిషనర్ గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాల్లో సీఎంఎం హర్షిత, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, అధికారులు, మెప్మా ఆర్పీలు, ప్రజలు పాల్గొన్నారు.

స్నేహితుల పేరుతో టోకరా

చేజర్ల : అత్యవసర స్థితిలో ఉన్నాను. చేతిలో డబ్బు లేదు.. ఫోన్‌పేలో డబ్బులు వేయాలని సైబర్ నేరగాళ్లు కొత్తరకం మోసానికి పాల్పడ్డారు. మండలంలోని కొలపనాయుడుపల్లి గ్రామానికి చెందిన యువకులకు వాట్సాప్‌లో మిత్రుల మాదిరిగా ఆపదలో ఉన్నాం.. సాయం చేయాలని సందేశాలు వచ్చాయి. నిజంగా స్నేహితులు ఇబ్బందుల్లో ఉన్నారేమోనని నగదు బదిలీ చేశారు. తరువాత ఆరా తీయగా.. సైబర్ నేరగాళ్ల చర్య అని తెలుసుకున్నారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీ

చేజర్ల : మద్యం అక్రమ రవాణా ఫిర్యాదుతో గురువారం ఎక్సైజ్ అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. సంక్రాంతి నేపథ్యంలో పొరుగు మండలాల నుంచి మద్యం తీసుకొచ్చి గ్రామాల్లో నిల్వ చేస్తున్నారని మద్యం వ్యాపారులు ఎక్సైజ్ పోలీసులు ఆటోలు, రవాణా వాహనాలను పరిశీలించారు.

అపరిచిత వ్యక్తుల సంచారంపై నిఘా పెట్టండి

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని బాలాజీనగర్‌లో రాత్రిళ్లు సంచరిస్తున్న అపరిచిత వ్యక్తులపై నిఘా పెట్టాలని స్థానికులు గురువారం రాత్రి ఎస్సై ఇంద్రసేనారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాజీనగర్‌లో ఇటీవల రాత్రివేళల్లో కొందరు సంచరిస్తున్నారని తెలిపారు. చోరీలు చేసేందుకు సంచరిస్తున్నట్లు అనుమానం ఉందన్నారు. ఇటీవల రెండు ఇళ్లలో చోరీలకు ప్రయత్నించారన్నారు. వారిని పట్టుకోవాలని కోరారు.

వ్యవసాయ మోటార్ల చోరీలను నియంత్రించాలి

పడమటిపాలెం(సంగం), న్యూస్‌టుడే: వ్యవసాయ మోటార్ల చోరీలను నియంత్రించాలని పడమటిపాలెం గ్రామస్థులు గురువారం రాత్రి పోలీసులను కోరారు. గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా సంగం సి.ఐ. వి.శ్రీనివాసులురెడ్డి, ఎస్సై పి.రాజేష్ రాగా.. వారికి ఈమేరకు విజ్ఞప్తి చేశారు.

కారు- ద్విచక్రవాహనం ఢీ.. ఇద్దరు విద్యార్థులకు గాయాలు

సీతారామపురం : జాతీయరహదారిపై మండలంలోని పోలంగారిపల్లి సమీపంలో గురువారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు గాయాలైన వైనమిది. సీతారామపురం నుంచి ఉదయగిరి వైపు కారు వెళుతుంది. అదే మార్గంలో వెనుకగా ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనంపై పోతున్నారు. కారు యూటర్న్ తీసుకోవడంతో వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం దాన్ని ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న ఆవులమంద శ్రీనివాసులు, పడసల చరణ్ గాయపడగా.. ఉదయగిరికి 108 వాహనంలో తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. వీరు సీతారామపురంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మదింపు పుస్తకాలు విద్యార్థుల కరదీపికలు

సంగం, న్యూస్‌టుడే

విద్యార్థులకు మెరుగైన బోధనలో భాగంగా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు చేస్తోంది. వాటిలో భాగంగా పరీక్షలపై భయం పోగొట్టేందుకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తోంది. ఇందుకు పాఠశాలల్లో నిర్వహించే పరీక్షలకు ప్రత్యేకంగా మదింపు పుస్తకాలు అందజేసింది. ఒకటి నుంచి పది తరగతుల వరకు విద్యార్థులకు ముందుగా ఇవ్వడంతో వాటినే వినియోగిస్తున్నారు.

ఎలా ఉంటాయంటే..

ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఈ పుస్తకాలను విద్యా శాఖ అందించింది. 34 నుంచి గరిష్ఠంగా 92 పేజీల వరకు ఆయా తరగతుల పాఠ్యాంశాలకు అనుగుణంగా ఒక్కో సబ్జెక్టుకు ఒకటి చొప్పున అందించారు. అవి ఆయా తరగతులు, సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుల సంరక్షణలో ఉంటాయి. వాటిలో ఎఫ్.ఎ. పరీక్షలు నాలుగు, ఎస్.ఎ. పరీక్షలు రెండు ఏ నెలలో జరుగుతాయనే వివరాలున్నాయి. పదోతరగతికి మాత్రం ప్రీపబ్లిక్ వరకు జవాబులు రాసేందుకు వీలు కల్పించారు. గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రాలకు అనుగుణంగా గ్రాపులు, చిత్రాలు, మ్యాపు వేసేందుకు వీలుగా తయారుచేశారు. ఎఫ్.ఏ-1 రోజునే వాటిలో విద్యార్థులు తమ వివరాలతో పాటు, ఆపార్, పెన్ ఐ.డి. నమోదు చేశారు.

పుస్తకంలో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు: 2,502

ఒకటి నుంచి పది వరకు విద్యార్థులు: 1,55,573

మూల్యాంకనం

పరీక్ష రాశాక ఉపాధ్యాయులు వాటిలోనే మూల్యాంకనం చేసి మార్కులు నమోదు చేస్తారు. దీంతో పాటు వివిధ అంశాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను పొందుపరుస్తారు. దీంతో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేకంగా బోధించేందుకు వీలవుతుంది.

లోటుపాట్లు తెలుసుకొనేలా..

విద్యార్థులకు ఒక్కో సబ్జెక్టులో జరిగిన పాఠ్యాంశాల్లో వచ్చిన మార్కులను తెలుసుకోవడంతో పాటు లోటుపాట్లు తెలుసుకోవచ్చు. ప్రతి పరీక్ష సందర్భంగా కరదీపిక మాదిరిగా చేతికి వస్తున్నందున పరిశీలించి తరువాత జరిగే వాటిలో మెరుగ్గా సమాధానాలు రాయవచ్చు. ఆత్మకూరు డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి జానకిరాం మాట్లాడుతూ మదింపు పుస్తకాలు విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేస్తాయనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వీటిని అందజేసిందని వివరించారు.

వేగంతోనే ప్రమాదాలు : ఆర్టీవో

మాట్లాడుతున్న కావలి ఆర్టీవో మురళీధర్

కావలి, న్యూస్‌టుడే: వేగంగా వాహనాలు నడిపే చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని కావలి ప్రాంతీయ రవాణాధికారి మురళీధర్, ఎంవీఐ సుందరరావు ప్రకటించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని ఆటో చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ యజమానులనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. పోషించే యజమాని లేకుంటే ఆయా కుటుంబాల సభ్యులు దిక్కులేనివారతారని వివరించారు. కార్యక్రమంలో రెండో పట్టణ ఎస్సై గోపీచంద్, సహాయ ఎంవీఐ లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో కార్డన్ సెర్చ్

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని పదో వార్డు ఎస్సీ కాలనీలో పోలీసులు గురువారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ పి.శ్రీధర్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నివాసాల్లో ఉన్న అనుమానితులపై ఆరా తీశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే

కావలి, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్‌కు ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి విన్నవించారు. గురువారం అమరావతిలో వారిని కలిసి కావలి పట్టణంతో పాటు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేశారు. రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సదుపాయం మెరుగుపడేలా చూడాలని వివరించారు. మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

పవన్‌కల్యాణ్‌తో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

లబ్ధిదారుల ఎంపిక

నెల్లూరు(కలెక్టరేట్) : ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వివిధ పథకాలను అమలు చేసేందుకు 560 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు.

వాహన చోదనలో జాగ్రత్తలు అవసరం

ఆత్మకూరు : వాహనాల చోదనలో జాగ్రత్తలు అవసరమని ఆత్మకూరు ఆర్టీసీ డీఎం శివకేశోయాదవ్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారండ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.

ఆక్రమణలు తొలగించాలని వామపక్షాల వినతి

కావలి, న్యూస్‌టుడే: ఆక్రమణలు తొలగిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ప్రకటన ఏడాదిన్నరగా ఆచరణకు నోచుకోవడం లేదని వామ పక్షాల నాయకులు ఆరోపించారు. చెరువులు, గుంతలు, వాగులు, తదితర ప్రభుత్వ స్థలాల కబ్జాపై గతంలో తెదేపా, జనసేన నాయకులు ఆందోళనలు చేసి ఇప్పుడు మిన్నకున్నారని మండిపడ్డారు. పట్టణంలోని మందాటి చెరువు వద్ద ఆక్రమణలన్నీ తొలగించాలని ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణకు విన్నవించారు. సీపీఎంఎల్ నాయకులు కరవాది భాస్కర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కే నాగరాజు, లక్ష్మీరెడ్డి, సీపీఎం కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, బోసు, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో పరిశుభ్రతకు చర్యలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అధికారులు పరిశుభ్రత చర్యలు చేపడుతున్నారు. సర్పంచి సామ్రాజ్యం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కరిముల్లా ఈనెల 2వ తేదీ నుంచి పొక్లెయిన్‌ను ఏర్పాటు చేసి అన్ని వీధులు, నివాస ప్రాంతాల్లో చెత్త కుప్పలు, రోడ్ల పక్కన పెరిగిన కంపచెట్లను తొలగించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే యాదవ వీధి, పశు వైద్యశాల తదితర ప్రాంతాల్లో మట్టికుప్పలు, చెత్తా చెదారం, కంపచెట్లను తొలగించారు. సంక్రాంతి నాటికి పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

కాండూరి శోభారాణి
W/o. **రఘునాథాచార్యులు.**
నా పాస్‌పోర్టు నెం. **Y4098489** గలది ఇంటి మరమ్మతులు చేయుచున్నప్పుడు పోయినది. దయచేసి దొరికినవారు ఈ క్రింది చిరునామాకు పంపవలసినదిగా కోరుచున్నాను.

K.SOBHARANI,
W/o. **K.Raghunatha Charyulu,**
D.No. 11-31-77, Pullareddy
Nagar, Kavali-524201.
Ph: **91 86863 48388**

తటాకమా.. శ్మశానమా!

నీటిలో పహల్గాం ఘటనలో మృతుడి సమాధి

కావలి, న్యూస్‌టుడే

సంక్రాంతి వస్తోంది. ఈ పండగ సమయంలో పెద్దల సమాధులకు పూజలు చేస్తారు. కానీ కావలిలో చేసేందుకు వీలు కావడం లేదు. కానీ ముసునూరులోని మందాటి చెరువు లోతట్టు ప్రాంతంలో శ్మశానవాటిక ఉండడంతో సమాధులన్నీ నీటిలో మునిగాయి. వీటిని చూసిన మృతుల బంధువులు కలత చెందుతున్నారు.

పాక్ ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదనరావు సమాధి చుట్టూ నీరు చేరింది. గత ఏడాది ఏప్రిల్ 22న జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు పోగా.. ప్రభుత్వ లాంఛనాలతో బాలకృష్ణారెడ్డినగర్ శ్మశాన వాటికలో సమాధి నిర్మించారు. దీని చుట్టూ నీరు చేరింది. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న మధుసూదనరావు భార్య ప్రసన్న కామాక్షి తరచూ వచ్చి భర్త సమాధిని చూసి వెళుతుంటారు. దీనిచుట్టూ చేరిన నీటిని గమనించి ఆవేదనకు గురయ్యారు. పూజ చేయడానికి వీలు కాదని తలచారు. సమస్యపై కలెక్టరు హిమాన్షుశుక్లాకు కలెక్టరుకు రాయగా.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సన్నీవంశీకృష్ణను ఆదేశించారు.

శ్మశాన వాటికను పరిశీలిస్తున్న ఆర్డీవో సన్నీవంశీకృష్ణ తదితరులు

సమస్య పరిష్కారమయ్యేనా!

చెరువు లోతట్టున సమాధులు ఉండడంతో ఈ సమస్య పరిష్కరించేందుకు భారీగా నిధులు అవసరమవుతాయని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. ఇటీవల ఆర్డీవో ఆధ్వర్యంలో పురపాలక డీఈ సాయిరాం, జలవనరుల ఏఈ సాయిరాం తదితరులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. కనీసం మూడడుగుల ఎత్తు, 150 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చదును చేయాల్సి ఉంటుందని గుర్తించారు. ఇందుకు కనీసం రూ. 50 లక్షలకు పైగా అవసరమవుతాయని అంచనా వేశారు. ఇవి తాత్కాలిక చర్యలే. శాశ్వతంగా చుట్టూ గోడ నిర్మించేందుకు రూ.1.5 కోట్ల వరకు ఖర్చవుతుందని చెబుతున్నారు. రూ.20 నుంచి రూ.30 లక్షలతో సమస్య పరిష్కరించాలని ఆర్డీవో వారికి సూచించారు.

అయ్యవారిపల్లిలో ఆటల పోటీలు ప్రారంభం

సీతారామపురం, న్యూస్‌టుడే : మండలంలోని అయ్యవారిపల్లిలో ఏవీపీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి బహుమతి రూ. 30,116, ద్వితీయబహుమతి రూ.15,116 చొప్పున అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేటలో..

అనుమసముద్రంపేట : అనుమసముద్రంపేటలో కేఎన్ఆర్ జిల్లా స్థాయి క్రికెట్ గురువారం ప్రారంభించారు. 30 టీములు ఈ పోటీలలో పాల్గొనను న్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, దర్గా ఈవో షేక్ మహమ్మద్ హుస్సేన్, షేక్ జిలానీ బాషా, జనసేన నాయకులు మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్‌బాషా, టోర్నమెంట్ నిర్వాహకులు సయ్యద్ మునీం బాషా, సయ్యద్ అఫ్రిద్, షేక్ నాయబ్, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

ముందే వచ్చిన సంక్రాంతి

వెంకటాచలం మండలం కాకుటూరులో వీఎస్‌యూ-ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో చివరి రోజు గురువారం సంక్రాంతి సందడి నెలకొంది. బ్యాంకు అధికారులు పాల్గొని విద్యార్థులకు పొదుపు పథకాల గురించి వివరించారు. మొక్కలు నాటారు. అనంతరం భోగి మంటలు వేసి.. ముందస్తుగా సంక్రాంతికి స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ విజయ వాలంటీర్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, వెంకటాచలం

పేదలకు భూములు పంపిణీ చేయాలని వినతి

చిల్లకూరు, న్యూస్‌టుడే: అర్హులైన పేదలకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని తెదేపా నాయకురాలు చెరుకూరు పద్మజ విన్నవించారు. బల్లవోలులో తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వివిధశాఖల అధికారులు గురువారం గ్రామసభ నిర్వహించారు. ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై స్థానికులు వినతులు సమర్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : గూడూరు పట్టణ పరిధిలోని తిలిదే కళ్యాణ మండపం సమీపంలో మురుగు కాలువలు సక్రమంగా లేక రోడ్డుపై నీరు చేరింది. స్థానికంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – రమేశ్, గూడూరు

సమాధానం : పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. –వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద బోరు నిరుపయోగంగా మారింది. మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలి. – సుబ్రహ్మణ్యం, స్థానికుడు
✓ మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం పేడూరు వద్ద రోడ్డుపై వ్యర్థాలు పడేస్తున్నారు. చెత్త నిల్వ చేరి దుర్వాసన వస్తోంది – ప్రసాద్
✓ తొలగించేలా అధికారులకు సూచిస్తాం. –లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? కోట మండలం శ్యాంసుందరపురంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మందులు పిచికారీ చేయాలి. –ఎమ్ఆర్‌కే, స్థానికుడు
✓ సమస్య పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – దిలీప్‌కుమార్, ఎంపీడీవో

? విడవలూరు-తుమ్మగుంట రోడ్డు గుంతలు పడి అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – గ్రామస్థులు
✓ నిధులు మంజూరు కాగానే రోడ్డు వేయిస్తాం. – చంద్రశేఖర్, ర.భ ఏఈ

? కోవూరు పట్టణ పరిధిలోని బజారు కూడలి సమీపంలో గమళ్లపాలెం వద్ద చేతిపంపు మరమ్మతులకు గురైంది. – స్థానికులు
✓ పంచాయతీ సిబ్బందికి చెప్పి మరమ్మతులు చేయిస్తాం. – శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

? పొదలకూరు రూరల్ పరిధిలోని బిరదవోలు పంచాయతీలో పలు కుళాయిలు మరమ్మతులకు గురై కొన్ని రోజులుగా నీరు వృథా అవుతోంది.– కృష్ణమూర్తి, స్థానికుడు
✓ సరిచేయిస్తాం.– నరసింహారావు, ఎంపీడీవో

? పొదలకూరు మండల పరిధిలోని సచివాలయాలకు ప్రహరీలు కొన్నేళ్లుగా లేవు. పలు గ్రామాల్లో మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. – వెంకటరత్నం
✓ ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. –నరసింహారావు, ఎంపీడీవో

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

లేగుంటపాడులో పాసు పుస్తకం ఇస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, విడవలూరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడులో రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు గురువారం పంపిణీ చేశారు. మండలంలో 2,424 పాస్ పుస్తకాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ రూ.65.15 లక్షలతో లేగుంటపాడులో సీసీ రోడ్లు, కల్వర్టులు, కాలువల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ● యువతలో క్రమశిక్షణకు క్రీడలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఆమె నివాసంలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా బుచ్చిరెడ్డిపాలెం మండల యువతకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలీబాల్ కిట్లు అందజేశారు. తొలుత కొడవలూరు మండలం చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడికి బ్యాటరీ ట్రైసైకిల్ అందజేశారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

కోట ఎంపీపీగా సౌజన్యరెడ్డి బాధ్యతల స్వీకరణ

కోట, న్యూస్‌టుడే: గూడలి-1 ఎంపీటీసీ సభ్యురాలు సౌజన్యరెడ్డి గురువారం ఇన్‌ఛార్జి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఆమెతోపాటు ఎంపీడీవో దిలీప్‌కుమార్ రికార్డులో సంతకాలు చేయించి శాలువాతో సన్మానించారు. నాయకులు, ఎంపీటీసీ సభ్యులు ప్రజాప్రతినిధులు హాజరై అభినందనలు తెలిపారు.

మొక్కుబడి తనిఖీలు.. అరకొర చర్యలు?

● గతనెల డిసెంబర్ 20న పొదలకూరులోని ఎరువులు, పురుగు మందుల దుకాణంలో జేడీఏ సత్యవాణి ఆకస్మిక తనిఖీలు చేశారు. మూడు చోట్ల అక్రమంగా నిల్వ చేసిన రూ.13 లక్షలు విలువ చేసే 223 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలను నిలుపుదల చేశారు. యజమానులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, వెంకటాచలం

గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో రైతులంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఎరువులు, పురుగు మందులు విక్రయించే దుకాణాల్లో ఎక్కడ చూసినా సాగుదారులతో రద్దీగా కనిపిస్తున్నాయి. రైతులకు అవగాహన లేకపోవడంతో కొందరు అనుమతి లేనివి కట్టబెడుతున్నారు. ఎక్కడైనా ఫిర్యాదు చేస్తే తప్ప ఉన్నతాధికారులు తనిఖీలు చేయడం లేదు. ఏఈవో, ఏవో, ఏడీఏ, జేడీఏ నిత్యం తనిఖీలు చేయాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో అలా జరగడం లేదు. అన్నదాతలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా పట్టించుకోవడం లేదు.

జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న దుకాణాల్లో మాత్రమే నామమాత్రంగా తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారు. కృత్రిమ కొరత సృష్టించి యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొనుగోలు చేసేందుకు వచ్చే వారికి ఇతర ఎరువులు కొనుగోలు చేయాలని షరతులు విధించడం వంటి అడ్డగోలు వ్యవహారాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో కొందరు విజిలెన్స్ అధికారులకు సమాచారమివ్వడంతో వారు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు.

పురుగు మందుల దుకాణంలో తనిఖీ చేస్తున్న జేడీఏ సత్యవాణి

ముందుగానే సమాచారం తెలియడంతో...

బుచ్చి, నార్త్‌రాజుపాళెం, ఇందుకూరుపేట, గూడూరు, మనుబోలు, రాపూరు, కలువాయి, నరుకూరు, సైదాపురంతో పాటు పలు గ్రామాల్లో ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుగుతున్నాయి. ఆకస్మికంగా తనిఖీలు చేసేందుకు వెళ్లిన బృందాలు కేవలం నిల్వలు, దస్త్రాలు పరిశీలించి అధిక ధరలకు విక్రయాలు, ఇతర ఎరువులు కొనాలన్నా ఆంక్షలు విధిస్తున్నారా అని ఆరా తీయడం లేదు. దస్త్రాల్లో పరిశీలనలో గుర్తించిన అంశాల్లోనూ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదు. నిల్వలకు, అమ్మకాలకు తేడాలుంటే చర్యలు తీసుకోవడం మాని నోటీసులిచ్చి మమ అనిపించారనే విమర్శలున్నాయి. రైతులతో మాట్లాడినా అక్రమాల గురించి లోపాయికారిగా చెప్పే పరిస్థితి ఉన్నా ఆ ప్రయత్నం చేయడం లేదు. వ్యవసాయాధికారులు తనిఖీల సమాచారాన్ని దుకాణ యజమానులకు చేరవేయడంతో వారు అప్రమత్తమవుతున్నారని ఆరోపణలున్నాయి.

మూడు నెలలుగా ఇన్‌ఛార్జి అధికారులే దిక్కు..!

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం

గూడూరు రెవెన్యూ డివిజన్‌కు బ్రిటీషు కాలం నుంచి ఎంతో గుర్తింపు ఉంది. 1931లో 16 మండలాలతో ఉండగా ఐసీఎస్(ఇండియన్ సివిల్ సర్వీస్) అధికారి ఉండేవారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 77 మంది ఐఏఎస్‌లు, ఆర్డీవోలు విధులు నిర్వహించారు. అంతటి ప్రాముఖ్యత గల గూడూరును 2013లో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలు వేరు చేసి నాయుడుపేట డివిజన్‌లోకి చేర్చారు. అప్పటి నుంచి ప్రభుత్వాలు మారినపుడు మండలాలు తగ్గించారు. గత వైకాపా పాలనలో 8 ఉండగా ప్రస్తుతం మూడు మండలాలకే పరిమితమైంది.

గూడూరు డివిజన్‌కు ఎప్పుడూ ఐఏఎస్ స్థాయి అధికారి ఉండేవారు. తరువాత ఆర్డీవోలను కేటాయించారు. ప్రస్తుతం మూడు నెలలుగా ఇన్‌ఛార్జి ఆర్డీవో పాలనలో కొనసాగుతోంది. రెగ్యులర్‌గా వచ్చేందుకు ఎవరూ ఆసక్తి కనబరచకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. గతేడాది అక్టోబరులో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా బదిలీపై వెళ్లడంతో అప్పటి నుంచి రెగ్యులర్ అధికారిని ప్రభుత్వం నియమించలేదు.

సమస్యలు ఎవరికి విన్నవించాలో తెలియక...

ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్‌కు వివిధ ప్రాంతాల్లో సమస్యలపై అర్జీలు తీసుకొచ్చిన ప్రజలు కీలక అధికారి లేక వెనుదిరుగుతున్నారు. కొందరు మాత్రం అర్జీలు కార్యాలయ ఏవోకు ఇస్తున్నారు. పురపాలక సంఘానికి పాలకవర్గం లేకపోవడంతో ప్రత్యేకాధికారి కొనసాగుతున్నారు. కీలకమైన ప్రాంతంలో అన్ని శాఖల అధికారులతో నిరంతరం సమీక్షించాల్సి ఉన్నా మూడు నెలలుగా ఇన్‌ఛార్జులకే పరిమితమైంది. నాలుగు రోజుల క్రితం ప్రభుత్వం నెల్లూరు ఆర్డీవో నాగఅనూషను ఇన్‌ఛార్జిగా నియమించారు. రెగ్యులర్ అధికారిని ఎప్పుడు నియమిస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

కార్మికులకు మెరుగైన వైద్య సేవలు

ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, మనుబోలు, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు ఎస్ఈఐఎల్ సంస్థ సహకారంతో మెరుగైన వైద్యసేవలందించనున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. బ్రహ్మదేవి పంచాయతీ జెన్‌కో కూడలి వద్ద ఎస్ఈఐఎల్ సంస్థ నిధులు రూ.20 కోట్లతో మొదటి దశలో నిర్మించనున్న 20 పడకల ఎస్ఈఐఎల్ ఆసుపత్రికి ఎస్ఈఐఎల్ సంస్థ సీఈవో జన్మేజయ మహాపాత్రతో కలిసి సోమిరెడ్డి గురువారం భూమిపూజ చేశారు. సోమిరెడ్డి మాట్లాడుతూ..1.87 ఎకరాల్లో నిర్మించే ఈ ఆసుపత్రి ముత్తుకూరు, వెంకటాచలం, టీపీ గూడూరు, నెల్లూరు గ్రామీణ మండలాల ప్రజలకు ఉపయోగపడనుందన్నారు. తొలి విడతగా 20 పడకలతో ప్రారంభించి దశలవారీగా 50 పడకలకు పెంచేందుకు సంస్థ సిద్ధంగా ఉందన్నారు. సమీపంలోనే నర్సింగ్ శిక్షణ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే రూ.1.10 కోట్లతో సీహెచ్‌సీలకు వైద్య పరికరాలు అందించిన సదరు సంస్థ మరో రూ.4 కోట్లతో పీహెచ్‌సీల్లో వసతులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ● తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెంలో రూ.14 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు ప్రారంభించారు. రూ.36 లక్షలతో నిర్మించనున్న హెల్త్‌క్లినిక్, రూ.20 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ కేంద్రానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి శంకుస్థాపన చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షులు రఘుబాబు, సర్పంచి చైతన్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ● తెదేపా సీనియర్ నేత గాలి వెంకటసుబ్బారెడ్డి(70) మృతి చెందడం బాధాకరమని, పార్టీకి తీరని లోటని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మనుబోలు మండలం పిడూరుపాలెంలో వెంకటసుబ్బారెడ్డి ఉత్తరక్రియల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సోదరుడు ఏఎంసీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భూమి పూజలో సోమిరెడ్డి, అధికారులు

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే పాశిం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వాకాడు, చిట్టమూరు మండలాల అభివృద్ధికి సహకరించాలని, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

తోటపల్లిగూడూరు, కొడవలూరు : తోటపల్లిగూడూరు మండల పరిధిలోని గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ స్వర్ణలత సూచించారు. గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శేషమ్మ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ● కొడవలూరు మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించి పంచాయతీ కార్యదర్శులు నిధులు డ్రాచేయాలన్నారు. కొత్తవంగల్లులో యూరియా పంపిణీలో పక్షపాతం వహించారని, సక్రమంగా పంపిణీ చేయలేదని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు.

ప్రమాదాల దారి

వెంకటాచలం మండలం పలుకూరు వారి పాళెం నుంచి ఇడిమేపల్లి, ఈదగాలికి వెళ్లే దారి అధ్వానంగా ఉంది. కొన్ని చోట్ల అడుగులోతు గుంతలు ఏర్పడ్డాయి. ఎక్కువ మంది ఇడిమేపల్లి, ఈదగాలితో పాటు సర్వేపల్లి, పూడిపర్తి, ఎగువమిట్ట తదితర గ్రామాలకు వెళుతుంటారు. పలుకూరి వారి పాళెం మరొక వైపున ఉన్న జంగాలపల్లి రోడ్డు సైతం ఇలాగే ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, వెంకటాచలం

ఇలాగైతే సాగునీరందేదెలా..!

వావిళ్లలోని చెరువులో గుర్రపుడెక్క గుట్టలుగా పేరుకుపోయింది. దిగువకు సాగునీటికి అడ్డంకిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. పలుచోట్లలో ఇదే పరిస్థితి ఉందని అన్నదాతలు వాపోతున్నారు.–న్యూస్‌టుడే,విడవలూరు

పొంచి ఉన్న ప్రమాదం



సైదాపురం మండలం చాగణం, రాజుపాళెం గిరిజన కాలనీలో పాఠశాల పక్కన ఉన్న లోతైన గుంతలతో ప్రమాదం పొంచి ఉంది. వర్షాకాలంలో నీరుచేరితే విద్యార్థులు గుంతలో పడే ప్రమాదముంది. సంబంధిత అధికారులు దృష్టిసారించి విద్యార్థులు పడకుండా గుంతపై మూతబండలు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, సైదాపురం

కాలువ అధ్వానం.. పట్టించుకోని యంత్రాంగం

పొదలకూరు బాలాజీనగర్‌లోని నివాసాల వద్ద గల మురుగు కాలువ పిచ్చి మొక్కలతో పూడిపోయింది. మురుగు కదలక దుర్వాసన వస్తోంది. వ్యాధులు ప్రబలుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి శుభ్రం చేయాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

విద్యుత్తు స్తంభం సరిచేయరూ..!

పొదలకూరు టీపీనగర్‌లోని నివాసాల మధ్య విద్యుత్తు స్తంభం వాలిపోయి ప్రమాదకరంగా ఉంది. బలమైన గాలులు వీస్తే కూలిపోతుందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్తంభాన్ని సరిచేయాలని విన్నవిస్తున్నారు. ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ సిబ్బందికి చెప్పి సరిచేయిస్తామని పేర్కొన్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

జెట్టీ నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..!

న్యూస్‌టుడే, కోట

తీరంలో మత్స్యకారుల సౌకార్యర్థం రూ.కోటి నిధులతో గోవిందపల్లిపాళెం వద్ద జెట్టి నిర్మాణం పూర్తికాక మత్స్యకారులు అవస్థలు పడుతున్నారు. భారీ వర్షాలు, తుపాన్ల కారణంగా జెట్టి కింద మట్టి కోతకు గురవుతోంది. అలలను నియంత్రించడానికి, వేట పడవలను నిలపడానికి, బీచ్ కోతను అరికట్టడానికి - మత్స్యసంపదను ఆన్‌లోడ్ చేయడానికి వీలుగా 2019లో రూ.కోటి నిధులతో ర.భ శాఖ పర్యవేక్షణలో పనులు చేపట్టారు. నిధులు సరిపోక కొంత దూరం నిర్మించి వదిలేశారు. వాహనాలు నిలిపేందుకు వీలుగా ప్లాట్‌ఫామ్ లేక సమస్య తీవ్రంగా ఉందని మత్స్యకారులు చెబుతున్నారు. మరికొంత దూరం జెట్టిని నిర్మించాలని, ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవిస్తున్నారు. ఈ క్రమంలోనే పలు పర్యాయాలు సర్వేలు చేసి అదనపు నిధులు కోసం ప్రతిపాదనలు చేసినా పనులు చేపట్టలేదు. ర.భ అధికారులు మాత్రం నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని పేర్కొన్నారు.

అసంపూర్తి జెట్టీ నిర్మాణం

మైనింగ్ అనుమతిపై భిన్నాభిప్రాయాలు

సభలో మాట్లాడుతున్న జేసీ వెంకటేశ్వర్లు

సైదాపురం, న్యూస్‌టుడే: సైదాపురం సమీపంలో మైనింగ్ అనుమతుల మంజూరుకు గురువారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 793లో మైకా, పల్స్‌పర్, క్వార్ట్జ్ ఖనిజాలు వెలికితీసి తరలించేందుకు గాను పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాటు చేశారు. పలువురు స్థానికులు పాల్గొని తమ అభిప్రాయాల్ని వివరించారు. కమ్మవారిపల్లికి చెందిన కొందరు తమ గ్రామానికి సమీపంలో మైనింగ్ చేయడంతో స్థానికులకు పనులు లభిస్తాయన్నారు. సైదాపురంనకు చెదిన పలువురు మైనింగ్ నిర్వహణతో పంటలు దెబ్బతినే అవకాశముందన్నారు. ప్రజల అభిప్రాయాలను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు జేసీ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణశాఖాధికారి అశోక్ కుమార్, తహసీల్దారు సుభద్ర, మైనింగ్ యజమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అలరించిన రంగవల్లుల పోటీలు

పల్లిపాడులో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

గూడూరు పట్టణం, ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: పట్టణాల్లో బహుళ అంతస్తుల నివాసాలు ఎక్కువ కావడంతో మహిళలు ముగ్గులు వేయడం తగ్గిపోయిందని, సంస్కృతి సంప్రదాయలకు ప్రతీకలు రంగవల్లులని ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి తెలిపారు. గూడూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్నర్‌వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలను నిర్వహించి, విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ● ఇందుకూరుపేట మండల పరిధిలోని పల్లిపాడు డైట్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అక్కిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. కార్యక్రమంలో విద్యార్థినులు సీనియర్ అధ్యాపకురాలు సుధారాణి, హైమావతి, సుబ్బారావు, మాధవీలత, నీరజ, శ్రీనివాసులు, సుల్తానా, శీనయ్య, పద్మజ, హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు

గూడూరులో కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న డీఎస్పీ గీతాకుమారి

గూడూరు పట్టణం, కోవూరు, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ గీతాకుమారి తెలిపారు. గూడూరులోని అరుంధతీయవాడలో కార్డన్ సెర్చ్ గురువారం నిర్వహించారు. సరైన పత్రాలు లేని 14 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. ● సరైన ధ్రువ పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు హెచ్చరించారు. కోవూరులోని స్టౌబీడీ కాలనీ పరిసర ప్రాంతాల్లో 80 మంది పోలీసు సిబ్బందితో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలపై కేసులు నమోదు చేశారు.

సహకార ఉద్యోగుల రిలే దీక్ష

కోవూరు, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిబ్బంది గురువారం రిలేదీక్ష నిర్వహించారు. రైల్వేఫీడర్స్ రోడ్డులోని ఎన్డీసీసీ బ్యాంక్ ఎదుట ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించి వారికి రావాల్సిన ప్రయోజనాలను కల్పించాలని కోరారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

పుస్తకం బహుమతిగా ఇస్తున్న అధికారులు

వెంకటాచలం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టంగా కాకుండా... ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని డీవీఈవో కృష్ణారెడ్డి తెలిపారు. వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన కళాశాల 22వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అదజేశారు.

రైలు నుంచి జారిపడి యువకుడి దుర్మరణం

మనుబోలు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి యువకుడు దుర్మరణం చెందిన ఘటన మనుబోలు-గూడూరు రైల్వేస్టేషన్ల పరిధిలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. రైల్వే పోలీసుల వివరాల మేరకు.. గూడూరు వైపు నుంచి విజయవాడ వైపు వెళుతున్న రైల్లో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని యువకుడు(30) ప్రమాదవశాత్తు జారిపడడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే ఎస్సై హరిచందన ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. మృతదేహాన్ని నెల్లూరు జీజీహెచ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించండి

నరుకూరులో సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని డీఈఈ రమేశ్ సిబ్బందిని ఆదేశించారు. కొత్తూరు సబ్‌స్టేషన్‌లో గురువారం జరిగిన విద్యుత్తు అదాలత్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై నాలుగు అర్జీలు రాగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం వలన ప్రతి గ్రామంలో సర్వీసులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమస్యను అక్కడికక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. ఏడీఈ సురేంద్ర బాబు, ఏఈ నరసింహులు పాల్గొన్నారు. ● విద్యుత్తు సమస్యల పరిష్కారంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. నరుకూరు విద్యుత్తు కార్యాలయంలో విద్యుత్తు అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ లక్ష్మీనారాయణకు సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో పోలంరెడ్డి భేటీ

కోవూరు, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకులు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారా విజయబాబును ఏపీ ఈఎంసీఎల్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేశ్‌రెడ్డి గురువారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విజయబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ● నియోజక అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో పోలంరెడ్డి దినేశ్‌రెడ్డి చర్చించారు. నెల్లూరులో మాగుంట లేఅవుట్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు చెముకుల కృష్ణచైతన్య, బాల రవి, పాలూరి వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సేవా శిబిరం.. సామాజిక చైతన్యం

న్యూస్‌టుడే, కలువాయి, వెంకటాచలం

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు సేవాశిబిరాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గ్రామస్థులకు పరిసరాల శుభ్రత, ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. కలువాయి మండలం నూకనపల్లిలో డిగ్రీ కళాశాల విద్యార్థులు వారం రోజులపాటు ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందారు. ప్రిన్సిపల్ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో యాభై మంది వాలంటీర్లతో క్యాంపు ఏర్పాటు చేశారు. ● పాఠశాల, పంచాయతీ కార్యాలయం, కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు తొలగించడం, ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్డుకిరువైపులా మొక్కలు లేకుండా శుభ్రం చేయడం, వాటర్ ట్యాంకు పరిసర ప్రాంతాలను, బోరింగ్‌ల వద్ద శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లడం, పాఠశాల ఆవరణ శుభ్రపరచడం, విద్య, ఆరోగ్యం, పరిసరాల శుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పలు చోట్ల మొక్కలు నాటారు. గ్రామంలో వారు చేసిన పనులు చూసి ప్రజలు అభినందించారు.

గ్రామంలో సర్వే చేస్తున్న విద్యార్థినులు

● ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయడం అభినందనీయమని సర్పంచి మౌనిక తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారని గ్రామస్థుడు పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు వెంకటకృష్టారెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆరోగ్య సమస్యలపై సర్వే చేసి వైద్యశిబిరాలు నిర్వహించారని, బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ట్యాంకు వద్ద బ్లీచింగ్ చల్లుతున్న విద్యార్థులు

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

నక్ష సర్వేతో భూములకు రక్ష

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నక్ష (రీ సర్వే) కార్యక్రమం ద్వారా ప్రజల భూముల రక్షణ ఏర్పడుతుందని నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. గురువారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో వార్డు సచివాలయ నక్ష బృందం కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల సర్వే చేసి ప్రాజెక్టును నిర్వహిస్తున్నారని తెలిపారు. నగరంలో ఆస్తుల సర్వే వాటి సరిహద్దుల నిర్ణయంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిటీప్లానర్ రమణారావు, ఏసీపీలు వేణు, సతీష్, వార్డు సచివాలయాల ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వాణి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి అన్నారు. నగరంలోని కర్ణాలమిట్టలోని కార్పొరేషన్ స్కూల్లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారికి, నిరక్షరాస్యులు, అంగవైకల్యం ఉన్న వారికి ఉచిత న్యాయం అందుబాటులో ఉందని.. దీన్ని వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఏదైనా అవసరం ఉంటే న్యాయసేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివరామప్రసాద్, చైతన్యజ్యోతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ శంకరయ్య, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వైవో నందన్ సూచించారు. గురువారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో విద్యార్థులకు విజయ దీపిక స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. నగరపాలకసంస్థ పరిధిలోని 16 మున్సిపల్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు తిరుమలరాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయండి

నెల్లూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీపీఐ సీనియర్ నాయకులు పములూరు దశరథరామయ్య డిమాండ్ చేశారు. నెల్లూరు రూరల్ మండలం సౌత్‌మోపూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఏపీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పములూరు హరి, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ, కోశాధికారి అప్పారావు, సహాయ కార్యదర్శులు జనార్దన్, మస్తాన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చదువులమ్మకు చేయూత..

పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి సాయం

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి నగదు సాయాన్ని అందిస్తున్న నిర్వాహకులు

అమెరికాలో నివాసం ఉంటూ ఉన్నత స్థానానికి చేరుకున్నా.. చదువు నేర్పిన దర్గామిట్ట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు తనవంతుగా సాయం చేస్తున్నారు.. నిడమనూరు నాగేశ్వరరావు. పేద విద్యార్థుల ఉన్నతికి ఆర్థికంగా.. పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తున్నారు. పాఠశాలలో 1988-89లో పదో తరగతి చదివిన ఆయన స్నేహితులతో కలిసి 'స్పందన ఫౌండేషన్‌'ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఫౌండేషన్‌కు ఛైర్మన్‌గా ఆయన వ్యవహరిస్తున్నారు. జిల్లా అధ్యక్షులుగా గుర్రం వెంకట సురేంద్రబాబు ఉంటూ ఇక్కడ స్నేహితులతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వసతుల కల్పన

2007లో స్పందన ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసిన ఆయన నగరంలోని దర్గామిట్ట జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మొదట్లో ఏటా విద్యార్థులకు యూనిఫాం, నోట్ పుస్తకాలు, సంచులు, చెప్పులు, విద్యాసామగ్రి అందించారు. ఈ వస్తువులను ప్రభుత్వమే అందించటం ప్రారంభించడంతో.. పాఠశాలల అభివృద్ధికి నిధులు అందిస్తున్నారు. బాలురకు రూ.1.50 లక్షల విలువైన శుద్ధ జల యంత్రం అందజేశారు. విద్యార్థులకు రూ.2 లక్షలు వెచ్చించి బెంచీలు వసతి కల్పించారు. పాఠశాల భవనాలకు రూ.90వేలు ఖర్చుచేసి రంగులు వేయించారు. బాలికల ఉన్నత పాఠశాలలో రూ.25వేలు వెచ్చించి వాటర్ ట్యాంకు నిర్మించడంతోపాటు రూ.80 వేలతో వేదిక ఏర్పాటు చేయించారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు రూ.లక్ష వెచ్చించి బాలుర ఉన్నత పాఠశాల గోడలకు దేశ భక్తుల, ప్రముఖుల చిత్రాలను వేయించారు. దంతో ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రైవేట్‌గా 300 మందికి కంప్యూటర్ శిక్షణ అందించారు.

పది విద్యార్థులకు నగదు అందజేత

పాఠశాల విద్యా 2007 నుంచి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలుస్తున్న విద్యార్థులకు నగదు సహాయాన్ని అందించారు. 2023, 2024, 2025లో పాఠశాలలో పదో తరగతిలో 500 మార్కులు సాధించిన ప్రతి ఒక్కరికీ రూ.5వేల చొప్పున నగదు పురస్కారాలు ఇస్తున్నారు.

ప్రోత్సహిస్తే ఉన్నతస్థాయికి..

- నిడమనూరు నాగేశ్వరరావు

పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ, ప్రతిభావంతులకు నగదు పురస్కారాలను అందిస్తున్నాం. పేద విద్యార్థులకు మంచి చదువులు నేర్పి ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారు.

సిబ్బంది సమస్యల పరిష్కారానికి వినతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ పి.వెంకటరమణ చేతుల మీదుగా ఏపీ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల అసోసియేషన్ అసోసియేషన్ డైరీ 2026ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది పోలీసు సిబ్బంది మాదిరిగా ఉద్యోగ నియామకాల్లో కోటా ఇవ్వాలని, సరెండర్ లీవ్‌లు మంజూరు చేయాలని అసోసియేషన్ కోరిందని రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు.

విద్యుత్‌దీపాలు, కాలువల నిర్మాణంపైనే అర్జీలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మంత్రి నారాయణ ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. గురువారం 44వ డివిజన్ ఆచారివీధిలోని వార్డు సచివాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో మౌలిక వసతులు, రోడ్లు, విద్యుద్దీపాలు, కాలువల నిర్మాణం తదితర అంశాలపై అర్జీలు వస్తున్నాయన్నారు. వినతులను ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించిన సమయంలోపు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వాసుబాబు, నాయకులు హరికృష్ణ, నాగేశ్వరరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

చెక్కు అందిస్తున్న పుల్లారెడ్డి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు వనంతోపులోని జనహిత వార్ధక్య ఆశ్రమ విద్యార్థి శ్రీకర్ బీటెక్ ఎంటెక్ కోర్సు చదివేందుకు విశ్రాంత సబ్ ఇన్‌స్పెక్టర్ జీవీ పుల్లారెడ్డి.. కుమారుడు, కోడలు ధనుష్‌రెడ్డి, సంధ్యారాణి పేర్లపై రూ.20వేల చెక్కును అందించారు. గురువారం ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీ సాంబశివరావుకు అందజేశారు. అలాగే అనకర్ల రోస్ మేరీ, విజయరావు కుమార్తె ఆంతోని సోనియా మరియారాణి పుట్టిన రోజు సందర్భంగా రూ.5వేలు అందించారు. సంక్రాంతిని పురస్కరించుకుని సబ్ ఇన్‌స్పెక్టర్ తక్కోలు వెంకటేశ్వర్లు తినుబండారాలను పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ మురళీకృష్ణ బియ్యం బస్తాను అందించారు. కార్యక్రమంలో హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్ రావు, ఆర్.ఇందిరా, అరవ పరిమళ, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా నెల్లూరు ఆర్టీసీ-1 డిపోలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తరచూ జరిగే ప్రమాదాలపై డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులకు డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల నివారణకు పాటించాల్సిన మెలకువలను తెలియజేశారు. శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన అనే నినాదంతో రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఆర్టీసీ డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న డీఎం వెంకటేశ్వర్లు

గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించండి

మాట్లాడుతున్న ఎంపీపీ విజయకుమార్

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ బూడిద విజయకుమార్ పేర్కొన్నారు. నగరంలోని రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఇరిగేషన్, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు.

ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు దృష్టిసారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. ఎంపీడీవో వెంకట రమణమ్మ, ఏవో శైలేంద్రకుమార్, డీటీ నాజర్, వైస్ ఎంపీపీలు రవీందర్‌రెడ్డి, దేవసేనమ్మ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయ ఆవరణలో చెత్త తొలగింపు

నెల్లూరు(విద్య): నగరంలోని విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో చెత్త పేరుకుపోయి అపరిశుభ్రత నెలకొంది. సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో చిత్ర కథనం రాగా.. అధికారులు స్పందించి గురువారం చెత్త తొలగించారు.

రికార్డుల పరిశీలన

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ గురువారం పరమేశ్వరీనగర్‌లోని వక్ఫ్‌బోర్డు స్థలంలో నూతనంగా నిర్మించనున్న డాక్టర్ అబ్దుల్ కలాం అంతర్జాతీయ పాఠశాల నిర్మాణ స్థలాన్ని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ప్లాట్‌ఫారంపై ఆగని బస్సులు

నెల్లూరు ఆర్టీసీ ప్రధాన బస్టాండ్‌లో గూడూరుకు వెళ్లే బస్సులు ఎక్కువగా ప్లాట్‌ఫారంపై ఆగడం లేదు. బస్సులు బయటకు వెళ్లే మార్గంలో ఆగుతుండటంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వాటి కోసం వేచి ఉండాలన్నా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పరిశీలించి ప్లాట్‌ఫారంలో ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ)

రహదారి ఛిద్రం

నెల్లూరు- పొట్టేపాలెం రోడ్డు పలు చోట్ల ఛిద్రంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లో తారు లేచిపోయి కంకర తేలింది. నెల్లూరు రూరల్, బుచ్చిరెడ్డిపాలెం మండలాలతో పాటు నరసింహకొండ, జొన్నవాడ పుణ్యక్షేత్రాలకు నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి పూట గుంతలు కన్పించక పోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ఆదమరిస్తే ప్రమాదమే..

నగరంలోని మైపాడు రోడ్డు ప్రశాంతినగర్ ఆంజనేయ దేవాలయం సమీపంలో ప్రధాన మార్గం నుంచి మొదటి అడ్డరోడ్డుకు వెళ్లే ప్రాంతంలో కల్వర్టు వద్ద డ్రైనేజీ పైపులు వేశారు. అక్కడ మళ్లీ రోడ్డు పనులు చేయలేదు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు ఏ మాత్రం ఆదమరిచినా గుంతలో పడిపోతారు.–న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

కల్వర్టుకు మరమ్మతులు

కృషి విజ్ఞాన కేంద్రం వెళ్లే రోడ్డు ఎదురుగా సప్తగిరి కాలనీ మార్గంలో కల్వర్టు స్లాబు సిమెంటు పెచ్చులు ఊడి, కమ్ములు బయటపడ్డాయి. రాకపోకల సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై కథనం ఈనాడులో ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కల్వర్టు మరమ్మతు పనులు చేశారు. స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.– న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

విద్యార్థులకు బహుమతులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేట సరస్వతి సమాజంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇటీవల సంక్రాంతి పండగ విశిష్టతపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. 27 విద్యార్థులు ఎంపికయ్యారు. సరస్వతి సమాజ అధ్యక్షులు పెంచలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల కేంద్ర బాలసాహిత్య పురస్కారం అందుకున్న గంగిశెట్టి శివకుమార్ పాల్గొన్నారు. వీరు విద్యార్థులకు బహుమతులు అందించారు.

అధికారులకు సత్కారం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈగా విధులు నిర్వహిస్తూ అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు బదిలీపై వెళుతున్న కె.రామమోహనరావు, నూతనంగా ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన షేక్ రహంతుజానీలను నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కమిషనర్ నందన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన అధికారి సేవలను కొనియాడారు. గురువారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో అభినందన సభను నిర్వహించారు. పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ అభినందన

కేసును ఛేదించిన పోలీసులతో ఎస్పీ, అదనపు ఎస్పీ

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం): కొడవలూరు మండలం కొత్త వంగల్లుకు చెందిన పేట కోటేశ్వరమ్మ(68) హత్య కేసును ఛేదించేందుకు కృషి చేసిన నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు, కొడవలూరు, కోవూరు, కృష్ణపట్నం పోర్టు సీఐలు సురేంద్రబాబు, వి.సుధాకర్ రెడ్డి, రవి నాయక్, వెంకటాచలం, సీసీఎస్, మహిళా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు పి.సుబ్బారావు, సీహెచ్ సీతారామయ్య, టీవీ సుబ్బారావు, సిబ్బంది తదితరులను ఎస్పీ గురువారం నెల్లూరులో అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర, గ్రామీణ డీఎస్పీలు ఎం.గిరిధర్, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

గాలిపటం ఎగుర వేయొద్దన్నందుకు దాడి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: మూలాపేట కొండదిబ్బ ప్రాంతంలో సనోజ్ కుమార్, సోనియా దంపతులు నివాసం ఉంటున్నారు. వారి పక్కింట్లో నివాసం ఉంటున్న బాలాజీ, మురగన్ మరికొందరు గురువారం గాలిపటాలు ఎగురవేస్తూ సోనియా ఇంటి మిద్దెపైకి వెళ్లారు. మిద్దెపైన పైపులు ఉన్నాయని, ఇక్కడ ఎగురవేయొద్దని దంపతులు వారికి సూచించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వారు దాడి చేశారు. ఈ మేరకు బాధితులు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

22 వాహనాలు స్వాధీనం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని చిన్నబజారు పోలీసు స్టేషన్ పరిధిలోని మనుమసిద్ధి నగర్‌లో పోలీసులు గురువారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని పరిశీలించారు. వాహన పత్రాలు సరిగా లేని 22 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నగర ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం.గిరిధర్ ఆధ్వర్యంలో నగర ఇన్‌స్పెక్టర్లు కోటేశ్వర రావు, వేణుగోపాల్ రెడ్డి, వైవీ సోమయ్య, కల్యాణ రాజు, కె.శ్రీనివాస రావు, సాంబశివరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

కదులుతున్న రైలు నుంచి దిగి తీవ్రగాయాలు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: కదులుతున్న రైలు నుంచి దిగిన ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన గురువారం రాత్రి నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. ఒంగోలుకు చెందిన పి.నాగరాజు కోవూరులో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం రైలులో నెల్లూరుకు చేరుకున్నారు. రైలు మూడో నంబరు ప్లాట్‌ఫారమ్‌పైకి చేరుకుంటుండగా కిందకు దిగేశారు. అదుపుతప్పి రైలు, ప్లాట్‌ఫాం మధ్యలో చిక్కుకుపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 సాయంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించండి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: వసతి గృహంలోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచించారు. గురువారం నెల్లూరురూరల్ నియోజకవర్గం 32వ డివిజన్ వెంగళరావునగర్ బి-బ్లాక్‌లోని బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. కార్పొరేటర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: మహిళ విషయమై చెలరేగిన వివాదంలో దారుణ హత్యకు గురైన చిన్న నరసింహ అలియాస్ శివ (30) హత్య కేసులోని ఇద్దరు నిందితులను సంతపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ అజిత కేసు వివరాలను వెల్లడించారు. సాయి, అశోక్‌లను గురువారం వెంకటేశ్వరపురం ఫ్లైఓవరు బ్రిడ్జి వద్ద అరెస్టు చేశారు. కేసును ఛేదించి ఇన్‌స్పెక్టరు సోమయ్యతో పాటు ఎస్సై జి.బాలకృష్ణ, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు.

చీకటి కార్యకలాపాలపై దాడులు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరుగ్రామీణ పరిధి ద్వారకామాయి నగర్‌లోని నూతన లేఅవుట్‌లో ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న చీకటి కార్యకలాపాలపై పోలీసులు దాడులు చేశారు. ముగ్గురు యువతులు, ఇద్దరు విటులను గుర్తించి స్టేషన్‌కు తీసుకెళ్లారు. దాడుల్లో నెల్లూరుగ్రామీణ ఇన్‌స్పెక్టర్ జి.వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: పొదలకూరురోడ్డు ఎన్‌సీసీ కాలనీలో కుక్కల సమస్య అధికంగా ఉంది. వీధుల్లో గుంపులుగా చేరి ప్రజలపై దాడులు చేస్తున్నాయి. పిల్లలను బయటకు పంపాలంటే చాలా భయమేస్తోంది. **- శాంతకుమారి**

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. **డా॥ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి**

? ములుమూడి బస్టాండు కంసాలివీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. **- సుబ్బారావు, స్థానికుడు**

? ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలోని కాలువల్లో పూడికతీయక ఇబ్బందులు పడుతున్నాం. **- రఘు**

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.

– డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

? నగరంలోని స్టోన్‌హౌస్‌పేట ప్రాంతం ప్రకాష్‌నగర్, ఉడ్‌హౌస్ సంఘం మధ్య రోడ్డులో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. **- పద్మ**

✓ వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం.

- ముజాహిద్దీన్, డీఈ, నగరపాలక సంస్థ

–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

పార్వీ సినిమాస్ (ఎం.ఐ) షెడ్యూల్: స్క్రీన్ 1..రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్ 2..రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్ 3.రాజాసాబ్ (తెలుగు), **పార్వీ సినిమాస్ (స్పైస్):** స్క్రీన్..1.రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్ 2.రాజాసాబ్ (తెలుగు) , స్క్రీన్ 3.రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్.4..రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్.5..రాజాసాబ్ (తెలుగు), **రైన్ సినిమా షెడ్యూల్:** స్క్రీన్..1 రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్ 2. రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్ 3. రాజాసాబ్ (తెలుగు), స్క్రీన్ 4. రాజాసాబ్ (తెలుగు)

చలిలో రక్షణ లేని విధులు

పనులు చేస్తున్న కార్మికులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: జిల్లాలో రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. చలి వణికిస్తోంది. పారిశుద్ధ్య కార్మికులు తెల్లవారుజామునే ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తున్నారు. వారికి కేటాయించిన ప్రదేశాలకు చేరుకుని చెత్తను తొలగిస్తూ నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దుతున్నారు.

నెల్లూరునగరం 150 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ప్రతి రోజూ 320 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. 54 డివిజన్లు ఉండగా.. 877 మంది ఆప్కాస్, 344 మంది శాశ్వత కార్మికులు, 200 మంది కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి చలి నుంచి రక్షణ పొందేందుకు చలి కోట్లు, చేతులకు తొడుక్కునే గ్లౌజులు లేవు. ఆప్రాన్ దుస్తులు, రెయిన్‌కోట్లు, బూట్లు, సబ్బులు, కొబ్బరి నూనె, మాస్కులు పంపిణీ చేయకపోవడంతో కార్మికులు వణుకుతూనే చెత్తను ఊడ్చుతున్నారు. తమ కష్టాలను ఎవరూ పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చలి నుంచి రక్షణకు వస్తువులు ఇవ్వాలని కోరుతున్నారు.

పర్వీన్‌కు కామదేను అవార్డు

నెల్లూరు(టౌన్): ప్యూర్ స్మైల్ సేవా సంస్థ తరపున చేస్తున్న సేవలకు కామదేను రాష్ట్ర అవార్డు లభించింది. గురువారం తిరుపతిలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్-2025 కామదేను రాష్ట్ర అవార్డును ఆ సంస్థ నిర్వాహకురాల నుంచి అందుకున్నారు.

వేడుకగా శోభాయాత్ర

శోభాయాత్రలో పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న భక్తులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: కుర్తాళం పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శ్రీ దత్తేశ్వరానంద భారతీ మహాస్వామి గురువారం నెల్లూరుకు వచ్చారు. ఈ సందర్భంగా పలు హిందూ, ధార్మిక సంస్థల ప్రతినిధులు స్వాగతం పలుకుతూ నెల్లూరులో భారీ శోభాయాత్ర నిర్వహించారు. చిల్డ్రన్స్‌పార్కు వద్ద ఉన్న సాయిబాబా మందిరం నుంచి ఊరేగింపు ప్రారంభమై పప్పులవీధిలోని గురుదత్తాత్రేయ మఠం వరకుసాగింది. దత్త మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు.

నూర్‌బాషాలను ఆదుకోవాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నూర్‌బాషాలను ఆదుకోవాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజామస్తాన్ కోరారు. గురువారం నగరంలోని ఆ సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌గా మార్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భాజపా నేతలతో భేటీ

నెల్లూరు(పద్మావతి సెంటర్): నగరంలోని భాజపా కార్యాలయంలో గురువారం ఆ పార్టీ నేతలతో నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మర్యాదపూరకంగా భేటీ అయ్యారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు కర్నాటి అంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, ఈశ్వరయ్య, రాజేష్, దాసరి ప్రసాద్ పాల్గొన్నారు.

న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ నేడు

నెల్లూరు(లీగల్): న్యాయవాదుల సమస్యలపై పోరాడుతున్న స్టేట్ బార్ ఫెడరేషన్‌కు సంఘీభావంగా శుక్రవారం కోర్టు విధులు బహిష్కరించాలని నిర్ణయించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అయ్యప్పరెడ్డి, ఎన్.నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలులోకి తేవాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

యూనియన్ డైరీ ఆవిష్కరణ

నెల్లూరు(టౌన్): జిల్లా సెర్ప్ యూనియన్ డైరీని గురువారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో కలెక్టర్ హిమాన్షు శుక్లా, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కృష్ణయ్య, డి.శ్రీధర్, నాయకుల రెహానా, సతీష్, మధుసూదన్‌రావు, వెంకటేశ్వర్లు, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంతల దారులు.. రాకపోకలకు అవస్థలు

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నెల్లూరు నగరంలో పలు రహదారులు రూపు కోల్పోతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక బాగుపడగా.. మళ్లీ యథాస్థితికి చేరుతున్నాయి. అసలే అంతంతమాత్రంగా ఉన్న రహదారులు ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వానంగా తయారయ్యాయి. కొండాయపాలెంగేట్ నుంచి పొదలకూరురోడ్డుకు వెళ్లే రోడ్డు గోతులమయంగా మారింది. ఈ మార్గం వాహనాల రాకపోకలకు కీలకంగా ఉంది. జీఎన్‌టీ రోడ్డు నుంచి మలుపు తిరిగే చోట పూర్తిగా దెబ్బతినింది. మలుపు వద్ద కొంత భాగం ఉన్న తారురోడ్డు రాళ్లతో నిండిపోయింది. రాళ్ల తేలి మట్టి పేరుకుపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మిగిలినది సిమెంట్ రోడ్డు అయినా అడుగడుగునా పగిలి గుంతలుగా తయారైంది.

అంబేడ్కర్ భవన్ వద్ద రోడ్డు దుస్థితి

ప్రమాదకరంగా పైపులైన్ వాల్వ్‌లు

ఈ మార్గంలో కల్వర్టులు, పైపులైన్ వాల్వ్‌లు ప్రమాదకరంగా ఉన్నాయి. వాల్వ్ గుంతపై ఉన్న సిమెంట్ పలకలు శిథిలావస్థకు చేరాయి. నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నా కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడంతో అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.

ఇష్టానుసారంగా తవ్వేయడంతో..

కేవీఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉండే బ్రహ్మానందపురంలోని రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. ఈ మార్గంలో అనేక చోట్ల రోడ్డును అడ్డంగా తవ్వేయడంతో వాహనదారులు నానాపాట్లు పడుతున్నారు. గుంతలతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వారు వాపోతున్నారు. గత కొన్నేళ్లుగా రోడ్ల పరిస్థితి ఇలాగే ఉన్నా ఎవ్వరూ పట్టించుకోవడంలేదని స్థానికులు అంటున్నారు. వర్షం వస్తే ఎక్కడ గుంత ఉందో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారులకు కనీసం మరమ్మతులైనా చేయించాలని కోరుతున్నారు.

(c) eenadu

రూ.425 కోట్లతో ఇస్కాన్ మందిరం

నిర్మాణ ప్రాంతంలో భూమి చదును పనులు

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మక ఇస్కాన్ ఆధ్యాత్మిక మందిరం, బేస్‌క్యాంప్‌ను రూ.425 కోట్లతో నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. బేస్ క్యాంపు ద్వారా ప్రత్యక్షంగా 1035మందికి, పరోక్షంగా 3వేలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. పెనుకొండలో ప్రఖ్యాతిగాంచిన ఘనగిరిశ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉన్న కొండపై ఇస్కాన్ ఆధ్యాత్మిక మందిరంతోపాటు సాంస్కృతిక బేస్‌క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహబోర్డు పచ్చజెండా ఊపిందని, ఇందుకోసం 60 ఎకరాల్లో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆమోదం లభించిందన్నారు. త్వరలోనే ఇస్కాన్ పనులు ప్రారంభం కానున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కేటాయించినందుకు మంత్రి సవిత సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాంబు బెదిరింపు.. అప్రమత్తం!

గుర్తుతెలియని వ్యక్తుల ఈ-మెయిల్ నుంచి కోర్టు మెయిల్‌కు బాంబు దాడులు చేయనున్నట్లు మెసేజ్ రావడంతో ఉమ్మడి జిల్లా కోర్టులో అప్రమత్తమయ్యారు. పోలీసులు కోర్టు లోపల, ప్రాంగణం అంతా బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో గాలించారు.

- న్యూస్‌టుడే, అనంత నేరవార్తలు

డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

వేదిక నమూనాలకు ఆకృతులను దిద్దుతున్న శిల్పులు

కోవెల.. కొత్త కళ

పుణ్యక్షేత్రం: ప్రసిద్ధి చెందిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.

పనులు ఎలా?: ప్రకాశం జిల్లా బల్లికురవ గ్రామం కొండలో 327 అడుగుల లోతులో ఉన్న గ్రానైట్ కృష్ణ శిలలను తెప్పించారు. దేవస్థానంలో గర్భాలయం, విమాన గోపురం, అర్ధమండపం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గర్భాలయానికి మొదటి భాగంలో ఉంచే ఉపపీఠం, అధిష్ఠానం నమూనాల ఆకృతుల పూర్తయ్యాయి. వేదికను తీర్చి దిద్దుతున్నారు.

దాతలు : నవోదయ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ రాయచూరుకు చెందిన ఎస్. రాజేంద్రరెడ్డి రూ.5 కోట్లు సమకూర్చారు. మహామండపం నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన చల్లా అంజనప్రసాద్ రూ.4 కోట్లు అందించారని ఈవో తెలిపారు.

ఎప్పటికి పూర్తి?: దాతల విరాళాలతో దేవాదాయశాఖ కమిషనర్ అనుమతితో పనులు జరుగుతున్నాయి. మొత్తం పనులను 6 నెలల్లో పూర్తిచేయడానికి సంకల్పంతో ఉన్నాం.

- ఎం.విజయరాజు, డిప్యూటీ కమిషనర్, కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం.

శిల్పులు ఎవరు?: తమిళనాడు నుంచి 22 మంది శిల్పకళాకారులు వచ్చి శిలలకు ఆకృతులు చేస్తున్నారు. సంక్రాంతి తరువాత మరో 50 మంది శిల్పులు వస్తున్నారు. విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సుబ్రమణి (స్థపతి) పనుల్ని పర్యవేక్షిస్తున్నారు.

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

మాతాశిశు మరణాల నియంత్రణే ధ్యేయం

పుట్టపర్తి పట్టణం: మాతాశిశు మరణాలు తలెత్తకుండా, తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండేలా గట్టి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపైనే ఉందని జిల్లా వైద్యాధికారి ఫైరోజాబేగం తెలిపారు. వైద్యాధికారులతో సమీక్షా సమావేశం జరిపి పలు సూచనలు చేశారు. డిసెంబరులో ఒక తల్లి, ఏడుగురు శిశువులు మరణించారన్నారు. కారణాలు తెలుసుకొని వెంటనే అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

మరల్లో మన సత్తా

■ పవన విద్యుత్తు ఇతర ప్రాంతాలకు సరఫరా!

న్యూస్‌టుడే, ఉరవకొండ

అనంతపురం జిల్లా అంటే కరవు గుర్తుకు వస్తుంది. ఆ మాట చెరిగిపోయి ఇపుడు పవన విద్యుత్తుకు కేరాఫ్‌గా నిలుస్తోంది. ఉరవకొండ పవన విద్యుదుత్పత్తికి కేంద్రంగా మారింది. గాలి మరలు ఉత్పత్తి చేసే విద్యుత్తును స్వీకరించి ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడానికే ఉరవకొండ మండలం పెద్ద ముష్టూరు వద్ద 105 ఎకరాల్లో ట్రాన్స్‌కో 14 ఫీడర్లతో 1630 మెగా వోల్ట్- ఆంపియర్ (ఎంవీఏ) సామర్థ్యంతో 220 కేవీ ఉప కేంద్రాన్ని నిర్మించింది. దీనిని 2016లో అందుబాటులోకి తీసుకొచ్చారు.

603 గాలిమరలు : నింబగల్లు, ఆమిద్యాల, ఇప్పేరు, వజ్రకరూరు, బెళుగుప్ప ప్రాంతాల్లో

1500 మెగావాట్లు: గాలి మరల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తు మొత్తం సామర్థ్యం

1467ఎంవీ: గరిష్ఠంగా ఒక రోజులో స్వీకరించిన విద్యుత్తు

3.2 కోట్ల యూనిట్లు: ఒకరోజులో గాలి మరలు సంపూర్ణంగా తిరిగిన సమయంలో రికార్డైన విద్యుత్తు

2.8 కోట్ల యూనిట్లు: ఈ ఏడాది గరిష్ఠంగా ఒక రోజులో సరఫరా చేసింది.

సరఫరా ఎక్కడికి

ఉత్పత్తి అయిన పవన విద్యుత్తును ఇక్కడి నుంచి తాడిపత్రి సమీపంలో తలారి చెరువు, హిందూపురం, తెలంగాణలోని వెల్గటూరులోని విద్యుత్తు ఉపకేంద్రాలకు 400 కేవీ ఫీడర్లతో సరఫరా చేస్తారు. ఇక్కడ తక్కువ వచ్చినా అక్కడి నుంచి తీసుకొనే సామర్థ్యం ఉంది.

ఘనత: విద్యుత్తు సామర్థ్యం కలిగినదిగా పెద్ద ముష్టూరు కేంద్రానికి గుర్తింపు దక్కింది. కార్యకలాపాలన్నీ బెంగళూరు కేంద్రంగా నడుస్తాయి. సబ్‌స్టేషన్ ఆటోమేషన్ సిస్టమ్ (ఎస్ఏఎస్)ను కలిగి ఉంది. అధిక ఓల్టేజ్‌ను నియంత్రించడానికి రెండు రియాక్టర్లను ఏర్పాటు చేశారు. ఈ ఉపకేంద్రం నిర్వహణలో అధికారులు ఉత్తమ అవార్డును అందుకోవడం విశేషం. పవన, సౌర విద్యుత్తు ఉత్పత్తికి పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ముందు ముందు ఈ కేంద్రానికి మరిన్ని ఘనతలు దక్కే అవకాశం ఉందని ఈఈ రమణమూర్తి చెబుతున్నారు.

తూకమేసి.. మోసం చేసి!

● పక్కదారి పడుతున్న చౌకబియ్యం ● కొందరు డీలర్ల దందా

ఈనాడు, అనంతపురం, పుట్టపర్తి

పేదల బియ్యం పంపిణీలో అక్రమాలను అరికట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతున్నా మార్పు రావడం లేదు. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల సహకారంతో.. డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడుతూ బియ్యాన్ని నొక్కేస్తున్నారు. తర్వాత వాటిని వ్యాపారులకు విక్రయించి జేబులు నింపుకొంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

కార్డులు	: 12.50 లక్షలు
దుకాణాలు	: 3,012
ఎంఎల్ఎస్ పాయింట్లు	: 24
ప్రతినెలా బియ్యం	: 18వేల టన్నులు

ఒక్కో కార్డుపై మూడు కిలోలు..

● రేషన్ షాపుల్లో బియ్యాన్ని తూచేందుకు ఒకటిన్నర కిలోల బరువున్న డబ్బా వినియోగించి అరకిలో కోత వేస్తున్నారు. ఒక్కసారికి 20 కిలోలు తూస్తున్నారు. జిల్లాలో ఒక్కో రేషన్ కార్డుకు సంబంధించి సగటున నలుగురు నుంచి ఆరుగురు ఉంటున్నారు. ఒక్కో కార్డుకు రెండు లేదా మూడుసార్లు బియ్యం కొలిచి ఇవ్వాల్సి వస్తుంది. ఇలా ఒక్కో కార్డుపై 3కిలోల నుంచి 5 కిలోలు నొక్కేస్తున్నారు.

● అంత్యోదయ, అన్నపూర్ణ కార్డుదారుల్లో ఒక్కరు ఉన్నా 35 కిలోలు ఇవ్వాలి. చాలామందికి అవగాహన లేకపోవడంతో వారికి 5 కిలోలు ఇచ్చి పంపుతున్నారు.

● ఉమ్మడి జిల్లాలో ప్రతినెలా 9వేల క్వింటాళ్ల నుంచి 10 వేల క్వింటాళ్ల బియ్యం పక్కదారి పడుతోంది. తూకాల్లో మోసాలపై కార్డుదారులపై ఫిర్యాదు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

● కార్డుదారులు అడిగితే తప్ప చక్కెర ఇవ్వడం లేదు. కిలో రూ.17 గాను రూ.20 వసూలు చేస్తున్నారు.

నిల్వ కేంద్రాల్లో..

మండల నిల్వ కేంద్రాల్లో (ఎంఎల్ఎస్ పాయింట్లు) సంచి బరువుతో కలిపి 50 కిలోలుగా తూకం వేస్తున్నారు. ఒక్కో సంచికి కిలో బియ్యాన్ని అక్కడే నొక్కేస్తున్నారు. 50 బస్తాలకు ఒకటి పక్కన పెట్టేస్తున్నారు. ఇలా ఇరు జిల్లాలకు కలిపి ప్రతినెలా 18 వేల టన్నుల బియ్యం వస్తోంది. ఈ లెక్కన ఎంఎల్ఎస్ పాయింట్ల వద్దే ప్రతి నెలా 3600 క్వింటాళ్ల బియ్యం పక్కదారి పడుతోంది. ఇలా ఎంఎల్ఎస్ పాయింట్లు, చౌకదుకాణాల్లో నొక్కేసిన బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారు.

అదనంగా రాళ్లు పెట్టి..

ఓబుళదేవరచెరువు మండలంలోని పలు చౌకదుకాణాల్లో బియ్యం తుకాల్లో మోసం జరుగుతోంది. 5 కిలోల బియ్యానికి అరకిలో రాయి, 10 నుంచి 25 కిలోల బియ్యానికి కిలో రాయి పెట్టి తూకం వేస్తున్నారు. కొన్ని దుకాణాల్లో కార్డుదారుడు తీసుకొచ్చిన సంచితో పాటు అదనంగా రెండు సంచులు పెట్టి బియ్యం తూకం వేసి ఇస్తున్నారు. ఇంటికెళ్లి చూడగా తేడాలు వస్తున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు.

ఆవిష్కరిస్తాం.. రైతుల కన్నీరు తుడుస్తాం

ప్రయోగం

ఆధునిక వ్యవసాయం - వాణిజ్యం విభాగం కింద తేనెటీగల పరాగ సంపర్కం అనే అంశంలో.

ఎంపిక

రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీల్లో హర్షిణి, అనుష్క, అజయ్ కుమార్, ఆదర్శ మొదటి స్థానం సాధించి జాతీయ స్థాయి నైపుణ్య పోటీలకు ఎంపికయ్యారు. మారుమూల మండలం నుంచి జాతీయ స్థాయి నైపుణ్య పోటీలకు అర్హత సాధించడం విశేషం.

నేపథ్యం : 2025 డిసెంబరు 27న విజయవాడలో నిర్వహించిన నైపుణ్య పోటీల్లో రొద్దం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచి, రూ.25 వేల నగదు బహుమతితోపాటు, ప్రశంసాపత్రం అందుకున్నారని హెచ్ఎం లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. మారుమూల మండలం నుంచి జాతీయస్థాయి నైపుణ్య పోటీలకు అర్హత సాధించడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

సన్నద్ధం బయోచార్, ఏరోఫోనిక్స్, హైడ్రోఫోనిక్స్ లాంటి నూతన ఆవిష్కరణల ద్వారా జాతీయస్థాయిలో సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నాం. భవిష్యత్తులో ఉన్నత విద్యనభ్యసించి శాస్త్రవేత్తలవుతాం.. వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలతో లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తాం. అన్నదాతల సంతోషమే లక్ష్యంగా ముందుకు వెళ్తాం.

- విద్యార్థులు హర్షిణి, అనుష్క, అజయ్‌కుమార్, ఆదర్శ పదోతరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, రొద్దం

– న్యూస్‌టుడే, పెనుకొండ, రొద్దం

రండి, రండి.. ఎంఎస్ఎంఈ ప్లాట్లు తీసుకోండి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లాలోని నెలకొల్పిన ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఏర్పాటు చేసిన ప్లాట్ల కోసం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఏపీఐఐసీ జెడ్ఎం నాగకుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ తరహా పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోందన్నారు.

ఎక్కడెక్కడ ఏర్పాటు?

కూడేరు, కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం, తాడిపత్రి మండలం ఊరిచింతల గ్రామాల్లో 31.49 ఎకరాల్లో 293 ప్లాట్లు సిద్ధం అయ్యాయి. కూడేరులో 7.23 ఎకరాల్లో 93 ప్లాట్లు, కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రంలో 12.30 ఎకరాల్లో 88 ప్లాట్లు, తాడిపత్రి మండలం ఊరిచింతలలో 10.86 ఎకరాల్లో 112 ప్లాట్లను పరిశ్రమల స్థాపనకు సిద్ధం చేశారు.

అనుమతులిలా

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమకు నచ్చిన పరిశ్రమ స్థాపనకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏకగవాక్ష పద్ధతిలో అన్ని రకాల అనుమతులు ఇస్తారు. సందేహాలు, అదనపు సమాచారం కోసం 91542 19850, 96663 30666 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

సబ్‌రిజిస్ట్రార్‌పై కలెక్టర్ ఆగ్రహం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: 'ప్రభుత్వ నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్లు చేపట్టాలి. అధిక రుసుం వసూలు చేసినా, అవినీతికి పాల్పడినా తీవ్ర చర్యలు తప్పవని' కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ హెచ్చరించారు. ఆయన గురువారం జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. డాక్యుమెంట్ రైటర్ల గదులు పరిశీలించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, క్రయ విక్రయాలు సక్రమంగా చేపట్టాలన్నారు. పలు దస్త్రాలు తనిఖీ చేశారు. కార్యాలయం అపరిశుభ్రంగా ఉందంటూ సబ్‌రిజిస్ట్రార్ మురళీకృష్ణ, సిబ్బందిపై మండిపడ్డారు. సీసీ కెమెరాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టరు కార్యాలయానికి సీసీ కెమెరాలను అనుసంధానం చేయాలని ఆదేశించారు. క్రయ, విక్రయదారులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రవర్తన మారకపోతే శాఖాపర చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తాగునీరు, శౌచాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సబ్‌రిజిస్ట్రారుకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యాలయంలో సిబ్బంది, క్రయవిక్రయదారులే ఉండాలన్నారు. ఇతరులు కార్యాలయ వ్యవహారాల్లో తలదూర్చినట్లు తెలిస్తే కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. అధిక మొత్తంలో రుసుం వసూలు చేస్తే తనకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

దస్త్రాలు తనిఖీ చేస్తున్న కలెక్టరు శ్యామ్‌ప్రసాద్

అదృశ్యం.. ఆందోళన

ధైర్యంగా నిలబడితేనే పరిష్కారం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సాధారణంగా వివాహితులు, యువతులు తమ సమస్యలను పరిష్కరించలేక ఒత్తిడికి గురవుతుంటారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో సంబంధాలు పెట్టుకోవడం వల్ల కుటుంబ సభ్యులకు, భాగస్వాములకు తెలియడం వల్ల సమస్యలు, వేధింపులు మరింత ఎక్కువ అవుతాయి. అత్తా కోడళ్లు, తల్లీకూతుళ్ల మధ్య గొడవలు జరుగుతుంటాయి. ఇవి మనస్తాపానికి గురి చేస్తుంటాయి. ఇలాంటి అదృశ్యం కేసులను నివారించడానికి కుటుంబ సభ్యుల మధ్య అవగాహన అవసరం. సమస్యల పరిష్కారానికి ఇంట్లోని వారే ప్రయత్నం చేయాలి.

సమస్యాత్మకం : అనంతపురం జిల్లాలో ఇటీవల కాలంలో అదృశ్యం కేసులు పెరుగుతున్నాయి.
కారణాలు: ప్రేమ, వ్యక్తిగత, ఆర్థిక కారణాలు, కుటుంబ కలహాలు, అపహరణ తదితరాలు
836 : 2025 సంవత్సరంలో మొత్తం అదృశ్యం ఘటనలు
500 మంది: ఆచూకీ లభ్యం
123: ఇప్పటివరకు ఆచూకీ తెలియని వారి సంఖ్య

అవగాహన లోపం

- శాంతామణి, అడ్మినిస్ట్రేటర్, సఖి కేంద్రం, అనంతపురం

భార్యాభర్తల మధ్య సరైన సమన్వయం, చొరవ లేకపోవడం గొడవలు జరిగి ఇద్దరి మధ్య పూడ్చుకోలేని స్థాయిలో అంతరాలు ఏర్పడుతాయి. ఇద్దరి మధ్య అవగాహన లోపం వల్ల ఇలా జరుగుతాయి. తన కష్టాన్ని, సమస్యను భర్త అర్థం చేసుకోలేదని ఒత్తిడికి గురవుతుంటారు. తెలిసీ తెలియని వయసులో యువతులు, బాలికలు ప్రేమ పేరుతో గడప దాటి వెళ్తుంటారు. అలాంటి వారికి ఓదార్పు అవసరం. ఇంట్లో కూర్చుని సమస్యలు చర్చించుకుంటే చాలావరకు పరిష్కారం అవుతాయి.



శిథిలం.. అన్నగారి అతిథిగృహం

హిందూపురం నియోజకవర్గం నుంచి 1985, 89, 94లో శాసనసభ్యుడిగా గెలుపొంది ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన నందమూరి తారకరామారావు నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడల్లా ఈ ప్రభుత్వ అతిథిగృహం ఆశ్రయం ఇచ్చింది. ఆంగ్లేయుల పాలనలో నిర్మించిన ఈ భవనం ఎన్టీఆర్ ఉన్నంతవరకు బాగున్నప్పటికీ తర్వాత ఎవరూ పట్టించుకోక శిథిలావస్థకు చేరింది. ఆధునికంగా నిర్మిస్తే అన్నగారి స్మృతులు భావి తరాల వారికి అందించే అవకాశం కలుగుతుంది. **- న్యూస్‌టుడే, హిందూపురం**

కోడిగుడ్లు ఎగ్గొట్టి చిక్కీలు చెడగొట్టి

● బడులకు సక్రమంగా సరఫరా చేయని వైనం

ఈనాడు, పుట్టపర్తి: జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షణ కొరవడింది. కొన్నిచోట్ల వారాల తరబడి కోడిగుడ్లు, చిక్కీలు ఇవ్వకపోయినా, మెనూ అమలు చేయకపోయినా అడిగే వారుండరు. ఉమ్మడి అనంత జిల్లాలో జరుగుతున్న అక్రమాలపై ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఇటీవల జరిగిన జడ్పీ సమావేశంలో ఎండగట్టారు. శ్రీసత్యసాయి జిల్లాలో కోడిగుడ్లు, చిక్కీలు సక్రమంగా అందడం లేదని, చిక్కీల్లో బెల్లానికి బదులు చక్కెర కలుపుతున్నారంటూ గతేడాది నవంబరు 6న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అదేనెలలో అగళి మండలంలోని మూడు పాఠశాలల్లో కోడిగుడ్లు, చిక్కీలు ఇవ్వలేదు. కొండమనాయునిపాల్యంలో కొన్ని కోడిగుడ్లు పాడయ్యాయని, తక్కువ బరువు ఉన్నాయని గుర్తించారు.

★ నెలలో ఒక అధికారి పదిచోట్ల తనిఖీలు చేయాలన్నది లక్ష్యం. అధికారికి వాహన సౌకర్యం ఉండదు. సొంత ఖర్చులు పెట్టుకొని వెళ్లాల్సి వస్తోంది. పథకం నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయన్నది బహిరంగ రహస్యం. ఇప్పటివరకు గుత్తేదారులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పడం లేదు.

ఇటీవల వెంకటగిరి పాళ్యం జడ్పీ హైస్కూల్‌కు పంపిణీ చేసిన కోడిగుడ్లు

ఒక్కరోజు ఇవ్వకపోయినా...

వారంలో ఐదు రోజులు విద్యార్థులకు గుడ్లు ఇస్తున్నారు. గతనెల ధర చూసుకుంటే.. ఒక్కో గుడ్డుకు రూ.6.50 చొప్పున చెల్లించారు. అంటే.. ఒక రోజు మొత్తం 1,23,524లో 524 మంది గైర్హాజరైనా.. 1.23 లక్షల మందికి రూ.7,99,500 మిగులుతుంది. చిక్కీలకు సంబంధించి టన్నుకు రూ.40 వేలు ఇస్తున్నట్లు సమాచారం. ఇవన్నీ కలిపితే రోజుకు రూ.10 లక్షలకు పైగా జేబుల్లోకి వెళుతుంది. గుత్తేదారులకు కొందరు నాయకుల సహకారం ఉందనే ఆరోపణలున్నాయి.

జిల్లాలో ఇలా..

ప్రభుత్వ పాఠశాలలు: 2,012
జూనియర్ కళాశాలలు: 22
మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు: 1.23 లక్షలు

సమీక్షించి చర్యలు తీసుకుంటాం

- మౌర్య భరద్వాజ్, జేసీ, శ్రీసత్యసాయి జిల్లా

పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి సమీక్షిస్తున్నాం. ఇప్పటికే గుత్తేదారుల టెండరు గడువు అయిపోయింది. జనవరి వరకు పొడిగించాం. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే వెంటనే చర్యలు తీసుకుంటాం.

124 చక్రాల బండి.. తరలింపు కష్టమండీ!

గార్లదిన్నె వద్ద జాతీయ రహదారి పక్కగా 124 చక్రాలతో ఓ భారీ వాహనం నిలబడి ఉంది. ఆరా తీస్తే అది క్రాంప్టన్ గ్రీవ్స్ బల్బులు తయారు చేసే కంపెనీకి చెందినదని, దీన్ని భోపాల్ నుంచి బెంగళూరుకు తరలిస్తున్నారని తెలిపారు. రాత్రిపూటే నిదానంగా తరలిస్తామని, పగటి పూట ప్రయాణం సాగించడం కష్టమని బెంగళూరు చేర్చడానికి నెల రోజులు పడుతుందని వారు తెలిపారు. **- ఈనాడు, అనంతపురం**

ప్రదర్శనలో కనువిందుగా చిరుధాన్యాలు

హెచ్చరిక.. మెచ్చరిక!

● రసాయన ఎరువులు, మందుల వాడకంలో అతి వద్దు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ సాగును ఏటేటా విస్తరించడానికి రైతులు నడుం బిగించాలని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పిలుపునిచ్చారు. రసాయన ఎరువులు అతిగా వినియోగించిన పంటలతో ఆరోగ్యాలు పాడు కావడమే కాకుండా భూమి కూడా సారవంతం తగ్గిపోతుందని హెచ్చరించారు. గురువారం చిరుధాన్యాల మేళా, సుస్థిర వ్యవసాయ విధానాలపై అవగాహన కార్యక్రమం పోలీసు కల్యాణ మండపంలో జరిగింది. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు జిల్లా వ్యవసాయ శాఖ జేడీ రవి, ఏపీ రైస్ చీఫ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ అధికారి లక్ష్మానాయక్, ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవీ మల్లారెడ్డి, టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకులు బబ్లూ గంగూలీ ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా నుంచి వెయ్యి మంది రైతులు, రైతు కూలీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం భోజనాలు కూడా చిరుధాన్యాల వంటలనే వడ్డించారు. చిరుధాన్యాలు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ప్రదర్శించారు.

మాట్లాడుతున్న లక్ష్మానాయక్

వాణిజ్య పంటల సాగుతో రసాయనాల పిచికారీ వల్ల భూములన్నీ నిస్సారంగా మారుతున్నాయి. రాబోయే రోజుల్లో ఆహారం కొరత ఏర్పడి అనేక అనర్థాలకు దారితీస్తుంది. చిరుధాన్యాల సాగును విస్తరించాలి. సహజ వ్యవసాయ విధానాలు పాటిస్తే ఆహార కొరత తీరడమే కాకుండా వ్యాధులు దూరమవుతాయి.

సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

పుట్టపర్తి: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు సిద్ధమైంది. నేటి (9) నుంచి 14 వరకు సుమారు 62 బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచనుంది. హైదరాబాద్ విజయవాడ, బెంగళూరు, తిరుపతి, అనంతపురానికి రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దుల వరకు మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం ఉండటంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నారు. అవసరమైతే మరిన్ని బస్సు సర్వీసులు నడుపుతామని జిల్లా ప్రజా రవాణాధికారి మధుసూదన్ తెలిపారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరుకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు.

(c) eenadu

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బాధ్యతలు స్వీకరిస్తున్న బల్లా పల్లవి, చిత్రంలో ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వం ప్రథమ లక్ష్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, అహుడా ఛైర్మన్ వరుణ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఛైర్‌పర్సన్ బల్లాపల్లవి, ఉపాధ్యక్షుడు అర్షదుల్లా, ఇతర డైరెక్టర్లంతా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఛైర్‌పర్సన్ బల్లాపల్లవి దస్త్రంపై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఏడీఎం రాఘవేంద్రకుమార్, యార్డు గ్రేడ్-2 కార్యదర్శి రూప్‌కుమార్, పార్టీ పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, భాజపా అధ్యక్షుడు రాజేశ్, బల్లా సురేశ్, కోనంకి గంగారం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

52 ఏళ్ల తర్వాత తొలిసారి మహిళకు అవకాశం

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు 1973లో ఏర్పాటైంది. తొలి ఛైర్మన్‌గా వై.సత్యనారాయణ గుప్తా, తర్వాత మేడా రామయ్యశెట్టి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇప్పటికి సరిగ్గా 52 ఏళ్లు పూర్తి అయింది. తాజాగా తొలి మహిళా ఛైర్‌పర్సన్‌గా అవకాశం దక్కడంతో బల్లాపల్లవి హర్షం వ్యక్తంచేశారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా నేడు (శుక్రవారం) వేకువజామునే పూజలు మొదలవుతాయి. ఉదయం 7.30 గంటలకు అమృతవల్లి అమ్మవారికి అభిషేకం. స్వామికి 5 నుంచి 7 గంటలు, 8 నుంచి 10 గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు. 10 నుంచి మధ్యాహ్నం 1.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామి వారి సర్వదర్శనం.

నీరు పొంగింది..

● ఆందోళనలో అన్నదాతలు

చీనీ తోటలను ముంచింది!

దక్షిణ కాలువ గట్టు నుంచి ప్రవహిస్తున్న నీరు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి చీనీ పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. దిగుబడి వచ్చే సమయంలో హెచ్చెల్సీ నీరు అధికమై...

తోటలో నీటిని చూపుతున్న బాధిత రైతులు

దక్షిణ కాలువ గట్టు డ్రాప్‌పై నుంచి ప్రవహిస్తూ చీనీ తోటల్లోకి చేరుతోంది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీఆర్ జలాశయం గేటు సక్రమంగా పని చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. హెచ్చెల్సీ కాలువకు నీరు అధికంగా విడుదల చేయడంతో పూర్తిగా నిండి పారుతుండడంతో పెనకచెర్ల గ్రామ పరిధిలోని 22 ఎకరాల్లో 2,800 చీనీ చెట్లు దెబ్బతింటున్నాయి. ఇలాగే కొనసాగితే అవి నిలబడే పరిస్థితి ఉండదని రైతులు చెబుతున్నారు. మరోవైపు సమీప పొలాల్లో సాగు చేసిన వరి కోత రావడంతో రైతులు పంటను కోశారు. పొలాల్లోనే గడ్డి కట్టలు ఉంచడంతో తడిసి కొట్టుకుపోయాయి. నీటి ప్రవాహం ఇలాగే కొనసాగితే తోటలను వదులుకోవాల్సిందేనని అన్నదాతలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా పెనకచెర్ల నుంచి డ్యామ్ గ్రామానికి వెళ్లే రహదారిపైనా హెచ్చెల్సీ నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.

మూడు రోజులుగా ఇదే పరిస్థితి

నాకు 5 ఎకరాల్లో 800 చీనీ చెట్లు ఉన్నాయి. అవి కాపునకు వచ్చాయి. దిగుబడులు బాగా అందుతాయని ఆశతో పెట్టుబడి పెట్టాను. తీరా ఇప్పుడు హెచ్చెల్సీ నీటి ప్రవాహంతో ఆశలు ఆవిరయ్యాయి. ఇప్పటికే మూడు రోజులుగా నీరు చెట్లలో పారుతోంది. అధికారులు స్పందించాలి.

-శివారెడ్డి, పెనకచెర్ల

నష్టం తప్పేలా లేదు

నేను 8 ఎకరాల్లో 850 చీనీ చెట్లు పెంచుతున్నాను. నీరు పారుతుండటంతో పంటలు నాశనం అవుతున్నాయి. ఈసారి రూ.లక్షల్లో తీవ్ర నష్టం తప్పేలా లేదు. ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలి.

- నాగభూషణగౌడ్, పెనకచెర్ల

సమస్యను పరిష్కరిస్తాం

ఎంపీఆర్ ప్రాజెక్టు గేటు నుంచి నీరు ఉద్ధృతంగా వస్తోంది. దీంతో హెచ్చెల్సీ కాలువ నీరు పారుతుండడంతో సమస్య తలెత్తింది. త్వరలోనే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

- సురేందర్‌రెడ్డి, హెచ్చెల్సీ ఏఈ.

11న జిల్లాస్థాయి ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

అనంతపురం క్రీడలు: జిల్లా స్థాయి ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 11న నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కార్తీక్, గణేష్‌లు తెలిపారు. నగరంలోని స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ పోటీలు నిర్వహించి విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతులు అందజేస్తామని వారు వివరించారు. పురుషుల డబుల్స్ విభాగంలో మాత్రమే ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేత జోడీకి రూ. 5 వేల నగదు, రెండో బహుమతికి రూ.3 వేలు, మూడో స్థానానికి రూ. 2 వేలు, ట్రోఫీలు అందజేస్తామన్నారు. ఆసక్తిగల జిల్లా క్రీడాకారులు చరవాణి నంబరు 90140-16845లో సంప్రదించాలన్నారు.

దేవరకొండ కబ్జాలపై ఆరా

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో దేవరకొండ ఆక్రమణకు గురవుతోందని ఈనాడులో గురువారం 'దేవరా..కొండ పిండవుతోందయ్యా' అనే శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో తహసీల్దారు శ్రీధరమూర్తి ఆదేశాల మేరకు ఆర్ఐ ప్రశాంత్‌బాబు, వీఆర్‌వోలు ఓబులేసు, స్వరూప్ దేవరకొండను పరిశీలించారు. ఎంతమేర ఆక్రమణకు గురైంది ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

3 సెంట్లలో తూర్పు ముఖముగల రెండు అంతస్తుల ఇల్లు (ఇంటి నెం.5/45) శివాలయము దగ్గర చిన్మయనగర్, ATP నందు అమ్మకమునకు కలదు. ✆ 8790830754

TO LET

Single bedroom near RDT Hospital Anantapur. 1st floor. Professionals preference. ✆ 9916033589

COMMERCIAL

షాపురూములు మేడానర్సింగ్ హోమ్ ఎడమప్రక్కన 2 షాపులు & గోడౌన్ బాడుగకు గుత్తిరోడ్ యూనియన్ బ్యాంక్‌కి ఎదురుగా గోడౌన్ 1250 Sqft ✆ 9866383155

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K ✆ 89776 39662, 89776 39663

మయూరిటైల్స్&శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారిరోడ్, సాయిబాబాగుడి దగ్గర, ATP. ✆ : 9848189744.

Mypatta కంపెనీలో కస్టమర్ సపోర్ట్ పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ పూర్తిచేసినవారు, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటేచాలు. ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చేవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. ✆ 9052888636.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

Wanted Experience Medical Marketing Sales Executive for a Medical Company. Qualification: Degree/ MBA. Cell: 9883499941.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాయలసీమ నీటి ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం: జేసీ

మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: మేమంతా రాయలసీమలో పుట్టినవాళ్లమే. పౌరుషం ఏంటో చూపిస్తామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, తెదేపా నేత జేసీ దివాకర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాడిపత్రి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వెంకట్రామిరెడ్డి తీరుపై మండిపడ్డారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఈడ్చికొడతారన్నారు. రాయలసీమ నీటి ప్రాజెక్టులపై దమ్ముంటే చర్చకు రండి. చంద్రబాబు.. జగన్ ఏమి చేశారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. ఇక్కడి నుంచే పులివెందులకు నీళ్లు ఇస్తున్నారు. యల్లనూరు, పుట్లూరు మండలాలకు ఇప్పటికీ రాలేదు. దీనిపై మాజీ మంత్రి శైలజానాథ్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. వైకాపా పాలనలో ఎమ్పీఆర్ ప్రాజెక్టు గేట్లకు కనీసం గ్రీజు పెట్టలేదని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మేమంతా విన్నవిస్తే రూ. 5.50 కోట్లు మంజూరు చేశారు. టెండర్ల వరకు వచ్చిందన్నారు. గతంలో రైఫిళ్లను పట్టుకుని తిరిగేవాళ్లం.. ఈరోజు నాకు గన్‌మెన్ కూడా లేరు. పెద్దారెడ్డి, వెంకట్రామిరెడ్డికే గన్‌మెన్‌లు కావాలన్నారు. మూడేళ్ల తర్వాతే మీ సంగతి చూస్తాం అంటూ వైకాపా నాయకులు ప్రస్తుతం బెదిరిస్తుంటే. . పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

లక్ష్మీహయగ్రీవుడికి దీపాలంకరణ

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంఎఫ్ రోడ్డులో ఉన్న లక్ష్మీహయగ్రీవ ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. రాత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో పెద్ద సంఖ్యలో మహిళలు దీపాలను వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధ్యక్షుడు దాసా సతీశ్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

● నడిపించుకుంటూ తీసుకెళ్లిన పోలీసులు

నిందితులను నడిపిస్తూ తీసుకెళుతున్న పోలీసులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తనకల్లు పోలీస్‌స్టేషన్ ఎదుట ఈనెల 5న జరిగిన వ్యక్తి హత్య కేసులో నలుగురు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారిని కదిరి పట్టణంలోని ప్రధాన రహదారిపై నడిపించుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. వివరాలు.. తనకల్లు మండలం రాగినేపల్లికి చెందిన ఎర్రి హరి తన అన్న చిన్నప్పతో కలిసి మార్వారి వాండ్లపల్లికి చెందిన ఈశ్వరప్పను 5న వేకువజామున 3.30 గంటలకు పోలీస్‌స్టేషన్ ముందు నరికి చంపిన విషయం తెలిసిందే. తన భార్యను ఈశ్వరప్ప తీసుకెళ్లాడన్న కోపంతో ఎర్రి హరి తన అన్న చిన్నప్పతో కలిసి ఘాతుకానికి పాల్పడ్డారు. మరో ఇద్దరు నిందితులు గంగులప్ప, శంకరప్ప ఎవరూ అడ్డురాకుండా చూశారు. హెడ్‌కానిస్టేబుల్ రామాంజనేయులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు మార్వారివాండ్లపల్లి క్రాస్ వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు వేటకొడవళ్లు, కారు, నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కదిరి పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి అంబేడ్కర్ కూడలి మీదుగా గ్రామీణ పోలీస్‌స్టేషన్ వరకు నడిపించారు. అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట నిందితులను హాజరుపరిచారు. ఆయన 14 రోజులు రిమాండ్ విధించడంతో సబ్‌జైల్‌కు తరలించారు.

వీఆర్‌కు తనకల్లు ఎస్సై గోపి

తనకల్లు: తనకల్లు ఎస్సై గోపిని వీఆర్‌కు పంపుతూ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈశ్వరప్ప అనే వ్యక్తిని అన్నదమ్ములు ఎర్రి హరి, చిన్నప్ప, గంగులప్ప, శంకరప్ప కలిసి పోలీస్‌స్టేషన్ ఎదుట వేటకొడవళ్లతో నరికి చంపిన విషయం తెలిసిందే. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విధి నిర్వహణలో ఎస్సై గోపి విఫలమయ్యారని నిర్ధారించిన ఎస్పీ అతడిని వీఆర్‌కు పంపినట్లు డీఎస్పీ శివనారాయణ తెలిపారు.

గిట్టుబాటు ధరకు కందుల కొనుగోళ్లు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కందులను ప్రభుత్వం గిట్టుబాటు ధర రూ.8వేలకు కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. గురువారం మండలంలోని జూలుకుంటలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో ఆనంద్‌కుమార్, మార్క్‌ఫెడ్ సంస్థ మేనేజర్ గీత, సగర, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ ఆంజనేయులు తదితరులతో కలిసి జేసీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బయట ప్రైవేట్ వ్యాపారులు కందులు క్వింటాల్ ధర రూ.6 వేలకు కొనుగోలు చేస్తున్నారని, వారికి విక్రయించడం ద్వారా ఏఒక్కరూ నష్టపోరాదని చెప్పారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రెడ్డిశేఖర్, వ్యవసాయ అధికారిణి విజయభారతి, వీఆర్‌వో రామాంజనేయులు, తెదేపా నాయకులు సిద్దలింగప్ప, నారాయణప్ప, ముత్యాలప్ప, వెంకటేశులు, అంజనప్ప, నల్లప్ప,హరీశ్, నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సురక్ష యాప్‌తో నకిలీ మద్యానికి చెక్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని మద్యం దుకాణాల్లో సురక్ష యాప్ ద్వారా అమ్మకాలు సాగించాలని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమద్దయ్య సూచించారు. ఆయన గురువారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం జరిపి మాట్లాడారు. సిబ్బంది తమ పరిధిలోని మద్యం దుకాణాల్లో వినియోగదారులకు సురక్ష యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. చెక్‌పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని, అక్రమ మద్యం జిల్లాలోకి రాకుండా సరిహద్దుల్లో గట్టి నిఘా ఉంచాలన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి ఛార్జిషీట్ వేయాలని ఆదేశించారు. సమావేశానికి ఎక్సైజ్ అధికారులు హనుమంతరావు, గోవిందనాయక్, నరసింహులు, శ్రీరాం తదితరులు హాజరయ్యారు.

జేఎన్‌టీయూ బోధన ఉద్యోగుల బదిలీ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పలువురు బోధన ఉద్యోగులను బదిలీ చేశారు. ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. అడ్మిషన్స్ డైరెక్టర్‌గా ఉన్న సురేష్‌బాబును ఫారిన్, అల్యూమినీ అఫైర్స్ డైరెక్టర్‌గా నియమించారు. ట్రిబుల్‌ఈ విభాగం ఆచార్యురాలు సుజాతను ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా ఆచార్య ప్రశాంతిని మహిళా సాధికారిత డైరెక్టర్‌గా నియమించారు. ఫ్యూచర్ స్కిల్స్, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్న శోభాబిందును స్కిల్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్‌గా నియమించారు. వైస్ ప్రిన్సిపల్ వసుంధరని ఇండస్ట్రియర్ రిలేషన్స్, ప్లేస్‌మెంట్ అండ్ స్పాన్సర్డ్ రీసెర్చ్ డైరెక్టర్‌గా నియమించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శారద అదనపు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా నియమితులయ్యారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్-1 గా ఉన్న శంకరశేఖర్‌రాజు పులివెందుల జేఎన్‌టీయూకి బదిలీ చేశారు. ఈసీఈ విభాగంలోని డాక్టర్ మమతని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా నియమించారు. పీఆర్‌వో ఓంప్రకాష్‌ను అదనంగా ఎన్ఐఆర్ఎఫ్ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. ఈసీఈ విభాగం చంద్రమోహన్‌రెడ్డిని సీఈపీ-ఈసీఈ విభాగాధిపతిగా నియమించారు. జె.శ్రీనివాసులు ట్రిబుల్‌ఈ విభాగాధిపతిగా నియమితులయ్యారు. డాక్టర్ అరుణ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతిగా నియమించారు. ఆచార్య దిలీప్‌కుమార్‌ని వైస్ ప్రిన్సిపల్‌గా నియమించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం మాధవిని ఇన్‌ఛార్జి ఎక్స్ కమినేషన్‌గా నియమించారు. అరుణ మస్తాని ఈసీఈ విభాగాధిపతిగా, జయలక్ష్మి గణితశాస్త్ర విభాగాధిపతిగా జెస్సీక సరిత సీఎస్ఈ విభాగాధిపతిగా, రామేశ్వరరెడ్డిని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఇన్‌ఛార్జి విభాగాధిపతిగా నియమితులయ్యారు. స్వరూప రాణి ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి నుంచి ఓటీపీఆర్ఐ ఆచార్యురాలిగా నియమించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్యురాలు లలిత అకడమిక్, ప్లానింగ్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు.

ఇండియా పోస్ట్ సేవలు సద్వినియోగం చేసుకోండి

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మల్లికార్జున వర్మ, డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్

అరవిందనగర్(అనంతపురం), : తపాలాశాఖ అమలు చేస్తున్న ఇండియా పోస్ట్ ప్రొడక్ట్స్, సేవలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి విశ్రాంత అదనపు ఎస్పీ, పీటీసీ కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ ప్రజలకు సూచించారు. స్థానిక పోలీసు కన్వెన్షన్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్న మిల్లెట్స్ మేళా శిబిరంలో తపాలాశాఖ అధికారులు ఇండియా పోస్ట్ సేవల ప్రదర్శనను ఆయన ఆవిష్కరించారు. తపాలాశాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ మాట్లాడుతూ మూడు రోజులు నిర్వహిస్తున్న ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. సీఐ ప్రతాప రెడ్డి, తపాలాశాఖ ఏఎస్పీ నూరుల్లా, వాణిజ్య విభాగం అధికారి రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలి

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టరు శివనారాయణ శర్మ, అహుడా ఛైర్మన్ వరుణ్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అహుడా పరిధిలో ఉన్న ఏ సమస్యలైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ పేర్కొన్నారు. గురువారం అహుడా కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని అనధికారిక లేఅవుట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరిస్తామన్నారు. లేఅవుట్లు, ఎల్ఆర్ఎస్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు.

భాజపాలో పలువురి చేరిక

బత్తలపల్లి (ధర్మవరం), న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే ధర్మవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధి చేస్తున్నారని భాజపా రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు అన్నారు. బత్తలపల్లిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎం.చెర్లోపల్లికి చెందిన సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు వెంకట్‌చౌదరి, నల్లబోయినపల్లికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరెడ్డి, వారి వర్గీయులు భాజపాలో చేరారు. హరీష్‌బాబు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో ధర్మవరం నియోజకవర్గంలో దుర్మార్గ పాలన నడిచిందని, విసిగిపోయిన ప్రజలు ఎన్నికల్లో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి తగిన బుద్ధి చెప్పి సత్యకుమార్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తుచేశారు. కాలవపై బైక్ ర్యాలీతో కేతిరెడ్డి నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు.

ఎస్వీ, ఎస్ఎస్‌బీఎన్, ఆర్ట్స కళాశాల, ఎస్ఎస్‌జీఎస్ విజయపథం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఎస్వీ డిగ్రీ కళాశాల ఆతిథ్యంలో జరుగుతున్న ఎస్కేయూ అనుబంధ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీల్లో అనేక జట్లు విజయపరంపర కొనసాగిస్తున్నాయి. గురువారం అనంత క్రీడాగ్రామంలో జరిగిన పోటీల్లో అద్వితీయ ఆటతీరును ప్రదర్శించి సెమీఫైనల్ దిశగా పయనిస్తున్నాయి. ఉదయం జరిగిన పోటీలో ఎస్వీ డిగ్రీ కళాశాల జట్టు రాయదుర్గం జట్టుపై 53 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. భువనేశ్వర్ (36), ప్రశాంత్ (29)లు అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలిపించారు. ఇంకో పోటీలో కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాల జట్టు 4 పరుగుల తేడాతో పీవీకేకే డిగ్రీ కళాశాల జట్టుపై సంచలన విజయం సాధించింది. మరో పోటీలో ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు శ్రీవాణి డిగ్రీ కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. ఎస్ఎస్‌బీఎన్ బ్యాటర్లు ప్రశాంత్ (44), దినకర్ (31)లు వీరోచితంగా పోరాడి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఇంకో పోటీలో ఆర్ట్స్ కళాశాల జట్టు ధర్మవరం శ్రీ సాయి డిగ్రీ కళాశాల జట్టుపై 43 పరుగుల తేడాతో నెగ్గింది. బ్యాటరు తిరుమల (55) అసాధారణ బ్యాటింగ్‌తో జట్టును గెలిపించాడు. ఇంకో పోటీలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు ఎస్కేయూ కళాశాల జట్టుపై 43 పరుగుల తేడాతో నెగ్గింది. బ్యాటరు షాహిద్ రజాక్ (93) బ్యాటింగ్‌లో కదం తొక్కడంతో విజయం సులువైంది. ఈ పోటీలను ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఏఓ శ్రీనాథ్, పీడీలు శ్రీనివాసనాయక్, రామమోహన్, ఆనంద్, జయరాంలు ప్రారంభించారు.

యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్

సెల్‌ఫోన్‌తో సూక్ష్మనీటి పారుదలపై శిక్షణ

పెనుకొండ, న్యూస్‌టుడే: సాంకేతికతను ఉపయోగించి సెల్‌ఫోన్‌తో రైతులు ఆటోమిషన్ ద్వారా పొలం వద్దకు వెళ్లకుండానే సూక్ష్మనీటి పారుదలలో పంటలకు నీటి తడులు ఇవ్వొచ్చని ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్ అన్నారు. గురువారం స్థానిక ఉద్యాన శాఖకార్యాలయంలో ఆటోమిషన్ అమర్చడం, వినియోగించడం పట్ల డీసీవోలు, ఎంపెనీ ఎంఐ ఇంజినీర్లు, ఎఫ్ఎస్‌వోలకు భువనయాప్, కేఎంఎల్ యాప్‌లపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోమిషన్‌ను గతంలో సూక్ష్మనీటి పారుదల వ్యవస్థ అమర్చుకున్న రైతులు, నూతనంగా డ్రిప్పు ఏర్పాటు చేసుకునే రైతులు కూడా అమర్చుకోవచ్చన్నారు. ఆటోమిషన్‌అమర్చుకోవడానికి ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు 55శాతం, మిగిలిన రైతులకు 45శాతం రాయితీ పై సరఫరా చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీడీ ధనుంజయ, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం కొత్తమీర వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే బోయ **రమేశ్** (35) గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. చిలమత్తూరు పంచాయతీ పాతచామపల్లి గ్రామానికి చెందిన రమేశ్ గురువారం కొడికొండ చెక్‌పోస్టు నుంచి చిలమత్తూరు వైపు ఒక ఆటోలో నలుగురు పెద్దలు, ఇద్దరు చిన్నారులతో కలిసి కొత్తమీర తీసుకుని బయలుదేరాడు. ఆటో మరవకొత్తపల్లి బీసీకాలనీ సమీపంలోకి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

ఇంజిన్‌తో విడిపోయిన గూడ్స్ బోగీలు!



విరిగిపోయిన కప్లింగ్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: వేగంగా వెళ్తున్న గూడ్సు రైలు ఇంజిన్‌కు, బోగీలకు లింకు తెగిపోయిన ఘటన రాయదుర్గం పట్టణ శివారులో గురువారం ఉదయం చోటుచేసుకుంది. రైల్వే సిబ్బంది కథనం ప్రకారం... చిక్‌జాజూర్ నుంచి జిందాల్ పరిశ్రమకు ముడి ఇనుప ఖనిజాన్ని తీసుకొస్తున్న గూడ్సు బోగీల కప్లింగ్ కణేకల్లు రోడ్డు 35వ లింక్ సమీపంలో విరిగిపోవడంతో ఇంజిన్‌తో పాటు ఆరు బోగీలు ముందుకెళ్లగా.. వెనకాల 53 బోగీలు అక్కడే నిలిచిపోయాయి. రైలు సుమారు కిలో మీటర్ దూరం వెళ్లాక చోదకులు గుర్తించి నిలిపివేశారు. హుబ్లీ- మైసూర్ డివిజన్లు లింకులు కలిసే చోట ఎత్తు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విరిగిపోవడంతో ఉదయం 5.40 గంటల సమయంలో ఆగిపోయిన బోగీలకు రైల్వే సిబ్బంది మరమ్మతులు చేసి రెండు గంటల తర్వాత జిందాల్ పరిశ్రమకు తరలించారు.

11న బాలుర, బాలికల హాకీ జట్ల ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 11న సత్యసాయి జిల్లా బాలుర, బాలికల విభాగాల్లో జూనియర్, సబ్-జూనియర్ హాకీ జట్ల ఎంపిక జరుగుతుందని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు, జిల్లా సెక్రటరీ సూర్యప్రకాష్ తెలిపారు. ఆయన గురువారం ఇక్కడ మాట్లాడుతూ హాకీ ఎంపిక పోటీల్లో పాల్గొనే జూనియర్ క్రీడాకారులు 1-1-2007 తర్వాత జన్మించి ఉండాలన్నారు. సబ్-జూనియర్ క్రీడాకారులైతే 1-1-2010 తర్వాత పుట్టిన వారై ఉండాలని స్పష్టం చేశారు. ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, పుట్టిన తేదీని తెలిపే ధ్రువపత్రాలు వెంట తీసుకుని రావాలన్నారు.

విజృంభించిన నమ్రత.... అనంత జట్టు భారీ విజయం

తలపడుతున్న క్రీడాకారులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నమ్రత....ఇన్‌స్పైర్ కప్ అండర్-17 బాలికల జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో ప్రత్యర్థులకు సింహస్వప్నంలా నిలుస్తోంది. అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తోంది. ఆర్డీటీ అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ బాలిక గురువారం జరిగిన పోటీలో ఏకంగా 13 గోల్స్ చేసి జట్టును అవలీలగా గెలిపించింది. ఆర్డీటీ మైదానంలో గురువారం జరిగిన పోటీలో అకాడమీ జట్టు నాంది ఫౌండేషన్ జట్టును 20-0 గోల్స్ తేడాతో చిత్తుగా ఓడించింది. అనంతపురం జట్టుకు వరుసగా ఇది మూడో విజయం కావడం విశేషం. నమ్రత 13 గోల్స్ చేయగా, వర్ష, మానస, మణీషా, దియా, ప్రణతిలు మిగత ఏడు గోల్స్ చేసి జట్టుకు భారీ విజయాన్ని అందించారు. రెండో పోటీలో నర్మదా వ్యాలీ జట్టు 6-0 గోల్స్ తేడాతో యువ ఫౌండేషన్ జట్టుపై ఘన విజయం సాధించింది. మూడో పోటీలో చెన్నై తడం ఫౌండేషన్ జట్టు కెంప్ జట్టును 2-0 గోల్స్‌తో మట్టికరిపించింది. మరో పోటీలో ఎంఎస్ఆర్ క్లబ్ జట్టు పాల్కన్ జట్టుపై 7-1 గోల్స్ తేడాతో అవలీలగా నెగ్గింది. పోటీలు శనివారం ముగుస్తాయి.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

శింగనమల, న్యూస్‌టుడే: శింగనమల పరిధిలో కల్లుమడి గ్రామంలో **నరేశ్** (37) అనే వ్యక్తి గురువారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నరేశ్ తన ఇంటి పక్కన ఉన్న విద్యుత్తు స్తంభం నుంచి కరెంటు తీగను పశువుల షెడ్డు రేకులపై నుంచి తీసుకున్నాడు. గురువారం ఉదయం ఆవులకు గడ్డి వేసేందుకు వెళ్లగా ఆవు విద్యుదాఘాతానికి గురైంది. దాన్ని తప్పించే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నరేశ్‌కు నాలుగేళ్ల క్రితమే పెళ్లయింది. ఇంటి యాజమాని మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘటనా స్థలాన్ని విద్యుత్తు అధికారి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. శింగనమల పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇంటికెళ్తూ యువకుడి విషాదాంతం

పురుషోత్తం

కొత్తచెరువు: విధులు ముగించుకుని బస్సు కోసం వేగంగా వెళుతూ గాండ్ల పురుషోత్తం(33) అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు.. నల్లమాడ మండలం రెడ్డిపల్లికి చెందిన పురుషోత్తం పుట్టపర్తిలోని ఓ ఏటీఎం సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. రోజూ స్వగ్రామం నుంచి వచ్చి వెళుతుంటాడు. ఈక్రమంలో విధులు ముగించుకుని పుట్టపర్తి నుంచి బస్సులో గురువారం ఉదయం 10.30 గంటలకు కొత్తచెరువు చేరుకున్నాడు. నల్లమాడకు వెళ్లే బస్సులో లగేజీ పెట్టాడు. రోడ్డుపక్కన మరికొంత సామగ్రి ఉంది. దాన్ని తీసుకోవడానికి బస్సు దిగాడు. ఈలోపు బస్సు కొంత దూరం వెళ్లింది. కేకలు వేసుకుంటూ బస్సు వెంటపడిన ఆయన గాంధీనగర్ పాఠశాల దగ్గర అదుపుతప్పి కింద పడిపోయాడు. స్పందించిన స్థానికులు అతడిని లేపడానికి యత్నించగా మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న మృతుడి బంధువులు అక్కడికి చేరుకొని వాహనంలో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. గుండెపోటుతోనే యువకుడు మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

ముందస్తు సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు

పెనుకొండ, న్యూస్‌టుడే: స్థానిక ప్రగతి, గ్లోబల్‌జెన్ పాఠశాలల్లో కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, హరిదాసు కీర్తనలు ఆలపించారు. ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు, భోగిమంటలు, గాలిపటాలు ఎగరవేసి అలరించారు.

సిద్దేశ్వరుడికి కన్నడ నటుల పూజలు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: గొంగటిపల్లి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారిలో కంపచెట్లతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **-రామలక్ష్మమ్మ**
సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి తొలగిస్తాం. **- ఆదినారాయణ, సర్పంచి, లేపాక్షి.**
సమస్య: చోళసముద్రం నుంచి నాగానిపల్లికి వెళ్లే దారిలో చెత్తకుప్పలు ఉన్నాయి. **- రామకిష్టప్ప**
సమాధానం: సిబ్బందితో శుభ్రతా చర్యలు చేపడతాం. **-బాజ్జీ, పంచాయతీ కార్యదర్శి, చోళసముద్రం.**
సమస్య: ముద్దిరెడ్డిపల్లిలో ఉన్న విజయనగర్ కాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. **-వీరయ్య**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-మల్లికార్జున, పుర కమిషనర్, హిందూపురం**
-న్యూస్‌టుడే, లేపాక్షి, హిందూపురం సాంస్కృతికం

సమస్య: పరిగిలోని మడకశిర బస్టాండు సమీపంలో డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయింది. **-అశ్వర్థప్ప**
సమస్య: బోయపేటలో పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలి. **-నరసింహప్ప**
సమాధానం: కార్మికులతో శుభ్రం చేయిస్తాను. పైపులైన్ బాగు చేయిస్తాను **-అరుణ, ఇన్‌ఛార్జి కార్యదర్శి, పరిగి.**
- న్యూస్‌టుడే, కొడిగెనహళ్లి (పరిగి)

సమస్యల పరిష్కారం

లేపాక్షి, న్యూస్‌టుడే: పట్టణాలు, వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత బాధ్యులు స్పందించి పరిష్కరించారు. లేపాక్షి మండలం కంచిసముద్రం పంచాయతీ బయన్నపల్లిలో మురుగునీరు రహదారిపైకి రాకుండా కార్యదర్శి పోలమ్మ పారిశుద్ధ్య కార్మికులతో పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. కంచిసముద్రం ఎస్సీ కాలనీలో వీధులను శుభ్రం చేయించారు.

తటాకాల్లో తవ్వకాలు..
ఆందోళనలో అన్నదాతలు

అగ్రహారం చెరువులో మట్టి తీయడంతో ఏర్పడిన గుంతలు

హిందూపురం గ్రామీణం, కొడిగెనహళ్లి(పరిగి), గోరంట్ల, న్యూస్‌టుడే: చెరువులో మట్టిని తీసుకొని పంట పండించే భూములకు వేసుకుంటే సారవంతమైన మంచి దిగుబడులు వచ్చి రైతులకు లాభదాయకంగా ఉంటుందనేది సర్వసాధారణం. ఇందుకు భిన్నంగా రహదారుల నిర్మాణాలకు, ఇటుక బట్టీలు తయారు చేయడానికై దళారుల ప్రమేయంతో కొందరు వ్యక్తులు చెరువు మట్టిని తవ్వుకొని తీసుకెళ్తున్నారు. దీంతో సమీపంలోని వ్యవసాయ భూములకు విఘాతం ఏర్పడి నష్టం చేకూరే ఆస్కారముందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. హిందూపురం, పెనుకొండ నియోజకవర్గంలోని 15 చెరువుల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఇటుక బట్టీ వ్యాపారులు, రహదారుల నిర్మాణ ఒప్పందం దారులు నామమాత్రంగా అనుమతి తీసుకొని ఇష్టారాజ్యంగా మట్టిని యంత్రాలతో తోడేయడంతో దిబ్బలుగా మారి ఏడారిలో తలపిస్తున్నాయి. పంట పొలాలకు వెళ్లే దారులు మూసుకుపోయి రెండు కిలోమీటర్ల దూరం చుట్టుకొని పోవాల్సివస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరాల కోసం చెరువు మట్టిని తవ్వుకోవడానికి అధికారులు అనుమతి ఇచ్చిన తర్వాత ప్రక్రియ ఎలా జరుగుతోందనే వాటిపై పర్యవేక్షణ లేకపోవడాన్ని ఆసరాగా తీసుకున్న తరలింపుదారులు ఇష్టారాజ్యంగా చెరువుల్లో మట్టిని యంత్రాలతో తవ్వేస్తున్నారని రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు వెంకటరామిరెడ్డి, సిద్ధారెడ్డి, చంద్రశేఖర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమన్వయంతో చర్యలు చేపడతాం

రెవెన్యూ, పోలీసుశాఖ అధికారుల సమన్వయంతో చెరువు మట్టి అక్రమ తరలింపుపై చర్యలు చేపడతాం. తనిఖీలు నిర్వహిస్తాం. ... హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేస్తాం. అనుమతి మించితే కేసులు నమోదు చేస్తాం. -శైలేశ్వర్, నీటిపారుదలశాఖ డీఈ, హిందూపురం

ఏయే గ్రామాల్లో ఈ పరిస్థితి ఉందంటే..

● హిందూపురం ప్రాంతంలో చలివెందల గ్రామంలోని అగ్రహారం చెరువులో మట్టిని కబ్జా చేయడంతో సమీపంలోని 20-30 ఎకరాల పంట పొలాలకు రైతులు వెళ్లేందుకు రోడ్డు లేదు. చౌళూరు, గోళ్లాపురం, తూముకుంట, సుగూరు, తదితర చెరువుల్లో ఇప్పటికే 40శాతం మట్టిని తొలగించేశారు. లేపాక్షి చిలమత్తూరు మండలాల్లో నాలుగైదు చెరువుల్లోనూ ఇదే పరిస్థితి.

● పెనుకొండ ప్రాంతంలో ఉన్న పరిగి చెరువు జిల్లాలోనే పెద్దది. పరిశ్రమల అవసరాలు, ఇటుక బట్టీల తయారీకై యంత్రాల సాయంతో మట్టిని తోడుకొని తీసుకెళ్తున్నారు. మోదా, ఊటకూరు, కొడిగేనహళ్లి చెరువుల్లోని మట్టిని అనుమతి మించి తవ్వుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం

పనులు ప్రారంభిస్తున్న కూటమి ప్రభుత్వ నాయకులు

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

అగళి, న్యూస్‌టుడే: మండలంలోని మధూడి గ్రామంలో వెలిసిన వీరభద్రస్వామి ఆలయంలో హుండీని గురువారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో లెక్కించారు. ఆలయ ధర్మకర్తల సమక్షంలో హుండీని లెక్కించగా రూ. 2,09,611 ఆదాయం వచ్చిందని తెలిపారు. ఆలయ ధర్మకర్తలు నాగరాజరావు, దేవాదాయశాఖ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, ఉపాధ్యాయులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుళ్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. 9వతరగతి ఆర్. జ్యోతి ప్రథమ, ఎల్. అనుష ద్వితీయ, బి. చరిత్ర తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మహేశ్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

విధులకు ఆటంకం కలిగించాడని డాక్టర్ ఫిర్యాదు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలంలోని కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారిణి సాయిసుప్రిత రోగులకు చికిత్సలు అందిస్తున్న సమయంలో శ్రీనివాసులు అనే వ్యక్తి వచ్చి విధులకు ఆటంకం కలిగించడంతోపాటు ఇష్టారాజ్యంగా మాట్లాడినట్లు గురువారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనివాసులు భార్య అదే పీహెచ్‌సీ పరిధిలోని గౌనివారిపల్లిలో ఆరోగ్య కార్యకర్తగా పనిచేస్తోందని, ప్రస్తుతం ఆమె రీడిప్లాయ్‌మెంట్ కింద మరోచోట విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈక్రమంలో ఆ ఏఎన్ఎంకు వేతన బిల్లు పెట్టడంలో సమస్య ఎదురైన కారణంగా ఆయన వచ్చి అలా మాట్లాడినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ విషయంపై ఇరువర్గాలను శుక్రవారం పోలీసులు విచారించనున్నట్లు సిబ్బంది వివరించారు.

ఆకట్టుకున్న విద్యార్థినుల హస్తకళా ప్రదర్శన

ప్రదర్శనలను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

హిందూపురం ముందస్తు సంక్రాంతిని పురస్కరించుకొని స్థానిక ఎన్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన హస్తకళా పోటీలు ఆకట్టుకొన్నాయి. వాణిజ్య, హిందీ విభాగాలకు చెందిన విద్యార్థినులు వినియోగదారుల క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో విద్యార్థులు సొంతంగా తయారు చేసిన వస్తువులు ఎంతో ఆకట్టుకొన్నాయి. స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు హిమబిందు, ధనలక్ష్మీబాయి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రగతి, ఐక్యూఏసీ సమన్వయకర్త ఎస్. శ్రీలక్ష్మి, వినియోగదారుల క్లబ్, వాణిజ్య శాస్త్రం అధ్యాపకుడు ఎస్. బాలిరెడ్డి, హిందీ విభాగం అధ్యాపకురాలు నసీమాభాను, సీనియర్ సహాయకులు నరసింహులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

సోమందేపల్లి : పందిపర్తి మలుపు వద్ద గురువారం ద్విచక్ర వాహనాన్ని వెనుకవైపు ఐచర్ ఢీకొనడంతో మాగేచెరువుకు చెందిన రామచంద్ర, సరస్వతి గాయపడ్డారు. హిందూపురంలో పూలు విక్రయించి, తమ సొంతూరుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనం ఐచర్ చక్రం కింద చిక్కుకొని పూర్తిగా దెబ్బతినగా, భార్యాభర్తలు పక్కకు పడిపోవడంతో స్వల్ప గాయాలతో బయట పడ్డారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోండి

అగళి: జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరూ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న పనులను గురువారం ఏపీవో మంజునాథ్‌తో కలిసి పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ పనులు చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

శివాలయ పునర్నిర్మాణానికి నగదు వితరణ

చిలమత్తూరు: శెట్టిపల్లి గ్రామంలో వెలసిన శ్రీవీరభద్రస్వామి, శివాలయం పునర్నిర్మాణం చేస్తున్న సందర్భంగా వైకాపా సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి గురువారం రూ.లక్ష అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు జయశంకర్‌రెడ్డి, నంజిరెడ్డి, శంకర్‌రెడ్డిలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా సాయికాళేశ్వరస్వామి జయంతి

చెక్కు అందజేస్తున్న నవ్యశ్రీ, శిల్ప తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని శిర్డీ సాయి గ్లోబల్‌ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శిల్ప ఆధ్వర్యంలో గురువారం సాయికాళేశ్వరస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో విదేశీ వైద్యులచేత వైద్య శిబిరం నిర్వహించారు. గత నెలలో నవ్యశ్రీఉచిత కంటి వైద్యశాలలో శస్త్రచికిత్సలు చేయించుకున్న 60మందికి కంటి అద్దాలు, వినికిడి లోపం ఉన్న చిన్నారులకు పరికరాలు పంపిణీ చేశారు. పట్టణ పరిధిలోని కోనాపురంలోని సప్పలమ్మ ఆలయ అభివృద్ధికి గ్రామస్థులకు రూ. 4లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు, ట్రస్ట్ నిర్వాహకులు, న్యాయవాది గురుప్రసాద్, జర్మనీ వైద్యులు సుసన్నే, క్రిస్టియాన, డానియల్ జూలియట్, జె. ఫ్రిజెన్‌రోజ్, రిచర్డ్, జాన్‌పీటర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గోరంట్ల: గోరంట్ల మండల పరిధిలోని రెడ్డిచెరువుపల్లి రహదారిలోని చెట్ల పొదల్లో గుర్తుతెలియని పురుషుడి శవం గురువారం వెలుగుచూసింది. సీఐ శేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు 40 ఏళ్ల వయసు ఉంటుందని, వారం క్రితమే చనిపోయి ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. యాచకుడై ఉంటాడని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

హిందూపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి కింద 15 మంది లబ్ధిదారులకు రూ. 57.80లక్షల చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మార్కెట్ యార్డు ఛైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, పార్టీ పట్టణ, గ్రామీణ మండల అధ్యక్షులు వెంకటేశ్, హెచ్ఎన్ రాము తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై మంటలు.. తప్పిన ప్రమాదం

సోమందేపల్లి: స్థానిక పాత జాతీయ రహదారి పక్కన ఒక హోటల్లో గురువారం గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. మంటలు అధికం కావడంతో ఎవరూ ముందుకు రాలేదు. చివరకు కియా పరిశ్రమ కార్మికుడు ధైర్యంగా వెళ్లి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు.

పట్టపగలే చోరీ

గోరంట్ల : మందలపల్లిలో ప్రసాద్ అనే వ్యక్తి ఇంటిలో గురువారం పట్టపగలే చోరీ జరిగింది. ఇంటికి తాళం వేసుకుని బయటకు వెళ్లి వచ్చే సమయానికి చోరులు ఇంటిలో ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు గొలుసు, జతకమ్మలు, రూ.20వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామచంద్రయ్య పేర్కొన్నారు.

దాడిని ఖండిస్తూ శాంతి ర్యాలీ

హిందూపురం, న్యూస్‌టుడే: అనంతపురం సమీపంలోని కొర్రకోడులో ఇటీవల సువార్తికులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రైస్తవులు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా గురువారం రాత్రి పట్టణంలో కొవ్వొత్తులతో అంబేడ్కర్ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ వెంకటేశ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ నాగేంద్ర, పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధులు రెవరెండ్ ఎస్. సూర్యప్రకాశ్, ఇజ్రాయెల్, రెవరెండ్ సాల్మాన్ రాజ్, లైఫ్‌వరల్డ్ ఉదయ్‌కుమార్, పాస్టర్ దేవరాజ్, అరుణ్‌కుమార్, సాల్మాన్‌రాజ్, ఆంజనేయులు, రూబేన్, మనోజ్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో క్రైస్తవుల నిరసన

1367 మందికి పాసుపుస్తకాలు

మడకశిర గ్రామీణం: మండలంలోని రీ సర్వే పూర్తయిన కల్లుమర్రి, ఉప్పార్లపల్లి, జాడ్రహళ్లి, కరేసంకనహళ్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో 2090 మంది రైతులకు రాజముద్రతో కూడిన డిజిటల్ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు నిర్వహించిన గ్రామ సభల ద్వారా 1367 మంది రైతులకు సంబంధించిన పాతపట్టాదారు పాసుపుస్తకాలు వెనక్కు తీసుకుని వాటి స్థానంలో రాజముద్ర కలిగిన కొత్తపాసుపుస్తకాలు అందజేసినట్లు తహసీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. మరో 723 మంది పాసుపుస్తకాలను సరిచూసి త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా మెళవాయి, బుళ్లసముద్రం, టీడీపల్లి రెవెన్యూ గ్రామాలలో రీసర్వే ప్రారంభించినట్లు తెలిపారు.

వాల్మీకి యువత మండల అధ్యక్షుడిగా రాజశేఖర్

చిలమత్తూరు : మండల వాల్మీకి యువత అధ్యక్షుడిగా నీరగంటి రాజశేఖర్‌ను రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, ఎస్టీ పునరుద్ధరణ, విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తెలిపారు.

అక్రమ రిజిస్ట్రేషన్ ఆపాలని వినతి

పెనుకొండ, న్యూస్‌టుడే: కొండంపల్లి గ్రామానికి చెందిన కె. అంజినేయులు, కె. గోవర్ధన్‌లకు సంబంధించిన సర్వే నంబరు 53-4లో 80సెంట్ల వ్యవసాయభూమి అక్రమ రిజిస్ట్రేషన్ ఆపాలని గురువారం సబ్‌రిజిస్ట్రార్ వెంకటనాయుడికి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. భూ సమస్యలుంటే తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

వేమన విగ్రహ ఏర్పాటుకు ఉపాధ్యాయ జేఏసీ విరాళం

నగదు అందజేస్తున్న ఉపాధ్యాయ జేఏసీ సభ్యులు

గోరంట్ల: గోరంట్లలో ఏర్పాటుచేస్తున్న యోగి వేమన విగ్రహావిష్కరణకు రెడ్డి సామాజిక ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ సభ్యులు రూ. 5 లక్షల విరాళాన్ని గురువారం నిర్వాహకులకు అందజేశారు.

దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలి

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: దివ్యాంగులను సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, వారి అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో స్టీఫెన్ హాకింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛైర్మన్ మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రానికి వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవిత చరిత్రను పిల్లలకు ఆదర్శమన్నారు. అనంతరం స్టీఫెన్ హాకింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. దివ్యాంగ చిన్నారులకు విద్యకు అవసరమైన వస్తువులను పిల్లలకు అందించారు. కరాటే మాస్టర్ రామచంద్ర, దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, ఐఆర్పీలు లలిత, నందిని, పీటీఐ రఘు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో ఆవు మృతి

రొళ్ల: హొట్టేబెట్ట గ్రామం ప్రకాష్ అనే రైతుకు చెందిన ఆవులపై చిరుత దాడి చేసి ఒక దాన్ని చంపి సగం వరకు తినేసింది. రోజు మాదిరిగా బుధవారం తనకున్న రెండు ఆవులను మేతకోసం కొండ ప్రాంతానికి తీసుకెళ్లాడు. సాయంత్రం ఒక ఆవు బెదిరి గ్రామం వైపు పరుగులు తీసింది. గమనించిన రైతు ఆవును ఇంటివరకు వెంబడించి ఇంటివద్ద వదలి మరో ఆవును వెతకడాని వెళ్లగా ఎక్కడా కనిపించలేదు. ఇంటికి తిరిగివచ్చిన రైతు ఉదయం ఇతరులతో కలిసి వెళ్లి వెతకగా చిరుత దాడి చేసి సగం వరకు తిన్న ఆవు కళేబరం కనిపించింది. అటవీ అధికారులకు విషయం తెలపగా స్థలాన్ని పరిశీలించి ఆనవాళ్లను గుర్తించారు. రూ.30వేలు నష్టం వాటిల్లిందని ప్రకాష్ తెలిపాడు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

పెనుకొండ : విద్యార్థులు పౌష్టికాహార తీసుకుంటే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని రెడ్‌రిబ్బన్ క్లబ్ అధికారి జయప్రకాశ్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెడ్‌రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 400మంది విద్యార్థులకు రక్తపరీక్ష, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బషీర్‌అహ్మద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కళావిహీనంగా స్తూపం

2017లో లేపాక్షి ఉత్సవాల సందర్భంగా హంద్రీనీవా కాలువ ద్వారా పెద్దచెరువుకు కృష్ణా జలాలను వదిలి అందుకు గుర్తుగా జటాయువు థీం పార్కు ఆవరణంలో లేపాక్షి ఎంపోరియం వెనుక పెద్ద స్తూపాన్ని ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభించారు. అప్పటి నుంచి దీన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో చుట్టూ కంపచెట్లు పెరిగి ఇదిగో ఇలా దర్శనమిస్తోంది. **-న్యూస్‌టుడే, లేపాక్షి**

మట్టి తీశారు.. అడ్డంగా వేశారు

పట్టణం త్యాగరాజనగర్‌లోని 9వ క్రాస్ గాజుల వీధిలో నీటిపైపుల మరమ్మతుకు తవ్విన మట్టిని రహదారికి అడ్డంగా వేయటంతో కాలనీలో రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం ఉదయం రెండు చోట్ల తవ్వకాలు చేశారు. విషయాన్ని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా మట్టి తొలగిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, హిందూపురం.**

అపరిశుభ్రత ఎప్పుడు తొలగేనో..!

పట్టణంలోని సూగూరు చెరువులో వ్యర్థపదార్థాలు, చెత్తాచెదారం, ప్లాస్టిక్‌కవర్లు పేరుకుపోయి నీరు ముందుకు వెళ్లడానికి వీలు లేక అక్కడే నిలిచి మురుగుగా మారాయి. రాత్రి సమయాల్లో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

ఏపీఎస్‌టీఏ వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా రాజేంద్రప్రసాద్

పెనుకొండ : మోటువారిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్‌ను ఏపీ స్కూల్‌టీచర్స్ అసోసియేషన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేశ్‌కుమార్ గురువారం పేర్కొన్నారు.

ఎన్నాళ్లకు.. ఎన్నేళ్లకు!

రైల్వే రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో 50 ... మున్సిపల్ ఛైర్మన్ రైల్వే రోడ్ విస్తరణకు చర్యలు చేప...

రహదారి పనులను ప్రారంభిస్తున్న పుర ఛైర్మన్ రమేశ్

◆ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ ...

పిల్లలను ఉన్నతంగా చదివించాలి

హిందూపురం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్య అభ్యసించేందుకు కృషి చేయాలని ఆర్మీ అధికారి బి గ్రేడియర్ రాజేశ్‌భాస్కర్ అన్నారు. గురువారం రాత్రి శ్రీకంఠపురంలోని వివేకానంద మిలీనియం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమానికి ...

సమాజశాంతి కోసం అజ్మీర్‌కు పాదయాత్ర

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, HINDUPURAM
E.P.No. 8/2022 in O.S.No. 60/2016

Between:
M.Gangi Setty (died) by L.Rs. M.Lakshminarayanamma & Others ... **Petitioner/D.Hrs**
And
L.S.Rajesh Kumar, S/o Late Lingam Sankaraiah, 51 years, Hindu, Business, # 27-7-194, Main Road, Muddireddipalli, Hindupur Mandalam ... **Respondent/J.Dr**

Sale Notice Under Order 21 Rule 66 CPC

By Order of the Court

పుట్టపర్తి

ప్రత్యేక మండలం ఏర్పాటుకు డిమాండ్

మడకశిర: మడకశిరలోని మలకవేములక్రాస్‌ను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలంటూ గురువారం స్థానిక నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు. 42వ జాతీయ రహదారిపై ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని రాసిన ఫ్లెక్సీ ఉంచి నినాదాలు చేశారు. మడకశిర మండల కేంద్రానికి మలకవేములక్రాస్‌తో పాటు మరో పదిహేను గ్రామాలు దూరంగా ఉన్నాయన్నారు. సరిహద్దులోని తలుపుల, కదిరి, నల్లమాడ మండలాల్లోని గ్రామాలు మలకవేములక్రాస్‌కు దగ్గరగా, ఆయా మండల కేంద్రాలకు దూరంగా ఉండటంతో ఇక్కడ ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై మంత్రి సత్యకుమార్, ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ వినతిపత్రాలు అందజేస్తామని, సీఎం దృష్టికి తెస్తామన్నారు.

పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్న సంకల్పంతో స్టడీ మెటీరియల్ ఇస్తున్నామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గుటిబైలు ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిలర్ జవహర్, జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, మండల అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, ప్రధానోపాధ్యాయిని శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, సంబులపులకుంట

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: పట్టణ పురపాలిక పరిధి ఎనుములపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ మురుగు నీరు పారుతుండటంతో బురదమయంగా మారింది. -సాయిలీల, రమణమ్మ, స్థానికులు
పరిష్కారం: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. -శివయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం
సమస్య: న్యామద్దల గ్రామ సమీపంలోని సంపద తయారీ కేంద్రం ముదుభాలకు ఆవాసంగా మారింది. - శివయ్య, స్థానికుడు
సమాధానం: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వినియోగంలోకి తెచ్చేలా కృషి చేస్తాం. - సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి
సమస్య: చెన్నేకొత్తపల్లి-న్యామద్దల దారిలోని కృష్ణమందిరం సమీపంలో వంతెన కూలిపోయి ప్రమాదకరంగా మారింది. - రాజేష్, స్థానికుడు
సమాధానం: నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. -అబ్దుల్ ఖాదర్, పంచాయతీరాజ్, మండల ఇన్‌ఛార్జి ఏఈ -న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

ఆహ్లాదం పంచని ఉద్యానాలు

నిర్వహణ లోపంతో తప్పని తిప్పలు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ పురపాలిక పరిధిలో ఏర్పాటు చేసిన ఉద్యానాల నిర్వహణ లోపంతో ఆహ్లాదం పంచని స్థితికి చేరాయి. మున్సిపాలిటీకి పన్నుల రూపంలో రూ.కోట్లు జమవుతున్నా పార్కుల నిర్వహణకు అధికారులు నిధులు మంజూరు చేయడం లేదు. ఫలితంగా అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. మరో రెండు నెలల్లో వేసవి కాలం రానుంది. నిత్యం పనులతో సతమతమయ్యే పట్టణవాసులు కాసేపు సేదతీరేందుకు సరైన పార్కులు లేక అసహనానికి గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఒత్తిడి నివారణకు నడక సాగిద్దామంటే దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్‌లు, పిల్లలు ఆడుకునే వస్తువులు విరిగిపోయి కనిపిస్తున్నాయి. సాధారణంగా ప్రతి ఏడాదీ పార్కుల నిర్వహణకు మున్సిపాలిటీ కొంత బడ్జెట్ కేటాయిస్తుంది. ఈ మొత్తాన్ని వాకింగ్ ట్రాక్, పచ్చని మొక్కల పెంపకంతో పాటు ఆట వస్తువులు, జిమ్ పరికరాల కొనుగోలుకు వెచ్చించాలి. ఐదారేళ్లుగా అధికారులు ఉద్యానాలపై దృష్టి సారించకపోవడం గమనార్హం.

పట్టణం	ధర్మవరం
వార్డులు	40
జనాభా	1,45,898
కుటుంబాలు	45,405
పెద్ద పార్కులు	శివానగర్, దుర్గానగర్, మారుతినగర్, మహాత్మగాంధీ కాలనీ

పార్కులపై అభివృద్ధి ఊసేదీ?

ప్రతి నెలా పురపాలిక కౌన్సిల్ సమావేశం జరుగుతుంది. సమస్యలతో వైకాపా చెందిన వారే. ఏనాడూ పార్కుల అభివృద్ధిపై చర్చించిన పాపానపోలేదు. పట్టణవాసులకు ఆహ్లాదం పంచుదామన్న ఆలోచనే కౌన్సిలర్లు చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. పట్టణంలోని దుర్గానగర్, శివానగర్, మారుతినగర్, గాంధీనగర్, సుందరయ్యనగర్, మహాత్మ కాలనీలోని ఉద్యానాలతో కలుపుకొని చిన్నాచితకా 14 పార్కుల వరకు ఉన్నాయి. 2018లో తెదేపా హయాంలో అమృత్ పథకం కింద వాటి ప్రగతికి నిధులు మంజూరైనా ఖర్చు చేయడంలో గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. గతంలో పార్కుల్లో అన్నివర్గాలకు ఉపయోగపడేలా జిమ్ సామగ్రి అందుబాటులో ఉండేది. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో అవి తుప్పుపట్టి మూలకు చేరాయి. ఏ ఉద్యానం చూసినా పెరిగిన కంపచెట్లు, విరిగిన బల్లలు, తుప్పుపట్టిన సామగ్రి, ఎండిన మొక్కలు కనిపిస్తున్నాయి.

దుర్గానగర్ పార్కులో దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్

ప్రతిపాదనలు సిద్ధం చేశాం

పట్టణంలోని పలు ఉద్యానాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఇప్పటికే ఆహ్లాదం పంచే మొక్కలను తెప్పించాం. వాటిని వారం రోజుల వ్యవధిలో ప్రతి పార్కులో నాటిస్తాం. విరిగిన జిమ్ పరికరాలు, పిల్లల ఆట వస్తువులను బాగు చేయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. వాకింగ్ ట్రాక్‌లను అందుబాటులోకి తెస్తాం.
-సాయికృష్ణ, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్

భూహక్కుల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

కొత్తచెరువు, న్యూస్‌టుడే: రీసర్వేతో రైతుల భూములకు పూర్తి హక్కులు కల్పించి, పట్టాదారు పుస్తకాలు అందించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దపల్లి రైతులకు గురువారం కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ఆర్డీవో సువర్ణతో కలిసి హాజరై మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన రీసర్వేలో భూ రికార్డులు అస్తవ్యస్తంగా మారడంతో అన్నదాతలు ఆందోళన చెందారన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టుతో రైతుల భూములకు భద్రత కొరవడిందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసిందని గుర్తుచేశారు. భూసమస్యలు శాశ్వతంగా పరిష్కరించేలా రీసర్వే జరిపి రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం 157 మంది కర్షకులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు.

రైతుకు పాసుపుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే సింధూర, ఆర్డీవో సువర్ణ తదితరులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: కర్షకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోందని కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. ఉప్పలపాడులో రీసర్వే పూర్తవడంతో ఆయన రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. పత్రాల్లో ఎక్కడైనా తప్పులుంటే ఆర్డీవో అందిస్తే అధికారులు వాటిని సరిచేస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహసీల్దార్ నారాయణస్వామి, రీసర్వే డీటీ గంగన్న, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేమన జయంత్యుత్సవానికి స్థల పరిశీలన

గాండ్లపెంట: ఈ నెల 19న అధికారికంగా నిర్వహించనున్న యోగి వేమన జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గురువారం కటారుపల్లిలోని వేమన ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.

అధికారులు, నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

తొలుత వేమన సమాధిని దర్శించుకొని పూజలు చేశారు. పీఠాధిపతి నందవేమారెడ్డి ఎమ్మెల్యేకు మన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి తదితరులతో కలిసి సభా స్థలం, అతిథులకు కల్పించనున్న ప్రత్యేక వసతులపై ఆరా తీశారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులు, నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఈటీబీ పాదుతా తీయగా సభ్యుడు సుధాకర్, జనసేన మండల కన్వీనర్ రవీంద్రనాయక్, భాజపా జిల్లా నాయకుడు కేశవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామాంజులరెడ్డి తదితరులున్నారు.

కదిరి, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రూపొందించిన కాలమానిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆవిష్కరించారు. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగులు ప్రజలకు సేవ లందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకూడదన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, తాలూకా అధ్యక్షుడు రాయసం హరిప్రసాద్, కార్యదర్శి సుధాకర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ (ఎంజేపీ) పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని జేసీ మౌర్యభరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో గురువారం ఆయన అధ్యక్షతన స్కూళ్ల నిర్వహణపై జరిగిన సమీక్ష సమావేశంలో పలు సూచనలు చేశారు. విద్యార్థుల వసతులు, భోజనం నాణ్యత, బోధన, హాజరు, భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, విద్యుత్తు, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బాలికల భద్రతపై రాజీ పడకూడదని, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు స్వయంగా తెలుసుకొని పరిష్కరించేందుకు తరచూ తనిఖీలు చేయాలని స్పష్టం చేశారు. వసతిగృహాల్లో ఎలాంటి లోపాలు తలెత్తినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డీఈవో క్రిష్టప్ప, ప్రాజెక్టు కోఆర్డినేటర్ దేవరాజు, బీసీ సంక్షేమాధికారి రాజేంద్రకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధరే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని రైతులకు గిట్టుబాటు ధర, సాగుకు ప్రోత్సాహమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆయన గురువారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 2026-27 ఏడాదిలో సాగు చేయనున్న వివిధ పంటలకు అందించనున్న ఆర్థిక సాయం, వ్యయ అంచనాలు, రుణ పరిమాణం, వడ్డీ తగ్గింపు తదిరాలపై చర్చించారు. జిల్లాలోని సాగు విస్తీర్ణం, దిగుబడుల ఆధారంగా రూపొందించిన ప్రతిపాదనలను పరిశీలించి రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీకి పంపేందుకు ఆమోదం తెలిపారు. పంటలకు పెట్టుబడులు పెరుగుతున్న దృష్ట్యా సకాలంలో రైతులకు రుణాలిచ్చేలా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభ్యుదయ రైతుల సూచనలు విధానాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సమావేశంలో సహకార బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహక అధికారి సురేఖ రాణి, ఎల్డీఎం రమణకుమార్, జిల్లా వ్యవసాయాధికారి రామునాయక్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సేవ

ధర్మవరం న్యూస్‌టుడే: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో గురువారం రోగులకు పాలు, రొట్టెలు పంచారు. కార్యక్రమంలో దాతలు వక్కల సత్యనారాయణ, రాధారాణి కుటుంబ సభ్యులు, సత్యసాయి సేవా సమితి-2 సభ్యులు పాల్గొన్నారు. దాత హెడ్‌కానిస్టేబుల్ మారెప్ప సహకారంతో రజరీ ట్రస్టు, రక్తబంధం ట్రస్టు నిర్వాహకులు రోగులు, సహాయకులకు 120 భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు.

గ్రంథాలయం తనిఖీ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గ్రంథాలయాన్ని గురువారం ఆ శాఖ జిల్లా కార్యదర్శి రమా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. స్థానిక గ్రంథాలయాల్లో అన్ని వర్గాల పాఠకులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నీటి విడుదలకు అన్నదాతల డిమాండ్

తాడిమర్రి, న్యూస్‌టుడే: రైతులకు అండగా నిలబడతామని, ప్రతి ఎకరాకు నీరందిస్తామని హామీలిచ్చిన కూటమి ప్రభుత్వం దాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం లేదని ఏపీ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి, పెద్దన్న ఆరోపించారు. పీఏబీఆర్ కుడి కాలువకు నీరు విడుదల చేయాలంటూ గురువారం వారి ఆధ్వర్యంలో కర్షకులు తాడిమర్రిలో నిరసన తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. తహసీల్దారు భాస్కర్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పీఏబీఆర్ కుడి కాలువకు రెండు నెలల ముందే నీటిని విడుదల చేయాల్సి ఉందన్నారు. కాలువ మరమ్మతుల పేరుతో అధికారులు, నాయకులు నీటిని విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గానికి మంత్రి సత్యకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నా, ఈ ప్రాంత అన్నదాతలకు ఒరిగిందేమీ లేదన్నారు. పీఏబీఆర్ కుడి కాలువను హంద్రీనీవాకు అనుసంధానం చేస్తే నీరు పుష్కలంగా అందుతుందన్నారు. ధర్నాలో రైతు సంఘం మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటమయ్య, నాయకులు రామలింగారెడ్డి, ప్రభాకర్, వెంకటేష్, పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతు సంఘం సభ్యులు

బహిరంగ ధూమపానంపై జరిమానా

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలో బహిరంగ ధూమపానం చేస్తున్న వారిపై పోలీసులు జరిమానా విధించారు. ధూమపాన నియంత్రణకు దిల్లీ నుంచి వచ్చిన ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ అశోక్, సిబ్బంది గురువారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న నలుగురు వ్యక్తులను గుర్తించారు. ఒక్కొక్కరికి రూ.100 చొప్పున జరిమానా వేశారు. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధమని హెచ్చరించారు.

తెదేపా గ్రామ కమిటీ ఎంపిక

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కదిరి బ్రాహ్మణపల్లి తెదేపా గ్రామ కమిటీని గురువారం ఎంపిక చేశారు. చిన్నానాయుడు అధ్యక్షతన జరిగిన ఎన్నికలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించడంతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండల కన్వీనర్ హరికృష్ణ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు రమణ, రామచంద్ర నాయుడు, నరసింహులు, అన్వర్, రెడ్డమ్మ, వెంకటరమణ, ప్రభాకర్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిర్డీసాయి ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

బత్తలపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న శిర్డీ సాయిబాబా ఆలయానికి గురువారం స్థానిక దాత రావి వెంకట లక్ష్మమ్మ కుమారుడు విజయశేఖర్ నాయుడు, కుటుంబ సభ్యులు రూ.1,25,116 విరాళం ప్రకటించారు. ఆ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులు కొండన్న, మార్కెట్‌యార్డు ఛైర్మన్ అయ్యప్ప, నాగభూషణంకు అందజేశారు. -న్యూస్‌టుడే, బత్తలపల్లి(ధర్మవరం)

అందుబాటులోకి కందుల కొనుగోలు కేంద్రం

రామగిరి, న్యూస్‌టుడే: రైతులు పండించిన కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. గురువారం రామగిరి వ్యవసాయ కార్యాలయ ఆవరణలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతమని, సీఎం చంద్రబాబు కర్షకుల శ్రేయస్సే లక్ష్యంగా చేయూత ఇస్తున్నారని గుర్తుచేశారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటగా రైతులు పెద్ద ఎత్తున కందిపంట సాగు చేశారన్నారు. వారు వ్యాపారులు, దళారుల చేతిలో మోసపోకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో 8,044 ఎకరాల్లో కంది పంట సాగు చేయగా, ఇప్పటివరకూ 298 మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వీరి వద్ద నుంచి క్వింటా రూ.8,044తో కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఎకరాకు గరిష్ఠంగా నాలుగు క్వింటాళ్లు కొంటారన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారి గీత, తెదేపా నాయకులు సుధాకర్, పరంధామయాదవ్, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అధికారులకు సమయపాలన తప్పనిసరి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: మండల రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆర్డీఓ సువర్ణ తెలిపారు. ఆమె గురువారం బుక్కపట్నంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఉదయం 10.30 గంటలు దాటినా పలువురు వీఆర్వోలు కార్యాలయానికి రాకపోవడంపై మండిపడ్డారు. సయమపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవని, వారికి నోటీసులు జారీ చేయాలని తహసీల్దారు నరసింహులును ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండి పనిచేయాలన్నారు. రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'రాయలసీమకు అన్యాయం కనపడదా'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: సీమ పౌరుషం గురించి మాట్లాడే కూటమి నాయకులకు రాయలసీమకు జరుగుతున్న అన్యాయం కనిపించడం లేదా అని వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ఆయన గురువారం తన ఇంట్లో విలేకరులతో మాట్లాడారు. తాడిపత్రి పురపాలిక ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వైకాపాపై విమర్శలు మాని సీఎంతో మాట్లాడి అనంతపురం జిల్లాకు కేటాయించిన ఎయిమ్స్, కర్నూలుకు హైకోర్టును తిరిగి తెప్పించాలన్నారు. కూటమి నాయకులు మౌనంగా ఉంటే రాయలసీమ ద్రోహులుగా మిగిలిపోతారని, ముఖ్యమంత్రిని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై గట్టిగా నిలదీయాలన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజలకు మంచి చేయడమే నాయకుల బాధ్యతన్నారు.

వర్మీకంపోస్ట్ తయారీకి ఆదేశం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: సంపద కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించి వర్మీ కంపోస్ట్ తయారీకి చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా జడ్పీ సీఈవో శివశంకర్ అధికారులను ఆదేశించారు. ఆయన గురువారం కదిరి మండలం యర్రదొడ్డి, మొటుకుపల్లిలోని సంపద కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. చెత్త సేకరణ తీరుపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ రహిత పంచాయతీలే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు.

దిగువ చెక్కావారిపల్లికి బస్సు నడపండి

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని దిగువచెక్కావారిపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవప్రసాద్, నాయకులు, గ్రామస్థులు గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణకు వినతపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయంపై ఆధారపడిన వారే ఎక్కువగా ఉన్నారన్నారు. తమలపాకులు, కూరగాయలను కదిరి పట్టణానికి తరలించాలంటే వ్యయప్రయాసలు భరించాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఓరవాయి మీదుగా నడిచే బస్సును దిగువచెక్కావారిపల్లి వరకు పొడిగించేలా చర్యలు తీసుకుంటామని మేనేజర్ హామీ ఇచ్చారని చెప్పారు.

ప్రధాన రహదారిపై వంతెన ఆక్రమణ

అనుమతుల్లేని లేఅవుట్లతో అవస్థలు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: కదిరి-రాయచోటి ప్రధాన రహదారిపై నిర్మించిన వంతెన కాలువకు ఆటంకం కలిగించేలా అనుమతులు లేకుండా ప్రైవేటు లేఅవుట్లు వేస్తున్నారు. మండలంలోని రెక్కమాను సమీపంలో సర్వే నంబరు 168లో 2.86 ఎకరాల్లో ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న 90 సెంట్లలో మట్టి తరలించారు. వంతెన కాలువ లేకుండా చదునుచేసి లేఅవుట్ వేశారు. కదిరి-రాయచోటి ప్రధాన మార్గంలోని వంతెనకు ఉన్న రెండు ద్వారాల్లో ఒకదాన్ని మూతవేశారు. దాదాపు 200 మీటర్ల మేర పైపులైను వేసి మట్టితో పూడ్చి వేశారు. భవిష్యత్తులో పైపులైను లీకేజీకి గురైతే కనీసం మరమ్మతులు చేసేందుకు అవకాశం ఉండదని, రాకపోకలకు అవస్థలు పడాల్సి ఉంటుందని గ్రామస్థులు, వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేస్తే వంతెనకు నష్టం కలిగిస్తున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి వంతెనకు ఇరువైపులా కాలువ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై వీఆర్వో చంద్రను వివరణ కోరగా స్పందించారు. వంతెన కింద ద్వారం మూసివేతకు, పైపులైను ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. డిప్యూటీ ఎంపీడీవో సునీత దృష్టికి తేగా పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో వెళ్లి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వంతెనకు కాలువ లేకుండా వేసిన పైపులైను

ఆగిన జలాశయం ఊట

• కట్టు కాలువతో అడ్డుకట్ట
• పంటలతో దిగువపల్లి కళకళ

కదిరి, న్యూస్‌టుడే: కదిరి మండలం చెర్లోపల్లి వద్ద నిర్మించిన జలాశయంతో సమకూరిన నీటి సదుపాయం అందరికీ సంతోషం కలిగించినా, దిగువపల్లి రైతుల్లో ఆందోళనను మిగిల్చింది. రిజర్వాయరు దిగువ భూములకు ఊట నీటి సమస్య మొదలైంది. పొలాల్లో నీళ్లు నిలబడుతుండడంతో ఐదారేళ్లుగా పంటలు సాగుకు నోచుకోక బీళ్లుగా మారాయి. కళ్ల ముందు నీరున్నా పంటలు సాగు చేయలేని దయనీయ స్థితిలో అన్నదాత కూలీ పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మండలంలో ప్రకృతి వ్యవసాయం చేయిస్తున్న రెడ్స్ సంస్థ సాగుదారుల సమస్య పరిష్కరించడానికి ముందుకొచ్చింది. కట్టు కాలువతో ఊట నీటికి అడ్డుకట్ట వేసింది. ఊటుపట్టిన భూములు సాగులోకి రావడంతో ఏడాదిగా పంటపొలాలు కళకళలాడుతున్నాయి.

మళ్లింపు నీటితో నిండిన వడ్డారుకుంట

సాగులోకి 78 ఎకరాలు: రెడ్స్ సంస్థ రైతులకు అండగా నిలిచింది. రూ.6లక్షల వరకు ఖర్చు చేసింది. రిజర్వాయరు ద్వారా నీరు ఊరకుండా కట్టుకాలవను తీయించింది. ఊటనీరు కాలువతో దిగువ ప్రాంతానికి మళ్లింది. ఫలితంగా గ్రామంలోని 90 కుటుంబాల రైతులకు చెందిన 78 ఎకరాల భూమి సాగుకు అనువుగా మారింది. ప్రస్తుతం పొలాల్లో వరి, వేరుసెనగ, ఇతర పంటలు సాగవుతున్నాయి. ఇప్పటికే వరి కోతకొచ్చింది. పొలాలు పచ్చగా మారడంతో పాటు రైతు ఇంట ధాన్య రాశులు నిండాయి.

దిగువ ప్రాంత కుంటలకు నీళ్లు..: చెర్లోపల్లి రిజర్వాయరు నుంచి వచ్చే ఊట నీరును కాలువతో మళ్లించడంతో పాటు దిగువ ప్రాంతంలోని వడ్డారుకుంటకు వెళ్లేలా చేశారు. అది నిండి పొంగిన నీరు చిన్నారుకుంట వెళుతోంది. దీని ద్వారా మరువ నీరు కారెడ్డిఒడ్డుకు చేరుతోంది. ఇలా ఊట రాకుండా చేయడంతో భూమి పండుతోంది. వృథాగా వెళ్లే ఊటను కుంటలకు మళ్లించడంతో నీటివనరులు పెంపొందాయి. ఆయా కుంటల్లో నీరు నిల్వ ఉండటంతో భూగర్భజలాలు వృద్ధి చెందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తలుపులలో దొంగతనం.. రూ.2.5 లక్షలు మాయం

తలుపుల, న్యూస్‌టుడే: తలుపులలోని పూలబజార్‌కు చెందిన షాహిద్ అనే యువకుడి ఇంట్లో దొంగలుపడి రూ.2.5 లక్షలు ఎత్తుకెళ్లినట్లు డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. బాధితుడి ఫిర్యాదుతో ఆయన గురువారం సాయంత్రం ఘటనా స్థలిని పరిశీలించి మాట్లాడారు. షాహిద్ కదిరిలో మొబైల్ షాపు నిర్వహిస్తూ రాత్రివేళ తలుపులకు వస్తారని, ఆయన తల్లి ఇంటి వద్దే ఉంటుందన్నారు. ఈనెల 4న షాహిద్ వ్యక్తిగత పనులపై వేరేచోటుకు వెళ్లారని, 5, 6 తేదీల్లో అతడి తల్లి కదిరిలోని కుమార్తె ఇంట్లో ఉన్నారన్నారు. 7న ఇంటికి వచ్చే చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించి ఫిర్యాదు చేశారన్నారు.

బాలుడి అదృశ్యంపై కేసు నమోదు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని పెడబల్లి గ్రామానికి చెందిన విజయ్ అనే 12 ఏళ్ల బాలుడి అదృశ్యంపై అతడి మామ టి.వెంకటరమణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు. బాలుడి స్వగ్రామం రాజులోల్లపల్లి అని, బాబు తల్లిదండ్రులు చనిపోవడంతో పెడబల్లిలో వడ్డే కుమార్ ఇంట్లో ఉంటున్నాడని చెప్పారు. కుమార్ కంటికి దెబ్బతగలడంతో బాబును తన మామ వెంకటరమణ వద్ద ఉంచారన్నారు. బుధవారం నుంచి బాబు కనిపించడం లేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కోడి పందేలు, జూదాలపై కఠినచర్యలు

తాడిమర్రి: సంక్రాంతి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని.. కోడి పందేలు, జూదాలు ఆడినా, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఎస్సై కృష్ణవేణి తెలిపారు. ఆమె గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కోడి పందేలు చట్టరీత్యా నేరమని, జైలుశిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

విద్యుత్తు పరికరాల చోరీ

కనగానపల్లి: మండలంలోని భానుకోటలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్తు పరికరాలను చోరీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి నాయుడు తెలిపారు. వివరాలు.. గ్రామ సమీపంలో తాగునీటి కోసం ప్రభుత్వం పంచాయతీకి బోరుబావిని వేయించింది. బోరుబావికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలతో పాటు స్టార్టర్ పెట్టెను దుండగలు అపహరించినట్లు తెలిపారు.

యువతకు బాధ్యత అవసరం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: కుటుంబంతో పాటు సమాజం పట్ల యువత బాధ్యత కలిగి ఉండాలని, మన సంస్కృతి ఇదే చెప్పిందని ఉమ్మడి జిల్లా విశ్వహిందు పరిషత్, బజరంగదళ్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో గురువారం విశ్వహిందుపరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నష విముక్త, యువ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరు యువకులు మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతను గుర్తిస్తే చెడు అలవాట్ల జోలికి వెళ్లరని కళాశాల ప్రిన్సిపల్ హర్షవర్ధన్ తెలిపారు.

మాట్లాడుతున్న వేణుగోపాల్

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం
శుక్రవారం జనవరి 9, 2026
13

సముద్ర తాబేళ్లకు రక్షణ కరవవుతోంది. సిక్కోలు తీరంలో ఆలివ్ రిడ్లేల మృత్యుఘోష ఆగట్లేదు. ఇసుక దిబ్బల్లో కళేబరాలు కనిపిస్తున్న దృశ్యాలు నిత్యకృత్యమైపోతున్నాయి. జీవవైవిధ్యాన్ని పెంపొందించే ఈ ప్రకృతి నేస్తాలను ఉత్తమంగా కాపాడుకోవాలని, లేకుంటే అరుదైన జాతి అంతరించిపోయే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మన చేతుల్లోనే.. ప్రకృతి నేస్తాల ఊపిరి..!

ఇలా చనిపోతున్నాయ్..

చేపల వేటకు మెకనైజ్డ్ బోట్లు, నిషేధిత వలల వినియోగమే తాబేళ్ల మృత్యువాతకు ప్రధాన కారణాలు. ప్రధానంగా పెద్ద ఇంజిన్ బోట్లు సముద్రం 8 కి.మీ. లోతు నుంచి వేట సాగించడాన్ని ఉన్న నిబంధనలు అతిక్రమిస్తున్నారు. దీంతో ఇంజిన్ పంకాలకు తాబేళ్లు తగిలి దెబ్బలు తగిలి గాయపడుతున్నాయి. మరికొన్ని వలలకు చిక్కి మృత్యువాత పడుతున్నాయి.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఆలివ్ రిడ్లేలను సంరక్షిస్తేనే పర్యావరణానికి మేలు

★ జిల్లాలోని పలు తీరాల్లో అటవీశాఖ కన్జర్వేషన్ పథకం కింద ట్రీ ఫౌండేషన్ సంస్థ సహకారంతో స్థానిక మత్స్యకార యువకులు హేచరీలను ఏర్పాటు చేసి సంరక్షిస్తున్నారు. మానవ తప్పిదాలతో ఆలివ్ రిడ్లేలకు ముప్పు తప్పట్లేదు.

దోనిపేట తీరంలో మృత్యువాత పడిన ఆలివ్ రిడ్లేలు

సంపద వృద్ధిలో కీలకం..

సముద్రంలో ఆక్సిజన్ విడుదల చేసే సంపద వృద్ధి చేయడంలో ఆలివ్ రిడ్లేలు కీలక పాత్ర పోషిస్తాయి. చేప గుడ్లను నాశనం చేసే జెల్లీ ఫిష్‌ను నివారించి దోహదపడతాయి. భారీగా పెరిగే నాచు కారణంగా సూర్యరశ్మి జాలు అడుగు భాగం వరకు వెళ్లదు. అప్పుడు లోపల ఉండే జీవరాశులకు ముప్పు వాటిల్లుతుంది. ఆ నాచును ఆహారంగా తీసుకుని జీవవైవిధ్య పరిరక్షణకూ ఇవి మేలు చేస్తున్నాయి. ఇంజిన్ బోట్లు అతిక్రమణ, నిషేధ వలలు వినియోగంపై దృష్టిసారిస్తామని అటవీ శాఖ అధికారి మురళీకృష్ణనాయుడు తెలిపారు.

- ● జిల్లాలో తీరం పొడవు: 193 కి.మీ.
- ● అటవీశాఖ రేంజ్‌లు: శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ
- ● హేచరీలు(సముద్ర తాబేళ్ల సంరక్షణ కేంద్రా): 16
- ● గతేడాది సేకరించిన గుడ్లు: 1.56 లక్షలు
- ● సముద్రంలోకి విడిచిపెట్టిన పిల్లలు: 79 వేలు
- ● ఏటా జిల్లాలో మృత్యువాత పడుతున్నవి: 2వేలకు పైగా

ఏం చేయాలంటే..

◆ అటవీ, మత్స్య శాఖ అధికారులు వేట సమయంలో నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలి. ◆ పాటించని వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలి. ◆ తీర పరిసరాల పరిశుభ్రత, విషపూరిత జలాల నియంత్రణ విషయంలో కఠినంగా వ్యవహరించాలి.

భోగి మంటలు.. పిండి వంటలు

జిల్లాలో సంక్రాంతి శోభ ఉట్టిపడుతోంది. పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల విశిష్టతను తెలియజేసేలా సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. భోగి మంటలు వేయడం, పిండి వంటలు చేయడం, సంప్రదాయ వేషధారణలు, డూడూ బసవన్నల ఆటపాటలు, హరిదాసులు, నృత్యాలతో సందడి వాతావరణం నెలకొంది. ఇచ్ఛాపురం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో సంబరాల్లో భాగంగా భోగి మంట వద్ద నృత్యాలను చేస్తున్న చిన్నారులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

చుక్కలు చూపిస్తున్నాయ్.. పిక్కలు పీకేస్తున్నాయ్..!

సగటున రోజుకు 118 మందిపై శునకాల దాడులు

గతేడాది 43 వేలకుపైగా కేసులు

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, బలగ

కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువవుతోంది. జిల్లాలోని వీధుల్లోనే కాకుండా ప్రధాన రహదారులు, రద్దీ కూడళ్లలోనూ స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులుగా సంచరిస్తూ జనాలపై దాడులు చేస్తున్నాయి. అధికారులు శస్త్రచికిత్సల పేరుతో రూ.లక్షల్లో ఖర్చు చూపిస్తున్నా.. క్షేత్రస్థాయిలో సమస్య మరింత బెంబేలెత్తిస్తోంది. రోజుకు సగటున రోజుకు 118 మందిని కరుస్తున్నాయి. గతేడాది 43,294 మంది కుక్కకాటుకు బాధితులు నమోదయ్యారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో గతేడాది అత్యధికంగా జనవరి, నవంబరు, ఫిబ్రవరి నెలల్లో ఎక్కువ కేసులు నమోదయ్యాయి. వేసవిలో కొంత తగ్గాయి. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో వీటి బెడద మరింత ఎక్కువగా ఉంది. ఆయా చోట్ల వీటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

నరసన్నపేట ప్రధాన రహదారిలో శునకాల గుంపు

శస్త్ర చికిత్సలా.. అవెక్కడ..

ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల్లో శునకాల సంతతి నియంత్రణ శస్త్ర చికిత్సలు జరగట్లేదు. శ్రీకాకుళం నగరంలోనూ బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా తరచూ నిలిపేస్తున్నారు. శ్రీకాకుళం నగరంలో 2021 నుంచి 2025 వరకు రూ.73.8 లక్షలు ఖర్చు చేసి 5,203 శస్త్ర చికిత్సలు చేసినట్లు చూపిస్తున్నా.. వీధుల్లో కుక్కల సంఖ్య తగ్గట్లేదు.

సర్వే బృందమే ఆశ్చర్యపోయింది..

ఇటీవల శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రిని ప్రపంచ బ్యాంకు సర్వే బృందం తనిఖీ చేసింది. ఆ సమయంలో కుక్కకాటు బాధితుల ఓపీ చూసి సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు. గత నెలలో 327 మందిపై శునకాల దాడిలో గాయపడి చికిత్స పొందడాన్ని గుర్తించి సూచనలు చేశారు. కుక్కల సంతతి నియంత్రణపై శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు.

అందుబాటులో వ్యాక్సిన్లు..

జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్, టీటీ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. అవసరానికి తగ్గట్లుగా ముందుస్తుగానే వాటిని సరఫరా చేస్తున్నాం. ప్రస్తుతం 13,342 టీకాలు నిల్వ ఉన్నాయి. ఎవరైనా శునకాల దాడిలో గాయపడితే వెంటనే సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలి. సంబంధిత అధికారులతో కలిసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ కె.అనిత, డీఎంహెచ్‌వో, శ్రీకాకుళం

గతేడాది కుక్కకాట్ల సంఖ్య..

జనవరి:	ఫిబ్రవరి:	మార్చి:	ఏప్రిల్:	మే:	జూన్:	జులై:	ఆగస్టు:	సెప్టెంబరు:	అక్టోబరు:	నవంబరు:	డిసెంబరు:
5,043	3,974	3,655	3,512	3,382	3,022	2,843	3,246	2,904	3,630	4,190	3,893

సేవలు మెరుగుపడితేనే మంచి ర్యాంకు

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఫర్మాన్ ఖాన్ తదితరులు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు, పౌర సేవలపై ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం ప్రభుత్వ ప్రధానకార్యదర్శి విజయానంద్ కలెక్టర్లు, జేసీలతో దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సేవల సంతృప్తి స్థాయిపై సమీక్షించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆర్టీసీ, పౌర సరఫరాలు, రిజిస్ట్రేషన్ల శాఖల్లో సేవలు మరింత మెరుగుపడితే రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి ర్యాంకు వస్తుందన్నారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.04 కోట్లతో చేపల నిల్వ కేంద్రం

ఈనాడు కథనానికి స్పందన

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్లపేట మధ్య ఉప్పుటేరు సమీపంలో చేపల నిల్వ కేంద్రం (ఫిష్ ల్యాండింగ్ సెంటర్) నిర్మాణ పనుల్లో ఎట్టకేలకు కదలిక వచ్చింది. వైకాపా ప్రభుత్వం కాలయాపన చేస్తూ.. భూ చదును, రాళ్ల పరుపు, ప్రహరీ పనులతో ఐదేళ్లు గడిపేసి.. అసంపూర్తిగా వదిలేసింది. ఈ విషయమై ఈనెల 7న 'తీరాల్లో ఘోరాలు.. ఇంకెన్నాళ్లు!' శీర్షికతో ప్రచురితమైన కథనంపై ప్రభుత్వం స్పందించింది. ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో మత్స్యశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు రూ.1.04 కోట్లు మంజూరు చేసి చేపల నిల్వ కేంద్రం పనులు ముందుకు సాగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తెదేపా మత్స్యకార నాయకులు గోవింద పాపారావు, జేజేరావు, దానేష్ తదితరులు మంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

పాడైన మోటారు.. బాలికలకు పాట్లు

ఆమదాలవలస పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పులే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం రాత్రి మోటారు పని చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడ్డారు. వ్యక్తిగత అవసరాలు సైతం తీర్చుకునేందుకు నీరు లేక రాత్రంతా ఇబ్బందిగా గడిపారు. ప్రిన్సిపల్ రత్నకుమారి ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా ఆయన ట్యాంకరుతో నీరు పంపించారు. బకెట్లతో నీటిని పట్టుకున్న విద్యార్థులు వాటిని మోయలేక బాధలు పడ్డారు. సమస్య త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

కోటబొమ్మాళిలో డిగ్రీ కళాశాలకు పచ్చజెండా

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి మండలి గురువారం ఆమోదం తెలిపింది. 2017లో తెదేపా ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. ఆ మేరకు స్థల పరిశీలన చేసినా.. అనంతరం ఎన్నికలు జరిగి వైకాపా అధికారంలోకి ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం రాగానే పనులు చేపడతామని మంత్రి అచ్చెన్నాయుడు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు చొరవ చూపారు. ఇటీవల టెక్కలి, శ్రీకాకుళం డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, రెవెన్యూ సిబ్బంది పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. ఎట్టకేలకు హామీ నెరవేరే దిశగా అడుగులు పడుతుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఆధ్యాత్మిక కాంతులు

ధనుర్మాసం సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరం పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో సహస్ర దీపాలంకరణను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

సంక్రాంతికి "ప్రత్యేక బస్సులు"

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని జిల్లా ప్రజా రవాణా అధికారి సీహెచ్ అప్పలనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 నుంచి 12 వరకు విజయవాడ నుంచి శ్రీకాకుళం, టెక్కలి, పలాసకు ఆన్‌లైన్ రిజర్వేషన్‌తో 25 సర్వీసులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. రైళ్లలో విశాఖ చేరుకునే వారి కోసం అక్కడి నుంచి జిల్లాలోని వివిధ ప్రాంత్రాలకు అదనపు సర్వీసులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలే వసూలు చేస్తారని స్పష్టం చేశారు.

"రూ.135.37 కోట్లతో అభివృద్ధి పనులు"

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు నష్టాల నివారణలో భాగంగా ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద జిల్లాలో రూ.135.37 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఈపీడీసీఎల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రూ.80 కోట్లతో శ్రీకాకుళం నగరంలో విద్యుత్తు ఉపకేంద్రం, ఫీడర్ విభజన, స్తంభాల మార్పిడి, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ పథకం కింద రూ.73.57 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మరికొన్ని పనులు చేయాల్సి ఉందని వివరించారు.

తొలగిన ఆటంకం..!

పాత్రునివలస మైదానానికి రూ.14 కోట్లు విడుదల

కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో చర్చిస్తున్న పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

సిక్కోలు క్రీడాకారుల ఎదురుచూపులకు మోక్షం లభించింది. శ్రీకాకుళం నగరంలోని పాత్రునివలసలో బహుళ క్రీడల సముదాయం(మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్) నిర్మాణానికి ఆటంకం తొలగింది. పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్ర క్రీడా, యువజనశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో జరిపిన ప్రత్యేక భేటీ కార్యరూపం దాల్చనుంది. మైదానం నిర్మాణానికి తొలివిడతగా రూ.14 కోట్లు విడుదల చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

◆ ఖేలో ఇండియా పథకంలో భాగంగా 2018లో జిల్లాకు ఈ మైదానం మంజూరు చేశారు. 33 ఎకరాల్లో బహుళ క్రీడల సముదాయం పనులు చేపట్టాలని నిర్ణయించి పనులు చేపట్టారు. వైకాపా హయాంలో పనులు ముందుకు సాగలేదు. గతేడాది నవంబరులో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, అధికారులతో కలిసి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మైదానాన్ని పరిశీలించారు. ఆ మేరకు ఖేలో ఇండియా పథకం నుంచి రూ.14 కోట్లు విడుదలయ్యాయి. ఇండోర్ మైదానంలో వివిధ క్రీడల సాధనకు, పోటీలకు వీలుగా ఏర్పాట్లు చేయనున్నారు. దశలవారీగా అన్ని విభాగాల నిర్మాణాలకు నిధులు వస్తాయని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా తెలియజేసినట్లు జిల్లా క్రీడల అధికారి మహేష్‌బాబు స్పష్టం చేశారు.

ప్రతిపాదించిన నిర్మాణాల వివరాలిలా..

పని	విస్తీర్ణం (ఎకరాల్లో)	అంచనా నిధులు (రూ.కోట్లలో..)
400 మీ. సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్	5	9.5
ఈత కొలను	2	8
మల్టీ పర్పస్ హాల్	2	14
సింథటిక్ హాకీ ఫీల్డ్	3	8
కరణం మల్లేశ్వరి అకాడమీ	2	-

ఆడపిల్లల భద్రతకు పెద్దపీట..!

కేజీబీవీ టైప్-4 వసతి గృహాల్లో నిఘా కెమెరాలతో పర్యవేక్షణ

– న్యూస్‌టుడే, కొత్తూరు

కొత్తూరు వసతిగృహం వద్ద ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు

బాలికల విద్యతో వారి భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. కేజీబీవీ టైప్-4 వసతి గృహాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తోంది. నిరంతర కదులుతూనే ఉండే పెద్ద కెమెరా ఒకటి, లోపల మరో 8 కెమెరాలను అమరుస్తున్నారు. సమగ్ర శిక్షా రాష్ట్ర, జిల్లా అధికారులు కార్యాలయంలో నుంచి వీటిని పర్యవేక్షిస్తున్నారు.

జిల్లాలో ఆరు చోట్ల కేజీబీవీ టైప్-4 బాలికల వసతిగృహాలు మంజూరయ్యాయి. కొత్తూరు, ఎల్ఎన్‌పేట, చాపర, బుడితిలో అక్టోబరులో ప్రారంభమయ్యాయి. ఆయా చోట్ల 250 మంది బాలికలు వసతి పొందుతున్నారు. శ్రీకూర్మం, కోటబొమ్మాళిలోని వసతి గృహాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఒక్కో చోట 100 వరకు సీట్లలో ఇంటర్ ప్రవేశాలు కల్పిస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారి(జీసీడీవో) మాధవి సూచించారు.

ఇవీ ప్రయోజనాలు

★ వసతి గృహాలున్నవి మారుమూల ప్రాంతాలు కావడంతో పాములు, ఇతర జంతువులు లోపలికి రాకుండా పరిశీలించవచ్చు.
★ లోపల ఎలాంటి ఘటనలు జరిగినా ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యే అవకాశం ఉంటుంది.
★ విద్యాబోధన, మెనూ అమలు, ఉపాధ్యాయుల పని తీరు పర్యవేక్షణకు దోహదపడతాయి.
★ బోగస్ హాజరుకు చెక్ పెట్టొచ్చు.
★ హాస్టల్ సరకులు నల్లబజారుకు వెళ్లకుండా అడ్డుకోవచ్చు.

నాణ్యమైన శిరస్త్రాణం.. నిలుపుతుంది ప్రాణం..!

ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని చెబుతున్నా కొందరు తలకెక్కించుకోకుండా ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొందరు కేసులు నమోదు చేస్తారని.. మొక్కుబడిగా నాసిరకం హెల్మెట్లు వాడుతూ కష్టాల్ని కొని తెచ్చుకుంటున్నారు. ప్రాణాలు కాపాడాల్సిన శిరస్త్రాణమే ప్రమాదం జరిగినప్పుడు గాయాల తీవ్రత పెంచుతుందని తర్వాత తెలుసుకుంటున్నా ప్రయోజనం ఉండట్లేదు. అందుకే ప్రతి ఒక్కరూ నాణ్యమైన, ఐఎస్ఐ మార్కు ఉన్నవాటినే వినియోగించాలని, శిరస్త్రాణాన్ని భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచిస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

● ఇలా చేయొద్దు..: రోడ్ల పక్కన హెల్మెట్లు విక్రయిస్తుంటారు. తక్కువ ధరకే ఇస్తున్నామని వాటిని అంటగట్టేస్తారు. వాటికి ఎలాంటి ఐఎస్ఐ మార్కులు ఉండవు. నాణ్యత కన్నా మోడల్ చూసి కొనేవారు ఎక్కువగా ఉంటున్నారు. అలాంటివే ఎక్కువగా ప్రమాదంలో పడేస్తున్నాయి.

ఉంటే ఉపయోగాలివీ..

ఫైబర్ గ్లాస్, పాలీ కార్బోనేట్, కంపోజిట్ పదార్థాలతో చేసిన శిరస్త్రాణాలు మంచివి. ఇవి ధరిస్తే ప్రమాద సమయంలో బయటపొర మొదటి దెబ్బను స్వీకరించి. పదునైన వస్తువులు తలలోకి వెళ్లకుండా అడ్డుకుంటుంది. మొదటి పొర తర్వాత ఉండే ఈపీఎస్ మెదడుకు రక్షణగా ఉంటుంది. ప్రమాద సమయంలో మెదడుపై పడే దెబ్బ తీవ్రతను తగ్గిస్తుంది. ఈపీఎస్ మీద ఉండే మృదువైన పొరే, కంఫర్ట్ ప్యాడింగ్ హెల్మెట్ తలపై కదలదు. పట్టి ఉంటుంది. వైజర్ గ్లాస్ గాలి, దుమ్మూధూళి, పురుగులు, చినుకుల నుంచి కళ్లను కాపాడుతుంది.

జిల్లాలో ద్విచక్ర వాహనాలు: 4.30 లక్షలు

గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదాలు: 702

- ☛ శిరస్త్రాణం కొనుగోలు చేసే ముందు దానిపై భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్/ఐఎస్ఐ) మార్కు చూడాలి.
- ☛ ఐఎస్ 4151-2015 హెల్మెట్ ప్రాణాలకు రక్షణగా నిలుస్తుంది.
- ☛ బరువైనవి పెట్టుకుంటే మెడపై ఒత్తిడి పెరుగుతుంది.
- ☛ తలకు సరిపడటంతో పాటు బిగువుగా పట్టి ఉండే చిన్‌స్ట్రాప్ ఉండేవి తీసుకోవడం ఉత్తమం.
- ☛ హెల్మెట్ ఏ మాత్రం దెబ్బతిన్నా వాడకుండా వదిలేయాలి.
- ☛ నాణ్యమైన శిరస్త్రాణం ధర రూ.800 నుంచి ప్రారంభమవుతుంది. కొన్న తర్వాత బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి.

నేడు రథసప్తమి సప్తాహ్‌కు అంకురార్పణ

అధికారులతో చర్చిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం నగరం, నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: అరసవల్లిలో సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద శుక్రవారం రథసప్తమి సప్తాహ్ ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఇందులో భాగంగా 45 నిమిషాల పాటు సామూహిక సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం నిర్వహించనున్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పలువురు అధికారులు పాల్గొంటారు. సప్తాహ్ కమిటీ సభ్యులు ఆర్డీవో సాయి ప్రత్యూష, ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్ తదితరులు పరిశీలించారు.

పకడ్బందీగా ఉత్సవాల పర్యవేక్షణ.. రథసప్తమి సప్తాహ్ ఉత్సవాల్లో పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అధికారులను సూచించారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో వాహనాల పార్కింగ్ స్థలాన్ని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల దారి మళ్లింపు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, ఆలయ ప్రధాన మార్గాల్లో పార్కింగ్‌కు అవసరమైన ప్రదేశాలను డీఎస్పీ సీహెచ్ వివేకానంద, ఆర్డీవోతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. డ్రోన్లు, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ నియంత్రణను కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ సీఐ రామారావు పాల్గొన్నారు.

ఆసక్తి మీది.. ప్రోత్సాహం మాది..!

ఆహార శుద్ధి యూనిట్లకు 35 శాతం రాయితీ

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

ఏదైనా వ్యాపారం ప్రారంభించాలని చూస్తున్నారా.. పరిశ్రమ స్థాపించాలని ఆసక్తి ఉందా.. పెట్టుబడి లేక వెనకడుగు వేస్తున్నారా..? అలాంటి ఔత్సాహికులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వ్యవసాయ ఉత్పత్తుల జోడింపుతో పాటు ఉపాధి కల్పించేందుకు ప్రధానమంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి తయారీ సంస్థల వ్యవస్థీకరణ పథకం(పీఎంఎఫ్ఎంఈ) అమలు చేస్తోంది. కేవలం 10 శాతం పెట్టుబడితో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తోడ్పాటునందిస్తోంది.

జిల్లాలో యూనిట్ల లక్ష్యం: 100

మంజూరైన నిధులు: రూ.85 కోట్లు

విలువ ఆధారిత రుణాలు

యూనిట్ విలువ ఆధారంగా రూ.5 లక్షలు, రూ.5-10 లక్షలు, రూ.10-20 లక్షలు, రూ.35-50 లక్షల విలువైన యూనిట్లకు 90 శాతం రుణం అందిస్తారు. మంజూరు సమయంలో వ్యక్తిగత సిబిల్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.

■ ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలు నెలకొల్పేందుకు సిద్ధపడితే 35 శాతం రాయితీ ఇస్తారు. గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తారు.

పథకం తోడ్పాటుతో శ్రీకాకుళం నగరంలో ఏర్పాటు చేసిన మసాలా పొడుల తయారీ కేంద్రం

ఎలాంటి పరిశ్రమలు పెట్టొచ్చంటే..

పచ్చళ్లు, పొడుల తయారీ, చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తులు, పప్పుల మిల్లులు, చిక్కీల తయారీ, గానుగ నూనె, వెన్న తయారీ, బొరుగుల బట్టీలు, మసాలాలు, జ్యూస్‌లు, సాస్‌లు, డ్రై వెజిటబుల్స్, బేకరీ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ తెలిపారు.

దరఖాస్తు విధానం ఇదీ..

ఔత్సాహికులు http://pmfmeap.org వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్, పాన్ కార్డులతో పాటు యూనిట్ చిరునామా ధ్రువపత్రం, పరిశ్రమ నిర్వహణ వివరాలు, 6 నెలల బ్యాంకు లావాదేవీలు, యంత్రాలు, షెడ్ ఏర్పాటుకయ్యే ఖర్చు వివరాలివ్వాలి. డీఆర్‌డీఏ, మెప్మా, ఉద్యానశాఖ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు తయారు చేస్తారు.

■ యూనిట్ ఏర్పాటుకయ్యే ఖర్చులో 10 శాతం సొంతంగా పెట్టుబడి పెడితే మిగిలిన 90 శాతం బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పిస్తారు.

■ ఏర్పాటైన పరిశ్రమల విస్తరణకు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందొచ్చు.

■ స్వయం సహాయక సంఘాల మహిళలకు మెప్మా, డీఆర్‌డీఏ నుంచి పెట్టుబడి సాయం కింద అదనంగా రూ.40 వేలు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్టే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

(c) eenadu

పంట భూములివ్వం

జీవనాధారమైన పంట భూములను ఇచ్చేదే లేదంటూ పోరాట కమిటీ నాయకులు, బాధిత రైతులు స్పష్టం చేశారు. వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు పంచాయతీ పరిధి బ్రిజవానిపేటలో గురువారం కార్గో విమానాశ్రయం ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాట కమిటీ నాయకులతో కలిసి స్థానిక రైతులు 'మా ఊరు-మా భూమి' అంటూ ప్రతిజ్ఞ చేశారు. నిర్మాణ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండు చేశారు. కమిటీ ప్రతినిధులు వాసు, అప్పారావు, లోకనాథం, కూర్మనాయకులు, రామస్వామి, మహిళలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

అసలే కొండ అంచు.. ఆపై రాళ్లు తేలిన రోడ్డు

కంచిలి జాతీయ రహదారి నుంచి బలియాపుట్టుగ - చిన్నపాత్రపడ, పెద్దపాత్రపడ గ్రామాల మీదుగా తెదేపా పాలనలో రూ.93.19లక్షల ఏపీబీ నిధులతో నిర్మించ తలపెట్టిన సుమారు 900 మీటర్ల తారు రోడ్డు ప్రమాదకరంగా మారింది. వైకాపా ప్రభుత్వ రివర్స్ టెండర్స్ పేరుతో పనులు నిలుపుదల చేయడంతో కొండ అంచుల వెంబడి నిర్మించిన ఈ రోడ్డును కొంత మేర రాళ్లు, మెటల్ వేసి వదిలేశారు. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి కరిగి కొండ అంచుకు జారిపోవడంతోపాటు గోతులు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు భయంగా ఉందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్(పీఐయూ విభాగం) ఏఈ ధనుంజయరావు వివరణ కోరగా సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, పూర్ణోదయ పథకంలో నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నారని, నిధులు రాగానే పనులు పూర్తి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కంచిలి

100 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతులు

జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు మండలం అల్లాడ రైతు సేవా కేంద్రం పరిధిలో 100 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు అనుమతులు ఇస్తున్నట్లు జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. అల్లాడ రైతు సేవా కేంద్రంలో ఆయన గురువారం రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. పొలాల్లో నీరు చేరి ఉండటంతో నూర్పిడి ఆలస్యమైందని దాంతో రహదారుల పక్కనే ధాన్యం నిల్వలు ఉన్నట్లు పలువురు రైతులు ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయిలో జేసీ పరిశీలించారు. వెంటనే కొనుగోలుకు అనుమతులిచ్చారు. అవసరం మేరకు కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడొద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు జె.రామారావు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లాడలో రైతులతో మాట్లాడుతున్న జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

హామీలు అమలు చేయాలని కోరడం నేరమా?

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా సమస్యలపై ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం, రౌడీషీట్లు తెరవడం సరికాదని యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులు వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం నగరంలోని క్రాంతి భవన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరడం నేరమా అని ప్రశ్నించారు. అక్రమంగా జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. విశాఖపట్నంలో విద్యార్థి సంఘ నాయకులపై పెట్టిన అక్రమ రౌడీషీట్ ఎత్తివేయాలని డిమాండు చేశారు. ఐకాస ప్రతినిధులు కె.శ్రీనివాస్, పి.కిరణ్ కుమార్, ఎం.పృథ్వీ, కె.సాయికుమార్, చందు, విజయ్, సంతోష్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులు

ప్రజల్లోకి భాజపా భావజాలం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: భాజపా లక్ష్యాలు, భావజాలాన్ని ప్రజలకు చేరువ చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి మట్టా ప్రసాద్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని నారాయణ నర్సింగ్ కళాశాలలో గురువారం భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త భాగస్వాములయ్యేలా కృషి చేయాలని సూచించారు. భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులందరూ కలిసి ఆయన్ను సత్కరించారు. ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జి, మాజీ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్

సంక్రాంతికి ఊరెళ్తున్నారా..?

చోరీల భయం లేకుండా అప్రమత్తత అవసరం

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం, కాశీబుగ్గ

సంక్రాంతి నేపథ్యంలో పాఠశాలలకు ఈ నెల 10 నుంచి 18 వరకు సెలవులు ప్రకటించారు. పిల్లలతో కలిసి స్వగ్రామాల్లో పెద్ద పండగ చేసుకోవడానికి ఇంటిల్లిపాది బయలుదేరతారు. ఇదే అదనుగా పట్టణాల్లో తాళం వేసిన ఇళ్లపై దొంగలు కన్నేస్తుంటారు. సులువుగా లోపలికి ప్రవేశించి సొత్తు దోచేస్తున్నారు. ఊరి నుంచి తిరిగి రాగానే చోరీ జరిగిందని గుర్తించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఏటా సంక్రాంతి రోజుల్లో ఈ తంతు పరిపాటిగా మారింది. గత ఐదేళ్లలో జనవరిలో 90 కేసులు నమోదు కాగా రూ.లక్షల విలువైన ఆభరణాలు కాజేశారు. ఊరెళ్లే ముందు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇంట్లో వస్తువులు భద్రంగా ఉంటాయని పోలీసులు సూచిస్తున్నారు.

పోలీసుల సూచనలు

- ❖ ఇంటికి తాళం వేస్తే సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారమివ్వాలి.
- ❖ సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని సెల్‌ఫోన్‌కు అనుసంధానం చేసుకోవాలి.
- ❖ రాత్రి వేళ దగ్గర్లో ఉంటున్న వారు పర్యవేక్షించేలా సహకారం తీసుకోవాలి.
- ❖ ఎవరైనా అనుమానాస్పద స్థితిలో ఇంటి పరిసరాల్లో తిరుగుతున్నట్లు సీసీ కెమెరాల్లో గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలి.
- ❖ 2024లో 411, 2025లో 396 చోరీలు జరిగితే సంక్రాంతి రోజుల్లో 24 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం గ్రామీణ, ఒకటి, రెండో పట్టణ, కాశీబుగ్గ పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదయ్యాయి.

నిరంతర నిఘా

★ జిల్లాలోని 44 పోలీసుస్టేషన్ల పరిధిలో ప్రధాన రహదారులపై ముఖ గుర్తింపు, ఆటోమేటిక్ నంబరు ప్లేట్ రికగ్నైజేషన్, సిగ్నల్ జంప్ చేసినా పర్యవేక్షించడానికి వీడియో ఎనలైజింగ్ కెమెరాలు ఏర్పాటు చేశారు. కూడళ్లలో అదనంగా చిన్నపాటి సీసీ కెమెరాలు అమర్చారు. నేర స్థలాల్లో వ్యక్తుల కదలికలను గుర్తించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

సంవత్సరం	సంక్రాంతి సమయంలో చోరీలు	పోగొట్టుకున్న సొత్తు (రూ.ల్లో..)
2023	28	1.02 కోట్లు
2024	13	69 లక్షలు
2025	11	91 లక్షలు

కాశీబుగ్గ పాతబస్టాండ్ సమీపంలో అమర్చిన సీసీ కెమెరాలు

★ రైల్వే స్టేషన్లు ఆర్టీసీ బస్టాండ్ల వద్ద నిరంతర నిఘా ఉండేలా చర్యలు తీసుకున్నారు. అక్కడి కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాలను జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి పరిశీలిస్తూ అనుమానితుల కదలికలను గమనిస్తారు.

పాత నేరస్థుల కదలికలపై దృష్టి

సంక్రాంతి సెలవుల్లో స్వస్థలాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి. ఊరెళ్లే ముందు పోలీసులకు తప్పనిసరిగా సమాచారమివ్వాలి. పోలీసు స్టేషన్ల వారీగా పాత నేరస్థుల కదలికలపై నిఘా పెంచాం. జిల్లావ్యాప్తంగా నాలుగు రకాలైన సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. వీధుల్లోనూ అమర్చుకుంటే మేలు.

–కేవీ మహేశ్వరరెడ్డి, ఎస్పీ, శ్రీకాకుళం

ప్రభుత్వ న్యాయవాదిగా ఇప్పిలి తాత

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా ఇప్పిలి తాత నియమితులయ్యారు. పోలాకి మండలం మబగాంకు చెందిన ఆయన మూడేళ్ల పాటు సేవలందించనున్నారు. 1988 నుంచి నరసన్నపేట న్యాయస్థానంలో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. అక్కడి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేశారు. తాతను జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తంగి శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదరరావు, న్యాయవాదులు అభినందించారు.

తదుపరి చర్యలు నిలిపివేస్తూ ఉత్తర్వులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా బీసీ సంక్షేమాధికారిణి కె.శ్రీదేవిపై తదుపరి చర్యలు నిలిపివేస్తూ గురువారం ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె శ్రీకాకుళంలో పనిచేస్తున్న సమయంలో (2022లో) అనిశా అధికారుల తనిఖీల్లో నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. దీనిపై శ్రీదేవి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారితో విచారణ చేయించారు. అభియోగాలు నిర్ధారణ కాకపోవడంతో శ్రీదేవిపై శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉత్తర్వులు జారీ చేశారు.

ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ

మందస మండలం మకరజోల వద్ద జాతీయ రహదారిలో విభాగినిపైనున్న మొక్కలకు నీరు పెడుతున్న నీటి ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఓ లారీ డ్రైవర్ గాయాలపాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే చెన్నై నుంచి కోల్‌కతాకు యంత్రాల లోడుతో వెళ్తున్న లారీ మొక్కలకు నీరు పెడుతున్న ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టగా.. ప్రమాదంలో లారీ క్యాబిన్ నుజ్జు అయింది. లారీ డ్రైవరు మహ్మద్ అనిష్ కుడి చేతి వేళ్లలోకి గాజు ముక్కలు చొచ్చుకెళ్లాయి. ప్రమాదం చోటుచేసుకున్నప్పుడు పెద్ద శబ్దం రావడంతో గ్రామస్థులు పెద్దఎత్తున పరుగులు తీశారు. క్యాబిన్‌లో చిక్కుకున్న వాహనచోదకుడిని హైవే సిబ్బంది, స్థానికులు అతి కష్టంగా బయటకు తీసి హరిపురం ఆసుపత్రికి తరలించారు. ఢీకొన్న వాహనాలను పక్కకు తరలించేవరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సమయంలో రహదారిపై భారీ వాహనాలు పెద్ద ఎత్తున బారులుతీరాయి.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

కలెక్టరేట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఆ ప్రాంగణాన్ని గురువారం పరిశీలించారు. జాప్యం జరగడానికి వీల్లేదన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.

10న ప్రధానోపాధ్యాయుల సంఘ సమావేశం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళా మందిరంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘ సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సత్యనారాయణ, వాసుదేవరావు తెలిపారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘ దైనందిని ఆవిష్కరణ

శ్రీకాకుళం నగరంలోని ఎన్జీవో హోంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కాలమానిని, దైనందినిలను ప్రభుత్వ పింఛనుదారుల సంఘ రాష్ట్ర ఐకాస ఛైర్మన్ చౌదరి పురుషోత్తమనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ జిల్లా, నగర శాఖల నాయకులు జీవన ధ్రువపత్రాల జారీలో సహకరిస్తున్నారని.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎస్ఆర్ఎస్ ప్రకాశరావు, జిల్లా అధ్యక్షుడు కె.సోమసుందరరావు, ప్రధాన కార్యదర్శి పీఏస్ ప్రకాశరావు, అసోసియేట్ అధ్యక్షుడు పి.నరసింహమూర్తి నగర నాయకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

భార్య మందలించిందని బలవన్మరణం

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలోని వేల్పురాయికి చెందిన బాలి చిన్నం నాయుడు పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మద్యానికి బానిసై వ్యవసాయ పనులు చేయడం లేదని భార్య మందలించింది. దీంతో మనస్తాపానికి గురై రాత్రి 8 గంటల సమయంలో పురుగు మందు తాగాడు. శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

చిన్నం నాయుడు (పాత చిత్రం)

ద్విచక్ర వాహన చోదకుడి దుర్మరణం

నందిగాం, న్యూస్‌టుడే: మండలం పెద్దతామరాపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింహాద్రి సూర్యం (41) పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పలాస బ్రాహ్మణ వీధికి చెందిన సూర్యం ద్విచక్రవాహనంపై పలాస నుంచి టెక్కలి వెళ్తుండగా కుక్క అడ్డంగా రావడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. సూర్యం భార్య మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై షేక్ మహ్మద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మృతి

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని నివగాం గ్రామానికి చెందిన బి.లచ్చెమ్మ (70) కాలిన గాయాలతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వారం రోజుల కిందట ఆమె ఇంట్లో వేడి నీరు మరిగిస్తూ చీరకు నిప్పంటుకుని తీవ్రంగా గాయపడింది. వెంటనే కొత్తూరు ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృత్యువాత పడింది. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

గంజాయితో ఒకరి అరెస్టు

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట మండలం కొర్లాం కూడలి వద్ద గంజాయితో ఒకరిని అరెస్టు చేసినట్లు సోంపేట సీఐ బి.మంగరాజు చెప్పారు. గురువారం బారువ ఎస్సై హరిబాబునాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించిన ఒడిశా గజపతి జిల్లా గులాభ పంచాయతీ ముతగుడ గ్రామానికి చెందిన సుశాంత్ గొమాంగోను అరెస్టు చేసి 8.650 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా మోహనా నుంచి మహారాష్ట్ర తానేకు సరకు తీసుకెళ్తున్నట్లు సీఐ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సోంపేట సీఐ, బారువ ఎస్సై హరిబాబునాయుడు

శ్రీకాకుళం గ్రామీణ మండలంలో..

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నామని గ్రామీణ మండల సీఐ పైడపునాయుడు తెలిపారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురం పంచాయతీ పరిధి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆవరణలో గంజాయి వినియోగిస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద సుమారు రెండు కిలోల సరకు స్వాధీనం చేసుకున్నారు. అనుమానితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట

నరసన్నపేట, న్యూస్‌టుడే: పోలాకి మండలం డీఎల్‌పురం నుంచి రాయగడకు కలప అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలను అటవీ శాఖ అధికారులకు పట్టుకున్నారు. తామరాపల్లి ఫారెస్టు రేంజర్ తెలిపిన వివరాల ప్రకారం రెండు వాహనాల్లో సరుగుడు, అకేసు కలప అక్రమంగా రవాణా చేస్తుండగా తనిఖీలో స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.1.98 లక్షలు ఉంటుందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి లారీ, వ్యాన్‌ను సీజ్ చేసినట్లు రేంజర్ జగదీశ్ తెలిపారు.

తామరాపల్లి అటవీ కార్యాలయం వద్ద స్వాధీనం చేసుకున్న వాహనాలు

పశువుల వాహనం పట్టివేత

నరసన్నపేట, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఓ కంటైనర్‌లో అక్రమంగా పశువులను రవాణా చేస్తుండగా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. గురువారం నరసన్నపేట సమీపంలో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కంటైనర్‌లో 45 మూగజీవాలను రవాణా చేస్తుండగా గుర్తించారు. ఇచ్ఛాపురం నుంచి హైదరాబాద్‌కు ఈ కంటైనర్‌లో పశువుల అక్రమ రవాణా చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు చెప్పారు.

పుస్తెలతాడు చోరీ

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండలంలోని అడ్డూరిపేటకు చెందిన సవర తుంపమ్మ(79) గ్రామం నుంచి అన్నంపేట సచివాలయానికి కేవైసీ కోసం గురువారం నడిచి వెళ్తుండగా ద్విచక్రవాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి సుమారు 3 తులాల పుస్తెలతాడు చోరీ చేసి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.ప్రవల్లిక తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	180	315	335

EENADU Classifieds

FINANCIAL SERVICES

Easy Loans.. Easy Cash.. మీకు అవసరమైన అన్ని రకముల లోన్స్ ఇప్పించబడును. సంతోషిమాత లోన్స్ కన్సల్టింగ్ సర్వీసెస్. చిన్నబజార్ రోడ్డు, శ్రీకాకుళం ✆ 9063568887.

REAL ESTATE

HOUSE FOR SALE

మధురవాడ హౌసింగ్ బోర్డు కాలనీలో 3 వేలు SFt. పెంట్‌హౌస్‌తో 2BHK ఇల్లు అమ్మకం. 35'x60'= 233.33 చ.గ. N/F 40 Ft. రోడ్డు. ✆ 8247701695, 9393108708.

PLOT FOR SALE

1000S/ds Farm Land Plot Subhadrapuram ½km from Ranasthalam H/Way. Tall Teakwood Trees @₹3000/- Sltly Negotiable 8121732419

చ।।గ।। 2700/- మాత్రమే భోగాపురంకి 30 నిమిషాలు, రణస్థలం హైవేకి 8కి।।మీ।। & 100 చ।।గ।। 2లక్షల 69 వేలు మాత్రమే సంప్ర।। 9100926640.

JOBS

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు, గన్‌మ్యాన్, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. 12గం।। జీ। 15-25వేలు. ఫోటో, బయోడేటా వాట్సాప్ చేయండి. కోస్టల్ ఇండస్ట్రీయల్, టెక్కలి. 7306582829

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వీఆర్‌కు సోంపేట ఎస్సై

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: సోంపేట పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న వి.లోవరాజును వీఆర్‌కు పంపాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారన్న అభియోగంతో ఆయనపై వేటు పడింది. ఆయన స్థానంలో రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న లక్ష్మికి బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం.

రహదారి నిబంధనలు పాటిద్దాం

నరసన్నపేట, టెక్కలి,న్యూస్‌టుడే: వాహన చోదకులు నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలు రక్షించుకోవాలని టోల్‌ప్లాజా ఉద్యోగులు, సిబ్బంది సూచించారు. మడపాం గ్రామంలో గురువారం జాతీయ భద్రతా మాసోత్సవాలు సందర్భంగా నిర్వహించిన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్.సతీష్, ఉద్యోగుల మేనేజర్ జలచంద్రరావు పాల్గొన్నారు. ❖ టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలోమోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.సంజీవరావు అవగాహన సదస్సు నిర్వహించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న టోల్‌ప్లాజా సిబ్బంది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

జీడి రైతుకు మంచు గండం..!

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఉద్దానం ప్రాంత రైతుల సిరుల పంట జీడి. కొబ్బరి తర్వాత అత్యధికంగా సాగు చేస్తూ వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. ఏటా ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తెగుళ్ల ఆశిస్తుండటంతో నష్టాల బాట పడుతున్నారు. ప్రస్తుతం చెట్లన్నీ చిగురించి పూతతో ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. కొద్ది రోజులుగా మంచు వర్షంలా కురుస్తుండటం.. చల్లని గాలులు వీస్తుండటంతో కర్షకుల్లో ఆందోళన మొదలైంది.

ఇదీ పరిస్థితి

❖ ఉద్దానం, తీర, గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా జీడిమామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. సుమారు 38 వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఏటా సుమారు 18 వేల మెట్రిక్ టన్నుల మేర దిగుబడులు సాధిస్తున్నారు. పంట నుంచి సమకూరుతున్న ఆదాయంతో సుమారు 5 లక్షల మంది మేర రైతులు జీవనోపాధి పొందుతున్నారు.

❖ వజ్రపుకొత్తూరు, పలాస, మందస కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం, సంతబొమ్మాళి, పోలాకి, గార, ఎచ్చెర్ల, రణస్థలం, కొత్తూరు, మెళియాపుట్టి మండలాల్లో జీడిమామిడి సాగు చేస్తున్నారు. పలాస నియోజకవర్గంలో సుమారు 15 వేల హెక్టార్లలో సాగవుతోంది.

వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం ప్రాంతంలో లేత పూతతో ఉన్న జీడి తోట

చీడపీడల బెడద

❖ ఏటా జీడిమామిడి రైతులకు చీడపీడల బెడద తప్పడం లేదు. గతేడాది డిసెంబరు నుంచి మంచు దట్టంగా కురుస్తోంది.

ప్రతికూల వాతావరణంతో ఆందోళన

❖ ఉదయం 8 గంటలు దాటినా చెట్లన్నీ తెల్లని పొగ పట్టేసినట్లు కనిపిస్తున్నాయి. సాయంత్రం 4 కాగానే వాతావరణం చల్లగా మారుతోంది. ఈ నేపథ్యంలో జీడి పూత రాగానే తెగుళ్లు ఆశిస్తున్నాయి.

❖ ప్రధానంగా టీ దోమ, రసం పీల్చే పురుగు, తెల్లబూజు (శిలీంధ్రం), పిండి నల్లి, తెల్లదోమ తెగుళ్లు ఆశిస్తున్నాయి. పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుండటంతో అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి అందుబాటులో పురుగు మందులు, ఎరువులు ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

శాస్త్రవేత్తలతో సదస్సులు నిర్వహిస్తాం

రైతు సేవా కేంద్రాల సిబ్బంది సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటాం. ఉద్యాన శాస్త్రవేత్తలతో సదస్సులు నిర్వహిస్తాం మంచు, చలి ప్రభావంతో రసం పీల్చే పురుగు ఆశించే అవకాశం ఉంది. లేత చిగురు, పువ్వు, పిక్క కట్టే దశలో వచ్చే తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి. అధికారుల సూచించిన మందులు వినియోగించాలి. – శంకర్‌దాసు, ఉద్యాన శాఖాధికారి, పలాస డివిజన్

పంటల అవశేషాలు కాల్చొద్దు

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: పంటల అవశేషాలను ఏమాత్రం కాల్చొద్దని, సాగులో మితిమీరిన యూరియా వినియోగం దుష్ప్రభావాలను కలిగిస్తుందని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి రైతులకు సూచించారు. నిమ్మాడలో గురువారం నూనెగింజల జాతీయ మిషన్, జిల్లా వనరుల కేంద్రం నేతృత్వంలో వేరుశనగపై యాజమాన్యం, పురుగులు, వ్యాధుల నివారణలపై అన్నదాతలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త ఉదయ్‌బాబు, వనరుల కేంద్రం ఏఈ సురేష్, కోటబొమ్మాళి ఏవో గోవిందరావు, సచివాలయాల వీఏఏలు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి త్రినాథస్వామి

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

జలుమూరు, టెక్కలి, సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఎరువులు, పురుగుమందులను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయశాఖ ఏడీ ఎల్.వి.మధు హెచ్చరించారు. మండలంలోని చల్లవానిపేట కూడలిలో ఎరువుల దుకాణాల్లో గురువారం తనిఖీ చేశారు. ❖ టెక్కలి పట్టణంలోని వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, సంతబొమ్మాళి మండలంలో బోరుభద్ర, దండుగోపాలపురం, సంతబొమ్మాళి మండల వ్యవసాయ శాఖ ఏఈ ఆర్.అప్పారావు ఎరువుల దుకాణాలను పరిశీలించారు.

జలుమూరు: దస్త్రాలు పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ ఏడీ ఎల్వీ మధు

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

వైభవంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

సద్గురు త్యాగరాజస్వామి వారి 179వ ఆరాధన మహోత్సవాన్ని గురువారం కవిటి మండలం బి.గొనపపుట్టుగ గ్రామంలో గౌరీ శంకర ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో నియోజకవర్గంలోని సంగీత కళాకారులంతా పాల్గొని త్యాగరాజ రచించిన కీర్తనలను ఆలపించి గురువుకు అక్షర నీరాజనం అందించారు. గౌరీ శంకర భక్త బృందం, నియోజకవర్గంలోని సంగీత కళాకారులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రమాదకరంగా కాలువ

పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కాలువ ప్రమాదకరంగా మారింది. కాంప్లెక్స్ నుంచి కేటీ రహదారి మధ్యనున్న కాలువ పూర్తిగా పాడైంది. దీంతో ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో పలాసకు చెందిన ఓ యువకుడు, రిక్షా కార్మికుడు ఇందులో పడి మృత్యువాత పడ్డారు. నిర్మాణ పనులు చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై మున్సిపల్ డీఈ కనకరాజు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

సంక్రాంతి సంబరం మొదలైంది..

ఇచ్ఛాపురంలో డూడూ బసవన్నలు, గోదాదేవి వేషధారణల్లో చిన్నారులు

కవిటిలో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

శనివారం నుంచి సెలవులు మొదలు కావడంతో విద్యాలయాల్లో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. ఇచ్ఛాపురంలో జ్ఞానభారతిలో, కవిటి మండలం కొత్తూరులోని భారతీయ విజ్ఞాన కేంద్రం వారి అర్ష విజ్ఞాన భారతి పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల విశిష్టతను వివరిస్తూ, ఆయా ప్రదర్శనలు చేశారు. భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పాటలు పాడుతూ బాలికలు నృత్యాలు చేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోసే వేడుక, సంక్రాంతి పొంగళ్లను వండివార్చే ఉత్సవం, సంప్రదాయ వేషధారణలు, డూడూ బసవన్నల ఆటపాటలు, సంప్రదాయ వస్త్రధారణలో యువతులు సందడి చేశారు.
– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం

సంక్రాంతి పొంగలి వండుతున్న మహిళలు

కవిటి గ్రామీణం: పాఠశాలలో వేసిన భోగిమంట

ప్రహరీలు అసంపూర్ణం.. ఆక్రమణలే ఆటంకం

– న్యూస్‌టుడే, సోంపేట

ఉద్దానం, తీరప్రాంత విద్యార్థుల ఉన్నత చదువులకు ఉపయోగపడుతున్న బారువ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల అభివృద్ధికి ఆక్రమణలు ప్రధాన ఆటంకంగా మారాయి. కళాశాలల్లో విద్యార్థులు రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులతో సత్తా చాటుతున్నా ప్రాథమిక, మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివిధకారణాలతో ముందుకు సాగడం లేదు.

బారువ కళాశాలలకు వీడని ఇబ్బందులు

✤ బారువ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం మూడు దశాబ్దాల కిందట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 10 ఎకరాల మేర స్థలాన్ని అప్పగించారు. ఇక్కడ 450 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏటా 50 మంది వరకు ప్రాంగణ ఎంపికల ద్వారా ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. కళాశాల తూర్పు వైపున భూమి కొంత ఆక్రమణకు గురవ్వడంతో రూర్బన్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన భవన సముదాయం పనులు నిలిచిపోయాయి. ఆక్రమణల తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అరకొర వసతులతోనే పనులు ముగించారు.

✤ జూనియర్ కళాశాలలో 285 మంది చదువుతుండగా అక్కడా ఆక్రమణలు ఆటంకంగా మారాయి. కళాశాలకు విశాలమైన మైదానం ఉండటంతో విద్యార్థులతోపాటు స్థానిక యువత దీన్ని సద్వినియోగపర్చుకుంటున్నారు. మైదానం అభివృద్ధి చేయడంతోపాటు ఆక్రమణలు అడ్డుకునేందుకు ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సహకారంతో నిధులు మంజూరయ్యాయి. ఏడాది కిందట రూ.73 లక్షలు సమకూర్చడంతో పనులు శరవేగంగా జరిగాయి. డిగ్రీ కళాశాలకు దక్షిణం, ఇతర ప్రాంతాల్లో ఎకరాకు పైగా స్థలం ఆక్రమణకు గురవ్వడంతో ఆయా ప్రాంతాల్లో పనులు నిర్వహించలేకపోయారు. ఇక్కడ 26 మంది పెరటిస్థలం రూపంలో ఆక్రమణలకు పాల్పడ్డారు.

✤ డిగ్రీ కళాశాలలో 75 శాతం వరకు ప్రహరీ పనులు పూర్తికాగా, జూనియర్ కళాశాలలో 70 శాతం నిర్మించి వదిలేశారు. ఆక్రమణల సంగతి అటుంచితే గేట్లు, ఇతర నిర్మాణాలు పూర్తికాకపోవడంతో ప్రహరీలు నిర్మించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. స్థానికులు వ్యర్థాలు కళాశాల ప్రాంగణాల్లోనే వేస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. జూనియర్ కళాశాలకు రహదారి లేకపోవడంతో రాకపోకలకూ అవస్థలే. జూనియర్ కళాశాలలో బాలుర మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా వదిలేయగా.. డిగ్రీ కళాశాలలో నిర్మాణమే చేపట్టకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

పనులు పూర్తి చేసేందుకు చర్యలు..

బారువ డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రహరీల పనులు 75 శాతం వరకు పూర్తయ్యాయి. నిధులు కూడా విడుదల కావడంతో మిగిలిన పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. డిగ్రీ కళాశాలలో మరో 130 మీటర్ల ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఆక్రమణలు తొలగించి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది.
– ఎం.బెనర్జీ, సమగ్రశిక్ష ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధి బెల్లుపడ కాలనీ శివారులో కాలువ అభివృద్ధికి నోచుకోకపోవడంతో మురుగు నిలిచిపోతోంది. - **జమునరథో, ఇచ్ఛాపురం**

సమాధానం: బెల్లుపడ కాలనీ ప్రాంతంలోని పెద్దకాలువ పరిస్థితిని పరిశీలించి, మురుగునీరు నిలిచిపోకుండా ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. - **ఉమామహేశ్వరరావు, ఎంఎస్ఐ బాధ్యులు, ఇచ్ఛాపురం**
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమస్య: పలాస మండలం బొడ్డపాడు ప్రధాన వీధిలో కాలువలు శుభ్రం చేయాలి. - **స్థానికులు** **సమాధానం:** ఉన్నతాధికారులతో మాట్లాడి గ్రామంలో కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, బొడ్డపాడు**
– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

చెత్త నుంచి విముక్తి కల్పించండి

ఎం.ఎస్.పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పక్కనున్న ఎం.ఎస్.పల్లి- కొల్లూరు రోడ్డు కూడలిలో స్థానికులు చెత్త వేస్తున్నారు. దీంతో దుర్వాసన వ్యాపించి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలంటూ కొల్లూరు గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఎం.ఎస్.పల్లి ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు వివరణ కోరగా చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

ఇలా ఉంటే ప్రమాదం జరగదా..

ఇచ్ఛాపురం పుర పరిధి పురుషోత్తపురం నుంచి ఆదర్శపాఠశాలకు వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభానికి ఉన్న పెట్టె ప్రమాదకరంగా ఉంది. చేతికందే ఎత్తులో ఈ పెట్టెలో ఫ్యూజ్ వైర్లు, ఇతర ఉపకరణాలు వేలాడుతున్నాయి. గతంలో దీనికి మూత ఉండేదని, అది తొలగిపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెప్తున్నారు. విద్యుత్తు ఏఈ కేవీ గోవిందరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు పాటిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రోడ్డు మధ్యలో గుంతలు

పలాస మండలం రెంటికోట ప్రధాన రోడ్డు మధ్యలో మూడు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేపట్టి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్ అండ్ బీ శాఖ ఏఈఈ విక్రమ్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

భవనం పూర్తయ్యేదెప్పుడో..?

కవిటిలో నిర్మించిన సచివాలయ భవనం అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పంచాయతీ కార్యాలయంలోని ఇరుకు గదిలో సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. దీని వల్ల లబ్ధిదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. సచివాలయ భవనాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రదీప్ కుమారను వివరణ కోరగా నిధులు రాగానే భవనాన్ని పూర్తి చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మట్టిదారితో ఇక్కట్లు

కొరికానపుట్టుగ నుంచి సాలినపుట్టుగ వరకు ఉన్న రహదారి ఆరేళ్లుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. దీనికితోడు కంకర కొట్టుకుపోవడంతో రహదారిపై ఇసుక పేరుకుపోయింది. దీంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచి యూనిర్జాజాని వివరణ కోరగా రోడ్డు నిర్మాణానికి అనుమతులొచ్చాయని, త్వరలోనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

సదస్సులో మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి కిశోర్‌బాబు

సోంపేట, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: మత్తుపదార్థాల వినియోగంతో జీవితాలు నాశనమవుతాయని ఆరో అదనపు జిల్లా జడ్జి కోదూరు కిశోర్‌బాబు, న్యాయవాది దక్కత కృష్ణమూర్తిరెడ్డి అన్నారు. జాతీయ యువజనోత్సవంలో భాగంగా రాష్ట్ర, జిల్లా లీగల్ కౌన్సిల్ కమిటీ ఆదేశాల మేరకు గురువారం ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జికోర్టు న్యాయాధికారి, మండల న్యాయ సేవాకమిటీ అధ్యక్షుడు పి.పరేష్‌కుమార్ నేతృత్వంలో న్యాయవిజ్ఞాన సదస్సు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శాంతినికేతన్ విద్యాలయంలో జరిగిన సదస్సులో సెంట్ మేరీస్ కృష్ణచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు జరిగాయి. జీవితంపై డ్రగ్స్ ప్రభావం అనే అంశంపై విద్యార్థులు చక్కటి భావాలను వ్యక్త పరిచారు. ★ సోంపేట మోడల్ స్కూలులో ప్రిన్సిపల్ డి.చిన్నాజీవర్మ అధ్యక్షతన జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో జడ్జి కిశోర్ బాబు మాట్లాడుతూ యువత మత్తుకు జోలికి వెళ్లొద్దని హితవు పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎస్.ఎస్.శైలేంద్ర, న్యాయవాదులు ఎం.సర్వేశ్వరరావు, కె.రాజేశ్వరరావు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో వ్యాసరచన పోటీలను పర్యవేక్షిస్తున్న న్యాయస్థాన, పాఠశాల సిబ్బంది

నారీశక్తిపై అవగాహన

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్సై నరసింహమూర్తి సూచించారు. హిమగిరిలో గురువారం నారీశక్తి, సైబర్ నేరాలు, సంకల్పం, పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మసీ వర్తకుల సంఘ కార్యవర్గ ఎన్నిక

ఇచ్ఛాపురం పట్టణ, మండల ఫార్మసీ వర్తక సంఘ కార్యవర్గ ఎన్నికలు పట్టణంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా రంగాల జానకీరామ్ (జానీ), ప్రత్తి రాజకుమార్, కోశాధికారిగా సుధీర్ కుమార్ రౌతోను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని రాష్ట్ర, జిల్లా కార్యవర్గ ప్రతినిధులు, స్థానిక సభ్యులు అభినందించారు. ప్రజలకు హాని కల్గించే మందుల విక్రయాలపై చర్చించారు. చట్ట వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించొద్దని, తగ్గిన జీఎస్టీని అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనాలని తీర్మానించారు. సభ్యులు డోకి నరేంద్ర, వజ్రపు శివాజీ, పొట్టా కిశోర్ పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పట్టాదారు పాసు పుస్తకం రైతుకు వరం

మండపల్లిలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వెంకటరావు, కూటమి నాయకులు

ఇచ్ఛాపురం గ్రామీణం, కంచిలి, న్యూస్‌టుడే: బ్యాంకు ద్వారా రుణాలు పొందేటప్పుడు, పంట నష్టపోయినప్పుడు రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం వరంలా ఉపయోగపడుతుందని తహసీల్దార్లు వెంకటరావు, రమేష్‌కుమార్ అన్నారు. ఇచ్ఛాపురం మండలం బాలకృష్ణాపురం, మశాఖపురం, మండపల్లి, కంచిలి మండలం తలతంపర, కొక్కిలిపుట్టుగ, అమ్మవారిపుట్టుగ గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సీఎస్ డీటీ సంతోష్ కుమార్, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, పద్మనాభం, మాజీ ఏఎంసీ అధ్యక్షుడు సాడి సహదేవురెడ్డి, డి.కామేశ్వరరావు, తెదేపా కంచిలి మండలాధ్యక్షుడు మాదిన రామారావు, ప్రధాన కార్యదర్శి రామారావు, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి ఎం.పూర్ణ, ఐటీడీపీ అధ్యక్షుడు వి.రమేష్, సర్పంచి జగబందు దొళాయి పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు రోడ్డు

బెనుగానిపేటలో కొన్ని దశాబ్దాలుగా శ్మశాన వాటికకు రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు పడేవారు. ఈ విషయన్ని జనసేన రాష్ట్ర సమన్వయకర్త తిప్పన దుర్యోధన రెడ్డి కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి శ్మశాన వాటికకు రూ.4 లక్షలతో సీసీ రోడ్డు వేశారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

12న క్విజ్ పోటీలు

కంచిలి గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: పెద్దకొజ్జిరియాలో ఈనెల 12న జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉత్తరాంధ్ర స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివేకానంద యువజన సంఘం సభ్యులు తెలిపారు. ప్రతి జట్టులో నలుగురు సభ్యులుండాలని, వయసుతో సంబంధం లేదన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేదని, 12న ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, వివరాలకు 90103 03454, 90109 02091 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ★ ఎకువూరులో ఈనెల 12న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని వీరబ్రహ్మేంద్ర స్వామి గ్రంథాలయం కమిటీ ప్రతినిధులు తెలిపారు. పూర్తి వివరాల కోసం 83743 73947, 70938 02360, 7981600163 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్సిపల్ కె.సింహాచలం నాయుడు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తోందని, ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థులకు పాఠ్య, రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, మెరుగైన ప్రయోగశాలలు తదితర సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన జరుగుతుందని, పదో తరగతిలో ఉత్తీర్ణులైన తర్వాత ఇక్కడ ప్రవేశం పొందాలని కోరారు. అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, డి.అనసూయ, కె.ఉగాదినాయుడు, బి.శ్రీనుబాబు, జె.పాపారావు, కె.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో మెరిసినా అవస్థలే..

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అతను అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు శ్రీకాంత్.. 16ఏళ్లు యోగానే ఊపిరిగా సాగారు.. అది బతుకును ఇవ్వకపోడంతో హైదరాబాద్‌లో థెరపీ శిక్షణ పొందుతున్నారు.

★ ప్రపంచ స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులకు ప్రభుత్వం రూ.కోట్ల విలువైన భూములు, ఉన్నత స్థాయి ఉద్యోగాలు ఆపై నగదు ప్రోత్సాహం అందిస్తోంది. అదే స్థాయిలో ప్రతిభ చూపిన ఇచ్ఛాపురానికి చెందిన శ్రీకాంత్ మహంతికి కనీస ప్రోత్సాహం దక్కడం లేదు. వందల్లో పతకాలు, ప్రశంసాపత్రాలు ఉన్నా అవేమీ ఆయనకు ఉద్యోగం కల్పించలేకపోయాయి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో స్వర్ణపతకాలు అందుకున్నప్పుడల్లా పాలకులను కలుస్తున్నా ఫలితం కనిపించడం లేదు.

★ శ్రీకాంత్ ఐదుసార్లు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనగా, రెండు సార్లు స్వర్ణం, ఒక రజతం దక్కింది. 16 ఏళ్లుగా 35 సార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని 27 స్వర్ణాలు, 6 రజతాలు సాధించారు. ఇక అంతర్రాష్ట్ర, రాష్ట్ర, అంతర్ జిల్లా, జిల్లా స్థాయి పోటీల్లో వందల్లో పతకాలు దక్కాయి. ఈయన సాధించడమే కాదు.. 11 మంది శిష్యులనూ తయారు చేశారు. వారిలో నలుగురు జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రజత, కాంస్య పతకాలు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో 9 మంది సత్తా చాటారు.

2025లో సాధించిన విజయాలు

జనవరి 4 నుంచి 7 వరకూ పుదుచ్చేరిలో జరిగిన అంతర్జాతీయ, జూన్ 6న పశ్చిమబెంగాల్‌లో జరిగిన జాతీయ పోటీల్లో స్వర్ణాలు, నాగపూర్ జాతీయ పోటీల్లో రజతం, ఆగస్టులో పశ్చిమగోదావరి, తాడేపల్లిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం గెలుచుకున్నారు. ఇవేమీ ఉపాధిని ఇవ్వకపోవడంతో, హైదరాబాద్‌లో కేరళ ఆయుర్వేద కేంద్రంలో థెరపిస్టుగా శిక్షణ పొందుతున్నాడు. శ్రీకాంత్ ప్రతిభను చూసిన ఆయుర్వేద కేంద్ర వైద్యాధికారి డా.గోమట సురేష్ ఉచితంగా నేర్పించే అవకాశం ఇచ్చారు. అక్కడ శిక్షణ తీసుకుంటూనే ఈ నెలలో పుదుచ్చేరిలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సమాయత్తమైనా.. ఆర్థిక సమస్యల కారణంగా వెళ్లలేకపోయాడు.

ఉపాధి ఊతం కల్పిస్తే..

ప్రస్తుతం పట్టభద్ర నిరుద్యోగిని కావడంతో పోటీలకు వెళ్లేందుకు స్తోమత లేక, పలుమార్లు పోటీలకు దూరమయ్యా. ఉద్యోగ అవకాశం కల్పిస్తే, ఇచ్ఛాపురంలోనే చక్కటి యోగా ప్రతిభావంతులను తయారు చేయడమే కాకుండా, అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటుతా. ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని కోరుతున్నా.
– శ్రీకాంత్ మహంతి, యోగా క్రీడాకారుడు, ఇచ్ఛాపురం

వాహనాలు జాగ్రత్తగా నడపండి

మాట్లాడుతున్న అదనపు డిపో మేనేజర్ కరుణశ్రీ

పలాస, న్యూస్‌టుడే: వాహనాలను జాగ్రత్తలు నడపాలని పలాస ఆర్టీసీ అదనపు డిపో మేనేజర్ కరుణశ్రీ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఉద్యోగుల కుటుంబ సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి నుంచి బయలుదేరే సమయంలో ఉద్రిక్తత లేకుండా చూడాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందన్నారు. సిబ్బంది కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన ర్యాలీ

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సున్నాడలో వారం రోజుల పాటు నిర్వహించిన శిబిరం గురువారంతో ముగిసింది. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని గ్రామంలో ర్యాలీ చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.మధు పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి ఎస్‌జీఎఫ్ వితరణ

ఇచ్ఛాపురం మండలం బూర్జపాడుకు చెందిన సూరి జోగమ్మ కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుందని తెలుసుకుని కవిటి చెందిన ఎస్‌జీఎఫ్ సభ్యులు ఆమె వైద్య ఖర్చులకు రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. ఎస్‌జీఎఫ్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం

కవిటి గ్రామీణం: ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో త్రినాథ్ అన్నారు. గురువారం కవిటి సీహెచ్‌సీని తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, మందుల వివరాలు పరిశీలించారు. డయాలసిస్ రోగులకు కలిగే ఇబ్బందులు, రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారు, ఏ ఏ రకాల వ్యాధుల వారు ఎక్కువగా వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు పి.రామ్‌జీ, సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఫులే మార్గం అనుసరణీయం

సావిత్రీబాయి ఫులే మార్గం మహిళలకు అనుసరణీయమని వక్తలు అన్నారు. నగరంపల్లి ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి ఫులే జయంతి వారోత్సవాల్లో భాగంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయినులను సన్మానించారు. మహిళా గౌరవంతోనే సమసమాజం ఏర్పడుతుందన్నారు. ఎంఈవోలు దశరథి, వెంకటరమణ, ప్రధానోపాధ్యాయుడు హేమారావు, ప్రతినిధులు సత్యవతి, చిట్టిబాబు, కోదండరావు, సురేష్, ధర్మారావు, శోభారాణి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేయండి

ఇద్దివానిపాలెంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలుండగా 60 మందికి పైగా చిన్నారులు చదువుతున్నారు. అద్దె, శిథిల భవనాల్లో ఈ కేంద్రాలు నిర్వహిస్తుండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారని గ్రామానికి చెందిన యువకులు పురుషోత్తం, జోగారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పక్కాభవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఇచ్ఛాపురం ఐసీడీఎస్ కార్యాలయంలో సూపర్‌వైజర్లు నీలవేణి, పల్లవికి వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని సూపర్‌వైజర్లు తెలిపారు.
– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నియోజకవర్గ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

వినతిపత్రం అందజేస్తున్న రాజేష్, భాస్కర్

ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ కోరారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాయలంలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ తాతారావు, ఇచ్ఛాపురం బాధ్యులు భాస్కర్, నియోజకవర్గ నాయకులు కృష్ణయ్య, రవీంద్ర, బాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్దాం

సోంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు అన్నారు. గురువారం గొల్లగండి పంచాయతీలో చేపట్టిన రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గొల్లగండిలో అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికులను పరామర్శించారు. జనసేన సోంపేట మండలాధ్యక్షుడు ప్రదీప్, నాయకులు బాబూరావు, తేజ, చిన్నరాజారావు, పాల్గొన్నారు.

గొల్లగండి రోడ్డు పనులు పరిశీలిస్తున్న దాసరి రాజు

శ్రద్ధాంజలి

ప్రేమ, ఆప్యాయతానురాగాలను మాకు పంచి మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి దూరమైననూ మేము మరువలేకున్నాం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ రత్నాల సుందరరావు గారు
రిటైర్డ్ సీనియర్ వెటర్నరీ ఆఫీసర్
కొర్లాం గ్రామం, సోంపేట మండలం
జననం: 04-05-1949 మరణం:30-12-2025

కుమారులు	కోడళ్లు
రత్నాల చంద్రమోహన్	హేమలత
రత్నాల శ్రీనివాసరావు	కవిత
రత్నాల రామేశ్వరరావు	శోభారాణి
రత్నాల చంద్రశేఖరం	లీలాకుమారి

మనుమలు, మనుమరాండ్రు మరియు బంధుమిత్రులు

సంతాపసభ : తేది: 09-01-2026 శుక్రవారం ఉ. 10 గం॥ల నుండి మా స్వగృహమునందు జరుగును.
పెద్దకర్మ : తేది: 09-01-2026 శుక్రవారం మ. 12 గం॥ల నుండి కొర్లాంలో గల మా స్వగృహం నందు జరుగును. సెల్: 8919805937

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

– న్యూస్‌టుడే, నరసన్నపేట, నరసన్నపేట గ్రామీణం

నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో బుధవారం 'ఈనాడు' నిర్వహించిన ఫోన్‌ఇన్‌కు సమస్యలు వెల్లువలా వచ్చాయి. ఆయన ప్రజల సమస్యలను విన్నారు. సంబంధిత అధికారులతో కొన్నింటిని వెంటనే పరిష్కరించారు.

? నరసన్నపేట మండలం ఉకలాంలో ఉమా కామేశ్వరి ఆలయ భూముల పాసుపుస్తకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయి. దీనిపై సమగ్ర చర్యలు చేపట్టాలి.-కేవీఎల్ ప్రసాద్, ఉకలాం

★ రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా.

సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

? ఉర్లాంలో అల్లాడ, శ్రీముఖలింగం మధ్య తిరిగే ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయడం లేదు. సిబ్బంది మహిళలతో వ్యంగ్యంగా వ్యవహరిస్తున్నారు. -బీవీఎన్ఎస్ మూర్తి, ఉర్లాం

★ సిబ్బంది తీరుపై అధికారులకు తెలియజేస్తాం.

? జలుమూరు మండలం పర్లాం గ్రామానికి రవాణా సౌకర్యం మెరుగుపరచాలి. -జి.రమేష్, పర్లాం

★ చర్యలు చేపడతాం.

? నరసన్నపేట లక్ష్మీనగర్, మారుతీనగర్, కరకవలసలో మురుగు కాలువలు నిర్మించాలి. -జి.నర్సింహమూర్తి, బి.గోపి, జామి రామచంద్రరావు, పి.నాగరాజు

★ పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? నరసన్నపేట జగన్నాథపురం సమీపంలో సీసీ రోడ్డు నిర్మించాలి. -బి.అనీల్‌కుమార్, స్థానికుడు

★ నిధులు సమకూర్చి నిర్మాణం చేపడతాం.

? వంశధార నదీ పరివాహక ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించాలి. -నేతింటి కుసుమ కుమారి, గెడ్డవానిపేట

★ కరకట్టల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

? సారవకోట, కొత్తపల్లి రహదారికి మరమ్మతులు చేయించాలి. -పి.జనార్దనరావు మదనాపురం

★ చర్యలు తీసుకుంటాం.

? ఉర్లాంలో అంగన్‌వాడీ కేంద్రం పక్కనే మద్యం దుకాణం నిర్వహిస్తున్నారు. -పోలాకి వెంకటరాజు స్థానికుడు

★ నిబంధనల మేరకు మద్యం దుకాణం ఉండేలా అధికారులకు సూచిస్తాం.

? నరసన్నపేట మండలం తామరాపల్లిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా జగ్గప్పలనాయుడు వీధిలో మౌలిక వసతులు లేవు. -బూసి నాగు, తామరాపల్లి

★ సమస్యను పరిష్కరిస్తాం.

సేవా భావం అలవరుచుకోండి

నరసన్నపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవా భావాన్ని అలవరుచుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వనజ సూచించారు. జమ్ములో జ్ఞానజ్యోతి, సత్యవరంలో ఎల్‌వీఆర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలను గురువారం ఆమె పరిశీలించారు. కళాశాలల ప్రిన్సిపల్స్ కృష్ణారావు, అప్పారావు, ఎం.ప్రసాదరావు పలువురు పీవోలు పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..

ఉన్నత పాఠశాలలకు ప్రత్యేకాధికారులు

విద్యార్థుల ప్రగతి పర్యవేక్షణ

హిరమండలంలో పదోతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు

–న్యూస్‌టుడే, హిరమండలం

పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ కార్యాచరణ చేపడుతోంది. ప్రభుత్వ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ఎలా అమలవుతుందో తెలుసుకోవడానికి, మరింత సమర్థంగా నిర్వహించేందుకు ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేకాధికారిని, అధికారులు కొరత ఉన్న చోట రెండు పాఠశాలలకు కలిపి ఒకరిని నియమించారు. పాతపట్నం నియోజకవర్గంలో 56 ప్రభుత్వ పాఠశాలల్లో 2,514 మంది పదో తరగతి విద్యార్థులున్నారు. వీరి పర్యవేక్షణకు 43 మంది మండల స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు.

★ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉన్నత పాఠశాలలకు ప్రత్యేకాధికారులుగా తహసీల్దారు, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఏఈలను నియమించారు. వీరంతా అక్కడ ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో ఎప్పటికప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు చేరవేయాలి. ప్రత్యేక తరగతుల్లో భాగంగా రోజూ నిర్వహించే సన్నద్ధ పరీక్షల్లో విద్యార్థులు సాధిస్తున్న మార్కులు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయించడంతో పాటు సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తారు.

పాతపట్నం నియోజకవర్గ వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు	ప్రత్యేకాధికారులు
హిరమండలం	7	271	7
కొత్తూరు	12	560	6
పాతపట్నం	15	729	14
ఎల్ఎన్‌పేట	6	270	6
మెళియాపుట్టి	16	684	10

వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ..

ఈ ఏడాది జరగబోయే పదోతరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించేలా వంద రోజుల ప్రణాళికను ఉపాధ్యాయులు అమలు చేస్తున్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

– సీహెచ్.తిరుమలరావు, కె.రాంబాబు, చంద్రమౌళి, ఎస్.దేవేంద్రరావు, కె.గోవిందరావు, మండల విద్యాశాఖాధికారులు

రూ.కోటితో అభివృద్ధి పనులు

ఈనాడు కథనానికి స్పందన

సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ సీతానగరంలో రూ.కోటితో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఏడాదిన్నర దాటిన నౌపడ పంచాయతీలో అభివృద్ధి పనులు జరగకపోవడంతో నవంబరు 23న 'నౌపడలో అభివృద్ధి పనులకు గ్రహణం' అనే శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటున్నారు.- న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

(ప్రశ్న): కోటబొమ్మాళి బాలికల ఉన్నత పాఠశాల సమీపంలోని మలుపు వద్ద వేగ నియంత్రికలు నిర్మించాలి. - సదాశివుని శ్రీనివాస్, కోటబొమ్మాళి

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు చర్యలు తీసుకుంటాం. - హరనాధ్ ఏఈ, ర.భ.శాఖ, కోటబొమ్మాళి - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

? నందిగాం మండలం ఉయ్యాలపేట కూడలి నుంచి గ్రామం వరకు బీటీ రహదారి ఏర్పాటు చేయాలి. - శ్రీనివాసరావు, స్థానికుడు

★ ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తాం. - మోహన్, ఏఈ, పీఆర్ శాఖ, నందిగాం - న్యూస్‌టుడే, నందిగాం

కొత్తూరులో ముందస్తు సంబరాలు

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు హెచ్‌ఎం ఎ.గోవిందరావు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. తొలి రోజు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రత్యేక బహుమతులను అందిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

దుర్వాసన.. దోమల బెడద

పోలాకి మండలం గుప్పిడిపేటలో సేకరించిన చెత్తను గ్రామ ప్రధాన రహదారి పక్క కుండీలో వేసి రోజుల తరబడి అక్కడే ఉంచేస్తున్నారు. దీంతో ఈ రహదారిలో రాకపోకలు సాగించేవారు ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దోమల బెడదతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు చెత్త కుండీలో వ్యర్థాలను కుక్కలు లాగి బయటకు పడేస్తున్నాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

నామరూపాలు కోల్పోయింది..

సారవకోట మండలంలోని వాబ-పురుషోత్తకర్ర గ్రామాల మధ్య కిలోమీటరు పొడవునా ఉన్న బీటీ రోడ్డు నామరూపాలు కోల్పోయింది. మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నట్టు స్థానికులు పేర్కొంటున్నారు. రాళ్లు తేలి గోతులు ఏర్పడటంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. దీనిపై ఏఈ జి.భార్గవి వద్ద ప్రస్తావించగా పరిశీలించి ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

సారథి.. నిర్మించాలి వారధి

నందిగాం మండలం ప్రతాపవిశ్వనాథపురం నుంచి చెరుకుపల్లి మీదుగా వస్తున్న 6 ఆర్ వంశధార పిల్లకాలువ మర్లపాడు వరకు ప్రవహిస్తోంది. అక్కడ్నుంచి వజ్రపుకొత్తూరు మండలం కొండూరు ఒక ఛానెల్, బొడ్డపాడు మరో ఛానల్ వెళ్తోంది. ఈ కూడలి వద్ద హెచ్చు తగ్గులు ఉండటంతో ట్రాక్టర్లతో పాటు పలు వాహనాలు పడిపోతున్నాయని, అక్కడ వంతెన నిర్మించాలని ఆయా గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. వంతెన నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని వంశధార శాఖ ఈఈ శేఖరరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

నిర్లక్ష్యపు పొగ

జాతీయ రహదారిపై కోటబొమ్మాళి- టెక్కలి సర్వీసు రహదారిలో కొత్తపేటకూడలి సమీపంలో చెత్త నిల్వల పొగలతో సామాజిక ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలు, ఇతర రోగులు ఇబ్బందులు పడుతున్నారు. రోజూ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలకు పొగ పెడుతుండటంతో కాలుష్యంతో అంతా బాధపడుతున్నారు. సమస్యను ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

న్యాయవాదులకు తప్పని ఇబ్బంది



దశాబ్దాల చరిత్ర కలిగిన పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం శిథిలావస్థకు చేరుకుంది. తలుపులు, కిటికీలతో పాటు స్లాబ్ కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారు. శ్లాబ్ నుంచి పెచ్చులూడి పడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

పాతపట్నం, న్యూస్‌టుడే: కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన బెహర శంకరరావు మేడపై నుంచి జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.80,916 మంజూరు కావడంతో గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. ★ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు తమ సమస్యలను పేర్కొంటూ వినతులు సమర్పించారు. వీటిపై ఎమ్మెల్యే సంబంధింత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు.

బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

గ్రామాల్లో స్వచ్ఛ సంక్రాంతి పనులు

మెళియాపుట్టి: మర్రిపాడులో పారిశుద్ధ్యం పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో నర్సింహ ప్రసాద్

పోలాకి, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: పోలాకి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వచ్ఛ సంక్రాంతి-స్వచ్ఛ గ్రామం పథకం పేరుతో పలు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వీధులు, కాలువలు శుభ్రం చేయించారు. ఎంపీడీవో రవి కుమార్, ఈవోపీఆర్‌డీ పద్మావతి పనులను పరిశీలించారు. మెళియాపుట్టి మర్రిపాడు-సీ పంచాయతీలో పారిశుద్ధ్యం పనులను ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పరిశీలించారు.

జీడి పెంపకంపై అవగాహన అవసరం

కొత్తూరు, న్యూస్‌టుడే: జీడి తోటల పెంపకంపై గిరిజనులకు అవగాహన అవసరమని కేవీకే శాస్త్రవేత్త వెంకట్రావు, ఏడీ రాజగోపాలరావు అన్నారు. మండలంలోని గొట్టిపల్లిలో జీడి తోటల పెంపకంపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఉప ఎంపీపీ ఎల్.తులసీవరప్రసాద్, సర్పంచి కళావతి, వెలుగు సంస్థ ప్రతినిధిలు, గిరిజనులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే సత్ఫలితాలు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టపడి చదివితేనే సత్ఫలితాలు సాధిస్తారని మండల విద్యాశాఖాధికారులు ఎస్.దేవేంద్రరావు, పద్మనాభరావు అన్నారు. మండలంలోని కరజాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎల్.వి.చలం సౌజన్యంతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నమూనా పేపర్లతో కూడిన బుక్‌లెట్‌ను అందించారు. ప్రధానోపాధ్యాయుడు టి.వి.రమణమూర్తి, స్థానిక సర్పంచి బమ్మిడి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి ఏపీటీఎఫ్ కార్యవర్గ ఎన్నిక

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టి.బాబూరావు, ఉపాధ్యక్షులుగా టి.సూర్యనారాయణ, డి.మోహనరావు, కె.విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీనివాసరావు, కార్యదర్శులుగా ఎన్.సింహాచలం, బి.మోహనరావు, ఎస్.శ్రీనివాసరావు, ఆర్.మోహిని ఎన్నికయ్యారు. పలువుర్ని జిల్లా కౌన్సిలర్లుగా, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చట్టాలు తెలుసుకోండి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: యువతకోసం రూపొందించిన చట్టాలపై విద్యార్థి దశనుంచే అవగాహన అవసరమని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి సూచించారు. కోటబొమ్మాళి జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై న్యాయవిజ్ఞాన సదస్సును గురువారం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆరంగి అప్పన్న, న్యాయవాదుల సంఘ పూర్వపు అధ్యక్షుడు వెలమల అప్పలనాయుడు పాల్గొన్నారు.

విద్యాస్థాయి మెరుగుపడాలి

హిరమండలం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విద్యాస్థాయి మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సీతంపేట ఐటీడీఏ డిప్యూటీ డీఈవో బి.నారాయుడు అన్నారు. గురువారం మర్రిగూడ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు, పరిసరాల పరిశుభ్రత, దస్త్రాలు, ముస్తాబు కార్యక్రమం అమలును పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

టెక్కలి, న్యూస్‌టుడే: తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో 15 మంది పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఎస్ఎంసీ ఛైర్మన్ పరపటి లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు పేడాడ అమ్మన్నమ్మ చేతులమీదుగా అందజేశారు.

వివాదాస్పద స్థల పరిశీలన

హిరమండలం, న్యూస్‌టుడే: ధనుపురం గ్రామంలో వివాదాస్పదమైన స్థలాన్ని జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ గురువారం పరిశీలించారు. స్థలం విషయంలో రెండు కుటుంబాల మధ్య ఇటీవల వివాదం జరిగింది. పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. అందిన ఫిర్యాదుల మేరకు జేసీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇరు వర్గాలకు చెందిన ఇల్లు ముందున్న గోడ, కంచెను తొలగించాలని అధికారులకు ఆదేశించగా తహసీల్దారు కె.బాలకృష్ణ, సర్వేయర్, వీఆర్వోలు పోలీసుల పర్యవేక్షణలో యంత్రాలతో వాటిని తొలగించి స్థలం చదును చేయించారు.

నిర్మాణాలను పరిశీలిస్తున్న ఆర్డీవో కృష్ణమూర్తి

ప్రారంభానికి సిద్ధం చేయండి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన శవపంచనామా, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ గదులను ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి సూచించారు. గురువారం ఆసుపత్రిని ఆయనఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగు పనులను తక్షణమే పూర్తిచేయాలన్నారు. సూపరింటెండెంట్ సూర్యారావు, సిబ్బంది పాల్గొన్నారు

దోమల నివారణకు ఫాగింగ్

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట మేజర్ పంచాయతీలో దోమల నివారణా చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు యంత్రాలతో ఫాగింగ్ చేపట్టారు. సర్పంచి బూరెళ్ల శంకరరావు, ఉప సర్పంచి సాసుపల్లి కృష్ణబాబు, వార్డు సభ్యులు, ఈవో దాక్షాయిని తదితరులు పాల్గొన్నారు

రైతుల సంక్షేమానికి పట్టాదారు పాసుపుస్తకాలు

నరసన్నపేట గ్రామీణం, హిరమండలం, న్యూస్‌టుడే: రీసర్వే అనంతరం తప్పులు సవరించి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ప్రతి రైతుకు అందిస్తున్నామని ఉప తహసీల్దార్ పొదిలాపు శ్రీనివాసరావు తెలిపారు. ఉర్లాంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అనంతరం రైతులకు పాసుపుస్తకాలు అందజేశారు. మండల మాజీ ఉపాధ్యక్షుడు వామనమూర్తి, వీఆర్వో ప్రసాదరావు, రైతులు పాల్గొన్నారు. హిరమండలం మండలం మర్రిగూడ పంచాయతీలో ఉప ఎంపీపీ ఎస్.వైకుంఠరావు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

ఉర్లాం: రైతులతో పాసుపుస్తకాలు ప్రదర్శిస్తున్న రైతులతో ఉపతహసీల్దార్ శ్రీనివాసరావు

ఎల్ఎన్‌పేట: వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న వెంకటరావు, ఇతరులు

వివేకానంద జీవితం ఆదర్శం

ఎల్ఎన్‌పేట, టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివేకానంద జయంత్యుత్సవాల సందర్భంగా 'వివేకానందుని జీవితం- సందేశం' అంశంపై గురువారం రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా, పలాస డిగ్రీ కళాశాల విద్యార్థులు తృతీయస్థానంలో నిలిచారు. ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు. స్వామి వివేకానంద జీవితమే విద్యార్థులకు గొప్ప సందేశమని దాగూర్ ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పెద్దకోట వెంకటరావు పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట మండలం శ్రీనివాసనగర్‌లో శ్రీశారదారామకృష్ణ సేవా సమితి సారథ్యంలో జాతీయ యువజన వారోత్సవాలు నిర్వహించారు.

డిగ్రీకళాశాల మంజూరుపై హర్షం

కోటబొమ్మాళిలో కేకు కోస్తున్న తెదేపా నాయకులు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంతో తెదేపా శ్రేణులు సంబరాలతో సందడి చేశాయి. ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాల ఎదురుగా గురువారం రాత్రి కేకు కోశారు. కేంద్ర, రాష్ట్రమంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు రామ్మోహన్‌నాయుడులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నినాదాలతో హోరెత్తించారు. మండలాధ్యక్షుడు బోయిన రమేష్, రాష్ట్ర కళింగ కోమట్ల కార్పొరేషన్ ఛైర్మన్ గోవిందరాజులు, నేతలు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్లకు హాజరై ఆదాయం పెంచుకోండి

సారవకోట, న్యూస్‌టుడే: బుడితిలో కంచు, ఇత్తడితో తయారు చేసే డిజైన్ వస్తువులను ఎగ్జిబిషన్లలో ప్రదర్శిస్తే డిమాండ్‌తో పాటు అధిక ఆదాయం వస్తుందని హస్తకళల విభాగం రీజనల్ డైరెక్టర్ లక్ష్మణరావు (చెన్నై) సూచించారు. లేపాక్షి ద్వారా 4 నెలల పాటు శిక్షణ పొందిన కార్మికులు తయారు చేసిన వస్తువులను గురువారం పరిశీలించారు. లేపాక్షి మేనేజర్ కార్తిక్‌కుమార్, మాస్టర్ శిక్షకులు రామకృష్ణ, సూర్యకళ, బుజ్జి పాల్గొన్నారు.

డిజైన్ వస్తువులు పరిశీలిస్తున్న రీజనల్ డైరెక్టర్ లక్ష్మణరావు

వైద్య శిబిరానికి స్పందన

పాతపట్నం, న్యూస్‌టుడే: కొరసవాడలో అమ్మ మెడికల్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. నల్లి ఉమాదేవి, కాగువాడ సర్పంచి జగదీశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన శిబిరంలో కిమ్స్ వైద్యులు ఎస్.యూన్సీ పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.

శిథిలం.. భయం భయం

నందిగాం మండలం దీనబంధుపురం ప్రధాన వీధి మధ్యలో గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఏ క్షణాన కూలిపోతుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయని, తక్షణం దాన్ని తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మండల ఇంజినీరింగ్ అధికారితో మాట్లాడి దాన్ని తొలగించే ప్రయత్నం చేస్తామని ఎంపీడీవో కుమార్‌పట్నాయక్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

బంతి రైతు దిగాలు

మంచు ప్రభావంతో రంగుమారిన పువ్వులు

– న్యూస్‌టుడే, సారవకోట

మంచు ప్రభావంతో బంతి పండించే రైతులు దిగులు చెందుతున్నారు. మంచి ఆదాయం వస్తుందన్న సమయంలో 15 రోజులుగా కురుస్తోన్న పొగమంచు వారి ఆశలు అడియాశలయ్యాయి. మొక్కల ఆకులు, పువ్వులు పత్రహరితం కోల్పోయి ఎండిపోయిన విధంగా తయారయ్యాయని గురువారం పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరూ కొనుగోలుకు ఆశక్తి చూపకపోవడంతో పంట వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందని ఆశపడినప్పటికీ భంగపాటు తప్పలేదన్నారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించాలని కోరారు.

★ సారవకోట మండలంలోని బొంతు గ్రామానికి చెందిన సురవరపు గోవిందరావు ఈ ఏడాది 40 సెంట్ల విస్తీర్ణంలో బంతి సాగు చేపట్టారు. కడియం నుంచి మొక్క రూ.8 చొప్పున, వెయ్యి మొక్కలు తెచ్చి నాటారు. ఎరువులు, నీటి తడులు, గొప్పు వంటివి అందించడంతో ఏపుగా పెరిగి పూత దశకు చేరాయి. కిలో రూ.100 నుంచి రూ.120కు విక్రయాలు చేశారు. స్థానికులతో పాటు పాతపట్నం, చల్లవానిపేట వంటి ప్రాంతాలకు చెందిన వ్యాపారులకు ఆర్డర్లు పంపించారు. ఈ ఏడాది పంట ఆశాజనకంగా ఉండటంతో మంచి ఆదాయం వస్తుందని ఆశపడ్డారు. మంచు ప్రభావంతో నిరాశ చెందుతున్నారు.

పాడైన బంతి పువ్వులను చూపిస్తున్న రైతు

తడి ఎక్కువ కావడంతోనే

మంచు ప్రభావంతో మొక్కలు, పువ్వులు ఎండిపోవు. నీరు తడి ఎక్కువ కావడం, పంట చివరి దశకు చేరి జరిగి ఉండవచ్చు. లద్దిపురుగు, రసం పీల్చే పురుగు చేరి ఉండవచ్చు. లద్ది పురుగు నివారణ కోసం లీటరు నీటికి 2మి.లీ. చొప్పున క్లోరోఫైరిపాస్, రసం పీల్చే పురుగు నివారణకు లీటరు నీటికి 2మి.లీ. ఫిప్రోనిల్ మందు చొప్పున కలిపి పిచికారి చేస్తే మేలు. – మంగమ్మ, ఉద్యానాధికారిణి

బీఎస్ఎఫ్ జవాను మృతి

సారవకోట, న్యూస్‌టుడే: బీఎస్ఎఫ్‌లో జవానుగా (కానిస్టేబుల్) పనిచేస్తున్న **పారశెల్లి ధర్మేంద్రబాబు** (55) గురువారం అనారోగ్యంతో సారవకోటలోని స్వగృహంలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సుమారు 25 సంవత్సరాలుగా పారా మిలటరీలో సేవలందిస్తున్నారు. ప్రస్తుతం నేపాల్ సరిహద్దు సిలిగురి సమీపాన ఉన్న కదంతలిలో విధులు నిర్వహిస్తున్న ఈయన నెల రోజుల సెలవుపై వారం రోజుల కిందట స్వగ్రామానికి వచ్చారు. మృతి చెందిన విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు చరవాణిలో తెలుపగా వారు శుక్రవారం సారవకోట వస్తున్నట్లు చెప్పారు. అధికారుల పరిశీలన అనంతరం అంత్యక్రియలు చేపట్టనున్నారు. మృతునికి భార్య దేవి, కుమారుడు ఉదయ్‌కిరణ్ ఉన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించండి

జలుమూరు, న్యూస్‌టుడే: ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో బి.చిన్నమ్మడు అన్నారు. జలుమూరు మండలం సైరిగాం పీహెచ్‌సీని గురువారం ఆమె తనిఖీ చేశారు. వైద్యాధికారులు పొన్నాడ గురునాథరావు, ఎం.హేమలత, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

శ్రీకాకుళంలో ఒడిశా వాసి అదృశ్యం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఒడిశాలోని గుణుపురం సమితి విక్రంపూర్ గ్రామానికి చెందిన లోకనాథ్ మిశ్ర కుటుంబ సభ్యులను వైద్య పరీక్షల కోసం ఈ నెల 7న శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అద్దె కారులో వచ్చారు. వైద్య పరీక్షల అనంతరం హోటల్‌లో భోజనానికి వెళ్లి ఆసుపత్రికి వచ్చారు. వైద్యులను సంప్రదించిన తర్వాత డ్రైవర్ సుశాంత్‌కుమార్ జెన్నా కనిపించలేదు. ఆసుపత్రి ఎదురుగా పార్కింగ్‌లో కారు, అందులోనే సెల్‌ఫోన్ గుర్తించారు. విషయం తెలుసుకున్న జెన్నా సోదరుడు జితేంద్ర గురువారం రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు సీఐ పి.ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెరపై ఈనాడు

★ కిన్నెర, శ్రీకృష్ణ, మారుతి, సూర్య, ఎస్‌వీసీ (రామలక్ష్మణ), సరస్వతి: రాజాసాబ్ ★ సన్ మ్యాక్స్: ఈషా ★ కిన్నెర: శంబాల - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

లావేరు, న్యూస్‌టుడే: ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రణస్థలం డివిజన్ ఏడీఏ వి.శ్రీనివాసరావు అన్నారు. లావేరు మండలం బుడుమూరు గ్రామంలో గురువారం రెండు ప్రైవేటు ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. యూరియాతో ఇతర ఎరువులు అంటగడితే చర్యలు తప్పవన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

ఎమ్మెల్సీ నాగబాబుకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

లావేరు, న్యూస్‌టుడే: రణస్థలం మండలం కొవ్వాడ గ్రామంలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం కావడంతో తాగేందుకు మంచినీరు దొరకడం లేదని ఎమ్మెల్సీ కె.నాగబాబుకు గ్రామస్థులు వినతిపత్రం అందించారు. లావేరు మండలం జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం కలిసి సమస్య వివరించారు. పైడిభీమవరంలోని పలు పరిశ్రమల నుంచి వ్యర్థజలాలను సముద్రంలో విడిచిపెట్టడంతో తాగునీరు సమస్య నెలకొందన్నారు. అణువిద్యుత్తు పార్కు ఈ ప్రాంతంలో మంజూరు కావడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులతో చర్చించి గ్రామంలో ఆర్వోప్లాంటు ఏర్పాటు చర్యలు తీసుకుంటామని నాగబాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన ఎచ్చెర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి డా.విశ్వక్‌సేన్, మైలపల్లి పోలీసు తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల చెల్లింపులో వివక్ష చూపుతారా?

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో గుత్తేదారులకు సకాలంలో బిల్లులు మంజూరు కావడం లేదని.. రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులకే అధికారులు మంజూరు చేస్తూ వివక్ష చూపుతున్నారని సబ్కా శ్రీకాకుళం శాఖ అధ్యక్షుడు జీవీ రామినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సంక్రాంతి ముందే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి సీహెచ్ సింహాచలం మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. సంఘ నాయకులు జి.వెంకట గణేశ్, ఎం.ఆంజనేయులు, వై.రామారావు, కె.మోహనరావు టి.సంతోష్‌కుమార్, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఛిద్రం.. ప్రయాణం కష్టం

బూర్జ, న్యూస్‌టుడే

కొత్తవలస వద్ద రహదారి దుస్థితి

ఆమదాలవలస నియోజకవర్గంలోని పల్లెదారులు అధ్వానంగా మారాయి. దీంతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ★ బూర్జ మండలంలో శ్రీకాకుళం-పాలకొండ ప్రధాన రహదారిలో కొన్ని వందల వాహనాలు రోజూ రాకపోకలు చేస్తుంటాయి. అడుగడుగునా రోడ్డుపై గుంతలు నిండి ప్రమాదాలకు హేతువుగా మారింది. ★ తుడ్డలి, మర్రిపాడు, లక్ష్ముపేట కూడలి, కొండపేట, అప్పలపేట, సీతారాంపురం కూడళ్ల వద్ద రోడ్డు పూర్తిగా ఛిద్రమై ఆదమరిచి వెళితే.. వాహనాలు జారి పడిపోయే పరిస్థితి నెలకొంది. ★ కొల్లివలస కూడలి నుంచి గుత్తావల్లి నుంచి కాఖండ్యాం చేరుకునే రహదారి రాళ్లు తేలి దర్శనమిస్తోంది. ముశానపుట్టి, జేపీపురంలోనూ ఇంతే. ★ మదనాపురం కూడలి నుంచి సరుబుజ్జిలి మార్గంలో రెండు వైపులా పెరిగిన మొక్కలు, గుంతలతో ప్రమాద జోన్‌గా మారిపోయింది. ★ పొందూరు మండలంలో మొదలవలస, కోటిపల్లి, లక్ష్మీపేట, కళ్లేపల్లి, లక్ష్మీపేట నుంచి తండ్యాం వెళ్లే దారి సరుబుజ్జిలి మండలంలో సింధువాడ, పెద్దసవళాపురం, దిగువపల్లి, వెన్నెలవలస, పెద్దవెంకటాపురం, పాలవలస, గోనేపాడు దారులు రహదారి పరిధి అధ్వానానికి అద్దంగా మారింది. ★ పణుకుపర్త నుంచి అల్లెన, ఉప్పినివలస పంచాయతీలోని ఏబీసీపేట రహదారి, కొత్తవలస, హరిపురం రహదారులోనూ ఇదే దుస్థితి. మామిడివలస... ★ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే కొత్త రోడ్లు వేస్తామని ఆర్‌అండ్‌బీ పీఆర్ జేఈఈలు ఆంజనేయ నాయక్, కూర్మనాథరావులు తెలిపారు.

ఆమదాలవలస మండలంలో బొబ్బిలిపేట, తురకపేట, నెల్లిపర్తి, వంజంగి, ముద్దాడపేట, దూసిపేట, తొగరాం, రామచంద్రాపురం, తదితర రహదారులు...

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: ఐజేనాయుడుకాలనీ రామాలయం వీధిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. -వేణు, స్థానికుడు ★: సమస్య పరిష్కరిస్తాం. జన్నన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

?: మెట్టక్కివలస అమ్మనగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. లక్ష్మీ, స్థానికురాలు ★: నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస. -న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

?: శ్రీకాకుళం నగర పరిధి హౌసింగ్ బోర్డు కాలనీలో తాగునీరు అరకొరగా సరఫరా చేస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. - హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు, శ్రీకాకుళం నగరం ★: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - పీవీవీడీ ప్రసాదరావు, కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

బాధ్యత మరిచారు

ఆమదాలవలస మండలం పొన్నాంపేట గ్రామ రహదారి పక్కన చెత్తవేస్తున్నారు. గాలేస్తే ఎగిరి ప్రయాణికులపై పడుతోంది. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు. తొలగించే విధంగా చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు. -న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

రెండేళ్లు కాలేదు.. అప్పుడే పగుళ్లు

సరుబుజ్జిలి మండలంలోని విజయరాంపురం గ్రామంలో ఆరోగ్య కేంద్రం నిర్మించి రెండేళ్లు పూర్తికాకముందే పగుళ్లు కనిపిస్తున్నాయి. నాణ్యతపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. పంచాయతీ రాజ్ జేఈ కూర్మనాథరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

శ్మశాన వాటిక నిర్మించాలి

సరుబుజ్జిలి మండలంలోని విజయరాంపురం గ్రామంలో శ్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దహన సంస్కారాలు చేసేందుకు స్థలం లేకపోవడంతో వాపోతున్నారు. ఎంపీడీవో ఎం.పావని వద్ద ప్రస్తావించగా నిధులు లభ్యత ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

చెత్త తొలగించండి

పొందూరు మండలం లోలుగు గ్రామం రహదారి పక్కనే చెత్త నిల్వలు పేరుకోవడంతో వాహనదారులు దుర్వాసనతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చెత్తను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా తొలగిస్తామన్నారు. - పొందూరు, న్యూస్‌టుడే

ఏ క్షణాన కూలుతుందో..!

పొందూరు మండలం లోలుగు గ్రామం నుంచి తానేం గ్రామానికి వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభాలు పూర్తిగా ఓ వైపు వాలి ప్రమాదకరంగా మారాయి. దీంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కాలువలు శుభ్రం

స్పందనకు వందనం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో పాతబస్టాండుకు వెళ్లే దారిలో మురుగు కాలువ అధ్వానంగా మారింది. ఈ నెల 6న 'కాలువ కంపుకొడుతోంది' శీర్షికన వచ్చిన కథనంతో పంచాయతీ సిబ్బంది కాలువ శుభ్రం చేశారు. ★ పొందూరు పట్టణం నుంచి జోగన్నపేట గ్రామానికి వెళ్లే దారిలో మురుగు కాలువ మొక్కలతో నిండిపోయింది. ఈ నెల 6న 'దోమల నిలయం.. ప్రజలకు నరకం' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో అధికారులు మొక్కలు తొలగించారు.

★ పొందూరు మండలం లక్ష్మీపేట గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న చర్చి ఎదురుగా మురుగు కాలువ పూడిక నిండి దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నెల 6న 'దోమల నిలయం ప్రజలకు నరకం' శీర్షికన కథనంతో పంచాయతీ అధికారులు శుభ్రం చేయించారు.

★ పొందూరు మండలం లక్ష్మీపేట గ్రామంలో బానాం గ్రామానికి వెళ్లే దారిలో చెత్త నిల్వలు పెరిగిపోయాయి. వాహనదారులు దుర్వాసన భరించలేకపోతున్నామని తెలియజేయడంతో ఈ నెల 7 వతేదీన 'ఇదేనా సంపద సృష్టి..?' అనే శీర్షికన ఇచ్చిన కథనానికి స్పందించిన పంచాయితీ అధికారులు చెత్త నిల్వలను తొలగించారు.

చలో దిల్లీని విజయవంతం చేయండి

నిరసన తెలుపుతున్న ఎస్టీయూ సంఘం నాయకులు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 5న చేపడుతున్న 'చలో దిల్లీ' కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పేడాడ ప్రభాకరరావు అన్నారు. ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లను తెలియజేస్తూ.. సరుబుజ్జిలి మండల వనరుల కేంద్రం వద్ద గురువారం నిరసన కార్యక్రమం తెలిపారు. గోడ ప్రతులను విడుదల చేశారు.

విద్యుత్తు సమస్యలు తెలియజేయండి

మాట్లాడుతున్న ఈఈ పి.యోగీశ్వరరావు

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలోని పాతర్లపల్లి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో కోటపాలెం, తీరప్రాంత గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు ఉంటే తెలియజేయాలని ఈపీడీసీఎల్ ఈఈ పి.యోగీశ్వరరావు అన్నారు. గురువారం కోటపాలెంలో వినియోగదారులతో మాట్లాడారు. పైడిభీమవరం విద్యుత్తు ఉపకేంద్రానికి ఏఈ లేరని వినియోగదారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పాడైన తీగలు, కండక్టర్లు మారుస్తామని యోగీశ్వరరావు తెలిపారు.

సర్వే పేరు..సచివాలయానికి తాళం

ఎస్.మత్స్యలేశంలో తాళం వేసి ఉన్న సచివాలయం

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మం పంచాయతీ పరిధి ఎస్.మత్స్యలేశం గ్రామ సచివాలయం గురువారం తాళం వేసి ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఈ సచివాలయం పరిధిలో 6 గ్రామాలున్నాయి. వివిధ పనులపై వచ్చే వారు తాళం వేసి ఉండటాన్ని చూసి వెనుదిరిగారు. వీఆర్వో, సర్వేయర్, ఏఎన్ఎం సర్వే విధుల్లో నిమగ్నమయ్యారు. డిజిటల్ అసిస్టెంట్ డిప్యుటేషన్‌పై కలెక్టరేట్‌లో, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అదనపు బాధ్యతలపై శ్రీకూర్మం-1 సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులు పర్యవేక్షణకు వెళ్లడంతో సచివాలయానికి తాళం వేయాల్సి వచ్చిందని చెబుతున్నారు. ఈ విషయమై గ్రామ, వార్డు సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో కేవీవీ జగన్నాథరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా 'సిబ్బంది కొరత ఉంది. సేవలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సందడిగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఎచ్చెర్ల, లావేరు, శ్రీకాకుళం గ్రామీణం: ఎచ్చెర్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం సందడిగా జరిగాయి. సంప్రదాయ వంటకాలు, భోగి మంటలు వేసి నృత్యాలు ఆకట్టుకున్నాయి. ★ లావేరు మండలం మురపాక గ్రామంలోని కస్తూర్బాలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ★ శ్రీకాకుళం గ్రామీణ మండలం గూడెం గ్రామంలో నారాయణ పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డైరెక్టర్ రెడ్డి నారాయణ, కార్యదర్శి రెడ్డి దినేశ్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లోకేశ్వరి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్యామ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డిగ్రీ మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడో సెమిస్టర్ ఫలితాలను ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి విడుదల చేశారు. బీఏ ఆనర్స్ 70.15 శాతం, బీకాం ఆనర్స్ 61.15, బీఎస్సీ ఆనర్స్ 81.32 శాతం వచ్చినట్లు వారు తెలిపారు. కళాశాల 73.44 శాతం సాధించిందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎస్.చిన్నారావు, అధ్యాపకులు కె.మౌనిక, ఎస్.పద్మావతి, కనకదుర్గ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ఫలితాలు విడుదల చేస్తున్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సూర్యచంద్రరావు తదితరులు

సైనిక సంక్షేమ సంచాలకుడికి సత్కారం

శ్రీకాకుళం నగరంలోని జిల్లా మాజీ సైనికుల సంక్షేమ మండలి కార్యాలయంలో గురువారం ఏపీ సైనిక సంక్షేమ సంచాలకుడు, విశ్రాంత బ్రిగేడియర్ వి.వెంకటరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘ అధ్యక్షులు కటకం పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. విశ్రాంత గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, సంక్షేమాధికారి శైలజ, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

సరిహద్దులో తనిఖీలు : పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు సరిహద్దు ప్రాంతాలు, రైల్వేస్టేషన్, బస్టాండ్ కూడలి, జగనన్న కాలనీల్లో గురువారం పట్టణ ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టి, దస్త్రాలను పరిశీలించింది. ద్విచక్రవాహనాలు, ఆటో చోదకుల లైసెన్సులను పరిశీలించారు.

సంక్రాంతి సంబరాలకు హాజరు: ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన జిల్లా అభ్యుదయ రైతు బి.రమణమూర్తికి వడ్లమూడి విజ్ఞాన్ వ్యవసాయ వర్సిటీలోని ప్రభుత్వం గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.ధనుంజయరావును సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

వైభవంగా మహామంత్ర జపయజ్ఞం

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి పంచాయతన దేవస్థానంలో కోటి హరినామ మహామంత్ర జపయజ్ఞం వైభవంగా రణస్థలం మండలం కోష్ట సమీపంలో ఉన్న శ్రీకృష్ణ చైతన్య మిషన్, గోసేవా ఆశ్రమ సంస్థాపకాచార్యులు త్రిదండి స్వామి శ్రీశ్రీ భక్తి సాధన కేశవ గోస్వామి ఆధ్వర్యంలో జరిగింది. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం జరిగింది.

శరవేగంగా రహదారి పనులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం దవళపేట గ్రామానికి వెళ్లే దారి అధ్వానంగా ఉండేది. ఎమ్మెల్యే ఈశ్వరరావు నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి.

వాలీబాల్ పోటీలకు ఆహ్వానం

ఎచ్చెర్ల, సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం ధర్మవరం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మేము సైతం సేవాసంస్థ 11, 12 తేదీల్లో నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిసున్నట్లు సంస్థ అధ్యక్షుడు టేకు ఆచారి గురువారం తెలిపారు. 10వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా రూ. 300 ప్రవేశ రుసుం చెల్లించి జట్టు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. భోజన సౌకర్యం ఉంటుందన్నారు. ప్రథమ బహుమతి రూ. 8వేలు, ద్వితీయ బహుమతి రూ. 4 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అదనపు వివరాలకు 95150 63079, 91779 05540 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. ★ సరుబుజ్జిలి మండలంలోని యరగాం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి గురువు తిరుమలరావు తెలిపారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు 9618139325, 8977803207, 7087391246 నంబర్లకు సంప్రదించాలన్నారు.

సేవలందక పాట్లు

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో మూడు సచివాలయాలకు వీఆర్వో లేకపోవడంతోపాటు తాడివలస వీఆర్వో ఈశ్వరరావు ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్నారు. రెవెన్యూ పనుల నిమిత్తం ఇబ్బందులు పడుతున్నామని పట్టణవాసులు వాపోతున్నారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు వద్ద ప్రస్తావించగా సమస్య ఉందని త్వరలోనే పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఆందోళన విరమణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: వేతనాలు పెంచాలని ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో పనిచేస్తున్న ఒప్పంద సహాయ ఆచార్యులు 2వ తేదీ నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. వర్సిటీ కులపతి డా. కె.మధుమూర్తి తమ డిమాండ్లు పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన తాత్కాలికంగా విరమించారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని వెలుగు ఏపీఎం జి.నారాయణరావు అన్నారు. ఆమదాలవలస మండల వెలుగు మహిళా సమైక్య భవనంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. మండల మహిళా సమైక్య విజన్ బిల్డింగ్-2 కార్యక్రమానికి ఆమదాలవలస మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఎట్టకేలకు మోక్షం

కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే

నియోజకవర్గ పరిధిలోని ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరులోని కొన్ని గ్రామాల్లో భూములు ప్రభుత్వ నిషేధిత జాబితాలోకి వెళ్లిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందేవారు. క్రయ విక్రయాలు, ఈ కేవైసీ, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ పథకాలు పొందలేకపోయేవారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంది. గురువారం ఉత్తర్వులు వెలువడటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ★ 19వ వార్డు పరిధిలో బీఆర్‌నగర్, 21వ వార్డు అచ్చన్నపేట, 22వ వార్డు లక్ష్మడుపేట, వెంకయ్యపేటతో పాటు మరి కొన్ని గ్రామాల్లో సుమారు 60 హెక్టార్ల విస్తీర్ణంలో భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు అందించారు.



శ్రీరాములునాయుడికి నివాళి

రణస్థలం, శ్రీకాకుళం నగరం: మాజీ మంత్రి గొర్లె శ్రీరాములునాయుడి వర్ధంతి సందర్భంగా గురువారం శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఆయన విగ్రహానికి జిల్లా తూర్పుకాపు సంఘం, తెదేపా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా నగర అధ్యక్షుడు పి.శంకర్ తదితరులు మాట్లాడుతూ ఆయన సేవలు కొనియాడారు. నాయకులు ఎస్.మోహనరావు, ఎస్.జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు. ● మాజీ మంత్రి గొర్లె శ్రీరాములు నాయుడు సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే, వైకాపా ఇన్‌ఛార్జి గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జేఆర్‌పురంలోని శ్రీరాములు నాయుడు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించారు.

నలుగురికి ఉద్యోగోన్నతి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు యాజమాన్యంలో పని చేస్తున్న నలుగురు ఆఫీసు సబార్డినేట్లకు దస్త్రాల సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈమేరకు ఉత్తర్వులను జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ గురువారం శ్రీకాకుళంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు. ఉద్యోగోన్నతి పొందిన వారిలో పలు పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్.జ్యోతికుమారి, కె.పావని, హెచ్.శాంతిలక్ష్మి, కె.ప్రసాదరావు ఉన్నారు. వారిని పలు పాఠశాలలకు బదిలీ చేశారు. జడ్పీ సీఈవో డి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సొంతది వద్దు.. అద్దెదే ముద్దు..!

గార (శిమ్మపేట), న్యూస్‌టుడే

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ద్వారా 2015 డిసెంబరులో రూ. 64.60 లక్షలతో 1000 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న భవనాన్ని గార మండలం రామచంద్రాపురం పంచాయతీ జొన్నలపాడు సమీపంలో నిర్మించింది. భవనం పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా.. నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడ కార్యకలాపాలకు చర్యలు తీసుకోకుండా అరసవల్లి డీసీఎంఎస్ గోడౌన్‌కు అద్దె కట్టి గిడ్డంగిగా నిర్వహిస్తున్నారు.

★ పూర్తయిన భవనాన్ని నిర్లక్ష్యం చేస్తుండటంతో భవనం పై భాగంలో పెరిగిన మొక్కలు పెరుగుతున్నాయి. షట్టర్లు, వేబ్రిడ్జి సామగ్రి నిర్వహణ లేక తుప్పుపడుతున్నాయి. భవనం పరిసరాల్లో మొక్కలు పెరిగుతున్నాయి. అధికారులు స్పందించి ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని రేషన్ డిపో డీలర్లు కోరుతున్నారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పౌర సరఫరాల గోదాం

★ ఇటీవల పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ రామచంద్రాపురం పంచాయతీ పర్యటనలో స్థానిక సర్పంచి గొలివి వెంకటరమణమూర్తి ఇదే అంశం ఆయన ముందు లేవనెత్తారు. ఆ సమయంలో ఎమ్మెల్యే శంకర్ స్పందించి గోదాంకు వెళ్లే రహదారి సమస్యగా ఉందని, రోడ్డు వేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. మంత్రి మాట్లాడుతూ. . త్వరితగతిన ప్రారంభించాలని సూచించడం గమనార్హం.

(c) eenadu

బీటెక్ సీఎస్ఈ సెమిస్టర్ ఫలితాలు విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో గతేడాది నవంబరు నెలలో నిర్వహించిన బీటెక్ సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల కార్యాలయం అధికారులు గురువారం తెలిపారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు.

చామంతి విరబూసే.. ధరలేక పారబోసే

రైతన్న కష్టం వృథాకు ఈ చిత్రమే నిదర్శనం. చామంతి పూలకు ధర లేకపోవడం.. కనీసం రవాణా ఛార్జీలు కూడా రావడం లేదని వాపోతున్నారు. దళారులు తక్కువ ధరకు అడుగుతుండటంతో చేసేది లేక వదిలేసుకుంటున్నారు. గురువారం తిరుపతి మార్కెట్‌లో చామంతి కిలో రూ.30లు పలికింది. దీంతో ఓ రైతు ఆటోలో పూలను తీసుకొచ్చి.. రేణిగుంట నుంచి మామండూరు వెళ్లే మార్గంలో రహదారి పక్కన ఇలా పారబోశారు. – ఈనాడు, తిరుపతి

హృదయాలయం సేవలు బాగు

త్వరగా చిన్నపిల్లల ఆస్పత్రిని ప్రారంభించండి:ఈవో

చికిత్స పొందుతున్న చిన్నారితో మాట్లాడుతున్న ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరగా ప్రారంభించాలని.. ఆ సమయానికి అవసరమైన మానవ వనరులు, యంత్రాలు, మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశించారు. గురువారం చిన్నపిల్లల హృదయాలయం పరిశీలించారు. సేవలు బాగున్నాయని ప్రశంసించారు. ఎన్టీఆర్ వైద్యసేవ, ప్రాణదానం ట్రస్టు సేవల గురించి ఆరాతీశారు. గుండె సంబంధ శస్త్రచికిత్సలు చేసుకున్న చిన్నారులు, వారి సంరక్షకులతో మాట్లాడారు. ఇతర వార్డులు పరిశీలించి వైద్యులు, ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆరో అంతస్తును పూర్తిగా శస్త్రచికిత్సలకు, హెలిప్యాడ్ కోసం ఏడో అంతస్తును అందుబాటులో ఉంచినట్లు ఇంజినీర్లు తెలిపారు.

రెవెన్యూ క్లినిక్.. సమస్యలకేదీ చికిత్స?

అర్జీదారులకు పరిష్కారం చూపని యంత్రాంగం

ఈనాడు– తిరుపతి: కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్టుగా ఉందీ గురువారం కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్ నిర్వహించిన తీరు. 'చంద్రగిరి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలున్న ప్రజలంతా క్లినిక్‌కు రండి.. ఆపరేషన్ చేసి పరిష్కారం చూపుతాం' అన్నట్టు బీరాలు పలికిన అధికారులు తీరా అర్జీదారులు వచ్చిన తర్వాత ప్రథమ చికిత్సా చేయకుండా పంపారు. దాంతో ఇదీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లాగే ఉందని జనాలు నిట్టూర్చారు.

అర్జీలు అందించేందుకు వచ్చిన బాధితులు

చాంతాడంత క్యూ.. ఒకటే కౌంటర్

ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్‌లో రెవెన్యూ క్లినిక్ జరపాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జయలక్ష్మి గతనెల 26న ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని ఆరోజు కాకుండా గురువారం కార్యక్రమం తలపెట్టారు. ఈలెక్కన వారంలో రెండు రోజులు అర్జీలు స్వీకరించినట్టయింది. ఇది మంచి పరిణామమే అయినా రెవెన్యూ క్లినిక్ నిర్వహణలో అధికారులు విఫలమయ్యారు. ఉదయం నుంచే బాధితులు క్యూ కట్టినా వారి అర్జీల నమోదుకు మండలానికో కౌంటర్ ఏర్పాటు చేశారు. రామచంద్రాపురం, పాకాల, తిరుపతి గ్రామీణ, చంద్రగిరి మండలాల నుంచి ఎక్కువ మంది రావడంతో వారు అధిక సమయం నిరీక్షించారు.

ఉలకని వీఆర్వోలు

రెవెన్యూ క్లినిక్‌కు వచ్చిన అర్జీల్లో 95 శాతం పాతవే. బాధితులు ఎప్పటినుంచి తిరుగుతున్నారో తహసీల్దార్లు, వీఆర్వోలకు తెలుసు. అయినా ఒక్కరూ స్పష్టమైన సమాధానం చెప్పలేదు. కొందరు వీఆర్వోలు కార్యక్రమంతో సంబంధమే లేదన్నట్టుగా ఉన్నారు. ఫిర్యాదులోని సర్వే నంబరు ఆధారంగా భూమి వివరాలతో పాటు ఆన్‌లైన్‌లో ఎఫ్ఎంబీ, ఎస్ఎల్ఆర్ తదితర వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సీసీఎల్ఏ ఆదేశించినా అమలు కాలేదు. అన్నీ పరిశీలించాక పిటిషన్‌లోని భూమి స్వభావం, సమస్య, పరిష్కారంపై కార్యాచరణ నివేదికను అర్జీదారులకు ఇవ్వాల్సి ఉన్నా మమ అనిపించారు. ఆర్‌వోఆర్, పాసుపుస్తకాలు, రీ సర్వే, ఇలా వేర్వేరు సమస్యలకు టేబుళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించినా అవి ఉన్నట్టే ఎవరికీ తెలియలేదు.

వచ్చిన వినతులు

మండలం	అర్జీలు
రామచంద్రాపురం	216
తిరుపతి గ్రామీణ	202
పాకాల	110
చంద్రగిరి	106
చిన్నగొట్టిగల్లు	65
యర్రావారిపాళెం	52

- రెవెన్యూ క్లినిక్ తర్వాత పలువురికి పరిష్కారమైనట్టు కలెక్టర్ వెంకటేశ్వర్, డీఆర్వో రామమోహన్ పత్రాలు అందజేశారు.

సంక్రాంతికి ఆర్టీసీ సందడి

నేటి నుంచి ప్రత్యేక సర్వీసులు

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవులు ఈ నెల 10 నుంచి మొదలుకానుండటంతో ఆర్టీసీ శుక్రవారం నుంచే ప్రత్యేక సర్వీసులు నడపనుంది. తిరుపతి నుంచి అత్యధిక రద్దీ ఉండే పీలేరు, రాయచోటి, మదనపల్లె, కోడూరు, రాజంపేట, కడప, నాయుడుపేట, గూడూరు, నెల్లూరు వైపు 70 ప్రత్యేక బస్సులు, ఇతర జిల్లాల నుంచి అదనంగా 40 బస్సులు ఈనెల 13వ తేదీ వరకు నడపనున్నారు. బెంగళూరు- తిరుపతికి 20 ప్రత్యేక సర్వీసులు, హైదరాబాద్- తిరుపతికి 8, చెన్నై- నెల్లూరు, విజయవాడకు 5 బస్సులు ఏర్పాటు చేశారు.

రైలు ప్రయాణికులకు నిరాశే..: రైల్వే ప్రయాణికులకు నిరాశే మిగులుతోంది. సంక్రాంతి నేపథ్యంలో రోజువారీ రైళ్లతోపాటు ప్రత్యేక రైళ్లలోనూ రోజురోజుకు నిరీక్షణ జాబితా చాంతాడంత ఉంటోంది. తిరుపతి నుంచి అన్ని రైళ్లు కలిపి 120 వరకు రోజువారీగా రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రధానంగా తిరుపతి- సికింద్రాబాద్, కాచిగూడ వెళ్లే పద్మావతి, నారాయణాద్రి, తిరుమల, వెంకటాద్రి, రాయలసీమ రైళ్లకు 100 వరకు వెయిటింగ్ లిస్ట్ చూపుతోంది. విజయవాడ, రాజమహేంద్రవరం మీదుగా విశాఖపట్నం వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు 240, కాకినాడ టౌన్ ఎక్స్‌ప్రెస్‌కు 215, శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌కు 155 వరకు వెయిటింగ్ లిస్ట్ దర్శనమిస్తోంది.

దర్శనభాగ్యానికి వేళాయె

తిరుమల శ్రీవారి వైకుంఠద్వార దర్శనం నేపథ్యంలో పది రోజుల పాటు ఉచిత సర్వదర్శన టోకెన్ల జారీని నిలిపివేసిన విషయం తెలిసిందే. గురువారం అర్ధరాత్రి నుంచి వైకుంఠ ద్వారం మూసేయడంతో 9వ తేదీకి సంబంధించి టోకెన్లను భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసం భక్తుల వసతి సముదాయంలో జారీ చేశారు. దీంతో భక్తుల రద్దీ తిరిగి మొదలైంది. – ఈనాడు, తిరుపతి

భూదేవి కాంప్లెక్స్‌లో భక్తుల రద్దీ

ఉలిక్కిపడిన ఉమ్మడి జిల్లా..

కోర్టులకు బాంబు బెదిరింపు ● ఏమీలేదని తెలిసి ఊపిరిపీల్చుకున్న వర్గాలు

తిరుపతి కోర్టు ప్రాంగణంలో తనిఖీ చేస్తున్న బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే బృందం: చిత్తూరులోని జిల్లా కోర్టుపాటు తిరుపతి న్యాయస్థానాల సముదాయం సహా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పుత్తూరు, నగరి, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, శ్రీకాళహస్తి, పాకాలలోని న్యాయస్థానాలకు గురువారం బాంబు బెదిరింపు మెయిళ్లు రావడంతో ఒక్కసారి జిల్లా ఉలిక్కిపడింది. కోర్టు అధికారుల సమాచారంతో తక్షణమే పోలీసు అధికారులు ఎక్కడికక్కడ కోర్టు భవనాల సముదాయాన్ని బాంబు స్క్వాడ్ బృందాలతో చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఇప్పటివరకు దేశంలోని విమానాశ్రయాలు, ప్రముఖ దేవాలయాలు, పెద్ద నగరాల్లోని ప్రాంతాల్లో పేల్చుతామంటూ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చేవి. తాజాగా న్యాయస్థానాలను పేల్చేస్తామంటూ బెదిరింపులు రావడంతో ఒక్కసారిగా ప్రజలు ఉలిక్కిపడ్డారు. జిల్లాలో ఎటుచూసినా ఇదే చర్చ సాగింది.

విద్యాసంస్థల వద్దకే బస్సులు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వసతిగృహాల్లోని విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను విద్యాసంస్థల వద్దకే పంపిస్తామని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారి జగదీష్ తెలిపారు. బస్‌స్టేషన్‌కు వచ్చి సీట్ల కోసం ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఆయా విద్యాసంస్థలు విద్యార్థుల సొంతూళ్ల పేర్లు (పీలేరు, మదనపల్లె, కడప, రాయచోటి, నెల్లూరు వైపు ఇతర ప్రాంతాల పేర్లు), ప్రయాణించే విద్యార్థుల సంఖ్యను తమ అధికారులకు తెలియజేస్తే బస్సులు పంపిస్తామని పేర్కొన్నారు.

వివరాలకు: 99592 25663, 99592 25684

శుద్ధి.. నీటి రాతే

● నకిలీ బ్రాండ్లతో మినరల్ వాటర్ విక్రయాలు

ప్రైవేటు నీటి శుద్ధి కేంద్రాల నిర్వాహకులు ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి కాసుల వేట సాగిస్తున్నారు. కనీస ప్రమాణాలు, నిబంధనలు పాటించకుండా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ మినరల్ వాటర్ పేరుతో విక్రయిస్తున్నారు.

న్యూస్‌టుడే, పుత్తూరు

అక్షరాలు మార్చి మోసం..

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు రెస్టారెంట్లు, బస్టాండ్లు, బేకరీల్లో నకిలీ బ్రాండ్లే కనిపిస్తున్నాయి. ఈ నకిలీ దందా విజిలెన్స్ అధికారుల తనిఖీల్లోనూ బయటపడినా.. ఇంకా అడ్డుకట్ట మాత్రం పడలేదు. ప్రధాన నగరాలు, పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో ప్రముఖ కంపెనీల పేర్లలోని అక్షరాలు మార్చి వాటిలో నీటిని నింపి విక్రయిస్తున్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలు ఎక్కువగా ఉండటంతో జిల్లాలో ఈ నీళ్ల సీసాల విక్రయాలు నిత్యం వేల సంఖ్యలోనే ఉంటోంది. శుభకార్యాలు, సమావేశాలు జరిగితే నకిలీ బ్రాండ్ల ప్యాకేజ్డ్ అర లీటరు సీసాలు పెడుతున్నారు. బ్రాండెడ్ కంపెనీ అయితే అర లీటరు రూ.10, లోకల్ అయితే రూ.5 నుంచి రూ.6కే వస్తోంది. ప్లాంట్లలో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకనే బాటిళ్లు నింపి విక్రయాలు చేపడుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదు.

ఆటోలో తీసుకెళ్తున్న నకిలీ బ్రాండ్ల నీటి సీసాలు

● ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం తదితర ఆలయాలు ఉన్నాయి. ఇక్కడకు నిత్యం వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఈ నేపథ్యంలో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఈ ప్రాంతాలను తమకు అడ్డాగా మార్చుకుని మాయచేసి మినరల్ వాటర్ పేరిట సాధారణ నీటిని అంటగడుతున్నారు.

ప్రమాణాలు ఏవీ..

- నీటిశుద్ధి ప్లాంటులో ఏసీతో పాటు కెమికల్, బయాలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది తప్పనిసరి.
- బీఐఎస్ నిబంధనల మేరకు ప్లాంట్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఉండాలి.
- అధికారులు మూడు నెలలకోసారి నమూనాలు పరీక్షించాలి. సంతృప్తికరంగా ఉంటేనే అనుమతులు కొనసాగించాలి.
- ప్యాకెట్లు, బాటిళ్లలో నింపి విక్రయించడానికి ప్రత్యేక అనుమతులు అవసరం. ● క్లోరినేషన్ ఎంతో కీలకం. నీటిని ట్యాంకులోకి పంపించాకే ఈ ప్రక్రియ చేయాలి. తర్వాత పలు ఫిల్టర్లలో నీటిని శుభ్రం చేసి రివర్స్ అస్మాసిస్ చేయాలి.
- మినరల్స్‌ను జతచేసి ఓజోనైజేషన్ చేశాకే క్యాన్లలో నింపాలి.

తరచూ తనిఖీలు చేస్తున్నాం..

జిల్లాలో తరచూ తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలు, ప్రమాణాలు పాటించని నిర్వాహకులపై కేసులు పెడుతున్నాం. ఇకపై తనిఖీలు ముమ్మరం చేసి కఠినచర్యలు తీసుకుంటాం. –జగదీశ్, ఆహార నియంత్రణ అధికారి, తిరుపతి జిల్లా

పట్టా భూమి.. అయితేనేమీ..?

లీజుకు తీసుకొని ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు

పిల్లపాళెంలో తవ్వకాలతో చెరువులా మారిన భూమి

రేణిగుంట, న్యూస్‌టుడే: ఇసుకాసురులు ఏ అవకాశాన్నీ వదలడం లేదు. చివరకు పట్టా భూములను సైతం గుల్ల చేస్తున్నారు. రేణిగుంట మండల పరిధిలో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నా యంత్రాంగం పట్టనట్లే ఉంటోంది. మండలంలో కొత్రమంగళం నుంచి జీపాళెం వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర స్వర్ణముఖి నది ప్రవహిస్తోంది. ఉదయం నదీ ప్రాంతాల్లో.. మిగతా సమయంలో పక్కనే ఉన్న పట్టా భూములను ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు.

తమిళనాడుకు తరలిస్తూ..

నది పక్కనే ఉన్న రైతుల భూములను లీజుకు తీసుకుని అందులో 30 అడుగుల మేర తవ్వకాలు జరిపి ఇసుకను తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం 3 నుంచి 5 మీటర్ల మేర తవ్వకాలు అనుమతులతో చేయొచ్చు. పిల్లపాళెం, వెంకటరెడ్డికండ్రిగ, గాజులమండ్యం గ్రామాల సమీపంలో భూములే ఇందుకు నిదర్శనం. ఇక్కడి నుంచి తమిళనాడు సరిహద్దు అంటే నేరుగా తిరుత్తణి సమీపం వరకు ఇసుకను తరలిస్తున్నారు. అక్కడ్నించి చెన్నైకి వెళ్తుంది.

అధికారుల ముందే...

ఈ తవ్వకాలు గాజులమండ్యం పోలీసుస్టేషన్‌కు కాస్త దూరంలో జరుగుతున్నా నియంత్రించడం లేదు. మైనింగ్ అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ అంశంపై తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పట్టువదల్లేదు ఫలితం వచ్చేదాక

- మల్బరీ సాగులో సమస్యలపై పరిశోధనలు
- రైతులకు అండగా మహిళా వర్సిటీ పరిశోధకులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ప్రస్తుతం మల్బరీ సాగు రైతులకు ఆదాయ మార్గంగా నిలుస్తున్నా. . అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పులు, నీటి కొరత, భూసార లోపాలు, పట్టుపురుగులకు వచ్చే జబ్బులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. చాలామంది రైతులు భూసార పరీక్షలు చేయించుకోకుండా సాగు చేయడంతో దిగుబడి తగ్గుతోంది. ఈ సమస్యకు పరిష్కార మార్గాలను అన్వేషించే దిశగా శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ సెరీకల్చర్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థినులు ఎం.సి.చైతన్య, ఆర్.మాధవి చేసిన పరిశోధనలు విజయవంతం కాగా.. రైతులకు ఆశాదీపంగా మారాయి. వారి పరిశోధన ఫలితాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

ఔషధ మొక్కలతో వ్యాధులు నయం

మల్బరీ సాగులో వివిధ రసాయనాల వాడకం, పరికరాల వినియోగంతోపాటు వివిధ కారణాలతో ఫంగల్ వ్యాధులు అధికంగా వస్తుంటాయి. దీంతో పురుగులు పక్వానికి వచ్చే దశలో చనిపోతాయి. ఈ సమస్యను కొంత వరకైనా తగ్గించాలనే ఉద్దేశంతో రసాయనాలు లేని మందులు తయారు చేయాలని అనుకున్నాను. ఆచార్య సావిత్రి మార్గదర్శకత్వంలో ఔషధ మొక్కలైన ఉసిరి, గోరింటాకు, కుంకుడు చెట్ల ఆకులతో పరిశోధనలు ప్రారంభించి ఒక పౌడర్‌ను తయారుచేశాను. పట్టు పురుగుల నుంచి పట్టు గూళ్లు రావడానికి 5 దశలు ఉంటాయి. 3నుంచి 5వ దశలోపు మస్కాడిన్ (సున్నపుకట్టు వ్యాధి) సోకుతుంది. ఈ వ్యాధి సోకినప్పుడు 20-30శాతం పురుగులు చనిపోతాయి. చివరి దశలో పురుగులు చనిపోతే రైతులు చాలా నష్టపోతారు. నేను తయారు చేసిన పౌడర్‌ను ఈ వ్యాధిసోకిన పురుగులపై చల్లితే 2-3 రోజుల్లో వ్యాధి తగ్గిపోతుంది. చిన్న, సన్నకారు రైతులు తక్కువ ఖర్చుతో, సులభంగా తయారు చేసుకోవచ్చు. – ఎం.సి.చైతన్య

భూసార పరీక్షలకు మ్యాపింగ్ చేశా

రైతుల నుంచి వివరాలు సేకరిస్తూ..

కళ్లకు కనిపించని భూసార లోపాలు పంట దిగుబడిని తగ్గిస్తాయి. ఇవన్నీ భూసార పరీక్షల ద్వారానే తెలుస్తుంది. భూసార పరీక్షలు చేయించుకోవడం అనేది ఖర్చు కాదు. భూమి ఆరోగ్యం బాగుంటే పంట బాగుంటుంది. చాలా మంది భూసార పరీక్షలు చేయించుకోకుండానే పంటలు వేసి దిగుబడి రాక నష్టపోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం దిశగా ఆచార్య విజయకుమారి మార్గదర్శకత్వంలో పరిశోధన చేశాను. తిరుపతి, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో మల్బరీ సాగు చేస్తున్న ప్రాంతాల్లో మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేయించాను. ఫలితాల ఆధారంగా సాయిల్ ఫెర్టిలిటీ మ్యాపింగ్ చేశాను. దీని ఆధారంగా చుట్టుపక్కల ఉన్న పొలాల భూసారం తెలుసుకోవచ్చు. తగిన ఎరువులను వినియోగించి భూమిని సారవంతం చేసుకోవచ్చు. ఏఆర్‌సీ జీఎల్ఎస్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి ఆయా ప్రాంతాల భూసారం తెలుసుకునేలా రూపొందించా. దీనికోసం దాదాపు 3 జిల్లాల్లో 600 మంది రైతులను కలిశా. – ఆర్.మాధవి

రామకుప్పంలో 108 ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ

ఈనాడు– తిరుపతి: చిత్తూరు జిల్లా శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని ప్రతిపాదిత విమానాశ్రయానికి సమీపంలో రూ.159 కోట్ల పెట్టుబడితో 600 మందికి ఉద్యోగావకాశాలు కల్పించే పయనీర్ క్లీన్ సంస్థకు మణీంద్రంలో 55.47 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఇక్కడ 108 ఎయిర్‌క్రాఫ్ట్‌లు తయారుచేస్తామని డీపీఆర్‌లో పేర్కొన్నారు. విమానాల తయారీ, మరమ్మతు, శిక్షణను ఈ సంస్థ ఇవ్వనుంది. తిరుపతి జిల్లా పెళ్లకూరులో సంగం డెయిరీకి 25.14 ఎకరాలు కేటాయించారు. రూ.200 కోట్లు ఆ సంస్థ పెట్టుబడి పెట్టింది. నాయుడుపేట సెజ్‌లో నోవా పరిశ్రమకు ప్రోత్సాహకాలకు అనుమతి ఇచ్చింది. రౌతుసూరమాలలో ఏథేరియల్ ఎక్స్‌ప్లోరేషన్ సంస్థ రూ.578 కోట్లతో 382 మందికి ఉపాధి కల్పిస్తామని ముందుకొచ్చింది.

పడ కోడి @ రూ.50 వేలు

పడ కోడి.. దీని ధర రూ.50 వేలు పలికింది. తమిళనాడుకు చెందిన ఈ జాతి కోళ్లను సంక్రాంతి పండుగ సందర్భంగా పందెం కోసం వినియోగిస్తారు. వీటిపై రూ.లక్షలు పందెం కాస్తారని చెబుతున్నారు. వీటిని పుంగనూరు మండలం గూడూరుపల్లె సమీపంలో పెంచుతున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

పులికాట్ దీవులకు మహర్దశ

పర్యాటకశాఖ సమగ్ర ప్రణాళిక

సరస్సులో దీవులు

సూళ్లూరుపేట పట్టణం, నాయుడుపేట, న్యూస్‌టుడే: పులికాట్ సరస్సులో సూళ్లూరుపేట, తడ పట్టణాలకు దగ్గరగా ఉన్న చిన్నచిన్న దీవులను అభివృద్ధి చేసేందుకు పర్యాటకశాఖ అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించనుంది. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు నాయుడు ఎస్ఐపీబీ సమావేశంలో వచ్చే 15 ఏళ్లలో పర్యాటకం ద్వారా రూ.వెయ్యి కోట్ల ఆదాయం సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా తీరప్రాంతాల్లో పట్టణాలు, నగరాలకు దగ్గర ఉన్న దీవులను గుర్తించి పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

సందర్శకులను ఆకట్టుకునేలా

వలస పక్షులకు పులికాట్ ప్రధాన ఆహార కేంద్రం. దీనికి దగ్గరలో చెన్నై, శ్రీసిటీ పారిశ్రామిక వాడ వంటి ప్రాంతాలు ఉండటంతో సరస్సుకు వచ్చే సందర్శకుల సంఖ్య అధికంగా ఉంటుంది. తడకు సమీపంలోని భీములవారిపాళెంలో రూ.కోటి వ్యయంతో పర్యాటక శాఖ కాటేజీల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ప్రభుత్వం సూళ్లూరుపేట, తడ పట్టణాలకు దగ్గరగా పులికాట్ దీవులను అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

డామిట్.. కథ అడ్డం తిరిగింది

- ఇష్టానుసారంగా ఉద్యోగోన్నతులు
- ఆపై నిలిపేస్తూ ఉత్తర్వులు
- కాసుల వసూలు.. భయంతో వాపస్

ఆ జిల్లా ఉన్నతాధికారి కొద్ది రోజుల్లో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈలోగా అందినకాడికి దండుకోవాలనుకున్నారు. ఆ అధికారి ఆశకు.. కింది స్థాయి అధికారుల అత్యాశ తోడైంది. కానీ చివరకు కథ అడ్డం తిరిగింది. జిల్లా వ్యవసాయ శాఖలో గ్రామ వ్యవసాయ సహాయకుల(వీఏఏ)కు మండల వ్యవసాయ విస్తరణాధికారులుగా ఉద్యోగోన్నతి కల్పిస్తారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ కమిషనర్ అనుమతులు లేకుండా జిల్లా వ్యవసాయ శాఖలో ఉమ్మడి జిల్లాకు సంబంధించి 16 మంది గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ విస్తరణాధికారు(ఏఈవో)లుగా ఉద్యోగోన్నతుల దస్త్రాన్ని ఆ శాఖ విభాగం అధికారి సిద్ధం చేశారు. గతేడాది డిసెంబరు 31న ఉద్యోగ విరమణ పొందనున్న జిల్లా అధికారికి డబ్బుల ఆశ చూపి ఆఘమేఘాల నడుమ కలెక్టర్ ఆమోదం పొందారు. ఆపై ఉద్యోగ విరమణకు రెండ్రోజుల ముందు 16 మందికి ఉద్యోగోన్నతి, నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్‌లో అన్నమయ్య, తిరుపతి జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు సైతం ఉన్నారు. ఈ అధికారులు కూడా ఉద్యోగోన్నతులకు ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయా..? లేదా అనే అంశంపై దృష్టిసారించకపోవడం గమనార్హం. వీరు కూడా కాసులకు కక్కుర్తి పడ్డారనడానికి ఈ ఘటనే బలం చేకూర్చింది. ఉద్యోగోన్నతి పొందిన 16 మంది నుంచి రూ.1.30 లక్షల చొప్పున నగదు వసూలు చేసినట్లు సమాచారం.

ఉన్నతాధికారుల చీవాట్లు..

ఉద్యోగోన్నతుల వ్యవహారం రాష్ట్ర అధికారుల దృష్టికి చేరడంతో ఇబ్బందులు వస్తాయని భయపడి సర్వీస్ నిబంధనలు, సాంకేతిక సమస్యలు ఉన్నాయని సాకు చూపారు. తుదిగా ఉద్యోగోన్నతుల ఉత్తర్వులను రద్దు చేశారు. ఆపై అభ్యర్థులకు మరో కాపీ అందజేశారు. వసూలు చేసిన నగదును సదరు ఉన్నతాధికారే అభ్యర్థులకు వాపసు చేసినట్లు ఆ శాఖ అధికారులే పేర్కొంటుండటం గమనార్హం.

న్యూస్‌టుడే, చిత్తూరు(వ్యవసాయం)

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ నెం.0877-2221464
అద్దెకు / లీజుకు భవనము కావలెను
మా నూతన శాఖ మంగళం (తిరుపతి జిల్లా)ను ప్రారంభించుటకుగాను అద్దె/లీజు ప్రాతిపదికన (గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన 1500 చ.అ.ల వరకు కార్పెట్ ఏరియా గల భవనము కావలెను. ఆసక్తి గల వారు తేది. 17.01.2026న సా 3 గం.ల లోపు దరఖాస్తు ఫారములు పంపవలెను. పూర్తి వివరములకు బ్యాంకు యొక్క వెబ్‌సైట్ www.iob.in లేదా మా రీజినల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ 0877-2221464 ను సంప్రదించగలరు.
చీఫ్ రీజినల్ మేనేజర్

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పుట్టినరోజు శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

రథసప్తమి విజయవంతం చేద్దాం

మాట్లాడుతున్న తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, చిత్రంలో జేఈవో వీరబ్రహ్మం, తితిదే సీవీఎస్‌వో కేవీ మురళీకృష్ణ

తిరుమల, న్యూస్‌టుడే: వైకుంఠ ద్వార దర్శనాలను అన్నివిభాగాల సమన్వయంతో విజయవంతంగా పూర్తిచేసిన స్ఫూర్తితో ఈనెల 25న తిరుమలలో జరుగనున్న రథసప్తమి పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పద్మావతి విశ్రాంతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రథసప్తమి ఏర్పాట్లపై తితిదే జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ ఇతర అధికారులతో భద్రత, రద్దీ నిర్వహణపై సమీక్షించారు. తితిదే అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులతో సమన్వయం చేసుకుని ముందస్తుగా భక్తుల రద్దీని అంచనా వేసుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు గురువారం పదోరోజు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో హాస్యనటుడు బ్రహ్మానందం, నటుడు శ్రీరామ్, నటి వాసుకి, గాయని మంగ్లీ, గోవా మంత్రి మావిన్ గోడిన్హో, గద్వాల్ సంస్థానికి చెందిన కృష్ణరామ్ భూపాల్ దర్శించుకున్నారు.

బ్రహ్మానందం

శ్రీరామ్ దంపతులు

గాయని మంగ్లీ

సంక్రాంతికి కౌంటర్లు సిద్ధం

సంక్రాంతి పండగ పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున ఏర్పాటు చేసిన ఆర్జిత సేవా కౌంటర్లు అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.1.8 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేశారు. ఈ నెల 15వ తేదీ నుంచి అన్ని ఆర్జిత సేవలకు సంబంధించిన టిక్కెట్లన్నీ ఇక్కడి కౌంటర్ల ద్వారా భక్తులు తీసుకోవాల్సి ఉంది. ఈ మేరకు ఏర్పాట్లన్నీ ఇంజినీరింగ్ శాఖ సిద్ధం చేస్తోంది. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఎస్వీయూ పరిశోధనా సలహాదారుగా వాసుదేవరావు

ఆచార్య వాసుదేవరావుకు నియామక పత్రం అందజేస్తున్న వర్సిటీ అధికారులు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ పరిశోధనా సలహాదారుగా ఆచార్య వి.వాసుదేవరావు నియమితులయ్యారు. నియామక ఉత్తర్వులను ఉపకులపతి ఆచార్య నరసింహారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడులు గురువారం అందజేశారు. వాసుదేవరావుకు ఐఐటీ ఖరగ్‌పూర్‌లో దాదాపు 40 ఏళ్లపాటు బోధన, పరిశోధనా అనుభవం ఉంది. ఐఐటీ తిరుపతిలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా సేవలందించారు. పరిశోధనా వ్యవస్థను బలోపేతం చేయడం, అధ్యాపకులు, పరిశోధకులకు మార్గదర్శకత్వం అందించడం, అంతర్జాతీయ పరిశోధనలు ప్రోత్సహించడంలో ఆయన సేవలు సద్వినియోగం చేసుకోనున్నారు.

దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ అభిషేకం టిక్కెట్లు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఉదయం జరిగే అభిషేక సేవకుగాను గురువారం దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ టిక్కెట్లను జారీ చేశారు. దళారులే వరుసగా సేవా టికెట్లు పొందడంపై విమర్శలు రావడంతో ఆలయ అధికారులు స్పందించి దరఖాస్తు చేసుకున్న అందరికీ టికెట్లు మంజూరు చేశారు. దీనివల్ల కొత్తవారికి అభిషేక సేవాభాగ్యం దక్కింది. మరోవైపు ఆలయం వద్ద దళారులను అడ్డుకునేందుకు చర్యలు మొదలుపెట్టారు. వీఐపీ క్యూలైన్‌లో ప్రవేశించేవారు ముందుగా పుస్తకంలో వ్యక్తిగత వివరాలు నమోదు చేసేలా ఏర్పాటు చేశారు. ఆలయం వెలుపల నిఘా పెంచడంతో రెండురోజుల నుంచి దళారుల జాడలేకుండా పోయింది. కుంకుమార్చన టికెట్లు సైతం యాత్రికులకు సులువుగా దొరుకుతున్నాయి.

తితిదే ఉద్యోగులకు శుభవార్త

● పలు పోస్టుల భర్తీ, ఉద్యోగోన్నతులకు పచ్చజెండా
● పాలకమండలి ఆమోదంతో ప్రభుత్వానికి తాజా ప్రతిపాదనలు

ఈనాడు డిజిటల్, తిరుపతి: తితిదేలో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నియామకాలు, సర్వీసు నిబంధనల సవరణలు, ఉద్యోగోన్నతుల వ్యవహారానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. బర్డ్ ఆసుపత్రి, ఎస్వీ గోశాల, వైద్యవిభాగం, ఆలయ కైంకర్య విధుల్లో కీలక మార్పులు చేస్తూ పాలకమండలి ఆమోద ముద్ర వేసింది. పలు ప్రతిపాదనలకు డిసెంబరు 16న జరిగిన సమావేశంలో తితిదే బోర్డు ఆమోదం తెలిపింది. తుది ఉత్తర్వుల కోసం తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు.

ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో ఛైర్మన్, ఈవో, సభ్యులు

గోశాలలో కొత్త కొలువులు

● ఎస్వీ గోసంరక్షణ శాలలో అసిస్టెంట్ డైరెక్టర్(2), గోశాల మేనేజర్(2), డైరీ సూపర్ వైజర్(6), డైరీ అసిస్టెంట్(2) చొప్పున మొత్తం 12 పోస్టులను సృష్టించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.
● ఈ పోస్టులకు పాలిటెక్నిక్(అనిమల్ హస్బెండరీ) లేదా తత్సమాన అర్హతతో పాటు వెటర్నరీ అసిస్టెంట్‌గా 5 ఏళ్ల అనుభవం తప్పని సరి చేశారు. ● ఈ కొత్త పోస్టుల వల్ల ఏటా రూ.1.05 కోట్ల అదనపు భారం పడుతుందని, దీన్ని తితిదే భరిస్తుందని స్పష్టం చేశారు.

వైద్య విభాగంలో 30 ఏళ్ల నిరీక్షణకు తెర

● తితిదే వైద్య విభాగంలో 30 ఏళ్లుగా ఒకే హోదాలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందింది. ప్రమోషన్ ఛానల్ లేక స్తబ్దుగా ఉన్న పలు పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.
● ఆధునిక ఎంఆర్ఐ, డిజిటల్ మమోగ్రఫీ వంటి పరికరాల నిర్వహణ కోసం ఉన్న 'రేడియోగ్రాఫర్' పోస్టును 'చీఫ్ రేడియోగ్రాఫర్'గా పెంచారు. ఫిజియోథెరపిస్ట్ పోస్టు కూడా అప్‌గ్రేడ్ చేశారు.

తాళ్లపాక, మణ్యందార్ల పోస్టులకు అర్హత ఇదే..

తాళ్లపాక కైంకర్యపరుడు, మణ్యందార్ పోస్టుల నియామక నిబంధనలను ఖరారు చేశారు. ఈ పోస్టులకు తమకు వంశపారంపర్య హక్కు కల్పించాలంటూ సంబంధిత కుటుంబాలు చేసిన విజ్ఞప్తులను బోర్డు తిరస్కరించింది. 1987 చట్టం ప్రకారం ఈ అభ్యంతరాలు చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. ● తాళ్లపాక కైంకర్యపరుడి పోస్టుకు తాళ్లపాక సంకీర్తనల్లో ప్రావీణ్యం సర్టిఫికెట్ ఉండాలి. ● మణ్యందార్ పోస్టుకు 8వ తరగతి పాసై, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి.

బర్డ్, ఆయుర్వేద ఫార్మసీలో..

● బర్డ్ ఆసుపత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఆర్థోపెడిక్స్ లేదా అనస్థీషియాలో పీజీ డిగ్రీ లేదా డిప్లొమా అర్హతను నిర్ణయించారు.
● శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో ప్రొడక్షన్ సూపర్‌వైజర్ పోస్టుకు బీఏఎంఎస్ లేదా బి.ఫార్మసీ (ఆయుర్వేద) డిగ్రీతో పాటు రెండేళ్ల అనుభవం ఉండాలని సవరణ చేశారు.

12వ శతాబ్దపు విగ్రహం గుర్తింపు

విగ్రహాన్ని పరిశీలిస్తున్న ఆర్కియాలజీ సూపరింటెండెంట్ ఏసుబాబు

వెంకటగిరి, న్యూస్‌టుడే: వెంకటగిరిలోని కలివేలమ్మ ఆలయంలో పురాతన విగ్రహాన్ని గుర్తించారు. ఆలయంలో పోలేరమ్మ మండపం పునరుద్ధరణ పనుల్లో భాగంగా తవ్వకంలో పురాతన విగ్రహం సగం లభ్యమైంది. వెంకటగిరికి వచ్చిన చెన్నై శాఖ ఆర్కియాలజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఏసుబాబు విగ్రహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విగ్రహం అడుగు భాగంలో మూషికవాహనం ఉందని, 12వ శతాబ్దానికి చెందిన వినాయకుని విగ్రహంగా పేర్కొన్నారు. పురాతనమైన కలివేలమ్మ ఆలయంలో మరిన్ని విగ్రహాలు ఉండవచ్చన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి శాసనాలు, విగ్రహాలు పరిశీలించి వివరాలు సేకరించారు.

'భూమన కనుసన్నల్లోనే మద్యం సీసాల కుట్ర'

తిరుపతి(భవానీనగర్, తితిదే), న్యూస్‌టుడే: తిరుమలలో మద్యం సీసాలు ప్రత్యక్షం కావడం దుమారం రేపుతోంది. కుట్రకోణం వెలుగు చూడటంతో కూటమి నేతలు విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో వారు మాట్లాడారు.

'తిరుమల ప్రతిష్ఠ, శ్రీవారి విశిష్టతను దెబ్బతీసే రీతిలో, జగన్ మెప్పు కోసం భూమన కరుణాకర రెడ్డి కుట్రపూరితంగా ప్రవర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేని భూమన డ్రామాలు ఆడుతూ హిందువుల మనోభావాలతో ఆటలాడుతున్నారు. ఆయన వికృత చేష్టలను ప్రజలు, శ్రీవారి భక్తులు గమనిస్తున్నారు'
- భానుప్రకాష్‌రెడ్డి, తితిదే పాలకమండలి సభ్యుడు



'మద్యం సీసాల కుట్రను పోలీసులు భగ్నం చేశారు. భూమన గుండు కొట్టించుకొని శ్రీవారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి. హిందువుల మనోభావాలతో ఆటలాడుకోవడం జగన్‌మోహన్ రెడ్డికి పరిపాటిగా మారిపోయింది. తిరుమల పవిత్రతను దెబ్బతీయడానికి కుట్రలు పన్నుతూనే ఉన్నారు. వైకాపా కార్యకర్త ఆళ్లపాక కోటి, సాక్షి ఫొటోగ్రాఫర్ మోహన్‌కృష్ణ వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు' **- ఆర్సీ మునికృష్ణ, నగరపాలక ఉపమేయర్**

'ఘటన వెనుక మాజీ తితిదే ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పాత్ర ఉంది. ఆయన కనుసన్నల్లోనే తిరుమలకు మద్యం సీసాలు చేరాయి. హిందూ దేవతలంటేనే భూమనకు చిన్నచూపు. గోవిందరాజస్వామి ఆలయ గోపురంపైకి మద్యం తాగి వెళ్లిన వ్యక్తిని ప్రేరేపించింది వైకాపా వారేనని అనుమానం ఉంది'
- కిరణ్‌రాయల్, జనసేన పార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి

గంగిరెడ్డిపల్లి వీఆర్వోపై వేటు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రామచంద్రాపురం మండలం గంగిరెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి గుణభూషణంను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన భూ సమస్యలపై రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. గంగిరెడ్డిపల్లి గ్రామ సర్వేనం.206/4పై నమోదు చేసిన వినతి విషయంలో క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా వీఆర్వో తప్పుడు నివేదిక సమర్పించినట్లు కలెక్టర్ గుర్తించారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ వెంకటేశ్వర్ హెచ్చరించారు.

చిరుద్యోగిని ఫోర్జరీపై విచారణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని ఓ కీలక పంచాయతీ పరిధిలో జరిగిన అక్రమాలపై గురువారం 'ఈనాడు' ప్రధాన సంచికలో 'చిరుద్యోగిని ఫోర్జరీ దందా రూ. 3 కోట్లు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై తిరుపతి డీపీవో స్పందించారు. ఆ పంచాయతీ కార్యదర్శిని, డిప్యూటీ ఎంపీడీవోను తన కార్యాలయానికి పిలిపించినట్లు తెలిసింది. ఫోర్జరీ సంతకాలతో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం, గత కార్యదర్శి వినియోగించే సీళ్లను నకిలీవి తయారు చేయించడం వంటి అంశాలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. పంచాయతీ కార్యదర్శి 15 రోజుల క్రితం అక్కడ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికీ ఆయనకు ఛార్జ్ లిస్టు, రికార్డులు అప్పగించలేదు. ఈ విషయాలన్నింటినీ డీపీవో దృష్టికి తీసుకెళ్లడంతో డీఎల్‌పీవోతో విచారణకు ఆదేశించినట్లు అధికారులు వివరించారు.

శివయ్య సేవలో గోవా మంత్రి

మంత్రి మావిన్ గుదినోకు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గోవా రవాణా శాఖ మంత్రి మావిన్ గుదినో వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. కుటుంబ సభ్యులతో వచ్చిన ఆయనకు గురువారం ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఆలయం తరఫున స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కనకదుర్గ ఆలయ ఛైర్మన్

విజయవాడ కనకదుర్గ ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణతో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్, సభ్యులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విజయవాడ శ్రీకనకదుర్గ ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ కుటుంబసభ్యులతో ముక్కంటీశుని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ గురువారం ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయం తరఫున తీర్థ ప్రసాదాలు అందజేశారు. పాలకమండలి సభ్యులు గుర్రప్పశెట్టి, గోపీనాథ్, రాఘవయ్య, నాగరాజు పాల్గొన్నారు.

జిల్లా సైనిక సంక్షేమానికి రూ.10 లక్షల విరాళం

విరాళం చెక్కు కలెక్టర్‌కు అందజేస్తున్న మెప్మా పీడీ ఎఫ్రాయిమ్

తిరుపతి(నగరపాలిక, కలెక్టరేట్), న్యూస్‌టుడే : తిరుపతి జిల్లా సైనికుల సంక్షేమానికి మెప్మా తరఫున రూ.10 లక్షల విరాళాన్ని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్‌కు గురువారం మెప్మా పీడీ జె.ఎఫ్రాయిమ్ అందజేశారు. తిరుపతి నగరపాలికతోపాటు పురపాలికల్లో ఒక్కో సభ్యురాలి నుంచి రూ.10 చొప్పున వసూలు చేసి సైనిక సంక్షేమానికి అందజేసినట్లు ఎఫ్రాయిమ్ తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా మహిళా సంఘాల సభ్యుల సహాయాన్ని కలెక్టర్ కొనియాడారు జిల్లా సమాఖ్య నుంచి గాయత్రి, సుమలత, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

పక్షుల పండగకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: పక్షుల పండగకుగాను ఈనెల 10, 11వ తేదీల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి జగదీష్ తెలిపారు. సూళ్లూరుపేట- తిరుపతి 15, నాయుడుపేట- నేలపట్టు 3, అటకానితిప్ప 3, బీవీపాలెం 4, సూళ్లూరుపేట- నెల్లూరు మధ్య 3 బస్సులు చొప్పున తిప్పనున్నట్లు ఆయన వెల్లడించారు. సందర్శకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా తిరుపతి జిల్లా పరదయ్యపాలెం మండలం పెద్ద పాండూరు గ్రామానికి చెందిన మా కక్షిదారుల తల్లిదండ్రులైన కీర్తిశేషులు కె. చంగల్ రాయుడు కీర్తిశేషులు కె. సరోజమ్మలకు 1) కె. రాజశ్రీ (Died) 2) కె.గోపి, 3) వై.సుమతి 4) ఎం.లలిత అను 4 సంతానము కలరు అందులో మొదటి సంతానము కె.రాజశ్రీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా, దాస్ కుప్పం, PHC ఉమ్మడి చిత్తూరు జిల్లా నందు పనిచేస్తూ 30.04.2020 తేదీన పదవీ విరమణ చేసి 25.11.2020 తేదీన మరణించినది. ఈమె తన జీవితకాలం లో వివాహము చేసుకోలేదు ఆమెకు మా క్లైంట్స్ కె.గోపి, వై.సుమతి మరియు ఎం.లలిత అనువారు తప్ప మరెవ్వరు వారసులుగా లేరు.

కావున కె.రాజశ్రీ కి సంబంధించిన స్థిర చర ఆస్తులు అనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోపనూరు బ్రాంచి నందు సుమారు 28 లక్షలు పొదుపు చేసుకున్న మొత్తము ఉన్నదని తెలియజేస్తున్నాము.

ఎవరైనా ఆక్షేపణదారులు ఉన్నట్లయితే తగిన ఆధారాలతో 15 రోజులలోపుగా లాయర్ గారిని సంప్రదించవలసినది లేనియెడల మా క్లైయింట్స్ శ్రీకాళహస్తి గౌరవ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో వారసత్వ సర్టిఫికెట్ పొందుట కొరకు పిటిషన్ దాఖలు చేయగలరని తెలియజేయడమైనది.

పేరాల జయచంద్ర
పేరాల ఉపేంద్ర సాయి
బండి జ్యోతిర్మయి
అడ్వకేట్స్, 10-70/2, ఆర్.సి.రోడ్, రాయల్ నగర్, తిరుపతి. సెల్: 94406 68108

20 సమస్యలకు తక్షణ పరిష్కారం

ధ్రువపత్రాలు అందుకున్న రైతులతో కలెక్టర్ వెంకటేశ్వర్, డీఆర్వో నరసింహులు, ఆర్డీవో రామ్మోహన్

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గంలోని భూసమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌కు అర్జీదారులు భారీఎత్తున తరలివచ్చారు. కలెక్టర్ డా.వెంకటేశ్వర్, ఇన్‌ఛార్జ్ జేసీ మౌర్య, డీఆర్వో నరసింహులు, ఆర్డీవో రామ్మోహన్ తదితర అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూములను 22 (ఏ) జాబితా నుంచి తొలగించాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేయగా సాయంత్రానికి వాటిని జాబితా నుంచి తొలగించారు. మొత్తం 751 వినతులు రాగా 22 (ఏ) సంబంధించి 8, ఇతర సమస్యలు 12 అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం వారికి ఎన్‌వోసీలను కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు.

ఆర్‌డీఎస్‌ఎస్ పనులు వేగవంతం చేయాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో జరుగుతున్న పునర్వ్యవస్థీకరణ విద్యుత్తు పంపిణీ పథకం (ఆర్‌డీఎస్‌ఎస్) పనులు వేగవంతం చేయాలని ఆ సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సంస్థ కార్యాలయంలో అధికారులు, గుత్తేదారుల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. డైరెక్టర్లు ఆయూబ్‌ఖాన్, గురవయ్య, సీజీఎం రమణాదేవి, జీఎంలు రామచంద్రరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్షుద్రపూజల కేసు కొట్టివేత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న భైరవకోన వద్ద అర్ధరాత్రి క్షుద్రపూజలు చేశారన్న విషయమై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఈ మేరకు గురువారం న్యాయమూర్తి కృష్ణప్రియ తీర్పును ఇచ్చినట్లు న్యాయవాది విప్పరపల్లి సాయిరాం తెలిపారు. 2019లో గత ప్రభుత్వ హయాంలో ఆలయ ఏఈవో ధనపాల్, తమిళనాడుకు చెందిన ఎనిమిది మంది భక్తులు భైరవకోన వద్ద క్షుద్రపూజలు చేశారన్న విషయమై అప్పట్లో కేసు నమోదైంది. న్యాయస్థానంలో వాదోపవాదనలు విన్నాక డిఫెన్స్ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు.

ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం స్నాతకోత్సవం

పట్టాలు అందిస్తున్న వేదవిజ్ఞాన పీఠం ప్రిన్సిపల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని తదితరులు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని ధర్మగిరిలో 141 ఏళ్ల చరిత్ర కలిగిన వేదవిజ్ఞాన పీఠం స్నాతకోత్సవం గురువారం వేడుకగా జరిగింది. ప్రిన్సిపల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని మాట్లాడారు. వేద విద్య పూర్తి చేసుకున్న 146 మంది స్నాతకులకు పట్టాలతోపాటు శ్రీవారి వెండి డాలర్‌ను అందజేశారు.

యూట్యూబ్ విలేకరి ఆత్మహత్యాయత్నం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో పని చేస్తున్న యూట్యూబ్ విలేకరి శంకర్‌రాజు గురువారం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన తన పత్రికలో ఓ మహిళా ఉద్యోగిని గురించి బుధవారం వార్త ప్రచురించారు. అయితే తన అనుమతి లేకుండా, తన వ్యక్తిగత విషయాలను ఎలా ప్రచురిస్తావంటూ ఆమె తన ఇంటికి పిలిపించి గదిలో బంధించి కొట్టడం, వివిధ రకాల కేసులు బనాయిస్తామని బెదిరించడంతో ఆత్మహత్యాయత్నం చేసినట్లు ఆరోపించారు. విలేకరిని కొడుతూ తిడుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అతడిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

జగన్ ఫ్లెక్సీకి కోడి రక్తంతో అభిషేకం

● ఇన్‌స్టా పోస్టుతో వెలుగులోకి.. ● నిందితుల పరామర్శకు చెవిరెడ్డి కుమారుడు

జగన్ ఫ్లెక్సీపై రక్తం చల్లుతున్న వైకాపా కార్యకర్త

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతిలో వైకాపా కార్యకర్తలు రప్పా.. రప్పా.. అంటూ కోడి కోశారు. వైఎస్ జగన్ పుట్టినరోజున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి కోడి రక్తంతో అభిషేకించారు. ఆ సమయంలో జనాలు భయభ్రాంతులకు గురయ్యేలా చేశారు. అనంతరం ఆ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వీడియోను గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రామస్వామి వివరాల మేరకు.. 'తిరుపతి నగరం కట్టకిందపల్లెకు చెందిన నల్లందుల బాలసుబ్రహ్మణ్యం వైకాపా కార్యకర్త చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి సమీప బంధువు. ఎలాంటి పనులు చేయకుండా తిరుగుతుంటారు. గత డిసెంబర్ 21వ తేదీన వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కొత్తపల్లి కూడలి వద్ద శుభాకాంక్షల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అదేరోజు రాత్రి ప్రైవేటు సంస్థ ఉద్యోగి భువనకుమార్ రెడ్డి (29)తో కలిసి ఓ కోడితో వచ్చారు. తల.. కాళ్లు చెరోవైపు పట్టుకుని చాకుతో గొంతు కోశారు. రక్తాన్ని మాజీ సీఎం జగన్ బొమ్మపై చల్లారు. ఆ సమయంలో తీసిన వీడియోకు.. 'అక్కడ ఇక్కడ ఎక్కడికక్కడ ఎత్తిన తలకి రాత పెడతా.. దెబ్బకు అబ్బని గుర్తుచేస్తా నెత్తుటి స్నానం నీకు చేస్తా' అనే రక్తచరిత్ర సినిమా పాటను మార్ఫింగ్ చేసి ఇన్‌స్టాలో పోస్టు చేశారు. 15 రోజుల తర్వాత వెలుగులోకి రావడంతో ఆ ప్రాంతానికి చెందిన రవి అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితులను గురువారం అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. నిందితులను పరామర్శించేందుకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కోర్టుకు వచ్చారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, శ్రీ టవర్స్, నెం.30-22-79, ఏలూరు రోడ్, సీతారాముపురం సర్కిల్, విజయవాడ-520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువనీయబడిన స్థిరాస్తి రుణ రిఫరెన్స్ నెం. 6808లో **మెసర్స్ శ్రీ గోపాల్ ఆటో సర్వీసెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ పార్ట్‌నర్: టి.ఉదయ్ కుమార్ మరియు శ్రీమతి టంకశాల హరిప్రియ నుండి సెక్యూర్ క్రెడిటార్‌కు 30.12.2025** నాటికి రావల్సిన బకాయిలు **రూ.2,00,52,910/- (రెండు కోట్ల యాభై రెండు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే)** (30.12.2025 వరకు వర్తించిన వడ్డీ ఈ మొత్తంలో కలిసి ఉంటుంది)లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టు కొనుటకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక" 12.02.2026న** విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	**రూ.5,75,00,000/-** (ఐదు కోట్ల డెబ్బై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	**రూ.57,50,000/-** (యాభై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) విజయవాడ వద్ద చెల్లుబాటయ్యేలా 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరున డిడి/ పిఓ ద్వారా.
బిడ్ పెంపుదల మొత్తం	**రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)**
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	**11.02.2026 సా.5.00 గం.లోగా.** శ్రీ బొర్ర సుధీర్ కుమార్‌ను ఉద్దేశించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, శ్రీ టవర్స్, నెం.30-22-79, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002 వద్ద.
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం	**12.02.2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం.** మధ్య ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com** వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైనతెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

స్థిరాస్తి షెడ్యూలు

ఆస్తి 1: ఐటమ్-1: ఎస్ఆర్ఒ కర్నూలు, డాక్యుమెంట్ నెం.5234/2013, తేది: 18.02.2013, శ్రీ టంకశాల ఉదయ్ కుమార్ తండ్రి టి. జానకి రామన్ పేరున గల, ఆంధ్రప్రదేశ్-518006, కర్నూలు జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, స్టాంటన్‌పురం గ్రామ పంచాయతీ, మామిదాలపాడు గ్రామం, సర్వే నెం.133/3బి (పాత సర్వే నెం.133)లోని ఎక.0.30 సెంట్ల విస్తీర్ణ వాణిజ్య భూమి ఆస్తి యావత్తు, **పరిహద్దులు: తూర్పు:** కెసి కెనాల్ పోరంబోకు, **పడమర:** జాతీయ రహదారి రోడ్ నెం.7, **ఉత్తరం:** టి. ఉదయ్ కుమార్ వ్యవసాయేతర భూమి, **దక్షిణం:** టి.ఉదయ్ కుమార్ వ్యవసాయేతర భూమి. **ఐటమ్-2:** ఎస్ఆర్ఒ కర్నూలు, డాక్యుమెంట్ నెం.5235/2013, తేది: 18.02.2013, శ్రీ టంకశాల ఉదయ్ కుమార్ తండ్రి టి. జానకి రామన్ పేరున గల, ఆంధ్రప్రదేశ్-518006, కర్నూలు జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, స్టాంటన్‌పురం గ్రామ పంచాయతీ, మామిదాలపాడు గ్రామం, సర్వే నెం.133/3బి (పాత సర్వే నెం.133)లోని ఎక.0.30 సెంట్ల విస్తీర్ణ వాణిజ్య భూమి ఆస్తి యావత్తు, **పరిహద్దులు: తూర్పు:** కెసి కెనాల్ పోరంబోకు, **పడమర:** జాతీయ రహదారి రోడ్ నెం.7, **ఉత్తరం:** ఇల్లూరి వెంకట రమణ భూమి, **దక్షిణం:** టి.ఉదయ్ కుమార్ వ్యవసాయేతర భూమి. **ఆస్తి 2:** తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రేణిగుంట సబ్-రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో తిరుచానూరు గ్రూపు, నెం.11, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలో తిరుచానూరు గ్రామ అకౌంట్స్, నెం.36, వి.వి నగర్ రెసిడెన్షియల్ ఏరియా సమీపాన, 10వ వార్డులోని తిరుచానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా, సర్వే నెం.309/2లోని 332.50 చ.గజాలు లేదా ఎక.0.06.87 సెంట్లు విస్తీర్ణపు భూమి యావత్తు, **పరిహద్దులు: తూర్పు:** రోడ్, **పడమర:** అరుగోళం లక్ష్మీ ప్రసన్న భూమి, **ఉత్తరం:** టంకశాల ఉదయ్ కుమార్ భూమి, **దక్షిణం:** బుట్లూరు మహబూబ్ బాషా భూమి.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **https://www.axisbank.com/auction-retail** నందు ఇవ్వబడిన లింక్‌ను మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com**ను చూడండి.
వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును. ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు **శ్రీ బొర్రా సుధీర్ కుమార్ 8885191821 & శ్రీ కార్తిక్ ఆర్ 9080589635 వారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం. నుండి సా. 4.00 గం. మధ్య** సంప్రదించవచ్చును.
ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను.

తేది: 09-01-2026 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కర్నూలు & తిరుపతి | యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

EENADU eClassifieds

REAL ESTATE | **JOBS** | **MARKETING/ SALES**

PLOT FOR SALE
GENERAL

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

తిరుపతి టౌన్‌లో 80 అడుగుల రేణిగుంట మెయిన్ రోడ్డుకు 40 అంకణాలు గల మంచి కమర్షియల్ (కార్నర్) స్థలం అమ్మబడును. బ్రోకర్లు వద్దు నేరుగా ఓనర్‌నే సంప్రదించండి: 9000899811.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Tele Callers Female Qua: Any Degree & Basic system knowledge. N Sreenatha Reddy Recovery Agency, Bairagapattida, TPT ✆ 9032801545

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 97039 71968

WANTED STAFF @ Tirupati EV Auto Showroom: Sales Staff Salary 12K + inc, Receptionist 12K/M, Mechanic 10K + inc Send Profiles to WhatsApp 89194 31296, Email:gev.tpt@gmail.com

Urgently Required Service Advisors ★ Floor Incharge ★ Technicians ★ Contact: 77022 13222, 99085 42222.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానెల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Chittoor
Flat No : 10-196, 2nd Floor, Krishna Complex, UCO Bank Up Stairs, Chittoor, Andhra Pradesh - 517001
Gurunadha 9000688690
Location: Tirupathi
#19-12-10, 2nd Floor, Near Bairagipatteda Arch, Bairagipatteda, Tirupathi - 517501.
Chiranjeevi 9789816476
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

TOURS AND TRAVELS

టూర్స్ & ట్రావెల్స్ 10 రోజుల యాత్ర: అహమ్మదాబాద్, రన్‌ఆఫ్‌కచ్, గిర్ అడవులు, డియు, సోమనాథ్ మరియు ద్వారక 10 రోజుల యాత్ర. జైపూర్, ఉదయ్ పూర్, మౌంట్‌అబూ, జైసల్మేర్, బికనేర్, పుష్కర్. 10 రోజుల యాత్ర: గ్వాలియర్, కజురహో, మార్బల్ రాక్స్, భోపాల్, మహేశ్వర్, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ మరియు ఇండోర్. 7 రోజుల యాత్ర: కోల్‌కత్త, పూరి, కోణార్క్, భువనేశ్వర్ మరియు శక్తిపీఠాలు. 7 రోజుల యాత్ర: కాశీ, గయ, అయోధ్య & ప్రయాగ్‌రాజ్ భోజనము మరియు వసతితో కలుపుకొని ప్రయాణం తేదీలు: మార్చి మరియు ఏప్రిల్ నెలలో మరిన్ని వివరాలకు ✆: 080-26508925/ 9980993631 శ్రీ చైతన్య ట్రావెల్స్, బెంగళూరు.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

మహిళా వర్సిటీలో సంబరాలు

భోగిమంటల వద్ద విద్యార్థినుల సందడి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో గురువారం ఉదయం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఉల్లాసంగా జరిగాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను విద్యార్థినులకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ సంబరాలు నిర్వహించామని వీసీ ఆచార్య ఉమ తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉష, మాజీ రిజిస్ట్రార్ రజిని, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో ప్రతిభ

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జాతీయ యువజన దినోత్సవం-2026 పురస్కరించుకొని నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు రాణించారు. పి.శశాంక్ మొదటి స్థానంలో నిలిచి రూ.5వేల నగదు బహుమతి పొందారు. డి.నిశాంత్ చక్రవర్తి రెండో బహుమతితో రూ.4 వేల నగదు పొందారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ సి.ప్రకాష్‌బాబు అభినందించారు. అధ్యాపకులు వై.మహేశ్వరయ్య, డా.సి.ఎల్.చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు

విద్యార్థులతో ఉపాధ్యాయులు

జంప్‌రోప్ పోటీల్లో ప్రతిభ

తిరుపతి (మంగళం) : తాంబరంలోని స్పోర్ట్స్ వర్సిటీలో నిర్వహించిన 27వ జాతీయస్థాయి జంప్ రోప్ సీనియర్స్, జూనియర్స్ ఛాంపియన్‌షిప్‌లో మంగళం (ట్రెండ్స్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఎల్ఆర్ఎస్ విభాగంలో కోకిల, జాహ్నవి, జోయల్, తస్విజ, రమ్యశ్రీ రజతాలు సాధించారు. జాహ్నవి కాంస్యం సాధించారు. వీరిని హెచ్ఎం కేశవులు నాయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అభినందించారు.

నగరపాలిక దుకాణాలకు వేలం

తిరుపతి(నగరపాలిక) : వాణిజ్య సముదాయాల్లో ఖాళీ దుకాణాలకు గురువారం వేలం పాటలు జరిగాయి. కమిషనర్ ఎన్.మౌర్య పర్యవేక్షణలో స్విమ్స్ ఎదుట, గాంధీరోడ్డు, లీలామహల్ సమీపంలోని వాటికి నిర్వహించారు. వినాయక సాగర్ ఈత కొలను నెలకు రూ.లక్ష అద్దె ప్రాతిపదికన కేటాయించారు.

కేజీబీవీ పాఠశాలకు సోలార్ ప్యానెళ్లు

యర్రావారిపాలెం : స్థానిక కేజీబీవీ పాఠశాలకు రూ.4 లక్షలతో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈవో బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా పేరెంట్ సమావేశంలో విద్యార్థినులు స్నానాలకు వేడినీరు ఏర్పాటు చేయాలని ఎంఈవో బాలసుబ్రహ్మణ్యం, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కు విన్నవించారు.

రామా.. కనుమా

రామాలయం వీధిలో మూత లేని కుళాయి

ప్లాస్టిక్ కవర్

కుళాయికి బిగించిన బాటిల్

వాల్వు వద్ద నీటి లీకేజీ

నగరంలో నీటి లీకేజీలు ఆగడం లేదు. ఉప్పరపల్లి వద్ద నీటిపైపుల లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతోంది. మహిళా వర్సిటీ నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. ట్యాపులు లేక ప్లాస్టిక్ బాటిళ్లు.. కవర్లు కట్టిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. వ్యాధులు ప్రబలకముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, తిరుపతి

బాధ్యతల స్వీకరణ

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా బయోటెక్నాలజీ విభాగం ఆచార్యులు ఆర్.ఉష వీసీ ఆచార్య వి.ఉమ సమక్షంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో వంద లోపు ర్యాంకు రావడానికి కృషి చేస్తానన్నారు. సిబ్బంది సహకారంతో వర్సిటీ అభివృద్ధికి తోడ్పడుతానని చెప్పారు. వీసీ ఆచార్య ఉమ, మాజీ రిజిస్ట్రార్ రజిని, బోధన, బోధనేతర సిబ్బంది నూతన రిజిస్ట్రార్‌కు అభినందనలు తెలిపారు. ఆచార్య ఉష 64 రీసెర్చ్ పబ్లికేషన్లు, 11 బుక్ చాప్టర్లు, 9 పరిశోధనా ప్రాజెక్టులను పూర్తి చేశారు. 5 అంతర్జాతీయ, 10 జాతీయ సదస్సులను నిర్వహించారు. టాలెంటెడ్ సైంటిస్ట్ అవార్డు, రాజీవ్‌గాంధీ గోల్డ్‌మెడల్, బ్రైట్ ఐడియా ఇన్నోవేటర్, బెస్ట్ రీసెర్చ్ అడ్వైజర్, ఎమినెంట్ సైంటిస్ట్ అవార్డు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతోపాటు పలు అవార్డులను అందుకున్నారు.

రిజిస్ట్రార్ బాధ్యతలు స్వీకరిస్తున్న ఉష

అధ్యాపకుల సమస్యలు పరిష్కరించండి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆచార్యుల ఖాళీలు భర్తీ చేయాలని, అధ్యాపకుల పదోన్నతులకు సంబంధించిన కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ చేపట్టాలని అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య వై.రామిరెడ్డి డిమాండ్ చేశారు. విభాగం నూతన క్యాలెండర్‌ను ఉపకులపతి ఆచార్య నరసింగరావు ఆవిష్కరించారు. ఆచార్యులు ఎం.రాజశేఖర్, బాలసుబ్రహ్మణ్యం, జయచంద్రారెడ్డి, జి.వి. రమేష్‌బాబు, వెంకటసుబ్బయ్య, వివేక్ పాల్గొన్నారు.

నేడు తిరుపతిలో 'జనతా వారధి'

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర కమిటీ చేపట్టిన జనతా వారధి కార్యక్రమంలో భాగంగా రాయలసీమ జిల్లాల సమస్యల పరిష్కారం కోసం తిరుపతిలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వినతులు స్వీకరించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యఅతిథిగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి పాల్గొంటారన్నారు.

తుడా కార్యాలయం ఎదుట ఆందోళన

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తుడా కార్యాలయం ఎదుట గురువారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉద్యోగుల పదవీవిరమణ వయసుపై ఇన్‌ఛార్జి వీసీ ఎన్.మౌర్యను వివరణ కోరగా ఆమె దురుసుగా ప్రవర్తించారని పాత్రికేయులు ఆరోపించారు.

సర్వదర్శన దారిలో..!

వైకుంఠ ద్వార దర్శనాలు ముగిసేవేస్తున్న నేపథ్యంలో ఈనెల 9వ తేదీకి సంబంధించి ఎస్ఎస్‌డీ టోకెన్లను గురువారం జారీచేశారు. ఉత్తర భారత దేశం నుంచి వచ్చిన దూరప్రాంత భక్తులు టికెట్లు తీసుకున్న అనంతరం.. బాలాజీ లింక్ బస్టాండ్ పార్కింగ్ ప్రదేశంలో ఆరుబయట వంట చేసుకుని.. అక్కడే భోజనం చేస్తూ కనిపించారు. ఎక్కువ మంది వాహనాల్లోనే నిరీక్షిస్తూ ఇక్కడే వంటా వార్పు చేసుకుని కొండకు వెళ్తున్నారు. మరోవైపు అలిపిరి టోల్‌గేట్ వద్ద సాయంత్రం శ్రీవారి దర్శనార్థం వెళ్లే వాహనాలు లేక కర్ఫ్యూ వాతావరణం తలపించింది.. వైకుంఠ ద్వార దర్శనం చివరిరోజు కావడంతో ఈ పరిస్థితి ఎదురైంది. - ఈనాడు, తిరుపతి

సంక్రాంతికి నారావారిపల్లె సిద్ధం

సంక్రాంతికి నారావారిపల్లె సిద్ధమవుతోంది. ఏటా ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు నారా, నందమూరి కుటుంబ సభ్యులు రావడం ఆనవాయితీ. ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనలతో స్థానిక నాయకులు, అధికారులు గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ముగ్గులు, ఆటల పోటీలకు వేదిక సిద్ధం చేశారు. ఇంటి లోపల, బయట రంగులద్దుతున్నారు. స్వర్ణనారావారిపల్లెలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడానికి సిద్ధం చేశారు. - న్యూస్‌టుడే, చంద్రగిరి గ్రామీణ

గుంతలు పడి.. చువ్వలు తేలి

తిరుపతి- రేణిగుంట మార్గంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై గుంతలు ఏర్పడి.. ప్రమాదకరంగా ఇనుప చువ్వలు బయటికి కన్పిస్తున్నాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనచోదకులు రాకపోకలు సాగిస్తుంటారు. గుంతల కారణంగా ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, తిరుపతి

సంచార.. పుస్తక నిధి

స్థానిక తితిదే పరిపాలనా భవనం ఎదుట రహదారి పక్కన గురువారం ఏర్పాటు చేసిన సంచార పుస్తకాలయం ఇది. యువత.. విద్యార్థులు.. స్థానికులు పెద్దఎత్తున సందర్శించారు. నచ్చిన పుస్తకాలు కొనుగోలు చేస్తూ కనిపించారు.. ఏడాదికి ఒకసారి వచ్చి.. వారంరోజుల పాటు సంచార పుస్తకాలయం ఏర్పాటు చేస్తుంటారు. పదివేలకు పైగా పుస్తకాలు ఉన్నట్లు ఇన్‌ఛార్జి శంకర్ తెలిపారు. - ఈనాడు, తిరుపతి

పరందామయాదవ్‌ను సన్మానిస్తున్న తెదేపా నేతలు మునిశేఖర్, కె.సుధాకర్

పార్టీ బలోపేతానికి కృషి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పరందామ యాదవ్‌ను ఆ పార్టీ స్థానిక నాయకులు గురువారం సన్మానించారు. ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో సీనియర్ నాయకులు మునిశేఖర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కె.సుధాకర్, చంద్రశేఖర్, నరసింహారెడ్డి ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు.

సీఆర్పీల కాలమానిని ఆవిష్కరణ

పాకాల, న్యూస్‌టుడే: సీఆర్పీల కాలమానిని స్థానిక విద్యావనరుల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. సీఆర్పీలు శ్రీనివాసులు, ప్రకాష్‌రెడ్డి, మునికృష్ణ, జ్యోతి, శివకుమారి, కార్యాలయ సహాయకులు బిందు భార్గవి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

తిరుప్పావై పూజలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: కొత్తపేట ద్వారకానగర్‌లోని శ్రీమురళీకృష్ణ దేవస్థానంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవలతో స్వామివారిని మేల్కొలిపి నిత్యపూజలు నిర్వహించారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు పోటీలు ఆనందదాయకం

తిరుపతి (విద్య): చిత్రలేఖనం, సాంస్కృతిక పోటీలు ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపేందుకు దోహదపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక బైరాగిపట్టెడలోని ప్రత్యేక అవసరాల పిల్లల కేంద్రం కోసం ఉయ్ కార్ టుబిల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తహసిన్నీసా బేగం సహకారంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన 60 మంది విజేతలకు బహుమతులు అందజేశారు. సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీశంకర్, ఉపవిద్యాశాఖ అధికారి ఇందిరాదేవి, మండల విద్యాశాఖ అధికారి పద్మజ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న డీఈవో కేవీఎన్ కుమార్, గౌరీశంకర్, తహసిన్నీసా బేగం, భవానీ తదితరులు

జర్మన్ భాషపై పట్టుసాధిస్తే ఉత్తమ ఉద్యోగాలు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: జర్మన్ భాషపై పట్టుసాధిస్తే నర్సింగ్ విద్యార్థినులకు ఉత్తమ ఉద్యోగాలున్నాయని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఆచార్య ఉమ పేర్కొన్నారు. నర్సింగ్ విద్యార్థినులకు గురువారం జర్మన్ భాష, ఉన్నతవిద్య, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్టడీవింగ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు సుకన్య, నిరంజన్‌కుమార్ అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ ఉష, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గంగాభవాని పాల్గొన్నారు.

వక్తలకు జ్ఞాపికను అందజేస్తున్న వీసీ ఉమ, రిజిస్ట్రార్ ఉష

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

? రాయల్‌నగర్ నుంచి సీకాం కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారిలో మురుగునీటి కాలువలో చెత్త పేరుకుపోయింది. దోమల బెడద ఉంది. - సాగర్, రాయల్ నగర్

సమాధానం: పరిశీలించి వెంటనే కాలువలను శుభ్రం చేయిస్తాం. - డా. యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక

? వివేకానంద కూడలి నుంచి పాత ప్రసూతి ఆసుపత్రి వరకు ఉన్న రోడ్డు చాలా దెబ్బతింది. గుంతలు ఏర్పడ్డాయి. రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది.
- ప్రభాకర్, చెన్నారెడ్డి కాలనీ

సమాధానం: తక్షణమే చర్యలు చేపడతాం.
- శ్యాంసుందర్, ఎస్.ఈ, నగరపాలిక

'రాజకీయ ఉనికి కోసమే భూమన కుట్రలు'

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: గత వైకాపా హయాంలో తిరుమల కేంద్రంగా జరిగిన అవినీతి, అక్రమాల స్కాండల్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక్కొక్కటిగా విచారణ చేపట్టింది. ప్రజల దృష్టి మరల్చి, రాజకీయ ఉనికిని చాటుకోవడం కోసమే మాజీ తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తితిదేపై బురదజల్లే కుట్రలు చేస్తున్నారని తెదేపా తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

దగ్గుమాటి జన్మదిన వేడుకలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఛైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు జన్మదిన వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఎస్వీ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఏఆర్‌రెడ్డి డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ హరినాథ్‌రెడ్డి, డాక్టర్ ప్రతీత్, ఎల్ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు సహ చట్టమే ఆయుధం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: సమాచారహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకుని పారదర్శక పాలన సాధించవచ్చని, అవినీతిని అడ్డుకోవచ్చని శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.ఎం.రెడ్డిశేఖర్ అన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ వర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కళాశాలల్లోని విద్యార్థులు, ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాలనాధికారి ఎ.బాలసుబ్రమణ్యం, విద్యార్థి వ్యవహారాల అధికారి డా.హరిప్రసాద్, టి.వో.డా.రాఘవేంద్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: రామచంద్రాపురం నుంచి నడవలూరు, నెన్నూరుకు వెళ్లే ప్రధాన రహదారిలోని గుంతలను పూడ్చివేశారు. సమస్యపై 'ఈనాడు'లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి గుంతలు పూడ్చి తారుతో పనులు చేశారు.

స్పందనకు వందనం

కొమ్మల తొలగింపు

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఆర్ఎఫ్ రోడ్డులోని 33 కేవీ విద్యుత్తు తీగలపై ప్రమాదకరంగా ఉన్న కొమ్మలను తొలగించారు. 'పొంచిఉన్న పెను ప్రమాదం' శీర్షికన ఈనాడులో కథనం రాగా స్పందించిన అధికారులు కొమ్మలను తొలగించి శుభ్రం చేశారు.

నిషేధిత వస్తువులపై అవగాహన

కార్మికులకు అవగాహన కల్పిస్తున్న తితిదే, పోలీసు సిబ్బంది

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో వివిధ ప్రాంతాల్లో ప్రైవేటుగా పనిచేసే కార్మికులకు నిషేధిత వస్తువులపై పోలీసులు, తితిదే విజిలెన్స్ శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. తిరుమలలో మద్యం, మాంసం నిషేధమని, పొగాకు, గంజాయి వంటి మత్తుపదార్థాలు సేవించరాదని హెచ్చరించారు. అటువంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్న వీసీ నరసింగరావు తదితరులు

ఎస్వీయూలో ముందస్తు సంక్రాంతి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో గురువారం జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఉపకులపతి ఆచార్య నరసింగరావు పాల్గొన్నారు. ఎడ్యుకేషన్ విభాగం (ఐఏఎస్‌సీ) ప్రిన్సిపల్ ఆచార్య జానకిరామయ్య ఆధ్వర్యంలో ఎంఈడీ, బీఈడీ చదువుతున్న విద్యార్థులు వేడుకలు నిర్వహించారు. వర్సిటీ ఉద్యోగినులకు బోధనేతర సిబ్బంది సంఘం నిర్వహణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సీడీసీ డీన్ చెంద్రారాయుడు, జాయింట్ రిజిస్ట్రార్ బి.చంద్రయ్యతో కలిసి వీసీ బహుమతులను అందజేశారు.

శ్రీవారి బొమ్మల తయారీకి అభినందనలు

తిరుపతి (గ్రామీణం): గుంటూరులో నిర్వహించిన సరస్ ఆల్ ఇండియా డ్వాక్రా బజార్‌లో ఓటేరు గ్రామానికి చెందిన పుష్ప ఏర్పాటుచేసిన శ్రీవారి కొయ్య బొమ్మల స్టాల్‌ను సీఎం చంద్రబాబునాయుడు అభినందించారు. గురువారం డ్వాక్రా బజార్‌ను పరిశీలించిన సీఎం బొమ్మలు ఎక్కడ తయారుచేస్తున్నారని ఆరాతీశారు. ఓటేరులో స్వయంగా తయారు చేస్తున్నామని ఆమె చెప్పారు. ఎర్రచందనంతో బొమ్మలు తయారుచేస్తే ఎలా ఉంటుందని వారిని అడిగారు. రూ.లక్షల్లో పలుకుతాయని, అనుమతి ఇవ్వాలని ఆమె కోరారు. స్పందించిన సీఎం ఆలోచిస్తామన్నారు.

సీఎం చంద్రబాబుకు శ్రీవారి ప్రతిమను అందిస్తున్న పుష్ప

గుంతలు పూడ్చండి మహాప్రభో..!

స్థానిక ఆర్ఎస్ గార్డెన్స్‌లోని ప్రధాన రహదారిలో రెండునెలలుగా మోకాళ్ల లోతు గుంతతో స్థానికులు, వాహనదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. సచివాలయ సిబ్బందికి తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ ఆవేదన చెందుతున్నారు. రోడ్డుకు ఆనుకొని స్కానింగ్ కేంద్రం ఉండటం, వాహనాలు సమీపంలోనే ఆపుతుండటంతో ప్రమాదం పొంచి ఉందని, రాత్రివేళలో కింద పడుతున్నారని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వేడుకుంటున్నారు.
- న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)

త్రీఫేజ్ విద్యుత్తు ఫీడర్ల ప్రారంభం

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కేసీపేట 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో భాగ్యనగరం, చిగురువాడ త్రీఫేజ్ విద్యుత్తు ఫీడర్లను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అయూబ్‌ఖాన్ ప్రారంభించారు. గ్రామాల్లోని రైతులకు, పరిశ్రమల నిర్వాహకులకు అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ చంద్రశేఖర్, డీఈ గంగాధర్‌రెడ్డి, ఏడీఈ జయప్రకాష్, ఏఈ శ్రీనివాసులునాయుడు, కన్‌స్ట్రక్షన్ డీఈ బాలాజీ, ఏడీఈ సతీష్, ఏఈ రవికుమార్ లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, జేఎల్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు

కేసీపేట విద్యుత్తు ఉపకేంద్రం వద్ద త్రీఫేజ్ ఫీడర్లు ప్రారంభించిన ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు

మద్యం తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు తిరుపతి పడమర పీఎస్ సీఐ మురళీమోహన్ పేర్కొన్నారు. కడప జిల్లా ఓబులవారిపల్లెకు చెందిన చంద్రయ్య (63), తిరుపతి బాలయ్య (66), విజయవాడకు చెందిన రమణ (46) ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకొచ్చి తిరుపతిలో విక్రయిస్తుంటారు. సమాచారంతో గురువారం స్థానిక మంచినీళ్ల గుంట వద్ద వారిని అరెస్టు చేశారు. వారి నుంచి 16 బీర్లు, 112 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రుయా అంబులెన్స్ డ్రైవర్ ఆత్మహత్య

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: మధుమేహం, అధిక రక్తపోటు వల్ల అంబులెన్స్ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. తిరుపతి పడమర సీఐ మురళీమోహన్ వివరాల మేరకు.. 'స్థానిక గిరిపురానికి చెందిన దుర్గేశ్వర్ (42) రుయా ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి 7.30 గంటలకు విధుల నిమిత్తం ఇంటి నుంచి వెళ్లారు. డ్రైవర్ల విశ్రాంతి గదిలో రాత్రి వేళ గదికి తలుపు లాక్ వేసి ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. బయట ఉన్న సహచరులు తలుపులు తట్టినా తీయకపోవడంతో బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు. దుర్గేశ్వర్‌ను కిందకు దించి అత్యవసర విభాగానికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కొండను ఢీకొన్న లారీ.. తప్పిన ప్రమాదం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: భాకరాపేట కనుమ రహదారిలో గురువారం ఉదయం లారీ అదుపుతప్పి కొండను ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. బళ్లారి నుంచి చెన్నైకి బియ్యం లోడుతో వెళ్తున్న లారీ కనుమదారిలోని 'ఎస్' మలుపు వద్దకు రాగానే అదుపు తప్పి కొండను ఢీకొంది. డ్రైవర్, క్లీనర్లు స్వల్పగాయాలతో బయటపడ్డారు. పోలీసులు క్షతగాత్రులను రుయాకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమాలు ప్రశ్నించిన యువకుడికి వేధింపులు

భాకరాపేట, న్యూస్‌టుడే : అక్రమాలు ప్రశ్నిస్తూ పీజీఆర్ఎస్‌లో అర్జీ పెట్టిన యువకునిపై తెదేపా నాయకుడు వేధిస్తున్న ఘటన భాకరాపేటలో చోటుచేసుకుంది. గత ప్రభుత్వంలో భూములు ఆక్రమించుకోవడం, మోడల్‌కాలనీలో దొంగపట్టాలు సృష్టించి అనర్హులకు విక్రయించడం, గ్రామానికి చెందిన ఆటస్థలాన్ని ఆక్రమించడం వంటివి చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం వాటిని తొలగించకపోగా స్థానిక నాయకులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారు. ఇందులో భాగంగానే చిట్టేచర్లకు చెందిన నాయకుడు భాకరాపేటలోని మోడల్ కాలనీ పక్కన ఇంటిపట్టాను రూ.16 లక్షలకు విక్రయించడంతో భాకరాపేటకు చెందిన జంగాల యశ్వంత్ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో మంగళవారం రాత్రి చెట్టేచర్ల నాయకుడు తన అనుచరులతో యశ్వంత్ ఇంటికి వచ్చి దౌర్జన్యం చేసి అతని చరవాణిని తీసుకెళ్లిపోయాడు. ఇదంతా అక్కడ ఉన్న సీసీటీవీలో నమోదైంది. అనంతరం యశ్వంత్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వేధింపులు కొనసాగడం, తప్పుడు కేసులు పెట్టే యత్నం చేయడంతో విషయం చంద్రగిరి డీఎస్పీ వరకు వెళ్లి ఆయన మందలించినట్లు సమాచారం.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

బ్రహ్మోత్సవాల రూట్‌మ్యాప్ పరిశీలన

రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్, పోలీసులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి రూట్‌మ్యాప్‌ను పట్టణ పోలీసులు పరిశీలించారు. పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్ నేతృత్వంలో గురువారం పోలీసులు ముక్కంటి ఆలయం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి పరిశీలనలు చేపట్టారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చలు జరిపారు.

మంత్రి దృష్టికి రైల్వేకోడూరు సమస్యలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మంత్రి నారాయణను కలిసి రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేల రమేష్‌బాబు తెలిపారు. అమరావతిలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో గురువారం మంత్రి, ఏపీజీబీసీ ఛైర్మన్ సుగుణమ్మను కలిసినట్లు చెప్పారు. పారిశుద్ధ్యం మెరుగుపరచి, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడంతో పాటు, పార్కులు, గ్రామీణ ప్రాంతాలలో శ్మశానాలకు స్థలాలు ఏర్పాటు చేయించాలని కోరినట్లు చెప్పారు.

మంత్రి నారాయణ, ఏపీజీబీసీ ఛైర్మన్ సుగుణమ్మను కలిసిన రమేష్‌బాబు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని ముక్కావారిపల్లె తెదేపా కార్యాలయంలో గురువారం బొమ్మవరం, ఓబులవారిపల్లె, చిన్నఓరంపాడు, ముక్కావారిపల్లె గ్రామాలకు చెందిన పలువురి లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి పంపిణీ చేశారు. రూ. 4.60 లక్షల విలువైన చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న బొజ్జల బృందమ్మ

పేద కుటుంబాలకు అండగా ఉంటాం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం తరుపున అండగా నిలుస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ తెలిపారు. మండలంలోని అనారోగ్య బాధితులకు గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ముసలిపేడు, కందాడ, సదాశివపురం, రాజులకండ్రిగ, గుండ్లకండ్రిగ, చెల్లూరు, ఇసుకతాగేలి, పంగూరులో పర్యటించి 16మందికి రూ. 7,72,805 విలువైన చెక్కులు అందించారు. తెదేపా మండలాధ్యక్షుడు నాగరాజునాయుడు, ధనంజయులునాయుడు, మహేష్‌రెడ్డి, గుణయాదవ్ పాల్గొన్నారు.

పగలు రెక్కీ... రాత్రి చోరీ

- పేట్రేగిపోతున్న దొంగలు
- అదనపు భారంతో రైతుల విలవిల

దుండగులు ధ్వంసం చేసి పడేసిన విద్యుత్తు స్టార్టర్లు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో విద్యుత్తు పరికరాల చోరీలు పెచ్చుమీరుతున్నాయి. పొలాల్లోని మోటార్లు, నియంత్రికలు, స్టార్టర్లు, తీగలే లక్ష్యంగా చేసుకుని దుండగులు పేట్రేగిపోతున్నారు. దీంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఏర్పేడు, తొట్టంబేడు, రేణిగుంట మండలాల్లో అత్యధికంగా విద్యుత్తు పరికరాల చోరీలు జరుగుతున్నాయి. ఇటీవల తొట్టంబేడు మండలంలోని గుర్రప్పనాయుడుకండ్రిగ, చిన్నకన్నలి, పెద్దసింగమాల గ్రామాల్లోని 58 విద్యుత్తు స్టార్టర్లు ధ్వంసం చేశారు. అందులోని విలువైన రాగి తీగ, ఆయిల్ అపహరిస్తుండటంతో రైతులు విలవిలలాడుతున్నారు.

తెలిసినవారి పనేనా..?

గ్రామీణ ప్రాంతాల్లోకి దొంగలు సాధారణ వ్యక్తుల్లా వచ్చి ముందుగా పరిసరాలపై అవగాహన పెంచుకుంటున్నారు. రాత్రి దొంగతనం ఎలా చేయాలో రెక్కీ నిర్వహిస్తున్నారు. పరికరాలను ఎత్తుకెళ్లి ధ్వంసం చేసి వాటిలోని విలువైన సామగ్రి పని కానిస్తున్నారు. అయితే పదే పదే చోరీలు జరుగుతుండటంతో ఈ ప్రాంతంపై పట్టున్న, లేదా ఇక్కడి వారి పనే అయి ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

పోలీసుల నిఘా లేకే..!

గతేడాది ఆగస్టులో తొట్టంబేడు మండలంలోని చిన్నకన్నలి, పెద్దసింగమాల, చేమూరు, చియ్యవరం గ్రామాల్లోని విద్యుత్తు నియంత్రికలు, స్టార్టర్లు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి రాగితీగలు చోరీ చేశారు. ఇంతవరకు ఆ కేసుపై పోలీసులు పురోగతి సాధించలేదు. ఈ ఏడాది మొదటి వారంలోనే అవే గ్రామాల్లో దొంగలు రెచ్చిపోయారు. చోరీల నియంత్రణ దిశగా చర్యలు ఉండటం లేదు. దొంగల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని చెబుతూ పోలీసులు చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

కేసు నమోదుకు అవస్థలే..!

అన్నదాతలను కేసు నమోదైతేనే కొత్త నియంత్రిక ఇస్తామని విద్యుత్తుశాఖ అధికారులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. రైతులకు పలుమార్లు తిప్పుకున్న తర్వాత నమోదు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ లోపు పంట నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు అదనపు భారం పడుతుందని పెదవి విరుస్తున్నారు.

దొంగలను పట్టుకుంటాం..

రైతులు అప్రమత్తంగా ఉండాలి. కొత్త వ్యక్తుల పై సాంకేతిక సాయంతో నిఘా ఉంచాం. పాత నేరస్థులపై నిఘా ఉంచాం. కేసుల నమోదులో ఎటువంటి అలసత్వం లేదు. దొంగలను పట్టుకుంటాం.
- తిమ్మయ్య, సీఐ, బీఎన్ కండ్రిగ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

రేణిగుంట, న్యూస్‌టుడే: సమస్య: పంచాయతీలోని పాంచాలినగర్ ప్రధాన వీధి మురుగు కాల్వలో చెత్త పేరుకుపోయింది. దీంతో దుర్వాసన వస్తోంది. **- బాబు, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేయిస్తాం. **- రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

వీధుల్లో ఫాగింగ్ ప్రారంభం

నాగలాపురం, న్యూస్‌టుడే: పంచాయతీ పరిధిలో మూడేళ్ల తర్వాత గురువారం దోమల నియంత్రణకు ఫాగింగ్ చేశారు. యంత్రాల నిరుపయోగం, దోమల తీవ్రతపై ఈ నెల 8వ తేదీన "పొగపెట్టలేను. . కుట్టకే దోమ" శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సర్పంచి చిన్నదురైసుధ, ఈవో రాధిక స్పందించారు. పంచాయతీ కార్యాలయంలో మరుగున పడ్డ ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు చేయించి సిబ్బందితో ఫాగింగ్ చేయించారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

దస్త్రాలను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఓబులవారిపల్లె, పుల్లంపేట, న్యూస్‌టుడే: పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి ఓబులవారిపల్లె, పుల్లంపేట పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. పరిసరాలు పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. చిట్వేలి పోలీసుస్టేషన్ పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. సీఐ శ్రీనివాసులు, ఎస్సైలు మహేష్‌నాయుడు, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

దక్షిణామూర్తికి విశేష అలంకరణలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి సన్నిధి వద్ద గురువారం సంకల్ప పూజలు నిర్వహించారు. అనంతరం గోక్షీరం, పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. ప్రత్యేక అలంకరణలు పూర్తయ్యాక ధూప, దీప, నివేదనలు సమర్పించారు. **గుడిమల్లంలో.. ఏర్పేడు:** మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వెలిసిన శ్రీ గురుదక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో క్షీరం, నారికేళం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేపట్టారు.

సొరకాయలస్వామి ఆలయంలో పూజలు

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీసొరకాయలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.. భక్తులు స్వామి వారికి సొరకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా శ్రీ త్యాగరాజ స్వామి జయంతి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయంలో గురువారం ఆయన జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు రవిశంకర్, సుబ్బరాయుడు, పుష్పలత, గురవయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాహనదారులకు నిబంధనలు తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ దామోదరనాయుడు, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

ఏర్పేడు, న్యూస్‌టుడే: వాహన చోదకులు విధిగా నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నియంత్రణ సాధ్యమని శ్రీకాళహస్తి ఎంవీఐ దామోదరనాయుడు తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఏర్పేడు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డితో కలిసి గురువారం మేర్లపాక టోల్ ప్లాజా వద్ద అవగాహన కల్పించారు. ఆరువరుసల రహదారి అందుబాటులోకి రావడంతో ప్రమాదాలు తగ్గాయని వివరించారు. గతేడాది జరిగిన 25 ప్రమాదాల్లో 25 మంది మృతి, 36మంది క్షతగాత్రులయ్యారని పేర్కొన్నారు.

కాల్వ నిండా వ్యర్థాలే..!

ఓ వైపు పారిశుద్ధ్య కార్మికులు రోజూ వ్యర్థాలు తొలగిస్తున్నా మళ్లీ అదే రీతిలో చేరిపోతున్నాయి. పట్టణంలోని దిగువ సన్నిధివీధిలో లాడ్జీలు, దుకాణదారులు వ్యర్థాలన్నీ కాల్వల్లో పడేస్తున్నారు. దీంతో మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులతో పాటు దుర్గంధంతో అక్కడి వారు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని నియంత్రించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

చెత్త సరే.. సంపద ఏదీ..?

మండలంలోని గుంటకిందపల్లిలో చెత్తతో సంపద తయారీ కేంద్రం నిర్వహణ లేక అధ్వానంగా మారింది. చెత్తనిల్వచేసి ఎరువుగా మార్చే తొట్టెలు పగుళ్లు ఏర్పడి పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. దీంతో పంచాయతీల్లో విధిగా పారిశుద్ధ్యం పనులు చేపట్టి చెత్తతో ఎరువుగా తయారుచేసి విక్రయించడంతో వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి కేటాయించాలనే ప్రభుత్వం లక్ష్యం ఇక్కడ పక్కదారి పడుతోంది.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తిగ్రామీణం (ఏర్పేడు)

కప్పేసిన మంచు దుప్పటి

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండలంలో బుధవారం పొగ మంచు కురవడంతో ప్రజలు, వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎదురుగా వచ్చే వాహనం కనిపించక పోవడంతో హెడ్ లైట్ల వెలుగుల్లో ప్రయాణించారు. ఉదయం 8గంటల వరకు మంచు ప్రభావం తగ్గలేదు.

సంక్రాంతి.. అరటికి ధరల కాంతి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సమీపిస్తుండడంతో అరటికి ధరలు గిట్టుబాటవుతున్నాయి. నెల రోజుల క్రితం వరకు జీ9 రకం టన్ను రూ.5 నుంచి రూ. 6వేలు మాత్రమే పలికింది. ప్రస్తుతం టన్ను రూ.20వేలు పలుకుతోంది. రెండో చెట్టు ఫలాలు టన్ను రూ.14 నుంచి రూ.16 వేలు పలుకుతుంది. సుగంధాలు, అమృతపాణి రకాలు రూ.16 నుంచి రూ.18 వేలు పలుకుతున్నాయి. రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి తిరుపతి, చెన్నై, నెల్లూరు, బెంగళూరు మార్కెట్లకు తరలిస్తున్నారు.

కల్వర్టుపై గుంత.. ప్రయాణానికి చింత

మండల పరిధి సంతవేలూరులో ఎస్సీకాలనీకి వెళ్లే మార్గంలో కల్వర్టుపైన రెండు గుంతలు ఏర్పడ్డాయి. భారీగా ఉండటంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. గురువారం కాలనీలో ప్రాణాపాయ స్థితిలోని మహిళను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు వచ్చిన అంబులెన్సు ఆ గుంతలను దాటేందుకు అవస్థలు పడాల్సి వచ్చింది. పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఇకనైనా అధికారులు స్పందించాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, వరదయ్యపాళెం

తాళం వేసిన ఇంట్లో చోరీ

శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: తాళంవేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండలంలోని సూరావారిపల్లిలో జరిగింది. శ్రీకాళహస్తి గ్రామీణ ఎస్సై వెంకటేష్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన శివరామ కృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళంవేసి మంగళవారం చెన్నైకు వెళ్లారు. అయితే గురువారం ఉదయం ఇంటికి రాగానే తలుపులు తెరిచి ఉండటంతో లోపలికి వెళ్లి పరిశీలించగా మూడు బీరువాలను తెరిచి పది సవర్ల బంగారం, రెండు కిలోల వెండి, రూ.లక్ష నగదు అపహరించుకుని వెళ్లినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో గ్రామానికి వెళ్లి పరిశీలించి చోరీ జరిగిన ప్రాంతంలో వేలిముద్రలు సేకరించామని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

ఆలయంలో.. నాగలాపురం: మండల కేంద్రంలోని నాగలింగేశ్వరాలయంలో చోరీ జరిగినట్లు ఆలయ పూజారి గజేంద్ర గురువారం తెలిపారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని రావిచెట్టు కింద కొలువైన ఆలయంలో గిల్టు ఆభరణాలు, ధ్వనిపరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఆయన వాపోయారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

రేణిగుంట, న్యూస్‌టుడే: గాజులమండ్యం పోలీసుస్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించారు. గురువారం తమ పరిధిలోని పిల్లపాళెం సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తీసుకెళ్తున్న ఐదు ట్రాక్టర్లు, 1 జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. వాటిని స్టేషన్‌కు తరలించి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

గొలుసు దుకాణాలపై దాడులు

సత్యవేడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఐదు గొలుసు దుకాణాలపై దాడి చేసి 100 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సైలు సాయినాథ్ చౌదరి, లావణ్య తెలిపారు. గురువారం జరిపిన దాడుల్లో ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

దాడికి పాల్పడిన నిందితుడిపై కేసు

తొట్టంబేడు: మద్యం సీసాతో వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నిందితుడిపై గురువారం కేసు నమోదు చేశామని రెండో పట్టణ పోలీసులు తెలిపారు. తొట్టంబేడు బీడీ కాలనీలో నివాసముంటున్న శేఖర్ క్రషర్‌లో మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. బుధవారం రాత్రి శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టణానికి చెందిన ఇస్మాయిల్ అలియాస్ గంజా అనే వ్యక్తి బీరు సీసాతో శేఖర్ గొంతుపై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

అప్పు ఇచ్చిన పాపానికి కేసులా..!

రేణిగుంట, న్యూస్‌టుడే: అప్పు ఇచ్చిన పాపానికి తనపైనే కేసు పెట్టడం దారుణమని బాధితురాలు నిర్మల వాపోయారు. గురువారం రేణిగుంటలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తారకరామానగర్‌కు చెందిన దీపకు మూడేళ్ల క్రితం రూ.10 లక్షలు నగదును అప్పుగా ఇచ్చానని, ఇప్పటి వరకు ఆమె తిరిగి ఇవ్వలేదన్నారు. అడిగితే నగదు ఇవ్వకపోగా ఓ పార్టీ నాయకులతో కలిసి అక్రమ కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. ఈ అంశంపై సీపీఎం నాయకుడు హరినాథ్ విలేకర్లతో మాట్లాడుతూ దీపపై అధిక వడ్డీ వసూలు ముఠా దాడి చేసి హత్యాయత్నం చేసిందని, పోలీసులు బాధితురాలిపైనే కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

అవకతవకలు సహించను

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: అవకతవకలకు పాల్పడితే సహించబోమని ముక్కంటి ఆలయ ఛైర్మన్ కొట్టేసాయిప్రసాద్ సూచించారు. ఆలయ ఆవరణలోని ఆర్జిత సేవా కౌంటర్లు, ప్రసాదాల తయారీ కేంద్రం, స్టోర్స్ విభాగాలను గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అన్నదాన కేంద్రాన్ని పరిశీలించారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పనిచేయాలన్నారు.

ఆలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్

మనోభావాలతో ఆటలు వద్దు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: హిందువుల మనోభావాలతో ఆటలాడుకోవడం వైకాపా లక్ష్యంగా చేసుకుందని తెదేపా నేతలు దుయ్యబట్టారు. తెదేపా బీసీ విభాగం ఆధ్వర్యంలో గురువారం పార్టీ నేతలు కలియుగ వేంకటనాథుని చిత్రపటాలను చేతపట్టుకుని నిరసన తెలిపారు. తిరుమల లక్ష్యంగా భూమన కరుణాకర్‌రెడ్డి, వారి బృందం పగబట్టి పసలేని ఆరోపణలు చేస్తోందన్నారు. ఇకనైనా భగవంతుడితో ఆటలాడుకోవడం మానుకోవాలని కోరారు. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రవి, బీసీ విభాగం నేతలు ఉమేష్, భాస్కర్, నారాయణ, కిషోర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలకు నిరసన తెలుపుతున్న తెదేపా నేతలు

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు, కేజీబీవీ విద్యాలయంలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. 400 మంది విద్యార్థులకు మెటీరియల్ ఉచితంగా అందించారు. ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీహరి, నరసింహరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నిత్యావసరాలు.. పుల్లంపేట: దాత ఆర్థిక సహకారంతో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి తెలిపారు. గురువారం పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీ ఈడిగపల్లెకు చెందిన దాత నవీన్‌కుమార్ ఐదు పేద కుటుంబాలకు అందించారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పెనగలూరు(పుల్లంపేట): పెనగలూరు ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వారాహి క్రికెట్ పోటీలను ఎస్సై రఘురాం, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భంగా పోటీలు జరుగుతాయని తెలిపారు.

న్యాయస్థాన సముదాయంలో తనిఖీలు.. శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కోర్టులకు బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులతో పాటు బాంబ్‌స్క్వాడ్ బృందాలు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా గురువారం న్యాయమూర్తుల సూచనలతో న్యాయవాదులను, కక్షిదారులను అందరినీ బయటకు పంపి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సత్యవేడు: స్థానిక జూనియర్ సివిల్ కోర్టు భవనాన్ని ఎస్సై సాయినాథ్ చౌదరి, పుత్తూరు బాంబ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేశారు. కోర్టు ఆవరణలో తహసీల్దార్, ట్రెజరరీ భవనాలను పరిశీలించారు.

చిరు ధాన్యాల సాగు లాభదాయకం.. రైల్వేకోడూరు: రైతులు సంప్రదాయ పంటలు వదిలి చిరు ధాన్యాల సాగు వైపు అడుగులు వేయాలని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ సూచించారు. ఐసీఏఆర్ - ఐఐఎంఆర్ సహకారంతో ఎస్సీ ఉప ప్రణాళికలో భాగంగా గురువారం కళాశాల సభా భవనంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిరు ధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు విత్తనాలు, బ్యాటరీ స్ప్రేయర్లు, ఎరువులు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు డాక్టర్ లలిత, డాక్టర్ వెంకట సతీష్, ఈరేష్‌కుమార్ పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం.. ఓబులవారిపల్లె, చిట్వేలి: ఎంపీపీ టంగుటూరి చంద్ర అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. 12 మంది ఎంపీటీలకు నలుగురు, 19 మంది సర్పంచులకు సగం మంది కూడా సమావేశానికి రాలేదు. అధికారులు సైతం గైర్హాజరు కావడంతో సభ్యులు ఆక్షేపించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత ఎక్కువగా ఉందని వైద్యురాలు వివరించారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యంరెడ్డి, ఉపతహసీల్దారు రామ్‌మోహన్ పాల్గొన్నారు.

బాలికల భద్రతపై అవగాహన

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని పల్లం జడ్పీఉన్నత పాఠశాలలో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ నియంత్రణ, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, అత్యవసర సేవలు, ఆన్‌లైన్‌లో సైబర్ నేరాలతో అప్రమత్తంగా వ్యవహరించడం, శక్తి యాప్ వినియోగం వంటివాటి గురించి వివరించారు. ఎస్‌ఐ రవిప్రకాష్, శ్రీనివాసులు, చెంచుమునిరెడ్డి, హిమబిందు పాల్గొన్నారు. ఓబులవారిపల్లె, చిట్వేలి: బాలికలపై లైంగిక వేధింపులకు గురి చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం చిట్వేలి మండలంలోని కేజీబీవీలో శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాప్ ప్రయోజనాలు వివరించారు. కేజీబీవీ ప్రిన్సిపల్ తులసి, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధే కూటమి లక్ష్యం

నారాయణవనం, న్యూస్‌టుడే: పల్లెలకు అభివృద్ధి ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం భీముని చెరువులో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. గత ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించడంతో అభివృద్ధి బాట పట్టాయన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కోనేటి సుమన్ కుమార్, ఎంపీడీఓ అరుణ పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఆదిమూలం

ఆటపాటలెక్కడ.. అవస్థలే

జె.వడ్డిపల్లెలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ఆటపాటలతో విద్య, పౌష్టికాహారం అందించాలనే భావనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీలను నిర్వహిస్తున్నాయి. అయితే నియోజకవర్గంలో చాలా చోట్ల కనీసం సొంత భవనాల్లేక అద్దె భవనాల్లో అవస్థల నడుమ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. చిన్నారులు అవస్థలు పడుతున్నారు.

✦ చిట్వేలి, రైల్వేకోడూరు ప్రాజెక్టుల పరిధిలోని 5 మండలాల్లో 99 పంచాయతీలున్నాయి. వీటిలో 343 అంగన్‌వాడీలు నడుస్తున్నాయి. వీటిల్లో 7 నెలల నుంచి మూడేళ్ల పిల్లలు 6,846 మంది, మూడేళ్ల నుంచి అయిదేళ్ల లోపు పిల్లలు 4358 మంది ఉన్నారు. 63 చోట్ల అద్దెభవనాల్లో, మరికొన్ని ప్రాథమిక పాఠశాలలు, పంచాయతీ

అంగన్‌వాడీలకు సొంత భవనాలు కరవు

కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్నారు. వాటిల్లో సరైన సౌకర్యాల్లేవు. కిటికీలు లేక చీకటి గదుల్లోనే ఉండాల్సిన దుస్థితి.

✦ వైకాపా ప్రభుత్వంలో చేసిన నాడు-నేడు పనులు 12 చోట్ల మధ్యలోనే నిలిచిపోయాయి.

ప్రతిపాదనలు పంపాం..

ప్రభుత్వ స్థలాలు గుర్తించి భవన నిర్మాణ ప్రతిపాదనలు సైతం పంపాం. ప్రభుత్వం నిధులు ఇవ్వగానే పనులు చేయిస్తాం.
- రేణు, సీడీపీవో, రైల్వేకోడూరు

పరీక్ష తర్వాతే గదిలోకి అనుమతి

తొట్టంబేడు మండలం పూడి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరింది. పెచ్చులూడి పడే ప్రమాదం ఉండటంతో హైస్కూల్‌లోని ఓ గదిలోకి ఈ కేంద్రాన్ని మార్చారు. 15 మంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందుతున్నాయి. అయితే సోమవారం నుంచి ఆ పిల్లలకు కూర్చునేందుకు ఆ గదిలేక పాత భవనం ఆవరణలోకి వెళ్తున్నారు. ప్రస్తుతం ఎఫ్‌ఏ-3 పరీక్షలు జరుగుతుండటంతో అంగన్‌వాడీ కేంద్రానికి ఇచ్చిన గదిలోనూ పరీక్షలు రాయిస్తున్నారు. దీంతో ఆ చిన్నారులు పరీక్ష ముగిసే వరకు బిక్కుబిక్కుమంటూ పాత భవనం బయట వేచిచూడాల్సిన దుస్థితి నెలకొంది. నూతన భవనం నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

తాళం వేసిన భవనం బయట వేచిఉన్న చిన్నారులు

- న్యూస్‌టుడే, తొట్టంబేడు

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

రేవులో కనిపించని పండగ కళ

బోసిపోయిన బీవీపాళెం

ముందుకు సాగని పనులు

తడ, న్యూస్‌టుడే: పక్షుల పండగలో భాగంగా తడ మండలం భీములవారిపాళెం రేవులో చేయాల్సిన ఏర్పాట్లు మందకొడిగా సాగుతున్నాయి. సమయం కేవలం ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉంది. కానీ ఏర్పాట్లు త్వరితగతిన సాగకపోవడంతో అందరిలోనూ ఒకింత ఉత్కంఠ మొదలైంది. మామూలుగా నాలుగు రోజుల ముందుగానే రేయింబవళ్లు పండగ పనులు మొదలెడతారు. ఈ దఫా పనులు వేగవంతం కాకపోవడంతో అధికారుల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోంది.

ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం

రేవు వద్ద ముళ్లకంప, పిచ్చిమొక్కలు తొలగించాలి. కానీ గురువారం కొంతమేర మాత్రమే పనులు మొదలుపెట్టారు. ప్రధానంగా సందర్శకులను తరలించే బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు వంటి వాహనాలు నిలిపేందుకు వీలుగా పార్కింగ్ స్థలాలు ఎంపిక కాలేదు. వర్షాలు ఎక్కువగా కురవడం వల్ల గతంలో ఎంపిక చేసిన స్థలాలు దిగబడే అవకాశం ఉంది. ఆ స్థలాల్లో గ్రావెల్ పరచి చదును చేయాల్సి ఉన్నా ముందుకు సాగలేదు. ప్రధానంగా రేవుకు రాకపోకలు సాగించే వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. గతంలో ప్రైవేటు స్థలాన్ని వినియోగించడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాలేదు.

బోటు షికారుకు ర్యాంపుల ఏర్పాటేదీ?

బోటు షికారు కోసం పడవల సంఖ్య పెంచిన నేపథ్యంలో సందర్శకులు ఎక్కేందుకు, దిగేందుకు వీలుగా ఏర్పాటు చేయాల్సిన ర్యాంపులు ఏర్పాటు కాలేదు. పైగా ఈ దఫా ఇరకం దీవికి ప్రత్యేకంగా పడవలు ఏర్పాటు చేస్తుండడంతో వాటికి ప్రత్యేక ర్యాంపులు సిద్ధం చేయాలి. వాటి ఊసు లేదు. గతంలో బీవీపాళెం రేవు మార్గంలో రైల్వేగేటు మరమ్మతులకు గురవడంతో సందర్శకులు ఇబ్బంది పడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా బాలకృష్ణాపురం కుప్పం మీదుగా వాహనాలను మళ్లించే అవకాశం ఉంది. మరి ఆ మార్గంలో అడ్డంకులను తొలగించాల్సి ఉన్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. గతంలో చోటుచేసుకున్న పొరపాట్లు పునరావృతం కాకుండా అధికారులు మరింత మెరుగవ్వాల్సిందిపోయి వెనుకబడటంలో ఆంతర్య మేంటన్నది తెలియలేదు.

బ్రహ్మోత్సవాల రూట్‌మ్యాప్ పరిశీలన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను పట్టణ పోలీసులు పరిశీలించారు. పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్ నేతృత్వంలో గురువారం పోలీసులు ముక్కంటి ఆలయం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి పరిశీలనలు చేపట్టారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చలు జరిపారు.

స్వర్ణముఖి బ్యారేజీకి గంగజలాలు

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి తెలుగుగంగ జలాలు వస్తున్నాయి. వారం రోజులుగా రోజుకు 200 క్యూసెక్కుల చొప్పున జలాలు విడుదలైనట్లు బ్యారేజీ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. వచ్చిన జలాలను హెడ్‌రెగ్యులేటర్ ద్వారా కాలువకు విడుదల చేసి చెరువులకు మళ్లించినట్లు చెప్పారు. దుగరాజపట్నం చెరువుకు శనివారం నాటికి నీరు చేరుతుందన్నారు.

ముగుతున్న చెత్త కేంద్రాలు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాలను శుభ్రంగా ఉంచడంతో పాటు పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలు దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి. తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువులు తయారు చేయాలన్న లక్ష్యంతో గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో వీటి నిర్మాణం చేపట్టారు. కొన్నింటిని పూర్తిచేశారు. చాలా కేంద్రాలు అసంపూర్తిగా మిగిలాయి. వైకాపా ప్రభుత్వంలో వీటి ఊసేలేదు. ఒక్క కేంద్రాన్ని కూడా వినియోగంలోకి తీసుకురాలేదు.

పట్టించుకోని అధికారులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీటిని తిరిగి ప్రారంభించాలని సంకల్పించింది. అది కార్యరూపం దాల్చలేదు. ఈ ఏడాది గాంధీ జయంతి లోగా అసంపూర్తి కేంద్రాలను పూర్తి వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం సంకల్పించింది. అయినా అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు. అధికారులకు చిత్తశుద్ధి లోపించడంతో పంచాయతీలకు సంపద కలగానే మిగిలింది.

ఇదీ క్షేత్రస్థాయిలో పరిస్థితి

✦ సూళ్లూరుపేట మండలంలోని 19 పంచాయతీలకు తెదేపా ప్రభుత్వ హయాంలో 19 చెత్త కేంద్రాలు మంజూరయ్యాయి. వీటిలో 14 కేంద్రాల నిర్మాణం పూర్తయింది. మరో 5 కేంద్రాలు నేటికీ పూర్తి కాలేదు. ✦ మండల పరిధిలోని ఆబాకా, మంగానెల్లూరు, ఊగుమూడి, కేసీయన్ గుంట, కుదిరి గ్రామాలలో చెత్త కేంద్రాలు లేకపోవడంతో సేకరించిన చెత్తను ప్రధాన రహదారుల పక్కన పోస్తున్నారు. ఎటుచూసినా చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ✦ వెలగలపన్నూరు, కోలపోలూరు, మన్నెమత్తురు, మతకాముడి, కడపట్ర, ఇల్లుపూరు గ్రామాలలో ఖాళీ స్థలాలు డంపింగ్ యార్డుల్లా కనిపిస్తున్నాయి. పారిశుద్ధ్య లోపంతో దుర్వాసన, దోమల సమస్య అధికమైంది. సంపద సృష్టి కేంద్రాలను వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చుట్టూ చెత్తాచెదారంతో మన్నెముత్తురు సంపద తయారీ కేంద్రం

నిర్వహణ లోపంతో దుస్థితి

పూర్తయిన కేంద్రాలు కూడా నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. వానపాముల ఎరువు తయారీ కోసం నిర్మించిన తొట్లకు పగుళ్లు ఏర్పడ్డాయి. వీటి చుట్టూ కంప చెట్లు పెరిగాయి. కొన్ని కేంద్రాలకు చెత్తను వేరు చేసేందుకు ఇచ్చిన యంత్రాలు నిరుపయోగంగా మారి తుప్పుపడుతున్నాయి. మండలంలో 30 మంది క్లాప్ మిత్రలు, 11 మంది గ్రీన్ అంబాసిడర్లు ఉన్నా పంచాయతీలలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. ఒక కేంద్రంలో కూడా ఎరువుల తయారీ చేయడం లేదు. చెత్తను కేంద్రాలకు తరలించకుండా రహదారుల పక్కనే పడేస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

మండలంలోని ఐదు గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు లేవు. అక్కడ మాత్రమే రోడ్ల పక్కన చెత్త వేస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ గ్రామాల్లో కేంద్రాలు నిర్మిస్తాం.

–మురళీకృష్ణ, ఎంపీడీవో

పాయల్ రాజ్‌పుత్

సినీతారల సందడి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేటలోని ఓ షాపింగ్ మాల్ ప్రారంభానికి గురువారం సినీతారలు అనసూయ, పాయల్ రాజ్‌పుత్‌లు విచ్చేసి సందడి చేశారు. వీరిని చూసేందుకు ప్రజలు భారీగా అక్కడికి చేరుకున్నారు. పోలీసులు భద్రతా చర్యలు తీసుకున్నారు.

బోర్డులో వివరాలు ఎక్కడ?

చిట్టమూరులోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను బోర్డులో పొందుపరచడం లేదు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? పనిచేసే ఉద్యోగి పేరు? బీసీ సంక్షేమ శాఖ మంత్రి, రాష్ట్ర కార్యదర్శి, కలెక్టర్, ఆర్డీవో, డివిజన్ పేర్లు బోర్డులో రాయాలి. కానీ అలాంటివేమీ లేకుండా ఖాళీ బోర్డు ఉంచారు. ఈ వసతి గృహం రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల వెనుకనే ఉండటం విశేషం. **- న్యూస్‌టుడే, చిట్టమూరు**

పాచి తొలగించరు.. పండగకు ఆహ్వానిస్తారు

పక్షుల పండగ నేపథ్యంలో ఈనెల 10, 11 తేదీల్లో వేల సంఖ్యలో సందర్శకులు దొరవారిసత్రం మండలం నేలపట్టుకు వస్తారు. ఇక్కడి రైల్వే అండర్ పాస్‌లో నీరు నిలిచి ఇరువైపులా అంచుల పాచి పట్టడంతో జారి పడే అవకాశముంది. పండగకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నా.. ఇలాంటి సమస్యలను పరిష్కరించకపోవడంతో స్థానికులు పెదవి విరుస్తున్నారు. **-న్యూస్‌టుడే, దొరవారిసత్రం, నాయుడుపేట పట్టణం**

భారీ వాహనాలు.. చోదకుల ఇక్కట్లు

నాయుడుపేట బస్టాండు ఎదుట రోడ్డుపై గురువారం భారీ వాహనాలు వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మేనకూరు సెజ్‌కు వెళ్లే భారీ వాహనాలు పాత ఉప ఖజానా కార్యాలయం ఎదుట రోడ్డు పనులు చేస్తుండటంతో ఈ వైపునకు మళ్లించారు. దీంతో ఆర్టీసీ బస్టాండు నుంచి తుమ్మూరు వరకూ ట్రాఫిక్ నిలిచింది. త్వరగా పనులు పూర్తి చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

ఆగిన వాహనంతో ప్రమాదం

సూళ్లూరుపేటలోని వట్రపాళెం వద్ద జాతీయ రహదారి నుంచి శ్రీకాళహస్తి వెళ్లే మలుపులో హెవీ లోడుతో ఉన్న లారీ మరమ్మతుకు గురై ఆగిపోయింది. రహదారి మధ్యలోనే నిలపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ఈ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనాలు, స్కూలు పిల్లల ఆటోలు, బస్సులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం**

400 మీటర్లు నరకమే

చిట్టమూరు నుంచి కొత్తగుంట కూడలికి వెళ్లే మార్గంలో రోడ్డు గుంతలమయంగా ఉండడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షం వస్తే వాహనాలు తిరగలేని పరిస్థితి. 2014లో రూ.1.10 కోట్లు వెచ్చించి చిట్టమూరు గ్రామం నుంచి మండల కార్యాలయ సమీపం వరకు సిమెంటు రోడ్డు వేశారు. నిధులు చాలక 400 మీటర్ల పనులు అసంపూర్తిగానే వదిలేశారు. నాటి నుంచి నేటి వరకు రోడ్డు పనులను పట్టించుకోలేదు. **-న్యూస్‌టుడే, చిట్టమూరు**

పక్షుల పండగ ఏర్పాట్ల పర్యవేక్షణ

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి భానుప్రకాష్‌రెడ్డి

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రానికి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేకాధికారి భానుప్రకాష్‌రెడ్డి సూచించారు. గురువారం అడిషనల్ ఎస్పీ ఆచారి, డీఎస్పీ చెంచుబాబు, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. వైద్య శిబిరాలు, తాగునీటి కేంద్రాలు, మరుగుదొడ్లు, పార్కింగ్, పారిశుద్ధ్యం మెరుగుకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు. సీఐ సంగమేశ్వరరావు, రేంజ్ అధికారి సౌజన్య, తహసీల్దారు శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, పోర్లుకట్టల మరమ్మతుకు నిధులివ్వండి

కలెక్టర్ వెంకటేశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

వాకాడు, న్యూస్‌టుడే: డిసెంబరులో వచ్చిన మొంథా తుపాను తాకిడికి నియోజకవర్గంలోని వాకాడు, చిట్టమూరు మండలాల్లో చెరువులు, రోడ్లు, పోర్లుకట్టలు బాగా దెబ్బతిన్నాయని, మరమ్మతులకు రూ.10 కోట్ల నిధులను విడుదల చేయాలంటూ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ కోరారు. గురువారం తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పలు అభివృద్ధి పనుల విషయమై కలెక్టర్‌తో చర్చించారు. నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో పనులపై నెల్లూరు కలెక్టర్‌తో చర్చించినట్లు చెప్పారు. నియోజకవర్గం మొత్తం తుపాను తాకిడికి చేపట్టాల్సిన పనులు రూ.39 కోట్లు మేర ఉన్నట్లు అంచనా వేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

కోళ్ల పెంపకంతో లాభాలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలని పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు అన్నారు. గురువారం చిట్టమూరు వెలుగు కార్యాలయం ఆవరణలో మండలంలోని 30 స్వయం సహాయక సంఘాల సభ్యులకు కోళ్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మండలంలో 100 యూనిట్లు పంపిణీ చేశామన్నారు.

బోటు షికారులో భద్రత పాటించాలి

తడ, న్యూస్‌టుడే: బోటు షికారులో పాల్గొనే పడవల డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటూ సందర్శకులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీడీవో శేఖర్ నాయక్ పేర్కొన్నారు. భీములవారిపాళెంలో గురువారం నిర్వహించిన మత్స్యకారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బోటు షికారుకు మొత్తం 50 పడవలు ఏర్పాటు చేయాలని అందులో రేవు సుందరీకరణకు ఐదు తెరచాప పడవలు, ఇరకం దీవికి 10, బోటు షికారుకు 35 పడవలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. బోటు డ్రైవర్లకు పలు సలహాలు, సూచనలు అందించారు. పాత బకాయిలకు సంబంధించిన చెక్కులను బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్‌తో కలిసి బోటు డ్రైవర్లకు అందజేశారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు బొమ్మన ఏకాంబరం, సుధాకర్, జైపాల్, జయచంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పాత బకాయిలకు సంబంధించి చెక్కులు అందజేస్తున్న బొమ్మన శ్రీధర్, ఎంపీడీవో

సహకార సంఘాల నిరాహార దీక్షలు

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగ యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం గురువారం రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట డివిజనల్ సంఘ పరిధిలోని సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

క్రీడలకు సమయం కేటాయించాలి

డక్కిలి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ నిత్యం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. డక్కిలి మండలం మోపూరు క్రాస్ రోడ్డులో పీవీఆర్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మాజీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి జ్ఞాపకార్థం పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, డక్కిలి మండల అధ్యక్షుడు కోటిరెడ్డి, ఎంపీపీ రాజశేఖర్, నేతలు రాజేశ్వరరావు, కుమార్, రాజా పాల్గొన్నారు.

బాలాయపల్లి, న్యూస్‌టుడే: సంగవరం గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. నేతలు మస్తాన్‌నాయుడు, సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రిక ప్రారంభం

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట మండల పరిధిలోని మన్నేముత్తేరి సబ్‌స్టేషన్‌లో వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అధిక లోడును అధికమించేందుకు 5 ఎంవీఏ విద్యుత్తు నియంత్రికను గురువారం ఎస్ఈ చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసులు, డిప్యూటీ ఈఈ శేఖర్, ఏఈ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు తిమ్మారెడ్డివాగులో ప్రజాదర్బార్

చిట్టమూరు, న్యూస్‌టుడే: తిమ్మారెడ్డివాగు గ్రామంలోని పెళ్లకూరు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ జరుగుతుందని తహసీల్దార్ రామయ్య, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలోని ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని కోరారు.

ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఆహ్వానం

సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేటలో నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు రావాలని గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి అనిత, మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, రామ్‌ప్రసాద్ రెడ్డి, సవితమ్మ, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌లను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కలిసి ఆహ్వానించారు. ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎసీ ఛైర్మన్ ఏజీ కిషోర్, నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ తదితరులు ఆమె వెంట ఉన్నారు. **నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** పక్షుల పండగకు మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తెదేపా నాయకులు కలిసి ఆహ్వానించారు. నాయకులు అత్తివరం గోపాల్‌రెడ్డి, మైలారి రాజశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, ఖలీల్, రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

సూళ్లూరుపేట: 88979 08890
నాయుడుపేట: 80085 73970
వెంకటగిరి: 80085 73966

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: 13వ వార్డు పరిధిలోని కాలువలో చెత్తాచెదారం తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. జ్వరాలు ప్రబలుతున్నాయి. –కౌసల్యమ్మ, వెంకటగిరి

సమాధానం: పరిశీలించి సిబ్బందితో కాలువలో వ్యర్థాలు తొలగిస్తాం. –రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలిక

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: 12వ వార్డు పరిధిలోని తితిదే కల్యాణ మండపం మార్గంలో పందుల సంచారం విపరీతంగా ఉంది. ఈ మార్గంలో వెళ్లే చిన్నారులు ఆందోళన చెందుతున్నారు. వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. –గల్లా శ్రీనివాసులు, వెంకటగిరి

సమాధానం: పందుల యజమానులకు నోటీసులు ఇస్తాం. వాటిని దూరంగా తరలించే చర్యలు తీసుకుంటాం.

–రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

క్రీడలు ప్రారంభం

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పక్షుల పండగ సందర్భంగా క్రీడలు నిర్వహించారు. గురువారం వాలీబాల్, కబడ్డీ పోటీలు ప్రారంభించారు. గెలుపొందిన వారికి ఈ నెల 10, 11 తేదీల్లో సెమీ ఫైనల్, ఫైనల్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

నాయుడుపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి చెప్పారు. గురువారం నాయుడుపేట బాలుర గురుకుల పాఠశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వ్యసనాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరంగా తీసుకునే చర్యల గురించి జడ్జి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంచు కృష్ణయ్య, న్యాయవాదులు పార్థసారథి రెడ్డి, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి

స్వామివివేకానంద పుస్తకాల పంపిణీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో గురువారం స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు జరిపి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రిన్సిపల్ ప్రవీణ కుమారి అందజేశారు. రామకృష్ణ మఠం యథాచిత్తానందస్వామి ప్రసంగించారు. పురపాలక సంఘం మేనేజరు ఉరుకుందమ్మ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి విషయమై అన్నపై తమ్ముడి దాడి

ఓజిలి, న్యూస్‌టుడే: అన్నపై తమ్ముడు హత్యకు యత్నించిన ఘటన గురువారం భువనగిరిపాళెంలో జరిగింది. గ్రామంలో నివాసం ఉంటున్న కోకుల రమణయ్య, రాజయ్య అన్నదమ్ములు. వీరు తరచూ ఇంటి విషయంలో గొడవ పడేవారు. రాజయ్య మద్యం మత్తులో అన్నను హత్య చేసేందుకు యత్నించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

కోడి పందెం స్థావరాలపై దాడులు

చిట్టమూరు, న్యూస్‌టుడే: గునపాటిపాలెం వద్ద గురువారం సాయంత్రం ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో కోడి పందెం స్థావరాలపై దాడులు జరిపారు. నలుగురిని అరెస్టు చేసి రెండు కోళ్లు, రెండు ఆటోలు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్తు సమస్యలు వినేవారెవరు?

వాకాడులోని కార్యాలయం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు, చిట్టమూరు మండలాల్లోని విద్యుత్తు శాఖలో కొంతకాలంగా నిర్లక్ష్యం మితిమీరింది. గ్రామాల్లో విద్యుత్తు సమస్యలను పట్టించుకొనే నాథుడే కరవయ్యారు. సిబ్బంది ఉన్నా పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టారాజ్యమైంది. కొందరు చేయి తడపందే పనులు చేయడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ రెండు మండలాల్లో విద్యుత్తు శాఖ పనితీరు దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య వచ్చిన వెంటనే సమాచారం ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు రెండు మండలాల్లో విద్యుత్తు శాఖను గాడిన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వాపోతున్నారు.

చిట్టమూరులో రెండేళ్లుగా ఏఈ లేక

చిట్టమూరు మండలం విద్యుత్తు శాఖ రెగ్యులర్ ఏఈ రెండేళ్లుగా లేకపోవడంతో తాత్కాలిక అధికారుల నియామకంతో సరిపెడుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న తాత్కాలిక ఏఈ 6 నెలల కిందట చనిపోవడంతో వాకాడు ఏఈని ఇన్‌ఛార్జిగా నియమించడంతో ఆమెకు రెండు మండలాల పర్యవేక్షణ కష్టంగా మారింది. ఈ మండలంలో తీర గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు వస్తున్నా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. సరఫరాలో పలుమార్లు అంతరాయాలు రావడంతో ఇక్కట్లు పడుతున్నారు.

తీర గ్రామాల్లో చౌర్యం

మండలంలోని సముద్ర తీర గ్రామాల్లో విద్యుత్తు చౌర్యం ఎక్కువగా కొనసాగుతోంది. కొందరు ఆక్వా, వేరుశనగ రైతులకు విద్యుత్తు శాఖలోని కొందరు సిబ్బంది సహకారం అందిస్తుండటంతో విద్యుత్తు చౌర్యం చేస్తున్నారు. ఇందుకు సిబ్బంది మామూళ్లు తీసుకుంటున్నారని తీరం వాసులు ఆరోపిస్తున్నారు.

✦ డిస్కం డీఈ నరేంద్రరెడ్డిని వివరణ కోరగా.. పరిశీలిస్తానని, విజిలెన్స్ తనిఖీలు చేపట్టారన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొంటామని చెప్పారు.

నేదురుమల్లి పుట్టినరోజు వేడుకలు

రామ్‌కుమార్‌రెడ్డి నివాసంలో కేకు కోస్తున్న నేతలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో గురువారం వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. త్రిభువని కూడలి వద్ద మాజీ సీఎం జనార్దన్‌రెడ్డి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేతలు బాలయ్య, పులి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వాకాడు, న్యూస్‌టుడే:** ఎస్సీకాలనీలో శ్రీచెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఉప సర్పంచి పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కోశారు. నాయకులు పెంచల్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు భాజపా నేతల విన్నపాలు

ఎంపీడీవో ఉమామహేశ్వరరావుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చిట్టమూరు, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను భాజపా మండల నాయకులు గురువారం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావుకు పలు సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు దువ్వూరు శరత్‌చంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుంకర రమణయ్య, పల్లం వెంకటయ్య, వెంకటేశ్వర్లు గౌడ్, నరేష్‌రెడ్డి, ముత్యాలయ్య, శ్రీనివాసులు, మునిబాబు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదనంగా వసూలు చేస్తే చర్యలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం ద్వారా ఉచితంగా ఇచ్చే గ్యాస్ కనెక్షన్‌కు అదనంగా నగదు వసూలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని భాజపా నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు అన్నారు. గురువారం భాజపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కొంత మంది గ్యాస్ డీలర్లు లబ్ధిదారులను మోసం చేస్తూ వారి నుంచి నగదు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వారిపై కేసు పెడతామన్నారు. ఈ నెల 11న వెంకటగిరిలో జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కృష్ణమూర్తి, మురళీ, భాస్కర్‌నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు చూపుతున్న భాజపా కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు, నాయకులు

(c) eenadu

సింహగిరిపై రేపటి నుంచి ధారోత్సవాలు

నేటి నుంచి 19 వరకు ఆర్జిత సేవలు రద్దు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో ఇరవై రోజుల పాటు జరిగిన అధ్యయనోత్సవాలు శుక్రవారంతో ముగియనున్నాయి. శనివారం నుంచి ధారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు. శుక్రవారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణోత్సవం, సహస్రనామార్చన, స్వర్ణ పుష్పార్చన, గరుడ సేవ, లక్ష్మీనారాయణ వ్రతాలు, తదితర ఆర్జిత సేవలు జరగవని తెలిపారు. ఈ నెల 11న కూడారై ఉత్సవం జరగనున్న నేపథ్యంలో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు భక్తులకు దర్శనాలు లభించవన్నారు. 14న భోగి సందర్భంగా సాయంత్రం 5 గంటల నుంచి ఆలయంలో గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవం జరుగుతుందన్నారు.

అంతా కృష్ణమయం ఆధ్యాత్మిక మహా సమ్మేళనంలో భాగంగా ఇస్కాన్ మందిరం (సాగర్‌నగర్)లో గురువారం ఉత్సవమూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రాధాకృష్ణులు, సుభద్ర బలభద్ర జగన్నాథస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. –న్యూస్‌టుడే, సాగర్‌నగర్

చీకటి సైనికుడు..

పీఎంపాలెం, న్యూస్‌టుడే: కర్రను పట్టుకొని ఉన్న ఈ వన్యప్రాణిని చూశారా... కళ్లు పెద్దవి చేసి ఎవరివైపో తదేకంగా చూస్తున్నట్టు ఉంది కదా! వాస్తవానికి రూపొందించిన ఆకృతి ఇది. ఈ జీవిని 'దేవాంగపిల్లి' అంటారు. పీఎంపాలెం అటవీశాఖ 'బయోడైవర్సిటీ కేంద్రం'లో వన్యప్రాణులపై అవగాహన కల్పించేందుకు ప్రదర్శనగా దీన్ని ఏర్పాటు చేశారు. తూర్పు కనుమల చీకటి సైనికుడిగా పిలుచుకునే ఈ ప్రాణులు చెట్ల కొమ్మల మధ్య జీవిస్తాయి. కటిక చీకట్లో సైతం దూరంగా ఉన్న వాటిని మిగతా జంతువుల కన్నా స్పష్టంగా చూడగలుగుతాయి. చెట్లపై కీటకాలను, పండ్లను ఆహారంగా తీసుకుంటాయి. దక్షిణ భారత్‌లోని పొడి ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా సంచరిస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు.

జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా కోర్టుకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు ఆదేశాలతో పోలీసులు స్పందించారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో కోర్టు ప్రాంగణంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలోని అన్ని న్యాయస్థానాలతో పాటు, కార్యాలయాలు, ఇతర భవనాలు, క్యాంటీన్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో పరిశీలించారు. ఎక్కడా బాంబు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కోర్టు కార్యకలాపాలు కొనసాగాయి. ఈ ఘటనపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో పోలీసు కమిషనర్ దర్యాప్తునకు ఆదేశించారు.

న్యాయస్థానంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

తప్పులు ఆపలేదు.. ముప్పు ఆగలేదు!

మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన బస్టాండ్

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, సింహాచలం: సింహాచలం కొండపై దేవస్థాన బృహత్తర ప్రణాళికకు విరుద్ధంగా 'ప్రసాద్' పథకం పనులు సాగాయి. గత ప్రభుత్వ హయాంలో పథకం డీపీఆర్ కూడా ఇష్టారాజ్యంగా తయారు చేశారు. విషయం అప్పటి అధికారులకు తెలిసినా ఎవరూ నోరుమెదపలేదు. ఎక్కడెక్కడ ఎలా చేస్తున్నారో తనిఖీ చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదు. ఇంజినీరింగ్ విభాగం వైఫల్యాన్ని గుర్తించలేకపోయారు. ఈ నిర్లక్ష్యం వల్లే గత ఏడాది చందనోత్సవం రోజున ఏడుగురు భక్తుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఈవోగా పనిచేసిన త్రినాథరావు పర్యవేక్షణ లోపం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి... ఆయనపై అభియోగాలు నమోదు చేసి పది రోజుల్లో వివరణ కోరింది.

★ సింహాచలం'లో పర్యవేక్షణ లోపంతోనే ఏడుగురి మృతి
★ మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా 'ప్రసాద్' పనులు
★ నాటి ఈవో త్రినాథరావుపై అభియోగాలు నమోదు

అభ్యంతరం తెలిపినా..: 'ప్రసాద్' పథకం నిధులతో చేస్తున్న పనులపై దేవాదాయశాఖ కొన్ని అభ్యంతరాలు తెలిపినా అప్పటి ఈవో పట్టించుకోలేదు.

★ కొత్త ఘాట్ రోడ్డు వద్ద కాంప్లెక్సును మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించారు.

★ కొండపై బస్సులు నిలిపే ప్రాంగణం వద్ద భక్తుల సౌకర్యార్థం ఓ సెంటర్ నిర్మించారు. దీంతో బస్సులు నిలపడానికి, భక్తులు వేచి ఉండేందుకు ఇబ్బందిగా మారింది. దీనిపై దేవాదాయశాఖ అభ్యంతరం తెలిపినా అక్కడే కొనసాగించారు.

★ పాత పుష్కరిణి సత్రం స్థానంలో అయిదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. దీనికీ పూర్తిస్థాయి అనుమతి లేదు.

★ బస్ బేల నిర్మాణాలు, పర్యాటక సమాచార కేంద్రం, ఫుడ్ కోర్టులు మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా లేవు.

★ గత ఏడాది ప్రమాదం తర్వాత పనులు నిలిపి మళ్లీ కొత్తగా టెండర్లు పిలిచి పనులు చేస్తున్నా బృహత్తర ప్రణాళికకు విరుద్ధంగానే ఉన్నాయనే విమర్శలొస్తున్నాయి.

అయిదుసార్లు పనిచేసినా: మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా పనులు జరగడంతోనే గత ఏడాది కొండపై రిటైనింగ్ వాల్ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందారని ప్రభుత్వం భావించింది. అప్పట్లో ఈవోగా చేసిన త్రినాథరావు పర్యవేక్షణ లోపం ఉన్నట్లు తేల్చింది. ఈయన గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి గత ఏడాది అక్టోబరు వరకు అయిదుసార్లు సింహాచలం ఈవోగా చేశారు. మొదటిగా 2020 సెప్టెంబరు 2 నుంచి 2021 జనవరి 22 వరకు పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. 2022 సెప్టెంబరు22 -2023 జూన్ 10; మళ్లీ 2023 జూన్ 28 - సెప్టెంబరు 17 వరకు చేశారు. ఆ తర్వాత 2024 సెప్టెంబరులో మళ్లీ బాధ్యతలు తీసుకొని 2025 ఫిబ్రవరి వరకు ఉండి మూడు నెలలు సెలవులో వెళ్లారు. అనంతరం గత ఏడాది మే 26న విధుల్లో చేరి అక్టోబరు 23 వరకు పని చేశారు.

త్రినాథరావు

★ గత ప్రభుత్వ హయాంలోనూ భక్తులకు తీవ్ర అసౌకర్యం కలగడంపై నాడు జిల్లా అధికారులతో విచారణ చేయించారు. ఈవో త్రినాథరావు తప్పిదాన్ని గుర్తించి అప్పటి జేసీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అయినా ఆయనపై చర్యలు తీసుకోకుండా నాడు జాప్యం చేశారు.

అలా నడిచెళ్లొద్దాం.. విశేషాలు చూసొద్దాం..

పాతనగరంలో 'హెరిటేజ్ వాక్' ప్రాజెక్టు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ పాతనగరంలోని చారిత్రక కట్టడాలు, పురాతన స్థలాలు, ఇతర ప్రాంతాలను సందర్శించేలా మహా విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 'హెరిటేజ్ వాక్' పేరిట ప్రత్యేక ప్రాజెక్టును రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వ్యయానికి స్థాయీ సంఘం ఆమోదం తెలపగా, త్వరలోనే టెండర్లు ఆహ్వానించి, పనులు ప్రారంభించనున్నారు.

పూర్వవైభవం తీసుకొచ్చేలా..

★ పాతనగరంలోని ఏవీఎన్ కళాశాల, కొత్తరోడ్డు కూడలిలో జగన్నాథస్వామి ఆలయం, ఆ తర్వాత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీప క్వీన్ విక్టోరియా విగ్రహం, క్వీన్ మేరీస్ పాఠశాల, పాత మున్సిపల్ కార్యాలయం, పాతపోస్టాఫీసు ప్రాంతం, డచ్ సమాధులు... ఇలా పురాతన కట్టడాలను పర్యాటకులు సందర్శించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

★ ఈ ప్రాజెక్టుతో ఏళ్ల నాటి చరిత్ర ఉన్న నిర్మాణాలకు పూర్వ వైభవం వస్తుందని, పర్యాటకంగా అభివృద్ధి జరుగుతుందని, వ్యాపారాభివృద్ధికి అవకాశం ఉంటుందని, నగరానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆకర్షణీయంగా..

★ జగదాంబకూడలి నుంచి పూర్ణమార్కెట్ మీదుగా పాతపోస్టాఫీసు వరకు ప్రస్తుతం ఉన్న 60 అడుగుల రహదారిలో ఎంపిక చేసిన ప్రదేశంలో ఆరు మీటర్ల వెడల్పును కేవలం నడిచేందుకు వీలుగా సిద్ధం చేయనున్నారు.

★ సందర్శకులు వాహనాల్లో కాకుండా, కనీసం రెండు కిలోమీటర్ల మేర నడిచి వెళ్లేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఆ మార్గాన్ని ప్రత్యేకమైన రంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, ఎలాంటి వాహనాలు ప్రవేశించకుండా స్టడ్స్ వేయనున్నారు.

★ హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలో, ఇతర నగరాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈ తరహా ఏర్పాట్లు ఉన్నాయి.

చదువులమ్మ సేవలో తరిస్తూ..!

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశాఖకు చెందిన ఎంతో మంది వివిధ దేశాల్లో స్థిరపడినా... జిల్లా అభివృద్ధికి, వివిధ సంస్థలకు తమ వంతుగా సాయం చేస్తూనే ఉన్నారు. శుక్రవారం 'ప్రవాస భారతీయుల దినోత్సవం'. ఈ నేపథ్యంలో ఏయూ పూర్వ విద్యార్థి దాతృత్వం.. ప్రయోజనం ఏమిటో తెలుసుకుందాం.

ఏయూ ఫార్మా విద్యార్థినులకు నిర్మించిన వసతి గృహం

● ఏయూ అభివృద్ధికి పూర్వవిద్యార్థి దేవపురాణం చేయూత
● నేడు 'ప్రవాస భారతీయుల దినోత్సవం'

అమెరికాలో స్థిరపడినా.. తనకు జ్ఞానాన్ని అందించిన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మరువలేదు పూర్వ విద్యార్థి దేవ పురాణం. ఏటా మూడు, నాలుగు పర్యాయాలు ఏయూని సందర్శించి వర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. 2022 నుంచి ఇప్పటి వరకు వివిధ రూపాల్లో రూ.12.9కోట్ల విరాళం అందించారు.

★ దేవ పురాణం అమలాపురం అగ్రహారంలో పుట్టి పెరిగారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, పీహెచ్‌డీ చేశారు. తర్వాత చెన్నైలో ఎంబీఏ పూర్తి చేశారు. అనంతరం ఉద్యోగాన్వేషణలో అమెరికా వెళ్లారు. అక్కడ పేరెన్నిక గన్న పలు కంపెనీల్లో ఉద్యోగాలు చేశారు. ప్రస్తుతం అమెరికా, యూకే, భారత్‌లో పలు ఫార్మా కంపెనీలకు కన్సల్టెంట్(సలహాదారు)గా పనిచేస్తున్నారు.

ఏయూకి అందించిన విరాళాలు: ఏయూ కెమిస్ట్రీ, ఫార్మసీ, సెంట్రల్ ల్యాబ్‌లకు సుమారు రూ.8కోట్ల విలువ చేసే పరికరాలు అందించారు. ఫార్మసీ కళాశాలలో లెక్చరర్ హాలు, ల్యాబ్ ఆధునికీకరణ, మహిళలకు శౌచాలయం, కెమిస్ట్రీ కళాశాలకు ల్యాబ్ పరికరాలు అందించారు. గత ఏడాది డిసెంబరు 13న జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని వర్సిటీకి ఏయూ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (ఎఎఎ)కు రూ.20లక్షల విరాళం అందించారు. తల్లిదండ్రులు లలిత దేవి పురాణం, కోటిలింగ పురాణం పేరిట ఏయూ ఫార్మా విద్యార్థినులకు వసతిగృహం నిర్మించారు.

తల్లి మాటల స్ఫూర్తితో: 'నీవు సంపాదించింది నీదికాదు. ఇతరులకు ఇచ్చిందే నీది' అని మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. నేను దాన్ని స్ఫూర్తిగా తీసుకున్నాను. అమెరికాలో బాగా స్థిరపడినా ఏటా తల్లిదండ్రులను చూడటానికి భారత్ వస్తుంటా. అలాగే ఏయూని సందర్శిస్తుంటా. ఏప్రిల్‌లో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నా. – దేవ పురాణం, ఏయూ పూర్వవిద్యార్థి

కనకాంబరాలతో కనువిందుగా..

ఎంవీపీ కాలనీ సెక్టార్-6లోని శ్రీ వేంకటేశ్వరస్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం కనకాంబరాలతో శ్రీనివాసుడికి కనువిందుగా పుష్పాలంకరణ చేశారు. –న్యూస్‌టుడే, మద్దిలపాలెం

నౌకల దిక్సూచి.. దీపస్తంభం

నేటి నుంచి లైట్‌హౌస్ ఫెస్టివల్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నౌకాయానానికి దీపపు స్తంభం (లైట్‌హౌస్) దిక్సూచిగా నిలుస్తోంది. కేంద్ర నౌకాశ్రయాలు (పోర్టులు), నౌకాయానం, జలరవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేడు, రేపు విశాఖలో 'లైట్‌హౌస్ ఫెస్టివల్-3.0' నిర్వహించనున్నారు. భారతదేశపు సముద్ర వారసత్వాన్ని ప్రజల వద్దకు తీసుకొచ్చేలా ఇప్పటికే గోవా, పూరీ తీరాల్లో ఉత్సవాలు నిర్వహించారు.

★ బీచ్‌రోడ్డులోని ఎంజీఎం పార్కులో రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా రోజూ సాయంత్రం 6 గంటల నుంచి ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, దీపపు స్తంభం ప్రాధాన్యం, సముద్ర యానంపై సందర్శకులకు వివరిస్తారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేశారు.

యారాడ సమీప డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్

సందర్శకులకు అనుమతి..

★ డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్‌ను 1957 జూన్ 15న ప్రారంభించారు. విశాఖ పోర్టుకు వచ్చే నౌకలకు 32 నాటికల్ మైళ్ల దూరం నుంచే దారి చూపుతుంది.

★ రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పిస్తారు. పెద్దలకు రూ.10, పిల్లలకు రూ.3 ప్రవేశ రుసుము ఉంటుంది.

★ ఏటా ఆగస్టు 15, జనవరి 26న ఉచిత ప్రవేశం కల్పిస్తారు. సందర్శకులు ఆధార్‌కార్డు తీసుకెళ్లాలి. ప్రస్తుతం మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో తాత్కాలికంగా సందర్శకులను అనుమతించడం లేదు.

అప్పట్లో 4.. ఇప్పుడు 1

★ విశాఖ పోర్టు ఏరియాలో ఒకప్పుడు నాలుగు లైట్‌హౌస్‌లు ఉండేవి. కాల క్రమంలో భీమిలి, ఎంజీఎం పార్కు, సెయింట్ ఆలోసిస్ పాఠశాల వద్ద ఉన్న లైట్‌హౌస్‌లు శిథిలావస్థకు చేరడంతో మళ్లీ వాటిని పునరుద్ధరించలేదు.

★ సెయింట్ ఆలోసిస్ దీపపు స్తంభాన్ని మ్యూజియంగా మార్చారు. ప్రస్తుతం డాల్ఫినోస్‌పై ఉన్న లైట్‌హౌస్ మాత్రమే సేవలు అందిస్తోంది.

తండ్రి బాటలో తనయుడు

వెయిట్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్న యువకుడు

సీతంపేట, న్యూస్‌టుడే: తండ్రి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. పేదరిక పరిస్థితుల కారణంగా జాతీయ స్థాయికి వెళ్లలేకపోయారు. తండ్రి కలను నిజం చేయాలన్న తపనతో చిన్నతనం నుంచి అతని బాటలో నడుస్తూ పతకాలు కొల్లగొడుతున్నాడు కుమారుడు ముద్దాడ తరుణ్. ఇతను ప్రస్తుతం బుల్లయ్య కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు.

★ తొమ్మిదో తరగతి చదువుతున్న నాటి నుంచే తన తండ్రిని చూసి వెయిట్ లిఫ్టింగ్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నాడు.

★ జైపూర్ రాజస్థాన్‌లోని బికనీర్‌లో జరిగిన 'ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడా పోటీల్లో ఆంధ్ర యూనివర్సిటీ తరఫున వెయిట్ లిఫ్టింగ్‌లో 88 కేజీల విభాగంలో పాల్గొని రెండో స్థానంలో నిలిచి వెండి పతకం సాధించాడు.

★ గతేడాది బిహార్‌లోని పాట్నాలో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో స్నాచ్ విభాగంలో 130 కేజీలు, క్లీన్‌లో 161 కేజీలు ఎత్తి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

ముద్దాడ తరుణ్

★ తండ్రి సూర్యారావు ప్రస్తుతం రైల్వేలో పనిచేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై బంగారు పతకాలు సాధించడమే తన లక్ష్యంగా సాధన చేస్తున్నాడు తరుణ్. తన తండ్రిలాగే మంచి క్రీడాకారుడిగా గుర్తింపు తెచ్చుకుని దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఉందని చెబుతున్నాడు తరుణ్.

★ తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లోనూ కాంస్యం, హిమాచల్‌ప్రదేశ్‌లోని నగర్‌లో నిర్వహించిన జాతీయ పోటీల్లో వెండి పతకం సాధించాడు.

★ క్రీడల్లో రాణిస్తున్న తరుణ్‌ను కళాశాల యాజమాన్యంతో పాటు ఏయూ క్రీడా, వ్యాయామ విద్యా సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి కళాశాల పీడీ డా.శ్రీనివాసరావు అభినందించారు.

21న జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాల ఆధ్వర్యంలో 21న జిల్లాస్థాయిలో 6 నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అయిదు అంశాల్లో రంగోత్సవ్ పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆసక్తిగలవారు సంప్రదించాలని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు.

'ఆహా' అనేలా!

ఆహార ప్రియులను, వినియోగదారులను ఆకట్టుకునేందుకు వివిధరకాలుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటిదే ఇది కూడా. రైల్వే ప్రయాణ అనుభూతి కలిగేలా 'కోచ్‌'లో నచ్చిన వంటకం తినొచ్చంటూ నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఏర్పాటు చేశారు. కోచ్‌ని రెస్టారెంట్‌గా మార్పు చేశారు. ఇటీవల నవీకరణ కూడా చేశారు. అయితే... ఇది నిర్ణీత వేళల్లోనే అందుబాటులో ఉంటుంది. –ఈనాడు, విశాఖపట్నం

పుట్టిన రోజు 'పండు'గే!

'జంక్' జోలికి వెళ్లొద్దంటూ విద్యార్థులకు అవగాహన

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : జంక్‌ఫుడ్, కేకులు, చాక్లెట్లు, చిప్స్ వినియోగం ప్రస్తుతం బాగా పెరిగింది. ఆరోగ్యానికి అంత మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నా పట్టించుకోనివారే ఎక్కువ. అయితే 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ విద్యార్థులు వీటి బారిన పడకూడదని అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలో ఓ ఆరోగ్యకర ప్రణాళిక అమలు చేస్తున్నారు.

1. నెలకోసారి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి పోషకాహార పదార్థాల తయారీపై అవగాహన కల్పిస్తున్నారు.
2. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొచ్చిన పిల్లల ఫొటో తీసి తల్లిదండ్రుల వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి అభినందిస్తున్నారు.

కేక్ కాదు.. పండు కోయాలి..: పుట్టినరోజున విద్యార్థులు సాధారణంగా కేక్ కోస్తారు. చాక్లెట్లు పంచుతారు. ఈ పాఠశాలలో ఇటువంటి సంప్రదాయం ఉండదు. తక్కువ ధరకే లభించే జామ, అరటి పండ్లు ఇస్తారు. కేక్ బదులు బొప్పాయి.. పుచ్చకాయ కోస్తారు. వాటిని మళ్లీ ముక్కలుగా కోసి అందరికీ పంచిపెడతారు. స్కూలు ఉపాధ్యాయులు కూడా వివిధ సందర్భాల్లో విద్యార్థులకు చాక్లెట్లు కాకుండా పండ్లు ఇస్తున్నారు.

విద్యార్థి పుట్టిన రోజున చాక్లెట్ల బదులు ద్రాక్ష, బొప్పాయి ముక్కలు పంపిణీ ఇలా..

మా పాఠశాల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని: ఓ పాఠశాలలో విద్యార్థి జంక్‌ఫుడ్ తిని అనారోగ్యం పాలయ్యాడు. మా పాఠశాల పిల్లలకు ఆ పరిస్థితి రాకూడదని ఈ తరహా ప్రయత్నం చేస్తున్నాం. పాఠశాల హెచ్.ఎం. టి.శ్రీధర్, ఉపాధ్యాయుల సహకారంతో జంక్‌ఫుడ్ రహిత పాఠశాలగా మార్చాం.
– టి.జగన్నాథం, ఉపాధ్యాయులు

నాణ్యమైన వైద్య సేవలకు 'ధ్రువీకరణ'!

జిల్లాలో 38 కేంద్రాలకు ఎన్‌క్వాస్ గుర్తింపు

ఈనాడు, విశాఖపట్నం: జిల్లాలో ప్రాథమిక, సెకండరీ వైద్య సేవలందించే ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలపై కేంద్ర ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. మొత్తం 38 కేంద్రాలకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సంస్థ ధ్రువపత్రాలు జారీ చేసింది. ఇందులో అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రితోపాటు, పలు ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (విలేజ్ హెల్త్ సెంటర్)ఉన్నాయి. గతంలో ఈ ధ్రువపత్రాలు పొందిన కేంద్రాల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఈ ఏడాది వీటి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆయా కేంద్రాలకు రోగి వచ్చినప్పటి నుంచి చికిత్స తర్వాత బయటకు వెళ్లేవరకు అందుతున్న సేవలకు అనుగుణంగా వీటిని జారీ చేసింది. ఒక్కో కేంద్రానికి 100 మార్కులు నిర్దేశించగా.. జిల్లాలోని 38 కేంద్రాలు 80 మార్కులు సాధించి ధ్రువీకరణ పొందాయి. అత్యధికంగా రంగిరీజు వీధి యూపీహెచ్‌సీ 95 మార్కులు సాధించింది.

★ నిర్దేశించిన ప్రమాణాలు మెరుగ్గా ఉంటే ఈ ధ్రువీకరణ దక్కుతుంది. మొత్తం మూడేళ్ల వ్యవధితో ఈ ధ్రువీకరణ జారీ చేస్తారు. అక్కడ ప్రమాణాల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం.. పీహెచ్‌సీకి రూ.3 లక్షలు, యూపీహెచ్‌సీకి రూ.2 లక్షలు, సబ్ సెంటర్‌కు రూ.1.20 లక్షలు అందిస్తుంది.

జిల్లాలో ధ్రువీకరణ పొందిన కేంద్రాల వివరాలు..

★ అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రి	
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:	25
ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు:	09
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:	03

చుక్క నీరేది.. చుట్టూ రక్షణేది



గత ప్రభుత్వ హయాంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో భారీగా చెట్లు కొట్టేయడం కలకలం రేపింది. కోర్టులో విచారణ కూడా సాగింది. తరువాత అక్కడ మళ్లీ మొక్కలు పెంచేందుకు నిర్ణయించారు. అయితే...అది నామమాత్రంగా మారింది. ఏదో పెంచాలి కదా అన్నట్లు పరిస్థితి ఉంది. వాటికి నీరు పోసే నాథుడు కనిపించడం లేదు. రక్షణ కంచెలు కూడా దెబ్బతిన్నాయి. అయినా.. ఏయూ అధికారులు పట్టించుకోవడం లేదు.
– ఈనాడు, విశాఖపట్నం

డీఆర్‌డీఓకు మరో 420 ఎకరాలు

బుచ్చెయ్యపేట, కోటవురట్ల, న్యూస్‌టుడే: రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అవసరాల కోసం లూలూరు దగ్గర మరో 420 ఎకరాల భూమిని సేకరించడానికి సిద్ధమవుతున్నారు. బుచ్చెయ్యపేట మండల పరిధిలో లూలూరులో 300 ఎకరాలు, నిమ్మలోవలో 120 ఎకరాల భూమిని తీసుకోవడానికి డీఆర్‌డీఓ అధికారుల నుంచి అనకాపల్లి జిల్లా అధికారులకు ప్రతిపాదనలు అందాయి. ఈ మేరకు సంబంధిత భూముల వివరాలను ఇప్పటికే రెవెన్యూ అధికారుల నుంచి తీసుకున్నారు.

WALK-IN-INTERVIEW
A Multi crore ORG. Requires the following candidates in Visakhapatnam Division.
● Sr. Branch Managers: M/F
Qlf: Retired Gazetted Officers and above
EXCELLENT PACKAGE (Salary+ Allowances)
● Probationary Officers: M/F
Qlf: Min. 1 year Exp. in any Sector.
Age: 30 Years & Above
DECENT PACKAGE (Salary+ Incentive)
Packages decide after Interview
Interviews on: 9th & 10th- Jan-26
Cont: T.V. RAMA RAO- DGM
Seethammadhara, Vizag.
Ph: 9553021026, 7702999763

Maanyasri Fin Serve Pvt. Ltd.
(Bank Business Correspondent)
We are hiring dynamic professionals to work in Bank Group Loans and Business Loans.
● Position: Relationship Officer
● Location: Madhurawada, Bheemunipatnam, Padmanabham, Thagarapuvalasa, Anandapuram
● Eligibility: Age: 21 to 40 years Qualification: Degree & above
● Salary: ₹ 15,500 – ₹ 20,500 incentives and benefits.
Interested candidates may contact:
● Phone: 7207797955, 7207729160 ● Email:hr@maanyasri.in

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

సంక్షేమం, అభివృద్ధి పథకాలపై సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం జరుగుతుందన్నారు. గత డీఆర్సీలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాల పురోగతిపై పూర్తి వివరాలతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను సూచించారు. సమావేశంలో జేసీ మయూర్‌అశోక్, అర్బన్ సుదాసాగర్, సంగీత్‌మాథూర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ★ విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో ప్రారంభమయ్యే డీఆర్సీ సమావేశానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు. మొత్తం 9 అంశాలతో అజెండా రూపొందించారు. వాటితో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి.

ఒకే టికెట్‌తో పర్యాటక ప్రాంతాల సందర్శన

బ్యాంకర్లతో సమావేశమైన వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో పర్యాటక ప్రాంతాలు కైలాసగిరి, పుడాపార్కు, సెంట్రల్‌పార్కు, సబ్‌మెరైన్ మ్యూజియం, టీ.యు.142 యుద్ధ విమాన మ్యూజియం, హెలికాప్టర్, సీ హారియర్ మ్యూజియం తదితర ప్రాంతాల్లో పర్యాటకుల సౌలభ్యం కోసం సమగ్ర టికెట్ విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. వీఎంఆర్డీఏ కార్యాలయంలో గురువారం వాణిజ్య బ్యాంకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విధానంతో బహుళ ప్రాంతాలను ఒకే టికెట్‌తో సందర్శించే అవకాశం ఉంటుందన్నారు. విశాఖపట్నం ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ టికెటింగ్ (విస్టా) పేరుతో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.

★ అలాగే విశాఖపట్నం ఇంటిగ్రేటెడ్ బయ్యర్ సెల్లర్ ఎకో సిస్టమ్ పేరుతో వీఎంఆర్డీఏ అప్రూవుడ్ లే అవుట్ వివరాలతో కూడిన అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దీని ద్వారా కొనుగోలుదారుడు పూర్తి పారదర్శకతతో స్థలాల క్రయ, విక్రయాలు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. సంస్థ కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన గణాంక అధికారి హరిప్రసాద్, ప్రధాన ఇంజినీర్ భవానీశంకర్ పాల్గొన్నారు.

పంజాబ్ & సింధ్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
డి.నెం.48-3-34, శుభవిశిష్ట ఎన్‌క్లేవ్, ఫస్ట్ ఫ్లోర్, రామా టాకీస్, విశాఖపట్నం-530016. ☎ 0891-2560385

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ (3)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ వివరించబడిన రుణగ్రహీత / హామీదార్ల అభ్యర్థన మేరకు బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేట్ చేస్తూ వివిధ అసెట్లపై ఆర్థిక సహకారం ద్వారా ఆయా సమయాలలో వివిధ రుణసదుపాయాలను పంజాబ్ & సింధ్ బ్యాంక్ మంజూరు చెయ్యడం జరిగింది. బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేట్ చేస్తూ టైటిల్ డీడ్స్‌ను డిపాజిట్ చెయ్యడం ద్వారా మీచే తనఖాపెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ ఇవ్వబడినవి. బ్యాంక్‌కు రుణబకాయిని తిరిగి చెల్లించుటలో మీరు విఫలం కావడం చేత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చెయ్యబడిన మార్గదర్శకాల ప్రకారం రుణగ్రహీత ఖాతాలు నిరర్థక ఆస్తులుగా పరిగణించబడినవి. బ్యాంకుకు రుణబకాయిని తిరిగి చెల్లించాల్సిందిగా మిమ్మల్ని కోరుతూ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపబడిన డిమాండ్ నోటీసులు రుణగ్రహీత/ హామీదారు ద్వారా అక్నాలెడ్జ్ చేయబడనందున ఈ నోటీసు ప్రచురించబడినది.

ఋణగ్రహీత యొక్క పేరు: 1) M/s.శశిల్ ఎంటర్‌ప్రైజెస్ (ఋణగ్రహీత), యజమాని: ఒమ్మి శశిల్ కుమార్ యాదవ్, తండ్రి: ఒమ్మి కనకరాజు, 2వ ఫ్లోర్, డి.నెం.6-281, రవీంద్ర నగర్, ఆదర్శనగర్, పోస్ట్, విశాఖపట్నం-530040. 2) శ్రీ ఒమ్మి శశిల్ కుమార్ యాదవ్ (ఋణగ్రహీత), తండ్రి: ఒమ్మి కనకరాజు, 2వ ఫ్లోర్, డి.నెం.6-281, రవీంద్ర నగర్, ఆదర్శనగర్, పోస్ట్, విశాఖపట్నం-530040. 3) శ్రీమతి బంధం యోగ బాలేశ్వరి సుమతి (హామీదారు), భర్త: ఒమ్మి శశిల్ కుమార్ యాదవ్, AU క్వార్టర్స్, 9 Ff2, A U ఇంజినీరింగ్ కాలేజీ, మద్దిలపాలెం, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం-530017.

నిరర్థక ఖాతా తేదీ: 29-12-2025, డిమాండ్ నోటీసు తేదీ: 01-01-2026. బకాయిసొమ్ము: అకౌంట్ నెం. 04771600000132 క్రింద రూ.62,93,250.45 (అక్షరాల అరవై రెండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల యాభై రూపాయలు మరియు నలభై ఐదు పైసలు), అకౌంట్ నెం. 04771200000962 క్రింద రూ.17,12,567.00 (అక్షరాల పదిహేడు లక్షల పన్నెండు వేల ఐదు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) వెరశి మొత్తము రూ.80,05,817.45 (అక్షరాల ఎనభై లక్షల ఐదు వేల ఎనిమిది వందల పదిహేడు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు) 31-12-2025 తేదీ వరకు వడ్డీ కలుపుకొని.

తనఖావుంచిన ఆస్తి యొక్క వివరములు: విశాఖపట్నం-530040, చినగదిలి గ్రామం, రవీంద్ర నగర్, సర్వే నెం.99/7 నందు 299 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలం మరియు దానిలో ఉన్న డోర్ నెం.6-162/2 గల ఇంటికి సంబంధించిన యావదాస్తి. ఎ) ఆస్తి పత్రాల వివరాలు: 23-11-2020 నాటి పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.5191/2020. బి) ఆస్తి సరిహద్దులు: ప్లాట్ సరిహద్దు వివరాలు: తూర్పు: అప్పల స్వామికి చెందిన ఆస్తి, దక్షిణం: బి.టి. రోడ్డు, పడమర: ఒమ్మి కృష్ణ కాంప్లెక్స్, ఉత్తరం: పులి కొండమ్మకు చెందిన ఆస్తి.

ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ ప్రకటనకు సంబంధించి పైన తెలిపిన విధంగా భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలతో మీచే బకాయివున్న మొత్తం పైన తెలిపిన వ్యక్తులైన మీరు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టంలోని ఇతర వర్తించు ప్రొవిజన్ల క్రింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. చట్టంలోని ఏవైనా ఇతర ప్రొవిజన్ల క్రింద అవసరమని భావించిన విధంగా, అట్టి ఇతర చర్యలు లేదా చట్టబద్ధ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు బ్యాంకుకు గల హక్కుకి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

తేదీ: 01-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ & సింధ్ బ్యాంక్

విదేశీయులు మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్ సందర్శన

సంస్కృతి సదన్ ప్రతినిధులతో విదేశీయులు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్, ది వరల్డ్ టీచర్ ట్రస్టును 23 మంది విదేశీ ప్రతినిధుల బృందం గురువారం సందర్శించింది. సంస్థ చేపడుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సభలో ట్రస్ట్ బెల్జియం కోఆర్డినేటర్ లుడ్విగ్ ఫిలిప్స్ మాట్లాడుతూ లోకహితార్థమై పరమ గురువులు తమ ప్రబోధాల ద్వారా మానవాళిని సంస్కరిస్తున్నారన్నారు. మాస్టర్ ఇ.కె., మాస్టర్ పార్వతీకుమార్ విదేశాలలో చేసిన ప్రబోధాలు, వారు రచించిన గ్రంథాలు, రచనలను పలువురు మంది ప్రభావితులై తమ ఆధ్యాత్మిక జీవనానికి ఉపకరిస్తున్నాయన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్, ట్రస్ట్ భోగోళిక అధ్యక్షుడు గురుప్రసాద్ సదన్‌లో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ట్రస్టులో స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ పొందుతున్న 30 మంది మహిళలకు కుట్టు మిషన్లు, చిన్నారులకు రగ్గులను విదేశీ ప్రతినిధులు చేతుల మీదుగా ట్రస్ట్ అందజేసింది. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు, డైరెక్టర్ బి.ఉషారాణి, కె.శ్రీనివాస్, ఎం.ఎస్.ఆర్.స్వామి, భాను, సురేంద్ర, దాట్ల రాధ తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమిపై మమకారం..!

నేడు 'ప్రవాసీ భారతీయ దివస్'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ)లో ఏర్పాటు చేసే పరిశోధన కేంద్రానికి కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ చలసాని ప్రసాద్ రూ.10 కోట్లు విరాళంగా అందించారు. ప్రస్తుతం ఆయన ఫ్లోరిడాలో కార్డియాలజిస్టుగా సేవలు అందిస్తున్నారు. గతంలో ఏఎంసీ శతాబ్ది భవన నిర్మాణానికి తన వంతు సాయం చేశారు.

'క్యాబ్' పర్యవేక్షణ..!: సెంటినరీ అలుమ్ని బిల్డింగ్ (క్యాబ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే పరిశోధన కేంద్రానికి అవసరమైన భవన నిర్మాణ పనులు మొదలయ్యాయి. కళాశాల ఆవరణలోని నర్సుల వసతి గృహం పక్కన మూడు అంతస్తులతో కూడిన భవనం నిర్మిస్తున్నారు. భవన నిర్మాణానికి రూ.10 కోట్లు, ఆధునిక వైద్య పరికరాల కొనుగోలుకు రూ.10 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఆయా పనులను క్యాబ్ ఛైర్మన్ విశ్రాంత డీఎంఈ డాక్టర్ టి.రవిరాజు, సహాధ్యక్షుడు, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ జి.బుచ్చిరాజు పర్యవేక్షిస్తున్నారు.

మరో పూర్వ విద్యార్థి... డాక్టర్ పి.చంద్రశేఖర్లు ఏఎంసీ పాథాలజీ విభాగం పునరుద్ధరణకు రూ. కోటి, శతాబ్ది భవన నిర్మాణానికి రూ. 30 లక్షలు విరాళంగా అందించారు. నగరానికి చెందిన ఆయన ఏఎంసీలో వైద్య విద్య పూర్తి చేసి, ప్రస్తుతం వాషింగ్టన్ డీసీలో అంకాలజిస్టుగా స్థిరపడ్డారు. పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ఆయన రూ.10 కోట్లు విరాళం ప్రకటించారని క్యాబ్ ప్రతినిధులు తెలిపారు.

నిధుల విడుదల కోరుతూ లేఖ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహా విశాఖ నగర పాలక సంస్థకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని 78వ వార్డు కార్పొరేటర్, సీపీఎం ఫ్లోర్‌లీడర్ బి.గంగారావు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఆస్తి పన్ను, భవన నిర్మాణ ఛార్జీలు, సీటీ ఛార్జీలు- రూ. 338 కోట్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సర్‌ఛార్జీలు- రూ. 500కోట్లు, 15వ ఆర్థిక సంఘం- రూ. 195కోట్లు, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్- రూ. 285కోట్లు, జీ-20కి సంబంధించి- రూ. 80కోట్లు, వృత్తి పన్ను బకాయిలు- రూ. 60కోట్లు, ప్రకటనల పన్నులు- రూ. 40కోట్లు జీవీఎంసీకి రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయా నిధులు విడుదల చేసి, విశాఖ అభివృద్ధికి చేయూత ఇవ్వాలని కోరారు.

రోడ్డుపైనే వాహనాలు... ట్రాఫిక్‌కు ఇక్కట్లు

తెన్నేటి పార్కు, ముందు బీచ్ రోడ్‌లో గతంలో ద్విచక్ర వాహనాలు నిలిపేందుకు అవకాశం ఉండేది. ఇటీవల అక్కడ ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో వాహనాలు పెట్టేందుకు అవకాశం లేదు. దీంతో చోదకులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపి వెళ్లిపోతున్నారు. ఫలితంగా అక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

ముగిసిన వైజాగ్ ఫార్మా ల్యాబ్ అండ్ ఎక్స్‌పో

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా అనుబంధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులతో పాటు సంబంధిత విద్యార్థులంతా ఫార్మా రంగంలో వస్తున్న తాజా ఆవిష్కరణలు, మార్పులపై దృష్టి సారించి... ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జేఎన్‌పీసీలోని ప్రధాన కార్యదర్శి జెల్లి సుబ్బారావు, ఎంఎస్ఆర్ మీడియా అధ్యక్షుడు శివరామ్‌ప్రసాద్ అన్నారు. ఎగ్జిబిజన్ మీడియా ఆధ్వర్యంలో జేఎన్‌పీసీ, ఎంఎస్ఆర్‌ఎం, విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ సహకారంతో మూడు రోజులుగా పరవాడ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న వైజాగ్ ఫార్మా ల్యాబ్ అండ్ ఎక్స్‌పో గురువారం సాయంత్రంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఫార్మా సంస్థల్లో పనిచేసేవారంతా ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని ఈ రంగంపై మరింత పట్టు సాధించాలన్నారు. భవిష్యత్తులో విశాఖపట్నం ఫార్మాహబ్‌గా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎక్స్‌పోను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులను సత్కరించారు. స్టాల్లలో ఉపకరణాలు ప్రదర్శించిన వివిధ సంస్థల ప్రతినిధులను జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్‌ఎం ఎగ్జిబిజన్ మీడియా ఎండీ అజిత్‌కుమార్ శుక్లా, వివిధ ఫార్మా సంస్థల ఎండీలు, జీఎంలు పాల్గొన్నారు.

వివిధ సంస్థల ప్రతినిధులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేస్తున్న సుబ్బారావు, శివరామ్‌ప్రసాద్

స్త్రీ, శిశు అక్రమ రవాణా అడ్డుకోవాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహిళలు, చిన్న పిల్లల అక్రమ రవాణాను సమష్టిగా అడ్డుకోవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంచాలకురాలు కేవీ.రామలక్ష్మి కోరారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రజ్వల సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అక్రమ రవాణా నిర్మూలన, ఆడపిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో ట్రోల్ ఫ్రీ నంబర్లు 1098, 181, 100, 1930, 108ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజ్వల సంస్థ ప్రతినిధులు బలరామకృష్ణ, చంద్రయ్య, మిషన్‌శక్తి సంస్థ ప్రతినిధులు విజయశ్రీ, సురేష్‌కుమార్, అనిల్‌కుమార్, లక్ష్మీప్రియ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి జిల్లాల నుంచి పలువురు శిక్షణకు హాజరయ్యారు.

జ్యోతి వెలిగిస్తున్న రామలక్ష్మి, విజయశ్రీ తదితరులు

ఎన్ఆర్ఐ ఖాతాదారులకు మెరుగైన సేవలు

మాట్లాడుతున్న బ్యాంకు ఉన్నతాధికారి అమరీష్ ప్రసాద్, చిత్రంలో ఇతర అధికారులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా జోనల్, రీజనల్ కార్యాలయాల సంయుక్త ఆధ్వర్యంలో 'యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రవాసీ హమారా గౌరవ్(2025-26) పేరిట ఎన్ఆర్ఐ కార్నివాల్ నిర్వహించారు. గురువారం డాల్ఫిన్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు అమరీష్ ప్రసాద్, సత్యజిత్ మొహంతి, వాసప్ప, జె.సింహాచలం ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఎన్ఆర్ఐ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

ఫిబ్రవరి 23న బాడీబిల్డింగ్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: మిస్టర్ ఆంధ్ర బాడీబిల్డింగ్ పోటీలను ఫిబ్రవరి 23న గురజాడ కళాక్షేత్రంలో నిర్వహిస్తామని ఏపీ బాడీ బిల్డింగ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వరరావు, శ్రీనివాసరాజు తెలిపారు. గురువారం ఎంవీపీకాలనీలోని ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పది విభాగాల్లో జరిగే పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు. విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. సంఘం ప్రతినిధులు రాజారావు, కోటిరెడ్డి, బాబీ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ప్రదర్శిస్తున్న బాడీబిల్డింగ్ సంఘం ప్రతినిధులు

12న సింహగిరిపై శ్రీనృసింహ దీక్షల విరమణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిపై అపారమైన విశ్వాసంతో భక్తజనం చేపట్టిన శ్రీనృసింహ దీక్షల విరమణ కార్యక్రమం ఈ నెల 12న సింహగిరిపై సంప్రదాయబద్ధంగా జరగనుంది. ఈ సందర్భంగా దీక్షాపరులకు సింహాచలం దేవస్థానం తరపున ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నట్లు ఈవో ఎన్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 6.30 గంటల నుంచి దీక్షాపరులకు దర్శనాలు కల్పిస్తామన్నారు. మాలధారులు పడమర మాడవీధిలోని జోడుభద్రాల వద్ద నుంచి నృసింహమండపం గుండా సుపథ మండపం వద్దకు చేరుకోవాలని సూచించారు. అక్కడ నుంచి ప్రత్యేక క్యూలైను ద్వారా ఆలయ కల్యాణ మండపంలో నిర్వహించే శాంతి హోమాన్ని సందర్శిస్తూ ప్రధానాలయంలో స్వామిని దర్శించుకోవాలన్నారు. దక్షిణ గోపురం గుండా వెలుపలికి వచ్చి శ్రీగోకులం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద దీక్ష విరమించాలన్నారు. అక్కడ భక్తులకు ప్రసాదం పంపిణీ జరుగుతుందన్నారు.

★ **సదుపాయాలు ఇవే..:** దీక్ష విరమణకు వచ్చే మాలధారులందరికీ దేవస్థానం బస్సుల్లో కొండపైకి దిగువకు ఉచిత రవాణా సదుపాయం కల్పించినట్లు ఈవో తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ముందు రోజు నుంచే ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించామన్నారు. 12న సింహగిరిపై అన్నప్రసాద భవనంలో భోజన ప్రసాదం అందిస్తామన్నారు.

హుండీల ఆదాయం రూ.88.48 లక్షలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని గురువారం లెక్కించారు. డిసెంబరు 8 నుంచి ఈనెల 8 వరకు రూ. 88,48,360 నగదు, 58.200 గ్రాముల బంగారం, 1.481 కిలోల వెండి, వివిధ దేశాల కరెన్సీ లభించింది. ఆలయ ఈఓ కె.శోభారాణి, విశాఖ జిల్లా దేవాదాయ శాఖ ఏసీ అన్నపూర్ణ, తనిఖీదారు ఎం.శ్రీధర్, ఆలయ ఏఈఓలు కె.రాజేంద్రకుమార్, ఎం.రవికుమార్, కరూర్ వైశ్యాబ్యాంకు మేనేజర్ రవికుమార్ తదితరులు పర్యవేక్షించారు.

లెక్కింపును పర్యవేక్షిస్తున్న అధికారిణులు శోభారాణి, అన్నపూర్ణ

25న రాజుపాలెం రథసప్తమి వేడుకలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాజుపాలెంలో రథసప్తమి వేడుకలు ఈనెల 25న నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు అనకాపల్లిలో గురువారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కమిటి ప్రతినిధులతో కలిసి ఉత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కమిటీ ప్రతినిధులు రామకోటేశ్వరరావు, రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ

సింహగిరిపై సంప్రదాయబద్ధంగా పరమపదోత్సవం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో గురువారం రాత్రి నమ్మాళ్వార్ పరమపదోత్సవం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారు శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేతంగా వైకుంఠవాసుడిగా భక్తులను అనుగ్రహించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు స్వామి, అమ్మవార్లను బంగారు తొళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. రాపత్తు ఉత్సవాల సందర్భంగా ఆళ్వారాచార్యులు సహితంగా సింహగిరి మాడవీధుల్లో దేవతామూర్తుల గ్రామ తిరువీధి వైభవంగా జరిగింది. అనంతరం ఆలయ బేడామండపంలో నమ్మాళ్వార్ తిరువీధి నిర్వహించారు. ఈ సందర్భంగా నమ్మాళ్వార్ సశరీరంగా పరమపదాన్ని చేరుకున్న ఘట్టాన్ని అర్చకులు ఆవిష్కరించారు. పరమపదోత్సవంతో సింహగిరిపై పది రోజుల పాటు జరిగిన రాపత్తు ఉత్సవాలు ఘనంగా పరిసమాప్తమయ్యాయి.

శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేతంగా వైకుంఠవాసుడిగా దర్శనమిచ్చిన సింహాచలేశుడు, సింహగిరి మాడవీధుల్లో స్వామి, అమ్మవార్ల తిరువీధి వేడుక

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.7,500/sft 3BHK Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

HOUSE FOR SALE

MVP COLONY

3BHK, 1570 Sft. per Floor, 3 Floors + 500 SFt. Pent House in MVP Sector-7 on 200 Sq.Yards of Land 9390635870, 8333887888.

SUJATHANAGAR

సంక్రాంతి పండగఆఫర్ 60గ॥జా. ఇండిపెండెంట్‌ఇల్లు కేవలం 18లక్షలు వేపగుంట, పెందుర్తి BRTSరోడ్ 300mtrs 7075748999, 9948883937.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం గోవిందపురం రోడ్డు, హైవేకి ½km తార్రోడ్డుఫేసింగ్ 9 ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

చ॥గ॥ 2700/- మాత్రమే భోగాపురంకి 30 నిమిషాలు, రణస్థలం హైవేకి 8కి॥మీ॥ & 100 చ॥గ॥ 2లక్షల 69 వేలు మాత్రమే సంప్ర॥ 9100926640.

JOBS

Wanted telecallers & PRO for reputed school in visakhapatnam. contact : 7989269172, 8977432451.

Require Accountant Male Only Qlf- B.Com, M.Com., MBA(Finance) Salary: 15K-20K (Negotiable) Job Location: Dorathota, Bheemili Road. Job Role-Tally Prime, E-Invoicing, MS Office. ✆ 9985633327.

Require Sr. Admin Managers for Vizag Corporate Office. Any VRS/ Retd/ Insurance/ Working Candidates, M/F, Above 35 Years. Int On: 9th, 10th & 11th Jan 26. ✆ 8885435455.

Wanted clerks cum typist for a reputed company Vizag- 530017. Contact no: 9246344483

JOB OPPORTUNITY
A well esld.org. with 3 decades successfully track in AP & TG. Required following for upcoming branches @ VSKP.
❖Asst. Gen. Managers (M/F)
Min 5 years exp. in Banking, Insurance Sectors. PACKAGE: 1 lakh PM (Including allowances) & other benefits as per company norms. Decided after selection.
❖CHIEF MANAGERS
(Only Sr. Citizens) - M/F
Retired Govt. officers
Monthly 80K Income
Con: P.N.V. SUBRAMANYAM, DGM
B.S. LAYOUT, VIZAG.
Cell: 9948441497

WANTED
DIPLOMA CIVIL ENGINEERS
with 3yrs experience
For an INTERIOR Design firm, Salary+ESI & PF.
2wheeler must.
NAQSHA
Lawson's bay colony, Vizag
Ph. 8096910470

WANTED
MARKETING EXECUTIVES
with 2wheeler must
TATA ACE DRIVERS
with Good experience
For International couriers
SVS COURIER & CARGO
Near Diamond Park, Vizag
9291901303

వైజాగ్‌లో ప్రముఖ రెస్టారెంట్లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్స్ / చెఫ్స్ కావలెను. జీతం 20-25K భోజనం మరియు వసతి సదుపాయం కలదు. ✆ 9866073366.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ.18-20K ✆ 89776 39662, 89776 39663

రియల్‌ఎస్టేట్‌రంగంలో అనుభవం ఉండి సింగిల్‌గా లేదా టీంని కలిగిఉన్నవారికి ప్రాధాన్యత. రోజూ ఆఫీసుకి వచ్చేవారికి మరింతప్రాధాన్యత. మీ టీంలతో వచ్చి మావద్ద ఇంటర్వ్యూ తరువాత కమీషన్ బేసిస్‌లో జాబ్‌లో జాయిన్ అయిన అభ్యర్థులకు మంచి సేల్స్‌కమీషన్ ప్యాకేజీ. ఎడ్యుకేషన్‌తో పనిలేదు. ఏ వయస్సువారైనా సరే రిటైర్డ్ గవర్నమెంట్, ప్రైవేట్‌ఎంప్లాయిస్, బిజినెస్‌పీపుల్ ఫుల్/ పార్ట్‌టైం ఎవరైనా సరే. ఇంటర్వ్యూ & జాబ్ వివరాలకు ✆ 6302273234.

10th Age 18-40 మా NGO ద్వారా నిరుద్యోగులు వైజాగ్‌లో ఫ్రీగా ప్రభుత్వ సర్టిఫికేట్ & స్టైపండ్‌తో &15k-18k జీతంతో మెడికల్ జాబ్స్ ✆7036571263.

సీతమ్మధార నందు ఇంటిపని చేయుటకు 35 సం॥లలోపు ఆడమనిషి కావలెను. Cont: 9355558899.

అనకాపల్లి ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు టెంపరరీ స్టాఫ్ కావలెను అనకాపల్లి ఏరియా వాళ్ళు మాత్రమే. ✆ 9912538189.

ప్రముఖ Intl. క్యాష్టర్ పార్శింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అది ఆయుర్వేద చూర్ణం కాదు.. సుద్దపిండి

★ నకిలీ మందులతో మాయగాళ్ల ముఠా మోసం
★ అప్రమత్తంగా ఉండాలంటున్న ఆయుష్ వైద్యులు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఆరోగ్య సమస్యలున్న వృద్ధుల్ని మభ్యపెట్టి నకిలీ ఆయుర్వేద మందులు ఇచ్చి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ముఠాను ద్వారకా పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. కర్ణాటక రాష్ట్రం బెలగాం జిల్లాకు చెందిన సుధం దుర్గప్ప గొల్లార్, ప్రభు కొల్లాలప్ప, దుర్గప్ప గొల్లార్, గురన్న గొల్లార్, బగల్‌కోటి సోమప్ప నగరంలో సీతంపేట దరి శ్రీనగర్‌లో ప్రకృతి ఆయుర్వేదిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ ఏజెంట్ల ద్వారా కొందరి నుంచి రూ. లక్షల్లో వసూలు చేశారు. ముఠా తయారు చేసిన చూర్ణాల తాలుకా వివరాలను గురువారం ద్వారకా పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయుష్ శాఖ జోన్-1 ప్రాంతీయ డిప్యూటీ వైద్యాధికారి కె.శ్రీనివాసులు వెల్లడించారు. పట్టుబడ్డ ఈ ముఠా సభ్యులు ఏడో తరగతి వరకే చదివారన్నారు. వృద్ధుల ఆరోగ్య సమస్యలను ఆసరాగా చేసుకుని మోసం చేస్తున్నారన్నారు. వీరి నుంచి స్వాధీనం చేసుకున్న సువర్ణ, వజ్ర, హీరా, కుమార కల్యాణ బస్మాలన్నీ మనిషి వాడితే గుండె, కాలేయం ఊపిరితిత్తులు దెబ్బతిని ఆరోగ్యానికి చేటన్నారు. వీటిని తమ ప్రధాన కార్యాలయానికి పంపించి పూర్తిస్థాయిలో తనిఖీ చేయిస్తామన్నారు. ఆయుర్వేద వైద్యులని చెప్పి ఎవరైనా వస్తే వారిని గుడ్డిగా నమ్మకుండా అర్హత ఉందా లేదా అనే విషయాలను సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం నిపుణులైన వైద్యులతో ఏర్పాటు చేసిన ఆయుర్వేదం కేంద్రాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో విజయనగరం డ్రగ్ కంట్రోలర్ వైద్యాధికారి ఎం.ఆనంద్‌రావు, అనకాపల్లి జిల్లా వైద్యాధికారి లావణ్య, ద్వారకా సీఐ డి.వి.రమణ, ఎస్సై అసిరితాత, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.శ్రీనివాసులు, చిత్రంలో మోహన్‌రావు, సీఐ రమణ, తదితరులు

వన్యప్రాణుల సంరక్షణకు అందరి సహకారం అవసరం

ఎండాడ, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణకు అందరి సహకారం అవసరమని జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. ఈ నెల 11 వరకు ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో జరగనున్న శీతాకాలం శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంబంధిత బ్రోచర్‌ను ఆవిష్కరించారు. చిన్నారులు వన్యప్రాణుల గురించి తెలుసు కోవడం, అన్వేషించడంతో పాటు వాటితో అనుబంధం పెంచుకునేందుకు ఈ కార్యక్రమం గొప్ప అవకాశమన్నారు. తొలి రోజు చిన్నారులకు జంతువులు, వాటి జీవనశైలి, పర్యావరణం, ఆహారం తదితరాలపై అవగాహనం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత ప్రతి విద్యార్థికి పాస్‌పోర్టు కార్డు, పుస్తకాలను అందజేస్తామన్నారు. జూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జూ క్యూరేటర్ మంగమ్మ, తదితరులు

చిలకడ దుంపల ధర ప్రియం

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో చిలకడ దుంపల ధర ఈవారం పెరిగింది. 70 కిలోల బరువున్న బస్తా ధర గత వారం రూ.1150 వరకూ ఉండగా.. ఈవారం రూ. 1250కు పెరిగిందని రైతులు తెలిపారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల, పాడేరు మండలాల్లో గిరిజన రైతులు వాణిజ్యపరంగా వీటిని సాగు చేస్తున్నారు. వీటిని వ్యాపారులు కొనుగోలుచేసి ఒడిశాతో పాటు పొరుగురాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు జారిపడి ఒప్పంద కార్మికుడి మృతి

సుభాన్ (పాతచిత్రం)

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారంలోని సింటర్‌ప్లాంటులో గురువారం సుమారు 60 అడుగుల ఎత్తు నుంచి జారిపడి ఓ ఒప్పంద కార్మికుడు మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక దరి అజీమాబాద్‌కు చెందిన సుభాన్(40) సింటర్‌ప్లాంటు విభాగంలో పనిచేస్తున్నాడు. గురువారం విధుల నిర్వహణలో భాగంగా సుమారు 60 అడుగుల ఎత్తులో ఉన్న కన్వేయర్ వాక్‌వేలో పని చేస్తుండగా అక్కడి నుంచి కిందకు పడిపోయాడు. తీవ్రగాయాలు కాగా.. అతనిని హుటాహుటిన గాజువాకలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు సహచరులు తెలిపారు. మృతునికి భార్య, ఒకరు సంతానం ఉన్నారు. మృతుని కుటుంబానికి గుత్తేదారు రూ.5 లక్షలు నష్టపరిహారంతో పాటు ఇతర సదుపాయాలు కల్పించేందుకు ఒప్పందం కుదిరినట్టు నాయకులు తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్డ్	254	300
స్కిన్‌లెస్	289	310

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: రాజాసాబ్
స్క్రీన్-2: రాజాసాబ్

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాంబాబు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 8వ అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది పోతిన రాంబాబును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మూడు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న ఆయన గతంలోనూ ఏపీపీగా పనిచేశారు. ఈ సందర్భంగా గురువారం పలువురు బార్ సభ్యులు, న్యాయవాదులు రాంబాబును అభినందించారు.

పోతిన రాంబాబు

పెందుర్తి

ఆరోగ్య పరీక్షల తీరుపై ఆరా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పీహెచ్‌సీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఆర్‌బీఎస్‌కె కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరుగుతున్న తీరును స్టేట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రతినిధి శ్రీనివాస్, ఆర్‌బీఎస్‌కె మేనేజర్ సాహితీ ప్రియ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్రిరాజు తనిఖీ చేశారు. ఈ ప్రోగ్రాం అమలు జరుగుతున్న తీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఎంతమంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారని వివరాలపై ఆరా తీశారు. డాక్టర్ జయశ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

వేపగుంట, సబ్బవరం: ?: సబ్బవరం గంగిరెడ్ల కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - కె.వెంకటేశ్వరరావు, సబ్బవరం. ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, (గ్రామ కార్యదర్శి).

?: సబ్బవరం గణేష్ కాలనీలోని వీధి కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. -ఎం.సత్తిబాబు, గణేష్ కాలనీ, సబ్బవరం. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: వేపగుంట బీసీకాలనీలోని కాలువల్లో మురుగు నీటి ప్రవాహం సక్రమంగా జరగక ఇబ్బందులు పడుతున్నాం. -రామకృష్ణ, స్థానికుడు. ✓: కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. త్వరలో మీ ప్రాంతంలోనూ కాలువలు నిర్మాణం చేయడం ద్వారా చర్యలు తీసుకుంటాం. -దిలీప్‌కుమార్, వర్క్స్ విభాగం ఈఈ.

అ వీ ఇ వీ

వెంకయ్యనాయుడికి ఘన స్వాగతం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నగరానికి వచ్చిన భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును గాజువాక భాజపా ప్రతినిధి బృందం గురువారం కలిసింది. భాజపా ఫ్లోర్ కరణంరెడ్డి నర్సింగరావు నేతృత్వంలో కమిటీ సభ్యులు విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందజేశారు. విశాఖ ఏయూ మైదానంలో మాజీ ఎంపీ జీవీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల్లో వెంకయ్య పాల్గొంటారని వీరు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన వి.సతీశ్‌కుమార్ గురువారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయనకు రమేశ్‌బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామారావు, ఆర్ఎస్ నాయుడు, కంచిపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సతీశ్‌కుమార్

పదోన్నతి పొందిన ఉద్యోగికి సత్కారం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న బండారు చిట్టి సుధాకర్‌కు అనకాపల్లి జిల్లా ఇంటర్మీడియట్ డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ లలితకుమారి ఆధ్వర్యంలో గురువారం సిబ్బంది చిట్టి సుధాకర్ దంపతులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాదారు పుస్తకాలతో భూములకు భద్రత

సబ్బవరం, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాలతో రైతుల భూములకు భద్రత ఏర్పడుతుందని సబ్బవరం మండలం మొగలిపురం సర్పంచి గండి అరుణ అన్నారు. మొగలిపురం సచివాలయంలో గురువారం కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను ఆమె రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన విధంగా కాకుండా నాయకుల ఫొటోలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పుస్తకాలను కూటమి సర్కారు అందిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో తమరాన బంగారు నాయుడు, వార్డు సభ్యులు అంగటి నానాజీ, తమరాన సత్యనారాయణ, మేడపాటి రాము, వెన్నెల శంకరరావు, కొటాన దేముడు, గండి సత్యం, బైలపూడి రాంబాబు, వీఆర్వో శేఖర్, గ్రామ కార్యదర్శి రజని, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచి గండి అరుణ

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ ఎన్నిక గురువారం జరిగింది. పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ పెద్దినాయుడు, రాష్ట్ర కార్యదర్శి సత్యంనాయుడు ఎన్నికల నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ ప్రక్రియలో అధ్యక్షులుగా వనం భాస్కరరావు, గౌరవ అధ్యక్షుడుగా బి.గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా పిల్లల వెంకట ఆనంద్, అసోసియేట్ అధ్యక్షులుగా పి.సుధాకర్, వై.రాజేంద్రప్రసాద్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎ.గోవింద, టి.రాజకిరణ్, మహిళా ఉపాధ్యక్షులుగా పి.అమలావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.దేముడు, కార్యదర్శులుగా కె.అశోక్‌కుమార్, ఎం.ఉమామహేశ్వరరావు, మహిళా కార్యదర్శులుగా టి.శాంతి, సీహెచ్ సరిత, జిల్లా కార్యదర్శులుగా ఎన్.అప్పలనాయుడు, కొటాన కనకం, ఆర్.కృష్ణ, వై.గోవింద్, కె.ఫణీంద్ర ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి పెద్దినాయుడు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రదర్శన సందర్శించి.. ప్రయోజనాలు తెలుసుకొని..

ఫార్మా ఎక్స్‌పోనకు విశేష స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా సంబంధిత ఉద్యోగులకు ఫార్మా రంగంలో వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసి నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు పరవాడ జవహర్‌లాల్‌నెహ్రూ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో చేపట్టిన మూడు రోజుల వైజాగ్ ఫార్మా అండ్ ల్యాబ్ ఎక్స్‌పో గురువారంతో ముగిసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా కంపెనీల యాజమాన్య ప్రతినిధులు, ఉద్యోగులు వివిధ కళాశాలలకు చెందిన ఫార్మసీ ఇంజినీరింగ్ విద్యార్థులు చివరి రోజున పెద్దఎత్తున తరలి రావడంతో ఈ ప్రదర్శనకు చక్కటి స్పందన వచ్చింది. 170 స్టాళ్లలో ప్రదర్శించిన 2వేల ఉపకరణాలకు చెందిన ప్రత్యేకతలు, ప్రయోజనాలు, వాటి పనితీరును నిపుణులు, నిర్వాహకులు సందర్శకులకు వివరించారు. సుమారు 15వేల మంది ఎక్స్‌పోను సందర్శించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

★ రాష్ట్ర విభజన తర్వాత పరవాడ ఫార్మాసిటీలో ఎక్స్‌పో నిర్వహించడం ఇది మూడోది. దేశవిదేశాలకు చెందిన ఉపకరణాలను ఒకేచోట ప్రదర్శనలో ఉంచడంతో చాలా మంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ ప్రదర్శనలో ఫార్మాస్యూటికల్స్ తయారీ, ల్యాబ్ పరికరాలు, ప్యాకేజింగ్ యంత్రాలు, రియాక్టర్లు, పంపులు, పారిశ్రామిక బ్రోవర్లు, వేయింగ్ మిషన్లు, ఎయిర్ కంప్రెషర్లు, గ్యాస్ జనరేటర్లు, బాయిలర్లు, వాక్యూమ్ పంపులు, కాలుష్య నియంత్రణ, అగ్నిమాపక, భద్రత పరికరాలు, తదితర ఎన్నో ఉపకరణాలపై సందర్శకులకు నిశితంగా వివరించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

విద్యార్థులకు ఉపకరణాల గురించి వివరిస్తున్న స్టాల్ నిర్వాహకుడు

★ మెట్రోపాలిటన్ నగరాలకు పరిమితమైన ఈ ఎక్స్‌పోను ఫార్మాసిటీలో నిర్వహించడం సంతోషకరం. సయాంక్ ఫార్మా సంస్థలో 15 ఏళ్లుగా వేర్‌హౌస్ డిపార్టుమెంట్ హెడ్‌గా పని చేస్తున్నా. ఈ రంగంలో రోజురోజుకు టెక్నాలజీ మారుతుండడంతో ఎక్స్‌పోలో ఉంచిన ఉపకరణాలను స్వయంగా పరిశీలించడంతో ఎంతో అవగాహన కలిగింది. ముఖ్యంగా ఉత్పత్తుల నాణ్యత, ఆధునిక టెస్టింగ్ పరికరాలు, వాటి పనితీరు, ప్రయోజనాల గురించి నిర్వాహకులు చక్కగా వివరించారు.

-ఎన్.కిరణ్‌కుమార్, ఫార్మా సంస్థ ఉద్యోగి

★ ఫార్మాలో ఆర్అండ్‌డి ల్యాబ్‌కు చెందిన నూతన పరికరాలను ఎక్స్‌పోలో ఉంచడం అభినందనీయం. నేను ఆర్అండ్‌ఈలో మేనేజర్‌గా పని చేస్తున్నా. ల్యాబ్, ప్లాంటుకు చెందిన గత పరికరాలతో పోల్చుకుంటే తాజా ఆవిష్కరణలు ఎంతో నవీకరణ చెందాయి. ఫార్మా పరికరాలన్నింటినీ ఒకేచోట ప్రదర్శించడం వల్ల పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకున్నా. అధునాతన పరికరాల వల్ల సమయం ఆదా అవడమే కాక ఉత్పత్తులు కూడా పెరుగుతాయి. ఎక్స్‌పో నిర్వాహకులకు కృతజ్ఞతలు.

-విజయ్, బయోఫోర్ ఫార్మా సంస్థ ఉద్యోగి

పర్యావరణ పరిరక్షణకు కృషి

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా కాలుష్య నివారణకు ఫార్మాసంస్థల యాజమాన్యాలు పక్కా చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ముకుందరావు అన్నారు. పరవాడ ఫార్మాసిటీలోని వైజాగ్ ఫార్మా అండ్ ల్యాబ్ ఎక్స్‌పో కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కాలుష్య నియంత్రణమండలి, పర్యావరణ నిబంధనలు అందరూ తప్పకుండా పాటించాలన్నారు. ఫార్మా వ్యర్థజలాలు, బొగ్గువ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లోకి రాకుండా రాంకీ ఫార్మా యాజమాన్యాలు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. పరవాడ ఊరచెరువు, పెద్దచెరువు, మొల్లోడు గెడ్డ వాగులు కలుషితం కాకుండా పరిరక్షించాలని సూచించారు. వ్యర్థజలాలు చెరువుల్లోకి వెళ్లకుండా రాంకీ యాజమాన్యం సంపు నిర్మించిందన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చట్టాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముకుందరావును నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌పీసీ ప్రధాన కార్యదర్శి జెట్టి సుబ్బారావు, ఎంపీఎస్ ఆర్ఎం అధ్యక్షుడు శివరామప్రసాద్, విజన్ మీడియా డైరెక్టర్ అజిత్‌కుమార్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న పీసీబీ ఈఈ ముకుందరావు, హాజరైన ఫార్మాకంపెనీల ప్రతినిధులు

సింహాద్రినాథుడికి ఘనంగా సంకీర్తనార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని శారదా సంగీత నిలయం భక్త బృందం సభ్యులు గురువారం సంకీర్తనార్చన సేవ చేశారు. సంగీతాచార్యులు భవరాజు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శిష్య బృందం సింహగిరి మాడవీధుల్లో భక్తిగీతాలు ఆలపించి స్వామిని సేవించారు.

సంకీర్తన సేవలో పాల్గొన్న శారదా సంగీత నిలయం బృందం

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సన్యాసిరాజు, అప్పలనాయుడు, తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: లూయిస్ బ్రెయిలీ జయంతి పురస్కరించుకుని రాష్ట్ర అంధుల సమాఖ్య ఉమ్మడి విశాఖ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మరిడిమాంబ కల్యాణమండపంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు తదితరులు చేతుల మీదుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రెయిలీ అంధుల పాలిట ఆరాధ్యదైవమన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని సమాఖ్య ప్రతినిధులు స్థానిక నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పనుల స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో శాఖాపరమైన, సాంకేతికపరమైన సమస్యలుంటే పరిష్కరించుకోవాలని సూచించారు. వేపగుంట-పినగాడి రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి టీడీఆర్‌ల మంజూరు వేగవంతం చేయాలన్నారు. తొలగించనున్న మందిరాలు, చర్చిలు, మసీదుల పునర్నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అడివివరం-శొంఠ్యాం రహదారి విస్తరణలో పెందుర్తి మండల పరిధిలో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు టీడీఆర్‌ల మంజూరు కోసం తగిన ప్రతిపాదనలు చేపట్టాలని ఆదేశించారు. వేపగుంట - జుత్తాడ రహదారి నిర్మాణంలో వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు చర్చించుకుని సమస్య ఉంటే పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి, ఆనందపురం జోనల్ కమిషనర్లు శంకరరావు, మనీషా త్రిపాఠి, పెందుర్తి తహసీల్దార్ ఇంటి వెంకట అప్పారావు, జీవీఎంసీ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పంచాయతీరాజ్ ఉద్యోగుల నూతన కార్యవర్గం

పెందుర్తి, న్యూస్‌టుడే: ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం పెందుర్తి యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగింది. ఆర్.వి.నాగరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెందుర్తి యూనిట్ అధ్యక్షుడిగా ఎం.శ్రీనాథ్, కార్యదర్శిగా కొల్లి వెంకటరావు, ఉపాధ్యక్షుడిగా కె.రమేశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా జీకే శ్రీనివాస్, కోశాధికారిగా ఎం.రత్నం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎస్ఎస్ నాయుడు, బీవీఎస్ ఫణికుమార్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంతో ఏపీజీఈఏ నాయకుడు ఎస్.బాబూరావు, పంచకర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యు.కూర్మారావు, మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సత్తిబాబు, కార్యదర్శి డీడీ సీతారామరాజు, కె.కోటపాడు యూనిట్ అధ్యక్షుడు ఎస్.అప్పలరాజు ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న పెందుర్తి యూనిట్ సభ్యులు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వి.జోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. హరిదాసు తదితర వేషధారణలో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ సీతాలక్ష్మి భోగి, సంక్రాంతి, కనుమ పండగల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులను దీవించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది

తేజోమూర్తికి దివ్య హారతుల నీరాజనం

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై తేజోమూర్తిగా వెలుగొందుతున్న శ్రీనివాసుడికి అశేష భక్తజనం దివ్య హారతులతో నీరాజనాలు పలికారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం హారతి పాశురాన్ని పురస్కరించుకుని విశేష హారతులు సమర్పించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేంకటేశ్వర స్వామి, ఆండాళ్ అమ్మవారికి ధూపదీప సేవలు సమర్పించారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 24వ పాశురాన్ని విన్నవం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు, భక్తులు దేవదేవుడికి హారతులిచ్చి ఆరాధించారు. అనంతరం తీర్థగోష్ఠి, ప్రసాద వితరణ చేపట్టారు.

పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీనివాసుడికి హారతులిస్తున్న భక్తజనం

హరిహర క్షేత్రంలో..

రాజాధిరాజు అలంకరణలో స్వామివారు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి గురువారం రాజాధిరాజు అలంకరణలో భక్తుల పూజలందుకున్నారు. ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని అర్చకులు శ్రీవారిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో మహారాజుగా అలంకరించారు. ధూపదీప సేవలు చేసి తిరుప్పావై 24వ పాశురాన్ని విన్నపం చేశారు. పాశుర విశేషాన్ని అనుసరించి భక్తులు శ్రీనివాసుడికి హారతులు సమర్పించి మంగళ నీరాజనాలు సమర్పించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

రవినగర్‌లో..

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదాదేవికి ఇష్టమైన పొన్నాకులతో దీపాల హారతి కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో భక్తులు పొన్నాకుల్లో దీపాలు వెలిగించి గోదా రంగనాథులకు హారతులిచ్చారు. ఈనెల 11వ తేదీన కూడారై ఉత్సవం జరుగుతుందని అర్చకులు పేర్కొన్నారు.

అలరించిన నామసంకీర్తన

లక్ష్మీపురం(వేపగుంట), న్యూస్‌టుడే: లక్ష్మీపురం పోర్టు కాలనీలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో చేపట్టిన నామ సంకీర్తనలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రాట ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం కృష్ణాలయంలో గోదారంగనాథుల కల్యాణోత్సవ పసుపురాట వేడుక గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఆళ్ల తాతారావు ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 14న జరిగే కల్యాణోత్సవ సన్నద్ధత కార్యక్రమాల్లో భాగంగా ఈ వేడుక చేపట్టినట్లు ధర్మకర్త పేర్కొన్నారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రి నాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు వేకువ జామున స్వామికి ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారి సేవ, తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు. ఇస్కాన్ ఆలయానికి చెందిన భక్త బృందం సభ్యులు స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

పూజలందుకున్న స్వామి, అమ్మవార్లు

అప్పన్న స్వామిని దర్శించుకున్న ఇస్కాన్ భక్త బృందం

850 గ్రాముల గంజాయి స్వాధీనం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తాడి గ్రామ కాలనీలోని ఓ ఇంట్లో 850 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు సబ్బవరం ఎక్సైజ్ సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. తాడికాలనీలోని ఓ ఇంట్లో గంజాయి ఉందని అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం సిబ్బందితో కలిసి సోదాలు చేపట్టారు. ఇంటి ప్రాంగణంలో భూమిలో పాతిపెట్టిన గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడు సుశాంత్ బెబర్తా(42)ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చామన్నారు. నిందితుడు ఒడిశాలోని బ్రహ్మపుర నుంచి గంజాయి తీసుకొచ్చి ఇక్కడ ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

సైనికుల సంక్షేమ కేంద్రం ప్రారంభం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ గ్రామంలో సైనిక్ వెల్ఫేర్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. జిల్లా సైనిక్ వెల్ఫేర్ బోర్డు నిధులు సుమారు రూ.17లక్షలతో నిర్మించిన ఈ భవనాన్ని రాష్ట్రీయ సైనిక్ బోర్డు అధికారి బ్రిగేడియర్ వి.వి.రెడ్డి, జిల్లా సైనిక్ బోర్డు అధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సైనికోద్యోగులకు కేంద్రం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. నరవ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వి.వి.రెడ్డి , కొత్తగా నిర్మించిన సైనిక్ వెల్ఫేర్ సెంటర్

ఈనెల 12న పెండింగ్ సమస్యలపై ధర్నా

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈనెల 12న ప్రధాన పరిపాలన భవనం కూడలిలో ఉదయం 7.45 నుంచి 8.45 వరకూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించాలని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు తీర్మానించారు. గుర్తింపు సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.రావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. జీతాలను ఉత్పత్తితో ముడిపెట్టి గత ఏడాది నవంబరు 15న ఏకపక్షంగా ఇచ్చిన ఉత్తర్వులను నూతన ఇన్‌ఛార్జి సీఎండీ ఉపసంహరించాలని, పెండింగ్ జీతాలు మొత్తం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ నాయకుల వినతి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు కర్మాగారం అంతటా పనిచేస్తున్న ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విభాగం నూతన హెచ్‌ఓడీగా బాధ్యతలు స్వీకరించిన కె.రమేష్‌ను ఏఐటీయూసీ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం ఆయనను ఛాంబర్‌లో కలిసి ఘనంగా సత్కరించారు.

ఆర్థిక సంఘం నిధులతో రహదారుల నిర్మాణం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం నారపాడు శివారు బల్జిపాలెం గ్రామంలో రెండు రోడ్ల నిర్మాణానికి మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆర్అండ్‌బి రహదారి నుంచి తాసుబిల్లి కనకరాజు ఇంటి వరకు రూ.2.50 లక్షలతో, కర్రి సూరిబాబు ఇంటి నుంచి గంగిరెడ్లలోవ కనకరాజు ఇంటి వరకు మరో రూ.2.50 లక్షలతో సీసీ రోడ్ల పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారపాడు సర్పంచి మామిడి శంకరరావు, వైస్ ఎంపీపీ మామిడి లక్ష్మి, మామిడి కొండాజీ, మండల కో-ఆప్షన్ సభ్యుడు గొర్లె నూకరాజు, జెట్టి అప్పలరాజు, మామిడి ప్రసాద్, పాల్గొన్నారు.

ఇల్లు అద్దెకిస్తే.. జాగ్రత్తలు తప్పనిసరి

పెందుర్తి, న్యూస్‌టుడే: అపరిచితులు, స్థానికేతరులకు ఇల్లు అద్దెకిచ్చేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని పెందుర్తి ఎస్ఐ షేక్ జిలానీ సూచించారు. ఈ మేరకు పెందుర్తి జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనుమానాస్పద వ్యక్తులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు ప్రజల దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు, గంజాయి పీల్చడం, నిల్వ చేయడం, రవాణా చేసేవారికి ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. కాలనీవాసులు అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలన్నారు.

జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ షేక్ జిలానీ

చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాలనీవాసులకు సూచనలిస్తున్న ఎస్ఐ సూరిబాబు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఇంటి దొంగతనాలు, గొలుసు దొంగతనాలు, ఇతర నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి నేర విభాగం ఎస్ఐ డి.సూరిబాబు సూచించారు. పురుషోత్తపురం కాలనీలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పండగల నేపథ్యంలో ప్రజలు ఇళ్లలో నగదు, బంగారు, వెండి ఆభరణాలు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో దాచుకోవడం మేలని పేర్కొన్నారు. ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను నియంత్రించడంతో పాటు దుండగులను పట్టుకునేందుకు అవి కీలకంగా మారతాయని సూచించారు.

పాస్‌పోర్ట్ పోయినది
నేను అనగా సూరి రామారావు, S/o సూరి మోహనరావు అను నేను హౌస్ నెం. 1-109, బల్లిపుట్టుగ గ్రామం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ నివాసిని. తేది. 06-01-2026న నేను సరిపల్లి నుండి పెందుర్తికి నా బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో నాయొక్క పాస్‌పోర్ట్ (పాస్‌పోర్ట్ నెం. P9977253) పోయినది. ఈ విషయమై పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడమైనది. కావున నాయొక్క పాస్‌పోర్ట్ ఎవ్వరికైనా దొరికినయెడల ఈక్రింది నెంబర్లకు తెలియజేసి తిరిగి ఇవ్వవలసినదిగా కోరడమైనది.
✆9618043440, 7032832849

(c) eenadu

భీమిలి

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- సైక్ సిద్ధార్థ
రాములమ్మ- శంబాలా
తాతా- రాజాసాబ్
సప్తగిరి- రాజాసాబ్

నేడు భీమిలిలో హిందూ సమ్మేళనం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బీచ్ వద్ద శుక్రవారం సాయంత్రం 4 గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్లు పూర్తయిన సందర్భంగా భీమిలి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. భీమిలి యోగాపైతన్య సంస్థ ప్రతినిధి సి.హెచ్.వెంకటరమణ, అఖిల భారత విద్యా భారతి ఉపాధ్యక్షులు దూసి రామకృష్ణ, ప్రవచనకర్త రామకృష్ణానంద హాజరవుతారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, పీఎంపాలెం, న్యూస్‌టుడే:

?: పీఎంపాలెం హౌసింగ్ బోర్డు కాలనీ ఎంఐజీ పరిసరాల్లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. - కాలనీవాసులు ✓: కాలువల్లో పూడిక తొలగించి శుభ్రత చర్యలు చేపడతాం. - సాయిరాం, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: బీసీకాలనీ (ఎండాడ) ప్రధాన దారిలో ఎక్కడికక్కడ చెత్తకుప్పలు పేరుకుపోయాయి. - వెంకటేష్ ✓: చెత్త నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటాం. - రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: విజయం స్కూల్(మధురవాడ)లో కాలువలు అధ్వానంగా ఉండటంతో మురుగునీరు నిలిచిపోతోంది. - కాలనీవాసి ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సాయిరాం, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: మధురవాడ ప్రధాన దారిలో ఫుట్‌పాత్‌పై వేసిన పలకలు విరిగిపోయాయి. - మధురవాడ వాసులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. - అయ్యప్పనాయుడు, జెడీ

?: పీఎంపాలెం దరి వేపచెట్లపార్కు పరిసరాల్లో ఆకతాయిల బెడద తీవ్రంగా ఉంది. - కాలనీవాసులు ✓: సంబంధిత ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తాం. - పీఎంపాలెం గస్తీ పోలీసులు

?: న్యాయకళాశాల(ఎండాడ) నుంచి రుషికొండ బీచ్ రోడ్డుకు వెళ్లే దారిలో చెత్తను ఎక్కడికక్కడ రహదారులపై పోస్తున్నారు. - రవి కాంత్, ప్రయాణికుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - అయ్యప్పనాయుడు, జెడీ

స్పందనకు వందనం

నీటి వృథాకు అడ్డుకట్ట

ఎండాడ, న్యూస్‌టుడే: దర్శపురికాలనీ (మధురవాడ) ప్రధాన దారిలో గత వారం రోజులుగా మంచినీటి పైప్‌లైన్ లీకై నీరు వృథాగాపోతోందని 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఏఈ శ్రీనివాస్ పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు.

స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

కొమ్మాది, న్యూస్‌టుడే: పీఎంపాలెంలో ఉన్న బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (బిట్స్‌వైజాగ్) ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. వివేకవాణి పేరిట నిర్వహించిన కార్యక్రమంలో గాయత్రీ విద్యాపరిషత్ మెడికల్ కళాశాల ఆచార్యులు డాక్టర్ రవి, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు కిరణ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. స్వామి వివేకానంద ఆలోచనలు, జీవనతత్వం, జాతీయ నిర్మాణ దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. నగరకార్యదర్శి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కుమార్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల పట్టివేత

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ కంచేరుపాలెంలో జూద శిబిరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. సీఐ తిరుమలరావు ఆధ్వర్యంలో సిబ్బంది అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి రూ.20,150 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. గ్రామాల్లో అసాంఘిక, చట్ట వ్యతిరేక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినట్లయితే 08933229533 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.

పరుగు పందెంలో సత్తా

ట్రోఫీ, పతకాలతో రాంబాబు

పద్మనాభం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అనంతవరం గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కె.రాంబాబు బంగారు పతకం సాధించారు. ఈనెల 5 నుంచి 7 వరకు నిర్వహించిన 100, 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని ఈ ఘనత అందుకున్నారు.

శ్రీరాములునాయుడు వర్ధంతి

మధురవాడ, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు గొర్లె శ్రీరాములునాయుడు వర్ధంతి గురువారం మధురవాడలో నిర్వహించారు. తూర్పు కాపు సామాజిక చైతన్య సంఘం అధ్యక్షుడు జి.మురళీనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం జిల్లాతో పాటు సామాజిక వర్గం అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు జి.వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఎం.రామునాయుడు, పి.మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే.. ఉన్నదంతా ఊడ్చేస్తారు

సంక్రాంతికి ఊరెళ్తే ఇల్లు జాగ్రత్త

పీఎంపాలెం, న్యూస్‌టుడే

సంక్రాంతి పండక్కి ఊరికి వెళ్తున్నారా.. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ఇల్లు మొత్తం గుల్ల చేస్తారు. పగలూ, రాత్రి తేడా లేకుండా కాలనీల్లో నివాసాలను ఎంచుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందిన చడ్డీ, థార్, ఇరానీ తదితర గ్యాంగ్ దొంగలు చోరీలకు తెగబడుతుంటారు. ప్రధానంగా సంక్రాంతి వేళ తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఉన్నదంతా ఊడ్చేస్తారు. ఉదయం రెక్కీ నిర్వహించి రాత్రి చోరీలకు పాల్పడే ముఠాలు సైతం సంచరిస్తుంటాయి.

★ పీఎంపాలెం నేర విభాగం పోలీసులు కాలనీలు, అంతర్గత వీధుల్లో గస్తీ ముమ్మరం చేయనున్నారు. దీని కోసం అదనపు సిబ్బంది అందుబాటులోకి తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి జాగ్రత్తలపై ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. కూడళ్లు, కాలనీల్లోకి రాకపోకలు సాగించే వారిని గుర్తించేందుకు ఆయా ప్రదేశాల్లో ఉన్న సీసీ కెమెరాల పని తీరుని పరిశీలిస్తున్నారు.

★ **ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌తో ప్రయోజనం..:** దొంగతనాల నుంచి రక్షణ పొందేందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టమ్)ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని నేర విభాగం పోలీసులు సూచిస్తున్నారు. ఆండ్రాయిడ్ చరవాణిలో సంబంధిత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యజమాని పేరు, ఫోన్ నంబరు తదితర వివరాలు పొందుపర్చి రిజిస్టర్ చేసుకోవాలి. ఇంటికి తాళం వేసి ఊరు వెళ్తున్న సమయంలో యాప్ ద్వారా రిక్వెస్టులో సూచించిన విధంగా సమాచారం అందించాలి. తద్వారా ఇంటర్నెట్ మోడమ్ పెట్టి రహస్య ప్రదేశంలో కెమెరా అమరుస్తారు. ఆపై ఇంట్లో జరిగే కదలికలపై 5 నిమిషాల్లో కంట్రోల్ రూమ్‌లో అలారం మోగుతుంది. అలాగే యాప్‌లో రిజిస్టర్ అయిన ఇంటి యజమానికి హెచ్చరిక ఫోన్ వెళ్తుంది.

ఇల్లు విడిస్తే సమాచారమివ్వండి: సంక్రాంతికి ఇళ్లు విడిచి ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా నేరాల కట్టడికి ఆస్కారం ఉంటుంది. దీనిపై ఇప్పటికే స్టేషన్ పరిధిలో ప్రాంతాల వారీగా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. ప్రజలు సహకరించాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లో రిజిస్టర్ కావడంతో చోరీలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుంది. సిబ్బందిని బృందాలుగా చేసి నిఘా పెంచనున్నాం.

- బి.ఎస్.ఎస్.ప్రకాశ్ (నేర విభాగం సీఐ, పీఎంపాలెం)

చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి

చేనేత చీరలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా తదితరులు

కొమ్మాది, న్యూస్‌టుడే: నైపుణ్యాన్ని వెలికితీసి ఎంతో శ్రమిస్తూ నాణ్యమైన ఉత్పత్తులను రూపొందిస్తున్న చేనేత కళాకారులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కేంద్ర చేనేత అభివృద్ధి కమిషనర్, జౌళి మంత్రిత్వ శాఖ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మధురవాడ శిల్పారామంలో ఏర్పాటు చేసిన 'అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన'ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ నిర్వహణలో ఈ నెల 22వ తేదీ వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో 100కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేసి ఉత్పత్తులను ప్రదర్శించారు. ముందుగా చేనేత కళాకారులు రూపొందించిన ఉత్పత్తులను తిలకించి అభినందించారు. చేనేత, హస్తకళలు అంతరించి పోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందన్నారు. జోష్ డాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శిల్పారామం అధికారులు సి.రమేష్ రెడ్డి, శ్రీరామ్, తెదేపా, జనసేన వార్డు అధ్యక్షులు గరే గురునాద్, కానూరి అచ్యుత్‌రావు, నాగోతి నర్సింహనాయుడు, మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, దాసరి శ్రీనివాస్, మొదలవలస ప్రమీలా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

వైద్య శిబిరంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు అప్పారావు, తదితరులు

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ సహకారంతో చిప్పాడలో ఉచితనేత్ర వైద్య శిబిరం గురువారం జరిగింది. తెదేపా మండల శాఖ అధ్యక్షులు, జడ్పీటీసీ మాజీ సభ్యులు సరగడ అప్పారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. చిప్పాడ, నాగమయ్యపాలెం, అన్నవరం, మూలకుద్దు, తూడెం, గుడివాడ, చెరకుపల్లి గ్రామాల్లోని 340 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. నేత్ర సంబంధిత సమస్యలున్న 220 మందికి కళ్లద్దాలను అందించాలని, 40 మందికి కంటి శుక్లా శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎంపీటీసీ సభ్యులు చుక్కా ఈశ్వరమ్మ, నాయకులు సరగడ ఈశ్వరరావు, సరగడ ఈశ్వరరావు, చుక్కా శివాజీ, దివీస్ ప్రతినిధి నర్సింహ, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి అప్తమాలజిస్టు శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతులపై సమీక్ష

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ దరఖాస్తులు, ప్రజాదర్బార్‌లో వచ్చిన వినతులపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యలను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు తప్పులు వస్తే వాటిని వెంటనే సరి చేయాలని తహసీల్దార్ శ్రీనుబాబుని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

★ **కస్తూర్బా విద్యాలయం సందర్శన..:** ఆనందపురం కస్తూర్బా విద్యాలయాన్ని ఎమ్మెల్యే గంటా సందర్శించారు. విద్యార్థుల వసతులు పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింహాద్రినాథుడికి మహిళల సంకీర్తనార్చన

మాడవీధుల్లో సంకీర్తన సేవలో పాల్గొన్న శారదా సంగీత నిలయం బృందం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని శారదా సంగీత నిలయం భక్త బృందం సభ్యులు సంకీర్తనార్చన చేశారు. సంగీతాచార్యులు భవరాజు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శిష్య బృందం సింహగిరి మాడవీధుల్లో భక్తిగీతాలు ఆలపించి స్వామిని సేవించారు.

సరిహద్దులు దాటినా.. సేవలు మరువలేదు

ఆనందపురం, న్యూస్‌టుడే: వారంతా అమెరికాలో స్థిరపడిన భారతీయులు. అక్కడ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. స్వదేశానికి సేవ చేయాలన్న తపనతో హరేకృష్ణ మూవ్‌మెంట్ అనుబంధ సంస్థ టచ్ స్టోన్ ఛారిటీస్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 750 మంది పిల్లలకు రోజూ అల్పాహారం అందిస్తున్నారు. రాయలసీమకు చెందిన మొత్తం నాలుగు కుటుంబాలు 2022 నుంచి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వీరిలో ముగ్గురు అనంతపురం జిల్లాకు చెందినవారు కాగా, మరొకరు గుజరాత్‌వాసులు. మరికొంత మంది దాతలు కూడా సహకరిస్తున్నారు. నేడు ప్రవాస భారతీయ దివస్ సందర్భంగా ప్రత్యేక కథనం.

★ **పోషకాహారం అందిస్తూ..:** చిన్నారులు ఉదయం పోషకాహారం తీసుకుంటే శారీరక ఎదుగుదలతో పాటు మెదడు చురుగ్గా ఉంటుందన్న శాస్త్రీయ దృక్పథంతో టచ్‌స్టోన్ ఛారిటీస్ సంస్థ.. పారిశ్రామిక ప్రాంతంలో ఉంటున్న చిన్నారుల పరిస్థితిని గుర్తించింది. ఈ మేరకు వెల్లంకి పంచాయతీలోని పాఠశాలలను ఎంపిక చేసింది. ఇందులో వెల్లంకి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, గారిపేట, బొడ్డపాలెం, వెల్లంకి-2లోని పాఠశాలలు ఉన్నాయి. రెండేళ్లుగా విద్యార్థులకు వైద్య సేవలందిస్తున్నారు. శుద్ధజల కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు.

ఇటీవల వెల్లంకి పాఠశాలకు విచ్చేసిన ప్రవాసాంధ్రుల పిల్లలు

★ **మెనూ ఇలా:** సోమవారం (ఇడ్లీ, చట్నీ, సాంబారు), మంగళవారం (సుజి సేమియా ఉప్మా, వెజ్ చట్నీ) బుధవారం (ఇడ్లీ), గురువారం (వరినూక ఉప్మా, టామట చట్నీ) శుక్రవారం (వడా, పలుకుల చట్నీ), శనివారం (ఇడ్లీ, సాంబారు)

అల్పాహారం తింటున్న విద్యార్థులు

చిన్నారుల పొదుపు సొమ్ముతో..

ఇటీవల శుద్ధజల యంత్రాల ఏర్పాటు సమయంలో ప్రవాస భారతీయులు కుటుంబ సమేతంగా వెల్లంకి పాఠశాలకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ 'కొన్ని సేవా కార్యక్రమాలను మా పిల్లలు పొదుపు చేసిన డబ్బుతో టచ్‌స్టోన్ ఛారిటీస్ సంస్థ సహకారంతో చేపడుతున్నాం. దీని వల్ల కలిగే అనుభూతి, మన సంస్కృతి, సంప్రదాయాలు, దేశ నేపథ్యం వంటి అంశాలు వారికి తెలియజేయాలని ఇటీవల వారిని ఇక్కడికి తీసుకొచ్చామ'ని తెలిపారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

ఈవో సుజాతకు విరాళం నగదు అందిస్తున్న దాత మంత్రి విజయలక్ష్మి

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి ప్రహ్లాదపురం దరి సింహాద్రినగర్‌కు చెందిన మంత్రి విజయలక్ష్మి గురువారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో ఈవో ఎన్.సుజాతకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విద్యార్థులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును పరిశీలిస్తున్న విద్యాలయ డైరెక్టర్లు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం గ్రామంలోని శ్రీముద్రా విద్యాలయంలో సంక్రాంతి సంబరాలను గురువారం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్లు కాకర సురేష్ కుమార్, వీరాస్వామి, కుప్ప లహరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న క్రైం ఎస్.ఐ వెంకటరావు

పద్మనాభం, న్యూస్‌టుడే: పాండ్రంగి పంచాయతీ సామయ్యవలస గ్రామంలో పద్మనాభం క్రైం పోలీసుల ఆధ్వర్యంలో దొంగతనాలపై ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. క్రైం ఎస్.ఐ జి.వెంకటరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న ఎంఈవో-2 జయప్రద, సంస్థ ఛైర్మన్ రమేశ్, తదితరులు

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస శ్రీబాసర లీడ్స్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండల ఉప విద్యాశాఖాధికారిణి (ఎంఈవో-2) అట్టాడ జయప్రద, బాసర విద్యా సంస్థల ఛైర్మన్ పూడి రమేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రాలు, ఆంగ్ల, తెలుగు భాషలు, కంప్యూటర్ విద్య విభాగాల్లో 300 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. పది ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులను అందించారు. పాఠశాల డీన్ ఎం.భాస్కరరావు, ప్రిన్సిపల్ రేఖ, హెచ్ఎం కేశవ్, వైస్ ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరుల స్వామికి వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామికి ప్రాతఃకాల పూజలు జరిపారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారి సేవ, తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కోచ్ సునీల్‌రెడ్డితో క్రీడాకారులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లో ఈ నెల 11 నుంచి 15 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో జరగనున్న జాతీయస్థాయి అండర్-17 బాస్కెట్‌బాల్ పోటీలకు సాగర్‌నగర్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు సాగర్‌నగర్ బాస్కెట్‌బాల్ అకాడమీ (ఎస్ఎన్‌బీఏ) కార్యదర్శి, కోచ్ ఆర్.సునీల్‌రెడ్డి గురువారం తెలిపారు. బాలుర, బాలికల విభాగాల్లో సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ (రుషికొండ)లో తొమ్మిదో తరగతి చదువుతున్న కె.జయరామ్, విజ్ఞాన్ స్కూల్ (తిమ్మాపురం)లో 8వ తరగతి చదువుతున్న ఎ.ఆముక్త అర్హత సాధించారు. వీదులో గత నెలలో జరిగిన రాష్ట్ర పోటీల్లో సత్తా చాటడంతో ఈ అవకాశం లభించిందన్నారు.

యువత మంచి ప్రవర్తనతో ఎదగాలి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రో-వీసీ ఆచార్య గౌతమ్‌రావు తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా యువత మంచి ప్రవర్తనతో ఎదిగి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని గీతం డీమ్డ్ వర్సిటీ ఆచార్యులు ప్రో-వీసీ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్ సూచించారు. గీతంలో 'విద్యార్థులు-చట్టబద్ధ నడవడిక' అనే అంశంపై గురువారం జరిగిన కార్యక్రమంలో వీరు మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి దేశప్రయోజనాల దృష్ట్యా సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కేంద్ర సామాజిక న్యాయ సాధికారిక విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎం.సునీల్‌కుమార్, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు ఆర్.ప్రసాద్, డాక్టర్ కేవీఎల్ ప్రసాద్, వీఎస్ ప్రకాశ్‌రావు తదితరులు మాట్లాడారు. గీతం క్యాంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణకార్తిక్, కె.మధు, ఆర్.శివాజీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు పాల్గొన్నారు.

పీఎంపాలెం స్టేషన్ నాలుగు సెక్టార్లుగా విభజన

వివరాలు వెల్లడిస్తున్న నార్త్‌సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: శాంతిభద్రతలను రక్షించడంతో పాటు నేరాల సంఖ్యను తగ్గించేందుకు సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో పీఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిని నాలుగు సెక్టార్లుగా విభజించి ఎస్సైలకు బాధ్యతలు అప్పగించామని నార్త్‌సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు గురువారం తెలిపారు. స్టేషన్ హౌస్ అధికారి సీఐ జి.బాలకృష్ణ పర్యవేక్షణలో తమకు కేటాయించిన ప్రాంతాల్లో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు, రౌడీషీటర్ల కదలికలను గుర్తించడం, యువత ఘర్షణలు, కొట్లాటలు లేకుండా ఎస్సైలు సిబ్బంది సహకారంతో నిరంతరం అప్రమత్తంగా ఉంటారన్నారు. కొమ్మాది కూడలి నుంచి స్టేడియం మధ్య బక్కన్నపాలెం, కొమ్మాది, రేవళ్లపాలెం, పీఎం పాలెం తదితర ప్రాంతాలకు ఎస్సై డి.రాము.. మారికవలస నుంచి పనోరమహిల్స్ మధ్య శివశక్తినగర్, స్వతంత్రనగర్, వాంబే కాలనీ, చంద్రంపాలెం, మిధిలాపురి వుడాకాలనీ, బింద్రానగర్ తదితరాలకు ఎస్సై సంతోష్.. ఎండాడ, రుషికొండ, తిమ్మాపురం, బీచ్‌రోడ్డు ప్రాంతాలకు ఎస్సై నరేష్.. సాయరాంకాలనీ, మారికవలస, పరదేశిపాలెం, బోయపాలెం వరకు మహిళా ఎస్సై శ్రావణి తదితరులను ఇన్‌ఛార్జి అధికారులుగా నియమించామన్నారు.

'ప్రజ్ఞోత్సవ్-2కే26' సాంకేతిక ఉత్సవం

సంగివలస (తగరపువలస), న్యూస్‌టుడే: సంగివలస అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రజ్ఞోత్సవ్-2కే26 పేరిట నిర్వహిస్తున్న రెండ్రోజుల జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం గురువారం ప్రారంభమైంది. డీఆర్‌డీవో, ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త, డైరెక్టర్ డా.అబ్రహం వర్గీస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనిట్స్ కళాశాల స్వర్ణోత్సవాన్ని పూర్తి చేసుకుంటున్న తరుణంలో మరింతగా విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు, పరిశోధనా సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఈ సాంకేతిక ఉత్సవం ఉత్తమ వేదికగా నిలుస్తుందన్నారు. ప్రజ్ఞోత్సవ్ సావనీర్‌ను ఆవిష్కరించారు. అనిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో డా.ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా.రాజ్యలక్ష్మి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.నాగరాజు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త, డైరెక్టర్ డా.అబ్రహం వర్గీస్, తదితరులు

PUBLIC NOTICE (DOCUMENT LOST)

Public is hereby informed that Kasireddi Velangini Rao S/o Chinnappa residing at D.No.39-27-40/15, Flat No. 403, Murugan Gardens, Appayyanagar, Marripalem, Visakhapatnam-530018 lost the below mentioned original sale deed i.e A registered sale deed dated 15-02-2022 bearing document registration no 1118/2022 is lost while he was travelling from RTC Complex to home. The document is lost beyond recovery public are requested to that anyone found the above mentioned lost document to handover the same to the below mentioned addressee

SCHEDULE

A Site of extent of 145.2 Sq.yds together with RCC Daba Ground floor measuring 500 sft, First floor Measuring 500 sft, covered by S.No. 204-10, Mogalipuram Village and Gram panchayat, Sabbavaram Mandalam, Visakhapatnam District

Total Boundaries

East: Road, **South:** 8 Feet Road thereafter house of Thamarana Venkataramana
West: House of Guri Demudu
North: Vacant site of Guri Demudu

SUNKARA GANDHI, ADVOCATE
50-50-26/4, Balaji Hills, B.S.Layout, Seethammadhara, Visakhapatnam-530013, Mobile No 9440643227

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింటు విశాఖపట్నం బస్తీ, కైలాసపురం, డోర్ నెం. 14-146, కాపురస్తులు కుంది సత్యం (లేటు) గారి కుమారుడు కుంది నారాయణరావు గారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన ఇవ్వడమైనది. నా క్లయింటు 1) పట్నాల చక్రధరరావు, 2) వేదిడి సుమన్ చంద్ర (పట్నాల చక్రధరరావు గారి యొక్క జి.పి.ఏ హోల్డర్) గార్లపై మహారాజశ్రీ 4వ ADJ సందు ఈ దిగువ తెలిపిన ఆస్తుల విషయమై, సదరు కేసు O.S. నెం.63/2021 రుగా పెండింగులో ఉన్నందున సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎటువంటి లావాదేవీలు, బదిలీ వ్యవహారములు ఎవరు జరిపిన పైన తెల్పిన కోర్టు వ్యవహారమయినే బంధింపబడునని యావన్మందికి యిందుమూలముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు:

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, నేరెళ్ళవలస గ్రామం తాలూకా, సర్వే 30,42/12, 43/11 & 13/3 5 5.0-51 30 (0.20 0.18 0.15) 1 0.204 0 2468 చంగళలు విస్తీర్ణం గల జిరాయితీ భూమి.

1వ ప్రతి: సర్వే నెం.42/1ఏ కలిగిన య.0-20 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు: భీమిలి బీచ్ రోడ్డు, దక్షిణం: నున్న నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి, పడమర: పి. చక్రధరరావు గారి సర్వే నెం.43/10లో భూమి, ఉత్తరం: గతంలో పి. చక్రధరరావు గారికి విక్రయించిన భూమి.

2వ ప్రతి: సర్వే నెం.43/11 కలిగిన య.0.16 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు: పి. చక్రధరరావు గారి సర్వే నెం.43/10లో భూమి, దక్షిణం: నున్న నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి, పడమర : పి. చక్రధరరావు గారి భూమి, ఉత్తరం : గతంలో పి. చక్రధరరావు గారికి విక్రయించన భూమి.

3వ ప్రతి: సర్వే నెం.43/3 కలిగిన య.0.15 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు : పి. చక్రధరరావు గారి సర్వే నెం.43/10లో భూమి, దక్షిణం : నున్న నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి, పడమర : నాగిరెడ్డి నరసింగరావు గారి భూమి, ఉత్తరం : గతంలో పి. చక్రధరరావు గారికి విక్రయించన భూమి.

G. ESWARA PRASAD
ADVOCATE
9849793466 / 9912284107
Visahapatnam, Date: 09-01-2026.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
భీమునిపట్నం బ్రాంచి, తగరపువలస, విశాఖపట్నం. ఫోన్ : 08933-226022

(నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ జేయడమైనది)

స్థిరాస్తి అమ్మకం కొరకు ముందస్తు అమ్మకపు ప్రకటన

టు : 1) కుమారి పర్మి సత్యభరణి, D/o. వెంకట చిరంజీవరావు, డోర్ నెం. 4-59-225/8, వలందపేట, లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం దగ్గర, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531 162, 2) శ్రీమతి పర్మి సీతా మహాలక్ష్మి (మరణించారు), W/o. వెంకట చిరంజీవరావు, 3) శ్రీ పర్మి వెంకట చిరంజీవరావు, S/o. సత్యనారాయణ (లేటు), డోర్ నెం. 4-59-225/8, వలందపేట, లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం దగ్గర, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531 162, 4) కుమారి పరిమి లక్ష్మి భరణి, D/o. వెంకట చిరంజీవరావు, డోర్ నెం. 4-59-225/8, వలందపేట, లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం దగ్గర, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531 162 (వ. నెం. 1, 3 & 4, వ నెం. 2 కు లీగల్ హైయర్స్ ఉన్నారు)

సబ్జెక్ట్ : నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ జేయడమైనది
ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, భీమునిపట్నం బ్రాంచి, తగరపువలస, విశాఖపట్నం నందు లోన్ నెం. MORL/420

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002, రూల్ 3 క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 01-12-2022 న రూ. **4,25,773/-** (అక్షరములా నాలుగు లక్షల ఇరవై అయిదు వేల ఏడు వందల డెబ్బయి మూడు రూపాయిలు మాత్రమే) తేది 30-11-2022 నాటికి దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో చెల్లించవలసినదిగా వారికి నోటీసులు ఇచ్చియున్నారు మరియు సెక్షన్ 13(4) క్రింద సదరు తనఖా స్థిరాస్థిని తేది 02-02-2023 న స్వాధీన నోటీసును జారీ చేయడమైనది.

SARFAESI యాక్ట్ రూల్ 8(6) క్రింద ఈ నోటీసు ద్వారా బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ బాకీ మొత్తం రూ. **6,34,478/-** (అక్షరములా ఆరు లక్షల ముప్పయి నాలుగు వేల నాలుగు వందల డెబ్బయి ఎనిమిది రూపాయలు మాత్రమే) తేది 31-12-2025 నాటికి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులలోగా చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలను కోరడమైనది. ఋణగ్రహీతలు బకాయి చెల్లించుటలో విఫలమైనచో తనఖా పెట్టిన బ్యాంకు వివరించిన దిగువ తెలిపిన ఆస్థిని ఈ నోటీసు అందిన 30 రోజుల తరువాత వేలం ద్వారా అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీతలు ఈ నోటీసుకు స్పందించడంలో విఫలమైనచో అమ్మకపు నోటీసు / ఈ-ఆక్షన్/ టెండర్ ద్వారా వేలం, రిజర్వు ధర మొదలగు వివరములు తెలియజేయుచూ ప్రత్యేకంగా ప్రకటన ద్వారా తెలియజేయబడును.

షెడ్యూల్ స్థిరాస్థి వివరములు : జి.వి.యం.సి., విశాఖపట్నం పరిధిలో సర్వే నెం. 28 & 29/1, 2 పార్ట్‌గాగల విశాఖపట్నం, భీమునిపట్నం, తగరపువలస, చిట్టివలస, వలందపేట లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం దగ్గరగల బ్లాక్ నెం. 59, వార్డు నెం. 13, ప్లాట్ నెం. 22లో "అమ్మా రెసిడెన్సీ"లో 690 చ॥ అడుగుల విస్తీర్ణంలో స్టిల్ట్ ఫ్లోర్‌లో డోర్ నెం. 4-59-225/8 (డాక్యుమెంట్ ప్రకారం డోర్ నెం. 4-59/2-224 గాగల ఆర్.సి.సి. స్లాబ్ గ్రూప్ హౌస్ బిల్డింగ్.

హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 23, దక్షిణం : ప్లాట్ నెం. 30, పడమర : ప్లాట్ నెం. 21, ఉత్తరం : 40 అడుగుల వెడల్పు రోడ్డు.

మొత్తం విస్తీర్ణం : మొత్తం విస్తీర్ణం 147 చ॥గజములలో విడదీయరాని, అవిభాజ్యపు 31 1/2 చ॥గజములు.

తేది : 08-01-2026, విశాఖపట్నం
అధీకృత అధికారి, భీమునిపట్నం బ్రాంచి

(c) eenadu

విశాఖ తూర్పు

బోర్డు డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం

ఆరిలోవ, న్యూస్‌టుడే : రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా ముగడ రాజారావు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, బోర్డు ఛైర్మన్ టి.శివశంకర్ పాల్గొని రాజారావును అభినందించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ... తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు.

అమరావతిలో రాజారావును అభినందిస్తున్న మంత్రి, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు శ్రామికనగర్ పార్కు పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. – దిల్లీ ✓: రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగిస్తాం. – ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, విశాలాక్షినగర్: ?: ఎంవీపీకాలనీ రోప్‌వే వద్ద ఏర్పాటు చేసిన చెత్తకుండీ వద్ద వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వాటిని సకాలంలో తరలించకపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తుంది.- కిలాని యాదవ్, నడక సంఘం ప్రతినిధి. ✓: పరిశీలించి, శుభ్రత పనులు చేయిస్తాం.–బి.శ్రీనివాస్, పారిశుద్ధ్య అధికారి.

సుందర్‌నగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ పదోవార్డు సుందర్‌నగర్ కూడలి నుంచి పాతడెయిరీఫారం కూడలి వరకు ఉన్న ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. –జి.ఆనంద్, సుందర్‌నగర్. ✓: సిబ్బందిని పంపి, దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – విద్యుత్తు దీపాల అధికారి.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?:జీవీఎంసీ 13వ వార్డు ఆరిలోవ సెక్టార్-4లోని దుర్గాబజార్ ప్రాంతంలో 3 రోజుల నుంచి కుళాయిల నుంచి నీటి సరఫరా లేదు.–నారాయణరావు, ఆరిలోవ ✓: సిబ్బందితో పరిశీలన చేయించి, సమస్య పరిష్కరిస్తాం.–డి.వి.చంద్రశేఖర్, నీటి సరఫరా విభాగం అధికారి.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ పరిధి 23వ వార్డు చైతన్యనగర్ ప్రాంతంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. – రామకృష్ణ, చైతన్యనగర్ ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. – సత్యనారాయణ, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

వీధి దీపాలు వెలిగాయ్..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఆరిలోవ సూర్యతేజనగర్ కల్వర్టు నుంచి శ్రీకాంత్‌నగర్ సమీప ముత్యాలమ్మ గుడి వరకు వీధి దీపాలు వెలగడం లేదన్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు విద్యుత్తు ఏఈ రవికుమార్ స్పందించారు. తమ సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు మంగాపురం కాలనీలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని గురువారం 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందితో పూడిక తీయించి శుభ్రత చర్యలు చేపట్టారు.

క్రికెట్ జట్టు శిక్షణ శిబిరం సందర్శన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అంధ మహిళల క్రికెట్ జట్టు శిక్షణ శిబిరాన్ని గురువారం సందర్శించినట్లు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ సంఘం సహాయ సంచాలకులు కె.కవిత ఒక ప్రకటనలో తెలిపారు. మధురవాడ వీడీసీఏ మైదానంలో శిక్షణ పొందుతున్న జట్టును కలిసి మాట్లాడారు. ఈనెల 16 నుంచి 22 వరకు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జాతీయ క్రికెట్ టోర్నమెంట్ కోసం ఏపీ జట్టు సిద్ధమవుతోందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 7 నుంచి 14 వరకు విశాఖలో శిక్షణ శిబిరం కొనసాగుతుందన్నారు. ఇటీవల టీ-20 వరల్డ్‌కప్ ఫైనల్స్‌లో రాణించి భారత్‌ను గెలిపించిన క్రీడాకారిణి కరుణకుమారి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యూత్‌ఫర్ జాబ్స్ ప్రతినిధి శేఖర్, అర్జున అవార్డు గ్రహీత అజేయ్ కుమార్‌రెడ్డి, క్యాబ్‌ఏపీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎల్.నరేష్ పాల్గొన్నారు

జట్టు సభ్యులతో మాట్లాడుతున్న ఏడీ కవిత

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి బుధవారం రాత్రి మృతి చెందాడని ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆ వివరాలు.... గత నెల 22న ఆరిలోవ సమీప బాలాజీనగర్ మద్యం దుకాణం వద్ద మస్తాన్, రవి మధ్య ఘర్షణ జరగడంతో రవి తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆరిలోవ అంబేడ్కర్‌నగర్‌లో నివాసం ఉండే మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడు..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదానికి గురైన ఓ వృద్ధుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. తూర్పు జోన్ ట్రాఫిక్ సి.ఐ అమ్మినాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 4న సాయంత్రం సుమారు 65 ఏళ్ల వయసు గల వృద్ధుడు గాయాలతో రోడ్డుపై పడి ఉండగా స్థానికులు 108 ద్వారా కేజీహెచ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. ఎస్.ఐ ధనుంజయుడు కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని వృద్ధుడు కావడంతో బంధువుల ఆచూకీ కోసం కేజీహెచ్ మార్చురీలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 94407 96042 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దారుల్లో గోతులు.. జనం బెంబేలు..!

హనుమంతువాక(విశాలాక్షినగర్), ఆరిలోవ, న్యూస్‌టుడే

నగరంలో వివిధ అభివృద్ధి పనుల పేరిట రహదారులను ఇష్టానుసారంగా తవ్వేసి, రోజుల తరబడి పనులు పూర్తి చేయకుండా వదిలేస్తున్నారు. దీంతో నిత్యం రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రద్దీ మార్గాల్లో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తుంది. రాత్రి సమయంలో పలువురు ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఆరిలోవ టీఐసీ పాయింట్ వద్ద...

ఇదీ పరిస్థితి..!

★ హనుమంతువాక కూడలిలో సిగ్నల్ పాయింట్ వద్ద భూగర్భ విద్యుత్తు పనుల కోసం తవ్వకాలు చేపట్టారు. నిత్యం రద్దీగా ఉండే కూడలిలోని ఫ్రీలెఫ్ట్‌లో గోతుల కారణంగా ప్రయాణికులు ముందుకెళ్లే వీల్లేక ఎక్కువసేపు నిరీక్షించాల్సి వస్తోంది.

★ ఈ సమస్యపై ట్రాఫిక్ ఎస్సై ధర్మేంద్ర వివరణ కోరగా... ఈపీడీసీఎల్ గుత్తేదారుడితో మాట్లాడి, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

హనుమంతువాక కూడలిలో..

★ అలాగే జీవీఎంసీ 12వ వార్డు టీఐసీ పాయింట్ వద్ద ప్రధాన రహదారి మధ్యలో పైపులైన్ల ఏర్పాటుకు తవ్వకాలు చేపట్టి, తాత్కాలికంగా పూడ్చి వదిలేశారు. మట్టి మొత్తం కిందకు దిగిపోవడంతో రోడ్డుకు అడ్డంగా గొయ్యి ఏర్పడింది. దీంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. నెలలు గడుస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. ఆయా సమస్యల్ని పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

ఆరిలోవ, న్యూస్‌టుడే : చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పి.వి.నరసింహాచార్యులు పర్యవేక్షించారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన వైభవోపేతంగా జరిగింది. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారి సేవ, తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం నిర్వహించారు.

ఆర్టీసీ సమస్యలు పరిష్కరించండి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం అమరావతిలో రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఎన్ఎంయూ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర మహాసభ కొన్ని తీర్మానాలు చేసిందని, వాటిలో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగులకు పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, వేతన సవరణ బకాయిలు ఇప్పించాలని, ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎంయూ నేతలు శ్రీనివాసరావు తదితరులు

విద్యుదాఘాతంతో అగ్నిప్రమాదం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యుదాఘాతంతో ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనతో పరుగులు తీశారు. ఆ వివరాలు... పాతనగరంలోని కురుపాం మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న దంపతులు గంగాధర్, దేవి గురువారం ఉదయం వాషింగ్ మిషన్‌లో దుస్తులు వేసి, మిషన్ ఆన్ చేసి పనులకు వెళ్లిపోయారు. సాయంత్రం 4 గంటల సమయంలో విద్యుదాఘాతంతో వాషింగ్ మిషన్ కాలిపోయి మంటలు చెలరేగి, పొగ వ్యాపించింది. స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. వాషింగ్ మిషన్‌తో పాటు ఇంట్లో ఉన్న సోఫా, టీవీ, మంచం కాలిపోయాయి. దీంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

పర్యావరణాన్ని కాపాడండి

కళాశాలలో మొక్క నాటుతున్న అధ్యాపకులు, యూకో బ్యాంకు ప్రతినిధులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆళ్వార్‌దాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జగదీశ్వరరావు అన్నారు. కళాశాల ప్రాంగణంలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, యూకో బ్యాంకు సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, విరివిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో యూకో బ్యాంకు ప్రతినిధులు రవిశంకర్, సతీష్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యా సంస్థలపై చర్యలకు డిమాండ్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు చేపడుతున్నారని, టాలెంట్ టెస్టులు, స్కాలర్‌షిప్ టెస్టులు నిర్వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు ఆరోపించారు. అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం డీఈఓ ప్రేమకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు పి.శేఖర్, గణేష్, నూతన్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకు వినతి పత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు

దయాల్‌నగర్ కాలనీ సందర్శన

కాలనీవాసులతో మాట్లాడుతున్న ప్రతినిధులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : జీవీఎంసీ తొమ్మిదో వార్డు పరిధి విశాలాక్షినగర్ సమీప దయాల్‌నగర్ కాలనీలో గురువారం స్వచ్‌భారత్ మిషన్ ప్రతినిధులు పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సేంద్రియ ఎరువుల తయారీ, వాననీటి సంరక్షణ, తడి-పొడి చెత్త సేకరణ, ఇతర అంశాలపై ఆరా తీశారు. భూగర్భ మురుగు నీటి వ్యవస్థను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు ఆనంద్, కిరణ్‌కుమార్, చిన్నాజీరావు, బృంద సభ్యులు, సచివాలయ సిబ్బంది, దయాల్‌నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో త్యాగరాజస్వామి ఆరాధన ట్రస్టు, విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం త్యాగరాజస్వామి కీర్తనలను పలువురు ఆలపించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కచేరీలు జరిగాయి. వేర్వేరు ప్రాంతాలకు చెందిన 202 మంది కళాకారులు పాల్గొన్నట్లు డాక్టర్ జీఆర్కే ప్రసాద్(రాంబాబు) తెలిపారు. నిర్వాహకులు ఎం.ఎస్.ఎన్.రాజు, పైడా కృష్ణప్రసాద్, సుసర్ల రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..!

విశాలాక్షినగర్ బీవీకే పాఠశాలలో...

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ వ్యాలీ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా సాగాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు. తెలుగు పద్యాలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. భోగి మంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఈశ్వరీప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులతో విశాఖ వ్యాలీ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షినగర్ బీవీకే పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలు జరిగాయి. విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. పాఠశాల ఛైర్మన్ జి.నాగేశ్వరరావు, కరస్పాండెంట్ నరసింగరావు, ప్రిన్సిపల్ జీకేడీ.మాధురి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'సంగమ్' పుస్తకావిష్కరణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కళాశాల అధ్యాపకురాలు పీకే.జయలక్ష్మి రచించిన 'సంగమ్' పుస్తకాన్ని గురువారం కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ... స్వాతంత్ర్యం అనంతరం తెలుగు, హిందీ, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో 71 మంది అధ్యాపకులు రచించిన పరిశోధన వ్యాసాలతో 'సంగమ్' బహుభాషా పుస్తకాన్ని రూపొందించానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె కృషిని పలువురు అభినందించారు. అధ్యాపకులు సుధా, దీప్తి, సుజాత, అనుపమ, సునీత తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ, తదితరులు

దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంఎస్ఎంఈలు కీలకం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు కీలకమని గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (గేమ్) జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె.సుభాశ్ కిరణ్ తెలిపారు. బీచ్‌రోడ్డు పార్కు హోటల్లో గురువారం ఉదయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లలో 3 కోట్ల మందిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో ఉన్న వనరులను వినియోగించుకొని అక్కడి యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. త్వరలో విశాఖలో ఆరు ప్రాజెక్టులను ప్రారంభిస్తామన్నారు. గేమ్ సహ వ్యవస్థాపకులు రవి వెంకటేషన్, గేమ్ అధ్యక్షులు కేతుల్ ఆచార్య, ఆర్టీఐహెచ్ సీఈవో రవి ఈశ్వరరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రతినిధులు

'జనసేనపై మాట్లాడే నైతిక హక్కు రోజాకు లేదు'

సీతంపేట, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, జనసేన పార్టీపై మాట్లాడే హక్కు మాజీ మంత్రి రోజాకు లేదని జనసేన పార్టీ ఉత్తరం సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ పేర్కొన్నారు. సీతంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆమె జనసేన వీరమహిళలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో భారీగా అవినీతికి పాల్పడిన రోజా, తమ నాయకుడిపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు.

తీరంలో వేడుకలకు వేళాయె..

లైట్‌హౌస్‌కు రంగులు వేసిన దృశ్యం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వుడాపార్కులోని ఎం.జి.ఎం పార్కులో ఈనెల 9, 10 తేదీల్లో లైట్‌హౌస్ వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు టవర్‌కు రంగులు వేస్తున్నారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ పర్యాటకాన్ని విస్తరించడంతో పాటు సముద్ర వారసత్వాన్ని ప్రోత్సహించడానికి ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పరిసరాల్లో తుప్పలు తొలగించి శుభ్రం చేశారు. గోడలకు పెయింట్లు వేశారు.

వేదిక వద్ద స్వాగత ఏర్పాట్లు

'రైల్వే జోన్‌పై కేంద్రం వివక్ష'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ కేంద్రం ప్రకటించిన రైల్వే జోన్‌కు గెజిట్ విడుదల చేయకుండా, కేంద్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తోందని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. గురువారం లోక్‌సత్తా ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జోన్ కోసం రూ.170 కోట్లు బడ్జెట్ కేటాయించారని, డీపీఆర్ సిద్ధమైనా పనులు ముందుకు సాగకపోవడం దారుణమన్నారు. ఆందోళనలో పార్టీ నాయకులు ఎం.ఎన్.మూర్తి, సుధీర్, అనంతలక్ష్మి, రాజేశ్వరి, రాజారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

10, 11న ముగ్గుల పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సంక్రాంతి నేపథ్యంలో జగదాంబకూడలి సమీప రిలయన్స్ సెంట్రల్‌లో 10, 11న మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధి వెంకట్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా రోజుల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల వారు రిలయన్స్ సెంట్రల్ మాల్‌లో సంప్రదించాలని సూచించారు.

వివేకానందుడి బోధనలు ఆచరణీయం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : వివేకానందుడి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహణ అధికారిణి ఎం.రమ్య అన్నారు. గురువారం ఏవీఎన్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమ్య మాట్లాడుతూ... వివేకానందుడి బోధనలు విద్యార్థులు ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్, ప్రసంగంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమారి, ఇతర ప్రతినిధులు రహీమున్నీసా బేగం, నాగేశ్వరరావు, మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బంగారం దుకాణంలో చోరీ

ముగ్గురు మహిళల అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే : బంగారు వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు నటించి గాజువాకలోని ఒక బంగారం దుకాణంలో 4.5 గ్రాముల ఆభరణాలను దొంగలించుకుపోయిన ముగ్గురు మహిళలను గాజువాక క్రైం పోలీసులు 24 గంటల్లో అరెస్టు చేశారు. క్రైం ఎస్ఐ సీహెచ్ హరికృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉరుకూటి రాజు బీసీరోడ్డులో శ్రీలక్ష్మీ శ్రీనివాస జ్యూయలరీ దుకాణం నిర్వహిస్తున్నారు. ఉదయం ముగ్గురు మహిళలు దుకాణానికి వచ్చి చెవిదుద్దులు చూపించమని అడిగారు. ఆభరణాలను చూపిస్తున్న సమయంలో మహిళలు ట్రేలోని 4.5 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేసి వెళ్లిపోయారు. వారు వెళ్లాక సిబ్బంది ట్రేను పరిశీలిస్తే ఈ వస్తువులు కనిపించలేదు. వెంటనే గాజువాక క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్ఐ హరికృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చేపట్టారు. సీసీ ఫుటేజీల ఆధారంగా బీసీరోడ్డులో ఉన్న వీరిని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం, గోకరాజుపల్లి గ్రామానికి చెందిన పొన్న పద్మ(45), బొజ్జగాని జ్ఞానమ్మ(55), బి.నాగమణి(50)లు గుర్తించి పట్టుకున్నారు. వీరిపై గతంలో ఈ తరహా 26 కేసులు ఉన్నాయని ఎస్ఐ సూచించారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. గాజువాక క్రైం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న క్రైం ఎస్ఐ హరికృష్ణ

పూర్వ విద్యార్థులతో ఏయూ ఎంవోయూ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు (ఏయూఈసీ-77 అలూమ్నీ) మధ్య అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సమక్షంలో గురువారం అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందంలో భాగంగా సెమీకండక్టర్ టెక్నాలజీపై దృష్టి సారించే ఒక అంతర్జాతీయ స్థాయి ప్రయోగశాలను ఏయూలో ఏర్పాటు చేయనున్నారు.

వీసీ రాజశేఖర్ సమక్షంలో ఒప్పంద పత్రాలు చూపుతున్న ప్రతినిధులు

ఈ ప్రాజెక్టు 2027-28 విద్యా సంవత్సరం నుంచి దశలవారీగా అమలు చేస్తారు. ఏయూఈసీ 77 అలుమ్నీ అసోసియేషన్ సభ్యులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఒక విశేషం. దశలవారీగా లేబరేటరీ ఏర్పాటు, సెమీ కండక్టర్ సంబంధిత కోర్సుల నిర్వహణకు సహకారం, నిపుణుల ప్రసంగాలు, శిక్షణ అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు టి.వి.ప్రసాద్, ఉపాధ్యక్షులు పి.రఘురామ్, కార్యదర్శి యు.శేఖర్ విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ సమాచారం

వసతి గృహాల పరిశీలన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల వసతి గృహాల్లో చేపడుతున్న మరమ్మతు పనులను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. పనుల ప్రగతిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సెలవులు ముగించుకొని విద్యార్థులు వర్సిటీకి వచ్చే సమయానికి పనులు పూర్తి చేయాలని, ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కింది స్థాయి సిబ్బందితో నిరంతరం సమన్వయం చేస్తూ పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై వీసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే దీనిపై దృష్టి సారించి ఒక ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు.

ఏయూ అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం పురుషులు, మహిళలు అథ్లెటిక్స్ జట్ల ఎంపిక గురువారం జరిగింది. వీరు ఈ నెల 12 నుంచి 16 వరకు మంగళూరులోని మూడబిద్రిలోని అల్వాస్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్, రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొననున్నారని ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య విభాగం సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు విజయం సాధించి వర్సిటీకి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

ఎంపికైన క్రీడాకారులతో ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింటు విశాఖపట్నం బస్తీ, కైలాసపురం, డోర్ నెం. 14-146, కాపురస్తులు కుంది సత్యం (లేటు) గారి కుమారుడు కుంది నారాయణరావు గారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన ఇవ్వడమైనది. నా క్లయింటు 1) పట్నాల [illegible] O.S. No. 63/2021 [illegible]

[illegible] సర్వే 30,42/12, 43/11 & 13/3 [illegible]

G. ESWARA PRASAD
ADVOCATE
9849793466 / 9912284107
Visashapatnam, Date: 09-01-2026.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

పూర్వ విద్యార్థులతో ఏయూ ఎంవోయూ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు(ఏయూఈసీ-77 ఆలుమ్నీ) మధ్య అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదిరింది. ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సమక్షంలో గురువారం అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందంలో భాగంగా సెమీకండక్టర్ టెక్నాలజీపై దృష్టి సారించే ఒక అంతర్జాతీయ స్థాయి ప్రయోగశాలను ఏయూలో ఏర్పాటు చేయనున్నారు. దశలవారీగా లేబరేటరీ ఏర్పాటు, సెమీ కండక్టర్ సంబంధిత కోర్సుల నిర్వహణకు సహకారం, నిపుణుల ప్రసంగాలు, శిక్షణ అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 36వ వార్డు చెంగలరావుపేటలో వారం రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. – సూర్యనారాయణ, స్థానికుడు
✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. – అన్నంనాయుడు, విద్యుత్తు అధికారి.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్ నుంచి మహత్ కాలనీ వెళ్లే ప్రధాన కాలువ వ్యర్థాలతో నిండి మురుగు నిల్వ ఉంటోంది. – కె.ఎమ్.మాధవ్
✓: సిబ్బందిని పంపించి కాలువను శుభ్రం చేయిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: టీపీటీకాలనీ ఎన్ఎంసీహెచ్ పాఠశాల సమీపంలో ఆకతాయిల బెడద ఎక్కువైంది. స్థానిక మహిళలు భయాందోళన చెందుతున్నారు. - రామచంద్ర
✓: సిబ్బందిని నియమించి ఆకతాయిలను పట్టుకుంటాం. – అసిరితత, ద్వారకా ఎస్సై

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోటలో 43ఏ/12 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగక అవస్థలు పడుతున్నాం. – త్రినాథరావు ✓: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. – అర్చన, వీధి దీపాల ఏఈ

యువ సారథులు.. ఆధ్యాత్మిక వారధులు

మురళీనగర్, న్యూస్‌టుడే

ఈ కాలం యువత చాలామంది చరవాణి మోజులో పడటంతో వారిలో పఠనా శక్తితో పాటు భక్తిభావం తగ్గుతోంది. 'చిన్నతనం నుంచే దైవభక్తి, క్రమశిక్షణ అలవర్చుకున్నట్లయితే భవిష్యత్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించడంతో పాటు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. ఆధ్యాత్మిక అవగాహన పెంచుకుంటే ఆలోచనాశక్తి ద్విగుణీకృతం అవుతుంది. నైతిక విలువలు, మంచిచెడుల పట్ల పూర్తి సానుకూలతతో ఉండవచ్చు. వ్యక్తిత్వ వికాసం పెరిగి నిత్యం మానసికంగా దృఢంగా ఉండగలుగుతారు. కప్పరాడలోని వైభవుడి దివ్య క్షేత్రంలో ధనుర్మాసంలో జరిగే తిరుప్పావై పఠనానికి కొంతమంది యువత క్రమంతప్పకుండా హాజరై భవిష్యత్తు ఆధ్యాత్మిక వారధులుగా తయారవుతున్నారు' అని ఆధ్యాత్మిక వేత్తలు కొనియాడారు. ప్రతిరోజు ఉదయం 4 గంటలకే నిద్రలేచి భగవతానుగ్రహానికి చేరువగా ఉంటున్నారు. వారంతా తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

ఆధ్యాత్మిక స్నేహితులు

■ **మానసిక స్వాంతన కలుగుతోంది:** ప్రతిరోజు చదువుతో పాటు కొంతసమయాన్ని దేవున్ని ఆరాధించడానికి కేటాయిస్తున్నాను. దీనివల్ల నాకు మానసిక స్వాంతన కలుగుతోంది. ప్రశాంతంగా ఉండగలుగుతున్నాను. ప్రతిరోజు తిరుప్పావై పఠనం చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉంటున్నాను. చెడు ఆలోచనలు దరి చేరకుండా దైవభక్తిని నమ్ముకుంటే జీవితంలో చాలా మార్పు వస్తుంది. – విష్ణువెన్నెల, బీటెక్

■ **ఆఫీసులో ప్రశాంతంగా:** సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్న నేను నిత్యం ఒత్తిడితో ఉండేదాన్ని. స్నేహితుల సలహా మేరకు ఈ ఆలయానికి గత రెండేళ్లుగా వస్తున్నాను. తెల్లవారుజామునే నిద్ర మేల్కొనడం ఎంతో హాయిగా ఉండి దివ్యానుభూతి కలిగిస్తోంది. ముఖ్యంగా ఆఫీసులో ప్రశాంతంగా ఉండగలుగుతున్నాను. సమాజసేవ చేయడానికి దైవభక్తి తప్పనిసరిగా ఉండాలి. - భార్గవి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

■ **క్రమశిక్షణ అలవడింది:** పరీక్షలకు హాజరుకావాలంటే ముందు భయంగా ఉండేది. ప్రతిరోజు ఈ ఆలయానికి రావడం వల్ల మానసిక స్థైర్యం, క్రమశిక్షణ అలవడింది. యువత ప్రతిరోజు కొంత సమయాన్ని దైవారాధనకు కేటాయించినట్లయితే అద్భుత ఫలితాలు కనపడతాయి. తిరుమలలో శ్రీవారి సేవలో పాల్గొనేందుకు మొగ్గుచూపుతున్న యువత సంఖ్య ఇటీవల పెరిగింది. – అనూష, బీకాం

■ **భవిష్యత్తుపై బెంగ లేకుండా:** గత రెండేళ్లుగా మా స్నేహితులు ఈ ఆలయానికి వస్తున్నారు. వారిద్వారా నాకు ఆధ్యాత్మికత పట్ల అవగాహన కలిగింది. ధ్యానం, యోగా చేయడం ద్వారా ఒత్తిడి అధిగమించి అంతర్గత శక్తి పొందగలుగుతున్నాను. దీంతో భవిష్యత్తుపై బెంగ పోయింది. ఏదైనా సాధించగలననే నమ్మకం వచ్చింది. – తన్మయి, ఎంఎస్సీ

■ **భక్తి భావం పెరిగింది:** చిన్నప్పటి నుంచి భగవద్గీత చదవాలనే కోరిక ఉండేది. ఇక్కడకు రావడం వల్ల నాలో భక్తిభావం పెరిగింది. భగవద్గీతను చదువుతున్నాను. 10 రోజుల్లో ఇంతటి అద్భుతమైన మార్పు కనిపించడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రతిరోజు ఒకే సమయానికి ఇక్కడకు రావడం అందర్నీ కలవడం వల్ల నాలో ఉన్న భయం, బెరుకుదనం పోయింది. వయసు తేడా లేకుండా పెద్దవారితో స్నేహంగా మెలగుతున్నాం. – శ్వేతారెడ్డి, ఎంబీఏ

విదేశీయులు బాలభాను విద్యాలయం సందర్శన

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 బాలభాను విద్యాలయాన్ని గురువారం 30 మంది విదేశీయులు సందర్శించారు. ఈనెల 11 నుంచి 13 వరకు అంకోసా హాలులో జరుగనున్న గురుపూజోత్సవాలకు వీరంతా హాజరుకానున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తామెంతో గౌరవిస్తామని అర్జెంటీనాకు చెందిన విదేశీయులు పేర్కొన్నారు. జగద్గురు పీఠం ఆధ్వర్యంలో మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య స్థాపించిన ఈ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు ఏటా ఈ పాఠశాలను సందర్శిస్తామని స్పెయిన్, జర్మనీ, అర్జెంటీనా, ఉత్తర, దక్షిణ అమెరికాలకు చెందిన విదేశీయులు తెలిపారు. కార్యక్రమంలో జగద్గురు పీఠం కార్యదర్శి బి.ఆర్.కె.రాజు, పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.వి.శుభశ్రీ, సంచాలకులు వి.పార్వతి, వైస్ ప్రిన్సిపల్ టి.మనోరమణి, ఉపాధ్యాయులు సందీప్, రమ బాలారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో విదేశీయులు

వివేకానందుడి బోధనలు ఆచరణీయం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: వివేకానందుడి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహణ అధికారిణి ఎం.రమ్య అన్నారు. గురువారం ఏవీఎన్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమ్య మాట్లాడుతూ... వివేకానందుడి బోధనలు విద్యార్థులు ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్, ప్రసంగాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమారి, ఇతర ప్రతినిధులు రహీమున్నీసా బేగం, నాగేశ్వరరావు, మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

త్వరితగతిన వ్యర్థాలు తరలించాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: టౌన్‌కొత్తరోడ్డు సమీప డంపింగ్ యార్డు నుంచి తీవ్ర దుర్వాసన వస్తుందన్న స్థానికుల ఫిర్యాదుతో గురువారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యార్డును సందర్శించారు. ఎక్కువ మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే నగర శివారులోని డంపింగ్ యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని, అధికారులను హెచ్చరించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తదితరులు

అ వీ ఇ వీ

■ **ఆకట్టుకున్న నృత్య, హాస్య ప్రదర్శనలు**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరానికి చెందిన ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సూర్యాబాగ్ సమీప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన నృత్య, హాస్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్లబ్ ప్రతినిధులు, అతిథులు సుబ్రహ్మణ్యం, ఆర్.శివకుమార్, మూర్తి, తిలక్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

■ **'రైల్వే జోన్‌పై కేంద్రం వివక్ష'**

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ కేంద్రం ప్రకటించిన రైల్వే జోన్‌కు గెజిట్ విడుదల చేయకుండా, కేంద్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తోందని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. గురువారం లోక్‌సత్తా ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జోన్ కోసం రూ.170 కోట్లు బడ్జెట్ కేటాయించారని, డీపీఆర్ సిద్ధమైనా పనులు ముందుకు సాగకపోవడం దారుణమన్నారు. ఆందోళనలో పార్టీ నాయకులు ఎంఎస్.మూర్తి, సుధీర్, అనంతలక్ష్మి, రాజేశ్వరి, రాజారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

■ **10, 11న ముగ్గుల పోటీలు**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సంక్రాంతి వేడుకల్లో జగదాంబకూడలి సమీప రిలయన్స్ సెంట్రల్‌లో 10, 11న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధి వెంకట్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా రోజుల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల వారు రిలయన్స్ సెంట్రల్ మాల్‌లో సంప్రదించాలని సూచించారు.

■ **'జనసేనపై మాట్లాడే నైతిక హక్కు రోజాకు లేదు'**

సీతంపేట, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, జనసేన పార్టీపై మాట్లాడే హక్కు మాజీ మంత్రి రోజాకు లేదని జనసేన పార్టీ ఉత్తరం నియోజకవర్గ సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ పేర్కొన్నారు. సీతంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆమె జనసేన వీరమహిళలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఏటా రూ.125 కోట్ల ఆదాయం తెచ్చిపెడుతున్న రుషికొండ రిసార్ట్సును పడగొట్టి తన కుటుంబంతో ఉండేందుకు రూ.500 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిన వైకాపా నేత కాదా అని ప్రశ్నించారు. ఉపమానం ఆంధ్ర పేరుతో భారీగా అవినీతికి పాల్పడిన రోజా తమ నాయకుడిపై ఆరోపణలు, విమర్శలు చేసే అర్హత లేదన్నారు. విశాఖ పశ్చిమ ఇన్‌ఛార్జ్ ప్రశాంతి, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మి చౌదరి, ఉత్తరాంధ్ర సమన్వయకర్త శాలిని దేవి, కిరణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

■ **త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు**

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో త్యాగరాజస్వామి ఆరాధన ట్రస్టు, విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం త్యాగరాజస్వామి కీర్తనలను పలువురు ఆలపించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కచేరీలు జరిగాయి.

మాడవీధుల్లో సంకీర్తన సేవలో పాల్గొన్న శారదా సంగీత నిలయం బృందం

సింహాద్రినాథుడికి సంకీర్తనార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని శారదా సంగీత నిలయం భక్త బృందం సభ్యులు సంకీర్తనార్చన చేశారు. సంగీతాచార్యులు భవరాజు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శిష్య బృందం సింహగిరి మాడవీధుల్లో భక్తిగీతాలు ఆలపించి స్వామిని సేవించారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

వివిధ వేషధారణలతో అలరించిన చిన్నారులతో ఉపాధ్యాయులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డులోని శ్రీకృష్ణ విద్యా మందిర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం ప్రిన్సిపల్ పి.నర్మద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో గంగిరెద్దు ఆటలు, బుడబుక్కలు, హరిదాసుల వేషధారణలు, పాటలు, ముగ్గుల పోటీలు, సంక్రాంతి పిండి వంటలు, భోగి మంటలు, నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నిత్యం ఉద్యోగ విధుల్లో ఒత్తిడితో పని చేసే వారికి ఆహ్లాదకర కార్యక్రమాలతో ఉత్సాహం వస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఏపీ నర్సుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కేజీహెచ్ ఆవరణలోని రేడియాలజీ లెక్చర్ హాల్లో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, ఇతర వైద్యాధికారులు డాక్టర్ వాసవీలత, బీవీ.రమణ, నర్సింగ్ పర్యవేక్షకురాలు పద్మావతి, అమ్మనమ్మ, నర్సుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాభవానీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్‌లో...

కేజీహెచ్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణకు జ్ఞాపిక అందిస్తున్న డాక్టర్ వాణి, తదితరులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్‌లో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. భోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు, కోలాటం, ఇతర ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు, శ్రావణి, నర్మద, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో అగ్నిప్రమాదం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యుదాఘాతంతో ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనతో పరుగులు తీశారు. ఆ వివరాలు... పాతనగరంలోని కురుపాం మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న దంపతులు గంగారావు, దేవి గురువారం ఉదయం వాషింగ్ మిషన్‌లో దుస్తులు వేసి, మిషన్ ఆన్ చేసి పనులపై వెళ్లిపోయారు. సాయంత్రం 4 గంటల సమయంలో విద్యుదాఘాతంతో వాషింగ్ మిషన్ కాలిపోయి మంటలు చెలరేగి, పొగ వ్యాపించింది. స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. వాషింగ్ మిషన్‌తో పాటు ఇంట్లో ఉన్న సోఫా, టీవీ, మంచం కాలిపోయాయి. దీంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

సహాయక చర్యల్లో పాల్గొన్న అగ్నిమాపక సిబ్బంది

సాగుతున్న పనులు.. ప్రజలకు అగచాట్లు

సీతంపేట, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో జీవీఎంసీ అధికారులు చూపిస్తున్న అలసత్వం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. సుమారు నెల రోజుల క్రితం రామాటాకీస్ నుంచి డేఅండ్‌నైట్ ఆసుపత్రి మీదుగా వెళ్లే రహదారిలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టారు. ఈ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. రహదారిని తవ్వి కాంక్రీటుతో పూడ్చకపోవడంతో వీధిలో దుకాణాలు, ఇళ్లలో నుంచి వచ్చే వాడుక నీరు మట్టి కారణంగా బురదగా మారి ద్విచక్రవాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రామాటాకీస్ నుంచి డేఅండ్‌నైట్ ఆసుపత్రికి వెళ్లే రోడ్డు దుస్థితి

ధ్వంసమైన అధికారి వాహనం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కలెక్టరేట్ సమీప జడ్పీ రోడ్డులోని జిల్లా ఖజానా శాఖ అధికారి (డీటీఓ) కార్యాలయం ఆవరణలో పార్కింగ్ చేసిన అధికారి కారును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. బుధవారం రాత్రి జరిగిన ఘటనపై మహారాణిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని డీటీఓ మోహన్‌రావు గురువారం తెలిపారు.

ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు సీతన్నగార్డెన్స్ నుంచి కళింగనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఎట్టకేలకు రోడ్డు నిర్మించారు. గతేడాది కాలంగా రహదారి నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నప్పటికీ కొంత మంది ప్రైవేటు వ్యక్తులు ఈ రహదారిలో కొంత స్థలం మాది అంటూ టీడీఆర్ కోసం జీవీఎంసీ అధికారులకు వినతిపత్రాలు సమర్పించడంతో మొత్తం రహదారి నిర్మాణం నిలిచిపోయింది. ఈ సమస్యపై పలుమార్లు 'ఈనాడు'లో ప్రచురించడంతో స్పందించిన జీవీఎంసీ అధికారులు ప్రైవేటు వ్యక్తులు సంబంధించిన స్థలాన్ని వదిలేసి, మిగతా ప్రాంతమంతా రహదారి నిర్మించారు. రాకపోకలు సాగించేందుకు వీలుగా తగు చర్యలు తీసుకున్నారు.

వనితా వాకర్స్ నూతన కార్యవర్గసభ్యులు

ఆరోగ్య సేవలందించే దిశగా వనిత వాకర్స్ క్లబ్

మురళీనగర్, న్యూస్‌టుడే: వనితా వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం సెక్టార్-8 వైశాఖి స్పోర్ట్స్ పార్కు వనితా భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. పూర్వ అధ్యక్షురాలు పొందూరు ప్రభావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా 101 గవర్నర్ ఆర్.ఆర్.ఎస్.మహేశ్ కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ఆశయాల మేరకు మారుమూల ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అందరికీ ఆరోగ్యం పంచే దిశగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు ఆర్.సుదిత పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జి.శిరీషలత, కోశాధికారి కె.భానుమతి, వాకర్స్ ప్రతినిధులు రంగారావు, కె.ద్వారకానాథ్, జ్యోతికమల, యు.శుభ, వి.ప్రమీల, వి.జయప్రభాశర్మ, జ్యోతిప్రసాద్, స్పోర్ట్స్ పార్కు అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలకు స్పందన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో భక్తులకు, ప్రయాణికులకు కంటి, ఇతర ఉచిత వైద్య శిబిరాలను మెడికవర్, మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి రక్తపోటు, మధుమేహం, బరువు, ఈసీజీతో పాటు కంటి పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మందిరం కమిటీ సభ్యులు, మెడికవర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ అభిరామ్, మాక్సీ విజన్ ఆసుపత్రి ఉద్యోగి ప్రసన్న, వేద, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ఆసుపత్రి ఉద్యోగులు

మానవ తప్పిదాలతోనే ఎక్కువ ప్రమాదాలు

మాధవధార, న్యూస్‌టుడే: మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, నిబంధనలు పాటించి, బాధ్యతతో వాహనాలను నడపాలని రవాణా శాఖ అధికారులు పేర్కొన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం నగరంలో పలు కూడళ్లలో వాహనదారులకు, పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపే చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, వేగ నియంత్రణ పాటించి, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి ఆటోలు నడపాలన్నారు. శిరస్త్రాణం లేకపోవడంతో ప్రమాదం జరిగేటప్పుడు తలకు గాయాలై ప్రాణాలు కోల్పోతున్నారని, జాతీయ రహదారిలో సిగ్నల్ పాటించి, జీబ్రా మార్కింగ్ అనుగుణంగా వాహనాలు నడపాలన్నారు. రవాణా, పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లకార్డులతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు

'సంగమ్' పుస్తకావిష్కరణ

జగదాంబకూడలి , న్యూస్‌టుడే : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కళాశాల అధ్యాపకురాలు పీకే.జయలక్ష్మి రచించిన 'సంగమ్' పుస్తకాన్ని గురువారం కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. . స్వాతంత్ర్యం అనంతరం తెలుగు, హిందీ, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో 71 మంది అధ్యాపకులు రచించిన పరిశోధన వ్యాసాలతో 'సంగమ్' బహుభాషా పుస్తకాన్ని రూపొందించానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె కృషిని పలువురు అభినందించారు. అధ్యాపకులు సుధా, దీప్తి, సుజాత, అనుపమ, సునీత తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ, తదితరులు

వైభవుడికి పొన్నాకుల హారతి

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో గురువారం ఉదయం తిరుప్పావై సేవాకాలం పూజలను వైభవంగా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు హాజరై స్వామిఅమ్మవార్లకు పొన్నాకుల హారతి సమర్పించారు. శ్రీరంగనాథుడికి గోదాదేవి ఆలపించిన 23వ పాశుర విశేషాలను అర్చకులు శేషాచార్యులు అర్థవంతంగా వివరించారు. ఆదివారం కూడారై పాశుర విశేషభోగం నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ తెలిపారు. ★ జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోట దాసాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు ఆరవెల్లి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో పొన్నాకుల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

పొన్నాకుల హారతి సమర్పిస్తున్న భక్తులు

ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

10న కొమ్మాదిలో మెగా వైద్యశిబిరం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అఖిల భారత విద్యార్థి పరిషత్ విశాఖ శాఖ ఆధ్వర్యంలో 10న కొమ్మాదిలో మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నారు. గురువారం కేజీహెచ్‌లో జరిగిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఐ.వాణి చేతుల మీదుగా శిబిరం గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ బంగారయ్య, డాక్టర్ రాజేష్, డాక్టర్ కిరణ్‌కుమార్, ఆడ్మిన్ రమణ, భాజపా వైద్య విభాగం కన్వీనర్ రవి కుమార్, ఏబీవీపీ ప్రతినిధులు సాయికుమార్, నితిన్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

గోడపత్రిక ప్రదర్శిస్తున్న డాక్టర్ ఐ.వాణి, తదితరులు

ఏయూ అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం పురుషులు, మహిళలు అథ్లెటిక్స్ జట్ల ఎంపిక గురువారం జరిగింది. వీరు ఈ నెల 12 నుంచి 16 వరకు మంగళూరులోని మూడబిద్రిలోని అల్వాస్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్, రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొననున్నారని ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య విభాగం సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు విజయం సాధించి వర్సిటీకి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

ఎంపికైన క్రీడాకారులతో ఆచార్య ఎన్.విజయమోహన్, ఆచార్య ఎ.పల్లవి తదితరులు

ఆర్థికసాయం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : అగ్నిప్రమాదంలో గాయపడి దాదాపు 8 నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన క్షతగాత్రుడికి ఏఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ చేయూత ఇచ్చింది. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మహారాణిపేట ప్రాంతానికి చెందిన బాధితుడు రమేష్(21)కు సీఐ దివాకర్ చేతుల మీదుగా రూ.40వేలు అందించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని సీఐ సూచించారు. సంస్థ వ్యవస్థాపక సభ్యులు విప్లవ్‌భారత్, వినోద్‌బాలు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి చెక్కు అందిస్తున్న సీఐ దివాకర్

డాక్యుమెంట్ పోయినది
శ్రీమతి ఈడిపుగంటి రామ తిలకం W/o శ్రీ ఈడిపుగంటి సత్యనారాయణ (లేటు) తెలియజేయునది ఏమనగా మా ఇంటియొక్క ఇ.సి. ధృవీకరణపత్రం కోసం దరఖాస్తు చేద్దామని విశాఖపట్నం, అక్కయ్యపాలెం సబ్ రిజిస్టర్ ఆఫీసుకు వెళుచుండగా మార్గమధ్యలో మా ఇంటి దస్తావేజు నెంబర్: 580/1998 పోయినది. ఎవరికైనను దొరికినయెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు. Cell: 9121377538

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో పలు శిర్డీ సాయిబాబా మందిరాల్లో గురువారం ప్రత్యేక అర్చన నిర్వహించారు. గుల్లలపాలెం మార్కెట్ ప్రాంగణంలో ఉన్న బాబా మందిరం, పాత చెక్ పోస్టు, మాజీ సైనికుల కాలనీల్లోని ఆలయాల్లో సాయిబాబా విగ్రహాలకి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బాబా కీర్తనలు పాడారు. అనంతరం హారతితో పూజలు ముగించి భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

గుల్లలపాలెం మార్కెట్ వద్ద సాయిబాబా మందిరంలో ప్రత్యేక అలంకరణ

శాంతినగర్‌లో ధనుర్మాస పూజలు

అగనంపూడి: అగనంపూడి పరిధి శాంతినగర్ కాలనీలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారికి 24వ పాశురం చదివి వినిపించారు. తిరుప్పావై హారతి ఇచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జాతీయ స్థాయిలో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: ఐఐటీ ముంబయి ఈ-సెల్ నిర్వహించిన నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్-2025లో కాపుజగ్గరాజుపేట విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు ఆల్ ఇండియా స్థాయిలో 14వ ర్యాంకు సాధించారు. 4వేల మంది హాజరైన ఈ పోటీల్లో కళాశాల నుంచి 9 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. సీఎస్ఈ విభాగం నుంచి నలుగురు, ఈసీఈ విభాగం నుంచి అయిదుగురు విద్యార్థినులు సృజనాత్మక ఆలోచనలు, నాయకత్వ నైపుణ్యాలు, వ్యాపార దృక్పథం వంటి అంశాల్లో విశేష ప్రతిభ కనబరచడంతో 14వ ర్యాంకు ప్రకటించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.అరుంధతి తెలిపారు. విద్యార్థినులను ఐఐసీ హెడ్ డి.విజయలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన విద్యార్థినులతో విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ అరుంధతి, అధ్యాపకులు

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక

ఎన్‌ఏడీకూడలి(కాకానినగర్): నగరానికి చెందిన ఉంగటి శ్రీలత జాతీయస్థాయి మెన్, ఉమెన్ కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. దిల్లీలో ఫిబ్రవరిలో జరగనున్న కుస్తీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి.. ఆల్ ఇండియా మెగాస్టార్ చిరంజీవి క్రీడా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాండ్రంగి రుక్మాకరరావు క్రీడాదుస్తులను గురువారం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కుస్తీపోటీల్లో ఉచితంగా శిక్షణ ఇస్తూ.. ప్రోత్సహిస్తున్న రుక్మాకరరావుకు క్రీడాకారిణి కృతజ్ఞత తెలిపారు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ, నరసింహ: **రాజాసాబ్**, **ఎస్టీబీఎల్‌లో :** స్క్రీన్-1: **అఖండ-2**, స్క్రీన్-2, 4: **రాజా సాబ్**, స్క్రీన్-3: **45**

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: గణేశ్‌నగర్‌లో వీధి కాలువలను శుభ్రం చేయాలి. వ్యాపారులు చెత్తపోసి డ్రైన్లను పాడుచేస్తున్నారు. **-సన్యాసిరావు, గాజువాక**, **సమాధానం:** సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తాం. **-కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్**, **?:** గాజువాక 66వ వార్డు సింహగిరికాలనీలో దుర్గాదేవి గుడి సమీపంలో చెత్త పోసి పాడుచేస్తున్నారు. **-భీముడు, సింహగిరికాలనీ**, **✔:** సంబంధిత సిబ్బందికి ఆదేశాలిచ్చాం. **-శేషాద్రి, జేసీ**

గోపాలపట్నం, న్యూస్‌టుడే: **?:** జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నంలో గెడ్డలో పూడికలు తీయడం లేదు. **- అర్జునరావు, పాతగోపాలపట్నం**, **✔:** తగిన చర్యలు తీసుకుంటాం. **- గోపీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**, **?:** జీవీఎంసీ 91వ వార్డు నేతాజీవీధిలో పైపులైను కోసం తీసిన గోతులు పూడ్చలేదు. **- వెంకట్రావు, నేతాజీవీధి**, **✔:** రోడ్డు మరమ్మతులు చేపడతాం. **- ఎస్.వెంకటలక్ష్మీ, పనుల విభాగం డీఈ**

ఎల్లలు దాటి.. సేవలు చాటి..!

ఎన్‌ఆర్‌ఐల దాతృత్వం..

నేడు 'ప్రవాసీ భారతీయ దివస్'

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : దాతృత్వానికి ఎల్లలన్నవి ఉండవు. మనసు ఉండాలేగానీ మానవత్వం చాటుకోవడానికి ఎన్నో మార్గాలుంటాయి. విదేశాల్లో స్థిరపడి సొంత గడ్డపై పేద విద్యార్థులకు అండగా ఉంటూ ఎందరెందరో సాయహస్తం అందిస్తున్నారు. నేడు ప్రవాస భారతీయ దివస్ సందర్భంగా గాజువాక నియోజకవర్గంలో ప్రవాస భారతీయులు ఆపన్నులకు అందిస్తున్న సేవలు, సేవా నిరతిపై ప్రత్యేక కథనం..!

నాన్న మాట నడిపించింది..

గాజువాకకు చెందిన గొందేశి సుధీర్‌రెడ్డి ఉన్నత చదువులు చదివి నార్త్ కరోలిన స్టేట్(యూఎస్‌ఏ)లో ఒక ప్రైవేటు కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్‌గా స్థిరపడ్డారు. 2005లో తన తండ్రి గొందేశి రామిరెడ్డి విజయనగరంలో ఒక అనాథ బాలల ఆశ్రమానికి సుధీర్‌రెడ్డిని తీసుకెళ్లి అతని చేతుల మీదుగా చిన్నారులకు ఆర్థికసాయం అందించి విలువలను నేర్పారు. ఎక్కడున్నా పేద విద్యార్థులను మరచిపోవద్దని తండ్రి చెప్పిన మాటలు ఆయనపై బాగా పనిచేశాయి. కొన్నాళ్లకు తండ్రి రామిరెడ్డి మరణంతో వారసత్వంగా అబ్బిన సేవామార్గాన్ని ఆయన నేటికీ కొనసాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. దివ్యాంగ, హెచ్‌ఐవీ బాధిత బాలలు, అనాథలను అక్కున చేర్చుకుని 'నేనున్నానంటూ' వారికి బాసటగా నిలుస్తున్నారు.

★ గాజువాకలోని డిజైర్ సొసైటీ, స్ఫూర్తి నిరాశ్రయ బాలల ఆశ్రమం, జనరేషన్ యువ, దువ్వాడలోని జీవస్ ఫౌండేషన్, కొత్తవలసలోని చైతన్య మెంటల్లీ రిటార్డెడ్ పాఠశాల, పెందుర్తి లయోలా ఆర్ఫాన్స్ తదితర సంస్థలను కలిసి రూ.50వేల నుంచి రూ.1లక్ష వరకూ విరాళాలు, నిత్యావసరాలు అందిస్తూ తండ్రి స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు. విద్యాసామగ్రి, పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపులోనూ ముందునిలిచారు. ఇలా ఈ అయిదేళ్లలోనూ రూ.25 లక్షల వరకూ వెచ్చించి మానవతను చాటుకున్నారు.

స్ఫూర్తి అనాథబాలలకు నిత్యావసరాల పంపిణీలో పాల్గొన్న ఎన్‌ఆర్‌ఐ గొందేశి సుధీర్‌రెడ్డి

బిగ్ హెల్ప్ దాతృత్వం..

ప్రవాస భారతీయుడు షేక్ చాంద్‌పాషా ఉన్నత చదువులు పూర్తిచేసి విదేశాల్లో స్థిరపడ్డా తల్లిదండ్రుల్లేని పిల్లలతోపాటు, పేద విద్యార్థులను అన్ని విధాలా ఆదుకోవాలన్న సంకల్పంతో బిగ్‌హెల్ప్ ఎడ్యుకేషన్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 52 పాఠశాలలను దత్తత తీసుకుని 2002 నుంచి సేవలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికి రూ.50లక్షల వరకూ వెచ్చించి ఔదార్యం చాటుకున్నారు. ★ నడుపూరు హైస్కూల్లో దత్తత విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి, ప్రతిభ పురస్కారాలను ఏటేటా అందిస్తున్నారు. ప్రతి పాఠశాల నుంచి 20మంది ప్రతిభగల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. తన తండ్రి వెల్డింగ్ పనులు చేస్తూ చదివించడానికి చాలా ఇబ్బందులు పడ్డారని, ఆ కష్టం చూసి పట్టుదలతో ఉన్నత చదువులు చదివి అమెరికాలో స్థిరపడ్డానని చాంద్‌పాషా తెలిపారు.

నడుపూరు విద్యార్థులతో ఎన్‌ఆర్‌ఐ చాంద్‌పాషా, హెచ్‌ఎం శ్రీనివాస్

స్పందించారు.. వెలుగులు తెప్పించారు..!

స్పందనకు వందనం

యారాడ (మల్కాపురం) న్యూస్‌టుడే : యారాడ గ్రామ సమీపంలో విద్యుత్తు దీపాలు వెలగని వైనంపై ఈనెల 2వ తేదీన 'ఈనాడు' దినపత్రికలో ప్రచురించిన వార్తకు అధికారులు ఎట్టకేలకు స్పందించారు. హార్బర్‌రోడ్డు వెంట విద్యుత్తు దీపాల మరమ్మతులను చేపట్టారు. దీంతో గ్రామ వాసులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఒరిగిన స్తంభాలను కూడా మార్చాలని కోరుతున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

నూతన హెచ్‌ఓడీని సత్కరిస్తున్న ఏఐటీయూసీ ప్రతినిధులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు కర్మాగారం అంతటా పనిచేస్తున్న ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని విభాగం నూతన హెచ్‌ఓడీగా బాధ్యతలు స్వీకరించిన కె.రమేష్‌ను ఏఐటీయూసీ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు కె.సత్యనారాయణరావు, ఎల్లేటి శ్రీనివాసరావు, బీకేజీ వీరభద్రరావు, కోటేశ్వరనాయక్, సత్యనారాయణ, బీఎంఎల్ నాయుడు, మహిళా ప్రతినిధులు ప్రతిమ, భారతి, ముత్యాలమ్మ, శారద, రున్నీ, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన ట్రాఫిక్.. వాహనదారుల అవస్థలు..

ఎన్‌ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : ఎయిర్‌పోర్ట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీవీఎంసీ 90వ వార్డు బాజీకూడలి నుంచి ఎన్‌ఏడీకూడలి పైవంతెన వరకు గురువారం సాయంత్రం భారీట్రాఫిక్ ఏర్పడింది. బీఆర్‌టీఎస్ సేవామార్గాల్లోని ఇరువైపులా వాహనాలు బారులుతీరాయి. బుచ్చిరాజుపాలెం బీఆర్‌టీఎస్ మధ్యలో ఆర్టీసీ బస్ మరమ్మతులకు వచ్చి నిలిచిపోయింది. బాజీకూడలిలోని ట్రాఫిక్ సిబ్బంది వైపులంతో మధ్య రోడ్డులో రాకపోకలు సాగించాల్సిన భారీ వాహనాలు ఇష్టానుసారంగా ప్రవేశించాయి. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే గంటలపాటు స్తంభించిపోయాయి. దీనికితోడు పండగ నేపథ్యంలో గోపాలపట్నం నుంచి ఎన్‌ఏడీకూడలి వరకు రోడ్డు మీదకొచ్చి ఆఫర్ల పేరుతో వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో షాపింగ్ చేసేవారు, ఉద్యోగులు, పాఠశాలలు విడిచిపెట్టే సమయం కావడంతో వాహన చోదకులు అవస్థలు పడ్డారు. నిత్యం సాయంత్రం వేళల్లో ఇదే తంతు జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ ఉండడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

ఇరువైపులా సేవామార్గాల్లో నిలిచిన వాహనాలు

బంగారం దుకాణంలో చోరీ

ముగ్గురు మహిళల అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే : బంగారు వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు నటించి గాజువాకలోని ఒక బంగారం దుకాణంలో 4.5 గ్రాముల ఆభరణాలను దొంగలించుకుపోయిన ముగ్గురు మహిళలను గాజువాక క్రైం పోలీసులు 24 గంటల్లో అరెస్టు చేశారు. క్రైం ఎస్‌ఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఉక్కునగరం రాజు వీకర్‌సెక్షన్ ప్రాంతానికి చెందిన శ్రీలక్ష్మీ శ్రీనివాస జ్యువెలర్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఉదయం ముగ్గురు మహిళలు దుకాణానికి వచ్చి చెవి దుద్దులు చూపించమని అడిగారు. ఆభరణాలను చూపిస్తున్న సమయంలో మహిళలు ట్రేలోని 4.5 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేసి వెళ్లిపోయారు. వారు వెళ్లాక సిబ్బంది ట్రేను పరిశీలిస్తే ఈ వస్తువులు కనిపించలేదు. వెంటనే గాజువాక క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్‌ఐ హరికృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చేపట్టారు. సీసీ ఫుటేజీ ఆధారంగా బీసీరోడ్డులో ఉన్న వీరిని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం, గోకరాజుపల్లి గ్రామానికి చెందిన పొన్న పద్మ(45), బొజ్జగాని జ్ఞానమ్మ(55), బి.నాగమణి(50)లు గుర్తించి పట్టుకున్నారు. వీరిపై గతంలో ఈ తరహా 26 కేసులు ఉన్నాయని ఎస్‌ఐ సూచించారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. గాజువాక క్రైం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న క్రైం ఎస్‌ఐ హరికృష్ణ

వెంకయ్యనాయుడికి ఘన స్వాగతం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నగరానికి వచ్చిన భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును గాజువాక భాజపా ప్రతినిధి బృందం గురువారం కలిసింది. భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు నేతృత్వంలో కమిటీ సభ్యులు విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందజేశారు. విశాఖ ఏయూ మైదానంలో మాజీ ఎంపీ జీవీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల్లో వెంకయ్య పాల్గొంటారని వీరు తెలిపారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాంబాబు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 8వ అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది పోతిన రాంబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మూడు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న ఆయన గతంలోనూ ఏపీపీగా పనిచేశారు. ఈ సందర్భంగా గురువారం పలువురు బార్ సభ్యులు, న్యాయవాదులు రాంబాబును అభినందించారు.

పెండింగ్ సమస్యలపై 12న ధర్నా

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈనెల 12న ప్రధాన పరిపాలన భవనం వద్ద ఉదయం 7.45 నుంచి 8.45 వరకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు తీర్మానించారు. గురువారం సంఘ కార్యాలయంలో సంప అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.రావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. జీతాలను ఉత్పత్తితో ముడిపెట్టి గత ఏడాది నవంబరు 15న ఏకపక్షంగా ఇచ్చిన ఉత్తర్వులను నూతన ఇన్‌ఛార్జి సీఎండీ ఉపసంహరించాలని, పెండింగ్ జీతాలు మొత్తం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డి.ఆదినారాయణ, జె.రామకృష్ణ, మసేన్‌రావు, పి.వి.రమణమూర్తి, బి.మహేష్, బి.కామేశ్వరరావు, పుల్లారావు, గణపతిరెడ్డి, సురేష్‌బాబు, అప్పారావు, డొక్కా నరసింగరావు, బి.ఎం.ఎల్. నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 69వ వార్డులోని చుక్కవానిపాలెంలో పలు అభివృద్ధి పనులను వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి గురువారం పరిశీలించారు. ప్రహరీ, రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతతో సకాలంలో పనులను గుత్తేదారులు పూర్తిచేయాలని సూచించారు. సుమారు రూ.50 లక్షలతో కాలనీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గోవిందరెడ్డి పేర్కొన్నారు.

మారని తీరు... కాలువలోకి నీరు

గాజువాక, న్యూస్‌టుడే : కాలువల్లో కాలం చెల్లిన పైపులైన్ లీకులు ఆగడం లేదు. పాతగాజువాక కుంచమాంబ గుడి సమీపంలో భూగర్భ డ్రైనేజీ దుకాణం వద్ద రెండు చోట్ల కుళాయిపైపు పగిలిపోయి నిరంతరం కాలువల్లో పారుతోంది. ఉదయం పంపు ఆపరేటర్ కుళాయిలు విప్పేసరికి డ్రైనేజీలోని పైపుల నుంచి పొంగిపోతున్న నీరు వృథా అవుతోంది. మురుగునీటిలో కలిసిపోతే కలుషిత నీరు చేరుతుందని, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.

పాతగాజువాకలో కాలువలో వృథాగా పోతున్న నీరు

దర్పణం

ఆలస్యంగా స్పందించారు.. మురుగు కదిలేలా చేశారు..!

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ మెయిన్‌రోడ్డులో 20 రోజుల క్రితం కాలువలపై అనధికార కట్టడాలపై రుతో జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది హడావుడిగా కూల్చివేతలు చేపట్టారు. భవన వ్యర్థాలను అలాగే వదిలేయడంతో అవి కాలువల్లో చేరి మురుగు ప్రవాహానికి ఆటంకంగా తయారైంది. దీనిపై 'ఈనాడు'లో వార్తలు వచ్చాయి. ప్రస్తుతం పండగ సీజనులో తమ వ్యాపారాలు దెబ్బతిన్నాయంటూ దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేయడంతో గురువారం జీవీఎంసీ సిబ్బంది జేసీబీ, టిప్పర్ సాయంతో కాలువల్లో మేటలు వేసిన డెబ్రిస్ తొలగించారు.

భవన వ్యర్థాలను తొలగిస్తూ..

మురుగుకాలువలో ఇనుప జాలీ ఏర్పాటు

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ శివారు మురుగు కాలువలో పూడిక వల్ల తలెత్తుతున్న సమస్యపై గురువారం ఈనాడులో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వార్డు శానిటేషన్ అధికారి రమేష్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య సిబ్బంది జేసీబీల సహాయంతో కాలువలో పూడికతీతను తొలగించారు. శివారులో పూడిక పేరుకుపోకుండా కాలువ మధ్యలోనున్న కల్వర్టు వంతెనకు ఇనుప జాలీలను ఏర్పాటు చేశారు. వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, తెదేపా వార్డు అధ్యక్షులు రమణ, నాయకులు సురేష్ తదితరులు పర్యవేక్షించారు.

జాలీని ఏర్పాటు చేస్తున్న జీవీఎంసీ సిబ్బంది

ఈనాడు కథనానికి స్పందన

నిఘానేత్రాలకు మరమ్మతులు

గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గోపాలపట్నం పెట్రోల్‌బంకు కూడలి, బాజీకూడలిలో గతంలో నిఘానేత్రాలను అమర్చారు. ఇవి మరమ్మతులకు రావడంతో గురువారం సంబంధిత సిబ్బంది రిపేర్లు చేశారు. కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకున్నారు.

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సాకేతపురంలో సీసీ రోడ్డు ప్రారంభం

రోడ్డు ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు మౌర్య

ఎన్‌ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 57వ వార్డు సాకేతపురంలో సుమారు రూ.20 లక్షల జీవీఎంసీ నిధులతో సీసీ రోడ్డు నిర్మించారు. ఈ మేరకు గురువారం పశ్చిమ తెదేపా యువ నాయకులు పి.మౌర్యసింహ చేతుల మీదుగా సీసీరోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర సంక్షేమ డైరెక్టర్ అజయ్‌కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

ఒత్తిడిలేని విధులతో ప్రమాదాలు దూరం..

సింధియా, న్యూస్‌టుడే : ఇంటి వద్ద ఎన్ని సమస్యలున్నా విధి నిర్వహణలో ఒత్తిడి లేకుండా ఉంటేనే ప్రమాదాలను దూరం చేయగలమని ఆర్టీసీ గాజువాక డిపో మేనేజర్ పి.మల్లేశ్వరరావు అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం డిపో కార్యాలయంలో డ్రైవర్ల కుటుంబీకులతో మాట్లాడారు. ప్రమాద రహిత డ్రైవింగుతో కుటుంబాలు సురక్షితంగా ఉంటాయన్నారు. డ్రైవర్ ఏమాత్రం అసహనంగా ఉన్నా తక్షణ సమాచారాన్ని డిపో యాజమాన్యానికి తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిపో అధికారులు, డ్రైవర్లు, కుటుంబీకులు పాల్గొన్నారు.

డ్రైవర్ల కుటుంబీకులకు అవగాహన కల్పిస్తున్న గాజువాక డిపో మేనేజర్ పి.మల్లేశ్వరరావు

సీఎం సహాయనిధి అందజేత

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 90వ వార్డుకి చెందిన వై.కృష్ణమోహన్, ఎం.రూపా ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.1,69,138 చెక్కులను గురువారం ఎమ్మెల్యే గణబాబు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వార్డు తెదేపా అధ్యక్షులు ఎస్.అరుణ్‌కుమార్, ఎలమంచిలి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఎం.అప్పారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాధితుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

సింహాద్రినాథుడికి సంకీర్తనార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని శారదా సంగీత నిలయం భక్త బృందం సభ్యులు సంకీర్తనార్చన చేశారు. సంగీతాచార్యులు భవరాజు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శిష్య బృందం సింహగిరి మాడవీధుల్లో భక్తిగీతాలు ఆలపించి స్వామిని సేవించారు.

విభిన్న రూపాల్లో వేంకటేశ్వరుడు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పెదగంట్యాడ హౌసింగ్‌బోర్డుకాలనీ అభయాంజనేయస్వామి, వుడాకాలనీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శ్రీవారు విభిన్న రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందజేశారు.

సంక్రాంతి సంబరాలు అదరహో

టీఎస్సార్‌టీబీకే కళాశాల ఆవరణలో సంక్రాంతి సందడి

గాజువాక, న్యూస్‌టుడే: శ్రీనగర్‌లోని టీఎస్సార్, టీబీకే కళాశాలలో గురువారం స్ప్లెండర్ యూత్ ఫెస్ట్ పేరుతో సాంస్కృతిక వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ట్రెజర్ హంట్, రంగోలి, ఫిజిక్విజ్, ఫోక్, క్లాసిక్ డ్యాన్సులతోపాటు సంక్రాంతి సంబరాలు జరిపారు. కళాశాల ఛైర్మన్ తలశిల బలరామకృష్ణ, కార్యదర్శి టి.ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌రావు, వైస్ ప్రిన్సిపల్ సుభాషిణి పాల్గొన్నారు.

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలోని విస్డమ్ జూనియర్స్ ప్రీ స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థుల తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ నీలం దేవి, కరస్పాండెంట్ గంగు స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌ఏడీకూడలి(కరాస), న్యూస్‌టుడే: జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం వుడా లేవుట్‌లోని వాకర్స్ పార్క్‌లో విశాఖ హెల్దీ, స్త్రీశక్తి హెల్దీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్, సభ్యులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, విజయప్రసాద్, సురేశ్, శంకర్ వరలక్ష్మీ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

ఘనంగా గురుపూజా మహోత్సవం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఉక్కునగరంలో గురువారం 38వ గురుపూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆ మహనీయ గురువర్యుని స్మరించుకుంటూ శివాజీనగర్ నుంచి ఉక్కునగరం సత్యసాయి మందిరం వరకూ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

గురుపూజోత్సవంలో పాల్గొన్న భక్తులు

హ్యాష్ ఆయిల్ విక్రయించడానికి యత్నించిన ఇద్దరి అరెస్టు

పోలీసుల అదుపులో నిందితులు

హైదరాబాద్; న్యూస్‌టుడే: హ్యాష్ ఆయిల్ విక్రయించడానికి యత్నించిన ఇద్దరు యువకులను శంషాబాద్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. విశాఖపట్నం గాజువాకకు చెందిన డింబకేశ్వర నాగ ప్రణవ్ క్యాబ్ డ్రైవర్. ఇచ్ఛాపురానికి చెందిన ఎర్ర శ్రీనివాసులు కిరాణ వ్యాపారి. వీరు ఇద్దరూ ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. గంజాయికి బానిసగా మారారు. గోవాకు చెందిన యశ్వంత్ నుంచి గంజాయి, హ్యాష్ ఆయిల్ క్రయవిక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఊటుపల్లిలోని తన బంధువుల వద్దకు వచ్చిన ప్రణవ్, శ్రీనివాసులుతో కలిసి స్థానిక యువకులకు హ్యాష్ ఆయిల్ విక్రయించడానికి యత్నించగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న హ్యాష్ ఆయిల్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

సింధియా, న్యూస్‌టుడే : జీవీఎంసీ 59వ వార్డు కొత్తనక్కవానిపాలెం జీవీఎంసీ ప్రైమరీ పాఠశాలలో ఐడీబీఐ బ్యాంకు సామాజిక బాధ్యతలో భాగంగా ఫర్నిచర్, ఆర్వో యంత్రం, బెంచీలను ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా అందజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎస్సార్ నిధులతో పాఠశాలలకు ఇవ్వడం వల్ల విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దాసు, స్థానిక కూటమి పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వితరణ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

భవిత కేంద్రానికి కుర్చీల అందజేత

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సంతోష్‌నగర్‌కి చెందిన ఎ.మోహన్‌రావు, లత ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్ మండల ప్రాథమిక పాఠశాలలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు పదిహేను కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో ఎం.మోహన్‌రావు, చిరంజీవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

LOST PASSPORT

I, **RAVULAVALASA RAMU,** S/o RAVULAVALASA YARRAYYA Resident of House No: 70-1-28, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam- 530012, AP. I lost my passport Bearing No. **E8834634.** While I am travelling from my house Yeduruvanipalem Villege to Gajuwaka. If any body found please return pin point address Phone. **8184800129.**

(c) eenadu

అక్కడ రిజిస్ట్రేషన్.. ఇక్కడ ఆపరేషన్

ప్రమాణాలు నీట్లో.. ప్రాణాలు గాల్లో!

భద్రత పట్టని ప్రైవేటు బస్సులు

పండగ వేళా నామమాత్రపు తనిఖీలే

24.10.25

తెల్లవారుజామున కర్నూలు జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై 19 మంది మృత్యువాత పడ్డారు.

07.01.26

వేకువజామున తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పైవంతెనపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. ప్రమాదాన్ని డ్రైవరు గుర్తించడంతో అంతా సురక్షితంగా బయటపడ్డారు.

ఈనాడు, విజయనగరం

ప్రైవేటు బస్సుల ప్రమాదాలు భయాందోళన కలిగిస్తున్నాయి. కొందరు ట్రావెలర్స్ కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా వాహనాలు రోడ్డెక్కిస్తున్నారు. దీంతో ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నిరంతరం పర్యవేక్షించాల్సిన రవాణా శాఖాధికారులు నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు. ఎక్కడైనా ఘటన జరిగితే కొన్ని రోజులు హడావుడి.. ఆ తర్వాత మళ్లీ మామూలే. సంక్రాంతి పండగ వేళ ప్రయాణికులు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. ఈ నేపథ్యంలో యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉమ్మడి జిల్లా మీదుగా తిరిగే ప్రైవేటు బస్సుల్లో 95 శాతానికి పైగా మన రాష్ట్ర రిజిస్ట్రేషన్లు లేవు. వాటిని నాగాలాండ్, పుదుచ్చేరి, సిక్కిం రాష్ట్రాల్లోని తప్పుడు చిరునామాలతో రిజిస్ట్రేషన్లు చేసి మన రాష్ట్రంలో దూర ప్రాంతాలకు నడుపుతున్నారు. టూరిస్ట్ బస్సుల పేరుతో ప్రయాణికుల సర్వీసుల మాదిరి నిర్వహిస్తున్నారు.

స్లీపర్‌లో మారని సీను

పలు స్లీపర్ బస్సులు అదనంగా రెండు బెర్తులు ఏర్పాటు చేసుకుని తిరుగుతున్నాయి. కర్నూలు ప్రమాదం తర్వాత తనిఖీలు చేపట్టడంతో చాలామంది యజమానులు వాటిలో అదనపు బెర్తులు తొలగించారు. బీఎస్-6 వాహనాలు అందుబాటులోకి వచ్చినా భద్రత ప్రమాణాలు పాటించడంలో ప్రైవేటు సంస్థల యజమానులు గాలికొదిలేస్తున్నారు. ఆకస్మికంగా అగ్ని ప్రమాదం జరిగితే నియంత్రించలేని పరిస్థితి ఎదురవుతోంది.

- ★ పార్వతీపురం, పాలకొండ, రాజాం, విజయనగరం నుంచి రోజూ ప్రైవేటు బస్సులు దూరప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి.
- ★ పార్వతీపురం, శ్రీకాకుళం నుంచి బయలుదేరే కొన్ని సర్వీసులు విజయనగరం మీదుగా వెళ్తున్నాయి. ఎక్కువగా హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, రేపల్లె, చీరాలకు నడుస్తున్నాయి.
- ★ చాలావరకు వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకుపోతున్నాయి.
- ★ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ప్రధాన పట్టణాలకు ఆయా రాష్ట్రాల బస్సులు ఉమ్మడి జిల్లా మీదుగా 150కి పైగా తిరుగుతున్నాయి.
- ★ ఎక్కువ సర్వీసులు రాత్రి పూట ప్రయాణించడం, మితిమీరిన వేగం, డ్రైవర్లకు సరైన నిద్ర లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.
- ★ అగ్నిమాపక రక్షణ ప్రమాణాలు చాలామంది పాటించడం లేదు.
- ★ రవాణా శాఖాధికారులు ఎవరినైనా పట్టుకుని జరిమానా విధించేందుకు సిద్ధపడితే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో వారిపై ఒత్తిడి తెస్తున్నారు.

అయిదు బస్సులను సీజ్ చేశాం

కర్నూలు బస్సు ప్రమాదం తర్వాత జిల్లా మీదుగా రాకపోకలు సాగించే 27 ప్రైవేటు బస్సులను గుర్తించి గత మూడు నెలల్లో తనిఖీలు చేపట్టామని, వాటిలో అయిదు బస్సులను సీజ్ చేశామని విజయనగరం జిల్లా రవాణాశాఖాధికారి మణికుమార్ 'ఈనాడు'కు తెలిపారు. వాటి ఫిట్‌నెస్ రద్దు చేశామన్నారు. పొరుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ జరిగిన వాటిని ఆయా రాష్ట్రాలకు వెనక్కి పంపించామన్నారు. ప్రైవేటు బస్సుల్లో అత్యవసర తలుపులకు అడ్డంగా ఉన్న పడకలను తొలగించామన్నారు. నిబంధనల గీత దాటితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అదిరేను అభినయం

గరివిడి కళాశాల విద్యార్థినుల కూచిపూడి ప్రదర్శన.. ప్రొద్దుటూరు యువతుల అష్టలక్ష్మి నృత్య రూపకం.. గన్నవరం, తిరుపతి విద్యార్థినుల సంప్రదాయ నృత్యాలతో ఆ వేదిక ఆనంద వేదికగా మారింది. మరోవైపు క్రీడా పోటీల్లో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్‌వీవీయూ) గరివిడి పశువైద్య కళాశాలలో నిర్వహిస్తున్న క్రీడా, సాంస్కృతిక పోటీలు గురువారం ఉత్సాహంగా కొనసాగాయి. సుమారు 530 మంది విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కళా ప్రదర్శన పోటీల్లో సత్తాచాటుతున్నారు. – న్యూస్‌టుడే, గరివిడి

గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థినుల కూచిపూడి నృత్య ప్రదర్శన

అష్టలక్ష్మి అవతారం ప్రదర్శిస్తున్న ప్రొద్దుటూరు కళాశాల విద్యార్థినులు

21న జిల్లాస్థాయి రంగోత్సవ పోటీలు

విజయనగరం విద్యావిభాగం, నెల్లిమర్ల: నెల్లిమర్ల సమీపంలోని ప్రభుత్వ విద్యాశిక్షణ సంస్థ(డైట్)లో ఈ నెల 21న జిల్లాస్థాయి రంగోత్సవ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు. చిత్రలేఖనం, రంగోలీ, జానపదం, రోల్‌ప్లే తదితర విభాగాల్లో తలపడవచ్చన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పాల్గొన్నాలన్నారు. వివరాలకు డైట్ ప్రధానాచార్యుడు కె.రామకృష్ణారావును సంప్రదించాలని సూచించారు.

తపాలా బుకింగ్ సేవల సమయం పెంపు

విజయనగరం కోట: తపాలా శాఖ విజయనగరం డివిజన్ పరిధిలోని 15 సబ్ కార్యాలయాల్లో బుకింగ్ సేవల సమయాన్ని పెంచినట్లు సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ గురువారం తెలిపారు. విజయనగరం సిటీ సబ్‌పోస్ట్ ఆఫీస్‌లో మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఉన్న స్పీడ్ పోస్టు, పార్సిల్ బుకింగ్ సేవలను 3.30 వరకు పెంచామన్నారు. ఏపీఎస్పీ క్వార్టర్స్, భోగాపురం, గంట్యాడ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, జామి, లక్కవరపుకోట, పూసపాటిరేగ, పెదమానాపురం, రామతీర్థం, కంటోన్మెంట్, కొత్తవలస, శృంగవరపుకోట, గజపతినగరం, నెల్లిమర్లలో అర్ధ గంట చొప్పున వెసులుబాటు కల్పించామన్నారు.

మట్టి తవ్వకాలపై విజిలెన్స్ దాడులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం రామన్నదొరవలస, సీతానగరం మండలం అంటిపేట ప్రాంతాల్లో అక్రమంగా చేపడుతున్న మట్టి, గ్రావెల్ తవ్వకాలపై గురువారం విజిలెన్సు, గనులు, రెవెన్యూశాఖల అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆయా ప్రాంతాలో దాడులు చేశారు. రామన్నదొరవలస వద్ద జరిపిన తవ్వకాల్లో అయిదు టిప్పర్లు, ఎక్సులేటర్, అంటిపేట వద్ద జేసీబీ, రెండు టిప్పర్లు పట్టుకుని సీజ్ చేశారు. మల్లికార్జునరావు, ఎగోటి చంద్రశేఖర్‌లకు చెందిన వాహనాలుగా గుర్తించారు. విజిలెన్సు ఎస్సై రామారావు, ఏఈ సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బకెట్ వేడినీళ్లు రూ.40

- ఆసుపత్రుల్లో లేక బయటే కొనుగోళ్లు
- బాలింతలకు తప్పని నరకయాతన

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఆసుపత్రి సమీపంలోని ఓ దుకాణం వద్ద వేడి నీళ్లు పట్టుకుంటున్న రోగుల బంధువు

విజయనగరంలోని ఘోషాసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణులు, బాలింతలు చలి తీవ్రతకు వణికిపోతున్నారు. వేడి నీళ్లు లేక అవస్థలు పడుతున్నారు. శిశువులకూ ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ప్రస్తుతం సాధారణ నీళ్లే లభిస్తున్నాయి. అవి కూడా చల్లగా అయిపోతున్నాయి. దీంతో రోగుల సహాయకులు బయట కొనుగోలు చేస్తున్నారు.

చర్యలేవీ..

ఆసుపత్రిలో రోజూ 150 నుంచి 200 వరకు ఓపీ ఉంటోంది. 10 నుంచి 15 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. వార్డుల్లో ప్రస్తుతం 250 మంది వరకు బాలింతలు, గర్భిణులు ఉన్నారు. వీరిలో అందరికీ వేడినీళ్లు అవసరం. కానీ సదుపాయం లేక బయటకే వెళ్తున్నారు. కొందరు త్వరి తగతిన డిశ్చార్జి తీసుకుని, ఇళ్లకు వెళ్లిపోతున్నారు.

ఘోషాలో ఓపీ నమోదు

తేదీ	సంఖ్య
రెండు	210
మూడు	194
నాలుగు	21
అయిదు	281
ఆరు	148
ఏడు	150
ఎనిమిది	220

- సాయంత్రం 4 గంటల వరకు

తప్పనిసరి అయినా..

ప్రసూతి ఆసుపత్రిలో వేడి నీళ్లు తప్పనిసరి. ప్రసవం తరువాత వాటితోనే స్నానం చేయాలి. పిల్లలకు కాపాలన్నా అవే ఉండాలి. ఈ మేరకు గీజర్లు పెట్టాల్సి ఉన్నా చర్యల్లేవు. సాధారణంగా ప్రసవిస్తే మూడు రోజులు, శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు వారం పాటు ఉండాలి. అంతవరకు కొందరు చన్నీళ్లకు దూరంగా ఉండాలని వైద్యులు చెబుతున్నా.. సేవలు మాత్రం కొరవడుతున్నాయి.

బోర్డుకే పరిమితం..

పదేళ్ల కిందట కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సహకారంతో వేడి నీటి సౌకర్యానికి సోలార్ కనెక్షన్లతో కూడిన గీజర్లు ఏర్పాటు చేశారు. లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, పేవార్డులు, 4, 9 వార్డులు, జనరల్ వార్డుల్లో 9 వరకు పాయింట్లు ఇచ్చారు. నిర్వహణ లేక అవన్నీ మూలకు చేరాయి. ప్రస్తుతం వీటికి సంబంధించిన బోర్డు ఉన్నా.. సేవలు మాత్రం అందడం లేదు. ఘోషతో పాటు మహారాజా ప్రభుత్వాసుపత్రిలోనూ గీజర్లు లేవని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని సూపరింటెండెంట్ పద్మజ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

అల్పాహారం కొంటేనే నీళ్లు

ఆసుపత్రిలో లోపాలను బయట దుకాణదారులు సొమ్ము చేసుకుంటున్నారు. బకెట్ వేడి నీళ్లను రూ.30 నుంచి రూ.40 వరకు అమ్ముతున్నారు. బాటిళ్లను అయితే రూ.10 వరకు విక్రయిస్తున్నారు. కొందరు హోటళ్ల నిర్వాహకులు అల్పాహారం తమవద్ద కొంటేనే నీళ్లు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బకెట్లు, సీసాలను సైతం కొనుగోలు చేయించుకుంటున్నారు.

మత్తు జోలికెళ్లొద్దు.. చిత్తు కావద్దు

5కే వాక్‌థాన్‌లో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో కొలువుదీరాలని ఎస్పీ దామోదర్ ఆకాంక్షించారు. గంజాయి, మద్యం, ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లి, జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో విజయనగరంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం గురువారం చేపట్టిన 5కే వాక్‌థాన్‌ను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కేసుల్లో పట్టుబడితే గరిష్ఠంగా 20 ఏళ్లపాటు జైళ్లలో మగ్గాల్సి వస్తుందని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు.

119 కేంద్రాల్లో పది పరీక్షలు

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో మాణిక్యంనాయుడు

మెంటాడ, న్యూస్‌టుడే: ఈ విద్యా సంవత్సరంలో జరగబోయే పదో తరగతి పరీక్షల కోసం 119 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు అన్నారు. మండలంలోని ఆంద్ర, జి.టి. పేట, మెంటాడ జడ్పీ ఉన్నత, మోడల్ ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలన్నారు. పర్యటనలో భాగంగా మండల వనరుల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎస్‌ఎస్‌సీ పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 23,115 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎంఈవో2 శివాజీవర్మ ఉన్నారు.

మెరుగైన సేవలే లక్ష్యంగా పనిచేయండి

సంతకవిటి పీహెచ్‌సీలో సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్‌వో జీవనరాణి

రేగిడి, సంతకవిటి, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా పీహెచ్‌సీ సిబ్బంది పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి జీవనరాణి అన్నారు. రేగిడి మండలంలోని బూరాడ, రేగిడి పీహెచ్‌సీలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముఖఆధారిత హాజరుతోపాటు దస్త్రాలు పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. వ్యాధుల సర్వే వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి అసిరినాయుడు ఉన్నారు. అనంతరం ఆమె సంతకవిటి మండలంలోని సంతకవిటి, మండవకురిటి పీహెచ్‌సీలను తనిఖీ చేసి సేవలపై ఆరా తీశారు.

ఏం మారింది.. బొమ్మ తప్ప!!

పాసు పుస్తకాల్లో అచ్చుతప్పులు

రీసర్వేలో లోపాలే ప్రధాన కారణం

తనకు ఎకరాన్నర భూమి ఉంటే పాసు పుస్తకంలో ఎకరానే నమోదు చేశారని రామభద్రపురానికి చెందిన కేతిరెడ్డి రామకృష్ణ ఇలా చూపుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన కేతిరెడ్డి గోవిందుకూ ఇలాంటి పరిస్థితే. ఆయన పేరిట ఎకరాన్నర ఉండగా.. 41 సెంట్లకు మాత్రమే పాస్ పుస్తకం ఇచ్చారు.

గజపతినగరం: మండలంలోని శ్రీరంగరాజపురానికి చెందిన బెల్లాన సన్యాసమ్మకు ఎన్జీఆర్‌పురం గ్రామంలో ఉన్న భూమి వివరాలను ఒకే పుస్తకంలో ఒకే సర్వే నంబరు 36-11లో రెండుసార్లు 15 సెంట్లు, ఒకసారి 14 సెంట్లు, 29-13 సర్వే నంబరులో మూడు సార్లు 8 సెంట్లు ఉన్నట్లు నమోదుచేశారు. తన పేరున అంత భూమి లేదని ఆమె వాపోయారు.

ఈనాడు, విజయనగరం

కూటమి ప్రభుత్వం అందజేస్తున్న భూముల పాసు పుస్తకాల్లో అచ్చు తప్పులు కనిపిస్తున్నాయి. ఫొటోలతో పాటు పలు రకాల నంబర్లు కూడా మారిపోయాయి. విస్తీర్ణంలో సైతం లోపాలు కనిపిస్తున్నాయి. దీంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. రీసర్వేలో లోపాలే ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. జగన్ ఫొటో స్థానంలో రాజముద్ర మారిందే తప్పా.. తప్పులు అలానే ఉన్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందేళ్ల తర్వాత భూ వివాదాల పరిష్కారానికి రీసర్వే చేపడుతున్నామని గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాటి సీఎం జగన్ ఊదరగొట్టారు. తన బొమ్మతో ముద్రించిన పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశారు. చాలా తప్పులతో పాటు జగన్ బొమ్మపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు.

- సర్వే ముందు పాత దస్త్రాలు పరిశీలించి సమాచార విలీనం చేయాలి. ముందుగానే ఈ ప్రక్రియ జరగాలి.
- సరైన లైసెన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ లేదు. అవసరమైన సాంకేతిక పరికరాలు సరఫరా చేయలేదు.
- భూ యజమానులకు అవగాహన కల్పించలేదు. గత ప్రభుత్వ హయాంలో తప్పులు దొర్లినా సవరించలేదు.
- సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

నోటీసులు ఇవ్వకుండా..

సర్వే చేస్తామని చెప్పి.. నోటీసులు ఇవ్వకుండా, యజమానులు లేకుండా సర్వేయర్లు భూములు కొలిచారు. మమ అనిపించి కొత్త సమస్యలు సృష్టించారు. ఈ క్రమంలో మార్పులు, చేర్పులు జరిగాయి. దీంతో విస్తీర్ణంలోనూ తేడాలొచ్చాయి. మరోవైపు మ్యుటేషన్ల దరఖాస్తులను అధికారులు తిరస్కరించడంతోనూ ఇబ్బందులు ఎదురయ్యాయి.

- జిల్లాలో గ్రామాలు: 983
- రీసర్వే పూర్తి: 667
- జరగాల్సింది: 316
- సిద్ధం చేసిన పాసు పుస్తకాలు: సుమారు 2 లక్షలు
- ఈనెల 8 వరకు పంపిణీ: 1.02 లక్షలు

ఉత్తరాంధ్రపై జగన్‌కు కక్ష: ఎంపీ

విమానాశ్రయం శంకుస్థాపనకు సంబంధించిన చిత్రాలు చూపిస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. అశోక్‌బంగ్లాలో గురువారం విలేకరులతో మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయాన్ని ఆపేందుకు యత్నించి.. నేడు తామే నిర్మించామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కేసులు వేశారని, కోర్టుకెళ్లయినా ఆపుతామని నినాదాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. అబద్ధానికి ఆయనొక నిర్వచనమని పేర్కొన్నారు. ఆయన హయాంలో అభివృద్ధి చేయకపోగా.. ప్రతిపక్షంలోనూ అదేవిధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

సాంకేతికతను వినియోగించాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కేసుల దర్యాప్తు, నేరాల నియంత్రణకు సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో జరిగిన నేర సమీక్షా సమావేశంలో మాట్లాడారు. నాన్ బెయిలబుల్ వారెంట్ల జారీకి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ-సాక్ష్య యాప్, ఫొటోలు, వీడియోల సేకరణ, మహిళల భద్రత, సైబర్ నేరాలు.. తదితర అంశాలపై సూచనలు చేశారు. మైనర్ డ్రైవింగ్, శిరస్త్రాణం ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తదితర కేసులపై ఆరా తీశారు. హిస్టరీ షీట్లు, పాత నేరస్థుల కదలికలపై నిఘా పెట్టాలని, రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్ల వద్ద సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించాలన్నారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీలు ఆర్.గోవిందరావు, జి.భవ్యారెడ్డి, ఎస్.రాఘవులు, వీర్‌కుమార్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి 700 ప్రత్యేక బస్సులు

- జోన్‌కి 100 ఎలక్ట్రికల్ వాహనాలు
- ఈడీ విజయగీత

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని విజయనగరం జోన్-1 ఈడీ విజయగీత చెప్పారు. గురువారం పార్వతీపురం డిపోను పరిశీలించిన ఆమె గ్యారేజీలో లోపాలపై సిబ్బందితో సమీక్షించారు. డీపీటీవో వెంకటేశ్వరరావు, డీఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఏం మాట్లాడారంటే..

సిబ్బందికి సూచనలిస్తున్న ఈడీ విజయగీత

- సంక్రాంతి సందర్భంగా 700 ప్రత్యేక బస్సులను నడుపుతున్నాం. ఈసారి హైదరాబాద్ వరకు కాకుండా విజయవాడ వరకు మాత్రమే సర్వీసులు తిరిగేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. హైదరాబాద్ నుంచి విజయవాడ, విజయవాడ నుంచి విశాఖ, విశాఖ నుంచి తదితర డిపోలకు బస్సులు చేరేలా చేస్తాం. ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.
- 'జోన్ పరిధిలోని ఆరు జిల్లాల్లో (పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, పాడేరు) 19 డిపోల పరిధిలో గాజువాక, సింహపురి డిపోలకు 100 ఎలక్ట్రికల్ బస్సులు వస్తాయి. స్త్రీ శక్తి పథకానికి సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.
- ఆన్ కాల్ డ్రైవర్లతో సర్వీసులను పూర్తిస్థాయిలో నడిపిస్తున్నాం. ఇకపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి రాయితీలు వర్తిస్తాయో.. ఆర్టీసీ ఉద్యోగులకు కూడా అవే వర్తిస్తాయి. ఉద్యోగుల ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.
- 15 ఏళ్లు తిరిగిన కాలం చెల్లిన బస్సులను నిలిపివేస్తాం. కొత్త ఎలక్ట్రికల్ బస్సులు వచ్చిన తర్వాత అక్కడ ఉన్న పాతవాటిని వివిధ డిపోలకు పంపే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ విధంగా బస్సుల కొరత తీరుతుంది.

ఇదేం తీరు గురు!

- మద్యం మత్తులో ఒకరు.. అసభ్య ప్రవర్తనతో మరొకరు
- ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు

రాజాం, గరివిడి, న్యూస్‌టుడే: చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన కొందరు గురువులు దారి తప్పుతున్నారు. ఉన్నత భావాలు కలిగేలా బాలలను తీర్చిదిద్దాల్సిన మాస్టార్లే దిగజారి ప్రవర్తిస్తున్నారు. జిల్లాలో రెండు పాఠశాలల్లో గురువారం ఇలాంటి సంఘటనలే చోటు చేసుకున్నాయి. తమతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడంటూ ఆవేదన ఒకచోట.. మద్యం మత్తులో పాఠాలు చెప్పే మాస్టారు వద్దని మరో చోట.. ఆందోళన చేపట్టడంతో డీఈవో వీరిని సస్పెండ్ చేశారు.

శివరాం: పాఠశాల ఉపాధ్యాయుడిపై హెచ్‌ఎంకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

రాజాం పట్టణంలోని డోలపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో సైన్సు (బయాలజీ) ఉపాధ్యాయుడు డి.ఆశయ్య కొన్నిరోజులుగా తొమ్మిది, ఏడో తరగతి చదువుతున్న ముగ్గురిపై అసభ్యంగా ప్రవర్తించాడని. . తాము నిలువరిస్తే మరింత వేధింపులకు పాల్పడ్డాడని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో గురువారం పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిని నిలదీశారు. వెంటనే అతన్ని విధుల నుంచి తొలగించాలని హెచ్‌ఎం మురళీకృష్ణకు ఫిర్యాదు చేశారు. ఎంఈవోలు పి.ప్రవీణ్‌కుమార్, దుర్గారావు పాఠశాలకు వచ్చి దర్యాప్తు చేశారు. నివేదికను డీఈవో ఎం.మాణిక్యంనాయుడుకు పంపగా, ఉపాధ్యాయుడు ఆశయ్యను సస్పెండ్ చేసినట్లు హెచ్‌ఎం తెలిపారు. చదవాలని దండించినందుకే తనపై విద్యార్థినులు ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయుడు ఆశయ్య పేర్కొన్నారు.

గరివిడి మండలం శివరాం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎ.చక్రపాణి రోజూ మద్యం తాగి పాఠశాలకు వస్తున్నాడని, అతను ఉంటే మా పిల్లలను బడికి పంపించబోమని, స్కూలుకు తాళం వేస్తామని గ్రామస్థులు గురువారం హెచ్‌ఎం కరుణాకర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు ఉపాధ్యాయుడిపై గతేడాది నవంబరు 3న పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా తీరు మారలేదన్నారు. దీనిపై గురువారం హెచ్‌ఎంకు ఫిర్యాదు చేయగా ఆయన ఎంఈవో రామారావు దృష్టికి తీసుకెళ్లారు. విషయం డీఈవో మాణిక్యంనాయుడుకు తెలియజేయగా ఆయన చక్రపాణిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.



(c) eenadu

ఎన్ఆర్ఐ.. సేవకు సై

ఉమ్మడి జిల్లాలో పుట్టి.. ఉన్నత విద్యావంతులుగా విదేశాల్లో స్థిరపడ్డ పలువురు మాతృభూమి సేవలో ముందుంటున్నారు. తాము చదువుకున్న బడి.. పెరిగిన ఊరికి తమవంతు సాయం అందిస్తున్నారు. నేడు ప్రవాసాంధ్రుల దినోత్సవం సందర్భంగా పలువురి స్ఫూర్తిబాటపై 'న్యూస్‌టుడే' కథనమిది. – న్యూస్‌టుడే, పాచిపెంట, విజయనగరం పట్టణం, రామభద్రపురం, బొబ్బిలి, కొత్తవలస

సభావేదిక నిర్మాణం

పాచిపెంట మండలం పాంచాలి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సభావేదిక నిర్మాణానికి ఆర్థిక సాయం అందించారు. మోసూరు గ్రామానికి చెందిన మహిచర్ల రుద్రప్రసాద్, అతని సోదరులు ఈ విద్యాలయంలోనే చదివి ఫ్రాన్స్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. తమ తాత విశ్వనాథం జ్ఞాపకార్థం రూ.లక్ష విలువ చేసే సభా వేదిక నిర్మించినట్లు హెచ్‌ఎం ప్రభాకరరావు తెలిపారు.

భోజనం చేస్తున్న విద్యార్థులు

వంట గది ఏర్పాటు..

రామభద్రపురం మండల కేంద్రానికి చెందిన పెద్దింటి రామారావు అమెరికాలో స్థిరపడ్డారు. ఇక్కడ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆయన సుమారు రూ.4 లక్షల అంచనా వ్యయంతో వంట శాల నిర్మించారు. గతంలో చెట్ల కింద వంటలు, విద్యార్థుల భోజనాలు సాగేవి. ఇప్పుడు విశాలమైన గదిలో తింటున్నారు.

రూ.1.10 కోట్లతో ధ్యాన మందిరం

బూసాయివలసకు చెందిన ఎన్ఆర్ఐ రవిశంకర్, ఆయన సోదరుడు గంటా సత్యనారాయణ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. గ్రామంలో రూ.1.10 కోట్లతో షిర్డీసాయి జ్ఞాన మందిరాన్ని నిర్మించారు.

విదేశాల్లో ఉంటూనే..

* జర్మనీలో స్థిరపడిన విజయనగరానికి చెందిన శాస్త్రవేత్త వేపా నారాయణమూర్తి కస్పా పాఠశాలలో రూ.12 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. * అమెరికాలో ఉంటున్న కంచర్ల కృష్ణకుమార్ ప్రధాన గేటు, నీళ్ల ట్యాంకు, ఉద్యానం అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. * కొణిసివీధిలోని కంచర్లవారి పాఠశాలలో చదువుకున్న కంచర్ల, కరిమేటి, కనుమూరి కుటుంబాల వారు ఏటా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు, సైకిళ్లు ఇస్తున్నారు.

కంచర్లవారి పాఠశాలలో విద్యార్థికి సైకిల్ అందజేస్తున్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆసుపత్రికి రూ.కోట్ల సాయం

క్యాన్సర్ ఆసుపత్రిలో మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యేలతో వెంకటపతిరాజు

జామి మండలం అలమండ గ్రామానికి చెందిన ఉప్పలపాటి వెంకటపతి రాజు 1990లో అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. ఇంటిపేరుతో ఫౌండేషన్‌ను స్థాపించి విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లోని పలు పాఠశాలల విద్యార్థులకు 20 ఏళ్లుగా ఉపకార వేతనాలు అందిస్తున్నారు. ఈయన భార్య విజయశ్రీ గైనకాలజిస్ట్. క్యాన్సర్ వ్యాధితో 2023లో మృతిచెందారు. ఈ ఘటనతో తీవ్రంగా కలత చెందిన ఆయన ఆ వ్యాధితో ఎవరూ మరణించకూడదని భావించారు. ఇందులో భాగంగా కొత్తవలస మండలం మంగళపాలెంలో శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు జగదీష్ కుమార్ క్యాన్సర్ ఆసుపత్రి నెలకొల్పుతున్నట్లు తెలుసుకున్నారు. 2024లో మార్చిలో రూ.2.50 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలా ట్రస్ట్‌తో కలిసి డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రి రూపుదిద్దుకొంది. రెండో విడతగా మరో రూ.2 కోట్లు ఇచ్చారు.

సీఎంఏ ఫలితాల్లో ప్రతిభ

మనోహర్ కీర్తి ప్రీతమ్ కె.సౌమ్య

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీఎంఏ(కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంట్స్) ఫౌండేషన్ పరీక్షలో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చూపారు. పూర్వ ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి విశాఖ కేంద్రంగా డిసెంబరులో జరిగిన పరీక్షకు సుమారు 600 మంది హాజరయ్యారు. విజయనగరానికి చెందిన కె.మణిదీప్ మనోహర్- 296, ఎన్.కీర్తి- 266, ఆర్.వి.ప్రీతమ్- 248, కె.సౌమ్య- 240 మార్కులు సాధించారు. వీరంతా సీఎంఏ ఇంటర్, ఫైనల్ పరీక్షలు రాయనున్నారు. కొందరు సీఎంఏ ఇంటర్‌తో సీఏ ఫౌండేషన్‌కు కూడా సిద్ధమవుతున్నారు. కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్లు పెట్టుబడి, ప్రణాళిక, లాభాలు, ప్రాజెక్టుల నిర్వహణ.. తదితర అంశాల్లో సేవలందిస్తారు.

మొన్న అన్న.. నిన్న తమ్ముడు

రాజాంలో సోదరుల మృతితో తీవ్ర విషాదం

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార కుటుంబాల్లో ఒకటైన కొత్తా వారి సొంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వ్యాపారవేత్త కొత్తా అనంతరావు(84) వయోభారం సమస్యలతో బుధవారం శ్రీకాకుళంలోని ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి గురువారం అంత్యక్రియలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఎక్కడెక్కడో ఉన్న బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు వచ్చారు. ఇంతలోనే ఆయన సోదరుడు, వ్యాపారవేత్త కొత్తా మోహనరావు(77) సైతం తుదిశ్వాస విడిచారు. కొన్నాళ్లుగా ఈయనకు అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వీరి మరో సోదరుడు సీతారామమూర్తి కుమారుడు సూర్యప్రకాశ్ డిసెంబరు 24న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. 16 రోజుల్లో ముగ్గురు మృత్యువాత పడడంతో కన్నీరుమున్నీరవుతున్నారు.

అనంతరావు, మోహనరావు (పాతచిత్రాలు)

విద్యుదాఘాతంతో కల్లుగీత కార్మికుడి దుర్మరణం

ఆర్.రాము (పాతచిత్రం)

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: కొబ్బరికాయలు తీసేందుకు చెట్టెక్కిన గీత కార్మికుడు విద్యుదాఘాతానికి గురై దుర్మరణం చెందిన ఘటన శృంగవరపుకోట మండలంలో చోటుచేసుకుంది. సీఐ నారాయణమూర్తి వివరాల ప్రకారం.. రాజీపేట గ్రామానికి చెందిన ఆర్.రాము(59) గురువారం పెదఖండేపల్లిలో కొబ్బరికాయలు తీసేందుకు మోకు కట్టుకొని చెట్టు ఎక్కుతుండగా పక్కనున్న విద్యుత్తు తీగ తగిలి షాక్‌కు గురయ్యాడు. మంటలు చెలరేగి మోకుకు అంటుకోవడంతో కాలిపోయి కన్నుమూశారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ప్రాంతీయాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై గోవిందరావు చెప్పారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఈపీడీసీఎల్ ఏడీ వెంకటరావు బీమా కోసం ప్రతిపాదనలు పంపుతామన్నారు.

గోనె సంచుల్లో గంజాయి

బొడ్డవలస కూడలిలో 76 కిలోలు స్వాధీనం

పట్టుబడిన నిందితులు, సరకుతో ఎస్పీ దామోదర్ తదితరులు

విజయనగరం అయ్యన్నపేట, భోగాపురం(డెంకాడ), న్యూస్‌టుడే: ఒడిశా నుంచి అక్రమంగా కేరళకు తరలిస్తున్న గంజాయిని డెంకాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను గురువారం విజయనగరంలో ఎస్పీ దామోదర్ వెల్లడించారు. కేరళకు చెందిన మొయిద్దీన్ నవాజ్(39), సయ్యద్ జంషీద్(30) ఒడిశా రాష్ట్రం సిమిలిగుడలో సరకు కొన్నారు. అయిదు గోనె సంచుల్లో నింపి.. కారులో తరలిస్తున్నారు. ముందుగానే అందిన సమాచారం మేరకు పోలీసులు డెంకాడ మండలం బొడ్డవలస కూడలిలో తనిఖీలు చేశారు. గంజాయి కనిపించడంతో స్వాధీనం చేసుకున్నారు. కారు, రెండు చరవాణులను సీజ్ చేశారు. సీఐ జి.రామకృష్ణ, ఎస్సై ఎ.సన్యాసినాయుడు, ఈగల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్బీ సీఐ ఏవీ.లీలారావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగుపడితేనే విజ్ఞానం అందేది

– న్యూస్‌టుడే, మయూరికూడలి

ఉమ్మడి జిల్లాలోని పలు గ్రంథాలయాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. కనీస నిధులు లేకపోవడంతో సౌకర్యాలు కూడా కానరావడం లేదు. దీంతో పాఠకులు ఇబ్బంది పడుతున్నారు. సెస్ బకాయిలు పేరుకుపోవడం, ప్రభుత్వం నుంచి సొమ్ము రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాదాపు 18 నెలల తరువాత గ్రంథాలయ సమితికి ఛైర్మన్ రావడంతో.. సమస్యలపై దృష్టిసారించాలని అంతా కోరుతున్నారు.

గ్రంథాలయాల్లో కానరాని సౌకర్యాలు

పేరుకుపోతున్న సెస్ బకాయిలు

కేంద్ర గ్రంథాలయంలో దెబ్బతిన్న సీలింగ్

స్థలాలు కేటాయిస్తే..

రెండు జిల్లాల్లో 41 కేంద్రాలున్నాయి. 25 చోట్ల సొంత భవనాలున్నాయి. అద్దె గదుల్లో ఎనిమిది, దాతల సాయంతో మరో ఎనిమిది నడుస్తున్నాయి. ఎస్.కోట, దేవుపల్లి, కమిలి, సీతానగరం, గంట్యాడలో కొత్త కార్యాలయాల ఏర్పాటుకు రూ.కోటితో ప్రతిపాదనలు చేశారు. త్వరలో పనులు జరిగే అవకాశం ఉంది. సాలూరు, పార్వతీపురం, బలిజిపేట, గరివిడి, గరుగుబిల్లి, చీపురుపల్లి, కొత్తవలస, జరజాపుపేట, కెల్ల, రెల్లివలస, బొబ్బిలి తదితర ప్రాంతాల్లో స్థలాల్లేక పాత భవనాల్లోనే సాగుతున్నాయి.

ప్రతిపాదనలు చేసినా..

మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలంలో నేటికీ పక్కా భవనం లేదు. కొత్త కార్యాలయ నిర్మాణానికి ఇప్పటికే రూ.22 లక్షలతో ప్రతిపాదనలు చేసినా పనులు ప్రారంభం కాలేదు. మరోవైపు ఇతర శాఖల్లో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఫర్నిచర్, మరుగుదొడ్లు, తాగునీటి సేవలు కానరావడం లేదు.

రూ.2.25 కోట్లు రావాలి..

2016- 17 ఆర్థిక ఏడాది నుంచి ఇప్పటివరకు రూ.4.55 కోట్ల సెస్ బకాయిలు పేరుకుపోయాయి. కూటమి రాకతో రూ.2.30 కోట్ల మేర వసూలు చేశారు. విజయనగరం నగరపాలిక, బొబ్బిలి పురపాలిక, నెల్లిమర్ల నగర పంచాయతీతో పాటు పలు గ్రామాల నుంచి నగదు అందింది. పార్వతీపురం, సాలూరు పురపాలికలు, ఉమ్మడి జిల్లాలోని పలు పంచాయతీల నుంచి మరో రూ.2.25 కోట్లు రావాలి.

ఆ సేవలేవీ..

విజయనగరంలోని కేంద్ర గ్రంథాలయానికి రోజుకు 800 మంది వరకు పాఠకులు వస్తారు. వీరికి కేవలం ఆరు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. దీంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. గదుల్లో ఏళ్ల నాటి సీలింగ్ దెబ్బతింది. 8 కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీ పెట్టినా.. సేవలు అంతంతే. ఇటీవల కొత్త పుస్తకాల కొనుగోలుకు రూ.3 లక్షలతో ప్రతిపాదనలు చేశారు. నిధుల్లేక ఇంతవరకు సమకూర్చలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రంథాలయ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సమితి ఛైర్మన్ రామకృష్ణ చెప్పారు.

మన్యం కళావేదిక లోగో ఆవిష్కరణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో సాంస్కృతిక, సాహిత్య వికాసానికి దోహదపడేలా 'మన్యం కళావేదిక'ను ఏర్పాటు చేసినట్లు కలెక్టరు ప్రభాకరరెడ్డి వెల్లడించారు. గురువారం పార్వతీపురంలోని కలెక్టరేట్‌లో 'మన్యం కళావేదిక' లోగోను ఆవిష్కరించారు. కళాకారులను గుర్తించి వారు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేలా ఇది దోహదం చేస్తుందని చెప్పారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో హేమలత, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, రచయితలు గంటేడ గౌరునాయుడు, బెలగాం భీమేశ్వరరావు, డీఈవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖాలు వెనక్కి తీసుకోండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పీఈటీలు, పీడీలకు ఆ శాఖ అధికారులు జారీ చేసిన శ్రీముఖాలను వెంటనే ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు డిమాండు చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించే ప్రణాళిక రూపకల్పన కింద కలెక్టరు పాలకొండలో ఉదయం 10 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసమావేశానికి వెళ్లిన పీడీలు, పీఈటీలకు గిరిజనసంక్షేమ అధికారులు నోటీసులు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

పవనన్నా.. మీరే మమ్మల్ని కాపాడాలన్నా

ఉరితాళ్లతో గిరిజనుల నిరసన

తాళ్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న గిరిజనులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: 'పవనన్నా.. ఆదివాసీ, గిరిజనులకు అండగా ఉంటానన్నారు.. విద్యుత్తు, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు.. మా గ్రామాలు ఏళ్లుగా కనీస సౌకర్యాలకు నోచుకోలేదు.. వెంటనే ఆదుకోండి.. మాకు మీరే దిక్కు.. లేకుంటే మరణమే శరణ్యం' అంటూ బొబ్బిలి మండలంలోని అయిదు గిరిజన గ్రామాల ప్రజలు ఉరితాళ్లు కట్టుకుని గురువారం వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇరవై ఏళ్ల కిందట సాలూరు(ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా) నుంచి గోపాలరాయుడుపేట పంచాయతీలోని కృపావలస, రమణవలస, దీవెనవలస, సీయోనువలస, చిన్నాకినవలస గ్రామాలకు 100 కుటుంబాలు వచ్చాయన్నారు. అప్పటి నుంచి ఇక్కడి పోడు భూములు సాగుచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. తమకు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు గోపాలరాయుడుపేట పంచాయతీ పరిధిలో ఉన్నాయన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఓటరు జాబితాలో కార్డులు లేవంటూ పంచాయతీ అధికారులు తిరిగిచ్చేశారన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని పలుమార్లు వేడుకున్నా స్పందన లేదని వాపోయారు. ఈ నెల 5న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినా, మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు.

పాఠశాలల్లో మెనూ అమలు తప్పనిసరి

జీసీసీ డిపోలో దస్త్రాలు పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

సీతంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల్లో నాణ్యత తప్పనిసరి అని, మెనూ అమల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు అన్నారు. సీతంపేట మండలంలో పలుచోట్ల ఆయన గురువారం తనిఖీలు నిర్వహించారు. బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన పదార్థాలను పరిశీలించారు. అన్నం ఉడక లేదని సరిగ్గా వండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే కోడిగుడ్ల బరువు విషయంలో హెచ్చుతగ్గులు ఉన్న కారణంగా గుత్తేదారుతో మాట్లాడి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. దస్త్రాల్లో తప్పులు ఉన్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హడ్డుబంగి డిపోలో సరైన దస్త్రాలు లేకపోవడంపై అసంతృప్తి చెందారు. పౌరసరఫరాల సంస్థ అసిస్టెంట్ మేనేజర్ చిన్నికృష్ణ, సీఎస్ డీటీలు రమేష్, సన్యాసిరావు, స్వర్ణలత, అసిస్టెంట్ డైరెక్టర్ రామజ్యోతి, జీసీడీవో భారతి, ఎంఈవోలు ఎం.ఆనందరావు, సూర్యచంద్రరావు, ఫుడ్ సేఫ్టీ అధికారి వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్(లైవ్)	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	300	310

EENADU eClassifieds

EDUCATION

SPOKEN ENGLISH

Grammar +Spoken English training project at Schools, Colleges, Hotels & Corporate Offices Convo English Institute, VZM C:7286066661.

REAL ESTATE

FLAT FOR SALE

2&3 BHK Flats PVP కొత్తవలస, నాయుడు వీధిలో కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, SFT@ ₹2490/- మాత్రమే. సెల్: 9490945839, 8985388669

PLOT FOR SALE

1000S/ds Farm Land Plot Subhadrapuram ½km from Ranasthalam H/Way. Tall Teakwood Trees @₹3000/- Sltly Negiotable 8121732419

చ॥గ॥ 2700/- మాత్రమే భోగాపురంకి 30 నిమిషాలు, రణస్థలం హైవేకి 8కి॥మీ॥ & 100 చ॥గ॥ 2లక్షల 69 వేలు మాత్రమే సంప్ర॥ 9100926640.

SECOND SALE

డి.సి.యం.యస్ లి॥ విజయనగరం నందు 1000లీటర్ల LPH సామర్థ్యము గల RO వాటర్‌ప్లాంట్ అమ్మకమునకు కలదు. వివరములకు ✆+91 9440891007.

JOBS

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE

WALK-IN INTERVIEW

SALES OFFICER
Experience: 0-3 Years
Qualification:
12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive:
Best in the Industry

Location: Vizag

48-6-14/1, 1st Floor, Sitarama Enclave, Srinagar, Rama Talkies Road, Visakhaptanam, AP- 530016

Poosarla Arun Kumar 9666552227

Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

మతసామరస్యానికి ప్రతీక విజయనగరం

సుగంధ మహోత్సవాల్లో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కర్రోతు తదితరులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: మతసామరస్యానికి విజయనగరం ప్రతీకగా నిలుస్తుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. నగరపాలిక పరిధిలోని కోట వద్ద ఉన్న హజరత్ సయ్యద్ డంఖేషావలి బాబా దర్గాలో గురువారం జరిగిన సూఫీ సుగంధ మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 309 సంవత్సరాల నుంచి నగరంలో ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. దీంతో స్థానిక ప్రజలు ఆయురారోగ్యాలతో ఉన్నారన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్రోతు నరసింగరావు, నాయకులు అనురాధా బేగం, బొద్దుల నరసింగరావు, మతపెద్దలు చోటూ, ఎస్‌కే ఎం.భాషా, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

12న జేఎన్‌టీయూలో 'మీట్ అండ్ గ్రీట్'

విద్యావిభాగం: విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో ఈ నెల 12న మీట్ అండ్ గ్రీట్(పూర్వవిద్యార్థుల సమావేశం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య వి.వి.సుబ్బారావు తెలిపారు. గురువారం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ జి.జయసుమ, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఉప కులపతి తదితరులు

రెండు నెలలవుతున్నా ఇంకా రాలే!

డెఫ్ పథకంలో ముందుకొచ్చింది 562 మందే

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు(పాతచిత్రం)

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్, రాజాం

బ్యాంకుల్లో ఉండిపోయిన తమ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు ఖాతాదారులు ముందుకురాని పరిస్థితి నెలకొంది. విజయనగరం జిల్లాలో వేల ఖాతాల్లో రూ.కోట్లలో నగదు ఉన్నా స్పందన లేదు. బ్యాంకుల ప్రచారంతో ఇప్పటివరకు 562 మందే ముందుకొచ్చారు.

డెఫ్(డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ఫండ్) పథకంలో గడిచిన నవంబరులో వీటిని క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పిస్తూ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ 'మీ డబ్బు.. మీహక్కు' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించడంతో జిల్లాలోనూ అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లారు. రెండు నెలలవుతున్నా ఇప్పటివరకు క్లెయిమ్ చేసింది రూ.6.52 కోట్లు మాత్రమే. ఇందులో లక్షలోపు మొత్తాలు గల 507 మంది రూ.82.31 లక్షలను, లక్షపైబడి ఉన్నవారు 55 మంది రూ.5.70 కోట్ల మొత్తాన్ని క్లెయిమ్ చేశారు. దీంతో క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున ప్రచారానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు ఇలా..

క్లెయిమ్ చేసిన ఖాతాలు(రూ.లలో)

బ్యాంకు	లక్షలోపు	చెల్లించినది	లక్షపైబడి	చెల్లించినది
ఎస్‌బీఐ	494	78,75,691	53	1,51,84,969
బీవోబీ	01	141	02	4,18,62,978
పీఎన్‌బీ	05	58,250	-	-
ఏపీజీబీ	07	2,97,000	-	-

22 బ్యాంకు శాఖల్లో..

జిల్లాలో 25 గుర్తింపు పొందిన బ్యాంకులు, 302 శాఖలు ఉన్నాయి. ఇందులో 22 బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తాలున్నట్లు అధికారులు తెలిపారు. 3,35,081 రిటైల్ ఖాతాల్లో రూ.52.34 కోట్లు, 8,411 ఇన్‌స్టిట్యూషనల్ ఖాతాల్లో రూ.7.19 కోట్లు, 4,340 ప్రభుత్వశాఖల ఖాతాల్లో రూ.9.98 కోట్లు డిపాజిట్లు ఉన్నాయి.

సింహభాగం పొదుపు ఖాతాల్లోనే ఉంది. ఆధార్, పాన్ అందజేసి, బ్యాంకుకు దరఖాస్తు పెట్టుకోవాలని లీడ్ బ్యాంకు ప్రబంధకుడు రమణమూర్తి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ప్రస్తుతం నాలుగు శాఖల్లోనే కొంతవరకు క్లెయిమ్ జరిగిందని తెలిపారు. త్వరితగతిన బ్యాంకులకు వెళ్లాలన్నారు.

ఎరువు దరువు!

అమాంతం పెరిగిన ధరలు

అన్నదాతలపై ఆర్థిక భారం

బొబ్బిలిలోని ఓ దుకాణంలో ఎరువు బస్తాలు

– న్యూస్‌టుడే, బొబ్బిలి

ఓ వైపు సాగు ఖర్చులు పెరిగి.. ఆశించిన దిగుబడుల్లేక.. గిట్టుబాటు ధరరాక విలవిల్లాడుతున్న అన్నదాతలపై ఎరువుల ధరలు మరింత కుంగదీస్తున్నాయి. గడిచిన ఖరీఫ్‌తో పోల్చితే ఒక్కసారిగా పెరిగిపోయాయి. అనుకున్న మేరకు యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతుంటే మరో వైపు కాంప్లెక్సు రకాల ధరలను వ్యాపారులు అమాంతంగా పెంచేశారని ఆందోళన చెందుతున్నారు.

భారీగా వినియోగం..

జిల్లాలో ప్రస్తుత రబీలో 57 వేల హెక్టార్లలో వివిధ రకాల పంటల సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత వరకు 20 వేల హెక్టార్లలో పంటలు వేశారు. ఆ మేరకు 26 వేల మెట్రిక్ టన్నుల ఎరువు అవసరం కాగా, ఇంత వరకు 16 వేల టన్నులే గోదాంలకు చేరింది. గడిచిన ఖరీఫ్‌లో 1.15 లక్షల హెక్టార్లలో సాగుకు గానూ.. 1.25 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. 57 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 40 శాతం వరకు కాంప్లెక్సు రకాలనే వినియోగించారు. రబీలో ఎక్కువగా వరి, అపరాలు, మొక్కజొన్న, కూరగాయలు, మామిడితోటలు, పామాయిల్ వేశారు. వీటికి ఎక్కువగా కాంప్లెక్సు ఎరువులే వినియోగిస్తున్నారు. ఎకరాకు వరికి 7, మొక్కజొన్నకు 6, అపరాలకు 2, శనగకు 2, మామిడికి 4, పామాయిల్‌కు 3 బస్తాలు అవసరం. ఆ మేరకు మూడు ఎకరాల వద్ద రైతుపై రూ.1000 నుంచి రూ.1500 వరకు అదనపు భారం పడుతోంది.

ఇవీ తేడాలు

(బస్తా ధర.. రూ.లలో)

రకం	ఖరీఫ్	రబీ
14.35.14	1800	1950
2020.0.13	1400	1450
28.28.0	1800	1900
పొటాష్	1700	1800
16.16.16	1450	1600
10.26.26	1720	1950

వ్యాపారుల దోపిడీ..

ఎరువుల కంపెనీలు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచేస్తున్నాయి. దీంతో తక్కువ ధర పలికే యూరియాను వినియోగిద్దామంటే అదీ దొరకని పరిస్థితి. ఒక వేళ దొరికినా వ్యాపారులు యూరియాతో కాంప్లెక్సు ఎరువులకు లింకు పెట్టి విక్రయిస్తున్నారు. పొటాష్ మొదలు ఎక్కువగా వినియోగించే 28.28.0, 16.16.16 తదితరాలను అందకుండా చేస్తున్నారు. గత ఖరీఫ్‌తో చూస్తే రబీలో బస్తాపై రూ.100 నుంచి రూ.150 వరకు పెరిగింది. 10.26.26 రకం ధర గరిష్ఠంగా రూ.230 వరకు చేరింది.

రబీలో కొరత లేకుండా చర్యలు.. పెరిగిన కాంప్లెక్సు ఎరువుల ధరల సమాచారం మాకు రావాల్సి ఉంది. వాటి పెరుగుల మా చేతుల్లో ఉండదు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందుబాటులో ఉంచాం. రబీలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం.
– వీటీ రామారావు, విజయనగరం జిల్లా వ్యవసాయాధికారి

(c) eenadu

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

పీఎం సూర్యఘర్‌పై ప్రజల్లో అవగాహన

గ్రామస్థులతో మాట్లాడుతున్న విద్యుత్తు శాఖ అధికారులు

తెర్లాం, న్యూస్‌టుడే: ఇళ్లపై సౌర ఫలకలు అమర్చుకొని గృహ అవసరాలకు తక్కువ ఖర్చుతో విద్యుత్తును వినియోగించుకోవచ్చని విద్యుత్తు శాఖ ఏడీ ఉదయభాను నాయుడు అన్నారు. పీఎం సూర్యఘర్ పథకం, పీఎంఈబీఎస్ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం మండలంలోని జగన్నాథవలసలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన విద్యుత్తు సరఫరాకు కృషి చేస్తున్నామన్నారు. ఏఈ శ్రీనివాసరావు, లైన్‌ఇన్‌స్పెక్టర్ టి.సూరి, సర్పంచి ప్రతినిధి వెంకటరావు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో గురువారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో).. ✦ టమాటా: 50.00 ✦ వంకాయలు: 30.00 ✦ దొండ: 40.00 ✦ బీర: 70.00 ✦ బెండ: 55.00 ✦ కాకర: 50.00 ✦ చిక్కుడు: 30.00 ✦ ఆనపకాయ (ఒకటి): 25.00 ✦ అరటి (జత): 20.00 ✦ మునగ: 80.00 ✦ ఉల్లి: 35.00 ✦ బంగాళదుంపలు: 26.00 ✦ అల్లం: 80.00 ✦ వెల్లుల్లి: 120.00 ✦ పచ్చిమిర్చి: 60.00 ✦ క్యాబేజీ: 30.00 ✦ క్యారెట్: 40.00 –న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

● లక్ష్మి థియేటర్: రాజాసాబ్ ● వాసవి: రాజాసాబ్ ● టీబీఆర్ స్క్రీన్-1: అఖండ-2 ● టీబీఆర్ స్క్రీన్-2: వినరా ఓ వేమ. – న్యూస్‌టుడే, బొబ్బిలి

రాజాంలో.. ఎస్‌వీసీ సీతారామా: రాజాసాబ్ ● ఎస్‌వీసీ సీతారామా మినీ -, ఎస్‌వీసీ అప్సర: రాజాసాబ్

– న్యూస్‌టుడే, రాజాం

బాట్ ఇన్ ల్యాండ్‌పై పలువురు నేతల కన్ను

పరిశీలిస్తున్న అధికారులు

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని లోతుగెడ్డ రెవెన్యూ పరిధిలోని కొండ ఇప్పలవలస సమీపంలోని బాట్ ఇన్ ల్యాండ్ (భూ యజమాని బకాయిలు చెల్లించక పోవడం వల్ల ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తన పేరున నమోదు చేసిన భూమి)పై మండలంలోని పలువురి నేతల కన్ను పడింది. ఆ స్థలం కోసం గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. లోతుగెడ్డ రెవెన్యూలో సర్వే నంబరు 7, 10లో సుమారు 34 ఎకరాల బాట్‌ఇన్ ల్యాండ్ ఉంది. ఆ స్థలంలో మొక్కలు నాటామని, చెట్లు కొట్టుకునేందుకు అనుమతులు, ఆ భూమిపై డీపట్టాలు ఇప్పించాలని కొండ ఇప్పలవలసకు చెందిన కొంతమంది గిరిజనులు కలెక్టర్‌కు పీజీఆర్‌ఎస్‌లో వినతిపత్రం ఇచ్చారు. దీంతో స్థానిక తహసీల్దారు అరుణకుమారి, మండల సర్వేయర్ జ్యోతి, వీఆర్వో పరిశీలించారు. దీనిపై తహసీల్దారు వివరణ కోరగా ఆ భూమిపై పట్టాలు ఇచ్చే అధికారం తమకులేదన్నారు.

కేంద్రాలను సమర్థంగా నిర్వహించండి

కొత్తకుమ్మరి కాలనీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ విమలారాణి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని ఐసీడీఎస్ పీడీ విమలారాణి సూచించారు. చీపురుపల్లిలో విజయనగరం, కొత్తకుమ్మరి కాలనీ, మెట్టపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె గురువారం తనిఖీ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయాన్ని సందర్శించి ప్రాజెక్టు పరిధిలో కేంద్రాల పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీడీపీవో, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న పుర అధ్యక్షుడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు పలు అభివృద్ధి పనులకు గురువారం భూమిపూజ చేశారు. 12వ వార్డు ఎగువ బూరాకుల వీధిలో రూ.4 లక్షలతో సీసీ రహదారి, 12వ వార్డు మహారాణిపేటలో రూ.4 లక్షలతో సీసీ కల్వర్టు, 20వ వార్డులో రూ.2.50 లక్షలతో పైపులైను పనులు, ఇదే వార్డులో సీసీ రహదారికి రూ.4 లక్షలు, 23వ వార్డులో సీసీ కల్వర్టుకు రూ.5 లక్షలు, ఇదే వార్డులో సీసీ రహదారికి రూ.4.34 లక్షలతో భూమి పూజ చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీర్లకు ఆదేశించారు. డీఈ కిరణ్‌కుమార్‌తోపాటు ఆయా వార్డు కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

తప్పులు.. కుప్పల తెప్పలు

పట్టాదారు పాసుపుస్తకాల్లో లోపాలు

న్యూస్‌టుడే, బొబ్బిలి, గరివిడి, రాజాం: గత వైకాపా ప్రభుత్వ హయాంలో భూముల రీసర్వే పేరిట జరిగిన తప్పులతో జిల్లాలోని రైతుల తిప్పలు అన్నీఇన్నీ కావు. సంయుక్త ఖాతాలు, కొలతల్లో తేడాలు, ఫొటోల మార్పు, భూ విస్తీర్ణంలో తేడాలు.. ఇలా కుప్పలుగా దొర్లిన తప్పులతో రైతులు ఇబ్బందులు చవిచూశారు. వాటిని సవరించి పుస్తకాలను అందిస్తామని కూటమి ప్రభుత్వం చెప్పింది.. కానీ మళ్లీ అవే తప్పులు షరా మామూలు కావడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. పలు గ్రామాల్లో పాసు పుస్తకాల పంపిణీని పరిశీలించగా అనేక తప్పులు వెలుగుచూశాయి.

రామభద్రపురం: రైతుల వద్ద నుంచి ఈకేవైసీ తీసుకుంటున్న రెవెన్యూ అధికారులు

● పుస్తకంపై ఫొటో ఏదీ: బొబ్బిలి: ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు సడిపిడకల పార్వతి. బొబ్బిలి మండలంలోని అప్పలంపేట గ్రామం. అధికారులు ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకంలో వివరాలు సరిగా ఉన్నా, ఈమె ఫొటో మాత్రం లేదు. విషయాన్ని ఆమె వీఆర్వో దృష్టికి తీసుకువెళ్లారు. బ్యాంకులో పంట రుణం ఎలా పొందాలని ఆమె వాపోతున్నారు.

తప్పులున్న పాసుపుస్తకాన్ని చూపిస్తున్న సంతకవిటి మండలం చింతలపేటకు చెందిన రైతు కృష్ణారావు

లెక్కకు మించి..: సంతకవిటి, రేగిడి: రేగిడి మండలం కందిశలో ఖాతా నంబరు 170 ఎల్‌పీ నంబరు 82లో 2.75 ఎకరాల ప్రభుత్వ భూమిని రైతు కెల్ల శ్రీనివాసరావు పేరున నమోదు చేశారు. ఈ భూమి తనది కాదని అధికారులకు ఆయన ఫిర్యాదు చేశారు. ● సంతకవిటి మండలం చింతలపేటలో 90 మంది రైతులు ఉండగా, సగంపైగా పట్టాదారు పుస్తకాల్లో తప్పులున్నాయి. విస్తీర్ణం హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గ్రామానికి చెందిన ఏవీ కృష్ణారావుకు సర్వే నెంబరు 6-56లో 0.80 సెంట్లు విస్తీర్ణం ఉండగా, 18 సెంట్లు మాత్రమే నమోదు చేశారు. దీనిపై రైతు అధికారులకు ఫిర్యాదు చేయడంతో సరిచేస్తామన్నారు.

విస్తీర్ణంలో తేడాలు..: వంగర: మండలం మద్దివలసకు చెందిన ఉత్తరావిల్లి బంగారునాయుడుకు సంబంధించి నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రీసర్వే జరగ్గా పట్టాదారు పాసుపుస్తకంలో 28 సెంట్లు మాత్రమే నమోదైంది. మిగతా భూమి ఏమైందని రైతు ఆందోళన చెందుతున్నాడు.

ఉన్నది తక్కువ.. ఇచ్చింది ఎక్కువ



రామభద్రపురం: మండలం గొల్లలపేటకు చెందిన గొండ్ల సింహాచలానికి మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇటీవల ఇచ్చిన పాసుపుస్తకంలో 13.90 ఎకరాలు ఉన్నట్లు నమోదైంది. సర్వే చేసిన సమయంలో 13 మంది రైతులకు ఒకే ఎల్‌పీ నంబరు ఇవ్వడంతో ఈ సమస్య వచ్చింది. అధికారులను అడిగితే సమాధానం ఇవ్వడం లేదని రైతు వాపోగా, ఇవన్నీ సరిచేస్తామని వీఆర్‌వో ఆనందరావు చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

? గుర్లలో ఐసీడీఎస్ కార్యాలయానికి పక్కా భవనం లేదు. మంజూరు చేయండి. - స్థానికులు ★ జిల్లా అధికారులకు నివేదిస్తాం. - ఆరుద్ర సీడీపీవో. –న్యూస్‌టుడే, గుర్ల

? పెదమజ్జిపాలెం సచివాలయం పరిధిలో తాగునీటి కుళాయి మరమ్మతులకు గురైయింది. -స్థానికులు ★ తక్షణమే బాగుచేయిస్తాం. -విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో. –న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? రామభద్రపురం మండలంలోని గొల్లపేటలో కాలువలు బాగుచేయాలి. -స్థానికులు ★ ఉన్నతాధికారులకు ప్రతిపాదిస్తాం. - రమేష్, ఏఈ –న్యూస్‌టుడే, రామభద్రపురం

వ్యర్థాలను తొలగించారు

స్పందనకు వందనం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చినమధుపాడ, కొండతామరాపల్లి, బోనంగి గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలపై ఈనాడు పలుమార్లు వార్తలు ప్రచురించడంతో అధికారులు స్పందించి చెత్త తొలగింపు చర్యలు చేపట్టారు.

ఆయిల్ నిక్షేపాల కోసం దాడి చేయడం తగదు

బొబ్బిలి, న్యూస్‌టుడే: వెనిజులాలో ఉన్న ఆయిల్ నిక్షేపాలు, ఖనిజ సంపద కోసం ఆ దేశంపై అమెరికా దాడి చేయడం అన్యాయమని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నేతలు నిరసన తెలిపారు. గురువారం స్థానిక గాంధీ బొమ్మవద్ద ఆందోళన వ్యక్తం చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు కె.విజయగౌరి, సిటు జిల్లా ఉపాధ్యక్షుడు శంకరరావు, రై.సం. జిల్లా అధ్యక్షుడు గోపాలం తదితరులు పాల్గొన్నారు.

బీఎల్వోలను నియమించాలి

గజపతినగరం, న్యూస్‌టుడే: పోలింగు కేంద్రాల వారీగా ఓటర్ల జాబితాల నవీకరణకు సంబంధించి రాజకీయ పార్టీలు బీఎల్వోలను నియమించుకోవాలని నియోజకవర్గ ఈఆర్‌వో ప్రమీలాగాంధీ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వివిధ పార్టీల నేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో 58 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. కార్యక్రమంలో దత్తిరాజేరు తహసీల్దారు హరికిరణ్, ఎన్నికల ఉప తహసీల్దారు వెంకటలక్ష్మి తదితరులున్నారు.

పార్టీల నేతలతో మాట్లాడుతున్న ఈఆర్‌వో ప్రమీలాగాంధీ

పథకాలు సద్వినియోగం: వంగర: తపాలాశాఖ అందిస్తున్న బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని బొబ్బిలి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మరువాడలో ఆర్థిక అక్షరాస్యతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

రక్షణ కంచె నిర్మించండి

దత్తిరాజేరు మండలంలోని ఎం.లింగాలవలస గ్రామంలోని పాఠశాల సమీపంలో, రహదారి పక్కన ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక ఉంది. రక్షణ కంచె లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పాఠశాల సిబ్బంది, ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విషయం ఏఈ ఆదిత్య వద్ద ప్రస్తావించగా తక్షణమే రక్షణ కంచె వేయిస్తానన్నారు.

–దత్తిరాజేరు, న్యూస్‌టుడే

ఉన్నా.. నిరుపయోగమే!

గంట్యాడ మండలంలోని పెదమజ్జిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం వంటషెడ్డు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. సొంత భవనం లేకపోవడంతో పాఠశాల ఆవరణలో ఓ శిథిల భవనంలో అంగన్‌వాడీ నిర్వహిస్తున్నారు. వంటలు చేసేందుకు స్థలం లేక సిబ్బంది అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా వంటషెడ్ ప్రారంభించాలని కోరుతున్నారు. విషయం ఐసీడీఎస్ సీడీపీవో ఉమాభారతి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామన్నారు.

–న్యూస్‌టుడే, పెదమజ్జిపాలెం(గంట్యాడ గ్రామీణం)

మలుపుల దారుల్లో భయం భయం

రామభద్రపురం మండలంలోని ప్రధాన రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఆరికతోట, రామభద్రపురం, నాయుడువలస, పాలవలస, బూసాయవలస, తారాపురం, కొట్టక్కి, ఎస్.సీతారాంపురం, ముచ్చర్లవలస రహదారి మలుపులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. విషయం ఎస్సై ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, రామభద్రపురం

కొత్త భవనం ఎప్పుడో

తెర్లాం మండలంలోని నెమలాం పశువైద్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరి మూడేళ్లవుతున్నా ఇంకా అందులోనే విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి నెమలాం, బూర్జివలస, బూరిపేట, సింగిరెడ్డివలస, పాములవలస, సీతారాంపురం, సతివాడ, గొలుగువలస తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ పశువులను తీసుకొస్తుంటారు. నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బేబినాయన హామీ ఇచ్చి నెలలు దాటినా చర్యలు లేవు. విషయం పశువైద్యాధికారి జె.నరేంద్ర వద్ద ప్రస్తావించగా నిధుల మంజూరుకు ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. –న్యూస్‌టుడే, తెర్లాం

రహదారి ఇలా.. ప్రయాణమెలా?

సంతకవిటి మండలం తాలాడ - మండవకురిటి గ్రామాల మధ్య 14 కి.మీల పొడవున ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారి పెద్ద గోతులతో అధ్వానంగా తయారైంది. 10 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే ఈ మార్గాన్ని బాగు చేయాలని ఆయా గ్రామాల వారు కోరుతున్నారు. మరమ్మతులకు రూ.10 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ర.భ.శాఖ ఏఈ సతీష్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

రుణాలను సద్వినియోగించుకోండి

రామభద్రపురం: బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మహిళలు సద్వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసపాణి అన్నారు. రామభద్రపురం వెలుగు కార్యాలయంలో గురువారం డ్వాక్రా మహిళలు, బుక్‌కీపర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించారు. ఏపీఎం శేషగిరి, సీసీలు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు

బొబ్బిలి: సహకార సంఘ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు డీసీసీబీ బ్రాంచి వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ప్లకార్డులతో నిరసన తెలిపారు.

క్షయ రోగులకు పోషకాహార కిట్లు

రాజాం: జీఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రిలో క్షయ రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. లీటర్ ఆయిల్, కిలో గోధుమపిండి, కేజీన్నర కందిపప్పు, రెండు కిలోల రాగిపిండి, కిలోన్నర వేరుశనగ పలుకులు ఉంచినట్లు జీఎం జయకుమార్ తెలిపారు. ప్రధాని టీబీ ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా 150 మంది రోగులకు వీటిని పంపిణీ చేశామని ఆసుపత్రి వైద్య విభాగం డైరెక్టర్ డా. రాజేంద్ర చెప్పారు. జిల్లా వైద్యాధికారిణి జీవనరాణి, అదనపు వైద్యాధికారిణి డా.రాణి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బొబ్బిలి గ్రామీణం: గ్రామాల్లో ఉపాధి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను పంచాయతీరాజ్‌శాఖ డీఈ అప్పారావు, ఏఈ రాజశేఖర్ పరిశీలించారు. ముత్తాయవలసలో శ్మశానవాటికకు నిర్మిస్తున్న రక్షణ గోడ, చింతాడలో జరుగుతున్న సిమెంటు రహదారిని చూశారు. బొబ్బిలి, రామభద్రపురం, తెర్లాం, బాడంగి మండలాల్లో 271 పనులకు రూ. 47.61 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

చీపురుపల్లి గ్రామీణం: సీఎం సహాయనిధి చెక్కులతో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్ నాయుడు అన్నారు. ఈ మేరకు మండలంలో మంజూరైన రూ.5,85,629 పెదనడిపల్లి, బెవరపేట, రావివలస, కరకాం, ఇటకర్లపల్లి, చీపురుపల్లిలో ఒక్కొక్కరికి, జి.ములగాం, నిమ్మలవలస ఇద్దరికి అందజేశారు. మండలాధ్యక్షుడు కామునాయుడు, శ్రీరాములనాయుడు, రామచంద్రుడు, సన్యాసప్పలనాయుడు పాల్గొన్నారు.

త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలి

రామభద్రపురం: మండలంలోని గోకులాలు, ఫారం పాండ్స్, ప్రతి గ్రామంలో చెరువులు, ఛానళ్లు, పనులు వేగవంతం చేయాలని ఏపీడీ రమామణి అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఉపాధి ఉద్యోగులతో సమీక్షించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎంపీడీవో రత్నం, ఏపీవో త్రినాథరావు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత ఓని అగ్రహారం

వంగర: సంక్రాంతి సందర్భంగా మండలంలోని ఓనిఅగ్రహారంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలో ఓనిఅగ్రహారం జట్టు విజేతగా నిలిచింది. గ్రామంలో గురువారం నిర్వహించిన పోటీలో 20 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోటీలో నందివాడ జట్టుపై ఓనిఅగ్రహారం గెలిచింది. తృతీయ స్థానంలో వెంగాపురం కైవసం చేసుకుంది. విజేతులకు ఎంపీపీ సురేష్‌ముఖర్జి బహుమతులు అందించారు.

ఆదాయం ఉన్నా.. సౌకర్యాల కరవు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్సు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. రోజుకు దాదాపు 5వేల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఆదాయం బాగానే సమకూరుతుంది. అయినా సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

★ కాంప్లెక్సు స్థలంలో మొత్తం 33 దుకాణాలున్నాయి. అద్దెల ద్వారా ప్రతి నెల దాదాపు రూ.2.50 లక్షల వరకు ఆదాయం వస్తోంది. ★ ప్రయాణికులకు శుద్ధజలం అందుబాటులో లేక ట్యాంకు నీరే తాగాల్సి వస్తోంది. గతంలో కాంప్లెక్సు ఆవరణలో దాత ఏర్పాటు చేసిన శుద్ధజల ప్లాంటు పాడైంది. ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేయించలేదు. ★ ఆవరణలో ఉన్న నాలుగు మరుగుదొడ్లు చాలడం లేదు. మరో నాలుగు నిర్మించాలి. ★ టీవీ సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పాడైన శుద్ధజల ప్లాంటు

ఆర్వోబీ ప్రారంభిస్తే...

★ చీపురుపల్లిలో ఆర్వోబీ నిర్మాణంలో ఉన్నందున పాత వంతెన మీదుగా భారీ వాహనాల రాకపోకలు నిలుపుదల చేయడంతో దూర ప్రాంతాలకు బస్సులు చీపురుపల్లి మీదుగా తిరగడంలేదు. ఈనెల 10న ఆర్వోబీ ప్రారంభిస్తే అన్ని ప్రాంతాలకు యథావిధిగా రాకపోకలు సాగించే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

★ ఆర్టీసీ కాంప్లెక్సుకు సంబంధించి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న దుకాణ సముదాయం పైన మరోక అంతస్తు నిర్మిస్తే ఆదాయం మరింత పెరిగి సౌకర్యాలు కల్పించడానికి అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ముడుపుల సేవ

ముడుపులతో ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

మెంటాడ, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం మెంటాడలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముడుపుల సేవ ఘనంగా జరిగింది. ఆలయ అర్చకుడు పీసపాటి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామి వారికి కట్టిన ముడుపులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అనంతరం లక్ష్మీదేవికి సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వెంకన్నకు పొన్నాకుల హారతి

బొబ్బిలి, గ్రామీణం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని లక్ష్మీనారాయణ నగర్‌లోని వైభవ వేంకటేశ్వర ఆలయంలో గురువారం పొన్నాకుల హారతి ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ★ పిరిడి వేంకటేశ్వరాలయంలో భక్తులు దీపాలు వెలిగించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పిరిడి ఆలయంలో స్వామికి హారతి ఇస్తున్న భక్తులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గజపతినగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, పాటలతో విద్యార్థులు అలరించారు. ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తెదేపా నేత అదృశ్యంపై వీడని మిస్టరీ

గరివిడి, న్యూస్‌టుడే: మండలం కోడూరుకు చెందిన తెదేపా సీనియర్ నేత అడపా సూర్యనారాయణ అదృశ్యం మిస్టరీగా మారింది. బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు వాకింగ్‌కని ఇంటి నుంచి వెళ్లిన ఆయన తిరిగి చేరుకోకపోవడంతో అతని భార్య జానకీరమణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన విషయం తెలిసిందే. గురువారం పోలీసు జాగిలంతో తనిఖీ చేయించగా గ్రామ సమీపంలోని చెరువు వద్ద ఆగడంతో ఈతగాళ్లను రంగంలోకి దించి గాలించినా ఆచూకీ లభించలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో కుటుంబీకులకు తెలియకుండా ఎక్కడికైనా వెళ్లారా? ప్రమాదానికి గురయ్యాడా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకేశ్వరరావు తెలిపారు. ఘటనపై చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు ఫోన్‌లో కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్‌నాయుడు పరామర్శించారు.

కోండ్రు పుట్టినరోజు వేడుకలు

అరసాడలో రక్తదానం చేస్తున్నయువత

రాజాం, సంతకవిటి, వంగర: రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ జన్మదిన వేడుకలు తెదేపా నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు, తెదేపా నేత కోండ్రు జగదీష్ కేకు కోసి పంచారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు అందించారు. కొండంపేట అనాథాశ్రమంలో అన్నవితరణ చేపట్టారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నారాయణరావు, నాయకులు శ్రీనివాసరావు, ధర్మారావు, రమేష్‌కుమార్, కన్నంనాయుడు పాల్గొన్నారు. ★ సంతకవిటిలో నాయకులు అప్పలనాయుడు, భాను, గణేష్ కార్యకర్తలు కేక్ కోశారు. ★ వంగర మండలం అరసాడలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మీ, కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో 30 మంది రక్తదానం చేశారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఎద్దుల బండిపై దివ్యాంగ బాలలు సందడి

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కేంద్రంలోని దివ్యాంగుల పాఠశాలలో శ్రీరాంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఎద్దుల బండిపై కూర్చుని దివ్యాంగ బాలలు సందడి చేశారు. వేడుకల్లో గరివిడి ఫేకర్ పరిశ్రమ జనరల్ మేనేజరు రామకృష్ణ, కార్మిక నేత ఎం.జగన్నాథరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థినులు

గరివిడి, న్యూస్‌టుడే: ఝార్ఖండ్ రాజధాని రాంచీలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి 69వ స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీలకు గరివిడి శ్రీ వేద జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ప్రథమ సంవత్సరం చదువుతున్న చనామల లావణ్య, పొట్నూరు థెరెస్సా గతేడాది నవంబరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలతో సత్తాచాటారన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

బాడంగి: మండలంలోని డొంకినవలస సచివాలయం పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో రామకృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కేంద్రంలో సిబ్బంది పనితీరు, పిల్లలు హాజరు పరిశీలించారు. పౌష్టికాహారం పంపిణీపై ఆరా తీశారు. పిల్లల ఆరోగ్యంపై సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సచివాలయం సందర్శించి సిబ్బందితో మాట్లాడారు.



(c) eenadu

విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల • ఎస్.కోట

బాల్య వివాహాలతో ముప్పు

మాట్లాడుతున్న న్యాయమూర్తి కృష్ణప్రసాద్

విద్యావిభాగం, అయ్యన్నపేట: బాలికలకు 18 ఏళ్ల లోపు వివాహం చేస్తే జైలు శిక్ష, జరిమానా తప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. విజయనగరంలోని గాజులరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. ★ నగరంలోని సబ్ జైలును న్యాయమూర్తి కృష్ణప్రసాద్ సందర్శించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. ★ వేపాడ: బక్కునాయుడుపేట పాఠశాలలో ఐసీడీఎస్ విద్యుత్‌పేట ప్రాజెక్టు పర్యవేక్షకులు పి.భాగ్యవతి, డి.అరుణశ్రీ అవగాహన కల్పించారు.

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ: ది రాజాసాబ్ ★ శ్రీకృష్ణ: ది రాజాసాబ్ ★ ఆదిత్య: మార్క్ ★ లీలామహల్: గుర్రం పాపిరెడ్డి ★ రంజని స్క్రీన్-1: ది రాజాసాబ్ ★ శివరంజని స్క్రీన్-2: ది రాజాసాబ్ ★ హిమగిరి: ది రాజాసాబ్ ★ సప్తగిరి: ది రాజాసాబ్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

బహుమతుల అందజేత

విజయనగరం పట్టణం: పీఎం స్వనిధి 2.0 పథకం ద్వారా ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఎక్కువ మందికి రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రీజనల్ మేనేజరు సురేష్‌బాబు చెప్పారు. డిసెంబరులో ఎక్కువ మందికి రుణాలందించిన సిబ్బందికి గురువారం బహుమతులు అందించారు. ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజరు చంద్రశేఖర్, సీఎంఎం కె.సన్యాసిరావు పాల్గొన్నారు.

గోదాదేవికి సారె సమర్పణ

నగరంలోని కొత్తపేట మన్నార్ రాజగోపాలస్వామి ఆలయంలో కొలువుదీరిన గోదాదేవికి ధనుర్మాసం సందర్భంగా మహిళలు సారె సమర్పించారు. అంతకుముందు నగరంలో ఊరేగింపు నిర్వహించారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

సంక్రాంతి సంబరాలు.. ఆనంద కాంతులు

సాంప్రదాయ వేషధారణలో విద్యార్థినులు

నెల్లిమర్ల, ఎస్.కోట, న్యూస్‌టుడే: నెల్లిమర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. భోగి మంట, రంగవల్లులు, ఆటపాటలతో సందడి చేశారు. ప్రిన్సిపల్ కె.రేఖ, వైస్ ప్రిన్సిపల్ అప్పారావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో-2 శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎస్.కోటలోని శ్రీచైతన్య పాఠశాలలో కరస్పాండెంట్ పీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

అమ్మవారికి స్వర్ణ పుష్పార్చన

ఎస్.కోట, న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రత్యేక మహోత్సవాల్లో భాగంగా విజయనగరంలోని వివేకానందకాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన గోదాదేవికి గురువారం స్వర్ణ పుష్పార్చన సేవ చేశారు. ప్రధాన అర్చకుడు పీసపాటి రామానుజాచార్యులు, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ● ఈనెల 10న కన్యకా పరమేశ్వరి ఆలయంలో లక్ష పుష్పార్చన సేవ నిర్వహించనున్నట్లు ఛైర్మన్ నారాయణం శ్రీనివాస్ తెలిపారు.

కూనేరు హాల్ట్‌ను పునరుద్ధరించాలి

కలిశెట్టిని సత్కరిస్తున్న అప్పా నాయకులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాయ్‌పూర్- విశాఖ ప్యాసింజర్ రైలు విజయనగరంలో ఆగేందుకు కృషి చేసిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును గురువారం అప్పా నాయకులు సత్కరించారు. రాయగడ- గుంటూరు ఎక్స్‌ప్రెస్ కూనేరులో హాల్టింగ్ పునరుద్ధరించాలని కోరారు.

ప్రతిభకు ప్రశంస

విద్యావిభాగం: రాష్ట్ర శాసనసభలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ప్రశంసలందుకున్న మహీధర జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి కె.ఉదయ్‌ను గురువారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు క్యాంపు కార్యాలయంలో అభినందించారు.

రీసర్వేలో తప్పులు.. రైతులకు చిక్కులు

శృంగవరపుకోట, విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేస్తోంది. గతంలో చేసిన రీసర్వే తప్పులు సవరించకపోవడంతో విమర్శలు వస్తున్నాయి. చనిపోయిన వారి పేరు మీద ఉండడం, ఒకరికి వేరొకరి పేరిట ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ★ ఎస్.కోట మండలం కొత్తకోటలో 241 పట్టాదారు పాసుపుస్తకాలు రాగా, 81 వరకు జాయింటు ఎల్‌పీఎంలు, నోషనల్ ఖాతాల్లో ఉండడంతో పక్కన పెట్టేశారు. గురువారం గ్రామసభకు పది మంది కూడా రాలేదు. ★ కొత్తవలస మండలం దత్తిలో ఖాతా సంఖ్య 684తో గొంప దేముడమ్మకు జారీచేసిన పాసుపుస్తకంలో ఎల్‌పీఎం సంఖ్య 48లో 1.05 సెంట్లు, 42లో 15 సెంట్లు, 66లో 62 సెంట్లు భూమి జాయింటు ఎల్‌పీఎంలో నమోదు చేశారు. మార్చాలంటే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

పాసుపుస్తకంలో నమోదైన జాయింటు ఎల్‌పీఎం

★ గుమ్మడి అమ్మన్న పట్టాదారు పుస్తకంలో ముక్కా శ్రీనివాసరావు భూ యజమానిగా ఉంది. విషయం అధికారులకు చెప్పడంతో ఆయన పట్టాదారు పుస్తకం పంపిణీ చేయకుండా నిలిపివేశారు.

★ జార్జెడ్ కొండమ్మ 1.09 ఎకరాలు, డెక్క కాంతం 57 సెంట్లు భూముల కోసం వారి భర్తలు చనిపోయిన తర్వాత దరఖాస్తు చేసుకున్నారు. రీసర్వేలో చెప్పినా మార్చలేదు. మృతి చెందిన వారి పేరనే ఉన్నాయి. డెక్క సత్యవతి 52 సెంట్ల భూమి ఇతరుల పేరుతో నమోదైంది.

★ నిమ్మలపాలెంలో గొంప కృష్ణమూర్తికి సంబంధించి ఎల్‌పీఎం సంఖ్య 248లో 7 సెంట్లు కొనుగోలుగా, 325లో 24 సెంట్లు వారసత్వం, 973లో 13 సెంట్లు కొనుగోలుగా, 1328లో 13 సెంట్లు వారసత్వంగా నమోదు చేశారు. ★ నిమ్మలపాలెం రెవెన్యూలో పాత సర్వే నంబరు 10/1లో కొట్యాడ శ్రీనివాసరావు కుటుంబానికి 1.66ఓ ఉండగా పాసు పుస్తకంలో 1.26 మాత్రమే ఉంది. 40 సెంట్లు తక్కువ నమోదైంది. ★ లక్కవరపుకోట మండలం నీలకంఠపురంలో ఎర్రా దిబ్బలకు 10 సెంట్ల భూమి ఉండగా, మూడు సెంట్లు నమోదు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ★ జామి మండలం చింతాడలో అమరపల్లి రామునాయుడు 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 23 సెంట్లు భూమి, కోరాడ అప్పలనరసమ్మ పేరిట నమోదైందని చెప్పారు. ★ వేపాడ మండలంలో 200 మంది వరకు పట్టాదారు పాసు పుస్తకాలు మరణించిన వారిపేరుతో మంజూరైనట్లు గుర్తించారు.

ఆధార్ నంబర్లు లేవు..

విజయనగరం మండలంలోని దుప్పాడ, కొండకరకాం, ద్వారపూడి, చెల్లూరు గ్రామాల్లో ఇటీవల ప్రభుత్వం అందించిన పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు దొర్లాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ★ ఓ కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములు ఉండగా.. సమానంగా పంపిణీ చేయాల్సి ఉన్నా ఒక్కొక్కరికి ఒక్కోలా విస్తీర్ణం నమోదైంది. ★ కొన్ని పుస్తకాల్లో ఆధార్, సర్వే నంబర్లు లేవు. మరి కొన్నింట్లో ఫొటోలు, యజమానుల పేర్లు తప్పుగా వచ్చాయి ★ పినవేమలిలో కొండరెడ్ల ఇద్దరు ★ కొండకరకాం గ్రామానికి చెందిన రొంగు సన్యాసమ్మ, భోగాపురపు రాములు పుస్తకాల్లో ఆధార్ సంఖ్యలు లేవు. ★ మండలంలో 3281 మందికి అందించామని, తప్పులుంటే సరి చేస్తామని ఇన్‌ఛార్జి తహసీల్దారు గాంధీ తెలిపారు.

కాలమానిని ఆవిష్కరణ

విజయనగరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల ఉద్యోగుల జేఏసీ జిల్లా శాఖ నూతన సంవత్సర కాలమానిని గురువారం కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆవిష్కరించారు. నాయకులు గండిపల్లి మహేంద్రబాబు, పలిశెట్టి శ్రీను, పి.రాంగోపాల్, ఎ.వి.చంద్రశేఖర్, ఎం.శివకుమార్, దారా వెంకటేశ్, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో జిల్లా నుంచి కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయాలి

మాట్లాడుతున్న డ్వామా పీడీ శారదాదేవి

జామి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయాలని మండల ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ శారదాదేవి తెలిపారు. గురువారం మండలంలోని భీమసింగి, అన్నమరాజుపేట సచివాలయాల్లో పర్యటించారు. సిబ్బంది పనితీరు, రికార్డులు పరిశీలించారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఆరా తీశారు. ఎంపీడీవో నీలం అప్పలనాయుడు, సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

ప్రాజెక్టుకు భూముల పరిశీలన

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలో డేటా సెంటర్, ఐటీ పార్కుల ఏర్పాటుకు ముంజేరు పరిధిలోని పిట్టపేట సమీపంలోని భూములను గురువారం ఆర్డీవో దాట్ల కీర్తి, ఆర్ఎంజెడ్ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు అనుకూలత, భూముల విస్తీర్ణం, మౌలిక వసతుల లభ్యతపై చర్చించారు. సుమారు 900 ఎకరాలకు పైగా భూసేకరణకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 100 ఎకరాలు పరిశ్రమల కోసం సేకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. డేటా సెంటర్లు, ఐటీ పార్కులు ఏర్పాటైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తహసీల్దారు రమణమ్మ, వీఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

భూదస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీవో కీర్తి

మైనర్ డ్రైవింగ్‌తో ముప్పు

మాట్లాడుతున్న ఎంవీఐ శ్రావ్య

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రావ్య అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై గురువారం విజయనగరంలోని ఫోర్టుసిటీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సంకేతాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, వాహనం నడిపేవారు లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా పత్రాలు, శిరస్త్రాణం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రధానాచార్యులు డా.రోయినాఖాన్, డైరెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలకు శస్త్ర చికిత్స చేయించుకున్న చోడమ్మ అగ్రహారానికి చెందిన నలుగురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.5లక్షల విలువైన చెక్కులను రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు గురువారం పూసపాటిరేగ తెదేపా కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, తెదేపా పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఎ.ప్రసాదరావు, టీఎన్‌టీయూసీ పార్లమెంటు అధ్యక్షుడు విక్రం జగన్నాథం, ఆనంద్ పాల్గొన్నారు.

చెక్కులందుకున్న బాధితులతో బంగార్రాజు

ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక



విజయలక్ష్మిని అభినందిస్తున్న రాష్ట్ర వాలీబాల్ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

కొత్తవలస, న్యూస్‌టుడే: మండలంలోని కంటకాపల్లి గ్రామానికి చెందిన విజయలక్ష్మి ఖేలో ఇండియా బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గవర సూరిబాబు గురువారం తెలిపారు. రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్.నాయుడు(గణబాబు), మాజీ కార్యదర్శి వి.భగవాన్‌దాస్, జిల్లా కార్యదర్శి రాజు తదితరులు ఆమెను అభినందించారు.

లోపాలు సరిదిద్ది న్యాయం చేయండి

మండల సర్వేయర్ పున్నయ్యకి వినతి పత్రం ఇస్తున్న రైతులు

కొత్తవలస, న్యూస్‌టుడే: రీసర్వేలో జరిగిన తప్పులు పరిశీలించి సరి చేయాలని నిమ్మలపాలెంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో రైతులు కోరారు. ఈ మేరకు మండల సర్వేయర్ పున్నయ్య, వీఆర్వో ఆదినారాయణకు వినతిపత్రం ఇచ్చారు. గతంలో రైతులు లేకుండా సర్వే చేయడంతో తప్పులు దొర్లాయని, నేటికీ సవరించలేదని సర్పంచి కొట్యాడ నిర్మలసాయి పేర్కొన్నారు. గ్రామ పెద్ద కొట్యాడ శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకుడు గొంప కృష్ణమూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణానికి వినతి

వేపాడ: సామాజిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని మండలానికి చెందిన నాయీబ్రాహ్మణులు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని కోరారు. గురువారం ఎల్.కోటలో ఆమెకు వినతిపత్రం అందజేశారు. అవసరాల దృష్ట్యా నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

11న ఆరాధనోత్సవం

కంటోన్మెంట్: శ్రీగురు నారాయణ కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 11న సద్గురు త్యాగరాజస్వామి ఆరాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాపీఠం వ్యవస్థాపకుడు బి.ఎ.నారాయణ తెలిపారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి

దేముడు (పాత చిత్రం)

లక్కవరపుకోట: చెరువులో పడి వృద్ధుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై నవీన్‌పడాల్ వివరాల మేరకు.. గేదెలవానిపాలెం శివారు వేచలపువానిపాలెం గ్రామానికి చెందిన కిల్లంపల్లి దేముడు (60) బుధవారం సాయంత్రం బహిర్భూమికి నారప్ప చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడి పోయాడు. ఈత రాకపోవడంతో మునిగి చనిపోయాడు. దేముడుకు భార్య ముత్యాలమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు అప్పారావు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'దేవగుడి' చిత్ర బృందం సందడి

'దేవగుడి' చిత్ర బృందం గురువారం నగరంలో సందడి చేసింది. దర్శకుడు, నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి, నటులు అభినవ్ శౌర్య, నరసింహ(తోషి), అనుశ్రీల తదితరులు సీతం ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించారు. వారితో సెల్ఫీలు దిగేందుకు విద్యార్థులు ఆసక్తి చూపారు. – న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

రెవెన్యూ సేవలు సద్వినియోగించుకోవాలి

రైతులకు పాసుపుస్తకాలను అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్

నెల్లిమర్ల(డెంకాడ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్ అన్నారు. గురువారం అమకాం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సందర్శించి రెవెన్యూ క్లినిక్ అర్జీలను పరిశీలించారు. తహసీల్దార్ ఎం.రాజారావు, ఆర్ఎస్ డీటీ ప్రసాద్ పాల్గొన్నారు.★ పూసపాటిరేగ: లంకలపల్లిపాలెంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు పంపిణీ చేశారు. నాయకులు మహంతి చిన్నంనాయుడు, ప్రసాదరావు, తహసీల్దార్ ఎన్వీ రమణ, అధికారులు, రైతులు పాల్గొన్నారు. ★ శృంగవరపుకోట: సంతగవిరమ్మపేటలో ఎమ్మెల్యే లలితకుమారి అందజేశారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ నానిగిరి రమణాజీ, మండలాధ్యక్షుడు డోకుల అచ్చింనాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ జీఎస్ నాయుడు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై అవగాహన

నెల్లిమర్ల: ప్రజా ప్రతినిధులకు ఓటర్ల జాబితాపై అవగాహన ఉండాలని తహసీల్దార్ కె.శ్రీకాంత్ అన్నారు. గురువారం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 20న ప్రతి పోలింగ్ కేంద్రంలో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని, మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు.

పాఠశాలకు వితరణ

లక్కవరపుకోట: గొల్జాం ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.35వేల విలువైన మైక్‌సెట్టు గురువారం ప్రధానోపాధ్యాయుడు జి.సుదర్శన్‌కు అందజేశారు.

కమిటీల ఏర్పాటు

విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లకు కమిటీలను ఏర్పాటు చేశారు. ఘోషా సుపత్రి క్యాంటీన్‌కు ఛైర్మన్‌గా మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, మెంబర్ కన్వీనర్‌గా ఏఈ సూరినాయుడు, ప్రకాశం పార్కు- ఆశపు సుజాత, సీహెచ్.పార్వతి, ఆర్టీసీ కాంప్లెక్- జీవీ రంగారావు, డీవీ సత్యసుధాకర్‌ను నియమించినట్లు ఇన్‌ఛార్జి కమిషనరు కె.అప్పలరాజు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం కోట: వేతన సవరణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు డిమాండు చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలుగు వెంకటరావు, అప్పారావు, మూర్తి, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల విడుదల

కంటోన్మెంట్: విజయనగరంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరిగే ఉత్తర సర్కారుల బాప్టిస్ట్ సంఘం సర్వసభ్య సమావేశాలను జయప్రదం చేయాలని సంఘం ఛైర్మన్ ఆర్.ఎస్.జాన్ పిలుపునిచ్చారు. సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో సంబంధిత గోడప్రతులను విడుదల చేశారు.

మారికలో పాఠశాల నిర్మించాలి

వేపాడ: మండలంలోని కొండ ప్రాంతంలో ఉన్న మారికలో పాఠశాల భవనం నిర్మించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ డిమాండు చేశారు. గిరిజనులతో కలిసి వేపాడలో నిరసన చేపట్టారు. నాడు-నేడులో మంజూరైన నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపించారు.

ఆక్రమణలకు అడ్డుకట్ట

కొత్తవలస: రెల్లి రెవెన్యూలోని సర్వే నంబరు 147/40లోని 4.14 ఎకరాల రామజోగి చెరువు భూమి ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారు. ఇటీవల జేసీబీతో చదును చేయడంతో వీఆర్వో సుధీర్, సర్వేయర్ చందు అడ్డుకున్నారు. తహసీల్దార్ బి.సునీతకు ఫిర్యాదు చేసి, ఆమె ఆదేశాల మేరకు గురువారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

భాగస్వాములు కావాలి

కంటోన్మెంట్: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు విజయనగరం శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గురజాడ కళాక్షేత్రం వరకు ర్యాలీ చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.సాయికుమార్ మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు.

పశుపోషణ, పాల ఉత్పత్తిపై దృష్టి

విజయనగరం గ్రామీణం: విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో పండగ నగదు బదిలీ పథకం కింద నగదు అందిస్తున్నట్లు పాలకవర్గ సభ్యుడు కోళ్ల కాటమయ్య, ప్రబంధకుడు కె.వేణుగోపాల్ తెలిపారు. రూ.2.47 కోట్ల చెక్కును గురువారం పాడి రైతులు, పాల ఉత్పత్తిదారులకు అందించారు.

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 42/2009 IN O.S. No. 187/2005

BETWEEN:
వీరోతు శ్రీరాములు ..డిక్రీ హోల్డర్
మరియు
వీరోతు ఈశ్వరరావు (డైడ్) మరియు ఇతరులు ..జడ్జిమెంట్ డెటార్స్

వేలం ప్రకటన

పై నెంబరు అమలులో డిక్రీ హోల్డర్ అమలు సొమ్ము, తదుపరి వడ్డీ మరియు ఖర్చులు ప్రతివాదులు/జడ్జిమెంటు డెటార్స్ నుండి వసూలు చేయు నిమిత్తము ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని తే: 19.01.2026ది ఉదయం 10-30 నిమిషముల నుండి సాయంత్రము 5.00 గంటలలోపు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయబడును. సదరు వేలంలో పాడుకొనువారు పై కోర్టులో ఉదయం 10-30 నిమిషములకు హాజరు అయి పాడుకొనవలెను.

SCHEDULE ATTACHED TO THE EXECUTION PETITON (SALE PROPERTIES)

District: Vizianagaram; **Mandal:** Kothavalasa; **Village:** Denderu;
Panchayat: Denderu Panchayat; **Assessment No.:** 161
Nature of the property: Residential Slabbed House

The above said Execution Schedule Property is Bounded by:
East: RCC Slabbed House of Veerothu Suri Appa Rao;
South: Panchayat Road; **West:** Dry Land of Veerothu Ramulu;
North: Dry Land of Veerothu Suri Appa Rao and Narapureddi Trimurthulu.

డిక్రీ హోల్డర్ విలువ	:	రూ. 2,00,000-00
అమీన్ విలువ	:	రూ. 12,00,000-00
మార్కెట్ విలువ	:	రూ. 10,95,000-00
జడ్జిమెంట్ డెటార్స్ విలువ	:	నిల్

పై ఆస్తుల గురించి గాని, లేదా వేలం గురించి గాని ఏమైనా భోగట్టా కావలసిన యెడల ఈ దిగువ వకీలుగారిని సంప్రదించవలెను.

ఆదుర్తి వాసుదేవ్
డిక్రీ హోల్డర్ తరఫున న్యాయవాది
సెల్ నెం. 94401 93734

విజయనగరం,
తే: 07.01.2026దీ.

తుప్పలు తొలగించరూ

ఎల్.కోట మండలంలోని రేగ శివారు నీలకంఠపురం గ్రామంలోని దళిత శ్మశాన వాటికకు వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది. తుప్పలు, డొంకలు ఏపుగా పెరిగిపోయాయి. ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్డు కావడంతో వర్షాలు పడితే వెళ్లలేని పరిస్థితి. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని కోరారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

వెదురు కర్రలే దిక్కు

ఎల్.కోట మండలంలోని తలారి ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పశువులు, కుక్కలు ప్రవేశించి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. వైకాపా హయాంలో రూ.13 లక్షలు మంజూరవగా, రూ.3లక్షలతో పిల్లర్లు వేసి వదిలేశారు. ప్రధానోపాధ్యాయుడు సుదా అప్పలరాజు సర్పంచి గుమ్మడి జ్యోతిరత్నం దృష్టికి తీసుకెళ్లగా వెదురు కర్రలతో తాత్కాలిక ప్రహరీ నిర్మించుకున్నారు. శాశ్వత నిర్మాణానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

దీపాలు వెలిగేదెప్పుడో?

విజయనగరం చెల్లూరు కూడలి వద్ద గత మూడు నెలలుగా హైమాక్స్ దీపాలు వెలగడం లేదు. దీంతో వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విజయనగరం-రాయ్‌పూర్ జాతీయ రహదారి కావడంతో ఈ కూడలి మీదుగా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రుళ్లు చీకటి కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీపాలు వెలిగేలా చూడాలని కోరుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

క్రీడా సామగ్రి పంపిణీ

వేపాడ, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల కొండవెలగాడ ఉన్నత పాఠశాలకు నాంది ఫౌండేషన్ సమకూర్చిన క్రీడా సామగ్రిని ఎంఈవోలు యు.సూర్యనారాయణ మూర్తి, సిద్ధాంతం త్రినాథరావు, ప్రధానోపాధ్యాయుడు దూళికేశ్వరరావు గురువారం పంపిణీ చేశారు. పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు నాంది సంస్థ విశాఖ, విజయనగరం, అనకాపల్లి, అరకు జిల్లాల్లోని 74 ఉన్నత పాఠశాలలకు గత పదేళ్లుగా కిట్లు అందిస్తోందన్నారు. సంస్థ స్కిల్ అసోసియేట్లు జె.దివ్య, వై.పూర్ణ, ఎస్ఎంసీ ఛైర్మన్ వై.భవానీ, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. బక్కునాయుడుపేట ఆదర్శ పాఠశాలకు ప్రిన్సిపల్ ఆర్.ఈశ్వరరావు అందజేశారు.

ఈనాడు
పశ్చిమగోదావరి

శుక్రవారం జనవరి 9, 2026 | 13

గుట్టలు తరలించారు.. కట్టలు వెనకేశారు

తాడేపల్లిగూడెం మండలంలోని లక్షల ఎకరాల మెట్ట భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పాతికేళ్ల కిందట తాడిపూడి కాలువ తవ్వారు. ఆ సమయంలో మట్టిని ఇరు వైపులా గుట్టలుగా పోశారు. వాటిపై కన్నేసిన మట్టి మాఫియా ఆ గుట్టల్ని తవ్వేసి అక్రమార్జనకు తెగబడుతున్నారు. అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండటంతో మట్టి రవాణా మూడు టిప్పర్లు.. ఆరు లారీలుగా కొనసాగుతోంది. **- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం వన్‌టౌన్**

ఇన్నాళ్లూ ఉన్నారా.. ఇన్నేళ్లూ తిన్నారా..

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా కార్డుదారులు ఎందరో లెక్క తేలనుంది. రేషన్ బియ్యం అక్రమాలను కట్టడి చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ కార్డుల పంపిణీతో ఈ వ్యత్యాసం తేటతెల్లం కానుంది. దీంతో ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు కచ్చితమైన అంచనాలు తయారు చేసేందుకు వీలుకలగనుంది.

జిల్లాలోని 1,062 రేషన్ దుకాణాల పరిధిలో 5,67,651 లక్షల కార్డులు ఉన్నాయి. ఈ లెక్క ఆధారంగా పౌర సరఫరాల శాఖ ప్రతి నెలా వందల టన్నుల బియ్యాన్ని చౌక దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. అక్కడ బయోమెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా చేస్తుండటంతో మృతి చెందిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి బియ్యం, పంచదార ఇతర సరకులు ఉండిపోతున్నాయి. ఇవి దారి మళ్లి అక్రమార్కులకు ఆదాయంగా మారుతోంది.

☛ వీరవాసరంలోని ఓ రేషన్ దుకాణం పరిధిలో 21 స్మార్ట్ కార్డులను తిరిగి తహసీల్దార్ కార్యాలయానికి పంపేశారు. వీటిలో ఆరు మృతి చెందిన వారివి కాగా.. ఒకటి మొగల్తూరుకు చెందిన కుటుంబానిదిగా డీలరు తెలిపారు. మిగిలిన 14 స్మార్ట్ కార్డుదారులు స్థానికంగా లేరు.

తహసీల్దార్ల వద్దే 26,072..

మొత్తం కార్డులు	5,51,332
పంపిణీ చేసినవి	5,25,260
మిగిలిపోయినవి	26,072

జిల్లా పౌర సరఫరాల శాఖ నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చిన స్మార్ట్ కార్డులను డీలర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఆ సమయంలో అందుబాటులో లేని వారు డీలర్ల వద్దకు వెళ్లి తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 5,25,260 కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఇంకా 26,072 డీలర్ల వద్దే ఉన్నాయి. ఇటీవల వాటిని తహసీల్దార్ కార్యాలయాలకు పంపించారు. త్వరలోనే జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు వాటిని వెనక్కి తీసుకుని ప్రభుత్వానికి సరెండర్ చేసే అవకాశం ఉందని ఏఎస్‌వో రవిశంకర్ తెలిపారు. చాలా మంది శాశ్వతంగా వలస వెళ్లిన వారు, మృతి చెందిన వారు ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ఇరకాటంలో భవిత!

పరిశీలన

వసతుల లేమితో దివ్యాంగ చిన్నారులకు ఇక్కట్లు

నరసాపురం, పోడూరు, పెనుమంట్ర, వాసవి పెనుగొండ, ఆకివీడు, మొగల్తూరు, న్యూస్‌టుడే: దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను వసతుల లేమి సమస్య వెంటాడుతోంది. ఈ కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారులకు పలు అంశాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ తదితర సేవలు అందిస్తున్నారు. కొన్ని కేంద్రాలు ఇరుకు గదుల్లో కొనసాగుతుండగా మరి కొన్ని గ్రామాలకు దూరంగా ఉన్నాయి. కొన్నిచోట్ల ర్యాంపులు లేకపోవడంతో దివ్యాంగ చిన్నారులకు అవస్థలు తప్పడం లేదు.

నరసాపురం పట్టణంలో భవిత కేంద్రాన్ని స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఓ తరగతి గదిలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ 25 మంది దివ్యాంగులు శిక్షణ పొందుతున్నారు. వారికి అవసరమైన వసతి లేకపోవడంతో ఇరుకు గదిలోనే కాలం వెళ్లదీస్తున్నారు.

మొగల్తూరులోని భవిత కేంద్రంలో సుమారు 20 మంది చిన్నారులు ఉన్నారు. ఈ భవనానికి ర్యాంపు లేకపోవడంతో చిన్నారులను మూడడుగుల ఎత్తులో ఉన్న మెట్ల మార్గం నుంచి లోపలికి వెళ్లాల్సి వస్తోంది. చక్రాల కుర్చీలో పిల్లలను తీసుకువచ్చే వారు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

పోడూరులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడ దాదాపు 20 మంది చిన్నారులు శిక్షణ పొందుతున్నారు. వీరికి అనువుగా ఫ్రెండ్లీ టాయిలెట్లు (మరుగుదొడ్లు) లేవు.

పెనుమంట్ర మండలం ఆలమూరులో భవిత కేంద్రం ఒకే గదిలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ తగిన సదుపాయాలు లేక దూర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకువచ్చే తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు.

ఆకివీడులో భవిత కేంద్రానికి సొంత భవనం లేదు. ప్రారంభంలో సంతమార్కెట్ వద్ద పాత భవనంలో ఏర్పాటు చేశారు. అది శిథిలావస్థలో ఉండటంతో మాదివాడ ప్రాథమిక పాఠశాలలో ఒక గది కేటాయించారు. కొద్దికాలానికి ఆర్యవైశ్య కల్యాణ మండపం రోడ్డులో ఉన్న పాఠశాలకు తరలించారు. ఇక్కడ దివ్యాంగులకు అవసరమైన సౌకర్యాలు లేవు.

జిల్లాలో భవిత కేంద్రాలు: 19 శిక్షణ పొందుతున్న పిల్లలు: 354

భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు.. జిల్లాలో భవిత కేంద్రాలకు విడతల వారీగా సొంత భవనాలు నిర్మించేలా చర్యలు చేపట్టాం. తొలి విడతలో అయిదు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తాం. దివ్యాంగ చిన్నారులు కూడా సాధారణ విద్యార్థుల్లా విద్య, క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. **- శ్యామ్‌సుందర్, సర్వశిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్**

కంకుల గెల.. కనువిందు ఇలా..

సాధారణంగా మొక్కజొన్న మొక్కకు ఒకటి లేదా రెండు పొత్తులు మనం చూస్తుంటాం. అయితే తెల్లపల్లి గ్రామంలో రైతు కట్టా నాగేశ్వరరావు సాగు చేస్తున్న ఆరు ఎకరాల మొక్కజొన్న తోటలో ఒక మొక్కకు డజనుకు పైగా పొత్తులు కాశాయి. ఒకే కంకిలో నుంచి చొచ్చుకొచ్చి అరటి గెలలా కాసి చూపరులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

వ్యాయామంతో ఆరోగ్యం పదిలం

రోజూ కొంత సమయం వ్యాయామం చేస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. గురువారం ఆయన ఆకివీడు మండలం చినకాపవరంలో ఓ జిమ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో మంచినీటి చెరువు గట్ల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, మండల కేంద్రాలు, పెద్దగ్రామాల్లో వ్యాయామశాలలను ఏర్పాటు చేసేదిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. జిమ్‌లో కొన్ని వ్యాయామాలు చేసి యువకులను, సాధకులను ఉత్సాహపరిచారు. **- న్యూస్‌టుడే, ఆకివీడు**

ఇక్కడ జీవితాలనే మలుపు తిప్పేస్తోంది

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇక్కడికొచ్చేటప్పటికి అందరికీ హడలే. కొత్త వారైతే ప్రమాదం బారిన పడటమే. అదే జిల్లా కేంద్రం భీమవరం నుంచి కృష్ణా జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టు.

గొల్లవానితిప్ప రోడ్డు నుంచి 216 నంబరు జాతీయ రహదారిపై మచిలీపట్నం మీదుగా విజయవాడ వెళ్లే మార్గం కావడంతో నిత్యం వాహన రద్దీ ఉంటోంది. దాంతో నెలలో తక్కువంటే రెండు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ప్రాధాన్యం ఇదీ.. కార్లు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు రోజుకు రెండు వేలకు పైగా తిరుగుతాయి. ఆక్వా ఉత్పత్తులను తరలించే కంటైనర్లకు ఇదే ప్రధాన మార్గం. ఇతర జిల్లాల నుంచి తాడేపల్లిగూడెం ప్రధాన మార్కెట్‌కు సరకులు ఇటు నుంచే తీసుకెళ్తారు.

నిత్యం ప్రమాదాలు జరిగే కల్వర్టు ప్రాంతం

కారణాలు ఇవే..

- రహదారి విస్తరణకు తగ్గట్టుగా వంతెన లేదు.
- ఇరుకుగా ఉండటంతో పాటు మలుపులో గుంతలు.
- ఇక్కడ విద్యుత్తు స్తంభాలు ఉన్నా లైట్లు వెలగవు.
- భీమవరం యనమదుర్రు గట్టు వైపున పొదలు కప్పేయడంతో కల్వర్టు కనిపించదు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం మరో కారణం.

గత అయిదేళ్లలో ప్రమాదాలు 94

సమస్య ఏమిటంటే.. రహదారి పొడవునా లోసరి- గూట్లపాడు పంట కాలువ ఉంది. దీనికి భీమవరం రామలక్ష్మణ్‌నగర్ దగ్గర కల్వర్టును దాదాపు 80 ఏళ్ల కిందట నిర్మించారు. అదీ కూడా అప్పట్లో రైతుల అవసరార్థం నిర్మించారు. అదే ఇప్పటికీ సేవలందిస్తోంది.

అధికారులు ఏమన్నారంటే.. పొదల అడ్డంకులు లేకుండా చేస్తామని, స్తంభాలకు వీధిదీపాలు బిగిస్తామని పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. వంతెన నిర్మాణానికి సీఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయని ర.భ.శాఖ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. పనులు వెంటనే చేపడతామని వివరించారు.

చోదకుల దూకుడుకు కళ్లెం వేస్తాం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

ఈనాడు ఫోన్ ఇన్

వాహన చోదకులు శిరస్త్రాణం, సీటు బెల్టు ధరించకపోవడం, చరవాణి మాట్లాడుతూ, మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడపటం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు పాటిస్తే చాలా వరకు తగ్గిపోతాయని జిల్లా రవాణాధికారి కృష్ణారావు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో చోదకుల సందేహాలను నివృత్తి చేశారు.

? **సమస్య:** నా వయసు 70 ఏళ్లు. లైసెన్సు రెన్యువల్ చేయించుకోవాలంటే ఏమి చేయాలి? **- నంబూరి కృష్ణమూర్తి, ఆచంట**

➠ **కృష్ణారావు:** మీ ఆరోగ్య ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రంతో పాలకొల్లులో మా శాఖ కార్యాలయానికి వెళ్లండి.

? నేను వాహనం కొనుగోలు చేసి మూడు నెలలైంది. ఆర్‌సీ కార్డు రాలేదు. షోరూంలో డబ్బులు కట్టించుకుని శిరస్త్రాణం ఇవ్వలేదు. **- నరేష్, తాడేపల్లిగూడెం**

➠ ఆర్‌సీ కార్డులు ముద్రించాల్సి ఉంది. శిరస్త్రాణం షోరూం వాళ్లే ఇవ్వాలి. దీనిపై విచారణ చేస్తాం.

? మా ప్రాంతంలో పెద్ద చిన్నా తేడా లేకుండా ద్విచక్ర వాహనాలపై ముగ్గురు చొప్పున చరవాణి మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చూస్తుంటే భయమేస్తోంది. భీమవరం రోడ్డులో విద్యార్థులు చాలా దారుణంగా నడుపుతున్నారు. **- పీవీఎస్ గోపాలకృష్ణంరాజు, యండగండి, సూర్యనారాయణరాజు, ఉండి**

➠ రోడ్డు నిబంధనలపై గతంలో విద్యాసంస్థలకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. మరోసారి దీనిపై దృష్టి సారిస్తాం.

సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా రవాణాధికారి కృష్ణారావు

? బడి బస్సుల డ్రైవర్లు చరవాణి మాట్లాడుతూ నడుపుతున్నారు. పిల్లల ప్రాణాలు వారి చేతిలో ఉన్నాయనే విషయాన్ని మర్చిపోతున్నారు. వారి లైసెన్సు రద్దు చేయండి. **- రమేశ్‌కుమార్ (గొల్లలకోడేరు), వెంకటేశ్వరరావు (గునుపూడి)**

➠ అవగాహన కార్యక్రమాలతో పాటు కౌన్సెలింగ్ ఇస్తాం.

? లెర్నింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేయాలనుకుంటున్నాం. ఆన్‌లైన్ పరీక్షకు రవాణా శాఖ కార్యాలయానికి రావాలా? ఇంటి వద్ద నుంచి చేసుకోవచ్చా? **- లక్ష్మి, పాలకొల్లు**

➠ కార్యాలయానికి రావాల్సిందే.

? భీమవరం ప్రధాన రోడ్లపై వాహనాలు మితిమీరిన వేగంతో తిరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన కూడళ్లలో సమస్య ఉంది. **- సూరిబాబు, ప్రసాద్, భీమవరం**

➠ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం.

వీరు ఏకగ్రీవమై.. వారు మరిచారు ఏకమై

పంచాయతీలకు అందని ప్రోత్సాహకాలు

తాడేపల్లిగూడెం పట్టణం, ఉంగుటూరు, న్యూస్‌టుడే: పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం మరో మూడు నెలల్లో ముగియనుంది. ఏకగ్రీవ పంచాయతీలకు మాత్రం నేటికీ ప్రోత్సాహక నిధులు మంజూరు కాలేదు. పంచాయతీలను ఏకగ్రీవం చేసుకుంటే గ్రామాల్ని అభివృద్ధి చేసుకోవచ్చని పలు చోట్ల రాజకీయాలకతీతంగా నాయకులంతా ఏకతాటిపైకి వచ్చారు. కానీ, గత వైకాపా ప్రభుత్వం పైసా విదల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ప్రోత్సాహక నిధులు ఊసెత్తలేదు. ఫలితంగా ఏకగ్రీవ పంచాయతీలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది.

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంగుటూరు మండలం కాగుపాడు పంచాయతీ ఏకగ్రీవమైంది. ఈ పంచాయతీకి ఏకగ్రీవ నిధులు రూ.5 లక్షలు విడుదల కావాల్సి ఉండగా.. గత వైకాపా ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ నిధులు విడుదలైతే గ్రామస్థులు పుంత దారిని అభివృద్ధి చేయించుకోవాలని భావించారు. కానీ, వారి ఆశలు అడియాసలయ్యాయి.

ఎదురుచూపులే మిగిలాయి.. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు జమ చేస్తోంది. దీంతో ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు విడుదల చేస్తుందని ఆయా గ్రామాల సర్పంచులు ఆశలు పెట్టుకున్నారు. మరోసారి ఎదురుచూపులే మిగిలాయి. ఏప్రిల్ మొదటి వారంలో పాలకవర్గాల పదవీ కాలం ముగియనుంది. అప్పటికైనా ప్రోత్సాహక నిధులు విడుదల చేస్తారో లేదోనని ఏకగ్రీవ పంచాయతీల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 2021 ఫిబ్రవరిలో 892 పంచాయతీలు, 9,660 వార్డు స్థానాలకు నాలుగు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవమైతే జనాభా ఆధారంగా ప్రోత్సాహకం అందిస్తామని అప్పటి వైకాపా ప్రభుత్వం ప్రకటించింది. 99 పంచాయతీల్లో ప్రజలు ప్రథమ పోరుడిని ఏకగ్రీవం చేసుకున్నారు. వీటికి ప్రభుత్వం సుమారు రూ.6 కోట్లు మంజూరు చేయాల్సి ఉంది. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసిన వైకాపా ప్రభుత్వం.. చివరికి రిక్తహస్తం అందించింది.

ఉమ్మడి జిల్లాలో 99..

డివిజన్ల వారీగా ఏకగ్రీవమైనవి	ఏలూరు	జంగారెడ్డిగూడెం	నరసాపురం	కొవ్వూరు
	29	14	41	15

వేధింపులు.. ప్రశ్నించినందుకు పెద్దలపై కేసులు

14లో

భోగిపండ్లు పోయగా.. చిన్నారులు మురవగా

తారకాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తణుకు పట్టణంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగిపళ్లు పోసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఇతర పెద్దలు దీవెనలు అందించారు. **- న్యూస్‌టుడే, తణుకు**

రద్దీని బట్టి అదనపు బస్సులు నడుపుతాం

'న్యూస్‌టుడే'తో జిల్లా ప్రజారవాణాధికారి వరప్రసాద్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనపు బస్సులు నడుపుతామని జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్ తెలిపారు. ఏ ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు ఎన్ని బస్సులు అవసరమో గుర్తించి వాటిని తిప్పుతామని వివరించారు. అవసరాన్ని బట్టి వాటి సంఖ్య మరింత పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని 'న్యూస్‌టుడే'తో అన్నారు.



సంక్రాంతికి ముందు: ఈ నెల 14 వరకు జిల్లాలో నాలుగు డిపోల నుంచి హైదరాబాద్‌కు రోజుకు నాలుగు చొప్పున 28 బస్సులు తిప్పుతాం. అదే తేదీల్లో విజయవాడ నుంచి జిల్లాలో వివిధ ప్రాంతాలకు 76 బస్సులు అదనంగా ఉంటాయి. విశాఖకు రోజుకు ఒక సర్వీసు నడుస్తుంది.

పండగ తర్వాత: జనవరి 16 నుంచి 21 వరకు జిల్లా నుంచి హైదరాబాద్‌కు 46 బస్సులు, 16 నుంచి 20 వరకు విశాఖపట్నానికి 5, విజయవాడకు 40 బస్సులు అదనంగా తిరుగుతాయి.

స్త్రీశక్తితో రద్దీ.. ఉచిత ప్రయాణాన్ని మహిళలు బాగా సద్వినియోగం చేసుకుంటున్నారు. గతంలో ఏ మాత్రం డిమాండ్ లేని మార్గాల్లోనూ వారి సంఖ్య బాగా పెరిగింది. కొత్తరూట్లలో బస్సులు కావాలని అడుగుతున్నారు. త్వరలోనే జిల్లాకు కొత్త బస్సులు వచ్చే అవకాశముంది.

ఉపాధి నిధులు.. ఎదురు చూస్తున్నాయ్!

- రూ.48 కోట్లలో వెచ్చించింది రూ.5 కోట్లే
- ముంచుకొస్తున్న గడువు గండం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రూ.కోట్లు మంజూరు చేస్తోంది. అందుబాటులో ఉన్న ఈ నిధులతో పనులు చేపట్టి పూర్తి చేసేందుకు యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో నిధులు మురిగిపోయే ప్రమాదం నెలకొంది.

ఇదీ పరిస్థితి.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి పనులకు కేంద్రం ఉపాధి పథకం ద్వారా రూ.48 కోట్లు మంజూరు చేసింది. మొత్తం 572 పనులు మంజూరు కాగా వాటిలో సీసీ డ్రెయిన్లు- 383, సీసీ రోడ్లు- 161 , బీటీ రోడ్లు -10, డబ్ల్యూబీఎం రోడ్లు - 12, జీఎస్టీ రోడ్లు- 8, వాకింగ్‌ట్రాక్ -1, భవనాలు- 2 ఉన్నాయి. మంజూరైన నిధుల్లో ఇప్పటి వరకు రూ.5 కోట్లు మాత్రమే వెచ్చించారు. కొన్ని గ్రామాల్లో నేటికీ పనులు ప్రారంభించ లేదు. ఈ అంశంపై 'న్యూస్‌టుడే' డ్వామా పీడీ ఆర్‌సీహెచ్ అప్పారావును సమాచారం కోరగా నిర్ణీత గడువులోపు నిధులు వినియోగించేందుకు చర్యలు చేపడతామన్నారు.

14 నుంచి కూరగాయల మార్కెట్‌కు సెలవు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో ఉన్న కూరగాయల టోకు మార్కెట్ ఈ నెల 14 నుంచి 16 వరకు సెలవు ప్రకటిస్తున్నట్లు విఘ్నేశ్వర టోకు కూరగాయల వర్తక సంఘం అధ్యక్షుడు ఎస్‌వీసీ సత్తిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మూడు రోజులు రైతులెవరూ కూరగాయలను మార్కెట్‌కు తీసుకురావొద్దని, తిరిగి 17వ తేదీ శనివారం మార్కెట్ ప్రారంభమవుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

పెట్టేలా చూద్దామా రూ.2500 కోట్ల ప్రాజెక్టు

ఈనాడు-ఏలూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.2500 కోట్లతో ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న నౌకాదళ ఆయుధాగార డిపో జిల్లా అధికారుల తీరుతో ముందుకు కదలడం లేదు. దాని స్థాపనకు నేవీ అధికారులు సంసిద్ధం వ్యక్తం చేసి ఆరేడు మాసాలైనా ఇప్పటికీ భూసేకరణ ప్రక్రియే కొలిక్కిరాలేదు. దీనిపై నేవీ వర్గాలు ఇంకెన్నాళ్లు నాన్చుతారు.. వేరే జిల్లాకు వెళ్లిపోతామని అన్నట్లు తెలిసింది.

ఆయుధాగార డిపోకు కొలిక్కి రాని భూసేకరణ

రెవెన్యూ అధికారుల చేతుల్లోనే అంతా..

తొలుత జీలుగుమిల్లిలోనే నేవీ డిపోను ప్రతిపాదించగా ఆమోదం తెలిపారు. 1500 ఎకరాల భూమి కావాలని చెప్పగా సేకరించి ఇస్తామని తెలిపారు. అయితే ఆ మండలంలో భూసేకరణకు గిరిజనులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము భూమిని కోల్పోవాల్సి వస్తుందని, ఇచ్చేది లేదన్నారు. ప్రత్యామ్నాయంగా కొయ్యలగూడెంలో భూమి సేకరించి ఇస్తామని నేవీ అధికారులను సంప్రదించగా వారు సమ్మతించారు. జీలుగుమిల్లిలో ఎదురైన అభ్యంతరాలు, అనుభవాల దృష్ట్యా రెవెన్యూ అధికారులు కొయ్యలగూడెంలో పక్కా కార్యాచరణతో వ్యవహరిస్తారనుకుంటే ఆ పనిచేయలేదు. ఇక్కడి రైతులకు తెలియకుండా భూమి సేకరించాలనుకున్న గ్రామాల్లో ప్రభుత్వ, జిరాయితీ ఎంత అని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆ సమాచారం రైతులు తెలుసుకుని ఇంత గోప్యంగా ఎందుకు చేస్తున్నారు? పరిహారం ఎంతిస్తారో చెప్పకుండా తమ సమ్మతి లేకుండా ఎలా భూములు తీసుకుంటారని నాలుగైదు రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌కు వచ్చి జేసీని కలిసి భూములు ఇవ్వమని చెప్పారు. ఆదివారం పోలవరం ఎమ్మెల్యే బాలరాజును అంతకుముందు ఆర్డీవో, తహసీల్దార్‌ను కలిసి ఇదే విషయం చెప్పారు.

పంటలు పండే భూములే కావాలా?

'కొయ్యలగూడెం మండలంలో ఏడాది పొడవునా పంటలు పండుతాయి. పోలవరం ప్రాజెక్టు పూరయితే ఇది సస్యశ్యామలం కానుంది. పంటలు పండే భూములను తీసుకోవాలనుకోవడం ఏమిటి? నిరుపయోగ భూములు చింతలపూడి ప్రాంతంలో ఉన్నాయి అవి తీసుకోవచ్చు కదా అని' ఇక్కడి రైతులు సూచిస్తున్నారు. ఆర్డీవో, తహసీల్దార్ పిలిచి మంచి ప్రాజెక్టు, భూసేకరణకు సహకరించాలని చెప్పారే తప్ప ఎంత పరిహారమిచ్చేది చెప్పలేదని బోడిగూడేనికి చెందిన సన్నకారు రైతు కిశోర్ అన్నారు. బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.40 లక్షల వరకు ఉందని, తక్కువ పరిహారమిస్తే వేరే ప్రాంతంలో తమకు భూమి రాదని అందుకే అభ్యంతరం చెబుతున్నామన్నారు. అధికారులను సంప్రదించగా భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తిస్తుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.

బిక్కుబిక్కు.. ఇదైనా ఉంది మాకు దిక్కు

ఇది ఆర్‌అండ్‌బీ కార్యాలయం అంటే ఎవరైనా నమ్ముతారా. కానీ ఇది నిజమే. తాడేపల్లిగూడెం పట్టణంలోని ఈ కార్యాలయం పూర్తిగా శిథిలమైంది. పైకప్పునకు రెండు పెద్ద రంధ్రాలు ఏర్పడ్డాయి. ఎండ కాసినా.. వాన కురిసినా కూర్చోలేని దుస్థితి. సిబ్బంది నిత్యం బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లాలో ఎక్కడ రహదారులు, భవనాలు నిర్మించాలన్నా ఈ శాఖదే బాధ్యత. అలాంటిది కనీస సౌకర్యాలు లేని ఈ పెంకుటిల్లుని బాగు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. **- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం అర్బన్**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

ప్రమాణస్వీకారం చేయిస్తున్న రామరాజు, చిత్రంలో పితాని తదితరులు

అరాచకాల నుంచి విముక్తి.. రైతన్నకు శక్తి

ఆచంట, న్యూస్‌టుడే: వైకాపా పాలనలోని అరాచకాల నుంచి విముక్తి లభించి.. కూటమి ప్రభుత్వం రైతన్నకు కొత్తశక్తినిచ్చే పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు అన్నారు. గురువారం ఆచంట మార్కెట్ యార్డు ప్రాంగణంలో జిల్లా తెదేపా అధ్యక్షులు రామరాజు ఆచంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ.. పాలకవర్గాన్ని ఎంపిక చేశామని, రైతులకు విశేష సేవలందించాలని కోరారు. ఎమ్మెల్యేలు ఆరిమిల్లి రాధాకృష్ణ, నాయకర్ మాట్లాడారు. ఆచంట ఏఎంసీ ఛైర్మన్‌గా సత్యవతి(తెదేపా)వైస్ ఛైర్మన్‌గా ముప్పిడి నాగసుబ్బారావు(భాజపా)తో పాటు జనసేన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి నాయకులు ఎండీ షరీఫ్, పీతల సుజాత, అంగర రామ్మోహనరావు, అయినపర్తి శ్రీవిద్య, మంతెన వర్మ, వలవల బాబ్జీ, జక్కంశెట్టి సత్యం సురేశ్‌బాబు, ఎంపీపీ సూర్య కుమారి, చిటిమా సీతారాం, జవ్వాది బాలాజీ తదితరులు మాట్లాడారు.

నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ప్రతినిధులు

మహిళా విభాగం ఏర్పాటు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. భీమవరం పట్టణంలోని అంబికా ఆర్ట్ అకాడమీలో గురువారం ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. సంఘం అధ్యక్షురాలిగా మానస, గౌరవ అధ్యక్షురాలిగా నిర్మల, కార్యదర్శిగా రాజ్యలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మోహన్ వ్యవహరించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

Website: www.dwarakatirumala.org

NIT No.EE/13/2025-26, Dt:08/01/2026

Harvesting System, Acrylic సూచిక బోర్డుల (Sign Boards) ఏర్పాటు ...

For Further details please visit e-procurement market place at www.apeprocurement.gov.in.

Bank of Maharashtra — జోనల్ కార్యాలయం, విజయవాడ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ఈ-వేలం తేదీ: 11.02.2026

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

https://www.bankeauctions.com

https://www.axisbank.com/auction-retail

తేదీ: 09.01.2026 — ప్రదేశం: పశ్చిమగోదావరి — సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

రాంచీ రాకెట్లు!

జాతీయస్థాయిలో రాణిస్తున్న బాలికలు

జాతీయ స్థాయి క్రీడల పోటీల్లో రాణించిన బాలికలు గ్రామీణ విద్యార్థినుల్లో సరికొత్త ఆత్మ విశ్వాసం నింపారు. బయ్యనగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు టెన్నిస్ వాలీబాల్ క్రీడలో సాధన చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాల నేపథ్యం కలిగిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు కె.రవికుమార్ ప్రోత్సహించారు. వ్యాయామ అధ్యాపకుడు డి.రవికుమార్ శిక్షణలో బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో ఇటీవల ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన ఛాంపియన్ షిప్ పోటీల్లో రాకెట్లుగా దూకుడు కనబర్చి కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు.

వాలీబాల్ అంటే ఇష్టం.. వాలీబాల్ ఆడటం ఇష్టం. టెన్నిస్ వాలీబాల్‌కు అది కలిసొచ్చింది. జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించడం నమ్మకం పెంచింది. నాన్న టైలర్‌గా పని చేస్తారు. ఇకపై కూడా క్రీడలను సాధన చేయాలని కోరిక. బాగా చదివి లాయర్‌గా చేయాలని ఆకాంక్ష. - డి.సంజన, 8వ తరగతి

ఆటలో మెలకువలు తెలిశాయి..

జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడటం వల్ల మెలకువలు తెలిశాయి. నాన్న లేరు. కుటుంబ పోషణ కోసం అమ్మ వ్యవసాయ కూలీ పనులకు వెళ్తుంది. బాగా చదివి మంచి ఉద్యోగం సాధించాలన్నదే కోరిక. ఆటల్లో ప్రోత్సాహం అందిస్తే సాధన చేస్తా. అమ్మకు కష్టం రాకుండా చూసుకుంటా.

-ఎన్.వరలక్ష్మి, 8వ తరగతి

పోలీస్ అధికారిని అవుతా..

ఆటలంటే ఇష్టం. రాంచీలో కాంస్య పతకం దక్కడం ఆనందంగా ఉంది. నాన్న లేరు. అమ్మ కూలీ పనులు చేస్తూ నన్ను చదివిస్తోంది. బాగా చూసుకోవాలని ఉంది. ఆటల్లోనే రాణించి క్రీడల కోటాలో పోలీస్ అధికారిగా ఉద్యోగం సాధించాలన్నదే నా కోరిక.

- ఎన్.ఇవాంజిలిన్, 8వ తరగతి

ఫుట్‌బాల్‌లో రాణించాలని..

మాది రైతు కుటుంబం. ఫుట్‌బాల్ పోటీల్లో ఆడటం ఇష్టం. రాష్ట్రస్థాయి పోటీల్లో మా జట్టుకు మూడో స్థానం దక్కడం సంతోషంగా ఉంది. ఆ పోటీలో నాకు వచ్చిన ప్రశంస నాలో విశ్వాసాన్ని పెంచింది. ఫుట్‌బాల్ పోటీల్లో జాతీయస్థాయిలో రాణించాలని కోరిక. అందుకోసం సాధన కొనసాగిస్తా.

- జి.వెంకటలక్ష్మి, 9వ తరగతి

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
8న రాత్రి 10గంటల సమయానికి	9న	10న
ధర్మప్రచార నిలయం	101	97
తితిదే సత్రం	11	16
రాణి చిన్నమ్మారావు సత్రం	31	31
కాటేజీలు	29	28
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892

ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

ఓర్పు, సహనంతోనే సాధించగలం: గరికిపాటి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జీవితంలో ఏదైనా సాధించాలంటే ఎవరి ప్రయత్నం వారే చేయాలని.. ఒకరిపై ఆధారపడకూడదని శ్రీరామచంద్రుడు ఆనాడే హితవు పలికారని సహస్రావధాని గరికిపాటి నరసింహారావు అన్నారు. త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో భీమవరంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల్లో ఐదో రోజైన గురువారం ఆయన ప్రసంగించారు. రామనామ జపానికి మించినది మరొకటి లేదన్నారు. అందుకే త్యాగరాజస్వామి రామ నామ జపంతో తన జీవితం సార్థకత చేసుకున్నారన్నారు. ప్రతి ఒకరికీ ఓర్పు, సహనం ఉండాలని అప్పుడే జీవితంలో ఏదైనా సాధించొచ్చన్నారు. రావణుడు నుంచి సీతాదేవిని కాపాడుకునేందు రాముడు చేసిన పోరాటంలో ఓర్పు, సహనం మనందరి జీవితాలకు మార్గదర్శకమైందన్నారు. సభ ముగింపు సందర్భంగా నిర్వాహకులను ఆయనను ఘనంగా సత్కరించారు. అకాడమీ గౌరవాధ్యక్షుడు జి.విశ్వేశ్వరరావు, అధ్యక్షుడు యు.కాశీవిశ్వనాథరాజు, ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.ఆదిత్య, సీహెచ్.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మమ్మేలు మారెమ్మా.. మదిలో నీవమ్మా!

ఉగ్రరూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు

పవరుపేటలో సారె తీసుకొస్తున్న మహిళలు

ఏలూరులో గంగానమ్మ జాతర కనులపండువగా సాగుతోంది. పడమర వీధిలోని నల్ల మారెమ్మను గురువారం కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యప్రభ వాహనంపై అమ్మవారిని డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, విచిత్ర వేషధారణల నడుమ నగర వీధుల్లో ఊరేగించారు. అనంతరం పొలిమేర్లకు సాగనంపారు. పవరుపేటలో అమ్మవారిని అశ్వరథంపై కొలువుదీర్చి నగరోత్సవం నిర్వహించారు. మహిళలు నగర వీధుల మీదుగా సారె ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. - న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

ఏఐ నైపుణ్యాలతో ఉజ్వల భవిష్యత్తు: ఎంపీ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏఐ నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీ మహేశ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలలో సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ప్రయోగశాలలను ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు, డీఈవో వెంకట లక్ష్మమ్మ తదితరులతో కలిసి గురువారం ప్రారంభించి మాట్లాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా కృత్రిమ మేధ నైపుణ్యాలు పెంపొందించనున్నట్లు చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గంలోని 7 డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు జి.గిరిబాబు, ఓఆర్ఆర్‌సీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కంప్యూటర్లను పరిశీలిస్తున్న మహేశ్ కుమార్, చిత్రంలో వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు

జిల్లాకు 1,293 టన్నుల యూరియా

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం రైల్వే గూడ్స్ షెడ్ వద్ద గురువారం 2,640 టన్నుల క్రిబ్‌కో యూరియా దిగుమతి అయ్యింది. అందులో జిల్లాకు 1,293 టన్నులు దిగుమతి అయ్యింది. దీన్ని ప్రైవేటు డీలర్లకు 643, మార్క్‌ఫెడ్ ద్వారా సొసైటీలకు 650 టన్నులు సరఫరా చేశామని తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకుడు ఆర్.గంగాధర్ వివరించారు.

రయ్‌రయ్‌మంటూ వెళ్లొద్దు

ప్రమాదాలతో కుటుంబాలకు విషాదం మిగల్చొద్దు

'ఈనాడు- ఈటీవీ' అవగాహన సదస్సులో డీఎస్పీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా నియమాలు పాటించక రోడ్డు ప్రమాదాలకు గురై పలువురు మృత్యువాత పడుతున్నారు. ఎంతో మంది క్షతగాత్రులవుతున్నారు. కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తెలుసుకుని పాటించాలి. ప్రయాణ సమయాల్లో ఎలాంటి నిబంధనలు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించేలా 'ఈనాడు- ఈటీవీ', పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును భీమవరంలోని సీఎస్ఎన్ విద్యాసంస్థల్లో గురువారం నిర్వహించారు. ప్రమాదంతో ఓ కుటుంబంలో నెలకొంటున్న వీడని విషాదాన్ని ఉదాహరణలతో వక్తలు వివరించారు.

మాట్లాడుతున్న రఘువీర్ విష్ణు

రహదారి ప్రమాదమంటే.. రహదారి ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి అంటే చిన్న విషయంగా తీసుకోవద్దు. ఓ కుటుంబం రోడ్డున పడుతుందన్న విషయం తెలుసుకోవాలని ముఖ్యఅతిథిగా హాజరైన భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు సూచించారు. ఇటీవల ప్రమాదాల్లో యువత అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. పిల్లలపై ఉన్న ఆప్యాయతతో ఖరీదైన, వేగంగా దూసుకెళ్లే వాహనాలను తల్లిదండ్రులు ఇస్తున్నారని, శిరస్త్రాణం మాత్రం ఇవ్వడంలేదన్నారు. ప్రమాదాల్లో తలకు గాయమై మృతి చెందుతున్నవారు 80 శాతం ఉంటున్నారన్నారు. బండి నడిపేటప్పుడు మీ కుటుంబాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు. హాయిగా ప్రయాణించాల్సిన మనిషి శవమై తిరిగొస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలంటూ వాటి గురించి వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు ఫొటోలకు పరిమితం కావద్దు. క్షతగాత్రులకు సాయమందించి మానవత్వాన్ని చాటండన్నారు.

కౌన్సెలింగ్ ఇచ్చాం.. ఇటీవల ఓ విద్యాసంస్థ దగ్గర వాహన తనిఖీ నిర్వహిస్తే 90 శాతం విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్సు, శిరస్త్రాణం లేవని సీఐ ఎం.నాగరాజు వివరించారు. వాళ్ల తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహన చోదకులు ఉంటున్నారన్నారు.

చట్టాలపై అవగాహన.. రహదారి భద్రతతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మోహన వంశీ సూచించారు. సైబర్ నేరాలబారిన పడితే 1930 డయల్ నంబరుకు, ప్రమాదాలు గురించి, ఇతర సమాచారాన్ని డయల్ 112కు చెప్పాలన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వండన్నారు. కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ సకుమళ్ల సత్యనారాయణ, అధ్యాపకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో శ్రీవారి హుండీ ఆదాయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి హుండీల ఆదాయం రికార్డు స్థాయిలో వచ్చింది. దేవస్థానం కల్యాణ మండపంలో గురువారం హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 16 రోజులకు రూ.2,09,40,260, బంగారం 79 గ్రాములు, వెండి 3.552 కిలోలు లభించినట్లు ఈవో భద్రాజీ తెలిపారు. విదేశీ కరెన్సీలతోపాటు చెల్లని పాతనోట్లు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శ్రీవారి క్షేత్రంలో జరిగిన గిరి ప్రదక్షిణకు, ముక్కోటి పర్వదినంతో పాటు కొత్త సంవత్సరం మొదటి రోజు భక్తులు భారీఎత్తున తరలిరావడంతో ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ఈవో తెలిపారు.

తుది దశకు క్రీడా పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు తుది దశకు చేరాయి. శుక్రవారం ముగుస్తాయని కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, తాత్కాలిక ప్రిన్సిపల్ బీహెచ్ రామకృష్ణంరాజు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, పికిల్ బాల్ ఫైనల్ పోటీలు ముగిసిన తర్వాత బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని వ్యాయామ అధ్యాపకుడు పి.సత్యనారాయణరాజు తెలిపారు.

సౌత్‌జోన్ హాకీ పోటీలు.. జేఎన్‌టీయూ కాకినాడ హాకీ జట్టులో భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రెండో ఏడాది ఈఈఈ విద్యార్థి కె.జాయ్ వెస్లీ ఎంపికయ్యాడని ప్రిన్సిపల్ మంగం వేణు తెలిపారు.

నేడు ఏలూరుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ శుక్రవారం ఏలూరు రానున్నారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. అక్కడ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అనంతరం ఎస్సీల సమస్యలపై కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సమీక్షిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు వై.విశ్వమోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వేధింపులు.. ప్రశ్నించినందుకు పెద్దలపై కేసులు

కుమార్తెపై వృద్ధ దంపతుల ఆరోపణ

కుక్కునూరు, న్యూస్‌టుడే: తమ కుమార్తె తమను వేధిస్తోందని, ఇదే విషయమై కులపెద్దలు పంచాయతీ చేసి, అన్యాయం అన్నందుకు వాళ్లపై కేసులు పెట్టిందని గుండంబోరు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు కరేటి ముత్తయ్య, చిట్టెమ్మలు ఆరోపించారు. ఈ మేరకు లిఖిత పూర్వకంగా పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. మూడు నెలలుగా ఈ వ్యవహారం జరుగుతుండటంతో తాము కులపెద్దలను ఆశ్రయించామన్నారు. పోలవరం పరిహారంగా వచ్చిన సొమ్ము కొంత సొంత అవసరాలకు వాడుకుందని, తమకున్న 30 గొర్రెలను తిరిగి తమకు అప్పగించాలని కులపెద్దలు కరేటి అప్పారావు తదితరులు తీర్పుచెబితే, వారిపై పోలీసుస్టేషన్‌లో కులం నుంచి బహిష్కరించారంటూ తప్పుడు ఫిర్యాదు చేసిందని వివరించారు. ఇందులో న్యాయం చెప్పిన పెద్దలపై కేసు పెట్టటం అన్యాయమని, అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

తమ బాధను తెలియజేస్తున్న వృద్ధ దంపతులు ముత్తయ్య, చిట్టెమ్మ

ఇరు పక్షాలపై కేసులు.. ఈ వ్యవహారానికి సంబంధించి కుక్కునూరు పోలీసుస్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు నమోదయ్యాయి. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుండంబోరు గ్రామానికి చెందిన చిమడబోయిన మంగమ్మ ఆమె కుటుంబ సభ్యులు మేకల లావణ్య, వెంకట్, మేకల రేఖశ్వేతలు తమపై దౌర్జన్యం, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆమె తల్లి దండ్రులు ముత్తయ్య, చిట్టెమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

- ఇదే వ్యవహారంలో చిమడబోయిన మంగమ్మ అనే మహిళ తనపై కులపెద్దలు దాడిచేసి, సామాజిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుపై కరేటి అప్పారావు, కరేటి సతీశ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పరిహారం పొందండి.. లేదా వెనక్కే..

నిర్వాసితులకు నోటీసులు జారీ చేసిన అధికారులు

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస ప్యాకేజీ చెల్లింపులలో ఇప్పటికీ సరైన ధ్రువపత్రాలు అందజేసి, పరిహారం పొందని నిర్వాసితులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 10వ తేదీలోగా సరైన ధ్రువపత్రాలు (ఆధార్, ఇంటి పన్ను, బ్యాంక్ ఖాతా, మరణ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నోటరీ అఫిడవిట్, స్ట్రక్చర్ ఆధారాలు) తీసుకొని, భూసేకరణ అధికారి, ఏలూరు కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు. ఆ తేదీలోగా హాజరై, ధ్రువీకరణలు అందించని వారి పరిహారం 77(2) నిబంధనల మేరకు ప్రాజెక్టు అథార్టీకి జమ చేయటం జరుగుతుందని తెలిపారు. నవంబరు నెలలో నిర్వాసితులకు రూ.వెయ్యి కోట్లు జమైన విషయం తెలిసిందే. ఇందులో కొందరు పరిహారం అందే సమయానికి మరణించారు. వారికి సంబంధించిన కుటుంబసభ్యులు ఆధారాలు చూపించి, పరిహారం పొందాల్సి ఉంది. కానీ కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఈ తరహా పరిహారం అందాల్సిన కుటుంబాలు 191 ఉన్నాయి. ఇప్పటివరకూ వీరు ధ్రువీకరణలు సమర్పించకపోవటంతో వారి ఖాతాల్లో జమకాలేదు. పరిహారం మొదటి దశ పూర్తిచేయాలనే లక్ష్యంతో ఉన్న అధికారులు, ముందుగా ఈ పెండింగ్ బిల్లులను క్లియర్ చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. నిర్వాసితుల నుంచి స్పందన కొరవడటంతో తుది ప్రయత్నంగా నోటీసులు జారీ చేసినట్లు భూసేకరణ అధికారి ముక్కంటి తెలిపారు. ఈ నెల 10 తర్వాత దీనిపై ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించరని ఆయన స్పష్టం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

ముగిసిన ఉరుసు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక కుండీ కూడలిలోని హజరత్ మౌలా అలీ ముష్కిల్ కుషా మహాత్ముల వారి(గొలుసుల పంజా) ఉరుసు మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు మహాత్ములవారిని పెద్ద సంఖ్యలో ముస్లింలు దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి మహాన్న ప్రసాద వితరణ చేపట్టారు. పంజా వంశపారంపర్య ముజావర్లు ఎం.డి.వజీర్ అలీ, గాలిబ్ అలీ పర్యవేక్షించారు.

10లోపు ధ్రువపత్రాలు సమర్పించాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముంపునకు గురవుతున్న గ్రామాల ప్రజలు ఈ నెల 10లోపు స్ట్రక్చర్ విలువ ధ్రువపత్రాలు సమర్పించాలని కుడి ప్రధాన కాలువ యూనిట్-2 ఇన్‌ఛార్జి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.ముక్కంటి తెలిపారు. స్ట్రక్చర్ విలువల నష్టపరిహారాన్ని అవార్డులో పేర్కొన్న భూ యజమానులకు ఇప్పటికే చెల్లించినట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే నిర్ణీత గడువులోపు ధ్రువపత్రాలు అందజేయాలన్నారు.

92.7 FM Rajamahendravaram — 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

HEALTH & CARE

మా పేషెంట్లకు గమనిక

డిసెంబర్ 2020 వరకు ఉన్న రోగి రికార్డులను మా కార్యాలయం నుండి తొలగిస్తున్నాము. మా రోగులలో ఎవరికైనా అవి అవసరమైతే దయచేసి 09-02-2026 నాటికి మీ ఐపీ రిజిస్ట్రేషన్ నంబర్ మరియు గుర్తింపు రుజువుతో మమ్మల్ని సంప్రదించండి.

సాయిసుధ హాస్పిటల్
జవహర్ వీధి, సాలిపేట, కాకినాడ
ఫోన్ : 0884-2361155, 2376634, 35
సెల్ : 95533 18888
saisudhahospital@gmail.com

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయకుమార్, B.A.M.S., సెల్: 94401 74949.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

PLOT FOR SALE

ఏలూరు, తంగెళ్ళమూడి దగ్గర అడ్వాన్స్ + ప్రతి నెల నెలా చెల్లించే ఇంటి అద్దెతోనే 1BHK & 2BHK ఫ్లాట్స్‌ను మీ స్వంతం చేసుకోండి. ✆ 93934 33333.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

భీమవరం
●భీమవరం ●ఉండి

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి : జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం పక్కాగా నిర్వహించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖాధికారులతో ఆయన గురువారం కలెక్టరేట్‌లో ఆ పథకంతో పాటు పీఎం పోషణపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు పాఠశాలలను సందర్శించి పథకం అమలు తీరుతెన్నులు పరిశీలించాలన్నారు. ఆహార భద్రతాధికారులు ప్రతి నెలా పది మండలాల్లో 10 పాఠశాలలను సందర్శించాలన్నారు. పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ, సమగ్ర శిక్షా అధికారి శ్యాంసుందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

ఉండి, న్యూస్‌టుడే: మహదేవపట్నం - వెలివర్రు గ్రామాల మధ్య జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను జిల్లా పరిషత్తు ప్రాజెక్టు డీఈఈ డి.రాంబాబు గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. దాదాపు రెండు దశాబ్దాల కిందట అభివృద్ధి పరిచిన ఈరహదారి పునర్నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ రూ.1.52 కోట్ల అంచనా వ్యయంతో 2.45 కిలోమీటర్ల పరిధిలో విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. సంక్రాంతి తర్వాత సిమెంట్ కాంక్రీటు రహదారి నిర్మాణ పనులు చేయనున్నామని వివరించారు. ఈ పనులు మహదేవపట్నం సర్పంచి వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి వనిమా శ్రీనివాస్ తదితరులు పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే : ? పెదపుల్లేరులో ప్రధాన రహదారి వెంబడి మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోంది. దోమల బెడద అధికంగా ఉంది. **- స్థానికులు**

✔ ఇటీవలే పనులు చేయించాం. మరోసారి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం.
- వి.అప్పారావు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి, పెదపుల్లేరు.

స్థాయి పెరిగినా సేవలు అందవే

ఇన్‌ఛార్జులే దిక్కుగా ఆకివీడు నగరపంచాయతీ

హోదా ఇచ్చి ఐదేళ్లు

ఆకివీడు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో మేజర్ పంచాయతీగా ఉన్న ఆకివీడుకు నగర పంచాయతీ హోదా కల్పించినా ఆ స్థాయిలో ఉద్యోగులు, సిబ్బందిని నియమించలేదు. దీంతో ప్రజలకు సకాలంలో సేవలు అందడం లేదు. అభివృద్ధి పనులు నత్తనడకగా సాగుతున్నారు. పర్యవేక్షణ కరవై ఆదాయానికి గండి పడుతుంది. పేరులో మాత్రమే హోదా పెరిగింది తప్ప ప్రజాసేవలో, ప్రగతిలో వెనుకబడి ఉందన్న విమర్శలు న్నాయి.

మేజర్ పంచాయతీగా ఉన్న ఆకివీడును 2020 జనవరి 28వ తేదీన నగర పంచాయతీగా హోదా కల్పించారు. అనంతరం 2021 నవంబరు నెలలో నగర పంచాయతీ కౌన్సిలర్ల ఎన్నికలు నిర్వహించారు. హోదా కల్పించి ఐదేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ నగర పంచాయతీ స్థాయికి తగ్గట్టు ఉద్యోగులను కేటాయించలేదు. ప్రతి నెలా నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగులు, సిబ్బంది కొరతపై వస్తున్న ఇబ్బందులను చర్చిస్తున్నారు. ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారు. ప్రజా సమస్యలపై గగ్గోలు పెడుతున్నారు.

ఇటు పనిభారం.. అటు అజమాయిషీలోపం

నగర పంచాయతీలోని 20 వార్డుల పరిధిలో సుమారు 40 వేల మంది నివసిస్తున్నారు. కార్యాలయంలో ప్రధాన పోస్టులైన కమిషనర్, మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఏఈ తదితర పోస్టుల్లో ఇన్‌ఛార్జులు పనిచేస్తున్నారు. కొన్నేళ్లుగా అసలు పట్టణ ప్రణాళిక అధికారే లేరు. పూర్తిస్థాయిలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, గుమస్తాలు లేరు. దీంతో ఉన్న కొద్దిపాటి ఉద్యోగులపై పనిభారం పెరిగిపోతుంది. ఫలితంగా పట్టణంలో భవననిర్మాణాల అనుమతులు, ఆక్రమ లేఅవుట్లు పెరిగిపోతున్నాయి. పర్యవేక్షణ అజమాయిషీ లేక వాటిపై నగర పంచాయతీకి వచ్చే ఆదాయానికి గండి పడుతోంది. చివరికి పారిశుద్ధ్య కార్మికులు పూర్తిస్థాయిలో లేక పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా సాగడం లేదు. హోదాకు తగ్గట్లు ఇంటి, కుళాయి తదితర పన్నుల భారం పెంచారు గాని సేవలు, అభివృద్ధి మేజర్ పంచాయతీ కంటే దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఉద్యోగులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వానికి నివేదిస్తున్నామని, ఉన్న వారితో ప్రజాసేవలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తున్నట్లు కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు.

అదనంగా వసూలు చేస్తే చర్యలు

గ్యాస్ కనెక్షను పత్రాలు అందిస్తున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

ఆకివీడు, న్యూస్‌టుడే: వంట గ్యాస్ వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేసేవారిపై చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన ఆకివీడు సిద్దాపురం రోడ్డులోని హెచ్‌పీ గ్యాస్ డీలర్ కార్యాలయం వద్ద ఉజ్వల పథకం ద్వారా 50 మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, తహసీల్దార్ ఫరూక్, ఆర్ఐ ఆంజనేయులు, డీలర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆదిలక్ష్మి జాతర సంచిక ఆవిష్కరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఈనెల 13 నుంచి ప్రారంభం కానున్న గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మవారి జాతర సందర్భంగా ప్రత్యేక సంచికను గురువారం అమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించారు. రజక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల సంచికను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ భీమనాథం శేషారావు, రజక యూత్ ప్రతినిధులు ఆవిష్కరించారు. యూత్ గౌరవాధ్యక్షుడు అమనాపు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 25 వరకు నిర్వహించే జాతర కార్యక్రమాలు దాతల సహకారంతో ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, 22న భారీ స్థాయిలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ కళా బృందాలతో గ్రామోత్సవం, ఉయ్యాల సేవ. 25న అఖండ అన్నసమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.

పూర్ణాహుతి హోమం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: రెస్టు హౌస్ రోడ్డులో శంకరమఠం ప్రాంగణంలో ఉన్న శారదాదేవి ఆలయంలో కృష్ణ యుజర్వేద సంపూర్ణ పారాయణం ముగింపు సందర్భంగా గురువారం పూర్ణాహుతి హోమం నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ లోక శాంతి కోరుతూ గత ఐదు రోజులుగా సంపూర్ణ పారాయణం నిర్వహించినట్లు వివరించారు.

రేపు డీటీఎఫ్ ధర్నా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 10న ధర్నా నిర్వహిస్తామని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి ఆర్.ఎరకేశ్వరరావు తెలిపారు. విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

కాలువల ప్రక్షాళనకు కృషి: ఉపసభాపతి

ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న రఘురామకృష్ణరాజు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఉండి నియోజకవర్గంలోని అన్ని సాగు, మురుగు కాలువల ప్రక్షాళనకు కృషి చేస్తున్నామని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. గురువారం ఆయన ఆకివీడు మండల పరిధిలో పర్యటించారు. తొలుత కోళ్లపర్రు వద్ద నక్కలకాలువలో తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులను పరిశీలించారు. చినకాపవరంలో వ్యాయామశాలను ప్రారంభించారు. తర్వాత గుమ్ములూరులోని వేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత గురించి తెలుసుకున్నారు. పల్లం కావడంతో ఆలయంలోకి వర్షం నీరు వస్తోందని భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెదేపా మండల అధ్యక్షుడు కోపల్లి సాయిబాబు, సుంకర సుబ్రహ్మణ్యం, అర్చకులు వివరించారు. జీర్ణావస్థకు చేరుకుంటున్న ఆలయ పునఃనిర్మాణానికి దాతలు ముందుకొస్తే తనవంతు కృషి చేస్తానని ఉపసభాపతి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆకివీడు సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగరాజు, తెదేపా సీనియర్ నాయకుడు మోటుపల్లి రామవరప్రసాద్, మర్రివాడ వెంకట్రావు, గవర లక్ష్మి, అల్లాడి బాలజీ, జిమ్ అనిల్, గంధం ఉమ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

చోదకులు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వాహనచోదకులు ఆరునెలలకోసారైనా కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా రవాణాధికారి కృష్ణారావు సూచించారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆ శాఖ జిల్లా కార్యాలయంలో గురువారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఆనందాగ్రూప్-ఐడియల్ విజన్ సూపర్‌స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సౌజన్యంతో 129 మంది డ్రైవర్లు, కార్యాలయ సిబ్బందికి వైద్యపరీక్షలు చేశారు. 94 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా లారీ, టిప్పర్లు, విద్యాసంస్థల బస్సుల డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. సీనియర్ ఎంవీఐ ప్రసాద్, కార్యాలయం ఏవోలు ధనలక్ష్మి, చంద్రశేఖర్, ఎంవీఐలు తేజ, నరేంద్ర, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బంది కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్..

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రహదారి భద్రతా మాసోత్సావాల్లో భాగంగా భీమవరం ఆర్టీసీ డిపోలో పలువురు డ్రైవర్ల కుటుంబ సభ్యులకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. విధులకు వెళ్లే ముందు తిరిగి వచ్చిన తర్వాత వారి పట్ల ఎలా ఉండాలో డిపో మేనేజర్ వేణు అవగాహన కల్పించారు.

నేటి నుంచి ఉత్సవాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నుంచి గుమ్ములూరు వెళ్లే రహదారిలో ఉన్న దానేశ్వరి అమ్మవారి ఆలయ వార్షిక మహోత్సవాలను శుక్రవారం నుంచి ఈ నెల 13 వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాలలో భాగంగా రోజూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు, హోమాలు నిర్వహించన్నారు. 18న ఆలయ ఆవరణలో అన్నసమారాధన ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

CHANGED MY MINOR DAUGHTER NAME

PECHETTI KRISHNA S/o Pechetti narasimha murthy, 3-2/A L.V.N.Puram. Bhimavaram Mandal, Ana koderu West Godavari, Andhra Pradesh 534208 My Minor daughter **PECHETTI PARALAKSHMI** (old name) To **PECHETTI NEELIMA PARAMESWARI** (New name) Henceforth My Minor daughter being called **PECHETTI NEELIMA PARAMESWARI** (NEW NAME) Hence forth My daughter being called as Neelima parameswari (NEW NAME) for all purposes.

వేంకటేశ్వరస్వామికి రూ.20.31 లక్షల హుండీ ఆదాయం

కాళ్లకూరు(కాళ్ల), న్యూస్‌టుడే: కాళ్లకూరు వేంకటేశ్వస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. గత 90 రోజులకు రూ.20,31,838 వచ్చాయని కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్ తెలిపారు. దేవాదాయ శాఖ ఆకివీడు సమూహ దేవాలయాల ఈవో అల్లూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీలు తెరచి లెక్కించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అడ్డాల శివరామరాజు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు పూర్తి చేయాలి

పాలకోడేరు, న్యూస్‌టుడే: రబీ పంటకు సంబంధించి ఈ-పంట నమోదు త్వరగతిన పూర్తిచేయాలని జల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు సూచించారు. పాలకోడేరు మండలం గొరగనమూడి రైతు సేవా కేంద్రంలో రాష్ట్రీయ కృషి వికాస యోజన కార్యక్రమంలో భాగంగా వీఏఏలకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు ఈ-పంట నమోదు, వివిధ యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారిణి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

ఉండి, న్యూస్‌టుడే: పెళ్లైన ఎనిమిదేళ్ల తరువాత కూడా అదనపు కట్నం తీసుకురావాలని భర్త, అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని వివాహిత ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదైందని ఎస్సై నసీరుల్లా గురువారం రాత్రి తెలిపారు. ఆ వివరాలిలా ఉన్నాయి. ఉండి పెదపేటలోని అనూషకు చినఅమిరానికి చెందిన నల్లమాటి అనిల్‌కుమార్‌తో 2017లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. అదనపు కట్నం తీసుకురావాలని తనను భర్త అనిల్‌కుమార్, అత్తమామ, ఆడపడుచులు కొంతకాలంగా శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని అనూష నిందారోపణ. కేసు దర్యాప్తు జరుగుతోందని ఎస్సై నసీరుల్లా వివరించారు.

పేదలకు వితరణ

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ ఆకలి నివారణ వారం సందర్భంగా లయన్స్ క్లబ్ పట్టణశాఖ ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ గురువారం నిర్వహించారు. క్లబ్ జిల్లా గవర్నర్ పాపారావునాయుడు పిలుపు మేరకు వివిధ ప్రాంతాల్లో పేదలకు సుమారు 200 మందికి భోజనం ప్యాకెట్లు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు బి.రాంబాబు, కార్యదర్శి ఎ.తులసీప్రసాద్ తెలిపారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

అరాచకాల నుంచి విముక్తి.. రైతన్నకు శక్తి

ఆచంట, న్యూస్‌టుడే: వైకాపా పాలనలోని అరాచకాలకు విముక్తి పలికి.. కూటమి ప్రభుత్వం రైతన్నకు కొత్తశక్తినిచ్చే పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు అన్నారు. గురువారం ఆచంట మార్కెట్ యార్డు ప్రాంగణంలో జిల్లా తెదేపా అధ్యక్షులు మంతెన రామరాజు ఆచంట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ.. అందరికీ ఆమోదయోగ్యంగా పాలకవర్గాన్ని ఎంపిక చేశామని, రైతులకు విశేష సేవలందించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆచంట ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా కేతా సత్యవతి(తెదేపా)వైస్ ఛైర్మన్‌గా ముచ్చర్ల నాగసుబ్బారావు(భాజపా)తో పాటు జనసేన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి నాయకులు ఎండీ షరీఫ్, పీతల సుజాత, అంగర రామ్మోహనరావు, అయినంపూడి శ్రీదేవి, ఘంటా పద్మశ్రీ, వలవల బాబ్జీ, జడ్పీటీసీ మెంబరు సురేశ్‌బాబు, ఎంపీపీ సూర్యకుమారి, చిలుకూరి సీతారాం, జవ్వాది బాలాజీ తదితరులు మాట్లాడారు.

నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ప్రతినిధులు

మహిళా విభాగం ఏర్పాటు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం జిల్లా కమిటీ ఎన్నికైంది. భీమవరం పట్టణంలోని అంకాల ఆర్ట్ అకాడమీలో గురువారం ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. సంఘం అధ్యక్షురాలిగా మానస, గౌరవాధ్యక్షురాలిగా నిర్మల, కార్యదర్శిగా రాజ్యలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మోహన్ వ్యవహరించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427, సెల్:+91 9948693999
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru@gov.in

NIT No.EE/13/2025-26, Dt:08/01/2026

1. శ్రీ వకుళ మాత అన్నప్రసాద భవనము పై పడు వర్షపు నీరు సేకరించుటకు Rain Water Harvesting System ఏర్పాటు రూ.32,46,887/- 2. జంట గోపురములకు దక్షిణము వైపు గల ఖాళీ స్థలము నందు లేడీస్ మరియు జెంట్స్ టాయిలెట్లు ఏర్పాటు రూ.28,60,663/- 3. శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయము, లక్ష్మీపురం నందు రావి చెట్టు చుట్టూ Pedastal నిర్మాణము మరియు పాఠశాల యందు మైనర్ రిపేర్లు చేయుట రూ.4,02,762/- 4. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయము ఐ [illegible] రూ.7,03,150/- 5. [illegible] Acrylic సూచిక బోర్డు (Sign Boards) ఏర్పాటు [illegible]
❖ బిడ్లను దాఖలు చేయుటకు ప్రారంభ తేది & సమయము: 17-01-2026, 4.00 PM
❖ బిడ్లను దాఖలు చేయుటకు ఆఖరు తేది & సమయము: 22-01-2026, 4.00 PM
For Further details please visit e-procurement market place at www.apeprocurement.gov.in.

శ్రీ ఎన్.వి. సుధాకరరావు [illegible] సం/- వై. భద్రాజీ కార్యనిర్వహణాధికారి

Bank of Maharashtra — జోనల్ కార్యాలయం, విజయవాడ

08.01.2026

(అనుబంధం-IV-A) (రూల్ 8(6)) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) [illegible] సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన. [illegible]

రిజర్వు ధర: రూ.1,44,00,000/- ... ధరావతు: రూ.14,40,000/- ... బిడ్ పెంపుదల సొమ్ము: 50,000/- ... [illegible]

ఈ-వేలం తేది: 11.02.2026 [illegible] https://baanknet.com [illegible]

తేది: 08.01.2026, ప్రదేశం: విజయవాడ. అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

[illegible] ఆటోకాంక్షలో తట్టు గమనించండి. కార్పొరేట్ కార్యాలయం: [illegible] ముంబయి-400708. రిజిస్టర్డ్ కార్యాలయం: [illegible] అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 [illegible] 27.06.2024 నాటికి గల [illegible] (27.06.2024 నుంచి వర్తించు [illegible]

రిజర్వు ధర (రూ.లలో)	రూ.1,84,14,370 [illegible]
ధరావతు (రూ.లలో)	రూ.18,41,437/- [illegible]
బిడ్ పెంపుదల సొమ్ము	రూ.10,000/- [illegible]
ధరావతు బిడ్ల వివరాలు దాఖలు చేయవలసిన సమయం మరియు ప్రదేశం	27.01.2026న సా.5.00గం.ల లోపు [illegible] రాజమండ్రి-533101
బహిరంగ ఈ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	28.01.2026 11.00 గం.ల నుంచి మ.12.00 గం. మధ్య ప్రతిసారి 5 నిమిషాల [illegible] https://www.bankeauctions.com [illegible]

స్థిరాస్తి వివరాలు: [illegible] జిల్లా, రెవెన్యూ వార్డు నం.3, [illegible] 376 చ.గజాలలో 252 1/2 [illegible] /2012 తేది 26.03.2012 ద్వారా [illegible] 376 చ.గజాలలో [illegible] 3766.చ.అడుగులు మొత్తం నిర్మాణం.

[illegible] https://www.axisbank.com/auction-retail [illegible] www.bankeauctions.com [illegible] 8(6) మరియు 9(1) కింద [illegible]

తేది: 09.01.2026, ప్రదేశం: పశ్చిమగోదావరి. సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

రాంచీ రాకెట్లు!

జాతీయస్థాయిలో రాణిస్తున్న బాలికలు

జాతీయ స్థాయి క్రీడల పోటీల్లో రాణించిన బాలికలు గ్రామీణ విద్యార్థినుల్లో సరికొత్త ఆత్మ విశ్వాసం నింపారు. బయ్యనగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు టెన్నిస్ వాలీబాల్ క్రీడలో సాధన చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాల నేపథ్యం కలిగిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు కె.రవికుమార్ ప్రోత్సహించారు. వ్యాయామ అధ్యాపకుడు డి.రవికుమార్ శిక్షణలో బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో ఇటీవల ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన ఛాంపియన్ షిప్ పోటీల్లో రాకెట్లుగా దూకుడు కనబర్చి కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు.

వాలీబాల్ అంటే ఇష్టం.. వాలీబాల్ ఆడటం ఇష్టం. టెన్నిస్ వాలీబాల్‌కు అది కలిసొచ్చింది. జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించడం నమ్మకం పెంచింది. నాన్న టైలర్‌గా పని చేస్తారు. ఇకపై కూడా క్రీడలను సాధన చేయాలని కోరిక. బాగా చదివి లాయర్‌గా చేయాలని ఆకాంక్ష. - డి.సంజన, 8వ తరగతి

ఆటలో మెలకువలు తెలిశాయి..

జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడటం వల్ల మెలకువలు తెలిశాయి. నాన్న లేరు. కుటుంబ పోషణ కోసం అమ్మ వ్యవసాయ కూలీ పనులకు వెళ్తుంది. బాగా చదివి మంచి ఉద్యోగం సాధించాలన్నదే కోరిక. ఆటల్లో ప్రోత్సాహం అందిస్తే సాధన చేస్తా. అమ్మకు కష్టం రాకుండా చూసుకుంటా.

-ఎన్.వరలక్ష్మి, 8వ తరగతి

పోలీస్ అధికారిని అవుతా..

ఆటలంటే ఇష్టం. రాంచీలో కాంస్య పతకం దక్కడం ఆనందంగా ఉంది. నాన్న లేరు. అమ్మ కూలీ పనులు చేస్తూ నన్ను చదివిస్తోంది. బాగా చూసుకోవాలని ఉంది. ఆటల్లోనే రాణించి క్రీడల కోటాలో పోలీస్ అధికారిగా ఉద్యోగం సాధించాలన్నదే నా కోరిక.

- ఎన్.ఇవాంజిలిన్, 8వ తరగతి

ఫుట్‌బాల్‌లో రాణించాలని..

మాది రైతు కుటుంబం. ఫుట్‌బాల్ పోటీల్లో ఆడటం ఇష్టం. రాష్ట్రస్థాయి పోటీల్లో మా జట్టుకు మూడో స్థానం దక్కడం సంతోషంగా ఉంది. ఆ పోటీలో నాకు వచ్చిన ప్రశంస నాలో విశ్వాసాన్ని పెంచింది. ఫుట్‌బాల్ పోటీల్లో జాతీయస్థాయిలో రాణించాలని కోరిక. అందుకోసం సాధన కొనసాగిస్తా.

- జి.వెంకటలక్ష్మి, 9వ తరగతి

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
8న రాత్రి 10గంటల సమయానికి	9న	10న
ధర్మప్పారాయ నిలయం	101	97
తితిదే సత్రం	11	16
రాణి చిన్నమ్మారావు సత్రం	31	31
కాటేజీలు	29	28
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

ఓర్పు, సహనంతోనే సాధించగలం: గరికిపాటి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జీవితంలో ఏదైనా సాధించాలంటే ఎవరి ప్రయత్నం వారే చేయాలని.. ఒకరిపై ఆధారపడకూడదని శ్రీరామచంద్రుడు ఆనాడే హితవు పలికారని సహస్రావధాని గరికిపాటి నరసింహారావు అన్నారు. త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో భీమవరంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల్లో ఐదో రోజైన గురువారం ఆయన ప్రసంగించారు. రామనామ జపానికి మించినది మరొకటి లేదన్నారు. అందుకే త్యాగరాజస్వామి రామ నామ జపంతో తన జీవితం సార్థకత చేసుకున్నారన్నారు. ప్రతి ఒకరికీ ఓర్పు, సహనం ఉండాలని అప్పుడే జీవితంలో ఏదైనా సాధించొచ్చన్నారు. రావణుడు నుంచి సీతాదేవిని కాపాడుకునేందు రాముడు చేసిన పోరాటంలో ఓర్పు, సహనం మనందరి జీవితాలకు మార్గదర్శకమైందన్నారు. సభ ముగింపు సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. అకాడమీ గౌరవాధ్యక్షుడు జి.విశ్వేశ్వరరావు, అధ్యక్షుడు యు.కాశీవిశ్వనాథరాజు, ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.ఆదిత్య, సీహెచ్.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మమ్మేలు మారెమ్మా.. మదిలో నీవమ్మా!

ఉగ్రరూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు

ఏలూరులో గంగానమ్మ జాతర కనులపండువగా సాగుతోంది. పడమర వీధిలోని మేడలో నల్ల మారెమ్మను గురువారం కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యాస్తమయం వేళ అమ్మవారిని డప్పువాయిద్యాలు, మేళతాళాలు, విచిత్ర వేషధారణల నడుమ నగర వీధుల్లో ఊరేగించారు. అనంతరం పొలిమేర్లకు సాగనంపారు. పవరుపేటలో అమ్మవారిని అశ్వరథంపై కొలువుదీర్చి నగరోత్సవం నిర్వహించారు. మహిళలు నగర వీధుల మీదుగా సారె ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. - న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

పవరుపేటలో సారె తీసుకొస్తున్న మహిళలు

ఏఐ నైపుణ్యాలతో ఉజ్వల భవిష్యత్తు: ఎంపీ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏఐ నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీ మహేశ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలలో సీఎస్‌ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ప్రయోగశాలలను ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు, దీనవ్ వెంకట లక్ష్మమ్మ తదితరులతో కలిసి గురువారం ప్రారంభించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా కృత్రిమ మేధ నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలోని 7 డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు జి.గిరిబాబు, ఓఆర్‌ఆర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల పనితీరును పరిశీలిస్తున్న మహేశ్ కుమార్, చిత్రంలో వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు

రహదారి ప్రమాదమంటే.. రహదారి ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి అంటే చిన్న విషయంగా తీసుకోవద్దు. ఓ కుటుంబం రోడ్డున పడుతుందన్న విషయం తెలుసుకోవాలని ముఖ్యఅతిథిగా హాజరైన భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు సూచించారు. ఇటీవల ప్రమాదాల్లో యువత అధికంగా ఉంటూ ఆందోళన కలిగిస్తున్నారు. పిల్లలపై ఉన్న ఆప్యాయతతో ఖరీదైన, వేగంగా దూసుకెళ్లే వాహనాలను తల్లిదండ్రులు ఇస్తున్నారని, శిరస్త్రాణం మాత్రం ఇవ్వడంలేదన్నారు. ప్రమాదాల్లో తలకు గాయమై మృతి చెందుతున్నవారు 80 శాతం ఉంటున్నారన్నారు. బండి నడిపేటప్పుడు మీ కుటుంబాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు. హాయిగా ప్రయాణించాల్సిన మనిషి శవమై తిరిగొస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలంటూ వాటి గురించి వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు ఫొటోలకు పరిమితం కావద్దు. క్షతగాత్రులకు సాయమందించి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు.

రయ్‌రయ్‌మంటూ వెళ్లొద్దు

ప్రమాదాలతో కుటుంబాలకు విషాదం మిగల్చొద్దు

‘ఈనాడు- ఈటీవీ’ అవగాహన సదస్సులో డీఎస్పీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా నియమాలు పాటించక రోడ్డు ప్రమాదాలకు గురై పలువురు మృత్యువాత పడుతున్నారు. ఎంతో మంది క్షతగాత్రులవుతున్నారు. కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తెలుసుకుని పాటించాలి. ప్రయాణ సమయాల్లో ఎలాంటి నిబంధనలు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించేలా ‘ఈనాడు- ఈటీవీ’, పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును భీమవరంలోని సీవీసీఎన్ విద్యాసంస్థల్లో గురువారం నిర్వహించారు. ప్రమాదంతో ఓ కుటుంబంలో నెలకొంటున్న విషాదాన్ని ఉదాహరణలతో వక్తలు వివరించారు.

మాట్లాడుతున్న రఘువీర్ విష్ణు

కౌన్సెలింగ్ ఇచ్చాం.. ఇటీవల ఓ విద్యాసంస్థ దగ్గర వాహన తనిఖీ నిర్వహిస్తే 90 శాతం విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్సు, శిరస్త్రాణం లేవని సీఐ ఎం.నాగరాజు వివరించారు. వాళ్ల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహన చోదకులు ఉంటున్నారన్నారు.

చట్టాలపై అవగాహన.. రహదారి భద్రతతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మోహన వంశీ సూచించారు. సైబర్ నేరాలబారిన పడితే 1930 డయల్ నంబరుకు, ప్రమాదాలు జరిగితే, ఇతర సమాచారాన్ని డయల్ 112కు చెప్పాలన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ సకుమళ్ల సత్యనారాయణ, అధ్యాపకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో శ్రీవారి హుండీ ఆదాయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో వచ్చింది. దేవస్థానం కల్యాణ మండపంలో గురువారం హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 16 రోజులకు రూ.2,09,40,260, బంగారం 79 గ్రాములు, వెండి 3.552 కిలోలు లభించినట్లు [illegible] తెలిపారు. విదేశీ కరెన్సీలతో పాటు చెల్లని పాతనోట్లు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శ్రీవారి క్షేత్రంలో జరిగిన గిరి ప్రదక్షిణ, ముక్కోటి వర్గంలో.. పాత కొత్త సంవత్సరం మొదటి రోజు భక్తులు భారీఎత్తున తరలిరావడంతో ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ఈవో తెలిపారు.

జిల్లాకు 1,293 టన్నుల యూరియా

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం రైల్వే గూడ్స్ షెడ్ వద్ద గురువారం 2,640 టన్నుల క్రిబ్‌కో యూరియా దిగుమతి అయ్యింది. అందులో జిల్లాకు 1,293 టన్నులు దిగుమతి అయ్యింది. దీన్ని ప్రైవేటు డీలర్లకు 643, మార్క్‌ఫెడ్ ద్వారా సొసైటీలకు 650 టన్నులు సరఫరా చేశామని తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకుడు ఆర్.గంగాధర్ వివరించారు.

నేడు ఏలూరుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ శుక్రవారం ఏలూరు రానున్నారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. అక్కడ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అనంతరం ఎస్సీల సమస్యలపై కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సమీక్షిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు వై.విశ్వమోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తుది దశకు క్రీడా పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు తుది దశకు చేరాయి. శుక్రవారం ముగుస్తాయని కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, తాత్కాలిక ప్రిన్సిపల్ బీహెచ్ రామకృష్ణరాజు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, పికిల్ బాల్ ఫైనల్ పోటీలు ముగిసిన తర్వాత బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని వ్యాయామ అధ్యాపకుడు పి.సత్యనారాయణరాజు తెలిపారు.

సౌత్‌జోన్ హాకీ పోటీలు.. జేఎన్‌టీయూ కాకినాడ హాకీ జట్టులో భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రెండో ఏడాది ఈఈఈ విద్యార్థి కె.జాయ్ వెస్లీ ఎంపికయ్యాడని ప్రిన్సిపల్ మంగం వేణు తెలిపారు.

వేధింపులు.. ప్రశ్నించినందుకు పెద్దలపై కేసులు

కుమార్తెపై వృద్ధ దంపతుల ఆరోపణ

కుక్కునూరు, న్యూస్‌టుడే: తమ కుమార్తె తమను వేధిస్తోందని, ఇదే విషయమై కులపెద్దలు పంచాయతీ చేసి, అన్యాయం అన్నందుకు వాళ్లపై కేసులు పెట్టిందని గుండంబోరు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు కరేటి ముత్తయ్య, చిట్టెమ్మలు ఆరోపించారు. ఈ మేరకు లిఖిత పూర్వకంగా పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. మూడు నెలలుగా ఈ వ్యవహారం జరుగుతుండటంతో తాము కులపెద్దలను ఆశ్రయించామన్నారు. పోలవరం పరిహారంగా వచ్చిన సొమ్ము కొంత సొంత అవసరాలకు వాడుకుందని, తమకున్న 30 గొర్రెలను తిరిగి తమకు అప్పగించాలని కులపెద్దలు కరేటి అప్పారావు తదితరులు తీర్పుచెబితే, వారిపై పోలీసుస్టేషన్‌లో కులం నుంచి బహిష్కరించారంటూ తప్పుడు ఫిర్యాదు చేసిందని వివరించారు. ఇందులో న్యాయం చెప్పిన పెద్దలపై కేసు పెట్టటం అన్యాయమని, అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

తమ బాధను తెలియజేస్తున్న వృద్ధ దంపతులు ముత్తయ్య, చిట్టెమ్మ

ఇరు పక్షాలపై కేసులు.. ఈ వ్యవహారానికి సంబంధించి కుక్కునూరు పోలీసుస్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు నమోదయ్యాయి. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుండంబోరు గ్రామానికి చెందిన చిమడబోయిన మంగమ్మ ఆమె కుటుంబ సభ్యులు మేకల లావణ్య, వెంకట్, మేకల రేఖశ్వేతలు తమపై దౌర్జన్యం, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆమె తల్లిదండ్రులు ముత్తయ్య, చిట్టెమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

● ఇదే వ్యవహారంలో చిమడబోయిన మంగమ్మ అనే మహిళ తనపై కులపెద్దలు దాడిచేసి, సామాజిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుపై కరేటి అప్పారావు, కరేటి సతీశ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు ధ్రువపత్రాల అందజేత

దుంపగడప(ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప వీవీగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య కార్పొరేషన్ ద్వారా ఫిష్ అండ్ సీ ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సును పూర్తి చేసిన 20 మంది విద్యార్థులకు గురువారం ధ్రువపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ కె.సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.లోకమాన్, సీపీడీసీ కార్యదర్శి పీబీ ప్రతాప్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కోర్సు నిర్వహణకు సహకరించిన సుమిత్ మెరన్ ఎక్స్‌పోర్ట్స్(ఏలూరుపాడు) డైరెక్టర్ సుధీర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాసుపుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం పంపిణీ ఎలా జరుగుతుందనే దానిపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో మండలాల వారీగా గురువారం ఆయన క్యాంపు కార్యాలయం నుంచి వీసీ నిర్వహించారు. వీఆర్వోలు రైతుల ఇళ్లకు వెళ్లి వాటిని అందజేయాలని వారి సమస్యల్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు ఒక రోజంతా గ్రామంలో ఉండి గ్రామసభ నిర్వహించి రైతుల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

సంక్రాంతి వేడుకల్లో ముగ్గులది ప్రత్యేక స్థానం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంక్రాంతి నెలరోజులు అందరూ ఇంటి ముందు వేసే ముగ్గులకు ప్రాచీన కాలం నుంచి ప్రత్యేక స్థానం ఉందని శ్రీవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు కె.వెంట్రాజు, కన్వీనర్ సీహెచ్.రంగసాయి గురువారం అన్నారు. సంక్రాంతి సంబరాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి రంగవల్లుల పోటీ విజేతలకు నర్సయ్యఅగ్రహారంలో ఉన్న సంఘ కార్యాలయంలో విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి వారు మాట్లాడారు. కమిటీ ఉపాధ్యక్షులు ఎ.సుబ్రహ్మణ్యం, బి.శ్రీనివాసరావు, యాదవ సంఘం పట్టణాధ్యక్షుడు కె.శ్రీనివాస్, సంగీత కళాకారుడు పి.ప్రసాద్, వివిధ పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసలి ఆలయ ప్రాంగణంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



భీమవరం: విజేతలైన విద్యార్థినులతో నిర్వాహకులు, అతిథులు

సీసలి(కాళ్ల), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా సీసలి షిర్డీ సాయిబాబా ఆలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన మహిళలకు ఆకివీడు పవన్‌సాయిశ్రీనివాస ఏజెన్సీ సతీష్‌కుమార్, నాగఅనుపమ దంపతుల సహాయంతో బహుమతులు అందజేశారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

HEALTH & CARE

మా పేషెంట్లకు గమనిక
డిసెంబర్ 2020 వరకు ఉన్న రోగి రికార్డులను మా కార్యాలయం నుండి తొలగిస్తున్నాము. మా రోగులలో ఎవరికైనా అవి అవసరమైతే దయచేసి 09-02-2026 నాటికి మీ ఐపీ రిజిస్ట్రేషన్ నంబర్ మరియు గుర్తింపు రుజువుతో మమ్మల్ని సంప్రదించండి.
సాయిసుధ హాస్పిటల్
జవహర్ వీధి, సాలిపేట, కాకినాడ
ఫోన్ : 0884-2361155, 2376634, 35
సెల్ : 95533 18888
saisudhahospital@gmail.com

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A.M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

PLOT FOR SALE

ఏలూరు, తంగెళ్ళమూడి దగ్గర అడ్వాన్స్ + ప్రతి నెల నెలా చెల్లించే ఇంటి అద్దెతోనే 1BHK & 2BHK ఫ్లాట్స్‌ను మీ స్వంతం చేసుకోండి. ✆ 93934 33333.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

గరగాలమ్మ జాతర ప్రారంభం

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం గరగాలమ్మ దివ్య శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి జాతర గురువారం ప్రారంభమైంది. అమ్మవారిని నిలబెట్టి ఉత్సవాలు మొదలుపెట్టారు. మావుళ్లమ్మ, సోమాలమ్మ తల్లి, పోతురాజు స్వామి ఆలయాలకు వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. ఈ నెల 15న మకర సంక్రాంతి రోజు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చేతుల మీదుగా జాతర ఉత్సవాలు నిర్వహించి, అనంతరం అన్న సమారాధన ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్బీచర్లలోని గంగాలమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఈ నెల 9 నుంచి 18 వరకు జరుగుతాయని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. 9న అమ్మవారిని నిలబెట్టడంతో ఉత్సవం ప్రారంభమవుతుందన్నారు. 17న అమ్మవారి సంబరం, 18న ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన ఉంటుందన్నారు.

నేడు సీడీపీవోతో ఫోన్ ఇన్

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలు, పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా? చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా? ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? ఇలాంటి సమస్యలను సీడీపీవో వి. ఊర్మిళ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం 'ఈనాడు- మీతోడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఇక్కడ పేర్కొన్న చరవాణి నంబరుకు నిర్దేశ సమయంలో ఫోన్‌చేసి పేరు, ఊరు, వివరాలతో పాటు సమస్య క్లుప్తంగా తెలియజేయడమే.

తేదీ: 9.1.2026 (శుక్రవారం)
సమయం: ఉదయం 10-11 గంటలు
చరవాణి నెంబరు: 94910 51578

వాసుదేవ పెరుమాళ్‌గా స్వామివారు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాస ప్రత్యేక మహోత్సవాల్లో భాగంగా పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఉత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని వాసుదేవ పెరుమాళ్‌గా అలంకరించి విశేష పూజలు చేశారు. పూజల అనంతరం రంగనాథస్వామి తిరుప్పావై ప్రవచనం పఠనం చేశారు.

గుడివల్లమ్మకు సముద్ర స్నానం

మొగల్తూరు, న్యూస్‌టుడే: రామన్నపాలెంలోని గుడివల్లమ్మకి గురువారం సముద్ర స్నానం చేయించారు. ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు అమ్మవారి గరగలను ఊరేగింపుగా పేరుపాలెంబీచ్‌కు తీసుకువెళ్లి సముద్ర స్నానాలు చేయించారు. అనంతరం సముద్ర జలాలు, మంగళవాద్యాలతో అమ్మవారిని తీసుకువచ్చారు.

వేడుకగా లక్ష తులసి పూజ

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా జనార్దనస్వామి ఆలయంలో గురువారం వేదపండితుల ఖండవల్లి రమణాచార్యుల బ్రహ్మత్వంలో వేద పండితులు, ఆలయ అర్చకులు పెద్దింటి సత్యశ్రీనివాస్ ప్రత్యేకాలంకారాలు, పూజలు, పంచామృతాభిషేకం, లక్షతులసిపూజ, పూర్ణాహుతి, శాంతి కల్యాణం వేడుకగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

వారాహి మాతకు.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: మల్లిపూడిలోని వారాహి మాతకు గురువారం పంచమి తిథి పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. పూజా భిషేకాల అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించారు.

వేంకటేశ్వరుడికి.. నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి పడమర కాపుల కొవెలలో వైభవ వేంకటేశ్వరుడికి ధనుర్మాస ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 24వ రోజైన గురువారం విశేష పూజలు చేశారు. తిరుప్పావైసేవ-అన్న హారతోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు.

సాయినాథుడికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఉన్న పలు సాయిబాబా ఆలయాల్లో గురువారం సాయిబాబాకు విభూతి అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించి పంచ హారతులు ఇచ్చారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

విద్యుద్దీపాల్లేక.. సూచికలు కానరాక..

పాలకొల్లు మార్కెట్, పెనుమంట్ర, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: చిన్న చిన్న జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల రహదారులు రక్తమోడుతున్నాయి. విద్యుత్తు దీపాలు, ప్రమాద సూచికలు లేకపోవడంతో ప్రమాదం ఎటువైపు నుంచి వస్తుందో తెలిసే లోపే వాహనదారుల జీవితాలు తెల్లారిపోతున్నాయి. ఫలితంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లో గత ఏడాదిలో జరిగిన 200 ప్రమాదాల్లో కొన్ని రాత్రులు వెలుతురు లేకపోవడం వల్ల జరిగాయని ప్రజలు అంటున్నారు.

● గత ఏడాది జులైలో రాజమండ్రి నుంచి నరసాపురం వెళ్తున్న ఓ వ్యక్తిని ఉల్లంపర్రు దగ్గర ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా ప్రాంతంలో వీధి దీపాలు, ప్రమాద సూచికలు లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

● బ్రాహ్మణచెరువు నుంచి వీరవాసరం వైపు వెళ్లే రోడ్డులో సుమారు అయిదు నెలల క్రితం ద్విచక్రవాహనదారుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. పోలమూరు శివారు ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో వీధి దీపాలు సరిగా లేకపోవడమే ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

● దిగమర్రు నుంచి మార్టేరు రోడ్డు, నరసాపురం నుండి సీతారాంపురం మధ్యలో, మార్టేరు నుంచి పెంటపాడు రాష్ట్ర రహదారి, వెలగలేరు తలుపులమ్మ గుడి సమీపంలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటికి ప్రధాన కారణం దీపాలు లేకపోవడమే. కాని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

రహదారుల్లో ప్రమాదాలు



పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో చీకటిగా ఉన్న ప్రాంతం

కారణాలు ఇవే: రాత్రి 10 తర్వాత జరిగే ప్రమాదాల్లో ఎక్కువ శాతం రహదారి కబడ్డ, ప్రమాదం సూచించే బోర్డులు, దీపాలు లేక సంభవిస్తున్నాయి. చాలా కూడళ్లలో దీపాలు పనిచేయని పరిస్థితి. ప్రమాదాలు జరిగే చోట రేడియం పెయింట్లు ఉంటే మంచిదని, నూతనంగా నిర్మించిన రోడ్లకు వీటిని వేయాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశీలిస్తాం: నూతనంగా నిర్మించిన రోడ్లకు ప్రచార బోర్డులు, రేడియం పెయింట్లు వేయడానికి సంబంధిత శాఖ అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకునేలా చూస్తాం.
- జి.శ్రీనివాస్, పాలకొల్లు గ్రామీణ సీఐ.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని కనక దుర్గమ్మ ఆర్చ్ రోడ్డులో పైపులైను లీక్ అవుతోంది. - జి. పరమేశ్వరరావు, నరసాపురం.
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.- కిశోర్, డీఈ, పురపాలక సంఘం.

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? పేరుపాలెం నుంచి పీచీతోట వెళ్లే వరకు కాలువగట్టుపై ముళ్లపొదలు పెరిగిపోయాయి. - రాంబాబు, మొగల్తూరు.
✔ చర్యలు చేపడతాం. - వెంకటనారాయణ, డీఈ, జలవనరులశాఖ.

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని ఏరియా ఆసుపత్రి సమీపంలో తాగునీటి సరఫరా పైపులైను నుంచి శుద్ధి జలాలు లీకవ్వడం వృథాగా పోతున్నాయి.-వీరాంజనేయులు
✔ మరమ్మతులు చేయిస్తాం. - ఆర్.గంగావరప్రసాద్, డీఈ, పురపాలక సంఘం.

తూడు తొలగించారు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పలు ప్రధాన పంట కాలువలు, ఉప కాలువలను కమ్మేసిన తూడు, డెక్క సమస్యపై గత నెల 11న 'పూడిక వేసి తూడు కమ్మేసి' అనే శీర్షికతో జలవనరులశాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు స్పందించారు. మండలంలోని పలు కాలువలు, ఉప కాలువల్లో తూడు, గుర్రపు డెక్క తొలగించారు.

ఆదమరిస్తే ముప్పే!

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లులో ప్రధాన కాలువపై నిర్మించిన వంతెన దెబ్బతిన ఇనుప చువ్వలు ఇలా బయటకు రావడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ వంతెన మీదుగా మండలంలో సగంచెరువు, అగర్తిపాలెం, గోరింటాడ గ్రామాలు ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇక్కడ వీధిదీపాలు కూడా లేకపోవడంతో రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై ఆర్‌అండ్‌బీ ఏఈ మూర్తి స్పందిస్తూ పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.

పశుపోషణతో ఆర్థిక ప్రగతి

బహుమతులు అందజేస్తున్న విప్ నాయకర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పశుపోషణకు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని విప్ బొమ్మిడి నాయకర్ సూచించారు. రామన్నపాలెంలో గురువారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం, దూడలకు అందాల పోటీలు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన నాయకర్ మాట్లాడారు. అందాల పోటీలో ఎంపిక చేసిన దూడల యజమానులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బందిల ఎలీషా, పశుసంవర్ధకశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసు సమాచార కేంద్రం పునరుద్ధరణ

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో పోలీసు సమాచార కేంద్రం పునరుద్ధరణకు ఆ శాఖ ఉన్నతాధికారులు నిర్ణయిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఇక్కడ ఉన్న సమాచార కేంద్రాన్ని 2022లో అప్పటి ప్రభుత్వం మూసివేసింది. గత కొన్నేళ్లుగా తుపానుల సమయంలో అమరావతి నుంచి యంత్రాలు తీసుకువచ్చి ఇక్కడ తాత్కాలికంగా ఏర్పాటు చేసి కేంద్ర కార్యాలయానికి సమాచారం చేరవేస్తున్నారు. వచ్చే ఏడాది గోదావరికి పుష్కరాలు, బంగాళాఖాతంలో అల్పపీడనాలు, తుపానులు తరచూ ఏర్పడుతుండటంతో ఈ ప్రాంతంలో సాంకేతిక మద్దతుకు సమాచార కేంద్ర ఏర్పాటు ఆవశ్యకతను డీఎస్పీ జి.శ్రీవేద అరవింద ఉన్నతాధికారులకు నివేదించారు. దీంతో సమాచార కేంద్రం పునరుద్ధరిస్తూ పోలీసు శాఖ ఐజీ చిరువోలు శ్రీకాంత్ ఆదేశాలు జారీ చేశారు. భీమవరం ఏఎస్సై దుర్గాప్రసాద్‌ను సమాచార కేంద్రానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం జడ్పీ పాఠశాలకు ఐడీబీఐ ఆర్థిక సహాయంతో రూ.70 వేలు విలువ చేసే కంప్యూటర్ టేబుల్స్, ఇన్వర్టర్, కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్లు గురువారం అందించారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి పేరూరి సూర్యవరప్రసాద్ ఐడీబీఐ బ్యాంకు ఏజీఎంగా పని చేస్తున్నారని, ఆయన చొరవతో పాఠశాలకు అవసరమైన వస్తువులు అందించారని బ్యాంకు మేనేజరు కె. లక్ష్మీప్రసన్న తెలిపారు.

యువతకు ఉపాధి శిక్షణ: జేసీ

తరగతులను ప్రారంభిస్తున్న రాహుల్‌కుమార్

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి నిమిత్తం ప్రభుత్వం మార్గదర్శకాలను సిద్ధం చేసిందని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉచిత శిక్షణ తరగతులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి 45 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు ఈ శిక్షణకు అర్హులన్నారు. కనీసం అయిదో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్య అర్హత ఉండాలన్నారు. శిక్షణ అనంతరం వారికి ధ్రువపత్రం ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేసి వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకునే విధంగా సహాయం అందిస్తామన్నారు. ఈ శిక్షణకు దూర ప్రాంతాల వచ్చే వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మంగపతి, నాబార్డు డీడీఎం నిశాంత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడదకు ఉపాయం

పరికరాన్ని అందజేస్తున్న శాస్త్రవేత్తలు

యలమంచిలి న్యూస్‌టుడే: కోతులను బెదిరించడం కోసం అగ్రికెనాల్ అనే శబ్దపరికరాన్ని ఉపయోగించవచ్చు అని శాస్త్రవేత్త నామాల శ్రీనివాసరావు అన్నారు. యలమంచిలి మండలం కనకాయలంక గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో కోతుల బెడదపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. సోలార్ కంచె ఏర్పాటు చేస్తే అత్యంత సమర్థంగా పని చేస్తుందన్నారు. తీగల్లో తక్కువ లోవోల్టేజ్‌లో ప్రసరించే విద్యుత్తు వల్ల వాటిని తాకితే కోతులకు భయం పుడుతుందని తెలియజేశారు. రైతులంతా ఈ విధానాన్ని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మల్లికార్జునరావు, బిందు ప్రవీణ, ప్రియదర్శిని, గ్రామ సర్పంచి, రైతులు నాయకులు పాల్గొన్నారు.

కోడిపందేల నిర్వహణ ఆపాలి

నరసాపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ పేరుతో డివిజన్‌లో కోడి పందేలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం డీఎస్పీ జి.శ్రీవేద అరవిందకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందించారు. ● కోడి పందేలు నిర్వహించకుండా చూడాలని కోరుతూ కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాదిరెడ్డి వనమయ్య రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.

ఏ నిమిషానికి ఎవరిని ముంచునో!

భయపెడుతున్న శిథిల వంతెనలు

వాసవీ పెనుగొండ, నరసాపురం గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పలు గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన వంతెనలు ప్రయాణికులు, వాహన చోదకులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రధాన మార్గాల్లో ఉన్న ఈ వంతెనలపై నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రయాణికులు భయపడుతున్నారు. పెనుగొండలో బాపూజీపురం వంతెన, పాలకొల్లు మండలం ఆగరు పంట కాలువ వంతెన, నరసాపురంలో వంతెనలు కొన్ని చోట్ల మరమ్మతులు చేస్తే కొంత సమస్య తీరే అవకాశముంది.

సీతారామపురం వద్ద

● పాలకొల్లు మండలం ఆగరు పంట కాలువపై వంతెన శిథిలస్థితికి చేరింది. రహదారి దిగబడిపోవడంతో రాత్రి సమయంలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు.

వాసవీ పెనుగొండ శివారు బాపూజీపురంలో

● వాసవీ పెనుగొండ శివారు బాపూజీపురంలో నరసాపురం కాలువపై నిర్మించిన వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో వంతెన చివరి భాగంలో మట్టి దిగపడటంతో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీంతో ధాన్యం, ఇతర సామగ్రి తరలింపులో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

● నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లో మూడు దశాబ్దాల క్రితం మురుగు, పంట కాలువలపై నిర్మించిన వంతెనలు నిర్మించారు. అవి అధ్వాన స్థితికి చేరడంతో నిత్యం రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మల్లవరం పెదలంక, మల్లవరం గ్రామాల మధ్య పంట కాలువపై నిర్మించిన వంతెన, కొత్తనవరసపురం, పాతనవరసపురం గ్రామాల మధ్య మురుగు కాలువపై నిర్మించిన వంతెన, బేతపూడిలో తొక్కోడు మురుగు కాలువపై నిర్మించిన వంతెనలు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటికి మరమ్మతులు చేపట్టాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

ర.భ.శాఖ డీఈ కిరణ్‌కుమార్ దృష్టికి సమస్య తీసుకెళ్లగా శిథిలస్థితికి చేరిన వంతెనల మరమ్మతులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

కళాశాలల్లో సంక్రాంతి ముందస్తు సంబరాలు

డీఎన్నార్ కాలేజీలో భోగి మంట

పాలకొల్లు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డీఎన్నార్ మహిళా కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం నిర్వహించారు. మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రధానాధ్యాపకురాలు టి. రాజరాజేశ్వరి ప్రారంభించారు. సంప్రదాయ వంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. డీఎన్నార్ కళాశాలలో హరిదాసు కీర్తనల మధ్య భోగి మంటలు వెలిగించి సంబరాలు జరిపారు. ప్రిన్సిపాల్ శోభారాణి అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పండగను ఆహ్లాదంగా చేసుకోవాలి

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: కోడి పందెలు, జూదాలకు దూరంగా ఉండాలని సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదంగా జరుపుకోవాలని సర్పంచి నక్కా శ్యామలాసోని తెలిపారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ జూదాలకు, మద్యానికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం ఆమె, నూతన పంచాయతీ కార్యదర్శి టి.కృష్ణారెడ్డి పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు, కొబ్బరి నూనె పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న తహసీల్దారు ఫాజిల్

రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

పోడూరు, న్యూస్‌టుడే: రీసర్వేతో రైతులకు భూ సమస్యల శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దారు మహమ్మద్ ఫాజిల్ అన్నారు. గురువారం వద్దిపర్రు గ్రామంలో రీసర్వేపై గ్రామ సభ నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో 1137.87 ఎకరాల్లో 241 సర్వే నెంబర్లు ఉండగా రీ సర్వే అనంతరం 2195 ఎల్‌పీఎం నంబర్లుగా కేటాయించామన్నారు. కార్యక్రమంలో సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

చౌక బియ్యం పట్టివేత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: చౌక దుకాణంలో ఇచ్చే బియ్యం అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్న ఘటన పాలకొల్లులో చోటు చేసుకుంది. ఏలూరు విజిలెన్సు ఎస్పీ సమాచారం మేరకు.. విజిలెన్సు, రెవిన్యూ, పౌరసరఫరా శాఖల అధికారులు గురువారం అర్ధరాత్రి పట్టణంలోని శంభునిపేటకు చెందిన కనమర్లపూడి శేషగిరిరావు నివాసం సమీపంలో 2టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కార్డుదారుల వద్ద రూ.17లు ధరకు కొనుగోలు చేసి రూ.20కి కోళ్లఫారం, చేపల, రొయ్యల చెరువులకు సరఫరా చేస్తున్నట్లు నిందితులు తెలిపారు. యజమాని శేషగిరిరావు, డ్రైవర్ పి.మోహన్‌కృష్ణను అదుపులోకి తీసుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

పది మంది బైండోవరు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పదిమందిని గురువారం బైండోవరు చేశామని ఎస్సై జి.వాసు తెలిపారు. సంక్రాంతి పండగకు సంప్రదాయం పేరుతో కోడి పందేల నిర్వహణ నిరోధ చర్యల్లో భాగంగా పదిమందిని తహసీల్దారు కోర్టులో హాజరు పరిచామన్నారు. వారిని వ్యక్తిగత పూచీకత్తుపై తహసీల్దారు విడుదల చేశారన్నారు.

మద్యం తాగి వాహనం నడిపినందుకు రూ.10వేలు అపరాధ రుసుము

నరసాపురం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన చోదకుడికి న్యాయమూర్తి రూ.10వేలు అపరాధ రుసుము విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 6న వాహన తనిఖీలు చేసిన సమయంలో మద్యం సేవించి వాహనం నడిపిన చలువపేటకు చెందిన ఎన్.శ్రీనుపై కేసు నమోదు చేశారు. నిందితుడికి అడిషనల్ సివిల్‌జడ్జి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు ఎస్.రాజ్యలక్ష్మి నిందితుడికి రూ.10వేలు అపరాధ రుసుము విధించారు.

భద్రతా ప్రమాణాలు పాటించాలి

మాట్లాడుతున్న అజ్మీర బద్ధు

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్లు వాహనం నడపటం నేరమని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అజ్మీర బద్ధు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పాలకొల్లు విశ్వ కళాశాలలో భద్రత నియమాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించిన వేగం, చరవాణిలో మాట్లాడడం వంటి ప్రయాణాలు ప్రమాదకరమని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

10 నుంచి షటిల్ టోర్నమెంట్

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని టేలరు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 10, 11 తేదీల్లో బొడ్డు విజయకుమార్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్(షటిల్) టోర్నమెంట్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనాలనే క్రీడాకారులు చరవాణి నంబర్లు 9866 327663, 98485 67723 సంప్రదించాలని సూచించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

సీతారామ్‌తో నాయకులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు కృషి చేయాలని నూతన జిల్లా అధ్యక్షుడు అంకెం సీతారామ్ అన్నారు. పదవి చేపట్టిన తర్వాత మొదటి సారి పాలకొల్లు విచ్చేసిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కొరగింజల హరికిరణ్ అధ్యక్షతన గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ కింది స్థాయి నాయకులతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి.భాస్కరరావు, బోనం రవి, షేక్ మహబూబ్‌జానీ, కె.రాజకుమార్, డా.నామగిరి తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉంటేనే భవిష్యత్తు

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

యలమంచిలి, న్యూస్‌టుడే: యువత వ్యసనాలకు దూరంగా ఉంటేనే చక్కని భవిష్యత్తు ఉంటుందని నరసాపురం బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.నాగేశ్వరరావు సూచించారు. యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. జాతీయ యువజన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు టి.ప్రసాద్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, జేసుప్రసాద్, దానయ్యనాయుడు పాల్గొన్నారు.

పాత నేరస్థులకు అవగాహన

కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో మద్యం అక్రమ విక్రయాలు, రవాణా, వినియోగం వంటివి నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాలకొల్లు ఎక్సైజ్ శాఖ సీఐ మద్దాల శ్రీనివాస్ హెచ్చరించారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో పాత నేరస్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి పండగ నిమిత్తం వచ్చేవారికి చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల మద్యం తరలిస్తున్నారన్నారు. అలా తరలిస్తే వారిపై చట్టపరమైన శిక్ష వేసి వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు.

శ్రేష్ఠ పరీక్షల్లో ప్రతిభ

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్‌టీఏ నిర్వహించిన శ్రేష్ఠ 2026లో దేవ జడ్పీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు వీరవల్లి సత్య ప్రియరామ్ గురువారం తెలిపారు. 8వ తరగతి చదువుతున్న దొడ్డి శాంతి (747), నేతల శ్రీ విద్యప్రసాద్(954), కె.జస్వంత్ (2398), ఎన్.సంధ్య (2963) ఆలిండియా ర్యాంకులు సాధించినట్లు చెప్పారు.

భూ యజమానులకు హక్కు పత్రాలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: భూ యజమానులందరికీ హక్కు పత్రాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆర్డీవో దాసి రాజు అన్నారు. తహసీల్దారు రాజకిశోర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన 'మీ భూమి మీ హక్కు' గ్రామసభలో ఆర్డీవో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పలువురు రైతులకు హక్కు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 12 మందికి ఉద్యోగాలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 12మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని ప్రధానాధ్యాపకుడు వెంకటేశ్వరరావు తెలిపారు. అడ్వైజర్ ఇన్విటేషన్ హబ్, మైస్కూల్, టెక్ మార్క్ సంస్థలు ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించగా 56మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు.

అవి ఇవి అన్నీ

వివేకానంద బోధనలు..

యలమంచిలి, న్యూస్‌టుడే: వివేకానందుని బోధనలు ఉన్నతికి బాటలు పరిచే అత్యుత్తమ మార్గాలని అనంతపురం రామకృష్ణ మిషన్‌కు చెందిన స్వామి అర్చనానంద అన్నారు. యలమంచిలి మండలం కాజ తూర్పు ఉన్నత పాఠశాలలో విద్యార్థులనుద్దేశించి ఆయన గురువారం ప్రసంగించారు. నేటి విద్యార్థులు, యువత వివేకానందుని బోధనలు చదివి అర్థం చేసుకుంటే లక్ష్యసాధనలో ముందు నిలుస్తారని తెలిపారు. వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చేస్తున్న పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

'సహకారం' మరువలేం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మృత్యుంజయ విశాల సహకార సంఘానికి 40 ఏళ్ల పాటు కార్యదర్శిగా చేకూరి ఉమామహేశ్వరరావు అందించిన సేవలు మరువలేనివని త్రిసభ్య కమిటీ, సిబ్బంది అన్నారు. విశ్రాంత కార్యదర్శి ఇటీవల మృతి చెందారు. గురువారం సంతాప సమావేశం ఏర్పాటు చేసి, నివాళులర్పించారు. కె.భాస్కరరావు, బి.శ్రీరామమూర్తి, వై.విష్ణుమూర్తి పాల్గొన్నారు.

నూతన కార్యదర్శుల ప్రమాణ స్వీకారం

వాసవీ పెనుగొండ, మొగల్తూరు న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండ పంచాయతీ నూతన కార్యదర్శిగా టి.కృష్ణారెడ్డి, మొగల్తూరు పంచాయతీ కార్యదర్శిగా బొండాడ పరమేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఆరోగ్యమందిర్‌కు జాతీయస్థాయి గుర్తింపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పంచాయతీ పెదపల్లవపాలెంలోని ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ సేవల్లో జాతీయస్థాయి గుర్తింపు సాధించింది. గతేడాదిలో అందించిన సేవలకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కేవెల్ పార్వతి, జి.హెనా, యంఎల్‌హెచ్‌పీ ఇంజేటి దివ్యశ్రీ ఏఎన్ఎం సత్యవతి, ఆశా వర్కర్లలను సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.

లక్ష్యానికి అనుగుణంగా పనులు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: లక్ష్యానికి అనుగుణంగా కంపోస్టు పిట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డ్వామా పీడీ అప్పారావు సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఆచంట నియోజకవర్గ పరిధిలోని ఉపాధి హామీ పథక అనుసంధానమైన వివిధ శాఖాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల్లో గుర్తించిన పనులకు యుక్తధారలో ఎన్ని పనులకు ప్రతిపాదించారో ఆరా తీశారు. సీసీ రహదారుల, మ్యాజిక్ డ్రెయిన్ల పురోగతిని తెలుసుకున్నారు. వివిధ అంశాలపై మండలాల వారీగా సమీక్ష చేసి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

స్వామియే శరణం అయ్యప్ప

స్వామికి పద్దెనిమిది మెట్ల అలంకరణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలో గురువారం అయ్యప్ప గురుస్వామి వాడపల్లి హనుమంతాచార్యులు, శివాచార్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పడి పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పద్దెనిమిది మెట్లు రకరకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరణ చేసి స్వామిని కొలువుదీర్చారు. అనంతరం స్వామికి విశేష సేవలు, ప్రత్యేక అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో మాలధారులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సదస్సులో పాల్గొన్న న్యాయమూర్తి, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నాలుగో అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి అన్నారు. జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా తణుకు మండలం వేల్పూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగించడం వల్ల కలిగే అనర్థాలపై గురువారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ముత్యాల హారతి ఇస్తున్న గోపికలు

కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా రామచంద్రరావుపేటలోని శ్రీకృష్ణ మందిరంలో గురువారం 40 మంది గోపికలతో శ్రీకృష్ణుడికి ముత్యాల హారతి సమర్పించారు. తెల్లవారుజామునే స్వామికి అభిషేకం, సహస్రార్చన చేయగా భక్తులు లక్ష్మీ అష్టోత్తరం, శ్రీకృష్ణాష్టకం పఠించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయ కార్యదర్శి ఐందుకూరి మోహనరాజు, పిడుగు మోహనరావు సహకారం అందించారు.

కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించండి

ఏలూరు అర్బన్, గ్రామీణ- న్యూస్‌టుడే: కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించాలని ఏపీ కోకో రైతుల సంఘ నాయకులు కె.శ్రీనివాస్, సుబ్రహ్మణ్యేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. నగరంలోని తన కార్యాలయంలో ఎంపీ మహేశ్‌కుమార్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కోకో పంట పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. విదేశీ కోకో దిగుమతులపై సుంకాలు పెంచాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలు అనుసంధానిస్తూ కోకో గింజలు కొనుగోలు చేయాలని వారు కోరారు. ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

పేదల బియ్యం.. దళారుల భోజ్యం
ఆగని అక్రమ రవాణా

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా పేదలకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయి. క్షేత్రస్థాయిలో నిఘా కొరవడటంతో రేషన్ బియ్యం యథేచ్ఛగా నల్లబజారుకు తరలిపోతున్నాయి. తణుకు నియోజకవర్గం అత్తిలి మండలంలో భారీ ఎత్తున ఈ దందా కొనసాగుతున్నా అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేపడుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. జిల్లాలోని నలుమూలల నుంచి అత్తిలి, ఉరదాళ్లపాలెం కేంద్రాలుగా దళారులు రేషన్ బియ్యాన్ని ద్విచక్ర వాహనాల్లో తీసుకొచ్చి భారీ ఎత్తున నిల్వ చేసి కాకినాడ, మండపేట ప్రాంతాలకు రాత్రి సమయాల్లో లారీలతో తరలిస్తున్నారు.

కొరవడిన నిఘా

ప్రతి నెలా ఒకటి నుంచి 15 వరకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తారు. క్షేత్రస్థాయిలో రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ పర్యవేక్షించాల్సిన పౌర సరఫరాల శాఖ మండల అధికారులు క్షేత్రస్థాయిలో కనిపించడంలేదు. దీంతో వీధివీధినా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ లబ్ధిదారుల నుంచి బియ్యం కిలో రూ.18 చొప్పున దళారులు కొనుగోలు చేస్తున్నారు. వాటిని అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం, అత్తిలి, పాలి, పాలూరు ప్రాంతాల్లో నిల్వ చేసి అనంతరం లారీల్లో రాత్రికి రాత్రే తరలించేస్తున్నారు.

ద్విచక్రవాహనాల ద్వారా తరలిస్తున్న పేదల బియ్యం

తణుకు నియోజకవర్గంలో ఇలా..

మండలం	మొత్తం రేషన్ దుకాణాలు	ఎండీయూ వాహనాలు	మొత్తం రేషన్ కార్డులు	నెలలో పంపిణీ చేసే బియ్యం(క్వింటాళ్లు)
అత్తిలి	38	15	21900	2876
తణుకు	72	27	43548	6268
ఇరగవరం	38	13	22312	3900

మొక్కుబడిగా కేసులు..

విజిలెన్స్ అధికారుల తనిఖీలో పట్టుబడితే తప్ప చౌక బియ్యం అక్రమ తరలింపు వ్యవహారం బయటకు రావడం లేదు. అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారులకు సమాచారం వచ్చినప్పుడు మాత్రమే వారొచ్చి కలిసి దాడులు చేయడం తప్ప నేరుగా రెవెన్యూ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఏదో మొక్కుబడిగా కేసులు నమోదు చేసి మమ అనిపించడం వల్లే పేదల బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టపడటంలేదని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై మండల రెవెన్యూ అధికారుల వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా చౌక బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం : 99488 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం : 63005 79402
అత్తిలి : 91548 46774

తాడేపల్లిగూడెం పట్టణ, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం గాంధీ బొమ్మ సెంటర్‌లో కూరగాయ మరుగుదొడ్ల కోసం తవ్విన గుంత, మట్టి గుట్ట రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. - రాజేంద్ర
✔ మట్టిని సరిచేసేలా చర్యలు చేపడతాం - వెంకటేశ్వరరావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్
? తాడేపల్లిగూడెం శేషమహల్ రోడ్డు శశికుమార్ ఆసుపత్రి ఎదురు రోడ్డులో చెత్తపేరుకుపోయి దుర్వాసన వస్తోంది - ప్రసాద్
✔ చెత్తను తొలగింపజేస్తాం - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

లయన్స్ క్లబ్ సభ్యులను సత్కరించిన నిర్వాహకులు

సందడిగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

తణుకు, న్యూస్‌టుడే: తారకపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గెట్ మెంబర్ వావిలాల సరళాదేవి అధ్యక్షతన గురువారం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు, చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణతోపాటు, భోగిపళ్లు, గొబ్బెమ్మల పాటలు, భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, గాలి పటాలు ఎగరవేయడం, మెహందీ వంటి కార్యక్రమాలు సందడిగా సాగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ రాష్ట్ర ఛైర్మన్ మేకా శ్రీరామ్ సురేష్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎం.ఎ.వి.ప్రదీప్, పి.సుభాష్ బాబు, జిల్లా గవర్నర్ ఎన్వీవీఎస్ పాపారావు నాయుడు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేసి వావిలాల సరళాదేవి, రమేష్ దంపతులను సత్కరించారు. జిల్లా వైస్ గవర్నర్ డి.సుబ్బారావు, క్లబ్ అధ్యక్షుడు పవన్‌కుమార్, కార్యదర్శి రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ అందరికీ ఆదర్శం

విగ్రహాన్ని ఆవిష్కరించిన రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: ఏ సౌకర్యం లేని రోజుల్లో వచ్చిన ప్రతి ఒక్కరి ఆకలి తీర్చిన మహోన్నతురాలు డొక్కా సీతమ్మ అని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కొనియాడారు. స్థానిక వైవిఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో డొక్కా సీతమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో మంది మహనీయులను గుర్తుంచుకునేలా వారి పేర్లను వివిధ పథకాలకు పెడుతూ భవిష్యత్తరాలకు ఆదర్శంగా నిలిచేలా కూటమి కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆలోచన మేరకు డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి పెట్టడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు విద్యార్థులకు అన్ని విధాల సదుపాయాలను సమకూర్చి విద్యకు కూటమి పెద్దపీట వేస్తోందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

ఎల్.అగ్రహారం(తాడేపల్లిగూడెం పట్టణ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఎల్.అగ్రహారం పరిధిలో టిడ్కో గృహాల వద్ద పురపాలక కమిషనర్ ఎం.ఏసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే కబడ్డీ, క్రికెట్ తదితర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. రంగవల్లులను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవానికి న్యాయం జరిగేలా ఉచిత విద్య, వైద్యం, వృద్ధాప్య పింఛన్లు అమలు పరుస్తూ ప్రజా జీవన ప్రమాణాలను పెంచేలా పనిచేస్తున్నామన్నారు. టిడ్కో కాలనీలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మెట్టు ఎక్కలేనివారికి లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. నాయకులు వర్తనపల్లి కాశీ, పుల్లా బాబీ, గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు, చాపల రమేష్, గుండుమోగుల పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

రంగవల్లులు తిలకిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

పేదలకు మెరుగైన వైద్యం

గణపవరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారి వి.ప్రసాద్ అన్నారు. సరిపల్లెలోని ఆరోగ్య, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆయన సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న సంచార చికిత్స శిబిరాన్ని పరిశీలించారు. వైద్యాధికారి ఓంకార్‌నాథ్‌తో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల నమోదు, క్షయ బాధితుల గణాంకాలు, యుక్త వయసు ఆడ పిల్లల్లోని సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట సీహెచ్‌వో విల్సన్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

అమర జీవి జలధార పనులకు శంకుస్థాపన

ఇరగవరం, న్యూస్‌టుడే: అమర జీవి జలధార- జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రేలంగి శివారు కేతావారిపాలెం, అంతర్వేదారిపేట, చుక్కావానితోట ప్రాంతాల్లో నిర్మించనున్న రిజర్వాయర్ల పనులకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు కూటమి నాయకులు గురువారం శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చుక్కా సాయిబాబా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతిస్తోందన్నారు. సర్పంచి చేబ్రోలు స్వరాజ్యం, ఏఎంసీ డైరెక్టర్ కాసగాని రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు హాజరయ్యారు.

జలధార పనులకు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు

మత్స్యశాఖ ఎఫ్‌డీవోపై చర్యలు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల మత్స్య శాఖాధికారి రవికుమార్(ఇన్‌ఛార్జి)పై ఆ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖరరెడ్డి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. అడవికొలను పంచాయతీ నాగన్నమిల్లికి చెందిన రైతు గంగుల వెంకట కృష్ణారావు తన 2.45 సెంట్ల పొలాన్ని చేపల చెరువుగా తవ్వుతుండగా.. ఎఫ్‌డీవో అడ్డుకున్నారు. తవ్వకానికి ఎలాంటి అనుమతుల్లేవని రైతుకు నోటీసు ఇచ్చారు. దీనిపై కృష్ణారావు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం కైకలూరు ల్యాబ్ అధికారి బి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టగా.. అభియోగాలు వాస్తవమేనని తేలాయి. దాంతో రవికుమార్‌పై శాఖాపరంగా చర్యలు తీసుకున్నారు.

తెదేపా కార్యకర్తల పోరాటాలు మరువలేనివి

తణుకు, న్యూస్‌టుడే: ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సైతం తెదేపా కార్యకర్తలు, నాయకులు ఎన్నో పోరాటాలు చేశారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా నిర్వహించిన ఇంటింటికీ కార్యక్రమంలో బూత్ ఇన్‌ఛార్జులుగా తెదేపా కార్యకర్తలు చేసిన కృషిని అభినందిస్తూ గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు ఆయన ధ్రువపత్రాలు అందజేసి మాట్లాడారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందన్నారు. కుటుంబ సాధికార కార్యకర్తల నుంచి బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, గ్రామ, వార్డు, మండల కమిటీలతోపాటు నియోజకవర్గంలోని వివిధ అనుబంధ విభాగాలు, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీల్లో అవకాశాలు కల్పించామన్నారు. 2029లో జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా మరింత కృషి చేయాలని ఆయన కోరారు.

అధ్వానంగా పుంత మార్గం

రేలంగి శివారు చుక్కావానితోట నుంచి అత్తిలి మండలం పాలి వెళ్లే పుంత మార్గం గోతులు పడి అధ్వానంగా తయారైంది. వ్యవసాయ పనులకు వెళ్లాలన్నా, ధాన్యం తరలించాలన్నా ఇబ్బంది పడాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. సమీపంలోని అత్తిలి రైల్వేస్టేషన్‌కు చేరాలన్నా దగ్గరి దారి. ఇదే మార్గంలో తక్కెళ్లమ్మ అమ్మవారి గుడి ఉంది. మొక్కులు తీర్చుకునేందుకు వెళ్లాలంటే వర్షాకాలంలో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుంత మార్గాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇరగవరం**

పరికరాలు వచ్చాయి.. ఆటలే తరువాయి

న్యూస్‌టుడే, పెంటపాడు(తాడేపల్లిగూడెం టూటౌన్,) : పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గతంలో కన్నా మిన్నగా విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలు ఆడుకునేందుకు సామగ్రిని సమకూరుస్తోంది. విద్యార్థుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలల వారీగా పరికరాల జాబితాను సేకరించి సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో క్రీడా కోటా రెండు నుంచి మూడు శాతానికి పెంచడంతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తోంది. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పెంటపాడు, తాడేపల్లిగూడెం మండలాల్లోని అన్ని పాఠశాలకు త్వరలో క్రీడా పరికరాలు అందజేయనున్నారు.

చిన్నారులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెంటపాడు	65	3,606
తాడేపల్లిగూడెం	93	7,539

విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి

ఒకే తరహా సామగ్రి పంపిణీ

తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అవసరమైన క్రీడా పరికరాల కోసం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఇండెంట్లు తీసుకుని సమకూర్చారు. స్థాయి మేరకు ఉన్నత పాఠశాలకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు, ప్రాథమికోన్నత రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు, ప్రాథమికకు రూ.5 వేల నుంచి రూ.10 వేలలోపు విలువ చేసే కిట్లు సరఫరా చేశారు. అథ్లెటిక్స్‌కు సంబంధించి అన్ని పాఠశాలలకు ఒకే తరహా సామగ్రి అందిస్తారు. ఒక్కో కిట్లో సుమార్ 23 రకాల ఆట వస్తువులున్నాయి. విద్యార్థులు ఆటల్లో రాణించేందుకు ప్రభుత్వం అందించిన పరికరాలు ఎంతగానో దోహదపడతాయని ఉప విద్యాశాఖాధికారి టీవీ రామకృష్ణ పేర్కొన్నారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

ఇరగవరం, న్యూస్‌టుడే: రీసర్వే పూర్తయిన ఓగిడి, అయినపర్రు గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. 145 మందికి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశామని తహసీల్దార్ ఎం.సుందరరాజు తెలిపారు. ఈ నెల 9న ఏలేటిపాడు సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహిస్తామని ఆయన వివరించారు.

పాఠశాలలో భోజనాల పరిశీలన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాలను పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నాగార్జున పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనాలను ముందుగా రుచి చూసి, నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించండి

తణుకు, న్యూస్‌టుడే: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనెజువెలా అధ్యక్షుడిపై దాడిని, యుద్ధోన్మాదాన్ని ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పీవీ ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. అమెరికా చర్యను నిరసిస్తూ గురువారం స్థానిక అమరవీరుల భవనం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రతాప్‌తోపాటు పట్టణ కార్యదర్శి అజయ కుమారి మాట్లాడుతూ వెనెజువెలాపై ట్రంప్ వ్యవహరించిన తీరుని ప్రపంచంలో అన్ని దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయన్నారు. భారత్ ఎలాంటి ప్రకటన ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రపంచంలో ఎక్కడ సహజ వనరులున్నా అమెరికా బెదిరింపులకు పాల్పడుతూ దోచుకోవడం దారుణమన్నారు. ఐక్య రాజ్యసమితి కట్టడి చేయకపోవడం బాధాకరమన్నారు. రంగారావు, కృష్ణ నాగేశ్వరరావు, ఉష తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి శిక్షణ: జేసీ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి నిమిత్తం ప్రభుత్వం మార్గదర్శకాలను సిద్ధం చేసిందని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉచిత శిక్షణ తరగతులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి 45 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు ఈ శిక్షణకు అర్హులన్నారు. కనీసం అయిదో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్య అర్హత ఉండాలన్నారు. శిక్షణ అనంతరం వారికి ధ్రువపత్రం ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేసి వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకునే విధంగా సహాయం అందిస్తామన్నారు. ఈ శిక్షణకు దూర ప్రాంతాల వచ్చే వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మంగపతి, నాబార్డు డీడీఎం నిశాంత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాలలో 2025-26 డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్, తృతీయ సంవత్సరం అయిదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కరస్పాండెంట్ విష్ణుమోహన్ గురువారం విడుదల చేశారు. **https://results.sircrreddycollege.ac.in/** వెబ్‌సైట్‌లో ఫలితాలు చూడొచ్చన్నారు. సమాధాన పత్రాల పునఃమూల్యాంకనానికి ఈ నెల 21 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీక

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండగ ప్రతీక అని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. చేబ్రోలులోని ఓ పాఠశాలలో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భోగి నుంచి కనుమ వరకు విద్యార్థులు పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలపై భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు.

భోగి పళ్లు పోస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

కాలువల ప్రక్షాళనకు కృషి: ఉపసభాపతి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఉండి నియోజకవర్గంలోని అన్ని సాగు, మురుగు కాలువల ప్రక్షాళనకు కృషి చేస్తున్నామని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. గురువారం ఆయన ఆకివీడు మండల పరిధిలో పర్యటించారు. తొలుత కోళ్లపర్రు వద్ద నక్కలకాలువలో తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులను పరిశీలించారు. చినకాపవరంలో వ్యాయామశాలను ప్రారంభించారు. తర్వాత గుమ్ములూరులోని వేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత గురించి తెలుసుకున్నారు. పల్లం కావడంతో ఆలయంలోకి వర్షం నీరు వస్తోందని భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెదేపా మండల అధ్యక్షుడు కోపల్లి సాయిబాబు, సుంకర సుబ్రహ్మణ్యం, అర్చకులు వివరించారు. జీర్ణావస్థకు చేరుకుంటున్న ఆలయ పునఃనిర్మాణానికి దాతలు ముందుకొస్తే తనవంతు కృషి చేస్తానని ఉపసభాపతి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆకివీడు సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరికి 20 రోజుల జైలు

భీమడోలు, న్యూస్‌టుడే: గుండుగొలనులో బుధవారం రాత్రి పూటుగా మద్యం తాగి గలాట చేసిన ఇద్దరు యువకులకు 20 రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై మదీనాబాషా తెలిపారు. ఆయన కథనం మేరకు.. గ్రామానికి చెందిన బోడ అర్జున్, బోడ విశ్వవర్ధన్ మద్యం తాగి గొడవ పడుతూ ప్రజలకు అసౌకర్యం కలిగించారు. కొందరు డయల్ 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో.. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని ఏలూరు జిల్లా న్యాయస్థానంలో హాజరుపరచగా.. న్యాయమూర్తి కె.వి.మహేశ్వరి ఒక్కొక్కరికి 20 రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై పేర్కొన్నారు.

అదనంగా వసూలు చేస్తే చర్యలు

ఆకివీడు, న్యూస్‌టుడే: వంట గ్యాస్ వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేసేవారిపై చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన ఆకివీడు సిద్దాపురం రోడ్డులోని హెచ్‌పీ గ్యాస్ డీలర్ కార్యాలయం వద్ద ఉజ్వల పథకం ద్వారా 50 మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, తహసీల్దార్ ఫరూక్, ఆర్ఐ ఆంజనేయులు, డీలర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మద్యం తాగిన వాహన చోదకుడికి రూ.10వేలు జరిమానా

నరసాపురం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన చోదకుడికి న్యాయమూర్తి రూ.10వేలు అపరాధ రుసుము విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 6న వాహన తనిఖీలు చేసిన సమయంలో మద్యం సేవించి వాహనం నడిపిన చలువపేటకు చెందిన ఎన్.శ్రీనుపై కేసు నమోదు చేశారు. నిందితుడికి అడిషనల్ సివిల్ జడ్జి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు ఎస్.రాజ్యలక్ష్మి నిందితుడికి రూ.10వేలు అపరాధ రుసుము విధించారు.

వైకాపా ర్యాలీ..

ప్రజలకు అభివాదం చేస్తున్న రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైకాపా బాధ్యుడిగా నియమితులైన వడ్డి రఘురామ్ నాయుడు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జగన్‌ను కలిసి తొలిసారిగా తాడేపల్లిగూడెం వచ్చిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. పడాల ముత్యాలమ్మ ఆలయం నుంచి కార్యకర్తలు కార్లు, మోటారు సైకిళ్లతో ర్యాలీగా ఆయన్ను పట్టణంలోకి తీసుకొచ్చారు. ర్యాలీలో గొర్రెల శ్రీనివాస్, దారపురెడ్డి శ్రీనివాస్, సబ్బితి బ్రహ్మయ్య, ఎంపీపీ పొనుకుమాటి శేషులత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లీగల్ సెల్ అధికార ప్రతినిధి నియామకం

తణుకు, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర లీగల్ సెల్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్‌గా తణుకు పట్టణానికి చెందిన వెలగల సాయిబాబా రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో పలువురు న్యాయవాదులు ఆయన్ను సత్కరించారు.

మురుగుతో తిప్పలు.. ఎన్నాళ్లీ అవస్థలు..?

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక నిట్ కళాశాల నుంచి వెలువడుతున్న మురుగు నీటిని ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలోకి మళ్లిస్తున్నారు. దీంతో ఆ ప్రదేశం మొత్తం మురుగుతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. పరిసర ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆ స్థలాన్ని ఆనుకొని రూపానగర్, హౌసింగ్ బోర్డుకాలనీతో పాటు ఇతర లేఅవుట్లు ఉన్నాయి. పగలంతా దుర్వాసన.. రాత్రి దోమల బెడదతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. నిట్ ప్రాంగణం నుంచి వచ్చే మురుగంతా ప్రహరీ పక్క నుంచి నిర్మించిన డ్రెయినేజీ ద్వారా గణేష్ నగర్‌కు చేరుకుని అక్కడి నుంచి హౌసింగ్‌బోర్డు కాలనీ పక్కనే గల పుంతరోడ్డుకు ఆనుకొని నిర్మించిన డ్రెయిన్‌లో కలపాల్సి ఉంది. కానీ డ్రెయినేజీ నిర్మాణం పూర్తికాకపోడం, కొన్ని చోట్ల పూర్తయినా మట్టితో పూడికపోవడం వల్ల మురుగు నీటిని ఖాళీ ప్రదేశంలోకి మళ్లిస్తున్నారని పరిసర కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిట్ ప్రహరీ గోడ పక్క నుంచి వస్తున్న మురుగు

నిట్ ఎదురుగా ఖాళీ స్థలంలో ఇలా..

కష్టపడి ఇళ్లు నిర్మించుకున్నామని.. ఇప్పుడీ పరిస్థితితో ఇక్కడ నివాసం ఉండలేకపోతున్నామని వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి మిగిలిపోయిన డ్రెయినేజీ పనులను వెంటనే పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

(c) eenadu

ముగిసిన అధ్యయనోత్సవం



ఒంటిమిట్ట, రాజంపేట, న్యూస్‌టుడే: పవిత్ర ధనుర్మాసంలో భాగంగా గత నెల 19న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ప్రారంభమైన అధ్యయనోత్సవాలు గురువారంతో ముగిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని ఆధ్యాత్మిక దివ్యానుభూతి పొందారు. ● రాజంపేట పట్టణం రాంనగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో శివ లింగాకారంలో సహస్ర దీపాలను వెలిగించారు. సాయంత్రం చేపట్టిన పల్లకీ సేవలో భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవం.. నృత్య సంబరం

రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో సినీ నటులు, కళాకారులు గురువారం సందడి చేశారు. ఆ కళాశాల వార్షికోవత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వర్ధమాన సినీ నటి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కొద్దిసేపు నృత్యం చేశారు. - **న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ**

వారసత్వ ఉత్సవం.. ఎందుకు ప్రత్యేకం?

జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రమైన గండికోటలో ఆది, సోమ, మంగళవారాల్లో వారసత్వ ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు సాగుతున్నాయి. ఇప్పటి వరకు అయిదుసార్లు నిర్వహించగా.. ఇది ఆరో సారి. ఇందుకు కూటమి ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధులు విడుదల చేసింది. అసలు వారసత్వ ఉత్సవాలు అంటే ఏమిటి? ఎందుకు నిర్వహించుకుంటారో తెలుసుకుందాం.

తెలుసుకోవాలి ఈతరం

ప్రాచీన కట్టడాలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను వారసత్వంగా పేర్కొంటాం. ఈ తరానికి వాటి ఔన్నత్యం తెలిపి గౌరవించడం అలవరచుకునేందుకు వారసత్వ ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. తద్వారా విభిన్న సమాజాలు, సంస్కృతులపై సంపూర్ణ అవగాహన కలుగుతుంది. ● కట్టడాలను సందర్శించడం ద్వారా చారిత్రక మూలాలపై అవగాహన కలుగుతుంది.

మెరుగైన ఉపాధికి దోహదం

ఉత్సవాల నిర్వహణతో స్మారక చిహ్నాలు, చారిత్రక కట్టడాలు వంటివి సందర్శకులను ఆకర్షిస్తాయి. ఫలితంగా మెరుగైన ఉపాధితో పాటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ప్రాచీన కట్టడాలను కాపాడుకోవాలని, చుట్టూ ఉన్న ప్రకృతిని పరిరక్షించాలనే స్పృహ కలుగుతుంది. ఇది సుస్థిరాభివృద్ధికి దారి తీయడంతో పాటు సామాజిక ఐక్యతకు బాటలేస్తోంది.

దుర్భేద్యానికి 903 ఏళ్లు



'గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా'గా పిలుచుకునే గండికోటకు శుక్రవారంతో 903 ఏళ్లు నిండాయి. పెన్నా, చిత్రావతి రెండు నదులు కలిసే చోట కొండల మధ్య సహజ సిద్ధంగా ఏర్పడిన గండి ప్రదేశానికి సమీపంలో కల్యాణ చాళుక్య రాజు అహవమల్లకు సామంతుడైన కాకరాజు కోట నిర్మాణానికి 1123 జనవరి 9న శ్రీకారం చుట్టారు. దీంతో 'గండికోట' అనే పేరొచ్చింది.

● ఇది సముద్ర మట్టానికి 1,670 అడుగుల ఎత్తున ఉంటుంది.

● కాయస్థ, కాకతీయ, విజయనగర, పెమ్మసాని, కుతుబ్ షాహీల పాలనలో శత్రుదుర్భేద్యంగా మారింది.

● 1650లో కుతుబ్ షాల మంత్రి మీర్ జుమ్లా స్వాధీనం చేసుకున్నారు.

● 1800 తర్వాత ఆంగ్లేయుల చేతిలోకి వెళ్లింది.

- **ఈనాడు కడప**

సాహసమే చెయ్ డింబకా
అన్నది గండికోట

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: యువజనం సాహస కృత్యాలపై ఎంతగానో ఆసక్తిచూపుతోంది. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గండికోట వారికి ఓ స్వర్గధామంగా నిలుస్తోంది. ఈ నెల 11, 12, 13న తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు ప్రాధాన్యమిస్తోంది. పెన్నా, చిత్రావతి రెండు నదులు కలిసే చోట.. కొండల మధ్య సహజసిద్ధంగా ఏర్పడిన బ్రహ్మాండమైన గండి.. ఆ సమీపంలోనే పర్వతంపై ఠీవిగా నిలిచి కనిపించే కోట. ఆకాశ విహారానికి అవకాశం కల్పిస్తోంది.

2019లో పునాదులు

ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోటలో సాహస క్రీడలకు ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో 2019న అప్పటి తెదేపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 3 కోట్ల నిధులతో సాహస క్రీడా శిక్షణ కేంద్రానికి సంబంధించిన భవనాన్ని ప్రారంభించారు. చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అధికారి శేఖర్ బాబు ఆధ్వర్యంలో పర్వతారోహణలో నైపుణ్యం పెంచిన ఎనిమిది మంది శిక్షకులతో సాహస క్రీడలకు సంబంధించిన రాక్ క్లైంబింగ్, నావిగేషనల్ నైపుణ్యం, సాహస క్రీడలపై కఠిన పరిజ్ఞానం, జార్మింగ్, బౌల్డరింగ్, ట్రెక్కింగ్, ఏటీవీ రైడ్స్‌పై శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణ పొందుతున్న విద్యార్థులు

సాహస కృత్యాలపై ఆసక్తితో చాలా మంది ఇక్కడ కొద్దిరోజులపాటు ఉండి ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులకు సాహస క్రీడలపై శిక్షణ ఇచ్చి వారిని పోటీల్లో రాణించేలా తయారు చేస్తున్నామని అడ్వెంచర్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఆఫీసర్ శేఖర్‌బాబు అన్నారు. ఉత్సవాల నేపథ్యంలో గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే సాహస కృత్యాల్లో సందర్శకులు పాల్గొని మూడు రోజుల పాటు అద్భుతమైన అనుభూతిని పొందవచ్చని ఆయన తెలిపారు.

భద్రత మరిచి డిక్కీల్లో కుక్కేస్తున్నారు
ప్రైవేట్ ట్రావెల్స్‌లో టన్నుల కొద్దీ సామగ్రి రవాణా

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: కర్నూలు వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురై పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడటానికి డిక్కీలో రవాణా చేస్తున్న వివిధ రకాల మండే స్వభావమున్న సామగ్రే కారణమని అధికారులు గుర్తించారు. అదే తరహాలో ఇంకా పలువురు ట్రావెల్ నిర్వాహకులు రవాణా చేస్తూనే ఉన్నారు.

తనిఖీలు మూణ్నాళ్ల ముచ్చటేనా!

జిల్లాకు సంబంధించి, జిల్లా మీదుగా రోజూ సుమారు 120 వరకు ప్రైవేట్ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. జిల్లాలో 50 నుంచి 60 వరకు బస్సులున్నాయి. కొందరు యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రయాణికులకు సంబంధించిన 50 కిలోల లగేజీకే అనుమతి ఉంటుంది. నిర్వాహకులు మాత్రం వందల టన్నుల్లో సామగ్రిని ఎగుమతి, దిగుమతి చేస్తున్నారు. బస్సుల పైన, డిక్కీల్లో సామగ్రిని మించి కుక్కేస్తున్నారు. ఒక్కో బస్సులో టన్నుల కొద్దీ సామగ్రిని రవాణా చేస్తూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కర్నూలు ప్రమాదం తర్వాత అధికారులు అప్రమత్తమయ్యారు. కొద్దిరోజులపాటు విస్తృతంగా తనిఖీలు చేశారు. అనుమతులు లేని, నిబంధనలు పాటించని బస్సులను గుర్తించి జరిమానాలు విధించారు. జరిమానాలు వసూలు చేశారు. ఆ తర్వాత ఆ విషయాన్ని మరిచారు. ప్రైవేట్ ట్రావెల్స్‌లో ఇష్టారీతిన రవాణా చేస్తున్నా కొద్దిపాటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయంపై ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ప్రైవేట్ ట్రావెల్స్‌పై తనిఖీ చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే అధిక బరువుపై తీవ్రంగా జరిమానాలు విధిస్తామని తెలిపారు.

మాజీ మంత్రి బంధువే మట్టి దొంగ

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- మైదుకూరు: మాజీ మంత్రికి సమీప బంధువైన కె.వేణురామిరెడ్డి పేరిట మైదుకూరు మండలం శెట్టివారిపల్లె గ్రామ పరిధిలో క్వారీ లీజు మంజూరైంది. 2025 నవంబరు 11న సర్వేయర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి గనుల శాఖ అధికారులు ఇక్కడ తనిఖీలు చేపట్టారు. పరిమాణానికి మించి రోడ్ మెటల్ 13,091.627 క్యూబిక్ మీటర్లు, గ్రావెల్ 25,116.081 క్యూబిక్ మీటర్లు అక్రమంగా తవ్వి తరలించినట్లు గుర్తించారు. ట్రాన్సిట్ పాస్‌లు దుర్వినియోగం చేసినట్లు రెవెన్యూ, గనుల శాఖ సంయుక్త సర్వేలో తేల్చారు. వివరణ ఇవ్వాలని లీజుదారునికి నోటీసులు జారీ చేశారు. సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో సాధారణ సీనరేజ్ ఫీజు, మార్కెట్ విలువ, డీఎంఎఫ్ కలిపి రూ. 4,80,71,388 జరిమానా విధిస్తూ నోటీసు జారీ చేశారు. అందుకున్న తేదీ నుంచి 15 రోజుల్లోపు మొత్తం చెల్లించాలని.. లేదంటే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శెట్టివారిపల్లె వద్ద అక్రమ తవ్వకాలు చేపట్టిన క్వారీ

ప్రభుత్వానికి నష్టం

శెట్టివారిపల్లె గ్రామం సర్వే నంబరు 1483లో 1,994 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న క్వారీ లీజును అధికారులు పరిశీలించారు. సంయుక్త సర్వేలో లీజు ప్రాంతంలో కొత్తగా తవ్విన పిట్‌ను గుర్తించారు. గనుల శాఖ సర్వేయర్, మండల సర్వేయర్, తహసీల్దార్, గనుల శాఖ అధికారులు కలిసి జీపీఎస్, రోవర్ పరికరాలతో కొలతలు చేపట్టారు. సర్వే నివేదిక ప్రకారం రోడ్ మెటల్ 115.16 క్యూబిక్ మీటర్లు, గ్రావెల్ 141 క్యూబిక్ మీటర్లకు అనుమతి కంటే అధికంగా ట్రాన్సిట్ పాసులు దుర్వినియోగం చేసి రవాణా చేసినట్లు తేలింది. ఈ విషయంలోనూ లీజుదారు రూ. 3,53,694 ప్రభుత్వానికి నష్టం కలిగించినట్లు లెక్కగట్టారు. ఈ మేరకు ఇందులోనూ కె.వేణురామిరెడ్డి 15 రోజుల్లోపు నష్టానికి సంబంధించిన మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించాలంటూ నోటీసు జారీ చేశారు. నిర్ణీత గడువులోపు చెల్లించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బుగ్గ పక్కన రోడ్డుకు ఇన్ని వంకలా!

కడప నగరపాలక, న్యూస్‌టుడే: బుగ్గవంక.. ఒకప్పుడు కడప నగర ముఖచిత్రం. నగరం మధ్య వంపులు తిరుగుతూ ప్రవహించే నది పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దితే అదే అభివృద్ధికి వర్ణనాలం.. రూపురేఖలు మారుతాయని అంతా ఆశించారు. ఆ దిశగా పాలకులు కూడా అడుగులేశారు. ఇరువైపులా 40 అడుగుల రహదారుల నిర్మాణం చేపట్టేందుకు 2007లోనే పునాదులు వేశారు. సాకులు చెబుతూ పూర్తిచేయకుండా వస్తున్నారు.

ఓ వైపున మట్టిరోడ్డుగానే ఉన్న కట్ట

రూ. 50 కోట్లతో మొదలు

బుగ్గవంక అభివృద్ధి సుందరీకరణ పనులకు రూ. 50 కోట్ల అంచనా వ్యయంతో మొదలు ఇన్‌స్ట్రక్ట్ ఒకే సంస్థ 2007లో ప్రారంభించింది. పనులు 25 శాతం పూర్తి చేసిన తర్వాత చేతులెత్తేసింది. ఆ తర్వాత అంచనాలను పునఃసమీక్షించి అప్పటి అధికార పార్టీ నాయకులు సింగిల్ టెండర్‌పై పనులు తిరిగి చేపట్టారు. వారు కూడా మధ్యలోనే నిలిపేశారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇవి తిరిగి పట్టాలెక్కాయి.

పూర్తయితే ఎంతో మేలు

తెదేపా హయాంలో కూడా పూర్తి కాలేదు. అప్పటికి రూ. 15 కోట్ల నిధులున్నాయి. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత రెండు వైపులా రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. 2020 అక్టోబరులో పనులు ప్రారంభించారు. బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారు నిలిపేశారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయడంతో ఎట్టకేలకు నిర్మాణానికి కావాల్సిన సామగ్రిని బుగ్గవంక వద్ద డంప్ చేశారు. కానీ పనులు మాత్రం మొదలుపెట్టలేదు.

కాగడాల కానగూడూరు

దువ్వూరు మండలంలోని కానగూడూరు దరిదాపుల్లోకి వెళ్లగానే పువ్వుల పరిమళం ముక్కుపుటలను తాకుతుంది. కారణం అక్కడ దాదాపు ఐదు వందల ఎకరాల్లో కాగడాల పువ్వులను సాగు చేస్తుండడమే. వీటి కోసం ఇక్కడ ప్రత్యేకంగా మార్కెట్ ఏర్పాటైంది. కానగూడూరుతో పాటు పరిసర ప్రాంత రైతులు ఈ పువ్వుల సాగును విస్తారంగా సాగు చేస్తున్నారు. వ్యాపారులు కొనుగోలు చేసి హైదరాబాద్, చెన్నైకి సింహభాగం తరలిస్తుంటారు. మిగతావి కడప, నంద్యాల, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాలకు రవాణా చేస్తుంటారు. ప్రస్తుతం కాగడాల ధర కిలో రూ. 100 పలుకుతోందని.. గిట్టుబాటు కావడం లేదంటున్నారు. ధర పెంచితే కష్టాలు గట్టెక్కుతాయని రైతులు చెబుతున్నారు. - **ఈనాడు, కడప**

పశు సంపదకు ఓ గోకులం గూడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పశు సంపదకు గూడు వసతి కల్పించాలని సదాశయంతో పల్లె పండగ-2.0కు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మినీ గోకులాలను మంజూరు చేసింది. రైతులు కూడా ఉత్సాహంగా ముందుకొచ్చి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే 20 శాతం మందికి పైగా పూర్తి చేసుకున్నారు. సంక్రాంతి పర్వదినం నాటికి పూర్తి చేయించాలనే లక్ష్యంతో అధికారులు ముందుకుసాగుతున్నారు.

నరసన్నగారిపల్లెలో నిర్మాణంలో ఉన్న మినీ గోకులం

● **మండలానికి 50 యూనిట్లు:** పల్లె పండగ-2.0లో భాగంగా ప్రతి మండలానికి 50 మినీ గోకులాల యూనిట్లను కేటాయించారు. పశువులకు 90 శాతం, జీవాలు, కోళ్లకు 70 శాతం రాయితీ వర్తిస్తుంది. అధికారులు పాడి రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటికే మంజూరైన పనుల విలువ రూ. 33.31 కోట్లు అయితే రూ. 6.75 కోట్లు చెల్లించారు. మిగిలిన వాటికి రెండు పశువుల యూనిట్ విలువ రూ. 1.15 లక్షలు, నాలుగుంటే రూ. 1.85 లక్షలు, ఆరింటికి రూ. 2 లక్షల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. చేసిన పని విలువను పరిగణనలోకి తీసుకొని రాయితీ సొమ్ములు విడుదల చేయడానికి బిల్లుల ప్రతిపాదనలు పంపించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

మినీ గోకులాల పనుల ప్రగతి సమాచారం...
జిల్లా లక్ష్యం: 1,950
పరిపాలనా అనుమతి: 1,552
మొదలు పెట్టినవి: 1,039
మట్టి పని చేసినవి: 427
గుంతల దశలోనివి: 220
గోడల వరకు నిర్మాణం: 96
ఇప్పటికి పూర్తయినవి: 239
ఇంకా వివిధ దశల్లోనివి: 57

ఆర్థికాభివృద్ధికి ఆహార శుద్ధి యూనిట్లు
సద్వినియోగంతో యువతదే భవిత

యువత ఆర్థికంగా అభివృద్ధి బాట పట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తోంది. చేయగల ఆసక్తి ఉండి వనరు ల్లేక ఖాళీగా ఉంటున్న యువతకు ఇదో బృహత్తర అవకాశం కానుంది. ఆర్థికంగా ఎదిగేందుకు దారి చూపడంతో పాటు నాణ్యమైన ఆహార వస్తువులకు ఇది వేదికగా రూపుదాల్చనుంది. జిల్లాలోని యువత తమ చేతి నుంచి కేవలం 10 శాతం వెచ్చించగలిగితే మిగిలిన యూనిట్ ఖర్చును రుణం రూపంలో బ్యాంకులు, రాయితీ రూపంలో ప్రభుత్వం అందిస్తుంది. వ్యవసాయ, ఉద్యాన, పాడి రంగాల నుంచి వచ్చే ఉత్పత్తుల్లో కొన్నింటిని ఈ యూనిట్లకు జత చేసుకుని ఆహార శుద్ధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చు.

● జిల్లాకు లక్ష్యం: 100 యూనిట్లు
● వచ్చిన దరఖాస్తులు: 110
● మంజూరు చేసినవి: 97
● ఇప్పటి వరకు గ్రౌండింగ్: 15

- **న్యూస్‌టుడే, కడప గ్రామీణ**

లబ్ధిదారుకే నేరుగా నగదు

కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎంఎఫ్ఎంఈని ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ ద్వారా అమలు చేస్తున్నారు. లబ్ధిదారు ఏర్పాటు చేయాలనుకునే పరిశ్రమను బట్టి యూనిట్ ధర ఉంటుంది. అందులో 10 శాతం లబ్ధిదారు తన వాటా కింద బ్యాంకులో జమ చేస్తే.. అదే బ్యాంకు 55 శాతం రుణం ఇస్తుంది. మిగిలిన 35 శాతం కేంద్రం రాయితీ ఇస్తుంది. బ్యాంకులు నేరుగా లబ్ధిదారుకే యూనిట్ ధరను చెల్లిస్తాయి.

అవసరమైతే మరిన్ని మంజూరు

ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు మొదట ప్రాధాన్యమిస్తారు. ఆహార(ఫుడ్ ప్రాసెసింగ్) శుద్ధి కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. జిల్లాలో పోరుమామిళ్ల, వేంపల్లె తదితర ప్రాంతాల్లో ఇప్పటికే చిరుధాన్య శుద్ధి యూనిట్లు ఏర్పాటు చేసుకున్నారు. మైదుకూరులో పప్పు(దాల్), బద్వేలులో పుట్టగొడుగుల పెంపకం, వీరపునాయనిపల్లె, కడప తదితర ప్రాంతాల్లో నూనె శుద్ధి కేంద్రాలు ఏర్పాటుచేసుకున్నారు. అవసరమైతే లక్ష్యానికి మించి ఏర్పాటు చేసుకోవచ్చని డీఆర్డీఏ అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

కొడితే హిట్టు.. కాదా పాయింటు

జాతీయ స్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలు జమ్మలమడుగులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సందడిగా సాగుతున్నాయి. నాలుగో రోజైన గురువారం ఏపీ, తమిళనాడు మధ్య మ్యాచ్ సందర్భంగా ఓ క్రీడాకారిణి హిట్ కొడుతున్న విన్యాసమిది.

- **న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

వాతావరణంతో ఓడుతున్న ఫలరాజు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలోని రైల్వేకోడూరు, రాయచోటి, రాజంపేట, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల్లో మామిడి సాగు ఎక్కువ. ఈ ఏడాది ప్రతికూల వాతావరణంతో పూత కనిపించడం లేదు. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగులో నష్టాలు తప్పవేమోనని ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికే ఆలస్యం

మామిడి చెట్లకు పూత పట్టాలంటే వాతావరణం అనుకూలించాలి. పగటి పూట ఉష్ణోగ్రత 22- 24 డిగ్రీలు, రాత్రి వేళ 18 డిగ్రీలు అనుకూలమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇలా వరుసగా వారం నుంచి పది రోజుల వరకు నిలకడగా ఉంటే పూత బయటకు వస్తుంది. లేదంటే ఆలస్యం అవుతుంది. ఇప్పుడు అదే పరిస్థితి నెలకొంది. ఈ ఏడు వర్షాలు, చలి ఎక్కువగా ఉన్నందున ఆలస్యమైంది. దీనికితోడు చీడపీడలు ఆశించడంతో పంట దిగుబడిపై పెద్ద ప్రభావం చూపనుంది.

యాజమాన్య పద్ధతులు అవసరం

మొగ్గ ఏర్పడే దశలో పొటాషియం నైట్రేట్ 10 గ్రాములతో పాటు జింక్ రెండు గ్రాములు, బోరాన్ రెండు గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని కేవీకే శాస్త్రవేత్త మానస సూచించారు. పిందెలు రాలిపోతుంటే ఎన్ఏఏ(ప్లానోఫిక్స్) 1 మి.లీను 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలంటున్నారు. యాజమాన్య పద్ధతులు పాటిస్తే పూత వచ్చేందుకు దోహదపడుతుందని తెలిపారు.

కొండను తొలిచి కుప్పానికి నీరు

కొండాపురం, న్యూస్‌టుడే: వేసవి వచ్చిందంటే పశ్చిమ చిత్తూరు జిల్లాలో తాగునీటికి తిప్పలు ఎదురవుతుంటాయి. తగిన నీటి వనరులు లేకపోవడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటడంతో అక్కడి ప్రజలు ఏటా ఇబ్బందులు పడుతుంటారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చకచకా అడుగులేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గండికోట జలాశయం నుంచి చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం వరకు తాగునీటి సరఫరాకు గండికోట జలాశయం వద్ద పనులు చేపట్టారు. జలాశయంలో ఇన్‌టెక్ వెల్, పంప్ హౌస్, జీఎల్‌బీఆర్‌తో పాటు పైపులైన్ల ద్వారా పూర్తి గ్రావిటీతో నీటిని తరలించేందుకు పనులు ప్రారంభించారు. ఇందుకుగాను మార్గమధ్యంలోని కొండలను కూడా తొలిచివేస్తున్నారు. ఈ పథకాలు పూర్తయితే రానున్న రోజుల్లో తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, చంద్రగిరి, కుప్పం నియోజకవర్గంలోని 30.74 లక్షల మందికి తాగునీరు అందుతుంది.

ఇంతింతై.. స్త్రీశక్తి 1.41 కోట్ల అంతై

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు. 2025 ఆగస్టు నుంచి డిసెంబరు 25 వరకు జిల్లా వ్యాప్తంగా 1.41 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారు. చిత్రంలో ఒకే రంగు చీరలు ధరించి తిరుమల వెళ్తూ కడప ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలు ఇలా కనిపించారు. - **న్యూస్‌టుడే, కడప(చిన్నచౌకు)**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

పులివెందులకు నీరిచ్చిన ఘనత చంద్రబాబుదే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

మాట్లాడుతున్న కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

కమలాపురం, జమ్మలమడుగు, న్యూస్‌టుడే : మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న పులివెందులకు నీరిచ్చిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. గురువారం మాచిరెడ్డిపల్లెలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం రాయలసీమకు అన్యాయం చేస్తోందని మాజీ సీఎం జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ తన హయాంలో రాయలసీమలో ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదని, ఇప్పుడు ప్రాజెక్టుల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రాయలసీమలో 79 టీఎంసీల నీరు రిజర్వాయర్లలో నిల్వ ఉందన్నారు. అసంపూర్తిగా వదిలేసిన జీఎన్ఎస్ఎస్ కాలువ నుంచి నియోజకవర్గంలో ఏడు చెరువులు నింపామన్నారు.

సీమ ఎత్తిపోతల పథకంపై రాజకీయం తగదు : రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైకాపా నాయకులు రాజకీయం చేస్తున్నారని తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి దుయ్యబట్టారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నాయకులు రెండు మూడు రోజులుగా అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఒక ప్రకటన పట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలే తప్ప తప్పుదోవ పట్టించేలా వ్యవహరించకూడదని హితవు పలికారు.

ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌కు ముద్దనూరులో స్టాపింగ్

కడప ఏడురోడ్లు : మచిలీపట్నం-ధర్మవరం-మచిలీపట్నం (17215 / 17216)ల మధ్య రాకపోకలు సాగించే ధర్మవరం ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 నుంచి ముద్దనూరులో స్టాపింగ్ కల్పిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్దన్ తెలిపారు.

మట్లిరాజుల కోటను మరిచారా?

● గండికోటకే ఉత్సవాలు పరిమితం

సిద్దవటం, న్యూస్‌టుడే : దక్షిణ భారత దేశంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సిద్దవటంలోని మట్లిరాజుల కోట చారిత్రక సంపదల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. వైఎస్సార్ జిల్లాలో గండికోట, సిద్దవటం కోట చారిత్రకంగా ప్రసిద్ధి చెందినవి. అయితే కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధి పరంగా, చరిత్ర ప్రాశస్త్యాన్ని తెలిపేలా కార్యక్రమాల నిర్వహణ పరంగా మట్లిరాజుల కోట వెనుకబడింది. ఈ కోటపై జిల్లా పాలన అధికారులు, పురావస్తు, పర్యాటక శాఖ అధికారులు శీతకన్ను వేశారు. గండికోటలో త్వరలో ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో దానికి అనుసంధానంగా సిద్దవటంలో కూడా నిర్వహించకపోవడంపై జిల్లాలోని పర్యాటకులు, సిద్దవటం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సిద్దవటంలో మట్లిరాజులకోట ముఖద్వారం

గండికోట ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

గండికోట ముఖ ద్వారం వద్ద చురుగ్గా సాగుతున్న ప్రధాన వేదిక పనులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోటలో ఈ నెల 11, 12, 13వ తేదీల్లో వారసత్వ ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా గండికోట ముఖద్వారం ప్రధాన వేదిక నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు ఏడు ఎకరాల్లో ప్రధాన స్టేజీతోపాటు ప్రజలు కూర్చునేందుకు స్థలాన్ని చదును చేస్తున్నారు. అదే ఆవరణలో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టారు. గురువారం జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దారు శ్రీనివాసరెడ్డితో పనులను పరిశీలించారు. 'న్యూస్‌టుడే'తో ఆర్డీవో మాట్లాడుతూ వీవీఐపీ, వీఐపీలతోపాటు నాలుగు వేల మంది ప్రజలు కూర్చుని కార్యక్రమాలను వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా మ్యూజికల్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఈ జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వారసత్వ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

← ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, అధికారులు

'వైకాపా నాయకులు టీ, బిస్కెట్ల కోసమే వచ్చారు'

మాట్లాడుతున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : చాయ్ బిస్కెట్ల కోసమే డీడీఆర్‌సీ సమావేశానికి వైకాపా నాయకులు వచ్చారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. సమావేశంలో ప్రజా సమస్యలపై గళమెత్తకుండా.. వాకౌట్ చేసి వెళ్లారని విమర్శించారు. గురువారం కడపలోని తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీడీఆర్‌సీ సమావేశంలో కేవలం జిల్లాకు సంబంధించిన అంశాలపైనే చర్చ జరగాల్సి ఉండగా ఎనిమిది జిల్లాలకు సంబంధించి రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మాట్లాడి ప్రజల మనసు మార్చేలా ప్రయత్నించారని దుయ్యబట్టారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉంటుందే తప్ప మరే పార్టీకి లేదన్నారు. జిల్లా అభివృద్ధికి చర్చ జరగాల్సి ఉండాలని, తప్పులను ఎత్తిచూపితే సర్దుకుంటామన్నారు. రెండు రాష్ట్రాల మధ్య జరుగుతున్న వివాదాన్ని అసెంబ్లీలో చర్చించాల్సి ఉండగా ఇక్కడ మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలోనే హంద్రీనీవా కాలువకు లైనింగ్ పూర్తి చేసి శ్రీశైలం నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి నీటిని ఇచ్చామన్నారు. వైకాపా నిర్లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌జీటీకి జరిమానా కట్టిందని ఇది ఎవరబ్బ సొమ్మని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన దాంట్లో కాంగ్రెస్, వైకాపా పది శాతం కూడా చేయలేదని, రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీళ్లిచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబుదన్న విషయాన్ని గుర్తించాలని సూచించారు.

'20 నెలలైనా ఊసే లేని ఐఆర్'

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తోంది. ఇప్పటి వరకు ఐఆర్ ఇవ్వలేదు. ప్రతి పండగకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురు చూడటం పరిపాటిగా మారిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి విమర్శించారు. గురువారం కడప ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాగైతే యాప్‌లున్నాయో ఇప్పుడూ అలానే ఉన్నాయన్నారు. అన్ని యాప్‌లను ఒక యాప్‌లోకి తీసుకొచ్చి తగ్గించామని చెబుతున్నారే తప్ప యాప్‌లన్నీ అలానే ఉన్నాయని తెలిపారు. సకాలంలో జీతాలు రావడం లేదన్నారు. యాప్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లకే సమయం సరిపోతుందన్నారు. తక్షణం సంక్రాంతిలోపు పెండింగ్‌లో ఉన్న అరియర్స్ తదితర వాటిని విడుదల చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ కో-ఛైర్మన్ లెక్కల జమాల్‌రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, వరదారెడ్డి, పురుషోత్తంరెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

గండికోట విహంగ వీక్షణకు అంతా సిద్ధం

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : గండికోట ఉత్సవాలను ఈ నెల 11, 12, 13 తేదీల్లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో పటిష్ఠంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో నేపథ్యంలో గండి కోట విహంగ వీక్షణకు బెంగళూరు నుంచి ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను తెప్పించారు. హెలికాప్టర్ గురువారం కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగింది. హెలికాప్టర్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి హాజరై విహంగ వీక్షణానికి సంబంధించి గోడపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. ప్రజలు హెలికాప్టర్ రైడ్‌ను ఉపయోగించుకొని గండికోట విహంగ వీక్షణ అనుభూతి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు విద్యార్థికి పురస్కారం

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఎడిపై పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అద్దంకి నిరంతక్‌కృష్ణకు నోబెల్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం దక్కింది. ఆ బాలుడు సీసీ కెమెరాను వినూత్నంగా తయారు చేశాడు. సాధారణంగా సీసీ కెమెరాలో దృశ్యాలు, సమయం రికార్డు అవుతుంది. అమెరికాలో ఉంటున్న సుబ్రమణ్యం అనే వ్యక్తి ఆలోచన, సూచనలతో ఆరు నెలల పాటు కష్టపడి నిరంతక్ కృష్ణ ఈ కెమెరాను తయారు చేశాడు. కెమెరాకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను బాలుడి తల్లిదండ్రులు నోబెల్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ మెయిల్ ద్వారా పంపారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన సంస్థ అవార్డు పంపింది. విద్యార్థిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఎడిపై పాఠశాల కరస్పాండెంట్ అమర్‌నాథ్‌రెడ్డి, తల్లిదండ్రులు అభినందించారు.

విద్యార్థి నిరంతక్ కృష్ణను అభినందిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

కడప రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప ఒకటో పట్టణ పోలీసులు గురువారం కడప రైల్వేస్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల బ్యాగులను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించారు. ఎక్కడికి వెళ్తున్నారు, ఏ పని మీద వెళ్తున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రద్దీ దృష్ట్యా చోరీలు జరిగే అస్కారముందని, మహిళలు బ్యాగులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. సీఐ చిన్నపెద్దయ్య మాట్లాడుతూ.. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తనిఖీల్లో ఎస్ఐ ప్రదీప్ కుమార్, స్పెషల్ పార్టీ పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

ట్రిపుల్ ఐటీతో స్టార్టప్ కంపెనీల ఒప్పందం

వేంపల్లె : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఉద్యోగాల సాధన, స్టార్టప్ కంపెనీల ఏర్పాటు కోసం అవసరమైన ఉచిత శిక్షణ ఇచ్చేందుకు రెండు కంపెనీలు ముందుకొచ్చాయి. ఈ మేరకు సదరు కంపెనీల సీఈవోలు గురువారం ట్రిపుల్ ఐటీకి వచ్చి డైరెక్టర్ కుమారస్వామిగుప్తాతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థులైన హైదరాబాద్ స్టడీ కమాండ్ ప్రైవేట్ లిమిటెడ్, సీయాంటె టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్ కంపెనీల సీఈవోలు జానీబాషా, నవీన్‌లు తాము చదువుకున్న చోట విద్యార్థులకు ఇతోధికంగా సాయం చేయాలని ముందుకొచ్చారు. అందుకు డైరెక్టర్ అంగీకరించడంతో సదరు కంపెనీల సీఈవోతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ట్రిపుల్ ఐటీ సమన్వయకర్త కొండారెడ్డి పాల్గొన్నారు.

ఎంవోయూ పత్రాలతో డైరెక్టర్, స్టార్టప్ కంపెనీల సీఈవోలు

కుక్కల దాడిలో పునుగు పిల్లి మృతి

రాజంపేట, న్యూస్‌టుడే: అరుదైన జాతికి చెందిన పునుగుపల్లి రాజంపేట పట్టణంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణలో మృతి చెందినట్లు గురువారం అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ పిల్లిని కుక్కలు దాడి చేసి చంపి ఉంటాయని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. పశువైద్యశాఖ కార్యాలయంలో పిల్లికి పంచనామా చేయించి దానిని కాల్చివేసినట్లు అధికారులు తెలిపారు. తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరుని అభిషేకంలో పవిత్రంగా పునుగు పల్లి తైలాన్ని ఉపయోగిస్తారు. పునుగుపల్లి పరిరక్షణ కోసం ఇటు ప్రభుత్వం అటు తితిదే గట్టి చర్యలు తీసుకుంటోంది. కానీ పట్టణంలో పునుగుపల్లి ప్రత్యక్షం కావడం, కుక్కల దాడిలో మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది.

శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం
గండి క్షేత్రము, మారెళ్ళమడక (గ్రా॥), చక్రాయపేట (మం), వై.యస్.ఆర్. కడప జిల్లా.
ఫోన్ : 9676661801, e-mail : aceosrigandiveeranjaneyaswamy@gmail.com

సీల్డ్ టెండరు ప్రకటన

శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము, గండి క్షేత్రం నందు శ్రీ స్వామి వారి అలంకరణకు పూలు సప్లయ్ చేయు హక్కునకు కాలపరిమితి 01.02.2026 నుండి 31.01.2027 వరకు గల హక్కునకు సంబంధించి సీల్డ్ టెండర్ల ద్వారా లీజు ఇచ్చుటకు 19.01.2026వ తేదీన సోమవారం ఉదయం 10.00 గంటలకు దేవస్థానము కార్యాలయము నందు టెండర్లు నిర్వహించబడును. సదరు సీల్డ్ టెండర్ల యందు పాల్గొనుటకు ఆసక్తి గల టెండరుదారులు సదరు హక్కునకు సంబంధించిన టెండరు షెడ్యూలు దేవస్థానము కార్యాలయము పనివేళల యందు 18.01.2026 సాయంత్రం 5.00 గంటలలోపు తీసుకొని, 19.01.2026వ తేదీన ఉదయం 10.00 గంటలకు దేవస్థానము కార్యాలయము నందు ఉంచిన టెండరు బాక్స్ నందు సీల్డ్ టెండర్లు వేయవలెను. మిగతా వివరములకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించవలెను.

ఛైర్మెన్ మరియు పాలకమండలి సభ్యులు | సహాయ కమిషనరు & కార్యనిర్వహణాధికారి

పీఎంతో యువ నాయకుల సంభాషణకు చరణ్ ఎంపిక

మైదుకూరు, న్యూస్‌టుడే : న్యూదిల్లీలో శుక్రవారం నుంచి మూడురోజులపాటు జరిగే వికసిత్ భారత్ యువ నాయకుల సంభాషణకు మైదుకూరు పురపాలక పరిధి కేశలింగాయపల్లెకు చెందిన పెనుబడి చరణ్ ఎంపికయ్యారు. ఈనెల 12న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమక్షంలో ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా 'మేక్ ఇన్ ఇండియా-మేక్ ఫర్ ది వరల్డ్' అంశంపై తన ఆలోచనలను ప్రస్తావించనున్నారు. శ్రీకాకుళంలో ట్రిపుల్ ఐటీలో పట్టభద్రుడైన చరణ్ మిగిలిన రాష్ట్రం నుంచి ఎంపికైన 44 మందితో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఈనెల 4న కలిశారు. ప్రశంసలు అందుకున్నారు. యువత నాయకత్వం, పారిశ్రామిక అభివృద్ధి, సాంకేతిక వినియోగం వంటి అంశాలపై చేసిన ఆలోచనలు జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందినట్లు చరణ్ పేర్కొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్షలో పాల్గొన్న జిల్లా అధికార యంత్రాంగం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: నిర్దేశించిన లక్ష్యం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని బాధ్య జాయింట్ కలెక్టర్ విశ్వేశ్వరనాయుడు ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ దృశ్యమాధ్యమంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూల ప్రజా దృక్పథం, ఎన్టీఆర్ భరోసా, పంచాయతీ సేవలు, దీపం, ఆర్‌ఎంసీ, నీటిపారుదల, రిజిస్ట్రేషన్, రెవెన్యూ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, వ్యాధుల నివారణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. [illegible] కార్యక్రమంలో సీపీఓ హజరత్తయ్య, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డీపీఓ రాజ్యలక్ష్మి, మార్కెటింగ్ ఏడీ పరిమళజ్యోతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు

కడప విద్య: జిల్లాలో ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు జరిగే టీడీబీఈ 3వ సెషన్ పరీక్ష హాల్‌టికెట్లను bse.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈవో షంషుద్దీన్ పేర్కొన్నారు. విద్యార్థులందరూ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరవ్వాలని సూచించారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కడప విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని [illegible] ఆకాంక్షించారు. గాంధీనగర్, నాగరాజుపేట, సాయిపేట, ప్రధాన, ఉర్దూ బాలికల నగరపాలక ఉన్నత పాఠశాలల్లో గురువారం ఆయన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

పోలీసుల అదుపులో దొంగ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: గోదాంలో రాగి తీగలు చోరీ చేసిన ముఠాలో ఒకర్ని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. వివరాల మేరకు ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ వేదిక సమీపంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో రూ.90 వేల విలువైన రాగి తీగను సోమవారం రాత్రి ముగ్గురు దుండగులు చోరీ చేశారు. సీసీ కెమెరాల్లో నిక్షిప్తం కావడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కడప నగర శివారులోని ఆర్కేనగర్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం.. కేసు నమోదు

కాశినాయన, న్యూస్‌టుడే: అటవీశాఖ ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ.30 లక్షలు తీసుకుని మోసం చేసిన ఆర్పీ ఉద్యోగిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యోగేంద్ర తెలిపారు. వారి వివరాల మేరకు.. మండలం సర్వేపల్లెకు చెందిన ఉప్పలపాటి దస్తగిరి, చెన్నవరం గ్రామానికి చెందిన పోతులూరి ప్రకాష్, చౌడూరు వీరయ్యలకు రాష్ట్ర అటవీశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. వారి దగ్గర నుంచి రూ.30 లక్షలు తీసుకున్నాడు. ఏళ్లు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించలేదు. తర్వాత స్పందించక పోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కోదండ రామాలయ ఆదాయం రూ.10 లక్షలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయ హుండీ ఆదాయం రూ.10,15,154 వచ్చినట్లు ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. తితిదే అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు గురువారం లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. గతేడాది డిసెంబరు నుంచి భక్తులు సమర్పించిన కానుకలను గణించారు. ముఖ మండపం, భక్త సంజీవరాయస్వామి ఆలయ హుండీలను తెరిచి మదింపు చేశారు. పర్యవేక్షకుడు హనుమంతయ్య పాల్గొన్నారు.

కానుకలను లెక్కిస్తున్న శ్రీవారి సేవకులు

నాక్ అవుట్ దశలో ఏపీ జట్టుకు ఓటమి

జమ్మలమడుగు: జమ్మలమడుగులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయస్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలు నాల్గో రోజు నాక్ అవుట్ మ్యాచ్‌లు జరిగాయి. గురువారం జరిగిన మ్యాచ్‌లో రెండో కోర్టులో తమిళనాడు జట్టుతో ఆంధ్రప్రదేశ్ టీం తలపడింది. మధ్యాహ్నం 11 గంటలకు మ్యాచ్ ప్రారంభమై గంట 20 నిమిషాలపాటు సాగింది. ఈ మ్యాచ్‌లో తమిళనాడు జట్టు 25-17, 25-11, 25-07 తేడాతో ఓడించింది.

★ **సెమీఫైనల్స్‌కు చేరిన నాలుగు జట్లు:** ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళ, రాజస్థాన్, పంజాబ్‌పై హరియాణా, మహారాష్ట్రపై తమిళనాడు జట్లు గెలుపొందాయి. పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, హరియాణా, తమిళనాడు జట్లు సెమీఫైనల్‌కు చేరాయి. ఈ నాలుగు జట్లు శుక్రవారం తలపడనున్నాయి.

తీగజాతికి శాశ్వత పందిళ్లు అవసరం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: కాకర, బీర, దొండ వంటి తీగజాతి పంటల సాగుకు శాశ్వత పందిళ్లు అవసరమని జిల్లా ఉద్యానాధికారి సతీష్ సూచించారు. పోరుమామిళ్ల, కాశినాయన మండలాల్లో గురువారం ఆయన పర్యటించి కాకర, బీర, దొండ తోటలను పరిశీలించారు. [illegible] నాణ్యమైన దిగుబడి పొందవచ్చని వివరించారు. [illegible] శ్రీనివాసులురెడ్డి, మైక్రోఇరిగేషన్ ఏపీడీ [illegible] అధికారి మహేష్, రైతు సేవా కేంద్రం సహాయకులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలోని చెన్నవరంలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానాధికారి సతీష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం 1951 యొక్క LXIII చేర్చబడినది)
కడప బ్రాంచ్, ప్లాట్ నెం. ఇ-1, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-2, డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఆఫీస్ నుండి రిమ్స్ రోడ్డు
కడప - 516004. (ఫోన్: 08562-295765, ఇ-మెయిల్: kadapa@apsfc.com

ఈ-వేలం అమ్మకం ప్రకటన - SFC ల చట్టం 1951 సెక్షన్ 29 క్రింద అమ్మకం కొరకు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (APSFC), రాష్ట్ర ఆర్థిక సంస్థల చట్టం 1951 సెక్షన్ 29 క్రింద లభ్యమైన అధికారాలను వినియోగిస్తూ తనఖాదారుల యొక్క దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనతానుసారం ప్రజానీకానికి మరియు సంబంధిత ఋణగ్రహీత, హామీదారు, వారి వారసులు/ ప్రతినిధులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఆస్తుల అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"తిరిగి పొందదానికి అవకాశం లేకుండా"** ప్రాతిపదికన దిగువన ఉన్న ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఋణగ్రహీతల నుండి రాబట్టుకొనేందుకు బ్రాంచ్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, కడప బ్రాంచ్ వారిచే తేది: 11-03-2026 న ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
సెక్యూర్డ్ ఆస్తుల యొక్క రిజర్వు ధర, ధరావత్తు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

వ. నెం. 1 పారిశ్రామిక సంస్థ పేరు : మెస్సర్స్ ఆక్వా సురక్ష మినరల్ బాటిలింగ్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్: శ్రీ జి. ఓబులరెడ్డి, తండ్రి: జి. ఓబులరెడ్డి, కొత్త మాధవరం గ్రామం, ఒంటిమిట్ట మండలం, వై.యస్.ఆర్. కడప జిల్లా.
బకాయి: తేది.31-12-2025 నాటికి రూ.1,69,28,539/- మరియు తదుపరి వడ్డీ తేది.01-01-2026 నుండి ఖర్చులు ఏదైనా ఉన్నట్లయితే కలిపి.
డిమాండ్ నోటీసు తేది: 17-01-2022 స్వాధీనత తేది : 08-03-2022

ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
భూమి: వైయస్.ఆర్ కడప జిల్లా, ఒంటిమిట్ట గ్రామం మరియు మండలం, ముకుంద ఆశ్రమం దగ్గర, శ్రీ శివసాయి కాలనీ వద్ద సర్వే నెం.లు 118/1 & 118/2 లలోని 5.578 సెంట్లు లేదా 269.99 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 1&2. భవనము: 309.30 చ॥మీ॥ల ప్లింత్ ఏరియాతో ఎలక్ట్రిఫికేషన్‌తో నిర్మించబడినది. మిషనరీ: నీటిశుద్ధి కర్మాగారం, ఆర్.ఓ. సిస్టమ్, యస్.యస్.ట్యాంక్, ఆటోమేటిక్ బాటిల్ మెషిన్, పౌచ్ ప్యాకింగ్ మెషిన్, కోడింగ్ మెషిన్, బ్లో మోల్డింగ్ మెషిన్, అచ్చులు, కంప్రెసర్, ష్రింక్ ప్యాకింగ్ మెషిన్, డ్రయ్యర్ & చిల్లర్, ల్యాబ్ పరికరాలు & రసాయనాలు మొదలైనవి. నిర్వహించే కార్యకలాపాలు: మినరల్ వాటర్ ప్లాంట్	ఎ) మొత్తం ఆస్తి 39.28 లక్షలు బి) యంత్రములు మాత్రమే 12.90 లక్షలు	ఎ) మొత్తం ఆస్తి 5.00 లక్షలు బి) యంత్రములు మాత్రమే 2.00 లక్షలు	రూ. 0.20 లక్షలు రూ. 0.10 లక్షలు

వ. నెం. 2 పారిశ్రామిక సంస్థ పేరు : మెస్సర్స్ ఈశ్వర్ బయోటెక్, ప్రొప్రయిటర్: శ్రీ పి. ఉపేంద్రకుమార్, సర్వే నెం. 655/1ఎ, పక్కీర రెడ్డి గారిపల్లి, గాలివేడు గ్రామం & మండలం, అన్నమయ్య జిల్లా.
బకాయి: తేది.31-12-2025 నాటికి రూ.52,14,676/- మరియు తదుపరి వడ్డీ తేది.01-01-2026 నుండి ఖర్చులు ఏదైనా ఉన్నట్లయితే కలిపి.
డిమాండ్ నోటీసు తేది: 17-01-2022 స్వాధీనత తేది : 13-06-2022

ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
భూమి: అన్నమయ్య జిల్లా, గాలివేడు మండలం, పక్కీర రెడ్డిగారి పల్లి వద్ద సర్వే నెం.లు 655/1ఎ, 656/1 మరియు 656/3బి లో మొత్తం విస్తీర్ణం ఎ.3.02 సెంట్లలో ఎ.2.87 సెంట్ల విస్తీర్ణం. (సర్వే నెం. 655/1ఎలో ఎ.2.13 సెంట్లు మరియు సర్వే నెం. 656/1 మరియు 656/3బిలో ఎ.0.74 సెంట్లు) (సర్వే నెం.లు 655/1ఎ, 656/1 మరియు 656/3బి లో ఎ.3.02 సెంట్లలో రోడ్డు విస్తరణ కొరకు విడిచి పెట్టబడిన ఎ.0.09 సెంట్లు & ఎ.0.06 సెంట్లు.) భవనము: 796.22 చ॥మీ॥ల ప్లింత్ ఏరియాతో ఎలక్ట్రిఫికేషన్ & శానిటేషన్ మరియు వాటర్ సప్లయిలతో నిర్మించబడినది. మిషనరీ: మాన్యువల్ ఆటోక్లేవ్, పి.హెచ్.మీటర్, వేయింగ్ బ్యాలెన్స్, ఎయిర్ కండీషనర్లు, లామినార్ ఎయిర్ ఫ్లో క్యాబినెట్ జి.ఐ. డక్టింగ్, ఆర్.ఓ.ప్లాంట్, డి.యం. ప్లాంట్, యం.యస్ ర్యాకులు, యం.యస్ ట్రేలు, గ్లాస్ బాటిల్స్ & ప్లాస్టిక్ క్యాప్స్-ఎల్.యస్. నిర్వహించే కార్యకలాపాలు: టిష్యూ కల్చర్ లేబొరేటరీ	ఎ) మొత్తం ఆస్తి 78.65 లక్షలు బి) యంత్రములు మాత్రమే 10.54 లక్షలు	ఎ) మొత్తం ఆస్తి 6.05 లక్షలు బి) యంత్రములు మాత్రమే 1.60 లక్షలు	రూ. 0.20 లక్షలు రూ. 0.10 లక్షలు

వ. నెం. 3 పారిశ్రామిక సంస్థ పేరు: మెస్సర్స్ డ్రీమ్ గార్మెంట్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీమతి బి.మేరీ ప్రియాంక, భర్త శ్రీ బి.ఆనంద్ కుమార్, డి.నెం.8/265, షెడ్డు నెం.ఇ-6, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కడప-516002 (ప్రస్తుతం మిషనరీ APSFC, కడప బ్రాంచ్ ఆఫీస్ ప్రాంగణంలో ఉంచబడినవి.)
బకాయి : తేది.31-12-2025 నాటికి రూ.76,47,241/- మరియు తదుపరి వడ్డీ తేది.01-01-2026 నుండి ఖర్చులు ఏదైనా ఉన్నట్లయితే కలిపి
డిమాండ్ నోటీసు తేది: 19-07-2023 స్వాధీనత తేది : 28-08-2023

ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
మిషనరీ: (1) Machines HGS -DIR 6PS Thunder without print head - 1 No. (2) Print head Konica Minolta 1024i -.8 Nos. (3) UPS - 01 No (4) Batteries - 16 Nos (5) HSW Embroidery Machinary - 01 No (6) Monitor - 02 Nos (7) Desktop - 01 No (8) Compressor - 01 No (9) Electrical Items etc నిర్వహించే కార్యకలాపాలు: టెక్స్‌టైల్ ప్రింటింగ్	బి) యంత్రములు మాత్రమే 25.88 లక్షలు	బి) యంత్రములు మాత్రమే 3.50 లక్షలు	రూ. 0.20 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.11.03.2026న మ.03.00 నుండి సా.05.00 గంటల వరకు 5 నిమిషాల కాలవ్యవధితో అపరిమితంగా పొడిగింపుతో జరుగుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు వారి బిడ్స్ సమర్పించుటకు ఇ-వేలం నందు పాల్గొనుటకు ముందు మరిన్ని వివరములు, నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in ద్వారా తెలుసుకొనవచ్చును. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమ నిబంధనలను అంగీకరించి బద్ధుడై ఉంటారని భావించడమైనది. ధరావత్తు (EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను బెనిఫిషియరీ పేరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, బ్యాంక్ పేరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాంచ్ పేరు: యర్రముక్కపల్లి బ్రాంచ్, కడప, ఖాతా నెంబర్: 153611100001158 (IFSC Code: UBIN0815632).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేది: 10.03.2026, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును. తదుపరి ఏదేని వివరములు/ సందేహాలు ఉన్నచో ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 99599 88306 నందు సంప్రదించవచ్చును.

తేది: 09.01.2026, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, APSFC, కడప బ్రాంచ్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

LAND FOR SALE

Factory Land with Shed, 50,000 Sq.Ft. (220x230 Ft) NH-440, Yerraguntla-Proddatur link Road, Hanumanguti. Price: Rs.350/ Sq.Ft. Ct: 9444191414.

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K ✆ 89776 39662, 89776 39663

డొమెస్టిక్ వర్క్ సర్వీసెస్‌లో [illegible] ✆ 77309 58410, [illegible]

ప్రముఖ Intl. స్కూల్ [illegible] ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Cuddapah
#42-362-5, 2nd Floor, Sainath Square, Bhagyanagar COlony, Chinnachowk, Kadapa - 516002 AP
Subramanyam Narra 9866577754
Location: Madanapalli
Door No: 15-6-1, CTM Road, Revenue Ward No.15, Madanapally - 517325
Jeripothula Gangaraju 9177937204
Walk in on: 08th, 09th & 10th, January 2026 between 10am-5pm

గమనిక
[illegible]

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన రూ. 330/- మాత్రమే
Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జీఎస్‌టీ 5% అదనం

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

రహదారి ఆక్రమిస్తే కఠిన చర్యలు

విస్తరణ పనుల్లో భాగంగా రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణంలో రహదారులను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో గురువారం పట్టణ గ్రామీణ సీఐలు లింగప్ప, కృష్ణయ్య, ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్‌తో కలిసి రోడ్ల ఆక్రమణలను పరిశీలించారు. మైదుకూరు రోడ్డు నుంచి నెల్లూరు రోడ్డు వరకు ఎన్‌హెచ్‌ఏ అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారన్నారు. ఎవరికివారు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని హెచ్చరించారు.

అలరించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు

సిద్దవటం, న్యూస్‌టుడే: మాధవరం-1 పరిధి పార్వతీపురంలోని ఎస్సీఈడీబీ సభా ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి మంటలు, అల్లం గుండు పోటీలు, హరిదాసు వేషధారణ, గంగిరెద్దులతో రైతు తదితర కార్యక్రమాలను ప్రదర్శించారు. స్థానికులను ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రతినిధి మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

హరిదాసు వేషధారణలో విద్యార్థి, చిత్రంలో మహిళా ఉపాధ్యాయులు

అధిక ఎరువుల వినియోగం తగదు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: భూసార పరీక్షలు చేయించి అవసరమైన మేరకే ఎరువులు వినియోగించాలని ఏడీఏ మురళీధర్‌రెడ్డి, కడప పసుపు కేంద్రం ఏవో సుచరిత అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో భూమి ఆరోగ్యం, జాతీయ ఆహార భద్రత మిషన్‌పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పప్పు, తృణధాన్యాల సాగును రైతులు పెంచాలని సూచించారు. అనంతరం జింక్ లోపం ఉన్న భూములకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేశారు. ఏవో చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను పంపిణీ చేస్తున్న ఏడీఏ మురళీధర్‌రెడ్డి

నవోదయ హాల్ టికెట్లు విడుదల

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి ఆకేపాడు గ్రామంలోని జవహర్ నవోదయ 11, 9వ తరగతుల ప్రవేశానికి నిర్వహించే పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు హాల్ టికెట్లు విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ గంగాధర్ గురువారం తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలు ఫిబ్రవరి 7న నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పల్లె క్రీడాకారులు.. పతకాల సాధకులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: వీరంతా గ్రామీణులు. అటు చదువులోను ఇటు క్రీడల్లో రాణిస్తూ వివిధ క్రీడల్లో విజయాలు సాధిస్తూ పతకాలు సొంతం చేసుకుంటున్నారు. సుండుపల్లి మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారి మనోగతం వారి మాటల్లోనే..

ఉన్నత స్థానాలకు చేరుకుంటా..

మాది సాధారణ మధ్య తరగతి కుటుంబం. సుండుపల్లిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాను. జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది. సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ క్రీడల్లో చిన్నతనం నుంచే నాకు ఆసక్తి ఉంది. ఎస్‌జీఎఫ్ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. భవిష్యత్తులో క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకుంటాను. **- నాగచైతన్య, సుండుపల్లి**

ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తా..

మాది వ్యవసాయ కుటుంబం. సుండుపల్లిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. వ్యాయామ, ఇతర ఉపాధ్యాయుల సహకారంతో సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ క్రీడలలో సాధన చేస్తున్నాను. ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడలో అండర్-19 విభాగంలో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో క్రీడల్లో రాణించి ప్రభుత్వ కొలువును సాధిస్తా. **- ఎన్.బేబి, జడ్పీ ప్లస్ ఉన్నత పాఠశాల, సుండుపల్లి**

నిత్యం సాధన చేస్తున్నా..

మాది నిరుపేద కుటుంబం. సుండుపల్లిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. చిన్నతనం నుంచి నాకు క్రీడలంటే ఇష్టం. ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ అండర్- 17, 19 విభాగాల్లో సత్తాచాటి మా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో సత్తాచాటడంతో జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జాతీయ స్థాయిలో రాణించేందుకు వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిత్యం సాధన చేస్తున్నాను. **- కె.వెంకటేశ్వర్లు, సుండుపల్లి**

వైభవంగా సాయినాథునికి పల్లకీ సేవ

పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణం రాంనగర్‌లోని సాయిబాబా ఆలయంలో జనవరి మొదటి గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారికి అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పల్లకీసేవను ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివలింగాకారంలో ఏర్పాటు చేసిన సహస్రదీపాలను వెలిగించారు.

భక్తి శ్రద్ధలతో ఉరుసు

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటంలోని హజరత్ మస్తుమియా వలీ దర్గాలో ఉరుసు మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గంధ మహోత్సవంలో భాగంగా గురువారం దిగువపేట బేల్దారి వీధిలోని అహమద్ గయాజ్ నివాసం నుంచి గంధాన్ని ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకెళ్లారు. కార్యక్రమ ప్రతినిధులు అయ్యూబ్, అన్సారీ, హిదయతుల్లా పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకనే వైకాపా విమర్శలు

వీరబల్లి, న్యూస్‌టుడే: అభివృద్ధిని చూసి ఓర్వలేకనే సీఎం చంద్రబాబుపై వైకాపా నేతలు విమర్శలు చేస్తున్నారని తెదేపా మండల శాఖ అధ్యక్షుడు ఎం.భానుగోపాల్‌రాజు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. భోగాపురం విమానాశ్రయం ఏర్పాటు చేస్తే వైకాపా నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైకాపాకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఐటీడీపీ మండల కన్వీనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు

ఉద్యోగుల దీక్షకు సంఘీభావం

సిద్దవటం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు గురువారం సొసైటీ అధ్యక్షుడు దశరథరామనాయుడు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దవటం, అట్లూరు, చెర్లోపల్లి సొసైటి ఉద్యోగులు సిద్దవటంలోని కేంద్ర సహకార బ్యాంకు ఎదుట రిలే దీక్షలు కొనసాగుతున్నాయి.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రీ-సర్వేలో సమస్యలుంటే దరఖాస్తు చేసుకోండి

రాచపల్లెలో రైతుకు పట్టాదారు పాసుపుస్తకాన్ని అందజేస్తున్న తెదేపా బాధ్యుడు జగన్‌మోహన్‌రాజు

తిమ్మసముద్రంలో పాసుపుస్తకాల పంపిణీని పరిశీలిస్తున్న జిల్లా బాధ్య సంయుక్త కలెక్టర్ విశ్వేశ్వరనాయుడు

రాచపల్లె(ఒంటిమిట్ట), సిద్దవటం, న్యూస్‌టుడే: పేదల సాగు భూములపై పెద్దల పెత్తనం సాగనివ్వమని రాజంపేట నియోజకవర్గం తెదేపా బాధ్యుడు జగన్‌మోహన్‌రాజు అన్నారు. మండలంలోని రాచపల్లెలో నారాయణరాజుపేట రైతులకు గురువారం పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అసైన్డ్, డీకేటీ భూములను విక్రయించడం, కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అనంతరం సిద్దవటంలోని ఎస్.రాజంపేట గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు తిరుమలబాబు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కలసపాడు: కలసపాడు మండలంలోని పుల్లారెడ్డిపల్లె, పాతరామాపురంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు మధురవాణి పాల్గొని పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. సర్పంచి ఓబులమ్మ, వీఆర్వో వెంకటసుబ్బమ్మ, నాయకులు పాల్గొన్నారు.

సుండుపల్లి: రీసర్వే అనంతరం పట్టాదారు పాసు పుస్తకాలలో సమస్యలుంటే తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని పరిష్కరించుకోవాలని జిల్లా డీఆర్వో, బాధ్య సంయుక్త కలెక్టర్ విశ్వేశ్వరనాయుడు అన్నారు. తిమ్మసముద్రంలో జరుగుతున్న పాసు పుస్తకాల పంపిణీని పరిశీలించారు. తహసీల్దారు మహబూబ్‌చాంద్, డీటీ యునీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లి: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాజముద్ర పాసుపుస్తకాలతో రైతులకు పూర్తి స్థాయిలో హక్కు కలుగుతుందని ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ విశ్వేశ్వరనాయుడు అన్నారు. సానిపాయి గ్రామంలో పాసుపుస్తకాల పంపిణీని ఆయన తనిఖీ చేశారు.

అట్టహాసంగా కళాశాల వార్షికోత్సవం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయం వార్షికోత్సవాలను పురస్కరించుకుని గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, సినీ నటి శ్రీదేవి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కళాశాల ఏర్పాటు చేసి వేలాది మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే విద్యార్థులు కూడా ఆట పాటలు కాకుండా భవిష్యత్తుపై ప్రణాళికల ఏర్పాటు చేసుకుని ముందుకు నడవాలని కోరారు. అనంతరం శ్రీదేవి విద్యార్థులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజంపేట పురపాలక ఛైర్మన్ పోలా శ్రీనువాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న సినీ నటి శ్రీదేవి

బోదకాలు బాధితులకు సంరక్షణ కిట్ల అందజేత

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బోదకాలు వ్యాధిని ప్రథమ దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని కోటవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు సౌమ్యా అన్నారు. బద్వేలు పట్టణంలోని కోటవీధి ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బోదకాలు వ్యాధిగ్రస్తులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కోటవీధి పరిధిలో 8, సురేంద్రనగర్ పరిధిలో 2 బోదకాలు కేసులను గుర్తించామన్నారు. వారికి స్వయం సంరక్షణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లేరియా యూనిట్ అధికారి నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపల్లి చెరువులో మట్టి దొంగలు

మండలంలోని చింతలపల్లె చెరువు వద్ద నుంచి జేసీబీ, ట్రాక్టర్లతో కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు గురువారం ఆరోపించారు. వారు తెలిపిన వివరాల మేరకు.. అక్రమార్కులు యంత్రాలతో మట్టిని తవ్వి పోరుమామిళ్ల మండలంలోని మార్కాపురం చెరువు కింద పంట కాలువలు పూడ్చి ప్లాట్లు వేసేందుకు తరలిస్తున్నారని విమర్శించారు. రైతుల పొలాలకు మట్టి తోలుకొనేందుకు అనుమతులు ఇచ్చేందుకు ముప్పు తిప్పలు పెడుతున్న అధికారులు రియల్ ఎస్టేట్ల కోసం బహిరంగంగా మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ విషయమై తహసీల్దారు మధురవాణిని వివరణ కోరగా అక్రమ మట్టి తరలింపుపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కలసపాడు**

కర్రే ఆధారం.. కూలితే ప్రమాదం



ప్రతి గ్రామానికి నిరంతర త్రీఫేజ్ విద్యుత్తు పంపిణీ చేయాలన్న ఆర్డీడీఎస్ పథక లక్ష్యం క్షేత్ర స్థాయిలో నీరుగారుతోంది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. మండలంలో ఆకులనారాయణపల్లి నుంచి ఎస్టీ కాలనీ వరకు స్తంభాలు ఏర్పాటు చేశారు. కానీ తీగలు లాగకుండా మధ్యలోనే వదిలేశారు. దాంతో పలు చోట్ల పక్కకు ఒరిగాయి. ఓ రైతు పొలంలో ఈ విధంగా దర్శనమిస్తోంది. **- న్యూస్‌టుడే, కాశినాయన**

పంచలోహ విగ్రహాల పరిశీలన

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని కోనరాజుపల్లె ఎస్సీకాలనీ శివారులో ఉన్న పుట్టలో ఇటీవల బయటపడిన పురాతన పంచలోహ విగ్రహాలను మాజీ శాసనమండలి సభ్యుడు బత్యాల చెంగల్రాయుడు గురువారం పరిశీలించారు. దేవతమూర్తులను గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో భద్రపరిచారు. పవిత్ర పుట్ట నుంచి లక్ష్మీనరసింహ, లక్ష్మీదేవి, పంచముఖ ఆంజనేయస్వామి దేవతామూర్తులు లభించినట్లు గ్రామస్థులు తెలిపారు. మహిమాన్విత ప్రదేశంలో ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని స్థానికులు అడిగారు. ప్రజల అభ్యర్థనపై బత్యాల మాట్లాడుతూ తాను హితోధికంగా సాయం చేస్తానని మాటిచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పుత్తా రామచంద్రయ్య, ఉన్నం కిరణ్‌కుమార్, అవ్వారు రవిశంకర్, శివకుమార్, శివానంద పాల్గొన్నారు.

గ్రామస్థులతో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు

19లోగా కోతులు, పందులు పట్టి తరలించండి

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మసముద్రంలో కోతులు, అడవి పందుల బెడదతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై గ్రామానికి చెందిన పలువురు ఐటీ మంత్రి లోకేశ్ విజయవాడలో నిర్వహించిన ప్రజా వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ నెల 19లోగా వాటిని పట్టి తరలించాలని పంచాయతీ రాజ్ పరిపాలనా విభాగానికి ఆదేశాలు అందాయి.

ఉపాధిహామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరశేఖర్, సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం బద్వేలులోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన కర్నూలులో నిర్వహించే రాష్ట్ర సదస్సులో ఈ విషయంపై చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

బోరు బావుల ఏర్పాటుకు కృషి

నందలూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెదేపా నియోజక వర్గ ఇంఛార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. మండలంలోని మదనమోహనపురంలో గురువారం తాగునీటి బోరును ప్రారంభించారు. దాంతో గ్రామస్థులు ఆయనను సత్కరించారు. నీటి సమస్యలు ఉన్న గ్రామాల్లో త్వరలో బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షులు సుబ్బయ్య, సింగల్ విండో అధ్యక్షులు ప్రవీణ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, నాయకులు పాల్గొన్నారు.

ఇరు వర్గాలపై కేసులు నమోదు

రాయవరం(సుండుపల్లి), న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాలలో ఇటీవల ఆహారం తిని కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వంటి ఏజెన్సీ నిర్వాహకులను మార్చాలని జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో బుధవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ఇరు వర్గాలు ఘర్షణ పడటంతో ఆ సమావేశాన్ని వాయిదా వేశారు. అయితే ఈ ఘర్షణపై గురువారం ఇరువర్గాల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై హుశ్శేన్ తెలిపారు.

అవ్వపై కత్తితో దాడి చేసిన మనవడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: అవ్వపై మనవడే కత్తితో దాడి చేసి పొడిచిన ఘటన మండలంలోని నరసన్నగారిపల్లెలో గురువారం చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన రాఘవమ్మ(75)కు శ్రీదేవి అనే కుమార్తె ఉంది. శ్రీదేవి భర్త మరణించడంతో ఆమె కొడుకు నంద(20) రాఘవమ్మే అతని ఆలనా పాలనా చూసుకుంటోంది. నంద చెడు వ్యసనాలకు బానిసై నిత్యం ఇంట్లోని అవ్వ రాఘవమ్మతో గొడవపడ్డారు. ఈ క్రమంలో మనవడు ఆమెతో గొడవపడి విశ్వాసం చూపకుండా కత్తితో పొట్టలో పొడిచాడు. ఆమె అపస్మారస్థితిలోకి చేరుకోవడంతో స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

సిద్దవటం, న్యూస్‌టుడే: యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకుని రాణిస్తే భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెదేపా రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త సుబ్బారెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని భాకరాపేటలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెదేపా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసుల నాయుడు, మండల మాజీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వేపచెట్ల నరికివేతపై ఫిర్యాదు

వీరబల్లి, న్యూస్‌టుడే: మండల పరిధి నీలావాండ్లపల్లి తాటిచెట్ల వద్ద ఉన్న సురేంద్ర తోటలో 30 వేపచెట్లు గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసి తీసుకెళ్లారని బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు తెలియకుండానే ఇలా కోసి తీసుకెళ్లడంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్సై సుస్మితను కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆమె వివరించారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నం

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని సిద్దమూర్తిపల్లెలో రహదారి పక్కన ఉన్న పంచాయతీ స్థలాన్ని ఆక్రమించేందుకు గ్రామానికి చెందిన వ్యక్తి ప్రయత్నిస్తున్నాడని స్థానికులు గురువారం తహసీల్దారు మధురవాణికి వినతి పత్రం అందజేశారు. స్థలాన్ని చదునుచేసి రోడ్డుపై కంకర తోలారని తెలిపారు. రహదారిని తన స్థలంలో కలుపుకొనేందుకు చూస్తున్నారని ఆరోపించారు. విచారించి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు చెప్పారు.

నిబంధనలు పాటించి.. సురక్షిత ప్రయాణానికి బాటలు వేయండి

సుండుపల్లి, న్యూస్‌టుడే: ఆటో చోదకులు రహదారి నియమాలు పాటించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సురక్షిత ప్రయాణాలకు బాటలు వేయాలని ఎస్సై ఎస్‌కెఎం హుస్సేన్ కోరారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆటో చోదకులకు సూచనలిచ్చారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. **బద్వేలు:** ద్విచక్రవాహనదారులకు శిరస్త్రాణం తప్పనిసరి అని ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్ అన్నారు. బద్వేలు ఆర్టీసీ బస్టాండులో రోడ్డు భద్రతామాసోత్సవాల్లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించని కారణంగా రోడ్డు ప్రమాదాలకులోనై మృత్యువాత పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీఐ శేఖరరావు పాల్గొన్నారు.

బద్వేలు ఆర్టీసీ బస్టాండులో మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్

ఆటో చోదకులకు సూచనలిస్తున్న ఎస్సై

గోకులం.. పశుపోషకులకు వరం

గోపవరం, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లకు బిల్లులు మంజూరు కాక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం ఈ పథకానికి మంగళం పాడింది. దీంతో రైతులకు ఆసక్తి ఉన్నా నిర్మించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. 2019 వరకు తెదేపా ప్రభుత్వ హయాంలో గోకులం పేరుతో ఈ పథకం అమలయ్యేది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా అప్పటికే షెడ్లు నిర్మించుకున్న రైతులకు రాయితీ సొమ్ము కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతన్నకు అదనపు ఆదాయాన్ని సమకూర్చి పాడి పరిశ్రమను ఆదుకోవాలని నిర్ణయించింది. పాడి రైతులకు గోకులాలను కట్టించి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, పాడి రైతు పెట్టుబడి 10 శాతం, ప్రభుత్వం 90 శాతం రాయితీతో పశువులకు షెడ్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. బద్వేలు నియోజక వర్గానికి 398 మంజూరు చేశారు. వాటిలో 55 పూర్తికాగ వివిధ దశలో 343 షెడ్డుల నిర్మాణ పనులు నిలిచాయి. వాటి నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రూ. 3.33 కోట్లు నిధులు మంజూరు చేసింది.

కలసపాడులో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్డు

- గోకులం షెడ్డు పశుపోషకులకు ఓ వరం. రైతు కుటుంబానికి అదనపు ఆదాయాన్ని సమకూరుస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ నాగభూషణం కోరారు.

షెడ్డు వివరాలు	యూనిట్ వ్యయం
2 పశువులకు	రూ. 1.15 లక్షలు
4 పశువులకు	రూ. 1.85 లక్షలు
6 పశువులకు	రూ. 2.30 లక్షలు

అత్యధిక మార్కుల సాధనకు మెటీరియల్ పంపిణీ

వీరబల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికే దాతల సాయంతో ఎస్టీయు నాయకులు పంపిణీ చేస్తున్నారని ఎంఈవోలు వీరనాగయ్య, కృష్ణయ్యలు అన్నారు. వీరబల్లి జడ్పీ పాఠశాలలో దాత వివేక్‌రెడ్డి అందజేసిన మెటీరియల్‌ను వారు, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘుప్రసాద్‌లు పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మెటీరియల్‌ను మండలంలోని అన్ని జడ్పీ పాఠశాలల విద్యార్థులకు అందజేస్తున్నట్లు చెప్పారు. హెచ్.ఎం రెడ్డెయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితం చిత్తు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల వినియోగం జీవితానికి చేటు తెస్తుందని ఎస్సై ఎస్‌కేఎం హుస్సేన్ అన్నారు. స్థానిక ఎంకేఆర్ జూనియర్ కళాశాలలో గురువారం మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సరదాగా అలవాటు చేసుకునే మత్తు పదార్థాలు జీవితాలను తలకిందులు చేస్తాయని హెచ్చరించారు. విద్యార్థులు మంచి లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాద్ గురువారం తెలిపారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా గృహ నిర్మాణ, విద్య, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష ఉంటుందన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సూచించారు.

కరపత్రాల ఆవిష్కరణ

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: సీపీఐ వందేళ్ల వార్షికోత్సవం సందర్భంగా పోరుమామిళ్లలో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ ఉత్సవాల ముగింపు సమావేశం ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహిస్తామని ఆ పార్టీ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్ తెలిపారు. కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

చాపాడు, న్యూస్‌టుడే: సంక్రాంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఆలయ ఛైర్మన్ పెరుగు వీరనారాయణయాదవ్, ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. గురువారం అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయంలో కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్వేట రోజున దేవస్థానం నుంచి కేతవరం, నెర్రవాడ, భద్రిపల్లె, విశ్వనాథపురం, లక్ష్మీపేట, వీరభద్రాపురం, అల్లాడుపల్లెలో స్వామివారి ఊరేగింపు ఉంటుందన్నారు. దిష్టిమంట ఒక కట్ట వరిగడ్డి మాత్రమే వేయాలని సూచించారు. కమిటీ సభ్యులు వీరారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చెన్నమ్మ, ఆదిలక్ష్మి, పార్వతి, నేతలు నారపురెడ్డి, భద్రిపల్లె నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ చిన్నపెద్దయ్య, పక్కన ఆలయ ఛైర్మన్

సోములవారిపల్లెలో పశువుల షెడ్లు ప్రారంభం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సోములవారిపల్లెలో ఉపాధి హామీ నిధులు రూ.1.80 లక్షల చొప్పున 6 పాడి పశువులకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన రెండు గోకులం షెడ్లను ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి గురువారం ప్రారంభించారు. 20 శాతం లబ్ధిదారు భాగస్వామ్యంతో వీటి నిర్మాణాలను ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు మెరుగైన ఉపాధి కల్పించుకోవడానికి పాడి పరిశ్రమలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. మండలంలో 43 దరఖాస్తులురాగా 20 చోట్ల గోకులాల షెడ్ల నిర్మాణ దశలో ఉన్నట్లు ఏపీవో మహేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక ఏడీ ధనుంజయరెడ్డి, ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, వెటర్నరి వైద్యుడు నారాయణరెడ్డి, మాజీ సర్పంచి సాంబశివుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక సమాజంలో శాస్త్రీయ భావాలు అవసరం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆధునిక సమాజంలో మనుషుల్లో శాస్త్రీయ భావాలను పెంపొందించాలని విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి అన్నారు. గురువారం రాత్రి ఎన్జీవో కార్యాలయంలో జనవిజ్ఞానవేదిక క్యాలెండరును ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఆధునిక విజ్ఞానాన్ని వినియోగిస్తూ మూఢనమ్మకాలను ఆదరిస్తూ జీవించడం వైరుధ్యంతో కూడుకున్నదన్నారు. దీన్ని మార్చడానికి ప్రతి పౌరుడు శాస్త్రీయ భావాలను పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు పల్లపోలు రమణ, దళిత సమైక్య అధ్యక్షుడు ఎల్లయ్య, ఎస్టీయూ నాయకుడు రషీద్, వైద్యులు కిషోర్‌రెడ్డి, నజీర్‌పాషా, నాయకులు శ్రీరాములు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండరును ఆవిష్కరిస్తున్న జేవీవీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

దువ్వూరు, న్యూస్‌టుడే : మండలంలోని జిల్లెల్ల విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు.

కొబ్బరి కాయ కొట్టారు.. పనులేమో ఆపారు

• ప్రొద్దుటూరు పట్టణంలో రెండేళ్లుగా మురికికూపంలో ప్రజలు
• గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ముందుకురాని గుత్తేదారులు

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో మోడంపల్లెలోని పరకలవీధి, మహమ్మద్‌నగర్, ఆకులవారి వీధి, బుఖారిమసీదు వీధి తదితర వీధుల్లో మురుగు కాలువలు సక్రమంగా పారక దుర్వాసన వస్తోంది. రహదారులు సైతం దెబ్బతినడంతో ఇరుకు వీధుల్లో రాకపోకలు చేయలేక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. కనీసం రెండు వారాలకు ఒకసారి కూడా కాలువల్లో పూడికను తొలగించడంలేదు. దీంతో దోమలు విపరీతంగా పెరిగాయి. వీటి నివారణకు కనీసం పొగలు కొట్టిన దాఖలాలు కనిపించడంలేదు. దీంతో సాయంత్రమైతే బయటికి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పరకల వీధిలోని నాలుగు సందుల్లో 250 మీటర్ల దూరం, మురుగుకాలువల నిర్మాణానికి సాధారణ నిధులు రూ.35.39 లక్షల నిధులతో ఇంజినీరింగ్ అధికారులు టెండర్ పిలిచారు. ఈ పనులు చేపట్టడానికి గుత్తేదారుతో ఒప్పందం కూడా అయింది. ప్రజాప్రతినిధులు, అధికారులు భూమి పూజ చేశారు. చిన్నవీధుల్లో నూతనరోడ్డు వస్తుందని తాగునీటి కుళాయిలకు చెందిన పైపులైన్‌లను మార్చుకోవాలని స్థానికులపై ఒత్తిడి తెచ్చారు. మన వీధులకు ఇక మంచి రోజు వచ్చిందని ఆశపడి అప్పోసప్పో తెచ్చి వాటిని ఏర్పాటు చేశారు. గుంతల నుంచి వచ్చిన మట్టిని రోడ్డుకు ఓ వైపు వేశారు. రోడ్డు వైపు ఉన్న మట్టిని పారిశుద్ధ్య సిబ్బంది తొలగించలేదు. కాలువల్లోకి మట్టి చేరి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడింది. దెబ్బతిన్న రోడ్లలోనే నడవలేక నరకయాతన పడుతున్నారు. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా మోకాళ్లలోతు నీరు నిల్వ ఉంటుంది. బుఖారిమసీదు సమీపంలో నిర్మించిన పెద్ద కాలువ ఆకులవారి వీధి ముందు వైపు ఆగిపోయింది. బిల్లులు సకాలంలో రావడం లేదని గుత్తేదారు చేతులెత్తేశారు. దీంతో రెండేళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యలపై పురపాలక ఇంజినీరు శ్రీనివాసులుతో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా రికార్డులను పరిశీలిస్తానన్నారు.

జెండాచెట్టు వద్ద మట్టితో పూడిపోయిన మురుగుకాలువ

ఇబ్బందులు పడుతున్నాం

కొత్త రోడ్లు వస్తాయని మధ్యలో గుంతలు తవ్వారు. పనులు చేపట్టలేదు. చిన్న ప్రాంతాల్లో వీధులు గుంతలు పడ్డాయి. మురుగుకాలువల్లో పూడికలు సకాలంలో తొలగించడం లేదు. అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. -ఖాదరబాషా, షరీఫ్, స్థానికులు

వినతులు పరిశీలించి పరిష్కరిస్తా

విన్నపాలు పరిశీలించి పరిష్కరిస్తా

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిశీలించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి అన్నారు. . గురువారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను ఏర్పాటు చేశారు. గృహ నిర్మాణాల పునాదికి రూ.35 వేలు వసూలు చేశారని.. కానీ నిర్మించలేదని ఓ లబ్ధిదారురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే గుత్తేదారును పిలిపించి మాట్లాడారు. పునాదిని నిర్మించాలని ఆదేశించారు. డబ్బులు తీసుకొని నిర్మాణాలు చేయని వారి జాబితాను గుర్తించాలని హౌసింగ్ కార్పొరేషన్ అధికారులకు చెప్పారు. ప్రజల ముగింటకే పాలనను తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు. బాధితుల విన్నపాలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ మండల, పట్టణ కమిటీల నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా నియమించామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి గుండాల ఈశ్వరయ్య తెలిపారు. స్థానిక ర.భ.శాఖ అతిథి భవనంలో గురువారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో మండల అధ్యక్షుడిగా చాపాటి నాగరాజు, ఉపాధ్యక్షుడిగా వి.హరి, ప్రధాన కార్యదర్శిగా భార్గవ్, కోశాధికారిగా వెంకీ, కార్యవర్గ సభ్యులుగా వంశీ, వి.రవి. పట్టణ అధ్యక్షుడిగా చెవుల భాస్కర్, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడిగా సగబాల ఓబులేసు, ఉపాధ్యక్షుడిగా శ్రీను, కార్యదర్శిగా చిన్నవెంకటేష్, ప్రచార కార్యదర్శిగా పి.వెంకటేష్, కార్యవర్గ సభ్యుడిగా చంద్రశేఖర్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా పి.మధు, ఉపాధ్యక్షుడిగా యాడికి తరుణ్ నియమితులయ్యారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేష్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడిగా రాజు ఎంపికయ్యారు. నాయకులు మాతయ్య, బాలయ్య, ఆవుల రాజా, పర్లపాడు చిన్నయ్య పాల్గొన్నారు.

టీ-10 క్రికెట్ పోటీలు ప్రారంభం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల పరిధి నందిపల్లె సమీపంలోని ఎన్‌జీపీ ఆటస్థలంలో పుట్టా ప్రీమియర్ లీగ్-10 క్రికెట్ పోటీలను గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రికెట్ పోటీలు దోహదపడతాయన్నారు. యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని, గెలుపోటములను సమానంగ స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని చెప్పారు. అనంతరం బ్రహ్మంగారిమఠం శ్మశాన వాటిక నూతన ప్రహరీకి భూమి పూజ, గంగిరెడ్డిపల్లె గ్రామంలో సీసీరహదారులను ప్రారంభించారు. ఎమ్మెల్యే తెదేపా నాయకులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో మార్చి నుంచి కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అవుతుందని, ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేసి బిల్లులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సాంబశివారెడ్డి, పూజ శివయ్య, సూరి, గంగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంటులో బంతిని కొడుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

సమస్యల పరిష్కారానికి పనికిరామా?: కౌన్సిలర్ల ఆవేదన

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: అజెండా అంశాల ఆమోదానికే తాము అవసరమా.. సమస్యల పరిష్కారానికి పనికిరామా అంటూ పలువురు కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. గురువారం ఎర్రగుంట్ల పురపాలక సంఘం కార్యాలయంలో ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన సాధారణ బడ్జెట్ కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డులో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిలర్లకు అధికారులు సమాచారం ఇవ్వలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను సమావేశం తెలియజేసినప్పటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదని వాపోయారు. 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి మాట్లాడుతూ క్రాంతి నగర్‌లో విద్యుత్తు లైన్ల వల్ల ప్రమాదాలు జరిగి వ్యక్తులు మరణిస్తున్నారని అనేక కౌన్సిల్ సమావేశాల్లో తెలిపినా పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే 3వ వార్డులో నీరు నిలుస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైస్ ఛైర్మన్ చంద్రకళ తెలిపారు. అనంతరం కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శేషఫణి

తిరుమలపై అసత్య ప్రచారం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: తితిదే ట్రస్టును వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు భ్రష్టు పట్టించారని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తితిదే పరిసర ప్రాంతాల్లో మద్యం సీసాలు లభించాయని, మద్యం తాగుతున్నారని వైకాపా సామాజిక మాధ్యమంలో తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. పోలీసుల విచారణలో మద్యం సీసాలను వైకాపాకు చెందిన నాయకులే పడేశారనే విషయం బయటపడిందన్నారు. జనసేన పార్టీ నాయకులు బాలసుబ్రహ్మణ్యం, చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైళ్లు నిలపాలని వినతి

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం రైలు నిలయంలో రైళ్లను నిలపాలని కోరుతూ గుంతకల్లు రైల్వే ఏడీఆర్ఎం సుధాకర్‌కు స్థానిక రైల్వే కమిటీ సభ్యులు మనోహర్‌బాబు, సుబ్బారావు వినతిపత్రం అందజేశారు. గురువారం గుంతకల్లు రైల్వే కార్యాలయంలో ఏడీఆర్ఎం సుధాకర్, డీసీఎం మనోజ్‌ను కలిసి కొండాపురం రైల్వే నిలయంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (12797/12798), చెన్నై ఎక్స్‌ప్రెస్ (22159/22160), చెన్నై ఎగ్మోర్ మెయిల్ (22157/22158) రైళ్లు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. కొండాపురం మండలంతో పాటు సమీపంలోని పులివెందుల, సింహాద్రిపురం, లింగాల, తొండూరు, యల్లనూరు మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, ప్రస్తుతం రైళ్లు నిలపక పోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. వెంటనే స్పందించి రైళ్లు నిలిపేలా తగు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ప్రభాకర్, జకరయ్య, ఖాదర్‌బాషా, సాలేమ్, సుబ్బయ్య తదితరులున్నారు.

రైల్వే ఏడీఆర్ఎం సుధాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు మనోహర్‌బాబు, తదితరులు

పండగ రోజున అధిక ఛార్జీలు నిర్ణయిస్తే చర్యలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పండగ రోజుల్లో అధిక ఛార్జీలను నిర్ణయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రొద్దుటూరు రవాణా శాఖాధికారి మనీషా అన్నారు. గురువారం ఆర్టీవో కార్యాలయంలో ట్రావెలర్స్ యజమానులతో ఆర్టీవో సమావేశాన్ని నిర్వహించారు. పండగ రోజున రద్దీని ఆసరాగా తీసుకొని ఛార్జీలు నిర్ణయించడం సరైన విధానం కాదన్నారు. నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయన్నారు. నిరంతరం రవాణా శాఖాధికారుల నిఘా ఉంటుందని చట్టానికి విరుద్ధంగా ఉంటే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంవీఐలు నారాయణనాయక్, హేమకుమార్, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీవో మనీషా, బస్సుల యజమానులు

కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్

మాట్లాడుతున్న సంఘ నాయకులు నల్లం శివశంకర్, పుల్లయ, నాగయ్య తదితరులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన తమ కులానికి సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నల్లం శివశంకర్, నాయకులు గుండుమల్ల నాగయ్య, జీసీ పుల్లయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఆంధ్రకేసరిరోడ్డులో గాండ్లతెలికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ తాము రాష్ట్రంలో 15 లక్షలు, జిల్లాలో 40 వేలు, నియోజకవర్గంలో 5 వేల మంది ఉన్నామని వివరించారు. గానుగల ద్వారా నూనెను ఉత్పత్తి చేసే కుల వృత్తి కొన్ని కారణాల వలన దెబ్బతినడంతో ఆర్థికంగా వెనుకబడ్డామన్నారు. మంత్రి లోకేశ్ ఎన్నికలకు ముందు తన 'యువగళం' పాదయాత్రలో గాండ్ల కులాన్ని అభివృద్ధి చేస్తామన్నారన్నారు. సీఎం చంద్రబాబు కూడా ఎన్నికల ముందు వేరుసెనగ విత్తనాలతోపాటు సామగ్రి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. నాయకులు సుబ్బయ్య, నాగభూషణం, రామతులశయ్య పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం

ఖాజీపేట, న్యూస్‌టుడే: సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని తుడుములదిన్నె, పుల్లూరు గ్రామాల్లో ఎమ్మెల్యే పలు రోడ్లు ప్రారంభించగా, కొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజా సంపతి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంస్కృతిక సంబరం

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం(ఎస్వీవీయూ) గరివిడి పశువైద్య కళాశాలలో నిర్వహిస్తున్న క్రీడా, సాంస్కృతిక పోటీలు నాలుగో రోజు ఉత్సాహంగా కొనసాగాయి. గురువారం ప్రొద్దుటూరు విద్యార్థినుల అష్టలక్ష్మి అవతారాల నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అష్టలక్ష్మి అవతారం ప్రదర్శిస్తున్న ప్రొద్దుటూరు కళాశాల విద్యార్థినులు

చికిత్స పొందుతూ మహిళ మృతి

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండలం అనంతపురం ఎస్సీ కాలనీకి చెందిన ప్రభావతి (40) ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మద్యానికి బానిసైన తన భర్తకు నాటుమందు తాగించడాన్ని ఆమె అత్త దానమ్మ ప్రశ్నించడంపై మనస్తాపానికి గురైన ప్రభావతి విషద్రావణం తాగారని పోలీసులు చెప్పారు. కర్నూలులో చికిత్స పొందుతూ ప్రభావతి మృతి చెందగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు.

దొంగగా భావించి దేహశుద్ధి

మైదుకూరు, న్యూస్‌టుడే : దొంగగా భావించి యువకుడికి దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం రాత్రి మైదుకూరులో చోటు చేసుకుంది. వినాయక్‌నగర్‌లో అర్ధరాత్రి సమయంలో ఇళ్ల మధ్య తచ్చాడుతూ ఉండగా దొంగగా భావించి స్థానికుడు ఒకరు కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు కేకలు వేస్తూ వెంటాడారు. ఓంశాంతినగర్‌లోకి వెళ్లడంతో అక్కడివారు అప్రమత్తమై యువకుడిని పట్టుకున్నారు. దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. విచారించిన పోలీసులు మతిస్థిమితం లేని యువకుడిగా నిర్ధారించి తల్లిదండ్రులకు అప్పగించారు.

భర్త వేధిస్తున్నాడని కేసు నమోదు

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండలం ద్వారకానగరానికి చెందిన ఓ వివాహిత తన భర్త వేధింపులకు గురిచేస్తున్నాడని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎనిమిదేళ్ల కిందట కడప నగరానికి చెందిన వ్యక్తితో వివాహం కాగా ప్రతిరోజూ వరకట్నం కోసం వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.

తాగునీటి గొట్టాలకు మరమ్మతులు

చాపాడు, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పు అనంతపురంలో దెబ్బతిన్న తాగునీటి గొట్టాలు అధికారులు మరమ్మతులు చేశారు. ఈ నెల 5న 'ఈనాడు'లో సమస్యపై 'నీటి వృథా.. తప్పని వ్యథ' శీర్షికన ప్రచురితమైంది. డిప్యూటీ ఎంపీడీవో హరినాథ్, పంచాయతీ కార్యదర్శి నాగమల్లీశ్వరి స్పందించి వెంటనే మరమ్మతులు చేయించారు. రహదారిపై నీరు నిల్వలేకుండా శుభ్రంగా ఉండేలా చేశారు.

నీటి గొట్టాలకు మరమ్మతులు

108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: తిప్పలూరు గ్రామానికి చెందిన శ్రావణి అనే గర్భిణి గురువారం 108 వాహనంలో ఆడబిడ్డను ప్రసవించారు. శ్రావణి నొప్పులతో బాధపడతుండటంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఆమెను ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలిస్తుండగా ఆశ వర్కర్ పద్మావతి సమక్షంలో శ్రావణి ఆడబిడ్డను ప్రసవించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది కమాల్‌బాషా తెలిపారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్

మైదుకూరు, న్యూస్‌టుడే : ఎస్టీయూ ఆధ్వర్యంలో మైదుకూరు బాలుర, బాలికల పాఠశాల విద్యార్థులతోపాటు ఉర్దూ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. స్టడీ మెటీరియల్ పంపిణీలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్యతోపాటు సంఘ ప్రతినిధులు ఎస్.ఎం.డి.ఇలియాస్ అహ్మద్, గోశెట్టి రామమోహన్, విజయనరసింహరాజు ఆనందరావు, మధుసూదన రాజు, తుపాకుల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి వేళ అప్రమత్తత అవసరం

మైదుకూరు: సంక్రాంతి పండగ వేళ సొంతూర్లకు వెళ్లే వారు విలువైన వస్తువులు, నివాసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ రమణారెడ్డి తెలిపారు. దొంగతనాలు నివారించే చర్యల్లో భాగంగా ఇంటిని విడిచి వెళ్లే వారు పోలీసులతోపాటు నమ్మకస్తులైన పొరుగు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల దృష్టిని మళ్లించి దొంగతనాలకు పాల్పడే ముఠాలు సంచరిస్తున్నాయన్నారు.

పెండింగ్ పరిహారం చెల్లింపునకు చర్యలు

ప్రొద్దుటూరు గ్రామీణ: చాగలమర్రి నుంచి వేంపల్లె వరకు రూ.1,059 కోట్ల వ్యయం చొప్పున 2/4 వరుసలతో 78.95 కి.మీ జాతీయ రహదారి-440 ఏర్పాటుకు మొత్తం 403.52 ఎకరాల భూమి సేకరించారు. ఈ అంశంపై హైదరాబాదులోని రీజినల్ పేమెంట్ ఆఫీసు (ఆర్పీవో)కు లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు వివరాలను ఎన్‌హెచ్ అధికారులు పంపారు. ఇప్పటికి రూ.29.52 కోట్లు పరిహారం చెల్లించారు. రాజుపాళెం మండలంలో ఊరి బయట నాలుగు లేన్లతో ఎన్‌హెచ్ ఏర్పాటుకానుంది. ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం పరిధిలో 2 వరుసదారులతో విస్తరణతోపాటు మిలిగిన కొత్తపల్లె, నంగనూరుపల్లె, ప్రొద్దుటూరు గ్రామాల్లో నాలుగు వరుస దారులను చేపడతారు. మిగిలిన రూ.70.39 కోట్లు పరిహారం జమ అయ్యేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

పనులు చేపట్టేందుకు తీర్మానం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక గోపవరం పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచి గద్దె మోష, ఉప సర్పంచి రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైకాపాకు చెందిన వార్డు సభ్యులతో కలిసి అజెండాలోని వివిధ అంశాలను ఆమోదించారు. అజెండాలో తీర్మానించిన వివరాలను మినిట్స్ పుస్తకంలో నమోదు చేసినట్లు బాధ్య పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

కొండాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఎంపీడీవో నాగప్రసాద్, ఎంఈవోలు ఓబులేసు, రామయ్య గురువారం ఆవిష్కరించారు. కొండాపురంలోని విద్యా కార్యాలయంలో జరిగిన డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, ట్రెజరర్ జయరాజు, కౌన్సిలర్ రమణ, సభ్యులు శ్రీనివాసులు, అమర్, అరుణ్, సత్యా, నాయక్ పాల్గొన్నారు.

గండికోటలో క్రీడాకారిణుల సందడి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి అండర్-14 బాలికల వాలీబాల్ పోటీలకు విచ్చేసిన పలు రాష్ట్రాల క్రీడాకారిణులు ఇక్కడి ప్రాంతాలను చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆడ విడుపులో భాగంగా ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గండికోటను తిలకించేందుకు ఆసక్తి చూపుతున్నారు. గురువారం గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఝార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారిణులు గండికోటలో సందడి చేశారు.

నడక దారులు.. ఆక్రమణ నిలయాలు

• నిరుపయోగంగా రూ.కోట్ల నిధులు
• ముద్దనూరు పట్టణంలో దుస్థితి

-న్యూస్‌టుడే, ముద్దనూరు

రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించిన నడక దారి ఆక్రమణలమయంగా మారిన పరిస్థితి ముద్దనూరు పట్టణంలో ఏర్పడింది. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రోడ్డుకు అంచున నడక దారులను ప్రత్యేకంగా నిర్మించింది. తీరా వీటిని వినియోగించుకోలేని దుస్థితి ఏర్పడినా అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానికంగా ఉన్నటువంటి వ్యాపార వర్గాలు ఈ దారుల్లో వారికి సంబంధించిన వస్తువులు పెట్టేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా సైడు కాలువలు, వీధి దీపాలు, మంచినీటి పైపులైనుతో పాటు పాదచారులు నడిచేందుకు నడక దారిని నిర్మించారు. ప్రధాన రహదారులపై ద్విచక్ర వాహనాలు, బస్సులు, ఆటోలతో ప్రమాదాలు జరగకుండా పాదచారుల రాకపోకలకు అనువుగా ఫుట్‌పాత్ ఏర్పాటు చేశారు. నాలుగు రోడ్ల కూడలి నుంచి జమ్మలమడుగు ప్రధాన రహదారిలోని రైల్వే గేట్ల వరకు అక్కడక్కడ దుకాణదారులు నడక దారులను సొంత వ్యాపారాలకు వినియోగిస్తున్నారు. దీంతో పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

అమ్మవారిశాల ఆలయం వద్ద ఫుట్‌పాత్‌పై హోటల్

ఏర్పాటైన వ్యాపారాలు ఇవీ..

రోడ్డుకు ఇరువైపుల దుకాణదారుల అనేక దుకాణాలు నిర్వహిస్తున్నారు. వీటిలో కూరగాయల తోపుడు బండ్లు, పండ్ల వ్యాపారాలు, ఫ్యాన్సీ స్టోర్లు, చెప్పుల దుకాణాలు, టిఫెన్ సెంటర్లు, టీ-కాఫీ స్టాళ్లు వెలిశాయి. దుకాణాదారులు ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకోవడంతో పాదచారులకు ఏర్పాటు చేసిన నడక దారి మూసుకుపోయింది. దీంతో ప్రమాదకర పరిస్థితులు ఉన్నా స్థానికులు మళ్లీ యథావిధిగా రహదారులపై వాహనాలకు ఎదురుగా నడుచుకుంటూ వెళుతున్నారు. అధికారులు పట్టించుకోకపోండంతో ఈ దుస్థితి ఏర్పడిందని పాదచారులు వాపోతున్నారు. ఈ సమస్యపై ముద్దనూరు పంచాయతీ ఈవో నరసింహులును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పాదచారులకు అనువుగా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌పై ఉన్న వస్తువులను తొలగిస్తామన్నారు. దుకాణాదారులతో మాట్లాడి ఫుట్‌పాత్‌పై వస్తువులను పెట్టకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసుల సహకారంతో ఫుట్‌పాత్‌పై ప్రజలు నడిచేలా చూస్తామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

IDBI BANK ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
5/502, గాంధీ రోడ్, ప్రొద్దుటూర్, వై.ఎస్.ఆర్. కడప (జిల్లా), ఆంధ్రప్రదేశ్-516360
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్‌లోని బంగారు ఆభరణాల వేలం కొరకు బహిరంగ ప్రకటన
దిగువ తెలిపిన విధంగా రుణగ్రహీత(లు) ల నుండి బ్యాంకుకు రావలసిన బకాయిలను రాబట్టుకునేందుకు బ్యాంకు పేరున తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం కొరకు ఆఫర్లు కోరబడుచున్నవి. ప్రొద్దుటూరు వద్ద బ్యాంకు ఆవరణలో తేది: 20.01.2026 వ మ. 3.30 గం॥ల నుండి వేలం నిర్వహించబడును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా, ఖాతా నెం.	బ్రాంచ్ పేరు	తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వివరణ	స్థూల బరువు గ్రా. లలో	ధరావత్తు రూ. లలో	రిజర్వు ధర రూ. లలో
1	వల్లంకొండు సునీత లక్ష్మీ, ఖాతా: 1262671100129152 ఇంటి నెం. 18/177, శేషగిరి వీధి, ప్రొద్దుటూరు, కడప, ఆంధ్రప్రదేశ్-516360.	ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు బ్రాంచ్, 5/502, గ్రౌండ్ ఫ్లోర్, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516360.	గాజులు-2 జడబిళ్ల-1	40.60 గ్రాములు 44.40 గ్రాములు	రూ. 18290/- రూ. 21700/-	రూ. 3658000/- రూ. 434000/-

బ్యాంకుచే తెలుపబడిన అమ్మకం నియమ నిబంధనలకు లోబడి వేలం నిర్వహించబడును. సదరు వివరములు కాపీని 09.01.2026 నుండి 19.01.2026 వరకు ప్రొద్దుటూరు శాఖ యొక్క నోటీసు బోర్డులో ప్రదర్శింపబడుతుంది. ఆసక్తి గల పార్టీలు సదరు వివరములను చూడవచ్చును. వేలంలో పాల్గొనే బిడ్డర పైన తెలిపిన అమ్మకం నియమ నిబంధనల గురించి పూర్తిగా తెలుసుకున్నట్లుగా భావించబడును. బిడ్డు దాఖలుకు చివరి తేది: 19.01.2026.
ప్రదేశం: ప్రొద్దుటూరు, కడప
తేది: 09.01.2026
సం/- అధీకృత అధికారి

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

గణిత క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో షంషుద్దీన్, నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా పదోతరగతి విద్యార్థులు పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులందరూ కృషిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ అన్నారు. గురువారం స్థానిక డీఈవో కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం రూపొందించిన నూతన సంవత్సర గణిత క్యాలెండర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు అట్లా నర్సింహారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు చంద్రశేఖరరావు, జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, కోశాధికారి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు తావు లేకుండా ఉండేందుకే వీబీజీ-రామ్-జీ చట్టం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలను కట్టడి చేసేందుకు కొత్తగా వీబీ-జీ-రామ్-జీ పథకం తీసుకొచ్చినట్లు భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్‌రెడ్డి అన్నారు. గురువారం కడప ఎన్జీవో కాలనీలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఈ పథకంలో గతంలో నిధుల దుర్వినియోగం, నకిలీ లబ్ధిదారులు, నకిలీ జాబ్‌కార్డులు, అభివృద్ధి లేని పనులు జరుగుతున్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పేరు మార్చుతూ ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. క్షేత్ర స్థాయిలో ఉండే కొంత మంది సిబ్బంది ఉపాధి కూలీలకు అందే వేతనాన్ని తక్కువగా ఇచ్చేవారన్నారు. ఇలాంటి అక్రమాలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు చేపట్టిందన్నారు. కొత్త చట్టం వల్ల రైతులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) బంగాళదుంప-35, క్యాబేజి-30, క్యారెట్-50, బీన్స్-50, బీట్‌రూట్-40, కీర-40, దోస-40, దొండకాయలు-55, ముల్లంగి-30, అల్లం-80, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-25, మిరపకాయలు-30, వంకాయలు-25, బెండకాయలు-40, బీర-40, కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-30, అలసందకాయలు-35, అనపకాయలు-50, ఉల్లిపాయలు-25.

ప్రీమియం చెల్లింపునకు అవకాశం కల్పించరూ..

వేముల: రబీలో సాగుచేసిన పంటలకు బీమా చేసేందుకు ప్రీమియం చెల్లింపునకు రైతులకు అవకాశం కల్పించాలని కోరుతూ మండల వైకాపా కన్వీనర్ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏవో ఓబులేశుకు వినతిపత్రాన్ని అందజేశారు. రబీలో శనగ, పెసర, మినుము, జొన్న, వేరుసెనగ నువ్వు పంటలను సాగు చేశారన్నారు. ఈ పంటలకు బీమా చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇంతవరకు మీసేవా, సచివాలయాల్లో వెబ్‌సైట్ తెరుచుకోవడం లేదన్నారు.

'నకిలీ ఎరువులు అమ్మిన ద్రోహులు మీరే'

కమలాపురం, న్యూస్‌టుడే : 'నకిలీ యూరియా, ఎరువులు అమ్మి రైతులను నాశనం చేసిన ద్రోహులు మీరు. ఇది ప్రజలందరికీ చేసింది.' అని జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం కమలాపురంలోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నష్టపోయిన ఉల్లి రైతులకు జిల్లా బాధ్య మంత్రి సవిత వీఎన్‌పల్లెలో నష్టపరిహారం అందించడం చూసి ఓర్వలేక, చాలా బాధపడుతూ వైకాపా నియోజకవర్గ బాధ్యుడు నరేన్‌రామాంజులరెడ్డి విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడు వినియోగంలో లేని ఉల్లి రకాన్ని సాగు చేయడం, మార్కెట్ లేక ధర లేదని, వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి రైతులు నష్టపోకూడదని హెక్టారుకు రూ.50 వేలు నష్టపరిహారం అందించిందన్నారు. రైతులకు మేలు చేయడం ఆయనకు ఇష్టం లేనట్లుందని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ప్రతిపక్ష పాత్ర పోషించి అసెంబ్లీలో అడగడం వల్లే జిల్లాకు అధిక మొత్తంలో నష్టపరిహారం అందించారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఓబయ్య, దివాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నరసింహారెడ్డి, రమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త!

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో రోజూ ఎక్కడో ఓ చోట దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. తాళాలు వేసిన నివాసాల వద్ద రెక్కీ నిర్వహించి.. రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతున్నారు. జిల్లాలో పోలీసు సిబ్బంది కొరత వల్ల నిఘా కొరవడింది. ఫలితంగా చోరీలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. రికవరీలు అంతంత మాత్రంగానే ఉన్నట్లు ఇటీవల జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రెండు రోజుల్లో సంక్రాంతి సెలవులు రానున్నాయి. చాలా మంది పండగకు స్వగ్రామాలకు.. బంధువుల ఇళ్లకు వెళ్తారు. ఇదే అదునుగా భావించి దొంగలు తాళాలు వేసిన ఇళ్లను కొల్లగొడతారు. సంక్రాంతి సెలవుల్లో ఊళ్లకు వెళ్లే వారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు ఉచితంగా ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను అమర్చుతారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాల వల్ల చోరీలను కట్టడి చేయవచ్చు.

బీరువా వద్ద చెల్లాచెదురుగా పడిన వస్తువులు

- కడప నగరంలో 50 డివిజన్లు.. సుమారు లక్షకు పైగా నివాసాలున్నాయి. నాలుగు లక్షల మంది జనాభా ఉన్నారు. నగరంలో సుమారు 300 మంది సిబ్బంది ఉండాలి. కానీ సిబ్బంది కొరత ఉంది. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లలో ప్రస్తుతం 150 మందిలోపు సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన వారు ఇతర ప్రాంతాల్లో ఓడీలు చేస్తున్నారు.
- జిల్లాలో గడిచిన 2025 సంవత్సరంలో 575 చోరీ కేసులు నమోదు కాగా, రూ.8.59 కోట్ల సొమ్మును దొంగలు దోచుకున్నారు. అందులో రూ.4.15 కోట్ల మేర రికవరీ చేశారు. సగం మాత్రమే రికవరీ అయింది.

చోరీలపై నిఘా

చోరీలపై నిఘా ఉంచాం. రాత్రి వేళల్లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి పెట్రోలింగ్‌కు కట్టుదిట్టం చేస్తాం. ముఖ్యంగా ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు సంబంధిత ఠాణాల్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు వచ్చి ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. వీటి వల్ల చోరీలను కట్టడి చేయవచ్చు. ప్రజలు కూడా ఇంట్లో విలువైన వస్తువులు, నగదు పెట్టకుండా లాకర్లలో భద్రపరుచుకోవాలి. - వెంకటేశ్వర్లు, డీఎస్పీ, కడప

✧ ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలు అమర్చుకుంటే భద్రత

ఎల్‌హెచ్‌ఎంఎస్ అంటే..

ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను అమర్చడం వల్ల దొంగ ఇంట్లోకి వస్తే నేరుగా సమాచారం పోలీసుస్టేషన్‌కు వెళ్తుంది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు వెళ్లి దొంగలను పట్టుకుంటారు. పైగా ఆ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించే పోలీసు సిబ్బంది తాళం వేసి నివాసాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచుతారు. అలానే ఊళ్లకు వెళ్లే వారు ఇంట్లో విలువైన నగలు, నగదు, పత్రాలు పెట్టకపోవడం మంచిది. బ్యాంకు లాకర్లలో భద్ర పరచడం ఉత్తమం. పోలీసులకు సమాచారం ఇవ్వకుంటే దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉంది. దొంగలు కూడా తాళాలు వేసిన నివాసాలనే లక్ష్యంగా చేసుకుంటారు. కష్టపడి సంపాదించింది చోరీ జరిగితే తిరిగి కోలుకుని యథాస్థితికి చేరుకోవడానికి ఏళ్లు పడుతుంది.

యువతే దేశ భవిత

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుసూదన్‌రావు

కమలాపురం, న్యూస్‌టుడే : యువత దేశ భవిష్యత్తు అని న్యాయమూర్తి మధుసూదన్ రావు అన్నారు. స్వామి వివేకానందుని బోధనలు.. సూక్తులు నేటి యువతకు మార్గదర్శకాలని అన్నారు. ప్రతి యువకుడు ఆత్మ విశ్వాసంతో, ధైర్యంతో ముందుకు సాగాలని ఉద్బోధించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని స్థానిక విలేజ్ క్లినిక్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత లక్ష్య సాధనలో అలసత్వం వహించకుండా ముందుకు సాగాలన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుష్పరాజు, సహాయ కార్యదర్శి ఉదయ్‌కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

వల్లూరు, న్యూస్‌టుడే : యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. ఆటలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. గురువారం అచ్చింతలఓబాయపల్లెలో అచ్చింతలఓబాయపల్లె ప్రీమియర్‌లీగ్-4 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోటీతత్వంతో కాకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభించారు. పోటీల్లో 30 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు జయసుబ్బారెడ్డి, మండల సమన్వయకర్త, వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, జిల్లా యువ నాయకుడు పుత్తా సాయి నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

పరీక్షా విధానంలో విప్లవాత్మక మార్పులు

సమావేశానికి హాజరైన ప్రిన్సిపల్స్

కడప విద్య, న్యూస్‌టుడే : జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా.. 2025-26 సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ సిలబస్, పరీక్ష విధానంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐవో) వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్స్, డీఈసీ సభ్యులు, యాజమాన్య ప్రతినిధులు, కంప్యూటర్ ఆపరేటర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐవో మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి, ప్రయోగాత్మక నైపుణ్యాలు పెంపొందించేలా నూతన సిలబస్ ప్రవేశపెట్టారన్నారు. అందుకు అనుగుణంగా మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షల విధానంలో కీలక మార్పులు అమలు చేశారన్నారు. . ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

మంచి నడవడికతో వ్యక్తిత్వ వికాసం మెరుగు

అధ్యాపకురాలు లలితను సన్మానిస్తున్న కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా, అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే: మంచి నడవడిక, పెద్దల పట్ల గౌరవం వంటి లక్షణాల ద్వారా వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని యోగి వేమన విశ్వవిద్యాలయ మానసిక శాస్త్ర విభాగం అధ్యాపకురాలు లలిత అన్నారు. గురువారం స్థానిక కోటిరెడ్డి మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్, జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో యుక్త వయస్సు బాలికలపై సామాజిక మాధ్యమాల ప్రభావమనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత విషయాలు బహిరంగ విషయాలుగా మారిపోయే అవకాశం ఉంటుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను వ్యక్తిగత అభివృద్ధికి, విద్యాభివృద్ధికి మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శచీదేవి, విజయలక్ష్మీదేవి, గురుమోహన్‌రెడ్డి, వాహిదా, రిజ్వాన, మీనాకుమారీ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ పరిధిలో ఇ-ఆఫీస్ విధానం అమలు కావాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: జడ్పీ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ (పేపర్‌లెస్) విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని జడ్పీ సీఈవో ఓబులమ్మ ఆదేశించారు. గురువారం జడ్పీలోని డీపీఆర్సీ భవన్‌లో కడప డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు ఈ-గవర్నెన్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓబులమ్మ మాట్లాడుతూ.. ..పేపర్‌లెస్ వల్ల పాలన సులభతరం కావడమే కాకుండా పారదర్శకత సేవలు అందుతాయన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఇ-గవర్నెన్స్ ద్వారా ఎలాంటి సేవలు అందుతున్నాయనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం, డీపీఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి, పరిపాలనాధికారి నాగభూషణం, ఎంపీడీవో గౌసపీర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ

11 నుంచి శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

మారుతీనగర్: సంక్రాంతి సందర్భంగా శిల్పారామం సాంస్కృతిక కళా వేదికపై పలు రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి కృష్ణప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక స్టేట్ గెస్ట్‌హౌస్‌లో శిల్పారామంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనవరి 11 నుంచి 16వ తేదీ వరకు రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామన్నారు. భరతనాట్యం, కూచిపూడి, సినీ గీతాలు, జానపద నృత్యాలు, జబర్దస్త్‌కు మించిన కామెడీ స్టంట్స్, గంగిరెద్దుల ఆటలు, హరిదాసు జానపదాలు ఉంటాయన్నారు. 11వ తేదీన 10 సంవత్సరాల పైబడిన మహిళలకు ముగ్గుల పోటీలు, 12న బోగిమంటలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, 15న గంగిరెద్దుల ఆటలు, ప్రత్యేక కార్యక్రమాలు, 16న గాలిపటాల పోటీలు, కళాతరంగిణి వారిచే ప్రత్యేక నృత్య కార్యక్రమాలు, 18న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి అదే రోజున బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

వినోదం పేరుతో నిలువు దోపిడీ

మారుతీనగర్: సంక్రాంతి సందర్భంగా విడుదలవుతున్న సినిమాల నేపథ్యంలో ప్రజల నుంచి అధిక టిక్కెట్టు ధరలు వసూలు చేయాలనే ఆలోచనను అధికారులు అడ్డుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ డిమాండు చేశారు. గురువారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

13 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

కమలాపురం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఈ నెల 13 నుంచి 14వ తేదీ వరకు స్థానిక అగ్నిమాపక కార్యాలయం వద్ద మండల స్థాయి బ్యాడ్మింటన్ (డబుల్స్) పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ఒబెదు, కిశోర్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి నాలుగో వార్డు కౌన్సిలర్ రాజోలి నిఖిల్‌రెడ్డి రూ.5 వేలు, రెండో బహుమతి రమణారెడ్డి రూ.2,500 అందజేస్తారన్నారు. ఆసక్తి గల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

పది రోజులకే పులివెందుల ఎస్ఐ బదిలీ

పులివెందుల: పులివెందుల ఎస్ఐ ప్రణయ్‌కుమార్‌రెడ్డి రాజుపాలెంకు బదిలీ అయ్యారు గురువారం జిల్లా పోలీసు అధికారుల నుంచి వెలువడిన ఎస్ఐల బదిలీ జాబితాలో ప్రణయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. కేవలం పదిరోజుల వ్యవధిలోనే ఆయనకు స్థానచలనం కలగడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

కుల రాజకీయాలు తగవు

పులివెందుల: తెదేపా నాయకులు కులాలను టార్గెట్ చేసి రాజకీయాలు చేస్తున్నారని పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్ ఆరోపించారు. గురువారం ఆయన పులివెందులలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైకాపా హయాంలో జరిగిన అభివృద్ధి పనులలో కమీషన్లు తీసుకుంటున్నానని అనవసర ఆరోపణలు చేయడం అర్థరహితమన్నారు. వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

వేలం పాట ద్వారా రూ.36 లక్షల ఆదాయం

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : మండలంలోని పొలతల క్షేత్రంలోని మల్లేశ్వరస్వామి సన్నిధిలో మహాశివరాత్రి ఉత్సవాలు, సాధారణ రోజుల్లో టెంకాయలు, దేవతామూర్తుల చిత్ర పటాల విక్రయం, టోల్ గేట్ వసూలు, కొబ్బరి గిన్నెలు, గోశాలలో ఆవు పేడ సేకరణకు, దేవత వస్త్రాలు, బియ్యం, బేడలు సేకరణకు గురువారం నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.36.01 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎం.కృష్ణా నాయక్ తెలిపారు. పొలతల అన్నదాన భవనంలో దేవదాయశాఖ కడప ఇన్‌స్పెక్టర్ శివయ్య ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు.

పండగకు కూడా పస్తులు పెడతారా?

మారుతీనగర్, న్యూస్‌టుడే: రిమ్స్ ఆసుపత్రిలో పని చేసే సెక్యూరిటీ, పారిశుద్ధ్య కార్మికులకు గత రెండు నెలలుగా ఇవ్వాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండు చేశారు. ఆయన గురువారం రిమ్స్ ఆర్ఎంవో డాక్టర్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ప్రతి నెలా 5వ తేదీ కార్మికులకు వేతనాలు ఇవ్వాల్సి ఉండగా సమయానికి ఇవ్వలేదన్నారు.

'పోలవరం' కార్యాలయాన్ని తరలించాలి

వేంపల్లె: పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి తక్షణం రాష్ట్రానికి తరలించాలని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి కోరారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు కార్యాలయం హైదరాబాద్‌లో ఉండడం తగదన్నారు. ఈ ప్రాజెక్టు కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి రాజమండ్రికి తరలించాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

చింతకొమ్మదిన్నె: మండలంలోని కొలుములపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సీకేదిన్నె ఏపీ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో ఆర్థికంగా ఎదగాలంటే పొదుపు ఇప్పటి నుంచే పాటించాలన్నారు. బ్యాంకులు అంటే ఏమిటీ..? వాటి సేవలు డిపాజిట్ల వల్ల కలిగే లాభాలు.. బ్యాంకు పథకాల గురించి వివరించారు.

రహదారి భద్రతా నియమాలపై అవగాహన

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రతి వాహనదారునికి వాహనాం నడిపే సమయంలో కుటుంబం గుర్తుకు రావాలని ఎంవీఐ బి.వి.ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పులివెందుల: ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలని, తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడి తెలిపారు. గురువారం రాత్రి పులివెందుల పట్టణంలోని మైనర్ బాలురు వాహనాలు నడుపుతుండగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించి సరియైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలను వివరిస్తున్న ఎంవీఐ ప్రసాద్

క్రమబద్ధీకరించాలని డిమాండ్

నిరాహార దీక్షలో సీఈవోలు, ఉద్యోగులు

కమలాపురం, న్యూస్‌టుడే : సహకార సంఘంలో 2019 తరువాత చేరిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఎర్రగుడిపాడు, నల్లింగాయపల్లె, పెద్దచెప్పలి, గోనుమాకులపల్లె, విభరాపురం పీఏసీఎస్‌ల సీఈవోలు, సంఘం ఉద్యోగులు డిమాండు చేశారు. స్థానిక డీసీసీ బ్యాంకు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాల్గో రోజుకు చేరాయి. 2019-24 వేతన సవరణ చట్టం, జీవో నం: 36 పూర్తిగా అమలు చేయాలని డిమాండు చేశారు. ఉద్యోగ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, గ్రాడ్యూటీ పెంచాలని కోరారు. లేనట్లయితే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరికలు చేశారు.

పీహెచ్‌సీకి భవనం నిర్మించాలి

చెన్నూరు, న్యూస్‌టుడే : మండలానికో పీహెచ్‌సీ కాదు. రెండు పీహెచ్‌సీలను వైకాపా ప్రభుత్వంలో ఏర్పాటు చేస్తే, స్థానిక నాయకుల నిర్లక్ష్యం కారణంగా చెన్నూరులో ఒక్క పీహెచ్‌సీ కూడా లేదని ఎంపీపీ చీర్ల సురేశ్ యాదవ్ విమర్శించారు. గురువారం చెన్నూరులోని ఉప ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత దశాబ్దాలుగా పీహెచ్‌సీకి భవనం లేని కారణంగా సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. నిధులు మంజూరు చేసి, భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు తీర్మానం చేసి ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు వినయ్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కన్యకామాత ప్రాకారోత్సవం

వేంపల్లె, న్యూస్‌టుడే : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వేంపల్లెలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ప్రాకారోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కాగడహారతి నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ప్రాకారోత్సవం జరిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు సుబ్బు, హరి, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచి కుటుంబానికి ఎంపీ పరామర్శ

వేముల, న్యూస్‌టుడే : వేముల సర్పంచి సాకే రామాంజనమ్మ కుటుంబాన్ని ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి గురువారం పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల రామాంజనమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన వేములలోని ఆమె స్వగృహానికి వెళ్లి భర్త నాగప్పతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అబ్దుల్లా కుటుంబాన్ని పరామర్శించారు.

సింహాద్రిపురం: మండలంలోని బలపనూరు, కోవరగుంటపల్లె, సుంకేసుల, సింహాద్రిపురం తదితర గ్రామాల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పర్యటించారు. వైకాపా నాయకుల కుటుంబ సభ్యులు అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు.

నడినెత్తిపై వేలాడుతున్న ముప్పు

స్థానిక వై జంక్షన్ సమీపంలోని వేమనకాలనీకి పక్కనున్న ప్రధాన రోడ్డులో స్తంభానికి ఎండిన చెట్టు కొమ్మ తగులుకుని ఉంది. కిందనున్న మొద్దును తొలగించినా పైన మాత్రం అలానే ఉండిపోయింది. చాలా కాలంగా ఇలానే ఉన్నా.. విద్యుత్తు శాఖ సిబ్బంది దాన్ని తొలగించకుండా అలాగే వదిలేశారు. గాలికి అది ఎవరి మీదైనా పడితే ప్రమాదమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్తంభానికి తగులుకుని ఉన్న ఎండిన చెట్టు కొమ్మను తొలగించాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మారుతీనగర్

అందెశ్రీ సాహిత్యంపై ప్రసంగం

ప్రసంగిస్తున్న ఆచార్యులు ఈశ్వర్‌రెడ్డి

వైవీయూ, న్యూస్‌టుడే: ఆకలి, కన్నీళ్లు ఇవేవీ వ్యక్తి ఎదుగుదలను ఆపలేవని నిరూపించి అస్థిత్వ పోరాటంతో అమరత్వాన్ని సాధించిన వాగ్గేయకారుడు అందెశ్రీ అని యోగివేమన విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ఆచార్యులు ఈశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ నిర్వహించిన అందెశ్రీ జీవితం, సాహిత్యం, సంవీక్షణం అనే అంశంపై జరిగిన జాతీయ సభలో ఆచార్య ఈశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మాయమై పోతున్నడమ్మా మనిషి అంటూ మనిషిని మేలుకోమని చెప్పిన అందెశ్రీ గేయం విశ్వమానవునికి ఒక హెచ్చరికగా నిలిచిందని వివరించారు.

కంటి చూపే డ్రైవర్లకు కీలకం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ప్రతి వాహనదారుడికి కంటిచూపు కీలకమని ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు అన్నారు. గురువారం 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా కడప శివారులోని డీటీసీ కార్యాలయంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి యాజమాన్యంతో కలిసి ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి డీటీసీ మాట్లాడుతూ.. కంటి చూపు సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అస్కారముందన్నారు. కంటి చూపు సరిగా లేక చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. అనంతరం 120 మంది డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, లక్ష్మీప్రసన్న, వైద్యులు సూర్యప్రకాష్, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు, అధికారులు ప్రసాద్, లక్ష్మీప్రసన్న



(c) eenadu